ఈనాడు
అల్లూరి సీతారామరాజు
గురువారం 17 జులై 2025

కొత్తకార్డులు.. కొంగొత్త ఆశలు!

పాడేరు, న్యూస్‌టుడే

రేషన్‌కార్డు.. నిత్యావసర సరకులకే కాదు.. ప్రభుత్వం నుంచి ఏ సంక్షేమ పథకం అందాలన్నా తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం గల రేషన్ కార్డుల జారీతోపాటు మార్పులు, చేర్పులకు సంబంధించి వైకాపా ప్రభుత్వం దృష్టి సారించలేదు. వేలాది కుటుంబాలు వీటికోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం కొత్తగా అర్హులైనవారు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. ఈమేరకు కుటుంబ సభ్యుల విభజన, మృతుల పేర్లు తొలగించడం, చిరునామా మార్పులు, కొత్త సభ్యుల చేర్పులకు అవకాశం కల్పించింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటున్నారు.

జిల్లాలో 352 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల నిమిత్తం ఇప్పటివరకు 50,461 దరఖాస్తులొచ్చాయి. రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేశారు. సభ్యులను చేర్చేందుకు, మృతుల పేర్లు తొలగించడానికి, సరెండర్ చేసేందుకు 21 రోజుల వ్యవధిని నిర్ణయించారు. చిరునామా మార్పులు, పేర్లు సరిచేసుకునేందుకు ఏడు రోజుల వ్యవధి కేటాయించారు. రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తులు ఇస్తున్న వారి వివరాలు ఆన్‌లైన్ నుంచి సిబ్బంది లాగిన్‌కు వచ్చిన వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేస్తున్నారు. త్వరితగతిన కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

తడిగిరి సచివాలయంలో రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

జిల్లాలో విభాగాలవారీ వచ్చిన దరఖాస్తులు ఇలా..

చిరునామా మార్పు	349
ఆధార్ నవీకరణ	264
సభ్యుల చేర్పులు	42,154
సభ్యుల తొలగింపు	751
కొత్త కార్డులు	3562
కార్డు సరెండర్	21
కార్డు విభజన	3360

నిరంతర ప్రక్రియ : మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్)లోనూ రేషన్ కార్డుల సేవలందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. వాట్సాప్ నంబర్ 95523 00009లో బియ్యం కార్డు సరెండర్, చేర్పులు, తొలగింపులు, తప్పులు సరిచేయడం, నూతన కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త రేషన్‌కార్డులు, చేర్పులుమార్పులకు గడువు ఏమీ లేదు. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. వివాహ ధ్రువపత్రం, పెళ్లి ఫొటో కూడా అవసరం లేదు. అర్హులైతే 21 రోజుల్లో రేషన్‌కార్డు మంజూరవుతుంది.
– మోహన్‌బాబు, పౌరసరఫరాల అధికారి, అల్లూరి జిల్లా

కాఫీ కొనుగోళ్లలో కిరికిరి

6.2 క్వింటాళ్లకు తేలని లెక్కలు

దళారులను నమ్మితే మోసపోతారు. తమకు పంట విక్రయిస్తే న్యాయం చేస్తామని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) రైతులకు భరోసా ఇచ్చింది. తమకు పంట విక్రయించిన వారికి నేరుగా బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమ చేస్తామని ఆశ చూపింది. దళారులు ఇస్తున్న దానికంటే కాస్త ఎక్కువ ధర ప్రకటించింది. ఈ మాట నమ్మిన కొందరు రైతులకు మొదటికే మోసం వచ్చింది. **– న్యూస్‌టుడే, గూడెంకొత్తవీధి**

కాఫీ పంట ఇచ్చినా సొమ్ములు జమకాలేదని చెబుతున్న కొత్తపల్లి గిరిజనులు

జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట కాఫీ. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ ఉన్న పంట కావడంతో ఏటా కాఫీ సాగు విస్తీర్ణం పెంచేందుకు ఐటీడీఏ ప్రోత్సాహం అందిస్తోంది. మొక్కలు, రాయితీలు అందించి తోటలు పెంచేందుకు సహకరిస్తోంది. పండిన పంటను విక్రయించే సమయంలో దళారులు రంగప్రవేశం చేసి రైతులను ముంచేస్తున్నారు. దీనిని నివారించేందుకు ప్రత్యేకంగా గిరిజన సహకార సంస్థ ద్వారా కొనుగోలు చేసి అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించి వచ్చిన ధరల ఆధారంగా రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేసేలా చర్యలు తీసుకున్నారు. మన్యంలో ఈ విధానం గత అయిదేళ్లుగా అమలవుతోంది.

ఎవరిదీ నిర్లక్ష్యం?: జీసీసీ సిబ్బందికి పంట ఇచ్చిన 24 గంటల్లో రైతు ఖాతాలో సొమ్ము జమ కావాల్సి ఉంది. అయితే గూడెంకొత్తవీధి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గిరిజనులకు నాలుగు నెలలైనా సొమ్ములు జమ కాలేదు. ఈ విషయాన్ని స్థానిక గిరిజనులు ఫిర్యాదు చేయడంతో చింతపల్లి డివిజనల్ మేనేజరు, బ్రాంచి మేనేజరు రెండు రోజులపాటు విచారణ నిర్వహించారు. జీసీసీ కార్యాలయం, గోదాములను పరిశీలించి కొత్తపల్లి రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ విచారణలో 6.20 క్వింటాళ్ల కాఫీ గింజలపై లెక్క తేలలేదు. అందులో 3,325 కేజీ గోదాముకు వచ్చినా మరో 2,875 కేజీలు అసలు రానేలేదని అధికారులు చెబుతున్నారు. మొత్తం మీద 6.2 క్వింటాళ్ల పంటకు సంబంధించి రైతులకు చెల్లింపులు జరగలేదు. కొనుగోలు చేసిన కాఫీ పంట మొత్తం అధికారులకు అప్పగించామని క్షేత్ర సిబ్బంది చెబుతుంటే, కొంతవరకే వచ్చిందని అధికారులు చెబుతున్నారు. తప్పు చేసిందెవరైనా గిరిజన రైతులు సొమ్ము జమకాక ఆందోళనకు గురవుతున్నారు. రైతుల నుంచి సేకరించిన కాఫీ పంట మొత్తం రసీదులతో సహా అధికారులకు అందజేశానని, ఇందులో తన తప్పేంలేదని సేల్స్‌మెన్ నారాయణరావు చెబుతున్నారు.

రికార్డు స్థాయి ధరల నమోదు : కాఫీ పంటకు ఈ ఏడాది రికార్డు స్థాయిలో ధరల లభించింది. కాఫీ అధికంగా పండే బ్రెజిల్ దేశంతోపాటు మనదేశంలోని కేరళ రాష్ట్రంలో పంట దిగుబడి తగ్గిపోవడంతో మన్యంలో పండే సేంద్రియ కాఫీకి అంతర్జాతీయంగా డిమాండ్ పెరిగింది. డిసెంబర్ నుంచి మార్చి వరకు ఈ పంట క్రయవిక్రయాలు జరిగాయి. పార్చ్‌మెంట్ కేజీ రూ. 320, చెర్రి కిలో రూ. 170తో ప్రారంభమైంది. క్రమంగా పెరుగుతూ పార్చ్‌మెంట్ కేజీ రూ. 450, చెర్రి కేజీ రూ. 390 వరకు చేరింది. ఈ ఏడాది అధికంగా ధర పెరగడం, దళారులకంటే జీసీసీ అధిక ధరలు ప్రకటించడంతో గిరిజన రైతులు వారికే ఇచ్చేందుకు మొగ్గు చూపారు.

విచారించి చర్యలు తీసుకుంటాం: కాఫీ పంట విక్రయించినా సొమ్ములు జమకాలేదన్న ఆరోపణలపై విచారణ చేపడుతున్నాం. జీసీసీకి ఎంత పంట వచ్చింది, చెల్లింపులు ఎంతవరకు జరిగాయన్నదానిపై పరిశీలన చేస్తున్నాం. వాస్తవాల ఆధారంగా చర్యలు తీసుకుంటాం.
– విజయ్‌కుమార్, బ్రాంచి మేనేజరు, గూడెంకొత్తవీధి

వరద తగ్గింది... బురద చేరింది

అమ్మవారి ఆలయం వద్ద తగ్గిన గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరిలో నీటి మట్టం తగ్గడంతో గండిపోశమ్మ ఆలయం వద్ద భారీగా బురద చేరింది. పరివాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గడంతో ఆలయం మండపంలో నాలుగు అడుగుల మేర వరద నీరు ఉందని స్థానికులు చెబుతున్నారు. వరద మరింత తగ్గితే అమ్మవారి దర్శనాలకు ఆలయాధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. పోశమ్మగండి నుంచి డి.రావిలంక వరకు ఆర్‌అండ్‌బీ రహదారిపై రాకపోకలు సాగుతున్నాయి. గోదావరి వరదల నేపథ్యంలో పాపికొండల విహారయాత్రకు జల వనరులశాఖ అధికారులు నేటికీ అనుమతులు ఇవ్వలేదు. సీతపల్లి వాగులో వరద ప్రవాహం కొనసాగుతోంది.

బతుకులు 'కూలుతాయ్'!

జి.మాడుగుల పంచాయతీ ఉరుము కూడలి వద్ద నీటి ట్యాంక్ ప్రమాదకరంగా మారింది. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రహదారి ఎత్తును తగ్గించారు. అప్పట్లో నీటి ట్యాంక్ రోడ్డుకు సమాంతరంగా ఉండేది. రోడ్డు ఎత్తు తగ్గిపోవడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వర్షాలు కురుస్తుండడంతో అక్కడినుంచి మట్టిపెళ్లలు విరిగి పడుతున్నాయి. ఈ ట్యాంక్ కూలితే భారీ ప్రమాదం తప్పదు. పాడేరు- చింతపల్లి ప్రధాన మార్గం కావడంతో నిత్యం వాహన రాకపోకలు జరుగుతుంటాయి. అధికారులు స్పందించి ట్యాంక్‌ను తొలగించి.. మరో చోట నిర్మించాలని పలువురు కోరుతున్నారు. **– జి.మాడుగుల, న్యూస్‌టుడే**

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మారేడుమిల్లి, కూనవరం, ఎటపాక, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు కళాశాలల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. మారేడుమిల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్ర సబ్జెక్టు బోధించడానికి ఈనెల ఈ నెల 19వ తేదీ లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కర్ణారావు కోరారు. ప్రభుత్వ నిబంధన మేరకు వేతనం చెల్లిస్తామన్నారు.

★ కూనవరం మండలం టేకులబోరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర.. నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాణిజ్యశాస్త్రం, చరిత్ర సబ్జెక్టులు బోధించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్స్‌పల్స్ రామచంద్రమూర్తి, నాగుల్‌మీరా తెలిపారు. పీజీలో 50శాతం మార్కులు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. విశ్రాంత అధ్యాపకులు, ప్రధానాచార్యులు ఉంటే వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.

పేట జమదానీ చీరలకు ప్రత్యేక గుర్తింపు

హోం మంత్రి అనిత

పేటలో చీరలు పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత

పాయకరావుపేట/గ్రామీణం, న్యూస్‌టుడే: పాయకరావుపేట జమదానీ చీరలకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. జమదానీ చీరలు తయారు చేస్తున్న చేనేత కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. పాయకరావుపేటలో జమదానీ చీరల తయారీ శుభ పరిణామమని, కార్మికులకు ప్రతిభకు తార్కాణమన్నారు. వీరికి అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రకటించారు. సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే ధ్యేయమని అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల శాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు దేవవరపు రాజబాబు, చిక్కాల శ్రీనివాసరావు, వంకా రమణ, రమాకుమారి, గొల్లపల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల గుర్తింపు: కూటమి ప్రభుత్వం చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలు గుర్తించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని హోం మంత్రి అనిత తెలిపారు. మండలంలోని సత్యవరంలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో తాము చేపట్టిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేరుస్తారని తెలిపారు. గ్రామంలో రూ. 16 లక్షలతో నిర్మించి సీసీ రహదారి ప్రారంభించారు. నాయకులు చించెలపు పద్దు, యాళ్ల వరహాలబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొరాపుట్ వరకే కిరండూల్ రైళ్లు

విశాఖపట్నం: విశాఖ నుంచి కిరండూల్ వెళ్లాల్సిన పలు రైళ్లను కొరాపుట్‌లో నిలిపేయడంతో పాటు, అక్కడ నుంచే తిరుగు ప్రయాణం సాగించేలా మార్పు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె. సందీప్ తెలిపారు. *ఈనెల 18 వరకు విశాఖ- కిరండూల్(18515), 19 వరకు కిరండూల్- విశాఖ(18516), ఈనెల 17, 18 తేదీల్లో విశాఖ- కిరండూల్- విశాఖ (58501-58502), జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448), 17న హౌవ్‌డా- జగదల్‌పూర్ (18005), భువనేశ్వర్- జగదల్‌పూర్ (18447), 18, 19 తేదీల్లో జగదల్‌పూర్- హౌవ్‌డా (18006) రైళ్లు కొరాపుట్‌లో నిలిచిపోవడంతో పాటు, తిరిగి అక్కడి నుంచే బయలుదేరుతాయన్నారు.

గడువు పొడిగింపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులతో పాటు ఇతర ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు.

తుని రోడ్డు నవీకరణకు నిధులు

రెండు జిల్లాలకు రూ. 12.36 కోట్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రెండు జిల్లాలను కలిపే నర్సీపట్నం-తుని రోడ్డు నవీకరణకు ప్రభుత్వం రూ. 12.3 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఈ రహదారిని సత్వరం పటిష్ఠ పరచాల్సిన అవసరాన్ని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ నిధులు విడుదలయ్యాయి. అనకాపల్లి జిల్లాకు సంబంధించి నర్సీపట్నం లారీ యార్డు నుంచి శృంగవరం వరకు దాదాపు 17 కి.మీ. మేర పనులు చేపట్టేందుకు రూ. 7.2 కోట్లు మంజూరు చేశారు. కాకినాడ జిల్లాలోని కోటనందూరు మండలం కాకరపాడు నుంచి గండి కూడలి వరకు దాదాపు 10 కి.మీ. మేర పనులు చేపట్టేందుకు రూ. 5.16 కోట్లు ఖర్చు చేయనున్నారు. టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. నర్సీపట్నం-తుని మధ్య ఇటీవలి కాలంలో వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. దాదాపు రోజుకు రెండువేల వరకు వాహనాలు ప్రయాణిస్తున్నట్టు అంచనా. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులన్నీ ఎక్కువగా ఈ మార్గంలోనే ఇతర జిల్లాలకు తరలిస్తుంటారు. గోదావరి నది నుంచి ఇసుక లారీలు ఈ మార్గంలోనే నర్సీపట్నం వస్తుంటాయి. ఈ పనులు పూర్తయితే దాదాపు పదేళ్లపాటు రహదారి ఇబ్బందులు ఉండవని అధికారులు చెబుతున్నారు.

నర్సీపట్నంలో పనులు ప్రారంభమయ్యే ప్రాంతం

గోతిలో ఆగిపోయిన అంబులెన్స్‌ను బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్న డ్రైవర్

కాబోయే అమ్మకు 'కొండ'ంత కష్టం

ప్రసవ వేదనతో బాధపడుతున్న గర్భిణిని ఆసుపత్రికి తరలించేందుకు వైద్య సిబ్బంది అవస్థలుపడ్డారు. గూడెంకొత్తవీధి మండలం బంధపాలెం గ్రామానికి చెందిన గర్భిణి గెమ్మెలి శాంతికి నెలలు నిండాయి. కాన్పు కోసం ఆసుపత్రికి రాకుండా ఇంట్లోనే ఉండిపోయింది. ఉమ్మనీరు సమస్యతో ప్రసవం కోసం వేదన అనుభవిస్తుండటంతో స్థానిక ఆశా కార్యకర్త ఆర్‌వీ నగర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి సౌమ్యకు సమాచారం అందించారు. ఏఎన్ఎం మంగ, అంబులెన్స్‌ను బుధవారం గ్రామానికి పంపారు. గర్భిణి ఆసుపత్రికి వచ్చేందుకు నిరాకరించడంతో ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి అంబులెన్స్‌లో తీసుకువస్తుండగా కొండమార్గం సక్రమంగా లేకపోవడంతో అంబులెన్స్ గోతిలో దిగబడిపోయింది. సుమారు రెండు గంటల పాటు అంబులెన్స్ డ్రైవర్ చిన్నిబాబు శ్రమించి ట్రాక్టర్ సాయంతో దాన్ని బయటకు తీశారు. అనంతరం గర్భిణిని ఆర్‌వీ నగర్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. – గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

జలవిమాన సేవలపై అధ్యయనం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో జలవిమాన సేవల ఏర్పాటుపై అమరావతి నుంచి వచ్చిన ప్రత్యేక బృందం బుధవారం అధ్యయనం చేసింది. ఆపరేషన్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలో ఫీడ్ బేక్ హైవేస్‌కు చెందిన అసోసియేట్ తనీష్‌జమీల్ నేతృత్వంలోని బృందం సీలేరులో జలవిమాన సేవలు అందించడానికి నిర్ణయించిన ప్రాంతాలను పరిశీలించారు. మారెమ్మ ఆలయం వద్దనున్న స్నానాల ఘాట్, జలాశయం ప్రాంతాలను చూశారు. స్నానాల ఘాట్ నుంచి జలాశయం ఎంబేక్‌మెంట్ వరకూ పడవపై అధ్యయన బృందం పరిశీలించింది. నది లోతు చూశారు. అవసరమైన భవనాలు, ఎమ్యూజ్‌మెంట్ పార్క్, దుకాణాల నిర్మాణానికి ప్రతిపాదించిన రెండు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. సీలేరు సర్పంచి పాంగి దుర్గో, సర్వేయర్ మిత్రా ప్రవీణ్, వీఆర్వో స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు జలాశయంలో లోతు చూస్తున్న ప్రతినిధులు

ప్రాథమిక విద్య.. అంతా మిథ్య!

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: చిలకలగెడ్డ పంచాయతీ పరిధిలోని దాసరితోట గ్రామంలో సుమారు 29 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ పాఠశాలకు భవనం లేకపోవడంతో రేకులతో ఒక షెడ్డు తయారు చేసి అందులో చదువు చెబుతున్నారు. చుట్టూ కర్రల సహాయంతో కంచెలా ఏర్పాటు చేసుకున్నారు. దీని చుట్టూ తుప్పలు పెరిగిపోవడంతో పాములు, విష పురుగులు వస్తాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రేకులషెడ్డులో చదువుకుంటున్న విద్యార్థులు

అరకులోయ, న్యూస్‌టుడే: ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యని చేర్చుకోవాల్సిన చిన్నారులు.. చిన్న పాకలో చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అరకులోయ మండలంలోని గన్నెల పంచాయతీ సబక గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి భవనం లేకపోవడంతో గ్రామంలోని చిన్న పాకలో దీన్ని నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి భవనం నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్న పాక

జీఓ నం. 3 పునరుద్ధరణపై అభిప్రాయ సేకరణ

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ భార్గవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలోని గిరిజనులకు సంబంధించిన జీఓ నం. 3పై గిరిజనుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం గిరిజన సంఘాలు, ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాలు, న్యాయవాదులతో జీఓ నం. 3పై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ భార్గవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన జీఓ నం. మూడు సుప్రీంకోర్టు రద్దు చేయడంతో వివిధ సంఘాలు దీన్ని పునరుద్ధరించాలని తమకు వినతులు ఇచ్చారన్నారు. వీటిపై స్పందించి గిరిజన ప్రాంతాల్లోని ఐటీడీఏల పరిధిలో గిరిజన, ఉపాధ్యాయ సంఘాలతో పాటు న్యాయవాదులతో వర్క్‌షాప్ నిర్వహించి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ జీఓ ప్రకారం రాష్ట్రంలో 4,626 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, రాష్ట్ర గిరిజన సలహాదారు న్యాయవాది త్రినాథరావు, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఆదివాసీ నాయకులు కంగల శ్రీనివాస్, లోతా రామారావు, ఆదిరెడ్డి, చిననారాయణ, బాలకృష్ణ, లక్ష్మణరావు, శేఖర్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేడ్కర్, డీడీ రుక్మాంగదయ్య, ఏపీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భార్గవి, పక్కన ఐటీడీఏ పీఓ సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ

సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

పాడేరు, న్యూస్‌టుడే: ఏజెన్సీలో గిరిజన రైతులతో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఐటీడీఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడ స్పష్టం చేశారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో సేంద్రియ వ్యవసాయంపై డివిజన్ స్థాయి ఉద్యాన, మార్కెటింగ్ అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో వర్క్‌షాప్ నిర్వహించారు. పీఓ మాట్లాడుతూ.. గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అటవీ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. గిరిజన ఉత్పత్తులకు మేడ్ ఇన్ అరకు బ్రాండింగ్ కల్పించి మార్కెటింగ్ చేస్తామన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టాలని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్ మాట్లాడుతూ.. పాడేరు ఐటీడీఏ పరిధిలో 35 వేల మంది రైతులకుగాను 14 వేల మంది రైతులు పూర్తిస్థాయిలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతులు 40 వేల ఎకరాల్లో వరి, 16 వేల ఎకరాల్లో రాగులు పండిస్తున్నారని చెప్పారు. జిల్లాలో రైతులు రసాయన, పురుగుల మందులను వినియోగించడం లేదన్నారు. సహాయ కలెక్టర్ చిరంజీవి నాగ వెంకట సాహిత్, ఐటీడీఏ ఏపీఓ ఎం.వెంకటేశ్వరరావు, కాఫీ బోర్డు ఉప సంచాలకుల హెచ్.మురళీధర్, జిల్లా సెరికల్చర్ అధికారి కె.అప్పారావు, పీహెచ్‌ఓ రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి పీఓ అభిషేక్ గౌడ, వేదికపై సహాయ కలెక్టర్ నాగవెంకట సాహిత్, వ్యవసాయాధికారి నంద్

పనులు చేస్తున్న పొక్లెయిన్

అరకులోయలో అన్న క్యాంటీన్!

ఆంధ్రా ఊటీ అరకులోయలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయాలన్న కూటమి ప్రభుత్వ యోచనలో భాగంగా స్థానిక సెరికల్చర్ కార్యాలయం ఆవరణలో స్థలాన్ని కేటాయించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీన్ని గతంలోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినా.. స్థల సేకరణలో జాప్యం కారణంగా పనులు ప్రారంభం కాలేదు. ఎట్టకేలకు స్థలాన్ని కేటాయించటంతోపాటు పనులు ప్రారంభించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్యాంటీన్ ఏర్పాటుతో పేదల ఆకలి తీరుతుందని పలువురు పేర్కొంటున్నారు.
– అరకులోయ, న్యూస్‌టుడే

విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

పాడేరు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ దినేష్‌కుమార్ వైద్యాధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మాతాశిశు మరణాలు జరగకూడదని స్పష్టంచేశారు. మార్చి నుంచి ఇప్పటివరకు జిల్లాలో జరిగిన మాతా, శిశు మరణాలపై కారణాలు ఆరా తీశారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిఒక్కరికీ ఆరోగ్య రికార్డులు కీలకమన్నారు. రికార్డుల ట్యాంపరింగ్, వివరాలు మార్చడం జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. హైరిస్క్ గర్భవతులను ఆసుపత్రికి తీసుకురావడానికి అంబులెన్సులు అందుబాటులో లేకపోతే కాల్ సెంటర్ 63039 21374 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. వైద్యులు ఓపీకే పరిమితం కాకూడదని, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్ పనితీరు సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుగెడ్డ, పెదబయలు, గూడెంకొత్తవీధి వైద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా, ఏఎన్ఎంలపై చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. డీఎంహెచ్ఓ విశ్వేశ్వరరావునాయుడు, పాడేరు జీజీహెచ్ హెచ్ఓడీ డాక్టర్ నరసింగరావు, స్త్రీవైద్యనిపుణురాలు సృజన, డాక్టర్ శోభారాణి, వాసవి, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఝాన్సీబాయ్ పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాము తనిఖీ: పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈవీఎంల గోదామును బుధవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ఆరా తీశారు. పర్యవేక్షణ రిజిస్టర్‌పై సంతకం చేశారు. డీఆర్‌ఓ పద్మలత, ఉప తహసీల్దార్ సోమేశ్వరరావు, లక్ష్మణమూర్తి, మత్స్యరాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో డీఎంహెచ్‌వో విశ్వేశ్వరరావునాయుడు, వైద్యురాలు సృజన

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

'వలస' జలపాతానికి ప్రవేశ రుసుం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న 'వలస' జలపాతానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రవేశ రుసుం (టికెట్) వసూలు చేయాలని నిర్ణయించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని చింతలపూడి పంచాయతీ 'వలస' గ్రామం సమీపంలో ఈ జలపాతం ఉంది. మారేడుమిల్లి నుంచి వేటుకూరు, పందిరిమామిడికోట, భీమవరం, చింతలపూడి మీదుగా ఇక్కడికి చేరుకోవాల్సి ఉంటుంది. ఇటీవల ఈ జలపాతానికి పర్యాటకుల రాకపోకలతో సందడి నెలకొంది. ఇప్పటి వరకు ఇక్కడికి వెళ్లడానికి ఎటువంటి ఆంక్షలు, టికెట్లు లేవు. తాజాగా ఒక్కో పర్యాటకుడికి రూ. 50, ద్విచక్ర వాహనానికి రూ. 100, నాలుగు చక్రాల వాహనానికి (కార్లు, జీపులు) రూ. 200, భారీ వాహనానికి (వ్యాన్లు, లారీలు, బస్సులు, టెంపో ట్రావెలర్ వంటివి) రూ.300, వీడియో కెమెరాకు రూ. 500, డ్రోన్ కెమెరాకు రూ.1000 చొప్పున ధరలు నిర్ణయించారు. ఈ నిధులను పంచాయతీ అభివృద్ధికి వినియోగించడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

జి.మాడుగుల పంచాయతీ కార్యదర్శిగా విజయరాజు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల పంచాయతీ కార్యదర్శిగా డి.విజయరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కె.కోటపాడు మండలం సింగన్నదొరపాలెం సచివాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు

డుంబ్రిగుడలో దుకాణదారులతో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం లోపిస్తే అపరాధ రుసుం వసూలు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. డుంబ్రిగుడలో పారిశుద్ధ్య పనులను బుధవారం ఉదయం పరిశీలించారు. దుకాణదారులు చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికెళ్లి శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని కోరారు. సర్పంచి వెంకటరావు, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఉప సర్పంచి జగ్గునాయుడు, ఈఓఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గౌతమి, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ అమలు తప్పనిసరి

వసతిగృహ సంక్షేమాధికారులతో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన మెనూను గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో కచ్చితంగా అమలు చేయాలని చింతపల్లి సహాయ గిరిజన సంక్షేమశాఖ అధికారిణి జయనాగలక్ష్మి అన్నారు. బుధవారం గిరిజన సంక్షేమ ఆశ్రమాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. హాజరుశాతం తగ్గకుండా చూసుకోవాలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని పేర్కొన్నారు.

అక్కడే మందు.. ఆనక చిందు!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో మద్యం దుకాణాలు బార్లుగా మారాయి. నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎక్సైజ్ శాఖ సమీక్షల్లో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఆదేశిస్తున్నా అధికారులకు పట్టడం లేదు. దీనిని అలుసుగా తీసుకుని దుకాణదారులు అమ్మకాలు పెంచుకునేందుకు నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నారు. అనకాపల్లి జిల్లాలో సుమారు 132 మద్యం దుకాణాలుండగా.. కొన్నిచోట్ల అక్కడే తాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నిబంధనల ప్రకారం దుకాణాల్లో కేవలం మద్యం విక్రయాలు మాత్రమే సాగాలి. షాపుల వద్ద తాగకూడదు. కేవలం బార్లకే పర్మిట్ రూమ్‌లను ఎక్సైజ్ శాఖ అనుమతిస్తుంది. కానీ.. మద్యం షాపుల్లోనే అనధికారికంగా పర్మిట్ రూమ్‌లు నిర్వహిస్తున్నారు. అంతా బహిరంగంగా సాగుతున్నా.. ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేయడం లేదు. చట్ట విరుద్ధంగా సాగే వ్యవహారాలపై కఠినంగా ఉండాల్సిన పోలీసులు కూడా కిమ్మనడం లేదు. నెలనెలా మామూళ్లు ముడుతుండటంతోనే నోరు మెదపడం లేదనే విమర్శలు ఉన్నాయి.

నెహ్రూచౌక్ వద్ద రోడ్డుపైనే మందుబాబు నిద్ర

షాపుల వెనకే తతంగం: లంకెలపాలెం కూడలి సమీపంలో ఉన్న ఓ మద్యం దుకాణం వద్ద కొద్దిపాటి ఖాళీ స్థలం ఉంది. అందులోనే మందుబాబులు కోసం నిల్చుని తాగేలా బల్లలు ఏర్పాటు చేశారు. రోడ్డు వైపు నుంచి చూస్తే విక్రయాలు మాత్రం జరుగుతున్నట్లు కనిపిస్తుంది. వెనుకకు వెళ్లి చూస్తే.. మద్యం తాగుతూ.. మత్తులో జోగుతూ కనిపిస్తారు.

- నక్కపల్లి, ఉపమాక పరిధిలో మూడు, వేంపాడులో ఒకటి మద్యం దుకాణాలున్నాయి. వాటి చుట్టుపక్కల చిల్లర దుకాణాలు పెట్టుకుని.. అక్కడే తాగుతున్నారు. ఆయా దుకాణాలు చుట్టూ పాన్‌షాపులు పెట్టుకున్నవారు ప్రతి నెలా మద్యం దుకాణ యజమానికి తలో కొంత మొత్తం చెల్లిస్తున్నారు.
- రాంబిల్లి మండలంలోనూ ఊరికి దూరంగా చాలా దుకాణాలున్నాయి. అక్కడే మందుబాబులు తాగేసి చిందులేస్తున్నారు.

లంకెల పాలెం సమీపంలోని ఓ మద్యం దుకాణం వెనుక తాగుతున్న మందుబాబులు

దృష్టి పెట్టని ఎక్సైజ్, పోలీసు శాఖలు

నిబంధనలు పాటించకుంటే చర్యలు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల వద్ద తాగడం నిషేధం. అలా కాకుండా ప్రత్యేక సదుపాయాలు కల్పించి.. దుకాణ పరిసరాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటాం. రాత్రి వేళల్లో రోడ్లపై తాగి.. అల్లరి చేస్తే కేసులు పెడతాం.

- వి.సుధీర్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి

పట్టణాల్లోనూ బహిరంగమే: అనకాపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట వంటి పట్టణాల్లోనూ ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. అయినా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అనకాపల్లి నెహ్రూచౌక్ సమీపంలోని ఓ మద్యం దుకాణం వద్ద పలువురు నిత్యం మద్యం తాగి రోడ్డు మధ్యలో దొర్లుతున్నారు. పట్టపగలే ఇలా చేస్తున్నా.. పోలీసులు సరిగా నియంత్రించ లేకపోతున్నారు.

జీవన ఎరువులతో మేలైన దిగుబడులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వరి సాగులో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు జీవన ఎరువులు దోహదపడతాయని చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డా. పి బాలహన్సిరెడ్డి పేర్కొన్నారు. దుప్పిపాలెంలో గిరిజన రైతు నారాయణపడాల్ పొలంలో బుధవారం జీవ ఎరువుల వినియోగ ప్రక్రియను పరిశీలించి అవగాహన కల్పించారు. జీవన ఎరువులు సహజసిద్ధమైనవని, కాలుష్య కారకం కాదని తెలిపారు.

గాడిదలమెట్టలో 'పొలం పిలుస్తోంది'లో ఏడీ తిరుమలరావు, ఏవో మధుసూదనరావు

గిరిజన రైతులు నదిపిపడాల్, ధర్మన్నపడాల్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో వరిసాగు చేసే గిరిజన రైతులు నారుమళ్ల దశనుంచే జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు తిరుమలరావు అన్నారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చౌడుపల్లి పంచాయతీ గాడిదలమెట్ట గ్రామంలో గిరిజన రైతులకు ఖరీఫ్‌లో వరిసాగు, నారుమళ్ల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పొలం గట్లపై కంది విత్తనాలు వేసుకోవడం ద్వారా చీడపీడలను నియంత్రించడంతోపాటు అదనంగా ఆదాయం వస్తుందన్నారు. సమగ్ర సస్యరక్షణ, సేంద్రియ విధానాలను వివరించారు. వ్యవసాయాధికారి మధుసూదనరావు, వీహెచ్ఏ రాజు పాల్గొన్నారు.

భారీ వర్షం.. రైతుల హర్షం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయలో బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. ఖరీఫ్ పనులకు వర్షం మేలు చేకూర్చుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

అరకులోయలో జడ్జీ కాలనీ నుంచి ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ వేడిమికి ప్రజలు అల్లాడారు. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం పడింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

సేంద్రియ వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం

చింతపల్లి, న్యూస్‌టుడే: సేంద్రియ పంటలకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో మన్యంలో సేంద్రియ వ్యవసాయ విద్యకు అత్యధిక ప్రాధాన్యత లభించే అవకాశాలున్నాయని తహసీల్దారు రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి అనుబంధంగా కొనసాగుతున్న సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తనిఖీ చేశారు. అక్కడ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. అల్లూరి జిల్లా అంతటినీ పూర్తిగా సేంద్రియ వ్యవసాయ ప్రాంతంగా గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ సేంద్రియ వ్యవసాయ విద్యను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ విద్యపై అవగాహన కల్పించాలని ఏడీఆర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అల్లు అప్పలస్వామిని సూచించారు. శాస్త్రవేత్త జోగారావు, బోధన సిబ్బంది బాబూజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దారు రామకృష్ణ, చిత్రంలో కళాశాల ప్రిన్సిపల్ అప్పలస్వామి

'సిటీస్' పథకానికి రూ.5.20 కోట్లు విడుదల

విశాఖపట్నం, న్యూస్‌టుడే: 'సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్ ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ (సిటీస్)' పథకంలో భాగంగా గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ప్రభుత్వం రూ. 5.20 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు బుధవారం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 4వ విడతగా ఆయా నిధులు మంజూరవుతాయని పేర్కొన్నారు. ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ పాఠశాలలను స్మార్ట్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దే పనులు ఈ నిధులతో చేయనున్నారు.

ప్రతి నిర్వాసితుడికి పరిహారం అందిస్తాం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అర్హులైన నిర్వాసితుల ప్రతి ఒక్కరికి పరిహారం అందిస్తామని ఎస్‌డీసీలు ఆంజనేయులు, బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వీఆర్‌పురంలో బుధవారం నిర్వహించిన కట్టాల పరిహార నోటీసుల పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. పరిహారం లెక్కల్లో అనుమానం ఉంటే తమని సంప్రదించాలన్నారు. లబ్ధిదారులు అర్హత ఆధారాలు, బ్యాంకు ఖాతా నంబరు నకలును 15 రోజుల్లో తమకు అందించాలన్నారు. సమావేశానికి తెచ్చిన 870 నోటీసులను లబ్ధిదారులకు అందించారు. మరో 150 పరిహార పత్రాలు పూర్తవ్వలేదని, వాటిని త్వరలో సమావేశం పెట్టి అందిస్తామన్నారు. వడ్డిగూడెం సర్పంచి నర్సమ్మ, కూటమి నాయకులు నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు తీసుకుంటున్న గ్రామస్థులు

సక్రమంగా బియ్యం పంపిణీ

అరకులోయ, న్యూస్‌టుడే: రాయితీ బియ్యం పేదలందరికీ సక్రమంగా అందేలా చూడాలని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సీజీఎం రాజగోపాల్ అన్నారు. అరకులోయలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో నడుస్తున్న బియ్యం గోదాంను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా అందిస్తున్న బియ్యం ప్రతి ఒక్కరికీ చేరాలన్నారు. ఇందులో భాగంగా రైతు సేవా కేంద్రాలు, ఎంఎల్ఎస్ పాయింట్లను పరిశీలిస్తున్నామన్నారు. పీఎంజీకేఏవై అమలుపై క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామన్నారు. ఎఫ్‌సీఐ డీఎం సునీల్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయలోని జీసీసీ ఎంఎల్ఎస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎఫ్‌సీఐ సీజీఎం రాజగోపాల్

విద్యాసామగ్రి అందజేత

అనంతగిరి, న్యూస్‌టుడే: కొండిబ, సింగర్భ పాఠశాలల్లో విద్యార్థులకు మదర్ తెరిసా సేవా సంఘం సభ్యులు విద్యా సామగ్రి వితరణ చేశారు. సుమారు 60 మంది పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిళ్లు, స్కేల్ పంపిణీ చేసినట్లు సభ్యులు రాకేష్ తెలిపారు. ఉపాధ్యాయులు పడాల్, పార్వతీశం, తెదేపా నాయకులు దయానిధి తదితరులు పాల్గొన్నారు.

కొండిబలో అందుకున్న సామగ్రితో విద్యార్థులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: తుంబ్రిగుండ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రేమాలయం ఫౌండేషన్ ఛైర్మన్ రమేష్ కంచాల వితరణ చేశారు. హెచ్ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని ఉప తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ సూచించారు. డేరాలు గ్రామంలో బాలబాలికలకు బుధవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు దొండ కాళేశ్వరరావు, వీఆర్‌ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు అసమంజసం

రంపచోడవరం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం అయిదేళ్లలో చేయలేని అభివృద్ధిని ఏడాదిలోనే ఎమ్మెల్యే శిరీషాదేవి చేసి చూపించారని, దీన్ని ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తెదేపా మండల మాజీ అధ్యక్షుడు బాపిరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సలాది బాపిరాజు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వీరంతా బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజవొమ్మంగిలో మండల తెదేపా అధ్యక్షుడు జి.పెద్దిరాజు, ఏఎంసీ ఛైర్మన్ ఎల్.లక్ష్మణరావు,ఎంపీటీసీ సభ్యుడు ఎన్.సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలుచేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

ఎటపాక, చింతూరు, మోతుగూడెం, న్యూస్‌టుడే: నెల్లిపాకలో తెదేపా మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి వల్లభనేని చందు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చింతూరులో తెదేపా మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. నిమ్మలగూడెంలో తెదేపా మాజీ మండల అధ్యక్షుడు జహంగీరు మాట్లాడారు. ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు తగవని మోతుగూడెం ఎంపీటీసీ సభ్యుడు కరకా వెంకటరమణ పేర్కొన్నారు.

రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న పెద్దిరాజు తదితరులు

నిర్వాసితులకు జీవనోపాధి చూపాలి

కొత్తగా ఎన్నికైన డివిజన్ కమిటీ

కూనవరం, న్యూస్‌టుడే: భూమి లేని పోలవరం నిర్వాసితులకు ఎకరా భూమి చొప్పున ప్రభుత్వం ఇచ్చి జీవనోపాధి చూపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. టేకులబోరులో నిర్వహించిన కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక, చింతూరు మండలాల పార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పునరావాసం చూపించి వదిలేయకుండా జీవనోపాధి కోసం భూమి ఇవ్వాలన్నారు. శ్రీరాంపురం, వెంకన్నగూడెం, కొత్తూరు గ్రామాలను ముంపు జాబితాలో చేర్చాలన్నారు. అనంతరం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గుజ్జా మోహనరావు, సహాయ కార్యదర్శులుగా వాసం రాము, రంజాన్‌లు ఎంపికయ్యారు. లంబు శ్రీనివాసరావు, సూర్యచంద్రరావు, వెంకటేశ్వర్లు, కుసుమరాణి, నాగరాజు, ఏసు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: పేదరికాన్ని నిర్మూలించడమే పీ4 గ్రామసభల ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. పీ4 గ్రామసభను బుధవారం రింతాడలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 20 శాతం ఉన్న పేదలను ధనికులు దత్తత తీసుకోవడం, ఆర్థిక సాయం చేయడం, ఆర్థికంగా ఎదగడానికి సాయపడటమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. స్థానిక సర్పంచి లక్ష్మి, కార్యదర్శి అరుణ్, వీఆర్వో కృష్ణారావు, వైకాపా నాయకులు బొబ్బిలి లక్ష్మణ్, వెంకటరావు పాల్గొన్నారు. సంకాడలో నిర్వహించిన గ్రామసభలో తెదేపా నేత మామిడి నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి జ్యోతిరాణి పాల్గొన్నారు.

రింతాడ గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

తారురోడ్డు నిర్మించాలని వినతి

శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచి అచ్చమ్మ తదితరులు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ అల్లంగిపుట్టు కూడలి నుంచి జామిగుడ, ఉర్రడా మీదుగా తారురోడ్డు నిర్మించాలని సర్పంచి అచ్చమ్మ తదితరులు కోరారు. బుధవారం జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ ఈఈని కిడారి ఆదేశించారు. గంపరాయి అప్పారావుదొర తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భరత్‌కుమార్‌నాయక్ అన్నారు. జాతీయ సేవాపథం, బోటనీ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎస్.కోట గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బి రామకృష్ణ అందజేసిన 50 జంబో నేరేడు, 10 పూలజాతి మొక్కలను నాటారు. మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ పిలుపుతో ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఎన్ఎస్ఎస్ పీఓలు నాగబాబు, అనితకుమారి, బోటనీ అధ్యాపకులు లచ్చన్న, వైస్ ప్రిన్సిపల్ కొండబాబు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

'మానవ అక్రమ రవాణా' నిందితుల అరెస్టు

బాధితుల్ని రక్షించిన విశాఖ పోలీసులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మానవ అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, అయిదుగురు బాధితుల్ని రక్షించామని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ తెలిపారు. బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 'ఉద్యోగాలు పేరిట మానవ అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంలో ఈనెల 14న విశాఖ విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించాం. గాజువాకకు చెందిన ఏజెంట్లు సురేష్(42), ఆదిలక్ష్మి(38)ని అదుపులోకి తీసుకుని, వారి వద్ద రెండు సెల్‌ఫోన్స్, రూ. 50 వేల నగదు, 2 వేల డాలర్లు, 20 సిమ్స్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నాం. సురేష్ గతంలో కంబోడియా పని చేశాడు. అక్కడ విజయ్‌కుమార్(సన్నీ)తో పరిచయం ఏర్పాటు చేసుకున్నాడు. ఆ తర్వాత విశాఖ వచ్చి, ఆదిలక్ష్మి అనే మహిళతో కలిసి గాజువాకలో ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు కంబోడియా, మయన్మార్, థాయిలాండ్, లావోస్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెబుతూ అమాయకుల్ని వలలో వేసుకుంటున్నారు. ఇప్పటి వరకు 12 మందిని విదేశాలకు పంపినట్లు విచారణలో తేలింది. వారందరినీ భారత్‌కు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం.' అని సీపీ వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ

తహసీల్దార్ కార్యాలయానికి వితరణ

తహసీల్దార్‌కు ఇన్వర్టర్ అందిస్తున్న జమాల్‌ఖాన్, సభ్యులు

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం తహసీల్దార్ కార్యాలయానికి జేకే ట్రస్టు నుంచి ఇన్వర్టర్ వితరణగా అందించారు. కార్యాలయంలో విద్యుత్తు పోయినప్పుడు సేవలకు ఇబ్బందులు వస్తున్నాయన్న విషయాన్ని తెలుసుకున్న ట్రస్టు ఛైర్మన్ జమాల్ ఖాన్ రూ.20వేల విలువైన ఇన్వర్టర్ తహసీల్దార్ శ్రీనివాసరావుకు అందించారు. ట్రస్టు సభ్యులు జహంగీర్ పాషా, సాల్మన్ రాజు, నటరాజు, రసూల్, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

వాగులోకి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేయగా వచ్చిన వ్యర్థాలను వాగులో వదులుతుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మారేడుమిల్లిలో నిండిపోయిన సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా వాహనాలు వస్తుంటాయి. స్థానికంగా ట్యాంకులను శుభ్రం చేసిన ట్యాంకర్ నిర్వాహకులు బుధవారం మారేడుమిల్లి నుంచి భద్రాచలం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారి సమీపంలోని గుజ్జుమామిడివలస కూడలి వద్ద వాగులో వదులుతుండగా, స్థానికులు గమనించి, ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ వాగుపైనే సోమిరెడ్డిపాలెం ప్రజలు వాడకానికి నీళ్లు తెచ్చుకోవడం, దుస్తులు ఉతుక్కోవడం, స్నానాలు చేయడం వంటివి చేస్తుంటారు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.

ప్రపంచ న్యాయవాద దినోత్సవ శుభాకాంక్షలు

న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, తోటి న్యాయవాద మిత్రులకు, శ్రేయోభిలాషులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

J.K. రత్నరాజ్, MBA., BL
అడ్వకేట్. సెల్: 9441578965
అధ్యక్షులు: అరకు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్, అరకువేలి

కొలువుల కోర్సులకు జై

- ట్రిపుల్‌ఈ, మెకానికల్‌కూ ఆదరణ
- 'పాలిటెక్నిక్' ప్రవేశాలకు ముగిసిన గడువు

కళాశాలలు.. ఆయా బ్రాంచిల్లో ■ సీట్లు ■ భర్తీ అయినవి

ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ (కంచరపాలెం)	సీట్లు	భర్తీ అయినవి
కెమికల్	58	55
ప్లాస్టిక్ పాలిమర్స్	57	55
ఆయిల్‌టెక్నాలజీ	58	52
పెట్రోకెమికల్	58	55

ప్రభుత్వ పాలిటెక్నిక్	సీట్లు	భర్తీ అయినవి
సివిల్	129	120
ట్రిపుల్‌ఈ	132	131
మెకానికల్	198	195
మెటలర్జీ	66	61

ప్రభుత్వ పాలిటెక్నిక్(పెందుర్తి)	సీట్లు	భర్తీ అయినవి
సివిల్	66	43
ఈసీఈ	66	62
ట్రిపుల్‌ఈ	66	59
మెకానికల్	66	59

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (భీమిలి)	సీట్లు	భర్తీ అయినవి
కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్	66	26
సివిల్	66	55
కంప్యూటర్	66	56
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్	66	60

ప్రయోగశాలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల్లో తొలి ఏడాది ప్రవేశాలకు బుధవారం (జులై 16)వరకే గడువున్న నేపథ్యంలో ఆయా బ్రాంచిలను ఎంపిక చేసుకున్న వారంతా కళాశాలల్లో చేరారు. తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. 'కెమికల్' బ్రాంచిలకు ఆదరణ కనిపించింది. ట్రిపుల్‌ఈ, మెకానికల్ బ్రాంచిల వైపూ విద్యార్థులు మొగ్గు చూపారు. భవిష్యత్తును ఊహించి విద్యార్థులు ఆచితూచి ఎంపిక చేసుకున్నట్లు అధ్యాపకులు చెబుతున్నారు.

అందుకే ప్రాధాన్యం: ఏ బ్రాంచి తీసుకుంటే త్వరగా ఉద్యోగం వస్తుందో వాటికే విద్యార్థులు ప్రాధాన్యం ఇచ్చారు. కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలోని నాలుగు బ్రాంచిల్లో సీట్లు భర్తీ అయ్యాయి. చాలా తక్కువ మిగిలాయి. ఇక్కడ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎప్పటికప్పుడు లభిస్తుండడంతో ఈ ఏడాది సైతం మంచి డిమాండ్ ఏర్పడింది. అలాగే ట్రిపుల్‌ఈ, మెకానికల్ బ్రాంచిలకు కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్, పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో డిమాండ్ కనిపించింది. ఆ బ్రాంచిలు కావలసిన వారు ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు రాని పక్షంలో 'ప్రైవేటు'లో చేరారు. ఇటీవల పాలిటెక్నిక్ విద్యకు డిమాండ్ పెరగడం, చదివిన విద్యార్థుల్లో అత్యధికులకు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు వస్తుండడంతో అందరి చూపు ఇటే నిలిచింది. పదోతరగతి అనంతరం పాలిటెక్నిక్ పూర్తి చేసిన తరువాత 19 ఏళ్లకే పలు కంపెనీల్లో విద్యార్థులు కొలువులు సాధిస్తున్నారు. ఈ పరిస్థితే వీరిని ఇటు వైపు తీసుకొచ్చింది. కొందరు విద్యార్థులు ఉన్నత విద్య లక్ష్యంగా బీటెక్ కోర్సుల వైపు వెళుతున్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు

జి.దొంతమూరు (రంగంపేట), న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామానికి చెందిన కొంబర్లు నాగేశ్వరరావు అనే యువకుడు అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదుపై రంగంపేట పోలీసులు బుధవారం కేసు నమోదుచేశారు. స్థానిక విశ్వజనని కోళ్లఫారంలో పనిచేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం రామవరానికి చెందిన ఓ కుటుంబం వచ్చింది. కుటుంబంలోని నాగేశ్వరరావు వ్యసనాలకు బానిసగా మారడంతో కుటుంబసభ్యులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన ఆయన ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయారు. ఘటనపై అతని బావ మంగ శ్రీనివాస్ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్టు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

మాజీ సర్పంచి మృతి

చింతూరు, న్యూస్‌టుడే: ఎడుగురాళ్లపల్లి మాజీ సర్పంచి, సీపీఎం సీనియర్ కార్యకర్త సవలం బుచ్చిబాబు (55) అనారోగ్యంతో భద్రాచలం ఆసుపత్రిలో బుధవారం మృతి చెందారు. సీపీఎం నాయకులు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. మన్యంలోని అనేక సమస్యలపై ఈయన పోరాటాలు చేశారని పలువురు నాయకులు పేర్కొన్నారు. నాయకులు నాగేశ్వరరావు, సురేశ్, సుబ్బారావు, సుబ్బమ్మ, కన్నయ్య తదిరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	83	73
లైవ్	105	93
డ్రెస్‌డ్	152	156
స్కిన్‌లెస్	173	166

(c) eenadu

సెల్‌టవర్ల నిర్మాణానికి సంయుక్తంగా సర్వే

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, డీఎఫ్‌ఓ సందీప్‌రెడ్డి

పాడేరు, న్యూస్‌టుడే: సెల్ టవర్ల నిర్మాణానికి రెవెన్యూ, అటవీ, నెట్‌వర్క్, అధికారులు సంయుక్తంగా సర్వేచేసి భూములను గుర్తించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో సంస్థల ప్రతినిధులు, అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, సివిల్ విభాగాల ఇంజినీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సెల్ టవర్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని చెప్పారు. పాడేరు డీఎఫ్‌ఓ వి.సందీప్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ వేణుగోపాల్, ఏఈ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

కించుమండలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ హిమగిరి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాలతో జీవితాలు నాశనమవుతాయని అరకు సీఐ హిమగిరి అన్నారు. కించుమండ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు గెన్ను, వార్డెన్ రాంబాబు పాల్గొన్నారు.

రహదారి ఇలా.. రవాణా ఎలా?

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

వర్షాలకు మన్యంలోని రహదారులు ఛిద్రమయ్యాయి. ముంచంగిపుట్టు మండలంలోని కుజ్జంగి కూడలి నుంచి రూడకోట, కుమడ, బూసిపుట్టు, జామిగుడ వరకు విస్తరించి ఉన్న రోడ్డు దారుణంగా తయారైంది. రూడకోట వరకు ఉన్న 11 కి.మీ మేర గుంతలమయంగా తయారైంది. దీన్ని నిర్మించి దశాబ్దాలు పూర్తి కావడంతో ఛిద్రమై రాకపోకలకు అవరోధంగా మారింది. పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు చెందిన 80 గ్రామాలకు రవాణా సదుపాయం కల్పించే ఈ ప్రధాన రహదారి దయనీయంగా మారడంతో అక్కడి ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. బంగారుమెట్ట, ముర్రలబంద, ఉర్లగరువు, పెద్దపుట్టు, గోమంగి గ్రామాలకు సమీపంలో గతుకులు పడి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఉర్లగరువు, పెద్దపుట్టు ఘాట్‌రోడ్డులో మలుపుల వద్ద గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. పరిదవరకు సమీపంలో గుంతలు వరదనీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి.

గతుకులతో నిండిన పెద్దపుట్టు ఘాట్‌రోడ్డు

పెద్దపుట్టు వద్ద ఇలా..

ఆర్టీసీ బస్సులు రద్దు

పాడేరు, అనకాపల్లి ఆర్టీసీ డిపోల నుంచి పెదబయలు, కుజ్జంగి మీదుగా రూడకోట, కొరవంగి గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు నడిచేవి. రహదారి పాడవడంతో ఆర్టీసీ అధికారులు వీటిని రద్దు చేశారు. పాడేరు నుంచి కొరవంగి వరకు నడిచే ఆర్టీసీ బస్సులో రెండు మండలాలకు చెందిన 60 గ్రామాల ప్రజలు రవాణా సేవలు పొందేవారు. అనకాపల్లి నుంచి రూడకోట వరకు నడిచే ఆర్టీసీ సర్వీసును 50 గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకునేవారు. రోడ్డు ఛిద్రమై బస్సులు రద్దు చేయడంతో కుజ్జంగి మీదుగా రూడకోట, కుమడ, కొరవంగి, బూసిపుట్టు, జామిగుడ ప్రాంతాలకు రవాణా సేవలు దూరమయ్యాయి. రహదారికి మరమ్మతులు చేపట్టి ఆర్టీసీ సర్వీసులను పునరుద్ధరించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

నేడు ప్రజాదర్బార్

అనంతగిరి, న్యూస్‌టుడే: పాడేరులోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. జిల్లావాసులు వారి సమస్యలపై వినతులు సమర్పించవచ్చని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

పాడేరు, న్యూస్‌టుడే: వివిధ మండలాల్లో ఈనెల 18న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పి.వేణుగోపాల్ బుధవారం తెలిపారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల్లోని అన్ని గ్రామాలకు, జి.మాడుగుల మండలంలోని పాలమామిడి, గెమ్మెలి, వంజరి, లువ్వాసింగి, హుకుంపేట మండలం కొంతిలి, మలియాపుట్టు, బూరాబిల్లి గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. కొత్త లైన్ల ఏర్పాటు పనుల నిమిత్తం పెదబయలు మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఆపేస్తున్నామని పేర్కొన్నారు.

కర్రే.. కరెంట్ స్తంభం

విద్యుత్తు సరఫరా జరుగుతున్న వైర్లకు కర్ర ఆధారంగా మారింది. ఆర్వీనగర్ ఏపీఎస్ఈసీ నివాస గృహాలకు ఏపీఈపీడీసీఎల్ ద్వారా విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. అందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల నుంచి వైర్లు కిందకు వేలాడటంతో అవి తుప్పలకు తగిలి తరచూ మంటలు వ్యాపించేవి. స్థానికులు తాత్కాలికంగా విద్యుత్ వైర్లు కిందకు రాకుండా కర్ర ఏర్పాటు చేశారు. వర్షం పడినా, గాలి వీచినా ఈ వైర్లు కిందకి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అధికారులు స్పందించి వీటిని సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.
– గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

సంతంతా సీతాఫలం

కాశీపట్నం సంతకు వచ్చిన సీతాఫలం కాయలు

కాశీపట్నం వారపు సంతకు బుధవారం సీతాఫలం కాయలు అధిక సంఖ్యలో వచ్చాయి. వీటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీపడ్డారు. విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ ప్రాంతాల నుంచి వ్యాపారులు భారీ సంఖ్యలో వచ్చారు. వచ్చిన సరకును వచ్చినట్లే పోటీపడి మరి కొనుగోలు చేశారు. పలువురు వ్యాపారులు వీటిని కోల్‌కత్తాకు ఎగుమతి చేయనున్నట్లు చెప్పారు. వర్షం కారణంగా వ్యాపారులు రారని కంగారుపడిన రైతులు.. సరకు మొత్తం అమ్ముడుపోవడంతో ఆనందంగా ఇళ్లకు పయనమయ్యారు.
– అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

ముమ్మరంగా వరినాట్లు

ఇటీవల కురిసిన వర్షాలతో మన్యంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. గిరిజన రైతులు పంట పొలాల్లో దమ్ము పడుతూ, వరినాట్లు వేస్తున్నారు. గిరిజనులు కుటుంబసమేతంగా పనుల్లో పాల్గొంటున్నారు. డుంబ్రిగుడ మండలవ్యాప్తంగా సుమారు 90 హెక్టార్లలో వరి సాగవుతోందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

గుంటసీమలో వరినాట్లు వేస్తున్న గిరిజనులు

ప్రతిపాదనలతోనే సరి.. పనులెప్పుడు మరి?

సింగవరం సమీపంలో వట్టి కాలువపై నీటి ప్రవాహంలో వెళ్తున్న ఆర్టీసీ బస్సు (పాత చిత్రం)

కాకరపాడు, సింగవరం సమీపంలోని కొండవాగులపై వంతెనల నిర్మాణం కలగానే మిగిలుతోంది. కాకరపాడు జాతీయ రహదారి నుంచి కొయ్యూరు వచ్చే ప్రధాన రహదారి మధ్యలో ఈ రెండు ప్రదేశాలున్నాయి. కాకరపాడు సమీపంలోని చిన్న వంతెనను బ్రిటిష్ కాలంలో నిర్మించారు. అది ప్రస్తుతం శిథిల దశకు చేరుకుంది. సింగవరం సమీపంలో వట్టి వాగుపై చిన్నపాటి నదే ఆదే పరిస్థితి. వర్షాలకు నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉంటుంది. ఆ సమయంలో వీటిని దాటి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమయాల్లో పోలీసులు అక్కడ కాపలా ఉండాల్సి వస్తోంది. ప్రమాదకర గెడ్డను ఎవరూ దాటొద్దంటూ హెచ్చరిస్తున్నారు. మండల కేంద్రానికి ఇది తప్ప మరేదారి లేదు. ఈ రెండు చోట్ల వంతెనలు నిర్మించాలంటూ పలుమార్లు ఆర్‌అండ్‌బీ అధికారులకు ప్రజాప్రతినిధులు, స్థానికులు మొరపెట్టినా ఫలితం లేకపోయింది. వైకాపా హయాం నుంచి వీటి నిర్మాణానికి ప్రతిపాదనలు పెడుతున్నారే తప్ప నిధులు మంజూరవడం లేదు. జాతీయ రహదారి నుంచి మండల కేంద్రానికి వచ్చే రహదారిని డబుల్ రోడ్డు చేస్తామన్నారు తప్పితే ఆ దిశగా చర్యలే లేవు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టిసారించి వంతెనతోపాటు డబుల్ రోడ్డు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.
– కొయ్యూరు, న్యూస్‌టుడే

తెదేపా మండల అధ్యక్షుడిగా కొండలరావు

నూతన కమిటీతో గిడ్డి ఈశ్వరి, నేతలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: తెదేపా గూడెంకొత్తవీధి మండల కమిటీ ఎన్నిక పార్టీ మండల పరిశీలకుడు సుబ్బారావు, నర్సీపట్నం మార్కెట్‌కమిటీ ఛైర్మన్ వెంకటరమణల సమక్షంలో బుధవారం జీకేవీధిలో జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్ష పదవికి పొత్తూరు కొండలరావు, కొర్ర బలరాం, సిరిబాల బుజ్జిబాబు పోటీపడ్డారు. మొత్తం 32 ఓట్లు ఉండగా.. కొండలరావు 30 ఓట్లు సాధించి విజయం సాధించారు. కార్యదర్శిగా జీకేవీధి ఎంపీటీసీ సభ్యురాలు పసుపులేటి నాగమణి, ఉపాధ్యక్షుడిగా పాడి నూకరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వర్గ విభేదాలు సృష్టించొద్దు : మండల కమిటీల ఎన్నికల్లో వర్గ విభేదాలు సృష్టించి తమ స్థాయిని దిగజార్చుకోవద్దని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన కొండలరావు, నాగమణి, శ్రీనివాసరావులను బుధవారం ఆమె అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. తెదేపా అంటేనే క్రమశిక్షణకు మారుపేరన్నారు. ఏకగ్రీవంగా జరగాల్సిన మండల కమిటీ ఎన్నికల్లో కావాలని కొందరు వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. నేతలు బొర్ర నాగరాజు, ఎంవీవీ ప్రసాద్, చల్లంగి లక్ష్మణరావు, బేతాళుడు, ఆనందరావు, వల్లిప్రసాద్, రమేష్, నళినికృష్ణ, రామకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం

వీఆర్‌పురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా మండల నాయకులు బొర్రా నరసింహరావు, నరేశ్ ప్రజలకు వివరించారు. పలు గ్రామాల్లో బుధవారం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వారు మాట్లాడారు. కరపత్రాలు చూపుతూ, గ్రామస్థులకు అందుతున్న పింఛన్లు, తల్లికి వందనం, రేషన్ అందుతున్న విధానంపై ఆరా తీశారు. గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులకు అందని తునికాకు డబ్బులు

పీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చింతూరు, న్యూస్‌టుడే: వేసవిలో గిరిజనులు సేకరించిన తునికాకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చింతూరు ఐటీడీఏ ఎదుట గిరిజన సంఘం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ తునికాకు సేకరణ జరిగి రెండు నెలలు కావొస్తున్నా గిరిజనులకు డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు. ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు సురేశ్, అర్జున్, సీతారామయ్య, సుబ్బారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాస్టర్ల సమస్యలు పరిష్కారానికి ఐక్యంగా పనిచేద్దామని జిల్లా పాస్టర్ల సంక్షేమ సంఘం ప్రతినిధి బిషప్ చంద్రపాల్ పిలుపునిచ్చారు. వాడపల్లి గ్రామంలో జిల్లా పాస్టర్ల సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. పాస్టర్లకు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు అందజేశారు. క్రిష్టపర్, జోసెఫ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాకార్యకర్తల ఖాళీలు భర్తీచేయాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తల పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని సీపీఎం నాయకులు రామారావు, చిన్నబాబు కోరారు. అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భైరేడువలస, డుంబ్రిగుడ, తాంగులబెడ్డ, దాబుగుడ, కెబెడ్డగుడ, కిన్నంగుడ, దౌడగుడ, బోయిగుడ, గెమ్మెలివలస, బుద్యవలస గ్రామాల పరిధిలో పనిచేసిన ఆశాకార్యకర్తలు పదవీవిరమణ చేశారన్నారు. ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో ఈ స్థానాలను గుర్తించలేదన్నారు. పద్మాపురం ఉప సర్పంచి భగత్‌రాం, నాయకులు మగ్గన్న, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో లేక ఇక్కట్లు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మండలంలోని పలు సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారని పెసా కమిటీ మండల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ పేర్కొన్నారు. బదిలీల పేరుతో ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదన్నారు. తల్లికి వందనం పథకం వర్తించని వారు సచివాలయాలకు వచ్చి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

రాయితీపై యంత్రాలు పంపిణీ చేయాలి

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు పంపిణీ చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు బోనంగి చిన్నయ్యపడాల్ కోరారు. ఏటా రైతులకు రాయితీపై యంత్రాలను సరఫరా చేస్తామని అధికారులు ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో రైతులకు అందడం లేదన్నారు. కేవలం కొద్దిమంది రైతులకు మాత్రమే ఇవి అందుతున్నాయని చెప్పారు.

పది లీటర్ల సారాతో ఒకరి అరెస్టు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: తంటికొండ పంచాయతీ వట్టిగెడ్డ శివారు రక్షిత అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న సారాబట్టీపై బుధవారం పోలీసులు దాడి చేశారు. సారా తయారీ చేస్తున్న సింగంపల్లికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుంచి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరసింహమూర్తి తెలిపారు. 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి నిందితుడిని అడ్డతీగల జేఎఫ్‌సీఎం కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

'వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి'

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఆదివాసీల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పేర్కొన్నారు. రంపచోడవరంలో విలేకరులతో మాట్లాడారు. వై.రామవరం మండలానికి చెందిన గర్భిణి కాకూరి పార్వతి స్థానిక ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిందన్నారు. దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమన్నారు. దీనిపై జాతీయ గిరిజన, మానవహక్కుల కమిషన్‌లకు ఫిర్యాదు చేస్తామని శ్రీను అన్నారు.

వ్యాధులపై అప్రమత్తం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పీహెచ్‌సీ పరిధిలో దోమల నివారణ మందు రెండో విడత పిచికారీ ప్రారంభమైంది. బుధవారం చింతపల్లి క్యాంపులో ఆరోగ్య పర్యవేక్షకుడు ఎన్.త్రినాథ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యదర్శి వి.పరుశరాముడు, ఆరోగ్య సహాయకులు సత్యన్నారాయణ, ఏఎన్ఎం కుమారి, వసంత తదితరులు పాల్గొన్నారు.

చిరస్థాయిగా నిలిచేవి సేవలే

రింతాడ పాఠశాలలో ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న తోటి ఉపాధ్యాయులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఉద్యోగులు అందించే సేవలే ప్రజల మదిలో వారిని చిరస్థాయిగా నిలుపుతాయని సర్పంచి కొండా జాకబ్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేసిన డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రాణీ శిరీష బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం వైద్య సిబ్బంది వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న సర్పంచితోపాటు, సిబ్బంది వారిని సత్కరించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ శకుంతల, హెచ్‌వీ ప్రేమకుమారి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినులకు రింతాడ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయినులు పుష్పలత, ధార, సౌమ్య, సుధావాణి, కొండమ్మ, సీఆర్టీ సులోచన వేరోచోటకు బదిలీ అయ్యారు. బుధవారం వారిని హెచ్ఎం సుమిత్ర ఆధ్వర్యంలో సత్కరించారు. విద్యార్థినులు కంటతడి పెట్టారు. ఉపాధ్యాయులు సన్యాసిరావు, పాపయమ్మ, వరలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఛార్జీల భారం తగదు

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ కేంద్రకమిటీ నాయకురాలు పి.టాన్యా డిమాండ్ చేశారు. స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవనంలో బుధవారం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టాన్యా మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులపై అదనపు ఛార్జీలను బనాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి దూలన్న, బాల్‌రెడ్డి, పీవోడబ్ల్యూ నాయకులు అనసూయ, చిలకమ్మ, ఏఐకేఎంఎస్ నాయకులు లచ్చిరెడ్డి, సుగ్గిరెడ్డి, నగేష్, రమణ, నూకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టాన్యా

వన్‌స్టాప్ కేంద్రం సేవలు విస్తృతం

సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ ధీరజ్

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో వన్‌స్టాప్ సెంటర్ సేవలు విస్తృతం చేయాలని జిల్లా అదనపు ఎస్పీ ధీరజ్ అన్నారు. బుధవారం పాడేరు జిల్లా ఆసుపత్రిలో కేంద్రాన్ని సందర్శించారు. వన్‌స్టాప్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవలపై ఆరా తీశారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. హింసకు గురైన మహిళలకు అవసరమైన సేవలు అందించడం, బాధిత మహిళలకు న్యాయ, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలు వన్‌స్టాప్ సెంటర్లలో అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రైడింగ్ అధికారి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

బడి భవనాన్ని బాగు చేయరూ..

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీ చీడిపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాల భవన రేకులు 9 ఏళ్ల కిందట ఈదురుగాలులకు ఎగిరిపోయాయి. భవనానికి మరమ్మతులు చేపట్టాలంటూ పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ హరిమూర్తి, సర్పంచి ముత్యాలమ్మ, వార్డు సభ్యుడు సంజీవ్, గ్రామపెద్దలు బుజ్జిబాబు, పి.రాంబాబు, కె.లక్ష్మణరావు తదితరులు తల్లిదండ్రులతో కలిసి బుధవారం నిరసన తెలిపారు. సర్పంచి మాట్లాడుతూ. శిథిల భవనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరసన తెలుపుతున్న సర్పంచి ముత్యాలమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు

నిషేధిత వస్తువులు తరలిస్తే చర్యలు

సీలేరు: సీలేరులో ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ బలగాలు బుధవారం విస్తృత తనిఖీలు చేపట్టాయి. జెన్‌కో తనిఖీ కేంద్రం వద్ద వాహనాలను తనిఖీ చేసి అందులో తరలిస్తున్న వస్తువులను పరిశీలించారు. నిషేధిత వస్తువులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని చెప్పారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో పీహెచ్‌సీకి వెళ్లే మార్గంలో బుధవారం రాత్రి ఎస్సై నరసింహమూర్తి, పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రాజవొమ్మంగి మీదుగా కృష్ణదేవిపేట, నర్సీపట్నం, ఏలేశ్వరం, బడదనాంపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

పూలగొందిలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న పీడీ బాబు, ఏఈ ఈశ్వరరావు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్‌లో నిధులు పుష్కలంగా ఉన్నాయని, నిర్మాణాలు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ సంస్థ పీడీ బాబు తెలిపారు. జి.మాడుగుల మండలంలోని సింగర్బ పంచాయతీ పూలగొందిలో బుధవారం పీడీ పర్యటించారు. సుమారు రెండు కిలోమీటర్ల కాలినడకన గ్రామానికి చేరుకొని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. జిల్లాలో పీఎం జన్‌మన్ గృహాలకు రూ.45 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. 34,265 గృహాలు మంజూరు కాగా.. 25,795 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని చెప్పారు. 8,470 మంది లబ్ధిదారులు పనులు మొదలు పెట్టలేదన్నారు. తగినంత నిధులు ఉన్నందున నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జి.మాడుగుల గృహ నిర్మాణ సంస్థ ఏఈ ఈశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ?: అరకులోయ టూరిజం అతిథిగృహం సమీపం ప్రధాన రహదారిపై వర్షాలకు ఇసుక మేటలు వేశాయి. ద్విచక్రవాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. **– దశరథ్, ఆదివాసీ కాలనీ**

✔: ఇసుక తొలగింపునకు వెంటనే చర్యలు తీసుకుంటాం. **– పెట్టెలి దాసుబాబు, సర్పంచి, అరకులోయ**

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గుమ్మకోట పంచాయతీ బీమవరంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. **– నారాయణ, గ్రామస్థుడు**

✔: ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరేచోటకు మారుస్తాం. **– రామలింగేశ్వరరావు, ఏఈ**

కొయ్యూరు, న్యూస్‌టుడే: ?: రేవళ్ల సమీపంలోని చెక్‌డ్యాం పంట కాలువ పూడికతో నిండిపోయింది. సాగునీరు పొలాలకు సరిగా వెళ్లడం లేదు. **– స్థానికులు, రేవళ్ల**

✔: పరిశీలించి పూడిక తొలగింపునకు చర్యలు తీసుకొంటాం. **– రామకృష్ణ, ఎస్ఎంఐ జేఈ**

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పెదబయలు స్టేట్‌బ్యాంకు సమీపంలో ప్రధాన రహదారికి ఇరువైపులా గోతులు పడి వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. **– స్థానికులు** ✔: నిధులు విడుదలైన వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **– పూర్ణయ్య, ఎంపీడీవో**

అరకులోయ, న్యూస్‌టుడే:?: అరకులోయలోని అగ్రిల్యాబ్ ఆవరణ మొత్తం పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలతో నిండిపోయి పాములకు ఆవాసంగా మారింది. **– నాగేశ్వరరావు, అరకులోయ**

✔: ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటాం. **– మోహన్‌రావు, వ్యవసాయశాఖ ఏడీ, అరకులోయ**

రంపచోడవరం, న్యూస్‌టుడే: ?: పెదగెద్దాడ నుంచి కాకవాడ వెళ్లే రహదారిలో గంతలు పడ్డాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **– విండెల గంగరాజు, కాకవాడ**

✔: ఈ రహదారిలో గుంతలకు మరమ్మతులను చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. **–శ్రీనివాస విశ్వనాథ్, ఎంపీడీవో, రంపచోడవరం**

స్పందనకు వందన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్ పక్క నుంచి అద్దరవీధికి వెళ్లే దారిలో పెద్ద వాగు ఉంది. దీనిపై గతంలో వంతెన నిర్మించారు. వాగుకు మెట్లు లేకపోవడంతో కిందికి దిగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు' 'మేమున్నాం... మీకుతోడుగా..!' శీర్షికతో జూన్ ఏడున చిత్ర వార్త ప్రచురితమైంది. దీనిపై తక్షణమే స్పందించి, వాగుకు అవసరమైన మెట్లు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయి.

మహిళలు, బాలికల రక్షణకు చర్యలు

చింతపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు, బాలికల రక్షణకు ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలను వేధిస్తే పటిష్ఠమైన పోక్సో వంటి చట్టాలు అమలు చేస్తున్నామన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై వివరించారు. ఆకతాయిలు వేధిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు బీఎస్ఎన్ రాజు, వార్డెన్ నూకరత్నం, పీడీ వరలక్ష్మి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: ప్రలోభాలు, ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని పాడేరు సీఐ దీనబంధు పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి టీం ఎస్సై శంకుతల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులపై అఘాయిత్యాలు, వేధింపులు, ఉమెన్‌సేఫ్టీ, షీటీమ్స్ పనితీరుపై వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

పనులు భద్రం.. పడితే ఛిద్రం

గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానం చేసే శంకర్‌విలాస్ వంతెన పనులు జరుగుతున్నాయి. పిల్లర్ల కోసం భారీ గుంతలు తీసి చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాటి పక్కనే దారి చిన్నదిగా ఉండడంతో బైక్‌లు, ఆటోలు, కార్లను అనుమతిస్తున్నారు. ఈ చిన్న దారిలో కొన్ని వాహనాలు ప్రమాదకరంగా ఎదురొస్తున్నాయి. బారికేడ్లు బలహీనంగా ఉండడంతో మీదు పడే అవకాశం ఉంది. ట్రాఫిక్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఈనాడు గుంటూరు, న్యూస్‌టుడే, నగరంపాలెం

అరండల్‌పేట వైపు పిల్లర్ ఏర్పాటుకు తీసిన గుంత

బలహీనంగా పెడితే బారికేడ్లు మీద పడవా..

చిన్న దారిలో వాహనం ఎదురొస్తూ..

ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి నోటీసులు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ఇటీవల రెంటపాళ్లలో జగన్ పర్యటన నేపథ్యంలో సత్తెనపల్లిలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, ప్రజల ఆస్తుల ధ్వంసంపై నమోదైన కేసుకు సంబంధించి విచారణకు ఈనెల 18న హాజరుకావాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు బుధవారం నోటీసులు జారీ చేశారు. గుంటూరులోని ఆయన నివాసంలో నోటీసులు అందించినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేశ్

మంగళగిరిలో మరో 2వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లులేని పేదలకు నూతనంగా టిడ్కో గృహ సముదాయాల నిర్మాణానికి స్థలాన్ని సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని మంగళగిరి శాసనసభ్యులు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో బుధవారం నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2 వేల మందికి వచ్చే నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో సుమారు రూ.1000కోట్ల విలువైన స్థలాల్లో 3 వేల మందికి ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో నిర్మించనున్న 31సామాజిక భవనాలు, 26పార్కులు, స్మశాన వాటిక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అభివృద్ధి పనుల వేగం పెంచాలని ఆదేశం..

కృష్ణానది నుంచి వరద నివారణకు తాడేపల్లి మహానాడులో రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులతోపాటే సమాంతరంగా సుందరమైన పార్కును అభివృద్ధి చేయాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మంగళగిరి మండలం నిడమర్రులో నిర్మిస్తున్న మోడల్ పాఠశాల నిర్మాణ పనులు ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక, మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్‌బజారు, నిడమర్రు రోడ్డులో 350 దుకాణాలతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ. 2 కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణం, మంగళగిరి ఎకో పార్కును అడ్వెంచర్ పార్కుగా అభివృద్ధి చేయడం, గుంతలు లేని రోడ్లు, ట్రాఫిక్ నిర్వహణ, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు, చెరువుల అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి లోకేశ్ చర్చించి పలు సూచనలు చేశారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక కమిషనర్ అలీం బాషా, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, నగరపాలక ఎస్ఈ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అవకాశాలున్నాయ్.. అందిపుచ్చుకోలేమా?

ఏఎన్‌యూలో ఆక్వాకల్చర్ అభివృద్ధికి అనేక మార్గాలు

ఈనాడు, అమరావతి

ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయ్. ఆక్వాకల్చర్ అభ్యసించే విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నారు. ఏఎన్‌యూలో గతంలో 30 మందికి మాత్రమే చదువుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ సంఖ్య 50కి పెరిగింది. ఓవైపు కృష్ణానది, అనుకునే కొల్లేరు సరస్సు, మరోవైపు బాపట్ల జిల్లాలో 74 కి.మీ మేర సముద్రతీర ప్రాంతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్నాయి. మత్స్య ఉత్పత్తుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భాగస్వామ్యం వహిస్తోంది. ఇలాంటి కీలక రంగానికి పరిశోధనల పరంగా ఏ చిన్న కేంద్రం అందుబాటులో ఉన్నా ఉపయోగించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమూ ప్రయత్నిస్తోంది.

ఏఎన్‌యూలోని ఆక్వాకల్చర్ పరిశోధన కేంద్ర భవనం

చక్కగా వినియోగించే వీలు

ఏఎన్‌యూలోని ఆక్వాకల్చర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (కేర్)పై ప్రభుత్వం దృష్టి పెట్టి సహకారం అందిస్తే అద్భుతమైన పరిశోధనలకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల సంస్థ (ఎంపెడా), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్ (సిఫా), విశాఖలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ), సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), కాకినాడలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (ఎస్ఐఎఫ్‌టీ), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్, నేషనల్ సెంటర్ ఫర్ సస్టెయినబుల్ ఆక్వాకల్చర్ (ఎన్‌సీఎస్ఏ).. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ప్రభుత్వ సంస్థలు మత్స్య పరిశోధనల్లో కీలకపాత్ర వహిస్తున్నాయి. వీటిలో ఏ ఒక్క సంస్థ సహకారం తీసుకున్నా కేర్ నుంచి అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు.

నిధులకూ అవకాశం

ఎన్ఎఫ్‌డీబీ, నాబార్డు సహా అనేక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు 'కేర్' నుంచి ఏ చిన్న ప్రాజెక్టు అందించినా భారీగా నిధులు ఇచ్చి ప్రోత్సహించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వివిధ ప్రైవేటు సంస్థల్లోనూ ఆక్వా నిపుణులకు భారీ డిమాండ్ ఉంటోంది. ఆక్వాకల్చర్ సాగులో టెక్నీషియన్లు, ఫీడ్ సంస్థల్లో మార్కెటింగ్ ప్రతినిధులు.. ల్యాబ్‌ల్లో శాస్త్రవేత్తలు, డ్రెస్సింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్స్‌లో నిపుణుల కొరతను అధిగమించడానికి చాలా అవస్థ పడుతున్నారు. విశ్వవిద్యాలయంలో చదువు చివరి సంవత్సరంలో ఉండగానే విద్యార్థులకు చక్కని ఆఫర్లు ఇచ్చి తీసుకెళ్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

పదేళ్లలో ఒరిగిందేంటి?

ఏఎన్‌యూ అధికార వర్గాలు పదేళ్ల కిందట కేర్‌ను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. సదరు సంస్థ ఎంఓయూ నిబంధనలు పాటించలేదు. గతంలో ఇచ్చిన పరికరాలు వెనక్కి ఇవ్వకపోగా, లీజు గడువు పూర్తయిన మూడు నెలల్లో అన్ని రకాల మరమ్మతులు చేసి అప్పగించాలి. ఇవేవీ జరగలేదు. వివిధ ఏఎన్‌యూ మధ్యతో ఎన్ఎఫ్‌డీబీ నుంచి తెచ్చుకున్న రూ.80లక్షలు ఎక్కడ వాడారన్నదీ అంతుచిక్కడం లేదు. ఇప్పుడు ఈ పరిశోధన కేంద్రం మరమ్మతుల భారమంతా విశ్వవిద్యాలయం పైనే పడింది. మళ్లీ ప్రైవేటుకు అప్పగించేందుకు ఇక్కడి అధికారవర్గాలు యోచిస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సి ఉంది. కేర్‌ను గాడిలో పెడితే రాజధాని లోనే కీలక ఆక్వా పరిశోధన కేంద్రంగా మారడానికి దోహదపడినట్లవుతుంది.

పచ్చి మిర్చి @75

ఈనాడు-అమరావతి

పచ్చి మిరప ధరలు అనూహ్యంగా పెరిగాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో పచ్చి మిర్చి రూ.75 పలుకుతోంది. మిర్చి పండించే ప్రాంతాల్లో సాగు తగ్గిపోవడం, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట ఎదుగుదల మందగించడం వల్ల ఉత్పత్తి క్షీణించింది. పంట కొరత ఏర్పడడంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేనందున ధరలు పుంజుకుంటున్నాయి. సాధారణంగా ఈ సమయంలో గుంటూరు నగరానికి నిత్యం 2500 నుంచి 3వేల బస్తాల వరకు సరుకు వచ్చేది. నగరంలో వినియోగంతో పాటు పరిసర ప్రాంతాలకు ఇక్కడి నుంచి సరఫరా అయ్యేది. కొరత నేపథ్యంలో ప్రస్తుతం 1000 బస్తాల వరకు మాత్రమే వస్తోంది.

★ రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా పులివెందుల సమీప ప్రాంతాల్లో పండించే పంట గుంటూరుకు వస్తోంది. మిర్చి పండే ప్రాంతాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు సరఫరా చేస్తుండడంతో డిమాండ్ ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి. ఎక్కడా పంట లేకపోవడంతో గిరాకీ ఏర్పడింది. సుమారు 300 కిలోమీటర్లకు పైగా దూరం నుంచి పచ్చి మిరపకాయలను రవాణా చేయడంతో సరకు డ్యామేజ్ కావడం, కాయలు వడలిపోవడం వంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఈ డిమాండ్ మరో 15 నుంచి 20 రోజులు కొనసాగవచ్చని అంచనా. ఇతర ప్రాంతాల్లో సాగు చేసిన పంట చేతికొచ్చే ఆగస్టు మాసంలో ధరలు దిగివచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

స్థానికంగా తగ్గిన సాగు

సాధారణంగా బాపట్ల జిల్లాలో చెరుకుపల్లి, కర్లపాలెం, నిజాంపట్నం, బాపట్ల తదితర మండలాల్లో పచ్చిమిరప సాగు ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ పంట తోటలు వేసిన దశకు చేరుకోవడంతో పంట తొలగించి ఇప్పుడు మళ్లీ నాట్లు వేసుకోవాల్సి ఉంది. మరోవైపు మే నెలాఖరు, జూన్ మొదటివారంలో సాగు ప్రారంభమై ఆగస్టు నెలలో మార్కెట్‌కు వస్తుంది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈసారి దిగుబడులు బాగా దిగజారాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ బోరుబావుల కింద సాగునీరు వసతి ఉన్న రైతులు జూన్ నెలలో నర్సరీల్లో నారు పెంచి నాటుతారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జూన్ నెలలో వానలు తక్కువగా ఉండడంతో పచ్చిమిరప సాగు పూర్తిగా తగ్గిపోయింది. దీంతో స్థానికంగా వచ్చే పంట అందుబాటులోకి రాకపోవడం, రాయలసీమ ప్రాంతం నుంచి రవాణా చేస్తుండడంతో ధరలు పెరిగాయి. స్థానికంగా ఉన్న పంట ఆగస్టు మాసానికి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు.

ఆ స్థలం ఏపీఎస్ఐడీసీకి చెందినదే

ఆక్రమణలు తొలగించాలని లేఖ

ఈనాడు, అమరావతి

ఈనాడు కథనానికి స్పందన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఐడీసీ)కి అంకిరెడ్డిపాలెంలో సర్వే నంబరు 167/బీ2లో 1840.83 చదరపు మీటర్ల స్థలం జిల్లా కలెక్టర్, పట్టణ భూకేటాయింపు ఛైర్మన్ 1991లో కేటాయించారని, ఆస్థలం తమకే చెందుతుందని ఏపీఎస్ఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీరు పి.భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న ఈనాడు అమరావతిలో 'నివేదిక ఇవ్వరు.. నిగ్గు తేల్చరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన కార్యనిర్వాహక ఇంజినీరు ఏపీఎస్ఐడీసీకి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైందని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని లేఖలో కోరారు. మూడు దశాబ్దాలకు పైగా ఏపీఎస్ఐడీసీలో ఉన్న స్థలాన్ని 2022లో ఆక్రమించారన్నారు. ఈ స్థలానికి సంబంధించి గుంటూరు నగరపాలక సంస్థకు ఏపీఎస్ఐడీసీ పన్నులు కూడా చెల్లించిందని, నూతన భవన నిర్మాణానికి ప్లాన్ కూడా తీసుకున్నామన్నారు. ఆక్రమణలను నివారించడానికి రూ.3లక్షలతో ప్రహరీ నిర్మించినట్లు తెలిపారు. అయినప్పటికీ స్థలం ఆక్రమణకు గురైందన్నారు. దీనిపై గతంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సైతం ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెస్సీ, ఫార్మా డీ పరీక్షల ఫలితాల విడుదల

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఏప్రిల్, జూన్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ, ఫార్మా డీ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ బుధవారం విడుదల చేశారు. ఫార్మా డీలో 214 మంది పరీక్ష రాయగా 210 మంది, ఎమ్మెస్సీ సాయిల్ సైన్స్, అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో 10 మంది పరీక్ష రాయగా 8 మంది, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పొల్యూషన్ కంట్రోల్‌లో రాసిన 19 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్ష పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈనెల 25లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలని సీఈ తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

కలల గృహం.. కళ్లెదుటే శిథిలం

ముళ్లకంపతో కనిపించని దారి

గుంటూరు నగరంలోని పేదల సొంతింటి కల నెరవేర్చుతామని అనంతవరప్పాడు, ఏటుకూరు లేఔట్లలో 2021లో మొదలైన జగనన్న అర్బన్ కాలనీలో నిర్మించిన ఇళ్లు ముళ్ల పొదల మయంగా మారి చిట్టడవిని తలపిస్తున్నాయి. 9వేల మందికి పైగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి ఆప్షన్-3 కింద ప్రభుత్వమే ఇళ్లు కట్టించేలా కాంట్రాక్టర్‌కు ఇచ్చారు. 4500కు పైగా ఇళ్లు పూర్తి అయినా పట్టుమని పది కూడా గృహప్రవేశాలకు నోచుకోలేదు. నాడు హడావుడిగా ఇళ్లు కట్టేసి కనీస మౌలిక వసతుల కల్పన గాలికి వదిలేయడంతో జనం రావడానికి ఆసక్తి చూపడం లేదు. వసతుల కల్పన జరిగేలోగా ఇళ్లు శిథిలమైపోయేలా ఉన్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. - ఈనాడు, గుంటూరు

ఇళ్లచుట్టూ అల్లుకున్న తీగలు

21 నుంచి బంగారు కుటుంబాల అవసరాలపై ప్రాథమిక సర్వే

మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వేను ఈనెల 21వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ శంకరన్ హాలులో బుధవారం పీ4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పీ4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించే ఉద్యోగులకు శిక్షణ అనంతరం సర్వే ప్రారంభమవుతుందన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలని, వారి ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శులు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే కాకుండా, సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయాలన్నారు. ఆయా కుటుంబాల్లోని యువత నైపుణ్యాల అభివృద్ధి, జీవనోపాధి బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగ మేళాలు, కెరీర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగినట్లు నిర్ధారించడానికి 523 అంశాలను పరిగణలోకి తీసుకుంటామని, నాణ్యమైన సేవలు అందించలేని మార్గదర్శులను తొలగించాలన్నారు. పీ4 విధానంపై రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులు సమకూర్చే ప్రక్రియ వేగంగా చేయాలన్నారు. సమావేశంలో సీపీవో శేషశ్రీ, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, డీపీవో నాగసాయికుమార్, అధికారులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఏఎన్ఎంల పడిగాపులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్ఎం గ్రేడ్-3గా పనిచేస్తున్న వారు బదిలీల ఉత్తర్వుల్లో మార్పులు, చేర్పుల కోసం బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద పడిగాపులు పడ్డారు. ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కొందరు విధుల్లో చేరకుండా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. నేరుగా డీఎంహెచ్‌వో విజయలక్ష్మిని కలిసి వినతిపత్రాలు అందజేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేల కార్యాలయాల నుంచి సిఫార్సు చేయించుకుంటున్నారు. ఇప్పటికే తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహణ సక్రమంగా జరగలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ కౌన్సెలింగ్‌ను పూర్తిగా రద్దుచేయాల్సిన దుస్థితి ఏర్పడింది. రెండోసారి నిర్వహించిన కౌన్సెలింగ్‌లోనూ సీనియారిటీలో తప్పులున్నాయని, దీనివల్ల తమకు అన్యాయం జరిగిందని పలువురు ఏఎన్ఎంలు డీఎంహెచ్‌వోను కలిసి ఫిర్యాదు చేస్తున్నారు. కొందరు సిబ్బంది ఉద్దేశపూర్వకంగానే తప్పులు చేశారని వారు ఆరోపిస్తుండడం గమనార్హం.

ఆదాయం పెరగదా.. పారదర్శకత మెరుగవదా!

ఈనాడు, అమరావతి

టీ తాగినా.. ఆర్టీసీ బస్సు ఎక్కినా.. విద్యుత్తు బిల్లు చెల్లించాలన్నా.. డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నాం. ఈ విధానంలో చిల్లర సమస్య లేకపోవడంతో పాటు ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత పెరుగుతోంది. ఇన్ని సౌలభ్యాలు ఉన్నందునే అంతటా డిజిటల్ యుగం విస్తరిస్తోంది. కానీ మార్కెటింగ్‌శాఖ మాత్రం దీనికి దూరంగా ఉంది.

ఇవీ ఇబ్బందులు

★ మార్కెట్ లైసెన్సు రుసుము, నవీకరణ రుసుము, దుకాణాల అద్దెలు, మార్కెట్ సెస్ ఇలా అన్నీనగదు రూపంలోనే వసూలు చేస్తోంది. అన్ని శాఖల్లో డిజిటల్ అడుగులు పడుతుంటే ఈశాఖ పాత పోకడలనే అనుసరిస్తోంది. ★ నగదు చెల్లించే విషయంలో డిజిటల్‌గా మారడానికి వ్యాపారులు సుముఖంగా ఉన్నా అధికారులు సిద్ధంగా లేకపోవడం గమనార్హం. మార్కెటింగ్‌శాఖకు ఆదాయం సమకూర్చే ప్రధాన వ్యాపారులు అన్ని లావాదేవీలు ఆన్‌లైన్‌లో చేస్తూ మార్కెటింగ్‌శాఖకు మాత్రం నగదు చెల్లిస్తున్నారు. ఇలా చెల్లించడంలో వారికి పలు ఇబ్బందులు ఉన్నాయి. ★ చెక్‌పోస్టుల వద్ద మార్కెట్ సెస్ చెల్లించడానికి అవసరమయ్యే నగదు వాహన డ్రైవర్లకు చాలాసార్లు దొరకడం లేదు. అన్నిచోట్లా ఏటీఎంలు అందుబాటులో ఉండకపోవడంతో సెస్ చెల్లించడానికి ఆపసోపాలు పడుతున్నారు. దీంతో కొన్నిసార్లు చెక్‌పోస్టుల వద్ద వేచిచూడాల్సి వస్తోంది. ★ ఫోన్ పే, గూగుల్ పే రూపంలో మార్కెట్ సెస్ చెల్లించాలంటే అదనపు సొమ్ము అడుగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. చిన్నపాటి సాంకేతిక అంశాలను అధిగమించి డిజిటల్ దిశగా పయనించాలి.

డిజిటల్ చెల్లింపులకు దూరంగా మార్కెటింగ్‌శాఖ

పేరేచర్లలో మార్కెటింగ్ శాఖ చెక్‌పోస్టు

గతంలో అమలు చేసినా..

- గత తెదేపా ప్రభుత్వ హయాంలో మార్కెటింగ్ శాఖలోనూ డిజిటల్ చెల్లింపులకు శ్రీకారం చుట్టారు. సాఫ్ట్‌వేర్ సిద్ధం చేసుకుని అమలు చేసే సమయానికి ప్రభుత్వం మారినా ఆరు నెలల పాటు కొనసాగించారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసిన సంస్థకు సొమ్ము చెల్లించకపోవడం, కొందరు డిజిటల్ చెల్లింపుల పట్ల వ్యతిరేకంగా ఉండడంతో ఈ ప్రక్రియ ఆగిపోయింది.
- లైసెన్సు ఫీజు నుంచి మార్కెటింగ్ సెస్సు వరకు అంతా ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ఈ-పర్మిట్ విధానం అమలైతే అధికారులు ఎక్కడి నుంచైనా లావాదేవీలు తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది. ఏ చెక్‌పోస్టు నుంచి ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి? ఎంత సొమ్ము జమవుతోంది? వంటి వివరాలన్నీ ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.
- దీని వల్ల మార్కెటింగ్ శాఖకు ఆదాయం పెరగడంతో పాటు ఎక్కడా లోపాలు లేకుండా కొనసాగించవచ్చు. మార్కెటింగ్ శాఖ వసూళ్లలో పారదర్శకత పెరిగి కోతలు తగ్గి మెరుగైన ప్రదర్శన చూపే అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నవీకరణ అంశాలు సరిచూసుకోవచ్చు. మార్కెటింగ్‌శాఖ ఈ దిశగా ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉంది.
- ఈ విషయమై మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణచౌదరి మాట్లాడుతూ 'డిజిటల్ చెల్లింపుల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కొందరు వ్యాపారులు ఈ-పర్మిట్లు అమలు చేయాలని కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంద'న్నారు.

రెప్పపాటులో ప్రమాదం.. తీరని విషాదం

- టైరు పేలి అదుపు తప్పి..రెండు కార్లు ఢీ
- ఒకరి మృతి.. నలుగురికి తీవ్ర గాయాలు

తాడికొండ, న్యూస్‌టుడే: రెప్పపాటులో చోటు చేసుకున్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురు మహిళలు గాయపడ్డారు. తాడికొండ సీఐ వాసు తెలిపిన వివరాల మేరకు. . విజయవాడ యనమలకుదురు ప్రాంతానికి చెందిన తాడంకి నాగేంద్రబాబు(38), వట్టిచెరుకూరు గ్రామానికి చెందిన నవ్య, లక్ష్మీత్రివేణి, గుంటూరులోని లక్ష్మీపురానికి చెందిన యశోద కృష్ణ, సంగడిగుంటకు చెందిన రజితలు కారులో బుధవారం మధ్యాహ్నం ఓ కార్యక్రమం నిమిత్తం గుంటూరు నుంచి అమరావతి వెళ్తున్నారు. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామ శివారుకు వచ్చే సరికి అమరావతి నుంచి తుళ్లూరు మండలం పరిమి గ్రామానికి వెళ్తున్న మరో కారు టైర్ పేలడంతో అదుపు తప్పి వీరి కారును వేగంగా ఢీకొంది. ఆ ధాటికి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. డ్రైవింగ్ చేస్తున్న నాగేంద్రబాబు లోపల ఇరుక్కుపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. లోపల ఉన్న నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గుంటూరులోని రమేష్ ఆసుపత్రికి తరలించారు. కారులోనే ఇరుక్కుపోయిన మృతదేహాన్ని గ్రామస్థులు అతి కష్టం మీద బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. కాగా, ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో మరో కారులోని వారు సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

నుజ్జయిన కారులో ఇరుక్కుపోయిన నాగేంద్ర మృతదేహం

గుంటూరు మాజీ మేయర్ విచారణ

యడ్లపాడు, న్యూస్‌టుడే: గుంటూరు మాజీ మేయర్ మనోహర్ నాయుడును యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విచారించారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో మే 9న గుంటూరుకు చెందిన తన్నీరు రాజేష్, కారసాని వెంకటరత్నం (32) ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. చికిత్స పొందుతూ వెంకటరత్నం మృతి చెందాడు. వాహనం నడిపిన తన్నీరు రాజేష్‌పై అప్పట్లో కేసు నమోదైంది. ఈ ఘటనపై మృతుడి తల్లి పద్మావతి అప్పట్లో పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుమారుడి మృతిపై న్యాయం చేయాలంటూ తదుపరి ఆమె సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, డీజీపీలను ఆశ్రయించారు. తన కుమారుడు కావటి శివనాగమనోహర్‌నాయుడు వద్ద పని చేసేవాడని, అతను మృతి చెందిన తర్వాత మనోహర్‌నాయుడు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా కావటి శివనాగ మనోహర్‌నాయుడు, రాజేష్‌ను యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు బుధవారం పిలిపించి చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు విచారించారు. మృతుడితో వారికి ఉన్న సంబంధాలు, ఘటన జరిగి రోజు ఎక్కడ ఉన్నది తదితర వివరాలు సేకరించారు.

Rohini Edu Services అనే ప్రముఖ కార్పొరేట్ సంస్థ, విద్యా సంస్థ స్థాపన నిమిత్తం విజయవాడ, అమరావతి మరియు గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఒక్కే చోట కనీసం 30 ఎకరాల భూమిని కొనుగోలు చేయాలని ఆశిస్తోంది.
స్పష్టమైన హక్కు పత్రాలు మరియు సులభమైన రవాణా సౌకర్యం అవసరం.
rohini
edu services pvt. ltd.
సంప్రదించండి: 96421 17443, 83742 17748.

(c) eenadu

దుర్గగుడి సమగ్రాభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

✦✦ ఆలయంలో భక్తులు కేంద్రంగానే సౌకర్యాల కల్పన ✦✦ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో ఈవో వీకే శీనానాయక్

ఈనాడు, అమరావతి - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

'దుర్గగుడి సమగ్రాభివృద్ధికి బృహత్తర ప్రణాళికను సిద్ధం చేశాం. భక్తులకు అవసరమైన సౌకర్యాలకే పెద్దపీట వేస్తున్నాం. క్యూలైన్లు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గానగర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. వయోవృద్ధులు, దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. దశాబ్దాలుగా ఉన్న ఆక్రమణలు తొలగించి.. రహదారులను సువిశాలంగా మార్చాం. దుర్గాఘాట్‌లోనే మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాలు, దుస్తులు మార్చుకునే గదులు, క్లోక్‌రూం కూడా ఏర్పాటు చేస్తున్నాం.' అని దుర్గగుడి ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈవోతో బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. భక్తులు తమ సమస్యలను ఈవో దృష్టికి తీసుకొచ్చారు.

ఈనాడు మీతోడు

భక్తులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

? కనకదుర్గానగర్‌లో నిర్మాణ సామగ్రి, వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచుతున్నారు. ఇబ్బందులు పడుతున్నాం. - **శివకుమార్, చిట్టినగర్**

ఈవో: అభివృద్ధి పనులతో కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయిస్తాం. వేసవి తీవ్రత నేపథ్యంలో భక్తుల పాదాలకు వేడి తగలకుండా.. నీటితో రోడ్డును తడుపుతున్నాం. ఇబ్బందిలేకుండా చేస్తాం

? దసరాలో వినాయక ఆలయం నుంచి వేసే తాత్కాలిక క్యూలైన్లను శాశ్వతం చేసి ఏడాదంతా ఉంచితే బాగుంటుంది. - **వై.సూర్యప్రసాద్ (పటమట), సత్యనారాయణ (బెంజిసర్కిల్)**

ఈవో: దుర్గగుడి అభివృద్ధికి రూపొందించిన బృహత్తర ప్రణాళికలో దీనిని పొందుపర్చాం. శాశ్వత క్యూలైన్లు ఏర్పాటు చేస్తాం.

? దుర్గాఘాట్‌లో మెట్లకు పాచిపట్టడంతో భక్తులు జారి పడుతున్నారు. నీళ్లు కూడా అపరిశుభ్రంగా ఉంటున్నాయి. - **శివప్రసాద్ (విజయవాడ), ప్రసాదరావు (సత్యనారాయణపురం)**

ఈవో: దుర్గాఘాట్ రూపురేఖలు పూర్తిగా మార్చేస్తున్నాం. భక్తులకు సకల సౌకర్యాలు అక్కడే రాబోతున్నాయి. త్వరలో సమస్య తీరుతుంది.

? రూ.500 టిక్కెట్ కొనే భక్తులకు దర్శనం టిక్కెట్‌పై అమ్మవారి కనకదుర్గప్రభ పత్రిక, లడ్డూ ప్రసాదం గతంలో ఇచ్చేవారు. ప్రస్తుతం ఆపేశారు. - **శ్రీనివాసరావు, కానూరు**

ఈవో: మళ్లీ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తాను.

? చండీహోమానికి యాగశాల సామర్థ్యానికి మించి టిక్కెట్లు ఇస్తుండడంతో.. భక్తులు చాలా మంది బయటే ఉండిపోతున్నారు. కనీసం కూర్చునే స్థలం కూడా లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నాం. - **సింధూ, బెంజిసర్కిల్**

ఈవో: నూతన యాగశాలను నిర్మించాం. సామర్థ్యం మేరకే టిక్కెట్లను ఇవ్వాలని ఆదేశిస్తా. వేడుకల వేళ రద్దీకి అనుగుణంగా రెండు యాగశాలల్లో చండీహోమానికి ఏర్పాటు చేస్తాం.

? దేవస్థానంలో పాదరక్షలు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారు. - **శ్రీనివాస్, గాంధీనగర్**

ఈవో: దుర్గగుడిలో స్థలాభావం వల్ల పార్కింగ్ సమస్య వస్తోంది. మల్టీలెవెల్ కారు పార్కింగ్‌కు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. పాదరక్షలను ఉంచే కౌంటర్లు మరిన్ని పెంచుతాం.

? గిరిప్రదక్షిణ మార్గంలో సరైన సౌకర్యాలు లేవు. - **సత్యనారాయణప్రసాద్, నాలుగు స్తంభాల సెంటర్**

ఈవో: గిరిప్రదక్షిణ మార్గంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా బృహత్తర ప్రణాళికలో పొందుపరిచాం. మరుగుదొడ్లు, మంచినీరు, సరైన మార్గం ఇలా అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం.

? ఘాట్ రోడ్డు మార్గం అక్కడక్కడా బీటలు వారింది. - **శ్రీనివాసరావు, అజిత్‌సింగ్‌నగర్**

ఈవో: ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తూనే ఉన్నాం. మళ్లీ పరిశీలించి బాగు చేయిస్తాం.

? అంతరాలయ టిక్కెట్టు దేశంలోని ఏ ప్రముఖ ఆలయంలోనూ లేనంతగా రూ.500కు పెంచారు. తగ్గించండి. - **శ్రీనివాసరాజు, కృష్ణలంక**

ఈవో: ఈ విషయాన్ని ప్రభుత్వం, దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

? సెల్‌ఫోన్లు భద్రపరిచే కౌంటర్‌లో సిబ్బంది తక్కువ ఉండడంతో ఆలస్యం అవుతోంది. కొందరు దర్జాగా ఫోన్లు కొండపైకి తీసుకెళ్తున్నారు. - **జి.డి.నరసింహారావు, జి.కొండూరు**

ఈవో: సిబ్బంది సంఖ్య పెంచే ఏర్పాటు చేస్తాం. అందరూ విధిగా ఫోన్లను కౌంటర్‌లో పెట్టేలా చర్యలు తీసుకుంటాం. నిఘా పెడతాం.

? ఆలయ పరిసరాల్లో యాచకులు, హిజ్రాల సమస్య ఎక్కువగా ఉంది. - **జయరామ్, విజయవాడ**

ఈవో: ఇప్పటికే చాలావరకూ అదుపు చేశాం. సమస్య పరిష్కారానికి మరింత దృష్టి సారిస్తాం.

వాటా పేరుతో ద్వారంపూడి అనుచరుడి మోసం

'ప్రజాదర్బార్'లో మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు

సమస్యలు వింటున్న మంత్రి లోకేశ్

తాడేపల్లి, న్యూస్‌టుడే: వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైకాపా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరుడు భాస్కర్‌రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు ప్రజా దర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వైకాపా హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేశారని, చంపుతామని బెదిరిస్తున్నట్లు విష్ణు ఆవేదన వ్యక్తం చేయగా.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం మంత్రి లోకేశ్ 67వ ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఆయన్ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ★ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాల కారణంగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం సేకరించిన భూములకు పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని మల్లవల్లి గ్రామానికి చెందిన వెంకట్రావు, శ్రీకాకుళం జిల్లా మజ్జిగూడెం ఎత్తిపోతల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు నిధులు మంజూరు చేయాలని హిర మండలానికి చెందిన గోళ్ల సింహాచలం, తిరుపతి నుంచి తిరుమలకు పూలను తీసుకెళ్లి [illegible] టోల్ పర్మిషన్ ఇవ్వాలని బాలాజీ ఫ్లవర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విన్నవించారు. ★ [illegible] కుమారుడు [illegible] శస్త్రచికిత్స [illegible] సాయం అందించాలని [illegible] వైద్యారోగ్య [illegible] కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమని విమల్‌రాజు, డీఆర్‌డీఏ, వెలుగు, చంద్రన్న బీమా, కాల్‌సెంటర్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వాలని, ఏపీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం వేతనాలు నిలిపివేసిందని ఏపీ సోషల్ సెక్యూరిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, తమకు హెచ్‌ఓ పాలసీ లేదు కనీసం టైం స్కేల్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు అర్జీలు అందించారు. వినతులన్నింటినీ పరిశీలించి సమస్యల పరిష్కారానికి మంత్రి భరోసా ఇచ్చారు.

శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలకు త్వరలో శాశ్వత ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్లు మంజూరుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ శంకరన్ హాలులో బుధవారం మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ సూచించిన మేరకు మంగళగిరి నియోజకవర్గంలో దేవాదాయ, ఆర్‌అండ్‌బీ, జడ్పీ, మున్సిపల్, రైల్వేశాఖల అధికారులు సమన్వయంతో ఆగస్టు నాటికి శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పేదలకు టిడ్కో గృహ సముదాయాల నిర్మాణం కోసం స్థలం సేకరణ చేయాలని, ప్రస్తుతం ఉన్న టిడ్కో గృహ సముదాయం వద్ద ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని ఎంటీఎంసీ అధికారులకు సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో సమీకృత ఆధునిక [illegible] త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మధ్యవర్తిత్వంపై ప్రజల్లో చైతన్యం

ప్రదర్శనలో జిల్లా జడ్జి సాయి కల్యాణచక్రవర్తి, న్యాయమూర్తులు, న్యాయవాదులు

గుంటూరులీగల్, న్యూస్‌టుడే: ప్రజలకు మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించేందుకు న్యాయసేవాధికార సంస్థ చర్యలు చేపట్టింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో నగరంలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రదర్శన నిర్వహించారు. బుధవారం ఉదయం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయం వద్ద నుంచి జిల్లా కోర్టు వరకు నినాదాలు చేస్తూ కుటుంబ న్యాయమూర్తులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేశారు. వారం పాటు మధ్యవర్తిత్వంపై ప్రజలకు వివిధ మార్గాల ద్వారా చట్టాల గురించి వివరించి కేసులు రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే లభించే ఉపయోగాలను తెలియజేస్తున్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కుటుంబ సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కల్యాణ చక్రవర్తి తెలిపారు. సామాన్య ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జియాఉద్దీన్, అదనపు జిల్లా జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యంగలశెట్టి శివ సూర్యనారాయణ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజధాని పనుల్లో స్థానికులకు ఉపాధి కల్పించండి

సమావేశంలో సీఆర్డీఏ అధికారులు, స్థానికులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి నిర్మాణ సమయంలో [illegible] పర్యావరణ, సామాజిక, భద్రత చర్యలపై బుధవారం స్థానికులకు సీఆర్డీఏ అవగాహన, శిక్షణ సమావేశాలు నిర్వహించింది. శాఖమూరు, మల్కాపురం, వెంకటపాలెం, రాయపూడి గ్రామాల్లో ఆయా గుత్తేదారు సంస్థల ప్రతినిధులు, సీఆర్డీఏ సామాజిక, పర్యావరణ, భద్రతా విభాగాల అధికారులు సమావేశాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల పరిధిలో రాజధాని పనుల కారణంగా ఏ విధమైన అసౌకర్యం కలిగినా సీఆర్డీఏ ఫెసిలిటేటర్స్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మహిళల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను వివరించారు. స్థానికుల నుంచి సలహాలు, సూచనలు, సమస్యలను స్వీకరించారు. పలువురు స్థానికులు మాట్లాడుతూ రాజధాని నిర్మాణ సమయంలో సీడ్ యాక్సెస్ రహదారిపై వాహనాల అతివేగాన్ని నియంత్రించాలని, [illegible] రాజధాని పనుల్లో స్థానికులకు పని కల్పించాలని, ఇందుకు తగ్గ నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, ఉపాధి కల్పనకు కార్యాలయం ఏర్పాటు చేయాలని, రహదారులపై దుమ్ము రాకుండా ట్యాంకర్లతో నీరు చల్లించాలని అధికారులను కోరారు. జెండర్ కమిటీ అధికారి రవీంద్ర, పర్యావరణ అధికారి రాఘవేంద్ర, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిష్కరించండి: యూటీఎఫ్

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పక్కన హనుమంతరావు, కళాధర్ తదితరులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: బదిలీల్లో భాగంగా నూతన స్థానాల్లో చేరి 45 రోజులు పూర్తయినా కొంత మంది ఉపాధ్యాయులకు ఇప్పటికీ జీతాలు చెల్లించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బ్రాడీపేట యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. [illegible] అనుమతి తీసుకోకుండా జీతాలు చెల్లించకపోవడంపై ఉపాధ్యాయులు [illegible] కోరారు. [illegible] 2023 బదిలీల్లో ఇలాగే ఉపాధ్యాయుల జీతాలు నెలల తరబడి ఆగిపోయిన పరిస్థితి చూశామన్నారు. ఆలాంటి పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెలలోనే సప్లిమెంట్ బిల్లు సాధారణ జీతాల బిల్లులతో పాటు చేసేలా అనుమతి తీసుకోవాలని [illegible] డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి [illegible] జిల్లా ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్, ఎ.కళాధర్ మాట్లాడుతూ [illegible] జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎండీ.దౌలా, జిల్లా కార్యదర్శులు సీహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, ఎండీ షకీలాబేగం, ఆంజనేయులు, కేదార్‌నాథ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సర్వే ధ్రువపత్రంతో మోసం

పెదకాకాని, న్యూస్‌టుడే: నకిలీ సర్వే ధ్రువపత్రంతో మోసం చేసిన దంపతులపై బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణస్వామి తెలిపారు. పెదకాకాని వెంగళ్రావునగర్‌లో కూరాకుల సత్యనారాయణ, అనూష దంపతులు నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ ఇంటిని రూ.33 లక్షలకు విక్రయించేందుకు సిద్ధపడ్డారు. 2023లో బంధువైన కూరాకుల వాసుదేవ్ నుంచి రూ.15 లక్షలు తీసుకొని అగ్రిమెంటు చేశారు. వాసుదేవ్ రుణం తీసుకునేందుకు ఇంటి పత్రాలతో బ్యాంకును సంప్రదించారు. వారు ఇంటి స్థలానికి చెందిన సర్వే ధ్రువపత్రం అడగ్గా.. సత్యనారాయణ వాసుదేవ్‌కు వాట్సాప్ ద్వారా పంపారు. దాన్ని బ్యాంకుకు సమర్పించారు. పెదకాకాని తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రానికి సంబంధించిన విచారణ చేసినప్పుడు నకిలీదని తహసీల్దార్ పి.కృష్ణకాంత్ అధికారికంగా తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తెదేపాతోనే మైనార్టీల సంక్షేమం

స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి ఎండీ ఫరూఖ్, ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: మైనార్టీలకు సంక్షేమ పథకాలు తెదేపా ఆవిర్భావం నుంచే అమలవుతున్నాయని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూఖ్ అన్నారు. చేబ్రోలు కొత్తపేట, నడింపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మైనార్టీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేబ్రోలులో రూ.1.2 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ జనాభా పెరిగిన దృష్ట్యా కొమ్మమూరు కెనాల్ నుంచి పాత చెరువుకు పైపులతో అనుసంధానం చేసి నీటిని మైక్రో ఫిల్టర్ ద్వారా శుద్ధి చేసి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీవో ఊహారాణి, మాజీ ఎంపీపీ ఖాదర్ బాషా, తెదేపా మండల అధ్యక్షుడు రామరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మెల్ మాత ఉత్సవాలు

బాలయేసు, మరియ తల్లి స్వరూపం

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం కార్మెల్ మాత ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. బాలయేసు కథెడ్రల్ దేవాలయం విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు భక్తులు పోటెత్తారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి విశ్వాసులు తరలివచ్చారు. మాతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్మెల్ కొండపై ఉదయం, మధ్యాహ్నం దివ్యబలిపూజ, సాయంత్రం తేరు ఉత్సవం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ విశ్రాంతి పీఠాధిపతులు గోవిందురాజు మాట్లాడుతూ కార్మెల్ మాత ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెన్రీక్రిస్టినా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలకు తరలివచ్చిన విశ్వాసులు

చరవాణిలో వీడియో రికార్డు చేస్తూ భర్త బలవన్మరణం

చావుకు భార్యే కారణమంటూ ఆవేదన

బ్రహ్మయ్య

తాడేపల్లి, న్యూస్‌టుడే: వివాహమై ఏడాది గడవలేదు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ భర్త బుధవారం సెల్ ఫోన్లో వీడియో రికార్డు పెట్టి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన బ్రహ్మయ్య (29) సీసీ కెమెరా టెక్నీషియన్‌గా పనిచేస్తుంటారు. ఆయనకు 11 నెలల కిందట మంగళగిరికి చెందిన కౌసల్యతో వివాహమైంది. ఇద్దరూ అద్దె ఇంట్లో కాపురం ఉంటున్నారు. కొద్ది రోజులుగా వీరి మధ్య తీవ్ర మనస్పర్థలు రావడంతో ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు సర్దిచెప్పారు. దీంతో ఇద్దరూ కలిసి ఉంటున్నారు. ఆషాఢ మాసం సందర్భంగా కౌసల్య పుట్టింటికి వెళ్లింది. తాడేపల్లి పరిధిలోని నులకపేటలో ఉంటున్న తల్లి ప్రమీళ ఈ నెల 15వ తేదీ బ్రహ్మయ్యకు ఫోన్ చేయగా తీయలేదు. దీంతో బుధవారం ఉదయం ఆమె ఉండవల్లి వచ్చి చూడగా గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని బ్రహ్మయ్య విగత జీవిగా కనిపించారు. వీడియోలో తన చావుకు కారణం భార్యే అంటూ అతడు చెప్పిన మాటలు రికార్డు అయ్యాయి. ఈ మేరకు తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఖాజావలి తెలిపారు.

రూ.1.19 కోట్ల విలువైన పురుగుమందుల విక్రయాలు నిలిపివేత

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయశాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్తంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో చేపట్టిన తనిఖీలు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో భాగంగా బుధవారం 17 పురుగుమందుల దుకాణాల్లో రూ.1.19 కోట్ల విలువైన 13,121 లీటర్ల పురుగు మందులు, రూ.42.93 లక్షల విలువైన 8.03 టన్నుల ఎరువులను, రూ.3.31 లక్షల విలువైన 77 మెట్రిక్ టన్నుల విత్తనాల అమ్మకాలను సరైన పత్రాలు చూపని కారణంగా నిలిపేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. తనిఖీల్లో ఏడీఏలు పి.మురళీకృష్ణ, ఎం.సునీల్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కె.వెంకటేశ్వర్లు, సిహెచ్ రవిబాబు, ఏవోలు సునీల్‌కుమార్, బి.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	55,232
అమ్మకాలు:	53,535
నిల్వ:	9,175

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	9,500-13,000
నంబర్ 5	10,000-13,300
341	10,000-13,400
సూపర్ 10	10,000-13,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,800
బాడిగ	10,000-12,300
దేవనూరు డీలక్స్	10,000-12,400
ఆర్మూర్	9,600-10,800

ఏసీ కామన్ వెరైటీ

334	9,500-12,600
నంబర్ 5	10,000-13,500
341	10,000-13,500
4884	10,000-12,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,600
బాడిగ	10,000-12,600
తాలు	4,800-7,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

పంటకొని వ్యాపారి పరార్

తమకు రూ.14.10 లక్షలు చెల్లించాలని రైతుల ఆవేదన

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రైతుల ఆరుగాలం శ్రమను ఓ వ్యాపారి దోచుకున్నాడు. మొక్కజొన్న, జొన్న కొని డబ్బులు ఇవ్వకుండా ఊరు విడిచి వెళ్లిపోయాడు. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం ఈమనిలో ధాన్యం, మొక్కజొన్న, జొన్న కొనుగోలు చేసే వ్యాపారి లక్ష్మణకుమార్ (ఎల్‌కే) ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పంటను కొనుగోలు చేశాడు. చాలా మందికి అతను నగదు ఇవ్వాల్సి ఉంది. వారిలో కొందరు బుధవారం రాత్రి దుగ్గిరాల వచ్చారు. శ్రీలత అనే రైతు జొన్నలు అమ్మారు. ఆమెకు రూ. 8 లక్షలు ఇవ్వాలి. ఈనెల 6న అంబటి శేషకుమారి జొన్నలు వేశారు. ఆమెకు రూ.3.30 లక్షలు చెల్లించాల్సి ఉంది. దుగ్గిరాలకు చెందిన దేశబోయిన సాంబశివరావుకు రూ. లక్ష, అర్జునరావుకు రూ. 3 లక్షలు ఇవ్వాలి. మరి కొందరు రైతులు కూడా పోలీసుల్ని ఆశ్రయిస్తున్నారు. సదరు వ్యాపారి గతంలోనూ ఇదే విధంగా చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు లక్ష్మణకుమార్, అతని వదిన మద్దే మల్లేశ్వరి, సహాయకుడు రామ్మోహన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటరవి తెలిపారు. ప్రస్తుతం వచ్చిన ఫిర్యాదు మేరకు రూ.14.10 లక్షలు రైతులకు ఆ వ్యాపారి చెల్లించాల్సి ఉందని చెప్పారు.

మైనారిటీ బాలుర కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(మైనారిటీ బాలుర కళాశాల)లో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో విద్యార్థులు చేరవచ్చని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం బైపీసీ 20, సీఈసీ 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన వారు నందివెలుగురోడ్డులోని కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జులై 31వ తేదీ వరకు చేరేందుకు అవకాశం ఉందని వెల్లడించారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

మెగా ★ అవకాడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

JOBS

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

శ్రీ సాయి EM స్కూల్ నాదెండ్ల నందు 5th (to) 10th వరకు మాథ్స్ చెప్పుటకు టీచర్స్ కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలం వారు మాత్రమే. ✆: 95059 77315.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్స్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ✆ 81065 22261, 08644 228103 (9am to 9pm).

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Raza Hindustan Nidhi Bank నందు తెనాలి, బాపట్లలో పనిచేయుటకు స్టాఫ్, సేల్స్ ఆఫీసర్స్ (M/F) కావలెను. Q: 10th పైన, ఇంటర్వ్యూ: 17,18. ✆ : 79898 91695.

ప్రముఖ విద్యాసంస్థకు టెలికాలర్స్ (Female), PRO లు కావలెను. Time: 9 to 6. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ఆకర్షణీయమైన జీతం కలదు. 99661 34446.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

గుంటూరు తూర్పు

స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీ అవార్డు స్వీకరణకు అనుమతి

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్‌లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీ అవార్డుకు ఎంపికైన సందర్భంగా గురువారం దిల్లీలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు పురస్కారం స్వీకరించనున్నారు. అవార్డు స్వీకరణకు నగరపాలక సంస్థ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ నుంచి అనుమతి ఇస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

పీఎఫ్ చెక్కులు కౌన్సిల్ హాల్‌లో అందజేయండి

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: జీఎంసీ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు, వారికి పీఎఫ్ చెక్కులు అందజేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోటా మాల్యాద్రి కోరారు. ఈవిషయమై బుధవారం డీసీ వెంకటకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత వారికి పీఎఫ్ చెక్కులను కౌన్సిల్ హాల్‌లో అందించే ఆనవాయితీని కొనసాగించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

★ శివనాగరాజు కాలనీ మురుగుకాల్వల్లో పూడిక చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికులు రవికుమార్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో కాల్వల్లో పూడికలు తీయించారు.

★ గాంధీనగర్ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికులు శ్యాం 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. - న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ(గుంటూరు)

స్పందనకు వందనం

పేదల అభ్యున్నతే ధ్యేయం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు పాటు పడుతున్నారని తెదేపా నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. 8వ డివిజన్ పరిధిలోని పొత్తూరువారితోటలో బుధవారం డోర్ టు డోర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శ్రీను నాయక్, ఐలా శ్రీను, జ్యోతుల జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అరకొరగా సిబ్బంది.. ఎన్నాళ్లీ ఇబ్బంది

అభివృద్ధి పనుల్లో జాప్యం

న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ (గుంటూరు)

నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలంటే పట్టణ ప్రణాళిక విభాగం నుంచి చేయాల్సిన పని ఎంతో ఉంటుంది. రహదారి అభివృద్ధి ప్రణాళిక(ఆర్‌డీపీ) సిద్ధం చేసి మార్కింగ్ ప్రకారం ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. స్థలం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాక ఇంజినీరింగ్ విభాగానికి అప్పగిస్తే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. నగరంలో ప్రణాళిక విభాగం నిబంధనల మేరకు మాత్రమే బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు, కట్టడాలు జరగాల్సి ఉంటుంది. వ్యాపార ప్రకటనల బోర్డులు, హోర్డింగ్‌లు అనుమతించిన చోట్ల నిబంధనలు అనుసరించి వేయాలి. దీంతో పాటు నగరం చుట్టుపక్కల ప్రాంతాల భూముల్లో రియల్ ఎస్టేట్‌కు సంబంధించి క్రయవిక్రయాలు జరగాలంటే సంబంధిత లేఔట్లు, వెంచర్లు తప్పకుండా ప్రణాళిక విభాగం అనుమతులు పొందాల్సి ఉంది. వీటన్నింటిని పర్యవేక్షించాల్సింది పట్టణ ప్రణాళిక విభాగం అధికారులే. ప్రస్తుతం పట్టణ ప్రణాళిక విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. అభివృద్ధి పనులు అనుకున్న సమయానికి పూర్తికాక నత్తనడకన సాగుతున్నాయి. తూర్పు, పశ్చిమ, విలీన గ్రామాల్లో ప్రణాళిక విభాగం నిబంధనల ఉల్లంఘనలు పెద్దఎత్తున జరుగుతున్నా చాలా చోట్ల ఇన్‌ఛార్జులే ఉండడం వల్ల పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. కొన్నిచోట్ల ఇదే సిబ్బందికి వరంగా మారుతోంది. పలువురు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

	పోస్టులు	ఉన్నది
సిటీ ప్లానర్	1	1
డిప్యూటి సిటీప్లానర్	2	1
అసిస్టెంట్ సిటీప్లానర్	4	2
టీపీవో/ టీపీఎస్	9	3
బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు	12	12

ఆశించిన స్థాయిలో సాగని పనులు..

జీఎంసీ పరిధిలో శంకర్‌విలాస్ ఆర్వోబీతో పాటు ఏటీ.అగ్రహారం ప్రధాన రహదారి, డొంక రోడ్డు.. శారదాకాలనీ రోడ్డు, సంజీవయ్యనగర్ రహదారి, ఇన్నర్‌రింగురోడ్డు మూడో దశ పనులు ఇలా అనేక రహదార్లలో ఆర్‌డీపీలు తయారు చేయాల్సి ఉంది. ప్రస్తుతం నగరంలో 16 రహదార్లలో పట్టణ ప్రణాళిక విభాగం ఆర్‌డీపీ తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వీటిలో సిబ్బంది కొరతతో తొమ్మిది రహదార్లలో మాత్రమే ప్రస్తుతం పనులు సాగుతున్నాయి. నిర్దేశిత మాస్టర్ ప్లాన్ ప్రకారం మార్కింగ్ ఇచ్చి ఆక్రమణలు తొలగింపులు పూర్తయితేనే అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉంటుంది. సిబ్బంది లేమితో ప్రణాళిక విభాగం ఆర్‌డీపీ పనులు జాప్యం జరుగుతుండటంతో ఇబ్బందులు వస్తున్నాయి. రోడ్ల నిర్మాణాల సమయంలో స్థలాలు, నిర్మాణాలు కోల్పోతున్న వారి గుర్తింపు, వారికి పరిహారాలు, టీడీఆర్ బాండ్ల జారీ వ్యవహారాలు చేయడం కష్టతరంగా మారతోంది. ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగవంతం అయినందున విభాగంలో మంజూరైన పోస్టులన్నింటిలో సిబ్బంది ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే పట్టణ ప్రణాళిక విభాగం నుంచి రాష్ట్ర టౌన్‌అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులకు లేఖలు రాశారు. అవసరమైన సిబ్బందిని వెంటనే నియమిస్తే పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుంటుంది.

న్యాయస్థానాన్ని ఆశ్రయించిన దుకాణదారులు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: 25 ఏళ్ల గడువు పూర్తయిన కొల్లి శారద మార్కెట్‌లో దుకాణదారులను వెంటనే ఖాళీ చేయాలని జీఎంసీ నోటీసులు జారీ చేసింది. దీంతో మరో సారి వారు న్యాయస్థానానికి వెళ్లారు. దీంతో మళ్లీ దుకాణాలను ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులకు అవకాశం లేకుండా పోయింది. కోర్టు కేసు అనంతరం మాత్రమే జీఎంసీ చర్యలు తీసుకునే వీలు ఉంటుంది. గతేడాదే మార్కెట్‌లో దుకాణాల నిర్వహణకు గడువు పూర్తికాగా జీఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో వ్యవహరించారు. రెవెన్యూ విభాగంలో కొందరు కీలక సిబ్బంది దుకాణదారులతో కుమ్మక్కు కావడం వల్లే ఆక్షన్‌లో జాప్యం జరుగుతోందని జీఎంసీకి గుడ్‌విల్ రూపంలో రావాల్సిన రూ.కోట్ల ఆదాయానికి గండి పడే పరిస్థితి నెలకొంది.

పెండింగ్ చలానాలు చెల్లించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు పెండింగ్ చలానాల్ని చెల్లించాలని తూర్పు ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ సూచించారు. బుధవారం బస్టాండ్ సెంటర్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలానాలు ఉన్న 40 ఆటోల నుంచి రూ.40వేలు వసూలు చేశారు. ట్రాఫిక్ ఎస్సై రవీంద్రబాబు, ఆరెస్సై పెద్దిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సిప్లెక్స్ చికిత్సతో రోగికి స్వాంతన

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఎలుకల మందు తిని ప్రాణాపాయస్థితిలో వచ్చిన ఓ యువతి(25)కి సెంట్రిఫ్యుగల్ ప్లాస్మా ఎక్సేంజ్(సిప్లెక్స్) అనే ప్రత్యేకమైన చికిత్సతో స్వాంతన చేకూర్చినట్లు గుంటూరు కిమ్స్-శిఖర ఆసుపత్రి సంచాలకులు, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ విష్ణుప్రసాద్ బుధవారం తెలిపారు. ఆమె కాలేయం బాగా దెబ్బతిని, బిలిరుబిన్, ఐఎన్ఆర్ బాగా పెరిగి, లివర్ ఎంజైమ్‌లు ఎక్కువగా ఉన్నట్లు కనిపించిందన్నారు. ఔషధాలు, సపోర్టివ్ కేర్‌తో పాటు తీవ్రత తగ్గకపోగా ప్రాణాలు ముప్పు వాటిల్లే పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ దశలో కాలేయ మార్పిడి చెయ్యడం మంచిదని వైద్యులు సూచిస్తారన్నారు. దీనికి దాతలు అవసరమన్నారు. దీంతో ఆమె ప్రాణాలు కాపాడేందుకు ఆసుపత్రిలో వివిధ విభాగాల నిపుణులైన వైద్యుల బృందం చర్చించుకుని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సిప్లెక్స్ చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విధానంలో రక్తంలోని విషతుల్యాలను ప్రత్యేకమైన రక్తశుద్ధి విధానంతో తొలగించామన్నారు. దీంతో ఆమె కోలుకుంటున్నారు. ఈ చికిత్సలో తనతోపాటు గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు ప్రతాప్‌కుమార్, ప్రసన్నకుమార్, రేడియాలజిస్టులు వివేక్, వినూత్ తదితరులు పాల్గొన్నారని వివరించారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత అని జీఆర్పీ ఎస్పై శ్రీనివాస్, ఆర్పీఎఫ్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. బుధవారం రైల్వేస్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఫ్లెక్సీలు, గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయకర్త కోలా సమీర్‌కుమార్ మాట్లాడుతూ.. జులై 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వే, పోలీస్, జీఆర్పీ, చైల్డ్ లైన్, క్రాఫ్, బాలల సంక్షేమ విభాగం, బాలల సంక్షేమ సమితి సహకారంతో ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణా జరిగినప్పుడు ఉచిత సహాయ నంబర్ 1098కు, 18001027222కు తెలియజేయాలని కోరారు.

ఫ్లెక్సీలు, గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎస్సైలు శ్రీనివాస్, అనిత, క్రాఫ్ సమన్వయకర్త కోలా సమీర్ సిబ్బంది

కార్మికుల వంటా వార్పు కార్యక్రమం

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్య పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గుంటూరు వాటర్ వర్క్స్ వద్ద కార్మికుల సమ్మె నాలుగో రోజు కొనసాగింది. కార్మికులు వంటా వార్పు కార్యక్రమంతో వినూత్న నిరసన తెలిపారు. బుధవారం వివిధ ప్రజా సంఘాల నాయకులు అక్కడకు చేరుకొని మాట్లాడారు. కార్మికులు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని, వారి శ్రమకు తగ్గ ఫలితం అన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులకు తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి అరుణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు సాంబశివరావు, రాము, సలీం, ఫణీంద్ర, హుస్సేన్, బాబు, ఆది పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు సోమవారివీధికి చెందిన **నూకతోటి రెస్సంత్ సాగర్** (12) కనిపించడం లేదని పాతగుంటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రెస్సంత్ సాగర్ పాతగుంటూరులోని సిటీ పబ్లిక్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 15న హోంవర్క్ సరిగా చేయడం లేదని రెస్సంత్‌ను కుటుంబ సభ్యులు మందలించారు. 16న తల్లిదండ్రులు లేరని ఆతను స్కేటింగ్‌కు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పాతగుంటూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రహదారిపై అడ్డంగా నిలిపితే.. రాకపోకలు ఎలా?

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట పోలీసుస్టేషన్ పక్కన రహదారిపై వాహనాలు అడ్డంగా పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. పోలీసులు, పోలీసుస్టేషన్‌కు వచ్చే వారి వాహనాలతో పాటు వివిధ కేసుల్లో పట్టుకున్న వాహనాలను ఈ రహదారిపైనే నిలుపుతున్నారు. దీంతో రోడ్డుకు రెండు వైపులా వాహనాలతో నిండిపోయింది. కొత్తపేట, నాజ్‌సెంటర్, డొంకరోడ్డు, బస్టాండ్, జీజీహెచ్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలకు వెళ్లేవారు ఇటువైపు ప్రయాణిస్తుంటారు. రహదారిపై అడ్డంగా వాహనాలు నిలపడంతో సమస్యగా మారిందని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీటిలో ఎక్కువగా పోలీసుల వాహనాలు, కేసుల్లో పట్టుకువచ్చిన బండ్లు ఉండడంతో ఎవరినీ అడగలేక లోలోన అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి రహదారిపై పూర్తిగా అడ్డంగా వాహనాలు నిలపడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే ముందుకు కదలలేని పరిస్థితులు ఉంటున్నాయి. నెలలు, సంవత్సరాలుగా ఇదే సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

రెండు వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందులు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 30, వంగ 28, బెండ 23, పచ్చిమిర్చి 68, కాకర 29, క్యారెట్ 45, క్యాబేజీ 23, బీర 25, దొండ 29, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 42, దోస 19, పొట్ల 24, చామదుంప 28, మునగ 7, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 38, కీర 48, క్యాప్సికం 73, అల్లం 58, ఫ్రెంచి బీన్స్ 84, సొర 12, అరటి 7. -న్యూస్‌టుడే, పట్నంబజారు

ప్రత్యేక వైద్యుల పోస్టులు భర్తీ చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనా సుపత్రి (జీజీహెచ్)లో పలు విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి అన్నారు. జీజీహెచ్‌లోని పలు విభాగాల్లో వైద్యులు లేకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లలేని పేద, మధ్యతరగతి వర్గాలు నిస్సహాయతకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టులు భర్తీ చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సుందరాచారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ వైద్యులు ఎస్ఎస్‌వీ రమణకు వినతిపత్రం అందించారు. నాయకులు శివాజీ, అరుణ్‌కుమార్, విటల్‌రెడ్డి, జగన్నాథం, వెంటరత్నం, మస్తాన్ వలి, వైద్యులు శ్రీధర్ పాల్గొన్నారు.



వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సుందరాచారికి వినతిపత్రం ఇస్తున్న సీపీఐ, ఏఐకేఎస్ నాయకులు

17వ డివిజన్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: 17వ డివిజన్‌లో చాకలిగుంట కీర్తి కాటా వద్ద తెదేపా కార్యాలయాన్ని ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ప్రభుత్వ సేవలు మరింత వేగంగా పారదర్శకంగా అందించేలా చూడాలన్నారు.

చిందే మురుగు.. స్పందిస్తే కనుమరుగు

కొత్తపేట చిన ఆంజనేయస్వామి ఆలయ రహదారిలో మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి పొర్లడంతో ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వారం రోజులుగా మురుగు నీరు ఇళ్ల ముందు ప్రవహించడంతో దుర్గంధం భరించలేకున్నామని, దోమల బెడద అధికంగా ఉందని వాపోతున్నారు. వాహనాల రాకపోకల సమయంలో ఆ మురుగు నీరు చిందుతోందని, అధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - నెహ్రూనగర్, న్యూస్‌టుడే

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా సీఎం చంద్రబాబు శాఖమూరులో 6.8 ఎకరాల్లో పొట్టి శ్రీరాములు స్మృతివనం, 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు సీఆర్‌డీఏకి అనుమతులు ఇవ్వడంపై బుధవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నాజ్‌సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కొనకళ్ల సత్యం, ఎ.శ్రీను, గజ్వేల్ అంకారావు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

నాజ్‌సెంటర్: పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నసీర్

మాట నిలబెట్టుకుంటున్నాం: ఎమ్మెల్యే

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాటా నిలబెట్టుకుంటున్నామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం 17వ డివిజన్‌లోని చాకలిగుంట ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గతంలో ఇక్కడ కనీస సౌకర్యాలు ఉండేవికాదని, విద్యుత్తు, మంచినీటి అవసరాలకు ప్రజలు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తాగునీరు, విద్యుత్తు, రహదార్లు వంటి సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో ప్రజలకు చేరువయ్యామని వివరించారు. రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు.

రూ.16.25 లక్షల అపరాధ రుసుం

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడే వారితోపాటు అదనపు లోడ్ వినియోగిస్తున్నవారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా ఒకేసారి 51 బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గుంటూరులోని డి. 12 సెక్షన్ పరిధిలో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 337 మందికి నోటీసులు జారీ చేసి రూ.16.25 లక్షల అపరాధ రుసుం వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అక్రమంగా విద్యుత్తును వాడుకుంటున్న నలుగురిని గుర్తించామన్నారు. విద్యుత్తు చౌర్యం సామాజిక నేరం అని అందరూ తెలుసుకోవాలన్నారు. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వరరావు, ఈఈ శ్రీనివాసబాబు, డిప్యూటీ ఈఈలు రవికుమార్, మల్లికార్జునప్రసాద్, రాజమోహనరావు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడే వారి వివరాలను 94408 12263, 94408 12360, 94408 12361 నంబర్లకు ఫోన్ చేసి తెలపాల్సిందిగా కోరారు.

స్మార్టు మీటర్ల అమలు నిలిపివేయండి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, నేతాజీ, రాధాకృష్ణమూర్తి, అరుణ్‌కుమార్, లక్ష్మణరావు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: స్మార్టు మీటర్ల అమలు తక్షణం నిలిపివేయాలని, ఇప్పటికే బిగించిన మీటర్లు తొలగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు ఛార్జీల పెంపు వెనక్కి తీసుకోవాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నేతాజీ మాట్లాడుతూ 2024-25లో అదనంగా వసూలు చేసిన రూ.2787 కోట్లు ప్రజలకు తిరిగి చెల్లించాలన్నారు. సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీతో జరిగిన ఒప్పందం రద్దు చేసుకోవాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలన్నారు. నాయకులు కోటేశ్వరరావు, హనుమంతురావు, మాల్యాద్రి, అరుణ్‌కుమార్, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, రంగారెడ్డి, శివాజీ, రామారావు, ఈశ్వరరావు, జగన్నాథం, చైతన్య, యశ్వంత్, బన్నీ, కె.అజయ్‌కుమార్, అరుణ, చిష్టి, సలీం, చిన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఆర్ డీఎస్పీ ఏడుకొండలరెడ్డి

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యా సంస్థల్లో శాంతియుత వాతావరణంలో విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలని ఏఆర్ డీఎస్పీ డి.ఏడుకొండలరెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సంగడిగుంటలోని చలమయ్య కళాశాలలో ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల ఆత్మవిశ్వాసం దెబ్బతినడమే కాకుండా వారిపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒకరి పట్ల ఒకరు స్నేహపూర్వకంగా బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడే వారి గురించి 112కు సమాచారం అందించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుభద్ర, లెక్చరర్ ఏ.వి.శర్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ల సాయంతో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తాం

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగర ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యను బుధవారం ట్రాఫిక్ పోలీసులు డ్రోన్ల సాయంతో క్రమబద్ధీకరించారు. బస్టాండు సెంటర్, 60 అడుగుల రోడ్డు, కోడిగుడ్డు సత్రం సెంటర్, ఎత్తురోడ్డు సెంటర్, మార్కెట్ సెంటర్, ఏలూరుబజారు, పట్నంబజారు ప్రాంతాల్లో ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ స్వయంగా పర్యవేక్షించారు. ప్రతి సోమ, శనివారాల్లో నగరంలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో ట్రాఫిక్‌ను డ్రోన్ల సాయంతో పరిశీలించి క్రమబద్ధీకరిస్తామన్నారు. నిత్యం మొబైల్ వెహికల్స్‌పై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులు బస్టాండు సెంటర్, రైల్వేస్టేషన్, ఏటుకూరురోడ్డు, పూలమార్కెట్ సెంటర్ ప్రాంతాల్లో రోడ్డుపై ఉన్న ఆక్రమణల్ని తొలగిస్తారన్నారు. పట్నంబజారు వంటి రద్దీ ప్రదేశాల్లో తోపుడుబండ్ల వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్‌కు అవరోధం కలిగించరాదని ఆయన సూచించారు.

డ్రోన్‌తో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్

ORDER 21 RULE 22 NOTICE
IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
E.P.No:150/2017 In O. S.No:1475/1998
BETWEEN :
The Deity of Sri Mohana Ranganayaka Swamy Temple Arundelpet, Guntur, Rep. by its Executive Officer Having his/her office at Guntur. ...D.Hr
And
Udumula Ramanamma & 3 others. ...J.Drs
To,
J.D.R. No-1: Udumula Ramanamma, W/o. Peddi Reddy,
J.D.R. No-2: Konda Ramana Reddy, S/o. Venkateswara Reddy,
J.D.R. No-3: Konda Mohana Reddy, S/o. Venkateswara Reddy, All are R/o.D.No. 59-4-671, 2nd Lane, Tamma Reddy Nagar, Old Guntur, Guntur-522 001.
ఈ నెంబరు ఇ.పి.దాఖల షెడ్యూల్ ఆస్తిని డెలివర్ నిమిత్తం ఇ.పి దాఖలుచేయుటలో 2సం॥లు ఆలస్యము అయిఉన్నందున రూల్-22 నోటీసులు నిమిత్తము జె.డి.ఆర్స్ 1 to 3లు అయినమీకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు పంపిననూ నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తపత్రిక ద్వారా తెలియ జేయమని **ది.12-08-2025**కి వాయిదా అయివున్నది. ఆరోజున **ఉ.గం. 10-30ని.**లకు కోర్టు ఎదుట హాజరుఅయి స్వయముగా గాని, ప్లీడరుగారు ద్వారాగాని మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీపరోక్షమున తీర్మానించబడును.
బి.వి. గౌరీ శంకర్, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 9440307641

కొనసాగిన తాగునీటి ఇక్కట్లు

సమ్మె ప్రభావం తగ్గించేందుకు అధికారుల చర్యలు

న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ(గుంటూరు)

జీఎంసీ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో తక్కెళ్లపాడు, సంగం జాగర్లమూడి ప్రధాన వాటర్‌వర్క్స్ నుంచి నగరానికి సరఫరా నిలిచిపోయి తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. రిజర్వాయర్లు నిండకపోవడంతో అనేక ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు నడిచి వెళ్లి రిజర్వాయర్ల వద్ద పట్టుకుని మోసుకొచ్చారు. బుధవారం కూడా చాలా ప్రాంతాలకు సరఫరా ఇవ్వలేదు. పలకలూరురోడ్డు, రత్నగిరినగర్, కృష్ణబాబుకాలనీ, మారుతీనగర్ వైపు నుంచి అనేక మంది నీటి కోసం గుజ్జనగుండ్ల రిజర్వాయర్ వద్దకు వచ్చి పట్టుకున్నారు. ఎస్వీఎన్ కాలనీ, భాగ్యనగర్, ఏటి.అగ్రహారం శివారు ప్రాంతం, రామిరెడ్డినగర్, సాయినగర్, సీతామ్మకాలనీ, పొన్నూరు రోడ్డులో ఐపీడీ కాలనీ ఎక్స్‌టెన్షన్, బాలాజీనగర్, శారదాకాలనీ శివారు ప్రాంతం, శివనాగరాజు కాలనీ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

గుజ్జనగుండ్ల రిజర్వాయర్ వద్ద తాగునీరు పట్టుకుంటున్న స్థానికులు

నేటి నుంచి పూర్తి స్థాయిలో సరఫరాకు ఏర్పాట్లు: ఓబులేసు, ఇన్‌ఛార్జి కమిషనర్

గురువారం ఉదయం నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉండవల్లి నుంచి నులకపేట వచ్చే మార్గంలో గండి వల్ల, కార్మికుల సమ్మె ప్రభావంతో రెండు రోజులుగా తాగునీటి సమస్యలు వచ్చాయి. జీఎంసీ కాల్‌సెంటర్‌లో సిబ్బందిని అందుబాటులో ఉంచి సమస్యలు స్వీకరించి వెంటనే ట్యాంకర్లు పంపి ఆయా ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాం. గండి సమస్య పరిష్కారమైంది. సమ్మె చేస్తున్న వారిలో 27 మంది విధుల్లో చేరినందున సరఫరా మునుపటిలా పునరుద్ధరిస్తాం.

కాచి చల్లార్చిన తర్వాతే తాగాలి

నగరపాలకసంస్థ: ప్రకాశం బ్యారేజీకి గోదావరి నీరు పట్టిసీమ నుంచి వస్తున్నందున నీటిలో బురద(టర్బిటి) శాతం అధికంగా ఉందని, కుళాయి నీరు ప్రజలు కొన్నిరోజులు కాచి చల్లార్చుకుని తాగేందుకు వినియోగించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం దిల్లీ నుంచి టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. బురద శాతం అధికంగా ఉన్నందున శుద్ధి ప్లాంట్ల వద్ద ఆలం, క్లోరిన్‌ను తగిన మోతాదులో కలిపేలా ఎస్ఈ, ఈఈలు దృష్టి సారించాలని ఆదేశించారు. రిజర్వాయర్ల వారీగా ఏఈలు, మౌలిక సదుపాయాల కార్యదర్శులు నీటి నమూనాలు సేకరించి పరీక్షించాలన్నారు.

డిప్యుటేషన్ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్, డీఆర్‌డీఏ, డ్వామా తదితర విభాగాల్లో డిప్యుటేషన్‌పై పనిచేసిన కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలని రాష్ట్ర పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కె.మోహనరావు కోరారు. బుధవారం జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఆ సంఘం జిల్లా నాయకులు, జడ్పీ విభాగాల ఏవోలు సమావేశమయ్యారు. మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర పీఆర్ కమిషనర్ పంచాయతీరాజ్ ఉద్యోగులకు సంబంధించి డిప్యుటేషన్‌పై పనిచేసేందుకు జారీ చేసిన మార్గదర్శకాలు సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసేలా ఉన్నాయన్నారు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులకు, సహ న్యాయవాద మిత్రులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు

చుక్కపల్లి రమేష్, అడ్వకేట్
మాజీ ప్రెసిడెంట్: గుంటూరు బార్ అసోసియేషన్
అధ్యక్షులు: గుంటూరు జిల్లా టిడిపి లీగల్ సెల్
అరండల్‌పేట 2/4, గుంటూరు. సెల్: 94402 62022

(c) eenadu

తెదేపాతోనే మైనార్టీల సంక్షేమం

స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తదితరులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: మైనార్టీలకు సంక్షేమ పథకాలు తెదేపా ఆవిర్భావం నుంచే అమలవుతున్నాయని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్ అన్నారు. చేబ్రోలు కొత్తపేట, నడింపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మైనార్టీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేబ్రోలులో రూ.1.2 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ జనాభా పెరిగిన దృష్ట్యా కొమ్మూరు కెనాల్ నుంచి పాత చెరువుకు పైపులతో అనుసంధానం చేసి నీటిని మైక్రో ఫిల్టర్ ద్వారా శుద్ధి చేసి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీవో ఊహారాణి, మాజీ ఎంపీపీ ఖాదర్ బాషా, తెదేపా మండల అధ్యక్షుడు రామరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పథకాల ప్రచార చిత్రాల చిత్రీకరణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రచార చిత్రాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో చర్చించినట్లు దర్శకుడు దిలీప్‌రాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచార చిత్రాలను సినిమా థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మధ్య వర్తిత్వంతో కేసులను రాజీ చేసుకోవచ్చు

పొన్నూరులో న్యాయవాదులు, సిబ్బంది ప్రదర్శన

పొన్నూరు, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులను సులభతరంగా పరిష్కరించుకోవచ్చని పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ పేర్కొన్నారు. బుధవారం పొన్నూరులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం-దేశం కోసం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది 1కే రన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షేక్ ముబ్బల్ బేగ్, పిల్లి విజయ్‌కుమార్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణ పరిధిలోని 4వ వార్డు ప్రధాన రహదారిలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. - షేక్ బాజీ, స్థానికుడు

✔ మరమ్మతులు చేయిస్తాం. - **అపర్ణ, సహాయ ఇంజినీరు**

? పట్టణ పరిధిలోని డీవీసీ కాలనీలోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-పి.వీరయ్య, స్థానికుడు**

✔ వ్యర్థాలు తొలగిస్తాం. - **శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి**

? ఉదా కాలనీలో రోడ్డు గుంతలమయంగా మారాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. - **మురళీకృష్ణ, స్థానికుడు**

✔ త్వరలో మరమ్మతులు చేయిస్తాం. ? మారీసుపేట మరం బజారులో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. పిల్లలు, పెద్దలు బయటకు రావాలంటే భయంగా ఉంది. - **స్థానికులు, మారీసుపేట** ✔ సమస్య పరిష్కరిస్తాం.

- పై ప్రశ్నలకు ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతిరావు సమాధానాలు ఇచ్చారు.

మేమున్నాం...మీకు తోడుగా శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని జీబీసీ రహదారిలో పేరుకుపోయిన చెత్తను కార్మికులు తొలగించారు. 11వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

❖ తెనాలి ముత్తంశెట్టివారిపాలెంలో వీధి దీపాలు తక్కువ వెలుతురులో వెలుగుతున్నాయని, స్థానికులు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది మరమ్మతులకు గురైన దీపాలను మార్చి సమస్యను పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

పెదకాకాని, న్యూస్‌టుడే : పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ఆలయ స్థానాచార్యులు సాంబశివరావు, ప్రధాన అర్చకుడు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభించినట్లు ఈవో గోగినేని లీలాకుమార్ తెలిపారు. మొదటి రోజు ఆలయ యజ్ఞశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, రక్షా సూత్ర పూజ, దీక్షాధారణ, అఖండ దీపస్థాపన, యగేశ్వర కుంభ స్థాపన, పూజ వాస్తు కుంభ స్థాపన, శాంతి హోమం, బలిహరణ తదితర పూజలు నిర్వహించినట్లు ఈవో తెలిపారు. తెనాలికి చెందిన దాతలు నేలవెల్లి కోటేశ్వరి, కర్నె శివసందీప్ కుటుంబ సభ్యులు పవిత్రోత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

మెగా ★ అవకాడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

JOBS

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

శ్రీ సాయి EM స్కూల్ నాదెండ్ల నందు 5th (to) 10th వరకు మాథ్స్ చెప్పుటకు టీచర్స్ కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలం వారు మాత్రమే. ✆: 95059 77315.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ✆ 81065 22261, 08644 228103 (9am to 9pm).

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Raza Hindustan Nidhi Bank నందు తెనాలి, బాపట్లలో పనిచేయుటకు స్టాఫ్, సేల్స్ ఆఫీసర్స్ (M/F) కావలెను. Q: 10th పైన, ఇంటర్వ్యూ: 17,18. ✆ : 79898 91695.

ప్రముఖ విద్యాసంస్థకు టెలికాలర్స్ (Female), PRO లు కావలెను. Time: 9 to 6. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ఆకర్షణీయమైన జీతం కలదు. 99661 34446.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఆధిపత్య పోరుతో సెలవులో ఫైనాన్స్ ఆఫీసర్?

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుల మధ్య ఆధిపత్య పోరుతో వర్సిటీకి చెందిన ఫైనాన్స్ అధికారి(ఎఫ్‌వో) దీర్ఘ కాలిక సెలవులో వెళ్లిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ వర్గాల కథనం మేరకు.. ఏఎన్‌యూలో కొంతమంది అధ్యాపకులకు బకాయిల రూపంలో నగదు రావాల్సి ఉంది. దీంతో అధ్యాపకులు రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన దస్త్రం సిద్ధం చేసి ఎఫ్‌వోకు పంపించారు. దీన్ని పరిశీలించిన ఎఫ్‌వో కొంత కాలం ఆగాలని సూచించారు. గతంలో పనిచేసిన పాలకవర్గం అధ్యాపకులు ఎఫ్‌వోపై ఒత్తిడి తీసుకొచ్చి ఆ దస్త్రాన్ని ఆపినట్లు గుర్తించారు. దీంతో ఎఫ్‌వోపై ఓ ఉన్నతాధికారి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇరువైపుల ఒత్తిడి పెరగడంతో ఆయన ఈనెలాఖరు వరకు సెలవు పెట్టి వెళ్లిపోయారు. దీంతో ఏఎన్‌యూలో ఆర్థిక కార్యకలాపాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సకాలంలో బిల్లులు రాకపోవడం, ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో గతంలో ఎఫ్‌వోగా పనిచేసిన వెంకటేశ్వర్లుకు ఇన్‌ఛార్జి ఎఫ్‌వోగా బాధ్యతలు అప్పగించారు.

ఆకాశ వీక్షణ.. నేరాల నియంత్రణ

తెనాలి సబ్ డివిజన్‌కు 'డ్రోన్' సేవలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి పట్టణ శివారులో పది మంది కూర్చుని జూదం ఆడుతున్నారు.. కొంత సమయానికి ఆకాశంలో ఏదో శబ్దం వినిపించి అందరూ తలలు పైకెత్తి చూశారు 'డ్రోన్' తన కళ్లతో వీరిని చూస్తుంది కొంత సమయం వారికి ఏమీ అర్థం కాలేదు, తర్వాత పోలీసులు డ్రోన్ ద్వారా తమను గమనిస్తున్నారని అర్థం అయిన తర్వాత అందరూ అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం వారిపై కేసు నమోదైంది.

★ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమాల అదుపునకు పోలీస్ విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటుంది. అందులో భాగంగానే తెనాలి సబ్ డివిజన్‌కు డ్రోన్ చేరింది. సుమారు 100 మీటర్ల ఎత్తు నుంచి నిర్దేశించిన ప్రాంతంలో ఎగురుతూ, అవసరం అయిన ప్రాంతంలో పూర్తిగా కిందకు వచ్చేసి తన కళ్ల ముందు ఉన్న ప్రతి దృశ్యాన్ని ఇది నమోదు చేస్తుంది. ★ సబ్ డివిజన్ కార్యాలయ సిబ్బందిలో ఒకరైన ప్రతాప్‌తో పాటు తెనాలి, పొన్నూరు, చేబ్రోలు, కొల్లిపర స్టేషన్లలోని సిబ్బందిలో ఒక్కొక్కరి వంతున డ్రోన్‌ను ప్రయోగించే నైపుణ్య శిక్షణను అందించారు. ముఖ్యంగా జూదం, బహిరంగ మద్యపానం, కొట్లాటలు, కళాశాల, ఇతర గొడవల నియంత్రణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారాలకు దీనిని ఉపయోగిస్తున్నారు. ★ విభిన్న సందర్భాల్లో డ్రోన్‌ను ఆయా ప్రాంతాల్లో ఎగుర వేసి రికార్డ్ చేసుకుని వాటిని విశ్లేషిస్తున్నారు. అవసరం అయితే సత్వరం ఆయా ప్రాంతాలకు చేరడానికి సిబ్బంది సహితంగా సీఐలు, ఎస్సైలు దీనిని ప్రయోగిస్తున్నారు.

తెనాలి శివారులో డ్రోన్ రాకను గమనించి పారిపోతున్న జూదరులు

ప్రతి స్టేషన్‌కు ఉండేలా చూస్తాం - బి.జనార్దనరావు, డీఎస్పీ

డ్రోన్ సేవలు నేరాల నియంత్రణలో కీలకం కానున్నాయి. బహిరంగ మద్యపానం, జూద శిబిరాల వద్ద తరచూ గొడవలు చోటు చేసుకుంటున్నాయి. దీని వల్ల వాటిని అరికట్టే అవకాశం ఉంది. తెనాలి, పొన్నూరు పరిధిలో డ్రోన్ ద్వారా బహిరంగ మద్యపానం, జూదంపై సుమారు 10 కేసులకు పైగా ఇప్పటికే నమోదు చేశాం. అవకాశాన్ని అనుసరించి రానున్న రోజుల్లో ప్రతి పోలీస్ స్టేషన్‌కూ ఒక డ్రోన్ ఉండేలా ప్రయత్నం చేస్తాం.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

క్రీడా విజేతలతో ఉపాధ్యాయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 15న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తమ విద్యార్థులు కరుణ, ఆంజనేయులు, భవానీ శేఖర్ వారి విభాగాల్లో పరుగు పందెంలో ద్వితీయ స్థానాలు సాధించారని తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.అనురాధ తెలిపారు. ఈ ముగ్గురు క్రీడాకారులు త్వరలో బాపట్లలో జరగనున్న రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారని వ్యాయామ ఉపాధ్యాయులు వేమూరి శరత్‌బాబు, పులివర్తి రవిరాజు వివరించారు.

నిషేధిత ప్లాస్టిక్ సంచుల స్వాధీనం

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ఎం.రమేష్‌బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 21వ వార్డు ఎస్‌పీపీ రోడ్డులోని ఓ దుకాణంలో నిషేధిత ప్లాస్టిక్ సంచులు నిల్వ చేశారనే సమాచారంతో కమిషనర్ ఎం.రమేష్‌బాబు దుకాణంలో బుధవారం తనిఖీలు చేపట్టారు. 3 వేల కేజీల నిషేధిత ప్లాస్టిక్ సంచులు ఉన్నట్లు గుర్తించారు. సంచులను సీజ్ చేసి వ్యాపారికి రూ.10 వేల జరిమానా విధించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్యశాఖాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు అనుసరించండి

కొల్లిపర, న్యూస్‌టుడే: వెద పద్ధతిలో వరి విత్తిన రైతులు యాజమాన్య పద్ధతులను అనుసరించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.వెంకటరాములు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం చక్రాయపాలెం శివారు వ్యవసాయ భూముల్లో రైతులతో సమావేశమయ్యారు. కలుపు నివారణకు చేపట్టాల్సిన చర్యలను, ఎరువుల వినియోగం గురించి వివరించారు. సదస్సులో శాస్త్రవేత్త ఎస్.వెంకటలక్ష్మి, ఏవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ జయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పొన్నూరులోని శిశు సంక్షేమ కార్యాలయంలోని రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తప్పని సరిగా సమయ పాలన పాటించాలని, లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి చిన్నారి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఉమామహేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులతో ఆర్జేడీ జయలక్ష్మి

ఎన్‌సీసీ క్యాడెట్ల సామగ్రి నగదు స్వాహాపై విచారణ

పీఈటీని తప్పించేందుకు ప్రారంభమైన పైరవీలు

వెనిగండ్ల(పెదకాకాని), న్యూస్‌టుడే : వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్‌సీసీ క్యాడెట్ల సామగ్రికి చెందిన నగదు స్వాహా చేసిన ఘటనపై బుధవారం డిప్యూటీ డీఈవో ఏసురత్నం విచారణ చేశారు. ఎన్‌సీసీ దుస్తుల సామగ్రి సంబంధించి ఏమి జరిగిందో క్యాడెట్ల నుంచి లిఖిత పూర్వకంగా తీసుకోవడంతో పాటు ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు నుంచి సైతం వివరణను విచారణ అధికారి తీసుకున్నారు. పాఠశాలకు విచారణ అధికారి వెళ్లినప్పుడు ఇదే పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయుడు పిల్లలను బెదిరించి పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పు చేయలేదని చెప్పాలని ఒత్తిడి చేసినట్లు సమాచారం. క్యాడెట్ల ఖాతాలోని నగదు బ్యాంకుకు వెళ్లి తీసుకునే సమయంలో ఈ ఒత్తిడి చేసిన ఉపాధ్యాయుడు వెళ్లినట్లు ఆరోపణలున్నాయి. ❖ క్యాడెట్ల సామగ్రి నగదు అవినీతికి పాల్పడిన వ్యాయామ ఉపాధ్యాయుడిని కాపాడేందుకు విద్యాశాఖలో వైకాపాకు కొమ్ముకాసే కొందరు ఉన్నతాధికారులు, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లోని కొందరు అధికారులు, జిల్లాకు సంబంధించిన ఓ క్రీడా అధికారి పైరవీలు చేస్తున్నారని సమాచారం. దీంతో పాటు విచారణ నివేదికలు సైతం వారికి అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు అధికారులు కలసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ సాహితి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గూర్చి వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో ఊహారాణి, తహసీల్దార్ శ్రీనివాస శర్మ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ సాహితి

'ప్రభుత్వ వైఖరితో నిరవధిక సమ్మె'

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: జీవో నంబరు 36 ప్రకారం వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇప్పించాలని, మృతి చెందిన కార్మికులకు మట్టి ఖర్చులు పెంచాలని గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ తెనాలి శాఖ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సమ్మెలో భాగంగా పట్టణ తాగునీటి కేంద్రం వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ ఆందోళన వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ప్రభుత్వ మొండి వైఖరితోనే నిరవధిక సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆందోళన ఉదయం నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు నిర్వహించడంతో సేవలు స్తంభించాయి. తొలుత కార్మికులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.బాబూప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ పౌరుగు సేవల ఇంజినీరింగ్ కార్మికుల ఆందోళన

నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళం

పెదకాకాని, న్యూస్‌టుడే : పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని నిత్యాన్నదాన పథకానికి బుధవారం నెల్లూరుకు చెందిన శ్రీతేజ కౌశిక్ రూ.1,00,116 నగదును విరాళంగా ఈవో గోగినేని లీలాకుమార్‌కు అందజేశారు. స్వామి దర్శనం అనంతరం దాతకు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

ఈవో లీలాకుమార్‌కు నగదు అందజేస్తున్న దాత కౌశిక్

నకిలీ సర్వే ధ్రువపత్రంతో మోసం

పెదకాకాని, న్యూస్‌టుడే : నకిలీ సర్వే ధ్రువపత్రంతో మోసం చేసిన దంపతులపై బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణస్వామి తెలిపారు. పెదకాకాని వెంగళ్రావునగర్‌లో కూరాకుల సత్యనారాయణ, అనూష దంపతులు నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ ఇంటిని రూ.33 లక్షలకు విక్రయించేందుకు సిద్ధపడ్డారు. 2023లో బంధువైన కూరాకుల వాసుదేవ్ నుంచి రూ.15 లక్షలు తీసుకొని అగ్రిమెంటు చేశారు. వాసుదేవ్ రుణం తీసుకునేందుకు ఇంటి పత్రాలతో బ్యాంకును సంప్రదించారు. వారు ఇంటి స్థలానికి చెందిన సర్వే ధ్రువపత్రం అడగ్గా.. సత్యనారాయణ వాసుదేవ్‌కు వాట్సాప్ ద్వారా పంపారు. దాన్ని బ్యాంకుకు సమర్పించారు. పెదకాకాని తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రానికి సంబంధించిన విచారణ చేసినప్పుడు నకిలీదని తహసీల్దార్ పి.కృష్ణకాంత్ అధికారికంగా తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

స్థలం కేటాయింపుపై హర్షం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో శ్రీపొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటుకు 6.8 ఎకరాల భూమిని కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆర్యవైశ్య సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం తెనాలి గాంధీచౌక్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి బుధవారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పెండేల సుబ్బారావు, గుర్రం వెంకట భాస్కరసుధీర్, శ్రీనివాసరావు, గుప్తా, రామచంద్రమూర్తి, దేసు యుగంధర్, రామకృష్ణ, రమేష్‌కుమార్, మహేష్, రాధాకృష్ణ, నాగప్రసాద్, చంద్రశేఖర్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘాల నాయకులు

రైతు బజార్ గోడ తొలగింపు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ అధికారుల ఆదేశాల ప్రకారం ఇటీవల పట్టణ బుర్రిపాలెం రోడ్డులో తొలగించిన అద్దె దుకాణాల పునర్నిర్మాణం కోసం బుధవారం ఇదే రోడ్డులోని రైతుబజార్ గోడలోని కొంత భాగం తొలగించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

మహిళా సాధికారత భవనంలో మెప్మా సేవలు

సేవలందిస్తున్న మెప్మా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల ప్రకారం పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ కార్యక్రమాలను బుధవారం నుంచి కొత్తపేట మహిళా సాధికారత భవనంలోని పైఅంతస్తులో ప్రారంభించారు. ఇప్పటి వరకు ఈ విభాగం కార్యక్రమాలు మార్కెట్ సెంటర్లోని మున్సిపల్ కార్యాలయంలో కొనసాగాయి.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:	1600
అత్యల్పం:	1000
సగటు:	1300

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మైనారిటీ బాలుర కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(మైనారిటీ బాలుర కళాశాల)లో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో విద్యార్థులు చేరవచ్చని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం బైపీసీ 20, సీఈసీ 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన వారు నందివెలుగురోడ్డులోని కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జులై 31వ తేదీ వరకు చేరేందుకు అవకాశం ఉందని వెల్లడించారు.

ప్రాణం తీసిన సరదా...

పొన్నూరు, న్యూస్‌టుడే: అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందగా.. మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన పొన్నూరు పరిధిలోని 2వ వార్డులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణ పరిధిలోని డీవీసీ కాలనీకి చెందిన షేక్ సంధాని, గౌస్ దంపతులకు మున్నీర్(07) కుమారుడు. మున్నీర్, సహచర స్నేహితుడు కలిసి సరదాగా ద్విచక్ర వాహనంపై బయటకు బయలుదేరారు. ఈ క్రమంలో 2వ వార్డు శివారులో అతి వేగంగా వెళ్తూ అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో మున్నీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ వీరానాయక్ తెలిపారు.

నీటి ట్యాంకు నుంచి పడి యువకుడి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సరదాగా నీటి ట్యాంకుపై మిత్రులతో కూర్చుని బిర్యానీ తింటున్న యువకుడు ప్రమాదవశాత్తూ పై నుంచి కింద పడి మృతి చెందిన ఘటన జగ్గడిగుంటపాలెంలోని టిడ్కో గృహాల వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వంట గ్యాస్ డెలివరీ చేసే బాలస్వామి (24) దూర ప్రాంతం నుంచి వచ్చిన, స్థానిక మిత్రులతో కలిసి సరదాగా గడపడానికి టిడ్కో గృహాలపై భాగానికి చేరిన క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి

• తెనాలి • పొన్నూరు

సిగరెట్లు విక్రయిస్తే జరిమానా

తెనాలి టౌన్: విద్యా సంస్థలకు 500 మీటర్ల పరిధిలో సిగరెట్లు విక్రయించిన జరిమానా విధిస్తున్నామని బుధవారం పోలీసులు తెలిపారు. తొలి దశలో దుకాణానికి రూ.200 చొప్పున అపరాధ రుసుము విధించామన్నారు. తెనాలి సబ్ డివిజన్‌లో రెండు రోజులుగా తనిఖీలు చేస్తున్నామన్నారు.

క్షయ విముక్త భారత్ లక్ష్యం

తెనాలి టౌన్: క్షయ విముక్త భారత్ మనందరి లక్ష్యమని తెనాలి టీబీ యూనిట్ పర్యవేక్షకుడు పి.రవి కుమార్ పేర్కొన్నారు. పెదరావూరు లోని కాలనీలో బుధవారం ఆయన క్షయ లక్షణాలు, చేయించుకోవాల్సిన పరీక్షలు తదితర అంశాలపై స్థానికులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సరోజిని, దిలీప్, లక్ష్మి, కళాజ్యోతి, శ్రీలక్ష్మి, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

బాధిత కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

చేబ్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు బుధవారం పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. శలపాడు గ్రామానికి చెందిన కిరణ్‌కు రూ.86,703, వడ్లమూడి నివాసి సుబ్బారావుకు రూ.39,747, మల్లేశ్వరికి రూ.72,919, వేజండ్లకు చెందిన నాగమల్లేశ్వరమ్మకు రూ.20,000, తిరుపతమ్మకు రూ.42,913, ఇందుమతికి రూ.40,350, నారాకోడూరుకు చెందిన లక్ష్మికి రూ.55,000, సాంబశివరావుకు రూ.58,360, సీతా మహాలక్ష్మికి రూ.75,889, గుండవరానికి చెందిన మధురాణికి రూ.64,405 అంజలీదేవికి రూ.30 వేలు, ధనుశ్రీకి రూ.30 వేలు, గొడవర్రు గ్రామానికి చెందిన నిర్మలాదేవికు రూ.1,43,883, రంగపురం గ్రామానికి చెందిన పిచ్చయ్యకు రూ.23వేలు. చేబ్రోలుకు చెందిన యశ్వంత్ రామ్‌కు రూ.60 వేలు, బాలకృష్ణకు రూ.2.4లక్షలు, తోట్లపాలెంకు చెందిన రాజారావుకు రూ.46,815 వీరితోపాటు మృతి చెందిన రామాజంనేయులు, యోగేష్ కుటుంబ సభ్యులకు రూ.లక్ష, రూ.2 లక్ష నష్టపరిహారం అందజేశారు. తెదేపా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు రామరాజు, శ్రీరాములు, నాయకులు పాల్గొన్నారు.

వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం

ప్రదర్శనలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం మేలని తెనాలి మండల న్యాయసేవాధికార ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు తెలిపారు. మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో నిర్వహించిన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయమూర్తులు ఇందిరా ప్రియదర్శిని, పవన్‌కుమార్, వివేక్ వర్ధన్, రాజశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, గౌరీశంకర్, మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులు రమేష్, భవానీ పాల్గొన్నారు.

ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో ప్రాధాన్య క్రమంలో రోడ్లు, పక్కా కాలువలు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.రాధిక, కమిషనర్ వి.మహాలక్ష్మీపతిరావు పేర్కొన్నారు. బుధవారం 11వ వార్డులో నిర్వహించిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వార్డులో రూ.7.20 లక్షలతో రోడ్డు, పక్కా కాలువ నిర్మించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరు పి.శ్రీకాంత్, డీఈఈ ఎ.శ్రీనివాసరావు, ఏఈ సూరిబాబు, కఠారి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
మా ఆప్తమిత్రుడు శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
షేక్ ఫైనాన్షియర్ బాషా
బాషా కాంప్లెక్స్, ఇస్లాంపేట, తెనాలి

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తక్కెళ్ళపాడు శాఖ, పెదకాకాని మండలం, ✆ 0863-2292999

బంగారు నగల వేలము నోటీసు

[illegible]

ప్రదేశం: తక్కెళ్ళపాడు, తేది: 15-07-2025 బ్రాంచి మేనేజర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

భారతీయ స్టేట్ బ్యాంక్ ఐతానగర్ శాఖ - తెనాలి. ✆: 99896 35112

బంగారు నగల వేలం ప్రకటన

[illegible]

తేది: 16-07-2025 సం/- బ్రాంచి మేనేజరు

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
తెనాలి బ్రాంచి
బలిజేపల్లివారి వీధి, మారీస్‌పేట, తెనాలి - 522201, గుంటూరు జిల్లా. ఫోన్: 9912223806
ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : 1. మెస్సర్స్ నెక్టర్ యజమాని: సంక రవీంద్రప్రసాద్, 2.సంక రవీంద్రప్రసాద్ (సంస్థ యొక్క యజమాని), తండ్రి: ఆంజనేయులు** వారు మా మా తెనాలి బ్రాంచ్ నందు గల ఎస్.ఓ.డీ లోన్ అకౌంట్ నెం. **7541841970** ప్రకారం చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.59,12,568/- (అక్షరముల యాభై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.07-05-2025న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

పూర్తి బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.**14-07-2025**న స్వాధీనత **తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసుఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటిలావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా హోమ్ లోన్ ప్రకారం బకాయిసొమ్ము **రూ.60,73,807/- (అక్షరముల అరవై లక్షల డెబ్బైమూడు వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు మాత్రము)** మరియు ది.**14-07-2025** నుండి అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు **ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత మరియు హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి టౌన్ 2వ వార్డు, 14వ బ్లాక్, తెనాలి యొక్క సర్వే నెం.449/1, 449/2, తెనాలి టౌన్ యొక్క డి.నెం.14-29-13కు **హద్దులు: తూర్పు:** సంక శ్రీనివాస్ యొక్క ఆస్తి-42.6అ॥లు; **దక్షిణం:** మద్దు ప్రసాదరావు యొక్క ఆస్తి-78 అ॥లు; **పడమర:** మునిసిపల్ రోడ్డు-47.6అ॥లు; **ఉత్తరం** : మంగమూరి భూషయ్య మరియు మా ఉమ్మడి గోడ-78 అ॥లు. ఈ నాలుగు హద్దుల మధ్య మొత్తం 883-7-0 చ॥గ॥లలోని(పడమర వైపు భాగం) 12 అడుగుల జాయింట్ గల 387.70 చ॥గ॥ల ఖాళీ స్థలం, 78 అడుగుల పొడవు, 104 చ॥గ॥లలోని సగం అనగా 52 చ॥గ॥లు వెరశి మొత్తం 439.7 చ॥గ॥ల ఖాళీ స్థలం.

ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపల్ టౌన్ సర్వే రికార్డు 4వ వార్డు, 1వ బ్లాక్, తెనాలి మునిసిపల్ కమిషనర్ జారీచేసిన టి.వై.ఎస్ ఆర్‌టిసి నెం.1340/2022/జి2 తరువాత తెనాలి టౌన్ సర్వేయర్ సర్వే చేసిన తరువాత టి.ఎస్ నెం.58, 62/5, తెనాలి టౌన్ డోర్ నెం.16-3-90కు **హద్దులు: తూర్పు:** మునిసిపల్ బజార్ హద్దు-24.9అ॥లు; **దక్షిణం:** ఈ ఆస్తి యొక్క ఇంటి గోడ-33 అ॥లు; **పడమర:** మిగిలిన ఆస్తుల హద్దు-24.9అ॥లు; **ఉత్తరం** : ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న నూనె సురేష్ యొక్క ఆస్తి-33 అ॥లు. ఈ హద్దుల మధ్య 90.75 చ॥గ॥లు లేదా 75.87 చ॥మీ॥ల కమర్షియల్ ఖాళీ స్థలము మాత్రమే.

స్థలం: తెనాలి, తేది: 14-07-2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
తెనాలి బ్రాంచి
బలిజేపల్లివారి వీధి, మారీస్‌పేట, తెనాలి - 522202, గుంటూరు జిల్లా. ఫోన్: 9912223806
ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ రవీంద్ర ఇంజనీరింగ్ మరియు సాల్వెంట్స్(ఋణగ్రహీత), యజమాని : సంకా రవీంద్ర ప్రసాద్, 2) శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్ (సంస్థ యొక్క యజమాని), తండ్రి : ఆంజనేయులు, 3) శ్రీమతి సంకా హిమబిందు (హామీదారురాలు), భర్త : శ్రీ సంకా శ్రీనివాస్, 4) శ్రీమతి సంకా బిందు మాధవి (హామీదారురాలు), భర్త : శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్, ఒసిసి లోన్ అకౌంట్ నెం.6695987397 మరియు జిఇయల్‌సియస్ 1.0 ఎక్స్‌టెన్షన్ అకౌంట్ నెం.7129619016** వారు మా తెనాలి బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.1,65,14,233/- (అక్షరముల ఒక్క కోటి అరవైఐదు లక్షల పద్నాలుగు వేల రెండు వందల ముప్పైమూడు రూపాయలు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.07-05-2025 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.14-07-2025** న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని ఋణగ్రహీత/హామీదారు/చట్టబద్ధమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసుఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **ఒసిసి లోన్ మరియు జిఇయల్‌సియస్ 1.0 ఎక్స్‌టెన్షన్ లోన్** ప్రకారం **ది.14-07-2025** నాటికి **రూ.1,69,11,811/- (అక్షరముల ఒక్క కోటి అరవైతొమ్మిది లక్షల పదకొండు వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రము)** మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.4282/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-3 అ॥, **దక్షిణం:** షేక్ మీరావలి యొక్క ఆస్తి 96-00 అ॥, **పడమర:** రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, **ఉత్తరం:** దేవతి హిమబిందు ఆస్తి యొక్క హద్దు (2వ ఐటమ్) 98-06 అ॥.

ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.4283/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-9 అ॥, **దక్షిణం:** 1వ ఐటమ్ 98-06 అ॥, **పడమర:** రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, **ఉత్తరం:** నాళ్ళ రామారావు యొక్క ఆస్తి 101-00 అ॥. సమీప డోరు నెం.14-4-87 నందు ఈ నాలుగు హద్దుల మధ్యగల 137.00 చ॥గ॥లు లేదా 115.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము అన్ని అనుభుక్తపు హక్కులతో సహా.

ఆస్తి నెం.2 : షెడ్యూలు-ఎ : గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు, 14వ బ్లాక్, టి.యస్.నెం.418, 419, డోరు నెంబర్లు : 14-26-4, 14-26-6 నందు గల ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** బొమ్మసానివారి యొక్క మునిసిపల్ బజారు ఆస్తి, **దక్షిణం:** గొడవర్తి వర్తివెంకట పాండురంగారావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **పడమర:** సంకా రవీంద్ర ప్రసాద్ యొక్క ఆస్తి మరియు చిట్టా సుబ్బయ్య యొక్క ఆస్తి, **ఉత్తరం:** చుక్కపల్లి లక్ష్మీ నరసమ్మ మరియు ఇతరుల ఆస్తి. ఈ హద్దుల మధ్యగల మొత్తం 766.32 చ॥గ॥ల విస్తీర్ణములో అవిభాజ్యపు భాగమైన 60 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి లేదా 37.62 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణముగల స్థలము.

షెడ్యూలు-బి : గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు, 14వ బ్లాక్, టి.యస్.నెం.418, 419, డోరు నెంబర్లు : 14-26-4, 14-26-6 నందు గల ఆస్తి. పైన తెలిపిన వాటిలోని మహాలక్ష్మి ఆర్కేడ్ అపార్ట్‌మెంట్, 4వ అంతస్తు లోని ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్1 కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** మెట్ల మార్గం మరియు ఉమ్మడి వరండా, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము. ఈ హద్దుల మధ్యగల ప్లింత్ ఏరియా 960 చ॥అ॥ల విస్తీర్ణము ప్లస్ 100 చ॥అ॥ల ఉమ్మడి ఏరియా, 100 చ॥అ॥లు (స్టిల్ట్ ఫ్లోర్) కార్ పార్కింగ్ ఏరియా అందులోని అన్ని అనుభుక్తపు హక్కులతో సహా ఆస్తి.

స్థలం: తెనాలి, తేది: 14-07-2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్.

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
గౌరవ న్యాయమూర్తులకు, సహచర న్యాయవాదులకు, మా క్లయింట్లకు, కోర్టు సిబ్బందికి, న్యాయవాద గుమస్తాలకు శుభాకాంక్షలతో...
గౌతమబుద్ధా లా కన్సల్టెంట్స్ & అసోసియేట్స్
రవీంద్రబాబు గారి హాస్పటల్ ప్రక్కన, కొత్తపేట, తెనాలి
ఫౌండర్ : యర్రంశెట్టి అనిల్‌కుమార్ ✆: 9553653656
అడ్వకేట్స్: నాగళ్ళ హరీష్ డైరెక్టర్ MBA, M.Com, LLB | దేవరకొండ సుమలత డైరెక్టర్ M.Sc, B.Ed, LLB | ఎం.వాగ్దేవి, B.A, LLB కారుమంచి తులసీ, B.A, LLB కాకుమాని శ్రీసత్య, B.A, LLB

జన్మదిన శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెనాలి 19వ వార్డు కౌన్సిలర్ మా శ్రేయోభిలాషి శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ షణ్ముఖ జ్యూయలరీ మార్టు
షరాఫ్ బజార్, తెనాలి.
ప్రొ॥ పెనుగొండ వెంకటేశ్వరరావు

ఇంటర్నేషనల్ "లా"డే శుభాకాంక్షలు
గౌ॥ న్యాయమూర్తులకు, సిబ్బందికి, న్యాయవాదులకు, గుమస్తాలకు, మా శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు.
దాసరి శ్రీధర్, అడ్వకేట్
జనసేన పార్టీ నాయకులు
మాజీ ప్రెసిడెంట్: ది.తెనాలి బార్ అసోసియేషన్, అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు, రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురు, నాజర్‌పేట, తెనాలి
ఫోన్: 9393697314

జన్మదిన శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మా ఆత్మీయ శ్రేయోభిలాషి శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
కరేటి వేణు 25వ వార్డు టి.డి.పి. నాయకులు
ఆరాధ్యుల రమేష్ | పాశం రవి
చింత కొండలరావు | పోతర్లంక ఈశ్వరరావు
నీలం ఏసుబాబు | దాసరి తిరుమల

జన్మదిన శుభాకాంక్షలు
19వ వార్డు కౌన్సిలర్ మా శ్రేయోభిలాషి శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
త్రిమూర్తి ఎలక్ట్రికల్స్ మోటుపల్లివారి వీధి, గంగానమ్మపేట, తెనాలి. సెల్: 98482 59452

జన్మదిన శుభాకాంక్షలు
మీరు ఇలాంటి పుట్టిన రోజు పండుగలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షిస్తూ...
అడుసుమల్లి వెంకటేశ్వరరావు 4వ వార్డు కౌన్సిలర్ - తెనాలి

జన్మదిన శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మా ఆత్మీయ శ్రేయోభిలాషి శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారు 19వ వార్డు కౌన్సిలర్ - తెనాలి టి.డి.పి. తెనాలి మున్సిపల్ ఫ్లోర్ లీడర్
కుర్రా సుబ్బారావు - విజయలక్ష్మి
మాజీ సర్పంచ్ - జగడిగుంటపాలెం

జన్మదిన శుభాకాంక్షలు
మా సోదర సమానులు 19వ వార్డు కౌన్సిలర్ శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీరామ్ రాజేష్‌బాబు
అమిత్ గోల్డ్ అండ్ డైమండ్స్, షరాఫ్ బజార్ - తెనాలి

జన్మదిన శుభాకాంక్షలు
మా బాల్యమిత్రుడు TDP తెనాలి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 19 వార్డు కౌన్సిలర్ శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
చక్కా చెన్నకేశవరావు, తెనాలి
ప్రొ॥ లక్ష్మీ నారాయణ ట్రేడర్స్ (జనరల్ స్టోర్)

జన్మదిన శుభాకాంక్షలు
మా సోదర సమానులు మా శ్రేయోభిలాషి శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారు 19వ వార్డు కౌన్సిలర్ - తెనాలి, టి.డి.పి మున్సిపల్ ఫ్లోర్ లీడర్
శ్రీ కృష్ణ డెవలపర్స్ - తెనాలి

ఇంటర్నేషనల్ లాయర్స్ డే శుభాకాంక్షలు
నా క్లయింట్లకు, న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ లాయర్స్ డే శుభాకాంక్షలు
దిండు శ్రీనివాస్ B.Com, B.L. సెల్: 98492 29704
జొన్నాదుల వెంకటేశ్వరరావు అడ్వకేట్ B.A.L.L.B. సెల్: 94402 20109, 92467 80117

జన్మదిన శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్న మన జిల్లా టైగర్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి ప్రియ శిష్యులు మా మిత్రులు శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి జన్మదిన శుభాకాంక్షలు.
ఫణిదపు దుర్గ MBA తెలుగుదేశం పార్టీ తెనాలి పట్టణ బి.సి.సెల్ అధ్యక్షులు
షేక్ సుభాని TDP 22వ వార్డు ఇన్‌ఛార్జి
సోమసూరి సురేంద్రవర్మ (సాఫ్ట్‌వేర్) - తెనాలి
ఘంటా రవికిరణ్ చౌదరి TNTUC ఉపాధ్యక్షులు, తెనాలి

జన్మదిన శుభాకాంక్షలు
మా సోదర సమానులు 19వ వార్డు కౌన్సిలర్ శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
తాడికొండ భాస్కరరావు
లక్ష్మీ ప్రియ జ్యూయలర్స్
పాత శివాలయం ఎదురు, గంగానమ్మపేట, తెనాలి.
సెల్: 9848570543, 9542092555

జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి, తెలుగుదేశంపార్టీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమించిన మనసున్న మహారాజు శ్రీ "పసుపులేటి త్రిమూర్తి" గారికి మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
బొంతా సాంబయ్య
తెనాలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ తెలుగుయువత ఉపాధ్యక్షులు
మునగ నరసింహారావు తెనాలి 8వ వార్డు టి.డి.పి నాయకులు | సమిడిబోయిన గోపి తెనాలి 4వ వార్డు టి.డి.పి నాయకులు
బొంతా నారాయణ తెనాలి 10వ వార్డు టి.డి.పి నాయకులు | కరేటి రవి మాజీ కౌన్సిలర్, టి.డి.పి నాయకులు

జన్మదిన శుభాకాంక్షలు
జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకుడు 19వ వార్డు కౌన్సిలర్ & టి.డి.పి. తెనాలి మునిసిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
దేసు యుగంధర్ 20వ వార్డు కౌన్సిలర్, తెనాలి | తాతా శ్రీనివాసరావు టిడిపి నాయకులు, తెనాలి | దేవతి స్వామి ప్రొ॥ శంకర్ సిల్క్స్ - తెనాలి

జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పసుపులేటి త్రిమూర్తి గారు
19వ వార్డు కౌన్సిలర్ - తెనాలి
T.D.P. తెనాలి మున్సిపల్ ఫ్లోర్ లీడర్
ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నీవు నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో, సంతోషంగా జీవించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా వేడుకుంటూ.. జన్మదిన శుభాకాంక్షలు మీ మిత్రుడు
జలగం రాఘవ - తెనాలి

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

'భూసేకరణపై మంత్రుల కమిటీ పని చేస్తోంది'

ఈనాడు, కాకినాడ: రాజధాని భూసేకరణ ఎక్కడా ఆగిపోలేదని, దీనిపై మంత్రుల కమిటీ పనిచేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. కాకినాడలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నదమ్ముల మధ్య వివాదాలున్నవారికి, కృష్ణానదిలో భూములు కలిసిపోయినవారికి స్థలాలు ఇవ్వలేదన్నారు. పెనుబాక, ఉండవల్లి గ్రామాల్లో కొంతమంది భూములు ఇచ్చారని.. వారిలో కొందరు నివాస, వాణిజ్య ప్లాట్లు ఒకేసారి ఇమ్మని డిమాండ్ చేస్తున్నారన్నారు. దీనిపై ఓ పరిష్కారం సూచించామని, చర్చలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు లేదా టిడ్కో ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని గుర్తుచేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఎల్ఎం పాఠశాలకు చెందిన అజిత్‌సిన్హా (6వ తరగతి) అండర్ -13, రాహుల్ కన్నా (1వ తరగతి) అండర్ - 9 లేజర్ రన్ (ఉపరితల పరుగుపందెం) పోటీలో వరుసగా బంగారు పతకం, వెండి పతకం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ నెల 22 నుంచి 24 వరకు బిహార్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కిరణ్‌జోష్ బుధవారం తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

అజిత్‌సిన్హా, రాహుల్‌కన్నా

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

✦ ఐనవోలు గ్రామం రామాలయం సెంటర్‌లో సైడు కాలువలు నిండి దుర్వాసన వస్తుందని మంగళవారం 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. గ్రామ కార్యదర్శి సాంబిరెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు కాలువలను శుభ్రం చేశారు. ✦ వడ్డమాను గ్రామంలో రహదారుల వెంట చెత్త పేరుకుపోతుందని ఈ నెల 15న 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్మికులు చెత్తను తొలగించారు. - న్యూస్‌టుడే, తుళ్లూరు

✦ పొన్నెకల్లు గ్రామం బీసీ కాలనీలో మురుగు కాలువలు పూడిపోయాయి. సమస్యను పొన్నెకల్లు పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే శుభ్రం చేయించారు. ✦ పొన్నెకల్లు, రావెల ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యర్థాలు పేరుకుపోయాయి. సమస్యను పొన్నెకల్లు పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. ✦ తాడికొండ గ్రామం సర్వజ్ఞనగర్‌లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగింది. సమస్యను స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా... ఆ శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావు స్పందించారు. విద్యుత్తు తీగలను సరిచేయించి సరఫరాలో సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, తాడికొండ

? దొండపాడు గ్రామంలో బొడ్డురాయి బజారు లోయ పాత రోడ్డు పాడై కుంగిపోయింది. వర్షం పడినప్పుడు రహదారిపై నీరునిలిచి ఇబ్బందులు పడుతున్నాం. సీసీ రోడ్డు నిర్మించాలి. **-సత్యనారాయణ, రైతు** ✓ సీసీ రోడ్డు నిర్మించేందుకు అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. **-కుమార్, పంచాయతీ కార్యదర్శి, దొండపాడు** - న్యూస్‌టుడే, తుళ్లూరు

మురుగు వీడదు.. వెతలు తప్పవు

రాజధాని గ్రామాల్లో ఇదీ పరిస్థితి

తుళ్లూరు, న్యూస్‌టుడే

రాజధాని గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాలువలు నిండి మురుగు నీరు రోడ్లపై తిష్ఠ వేస్తోంది. ఒక వైపు దుర్వాసన మరో వైపు దోమల బెడదతో స్థానికులు నిత్యం సతమతమవుతున్నారు. దోమలు విపరీతంగా పెరిగి విషజ్వరాలు వస్తే మా పరిస్థితి ఏంటని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినా పంచాయతీ, సీఆర్డీఏ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇటీవల వెంకటపాలెం గ్రామానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యేకు గ్రామంలో ప్రతి వీధిలోనూ స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే గ్రామ కార్యదర్శి విపిన్ బాబును పిలిపించి పరిష్కరించాలని ఆదేశించారు. కానీ ఇప్పటికీ పరిస్థితిలో మార్పురాలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ☛ వెంకటపాలెంలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో పని చేస్తున్న కొంతమంది పారిశుద్ధ్య కార్మికులను సీడ్ యాక్సిస్ రహదారి శుభ్రం చేయటానికి పంపుతున్నారు. దీంతో మిగతా కార్మికులు డ్రెయిన్లను శుభ్రం చేయలేకపోవటంతో మురుగు పేరుకుపోతోంది. దీంతో దోమలు పెరిగి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ☛ ఐనవోలు గ్రామంలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కొంతమంది పారిశుద్ధ్య కార్మికులు పని మానేశారు. ఉన్న కొద్దిమందితో సైడు కాలువలు, రహదారులను శుభ్రం చేయటం కష్టమవుతుంది. గ్రామంలో ప్రైవేటు వసతి గృహాలు, టిడ్కో గృహాల కారణంగా జనాభా పెరిగింది. ఆ మేరకు కార్మికుల సంఖ్య పెరగలేదు. ☛ వడ్డమాను గ్రామ సీఆర్డీఏ పరిధిలో లేకపోవటంతో అక్కడ కేవలం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులే ఉన్నారు. దీంతో గ్రామంలో సైడు కాలువలు, రహదారులను శుభ్రం చేయటం కష్టంగా మారింది. దీనిపై తుళ్లూరు మండల ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లోని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

వెంకటపాలెంలో రోడ్డుపైకి వచ్చిన నీరు

మండలం: తుళ్లూరు	జనాభా : 60 వేలు
గ్రామ పంచాయతీలు : 19	
పారిశుద్ధ్య, తాగు నీటి సిబ్బంది : 110	
29 గ్రామాల్లో సీఆర్డీఏ పారిశుద్ధ్య కార్మికులు : 170	

పత్తి పంటకు ఎండ దెబ్బ

ఏటుకూరు సమీపంలోని పొలాలలో నీరులేక సరిగా ఎదగని మొక్కలు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వానాకాలం వచ్చినా ఎండలు మండి పోతున్నాయి. జులై నెలలో సగం రోజులు ఇప్పటికే గడిచి పోయాయి. దీంతో కోటి ఆశలతో పత్తి పంట వేసిన అన్నదాతలు ఆదిలోనే ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పత్తి విత్తనాలు మొలక దశలో ఉన్నాయి. ఈ సమయంలో మొక్కలు ఎదుగుదలకు వర్షాలు అత్యవసరం. కానీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే సాగుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని రైతులు చెబుతున్నారు. ప్రత్తిపాడు, గ్రామీణ గుంటూరు, కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాలలోని గ్రామాల్లో కర్షకులు ఇప్పటికే పత్తి మొక్కలు నాటారు. ఒక్క వట్టిచెరుకూరు మండలంలోనే 2 వేల ఎకరాలలో పత్తి విత్తనాలు నాటారు. వీరంతా వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా మొక్కలు పెరిగేందుకు అవసరమైన ఎరువులు భూమిలో వేసేందుకు ఎదురు చూస్తున్నారు.

మార్కెట్ యార్డు సిబ్బందికి తాఖీదులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న నలుగురు పొరుగు సేవల సిబ్బందికి బుధవారం యార్డు కార్యదర్శి జేవీ సుబ్బారావు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. విధుల్లో అలసత్వం, నిధుల దుర్వినియోగానికి పాల్పడడంతో దిలీప్, ప్రవీణ్, నాగేశ్వరరావు, వసంతరావులకు తాఖీదులు ఇచ్చారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాల్సిందిగా సూచించారు.

సంపద సృష్టించే రాజధానిగా అమరావతి

మంగళగిరి: కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ అనురాధ

వేమూరిపాడులో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, నాయకులు

మంగళగిరి, న్యూస్‌టుడే: సంపద సృష్టించే రాజధానిగా అమరావతిని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకువెళుతున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక పరిధిలోని ఆత్మకూరులో బుధవారం స్థానిక నాయకులతో కలిసి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేక ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మండల తెదేపా అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాసరావు, కార్యదర్శి మల్ల వరపు వెంకట్, సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి పాల్గొన్నారు. ✤ మంగళగిరి 23వ వార్డులో స్థానిక తెదేపా నాయకులతో కలిసి బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధులు గుత్తికొండ ధనుంజయ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

ఫిరంగిపురం (గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుపరిపాలన అందుతుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండలంలోని వేమూరిపాడులో బుధవారం ఉదయం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రావణ్‌కుమార్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్లు, తాగునీరు, ఉచిత గ్యాస్, ఇళ్ల స్థలాల వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త చింతకాయల సాయి తెదేపాకి వచ్చారు. శ్రావణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ చిన్ననరసింహారావు, కటికల రామకోటేశ్వరరావు, సుమన్, పచ్చలరత్నరాజు, పుల్లగూర సీతారామయ్య, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్‌ల మంజూరుకు దరఖాస్తులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం, విజయవాడ సౌజన్యంతో తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో అధికారులు స్థానికులకు పాస్‌పోర్ట్ రిజిస్ట్రేషన్ సేవలు అందిస్తున్నారు. బుధవారం స్థానికులు సీఆర్డీఏ కార్యాలయానికి వచ్చి నూతన పాస్‌పోర్ట్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 22, 23న విజయవాడ పాస్‌పోర్ట్ కార్యాలయం నుంచి తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయానికి అధికారులు వచ్చి వాటిని పరిశీలించి పాస్‌పోర్ట్‌లను మంజూరు చేయనున్నారు. గురువారం సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పిస్తున్నట్లు సీఆర్డీఏ లైవ్లీ హుడ్ స్పెషలిస్ట్ సి. హెచ్ శంకర్ తెలిపారు.

పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: బంగారు కుటుంబాల అభివృద్ధితో పేదరిక నిర్మూలన సాధ్యమవుతోందని లేమల్లెపాడు సర్పంచి పాతూరి శివపార్వతి అన్నారు. బుధవారం నిర్వహించిన పీ 4 గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతవరప్పాడు సచివాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచి దారా వెంకటరావు మాట్లాడారు.

ఉత్సాహంగా 'మీడియేషన్ వన్ కే వాక్'

కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

మంగళగిరి, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా 90 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా 'మధ్యవర్తిత్వం- దేశం కోసం' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ బుధవారం 'మీడియేషన్ వన్ కే వాక్' పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కె. సురేష్‌బాబు, ఎం. ప్రసన్నలక్ష్మీ పాల్గొని మాట్లాడారు. మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకా శివరామ్‌ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ "లా డే" శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు ఇంటర్నేషనల్ "లా డే" శుభాకాంక్షలు
పొట్లూరి శరత్‌చంద్రప్రసాద్
B.com.,B.L.D.P.M., అడ్వకేట్
డో.నెం: I-227ఎ, కొత్తపేట, మంగళగిరి
గుంటూరు జిల్లా. ఫోన్ : 98482 63836

International Law Day Greetings
RAGHAVAN K TALLAPAKA
S.V.DARSHAN TALLAPAKA
Advocates
HIGH COURT OF AP & TS
Flat No. 304, Crystal Castles, Near Hailand Arch, Chinakakani, Guntur-522 503
Email: thalapaka@gmail.com
Ph: +91 9676475123
Flat No. 1010, Jubilee Balpark Apartment, Road No.2, Jubilee Hills, Hyderabad - 500 045

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
మా క్లయింట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు, న్యాయవాద సోదరసోదరీమణులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
లంకా శివరామ్‌ప్రసాద్ B.Sc, B.L.
న్యాయవాది, మంగళగిరి
అధ్యక్షులు: మంగళగిరి బార్ అసోసియేషన్
Ph : 98482 69818
గద్దె రవికిరణ్ B.Tech, L.L.B.
న్యాయవాది, మంగళగిరి
Ph : 9030623941

కాలువలకు జలకళ

చింతలపూడిలో నిండిన కాలువ

చింతలపూడిలో కాలువ నిర్వహణ సరిగా లేకపోవడంతో సమస్యను సర్పంచి తాడిబోయిన రామకృష్ణ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 500 ఎకరాల్లో సాగుకు ఇదే ఆధారం. సరైన నిర్వహణ లేక ఏడాది నిధులతో ఈ ఏడాది వేసవిలో కాల్వ బాగుచేయించారు. పూడిక తీశారు. దీనికి కొంత పంచాయతీ నిధుల్నీ వెచ్చించారు. దీంతో కాల్వలు బాగుపడ్డాయి. సోమవారం కాల్వలకు నీళ్లు వదలడంతో ఆ నీరు మంగళవారం చింతలపూడి చేరింది. దీంతో జలకళ కన్పిస్తోంది. – న్యూస్‌టుడే, చింతలపూడి (దుగ్గిరాల)

మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అధునాతన వైద్య పరికరాలతో ప్రత్యేక వైద్యులతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని జిల్లా వైద్యసేవల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) డాక్టరు. బీ. వెంకట రంగారావు చెప్పారు. ప్రత్తిపాడులోని వైద్యశాలలో అందుతున్న సేవలను బుధవారం పరిశీలించారు. ప్రత్తిపాడుకు చెందిన గర్భవతి షంషాద్‌కు బుధవారం శస్త్రచికిత్స చేసి డెలివరీ చేసిన గైనకాలజిస్టు డా. విజయలక్ష్మి, వైద్యులు నాగార్జున, వర్షశ్రీ, సిబ్బందిని ఆయన అభినందించారు. రెండు రోజుల క్రితం 4.100 కిలోల శిశువును సాధారణ కాన్పు ద్వారా ఇక్కడి వైద్యులు బయటకు తీశారన్నారు. త్వరలో ఎక్స్‌రే మిషన్ వస్తుందని, రక్త నిల్వల కేంద్రం ఏర్పాటు చేయించడంతో పాటు వైద్యశాలను నూతన భవనంలోకి త్వరలోనే మార్చి రోగులకు, వైద్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ముఖ ఆధారిత హాజరు లేని ముగ్గురు వైద్యులపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఇన్‌పేషంట్ ఓపీలో సీ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌లోకి ప్రత్తిపాడు వైద్యశాల వచ్చిందన్నారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంటు డా. ప్రవీణ కుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు పొనకల బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటున్నూ తెలంగాణా రాష్ట్రం, సికింద్రాబాద్, తిరుమలగిరి, సూర్య ఎన్‌క్లేవ్, ప్లాటు నెం. 48రు నందు నివాసముంటున్న పల్లా పద్మకిషోర్ గారి భార్య అయిన మండవ కృష్ణవేణి అను వారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

నా క్లయింటు, ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని (1) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి, డోర్ నెం. 4-311రు నందు నివాసముంటున్న చిన్నం వీరాస్వామి గారి భార్య అయిన చిన్నం విజయలక్ష్మి (2) గుంటూరు జిల్లా, గుంటూరు, డోర్ నెం. 7-3-32రు నందు నివాసముంటున్న కారు జీవన్ గారి భార్య అయిన కారు స్వప్న అను వారల నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని వారితో ది. 12-07-2025న ఒక విక్రయ ఖరారు అగ్రిమెంటు వ్రాయించుకునియున్నారు. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని సదరు చిన్నం విజయలక్ష్మి మరియు కారు స్వప్న అను వారలు వారి పేరున జాయింటుగా గుంటూరు జిల్లా, మందడం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం. 2484/2019రుగా రిజిస్టర్డు కాబడిన అభివృద్ధి ఒప్పందము 9.14 మరియు జనరల్ పవరాఫ్ అటార్నీతో కూడిన అనుబంధ దస్తావేజు ద్వారా ఎ.పి.సి.ఆర్.డి.ఎ. వారి నుండి పొందియున్నారు. కావున షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, కోర్టు జప్తులు, హామీలు, బ్యాంకు ష్యూరిటీలు, భాగలబ్ధ తగాయిదాలు, హక్కులు వగైరా ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు తగు ఆధారములతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రసుకు రిజిస్టర్డు పోస్ట్ తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. సదరు గడువు లోపు ఎవరినుండైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరా రాని యెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి పైన తెలిపిన వారి నుండి రిజిస్టరు విక్రయ దస్తావేజు ద్వారా పొందగలరు. గడువు అనంతరము వచ్చే అభ్యంతరములు వగైరా పరిగణలోనికి తీసుకొనబడవు మరియు నా క్లయింటును బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తుళ్ళూరు మండలం, మందడం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన మందడం గ్రామం తాలూకా సర్వే నెం. 431రు, టౌన్‌షిప్-16, సెక్టార్- 141, కాలనీ-613, బ్లాకు -4246, ప్లాటు నెం. 18రు, ఉప వర్గం-సి2 దాఖలా చ.గ.500-0ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు.. తూర్పు :** 15.6 మీటర్లు వెడల్పు గల రోడ్డు, దక్షిణం: 17.0 మీటర్లు వెడల్పు గల రోడ్డు, **పడమర: 16–141–613–4246–17**-సి2రు, **ఉత్తరం: 16–141–613–4246–19–**సి2రు, ప్లాటు పొడవు: **82.01** చ.అ. ప్లాటు వెడల్పు: **54.8561** చ.అ.

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 500-0లు లేక చ.మీ. 418.0635లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమున్నూ సదరు స్థలముపై గల యావత్ యీజ్‌మెంట్ హక్కులతో సహా...

గుడిపాటి కృష్ణ, అడ్వకేట్ & నోటరీ
హెచ్.ఐ.జి 479, న్యూ హెచ్.బి.కాలనీ, భవానిపురం,
విజయవాడ-520012 సెల్ నెం. **98662 15405**

ఈ తూములపై నడిచేదెలా..?

ప్రత్తిపాడులో ఎస్సీ, ఎస్టీ కాలనీల మధ్య రాకపోకలు సాగించేందుకు విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రెండు కాలనీ మధ్య నక్కల వాగు ఉంది. వాగులో రెండు తూములను స్థానికులు గతంలో ఏర్పాటు చేసుకుని డస్ట్ తోలగించారు. వర్షాలకు కొట్టుకుని పోవడంతో తూములపై నుంచి రాకపోకలు సాగించేందుకు వీలులేక చుట్టూ అర కిలోమీటరు తిప్పుకొని మా పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, ప్రత్తిపాడు**

చెత్త బండి.. కదలదండి

కొర్నెపాడులో నివాస గృహాల నుంచి నిత్యం ఉత్పన్నమయ్యే చెత్త తరలించేందుకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన వాహనం రెండేళ్లగా నిరుపయోగంగా ఉంటుంది. గ్రామంలో చెత్తను బయటకు తరలించకపోటంతో పలు వీధుల్లో పేరుకుపోయింది. ప్రస్తుతం చెత్తను రిక్షాలపై సంపద కేంద్రానికి తరలించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి వాహనాన్ని అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, కొర్నెపాడు(వట్టిచెరుకూరు)

పారిశుద్ధ్య కార్మికుల రక్షణకు ప్రాధాన్యం

కార్మికులకు కిట్లు అందజేసిన అడిషనల్ కమిషనర్ శకుంతల, అధికారులు

మంగళగిరి, న్యూస్‌టుడే: 'నమస్తే-2025' లో భాగంగా మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థలో మురుగునీరు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికుల వ్యక్తిగత రక్షణ కోసం పీపీఈ కిట్లను నగరపాలక అడిషనల్ కమిషనర్ శకుంతల బుధవారం నగరపాలక కార్యాలయంలో అందజేశారు. పారిశుద్ధ్య పనుల్లో జీరో మరణాలు సాధించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. కార్మికులకు నైపుణ్య శిక్షణతోపాటు పీఎంజేఏవై కింద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

నిల్వలు పరిశీలిస్తున్న అధికారులు

మంగళగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వీటిలో సరైన పత్రాలు లేని కారణంగా రూ. 3,30,850 విలువైన విత్తనాలు, స్టాక్ బోర్డుల్లో నమోదు చేయనందున రూ. 6,16,419 విలువైన 510 లీటర్ల పురుగు మందుల విక్రయాలను నిలిపివేసినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, నిబంధనలు పాటించకుంటే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజిలెన్స్ సీఐ సీహెచ్ రవిబాబు, మంగళగిరి, గుంటూరు మండల వ్యవసాయాధికారులు శైలజారాణి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి చేయూత

పెదనందిపాడు: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అభివృద్ధి నిమిత్తం దాత ఎన్ఆర్ఐ నన్నపనేని బ్రహ్మం స్టాఫ్‌వేర్ ఇంజినీర్ రూ. 50 వేలు విరాళాన్ని పెదనందిపాడు ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ బ్యాంకు ఖాతాలో జమచేసినట్లు కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా దాత బ్రహ్మం కు ఆ కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రామికుల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే కార్మికులు సమ్మె బాట పట్టారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు అన్నారు. తాడేపల్లిలోని నగరపాలక జోనల్ కార్యాలయం ఎదుట కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 60 ఏళ్లు నిండాయని 5 వేల మంది కార్మికులను ఇంటికి పంపారని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికైనా చర్చలకు ఆహ్వానించాలని కోరారు. సీఐటీయూ నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ఎర్రబాలెం గ్రామంలో బుధవారం మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ★ మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యాన మంగళగిరిలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో పనిచేసే కార్మికులు నగరపాలక ప్రధాన కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చంగయ్య, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాల పెంపునకు కృషి

దుగ్గిరాల: చిత్రలేఖనంలో ప్రతిభ చూపిన విద్యార్థులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. 'వరల్డ్ యూత్ స్కిల్ డే' సందర్భంగా మండలంలోని దుగ్గిరాల, రేవేంద్రపాడు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి..విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఒకేషనల్ శిక్షకులు జె. పార్వతి, పి. ఝాన్సీ, జి. కల్యాణి, ఎల్. జనార్దనరావు, బేబీ షాలిని, హెచ్ఎంలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస, చిత్రలేఖన పోటీలు

నల్లపాడు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: నల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ వేడుకలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్ఞాన ప్రసూన ఆధ్వర్యంలో ఒకేషనల్ ట్రైనర్లు కాత్యాయిని, దయాబాబు, నరసింహాచారి విద్యార్థులు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలైన సాయిశ్రీ, అలెక్స్, విజయ్ కుమార్‌లకు బహుమతులు అందించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ సంస్థ ప్రాయోజిత బ్యాంక్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)
పెదపలకలూరు శాఖ, డి.నెం.1-8-30/1, పలకలూరు రోడ్డు, పవర్ స్టేషన్ దగ్గర,గుజ్జనగుండ్ల,గుంటూరు-522006.
ఫోన్: 0863-2245400. E-mail: bm0080@apgb.bank Lr.No.7080/30D Notice 2025-2026/001,, Date : 15-07-2025

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

To: ఋణగ్రహీత: 1) వడ్లమూడి నాగేశ్వరరావు (లేటు), తండ్రి : పాపయ్య, నివాసము : గరికపాడు, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా-522018, వడ్లమూడి నాగేశ్వరరావు యొక్క చట్టబద్ధమైన వారసులు : 1ఎ) వడ్లమూడి మురళీ కుమారి, భర్త : నాగేశ్వరరావు, డి.నెం.2-29, గరికపాడు గ్రామము, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా-522018, 1బి) కొమ్మినేని రేణుక, భర్త : గురు విష్ణు, డి.నెం.3-59, ధరణికోట గ్రామము, అమరావతి మండలం, గుంటూరు జిల్లా-522020, 1సి) కొర్లకుంట మాధవి, భర్త : అజయ్‌బాబు, డి.నెం.6-15/1, గుడిపూడి గ్రామము, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా-522402, 1డి) వడ్లమూడి అప్పారావు, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం.2-29, గరికపాడు, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా-522018, 2) వడ్లమూడి అప్పారావు, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం.2-29, గరికపాడు, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా-522018, సహ-పూచీదారు/హామీదారు : 3) కొమ్మినేని గురు విష్ణు, తండ్రి : పిచ్చయ్య, డి.నెం.3-59, ధరణికోట గ్రామము, అమరావతి మండలం, గుంటూరు జిల్లా-522020, తనఖాదారు: 4) వడ్లమూడి అప్పారావు, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం.2-29, గరికపాడు, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా-522018,
విషయము: వడ్లమూడి అప్పారావుకి చెందిన ఆస్తుల విక్రయము గురించి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పెదపలకలూరు బ్రాంచి వారికి ఎ/సి నెం. 70803010000 9248 నందు ఋణపడిన సైకము వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద.
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పెదపలకలూరు బ్రాంచి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద ది.15-11-2024 న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.13-03-2025 న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పెదపలకలూరు బ్రాంచి కి చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.
ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడు అమ్మకపు నోటీసు ద్వారా తెలియజేయబడును. మరియు ఆస్తి అత్యధిక ధరను అందించే వ్యక్తికి విక్రయించబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తుల వివరములు
ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, బండారుపల్లి గ్రామం, గరికపాడు గ్రామ పంచాయతి ఏరియా, బండారుపల్లి శివారు డి.నెం.865, డోర్ నెం.2-29, అసెస్‌మెంట్ నెం.145 నందలి 243 చ॥గ॥ల విస్తీర్ణంలోని శ్రీ వడ్లమూడి అప్పారావుకు చెందిన స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ గల నివాస భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సింగు శివలీలకు చెందిన ఆస్తి-54అ॥లు; దక్షిణం: పంచాయతి బజారు-40.6అ॥లు, పడమర: గల్లి బజార్-54అ॥లు, ఉత్తరం: పంచాయతి బజారు-40.6అ॥లు.
తేది : 15-07-2025, స్థలము : గుంటూరు సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్.

గుంటూరు పశ్చిమ

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: టౌన్-3 సబ్ డివిజన్ పరిధిలో రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ రాజమోహనరావు తెలిపారు. దీనివల్ల గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆదర్శనగర్, మహర్షి దయానందనగర్, అంకిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.



కృష్ణనగర్ రైతుబజార్‌లో ధరలు కిలో ఒక్కంటికీ రూ.ల్లో టమాట 30, వంగ 34, బెండ 27, పచ్చిమిర్చి 68, కాకర 40, బీర 40, క్యాబేజి 23, క్యారెట్ 45, దొండ 32, బంగాళదుంప 26, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్ళు 43, దోస 20, సొర 18, పొట్లకాయ 20, అరటికాయ 7, చామదుంప 28, మునగ 9, బీట్‌రూట్ 34, కీరాదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికమ్ 93, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 26, అల్లం 55, వెల్లుల్లి 110. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
97042 53525, 80085 74897

? అంకమ్మనగర్ కంకరగుంట వంతెన కింద చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. **- స్థానికులు, అంకమ్మ నగర్**

✔ చెత్త, చెదారం తొలగించి శుభ్రం చేయిస్తాం.
- అంగడి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నగరపాలక సంస్థ

☛ శాంతినగర్ ఎనిమిదో లైన్‌లోని కాల్వల్లో పిచ్చి మొక్కలు మొలిచి మురుగు ముందుకు పారడం లేదని స్థానికులు సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా'కు తెలిపారు. ఈ విషయాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో పిచ్చి మొక్కలు తొలగించి మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

స్పందనకు వందనం

మంచినీటి సరఫరా గాడిన పడినట్లేనా..!

అధికారుల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొలిక్కి

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గుంటూరు నగరంలో మంచినీటి సరఫరా గత మూడు, నాలుగు రోజులుగా నిలిచిపోయింది. వాటర్ వర్క్స్ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగింది. రెండు రోజులుగా కొన్ని ప్రాంతాల్లో మంచినీరు అసలు సరఫరా కాకపోవడం వల్ల ఎద్దడి తలెత్తింది. దీంతో జనం మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో మేయర్ కోవెలమూడి రవీంద్ర కార్మికుల వద్దకు వెళ్లి ప్రజలు ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు. దీనికి కొంత మంది కార్మికులు మెత్తబడ్డారు. ఏడుగురు కార్మికులు విధులకు హాజరయ్యారు. మరో ఏడుగురు పర్మినెంట్ ఉద్యోగులతో మూడు షిఫ్టుల్లో పనులు చేయిస్తుండడంతో సమస్య కొలిక్కి వచ్చింది. ఇంజినీరింగ్ అధికారులు తీసుకున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నగరంలోని పలు రిజర్వాయర్లకు పంపింగ్ సజావుగా సాగుతోంది.

లక్ష్మీపురం హెచ్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్ల ఆవరణలోని సంప్‌లోకి నీరు

రిజర్వాయర్లలోకి చేరిన నీరు

గుంటూరు పశ్చిమ పరిధిలోని రిజర్వాయర్లు గత రెండు రోజులుగా నిండడం గగనమైపోయింది. పంపింగ్ జరగక పోవడం వల్ల మంచినీటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. చివరకు శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేద్దామన్నా నీళ్ల లేని పరిస్థితి. అటువంటిది బుధవారం మాత్రం లక్ష్మీపురం, స్తంభాలగరువు, శ్యామలనగర్, గుజ్జనగుండ్ల, హనుమయ్యనగర్, ఏటీ అగ్రహారం, కేవీపీ కాలనీ, హెచ్‌బీ కాలనీ ప్రాంతాల్లోని రిజర్వాయర్లలోకి మంచినీళ్లు వచ్చాయి. లక్ష్మీపురం హెచ్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్ల ఆవరణలోని సంప్‌లోకి కూడా నీళ్లు వచ్చి చేరాయి. దీంతో మోటార్ల ద్వారా రామన్నపేట, కొరిటెపాడు ప్రాంతాలకు బుధవారం తాగునీరు సరఫరా చేశారు. లక్ష్మీపురంలోని మూడు రిజర్వాయర్లు 14 అడుగుల మేర నిండాయి. దీంతో గురువారం ఉదయం కొరిటపాడు, అరండల్‌పేట, పొట్టిశ్రీరాములు నగర్, పండరీపురం తదితర ప్రాంతాలకు మంచినీటి సరఫరా సజావుగా సాగుతుందని అధికారులు తెలిపారు. స్తంభాలగరువులోని రెండు రిజర్వాయర్లు నిండడం వల్ల స్తంభాలగరువు, బి.ఆర్.గార్డెన్స్, చంద్రమౌళీనగర్, కృష్ణనగర్, పట్టాభిపురం ప్రాంతాలకు గురువారం ఉదయం మంచినీటి సరఫరా జరగనుంది. హనుమయ్యనగర్, గుజ్జనగుండ్ల, శ్యామలనగర్, ఏటీ అగ్రహారం, హెచ్‌బీ కాలనీ రిజర్వాయర్లకు సైతం నీళ్లు వచ్చాయి. దీంతో వాటి పరిధిలోని ప్రాంతాలకు మంచినీటి సరఫరా సజావుగా సాగనుంది. శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు. ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డీఈ రమేష్ తదితరులు తక్కెళ్లపాడు వాటర్‌వర్క్స్‌ను పరిశీలించారు. పంపింగ్ జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. గుంటూరు ఛానల్ వద్ద ఓ గుత్తేదారు గండి కొట్టడాన్ని గమనించి వెంటనే పూడ్చి వేయించారు. పట్టిసీమ నీరు వచ్చి చేరడం వల్ల కొన్నాళ్ల పాటు నగరవాసులు నీరు కాచి చల్లార్చి తాగాలని నాగమల్లేశ్వరరావు సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

22న మెగా జాబ్‌మేళా

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఈనెల 22న మెగా జాబ్‌మేళా బ్రాడీపేటలోని మాస్టర్ మైండ్స్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్నట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన బ్రోచర్‌ను ఆమెతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సంజీవరావు ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేశ్ యువగళంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు 22వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. 24 కంపెనీలు మేళాకు రాబోతున్నాయి. 10వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు చదువుకున్న యువత ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెక్స్ జెన్, అపెక్స్, టాటా, ఆదిత్య బిర్లా, మెడ్ ప్లస్, వరుణ్ గ్రూప్, మాస్టర్ మైండ్స్, క్లేవాంట్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీలు రాబోతున్నాయన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని యువతీ యువకులు అందరూ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక ఇప్పటివరకు ఒక మెగా జాబ్‌మేళా, ఆరు మినీ జాబ్‌మేళాలు నిర్వహించామని వివరించారు.

బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి, సంజీవరావు

రూ.16.25 లక్షల అపరాధరుసుం

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడే వారితోపాటు అదనపు లోడ్ వినియోగిస్తున్నవారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా ఒకేసారి 51 బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గుంటూరులోని డి.12 సెక్షన్ పరిధిలో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 337 మందికి నోటీసులు జారీచేసి రూ.16.25 లక్షల అపరాధ రుసుం వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో అనుమతించిన లోడ్ కన్నా ఎక్కువ వినియోగిస్తున్న వారే అధికంగా ఉన్నారన్నారు. అక్రమంగా విద్యుత్తును వాడుకుంటున్న నలుగురిని గుర్తించామన్నారు. విద్యుత్తు చౌర్యం సామాజిక నేరం అని అందరూ తెలుసుకోవాలన్నారు. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వరరావు, ఈఈ శ్రీనివాసబాబు, డిప్యూటీ ఈఈలు రవికుమార్, మల్లికార్జునప్రసాద్, రాజమోహనరావు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడే వారి వివరాలను 94408 12263, 94408 12360, 94408 12361 నంబర్లకు ఫోన్ చేసి తెలపాల్సిందిగా కోరారు. తమకు సమాచారం అందజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

మానవ అక్రమ రవాణా అరికట్టాలి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత అని జీఆర్పీ ఎస్సై అనిత, ఆర్పీఎఫ్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. బుధవారం రైల్వేస్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఫ్లెక్సీలు, గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయకర్త కోలా సమీర్‌కుమార్ మాట్లాడుతూ... జులై 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే, పోలీస్, జీఆర్పీ, చైల్డ్‌లైన్, క్రాఫ్, బాలల సంక్షేమ విభాగం, బాలల సంక్షేమ సమితి సహకారంతో ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణా జరిగినప్పుడు ఉచిత సహాయ నంబర్ 1098కు, 18001027222కు తెలియజేయాలని కోరారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

పటాభిపురం: హోటళ్లు, లాడ్జిల యజమానులు భద్రతా కారణాల దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గుంటూరు పశ్చిమ వలయ డీఎస్పీ అరవింద్ సూచించారు. అరండల్‌పేట, పట్టాభిపురం ఠాణా పరిధిలోని లాడ్జిలు, హోటళ్ల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. డీఎస్పీ అరవింద్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలి. మైనర్ వ్యక్తులకు గదులు ఇవ్వకూడదు. లాడ్జిలకు వచ్చిన వాళ్ల వ్యక్తిగత చిరునామాలు, వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలి. కేసుల విచారణ సమయంలో పోలీసులకు సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐలు వెంకటేశ్వర్లు, ఆరోగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ అరవింద్

నేడు బృందావన శ్రీనివాసుడికి తిరుప్పావడ సేవ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిరుమలలో నిర్వహించే సేవలలో తిరుప్పావడ సేవ విశిష్టమైనది. గుంటూరు తిరుపతిగా పేరుపొందిన గుంటూరు బృందావన గార్డెన్స్ అయిదో లైను లోని శ్రీకంచి కామకోటి పీఠ పద్మావతిగోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిత్యం తిరుమల ఆలయంలో పూజలు, కైంకర్యాలు ఎలా జరుగుతుంటాయో అలానే చేస్తుంటారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా భక్తులకు తిరుప్పావడ సేవ ఎలా ఉంటుందో దర్శింపజేసేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం పది గంటలకు దీన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

19 నుంచి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీల్లో జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి దామచర్ల శ్రీనివాసరావు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు సంబంధించిన బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. దామచర్ల మాట్లాడుతూ అండర్-11 నుంచి సీనియర్స్ వరకు అన్ని విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. మాస్టర్స్ విభాగంలో అండర్-35 ప్లస్ నుంచి 70 ప్లస్ వరకు పోటీలు జరుగుతాయన్నారు. పోటీల నిర్వహణకు బ్యాడ్మింటన్ కోర్టుల్లో మరమ్మతులు నిర్వహించామన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు పోటీలకు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సతీష్ చంద్ర, సహాయ కార్యదర్శి రాము, రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

సీప్లెక్స్ చికిత్సతో రోగికి స్వాంతన

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఎలుకల మందు తిని ప్రాణాపాయస్థితిలో వచ్చిన ఓ యువతి(25)కి సెంట్రీఫ్యూగల్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్(సీప్లెక్స్) అనే ప్రత్యేకమైన చికిత్సతో స్వాంతన చేకూర్చినట్లు గుంటూరు కిమ్స్-శిఖర ఆసుపత్రి సంచాలకులు, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ విష్ణుప్రసాద్ బుధవారం తెలిపారు. ఆమె కాలేయం బాగా దెబ్బతిని, బిలిరుబిన్, ఐఎన్ఆర్ బాగా పెరిగి, లివర్ ఎంజైమ్‌లు ఎక్కువగా ఉన్నట్లు కనిపించాయన్నారు. ఔషధాలు, సపోర్టివ్ కేర్‌తో వ్యాధి తీవ్రత తగ్గకపోగా ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ దశలో కాలేయ మార్పిడి చెయ్యడం మంచిదని వైద్యులు సూచిస్తారన్నారు. దీనికి దాతలు అవసరమన్నారు. దీంతో ఆమె ప్రాణాలు కాపాడేందుకు ఆసుపత్రిలో వివిధ విభాగాల నిపుణులైన వైద్యుల బృందం చర్చించుకుని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సీప్లెక్స్ చికిత్స చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ విధానంలో రక్తంలోని విషతుల్యాలను ప్రత్యేకమైన రక్తశుద్ధి విధానంలో తొలగించినట్లు తెలిపారు. దీంతో ఆమె కోలుకున్నారు. ఈ చికిత్సల్లో తనతోపాటు గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు ప్రతాప్‌మౌళి, ప్రసన్నకుమార్, రేడియాలజిస్టులు వివేక్, యామిని తదితరులు పాల్గొన్నారని వివరించారు.

ప్రత్యేక వైద్యుల పోస్టులు భర్తీ చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రి (జీజీహెచ్)లో పలు విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి అన్నారు. జీజీహెచ్‌లోని పలు విభాగాల్లో వైద్యులు లేకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోందని, పేద, మధ్య తరగతి ప్రజలు నిస్సహాయతకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టులు భర్తీ చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సుందరాచారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ వైద్యులు ఎస్ఎస్‌వీ రమణకు వినతిపత్రం అందించారు. నాయకులు శివాజీ, అరుణ్ కుమార్, విటల్‌రెడ్డి, జగన్నాథం, వెంటరత్నం, మస్తాన్‌వలి, వైద్యులు శ్రీధర్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారికి వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

ఉద్యోగోన్నతికి జాబితా నివేదన

గుంటూరు వైద్యం : గుంటూరు వైద్య కళాశాలలో సహాచార్యులుగా పనిచేస్తున్న వారిలో ఉద్యోగోన్నతికి అర్హులైన 16 మంది వైద్యుల జాబితాను బుధవారం రాష్ట్ర వైద్య విద్య సంచాలకుల కార్యాలయానికి పంపారు. సర్వీసు నియమాల ప్రకారం మూడేళ్ల బోధనానుభవం ఉన్న వారికి మాత్రమే ఆచార్యులుగా పదోన్నతి కల్పిస్తారు. ఈ నిబంధనను సడలించి ఏడాది అనుభవం ఉన్నా పదోన్నతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే విడతలో వీరికి ఆచార్యులుగా ఉద్యోగోన్నతి కల్పించనున్నారు.

స్మార్టు మీటర్ల అమలు నిలిపేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: స్మార్టు మీటర్ల అమలు తక్షణం నిలిపివేయాలని, ఇప్పటికే బిగించిన మీటర్లు తొలగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు ఛార్జీల పెంపు వెనక్కి తీసుకోవాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నేతాజీ మాట్లాడుతూ 2024-25లో అదనంగా వసూలు చేసిన రూ.2787 కోట్లు ప్రజలకు తిరిగి చెల్లించాలన్నారు. సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీతో జరిగిన ఒప్పందం రద్దు చేసుకోవాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలన్నారు. నాయకులు కోటేశ్వరరావు, హనుమంతురావు, మాల్యాద్రి, అరుణ్‌కుమార్, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, రంగారెడ్డి, శివాజీ, రామారావు, ఈశ్వరరావు, జగన్నాథం, చైతన్య, యశ్వంత్, బన్నీ, కె.అజయ్‌కుమార్, అరుణ, చిష్టి, సలీం, చిన్న పాల్గొన్నారు.

పర్యవేక్షణ కొరవడి.. అవస్థలు మిగిల్చి..

గోరంట్ల, న్యూస్‌టుడే

కాల్వలు..యూజీడీ మ్యాన్‌హోల్ మూతలు.. విద్యుత్తు స్తంభాలు వీటన్నింటిని సరిచూసుకుంటూ అధికారుల పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణాలు చేపడితే అనంతరం ఎటువంటి సమస్యలకు ఆస్కారం ఉండదు. కానీ నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు వారు ఒప్పుకున్న పనులను ఇష్టానుసారం చేసుకుంటూ పోతున్నారు. నిర్మాణాలన్నీ పూర్తయ్యాక పొరపాట్లు, ఇబ్బందులు బయటపడుతున్నాయి. సంవత్సరాలుగా నిలిచిన రెడ్డిపాలెం ప్రధాన రహదారి పనులను కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రారంభించారు. అప్పటి నుంచి నెమ్మదిగా సాగుతూ ఇటీవల పూర్తయ్యింది. అంతా పూర్తయినా రోడ్డుపై ఉన్న యూజీడీ మ్యాన్‌హోల్ మూతలతో రాకపోకలకు ఇక్కట్లు తప్పడం లేదని వాహనచోదకులు వాపోతున్నారు.

రెడ్డిపాలెం ప్రధాన రహదారిలో వేగనిరోధకంతో సమాంతరంగా మ్యాన్‌హోల్ మూత

11 చోట్ల మ్యాన్‌హోల్ మూతలు: రెడ్డిపాలెం ప్రధాన రహదారిలో ఆదిత్యనగర్ 1వ లేను నుంచి రెడ్డిపాలెం చెరువు వరకు ఎన్‌క్యాప్ నిధులతో చేపట్టిన పనులు ఇటీవల పూర్తయ్యాయి. అయితే ఈ మార్గంలో 11 యూజీడీ మ్యాన్‌హోల్స్ మూతలున్నాయి. ఒక ట్రెండు చోట్ల మినహా మిగిలిన మూతలన్నీ రోడ్డు కంటే ఎత్తులో ఉన్నాయి. కొన్నిచోట్ల వేగనిరోధకాలతో సమాంతరంగా ఉన్నాయి. దీంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: టీజేపీఎస్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్కే పర్వీన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. ఈనెల 12న నరసరావుపేటలో జరిగిన లేజర్ రన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్ 17 విభాగంలో పర్వీన్ తృతీయ స్థానం కైవసం చేసుకుంది. ఈనెల 15న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన జిల్లా అథ్లెటిక్స్ మీట్‌లో 100 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం, 100 మీటర్ల హర్డిల్స్‌లో ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు. ఈనెలలో పాట్నాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడాకారిణిని కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం అభినందించారు. కళాశాల పీజీ ప్రిన్సిపల్ అనితాదేవి, వ్యాయామ అధ్యాపకులు వాసుదేవరావు, కోచ్ శివాజీ పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి

'ఉనికి కోసం జగన్ పడరాని పాట్లు'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థపాలనతో కూటమి ప్రభుత్వం గ్రాఫ్ ప్రజల్లో రోజురోజుకీ పెరుగుతుండడంతో ఏమిచేయాలో పాలుపోక మునిగిపోతున్న నావ లాంటి వైకాపా ఉనికిని కాపాడుకునేందుకు జగన్‌తోపాటు వైకాపా నేతలు పడరాని పాట్లు పడుతున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శించారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అయిదేళ్ల పాలనలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ ఇప్పుడు చట్టాలు, న్యాయం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. మూడు, నాలుగేళ్లలో అధికారంలోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నారు. 151 సీట్ల నుంచి 11 స్థానాలకు పడిపోయిన జగన్ ఇంకా అధికారం కోసం వెంపర్లాడడం సిగ్గుచేటని మోహనకృష్ణ పేర్కొన్నారు.

'పెట్టుబడులు రాకుండా చేయాలని వైకాపా కుట్ర'

మహిళా ఎమ్మెల్యేపై వైకాపా నేత ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని న్యాయస్థానాలు తప్పుపట్టినా..జగన్ మాత్రం ఇప్పటివరకు స్పందించకుండా వెనకేసుకొస్తున్నారని ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలని వైకాపా కుట్ర పన్నింది. రప్పా...రప్పా నరికేయాలని పిలుపునిచ్చిన నేతల్ని, నరికితే తప్పేంటి అని నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేసిన నేతల్ని జగన్ సమర్థించడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు చేయడం హేయం. వైకాపా నీచ రాజకీయం చేస్తుందని మండిపడ్డారు.

ఆశ్రమానికి ఇన్వర్టర్ వితరణ

గోరంట్ల, న్యూస్‌టుడే: సంఘ మిత్ర మహమ్మద్ సిరాజుద్దీన్ సహకారంతో వర్సటైల్ సర్వీసెస్ ట్రస్టు, శ్రీకృష్ణ అకాడమీ ఆధ్వర్యంలో ఏటుకూరులోని అభినందన పిల్లల ఆశ్రమానికి బుధవారం ఇన్వర్టర్ అందజేశారు. కార్యక్రమంలో వర్సటైల్ ట్రస్టు ఛైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్, ట్రస్టు సభ్యులు పాశం సర్దార్ అభినంద్‌యాదవ్, కోనంకి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి'

గోరంట్ల, న్యూస్‌టుడే: రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వం పనిచేయాలని వైకాపా నేత శైలజానాథ్ అన్నారు. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మన్నవ సర్పంచి నాగమల్లేశ్వరరావును బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాగమల్లేశ్వరరావుపై దాడి అత్యంత భయానకంగా జరిగిందన్నారు. రిమాండ్ రిపోర్టు పూర్తికాకుండానే కేసులో ముద్దాయిలుగా ఉన్న ఏ4, ఏ5 లను తొలగించినట్లు తెలుస్తుందన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో కేసును తారుమారు చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ కేసులో న్యాయబద్ధంగా విచారణ జరగాలన్నారు. కార్యక్రమంలో వైకాపా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డిప్యుటేషన్ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలి

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్, డీఆర్‌డీఏ, డ్వామా తదితర విభాగాల్లో డిప్యుటేషన్‌పై పనిచేసిన కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలని రాష్ట్ర పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కె.మోహనరావు కోరారు. బుధవారం జిల్లాపరిషత్తు కార్యాలయంలో ఆ సంఘం జిల్లా నాయకులు, జడ్పీ విభాగాల ఏవోలు సమావేశమయ్యారు. మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర పీఆర్ కమిషనర్ పంచాయతీరాజ్ ఉద్యోగులకు సంబంధించి డిప్యుటేషన్‌పై పనిచేసేందుకు జారీ చేసిన మార్గదర్శకాలు సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసేలా ఉన్నాయన్నారు. పంచాయతీరాజ్ అనుబంధ విభాగాల్లో పనిచేసిన కాలాన్ని ఆన్‌డ్యూటీగా భావించి సవరణ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జె.పూర్ణచంద్రారెడ్డి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పి.శామ్యూల్‌పాల్, ఎన్.నిర్మలభారతి, సీహెచ్.శ్రీనివాసరావు, బి.వి.మల్లేశ్వరరావు, డి.రామకోటయ్య పాల్గొన్నారు.

సమావేశమైన ఏపీ పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నాయకులు

విద్యార్థులకు అవగాహన

ఏటి అగ్రహారం : స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధా హైస్కూల్ విద్యార్థులు కొత్తపేటలోని మా అడ్వాన్స్ డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ 2040 కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. డాక్టర్ మందపల్లి ఆదినారాయణ మానవ అవయవాల పనితీరు, గర్భాశయంలో శిశువు కదలిక తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

పట్నంబజారు: విద్యా సంస్థల్లో శాంతియుత వాతావరణంలో విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలని ఏఆర్ డీఎస్పీ డి.ఏడుకొండలరెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సంగడిగుంటలోని చలమయ్య కళాశాలలో ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా సీఎం చంద్రబాబు శాఖమూరులో 6.8 ఎకరాల్లో పొట్టి శ్రీరాములు స్మృతివనం, 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు సీఆర్‌డీఏకి అనుమతులు ఇవ్వడంపై బుధవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నాజ్‌సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కొనకళ్ల సత్యం, ఎ.శ్రీను, గజ్వేల్ అంకారావు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

నాజ్‌సెంటర్: పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నసీర్

మాట నిలబెట్టుకుంటున్నాం: ఎమ్మెల్యే

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాటా నిలబెట్టుకుంటున్నామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం 17వ డివిజన్‌లోని చాకలిగుంట ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గతంలో ఇక్కడ కనీస సౌకర్యాలు ఉండేవికాదని, విద్యుత్తు, మంచినీటి అవసరాలకు ప్రజలు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తాగునీరు, విద్యుత్తు, రహదార్లు వంటి సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో ప్రజలకు చేరువయ్యామని వివరించారు. రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు.

వివాహిత అదృశ్యం

పట్టాభిపురం,న్యూస్‌టుడే: వివాహిత అదృశ్యమైనట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శారదాకాలనీకి చెందిన వివాహిత ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. బుధవారం ఆమె ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లిపోయారు. భార్య ఆచూకీ నిమిత్తం భర్త పలు ప్రాంతాల్లో గాలించారు. ప్రయోజనం లేకపోవడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుర్గా అనే వ్యక్తిపై అనుమానం ఉందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎన్నికైన విద్యార్థి నాయకులతో అవినీతి నిరోధక శాఖ ఎస్పీ మహేంద్ర మాతే

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలని అవినీతి నిరోధకశాఖ ఎస్పీ మహేంద్ర మాతే అన్నారు. బుడంపాడులోని ప్రాడిజి పాఠశాలలో విద్యార్థి క్యాబినెట్ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేంద్రమాతే పాఠశాలలో ఎన్నికైన హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, నాలుగు హౌస్‌లకు చెందిన కెప్టెన్స్, వైస్‌కెప్టెన్స్, స్పోర్ట్స్, లిటరరీ తదితరులకు బ్యాడ్జెస్, జెండాలను అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ సూర్యకుమారి, ప్రిన్సిపల్ వై.రధినీచౌదరి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమించే న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు,
ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
గుంటుపల్లి సాయివరప్రసాద్
న్యాయవాది. B.Com, LLB; Ph: 94416 57532, Ex: జనరల్ సెక్రటరి,
గుంటూరు బార్ అసోసియేషన్; అధ్యక్షులు: తాడికొండ నియోజకవర్గ టి.డి.పి. లీగల్ సెల్

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, టిడిపి లీగల్ సెల్
న్యాయవాదులకు, సహ న్యాయవాద
మిత్రులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
చుక్కపల్లి రమేష్, అడ్వకేట్
మాజీ ప్రెసిడెంట్: గుంటూరు బార్ అసోసియేషన్
అధ్యక్షులు: గుంటూరు జిల్లా టిడిపి లీగల్ సెల్
అరండల్‌పేట 2/4, గుంటూరు. సెల్: 94402 62022

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, జ్యుడిషియల్ సిబ్బందికి, న్యాయవాద గుమస్తాలకు, కక్షిదారులకు
ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు...
ఉచిత న్యాయ సలహా కొరకు
నారదాసు వీర మణీంద్రబాబు
న్యాయవాది, M.B.A., L.L.M
Guntur Bar Association
సెల్: 98858 34560

(c) eenadu

నీరందని చేలు.. నీరింకని కళ్లు..!

ఎండిపోయిన దుబ్బులను చూపిస్తున్న ఈయన. బీబీపురం **రైతు శ్రీనివాసరావు..** 22 ఎకరాల్లో కౌలు సాగు చేస్తున్నారు. రెండుసార్లు ఎదనాట్లు వేయగా రెండుసార్లూ నీరు లేక మాడిపోయింది. రూ.3.5 లక్షలు అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. మళ్లీ పంట వేయడానికి డబ్బులు లేక.. కౌలు ఎలా చెల్లించాలో పాలుపోక అవస్థలు పడుతున్నారు.

ఇదీ... గుడివాడ మండలం బొమ్ములూరులో నీరు లేక నెర్రెలిచ్చిన పొలం. సేరీవేల్పూరు, సిద్ధాంతం, వలిపర్తిపాడు తదితర గ్రామాల్లో 1,500 ఎకరాలు ఇలానే ఎండిపోయాయి. బొమ్ములూరు జాతీయ రహదారి 165 హెచ్ వంతెన సమీపంలో దాదాపు 600 ఎకరాల్లో పైరు మాడిపోయింది.

ఈనాడు ఈటీవీ పరిశీలన

ఎండిన పంటను చూస్తూ దీనంగా కూర్చున్న ఈ రైతు... **మాసినేని సాంబశివరావు.** గన్నవరం మండలం పురుషోత్తమపట్నంలో పదెకరాల్లో కౌలు సాగు చేస్తున్నారు. రూ.2 లక్షల అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టారు. రెండుసార్లు నాట్లు వేసినా.. నీరు లేక, వర్షం రాక పైరు మొత్తం పోయింది. దీంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతుండగా.. మూడోసారి పంట వేసేందుకు పైసా లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

ఇవీ.. గన్నవరం మండలం బీబీ గూడెం పరిధిలో నీళ్లలేక ఎడారిలా మారిన పొలాలు. పురుషోత్తమపట్నం, వెంకట నరసాపురం పరిధిలో దాదాపు 1500 ఎకరాల్లో నీరు లేక పంటలు ఎండాయిలా. రెండుసార్లు నాట్లు వేసినా రెండు వారాలుగా నీరు లేక ఇలా ఎందుకూ కొరగాకుండా పోయాయి.

చినుకు జాడలేక రైతు గుండె బరువైంది. భానుడి ప్రతాపం సాగు భూమిని ఎడారిగా మార్చేసింది. కళ్ల ముందే పంట మాడిపోతుంటే... నేల నెర్రెలు బారుతుంటే.. పెంచుకున్న ఆశలు.. పెట్టుకున్న పెట్టుబడి ఆవిరై.. అన్నదాత అల్లాడిపోతున్నారు. ఇదీ కృష్ణా జిల్లా శివారు మండలాల రైతుల దైన్యం. వరుణుడి సహాయ నిరాకరణ, ప్రభుత్వం నిధులిచ్చినా కాలువల నిర్వహణ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం వారి పాలిట శాపమైంది.

శివారులో ఎడారులు...

కూటమి సర్కారు ముందస్తుగా కాలువలకు నీరు విడుదల చేసింది. పట్టిసీమ నీరూ వదిలింది. కాలువల నిర్వహణకు పెద్దఎత్తున నిధులు ఇచ్చింది. రోజుకు 10 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నా... అధికారుల వైఫల్యంతో కాలువల నిర్వహణ పనులు చేయక శివారు ప్రాంతాలకు నీరు చేరడం లేదు. గోరుచుట్టుపై రోకటిపోటులా వర్షం జాడ లేక.. నీరొచ్చే మార్గం లేక.. పొలాల్లో పైరు మాడిపోయింది. గుడివాడ, గన్నవరం, గుడ్లవల్లేరు, అవనిగడ్డ, కృత్తివెన్ను, పెడన, బంటుమిల్లి తదితర మండలాల్లో వేల ఎకరాల్లో సాగు చేసిన రైతుల కష్టాలు వర్ణనాతీతం. ఎకరానికి రూ.15 వేలకు పైగా నష్టపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఇరిగేషన్ ఎస్ఈ మోహన్‌రావు మాట్లాడుతూ.. రైతులకు సాగునీటి కష్టాలు రాకుండా చూస్తామన్నారు.

– ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – గన్నవరం గ్రామీణం, గుడివాడ

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో బుధవారం లెక్కించారు. 23 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.4,37,16,236 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. వీటితో పాటు 395గ్రాముల బంగారం, 9.614 కిలోల వెండి వస్తువులను భక్తులు మొక్కుల రూపంలో చెల్లించారు. లెక్కింపును ఈవో శీనానాయక్ పర్యవేక్షించారు.

కాలువలకు 13,464 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు బుధవారం 13,464 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 9,958 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,506 క్యూసెక్కులు విడుదల చేశారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,717, ఏలూరు 1,404, బందరు 2,311, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,526 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

యువత ప్రతిభను వెలికితీసేందుకే నైపుణ్యాభివృద్ధి సంస్థ: మంత్రి

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర, వేదికపై కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన బుధవారం స్థానిక ఆంధ్రా జాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు చంద్రబాబు 2014-19 మధ్య నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి బందరు ఓడరేవు వినియోగంలోకి రానున్నందున విస్తారంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఓడల నిర్మాణానికి గోవా షిప్పింగ్ కంపెనీ ఎంవోయూకు ఆసక్తి చూపిందన్నారు. సింహాద్రి సంస్థ రూ.10 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 1000 ఎకరాల స్థలం కోరిందన్నారు. బందరును ఆదర్శవంతమైన తీర్చిదిద్దుతామని, ప్రతి ఆరు నెలలకు జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఆంధ్రా జాతీయ కళాశాలలో గ్లోబల్ క్యాపబిలిటీ, రీసెర్చ్ సెంటర్‌తో పాటు రూ.20 వేల నుంచి రూ.30 వేల కోట్ల అంచనా వ్యయంతో క్రిటికల్ మినరల్ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని, యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ జీవితాన్ని ఎల్లప్పుడూ సవాల్‌గా స్వీకరించాలని యువతకు సూచించారు. ఎస్పీ గంగాధరరావు, సీడాప్ జేడీఎం సుమలత, ఉపాధి కల్పనా అధికారి విక్టర్ బాబు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వంతో వివాదాల ముగింపు అంటూ న్యాయవాదులు, సిబ్బంది నినదించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారంపై బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గుత్తాల గోపి మాట్లాడుతూ ఇరుపక్షాల అంగీకారంతో మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకొనేందుకు కక్షిదారులు ముందుకు రావాలన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం అన్న నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఎవరికి వారు తమ పరిధిలోని కేసులను మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకుంటే ఇరుపక్షాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొంటుందన్నారు. న్యాయమూర్తులు ఎస్.సుజాత, బి.బాబూ నాయక్, కేవీఎల్ హిమబిందు, సీహెచ్.యుగంధర్, ప్రగడ సాయిసుధ, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు డి.పోతురాజు తదితరులు ప్రసంగించారు. జిల్లా కోర్టు నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన సాగింది.

ర్యాలీలో పాల్గొన్న జిల్లా జడ్జి గోపి, న్యాయమూర్తులు, సిబ్బంది

పొలానికి దమ్ము.. జనానికి దుమ్ము!

రైతులు దుక్కి దున్ని.. వరి నాట్లు వేసే తరుణమిది. పొలం పనుల కోసం ట్రాక్టర్లను విరివిగా ఉపయోగిస్తున్నారు. చాలాచోట్ల పొలం పనులకు ట్రాక్టరు వెనుక చక్రాలు తొలగించి.. దమ్ము చక్రాలు అమరుస్తున్నారు. వాటిని పొలంలో ఉపయోగించడానికి.. పని అయ్యాక ఇంటికి వెళ్లడానికి.. రహదారులపైనే ఇలా యథేచ్ఛగా తీసుకుపోతున్నారు. దమ్ము ట్రాక్టర్లకు ఉన్న ఇనుప చక్రాలతో దారులు అధ్వానంగా మారుతున్నాయి. సాగు పనులు పూర్తయ్యే వరకూ పొలంలోనే ఉంచడమో.. పని పూర్తయ్యాక ఒడ్డుకు తెచ్చి ఒకేసారి చక్రాలు మార్చుకుంటే దారులు పాడవకుండా ఉంటాయి. మరోవైపు చిన్న రహదారులపై ఇంత వెడల్పు ఇనుప దమ్ము చక్రాలతో వెళ్లడం చోదకులకూ ఇబ్బందిగా ఉంది.

గోశాల–మద్దూరు దారిలో దమ్ము చక్రాలతో..

గోశాల-మద్దూరు, కూచిపూడి, పెనుమత్స- మొవ్వ దారుల్లో కనిపించిన చిత్రాలివి. – ఈనాడు, కృష్ణా

‘కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు విడ్డూరం’

పటమట, న్యూస్‌టుడే: జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏనాడూ రాష్ట్రం గురించి పట్టించుకోలేదని, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్న ప్రజాప్రతినిధులు, నాయకుల వద్ద ప్రజలు కూటమి పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

తిరుపతమ్మ ఆలయంపై 70% సంతృప్తి

భక్తుల అభిప్రాయ సేకరణలో వెల్లడైన ఫలితం

అంశాల వారీగా..	సంతృప్తి శాతం
దర్శనం బాగా జరిగిందా?	71.4
మౌలిక వసతులు బాగున్నాయా?	62.6
ప్రసాదాలు తాజాగా, రుచిగా ఉన్నాయా?	75.5
పారిశుద్ధ్యం పరిస్థితి ఎలా ఉంది..?	67.9

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. తిరుపతమ్మ ఆలయంలో కీలక అంశాలపై భక్తుల అభిప్రాయాలకు పెద్దపీట వేస్తున్నారు. అమ్మవారి దర్శనాలు, మౌలిక వసతులు, పారిశుద్ధ్య చర్యలు, ప్రసాదాలు వంటి విషయాల్లో 70 శాతం భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయంలో విశాలమైన క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో ఒకేసారి వేల మంది దర్శనానికి వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లో రెండు ఉచిత క్యూలైన్లు నడుపుతున్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య లడ్డూ ప్రసాదాల నాణ్యత తను స్వయంగా సమీక్షించి మెరుగుపరచాలని ఆదేశించారు. 25 మంది ప్రత్యేక సిబ్బంది ఆలయ పరిసరాల్లో నిత్యం పారిశుద్ధ్య సేవలు చేస్తున్నారు. విశాల కేశఖండనశాల, భక్తుల విశ్రాంతి మందిరం, ప్రత్యేక మరుగుదొడ్లను ఐదు నెలల కిందటే అందుబాటులోకి తీసుకురావడంతో కొంతమేర ఇబ్బందులు తీరాయి.

ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం...

– కిశోర్‌కుమార్, ఈవో

ఐవీఆర్ కాల్స్ ద్వారా భక్తులు ఇస్తున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నాం. భక్తులకు నూరుశాతం సంతృప్తి కలిగేలా కృషి చేస్తున్నాం. ఇంకా ఏ అంశాల్లో సంతృప్తి తక్కువగా ఉందో వాటిపై ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటాం.

చివరి రోజు కౌన్సెలింగ్‌కు 218 మంది హాజరు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి సంబంధించి విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ బుధవారంతో ముగిసింది. చివరి రోజు 218 మంది కౌన్సెలింగ్‌కు వచ్చి తమ ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయించుకున్నారు. ఆర్మీ విభాగంలో 1,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు పిలవగా.. 28 మంది, దివ్యాంగుల విభాగంలో 129 మంది వచ్చారు. స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో ఒకటి నుంచి ఆఖరి ర్యాంకు వరకు పిలవగా 61 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ ఎం.విజయసారథి తెలిపారు.

పసిగట్టేస్తుంది.. పనిపట్టేస్తుంది!

ప్రధాన రైలు బోగీలన్నింటా సీసీ కెమెరాలు

ఈనాడు, అమరావతి – రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే

అమర్చిన సీసీ కెమెరా

‘**వి**జయవాడ డివిజన్ పరిధిలో ఇటీవల రైళ్లలో దొంగతనాలు, దోపిడీలు, దాడులు విపరీతంగా పెరిగాయి. వీటితోపాటు పేలుడు కలిగించేవి... మత్తు పదార్థాల రవాణా శ్రుతిమించిపోతోంది. ప్రధానంగా మహిళల భద్రతపైనా సందేహాలు పెరిగాయి. ఒంటరిగా మహిళల పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. అయితే రైల్వే శాఖ తాజా నిర్ణయంతో రైళ్లలో నేరాలకు అడ్డుకట్ట పడనుంది. రైలు బోగీలో ప్రయాణికులు ఎక్కే మార్గం, లోపల వైపున అధునాతన సీసీ కెమెరాలను బిగిస్తున్నారు. తాజాగా విజయవాడ డీజిల్ లోకోషెడ్‌లో.. సీసీ కెమెరాలు అమర్చిన రెండు అధునాతన బోగీలను ప్రదర్శనకు ఉంచారు.’

కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్న డీఆర్ఎమ్

దేశీయంగా 74 వేల ప్రయాణికుల, 15 వేల సరకు రవాణా బోగీల్లో సీసీ కెమెరాలను తొలి దశలో భాగంగా అమర్చనున్నారు. వీటిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని రైళ్లలో కెమెరాలను బిగించారు. వాటిలో విజయవాడ డీజిల్ లోకోషెడ్ లోనూ రెండు బోగీలను సిద్ధం చేశారు. ఈ కెమెరాల పనితీరు ఎలా ఉందనేది.. డీఆర్ఎం సహా అధికారులు బుధవారం పరిశీలించారు. సీసీ కెమెరాలు నమోదు చేస్తున్న ఫుటేజీ చాలా స్పష్టంగా, రైలు ఎంత వేగంలో ఉన్నా.. ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా రికార్డు చేసేలా ఉందని అధికారులు వెల్లడించారు. విజయవాడ డివిజన్‌లోని అన్ని ప్రధాన రైళ్లలోని బోగీల్లోనూ సీసీ కెమెరాలను త్వరలోనే బిగించనున్నట్లు డీఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు.

దొంగతనాలకు అడ్డుకట్ట...

రైలులో చోరీలు పెరిగాయి. కానీ.. దొంగలను పట్టుకోవడం కష్టంగా మారుతోంది. సీసీ కెమెరాల ఏర్పాటుతో దీనికి అడ్డుకట్ట పడనుంది. మహిళలు బంగారం ధరించి కనిపిస్తే చాలు.. వారిని వెంబడిస్తూ అదనుచూసి దోపిడీ చేసే ముఠాలు పెరిగాయి. అందుకే రాత్రి వేళ మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయడం ప్రమాదకరంగా మారింది. ల్యాప్‌టాప్‌లు, బ్యాగ్‌లు దోచేస్తున్నారు. ఇవన్నీ ఎక్కువగా రాత్రుళ్లే జరుగుతున్నాయి. అందుకే.. ఉదయం, రాత్రి ఒకేలా రికార్డు చేయగల సామర్థ్యం ఉన్న స్టాండర్డైజేషన్ టెస్టింగ్ అండ్ క్వాలిటీ (ఎస్టీయూసీ) ధ్రువపత్రం పొందిన అధునాతన సీసీ కెమెరాలను బిగించారు. రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వెళుతున్న సమయంలోనూ ఇవి స్పష్టంగా రికార్డు చేయగలవని అధికారులు చెబుతున్నారు.

★ విజయవాడ రైల్వేస్టేషన్ మీదుగా.. నిత్యం రాకపోకలు సాగించే రైళ్లు: 250
★ ప్రయాణికుల సంఖ్య: 1.5 నుంచి 2 లక్షలు
★ సీసీ కెమెరాలు అమర్చే బోగీలు: 1000పైనే

డివిజన్ పరిధిలో చోరీలు..	★ 2023: 398	★ 2025: 146 (ఇప్పటికి)
	★ 2024: 388	

ప్రాణాలు తీసిన ఈత సరదా!

చెరువులో మునిగి ఇద్దరు బాలుర దుర్మరణం

విగతజీవులుగా సతీష్, చైతన్య

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం-న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం: ఈత సరదా ఇద్దరి పిల్లల ప్రాణాలు బలి తీసుకుంది. వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆ పిల్లలపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. ఈ ఘటన గన్నవరం పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కొత్తపేటకు చెందిన పొట్రు సతీష్(15), నక్కా చైతన్యకుమార్(12), మరో బాలుడు తొండం గట్టు చెరువు దగ్గరకు సాయంత్రం సరదాగా ఈతకు వెళ్లారు. నీటిలోకి దిగగానే ఒక్కసారిగా చైతన్య ఊబిలో కూరుకుపోయాడు. అతడ్ని బయటకు లాగే క్రమంలో సతీష్ కూడా ప్రమాదంలో చిక్కుకున్నాడు. ఇద్దరితో కలిసి వెళ్లిన బాలుడు ఇదంతా గమనించి భయంతో ఇంటికి పరుగులు తీశాడు. జరిగిన విషయాన్ని స్థానికులు, తల్లిదండ్రులకు చెప్పాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలికి వచ్చేసరికి సతీష్, చైతన్యలు మునిగిపోయారు. చెరువులో గాలించగా మునిగిన చోటే కదలకుండా పడిపోయారు. బయటకు తీయగా అప్పటికే మృతి చెందారు. విగతజీవులుగా పడి ఉన్న కుమారులను చూసి తల్లిదండ్రులకు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఆశలు ఆవిరయ్యాయి.. నక్కా చైతన్య కుమార్ తండ్రి దుర్గారావు ఆటో డ్రైవర్, తాపీ కార్మికుడిగా పనిచేస్తుంటారు. దుర్గారావు దంపతులకు చైతన్యతో పాటు ఓ అమ్మాయి సంతానం. అలాగే పదో తరగతి చదివి ఖాళీగా ఉన్న సతీష్ తండ్రి నరసింహారావు గన్నవరం పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నారు. నరసింహారావు దంపతులకు సతీష్ ఏకైక సంతానం. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబాల్లో ఎన్నికష్టాలున్నా సాయంత్రం పిల్లలతో సరదగా మాట్లాడుతూ.. గడిపితే సమస్యలన్నీ మరచిపోయేవారు. ఇక నుంచి తమ ఆశలు ఎవరికోసమని గుండెలు బాదుకున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారులు విగతజీవులుగా పడిఉండడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చేల దారినీ చెరబట్టుడే..

మట్టి తవ్వేసుకుపోతున్నా పట్టించుకోని అధికారులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

డొంకదారిని తవ్వేయడంతో కుంచించుకుపోయిందిలా

మట్టి అక్రమార్కులు చెరువులు.. కాలువగట్లే కాకుండా పొలాలకు వెళ్లే డొంకదారులను వదలడం లేదు. ఇదే క్రమంలోనే పామర్రు, గుడ్లవల్లేరు మండలాల పరిధిలోని ఐనంపూడి పోలిమెట్ల గ్రామాల మధ్య పొలాలకు వెళ్లే 30 మీటర్ల రోడ్డును 10 మీటర్లు చేసేశారు. సుమారు 2.5 కి.మీ. ఉండే ఈ మార్గంలో ఇప్పటికే కిలోమీటరుపైగా మట్టి తవ్వేసి పొలాల్లో కలిపేసుకున్నారు. మూడు ట్రాక్టర్లు పక్క పక్కన ఒకేసారి వెళ్లేంత వెడల్పుతో ఉండే మార్గాన్ని..టిప్పర్లు పెట్టి వందల ట్రిప్పుల మట్టిని తవ్వేసి అమ్ముకుని సొమ్ముచేసుకున్నారు. దీంతో ట్రాక్టర్ల రాకపోకలకు అగచాట్లు తప్పట్లేదు. పండిన పంటను బయటకు తీసుకురావాలన్నా.. యంత్రాలను పొలాల్లోకి తీసుకెళ్లాలన్నా అవస్థలు పడుతున్నారు. సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తహసీల్దార్ పట్టించుకోవట్లేదని రైతులు వాపోతున్నారు. ఇలానే వదిలేస్తే పొలాల్లోకి వెళ్లేందుకు దారి ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోటీ పడి తవ్వేశారు: భరత్, ఐనంపూడి రైతు

కొందరు రైతులు.. ప్రజాప్రతినిధులు పోటీపడి డొంక దారిని తవ్వేయడంతో 10 మీటర్ల వెడల్పునకు తరిగిపోయింది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు. ఇప్పటికైనా స్పందించి విచారణ జరపాలి. డొంకను తోడేసినవారిపై చర్యలు తీసుకొని గతంలో ఉన్న విధంగానే వెడల్పు చేయాలి.



కళ పెంచలేరా.. కనిపించలేదా..!

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ ముందు భాగం ఒకప్పుడు ఎంత అందంగా కనపడేదో.. అలాంటిది ప్రస్తుతం గోడపై మొక్కలు (వాల్ గ్రీనరీ) ఎండిపోయి కళావిహీనంగా మారింది. కింద మొక్కలు ఉండే బాక్సులు కూడా ఊడి పడిపోయాయి. ఒక్క మొక్క లేకుండా పూర్తిగా ఎండిపోయింది. విమానాశ్రయ అధికారులు స్పందించి పచ్చదనం పెంచేలా చర్యలు చేపడితే బాగుంటుంది.

– ఈనాడు, కృష్ణా

కీలక ఏజెంట్లు దొరక్క... రూ.45 కోట్ల లెక్క తేలక

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: అద్విక ట్రేడింగ్ కంపెనీ ఎండీ ఆదిత్యకు అత్యంత సన్నిహితుడైన కిరణ్‌కుమార్ నుంచి పోలీసులు వివరాలు రాబడుతున్నారు. అతను బుధవారం న్యాయవాదులతో విచారణకు హాజరయ్యారు. ఇతను అద్విక ట్రేడింగ్ కంపెనీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. పెట్టుబడుల సేకరణలో కంపెనీ సీఈవో పొట్టి రవికిరణ్, డైరెక్టర్ కిరణ్ కీలకపాత్ర పోషించారు. ఆదిత్యతోపాటు రవికిరణ్ పోలీసుల అదుపులో ఉన్నారు. కిరణ్ మాత్రం అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉన్నారు.

ఫస్ట్ ఛాయిస్ ట్రేడర్స్ పేరుతో... కిరణ్ రూ.40-50 కోట్ల మేర పెట్టుబడులు సేకరించాడు. వీటితో ఫస్ట్ ఛాయిస్ ట్రేడర్స్ పేరుతో కిరణ్ ఓ కంపెనీ ప్రారంభించాడు. కంపెనీ పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచి.. రూ.10 కోట్లుపైగా పెట్టుబడిదారులతో నగదు జమ చేయించినట్లు తెలిసింది. ఇప్పటికీ ఫస్ట్ ఛాయిస్ ట్రేడర్స్ ఖాతా గురించి బయట పడకుండా ఆదిత్య, కిరణ్‌లు జాగ్రత్తపడినట్లు సమాచారం. మొదట్లో కిరణ్.. రూ.15 వేల జీతానికి మోతీలాల్ కంపెనీలో చిరుద్యోగిగా చేరాడు. అద్వికలో డైరెక్టర్ అయినప్పటి నుంచి స్పోర్ట్స్ కారులో తిరుగుతున్నట్లు అతని పరిచయస్థులు పేర్కొంటున్నారు. జంగారెడ్డిగూడెంలో రూ.కోట్లు పెట్టి పెద్దఎత్తున పొలాలు కొన్నట్లు గుర్తించారు. ఏజెంట్ల నియామకంలోనూ కిరణ్ ప్రధానపాత్ర పోషించాడు. ఆదిత్య ఇప్పించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బిజినెస్ వీసాతో దుబాయిలో సాన్వి కన్సల్టెంట్స్ అనే కంపెనీ ప్రారంభించాడు. దీనిద్వారా లావాదేవీలు జరిగాయా? లేదా? అనేది తేలాలి. నెల కిందట దుబాయిలోని మల్టీబ్యాంకు నుంచి పెట్టుబడిదారులకు చెందిన రూ.2 కోట్లు విత్‌డ్రా చేసి ఆదిత్యకు అందజేసినట్లు తేలింది.

కిరణ్‌కుమార్ బిజినెస్ వీసా

పరారీలో ఐదుగురు ఏజెంట్లు... అద్విక ట్రేడింగ్ కుంభకోణంలో 25 వేల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించగా.. 800 లావాదేవీల లెక్క తేలలేదు. ఇవి పరారీలో ఉన్న ఐదుగురు కీలక ఏజెంట్లవే. ఏజెంట్లు నాగసురేష్, రామ్మోహన్‌లు భవానీపురంలో కార్యాలయం తెరిచి తమ కార్యకలాపాలను నిర్వహించారు. వీరి లావాదేవీలను వారి కంప్యూటర్‌లో నిక్షిప్తం చేశారు. వీరు దొరికితే లెక్కలన్నీ కొలిక్కి వచ్చినట్లే. ఇప్పటికే పోలీసులు ఏజెంట్లు, డైరెక్టర్ల పేర్ల మీద ఉన్న ఆస్తులను గుర్తించేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ లేఖ రాశారు. వారి కుటుంబ సభ్యుల పేరున ఉన్నవీ బయటకు తీస్తున్నారు. వీరి ఆధార్ వివరాలను పోలీసులు సేకరించారు. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి వివరాలు వచ్చాక వాటిని అటాచ్ చేయనున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

దుర్గగుడి సమగ్రాభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

✦✦ ఆలయంలో భక్తులు కేంద్రంగానే సౌకర్యాల కల్పన ✦✦ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో ఈవో వీకే శీనానాయక్

ఈనాడు, అమరావతి - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

'దుర్గగుడి సమగ్రాభివృద్ధికి బృహత్తర ప్రణాళికను సిద్ధం చేశాం. భక్తులకు అవసరమైన సౌకర్యాలకే పెద్దపీట వేస్తున్నాం. క్యూలైన్లు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గానగర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. వయోపౌరులు, దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. దశాబ్దాలుగా ఉన్న ఆక్రమణలు తొలగించి.. రహదారులను సువిశాలంగా మార్చాం. దుర్గాఘాట్‌లోనే మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాలు, దుస్తులు మార్చుకునే గదులు, క్లోక్‌రూం కూడా ఏర్పాటు చేస్తున్నాం.' అని దుర్గగుడి ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈవోతో బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. భక్తులు తమ సమస్యలను ఈవో దృష్టికి తీసుకొచ్చారు.

భక్తులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

? కనకదుర్గానగర్‌లో నిర్మాణ సామగ్రి, వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచుతున్నారు. ఇబ్బందులు పడుతున్నాం. - **శివకుమార్, చిట్టినగర్**
ఈవో: అభివృద్ధి పనులతో కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయిస్తాం. వేసవి తీవ్రత నేపథ్యంలో భక్తుల పాదాలకు వేడి తగలకుండా.. నీటితో రోడ్డును తడుపుతున్నాం. ఇబ్బందిలేకుండా చేస్తాం.

? దసరాలో వినాయక ఆలయం నుంచి వేసే తాత్కాలిక క్యూలైన్లను శాశ్వతం చేసి ఏడాదంతా ఉంచితే బాగుంటుంది. - **వై.సూర్యప్రసాద్ (పటమట), సత్యనారాయణ (బెంజిసర్కిల్)**
ఈవో: దుర్గగుడి అభివృద్ధికి రూపొందించిన బృహత్తర ప్రణాళికలో దీనిని పొందుపర్చాం. శాశ్వత క్యూలైన్లు ఏర్పాటు చేస్తాం.

? దుర్గాఘాట్‌లో మెట్లకు పాచిపట్టడంతో భక్తులు జారి పడుతున్నారు. నీళ్లు కూడా అపరిశుభ్రంగా ఉంటున్నాయి. - **శివప్రసాద్ (విజయవాడ), ప్రసాదరావు (సత్యనారాయణపురం)**
ఈవో: దుర్గాఘాట్ రూపురేఖలు పూర్తిగా మార్చేస్తున్నాం. భక్తులకు సకల సౌకర్యాలు అక్కడే రాబోతున్నాయి. త్వరలో సమస్య తీరుతుంది.

? రూ.500 టిక్కెట్ కొనే భక్తులకు దర్శనం టిక్కెట్‌పై అమ్మవారి కనకదుర్గప్రభ పత్రిక, లడ్డూ ప్రసాదం గతంలో ఇచ్చేవారు. ప్రస్తుతం ఆపేశారు. - **శ్రీనివాసరావు, కానూరు**
ఈవో: మళ్లీ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తాను.

? చండీహోమానికి యాగశాల సామర్థ్యానికి మించి టిక్కెట్లు ఇస్తుండడంతో.. భక్తులు చాలా మంది బయటే ఉండిపోతున్నారు. కనీసం కూర్చునే స్థలం కూడా లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నాం. - **సింధూ, బెంజిసర్కిల్**
ఈవో: నూతన యాగశాలను నిర్మించాం. సామర్థ్యం మేరకే టిక్కెట్లను ఇవ్వాలని ఆదేశిస్తా. వేడుకల వేళ రద్దీకి అనుగుణంగా రెండు యాగశాలల్లో చండీహోమానికి ఏర్పాటు చేస్తాం.

? దేవస్థానంలో పాదరక్షలు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారు. - **శ్రీనివాస్, గాంధీనగర్**
ఈవో: దుర్గగుడిలో స్థలాభావం వల్ల పార్కింగ్ సమస్య వస్తోంది. మల్టీలెవెల్ కారు పార్కింగ్‌కు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. పాదరక్షలను ఉంచే కౌంటర్లు మరిన్ని పెంచుతాం.

? గిరిప్రదక్షిణ మార్గంలో సరైన సౌకర్యాలు లేవు. - **సత్యనారాయణప్రసాద్, నాలుగు స్తంభాల సెంటర్**
ఈవో: గిరిప్రదక్షిణ మార్గంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా బృహత్తర ప్రణాళికలో పొందుపరిచాం. మరుగుదొడ్లు, మంచినీరు, సరైన మార్గం ఇలా అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం.

? ఘాట్ రోడ్డు మార్గం అక్కడక్కడా బీటలు వారింది. - **శ్రీనివాసరావు, అజిత్‌సింగ్‌నగర్**
ఈవో: ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తూనే ఉన్నాం. మళ్లీ పరిశీలించి బాగు చేయిస్తాం.

? అంతరాలయ టిక్కెట్టు దేశంలోని ఏ ప్రముఖ ఆలయంలోనూ లేనంతగా రూ.500కు పెంచారు. తగ్గించండి. - **శ్రీనివాసరాజు, కృష్ణలంక**
ఈవో: ఈ విషయాన్ని ప్రభుత్వం, దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

? సెల్‌ఫోన్లు భద్రపరిచే కౌంటర్‌లో సిబ్బంది తక్కువ ఉండడంతో ఆలస్యం అవుతోంది. కొందరు దర్జాగా ఫోన్లు కొండపైకి తీసుకెళ్తున్నారు. - **జి.డి.నరసింహారావు, జి.కొండూరు**
ఈవో: సిబ్బంది సంఖ్య పెంచే ఏర్పాటు చేస్తాం. అందరూ విధిగా ఫోన్లను కౌంటర్‌లో పెట్టేలా చర్యలు తీసుకుంటాం. నిఘా పెడతాం.

? ఆలయ పరిసరాల్లో యాచకులు, హిజ్రాల సమస్య ఎక్కువగా ఉంది. - **జయరామ్, విజయవాడ**
ఈవో: ఇప్పటికే చాలావరకూ అదుపు చేశాం. సమస్య పరిష్కారానికి మరింత దృష్టి సారిస్తాం.

వాక్‌శుద్ధి కోల్పోతే దేహశుద్ధి తప్పదు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు కిట్టూ వాక్‌శుద్ధి కోల్పోతే దేహశుద్ధి తప్పదని తెలుగు మహిళలు హెచ్చరించారు. ఇటీవల పేర్ని, కిట్టు సీఎం చంద్రబాబు, మంత్రి కొల్లు రవీంద్రపై చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత నేతృత్వంలో బుధవారం పేర్ని ఇంటి వద్ద చీపుర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. పోలీసులు అడ్డుకోవడంతో రామానాయుడుపేట సెంటర్‌లో వారి చిత్రపటాలను చీపుర్లతో కొడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ర మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని గతంలో చేసిన అరాచకాలు, అక్రమాల నుంచి తప్పించుకోవడానికి పేర్ని కుటుంబం ప్రయత్నిస్తోందన్నారు. చంద్రబాబు వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా చేస్తున్న వ్యాఖ్యలు హేయమన్నారు. కొల్లు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న మంత్రి రవీంద్ర సతీమణి నీలిమను బియ్యం దొంగతనం కేసులో నిందితురాలిగా ఉన్న పేర్ని సతీమణి జయప్రదకు తేడా ఉందన్నారు. గంజాయి బ్యాచ్‌ని పోషించే కిట్టూకు, పది మందికి ఉపాధి కల్పిస్తున్న రవీంద్ర కుమారునికీ వ్యత్యాసం ఉందన్నారు. ఇకనైనా తమ తీరు మార్చుకోవాలన్నారు. తెలుగు మహిళలు నీరజ, పద్మజ, సుశీల, వసంత కుమారి, ఇందిర, లతీఫున్నీసా తదితరులు పాల్గొన్నారు.

చీపుర్లతో నిరసన తెలుపుతున్న తెలుగు మహిళలు

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై పరిశీలన

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలుపై మండలంలోని కుమ్మమూరు, గరికపర్రు గ్రామాల్లో బుధవారం కేంద్ర బృందం సభ్యులు ప్రభాత్ శర్మ, నంద పరిశీలించారు. డ్వాక్రా, వెలుగు, వ్యవసాయం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్ తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అమలు చేస్తోందో క్షేత్ర స్థాయిలో తెలుసుకునేందుకు కేంద్ర బృందం సభ్యులు ఇక్కడికి వచ్చి లబ్ధిదారులను స్వయంగా కలిసి ఆరా తీశారు. పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సీఈవో కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సత్యనారాయణ, ఏఈ సుబ్బారావు, డీఎల్‌డీవో రాజేష్, ఎంపీడీవో రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలతో ప్రభాత్ శర్మ తదితరులు

సమష్టిగా స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీ

అవనిగడ్డ: స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి బీఎల్వోలు, రాజకీయ పక్షాల ప్రతినిధులు (బీఎల్ఏలు) కలిసి సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) కె.చంద్రశేఖరరావు చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్వోల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన బుధవారం సందర్శించి మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన చేయడమే దీని ఉద్దేశమని చెప్పారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చేర్పులు, మార్పులు, తొలగింపులు చేయాలన్నారు. తహసీల్దార్లు కె.నాగమల్లేశ్వరరావు, వీరాంజనేయ వరప్రసాద్, ఎన్నికల డిటి.శ్రీనివాస్, ఆర్.ఐ బాలాజీ, బీఎల్వోలు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రావు

వెద సాగు.. వ్యధను మిగిల్చె!

దుక్కి చేస్తున్న రైతులు

మోపిదేవి-అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

వెదసాగు ఈ ఏడాది రైతులను నిరాశకు గురిచేసింది. వర్షాలు లేకపోవటం దీనికి ప్రధాన కారణం. అలాగే, ఈ విధానంలో పంట పండిన అనంతరం గాలులకు, అధిక వర్షాలకు వెదసాగు నేలకు వాలిపోతుండటంతో కోతకు అధికంగా కూలి చెల్లించుకోవాల్సి వస్తోందట. పంట పండించింది ఒక ఎత్తైతే ఒక రోజు కోతకు దానికి మించి ఖర్చు అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వెదసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ముందస్తు వర్షాలు కురవటం, వెద వేసిన తర్వాత వరుణుడు కనికరం చూపకపోవటంతో ఎండ వేడిమికి గింజ మొలక రాక, నీరుతో తడపలేక నిస్సహాయతకు రైతులు లోనయ్యారు. ఈ కోవలోనే సాగునీరు గతంలో కంటే ముందే వదిలారు. అయినప్పటికీ, ఆశాజనకంగా లేని వెదసాగును దుక్కి దున్నించేస్తున్నారు. నారు కొని నాటు వేసేందుకు సమాయత్తమవుతున్నారు. బెంగాలీ కూలీలు ఎకరం నాటు వేస్తే సెంటున్నర నారు కావాలి. అందుకు రూ.1000 ఖర్చు అవుతుంది. ఇతర కూలీలు అదే విస్తీర్ణంలో నాటు వేస్తే 3 సెంట్లు పడుతుంది. దీనికి రూ.2వేలు ఖర్చు అవుతుంది. దుక్కికి, ట్రాక్టరుకు ఎకరాకు 800 కిరాయి. వెదసాగు రైతులు దుక్కి దున్నించి నాటు వేసేందుకు సమాయత్తమవుతుండటం అదనపు భారం. ఎకరాకు దాదాపు రూ.3వేలు అదనపు ఖర్చు చేతి కంటుతుందని రైతులు తెలిపారు.

సరిగ్గా మొలవని వెదసాగు

దుక్కి దున్నించి నాటుకు సిద్ధం చేసిన వ్యవసాయ క్షేత్రం

☛ తాజాగా పెదప్రోలు గ్రామంలో వెదసాగు సరిగా మొలవకపోవటంతో బుధవారం దుక్కిచేసి నాటుకు పొలాన్ని సమాయత్తం చేయడం చూస్తే ఈసారి వెద వ్యధను మిగిల్చిందని నిరూపితమైంది.

'యాదవ ద్రోహి కొడాలికి కఠారి మద్దతు విచారకరం'

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడలో యాదవ ద్రోహి మాజీ ఎమ్మెల్యే కొడాలి నానికి మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్ మద్దతు పలకడం బాధాకరం అని గుడివాడ యాదవ సంఘ నేతలు అంగడాల సతీష్, వీర్ల వెంకటేశ్వరరావు, కొలుసు నాగరాజా పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠారితో పాటు చాలా మంది రాజకీయ జీవితం నాశనం చేసిన వ్యక్తి కొడాలి నాని అన్నారు. గుడివాడలో యాదవ సంఘాన్ని తాకట్టు పెట్టేలా మాట్లాడటం సరికాదని, యాదవ సంఘం ఏ పార్టీకీ బానిస కాదన్నారు. బీసీలకు న్యాయం చేసే వారికే యాదవుల మద్దతు ఉంటుందన్నారు. పేర్ని నాని సూచనలతోనే ఉప్పాల హారిక గుడివాడలో రాజకీయ వివాదం సృష్టించారన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘ నేతలు నెరుసు కాశీ, గొర్ల శ్రీలక్ష్మీ, పెద్దిబోయిన శ్యామల రాజు, జోగా బాలకృష్ణ, లోయ శివాజీ, విజయ్, గోరిపర్తి సుబ్బారావు, కాటూరి శివాజీ, మీగడ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యాదవ సామాజికవర్గ నేతలు

సచివాలయ సిబ్బంది తప్పిదం.. విద్యార్థులకు శాపం

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరు సచివాలయ సిబ్బంది తప్పిదం ఓ పేద కుటుంబానికి శాపంలా మారింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోలేకపోతోంది. గ్రామానికి చెందిన వల్లభాపురం పుష్ప, శ్రీకాంత్‌లు భార్యాభర్తలు. భర్త శ్రీకాంత్ చిన్నపాటి టెంట్ హౌస్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. వీరికి తెల్లరేషన్ కార్డు ఉంది. వీరికి జాహ్నవి, తేజస్విలు కుమార్తెలు. ఎస్సీ కోటా కింద వీరికి ఉచిత విద్యుత్తు పొందే సౌకర్యం కూడా ఉంది. ఏడు నెలల కిందట నుంచి విద్యుత్తు బిల్లులు వస్తుండడంతో ఇంటి యజమాని శ్రీకాంత్ ఆ శాఖ అధికారుల వద్దకు వెళ్లి ప్రశ్నించారు. దీంతో అధికారులు ఆ విద్యుత్తు కనెక్షన్ వివరాలు పరిశీలించగా ఇతని కుటుంబ హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఓ ఆర్టీసీ ఉద్యోగి కూడా నమోదైనట్టు గుర్తించి ఆ విషయాన్ని శ్రీకాంత్‌కు తెలిపారు.

☛ ఈ ఏడాది పదో తరగతిలో 582 మార్కులు సాధించిన వీరి చిన్న కుమార్తె జాహ్నవి ట్రిపుల్ ఐటీ సీటు వచ్చే అవకాశం కోల్పోయింది. తాజాగా పెద్ద కుమార్తె తేజస్వి అదే గ్రామంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత సీటు పొందే అవకాశం ప్రశ్నార్థకమైంది. జాహ్నవికి తల్లికి వందనం నగదు అందలేదు. రేషన్‌కార్డు కూడా రద్దయ్యే అవకాశం ఉందనే ఆందోళన వీరిలో వ్యక్తమవుతోంది. తమకు జరిగిన అన్యాయంపై వీరు ఎంపీడీవో ప్రణవి, తహసీల్దారు గోపాలకృష్ణలతో పాటు జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దీనిపై ఎంపీడీవో బండి ప్రణవి వివరణ ఇస్తూ.. శ్రీకాంత్ తమకు ఫిర్యాదు చేయగా.. అర్హుడిగా పరిగణించి జీఎస్‌డబ్ల్యూఎస్ కార్యాలయానికి విజ్ఞాపన పత్రాన్ని పంపామన్నారు.

దస్త్రాలను చూపుతున్న తల్లి పుష్ప

శ్రీకొండలమ్మకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల పూజలు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని ప్రసిద్ధ వేమవరం శ్రీకొండలమ్మ తల్లి దేవస్థానాన్ని బుధవారం మాజీ ఎంపీ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు కూటమి నేతలతో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో ఎ.కొండలరావు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, చిత్రపటాన్ని అందజేశారు.

కుటిల రాజకీయాలు మానుకో...

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : బీసీ వర్గాలపై దాడులు, హత్యలకు పాల్పడిన వారికి మద్దతిస్తే రాజకీయంగా భూస్థాపితం కావడం తథ్యమని మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్‌పై రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొంత కాలం రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు నటిస్తూ కుటిల రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దాడులు, హత్యలు జరిగినా నోరు మెదపని ఈశ్వర్‌కుమార్.. ఇప్పుడు బీసీలకు అన్యాయం జరుగుతోందని వైకాపాకు మద్దతు ఇవ్వడం చూస్తే స్వార్థ రాజకీయాలకు తెర లేపినట్లు ఉందని పేర్కొన్నారు.

ప్రయాణికుల ఆటో, కోడిగుడ్ల ట్రక్ ఆటో ఢీ

ఏడుగురికి గాయాలు

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయ రహదారి 216పై పులిగడ్డ - పెనుమూడి వారధి టోల్‌ప్లాజా సమీపంలో బుధవారం ప్రయాణికుల ఆటో కోడిగుడ్ల ట్రక్ ఆటో ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న ప్రమాదంలో ఆటోలోని ఏడుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. వారిలో ఇద్దరికి తీవ్రగాయాలు అవ్వడంతో మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై కె.శ్రీనివాసరావు చెప్పారు. ఆయన అందించిన వివరాల ప్రకారం మోపిదేవి నుంచి రేపల్లెకు ప్రయాణికులతో వెళుతున్న ఆటోను టోల్‌ప్లాజా సమీపంలో రేపల్లె నుంచి అవనిగడ్డ వైపునకు కోడిగుడ్ల లోడుతో వస్తున్న ట్రక్ ఆటో లారీని తప్పించబోయి ఢీకొంది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న రేపల్లె పరిసర ప్రాంతాలకు చెందిన ఏడుగురు ప్రయాణికులు గాయపడ్డారని చెప్పారు. 108 వాహనంలో క్షతగాత్రులను అవనిగడ్డ సామాజిక వైద్యశాలకు తరలించగా ఇద్దరిని మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు. ప్రయాణికుల ఆటో నుజ్జునుజ్జైంది. కోడిగుడ్లు రహదారిపై చెల్లాచెదురుగా పడ్డాయి. దీంతో ఆ ప్రాంతం దుర్వాసన మయమైంది. ★ ఈ ప్రాంతంలో రహదారి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. రెండు జిల్లాలను కలిపే రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంటోంది.

ఘటనాస్థలంలో రహదారిపై పడిపోయిన ప్రయాణికులు

క్రీడా పోటీలతో ఒత్తిడి నుంచి ఉపశమనం

నున్న, న్యూస్‌టుడే: భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) క్రీడా పోటీలతో ఉద్యోగులకు ఒత్తిడి నుంచి ఉపశమనం లభించిందని ఎఫ్‌సీఐ ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. నున్న ఏరినా హిల్స్ క్రికెట్ క్రీడా మైదానంలో ఏపీ స్పోర్ట్స్, కల్చరల్ ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం ప్రారంభమైన సౌత్‌జోన్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలతో పాటు జోనల్ కార్యాలయ జట్టుతో కలిపి మొత్తం ఆరు జట్లు పోటీ పడ్డాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకోగా, నాలుగు జట్లలో ఏపీ, తెలంగాణ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. బుధవారం జరిగిన పోటీల్లో తెలంగాణ జట్టు విజేతగా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఏపీ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 140 పరుగులు చేయగా, తెలంగాణ జట్టు కేవలం 17.1 ఓవర్లలో ఆ లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ శ్రీనివాస్ యాదవ్.. విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీ అందజేశారు.

విజేతగా నిలిచిన తెలంగాణ జట్టుతో విజయ్‌కుమార్ యాదవ్, ఆహార భద్రత అధికారులు తదితరులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

వల్లూరుపాలెం (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం కాపాడుకున్నట్లేనని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్ పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటడం, పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జంగిల్ క్లియరెన్స్ చేసి, మొక్కలు నాటారు. విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు ముఖ్య అతిథులు గురుమూర్తి, శివరామప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామినేని కుటుంబయ్య, మూడే శివశంకర్, ఆచంట కోటిబాబు, ఈడే వాసు, రవీంద్ర, సంస్థ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న గురుమూర్తి, శివరామప్రసాద్ తదితరులు

వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్ట్

గుడివాడ, న్యూస్‌టుడే: పట్టణంలోని పెద్దవీధిలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వారిపై వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి గృహ నిర్వాహకులు నాగ పుష్పలత, రమాదేవిలను, ఒక విటుడిని, ఒక బాధిత మహిళను అదుపులోనికి తీసుకున్నారు. బాధిత మహిళను హోంకు తరలించి మిగిలిన ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించగా న్యాయమూర్తి వారికి 30వ తేదీ వరకూ రిమాండ్ విధించారు. నాగపుష్పలత, రమాదేవిలు వివిధ ప్రాంతాల నుంచి యువతులను తీసుకుని వచ్చి వ్యభిచార గృహం నిర్వహిస్తున్నారన్నారు. ఇలాంటి వారిని గురించి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. విటులకు సైతం జైలు శిక్ష విధిస్తారని, స్వల్ప సుఖాలకోసం వ్యభిచార గృహాలకు వెళితే పరువు పోవడం, జైలుకు వెళ్లడం తప్పదన్నారు.

పోలీస్ శిక్షణ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన నేడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : జిల్లా పోలీస్ శిక్షణా కేంద్ర నూతన భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేయనున్నారు. కరగ్రహారం గ్రామ పరిసరాల్లోని 46 ఎకరాల్లో నిర్మించనున్న భవన నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లను ఎస్పీ గంగాధరరావు బుధవారం పరిశీలించి మాట్లాడారు. హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమంలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇతర పోలీస్ అధికారులు పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ గంగాధరరావు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్లు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

శతాధిక వృద్ధురాలి మృతి

పాతఎడ్లంక(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పాతఎడ్లంక పంచాయతీ శివారు అరటిలంకలో శతాధిక వృద్ధురాలైన మైనేని సీతామహాలక్ష్మి (103) అనారోగ్యంతో మంగళవారం అర్ధరాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొద్దిరోజులుగా ఆమె వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నట్లుగా వారు పేర్కొన్నారు. మృతురాలు సీతామహాలక్ష్మికి ముగ్గురు కుమారులు ఉన్నారు. గ్రామానికి చెందిన పలువురు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

సీతామహాలక్ష్మి (పాతచిత్రం)

హోంగార్డుపై హత్యాయత్నం.. మందుబాబుపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై ఇనుపరాడ్‌తో దాడి చేసి తల పగలగొట్టిన మందుబాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాతకూరి అశోక్ పెనమలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డు కాగా.. బుధవారం సాయంత్రం అశోక్‌నగర్‌లో టైం ఆసుపత్రి వద్ద విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మచిలీపట్నానికి చెందిన ఆలూరి వెంకన్న అనే యువకుడు మద్యం మత్తులో తన ద్విచక్ర వాహనంపై అక్కడకు వచ్చాడు. అనంతరం సమీపంలో ఉన్న తన బంధువు దుకాణానికి వెళ్లడానికి ద్విచక్ర వాహనాన్ని బందరురోడ్డు మధ్యలో పార్క్ చేసి వెళ్తుండగా హోంగార్డు అశోక్ అతడిని మందలించారు. ఆగ్రహం చెందిన వెంకన్న తన బంధువు దుకాణం నుంచి తెచ్చిన ఇనుపరాడ్‌తో హోంగార్డు తలపై బలంగా మోదడంతో అశోక్ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. తీవ్ర గాయాలపాలైన ఇతడిని పోలీసులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా.. ఇతని గాయానికి 8 కుట్లు వేసినట్లు సమాచారం. దాడికి పాల్పడ్డ వెంకన్న పూర్తిగా మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతను మచిలీపట్నంలో వెల్డర్‌గా పనిచేస్తుండగా బుధవారం పప్పుల మిల్లు వద్ద నివసించే తన సోదరి ఇంటికి వచ్చినట్లు పోలీసులు విచారణలో తెలుసుకున్నారు. వెంకన్నపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొన్నారు.

DISTRICT DIET MANAGEMENT COMMITTEE,NTR DISTRICT OFFICE OF THE SUPERINTENDENT,GOVERNMENT GENERAL HOSPITAL, VIJAYAWADA,NTR DISTRICT
Rc.No-3046/S1/Diet/GGH,VJA/2025 Dt: 16.07.2025
TENDER NOTIFICATION
Sealed tenders are invited from the reputed service provides for Diet Supply to the In patients and Duty Doctors in Government General Hospital Vijayawada.Applications will be sold on all working days from **17-07-2025 10.30 A.M to 22-07-2025,2.00 PM Application cost Rs.5000/- + 18% GST. Last Date for submission of Tender Application : 24.07.2025 up to 5.00PM for details contact No-7386124321.**
Sd/- Superintendent / ADME, GGH, VJA

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

EDUCATION
ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్. భవ్య అకాడమి (Since: 2001). ✆ 97053 35678.

PEOPLE CARE
OLD AGE HOME
స్వామి వివేకానంద గ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.
రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE
FLAT FOR SALE
ఆశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.
LAND FOR SALE
మెగా ★అవకాడో ★పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

TO LET
TOLET
కొణతనపాడు గ్రామంలో ఒక ఎకరం స్థలంలో బందరు రోడ్డు అతి దగ్గర పార్కింగ్ కోసం చుట్టూ ఫెన్సింగ్ తో ఫైనాన్స్ కంపెనీలకు, హెవీ వాహనాలకు మరియు వాహనాల కోసం అద్దెకు ఇవ్వబడును. టాయిలెట్ సౌకర్యం కలదు. పూర్తి వివరాలకు సంప్రదించండి.
8309327118

JOBS
శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు వెయిటర్స్/ స్టీవార్డ్స్ కావలెను. సం॥ 9121620696.
అర్జెంట్ రిక్రూట్‌మెంట్: ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు గృహిణులు, రిటైర్డ్ & VRS ఉద్యోగులు, బిజినెస్ పీపుల్స్ మాత్రమే. పార్ట్ టైం/ ఫుల్ టైం మాత్రమే కావలెను. Qly:10th ✆75691 71738
ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, గృహిణిలు, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయీస్ కావలెను. Age: 30-70 సం॥. జీతం: 12,000 To 30,000 + ఎలవెన్సెస్ + ట్రిప్స్ ✆ 83309 54361.
ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 80881 48667.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. బో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.
రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. బో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.
విజయవాడ గన్నవరం దగ్గర, ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్స్, మెకానికల్ టెక్నీషియన్స్, ఫ్లంబర్స్, తాపీ మేస్త్రులు, హెల్పర్స్ కావలెను. MSS ✆ 98404 62551.
అనుభవం గల లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, జీతం: 15000/- వరకు, అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ (M/F) కావలెను. జీతం: 20,000/- వరకు. విజయవాడ. 99631 31354.
ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్. Age: 25-30Y. Sal: 20K to 22K. Qly: డిగ్రీ, సొంత ఇల్లు, బైక్ కావలెను. ✆ 99495 58181, 90325 58181

FACULTY/ TEACHERS
గుడివాడలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Degree qualified) కావలెను. Contact: 9667899196

SECURITY GUARDS
గొల్లపూడికి దగ్గరగా సూరంపాలెం రోడ్డు నందు ఒక ప్రముఖ గోడౌన్‌కు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 26 రోజులకి 8 Hr డ్యూటీకి 13100/- జీతం, ESI, PF కలవు. సెల్: 9494399449

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

మహిళల భద్రతలో శక్తి యాప్ కీలకం

ప్రసంగిస్తున్న బందరు డీఎస్పీ రాజా

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన అలవర్చుకోవాలని బందరు డీఎస్పీ రాజా సూచించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం శక్తి బృంద సభ్యులతో కలిసి ఆయన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు, సైబర్ నేరాలు, గుడ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. మహిళల భద్రత విషయంలో శక్తి యాప్ కీలకమని చెప్పారు. బాల్య వివాహాలతో కలిగే కష్టనష్టాలను తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

✦ నగరంలోని ప్రధాన డ్రెయిన్లలో పూడిక తీత పనులు సాగుతున్నాయి. దీనిలో భాగంగా ప్రధాన రోడ్డు నుంచి చెమ్మన గిరిపేట వెళ్లే అంతర్గత రహదారి వరకు ఇరువైపులా మట్టి ఉందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన వారు సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.



✦ బందరులోని హౌసింగ్ బోర్డు కాలనీలో పార్కు సమీపంలోని అంతర్గత రహదారిలో డ్రెయిన్‌పై నిర్మించిన కల్వర్టు దిమ్మెలు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై కమిషనర్ బాపిరాజు స్పందించి కొత్త కల్వర్టు నిర్మాణానికి కృషి చేశారు. – న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

హనీశ్రీ

బంటుమిల్లి, న్యూస్‌టుడే : స్థానిక కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థిని అజ్మీరా హనీశ్రీ ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సీటు సాధించారు. ఈ మేరకు బాలికను పాఠశాల డైరెక్టర్లు కొమ్మారెడ్డి కిశోర్, చైతన్య, కరస్పాండెంట్ శోభ, హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

ధరవరలు

టమాట 33, వంగ 24, బెండ 20, పచ్చిమిర్చి 70, కాకర 40, క్యాబేజీ 24, క్యారెట్ 44, దొండ 25, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 34, దోస 17, సొర 10/8, అరటికాయ 8/7, చిక్కుళ్లు 48, బీర 35, చామదుంప 30, మునగ 07/08, కంద 54, బీట్‌రూట్ 32, కీరదోస 50, బీన్స్ 95, క్యాప్సికం 90, అలసందలు 30, చిలకడదుంప 36, కొత్తిమీర 17/8, పుదీనా 15/5 గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. – న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : ఓ భామ అయ్యో రామ
మినీ రేవతి : కుబేర
సిరికృష్ణ : సూపర్‌మ్యాన్
సిరి వెంకట్ : డి 100
– న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మురుగు పారదు.. అవస్థలు తీరవు

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. ఎక్కడ చూసినా రోడ్లపై పారుతున్న మురుగు, ఇళ్ల ముందు మురుగు కోసం తవ్విన గుంతలు సమస్య తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ క్రమంలో పూర్తి స్థాయి డ్రెయిన్లు నిర్మిస్తామని చెప్పడంతో పాటు శంకుస్థాపనలు చేసిన వైకాపా పాలకులు గత ఐదేళ్లలో వీటి గురించి పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో పల్లెల్లో ఇప్పటికీ ఉన్న సమస్యతో ప్రజలు అవస్థలు పడుతూనే ఉన్నారు.

పోతేపల్లిలో అసంపూర్తిగా డ్రెయిన్ నిర్మాణం

కొంత మేర చేసి వదిలేశారు : బంటుమిల్లి, గూడూరు మండలాల్లో డ్రెయినేజీల నిర్మాణానికి రూ.15 కోట్లు వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఎక్కడా వాటిని నిర్మించిన దాఖలాలు లేవు. పనులు దక్కించుకున్న గుత్తేదారులు హడావుడిగా కొంత మేర పనులు కూడా చేపట్టారు. తర్వాత నిధులు విడుదల చేయక పోవడంతో ఎక్కడ పనులు అక్కడ నిలిచాయి. దీంతో చేసిన పనులు కూడా పాడైపోయాయి. గూడూరులో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం, మచిలీపట్నం- విజయవాడ జాతీయ రహదారి ఎత్తులో ఉండడంతో వర్షం వస్తే చాలు ప్రధాన కూడలి వద్ద దుకాణాల్లోకి నీరు చేరుతోంది. పఠాన్‌పేట, కొల్లు వారి వీధి, అమరారపు వీధి, నీలం హరిజనవాడ, పంజా సెంటరు ఇలా అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు మురుగు సమస్యతో బాధపడుతున్నారు. బంటుమిల్లి ఎస్‌బీఐ బజారు, బందరు రోడ్డు, బీఎస్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రెయినేజీలు నిర్మించాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నా ఎవరు పట్టించుకోవడం లేదు.

అన్ని చోట్లా ఇలానే..

బందరు మండలం పోతేపల్లి జ్యూయలరీ పార్కులో తెదేపా హయాంలోనే రూ.35 లక్షలతో 800 మీటర్ల మేర డ్రెయినేజీ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. కానీ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సగం వరకు నిర్మించి వదిలేశారు. దీంతో పరిశ్రమల నిర్వాహకులు, పోతేపల్లి గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. వర్షం పడితే మోటార్లతో మురుగును బయటకు తోడాల్సిన దుస్థితి నెలకొంది. మిగిలిన పనులు పూర్తి చేయడానికి రూ.20 లక్షలు అవుతుందని అధికారులు గతంలో ప్రతిపాదించారు కానీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. తాళ్లపాలెం, చిన్నాపురం తదితర గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వంలోనైనా వీటిని నిర్మించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

మంత్రి రవీంద్రతో మార్కెట్ కమిటీ సభ్యులు, నాయకులు

మర్యాద పూర్వక కలయిక

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మచిలీపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు మంత్రి కొల్లు రవీంద్రను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఎంసీ ఛైర్మన్ కుంచే దుర్గాప్రసాద్(నాని), సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

డ్వామా ఏవోగా శివప్రసాద్

పెడన : పెడన మండల పరిషత్తు కార్యాలయ ఏవో కేవీఎన్‌డీ శివప్రసాద్‌కు మచిలీపట్నంలోని డ్వామా కార్యాలయ ఏవోగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆయన ఈ పోస్టులో ఉంటూ డ్వామా ఫైనాన్స్ మేనేజర్, సహాయ విజిలెన్స్ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు.

పంటల బీమా 46 మందే చేయడం విచిత్రం

వీసీలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా జిల్లాలో కేవలం 46 మంది రైతులు మాత్రమే బీమా ప్రీమియం చెల్లించడం విచిత్రంగా ఉందని కలెక్టర్ డీకే బాలాజీ వ్యాఖ్యానించారు. కలెక్టరేట్ నుంచి బుధవారం క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లతో వీసీ నిర్వహించిన కలెక్టర్ దీనిపై సమీక్షించారు. బీమా ప్రీమియం చెల్లించే విషయంలో రైతులకు సమాచార లోపం, అవగాహన రాహిత్యం ఉన్నట్టు స్పష్టమవుతోందన్నారు. జిల్లా కృష్ణానది పరీవాహక ప్రాంతంలో ఉందని చెప్పారు. దీంతో వరదల సమయాల్లో పంటలు మునిగి అన్నదాతలు నష్టపోయే పరిస్థితులు ఉంటాయన్నారు. ముందే జాగ్రత్త పడి బీమా ప్రీమియం చెల్లించడం వారికి శ్రేయస్కరమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాగు చేసే ప్రతి రైతుతో బీమా చెల్లించేలా చూడాలని ఆదేశించారు. పంట రుణాలు తీసుకునే వారికి దీని గురించి తెలియజేసేలా బ్యాంకర్లు చొరవ తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, ఏడీ మణిధర్, ఎల్‌డీఎం రవీంద్రారెడ్డి తదితరులు వీసీకి హాజరయ్యారు.

పెనుమల్లిలో ఇంటింటా సర్వే

వివరాలు నమోదు చేసుకుంటున్న వైద్య సిబ్బంది

పెడన, న్యూస్‌టుడే : మండల పరిధి పెనుమల్లిలో ఒక మహిళకు డయేరియా నిర్ధారణ అయిన నేపథ్యంలో బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన డీఎంహెచ్‌వో డా. శర్మిష్ఠ ఆ గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించాలని చేవేంద్రపాలెం వైద్యాధికారి ప్రదీప్ కుమార్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వివరాలు నమోదు చేసుకున్నారు. తాగునీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కలుషిత ఆహారం కారణంగా మహిళకు డయేరియా సోకినట్లు గుర్తించామని, బాధితురాలు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందున్నారన్నారు. ఇతరుల్లో ఎవరికీ ఆ లక్షణాలు లేవన్నారు. ముందస్తు చర్యగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

తరలివచ్చిన యువత.. కూటమి చేయూత

నియామక పత్రాలు పొందిన వారితో నేతలు, అధికారులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాలలో మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. మచిలీపట్నంతో పాటు పెడన, అవనిగడ్డ నియోజకవర్గాలోని యువత తరలివచ్చారు. ఇందులో మొత్తం 2,329 మంది పాల్గొన్నారు. 637 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు. మరో 334 మందికి కొలువులు ఇచ్చేందుకు జాబితా సిద్ధంగా ఉంచామని, వారిని ఆయా కంపెనీల అవసరాలకు అనుగుణంగా పిలవడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి తెదేపా నేత గొర్రెపాటి గోపిచంద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు నియామక పత్రాలు అందజేశారు.

మధ్యవర్తిత్వంతో ఉపయోగాలు అనేకం

ప్రదర్శనలో న్యాయమూర్తి భాస్కర్‌రావు, పలువురు న్యాయవాదులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బంటుమిల్లిలో మీడియేషన్‌పై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఇందులో న్యాయమూర్తి ఎం.భాస్కర్ రావు పాల్గొని మధ్యవర్తిత్వంతో కలిగే ఉపయోగాలను ప్రజలకు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. న్యాయవాదులు యాళ్ల శ్యాంబాబు, తమ్మన సురేష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజ స్థాపనకు కృషి

పెడన, న్యూస్‌టుడే : మొక్కలను పెంచి కాలుష్యాన్ని నియంత్రించాలని ఏపీ మీడియా ప్రొఫెషనల్స్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కేంద్ర క్రీడలు, యువజన మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో మొక్కలను విస్తారంగా పెంచి కాలుష్య రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు అందజేశారు. అధ్యాపకులు రాజ్యలక్ష్మి, ఎంవీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, పక్కన నేతలు

సమస్యలు తెలుసుకుంటూ..పరిష్కారం చూపుతూ..

పెడన, న్యూస్‌టుడే : 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ బుధవారం మున్సిపల్ 17వ వార్డులో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సామాజిక పింఛన్లు రావడం లేదని ఫిర్యాదు చేయగా మరికొందరు రేషన్ కార్డులు, డ్రెయిన్లు, రోడ్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అక్కడే ఉన్న మున్సిపల్ అధికారులకు సూచించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, గుల్లంకి మాధవరావు, కర్ణ మోహనరావు, కలీల్‌బాషా, ఉమ్మిటి పుష్పదొంతు పాల్గొన్నారు.

గూడూరు, న్యూస్‌టుడే : పోలవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పాల్గొని గ్రామంలో పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహ స్వామి, కూటమి నాయకులు గోపి నాగబాబు, ఎన్ఏబేగ్, కారుపర్తి మల్లి, పిచ్చుక విజయ్ కుమార్, దాసరి రజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం.. జనం సతమతం

లక్ష్మీపురం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే

లక్ష్మీపురంలో మంచినీటి చెరువులో బురదగా మారిన నీరు

లక్ష్మీపురం గ్రామ పంచాయతీలోని రక్షిత తాగునీటి చెరువులో పండు చేపల పెంపకంతో అందులోని మంచినీరంతా బురదగా మారుతోంది. చెరువులో చేపలు పెంచడం ఏంటని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఒక్కో పండు చేప మూడు కిలోలపైనే ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున చేపలు పట్టి, తర్వాత అడుగు వరకు నీటిని తోడి, మిగిలినవి పట్టుకోవాలని పంచాయతీ అధికారులు చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం లక్ష్మీపురం పల్లెపాలెం గ్రామానికి తాగునీరు చెరువుకు నింపుతున్నారని, ఆ మురికి నీరు ఏ బోదేలోకి తోడతారని ప్రజలు మండిపడుతున్నారు. ఇందులోని కొన్ని శీలావతి చేపలు తొమ్మిది కిలోలు కూడా ఉన్నాయని మరికొందరు తెలపడం విశేషం. అసలు ఎవరికీ తెలియకుండా మూడేళ్లుగా వీటిని పెంచుతున్నారని కొందరు తెలుపుతున్నారు. బహిరంగ వేలం, దండోరా వేయకుండా పంచాయతీ అధికారులు, సిబ్బంది ఇలా రాత్రి సమయాల్లో చెరువులో వలలు వేసి పట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోండి

తాగునీటి చెరువులో చేపల పెంపకం ఏంటి? అందులోని నీటిని మేము ఎలా తాగాలి? దుర్వాసన వస్తున్న నీరు ఏమి చేయాలి. ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోండి.
- **పులగం చిన్నబ్బులు, గ్రామస్థుడు**

ఇప్పటికే విక్రయించారు

ఇప్పటికే రూ.2 లక్షలకు చేపలను అమ్ముకున్నారు. చెరువులో ఇంకా ఉన్నాయి. అధికారులే ఇలా చేస్తే ఎలా? బాధ్యులను విచారించి చర్యలు తీసుకోండి. - **కొప్పర్తి చింతారావు, గ్రామస్థుడు**

అధికారికంగానే వేలం పాట

అంతా అధికారికంగానే వేలం పాట నిర్వహించాం. చెరువులో చేపలు ఎవరు వేయలేదు. పులగం రామాంజనేయులు రూ.43.2 వేలకు పాడుకున్నారు. ఆ చెరువులోకి తాగునీరు రాత్రి తోడాము. - **పులగం సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచి**

రోడ్డంతా గుంతలు.. ప్రమాదకరం

మండలంలోని ఆకుమర్రు నుంచి మల్లవోలు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పొడవునా వివిధ ప్రాంతాల్లో ఏర్పడిన గోతులు ప్రమాదకరంగా మారాయి. ఈ క్రమంలో వర్షం వస్తే రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని ఆ ప్రాంతవాసులు ఆవేదన చెందుతున్నారు. మల్లవోలు, పోలవరం, ఐదుగుళ్లపల్లి, రామన్నపేట తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఈ రోడ్డు వెంటే రాకపోకలు సాగిస్తారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు

జాగ్రత్తగా వెళ్లండి..!

నగరంలోని బైపాస్ రోడ్డు నుంచి పంచాయతీరాజ్ కాలనీకి వెళ్లే మలుపు ప్రాంతంలో ప్రధాన డ్రెయిన్‌కి ఓ వైపు గోడ వాహనాలు ఢీకొని ధ్వంసమైంది. ఇటీవల రెండో వైపు గోడ కూడా పగిలిపోవడంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న డ్రెయిన్‌లో పడిపోయే అవకాశం ఉండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సమస్య ఎప్పటి నుంచో ఉన్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ప్రమాదాలు జరగక ముందే స్పందించి రక్షణ గోడ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

స్మార్ట్ మీటర్లు బిగిస్తే సహించబోం

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : ప్రజలపై విద్యుత్తు ఛార్జీల భారాన్ని మోపే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఖండిస్తున్నట్టు ఐక్య ప్రజావేదిక నాయకులు స్పష్టం చేశారు. కరెంటు ఛార్జీల పెంపుదల వ్యతిరేక ఐక్య ప్రజావేదిక ఆధ్వర్యాన బుధవారం జ్యోతిరావుపులే విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొల్లెం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి లింగం ఫిలిఫ్ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించారు. ఈ నెల 17 నుంచి 22 మధ్య సదస్సుల నిర్వహణ, 23-29 మధ్య ఇంటింటా సంతకాల సేకరణ, జులై 30 నుంచి ఆగస్టు 4 మధ్య వీధి సమావేశాలు, ప్రదర్శనలు, ఆగస్టు 5న విద్యుత్తు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజావేదిక రూపొందించిన తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ నాయకులు జి.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శి నరసింహారావు

చైర్మన్ తులసీరావు, సభ్యులతో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఒడుగు తులసీరావు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఆయనతో పాటు వైస్ ఛైర్మన్‌గా భూపతి రమేష్, పాలకవర్గ సభ్యులతో కార్యదర్శి బీవీ రామకృష్ణ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బంటుమిల్లి డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, పీఏసీఎస్ ఛైర్మన్ యిల్లూరి లీలాకృష్ణ, పలువురు కూటమి నాయకులు నూతన పాలక వర్గాన్ని సత్కరించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ నవీన్, రైతులు

సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల పరిధి సాతులూరులో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వారు సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ పాల్గొని వరి సాగులో కలుపు, చీడపీడల నివారణకు యాజమాన్య పద్ధతులను వివరించారు. ఏడీఏ రమాదేవి, ఏవోపీ కిరణ్, సర్పంచి గొల్ల బాల స్వామి, మార్కెట్ కమిటీ సభ్యుడు వక్కలగడ్డ కరుణ్ కుమార్ పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే : ఈ- క్రాప్ నమోదును రైతులు తప్పనిసరిగా చేయించాలని ఏవో సజ్జా జెన్నీ అన్నారు. గురివిందగుంట, చేవేంద్ర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వరిసాగులో పాటించాల్సిన మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. పొలాల గట్లపై వేసేందుకు కంది విత్తనాలను అన్నదాతలకు పంపిణీ చేశారు.

బీసీలపై దాడిగా అభివర్ణించడం తగదు

విలేకరులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

చిన్నాపురం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : వైకాపా హయాంలో బీసీలపై దాడులు జరిగితే స్పందించని నాని, జడ్పీ ఛైర్‌పర్సన్‌పై దాడి బీసీలపై జరిగిన దాడిగా అభివర్ణించడం సిగ్గుచేటని మచిలీపట్నం మండల తెదేపా అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. బుధవారం చిన్నాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచగా వైకాపా ప్రభుత్వం 24 శాతానికి కుదించడంతో వేలమంది బీసీలు స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయినపుడు గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. తెదేపా అంటేనే బీసీల పార్టీ అన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజులపాటి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు కేసన రమేష్‌బాబు, బీసీ నాయకులు విట్టంశెట్టి భద్రయ్య, రాజులపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి స్మృతివనం ఏర్పాటుకు సహకరించాలి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుకు రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు అందరూ సహకరించాలని మచిలీపట్నానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొత్తగుండు రమేష్ కోరారు. బుధవారం ఆయన పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహక ప్రతినిధి డూండీ రాకేష్‌ను విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ట్రస్ట్‌కు అమరావతిలోని శాఖమూరి పార్కులో 6.8 ఎకరాల భూమిని కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి చెందేనా.. ఇంతేనా?

బందరు మండలంలోని చిన్నాపురం నుంచి పెదయాదర వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు హడలిపోతున్నారు. వైకాపా హయాంలోనే దీని అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో రహదారి క్రమేపీ అస్తవ్యస్తంగా మారింది. క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యను అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

జడ్పీ ఛైర్‌పర్సన్ హారికకు సంఘీభావం

పెడన: మండల పరిధి కృష్ణాపురంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక నివాసానికి వైకాపాకు చెందిన పలువురు నేతలు వచ్చి సంఘీభావం తెలుపుతున్నారు. ఈ మేరకు బుధవారం పలు జిల్లాలకు చెందిన వైకాపా జడ్పీ ఛైర్‌పర్సన్లు విచ్చేసి సంఘటన వివరాలను తెలుసుకున్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాస్వామ్య విలువలకోసం పోరాడే గౌరవనీయ న్యాయమూర్తులకు, న్యాయవాదులందరికీ, సిబ్బందికి, కక్షిదారులందరికీ అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు

మాదివాడ వెంకట నరసింహారావు
స్పెషల్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్, ఫోక్సోకోర్ట్, మచిలీపట్నం.



పుప్పాల శివరామకృష్ణప్రసాద్, న్యాయవాది
TDP రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి

MEDIATION FOR NATION
అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

గౌరవనీయ న్యాయమూర్తులకు, తోటి న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి, కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

లంకిశెట్టి బాలాజీ, M.A., B.Sc., B.L. అడ్వకేట్
బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్
✆ 98482 12612, 92904 56666

ప్రథమ వర్ధంతి

మరణం 27-07-2024

కీ॥శే॥ సన్నాల దుర్గాప్రసాద్ గారు
మచిలీపట్నం

కల్మషం లేని మాట, ఎవరికీ తలవంచని నైజం, మంచితనం, మమతానురాగాలు మాకు పంచి, ఆత్మీయత అనుబంధాలతో అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న కీ॥శే॥ సన్నాల దుర్గాప్రసాద్ గారు మా నుండి దూరమై నేటికి ఒక సంవత్సర కాలం గడిచినను.. వారి మధుర స్మృతులు మరువలేకున్నాం. దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : సన్నాల బేబి రాణి
కుమారుడు / కోడలు
సన్నాల వెంకట పాండురంగ సుధీర్ - భాగ్యశ్రీ
మనుమరాలు : యాషిక
కుమార్తెలు / అల్లుళ్ళు
ఆత్మూరి పద్మజచంద్రిక - దిలీప్ కుమార్
మనుమడు : చైతన్య, మనుమరాలు : శ్రేయ
తోట జయంతి - వెంకట రఘుప్రసాద్
మనుమలు : జయదత్త పెరుమాళ్ళు, యషశ్ పెరుమాళ్ళు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

★ కానూరు సనత్‌నగర్ ప్రధాన రోడ్డులో గత కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు శానిటరీ అధికారి సుధాకర్ స్పందించారు. కార్మికులతో చెత్త తీయించారు. ★ పోరంకి రామాపురం కాలనీకి వెళ్లే రోడ్డులో పిచ్చిమొక్కలు పెరిగి పాములు, పురుగులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు శానిటరీ అధికారి సుధాకర్ స్పందించారు. సిబ్బందితో పిచ్చిమొక్కలు తొలగింపజేశారు. ★ పోరంకి సెంటర్‌లో మురుగు నిలిచి ఇబ్బంది పడుతున్నామని అందిన ఫిర్యాదు మేరకు కమిషనర్ షేక్ నజీర్ స్పందించారు. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, పోరంకి(కానూరు)**

పోలీస్ స్టేషన్‌లో హాజరైన వంశీ

హనుమాన్‌జంక్షన్: వివిధ కేసుల్లో అరెస్టయి, బెయిల్‌పై విడుదలైన వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, న్యాయస్థానాలు విధించిన షరతుల మేరకు మూడో బుధవారం వీరవల్లి, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోల ముందు హాజరయ్యారు. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వంశీ, నేరుగా రెండు పోలీస్ స్టేషన్లకు వచ్చి, రికార్డుల్లో సంతకాలు చేశారు. సంతకాల ప్రక్రియ అనంతరం పోలీస్‌స్టేషన్ బయట కొద్దిసేపు అభిమానులతో మాట్లాడిన వంశీ తిరిగి ఆసుపత్రికి వెళ్లిపోయారు.

పాఠ్యాంశాలపై విద్యార్థులకు అవగాహన

కంకిపాడు గ్రామీణం: విద్యార్థులు ఏవిధంగా చదివితే వారికి పాఠ్యాంశాలు అర్థమవుతాయనే విషయంపై అంగలూరు విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ ఆంజనేయులు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని పునాదిపాడు జడ్పీ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థానికులు నత్తా వెంకటేశ్వరరావు, పిడికిటి రామకోటేశ్వరరావు, బుచ్చియ్యబాబు, పాఠశాల సిబ్బంది ప్రకాశరావు, శ్రీరామ్, గోపాల్, ఐజాక్, పూర్ణచంద్రిక, రూపావని, పద్మజ, సత్యవతి పాల్గొన్నారు.

పురపాలికకు మెగా ఫాగింగ్ యంత్రాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: తాడిగడప పురపాలికకు రూ.20 లక్షల వ్యయంతో సమకూర్చిన మెగా ఫాగింగ్ యంత్రాలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. పోరంకి కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాళీ స్థలాల యజమానులు స్థలాలను వెంటనే మెరకచేసుకోలన్నారు. లేకపోతే పురపాలిక అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. పురపాలిక కమిషనర్ నజీర్, తెదేపా నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్, తోటకూర సుబ్బారావు, పురపాలిక అధికారులు పాల్గొన్నారు.

వెతలు తీర్చరూ..

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం మంత్రి లోకేశ్ 67వ ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఆయన్ను కలసి తమ సమస్యలను విన్నవించారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాలు కారణంగా కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం సేకరించిన భూములకు పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని మల్లవల్లి గ్రామానికి చెందిన వెంకట్రావు, నాలుగేళ్ల కుమారుడు గుండె శస్త్రచికిత్సకు సీఎం సహాయ నిధి నుంచి వైద్య సాయం అందించాలని పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్‌రాజులు అర్జీలు అందించారు. పరిశీలించి మంత్రి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

సదస్సు జయప్రదం చేయండి

కానూరు, న్యూస్‌టుడే: కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 19న ఒంగోలులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సమితి కృష్ణాజిల్లా అధ్యక్షులు తూమాటి శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్, డాక్టర్ ఎం.గోపీనాథ్, పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

చెత్త తరలింపుపై ప్రత్యేక దృష్టి

పురపాలికకు రూ.2.32 కోట్లతో రెండు భారీ టిప్పర్లు

కానూరు, తాడిగడప, యనమలకుదురు, పోరంకి, న్యూస్‌టుడే

తాడిగడప పురపాలక సంఘంలో టన్నుల కొద్దీ వస్తున్న చెత్త తరలింపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చిన చెత్తను తొందరగా తరలించి పాలికలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో రూ.2.32 కోట్లు విలువ చేసే రెండు భారీ టిప్పర్లు పురపాలికకు చేరాయి. పాలికలో ఇప్పటికే ఉన్న వివిధ వాహనాలతో తాడిగడప, పోరంకి, కానూరు, యనమలకుదురు నాలుగు సర్కిళ్లలో రోజూ వచ్చే సుమారు 150 టన్నుల చెత్తను ఆటోనగర్ డంపింగ్‌యార్డు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చెత్త, గుంటూరులో ఉన్న జిందాల్ సంస్థకు తరలించాలంటే కొంత ఆలస్యం జరుగుతోంది. ఇకపై ఆ పరిస్థితి లేకుండా కొత్తగా వచ్చిన రెండు భారీ టిప్పర్లతో ఈ మొత్తం చెత్తను ఒకే రోజులో గుంటూరు తరలించనున్నారు. అదేవిధంగా దోమల నివారణలో భాగంగా రూ.17 లక్షలు విలువ చేసే మూడు ఫాగింగ్ ఆటోలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. రెండు టిప్పర్ల నిర్వహణ భారం మొత్తం పురపాలక సంఘం భరిస్తుంది. పేష్ కమిషనర్ నజీర్ మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో రెండు టిప్పర్లను పురపాలక సంఘానికి కేటాయించారన్నారు. ఒక కిలోమీటరు మేర టన్ను చెత్త తరలింపునకు రూ.6.84 ప్లస్ జీఎస్టీ చెల్లించడం జరుగుతుందన్నారు. కొత్తగా వచ్చిన యంత్రాలతో ఎక్కువ ప్రయోజనం ఉండనుందన్నారు. చెత్త రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు.

తాడిగడప పురపాలికలో..

సర్కిల్స్	నాలుగు
జనాభా	2,00,000
రోజూ వచ్చే చెత్త	150టన్నులు
పారిశుద్ధ్య సిబ్బంది	300
కాంపాక్టర్లు	5
క్లాప్ ఆటోలు	42
ట్రాక్టర్లు	18

వీధిలో ఇలా..

రైతుల సేవే లక్ష్యంగా పనిచేయాలి

పోరంకి(కానూరు), న్యూస్‌టుడే: రైతులకు అన్ని రకాలుగా సేవలు అందించేందుకు వ్యవసాయ సహకార సంఘం సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు. బుధవారం పోరంకి ప్రాథమిక సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతులకు రుణాలు మంజూరు చేయడంతోపాటు, వారికి నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏ సాయం కావాలన్నా తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు ఎం.పరమేష్, డైరెక్టర్లు జగుగురాజా, పి.రవిని ఎమ్మెల్యే, అనుమోలు ప్రభాకరరావు అభినందించారు. కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



పరమేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ప్రభాకరరావు

జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నరేష్

గన్నవరం (గ్రామీణం): గన్నవరం పట్టణానికి చెందిన తిరువీధి నరేష్‌కుమార్ జిల్లా విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. తెదేపా గన్నవరం పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధరరావు సూచన మేరకు తనను కమిటీ సభ్యునిగా నియమించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు తనపై ఉంచినందుకు గన్నవరానికి మంచిపేరు తీసుకువచ్చేలా పనిచేస్తానని [illegible]. తెదేపా టౌన్ కార్యదర్శి చిమటా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మేడుదుర్ల వేణు, బూత్ కన్వీనర్ అనిల్ వీరన్, తిరువీధి వినోద్‌రావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

పెనమలూరు: అజయ్‌నగర్ కాలనీలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నేతలు

పోరంకి(కానూరు), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. బుధవారం తాడిగడప పురపాలికలోని 8వ వార్డులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరంకి సాయినగర్‌లో కొత్త సీసీరోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పెనమలూరు క్లస్టర్ తెదేపా నేతలు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్ పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం పెనమలూరులోని అజయ్‌నగర్‌కాలనీ, పంజా కూడలి ప్రాంతాల్లో వీరు పర్యటించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెదేపా నాయకులు తోటకూర భాస్కర్, సైదులు, శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరంకి: ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం సాయంత్రం బండారుగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యార్లగడ్డ మాట్లాడుతూ.. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలతో పాటు, నియోజకవర్గ ప్రజలకు తాను ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానని.. ఇప్పటికే కొన్ని ఆచరణలోకి వచ్చాయన్నారు. గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, ఆరోగ్య క్లినిక్ భవనాలు, రూ.17 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన పనుల్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు దయాల రాజేశ్వరరావు, ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, కొండేటి నాగరాజు, ఎంపీడీవో జోగేశ్వరరావు పాల్గొన్నారు.

బండారుగూడెంలో సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ఈ -వెహికల్ తయారు చేసిన ధనేకుల విద్యార్థులు

వాహనంతో విద్యార్థులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యుత్తుతో నడిచే వాహనాన్ని తయారు చేశారు. కళాశాలలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు వర్క్‌షాపు నిర్వహించారు. ఇందులో శిక్షణ పొందిన విద్యార్థులు ఈ వాహనాన్ని మోడలింగ్ చేసి అసెంబ్లింగ్ చేశారు. ఈ-వాహనంలో ఆరుగురు ప్రయాణించే తయారు చేశారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిస్ట్ టెక్నాలజీస్ సంస్థ డైరెక్టర్ బి.రామాంజనేయులు విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ కడియాల రవి, ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి భవానీ ప్రసాద్, డైరెక్టర్ రవిప్రసాద్ వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో బుధవారం మెకానిక్ షెడ్‌లు, నివాసాలు, షాపుల్లో విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. 38 బృందాలుగా ఏర్పడి తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తు వినియోగిస్తున్న 124 మందిపై కేసు నమోదు చేసి రూ.4.08 లక్షల జరిమానా విధించారు. కొంతమంది వాణిజ్య వినియోగదారులకు లోడ్ క్రమబద్ధీకరించుకోవాలని నోటీసులు జారీ చేశారు.

ప్రకటన

నా క్లయింట్స్ విజయవాడ కాపురస్తులు సుంకర రామమోహనరావు గారి కుమారుడు సుంకర కృపాకర్‌రావు, వారి భార్య సుంకర లక్ష్మీ కామేశ్వరి గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...

ప్రకాశం జిల్లా, ఒంగోలు కాపురస్తులు లింగమనేని వేంకటేశ్వరరావు గారి కుమారుడు లింగమనేని వెంకట్రామయ్య గారు, విక్రయ దస్తావేజు నెం.7344/2023రు (కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్) ద్వారా క్రయం పొంది, వారికి మాత్రమే సర్వ హక్కులు కల ఆస్తి అయిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్స్ క్రయం పొందుటకు నిర్ణయించుకునియున్నారు. కావున షెడ్యూల్ స్థిరాస్తి కొనుగోలుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, ఋణములు, కోర్టు డిక్రీలు, హక్కులు, బాధ్యతలు, పాసేజ్ రైట్స్, సరిహద్దు వివాదములు మొదలగునవి ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 (పది) దినములలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు లిఖితపూర్వకంగా ఎకనాలెడ్జిమెంట్‌తో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా తెలియజేయవలెను. అట్లు నిర్ణీత గడువులోగా ఎవ్వరునూ ఎట్టి అభ్యంతరములు తెలియపరచనిచో నా క్లయింట్స్ షెడ్యూల్ ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింట్స్ పేర్లతో గాని, నా క్లయింట్స్ కోరిన వారి పేరు/ర్లతో గాని షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని రిజిస్టర్ క్రయ దస్తావేజు/లు ద్వారా పొందగలరనియు, గడువు తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింట్స్‌ను గాని, షెడ్యూల్ ఆస్తిని గాని ఏవిధముగానూ బైండు చేయజాలవనియు తెలియజేయడమైనది.

షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా, పెనమలూరు మండలం, గంగూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన గంగూరు గ్రామ ఖాతా నెం. 913రు, ఎల్.పి.నెం.107రు, రీ. సర్వే నెం.20/2రు దాఖలా య.0-17 సెంట్లు, రీ.సర్వే నెం.20/3రు దాఖలా య.0-12 సెంట్లు, రీ. సర్వే నెం. 19/4రు దాఖలా య.0-34 సెంట్లు & రీ.సర్వే నెం.19/5రు దాఖలా య.0-20 సెంట్లు వెరశి య.0-83 సెంట్లు శేరి పల్లం వ్యవసాయ భూమికి హద్దులు: **తూర్పు:** అర్వపల్లి బోసు వగైరాల భూమి, **దక్షిణం:** ముప్పాళ్ళ ప్రదీప గారి భూమి, **పడమర:** లింగమనేని రామారావు, వీరమాచనేని సురేష్ గార్ల భూమి, **ఉత్తరం:** ఉప్పలూరు సీతారామయ్య వగైరాల భూమి.

యీ నాలుగు హద్దుల మధ్య య.0-83 సెంట్లు లేక హె.0-336ర్లు శేరి పల్లం వ్యవసాయ భూమి మరియు సదరు భూమిపై గల యావత్తు యీజ్మెంట్ హక్కులు అనగా సాగు నీరు, మురుగు నీరు, బండ్ల బాటతో సహా...

ఇట్లు: **శ్రీనివాస్ పాటిబళ్ళ**, అడ్వకేట్

ఫ్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం.29-19-8/1, డోర్నకల్ రోడ్, సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్ నెం. : 0866-2438901.

ది.16-07-2025, విజయవాడ-2.

ప్రకటన

నా క్లయింట్స్ విజయవాడ కాపురస్తులు సుంకర రామమోహనరావు గారి కుమారుడు సుంకర కృపాకర్‌రావు, వారి భార్య సుంకర లక్ష్మీ కామేశ్వరి గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, హనుమంతపురం కాపురస్తులు లింగమనేని సత్యనారాయణ గారి కుమారుడు లింగమనేని రామారావు మరియు ప్రకాశం జిల్లా, ఒంగోలు కాపురస్తులు వీరమాచనేని సాంబశివరావు గారి కుమారుడు వీరమాచనేని సురేష్ గార్లు విక్రయ దస్తావేజు నెం.7345/2023రు (కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్) ద్వారా జాయింట్ క్రయం పొంది, వారిరువురికి మాత్రమే సర్వ హక్కులు కల ఆస్తి అయిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్స్ క్రయం పొందుటకు నిర్ణయించుకునియున్నారు. కావున షెడ్యూల్ స్థిరాస్తి కొనుగోలుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, ఋణములు, కోర్టు డిక్రీలు, హక్కులు, బాధ్యతలు, పాసేజ్ రైట్స్, సరిహద్దు వివాదములు మొదలగునవి ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 (పది) దినములలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు లిఖిత పూర్వకంగా ఎకనాలెడ్జ్‌తో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా తెలియజేయవలెను. అట్లు నిర్ణీత గడువులోగా ఎవ్వరునూ ఎట్టి అభ్యంతరములు తెలియపరచనిచో నా క్లయింట్స్ షెడ్యూల్ ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింట్స్ పేర్లతో గాని, నా క్లయింట్స్ కోరిన వారి పేరు/ర్లతో గాని షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ క్రయ దస్తావేజు/లు ద్వారా పొందగలరనియు, గడువు తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింట్సును గాని, షెడ్యూల్ ఆస్తిని గాని ఏవిధముగాను బైండు చేయజాలవనియు తెలియజేయడమైనది.

షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా, పెనమలూరు మండలం, వైయస్ఆర్ తాడిగడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పోరంకి గ్రామ రీ. సర్వే నెం. 287/2రు సమీప డోర్ నెం.6-56రు దాఖలా య.0-07 సెంట్లు లేక చ.గ. 338లు లేక చ.మీ. 283-27ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** లింగమనేని వెంకట్రామయ్య గారి ఆస్తి; **దక్షిణం:** ముప్పాళ్ళ ప్రదీప్ గారి ఆస్తి; **పడమర:** డొంక; **ఉత్తరం:** ఉప్పలూరి సీతారామయ్య గారి ఆస్తి. యీ నాలుగు హద్దుల మధ్య య.0-07 సెంట్లు లేక చ.గ.338-8లు లేక చ.మీ.283-27ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు సదరు ఆస్తిపై గల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా...

ఇట్లు

శ్రీనివాస్ పాటిబళ్ళ, అడ్వకేట్

ఫ్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం. 29-19-8/1, డోర్నకల్ రోడ్, సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్ నెం: 0866-2438901

ది.16-07-2025, విజయవాడ-2

నవజాత శిశువు కడుపులో కణితి తొలగింపు

చిన్నఅవుటపల్లి(గన్నవరం గ్రామీణం): నవజాత శిశువు కడుపులో ఉన్న పెద్ద కణితిని బుధవారం అరుదైన శస్త్రచికిత్సతో విజయవంతంగా తొలగించారు గన్నవరం మండలం చిన్నఅవుటపల్లి డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్యులు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తెనాలి మండలం శుద్దపల్లికి చెందిన మానుకొండ అశోక్, చిన్నారి దంపతులకు గత నెల 19న ఆడ శిశువు జన్మించింది. ఆ సమయంలో నిర్వహించిన పరీక్షల్లో బిడ్డ కడుపులో 9×8 సెంటీమీటర్ల పెద్ద కణితి ఉన్నట్లు వైద్యులు గుర్తించగా.. అదేరోజు శిశువుతో తల్లిదండ్రులు డా.పిన్నమనేని ఆసుపత్రికి వచ్చారు. 2.7 కేజీల బరువున్న శిశువుకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత శస్త్రచికిత్స సమయంలో చిన్నప్రేగు మడతపడి పగిలి మలం, పొట్టలోకి ఒక కణితి చేరడం జరిగిందని గమనించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలోని వైద్య బృందం.. శస్త్రచికిత్సతో కణితిని తొలగించి ప్రేగును యథావిధిగా అతికించారు. డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.కల్యాణి, డా.జీవీఎస్ఎన్.ప్రసాద్, డా.నిషాంత్, డా.శ్రీహర్ష, డా.రత్న పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ధ్యాన సప్తాహం

రామవరప్పాడు: బ్రహ్మర్షి పత్రీజీ అమృతోత్సవం సందర్భంగా ప్రసాదంపాడులోని సాయిబాబా ఆలయంలో ఈ నెల 17 నుంచి 23 వరకు ధ్యాన సప్తాహం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు ఉంటుందని ఆసక్తి గలవారు 8712112772 నంబరును సంప్రదించాలని సూచించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

పెనమలూరు: నగర శివార్లలోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు చేశారు. పెనమలూరు, కానూరు, పోరంకిలోని దుకాణాల్లో తనిఖీ చేసి ఫార్మ్ ఓ లో లేని కొన్ని రకాల ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వ్యవసాయశాఖ నుంచి పూర్తిస్థాయి అనుమతులు వచ్చే వరకూ వాటి అమ్మకాలు నిలిపివేయాలని విజిలెన్స్ డీఎస్పీ బంగార్రాజు దుకాణదారులను ఆదేశించారు. వాటిని సరిచేసుకోవాలని సూచించారు. వ్యవసాయశాఖ ఏడీఏ చంద్రశేఖర్, గన్నవరం డివిజన్ ఏవో టెక్నికల్ లంక శ్రీనివాస్, మండల వ్యవసాయశాఖ అధికారి శైలజ పాల్గొన్నారు.

బేడ బుడగజంగం సంఘ పెద్దగా తిరుపతిరావు

కంకిపాడు గ్రామీణం: కంకిపాడు శివారు పాశం లక్ష్మణరావు నగర్, బచ్చుపేట ప్రాంతాల్లో నివసించే బేడ బుడగజంగం సంఘీయులు తమ పెద్దగా పత్తి తిరుపతిరావును ఇటీవల ఎన్నుకున్నారు. తిరుపతిరావు తెదేపాలో తెలుగు యువత నాయకుడిగా, బూత్ కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. ఆ సంఘ గౌరవాధ్యక్షుడు, రాష్ట్ర తెదేపా నాయకుడు కొండపల్లి దుర్గారావు, స్థానిక తెదేపా సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, యూనిట్ ఇన్‌ఛార్జిలు శ్యాం, రమేష్, క్లస్టర్ కో-కన్వీనర్ పులి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్లు వెంకటేశ్వరమ్మ, గుడిసేవ నాంచారయ్య, అన్నే రామారావు తదితరులు తిరుపతిరావును సత్కరించారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన

ర్యాలీలో డా.అరుణశ్రీ, న్యాయవాదులు, పోలీసులు

గన్నవరం గ్రామీణం: గన్నవరం పట్టణంలో 'మధ్యవర్తిత్వం దేశం కోసం' 90 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా బుధవారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ డా.అరుణశ్రీ, పలువురు సీనియర్ న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పరిశీలిస్తున్న సీఐ వెంకటనారాయణ

ఈనాడు కథనానికి స్పందన

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరు కూడలిలో జరుగుతున్న రహదారి ప్రమాదాలపై కొద్ది రోజుల కిందట గండంలా గంగూరు కూడలి శీర్షికన 'ఈనాడు'లో వెలువడిన కథనంపై పెనమలూరు ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. మంగళ, బుధవారాల్లో పెనమలూరు నుంచి గంగూరు వరకు జాతీయ రహదారిపై ప్రమాద కారణాలను పరిశీలించడానికి సీఐ వెంకటనారాయణ, ఎస్ఐలు, సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. రహదారిని దాటుతూ ప్రాణాలు కోల్పోయినవారు, తీవ్రగాయాలపాలైన వారు అధికంగా ఉండడంతో రెండు ప్రాంతాల మధ్య ఉన్న రహదారి డివైడర్‌పై ఇనుపగ్రిల్స్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు సీఐ వివరించారు. జాతీయ రహదారుల అభివృద్ధి శాఖ అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కూడలిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను, టాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గంగూరు వైపు రెండు, పెనమలూరు వైపు రెండు సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కూడలిలో అతిపెద్ద దీపాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఎన్‌హెచ్ అధికారులను కోరనున్నట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు.

ఎదురెదురుగా వస్తున్న కార్లు ఢీ

❖ టైర్ పేలి అదుపు తప్పడంతో ఘటన ❖ ఒకరి మృతి..నలుగురికి తీవ్ర గాయాలు

తాడికొండ, న్యూస్‌టుడే: రెప్పపాటులో చోటు చేసుకున్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురు మహిళలు గాయపడ్డారు. తాడికొండ సీఐ వాసు తెలిపిన వివరాల మేరకు.. విజయవాడ యనమలకుదురు ప్రాంతానికి చెందిన తాడంకి నాగేంద్రబాబు(38), వట్టిచెరుకూరు గ్రామానికి చెందిన నవ్య, లక్ష్మీత్రివేణి, గుంటూరులోని లక్ష్మీపురానికి చెందిన యశోద కృష్ణ, సంగడిగుంటకు చెందిన రజితలు కారులో బుధవారం మధ్యాహ్నం ఓ కార్యక్రమం నిమిత్తం గుంటూరు నుంచి అమరావతి వెళ్తున్నారు. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామ శివారుకు వచ్చే సరికి అమరావతి నుంచి తుళ్లూరు మండలం పరిమి గ్రామానికి వెళ్తున్న మరో కారు టైర్ పేలడంతో అదుపుతప్పి వీరి కారును వేగంగా ఢీకొంది. ఆ ధాటికి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. డ్రైవింగ్ చేస్తున్న నాగేంద్రబాబు లోపల ఇరుక్కుపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. లోపల ఉన్న నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గుంటూరులోని రమేష్ ఆసుపత్రికి తరలించారు. కారులోనే ఇరుక్కుపోయిన మృతదేహాన్ని గ్రామస్థులు అతి కష్టం మీద బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. కాగా, ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో మరో కారులోని వారు సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

లోపల ఇరుక్కుపోయిన నాగేంద్ర మృతదేహం

వృద్ధురాలి హత్యలో అనుమానితుడి గుర్తింపు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మంతెనలో ఆదివారం జరిగిన వృద్ధురాలి హత్య కేసులో దర్యాప్తు వేగవంతమైంది. ఈ హత్యలో పలువురిపై నిఘా ఉంచగా గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అనుమానితుడిగా పోలీసులు గుర్తించారు. హత్య సమయంలో ఆవ్యక్తి పరిసరాల్లోనే సంచరించినట్లు, హత్య జరిగిన తర్వాత అతను కనిపించకపోవడంతో అతడే నిందితుడై ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని సీఐ మురళీకృష్ణ, ఎస్సై సందీప్‌లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చోడవరం గ్రామానికి చెందిన రాము బుధవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై పెనమలూరు నుంచి చోడవరానికి వస్తున్నాడు. నాగేంద్రస్వామి ఆలయం సమీపంలో అధిక వేగంతో వచ్చిన ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇతని వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో రాముకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అతన్ని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనదారుడు మద్యం మత్తులో ఉన్నట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

గుడివాడ
• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

జిల్లా కమిటీ సభ్యునిగా పరుచూరి

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను సన్మానిస్తున్న పరుచూరి తదితరులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన ప్రజాప్రగతి సేవాసంఘం అధ్యక్షులు పరుచూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ ఎట్రాసిటీ యాక్ట్-1989 జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. తనకు ఈ పదవి వచ్చేలా సిఫారసు చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను బుధవారం కలిసి సన్మానించారు. కొర్రపాటి కోటేశ్వరరావు, కిలారు పూర్ణచంద్రరావు, ముక్కు వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

యువతను సన్మార్గంలో నడపండి: ఎస్.ఐ

మేరకనపల్లి(మోపిదేవి): యువతను తల్లిదండ్రులు, సంరక్షకులు సన్మార్గంలో నడపాలని ఎస్.ఐ వీరాంజనేయ సత్యనారాయణ కోరారు. మేరకనపల్లిలో మంగళవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. గ్రామంలోని ముఖ్యులు, ఆయా రాజకీయపార్టీల నేతలతో సమావేశం జరిపారు. మత్తు పదార్థాలకు యువత బానిసలు కావొద్దని హితవు పలికారు.

గ్రామస్థులతో సమావేశమైన ఎస్.ఐ సత్యనారాయణ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

స్పందనకు వందనం

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక రైతు బజారు ముందు రోడ్డులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారి సిబ్బందిని పంపి చెత్తను సంపద కేంద్రానికి తరలించారు. ☛ స్థానిక అంగడిపేటలో డ్రైనేజీలో మురుగు నీరు పారడం లేదని ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి సలీమ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి డ్రైనేజీలో పూడిక తీయించారు. ☛ స్థానిక గ్రంథాలయం సమీపంలో చెత్త పేరుకుపోయిందని ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు తెలిపారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి చెత్త తొలగించారు. ☛ స్థానిక వీరాంజనేయ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని ఆ ప్రాంత వాసులు పంచాయతీ కార్యదర్శి సలీమ్ దృష్టికి మేమున్నాం మీకు తోడుగా ద్వారా తెలియజేశారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి వీధిదీపాలు మరమ్మతులు చేయించారు.

రహదారులపై ఇష్టారాజ్యం

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ పట్టణంలోని గంగామహల్ వెనుక వీధిలో పలు చోట్ల నూతన ఇళ్ల నిర్మాణాలకు రహదారిపై ఇసుక, ఇంటి సామగ్రి వేసి రహదారిని పూర్తి ఆటంకం కలిగిస్తున్నా పురపాలక అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా రహదారులపై నెలల తరబడి ఇంటి సామగ్రి ఉండటం వలన ఆ ప్రాంతంలో డ్రైన్లు పూడుకు పోయి మురుగు కదలక తీవ్ర దుర్గంధ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో స్థానికులు మురుగు వాసనతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీలా మహల్ రోడ్ చివరలో గల పురపాలక ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న ఒక విద్యుత్ నియంత్రిక పిల్లలకు చేతికి అందే విధంగా ఉంది. అక్కడ పాఠశాలకు వచ్చి పోయే విద్యార్థులు నిత్యం ఈ విద్యుత్ నియంత్రిక మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదవశాత్తు పిల్లలు ఉన్నారని, ఆ విద్యుత్ నియంత్రికకు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పిల్లలకు చేతికందే స్థితిలో రక్షణలేని విద్యుత్ నియంత్రిక

గంగామహల్ వెనుక వీధిలో రహదారిపై అడ్డుగా వేసిన ఇసుక, కంకర

☛ గుడివాడ గంగామహల్ వీధిలో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేస్తూ రహదారిపై ఇసుక, సామగ్రి వేశారు. వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. - సిటీ ప్లానర్ యేసుబాబు

వైస్ ఎంపీపీగా మోకా నాగప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

నాగాయలంక, న్యూస్‌టుడే: మండల పరిషత్తు నూతన వైస్ ఎంపీపీగా ఎదురుమొండి ఎంపీటీసీ మోకా నాగప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భావదేవరపల్లి వైకాపా ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఉన్న పరిశే అమ్మన్న కొన్ని నెలల క్రితం మృతి చెందారు. దీంతో ఆ స్థానంలో వైస్ ఎంపీపీ పదవికి బుధవారం ప్రత్యేక సమావేశంలో ఎన్నికలను నిర్వహించారు. మండలంలో 14 మంది ఎంపీటీసీలు, ఒక కో-ఆప్షన్ సభ్యుడు ఉన్నారు. 10 మంది ఎంపీటీసీలు వైకాపా, నలుగురు తెదేపాకు ఉన్నారు. బుధవారం నాటి ఎన్నికకు 9 మంది ఎంపీటీసీలు, ఒక కో ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. తెదేపా ఎంపీటీసీలు నలుగురూ హాజరు కాలేదు. దీంతో మత్స్యశాఖ జేడీ, ఎన్నికల అధికారి ఎ.నాగరాజు ఎన్నికలు నిర్వహించారు. ఎదురుమొండి వైకాపా ఎంపీటీసీ మోకా నాగ ప్రసాద్ పేరును సభ్యులు ప్రతిపాదించడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులుగా డీఎల్‌పీవో కె.చంద్రశేఖర్ వ్యవహరించగా ఎంపీడీవో సుధాప్రవీణ్, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నాగప్రసాద్‌కు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారి

గర్భిణుల సమస్యలపై అవగాహన సదస్సు

కూచిపూడి: స్థానిక రవిప్రకాష్ సిరిఆనందాల సంజీవని వైద్యాలయంలో రోటరీ క్లబ్ కూచిపూడి వారి ఆధ్వర్యంలో గర్భిణులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య నిపుణులు లిల్లీపాల్, ప్రియ గర్భిణులు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలు, శస్త్రచికిత్స రహిత కాన్పు ఉపయోగాలు గురించి వివరించారు. సదస్సులో పాల్గొన్న గర్భిణులకు కూచిపూడి రోటరీ సంస్థ ప్రోత్సాహకాలను అందించింది. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ హనుమకుమార్, సెక్రటరీ సాయి, రమేష్‌బాబు, వంకిళ్ళర్లు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న లిల్లీపాల్

సుపరిపాలనే కూటమి లక్ష్యం

కోడూరు (అవనిగడ్డ): ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోడూరు మండల తెదేపా అధ్యక్షుడు బండె శ్రీనివాసరావు చెప్పారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం కోడూరులోని రెండు బూత్‌లలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి కె. జాన్ విల్సన్, అప్పికట్ల రవీంద్రబాబు, పూతబోయిన శ్రీనివాసరావు, కాగిత శివప్రసాద్ పాల్గొన్నారు.

అవనిగడ్డ గ్రామీణం: అన్ని వర్గాల ప్రజలకు అర్హతలను బట్టి సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు చెప్పారు. పులిగడ్డ ఫెర్రీ వంతెన కూడలిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. రేగుల్లంకలో అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు.

నెరవేరిన బల్లిపర్రు వాసుల కల

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని బల్లిపర్రులో తాగునీటి పథకానికి అవసరమైన 24 గంటల విద్యుత్తు సౌకర్యం కల నెరవేరింది. దాదాపు నాలుగేళ్ల కిందట తాగునీటి పథకానికి 24 గంటలు విద్యుత్తు కనెక్షన్ కోసం సర్పంచి నిమ్మగడ్డ సుధాకర్, తెదేపా నాయకులు తమ్మారెడ్డి సంజీవరావు ఇతర పెద్దలు పంచాయతీ నిధులు రూ.3.50లక్షలు విద్యుత్తు శాఖకు చెల్లించారు. దీంతో వైకాపా నేతలు విద్యుత్తు శాఖాధికారులపై ఒత్తిడి తెచ్చి పని జరుగకుండ కాలయాపన చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక తెదేపా నేతలు, పంచాయతీ పాలకవర్గం విషయాన్ని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, దృష్టికి తీసుకొచ్చారు. దీంతో దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో సంబంధితాధికారులు ఈనెల 15 రాత్రి మంచినీటి పథకానికి 24 గంటల విద్యుత్తు కనెక్షన్ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నిడుమోలు సర్పంచి తెదేపాలో చేరిక

నిడుమోలు (కూచిపూడి), న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా బుధవారం మొవ్వ మండలం నిడుమోలులో పర్యటించారు. ఈ సందర్భంగా నిడుమోలు సర్పంచి కొమరగిరి అంజలి వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, కార్యదర్శి వీరంకి తులసీదాసు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిడుమోలు సర్పంచిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న వర్ల

సర్వసభ్య సమావేశం బహిష్కరణ

నాగాయలంక : మండలంలోని ఎంపీటీసీలకు ప్రభుత్వం నెలల తరబడి గౌరవ వేతనాలు ఇవ్వటం లేదు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎంపీటీసీలకు తగిన సమాచారం అధికారులు ఇవ్వటం లేదని నాగాయలంక-2 తెదేపా ఎంపీటీసీ లంకే శ్రీనివాసప్రసాద్ విమర్శించారు. బుధవారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. తెదేపా ఎంపీటీసీలు కొద్ది సేపు సమావేశంలో ఉండి అధికారుల పనితీరును నిరసిస్తూ సభ నుంచి వెళ్లిపోయారు. ఎంపీపీ భోగాది రాఘవారాణి అధ్యక్షత వహించగా ఇన్‌ఛార్జి ఎంపీడీవో జీ.సుధాప్రవీణ్ శాఖల వారీగా పని తీరును సమీక్షించారు.

మాజీ సర్పంచి ప్రసాద్ ఆకస్మిక మృతి

ప్రసాద్ (పాత చిత్రం)

ఘంటసాల : తాడేపల్లికి చెందిన మాజీ సర్పంచి కొండేటి ప్రసాద్ (74) గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. తాడేపల్లి సర్పంచిగా 2006-2011 కాలంలో ప్రసాద్ గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. ప్రసాద్‌కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తెదేపా సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్‌చంద్రబోస్, తదితర ప్రముఖులు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కుటుంబ కలహాలతో అత్తమామలపై దాడి

ఘంటసాల: కుటుంబ కలహాలతో ఇరువురిపై ఓ వ్యక్తి దాడి చేసిన సంఘటన కొడాలిలో జరిగింది. కొడాలికి చెందిన చిట్టూరి అజయ్, శ్రీలక్ష్మి 8 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. స్వల్ప కుటుంబ కలహంతో శ్రీలక్ష్మిపై అజయ్ దాడికి యత్నించాడు. అడ్డుకోబోయిన అతని అత్త, మామలు కర్రా సుబ్బారావు, వెంకటలక్ష్మిపై కత్తితో దాడి చేశాడని పోలీసులు పేర్కొన్నారు. గాయాలైన సుబ్బారావు, వెంకటలక్ష్మిని మెరుగైన చికిత్సకు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడు సుబ్బారావు ఫిర్యాదు మేరకు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు పర్యవేక్షణలో హెచ్‌సీ నాగేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరకట్నం వేధింపు కేసులో భర్తకు ఏడాది జైలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: వరకట్నం వేధింపు కేసులో నాగాయలంక మండలం, నంగేగడ్డకు చెందిన జన్ను నాగలక్ష్మి ఫిర్యాదుపై ఆమె భర్త జన్ను శ్రీరామకృష్ణకు ఏడాది జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధిస్తూ ఆరవ అదనపు జిల్లా జడ్జి తీర్పు చెప్పినట్లు డీఎస్పీ టి.విద్యాశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలపై మానసిక, శారీరక హింసకు పాల్పడితే న్యాయస్థానాలు చర్యలు తీసుకుంటాయని తెలిపారు.

కరకట్టపై ప్రమాదం.. బాలుడికి తీవ్ర గాయాలు

రోదిస్తున్న శివతేజ, కుటుంబ సభ్యులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం నడకుదురు కరకట్టపై ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం పంచాయతీ రావిచెట్టులంకకు చెందిన నాగబాబు, నాగజ్యోతిలు తమ కుమారుడు, కుమార్తెతో కలసి మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని చల్లపల్లి మండలం నడకుదురులో బంధువుల ఇంటికి వెళ్లి అనంతరం కరకట్టపైకి వచ్చారు. ఈ సమయంలో విజయవాడ వైపు నుంచి మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో నాగబాబు, నాగజ్యోతిలు మోటారుబైక్ నుంచి కిందపడిపోగా 12 సంవత్సరాల కుమారుడు శివతేజ కిందపడిన సందర్భంలో తన కుడికాలు పూర్తిగా విరిగిపోయింది. ఐదు సంవత్సరాల కుమార్తెను తల్లి ఒడిలో పట్టుకుని ఉండటంతో పాపకు ఎలాంటి గాయం కాలేదు. శివతేజను విజయవాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నాగబాబు, నాగజ్యోతిలను చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో మరో మోటారుబైక్‌పై ఉన్న తండ్రి, కుమార్తెలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లింకురోడ్లను అభివృద్ధి చేయాలని తీర్మానం

గుడ్లవల్లేరు: మండలంలోని నోటిఫైడ్, నాన్‌నోటిఫైడ్ లింకురోడ్లను అభివృద్ధి చేయాలని గుడ్లవల్లేరు ఏఎంసీ పాలకవర్గం తొలి తీర్మానం చేశారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ తొలి సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసినట్లు ఏఎంసీ ఛైర్మన్ పి.రవికుమార్ వెల్లడించారు. గోదాములకు మరమ్మతులు నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి నాగేంద్రం, ఎంపీడీవో ఇమ్రాన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సాగునీరు చాలక వృథా!

పెరుగుతున్న ఎండలకు తోడు సాగునీరు తగ్గడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వడ్లమన్నాడు ప్రాంతంలో వెదజల్లిన చేలే అధికం. ఈ సమయంలో వీటికి సాగునీరు అధికంగా కావాల్సి ఉంది. కానీ కాల్వల ద్వారా తక్కువ నీరు వస్తుండటంతో అవి ఏ చేనుకు పూర్తిస్థాయిలో చాలకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చేలు నాట్లు వేసేందుకు నీరు లేక వాటిని ఖాళీగా వదిలేయడంతో వాటిలో పశువులు పచ్చగడ్డిని మేస్తూ కన్పిస్తున్నాయి. - **వడ్లమన్నాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే**

నిరుపయోగంగా వదిలేశారు!

కోడూరు మండల కేంద్రానికి వచ్చే ప్రజానీకం అవసరాల నిమిత్తం రూ.3 లక్షలు స్వచ్ఛ భారత్ నిధులతో నిర్మించిన మరుగుదొడ్లకు తాళం వేయడంతో సుమారు రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్నాయి. తీర ప్రాంత గ్రామాల నుంచి తహసీల్దార్, ఎంపీడీవో, డ్వాక్రా, ఉపాధి హామీ పథకం, ఎంఈవో, విద్యుత్‌శాఖ కార్యాలయాలు ఇండోర్ స్టేడియం దగ్గరలో ఉండటంతో అక్కడ ఈ మరుగుదొడ్లను నిర్మించారు. అయితే వాటికి తాళం వేసి ఉండటంతో వాటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీనిపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి తాతారావును వివరణ కోరగా పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి తాళం తీయిస్తానని చెప్పారు. - **కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే**

గుడివాడలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడకు గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక 6,7 వార్డులలో ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, తెదేపా నేతలతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెదేపా నేతలు కంచర్ల సుధాకర్, చేకూరు జగన్ మోహన్ రావు, విష్ణుమూర్తుల ద్వారక, విశ్వనాథ నాగేశ్వరరావు, తేనెల ఏడుకొండలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలోని పాఠశాలలో చిన్నారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము, రావి తదితరులు

పీ4పై సమీక్ష

గుడివాడ, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు వాసే మురళీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొట్లూరికి నివాళి

న్యూస్‌టుడే-గుడివాడ : ఇటీవల మృతి చెందిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు పొట్లూరి భాస్కరరావు చిత్ర పటానికి స్టేడియంలో జరిగిన సంతాప సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, సభ్యులు మాగంటి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

ఘంటసాలలో మాట్లాడుతున్న ఆర్థిక బాధితులు

ఘంటసాల, న్యూస్‌టుడే: బాధితులకు న్యాయం చేయాలని పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, గ్రామస్థులు పేర్కొన్నారు. బుధవారం ఘంటసాలలో స్వచ్ఛ కార్యకర్త అహోబలరావు ఇంటివద్ద పలువురు ఆర్థిక బాధితులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. బాధితులు, విశ్రాంత ఉపాధ్యాయులు అహోబలరావు, పోతన వెంకటేశ్వరరావు, వడ్డమూడి ప్రసాదరావు మాట్లాడుతూ ఘంటసాల మండలం దాలిపర్రు పాఠశాలలో ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాస్ చీటీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, ప్రామిసరీ నోట్ల ద్వారా ధనం తీసుకోవడం వంటి కార్యకలాపాలు చేస్తూ ఉన్నాడన్నారు. జిల్లాలో పలు మండలాలకు చెందిన 74 మందికి పైగా వ్యక్తుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి వారికి చెల్లించకుండా కోర్టు ద్వారా ఐపీ నోటీసులు పంపించారని బాధితులు వాపోయారు. గత ఏడాది ఏప్రిల్‌లో శ్రీనివాస్‌ను జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారన్నారు. గత ఏడాది చిట్టీల బాధితులు శ్రీనివాస్‌పై ఘంటసాల పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారన్నారు. ఈ కేసులు ఇలా ఉండగానే ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీనివాస్‌ను అధికారులు ఉపాధ్యాయునిగా విధులలోకి తీసుకున్నారని ఆవేదన చెందారు. బాధితులు తలశిల రంగారావు, వి.వెంకటేశ్వరరావు, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు. ☛ ఈనెల 14న లంకపల్లి జడ్పీ పాఠశాలలో డీవైఈవో శేఖర్‌సింగ్, ఎంఈవో-1 ఎన్ శివశంకరరావు, ఎంఈవో-2 మహమ్మద్ మోమిన్‌లు ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాస్‌పై వచ్చిన అభియోగాలపై విచారణ జరిపి బాధితుల నుంచి వివరాలను నమోదు చేసుకున్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

నందివాడ(గుడ్లవల్లేరు): అంబేడ్కర్ ఆశయ సాదనకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం పోలాసివారిపాలెంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్ సీహెచ్.రవికుమార్, సన్యాసిరాజు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం

ర్యాలీని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం

ప్రసంగిస్తున్న అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి

గుడివాడ, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసమే 'మధ్యవర్తిత్వం-దేశం కోసం' అనే నినాదంతో జాతీయ న్యాయసేవాధికార సంస్థ పనిచేస్తుందని 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కోర్టు అవరణ నుంచి ఈమేరకు ర్యాలీ నిర్వహించారు. ఏజేఎఫ్‌సీఎం న్యాయమూర్తి డి.అరుంధతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించేందుకు అందరూ సహకరించాలని, అలా పరిష్కరించుకోవడం ఇరుపక్షాలకు మేలని ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి పాండురంగారెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీమా సంస్థలు, బ్యాంకులు, తదితర సంస్థలు స్పందించి కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోడానికి ముందుకు రావాలని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి కె.అరుణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత వోల్గా, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సనకా రఘురామ్‌ప్రసాద్, పలువురు న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం అవసరమని మొవ్వ కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గామార్క్ పేర్కొన్నారు. బుధవారం మొవ్వలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయస్థానంలో నిరంతరం జరిగే మధ్యవర్తిత్వ కార్యక్రమంలో వివాహ సంబంధమైన వివాదాలు, ప్రమాద, చెక్‌బౌన్స్, భూముల పంపకాలు సంబంధించిన వాటితోపాటు ఇతర కేసులు పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తి తెలిపారు. న్యాయస్థాన పర్యవేక్షకురాలు సావిత్రి, సిబ్బంది, న్యాయవాదులు, పాల్గొన్నారు.

న్యాయస్థానం సిబ్బంది ద్విచక్ర వాహన ర్యాలీ

వెంట్రప్రగడలో 'పొలం పిలుస్తోంది'

కార్యక్రమంలో ఏడీఏ కవిత

పెదపారుపూడి, న్యూస్‌టుడే: పంటలను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడుకోవడానికి రైతులు తప్పనిసరిగా ప్రధానమంత్రి పసల్ బీమా చేయించుకోవాలని ఏడీఏ కవిత అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆంజనేయరావు, రైతులు పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మంగళాపురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలంగట్లపై చల్లుకునేందుకు నూరుశాతం రాయితీపై కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, మండల వ్యవసాయశాఖ అధికారి కె.మురళీకృష్ణ, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏవో కె.మురళీకృష్ణ, పరుచూరి కమలాకరరావు, వీఏఏ జి.లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన పీ-4 పథకాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సాయి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెదేపా మండల అధ్యక్షుడు చలసాని రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్సీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీ-4 కింద మండలంలో బంగారు కుటుంబాలతో మ్యాప్ చేసిన మార్గ దర్శకుల జాబితాను ఈనెల 25వ తేదీలోపు అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాసరావు, నాయకులు ఎం.రాంబాబు, చిలకా ఆంజనేయులు, కిషోర్, లెనిన్, కాటంరాజు, జెమ్మీబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సాయి ప్రసాద్

(c) eenadu



కళ పెంచలేరా.. కనిపించలేదా..!

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ ముందు భాగం ఒకప్పుడు ఎంత అందంగా కనపడేదో.. అలాంటిది ప్రస్తుతం గోడపై మొక్కలు (వాల్ గ్రీనరీ) ఎండిపోయి కళావిహీనంగా మారింది. కింద మొక్కలు ఉండే బాక్సులు కూడా ఊడి పడిపోయాయి. ఒక్క మొక్క లేకుండా పూర్తిగా ఎండిపోయింది. విమానాశ్రయ అధికారులు స్పందించి పచ్చదనం పెంచేలా చర్యలు చేపడితే బాగుంటుంది.

- ఈనాడు, అమరావతి

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.4.37 కోట్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో బుధవారం లెక్కించారు. 23 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.4,37,16,236 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. వీటితో పాటు 395గ్రాముల బంగారం, 9.614 కిలోల వెండి వస్తువులను భక్తులు మొక్కుల రూపంలో చెల్లించారు. లెక్కింపును ఈవో శీనానాయక్ పర్యవేక్షించారు.

ఈనాడు అమరావతి ఎన్టీఆర్

గురువారం జులై 17, 2025

హమ్మయ్యా.. దారికొచ్చింది..!

ఎన్‌హెచ్-65.. మరో 28 కి.మీ.ల విస్తరణకు ఆమోదం

ఈనాడు, అమరావతి: అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ ఎన్‌హెచ్ 65ని గొల్లపూడి వరకు విస్తరించేందుకు మార్గం సుగమమైంది. ఈ విషయాన్ని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ అధికారికంగా ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌కు లేఖ రాశారు. ఎంపీ రహదారిని గొల్లపూడి వరకు విస్తరించాలని పట్టుపట్టడం, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు నిర్ణయం మార్చుకున్నారు. ప్రస్తుతం పెరిగిన 28 కి.మీ.లతో కలిసి మొత్తం 226 కి.మీ.లకు డీపీఆర్ సిద్ధం చేసేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సిద్ధమవుతున్నారు.

వివాదాల నుంచి విస్తరణ దాకా: ఎన్‌హెచ్-65 విస్తరణ మొదట ప్రతిపాదనల ప్రకారం మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు ఇప్పుడున్న 226 కిమీ నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరించాలి. దీనికి రూ.8000 కోట్లు అవుతుందని అంచనా వేసి.. డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను ఎన్‌హెచ్ అధికారులు లేవనెత్తారు. దీంతో విస్తరణ 226 కి.మీ. నుంచి 198 కి.మీ. తగ్గింది. ఈ ఆలోచనను ఎంపీ తీవ్రంగా వ్యతిరేకించి.. సీఎం దృష్టికి తీసుకెళ్లగా సీఎం సైతం గొల్లపూడి వరకు ఆరు వరుసలు చేయాలని లేఖ రాశారు. ఫలితంగా విస్తరణ సాకారమైంది.

పశ్చిమ బైపాస్‌తో అనుసంధానం

విస్తరణతో పాటు పాత డీపీఆర్‌లో ఉన్న అంశాలు సైతం సాకారం కానున్నాయి. గొల్లపూడి మీదుగా వెళుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్‌ను ఈ ఎన్‌హెచ్‌కి అనుసంధానం చేస్తారు. దీని వల్ల హైదరాబాద్-విజయవాడతో పాటు, హైదరాబాద్-చెన్నై మార్గాన్ని కూడా అనుసంధానం చేసే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం దిగువ వరకు బైపాస్ వస్తోంది. దీంతో పాటు పరిటాల, ఐతవరం తదితర ప్రాంతాల్లోనూ బైపాస్‌లు వస్తాయి. ఇబ్రహీంపట్నం రింగ్ దగ్గర నిర్మాణానికి సమస్య ఉన్నందున వీటీపీఎస్ కాలువ వరకు ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇబ్రహీంపట్నం నుంచి ఛత్తీస్‌గడ్‌కు వెళ్లే ఎన్‌హెచ్-30 కూడా అనుసంధానం అవుతుంది. ఇలా గొల్లపూడి వరకు రహదారి విస్తరించడం వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఒనగూరనున్నాయి.

ఏఐ తోడు.. ఏమార్చలేరు చూడు!

డిజిటల్ అరెస్టులను అరికట్టేలా ప్రత్యేక వ్యవస్థ

ఈనాడు, అమరావతి



డిజిటల్ అరెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ నేరగాళ్లు అందిన కాడికి దోచేస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించి.. కృత్రిమ మేధ సాయంతో.. వీరి ఆగడాలు అడ్డుకునేలా నగర పోలీసులు ప్రణాళిక సిద్ధం చేశారు. నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు నగదు బదిలీ చేసేందుకు బాధితులు బ్యాంకులకు వెళ్తున్నందున అక్కడే ప్రత్యేక వ్యవస్థ పెట్టనున్నారు. ఇందుకు ఐటీ నిపుణులతో సాంకేతికతను అభివృద్ధి చేయిస్తున్నారు. త్వరలో ఈ వ్యవస్థ దరిచేరనుంది.

నిన్నటి వరకు సిబ్బంది చొరవ... నగదు బదిలీ చేసేందుకు వచ్చే వారిని ఇప్పటి వరకు బ్యాంకు సిబ్బందే వివరాలు అడుగుతున్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు.. పెద్దమొత్తంలో నగదు బదిలీ చేసే వారిని గుర్తించి ప్రశ్నిస్తున్నారు. ఎవరికి పంపిస్తున్నారు? ఎందుకు బదిలీ చేస్తున్నారని? వివరాలు ఆరా తీస్తున్నారు. దీనికి బదులుగా బాధితుడు నేరుగా బ్యాంకుకు వచ్చాక అక్కడ ఉండే ఫోన్ వద్దకు వెళ్లాలి.

భావోద్వేగాలను పసిగట్టేలా... అక్కడ ఏఐతో రూపొందించిన బాట్‌బాట్ ప్రశ్నలు అడుగుతుంది. నగదు పంపాల్సిన బ్రాంచి.. ఐఎఫ్‌ఎస్‌సీ ఏంటి? ఏ అవసరానికి పంపుతున్నారు? డబ్బు కోసం ఎవరైనా ఒత్తిడి చేస్తున్నారా? ఏదైనా ఆపదలో ఉన్నారా? అని అడుగుతుంది. బాధితుడి భావోద్వేగాలనూ పసిగట్టేలా ప్రోగ్రామింగ్ రూపొందిస్తున్నారు. ప్రశ్నలు పూర్తయ్యాక.. బాధితుడి సమాధానాల మేరకు స్కోర్ ఇస్తుంది. ఆ వివరాలతో క్లర్క్ వద్దకు ప్రింట్ వస్తుంది. ఈ మేరకు అవసరమైతే ఖాతాదారుడికి కౌన్సెలింగ్ చేసి.. నిజంగా డిజిటల్ అరెస్టు బారిన పడితే లావాదేవీ జరగకుండా చూస్తారు.

విదేశాల నుంచి కాల్స్: డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్స్ చేసే వారు.. భారత్‌లోని సిమ్‌లను వాడుతున్నట్లు తేలింది. ఇక్కడి సిమ్‌లను వారి ఏజెంట్ల ద్వారా యాక్టివేట్ చేయించి.. వాట్సాప్‌తో కనెక్ట్ అవుతున్నారు. తర్వాత ఆ నెంబర్లతో ఫోన్లు చేస్తూ నేరం చేశావనీ, అరెస్టు చేస్తున్నామని భయపెడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటికి 210 నెంబర్ల నుంచి ఫోన్లు వచ్చినట్లు గుర్తించారు. వీటిని రకరకాల ఫోన్లలో వేసి మార్చి చేస్తున్నారు. సుమారు 1,210 ఐఎంఈఐ నెంబర్లను గుర్తించారు. నెంబర్లు కూడా తెలియకుండా వీపీఎన్ (వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్) ద్వారా బెదిరిస్తున్నారు. వీటి ఐపీ చిరునామాలు దొరక్కుండా మాస్క్ వేస్తున్నారు. ఎక్కువగా కంబోడియా, టాంజానియా, మలేషియా, సింగపూర్ నుంచి కాల్స్ వస్తున్నాయి.

బ్యాంకర్ల పాత్ర కీలకం... ఈ ఏడాది ఇప్పటికి 6 డిజిటల్ కేసులు నమోదయ్యాయి. నిరుడు 19 ఎఫ్ఐఆర్‌లు రిజిస్టరయ్యాయి. ఈ తరహా నేరాలపై విస్తృత ప్రచారంతో 68 మంది మోసగాళ్ల నుంచి తప్పించుకున్నారు. వీటికి పూర్తిగా అడ్డుకట్ట వేయడంలో బ్యాంకర్లే కీలకం. ఇప్పటికి పోలీసులు మూడుసార్లు బ్యాంకర్లతో సమావేశాలు పెట్టారు. అన్ని బ్యాంకుల్లో డిజిటల్ అరెస్టు, పెట్టుబడి పేరుతో మోసాలు, తదితర నేరాల ఫ్లెక్సీలు, గోడపత్రాలు ప్రదర్శించాలి. ఎవరైనా ఆర్టీజీఎస్‌తో రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తాన్ని పొదుపు ఖాతా నుంచి కరెంటు ఖాతాకు బదిలీ చేస్తే ఖాతాదారును ప్రశ్నించి అప్రమత్తం చేయాలి. ఈప్రక్రియ కొన్నాళ్లు బాగానే నడిచినా ఇటీవల పూర్తిగా సాగడం లేదు. లోపాలను అధిగమిస్తేనే మోసాలను నియంత్రించే వీలుంది.

తిరుపతమ్మ ఆలయంపై 70% సంతృప్తి

భక్తుల అభిప్రాయ సేకరణలో వెల్లడైన ఫలితం

అంశాల వారీగా..	సంతృప్తి శాతం
దర్శనం బాగా జరిగిందా?	71.4
మౌలిక వసతులు బాగున్నాయా?	62.6
ప్రసాదాలు తాజాగా, రుచిగా ఉన్నాయా?	75.5
పారిశుద్ధ్యం పరిస్థితి ఎలా ఉంది..?	67.9

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. తిరుపతమ్మ ఆలయంలో కీలక అంశాలపై భక్తుల అభిప్రాయాలకు పెద్దపీట వేస్తున్నారు. అమ్మవారి దర్శనాలు, మౌలిక వసతులు, పారిశుద్ధ్య చర్యలు, ప్రసాదాలు వంటి విషయాల్లో 70 శాతం భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయంలో విశాలమైన క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో ఒకేసారి వేల మంది దర్శనానికి వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లో రెండు ఉచిత క్యూలైన్లు నడుపుతున్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య లడ్డూ ప్రసాదాల నాణ్యతను స్వయంగా సమీక్షించి మెరుగుపరచాలని ఆదేశించారు. 25 మంది ప్రత్యేక సిబ్బంది ఆలయ పరిసరాల్లో నిత్యం పారిశుద్ధ్య సేవలు చేస్తున్నారు. విశాల కేశఖండనశాల, భక్తుల విశ్రాంతి మందిరం, ప్రత్యేక మరుగుదొడ్లను ఐదు నెలల కిందటే అందుబాటులోకి తీసుకురావడంతో కొంతమేర ఇబ్బందులు తీరాయి.

ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం...

– కిశోర్‌కుమార్, ఈవో

ఐవీఆర్ కాల్స్ ద్వారా భక్తులు ఇస్తున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నాం. భక్తులకు నూరుశాతం సంతృప్తి కలిగేలా కృషి చేస్తున్నాం. ఇంకా ఏ అంశాల్లో సంతృప్తి తక్కువగా ఉందో వాటిపై ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటాం.

చివరి రోజు కౌన్సెలింగ్‌కు 218 మంది హాజరు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వివిధ ట్రేడుల్లో ప్రవేశానికి సంబంధించి విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ బుధవారంతో ముగిసింది. చివరి రోజు 218 మంది కౌన్సెలింగ్‌కు వచ్చి తమ ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయించుకున్నారు. ఆర్మీ విభాగంలో 1,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు పిలవగా.. 28 మంది, దివ్యాంగుల విభాగంలో 129 మంది వచ్చారు. స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో ఒకటి నుంచి ఆఖరి ర్యాంకు వరకు పిలవగా 61 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ ఎం.విజయసారథి తెలిపారు.

కాలువలకు 13,464 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు బుధవారం 13,464 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువకు 9,958 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువకు 3,506 క్యూసెక్కులు విడుదల చేశారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాల్వకు 4,717, ఏలూరు 1,404, బందరు 2,311, కేఈబీ (దివిసీమ) కాల్వకు 1,526 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

పసిగట్టేస్తుంది.. పనిపట్టేస్తుంది!

ప్రధాన రైలు బోగీలన్నింటా సీసీ కెమెరాలు

అమర్చిన సీసీ కెమెరా

ఈనాడు, అమరావతి – రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే

'విజయవాడ డివిజన్ పరిధిలో ఇటీవల రైళ్లలో దొంగతనాలు, దోపిడీలు, దాడులు విపరీతంగా పెరిగాయి. వీటితోపాటు పేలుడు కలిగించేవి... మత్తు పదార్థాల రవాణా శ్రుతిమించిపోతోంది. ప్రధానంగా మహిళల భద్రతపైనా సందేహాలు పెరిగాయి. ఒంటరిగా మహిళల పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. అయితే రైల్వే శాఖ తాజా నిర్ణయంతో రైళ్లలో నేరాలకు అడ్డుకట్ట పడనుంది. రైలు బోగీలో ప్రయాణికులు ఎక్కే మార్గం, లోపల వైపున అధునాతన సీసీ కెమెరాలను బిగిస్తున్నారు. తాజాగా విజయవాడ డీజిల్ లోకోషెడ్‌లో.. సీసీ కెమెరాలు అమర్చిన రెండు అధునాతన బోగీలను ప్రదర్శనకు ఉంచారు.'

కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్న డీఆర్ఎమ్ నరేంద్ర పాటిల్

దేశీయంగా 74 వేల ప్రయాణికుల, 15 వేల సరకు రవాణా బోగీల్లో సీసీ కెమెరాలను తొలి దశలో భాగంగా అమర్చనున్నారు. వీటిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని రైళ్లలో కెమెరాలను బిగించారు. వాటిలో విజయవాడ డీజిల్ లోకో షెడ్‌లోనూ రెండు బోగీలను సిద్ధం చేశారు. ఈ కెమెరాల పనితీరు ఎలా ఉందనేది.. డీఆర్ఎం సహా అధికారులు బుధవారం పరిశీలించారు. సీసీ కెమెరాలు నమోదు చేస్తున్న ఫుటేజీ చాలా స్పష్టంగా, రైలు ఎంత వేగంలో ఉన్నా.. ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా రికార్డు చేసేలా ఉందని అధికారులు వెల్లడించారు. విజయవాడ డివిజన్‌లోని అన్ని ప్రధాన రైళ్లలోని బోగీల్లోనూ సీసీ కెమెరాలను త్వరలోనే బిగించనున్నట్లు డీఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు.

- ★ విజయవాడ రైల్వేస్టేషన్ మీదుగా.. నిత్యం రాకపోకలు సాగించే రైళ్లు: 250
- ★ ప్రయాణికుల సంఖ్య: 1.5 నుంచి 2 లక్షలు
- ★ సీసీ కెమెరాలు అమర్చే బోగీలు: 1000పైనే

డివిజన్ పరిధిలో చోరీలు.. ★ 2023: 398 ★ 2024: 388 ★ 2025: 146 (ఇప్పటికి)

దొంగతనాలకు ఇక అడ్డుకట్ట... రైలులో చోరీలు పెరిగాయి. కానీ.. దొంగలను పట్టుకోవడం కష్టంగా మారుతోంది. సీసీ కెమెరాల ఏర్పాటుతో దీనికి అడ్డుకట్ట పడనుంది. మహిళలు బంగారం ధరించి కనిపిస్తే చాలు.. వారిని వెంబడిస్తూ అదనుచూసి దోపిడీ చేసే ముఠాలు పెరిగాయి. అందుకే రాత్రి వేళ మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయడం ప్రమాదకరంగా మారింది. ల్యాప్‌టాప్‌లు, బ్యాగ్‌లు దోచేస్తున్నారు. ఇవన్నీ ఎక్కువగా రాత్రుళ్లే జరుగుతున్నాయి. అందుకే.. ఉదయం, రాత్రి ఒకేలా రికార్డు చేయగల సామర్థ్యం ఉన్న స్టాండర్డైజేషన్ టెస్టింగ్ అండ్ క్వాలిటీ (ఎస్‌టీయూసీ) ధ్రువపత్రం పొందిన అధునాతన సీసీ కెమెరాలను బిగించారు. రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వెళుతున్న సమయంలోనూ ఇవి స్పష్టంగా రికార్డు చేయగలవని అధికారులు చెబుతున్నారు.

ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడితే కేసులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని ఎరువులు, పురుగు నివారణ మందుల విక్రయ దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేయాలని, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని 15 నుంచి 20 శాతం తగ్గించాలని, ప్రకృతి సాగు విధానాల అమలు దిశగా అన్నదాతలు అడుగులు వేసేలా చూడాలని పేర్కొన్నారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, భూసారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. కలెక్టరేట్ నుంచి బుధవారం క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మంగళ, బుధవారాల్లో నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో యూరియా 12,737 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,729 టన్నులు, ఇలా మొత్తం 33,479 మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నట్టు అధికారులు వివరించారు. కలెక్టరేట్‌లో డీఏవో విజయకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, క్షేత్ర స్థాయిలో ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయాధికారులు తదితరులున్నారు.

కలెక్టర్ లక్ష్మీశ

వైద్య కళాశాలల్లో పరిశోధనలకు ఊతమిచ్చేలా ప్రత్యేక నిధి

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పరిశోధనలను ప్రోత్సహించేలా 'రీసెర్చ్ ఫండ్' ఏర్పాటుపై సిఫార్సుల కోసం కమిటీ ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలక మండలి నిర్ణయించింది. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీ పాలక మండలి సమావేశం బుధవారం జరిగింది. వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో నాణ్యమైన విద్య అందించేలా బోధన నైపుణ్యాలు, పరిశోధనలు పెంచాలని సూచించారు. విమర్శలకు తావు లేకుండా పరీక్షల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధకుల వృత్యంతర ప్రమాణాలపైనా దృష్టిపెట్టాలన్నారు. వర్సిటీ సొంత ప్రాంగణం, నూతన వైద్య కళాశాల నిర్మాణానికి అమరావతిలో భూమి కేటాయింపు ప్రతిపాదన తాజా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాలల్లోని అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ ఏర్పాటుచేయాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. సెప్టెంబరులో 27, 28వ స్నాతకోత్సవం నిర్వహించాలని, పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ కోర్సుల ప్రారంభించే అవకాశాలపై మార్గదర్శకాలు రూపొందించడానికి కమిటీ వెయ్యాలని నిర్ణయించారు. వీసీ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ వి.రాధికారెడ్డి, డీఎంఈ నరసింహం, ప్రజారోగ్య శాఖ సంచాలకులు కె.పద్మావతి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మీరు ఆక్రమించండి.. మేము చూస్తుంటాం

నష్టపరిహారం చెల్లించి తీసుకున్న స్థలాల్లో కట్టడాలు ★ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా స్పందించని అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు కనకదుర్గా పైవంతెన నిర్మించారు. అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలగించారు. స్థలాలు తీసుకున్నారు. రూ.లక్షల్లో నష్టపరిహారం చెల్లించారు. పరిహారం అందుకున్న వారిలో కొందరు ప్రస్తుతం అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఓ వైకాపా కార్పొరేటర్ కుటుంబ సభ్యుడు, కూటమిలోని ఓ పార్టీలో చేరిన వైకాపా కార్పొరేటర్ కాసులు దండుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. పైవంతెన నిర్మాణం.. రహదారి విస్తరణకు స్థలాలు తీసుకున్న సమయంలో చదరపు గజానికి రూ.54 వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం కింద చెల్లించింది. ఆ సొమ్ము అందుకున్న వారిలో కొందరు వెళ్లిపోగా, కొందరు అక్కడే తిష్ఠ వేశారు. వాస్తవానికి విస్తరణ తరువాత మిగిలిన కొద్దిపాటి స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతి ఇవ్వరు. వైకాపా అధికారంలోకి వచ్చాక, ఆ పార్టీ కార్పొరేటర్ కుటుంబ సభ్యుడొకరు సొమ్ములు తీసుకుంటూ. . భవనాలు, దుకాణాల నిర్మాణానికి సహకరిస్తున్నారని, మరో వైకాపా కార్పొరేటర్ కూడా కాసులు దండుకుంటూ అక్రమ కట్టడాలు కూల్చకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా పైవంతెన కింద రహదారికి ఇరువైపులా అనేక అక్రమ కట్టడాలు వెలిశాయి.

విస్తరణ తరువాత మిగిలిన స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

పరిరక్షణలో విఫలం

★ విస్తరణ తర్వాత కొంతమేర డ్రెయిన్లు నిర్మించి చప్టాలు వేశారు. మిగిలిన డ్రెయిన్లపై చప్టాలు వేసి అనుబంధంగా ఫుట్‌పాత్ నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది. కానీ వాటిని సైతం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఫలితంగా గిరి ప్రదక్షిణ భక్తులకు ప్రత్యేక సౌకర్యం కల్పించాలన్న ప్రతిపాదన అటకెక్కింది.

★ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు మిగులు స్థలాలను రక్షించలేకపోయారు. ఉద్యాన విభాగం అధికారులు పచ్చదనంతో అభివృద్ధి చేయలేకపోయారు. ఇంజినీరింగ్ అధికారులు ఇనుప కంచె అమర్చలేకపోయారు. ★ ప్రస్తుతం కొద్దిపాటి స్థలాల్లోనూ దుకాణాలు, లాడ్జిలు, వివిధ కార్యాలయాలు, వాణిజ్య భవనాలు అనుమతి లేకుండా కట్టేస్తున్నారు. వాటిని అద్దెకు ఇచ్చి రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్నారు.

పన్ను విధించాలని ఒత్తిడి

అక్రమ కట్టడాలకు అధికారులు పన్ను వేయడం లేదు. పన్ను వేసేలా కార్పొరేటర్ల ద్వారా నగరపాలక సంస్థ అధికారులపై అక్రమార్కులు ఒత్తిడి తెస్తున్నారు. విస్తరణలో మిగిలిన స్థలాలను తమకు అప్పగించాలని ఉన్నతాధికారులకు వినతులు సమర్పిస్తున్నారు. ప్రజాప్రయోజనం కోసం సేకరించిన స్థలాలకు నష్టపరిహారం చెల్లించినా.. తిరిగి ఆక్రమిస్తుంటే సంబంధిత అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

అక్రమ కట్టడాలను అడ్డుకుంటాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. చిన్నపాటి నిర్మాణాలు జరుగుతున్నాయని పట్టించుకోలేదు. ఇకపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. - మురళీగౌడ్, ప్రణాళికాధికారి

కీలక ఏజెంట్లు దొరక్క... రూ.45 కోట్ల లెక్క తేలక

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: అద్విక ట్రేడింగ్ కంపెనీ ఎండీ ఆదిత్యకు అత్యంత సన్నిహితుడైన కిరణ్‌కుమార్ నుంచి పోలీసులు వివరాలు రాబడుతున్నారు. అతను బుధవారం న్యాయవాదులతో విచారణకు హాజరయ్యారు. ఇతను అద్విక ట్రేడింగ్ కంపెనీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. పెట్టుబడుల సేకరణలో కంపెనీ సీఈవో పొట్టి రవికిరణ్, డైరెక్టర్ కిరణ్ కీలకపాత్ర పోషించారు. ఆదిత్యతోపాటు రవికిరణ్ పోలీసుల అదుపులో ఉన్నారు. కిరణ్ మాత్రం అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉన్నారు.

ఫస్ట్ ఛాయిస్ ట్రేడర్స్ పేరుతో... కిరణ్ రూ.40-50 కోట్ల మేర పెట్టుబడులు సేకరించాడు. వీటితో ఫస్ట్ ఛాయిస్ ట్రేడర్స్ పేరుతో కిరణ్ ఓ కంపెనీ ప్రారంభించాడు. కంపెనీ పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచి.. రూ.10 కోట్లపైగా పెట్టుబడిదారులతో నగదు జమ చేయించినట్లు తెలిసింది. ఇప్పటికీ ఫస్ట్ ఛాయిస్ ట్రేడర్స్ ఖాతా గురించి బయట పడకుండా ఆదిత్య, కిరణ్‌లు జాగ్రత్తపడినట్లు సమాచారం. మొదట్లో కిరణ్.. రూ.15 వేల జీతానికి మోతీలాల్ కంపెనీలో చిరుద్యోగిగా చేరాడు. అద్వికలో డైరెక్టర్ అయినప్పటి నుంచి స్పోర్ట్స్ కారులో తిరుగుతున్నట్లు అతని పరిచయస్థులు పేర్కొంటున్నారు. జంగారెడ్డిగూడెంలో రూ.కోట్లు పెట్టి పెద్ద ఎత్తున పొలాలు కొన్నట్లు గుర్తించారు. ఏజెంట్ల నియామకంలోనూ కిరణ్ ప్రధానపాత్ర పోషించాడు. ఆదిత్య ఇప్పించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బిజినెస్ వీసాతో దుబాయిలో సాన్వి కన్సల్టెంట్స్ అనే కంపెనీ ప్రారంభించాడు. దీనిద్వారా లావాదేవీలు జరిగాయా? లేదా? అనేది తేలాలి. నెల కిందట దుబాయిలోని మల్టీబ్యాంకు నుంచి పెట్టుబడిదారులకు చెందిన రూ.2 కోట్లు విత్‌డ్రా చేసి ఆదిత్యకు అందజేసినట్లు తేలింది.



కిరణ్‌కుమార్ బిజినెస్ వీసా

పరారీలో ఐదుగురు ఏజెంట్లు... అద్విక ట్రేడింగ్ కుంభకోణంలో 25 వేల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించగా.. 800 లావాదేవీల లెక్క తేలలేదు. ఇవి పరారీలో ఉన్న ఐదుగురు కీలక ఏజెంట్లవే. ఏజెంట్లు నాగసురేష్, రామ్మోహన్‌లు భవానీపురంలో కార్యాలయం తెరిచి తమ కార్యకలాపాలను నిర్వహించారు. వీరి లావాదేవీలను వారి కంప్యూటర్‌లో నిక్షిప్తం చేశారు. వీరు దొరికితే లెక్కలన్నీ కొలిక్కి వచ్చినట్లే. ఇప్పటికే పోలీసులు ఏజెంట్లు, డైరెక్టర్ల పేర్ల మీద ఉన్న ఆస్తులను గుర్తించేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ లేఖ రాశారు. వారి కుటుంబ సభ్యుల పేరున ఉన్నవీ బయటకు తీస్తున్నారు. వీరి ఆధార్ వివరాలను పోలీసులు సేకరించారు. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి వివరాలు వచ్చాక వాటిని అటాచ్ చేయనున్నారు.

మార్గదర్శకులే బంగారు కుటుంబాలకు వెలుగు రేఖ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పేదరిక నిర్మూలనకు పీ-4 విధానాన్ని అమలులో భాగంగా జిల్లాలో ఇంటింటా సర్వే ద్వారా 86,398 బంగారు కుటుంబాలను గుర్తించాం. వీరిలో 18,373 కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ఇప్పటికే 2,557 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చారని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. రెడ్ క్రాస్, విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, అమ్మా అసోసియేషన్‌ల వంటి సంస్థలు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. వారు చూపిన బాటే.. బంగారు కుటుంబాలకు వెలుగు రేఖ అవుతుందని చెప్పారు. నగరంలోని కలెక్టరేట్ వీసీ హాలులో వివిధ పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులు, అసోసియేషన్ల ప్రతినిధులతో పీ-4 విధానంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఆయన మాట్లాడుతూ.. సమాజంలో పైస్థాయిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకువచ్చేందుకు వినూత్నంగా పీ-4 విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. జేసీ ఎస్.ఇలక్కియా, సీపీవో వై.శ్రీలత, గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా అధికారిణి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

Rohini Edu Services అనే ప్రముఖ కార్పొరేట్ సంస్థ, విద్యా సంస్థ స్థాపన నిమిత్తం విజయవాడ, అమరావతి మరియు గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఒక్కే చోట కనీసం 30 ఎకరాల భూమిని కొనుగోలు చేయాలని ఆశిస్తోంది.

స్పష్టమైన హక్కు పత్రాలు మరియు సులభమైన రవాణా సౌకర్యం అవసరం.

rohini edu services pvt. ltd.

సంప్రదించండి: 96421 17443, 83742 17748.

(c) eenadu

దుర్గగుడి సమగ్రాభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

✦✦ ఆలయంలో భక్తులు కేంద్రంగానే సౌకర్యాల కల్పన ✦✦ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో ఈవో వీకే శీనానాయక్

ఈనాడు మీతోడు

భక్తులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

ఈనాడు, అమరావతి - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

'దుర్గగుడి సమగ్రాభివృద్ధికి బృహత్తర ప్రణాళికను సిద్ధం చేశాం. భక్తులకు అవసరమైన సౌకర్యాలకే పెద్దపీట వేస్తున్నాం. క్యూలైన్లు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గానగర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. వయోవృద్ధులు, దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. దశాబ్దాలుగా ఉన్న ఆక్రమణలు తొలగించి.. రహదారులను సువిశాలంగా మార్చాం. దుర్గాఘాట్‌లోనే మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాలు, దుస్తులు మార్చుకునే గదులు, క్లోక్‌రూం కూడా ఏర్పాటు చేస్తున్నాం.' అని దుర్గగుడి ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈవోతో బుధవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. భక్తులు తమ సమస్యలను ఈవో దృష్టికి తీసుకొచ్చారు.

? కనకదుర్గానగర్‌లో నిర్మాణ సామగ్రి, వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచుతున్నారు. ఇబ్బందులు పడుతున్నాం.- **శివకుమార్, చిట్టినగర్**

ఈవో: అభివృద్ధి పనులతో కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయిస్తాం. వేసవి తీవ్రత నేపథ్యంలో భక్తుల పాదాలకు వేడి తగలకుండా.. నీటితో రోడ్డును తడుపుతున్నాం. ఇబ్బందిలేకుండా చేస్తాం.

? దసరాలో వినాయక ఆలయం నుంచి వేసే తాత్కాలిక క్యూలైన్లను శాశ్వతం చేసి ఏడాదంతా ఉంచితే బాగుంటుంది. - **వై.సూర్యప్రసాద్ (పటమట), సత్యనారాయణ (బెంజిసర్కిల్)**

ఈవో: దుర్గగుడి అభివృద్ధికి రూపొందించిన బృహత్తర ప్రణాళికలో దీనిని పొందుపర్చాం. శాశ్వత క్యూలైన్లు ఏర్పాటు చేస్తాం.

? దుర్గాఘాట్‌లో మెట్లకు పాచిపట్టడంతో భక్తులు జారి పడుతున్నారు. నీళ్లు కూడా అపరిశుభ్రంగా ఉంటున్నాయి. - **శివప్రసాద్ (విజయవాడ), ప్రసాదరావు (సత్యనారాయణపురం)**

ఈవో: దుర్గాఘాట్ రూపురేఖలు పూర్తిగా మార్చేస్తున్నాం. భక్తులకు సకల సౌకర్యాలు అక్కడే రాబోతున్నాయి. త్వరలో సమస్య తీరుతుంది.

? రూ.500 టిక్కెట్ కొనే భక్తులకు దర్శనం టిక్కెట్‌పై అమ్మవారి కనకదుర్గప్రభ పత్రిక, లడ్డూ ప్రసాదం గతంలో ఇచ్చేవారు. ప్రస్తుతం ఆపేశారు. - **శ్రీనివాసరావు, కానూరు**

ఈవో: మళ్లీ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తాను.

? చండీహోమానికి యాగశాల సామర్థ్యానికి మించి టిక్కెట్లు ఇస్తుండడంతో.. భక్తులు చాలా మంది బయటే ఉండిపోతున్నారు. కనీసం కూర్చునే స్థలం కూడా లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నాం. - **సింధూ, బెంజిసర్కిల్**

ఈవో: నూతన యాగశాలను నిర్మించాం. సామర్థ్యం మేరకే టిక్కెట్లను ఇవ్వాలని ఆదేశిస్తా. వేడుకల వేళ రద్దీకి అనుగుణంగా రెండు యాగశాలల్లో చండీహోమానికి ఏర్పాటు చేస్తాం.

? దేవస్థానంలో పాదరక్షలు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారు. - **శ్రీనివాస్, గాంధీనగర్**

ఈవో: దుర్గగుడిలో స్థలాభావం వల్ల పార్కింగ్ సమస్య వస్తోంది. మల్టీలెవెల్ కారు పార్కింగ్‌కు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. పాదరక్షలను ఉంచే కౌంటర్లు మరిన్ని పెంచుతాం.

? గిరిప్రదక్షిణ మార్గంలో సరైన సౌకర్యాలు లేవు. - **సత్యనారాయణప్రసాద్, నాలుగు స్తంభాల సెంటర్**

ఈవో: గిరిప్రదక్షిణ మార్గంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా బృహత్తర ప్రణాళికలో పొందుపరిచాం. మరుగుదొడ్లు, మంచినీరు, సరైన మార్గం ఇలా అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం.

? ఘాట్ రోడ్డు మార్గం అక్కడక్కడా బీటలు వారింది. - **శ్రీనివాసరావు, అజిత్‌సింగ్‌నగర్**

ఈవో: ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తూనే ఉన్నాం. మళ్లీ పరిశీలించి బాగు చేయిస్తాం.

? అంతరాలయ టిక్కెట్టు దేశంలోని ఏ ప్రముఖ ఆలయంలోనూ లేనంతగా రూ.500కు పెంచారు. తగ్గించండి. - **శ్రీనివాసరాజు, కృష్ణలంక**

ఈవో: ఈ విషయాన్ని ప్రభుత్వం, దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

? సెల్‌ఫోన్లు భద్రపరిచే కౌంటర్‌లో సిబ్బంది తక్కువ ఉండడంతో ఆలస్యం అవుతోంది. కొందరు దర్జాగా ఫోన్లు కొండపైకి తీసుకెళ్తున్నారు. - **జి.డి.నరసింహారావు, జి.కొండూరు**

ఈవో: సిబ్బంది సంఖ్య పెంచే ఏర్పాటు చేస్తాం. అందరూ విధిగా ఫోన్లను కౌంటర్‌లో పెట్టేలా చర్యలు తీసుకుంటాం. నిఘా పెడతాం.

? ఆలయ పరిసరాల్లో యాచకులు, హిజ్రాల సమస్య ఎక్కువగా ఉంది. - **జయరామ్, విజయవాడ**

ఈవో: ఇప్పటికే చాలావరకూ అదుపు చేశాం. సమస్య పరిష్కారానికి మరింత దృష్టి సారిస్తాం.

కసితీరా నరికేశాడు..

హోటల్ కార్మికుల దారుణ హత్య

విజయవాడ (గవర్నర్ పేట), న్యూస్‌టుడే : సరదాగా ముగ్గురూ ఒకేచోట కూర్చున్నారు. మద్యం తాగారు. చిన్నపాటి వివాదం తలెత్తింది. ఘర్షణ పడ్డారు. వారిలో ఒకడు కత్తి తీశాడు. మిగతా ఇద్దరినీ కసితీరా నరికేశాడు. వారి ప్రాణాలు తీసి, పారిపోయాడు. విజయవాడ నగరంలో బుధవారం జరిగిన జంట హత్యల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. విజయనగరానికి చెందిన గాదె వెంకట నారాయణ (40), విజయవాడకు చెందిన ఎం.రాజు(40)లు గవర్నర్‌పేటలో రాము అనే మేస్త్రి వద్ద క్యాటరింగ్ పనులకు వెళుతుంటారు. ఇక్కడి డీటీ రావు వీధిలోని ఒక భవనంలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నారు. కొత్తపేట పీఎస్ పరిధిలో ఉండే జమ్ము కిషోర్ అనే రౌడీషీటర్ కూడా క్యాటరింగ్ పనులకు వెళుతుంటాడు. అప్పుడప్పుడు వీరి గదికి వస్తుంటాడు. బుధవారం మధ్యాహ్నం ముగ్గురూ కలిసి మద్యం తాగారు. కొద్దిసేపటికి వారి గదిలో నుంచి కేకలు వినిపించాయని.. పక్క గదుల్లో ఉండే వారు చెబుతున్నారు. తర్వాత కిషోర్ కంగారుగా బయటకు వెళ్లిపోతుండగా చూశానని.. అక్కడే ఉన్న బాషా అనే వ్యక్తి చెప్పారు. ఆ గదిలోకి వెళ్లికి చూడగా.. రాజు, వెంకట నారాయణలు రక్తపు మడుగులో పడి ఉన్నారు. వెంటనే ఆయన.. గవర్నర్‌పేట పోలీసులకు తెలియజేయగా సీఐ అడపా నాగమురళి హుటాహుటిన వచ్చారు.

క్యాటరింగ్ మేస్త్రి రామును ప్రశ్నిస్తున్న డీసీపీ సరిత. చిత్రంలో సీఐ నాగమురళి

మృతదేహాలను తరలిస్తున్న పోలీసులు

గదంతా రక్తపు మడుగే..

వెంకట నారాయణ నేలపై పడి చనిపోయి ఉండగా.. రాజు కూర్చునే ప్రాణాలు కోల్పోయాడు. నేరస్థలమంతా రక్తపు మడుగు కట్టి ఉంది. పదునైన ఆయుధంతో దాడిచేసి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇద్దరూ మద్యం మత్తులో ఉండడంతో.. గొడవ జరిగి కత్తితో దాడి చేస్తున్నా ఏం చేయలేకపోయారని ఒక నిర్ధారణకు వచ్చారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించింది. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తామని పోలీసులు వెల్లడించారు. నిందితుడు పారిపోయిన డీటీ రావు లైనులోని సీసీ ఫుటేజీలు సేకరిస్తున్నారు. సౌత్ ఏసీపీ డి.పావన్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డీసీపీ కె.జి.వి.సరిత విచ్చేసి వివరాలు సేకరించారు.

ఆధారాలు లేకుండానే గదుల అద్దెకు..?

చిన్న చిన్న ఇరుకు గదుల్లో పదుల సంఖ్యలో ప్రజలు అద్దెకు ఉండడం చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు. చిరు వ్యాపారులు అనేక మంది ఇక్కడ ఉండడం గమనించారు. ఏ గదిలో ఎవరు ఉంటారు? వారి వివరాలు ఏంటని అడిగితే.. కొంత మంది చెప్పలేకపోయారు. హతుల ఆధార్ కార్డులు ఏవి? అని క్యాటరింగ్ మేస్త్రి రామును అడిగితే లేవని చెప్పడంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన వారి నుంచి వివరాలు తెలుసుకోవడంతో.. హతుల పేర్లు తెలిశాయి. హతుడు రాము విజయవాడలో ఎక్కడ ఉంటాడో కూడా చెప్పలేకపోయారు. చిరునామా లేని వారికి గదులు ఎలా అద్దెకు ఇస్తారని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడు దొరికితే తప్ప.. గొడవకు కారణం తెలుస్తుందని చెబుతున్నారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

విస్తృత గాలింపు

నిందితుడు కిషోర్‌ను పట్టుకోవాలన్న పట్టుదలతో సౌత్ ఏసీపీ పావన్‌కుమార్ అన్ని విభాగాల పోలీసులతో నగరంలో నిఘా ఏర్పాటు చేశారు. గవర్నర్‌పేట, కొత్తపేట పోలీసులు, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాలిస్తున్నారు. నిందితుడి కుటుంబ సభ్యులను ఆరా తీశారు. లాడ్జిలు, హోటళ్లు, మడత మంచాలు అద్దెకు ఇచ్చే లాడ్జిలను జల్లెడ పడుతున్నారు. నేరం ఎందుకు జరిగింది? అనే దానిపై ఆరా తీస్తున్నారు. వీరి మధ్య ఏవైనా ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా? గతంలో ఎప్పుడైనా గొడవ పడ్డారా? అనే విషయాలపై దృష్టి పెట్టారు.

24 ఏళ్లకే నేరాల బాట..

జైలుశిక్ష అనుభవించినా అదే తీరు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలో జంట హత్యలు కలకలం రేపిన కేసులో నిందితుడు కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్ జమ్ము కిషోర్(45)గా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అతను గొల్లపాలెంగట్టు ప్రాంతంలో ఉంటున్నాడు. అతను 24 ఏళ్ల వయసులోనే మహంతిపురం ప్రాంతానికి చెందిన సరగడ కుమార్ అలియాస్ కుమార్‌రెడ్డిని పాత గొడవలు, జూదం కారణంగా రేగిన వివాదంలో 2001 జనవరిలో కత్తితో పలుచోట్ల పొడిచి హత్య చేశాడు. ఆ కేసులో పదేళ్లు జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. అనంతరం ఆయుధాలు పట్టుకుని బెదిరించగా అతనిపై కేసు నమోదైంది. కొట్లాట కేసు ఒకటి ఉంది. పలు బైండోవర్ కేసులు ఉన్నాయి. 2011 అమ్మాయిలను వేధించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి అతనిపై కేసులు లేవు. భార్య పిల్లలను వదిలేశాడు. ప్రస్తుతం క్యాటరింగ్ చేస్తూ అద్దె మంచాలు తీసుకుని పడుకోవడం, ఒక్కొక్కసారి తెలిసిన వారి వద్ద ఉంటున్నాడు.

నిందితుడు కిషోర్ (పాత చిత్రం)

ప్రాణాలు తీసిన ఈత సరదా!

చెరువులో మునిగి ఇద్దరు బాలుర దుర్మరణం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం: ఈత సరదా ఇద్దరి పిల్లల ప్రాణాలు బలితీసుకుంది. వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయి. ఈ ఘటన గన్నవరం పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కొత్తపేటకు చెందిన పొట్రు సతీష్(15), నక్కా చైతన్యకుమార్(12), మరో బాలుడు తొండం గట్టు చెరువు దగ్గరకు సరదాగా ఈతకు వెళ్లారు. నీటిలోకి దిగగానే ఒక్కసారిగా చైతన్య ఊబిలో కూరుకుపోయాడు. అతడ్ని బయటకు లాగే క్రమంలో సతీష్ ప్రమాదంలో చిక్కుకున్నాడు. ఇద్దరితో కలిసి వెళ్లిన బాలుడు ఇదంతా గమనించి భయంతో ఇంటికి పరుగులు తీశాడు. ఈ విషయాన్ని స్థానికులు, తల్లిదండ్రులకు చెప్పాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలికి వచ్చేసరికి సతీష్, చైతన్యలు మునిగిపోయారు. చెరువులో గాలించగా మునిగిన చోటే కదలకుండా పడిపోయారు. బయటకు తీయగా అప్పటికే మృతి చెందారు. తల్లిదండ్రులకు కన్నీరుమున్నీరుగా విలపించారు.

మృతులు సతీష్, చైతన్య

ఆశలు ఆవిరయ్యాయి.. నక్కా చైతన్యకుమార్ తండ్రి దుర్గారావు ఆటో డ్రైవర్, తాపీ కార్మికుడిగా పనిచేస్తుంటారు. దుర్గారావు దంపతులకు చైతన్యతో పాటు ఓ అమ్మాయి సంతానం. పదో తరగతి చదివి ఖాళీగా ఉన్న సతీష్ తండ్రి నరసింహారావు గన్నవరం పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నారు. నరసింహారావు దంపతులకు సతీష్ ఏకైక సంతానం. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబాల్లో ఎన్నికష్టాలున్నా సాయంత్రం పిల్లలతో సరదగా మాట్లాడుతూ. . గడిపితే సమస్యలన్నీ మరచిపోయేవారు. ఇక నుంచి తమ ఆశలు ఎవరికోసమని గుండెలు బాదుకున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారులు విగతజీవులుగా పడి ఉండడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'జగన్ వల్లనే అధికారులు జైలుకు'

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ చేసిన పాపాల కారణంగానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, పార్టీ నాయకులు జైలు పాలయ్యారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. అధికారులు, నాయకులను జైలు పాల్జేసి తిరిగి అధికారంలోకి వస్తామంటూ జగన్ పగటి కలలు కంటున్నారని పేర్కొన్నారు. రహదారులపై పడిన గుంతలను పట్టించుకోలేదన్నారు. ఉద్యోగులకు నరకం చూపించిన జగన్ కు.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.

ఆర్థిక మోసం కేసులో నిందితుడి 14 ఎకరాల జప్తు

ఈనాడు, హైదరాబాద్: కొత్త నేర న్యాయ చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత సైబరాబాద్ పోలీసులు తొలిసారిగా ఓ ఆర్థిక నేరంలో నిందితుడు అక్రమంగా కూడగట్టిన ఆస్తుల్ని జప్తు చేశారు. కూకట్‌పల్లి కోర్టు న్యాయమూర్తి రాచర్ల శాలిని ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 14 ఎకరాల భూమిని జప్తు చేశారు. ఆర్థిక నేరంలో ఇంత మొత్తంలో భారీ మొత్తంలో ఆస్తిని స్వాధీనం చేసుకోవడం అరుదు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన హైదరాబాద్‌లోని గచ్చిబౌలి థాణా ఇన్‌స్పెక్టర్ హబీబుల్లాఖాన్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి అభినందించారు. మాదాపూర్ డీసీపీ జి.వినీత్ బుధవారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు.

గచ్చిబౌలి పరిధిలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేసే ఉద్యోగి తన స్థానాన్ని ఉపయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. మరికొందరితో కలిసి సరకు రవాణా ఛార్జీలు పెంచినట్లు నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడు. ఫలితంగా ప్రైవేటు కంపెనీకి రూ.కోట్లలో నష్టం వాటిల్లింది. ఈ అక్రమార్జనతో వచ్చిన డబ్బును నిందితుడు తన బంధువులు, స్నేహితుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసి ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలంలోని కలగర, చందుపట్ల, విస్సన్నపేట గ్రామాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో 14 ఎకరాల భూమి కొనుగోలు చేశాడు. ఈ ఆస్తులను ఇతరుల పేర్లతోనూ రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ వ్యవహారాన్ని గుర్తించిన సదరు ప్రైవేటు కంపెనీ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ హబీబుల్లాఖాన్, ఎస్ఐ అనిల్‌కుమార్ దర్యాప్తు చేయగా.. నిందితులు అవకతవకలకు పాల్పడ్డట్లు తేలింది. వచ్చిన డబ్బుతో ఏయే ప్రాంతాల్లో స్థిరాస్తులు కొనుగోలు చేశాడో గుర్తించి ఆధారాలతో సహా కూకట్‌పల్లి కోర్టుకు నివేదించారు. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 107 ప్రకారం.. ఆస్తులను జప్తు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పరిశీలించిన న్యాయమూర్తి ఇందుకు అనుమతిస్తూ తాజాగా ఆదేశాలిచ్చారు. ఈ మేరకు పోలీసులు బుధవారం ఆస్తుల్ని అటాచ్ చేశారు. ఆర్థిక నేరాలకు సంబంధించి ఆస్తుల జప్తునకు ఆదేశించడం కీలక పరిణామమని డీసీపీ తెలిపారు.

30 రోజుల్లో ప్లాట్లు అప్పగించాలి

కేతనకొండ లేఅవుట్ ప్రాజెక్టుపై ఏపీ రెరా కీలక తీర్పు

ఈనాడు, అమరావతి: విజయవాడ సమీపంలోని కేతనకొండ లేఅవుట్ ప్రాజెక్టుపై ఏపీ రెరా కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సభ్యుల నుంచి మొదట వసూలు చేసిన ధరకే 30 రోజుల్లోగా ప్లాట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీని ఆదేశించింది. సభ్యుల నుంచి అధిక వసూళ్లకు ప్రయత్నించడం, సకాలంలో ప్రాజెక్టు పనులు పూర్తి చేయకపోవడంపై అభ్యంతరం తెలిపింది. ఇందుకుగాను సభ్యులు చెల్లించిన మొత్తంపై 11% వడ్డీని వారికి చెల్లించాలని తీర్పులో రెరా కోర్టు పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ సమీపంలో వేసిన కేతనకొండ లేఅవుట్‌లో దాదాపు 650 మంది ఉద్యోగులు ఇళ్ల స్థలాలు (ప్లాట్లు) కొని 2020-21 మధ్య రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. స్థలాలు కేటాయించినా 2023 వరకు లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఆ తర్వాత చదరపు గజానికి అదనంగా మరో రూ.వెయ్యి చొప్పున చెల్లించాలని సొసైటీ అధ్యక్షుడు ఎ.సుబ్బరాజు కొనుగోలుదారులకు సూచించడంతో వివాదం మొదలైంది. అదనపు మొత్తాలు చెల్లించేందుకు కొనుగోలుదారులు అంగీకరించలేదు. దీంతో లేఅవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. దీనిపై బాధితుల్లో 29 మంది 2025 జనవరిలో రెరా కోర్టుని ఆశ్రయించారు.

సీఆర్‌డీఏకు తనఖా పెట్టిన ప్లాట్లూ అమ్మేశారు.. లేఅవుట్‌లో సీఆర్‌డీఏకు తనఖా పెట్టిన 10% కామన్ ఏరియాలో ప్లాట్లు కూడా సొసైటీ పలువురికి విక్రయించడంపైనా కోర్టు అభ్యంతరం తెలిపింది. ప్లాట్లు విడుదల చేసే వరకు వాటిని అమ్మినందుకు కొనుగోలుదారులు చెల్లించిన మొత్తంపైనా ప్రతి నెలా 11% చొప్పున వడ్డీని చెల్లించాలని సొసైటీని ఆదేశించింది.

నర్సింగ్ ప్రిన్సిపల్‌ని విచారించిన కమిటీ

విజయవాడ వైద్యం: విజయవాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగశేషమ్మను కమిటీ సభ్యులు బుధవారం విచారించారు. ఆమెను పలు అంశాలపై ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. ఆమెపై ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. మంగళవారం కొంత మంది విద్యార్థినులను కమిటీ సభ్యులు విచారించారు.

చదువుల ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థి బలవన్మరణం

భవానీపురం, న్యూస్‌టుడే: చదువుల ఒత్తిడి తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన ఘటన భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్ వద్ద ఓ బాలుడు (17).. కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. తండ్రి ఒక గుత్తేదారు వద్ద గుమస్తాగా, తల్లి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నారు. చెల్లి పదో తరగతి చదువుతోంది. బాలుడు భవానీపురంలోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వచ్చిన దగ్గర నుంచి తాను కళాశాలకు వెళ్లనని తల్లిదండ్రులతో చెబుతున్నాడు. మార్కులు సరిగా రాలేదని అధ్యాపకులు కొడుతున్నారని తల్లిదండ్రులతో చెప్పగా వారు నచ్చజెప్పారు. గత నెలలో ఒకసారి కళాశాలకు వెళ్లనంటూ ఇంట్లో నుంచి పారిపోయాడు. ఆపై తిరుపతిలో ఉన్నట్లుగా తెలియడంతో అక్కడికి వెళ్లి ఇంటికి తీసుకువచ్చారు. బుధవారం ఉదయం తల్లిదండ్రులు విధులకు వెళ్లగా 8.30 సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. ఆ విషయాన్ని గమనించిన అమ్మమ్మ.. అల్లుడికి చెప్పింది. తల్లిదండ్రులిద్దరూ ఇంటికి వచ్చి కుమారుడిని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా.. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లుగా తెలిపారు. దీంతో భవానీపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా వారొచ్చి మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

'కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు విడ్డూరం'

పటమట, న్యూస్‌టుడే: జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏనాడూ రాష్ట్రం గురించి పట్టించుకోలేదని అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్న ప్రజాప్రతినిధులు, నాయకుల వద్ద ప్రజలు కూటమి పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ తన ఉనికి కోసం ఐదు రోజులకు ఒకసారి ప్రెస్‌మీట్ పెట్టడం అలవాటుగా మారిందని అన్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను ప్రోత్సహిస్తూ... బెట్టింగ్‌లో చనిపోయిన వ్యక్తులను పరామర్శించడానికి వెళ్తున్న జగన్‌ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. జగన్ అంటే విధ్వంసమనే విషయం ప్రజలు తెలుసుకున్నారని విమర్శించారు.

మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్

ధర వరలు

వంకాయలు-24/26, టమాటా-32, బెండ-20, పచ్చిమిర్చి-72, కాకర-35, బీర-24/30, క్యాబేజి-24, క్యారెట్-32/44, దొండ-26, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-26, గోరు చిక్కుళ్లు-32, దోస-16, సొర-12/10, పొట్ల-20/25, అరటికాయ-8/7, చామదుంప-30, మునగ-7/8, ఆకు కూరలు (కట్ట)-3, కంద-54, బీట్ రూట్-32, కీరదోస-50, బీన్స్-95, క్యాప్సికమ్-95(నిన్నటివి). **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

పాఠశాల నిర్లక్ష్యం.. అందని తల్లికి వందనం

మైలవరం, న్యూస్‌టుడే: ఓ పాఠశాల ఉద్యోగుల నిర్లక్ష్యంతో వందలాది మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం దూరమైంది. వివరాల్లోకి వెళ్తే మైలవరంలోని నారాయణ పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. గతంలో పథకం అందుకున్న పలువురికి తల్లికి వందనం కింద నగదు జమ కాగా. .ఇంకా 172 మందికి అందలేదు. దీంతో పిల్లల తల్లిదండ్రులు అడిగినా సరైన సమాధానం లేకపోవడంతో బుధవారం ఎంఈవో బాలుకు ఫిర్యాదు చేయగా..ఆయన సమక్షంలో పాఠశాల ఏజీఎం, ప్రిన్సిపల్స్‌తో సమావేశమయ్యారు. ఆన్‌లైన్ వివరాల నమోదులో జరిగిన పొరపాటుతోనే ఇబ్బంది కలిగినట్లు యాజమాన్యం సమాధానమిచ్చింది. దీంతో ఫిర్యాదులకు ప్రభుత్వ గడువు మీరిందని, ఈ ఏడాది నష్టపోవాల్సిందేనా అని తల్లిదండ్రులు ప్రశ్నించగా.. ఈ నెలాఖరు లోగా అర్హత కలిగిన వారి పేర్లను జాబితాలోకి వచ్చేలా ప్రయత్నిస్తామని, కుదరకపోతే చెల్లించాల్సిన ఫీజును తగ్గిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. దీనిపై ఎంఈవో బాలు మాట్లాడుతూ..పాఠశాల యాజమాన్యం హామీ ఇచ్చినందున ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు.

పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశమైన స్కూల్ ప్రతినిధులు, ఎంఈవో బాలు, నాయకులు

DISTRICT DIET MANAGEMENT COMMITTEE,NTR DISTRICT
OFFICE OF THE SUPERINTENDENT,GOVERNMENT GENERAL HOSPITAL, VIJAYAWADA,NTR DISTRICT

Rc.No-3046/S1/Diet/GGH,VJA/2025 Dt: 16.07.2025

TENDER NOTIFICATION

Sealed tenders are invited from the reputed service provides for Diet Supply to the In patients and Duty Doctors in Government General Hospital Vijayawada.Applications will be sold on all working days from 17-07-2025 10.30 A.M to 22-07-2025,2.00 PM Application cost Rs.5000/- + 18% GST. Last Date for submission of Tender Application : 24.07.2025 up to 5.00PM for details contact No-7386124321.

Sd/- Superintendent / ADME, GGH, VJA

జగ్గయ్యపేట పురపాలక సంఘం - ఎన్టీఆర్ జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ROC No 45/2025/E1 Dt: 16.07.2025

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో 10 పనులకు గాను 15వ ఆర్థిక సంఘం నిధులతో 2022-23 2nd Instalment & 2023-24 1st Instalment రూ.79.67 లక్షలతో సి.సి. రోడ్లు, సి.సి. డ్రెయిన్స్ మరియు సి.సి. డ్రెయిన్ & కల్వర్ట్ మరియు 1 పనికి గాను సాధారణ నిధులతో రూ.2.88 లక్షలతో 4 చక్రముల వాహనము కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండర్లను ది.17.07.2025వ తేదీ నుండి ది.24.07.2025న ఉదయం గం.11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు https://tender.apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది.

Sd/- Commissioner, Jaggayyapet Municipality

క్షయ నివారణపై అవగాహన

కరెన్సీనగర్, విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో టీబీ వ్యాధిపై అవగాహన, నిర్ధారణ చర్యలు, ఉచిత మందులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వ టీబీ డివిజన్ బృంద సభ్యుడు డాక్టర్ భావనీసింగ్ కుశ్వహ వచ్చారు. నగరంలోని ఏపీఐఐసీ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. వైద్యులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వారంతా సిద్ధార్థ వైద్య కళాశాలలోని సీడీఎస్‌టీ-టీబీ- ల్యాబ్‌ను సందర్శించారు. అక్కడి వ్యాధి నిర్ధారణ పరీక్షలు, యంత్రాల పనితీరును చూశారు. బృందంలో టీబీ అధికారి డి. ధర్మారావు, గంగాధర్ దాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. చివరిగా టీబీ వ్యాధిపై అప్రమత్తత, అవగాహనకు సంబంధించి గోడపత్రిక ఆవిష్కరించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న భావనీ సింగ్ కుశ్వహ తదితరులు

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

EDUCATION

ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్ట్ 10th, ఒకే సం||లో ఇంటర్. భవ్య అకాడమి (Since: 2001). ✆ 97053 35678.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

LAND FOR SALE

మెగా ★అవకాడో ★ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

TO LET

TOLET

కొణతనపాడు గ్రామములో ఒక ఎకరం స్థలంలో బందరు రోడ్డు అతి దగ్గర పార్కింగ్ కోసం చుట్టూ ఫెన్సింగ్ తో ఫైనాన్స్ కంపెనీలకు, హెవీ వాహనాలకు మరియు వాహనాల కోసం అద్దెకు ఇవ్వబడును. టాయిలెట్ సౌకర్యం కలదు. పూర్తి వివరాలకు సంప్రదించండి. 8309327118

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు వెయిటర్స్/ స్టీవార్డ్స్ కావలెను. సం|| 9121620696.

అర్జంట్ రిక్రూట్‌మెంట్: ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు గృహిణులు, రిటైర్డ్ & VRS ఉద్యోగులు, బిజినెస్ పీపుల్స్ మాత్రమే. పార్ట్ టైం/ ఫుల్ టైం మాత్రమే కావలెను. Qly:10th ✆75691 71738

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, గృహిణిలు, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయీస్ కావలెను. Age: 30-70 సం||, జీతం: 12,000 To 30,000 + ఎలవెన్సెస్ + ట్రిప్స్ ✆ 83309 54361.

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 80881 48667.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

విజయవాడ గన్నవరం దగ్గర, ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్స్, మెకానికల్ టెక్నీషియన్స్, ప్లంబర్స్, తాపీ మేస్త్రులు, హెల్పర్స్ కావలెను. MSS ✆ 98404 62551.

అనుభవం గల లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, జీతం: 15000/- వరకు, అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ (M/F) కావలెను. జీతం: 20,000/- వరకు. విజయవాడ. 99631 31354.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్. Age: 25-30Y. Sal: 20K to 22K. Qly: డిగ్రీ, సొంత ఇల్లు, బైక్ కావలెను. ✆ 99495 58181, 90325 58181

FACULTY/ TEACHERS

గుడివాడలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Degree qualified) కావలెను. Contact: 9667899196

SECURITY GUARDS

గొల్లపూడికి దగ్గరగా సూరంపాలెం రోడ్డు నందు ఒక ప్రముఖ గోడౌన్‌కు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 26 రోజులకి 8 Hr డ్యూటీకి 13100/- జీతం, ESI, PF కలవు. సెల్: 9494399449

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

గురుకులంలో భోజనంపై ఆర్డీవో ఆగ్రహం

క్యాబేజీ నాణ్యత పరిశీలిస్తున్న ఆర్డీవో మాధురి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని కొండపర్వలో గల గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో ఆహారం తయారీ, నాణ్యతపై తిరువూరు ఆర్డీవో కె. మాధురి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆమె సందర్శించి భోజనశాలతోపాటు..వంట గదిని పరిశీలించారు. కూరగాయలు నాణ్యత లేకపోవడం, మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించకపోవడాన్ని గుర్తించారు. స్టాక్ రిజిస్టర్లో నమోదు తేడా ఉన్నట్లు గమనించి మండి పడ్డారు. నిర్వాహణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో పేదల నివేశన స్థలాల శుద్ధీకరణను పరిశీలించారు.

దుర్గమ్మకు ఆషాఢ సారె

ఇబ్రహీంపట్నం: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మకు బుధవారం ఇబ్రహీంపట్నం 16వ డివిజన్ మహిళలు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులు వివిధ రకాల మిఠాయిలతో ఊరేగింపుగా దుర్గగుడికి చేరుకుని సారె సమర్పించి దర్శనం చేసుకున్నారు.

భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలో దర్జీల సంఘం భవన నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్లు ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి భవనం లేక పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లమని, బైపాస్‌లో 5 సెంట్ల స్థలంలో భవనాన్ని నిర్మిస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించినట్లు పేర్కొన్నారు. తమ విజ్ఞప్తిపై ఆయన స్పందించి త్వరలోనే ఏర్పాటుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షుడు శివపార్వతి, దర్జీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీనివాసరావుతో దర్జీల సంఘం

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెం, పెనుగొలను, ఊటుకూరు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ఈనెల 17న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

వృద్ధురాలి నేత్ర దానం

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడేనికి చెందిన వృద్ధురాలు కొత్త రాధమ్మ(75) అనారోగ్యంతో బుధవారం మరణించగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు న్యాయవాది గోగిరెడ్డి కృష్ణారెడ్డి సహకారంతో విజయవాడలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు అందించినట్లు తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రసంశాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీనివాసబాబు, శిక్షకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

జి.కొండూరు, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితుల్లో వరి, పత్తి పైరు బెట్టకు రాకుండా సస్యరక్షణ చర్యలు తప్పని సరిగా తీసుకోవాలని ఏడీఏ మోనీషా రైతులకు సూచనలిచ్చారు. చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో ఆమె బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో సూరిబాబు, వీఏఏ శిరీష, రఘు పాల్గొన్నారు.

పత్రాలు చూపిస్తేనే పనులు..?

అనుమతుల్లేని లేఔట్ నిర్మాణ నిలుపుదల

చంద్రగూడెం(మైలవరం), న్యూస్‌టుడే

గ్రావెల్ తరలించిన టిప్పర్లు

మండలంలోని కొత్త చంద్రగూడెంలో ప్రధాన రహదారి పక్కన కడుతున్న ప్రయివేటు లేఔట్ పనులను బుధవారం పంచాయతీ, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో భారీగా ప్లాట్లు వేసేందుకు కొందరు వ్యక్తులు గత రెండు నెలలుగా పనులు ప్రారంభించారు. ప్రస్తుతం అంతర్గత రహదారుల ఏర్పాటులో నిమగ్నమై, జి.కొండూరు మండలం నుంచి అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్నారు. సదరు లేఔట్‌కు అనుమతులు తీసుకోకుండా యథేచ్ఛగా పనులు చేస్తున్నారన్న ఫిర్యాదుతో, బుధవారం పంచాయతీ కార్యదర్శి మీరాసాహెబ్, వీఆర్వో రవిలు అక్కడకు చేరుకుని అనుమతులపై ప్రశ్నించారు. తాము సీఆర్‌డీఏ నుంచి అనుమతులు తీసుకున్నామని, విజయవాడలో కాగితాలు ఉన్నాయని లేఔట్ ప్రతినిధులు చెప్పుకొచ్చారు. అయితే ఆ పత్రాలను చూపే వరకు పనులు చేయడానికి వీల్లేదంటూ అధికారులు ఆదేశించారు. దీనిపై నిబంధనల మేరకు అనుమతులు ఇచ్చినంత వరకు పనులు చేసుకోవచ్చని సాయంత్రం వరకు ఆమకెటువంటి పత్రాలు అందజేయలేదని కార్యదర్శి మీరాసాహెబ్ తెలిపారు.

మట్టి రవాణా వెనుక ఎవరి హస్తం..?

సహజంగా లేఔట్‌లకు అనుమతి ఉన్న క్వారీల నుంచే గ్రావెల్ రవాణా చేయాల్సి ఉంటుంది. కానీ జి.కొండూరు మండలంలోని చేగిరెడ్డిపాడు, వెలగలేరు తదితర గ్రామాల్లో అక్రమ గ్రావెల్ తరలింపులు జరుగుతున్న క్వారీల నుంచి చంద్రగూడెనికి తరలిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్ద ఎత్తున టిప్పర్లతో పగలు, రాత్రీ తేడా లేకుండా గ్రావెల్‌ను తరలిస్తున్నారు. జి.కొండూరు మండలంలో అక్రమ తవ్వకాలపై పదేపదే కలెక్టరేట్‌లో ఫిర్యాదులు చేస్తున్నా, రవాణా ఆగకపోవడం వెనుక ఎవరి పాత్ర ఉందోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కుళాయిలు ఉన్నా నీటి సరఫరాకు ఇబ్బందే..!

చెవుటూరు గ్రామంలోని లొద్ది కాలనీలో కొన్ని రోజులుగా నీటి సరఫరా సక్రమంగా లేదని.. తమ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మహిళలు ఖాళీ బిందెలు, బక్కెట్లు చూపుతూ బుధవారం నిరసన తెలిపారు. ఇక్కడ పంచాయతీ కుళాయిలు ఉన్నా నీటి సరఫరా లేకపోవడంతో మరో ప్రాంతానికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోయారు. పంచాయతీ అధికారులు నిర్వహణ సరిగా లేకపోవడంతోనే ఈ అవస్థలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

చెవుటూరు లొద్ది కాలనీలో మహిళల నిరసన

అదృశ్యమైన బాలిక శక్తిసదన్‌కు తరలింపు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నమోదైన కేసులో బాలికను తిరువూరులో శక్తిసదన్ హోంకు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మండలంలోని తాతకుంట్లకు చెందిన 17 ఏళ్ల బాలిక, 14వ తేదీ నుంచి కనిపించడంలేదంటూ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం అదృశ్యం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఆమె హైదరాబాదులో ఉందన్న సమాచారంతో ఆమెను అదే రోజు సాయంత్రానికి తీసుకువచ్చామని పేర్కొన్నారు. దత్తత తండ్రి అత్యాచారం చేశాడని బాలిక తల్లి ఆరోపిస్తున్నారని, బాలిక నుంచి వాంగ్మూలం తీసుకుని, తహసీల్దార్ ఎదుట హాజరు పరిచామని వివరించారు. అనంతరం శక్తిసదన్‌కు తరలించి, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

కొండపల్లి పురపాలిక తొలి కౌన్సిల్ సమావేశం నేడు

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పురపాలిక సంఘం కౌన్సిల్ తొలి సమావేశం గురువారం జరగనుంది. నాలుగు సంవత్సరాల పురపాలిక ఏర్పాటు అనంతరం మొదటి కౌన్సిల్ సమావేశం ఆసక్తిని సంతరించుకోనుంది. ఇప్పటికే నూతన పాలకులు సమావేశ మందిరాన్ని, అధికారిక కార్యాలయాలను ముస్తాబు చేసుకున్నారు. అయితే మొదటి సమావేశంలో ప్రధానమైన విషయాలను ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌లతో చర్చించాలని కౌన్సిలర్లు భావిస్తున్నారు. మొత్తం 29 మంది కౌన్సిలర్లకు గానూ వైకాపా నుంచి నలుగురు కౌన్సిలర్లు మాత్రమే యాక్టివ్‌గా ఉండడంతో మిగిలిన 25 మంది తీర్మానాలకు ఆమోదం తెలుపనున్నారు. ఉదయం 11 గంటలకు కార్యాలయ ప్రారంభం అనంతరం సమావేశానికి ముహూర్తం సిద్ధం చేసినట్లు ఛైర్మన్ సీహెచ్ చిట్టిబాబు తెలిపారు.

రాజీ మార్గం ఎంచుకోవడమే మేలు

తిరువూరు, న్యూస్‌టుడే: సివిల్, క్రిమినల్ కేసుల్లో మధ్యవర్తుల ద్వారా రాజీపడే అవకాశం ఉన్న కేసుల్లో సమస్య పరిష్కారం కోసం రాజీమార్గం ఎంచుకోవడం ఇరువర్గాలకు మేలని తిరువూరు న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి ఎ.సింధూర సూచించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు జడ్జి తెలిపారు. బుధవారం ఉదయం పట్టణంలో ఆమె ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై నిర్వహించిన అవగాహన ప్రదర్శనలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ర్యాలీలో జడ్జి సింధూర, న్యాయవాదులు, పోలీసులు

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు, గంపలగూడెం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. రికార్డుల నిర్వహణ సరిగాలేని తిరువూరు మండలంలోని జీవీఎల్ రవీంద్రబాబు దుకాణంలో రూ. 25,44,990 విలువ గల, నాళ్ల గాంధీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులో రూ. 7,62,550ల విలువైన ఎరువుల అమ్మకాల నిలుపుదలకు ఆదేశాలిచ్చారు. ఆయా దుకాణాల నిర్వాహకులు రెండ్రోజుల్లో రికార్డులను సరిచేసుకుని, అన్ని అనుమతులు తీసుకోవాలని సూచించారు. గంపలగూడెం మండలం పెదకొమెరలో నవ్యశ్రీ మెన్యూర్స్‌లో రూ.1,38,480ల విలువైన సూక్ష్మ పోషకాల విక్రయాలను నిలిపివేశారు. విజిలెన్స్ బృందంలో ఏడీఏ వి.హనుమంతరావు, ఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, స్థానిక ఏడీఏ ఏవీఎస్ రంగారావు, ఏవోలు పద్మ, హరీష్‌కుమార్, టెక్నికల్ ఏవో టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ బృందం

స్థల కేటాయింపుపై హర్షం

తిరువూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టిశ్రీరాములు స్మృతివనం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడంపై ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ సురేంద్ర, సంఘం మండల అధ్యక్షుడు మురళి, వాణిజ్య విభాగ అధ్యక్షుడు రాము, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పీ4 విధానం విజయవంతానికి కృషి

రెడ్డిగూడెం: గ్రామాల్లో పీ4 విధానం విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు కలిసి కృషి చేయాలని తహసీల్దార్ జె.సుశీలాదేవి అన్నారు. బుధవారం రెడ్డిగూడెం మండల పరిషత్తు కార్యాలయంలో పీ4 విధానం గురించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో టి.కె.వి.రమణ తెదేపా మండల అధ్యక్షుడు ఎం.నాగేశ్వర రెడ్డి, ఈవోపీఆర్డీ ప్రభాకరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యోగా ప్రతి ఒక్కరికీ అవసరం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి దిన చర్యలో యోగా భాగం కావాలని ఎన్టీటీపీఎస్ ఎస్‌ఈ ఉమామహేశ్వరరావు అన్నారు. ఇబ్రహీంపట్నం ఎస్వీసీటీ మండపంలో యోగా తరగతులు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతున్నారని..దాన్ని అధిగమించడానికి యోగా మంచి ఔషధమన్నారు. కార్యక్రమంలో యోగా గురువు లంకే జనార్ధన్, ఎన్టీటీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

అయోమయంలో విద్యార్థులు

కొండపల్లి: ప్రభుత్వ వైఖరితో విద్యార్థులు అయోమయంలో ఉన్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి. గోపి అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశ గోడ పత్రికను కొండపల్లిలో బుధవారం ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షుడు మహేష్, జవివే జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్ పాల్గొన్నారు.

తెదేపా మండల శాఖ కార్యవర్గం నియామకం

ఎ.కొండూరు: తెదేపా మండల శాఖ కార్యవర్గాన్ని నియమించినట్లు నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా భరోతు పీక్లానాయక్ (కేశ్యాతండా), ప్రధాన కార్యదర్శిగా గోగులమూడి రామ్‌ప్రసాద్‌రెడ్డి (పోలిశెట్టిపాడు), ఉపాధ్యక్షుడిగా వేములకొండ సాంబశివరావు (కోమటికుంట) ఎన్నికయ్యారన్నారు. మండల పరిధిలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా 19 గ్రామాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం పూర్తయినట్లు పేర్కొన్నారు.

కోల్ ప్లాంటులో ముగ్గురు కార్మికులకు గాయాలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ముగ్గురు పీస్ వర్క్ కార్మికులు ప్రమాదవశాత్తూ గాయపడిన సంఘటన ఎన్టీటీపీఎస్ కోల్ ప్లాంటులో బుధవారం చోటుచేసుకుంది. ప్లాంటులోని స్టేజ్ 1, 2కు సంబంధించిన కోల్ ప్లాంటు క్రస్టర్ హౌస్‌లో దుర్గాప్రసాద్, నానీబాబు, మంగులు బొగ్గు పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆ స్టేజ్‌లో పైనున్న సూట్ జారడంతో వాళ్లు అక్కడి నుంచి పరిగెత్తడంతో చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. దీనిపై సంబంధిత అధికారులను సంప్రదించాలని చూడగా అందుబాటులోకి రాలేదు.





విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందనకు వందనం

❖ నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ మూడో రోడ్డు మొదట్లో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్ హోల్ పొంగుతోందని స్థానిక నివాసి వేణుగోపాల్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పూడిక తీయించారు.

❖ 8వ డివిజన్ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు అలంకార్ బేకరీ ఎదురుగా తాగునీటి పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి అప్పారావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.

❖ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ బస్టాపు దాటిన తర్వాత 3-50/15 విద్యుత్ స్తంభానికున్న దీపం కొంత కాలంగా వెలగడం లేదని, అంధకారం నెలకొందని స్థానిక నివాసి లలిత మేమున్నాం. ..మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

❖ మూడో డివిజన్ గుణదల లూర్దునగర్‌లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి మరియమ్మ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి దోమల మందులు పిచికారీ చేయించారు. పొగ పెట్టించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

మదర్సా నుంచి పారిపోయి విజయవాడ చేరిక

కృష్ణలంక: హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చిన పిల్లలను బాలల సంరక్షణ కేంద్రానికి తరలించిన ఘటన మంగళవారం పీఎన్‌బీఎస్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... బిహార్‌కు చెందిన పదేళ్ల లోపు వయసున్న ఐదుగురు పిల్లలను వారి తల్లిదండ్రులు ఇటీవల హైదరాబాద్ పరిసరాల్లోని మదర్సాలో చేర్చారు. వారు అక్కడి నుంచి తప్పించుకొని సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో బస్సెక్కి మంగళవారం ఉదయం విజయవాడ పీఎన్‌బీఎస్‌కు చేరుకున్నారు. పిల్లలను గుర్తించిన ఎస్కేసీవీ ట్రస్ట్ అవుట్‌రీచ్ వర్కర్ గీతావాణి కృష్ణలంక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల సూచన మేరకు వారిని సంరక్షణ నిమిత్తం హనుమాన్‌పేటలోని ఎస్కేసీవీ బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి అప్పగిస్తామని వివరించారు.

పేదల పెన్నిధి.. సీఎం సహాయనిధి

'తూర్పు'లో ఇప్పటికి రూ.4 కోట్లు అందజేత

లబ్ధిదారులకు చెక్కులు, ఎల్వోసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్

పటమట, కృష్ణలంక-న్యూస్‌టుడే

అనారోగ్యానికి గురై ఖరీదైన వైద్యం పొందే అవకాశం లేని నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎంతోమందికి చెక్కులతో పాటు ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలు అందించారు. తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికి 300 మందికి రూ.4 కోట్లు అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఒకరిని దీని కోసమే కేటాయించారు. బాధితులు వస్తే దరఖాస్తు చేయిస్తున్నారు. మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకుంది

ఈ ఏడాది ఫిబ్రవరిలో అగ్ని ప్రమాదానికి మా ఇల్లు కాలిపోయింది. నీడ కోల్పోయాం. ఎమ్మెల్యే గద్దె పరామర్శకు వచ్చారు. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించారు. మంజూరైన రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. రేకు లతో ఇల్లు నిర్మించుకుంటున్నా. - అల్లమల్ల లక్ష్మి, కృష్ణలంక

రూ.లక్ష అందించారు

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయాం. కూలికి వెళ్లి జీవించేవాడిని. నాకేమీ తోచలేదు. ఎమ్మెల్యే పరామర్శకు వచ్చి ఆదుకుంటామని చెప్పారు. గత నెలలో సీఎం సహాయనిధి నుంచి రూ. లక్ష అందించారు. ఆ మొత్తంతో రేకుల ఇల్లు నిర్మించుకుంటున్నాను. - అల్లమల్ల ఆంజనేయులు, కృష్ణలంక

శస్త్రచికిత్స చేయించుకున్నా

నేను పేగు సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చేరాను. వైద్యానికి రూ.12 లక్షలు అవుతుందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. రూ.7 లక్షలకు ఎల్వోసీ మంజూరైంది. మరో రూ.5 లక్షలు కలిపి శస్త్రచికిత్స చేయించుకున్నాను. - ప్రసాద్, గురునానక్ కాలనీ

అప్పు కొంత తీర్చా

ఈ ఏడాది ఫిబ్రవరిలో కిడ్నీ సమస్యతో ఆసుపత్రిలో చేరాను. శస్త్రచికిత్సకు రూ.13 లక్షలు కావాలన్నారు. నా దగ్గర సొమ్ముతో పాటు అప్పు చేసి శస్త్రచికిత్స చేయించుకున్నా. తరువాత సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాను. రూ.5.56 లక్షలు వచ్చాయి. అప్పులో కొంత తీర్చా. - పసుపులేటి శ్యామ్‌సుందర్, కృష్ణలంక

పునర్జన్మ పొందాను

ఉన్నట్టుండి కళ్లు తిరిగి పడిపోయా. ఆసుపత్రికి వెళ్తే మెదడులో రక్తం గడ్డ కట్టిందని, శస్త్రచికిత్సకు రూ.4.50 లక్షలు కావాలన్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం ఎమ్మెల్యేకు చేరింది. జనవరిలో రూ.2.50 లక్షల సహాయనిధి చెక్కు ఎమ్మెల్యే అందజేశారు. పునర్జన్మ పొందాను. - తాతిరెడ్డి వెంకటరెడ్డి, రాణిగారితోట

ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం

మా కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. ఈ ఏడాదిలో 300 మందికి రూ.4 కోట్లు అందజేశాం. పేదలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

హరిత పన్ను తగ్గింపుతో మేలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఏడేళ్లు దాటిన సరకు రవాణా వాహనాలపై హరిత పన్ను తగ్గిస్తూ కూటమి ప్రభుత్వం బుధవారం జీవో విడుదల చేయడంపై లారీ యజమానుల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మే 20న మంత్రి వర్గ సమావేశంలో హరిత పన్ను తగ్గింపుపై తీర్మానం జరిగినప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడలేదు. ఆ విషయాన్ని లారీ యజమానుల సంఘం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి జులై 7న తీసుకెళ్లారు. ఫలితంగా జులై 9న మరోసారి మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, బుధవారం ఆర్డినెన్స్ ద్వారా పన్ను తగ్గింపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. లారీ యజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుమోతు రాజా హర్షం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కరోనా తరువాత తీవ్ర సంక్షోభంలో పడిన రవాణా పరిశ్రమకు పన్ను తగ్గింపుతో మేలు జరుగుతుందని అన్నారు.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: వెటర్నరీ కాలనీ ఫీడర్ విద్యుత్ తీగల మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఎన్టీఆర్ కాలనీ 1 నుంచి 5 రోడ్లు, వెటర్నరీ కాలనీ 4, 5 రోడ్లు, సర్వీస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గుణదల కార్యనిర్వాహక ఇంజినీర్ పి.హరిబాబు తెలిపారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో బుధవారం మెకానిక్ షెడ్లు, నివాసాలు, షాపుల్లో విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. 38 బృందాలుగా ఏర్పడి తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తు వినియోగిస్తున్న 124 మందిపై కేసు నమోదు చేసి రూ.4.08 లక్షల జరిమానా విధించారు. కొంతమంది వాణిజ్య వినియోగదారులు లోడ్ క్రమబద్ధీకరించుకోవాలని నోటీసులు జారీ చేశారు. ఎన్టీఆర్ సర్కిల్ ఎస్ఈ శ్రీనివాసరావు, విజిలెన్స్ ఎస్ఈ విజయకృష్ణ, గుణదల డివిజన్ ఈఈ హరిబాబు, విజిలెన్స్ ఈఈ విజయ కుమారి, డీఈఈ ఎం.శివకుమార్, ఆటోనగర్ ఏఈ పి.ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాల కృషి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని నగరపాలక సంస్థ సహాయ వైద్య అధికారి అన్నపూర్ణ అన్నారు. నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం) కార్యక్రమాన్ని కొత్త రాజరాజేశ్వరిపేటలో బుధవారం నిర్వహించారు. కార్మికుల ఆరోగ్యం, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్మికులకు ఆయుష్మాన్ కార్డులు అందించారు. అన్నపూర్ణ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నారు. ఆయుష్మాన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. గ్లౌజులు, మాస్కులు, పీపీఈ కిట్లు అందిస్తున్నామని అన్నారు. శానిటరీ సూపర్‌వైజర్ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు హెల్త్ కార్డులు అందిస్తున్న అన్నపూర్ణ

'దళితులపై పెరుగుతున్న దాడులు'

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టి రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయడం లేదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (యశ్వంత్ అంబేడ్కర్) రాష్ట్ర అధ్యక్షుడు పసులేటి దేవీప్రసాద్ ఆరోపించారు. శ్రీనగర్‌కాలనీలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల మధ్య అంతరాలు పెంచి దాడులకు ఉసిగొల్పుతోందని ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో, గన్నవరం మండలం జక్కులనెక్కలంలో దాడులు జరిగాయని గుర్తు చేశారు. అనుభవం గల సీఎం పాలనతో దాడులు జరగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి.రామారావు, బండి కనకవరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కూకట్లపల్లి ప్రసాద్, పిల్లి రాజులను నియమించారు.

మాట్లాడుతున్న దేవీప్రసాద్ తదితరులు

విధులు అడ్డగింత.. పోలీసులకు ఫిర్యాదు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో కార్మికుల సమ్మె వివాదాస్పదంగా మారుతోంది. సమ్మె వల్ల పారిశుద్ధ్య పనులకు విఘాతం కలగకుండా ప్రత్యామ్నాయంగా డివిజన్‌కు 10 మంది చొప్పున ఒప్పంద కార్మికులను తాత్కాలిక పద్ధతిన విధుల్లోకి తీసుకున్నారు. వారితో పాటు, సమ్మెకు దూరంగా ఉన్న కార్మికులతో పని చేయిస్తున్నారు. వారు విధులు నిర్వహించకుండా ఓ కార్మిక సంఘం అడ్డుకుంటోంది. కార్మికుల చేతిలోని చీపుళ్లు, పరికరాలను లాక్కుంటున్నారు. చీపుళ్లు విరగ్గొట్టడం, ఎత్తిన చెత్తను తిరిగి రోడ్డుమీద వేయడం, పుష్ కార్ట్స్, ట్రైసైకిళ్లను బోర్లించడం, ఇళ్లకు వెళ్లి దూషించడం, దౌర్జన్యం చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారు. వన్ టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద విధులు నిర్వహిస్తున్న కార్మికులపై కొందరు కార్మికులు దౌర్జన్యం చేయగా, స్థానిక పోలీసు స్టేషన్‌లో ప్రజారోగ్యవిభాగం అధికారులు బుధవారం ఫిర్యాదు చేశారు.

☛ నీటి సరఫరా, వీధి దీపాల విభాగాల్లోనూ అవుట్‌సోర్సింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నారు. రూ.18,500, పార్కుల్లోని కార్మికులకు రూ.15 వేలు, భూగర్భ డ్రైనేజీ విభాగంలో రూ.15 వేలు, పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ అలవెన్సు రూ.6 వేలు కలిపి రూ.21 వేలు వేతనం కింద చెల్లిస్తున్నారు. అందరికీ వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు సమ్మెకు దిగాయి. వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించడంతో కొందరు సమ్మె విరమించారు. ఓ సంఘం మాత్రం కొనసాగిస్తోంది. సమ్మెకు దూరంగా ఉన్న ఇతర సంఘాల కార్మికులను సమ్మెలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. విధులకు ఆటంకాలు కలిగించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు.

నేటి నుంచి ఆక్వా..పౌల్ట్రీ ఎక్స్‌పో

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు లబ్బీపేటలోని ఎస్.ఎస్.కన్వెన్షన్‌లో ఇండియా ఇంటర్నేషనల్ ఆక్వాకల్చర్, పౌల్ట్రీ ఎక్స్‌పో-2025 నిర్వహించనున్నట్లు సీఈవో ఎం.ఎ.నజీర్ తెలిపారు. లబ్బీపేటలోని ఓ హోటల్లో ఎక్స్‌పో బ్రోచర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆక్వాకల్చర్, పౌల్ట్రీ రైతులకు సాంకేతికత, ఆధునిక పద్ధతులు, సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. సాంకేతికతను వినియోగించుకుని రైతులు అధిక దిగుబడులు సాధించాలనేది లక్ష్యమని చెప్పారు. ఆక్వా, పౌల్ట్రీ ఉత్పత్తులను వివిధ సంస్థలు స్టాల్స్‌లో ప్రదర్శిస్తాయని తెలిపారు. రైతులు సందర్శించాలని కోరారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ సలహాదారు షరీఫ్ హాజరై ప్రదర్శన ప్రారంభిస్తారని తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నజీర్

ఆక్రమణ తొలగింపు

స్పందనకు వందనం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మూడో డివిజన్ పైపులైన్ రోడ్డు నుంచి బాయిన బాబూజీ హోదారికి వెళ్లే మలుపు వద్ద రాత్రికి రాత్రే ఆక్రమణ చోటుచేసుకుందని ఈనెల 16న 'ఈనాడు'లో రాత్రికి రాత్రే ఆక్రమణ శీర్షికతో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఉదయాన్నే హోటల్‌కు వేసిన షెడ్డును తొలగించారు. ఫుట్‌పాత్‌పై పాతిన కర్రలను తీసివేశారు.

మురుగులోనే తాగునీటి పైపులు

5వ డివిజన్ క్రీస్తురాజపురం విజయనగర్ కాలనీ రామాలయం వద్ద కొండ ప్రాంతాలకు వెళ్లే తాగునీరు కలుషితం అవుతోందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది ఇటీవల పైపులకు సక్రమంగా మరమ్మతులు చేయకపోవడంతో కాలువల్లోని మురుగు తాగునీటి పైపుల్లోకి చేరుతోందని అంటున్నారు. అధికారులు స్పందించి లీకేజీలకు మరమ్మతులు సరిగా చేయాలని కోరుతున్నారు. – కరెన్సీనగర్, న్యూస్‌టుడే

గొయ్యితో రాకపోకలకు ఇబ్బందులు

నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ 5వ రోడ్డు హనుమాన్ టవర్స్ ఎదురుగా తాగునీటి పైపుల మరమ్మతుల నిమిత్తం తవ్విన గొయ్యితో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. నెల రోజుల కిందట తాగునీటి వాల్వ్, పైపు అమర్చేందుకు తవ్విన గొయ్యి అలాగే వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు అధ్వానం

మాచవరం పోలీసు స్టేషన్ పక్కన ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు అధ్వానంగా మారాయి. కేంద్రం బయట డ్రెయిన్‌లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. కాలువ లోతుగా ఉంది. చిన్న పిల్లలు తిరిగే ప్రాంతం కావడం వల్ల మురుగు కాలువపై దిమ్మెలు వేసి రక్షణ చర్యలు చేపట్టాలని, అధికారులు స్పందించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. - పటమట, న్యూస్‌టుడే

ప్రతి ఇంటికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కార్యక్రమంలో శాసనసభ్యుడు గద్దె తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రాణిగారితోటలో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కూటమి ప్రభుత్వం పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సూపర్-6 పథకాల అమలుపై దృష్టి సారించిందని అన్నారు. పథకాలు అందని వారితో మాట్లాడి ఏ కారణాలతో అందలేదో తెలుసుకుని, ఆయా సమస్యలు పరిష్కరించి సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశమని తెలిపారు. ఏడాదిలో పింఛన్ మొత్తం పెంపు, తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేత, డీఎస్సీ నిర్వహణ వంటి హామీలు అమలు చేసినట్లు చెప్పారు. వచ్చే నెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారంభమవుతుందని తెలిపారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, వేముల దుర్గారావు, రాయి రంగమ్మ, కొక్కెర తిరుపతయ్య, పీరుబాబు, శౌరి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

46 మందికి చేయూత

పటమట, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంట్ పరిధిలోని 46 మంది లబ్ధిదారులకు రూ.56.28 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాలను ఆయన అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 168 మందికి రూ.2 కోట్ల మేర సీఎం సహాయనిధి నుంచి సాయం చేసినట్లు తెలిపారు. నాయకులు కంచి రఘు ప్రవీణ్, ఫైజాన్, ఎం.శ్రీనివాసరావు, పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోండి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఔషధ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు అందిపుచ్చుకుంటూ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత అన్నారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్స్ అసోసియేషన్ సహకారంతో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఫార్మాస్యూటిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు అధ్యాపకులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఆ కార్యక్రమం గోడప్రతులను బుధవారం ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. ఫార్మాస్యూటిక్స్ విభాగాధిపతి జి.రమణ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ సునీత, రమణ తదితరులు

అధ్వాన దారులు.. వాహనదారుల అవస్థలు

న్యూఆర్టీసీ కాలనీ(పటమట), న్యూస్‌టుడే

స్థానిక 13వ డివిజన్ న్యూఆర్టీసీ కాలనీ వాసులు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. రామాలయం రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై నుంచి అయ్యప్ప నగర్, లక్ష్మీపతినగర్, ఎలక్ట్రిసిటీ కాలనీ, మెగా ఎస్టేట్ తదితర కాలనీలకు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌పై మూతలు ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి. గత ఏడాది రోడ్డుకు ఇరువైపులా వేసిన పేవర్ బ్లాక్‌లు కొన్ని చోట్ల దెబ్బతిన్నాయి. తారు రోడ్డుకు, పేవర్ బ్లాక్‌లకు మధ్య ఖాళీ ఏర్పడింది. ద్విచక్ర వాహనాల చక్రాలు అందులో ఇరుక్కుపోయి చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు.

☛ కాలనీ సమీపంలోని మద్యం దుకాణంలో మందు కొని పగలు, రాత్రి తేడా లేకుండా ప్రధాన రోడ్డు పక్కనున్న గోడపై కూర్చొని ఆకతాయిలు బహిరంగంగా తాగుతున్నారు. వారి ఆగడాలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది కాలనీవాసుల చర్చించుకొని మద్యం ప్రియులు గోడపై కూర్చోకుండా కొంత వరకు ఇనుప కంచె ఏర్పాటు చేసుకున్నారు. అయినా గ్రిల్ దాటిన తర్వాత గోడలపై కూర్చొని మద్యం తాగుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రామాలయం రోడ్డులో దెబ్బతిన్న రహదారి

శతకంతో విజృంభించిన హెన్రీ



హెన్రీ (124) సందేశ్ (4/39)

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యాటర్ డి. హెన్రీ శతకంతో విజృంభించాడు. ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా బుధవారం మంగళగిరి స్టేడియంలో కృష్ణా, ప్రకాశం జట్ల మధ్య మ్యాచ్ ముగిసింది. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో నిలిచి మూడు, కృష్ణా జట్టు ఒక పాయింటు తమ ఖాతాలో జమ చేసుకున్నాయి. 178 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించిన ప్రకాశం జట్టు 76 ఓవర్లలో మూడు వికెట్లను కోల్పోయి 295 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఎం.పృథ్వీ (52) క్రీజ్‌లో నిలవగా.. డి. హెన్రీ (124) రాణించాడు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు ఆట నిలిపే సమయానికి 70 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది. పి. అభినవ్ (78) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ ఎస్. సందేశ్ (4/39) మెరిశాడు. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 239, కృష్ణా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

❖ పేరేచర్ల మైదానంలో గుంటూరు, పశ్చిమ గోదావరి జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో గుంటూరు జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో నిలిచి మూడు, పశ్చిమ గోదావరి జట్టు ఒక పాయింటు తమ ఖాతాల్లో జమ చేసుకున్నాయి. ఒక పరుగు ఓవర్ నైట్ స్కోర్‌తో ఫాలో ఆన్ బ్యాటింగ్ కొనసాగించిన పశ్చిమ గోదావరి జట్టు 83 ఓవర్లలో 336 పరుగులకు ఆలౌటైంది. కేపీ నారాయణ (86) రాణించగా. . ప్రత్యర్థి బౌలర్ డేవిడ్ (5/46) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్‌కు దిగిన గుంటూరు జట్టు ఏడు ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. గుంటూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులకు డిక్లేర్ చేయగా. . పశ్చిమ గోదావరి జట్టు 172 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.

ఎఫ్‌సీఐ దక్షిణ భారత క్రికెట్ టోర్నీ విజేత తెలంగాణ

రన్నరప్‌గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నున్నలోని గ్రీన్ హిల్స్ క్రికెట్ మైదానంలో జరిగిన 'ఎఫ్‌సీఐ' (భారత ఆహార సంస్థ)దక్షిణ భారత 8వ అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీలో తెలంగాణ జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకోగా.. ఆంధ్రప్రదేశ్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. టోర్నీలో భాగంగా బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రప్రదేశ్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. తెలంగాణ జట్టు 17.1 ఓవర్లలో అయిదు వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఎఫ్‌సీఐ ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ యాదవ్, సౌత్ జోన్ స్పోర్ట్స్ కమిటీ జనరల్ మేనేజర్ కార్తికేయ విజేతలకు ట్రోఫీలు బహూకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్మిక కమిషనర్ రవీంద్ర దుహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన గోపాల్ గుప్తైట్ గారి కుమారుడు అయిన స్వదేశ్ గుప్తైట్ గారు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని విజయవాడ, కృష్ణలంక, గుర్రాల వీరరాఘవయ్య వీధి, డోర్ నెం.41-6-19A కాపురస్థులైన జాస్తి లేటు జనార్ధనరావు గారి కుమారుడైన జాస్తి వెంకట రమణ గారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించు కొని వారితో విక్రయ ఖరారు అగ్రిమెంట్ ను పొంది ఉన్నారు. సదరు జాస్తి వెంకట రమణ గారి [illegible]

Uppuluri Prakasam, Advocate
Museum Road, Governorpet, Vijayawada-2. ✆ 94403 23149.

41st Edition
India International Aquaculture Expo 2025
IIAE Exhibition & Conference on Aquaculture
12th Edition
India International Poultry Expo 2025
IIPE Exhibition & Conference on Poultry
17, 18, 19 July 2025
SS Convention, M.G. Road, Vijayawada
ENTRY FREE
Exhibition & Conference on Aquaculture & Poultry sectors to update Knowledge and for Better Business Opportunities

The touch of Silk — The Grace of Handlooms!
You are Invited to
INDIAN SILK GALLERY EXPO
Exclusively Designed Silk Expo for Weddings & Varamahalakshmi Festival
ENTRY FREE !!

Dates : 16th to 20th July 2025 (4 Days Only)
Venue : A CONVENTION CENTRE Benz Circle, Vijayawada
Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products
Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tussar Kantha & Printed | Chanderi | Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks | Bihar & Jharkhand Tussar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri | Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery …
Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

(c) eenadu

సహచర కార్మికుడి కుటుంబానికి చేయూత

జగ్గయ్యపేట గ్రామీణం: సహచర కార్మికుడి కుటుంబానికి పట్టణానికి చెందిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు సహాయం చేశారు. యూనియన్ సభ్యుడు గండం కొండలు ఇటీవల మృతి చెందాడు. మృతి చెందిన కొద్ది రోజుల్లోనే వారి ఇంట్లో గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం జరిగి ఫ్రిడ్జ్, బీరువా మొదలైన వస్తుసామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో కొండలు కుటుంబ సభ్యులు ఆర్థికంగా నష్టం పోయారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నీలకంఠ శివప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యుల నుంచి విరాళాలు సేకరించారు. బుధవారం వారు గండం కొండలు కుటుంబాన్ని పరామర్శించి రూ. 25 వేల నగదు, ఒక క్వింటాలు బియ్యం అందజేశారు. వీరితో యూనియన్ సభ్యుడు ట్రేడింగ్ కాజా ప్రత్యేకంగా రూ.5 వేలు, 25 కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వేముల శ్రీను, చిట్యాల మల్లయ్య, చెక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

'వసూల్ బ్రదర్స్ నుంచి విముక్తి కల్పించినందుకే సన్మానం'

నందిగామ: వసూల్ బ్రదర్స్ నుంచి నందిగామకు విముక్తి కల్పించినందుకే తనకు మహానాడులో ఎన్ఆర్ఐలు సన్మానం చేశారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామలో బుధవారం రాత్రి ఆమె విలేకరులతో మాట్లాడారు. మొండితోక సోదరులు సాగించిన అరాచకాలు, దౌర్జన్యాల నుంచి విముక్తి కలిగించినందుకు ఎన్నారైలు తనను ఆదరించారని తెలిపారు. జగన్ నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించినందుకు సీఎం చంద్రబాబును కొనియాడారని చెప్పారు. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాత్రం అమెరికా వెళ్లి ఎన్ని పెట్టుబడులు తీసుకొచ్చారని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎమ్మెల్సీగా ఉండి రప్పా రప్పా చేస్తానని అనడం తగదన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు రప్పా రప్పా అమలు చేస్తున్నామని చెప్పారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు సుబ్రహ్మణ్యం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

❖ పెనుగంచిప్రోలు పశువుల ఆస్పత్రి సమీపంలోని తాగునీటి కుళాయి వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. సమస్య పరిష్కరించారు.

❖ పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కూడలిలో తాగునీటి పైపులైన్ ఉన్న చోట రహదారిపై గుంత ఏర్పడింది. ఆ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి గుంతకు సిమెంటు కాంక్రీట్‌తో పూడ్చారు.

❖ పెనుగంచిప్రోలు బీసీ హాస్టల్ వద్ద డ్రెయిన్, రహదారిపై పెరిగిన పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో ఇబ్బంది పడుతున్నామని, తొలగించాలని స్థానికులు కోరడంతో పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్ డ్రెయిన్ శుభ్రం చేయించారు. - **న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు**

? జగ్గయ్యపేట సత్యనారాయణపురం మైసమ్మతల్లి గుడి ఎదురుగా వీధి దీపం వెలగడం లేదు. - **స్థానికులు** ✔ వెంటనే నూతన వీధి దీపం ఏర్పాటు చేస్తాం. - **వెంకట కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్**

? కొత్త వెంకటేశ్వరస్వామి దేవాలయం రోడ్డులోని కాల్వలో పూడిక సరిగా తీయకపోవడంతో మురుగు పారడం లేదు. ఫలితంగా దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. - **నాగయ్య, స్థానికులు** ✔ వెంటనే పూడిక తీయిస్తాం. - **వెంకట కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్** – న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను అందించి, గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కట్టా వెంకటనరసింహారావు, యానాల గోపి, గద్దె రాజ్యలక్ష్మి, చెరుకూరి లవయ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్లెదుటే పంట.. అమ్మకానికి తంటా

కంది రైతులకు దక్కని ఊరట

కంచికచర్ల, న్యూస్‌టుడే

పండించిన పంటను కొనుగోలు చేయాలంటూ కాళ్లరిగేలా తిరిగినా కంది రైతులకు ఊరట లభించడం లేదు. పంట పండించడం కన్నా.. అమ్మేందుకు నానా కష్టాలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరకు చేతికి వచ్చి ఐదు నెలలైనా అమ్ముకోలేక, ఆర్థిక అవసరాలు తీరక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

★ వీరులపాడు మండలం చౌటపల్లి, చట్టన్నవరం గ్రామాల్లో రైతులు గత ఖరీఫ్ సీజన్‌లో దాదాపు వెయ్యి ఎకరాల్లో కంది సాగు చేశారు. కొంత మంది రైతులు మొక్కజొన్న, కంది కలిపి మిశ్రమ పంటగా వేశారు. అధిక వర్షాల కారణంగా మొక్కజొన్న పంటకు పెట్టుబడులు కూడా రాలేదు. కంది అయినా ఆదుకుంటుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో పంట అమ్ముకునేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. మిశ్రమ పంటగా సాగు చేసిన కంది సాగు విస్తీర్ణాన్ని అధికారులు తక్కువగా ఈ-పంటలో నమోదు చేయడమే కారణం.

ఇంట్లో నిల్వ చేసిన కందులతో అన్నదాతలు

పూర్తిగా కొనుగోలు చేయాలి

ప్రభుత్వం క్వింటా కందికి రూ.7550 మద్దతు ధరగా ప్రకటించింది. ఆ ధరకు కొనుగోలు చేయాల్సిన మార్క్‌ఫెడ్ అధికారులు జాడ లేకపోవడంతో.. రైతులు బహిరంగ మార్కెట్‌లో రూ.6000కు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కంది రైతుల ఇబ్బందులపై 'ఈనాడు'లో గత నెలలో కథనం ప్రచురితమవ్వడం.. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చొరవతో స్పందించిన మార్క్‌ఫెడ్ అధికారులు రైతుల వద్ద ఉన్న కందులను పరిశీలించి ఈ-పంట నమోదు మేరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ-పంట ప్రకారం తమ వద్ద ఉన్న పంట 25 శాతం కూడా అమ్ముకోలేమని.. పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు అధికారులను కోరారు. అందుకు నిబంధనలు అంగీకరించవని అధికారులు చేతులెత్తేశారు.

★ సమస్య మళ్లీ మొదటికి రావడంతో రైతులు మాజీ మంత్రి దేవినేని ఉమాను ఆశ్రయించారు. రైతుల వద్ద ఉన్న కందులను పూర్తిగా కొనాలని దేవినేని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. అవి కొలిక్కి రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో, పెట్టుబడులకు చేతిలో చిల్లిగవ్వ లేక, కళ్లెదుట ఉన్న పంటను కూడా అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు కరుణించి తమ పంటను వెంటనే పూర్తిగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: గతేడాది సంభవించిన వరదల కారణంగా సాగునీటి సరఫరాకు ఏర్పడిన విఘాతాలన్నింటినీ తొలగించేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. బుధవారం ఆయన రాష్ట్ర సరిహద్దుల్లోని కాచవరం సప్లైఛానల్ మొదలుకొని పట్టణ సరిహద్దుల్లోని ఎర్రకాల్వ కల్వర్టుల వరకు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడెక్కడ అవాంతరాలు ఏర్పడ్డాయో అధికారులు వెంటనే గుర్తించి ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. తక్కెళ్లపాడు ఎత్తిపోతల పథకంలో వరదల కారణంగా దెబ్బతిన్న మోటార్లను పరిశీలించి తాత్కాలిక పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. పూర్తిస్థాయిలో వాటిని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలపై అధికారులకు సూచనలు చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కొత్తమోటార్లతో రైతుల అవసరాలు తీరతాయన్నారు. అనుమంచిపల్లి గ్రామంలో రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన కాచవరం సప్లైఛానల్, కాచవరం డివైడింగ్ ఛానళ్లను రైతులతో కలిసి పరిశీలించి అవసరమైన అన్ని మరమ్మతులు వెంటనే చేసేలా సూచనలు చేశారు. షేర్‌మహ్మద్‌పేట చెరువుకు వచ్చే ప్రధాన కాల్వతోపాటు బీఈడీ కళాశాల వద్ద ఉన్న బంధం కాల్వలను పరిశీలించిన ఆయన నీటి పారుదలకు ఉన్న అడ్డంకులను తొలగించాలని సూచించారు. జగ్గయ్యపేట పట్టణం వరకూ విస్తరించి ఉన్న ఎర్రకాల్వ, కల్వర్టులను పరిశీలించిన ఆయన పూడిక తొలగింపుపై చర్చించారు. ఆయన వెంట కానూరి కిషోర్, యానాల గోపీచంద్, గింజుపల్లి కృష్ణ, దొండపాటి రాజేష్, సుభానీ, నాగుల్‌మీరా, నాగయ్య, రైతుసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

'ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం'

నందిగామ, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక 13వ వార్డులో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.13,000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పరుగులు తీస్తున్నాయన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తొర్లికొండ సీతారామయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

జి.కొండూరు, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితుల్లో వరి, పత్తి పైరు బెట్టకు రాకుండా సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏడీఏ మోనీషా రైతులకు సూచనలిచ్చారు. చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో ఆమె బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో సూరిబాబు, వీఏఏ శిరీష, రఘు పాల్గొన్నారు.

రాజీతో ఇరువర్గాలకు న్యాయం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో 'మధ్యవర్తిత్వం... దేశం కోసం' నినాదంతో న్యాయవాదులు వన్ కే రన్ నిర్వహించారు. బుధవారం స్థానిక కోర్టుల ప్రాంగణం వద్ద ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి షేక్ రియాజ్ రన్ ప్రారంభించారు. గాంధీ సెంటర్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరువర్గాలు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ఉత్తమమని తెలిపారు. దాంతో ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు మాడుగుల స్టాలిన్ బాబు, షేక్ ఆజాద్, చావలి సాంబశివరావు, కాంతారావు, జీవరత్నం, మట్ట ప్రసాద్, సైదా తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో న్యాయమూర్తి షేక్ రియాజ్, న్యాయవాదులు

సీఎం సహాయ నిధి అందజేత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఏడుగురు లబ్ధిదారులకు రూ. 3,53,857 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అండగా ఉండడమే తమ లక్ష్యమన్నారు.

బీరువా, కుర్చీల వితరణ

గనిఆత్కూరు (కంచికచర్ల), న్యూస్‌టుడే: తాము విధులు నిర్వర్తించిన పాఠశాలకు రూ.10 వేల విలువైన బీరువా, కుర్చీలు వితరణగా అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. గతంలో గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన వై. శ్రీనివాసరావు, సీహెచ్ నాగమల్లేశ్వరరావు, జి.లలిత ఇటీవల జరిగిన బదిలీల్లో వేరొక పాఠశాలకు వెళ్లారు. ఇప్పటివరకూ పనిచేసిన పాఠశాలపై ప్రేమతో వాటిని అందించినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ ఉపాధ్యాయులను అభినందించారు.

చేతిపంపు ప్రారంభం

పెనుగంచిప్రోలు: గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో మండలంలోని నవాబుపేట బేతస్థ ప్రార్థన మందిరం వద్ద చేతిపంపు ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు జాన్, పాస్టర్లు బి. ఎర్నెస్ట్, ఎస్. నరేష్, దైదా వినోద్ పాల్గొన్నారు.

డ్రెయిన్లలో పూడికతీత

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని మోడల్ కాలనీ, బంగారు కాలనీలో డ్రెయిన్ల పూడికతీత పనులను బుధవారం సర్పంచి వేల్పుల పద్మకుమారి ప్రారంభించారు. జేసీబీ సాయంతో కాలనీలోని డ్రెయిన్లలో పూడిక తీశారు. ట్రాక్టర్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచి చెత్త, వ్యర్థాలను సంపద కేంద్రానికి తరలించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు వృద్ధి చెందకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచి పద్మకుమారి తెలిపారు. స్థానికులు సైతం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి జి. శ్యాంకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వంట పాత్రలు అందజేత

పెనుగంచిప్రోలు: మండలంలోని ముండ్లపాడు-2 అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన పగడాల వెంకటేశ్వర్లు బుధవారం వంట పాత్రలు అందజేశారు. నలజాల కోటేశ్వరరావు ఇచ్చిన జామ మొక్కలను కేంద్రంలో నాటారు. ఈ సందర్భంగా స్థానికులతో కలిసి ప్రజారోగ్యం కార్యక్రమం నిర్వహించి తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, కార్యకర్త ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సీఎం తోడ్పాటు

వత్సవాయి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు వెంకట రాజారావు తెలిపారు. బుధవారం ఆయన వత్సవాయిలో సంఘ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి డూండీ రాకేశ్‌ను ఛైర్మన్‌గా నియమించడం, కార్పొరేషన్‌కు రూ. 30 కోట్లు కేటాయించడాన్ని హర్షించారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి స్వయంగా ముఖ్యమంత్రే పట్టు వస్త్రాలు సమర్పించారని తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని రాష్ట్ర అవతరణ దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. శ్రీరాములు స్మృతివనానికి భూమి కేటాయించారని చెప్పారు. ఆర్యవైశ్యులకు ఇన్ని రకాల పనులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు ఎం. లక్ష్మి, పోలా పూర్ణయ్య, గుర్రం హనుమంతరావు, ఎర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకట రాజారావు, పక్కన నాయకులు

పరిటాల చెరువు కట్ట పదిలమేనా?

పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరు అందించే పరిటాల చెరువు కట్ట పటిష్ఠతపై రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది వచ్చిన వరదకు చెరువు కట్టకు భారీ గండి పడింది. రెండు రోజుల పాటు శ్రమించిన అధికారులు నానా తిప్పలు పడి తాత్కాలికంగా పూడ్చారు. అనంతరం గండిని పూర్తి స్థాయిలో పూడ్చారు. పరిటాల చెరువులో వజ్రాలు దొరుకుతాయనే నమ్మకంతో ఏటా వర్షాకాలం ప్రారంభంలో వందల మంది వేట సాగిస్తారు. అందుకోసం చెరువు కట్టను చిన్న చిన్న పరికరాలతో తవ్వుతూ వజ్రాలు వెతుకుతారు. గతంలో కట్ట బలోపేతం కోసం వేసిన రాతి రివిట్‌మెంట్ సైతం పలుచోట్ల కూలిపోయి బలహీనంగా మారిందని రైతులు చెబుతున్నారు. గతేడాది తరహాలో మళ్లీ వరదలు వస్తే తమ పంటలు మొత్తం మునిగిపోతాయని ఆందోళన చెందుతున్నారు. చెరువు కట్టను బలోపేతం చేయాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా.. గత వైకాపా పాలకులు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వమైనా సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

'ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూలు'

నందిగామ, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో బాలకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపీనాయక్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న తల్లికి వందనం, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో చేపట్టిన నాడు- నేడు పనులు పూర్తి చేయాలని కోరారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నందిగామ కేవీఆర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు షేక్ కాజా, నరసింహ, అభిషేక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

క్లాప్‌మిత్రకు సన్మానం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: అడవిరావులపాడు గ్రామ సచివాలయంలో బుధవారం క్లాప్‌మిత్ర మామిడి సీతయ్యను పంచాయతీ కార్యదర్శి సురేష్ సన్మానించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడానికి ఆయన కృషి చేస్తున్నారని అభినందించారు. అనంతరం పీ4 కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బండారు రోశయ్య, కొండూరు నరసింహారావు, వైకాపా నాయకుడు సూరా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

'నమస్తే' పథకంతో సాధికారత

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం) కార్యక్రమంలో భాగంగా జుజ్జూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో క్లాప్‌మిత్ర (హరిత రాయబారులు)లకు సర్పంచి రామావతు కోటి అధ్యక్షతన బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. క్లాప్‌మిత్రలకు గుర్తింపు కార్డులు, జాకెట్లు, ఆర్థిక సామాజిక భద్రత ప్రయోజనాలు, నైపుణ్య శిక్షణ ఇస్తే వారికి సాధికారత లభిస్తుందని మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో బి.రాజు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

నందిగామ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని నందిగామలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చెవిలో పూలు, చేతిలో చిప్ప పట్టుకొని ఆందోళన చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం నాలుగు రోజులుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు నందిగామలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 36 ప్రకారం ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులందరికీ అందించాలని తెలిపారు. ఇంజినీరింగ్ కార్మికుల సంఘ నాయకులు పరిమి రవి, శ్రావణ్ కుమార్, శ్రీను, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలు, చేతిలో చిప్పలతో ఆందోళన

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పురపాలకసంఘంలోని ఇంజినీరింగ్ కార్మికులు బుధవారం సమ్మె నిర్వహించి నిరసన తెలిపారు. పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో వారు నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు కోటా రవికుమార్, రావెళ్ల శేషు, రైతుసంఘం నాయకులు కె.వెంకటేశ్వరరావు వీరి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో 36 ప్రకారం తమకు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక భద్రత, రిటైర్మెంట్ ప్రయోజనాల కల్పన వంటి అంశాలపై ఈ సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

శిబిరంలో కార్మికులు

తెదేపా నాయకుడిపై ఫిర్యాదు

కంచికచర్ల, న్యూస్‌టుడే: తెదేపా నాయకుడు తమ నేతలను సామాజిక మాధ్యమ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, అతనిపై చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. కీసర గ్రామానికి చెందిన కలతోటి అజయ్ మీడియా వేదికగా తమ నాయకులు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావును బెదిరించారని పేర్కొన్నారు. ఎంపీపీ మాలక్ బషీర్, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఉప సర్పంచి వేమా సురేష్‌బాబు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు స్థానిక కాకతీయ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని కోచ్ ఆకుల గోపీచంద్ బుధవారం తెలిపారు. విద్యార్థులు గ్రూపు-2 నుంచి ఎస్.కీర్తన్, వై.లిఖిత్, గ్రూపు-3 నుంచి కె.వినయ్ ఇటీవల విజయవాడలో నిర్వహించిన పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. వారంతా 50, 100, 400 మీటర్ల ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్ విభాగాల్లో సత్తా చాటారని చెప్పారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్లు కాపా కార్తికేయ, స్ఫూర్తి, సుష్మ, ప్రిన్సిపల్ సత్యమూర్తి, మేనేజరు కోటేశ్వరరావు అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల డైరెక్టరు కార్తికేయ, కోచ్ గోపీచంద్

మహిళల రక్షణకే ఈగల్ బృందం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళల రక్షణ కోసం ఈగల్ బృందం పని చేస్తుందని ఎస్సై అభిమన్యునాయక్ తెలిపారు. బుధవారం నందిగామ చైతన్య ఏసీ క్యాంపస్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఎస్‌వోఎస్ యాప్ ద్వారా 112కు సమాచారం ఇస్తే శక్తి బృంద సభ్యులు కాపాడతారని చెప్పారు. బహిరంగ ప్రదేశాలు, రహదారులపై మహిళల రక్షణ కోసం ఈగల్ బృందం పోలీసులు పనిచేస్తారని అన్నారు. నకిలీ ఐడీల ద్వారా జరిగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో మోసాల గురించి వివరించారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా, మత్తు పదార్థాలను వాడినా శిక్ష వేస్తారని హెచ్చరించారు. కళాశాల డైరెక్టర్ అమరనేని కార్తిక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై అభిమన్యునాయక్

ఏడాది పాలనపై ప్రజల సంతృప్తి

నందిగామ గ్రామీణం: కూటమి ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి తెలిపారు. బుధవారం మండలంలోని రాఘవాపురంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని తెలిపారు. తోట నాగమల్లేశ్వరరావు, చెన్నుపాటి సాంబశివరావు, ఉన్నం అప్పారావు, గర్మిడి సురేష్, సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్, కోట రామయ్య, తిరుమల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడు, న్యూస్‌టుడే: చందర్లపాడులో తెదేపా నాయకులు 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిపై కరపత్రాలు అందజేశారు.

తిరుపతమ్మకు ఆషాఢ సారె సమర్పణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలోని హుజూర్‌నగర్ శ్రీదుర్గా శివసాయి సేవా సమితి భక్త బృందం బుధవారం పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించింది. భక్తుల నుంచి సారె అందుకున్న ఆలయ ప్రధాన అర్చకుడు గోపిబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి సమర్పించారు. కార్యక్రమంలో సేవా సమితి రాష్ట్ర ప్రతినిధి ఉమామహేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

శాస్త్రోక్తంగా మండల పూజలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ధనశైల సీతారామాంజనేయస్వామి ఆలయం (పెద్దరామాలయం)లో పునఃప్రతిష్ఠలు జరిగి 40 రోజులు పూర్తైన సందర్భంగా నిర్వహించిన మండల పూజలు బుధవారం శాస్త్రోక్తంగా జరిగాయి. అంతరాలయంలో 108 కలశాలతో పండితులు ప్రత్యేక పూజాక్రతువులు నిర్వహించారు. మూలవిరాట్ సహా ఆలయంలోని ఆంజనేయస్వామి, ఆండాళ్ మాతా, వేణుగోపాలస్వామి, ఆళ్వారుస్వాములకు పంచామృతాలు, పండ్ల రసాలతో విశేషాభిషేకాలు, ప్రత్యేకాలంకరణలతో పూజలు నిర్వహించారు. పెదసంఖ్యలో పాల్గొన్న భక్తులు సామూహిక పారాయణాలు, భక్తిగీతాలాపనలతో సందడి చేశారు.

ప్రకటన

నా క్లయింట్ ఎన్టీఆర్ (కృష్ణా) జిల్లా, జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామ కాపురస్థుడు గూటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు గూటి వీరన్ కుమార్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..

నా క్లయింట్ ది. 11-12-2012న విక్రయ దస్తావేజు నెం. 5067/2012 దాఖలా ఈ క్రింది షెడ్యూల్ స్థలమును దూలం రామారావు గారి వద్ద కొనుగోలు చేసి స్వాధీనం పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు దస్తావేజునకు లింకు విక్రయ దస్తావేజులు అయిన 1369/2009, 2010/1992 వారి వద్ద జగ్గయ్యపేటలో జిరాక్స్ సెంటర్‌కు పోవుచుండగా పోయినవి అని తెలియపరిచియున్నారు. సదరు నా క్లయింట్ కొనుగోలు ఎవరికైనను అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో ఈ క్రింద తెలిపిన అడ్రస్ వారికి 7 రోజులలో వ్రాతపూర్వకముగా తెలియపరచగలరు. లేనిచో నా క్లయింట్‌ను బైండ్ చేయజాలవు అలాగే సదరు లింకు విక్రయ దస్తావేజులు అయిన 1369/2009, 2010/1992 దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు అందచేయగలరు. షెడ్యూలు: జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పంచాయతీ లిమిట్స్‌లో ఉండబడిన తొర్రగుంటపాలెం గ్రామ ఆర్.యస్. నెం. 31 యం. 12-85 సెంట్లు మిణుములే ప్లాన్ దాఖలా ప్లాట్ నెం. 7రు దాఖలు యం. 0.03 సెంట్లు లేక 145.2 చ.గ. ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: లిం. 60లు, లిం. 33లు వెడల్పు గల రోడ్డు, దక్షిణం: లిం. 50లు, ప్లాట్ నెం. 9, పడమర: లిం. 60లు, చేడే శేషగిరిరావు గారి భూమి; ఉత్తరం: లిం. 50లు, షేక్ గౌసియా బేగం ప్లాట్ నెం. 5.

రాయపూడి శ్రీనివాసరావు
న్యాయవాది - నోటరి, జగ్గయ్యపేట. ఫోన్: 98484 12620

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ వించిపేట నైజాంగేటు ప్రాంతాల్లో గత రెండు రోజులుగా రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలుపగా వారు స్పందించి పైపులైన్లకు మరమ్మతులు నిర్వహించారు. ★ మల్లికార్జునపేట వార్డు సచివాలయం పక్కన కాలువలో పూడిక పేరుకుపోయిందని స్థానికులు పారిశుద్ధ్య అధికారులకు ఫిర్యాదు చేయగా.. వారు స్పందించి కార్మికులతో పూడిక తీయించారు. ★ కేఎల్‌రావునగర్ మూడో లైన్‌లో కాలువలో పూడిక తీయక దుర్వాసన వస్తోందని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు కార్మికులను పంపి పూడిక తీయించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? కబేళా నుంచి పాల ఫ్యాక్టరీకి వచ్చే సీవీఆర్ వంతెనపై గుంతలు దర్శనమిస్తున్నాయి. **- రవికుమార్, స్థానికుడు** ✔ పరిశీలించి వాటిని పూడ్చివేస్తాం. **-సురేఖ, సర్కిల్-I ఈఈ** ? కేఎల్‌రావు బస్టాప్ వద్ద చెత్త పేరుకుపోయింది. **-హారిక, స్థానికురాలు.** ✔ పరిశీలించి చెత్తను తరలిస్తాం. **- ఆనంద్‌కృపాల్, స్థానిక శానిటరీ అధికారి.** ? చిట్టినగర్ ఎర్రకట్ట పైంతెన మార్గంలో పేరల్స్ అపార్టుమెంట్ వద్ద పూడిక తీయక దుర్గంధం వస్తోంది. **- సాయికుమార్, స్థానికుడు.** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. **- రంగారావు, స్థానిక శానిటరీ అధికారి** ? కొత్తపేట కొండ ప్రాంతంలో రంగుమారిన నీరు సరఫరా అవుతోంది. **- అవినాష్, స్థానికుడు.** ✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ** ? లంబాడీపేట బస్టాప్ వద్ద పూడిక పేరుకుపోయి మురుగు రోడ్డుపై పొంగిపొర్లుతోంది. **- రాము, స్థానికుడు.** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. **- ఆనంద్‌కృపాల్, స్థానిక శానిటరీ అధికారి**
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

సృజనాత్మకతకు ప్రదర్శనలు దోహదం

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాలలో సీఎస్ఈ(ఏఐ అండ్ ఎంఎల్), సీఎస్ఈ (డేటా సైన్స్) విభాగాల ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్స్ ఎక్స్‌పో బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ రంగాల్లో వస్తున్న ఆవిష్కరణలపై పట్టు సాధించినపుడే విజయం వరిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, అధ్యాపకులు అక్బర్, నవ్యశ్రీ, తులసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శునకాల స్వైరవిహారం

గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

కేఎల్‌రావు పార్కులో శునకాలు సంచారం ఎక్కువయ్యింది. పార్కు రోడ్డులో ప్రవేశ ద్వారం వద్ద గుంపులుగా చేరి వచ్చే వారిపై దాడి చేస్తున్నాయి. సరదాగా ఇక్కడకు వచ్చి ఆడుకుందామనుకున్న చిన్నారులు వీటిని చూసి భయపడుతున్నారు. యోగా సాధకుల మ్యాట్లను కొరికేస్తున్నాయి. ద్విచక్ర వాహనచోదకుల మీదకు దూసుకు వస్తున్నాయి. దీంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా లంబాడీపేట అడ్డరోడ్డు, కేఎల్‌రావుపార్కు, ఫైర్‌స్టేషన్ పక్కవీధి, కుండలమార్కెట్‌వీధి, సిండికేటు బ్యాంకు కాలనీ, దీన్‌దయాళ్‌నగర్ తదితర ప్రాంతాల్లో శునకాల బెడద ఎక్కువగా ఉంది. నగరపాలక సంస్థ అధికారులు వాటి నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సోమశేఖర్ వద్ద ప్రస్తావించగా.. కేఎల్‌రావుపార్కు, లంబాడీపేట తదితర ప్రాంతాలను పరిశీలించి కుక్కల నుంచి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

దస్త్రాలు పరిశీలిస్తున్న డా.ఎం.సుహాసిని

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో నిబంధనలు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం.సుహాసిని సిబ్బందిని హెచ్చరించారు. నగరంలోని కొత్తపేట, వించిపేట, భవానీపురం, కండ్రిక, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో యూపీహెచ్‌సీలను ఆమె పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రగతి లక్ష్యాలను చేరుకోవాలని దిశానిర్దేశం చేశారు. వైద్యాధికారులు డా.నిహారిక, సూపర్‌వైజర్ పద్మజ, ఆశా, ఏఎన్ఎమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీల్లో ప్రసవాలు చేస్తున్నామని, అనేకచోట్ల సిజేరియన్ల కంటే వైద్యాధికారులు సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి(డీసీహెచ్ఎస్) డా.మాధవి సూచించారు. పాతబస్తీ కొత్తపేటలోని జిల్లా కార్యాలయంలో నందిగామ, జగ్గయ్యపేట, విస్సన్నపేట, తిరువూరు, మైలవరం, పాతబస్తీ సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో తీసుకోవాల్సిన చర్యలను ఆమె వివరించారు. సాధారణ ప్రసవాల సంఖ్యపై ప్రతి నెల ఆడిట్ ఉంటుందని, అందరూ తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

పూడిక తీస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వరరావు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు మల్లికార్జున పేట, బ్రాహ్మణవీధి ప్రాంతాల్లో బుధవారం ఉదయం కాలువల్లో పూడిక తీశారు. పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె కారణంగా ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని, పూడిక పేరుకుపోకుండా ఈ పని చేసినట్టు వివరించారు.

తితిదేకు రూ.44.81లక్షల విరాళం

చెక్కును ఇస్తున్న ప్రమోద్‌కుమార్‌రెడ్డి

భవానీపురం, ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.44,81,059 విరాళంగా అందించినట్లుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి తెలిపారు. భక్తుల భద్రత కోసం అలిపిరి చెక్‌పోస్టు వద్ద లగేజ్ స్కానర్ ఏర్పాటుకు ఆ మొత్తాన్ని బుధవారం అందించినట్లుగా వెల్లడించారు. తితిదే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకయ్య చౌదరి కార్యాలయంలో చెక్కు అందించినట్లుగా పేర్కొన్నారు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతను మరింత మెరుగు పరిచేందుకు, బ్యాంకు తరఫున తమవంతు సాయంగా డబ్బులు ఇచ్చినట్లుగా వెల్లడించారు.

పెయ్యదూడల ఉత్పత్తితో ఆర్థికాభివృద్ధి

సెమెన్ కంటైనర్లను వెటర్నరీ వైద్యులకు అందిస్తున్న చలసాని ఆంజనేయులు, ఈశ్వరబాబు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పశు సంక్షేమంలో భాగంగా నగర, గ్రామాల్లో పాల ఉత్పత్తిని పెంచేందుకు పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని ప్రారంభించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. విజయ డెయిరీ కార్యాలయంలో పెయ్య దూడల ఉత్పత్తి పథకం ప్రారంభంలో భాగంగా సెమెన్ కంటైనర్లను వెటర్నరీ వైద్యులకు అందజేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ పెయ్య దూడల ఉత్పత్తి వల్ల పాలిచ్చే పశువుల సంఖ్య పెరిగి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. యువత, నిరుద్యోగులు పాడి పరిశ్రమ ఏర్పాటు చేసి ఆర్థికవృద్ధి సాధించేందుకు ఈ పథకం ఉపకరిస్తుందన్నారు. ఎన్‌డీడీబీ సహకారంతో సెక్స్ సోర్టెడ్ సెమన్‌ను గతంలో రైతుకు డోస్ రూ.250లకు అందించినట్లు తెలిపారు. ఇప్పుడు రూ.150లకే అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. రెజివెట్ కేర్ యాప్‌ను ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని పాడి రైతులకు కావాల్సిన సమాచారం, ఇతర సలహాలతో పాటుగా గేదె చూడికట్టిందా, కడితే దూడ పుట్టే వరకు రికార్డు ఈ యాప్‌లో ఉంటాయన్నారు. 58 మంది ఇన్ సెమినేటర్ల ద్వారా పాల కేంద్రాల్లో సెమెన్ అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఒక్కో గేదెకు రూ.300 నుంచి 400ల వరకు తమ సంస్థ ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. 10 ఎమర్జెన్సీ వాహనాలను అందుబాటులో ఉంచి 24 గంటలు పశు వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఎం.డి. ఈశ్వరబాబు, జిల్లా పశువుల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస్, గన్నవరం వెటర్నరీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వెంకట శేషయ్య, వెటర్నరీ వైద్యులు, పాల్గొన్నారు.

విధులు అడ్డగింత.. పోలీసులకు ఫిర్యాదు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో కార్మికుల సమ్మె వివాదాస్పదంగా మారుతోంది. సమ్మె వల్ల పారిశుద్ధ్య పనులకు విఘాతం కలగకుండా ప్రత్యామ్నాయంగా డివిజన్‌కు 10 మంది చొప్పున ఒప్పంద కార్మికులను తాత్కాలిక పద్ధతిన విధుల్లోకి తీసుకున్నారు. వారితో పాటు, సమ్మెకు దూరంగా ఉన్న కార్మికులతో పని చేయిస్తున్నారు. వారు విధులు నిర్వహించకుండా ఓ కార్మిక సంఘం అడ్డుకుంటోంది. కార్మికుల చేతిలోని చీపుళ్లు, పరికరాలు లాక్కుంటున్నారు. చీపుళ్లు విరగ్గొట్టడం, ఎత్తిన చెత్తను తిరిగి రోడ్లమీద వేయడం, పుష్ కార్ట్స్, ట్రైసైకిళ్లను బోర్లించడం, ఇళ్లకు వెళ్లి దూషించడం, దౌర్జన్యం చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారు. వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద విధులు నిర్వహిస్తున్న కార్మికులపై కొందరు కార్మికులు దౌర్జన్యం చేయగా, స్థానిక పోలీసు స్టేషన్లో ప్రజారోగ్యవిభాగం అధికారులు బుధవారం ఫిర్యాదు చేశారు. ★ నీటి సరఫరా, వీధి దీపాల విభాగాల్లోని అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.15 వేలు, భూగర్భ డ్రైనేజీ విభాగం వారికి రూ.18,500, పార్కుల్లోని కార్మికులకు 15 వేలు, పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ అలవెన్సు రూ.6 వేలు కలిపి రూ.21 వేలు వేతనం కింద చెల్లిస్తున్నారు. అందరికీ వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయా సంఘాలు సమ్మెకు దిగాయి. వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించడంతో కొందరు సమ్మె విరమించారు. ఓ సంఘం మాత్రం కొనసాగిస్తోంది. సమ్మెకు దూరంగా ఉన్న ఇతర సంఘాల కార్మికులను సమ్మెలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. విధుల్లో ఆటంకాలు కలిగించేవారిపై కేసులు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు.

రాష్ట్రంలో దృగ్గణితం క్యాలెండర్ అమలు చేయాలి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెలవులు, పండగ దినాల క్యాలెండర్‌ను దృగ్గణితం ప్రకారం అమలు చేయాలని భారతీయ తెలుగు పంచాంగకర్తల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మ కోరారు. బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దృగ్గణితం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాలెండర్‌ను భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఏపీలోనూ దృగ్గణితం ప్రకారం గణనం చేసిన తేదీలతో కూడిన క్యాలెండర్‌ను తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కమిటీ సభ్యులు పి.చంద్రశేఖర్, పట్టాభిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ భక్తుల కోసం కార్పెట్లు ఏర్పాటు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: గత మూడు రోజులుగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఇంద్రకీలాద్రిపై భక్తుల పాదాలు కాలకుండా బుధవారం కార్పెట్లు ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు పాదరక్షలు లేకుండా వస్తుండడంతో కాళ్లు కాలిపోతున్న విషయం దేవస్థానం ఈవో శీనానాయక్ దృష్టికి వచ్చింది. ఇంజినీరింగ్ అధికారులను తక్షణం రాజగోపుర ప్రాంగణం, కనకదుర్గానగర్ మహామండప మార్గంలో వీటిని ఏర్పాటు చేశారు. వాటరు పైపులతో వాటిపైన నీటిని కొట్టించడంతో భక్తులకు వేసవి తీవ్రత నుంచి ఉపశమనం లభించింది.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాల కృషి

కార్మికులకు హెల్త్ కార్డులు అందిస్తున్న సహాయ వైద్య అధికారి అన్నపూర్ణ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని నగరపాలక సంస్థ సహాయ వైద్య అధికారి అన్నపూర్ణ అన్నారు. నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం) కార్యక్రమాన్ని కొత్త రాజరాజేశ్వరిపేటలో బుధవారం నిర్వహించారు. కార్మికుల ఆరోగ్యం, ప్రజారోగ్యం తదితర అంశాలపై అవగాహన ప్రదర్శన చేశారు. కార్మికులకు ఆయుష్మాన్ కార్డులు అందించారు. అన్నపూర్ణ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు గ్లౌజులు, మాస్కులు, పీపీఈ కిట్లు అందిస్తున్నామని అన్నారు. ఆయుష్మాన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. శానిటరీ సూపర్‌వైజర్ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసవీ ఫౌండేషన్ ఛైర్మన్ నరసింహారావు, నాయకులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు

మెమోరియల్ ట్రస్టుకు స్థలం కేటాయింపు అభినందనీయం

విద్యాధరపురం: అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించడం అభినందనీయమని వాసవీ ఫౌండేషన్ ఛైర్మన్ వి.వి.కె. నరసింహారావు అన్నారు. పాతబస్తీలోని లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహం అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబు 6.8 ఎకరాల స్థలం ట్రస్టుకు కేటాయించారన్నారు. అమరజీవి పేరుతో స్మృతి వనం అభివృద్ధి చేయడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సంఘాల నాయకులు నూకల నాగేశ్వరరావు, ఎ.నిర్మల, జాలాది వెంకటేశ్వరరావు, బి.వి. సత్యనారాయణ, బీసీ నాయకులు పిళ్లా శ్రీనివాసరావు, రాంపిళ్ల శ్రీనివాసరావు, మరుపిళ్ల తిరుమలేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో భరోసా

మంజూరు పత్రాలు ఇస్తున్న రవిచంద్రరెడ్డి, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వీలుగా ప్రభుత్వం అందించే ఎల్ఓసీ పత్రాలను భాజపా అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్, రాష్ట్ర నాయకులు రవిచంద్రరెడ్డిలు బుధవారం అందజేశారు. గొంతు ట్యూమర్‌తో బాధపడుతున్న సాయిరాం సెంటర్‌లో నివాసం ఉండే బి.కోమలకు రూ.3.20లక్షలు, విద్యాధరపురానికి చెందిన ప్రసాద్‌కు రూ.3.39 లక్షలకు మంజూరు పత్రాలు అందించారు. భవానీపురంలోని పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి కార్యాలయంలో నాయకులు వీటిని అందజేశారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని తెదేపా మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు అన్నారు. కామకోటినగర్‌లో తెదేపా నాయకులు కె.శివశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. తెదేపా నాయకులు వేమూరి రమేష్ చౌదరి, బడుగు గణేష్, రామిశెట్టి విజయ్ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై ప్రత్యేక డ్రైవ్

ప్రసంగిస్తున్న జడ్జి సత్యానంద్. వేదికపై జడ్జి సునీల్‌కుమార్, హజరత్తయ్య గుప్తా, బాషా, రంగారావు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, సుప్రీం కోర్టు మీడియేషన్ కన్సలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాల మేరకు జులై 1 నుంచి 90 రోజుల పాటు మధ్యవర్తిత్వంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రెండో అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్ తెలిపారు. బుధవారం బీబీఏ హాల్లో న్యాయవాదులకు నిబంధనలు వివరించేందుకు సభ నిర్వహించారు. సత్యానంద్ మధ్యవర్తిత్వం విశిష్టత తెలియజేశారు. 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. కోర్టు తీర్పునకు, మధ్యవర్తిత్వ తీర్పునకు మధ్య తేడా ఉంటుందన్నారు. కోర్టు తీర్పులో ఒక వైపు గెలుపు, మరో వైపు ఓటమి ఉంటుందని.. అదే మధ్యవర్తిత్వంలో ఇద్దరికీ విజయం ఉంటుందన్నారు. మంచి ఉద్దేశంతో నేషనల్ సర్వీస్ అథారిటీ సూచించిన ఈ విధానాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీడియేటర్ వేముల హజరత్తయ్య గుప్తా, వి.రాజారత్నం, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ప్రదర్శన.. ఇదే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు ద్విచక్రవాహన ప్రదర్శన నిర్వహించారు. 13వ అదనపు జిల్లా జడ్జి డి.శేషయ్య, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి.రాధారాణి, 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.ఎల్.శ్రీనివాసరావు, బీబీఏ ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు. న్యాయస్థానాల ప్రాంగణం నుంచి బయలుదేరి.. సీపీ కార్యాలయం, స్వరాజ్యమైదానం, ఎంజీ రోడ్డు మీదుగా తిరిగి న్యాయస్థానాల వద్దకు చేరుకున్నారు. మధ్యవర్తిత్వం ప్రాధాన్యత వివరిస్తూ న్యాయవాదులు నినాదాలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

భవానీపురం: రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడినట్లుగా భవానీపురం స్టేషన్ పోలీసులు తెలిపారు. సీహెచ్ వెంకటేష్(23) నందిగామ బీసీ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. లారీ మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరోగ్యం బాగా లేకపోవడంతో విజయవాడలోని ఆసుపత్రికి మంగళవారం ఉదయం వచ్చాడు. తిరిగి రాత్రి ఇంటికి వెళ్తుండగా భవానీపురం స్వాతి థియేటర్ వద్ద వేగంగా వస్తున్న లారీ అతడిని ఢీకొట్టింది. దీంతో గాయపడిన వెంకటేష్‌ను విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మదర్సా నుంచి పారిపోయి విజయవాడ చేరిక

కృష్ణలంక: హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చిన పిల్లలను బాలల సంరక్షణ కేంద్రానికి తరలించిన ఘటన మంగళవారం పీఎన్‌బీఎస్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... బిహార్‌కు చెందిన పదేళ్ల లోపు వయసున్న ఐదుగురు పిల్లలను వారి తల్లిదండ్రులు ఇటీవల హైదరాబాద్ పరిసరాల్లోని మదర్సాలో చేర్చారు. వారు అక్కడి నుంచి తప్పించుకొని సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో బస్సెక్కి మంగళవారం ఉదయం విజయవాడ పీఎన్‌బీఎస్‌కు చేరుకున్నారు. పిల్లలను గుర్తించిన ఎస్కేసీవీ ట్రస్ట్ అవుట్‌రీచ్ వర్కర్ గీతావాణి కృష్ణలంక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల సూచన మేరకు వారిని సంరక్షణ నిమిత్తం హనుమాన్‌పేటలోని ఎస్కేసీవీ బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి అప్పగిస్తామని వివరించారు.

మహారాజశ్రీ 6వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
E.A.No. 58/2025 & E.A.No. 59/2025
E.P. No. 1/2025 in O.S.No. 1914/2014
Between
Thikkisetty Jhansi Rani
...Petitioner/Claimant
AND
Sambangi Bhavath Kumar & Another
...Respondents
Nandipati Sudhakar Reddy, S/o. Srinivasa Reddy D.No.3-1-229/21B, Midhila Nagar, Vijayawada.
... 2nd Respondent
మీరు పై పిటిషన్స్‌లలో 2వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. పై క్లెయిమ్ & స్టే పిటిషన్ మీ హాజరు కొరకై ది.30.07.2025 వాయిదా అయి ఉన్నది. మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరు కావలెను. లేని ఎడల పై పిటిషన్లు మీ పరోక్షమున తీర్మానము చేయబడును.
(వాయిదా తేదీ: 30.07.2025
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పోపూరి లక్ష్మీకాంత్, ఐ. విజయ దుర్గా
న్యాయవాదులు
విజయవాడ - 520 012. సెల్ నెం. 92920 06073.
విజయవాడ, తేది: 16-07-2025

ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం

ర్యాలీలో రామకృష్ణ, కోటేశ్వరరావు, అక్కినేని వనజ, కార్యకర్తలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. సీపీఐ నగర 24వ మహాసభ బుధవారం సాయంత్రం లెనిన్‌కూడలిలో నిర్వహించారు. తొలుత తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నుంచి రెడ్ షర్ట్ వాలంటీర్లతో ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. లెనిన్‌కూడలి పేరు మార్చాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. నగరాభివృద్ధిలో సీపీఐ తనదైన ముద్ర వేసిందని వివరించారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులకు పేరుగాంచిన విజయవాడలో తమ్మిన పోతురాజు, ఉప్పలపాటి రామచంద్రరాజు, నగర తొలి మేయర్ టి.వెంకటేశ్వరరావు సారథ్యంలో అనేక పోరాటాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. నగరంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అక్కినేని వనజ, నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్'

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజలపై విద్యుత్తు భారాన్ని మోపి, వారి ద్వారా అదానీకి మేలు చేసేందుకే కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నాయని సీపీఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆరోపించారు. పాతబస్తీ గాంధీ కొండ సబ్‌స్టేషన్ ఆవరణలో బుధవారం ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీటర్ల బిగింపు ప్రక్రియను ఆపకపోతే పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీపీఎం నేతలు గాదె ఆదిలక్ష్మి, సూరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు, తదితరులు

కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలి

కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురంలో నారాయణ కళాశాల విద్యార్థి మృతికి యాజమాన్యం బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, వైకాపా విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భవానీపురం కళాశాల వద్ద బుధవారం నిరసన తెలిపారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి చనిపోతే కళాశాల యాజమాన్యం స్పందించలేదన్నారు. గణిత అధ్యాపకుడు విద్యార్థిని దూషించి, అవమానించడం కారణంగానే బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లారు. నిరసనలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చైతన్య, నాయకులు ఎ.రవిచంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఏసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఏసిపిసి-1)-05252, కె.కె. టవర్స్, మొదటి అంతస్థు, యం.జి. రోడ్డు, విజయవాడ-520 010, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము **ది.05-05-2025** నాటికి **రూ.1,57,41,076.00/- (అక్షరాల ఒకకోటి యాభైఏడులక్షల నలభైఒక్కవెయ్యి డెబ్బైఆరు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీతలు: శ్రీ శ్రీనివాసరావు సుంకర, తండ్రి: ఆంజనేయులు,** డోర్ నెం.76-14-243ఎ, 2వ లైను, శివాలయం వీధి, భవానిపురం, విజయవాడ-520 001, యన్‌టిఆర్ జిల్లా, **శ్రీమతి సుంకర కనక దుర్గ, భర్త: శ్రీనివాసరావు,** డోర్ నెం.76-14-243ఎ, 2వ లైను, శివాలయం వీధి, భవానిపురం, విజయవాడ-520 001, యన్‌టిఆర్ జిల్లా, **అకౌంట్ నెం.41315460637 హోమ్ లోన్** వీరిని కోరుతూ **ది:05-05-2025** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:11-07-2025** న సింబాలిక్ స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.05-05-2025** నాటికి **రూ.1,57,41,076.00/- (అక్షరాల ఒకకోటి యాభైఏడులక్షల నలభైఒక్కవెయ్యి డెబ్బైఆరు రూపాయలు మాత్రమే)** మరియు చెల్లించవలసిన తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరము
యన్‌టిఆర్ జిల్లా (ఇంతకు ముందు కృష్ణా జిల్లా) విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ యస్ఆర్ఓ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ, భవానిపురం, ఆర్‌యస్ నెం.66/1, డోర్ నెం.76-14-243, అసెస్‌మెంట్ నెం.80075 నకు హద్దులు: తూర్పు: మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు-32.0 అడుగులు, దక్షిణం: పెద్దుల లక్ష్మీ నరసమ్మ గారి ఆస్థి-80.0 అడుగులు, పడమర: యార్లగడ్డ నారాయణరావు గారి ఆస్థి-32.0 అడుగులు, ఉత్తరం: కరిముల్లా ఖాన్ గారి ఆస్థి-80.0 అడుగులు. ఈ హద్దుల మధ్య గల విస్తీర్ణం 285.0 చ॥గ॥లు లేక 238.29 చ॥మీ॥ల స్థలములోని గ్రౌండు, మొదటి మరియు రెండవ అంతస్థులు కలిగిన ఆర్‌సిసి నివాస భవనము శ్రీ సుంకర శ్రీనివాసరావు, తండ్రి: ఆంజనేయులు గారికి చెందిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.6015/2000, తేది:27-11-2000, విజయవాడ యస్ఆర్ఓ.

తేది : 11-07-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ భారతీయ స్టేట్ బ్యాంక్

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

గుంత పూడ్చివేత

స్పందనకు వందనం

సీతారాంపురం, న్యూస్‌టుడే : స్థానిక 25వ డివిజన్ కోటిలింగంవారి వీధిలోని సిమెంట్ రోడ్డు కుంగిపోయింది. ఏలూరు రోడ్డు నుంచి కోటిలింగాల వారి రోడ్డులోకి తిరిగిన కొద్ది దూరంలోనే గుంత ఏర్పడింది. ద్విచక్రవాహన చోదకులు అదుపు తప్పుతున్నారని ఈ నెల 4న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ ఏఈ దుర్గాభవాని గుంతను పూడ్చి వేయించారు.

? 25వ డివిజన్ అరండల్‌పేట మహబూబ్ సుభానీ కాలనీలోని సైడు కాల్వలో చెత్త పేరుకుపోయి మురుగు నిలిచిపోతోంది. దోమలు బాగా పెరిగిపోతున్నాయి. కాలువలు శుభ్రం చేయించగలరు. **- స్థానికులు**

✔ సిబ్బంది సమ్మెలో ఉన్నందున పనులు నిలిచిపోయాయి. తగిన చర్యలు తీసుకుంటాం. **- సీహెచ్ బాబూ శ్రీనివాస్, ఏఎంహెచ్‌వో, వీఎంసీ - సీతారాంపురం, న్యూస్‌టుడే**

అవకతవకలకు పాల్పడితే చర్యలు

గాంధీనగర్: రైతుబజార్లలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం సాంబమూర్తిరోడ్డులోని రైతుబజార్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్టేట్ అధికారి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తికి స్టాల్ కేటాయించగా అందులో మరొకరు ఉండడంపై ఆరా తీశారు. నాణ్యమైన కూరగాయలు నిర్ణీత ధరలకే అమ్మాలని.. తూకంలో తేడాలు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారుల సేవల్లో తేడాలు వస్తే ఈవోలపై చర్యలు తీసుకుంటామన్నారు. ధరల వివరాలు స్పష్టంగా కనబడేలా తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు అభినందన

పతకం సాధించిన చంద్రకళతో నిశాంత్‌కుమార్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కర్ణాటక నిర్వహించిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ చంద్రకళకు అభినందనలు వెల్లువెత్తాయి. ఆమెను ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ వర్మ బుధవారం ప్రశంసించారు.

మీరైతే తాగుతారా..?

పచ్చనీరు సరఫరాపై ప్రజల ఆందోళన

అరండల్‌పేట (సీతారాంపురం), న్యూస్‌టుడే

ప్రాంతం	కుటుంబాలు
మున్నావారి వీధి	75
దాసువారి వీధి	150
రామమందిరం వీధి	150
చింతావారి వీది	150
కొమ్మువారి వీది	75

రంగు మారిన మంచినీళ్లు

నగరపాలక సంస్థ ద్వారా సరఫరా అవుతున్న మంచినీళ్లు తాగలేని పరిస్థితిలో ఉన్నాయి. రంగు మారి, వాసనతో వస్తున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు శుద్ధి కేంద్రాలను ఆశ్రయించి.. డబ్బులు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. కార్పొరేషన్‌కు నీటి పన్ను కడుతున్నా.. మాకు ఇదేం దుస్థితి అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబ్బాలో నీళ్లు వాడడం ద్వారా వాటిలో మినరల్స్ ఉండవని వైద్యులు చెబుతున్నప్పటికీ.. వాటినే వాడక తప్పడం లేదు. నగరం నడిబొడ్డున అరండల్‌పేటలోని మున్నావారి వీధి, దాసువారి వీధి, రామమందిరం వీధి, చింతావారి వీధి, కొమ్ము వారి వీధుల్లో ప్రజలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. 23వ డివిజన్, సూర్యారావుపేట రెహమాన్ పార్కు ఆవరణలో ట్యాంకు ఉంది. గతంలో అక్కడి నుంచి ప్రజలకు సరఫరా చేసేవారు. గత రెండేళ్ల నుంచి పున్నమి ఘాట్ వద్ద కృష్ణా నదిలోని హెడ్ వాటర్ వర్క్స్ నుంచి నేరుగా ఇక్కడికి సరఫరా చేస్తున్నారు. ఎక్కడ.. ఏం జరుగుతుందో తెలియదు కానీ.. పచ్చ రంగులో నీరు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకుని, మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని వారు కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం లేదు

సమస్యపై కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. గత నాలుగేళ్ల నుంచి మంచినీటితో ఇబ్బంది పడుతున్నాం. రంగుమారి వస్తున్నాయి. అప్పుడప్పుడు వాసన వస్తోంది. తాగాలంటే భయమేస్తోంది. **- ఆచంట శ్రీలక్ష్మి, మున్నావారి వీధి**

డబ్బా నీళ్లే గతి

మున్సిపల్ నీరు రంగుమారి వస్తున్నాయి. కార్పొరేషన్‌కు మంచినీటి పన్నులు కట్టినా.. అదనంగా డబ్బు పెట్టి డబ్బా నీళ్లు కొనుక్కొని తాగుతున్నాం. రోజుకు రూ.20 నీటికే అవుతున్నాయి. ఇది మాకు ఆర్థికభారంగా ఉంది. **- వై.లక్ష్మి, మున్నావారి వీధి**

అధికారుల తీరు ఇంతేనా..:

ప్రభుత్వం మారినా అధికారుల తీరు మాత్రం మారలేదు. ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. వాళ్లైతే ఈ నీరు తాగుతారా? పేదలను పట్టించుకోవడం లేదు. ఎదురు చూసి చూసి.. చివరికి ఫిర్యాదులు చేయడం మానేశాం. ప్రైవేటు శుద్ధి కేంద్రాల నుంచి కొనుగోలు చేసి వాడుకుంటున్నాం. **- పి.వీరభద్రరావు, మున్నావారి వీధి**

ఆ సమయంలోనే పట్టుకోవాలి

సరఫరా సమయంలోనే నీటిని పట్టుకోవాలి. ఉదయం 6 నుంచి 7 గంటలు, సాయంత్రం 6 నుంచి 7 గంటల సమయంలో హెడ్ వాటర్ వర్క్స్ నుంచి సరఫరా అవుతుంది. గవర్నరుపేట రెహమాన్ పార్కులోని వాటర్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ట్యాంకుకు నీళ్లు ఎక్కించకుండా.. నేరుగా మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తున్నాం. ఇతర సమయాల్లో పట్టుకోవడం వల్ల పైపుల్లో నిల్వ ఉన్న నీరు సరఫరా అవుతుంది. వీటి వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయి. **- దుర్గా భవాని, ఏఈ, వీఎంసీ**

మధ్యవర్తిత్వంపై ప్రత్యేక డ్రైవ్

ప్రసంగిస్తున్న జడ్జి సత్యానంద్. వేదికపై జడ్జి సునీల్‌కుమార్, హజరత్తయ్య గుప్తా, బాషా, రంగారావు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, సుప్రీం కోర్టు మీడియేషన్ కన్సల్టేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాల మేరకు జులై 1 నుంచి 90 రోజుల పాటు మధ్యవర్తిత్వంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రెండో అదనపు జిల్లా జడ్జి ఎ.సత్యానంద్ తెలిపారు. బుధవారం బీబీఏ హాల్లో న్యాయవాదులకు నిబంధనలు వివరించేందుకు సభ నిర్వహించారు. సత్యానంద్ మధ్యవర్తిత్వం విశిష్టత తెలియజేశారు. 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. కోర్టు తీర్పునకు, మధ్యవర్తిత్వ తీర్పునకు మధ్య తేడా ఉంటుందన్నారు. కోర్టు తీర్పులో ఒక వైపు గెలుపు, మరో వైపు ఓటమి ఉంటుందని.. అదే మధ్యవర్తిత్వంలో ఇద్దరికీ విజయం ఉంటుందన్నారు. మంచి ఉద్దేశంతో నేషనల్ సర్వీస్ అథారిటీ సూచించిన ఈ విధానాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీడియేటర్ వేమల హజరత్తయ్య గుప్తా, వి.రాజారత్నం, పి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ప్రదర్శన.. ఇదే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు ద్విచక్రవాహన ప్రదర్శన నిర్వహించారు. 13వ అదనపు జిల్లా జడ్జి డి.శేషయ్య, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి.రాధారాణి, 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.ఎల్.శ్రీనివాసరావు, బీబీఏ ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు. న్యాయస్థానాల ప్రాంగణం నుంచి బయలుదేరి సీపీ కార్యాలయం, స్వరాజ్యమైదానం, ఎంజీ రోడ్డు మీదుగా తిరిగి న్యాయస్థానాల వద్దకు చేరుకున్నారు. మధ్యవర్తిత్వం ప్రాధాన్యత వివరిస్తూ న్యాయవాదులు నినాదాలు చేశారు.

భాజపా బలోపేతానికి కృషి చేయండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భాజపా బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. బుధవారం గాంధీనగర్ జింఖానా మైదానం వద్ద జరిగిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ నేతృత్వంలో రాజధాని అమరావతి పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పార్టీ నగర అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఆర్ఎస్ఎస్, భాజపా నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ

సారె తీసుకెళ్తున్న మహిళలు

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్‌లో స్వయంభువుగా వెలసిన బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నుంచి ధర్మకర్తల కుటుంబ సభ్యులు బోయిన గోపాలకృష్ణమూర్తి, శ్యామల దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. పెద్ద ఎత్తున మహిళలు పసుపు, కుంకుమ, పండ్లు, గాజులు, మిఠాయిలతో దేవస్థానంలో రాజరాజేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధురానగర్ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఇంద్రకీలాద్రికి బయలుదేరి వెళ్లారు. భక్తి శ్రద్ధలతో కనకదుర్గమ్మకు సారె సమర్పించారు.

పెద్దాయనా.. టిఫిన్ బాగుందా!

ఓ వృద్ధుడితో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

పెద్దాయనా.. టిఫిన్ ఎలా ఉంది? నాణ్యత బాగుందా.. అంటూ అల్పాహారం కోసం వచ్చిన వారితో కలెక్టర్ లక్ష్మీశ ముచ్చటించారు. బుధవారం ఆయన నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడారు. సమయానికి తెరుస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలు వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని నిర్వాహకులకు సూచించారు. మధ్యమధ్యలో అపరిశుభ్రత కనిపించకూడదని సిబ్బందికి చెప్పారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా ఉండదని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగస్వాములవుతూ.. అభిప్రాయం నుంచి తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్ నిరంతరం విశ్లేషిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్ నిర్వహణలో లోపాలు లేకుండా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. **- న్యూస్‌టుడే, గాంధీనగర్**

ప్రగతి సూచికల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల లక్ష్యాలను చేరుకోవడంలో కీలకమైన ప్రగతి సూచికలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని కలెక్టర్ జి.లక్ష్మీశ, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర విజన్-కీలక ప్రగతి సూచికల(కేపీఐ)పై నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ) పెంపు లక్ష్యంగా దార్శనిక ప్రణాళికల లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు. 30 శాఖలకు సంబంధించి 523 కీలక ప్రగతి సూచికలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల శాఖ 20, ఉద్యాన 5, పౌరసరఫరాల శాఖకు మూడు సూచికలు ఉన్నట్టు వివరించారు. ఎం.ఎస్.ఎం.ఇ.ల్లో నూతన పెట్టుబడులు, ఎగుమతుల విలువ పెంపు, పరిశ్రమల్లో ఉపాధి సృష్టి, మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు తదితరాలపై పరిశ్రమల శాఖ దృష్టి సారించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రత చట్టం పటిష్ఠ అమలు, ఎల్పీజీ, పీఎంజీ కనెక్షన్లకు సంబంధించిన సూచికలు పౌరసరఫరాల శాఖ పరిధిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యాన పంటల ఉత్పాదకత పెంచడంపై ఆ శాఖ అధికారులు దృష్టిసారించాలన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజీ కుమార్, డీఎస్ఓ ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

తితిదేకు రూ.44.81లక్షల విరాళం

చెక్కును ఇస్తున్న ప్రమోద్‌కుమార్‌రెడ్డి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.44,81,059 విరాళంగా అందించినట్టుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి తెలిపారు. భక్తుల భద్రత కోసం అలిపిరి చెక్‌పోస్టు వద్ద లగేజ్ స్కానర్ ఏర్పాటుకు ఆ మొత్తాన్ని అందించినట్లు బుధవారం వెల్లడించారు. తితిదే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకయ్య చౌదరి కార్యాలయంలో చెక్కు అందించినట్లుగా పేర్కొన్నారు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతను మరింత మెరుగు పరిచేందుకు, బ్యాంకు తరపున తమ వంతు సాయంగా డబ్బులు ఇచ్చినట్లుగా వెల్లడించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతులు నేపథ్యంలో గవర్నర్‌పేట విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాలకు గురువారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకు అచ్చమాంబ వీధి, నంబూరు వారి వీధి, అనపర్తి వారి వీధి, అయ్యన్ననాయుడు వీధి తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదని ఈఈ పేర్కొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

సీఐ అహ్మద్ అలీకి చెక్కు ఇస్తున్న కృష్ణ, శ్రీనివాసరావు, సురేంద్ర

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాలు బిగించేందుకు విజయవాడ హాస్టల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. సురక్ష 360 కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ కమిషనరేట్‌లో సీసీ కెమెరాలు బిగిస్తున్నారు. దీనికి తమ వంతు సాయంగా రూ.లక్ష విరాళాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు పులిబండ్ల కృష్ణ, కార్యదర్శి మన్నం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు బండి సురేంద్ర తదితరులు సూర్యారావుపేట సీఐ అహ్మద్ అలీకి అందించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సాయం చేస్తున్నామని సంఘ సభ్యులు వెల్లడించారు.

ఇళ్ల పక్కన వ్యర్థాలు

స్థానిక 25వ డివిజన్, మున్నావారి వీధిలోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం పేరుకుపోయాయి. వర్షం కురిసినప్పుడు దోమలు బాగా చేరి ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. చిన్నారులకు సీజనల్ వ్యాధులు సోకుతాయని భయపడుతున్నారు. వ్యర్థాలను తొలగించి, శుభ్రం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, అరండల్‌పేట (సీతారాంపురం)**

పూడిక తీయరూ..!

పాయకాపురం రైతుబజార్ ప్రధాన రహదారి పక్క కాలువలో మురుగు పేరుకుపోయింది. తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది తరచూ పూడిక తీసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. **- న్యూస్‌టుడే, పాయకాపురం**

బయటే పడేస్తున్నారు..!

నగరంలో చెత్త తరలింపు కోసం ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాల్లో లోడర్ పాయింట్లు పెట్టారు. సేకరించిన చెత్తను అక్కడ ఉంచి తర్వాత తరలిస్తారు. ఇది బయటకు కనిపించకుండా ఉండేందుకు చుట్టూ ఇనుప రేకులతో కంచెలా ఏర్పాటు చేస్తారు. సూర్యారావుపేట ప్రకాశంరోడ్డులో ఇదే విధంగా లోడర్ పాయింట్ ఏర్పాటు చేశారు. కానీ... చెత్తనంతా బయటే పడేస్తున్నారు. సమీపంలో పలు ప్రైవేట్ ఆసుపత్రులు ఉండడంతో భారీగా నిల్వలు పేరుకుపోతున్నాయి. దుర్వాసనతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యర్థాలు బయటకు కనిపించకుండా లోపల వైపు నిల్వ చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సూర్యారావుపేట**

తాగునీరు వృథా

అరండల్‌పేటలోని మహబూబ్ సుభాని కాలనీలో మంచినీటి పైపు నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. స్థానికులు మున్సిపల్ సిబ్బందికి చెప్పినా ప్రయోజనం లేకపోయింది. ఈ పైపునకు డమ్మీ వేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అరండల్‌పేట (సీతారాంపురం)**

'భూములు ఇస్తామన్న మంత్రి ప్రకటన సరికాదు'

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాల భూమిని కట్టబెడతామని మంత్రి నారా లోకేశ్ అనడం సరికాదని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు విమానాశ్రయ సమీపంలోని దేవనహళ్లి వద్ద ఏరోస్పేస్ పార్కు ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. 1,198 రోజుల చారిత్రక పోరాటం చేశారని చెప్పారు. రైతులు, పౌర సమాజం నుంచి వచ్చిన విన్నపాలను మన్నించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భూసేకరణను అంశాన్ని ఉప సంహరించుకున్నారని గుర్తు చేశారు. దీన్ని దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ స్వాగతించిందని వివరించారు. ఈ తరుణంలో మంత్రి లోకేశ్ 8,000 ఎకరాల భూమిని ఇస్తామని ప్రకటన చేయడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు. లేపాక్షి నాలెడ్జి పార్కు భూముల రైతుల ఆమోదం లేకుండా, 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించకుండా కట్టబెట్టేందుకు ప్రభుత్వానికి అధికారం లేదన్నారు. ప్రధాని మోదీ ప్రాపకంతో అనిల్ అంబానీ, గౌతం అదానీలు వేలాది కోట్ల రూపాయల రక్షణ నిధులను కాజేసే కుట్రను భగ్నం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వడ్డే పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటం

ర్యాలీలో పాల్గొన్న రామకృష్ణ, కోటేశ్వరరావు, అక్కినేని వనజ, కార్యకర్తలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. సీపీఐ నగర 24వ మహాసభ బుధవారం సాయంత్రం లెనిన్‌కూడలిలో నిర్వహించారు. తొలుత తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నుంచి రెడ్ షర్ట్ వాలంటీర్లతో ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. లెనిన్‌కూడలి పేరు మార్చాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. నగరాభివృద్ధిలో సీపీఐ తనదైన ముద్ర వేసిందని వివరించారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులకు పేరుగాంచిన విజయవాడలో తమ్మిన పోతురాజు, ఉప్పలపాటి రామచంద్రరాజు, నగర తొలి మేయర్ టి.వెంకటేశ్వరరావు సారథ్యంలో అనేక పోరాటాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. నగరంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అక్కినేని వనజ, నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దృగ్గణితం క్యాలెండర్ అమలు చేయాలి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెలవులు, పండగ దినాల క్యాలెండర్‌ను దృగ్గణితం ప్రకారం అమలు చేయాలని భారతీయ తెలుగు దృగ్గణిత పంచాంగకర్తల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ద్విభాష్యం సుబ్రహ్మణ్యేశ్వర కోరారు. బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దృగ్గణిత ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాలెండర్‌ను భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఏపీలోనూ దృగ్గణిత ప్రకారం గణించి చేసిన తేదీలతో కూడిన క్యాలెండర్‌ను ప్రవేశపెట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పి.చంద్రశేఖర్, పట్టాభిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 6వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
E.A. No. 60/2025 & E.A. No. 61/ 2025
E.P. No. 2/2025 in O.S.No. 1915/2014
Between
Ch. Nageswara Rao ...Petitioner/Claimant
And
Sambangi Bharath Kumar & another ...Respondents
M. Sri Ram Srinivas
S/o. Radha Krishan Gupta R/o. Door No. 14-5-18, Hanuman peta, Vijayawada. ...2nd Respondent
మీరు పై పిటిషన్స్‌లలో 2వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. పై క్లెయిమ్ & స్టే పిటిషన్ మీ హాజరు కొరకై ది.30.07.2025 వాయిదా అయి ఉన్నది. మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా కాని ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరు కావలెను. లేని ఎడల పై పిటిషన్లు మీ పరోక్షమున తీర్మానము చేయబడును.
(వాయిదా తేదీ: 30-07-2025 శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పోపూరి లక్ష్మీకాంత్, ఐ. విజయ దుర్గా
న్యాయవాదులు
విజయవాడ - 520 012, సెల్ నెం. 92920 06073.
విజయవాడ, తేదీ: 16-07-2025

అప్పుల బాధతో వ్యక్తి పరారీ

పాయకాపురం, న్యూస్‌టుడే: తన భర్త రాజేష్(35) అప్పుల బాధ తాళలేక ఇంటినుంచి వెళ్లిపోయారని రాజీవ్‌నగర్‌కు చెందిన సూర స్వర్ణలత నున్న పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. గత 15 రోజులుగా ఉద్యోగం మానేసి తీవ్ర ఒత్తిడితో ఉంటున్నారని, బుధవారం ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇంట్లో లేరని, మంచం కింద ఉన్న లేఖ చూడగా.. బెట్టింగ్ యాప్స్‌లో ఆటలు ఆడి రూ.పది లక్షలు నష్టపోయానని, తాను ఇక ఇంటికి రాలేనని రాసి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన'

చుట్టుగుంట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. స్థానిక 26వ డివిజన్ మారుతీనగర్ ప్రకాశరావు వీధిలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ క్లస్టర్-1 వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అమలుపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా అభివృద్ధి లేదని, సంక్షేమ పథకాలు అమలు కాలేదని విమర్శించారు. మధ్య నియోజకవర్గం వాసులకు అమరావతిలో 8 వేల ఇళ్లు మంజూరు చేస్తే.. కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. హామీలు అమలు చేయకుండా రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కార్పొరేటర్లు కుక్కల అనిత, శర్వాణి మూర్తి, యర్రగొర్ల శ్రీరాములు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాపై ఆందోళన



నిరసన తెలుపుతున్న మహిళలు, సీపీఎం నాయకులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : వాంబే కాలనీ 'డీ' బ్లాక్‌లో శుద్ధి చేయని నీరు సరఫరా అవుతోందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీరు రంగుమారి, దుర్వాసనతో వస్తోందని బుధవారం నిరసన తెలియజేశారు. డబ్బాల్లో నీళ్లు పట్టి.. వీటిని ఎలా తాగాలంటూ ప్రశ్నించారు. గత రెండు నెలలుగా ఇదే సమస్య కొనసాగుతోందని, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రైవేటు నీటి కేంద్రాల్లో డబ్బాకు రూ.25 చొప్పున చెల్లించి కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం నగర కమిటీ సభ్యుడు ఎస్.కె.పీర్ సాహెబ్ మాట్లాడుతూ.. కృష్ణానది నుంచి పూర్తిస్థాయిలో నీరు అందించలేని పరిస్థితిలో నగరపాలక సంస్థ ఉందని విమర్శించారు. కొద్దిపాటి నీటిని సైతం శుద్ధి చేయకుండా సరఫరా చేస్తుండడం తగదన్నారు. పదే పదే ఫిర్యాదులు చేసినా.. స్పందన లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. వర్షాకాలంలో పైపుల్లోకి నిల్వ నీళ్లు చేరి మరింత కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. లీకేజీలను సరిచేసి, శుద్ధి చేసిన నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

లీకేజీకి అడ్డుకట్ట



లీకును సరిచేస్తున్న వీఎంసీ సిబ్బంది

అజిత్‌సింగ్‌నగర్: వాంబే కాలనీ 'డీ' బ్లాక్‌లో తాగు నీటి సమస్య పై మహిళలు బుధవారం ఆందోళనకు దిగారు. దీంతో స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జి కంచి ధన శేఖర్ స్పందించి వీఎంసీ అధికారులతో మాట్లాడారు. వారు యుద్ధప్రాతిపదికన సమస్యకు కారణమైన లీకును గుర్తించారు. తమ సిబ్బందితో దాన్ని సరి చేయించారు. వీఎంసీ ఏఈ సతీష్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ముంబయి బయలుదేరిన పోలీసులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ముంబయి పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న గజదొంగ సురేష్ మోరీ.. చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకునేందుకు విజయవాడ పోలీసులు సిద్ధమయ్యారు. ప్రత్యేక బృందం అతడిని వెంటబెట్టుకుని ముంబయికి బయలుదేరింది. ఇంటరాగేషన్‌లో సరైన సమాధానం రాబట్టలేకపోయారు. అన్నీ అబద్ధాలు చెప్పి.. అతడు ముప్పు తిప్పలు పెట్టాడు. అతడి అసలు పేరు చెప్పకుండా రోజులు తరబడి గడిపేశాడు. చోరీ సొత్తు దాచానంటూ పలు దుకాణాల చిరునామాలు చెప్పాడు. అక్కడకు వెళ్లిన పోలీసులకు.. దుకాణాలే కనిపించలేదు. ఎట్టకేలకు అతడి నోటి నుంచి నిజాలను వెలికి తీయడంలో పోలీసులు సఫలీకృతులయ్యారు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకునేందుకు సీసీఎస్, భవానీపురం పోలీసులు ముంబయికి బయలుదేరారు. ఒకటి రెండు రోజుల్లో రికవరీ చేస్తామని వారు చెబుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

కోరాపుట్ వరకే కిరండూల్ రైళ్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖపట్నం నుంచి కిరండూల్ వెళ్లాల్సిన పలు రైళ్లను కోరాపుట్‌లో నిలిపేయడంతో పాటు, అక్కడ నుంచే తిరుగు ప్రయాణం సాగించేలా మార్పు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

✦ ఈనెల 18 వరకు విశాఖపట్నం- కిరండూల్ (18515), 19 వరకు కిరండూల్- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (18516), ఈనెల 17, 18 తేదీల్లో విశాఖపట్నం- కిరండూల్- విశాఖపట్నం (58501-58502), జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448), 17న హావ్‌డా- జగదల్‌పూర్ శ్యామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ (18005), భువనేశ్వర్- జగదల్‌పూర్ (18447), 18, 19 తేదీల్లో జగదల్‌పూర్-హావ్‌డా (18006) రైళ్లు కోరాపుట్‌లో నిలిచిపోవడంతో పాటు, తిరిగి అక్కడి నుంచే బయలుదేరుతాయన్నారు.

కప్పేస్తున్నా కదలరు!

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే

స్థిరాస్తి వ్యాపారుల మాయాజాలానికి జలవనరులు కనుమరుగవుతున్నాయి. పదిమందికి ఉపయోగపడే పంట కాలువ రూపురేఖలు లేకుండా పోతున్నా సంబంధిత అధికారులు కొరడా ఝుళిపించడం మాని కళ్లప్పగించి చూస్తుండిపోతున్నారు. ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరు రెవెన్యూ పరిధిలో స్థిరాస్తి వ్యాపారులు పంట కాలువను లేఅవుట్ రోడ్డుగా మార్చేందుకు యత్నిస్తున్నారు.

కాలువను కప్పేసి నిర్మిస్తున్న రోడ్డు

పెదగుమ్ములూరు రెవెన్యూ పరిధిలో కొండలను ఆనుకుని 2.97 ఎకరాల్లో పంటకాలువ ఉంది. దీని ద్వారా నీరు శివాలయం వద్దనున్న చెరువులోకి చేరుతుంది. సర్వే నంబర్ 181లో 0.45 ఎకరాలు, 183లో 0.20 ఎకరాలు, 173లో 0.87 ఎకరాలు, 174లో 0.44 ఎకరాలు, 178లో 1.01 ఎకరాల్లో ఈ కాలువ ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. సెటిల్‌మెంట్ ఫేర్ అడంగల్‌లోనూ (ఎస్ఎఫ్ఏ) గోర్జి, పంటకాలువగా నమోదైంది. దీనిని ఆనుకుని మూడేళ్ల క్రితం నలుగురు వ్యక్తులు సుమారు 30 ఎకరాల భూముల్లో భారీ లేఅవుట్ వేశారు. అడ్డురోడ్డుకు అతి సమీపంలో ఈ భూములు ఉండటంతో ఎకరా రూ. 5 కోట్ల వరకు విక్రయిస్తున్నారు. కానీ ఈ లేఅవుట్ వెళ్లేందుకు మార్గం లేదు. దీంతో స్థిరాస్తి వ్యాపారులు ఈ కాలువను చదును చేసి, పక్కనున్న జిరాయితీ భూముల్లో కలిపేసుకోవడానికి రెండేళ్ల క్రితమే ప్రయత్నాలు మొదలెట్టారు. ముందుగా సర్వే నంబర్ 181, 183లో గ్రావెల్ రోడ్డు, రెండువైపులా డ్రైన్ల నిర్మాణం చేపట్టారు. ఈ విషయంపై అభ్యంతరాలు రావడంతో అప్పుడు పనులు నిలిపేశారు. మళ్లీ ఇప్పుడు కాలువ మొత్తం కప్పేసి పక్కా రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అడ్డురోడ్డు-నర్సీపట్నం ఆర్అండ్‌బీ రహదారికి ఆనుకుని ఇంత దర్జాగా ఆక్రమణలు సాగుతున్నా రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పంట కాలువ లేకపోవడంతో వర్షపు నీరు సమీపంలోని నివాసాలను, పొలాలను ముంచెత్తుతోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పనులు నిలిపివేయించాం...

పెదగుమ్ములూరు పంటకాలువ, గోర్జి ఆక్రమించి డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో వెంటనే వీఆర్వోను పంపించి పనులు నిలిపివేయించాం. పంటకాలువను జిరాయితీ భూమిలో కలిపేసినట్లు గుర్తించాం. తిరిగి కాలువ తవ్వించేందుకు చర్యలు తీసుకుంటాం. ఆక్రమణ ఆగకపోతే పోలీసులకు ఫిర్యాదు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం. **- జి.రమేష్‌బాబు, ఎస్.రాయవరం తహసీల్దార్**

చర్యలు తీసుకుంటాం..

పెదగుమ్ములూరు కాలువ 20 అడుగులు ఉండాలి. ఆక్రమణ విషయం మా దృష్టికి వచ్చింది. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశాం. కాలువను కప్పేసినట్లు గుర్తించాం. రెవెన్యూ అధికారుల సమక్షంలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, కాలువను తవ్విస్తాం. జలవనరును ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. **- అమీనా బాను, జలవనరుల శాఖ ఏఈ**

కాన్పు తర్వాతా తప్పని కష్టం

రోలుగుంట, న్యూస్‌టుడే: జీవీల దోలీలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చెట్టుకింద ప్రసవించిన లోసంగికి చెందిన బాలింత పాంగి సాయి(22) బుధవారం ఆసుపత్రి నుంచి చంటి బిడ్డతో 3 కి.మీ.ల దూరం నడిచి స్వగ్రామానికి చేరుకున్నారు. ప్రసవం అనంతరం సాయిని, ఆమెకు పుట్టిన ఆడ బిడ్డను వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. బుధవారం తల్లి, బిడ్డను అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలించాలని ఆసుపత్రి అధికారులు ఆదేశించారు. అంబులెన్స్ కొంత వరకు ప్రయాణించాక మాటే ఎక్కలేకపోయింది. దీంతో వాహనం దిగి కుటుంబ సభ్యుల సహకారంతో చంటి బిడ్డను పట్టుకొని నడుకుంటూ కొండలు ఎక్కి స్వగ్రామానికి చేరుకున్నారు.

బిడ్డతో నడుచుకుంటూ గ్రామానికి వెళ్తున్న బాలింత

ఎలమంచిలికి రూ. 107 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు

మంత్రి నారాయణ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లమేర అప్పులు చేసి రాష్ట్ర ఖజానాను దివాలా తీయించిందని.. జగన్‌కు పరిపాలన చేతకాదనడానికి ఇదే నిదర్శనమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. ఎలమంచిలిలో బుధవారం తెదేపా ముఖ్య నాయకులతో మంత్రి సమావేశమయ్యారు. అక్కడి నుంచి పాత జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అక్కడి నుంచి గరప్ప కల్యాణ మండపానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. గతంలో తాను పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నుంచి రూ. 18 వేల కోట్లు తెచ్చానన్నారు. వాటికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా సొమ్ము జగన్ చెల్లించకపోవడం వల్ల ఆ పథకాలన్నీ వెనక్కి మళ్లిపోయాయని చెప్పారు. మళ్లీ ఇప్పుడు వాటిని చంద్రబాబు రప్పిస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్ని హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీలో రూ. 107 కోట్లతో భారీ రక్షిత మంచినీటి పథకాన్ని నిర్మించి ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తామని చెప్పారు. మున్సిపాలిటీలో కాలువల నిర్మాణానికి రూ. 2 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించారు. రెండు రోజుల్లో నిధులిస్తామని తెలిపారు.

ఎలమంచిలి ఎస్సీ కాలనీలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి నారాయణ

మరింత సాయం చేయండి

రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత సాయం చేయాలని కోరారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు, పార్టీ నాయకులు రాజాన రమేష్, కొలుకులూరి విజయబాబు, ఆడారి ఆదిమూర్తి, ఆడారి మంజు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మంత్రిని సన్మానించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి వెళ్లిపోయారు. తెదేపా అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లు తమ పరిస్థితి తయారైందని, అధిష్ఠానం స్పందించకపోతే నియోజకవర్గంలో పార్టీ చిరునామా లేకుండా పోయే ప్రమాదం ఉందని తెదేపా నాయకులు, కార్యకర్తలు మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నాయకుల పరిస్థితిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

అక్కడే మందు.. ఆనక చిందు!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో మద్యం దుకాణాలు బార్లుగా మారాయి. నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎక్సైజ్ శాఖ సమీక్షల్లో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఆదేశిస్తున్నా అధికారులకు పట్టడం లేదు. దీనిని అలుసుగా తీసుకుని దుకాణదారులు అమ్మకాలు పెంచుకునేందుకు నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నారు. అనకాపల్లి జిల్లాలో సుమారు 132 మద్యం దుకాణాలుండగా.. కొన్నిచోట్ల అక్కడే తాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నిబంధనల ప్రకారం దుకాణాల్లో కేవలం మద్యం విక్రయాలు మాత్రమే సాగాలి. షాపుల వద్ద తాగకూడదు. కేవలం బార్లకే పర్మిట్ రూమ్‌లను ఎక్సైజ్ శాఖ అనుమతిస్తుంది. కానీ.. మద్యం షాపుల్లోనే అనధికారికంగా పర్మిట్ రూమ్‌లు నిర్వహిస్తున్నారు. అంతా బహిరంగంగా సాగుతున్నా.. ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేయడం లేదు. చట్ట విరుద్ధంగా సాగే వ్యవహారాలపై కఠినంగా ఉండాల్సిన పోలీసులు కూడా కిమ్మనడం లేదు. నెలనెలా మామూళ్లు ముడుతుండటంతోనే నోరు మెదపడం లేదనే విమర్శలు ఉన్నాయి.

నెహ్రూచౌక్ వద్ద రోడ్డుపైనే మందుబాబు నిద్ర

షాపుల వెనకే తతంగం: లంకెలపాలెం కూడలి సమీపంలో ఉన్న ఓ మద్యం దుకాణం వద్ద కొద్దిపాటి ఖాళీ స్థలం ఉంది. అందులోనే మందుబాబులు కోసం నిల్చుని తాగేలా బల్లలు ఏర్పాటు చేశారు. రోడ్డు వైపు నుంచి చూస్తే విక్రయాలు మాత్రం జరుగుతున్నట్లు కనిపిస్తుంది. వెనకకు వెళ్లి చూస్తే.. మద్యం తాగుతూ.. మత్తులో జోగుతూ కనిపిస్తారు.

✦ నక్కపల్లి, ఉపమాక పరిధిలో మూడు, వేంపాడులో ఒకటి మద్యం దుకాణాలున్నాయి. వాటి చుట్టుపక్కల చిల్లర దుకాణాలు పెట్టుకుని.. అక్కడే తాగుతున్నారు. ఆయా దుకాణాలు చుట్టూ పాన్‌షాపులు పెట్టుకున్నవారు ప్రతి నెలా మద్యం దుకాణ యజమానికి తలో కొంత మొత్తం చెల్లిస్తున్నారు.

✦ రాంబిల్లి మండలంలోనూ ఊరికి దూరంగా చాలా దుకాణాలున్నాయి. అక్కడే మందుబాబులు తాగేసి చిందులేస్తున్నారు.

లంకెల పాలెం సమీపంలోని ఓ మద్యం దుకాణం వెనుక తాగుతున్న మందుబాబులు

దృష్టి పెట్టని ఎక్సైజ్, పోలీసు శాఖలు

నిబంధనలు పాటించకుంటే చర్యలు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల వద్ద తాగడం నిషేధం. అలా కాకుండా ప్రత్యేక సదుపాయాలు కల్పించి.. దుకాణ పరిసరాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటాం. రాత్రి వేళల్లో రోడ్లపై తాగి.. అల్లరి చేస్తే కేసులు పెడతాం. **- వి.సుధీర్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి**

పట్టణాల్లోనూ బహిరంగమే: అనకాపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట వంటి పట్టణాల్లోనూ ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. అయినా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అనకాపల్లి నెహ్రూచౌక్ సమీపంలోని ఓ మద్యం దుకాణం వద్ద పలువురు నిత్యం మద్యం తాగి రోడ్డు మధ్యలో దొర్లుతున్నారు. పట్టపగలే ఇలా చేస్తున్నా.. పోలీసులు సరిగా నియంత్రించ లేకపోతున్నారు.

అసహాయులకు అండ.. బాధితులకు బాసట

నేడు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

చట్టం, న్యాయం అందరికీ సమానమే. సమాజంలో ఎంత ఉన్నతులమైనా చట్టం మనకంటే ఉన్నతమైంది. దీనికి అంతా కట్టుబడి ఉండాల్సిందే! దోషులను శిక్షిస్తూ, బాధితులకు అండగా నిలవడంలో న్యాయ వ్యవస్థ కీలకంగా వ్యవహరిస్తోంది. గురువారం అంతర్జాతీయ న్యాయదినోత్సవం సందర్భంగా జిల్లాలో అందుతున్న న్యాయ సేవలపై కథనం.

జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, ఎలమంచిలి, మాడుగులలో న్యాయస్థానాలు ఉన్నాయి. అనకాపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో 10 కోర్టులు ఉన్నాయి. వీటిలో సివిల్, క్రిమినల్, ఫాస్ట్‌ట్రాక్ కేసుల విచారణ జరుగుతుంది. తెలిసీ తెలియక కేసుల్లో ఇరుక్కునేవారు కొందరు, పేదరికంలో ఉండి కోర్టులో వాదించుకోడానికి న్యాయవాదులను సైతం పెట్టుకోలేని వారు ఇంకొందరు ఉంటారు. ఇలాంటి వారికి మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయవాదులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, మానసిక దివ్యాంగులు, మహిళలు, ఏడాదికి రూ. 3 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి సేవలందించేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు

ఒక్క దరఖాస్తుతో.. తనకు న్యాయం కావాలని మండల న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకుంటే దాన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేసేలా చొరవ చూపుతున్నారు. భార్యాభర్తల మధ్య తగాదాలు జరిగితే స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ కట్టకముందే కోర్టులో దరఖాస్తు చేస్తే కౌన్సెలింగ్ అందిస్తున్నారు.

రాజీమార్గంలోనూ: ఈ రోజుల్లో చిన్న చిన్న గొడవలకు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, ధనాన్ని వృథా చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాజీతో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారు.

★ అనకాపల్లి కోర్టులో 2024లో అయిదు వేలకు పైగా కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించారు. ఈ ఏడాది రెండు విడతలుగా నిర్వహించిన లోక్ అదాలత్‌లో 2650 కేసులను పరిష్కరించారు.

చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం: న్యాయం అందరికీ సమానంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దోషులకు శిక్ష పడేలా చేస్తూ.. అమాయకులకు న్యాయ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేలా మండల న్యాయ సేవా సాధికార సంస్థ ద్వారా ప్రచారం చేస్తున్నాం. పేదలకు న్యాయసేవలు అందిస్తున్నాం. చాలామంది వీటిని వినియోగించుకుంటున్నారు. **- వి.నరేష్, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్**

పేట జమదానీ చీరలకు ప్రత్యేక గుర్తింపు

హోం మంత్రి అనిత

పాయకరావుపేట/గ్రామీణం, న్యూస్‌టుడే: పాయకరావుపేట జమదానీ చీరలకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. జమదానీ చీరలు తయారు చేస్తున్న చేనేత కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. పాయకరావుపేటలో జమదానీ చీరల తయారీ శుభ పరిణామమని, కార్మికులకు ప్రతిభకు తార్కాణమన్నారు. వీరికి అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రకటించారు. సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే ధ్యేయమని అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు దేవవరపు రాజబాబు, చిక్కాల శ్రీనివాసరావు, వంకా రమణ, రమాకుమారి, గొల్లపల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.

తొలి అడుగులో సమస్యల గుర్తింపు: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలు గుర్తించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని హోం మంత్రి అనిత తెలిపారు. మండలంలోని సత్యవరంలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో తాము చేపట్టిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. గ్రామంలో రూ. 16 లక్షలతో నిర్మించి సీసీ రహదారి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పద్దు, వరహాలబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేటలో చీరలు పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత

పట్టణ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేస్తున్న ఎస్పీ

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. బుధవారం ఆయన ఎలమంచిలి పట్టణ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గంజాయి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా పెంచాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రోత్సహించాలని చెప్పారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై దృష్టి సారించాలన్నారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. సీఐ ధనుంజయరావు, ఎస్సైలు ఉపేంద్ర, సావిత్రి పాల్గొన్నారు.

నారు కాపాడేందుకు నారి ఆరాటం

వర్షాలు జాడలేక రైతులు అవస్థలు పడుతున్నారు. వరినారుమడులు ఎండిపోతున్నాయి. బోర్లు అందుబాటులో లేని రామారాయుడుపాలెంలో మహిళా రైతులు దూరప్రాంతాల నుంచి బిందెలతో నీరు తెచ్చుకొని నారుమడులు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

– ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే

తుని రోడ్డు నవీకరణకు నిధులు

రెండు జిల్లాలకు రూ. 12.36 కోట్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రెండు జిల్లాలను కలిపే నర్సీపట్నం-తుని రోడ్డు నవీకరణకు ప్రభుత్వం రూ. 12.3 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఈ రహదారిని సత్వరం మెరుగుపరచాల్సిన అవసరాన్ని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ నిధులు విడుదలయ్యాయి. అనకాపల్లి జిల్లాకు సంబంధించి నర్సీపట్నం లారీ యార్డు నుంచి శృంగవరం వరకు దాదాపు 17 కి.మీ. మేర పనులు చేపట్టేందుకు రూ. 7.2 కోట్లు, కాకినాడ జిల్లాలోని కోటనందూరు మండలం కాకరపాడు నుంచి గండి కూడలి వరకు దాదాపు 10 కి.మీ. మేర పనులు చేపట్టేందుకు రూ. 5.16 కోట్లు ఖర్చు చేయనున్నారు. టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. నర్సీపట్నం-తుని మధ్య ఇటీవలి కాలంలో వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. దాదాపు రోజుకు రెండువేల వరకు ప్రయాణిస్తున్నట్టు అంచనా. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులన్నీ ఎక్కువగా ఈ మార్గంలోనే ఇతర జిల్లాలకు తరలిస్తుంటారు. గోదావరి నది నుంచి ఇసుక లారీలు ఈ మార్గంలోనే నర్సీపట్నం వస్తుంటాయి. ఈ పనులు పూర్తయితే దాదాపు పదేళ్లపాటు రహదారి ఇబ్బందులు ఉండవని అధికారులు చెబుతున్నారు.

నర్సీపట్నంలో పనులు ప్రారంభమయ్యే ప్రాంతం

ఏజెంట్లు కావలెను
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములలో అత్యధికంగా 489 బ్రాంచీలతో దిగ్విజయంగా నడుస్తున్న మా సంస్థకు ఈ దిగువ కేంద్రములలో బ్రాంచి నడుపుటకు ట్రాన్స్ పోర్ట్ రంగంలో అనుభవం కలిగి గోడౌన్ వసతి, ధరావత్తు, ష్యూరిటీ ఇవ్వగలిగిన వారి నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి.
1. పెందుర్తి 2. అనకాపల్లి
KRANTI ROAD TRANSPORT (P) LTD., REGULAR PARCEL SERVICE
H.O. 5th Road, Autonagar, VIJAYAWADA-520007,
8179730999, 7799139999
Email: krantiroadtransport@gmail.com

బృహత్తర ప్రణాళికపై వినతుల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) రూపొందించిన బృహత్తర ప్రణాళిక-2041కు సంబంధించి సలహాలు, సూచనల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ తెలిపారు. సమావేశ మందిరంలో సంస్థ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్‌తో కలిసి స్వయంగా వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. వీరంతా తమ పరిధిలోని బృహత్తర ప్రణాళికకు సంబంధించి పలు సూచనలు చేశారు. వీఎంఆర్‌డీఏ పరిధిలోని ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులు వినతులు అందించారు. రుషికొండ సర్వేనెంబర్.25లో ఎ1 గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ప్రతిపాదిత 60 మీటర్ల రహదారిని విభాగిని నుంచి ఇరువైపులా 30 మీటర్లు ఉండేలా చూడాలని కోరారు. దసపల్లాహిల్స్ సర్వేనెంబర్ 1196లో నౌరోజీ రోడ్డు నుంచి వాల్తేరు మెయిన్ రోడ్డును కలిపే రహదారి విస్తరణ ప్రస్తుతం నిలిపేయాలని సంబంధిత స్థలాల యాజమాన్యం కోరింది. నిడిగట్టు గ్రామంలో ప్రతిపాదిత 24 మీటర్ల రహదారి నిర్మాణం వద్దని రైతులు కోరారు. ఇలా సుమారు 15 సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఇందుకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటామని సంస్థ ఛైర్మన్, కమిషనర్ తెలిపారు.

రాత్రికి రాత్రే స్థలాల చదును

మునగపాక, న్యూస్‌టుడే

నాగులాపల్లిలో లక్షలాది రూపాయలు విలువజేసే గ్రామకంఠం, జలవనరులశాఖ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. పక్కాకట్టడాలు నిర్మించేస్తున్నా అధికారులు కళ్లు తెరవడంలేదు. గ్రామం నడిబొడ్డున రావిచెట్టు వద్ద పంచాయతీ నిధులతో కాంప్లెక్స్ నిర్మించారు. గ్రామం మధ్య నుంచి ఊరకాలువ ప్రవహిస్తోంది. సాగునీటి కాలువలో పూడికలు తొలగించేందుకు, మురుగు కాలువలో చెత్తను తీసేందుకు వీలుగా కాంప్లెక్స్ పక్కన ఊరకాలువ గట్టును విడిచిపెట్టారు. వ్యాపార కూడలి కావడంలో కాలువ గట్టు స్థలంపై వైకాపా సానుభూతిపరుడి కన్ను పడింది. అంతే స్థానిక నాయకులను పంచాయతీ సిబ్బందిని మచ్చిక చేసుకొని రాత్రికి రాత్రే ఆ స్థలాన్ని చదును చేసి పునాది తీసేశారు. అక్రమ కట్టడంపై మాజీ సర్పంచి యల్లపు వెంకట భాస్కరరావు, గ్రామస్థులు అభ్యంతరం చెప్పారు. ఇదే అంశంపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వీరు తెలిపారు. విచ్చలవిడిగా గ్రామకంఠం స్థలాలను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావును వివరణ కోరగా ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు నిలుపుదల చేసి పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొంతమంది వార్డుసభ్యులు ఆ స్థలంలో కట్టడం చేపట్టడానికి సుముఖత చూపుతున్నారు. వచ్చే పాలకవర్గ సమావేశంలో దీనిపై చర్చిస్తామన్నారు. ప్రస్తుతానికి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశామన్నారు.

కాలువ గట్టును ఆక్రమించి నిర్మించిన పునాది

రిసోర్స్‌పర్సన్లకు తీపికబురు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ల (ఆర్‌పీ)లకు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. గత వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిన మూడేళ్ల కాలపరిమితి జీవోను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఆర్పీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్ల మాత్రమే విధుల్లో ఉండాలని గత ప్రభుత్వం నిబంధన విధించడంతో ఎప్పుడు తొలగిస్తారోనని ఆందోళనలతో వీరు భయంభయంగా పనిచేసేవారు. వినపపోతే కొత్తవారిని నియమిస్తారనే అనుమానాలు వీరిని వెంటాడేవి. ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు వీరి బాధను గుర్తించి అధికారంలోకి రాగానే ఈ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల మూడేళ్ల కాలపరిమితి రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా సంఘాల సందానకర్తలుగా రిసోర్స్ పర్సన్లు వ్యవహరిస్తున్నారు. మెప్మా ద్వారా రూ.8 వేలు, సంఘాలు పొందిన ఆదాయం నుంచి రూ. 2 వేలు.. మొత్తం ప్రతినెలా గౌరవ వేతనం కింద రూ. 10 వేలు వస్తుంది. ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పడంతోపాటు ఆర్థిక భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వీరంతా మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ఆర్థిక చేయూత

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బ్యాంకులు లక్ష్యాలను మించి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (డీసీసీ), బ్యాంకు రుణాలపై జిల్లాస్థాయి త్రైమాసిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు, పరిశ్రమలు, వ్యవసాయ, డెయిరీ, పౌల్ట్రీ ఉపాధి రంగాలు, స్వయం సహాయక బృందాలకు విరివిగా రుణాలు అందించాలన్నారు. ఈ రంగాల్లో ఏడాదికి 17 శాతం వృద్ధి ఉండాలన్నారు. నిరర్థక ఖాతాల్లో నగదును సంబంధించిన వారిని గుర్తించి అందజేయాలని పేర్కొన్నారు. ఇందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించేలా రంగాలకు ఆర్థిక చేయూత ఇవ్వాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులతో బ్యాంకు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ కె.సత్యనారాయణ రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ జితేంద్ర కుమార్, ఆర్బీఐ ఎల్‌డీఓ రాజేశ్ కుమార్, నాబార్డు డీడీఎం సమంత కుమార్, ఎస్బీఐ డైరెక్టర్ బి.విజయ కుమార్, డీఆర్డీఏ, మెప్మా పీడీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'జీవీఎంసీ' ఆన్‌లైన్ సేవలకు అంతరాయం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీడీఎంఏ (కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) పేరిట కొత్త వెబ్‌సైట్ అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వివరాలను అందులో పొందుపరిచి, బిల్లుల చెల్లింపునకు అవకాశం కల్పించారు. అయితే అందులో మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన కొన్ని ముఖ్యమైన సేవలు లేవు. ఇన్నాళ్లు జీవీఎంసీ పరంగా gvmc.gov.in వెబ్‌సైట్ ఉండేది. నూతన వెబ్‌సైట్‌లోకి వివరాల మార్పిడి ప్రక్రియ సుమారు నెల రోజుల నుంచి జీవీఎంసీ వెబ్‌సైట్‌ను నిలిపేశారు. నగరంలో ఆస్తులు కొని... ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారంతా పన్నులు చెల్లించడానికి ఈ వెబ్‌సైట్ ఆధారపడ్డారు. దీంతో పన్ను చెల్లింపుదారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని సిటీ సరఫరా పర్యవేక్షక ఇంజినీర్ రవి తెలిపారు.

కొలువుల కోర్సులకు జై

★ ట్రిపుల్‌ఈ, మెకానికల్‌కూ ఆదరణ
★ 'పాలిటెక్నిక్' ప్రవేశాలకు ముగిసిన గడువు

కళాశాలు.. ఆయా బ్రాంచిల్లో ■ సీట్లు ■ భర్తీ అయినవి

బ్రాంచి	సీట్లు	భర్తీ అయినవి
ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ (కంచరపాలెం)		
కెమికల్	58	55
ప్లాస్టిక్ పాలిమర్స్	57	55
ఆయిల్‌టెక్నాలజీ	58	52
పెట్రోకెమికల్	58	55
ప్రభుత్వ పాలిటెక్నిక్		
సివిల్	129	120
ట్రిపుల్‌ఈ	132	131
మెకానికల్	198	195
మెటలర్జీ	66	61
ప్రభుత్వ పాలిటెక్నిక్(పెందుర్తి)		
సివిల్	66	43
ఈసీఈ	66	62
ట్రిపుల్‌ఈ	66	59
మెకానికల్	66	59
ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (భీమిలి)		
కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్	66	26
సివిల్	66	55
కంప్యూటర్	66	56
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్	66	60

ప్రయోగశాలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

కంచరపాలెం, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాల్లో తొలి ఏడాది ప్రవేశాలకు బుధవారం (జులై 16)వరకే గడువున్న నేపథ్యంలో ఆయా బ్రాంచిలను ఎంపిక చేసుకున్న వారంతా కళాశాల్లో చేరారు. తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. 'కెమికల్' బ్రాంచికు ఆదరణ కనిపించింది. ట్రిపుల్‌ఈ, మెకానికల్ బ్రాంచిల వైపు విద్యార్థులు మొగ్గు చూపారు. భవిష్యత్తును ఊహించి విద్యార్థులు ఆచితూచి ఎంపిక చేసుకున్నట్లు అధ్యాపకులు చెబుతున్నారు.

అందుకే ప్రాధాన్యం: ఏ బ్రాంచి తీసుకుంటే త్వరగా ఉద్యోగం వస్తుందో వాటికే విద్యార్థులు ప్రాధాన్యం ఇచ్చారు. కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలోని నాలుగు బ్రాంచిల్లో సీట్లు భర్తీ అయ్యాయి. చాలా తక్కువ మిగిలాయి. ఇక్కడ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎప్పటికప్పుడు లభిస్తుండటంతో ఈ ఏడాది సైతం మంచి డిమాండ్ ఏర్పడింది. అలాగే ట్రిపుల్‌ఈ, మెకానికల్ బ్రాంచిలకు కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్, పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో డిమాండ్ కనిపించింది. ఆ బ్రాంచి కావలసిన వారు ప్రభుత్వ కళాశాల్లో సీట్లు రాని పక్షంలో 'ప్రైవేటు'లో చేరారు. ఇటీవల పాలిటెక్నిక్ విద్యకు డిమాండ్ పెరగడం, చదివిన విద్యార్థులకు అత్యధికులు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు వస్తుండడంతో అందరి చూపు ఇటే నిలిచింది. పదోతరగతి అనంతరం పాలిటెక్నిక్ పూర్తి చేసిన తర్వాత 19 ఏళ్లకే పలు కంపెనీల్లో విద్యార్థులు కొలువులు సాధిస్తున్నారు. ఈ పరిస్థితే వీరిని ఇటు వైపు తీసుకొచ్చింది. కొందరు విద్యార్థులు ఉన్నత విద్య లక్ష్యంగా బీటెక్ కోర్సుల వైపు వెళుతున్నారు.

నేడు కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ గురువారం విశాఖకు రానున్నారు. సాయంత్రం 6.45 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి నేరుగా నౌకాదళ అతిథి గృహానికి వెళ్లి బస చేస్తారు. ★ ఈనెల 17న నగరానికి రానున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటన వాయిదా పడింది. ముందస్తు ప్రణాళిక ప్రకారం ఆయన 17, 18 తేదీల్లో విశాఖలో పర్యటించాల్సి ఉండగా, వాయిదా పడినట్లు అధికారికంగా కలెక్టరేట్‌కు సమాచారం అందింది.

అనకాపల్లికి ఎస్సీ కమిషన్ సభ్యుడు..

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ గురువారం అనకాపల్లి కలెక్టరేట్‌కు రానున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. షెడ్యూల్ కులాల జనాభా, స్థితిగతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధి, ఎస్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల పరిస్థితులు, ప్రభుత్వపరంగా వారికి కల్పించే సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నారు.

'పార్టీ ఫిరాయింపు'పై నోటీసులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ పూర్వ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస నేపథ్యంలో కొందరు వైకాపా కార్పొరేటర్లు పార్టీ మారారు. వారికి బుధవారం కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరేంధిరప్రసాద్ నోటీసులు జారీ చేశారు. వారంలోగా సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. మేయర్‌పై అవిశ్వాసం సందర్భంగా 27 మంది కార్పొరేటర్లు వైకాపా విప్‌ను ధిక్కరిస్తూ మేయర్ హరి వెంకట కుమారిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా చేతులు ఎత్తారు. అలాంటి వారిపై చర్యలు చేపట్టాలని వైకాపా నాయకులు గతంలోనే కలెక్టర్‌ను కలిసి వినతి సమర్పించారు. స్పందించిన కలెక్టర్ 27 మంది కార్పొరేటర్లకు నోటీసులు జారీ చేశారు.

నిందితుడికి జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : బాలికపై లైగింక దాడికి పాల్పడిన నిందితుడికి మూడేళ్ల కారాగార శిక్షతో పాటు రూ.1.50 లక్షల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్‌సెస్) ప్రత్యేక న్యాయమూర్తి పి.మంగాకుమారి తీర్పు ఇచ్చారు. నిందితుడు చెల్లించే జరిమానాలో రూ.1.25లక్షలను బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు. బుధవారం పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన కేసు వివరాలివి. 2021లో నిందితుడు ఈ.సూర్యప్రకాష్(19) ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ, స్థానిక కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదివేవాడు. అప్పట్లోనే స్థానికంగా ఉండే అయిదో తరగతి బాలిక(10)పై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశాఖ నగరంలోని వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

రూ. 25లక్షలు పరిహారం చెల్లించాల్సిందే

ర్యాలీగా వస్తున్న నిర్వాసితులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమల నిమిత్తం ఇళ్లను కోల్పోయిన మండలంలోని చందనాడ నిర్వాసితులందరికీ రూ. 25 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాల్సిందేనని పలువురు నిర్వాసితులు, నాయకులు స్పష్టం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో నిర్వాసితులు పలువురు చందనాడ పంచాయతీలోని తుమ్మలపేట నుంచి నక్కపల్లి రెవెన్యూ కార్యాలయం వరకు బుధవారం పాదయాత్ర చేపట్టారు. అనంతరం కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ ఎంతో విలువైన భూములు, నివాసం ఉంటున్న ఇళ్లను అభివృద్ధి పేరిట ప్రభుత్వం తీసుకున్న ఎలాంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. ప్యాకేజీ పేరిట వీరికి రావాల్సిన పరిహారం చెల్లించాల్సి ఉండగా, అది చేయలేదన్నారు. కేవలం అయిదు సెంట్ల స్థలం, సుమారు రూ. తొమ్మిది లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. న్యాయం చేయాల్సిన పాలకులు నిర్వాసితుల మధ్య విభేదాలు తెస్తున్నారని ఆక్షేపించారు. మంత్రి అనిత ప్రకటించిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు ప్రశ్నార్థకం అయిందన్నారు. రూ. 25 లక్షలు పరిహారం చెల్లించడం, తక్షణమే నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇళ్లు, సాగు భూములకు పరిహారం చెల్లించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో తళ్ల భార్గవ్, గంటా తిరుపతిరావు, వీసం నానాజీ, ఎం.రాజేశ్, జి.గోవిందరావు, పద్మ,మంగ, దారబాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి మెరుగైన వైద్య సేవలందించాలి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిస్పెన్సరీల్లో చికిత్స పొందుతున్న సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని ఆర్టీసీ డిస్పెన్సరీ, కాంప్లెక్సును బుధవారం ఆయన సందర్శించారు. డిస్పెన్సరీలో అందజేస్తున్న వైద్య సేవల గురించి చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది ఎంతమంది ఉన్నారు తదితర విషయాలపై ఆరా తీశారు. బస్‌స్టేషన్‌లో ఎటువంటి సదుపాయాలు కావాలో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. కాంప్లెక్స్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఆర్టీసీ ఈడీ కె.ఎస్.బి.రెడ్డి, ఆర్‌ఎం బి.అప్పలనాయుడు, సీటీఎం సత్యనారాయణ, పద్మావతి, సీనియర్ మెడికల్ అధికారులు వాణి, నీలిమ, ఆశాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

డీఈఓకు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు

విద్యామిత్ర కిట్లు పంపిణీకి వినతి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్యాలు శ్రీలక్ష్మి, కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, రాంగాలి కాశినాయుడు, ప్రకాశ్ బుధవారం డీఈఓ గిడ్డి అప్పారావునాయుడుకు వినతిపత్రం అందజేశారు. పది పరీక్షల మూల్యాంకనం విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు తక్షణమే బకాయిలు చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణకు సంబంధించి జాప్యం నివారించాలని కోరారు.

అంతరిక్ష రంగంలో 'ఇస్రో' గణనీయ ప్రగతి


ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్‌తో వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా, తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అంతరిక్ష రంగంలో ఇస్రో గణనీయ ప్రగతి సాధించిందని ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష విభాగం కార్యదర్శి డాక్టర్ వి.నారాయణన్ పేర్కొన్నారు. ముఖ్యంగా అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించి 9 అంశాల్లో ప్రపంచ రికార్డు నెలకొల్పామన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇస్రో ఇప్పటి వరకు 101 అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. 35 దేశాలకు సంబంధించి 434కు పైగా ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించిందన్నారు. జీ-20 దేశాలకు ప్రత్యేక ఉపగ్రహాన్ని 70 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిస్తున్నామన్నారు. భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షం నుంచి సురక్షితంగా తిరిగి రావడానికి తీసుకున్న జాగ్రత్తలను వివరించారు. ఇస్రో సహకారంతో వాతావరణం, ఆహారభద్రత, దేశరక్షణ, మత్స్య సంపద ఉనికి, అడవుల సంరక్షణ, టెలీ ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థ సమర్థంగా పని చేస్తున్నాయన్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు సైతం ఇస్రో సహకారం అందించిందన్నారు. ఇస్రో, నాసా సంయుక్తంగా పని చేయడంతో ఇతర దేశాలు అంతరిక్ష సాంకేతిక సహకారాన్ని ఆశిస్తున్నాయన్నారు. చంద్రయాన్-3 విజయవంతానికి అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. విద్యా సంస్థలతో కలిసి పని చేయడానికి ఇస్రో సిద్ధంగా ఉందని.. ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల ద్వారా ఆసక్తి గల పరిశోధకులను ప్రోత్సహిస్తామన్నారు.

★ ఇస్రో సాధిస్తున్న ప్రగతి దేశానికి గర్వకారణమని వర్సిటీ వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా అభివర్ణించారు. గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ్, ప్రొ-వీసీ ఆచార్య వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని నోవాటెల్ హోటల్‌లో బుధవారం జరిగిన శాస్త్రవేత్తల సమావేశంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ పాల్గొని.. వివిధ అంశాలపై దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. మూడు రోజుల నగర పర్యటనకు వచ్చిన నారాయణన్... వివిధ సమావేశాలు, కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఈనెల 18న మధ్యాహ్నం 2.55 గంటల విమానంలో బయలుదేరి బెంగళూరు వెళ్లనున్నారు. ఇస్రో ఛైర్మన్ పాల్గొన్న శాస్త్రవేత్తల సమావేశానికి సంబంధించిన వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు.

ఆనందరాజు సేవలు చిరస్మరణీయం

కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పారిశ్రామిక వేత్త, రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకులు వేగేశ్న ఆనందరాజు(67) సంతాప సభను బుధవారం నగరంలోని వాల్తేర్ క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు ఆనందరాజు చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలు, సేవానిరతి, దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, బొత్స సత్యనారాయణ, పెన్మెత్స సురేష్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, వైకాపా జిల్లా అధ్యక్షుడు కేకేరాజు తదితరులు పాల్గొన్నారు.

అశోక్ గజపతిరాజుతో మర్యాదపూర్వక కలయిక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజును స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

విద్యుత్తు కోతలతో అవస్థలు

ఎండిపోతున్న తమలపాకు తోట వద్ద రైతుల ఆందోళన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అప్రకటిత విద్యుత్తు కోతలు, లోఓల్టేజీ తమలపాకు రైతును నష్టాల బాట పట్టిస్తున్నాయి. సత్యవరంలో గృహ, వ్యవసాయ విద్యుత్తు వినియోగదారులు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రిపూట ఇష్టారాజ్యంగా సరఫరా నిలిపివేస్తున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోందని, దీనివల్ల తమలపాకు తోటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో నీరు అందకపోవడంతో తోటలు కనుల ముందే ఎండిపోతున్నాయని వాపోతున్నారు. విద్యుత్తు లైన్లపై చెట్ల కొమ్మలు పడుతుండటంతో తరచూ ఇదే పరిస్థితి వస్తోందని పేర్కొన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కంకిపాటి వెంకటేశ్వరరావు, కీర్తి సీతారాం తదితరులు తెలిపారు.

ఎంపీపీ ఎన్నిక వాయిదా

సభ్యుల కోసం వేచిచూస్తున్న ఆర్‌ఓ మనోరమ, ఎంపీడీఓ సత్యనారాయణ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండల పరిషత్తు అధ్యక్ష పదవి ఎన్నికకు ముందుగా ఊహించినట్లే సభ్యులెవరూ హాజరు కాలేదు. దీంతో ఎన్నిక గురువారానికి వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి మనోరమ ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపీపీ ఎన్నికకు ఎంపీడీఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాట్లు చేశారు. నిబంధనల ప్రకారం 20 మంది సభ్యులకు 11 మంది హాజరైతే ఎన్నిక నిర్వహిస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎదురు చూసినా సభ్యులు ఎవ్వరూ రాకపోవడంతో ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. వైకాపాకు చెందిన 16 మంది సభ్యులతో పాటు, తెదేపాకు చెందిన ముగ్గురు, జనసేనకు చెందిన ఒకరు కూడా హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. కూటమి పార్టీలకు చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు కూడా వైకాపా నాయకుడికి పరోక్షంగా మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. గురువారమూ ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం మరోసారి నోటిఫికేషన్ ఇచ్చేవరకు ఎంపీటీసీ సభ్యులు ఎన్నికకు హాజరుకారని తెలిసింది. ప్రస్తుతం తాత్కాలిక ఎంపీపీగా ఉన్న వైకాపా నాయకుడు బొలిశెట్టి గోవిందరావును స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఎంపీపీగా కొనసాగించేందుకు నిర్ణయించుకునే సభ్యులెవరూ హాజరుకాలేదని సమాచారం.

ఖాళీగా సభ్యుల కుర్చీలు

ఇగ్నోలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులతో పాటు ఇతర ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. మరిన్ని వివరాల కోసం **ignouadmission.samarth.edu.in** వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

న్యాయమూర్తులు, సిబ్బంది ర్యాలీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరించుకోవాలని 10వ అదనపు జిల్లా జడ్జి వి.నరేష్ అన్నారు మండల న్యాయ సేవాసాధికార సంస్థ ఆధ్వర్యంలో కేసుల పరిష్కారంపై అవగాహన కల్పిస్తూ బుధవారం అనకాపల్లిలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయంతో పాటుగా ఆర్థిక ప్రయోజనం ఉంటుందన్నారు. కక్షిదారులు దీన్ని వినియోగించుకోవాలన్నారు. మధ్యవర్తులకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు పి.నాగేశ్వరరావు, జి.రామకృష్ణ, ధర్మారావు, నికితా సెంగర్, విజయలక్ష్మి, రమేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వే స్టేషన్ రోడ్డు, చావుల మదుం జంక్షన్ వద్ద, ప్రతీనెల 5, 19 తేదీల్లో మందులు.

JOBS

Urgent Rq. Female Front Office Executive experience in computer application at Yendada, Vizag. ✆ 8977458444.

Well Established ISO Company Required: Deputy Managers, Managers. Retired / VRS in Govt / Pvt. Housewives, Rush Immediately. 9848889021, 9701014777.

Wanted Estd. Org. req. the following candidates for Vizag SFS Branch. (1) A.G.M's (M/F) - 10 Nos. Age: 30 yrs & above. Good Admn. skills. Priority given to the Retd. Gaz. Officer & above cader. State & Central Govt. in any public & pvt. sectors. Yrly Package: 12 Lacs. (2) Chief Managers: (M/F) - 10 Posts. Age: 30 Yrs & above. Full / Part Time. Any Degree with good public relations. Retd. / VRS / Army / LIC & also Housewives. Yrly Pack: 7 Lacs. Int on: 17th & 18th. Cont: Subbalakshmi Akella, M.A. ✆ 8885782299.

WANTED STAFF
SALES GIRLS AND BOYS
well experienced in silver counter sales
Age: 25 to 40 years
Salary: 15,000 to 25,000/-
ANNAPURNA SILVER PALACE
B.C. ROAD, NEW GAJUWAKA
Ph: 9391919251

EENADU Classifieds

SIP (P) Ltd. లో నూతన ప్రాజెక్ట్‌ల నందు పనిచేయుటకు *Sr. మేనేజర్స్ (M/F)-5, *చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్ (M/F)-10, *డిజిటల్ మార్కెటింగ్ స్టాఫ్ (F)-2. అర్హత: 30 సంగలుపైన, స్టేట్, సెంట్రల్ & ప్రైవేట్ (Retd./ VRS) బ్యాంక్, ఇన్సూరెన్స్, ఎడ్యుకేషన్ & IT సెక్టార్స్ నందు వర్క్ చేసినవార్కి ప్రాధాన్యత. జీతభత్యాలు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. సంప్రదించండి. 9293740408.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, ఈవెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్‌సెంటివ్స్. ✆ 9985209038.

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, all (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal: 18-25k, Age:35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

* **లేడీ** ఆఫీసు ఇన్‌ఛార్జి- 1, Qlf: డిగ్రీ, వయస్సు: 30 సంగలుపైన శాలరీ- 15 వేలు. * లేడీ రిసెప్షనిస్ట్-2, Qlf: 10th, శాలరీ- 9 వేలు. నో టార్గెట్స్, నో ఫీల్డ్ వర్క్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. Ph: 9121351451.

FACULTY/ TEACHERS

Wanted 5th & 6th Maths (EM) Full Time Teacher. Contact Wonworld School, 4-47-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 8235123123.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భవనం పైనుంచి పడి టీ మాస్టర్ మృతి

సుజాతనగర్‌లో ఘటన

పెందుర్తి, న్యూస్‌టుడే: టీ మాస్టర్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు భవనం మొదటి అంతస్తు పైనుంచి కింద పడి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి సుజాతనగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ సనత్‌నగర్‌కు చెందిన అల్లూరి శ్రీవర్ధన్ సింగ్(58) నెల రోజుల క్రితం సుజాతనగర్‌లోని ఓ కేఫ్‌లో టీ మాస్టర్‌గా పనికి చేరాడు. కేఫ్‌లో పని చేసే సిబ్బందికి యజమాని సమకూర్చిన బహుళ అంతస్తుల భవనం మొదటి ఫ్లోర్‌లోని ఓ ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం శ్రీవర్ధన్ మేడ పైనుంచి పడిపోయినట్లు వాచ్‌మెన్ యజమానికి తెలియజేశాడు. 108కు సమాచారం అందించగా వైద్య సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేఫ్ యజమాని గొరపల్లి సన్యాసిరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్, ఎస్సై స్వామినాయుడు సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని కేజీహెచ్ శవాగారంలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడిపోయినట్లు ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలిపారు.

వృద్ధురాలి మెడలో బంగారు తాడు చోరీ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం జేవీ పాలెంలో రోడ్డుపై నడుస్తున్న వృద్ధురాలి మెడలో 6.5 తులాల బంగారు తాడును ఇద్దరు యువకులు చోరీ చేశారు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శాంత రాజులమ్మ బుధవారం ఉదయం కారం ఆడించడానికి ఎలమంచిలి మిల్లుకు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని ఆటోలో ఇంటికి బయలుదేరారు. ఆటో దిగి ఇంటికి వెళ్తుండగా ఎదురుగా ద్విచక్ర వాహనంపై శిరస్త్రాణాలు ధరించుకుని వచ్చిన ఇద్దరు యువకులు రాజులమ్మ మెడలో బంగారు తాడు ఎత్తుకెళ్లారు. దీంతో రాజులమ్మ రోడ్డుపై పడిపోయింది. బంగారం చోరీ చేసిన యువకులు ఎస్.రాయవరం వైపు ప్రయాణించినట్లు గుర్తించారు.

రెండు చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కొత్తూరులోని రెండు ఇళ్లల్లో చోరీకి పాల్పడిన నిందితుడిని అనకాపల్లి పట్టణ ఎస్సై సంతోష్‌కుమార్ బుధవారం అరెస్ట్ చేశారు. ఆయన విలేకరులకు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎస్.రాయవరం మండలం కోనవారిపాలేనికి చెందిన కోన రాకేష్ లారీ క్లీనర్‌గా పనిచేస్తూ అనకాపల్లి మండలం కొత్తూరులో నివాసం ఉంటున్నాడు. గత నెల 23న కొత్తూరులోని మద్దాలవారి వీధికి చెందిన తులసీరాణి ఇంటి బీరువా లాకర్‌లో ఉన్న బంగారు వస్తువులు కాజేశాడు. ఈ నెల 10న కొత్తూరు ప్రధాన రహదారి వద్ద నివాసం ఉంటున్న ఎం.వెంకటలక్ష్మి ఇంటి బీరువాలోని బంగారు వస్తువులను కాజేశాడు. ఈ రెండు కేసులకు సంబంధించి నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి, 68.500 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

నిందితుడితో సీఐ విజయ్‌కుమార్, సిబ్బంది

హై ఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

రావికమతం: మేడివాడలో విద్యుత్తు హై ఓల్టేజీ కారణంగా మంగళవారం రాత్రి సమయంలో ఆలయం వద్ద విద్యుత్తు తీగలపై కొబ్బరి మట్ట పడటంతో ట్రాన్స్‌ఫార్మర్ న్యూట్రల్ వైరు తెగిపోయింది. దీంతో హై ఓల్టేజీ సరఫరా అవడంతో ఆంజనేయస్వామి ఆలయం వెనక ఉన్న గృహాలు, రైస్ మిల్లు, చుట్టు పక్కల ఇళ్లలోని వస్తువులు కాలిపోయాయి. సీతిని నానాజీ మీ-సేవ కేంద్రంలోని కంప్యూటర్‌లు, ప్రింటర్, ఇన్వర్టులు, చుక్కా రత్నం ఇంట్లోని టీవీ, ఫ్రిజ్ వంటి ఉపకరణాలు పాడయ్యాయి. విద్యుత్తు సిబ్బంది హై ఓల్టేజీ సమస్యను గుర్తించి న్యూట్రల్ వైరును సరిచేసి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు.

కాలిపోయిన కంప్యూటర్‌లు, ప్రింటర్, ఇన్వర్టర్‌లు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	83	73
లైవ్	105	93
డ్రెస్డ్	152	156
స్కిన్‌లెస్	173	166

(c) eenadu

కనీస వేతనం చెల్లించరూ!

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ బుధవారం జెడ్సీకి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనాలు రూ. 21,000, రూ. 24,500 చెల్లించాలని కోరారు. బకాయి ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. ప్రతినిధులు జగదీష్, నిమ్మకాయల నర్సింహమూర్తి, ఎర్రంశెట్టి అప్పలరాజు, బంగారి రవికుమార్, సింగంపల్లి అజయ్, వానపల్లి శ్రీను, పోలారావు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **సూపర్‌మేన్,** రామచంద్ర: **3బీహెచ్‌కే,** శ్రీసత్య: **D100,** సత్యనారాయణ స్క్రీన్-1: **కన్నప్ప** స్క్రీన్-2: **జురాసిక్ వరల్డ్,** వెంకటేశ్వర: **వర్జిన్ బాయ్స్** పర్తిసాయి: **ఓ భామ అయ్యోరామ,** షిర్డిసాయి: **తమ్ముడు,** అచ్యుతాపురం: స్క్రీన్-1: **ఓ భామ అయ్యో రామ, సూపర్‌మేన్,** స్క్రీన్-2: **3బీహెచ్‌కే, వర్జిన్ బాయ్స్**

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

నిరంతర అధ్యయనంతో నైపుణ్యం మెరుగు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: యువత నిరంతర అధ్యయనంతో నైపుణ్యాలు మెరుగుపర్చుకోవచ్చని విద్యుత్తు సంఘ కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో బుధవారం శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. నెహ్రూ యువ సంఘటన్ సంయుక్త డైరెక్టర్ గొర్లి మహేశ్వరరావు, పి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో సభ్యులు

స్వయం ఉపాధికి అధికారుల మోకాలడ్డు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

మహిళల స్వయం ఉపాధి కల్పనకు ప్రోత్సాహం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 'డిజిటల్ లక్ష్మి' పేరుతో మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రస్తుతం లభిస్తున్న సేవలను డ్వాక్రా సంఘాల సభ్యులతో అందించి వీరి ఆర్థికస్థితి మెరుగుపరచేందుకు చొరవ చూపుతోంది. ఇందుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సంఘాల్లోని అర్హులైన మహిళల ఎంపికలో జాప్యం నెలకొనడం విమర్శలకు తావిస్తోంది. విశాఖ నగర పాలక సంస్థలోని అన్ని జోన్‌లో ఈ ఎంపిక పూర్తికాగా, అనకాపల్లి జోన్‌లో మాత్రం ఇది కానరావడం లేదు.

డ్వాక్రా సంఘం మహిళలు

» అనకాపల్లి పట్టణంలో మురికివాడల ప్రకారం 44 సమాఖ్యల 44 మందిని ఎంపిక చేయాలి. మే 12న ప్రారంభమైన ఈ ప్రక్రియ సాగుతూనే ఉంది. గత నెలాఖరు వరకు పొడిగించిన తాత్కాలిక నెల కొంటింది. తుది అవకాశంగా ఈనెల 18 వరకు గడువు ఇచ్చారు. మరో రోజు గడువున్నప్పటికీ ప్రస్తుతం 35 మందినే ఎంపిక చేశారు. ఈ ఎంపికలో జాప్యానికి నాయకుల నుంచి జాబితా రావడంలో ఆలస్యమే కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి.

» పట్టణంలో 1604 డ్వాక్రా సంఘాల్లో 17,304 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో డిగ్రీ, పీజీ పూర్తి చేసినవారు 2,308 మంది ఎంపిక చేసిన మహిళలకు సొంత ఇల్లు ఉండి ముందు కొంత ఖాళీ స్థలం ఉండాలి. దీంట్లో కంటైనర్ మాదిరి దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని కంప్యూటర్, ప్రింటర్, అంతర్జాల సదుపాయంతో డిజిటల్ సేవలు అందించే అవకాశం కల్పిస్తారు. ప్రభుత్వ పథకాలు, అన్ని రకాల డిజిటల్ సేవలను వీరితో అందించాలనేది ప్రభుత్వం యోచన.

ఎంపిక ప్రక్రియ పూర్తి

డిజిటల్ లక్ష్మి ఎంపిక పూర్తయింది. 44 మందిలో 35 మందిని ఎంపిక చేశాం. మిగిలిన వారిని ఈనెల 18లోగా ఎంపిక చేసి నివేదిక పంపిస్తాం. వీరికి నిపుణులతో డిజిటల్ సేవలపై శిక్షణ అందిస్తాం. మహిళలకు స్వయం ఉపాధి అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
– సంతోష్‌కుమార్, యూసీడీ, ఏపీడీ

ఎలమంచిలిలో ర్యాలీ

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోవాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.రమేష్ కోరారు. బుధవారం ఎలమంచిలిలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ చేశారు. ఈకార్యక్రమంలో ఎల్‌వీఆర్‌కే రామకృష్ణ, పీవీ రమణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యోగాలో సత్తా చాటి.. పతకాలు సాధించి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

మారుతున్న జీవనశైలితో చిన్నవయసు నుంచే పలువురిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు యోగా సాధనపై పలువురు ఆసక్తి చూపుతున్నారు. అనకాపల్లికి చెందిన విద్యార్థులు యోగా నేర్చుకోవడమే కాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు.

రెండేళ్లుగా సాధన..: ఆసనాలు నేర్చుకుంటూ ఇంట్లో కూడా సాధన చేశాను. నాతో పాటు చాలామంది యోగా నేర్చుకుంటున్నారు. తొలుత ఆసనాలు వేయడం కష్టంగా ఉండేది. క్రమం తప్పకుండా చేయడంతో పాటు పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపా. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలో పతకాలు సాధించాను. – హిసిక, తొమ్మిదో తరగతి

ఏకాగ్రత మెరుగు..: యోగా చేయడం వల్ల చదువులో ఏకాగ్రత పెరుగుతుంది. ఏదైనా సాధన చేస్తున్నా చదువుపై ఆసక్తి పెరిగింది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. యోగాలో చేసిన సాధనతో జిల్లాస్థాయి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచాను. – హరిణి, ఆరో తరగతి

జిల్లాస్థాయిలో మేటిగా..: యోగా చేయడం వల్ల శరీరంలో ఉల్లాసంగా ఉంటుంది. రెండేళ్లుగా సాధన చేస్తున్నా. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలో ప్రథమ స్థానం లభించింది. మరిన్ని పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తా! – డి.భాగ్యశ్రీ, ఆరోతరగతి

అ వీ ఇ వీ

తెలుగు యువత నేత నాగుకు సత్కారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఎంపికైన గొల్లపల్లి నాగుకు తెదేపా నాయకులు బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. తెదేపాలో చంద్రబాబు నాయుడు యువతకు పెద్దపీట వేస్తున్నారని వివరించారు. నాయకులు మజ్జూరి నారాయణ రావు, కలిగట్ల శ్రీను, పడాల కోటి తదితరులు పాల్గొన్నారు.

గోకులపాడులో ఉచిత వైద్యశిబిరం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గోకులపాడులో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన జనసేన నాయకుడు లింగంపల్లి జ్యోతికుమార్ జన్మదినం సందర్భంగా సురక్ష ఆసుపత్రి సిబ్బంది రోగులకు వైద్యసేవలు అందించారు. 120 మందికి బీపీ, మధుమేహం, ఇతర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. 15 మందికి ఆరోగ్యశ్రీ సంబంధించిన కేసులు గుర్తించి, చికిత్స నిమిత్తం విశాఖ రావాలని సూచించారు.

పరిహారం చెల్లించాలని వినతి

నక్కపల్లి: అమలాపురంలోని మత్స్యకార సొసైటీకి సంబంధించిన భూములకు త్వరితంగా పరిహారం చెల్లించేలా చూడాలని మత్స్యకార నాయకులు కోరారు. ఎరిపల్లి అప్పలరాజు, పెదకాపు తాతారావు, రాకాతి రాజు, పారా జోగులు, వంకా కృష్ణ తదితరులు తహసీల్దారు ఆర్.నరసింహమూర్తిని బుధవారం కలిసి మాట్లాడారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు వెల్లడించారు.

రోడ్డు పనులు ప్రారంభం

నక్కపల్లి, న్యూస్‌టుడే: వెదుళ్లపాలెంలో గ్రావెల్ రహదారి నిర్మాణ పనులను బుధవారం ఎంపీటీసీ సభ్యుడు ఆకేటి గోవిందరావు ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ. రెండు లక్షలు వెచ్చించి స్థానికంగా రోడ్డు వేయిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీని ద్వారా ఓ కాలనీలో ఇన్నాళ్లూ సరైన రహదారి లేక పడుతున్న ఇబ్బందులు తీరనున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధి హామీపై అవగాహన ర్యాలీ

మునగపాక: ఉపాధి హామీ పథకంపై అవగాహన పొందాలని సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ కె.అప్పారావు సూచించారు. పల్లపు ఆనందపురంలో బుధవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కర్రి వెంకట సత్యనారాయణ, అల్లవరపు రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో 182 నీటి కుంటల తవ్వకాలకు ఆమోదం లభించినట్టు ఎంపీడీవో కొండలరావు పేర్కొన్నారు. వీటిలో కొబ్బరి, మామిడి, సపోట, సీతాఫలం మొక్కలు నాటేందుకు మొక్కలు తీసుకొచ్చామన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

అచ్యుతాపురం: కొమ్మకోనాం చేప దాడిలో యువకుడు గల్లంతవగా బాధిత కుటుంబానికి నిత్యావసర సరకులు, ఆర్థికసాయాన్ని బుధవారం అందించారు. మత్స్యకార సంఘం అధ్యక్షులు చాక్కొ అప్పారావు, చంటిబాబు, రాజు, సింహాద్రి, ఉమ్మిడి అప్పారావు, జైశంకర్, రమణ, దేముడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త నియామకంపై ఫిర్యాదు

అచ్యుతాపురం: అంగన్‌వాడీ కార్యకర్త నియామకంపై విచారణ చేయాలని తెదేపా ఎస్సీ సెల్ ఇన్‌ఛార్జి రేవిడి కృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

ప్రహరీ లేని పంచాయతీలు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాలకు ప్రహరీలు లేకపోవడంతో రక్షణ కరవవుతోంది. మండలంలోని అరట్లకోట, మంగవరం, కందిపూడి, కుమారపురం, సీతారాంపురం గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు ప్రహరీలు లేవు. ఈ కారణంగా ఆవరణలో పశువుల సంచారంతోపాటు రాత్రయితే మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారు. కొన్నిచోట్ల స్థానికులు పశువుల వ్యర్థాలు, చెత్త వేస్తున్నారు. దీంతో విధులు నిర్వహించే సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయట వ్యక్తులు సంచారం కారణంగా పాలన వ్యవహారాలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. గతంలో కొత్త భవనాలు నిర్మించిన అధికారులు వీటి చుట్టూ గోడలు నిర్మించడం మరిచారు. అధికారులు కార్యాలయాల వద్ద రక్షణకు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

అరట్లకోట పంచాయతీ కార్యాలయం

గుర్రపుడెక్క.. నీరు పారేదెట్టా

చిననర్సాపురంలో..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పెదరామభద్రపురం వద్ద ఉన్న కామిరెడ్డి కాలువ ద్వారా పెదరామభద్రపురం, చిననర్సాపురం, ఎస్.నర్సాపురం గ్రామాలకు కాలువ ద్వారానే తాండవ నీరు సరఫరా అవుతోంది. ముఠా కాలువ నుంచి వచ్చిన నీరు దీనిలోకి చేరుతుంది. అక్కడి నుంచి పంట పొలాలకు నీరు చేరుతుంది. కాలువలో ఎక్కడ చూసినా గుర్రపుడెక్క పేరుకుపోయింది. చుక్కనీరు సైతం ప్రవహించని దుస్థితి నెలకొంది. పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దాదాపు 500 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. కాలువ ఆధునికీకరణకు ఎవరూ దృష్టి సారించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా శ్రమదానంతో తామే పిచ్చి మొక్కలు తొలగిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి కాలువకు కొత్తరూపు తీసుకురావాలని కోరుతున్నారు.

పేటలో చీకటిదే రాజ్యం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలో వీధి రోడ్లు చీకటిలో మగ్గుతున్నాయి. పాడైన వీధి దీపాలు సకాలంలో మార్చడం లేదు. దీంతో కాలనీల్లో చీకటిలో ఇబ్బంది పడుతున్నారు. రాజుగారిబీడు, రాజీవ్‌నగర్ కాలనీ, ధనిశెట్టి నగర్, దేవీనగర్, చక్కానగర్, గుంటపల్లి కాలనీ తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. పేట ప్రధాన రహదారిలోనూ చీకటిదే రాజ్యం. పది దాటిన తర్వాత దుకాణాలు మూసి వేస్తున్నారు. తర్వాత వీధి దీపాలు సరిగ్గా వెలగక చీకటిగా ఉంటోంది. రాత్రి సమయంలో చీకటిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటోంది. దీపాలు కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులకు మొర పెట్టుకున్నా స్పందన కనిపించడం లేదని వాపోతున్నారు. చీకటి కారణంగా వీధుల్లో ఆకతాయిల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు.

రాజుగారిబీడులో...

ఏలేరు కాలువలో వ్యర్థాలు

తుమ్మపాల వద్ద అపరిశుభ్రత

తుమ్మపాల వద్ద ఏలేరుకాలువ పక్కగా చెత్త వేస్తున్నారు. వ్యర్థాలు కాలువలోకి కలిసిపోతున్నాయి. విశాఖ నగర ప్రజలకు తాగునీటి అవసరాలకు వినియోగించే నీటిలో వ్యర్థాలు కలవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాలువ పక్కగా డంపింగ్ యార్డులో వేసినట్లుగా చెత్తను వేస్తున్నారు. దీన్ని అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవం లేదు. సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అనకాపల్లి/ గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. మారేడిపూడిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. పెరుగు బజారులో కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, నూకాలమ్మ దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, నాయకులు బీఎస్ఎంకే జోగినాయుడు, దూలం గోపి, మాదంశెట్టి నీలిబాబు, దాడి బుజ్జి, పెను మత్స సాయిరాజ్ పర్యటించారు. వైకాపా హయాంలో విస్తరణ పనుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. టీడీఆర్ బాండ్లు అందించి త్వరలోనే రహదారి నిర్మిస్తారని పేర్కొన్నారు. పట్టణంలోని అగ్గిమర్రిచెట్టు వద్ద గవర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు మళ్ల సూరిబాబు, సూరిశెట్టి రాజు, బొడ్డేడ శ్రీను పాల్గొన్నారు.

మారేడిపూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పీలా గోవింద

ప్రత్యేక పంచాయతీకి తీర్మానం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: పిసినికాడ పంచాయతీ పరిధిలో బీఆర్టీకాలనీ, రామభద్రపురం కాలనీలను కలుపుతూ ప్రత్యేక బీఆర్టీ నగర్ పేరిట పంచాయతీ ఏర్పాటుకు పాలక వర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం జరిగిన సమావేశంలో ఈ తీర్మానం చేసినట్లు సర్పంచి యల్లపు రమేష్, కార్యదర్శి గెంజి నాగేశ్వర రావు తెలిపారు. నాయకులు పొలమరశెట్టి నూకరాజు, మొల్లేటి శివాజీ, బుద్ద దేవి, కాండ్రేగుల జ్యోతి, పెద్దిశెట్టి వరలక్ష్మి తెలిపారు.

తీర్మానం పత్రం చూపిస్తున్న సర్పంచి, వార్డు సభ్యులు

ప్రతి ఫిర్యాదు పరిష్కరిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రతి ఫిర్యాదు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. బుధవారం ఆయన ఎలమంచిలిలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బాధితులు తరలివచ్చి వినతులు అందించారు. పరిశ్రమల కోసం తమ గ్రామంలో భూములు సేకరించవద్దని పెదపల్లి రైతులు వినతిపత్రాన్ని అందించారు. తాగునీటి సమస్య, పింఛన్లు, రేషన్‌కార్డులపై ఎక్కువ వినతులు వచ్చాయి. అనంతరం ఆయన వీఎంఆర్‌డీఏ అధికారులతో సమావేశమై పనులు వేగవంతం చేయాలని కోరారు. నాయకులు లంకా ఉదయ్‌కుమార్, కొఠారు శ్రీనివాసరావు, రమేష్‌నాయుడు, బొద్దపు శ్రీను, పిట్టా శ్రీను, కరణం రవికుమార్, గంధం శివ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న పెదపల్లి వాసులు

మండల సర్వసభ్య సమావేశం 19న

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట మండల సర్వసభ్య సమావేశం ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వంగలపూడి రవికుమార్ తెలిపారు. ఎంపీపీ కలగా లక్ష్మి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

వెనక్కి మళ్లిన సముద్రం

అచ్యుతాపురం: పూడిమడక సముద్రం 50 అడుగుల మేర వెనక్కి మళ్లింది. మధ్యాహ్నం వరకు ముందుకొచ్చి సాయంత్రానికి ఒక్కసారిగా 50 అడుగులు వెనక్కి వెళ్లడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సముద్రం వెనక్కి వెళ్లడంతో చిన్నారులు క్రికెట్ ఆడుతూ సందడి చేశారు.

క్రికెట్ ఆడుతున్న చిన్నారులు

పల్లెకు 'పండగ'

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పల్లెలకు పండగ తెచ్చింది. మట్టి, గ్రావెల్ రోడ్లపై జనం పడిన అవస్థలకు చరమగీతం పాడింది. ముఖ్యంగా వీధి రోడ్లు కొత్తరూపు సింగారించుకున్నాయి. గ్రామస్థుల ఇబ్బందులు తీరాయి.
– పాయకరావుపేట, న్యూస్‌టుడే

పాయకరావుపేట నియోజకవర్గంలో పల్లె పండగలో భాగంగా నాలుగు మండలాల్లోనూ 335 వీధి రోడ్లకు కొత్తరూపు తీసుకువచ్చేందుకు రూ15 కోట్లు కేటాయించారు. వీటితో పాయకరావుపేటలో 49, కోటవురట్లలో 105, నక్కపల్లిలో 90, ఎస్.రాయవరంలో 91 రోడ్లు వేయాలని నిర్ణయించారు. దీనిలో 8 తారు రోడ్లు కాగా, మిగిలినవి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు. వీటిలో ఇప్పటికే 225 పనులు పూర్తిచేశారు. వీటికి రూ.ఎనిమిది కోట్లు చెల్లించారు. ఈ పనులకు ఉపాధి హామీ పథకం నిధులను జత చేశారు. అయితే మరో 110 పనులు మొదలు పెట్టాల్సి ఉంది. ఇంకా బిల్లులు పూర్తి స్థాయిలో మంజూరు కాలేదు. దీంతో పనులు చేసిన వారు సొమ్ములు కోసం ఎదురు చూస్తున్నారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో మిగిలిన పనులు మొదలు కాలేదు. కాగా కొత్త రోడ్లు అందుబాటులోకి రావడంతో బురదలో నడిచే అవస్థలకు తెరపడిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సత్యవరంలో సీసీ రోడ్డు

పనులు సకాలంలో పూర్తి చేస్తాం



నాలుగు మండలాల పరిధిలో మిగిలిన సిమెంట్ రోడ్ల పనులు సకాలంలో పూర్తిచేస్తాం. ఇప్పటికే ప్రణాళికలు రూపొందించాం. బిల్లుల బకాయిలు చెల్లించేందుకు చర్యలు చేపడతాం. మరిన్ని పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.
– వై.హరి, డీఈ, పంచాయతీరాజ్‌శాఖ

వసతిగృహం పనులు చురుగ్గా..

నక్కపల్లి, న్యూస్‌టుడే: బాలికా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన టైప్ 4 కేజీబీవీ వసతిగృహ నిర్మాణ పనులు నక్కపల్లిలో చురుగ్గా సాగుతున్నాయి. ప్రస్తుతం పనులన్నీ తుది దశకు చేరాయి.

ప్రభుత్వ పాఠశాలలకు రోజూ దూరం నుంచి వచ్చి చదువుకోడానికి కొందరు బాలికలు, వారి తల్లిదండ్రులు ఆనాసక్తి చూపుతుండటంతో ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు సర్కార్ టైప్ 4 కేజీబీవీలను నిర్మించింది. దీనిలో భాగంగా మండలకేంద్రమైన నక్కపల్లికి ఒకటి మంజూరు చేశారు. ఇక్కడ బాలికోన్నత పాఠశాల ఉండగా, ఇందులో సుమారు 400 మందికి పైగా విద్యార్థినులు చదువుకుంటున్నారు. మూడొంతులకు పైగా రాజయ్యపేట, బోయపాడు, ఎన్.నర్సాపురం, చందనాడ, కాగిత, సీతంపాలెం, పెదబోదుగల్లం, సారిపల్లిపాలెం తదితర గ్రామాలనుంచి ఆటోలు, సైకిళ్ల వస్తూ చదువుకుంటున్నారు. ఇది వీరికి ఇబ్బందిగా మారింది. రహదారులపై ప్రయాణాలంటే ప్రమాదాల ముప్పు పొంచి ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఆందోళన చెందుతున్నారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైకాపా పాలనలో ఉపమాక వెళ్లే మార్గంలో అసంపూర్తిగా వదిలేసిన భవనాన్ని పునర్నిర్మాణం చేపట్టారు. ఆ మేరకు రూ.మూడు కోట్లు మంజూరు చేయించి నాలుగు నెలల క్రితం పనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం రెండు భవంతుల శ్లాబు వేయడంతో పాటు, గదుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇదంతా పూర్తయి అందుబాటులోకి వస్తే అనేక మంది బాలికల చదువుకు బాసట కానుంది. ఇక్కడ విద్యార్థినులకు వసతి, భోజనం నిమిత్తం సిబ్బందిని కేటాయించనున్నారు. కాగా భవనానికి రక్షణ గోడ నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం దీనికి ఎలాంటి నిధులు రాలేదు. వసతిగృహం ప్రధాన రహదారిని ఆనుకుని ఉండటంతో బాలికల రక్షణ నిమిత్తం గోడ చాలా అవసరం. భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలోగా దీనిని నిర్మిస్తే భద్రతా విషయంలో ఎలాంటి ఆందోళన ఉండదు.

నక్కపల్లిలో తుది దశకు చేరిన భవన నిర్మాణం

రెండు నెలల్లో పూర్తి..: పనులు వేగంగా జరుగుతున్నాయి. నిధులు మంజూరు చేయడంతో ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రస్తుతం ప్లాస్టింగ్ పనులు జరుగుతున్నాయి. భవనాన్ని సెప్టెంబరులోగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం. ప్రహరీ కోసం ప్రతిపాదనలు పంపిస్తున్నాం. నిధులు రాగానే ఈ పనులు మొదలు పెడతాం. – ప్రసాద్, డీఈ

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పండరీపురంలో మట్టిరోడ్లతో ఇబ్బంది పడుతున్నాం. వర్షాలు వస్తే బురదతో నిండిపోతుంది. సీసీ రోడ్డు వేయాలి. – ఎ.నానాజీ, స్థానికుడు, ✓: కాలనీల్లో మట్టి రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. నిధులు కేటాయించి పనులు మొదలు పెడతాం. – లవరాజు, ఈవో

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: పూడిమడక రహదారిలో కాలువలోని చెత్త తొలగించడం లేదు. – భీశెట్టి అభిషేక్, అనకాపల్లి
✓: కాలువలో చెత్త తొలగిస్తాం.
– రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే
?: అంబేడ్కర్ నగర్‌లో మట్టిరోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. – సాయిరాం, అనకాపల్లి
✓: రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. – శేఖర్, జీవీఎంసీ ఈఈ

తొలగిన మురుగు — స్పందనకు వందనం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ తిమ్మాపురంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొలగించారు. ఇక్కడ రోజుల తరబడి వ్యర్థాలు నిల్వ ఉండడంతో 'కదలని మురుగు' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గ్రామంలో పారిశుధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. వ్యాపారులు దుకాణాల వద్ద వ్యర్థాలను పోగుచేయడం చేయడం వల్ల సమస్య వస్తుందని తెలిపారు.

లక్ష్యాలు నిర్దేశించుకోండి

నక్కపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయిలో మంచి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఎంపీడీఓ డి.సీతారామరాజు సూచించారు. గొడిచెర్ల బీసీ వసతిగృహాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం వంటశాల తనిఖీ చేశారు. క్రమశిక్షణతో కూడిన చదువు మేలు కలుగుతుందన్నారు. వార్డెన్ చంటి, అల్లు రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యంపై దాడి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: కొత్తపాలెంలో బుధవారం విద్యుత్తు విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. విద్యుత్తు మీటర్‌కు తీగలు అమర్చి చౌర్యానికి పాల్పడుతున్న తీరుపై కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పాయకరావుపేట, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల్లో గురువారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నామని ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. దక్కన్ పరిశ్రమ, పెదరామభద్రపురం, చిననర్సాపురం, పాల్తేరు, అంకంపేట గ్రామాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు సరఫరా ఉండదన్నారు. ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం, బసవపాడు, సైతారుపేట సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

రేపు ఎక్కడంటే..: కొత్తూరు (అనకాపల్లి), కశింకోట, అచ్యుతాపురం, నక్కపల్లి, న్యూస్‌టుడే: కొత్తూరు, పిసినికాడ గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ గృహ, వ్యవసాయ విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. తాళ్లపాలెం సెక్షన్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. హరిపాలెం, అందలాపల్లి, తిమ్మరాజుపేట, పెదపాడు, కాజీపాలెం, జగ్గన్నపేట గ్రామాలకు సరఫరాలో అంతరాయం కలుగుతుందనాన్నారు. ఉపమాక, నక్కపల్లి, మామిడివానిపాలెం, అయ్యన్నపాలెం, సారిపల్లిపాలెం, నెల్లిపూడి, గునుపూడి, డి.ఎల్.పురం గ్రామాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్‌నేషనల్ లా డే శుభాకాంక్షలు

బేతిన శ్రీనివాస్ – అడ్వకేట్ & నోటరీ, సబ్బవరం
బేతిన రాజ రాజేశ్వరి – అడ్వకేట్, సబ్బవరం
గొర్లి రాజేష్ – అడ్వకేట్ & సర్పంచ్, గాలిభీమవరం

వరల్డ్ లా "డే" శుభాకాంక్షలు

యర్రా లత్సన్న - సీతా కళ్యాణి
న్యాయవాదులు, అనకాపల్లి-యలమంచిలి.
Cell: 9299998091, 9290540727
న్యాయ విద్యార్థులు: పెనుమత్స బలరామ్‌శేఖర్, పవన్ వర్మ, వల్లూరి చైతన్య సాయి, దంతు గోపి

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

వసతి గృహం తెరవాలని వినతి

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని జె.నాయుడుపాలెంలో నూతనంగా ప్రారంభించిన కేజీబీవీ టైప్‌-4 బాలికల వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించాలని స్థానికులు సంబంధిత అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇక్కడికి మంజూరైన కేజీబీవీని గతేడాది అక్టోబరులో ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్‌రాజు ప్రారంభించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటి వరకు 50 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటి వరకు హాస్టల్‌ను తెరవక చేయకపోవడంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారు.

ఎండలతో జాగ్రత్త

మాడుగుల : ప్రస్తుతం కాస్తున్న ఎండలు వేసవి కన్నా తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యుడు చంద్రశేఖర్ తెలిపారు. ఆసుపత్రిలో డయేరియా కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

రైవాడ ఆయకట్టు రైతుల సమావేశం నేడు

దేవరాపల్లి : రైవాడ ఆయకట్టు రైతుల సమావేశం గురువారం రైవాడ అతిథి గృహ ఆవరణలో జరుగుతుందని జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు తెలిపారు. ఖరీఫ్‌కి రైవాడ నీటిని ఏ రోజు విడుదల చేయాలనేదానిపై నీటి సంఘాల అధ్యక్షులతో చర్చిస్తామన్నారు. అందరి ఏకాభిప్రాయంతో ఆయకట్టుకి నీటి విడుదల తేదీని నిర్ణయిస్తామన్నారు. ఈ సమావేశంలో డీఈఈ సత్యంనాయుడుతో పాటు నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొంటారన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకన్య **ఆడి1:** కుమారి 21 ఎఫ్, మిరపకాయ, కుబేర, ఓ భామ అయ్యో రామ, **ఆడి2:** కుబేర, మార్గన్, **ఆడి3:** సూపర్ మ్యాన్, **ఆడి4:** జురాసిక్ వరల్డ్, ఎఫ్1 ది మూవీ, **బంగార్రాజు:** వర్జిన్ బాయ్స్, **రాజు:** 3బిహెచ్‌కె, **చోడవరం: శ్రీసాయిలక్ష్మి:** సూపర్ మేన్, **సాయిలక్ష్మి:** వర్జిన్ బాయ్స్, **పూర్ణ:** 3బిహెచ్‌కె

నాతవరంలో అత్యవసర వైద్య శిబిరం

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరం ప్రాంతంలో ప్రబలిన జ్వరాల పరిస్థితిపై 'ఈనాడు'లో 'జ్వరాలు ప్రబలుతున్నాయ్' శీర్షికతో మంగళవారం ప్రచురితమైన వార్తకు సభాపతి అయ్యన్నపాత్రుడు స్పందించారు. వైద్య శిబిరాల ఏర్పాటుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి హైమావతిని ఆదేశించారు. దీంతో బుధవారం ఇక్కడి రామాలయం ఆవరణలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వైద్యులతో శిబిరం నిర్వహించారు. ఇక్కడే రక్త పరీక్షలుచేసి వైద్యం అందించారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం వరకు శిబిరం కొనసాగింది. తెదేపా నాయకులు శిబిరాన్ని పర్యవేక్షించారు. వైద్యులు లత, విఘ్నేష్, అనూష పాల్గొన్నారు. గుమ్మడుగొండ, చమ్మచింత, మాధవనగరంలోనూ శిబిరాలు జరిగాయి. ఇక్కడ క్షేత్రస్థాయిలో సమస్యలను ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షించారు. నాలుగు ప్రాంతాల్లో సుమారు 500 మందిని పరీక్షించామని డీపీఎంఓ ప్రశాంతి తెలిపారు.

నాతవరంలో నిర్వహించిన శిబిరంలో..

అంగన్‌వాడీ చిన్నారుల్లో నవ చైతన్యం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ పిల్లల్లో మరింత చైతన్యం దిశగా అడుగులు పడుతున్నాయి. కొత్తగా ప్రవేశపెట్టిన 'నవ చేతన', 'ఆధార్ శిల' అనే రెండు పుస్తకాలతో వీరికి ఇప్పుడు ప్రత్యేక బోధన నిర్వహిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలోనే పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది పడాలనే ఉద్దేశంతో వీటిని విడుదల చేశారు. 'జాతీయ విద్యా విధానం - 2020, బాల్యారంభ సంరక్షణ - విద్య'కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే మహిళా-శిశు సంక్షేమ శాఖ సహకారంతో కేంద్రాల్లోని చిన్నారులకు బోధన ప్రత్యేక తరహాలో చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు 'నవ చేతన, ఆధార్‌శిల' పుస్తకాలు రూపొందించారు. తాజాగా ఇవి అన్ని కేంద్రాలకు సరఫరా అయ్యాయి. వీటిపై కార్యకర్తలు శిక్షణ పొందారు.

శిశువుల్లో 'చేతన'..

'నవ చేతన' పుస్తకంలో శిశువు గురించి వివరించారు. గర్భ ధారణ దశ నుంచే శిశువు తన శారీరక, మానసిక ప్రేరణ అవసరాన్ని తెలియజేస్తుంది. ఇది గుర్తించి చిన్నారుల మెదడు, శరీర అభివృద్ధిని గుణాత్మకంగా పెంచేందుకు తల్లిదండ్రులు, సంరక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని ఇందులో సూచించారు. నేను నా కుటుంబం, శరీర భాగాలు, ఆహారం రుచులు తదితర అంశాల పొందుపరిచారు. మూడేళ్ల లోపు వారికి వీటి గురించి చెప్పి వారి తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. పిల్లల్లో విషయ పరిజ్ఞానం పెంపొందించి కబుర్లు, కథలు ఎలా చెప్పాలన్నది చిత్రాలతో సహా తెలియజేశారు.

ఆధార్ శిల, నవ చేతన పుస్తకాలు

ఆట పాటల 'ఆధార్ శిల'

కేంద్రాల్లోని మూడు నుంచి ఆరేళ్లలోపు వయసు వారందరికీ ఆట, పాటలతో వినోదాత్మకంగా బోధన సాగించే అంశాల గురించి 'ఆధార్ శిల' పుస్తకంలో వివరించారు. నీతి పద్యాలను పొందుపర్చారు. రుతువులు, పండగలు, పండ్లు, కూరగాయలు, మన ఊరు, కుటుంబం తదితర ఇతివృత్తాల ద్వారా పిల్లలు పరిసరాలు, సంస్కృతిని అర్థం చేసుకోవడానికి దోహదపడేలా ఇందులో పలు అంశాలు పొందుపర్చారు.

16,858 మందికి సరఫరా..

జిల్లాలోని తొమ్మిది ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 1908 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 16,858 పిల్లలకు ఈ పుస్తకాలు సరఫరా అయ్యాయి. ఇందులోని అంశాలు చిన్నారులు, తల్లిదండ్రులకు ఎలా వివరించాలో కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఇవి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని నర్సీపట్నం సీడీపీఓ రమణి తెలిపారు.

సాగునీటికి రైతుల శ్రమదానం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : రైవాడ కుడి కాలువ కర్షకులంతా బుధవారం జట్టుగా ఏకమయ్యారు. సాగునీటి కష్టాలను శ్రమదానంతో అధిగమించడానికి పనులు ప్రారంభించారు. ఈ కాలువ కింద భూములు కలిగిన బోయిలకింతాడ, కలిగొట్ల, తిమిరాం రైతులు శ్రమదానానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ పనులను రైవాడ జలాశయ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు ప్రారంభించారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో సాగునీటి ఇబ్బందులు తొలగించడానికి తగిన చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల బ్రాంచి ఛానల్ అధ్యక్షుడు సిమ్మినాయుడు, తెదేపా మండల కార్యదర్శి దొగ్గ దేముడునాయుడు, పాల సంఘ అధ్యక్షుడు నరసింహమూర్తి పాల్గొన్నారు.

పూడిక తొలగింపు పనుల్లో పాల్గొన్న రైవాడ జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు తదితరులు

తాండవ రహదారి నిర్మాణానికి పరిశీలన

అధికారులతో మాట్లాతున్న డీఈ విద్యాసాగర్

నాతవరం: తాండవ రహదారి పరిస్థితిపై 'శాఖ మారినా రూపు మారలేదు' అనే శీర్షికతో 'ఈనాడు'లో ఈ నెల ఆరున ప్రచురితమైన కథనం అధికారుల్లో కదలిక తీసుకొచ్చింది. జల వనరుల శాఖలో ఉన్న రహదారిని సభాపతి అయ్యన్న చొరవతో ర.భ శాఖలోకి మార్పించారు. అయినా రహదారి అభివృద్ధి చెందలేదు. ఈ నేపథ్యంలో ఆర్అండ్‌బీ డీఈ విద్యాసాగర్, ఏఈ నాయుడు, స్థానిక తెదేపా నేతలు బుధవారం రహదారిని పూర్తిగా పరిశీలించారు. అవసరమైన కల్వర్టులను గుర్తించారు. మొత్తం ఏడు కిలో మీటర్ల మేర కొత్త రోడ్డు నిర్మించాలని, ఇందుకు సుమారు రూ.నాలుగు కోట్లు అవసరమని అంచనా వేశారని స్థానిక నేతలు తెలిపారు. తాండవ ఛైర్మన్ కరక సత్యనారాయణ, చమ్మచింత నాయకులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

18న స్వాతి మ్యాక్స్ సర్వసభ్య సమావేశం

చీడికాడ, న్యూస్‌టుడే: స్వాతి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 30వ సర్వసభ్య సమావేశం ఈనెల 18న నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ పాత్రుని రాముడమ్మ, సీఈఓ సేవా శ్రీనివాసరావు చెప్పారు. సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరవుతారని పేర్కొన్నారు.

19న మండల పరిషత్తు సమావేశం

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 19న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హేమ సుందరరావు చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరగనున్న సమావేశానికి సభ్యులకు ఆహ్వానాలు పంపించామన్నారు. సంబంధిత అధికారులు శాఖాపరమైన సమాచారంతో హాజరుకావాలని సూచించారు.

బాలికలకు చిత్రలేఖన పోటీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక బాలికల హైస్కూల్లో బుధవారం యువనైపుణ్య దినోత్సవం నిర్వహించారు. వృత్తివిద్య ఉపాధ్యాయినిలు జ్యోతి, శిరీషలు వృత్తివిద్యల ప్రాముఖ్యత వివరించారు. బాలికలకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుని కేవీ మాధవి పర్యవేక్షించారు.

రేపు చీడికాడలో విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీడికాడ, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగలకు నేపథ్యంలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అప్పారావు, ఏఈ వెంకటరావు చెప్పారు. చీడికాడ, తురువోలు అర్జునగిరి, తంగుడుబిల్లి, చుక్కపల్లి, చెట్టుపల్లి, పెదగోగాడ, జి.కొత్తపల్లి, వరహాపురం, వింటిపాలెం, తునివలస, ఖైలపూడి, జైతవరం తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

నేడు మరిడిమాంబ పండగ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో గురువారం మరిడిమాంబ పండగ జరగనుంది. అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని ముస్తాబు చేసి విద్యుద్దీపాలంకరణ, నేలవేషాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

అవగాహన లోపంతోనే సైబర్‌నేరాలు

నాతవరం, న్యూస్‌టుడే: ప్రజల్లో సాంకేతికపై అవగాహన లోపంతో సైబర్ నేరాలు అధికమవుతున్నట్లు నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ పేర్కొన్నారు. మండలంలోని యర్రవరంలో శక్తి టీమ్‌తో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై భీమరాజు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.5.06 లక్షలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. 61 రోజులకు గాను రూ.5.06 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో టి.సాంబశివరావు తెలిపారు. దేవాదయశాఖ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి తదితరులు లెక్కింపును పర్యవేక్షించారు.

వైకాపా నాయకుల మాటలు నమ్మొద్దు

కె.కోటపాడు: వైకాపా నాయకులు ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు నమ్మరని రాష్ట్ర వెలమకార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్ అన్నారు. బుధవారం కె.కోటపాడులో మండల తెదేపా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరెడ్డి అప్పలనాయుడు, వెలగా పైడినాయుడు, బొద్దు అక్కునాయుడు, కన్నూరు సూర్యనారాయణ, చీపురుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చంద్రయ్యపేటలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం జరిగింది. మాజీ ఎంపీపీ సబ్బవరపు పుష్పావతి, సబ్బవరపు రామునాయుడు, గ్రామపార్టీ అధ్యక్షుడు సబ్బవరపు వాసుదేవ్ తదితరులు ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు.

కె.కోటపాడులో కార్యకర్తలతో మాట్లాడుతున్న రాష్ట్ర వెలమకార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్

పశువుల పాకలు దగ్ధం

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని గర్నికంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రైతు కొర్ని బోసిబాబుకు చెందిన రెండు పశువుల పాకలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.1.10 లక్షలు ఖరీదు చేసే చూడి పాడి గేదె సజీవ దహనం కాగా మరో రూ.90 వేలు ఖరీదు చేసే పాడి గేదె పూర్తిగా కాలిపోయింది. వరి కుప్ప, వరి ఎండు గడ్డి మేటు కాలిపోయాయి. చెంచమ్మతల్లి గుడికి సమీపంలో ఈ పశువుల పాకలు ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. రూ.2.50 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పశువుల పాక

చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

మాడుగుల, న్యూస్‌టుడే: మాడుగుల రాజవీధిలో ఈనెల 13 రాత్రి జరిగిన చోరీ కేసు ఛేదించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం, క్లూస్ టీమ్, సీసీఎస్ టీమ్ రంగంలోకి దిగాయి. జిల్లా అడిషనల్ ఎస్పీ మోహనరావు, డీఎస్పీ శ్రావణి, సీ.ఐ పైడినాయుడు, మాడుగుల ఎస్సై, నారాయణరావు కేసు దర్యాప్తులో తీవ్రంగా కృషి చేస్తున్నారు. బాధితులు వేరే ఊరికి వెళ్లిన సమయంలో పలువురు తలుపు తాళం తీసి బీరువాలో ఉన్న 19.5 తులాల బంగారం, రూ 1.90వేలు నగదు అపహరించారు. మాడుగులలో ఇటీవల ఈ స్థాయిలో చోరీ జరిగిన దాఖలాలు లేవు. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిందితులను అరెస్టు చేయాలని కోరుతున్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల నుంచి విముక్తి

చోడవరం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం గురించి తెలుసుకుని ప్రోత్సహించాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) గోరేశంకరరావు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో మధ్యవర్తిత్వం పై అవగాహన ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్) గోరేశంకరరావు, జూనియర్ సివిల్ జడ్జి బి.సూర్యకళ పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాదులతో సమావేశమై మధ్యవర్తిత్వం గురించి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి గోరేశంకరరావు మాట్లాడుతూ మధ్యవర్తి ద్వారా తగాదాలు పరిష్కారమయ్యే ప్రక్రియ తెలియజేశారు. మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తే అధిక సంఖ్యలో కేసులు రాజీ పడే అవకాశాలున్నాయని వివరించారు. మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన న్యాయవాదులు మండల సింహాచలం నాయుడు, సుబ్బలక్ష్మి, పైడిరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామిరెడ్డి వెంకటరావు, పప్పల వెంకటరమణ న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి గోరేశంకరరావు, జూనియర్ సివిల్ జడ్జి సూర్యకళ

న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పట్టణంలోని న్యాయవాదులతో 'మధ్యవర్తిత్వం - దేశం కోసం' అనే నినాదంతో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి. షియాజిబాన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు నుంచి ప్రదర్శన చేపట్టారు. ఇక్కడి న్యాయవాదులు ఆరుగురు ప్రత్యేకంగా ఈ మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందారు. కక్షిదారుల్లో రాజీకి ముందుకు వచ్చే వారంతా దీని ద్వారా కేసులు నుంచి విముక్తి పొందవచ్చని న్యాయమూర్తి తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలతో వరినాట్లు వేయండి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి రైతు యంత్రాల ద్వారా వరినాట్లు వేసేలా అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారి వై. కాంతమ్మ తమ సిబ్బందికి సూచించారు. మండలంలోని పెదనందిపల్లికి చెందిన చిత్రాడ జగదీశ్వరరావు, కశింకోట శంకర్ తదితర రైతులు తమ పొలంలో యంత్రాల ద్వారా వరి నాట్లు వేస్తున్నారు. ఈ విధానాన్ని పరిశీలించడానికి సచివాలయ వ్యవసాయ, ఉద్యాన సహాయకులతో కలిసి ఆమె బుధవారం అక్కడికి వెళ్లారు. యంత్రాల ద్వారా నాట్లు వేస్తే మొక్కలు క్రమపద్ధతిలో పెరుగుతాయని, గాలి, వెలుతురు తగిలి చేను బాగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

యంత్రం ద్వారా నాట్లు వేసే విధానాన్ని వివరిస్తున్న వ్యవసాయాధికారి కాంతమ్మ

అవినీతికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోండి

మాడుగుల: మాడుగులలో గత ప్రభుత్వం పంచాయతీ ఆవరణలోని భవనంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టు నష్టాలబాటలో ఉందని దీనికి సంబంధించిన సమగ్ర విచారణ చేపట్టి తనకు నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య మార్టు నిమిత్తం వాడీవేడిగా వాదనలు జరిగాయి. మూడేళ్ల ముందు వరకూ లాభాల్లో మార్టు ఇప్పుడు నష్టాల్లోకి ఎలా వెళ్లిందని వైకాపా సభ్యుడు రామ ధర్మజ ప్రశ్నించారు. దీనిపై తెదేపా సభ్యుడు ఉండూరు దేముడు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. దీనిపై శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి కల్పించుకొని దీనిపై పూర్తి వివరాలు తెలియచేయాలని వెలుగు ఏపీవో శశికళను అడిగారు. సమగ్ర విచారణ చేసి 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అవినీతికి పాల్పడినవారి నుంచి నగదు వసూలు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విద్యార్థినులకు బహుమతుల ప్రదానం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇక్కడి పీఎంశ్రీకి ఎంపికైన జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో నైపుణ్య దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థినిలకు క్విజ్, చిత్రలేఖనం తదితర పోటీలు చేపట్టి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని మాధవి వృత్తి విద్య కోర్సులు ఉపయోగాలను వివరించారు. విద్యార్థులు ప్రసంగాలు, తమ వృత్తి నైపుణ్యాపు ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం సందడిగా సాగింది. వృత్తి విద్యా కోర్సులు శిక్షకులు జ్యోతి, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి

మాడుగుల: మాడుగుల డిగ్రీకళాశాలకు యుద్ధప్రాతిపదికన 5 ఎకరాలు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 1.5 ఎకరాలు స్థలం కేటాయించి నాలుగేళ్ల అవుతోంది. దీంట్లో కళాశాల నిర్మించడానికి ప్రతిపాదించారు. అందుకు ఈ భూమిని కళాశాలకు కేటాయిస్తూ రెవెన్యూ వారు దస్త్రం ఇచ్చారు. కాలయాపన జరుగుతున్నందున ఇటీవల జనసేన యువకులు ఇందులో నుంచి నేటికీ ఉపయోగంలోకి రాకుండా నిలిచిపోయిన ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ లోకి రహదారి ఇవ్వాలని రెవెన్యూకు విజ్ఞప్తి చేయగా దీనిపై ఆర్డీవో తహసీల్దారు ఎంపీడీవో స్థల పరిశీలన చేసి ఇది పూర్తిగా కళాశాలకు కేటాయించిన స్థలం కాబట్టి ఇందులో నుంచి రహదారికి స్థలం ఇవ్వలేమని చెప్పారు. ఇటీవల అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కళాశాల అభివృద్ధికి రూ.కోటి ప్రకటించారు. ఈ నిధులు దేనికీ ఉపయోగపడకుండా ఉండిపోతున్నారు.

ఉచిత వైద్యశిబిరాలతో నిరుపేదలకు ఆసరా

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు ఆసరా నిస్తున్నాయని సత్యసాయి సేవా సంస్థల జిల్లా కన్వీనర్ కశిరెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ సత్యసాయి సేవా సంస్థలు, శంకర్‌ఫౌండేషన్‌లు సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించగా దీనిని కశిరెడ్డి ప్రారంభించారు. 89 మంది రోగులను పరీక్షించి మందులు ఉచితంగా అందచేశారు. బండారు నారాయణ పాత్రుడు, క్యాంపు కోఆర్డినేటర్ అశ్వనీ కుమార్ పాల్గొన్నారు.

నిమ్మగెడ్డలో వైద్య శిబిరం

గొలుగొండ, న్యూస్‌టుడే: వాతావరణంలో వచ్చిన మార్పులతో జ్వరాలు ప్రబలి పరిస్థితి విషమంగా మారాకుండా ముందస్తు చర్యలు ముమ్మురంగా చేపడుతున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. పాతమల్లంపేట శివారు మారుమూల మైదాన గిరిజన గ్రామం నిమ్మగెడ్డలో బుధవారం తమ సిబ్బందితో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనారోగ్యానికి గురైన అందరికీ పరీక్షలు చేసి రక్త నమూనాల్ని సేకరించి చికిత్స అందించారు.

ఆరోగ్య వివరాలు పరిశీలిస్తున్న వైద్యాధికారి శ్యామ్‌కుమార్

డైలీరియా నివారణకు టీకాలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సంకరజాతి పాడిపశువులకు అధికంగా వచ్చే డైలీరియా వ్యాధి నివారణకు టీకాలను ప్రతి పశువుకు వేయించాలని ప్రాంతీయ పశువైద్యశాల(కె.కోటపాడు) వెటర్నరీ ఏడీ దినేశ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన బుధవారం గొండుపాలెంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. జ్వరం, నీరసం, పాలదిగుబడి తగ్గడాన్ని డైలీరియా గుర్తించవచ్చన్నారు.

కొత్తకోటలో భారీ వర్షం

రావికమతం: మండలంలోని కొత్తకోట పరిసర గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడి చిరు జల్లులతో వర్షం కురిసింది. చాలా రోజులు తర్వాత వర్షం కురవడంతో ప్రజలు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందారు.

త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ఎం.అలమండ, ములకలాపల్లి పీఏసీఎస్‌ల త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారం గురువారం జరుగుతుందని మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడునాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

గ్రంథాలయాల్లో సాహితీ గోష్ఠులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: తరచూ సాహితీ గోష్ఠులు, పుస్తక సమీక్షలు నిర్వహించాలని గ్రంథాలయ అధికారులకు సూచించినట్లు జిల్లా గ్రంథాలయాల కార్యదర్శి బి.కుమార్‌రాజు తెలిపారు. నర్సీపట్నం శాఖా గ్రంథాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. దాతల సాయంతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి గ్రంథాలయ అధికారిణి దమయంతిని అభినందించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖ జిల్లాలో 67 శాఖా గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. వీటిలో పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. పంచాయతీలు, విశాఖ కార్పొరేషన్, పురపాలికలు నుంచి దాదాపు రూ.70 కోట్ల సెస్సు బకాయి రావాల్సి ఉందన్నారు. వీటిని జమచేసేలా కృషి చేస్తున్నామని వివరించారు. భవనాల మరమ్మతుల అవసరాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

పుస్తకం పరిశీలిస్తున్న జిల్లా కార్యదర్శి కుమార్‌రాజు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక బీసీ కాలనీ మొదటి వీధిలోని కచ్చా దారులను సిమెంటు రోడ్లుగా నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు తొలగించాలి. - కె.రమణమ్మ, బీసీ కాలనీ, ✔: వార్డులోని ఇటువంటి వాటి కోసం సిద్ధం చేస్తున్న ప్రతిపాదనలో ఆ రోడ్డును చేర్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - రవి, మున్సిపల్ ఏఈ, నర్సీపట్నం

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట కాలనీలో రెండు చోట్ల కల్వర్టులు లేవు. ఆటో, ద్విచక్రవాహనాల రాకపోకలకు అవకాశం లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - అప్పారావు, స్థానికుడు ✔: త్వరలో పనులు చేపట్టి ఇబ్బందులు తొలగిస్తాం.- సంతోష్, సర్పంచి

స్పందనకు వందనం

గొయ్యి పూడ్చివేత

గొలుగొండ, న్యూస్‌టుడే: పప్పుశెట్టిపాలెం- కొత్తజోగుంపేట వద్ద ప్రధాన రహదారి మధ్యలో పెద్ద గొయ్యి పడింది. దీనిపై ఈ నెల 1న 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ర.భ.శా. అధికారులు తారు మిశ్రమంతో గొయ్యి పూడ్చించి.. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.

పీఏసీఎస్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు పీఏసీఎస్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని బుధవారం ఇక్కడ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలను స్వీకరించిన చీపురుపల్లి రామారావు పేర్కొన్నారు. సభ్యులుగా దొగ్గ వెంకటరావు, రుద్ర ఈశ్వరరావులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమకార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్ పాల్గొన్నారు.

మార్కెటు కమిటీ డైరక్టర్‌గా ప్రసాద్

చీడికాడ, న్యూస్‌టుడే: మాడుగుల వ్యవసాయ మార్కెటు కమిటీ డైరెక్టర్‌గా చీడికాడ మండలం అర్జునగిరి గ్రామానికి చెందిన జాజిమొగ్గల వెంకట సత్యప్రసాద్ నియమితులయ్యారు. అర్జునగిరి గ్రామ తెదేపా అధ్యక్షుడిగా పని చేస్తున్న ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం డైరక్టర్‌గా నియమించింది.

మండల భాజపా అధ్యక్షురాలిగా నాయుడమ్మ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి మండల భాజపా అధ్యక్షురాలిగా మారేపల్లికి చెందిన అవుగడ్డ నాయుడమ్మ (సత్యవేణి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పదవి కోసం మునుపెన్నడూ లేని విధంగా ఆశావహులు అధికమవ్వడంతో ఆ పార్టీలో కొంత ఉత్కంఠకు దారి తీసింది.

పంచాయతీ కార్యదర్శిగా నాయుడు

మాడుగుల : మేజరు పంచాయతీ మాడుగుల పంచాయతీ ఈవో మూర్తిబాబు బదిలీ ఆయిన కారణంగా రాయపిరెడ్డి నాయుడును ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇప్పటి నుంచి నాయుడు మాడుగుల పంచాయతీ బాధ్యతలు తీసుకుంటారు.

పట్టణ తెదేపా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

మాడుగుల: మాడుగుల పట్టణ తెదేపా అధ్యక్షుడిగా పుప్పాల లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి లక్ష్మీనారాయణ పేరు ఖరారు చేశారు. ఈయన తండ్రి పుప్పాల అప్పలరాజు మార్కెట్ కమిటీ ఛైర్మన్, మోదకొండమ్మ దేవస్థానం ఛైర్మన్‌గా పని చేస్తున్నారు.

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **సూపర్ మ్యాన్ (2డీ తెలుగు)**

స్క్రీన్-2 - **ఓ భామ.. అయ్యో రామ**

పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్‌గా సింహాచలంనాయుడు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ(పీఏసీఎస్) ఛైర్మన్‌గా జనసేన సీనియర్ నాయకుడు అయితి సింహాచలం నాయుడుని ఎంపిక చేస్తూ వ్యవసాయ, సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లుగా సిరికి అవతారం, ఉగ్గిన అచ్చిబాబును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు సింహాచలంనాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకన్న ఆదాయం రూ.6.25 లక్షలు

నగదు లెక్కిస్తున్న సిబ్బంది

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి ఆలయంలో బుధవారం హుండీ ఆదాయాన్ని ఈవో నీలిమ, పర్యవేక్షణాధికారి పీఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో సిబ్బంది లెక్కించారు. భక్తులు కానుకల రూపంలో రూ. 6,25,541 నగదు సమర్పించినట్లు ఈవో తెలిపారు. ఈ ఆదాయం 90 రోజులకు సంబంధించినదిగా తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణానగర్ శ్మశానవాటిక ఎదురుగా బీఆర్టీఎస్ రహదారిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన గోతులు ప్రమాదకరంగా మారాయి. – **నాగరాజు,** కృష్ణానగర్, ✓:సంబంధిత అధికారులకు విషయాన్ని తెలియజేసి సమస్యను పరిష్కరిస్తాం. – **హేమవతి, జెడీ్స, జోన్–8**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ ఉపకేంద్రం కూడలి వద్ద రహదారి రాళ్లుతేలడంతో పాటు ధూళి ఎగిరి కళ్లల్లో పడుతోంది. తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాం. – **రవి, పరవాడ,** ✓: రహదారి మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపడతాం. – **ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ**

?: అనకాపల్లి- ఆనందపురం నుంచి దేవీపురం ఆలయానికి వెళ్లే రహదారి మరమ్మతులకు గురవ్వడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. – **భక్తులు దేవీపురం,** ✓: మండల సమావేశంలో చర్చించి రహదారిని బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – **హరిణి, ఏఈ, పంచాయతీరాజ్, సబ్బవరం.**

?: సబ్బవరం గంగిరెడ్ల కాలనీలో రోడ్డును ఆనుకుని వ్యర్థాలు పేరుకుపోవడంతో వర్షాల కారణంగా కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. – **స్థానికులు, గంగిరెడ్ల కాలనీ,** ✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. – **వై. రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి సబ్బవరం.**

నూతన భవనాలు నిర్మించనున్న స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి

బీసీ సంక్షేమ అధికారిణి వసతిగృహాల సందర్శన

ఈనాడు కథనానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధి మెట్టపాలెం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి సందర్శించారు. వసతి గృహంలోని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 12న 'వసతి గృహంలో సమస్యల మోత' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి ఆమె స్పందించారు. వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. నూతన భవనాల నిర్మాణానికి ఎస్సీపీ యాజమాన్యం సీఎస్ఆర్ కింద రూ. 50లక్షలు మంజూరు చేసిందని, పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతామన్నారు. నాలుగు నెల్లలో వసతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట వార్డెన్ రజని ఉన్నారు.

ఉద్యానం.. అధ్వానం..

ఆటవస్తువుల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండల కేంద్రం సంతబయలు కోనాంకు సమీపంలో నిర్మించిన ఉద్యానవనం అధ్వానంగా మారింది. నిర్వహణ లేకపోవడంతో పార్కు లోపల పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగి అడవిని తలపిస్తోంది. ఆట వస్తువులు, బెంచీలు తదితర సామగ్రి తుప్పుపట్టిపోయాయి. పరవాడ ఫార్మాసిటీలోని లుపిన్ ఫార్మా సంస్థ సీఎస్ఆర్ నిధులు వెచ్చించి రూ. 25 లక్షలతో 2019లో పార్కును నిర్మించి వినియోగంలోకి తీసుకొచ్చింది. అనంతరం నిర్వహణను పంచాయతీకి అప్పగించారు.

ఇవీ సమస్యలు..

★ చుట్టుపక్కల కాలనీ వాసులు ఉదయం సాయంత్రం వేళల్లో ఇక్కడి పార్కులో వాకింగ్ చేస్తూ సేదతీరేవారు. ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో సాయంత్రం వేళల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొచ్చేవారు. గతకొన్నేళ్లుగా పంచాయతీ పాలకవర్గం పార్కు పట్ల నిర్లక్ష్యం వహించడంతో నిరుపయోగంగా మారింది.

అధ్వానంగా వాకింగ్ ట్రాక్

★ పార్కులోపల ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదు. బెంచీలు, ఆట వస్తువులు తుప్పుపట్టడంతో వినియోగించడానికి వీలులేకుండా పోయాయి. వాకింగ్ ట్రాక్‌లో పిచ్చి మొక్కలు పెరగడంతో స్థానికులు వాకింగ్ చేసేందుకు రావడం మానేశారు. సందర్శకుల తాకిడి లేకపోవడంతో పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పార్కును శుభ్రం చేయించి వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నాయక్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పార్కును త్వరలోనే శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

కూటమితోనే రాష్ట్రంలో అభివృద్ధి

ర్యాలీలో పాల్గొన్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితరులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని బోదువలస, అయ్యన్నపాలెం, గుల్లేపల్లి, అసకపల్లి, గొల్లలపాలెం గ్రామాల్లో బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. అనంతరం వంద శాతం కార్యక్రమాన్ని పూర్తి చేసిన బూత్ ఇన్‌ఛార్జులు ఎల్‌పీ నాయుడు, నక్క ఈశ్వరరావు, గవర హరికుమార్, వడ్డాది గౌతమ్, కర్రి ప్రసన్నకుమార్‌లను సత్కరించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెదేపా ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి భర్ణికాన సాయినాథరావు, మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, గండి వంశీదీప్, కరణం రామునాయుడు, దాసరి వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, బొండా రాజు, కళ్యాణ్‌రాజ్, మహిళలు పాల్గొన్నారు.

★ నారపాడు, బల్జిపాలెంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి భర్ణికాన సాయినాథరావు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వివరించి కరపత్రాలు అందజేశారు. తెదేపా కార్యకర్తలు కె. గోవింద్, జొన్నాడ రాజేష్, తాతారావు, రొంగలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని 77వవార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు అన్నారు. వార్డు పరిధి చేపలపాలెంలో బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రం పురోభివృద్ధి చెందుతోందన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల నగేశ్, కాకి నారాయణ, పోలవరపు అప్పారావు, వేణు, వీర్రాజు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..!

చినపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు పరిధి పిట్టవానిపాలెం నుంచి ఇస్లాంపేట వెళ్లే మార్గంలో పెదపాలెం వద్ద ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న కల్వర్టు రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. పరిసర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ప్రాంతం వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా గెడ్డలో పడిపోయే ప్రమాదముందని భయాందోళన చెందుతున్నారు. వర్షాల సమయంలో రహదారిపై నీరు పారుతుండటంతో కల్వర్టును గుర్తించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రక్షణ గోడలు లేని కల్వర్టు

బకాయిలు చెల్లించాలని నిరసన

నినాదాలు చేస్తున్న ఉపాధి కూలీలు

పరవాడ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కూలీల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. తానాం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన చేపట్టారు. గత 6 వారాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రతి వారం వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏడాదికి 200 పనిదినాలు కల్పించి రోజుకి రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. నిరసనలో సీఐటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

పురుషోత్తపురం(పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని 95వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్ పేర్కొన్నారు. పురుషోత్తపురంలోని మహతి పాఠశాలలో ప్రిన్సిపల్ వంశీమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రత, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై బుధవారం అవగాహన కల్పించారు. వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. వార్డు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్, తదితరులు

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: నాయకత్వ లక్షణాలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులు విద్యార్థి దశ నుంచి వాటిని అలవరుచుకోవాలని పెందుర్తి ఎస్సై భాస్కరరావు పేర్కొన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వరూప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు ఎంపికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న పెందుర్తి ఎస్సై భాస్కరరావు

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఏఆర్ చైతన్య అధ్యక్షతన విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమానికి సీఈవో జ్యోతి, డీన్ రమాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

చినముషిడివాడ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో..

అవీ ఇవీ

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెందుర్తి, న్యూస్‌టుడే: చినముషిడివాడ, శ్రమశక్తినగర్ ఫీడర్లలో మరమ్మతులు నిర్వహించనున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈఈ బి.సింహాచలం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఈఎస్ లేఅవుట్, పార్వతీనగర్, బంగారమ్మ కాలనీ, ఘంటసాల కళామందిర్, చలమాజీ అపార్టుమెంట్లు, ఎఫ్‌సీఐ గోదాము ఏరియా, శ్రమశక్తినగర్ చివరి బస్టాప్ ప్రాంతం, ద్రోణంరాజునగర్, ఎస్సీ బీసీ కాలనీ, అశోక్‌నగర్, సత్యానగర్, సాయినగర్, చిన్నయ్య కాలనీ, చినముషిడివాడ పాత ఊరు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం పెదముషిడివాడ ఉపకేంద్రంలో పనులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పెదముషిడివాడ, మార్కండేయనగర్‌కాలనీ, కన్నూరు, మంత్రిపాలెం, లంకెలపాలెం, వినాయకనగర్, గంజిపేట, శ్రీరామ్‌నగర్‌కాలనీ, గండిరెడ్ల కాలనీ తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదని వెల్లడించారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

లంకెలపాలెం(పరవాడ)న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును బుధవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ప్రారంభించారు. మంచినీటి సమస్య పరిష్కారానికి పాటుపడినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామారావు, సన్యాసిరాజు, నాయుడు, గంగాధర్, అప్పారావు, దేముడు పాల్గొన్నారు.

శాకంబరిగా ముత్యమాంబ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ముత్యమాంబ అమ్మవారిని బుధవారం 51 రకాల కూరగాయలతో శాకంబరి దేవిగా అలంకరించారు. గురువారం రాత్రివరకు అమ్మవారు శాకంబరి దేవిగా దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ తెలిపింది. అలంకరణకు ఉపయోగించిన కూరగాయలను పూజలు అనంతరం శుక్రవారం భక్తులకు అమ్మవారి ప్రసాదంగా అందజేస్తామని అర్చకులు శేషాద్రిశర్మ తెలిపారు.

ఏడాది పాలనలో రూ.229 కోట్లతో అభివృద్ధి

పినగాడి(పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో నియోజకవర్గంలో రూ. 229 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తెలిపారు. పినగాడి పంచాయతీ కోట్నివానిపాలెంలో రూ. 1.50 కోట్లతో చేపట్టిన రోడ్లు, కాలువలు, తాగునీటి పథకాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏడాది పాలనలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేరవేరుస్తోందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకతాటిపై నడిపిస్తోందన్నారు. భవిష్యత్తులో పెందుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కూటమి నాయకుల్లో మనస్పర్థలు ఉన్నాయని కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తవమని ఎమ్మెల్యే రమేశ్ బాబు స్పష్టం చేశారు. నాయకులంతా ఐక్యంగా ఉన్నామని, తెదేపా నాయకులు బైలపూడి హరగోపాల్ ఆధ్వర్యంలో పినగాడిలో రూ. కోటిన్నర నిధులతో అభివృద్ధి పనులు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుండు అప్పలరాజు, పంచాయతీ రాజ్ డీఈ పీవీ రమణమూర్తి, ఏఈ లక్ష్మణరావు, నియోజకవర్గం భాజపా కన్వీనర్ గొర్లె రామునాయుడు, తెదేపా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కరక దేముడు, కొరుపోలు రామునాయుడు, ఇందల రమణ, అయితి సింహాచలం నాయుడు, పిళ్లా జగన్‌మోహన్ పాత్రుడు, బి.రామగోవింద తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖరరావు, చిత్రంలో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తదితరులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సమాజ హితాన్ని కోరే వారిలో విద్యార్థులు ముందుండాలని సబ్బవరం సీఐ ఆర్ చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. సబ్బవరం డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. రహదారి భద్రత, సైబర్ నేరాలు, చట్టాలు గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ సీతాలక్ష్మి సీఐను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ శంకర్, సత్యనారాయణ, రతన్‌ప్రకాష్, ఎంవీరామకృష్ణ, లెక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న కార్పొరేటర్ సూర్యకుమారి

కె.ఎన్.పాలెం (పరవాడ)న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి అన్నారు. కె.ఎన్.పాలెం సచివాలయంలో పట్టణ డ్వాక్రా గ్రూపుల ఆర్పీలకు బుధవారం ఆమె ట్యాబ్‌లు పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలకు పారదర్శకంగా సేవలను అందించడానికి ట్యాబ్‌లు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల అచ్చిలనాయుడు, కాకి బాబు, ఈర్ల సోము నాయుడు, పాల నగేశ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆలోచనలను అంకురాలుగా మార్చి వ్యవస్థాపకులుగా మారేందుకు అధ్యాపకులు ప్రోత్సహించాలని అహబౌన మెకట్రానిక్స్ సంస్థ వ్యవస్థాపక సంచాలకుడు ఎన్.వేణుగోపాల్ పేర్కొన్నారు.

అధ్యాపకులకు సూచనలిస్తున్న వేణుగోపాల్

ఆలోచనలు అంకురాలుగా మారాలి

పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తుల రూపకల్పన చేసేలా అధ్యాపకులు ప్రయోగాత్మక బోధన చేయాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి వ్యవస్థాపకులుగా తయారుచేసేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయరహదారి లంకెలపాలెం కూడలిలో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీఐ మల్లికార్జునరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాహనాల వేగనియంత్రణకు కూడలికి 400మీటర్ల దూరంలో రెండువైపులా డ్రమ్ములు, స్టాపర్లు ఏర్పాటు చేసి వాటిపై రేడియం స్టిక్కర్లు, పరావర్తన సైన్ బోర్డులు పెట్టామన్నారు. వాహనాల వేగ నియంత్రణపై హైవే అథారిటీ అధికారులతో కలిసి మరిన్నిచర్యలు చేపట్టి లంకెలపాలెం కూడలిని ప్రమాద రహిత కూడలిగా తీర్చి దిద్దుతామన్నారు.

రహదారిపై ఉంచిన డ్రమ్ములు, స్టాపర్లు

మహిళలకు అండగా శక్తి యాప్

మాట్లాడుతున్న ఎస్సై మహాలక్ష్మి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మహిళల భద్రతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మహాలక్ష్మి మాట్లాడారు. విద్యార్థినులు ఆపదలో ఉన్న సమయంలో 112నెంబరుకు కాల్ చేయాలని సూచించారు. మహిళల భద్రతకోసం శక్తి యాప్ అండగా నిలుస్తుందన్నారు. మత్తుపదార్థాలను విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. మహిళలు ఒంటిరిగా పయనించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అసభ్యకరంగా ఎవరు ప్రవర్తించినా తల్లిదండ్రులకు, అధ్యాపక సిబ్బందికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నిద్రకు పళ్లెమైనా.. పట్టుపరుపైనా ఒక్కటే..

ఈ చిత్రం చూస్తే ఆకలి రుచి ఎరుగదు.. నిద్ర సుఖమెరగదు.. అనే సామెత గుర్తొస్తుంటుంది. విశాఖ నగర పరిధి వేపగుంటలోని ఓ కాలనీలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వచ్చిన వంట మనిషి పని అంతా అయిపోయిన తర్వాత ఓ చెట్టు కింద కాసేపు ఇలా పెద్ద పళ్లెంలో హాయిగా నిద్రపోయింది. ఇది చూసిన వారంతా నిద్రకు పళ్లెమైనా. . పట్టుపరుపైనా ఒక్కటే అని అంటూ చిత్రాలు తీసుకున్నారు.– న్యూస్‌టుడే, వేపగుంట

మరమ్మతులకు నోచుకోని మంచినీటి బోర్లు

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేస్తున్న మంచినీటిబోర్లు అనతికాలంలో మరమ్మతులకు గురై మూలకు చేరుతున్నాయి. వాటిని సకాలంలో బాగు చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బోర్లు కొన్నిచోట్ల వీధుల మధ్యలో ఉండటంతో రాకపోకలు సాగించే సమయంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బోర్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అనేకమార్లు మొరపెట్టుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రెండురోజుల క్రితం బీసీకాలనీలో తెదేపా నాయకులు 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యను తెలియజేశారు. ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, విరాట్‌నగర్, గొల్లనారాయణపురం, బంటాకాలనీ పరిసర ప్రాంతాల్లోని బోర్లకు మరమ్మతులు చేయడం, రోడ్డుకు అడ్డంగా ఉన్నవాటిని తొలగించడం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మరమ్మతులకు గురైన గవర జగ్గయ్యపాలెం మంచినీటి బోరు

పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు వినియోగించాలని టోక్యో మెట్రోపాలిటన్ వర్సిటీ, డామస్కస్ కార్పొరేషన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామ అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక రచన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుగియామ అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, MVP Colony Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. YEDLA VENKATA SURYAKUMARI** W/o Yedla Simhachalam, D/o Guvvala Sambasiva Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that piece and parcel of site measuring 19.5 Sq. yards or 16.30 sq. meters being an undivided and unspecified 1/16th share out of total extent of 357 Sq. yards along with a Flat bearing Flat No.203, d. No.2-10/21, assessment No.1086420093 with a total plinth area of 625 SFT (including common areas and balconies) in the first floor of SUNDAR NIVAS covered by S.No.153 of Chinamushidivada village situated at Sujatha Nagar within the limits of Greater Visakhapatnam Municipal Corporation, in the registration Sub-District of Pendurthi is measured and bounded by: **East:** House belongs to G Sanjeeva Rao and Road; **South:** Site belongs to Smt. Perrim Devi; **West:** Site belongs to Kanaru Subash, Kanuru Sridevi, Surapuneni Satish Kumar; **North:** Remaining site of vendor

Measurements:
East to West : 34 feet or 28.42 meters
North to South : 94.6 feet or 28.80 meters

Boundaries of Flat No.203 in the first floor:
East: Open space; **South:** Flat No.204; **West:** Open space; **North:** Flat No.202

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.15.07.2025
Mobile No.98851 66648
Email: sreenivaskoduri@gmail.com

న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్‌నేషనల్ లా డే శుభాకాంక్షలు

బేతిన శ్రీనివాస్ అడ్వకేట్ & నోటరీ సబ్బవరం
బేతిన రాజ రాజేశ్వరి అడ్వకేట్ సబ్బవరం
గొర్లి రాజేష్ అడ్వకేట్ & సర్పంచ్ గాలిభీమవరం

అంతర్జాతీయ న్యాయ దినోత్సవం శుభాకాంక్షలు

విశాఖపట్నం జిల్లా మరియు పెందుర్తి మండలం న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నా హృదయపూర్వక అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

మళ్ళ తులసీరామ్ అడ్వకేట్
పెందుర్తి - విశాఖపట్నం.
Ph: 9348422444

(c) eenadu

ఉద్యోగులకు చదరంగం పోటీలు

'ఈనాడు-ఛాంపియన్' ఆధ్వర్యంలో బుధవారం జడ్పీ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. అనంత నగరంలోని నెహ్రూ యువ కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ఉద్యోగులు పాల్గొని సత్తా చాటారు. విజేతలకు సీఈఓ జి.శివశంకర్, ఉప సీఈఓ జి.వెంకటసుబ్బయ్య 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్ ట్రోఫీలు అందజేశారు.

-న్యూస్‌టుడే, అనంతపురం క్రీడలు

పూర్తి వివరాలు 6వ పేజీలో..

గుత్తి, కదిరి మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుత్తి, కదిరి మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు గుంతకల్లు డివిజన్ అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతి గురువారం డోన్, గుత్తి, తాడిపత్రి మీదుగా సికింద్రాబాద్ నుంచి తిరుపతికి రైలు వెళ్లనుంది. ఈనెల 31 నుంచి ఆగస్టు 28 వరకు ఈ సర్వీసు కొనసాగుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి ఇదేమార్గంలో ఆగస్టు 1 నుంచి 29 వరకు నడవనుంది. ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ధర్మవరానికి, ప్రతి ఆదివారం ధర్మవరం నుంచి నాందేడ్‌కు వెళ్లే రైలు నంద్యాల, ఎర్రగుంట్ల, కడప,తిరుపతి, పాకాల, కదిరి మీదుగా ధర్మవరానికి వెళ్లనుంది. ఈ సర్వీసులు ఆగస్టు3 నుంచి 31 వరకు నడుస్తాయని తెలిపారు.

మడకశిర నగరపంచాయతీ పీఠం తెదేపా కైవసం

చైర్మన్‌గా నరసింహరాజ ఏకగ్రీవం

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర నగర పంచాయతీ పీఠం ఎట్టకేలకు తెదేపా కైవసం చేసుకొంది. గడిచిన నాలుగేళ్లుగా వైకాపాకు చెందిన వారే ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లుగా కొనసాగారు. ఇటీవల బలపరీక్ష నిర్వహించి వారిని పదవి నుంచి తప్పించారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. బుధవారం నగరపంచాయతీ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ సమక్షంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక నిర్వహించారు. 20 మంది కౌన్సిలర్లు ఉండగా ఎన్నికలో 16 మంది కౌన్సిలర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పాల్గొన్నారు. 15వ వార్డు తెదేపా కౌన్సిలర్ కె.నరసింహరాజును ఛైర్మన్‌గా బలపరుస్తూ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నాలుగో వార్డు తెదేపా కౌన్సిలర్ ప్రభావతిని వైస్ ఛైర్‌పర్సన్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారి ఛైర్మన్, వైస్ ఛైర్‌పర్సన్‌లతో ప్రమాణస్వీకారం చేయించారు. వైకాపాకు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు గైర్హాజరు కావటంతో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజా, వైస్ ఛైర్‌పర్సన్ ప్రభావతి

కృత్రిమ కొరత.. అన్నదాత కలత

- దొంగచాటుగా ఎరువుల నిల్వ
- అధికధరకు విక్రయించేలా పన్నాగం

ఈనాడు, అనంతపురం

వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో ఖరీఫ్ సాగు ఆలస్యమవుతున్న నేపథ్యంలో పుండు మీద కారం చల్లినట్లుగా కొందరు ప్రైవేటు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రాయితీపై ఎరువులను ఆధార్ కార్డు ద్వారా విక్రయించాల్సి ఉంది. వ్యాపారులు ఎక్కడికక్కడ నిల్వలను దాచేసి డిమాండ్ పెరిగిన సమయంలో ధరలు పెంచి అమ్ముతున్నారు. ఎవరికి ఎంత విక్రయించారనే వివరాలు నమోదు చేయడం లేదు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో అధికారులు తనిఖీ చేయగా ఎరువుల దుకాణాల్లో స్టాక్ మాయం అయినట్లుగా గుర్తించారు.

బస్తాపై రూ.50 పెంచి..

హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువలకు నీరు విడుదల చేస్తున్న నేపథ్యంలో ఎరువులకు డిమాండ్ మొదలవుతుంది. రాయదుర్గం, బొమ్మనహాళ్, కణేకల్లు, గార్లదిన్నె, శింగనమల మండలాల్లో వరి రైతులకు యూరియా, డీఏపీ అధికమొత్తంలో ఎరువులు అవసరం అవుతాయి. ఈ నేపథ్యంలో కృత్రిమ కొరత సృష్టించి బస్తాపై రూ.50 నుంచి రూ.150 వరకు పెంచి విక్రయించేందుకు కొందరు వ్యాపారులు ప్రణాళికలు రచిస్తున్నారు. మరికొందరు తమకు కేటాయించిన ఎరువులను రైతులకు కాకుండా కాంప్లెక్స్ ఎరువులు తయారుచేసే పరిశ్రమలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

జిల్లాలో ఖరీఫ్‌కు ఇలా.. (మెట్రిక్ టన్నులు)	
అందుబాటులో	
ఎరువులు	49,828
కాంప్లెక్స్	23,732
యూరియా	14,035
ఎంఓపీ	4,864
డీఏపీ	4,344

● రాయదుర్గంలోని ఓ ఎరువుల దుకాణంలో బుధవారం అధికారులు తనిఖీ చేశారు. అంతకుముందు రోజు 800 బస్తాలు స్టాక్ వచ్చినట్లుగా రికార్డుల్లో ఉంది. గోదాములో 100 బస్తాలు మాత్రమే ఉన్నాయి. ఒక్కరోజులో 700 బస్తాలు ఎక్కడికెళ్లాయని ప్రశ్నించగా.. రైతులకు విక్రయించానంటూ వ్యాపారి బుకాయించాడు. అందుకు సంబంధించిన బిల్లులు మాత్రం లేవు. దీంతో అధికారులు 6ఏ కేసు నమోదు చేసి దుకాణాన్ని సీజ్ చేశారు.

● అనంతపురం పరిధిలో ఎరువులు, పురుగుల మందు డీలర్ల సంఘానికి చెందిన ఓ నాయకుని దుకాణంలో తనిఖీ చేయడానికి అధికారులు వెళ్లారు. సదరు నాయకుడు స్థానిక ప్రజాప్రతినిధికి ఫోన్ చేసి తనిఖీలు జరగకుండా అడ్డుకున్నారు.

రాయదుర్గంలోని ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

అలంకారప్రాయంగా ఈ-పాస్ యంత్రాలు

కేంద్ర ప్రభుత్వం రైతులకు రాయితీపై ఎరువులు అందిస్తోంది. వ్యాపారుల అక్రమాలకు పాల్పడకుండా ఈ-పాస్ వ్యవస్థను తీసుకొచ్చింది. రైతు ఆధార్‌కార్డు నంబరుతో బయోమెట్రిక్ వేయించుకుని ఎరువులు విక్రయించాల్సి ఉంటుంది. జిల్లాలో సగానికి పైగా దుకాణాల్లో ఈ-పాస్ యంత్రాలను మూలనపడేశారు. గోదాముల్లో నిల్వలకు ఈ-పాస్‌లో వివరాలకు పొంతన ఉండటం లేదు.

తనిఖీలు చేస్తున్నాం..

- ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయాధికారి

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్క్వాడ్ జిల్లాలో తనిఖీలు చేస్తోంది. ఇటీవల రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పరిశీలనలో తేలిన అంశాలపై త్వరలోనే నివేదిక అందజేస్తారు. దాన్ని బట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

శాంతిభద్రతల పరిరక్షణకే పల్లెనిద్ర: ఎస్పీ

సెట్టూరు, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకోవడానికి 'పల్లెనిద్ర' చేపట్టినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. బుధవారం సెట్టూరు మండలం అనుంపల్లి బస్టాండ్ సమీపంలో ఏర్పాటు 'పల్లెనిద్ర' సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా సోదరభావంతో ఉంటేనే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళలు, యువతులు 'శక్తియాప్'ను చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకుని ఆపదలో ఉన్నప్పుడు ఉపయోగించాలని కోరారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే 100, లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవిబాబు, సీఐ వంశీకృష్ణ, ఎస్సై రాంభూపాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనుంపల్లిలో మాట్లాడుతున్న ఎస్పీ జగదీష్

కౌన్సెలింగ్‌లో ఒకటి.. ఉత్తర్వులో మరొకటి!

సర్వేయర్ల బదిలీలపై వివాదం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా సర్వే-భూమి రికార్డుల శాఖ అధికారులు బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియకు తూట్లు పొడిచారు. గ్రామ సర్వేయర్ల బదిలీల తీరుపై ఏకంగా ప్రభుత్వానికే ఫిర్యాదులు వెళ్లడం గమనార్హం. పారదర్శకంగా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని సర్కారు మార్గదర్శకాలు జారీ చేసినా సంబంధిత యంత్రాంగం ముడుపులకే ప్రాధాన్యం ఇవ్వడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధుల పేరుతో సొమ్ము చేసుకున్న వ్యవహారం వివాదానికి దారి తీసింది. అటు బాధితులు.. ఇటు ఇద్దరు ప్రజాప్రతినిధులు ఆధారాలతో సహా రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్‌కు (సీసీఎల్ఏ) ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

> అనంత గ్రామీణ మండల పరిధిలో పనిచేస్తున్న సర్వేయర్ ర్యాంకు 200లోపే. గత నెల 29న జరిగిన కౌన్సెలింగ్‌లో అదే మండలంలోని ఆకుతోటపల్లి సచివాలయాన్ని కోరుకున్నారు. బదిలీ ఉత్తర్వుల్లో ఆత్మకూరు మండలానికి వెళ్లాలని ఉంది. అన్యాయం చేశారంటూ బాధిత ఉద్యోగి జేసీ, ఏడీ దృష్టికి తీసుకెళ్లారు.

స్థానాలు తారుమారు

గత నెల 29న అనంత కలెక్టరేట్ ఆవరణలో అనంత, శ్రీసత్యసాయి జిల్లాల్లో పని చేస్తున్న గ్రామ సర్వేయర్లకు బదిలీల కౌన్సెలింగ్ జరిగింది. ర్యాంకుల ఆధారంగా కాకుండా ఇష్టారాజ్యంగా సీనియార్టీ జాబితా తయారీరు చేసిన తీరుపై ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఆ రోజు అర్ధరాత్రి దాకా నిరసన తెలిపారు. ఎట్టకేలకు ర్యాంకుల ఆధారంగా మరొక జాబితా తయారు చేసి కౌన్సెలింగ్ జరిపారు. అనంతలో 476, శ్రీసత్యసాయిలో 420 సచివాలయాల్లో 827 మంది సర్వేయర్లు పని చేస్తున్నారు. వీరిలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 624 మందికి బదిలీ చేసినట్లు రికార్డు నమోదు చేశారు. కౌన్సెలింగ్ తర్వాత మరో 180 మందికిపైగా స్థానాలు లేక వెనక్కి వచ్చారు. ఈక్రమంలో కౌన్సెలింగ్‌లో కోరుకున్న స్థానం, ఉత్తర్వులో పేర్కొన్నది తారుమారు అయింది. తక్కువ ర్యాంకుల వారిని సైతం దూర ప్రాంతాలకు ఉత్తర్వులు ఇవ్వడంతో వివాదం తలెత్తింది.

ఆ నలుగురు...: బదిలీల బాగోతంలో నలుగురు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అనంత ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న ఇద్దరు, శ్రీసత్యసాయి ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న ఒకరు, అనంత నగరానికి సమీపంలో ఉన్న ఓ మండల సర్వేయర్ కలిసి దళారీ అవతారమెత్తారు. ఆ నలుగురు అక్రమ బదిలీల తతంగాన్ని నడిపిస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేసిన ముగ్గురిని బెదిరించినట్లు సమాచారం. బదిలీలపై పీజీఆర్ఎస్‌లోనూ విజ్ఞప్తులు అందించారు. వారం రోజులుగా స్పందన లేకపోవడంతో సీసీఎల్ఏకు ఆధారాలతో ఫిర్యాదులు పంపినట్లు ఓ బాధితుడు తెలిపారు.

విచారణ చేయిస్తాం.. -శివనారాయణశర్మ, జేసీ

బదిలీల ప్రక్రియ అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి రాలేదు. కౌన్సెలింగ్ జరిగిన సమయంలో తాను లేను. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేస్తాం. అక్రమాలు జరిగినట్లు తేలితే తగిన చర్యలు తీసుకుంటాం.

సమావేశానికి హాజరైన ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు

రామగిరి ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా

రామగిరి, న్యూస్‌టుడే: రామగిరి ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి సంజీవయ్య వెల్లడించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ ఎన్నికకు ఇద్దరు సభ్యులే హాజరు కావడం, ఎంపీపీ పదవీ మహిళా రిజర్వేషన్ ఉండటంతో వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ వాయిదా కొనసాగుతుందన్నారు. నసనకోట, పేరూరు-1 ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, కరెన్న హాజరుకాగా మిగిలిన 7 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. వీరిలో ఆరుగురు వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యులు ఉండటం గమనార్హం. పేరూరు-1, మాదాపురం ఎంపీటీసీ సభ్యులు ఇప్పటికే తెదేపా కండువాలు కప్పుకొన్నారు. మిగిలిన ఆరుగురు వైకాపా ఎంపీటీసీ సభ్యులు. వీరిలో సమన్వయ లోపం కారణంగానే ఎన్నికకు గైర్హాజరైనట్లు చర్చ జరుగుతోంది. ఎన్నికలు జరగకపోవడంతో ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న కరెన్న కొనసాగే అవకాశం ఉంది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

కొబ్బరి కొండెక్కింది!

హిందూపురం, న్యూస్‌టుడే: ఏ గుడికి వెళ్లినా భక్తులు టెంకాయ తీసుకెళ్తారు.. ఏ రుచికరమైన వంట చేయాలన్నా కొబ్బరి వాడకం తప్పనిసరి.. అలాంటి కొబ్బరి ధర నేడు ఆకాశాన్నంటింది. మార్కెట్‌లో ఇన్నాళ్లు రూ.20 ఉన్న కొబ్బరి కాయ నేడు రీటైల్ వ్యాపారులు రూ.50కి విక్రయిస్తున్నారు. కొన్ని మాసాల కింద కిలో ఎండుకొబ్బరి రూ.80 ఉండగా నేడు రూ.400కు చేరడంతో వినియోగదారులు కొనలేక లబోదిబోమంటున్నారు.

యళ్లనీరు ఎంత పనిచేసింది..!

కర్ణాటక ప్రాంతం టిప్టూరు, మాండ్య, సమీప ప్రాంతాలైన మధుగిరి, శిర, కునిగల్, అమరాపురం తదితర ప్రాంతాల్లో అధికంగా కొబ్బరి తోటలు ఉన్నాయి. ఇక్కడి నుంచి కొబ్బరికాయలు రాష్ట్రానికి సరఫరా చేస్తున్నారు. అయితే కర్ణాటక ప్రాంతంలో గత వేసవిలో ఎండలు అధికంగా ఉండటంతో కొబ్బరి నీళ్ల (యళ్లనీరు) వినియోగం పెరిగింది. దీంతో వీటి ధర కూడా పెరగటంతో రైతులు ఎక్కువ కాయలను కొబ్బరినీళ్ల వ్యాపారులకే విక్రయించారు. దీనివలన చెట్టులో కాయ పూర్తిస్థాయిలో సిద్ధం కాక ముందే వాటిని చెట్టునుంచి తొలగించటంతో చెట్టు తెగుల బారినపడింది. దీని ప్రభావంతో దిగుబడి తగ్గింది. డిమాండ్ మేరకు కాయల సరఫరా లేనందున ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు పెరిగాయి.

శ్రావణ మాసంలో పెరిగే అవకాశం: ప్రస్తుతం ఆషాఢ మాసంలోనే కొబ్బరి కాయల ధరలు ఈ విధంగా ఉంటే శ్రావణమాసంలో మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రతి సోమ, శనివారాల్లో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, గృహప్రవేశాలు, ఇతర శుభ కార్యక్రమాలు అధిక సంఖ్యలో జరుగుతాయి. ఆ సమయంలో వాటి ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు.

జోరుగా విక్రయాలు.. దక్కని ధరలు

ఆందోళనలో చీనీ రైతులు

అనంత మార్కెట్ యార్డులో చీనీ రాసులు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: చీనీ సాగుకు రైతులు ఆరుగాలం కష్టపడుతున్నారు. రూ.లక్షలు పెట్టుబడి పెడుతున్నారు. దిగుబడి భారీగా తీస్తున్నారు. తీరా పంట కోసి సంతకు తీసుకొస్తే దళారులు, వ్యాపారులు ఏకమై నిలువునా మోసం చేస్తున్నారు. రెండేళ్ల నుంచి చీనీకాయల ధరలు పెరగకపోవడంతో కనీసం పెట్టుబడి ఖర్చులు గిట్టుబాటు కాక రైతులు ఆందోళన చెందుతుంటే.. వ్యాపారులు తరుగు, కమీషన్ తీసుకోవడమే కాకుండా ధరలు తగ్గించి నడ్డి విరుస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇంత జరుగుతున్నా మార్కెటింగ్‌శాఖ నిద్ర వీడలేదు. కనీసం జిల్లా యంత్రాంగమైన చీనీ సంతపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని సంతలో బుధవారం 1,227 టన్నుల చీనీకాయలను రైతులు విక్రయించారు. గైరంగకాయలు అసలు రాలేదని అంతా సీజనల్‌కాయలు వచ్చాయని యార్డు అధికారులు నివేదికలో స్పష్టం చేశారు. ధరలు పరిశీలిస్తే.. టన్ను గరిష్ఠం రూ.15వేలు,మధ్యస్థం రూ.11వేలు, కనిష్ఠం రూ.3వేలు చొప్పున ధరలు పలికాయని యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు.

పుట్టపర్తిలో దొంగల బీభత్సం

- 9 ఇళ్లలో భారీగా నగదు, నగలు మాయం
- కలెక్టర్ క్యాంపు, ఎస్పీ కార్యాలయాలకు సమీపానే చోరీ

ఓ ఇంటిలో బీరువాలోని వస్తువులను పడేశారిలా..

ఈనాడు, పుట్టపర్తి -న్యూస్‌టుడే, పుట్టపర్తి: జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వసతిగృహాలకు సంబంధించి మూడు బ్లాక్‌ల పరిధిలోని తొమ్మిది ఇళ్లకు ఉన్న తాళాలు పగలగొట్టి రూ.8.25 లక్షల నగదు, 36 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. ఆసుపత్రిలో రాత్రి విధులకు వెళ్లిన వైద్యులు, సిబ్బంది ఇళ్లనే లక్ష్యంగా చేసుకున్నారు. బీరువాల్లో ఉన్న వస్తుసామగ్రిని చిందరవందరగా పడేశారు. ఉదయం విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న వైద్యులు, సిబ్బంది గుర్తించి ఆసుపత్రి వర్గాలకు తెలియజేశారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

అర్ధరాత్రి వచ్చి.. వేకువజామున వెళ్లి..

వసతి గృహాల్లోని సీసీ కెమెరా పుటేజ్‌లు పరిశీలించగా ముసుగులు వేసుకున్న నలుగురు అర్ధరాత్రి 1.30 గంటలకు వచ్చి... వేకువజామున 4.10 గంటలకు బయటకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ ఆధారాలను సేకరించాయి. ఎస్పీ రత్న, డీఎస్పీ విజయ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రి డైరెక్టర్ గురుమూర్తి, వైద్యులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై లింగన్న తెలిపారు.

కానిస్టేబుళ్ల ద్విచక్రవాహనాలూ అపహరణ

పుట్టపర్తి పురపాలిక పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లో మంగళవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సత్యసాయి ఆసుపత్రి బయట ఎక్సైజ్ కానిస్టేబుల్ నందకుమార్, డీసీఆర్బీలో పనిచేస్తున్న కానిస్టేబుల్ భాస్కర్ ద్విచక్ర వాహనాలు చోరీకి గురికావడం గమనార్హం.

ముసుగు వేసుకున్న దొంగలు (సీసీ కెమెరా చిత్రం)

పరిశ్రమలను తనిఖీ చేయకపోతే ఎలా?

అధికారులపై కలెక్టర్ అసంతృప్తి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'జిల్లాలో ప్రమాదకర పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి. వాటి భద్రతా ప్రమాణాలు, ఇతరాత్ర సౌకర్యాలపై తరచూ తనిఖీ చేసి నివేదికలు పంపించే బాధ్యత మీది కాదా. నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే శాఖపరమైన చర్య తీసుకుంటాం. బాధ్యతతో పని చేయాలి' అని కలెక్టర్ వినోద్‌కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. బుధవారం తన కార్యాలయంలో జిల్లా స్థాయి సంక్షోభ బృంద సమీక్షా సమావేశం జరిగింది. అత్యంత ప్రమాదకర రసాయనాల పరిశ్రమలు నాలుగు, సాధారణ ప్రమాదకర రసాయనాల పరిశ్రమలు ఏడు ఉన్నాయని కలెక్టర్ అన్నారు. ఈ 11 పరిశ్రమలను తనిఖీ చేసి 15 రోజుల్లోపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఇప్పటిదాకా ఎన్ని తనిఖీ చేశారంటూ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వారి నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఆగ్రహించారు. అన్ని పరిశ్రమల్లో మాక్ డ్రిల్ జరగాలి. లికేజీ లింక్డ్ సైరన్ ఏర్పాటు చేయాలి. ప్రతి 45 రోజులకోసారి ఈ తరహా సమీక్షలు ఉండాలన్నారు. సమావేశంలో ఫ్యాక్టరీస్ ఉప ముఖ్య తనిఖీ అధికారి రాధాకృష్ణ, డీఐసీ శ్రీనివాస్‌యాదవ్, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ మునిప్రసాద్, ప్రజారోగ్య ఈఈ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పీ4 లక్ష్యాలపై దృష్టి

పీ4 కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో పీ4పై వీసీ నిర్వహించారు. జిల్లాలో బంగారు కుటుంబాలు 68,381 ఉంటే.. ఇప్పటి దాకా దాతలు 18,396 కుటుంబాలను దత్తతకు తీసుకున్నారని కలెక్టర్ వివరించారు. దాతలను గుర్తించే విషయంలో తాడిపత్రి గ్రామీణం, యల్లనూరు, బొమ్మనహాళ్, కళ్యాణదుర్గం, విడపనకల్లు మండలాలు బాగా వెనుకపడ్డాయన్నారు.

'జగన్ యువతకు ఉగ్రవాదాన్ని నూరిపోస్తున్నాడు'

లేపాక్షి మండలం బిసలమానేపల్లిలో రచ్చబండలో మాట్లాడుతున్న రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

హిందూపురం, న్యూస్‌టుడే : ఎన్నికల అనంతరం ఏడాది వరకు బయటికి రాని జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం పరామర్శలు, పర్యటనలు అంటూ యువతకు ఉగ్రవాదాన్ని నూరి పోస్తున్నాడని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, సత్యసాయిజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లి, లేపాక్షి మండలం బిసలమానేపల్లి గ్రామాల్లో జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇక్కడ జన్మించక పోయినా వెనకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారన్నారు. అనేక విద్యాసంస్థలు తీసుకొచ్చి విద్యాహబ్‌గా మార్చారన్నారు. అదే బాటలో హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సహకారంతో పరిశ్రమలు తీసుకొచ్చి పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. తర్వాత మంత్రి హిందూపురంలో ఏర్పాటు చేసిన సూర్యఘర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీ బీకే పార్థసారథి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(c) eenadu

సూర్యఘర్‌లో మహిళ భాగస్వామ్యమే కీలకం

మంత్రి అనగాని సత్యప్రసాద్

హిందూపురం, న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంలో మహిళల భాగస్వామ్యం కీలకమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని జీవీఎస్ ప్యాలెస్‌లో సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోటి నివాస గృహాలపై సూర్యఘర్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నామన్నారు. గ్రామాల్లో అందరూ ఇళ్లపై సోలార్ ఘర్ ఏర్పాటు చేసుకొంటే ఆదర్శగ్రామంగా ఎంపిక చేసి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు. పరోక్షంగా కాలుష్యం లేని గ్రామాలుగా మార్చవచ్చన్నారు. కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మీద రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అనంతరం సోలార్ వినియోగిస్తూ లబ్ధిపొందుతున్న వారిని మంత్రి, కలెక్టర్ సత్కరించారు. అంతకు ముందు ప్రచారపత్రాలు విడుదల చేశారు. మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఆర్డీవో ఆనందర్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, విద్యుత్తు ఎస్ఈ సంపత్‌కుమార్, డీపీవో సమత, ఈఈ భూపతి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, నియోజక వర్గం తెదేపా సమన్వయ కర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కార్యదర్శి బాలాజీ, సూర్యఘర్ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



పథకం కరపత్రాలను విడుదల చేస్తున్న మంత్రి, కలెక్టర్, అధికారులు

క్రీడాపోటీలతో ఉద్యోగుల్లో నూతనోత్తేజం

‘ఈనాడు ఛాంపియన్’ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు

విజేతలకు ట్రోఫీలు అందజేసిన జడ్పీ సీఈఓ శివశంకర్, ఉప సీఈఓ వెంకటసుబ్బయ్య

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో విసుగెత్తిన ఉద్యోగులకు క్రీడాపోటీలు మానసిక ఉల్లాసం, నూతనోత్తేజాన్ని నింపుతాయని జడ్పీ సీఈఓ జి.శివశంకర్ అన్నారు. ఉద్యోగులు గెలుపోటములతో సంబంధం లేకుండా ఆటల పోటీల్లో పాల్గొని ఒత్తిడిని దూరం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం ‘ఈనాడు ఛాంపియన్’ ఆధ్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్తు పరిధిలో పని చేసే ఉద్యోగులకు నెహ్రూ యువకేంద్రంలో చదరంగం పోటీలు జరిగాయి. ముగింపు కార్యక్రమానికి సీఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటల్లో గెలుపోటములను జీర్ణించుకునే వారు నిజ జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా లక్ష్యాలను అధిగమిస్తారని అభిప్రాయపడ్డారు. ‘ఈనాడు-ఈటీవీ’ యాజమాన్యం పాఠకులకు వార్తలను అందించడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. జడ్పీ ఉప సీఈఓ జి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఉద్యోగుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభ పాటవాలను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు శాఖల వారీగా క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ‘ఈనాడు’ యాజమాన్యం సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. ప్రస్తుతం గెలిచిన వారు జిల్లా స్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ‘ఈనాడు’ యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సతమతమవుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఆటవిడుపుగా చదరంగం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కేవలం వార్తలు అందించడమే కాకుండా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంలో ‘ఈనాడు’ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

విజేతలు వీరే..

జడ్పీ ఉద్యోగులకు నిర్వహించిన చదరంగం పోటీల్లో ఎస్.షబ్బీర్ నియాజ్ ప్రథమస్థానం సాధించారు. నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో అందరిని ఓడించి ఫైనల్‌కు చేరారు. ఫైనల్లో పి.మోహన్‌స్వరూప్‌ను ఓడించి ట్రోఫీ అందుకున్నారు. రన్నరప్ ట్రోఫీని మోహన్‌స్వరూప్ అందుకున్నారు. ఫైనల్ వరకు ఇద్దరు చక్కటి ప్రతిభ ప్రదర్శించారు. నాకౌట్ దశ పోటీలు కావడంతో ప్రారంభం నుంచి ఆసక్తి రేపాయి. కొన్ని పోటీలు నిమిషాల వ్యవధిలోనే ముగిశాయి. విజేతలకు సీఈఓ జి.శివశంకర్, ఉప సీఈఓ వెంకటసుబ్బయ్య ట్రోఫీలు అందజేశారు.

ఆనందంగా ఉంది

- ఎస్.షబ్బీర్ నియాజ్, విజేత

‘ఈనాడు ఛాంపియన్’ చెస్ పోటీల్లో ప్రథమస్థానం సాధించడం ఆనందం కలిగించింది. ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల నైపుణ్యాన్ని అంచనా వేసుకోవడానికి అవకాశం లభించింది. జిల్లాస్థాయి పోటీల్లోనూ రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

ఇలాంటి పోటీలతో ఒత్తిడి దూరం

ఉద్యోగులు ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే ఇలాంటి పోటీల్లో పాల్గొనాలి. గెలవడం, ఓడటం ముఖ్యం కాదు. పోటీల్లో పాల్గొంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ‘ఈనాడు’ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రెండోస్థానం సాధించడం సంతోషంగా ఉంది. **- మోహన్‌స్వరూప్, రన్నరప్**

డంపింగ్ యార్డు వద్దంటూ నిరసన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: స్థానిక ప్రజల ఆరోగ్యం.. పచ్చని పొలాలను తీవ్రంగా దెబ్బతీసే డంపింగ్ యార్డు వద్దే వద్దంటూ నాలుగు గ్రామాల ప్రజలు బుధవారం అనంత కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. తొలుత అనంత నగర ప్రధాన రహదారుల వెంట నిరసన ప్రదర్శన చేపట్టారు. డంపింగ్ యార్డు వద్దు.. ప్రజల ఆరోగ్యం ముద్దు.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆ తర్వాత కలెక్టరేట్ ప్రధాన గేటు ముందు బైఠాయించారు. రాప్తాడు నియోజకవర్గం ఎ.నారాయణపురం, నరసనాయనికుంట, నాగిరెడ్డిపల్లి, కొడిమి గ్రామాల నుంచి వందలాది మంది ఈ నిరసనలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల పెద్దలు బల్లారి వెంకటరాముడు, జగన్మోహన్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, పెద్దన్న, రామసుబ్బారెడ్డి, దామోదర్, సన్నప్పయ్య తదితరులు మాట్లాడుతూ నగర శివారులోని గుత్తిరోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును తమ గ్రామాల సమీపంలో ప్రభుత్వ స్థలానికి తరలిస్తామంటూ కొన్ని రోజులుగా అధికారుల బృందాలు వచ్చాయి. త్వరలోనే ఇక్కడికి తరలిస్తామంటూ చెప్పారు. నగర చెత్తను తమ ప్రాంతాల సమీపంలో నిల్వ చేస్తే నాలుగు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. పొలాలపై ఆధారపడి జీవిస్తున్నాం. ఆ యార్డు వస్తే పచ్చని పొలాలు నాశనం అవుతాయి. ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని వాపోయారు. యార్డును తమ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ఒప్పుకొనేది లేదన్నారు. బలవంతంగా తరలించాలని చూస్తే అడ్డుకుంటామన్నారు. ఆ తర్వాత మూకుమ్మడిగా కలెక్టరేట్ లోపలికి చొచ్చుకెళ్లడానికి యత్నించారు. పది మందిని లోపలికి తీసుకెళ్తామని పోలీసులు సర్దిచెప్పడంతో ఉద్రిక్తత పరిస్థితులు సద్దుమణిగాయి. అనంతరం పలువురు కలెక్టర్‌ను కలిసి తమ వ్యథను విన్నవించారు.

అనంత నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

వేతనాలు ఇవ్వకపోతే తాగునీరు బంద్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణానికి తాగునీటిని అందించే గొల్లపల్లి తాగునీటి పథకం నిర్వహణలో కీలకంగా పని చేసే కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వినోద్ పేర్కొన్నారు. ఆయన కార్మికులతో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను బుధవారం కలిసి సమస్యను విన్నవించారు. సమ్మె నోటీసును అందజేశారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే ఆగస్టు 1వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని, పట్టణానికి నీటి సరఫరాను నిలిపివేస్తామని ప్రకటించారు. విధి లేని పరిస్థితుల్లో తాము సమ్మెలోకి వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఆరు నెలలుగా అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి రెడ్డి, రమేష్, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మిక నాయకులు

హంద్రీనీవాతో రాయలసీమ సస్యశ్యామలం : కాలవ

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: హంద్రీనీవాతో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. హంద్రీనీవా కాలువ నిర్మాణానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. వాటి ఫలాలు, ఫలితాలను పూర్తిస్థాయిలో అనుభవించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడి పనులు పూర్తి చేశారన్నారు. బుధవారం జిల్లా తెదేపా కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, కురుబ సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ నారాయణస్వామితో కలిసి మీడియా సమావేశంలో కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. హెచ్ఎన్ఎస్ఎస్ పథకం చరిత్రలో నిలిచిపోయే శుభ దినమన్నారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మల్యాల వద్ద కృష్ణాజలాలు విడుదల చేయనున్నారని తెలిపారు. హంద్రీనీవాను పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ఒక దశకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో ఈ పథకం ఎలాంటి ప్రగతి నోచుకోలేదన్నారు. గాలేరు-నగరి, హంద్రీనీవా రెండు పథకాల లక్ష్యాలు 40 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టి 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందించాలని ఎన్టీఆర్ కలలు కన్నారని, ఆ కలలు సాకారమవుతాయన్నారు. 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువలో నీరు పారడం, 40 టీఎంసీలు రాయలసీమకు రావడంతో చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారన్నారు. ముఖ్యమంత్రికి రాయలసీమ రైతులు, ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు, వెంకటశివుడుయాదవ్

EENADU Classifieds

EDUCATION

GNM అడ్మిషన్స్: ఇంటర్మీడియట్‌లో Any Group పాస్ స్టూడెంట్స్‌కి G.N.M (Nursing)కి గవర్నమెంట్ సీట్స్ కలవు. అనంతపురం నందు గల గర్ల్స్ కాలేజీలో అడ్మిషన్స్ పొందవచ్చు. G.మురళి Cell: 9030661651, ATP.

JOBS

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 81976 59359.

ATP నందు పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్లు, సూపర్ వైజర్లు కావలెను. Males/ Females. ఆకర్షణీయమైన జీతం. ✆ : 94906 95786.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కేఎస్ఎన్‌లో పరీక్ష ఫలితాల విడుదల

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: స్వయం ప్రతిపత్తి కలిగిన కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ప్రిన్సిపల్ సత్యలత బుధవారం విడుదల చేశారు. 663 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 447 మంది ఉత్తీర్ణులయ్యారు. బీఏలో 85 మందికి 61 మంది, బీకాంలో 221 మందికి 160, బీబీఏలో 29 మందికి 12 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్ష ఫలితాలు కళాశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 21వ తేదీలోపు రీవాల్యుయేషన్, పర్సనల్ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. అధ్యాపకులు శివశంకర్, లక్ష్మీరంగయ్య, రామలింగారెడ్డి, నాగభూషణం, సింధు, రామకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పురం వైకాపాలో కుదుపు

- ఫలించిన దీపిక మంత్రాంగం
- అగ్ర నాయకులపై అధిష్ఠానం వేటు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం వైకాపా చరిత్రలో భారీ కుదుపు చోటుచేసుకుంది. కాంగ్రెస్, ఆ తరువాత వైకాపాలో 30 ఏళ్లుగా అగ్ర నాయకులుగా కొనసాగుతున్న పార్టీ మాజీ సమన్వయకర్తలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిలపై వేటుపడింది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాలతో వారిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం రాత్రి ఒక ప్రకటన జారీ అయింది. వారం రోజుల కిందట దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, ప్రస్తుత సమన్వయకర్త దీపికా వేణురెడ్డిలు వేరు వేరుగా, పోటాపోటీగా జనసమీకరణతో నిర్వహించారు. ఈ వేడుకల్లో వారిద్దరూ తాము పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల పార్టీ ఓటమి తరువాత, ఇక్కడ వర్గపోరు రాజుకోవడం, ఇటీవల అది మరింత ముదరడంతో అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

సమన్వయకర్త ఫిర్యాదుతోనే..

తనకు పోటీగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సమన్వయకర్త దీపికా, ఆమె భర్త వేణురెడ్డిలు బుధవారం పార్టీ అధ్యక్షుడు జగన్‌ను కలిసి విన్నవించారు. వారు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. దీంతో ఆయన వారిని పార్టీ నుంచి తొలగించాలని ఆదేశించడం, వెంటనే తొలగింపు ప్రకటన జారీ కావడం జరిగిపోయాయి.

ఇక గడ్డుపరిస్థితే!

నవీన్ నిశ్చల్ గతంలో మూడు ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ మెజార్టీతో ఓడిపోయాడు. 2009 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి భారీగా ఓట్లు తెచ్చుకొని రెండో స్థానంలో నిలిచిన చరిత్ర అతనికి ఉంది. వేటు పడిన ఇద్దరు నాయకులు నియోజకవర్గంలో పట్టు ఉన్నవారే కావడం, ఇక బలమైన నాయకులు వైకాపాలో లేకపోవడంతో ఇక ఆ పార్టీ కోలుకోవడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

పెద్దారెడ్డి విషయంలో తగ్గేదే లేదు..

జగన్ వెనకేసుకురావడంపై జేసీ ధ్వజం

తాడిపత్రి, న్యూస్‌టుడే: వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్లలో పెద్దారెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనేక అక్రమాలు చేశారని, ఆయన విషయంలో తగ్గేదే లేదని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడిపత్రిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి... పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వడం లేదని స్పందించడంపై జేసీ మండిపడ్డారు. ఎప్పటి నుంచో నేరస్వభావం ఉన్న వ్యక్తి అని, గిట్టని వారుంటే వారి చీనీ చెట్లను నరికి కక్ష తీర్చుకోవడం.. నాటుసారా, గంజాయి విక్రయాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంటారు. తన కుటుంబసభ్యులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపిన విషయం గుర్తు లేదా..? అని జగన్‌ను ప్రశ్నించారు. గత ఐదేళ్లలో జైళ్లకు పంపినా, బస్సులను నిలబెట్టి రూ.కోట్లు నష్టం వచ్చేలా చేసినా ఎన్నడూ బాధపడలేదన్నారు. పెద్దారెడ్డి నా ఇంట్లోకి వచ్చి అసభ్యకర వ్యాఖ్యలు చేశారని... అధికారంలోకి వచ్చినా, రాకపోయినా ఫ్యాక్షన్ చేస్తానని ఎన్నోసార్లు బహిరంగంగానే చెప్పిన వ్యక్తిని ఎలా తాడిపత్రికి రానిస్తానన్నారు. అలాంటి వ్యక్తిని జగన్ ఎలా వెనకేసుకొస్తారని ధ్వజమెత్తారు. పెద్దారెడ్డి వైకాపాలో ఉండటానికే అర్హతలేదన్నారు. ఐదేళ్లలో తాడిపత్రిని సర్వనాశనం చేశారని, అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించుకుని, పురపాలిక స్థలాన్ని ఆక్రమించాడని ఆరోపించారు. త్వరలోనే అక్రమ నిర్మాణాన్ని కూల్చేస్తామన్నారు.

మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేయాలి

ఎస్పీ జగదీశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి, మత్తు, ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగానికి అడ్డుకట్ట వేయాలని ఎస్పీ జగదీశ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్సు హాలులో పోలీసు అధికారులతో బుధవారం ఎస్పీ అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, కేసుల నమోదు, ఛేదనల గురించి సర్కిళ్ల వారీగా సమీక్షించి, సీడీ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అతివేగం, నిర్లక్ష్యం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిపై దృష్టి సారించాలన్నారు. బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఫాస్ట్ ట్రాక్ కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, నిందితులను సత్వరమే అరెస్టు చేయడం, దర్యాప్తు సకాలంలో పూర్తి చేయడం, పెండింగ్‌లో ఉన్న కేసులు తగ్గించడం వంటి అంశాల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసాపత్రాలను ఎస్పీ అందజేశారు. అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్, రూరల్ సీఐ శేఖర్, డీటీ ఆర్బీ విజయభాస్కర్‌గౌడ్, శివగంగాధర్ రెడ్డి, పీసీఆర్ సీఐ దేవానంద్, సీఐలు జయపాల్‌రెడ్డి, ధరణి కిశోర్, క్రాంతికుమార్, ఆర్ఐ పవన్‌కుమార్, ఎస్సై రాంబాబు, కానిస్టేబుల్ రాంబాబు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

అంతర్ జిల్లా క్రికెట్ పోటీలకు అండర్-16 జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కడపలో గురువారం నుంచి జరగనున్న అంతర్ జిల్లా అండర్-16 క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ప్రకటించారు. ఇటీవల అనంత క్రీడాగ్రామంలో ఎంపిక పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ పాటవాలు చూపిన క్రీడాకారులను తుది జట్టుకు ఎంపిక చేశారు. జట్టు వివరాలను జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి ప్రకటించారు. ఆర్.స్వస్తిక్ (కెప్టెన్), ఎన్.సంజయ్‌కుమార్ (వైస్ కెప్టెన్), జి.కౌశిక్ (వికెట్ కీపర్), కె.ఆశిష్, యు.తన్మయ్ కార్తీక్‌రెడ్డి, జేయిడ్ అభినయ్ సాత్విక్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కుశల్‌సాయి, దేవాంశ్, కిరణ్‌కుమార్, లిఖిత్, సంతోష్, అఖిల్‌కుమార్, నీహార్, కార్తీక్ ఎంపికయ్యారు. శిక్షకుడిగా షోయబ్‌ను నియమించారు. ఎంపికైన జట్టును ఏసీఏ అడ్మిన్ మేనేజరు సాగర్‌చౌదరి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి, పలువురు సభ్యులు అభినందించారు. అంతర్ జిల్లా పోటీల్లో సత్తాచాటి విజేతగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఎంపికైన జట్టు ఇదే..

చిత్తూరు జట్టు విజయకేతనం

రోహిత్‌రోషన్ (72)

చైత్రవర్ధన్ (69)

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ విజేతగా చిత్తూరు జట్టు నిలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవడంతో మొదటి స్థానం దక్కింది. చివరి మూడురోజుల మ్యాచ్‌లో అద్భుతమైన విజయం సాధించిన అనంతపురం జట్టుకు రెండో స్థానం దక్కింది. ఎవరూ ఊహించని తరహాలో అనంతపురం జట్టు నెల్లూరు జట్టుపై 4 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. నెల్లూరు జట్టు సవాల్‌గా విసిరిన 315 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా అధిగమించడంతో రన్నరప్‌గా నిలిచింది. ఈ గెలుపులో అనంత బ్యాటర్లు రోహిత్ రోషన్ (72), చైత్రవర్ధన్ (69) తక్కువ బంతుల్లోనే పరుగుల వరద పారించడంతో విజయం సులువైంది. నెల్లూరు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 319 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టుకు 5 పరుగుల ఆధిక్యత లభించిన విషయం తెలిసిందే. అనంతపురం జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 44.5 ఓవర్లలోనే 6 వికెట్లకు 315 పరుగులు చేయడం అద్భుతమే. కర్నూలు, కడప జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే కడప జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 249 పరుగుల ఆధిక్యం లభించింది. కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 74.1 ఓవర్లలో 268 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కడపకు మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత లభించడంతో 3 పాయింట్లు, కర్నూలుకు ఒక పాయింటు దక్కింది. సీనియర్ విభాగం అంతర్ జిల్లా క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలి

కమలానగర్, న్యూస్‌టుడే: కరవు జిల్లాలో ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త, మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి టవర్‌క్లాక్ వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బహుజనులకు ఏఐబీఎస్‌పీ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్న సమయంలో ఆర్డీటీ, సత్యసాయి ట్రస్టులు ముందుకు వచ్చి ఆదుకున్నాయన్నారు. ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా నిలిపివేయటం సరికాదన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏను వెంటనే పునరుద్ధరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త పరంజ్యోతి, రాజారావు, ఉపాధ్యక్షుడు శ్రీరాములు, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐబీఎస్‌పీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రరావు

అప్పులబాధతో యువకుడి ఆత్మహత్య

పెబ్బేరు పట్టణం, న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా గుత్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేవంత్‌కుమార్ (27) బుధవారం తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా పెబ్బేరులో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై యుగంధర్‌రెడ్డి తెలిపారు. తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్న రేవంత్‌కుమార్ సోమవారం తన బొలెరో వాహనంలో గుత్తి మార్కెట్ నుంచి పచ్చిమిర్చి లోడ్ వేసుకుని నిజామాబాద్ వెళ్లి వస్తుండగా బుధవారం రాత్రి పట్టణంలోని జాతీయ రహదారిలో కొత్తకోట బైపాస్ పక్కన వాహనాన్ని నిలిపి తన సోదరుడు కిరణ్‌కుమార్‌కు వీడియో కాల్ చేసి తాను చనిపోతున్నానని, అప్పుల వివరాలు పుస్తకంలో రాశానని, భూమి అమ్మి వాటిని తీర్చాలని, అమ్మను జాగ్రత్తగా చూసుకోమని పురుగు మందు తాగినట్లు వివరించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి పంచనామా చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించామని పేర్కొన్నారు.

కడుపునొప్పి తాళలేక బలవన్మరణం

మంజునాథ్

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని బాలేపల్లి గ్రామానికి చెందిన రామలింగప్ప, లక్ష్మీదేవిల కుమారుడు మంజునాథ్(30) బుధవారం తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంజునాథ్‌కు కడుపునొప్పి ఎక్కువగా ఉందని ఇంట్లో సరకుల గదిలో ఉరేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు ఏఎస్ఐ రమణ తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి వివాహం కూడా నిశ్చయమైందని, అంతలోనే ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్థులు తెలిపారు.

స్థల వివాదంతో ఆగిన ఉరుసు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని తుంగోడు మలుపు వద్దనున్న షా ఫక్రుద్దీన్ దర్గా ఉరుసు రెండు రోజుల ఉత్సవాలు స్థలం వివాదం కారణంగా మొదటి రోజు బుధవారం నిలిచి పోయాయి. తమ మధ్య నెలకొన్న వివాదంపై స్థానిక దర్గా పీఠాధిపతి జిక్రియ, ఇతర మత పెద్దలు, దర్గా స్థలం యజమాని సుధాకర్‌రెడ్డి, మరి కొందరు కలిసి సీఐ రాఘవన్, ఇన్‌ఛార్జి ఎస్సై వెంకటేశ్వర్లు, స్థానిక ఉప తహసీల్దార్ రెడ్డిశేఖర్‌లను కలిసి ఇరువర్గాలు వినతిపత్రాలు అందజేశారు. ఉరుసు నిర్వాహణకు ఉన్నతాధికారులు తమకు అనుమతి ఇచ్చారని మత పెద్దలు చెబుతుండగా, ఈస్థలం సమస్యపై ఇన్‌ఛార్జి తహసీల్దార్ మారుతీ ప్రసాద్‌ను కలిసి విన్నవించాలని రెడ్డిశేఖర్ వారికి తెలియజేశారు. స్థలం సమస్యపై రికార్డుల పరిశీలించనున్న నేపథ్యంలో ఇరువర్గాలు సంయమనం పాటించాలని సీఐ వివరించారు.

పీజీ విద్యార్థి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పీజీ విద్యార్థి ఉన్నట్టుండి మృతి చెందారు. కారణం తెలియరాలేదు. విద్యుదాఘాతమా లేదా ఫిట్సా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఘటనపై విద్యార్థి స్నేహితులు ఆందోళన వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి చెందిన జానా శ్రీకాంత్(22) నెల్లూరుగ్రామీణ మండలంలోని ఓ ఫార్మసీ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. పార్ట్‌టైం కింద నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్నారు. బుధవారం ఆసుపత్రిలో పనిచేస్తుండగా ఉన్నట్టుండి కింద పడిపోయారు. ఫిట్స్ వచ్చిందని ఆసుపత్రిలో పనిచేసే నర్సులు సీపీఆర్ చేశారు. అనంతరం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మృతుని స్నేహితులు ఆసుపత్రికి చేరుకొని ఆందోళన చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఆరోపించారు. ఆసుపత్రి వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృత్యువాత

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మండల పరిధిలో బోయకొట్టాల గ్రామ శివారులో అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని యువకుడు మృతదేహం వెలుగులోకి వచ్చింది. 544-డి జాతీయ రహదారిలో బుధవారం ఉదయాన్నే స్థానికులు 30 ఏళ్ల లోపు వయసు ఉన్న గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం పక్కనే జాకీ కంపెనీ డ్రాయర్ పూర్తిగా చిరిగిపోయి ఉంది. చేతిపై ఆంగ్లంలో అల్లుఅర్జున్ పేరుతో పచ్చబొట్టు, ఎస్ అక్షరాలు ఉన్నాయి. యువకుడి తల, గొంతు, నడుము భాగం పూర్తిగా ఛిద్రమై గుర్తుపట్టలేని విధంగా తయారైంది. మృతదేహంపై ఎలాంటి దుస్తులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మంగళవారం రాత్రే ఎక్కడో హత్యచేసి మృతదేహాన్ని రోడ్డుపై పడేసి వాహనంతో తొక్కించారా...? లేక గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందా...? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. బుక్కరాయసముద్ర సీఐ పుల్లయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

గ్రామాలకు శ్రీరామిరెడ్డి పథకం నీరు

రాయదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎట్టకేలకు శ్రీరామిరెడ్డి పథకం కార్మికులు సమ్మె విరమించడంతో 100 రోజుల తర్వాత రాయదుర్గానికి నీరు చేరింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి 65 మంది కార్మికులు సమ్మెబాట పట్టిన విషయం విదితమే. నీరు రావడంతో అధికారులు సంపులను శుభ్రంచేసి గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ★ కళ్యాణదుర్గం పట్టణ సమీపంలోని శ్రీరామిరెడ్డి పంప్‌హౌస్ వద్ద ఫేస్-4 ప్రధాన పైపులైన్‌కు రంధ్రాలు పడటంతో నీరు వృథా పోయింది. నీటి ఉద్ధృతికి నేల కోతకు గురవడంతో సిబ్బంది పైపులకు మరమ్మతులు చేస్తున్నారు.

జలధికి తరలిన పీర్లు

పీర్ల ఊరేగింపులో భక్తులు...

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని చిన్న పీర్లు బుధవారం సాయంత్రం కోట జలధికి, అక్కడి నుంచి వినాయక సర్కిల్ మీదుగా కె.బి.ప్యాలెస్ వద్దనున్న బావి వద్దకు వెళ్లి గంగస్నానం చేశాయి. పీర్ల కలయికను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

తాగునీటి ఇక్కట్లు తీరుస్తాం

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

కంబదూరు, న్యూస్‌టుడే: మండలంలోని రాంపురంలో తాగునీటి ఇక్కట్లు తీర్చడానికి ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం రాంపురం, నూతిమడుగు గ్రామాల్లో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా అబ్జర్వర్ నాగేశ్వర యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వసతిగృహాలకు ఇన్‌ఛార్జులే దిక్కు!

బీసీ కళాశాల వసతి గృహం

న్యూస్‌టుడే, రాయదుర్గం

రాయదుర్గం నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాలకు ఇన్‌ఛార్జి వార్డెన్‌లే దిక్కవటంతో పర్యవేక్షణ కొరవడి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రానికి రాయదుర్గం ఎక్కువ దూరంలో ఉండటంతో వార్డెన్లు ఇక్కడకు రావడానికి సుముఖత చూపడం లేదు. దీనికితోడు పలువురు తరచుగా బదిలీలు చేయించుకోవడంతో ఆ ఖాళీల్లో ఉన్న అధికారులకే రెండు, మూడు వసతి గృహాల బాధ్యతలు అప్పగిస్తున్నారు. మండలాల వారిని పట్టణంలోని వసతి గృహాలకు ఇన్‌ఛార్జులుగా నియమించారు. దీంతో వారు మండలం నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరంలోని మరో ప్రాంతానికి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. దీంతో వారు ఏ హాస్టల్‌ను పూర్తిస్థాయిలో పర్యవేక్షించే పరిస్థితి లేదు. మరోవైపు వార్డెన్లు సరిగా లేకపోవడంతో ఆ ప్రభావం విద్యార్థుల క్రమశిక్షణతోపాటు ఆహార పదార్థాల నాణ్యత, చదువుపై పడుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఒక్కరికే రెండు, మూడు బాధ్యతలు

గుమ్మఘట్ట బీసీ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణకు పట్టణంలోని కళాశాల బాలుర హాస్టల్, ప్రీమెట్రిక్ హాస్టల్‌లకు ఇన్‌ఛార్జిగా నియమించారు. పట్టణంలోని బాలికల వసతి గృహం వార్డెన్‌కు బీసీ బాలికల వసతి గృహం బాధ్యత అప్పగించారు. బొమ్మనహాళ్ బీసీ వార్డెన్‌కు కణేకల్లు హాస్టల్‌కు ఇన్‌ఛార్జిగా నియమించారు. సోమలాపురం ఎస్సీహాస్టల్ వార్డెన్‌కు డి.హీరేహాళ్ బీసీ హాస్టల్‌ను కేటాయించారు.

త్వరలో సర్దుబాట్లు చేస్తాం

-గంగాద్రి, ఏఎస్‌డబ్ల్యూ, కళ్యాణదుర్గం డివిజన్

ఇటీవల బదిలీలు జరగటంతో పలు వసతి గృహాలకు ఇన్‌ఛార్జులను నియమించాం. కళ్యాణదుర్గం డివిజన్‌లో 15 వసతి గృహాలకు ఏడుగురు మాత్రమే రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారు. వాటిలో ఒకరికి మూడు, మిగిలిన వారికి రెండేసి హాస్టళ్లను కేటాయించాం. త్వరలో సర్దుబాట్లు చేస్తాం. ఉద్యోగులంతా జిల్లా కేంద్రానికి సమీపంలోని వసతి గృహాలను కోరుకోవడంతో స్థానికంగా ఈ పరిస్థితి నెలకొంది.

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మునివేలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని బొమ్మనహాళ్ మండల సభలో సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీపీ పద్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో పలువురు సభ్యులు మాట్లాడారు. గౌనూరులో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో విజయభాస్కర్, ఈవోఆర్డీ దాస్, పశువైద్యాధికారి మన్మదరెడ్డి, ఏఈఈ శీనానాయక్, ఉప ఎంపీపీ రమేష్, నాగరత్నమ్మ, తిమ్మప్ప పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సభలో ఊకొడుతూ... ఉండిపోయేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించారు. బుధవారం సభలో పథకాల అమలు తీరును ఆయా శాఖల అధికారులు వివరించారు. ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పరిష్కరించేలా చర్యలు తీసుకోలేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో శివశంకర్, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీలు కాంతమ్మ, అనూరాధ, అధికారులు హాజరయ్యారు.

ప్రసంగిస్తున్న ఎంపీపీ మారుతమ్మ

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం

ర్యాలీలో జడ్జి రమ్య, న్యాయవాదులు

అవగాహన కల్పిస్తున్న జడ్జి భాను తదితరులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతోనే కేసులు సులువుగా పరిష్కరించుకోవచ్చని జడ్జి రమ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. న్యాయవాదులు వన్నూరుస్వామి, లోకానంద, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి భాను తెలిపారు. బుధవారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన మాట్లాడారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పార్థసారధి చౌదరి, కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

కుందుర్పి, న్యూస్‌టుడే: అపిలేపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఆరుగురు ఉపాధ్యాయులను బుధవారం హెచ్ఎం బీసీ తిమ్మప్ప, పాఠశాల కమిటీ ఛైర్మన్ చిరంజీవి ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు పాఠశాలకు రూ.10 వేల విలువైన క్రీడా దుస్తులు అందించారు. ఈ సన్మాన సభలో సర్పంచి హసీనాఅతావుల్లా, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మయ్య, ఈరప్ప తెదేపా నాయకులు కర్తనపర్తి రామాంజినేయులు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బూత్‌స్థాయి అధికారుల శిక్షణ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక డ్వామా కార్యాలయంలో రాయదుర్గం ఎన్నికల ఈఆర్‌ఓ ఎన్.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల బూత్‌స్థాయి అధికారుల శిక్షణ బుధవారం ముగిసింది. మాస్టర్ ట్రైనర్ వెంకటరమేష్, తహసీల్దార్లు నాగరాజు, రజాక్ వలీ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సుజాత పాల్గొన్నారు.

ఉరవకొండ: ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో వ్యవహరించాల్సిన తీరుపై ప్రత్యేక ఉప కలెక్టర్, నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తిప్పేనాయక్ పలు సూచనలు చేశారు. వారం రోజులుగా సాగిన బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. కూడేరు మండలానికి చెందిన బీఎల్‌వోలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకుడు డాక్టర్ అయ్యన్న, ఈడీటీ వరప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని సీతమ్మకుంటలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆ ప్రాంతానికి చెందిన మహిళలు బుధవారం సాయంత్రం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. సీతమ్మకుంట వద్ద ఉన్న బోరుకు మరమ్మతు చేయించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏఈ నరసింహులు తెలిపారు.

సస్యరక్షణతోనే దిగుబడులు

కుందుర్పి: పంటల సాగులో సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ఏవో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అపిలేపల్లిలో నిర్వహించిన 'పొలం పిలుపు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు శుద్ధిచేసిన విత్తనాలు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి హసీనాఅతావుల్లా, ఏఈఓలు రమేష్, కులశేఖర్, రైతులు ఈరన్న, గజ్జప్ప, విరుపాక్షి, నాగరాజు, హనుమంతరాయుడు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లను అరికట్టండి

ఉరవకొండ: ఉరవకొండ మేజరు పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవి, వార్డు సభ్యుడు రామాంజనేయులు డిమాండు చేశారు. బుధవారం కార్యదర్శి గౌస్‌సాహెబ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అలాగే వారు గవిమఠం సహాయక కమిషనరు రాణిని కలిశారు.

రోడ్ల దుస్థితి కనబడటం లేదా?

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం నియోజవర్గంలోని గ్రామీణ రోడ్ల అధ్వాన పరిస్థితి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తేదేపా నాయకులకు కనబడటం లేదా? అంటూ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి గోపాల్ ఎద్దేవా చేశారు. బుధవారం ముద్దలాపురం నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు నరసింహులు, మండల కార్యదర్శి నాగరాజు నాయక్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. తదుపరి సీపీఐ జెండాను ఆవిష్కరించారు.

తరగతి... వసతి అక్కడే!

ఒకేగదిలో మంచాలు, చదువుకుంటున్న విద్యార్థినులు

ఇరుకు గదుల్లో విద్యార్థినుల ఇక్కట్లు

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: గుమ్మఘట్ట మండలం గోనబావి గ్రామంలో 2017లో రూ.24 కోట్లు కేటాయించి ప్రారంభించిన జ్యోతిబా పులే గురుకుల పాఠశాల భవనం పనులు అసంపూర్తిగా మారాయి. ప్రస్తుతం సొసైటీ భవనంలో కొనసాగుతున్న పాఠశాలలో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. 2019 వరకు 30 శాతం పనులు పూర్తయ్యాయి. తదుపరి అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం కనీసం ఒక్క ఇటుక కూడా పేర్చకపోవడం గమనార్హం. దీంతో కోట్ల రూపాయలు ఖర్చుచేసి చేసిన పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఈ భవనం రాయదుర్గం- బీటీ ప్రాజెక్టు రహదారి పక్కనే ఉండటంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

గది ఒక్కటి.. తరగతులు మూడు

ప్రస్తుతం పాఠశాల తరగతులు, వసతి గృహాన్ని గుమ్మఘట్ట కంబళ్ల సొసైటీలో నిర్వహిస్తున్నారు. ఇక్కడి రెండు గదుల్లోనే 5వ తరగతి నుంచి పదోతరగతి వరకు 282 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. సొసైటీ గదులు చాలక ఒకే గదిలో తరగతుల నిర్వహణ, మంచాలు, ట్రంకు పెట్టెలు, విద్యార్థినుల రాత్రి నిద్ర తదితరాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో గదిలో మూడు తరగతులకు బోధించడం కష్టంగా మారిందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

నిధులు రాగానే పనులు: నాగిరెడ్డి ఈఈ

గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఇటీవల మంత్రి సవితమ్మ, విప్ కాలవ శ్రీనివాసులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. స్పందన రాగానే పనులు త్వరగా పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకుని విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తాం.

స్థలం కేటాయింపు హర్షణీయం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు కూటమి ప్రభుత్వం అమరావతిలో స్థలం కేటాయించడంపై వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ల వెంకటేశప్ప, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయం విశ్వనాథ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సుబ్రమణ్యం, వాసు, అశ్వర్థనారాయణ, సుందరబాబు, సందీప్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతికి నివాళి

కళ్యాణదుర్గం గ్రామీణం, గుంతకల్లు: కళ్యాణదుర్గం మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలా నరేంద్ర బాబు మృతిచెందగా.. మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి నివాళులు అర్పించారు. ★ టీపీఆర్ ట్రస్టు అధ్యక్షుడు, కసాపురంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయ వ్యవస్థాపకుడు పరశురాముడు మృతికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం సంతాపం తెలిపారు.

నేడు ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లులోని ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు ఉంటుందని ఈవో నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. ఈనెల 26 నుంచి నేమకల్లు, మురడి, కసాపురం ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కళ్యాణదుర్గంలోని ఓ దుకాణంలో దస్త్రాలు పరిశీలిస్తూ..

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం పట్టణంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులు బుధవారం తనిఖీలు చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సాలురెడ్డి, జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, సబ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్రభూపతి, వ్యవసాయాధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు. పలు దుకాణాల్లో నిల్వల వ్యత్యాసాలు గుర్తించి కేసులు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

రాయదుర్గం పట్టణం: నిబంధనలు పాటించకపోతే లైసెన్సులు రద్దు చేస్తామని రాష్ట్ర విజిలెన్స్ అధికారి సాలిరెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమల ఎరువుల దుకాణంలో పలు దస్త్రాలు పరిశీలించారు. అనుమతులు లేని రూ.2.60 లక్షల విలువైన ఎరువులు గుర్తించి విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించారు. ఏవో అహ్మద్‌బాష, నాగరాజు పాల్గొన్నారు.

కణేకల్లు: ఎరువులు అధిక ధరలకు అమ్మినా, అక్రమంగా నిల్వ చేసినా చర్యలు తప్పవని తనిఖీ అధికారులు హెచ్చరించారు. బుధవారం కణేకల్లు క్రాసింగులోని కోరమాండల్, పీఏసీఎస్ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారులు ఎన్‌సాల్‌రెడ్డి, నరేంద్రభూపతి, బాలు నాయక్, జగదీష్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఏడీఏ సాలురెడ్డి, విజిలెన్స్ అధికారి నరేంద్ర భూపతి హెచ్చరించారు. ఉద్దేహాళ్‌లోని ఓ విత్తన విక్రయ దుకాణాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏవో సాయికుమార్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించండి

మొక్కనాటి నీరు పోస్తున్న వెంకటరమణ నాయక్

రాయదుర్గం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా వృత్తి విద్యాధికారి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎం.వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. బుధవారం రాయదుర్గం జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉరవకొండ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, సీనియర్ అధ్యాపకుడు వీరేష్, జువాలజీ అధ్యాపకుడు జయరాం నాయక్ పాల్గొన్నారు.

గుంతను పూడ్చరూ...

రాయదుర్గం పట్టణం నేతాజీ రోడ్డులో తాగునీటి పైపుల మరమ్మతులకు తీసిన గుంతలు అలాగే వదిలేశారు. దారికి ఆనుకొని ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గుంత తవ్వి వారం రోజులైనా.. నేటికీ పూడ్చలేదు. సంబంధిత అధికారులు తక్షణం గుంతను పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఫిట్టర్ జగన్నాథ్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాగునీటి పైపుల లీకేజీ అరికట్టి గుంతను పూడ్చివేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

పీఎఫ్‌సీ ప్రారంభానికి చర్యలు: డీఆర్‌డీఏ పీడీ

కామన్ ఫెసిలిటీ సెంటర్‌ను పరిశీలిస్తున్న శైలజ, గంగాధర్ తదితరులు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బళ్లారి రోడ్డులోని కామన్ ఫెసిలిటీ సెంటర్(పీఎఫ్‌సీ)ను బుధవారం డీఆర్‌డీఏ పీడీ శైలజ, డీపీఎం గాంగాధర్ పరిశీలించారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతో చర్చించి త్వరలో సీఎఫ్‌సీ ప్రారంభానికి చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక దుర్గాదేవి మండల సమాఖ్య కార్యాలయంలో పలు దస్త్రాలు పరిశీలించారు. పుర భవనం, నిరుపయోగంగా మారిన కుట్టు మిషన్లపై ఆరా తీశారు. మార్కెట్‌లో డిమాండు ఉన్న మునగ విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం వెలుగు ఏసీ గోవిందప్ప, కణేకల్లు, గుమ్మఘట్ట వెలుగు ఏపీఎంలు ఆంజనేయులు, నారాయణస్వామి, ఐదు మండలాల సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

'74ఉడేగోళం'లో రోడ్డు పక్కన చెత్తను తీయిస్తున్నశివశంకర్ తదితరులు

దారుల్లో చెత్తవేస్తే జరిమానా: జడ్పీ సీఈవో

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: చెత్తదిబ్బల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, వెంటనే వాటిని తొలగించాలని జడ్పీ సీఈవో శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం రాయదుర్గం నియోజకవర్గం ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో కొండన్న, డిప్యూటీ ఎంపీడీవో మురళికృష్ణతో కలిసి ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. రాయదుర్గం- అనంతపురం జాతీయ రహదారి, ఆవులదట్ల, 74ఉడేగోళం ప్రాంతాల్లో దారుల వెంట చెత్త వేస్తున్న వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, పింఛన్ల పంపిణీ తదితరాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చెత్తసేకరణ, పారిశుద్ధ్య పనుల తీరుపై విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవులదట్ల, 74ఉడేగోళం సర్పంచులు వన్నూరుస్వామి, దురుగమ్మ, ఉలిగప్ప, కార్యదర్శులు మధు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలం కదరంపల్లిలో ఇద్దరు అన్నదమ్ములకు చెందిన భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, వీరికి న్యాయం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్ బుధవారం ఆర్డీవో వసంత్‌బాబు, గ్రామీణ స్టేషన్ ఏఎస్సై రామాంజనేయులకు ఫిర్యాదు చేశారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. అంతకు ముందు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ కళ్యాణదుర్గం అసెంబ్లీ ఇన్‌ఛార్జి దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న రాజేష్, నాయకులు

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నిరపరాధుల సంరక్షణలో ఎదురైన అవాంతరాలకు తలొంచక న్యాయపరిరక్షణకే అనునిత్యం పరితపించే న్యాయమూర్తులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
ఎన్.సంపత్‌కుమార్, B.A., B.L., Advocate, కళ్యాణదుర్గం
ఐ.శ్రీలత, M.A., B.L., అడ్వకేట్, రాయదుర్గం

ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకు అంకితమై నిరోధులకు అండగా నిలిచిన న్యాయవాదులకు, న్యాయ నిర్ణేతలకు, న్యాయస్థాన సిబ్బందికి చట్ట పరిరక్షణ యంత్రాంగానికి లా డే శుభాకాంక్షలు.
కరణం ఎర్రిస్వామి
B.Sc., LLB., న్యాయవాది, కళ్యాణదుర్గం
సెల్: 9440045546

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నిరపరాధుల సంరక్షణలో ఎదురైన అవాంతరాలకు తలొంచక న్యాయపరిరక్షణకే అనునిత్యం పరితపించే న్యాయమూర్తులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
జి.కె.హరిచక్రవర్తి
అడ్వకేట్, కళ్యాణదుర్గం

ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించే సమాజ శాంతికి దోహద పడుతున్న న్యాయవాదులందరికి వరల్డ్ లా డే శుభాకాంక్షలు...
వై.వి.పట్టాభి
M.A., B.L. B.Ed., అడ్వకేట్, కళ్యాణదుర్గం.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మా తోటి న్యాయవాదులకు, న్యాయమూర్తులకు కోర్టు సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
తలారి రామాంజినేయులు, న్యాయవాది, కళ్యాణదుర్గం, సెల్: 9391611600

International Law Day
నిరపరాధుల సంరక్షణలో ఎదురైన అవాంతరాలకు తలొంచక న్యాయపరిరక్షణకే అనునిత్యం పరితపించే న్యాయమూర్తులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
R.T.జగన్‌మోహన్‌రెడ్డి, B.Com., LLB.
అడ్వకేట్, రాయదుర్గం

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
బ్రిటీష్ కాలం నాటి చట్టాలను అమలు పరుస్తూ.. మారుతున్న సాంకేతికతను చట్టాలలో ఉపయోగించకపోవడం తద్వారా పేదలకు ఎంత మాత్రం న్యాయం జరగదు అన్నది అక్షర సత్యం. మరి అక్షర జ్ఞానులకు చట్ట సభలలో స్థానం ఎక్కడ? తద్వారా న్యాయ వ్యవస్థకే చేటు.
ఇట్లు మీ న్యాయవాదులు.
కరణం తిప్పేస్వామి B.Sc., L.L.B
బోయ జి.ఎర్రిస్వామి, న్యాయవాది, కళ్యాణదుర్గం, Cell: 9441223158

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
చట్ట పరిధిని అతిక్రమించు అపరాధుల పట్ల సింహాల్లై, నిరపరాధులకు న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులకు, న్యాయ నిర్ణేతలకు, న్యాయస్థాన సిబ్బందికి, చట్ట పరిరక్షణ యంత్రాంగానికి ఇంటర్‌నేషనల్ లా డే శుభాకాంక్షలు
టి.దేవేంద్ర, B.Com., B.L., అడ్వకేట్, కళ్యాణదుర్గం
టి.సుదర్శన, B.A, LLB, అడ్వకేట్, కళ్యాణదుర్గం
S.ముత్యాలప్ప, అడ్వకేట్, కళ్యాణదుర్గం
K.దిలీప్, అడ్వకేట్, కళ్యాణదుర్గం

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

క్రీడలతో మానసికోల్లాసం

తాడిపత్రి పట్టణం : క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని ఐసీడీఎస్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి మండలం పెద్దపప్పూరు మండ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పెద్దపప్పూరు మండలం చాగల్లు గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు హనుమంతురెడ్డి బుధవారం విద్యార్థులకు క్రీడా పరికరాలు వితరణ చేశారు. చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

యాడికి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని యాడికి సమీపంలోని లింకుల రోడ్డు వద్ద బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఇళ్ల వద్ద సేకరించిన బియ్యాన్ని ఆటోలో తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. 5.40 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఆటోను జప్తు చేశామన్నారు. దాడిలో మధు, ఎకరల బాలకృష్ణ, బలరాముడు లపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఈరన్న తెలిపారు.

కార్మికుల సమస్యలు పట్టవా?

తాడిపత్రి, న్యూస్‌టుడే: పురపాలికలో పనిచేసే ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు విరమించబోమని సీఐటీయూ, మున్సిపల్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. బుధవారం కార్మికులు చేపట్టిన నిరసన నాలుగో రోజుకు చేరింది. సీఐటీయూ ర్యాలీ నిర్వహించి, అశోక్ పిల్లర్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఏళ్ల తరబడి పురపాలికలో పనిచేస్తున్న ఎలాంటి భద్రతా లేకుండా పోయిందన్నారు. రిటైర్మెంట్ సౌకర్యం, కారుణ్య నియామకాలు, కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు రామాంజనేయులు, ఉమా గౌడ్, రామ్మోహన్, శ్రీరాములు, జబీర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

ఏపీటీఎఫ్ నాయకుడికి వీడ్కోలు

గుత్తి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్‌దాసా శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గుత్తి ఏపీటీఎఫ్ నాయకులు నాగరాజు, రామచంద్ర, లక్ష్మణ్, ఆదినారాయణరెడ్డి, ప్రేమావతి వీడ్కోలు పలికారు. ఏపీటీఎఫ్ బలోపేతానికి ఆయన్ను శాలువాతో సన్మానించారు. జిల్లాలో ఏపీటీఎఫ్‌ను బలోపేతం చేయడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.

ఎంఈవోలకు సన్మానం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి కృషి చేసిన ఎంఈవోలు మస్తాన్‌రావు, సుబ్బరాయుడుకు బుధవారం గుంతకల్లులో గోపాల్‌కృష్ణ భవనంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం జరిగింది. విశ్రాంత హెచ్‌ఎం కాశీనాథ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్పన, పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు.

సేంద్రియ ఎరువుతో భూసారం పెంపు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పొలాల్లో సేంద్రియ ఎరువును అభివృద్ధి చేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి లక్ష్మీ నరసింహ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఓబుళాపురంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వేరుసెనగలో నూతన రకాలైన విశిష్ట, కదిరి లేపాక్షి పంటల సాగు లాభదాయకమన్నారు. 8 గ్రాముల ట్రైకోడెర్మాతో కిలో విత్తనానికి పట్టించి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఏవో సోమశేఖర్, ఏఈవోలు హరి, శ్రీవాణి, వీఏఏ ఉష, ఎంపీఈవో లలిత, రైతులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే ప్రజాసంక్షేమం

నార్పల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. బుధవారం బొమ్మకుంటపల్లిలో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడితో కలిసి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఏడాదిలో ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. తెదేపా నాయకులు ఆంజనేయులు, ఎర్రినాగప్ప, రామ, బాబు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

బొమ్మకుంటపల్లిలో ప్రజలకు కరపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, నాయకులు

పేదల ఆశలు కూల్చారు!

■ ఇళ్లు ఇవ్వకుండానే బిల్లులు దోచారు
■ గత పాలకుల నిర్వాకమిది

గుంతకల్లు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ పథకం కింద గుంతకల్లు పట్టణంలో చేపట్టిన పేదలకు దొనిముక్కల రహదారి పక్కన ఇళ్లను కేటాయించారు. కొందరు నాయకులు, బినామీ లబ్ధిదారులు కుమ్మక్కై నిధులు స్వాహా చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా బిల్లులు పొంది పేదలకు తీరని అన్యాయం చేశారు. కొన్నింటిని పునాదులు, గోడల వరకు నాసిరకంగా నిర్మించి చేతులు దులుపుకోవడంతో ఆ గోడలు సైతం కూలిపోయాయి. ఫలితంగా పేదలకు ఇళ్లు రాకున్నా లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వ దస్త్రాల్లో నమోదు చేయడంతో పేదలకు తీరని అన్యాయం జరిగింది.



నాసిరకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

రూ.కోట్లు దండుకున్న నాయకులు

2006-07లో ప్రభుత్వం పట్టణ వాసులకు ఇందిరమ్మ పథకం కింద దాదాపు 8 వేల ఇళ్లను కేటాయించింది. ఇందులో 1200 పూర్తయ్యాయి. మిగిలిన వాటిని వివిధ దశల్లో ఆపేసి పూర్తయినట్లు అధికారులతో రికార్డులకెక్కించి ఆ నగదు స్వాహా చేశారు. ఇలా రూ.10 కోట్ల వరకు దండుకున్నారు. ఇళ్లు మంజూరైన విషయం కొందరు లబ్ధిదారులకు కూడా తెలియకపోవడం కొసమెరుపు.

★ నిర్మాణం పూర్తి కాని పునాదులను ఆక్రమించి రెవెన్యూ అధికారుల ద్వారా పట్టాలు పుట్టించుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన కొందరు నాయకులు ఈ ప్రక్రియలో భారీగా సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణం ఆదుకోవాలని పేదలు అధికారులను కోరుతున్నా, ఇళ్లను నిర్మించకుండా రికార్డుల్లో నమోదైందని, మళ్లీ కేటాయించలేమని చెబుతున్నారు. దీంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దోనిముక్కల కాలనీలో జరిగిన అక్రమాలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జయరాం రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీనిపై గృహనిర్మాణ శాఖ డీఈ పోతురాజు వివరణ కోరగా ఇందిరమ్మ ఇళ్ల పథకం విషయంలో నష్టపోయిన వారికి న్యాయం చేకూరేలా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలి. గతంలో లబ్ధి పొందిన వారికి ప్రభుత్వం స్థలాలు మంజూరు చేస్తే ఇళ్లను నిర్మించడానికి సాధ్యపడుతుందన్నారు.

ఇంటినీ, స్థలాన్నీ దక్కకుండా చేశారు

మాకు దోనిముక్కల ఇందిరమ్మ కాలనీలో కేటాయించిన స్థలాన్ని ఇతరులు ఆక్రమించారు. వేలాది మందిని నాయకులు మోసం చేశారు. ఆన్‌లైన్‌లో నమోదైన కారణంగా కొత్తగా ఇంటిని నిర్మించలేమని చెబుతున్నారు. ఇందులో మా తప్పు లేదు ప్రభుత్వమే ఆదుకోవాలి. - పెద్దక్క, కాల్వగడ్డ కాలనీ

పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి

వైకాపా ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు ఇళ్ల స్థలాలను ఆక్రమించి, అధికారుల ద్వారా పట్టాలు పొంది యథేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు. నిజమైన లబ్ధిదారులు మాత్రం అన్ని విధాలా నష్టపోయారు. కూటమి ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేయాలి. - లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్

ఏళ్లుగా మట్టి రోడ్డే

మర్తాడు, కోటంక గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా కనీసం మరమ్మతులు చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నిధులు మంజూరైనా పనులు చేయకపోవడంతో అలాగే నిలిచిపోయింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మండల ఇంజినీర్ శ్రీనివాసులును వివరణ కోరగా.. ఎనిమిది కి.మీ రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.2కోట్లు అవసరమవుతుందని మూడుసార్లు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, గార్లదిన్నె

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: గుంతకల్లులో మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో ఎగువన పాత మరుగుదొడ్ల దగ్గర దుర్వాసన వస్తోంది. - కృష్ణ
సమాధానం: బ్లీచింగ్ పౌడర్‌ను చల్లిస్తాం. - గంగాధర్, శానిటేషన్ కార్యదర్శి
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: తాడిపత్రిలోని యల్లనూరు రోడ్డు కూడలిలో నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. - చిన్నకుళ్లాయప్ప, వాహనదారుడు
సమాధానం: కూడలిలో సిబ్బంది ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. - సాయిప్రసాద్, సీఐ
- న్యూస్‌టుడే, తాడిపత్రి

న్యాయవాదుల ర్యాలీ

గుత్తి: కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం కార్యక్రమం సందర్భంగా గుత్తిలో బుధవారం న్యాయవాదులు ర్యాలీ చేపట్టారు. సీనియర్ సివిల్ జడ్జి కోటేశ్వరరావు ర్యాలీని ప్రారంభించారు. కక్షిదారులు దౌత్య మార్గాల ద్వారా రాజీ అవ్వాలని సూచించారు. బార్ అసోసియేషన్ నాయకులు నగదాని చంద్రశేఖర్, వీరేశం, ఏజీపీ పక్కబాషా, సీనియర్ న్యాయవాదులు వలపతి, శ్రీనివాసులు, విజయ భాస్కర్, గంగాధర్‌కుమార్ పాల్గొన్నారు.

జలధికి తరలిన పీర్లు

పెద్దవడుగూరు: మండలంలోని సమస్యాత్మక గ్రామమైన చిట్రెడిపల్లెలో మొహర్రం కార్యక్రమం బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు. సీఐ రాబ సుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలకు తావులేకుండా పీర్లను అగ్నిగుండం ప్రవేశం అనంతరం జలధికి తరలించారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి

శింగనమల: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెదేపా నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్లో విలేకరులతో మాట్లాడారు.. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఓర్వలేక వైకాపా నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ చంద్రబాబును విమర్శించడం సరికాదన్నారు. జగన్ పాలనపై ప్రజలు విరక్తి చెంది కూటమి ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. స్థానిక ఎమ్మెల్యేపైన కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఆదినారాయణ, నాయకులు అనిల్, సత్యనారాయణ, చంద్రమోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగం అంతరించిపోకుండా చూడాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: చేనేతరంగం అంతరించిపోకుండా చూడాలని, అందుకు ప్రభుత్వం చేనేతలకు పెద్దపీట వేస్తోందని తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జె.సి. ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దవడుగూరులోని జె.సి. దివాకర్ కల్యాణమండపంలో బుధవారం చేనేత క్షేత్ర సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత తరగారు చతికిల పడకుండా ఆర్థికంగా కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందజేసి కూటమి ప్రభుత్వం నిలబెట్టిందని తెలిపారు. ప్రతి కార్మికుడు ఉత్పాదకత పెంచాలని సూచించారు. రోజూ మగ్గం నేయడం భారంగా మారుతున్నందున, త్రీవీల్ యంత్రాలను ప్రభుత్వం 90శాతం రాయితీతో అందిస్తున్నామని గుర్తుచేశారు. వీటిని సద్వినియోగం చేసుకుని కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

● అనంతరం పెద్దవడుగూరుతో సహా క్రిష్టిపాడు, చిన్నవడుగూరు, ముప్పాలగుత్తి, విరుపాపురం, అప్పేచెర్ల, కొత్తపల్లి గ్రామాలకు చెందిన 365మంది లబ్ధిదారులకు రాయితీతో నేత యంత్రాలను అందజేశారు. మెషిన్లు ఎంతో ఉపయుక్తమవుతాయని కార్మికులు ఎమ్మెల్యే ఎదుట సంతోషం వ్యక్తంచేశారు. చేనేత, జౌళిశాఖ ఈడీ వరప్రసాద్, తహసీల్దారు ఉషారాణి, ఎంపీడీవో బారన్‌సాహెబ్, ఉపాధి ఏపీడీ పుల్లారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీరు లక్ష్మీదేవి చేనేత శాఖ సాంకేతిక సహాయకులు, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తెదేపాతోనే సుభిక్ష పాలన

పామిడి, న్యూస్‌టుడే: తెదేపాతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సొరకాయలపేటలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఆయన, పామిడి, గుత్తి మండలాల బాధ్యుడు గుమ్మనూరు ఈశ్వర్‌తో కలిసి ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.
● బుధవారం మండలంలోని సొరకాయల పేటలో అత్యాధునిక వ్యవసాయ డ్రోన్‌ను ప్రారంభించారు. రైతన్న బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని జయరాం ఉద్ఘాటించారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రూ.10లక్షల విలువ చేసే వ్యవసాయ డ్రోన్‌ను అందిస్తోందన్నారు. పామిడి పట్టణ, మండల అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ డ్రోన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్, తదితరులు

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీపీ నాగేశ్వరరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తక్కువగా హాజరయ్యారు. వారు సైతం మధ్యలోనే వెళ్లిపోయారు. ఎంపీడీవో మమత మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ, తహసీల్దారు అరుణకుమారి, ఈవో ఆర్డీ శైలజ, ఏవో చన్నవీరస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రహదారి నిర్మాణం

గుంతకల్లులోని దోనిముక్కల గ్రామం వద్ద 67వ జాతీయ రహదారిలో నాలుగు వరసల రోడ్డు నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోయింది. ఫ్లై ఓవర్ బ్రిడ్జితో రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోవడంతో రైతులు పొలానికి వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రహదారి పనులు పూర్తి కాలేదని రైతులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

'కనీస వేతన చట్టం అమలు చేయండి'

గుంతకల్లు గ్రామీణం: కసాపురం ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికులకు అన్యాయం చేయవద్దని సీపీఎం నాయకులు ఆలయ ఏఈవోను కోరారు. ఆలయంలో కొనేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని, వారిలో 21 మందిని శానిటేషన్ విభాగంలో మార్చడంతో జీతం తక్కువ వస్తుందని ఆవేదన చెందుతున్నారన్నారు. సరైన సమయంలో జీతాలు అందించి కనీస వేతన చట్టం అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ నెరవేర్చారు'

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీని నెరవేర్చారని ఆ సంఘం గుంతకల్లు పట్టణ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గుంతకల్లులో తెదేపా డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు, ఆలయ అధ్యక్షులు గోపా జగదీశ్, కార్యదర్శి కందూరి కృపాకర్, కోశాధికారి వెంకటేశ్ సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ రాజధాని అమరావతి పరిధిలో శాఖమూరు పార్క్‌లో 6.80 ఎకరాల భూమిని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్‌కు కేటాయించారు. ఈ మేరకు అధికారిక పత్రాలను మంత్రి నారాయణ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ రాకేశ్‌కు అందజేసినందుకు సీఎంకు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి బాగు చేయరూ!

గుంతకల్లులోని ప్రధాన రహదారి మలుపుల వద్ద గుంతల కారణంగా ప్రమాదాలు వాటిల్లుతున్నాయి. తిలక్‌నగర్‌లోని నాలుగు రోడ్ల కూడలిలో రోడ్లు అధ్వానంగా మారాయి. గుంతకల్లు రైల్వే జంక్షన్‌రోడ్డు, పొట్టిశ్రీరాములు కూడలి, పతాగుంతకల్లు రోడ్డులో గుంతల కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రోడ్ల మరమ్మతుకు నిధులు కేటాయించి, పనులు చేపడతామని మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్ తెలిపారు.

- న్యూస్‌టుడే, గుంతకల్లు

చికిత్స పొందుతూ ముగ్గురి మృతి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రమాదాల్లో చికిత్స పొందుతూ ముగ్గురు మృతిచెందారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న లింగమయ్య (39) బుధవారం మృతిచెందాడు. బుక్కరాయసముద్రం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఇటుకలపల్లి గ్రామానికి చెందిన లింగమయ్య, లక్ష్మీదేవి భార్యభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. లింగమయ్య ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 10న బంధువులు రెడ్డిపల్లి జిల్లా జైలులో ఉండటంతో వారిని పరామర్శించడానికి ఆటోలో కుటుంబంతో పాటు బయల్దేరారు. బుక్కరాయసముద్రం విద్యుత్తు ఉపకేంద్రం శివారులో తాడిపత్రి రహదారిలో ఆటోకు పంది అడ్డు రావడంతో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లింగమయ్య తీవ్రంగా గాయపడ్డాడు. మిగిలిన కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెంటనే అతన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని జంగాల కాలనీలో రెండ్రోజుల కిందట పురుగుల మందు తాగిన శ్రీనివాసులు (46) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఆరుగురు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవాడు. కుటుంబ కలహాలతో విషపు ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన బంధువులు వెంటనే అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో బుధవారం పరిస్థితి విషమించి మృతిచెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నార్పల : అప్పుల బాధకు తోడు, అనారోగ్యం సమస్యలు ఎదురవడంతో ఐదు రోజుల క్రితం రైతు నారాయణ(64) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఐదేళ్లుగా రెండున్నర ఎకరాల పొలంలో అరటిసాగు చేశారు. మద్దతు ధరలు లేక తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలో పెట్టుబడికి చేసిన అప్పులు రూ.8 లక్షలకు పెరగడం, పక్షవాతం రావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 10న పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. బుధవారం పరిస్థితి విషమించడంతో మృత్యువాత పడ్డారు. నారాయణకు భార్య సుశీలమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద దూరమవడంతో కుటుంబీకులు బోరున విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. నార్పల పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నారు.

సీపీఐ నాయకుడి మృతికి సంతాపం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: సీనియర్ సీపీఐ నాయకుడు రామిరెడ్డి మృతికి బుధవారం సీపీఐ కార్యాలయంలో సంతాప సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన పేదల కోసం చేసిన ఉద్యమాలు, సేవలను నాయకులు కొనియాడారు. సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, జిల్లా సమితి సభ్యుడు సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న, శ్రీనివాసరెడ్డి, సుధీర్‌రెడ్డి, రంగస్వామి పాల్గొన్నారు.

'గార్లదిన్నె ఎంఈవోలపై చర్యలు తీసుకోండి'

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న గార్లదిన్నె ఎంఈవోలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి డిమాండ్ చేశారు. బుధవారం గార్లదిన్నె పోలీస్‌స్టేషన్‌లో ఎంఈవోలు తారా చంద్రానాయక్, వెంకరమణ నాయక్‌లపై ప్రధానోపాధ్యాయుడు నరసింహులు కుమారుడు విశ్వనాథ్ తో కలిసి ఫిర్యాదు చేశారు. హరి మాట్లాడుతూ.. పాతకల్లూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నరసింహులును కొంతకాలంగా ఎంఈవోలు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇంక్రిమెంట్ రాలేదని కోర్టును ఆశ్రయించారన్న కారణంగా హెచ్‌ఎంను వేధింపులకు గురిచేయడం భావ్యం కాదన్నారు. తాజాగా హెచ్‌ఎం కుమారుడు విశ్వనాథ్‌పై కేసు బనాయించారని మండిపడ్డారు. వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమంతు, నాయకులు ఆనంద్, మధు, ఓబులేసు, నాగేంద్ర పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న సాకేహరి తదితరులు

గుత్తి ఆర్.ఎస్.లో చోరీ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి ఆర్.ఎస్.లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. నంద్యాల జిల్లా డోన్ మండలానికి చెందిన తిమ్మప్ప మూడేళ్లుగా స్థానిక ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. తన భార్య రత్నమ్మతో రాత్రి అక్కడే నిద్రించారు. గుర్తుతెలియని దుండగులు గదిలోకి చొరబడి రూ.15వేలు నగదు, 6తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బుధవారం ఉదయం చోరీ విషయాన్ని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఏటీఎం ధ్వంసంపై ఫిర్యాదు

గుత్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని కెనరా బ్యాంకు ఏటీఎం ధ్వంసంపై బుధవారం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈనెల 6న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో దుండగులు ఏటీఎంను పగలగొట్టారు. అందులోని రూ.3,500 నగదును ఎత్తుకెళ్లారు. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులు ఆలస్యంగా పోలీసులకు తెలియజేశారు. ఇటీవల ఇద్దరు యువకులు నగదు ఉపసంహరణకు ప్రయత్నించారు. ఏటీఎం కార్డులు పనిచేయకపోవడంతో వారు యంత్రాన్ని పాక్షికంగా పగలగొట్టారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఇల్లూరులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామకృష్ణ అనే వ్యక్తి గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఇల్లూరు నుంచి స్వగ్రామం ఎగువపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డులో నిలిపిన టిప్పర్ వాహనాన్ని వెనుక వైపు ఢీకొనడంతో గాయపడ్డాడు. చికిత్స కోసం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

రెండు ఆటోలు ఢీకొని చోదకుడికి..

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముచ్చుకోటలో తాడిపత్రి - అనంతపురం రహదారిపై రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో చోదకుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఆత్మకూరు మండలం సిద్ధలాపురానికి చెందిన ఆంజనేయులు అంజూరం పంటను తాడిపత్రికి ఆటోలో తరలిస్తుండగా వెనుక నుంచి మరో ఆటో ఢీకొనడంతో గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు.

ఇసుక మాఫియాను అరికట్టండి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొప్పలకొండ, కల్లూరు గ్రామాల సమీపంలోని పెన్నానది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియాను అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనాథ్ చౌదరి డిమాండ్ చేశారు. గార్లదిన్నెలో బుధవారం సీపీఐ మండల కార్యదర్శి రాముడుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. అధికారులు స్పందించి వారి ఆగడాలను అరికట్టాలని లేకుంటే రైతులతో కలిసి ఈనెల 23న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. సీపీఐ మండల నాయకులు వన్నూరుస్వామి, శర్మాస్ వలి, క్రిష్ట, నల్లప్ప పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ డీడీ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. బుధవారం ఆయన తాడిపత్రిలోని ఉపాధి హామీ ఏపీడీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇటీవల పెద్దపప్పూరు, యాడికి మండలాల్లో జరిగిన సామాజిక తనిఖీల్లో 50 మంది వరకు అక్రమాలకు పాల్పడి రూ.2కోట్లు కాజేశారని, వాటిని రికవరీ చేసేందుకు నోటీసులు అందజేశారు. వారిని విచారణ చేసేందుకు వచ్చినట్లు వివరించారు. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఏపీడీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ

గుంతకల్లు పట్టణం: పుట్టపర్తిలో దొంగల ముఠా హల్‌చల్ చేస్తోందని గుంతకల్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒకటో పట్టణ సీఐ మనోహర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణం, శివారు కాలనీల్లో ఈరోజు వేకువజామున ఐదుగురు దుండగులు రాడ్లు పట్టుకొని, ఇళ్లను గాలిస్తూ వెళ్లడం సీసీ కెమెరాల్లో తారసపడిందన్నారు.

కడుపు నిండా.. బడి బువ్వ

■ పాఠశాలల్లో పెరిగిన హాజరు
■ సత్ఫలితాలిస్తున్న కూటమి ప్రభుత్వ ప్రయత్నం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారం అందించి మెనూలో మార్పులు తీసుకొని వచ్చి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని' అమలు చేస్తోంది. పాఠశాలల్లో విద్యార్థులు అందరూ భోజనం చేయాలని వేసవి సెలవుల తరవాత గత నెల నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఫలితంగా బడికి హాజరు శాతం పెరగడంతో కూటమి ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతోంది.

భోజనం చేస్తున్న విద్యార్థినులు

మండలం: గుంతకల్లు	ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు : 93	విద్యార్థుల సంఖ్య : 10 వేలు

● గత ప్రభుత్వంలో గుంతకల్లులో రాజేంద్రప్రసాద్ పురపాలక ఉన్నత పాఠశాలలో 1300 మంది విద్యార్థులు ఉంటే చాలా మంది మధ్యాహ్న భోజనం చేసేవారు కాదు. అంతా ఇళ్లకు వెళ్లి తినేవారు. కార్డుదారులకు అందించే బియ్యం వండటంతో రుచికరంగా ఉండేది కాదు. ఎస్‌జేపీ ఉన్నత పాఠశాలలో కూడా ఇదే పరిస్థితి. సన్నబియ్యం కావడంతో ఇప్పుడు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా భోజనం చేస్తున్నామని విద్యార్థులు చెబుతున్నారు.

రుచికరంగా భోజనం

సన్న బియ్యంతో భోజనం చేసి వడ్డిస్తున్నారు. భోజనం రుచికరంగా ఉంది. ఈరోజు సాంబారు, అన్నం, ఉడికించిన గుడ్డు, బెల్లం చిక్కి ఇచ్చారు. ఇళ్లకు వెళ్లకుండా ఇక్కడే భోజనం చేస్తున్నాం. - ఆయాన్, 7వ తరగతి, ఎస్‌జేపీ ఉన్నత పాఠశాల

సన్న బియ్యంతో వంట

పాఠశాలలు తెరిచినప్పటి నుంచి సన్న బియ్యంతో భోజనం తింటున్నాం. చాలా బాగుంటుంది. మెనూ ప్రకారం కూరలు చేస్తున్నారు. చిక్కి లేని రోజు రాగి జావ ఇస్తున్నారు.
- దాన్య, 9వ తరగతి, ఎస్‌జేపీ ఉన్నత పాఠశాల

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

'సమ్మె మరింత ఉద్ధృతం చేస్తాం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరపాలక ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెను మరింత ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం నాలుగో రోజుకు చేరుకుంది. పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు మద్దతు ఇచ్చారు. నగరపాలక కార్యాలయం నుంచి ప్రదర్శనగా సప్తగిరి కూడలి వరకు వెళ్లారు. అక్కడ మానవహారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే సమ్మె చేశామని అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, సంజీవరాయుడు, ఓబుళపతి, పోతులయ్య, మురళి, గోపాల్, తిరుమలేశ్ పాల్గొన్నారు.

తల్లికి వందనం గొప్ప పథకం

ప్రభాకర్‌చౌదరికి పుస్తకం అందిస్తున్న మంత్రి లోకేశ్

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఉండవల్లిలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను ముద్రించిన పుస్తకాన్ని మంత్రి, ప్రభాకర్‌చౌదరికి అందజేశారు. అనంతరం జిల్లాలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం తీరును మంత్రికి వివరించారు. సంక్షేమ పథకాల అన్నింటికంటే తల్లికి వందనం గొప్ప పథకమని ప్రభాకర్‌చౌదరి అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: హౌసింగ్ బోర్డు ఇండియన్ గ్యాస్ వెనుక వైపు వీధి లైట్లు వెలగడం లేదు. **- మూర్తి**
సమాధానం: లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకుంటాం.
సమస్య: శారదానగర్ ప్రధాన రోడ్డులో మట్టి డివైడర్ల వద్ద పేరుకుపోయింది. **- ప్రదీప్‌కుమార్**
సమాధానం: మట్టిని తొలగిస్తాం.
(పై సమస్యలకు డీఈ దాక్షాయిణి, ఎంహెచ్‌ఓ రంగస్వామి సమాధానాలు ఇచ్చారు.)
– న్యూస్‌టుడే, అశోక్‌నగర్

మారింది కొంతే.. మరింత మారితేనే స్వచ్ఛ అనంత!

అనంత నగరపాలక (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: అనంత నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. గతం కంటే కాస్త మెరుగైనా.. ఆశించిన లక్ష్యానికి చేరుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా పారిశుద్ధ్యంపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తోంది. జనవరి నుంచి జూన్ చివరి వరకు నిర్వహించిన ఈ సర్వేలో గత రెండు నెలల నుంచి పారిశుద్ధ్యం కొంత మెరుగైనట్లు తేలింది. మరింత మెరుగుపరిస్తే స్వచ్ఛ అనంత సాకారం అవుతుంది.

● శారదానగర్‌లో ఇంటింటా చెత్త సేకరణ జరగడం లేదని, చెత్త కుప్పల తొలగింపు 60 శాతం, కాలువలు శుభ్రం 33 శాతం మాత్రమే సర్వేలో నమోదైంది. ప్రభాకర్ వీధిలో అధ్వానంగా ఉన్నట్లు ప్రజలు వెల్లడించారు.

● నీరుగంటివీధి, ఉమానగర్, ఫెర్రర్ కాలనీ సచివాలయం పరిధిలో వందశాతం చెత్త సేకరణ, చెత్త కుప్పల తొలగింపు 71 నుంచి 82 శాతం, మురుగు కాలువల శుభ్రత 82 నుంచి 85 శాతం నమోదైంది.

	జూన్		మే	
	అవును	లేదు	అవును	లేదు
పబ్లిక్ హెల్త్ వర్కర్లు రోజూ ఇంటింటా చెత్తను సేకరిస్తున్నారా?	64.9	35.1	52.7	47.3
వీధుల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా?	54.9	45.1	52.7	47.3
మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నారా?	54.9	45.1	47.3	52.7

పారిశుద్ధ్యంపై ప్రజాభిప్రాయ సేకరణ

సచివాలయాలు: 74
రోజూ పోగయ్యే చెత్త: 140 మెట్రిక్ టన్నులు
మురుగు కాలువల పొడవు: 452 కి.మీ.
పారిశుద్ధ్య కార్మికులు: 549
రెడ్‌జోన్‌లో ఉన్న సచివాలయాలు: 3
బ్లాక్ జోన్: 38, **ఆరెంజ్:** 29, **గ్రీన్ జోన్:** 4

తొలగని మురుగు

నగరంలో పూర్తిస్థాయిలో మురుగు కదలడం లేదు. రోజూ చిన్న చిన్న కాలువలు తీయడం లేదు. ప్రజలు దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. సర్వేలో సైతం రోజూ కాలువలు శుభ్రం చేయడం లేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

చెత్త సేకరణ అధ్వానం

ఇంటింటా చెత్త సేకరణ అధ్వానంగా ఉంది. ఈ ప్రక్రియ రోజూ జరగకపోవడంతో ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో చెత్తను పడేస్తున్నారు. ఇంటింటా చెత్త సేకరణకు ట్రాక్టర్లు వినియోగిస్తున్నా ఆశావహ ఫలితాలు రావడం లేదు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోండి

అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోవాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. బుధవారం కోర్టు నుంచి గడియారం కూడలి వరకు న్యాయవాదులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వంతో సులభంగా, సత్వరమే కేసులను పరిష్కరించుకోవడం సాధ్యం అవుతుందన్నారు. వీటిపై ప్రజల్లో అవగాహన పెంచడానికి 90 రోజులపాటు పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాలింతలకు పౌష్టికాహారం

కమలానగర్: నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఛైర్‌పర్సన్ నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో బుధవారం 30 మంది బాలింతలకు పౌష్టికాహారం అందించారు. బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు శోభ, సాయి. శివారెడ్డి పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

స్పందనకు వందనం

అనంత నగరపాలక: నగరంలో ప్రధాన దారుల్లో తవ్విన గుంతలను అధికారులు పూడ్చి వేయించారు. ఈనెల 15న 'గోతులు తవ్వారు. . వదిలేశారు' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురించితమైంది. అధికారులు స్పందించి గుత్తిరోడ్డులోని ప్రధాన దారిలో ఉన్న పెద్ద గుంతను పూడ్చేశారు.

'జైగణేష్ భక్తి సమితి'లో నగరవాసికి చోటు

అనంత సాంస్కృతికం: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహిస్తూ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు తోడ్పాటు నందిస్తున్న 'జైగణేష్ భక్తి సమితి' నూతన కార్యవర్గ సభ్యుడిగా నగరానికి చెందిన విజయసాయి ఎంపికయ్యారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ సమితి కార్యవర్గంలో అనంత జిల్లా సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్‌ను ఎంపిక చేసినట్లు ఆదేశాలు అందాయి.

'హక్కులు సాధించుకుందాం'

రుద్రంపేట: పిల్లల భవిష్యత్తు కోసం రిజర్వేషన్లు, హక్కులను సాధించుకునేందుకు రాజకీయ పార్టీల్లో పని చేస్తున్న బలిజలు కలిసి రావాలని అఖిల భారత కాపు ఫెడరేషన్ రాయలసీమ జోన్ నాయకుడు పాండురంగయ్య కోరారు. కూటమి ప్రభుత్వంలోనూ బలిజలకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్): గంగా: మార్గన్, **గౌరి:** జురాసిక్ వరల్డ్, **గాయత్రి:** దీర్ఘాయుష్మాన్‌భవ, **గౌతమి:** వర్జిన్ బాయ్స్, **త్రివేణి, నీలిమ:** సూపర్‌మ్యాన్, **తరంగిణి:** కన్నప్ప, **తేజశ్విని:** ద 100, **ఎస్వీ సినిమా:** ఓ భామ అయ్యో రామ, **శాంతి:** కుబేర, **సుధా:** తమ్ముడు.

మాతృ, శిశు మరణాలను నివారించండి

అనంతపురం(వైద్యం),న్యూస్‌టుడే: మాతృ, శిశు మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు వైద్యులు కృషి చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. బుధవారం అనంతపురంలోని జిల్లావైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్నప్పటికి ఇంకా కొందరు మూఢనమ్మకాలతో నాటు వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారిని ముందస్తుగా ఆసుపత్రుల్లో చేర్పిస్తే వైద్యులు ఇబ్బంది లేకుండా ప్రసవం చేసి తల్లి, బిడ్డలను కాపాడగలుగుతారని తెలిపారు. ఇలాంటి మరణాలు జరుగుతున్న వైద్యశాలలను తనిఖీ చేస్తామని, సరైన కారణం లేకపోతే వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్, వైద్యులు మధుసూదన్, ప్రణీత్, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి

మాజీ సైనికుల ఇళ్ల స్థలాలకు అర్జీల స్వీకరణ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మాజీ సైనికుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ఈ నెల 20న అర్జీలు స్వీకరిస్తామని జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న పేర్కొన్నారు. ఇంతవరకు ఇంటి స్థలాలు పొందని వారి నుంచి అర్జీలు స్వీకరించి అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. బుధవారం మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కో మాజీ సైనికుడికి 3 సెంట్ల స్థలం మంజూరు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించారని, ఆ మేరకు అర్జీలు స్వీకరించనున్నట్లు వివరించారు. తెదేపా రాష్ట్ర నాయకుడు సుబ్రహ్మణ్యం మాజీ సైనికుల సంక్షేమానికి రూ. లక్ష విరాళం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పి.ఉమామహేశ్వరరావు, కోశాధికారి తిమ్మారెడ్డి, సభ్యులు రంగారెడ్డి, ఈశ్వరయ్య, హుసేన్, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాప్తాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. గత సోమవారం అయ్యవారిపల్లికి చెందిన ఎర్రిస్వామి (44) మొహర్రం సందర్భంగా గొందిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లాడు. రాత్రి తిరిగి ఇంటికి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం అతన్ని బెంగళూరు తరలించారు. తరువాత అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నారాయణపురంలో ఇరువర్గాల ఘర్షణ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నాల్గో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని నారాయణపురంలో ఇరువర్గాల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. నగరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్న వైద్యుడు ఉమ్మడి పవన్‌కుమార్‌రెడ్డికి, నారాయణపురం గ్రామానికి చెందిన జనార్దన్‌రెడ్డికి నాలుగు ఎకరాల భూమి విషయంలో వివాదం ఉంది. కొంతకాలంగా ఇరువర్గాల మధ్య గొడవలు జరుగుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం పవన్‌కుమార్‌రెడ్డి. . మనోజ్‌కుమార్‌రెడ్డి, కొందరితో కలిసి జనార్దన్‌రెడ్డి వద్దకు వెళ్లి ఘర్షణ పడ్డారు. మహిళలు అని చూడకుండా తమ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని బాధితుడు ఫోర్త్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు.

జలధికి తరలిన పీర్లు

అనంత సాంస్కృతికం: మొహర్రంలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన చిన్నపీర్లు కొన్నింటిని బుధవారం జలధికి తరలించారు. సంగమేశ్‌నగర్‌లో ఇమాం ఖాసీం, అంగార్‌వలి పీర్లకు పెద్దసరిగెత్తును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలురకాల పుష్పాలతో పీర్లను అలంకరించి నగర వీధుల్లో ఊరేగించారు.

పోరాటయోధుడు రమేశ్

అనంతపురం విద్య: ఉపాధ్యాయ ఉద్యమాల్లో అలుపెరగని పోరాటయోధుడు జె.రమేష్ అని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయ సంఘం నేత జె.రమేష్ వర్ధంతి సందర్భంగా స్థానిక రాజేంద్ర నగరపాలకోన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సతీమణి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్యాంసన్, ఓబులేసు, రామాంజనేయులు, ఫణిభూషణ్, యుగంధర్, గంగాధర్, భాగ్యరాజు పాల్గొన్నారు.

ఓటరు జాబితాల తయారీలో పారదర్శకత అవసరం

శిక్షణ పొందిన వారితో ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దారు హరికుమార్

తపోవనం (అనంత గ్రామీణం): ఓటరు జాబితాలు వందశాతం కచ్చితత్వం ఉండేలా బీఎల్‌ఓలు కృషి చేయాలని ఆర్డీఓ కేశవనాయుడు పిలుపునిచ్చారు. ఏ మాత్రం తప్పులున్నా అనేక విమర్శలకు దారి తీస్తాయని ఆయన తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో 285 మంది బీఎల్‌ఓలకు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆర్డీఓతోపాటు తహసీల్దారు హరికుమార్ హాజరై యోగ్యత పత్రాలు ప్రదానం చేశారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. తహసీల్దారు బీఎల్‌ఓలకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు.

తండ్రి మందలించాడని కుమారుడి అదృశ్యం

అనంత నేరవార్తలు: అనంతపురం ఒకటో పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. కూడేరు మండలం శివరాంపేటకు చెందిన పదహారేళ్ల మల్లెల ప్రకాశ్ నగరంలోని వేణుగోపాల్‌నగర్‌లో ఉన్న ఓ బేకరీలో పని చేస్తున్నాడు. కాగా బాలుడు గుట్కా, ఖైనీ, తదితర మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ విషయం తండ్రికి తెలియడంతో మందలించాడు. మనస్తాపానికి గురైన బాలుడు బుధవారం బేకరీకి వెళ్లకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

కూలీ పనులకు వెళ్లి..

అనంత నేరవార్తలు: పనులకు వెళ్లిన ఓ కూలీ అటు నుంచే అదృశ్యమయ్యాడు. అరవిందనగర్‌కు చెందిన ముత్యాలప్ప కట్టకిందపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఇటుక బట్టీల పనులకు వెళ్తుంటాడు. రోజులాగే గత ఆదివారం పనికి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో అనంతపురం రూరల్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.

కుంకుమార్చన చేస్తున్న విద్యార్థినులు

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

ప్రత్యేక అలంకరణలో శారదాదేవి

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని శారదానగర్ శంకరమఠంలో బుధవారం శారద పరమేశ్వరిదేవికి విద్యార్థినులు సామూహిక కుంకుమార్చన జరిపారు. మఠం శాఖాధికారి సత్యప్రసాద్ నిర్వహణలో కోవూరునగర్‌లోని నగేశ్ పాఠశాల విద్యార్థినులు దాదాపు 200 మంది పాల్గొని అర్చనలు చేశారు. మహాగణపతి, నవగ్రహ, సరస్వతీ హోమాలు జరిపిన అనంతరం కుంకుమార్చన చేయించారు.

మెప్మాలో అవినీతిపై విచారణకు డిమాండ్

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అనంత మెప్మా కార్యాలయంలో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని వైకాపా మహిళా విభాగం డిమాండ్ చేసింది. బుధవారం ఆ విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, కేవల్ దేవి, మహేశ్వరి తదితరులు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆ తర్వాత వారు మాట్లాడుతూ మెప్మా పరిధిలోని ఎస్‌హెచ్‌జీల అంతర్గత ఆడిట్ కోసం రూ.300 ప్రకారం చెల్లించాల్సి ఉంది. కాని ఒక్కో గ్రూపు నుంచి రూ.వెయ్యి నుంచి రూ.1,500 దాకా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వస్తువుల ఉత్పత్తి, కొనుగోలు వ్యవహారంలోనూ భారీ అవినీతి జరిగింది. నిర్దేశిత వస్తువులు, సామగ్రిలో రెట్టింపు స్థాయిలో ధరలు నిర్ణయించి సభ్యుల నుంచి రూ.లక్షలు గుంజుతున్నారని విమర్శించారు. ర్యాపిడో ద్విచక్ర వాహనాలను పంపిణీ చేసినా ఇప్పటి వరకు రోడ్డుపైకి రాలేదన్నారు. మొత్తమీ అంశాలపై సమగ్ర విచారణ చేస్తే అక్రమాలు బయట పడతాయన్నారు.

తల్లులకు దర్శిలిఖిత ఆదర్శం

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: దర్శిలిఖిత.. తల్లులందరికీ ఆదర్శంగా నిలిచారు. తన బాబుకు సరిపడా పాలను ఇచ్చి మిగిలిన వాటిని రోజువారీగా సేకరించారు. ఇలా.. తొమ్మిది లీటర్ల పాలను ఆమె అనంతపురంలోని మదర్ మిల్క్ బ్యాంకులో అందజేశారు. కొందరు తల్లులకు వివిధ కారణాలతో పాలు పడవు. ఇలాంటి తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వలేక ఆందోళన చెందుతుంటారు. తల్లిపాలు లేని పిల్లలకు పాలను అందించేందుకు అనంతపురం సర్వజన వైద్యశాలలో మదర్ మిల్క్ బ్యాంకు ఏర్పాటు చేశారు. ఎక్కువ పాలు ఉన్న తల్లులు మిల్క్ బ్యాంకు వద్దకు వచ్చి పాలు అందజేయవచ్చు. ప్రత్యేక ప్యాకెట్లలో సేకరించిన పాలను ఫ్రిజ్‌లలో భద్రపరిచి వాటిని పాలు లేని తల్లుల పిల్లలకు తాపిస్తారు. సర్వజన వైద్యశాలలో గైనకాలజిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ శ్రీలేఖ తన చెల్లెలు దర్శిలిఖితకు మదర్‌మిల్క్ బ్యాంకు గురించి తెలిపారు. దీంతో ఆమె తన బిడ్డకు పాలు ఇచ్చిన తరువాత మిగిలిన వాటిని మిల్క్ బ్యాంకు అందించారు. ఈ సందర్భంగా దర్శిలిఖితను బుధవారం సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం, డాక్టర్ హేమలత సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు రమాదేవి, న్యూట్రీషియనిస్ట్ సాయిపల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

దర్శిలిఖితను సన్మానించి అభినందిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం, డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ హేమలత

'ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించాలి'

ఫైరింగ్ సాధనలో ఎస్పీ జగదీశ్, పోలీసు అధికారులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మన్నీల శివార్లలో ఉన్న జిల్లా పోలీసు ఫైరింగ్ రేంజ్‌లో అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో ఎస్పీ పి.జగదీశ్ పాల్గొన్నారు. ఫైరింగ్‌లో ప్రతి అధికారి పాల్గొని మెలకువలు నేర్చుకుని.. సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఫైరింగ్‌ను జాగ్రత్తగా, ఏకాగ్రతతో చేయాలన్నారు. ప్రతి బుల్లెట్టు లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుని అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలు, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోలీసు శాఖ ఉన్నతి కోసం ముందడుగు వేయాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి, ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్‌బాషా, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆర్డీటీని పరిరక్షించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పేదలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పిస్తున్న ఆర్డీటీని పరిరక్షించాలని లిబర్టీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. కేంద్ర గ్రంథాయంలోని విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగం, ఇళ్ల నిర్మాణం, వ్యవసాయ పరికరాలు తదితర రంగాల్లో విస్తృత సేవలు అందిస్తున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో లింగమయ్య, ప్రకాష్, సుజాత, రాజేష్, కల్పన, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నిరుద్యోగ యువత

విత్తనశుద్ధి తప్పనిసరి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పంటలు సాగు చేసే రైతులు విధిగా విత్తన శుద్ధి చేసుకోవాలని ఏడీఏ శైలజ పేర్కొన్నారు. మండలంలోని సనప, బి.యాలేరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేరుసెనగ సాగు చేసే రైతులు ట్రైకోడర్మావిరిడి మందుతో విత్తనశుద్ధి చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా పంట పెరిగే సమయంలో వేరుకుళ్లు సమస్య పూర్తిగా తగ్గుతుందన్నారు. పంటకు రక్షణగా పక్షి స్థావరాలు, లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలని.. ఫలితంగా పురుగు ఉద్ధృతిని తగ్గించుకోవచ్చన్నారు. అనవసర రసాయన మందులు పిచికారీ చేయడం వదిలి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో అక్కమ్మ, ఎంపీఈవో ఖాశింబి పాల్గొన్నారు.

వీధిదీపాలు ఏర్పాటు చేయరూ

రుద్రంపేట, న్యూస్‌టుడే: రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చర్చి వెనుక నివాసం ఉంటున్న సముదాయాల పక్కన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీపాలు లేకపోవడంతో రాత్రిళ్లు చీకట్లు నెలకొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

● రుద్రంపేట పంచాయతీ పరిధి గౌరవ హోమ్స్‌లో వారం రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళ చీకట్లు కమ్ముకుంటున్నాయని స్థానికులు వాపోయారు. బయటకు రాలేని పరిస్థితి ఉందని మహిళలు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్చి వెనుక భాగంలో స్తంభాలకు ఏర్పాటు చేయని దీపాలు

కోర్టు ఆదేశాలతో కేసు నమోదు

తిరుపతి (నేరవిభాగం): కడప పెద్దదర్గా గురువు ఆరిఫుల్లాను అవమానపరిచేలా మాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తిరుపతి తూర్పు పోలీసులు బుధవారం తెలిపారు. అనంతపురంలోని రామ్‌నగర్‌కు చెందిన షకీల్ షఫీ.. పెద్దదర్గా గురువును కొన్నిరోజుల కిందట అవమానపరిచేలా మాట్లాడారు. దీనిపై ఆయన శిష్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయకపోవడంతో తిరుపతికి చెందిన చాంద్‌బాషా స్థానిక కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు.

పొట్టిశ్రీరాములు స్మృతివనం ఏర్పాటుపై హర్షం

మాట్లాడుతున్న నాగరత్నం, ప్రతినిధులు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టిశ్రీరాములు స్మృతివనం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించడం గర్వించదగ్గ విషయమని స్థానిక ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. బుధవారం రాత్రి నగరంలోని పాతూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేళ్ల వెంకటేశప్ప, పాతూరు, కొత్తూరు సంఘాల అధ్యక్షులు పిన్ని నాగరత్నం, గోపా మచ్చా నరసింహులు సారథ్యం వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు చేసిన వాగ్దానం మేరకు అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహస్థాపన, స్మృతివనం ఏర్పాటుకు 6.8 ఎకరాల స్థలం కేటాయించడం అభినందనీయం అన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శిరిగుప్ప వెంకటేశులు, కొత్తూరు, పాతూరు సంఘాల కార్యదర్శులు నాగభూషణం, చల్లా కృష్ణరంగయ్య, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు శబరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
తమ గళాన్ని వినిపించాల్సిన వ్యక్తుల గొంతుకై, సమగ్రత మరియు గౌరవాన్ని కాపాడేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్న న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
వి.వై.మూర్తి, M.B.A., MSW, LLB., న్యాయవాది, అనంతపురం సెల్: 8143696007
వి.నాగేంద్ర, M.A., M.L., న్యాయవాది, అనంతపురం సెల్: 9959995777

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
న్యాయవాదులకు, న్యాయమూర్తులకు, కోర్టు సిబ్బందికి ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
ఎన్.సి.సంపత్‌కుమార్ B.Sc., L.L.B., అడ్వకేట్, 10-357, సరోజినిరోడ్డు, అనంతపురం. సెల్: 9440780991
ఎన్.సి.కృష్ణ ప్రచేతన్ హైకోర్టు అడ్వకేట్, బెంగళూరు

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతిష్ఠకరమైన మరియు గౌరవమైన వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ.. అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తూ.. సహ న్యాయవాద సోదరులకు, అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సాకే నరేష్, M.A., L.L.M., న్యాయవాది, అనంతపురం సెల్: 9441888834
ఎస్.శ్రీనివాసులు M.Tech., L.L.M., న్యాయవాది, అనంతపురం సెల్: 9985302299

(c) eenadu

సరస్వతీ దేవికి లక్ష్మీ కటాక్షం

జిల్లాకు నిధులు మంజూరు

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన క్లస్టర్ సముదాయాలు, మండల విద్యా వనరుల కేంద్రాలకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 30 మండలాల్లో 125 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఒక్కో క్లస్టర్‌కు మొదటి విడతగా రూ. 28,700 చొప్పున విడుదల చేశారు. మొత్తం 125 క్లస్టర్లకు రూ. 35.87 లక్షలు కేటాయించారు. ఇందులో టీఎల్ఎం రూ. 4,700, నిర్వహణకు రూ. 10 వేలు, కంటింజెన్సీకి రూ. 10 వేలు, బోధనోపకరణాల ఖర్చులకు రూ. 4 వేలు చొప్పున ఖర్చు చేసుకోవాలని ఆదేశాల్లో సూచించారు. అదేవిధంగా ఒక్కో మండల విద్యా వనరుల కేంద్రానికి(ఎమ్మార్సీ)కి ఈ విద్యా సంవత్సరానికి గాను రూ. 70 వేలు మంజూరు చేశారు. జిల్లాలోని 30 మండలాల్లో ఉన్న 30 ఎమ్మార్సీలకు మొత్తం రూ. 21 లక్షలు మంజూరయ్యాయి. వీటిని టీఎల్ఎం కింద రూ. 15 వేలు, నిర్వహణకు రూ. 20 వేలు, కంటింజెన్సీకి రూ. 20 వేలు, టీఎల్ఎంకు రూ. 15 వేలు ఖర్చు చేసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

టిప్పర్లకు నిండుగా ఇసుక నింపుకొని.. పైభాగంలో కొంచెం కంకరతో రైల్వేకోడూరు నుంచి తమిళనాడులోకి ఇసుకతో వెళ్తున్న ఏడు టిప్పర్లను రెండు రోజుల కిందట నగరి పోలీసులు పట్టుకున్నారు. ఏడుగురిని అరెస్టు చేశారు. విచారణలో కొన్ని నెలలుగా ఈ దందా సాగుతున్నట్లు గుర్తించారు.

పెనగలూరు మండలం కోమంత రాజపురం, నారాయణ నెల్లూరు రేవుల నుంచి అక్రమంగా యంత్రాలతో తవ్వుతున్నారు. ఈ మేరకు కోమంతరాజపురం రేవులో బుధవారం సాయంత్రం యంత్రం కనిపించింది. నిషేధం ఉన్నప్పటికీ యంత్రాలతో ఇష్టారాజ్యంగా తవ్వుతూ టిప్పర్లలో నింపుకొని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇందులో పలువురు కీలక నేతలు, అధికారులకు భాగస్వామ్యం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గుట్టుగా.. గుట్టలుగా!

- రైల్వేకోడూరు టు తమిళనాడు
- అక్రమంగా తరలిపోతున్న ఇసుక

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- రాజంపేట గ్రామీణ

ఇసుకాసురులు రెచ్చిపోతూనే ఉన్నారు. సహజ వనరులను నమిలి తింటున్నారు. ప్రజలకు చెందాల్సిన వాటిని నిరంతరం యంత్రాలతో మింగేస్తున్నారు. నదులను కొల్లగొట్టి నల్లధనాన్ని పోగేసుకుంటున్నారు. తాజాగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని రేవుల నుంచి తమిళనాడుకు గుట్టుగా ఇసుక తరలిపోతున్న వ్యవహారం బట్టబయలైంది. ఈ దందాను నగరి పోలీసులు బట్టబయలు చేశారు. జిల్లాలో మాత్రం పోలీసులు చోద్యం చూస్తున్నారు.

● **ఉచితం మాటున అనుచితం:** గత ప్రభుత్వంలో ఇసుక కొరతతో నిర్మాణాలు ఆగిపోయాయి. ఆకలితో అల్లాడుతూ కార్మికులు ఆత్మహత్యలకు ఒడిగట్టే దౌర్భాగ్య పరిస్థితులు రాజ్యమేలాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలు, నిర్మాణదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోంది. ఈ మంచి ఉద్దేశానికి అక్రమార్కులు నిలువునా తూట్లు పొడుస్తున్నారు. కొందరు నేతలు, అధికారులు ఇసుకను అక్రమ ఆదాయ వనరుగా మలుచుకున్నారు. గుట్టుగా పక్క రాష్ట్రానికి అక్రమంగా సరఫరా చేస్తున్నారు. ఇందుకు నదుల్లో యంత్రాలు, తాటిచెట్ల లోతున ఏర్పడిన గుంతలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. జిల్లా అధికారులు స్పందించి ఇసుక తోడేళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

అంకెలేస్తే మీకే డబ్బులు

- ఒక్కొక్కరి నుంచి రూ.3 వేలు వసూలు
- అంగళ్లులో వెలుగుచూసిన కొత్త తరహా మోసం

అంకెలు వేసేందుకు ప్రజలకు సంస్థ నిర్వాహకులు ఇచ్చిన పత్రాలు ఇవే...

మదనపల్లె నేరవార్తలు, గ్రామీణ, న్యూస్‌టుడే: తామిచ్చిన పత్రాల్లో అంకెలేసి ఇస్తే సొమ్ములని ఓ సంస్థ ప్రచారం చేసింది. అందుకు రూ.3 వేలు చెల్లించి సభ్యులుగా చేరాలని షరతు పెట్టింది. ఓ కార్యాలయం తెరిచి కొందరు సిబ్బందిని నియమించుకుంది. జనాన్ని నమ్మించేందుకు కొందరికి డబ్బులు వచ్చినట్లు చూపుతూ వీడియోలు చేసింది. దీంతో పలువురు నగదు చెల్లించారు. తీరా సదరు సంస్థ చెల్లింపులకు సాకులు వెతికింది. నింపిన అంకెల్లో తప్పులున్నాయంటూ డబ్బులు ఎగవేసింది. సరిగా నింపిన వారికీ ఇవ్వకుండా ముఖం చాటేసింది. దీంతో తాము మోసపోయామని గుర్తించిన జనం న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఉదంతం కురబలకోట మండలం అంగళ్లులో బుధవారం వెలుగుచూసింది.

● **స్పందించిన పోలీసులు:** బాధితుల ఆందోళనతో స్పందించిన మదనపల్లె రూరల్ సీఐ సత్యనారాయణ అంగళ్లుకు చేరుకుని విచారణ చేశారు. సదరు సంస్థలో పనిచేస్తున్న తొమ్మిది మంది సిబ్బందిని అదుపులోకి తీసుకుని ఆరా తీశారు. బెంగళూరులో ఉన్న సంస్థ నిర్వాహకుడు వారికి సంతకం కూడా చేయకుండా నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు గుర్తించారు. కార్యాలయంలోని దస్త్రాలు, ఫోన్‌పే చేసే స్కానింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉదంతంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సీఐ సత్యనారాయణకు సమస్య తెలుపుతున్న బాధితులు

ఇలా తెర లేపారు

బెంగళూరుకు చెందిన ఓ సంస్థ అంగళ్లులో ఇటీవల కార్యాలయం ఏర్పాటు చేసింది. హౌస్ మెటీరియల్ స్టాక్ లిస్ట్ అనే పేరుతో ఉన్న వంద పత్రాల్లో తప్పులు లేకుండా అంకెలు నింపితే డబ్బుస్తామంటూ విస్తృతంగా ప్రచారం చేసింది. 10 నుంచి 30 పత్రాలు రాస్తే రూ. 15, 31- 60 వరకు రాస్తే రూ. 20, 61 - 80 వరకు రూ. 25, 81 - 90 వరకు రూ. 30, 91 - 100 వరకు రూ.50 వరకు చెల్లిస్తామని తెలిపింది. ఇతరులను చేర్పిస్తే ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున అందిస్తామని నమ్మబలికింది. డబ్బులు అందుకున్నట్లు కొందరి వీడియోలు చూపుతూ మీరు కూడా ఇంటి వద్దనే ఉంటూ సంపాదించుకోవచ్చని ఆశ కల్పించింది. దీంతో మదనపల్లె, అంగళ్లు, పీలేరు, వాల్మీకిపురం, చిత్తూరు జిల్లా పుంగనూరు, సదుం, సోమల, కర్ణాటక రాష్ట్రంలోని రాయల్పాడు ప్రాంతాలకు చెందిన పలువురు పెద్ద సంఖ్యలో సభ్యులుగా చేరి నగదు చెల్లించారు.

ఎగవేతకు ఇవీ సాకులు

సదరు సంస్థ గత మూడు నెలలుగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.3 వేలు తీసుకుంటూ రోజుకు 100 నుంచి 150 మందిని సభ్యులుగా చేర్చుకుని ఖాళీ పత్రాలు ఇస్తోంది. పూర్తి చేసిన ఒకరిద్దరికి మాత్రం డబ్బులు ఇచ్చి మిగిలిన వారికి తప్పులున్నాయంటూ ఇబ్బంది పెడుతోంది. దీంతో చాలా మంది బాధితులు తమకు అన్యాయం చేస్తున్నారంటూ గ్రహించారు. అయిదు వందల మంది వరకు బాధితులు ఆ సంస్థ కార్యాలయం వద్దకు చేరుకుని సిబ్బందిని నిలదీశారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు.

యాప్‌తో ఆకతాయిల ఆట కట్టించు

- హాట్ స్పాట్లపై నిఘా బృందాల కళ్లు
- ఆపదలో రక్షణ కవచంలా 'శక్తి' బృందాలు

శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని చరవాణులను చూపుతున్న విద్యార్థులు

రాయచోటి, న్యూస్‌టుడే: మహిళలు, యువతులపై ఆగడాలకు ఇంకా అడ్డుకట్ట పడటం లేదు. ఆకతాయిలు రెచ్చిపోతూనే ఉన్నారు. ఈవ్‌టీజింగ్.. గోల చేస్తూ ఆటపట్టిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు రక్షణ కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. అందులో భాగంగా వారికి కొండంత అండగా నిలిచేందుకు శక్తి బృందాలను ఏర్పాటు చేసింది. సాంకేతికంగానూ రక్షణ కవచాన్ని అందించింది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా శక్తి యాప్‌తో పాటు పోలీసు అధికారులతో కూడిన శక్తి బృందాలను ఏర్పాటు చేసింది. సమస్యాత్మక, జన సమూహ ప్రాంతాల్లో(హాట్ స్పాట్) నిత్యం నిఘా ఉంచి విద్యార్థినులు, మహిళలకు రక్షణగా నిలుస్తున్నారు.

● **మొత్తం నాలుగు బృందాలు:** జిల్లాలోని రాయచోటి, రాజంపేట, మదనపల్లె సబ్ డివిజన్ల పరిధిలో నాలుగు శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఎస్సైతో పాటు ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు, ముగ్గురు పురుష కానిస్టేబుళ్లు ఉంటారు. జిల్లా కేంద్రమైన రాయచోటి, మదనపల్లె, రాజంపేట, పీలేరు, రైల్వేకోడూరులో సుమారు 58 హాట్‌స్పాట్లను పోలీసులు గుర్తించారు. కళాశాలలు, జన సమూహ ప్రదేశాలు, ఆర్టీసీ, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు వంటి ప్రదేశాల్లో సాధారణ దుస్తుల్లో ఈ పోలీసులు సంచరిస్తుంటారు. ఆకతాయిల చేష్టలను గుర్తించిన వెంటనే అదుపులోకి తీసుకొని సమీప స్టేషన్లకు తరలిస్తారు. ఆకతాయిల చేష్టల తీవ్రతను బట్టి కేసులు నమోదు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే ఇలా సుమారు వెయ్యి మందికి పైగా ఆకతాయిలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

విద్యాలయాల్లో సదస్సులు: శక్తి బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికి సుమారు 2,184 అవగాహన సదస్సులు నిర్వహించాయి. బాలికల చరవాణుల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. వారి సాయంతో గృహిణులు, యువతుల చరవాణుల్లోనూ యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఏ సమయంలో ఆపద ఎదురైనా యాప్ ద్వారా పోలీసులను సంప్రదిస్తే క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకుంటున్నారు. ఇటీవల రాజంపేటకు చెందిన ఓ మహిళ రాత్రి 2 గంటల సమయంలో ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకొని భార్య, భర్తల గొడవ కావడంతో కౌన్సెలింగ్ ఇచ్చారు.

మేళతాళాలతో బస్సు ఎదుట ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు.. చిత్రంలో ఆర్టీసీ డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి

బస్సొచ్చింది.. ఊరికి పండగ తెచ్చింది

వీరబల్లి, న్యూస్‌టుడే: వీరబల్లి మండలం పెద్దివీడుకు గతంలో ఆర్టీసీ బస్సు నడిచేది. అనంతరం అధికారులు ఆ సర్వీసును రద్దు చేశారు. దీంతో సమీపంలోని పుత్తావాండ్లపల్లి, రెడ్డివారిపల్లి, మట్లి, సంగంవారిపల్లి గ్రామాల నుంచి సుమారు వంద మంది విద్యార్థులు పెద్దివీడు ఉన్నత పాఠశాలకు నడిచి, ఆటోల్లో కిక్కిరిసి రావాల్సి వచ్చేది. ఈ క్రమంలో అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి జీవీఆర్ తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డీఎంను ఆదేశించారు. దీంతో కొన్నేళ్లుగా ఆగి పోయిన బస్సు సర్వీసును బుధవారం పునరుద్ధరించారు. ఈ క్రమంలో తమ ఊరికి వచ్చిన బస్సుకు గ్రామస్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. తమ బిడ్డలు చదువుకునేందుకు ఇబ్బందులు తొలగాయంటూ ఆనందం వ్యక్తం చేశారు. సదరు సంతోషాన్ని ఆర్టీసీ డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నాగేంద్ర నాయక్‌తో పంచుకున్నారు.

మధ్యవర్తిత్వం కక్షిదారులకు మహదావకాశం

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని, ఇతర న్యాయమూర్తులు

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఇరు వర్గాల కక్షిదారులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వమనేది మహదావకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అన్నారు. మధ్యవర్తిత్వంపై తలపెట్టిన వన్ కే ర్యాలీని ఆమె జిల్లా కోర్టు భవనం వద్ద బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఈ విధానంలో ఇరు వర్గాల కక్షిదారుల అంగీకారంతో సమస్యను పరిష్కరించి ఒప్పంద పత్రం రూపొందించనున్నట్లు తెలిపారు. ఇందుకు నిర్దిష్టమైన ఆదేశిక నియమాలు ఉండవనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. అనంతరం ర్యాలీ అంబేడ్కర్ కూడలి వరకు కొనసాగింది. కార్యక్రమంలో న్యాయమూర్తులు దీనబాబు, ఎన్.శాంతి, రమేష్‌బాబు, కె.ప్రత్యూష కుమారి, అసిఫా సుల్తానా, భార్గవి, ఈశ్వర్ వెంకటప్రసాద్, విజయలక్ష్మి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యదర్శి, చంద్రవదన, న్యాయవాదులు, లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదుల సంఘ భవనంలో మధ్యవర్తిత్వంపై సీనియర్ జడ్జి బాబా ఫకృద్దీన్ అవగాహన కల్పించారు. హిట్ అండ్ రన్ కేసుల పరిష్కారానికి సంబంధించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో సమీక్షించారు.

బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామసభలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి, న్యూస్‌టుడే: పేదరికం నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోన్న పీ-4 కార్యక్రమం దీర్ఘకాలంలో మంచి ఫలితాలు అందిస్తుందని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. రాయచోటిలోని కలెక్టరేట్ నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన అధికారులతో మాట్లాడారు. స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని చేయాలనే లక్ష్యంతో పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం అమలు జిల్లాకు ఎంతో ఉపయోగకరమన్నారు. బంగారు కుటుంబాల జాబితా రూపకల్పనకు గ్రామసభలు నిర్వహించాలని, అవసరాలను అంచనా వేసేందుకు సర్వేలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లె, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, డీపీవో రాధమ్మ, సీపీవో ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

లాంగ్‌జంప్‌లో క్రీడాకారిణి... పరుగు పోటీల్లో తలపడుతున్న యువతులు

నువ్వా.. నేనా

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: క్రీడల్లో మహిళా భాగస్వామ్యం మరింత పెంచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా భారత క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అస్మిత లీగ్ పోటీలు నిర్వహిస్తోంది. కడప వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ఇవి బుధవారం సందడిగా సాగాయి. అథ్లెటిక్స్, అర్చరీ విభాగాల్లో మొత్తం 140 మంది క్రీడాకారిణులు గెలుపు కోసం పోటీపడ్డారు. విజయాన్ని అందుకునేందుకు నువ్వా నేనా అన్నట్లు తమ ప్రతిభతో ఆద్యంతం తలపడ్డారు.

కడప మీదుగా ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రాబాద్‌ల మధ్య కడప మీదుగా ప్రత్యేక రైలు(07009)ను జులై 31 నుంచి ఆగస్టు 29వ తేదీ వరకు నడపనున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ నెల 31, ఆగస్టు 7, 14, 21, 28(గురువారం రోజున) సికింద్రాబాద్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు ఉంటుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో గురువారం రాత్రి 10 గంటలకు బయలుదేరి ఎర్రగుంట్లకు శుక్రవారం ఉదయం 6.30, కడపకు 7.05, ఒంటిమిట్టకు 7.20, రాజంపేటకు 8 గంటలకు చేరుకుంటుందని వివరించారు. తిరిగి ఆగస్టు 1, 8, 15, 22, 29 తేదీల్లో సాయంత్రం 4.40 గంటలకు తిరుపతిలో రైలు(07010) బయలుదేరి రాజంపేటకు సాయంత్రం 6.05 గంటలకు, ఒంటిమిట్టకు 7.05, కడపకు 7.20, ఎర్రగుంట్లకు రాత్రి 7.50కి చేరుకుంటుందని తెలిపారు.

నారు అమ్మినోళ్లు.. నమ్మకం ఇవ్వడం లేదు

- అనుమతుల్లేకుండా నర్సరీల నిర్వహణ
- నాణ్యత లేమితో మునుగుతున్న రైతన్న

ములకలచెరువు, పీటీఎం, న్యూస్‌టుడే: టమాట సాగుకు మదనపల్లె ప్రాంతం ప్రసిద్ధి. ఇక్కడి దిగుబడులకు దేశవ్యాప్తంగా మంచి పేరుంది. అందుకు అనుగుణంగా 15 వరకు మార్కెట్లు ఉన్నాయి. వీటిలో మదనపల్లె, ములకలచెరువు అతి పెద్దవి. వీటి నుంచి దేశవ్యాప్తంగా సరఫరా చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా ఏటా లక్షల ఎకరాల్లో రైతులు టమాట పంట సాగు చేస్తున్నారు. వీటిల్లో నాటేందుకు కోట్లలో మొక్కలు అవసరం. ఇదే అదునుగా నారు పెంచే నర్సరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. నాసిరకం నారును రైతులకు అంటగట్టి జేబులు నింపుకొంటున్నారు. నమ్మి నాటుకున్న రైతును నట్టేట ముంచుతున్నారు.

నర్సరీలో పెరుగుతున్న టమాట నారు

- జిల్లావ్యాప్తంగా నర్సరీలు: 550కి పైగా
- మదనపల్లెలో వీటి సంఖ్య: 200
- అధికారికంగా అనుమతులున్నవి: 215
- నర్సరీలున్న మండలాలు: పీలేరు, కురబలకోట, ములకలచెరువు, రామసముద్రం, తంబళ్లపల్లె, కలకడ, వాల్మీకిపురం, గుర్రంకొండ, సంబేపల్లె, లక్కిరెడ్డిపల్లె, వీరబల్లి.

● **పంచాయితీలతో సరి:** నర్సరీ యజమానులు ఉద్యాన శాఖ నుంచి అనుమతి పొంది పక్కాగా రికార్డులు నిర్వహించాల్సి ఉంటుంది. ఏ కంపెనీ విత్తనాలు, ఎక్కడ కొనుగోలు చేశారు.. అనే వివరాలు అందించాలి. నారును విక్రయించే సమయంలో రైతులకు రసీదులు ఇవ్వాలి. కానీ కొందరు నిర్వాహకులు వీటిని పాటించడం లేదు. సాధారణంగా ప్రభుత్వం అనుమతులు జారీ చేసిన కంపెనీ నుంచి విత్తనాలు కొని నారు పెంచాలనే విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదు. నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులు ఆందోళనలు చేస్తే పంచాయితీలు పెట్టి అరకొర నష్టాన్ని చెల్లించి రాజీ చేసుకుంటున్నారు.

● **నిర్వాహకులతో యంత్రాంగం రాజీ!:** చాలా నర్సరీల్లో నిబంధనలు అమలు కాని విషయం ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. అనుమతులు పొందేలా చూడక పోగా తనిఖీలు చేసే అంశంపై కూడా దృష్టి సారించడం లేదు. ఏ విత్తనాలను ఎక్కడ కొన్నారు? అనే వివరాలూ ఆరా తీయడం లేదు. దీంతో నిర్వాహకులతో అధికార యంత్రాంగం రాజీ పడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నర్సరీలపై మలకలచెరువు ఉద్యాన శాఖ అధికారి భీమేష్ మాట్లాడుతూ.. నర్సరీలు తగిన అనుమతులు పొందేలా నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. విత్తనాలు ఎక్కడి నుంచి తెస్తున్నారనే విషయమై తనిఖీలు చేస్తామని చెప్పారు. అనుమతులు లేని విత్తనాలను కొని ఉంటే చర్యలు చేపడతామని, నారు కొన్న రైతులకు రసీదులు ఇచ్చేలా ఆదేశిస్తామని తెలిపారు.

పాఠశాలల నిర్వహణకు నిధులు

జిల్లాకు రూ.2.35 కోట్లు విడుదల

కలకడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వీటిని కేటాయించారు. చిన్న చిన్న మరమ్మతులతో పాటు సుద్దముక్కలు, దస్త్రాలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు వినియోగించుకోవచ్చని మార్గదర్శకాల్లో సూచించారు. దీంతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

కలకడలోని ఆదర్శ పాఠశాల

● **మొత్తం 1,33,625 మంది విద్యార్థులు:** జిల్లాలో మొత్తం 2,141 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో సుమారు 1,33,625 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలల నిర్వహణకు ఏటా రూ. 4.68 కోట్లు విడుదల కావాల్సి ఉండగా... అందుకు 50 శాతం మేర రూ. 2.34 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలినవి తర్వాత ఇవ్వనున్నారు. 1 నుంచి 30 మంది విద్యార్థులున్న పాఠశాలకు రూ. 10 వేలు, 31 - 100 మంది ఉంటే రూ. 25 వేలు, 101-250 మందికి రూ.50 వేలు, 251 - 1,000 మంది ఉన్న పాఠశాలలకు రూ. 75 వేలు, వెయ్యి మందికి పైగా ఉన్న పాఠశాలకు రూ.లక్ష కేటాయించనున్నారు. నిధుల విడుదలపై సర్వశిక్షా అభియాన్ ఏఎంవో షమీవుల్లాఖాన్ మాట్లాడుతూ.. పాఠశాలల నిర్వహణకు ఏడాదికి రూ.4.68 కోట్లు రావాల్సి ఉండగా మొదటి విడతగా రూ. 2.34 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిందని చెప్పారు. నేరుగా పాఠశాలల ఖాతాలకే జమవుతాయని, నిధులను ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీ ఛైర్మన్లు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

(c) eenadu

మినీ గోకులం... పాడి రైతులకు వరం

మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న అధికారులు (పాతచిత్రం)

రెండో విడతలో జిల్లాకు 900 షెడ్లు మంజూరు

కలకడ, న్యూస్‌టుడే : పాడి రైతుల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం రెండో విడతలో మినీ గోకులాలు మంజూరు చేసింది. పాడి పశువులు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా మినీగోకులాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. ఆసక్తి ఉన్న పాడిరైతులకు రాయితీపై నిర్మించుకునేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతేడాది పలువురు పాడి రైతులు మినీగోకులాలు నిర్మించారు. ప్రస్తుతం వారికి బిల్లులు కూడా ఖాతాల్లో జమవుతున్నాయి. రెండో విడతగా ఔత్సాహిక సన్న, చిన్నకారు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఒక్కొక్క మండలానికి 30 మినీ గోకులం యూనిట్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నారు. గతేడాది ఖరారు చేసిన ధరలనే ప్రస్తుతం అమలు చేయనున్నారు. నిర్మాణంలో స్వల్ప మార్పులు చేశారు. గతంలో మేత వేయడానికి ఒక వైపు గాడి నిర్మించుకునేలా అనుమతి ఉంది. ఇకపై మధ్యలో ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో రెండు వైపుల నుంచి పశువులు గడ్డి తినే అవకాశం ఉంది.

★ జిల్లాలోని ఆయా మండలాల్లో మినీ గోకులాలు అవసరమైన పాడిరైతులు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యం ఇస్తారు. రెండు పశువులుంటే యూనిట్ విలువ రూ.1.15 లక్షలు, నాలుగు ఉంటే రూ.1.85 లక్షలు, ఆరు ఉంటే రూ.2.30 లక్షలు ఖర్చుగా నిర్ణయించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 శాతం రాయితీ రాగా, మిగిలిన 10శాతం నిధులు లబ్ధిదారులు వెచ్చించాల్సి ఉంటుంది.

అర్హులకు మంజూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలానికి 30 యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. గ్రామాల్లో పాడి రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులను ఆదేశించాం. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను ఎంపిక చేస్తాం. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వెంకటరత్నం, జిల్లా డ్వామా పీడీ

దివ్యాంగులు, వయోవృద్ధులకు శిబిరాలు

పీలేరు, న్యూస్‌టుడే : జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయ పరికరాల గుర్తింపునకు శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో శిబిరాల్లో పరీక్షలు నిర్వహించి ఉచితంగా సహాయ పరికరాలు అవసరమైన వారికి ఇవ్వనున్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో నిర్ణయించిన తేదీల్లో జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శిబిరాలు నిర్వహిస్తారు.

కావాల్సిన పత్రాలు

శిబిరాలకు వచ్చే వారు విధిగా ఆధార్ కార్డు, సదరం వైద్య ధ్రువీకరణపత్రం, రేషన్‌కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఫొటోలు, చరవాణి సంఖ్య శిబిరాలను తీసుకురావాల్సి ఉంది. ఆగస్టు 6న రాయచోటి (మున్సిపాలిటీ, రూరల్) చిన్నమండెం, సంబేపల్లి, గాలివీడు, పెద్దమండ్యం, లక్కిరెడ్డిగారిపల్లె, రామాపురం, 7న మదనపల్లె (అర్బన్, రూరల్), రామసముద్రం, నిమ్మనపల్లె, కురబలకోట, పీటీఎం, బి.కొత్తకోట, తంబళ్లపల్లె, ములకలచెరువు, 8న వాల్మీకిపురం, గుర్రంకొండ, కలికిరి, కలకడ, పీలేరు (అర్బన్, రూరల్), కంభంవారిపల్లె మండలాల్లో శిబిరాలు జరుగుతాయని మండలాలకు సమాచారం వచ్చింది. శిబిరాలకు గత మూడేళ్లలో అలింకో ద్వారా సహాయ పరికరాలు పొందిన దివ్యాంగులు వచ్చేందుకు అనర్హులు. శారీరక దివ్యాంగులు 80 శాతం అంతకన్న ఎక్కువ వికలత్వ శాతం కలిగిన వారు మాత్రమే బ్యాటరీ సైకిల్‌కు అర్హులు. ఎంపికైన వారికి అలింకో సంస్థ ఉప కరణాలు ఉచితంగా ఇవ్వనుంది.

మీ సాయమే... మా బిడ్డకు ఆయువు!

మంచానికే పరిమితమైన రవితేజ

✧ కుమారుడి శస్త్రచికిత్సకు డబ్బులేక సతమతం
✧ దాతల చేయూతకు తల్లిదండ్రుల వేడుకోలు

రామసముద్రం, న్యూస్‌టుడే: పేదరిక కుటుంబం.. తండ్రి అంధుడు.. తల్లికి బుద్ధిమాంద్యం.. ఈ క్రమంలో కుమారుడికి వచ్చిన వ్యాధిని నయం చేయించడానికి రూ.లక్షలు ఖర్చు పెట్టారు. అప్పుల్లో కూరుకుపోయారు. శస్త్ర చికిత్స చేయించాల్సి ఉన్నా ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆసుపత్రి నుంచి బిడ్డను ఇంటికి తీసుకొచ్చిన దీన స్థితి అన్నమయ్య జిల్లాకు చెందిన దంపతులిది.

★ రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన దొడ ములదొడ్డి శ్రీనివాసులు పుట్టుకతో అంధుడు. తల్లి మంగమ్మను తండ్రి వదిలేశాడు. దీంతో స్వగ్రామంలో ఉన్న మంగమ్మ తమ్ముడు వీరి కుటుంబానికి అండగా ఉన్నారు. బెంగళూరులో కూలీ పనులు చేస్తూ వీరికి సహాయసహకారాలు అందిస్తున్నారు. మంగమ్మ కూలీనాలీ చేస్తూ బిడ్డను పోషించారు. కొన్నేళ్ల కిందట రూపతో శ్రీనివాసులుకు వివాహమైంది. రూపకు బుద్ధిమాంద్యం ఏర్పడింది. వారికి లాస్య, రవితేజలు సంతానం. వారిలో రవితేజ ఏడాది వయసు నుంచి తలలో ఫ్లూయిడ్ ప్రసరణ నిలిచిపోవడంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించారు. తల నుంచి కడుపునకు ఫ్లూయిడ్ ప్రవాహానికి పైపులు ఏర్పాటు చేశారు. చికిత్స కోసం రూ.12 లక్షల వరకు అప్పు చేశారు. అక్కడ వైద్యం చేయించే స్థోమత లేక ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో బిడ్డకు ఊపిరాడక ప్రాణాపాయస్థితికి చేరుకోవడంతో తిరుపతిలోని స్విమ్స్‌కు తీసుకెళ్లగా.. వారు వేలూరు సీఎంసీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ తక్షణం శస్త్రచికిత్స చేయాలని శస్త్రచికిత్సకు రూ.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని, మొదట రూ.2లక్షల నగదును డిపాజిట్ చేయాలని వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యం అంచనా వ్యయపట్టిక లేనిదే సీఎం సహాయనిధి మంజూరు అయ్యే పరిస్థితి లేదు. డబ్బులు లేకపోవడంతో వారు ఇంటికి వచ్చేశారు. కళ్ల ముందు బిడ్డ పడుతున్న బాధను చూస్తూ.. కుమారుడి చికిత్స కోసం దాతల వైపు ఆశగా వారు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తన బిడ్డకు వైద్య సేవలందించాలని ఆ నిరుపేద తల్లిదండ్రులు కోరుతున్నారు.

చిన్నారి రవితేజతో తల్లిదండ్రులు శ్రీనివాసులు, రూప

దాతలు సంప్రదించాల్సిన నెంబరు : 91549 91003

తండ్రి మరణం.. ఆగిన తనయుడి హృదయం

సుబ్బరాయుడు

వెంకటసుబ్బయ్య

(పాత చిత్రాలు)

బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా గోపవరం మండలం కాలువపల్లెలో బుధవారం తండ్రి అంత్యక్రియలు జరిపేందుకు వచ్చిన తనయుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఒకే ఇంట్లో తండ్రీ తనయుడి మృతదేహాల వద్ద కుటుంబీకుల రోదన చూపరులను కంట తడిపెట్టించింది. ఇద్దరు కుమారుల్లో పదేళ్ల కిందట ఒకరు అనారోగ్యంతో మరణిస్తే.. ఇంటికి ఆధారంగా ఉన్న మరో కుమారుడిని విధి గుండెపోటు రూపంలో కబలించింది. కాలువపల్లె గ్రామానికి చెందిన మున్నెల్లి సుబ్బరాయుడు (70) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని తల్లి లక్ష్మమ్మ నెల్లూరులో నివాసం ఉంటున్న కుమారుడు వెంకటసుబ్బయ్య (46)కు చరవాణి ద్వారా సమాచారాన్ని తెలిపింది. బుధవారం అంత్యక్రియలు జరిపేందుకు వెంకటసుబ్బయ్య, భార్య శారద, కుమారుడు సతీశ్‌తో కలిసి వచ్చారు. అతను తన తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక పోయారు. అంత్యక్రియలకు సంబంధించిన వస్తువులను తీసుకొచ్చేందుకు ద్విచక్ర వాహనంలో తమ బంధువుతో బద్వేలుకు వెళ్లారు. వస్తువులను ఆటోలో ఇంటికి పంపి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. బద్వేలు పెద్ద చెరువు కట్ట దగ్గరకు రాగానే వెంకటసుబ్బయ్యకు కళ్లు తిరగడంతో నీళ్లు ముఖంపై చల్లడంతో తేరుకున్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణం చేయడం కష్టమని భావించి వెంకటసుబ్బయ్య ఆటోలో ఇంటికి వచ్చారు. ఇంటి వద్దకు రాగానే ఆటో దిగే సమయంలో గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే తనువు చాలించారు. ఇద్దరి మరణాలు చోటు చేసుకోవడం కుటుంబీకులను కోలుకోలేకుండా చేసింది. ఇంటికి ఆధారంగా ఉన్న భర్త సుబ్బరాయుడు, కుమారుడు వెంకటసుబ్బయ్య మృతుడి లక్ష్మమ్మ జీర్ణించుకోలేక గుండెలవిసేలా విలపించింది. వెంకటసుబ్బయ్య పది రోజుల క్రితమే కువైట్ నుంచి వచ్చారు. అతనికి ఒకే కుమారుడు సతీశ్. బీటెక్ వరకు చదివారు. కుటుంబ బాధ్యతలు నెరవేరక మునుపే ఇద్దరి మరణం ఆ నిరుపేద కుటుంబాన్ని మరింత కష్టాల్లోకి నెట్టేసింది. ఒకే రోజు తండ్రి తనయుల అంత్యక్రియలు చేయడం కుటుంబీకులను, గ్రామస్థులను విషాదంలోకి నెట్టేసింది.

విద్యార్థుల హాజరు పెంపునకు కృషి

కలికిరి బాలికల గురుకులంలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం, అధికారులు

కలికిరి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని డీఈవో సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కలికిరిలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. మహల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు సంఖ్య తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. 75 శాతం హాజరు నమోదు కాని పక్షంలో తల్లికి వందనం వచ్చే అవకాశం లేదని సూచించారు. అనంతరం కలికిరి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ భోజన, మౌలిక వసతులు, విద్యా ప్రగతిని సమీక్షించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానుమూర్తిరావు, ప్రిన్సిపల్ సోమశేఖర్, ఎంఈవోలు కరీముల్లా, నాగార్జున, సీఆర్పీలు పాల్గొన్నారు.

హైస్కూల్ ప్లస్ విద్యావిధానాన్ని బలోపేతం చేయండి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాల సహాయకులుగా ఉండి జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగోన్నతి పొందిన వారికి ప్రిన్సిపల్‌గా అవకాశం కల్పించాలని జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురవయ్య విజ్ఞప్తి చేశారు. పీలేరులో బుధవారం ఆయన మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగోన్నతి పొందిన వారికి కాదని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ అయిన జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపల్‌గా అవకాశం కల్పించడం సరికాదన్నారు. ఉద్యోగోన్నతి పొందిన జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపల్‌గా అవకాశం ఇచ్చి హైస్కూల్ ప్లస్ విద్యావిధానాన్ని బలోపేతం చేయాలన్నారు.

మధ్యవర్తిత్వంతోనే సమస్యల పరిష్కారం

ర్యాలీలో పాల్గొన్న జిల్లా అయిదో అదనపు కోర్టు న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి, న్యాయమూర్తులు, న్యాయవాదులు

లక్ష్మీపురం(రాయచోటి), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా అయిదో అదనపు కోర్టు న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి పేర్కొన్నారు. పట్టణంలోని లక్ష్మీపురంలో బుధవారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన వారు కేసులు సత్వర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఇరు వర్గాలకు మధ్యవర్తిత్వంతోనే రాజీ కుదిరే అవకాశం ఉంటుందన్నారు. కేసులు సత్వర పరిష్కారానికి ఇరువర్గాలు అంగీకార నిర్ణయానికి రావాల్సి ఉంటుందన్నారు. అనంతరం కోర్టు ఆవరణం నుంచి గాలివీడు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.తేజశ్విని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

వాతావరణ బీమా గడువు పెంచాలని విన్నపం

రాయచోటి, న్యూస్‌టుడే: వాతావరణ బీమా గడువును పెంచాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణకు వినతి పత్రం అందజేశారు. బ్యాంకులలో పంట రుణాలు తీసుకున్న రైతులు ఇంకా రెన్యువల్ చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. వాతావరణ బీమా జులై 15కు గడువు ముగిసిందని చెప్పడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోందన్నారు. ఆగస్టు 15వ తేదీ వరకు వాతావరణ బీమాకు గడువు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులలో రైతులు పంటలు సాగు చేసే పరిస్థితి లేకుండాపోతోందన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద అందించాల్సిన సహాయం రైతులకు ఈ నెలలో అందిస్తే పంటల సాగుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుందన్నారు. రైతులను ఆదుకునే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. రైతు సంఘం నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్, సయ్యద్ పాల్గొన్నారు.

జేడీ శివనారాయణకు వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

పోలీసుల అదుపులో గొలుసు దొంగలు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : ఉమ్మడి కడప జిల్లాలో ఇటీవల జరిగిన పలు గొలుసు చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంతో పాటు సీసీఎస్ పోలీసులు నిఘా ఉంచారు. నిఘాలో భాగంగా పోలీసులు ఇటీవల అయిదుగురు గొలుసు దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారిని రహస్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి కడప జిల్లాలో ఇటీవల సుమారు 10 నుంచి 15 వరకు గొలుసు చోరీలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా వీరు గొలుసు చోరీలకు పాల్పడినట్లు తెలుస్తోంది. వారి నుంచి బంగారు గొలుసులు రికవరీ చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. గొలుసు దొంగలను పోలీసులు వెంట పెట్టుకుని ఎక్కడెక్కడ చోరీలు చేశారనే వివరాలను రాబడుతున్నారు. చోరీ చేసిన గొలుసులను ఎక్కడెక్కడ విక్రయించారనే వివరాలను ఆరా తీస్తున్నారు. అయిదుగురిలో ఓ మహిళా దొంగ ఉండడం విశేషం. ఇటీవల కాలంలో రిమ్స్ పరిధిలో రెండు గొలుసు చోరీలు.. వల్లూరు మండలం పరిధిలో రెండు చోరీలు జరిగాయి. ప్రత్యేక పోలీసు బృందం ఎట్టకేలకు గొలుసు దొంగలను పట్టుకున్నారు. వారి నుంచి ఎంత మేర రికవరీ చేస్తారో వేచి చూడాలి.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

వీరాంజనేయులు (పాత చిత్రం)

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవపట్ల క్రాస్ సమీపంలో బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కేశపురం గ్రామం దేవరింటిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు వీరాంజనేయులు (45), అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులుతో కలిసి ద్విచక్రవాహనంలో రాయచోటి వెళ్లారు. తమ పనులు ముగించుకుని తిరుగు ప్రయాణమైన సమయంలో మార్గ మధ్యలో దేవపట్ల క్రాస్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో 108లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వీరాంజనేయులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. శ్రీనివాసులును మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. వీరాంజనేయులు భార్య ఉపాధిహామీ విభాగంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రమాద స్థలాన్ని ఎస్సై రమణయ్య, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

★ రోడ్డు ప్రమాదంలో ఒకరు..

మదనపల్లె నేరవార్తలు: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మదనపల్లె మండలంలో బుధవారం జరిగింది. పోతబోలు పంచాయతీ తురకపల్లెకు చెందిన షేక్ సయ్యద్ సాహెబ్ (54) పిల్లర్ దుకాణం నిర్వహిస్తాడు. ఇతను మదనపల్లె నుంచి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా తురకపల్లె సమీపంలో తిరుపతి నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇతన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

ఆధునాతన సాంకేతికతతో తపాలా సేవలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : తపాలా శాఖ ఆధునికీకరణలో భాగంగా 451 తపాలా కార్యాలయాల్లో ఆధునాతన సాంకేతిక 2.0 విధానాన్ని ఈ నెల 22 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేశ్ తెలిపారు. కడప పోస్టల్ డివిజన్‌లోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన విధానంతో తపాలా సేవలు మరింత వేగవంతం, పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయన్నారు. తపాలా సేవల పెంపు, చరవాణి ద్వారా ఆర్థిక, బీమా, బ్యాంకింగ్ తదితర లావాదేవీల నిర్వహణ తక్కువ సమయంలో పూర్తవుతుందన్నారు. ఈ విధానం అమలు సన్నాహాల్లో భాగంగా ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు తపాలా కార్యాలయాల్లో సేవలను తాత్కాలికంగా నిలిపి వేయనున్నారు. ఆ సమయంలో డేటా ట్రాన్స్‌ఫర్, సాంకేతిక మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. జులై 22 నుంచి అన్ని తపాలా కార్యాలయాల్లో ఆధునాతన సేవలు ప్రారంభమవుతాయన్నారు.

11 రోజులుగా కదలని వాహనాలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే : గాలిమరల ఏర్పాటుకు ఉపయోగించే సామగ్రిని ప్రత్యేకమైన భారీ లారీలో నెల్లూరు నుంచి తాడిపత్రికి తరలిస్తున్నారు. జమ్మలమడుగు రైల్వేస్టేషన్ సమీపాన రహదారిపైనే ఆ లారీలు నిలిచిపోయాయి. వంతెనలు, మలుపుల వద్ద రోడ్డు పనులు జరుగుతుండటంతో స్థానిక రహదారి మార్గంలోకే సుమారు 11 రోజులుగా అక్కడే తిష్టవేశాయి. 120 అడుగుల పొడవు ఉన్న ఈ యంత్రాలను ఇరుకు దారి భారీ వాహనాల్లో తరలిస్తున్నారు. చూడటానికి గూడ్స్ రైలు ఇంజిన్ బోగీలుగా కనిపిస్తున్నా.. దగ్గరికి వెళ్లి చూస్తే భారీ వాహనాల్లో పైపులను చూసి వాహనదారులు ఆశ్చర్యంగా చూస్తున్నారు.

జమ్మలమడుగు బైపాస్ రైల్వేస్టేషన్ దారిలో నిలిచిపోయిన భారీ వాహనాలు

వేధింపులు తాళలేక భర్తను హతమార్చిన భార్య

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : అనుమానంతో నిత్యం వేధిస్తున్న భర్తను బుర్ర పగిలేలా కొట్టి చంపిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఒకటో పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. కడప ఎర్రముక్కపల్లెకు చెందిన సుబ్బరాయుడు (32)కు పదేళ్ల కిందట తన అక్క కుమార్తె హరితతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. సుబ్బరాయుడు గ్రానైట్ వ్యాపారం చేసేవారు. భార్యపై అనుమానంతో ప్రతి రోజు మద్యం తాగొచ్చి ఆమెను హింసించేవాడు. దీంతో తరచూ వీరి మధ్య గొడవలు జరిగేవి. మంగళవారం రాత్రి సుబ్బరాయుడు అతిగా మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో వాగ్వాదానికి దిగారు. అదే సమయంలో హరిత తమ్ముడు హరికృష్ణ అక్కడికి వచ్చారు. ముగ్గురి మధ్య మాటామాటా పెరిగింది. హరిత తన భర్తను బయటకు నెట్టగా గోడకు తల బలంగా తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. హరిత, ఆమె తమ్ముడు హరికృష్ణపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

ఎన్నికల హామీల అమలుకు డిమాండ్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. వచ్చే నెల మూడో తేదీ నుంచి జరిగే సీపీఐ మహాసభల కరపత్రాలను బుధవారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బషీర్‌ఖాన్, జి.రఘునాథ్, అష్రఫ్‌అలీ, గంగులప్ప, రామచంద్ర, హబీబ్, మోదీన్, బావాజాన్ పాల్గొన్నారు.

కువైట్ నుంచి రప్పించేందుకు చర్యలు

వీరబల్లి, న్యూస్‌టుడే: వీరబల్లికి చెందిన వెంకటసుబ్బయ్య భార్య సంధ్యారాణి కువైట్ నుంచి స్వదేశానికి రాలేక ఇబ్బందులు పడుతున్న విషయం జిల్లా తెదేపా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు అన్నారు. బాధిత కుటుంబాన్ని బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. కువైట్ ఉన్న తెదేపా ఎన్ఆర్ఐ నాయకులకు సంధ్యారాణి వివరాలు తెలియజేశామని.. త్వరితగతిన ఆమెను ఇక్కడికి రప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వెంకటసుబ్బయ్యకు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న విషయం తెలుసుకుని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

పెన్నానదిలో గొర్రెల కాపరి గల్లంతు

నరేష్
(పాత చిత్రం)

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని సోమశిల ముంపు గ్రామం కుడమలూరు మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలోని పెన్నానదిలోకి దిగిన దవంతరంపల్లికి చెందిన గొర్రెల కాపరి తోడేటి నరేష్ (29) బుధవారం గల్లంతయ్యారు. గొర్రెలకు మేత కోసం సోమశిల ముంపు గ్రామాలకు సోమవారం ఇంటి నుంచి వెళ్లారు. ఆయనతో పాటు గంగపేరూరుకు చెందిన మల్లి ఉన్నారు. పెన్నా నదిలో స్నానం చేసేందుకు వెళ్లిన నరేష్ ఎంతసేపటికీ తిరిగి రాలేదని మల్లి గుర్తించి ఒంటిమిట్ట సీఐ బాబుకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నరేష్ కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. చీకటి పడటంతో బంధువులు, పోలీసులు అక్కడి నుంచి వచ్చేశారు. మూడేళ్ల కిందట ఆయనకు నర్వకాటిపల్లెకు చెందిన సాయిలీలతో వివాహమైంది. వీరికి ఎనిమిది నెలల కుమార్తె ఉన్నారు.

శునకం దాడిలో బాలికకు తీవ్ర గాయాలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట దిగువ బస్టాండు ప్రాంతంలో ఓ బాలికపై బుధవారం శునకం దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక ఎంపీపీ పాఠశాలలో యాస్మిన్ చదువుతోంది. ఇంటి నుంచి పాఠశాలకు వెళ్తుండగా బాలికపై శునకం దాడి చేసింది. దీంతో బాలిక కాళ్లు, నడుములపై రక్త గాయాలయ్యాయి. ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీధి కుక్కల బారి నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌పై దాడి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ చోదకుడిపై మరో డ్రైవర్ దాడి చేసిన ఘటన మదనపల్లె పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగింది. ములకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన శ్రీనివాసులు మదనపల్లె తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తాడు. బుధవారం గుర్రంకొండ మండలం తరిగొండలో తల్లీబిడ్డను వదిలి మదనపల్లెకు వచ్చాడు. ఆసుపత్రిలో వాహనాన్ని పార్కింగ్ చేసే సమయంలో మరో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్ పృథ్వీరాజ్ మద్యం తాగి గొడవపెట్టుకున్నాడు. ఈ ఘటనలో శ్రీనివాసులుపై రాయితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మరోసారి కత్తితో దాడి చేసేందుకు యత్నించాడు. అక్కడే ఉన్న సిబ్బంది అడ్డుకోవడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. శ్రీనివాసులు నడుపుతున్న వాహనం వెనుక భాగంలో రాయితో అద్దాలు ధ్వంసం చేశాడు. దీనిపై బాధితుడు రెండోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
అన్నమయ్య జిల్లా లోని డిపో గ్యారేజీలలో మెయింటెనెన్స్ వర్క్స్ కొరకు వివిధ కేటగిరీలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో మ్యాన్‌పవర్ సప్లైచేయుటకు, గ్యారేజీలలో ఊడ్చుట మరియు శుభ్రపరుచుట, టాయిలెట్స్ నిర్వహణ మొదలైన పనులు నిర్వహించుటకు ఆసక్తి గల వ్యక్తులు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించుచున్నాము. (1) టెండరు ఫారాలు తేది.18-07-2025 నుండి తేది.30-07-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ.10.30 గం॥ల నుండి సా.05.00 గం॥ల వరకు అమ్మబడును (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.31-07-2025న ఉ.10.30 గం॥ల నుండి మ.12.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, రాయచోటి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం. P2/797(02)/2025-DPTO/ANM, తేది:14-07-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, రాయచోటి, అన్నమయ్య జిల్లా.

శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం
గండిక్షేత్రము, మారెళ్లమడక (గ్రా), చక్రాయపేట (మం), వై.యస్.ఆర్. కడప జిల్లా.
Ph : 9676661801, E-mail : aceosrigandiveeranjaneyaswamy@gmail.com
"నాల్గవ పర్యాయము" 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలము ప్రకటన
వై.యస్.ఆర్. కడప జిల్లా, చక్రాయపేట మండలం, గండి క్షేత్రము నందు వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన దేవస్థాన ఆవరణములో టోల్‌గేట్ వసూలు చేసుకొను హక్కు కాలపరిమితి 01.08.2025 నుండి 31.07.2026 వరకు లీజుకు ఇచ్చుటకు మరియు శ్రావణమాస ఉత్సవములు-2025కు సంబంధించి ప్రత్యేక పూల అలంకరణ చేయు హక్కుల ఇ-టెండరు, సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము "నాల్గవ పర్యాయము" 23.07.2025వ తేదీన బుధవారం ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించబడును. మరిన్ని వివరములు www.apeprocurement.gov.in (or) https://tender.apeprocurement.gov.in ద్వారా తెలుసుకొనవచ్చును.
ఛైర్మెన్ మరియు పాలకమండలి సభ్యులు
సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డానియల్ ప్రదీప్ పేర్కొన్నారు. కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో బుధవారం సీనియర్ పురుషుల విభాగంలో జిల్లాస్థాయి ఎంపికలు చేపట్టారు. జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. అందులో ప్రతిభ కనబర్చిన 22 మందిని జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డానియల్ ప్రదీప్ మాట్లాడుతూ... జిల్లాలో ఫుట్‌బాల్‌కు మరింత ఆదరణ పెరిగేలా చూస్తామన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడాల్సి ఉంటుందన్నారు. వచ్చే నెలలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంపికల్లో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సుధీర్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిల్‌కుమార్, క్రీడా పాఠశాల శిక్షకుడు హరి, సీనియర్ క్రీడాకారుడు గంగయ్య పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు

పనివేళల్లో స్పష్టత ఇవ్వాలని వినతి

ఏఎస్పీడీకి వినతి పత్రం అందజేస్తున్న ఎస్టీయూ, పీటీఐ నాయకులు

సిద్దవటం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష కింద పని చేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ, మరికొన్ని విభాగాల ఉపాధ్యాయుల పని వేళల్లో స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రటరి మల్లు రఘునాథరెడ్డి, పీటీఐ రాష్ట్ర నాయకులు రాష్ట్ర సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు డైరెక్టరు రవీంద్రనాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విజయవాడలోని విద్యానగర్‌లో బుధవారం ఏఎస్పీడీని కలిసి పీటీఐల సమస్యలను వివరించారు. నిబంధనల మేరకు పీటీఐలకు మధ్యాహ్నం వేళ నుంచి పాఠశాలలకు వెళ్లాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలుకాలేదన్నారు. దీంతో పీటీఐలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ ఆధారిత హాజరులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

EENADU Classifieds
JOBS
పల్లా హాస్పిటల్, 7రోడ్స్ సర్కిల్, కడప నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ & C-ARM టెక్నీషియన్స్ కావలెను. Cont: 9849040153.
CORE - NGO, HIV Prevention Program పీలేరులో పనిచేయుటకు ORW & M&E cum Accountantగా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Qua: Inter & B.Com. Salary: 12000 & 16000. Cont: ✆ 91103 97179.
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

ర్యాలీలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ , న్యాయవాదులు, విద్యార్థులు

మధ్యవర్తిత్వంపై అవగాహన

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో దేశం కోసం మధ్యవర్తిత్వం అనే అంశంపై బుధవారం న్యాయవాదులు, పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ మాట్లాడుతూ.. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులతో చర్చించి కేసులకు పరిష్కార మార్గం చూపాలన్నారు. అనంతరం మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందకుమార్, న్యాయవాదులు అశోక్‌కుమార్‌రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, వెంకటేశ్వర్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: పాడిరైతులు తమ విలువైన పశుసంపదను కాపాడుకోవడానికి టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధక ఉపసంచాలకులు నీరజ పేర్కొన్నారు. మండలంలోని తవళం, రాచవేటివారిపల్లె పంచాయతీ గుడ్లవారిపల్లెలో బుధవారం టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఉపాధిహామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకంతోపాటు పశుబీమా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సురేశ్, సిబ్బంది మునీంద్ర, బాబాజాకీర్, శ్రీలత పాల్గొన్నారు.

పశువుల టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు నీరజ

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
మదనపల్లె : 8008574955
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 7989663199

?: పాశంవారిపల్లెలో ఇళ్ల మధ్య చెత్త, పేడదిబ్బలుండటంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. దుర్వాసనతో దోమలకు నిలయంగా మారింది. - సుబ్రహ్మణ్యం, పాశంవారిపల్లె

✓: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - తాజ్‌మస్రూర్, ఎంపీడీవో

?: పెంచుపాడు పంచాయతీ కేంద్రంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - శ్యామలమ్మ, పెంచుపాడు

✓: మరమ్మతులు చేయించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - అబ్దుల్‌షుకూర్, ఈవోపీఆర్డీ, మదనపల్లె

?: నీరుగట్టువారిపల్లెలోని గజ్జలకుంట ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువల్లో పూడికలున్నాయి. - శంకర్, గజ్జలకుంట

✓: పారిశుద్ధ్య పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. - ప్రమీల, పురపాలక సంఘం కమిషనర్, మదనపల్లె

?: చిన్నతిప్పసముద్రం తిరుపతి రహదారి సమీపంలో చెత్తదిబ్బలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. - నరసింహ, చిన్నతిప్పసముద్రం

✓: పారిశుద్ధ్య పనులు చేయించి చెత్తను సంపదకేంద్రానికి తరలిస్తాం. - పవన్‌కుమార్, సీటీఎం కార్యదర్శి - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

సైబర్ వలకు చిక్కొద్దు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాట్లాడుతున్న సీఐ యుగంధర్... సదస్సుకు హాజరైన విద్యార్థులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : సైబర్ వలలో విద్యార్థులు చిక్కొద్దని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ అన్నారు. స్థానిక సీఎస్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో బుధవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఉద్యోగులు, విద్యార్థులే అధికంగా సైబర్ బాధితులున్నారని వివరించారు. సైబర్ దొంగలు తొలుత సంక్షిప్త సందేశం ద్వారా వలవేసి ముగ్గులోకి దింపుతారన్నారు. ఈ వలలో చిక్కుకుని కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, మరికొందరు ఆర్థికంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. ఈ తరహా నేరాలన్నీ ఇతర దేశాల కేంద్రంగా జరుగుతున్నాయని చెప్పారు. సెల్‌ఫోన్‌లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం మేరకు వినియోగించుకుని వృద్ధిలోకి రావాలని, మోసపోవద్దని సీఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు బోదేషావలి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు వారి అనుభవాలను ఈనాడుతో పంచుకున్నారు.

అప్రమత్తంగా ఉంటాం

మా బంధువుల్లో ఒకరికి సెల్‌ఫోన్ నుంచి వచ్చిన మెసేజ్‌లకు స్పందించారు. ఆయన ఫోన్ హ్యాక్ కావడంతో సెకన్ల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలోని డబ్బులు మాయమయ్యాయి. సైబర్ దొంగలు బ్యాంకు ఖాతాలోని డబ్బులు ఎలా మాయం చేస్తున్నారో తెలిసొచ్చింది. అప్రమత్తంగా ఉంటూ పది మందికి అవగాహన కల్పిస్తాం. - యాసీన్

మా ఇంట్లోనే బాధితులు

మా ఇంట్లోనే సైబర్ బాధితులున్నారు. సెల్‌ఫోన్‌కు సంక్షిప్త సందేశాన్ని ఓపెన్ చేయబోతే సైబర్ దొంగల చేతికి చిక్కాడు. నిమిషాల వ్యవధిలో బ్యాంకు ఖాతాలోని రూ.50 వేల నగదు మాయమైంది. అనవసరంగా మెసేజ్‌లకు స్పందించకూడదు. - అశ్విని

విద్యార్థులకు ఉపయుక్తం

సైబర్ నేరాలకు ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో చేపడుతున్న అవగాహన సదస్సు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి? వాటి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను తెలియజేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు ఓటీపీలు చెప్పకూడదు. ఈ విషయాన్ని చుట్టుపక్కల వారికి, స్నేహితులకు తెలియజేస్తాం. - పూజిత

సత్యసాయి ప్రేమవాహిని రథానికి భక్త నీరాజనం

బి.కొత్తకోటలో రథయాత్రలో పాల్గొన్న భక్తులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి ప్రేమ వాహిని రథం బుధవారం బి.కొత్తకోటకు చేరుకుంది. పుట్టపర్తి సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ శాంతి కోసం దేశవ్యాప్తంగా అయిదు వేర్వేరు ప్రాంతాల్లో ప్రేమ వాహిని రథయాత్రలు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా నుంచి బి.కొత్తకోటకు సాయంత్రం చేరుకున్న రథానికి భక్తులు ఘనస్వాగతం పలికారు. అలాగే సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనరు శేఖర్‌బాబు, సభ్యులు డాక్టర్ వీవీరెడ్డి, షాజహాన్‌ఖాన్, ఆదినారాయణ, సకలా ప్రభాకర్, చెన్నకేశవస్వామి, భక్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పనుల పరిశీలన

రామసముద్రం, న్యూస్‌టుడే : కరిజల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృంద సభ్యుడు హేమంత్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణ, తడి, పొడి చెత్త నిర్వహణ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లోని మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్ల వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి ర్యాంకులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గఫూర్, సర్పంచి మంగమ్మ, అధికారులు పాల్గొన్నారు.

కలికిరి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం సభ్యుడు గోవింద స్వామి బుధవారం కలికిరి మండలం గుట్టపాళెంలో పర్యటించారు. పారిశుద్ధ్యం, మురుగు నిర్వహణ, తడిపొడి చెత్త, చెత్త సంపద కేంద్రాలను ఆయన పరిశీలించారు. గుట్టపాళెం పాఠశాలలో మరుగుదొడ్ల వినియోగంపై ఆరా తీశారు.

విద్యుత్తు అదాలత్ నేడు

పీలేరు, న్యూస్‌టుడే: వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం తిరుపతి మార్గంలోని ఎస్పీడీసీఎల్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు పీలేరు డివిజన్ ఈఈ వై.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అదాలత్ ఉంటుందని, అదాలత్ ఛైర్‌పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి పాల్గొని సమస్యలను పరిష్కరిస్తారన్నారు. నియోజకవర్గంలోని విద్యుత్తు వినియోగదారులు ఇందులో పాల్గొనవచ్చని వివరించారు.

విద్యార్థులకు రుచికర భోజనం అందించండి

నిమ్మనపల్లె: దస్త్రాలు తనిఖీ చేస్తున్న అధికారులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కేజీబీవీ, ఆదర్శపాఠశాలలను బుధవారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో బాలాజీ, ఎంఈవో పద్మావతి, ప్రిన్సిపాల్ కేవీఎస్ మూర్తి, మునివెంకటమ్మ పాల్గొన్నారు.

బి.కొత్తకోట : బి.కొత్తకోట కస్తూర్బా విద్యాలయంలో మధ్యాహ్న భోజనంలో నాణ్యతను బుధవారం అధికారులు తనిఖీ చేశారు. విద్యాలయంలో బాలికలకు వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం సన్న బియ్యంతో వండిన భోజనాన్ని విద్యార్థులు తింటున్నట్లు గుర్తించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉందని, నీటిశుద్ధి యంత్రం సక్రమంగా పనిచేయలేదని బాలికలు అధికారుల దృష్టికి తెచ్చారు. దీనిపై చర్యలు తీసుకోవాలని విద్యాలయం ఎస్‌వో విశ్వలతను అధికారులు ఆదేశించారు. నగర పంచాయతీ కమిషనరు జీవీ పల్లవి, తహసీల్దారు బావాజాన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈవో ఆర్. రెడ్డిశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు పట్టణంలో అక్రమంగా విక్రయాలు చేపడుతున్న రూ.36,055 విలువైన ఎరువులు, పురుగు మందులను సీజ్ చేశామని విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. పీలేరు పట్టణంలో పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలోని ఓ ఎరువుల దుకాణంలో ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా రైతులకు విక్రయిస్తున్న ఎరువులు, పురుగుల మందులను సీజ్ చేశామన్నారు. రైతులకు ఎమ్మార్పీ ధరకే మందులు విక్రయించాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ కార్యక్రమంలో అధికారులు యుఫ్ఫ్స్, పవన్, ఏవో రమాదేవి, ఏఈవో నజీర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలు

నాయనిచెరువుపల్లెలో ప్రచారం చేస్తున్న తెదేపా తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాయనిచెరువు పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జయచంద్రారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. నియోజకవర్గంలో పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ నిర్వహణ కార్పొరేషన్ ఛైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు దినేశ్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: అర్హులందరికీ సూపర్‌సిక్స్ పథకాలు అందిస్తామని పీలేరు నియోజకవర్గ తెదేపా నాయకుడు, మార్కెటు కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి అన్నారు. స్థానిక మార్కెటు కమిటీ సమావేశ భవనంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే సహకారంతో వాల్మీకిపురం అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. వాల్మీకిపురం, చింతపర్తి పంచాయతీల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. మార్కెటు కమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల సమస్యపై విచారణ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లెలోని శ్రీ కృష్ణచైతన్య ఫార్మసీ, నర్సింగ్ కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎస్.కృష్ణ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చెందిన ధ్రువపత్రాల సమస్యపై విద్యార్థులు సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై విచారణ నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ శశివర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు శ్యామలమ్మ, గోవర్ధన్‌రెడ్డి, ఎర్రంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అమరావతిలను విచారించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యాజమాన్యం చూడాలన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏఎస్‌డబ్ల్యూవో గంగిరెడ్డి, వార్డెన్ రాంప్రసాద్, తదితరులున్నారు.

★ కళాశాలలో డీడీ ఎస్.కృష్ణ ఏకపక్ష విచారణ చేయడం తగదని కళాశాల మరో వర్గానికి చెందిన కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయనతో పాటు పలువురు కళాశాల గేటు వద్ద ఆందోళన చేశారు. డైరెక్టర్లు మల్లికార్జునరెడ్డి, శశికుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామకమిటీ ఎన్నికల్లో వివాదం

పెద్దమండ్యం, తంబళ్లపల్లె, న్యూస్‌టుడే : పెద్దమండ్యం, పాపేపల్లి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహణకు బుధవారం ఎన్నికల పరిశీలకులు దినేష్‌రెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా పాపేపల్లిలో సమావేశం నిర్వహించి పెద్దమండ్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు పరిశీలకులు నిర్వహిస్తుండగా ఇరువర్గాల నాయకులు గొడవకు దిగారు. పోలీసులు వారిని చెదరగొట్టారు.

బుద్ధుడి విగ్రహం ధ్వంసం ఘటనపై ఫిర్యాదు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : అంకిశెట్టిపల్లె సమీపంలోని బుద్ధునికొండలో విగ్రహం ధ్వంసం చేసిన ఘటనపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్‌కు బహుజన సేన అధ్యక్షుడు శ్రీచందు, అంబేడ్కర్‌సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను బుధవారం కలిశారు. . విగ్రహం ధ్వంసంపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager, M/s Shriram Finance Ltd., Madanapalle Branch, issue the Trade Loan Smt. K.Prarhysha, W/o K.Manjunath residing at D.No.16-352, Myka Veedhi, Gandhi Road, Madanapalle Town, Annamayya District. By keeping of her property more fully described here under are security by way of Regd. Mortgage as such if any body have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc. Shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE

Chittoor (now Annamayya) District, Madanapalle Sub-District, Madanapalle Mandal, Valasapalle Grama Panchayat, Molakaladinne Gramam, Vijayanagar housing Colony, S.No.9-4,9-6,9-7,9-8 and 9-9 paiki, Plot No.17 house site. **Bounded on: East:** Plot No.18 site, **West:** Plot No.16 site, **North:** Plot No.20 site, **South:** 20 feet width road.

Within this area measuring East-West both side 22 feet or 6.7056 meters, North-South both side 50 feet or 15.2400 meters, in total area 122.22 house site.

Sd/- G.Janardhana Reddy, B.A, B.L., Advocate, Madanapalle.

పారిశుద్ధ్య కార్మికులు సమాజ సేవకులు

పీలేరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు సమాజ సేవకులని పీలేరు సర్పంచి హబీబ్‌బాషా అన్నారు. పీలేరు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచి మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు. అనంతరం కార్మికులకు తువ్వాళ్లు, ముఖ కవచాలు (మాస్కులు), చేతి తొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ లతీఫ్‌ఖాన్, వార్డు సభ్యులు ఉదయ్, మల్లికార్జునరెడ్డి, కాలేషా, అదీబ్, పిక్కా రమణ, నాగరాజ నాయక్ పాల్గొన్నారు.

కంకర దారి... జాగ్రత్త బాటసారి

గుర్రంకొండ మండలంలోని పేరంపల్లె నుంచి మొటుకు వరకు రెండు కిలోమీటర్లు రహదారి నిర్మాణం రూ.2కోట్లతో చేపట్టారు. ఈ రహదారిలో కంకర పరిచి తారు వేయకుండా వదిలేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు చొరవతీసుకుని రహదారిపై తారు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గుర్రంకొండ

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

మదనపల్లె నేరవార్తలు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. రామసముద్రం మండలం దిగువపల్లెకు చెందిన లక్ష్మీనరసమ్మ, కృష్ణమ్మ, శ్రీనివాసులు గత నెల 21న రాత్రి మదనపల్లె మండలం మాలేపాడు గ్రామంలో జరిగిన రామకోటి ఉత్సవానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బలిజపల్లె వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో లక్ష్మీనరసమ్మ అదే రోజు మృతి చెందగా, శ్రీనివాసులు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కృష్ణమ్మ (70) మదనపల్లె పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. బుధవారం మృతిచెందారు. రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యంపై పీటీఎం పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. మండలంలోని రాపూరివాండ్లపల్లి పంచాయతీ కాయలవాండ్లపల్లికి చెందిన రాజశేఖర్ ఈ నెల 9న తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ఇంటి నుంచి వెళ్లారని.. ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో పీటీఎం పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు.

గొలుసు దుకాణదారులపై ....

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలం పరిధిలో ముగ్గురు గొలుసు దుకాణదారులపై కేసు నమోదు చేసినట్లు మదనపల్లె ఎక్సైజు సీఐ భీమలింగ తెలిపారు. పెద్దతిప్పసముద్రం మండలం దువ్వూరినారాయణపల్లెకు చెందిన పి.రాజారెడ్డిని బి.కొత్తకోట మండలం రంగసముద్రం రోడ్డులో అరెస్టు చేసి అతని వద్ద నుంచి 12 మద్యం సీసాలు, బి.కొత్తకోట పాశంవీధికి చెందిన జి.శివను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 11 మద్యం సీసాలు, నక్కరాసిపల్లెకు చెందిన ఎన్.ఈశ్వరమ్మను మల్లెల క్రాస్ వద్ద అరెస్టు చేసి 22 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సైలు జబివుల్లా, సిబ్బంది నాగరాజు, మధు, మణి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : అంతర్జాతీయ క్రీడా పోటీలకు మదనపల్లె విద్యార్థులు ఎంపికైనట్లు శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. కళాశాలలో చదువుతున్న సతీష్ పురుషుల విభాగంలో, మహిళల విభాగంలో జానకమ్మలు వచ్చే నెలలో ఇండోనేషియాలో జరిగే అంతర్జాతీయ ఉడ్‌బాల్ పోటీల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. అలాగే చెన్నైలో జరిగిన త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చూపి త్వరలో శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ పోటీలకు విద్యార్థి పురుషోత్తం ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కళాశాల తరపున ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున అందజేసినట్లు వివరించారు. విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపల్ రమాదేవి, పీడీ శరత్‌నాయక్, పీఈటీ జగదీష్‌లు అభినందించారు.

కారులో మంటలు.. తప్పిన ప్రమాదం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : చింతామణి నుంచి మదనపల్లెకు వస్తున్న కారులో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి దిగేయడంతో ప్రమాదం తప్పింది. మదనపల్లెకు చెందిన రామాంజులురెడ్డికి చెందిన కారులో అతని సోదరుడిని చింతామణిలో దింపేందుకు డ్రైవర్ పీరాను పంపాడు. చింతామణి నుంచి మదనపల్లెకు వస్తుండగా బెంగళూరు రోడ్డులో కారులో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ పీరా వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి దిగేయడంతో మంటలు వ్యాపించి కారు ముందుభాగం మొత్తం కాలిపోయింది. అగ్నిమాపక అధికారి శివప్ప, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

బదులు ప్రకటన

మా కక్షికర్తలయిన మదనపల్లె టౌన్, కమ్మవీధి కాపురస్థులు లేట్ శ్రీ వంటికొండ చిన్నప్పగారి కుమారులు శ్రీ వంటికొండ రెడ్డెప్ప నాయుడు మరియు శ్రీ వంటికొండ చలపతినాయుడు గార్ల పరము 13-07-2025 తేదీన లేట్ శ్రీ రాటకొండ వెంకటరెడ్డి గారి కుమారుడు డాక్టర్ ఆర్.వి.రాంకుమార్ గారు కొన్ని దినపత్రికలలో ఇచ్చిన బహిరంగ ప్రకటనకు బదులు ప్రకటన ఏమనగా!

సదరు 13-07-2025 తేదీన ఇచ్చిన ప్రకటనలోని షెడ్యూలు దాఖలా అస్తులు డాక్టర్ ఆర్.వి.రాంకుమార్ గారికి పిత్రార్జితపు రీత్యా సంక్రమించి అతనికి 1/3వ భాగము మరియు అతని సోదరులైన శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారికి 1/3వ భాగము మరియు శ్రీ ఆర్.వి.విజయకుమార్ గారికి 1/3వ భాగము హక్కు, అనుభవము కలదు అను విషయము వాస్తవము. సదరు శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారు తనకు చెందిన 1/3వ భాగమును తన కుటుంబ ఖర్చులకు మరియు కుటుంబ అవసరముల నిమిత్తము తనకు పైకము అగత్యమై మా కక్షికర్తల నుండి విక్రయ ప్రతిఫలము పొంది మా కక్షికర్తల పేర 27-11-2015 మరియు 29-02-2016 తేదీన రెండు రిజిష్టరు విక్రయ పత్రములను వ్రాసి ఇచ్చి సదరు నోటీసులో కనపరచిన ఆస్తులను మా కక్షికర్తలకు స్వాధీనము చేసియున్నారు. మరియు సదరు శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారు తనకు హక్కు కలిగి తన స్వాధీనానుభవములో ఉన్న బండమీద కమ్మపల్లె గ్రామములోని సర్వే నెంబరు 505లో గల ఎ. 0-39 సెంట్లు పైకి 1/6వ భాగము అనగా 0-06 1/2 సెంట్లు లేక 314.6 చదరపు గజముల ఖాళీ స్థలమును కూడా మా ఒకటవ కక్షికర్త అయిన శ్రీ వంటికొండ రెడ్డెప్ప నాయుడు నుండి విక్రయ ప్రతిఫలము పొంది అతని పేర 16-05-2015 తేదీన సరి అయిన చెక్కుబందీలతో రిజిష్టరు విక్రయ పత్రమును వ్రాసి ఇచ్చి సదరు ఆస్తిని శ్రీ వంటికొండ రెడ్డెప్ప నాయుడు గారికి స్వాధీనము చేసి యున్నారు. అప్పటినుండి సదరు ఆస్తులు మా కక్షికర్తల స్వాధీనానుభవములో ఉన్నవి. మా కక్షికర్త ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారినుండి సర్వీసు కనెక్షన్ కూడా పొందియున్నారు. సదరు విషయములన్నియూ డాక్టర్ ఆర్.వి.రాంకుమార్ గారికి మరియు శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారి భార్య మరియు కుమార్తెలకు బాగుగా తెలియును. బండమీద కమ్మపల్లె గ్రామములోని సర్వే నెంబర్ 505 లోని ఆస్తి ఆక్రమణలకు గురి కాకుండా కాంపౌండ్ గోడ నిర్మించాలని సదరు సర్వే నెంబర్‌లోని ఇతర భాగస్థులు తీర్మానించినందున సదరు తీర్మానము మేరకు మా ఒకటవ కక్షికర్త అయిన శ్రీ వంటికొండ రెడ్డెప్ప నాయుడు గారి నుండి తన 1/6వ భాగమునకు రాబడిన ఖర్చు 3,21,285/- రూపాయలను డాక్టర్ ఆర్.వి.రాంకుమార్ గారు తీసుకుని మా కక్షికర్త పేర 29-04-2017 తేదీన తగు రశీదును కూడా ఇచ్చియున్నారు. మరియు శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారి కుమార్తెలైన శ్రీమతి కిరణ్మయి మరియు శ్రీమతి అరుణ్మయి గార్లు సదరు ప్రకటనలోని షెడ్యూలు దాఖలా ఆస్తుల విషయమై భాగపరిష్కారము కోరుతూ రాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు నందు ఓ.ఎస్ నెం: 11/2018 దాఖలు చేసియున్నారు. ఆ కేసులో డాక్టర్ ఆర్.వి.రాంకుమార్ గారు 3వ ప్రతివాదిగా ఉన్నారు. ఆ కేసును పై కోర్టువారు కొట్టివేసినారు. ఆ విషయములన్నిటిని డాక్టర్ ఆర్.వి.రాంకుమార్ గారికి బాగుగా తెలిసినప్పటికీ సదరు విషయములను మరుగుపెట్టి తప్పుడు సంగతులతో సదరు ప్రకటన ఇచ్చియున్నారు. తేదీ 27-11-2015, 29-02-2016 మరియు 6-05-2016న శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారి నుండి కొనుగోలు చేసిన ఆస్తులకు మా కక్షికర్తలు శ్రీ వంటికొండ రెడ్డెప్ప నాయుడు మరియు శ్రీ వంటికొండ చలపతి నాయుడు దానాదీన విక్రయములకు సంపూర్ణ హక్కుదారులనీ, శ్రీ ఆర్.వి.క్రిష్ణకుమార్ గారికి గానీ, వారి భార్య మరియు కుమార్తెలకు సదరు ఆస్తులలో ఎటువంటి హక్కు అనుభవము లేదనీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

Sd/- Sri M.Chaithanya Kumar, B.A., B.L.,
Sri P.V.Prasad, B.Com., B.L.,
Advocates, Madanapalle.

ఈ వంతెనలపై ప్రయాణం ప్రమాదమే..!

వాహనదారుల భయాందోళన

బుగ్గవంకపై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : రహదారులపై వంతెనలు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. కొన్నేళ్ల కింద నిర్మించిన కల్వర్టులు, పిట్టగోడలు దెబ్బతిన్నాయి. మదనపల్లె పట్టణం, గ్రామీణ మండలంలోని పలు ప్రాంతాల్లో ఈ దుస్థితి నెలకొంది, గత వైకాపా పాలనలో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది.

★ మదనపల్లె మండలంలోని బార్లపల్లె నుంచి తిప్పారెడ్డిగారిపల్లెకు వెళ్లే మార్గంలోని బాహుదానది కాలువపై కొన్నేళ్ల కిందట నిర్మించిన వంతెన అయిదేళ్ల కిందట కురిసిన వర్షాలతో కల్వర్టు కూలిపోయింది. అప్పట్లో తాత్కాలికంగా సిమెంట్ పైపులతో మట్టితో వంతెన ఏర్పాటు చేశారు. అయితే తిరిగి వర్షాలు రావడంతో పూర్తిగా దెబ్బతింది. మళ్లీ వర్షాలు కురిస్తే మట్టి కొట్టుకుపోయి దారిలేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది.

★ మదనపల్లె పట్టణం హెచ్‌పీ గ్యాస్ ఆఫీసు నుంచి చెంబుకూరుకు వెళ్లే మార్గంలోని బుగ్గకాలువపై ఉన్న వంతెన గతంలో కురిసిన వర్షాలలో దెబ్బతింది. పట్టణంలో ట్రాఫిక్‌తో ఈ మార్గాన్ని వాహనదారులు వినియోగిస్తున్నారు. భారీ వాహనం దీనిపైకి వస్తే కూలిపోతుంది. పురపాలక సంఘం, జలవనరులశాఖ అధికారులు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలున్నాయి.

★ మదనపల్లె నుంచి బెంగళూరుకు వెళ్లే రహదారిలోని చిప్పిలి పాలడెయిరీ సమీపంలోని వంకపై కొన్నేళ్ల కిందట వంతెన నిర్మించారు. పిట్టగోడలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వంతెన కూడా అక్కడక్కడ దెబ్బతింది. కాలువలో పిచ్చిమొక్కల నిర్వహణ లేకపోవడంతో కల్వర్టు వాహనదారులకు కనిపించడం లేదు. రాత్రివేళ ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

తిప్పారెడ్డిగారిపల్లె మార్గంలో బాహుదా కాలువపై వంతెన

★ మదనపల్లె మండలంలోని వేంపల్లె పంచాయతీ కేంద్రానికి వెళ్లే మార్గంలోని మలుపులో బాహుదా నది కాలువపై కల్వర్టు నిర్మించారు. గతంలో కురిసిన వర్షాలకు వంతెనకు ఇరువైపులా గుంతలు ఏర్పడ్డాయి. తాత్కాలిక పనులు చేసి వదిలేశారు. దీంతో మళ్లీ వర్షాలు కురిస్తే ప్రమాదం సంభవించే అవకాశముంది.

ప్రతిపాదనాలు పంపుతాం

తిప్పారెడ్డిగారిపల్లె మార్గంలో వంతెన నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపాం. బెంగళూరు రహదారి, చెంబుకూరురోడ్డు, వేంపల్లె మార్గాల్లోని కల్వర్టులను, వంతెనలను పరిశీలిస్తాం. మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపుతాం.

- బూరయ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ, మదనపల్లె

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

నారా లోకేశ్ దృష్టికి కంప్యూటర్ బోధన సిబ్బంది సమస్యలు

నారా లోకేశ్‌కు తమ సమస్యలను వివరిస్తున్న గతంలో పని చేసిన కంప్యూటర్ బోధన సిబ్బంది

రైల్వేకోడూరు: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను విజయవాడలో కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నట్లు కంప్యూటర్ టీచర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంటి శేఖర్ బుధవారం తెలిపారు. 2002-2013 మధ్య ఉమ్మడి ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో 7,247 మంది కంప్యూటర్ టీచర్లుగా పని చేశామన్నారు. అతి తక్కువ వేతనాలతో బోధన, బోధనేతర పనులు చేశామని ఆయనకు వివరించినట్లు చెప్పారు. ప్రస్తుతం కంప్యూటర్ విద్యను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో తమకు అవకాశాలు కల్పించాలని కోరినట్లు చెప్పారు.

గాలివీడు మండలంలో డ్వామా పీడీ విస్తృత పర్యటన

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను డ్వామా పీడీ వెంకటరత్నం బుధవారం పరిశీలించారు. ముందుగా గోపనపల్లెలో చేపట్టిన నీటిగుంత పనులను పరిశీలించారు. అనంతరం కస్పాలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం గురించి ఆరా తీశారు. గోరాన్‌చెరువు పంచాయతీ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద వర్మీ కంపోస్ట్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. గాలివీడు ఆర్టీసీ బస్టాండ్‌లో సదుపాయాలను ప్రయాణికులను పీడీ అడిగి తెలుసుకున్నారు.

గోరాన్‌చెరువు చెత్త సంపద కేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న పీడీ వెంకటరత్నం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
రాయచోటి : 9703622242
రైల్వేకోడూరు : 9703572572

?: చిన్నమండెంలోని నాగిరెడ్డి కాలనీ నుంచి ఎస్టీ కాలనీకి వెళ్లే దారిని కంపచెట్లు కప్పేశాయి. పంచాయతీ అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించాలి. **- స్థానికులు, చిన్నమండెం**

✓: రోడ్డును పరిశీలిస్తాం. రోడ్డుకు కంపచెట్లు అడ్డుగా ఉంటే సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. **- పద్మావతమ్మ, పంచాయతీ కార్యదర్శి, చిన్నమండెం, - న్యూస్‌టుడే, చిన్నమండెం**

?: పుల్లారెడ్డిగారిపల్లిలోని పలు వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. మరమ్మతులకు చర్యలు తీసుకోవాలి. **- స్థానికులు, పుల్లారెడ్డిగారిపల్లి, సుండుపల్లి పంచాయతీ**

✓: వీధి దీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తాం. **- సురేష్‌బాబు, ప్రత్యేక అధికారి, సుండుపల్లి పంచాయతీ**

వాహనాల కొరత... తరలని చెత్త

● మూడు రోజులకొకసారి సేకరణ ● పేరుకుపోతున్న వ్యర్థాల నిల్వలు

పట్టణంలోని కె.రామాపురం వీధిలోని ఖాళీ స్థలంలో చెత్త కుప్పలు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటి వేగంగా విస్తరిస్తోంది. అందుకనుగుణంగా పాలక వర్గాలు ఆయా ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించాలి. అయితే అవి అనుకున్న స్థాయిలో జరగడం లేదు. పేరుకే గ్రేడ్-1 మున్సిపాలిటీ కానీ పంచాయతీ స్థాయిలో కూడా వసతులు లేవన్న విమర్శలున్నాయి ఇటీవల ప్రభుత్వం పురపాలకల పరిధిలో చెత్త సేకరణ-తరలింపు-నిర్వహణపై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో జులై మాసానికిగాను అన్నమయ్య జిల్లా రాష్ట్రంలో 25వ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో రాయచోటి మున్సిపాలిటీలో చెత్త నిర్వహణపై కథనం.

సిబ్బంది ఇలా... ఇబ్బంది తప్పేదెలా..

రాయచోటి పురపాలక పరిధిలో 34 వార్డుల్లో సుమారు 31 వేల నివాసాలున్నాయి. లక్షా 20 వేల వరకు జనాభా ఉన్నారు. రోజుకు 52 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమవుతోంది. చెత్త సేకరణకు ప్రస్తుతం మూడు చక్రాల సైకిళ్లు, ట్రాక్టర్లు, ఈ-ఆటోలు, రెండు పెద్ద వాహనాలతో కలిపి మొత్తం 19 వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. 224 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఇంకా 40 మంది కార్మికుల అవసరముంది. ప్రతి కార్మికుడికి 400 ఇళ్లను కేటాయించారు. కార్మికులు, వాహనాల కొరత కారణంగా చెత్త తరలింపు సమయానికి జరగడం లేదు. పురపాలక మొత్తం ఇదే పరిస్థితి ఉంది. ముఖ్యంగా కొత్తపల్లె, ఎన్జీవో కాలనీ, బోస్‌నగర్, మాసాపేట, రవి హాలు వెనుక వీధులు, కొత్తపేట, శివారు కాలనీల్లో అయితే మరీ దారుణంగా ఉంది. ఎక్కడ చూసినా చెత్త నిల్వలే కనిసిస్తున్నాయి. కార్మికుల కొరత కారణంగా నెలల తరబడి మురుగు కాలువలు కూడా శుభ్రం చేయడం లేదు. దీంతో పుర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమయానికి చెత్త తరలింపు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

క్లాప్ అమలెక్కడ!

గత వైకాపా ప్రభుత్వ హయాంలో క్లాప్ పేరిట పట్టణంలో చెత్త తరలింపునకు 24 నాలుగు చక్రాల ఆటోలను ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి అద్దె ప్రాతిపదికన రాయచోటి పురపాలకకు తీసుకొచ్చారు. ప్రతి వాహనానికి నెలకు రూ.52 వేలు అద్దె చెల్లించేవారు. వాహనాల నిర్వహణ కూడా ఆ ఏజెన్సీనే చూసుకునేది. వైకాపా హయాం నుంచే సరిగ్గా అద్దెలు చెల్లించకపోవడంతో ఇటీవల ఆ ఆటోలను ఏజెన్సీ వారు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పురపాలకలో చెత్త సేకరణకు వాహనాల కొరత ఏర్పడింది. ప్రస్తుతం పురపాలకలో రోజుకు 52 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతోంది. వాహనాల కొరత కారణంగా 27 మెట్రిక్ టన్నుల చెత్త కూడా తరలించడం లేదు. వీధుల్లో చెత్త సేకరణ కూడా మూడు రోజులకొకసారి జరుగుతోంది. దీంతో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా వీధులు మారడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది.

పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు

పురపాలకలో పారిశుద్ధ్యం మెరుగుపరిచి, పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. సమయానికి చెత్త సేకరణ జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వాహనాలు, సిబ్బంది కొరత లేకుండా చూస్తాం. అవసరమైన వాహనాలు, సిబ్బంది గురించి ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. పుర ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.
- వాసుబాబు, పురపాలక కమిషనర్, రాయచోటి

మధ్యవర్తిత్వంతో కక్షిదారులకు మేలు

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, ఏఎస్పీ, న్యాయవాదులు తదితరులు

రాజంపేట, న్యూస్‌టుడే: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజంపేటలో బుధవారం మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక న్యాయస్థానం సముదాయం నుంచి న్యాయమూర్తులు, ఏఎస్పీ, న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మధ్యవర్తిత్వపు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో శిక్షణ పొందిన మధ్యవర్తులు, పారా లీగల్ వాలంటీర్ల ద్వారా ప్రజల్లో సంపూర్ణ అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించినట్లు రాజంపేట మూడో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి బి.శేషు, జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.రాజా ఉదయ్ ప్రకాష్, ఏఎస్పీ రామ్‌నాథ్ హెగ్డే, రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతునాయుడు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట

ఇంటింటికీ తిరుగుతున్న నిశ్చల్‌నాగిరెడ్డి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పేదలకు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తనయుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని లక్కిరెడ్డిపల్లె, గంగనపల్లె, చింతకుంటవాండ్లపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముందుగా గంగనపల్లెలో రూ.10 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకం బోరు పైపులైన్ ద్వారా అమర్చిన కుళాయిలను ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నేత యనమల మదన్‌మోహన్, డాక్టర్ షఫీనాయక్, వెంకట్రామరాజు, దేవేంద్రారెడ్డి, ముక్తార్ అహ్మద్, పక్కీరయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం అప్పారాజుపేట గ్రామ పరిధిలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన, అటల్ పింఛను యోజన వంటి బీమాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అదే విధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాజంపేట యూనియన్ బ్రాంచ్ మేనేజర్ నాగశేఖర్, బ్యాంకు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

తిరుపతికి బస్సు సర్వీసు ఏర్పాటు చేయండి

ఆర్టీసీ డీఎం రమణయ్యకు వినతిపత్రాన్ని అందజేస్తున్న తాళ్లపాక వాసులు

రాజంపేట, న్యూస్‌టుడే: తాళ్లపాక అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామం నుంచి తిరుపతికి ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ రమణయ్యకి బుధవారం ఆల్ ఇండియా నేషనల్ బీసీ ఫ్రంట్ కన్వీనర్ కె.ఎం.ఎల్.నరసింహ వినతిపత్రాన్ని అందజేశారు. ఇది వరకే కలెక్టర్‌కు సమస్యను విన్నవించానని.. ఆయన ఆదేశాల మేరకు త్వరలో తాళ్లపాక నుంచి బస్సును ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ చెప్పారని ఆయన వివరించారు.

18న మండల సర్వసభ్యసమావేశం

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 18వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జయశ్రీ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు. ఆయా శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి పనుల నివేదికలను తమ వెంట తీసుకుని రావాలన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి-సుండుపల్లి మార్గంలోని టిడ్కో ఇళ్ల వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఖాదర్‌బాషా అనే వ్యక్తి రాయచోటి నుంచి ద్విచక్ర వాహనంలో రాయవరం వెళ్తుండగా మార్గమధ్యలో గున్నికుంట్ల రోడ్డు వైపు నుంచి రెడ్డెయ్యరాజు అనే వ్యక్తి మరో ద్విచక్ర వాహనంలో వస్తున్నారు. ఈ క్రమంలో రెండు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రాయచోటి: రాయచోటి పట్టణం రింగ్‌రోడ్డులోని ఓ కల్యాణ మండపం సమీపంలో బుధవారం ఆటోను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో చిన్నమండేనికి చెందిన రసూల్‌బాషా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అంజన్న సన్నిధిలో రాజంపేట ఎమ్మెల్యే

ఆలయంలో స్వామి వారిని దర్శించుకుంటున్న ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆంజనేయస్వామి మాలధారణలో కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి ప్రదక్షిణలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయన పేరిట ప్రత్యేక అర్చనలు చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

రాయుడు కాలనీలో అన్నదానం

రాయుడుకాలనీ (రాయచోటి), న్యూస్‌టుడే: రాయచోటి పురపాలకలోని రాయుడుకాలనీలో బుధవారం రాత్రి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పర్యటించారు. మొహర్రం సందర్భంగా గ్రామంలోని పీర్ల చావిడిని సందర్శించారు. పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు వడ్డించారు. కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు తాగునీరు, విద్యుత్తు, సిమెంట్ రోడ్ల వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రంజిత్‌రాయల్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

తాళ్లపాక అభివృద్ధి పట్టదా?

రాజంపేట, న్యూస్‌టుడే: తాళ్లపాక అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధిపై ఇటు వైకాపా ఎమ్మెల్యేకి, అటు కూటమి నేతలకు పట్టటడంలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల భాస్కర్ ఆరోపించారు. రాజంపేటలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తాళ్లపాక చెరువులో వెయ్యేళ్ల నాటి శివలింగం బయటపడితే ఎవరూ అక్కడికి వెళ్లకపోవడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా తాళ్లపాక అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

సందేహాలు నివృత్తి చేసుకోవాలి

పుల్లంపేట, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకంపై సందేహాలు ఉంటే రైతులు నివృత్తి చేసుకోవాలని ఏడీఏ సుబ్రహ్మణ్యం మణి పేర్కొన్నారు. పుల్లంపేట మండల పరిధిలోని రంగంపల్లె పంచాయతీలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హుల జాబితాను అంతర్జాలంలో సిద్ధం చేశామని ఆధార్ నంబరుతో చెక్ చేసుకోవచ్చన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ... రైతులు వేసుకున్న పంటలను ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ-పంట నమోదు చేసుకోవడంతో వచ్చే లాభాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మస్తాన్ మాట్లాడుతూ పెరటి తోట మొక్కల పెంపకంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తైలేరియా నియంత్రణకు టీకాలు తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సంకర జాతి పశువులకు తైలేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తుగా టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు మాలకొండయ్య అన్నారు. మండల పరిధిలోని దిన్నెపాడు గ్రామంలో బుధవారం సంకరజాతి పశువులకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తైలేరియా వ్యాధిలో పిడుదులు ఎక్కువగా వస్తాయని దీంతో పశువులు రక్తహీనత కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు. పాడి రైతులు పశువులకు వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు సుదర్‌నాథ్‌బెనర్జీ, వైద్యులు మహేష్, మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుకు టీకా వేస్తున్న పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు మాలకొండయ్య

అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తత అవసరం

సిద్దవటం, న్యూస్‌టుడే: బాంబు బెదిరింపులు ఎదురైనప్పుడు సిబ్బంది అప్రమత్తమై సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని ఏఆర్ విభాగం అదనపు ఎస్పీ రమణయ్య సూచించారు. సిద్దవటం మండలం భాకరాపేట శివారులోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో బుధవారం బాంబు బెదిరింపు నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. బాంబు బెదిరింపులపై హెచ్చరికలు వచ్చినపుడు ఉద్యోగులు సమష్టిగా స్పందించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అదనపు డీఎస్పీ శ్రీనివాసులు, డిపో మేనేజరు సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది
శాంతకోళ్ళ రవి, తండ్రి శాంతకోళ్ళ మాలెప్ప, లేట్, D/o 2/44-C, బోయపల్లి, ఉండవల్లి, రాయచోటి మండలం, కడప జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా, A.P. Passport No : V0997801 పోయినది. Cell : 9949457312

CHANGE OF NAME
I, SHAIK MASTANI (OLD NAME), W/o SHAIK MASTAN SAHEB, R/o 3/13, THURAKA PALLI (V), MUKKAVARI PALLI (Po), OBULAVARIPALLI (M), ANNAMAYYA DIST., A.P - 516108. I CHANGED MY NAME TO SHAIK MASTHANI. HENCEFORTH, I WILL BE KNOWN AS SHAIK MASTHANI (NEW NAME).

CHANGE OF NAME
I, SHAIK MAHABOOB BASHA, S/o SHAIK MUNWAR HUSSAIN, R/o 11-93, KAPU STREET, NAGIREDDYPALLI, NANDALUR (ML), ANNAMAYYA DIST., A.P-516150. I DECLARE THAT MY WIFE NAME CHANGED FROM SHAIK MUMTAZ BEGUM (OLD NAME) TO SHAIK RIZWANA (NEW NAME). HENCEFORTH, SHE WILL BE KNOWN AS SHAIK RIZWANA (NEW NAME) asper Aadhaar no. 873374171123 and SSC marks list) vide affidavit dt. 15.07.2025 sworn before notary T. Lakshmi Narayana, Rajampet

భూసార పరీక్షలతో మేలు

సిద్దవటం: మామిడి సాగులో యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా అనుసరించాలని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ వీరయ్య, ఉద్యానశాఖ శాస్త్రవేత్త మానస, సేద్య విభాగం శాస్త్రవేత్త సాయిమహేశ్వరి సూచించారు. సిద్దవటంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం మామిడి సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రాణాలు పోతున్నా మారని తీరు!

వాహనం టాపుపై ప్రయాణిస్తున్న కూలీలతో మాట్లాడుతున్న సీఐ హేమసుందర్‌రావు

నిత్యం ఎక్కడోచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నా కొందరి తీరు మారడం లేదు. రవాణా నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసులు, అధికారులు అవగాహన కల్పిస్తున్నా ఖాతరు చేయడం లేదు. ఈ నెల 13న పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లె చెరువు వద్ద మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి తొమ్మిది మంది కూలీలు మృత్యువాత పడిన ఘటన జరిగినా చోదకులు, కూలీల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. పట్టణంలోని రైల్వేస్టేషన్ మార్గంలో బుధవారం ఓ వాహనంపై బొప్పాయి కూలీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తుండగా గమనించిన సీఐ హేమసుందర్‌రావు వాహనాన్ని ఆపి కూలీలను, చోదకుడిని మందలించారు. అనంతరం వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. **- న్యూస్‌టుడే, రైల్వేకోడూరు.**

వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి

రాజంపేట, న్యూస్‌టుడే: కొంతమంది పురపాలక సిబ్బంది మాదిరి దుకాణాలకు వద్దకు వచ్చి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందని.. వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని పురపాలక కమిషనర్ శ్రీనివాసులు సూచించారు. స్థానిక తన కార్యాలయంలో పట్టణంలోని పలువురు వ్యాపారులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. పురపాలక సిబ్బంది ఎవరూ నేరుగా దుకాణాల వద్దకు వచ్చి నగదు వసూలు చేయరనే విషయాన్ని వ్యాపారులు గమనించాలని సూచించారు. వ్యాపారులంతా జాగ్రత్తగా ఉండాలని.. మోసపోవద్దని సూచించారు.


మాట్లాడుతున్న పురపాలక కమిషనర్ శ్రీనివాసులు

పుర కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న పుర కార్మికులు

రాజంపేట, న్యూస్‌టుడే: పుర కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక పురపాలక కార్యాలయం ఎదుట బుధవారం కార్మికులు అర్ధగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబరు 36 మేరకు ఇంజినీరింగ్ విభాగంలోని కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. పారిశుధ్య కార్మికులకు షరతుల్లేకుండా సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. 20 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. వీరు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ఎన్జీవో అధ్యక్షుడు, జేఏసీ ఛైర్మన్ ఎస్.వి.రమణ, ఎన్జీవో అధ్యక్షుడు హరి ప్రసాద్, పుర కార్మిక సంఘ నాయకులు పి.వి.రమణ, ప్రసాద్, లక్ష్మీదేవి, ఓబయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు పాసులకు అదనపు వసూళ్లు

★ కలెక్టర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేసిన విద్యార్థి

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట ఆర్టీసీ డిపోలో ఇస్తున్న బస్సు పాసుల విషయంలో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ రాజంపేట మండలం బోయనపల్లికి చెందిన ఓ విద్యార్థి బుధవారం చరవాణి ద్వారా కలెక్టర్ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. తాను బోయనపల్లి నుంచి రైల్వేకోడూరులోని హార్టికల్చర్ కళాశాలకు బస్సులో వెళ్లి చదువుకుంటున్నానని.. ఈ క్రమంలో గత నెలలో బస్సు పాసు తీసుకోగా రూ.సర్వీస్ ఛార్జీ ఏమీ లేకుండా 565 తీసుకున్నారని.. ఈ నెల వెళ్తే రూ.565తో పాటు సర్వీస్ ఛార్జీ పేరుతో అదనంగా మరో రూ.40 తీసుకున్నారని.. ఇలా ప్రతి విద్యార్థి నుంచి వసూలు చేస్తున్నారని కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.

గాలివీడు యువతికి డాక్టరేట్ ప్రదానం

గాలివీడు, న్యూస్‌టడే: గాలివీడు మండలం పెద్దూరుకు చెందిన నజియాకు యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ ఉర్దూ విభాగంలో పీహెచ్‌డీలో డాక్టరేట్ ప్రదానం చేసినట్లు బుధవారం ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దక్షిణ భారత మహిళా సాహిత్యంలో హాస్యం-వ్యంగ్యం అనే అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించగా గుర్తింపు లభించినట్లు వివరించారు.

వేరుసెనగ సాగులో యాజమాన్య పద్ధతులు కీలకం

నూలివీడు(గాలివీడు), న్యూస్‌టుడే: వేరుసెనగ సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని లక్కిరెడ్డిపల్లె ఏడీఏ జయరాణి పేర్కొన్నారు. నూలివీడు రైతు సేవా కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వేరుసెనగ సాగులో తీసుకోవాల్సిన పద్ధతులను ఏడీఏ వివరించారు. మండల వ్యవసాయాధికారిణి గౌతమి, వర్షాభావ పరిస్థితుల్లో చిరు ధాన్యాలు సాగుచేయాలని రైతులకు సూచించారు. డ్రోన్ ఉపయోగాలు, ఎలా పనిచేస్తుంది ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. అనంతరం వేరుసెనగ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నూలివీడులో సమావేశమైన ఏడీఏ జయరాణి, ఏవో గౌతమి

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేడు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం శుభసందర్భంగా న్యాయమూర్తులకు, న్యాయవాదులకు న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
సత్యమేవ జయతే
ఆర్.వీరభద్రయ్య, B.A., LL.B., అడ్వకేట్, కుమ్మరపల్లె, రాయచోటి. Cell: 9441794038, 8919598646.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవం
చట్టపరిధిని అతిక్రమించు అపరాధులపట్ల సింహాలై నిరపరాధులకు న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
T.రఘునాథ రెడ్డి, M.Com., LL.B., అడ్వకేట్, రాజంపేట. Cell : 9848051182.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అంతర్జాతీయ న్యాయ దినోత్సవము శుభసందర్భంగా న్యాయవాది అయిన మా నాన్న గారికి అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
శ్రీ మందా నాగేశ్వరరావు, M.A, LL.B., అడ్వకేట్, S.N. కాలనీ, (గోర్లమదివీడు), రాయచోటి. Cell: 9490077693, 7702964593
కుమార్తెలు
చి|| మందా లోకేశ్వరి
చి|| మందా లక్ష్మితేజ

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి - అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి దోహదపడుతున్న న్యాయమూర్తులకు మరియు న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
G.Md.యూసుఫ్, BA., BL., అడ్వకేట్ & నోటరీ
TDP AP రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సైదియా కాంప్లెక్స్, బస్టాండ్ రోడ్, రాయచోటి. సెల్ : 9440013299

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజలందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మీ ఎన్.యోగానంద్, M.A., B.L., లాయర్, తిరుపతి, సెల్: 94400-76039

ఈనాడు బాపట్ల

సాగులో సందేహాలపై ఫోన్‌ఇన్ నేడు

ఈనాడు మీతోడు

బాపట్ల, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు విత్తనాలు కొనుగోలు చేసి నారు మడులు పోస్తున్నారు. వెద పద్ధతిలో నేరుగా విత్తనాలు నాటుతున్నారు. పంటల సాగులో ప్రతికూల పరిస్థితులు కొంత ఇబ్బంది పెడుతున్నాయి. వరి సాగులో నాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కలుపు నివారణ, సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించటానికి బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో 'ఈనాడు ఫోన్ ఇన్' నిర్వహిస్తోంది. అన్నదాతలు కింది నంబరుకు ఫోన్ చేసి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో మాట్లాడి పంటల సాగులో విలువైన సలహాలు, సూచనలు పొందటంతో పాటు సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

80085 73141 | 17-07-2025, గురువారం | ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు

భానుడి భగభగ.. రహదారి వెలవెల

నిర్మానుష్యంగా నామ్ రహదారి

ఎప్పుడూ రద్దీగా ఉండే జాతీయరహదారి, నామ్ రహదారి ఎండ దెబ్బకు నిర్మానుష్యంగా మారాయి. చెన్నై- విజయవాడ- హైదరాబాద్ కూడలైన మేదరమెట్లలో మధ్యాహ్న సమయంలో వాహనాలు కనిపించడం లేదు. వర్షాకాలం అయినా వాతావరణం వేసవిని తలపిస్తోంది. దీంతో చోదకులు మధ్యాహ్న సమయంలో ప్రయాణించేందుకు భయపడుతున్నారు. మేదరమెట్లలోని జాతీయరహదారి వంతెన, నామ్ రహదారిపై బుధవారం ఈ పరిస్థితి ఉంది. - న్యూస్‌టుడే, మేదరమెట్ల

అడవినే చెరపట్టారు

సూర్యలంక తీరంలో అక్రమంగా భూ విక్రయం

గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి కుట్రలు

న్యూస్‌టుడే, బాపట్ల

సూర్యలంకలో అటవీ భూములు

పర్యాటక కేంద్రం సూర్యలంకలో భూములకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ అటవీ భూములను కొందరు అక్రమంగా విక్రయిస్తున్నారు. విశ్రాంత తహసీల్దారు గతంలో జారీ చేసిన పట్టాలు చూపించి అమ్మేస్తున్నారు. ఎకరా భూమి రూ.కోట్లలో ధర పలుకుతుండటంతో కొందరు అటవీ భూములకు ఎనీవేర్ రిజిస్ట్రేషన్ కింద పల్నాడు జిల్లాలో దొంగ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. సూర్యలంకలో ప్రభుత్వ, పట్టా భూములు చాలా తక్కువ. 98 శాతం అటవీ భూములే ఉన్నాయి.

☛ సూర్యలంకకు వారాంతంలో హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి వచ్చి సరదాగా గడుపుతున్నారు. శుక్ర, శని, ఆదివారాలు పర్యాటక శాఖ, ప్రైవేటు రిసార్టుల్లో ఖాళీ ఉండటం లేదు. ప్రభుత్వానికి చెందిన 20 ఎకరాల భూమిలో మూడు, నాలుగు నక్షత్రాల హోటళ్లు నిర్మించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మౌలిక వసతుల అభివృద్ధికి, బీచ్ అందాన్ని పెంచే పనులు చేపట్టడానికి రూ. 97.52 కోట్లను కేంద్రం ఇటీవల మంజూరు చేసింది. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ సాగుతోంది. భూములు కేటాయిస్తే ప్రైవేటు వ్యక్తులు రూ.వందల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే పట్టా భూములు 25 ఎకరాల లోపే ఉన్నాయి.

☛ ప్రధాన బీచ్ నుంచి పొగురు వరకు 4 కి.మీ. ప్రాంతంలో రిజర్వ్ అటవీ భూములు ఉన్నాయి. ఓ విశ్రాంత తహసీల్దారు 1998లో భూములు సాగు చేయటానికి తమకు 60 ఎకరాలు కేటాయించినట్లు ఆసోదివారిపాలెం, పడమర బాపట్ల, పోతురాజుకొత్తపాలెం, హనుమాన్‌నగర్, బవిసిరెడ్డిపాలేనికి చెందిన కొందరు వ్యక్తులు చెబుతున్నారు. తమ భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ రెండేళ్ల క్రితం తహసీల్దారు వద్దకు వెళ్లారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధిని ఆశ్రయించగా పట్టాకు రూ.లక్షన్నర చెల్లిస్తే తనకు భూములు ఇవ్వాలనగా పట్టాలు ఇచ్చేది లేదని వెనుదిరిగారు. రెవెన్యూ శాఖ తమకు 90 ఎకరాల భూమి ఉందని వాదన వినిపించింది. రెవెన్యూ, అటవీ శాఖలు కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. చివరికి రిజర్వు అటవీ భూములని తేల్చాయి.

☛ ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్న పట్టాల ఆధారంగా దొంగపత్రాలు సృష్టించి అక్రమార్కులు చిలకలూరిపేట, నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అటవీ భూములకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించారు. ఈ పత్రాలను ప్రైవేటు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు తీసుకుని స్వాహా చేశారు. ప్రైవేటు సర్వేయర్లను తెచ్చి రిజర్వు అటవీ భూముల్లో సర్వే చేసి హద్దు రాళ్లు పాతడానికి ప్రయత్నించగా అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. వైకాపా నేతలు ఏకంగా భూములు అమ్మకానికి పెట్టారు. సామాజిక మాధ్యమాల్లో సూర్యలంకలో భూములు విక్రయిస్తామంటూ ప్రకటనలు జారీ చేశారు. కేంద్రం సూర్యలంకలో పర్యాటక ప్రాజెక్టుకు ఇటీవల నిధులు ప్రకటించిన తర్వాత మరోసారి భూముల విషయం తెరపైకి తెచ్చారు. ప్రైవేటు వ్యక్తులకు అటవీ భూములను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై జిల్లా అటవీశాఖాధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ సూర్యలంకలో రిజర్వు అటవీ భూముల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు వ్యక్తులు ఈ భూముల్లో ప్రవేశించటం నిషిద్ధం. భూములు కొని ఎవరూ మోసపోవద్దన్నారు.

ఇప్పుడే తిరగండి.. గుండె కోత ఆపండి

న్యూస్‌టుడే, కొల్లూరు, భట్టిప్రోలు

ఏళ్లుగా అలసత్వంతో ముంపుముప్పు

నిరుడు కృష్ణానది వరదలకు తెగిపోతున్న నక్కపాయగండి అడ్డుకట్ట

కృష్ణా నదికి వస్తున్న వరదల కారణంగా లంక గ్రామాల పరిధిలోని వేలాది ఎకరాల్లో పంట చేలు, ఇటుక బట్టీలు ఏటా ముంపునకు గురవుతూ రైతులు, ఇటుకల తయారీదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఓ మాదిరి వరద వచ్చినప్పుడు అడ్డుకట్ట నిర్మాణంతో ముంపును నిరోధించే అవకాశం ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడంతో ముప్పు తప్పడం లేదు. సహజ సిద్ధంగా ఏర్పడిన నక్కపాయ గండికి అడ్డుకట్ట నిర్మాణం అంచనాలకే పరిమితమవుతోంది.

కృష్ణా నదికి కొద్దిపాటి వరద నీరు ప్రవేశించినా కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని 15 గ్రామాల్లో 5,200 ఎకరాల పంట పొలాలు, ఇటుక బట్టీలు ముంపునకు గురవుతున్నాయి. కొల్లూరు మండలం పెసర్లంక సమీపంలో కృష్ణా నది నుంచి చీలే నక్కపాయగండి ద్వారా వరద పొలాల్లోకి ప్రవేశించడమే ఇందుకు కారణం. నీరు నెలల తరబడి నిలిచిపోతున్నందున పంటలు దెబ్బతినడమే కాకుండా రెండో పంటకూ ఆస్కారం లేకుండా పోతోంది. ఇటుకబట్టీల మట్టి, ఊక, బొగ్గు లాంటి ముడి పదార్థాలు వరద నీటిలో కొట్టుకుపోవడమే కాకుండా నెలల తరబడి నీటిలో ఉండి ఇటుకల తయారీ నిలిచిపోతోంది. ముంపుతో నష్టపోతున్న పెసర్లంక, కొల్లూరు రైతులు, ఇటుక వ్యాపారులు సొంత సొమ్ము వెచ్చించి సుమారు 20 ఏళ్ల కిందట వరద నీరు ప్రవేశించకుండా నది నుంచి నక్కపాయ చీలే చోట మట్టితో అడ్డుకట్ట నిర్మాణం చేయించారు. వీరి ప్రయత్నం కొన్నేళ్లపాటు సత్ఫలితాలు ఇచ్చినా.. వరద ప్రవాహం ఎనిమిది లక్షల క్యూసెక్కులకు మించితే కట్ట నీటిలో కొట్టుకుపోవడం పరిపాటిగా మారింది. కట్ట కొట్టుకుపోయిన ప్రతిసారి రైతులు, ఇటుక వ్యాపారులు తిరిగి నిర్మాణం చేపట్టక తప్పడంలేదు.

గతేడాది సంభవించిన కృష్ణానది వరదలకు నీట మునిగిన అరటి తోట నుంచి గెలలు ఒడ్డుకు చేర్చుతున్న రైతులు

వెడల్పు పెరిగింది..

ఇరవయ్యేళ్లలో తొమ్మిదిసార్లు మట్టి కట్ట కొట్టుకుపోవడంతో గండి వెడల్పు వంద గజాలకు పెరిగింది. ఈ క్రమంలో వరద ముంపుతో పాటు పంట పొలాల కోతను నివారించేందుకు మట్టి కట్ట స్థానంలో కాంక్రీటుతో అడ్డుకట్ట నిర్మించాలని రైతులు, వ్యాపారులు, స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. వైకాపా హయాంలో నదీ పరిరక్షణ శాఖ (ఆర్‌సీ) అధికారులు 2022 నుంచి 2024 వరకు వరుసగా మూడుసార్లు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. అంచనా వ్యయం రూ. ఎనిమిది కోట్ల నుంచి రూ.పదిన్నర కోట్లకు పెరిగిందే తప్ప నిర్మాణం జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మే 28న ఆర్‌సీ డీఈ గోపీనాథ్ నక్కపాయ గండిని పరిశీలించారు. అడ్డుకట్ట నిర్మాణానికి రూ. 11 కోట్లు అవుతుందని ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. కట్ట నిర్మాణానికి కనీసం రెండు నెలల సమయం పడుతుందని.. యుద్ధప్రాతిపదికన చేపట్టి ఆగస్టు నాటికి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అయినా ఇప్పటి వరకు నిర్మాణం ఊసేలేదు. ఈసారీ ముంపు తప్పేలా లేదని రైతులు, ఇటుక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రూ.11 కోట్లతో ప్రతిపాదనలు..

'నక్కపాయ గండికి అడ్డుకట్ట నిర్మాణానికి రూ.11 కోట్లతో అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపాం. ప్రభుత్వ అనుమతులతో పాటు నిధుల విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తాం' అని నదీ పరిరక్షణ శాఖ విజయవాడ జేఈ విజయరాజు తెలిపారు.

కార్మెల్ మాత ఉత్సవాలు

బాలయేసు, మరియ తల్లి స్వరూపం

పాల్గొన్న భక్తులు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం కార్మెల్ మాత ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. బాలయేసు కథెడ్రల్ దేవాలయం విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు భక్తులు పోటెత్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి విశ్వాసులు తరలివచ్చారు. మాతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్మెల్ కొండపై ఉదయం, మధ్యాహ్నం దివ్యబలిపూజ, సాయంత్రం తేరు ఉత్సవం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ విశ్రాంతి పీఠాధిపతులు గోవిందురాజు మాట్లాడుతూ కార్మెల్ మాత ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెనీక్రిస్టినా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

వైకాపా నాయకులకు మంత్రి పార్థసారథి సవాల్

చీరాల, న్యూస్‌టుడే : వైకాపా నాయకులకు వారి ఐదేళ్ల పాలనపై నమ్మకం ఉంటే బహిరంగ చర్చకు రావాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి సవాల్ విసిరారు. బుధవారం చీరాలలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. వైకాపా నాయకులు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విమర్శలు చేస్తున్నారని ఎవరెన్ని పథకాలు అమలు చేశారో చీరాల గడియారస్తంభం వద్ద తాము చర్చకు సిద్ధమన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని రప్పా, రప్పా అంటు సినిమా డైలాగులు చెబుతున్నారని వారి తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు హింసపూరిత వ్యవహారాలు ప్రోత్సహించరని దీనిని బలహీనతగా తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆర్వోబీ మంజూరుకు కృషి చేస్తానన్నారు. చీరాలలో రెండు బైపాస్‌ల ద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ చీరాలను అన్ని రంగాల్లో ముందుంచేందుకు కృషిచేస్తున్నామన్నారు. రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. బావుడా ఛైర్మన్ ఎస్.రాజశేఖరబాబు, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం ప్రభుత్వ ఆసుపత్రిని డీఎంహెచ్‌వో ఎస్.విజయమ్మ బుధవారం సాయంత్రం సందర్శించారు. వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇంటింటికి వెళ్లి చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి సచివాలయం పరిధిలోని రక్షిత పథకాల నీటిని పరీక్షలు చేయాలని సూచించారు. దస్త్రాలు పరిశీలించారు. 104 నోడల్ అధికారి బీవీ బ్రహ్మం. వైద్యాధికారులు డాక్టర్ సాయి శ్రీచరణ్, డాక్టర్ సిరివెన్నెల పాల్గొన్నారు.

గ్యాస్ సిబ్బంది చిల్లర వేషాలు

న్యూస్‌టుడే, బాపట్ల, రేపల్లె అర్బన్

అదనంగా వసూలుతో వినియోగదారులపై తప్పని భారం

రేపల్లెలోని ఓ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వంట గ్యాస్ సిలిండరు ఇంటికి తెచ్చినందుకు రూ.40 నుంచి రూ.50 వరకు వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. పట్టణానికి నాలుగైదు కి.మీ. దూరంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో అయితే రూ.80 నుంచి రూ.100 వరకు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలో భవనం పైఅంతస్తుకు తీసుకెళ్లాలంటే రూ.60 వరకు తీసుకుంటున్నారు. అదేమని అడిగితే మెట్లపై ఎవరు మోసుకొస్తారు మీరే తీసుకెళ్లమని దబాయిస్తున్నారు. చీరాల, బాపట్ల, అద్దంకి పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి.

బాపట్ల జిల్లాలో గృహ వినియోగ కనెక్షన్లు 4.59 లక్షలున్నాయి. ఒక్కో కుటుంబం సగటున ఏటా ఆరు నుంచి ఎనిమిది గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తోంది. డెలివరీ సిబ్బంది సిలిండరు ధరకు అదనంగా రూ.50 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం కుటుంబంపై ఏటా రూ.400 నుంచి 500 వరకు భారం పడుతోంది. జిల్లా వ్యాప్తంగా రూ.కోట్ల మేరకు వసూలు చేస్తున్నారని అంచనా. సిబ్బంది తప్పనిసరిగా బరువు తూచే యంత్రాన్ని వెంట తీసుకెళ్లాల్సి ఉండగా ఎక్కడా అమలు చేయడంలేదు. బుకింగ్ చేసుకున్న నిర్ణీత సమయంలో అందించాల్సి ఉండగా చాలాచోట్ల ఆలస్యంగా సరఫరా చేస్తున్నారు. అదేమని అడిగితే వివిధ కారణాలు చెబుతున్నారు. సిలిండర్ బరువు తూచి ఇవ్వడం లేదు.

జిల్లాలో గ్యాస్ కనెక్షన్ల వివరాలు	
గృహ వినియోగ కనెక్షన్లు:	4.59 లక్షలు
దీపం కనెక్షన్లు:	3.18 లక్షలు

5 కి.మీ.లోపు ఉచితమే

వినియోగదారుడి ఇల్లు గ్యాస్ సరఫరా చేసే ఏజెన్సీకి 5 కిలోమీటర్ల దూరంలో ఉంటే సిలిండర్ ఉచితంగా రవాణా చేయాలి. నిర్దేశించిన దూరంలో ఉన్నవారి నుంచి సిలిండరు (రూ.894.50) ధర మాత్రమే తీసుకోవాలి. 5 కి.మీ. నుంచి 15 కి.మీ. దూరం వరకు రూ.10 వరకు తీసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఇది ఎక్కడా అమలు కావడం లేదు. సిబ్బంది అందినకాడికి తీసుకుంటున్నారు. సిలిండర్ సరఫరాలో అదనపు వసూళ్లు చేస్తున్నారని పౌరసరఫరాల, రెవెన్యూ అధికారులకు చెప్పినా ఫలితం శూన్యమని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖాధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది అదనంగా వసూళ్లు చేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అదనపు వసూళ్లు అరికడతాం

గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది వినియోగదారుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా నగదు వసూలు చేయడాన్ని అరికడతాం. ఏజెన్సీల నిర్వాహకులతో జిల్లాస్థాయి సమావేశం ఏర్పాటుచేసి ఐదు కి.మీ.లోపు ఎలాంటి రవాణా రుసుం వసూలు చేయరాదని స్పష్టం చేస్తాం. సిబ్బంది బలవంతపు వసూళ్లకు పాల్పడితే సీఎస్‌డీటీలకు ఫిర్యాదు చేస్తే.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. - జమీర్‌బాషా, డీఎస్‌వో

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, రవికుమార్, ఎమ్మెల్యే అరవిందబాబు

సంతమాగులూరు, న్యూస్‌టుడే: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పుట్టావారిపాలెంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో బుధవారం జరిగిన మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా తేలప్రోలు రమేష్, దేవినేని నరేంద్రతో పాటు 15 మంది నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి మాట్లాడుతూ నల్ల బర్లీ సాగు చేసి గిట్టుబాటు ధర లేక మనోవేదనకు గురైన అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకొచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా రూ.270 కోట్లతో నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు స్వీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది రైతులు బర్లీ పొగాకు పండించకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని చెప్పారు. మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజలపై భవిష్యత్తులో ఒక్క రూపాయి కూడా విద్యుత్తు భారం పడకుండా పాలన కొనసాగిస్తామని తెలిపారు. మేజర్ కాలువల పూర్తిస్థాయి మరమ్మతులకు అద్దంకి నియోజకవర్గంలో రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించినట్లు చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ అంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన తేలప్రోలు రమేష్ తన స్వగ్రామం కుందుర్రు నుంచి గుర్రంపై ఊరేగింపుగా కొమ్మాలపాడు వరకు వచ్చి కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

బంగారు కుటుంబాల అవసరాలపై సర్వే

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, న్యూస్‌టుడే : బంగారు కుటుంబాల అవసరాలపై జిల్లాలో ఈ నెల 21 నుంచి సర్వే నిర్వహించాలని కలెక్టర్ వెంకటమురళి అన్నారు. పీ-4 కార్యక్రమ అమలు తీరుపై కలెక్టరేట్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నిర్వహణపై ఉద్యోగులకు శిక్షణ ఇస్తామన్నారు. ఆగస్టు 7 నుంచి 10 వరకు బంగారు కుటుంబాల్లో అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలని పేర్కొన్నారు. వారి ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శులు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక సాయం చేయటమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని చెప్పారు. పేద కుటుంబాల్లో యువత నైపుణ్యాల అభివృద్ధి, జీవనోపాధి బాధ్యతను మార్గదర్శులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగ మేళాలు, కెరీర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గ నిర్దేశనం చేయాలని పేర్కొన్నారు. కుటుంబాలు ఆర్థికంగా ఎదిగినట్లు నిర్ధారించటానికి 523 అంశాలు పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. నాణ్యమైన సేవలు అందించలేని మార్గదర్శులను తొలగించాలని, బంగారు కుటుంబాలు, మార్గదర్శుల అనుసంధాన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీ-4 రాష్ట్ర కమిటీ సభ్యుడు సంతోష్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు మార్గదర్శుల నుంచి సాయం అందిన వెంటనే సమాచారాన్ని ఆన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. సీపీవో షాలెంరాజు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవోలు, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

పురపాలక ఉన్నత పాఠశాల భవనం పూర్తి

హామీ నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

ప్రారంభోత్సవానికి సిద్ధంగా పురపాలక ఉన్నత పాఠశాల భవనం

బాపట్ల, న్యూస్‌టుడే : పురపాలక ఉన్నత పాఠశాలలో 36 అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. తరగతి గదుల భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో తరగతి గదుల భవన నిర్మాణానికి రూ.రెండున్నర కోట్లు కేటాయించారు. నిర్మాణ పనులు పూర్తి కాకుండానే తెదేపా అధికారాన్ని కోల్పోయింది. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. పురపాలక ఉన్నత పాఠశాలలో 900 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. తరగతి గదుల కొరతతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొనడానికి గత డిసెంబరు 7న పురపాలక ఉన్నత పాఠశాలకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ వచ్చారు. అసంపూర్తిగా తరగతి గదుల భవనాన్ని సీఎం పరిశీలించారు. భవన నిర్మాణాన్ని నూతన విద్యా సంవత్సరంలోగా పూర్తి చేస్తామని ప్రకటించారు. రూ.1.49 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఏప్రిల్‌లో పనులు ప్రారంభించి ఇటీవల పూర్తి చేశారు. దీంతో విద్యార్థులకు తరగతి గదుల కొరత సమస్య తీరింది.

పట్టు బిగించి.. తెదేపా జెండా ఎగురవేసి..

ఛైర్మన్‌గా ఎంపికైన సాంబశివరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, మంత్రి పార్థసారథి, ఎంపీ కృష్ణప్రసాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: తొలి నుంచి అందరూ ఊహించినట్లే చీరాల మున్సిపల్ ఛైర్మన్ పదవి తెదేపా కైవసం చేసుకుంది. 19వ వార్డు కౌన్సిలరు మించాల సాంబశివరావు ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం హాలులో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ఎన్నిక నిర్వహించారు. 33 మంది కౌన్సిలర్లకు ఇద్దరు హాజరు కాలేదు. మాజీ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు సమావేశానికి వచ్చినా కౌన్సిల్ హాలులోకి వెళ్లలేదు. సాంబశివరావు పేరును ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాదు ప్రతిపాదించగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, 26వ వార్డు కౌన్సిలరు యు.శోభనారెడ్డి బలపరచడంతో ఎక్స్ అఫీషియో సభ్యులు ఎంపీ, ఎమ్మెల్యేలతో సహా 25 మంది కౌన్సిలర్లు మద్దతుగా చేతులెత్తారు. ఛైర్మన్‌గా ఎంపికైన సాంబశివరావుతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమయంలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని ఆరుగురు వైకాపా కౌన్సిలర్లు పీవోకు వినతి పత్రం అందజేశారు. ఎన్నికకు పార్టీ తరఫున పరిశీలకులుగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా తెదేపా అధ్యక్షుడు సలగల రాజశేఖర్‌బాబు హాజరయ్యారు.

నిలిచిన వైస్ ఛైర్మన్ ఎన్నిక.. ఛైర్మన్ ఎన్నిక అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగాల్సి ఉంది. ఆ సమయానికి కోరం లేకపోవడంతో గురువారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ప్రకటించి కౌన్సిలర్లకు నోటీసులు అందజేశారు. ఛైర్మన్ పేరును ఎంపీ ప్రతిపాదించడంతో అప్పటి వరకు ఆపదవి తనకే వస్తోందనే ఆశతో ఉన్న మరో కౌన్సిలరు పొత్తూరి సుబ్బయ్య హుటాహుటిన సమావేశం హాలు బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికి తనను మూడుసార్లు మోసం చేశారని, చీరాలలో ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరితే తనకు ఇలా చేస్తారని అనుకోలేదని, ఇప్పటికే ఉన్న ఆస్తులన్నీ అమ్ముకున్నాని వాపోయి వెళ్లిపోయాడు. అతడిని బుజ్జగించేందుకు పార్టీ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ఎన్నిక సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద డీఎస్పీ మహ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో ఒకటో పట్టణ, రెండో పట్టణ, గ్రామీణ సీఐలు సుబ్బారావు, నాగభూషణం, శేషగిరిరావు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

(c) eenadu

కేంద్ర అవార్డు చేనేతలకు అంకితం

కలెక్టర్ వెంకటమురళిని సత్కరిస్తున్న అధికారులు

బాపట్ల, న్యూస్‌టుడే : ఒక జిల్లా- ఒక ఉత్పత్తి పేరుతో కుప్పడం పట్టుచీరలకు కేంద్రం అందజేసిన జాతీయ అవార్డును చీరాల చేనేతలకు అంకితం చేస్తున్నానని కలెక్టర్ వెంకటమురళి అన్నారు. కొత్త దిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి ఓడీ- ఓపీ బంగారు పతకం అందుకుని కలెక్టరేట్‌కు బుధవారం వచ్చిన కలెక్టర్‌ను జిల్లా అధికారులు కలిసి సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా చేనేతల కృషి ఫలితంగా కుప్పడం పట్టుచీరలకు జాతీయ గుర్తింపు లభించిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని, కుప్పడం పట్టుచీరలకు దేశ రాజధాని దిల్లీలో ప్రత్యేక గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. వీటిని ఆన్‌లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. సూర్యలంక, వాడరేవు బీచ్‌లు, చీరాల, బాపట్లలో పొదుపు సంఘాల ద్వారా దుకాణాలు ఏర్పాటు చేసి.. కుప్పడం పట్టు చీరల ప్రదర్శనలు, అమ్మకాలు చేయాలని సూచించారు. డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, సీపీవో షాలెంరాజు, డీపీవో ప్రభాకర్, ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మి, డ్వామా పీడీ విజయలక్ష్మి, డీఎల్డీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై కేంద్ర కమిటీ పరిశీలన

అంగన్‌వాడీ కేంద్రంలో వివరాలు నమోదు చేసుకుంటున్న జిల్లా పరిశీలకులు

పర్చూరు, కారంచేడు: గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై కేంద్ర స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ- 2025) జిల్లా పరిశీలకులు బుధవారం పర్చూరు, కారంచేడు మండలాల్లో పర్యటించారు. పర్చూరు మండలం చెన్నుభొట్లవారిపాలెం, కారంచేడు మండలం ఆదిపూడిలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదల, మరుగుదొడ్ల నిర్మాణం, గతంలో గ్రామాలకు మంజూరు చేసిన నిధులు వినియోగం, కల్పించాల్సిన సదుపాయాలపై వివరాలు నమోదు చేసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న భోజన సదుపాయం, విద్యా బోధన తీరు పరిశీలించారు. జిల్లా పరిశీలకులు పి. సందీప్, డి.చందు, డిప్యూటీ ఎంపీడీవోలు కె.సత్యనారాయణ, వి.రామ్మోహన్, కార్యదర్శులు, ఎల్. కె కృష్ణ, సుధీర్, నాయకులు మానం సాంబశివరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూక్ష్మ రుణ సంస్థల ఆగడాలు అరికట్టాలి

తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న బాధితులు

జె.పంగులూరు న్యూస్‌టుడే: మైక్రోఫైనాన్స్ ఆగడాలు అరికట్టాలని భైటమంజులూరుకు చెందిన బాధితులు తహసీల్దారు పోపూరి శింగారావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన 30 మంది ఈ సంస్థల వద్ద అప్పులు తీసుకున్నారు. వీరు నెలవారి కంతులు కట్టుకుంటున్నారు. రుణం తీసుకొనే సమయంలో ఇన్సూరెన్స్ చేసుకున్నారని, చనిపోతే కంతులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారని బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన సీతమ్మ భర్త పాలపర్తి వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆ పరిస్థితి నుంచి బయట పడక ముందే సంస్థలు వేధింపులకు గురి చేస్తున్నారని సీతమ్మ వాపోయారు. అలాగే వీరిలో కొంత మంది పనులు లేక ఆరోగ్య ఇబ్బందులతో 3 నెలలుగా కంతులు చెల్లించడం లేదని ఇంటి గోడలపై ఈ ఇల్లు తమ అధీనంలో ఉందని రాశారని వాపోయారు. కంతులు చెల్లించపోతే పరువు తీస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చొరవ తీసుకొని మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆగడాలను అరికట్టాలని తహసీల్దారుకు విన్నవించారు.

నానో ఎరువులతో భూసార పరిరక్షణ

చర్చా గోష్ఠిలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ ఉష

ఇంకొల్లు, న్యూస్‌టుడే: భూసార పరిరక్షణకు 'నానో' ఎరువులు దోహద పడతాయని బాపట్ల ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్. ఉష పేర్కొన్నారు. వ్యవసాయంలో నానో ఎరువుల ప్రాముఖ్యతపై బాపట్ల ఏరువాక కేంద్రం, గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక రాజుగారి కల్యాణ మండపంలో బుధవారం చర్చా గోష్ఠి నిర్వహించాయి. డాక్టర్ ఉష మాట్లాడుతూ రసాయన ఎరువులు అధిక వాడకం వల్ల భూమి దెబ్బతింటుందన్నారు. ఎకరాకు రెండు బస్తాల డీఏపీకి బదులు ఒక బస్తా డీఏపీ భూమిలో వేసుకుని నానో డీఏపీ లీటరు రెండు సార్లు పైరుపై చల్లుకుంటే ఖర్చు తగ్గుతుందని పైరు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడి అందిస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నానో ఎరువులను ప్రోత్సహిస్తున్నాయన్నారు. నానో డీఏపీ, యూరియా పంటలకు సురక్షితమైనవిగా తమ పరిశోధనలో వెల్లడైందని వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ బాలమురళీధర్ నాయక్, డాక్టర్ అశోక్‌లు నానో ఎరువులు వాడే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రోమోర్ కంపెనీ ప్రతినిధులు, వివిధ మండలాలకు చెందిన 300మంది రైతులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

ఫోన్లో మాట్లాడుతున్న విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆంజనేయులు

ఈనాడు మీతోడు

బాపట్ల, న్యూస్‌టుడే : వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్తు శాఖ ఎస్ఈ జి. ఆంజనేయులు తెలిపారు. 'ఈనాడు- మీతోడు' కార్యక్రమంలో భాగంగా విద్యుత్తు సమస్యలపై బుధవారం నిర్వహించిన ఫోన్ ఇన్‌కు ప్రజల నుంచి స్పందన లభించింది. వినియోగదారులు ఫోన్ చేసి సమస్యలను ఎస్ఈ దృష్టికి తెచ్చారు. ఆయన వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

? లోవోల్టేజీ సమస్యతో ఫ్యాన్లు సరిగా తిరగటం లేదు. విద్యుద్దీపాలు డిమ్‌గా వెలుగుతున్నాయి. రాత్రులు ఉక్కపోతతో నిద్రపోలేక పోతున్నాం. **-వెంకట కృష్ణయ్య, శ్రీనివాసరావు, కడవకుదురు, విజయ్‌కుమార్, అమరేష్, భర్తిపూడి, శ్రీనివాసరావు, నగరం, ఆంజనేయులు, శ్రీనివాసరావు, చీరాల**

ఎస్ఈ : ఏఈలతో పరిశీలన చేయించి లోవోల్టేజీ సమస్యలపై నివేదిక తెప్పిస్తాం. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. కడవకుదురులో కొత్త స్తంభాలు, లైన్లు వేస్తున్నాం.

? అనధికారికంగా సరఫరాలో కోతలు విధిస్తున్నారు. ఉప కేంద్రానికి ఫోన్ చేసినా సిబ్బంది స్పందించటం లేదు. **-శ్రీనివాసరావు, అద్దంకి, శ్రీనివాసరావు యాజలి, గోపాలకృష్ణ, చీరాల, శ్రీనివాసరెడ్డి, శీలంవారిపాలెం, శ్రీనివాసరావు, ముత్తాయపాలెం హెచ్ఎం**

ఎస్ఈ : సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేసే విధానానికి వినియోగదారులకు సమాచారం అందించాలని ఏఈలను ఆదేశిస్తా. పాత విద్యుత్తు నియంత్రికల్లో సమస్యలు ఉన్న చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తాం.

? అద్దంకి మండలం నాగులపాడులో వ్యవసాయ కనెక్షన్ విద్యుత్తు నియంత్రిక గత ఏప్రిల్‌లో పాడైంది. మూడు నెలలుగా మార్చమంటే నగదు అడుగుతున్నారు. **- శ్రీనివాసరావు, రైతు**

ఎస్ఈ : వెంటనే కొత్తది ఏర్పాటు చేసి వ్యవసాయ కనెక్షన్‌కు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటా. ఎవరికీ నగదు చెల్లించవద్దు.

? బేతపూడిలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం రెండేళ్లుగా తిరుగుతున్నా. దేవినూతలలో కనెక్షన్ కావాలి. **-వెంకట్రావు, వెదుళ్లపల్లి, రామకోటేశ్వరరావు, బాపట్ల**

? గత సెప్టెంబరులో కృష్ణానదికి వరదలు వచ్చి పెదపులివర్రు రేవు వద్ద మూడు స్తంభాలు కూలి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్తు సరఫరా నిలిచింది. మూడు నెలల క్రితం కొత్త స్తంభాలు వేసినా తీగలు లాగలేదు. **-జగన్మోహనరావు, రైతు**

ఎస్ఈ : త్వరగా తీగలు వేయించి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటా.

ఎస్ఈ : ఏఈతో పరిశీలన చేయించి గ్రామీణ ఫీడర్ నుంచి సాధ్యమైనంత త్వరలో మంజూరు చేయిస్తా.

? తీగలకు అడ్డు వస్తున్నాయని బాపట్ల పట్టణంలో ఇష్టం వచ్చినట్లు చెట్లు నరికి వేస్తున్నారు. దీని వల్ల జిల్లా కేంద్రంలో పచ్చదనం తగ్గిపోతోంది. **-వెంకటేశ్వర్లు, బాపట్ల**

ఎస్ఈ : చెట్ల కొమ్మలు తీగలకు తగిలితే తరుచూ సరఫరా నిలిచి వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. చెట్లు కొట్టకుండా అడ్డుగా వస్తున్న కొమ్మలు తొలగిస్తాం.

? రేపల్లెలో 2 కేవీ గృహ వినియోగ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకున్నా. 3 కేవీ తీసుకుంటేనే కనెక్షన్ మంజూరు చేస్తామంటున్నారు. **-సూర్యమోహనరావు, రేపల్లె**

? అద్దంకి బస్టాండ్ విశ్వభారతి కళాశాల సమీపంలో 3 ఫేజ్ లైన్లు వేయలేదు. దీంతో 3 ఫేజ్ సరఫరా అందడం లేదు. **-సదాశివరావు, అద్దంకి**

ఎస్ఈ : ఏఈతో మాట్లాడి లైన్లు ఎందుకు వేయలేదో తెలుసుకుంటా. లైన్లు లాగి 3 ఫేజ్ సరఫరా చేయిస్తా.

ఎస్ఈ : తక్కువ లోడు ఉంటే 2 కేవీ కనెక్షన్ ఇవ్వాలని ఏఈని ఆదేశిస్తా.

? చెరుకుపల్లి మండలం గూడవల్లిలో మూడు నెలల క్రితం 3 కిలోవాట్ల సౌర పలకలు అమర్చాం. సౌర విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నా ఆరు నెలలకు ఒకసారి సర్దుబాటు చేయటం వల్ల విద్యుత్తు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయి. **-ఓంకార్ బాబు, గూడవల్లి**

ఎస్ఈ : ఇక నుంచి ప్రతి నెలా ఉత్పత్తి అవుతున్న సౌర విద్యుత్తు, వినియోగిస్తున్న విద్యుత్తు బిల్లు లెక్కించి సర్దుబాటు చేసి.. భారం లేకుండా చూస్తాం.

? కరెంటు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయి. వాడిని విద్యుత్తు కంటే రెట్టింపు చెల్లించాల్సి వస్తోంది. **-సుబ్బరామయ్య, చీరాల, వెంకటేశ్వర్లు, రామకృష్ణ వేటపాలెం**

ఎస్ఈ : ఈ నెలతో ట్రూఅప్ ఛార్జీల వసూలు ముగిసింది. 2026 జూన్ నాటికి అన్ని అదనపు ఛార్జీలు ముగుస్తాయి. వాడకం లేకున్నా బాగా ఎక్కువ బిల్లు వస్తుంటే ఏఈని సంప్రదించి మీటరు తనిఖీ చేయించండి.

2030 నాటికి క్షయ రహిత భారతదేశం ధ్యేయం

మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్త కార్తీక్

తిమ్మాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే : క్షయ రహిత భారతదేశం 2030 నాటికి నెరవేరాలన్న లక్ష్యంతో వైద్య ఆరోగ్యశాఖ పని చేస్తుందని క్షయ నివారణ సంస్థ జిల్లా పీపీఎం సమన్వయకర్త కార్తీక్ అన్నారు. మండలం లోని మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిమ్మాయపాలెం ఆరోగ్య ఉప కేంద్రం వద్ద రోగుల బంధువులకు పరీక్షలు చేశారు. 100రోజుల కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి పీడితుల బంధువులను పరీక్షలు చేస్తారన్నారు. వ్యాధి లక్షణాలున్న వారిని దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఆహార సరఫరా చేసేందుకు అవకాశం ఉందన్నారు. పూర్తిగా ఉచిత సేవ అందిస్తున్నట్లు చెప్పారు. చికిత్స జరిగే సమయంలో రోగికి ప్రతి నెలా రూ.వెయ్యి వారి బ్యాంక్ ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. వైద్యుడు శ్రీహర్ష, అద్దంకి టీబీ యూనిట్ సూపర్‌వైజర్ రాజశేఖర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం


ఏఆర్ ఎస్సై కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

బాపట్ల, న్యూస్‌టుడే : పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ ఎస్సై సంపూర్ణరావు ఈపూరుపాలెం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని ఎస్పీ తుషార్ డూడీ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంపూర్ణరావు కుటుంబానికి రూ.42 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎస్పీ అందజేశారు. ఎస్సై కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సై అకాల మరణం పోలీసుశాఖకు తీరని లోటని, కారుణ్య నియామక ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బంది శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏఆర్ డీఎస్పీ విజయసారథి, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పొగాకు నిల్వకు అద్దె గోదాములు

బాపట్ల, న్యూస్‌టుడే : రైతుల నుంచి కొన్న పొగాకు నిల్వ చేయటానికి పది వేల నుంచి లక్ష చదరపు అడుగులు ఉన్న గోదాములను అద్దెకు తీసుకుంటామని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అద్దెకు ఇవ్వటానికి ఆసక్తిగా ఉన్న గోదాముల యజమానులు బాపట్లలోని ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఖతార్‌లో ఉద్యోగ అవకాశాలు

బాపట్ల, న్యూస్‌టుడే : ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖతార్‌లో వెల్డర్స్‌గా పని చేయటానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి అధికారి పి. ప్రణయ్ తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ ఐటీఐ లేదా ఐటీసీ చదివి నాలుగేళ్ల అనుభవం ఉండాలని పేర్కొన్నారు. టీఐజీ, ఏఆర్సీ మల్లీవెల్డర్ ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు రూ.52 వేల నుంచి రూ.61,500 వరకు వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు నైపుణ్యాభివృద్ధి వెబ్‌సైట్‌లో 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వైకాపా పాలనలో అక్రమంగా ఇల్లు కూల్చారని ఆందోళన

బాపట్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో వైకాపా పాలనలో గుత్తేదారు కొత్రా కొండలు రోడ్డు విస్తరణ పేరుతో అప్పటి ఎమ్మెల్యే కోన రఘుపతి ద్వారా తమ ఇంటిని అక్రమంగా కూల్చి వేయించారని తగరపు రవికుమార్ ఆరోపించారు. పురపాలక కార్యాలయం, అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూ ఇంటిని కూల్చివేయటంతో నిరాశ్రయులయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించలేదని, రోడ్డు విస్తరణలో పోగా మిగిలిన స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరవై నెలల నుంచి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయినట్లు తెలిపారు. న్యాయం చేసే వరకు పోరాటం చేస్తానన్నారు. ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

కుమారుడి హత్య కేసులో తండ్రి అరెస్టు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: కుమారుడిని హతమార్చిన తండ్రిని క్రోసూరు పోలీసులు అరెస్టు చేశారు. క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామంలో కన్నతండ్రే కాలయముడై కుమారుడిని హత్య చేసి కాలువలో పూడ్చివేసిన విషయం తెలిసిందే. అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వర్లు నాయక్‌ను అరెస్టు చేసి బుధవారం సత్తెనపల్లి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ సురేష్, ఎస్సై రవిబాబు తెలిపారు. ఆస్తిలో వాటా అడుగుతున్నాడనే కారణంతో కుమారుడిని హత్య చేసినట్లు తెలిసింది. గతంలోనూ వెంకటేశ్వర్లు తన తల్లిని గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి హత్య చేసిన ఘటనపై కేసు నమోదైంది.

మత్తుతో జీవితం చిత్తు

మద్దిరాల జవహర్ నవోదయలో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు, పక్కన డాక్టర్ ప్రశాంతి, ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచి చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు సూచించారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో 6 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 500 మంది విద్యార్థులకు 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చట్టపరంగా తీసుకునే చర్యలను వివరించారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు వివరించారు. వాటికి అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవటం వల్ల ఆరోగ్యపరంగా కలిగే దుష్ఫలితాలు వివరించారు. విద్యార్థులు వీటికి దూరంగా ఉంటూ లక్ష్యం నిర్దేశించుకుని గమ్యం వైపు పయనించాలన్నారు. ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ఈనాడు, ఈటీవీ' ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా ఎంతో మంది విద్యార్థులను చైతన్యం చేస్తూ వారు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు ఎం..వెంకటేశ్వర్లు, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధైర్యం వచ్చింది

ఈవ్‌టీజింగ్‌కు గురైనప్పుడు ధైర్యంగా ఉండటంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయటం వంటి అంశాలు సదస్సు ద్వారా తెలుసుకున్నాను. మంచి, చెడు స్పర్శల గురించి, పోక్సో చట్టం గురించి తెలుసుకున్నారు. మత్తు పదార్థాల వల్ల అనర్థాలపై అవగాహన కలిగింది. చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండడం వల్ల లాభాలను సదస్సులో చక్కగా వివరించారు. **- లావణ్య క్రిస్టీనా, 12వ తరగతి**

స్నేహితులతోనూ అప్రమత్తంగా మెలగాలి

ఒక్కోసారి తెలియకుండానే స్నేహితుల ద్వారా చెడు అలవాట్లు, వ్యసనాలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. తద్వారా జరిగే అనర్థాలపై సీఐ సుబ్బానాయుడు అవగాహన కల్పించారు. సదస్సు ద్వారా సందేహాలు నివృత్తి చేసుకున్నాం. జీవితంలో మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకున్నాం. 'ఈనాడు, ఈటీవీ'కి కృతజ్ఞతలు. **- మహేష్, పదో తరగతి**

నిద్రిస్తున్న దంపతులపై పెట్రోలు పోసి నిప్పు

చికిత్స పొందుతూ మహిళ మృతి ★ కుటుంబంలో వివాదాలే కారణం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

మంగమ్మ (పాత చిత్రం)

కాలిన గాయాలతో పెద్ద శ్రీను

నూజండ్ల, న్యూస్‌టుడే: ఆరుబయట నిద్రిస్తున్న దంపతులపై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పు పెట్టిన దారుణమైన సంఘటన పల్నాడు జిల్లా నూజండ్ల మండలం ఐనవోలులో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన నీలబోయిన పెద శ్రీను ఆయన భార్య మంగమ్మ రోజూ మాదిరిగా మంగళవారం రాత్రి ఒకే మంచంలో నిద్రపోయారు. తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వారిపై పెట్రోలు పోసి నిప్పు పెట్టి పరారయ్యారు. ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో ఆ దంపతులు కేకలు వేశారు. దీంతో చుటుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పి హుటాహుటిన గ్రామంలోని ఆటోలో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగమ్మ (50) మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్సై కృష్ణారావు సిబ్బందితో వెళ్లి విచారణ చేపట్టారు. అనంతరం రూరల్ సీఐ ప్రభాకర్‌తో కలిసి డీఎస్పీ నాగేశ్వరరావు, సాయంత్రంగా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. ప్రాథమికంగా వారి కుటుంబంలో వివాదాలు ఉన్నట్లు గుర్తించారు. వేరే కోణంలో కూడా విచారణ చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. త్వరలో పూర్తి ఆధారాలతో నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.

17న గృహ ప్రవేశం చేయాల్సి ఉండగా..

నీలబోయిన పెద శ్రీను కుటుంబం పాత ఇల్లు మరమ్మతులు చేయిస్తున్నందున బీసీ కాలనీ సమీపంలో డేరా ఇల్లు వేసుకొని కుమారుడు బ్రహ్మం, కోడలు నాగలక్ష్మి, మనవడు మనికంఠతో కలిసి ఉంటున్నారు. ఇంటి పనులు పూర్తవడంతో ఈనెల 17న గృహ ప్రవేశం చేయాలని ముహూర్తం నిర్ణయించారు. ఈ లోపే ఇలా జరిగింది. వీరి బాబాయి కుటుంబంలోని వారితో వీరికి స్థల వివాదాలు ఉన్నాయి. ఈ విషయమై పలుమార్లు గొడవలు జరిగినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. కుటుంబ కలహాలే దంపతులకు నిప్పు పెట్టడానికి కారణమా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

డిజిటల్ సహాయకులపై చర్యలు

స్పందనకు వందనం

బాపట్ల, న్యూస్‌టుడే : జిల్లాలో పౌరసేవల నగదు జమ చేయని ఉద్యోగులపై 'ఈనాడు'లో 'లెక్క తప్పింది' శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి గ్రామ వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌ఛార్జి అధికారి విజయలక్ష్మి స్పందించారు. ఆమె మాట్లాడుతూ నగదు జమలో జాప్యం చేసిన వలపర్ల, పందిళ్లపల్లి డిజిటల్ సహాయకులపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పౌర సేవల ద్వారా వసూలు చేసిన రూ.48.89 లక్షలను ప్రభుత్వ ఖజానాలో జమ చేసేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

వ్యాపారంలో వాటా పేరుతో వైకాపా మాజీ ఎమ్మెల్యే అనుచరుడి మోసం

తాడేపల్లి, న్యూస్‌టుడే: వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైకాపా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరుడు రాజ భాస్కర్‌రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు ప్రజా దర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. వైకాపా హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేశారని, చంపుతామని బెదిరిస్తున్నట్లు విష్ణు ఆవేదన వ్యక్తం చేయగా.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం మంత్రి లోకేశ్ 67వ ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఆయన్ను కలిసి తమ సమస్యలను విన్నవించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU e Classifieds
BUSINESS SERVICES
REAL ESTATE
LAND FOR SALE
GENERAL
PEOPLE CARE
JOBS
OLD AGE HOME
Raza Hindustan Nidhi Bank
Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.
Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.
గమనిక
Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జీ.ఎస్.టీ. అదనం
తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

వాడుకలోకి ఎక్స్‌రే యంత్రం

వేమూరు: వేమూరు సామాజిక వైద్యశాలలో ఎక్స్‌రే పరికరాన్ని అమర్చక ప్రజలకు నామమాత్రపు వైద్య సేవలు అందుతున్నాయి. దీనిపై ఈనెల 9న పరికరాలు వృథాగా... 'సేవలు అరకొరగా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ఎక్స్‌రే పరికరాన్ని అమర్చి బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి జె.విజయబాబు, కమిటీ సభ్యులు నరహరిరావు, వి.రవిప్రసాద్, వైద్యాధికారిణి జరీనా పర్వీన్ పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో తీరం క్రీడాకారుడి ప్రతిభ

నిజాంపట్నం, న్యూస్‌టుడే : ఇటీవల కాంబోడియాలో నిర్వహించిన ఏషియన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అడవులదీవికి చెందిన యాసం కోటి నాగబాబు కాంస్యం, మరో రెండు పతకాలు సాధించాడు. క్రీడాకారుడిని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే వంగిపటి రాధ, కాపు నాయకులు, గ్రామ పెద్దలు అభినందించారు. త్వరలో నిర్వహించనున్న ప్రపంచకప్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు నాగబాబు ఎంపికయ్యాడు.

క్రీడాకారుడిని అభినందిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? వేమూరు మండలం కోడితద్దిపర్రులో ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు పారుతోంది. -స్థానికుడు

✔ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. -శేఖర్, ఈవోపీఆర్డీ-వేమూరు, న్యూస్‌టుడే

? గ్రామంలోని కస్తూరా పరమేశ్వరి ఆలయం వద్ద ప్రధాన మురుగు కాలువ పూడి.. మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. -శ్రీనివాసరావు, భట్టిప్రోలు

✔ పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి మురుగు కాలువలో పూడిక తీయిస్తాం. -నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు -భట్టిప్రోలు, న్యూస్‌టుడే

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పిట్టలవానిపాలెం: వర్షాకాలం సీజన్ మొదలైనందున మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి డాక్టర్ ఎన్.మోసెస్ కుమార్ అన్నారు. పిట్టలవానిపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. వార్డులు, మరుగుదొడ్లు, వైద్యశాల పరిసరాల్లో శుభ్రత లోపించిందని.. మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రజలకు వైద్యం 24 గంటలు అందుబాటులో ఉండేలా ఓపీ నిర్వహించాలని చెప్పారు.

మినుము రైతు డీలా!

ధర పతనంతో ఆందోళన

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: గత రబీలో ఆరుతడి పంటగా సాగు చేసిన మినుము మద్దతు ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజులుగా మార్కెట్‌లో ధర క్రమంగా తగ్గుతూ వస్తోంది. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలు కఠినంగా ఉన్నాయని కర్షకులు చెబుతున్నారు. వేచేది లేక వ్యాపారులకు అయినకాడికి అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు విస్తీర్ణం, దిగుబడి పెరగడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు చెబుతుండగా, ఇతర దేశాల నుంచి దిగుమతులే కారణమని మరి కొందరు భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.7,400 కాగా ప్రస్తుతం రకాన్ని బట్టి రూ.6,400 నుంచి రూ.6,700 వరకు వ్యాపారులు కొంటున్నారు.

ఖాజీపాలెంలో రైతు ఇంటిలో నిల్వ ఉంచిన మినుము బస్తాలు

బాపట్ల నియోజకవర్గంలో వివరాలు

సాగు విస్తీర్ణం : 16 వేల ఎకరాలు
దిగుబడి ఎకరాకు సరాసరి : 8 క్వింటాళ్లు
కొనుగోలు కేంద్రాలు : 1
కొన్న సరకు : 8 వేల క్వింటాళ్లు
ప్రైవేటు వ్యాపారులకు విక్రయించింది : 60 వేల క్వింటాళ్లు
రైతుల వద్ద ఉన్నవి : 60 వేల క్వింటాళ్లు

ఎక్కడి సరకు అక్కడే

నూర్పిడిల నుంచి మినుము ధర తక్కువగానే ఉంది. ఏటా జులైలో క్వింటాకు రూ.వెయ్యి పెరగడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి భిన్నంగా ప్రస్తుతం తగ్గుతోంది. గోదాముల్లో నిల్వ ఉంచే పెద్ద వ్యాపారులు కొనుగోళ్లకు ముందుకు రావడం లేదు. దీంతో ఎక్కడి సరకు అక్కడే ఉంది. - శివయ్య, ఖాజీపాలెం

రూ.1.20 లక్షలు నష్టం

రబీలో ఆరుతడి పైర్లు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించగా 20 ఎకరాల్లో మినుము వేశా.. ఎకరాకు ఎనిమిదిన్నర క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కల్లంలో రూ.7,300కి వ్యాపారులు కొంటామన్నారు. ధర పెరుగుతుందనే ఉద్దేశంతో నిల్వ ఉంచా. ప్రస్తుతం రూ.6,700కే అడుగుతున్నారు. దీంతో రూ.1.20 లక్షలు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. - **శ్రీనివాసరావు, చందోలు**

నేడు వేటపాలెంలో హోంమంత్రి అనిత పర్యటన

చుండూరు, న్యూస్‌టుడే : చుండూరు మండలం వేటపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వి. అనిత రానున్నట్లు తెదేపా వర్గాలు తెలిపాయి. అక్కడే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణలో ఆమెతో పాటు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొంటారని చెప్పారు.

పెరిగిన నరసింహుడి హుండీ ఆదాయం

అల్లూరు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : మండలంలోని అల్లూరు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండీలో కానుకల లెక్కింపు బుధవారం నిర్వహించారు. దేవాదాయశాఖ బాపట్ల డివిజన్ ఇన్‌స్పెక్టర్ మందలపు గోపి మాట్లాడుతూ ఆరు నెలలకు రూ.2,17,253 వచ్చిందని, గతంలో కన్నా పెరిగిందని చెప్పారు. ఈవో శ్రీనివాసవర్మ ఉన్నారు.

నగదు లెక్కిస్తున్న మహిళలు

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

నిజాంపట్నం, న్యూస్‌టుడే : నిజాంపట్నం పంచాయతీ మునిరేడు ప్రజలు తాగు, వాడుక అవసరాలకు నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. సమస్య గుర్తించిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు సూచనతో డబ్ల్యూఎల్ఎఫ్ సంస్థ, జట్టిలెస్ సర్పంచి సుబ్బయ్య సహకారంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టింది. గుడ్‌వాటర్ ఛానల్ కాల్వ కట్ట పక్క నుంచి గ్రామం బయట వరకు పైపులైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పనులు చేస్తున్నారు.

పొక్లెయిన్‌తో చేపట్టిన పనులు

అయిదు వీధిదీపాల ఏర్పాటు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : రేపల్లె మండలం పేటేరు ఆంజనేయస్వామి కాలనీలో అయిదు వీధి దీపాలు వెలగడం లేదు. దీనిపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో 16న సమస్య ప్రచురితం కాగా పంచాయతీ కార్యదర్శి దారా శ్రీనివాసరావు బుధవారం కార్మికులను పంపి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

చెరుకుపల్లి : చెరుకుపల్లి చెన్నకేశవనగర్‌లో తాగునీటి సరఫరా సక్రమంగా జరగటం లేదంటూ బుధవారం ప్రచురితమైన సమస్యకు అధికారులు స్పందించారు. కచ్చిత వేళలు పాటించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చి బుధవారం పంచాయతీ కార్యదర్శి ఈవూరి విజయబాబు సరఫరా తీరు తెన్నులు పర్యవేక్షించారు.

ఇక.. వ్యర్థాలు తొలగింపు చకచకా

జిల్లా కేంద్రం బాపట్లలో పారిశుద్ధ్య సమస్య పరిష్కరించేలా 32 టన్నుల సామర్థ్యం కలిగిన కాంపాక్టర్ వాహనాన్ని పురపాలక సంఘం కొంటోంది. దీని విలువ రూ.1.16 కోట్లు కాగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి రూ.58 లక్షల రాయితీ వస్తుంది. పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.58 లక్షలు కేటాయించింది. పట్టణంలో రోజూ వచ్చే వ్యర్థాలు డంపింగ్ యార్డులో గుట్టలుగా పేరుకోకుండా గుంటూరు జిందాల్ పవర్ ప్లాంట్‌కు పెద్ద వాహనం ద్వారా ఎప్పటికప్పుడు తరలించటానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో పురపాలక సంఘాలకు 11 వాహనాలు కేటాయించగా బాపట్లకు ఒకటి రానుంది. **-బాపట్ల, న్యూస్‌టుడే**

వాహనం

బిల్లు రాక.. నిర్మాణం పూర్తి కాక!

పిట్టలవానిపాలెం మండలం అల్లూరు పంచాయతీ పరిధిలోని రెడ్లపాలెంలో పాలవెల్లువ పథకంలో భాగంగా రూ.16.70 వ్యయంతో నిర్మించిన పాల శీతలీకరణ భవనమిది. పనులు చేసినా బిల్లులు సకాలంలో రాక గుత్తేదారు పనులు అరకొరగా చేసి వదిలేశారు. చిన్నపాటి పనులు చేస్తే భవన నిర్మాణం పూర్తవుతుంది. పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. **-పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే**

అసంపూర్తిగా ముళ్లపొదలో భవనం

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : వ్యవసాయ శాఖ, విజిలెన్స్ శాఖ అధికారులు బుధవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. లైసెన్సులు పరిశీలించారు. ఫారం-ఓ ఉన్న కంపెనీల నుంచే సరకు కొంటున్నారా?.. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నిల్వ రిజిష్టర్లు, బిల్లు పుస్తకాల నిర్వహణ చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. రాంభొట్లపాలెంలోని ఒక దుకాణంలో ఫారం- ఓ లేని కంపెనీల నుంచి వచ్చిన సుమారు రూ.1.38 లక్షల ఎరువుల అమ్మకాలను ఆపారు. తనిఖీల్లో రేపల్లె ఏడీఏ ఎ.లక్ష్మి, మైలవరం ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఎండీ పారుక్, జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం ఏవో మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరుకుపల్లిలోని గుప్తా దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

రేపల్లె అర్బన్, భట్టిప్రోలు : రేపల్లె పట్టణంలోని సాహితీ ఫర్టిలైజర్స్ దుకాణంలో రూ.18,500 విలువైన బయో ఉత్పత్తులకు సరైన ధ్రువపత్రాలు లేనట్లు గుర్తించి అమ్మకాలు ఆపేయాలని కోరారు. భట్టిప్రోలు మండల పరిధిలో ఉన్న పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ బృందం బుధవారం తనిఖీ చేసింది.

విత్తనశుద్ధి తప్పనిసరి

కర్లపాలెం : మండలంలోని పాత నందాయపాలెం, బుద్దాం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మేలు రకాలైన వరి విత్తనాలు ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుమంత్‌కుమార్ సూచించారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

కీవాల్సు నిర్మించి.. రహదారి నిర్మాణం మరచి...

నిజాంపట్నం పంచాయతీలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎస్సీకాలనీల్లో రహదారులు నిర్మించాలని అప్పట్లో కీవాల్సు నిర్మించారు. ఏళ్లు గడిచినా నిర్మాణాలు పూర్తి చేయక స్థానికులకు వెతలు తప్పలేదు. రాత్రి వేళ వాటిపై పడి పలువురు గాయపడుతున్నారు. ఈ విషయం పంచాయతీరాజ్ ఏఈ చక్రవర్తి వద్ద ప్రస్తావించగా ఉపాధి, పంచాయతీరాజ్ నిధులతో నిర్మాణాలు చేయాలని కీవాల్సు నిర్మించామన్నారు. తర్వాత నిధులు మంజూరు కాక పనులు పూర్తి చేయలేదని చెప్పారు. **-నిజాంపట్నం, న్యూస్‌టుడే**

కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం

బాపట్ల, న్యూస్‌టుడే : కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని ఉస్మానియా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఖాశీం అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో కారంచేడు దళిత అమరవీరుల వర్ధంతి సభను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అట్రాసిటీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలో బడుగులు, అల్ప సంఖ్యాక వర్గాలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. నేతలు విష్ణు, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, బుజ్జి, ప్రసాద్, పద్మ, కల్పన పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు

కొల్లూరు : ఐదేళ్ల వైకాపా పాలనతో అధోగతి పాలైన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ఆనందబాబు అన్నారు. అనంతవరంలో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తుందని భరోసా ఇచ్చారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

రేపల్లె అర్బన్, బాపట్ల, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వంతో కోర్టు కేసులు, వివాదాలు పరిష్కరించుకునే మార్గాలపై ప్రజలకు అవగాహన అవసరమని సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల అన్నారు. రేపల్లె మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 'మధ్యవర్తిత్వం-దేశం కోసం' కార్యక్రమంలో భాగంగా రేపల్లెలో వన్ కే వాక్ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని పట్టణంలో ప్రదర్శనగా నడిచారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవిసాయి శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గీతాభార్గవి, సీఐలు సురేష్‌బాబు, మల్లికార్జునరావు, ఎస్సై జ్యోతి, న్యాయవాదుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటగిరిధర్, శ్రీనివాసరావు, న్యాయవాదులు కేసన రామస్వామి, శివయ్య, శ్రీవాణి పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. బాపట్ల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ప్రదర్శనలో జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా ఆరో అదనపు జడ్జి కె.శ్యాంబాబు, జడ్జిలు వాణి, పవన్‌కుమార్, రేణుక, న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపల్లెలో వన్ కే వాక్‌లో జడ్జీలు, అధికారులు

ఫొటోగ్రాఫర్‌కు అభినందనలు

భావనారాయణ స్వామి రథోత్సవాన్ని చిత్రీకరించిన ముత్తాయపాలేనికి చెందిన ఫొటోగ్రాఫర్ పీవీఎస్ నాగరాజుకు జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా పురస్కారం లభించింది. కలెక్టర్ వెంకటమురళిని కలెక్టరేట్లో నాగరాజు బుధవారం కలిసి రథోత్సవ చిత్రపటాన్ని అందజేశారు. జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న ఫొటోగ్రాఫర్‌ను కలెక్టర్ అభినందించారు. **-బాపట్ల, న్యూస్‌టుడే**



నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం

నిజాంపట్నం, న్యూస్‌టుడే

రేపల్లె- నిజాంపట్నం రహదారి అభివృద్ధికి ప్రభుత్వం రూ.9 కోట్లు మంజూరు చేసింది. తమ వెతలు తీరనున్నాయని ప్రయాణికులు భావించారు. నెలలు గడుస్తున్నా నిర్మాణాల్లో పురోగతి లేదు. వేసవిలో గుత్తేదారు పనులు చేయలేదు. దీంతో వర్షాలు పడితే ఆయా మార్గంలో పెద్ద గుంతలు ఏర్పడి చెరువులను మరిపిస్తున్నాయి. చినుకు పడితే ఈ మార్గంలో ప్రయాణం కష్టతరంగా ఉంది. నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ మార్గంపై అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాహన చోదకులు ఆరోపిస్తున్నారు.

➡ పల్లపట్ల వరకు సిమెంటు రహదారి నిర్మించాల్సి ఉంది. అది మినహాయించి మిగిలిన పనులు చేయలేదు. పల్లపట్ల, పుర్లమెరక, నిజాంపట్నం ప్రాంతాల్లో రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటిని సరి చేయడం, గుంతలు పూడ్చడం వంటి పనులు చేయడం లేదు. వర్షాకాలం రాక ముందే పనులు పూర్తి చేయించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ విద్యాసాగర్ వద్ద ప్రస్తావించగా రేపల్లె నుంచి సజ్జావారిపాలెం వరకు పనులు చేయిస్తున్నామన్నారు. అవి పూర్తి కాగానే మిగిలినవి చేయించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు.

రేపల్లె- నిజాంపట్నం రహదారి ఇలా..

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న రమాదేవి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : అక్రమంగా సూక్ష్మ రుణసంస్థలు నడుపుతూ మహిళలను వేధించేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. రేపల్లె ఎన్టీఆర్ కాలనీలో బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు, బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకులు పొదుపు సంఘ మహిళలకు సక్రమంగా రుణాలు ఇవ్వక వారు ప్రైవేటు రుణ సంస్థల వద్ద అప్పు తీసుకుంటే.. దీన్ని ఆసరా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని చెప్పారు. సకాలంలో నగదు చెల్లించకుంటే మహిళలను వేధిస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఇలాంటి వేధింపులు, డ్వాక్రా సంఘాల్లో అవినీతికి వ్యతిరేకంగా ఈనెల 22, 23 దిల్లీ, 28న విజయవాడలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్, నాంచారమ్మ, ధనమ్మ, ఫర్జానా, వనజాక్షి, లక్ష్మణరావు, అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించరా?

రేపల్లె అర్బన్ : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి డిమాండ్ చేశారు. రేపల్లె పురపాలక సంఘ కార్యాలయం వద్ద కార్మికుల సమ్మె శిబిరాన్ని బుధవారం ఆమె సందర్శించారు. మున్సిపల్ ఇంజినీరింగ్ సంఘ నాయకులు ప్రభాకరరావు, రవిబాబు, వాసు, రాఘవేంద్రరావు, శివ, అనూష, గీత, మణిలాల్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళం నగదు అందజేస్తున్న వైద్యుడు శ్రీకాంత్

బాపట్ల, న్యూస్‌టుడే : సూర్యలంక రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి యజ్ఞ ఆసుపత్రి ఎండీ యజ్ఞ శ్రీకాంత్ రూ.50 వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తాను భాగస్వామి అయ్యే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉందని చెప్పారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

అమృతలూరు: కార్యక్రమంలో డీఎల్‌డీవో పద్మావతి, ఎంపీడీవో శేషమాంబ తదితరులు

అమృతలూరు, న్యూస్‌టుడే : మండలంలో బుధవారం నమస్తే కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి వారికి టోపీ, బూట్లు, యాపరాన్ తదితరాలతో కూడిన కిట్లను అందజేశారు. కూచిపూడి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎల్‌డీవో పద్మావతి, ఎంపీడీవో శేషమాంబ, సర్పంచి శ్యామల, పంచాయతీ కార్యదర్శి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మండలంలోని గ్రామాల్లో పక్కాగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి స్పష్టం చేశారు. ఆయా పంచాయతీల్లో పని చేసే కార్మికులకు పారిశుద్ధ్య కిట్లు బుధవారం నిజాంపట్నంలో పంపిణీ చేశారు. కార్మికులు ఎవరికి కేటాయించిన పనులు వారు చేయాలన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పేటేరు (రేపల్లె అర్బన్) : రేపల్లె మండలం పేటేరు పంచాయతీ కార్యాలయంలో నమస్తే పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో సెప్టిక్ ట్యాంకులను పాత పద్ధతుల్లో శుభ్రం చేయడం వల్ల ప్రాణహాని కలుగుతుందని, వాటిని నూతన పద్ధతుల్లో శుభ్రం చేసేలా ప్రభుత్వం శిక్షణ ఇప్పిస్తోందని, ఆసక్తి కలిగిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని వక్తలు కోరారు. ఈ సందర్భంగా ముగ్గురు స్వీపర్లు, ఆరుగురు క్లాప్‌మిత్రలకు దుస్తులు, చెప్పులు, బూట్లు, శిరస్త్రాణం, మాస్కులు అందజేశారు. ఎంపీడీవో రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

భట్టిప్రోలు : అద్దేపల్లి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్రై సైకిళ్లను బుధవారం ఎంఈవో నీలం దేవరాజ్ పంపిణీ చేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు రంగయ్య, ఐఈడీ టీచర్లు మేరీ ఇవాంజికల్, కె.రత్నబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు రేపల్లె రెండోవార్డు శివారు గూనివారిపాలెం, ఓల్డ్‌టౌన్, పెనుమూడి, అరవపల్లి రోడ్డు, అరవపల్లిలో విద్యుత్తు సరఫరా ఉండదని డీఈ శ్యాం సుధాకరబాబు తెలిపారు.

సుపరిపాలనలో తొలి అడుగు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : రేపల్లె 26వ వార్డులో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులు వివరించి కరపత్రాలు అందజేశారు. నేతలు పట్టాభి రామారావు, సుభానీ, మొబీన్, శ్రీను, జమీర్, నాగూర్ యశ్వంత్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో అనర్థాలే

యువతతో మాట్లాడుతున్న ఎస్సై శివయ్య

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : ఎంతో భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని ఎస్సై శివయ్య అన్నారు. స్థానిక బస్టాండు కూడలిలో బుధవారం మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ గంజాయి తెచ్చి.. ఈ ప్రాంతంలో విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణతో నాయకత్వ లక్షణాలు

బాపట్ల, న్యూస్‌టుడే : ఎన్‌సీసీ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఎన్‌సీసీ అధికారి కల్నల్ ఉదయ్‌కుమార్ అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు 'బీ', 'సీ' ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ శిక్షణ ద్వారా శారీరక దారుఢ్యం పెరగటంతో పాటు మనో వికాసం కలుగుతుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ రాఘవయ్య, ఎన్‌సీసీ అధికారులు ఆంజనేయప్రసాద్, నవ్య, గిర్ధారి సింగ్, రాకేష్‌కుమార్ పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోండి

అమృతలూరు : ఖరీఫ్‌లో సాగు చేస్తున్న పంటను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని ఏఈవో మణికంఠ కోరారు. కూచిపూడిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కౌలురైతు గుర్తింపు కార్డులు, పంటల బీమా పథకంపై వివరించారు.

కొలతలు వేస్తారు.. కాలువ నిర్మించరు

నగరం, న్యూస్‌టుడే : నగరం రిలయన్స్ రహదారిలో మురుగు పోయే మార్గం లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ వాసులు ఫిర్యాదు చేసిన సందర్భాల్లో అధికారులు టేపుతో కొలతలు తీస్తారు. పార మట్టి తీసింది లేదు. రహదారి పొడవునా మురుగు కాలువ లేక ఇళ్లల్లోని వృథా నీరు రోడ్డుపైనే నెలలు తరబడి ఉంటున్నాయి. దీనికి తోడు స్థానికులు రహదారిలో మెట్లు, ప్రహరీలు నిర్మించి రోడ్డు ఆక్రమించారు. అత్యవసర సమయంలో ఆటోలు, కార్లు రావాలంటే వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మూడుసార్లు కొలతలు వేశారు. కాల్వలు నిర్మిస్తున్నామన్నారు.. ఇంత వరకు అతీగతి లేదు. మండల స్థాయి నేతలు, అధికారులు ఆక్రమణలు తొలగించి మురుగు కాలువ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వేతనాలు పెంచే వరకు సమ్మె

బాపట్ల, న్యూస్‌టుడే : పురపాలక ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంచే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ నేత శరత్ అన్నారు. పురపాలక కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరింది. కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. నెలకు రూ.24,500 వేతనం చెల్లించాలని నినాదాలు చేశారు. తల్లికి వందనం పథకాన్ని కార్మికులకు వర్తింపజేయాలని కోరారు.

రైతులకు మేలు చేసేలా పరిశోధనలు

బాపట్ల, న్యూస్‌టుడే : వ్యవసాయ రంగంలో సమస్యలు పరిష్కరించి రైతులకు మేలు చేసేలా ఏజీబీఎస్సీ, ఎమ్మెస్సీ విద్యార్థులు పరిశోధనలు చేయాలని నకాసా క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ, సీఈవో జాగర్లమూడి చంద్రశేఖర్ అన్నారు. వ్యవసాయ కళాశాల 80 వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసిన తర్వాత సొంతంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలన్నారు. ఉత్తమ పరిశోధన పత్రం సమర్పించిన సహాయ ఆచార్యురాలు తుషారకు పసిడి పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పూర్వ ఏడీలను సత్కరించారు. ఏడీ ప్రసూనరాణి, ఆచార్యులు పాల్గొన్నారు.

సహాయ ఆచార్యురాలు తుషారకు పసిడి పతకం, ప్రశంసా పత్రం అందజేస్తున్న సీఈవో జాగర్లమూడి చంద్రశేఖర్

వేలము ప్రకటన

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.4/2022 in ఒ.యస్.నెం.24/2016
బిట్వీన్: 1. షేక్ మహబూబ్ సుభాని (డైడ్), 2. షేక్ ఖతిజాబి, 3. అమ్మాజి షేక్ (2&3 యాడ్ యాజ్ ఎల్.ఆర్స్, ఆఫ్ ఫస్ట్ డి.హెచ్.ఆర్. యాజ్‌పర్ ఆర్డర్స్ ఇన్ ఇ.ఎ.నెం.18/2025, ది.06.03.2025) ... డి.హెచ్.ఆర్స్,
ఎదిరి
షేక్ తాజ్‌మున్నిసాబి వరఫ్ తాజ్‌మున్‌బి ... జె.డి.ఆర్.
పై నెంబరు అమలులో డి.హెచ్.ఆర్. డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు యీదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలపు ఇస్తిహారు షరతులకు లోబడి ది.04-08-2025వ తేదీ ఉదయం గం.10.30 ని.లు లగాయతు పై కోర్టు నందు బహిరంగ వేలం జరుపబడును. కావున సదరు వేలం పాటలో పాల్గొనదలచినవారు పైకోర్టులో పైన తెలిపిన సమయమునందు హాజరు కాగలరు.
షెడ్యూలు: గుంటూరు డి॥ తెనాలి రి॥డి॥ మంతెనవారిపాలెం సబ్ డి॥ యిలాకా నిజాంపట్నం గ్రామ పంచాయతీ ఏరియా, దర్వేష్‌పాలెం గ్రామం, డోరు నెం.20-93రుకు సమీపమున గల నిజాంపట్నం గ్రామ సర్వేనెం.271/1రు య.21-36 ట్లులో య.0-05 ట్లు నివేశన స్థలము, అందలి "సిమెంటు రేకుకప్పు గల యిల్లు" (ఎమెండెడ్ యాజ్ పర్ ఆర్డర్స్ ఇన్ ఇ.ఎ.నెం.40/2025, తేది: 06-05-2025)కు హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు హద్దు, దక్షిణం: షేక్ అక్బరల్లీ గారి స్థలం హద్దు, పడమర: షేక్ ఇస్మాయిల్ గారి స్థలం హద్దు, ఉత్తరం: షేక్ బాజీ గారి స్థలం హద్దు. ఈ హద్దుల మధ్య య.0-05 ట్లుకు సరియగు 242 చ.గ.లు నివేశన స్థలము, అందలి సిమెంటు రేకుకప్పు గల యిల్లు మాత్రం.
డి.హెచ్.ఆర్.విలువ: రు.3,50,000-00
అమీనా టెస్ట్ విలువ: రు.4,00,000-00
సబ్ రిజిష్ట్రారు వారి విలువ: రు.7,16,000-00
ఇ.సి.దాఖలా అన్యాక్రాంతములు లేవు.
వేలం తేది: 04-08-2025, ఫర్దర్ హియరింగ్: 11-08-2025
(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
డి.ఎస్.హరికుమార్, డి.హెచ్.ఆర్స్ తరుపు న్యాయవాది, రేపల్లె. సెల్: 9866110854.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

పశువైద్యశాల పరిశీలన

కారంచేడు, న్యూస్‌టుడే : కారంచేడులో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలపై బుధవారం 'ఈనాడు'లో 'దయనీయం.. పశువైద్యశాల భవనం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా పశువైద్యశాఖ అధికారులు స్పందించారు. గ్రామంలోని పశు వైద్యశాలను జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి బి.వేణుగోపాల్ పరిశీలించారు. పశువైద్యశాల నిర్మాణానికి దాతల సహకారంపై ఆరా తీశారు. వైద్యశాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనల వివరాలను పశువైద్యాధికారి డి.ఎ. భాగ్యరాజును అడిగి తెలుసుకున్నారు.

ప్రమాద సూచికల ఏర్పాటు

అద్దంకి, న్యూస్‌టుడే : నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారి వెంబడి వాహనాల నిరోధకం, ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. ఇటీవల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అద్దంకి సీఐ సుబ్బరాజు సూచనలు చేశారు. ఆ మేరకు గుత్తేదారు సంస్థ ప్రతినిధులు హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

పోలేరమ్మ తిరునాళ్ల

చినగంజాం, న్యూస్‌టుడే: స్థానిక చుండి బజార్ పెద్దల ఆధ్వర్యంలో పోలేరమ్మ తిరునాళ్ల బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభను ట్రాక్టరుపై ఏర్పాటు చేసి గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. గుడి వద్దకు అమ్మకు వెళ్లి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొమ్మాలపాడు వాణిజ్య కూడలిలో పెద్ద సంఖ్యలో ఉన్న దుకాణాల నుంచి వ్యర్థాలు నిత్యం టన్నుల కొద్దీ పోగుపడుతున్నాయి. వీటిని రహదారి అంచుల్లో వేయడం, వాటిని తొలగించేందుకు పంచాయతీకి భారీ మొత్తంలో ఖర్చవుతోంది. దీనికి శాశ్వత పరిష్కారంగా నిత్యం వ్యలను సేకరించే ఎలక్ట్రిక్ వాహనాన్ని ఏర్పాటు చేయాలి. **-స్థానికులు, కొమ్మాలపాడు**

✔ పోగుపడుతున్న వ్యర్థాలను సేకరించేందుకు ఎలక్ట్రిక్ వాహనాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతాం. **- శివరామ ప్రసాద్, ఈవోఆర్డీ, సంతమాగులూరు** –న్యూస్‌టుడే, కొమ్మాలపాడు

గడ్డి, పూడిక తొలగింపు

స్పందనకు వందనం

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు పరిధిలోని ఇందిరా కాలనీలో గడ్డితో నిండిపోయిన దుస్థితిని 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి స్థానికులు తీసుకురాగా, పంచాయతీ అధికారులు స్పందించారు. వెంటనే గడ్డి, పూడికను తొలగించి స్థానికులకు మెరుగైన పారిశుద్ధ్యం కల్పించారు. ✦ మార్టూరులోని బలరాం కాలనీ రోడ్డులో నూతన సచివాలయ భవనాల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారంపై ప్రచురితమవగా పంచాయతీ అధికారులు వెంటనే చెత్తకుప్పలు తొలగించారు.

? తిమ్మరాజుపాలెంలో సైడు కాలువల్లో పారుదల లేక మురుగు పేరుకుపోయింది. **-ప్రసాద్, స్థానికుడు** ✔ రెండ్రోజుల్లో కాలువలను శుభ్రపరుస్తాం. **-కె.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో, పర్చూరు** – న్యూస్‌టుడే, పర్చూరు

? కారంచేడులో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గంలోని నీటి కుంటలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. **-సురేష్, స్థానికుడు, కారంచేడు** ✔ కాలువలో పేరుకున్న చెత్త తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. **-వి.రామ్మోహన్, డిప్యూటీ ఎంపీడీవో, కారంచేడు** –న్యూస్‌టుడే, కారంచేడు

? మండలంలోని జొన్నతాళి ఎస్సీ కాలనీలో మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా మారింది. **-సుబ్బారావు, జొన్నతాళి** ✔ మెరుగైన పారిశుద్ధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, ఎంపీడీవో, మార్టూరు** ? మార్టూరు అంబేడ్కర్ నగర్‌లో డ్రెయినేజీలు దుస్థితికి చేరాయి. **-రమేశ్, మార్టూరు** ✔ వెంటనే మురుగునీటి పారుదలకు చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, ఈవో, మార్టూరు పంచాయతీ** ? మండలంలోని యనమదలలో ఆర్.అండ్.బి రోడ్డు వెంట కాలువలు పూడిపోయి మురుగునీటి పారుదలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. **- పరమేశ్వరరావు, యనమదల** ✔ మురుగునీరుపారుదలకు చర్యలు చేపడతాం. **-అజీత్ జావెద్, ఎంపీడీవో, యద్దనపూడి** –న్యూస్‌టుడే, మార్టూరు

? రాజుబంగారుపాలెం పరిధిలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-కె.శ్రీనివాసరావు, స్థానికుడు** ✔ఆ ప్రాంతాన్ని పరిశీలించి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. **- జి.ఉషారాణేశ్వరి, గ్రామ కార్యదర్శి** –న్యూస్‌టుడే, చినగంజాం

అంతరాయం కలిగిందా.. శస్త్రచికిత్సకూ అవస్థలే

కరెంటు కోతలతో ఆసుపత్రిలో తీవ్ర అసౌకర్యం

అద్దంకి, న్యూస్‌టుడే

గాలికోసం పసి బిడ్డలను వరండాలోకి తీసుకొచ్చారిలా..

విద్యుత్తు అంతరాయాలు ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులు, బాలింతలు, పసిబిడ్డలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి రోజూ 150-200 మంది రోగులు వస్తుంటారు. నెలకు కనిష్ఠంగా 30 కు.ని. శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. రాష్ట్రీయ, జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న ఆసుపత్రి కావడంతో ప్రమాదంలో గాయపడిన వారు, ఘర్షణలో గాయపడిన కేసులు, కుక్క, పాము కాటుకు గురైన కేసులు అధికం. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అద్దంకి సామాజిక ఆరోగ్యకేంద్రానికి నిరంతర విద్యుత్తు సరఫరాకు అవకాశం లేకుండా పోయింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగిందంటే చాలు.. అన్ని వ్యవస్థలూ స్తంభించాల్సిందే.

సంస్కరణల పేరుతో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత విద్యుత్తు శాఖలో సంస్కరణలు చేస్తున్నారు. సుమారు 50 ఏళ్ల నాటి పాత స్తంభాలు, తీగలు, ఇతర పరికరాలు తొలగిస్తున్నారు. వాటి స్థానంలో నూతన వస్తువులు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో నామ్ రహదారి వెంట 58 టవర్లు నిర్మించారు. ఈ కారణంగా పదిహేను రోజుల నుంచి పట్టణంలో విద్యుత్తు సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వాసుపత్రిలో చేరిన బాలింతలు, పసిపిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీనికితోడు ఎండ తీవ్రత అధికంగా ఉండటం, వేడిగాలులు వీస్తుండటంతో అటు ఆసుపత్రిలో ఉండలేక ఇటు బయట తిరగలేక బిడ్డతల్లులు, వారి వెంబడి వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు.

జనరేటరు సదుపాయం లేదు

అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రానికి జనరేటరు సదుపాయం లేదు. ఆసుపత్రి అభివృద్ధి నిధులతో వాటిని సమకూర్చుకునే అవకాశం లేదు. ఒక్కోసారి శస్త్రచికిత్స జరిగే మధ్యలోనే సరఫరా నిలిచిపోతోంది. ఇన్వర్టర్ సదుపాయంతో శస్త్రచికిత్స పూర్తి చేస్తున్నారు కానీ ఏసీ సదుపాయం ఉండటం లేదు. అన్ని విభాగాల వైద్యులు అందుబాటులో ఉండటంతో రోగులు కూడా అధికంగానే వస్తుంటారు.

- వాహిలా చౌదరి, ఆసుపత్రి సూపరింటెండెంట్, అద్దంకి సీహెచ్‌సీ

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

మార్టూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం రాత్రి ఇసుకదర్శి క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పథకాల అమలు తీరుపై సమీక్షించారు. పేదలకు నివాస స్థలాలు, ఇంటి నిర్మాణం, తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. చినగంజాం మండలం గొల్లపాలేన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని, సీఎం చంద్రబాబు పర్యటనతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఏలూరి కోరారు. సమావేశంలో యువ పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు, రెవెన్యూ, అభివృద్ధి, తాగునీటి సరఫరా, వైద్యం, గృహనిర్మాణ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి, పారిశ్రామికవేత్త నారాయణరావు, అధికారులు

కిట్ల అందజేత

పర్చూరు, న్యూస్‌టుడే : మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం కిట్లు అందజేశారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక దుస్తులు, మాస్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యాన్ని సంరక్షించటంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్, డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యనారాయణ తెలిపారు.

ఇంటింటికీ సంక్షేమమే లక్ష్యం

వేటపాలెం, న్యూస్‌టుడే : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామానికి వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథితో పాటు ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజశేఖరబాబు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. వారు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సమస్యలు తెలుసుకున్నారు. కరపత్రాలు అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

సమస్య తెలుసుకుంటున్న మంత్రి పార్థసారథి

ఇంజినీరింగ్ సిబ్బంది వంటా వార్పు

అద్దంకి, న్యూస్‌టుడే : పురపాలక ఇంజినీరింగ్ సిబ్బంది చేపట్టిన సమ్మె బుధవారానికి నాలుగో రోజుకు చేరింది. నిరసన ప్రదర్శన చేపట్టిన శిబిరం వద్ద బుధవారం వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. పురపాలక పారిశుద్ధ్య కార్మికులు సంఘీభావం ప్రకటించారు. సీఐటీయూ నేత తంగిరాల వెంకటేశ్వర్లు, పెనుబాక ఆదాం, ఉసురుపాటి శామ్యూల్, జాషువా, గాలిభీష్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ నేతలు

సూచనలు చేస్తున్న ఏడీఏ ప్రవీణ

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

పర్చూరు, యద్దనపూడి: నల్లబర్లీ పొగాకు సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఏడీఏ ప్రవీణ చెప్పారు. బుధవారం మండల పరిధిలోని నూతలపాడు గ్రామంలో ఏవో భాస్కరరావు, యద్దనపూడి మండలం అనంతవరప్పాడు, మున్నంగివారిపాలెం గ్రామాల్లో ఏవో కుమారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది నల్లబర్లీ పొగాకు మార్కెట్ లేనందున రైతులు పొలాలను ఖాళీగా ఉంచకుండా పచ్చిరొట్ట, పెసర, మినుము సాగు చేయాలని సూచించారు.

బల్లికురవ: వేప నూనె పిచికారీతో మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గొర్రెపాడు, కూకట్లపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు.

అభివృద్ధి చూడండి.. ఆశీర్వదించండి

అద్దంకి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి చూడండి... ఆశీర్వదించండి అంటూ నాలుగో వార్డు తెదేపా కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ అన్నారు. బుధవారం కాలువ కట్ట, అయ్యవారి నగర్ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు.

చినగంజాం: తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సుపరిపాలన నేపథ్యంలో మసీదుపేటలో ఇంటింటికి వెళ్లి బుధవారం ప్రచారం నిర్వహించారు. మండల తెదేపా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం ఆజాద్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు.

కరపత్రం అందజేస్తున్న తెదేపా నేతలు

బీఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఎన్నికల నిర్వహణ, ఓటర్ల నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బీఎల్‌వోలకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ పొందిన ఎపీఎస్ శ్రీమన్నారాయణ యాప్ నమోదు, ఎలక్ట్రోల్ జాబితా శుద్ధీకరణ, ఇంటింటి సర్వే, మాట్లాడే విధానం, వేషధారణ, మాట్లాడే తీరుపై స్కిట్ రూపంలో ప్రదర్శించారు. అనంతరం బీఎల్‌వోలకు పరీక్ష నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

బాలుడికి సాయం

ఇంకొల్లు: ఇంకొల్లు కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న బత్తుల తరుణ్ అధిక కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు శ్రీను అఖిల వ్యవసాయ కూలీలు కావటంతో బాలుడికి సరైన వైద్యం చేయించలేకపోతున్నారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సీడీపీవో సులోచనారాణి తమ సిబ్బంది, పర్యవేక్షకులు, కార్యకర్తలు అందజేసిన రూ.25వేలను బుధవారం బాలుని తల్లిదండ్రులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు.

బల్లికురవ చెరువు వద్ద రోడ్డు పక్కన వ్యర్థాలు

చెత్త తొలగించారు.. అక్కడే వేస్తున్నారు!

రహదారి వెంబడి వ్యర్థాలు వేస్తూ డంపింగ్ యార్డులా మారుస్తున్నారు. చెరువులు, రహదారుల వెంబడి ఇలాంటి సంఘటనలు నిత్యకృత్యమవుతున్నాయి. స్థానిక చెన్నుపల్లి- బల్లికురవ మార్గంలోని చెరువు వద్ద రోడ్డు పక్కన గతంలో వేసిన వ్యర్థాలను ఇటీవల తొలగించారు. మళ్లీ యథేచ్ఛగా అక్కడే వేస్తున్నారు. గ్రామ ఎవరో ఇలాంటి ప్రయాణిస్తున్నారు. దుర్గంధంతో ముక్కుపుటాలు అదురుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బల్లికురవ

మురుగు కాలువపై విరిగిన రెయిలింగ్

ఆదమరిస్తే కాలువలోకే...!

ఏ మాత్రం ఆదమరిచినా కాలువలోకే అన్నట్లుగా ఈ వంతెన పరిస్థితి మారింది. కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి వెళ్లే మార్గంలో మురుగు కాలువపై వంతెన రెయిలింగ్ విరిగి ప్రమాదాలకు దారులు తీసినట్లుగా ఉంది. పర్చూరు వాగు వైపు నుంచి వచ్చే మురుగునీరు కొమ్మమూరు కాలువలో కలిసే చోట కొన్నేళ్ల క్రితం ఈ వంతెన నిర్మించారు. దీనికి గల రెయిలింగ్స్ కాలక్రమేణా దెబ్బతిన్నాయి. పలు గ్రామాల ప్రజలు ఈ మార్గంలో స్వర్ణ మీదుగా కారంచేడుతో పాటు చీరాల వెళ్తుంటారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, స్వర్ణ (కారంచేడు)

ప్రైవేటు వాహనాల నిలుపుదల కేంద్రంగా బస్టాండ్

ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ప్రైవేటు వాహనాలు అధికంగా నిలుపుతున్నారు. ఉదయాన్నే ఒంగోలు, నరసరావుపేట, పొదిలి, దర్శి తదితర పట్టణాలకు వెళ్లాలనుకునే వారు తమ వాహనాలను బస్‌స్టేషన్ పరిసరాల్లో ఉంచి, సాయంత్రం వచ్చి తీసుకెళుతున్నారు. నిత్యం పది వేల మంది ప్రయాణికులు బస్టాండ్‌కు వస్తుంటారు. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహన చోదకులు, వాటి యజమానులు యథేచ్ఛగా వాటిని ఇక్కడే వదిలి వెళుతున్నారు. ఈ విషయమై డిపో మేనేజరు బి.రామ్మోహనరావును వివరణ కోరగా తక్షణం సెక్యూరిటీ గార్డు ద్వారా అనధికార వాహనాల యజమానులకు అపరాధ రుసుం విధింపజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, అద్దంకి

ప్రణాళిక వేసుకుని.. భవితకు బాట చేసుకుని

ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటిన ఇంజినీరింగ్ విద్యార్థులు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే

ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు రెండో సంవత్సరం నుంచే ప్రాంగణ ఎంపికల కోసం ముందస్తు ప్రణాళికలతో కసరత్తు ప్రారంభించాలి. దీనికి ప్రోగ్రామింగ్, కోడింగ్ స్కిల్స్‌పై లాజికల్ థింకింగ్ పెంపొందించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కళాశాలలో నిర్వహించే సీఆర్‌టీ శిక్షణ సద్వినియోగం చేసుకుని మూడో సంవత్సరంలోనే ఏదో ఒక కంపెనీలో ఇంటర్న్‌షిప్ చేయాలి. ఇదే సమయంలో సాఫ్ట్, టెక్నికల్ స్కిల్స్‌పై పట్టు సాధించడంతో పాటు కంపెనీల్లో ఉద్యోగాల కోసం బయోడేటా ఎలా తయారు చేసుకోవాలో నేర్చుకోవడంతో పాటు తన గురించి చెప్పుకోవాలి. వీటిపై అవగాహన పెంచుకున్న సెయింట్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఒక్కొక్క విద్యార్థి మూడు కంపెనీలకు పైగా వీరు తమ అభిప్రాయాలను వివరించారు. వారి మాటల్లోనే..

సీఆర్‌టీ శిక్షణ ఉపయోగపడింది

కళాశాలలో రెండో సంవత్సరం నుంచి నిర్వహించే సీఆర్‌టీ శిక్షణ ఉద్యోగాల ఎంపికకు ఎంతగానో ఉపయోగపడింది. కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ పూర్తి చేశా. టెక్ మహీంద్ర, కాగ్నిజెంట్, సదర్‌ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ లాంటి మూడు కంపెనీలకు ఎంపికయ్యా. **- ఎస్.స్రవంతి**

కోడింగ్‌పై పట్టు

డేటా సైన్సు ఇంజినీరింగ్ పూర్తి చేశా. ఆధునిక టెక్నాలజీతో పాటు కోడింగ్‌పై పట్టు సాధించా. ఈ సమయంలో ఏదైనా ప్రశ్నలు తలెత్తితే వెంటనే అధ్యాపకుల దృష్టికి తీసుకెళ్లి దాన్ని నివృత్తి చేసుకునే దాన్ని. రోజుకి 8 గంటల పాటు ఉద్యోగ సాధన కోసం కృషి చేయడంతో టెక్ మహీంద్ర, కాగ్నిజెంట్, కోడ్ తంత్ర కంపెనీలకు అర్హత సాధించా. **- పి.రషీయా**

సంతోషంగా ఉంది

టెక్ మహీంద్ర, కాగ్నిజెంట్, కోడ్ తంత్ర కంపెనీల్లో ఉద్యోగాల కోసం అర్హత సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో ఇంజినీరింగ్ చేశాను. సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన లాగ్వేజ్, కోడింగ్‌లో మెలకువలు నేర్చుకున్నా. ఇదే నాకు ఉద్యోగాల ఎంపికకు తోడ్పడింది. **- టి.డి.లక్ష్మీప్రియ**

అక్కడ నిరంతరాయంగా... ఇక్కడ నిర్వేదంగా..

ఇంజినీరింగ్ సిబ్బంది సమ్మెతో వీధి దీపాలు, మంచినీటి సమస్య

అద్దంకి, న్యూస్‌టుడే : పురపాలక సంఘాల్లో సాంకేతిక సిబ్బంది సమ్మెబాట పట్టారు. ఈ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీరు అవసరమైన మేర కంటే అదనంగా అందుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో కొద్దిమేర మాత్రమే అందుతున్నాయి. కాకానిపాలెం, నర్రావారిపాలెంలో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. వీధిదీపాల పరిస్థితి విచిత్రంగా ఉంది. ప్రభుత్వాసుపత్రి ప్రాంతం, చిన్న గానుగపాలెం ప్రాంతాల్లో నిరంతరాయంగా వీధి దీపాలు వెలుగుతున్నాయి. మీరా కిల్లీ బంకు, కొత్తపేట ప్రాంతాల్లో వీధిదీపాలు వెలిగించే వారు లేకుండా పోయారు. పురపాలక కార్యాలయం ఎదుట వెలుగే హైమాస్ట్ దీపాన్ని పాదచారులు నియంత్రిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం పేరుతో అద్దంకి పురపాలక సంఘం పరిధిలో 30 మంది సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు. వీరికి సంఘీభావంగా వివిధ ట్రేడ్ యూనియన్‌ల నేతలు పాల్గొంటున్నారు. ఈ విషయమై పురపాలక కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ 17 మందిని నూతన సిబ్బందితో మంచి నీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ చేయిస్తున్నామన్నారు. నూరుశాతం సేవలు ఒకటి, రెండురోజుల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

కొత్తపేట సమీపంలో వెలగని వీధి దీపాలు

ప్రభుత్వాసుపత్రి రహదారిలో నిరంతరాయంగా వెలుగుతూ..

వాహనాల తనిఖీ

కారంచేడు, న్యూస్‌టుడే : కారంచేడులో బుధవారం ఎస్సై ఖాదర్ బాషా వాహనాల తనిఖీ చేశారు. వాడరేవు- పిడుగురాళ్ల జాతీయ రహదారిపై కాలువ సెంటర్ వద్ద తనిఖీలు చేసి వాహనదారులకు పలు సూచనలు చేశారు.

వృద్ధుడి ఆత్మహత్య

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చీరాల పట్టణం పేరాలలో బుధవారం చోటుచేసుకుంది. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు.. పేరాలకు చెందిన గోలి పుండరీకాంక్షయ్య (73) కొంత కాలంగా సోరియాసిస్‌తో బాధపడుతున్నాడు. తెల్లవారుజామున ఇంట్లో పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల సమాచారం మేరకు.. సీఐ రాంబాబు సంఘటన స్థలాన్ని చేరుకుని సేకరించారు. మృతదేహాన్ని పరీక్ష నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

కోతకు గురైంది.. ప్రమాదంగా మారింది

కడవకుదురు నుంచి ఇంకొల్లు వరకు ఆర్ అండ్‌బీ తారు రోడ్డులో గొనసపూడి గ్రామ పరిధిలో కొమ్మమూరు వంతెన పడమర వైపున కోతకు గురైంది. దీంతో చోదకులు గమనించకపోతే భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. రాత్రుళ్లు మరింత తీవ్రంగా ఉంటోందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, చినగంజాం

వ్యవసాయ ఉత్పత్తుల తరలింపునకు అనుగుణంగా వంతెన నిర్మించండి

కొటికలపూడి (అద్దంకి), న్యూస్‌టుడే : పంట పొలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా తరలించేందుకు వీలుగా వంతెన నిర్మించాలంటూ కొటికలపూడి గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పనులు నిలిపివేయించారు. బెంగళూరు- కడప- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొటికలపూడి గ్రామ ఎస్సీ కాలనీ వద్ద రెవెన్యూ దస్త్రాల్లో 22 అడుగుల వెడల్పుగా రహదారి ఉంది. ఈ రహదారి గుండా రైతులు వ్యవసాయ ఉత్పత్తులు తరలించుకుంటున్నారు. అయితే బీకేవీ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి ఏర్పడటంతో అక్కడ వంతెన నిర్మిస్తున్నారు. ఈ వంతెన కేవలం 13 అడుగుల వెడల్పుతో చేపట్టడంతో రైతులు ఆగ్రహించి 22 అడుగుల వెడల్పుతో వంతెన నిర్మిస్తే తప్ప అనుమతించేది లేదని సర్పంచి పూనాటి విక్రం ఆధ్వర్యంలో పనులు కూడా జరగకుండా అడ్డుకున్నారు. ఈ విషయమై సంబంధిత గుత్తేదారుతో రైతులు మాట్లాడగా తమకున్న నిబంధనల ప్రకారమే వంతెన నిర్మిస్తున్నామని బదులిచ్చారు. దీంతో పూర్తిస్థాయిలో వంతెన నిర్మిస్తే తప్ప నిర్మాణ పనులు కొనసాగించమని గ్రామస్థులు భీష్మించారు.

గుత్తేదారుతో మాట్లాడుతున్న కొటికలపూడి గ్రామస్థులు

భాజపాలోకి వైకాపా యువజన కార్యదర్శి

అద్దంకి: అద్దంకి వైకాపా యువజన కార్యదర్శి జువ్వి రాము భాజపాలో చేరారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ సమక్షంలో పార్టీలో చేరారు. శింగరకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా పని చేసిన రాము రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డికి అనుచరుడిగా ఉన్నాడు. భాజపా అధ్యక్షుడు కొండముది బంగారుబాబు, జాగర్లమూడి యల్లమందరావు, పరుచూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నియామక పత్రం అందజేత

పర్చూరు: ఇటీవల మృతి చెందిన వీరన్నపాలెం గ్రామ వీఆర్ఏ జంగా ప్రభాకర్ కుమారుడు అజయ్‌బాబుకు కారుణ్య నియామక పత్రాలను బుధవారం తహసీల్దారు పి.బ్రహ్మయ్య అందజేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. గ్రామస్థులకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మార్టూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో వస్రాం నాయక్ చెప్పారు. బుధవారం మండల పరిధి వలపర్లలో జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిషన్ ద్వారా అందించిన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, బ్యాగులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

చెరువులో ఇలా..

రహదారి వద్ద..

గ్రానైట్ వ్యర్థాలతో అనర్థాలు

గ్రానైట్ వ్యర్థాలకు చెరువులు, రహదారులు డంపింగ్ యార్డుల్లా మారుతున్నాయి. బల్లికురవలోని చెరువు, సమీప రహదారులు వద్ద డంప్ చేస్తున్నారు. వీటి కారణంగా రాబోయే కాలంలో చెరువులు ఆక్రమణలు జరిగితే పంట పొలాలకు, ఎత్తిపోతల పథకాలకు నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. రహదార్ల అంచున గ్రానైట్ వ్యర్థాలు పడేయడం వల్ల రహదారి మార్జిన్లు తగ్గిపోయి అనేక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బల్లికురవ

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general public.

My client intends to grant the loan to the applicant Pasupuleti Daniel, S/o. Maraiah, R/o. D.No. 12, Ramakrishnapuram, Chirala Mandal, Bapatla District, A.P. offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinisation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 7 days from the date of this notice otherwise later objections will not bind my client in this regard.

SCHEDULE: Old Prakasam District - Present Bapatla District - Chirala Sub District - Chirala Mandal - Devangapuri Grama Panchayat - Present Ramakrishnapuram Grama Panchayat - Chirala Grama Talk Sy. No. 332/4 - Block No. 22 - nearest door no. 22-236 - Kundeeru Nadda Area - Plot no 10, 11 - an extent of 252 sq. Yards = 211.68 sq. Mts. vacant house site with bounded by:- East: Property of Kattula ... Plot No. 12, South: Property of Asadi Kodi Reddy and etc., Plot No. 18, 19, West: Property of Gunji Mangamma Plot No. 9, North: 9ft width Joint passage.

Within the above boundaries an extent of 252 sq. Yards = 211.68 sq. Mts. site with all easementary rights.

Place: Chirala
Date: 7.07.2025

Sd/- G.Srinivasulu, Advocate, Chirala.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general public.

My client intends to grant the loan to the applicant Shaik Jaleel S/o. Ali Saheb, R/o. D.No. 5-65, Inkollu, Bapatla District, A.P. offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinisation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 7 days from the date of notice otherwise later objections will not bind my client in this regard.

SCHEDULE: Old Prakasam District - Present Bapatla District - Inkollu Sub District - Inkollu Mandal - Inkollu Grama Panchayat - Inkollu Sy. No. 550/3 - Present Inkollu Ward No. 4 - nearest door no. 108/1 - an extent of 241.66 sq. Yards = 202.09 sq. Mts - ACC roofed shed bounded by:- East: Property of Shaik Dilsha - Site, South: Property of Kari Subba Rao site some extent and Medisi Satyanarayana site some extent - 36ft. 03 inches, West: Property of Mopidevi Seshagiri Rao - 6ft, North: 6 yards width Panchayat bazaar 36ft. 3 inches.

Within the above said boundaries an extent of 241.66 sq. Yards = 202.09 sq. Mts. site with ACC roof shed with all easementary rights.

Place: Chirala
Date: 11.07.2025

Sd/- G.Srinivasulu, Advocate, Chirala.

శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

పుష్పపల్లకిపై కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

పట్టువస్త్రాలు తెస్తున్న పెద్దజీయర్, చిన్నజీయర్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో బుధవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందున్న ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో మలయప్పస్వామివారు వేంచేపు చేశారు. సాయంత్రం పుష్పపల్లకిపై స్వామి, అమ్మవార్లు నాలుగుమాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు.

సప్తవర్ణ శోభ..

శ్రీవారి ఆలయంపై బుధవారం సాయంత్రం ఇంద్రధనస్సు మెరిసింది. సాయంత్రం ఆకస్మాత్తుగా చిరుజల్లులు పడటం శ్రీవారి ఆలయం సప్తవర్ణాలు విద్యుత్‌కాంతులతో భక్తులు ఆనందపరవశులై తిలకించారు. ప్రకృతి రమణీయ దృశ్యాన్ని కొందరు చరవాణిలో బంధించి సంతోషించారు. - న్యూస్‌టుడే, తిరుమల

జిల్లాలో లబ్ధి ఇలా.. చేనేతలు: 191 మంది మరమగ్గాలు: 948

చేనేత, మరమగ్గ కార్మికులకు ఉచిత విద్యుత్తు

- వచ్చే నెల 7 నుంచి అమలుకు శ్రీకారం

పుత్తూరు మండలం గొల్లపల్లిలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికుడు

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేనేత, మరమగ్గ కార్మికులను ఆదుకునే దిశగా అడుగులు వేసింది.. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించనున్నట్లు మార్చి 16న ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు అప్పటి నుంచి ఆ శాఖ అధికారులు లబ్ధి పొందే కుటుంబాలను సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఈ నేపథ్యంలో చేనేత, మరమగ్గ కార్మికులకు ఆగస్టు ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్తు అమలు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించడంతో ఆ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

అర్హులెవరంటే..

చిత్తూరు జిల్లాలో పెనుమూరు, నగరి మండలంలోని మాంగాడు, పలమనేరు; తిరుపతి జిల్లాలో పుత్తూరు మండలం గొల్లపల్లి, నారాయణవనం, పాలమంగళం ఉత్తరం, దక్షిణం, వరదయ్యపాళెం, సత్యవేడు, వెంకటగిరి, పాపానాయుడుపేట, శ్రీకాళహస్తి, బీఎన్ కండ్రిగ తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులు ఉన్నారు. నగరి, పుత్తూరు, పాపానాయుడుపేట తదితర ప్రాంతాల్లో మరమగ్గాలున్నాయి. ఈ మేరకు ఆ శాఖ అధికారులు ఆయా కుటుంబాల విద్యుత్తు బిల్లులు పరిశీలించి అర్హుల జాబితా గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉచిత విద్యుత్తుకు 1,663 చేనేత కుటుంబాలు అర్హత సాధించాయి. 1,832 మంది మరమగ్గ కార్మికులకు ఈ రాయితీ వర్తించనుంది.

వైకాపా హయాంలో పట్టించుకోక..

గత వైకాపా ప్రభుత్వం చేనేతలకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదు. ఏడాదికి రూ. 24 వేలు కొందరికే ఇచ్చి చేతులు దులుపుకొంది. తమకు రూ.24 వేలు వర్తింపజేయాలని పలు మార్లు అర్జీలు విన్నవించినా బుట్టదాఖలు చేసింది. ఈ నేపథ్యంలో చేనేతల కుటుంబ పోషణ కష్టసాధ్యమైంది.

● **మార్గదర్శకాల ప్రకారం సర్వే..** ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వే చేసి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశాం. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చేనేతలు 1,663 మంది, మరమగ్గాల కార్మికులు 1,832 మంది అర్హత పొందారు.
- రమేష్, ఏడీ, జిల్లా చేనేత, జౌళిశాఖ, ఉమ్మడి చిత్తూరు జిల్లా

ఎమ్మెల్యేలూ ముందే పట్టించుకుంటేనా?

- తోతాపురి సమస్య తేలిగ్గా తీరేది
- అభిప్రాయం వ్యక్తం చేస్తున్న రైతాంగం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: ప్రజా సమస్యలపై అధికారులే కాకుండా శాసనసభ్యులూ చొరవ చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నా ప్రజాప్రతినిధులు అంతగా స్పందించడం లేదు. ప్రధానంగా తోతాపురి మామిడి ధరల పతనమైన సమయంలో రైతాంగంలో ఆందోళన తొలగించడంలో ఎమ్మెల్యేలు విఫలమయ్యారు. ఇది కేవలం సీఎం చంద్రబాబు, ఇరు జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, వెంకటేశ్వర్, ఉద్యాన శాఖ అధికారులకు సంబంధించిన అంశమే అన్నట్లు వ్యవహరించారు. వారు కూడా ఇదే తరహాలో ముందుగా స్పందించి ఉంటే మామిడి గుజ్జు పరిశ్రమలు దిగి వచ్చి ధరలు పెంచేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ర్యాంపు వద్ద మామిడి ట్రాక్టర్లు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గంగాధరనెల్లూరు, పూతలపట్టు, చిత్తూరు, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఎక్కువగా మామిడి సాగు తోంది. ఈ ప్రాంతాల్లోనే గుజ్జు పరిశ్రమలు, మామిడి మండీలు, ర్యాంపులు అధికంగా ఉన్నాయి. జూన్ మొదటి వారంలో తోతాపురి మామిడికి కనీస మద్దతు ధర కిలోకు రూ.12గా ప్రకటించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్, మురళీమోహన్ పాల్గొన్నారు. నిర్దేశిత ధరను యాజమాన్యాలు ఎక్కడా అమలు చేయలేదు. వారు కిలోకు రూ.8 చొప్పున చెల్లించాల్సి ఉండగా 70 శాతం కంపెనీలు కిలోకు రూ.5, మిగిలినవి రూ.6 ఇచ్చాయి.

ఇన్‌ఛార్జి మంత్రి ఎక్కడ?

అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం చేయాల్సిన ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. తోతాపురి అంశంపై స్పందించలేదు. యంత్రాంగంతో సమావేశం నిర్వహించలేదు. జగన్ పర్యటనకు వచ్చిన సందర్భంలోనే ఇన్‌ఛార్జి మంత్రి ఓ ప్రకటనతో సరిపెట్టారు. కేబినెట్‌లోనైనా ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెబితే ముందుగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవారు. తద్వారా రాష్ట్రానికి కొంతైనా ఉపశమనం కలిగేది.

● **టోకెన్ల కోసం ఫోన్లు చేశారంతే..** రాంప్రసాద్‌రెడ్డి బాటలోనే ఎమ్మెల్యేలు వీఎం థామస్, గురజాల జగన్, మురళీమోహన్ నడిచారు. ర్యాంపులు ఎక్కువగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా ఈ విషయంపై దృష్టి పెట్టలేదు. గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలకు టోకెన్ల కోసం ఫోన్లు చేశారే తప్ప ధరలను పట్టించుకోలేదు.

వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి..

గుజ్జుపరిశ్రమలు సరిగా స్పందించని సమయంలో 15 రోజులపాటు కలెక్టర్లు రోజుకు మూడు- నాలుగు పరిశ్రమలకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన ధర ఇవ్వాలని కోరారు. కర్మాగారాల ప్రతినిధులు ససేమిరా అన్నారు. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పాకాల, గుడిపాల మండలాలకు వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకున్నారు. ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు మూడుసార్లు రెండు జిల్లాల్లో పర్యటించారు. ఎమ్మెల్యేలు మాత్రం రైతుల కష్టాలు తెలుసుకోవడానికి పరిశ్రమల వద్దకు విస్తృతంగా తిరగలేదు.

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

పకడ్బందీగా ఆధార్ నమోదు ప్రక్రియ

చిత్తూరు కలెక్టరేట్: ఆధార్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. పలు శాఖల అధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 226 ఆధార్ నమోదు కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. కొలమాసనపల్లె, విజలాపురం పీహెచ్‌సీల పరిధిలో జరిగిన మాతృ మరణాలపై సమీక్షించారు. ● అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 40 వేల మంది నిరక్షరాస్యుల్ని.. అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు.

విధుల్లో చేరని వారిపై చర్యలు..!

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో వీఆర్వోల బదిలీ జరిగినప్పటికీ.. ఇంకా చాలామంది నూతన ప్రదేశాల్లో విధుల్లో చేరలేదు. ఈ విషయమై తహసీల్దార్లు.. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో బదిలీ అయినవారు వెంటనే నూతన స్థానాల్లో విధుల్లో చేరాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవంటూ అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

ఉద్యాన రైతులకు రూ.12.58 కోట్లు విడుదల

చిత్తూరు (వ్యవసాయం): రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ కింద 2024-25 సంవత్సరానికి సంబంధించి వివిధ ఉద్యాన ప్రోత్సాహక పథకాల లబ్ధిదారులకు రూ. 12.58 కోట్లు విడుదల చేసిందని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. ఖజానా శాఖ ద్వారా నాలుగు వేల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు త్వరలో జమ చేస్తామన్నారు.

ఆర్‌ఏడీ పథక బకాయిలు రూ.4.9 కోట్లు: 2018-19, 2019-20 సంవత్సరానికి వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం (ఆర్ ఏడీ) బకాయిలు రూ. 4.9 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలో లబ్ధిదారులకు జమ చేస్తామని జేడీఏ మురళీకృష్ణ తెలిపారు.

ఎస్వీయూకు రూ.59 కోట్ల రూసా నిధులు

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే రూసా నిధులు రూ. 59 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరాయి. ప్రస్తుతం విడుదలైన రూ. 59 కోట్లతో ఏయే పనులు చేపట్టాలన్న విషయమై బుధవారం ఉన్నతాధికార యంత్రాంగం సమావేశం నిర్వహించింది. సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ కింద ఎనిమిది విభాగాలు ఎంపిక చేయగా ఇందుకు రూ. 15-20 కోట్లు వెచ్చించే అవకాశం ఉంది. సైన్స్, ఆర్ట్స్ విభాగాల ఆచార్యులకు పరిశోధన, శిక్షణ కార్యక్రమాలకు నిధులు కేటాయించనున్నారు. ఆరు మాసాల్లో నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

శరవేగంగా విద్యుత్తు లైన్ల పెట్రోలింగ్

- అంతరాయం లేని సరఫరాయే లక్ష్యం
- తక్షణమే లైన్లు, స్తంభాల మార్పు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు విద్యుత్తు శాఖ ప్రత్యేక కార్యాచరణతో సాగుతోంది.. ప్రత్యేకంగా విద్యుత్తు లైన్ల పెట్రోలింగ్‌కు నాంది పలికింది.. ఎస్పీడీసీఎల్ డిస్కం డైరెక్టర్(ఆపరేషన్) గురవయ్య ఆదేశాల మేరకు ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ సెక్షన్ల వారీగా ఏఈలు, ఉప-ఇంజినీర్లను వేరే సెక్షన్లకు మార్పు చేసి క్షేత్రస్థాయి సిబ్బంది సహాయంతో విద్యుత్తు లైన్ల పెట్రోలింగ్ చేపట్టారు. ఈ ప్రక్రియను ఈ నెల 13 నుంచి ప్రారంభించగా.. ఈ నెల 20లోగా పూర్తయ్యేలా లైన్ల పెట్రోలింగ్ వేగవంతం చేశారు.

విద్యుత్తు లైన్ల పెట్రోలింగ్ నిర్వహిస్తున్న డీఈఈ కొండయ్య, అధికారులు

సునిశిత పరిశీలన..

ప్రతి లైన్‌ను సునిశితంగా పరిశీలిస్తున్నారు. విద్యుత్తు లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు, ప్రమాదకర లైన్లు, స్తంభాలను వెంటనే మార్చుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు, వినియోగదారులను భాగస్వాములను చేసి లైన్లకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగిస్తున్నారు. లైన్ల పెట్రోలింగ్‌ను ఆయా డివిజన్ల డీఈఈలు, ఈఈలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రోజువారి వివరాలు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారు. వినియోగదారులు ప్రస్తావించే సమస్యలు పరిష్కరిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

జిల్లాలోని విద్యుత్తు సర్వీసులు(లక్షల్లో)	
మొత్తం	7.33
వ్యవసాయ	1.90
గృహ	5.02

సంతృప్తి శాతం పెంచాలి.. విద్యుత్తు లైన్ల పెట్రోలింగ్ పకడ్బందీగా చేపట్టాం. నియంత్రికల ఫెయిల్యూర్లు మరింతగా తగ్గించాలి. వినియోగదారుల సంతృప్తి శాతాన్ని పెంచాలి.
- ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ

రోడ్డే కదా.. పాడైతే మాకేంటి..?

- గ్రానైట్ లారీల ధాటికి దెబ్బతింటున్న బీటీ దారులు

● కుప్పం-కేజీఎఫ్ అంతరాష్ట్ర డబుల్ రోడ్డు నిర్మాణానికి తెదేపా హయాంలో రూ. 30 కోట్లు ఖర్చు చేశారు. ఐదేళ్లకు ఓ దఫా రెన్యువల్ చేస్తున్నారు. రోడ్ల నిర్వహణకు ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేస్తుంటే.. గ్రానైట్ లారీల ధాటికి ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. శాంతిపురం మండలం అప్పయ్య తోపు వద్ద లారీల రాకపోకల తీవ్రతకు రోడ్డు దెబ్బతింది.

● రాళ్లబూదుగూరు- కోనేరు కుప్పం మార్గంలో గ్రానైట్ లారీల ధాటికి మూడు రోడ్ల కూడలి వద్ద మలుపులో గుంతలు ఏర్పడ్డాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గంలోని గ్రానైట్ క్వారీల నుంచి టన్నుల కొద్దీ బరువైన రాతి దిమ్మెలను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. రోడ్ల సామర్థ్యం అనుసరించి.. గరిష్ఠంగా 30 టన్నులలోపు బరువును మాత్రమే రవాణా చేయాలి. కానీ ప్రధాన మార్గాలతో పాటు గ్రామీణ రహదారుల్లో.. 40-50 టన్నుల బరువైన రాళ్లను తరలించడంతో రహదారులు దెబ్బతింటున్నాయి.

రాళ్లబూదుగూరు- కోనేరుకుప్పం రహదారి కూడలిలో..

శాంతిపురం, కుప్పం, గుడుపల్లె, రామకుప్పం మండలాల్లో 500 కి.మీ. పైబడి బీటీ రోడ్లున్నాయి. ఇందులో గ్రామీణ, అంతరాష్ట్ర రహదారులే అధికం. స్థానిక క్వారీల నుంచి పొరుగు రాష్ట్రాలకు టన్నుల కొద్దీ గ్రానైట్ రవాణా నిత్యకృత్యంగా మారింది. నిర్దేశిత సామర్థ్యాన్ని మించి రాతి దిమ్మెల తరలింపుతో బీటీ రోడ్లు రూపు కోల్పోతున్నాయి.

రూ.కోట్లు కేటాయిస్తున్నా..

నియోజకవర్గ సమగ్రాభివృద్ధిలో భాగంగా.. రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ. కోట్లలో నిధులు కేటాయిస్తోంది. ఏడాది కాలంలో ఆర్అండ్‌బీ రోడ్లకు రూ. 53 కోట్లు, పీఆర్ రహదారులకు రూ. 45 కోట్లను మంజూరు చేసింది. రోడ్ల విస్తరణ, మరమ్మతులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుండగా.. రాళ్ల వ్యాపారుల ఇష్టారాజ్యంతో కష్టాలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ కృష్ణానాయక్‌ను సంప్రదించగా... అధిక బరువుతో రాళ్ల తరలింపు కారణంగా రహదారులు దెబ్బతింటున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

నగరిలో ఆదాయ పన్ను శాఖ అధికారుల దాడులు

తప్పుడు క్లెయిమ్‌లు ఫైల్ చేసిన వారి నుంచి జరిమానా వసూలు

పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: నగరి పట్టణంలో ఆదాయపన్ను శాఖ అధికారులు రెండ్రోజుల క్రితం దాడులు చేసినట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో ఓ ట్యాక్స్ కన్సల్టెంట్ ప్రతినిధులు.. పలువురు ప్రైవేటు ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఎల్ఐసీ ఏజెంట్లకు సంబంధించి తప్పుడు రిటర్నులు, రిఫండ్ క్లెయిమ్‌లు దాఖలు చేశారు. రాజకీయ నాయకులకు విరాళాలు ఇచ్చినట్లు, హెల్త్ క్లెయిమ్‌లు అప్‌లోడ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆదాయ పన్నుశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులకు దీనిపై సమాచారం రావడంతో ఐపీ అడ్రస్‌ల ఆధారంగా ఏకకాలంలో రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో దాడులు చేశారు. నగరిలోనూ ఇలా తప్పుడు క్లెయిమ్‌లు దాఖలు చేసిన వారి నుంచి రెండు, మూడొంతుల మేర జరిమానా వసూలు చేశారు. కన్సల్టెన్సీకి సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

నక్కినా చిక్కేలా..!

- ముక్కంటి ఆలయంలో సీసీ ఫుటేజీల పరిశీలనకు ఉద్యోగుల నియామకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల కట్టడికి సాంకేతికత అందిపుచ్చుకోవాలని అధికారులు నిర్ణయించారు. పలు ప్రదేశాల్లో దాదాపు 340 నిఘా కెమెరాలు ఏర్పాటు చేశారు. ముక్కంటి భక్తులను మోసగించడం, వారి వెంట దర్శనాలకు వెళ్లడం, అధికారుల కళ్లుగప్పి దర్శనాలకు తీసుకెళ్లడం తదితర వాటిపై తరచూ విమర్శలు వస్తున్నాయి. రద్దీ రోజుల్లో ఈ తరహా ఘటనలు మరింత ఎక్కువనే చెప్పాలి. వీటికి దశల వారీగా చెక్ పెట్టేందుకు వీలుగా నిఘా కెమెరాల్లోని సీసీ ఫుటేజీల పరిశీలనకు ప్రత్యేకించి ఉద్యోగులను నియమించారు.

రద్దీ కన్పించేలా ఏర్పాటు చేసిన కెమెరాలు

ప్రవేశ ద్వారాలు, మహద్వారం, స్వామి, అమ్మవార్ల ఆలయాల వద్ద నిఘా కెమెరాల్లోని ఐదు రోజుల ఫుటేజీలను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అధికారులకు కన్పించకుండా నక్కి భక్త బృందాలకు దర్శనాలు చేయించిన ఐదుగురు భద్రతా సిబ్బందిని విధుల నుంచి తొలగించారు. విధి నిర్వహణలో ఉన్న కొందరు సిబ్బంది కూడా దళారులకు సహకారం అందిస్తున్నారన్న భావనతో ఇప్పటికే పలువురిని గుర్తించారు. వీరిపైనా త్వరలో చర్యలు తీసుకునే అవకాశముంది.

ఇకపై కేసులు!

ఇప్పటి వరకు దళారులను గుర్తించి పోలీసులకు అప్పగించడం. . వారు కౌన్సెలింగ్‌తో సరిపెడుతున్నారు. ఇకపై అలా కాకుండా అనధికారికంగా భక్తుల బృందాలను తీసుకెళ్లే దళారులపై గట్టిగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ప్రస్తుతం సీసీ ఫుటేజీల్లో గుర్తించిన దళారులపై కేసులు పెట్టాలని నిర్ణయించారు. భక్తులను మోసగించడం, తక్కువ టికెట్లు తీసుకుని ఎక్కువ మందిని దర్శనాలకు తీసుకెళ్లడం; స్వామి, అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేయిస్తామని డబ్బులు తీసుకొనే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులు భావిస్తున్నారు. అయితే ఇవన్నీ ఆచరణలోకి వస్తే వీలైనంత మేర దళారులు తగ్గుముఖం పట్టే అవకాశముంది.

దోమలపై దండయాత్ర

- ఏఐ అస్త్రంతో నియంత్రణ

సూళ్లూరుపేటలో డ్రోన్‌తో మందుల పిచికారీ (పాత చిత్రం)

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లో వర్షాకాలంలో దోమల ఉద్ధృతి నియంత్రించేందుకు ఇప్పటివరకు చెరువులు, గుంటలు, ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసేవారు. ఫాగింగ్ యంత్రాలతో మలాథియాన్ చల్లేవారు. ప్రభుత్వం ఏఐ టెక్నాలజీతో దోమల నివారణకు చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, చిత్తూరు నగరం, సూళ్లూరుపేట పురపాలికల్లో ఏఐ ఆధారిత స్మార్ట్ మస్కిటో సర్వైలెన్స్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చింది. తిరుపతిలో చాలా ప్రాంతాల్లో మురికి కూపాలు, ఇతర పట్టణాల్లో చెరువులు ఉన్నాయి. వీటిలో దోమల నివారణకు డ్రోన్లతో పిచికారీ చేశారు. త్వరలోనే అన్ని పురపాలికల్లో చర్యలు చేపట్టనున్నారు.

సాంకేతికతతో..

ఏఐ సాయంతో డ్రోన్లు దోమల గుడ్లు ఇట్టే పసిగట్టేస్తాయి. అక్కడ పిచికారీ చేయడం వల్ల సమయం, సిబ్బందిపై పనిభారం తగ్గుతుంది. గుడ్ల దశలోనే దోమలను నియంత్రించవచ్చు. ఉమ్మడి జిల్లాలో వచ్చే సత్ఫలితాలకు అనుగుణంగా ఇతర పట్టణాల్లోనూ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

ట్రేడింగ్ పేరిట రూ.6 లక్షల కాజేత

తిరుపతి (నేర విభాగం): అధిక ఆదాయం పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. కలర్స్ ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడులు పెడితే అధిక ఆదాయం సాధ్యమని సైబర్ నేరగాళ్లు తిరుపతి కెనడీనగర్‌కు చెందిన రూపకుమార్‌ను వాట్సప్ చాటింగ్ ద్వారా నమ్మించారు. రూ. 10 వేలతో మొదలుపెట్టి రూ. 6 లక్షలవరకు పెట్టుబడులు పెట్టించారు. చివరకు డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు తూర్పు పోలీసులను ఆశ్రయించారు.

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ బుధవారం పెరిగింది. ఎటువంటి టికెట్లు లేని సర్వదర్శనం భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగు రోడ్డులోని శిలాతోరణం వరకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. వీరికి 16 గంటల్లో, రూ. 300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, తాగునీటిని పంపిణీ చేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు తితిదే ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం శ్రీవారిని 73,020 మంది దర్శించుకోగా రూ. 4.19 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

ఆర్థిక సంఘం నిధులకు అర్హత

- ఆస్తిపన్ను వసూలు, పెంపులో కుప్పం 111 శాతం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఏటా విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది. ఆ మేరకు లక్ష్యాలను అధిగమించిన నగరపాలక, పురపాలక సంఘాలకు మాత్రమే ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేస్తోంది. ఆ లక్ష్యాలను చిత్తూరు, తిరుపతి నగరపాలక సంస్థలు సాధించాయి. శ్రీకాళహస్తి పురపాలక సంఘం మినహా మిగిలినవన్నీ పూర్తి చేసుకునిఅర్హత సాధించాయి. వీటిల్లో కుప్పం పురపాలక సంఘం 111 శాతంతో ముందంజలో ఉంది.

పురపాలక సంఘాల వారీగా పెరిగిన ఆస్తిపన్ను

పురపాలక	శాతం
చిత్తూరు	45.82
పుత్తూరు	27.50
నగరి	16.59
కుప్పం	111.21
పలమనేరు	34.08
పుంగనూరు	46.54

● 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధులు విడుదల కావాలి. ప్రతి నగరపాలక, పురపాలక సంఘాల్లో సగటున 10.59 శాతం ఆస్తిపన్ను పెంచడం వసూళ్లలో నిర్దేశించిన లక్ష్యానికి చేరువ కావాలి.

కొన్ని నిబంధనలు పరిశీలిస్తే

◆ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు వస్తున్న రెవెన్యూ(ఆస్తిపన్ను) పది శాతం మేర పెరగాలి. అంటే కొత్త భవన నిర్మాణాలను గుర్తించి పన్ను మదింపు చేయడంతోపాటు, వసూలు చేయాలి. అలాగే ప్రతి భవనానికి నిర్ణీత కొలతలు నమోదు చేసి, పన్ను మదింపు చేయడం. ◆ అన్నీ విభాగాల్లో ఆడిట్ పూర్తిస్థాయిలో జరిగి ఉండాలి. ◆ ఖర్చు చేసిన నిధులకు ధ్రువీకరణ పత్రాలు విధిగా ఉండాలి. ◆ స్వచ్ఛ సర్వేక్షణ్, ఓడీఎఫ్, జీఎఫ్‌సీ, తదితర వాటికి దరఖాస్తు చేయాలి.

అంగన్‌వాడీల్లో ఆటపాటల అభ్యసన

2,420 కేంద్రాలకు పుస్తకాల సరఫరా

పిల్లలకు బోధన చేస్తున్న కార్యకర్త

పుంగనూరు, న్యూస్‌టుడే: చిన్నారుల మెదడు, అభివృద్ధి, సమగ్ర ఎదుగుదలలో అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర కీలకం. 85 శాతం మెదడు అభివృద్ధి ఆరేళ్ల వయస్సు లోపు పూర్తవుతోంది. బాల్యానికి భరోసా ఇవ్వడానికి, బాలలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగడానికి నూతన ఒరవడికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నవ చేతన-ఆధార్ శిల పుస్తకాలు రూపొందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసింది. అంశాల వారీగా వివరిస్తూ చంటి పిల్లల పెంపకంలో తల్లి, కుటుంబ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ పుస్తకాల్లో పొందుపరచారు. పిల్లలకు అర్థమయ్యే రీతిలో కథలు, కబుర్లు చెప్పడం, వారితో వ్యవహరించే తీరుపై చిత్రాలతో తెలిపారు. ఏ నెలలో ఏ అంశాలు నేర్పాలో కూడా పేర్కొన్నారు.

జిల్లా వివరాలిలా..

ప్రాజెక్టులు	12
అంగన్‌వాడీ కేంద్రాలు	2,420
ఆరేళ్ల లోపు పిల్లలు	97,194
నవ చేతన పుస్తకాలు	2,420
ఆధార్ శిల పుస్తకాలు	2,420

ప్రత్యేక శిక్షణ ఇచ్చాం

ఇప్పటికే ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు నవ చేతన-ఆధార్ శిల బోధనపై ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. పుస్తకాలు సైతం కేంద్రాలకు సరఫరా చేశాం. బోధనపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది.

- వెంకటేశ్వరి, పీడీ, ఐసీడీఎస్, చిత్తూరు

భవన స్వాధీనంలో తాత్సారం!

- రూ.కోట్లు వెచ్చించి.. నిరుపయోగంగా
- పట్టించుకోని యంత్రాంగం

సర్కారు సొమ్ము అంటే అందరికి అలుసే.. చూసుకుందాం.. ఎవరడుగుతారు.. అడిగితే ఏదోఒకటి చెప్పి కాలం గడుపుతాం అన్న తరహాలో వ్యవసాయ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణ పనులు పూర్తి కాగానే ఆ భవనాలను సంబంధిత శాఖల అధికారులు స్వాధీనం చేసుకోవడం పరిపాటి. ఒకవేళ గుత్తేదారుకు బిల్లులు పెండింగ్ ఉంటే.. సదరు గుత్తేదారులు భవనాన్ని అప్పగించకుండా జాప్యం చేయడం సర్వసాధారణం. అయితే ఇక్కడ బిల్లులతో పనిలేదు.. కేటాయించిన నిధులకు అనుగుణంగా పనులు పూర్తిచేశాం.. భవనాన్ని స్వాధీనం చేసుకోండంటూ పోలీసు హౌసింగ్, వ్యవసాయ శాఖ అధికారులను సదరు గుత్తేదారు ప్రాధేయపడుతున్నా వారు పట్టించుకోక పోవడం గమనార్హం. ఇది ఎక్కడో కాదు.. సీఎం చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులోని జిల్లా వ్యవసాయ శాఖ ప్రయోగశాల(అగ్రి ల్యాబ్) భవనం దుస్థితి.

న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

అలంకారప్రాయంగా జిల్లా అగ్రి ల్యాబ్ భవనం

రూ.3.68 కోట్లతో నిర్మాణం..

జిల్లా రైతులకు ఎరువులు, పురుగు మందులు నాణ్యమైనవి అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా కేంద్రంలో గత వైకాపా ప్రభుత్వం జిల్లా స్థాయి అగ్రి ల్యాబ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పనులను పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించారు. తొలుతగా రూ. 2.96 కోట్లతో పనులు చేపట్టారు. సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో పనులు నిలిచిపోయాయి. ఆ తర్వాత రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ఈ ల్యాబ్ భవన నిర్మాణ పనులు చేపట్టింది. పూర్తిస్థాయిలో నిర్మాణానికి మరో రూ. 2 కోట్లు అవసరమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్.. జిల్లా వ్యవసాయ శాఖకు ప్రతిపాదనలు పంపగా దీన్ని తిరస్కరించి అందుబాటులో ఉన్న నిధులతో పనులు పూర్తిచేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో ఇంజినీరింగ్ అధికారులు రూ. 3.68 కోట్లు వెచ్చించి గ్రౌండ్ ఫ్లోర్ వరకు పూర్తిచేశారు.

నెలలు గడుస్తున్నా..

పనులు పూర్తయి ఐదు నెలలు కావస్తోందని, వెంటనే భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని గుత్తేదారు విన్నవించారు. దీనిపై హౌసింగ్ అధికారులు సదరు భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు లేఖ రాయడమే కాక.. జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎవరూ దీన్ని నేటివరకు పట్టించుకోలేదు. ప్రస్తుతం నూతన భవనం అలంకార ప్రాయంగా మారింది. గతంలో ఈ భవనంలో రూ. 6 లక్షల విలువచేసే విద్యుత్తు తీగలు చోరీకి గురయ్యాయి. దీన్ని ఇలానే వదిలేస్తే అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతుందని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. తక్షణమే భవనాన్ని స్వాధీనం చేసుకుని అగ్రి ల్యాబ్ సేవలు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

శ్రీవాణి భక్తులకు వసతులు కల్పించండి

తిరుమల, న్యూస్‌టుడే: అన్నమయ్య భవన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తితిదే ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఈనెల 22వ తేదీన అందుబాటులోకి రానున్న నూతన కేంద్రాన్ని అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బందిపడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. శ్రీవాణి టికెట్ల వివరాలు భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శించాలన్నారు. అనంతరం ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న పనులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఆహార, నీటి తనిఖీ ల్యాబ్‌లోని ఏర్పాట్లను పరిశీలించారు.

స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్

చిత్తూరు గ్రామీణ: రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేసి, విద్యుత్తు ఛార్జీల భారాన్ని తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలపై విద్యుత్తు ఛార్జీల భారం తగ్గిస్తామని చెప్పి, తీరా అధికారం చేపట్టగానే రూ. 842 కోట్ల సర్దుబాటు ఛార్జీల్ని మోపడం దారుణమన్నారు. దీనికితోడు స్మార్ట్ మీటర్ల ప్రక్రియ వేగవంతం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో మార్పు రాకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని చెప్పారు. సీపీఐ, సీపీఎం నాయకులు వాడ గంగరాజు, బాలసుబ్రహ్మణ్యం, జ్యోతి రావు, గోపినాథ్, దాసరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆణివార ఆస్థానం

స్వామివారికి ఆస్థానం నిర్వహిస్తున్న అర్చకులు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: తితిదే అనుబంధ శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం ఆణివార ఆస్థాన వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఆస్థాన వేడుకలను వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయాధికారి సురేష్‌కుమార్, అర్చకులు గోపాలాచార్యులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

కోతి గంతులకు ఇక చెక్..!

కొబ్బరి రైతులకు వానరాల బెడద ఎక్కువైంది. వానరాల గుంపు కొబ్బరి తోటల్లోకి ప్రవేశించి కాయలను కోసి నాశనం చేస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వానరాల బెడద నుంచి కొబ్బరి కాయలను కాపాడుకోవడానికి రైతులు పలు విధాలుగా యత్నిస్తున్నా ఫలితం లేకపోతోంది. టపాసులు పేల్చినా.. సౌండ్ గన్‌తో పెద్ద శబ్దాలు చేసినా బెదిరిపోయిన కోతులు కొద్దిసేపటికే మళ్లీ తిరిగొస్తున్నాయి. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె మండలం కూటాలవంక వద్ద పలువురు రైతులు వినూత్నంగా ఆలోచించి చెట్ల మధ్యలో ఐదడుగుల పొడవైన రేకులను అమర్చారు. ఇలా చేయడం వల్ల కోతులు రేకులు అమర్చిన భాగం నుంచి పైకి ఎక్కలేక కిందికి దిగి వెళ్లిపోతున్నాయని చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

పాత పాలకమండలి చేతిలో..
అకడమిక్ కన్సల్టెంట్ల భవితవ్యం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ అకడమిక్ కన్సల్టెంట్ల భవితవ్యం త్వరలో తేలనుంది. ఎవరెవరిని తిరిగి కొనసాగించాలో నిర్ణయించడానికి ఈనెల ఐదో తేదీ వరకు వారి బోధనా సామర్థ్యాలను పరీక్షించారు. అంతకుముందే వారి దరఖాస్తులు, ధ్రువపత్రాల సేకరణ, పరిశీలన పూర్తిచేశారు. ఒక్కో విభాగం నుంచి అకడమిక్ కన్సల్టెంట్లను వీసీ ఛాంబర్‌కు పిలిపించి సంబంధిత నిపుణుల పర్యవేక్షణలో బోధనా నైపుణ్యాలు అంచనా వేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఎస్వీయూ నూతన పాలక మండలి ఏర్పాటు కాకపోవడంపై అధికార పక్షం నేతలు గుర్రుగా ఉన్నారు. పాతవారినే యథావిధిగా కొనసాగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైకాపా హయాంలో నియమించిన వారినే నేటికీ కొనసాగించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. ప్రస్తుతం అకడమిక్ కన్సల్టెంట్ల భవితవ్యం పాత కమిటీ చేతుల్లో ఉండగా వారంలో సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఆప్షే ఛైర్మన్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక విభాగం కార్యదర్శితోపాటు తితిదే ఈవో, ఎక్స్ అఫిషియో సభ్యులు ఆన్‌లైన్‌లో హాజరుకానున్నారు. ఎంపిక చేసిన జాబితాపై సమీక్షించి నిర్ణయం తీసుకోనున్నారు.

సామర్థ్య పరీక్షల్లో విఫలమై.. సామర్థ్య మదింపు పరీక్షల్లో విఫలమైన వారు, బోధనా విధానంలో వెనుకబడిన వారు పైరవీలు మొదలుపెట్టినట్లు ఆరోపణలున్నాయి. మరోవైపు వర్సిటీలోని 48 విభాగాల్లో 241 మంది అకడమిక్ కన్సల్టెంట్లను కొనసాగించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

విషయ నిపుణులతో మాట్లాడుతున్న సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తోన్న శిక్షణ తరగతుల్లో విషయ నిపుణులు చెబుతున్న అంశాలు రాసుకుని వాటిని తరగతి గదుల్లో అమలు చేయాలని సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య ఆదేశించారు. జిల్లాలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణలో భాగంగా మూడోరోజు బుధవారం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో నిర్వహించారు. శిక్షణ తరగతులను ఆయన తనిఖీ చేశారు. ఇరుకు గదుల్లో శిక్షణ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న ప్రధానోపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారని, వారి సౌకర్యార్థం విశాలమైన గదుల్లో బల్లలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం విషయ నిపుణలతో ఆయన మాట్లాడారు. ఏఎంవో సుభాషిణి, విషయ నిపుణులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

18న ఉపాధి మేళా

చిత్తూరు (జిల్లా పంచాయతీ): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నగరిలోని సూర్య డిగ్రీ కళాశాలలో ఉపాధి మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖరరెడ్డి తెలిపారు. 19 ప్రముఖ సంస్థల ప్రతినిధులు మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, బీ ఫార్మసీ అర్హత కలిగి, 18-35 ఏళ్ల వయసున్న వారు అర్హులని తెలిపారు. వివరాలకు 63009 54441, 99635 61755 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'కులాల మధ్య చిచ్చుపెడుతున్న జగన్'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్ కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. పోలీసుల మనోభావాలు దెబ్బతినేలా దిగజారి మాట్లాడుతూ, డీఐజీ అంటే మాఫియా డాన్ అని జగన్ చేసిన వ్యాఖ్యలు పోలీసు వ్యవస్థపై దాడి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టేయించిన జగన్‌కు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బీసీ, ఎస్సీలను మోసం చేశారని, నాడు తెదేపా నాయకులపై తప్పుడు కేసులు పెట్టించి అరెస్టు చేయించిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు.

వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 నుంచి పడిన వ్యక్తికి గాయాలు

ఎల్లయ్య రెడ్డి

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి వచ్చిన భక్తుడు మానసిక అనారోగ్యంతో వైకుంఠం క్యూకాంప్లెక్స్-1పై నుంచి జారిపడి గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. తిరుమల వన్‌టౌన్ ఎస్సై మోహన్‌నాయుడు వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఎల్లయ్యరెడ్డి (50) నలుగురు స్నేహితులతో కలిసి మంగళవారం తిరుమలకు వచ్చారు. సుదర్శన్ సత్రంలో గది తీసుకుని సర్వదర్శనానికి వెళ్లారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 సమీపంలో క్యూలైన్‌లో స్నేహితుల నుంచి విడిపోయి అతను క్యూకాంప్లెక్స్ రెండో అంతస్తుకు చేరుకునే క్రమంలో జారి కిందపడ్డారు. అర్ధరాత్రి సమయంలో ఘటన చోటుచేసుకోగా ఎవరూ గుర్తించలేదు. చేతులు, కాళ్లు విరిగిపోయి, తలకు తీవ్ర గాయమైన స్థితిలో ఉన్న అతడిని బుధవారం ఉదయం తితిదే భద్రతా సిబ్బంది, పోలీసుల ద్వారా తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మానసికంగా ఇబ్బంది పడుతున్న ఎల్లయ్యరెడ్డి ఆందోళనకు గురై కిందపడినట్లు స్నేహితులు పోలీసులకు తెలిపారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
Syndicate
Together we can
కుప్పం -1 శాఖ (ఎపివిశెట్టి వీధి, కుప్పం, చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517425)
ఫోన్: 73829 32202, 70328 77760

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని రూల్3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ **కెనరా బ్యాంకు, కుప్పం-1 శాఖ** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,74,550.30 పై (ఒక లక్ష డెబ్భై నాలుగు వేల ఐదు వందల యాభై రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** సదరు నోటీసు అందుకున్న తేది నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించ వలసినదిగా రుణగ్రహీత **శ్రీ సి.హెచ్.పోతురాజు తండ్రి కోటేశ్వరరావు, డి.నెం.13-295, రాధాక్రిష్ణరోడ్డు, కుప్పం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517425 మరియు గ్యారంటార్: శ్రీ బి.జి.నాగార్జున తండ్రి బి.గోవిందరాజులు (డి.నెం.5-69, నేతాజీరోడ్డు, కుప్పం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517425)** గారిని కోరుతూ **02.05.2025** వ తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **15.07.2025వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, హామీదారులకు, సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ వ్యవహారం జరుపరాదని, ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **కెనరా బ్యాంకు** వారికి **రూ. 1,74,550.30 పై (ఒక లక్ష డెబ్భై నాలుగు వేల ఐదు వందల యాభై రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

సెక్షన్ 13 సబ్‌సెక్షన్(8) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం ఇవ్వడమైనదని రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ సి.హెచ్.పోతురాజు తండ్రి కోటేశ్వరరావుకు చెందిన భూమి మరియు ఇందున నిర్మించిన ప్రస్తుత బిల్డింగు మరియు క్రింద తెలిపిన షెడ్యూలులో ని ఆస్తి యొక్క ఈజ్‌మెంటరీ మరియు అనుబంధ హక్కులతో సహా. **షెడ్యూలు:-** చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం, కుప్పం గ్రామ పంచాయతీ 6వ బ్లాక్,6వ వార్డు, పైబాట గుడిపల్లి రోడ్డు, సర్వేనెం.16-10 లోని డి.నెం.6-135 గల ఇంటికి సమీపంలోని చౌడేశ్వరమ్మ లేఅవుట్‌లోని ఖాళీ స్థలానికి హద్దులు: ప్లాటు నెం.3 గల ఖాళీస్థలానికి కొలతలు: తూర్పు - పడమర: - 50అ. (15.24మీ.) ఉత్తరం -దక్షిణం 20అ (6.09మీ.) = 1000చ.అ. = 111.11 చ.గ. ఇందుకు హద్దులు: దక్షిణం: ప్లాటు నెం.2 ఖాళీ స్థలం. తూర్పు: రాధాక్రిష్ణప్ప ఖాళీ స్థలం, పడమర: 15అ. కామన్ రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.4 ఖాళీ స్థలం,

స్థలం :కుప్పం తేది: 15.07.2025 సం|| అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
Syndicate
Together we can
కుప్పం -1 శాఖ (ఎపివిశెట్టి వీధి, కుప్పం, చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517425)
ఫోన్: 73829 32202, 70328 77760

రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
రిడెంప్షన్ నోటీసు

టు: తేది: 25.06.2025

రుణగ్రహీత: 1) శ్రీ జి.నరేంద్రకుమార్, తండ్రి లేట్ గోవింద మండడి, 4-27, గాండ్ల వీధి, కుప్పం-517425

సహరుణగ్రహీత: శ్రీమతి ఎం.శైలజ, భర్త జి.నరేంద్రకుమార్, 14వ బ్లాక్, 14వ వార్డు, జి.ఎస్.కె.కాలనీ, డి.నెం.14-339, ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్ 128, కుప్పం- 517425, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

అయ్యా/ అమ్మా !

విషయం: సర్ఫేసి చట్టం, 2002లోని సెక్షన్ 13(8) క్రింద ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీ చేయబడుచున్నది.

రుణఖాతా **శ్రీ.జి.నరేంద్రకుమార్** వారిని బకాయి **రూ. 30,87,664.85(ముప్పై లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరాబ్యాంక్, కుప్పం-1 శాఖ** యొక్క అధీకృత అధికారి **24.10.2018** వ తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 26.03.2019 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా / భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు చట్టం ప్రకారం సదరు స్వాధీనతా నోటీసును **సాక్షి (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్(ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది: 03.04.2019 న** ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది: **24.10.2018** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **రూ. 30,87,664.85(ముప్పై లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తమును చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం కల్పించడమైనది. ఒక వేళ మీరు చెల్లించుటలో విఫలమైన యెడల దిగువ వివరించి ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తును కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా (సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా. దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదికి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు కలిగి ఉంటారు, ఒక వేళ విఫలమైనచో, సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకునే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోవున్న ఏదైనా ఇతర న్యాయపరిధిలో బ్యాంకును ఏలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా ఈ నోటీసు జారీ చేయడమైదనది.

స్థలం : కుప్పం సం|| అధీకృత అధికారి,
తేది: : 25.06.2025 కెనరా బ్యాంక్

గంగమ్మ ఆలయ ఆస్తుల వివరాల వెల్లడి

ఆలయ ఆస్తుల వివరాలు వెల్లడిస్తున్న బీఎంకే రవిచంద్ర బాబు, పక్కన కంచర్ల శ్రీకాంత్, పీఎస్ మునిరత్నం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా హయాంలో కుప్పం గ్రామదేవత శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయానికి ఇప్పటి వరకు రూ. 6.92 కోట్లు ఆస్తులు చేశామని జాతర కమిటీ ఛైర్మన్ బీఎంకే రవిచంద్రబాబు తెలిపారు. స్థానిక ఆలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో అమ్మవారికి ప్రతి ఏటా భక్తులు ఇచ్చే బహుమతులు, విరాళాల వివరాలు ఏవీ తెలపలేదన్నారు. ఇప్పటి నుంచి ఏటా అమ్మవారికి వచ్చే ఆస్తుల వివరాలను బహిరంగంగా ప్రకటించేలా ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జాతరకు మొత్తం రూ. 1,10,42,479 వసూలు రాగా... జాతర ఖర్చు రూ. 1,09,55,630 అయినట్లు చెప్పారు. బంగారు ఆభరణాలు 99.45 గ్రాములు, వెండి 626.13 గ్రాముల ఆభరణాలు భక్తులు ఇచ్చినట్లు చెప్పారు. మరికొన్ని ఆస్తుల వివరాలు వెల్లడించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్, నాయకులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన అవసరం

ర్యాలీలో పాల్గొన్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి, న్యాయవాదులు

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం పద్ధతిలో కేసుల పరిష్కారంపై అవగాహన అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎం.ఎస్.భారతి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం పద్ధతిలో ఇరుపక్షాలు కూర్చుని చర్చల ద్వారా కేసులు పరిష్కరించుకుని సత్వర న్యాయాన్ని పొందవచ్చన్నారు. తద్వారా నగదు, సమయం ఆదా అవుతాయన్నారు. ముఖ్యంగా కుటుంబ వివాదాలు, సివిల్ తగాదాల కేసులు మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకుంటే ఎంతో మంచిదన్నారు. గ్రామస్థాయిలో ఈ పద్ధతిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. చిత్తూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్‌రెడ్డి, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం

అనిల్‌కుమార్ (పాతచిత్రం)

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఈడిగపల్లెలో బుధవారం చోటు చేసుకుంది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. గ్రామంలో జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్న అనిల్‌కుమార్(27)కు మదనపల్లెకు చెందిన అశ్వినితో మూడేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఏడాదిన్నర పాప ఉంది. కుటుంబ కలహాల కారణంగా భార్య పుట్టింటికి వెళ్లారు. మనస్తాపానికి గురైన అనిల్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఉదయం ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో పొరుగున ఉన్న వారు గమనించి తలుపు పగలగొట్టి చూడగా అనిల్ ఉరేసుకుని మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కీనాటంపల్లిలో యువకుడు..

యాదమరి, న్యూస్‌టుడే: కీనాటంపల్లిలో ఎ. దేవా(18) మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద రేకుల షెడ్డులో చీరతో ఉరి వేసుకున్నాడు. అతడి తండ్రి అశోకన్ చూసి కేకలు వేయడంతో గ్రామస్థులు దేవాను చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు గ్రామీణ మండలంలోని మాపాక్షి గ్రామంలో మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారానికి పాల్పడిన గోవిందన్‌ను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం అత్యాచారం ఘటన జరగ్గా ఆలస్యంగా వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై చిత్తూరు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు. గురువారం రిమాండ్‌కు తరలించనున్నారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ



ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దుండగులు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వృద్ధురాలి మెడలోని గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు లాక్కొని ద్విచక్ర వాహనంపై ఉడాయించిన ఘటన పుంగనూరులో బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు... పట్టణంలోని కట్టకిందపాళ్యానికి చెందిన భాగ్యలక్ష్మి(65) వీధిలో వెళ్తుండగా... ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు మెడలోని 24 గ్రాముల బంగారు గొలుసు లాక్కొని ఉడాయించారు. పెనుగులాటలో వృద్ధురాలు కింద పడటంతో స్వల్ప గాయాలయ్యాయి. పట్టణంలోని సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామని సీఐ సుబ్బరాయుడు తెలిపారు.

తల్లి మందలించడంతో కుమార్తె ఆత్మహత్య

నిఖిత (పాతచిత్రం)

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: తల్లి మందలించడంతో క్షణికావేశానికి లోనై కుమార్తె బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్దపంజాణి మండలం చిలకపుత్తూరులో చోటుచేసుకుంది. పోలీసుల గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమార్తె నిఖిత (16) పలమనేరులోని ఓ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వచ్చిన బాలిక గ్రామ శివారు ప్రాంతానికి అల్లనేరేడు కాయలు తెచ్చుకునేందుకు వెళ్లింది. వ్యవసాయ పనులకు వెళ్లిన నిఖిత తల్లి ఇంటికి వచ్చేసరికి కుమార్తె లేకపోవడంతో ఆందోళనకు గురైంది. కొంతసేపటికి ఇంటికి వచ్చిన కుమార్తెను ఆమె మందలించడంతో మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు గ్రామంలో, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేదు. బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని బావిలో గాలించగా నిఖిత మృతదేహం బయటపడిందని పోలీసులు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపంజాణి ఎస్సై ధనంజయరెడ్డి తెలిపారు.

చిత్తూరులో లాటరీపై పోలీసుల దాడులు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: ఉన్నతాధికారుల ఆదేశాలతో చిత్తూరు నగరంలోని దర్గా సమీపంలో లాటరీ విక్రయాలపై వన్‌టౌన్ పోలీసులు బుధవారం దాడులు చేసి లాటరీ విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి లాటరీ టికెట్లు, రూ. 9 వేలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

అవ్వాచారి కోనలోకి దూకేసిన డ్రైవర్

అతికష్టం మీద రక్షించిన సిబ్బంది

గాయపడిన మాధవ రాయుడు ▶ లోయలో నుంచి మాధవ రాయుడిని పైకి తీసుకువస్తున్న అగ్నిమాపకశాఖ, తితిదే విజిలెన్స్, పోలీసు సిబ్బంది

తిరుమల, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని అవ్వాచారి కోనలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన మాధవ రాయుడు(30) తిరుపతిలో నివాసం ఉంటూ ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తిరుమల-తిరుపతి మధ్య జీపు నడిపేవాడు. కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందిపడుతున్న అతను మనస్తాపంతో ఘాట్‌రోడ్డులోని అక్కగార్ల గుడికి సమీపంలోని అవ్వాచారి కోనలో దూకేశాడు. భక్తులు గుర్తించి తితిదే భద్రతాధికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది, తితిదే విజిలెన్స్, పోలీసులు లోయలోకి దిగి అతికష్టం మీద అతడిని స్ట్రెచర్‌పై బయటకు తీసుకువచ్చారు. అనంతరం తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు. లోయలోకి దూకడంతో కుడి చేయి విరిగినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి అతడి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
రిటైల్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

సెమిస్టర్ ఫలితాల విడుదల తిరుపతి (మహిళా వర్సిటీ): శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో జూన్‌లో నిర్వహించిన ఒకేషనల్ ఫ్యాషన్ టెక్నాలజీ, న్యూట్రిషన్ అండ్ హెల్త్‌కేర్ సైన్సెస్ నాలుగో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశారు.

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.
తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు Cell: 95154 83527.

LEASE/ RENT
GENERAL
RENTAL: Space Available for COMMERCIAL GODOWN 2800sft (80x34) Fire Extinguisher & CCTV Supervision Available. Near Standard Firework, Flipkart Mart Backside, Near Old EENADU Press, Bismillah Nagar, Renigunta if Interested Please Call: ✆ 90523 98044.

TO LET
1821sqft on each Floor, 1st, 2nd, 3rd Floors, Total 5463 sq.ft for Rent with Car Parking, Lift Facilities Available in Royal Nagar, Tirupati. Cont: ✆ 88866 67887, 96427 66788.
తిరుపతి, అశోక్ నగర్, అశోక్ ఎన్‌క్లేవ్ A బ్లాక్, 2nd ఫ్లోర్ నందు North Facing 2 BHK, Flat బాడుగకు ఇవ్వబడును. లిఫ్ట్, జనరేటర్ సౌకర్యం కలదు ✆ 93939 29311, 93999 29311.

JOBS
WANTED TEACHING STAFF : ASR DEGREE COLLEGE, PACHIKAPALLAM, COMPUTER STAFF, EXP: 2+ YEAR. PH: 95022 38828.

Srinadha Furnitures and Interiors Hiring for Sales, Marketing & Telecaller Positions Walk-in Interviews on 18th & 19th July 2025 Salary ₹18,000 + incentives for experienced, freshers welcome Venue: 5-71, Bommala Quarters, Mangalam, Tirupati ✆ 75691 23469.
WANTED: Front Office Executive to Work at Partha Dental Tirupati, Qual: Any Degree with Computer Knowledge. ✆ 95501 39755, 0877 - 2250105
తిరుపతిలో శ్రీ లక్ష్మీనరసింహ గ్యాస్ ఏజెన్సీ అలిపిరి టూవీలర్ మెకానిక్ ఉండి గ్యాస్ డెలివరీ చేయుటకు బాయ్స్ (Sal: 18K to 25K) ఆటో డ్రైవింగ్ తెలిసినవారు గ్యాస్ డెలివరీ చేయుటకు కావలెను & Office Staff కావలెను. Cont: ✆ 91333 31415, 97052 25444.
తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ కావలెను. Salary Negotiable. ✆ 97015 10490.
తిరుపతిలో 17,18,19 తేదీలలో ఎగ్జిబిషన్ నందు పనిచేయుటకు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం D.R.మహల్ రోడ్డు, వివాహ భోజనంబు హోటల్ డ్యూటీ : 12 గం॥లు, 600/- భోజనం ఫ్రీ. ✆ 89789 96744.

THE EENADU CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

చంద్రప్రభ వాహనంపై శ్రీరాముడి విహారం

టి.పుత్తూరులోని శ్రీకోదండ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తోన్న ప్రత్యేక ఉత్సవాల్లో బుధవారం రాత్రి శ్రీరాముడు చంద్రప్రభ వాహనంపై పురవీధుల్లో విహరించారు. సీతారామలక్ష్మణ విగ్రహాలకు తిరుమంజనం, క్షీరాభిషేకం, ఊంజల్ సేవ నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్ధేశ్వర రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, తవణంపల్లె**

అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ విజేత చిత్తూరు జట్టు.. అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ విజేతగా చిత్తూరు జట్టు నిలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవడంతో మొదటిస్థానం దక్కింది. చివరి మూడురోజుల మ్యాచ్‌లో అద్భుతమైన విజయం సాధించిన అనంతపురం జట్టుకు రెండో స్థానం పొందింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, పుత్తూరు: **సమస్య:** పిళ్లారిపట్టు వీధిలో మురుగు కాలువ శుభ్రం చేయకపోవడంతో ఇబ్బందిగా ఉంది. **-కిరణ్, పుత్తూరు**

సమాధానం: మురుగు కాలువ శుభ్రం చేయిస్తాం. **-మోహన్‌కృష్ణ, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్**

స్పందనకు వందనం

వెలిగిన వీధి దీపాలు

శ్రీకావేరిరాజుపురం పంచాయతీ సీఎంకండ్రిగ చివరి వీధిలోని విద్యుత్తు స్తంభాలకు వీధి దీపాలు లేని సమస్యపై డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ స్పందించి సర్పంచి మహేష్ ద్వారా దీపాలు ఏర్పాటు చేయించడమే కాక వాటిని వెలిగింపజేశారు.
-న్యూస్‌టుడే, పాలసముద్రం

కాల్వలు శుభ్రం

గట్రాళ్లమిట్ట ఎస్టీకాలనీలో కాల్వల్లో చెత్తాచెదారాల సమస్యపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి స్నేహిత్ వాటిని సిబ్బందిచే తొలగింపజేశారు.
-న్యూస్‌టుడే, గుడిపాల

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవిని సత్కరిస్తున్న మహిళలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చక్కటి చేయూత ఇస్తోందని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వెనకబడిన తరగతుల మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేతివృత్తులు ప్రోత్సహిస్తోందన్నారు. 90 రోజుల కుట్టు శిక్షణ.. మరో 15 రోజుల్లో ముగియనుందని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. ఎంపీడీవో మహేష్, శిక్షణ కేంద్ర నిర్వాహకులు మోహన్, నాగరాజనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని విద్యుత్తు శాఖ చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర ఆదేశించారు. స్థానిక అర్బన్ డివిజన్ ఈఈ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. విద్యుత్తు లైన్ల, స్తంభాల మార్పు, అధికంగా బిల్లుల జారీ తదితర సమస్యలపై ఐదు వినతులు అందాయి. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని ఆయన ఇంజినీర్లను ఆదేశించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి సంస్థ సంతృప్తి శాతాన్ని పెంచాలని సూచించారు. డీఈఈలు ఆనంద్, ప్రసాద్, ఏఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

సత్రమా..? కార్యాలయమా..?

☛ చిన్న గదులతో నిర్మాణం ☛ పట్టించుకోని అధికారులు

న్యూస్‌టుడే, చిత్తూరు(సంతపేట)

పూర్వం ఎందరో దాతలు పేదలు, రైతుల కోసం విలువైన స్థలాలు దానం చేశారు. అందులో ఒకటి.. చిత్తూరు నగరం సంతపేటలోని శ్రీపురం వెంకట్రాయశెట్టి సత్రం.. ఎంతో విలువైన ఈ సత్రం నుంచి వచ్చే ఆదాయాన్ని గతంలో పేద బ్రహ్మణుల సంక్షేమానికి వినియోగించారు. . పక్క మండలాల నుంచి నుంచి చిత్తూరుకు వచ్చే రైతులు.. రాత్రి వేళ ఇక్కడ విడిది చేసేవారు.. కాలక్రమేణా ఈ సత్రాన్ని వివాహాది శుభకార్యాలు, ఇతర వేడుకల్ని నిర్వహించేందుకు తక్కువ మొత్తంలో అద్దెకు ఇచ్చారు.. ఆ తర్వాత కొన్ని వివాదాలు దీన్ని చుట్టుముట్టాయి. చివరకు ఈ సత్రం స్థలం నిర్వహణ దేవాదాయ, ధర్మదాయ శాఖ చేతిలోకి వెళ్లింది.. ఇక సత్రం నిర్మాణం జరుగుతుందని ఆశలు పెట్టుకున్న స్థానికులకు గొంతులో వెలక్కాయ పడ్డట్లైంది.

ఇక్కడ సత్రం నిర్మిస్తున్నామని దేవాదాయ శాఖ అధికారులు మొదట్లో స్థానికులకు చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో నిర్మాణాల్ని పరిశీలిస్తే సత్రం ఛాయలు కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సత్రంలో పెద్ద హాల్, వంట గది.. ఇతరత్రా సౌకర్యాలు ఉండాలి. కానీ అన్నీ చిన్నచిన్న గదులుగా దర్శనమిస్తున్నాయి. తాజాగా ఓ వదంతి వ్యాపిస్తోంది. ఇక్కడ నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత ఈ భవనాన్ని.. ఆ శాఖ జిల్లా కార్యాలయానికి ఇచ్చేలా ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. జిల్లా శాఖల కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే కలెక్టరేట్‌లో సమీకృత భవనాల్ని నిర్మించి అక్కడ వివిధ కార్యాలయాలకు గదుల్ని కేటాయించారు. ఇంకా కొన్ని శాఖల కార్యాలయాలు వేర్వేరు చోట్ల ఉన్నాయి. ఆ శాఖకు కార్యాలయం కావాలంటే ఎక్కడైనా లభిస్తుందని, సత్రాన్ని పేదల అవసరాలకు వినియోగించాలని స్థానికులు కోరుతున్నారు.

సంతపేటలోని శ్రీపురం వెంకట్రాయ సత్రంలో నిర్మాణ పనులు

ఏ కార్యాలయానికి ఇవ్వడం లేదు..

సంతపేటలోని స్థలంలో సత్రాన్ని నిర్మిస్తున్నాం. ఈ భవనాన్ని కార్యాలయానికి ఇవ్వడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.
-మునిశేఖర్, ఈవో

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన శ్రీకాంత్ రూ.లక్ష డీడీని ఆలయ ఈవో పెంచల కిషోర్‌కు బుధవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు. సూపరింటెండెంట్ వాసు ఉన్నారు. అమరరాజ బ్యాటరీస్ సంస్థ రూ.20 వేల విలువ చేసే బ్యాటరీని ఆలయానికి విరాళంగా అందజేసింది.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నిండ్ర, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. నిండ్ర సింగిల్ విండో ఛైర్మన్‌గా ఇటీవల నియమితులైన వెంకటేశ్వరరావు.. స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ మాట్లాడుతూ చెరకు రైతులను దృష్టిలో పెట్టుకుని నేటమ్స్ షుగర్స్‌ను కొనుగోలు చేసేవారు ఇబ్బందులు తలెత్తకుండా వారికి బకాయిలు చెల్లించడంతో పాటు ఫ్యాక్టరీని నడిపేలా ఉండాలని, ఆ దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామన్నారు. తెదేపా నాయకులు సింగిల్ విండో ఛైర్మన్, డైరెక్టర్లు పెరుమాళ్‌రెడ్డి, శివలింగంను సత్కరించారు. నియోజకవర్గ జనసేన నాయకులు మెరుపుల మహేష్, మండల తెదేపా కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు చక్రపాణిరెడ్డి, చినబాబు, రవినాయుడు, బాబు యాదవ్, ఆనందరాజు, రఘుయాదవ్, దశరథ వాసు, భాస్కర్, ఆనందన్ పాల్గొన్నారు. **విజయపురం:** ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్.. కోసలనగరం పీఏసీఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సింగిల్ విండో ఛైర్మన్‌గా ఎన్నికైన బాబుయాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అగరం రామకృష్ణ పీఏసీఎస్ ఛైర్మన్ బాబునాయుడు పోతులరాజుకండ్రిగ పీఏసీఎస్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. నాయకులు ధనంజయయాదవ్, బాలసుబ్రహ్మణ్యంరాజు, రమేష్‌రాజు, దశరథరాజు, శివలింగం, మురళి, వేణుగోపాల్ నాయుడు, సుధాకర్, చినబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భానుప్రకాష్, వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న తెదేపా, జనసేన నాయకులు

మా ఊళ్లో ఇంతే..!

సాధారణంగా మురుగు కాలువలు రోడ్డుకు ఇరువైపులా ఉంటాయి కానీ.. లేదా ఒకవైపు కానీ నిర్మించి.. అందులోకి నివాసాల నుంచి వచ్చే వ్యర్థాలను పైపుల ద్వారా మళ్లిస్తారు. లేదంటే రోడ్డుకు అడ్డుగా కాలువ ఉంటే దానిపైన కల్వర్టు నిర్మిస్తారు. అయితే యాదమరి మండలం వెచ్చావూరిలో ప్రభుత్వ పాఠశాల వెనక వీధిలో వేసిన రోడ్డు మధ్యలో కాలువ తవ్వేసి వదిలేయటంతో ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ మార్గంలో నీరంతా వీధుల్లోనే ఉంటుందనీ, ఇందుకు కాలువ తీశారని గ్రామస్థులు చెబుతున్నా దీనిపై కనీసం పైకప్పు వేయాల్సిన అవసరం ఉంది. **-ఈనాడు, చిత్తూరు**

అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వండి

ఐరాల, న్యూస్‌టుడే: అధికారులు మండల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి, గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ మోహన్ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షాల దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌కో ఏఈ నీరజ మాట్లాడుతూ విద్యుత్తు బిల్లులు ఆదా చేసుకోవడానికి వినియోగదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు 1,300 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనకాయలు అందజేశామని వ్యవసాయశాఖ అధికారులు వివరించారు. తహసీల్దార్ లోకేశ్వరి, ఎంపీడీవో ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి: డీఆర్వో

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా సక్రమంగా రూపొందించాలని డీఆర్వో మోహన్ కుమార్ ఆదేశించారు. నగరపాలక కార్యాలయంలో బీఎల్వోలకు బుధవారం నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జాబితా రూపొందించాలని, మార్పులు, చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ కచ్చితంగా చేపట్టాలన్నారు. ఏఎస్వో సౌందర్‌రాజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీఎల్వోలకు అవగాహన కల్పించారు. ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ నరసింహ ప్రసాద్, చిత్తూరు అర్బన్, గ్రామీణ తహసీల్దార్లు జయప్రకాష్, కులశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో మోహన్ కుమార్

మధ్యవర్తిత్వ చట్టంపై అవగాహన తప్పనిసరి

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రజలు మధ్యవర్తిత్వం చట్టంపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా కేసులు చట్టానికి లోబడి త్వరగా పరిష్కరించుకోవచ్చని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. పట్టణంలోని సబ్‌కోర్టు సముదాయంలో మధ్యవర్తిత్వంపై నిర్వహించిన ర్యాలీని ఆయన బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి మధ్యవర్తిత్వం ద్వారా ఏళ్ల తరబడి న్యాయం కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా చట్టానికి లోబడి ఆర్డర్ తెచ్చుకోవచ్చన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయడానికే ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి, శేషసాయి పాఠశాల కరస్పాండెంట్ ఇంద్రజిత్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గాలి సురేష్‌బాబు, రాజేష్, కేకేసీ న్యాయ కళాశాల విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొన్నారు. నగరి, న్యూస్‌టుడే: స్థానిక కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. గత వారం రోజులుగా దీనిపై ప్రచారం చేపట్టి చివరిరోజు ప్రదర్శన నిర్వహించారు. కె.త్యాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వేలాయుధం, ఉపాధ్యక్షుడు నాగరాజు, న్యాయవాదులు, పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పుత్తూరు: ర్యాలీ ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, పక్కనే అదనపు జూనియర్ సివిల్ జడ్జి జానకి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి

నగరి.. ర్యాలీలో న్యాయవాదులు, విద్యార్థులు, అధ్యాపకులు

'సవరణకు లంచం డిమాండ్ చేశారు'

చిత్తూరు కలెక్టరేట్, జీడీనెల్లూరు, న్యూస్‌టుడే: రీసర్వే తర్వాత 1బిలో నమోదైన పొరపాటు సవరణకు మండలంలోని సర్వే సిబ్బంది లంచం డిమాండ్ చేశారని జీడీనెల్లూరు మండలం తిరువీధిగుప్పం గ్రామానికి చెందిన గోవిందరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై బుధవారం కలెక్టరేట్‌లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముక్కళతూరు రెవెన్యూలో 12 ఎకరాల భూమి.. తన మామ నాగరాజ్ సంబరం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉందన్నారు. 1బిలో సుబ్బులురెడ్డి అనే పేరు తప్పుగా నమోదైందన్నారు. గతంలో సర్వే నిమిత్తం సిబ్బంది వచ్చినప్పుడు సవరణకు డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విన్నవించారు.

గోవిందరెడ్డి

బాధిత కుటుంబానికి తెదేపా అండ

పాలసముద్రం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో మృతి చెందిన రైతు రాజశేఖర్ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీతో పాటు, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ తెలిపారు. బుధవారం స్థానిక పంచాయతీ కమ్మపాళ్యంలోని తెదేపా సీనియర్ నాయకుడు, పార్టీ వాణిజ్య విభాగ కార్యదర్శి రవినాయుడి కుమారుడు రాజశేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి వాసునాయుడు, తెలుగుమహిళ మాజీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, నిధి, అరుల్ నాధన్, సర్పంచి భానుప్రియ తంగరాజు, ఆరు మండలాల నాయకులు నివాళులర్పించారు.

రాజశేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే థామస్

● **రైతుల జాబితా సిద్ధం చేయండి.. తవణంపల్లె:** మామిడి కాయలు విక్రయించిన రైతుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ కోరారు. పైమాఘం, గాజులపల్లి, క్రిష్టాపురం రైతు సేవాకేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ తప్పులు లేకుండా పూర్తి జాబితా ఉండాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, తహసీల్దారు సుధాకర్, ఏవో ప్రవీణ్ పాల్గొన్నారు.

● **ప్లాస్టిక్ వినియోగంలో నియంత్రణ అవసరం.. పుత్తూరు:** ప్లాస్టిక్ వినియోగంలో నియంత్రణ లేకుంటే భవిష్యత్తు ప్రమాదకరమేనని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య పేర్కొన్నారు. కళాశాలలో బుధవారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా వృక్షశాస్త్రం, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వల్ల నష్టాలు, పునర్వినియోగం వల్ల ప్రయోజనాలకు సంబంధించి ప్రదర్శనశాల నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులు తిలకించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, ఎకో కన్వీనర్ పద్మావతి, అధ్యాపకులు సుజన, వాణిశ్రీ, శ్యామ్‌సన్‌రాజు, కందేరి శ్రీదేవి, వసంతకుమార్, నరసింహులు, హరిబాబు పాల్గొన్నారు.

విశ్రాంత ఎంఈవో మృతి

కృష్ణారెడ్డి

పూతలపట్టు, న్యూస్‌టుడే: విశ్రాంత మండల విద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి(64) ముత్తిరేవులలోని స్వగృహంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన సమయంలో ఆ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి తన జీతం నుంచి కొంత మొత్తం ఖర్చు చేసేవారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం తవణంపల్లె మండలం జొన్నగురుకల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నామని కుటుంబ సభ్యులు చెప్పారు. ఆయన మృతికి పలువురు అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు..

నగరి, న్యూస్‌టుడే: స్థానిక బైపాస్ రోడ్డులో సోమవారం ఆర్టీసీ బస్సు ఢీకొన్న దుర్ఘటనలో గాయపడిన విజయపురం మండలం కె.వి.శ్రీరామాపురానికి చెందిన జయరాజ్(75) చెన్నైలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు పేర్కొన్నారు.



జయరాజ్ (పాత చిత్రం)

సుపరిపాలనపై ప్రజల సంతృప్తి

గుడిపాల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే జగన్మోహన్ అన్నారు. ఇంటింటికీ మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం పానాటూరు, గొల్లమడుగు, బొమ్మసముద్రం, మరకాలకుప్పం గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. అనుపు గ్రామానికి వేసిన సీసీరోడ్డు ప్రారంభించారు. పిల్లలకు బ్యాట్లు, బంతులు అందజేశారు. **యాదమరి:** ఎమ్మెల్యే మురళీమోహన్.. 155 కమ్మపల్లి, పత్రపల్లి, సిద్దారెడ్డిపల్లి, కాశిరాళ్ల పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కాశిరాళ్ల పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. తెదేపా మండల అధ్యక్షుడు మురార్జీయాదవ్, ప్రధాన కార్యదర్శి రబీ, పీఏసీఎస్ ఛైర్మన్ చిత్ర పాల్గొన్నారు. **కార్వేటినగరం:** ఎమ్మెల్యే థామస్.. ఆలత్తూరు పంచాయతీ టీటీకండ్రిగలో పాల్గొని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిద్దిడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు చెంగల్రాయులుయాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, తెలుగు రైతు చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు జగన్నాధం, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు రవియాదవ్, జగన్నాధం, అన్నామలై, భాజపా నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు. **వెదురుకుప్పం:** నెమలగుంట కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలని స్థానిక యువత ఎమ్మెల్యే థామస్‌కు విన్నవించుకున్నారు. ● మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయుడి మృతి తీరని లోటని ఎమ్మెల్యే థామస్ అన్నారు. గొడుగుచింతలో భాస్కర్‌నాయుడి మృతదేహానికి నివాళులర్పించారు. చిట్టిబాబు సైతం నివాళులర్పించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

డ్రోన్ ఎగురవేస్తున్న పోలీసులు

డ్రోన్‌తో నేరాల అదుపు

పలమనేరు, న్యూస్‌టుడే: నేరాలను అదుపు చేయడానికి డ్రోన్ సాయం తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. గంగవరం పోలీసులు బుధవారం డ్రోన్ ద్వారా అసాంఘిక కార్యకలాపాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. గంగవరం మండలంలోని వైఎస్ఆర్ విగ్రహం సమీపంలోని ప్రైవేటు భూముల్లో, ఖాళీ ప్రదేశాల్లో డ్రోన్ ఎగురవేశారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

శాంతిపురం: స్థానిక ఐటీఐలో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తు గడువును పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని ప్రిన్సిపల్ శేషారెడ్డి తెలిపారు. ఈ నెల 20న ఆదివారం లోపు దరఖాస్తులను అందజేసి.. 23న కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) పలమనేరు: 80085 74580 కుప్పం పట్టణం: 80085 73490 పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని దండపల్లెరోడ్డు, షాదీమహల్ పరిసరాల్లో కాలువలు పూడిపోయాయి. రోడ్ల పక్కన చెత్త, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. **- స్థానికులు**

సమాధానం: కాలువలు శుభ్రం చేయించి పిచ్చి మొక్కలు తొలగిస్తాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎద్దుల చెరువు కట్ట సమీపంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు ఆ మేరకు స్పందించారు.

ఇచ్చిన మాట ప్రకారం హంద్రీ-నీవాకు నీళ్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పక్కన పీఎస్ మునిరత్నం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమకు నీటి కష్టాన్ని తీర్చేందుకు హంద్రీ-నీవా ప్రాజెక్టును తెదేపా ప్రభుత్వ హయాంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రారంభిస్తే.. ఇప్పుడు తెదేపా హయాంలో ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని అందిస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. నంద్యాల జిల్లాలోని మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీ-నీవా కాలువను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నట్లు వివరించారు. మరో రెండు నెలల్లో కుప్పానికి హంద్రీ-నీవా ద్వారా నీటిని అందించనున్నట్లు వివరించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు, నాయకులు ప్రేమ్‌కుమార్, వీజీ ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. దోమలకు ఆవాసాలు

✦ వ్యర్థాలతో పేరుకుపోతున్న జాగాలు ✦ పట్టించుకోని పుర అధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, మురుగు కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మున్సిపల్ చట్టం ప్రకారం పురపాలిక పరిధిలో ఖాళీ స్థలాలు ఉంటే అధికారులు వాటిపై తగిన చర్యలు తీసుకునే వీలుంది. సర్వే చేసిన స్థలాలను మొదట అధికారులు గుర్తించాలి. అందులో వాటి పరిమాణం ఎంత అనేది నమోదు చేయాలి. అంతే కాకుండా దాని యజమాని వివరాలు సేకరించి స్థలాన్ని ఎందుకు ఖాళీగా ఉంచారనే వివరాలను తీసుకోవాలి. అలాగే పన్నులూ విధించాలి. కానీ ఈ నిబంధనలేవీ అమలు కాకపోవడం గమనార్హం.

దండపల్లె రోడ్డులో ఖాళీ స్థలంలో పెరిగిన చెట్లు

ఖాళీ స్థలాలు ఎన్నో గుర్తించి నోటీసులు ఇచ్చిన పురపాలికలు

పలమనేరు	13
పుంగనూరు	25
కుప్పం	10

పలమనేరు, కుప్పం, పుంగనూరు మున్సిపల్ కార్యాలయాల పరిధిలో అధికారులు ఖాళీ స్థలాల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దాంతో పట్టణాల్లో ఎక్కడ చూసినా ముళ్లపొదలు, చెత్తాచెదారంతో పేరుకుపోయిన స్థలాలే దర్శనమిస్తున్నాయి. దీంతో దోమలు, పందులు, సర్పాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఖాళీ స్థలాల్లో అలాగే పలు కాలనీల్లో కనీసం ఫాగింగ్ చేయని పరిస్థితి ఉంది.

ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉంటే..

ఇక ప్రైవేటు స్థలాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి నుంచి పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది. ఇక ప్రభుత్వ స్థలాలు ఉంటే అధికారులు వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా అందులో నిర్మాణాలు చేపట్టాలి. కళాశాలలు, పాఠశాలలు, పార్కులు, ఆస్పత్రులు నిర్మించాలి. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.

సర్వే చేసి గుర్తిస్తాం

పురపాలికలో సర్వే చేసి ఖాళీ స్థలాలను గుర్తిస్తున్నాం. అందులో భాగంగా ఇప్పటికే స్థల యజమానులకు నోటీసులు జారీ చేశాం. తదుపరి చర్యలు తీసుకుంటాం.

- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్, పలమనేరు

మంగళంలో గంగజాతర

అమ్మవారికి దివ్వెలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

పుంగనూరు, న్యూస్‌టుడే: మంగళం గ్రామంలో బుధవారం గంగజాతర నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన జాతరలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు దివ్వెలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి చెల్లించారు. భక్తులు జంతు బలులు, దివ్వెలతో మొక్కులు తీర్చుకున్నారు.

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం

కరపత్రాలు అందజేస్తున్న అనసూయ, నాయకులు

శాంతిపురం: మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయ పేర్కొన్నారు. సొన్నేగానిపల్లె పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నాయకులు రవి, శివానంద పాల్గొన్నారు.

తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి

మహిళకు కరపత్రం అందిస్తున్న చల్లా బాబు

రొంపిచెర్ల: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రొంపిచెర్ల మండలం పెద్దమల్లెలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర కురవ సంఘం డైరెక్టర్ రమణ, నాయకులు రఘునాథరెడ్డి, రమణారెడ్డి, మదనమోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థినికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేసీ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 450 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య అలవాట్లపై విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యురాలు డా.శిల్ప సూచించారు. వైద్యులు కొండారెడ్డి, వినయ్, క్లబ్ సభ్యులు మహేష్, సెల్వం, సెందిల్, ప్రసాద్ పాల్గొన్నారు.

నమస్తే పథకంపై అవగాహన ర్యాలీ

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నమస్తే పథకం'పై బుధవారం పురపాలక పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టరు మునివెంకటప్ప మాట్లాడుతూ... శిక్షణ, అనుమతి లేని వ్యక్తి సెప్టిక్ ట్యాంకు, భూగర్భ డ్రైనేజీ లోపలికి ప్రవేశించరాదని, సెప్టిక్ ట్యాంకు, భూగర్భ డ్రైనేజీ వర్కర్లు నమస్తే పథకంలో నమోదు కావాలని పేర్కొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

పురుగు మందులు తనిఖీ చేస్తున్న అధికారులు

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కల్తీ క్రిమి సంహారక మందులు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే వ్యాపారులపై చర్యలు తప్పవని తిరుపతి జిల్లా ఏడీఏ ధనంజేయరెడ్డి హెచ్చరించారు. పట్టణంలో బుధవారం ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. నిల్వలు, రికార్డులు పరిశీలించారు. తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రవి, ఏవోలు రాధ, జ్యోతమ్మ పాల్గొన్నారు. **సదుం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ఏడీ ధనంజయరెడ్డి, విజిలెన్స్ సీఐ వెంకటరవి విస్తృతంగా తనిఖీలు చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు అందించాలన్నారు. ఏవో జ్యోత్స్న, విస్తరణాధికారి ఖాదర్ వలి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథయాత్ర

పుంగనూరు: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో పుంగనూరులో శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర నిర్వహించారు. ఎంబీటీ రోడ్డు నుంచి బజారువీధి, నాగపాళ్యం, మీదుగా కొత్తఇండ్లు వరకు కొనసాగింది.

వందనమల్లేశ్వరస్వామికి పూజలు

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని జగమర్ల అడవిలో దేవళంపేట ప్రాంతంలోని వందనమల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. అక్కడి శివలింగానికి అభిషేకాలు చేసి బిల్వ పత్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి మొక్కులు తీర్చుకున్నారు.

వానలు కురవాలని కప్పదేవర

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వానలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని పాతపేట గ్రామస్థులు బుధవారం భక్తిశ్రద్ధలతో కప్పదేవర నిర్వహించారు. రోకలికి రెండు వైపులా కప్పలను కట్టి వాటికి పూజలు చేసి డప్పు వాయిద్యాలతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. స్థానిక చెరువులో మట్టితో గంగమ్మ ప్రతిమను ఏర్పాటు చేసి పసుపు కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్య పరిరక్షణ.. బైరెడ్డిపల్లె: స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని కళాజాత బృందం సభ్యులు అన్నారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను నాగిరెడ్డిపల్లెలో బుధవారం కళాజాత బృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు వివరించారు. **లక్ష్యసాధనకు ప్రజల సహకారం.. శాంతిపురం:** స్వచ్ఛత లక్ష్య సాధనకు ప్రజలు సహకరించాల్సిందిగా ఎంపీడీవో కుమార్ కోరారు. మండల పరిధి దండికుప్పం పంచాయతీలో గ్రామ పారిశుద్ధ్యం-ప్రజల భాగస్వామ్యం అంశంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉపాధ్యాయులకు సత్కారం

కల్లూరు: ఎర్రపాపిరెడ్డిగారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శివలింగం, చంద్రశేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, విద్యాసాగర్‌లను బుధవారం ఎంఈవోలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, ప్రధానోపాధ్యాయురాలు శ్యామలతో పాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

పుంగనూరు గ్రామీణ: పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉచితంగా ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారం రోజుల పాటు ఓరియంటేషన్ తరగతులను బుధవారం ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమంలో బేసిక్స్, పాఠ్యాంశాలు, కరెంట్ అఫైర్స్ తదితర సబ్జెక్టులపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

చెత్తతో నిండిన కాలువ

పుంగనూరు మండలం గూడూరుపల్లె వీధుల్లోని కాలువలు అధ్వానంగా మారాయి. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది. ఫలితంగా స్థానికులు రోగాలబారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ఎంపీడీవో లీలామాధవి మాట్లాడుతూ.. వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

పార్కింగ్ స్థలం కాదు.. ఆర్టీసీ బస్టాండే..!

మండల కేంద్రమైన బైరెడ్డిపల్లెలో ఆర్టీసీ బస్టాండు వాహనాల పార్కింగ్ స్థలంగా మారింది. గతంలో పాలకులు..అధికారులు ముందుచూపు లేకుండా ఊరి చివర్లో బస్టాండు నిర్మాణం చేపట్టారు. బస్టాండు ప్రారంభించిన కొద్ది రోజులకే ఇక్కడ బస్సులు ఆగక అలంకారప్రాయంగా మారింది. బస్టాండు దుస్థితికి చేరడంతో స్థానికులు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

గ్రామాల పేర్లు మరిచిపోతే ఎలా..?

జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన పనుల్లో గ్రామాలను తెలిపే సూచిక బోర్డులు తొలగిపోయాయి. రోడ్డు విస్తరణ పనులు పూర్తయి మూడేళ్లు గడిచినా గ్రామాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులు అయోమయానికి గురవుతున్నారు. గతంలో జాతీయ రహదారిలో భద్రాచలం, నేలపల్లె, బసవరాజుకండ్రిగ, తులసమ్మ గుడి గ్రామాలను తెలిపే బోర్డులు ఉండేవి. తర్వాత వాటిని ఏర్పాటు చేయడంలో జాతీయ రహదారుల శాఖ అధికారులు అలసత్వం వహిస్తున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

ఈ గోతులు పూడేనా..?

వనమలదిన్నె మార్గంలోని స్థానిక రాంనగర్ సమీపంలో రోడ్డు దెబ్బతింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఏర్పడ్డ గోతుల కారణంగా పలువురు ప్రమాదానికి గురవుతున్నారు. అంతేకాకుండా రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తుండటంతో వాహనాల రాకపోకల సమయంలో ఇళ్లపైకి, పాదచారుల పైకి బురద నీళ్లు ఎగురుతున్నాయని స్థానికులు తెలిపారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు

ర్యాలీ నిర్వహిస్తున్న మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ అరీఫా, న్యాయవాదులు

కక్షిదారులు ముందుకు రావాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: పరిష్కారం కాని వివిధ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి అరీఫా అన్నారు. బుధవారం పట్టణంలో న్యాయవాదులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం కార్యక్రమాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఆకుల చెన్నకేశవులు, న్యాయవాదులు మల్లికార్జునరెడ్డి, సురేష్‌బాబు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో పరిష్కారం

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం మధ్యవర్తిత్వం అవసరమవుతుందని పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అలాగే గుడియాత్తం రోడ్డులో లోక్ అదాలత్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షంషీర్, న్యాయవాదులు ఆరిఫుల్లా, మొహిద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎల్ భాస్కర్

చెప్పినా పట్టించుకోవడం లేదు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి గూడూరుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 ఏళ్లుగా క్రీడా మైదానంగా వినియోగిస్తున్న స్థలంలో కొంతమంది ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, ఉత్తర్వులు లేకుండా ఆక్రమించి ఇది కమ్యూనిటీ స్థలమని విద్యార్థులను బుధవారం మైదానం నుంచి పంపేశారు. స్థలం విషయమై మంగళవారం పాఠశాల కమిటీ ఛైర్మన్ రమణ, గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లారీ బోల్తా.. మామిడి నేలపాలు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి ఏడోమైలు వద్ద జాతీయ రహదారిపై మామిడి కాయల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన ఘటనలో కాయలు నేలపాలయ్యాయి. కర్ణాటకలోని ముళబాగిలు నుంచి మామిడి కాయల లోడుతో తమిళనాడుకు వెళ్తున్న లారీ బుధవారం తెల్లవారుజామున రోడ్డు మలుపులో అదుపు తప్పి బోల్తాపడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డారు.

రోడ్డు పాలైన మామిడి కాయలు

పంటలపై ఏనుగుల దాడులు

గోగులమ్మ వంకలో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు, పాతపేట, బోడ్రెడ్డిగారిపల్లె పంచాయతీల్లో మంగళవారం అర్ధరాత్రి 16 ఏనుగుల గుంపు పంటలపై పడ్డాయి. కల్లూరుకు చెందిన రఫీ, వెంకటేష్ మామిడి చెట్లు, తలారివారిపల్లెకి చెందిన శ్రీనివాసులు పశుగ్రాసం, మంగళంపేటకు చెందిన రామకృష్ణయ్య మామిడి చెట్లు, పూరేడువారిపల్లెకు చెందిన గుర్రప్ప సాగు చేసిన ఎకరా వరిని నాశనం చేశాయి. చుక్కావారిపల్లెకు చెందిన శేఖర్ పొలంలోని పూల సాగు, టమాటా పంటను ధ్వంసం చేశాయి. ✦ కల్లూరు నుంచి గంటావారిపల్లెకు వెళ్లే ప్రధాన మార్గంలోని గోగులమ్మ వంక ప్రాంతంలో 16 ఏనుగులు బుధవారం సంచరించాయి.

భూసార పరీక్షలు తప్పనిసరి .. పెద్దపంజాణి: రైతులందరూ తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి హేమలత అన్నారు. బుధవారం మండలంలోని లింగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది గ్రామసభ నిర్వహించారు. అన్నదాత సుఖీభవ జాబితాలో పేర్లు చూసుకోవాలని, పేర్లు లేని రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

తెదేపా సీనియర్ నాయకుడి మృతి.. పెద్దపంజాణి: అమ్మరాజుపల్లెకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు ఓ. రెడ్డెప్పరెడ్డి(64) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతిపట్ల మండల తెదేపా నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెడ్డెప్పరెడ్డి భౌతికకాయానికి నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వేమారెడ్డి, రాజాకృష్ణారెడ్డి, మురహరిరెడ్డి నివాళులు అర్పించారు.

బాలిక అదృశ్యం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఓ బాలిక(15) బుధవారం అదృశ్యమైంది. బాలిక తల్లిదండ్రులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు సాయంత్రం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై అశ్వర్థనారాయణ తెలిపారు.

కరుణించని మేఘం.. రైతు ఆగమాగం

✦ అదును మీరిపోతున్న వేరుసెనగ సాగు

గుడుపల్లె ప్రాంతంలో కారుమబ్బులు

గుడుపల్లె, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గంలో నెలన్నరగా కురవని వర్షాలతో మెట్ట ప్రాంతంలో ఆహారధాన్యాల సాగు ఈ దఫా ప్రశ్నార్థకం కావడంతో సర్వత్రా రైతులు మదన పడుతున్నారు. పదిహేను రోజులుగా ఆకాశంలో మేఘాలు విహరిస్తున్నా.. కరుణించి వర్షించకపోవడంతో రైతులు ఉసూరుమంటున్నారు. వర్షాభావంతో ఓ పక్క బోరు బావుల్లో నీరింకిపోవడంతో సాగులో ఉన్న పంటలు ఎండుముఖం పడుతుండగా.. మరో పక్క గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొంటోంది.

జిల్లా పడమటి ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం, కుప్పం, రామకుప్పం, గుడుపల్లె మండలాల పరిధిలో గతేడాది అంతంత మాత్రంగా కురిసిన వర్షాలతో ఎక్కడా చెరువులకు నీరు చేరలేదు. ఈసారి ముంగారు వర్షాలు సైతం చిన్నపాటి వర్షాలకే పరిమితమైంది. దీంతో నియోజకవర్గంలోని చెరువులు దాదాపు ఎండుముఖం పట్టాయి. నెలన్నర రోజులు కావస్తున్నా వరుణుడి కటాక్షం లేక గుడుపల్లెలో కరవు ఛాయలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం హంద్రీ-నీవా జలాలనైనా పారిస్తుందో నని కోటి ఆశలతో ప్రజలు కాలువలపై కనుచూపు సారిస్తున్నారు.

రైతులు నాటేందుకు సిద్ధమైన రాగి నారు

పంట వదులుకునే పరిస్థితి

ప్రధానంగా అధిక కుటుంబాలు ఆహార ధాన్యాల్లో తమకు అవసరమైన రాగి పంటను ఏటా జులై నెలారంభంలో సాగు చేస్తారు. రాగి పైర్లు వదులుకుని రెండు నెలలు కావస్తోంది. ఇప్పటికైనా వరుణుడు కరుణిస్తే రాగి పంట సాగైనా చేసుకుంటాం.

- నరసింహప్ప, దిగువచిగర్లపల్లె, రైతు

మా భూమికి పట్టా చేసుకొని దౌర్జన్యం చేస్తున్నారు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తాతల కాలం నుంచి తాము సాగు చేస్తున్న భూమికి ఓ వ్యక్తి పట్టా చేయించుకుని దౌర్జన్యం చేస్తున్నారని బాధిత కుటుంబీకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తీర్థం గ్రామానికి చెందిన కృష్ణప్ప భార్య శాంతమ్మ సాగు చేస్తున్న 1.17 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన గోవిందస్వామి రెవెన్యూ అధికారుల నుంచి పట్టా చేయించుకున్నట్లు ఆరోపించారు. మా అనుభవంలోని భూమిని అక్రమంగా దున్నడంతో ప్రశ్నించిన తమపై కేసులు పెట్టి వేధిస్తున్నారని వాపోయారు. మా భూమిని ఇప్పించి న్యాయం చేయాలని తహసీల్దార్ ప్రసన్నకుమార్ ఎదుట విన్నవించారు. రెవెన్యూ రికార్డులు కలిగిన తాను సాగు చేస్తున్న భూమికి శాంతమ్మ కుటుంబీకులు అడ్డుపడి దౌర్జన్యం చేస్తున్నారని గోవిందస్వామి తహసీల్దార్‌కు రికార్డులు అందజేసి సమస్యను విన్నవించారు. గ్రామంలో విచారించి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
గురువారం జులై 17, 2025

ముత్యాలమ్మకు ఆషాఢం సారె

నల్లచెరువు గ్రామదేవత ముత్యాలమ్మ తల్లికి బుధవారం గ్రామస్థులు ఆషాఢం సారె సమర్పించారు. మహిళలు ఊరేగింపుగా బయలుదేరి వివిధ రకాల మిఠాయిలు, చలిమిడి, పానకాలు, పండ్లు సమర్పించారు. అమ్మవారిని పలు రకాల కూరగాయలు, పండ్లతో శాకంబరిగా అలంకరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. మాజీ సర్పంచి వర్రే శ్రీనివాసరావు, వర్రే బుల్లబ్బు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, అయినవిల్లి

గురుకులాల్లో మిగులు సీట్లకు కౌన్సెలింగ్ 21న

కాకినాడ నగరం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అంబేడ్కర్ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు మిగుల సీట్ల భర్తీకి ఈ నెల 21న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల జిల్లా సమన్వయ కర్త శైలజ తెలిపారు. కాకినాడ సాంబమూర్తినగర్‌లో అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆ రోజు ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర తరగతుల్లో మిగిలిన సీట్లను కూడా భర్తీచేస్తామని వివరించారు. పదో తరగతిలో ప్రవేశానికి 9వ తరగతి ఫైనల్ మార్కుల వివరాలు, స్టడీ ధ్రువీకరణ తీసుకురావాలని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి మొదటి సంవత్సరంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు అర్హులని చెప్పారు.

ఖరీఫ్‌లో కటకట

శివారు ఆయకట్టుకు నీరందక అన్నదాతల అగచాట్లు

న్యూస్‌టుడే, పి.గన్నవరం

శివారు ఆయకట్టుకు నీరందక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వేసిన చోట్ల నారు మడులు ఎండిపోతున్నాయని నాట్లు వేసేందుకు దమ్ము చేద్దామంటే నీరు అందడం లేదని వాపోతున్నారు. క్లోజర్ పిరియడ్‌లో కొన్ని పిల్లకాలువల్లో పూడిక తీశారు. ప్రధాన పంట కాలువల్లో తీయకపోవడం, బోదెలను బాగు చేయని కారణంగా ఖరీఫ్‌లో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

కుందాలపల్లిలో నీరందక బీడుగా మారిన పొలం

జిల్లాలోని పి.గన్నవరం మండలం నరేంద్రపురం, కుందాలపల్లి, ఉప్పలగుప్తం మండలం పేరాయి చెరువు శివారు ఆదిలక్ష్మీపురం, కూనవరం, కాట్రేనికోన మండలం పల్లంకుర్రు శివారు రామాలయంపేట, దాసరివారిపేట, ఐచెరువు వంటి శివారు ప్రాంత ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బంది పడు తున్నారు. బుధవారం 'న్యూస్‌టుడే' కుందాలపల్లి, నరేంద్రపురం, పప్పుల వారిపాలెంలో పరిశీలించింది. కుందాలపల్లి నుంచి అవిడి వరకు ఉన్న పంట కాలువలో పూడికను పొక్లెయిన్‌తో తీయిస్తున్నామని, ఖర్చులు తామే భరిస్తున్నామని స్థానిక రైతులు తెలిపారు. ఇక్కడ సుమారు 250 ఎకరాల్లో ఇబ్బంది ఉందన్నారు. నరేంద్రపురంలో సొంత డబ్బులు పెట్టుకుని బోదెను బాగు చేయిస్తున్నారు. ఇక్కడ సుమారు 150 ఎకరాలకు సాగునీరు అందడం లేదని వాపోతున్నారు.

అంతంతమాత్రంగా నిర్వహణ పనులు

పంటకాలువల్లో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి తూడు, గుర్రపుడెక్క వంటి పనులు చేసేందుకు ఓఅండ్ఎం నిధులు కేటాయించినప్పటికీ అంతంత మాత్రంగానే చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గన్నవరం ప్రధాన పంటకాలువలో పలుచోట్ల తూడు తొలగించకుండా తాత్సారం చేస్తున్నారు. ఈ కారణంగా ఇక్కడ ప్రవాహ వేగం తగ్గింది.

వర్షాలు లేక..: జూన్ మూడో వారం నుంచి వర్షాలు ఊపందుకోవాలి. జులైలోనూ ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు కురిస్తే శివారు ఆయకట్టుకు సైతం సమస్య లేకుండా ఉండేది. ప్రస్తుతం శివారు ప్రాంతాల్లో సమస్య మరింత పెరిగిందని రైతులు తెలిపారు.

దమ్ముచేద్దామంటే వీలులేదు

నేను మూడు ఎకరాల్లో వరిపంట సాగు చేస్తున్నాను. ఖరీఫ్ చేలు దమ్ము చేద్దామంటే నీరులేదు. మా ప్రాంతంలో సుమారు 150 ఎకరాలకు ఈ పరిస్థితి నెలకొంది. మూడు రోజులుగా అంతాకలిసి బోదెలో పూడిక తీయిస్తున్నాం. అధికారులు పరిశీలన చేసి సమస్యను పరిష్కరించాలి.

-కోట నాగభూషణం, రైతు, నరేంద్రపురం

సొంత సొమ్ముతో బాగుచేస్తున్నాం

ఓ వైపు సముద్రంలోకి గోదావరి జలాలను వదిలేస్తున్నారు. మాకు మాత్రం నీరు అందడం లేదు. కుందాలపల్లి నుంచి అవిడి వరకు పంటకాలువను సొంత డబ్బులు పెట్టుకుని నాలుగు రోజులుగా బాగుచేయిస్తున్నాం. శివారు ఆయకట్టు బీడును తలపిస్తోంది. ఏం చేయాలో అర్థంకావడంలేదు.

-మారిశెట్టి ధనరాజు, రైతు, కుందాలపల్లి

సమావేశంలో చర్చిస్తాం..

సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ నెల 18న పి.గన్నవరంలోని ఇరిగేషన్ సబ్‌డివిజన్ కార్యాలయంలో సాగునీటి సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో చర్చించి సమస్యను పరిష్కరిస్తాం. ప్రధాన పంట కాలువల్లో సాగునీరు పుష్కలంగా ఉంది.

-కె.వెంకటేశ్వరరావు, ఈఈ, గోదావరి సెంట్రల్ డెల్టా

అరకొర సభ్యులతో వెలవెలబోతున్న మందిరం

రాజోలు ఎంపీపీ అధ్యక్ష ఎన్నిక నేటికి వాయిదా

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు ఎంపీపీ ఎన్నిక గురువారానికి వాయిదా పడింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎన్నిక నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వైకాపాకు చెందిన ఐదుగురు, ఒక స్వతంత్ర ఎంపీటీసీ సభ్యుడు మాత్రమే హాజరయ్యారు. తెదేపా, జనసేన ఎంపీటీసీలు హాజరు కాలేదు. ఏడుగురి హాజరు తప్పనిసరి కాగా కోరం లేకపోవడంతో వాయిదా వేశామని ఎన్నికల పరిశీలకురాలు, డీఆర్వో రాజకుమారి తెలిపారు. ఈ నెల 14న లక్కవరంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం సమక్షంలో పొన్నమండ ఎంపీటీసీ సభ్యురాలు కడలి శ్రీదుర్గ పేరును ఎంపీపీ అభ్యర్థిగా

గైర్హాజరైన కూటమి సభ్యులు

ఖరారు చేశారు. ఈ నిర్ణయానికి అంతా ఆమోదం తెలిపారు. ఎన్నిక లాంఛనమే అనుకున్న సమయంలో కూటమి సభ్యులు గైర్హాజరు కావడం గమనార్హం.

అధిష్ఠానం ఆదేశాల మేరకే..

రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సతీమణి వెంకటలక్ష్మి ఈ పదవి కోసం అధిష్ఠానానికి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు నుంచి ఆదేశాల మేరకు తెదేపాకు చెందిన ఏడుగురు, జనసేనకు చెందిన ఐదుగురు సభ్యులు బుధవారం ఎమ్మెల్యే వరప్రసాద్ ఇంటికి వెళ్లారు. అధిష్ఠానం ఆదేశాలను ఆయన వారికి వివరించారు. దీంతో ఎన్నికకు దూరమైనట్లు సమాచారం.

అక్కరకురాని సైఫన్లు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

వెయ్యి ఎకరాల పైబడి ఆయకట్టు ముంపునకు గురికాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం రూ.2.34 కోట్లతో ఆత్రేయపురం మండలం లొల్ల, మెర్లపాలెం వద్ద నిర్మించిన సైఫన్లు నేటికీ వినియోగంలోకి రాలేదు. పనులు పూర్తయి నెల రోజులు కావస్తున్నా వీటిని మురుగు కాలువలకు అనుసంధానం చేయలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం ఆయకట్టు పొలాలు ముంపునకు గురికావడంతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. బ్యాంక్ కెనాల్ మట్టం పెరగడంతో ఈ సమస్య ఎదుర్కొన్నారు.

లొల్ల వద్ద నిర్మించిన సైఫన్

అలాంటి సమయంలో సైఫన్లు అందుబాటులో ఉంటే ఇబ్బంది ఉండేది కాదు. లొల్ల సైఫాన్ వద్ద డ్రెయిన్ తవ్వకం వంటి మట్టి పనులు చేయాల్సి ఉంది. మెర్లపాలెం వద్ద సైఫన్ వినియోగంలోకి తీసుకొద్దామంటే కొంతమంది రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మురుగునీరు పోయేందుకు, సాగునీటికి వేర్వేరుగా బోదెలు తవ్వమని కోరుతున్నారు. లేకుంటే సమస్య యథావిధిగా ఉంటుంది. ఇలా చేయాలంటే ప్రైవేట్ భూమిని కొనుగోలు చేయాలి. ఉన్నతాధికారులు కలుగజేసుకుని సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ర్యాలి కనకదుర్గ ఆలయం ఎదురుగా మరో సైఫన్ నిర్మించాల్సి ఉంది. వచ్చే వేసవిలో ఆ పనులు చేయనున్నట్లు తెలియవచ్చింది. తాత్కాలికంగా ప్రస్తుతం అక్కడ భూగర్భంలో ఉన్న తూరలను శుభ్రం చేసే పనులు చేశారు. ఈ విషయాన్ని డ్రెయిన్స్ ఏఈ జయలక్ష్మి వద్ద ప్రస్తావించగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

నదిలో కలిసిపోయిన కొబ్బరి చెట్టు ● అరెకరా కొబ్బరి తోట గోదావరిలో కలిసిపోయిందంటూ చూపిస్తున్న కె.గంగవరం మండలం శేరిలంకకు చెందిన రైతు కొండేపూడి దొరబాబు

కొబ్బరితోట.. కోతతో వెత

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గోదావరి జలాల ఆధారంగా రైతులు ఎంతో లబ్ధి పొందుతున్నారు. ఇదే సమయంలో వరదలు వచ్చిన ప్రతిసారీ నదీ తీరం వెంట ఉన్న రైతులు అంతే హడలిపోతున్నారు. తీరం కోతే అందుకు ప్రధాన కారణం. ఇలా వేల ఎకరాల రైతుల భూమి నదిలో కలిసిపోయింది. ఏటికేడు సమస్య తీవ్రమవుతున్నా చర్యలు శూన్యమనే చెప్పాలి. ప్రస్తుతం గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. ఇప్పటికే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వరద తాకిడికి పొలాలు, కొబ్బరి తోటలు నదిలో కలిసిపోతున్నాయి. కె.గంగవరం మండలం శేరిలంక, ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ పొడితిప్ప వద్ద కోతకుగురై నదిలో కలిసిపోయిన కొబ్బరి తోటల చిత్రాలే ఇందుకు నిదర్శనం. కోతను నివారించేందుకు నదీ తీరం వెంట రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలంటూ ఇక్కడి రైతులు కోరుతున్నారు.

-ఈనాడు, అమలాపురం, న్యూస్‌టుడే, కోనసీమ

అంతర్వేదిలో పర్యాటకంపై ప్రత్యేక శ్రద్ధ

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం శ్రద్ధ పెట్టింది. ఇప్పటికే కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్షేత్రం అనేక ఆలయాల కూడలితో పాటు గోదావరి సంగమం, లైట్‌హౌస్, విశాలమైన బీచ్‌లాంటి వనరులు ఉండటంతో వేలాది మంది భక్తులు, సందర్శకులు నిత్యం వస్తుంటారు. వీరికి మరింత ఆనందాన్ని కల్పించడానికి బోటింగ్, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే ప్రత్యేక బృందం పరిశీలన చేయనుంది. ఇప్పటికే పర్యాటకశాఖ అనుమతితో ప్రైవేట్ వ్యక్తులు సుమారు ఎనిమిది బోట్లు గోదావరిలో తిప్పుతూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వానికి కొంత ఆదాయాన్ని చెల్లిస్తున్నారు. వీరికితోడు ప్రభుత్వం రంగంలో కూడా ఇక్కడ పర్యాటకంగా అభివృద్ధి చేస్తే మరింత మందిని ఆకర్షించడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తక్కువ వ్యయంతో బోటింగ్ చేయడానికి వీలుంటుందని, వందలాది మందికి జీవనోపాధి కలుగుతుందని పర్యాటక ప్రేమికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, అంతర్వేది

స్థానికుల పర్యాటక బోట్లు

శిక్షణలో వైకుంఠపాళి ఆటాడుతున్న మహిళా నేతలు

మంచి పద్ధతులతో పాలనలో ముందుకు

మహిళా నేతలకు వైకుంఠపాళి, ఆటల ద్వారా శిక్షణ

సామర్లకోట, న్యూస్‌టుడే: మంచి పద్ధతులు పాటిస్తే నిచ్చెనలు ఎక్కి ఎలా ముందుకు వెళ్లొచ్చు, భర్తలకు పాలన అప్పగిస్తే పాముల రూపంలో ఎలా వెనుకబడిపోతామనేది.. వైకుంఠపాళి ఆట ద్వారా మహిళా ప్రజాప్రతినిధులకు బుధవారం సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో అవగాహన కల్పించారు. 'మార్పు ద్వారా విజేతలు' పేరిట ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మహిళా ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులకు ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఈటీసీలో మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. వివిధ అభ్యసన పద్ధతులు శిక్షణార్థులను ఆకట్టుకున్నాయి. నాయకత్వ, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, పంచాయతీరాజ్ వ్యవస్థలో బాధ్యతలు వంటి అంశాలు వివిధ ఆటల ద్వారా నేర్పించారు. శిక్షణార్థులకు ప్రిన్సిపల్ ప్రసాదరావు ధ్రువపత్రాలు అందజేశారు. ఉప ప్రిన్సిపల్ రమణ, డీడీవో శ్రీనివాసరావు, ఎంపీడీవోలు శర్మ, సుశీల పాల్గొన్నారు.

అటవీశాఖలో ఉద్యోగాల భర్తీకి చర్యలు

రాజానగరం: రాష్ట్ర అటవీశాఖలో 680 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) శాంతి ప్రియ పాండే తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలోని దివాన్‌చెరువు పరిధిలోని రాష్ట్ర అటవీ అకాడమీలో బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఎస్సీ వర్గీకరణపై సాంఘిక సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి కేటగిరీల వారీగా కేటాయించామన్నారు. రాష్ట్రంలో ఇంకా శిక్షణ పొందాల్సిన అధికారులు 400 మంది ఉన్నారన్నారు. రాజమహేంద్రవరంలో రాష్ట్ర అటవీ అకాడమీ నూతన భవన నిర్మాణ పనులు కేంద్ర ప్రజా పనుల విభాగానికి అప్పగించామన్నారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేయడమే లక్ష్యమన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

మంజూరు 19.. నిర్మాణం 1

❖ జిల్లాలో ముందుకు సాగని గోదాముల నిర్మాణం
❖ ఇదీ గత ప్రభుత్వ నిర్వాకం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

వైకాపా ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా బహుళార్థక సాధక గోదాముల నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చినా.. పూర్తి చేయడంలో చిత్తశుద్ధి కొరవడింది. గ్రామస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని బహుళార్థక సాధక గోదాముల నిర్మాణానికి అప్పట్లో నిర్ణయం తీసుకున్నారు. స్థలాల కొరత, రుణం మంజూరు, పీఏసీఎస్‌లు ఆ రుణం తిరిగి చెల్లించాల్సి ఉండటం, తదితర కారణాలతో గోదాముల నిర్మాణం ముందుకు సాగలేదు. జిల్లాలోని 22 మండలాల పరిధిలో మూడు విడతల్లో 215 గోదాముల నిర్మాణానికి అప్పట్లో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రతి పీఏసీఎస్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే దానిపై రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఒక్క ముమ్మిడివరంలో మాత్రమే నిర్మాణం పూర్తి చేశారు.

ఈ ప్రాంతాల్లో..: బహుళార్థక సార్థక గోదాముల నిర్మాణానికి మొదటి విడతలో 5, రెండో విడతలో 14 చోట్ల స్థలాలను కేటాయించారు. మొదటి విడతలో ముమ్మిడివరం, రాజోలు, ఆలమూరు, చొప్పెల్ల, మాచవరం, రెండో విడతలో ఆత్రేయపురం, ద్రాక్షారామ, అనాతవరం, క్రాపచింతలపూడి (రాణేలంక), ఏడిద, చెల్లూరు, నల్లూరు, నేదునూరు, కేశవరం, మునిపల్లి, దేవరపల్లి, మసకపల్లి, మోరిపాడు, టేకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో గోదాముల నిర్మాణానికి స్థలాలను గుర్తించారు. వెయ్యి టన్నుల గోదాములను 45 మీటర్ల పొడవు, 40 మీటర్ల వెడల్పుతో నిర్మించడానికి 50 సెంట్లు, 500 టన్నుల గోదాములకు 40 మీటర్ల పొడవు, 32 మీటర్ల వెడల్పుతో నిర్మించడానికి 32 సెంట్లు స్థలం అవసరమని గుర్తించారు. రాజోలు, ఆలమూరులో గుర్తించిన స్థలాలు గోదాముల నిర్మాణానికి అనువుగా లేవని రద్దు చేశారు. అయినవిల్లి మండలం నేదునూరు(సావరం) గుర్తించిన స్థలం దేవాదాయ శాఖకు చెందినది కావడం.. అక్కడ లీజు అగ్రిమెంట్ పెండింగ్‌లో ఉండటం, మునిపల్లి, మసకపల్లి, మోరిపాడుల్లో గోదాముల నిర్మాణానికి స్థలాలు అనువుగా లేవనే కారణంగా రద్దు చేశారు. మిగిలిన చోట్ల టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినా పనులు జరగలేదు.

ముమ్మిడివరంలో పూర్తయిన 500 మెట్రిక్ టన్నుల గోదాం

ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు..

ముమ్మిడివరంలో నిర్మించిన గోదాముకు సంబంధించి బిల్లులు చెల్లించాల్సి ఉండటంతో గుత్తేదారు ప్రభుత్వానికి అప్పగించలేదు. జిల్లాలో మిగిలిన చోట్ల గోదాముల నిర్మాణంపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

-రాధాకృష్ణారావు, జిల్లా సహకార అధికారి

నిర్మాణ ఒప్పందం ఇలా..

పీఏసీఎస్‌లకు పాలకవర్గాలు లేకపోవడంతో అప్పటి వైకాపా పాలకులు అధికారుల ద్వారా కొన్ని సంఘాల పరిధిలో వీటి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. 500 టన్నుల గోదాములకు రూ.40 లక్షలు, వెయ్యి టన్నుల గోదాములకు రూ.60 లక్షల అంచనాలతో అనుమతులు ఇచ్చారు. వీటి నిర్మాణానికి నాబార్డు రుణం ఇస్తుంది. 4 శాతం వడ్డీతో పీఏసీఎస్‌లు 33 ఏళ్ల పాటు వాయిదాలు చెల్లించాలి. వడ్డీలో 3 శాతం ఆయా పీఏసీఎస్‌లకు ప్రభుత్వం తిరిగి చెల్లించేలా ఒప్పందంలో పేర్కొన్నారు.

విద్యార్థులు చక్కగా చదివేలా సౌకర్యాలు

అల్లవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా చదుకునేలా రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమశాఖ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఆ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం ఆయన అల్లవరం మండలం గోడిలోని బాలబాలికల గురుకుల పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలబాలిక పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి సీఎస్ఆర్, ఉపాధి హామీ నిధులు రూ.30 లక్షలతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాస్మొటిక్ ఛార్జీలకు బదులుగా అన్ని రకాల వస్తువులతో కిట్లు అందస్తామన్నారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ 2014-19 మధ్య వసతి గృహాలను అభివృద్ధి చేశామన్నారు. తర్వాత వైకాపా వీటివైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఆర్డీవో కె.మాధవి, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అముడా ఛైర్మన్ సోంబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, డీసీవో శైలజ, నాగదుర్గ, జగతా శ్రీను, జి.వెంకటేశ్వరమ్మ, శ్రీదేవి, తహసీల్దార్ నరసింహారావు పాల్గొన్నారు.

జేఈఈ, నీట్‌కు దీర్ఘకాలిక శిక్షణ

జేఈఈ, నీట్‌లో త్రుటిలో సీట్లు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు దీర్ఘకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఐఐటీ, నీట్ ఎక్సలెన్స్ కేంద్రాలను పదికి పెంచామన్నారు. అధికారం పోయాక వైకాపా నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. కూటమి నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

గోడి గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులకు శిలాఫలకం ఆవిష్కరణలో మంత్రి వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే ఆనందరావు

శిరస్త్రాణం ధరించకపోతే అనుమతించొద్దు

మండపేట, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నియంత్రణపై దృష్టిసారించామని జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు చెప్పారు. ప్రమాదాల నివారణకు జిల్లాలో ప్రతి వారం డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. బుధవారం మండపేట ఎంవీఐ కార్యాలయాన్ని ఆయన తనిఖీచేశారు. ఎంవీఐ శ్రీదేవి లక్ష్మితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రహదారి ప్రమాదాల్లో హెల్మెట్ లేని కారణంగా సంఘటన స్థలంలోనే ఎక్కువ మంది మృతిచెందుతున్నారని చెప్పారు. ఇంజినీరింగ్ కళాశాలలకు ద్విచక్ర వాహనాలపై వచ్చే విద్యార్థులు హెల్మెట్ ధరించకపోతే ప్రాంగణంలోకి అనుమతించవద్దని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించామని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖకు రూ.127 కోట్ల లక్ష్యం విధించగా వాహనాల లైసెన్సులు, పన్నులతో పాటు అపరాధ రుసుములు కలిపి ఇప్పటివరకు రూ.47 కోట్లు వసూలు చేశామని చెప్పారు. మొత్తంగా 2,829 కేసులు నమోదైతే రూ.1.70 కోట్లు అపరాధ రుసుం విధించామని వెల్లడించారు.


మాట్లాడుతున్న డీటీవో శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీదేవిలక్ష్మి

(c) eenadu

పెరిగి.. శాంతించిన గోదావరి

గోదావరి వరద మూడు రోజుల క్రితం వరకు పెరిగింది. బుధవారం నాటికి తగ్గిపోవడంతో నదిలో ఇసుక తిన్నెలు బయట పడ్డాయి. పి.గన్నవరం వద్ద కాటన్, డొక్కా సీతమ్మ అక్విడక్టుల వద్ద ఖానాలు బయటకు కనిపిస్తున్నాయి. బూరుగులంక, బెల్లంపూడి లంక, వై.వి.పాలెం ఏటిగట్టు దిగువన మర్రిమూల, అయోధ్య లంక, కనకాయలంక రేవుల్లో బురద బయటపడి పడవలు ఎక్కేందుకు లంక గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఒడ్డున ఉండి పోయిన వేట పడవలను నీటిలోకి నెట్టడానికి మత్స్యకారులు ఇబ్బంది పడ్డారు. - న్యూస్‌టుడే, పి.గన్నవరం

కొంత మెరుగుపడితే.. మరింత ఆదరణ

ఐవీఆర్ఎస్ సర్వేలో ఆర్టీసీకి తొమ్మిదో స్థానం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం:

ఆర్టీసీ బస్టాండ్లలో సదుపాయాలపై చరవాణితో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలిపే విధానాన్ని ఆర్టీసీ ఇటీవల అమల్లోకి తెచ్చింది. దీనికి అదనంగా ఐవీఆర్ఎస్ సర్వేనూ నిర్వహిస్తోంది. ప్రయాణికులకు అందుతున్న సేవలతో పాటు బస్టాండ్ ప్రాంగణాల్లో నెలకొన్న వసతుల లేమి, అందులో తెలియజేయవచ్చు.

ఇలా పని చేస్తుంది..

ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాత ఏపీజీవోవీసర్వే.కామ్ లింక్ తెరుచుకుంటుంది. ఆర్టీసీ బస్టాండ్‌పై సర్వే అంటూ వివిధ అంశాలకు సంబంధించిన ప్రశ్నలు కనిపిస్తాయి. వాటికి అవును.. కాదు.. బాగుంది.. బాగాలేదన్న సమాధానాలుంటాయి. వీటిని పూరిస్తే చాలు. నేరుగా ఏపీ సర్వే వెబ్‌సైట్‌కు వెళ్తుంది. ✦ జిల్లాలోని అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురం ఆర్టీసీ డిపోలున్నాయి. వీటి పరిధిలో 300 బస్సులున్నాయి. రోజుకు రూ.47 లక్షల ఆదాయం వస్తోంది. ఐవీఆర్ఎస్ సర్వేలో రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తొమ్మిదో స్థానంలో ఉంది.

అమలాపురం ఆర్టీసీ బస్టాండులో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తున్న ప్రయాణికుడు

బస్టాండ్ల నిర్వహణపై అసంతృప్తి

సేవల్లో 70 శాతం వరకు ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేయగా.. బస్టాండ్ల నిర్వహణ విషయంలో ఆ సంఖ్య తక్కువగా ఉంది. బస్‌స్టేషన్‌లో శుభ్రత, వెయిటింగ్ ప్రాంతాల నిర్వహణలో 57 మంది సంతృప్తి వ్యక్తం చేస్తే.. 43 మంది బాగా లేదని చెప్పారు. తాగునీటి సదుపాయం ఉందని 54 మంది, లేదని 46 మంది చెప్పారు. టాయిలెట్స్ ఉన్నాయని 62 మంది, లేవని 38 మంది, బస్సుల షెడ్యూల్, రూట్ల గురించి సమాచారం అందుబాటులో ఉందని 62 మంది, లేదని 38 మంది చెప్పారు. 'ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. తాగునీరు అందించడంతోపాటు మరుగుదొడ్లు సక్రమంగా నిర్వహించేలా సిబ్బందికి సూచనలు చేశాం.' అని ప్రజా రవాణా అధికారి రాఘవకుమార్ అన్నారు.

ప్రశ్నలివే.. (జిల్లాలో నాలుగు డిపోల పరిధిలో వందమంది అందించిన సమాధానాలు)

క్యూఆర్‌కోడ్ (మొదటి వరుస) | ఐవీఆర్ఎస్ (రెండో వరుస)

ప్రశ్న		అవును	లేదు
1. మీరు ఇటీవల ప్రయాణించిన ఆర్టీసీ దూరప్రాంత సర్వీసు సమయానికి బయలుదేరిందా.?	క్యూఆర్‌కోడ్	71	29
	ఐవీఆర్ఎస్	73	27
2. మీరు ఇటీవల ప్రయాణించిన దూరప్రాంత సర్వీసు సమయానికి గమ్యస్థానానికి చేరుకుందా.?	క్యూఆర్‌కోడ్	67	33
	ఐవీఆర్ఎస్	67	33
3. డ్రైవరు, కండక్టర్ ప్రవర్తన ఎలా ఉంది. (బాగుంది / బాలేదు)	క్యూఆర్‌కోడ్	71	29
	ఐవీఆర్ఎస్	72	28
4. బస్సులో ప్రయాణం సురక్షితం అని మీరు భావిస్తున్నారా.?	క్యూఆర్‌కోడ్	72	28
	ఐవీఆర్ఎస్	72	28

యోగా కోర్సులకు దరఖాస్తులు

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా శ్రీరాప్తి రామా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమో ఇన్ యోగా (ఒక సంవత్సరం పార్ట్‌టైమ్ కోర్సు), 3నెలలు యోగా సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం తెలిపారు. కానవరంలోని సంస్థలో 50 సీట్ల చొప్పున కోర్సు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 17 నుంచి, ఆగస్టు 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆగస్టు 21న కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 7382308440 నంబరుకి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

ప్రతిభావంతులైన కమ్మ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు

మండపేట, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన కమ్మ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని మండపేట కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు రెడ్డి రాధాకృష్ణ చెప్పారు. పది, ఇంటర్ ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యకు వెళ్లే నిరుపేద కమ్మ విద్యార్థులకు చేయూతనిస్తామన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సంఘం కార్యాలయం, ఎంపీఎస్ పాఠశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు.

అటవీ సంరక్షణలో ఎఫ్‌బీవోల పాత్ర కీలకం

రాజానగరం, న్యూస్‌టుడే: అటవీ సంరక్షణలో ఫారెస్ట్ బీట్ అధికారుల (ఎఫ్‌బీఓ) పాత్ర కీలకమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఏపీసీసీఎఫ్) శాంతిప్రియ పాండే అన్నారు. దివాన్‌చెరువు అభయారణ్యం పరిధిలోని రాష్ట్ర అటవీ అకాడమీలో 12వ ఎఫ్‌బీఓ బృందానికి ఆరు నెలల శిక్షణ ముగిసిన నేపథ్యంలో బుధవారం స్నాతకోత్సవం నిర్వహించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో అమలు చేసి వృత్తిలో, జీవితంలో అభివృద్ధిలోకి రావాలని శాంతిప్రియ ఆకాంక్షించారు. రాజమహేంద్రవరం అటవీశాఖ సర్కిల్ సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో 21.5 శాతం అటవీ భూములను రక్షించే విధులలో అటవీశాఖ ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఎఫ్‌బీఓలకు ధ్రువపత్రాలు అందజేశారు. శిక్షణలో అకడమిక్, స్పోర్ట్స్ తదితర విభాగాలలో ప్రతిభ కనబరచిన రాజమహేంద్రవరం డివిజన్ ఎఫ్‌బీఓ కె.జయశ్రీ, చింతూరు డివిజన్ ఎఫ్‌బీవో కె.సునీతకు స్వర్ణ పతకాలు అందజేశారు. క్రీడా మైదానంలో ఎఫ్‌బీవోల మార్చ్‌ఫాస్ట్, గార్డ్ ఆఫ్ ఆనర్‌ను అటవీ అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో అటవీ అకాడమీ డైరెక్టర్ బి. విజయకుమార్, జిల్లా అటవీ అధికారి వి.ప్రభాకరరావు, పీడీలు ఆడమ్ రాజు, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ పతకం అందుకుంటున్న కె.జయశ్రీ

సహకార సంఘాలకు పూర్వ వైభవం : మంత్రి సుభాష్

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పూర్వ వైభవం తీసుకొచ్చి రైతులకు అండగా నిలుస్తామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ద్రాక్షారామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీ హరీష్ మాధుర్‌తో కలిసి మంత్రి హాజరై మాట్లాడారు. పీఏసీఎస్‌ల పనితీరు దాదాపు మరుగునపడిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత అన్ని వ్యవస్థలకు పునరుజ్జీవం తీసుకొచ్చి బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.48,402 కోట్లు కేటాయించి రైతులపక్షాన ప్రభుత్వం నిలిచిందన్నారు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో సొమ్ము నేరుగా జమచేస్తామని వివరించారు. ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ద్రాక్షారామ పీఏసీఎస్ నూతన ఛైర్మన్ ముప్పనపల్లి గణేష్, సభ్యులు అల్లం రామకృష్ణ, అల్లక మల్లికార్జున ప్రమాణస్వీకారం చేయగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ అభినందించారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, జనసేన నాయకుడు పోలిశెట్టి చంద్రశేఖర్, రాయపురెడ్డి రాజా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నూతన ఛైర్మన్ గణేష్‌కు నియామకపత్రం అందిస్తున్న మంత్రి సుభాష్, ఎంపీ హరీష్‌మాధుర్

కొత్తపేటలో ఉద్యోగ మేళా నేడు

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కె.పి.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.బి. మోటార్స్, కె.పి.పి. పేపర్స్, అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్, ఫాక్స్‌కాన్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర కంపెనీల్లో సుమారు 820 పోస్టులు భర్తీ చేస్తారన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, పీజీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు తగిన ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు. వివరాలకు 8179824845 నంబరులో సంప్రదించాలన్నారు.

మరింత సమర్థంగా.. సముదాయ సమావేశాలు

నిర్వహణ నిధులు రూ.25 వేల నుంచి రూ.లక్షకు పెంపు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్కారు బడుల్లో ప్రమాణాల పెంపునకు పెద్దపీట వేస్తోంది. పాఠశాలలకు అవసరమైన నిధులను జాప్యం లేకుండా విడుదల చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో పాఠశాలల్లో సుద్ద ముక్కలు కొనడానికీ నిధులు ఇవ్వని పరిస్థితి. ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి పాఠశాల కాంప్లెక్స్ (సముదాయ) సమావేశాలు నిర్వహిస్తారు. ఇక ఇవి ఫలవంతమయ్యేలా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది.

ముమ్మిడివరంలో క్లస్టర్ సమావేశం(పాత చిత్రం)

జిల్లాలో ఇలా..: జిల్లాలో గతంలో 123 పాఠశాల కాంప్లెక్స్‌లు ఉండేవి. ఒక్కో కాంప్లెక్స్ పరిధిలో 10 పాఠశాలలు తక్కువ కాకుండా ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేవారు. వీటిని మరింత సమర్థంగా నిర్వహించాలనే లక్ష్యంతో విద్యార్థుల సంఖ్య, జనాభా ప్రకారం వాటిని 87 సముదాయాలకు కుదించారు. గత ప్రభుత్వంలో ఒక్కో సముదాయానికి రూ.25 వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం దీనిని రూ.లక్షకు పెంచారు. ప్రభుత్వం ఇప్పటికే ఎంఆర్సీ, కాంపోజిట్ గ్రాంట్లను 50 శాతం విడుదల చేసింది. ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించి మెరుగైన బోధన అందించేలా సపోర్టింగ్ ఆండ్రాగోజికల్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్) కార్యక్రమం జరుగుతోంది. ఈ నెల 19 నుంచి ఉపాధ్యాయులకు సమావేశాలు నిర్వహించనున్నారు. పాఠ్యాంశాల నిపుణులు, రిసోర్స్ పర్సన్లు(ఆర్‌పీ) అవగాహన కల్పించనున్నారు.

షెడ్యూల్ రావాల్సి ఉంది..

పాఠశాల సముదాయ సమావేశాల నిర్వహణకు సంబంధించి షెడ్యూలు రావాల్సి ఉంది. ప్రస్తుతం సాల్ట్ కార్యక్రమం జరుగుతోంది. కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ నిధులు రూ.లక్షకు పెంచారు. ఎంఆర్సీ, కాంపోజిట్ గ్రాంట్లను ప్రభుత్వం విడుదల చేసింది. సముదాయ సమావేశాల్లో అనుసరించాల్సిన బోధన సక్రమంగా జరుగుతుంది.

-పిల్లి రాంబాబు, సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి

బహిరంగ ప్రకటన

డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, ద్రాక్షారామ గ్రామ కాపురస్తులు కర్రి భీమశంకరరావు గారి భార్య శ్రీమతి కర్రి గంగాభవాని మాకు యిచ్చిన సంజాయిషి మేరకు ఈ పేపరు ప్రకటన మూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని రామచంద్రపురం మండలం, నెలపర్తిపాడు శివారు మట్లచెరువు గ్రామస్థులు పలివెల సత్యానందం (లేటు) గారి భార్య 1) పలివెల సీతారత్నం మరియు పలివెల సత్యానందం (లేటు) గారి కుమారుడు పలివెల కిరణ్ మోజెస్ ఇరువురు కలిసి వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో గల ద్రాక్షారామ గ్రామం తాలూకు పాత డాబా ఇంటిని నా క్లైంట్ క్రియపరిచి ఉన్నారు. ఇప్పటికే మా క్లైంట్ పార్ట్ పేమెంట్ చెల్లించి సదరు ఆస్తికి యజమానులిద్దరి వద్ద నుండి క్రియ అగ్రిమెంట్ కూడా రాయించుకుని ఉన్నారు. అంతేకాకుండా ఈనెలలో అనగా జులై 2025లో నా క్లైంట్ పేరున మిగిలిన క్రియ ప్రతిఫలం చెల్లించి రిజిస్టర్ క్రియ దస్తావేజును క్లైంట్ పేరున రాయించుకొనుటకు ఏర్పాటు చేసుకుని ఉన్నారు. ఈ ఆస్తి విషయమై ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు కాని లేదా ఆక్షేపణలుకాని లేదా ఏవేని లావాదేవీలు ఉన్నయెడల ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి ఏడు రోజుల లోపుగా ఈ క్రింది చిరునామాలోని లాయర్ గారి చిరునామాకు నేరుగా వచ్చి తెలియజేయగలరు. అట్లు ఏవేని అభ్యంతరాలు, ఆక్షేపణలు వారం రోజులలోగా ఎవరి వద్దనుండి రానియెడల నా క్లైంట్ కొనుగోలు చేసే ఆస్తి ఏవిధమైన లావాదేవీలు లేని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి ద్రాక్షారామ సబ్-రిజిస్ట్రార్ గారి కార్యాలయంలో మా క్లైంట్ పేరున రిజిస్ట్రేషన్ చేయించుకొనెదరని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తూ సదరు గడువు దాటిన తరువాత వచ్చే ఏవిధమైన అభ్యంతరాలు లేదా ఆక్షేపణలు పరిగణనలోనికి తీసుకొనబడవని మరియు ఎట్టి క్లైములు నా క్లైంట్‌ను బైండ్ చేయజాలవని ఇందుమూలంగా యావన్మందికి ఈ పత్రికాముఖంగా తెలియజేయడం అయినది.

క్రియ ఆస్తికి షెడ్యూలు

డా॥ బీ.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, ద్రాక్షారామ సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో చేరిన ద్రాక్షారామ గ్రామ పంచాయతీ పరిధిలోని ద్రాక్షారామ గ్రామం తాలూకు Survey No. 260-1రులో మొత్తం 5 ప్రతులలోగల 343 చదరపు గజాలు నివేశన స్థలం, అందలి పాత డోర్ నెం. 8-48, 8-46, 7-75లకు ప్రస్తుత కొత్త డోర్ నెం. 7-64 (అసెస్‌మెంట్ నెం. 1367రు) RCC గ్రౌండ్‌ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ డాబా ఇంటికి హద్దులు.

తూర్పు: గిరజాల బేబీ రత్నం గారి డాబా ఇల్లు, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** దవులూరి సత్యనారాయణ గారి ఇంటి గోడ కొంతమేర మరియు కర్రి భీమశంకరం డాబా, **దక్షిణం:** మహమ్మద్ జైనా షరీఫ్ వగైరాల స్థలం. సదరు హద్దుల మధ్యస్తంగల డాబా ఇల్లు అందలి సమస్తంగల యావత్తు యీజిమెంట్ హక్కులు సర్వం సహా.

కర్రి రామకృష్ణ, న్యాయవాది.
స్థలం: ద్రాక్షారామ,
తేది: 16-7-2025.
సెల్ నెం: 99080 31301

ఆగస్టు నుంచి పూర్తిస్థాయిలో ఇన్‌పేషెంట్ సేవలు

యానాం, న్యూస్‌టుడే: యానాంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభమైన పుదుచ్చేరి వైద్య విజ్ఞాన సంస్థ(జిప్‌మెర్) కన్సల్టింగ్ యూనిట్లో సర్జరీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ విభాగాలలో రోగులు వైద్య చికిత్స పొందేందుకు ఇన్‌పేషెంట్ సేవలు ఆగస్టు మూడో వారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఒప్పంద ప్రాతిపదికన పది మంది వైద్యులు, ఏడుగురు స్పెషలిస్టు వైద్యుల నియామకానికి జులై 4న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎనిమిది మంది వైద్యుల్ని, జనరల్ మెడిసిన్, ఎనస్థీషియాలజీ, గైనకాలజీ, జనరల్ సర్జరీ స్పెషలిస్టులకు నియామక ఉత్తర్వులు పంపించారు. ఆర్థోపెడిక్, పెడియాట్రీ, గైనకాలజీ, ఎనస్థీషియా వైద్యులు, 27 మంది నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారు. పొరుగుసేవల విధానంలో 25 మంది నర్సుల్ని ఎంపిక చేసి పుదుచ్చేరి జిప్‌మెర్‌లో వీరికి బుధవారం నుంచి నెల రోజుల పాటు శిక్షణ ప్రారంభించారు. జూన్ 25న పది పడకల డయాలిసిస్ యూనిట్ ప్రారంభించి ఇంత వరకు 200 మందికి డయాలిసిస్ చేశామని, జూన్ 27 నుంచి జనరల్ మెడిసిన్ ఇన్‌పేషెంట్ సేవలు ప్రారంభించామని ప్రధాన వైద్యాధికారి ఆనందరాజు తెలిపారు. ఆరోగ్యశ్రీ, తదితర పత్రాలు ఉన్నవారికి ఉచితంగా, ఇతరులకు రూ.1600 డయాలిసిస్‌కు వసూలు చేస్తున్నామన్నారు. వైద్యపరీక్షల నిర్వహణకు లేబొరేటరీ, అమృత్ ఫార్మసీ ఆగస్టులో ప్రారంభమవుతాయన్నారు. ఆగస్టు 15 నుంచి సర్జరీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ విభాగాల్లో 35 పడకలతో ఇన్‌పేషెంట్ సేవలు అందుబాటులోకి తేవడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.

జిప్‌మెర్

మధ్యవర్తిత్వమే ప్రయోజనం

రామచంద్రపురం: రామచంద్రపురం మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు మధ్యవర్తిత్వం మేలు అంటూ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. లోక్‌అదాలత్ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. రాజీ చేయదగ్గ కేసుల్లో కక్షిదారులు వ్యయప్రయాసలకు లోనవకుండా రాజీ మార్గం అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీపీ లకాని పద్మ కమలకుమారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహనరసింహమూర్తి, స్పోర్ట్స్ కార్యదర్శి నాదే నారాయణరావు, మాజీ ఉపాధ్యక్షుడు పలివెల సత్యనారాయణ, మధ్యవర్తిత్వంపై శిక్షణపొందిన దొమ్మలపాటి సత్యనారాయణ, కె.వి.సత్యవాణి, బండి శ్రీనివాస్, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో జడ్జి వెంకటేశ్వరరావు, న్యాయవాదులు

ఏపీఈజీఏ కమిటీల నియామకం పూర్తిచేయాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీఈజీఏ) తాలూకా యూనిట్ కమిటీలను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ కోరారు. ముమ్మిడివరంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం వద్ద బుధవారం ఆఫీస్ బేరర్స్, తాలూకా కమిటీ నాయకుల సమావేశాన్ని అడహక్ కమిటీ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వీరబాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బాపూజీ మాట్లాడుతూ తాలూకా యూనిట్ కమిటీలను పూర్తి చేసి ఆగస్టు మొదటి వారంలో భారీ సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులతో జిల్లా కౌన్సిల్ సభను ఏర్పాటు చేయాలన్నారు. ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి ఓడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం హర్షణీయమన్నారు. సమావేశంలో అడహక్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.మల్లిబాబు, కోశాధికారి రాజకుమారి, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, కొప్పిశెట్టి గణేష్, పి.కామేశ్వరరావు, మద్దాల శ్రీనివాస్, కొమ్ముల స్వామినాయుడు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాపూజీ

ఎస్సై, కానిస్టేబుల్ కుటుంబాలకు చేయూత

ఆలమూరు: ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందిన అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. దాతల సహకారంతో సమకూర్చిన రూ.16.5 లక్షలను ఆయా కుటుంబాలకు అందజేశారు. రాజమహేంద్రవరంలోని ఎస్సై అశోక్ కుటుంబానికి రూ.12 లక్షలు, ఆలమూరులోని కానిస్టేబుల్ కుటుంబానికి రూ.4.5 లక్షలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్, మండల తెదేపా అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, సాలి సత్యనారాయణ, నెల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు

పాముకాటుతో వ్యాపారి మృతి

అంబాజీపేట, న్యూస్‌టుడే: ముక్కామల కూడలిలో కొబ్బరిబొండాలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఇరుసుమండకు చెందిన తోట శ్రీనివాసరావు(58) మంగళవారం రాత్రి పాముకాటుతో మృత్యువాత పడ్డాడు. స్థానిక కూడలిలో బొండాలను విక్రయించిన తరువాత మిగిలిన వ్యర్థాలను రాత్రి సమయంలో బయట పడేసేందుకు తీస్తున్న సమయంలో అందులో ఉన్న పాము కాటువేసింది. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికి మృతిచెందాడని స్థానికులు తెలిపారు. ఇతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరావు మృతితో కుటుంబం వీధిన పడింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావు పేట, కాకినాడ-533004

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తులు అమ్మకం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: శ్రీ కస్తూరి రాజగోపాల కృష్ణమోహన్, తండ్రి.వెంకటరాజు, డోర్ నెం.12-6-38/1, చల్లావారి వీధి, రామచంద్రపురం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా-533255.

అకౌంట్ నెంబర్: EB-TL-Personal-Loan Against Property A/c. No. 41605871738

చెల్లించవలసిన బకాయి మొత్తం: ది.19-11-2024 నాటికి రూ.22,99,273.00 (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల డెబ్భై మూడు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును).

బ్యాంకు వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

శ్రీ కస్తూరి వెంకటరాజు గారి కుమారుడు శ్రీ కస్తూరి రాజగోపాల కృష్ణమోహన్ గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.145/2001, ది.29-01-2001ప్రకారం.

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం సబ్ రిజిస్ట్రీ, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం మునిసిపాలిటీ, రామచంద్రపురం టౌన్ చల్లావారి వీధి నందు అసెస్‌మెంట్ నెం.2065, సర్వే నెం.446/5, బి.ఎల్.ఆర్ నెంబర్ 170/2001 ది.09-11-2001న రామచంద్రపురం మున్సిపల్ కమీషనర్ వారిచే ఆమోదం పొందిన రెండు ఐటమ్స్‌గా విభజించిన స్థలం 124.5/9 చ॥గ॥లు లేదా 104.13 చ॥మీ॥లు నందు డోర్ నెం.12-6-38/1 గాగల రెండు అంతస్తుల నివాస భవనానికి హద్దులు.

ఐటమ్ నెం.1 : 64.5/9 చ॥గ॥లు లేదా 53.97 చ॥మీ॥లు విస్తీర్ణం : హద్దులు (సేల్ డీడ్ ప్రకారము): తూర్పు : 16'-02" ఐటమ్ నెం.2; పడమర : 17'-10" రోడ్డు; ఉత్తరం : 34'-02" గోలి పద్మావతి గారికి చెందిన గోడ; దక్షిణం : 34'-02" గరిమెళ్ళ వెంకటకృష్ణ సుబ్రహ్మణ్యశర్మ గారి స్థలం ప్రహరి గోడ ఈ క్రయాస్తిలోనిది అయివున్నది. ఐటమ్ నెం.2 : 60 చ॥గ॥లు లేదా 50.17 చ॥మీ॥లు విస్తీర్ణం : హద్దులు (సేల్ డీడ్ ప్రకారము): తూర్పు : 15'-00" గోలి పద్మావతి గారికి చెందిన గోడ; పడమర : 16'-02" ఐటమ్ నెం.1; ఉత్తరం : 34'-02" గోలి పద్మావతి గారికి చెందిన గోడ; దక్షిణం : 34'-02" గరిమెళ్ళ వెంకటకృష్ణ సుబ్రహ్మణ్యశర్మ గారి స్థలం.

(ఎ) రిజర్వు ధర : రూ.33,00,000/- (బి) ధరావత్తు : రూ.3,30,000/- (సి) బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 21-08-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥లు)

Auction ID : 150371 Property ID : SBIN80844953004

ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. : 99485 11116, 99126 03678

ఆస్తి తనిఖీ తేదీ : ది.21-08-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91-8291220220, Mail ID: support.BAANKNET@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
3) ఆసక్తిగల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావు పేట, కాకినాడ, ఇ-మెయిల్ ఐడి : sbi.05255@sbi.co.in, మరియు బ్యాంకు వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్, మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, విశాఖపట్నం/రాజమహేంద్రవరం/కాకినాడ వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై టి.డి.ఎస్ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలు దారు అమ్మకం ధరలో 1% టి.డి.ఎస్‌ను తగ్గించుకొని సదరు మొత్తమును అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా సమోదు చేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ టి.డి.ఎస్ సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
5) బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు ఇ-వేలం వెబ్‌సైట్‌లో పొందుపరచబడిన అఫిడవిట్‌ను తప్పనిసరిగా సమర్పించవలెను.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు : ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 15-07-2025
స్థలము : కాకినాడ
సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మి లాడ్జిలో మందులు. SVG మార్కెట్‌రోడ్. ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

GENERAL

★★★ **బంపర్ ఆఫర్!** 60% పేమెంట్ చేస్తే కంప్లీట్ రిజిస్ట్రేషన్, మిగతా 40% కంపెనీకి Instalmentలో కట్టవచ్చు. సాయిశంకర్ నగర్, సామర్లకోట, పిఠాపురం రోడ్. ★ ఓపెన్ ప్లాట్స్ ★ ఇండివిడ్యువల్ హౌస్. ✆ 94922 22424.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

SECOND SALE

3x6 మంచాలు-2 (8 అంగుళాల పరుపులతో సహా), 20 ఇంచెస్ Haier Colour TV-1, Hitachi 1.5 Ton AC-1, 4x5 వాల్ కబోర్డ్-1, మొత్తం 16 సెట్లు (లాడ్జ్ కు, హాస్టల్‌కు అనుకూలమైనవి) మంచి కండీషన్‌తో మొత్తంగా గాని, విడివిడిగా గాని అమ్మకమునకు కలవు. కాకినాడ. ✆ 94403 14606.

JOBS

WANTED: To teach Maths and English-02 Nos, Primary and High School. Cont: GTLC EM School, Rajahmundry. ✆ 98497 02543, 85007 37977.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు రాజమండ్రిలో పనిచేయుటకు కలెక్షన్ టెలికాలర్స్ (మేల్ & ఫిమేల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు కాకినాడలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

EENADU for Advertisement Contact: 8008597607

కావలెను స్త్రీ/పు

యాక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ, హుకుంపేట, రాజమండ్రి వారికి ఎకౌంటెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Tally, ERP, Prime, M.S.Office నందు పూర్తి అనుభవం. (3 సంవత్సరములు అనుభవం) కలిగి ఉండి, డిగ్రీ పాసై, ఇంగ్లీష్ మాట్లాడగలిగే అభ్యర్థులు కావలెను. జీతం: 18,000/- PM. తగిన అర్హతలు కలిగి ఉండి, రాజమండ్రిలో నివాసము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈక్రింది emailకు మీ బయోడేటాలను పంపించగలరు. actionap@gmail.com

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

శ్రీసాయి కార్తీక్ డేటా ఎంట్రీ ఆఫీసు, మోరంపూడి సెంటర్, రాజమండ్రిలో డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000 to 15,000. Cont: 99633 66355.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హత తో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667

SECURITY GUARDS

కాకినాడ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, ఉచిత వసతి కలదు. Cont: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-96 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కంటి వైద్యశిబిరం

ఆత్రేయపురం: పేరవరం నాంచారమ్మ ఆలయం వద్ద ముక్తిపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆకిరా కంటి ఆసుపత్రి వైద్య బృందంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రేపు

మామిడికుదురు: 33 కేవీ విద్యుత్తు తీగలను ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు నగరం, మగటపల్లి ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

పినపళ్లలో కల్యాణ మండపానికి నిధులు

ఆలమూరు: పినపళ్లలో గత 15 సంవత్సరాలుగా మొండిగోడలతో మిగిలిపోయిన శ్రీసంగిత లక్ష్మీకాంతం కల్యాణ మండపం పూర్తికి తెలంగాణ రాష్ట్రం సభ్యుడు కృష్ణయ్య రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచి సంగిన సుబాష్ బుధవారం తెలిపారు. మరో రూ.20 లక్షల మంజూరుకు సైతం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సత్కారం

మామిడికుదురు: మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయిని సీహెచ్ నిరంజని, మరో ఆరుగురు ఉపాధ్యాయులకు బుధవారం సత్కారం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మోకా వెంకటబాబు, పీఎంసీ ఛైర్మన్ వేగి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

కాలువలో తొలగిన అడ్డంకులు

స్పందనకు స్పందనం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు పంటకాలువలో చెత్తతో పాటు పాలిథిన్, ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచిపోయి దుర్గంధంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు చెప్పిన సమస్యను జలవనరులశాఖ, పంచాయతీ వినియోగదారుల సంఘం దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. పొక్లెయిన్‌తో అక్కడి అడ్డంకులను తొలగించి సాగునీరు సజావుగా సరఫరా అయ్యేలా చేశారు.

వీధి దీపాలకు మరమ్మతులు

రావులపాలెం (గ్రామీణం): గోపాలపురంలో వీధి దీపాలు మరమ్మతులకు గురై రాత్రివేళల్లో సక్రమంగా వెలగకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యను పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

ఆత్రేయపురం: బొబ్బర్లంకలో పలుచోట్ల వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి నరాలశెట్టి సుబ్బలక్ష్మి, కార్యదర్శి హనుమ వద్ద ప్రస్తావించగా స్పందించారు. వీధి దీపాలు వేయించారు.

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఈతకోటలో వీధి దీపాలు మరమ్మతుకు గురికావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి వర్మ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి మరమ్మతు చేయించారు.

వరదలకు ఇబ్బందులేకుండా చర్యలు

ఊడిమూడిలంకలో వృద్ధురాలి సమస్యను వింటున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గోదావరి వరదల సమయంలో లంకగ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన వశిష్ఠ గోదావరి నదికి మధ్యలో ఉన్న ఊడిమూడిలంక, అరిగెలవారిపేట, బూరుగులంక, జి.పెదపూడి గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. గోదావరికి ఉద్ధృతి పెరిగితే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయో ఊడిమూడిలంక వాసిగా తనకు ప్రత్యక్షంగా తెలుసని గుర్తుచేసుకున్నారు. రేవులు దాటి రాకపోకలు సాగించేవారు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా విద్యాశాఖ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సర్పంచులు డి.సత్యనారాయణ, ఎన్.ప్రసన్నకుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సైబర్ దాడులను సమర్థంగా ఎదుర్కొందాం

– న్యూస్‌టుడే, మామిడికుదురు

ఈనాడు మీతోడు

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని చైతన్యంతో మెలగాలి.. ఎలక్ట్రానిక్ ఉపకరణాల నుంచి డేటాను ఎవరూ తస్కరించకుండా అప్రమత్తం కావాలి.. డిజిటల్ మోసాల బారిన పడకుండా అన్నివిధాలా అవసరమైన రక్షణ కల్పించుకోవాలని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి జి.వరప్రసాద్ అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలను కట్టడి చేసే దిశగా 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో మామిడికుదురులోని పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న మానవవనరుల అభివృద్ధి కేంద్రంలోని గెయిల్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అన్నివిధాలా పూర్తి అప్రమత్తంగా ఉండటం ద్వారానే భద్రత పొందొచ్చన్నారు. శిక్షణ కేంద్రం మేనేజర్ ఎ.సురేష్, కంప్యూటర్ శిక్షకుడు జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వరప్రసాద్

హాజరైన విద్యార్థినులు

ఇవి పాటించాలి

● కంప్యూటర్లు, చరవాణులకు గుర్తుతెలియని వ్యక్తులు, సంస్థలు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దు. ● సామాజిక మాధ్యమాల్లో మన కదలికలకు సంబంధించిన సమాచారం పెట్టడం శ్రేయస్కరం కాదు. ● లాటరీలో గెలుపొందారని, ఇంటి నుంచే పనిచేసుకుని డబ్బు సంపాదించొచ్చంటూ మాయమాటలు చెప్పేవారికి పాస్‌వర్డ్, యూజర్ ఐడీ, పిన్ నంబర్లు ఇవ్వకూడదు. ● పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో యువతను ఎక్కువగా మోసం చేస్తున్నారు. ● ఏటీఎం కార్డు ఇతరులకిచ్చి లావాదేవీలు జరిపితే మోసపోయే అవకాశా లున్నాయి. ● హానికరమైన మాల్‌వేర్‌ను ఉపయోగించి వైరస్‌ను పంపించడం ద్వారా దాడులకు బరితెగిస్తున్నారు. ● ప్రతిఒక్కరూ ఫోన్, ల్యాప్‌టాప్ పాస్‌వర్డ్‌లను మూడు నెలలకోసారైనా మార్చుకోవడం మంచిది.

అవగాహన పెరిగింది

ఈ సదస్సు ద్వారా అవగాహన పెరిగింది. డిజిటల్ మోసాలు, నకిలీ వెబ్‌సైట్లు, హానికరమైన సాఫ్ట్‌వేర్ల గురించి తెలుసుకున్నాం. అప్రమత్తంగా ఉండటం వల్ల సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే అవకాశం ఉంది. **- తమ్మా లావణ్య, విద్యార్థిని, ఈదరాడ**

నిశితంగా గమనించాలి

కొత్తరకం మోసాలతో సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారు. ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి భద్రత కల్పించుకోవాలి. గోప్యంగా ఉండాల్సిన సమాచారం ఇతరుల బారిన పడకుండా చూడాలి. సదస్సులో తెలుసుకున్న అంశాలను ఇతరులకు తెలియజేసి వారిని కూడా అప్రమత్తం చేస్తాను. **-ముత్యాలపల్లి జమీమా, పాశర్లపూడిలంక**

చైతన్యం తీసుకొస్తాను

చరవాణుల్లో వచ్చే అనవసరమైన, తెలియని లింకులను తెరిస్తే మోసాల బారిన పడతాం. దీనిపై అంతా పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలపై కూడా దృష్టిపెట్టి వాటి జోలికి వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. నా వంతు బాధ్యతగా వీటి గురించి అందరికీ తెలియజేసి చైతన్యం తీసుకొస్తాను. **- షారోన్ జెస్సీ, తాటిపాక**

కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి

ఆలమూరు, మలికిపురం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆలమూరు మండలం చింతలూరు, సూర్యారావుపేట గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మలికిపురంలో గ్రామశాఖ అధ్యక్షుడు జంపన సత్యనారాయణరాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, అడబాల యుగంధర్, కాకి లక్ష్మణ్, బందెల పద్మ, అడబాల రమాదేవి, పిండి సత్యనారాయణ, బొక్కా గోవిందు పాల్గొన్నారు.

చింతలూరులో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

మలికిపురంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న తెదేపా నాయకులు

గోవా గవర్నర్‌కు అభినందన

కొత్తపేట, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజును మందపల్లి మందేశ్వరస్వామి ఆలయం సిబ్బంది బుధవారం విజయనగరంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ఛైర్మన్ సురేష్‌బాబు, వెంకటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద ట్రస్టుకు రూ.లక్ష విరాళం

మామిడికుదురు, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాల బాలాజీస్వామి శాశ్వత అన్నప్రసాద ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన కొంపెల్ల అలివేలు, కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని బుధవారం సమర్పించారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ● వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద చేపట్టిన వకుళమాత నిత్యాన్నదాన భవన నిర్మాణానికి ఆకివీడుకు చెందిన కొల్లి వెంకటేశ్వరబాబు, వెంకటలక్ష్మి దంపతులు రూ.50 వేలు విరాళాన్ని బుధవారం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందించి ఈవో చక్రధరరావు అభినందించారు.

మహిళల ఆర్థిక బలోపేతానికి చర్యలు

ఆలమూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం గుమ్మిలేరులో స్నేహ స్వచ్ఛంద సంస్థ, ఓఎన్‌జీసీ సీఎస్‌ఆర్ నిధుల ద్వారా మహిళల స్వయం ఉపాధికి తోడ్పాటు అందించే కుట్టు మిషన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుణ్ణం రాంబాబు, ఈదల సత్తిబాబు, శ్రీనివాస్, వంటిపల్లి సతీష్ పాల్గొన్నారు.

మలికిపురం: ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక భరోసాతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఏపీఎం షేక్ సయ్యద్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం జరిగిన డ్వాక్రా సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యులకు జీవనోపాధి కల్పించేందుకు స్త్రీనిధి, ఉన్నతి, వ్యక్తిగత రుణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు, సభ్యులు పాల్గొన్నారు.

వరుణుడు కరుణిస్తేనే వరినాట్లు

వానలు ముఖం చాటేయడంతో అన్నదాతలు సాగునీటికి ఇక్కట్లు పడుతున్నారు. నాట్లు వేసేందుకు ఎదురు చూస్తున్న సమయంలో నీరందకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారుమడులు సైతం బీటలు వారడంతో దిక్కుతోచని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేదునూరు, నల్లచెరువు, మాగం, పోతుకుర్రు గ్రామాల్లో శివారు పంటచేలకు సాగునీటి ఎద్దడి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, అయినవిల్లి**

నిరుపయోగంగా సంపద కేంద్రం

విశ్వేశ్వరాయపురంలోని సంపద సృష్టి కేంద్రం నిరుపయోగంగా మారింది. నాలుగేళ్ల క్రితం దీన్ని నిర్మించారు. గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే తగలబెట్టడం.. మురుగు కాలువ గట్లపై వేయడంతో పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. ఈ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జి.మల్లికార్జునరావు చెప్పారు. **- న్యూస్‌టుడే, మలికిపురం**

అంచు కుంగిపోతున్నా.. రక్షణ కరవేనా!

పాశర్లపూడి-అప్పనపల్లి పాటురేవు మధ్యలోని కాజ్‌వే అంచు కుంగిపోతుండటంతో వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే దీని కింది భాగంలోని తూరలు చాలావరకు ఛిద్రం కావడంతో మరింత ముప్పుగా మారుతోంది. అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నంలంక గ్రామాలకు వెళ్లే వారితో పాటు బాలబాలాజీస్వామి ఆలయానికి రాకపోకలు సాగించే వారు ఇక్కడి పరిస్థితిపై కలవరపడుతున్నారు. ఈ విషయాన్ని ర.భ.శాఖ ఏఈఈ సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా అంచును పటిష్ఠం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, మామిడికుదురు**

ఇరుకు గదిలోనే విధులు

ఆత్రేయపురంలో విద్యాశాఖకు సొంత భవనం లేదు. ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలోని ఒక గదిలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. దీంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం సరఫరా చేసే సామగ్రి అక్కడే ఉంచాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక సమస్యను గుర్తించి భవన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేసింది. పనులు చేపట్టలేదు. ఈ విషయాన్ని ఎంఈవో పీవీ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. **- న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

వ్యర్థాలు తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

రావులపాడు పంట కాలువలో తాటిచెట్టు పడిపోవడంతో నీరు పారక వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై ఈ నెల 14న 'మురుగు పారక ఇక్కట్లు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి చెట్టును, వ్యర్థాలను తొలగించారు. నీరు పారడానికి అడ్డు తొలగిపోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం**

పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణిగా భాగ్యశ్రీ

ఆలమూరు: పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యాధికారిణిగా కె.భాగ్యశ్రీ నియమితులయ్యారు. స్థానిక పీహెచ్‌సీ కార్యాలయంలో ప్రధాన వైద్యాధికారి డి.సాయికిశోర్ సమక్షంలో బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెంలో రెండేళ్ల పాటు పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రసూతి సేవలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని భాగ్యశ్రీ తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

రాజానగరం, న్యూస్‌టుడే: ట్రాక్టర్ కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం గైట్ కళాశాల వద్ద రహదారిపై జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన పెనుమత్స హరీష్ (32) ట్రాక్టర్‌పై ఎరువుల బస్తాల లోడుతో శంఖవరం వెళ్తున్న సమయంలో గైట్ కళాశాల వద్ద జాతీయ రహదారిపై నుంచి కళాశాల లోపలికి వెళ్తున్న బస్సును వెనుకవైపు ఢీ కొట్టారు. ట్రాక్టర్ అదుపు చేయలేక బస్సును ఢీ కొట్టి రోడ్డు పై తిరగబడింది. డ్రైవర్ హరీష్ ఛాతిపై నుంచి ట్రాక్టర్ చక్రం ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన హరీష్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్యగౌడ్ తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

అంబాజీపేట: అంబాజీపేట, పి.గన్నవరం, రావులపాలెం, ఆత్రేయపురం, లొల్లలో ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆ శాఖ ఏడీఏ ఎల్.వి.మధు, సీఐ డి.వి.వి.సతీష్‌కుమార్ తెలిపారు. అంబాజీపేటలోని వివిధ దుకాణాల్లో దస్త్రాలు పరిశీలించారు. ఏవో కె.ధర్మప్రసాద్, ఏఈవో జాబేద్ ఉన్నారు.

విద్యుత్తు చౌర్యంపై విజిలెన్స్ దాడులు

మలికిపురం, న్యూస్‌టుడే: బట్టేలంకలో బుధవారం రాత్రి విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న వారిపై దాడులు నిర్వహించామని విజిలెన్స్ అధికారులు చెప్పారు. నలుగురు వినియోగదారులకు చెందిన ఇళ్లపై దాడులు చేసి రూ.1.50 లక్షల అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విజిలెన్స్ ఏడీఈ మురళి, ఏఈ భరత్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

చోదకులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్.ఐ.

మలికిపురం, న్యూస్‌టుడే: పాఠశాల బస్సుల నిర్వహణ విషయంలో యాజమాన్యాలు, చోదకులు బాధ్యతాయుతంగా ఉండాలని మలికిపురం ఎస్సై పి.సురేశ్ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో బుధవారం ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు, ఆటో చోదకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎక్కువ వేగంతో నడపడం వల్ల పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఎంఈవో ఎం.విజయశ్రీ మాట్లాడుతూ విద్యార్థి పాఠశాలకు వచ్చిన దగ్గర నుంచి మళ్లీ ఇంటికి సురక్షితంగా వెళ్లే వరకు యాజమాన్యాలదే బాధ్యతని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వైవీవీ సత్యనారాయణ, పి.గణేశ్, ఆయా పాఠశాలల యాజమాన్యాలు, వాహన చోదకులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి ప్రమీలారాణి

రాజోలు, న్యూస్‌టుడే: మధ్యవర్తుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలని రాజోలు సీనియర్ సివిల్‌జడ్జి ఎం.ప్రమీలారాణి అన్నారు. రాజోలు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులకు బుధవారం నిర్వహించిన అవగాహన ముగింపు సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల రాజీ వల్ల డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి కె.హిమబిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.ఎస్.ఎస్.అయ్యప్ప నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ మురళీమోహన్

చట్టాలపై అవగాహన అవసరం

ఆలమూరు: మహిళా చట్టాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్ సూచించారు. ఆలమూరు శ్రీసిద్ధార్థ హైస్కూల్‌లో బుధవారం మహిళల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్త్రీలను గౌరవించాలన్నారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ముల్లారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వణికిస్తున్న శిథిల భవనాలు

– న్యూస్‌టుడే, అయినవిల్లి

పాఠశాలల్లో శిథిల భవనాలు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. సుమారు 30 నుంచి 40 ఏళ్ల కిందట నిర్మించిన వాటిని తొలగించకపోవడంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

● పి.గన్నవరం నియోజకవర్గంలో అయినవిల్లి, పి.గన్నవరం, అంబాజీపేట, మామిడికుదురు మండలాల్లో 290 పాఠశాలలు ఉన్నాయి. 17,500 మంది విద్యార్థులు చదువుతున్నారు. నాలుగు మండలాల్లోనూ సుమారు 8 నుంచి 10 వరకు శిథిల పాఠశాల భవనాలు తొలగించాలని గతంలో అధికారులు సూచించారు. నేటికీ పట్టించుకోకపోవడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ● అయినవిల్లి మండలం తొత్తరమూడి ప్రాథమికోన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. ఆవరణలో పాత పెంకుల షెడ్డు పూర్తిగా దెబ్బతింది. ఇందులో గతంలో రైతుభరోసా కార్యాలయం ఏర్పాటు చేసి భయంభయంగా సిబ్బంది విధులు నిర్వహించేవారు. వాటికి నూతన భవనాలు నిర్మించడంతో సిబ్బంది ఖాళీ చేశారు. పాతభవనం కావడంతో విషసర్పాలు, కీటకాలు సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన నిర్వాహకులు వంటలు చేసేందుకు వినియోగిస్తున్నారు. విరామ సమయంలో విద్యార్థులు ఇక్కడే ఆటలు ఆడుతున్నారు. ● అయినవిల్లిలంక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మూడు గదుల భవనం పాడైంది. ఇందులో ప్రస్తుతం రెండు తరగతులు నిర్వహిస్తున్నారు. స్లాబు బీటలువారి పెచ్చులూడుతోంది. వర్షం వస్తే గదుల్లోకి నీరు కారుతోంది. నేదునూరు, కొండుకుదురు గ్రామాల్లో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ● వీరవల్లిపాలెం జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో 35 ఏళ్ల కిందట తుపాన్ షెల్టర్ భవనం నిర్మించారు. గోడలు, స్లాబు బీటలు వారింది. ప్రస్తుతం వినియోగంలో లేదు. ఉదయం, విశ్రాంతి సమయంలో విద్యార్థులు దీని పరిసరాల్లో సంచరించడంతో ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

తొత్తరమూడిలో తొలగించాల్సిన భవనం

ప్రతిపాదనలు పంపించాం

శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలు తొలగించే విధంగా ప్రతిపాదనలు పంపాం. వీటి చెంతకు విద్యార్థులు వెళ్లకుండా చూస్తాం. త్వరలో తొలగించే విధంగా చర్యలు చేపడతాం. **- పి.శ్రీనివాసరావు, ఎంఈవో, అయినవిల్లి**

జనసేన ఇంఛార్జి శ్రీనివాసరావుతో సొసైటీ అధ్యక్షులు

రైతులకు అందుబాటులో ఉండండి

కొత్తపేట: రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంఛార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. బుధవారం వాడపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆలమూరు మండలంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షులు, సభ్యులు ఆయన్ను మర్యాదకపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మేలు చేయడంలో సొసైటీలది కీలకపాత్ర అన్నారు. ఆలమూరు, పెదపళ్ల సొసైటీ అధ్యక్షులు జాస్తి భాస్కరరావు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, ఈదల సత్తిబాబు, ఈదల నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లో సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ, గురుకులాల అధికారులు, వార్డెన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలు పేద విద్యార్థుల భవితకు సోపానాలుగా ఉండాలన్నారు. సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు. సమావేశంలో కలెక్టర్ మహేష్‌కుమార్, ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే ఆనందరావు, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతి లక్ష్మీదేవి, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొబ్బరి దింపు కార్మికుల చర్చలు విఫలం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పల్లంకుర్రు, కందికుప్ప, దొంతికుర్రు పంచాయతీల పరిధిలో కొబ్బరి దింపు కార్మికుల నూతన వేతన ఒప్పందం గడువు ముగియడంతో కొబ్బరి రైతులతో దింపు కార్మికుల చర్చలు బుధవారం నిర్వహించారు. కార్మికుల తరఫున సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. 100 కాయలను దింపు తీసేందుకు రూ.200 ఇవ్వాలని కార్మికుల తరఫున రైతులకు డిమాండ్ పెట్టామన్నారు. ఇది కాట్రేనికోనలో గతేడాది నుంచి అమలు చేస్తున్నారన్నారు. రైతులు ఒక్కో కాయకు రూ.1.75 ఇస్తామనగా.. చివరకు రూ.1.80 ఇవ్వాలని కార్మికులు కోరారు. రైతులు అంగీకరించకపోవడంతో చర్చలు విఫలమయ్యాయన్నారు. రైతుల తరఫున ఏడిద చక్రపాణి, సుబ్బారావు, చంటి, ఆకాశం బాబు, బాబ్జి, సురేష్, కార్మిక నాయకులు వి.రాంబాబు, సింహాద్రి, కె.శ్రీను, వి.ఏడుకొండలు, వెంకన్న, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయం ప్రత్యేకత నిలుపుకోవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న మునిస్వామి

యానాం, న్యూస్‌టుడే: గురుకుల విద్యాబోధన విధానంలో నడుస్తున్న పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయం తన ప్రత్యేకతను నిలుపుకునేలా కార్యక్రమాలు కొనసాగించాలని పరిపాలనాధికారి ఆర్. మునిస్వామి సూచించారు. బుధవారం ఉదయం విద్యాలయ యాజమాన్య కమిటీ సభ్యుల సమావేశంలో ఛైర్మన్‌గా పాల్గొని పలు సూచనలు చేశారు.

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను వినియోగించాలి

అల్లవరం: విలేజ్ హెల్త్ క్లినిక్‌లను వినియోగించుకోవాలని డీపీఎంవో టీకే శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. బుధవారం గోడిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బందికి సూచనలు చేశారు.

స్మృతి వనానికి స్థలం కేటాయింపుపై హర్షం

ఉప్పలగుప్తం: కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు స్థలం కేటాయించడంపై ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు భీమనపల్లిలోని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం స్వగృహంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, స్థలం కేటాయింపునకు కృషిచేసిన దుండి రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వరదా శ్రీరామచంద్రమూర్తి, కంకటాల సురేష్, రమణ, ముసుకుటి శ్రీనివాస్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం న్యూఫీడర్ పనుల నిమిత్తం శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం ఈఈ కె.రాంబాబు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు సరఫరా నిలిచి పోతుందన్నారు. టి.చల్లపల్లి పరిధిలోని చల్లపల్లి, గోపవరం, సరిపల్లి, ఎస్.యానాం, వాసాలతిప్ప, నక్కా రామేశ్వరం గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

అమలాపురం గ్రామీణం: చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న నగరం, మగటపల్లి విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ కె.రాంబాబు తెలిపారు.

ఐ.పోలవరం: మండలంలో ఈ నెల 18న విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ కె.రాంబాబు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చిన్నారి చెవిలో పూసలు

చెవిలో నుంచి తీసిన పూసలు

అమలాపురం పట్టణం: పాలగుమ్మికి చెందిన సీహెచ్ శాంతిప్రియ (5) చెవిలో పూసలను బుధవారం రాత్రి తీశారు. ఉదయం పాఠశాలకు వెళ్లిన ఆ చిన్నారి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి చెవుల్లో నొప్పి అంటూ ఏడ్చింది. ఉదయం మెడలో వేసిన పూసల దండ కనిపించకపోవడంతో ఆ విషయం వైద్యులకు చెప్పారు. కె.అగ్రహారంలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో ఆమె చెవుల్లో నుంచి పూసలను బయటకు తీశారు.

నదీపాతం మింగేస్తోంది..!

✦ కనుమరుగవుతున్న లంక భూములు
✦ రక్షణ చర్యలు చేపట్టకపోతే మరింత నష్టం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పచ్చని పచ్చికతో వివిధ రకాల పంటలు పండే లంక భూములు నదీపాతానికి గురవుతున్నాయి. లంక గ్రామాల్లో ప్రజల జీవనోపాధికి తోడ్పడే ఈ భూములు కోతకు గురవుతున్నాయి. వైకాపా పాలనలో నదీకోత నివారణ చర్యలపై నిర్లిప్తత వహించడంతో మిగిలిందేమీ లేదు. కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే లంక భూములు నదీపాతానికి గురికాకుండా కాపాడుకోవచ్చు.

ఈ ప్రాంతాల్లో పరిస్థితి ఇలా..

ముమ్మిడివరం మండలంలోని కమిని, సలాదివారి పాలెం, పొట్టిలంక, గురజాపులంక, లంక ఆఫ్ ఠాణేలంక, చింతపల్లిలంక, లంక ఆఫ్ గేదెల్లంక, ఐ.పోలవరం మండలంలోని గోగుల్లంక, పశువుల్లంక, ఎదుర్లంక, తాళ్లరేవు మండలంలో పిల్లంక, కాట్రేనికోన మండలంలో నడవపల్లి, పల్లంకుర్రు లంక గ్రామాలు ఉన్నాయి. ఈ లంక గ్రామాల్లో సుమారు 15 వేల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లంక గ్రామాల్లో భూములు కోతకు గురై నదీపాతానికి గురౌతున్నాయి. లంక భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

ఏటా వరదలకు..

ఏటా జులై నుంచి సెప్టెంబరు వరకు వరద సీజన్. ఈ సమయంలో వచ్చే వరదలకు లంకభూములు నదీపాతానికి గురవుతున్నాయి. సాధారణ సమయంలోనూ భూములు నదీపాతానికి గురౌతాయి. వరద సమయంలో మరీ ఎక్కువగా నదిలో కలిసిపోతున్నాయి. ప్రధానంగా ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాలతో పాటు కె.గంగవరం మండలానికి చెందిన లంక గ్రామాలైన కమిని, సలాదివారిపాలెం, పొట్టిలంక, వలసలతిప్ప తదితర గ్రామాల్లో భూములు ఎక్కువగా కోతకు గురౌతున్నాయి. సలాదివారిపాలెంలో గతంలో ఓ దేవాలయం నదీ గర్భంలో కలిసిపోయింది. ఐభీమల మండల పరిధిలో ప్రాథమిక పాఠశాల గోదావరిలో కలిసిపోవడంతో పంచాయతీ కార్యాలయంలో తరగతులు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల పూరిళ్లు, పక్కా గృహాలు గోదావరిలో కలిసిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఐ.పోలవరం మండలంలో ఎదుర్లంకలో గోదావరి లంకభూములు కోతకు గురౌతున్నాయి. ఈ ప్రాంతంలోనే అవతలవైపు ఉన్న యానాం ప్రాంతంలో లంకభూములు అభివృద్ధి చేసి పర్యాటకంగా అభివృద్ధి చేయడం వల్ల నదీకోతను నివారించగలిగారు. ఇవతల వైపు ఏవిధమైన చర్యలు చేపట్టక లంకభూములు నదీ గర్భంలో కలిసిపోతున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో నియోజకవర్గంలో రూ.79 కోట్లతో ఎదర్లంక వద్ద రక్షణ చర్యలకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినా.. పనులు ముందుకు సాగలేదు. రూ.150 కోట్లతో నదీకోత నివారణకు చర్యలు చేపడతామని అప్పటి ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చి గాలికొదిలేయడంతో లంక వాసుల కష్టాలు షరామామూలే అన్నట్లుగా మారాయి.

పల్లవారిపాలెం వివేకానందవారధి సమీపంలో కోతకు గురైన లంకభూమి

ప్రణాళికలు రూపొందించాం..

నియోజకవర్గంలో నదీకోత నివారణకు సంబంధించి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సూచనలతో రూ.350 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాం. ఎదుర్లంక వద్ద రూ.79 కోట్లతో పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటాం. సలాదివారిపాలెం, కూనాలంక, గురజాపులంక గ్రామాల్లో నదీకోత నివారణకు చర్యలు తీసుకుంటాం.

-ఈశ్వరమణ్యం, ఏఈ, హెడ్‌వర్క్సు

మ్యాపింగ్ చేసుకోవాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనాల క్రయవిక్రయాల్లో ప్రమేయం ఉన్న వ్యాపారులు రవాణాశాఖ వాహన్ పోర్టల్‌లో మ్యాపింగ్ చేసుకోవాలని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 70శాతం మేర మ్యాపింగ్ పూర్తయిందని మిగిలిన ఆర్థిక వ్యాపారులు మ్యాపింగ్‌ను పూర్తి చేయాలని సూచించారు. మ్యాపింగ్ పూర్తికాకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఎల్‌పీఎం సమస్య పరిష్కారానికి చర్యలు

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో భూ రీసర్వేలో భాగంగా ఏర్పాటు చేసిన జాయింట్ ఎల్‌పీఎం సమస్యను పరిష్కరించే విధంగా సర్వే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జేసీ నిశాంతి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్‌పీఎం సమస్య కారణంగా తల్లివందనం పథకానికి అనర్హత సాధించిన వారి సమస్య పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో శ్మశాన వాటికలు అవసరమైన భూముల వివరాలపై నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే, లాడ్స్ అధికారి ప్రభాకరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సత్తిబాబురాజు సేవలు ప్రశంసనీయం


సత్తిబాబు రాజును సత్కరిస్తున్న మంత్రి వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే ఆనందరావు, రమణబాబు తదితరులు

అల్లవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెదేపా అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు గురుకుల పాఠశాలలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ 2014లో తెదేపా అధికారంలోకి వచ్చిన నుంచి 2019 వరకు గురుకుల పాఠశాలలో సొంత నిధులతో విద్యుత్తు, మెరక పనులు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించారన్నారు.

పరిపాలన భవనం నిర్మాణానికి శంకుస్థాపన

అమలాపురం గ్రామీణం: నల్లమిల్లిలోని అంబేడ్కర్ స్టడీ సర్కిల్ పరిపాలన భవనం నిర్మాణానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.15 లక్షలతో భవన నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఎంపీ హరీష్ మాథుర్, మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, అల్లాడ స్వామినాయుడు పాల్గొన్నారు.

అమలాపురం గ్రామీణం: జనుపల్లెలోని ఆనంద నిలయాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి బుధవారం సందర్శించారు.

అల్లవరం: రాష్ట్రంలో ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం ఆయన అల్లవరం మండలం గోడిలో నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. గోపీరాజు, సుభాష్ చంద్రబోస్, చింతా శ్రీనివాస్, బాబి పాల్గొన్నారు.

చోరుల సమాచారం ఇవ్వాలి

అమలాపురం పట్టణం: పట్టణంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్నారని, వారిని పట్టుకోవడంలో ప్రజలు సహకరించాలని ఏఎస్సై బాలకృష్ణ తెలిపారు. వాహనాలకు తాళం వేయకుండా వదిలిన చోట్ల చోరీలు జరిగాయన్నారు. సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా ఇద్దరు అనుమానితులను గుర్తించామన్నారు. వారిద్దరినీ ఎక్కడైనా చూసినా, తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కె.అగ్రహారం డీసీఎంఎస్ స్థలంలో భవనం కూల్చివేత పనులు

డీసీఎంఎస్ స్థలంలో ఆక్రమణల కూల్చివేత

అమలాపురం పట్టణం: జిల్లా మార్కెటింగ్ సొసైటీకి చెందిన స్థలంలో ఆక్రమణలు తొలగిస్తున్నట్లు డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి తెలిపారు. అమలాపురంలోని కె.అగ్రహారం డీసీఎంఎస్ స్థలంలోని భవనాల కూల్చివేతను బుధవారం ప్రారంభించారు. వైకాపా, ప్రజా సంఘాల నాయకులు కొందరు అక్కడికి చేరుకుని నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తారా అని అడ్డుపడ్డారు. డీసీఎంఎస్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు స్థలంలో ఆక్రమణలు తొలగిస్తున్నట్లు చెప్పారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

ముమ్మిడివరం ర్యాలీలో న్యాయవాదులు, పోలీసులు

అమలాపురం కోర్టు ప్రాంగణంలో ర్యాలీ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా స్నేహపూర్వక వాతావరణంలో కేసులు పరిష్కరించుకోవాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా అన్నారు. సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు మీడియేషన్ ఫర్ నేషన్ అనే అంశంపై బుధవారం నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని రహంతుల్లా ప్రారంభించారు. మధ్యవర్తిత్వం ద్వారా ఇరువర్గాలు కేసులు పరిష్కరించుకోవడమంటే.. కక్షిదారులిద్దరూ విజయం సాధించినట్లేనని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ఏజీపీ కాశి సిద్ధార్థకుమార్, మీడియేషన్, ప్యానల్ న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: రాజీతో సమస్య పరిష్కారమయ్యేలా చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి అజేయ్‌కుమార్ అన్నారు. బుధవారం అమలాపురం కోర్టు ప్రాంగణం నుంచి పట్టణంలోని అజేయ్‌కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందాలన్నారు. నందెపు చినవెంకటేశ్వరరావు, బాబి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ కేంద్రం ఏర్పాటుకు వినతి

అమలాపురం పట్టణం: మున్సిపల్ సర్కులర్ బజార్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు కోరారు. ఈ మేరకు అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్‌కు రైల్వేసాధన సమితి నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. జనసేన నాయకుడు కల్వకొలను తాతాజీ ఆర్వో శ్రీలక్ష్మి, కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, సప్పా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో కాట్వా ఉపాధ్యాయులు, కూటమి నాయకులు

జేఈఈ విజేతల అభినందన సభ

అమలాపురం పట్టణం: ఐఐటీల్లో సీట్లు సాధించిన జిల్లా పరిధిలోని 16 మంది విద్యార్థులకు కాపు ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం (కాట్వా) నాయకుల ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. అమలాపురం పట్టణం కల్వకొలను వీధిలో కాట్వా జిల్లా అధ్యక్షుడు మేడిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు సన్మాన సభ నిర్వహించారు. జనసేన నాయకుడు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ 82వ ర్యాంకు సాధించిన తోరాటి భరద్వాజ్‌కు ఆలీవ్ స్వీట్స్ అధినేత దొరరాజు ల్యాప్‌టాప్ బహూకరించారని తెలిపారు. నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబరులో ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు.

సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

ఉప్పలగుప్తం: సహకార సంఘాలను బలోపేతం చేసి, రైతులకు విస్తృత సేవలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఆయన భీమనపల్లి ప్రాథమిక సహకార సంఘ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఆకేటి పెద్దను అభినందించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల నానాజీ పాల్గొన్నారు.

ఐ.పోలవరం: సహకార సంఘాలను నూతన కమిటీలు బలోపేతం చేయాలని ప్రభుత్వవిప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. కేశనకుర్రుపాలెం సహకారసంఘ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గాదిరాజు విశ్వనాథరాజును ఎమ్మెల్యే అభినందించారు.

అల్లవరం: దేవగుప్తం పీఏసీఎస్ ఛైర్మన్‌గా గుండెపూడి గ్రామానికి చెందిన వేగిరాజు వెంకట్రాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను ఎమ్మెల్యే ఆనందరావు, రమణ బాబు, నాయకులు అభినందించారు.

స్పందించారు.. శుభ్రం చేశారు

న్యూస్‌టుడే, అల్లవరం

ఈనాడు కథనానికి స్పందన

అమలాపురం పట్టణంలోని పేదలకు గృహయోగం కల్పించేందుకు గతంలో తెదేపా ప్రభుత్వం అల్లవరం మండలం బోడసకుర్రులో టిడ్కో గృహాలను నిర్మించింది. ఇక్కడ పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పించే సమయానికి 2019 సార్వత్రిక ఎన్నికల రావడం, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఈ ప్రక్రియ ఎక్కడికక్కడ నిలిచి పోయింది. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న వారు గత కొన్నాళ్లుగా అవస్థల నడుమే జీవనం సాగిస్తున్నారు.

కాలనీలో చెత్త తొలగిస్తున్న సిబ్బంది

ప్రత్యేక పారిశుద్ధ్య పనులు..

ఇక్కడి అధ్వాన పారిశుద్ధ్య పరిస్థితిపై 'వ్యాధుల కాలం.. వీధుల్లో అపరిశుభ్రం' శీర్షికన ఈ నెల 6న 'ఈనాడు'లో వచ్చిన కథనానికి కమిషనర్ నిర్మల్‌కుమార్ స్పందించారు. తొలుత ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం టిడ్కో గృహాల వద్ద రెండు డివిజన్ల పారిశుద్ధ్య కార్మికులు, ఇతర శాఖల అధికారులతో కలసి పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టారు. తుప్పలు, చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించారు.

రహదారి సౌకర్యం కల్పించేలా..

టిడ్కో గృహ సముదాయం వెనుక వైపు నుంచి బోడసకుర్రు పాలెం ప్రాంతానికి నడక దారి ఉంది. దీనిని ఆధునికీకరిస్తే టిడ్కో వాసులకు ప్రధాన రహదారి చేరుకునేందుకు సుమారు 3 కి.మీ మేర దూరం తగ్గుతుంది. దీనిని అధికారులు పరిశీలించారు. కొన్ని బ్లాకుల్లో మురుగు ఎస్‌టీపీ ట్యాంకులోకి చేరుకునే పైపులైన్ వ్యవస్థ పాడవడంతో ఎక్కడికక్కడ నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వీటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు తవ్వకుంటే కొంత మేర మురుగును నియంత్రించే అవకాశం ఉందని అధికారులు గుర్తించి ఆదిశగా చర్యలు చేపట్టారు.

పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటాం

బోడసకుర్రు టిడ్కో గృహ సముదాయం వద్ద ప్రతి వారం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం. ఏ బ్లాక్ వెనుక ఉన్న భూమిని సర్వే చేయాలని మండల సర్వే అధికారికి సూచించాం. వారి నివేదిక ఆధారంగా రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. ఇక్కడి వారికి అమలాపురం పట్టణానికి చెందిన దాత వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. దీనికి నిర్వహణ ఖర్చులు పురపాలక సంఘం నుంచి వెచ్చించే విధంగా చర్యలు తీసుకుని తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

-నిర్మల్ కుమార్, పురపాలిక కమిషనర్





చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న డీఎస్పీ మురళీమోహన్

ఆలమూరు: మహిళా చట్టాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్ సూచించారు. ఆలమూరు శ్రీసిద్ధార్థ హైస్కూల్‌లో బుధవారం మహిళల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. పాఠశాల డైరెక్టర్ ముల్లారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండపేట

• మండపేట • రామచంద్రపురం

రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు

ద్వారపూడి, న్యూస్‌టుడే: పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తోందని మండపేట మండల వ్యవసాయాధికారి కె.ప్రభాకర్ అన్నారు. కేశవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన వరి పొలాలు పరిశీలించి సస్యరక్షణపై రైతులకు సూచనలు చేశారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, నాయకులు కంటిపూడి శ్రీను, వుండమట్ల సురేష్, గ్రామ విస్తరణాధికారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | ద్రాక్షారామ : 80085 74192 | ద్వారపూడి : 91543 96553

సమస్య: మండపేట మండలం అర్తమూరు గ్రామంలోకి వెళ్లే రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది. - పి.అర్జున్‌రావు, అర్తమూరు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్‌కు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగింపజేశారు.

సమస్య: రామచంద్రపురం పట్టణంలోని తోటవారివీధి, క్రీడా ప్రాంగణం సమీపంలోని ప్రధాన కాలువను శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. - సత్యనారాయణ, రామచంద్రపురం

సమాధానం: తోటవారివీధిలోని ప్రధాన మురుగు కాలువను వెంటనే శుభ్రం చేయిస్తాం. క్రీడా ప్రాంగణానికి వెళ్లేవారికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. - డేవిడ్‌రాజు, శానిటరీ తనిఖీదారు

– న్యూస్‌టుడే, ద్వారపూడి, రామచంద్రపురం

స్పందనకు వందనం

చెత్త తొలగించారు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం లొల్ల రామారావుపేటలో చెత్తకుప్పలు పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ సర్పంచి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచి చాట్రాతి జానకిరామారావు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో చెత్తకుప్పలు తొలగించి పనులు చేయించారు. పరిసరాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.

తుప్పలు.. పరిశుభ్రం

రాయవరం ఎస్సీపేట పుంత రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగిపోయి విష పురుగులు, సర్పాలకు నిలయంగా మారాయని సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. ఉపాధి కూలీలతో తుప్పలను తొలగించి పనులు చేయించారు. - న్యూస్‌టుడే, రాయవరం

నీటిశుద్ధి యంత్రం.. మొరాయించింది

● మూలకు చేరిన పరికరం.. ● ఇంటి నుంచి తెచ్చుకున్న తాగునీరే గతి

పరిశీలన

ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో మూలకు చేరిన నీటిశుద్ధి యంత్రం

రామచంద్రపురం, ద్వారపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కష్టాలు తీరడం లేదు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి భారీ ఎత్తున నీటిశుద్ధి యంత్రాలు అమర్చినా వాటి నిర్వహణను గాలికొదిలేయడంతో ఎక్కువ శాతం పని చేయడం లేదు. కొన్ని పాఠశాలల్లో యంత్రాలను తెచ్చి పెట్టినా వాటిని బిగించలేదు. దీంతో రూ.లక్షల వ్యయం వృథా అయింది. మండపేట నియోజకవర్గంలోని మండలంతో పాటు పట్టణం, రాయవరం, కపిలేశ్వరపురం మండలాల్లోని అధిక శాతం ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సమస్య వేధిస్తుంది. రామచంద్రపురం నియోజకవర్గంలోని మండలం, పట్టణంతో పాటు కె.గంగవరం మండలంలోని కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో నీటిశుద్ధి యంత్రాలు సరిగా పని చేయక విద్యార్థులు చేతిపంపు నీటితోనే దాహార్తిని తీర్చుకుంటున్నారు. మరికొన్ని పాఠశాలల్లో ఇంటి నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని పాఠశాలల్లో మొక్కుబడిగా ఒకటి, రెండు డబ్బాలతో నీళ్లు పెడుతున్నా భోజన సమయానికే అవి ఖాళీ అవుతున్నాయి.

నిరుపయోగంగా ఆర్వో ప్లాంట్లు..

ప్రభుత్వ పాఠశాలల్లో మన బడి నాడు-నేడు పథకంలో భాగంగా రెండు విడతల్లో నీటిశుద్ధి యంత్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో దాదాపు 80 శాతం వరకు పనిచేయడం లేదు. మండపేట మండలం ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు ప్రారంభించిన మూడు నెలలకే మూలకు చేరింది. రామచంద్రపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలోని మూడు ప్లాంట్లు మరమ్మతులకు గురయ్యాయి. వీటిని బాగుచేయాలని ఉపాధ్యాయులు ఎన్నిమార్లు గుత్తేదారులకు సమాచారం ఇచ్చినా స్పందించకపోవడంతో నీటి కష్టాలు తప్పడం లేదని మండపేట ఎంఈవో-2 చింతా వెంకటసోమిరెడ్డి చెప్పారు. యంత్రాలను బాగుచేయాలని ఆన్‌లైన్‌లో వినతులు పంపినా, ఫోన్ ద్వారా సంప్రదించినా పట్టించుకోవడం లేదని రామచంద్రపురం ఎంఈవోలు నాగరాజు, నాగేశ్వరి, వీరరాఘవరెడ్డి చెప్పారు. ప్లాంటుల పనితీరు గురించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపామని, ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు.

నియోజకవర్గం	ప్రభుత్వ పాఠశాలలు	ప్లాంట్లు ఉన్నవి	లేనివి	పని చేస్తున్నవి
మండపేట	164	110	54	62
రామచంద్రపురం	159	97	62	46

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మండపేట: మండపేట పట్టణంలో విద్యుత్తు తీగల మరమ్మతులు, నిర్వహణ పనుల్లో భాగంగా గురువారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు, డీఈఈ సీహెచ్.శ్రీధర్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మారేడుబాక, పాటిమీద, కేపీరోడ్డు, బీసీ వసతిగృహం, తహసీల్దారు కార్యాలయం, తర్వాణిపేట, రాజారత్న రోడ్డు, బ్యాంకుకాలనీ, ఎండీవో కార్యాలయం, శ్రీలక్ష్మినగర్, గాంధీనగర్, పార్థసారథినగర్, సైదులపేట, రైతు బజారు, సంగంపుంత, టౌన్ హాల్‌రోడ్డు, పాత బైపాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వివరించారు.

పసలపూడిలో రేపు..

రాయవరం: రాయవరం మండలం పసలపూడి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. ఉపకేంద్రం పరిధిలో విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు, తీగల మరమ్మతు పనులతో పసలపూడి, చెల్లూరు, వెంటూరు, కూర్మాపురం, కురకాళ్లపల్లి, బుట్టాయిపేట ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తును నిలిపివేస్తామన్నారు.

ద్వారపూడిలో..

ద్వారపూడి: ఏడిద గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు తెలిపారు. ఏడిద, ఏడిద సావరం, ఏడిద కొత్తూరు, ఏడిద సీతానగరం గ్రామాల్లో మరమ్మతులు, చెట్టుకొమ్మల నరికివేత పనుల్లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

రేపు మధ్యాహ్నం వరకు..

ద్రాక్షారామ: ద్రాక్షారామ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు రామచంద్రపురం డీఈఈ కె.రత్నాలరావు తెలిపారు. ద్రాక్షారామ టౌన్, హసనబాద, కుందలపాలెం, ఉండూరు, వీరభద్రపురం, తాడిపల్లి, కాపవరం, వేగాయమ్మపేట, అన్నాయిపేట ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

సొసైటీల్లో ప్రమాణ స్వీకారాలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: వెలంపాలెం, కందులపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో బుధవారం త్రిసభ్య కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వెలంపాలెం సహకార సంఘం చైర్మన్‌గా చిట్టూరి జానకి రామకృష్ణ, సభ్యులుగా సుంకర సత్తిరాజు, దంబాల వీరభద్రరావు బాధ్యతలు తీసుకున్నారు. కందులపాలెం సంఘం చైర్మన్‌గా వట్టుకల్లి శ్రీనివాసరావు, సభ్యులుగా నరాల నాగేశ్వరరావు, గుంటూరి వీర్రాజు ప్రమాణం చేశారు.

సెల్‌ఫోన్ మాటున.. సైబర్ నేరగాళ్లు..

'ఈనాడు' అవగాహన సదస్సులో శిక్షణ డీఎస్పీ

ఈనాడు మీ తోడు

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శిక్షణ డీఎస్పీ ప్రదీప్తి చిత్రంలో సీఐ సురేష్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు

మండపేట, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ మాటున సైబర్ నేరగాళ్లు పొంచి ఉంటారని.. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లు, లింకులు తెరవవద్దని శిక్షణ డీఎస్పీ ప్రదీప్తి విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.

ఇవీ సూచనలు..

● సెల్‌ఫోన్‌కు వచ్చే వాట్సప్ సందేశాలు, లింక్‌లపై క్లిక్ చేస్తే మనకు తెలియకుండానే నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతాం. ఈ విషయం తెలిసేలోగా రూ.లక్షలు ఆర్థికంగా నష్టపోతున్నారు. ● ఇటీవల తల్లికి వందనం పథకం పేరుతో నగదు జమకాని వారి వివరాలు తెలుసుకుని ఓటీపీ చెబితే నగదు జమచేస్తామని నేరగాళ్లు పలువురి నుంచి నగదు దోచుకున్నారు. ● డిజిటల్ అరెస్టు పేరుతో రూ.లక్షలు నగదు దోచుకుంటున్నారు. తాము సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకున్నామని గుర్తిస్తే వెంటనే 1930కు ఫోన్ చేయాలి. లేదా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

బాధితుల్లో వివిధ రాష్ట్రాలకు చెందినవారు..

● మండపేట పట్టణ సీఐ దారం సురేష్ మాట్లాడుతూ ఇటీవల ఓ మహిళతో క్లోనింగ్ యాప్‌ల ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టించి రూ.50 లక్షల వరకు దోచుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందినవారు బాధితులైతే.. లబ్ధిపొందినవారి మూలాలు థాయ్‌లాండ్, ఉత్తర కొరియాలో ఉన్నాయన్నారు. ● మరో కేసులో 9 మందిని అరెస్టుచేస్తే ఒకరికి మాత్రమే బెయిల్ వచ్చింది. ఇటుక బట్టీలో పనిచేసే వ్యక్తి పేరున బ్యాంకు ఖాతాను రూ.20 వేలకు కొనుగోలుచేసి దాని ద్వారా నేరానికి పాల్పడి రూ.1.2 కోట్లు కొల్లగొట్టారని, దీంతో కార్మికుడు నిందితుడిగా ఉన్నారని చెప్పారు. ● రూ.60 లక్షల కారు బహుమతిగా వచ్చిందని, ఢిల్లీ నుంచి రవాణా ఖర్చులకు రూ.2 లక్షలు జమచేయాలని ఓ మహిళ ఫోన్‌చేస్తే వెంటనే ఆ నంబరుకు నగదు జమచేస్తున్నారని, ఆ తరవాత ఆదాయపన్ను పేరిట మరో రూ.2 లక్షలు దోచుకున్నారు. ● కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు ప్రజల నుంచి కోట్లు దోచుకుంటున్నారని చెప్పారు. అధ్యాపకులు ఆనంద్, డాక్టర్ కె.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

చంద్రబాబు కృషి దేశానికే ఆదర్శం: వేగుళ్ల

లబ్ధిదారుకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో కుదేలైన రాష్ట్ర అభివృద్ధిని పట్టాలెక్కించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి దేశానికే ఆదర్శమని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కొనియాడారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కరపత్రం అందిస్తున్న కూటమి నాయకులు

రామచంద్రపురం: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డుల్లో కూటమి నాయకులు బుధవారం ఇంటింటా వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణంలో 28 వార్డుల్లోనూ పర్యటించారు. ఆయా ఇళ్లలో కరపత్రాలు అందించాలనే మంత్రి సుభాష్ ఆదేశాలతో నాయకులు ఆయా వార్డుల్లో పర్యటిస్తున్నారు. పార్టీ నాయకులు కంచుమర్తి బాబూరావు, సలాది వెంకప్పనాయుడు తదితరులు కమ్మవారి సావరం కరపత్రాలు పంపిణీ చేశారు.

అంగన్‌వాడీ భవనం.. ఇంకా ఎంత సమయం..?

ద్వారపూడి పంచాయతీ పరిధిలోని చినద్వారపూడి గ్రామం రామాలయం వీధిలో రూ.13.5 లక్షల నాడు-నేడు నిధులతో అప్పటి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రానికి భవన నిర్మాణం నాలుగేళ్ల క్రితం ప్రారంభించింది. పునాదులు పూర్తిచేసి పిల్లర్లు నిర్మించి స్లాబువేసిన తర్వాత అసంపూర్తిగా వదిలేశారు. అప్పటి నుంచి దీనివైపు ఎవరూ చూడడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి సీడీపీవో ఐ.మాణిక్యంను వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

చెరువు.. వ్యాధులకు నెలవు

వెలంపాలెం గ్రామంలోని కంబాలచెరువు అనేది ఒక ప్రాంతం పేరు. ఈ ప్రాంతంలో ఒకేచోట మూడు చెరువులు ఉండేవి. వాటిలో రెండు మంచినీటికి, ఒకటి పశువులను కడిగేందుకు ఉపయోగించేవారు. వాటిలో రెండు చెరువులు ప్రస్తుతం వ్యర్థాలతో పనికిరాకుండా పోయాయి. మిగిలిన ఒకటి సీపీడబ్ల్యూ పథకం తాగునీటిని నింపడానికి ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న చెరువుల్లో చెత్త పేరుకుపోయి మురుగుకూపంలా మారింది. దీని నుంచి దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి పి.సత్యనారాయణను వివరణ కోరగా రెండు చెరువులకు మధ్యలో రైల్వే లైను కారణంగా నీరువచ్చే అవకాశం లేదన్నారు. మరో చెరువు నుంచి నీరు తీసుకోవడానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు, రైలుగట్టు కింద నుంచి తూర వేయడానికి రైల్వే శాఖకు లేఖలు రాసినట్టు వివరించారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

విద్యా హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం

ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రామచంద్రపురం: విద్యా హక్కు చట్టం అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడీతో వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోందని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ద్వారా ప్రభుత్వ ఖర్చుతో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. రామచంద్రపురం, మండపేట, రాయవరం, గంగవరం, కాజులూరు కపిలేశ్వరపురం మండలాల్లో రూ.లక్షల్లో ఫీజు బకాయిలు ఉండటంతో ఆయా పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు విద్యార్థులను తరగతుల నుంచి బయటకు పంపేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం డబ్బును ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు పీవైఎల్ వి.భీమశంకరం, అంబటి కృష్ణ, కె.శివ, వి.నాగరాజు, కె.నవీన్, కె.రవి, కె.సురేష్, ఎం.సూరిబాబు, ఎం.నానాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం జేఏసీ ఏర్పాటు

మండపేట, న్యూస్‌టుడే: మండపేటలో ముస్లిం జేఏసీ ఏర్పాటుచేశారు. ముస్లింలంతా రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చేలా కమిటీని ఏర్పాటుచేసినట్లు కన్వీనర్ ఇబ్రహీం చెప్పారు. విజయలక్ష్మీనగర్‌లో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ చట్టం ఎవరికి చుట్టం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అతావుర్ రెహమాన్, సయ్యద్ రబ్బాని, ఎండీ కరీం, షేక్ మౌలాలీ, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపల్లిలో డెంగీ మాసోత్సవ ర్యాలీ

అవగాహన ర్యాలీలో సిబ్బంది

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం తాడిపల్లి గ్రామంలో జ్వరాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెల్ల పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతిభవాని మాట్లాడుతూ 102 లేదా అంతకంటే ఎక్కువ జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాలు నొప్పులు, వణుకు, బలహీనత, అలసట, చర్మంపై ఎర్రటి దద్దుర్లు ఉంటే డెంగీ లక్షణాలుగా గుర్తించి రక్త పరీక్షలు చేయించాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు రెడ్నం సతీష్ మాట్లాడుతూ వాడుక నీరు నిల్వలేకుండా చూసుకోవాలని చెప్పారు. అంతకుముందు టీబీ ముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానితుల నుంచి 428 కళ్లె నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బాలసుబ్రహ్మణ్యం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్యానల్ కమిటీ, వైస్‌చైర్మన్‌లకు అవకాశం కల్పించాలి

చైర్‌పర్సన్ దుర్గారాణి

మండపేట, న్యూస్‌టుడే: చైర్మన్ అందుబాటులో లేని సమయంలో ప్యానెల్ సభ్యులకు చైర్మన్ స్థానంలో కూర్చుని సభ నిర్వహించే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. బుధవారం చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆయన మాట్లాడారు. ప్యానెల్ సభ్యులుగా వైస్ చైర్మన్‌లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారాయణరావు చౌదరి, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, 28వ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ ఎంపికయ్యారన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ 14 రోజులు చైర్‌పర్సన్ అందుబాటులో లేని సమయంలో ఈ అవకాశం కల్పిస్తామన్నారు.

కమిషనర్‌కు సత్కారం: పారిశుద్ధ్య పనుల నిర్వహణలో రాష్ట్రంలో మండపేటకు ప్రథమ స్థానం రావడంతో ఎమ్మెల్యే, తెదేపా కౌన్సిలర్లు కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజులను సత్కరించి అభినందించారు. పట్టణంలో దోమలు పెరిగిపోతే ప్రథమ స్థానం ఎలా వచ్చిందని వైకాపా కౌన్సిలర్లు ఎద్దేవా చేశారు. పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోతున్నాయని కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.

కోఆప్షన్ సభ్యుడి ఎంపిక ఏకగ్రీవం: ఇటీవల ముస్లిం మైనార్టీ కోఆప్షన్ సభ్యుడి స్థానం ఖాళీ అవడంతో మున్సిపల్ అధికారులు నోటిఫికేషన్ జారీచేశారు. నామపత్రం గడువు ముగిసే సమయానికి షేక్ ఇబ్రహీం ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఏకగ్రీవంగా ఎంపికైనట్లు అధికారులు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాజానగరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నుంచి స్వగ్రామమైన కేశవరానికి వస్తున్న సందర్భంలో ద్విచక్రవాహనం నుంచి కిందపడి తీవ్రగాయాల పాలైన ఎం.కృష్ణమూర్తి (30) చికిత్స పొందుతూ మృతి చెందాడని సీఐ వీరయ్యగౌడ్ బుధవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. కేశవరానికి చెందిన కృష్ణమూర్తి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ నెల 14న కేశవరం వచ్చాడు. అదే రోజు సాయంత్రం రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జి.యర్రంపాలెం సమీపంలో తాను నడుపుతున్న ద్విచక్రవాహనం అదుపుతప్పడం వల్ల రహదారిపై పడిపోయాడు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. జీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్లాస్టిక్‌పై కొరవడిన నిషేధం

ఆచరణకు దూరం.. వీధులు వ్యర్థాలమయం

ఇటీవల కాలువ నుంచి తొలగించిన వ్యర్థాలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో ఫలాలు సామాన్యుల దరికి చేరడంలేదు. ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల నిషేధానికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలున్నా అమలులో చిత్తశుద్ధి లోపిస్తోంది. కొనుగోలుదారులకు వ్యాపారులు ఎలాంటి బెరుకులేకుండా వీటిని అందిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలు తెలిసినా వినియోగం మాత్రం ఆగడం లేదు. బజ్జీల కొట్టు మొదలు కూరగాయలు, కిరాణా, చేపలు, మాంసం దుకాణాలు, మిఠాయిలు, బేకరీ తదితర వ్యాపారా కేంద్రాల్లో ప్లాస్టిక్ సంచుల ప్రమేయం అధికంగా ఉంటోంది.

రోజూ 100 టన్నులకొద్దీ చెత్త..

రామచంద్రపురం నియోజకవర్గం, పట్టణంలోని కె.గంగవరం, కాజులూరు, గ్రామీణ మండలాల్లో రోజూ దాదాపు వంద టన్నుల వరకు వ్యర్థాలు పోగవుతున్నాయి. ఇందులో 40 శాతం వరకు ప్లాస్టిక్, పాలిథిన్‌కు సంబంధించిన గ్లాసులు, కవర్లు వంటివే అధికంగా ఉంటున్నాయని అధికారులు చెబుతున్నారు. దీన్నిబట్టి ప్లాస్టిక్ వినియోగంపై నిషేధ ఆంక్షలు అమలులో ఫలితాలునివ్వడంలేదని తెలుస్తోంది. దుకాణాల్లో ఏ చిన్న వస్తువు కొనుగోలు చేసినా దానికి పాలిథిన్ కవరు ఇచ్చేలా పరిస్థితి నెలకొంది. అధికారులు కూడా వీటిని అమ్మేవారి పట్ల చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో కవర్ల వాడకం జోరుగా సాగుతోంది. అవసరం తీరాక మురుగుకాల్వల్లో పడేయడంతో అవన్నీ మురుగు ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి.

పుష్కరాల సమయంలోనే..

2015లో గోదావరి పుష్కరాల ప్రారంభ సమయంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించగలిగారు. ఆ తరువాత అధికారులు చేతులెత్తేయడంతో మార్కెట్‌ను ముంచెత్తాయి. ఎక్కడా దాడులు నిర్వహించకపోవడంతో వ్యాపారులు దర్జాగా అమ్మడం మొదలుపెట్టారు. ప్లాస్టిక్ స్థానంలో పర్యావరణానికి హాని కలగని కొబ్బరి తాళ్లు, జనపనార సంచులు వినియోగంలోకి తెస్తే బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని పలు సంఘాల వారు ప్రచారం చేస్తున్నా అమల్లోకి రావడం లేదు. కొన్నేళ్ల క్రితం ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూజాసామగ్రి విక్రయించే దుకాణదారులకు ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని సూచనలు చేశారు. ప్రత్యామ్నాయంగా పూజా సామగ్రిని వెదురుబుట్టల్లో పెట్టి ఇవ్వాలని ఒక్కో దుకాణానికి అరడజను బుట్టలు అందించారు. ఇది కొన్ని రోజులు ఆచరించినా మళ్లీ పాలిథిన్ కవర్లే వాడుకలోకి వచ్చాయి. ద్రాక్షారామలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలనే ఉద్దేశంతో నెల రోజుల క్రితం ఆటో ద్వారా ప్రచారం నిర్వహించినా తర్వాత వదిలేశారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టాం

ద్రాక్షారామ గ్రామంలో ఆటో ప్రచారం ద్వారా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ అరికట్టాం. అయినా అక్కడక్కడా గుట్టుచప్పుడు కాకుండా కవర్లు అమ్ముతున్నారు. వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం. శీతలపానీయాల ప్యాకింగ్‌లతో వస్తున్న కవర్లు ఎక్కువగా ఉన్నాయి. రోజూ మార్కెట్లో వీటి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. వీటిపై ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకొని అరికట్టాల్సి ఉంది.

- పెట్టా సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి, ద్రాక్షారామ

అమృతమూర్తికి అశ్రునివాళి

స్నేహశీలి, సేవాతత్పరులు, అందరినీ చిరునవ్వుతో పలకరించే మహోన్నతవ్యక్తి, ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మిక సేవా గుణం కలిగిన ఆదర్శమూర్తి కీ॥శే॥ శ్రీ దాసర లక్ష్మణమూర్తి గారి మరణమునకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ శ్రీ దాసర లక్ష్మణమూర్తి గారు
జననం: 01-11-1945 మరణం: 07-07-2025
శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్, అంగర

శ్రీ అలివేలు మంగ శ్రీ గోదాదేవి సమేత శ్రీశ్రీశ్రీ వైభవ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రం ఆలయ కమిటీ వారు, అంగర
శ్రీ లక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ అంగర, బంకు స్టాఫ్
శ్రీలక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ A.వేమవరం బంకు స్టాఫ్
శ్రీ తిరుమల ఏజెన్సీస్ జొన్నాడ బంకు స్టాఫ్
పెద్దింశెట్టి రామస్వామి ఆలయ సెక్రటరి
పెద్దింశెట్టి వీరబాబు ఆలయ శిల్పి
పెద్దింశెట్టి అశిరమూర్తి ఆలయ శిల్పి
వాసా కోటేశ్వరరావు & బ్రదర్స్ గ్రామ సర్పంచ్
గుడిమెట్ల బాలగంగాధర రామ్మోహనరావు
గ్రంధి వీరవెంకట సత్యనారాయణ & బ్రదర్స్
దానేటి రమణ ఉదయభాస్కరరావు
K.బాల బాలాజీ ఆచార్యులు వైభవ వేంకటేశ్వరస్వామి అర్చకులు
అల్లం వీరబసవరాజు
అరవపల్లి ఈశ్వరరావు
కరుప్రోలు నరేష్
త్రిపురశెట్టి వెంకటేశ్వరరావు (నాని)
బొల్లోజు రాంప్రసాద్ (నాని)
కరుప్రోలు సుబ్బారావు
ముషినాడ వెంకటరావు (నానాజీ)
గరగ వెంకటేష్ (బండారులంక మేస్త్రీ)
కాళ్ళకూరి పనసరామన్న S/o నాగులు
సువర్ణ వాటర్‌ప్లాంట్, అంగర Y.చంద్రశేఖర్
నాళం దుర్గాప్రసాద్
చిట్టాల వీరవెంకట నరసింహారావు
బోణం నాగేశ్వరరావు (నాగపండు)
బోణం శ్రీరాములు

(c) eenadu

ఈనాడు తూర్పుగోదావరి

గురువారం జులై 17, 2025

భక్త వరదా.. భక్తితో సదా

కలశంలోని కల్యాణ తలంబ్రాల విత్తనాలను పీఆర్వో సాయిబాబా నుంచి అందుకుంటున్న కల్యాణం అప్పారావు

వంద కోట్ల గోటి తలంబ్రాలను సీతారాముల వార్షిక కల్యాణానికి అందించాలనే దీక్ష ఇంకొన్నేళ్లలో సాధ్యం అవ్వబోతుందని కోరుకొండ శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కల్యాణం అప్పారావు తెలిపారు. వరి పంట చేతికొచ్చిన తర్వాత ధాన్యాన్ని నాలుగు రాష్ట్రాల్లోని 5 వేల మంది భక్తులకు పంపిస్తామన్నారు. గోటితో తలంబ్రాలు ఒలిచి శ్రీరామనవమికి అందిస్తామన్నారు. ఈసారి మూడు కోట్ల గోటి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరి ధాన్యాన్ని ప్రత్యేక కలశాలలో బుధవారం ఊరేగింపుగా భద్రాచలం తీసుకొచ్చారు. పీఆర్వో సాయిబాబా ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తుల పాదాల వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం ధాన్యాన్ని కోరుకొండ తీసుకెళ్లి ప్రత్యేకంగా కేటాయించిన పొలంలో సాగు చేస్తారు. వివిధ క్రతువుల్లో సిద్ధం చేసిన పవిత్రమైన తలంబ్రాల బియ్యాన్ని 2026 శ్రీరామ నవమికి భద్రాచలం సీతారాముల వారి కల్యాణానికి అందిస్తారు. 15 ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. - న్యూస్‌టుడే, భద్రాచలం

గురుకులాల్లో మిగులు సీట్లకు కౌన్సెలింగ్ 21న

కాకినాడ నగరం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అంబేడ్కర్ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు మిగుల సీట్ల భర్తీకి ఈ నెల 21న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల జిల్లా సమన్వయకర్త శైలజ తెలిపారు. కాకినాడ సాంబమూర్తినగర్‌లో అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆ రోజు ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర తరగతుల్లో మిగిలిన సీట్లను కూడా భర్తీచేస్తామని వివరించారు. పదో తరగతిలో ప్రవేశానికి 9వ తరగతి ఫైనల్ మార్కుల వివరాలు, స్టడీ ధ్రువీకరణ తీసుకురావాలని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి మొదటి సంవత్సరంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు అర్హులని చెప్పారు.

ప్రణాళిక సిద్ధం.. కదలాలి యంత్రాంగం

రైల్వే స్టేషన్ పనుల పరిస్థితి

వి.ఎల్.పురం (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేశారు. స్టేషన్ సమగ్ర పునరాభివృద్ధి(రీ-డెవలప్‌మెంట్) ప్రాజెక్టుకు రైల్వే మంత్రిత్వ శాఖ రూ.271.43 కోట్లు మంజూరు చేశారు. పనులు మాత్రం మొదలుకాలేదు. టెండర్ల దశలోనే తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి రైల్వే ఉన్నతాధికారులను కలిశారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అమృత్ భారత్‌స్టేషన్ పథకంలో తొలుత రూ.250 కోట్లతో పనులకు ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో గతంలో శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత సమగ్ర పునరాభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించి కొత్త ప్రతిపా

కొత్త ప్రతిపాదనలతో..

దనలు తెరపైకి వచ్చారు. పశ్చిమ, తూర్పు స్టేషన్లు అభివృద్ధి చేసేలా ఎంపీ పురందేశ్వరి, కూటమి నాయకులు రైల్వే ఉన్నతాధికారులతో చర్చించారు. తిరిగి అంచనాలతో ప్రతిపాదనలు పంపించారు. ఆ మేరకు రైల్వే మంత్రిత్వశాఖ రూ.271.43 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. టెండ్ల ప్రక్రియ మాత్రం మొదలుకాలేదు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా..

రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో రోజూ 90కి పైగా ఎక్స్‌ప్రెస్‌లు ఆగుతుండగా సుమారు 35 వేలమంది ఇక్కడ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. 2071-2072 నాటికి గంటకు 9,533 మంది, రోజుకు 95,328 మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తారనే అంచనాతో పూర్తిస్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఆ మేరకు వచ్చే పుష్కరాల నాటికి వసతులు సమకూరాలంటే ఇప్పటి నుంచే పనులు జరగాలి.

చేయాల్సిన పనులు..

❖ పశ్చిమ వైపు రైల్వేస్టేషన్ సామర్థ్యం, ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కొత్త జీ+3 స్టేషన్ భవన నిర్మాణాలు చేపట్టాలి. ❖ తూర్పు వైపు అత్యాధునిక సౌకర్యాల కల్పన, వాణిజ్య స్థలాలతో కూడిన జీ+5 స్టేషన్ భవన నిర్మాణం. పెరిగే ట్రాఫిక్‌కు అనుగుణంగా అదనపు ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటు. ❖ ప్లాట్‌ఫామ్‌ల అప్‌గ్రేడ్‌లో భాగంగా నిరంతర ఓవర్‌హెడ్ ప్యానెల్స్(సీవోపీలు)తో 17 ఎస్కలేటర్లు, ఏడు లిఫ్టుల నిర్మాణం. ❖ రిటైల్ అవుట్‌లెట్‌లు, తినుబండారాలు అందుబాటులో ఉండేలా 24 మీటర్ల వెడల్పు, 110 మీటర్ల పొడవున ప్లాజా నిర్మాణం. ❖ స్టేషన్‌కు ఇరువైపులా ఆరు మీటర్ల వెడల్పుతో రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్‌వోబీ)ల నిర్మాణం. ❖ పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా రైల్వేస్టేషన్ వద్ద 300 కార్లను ఉంచే సామర్థ్యంతో నాలుగు పార్కింగ్ స్థలాల అభివృద్ధి. బహుళ-స్థాయి పార్కింగ్ సదుపాయం కల్పించాలి.

రాజమహేంద్రవరంలో కొత్త విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

నిరంతర విద్యుత్తు.. పనులు చకచకా

దేవీచౌక్: పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా అభివృద్ధి పనులు చేస్తున్నారు. వ్యవసాయ, గృహ విద్యుత్తు ఉన్న ఫీడర్లను ప్రత్యేకంగా విభజించడం, ఓవర్‌లోడ్ ఎక్కువగా ఉన్న ఫీడర్లను గుర్తించి విడదీస్తున్నారు. దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్త స్తంభాలు, లైన్లు వంటివి వేస్తున్నారు. 2023 మార్చిలో ఈ పథకం అమల్లోకి వచ్చినా వివిధ కారణాలతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ ఏడాది మార్చి 31తో పథకం గడువు ముగియగా, మరో ఏడాదికి పెంచారు.

15 విద్యుత్తు స్తంభాల ఏర్పాటు..

జిల్లాలో 216 గృహ, వ్యవసాయ ఫీడర్లను గుర్తించగా ఇప్పటికే 85 ఫీడర్లను విడదీసి త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాజమహేంద్రవరం డివిజన్‌లో 4, రాజమహేంద్రవరం గ్రామీణంలో 24, నిడదవోలు డివిజన్‌లో 57 ఫీడర్లను విభజించారు. జిల్లాలో 114 ఓవర్‌లోడ్ ఫీడర్లు గుర్తించగా 40 ఫీడర్లు పూర్తిస్థాయిలో విడదీసి, సరఫరా చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 15 వేల కొత్త స్తంభాలు ఏర్పాటుచేశారు. ఆర్డీఎస్ఎస్ పనులు 40 శాతం పూర్తయ్యాయని మరో ఆరు నెలల్లో మిగిలిన పనులు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. రాజమహేంద్రవరం పరిధిలో 29 ఓవర్‌లోడ్ ఫీడర్లను గుర్తించి 11 విడదీశారు. మరో 18 ఫీడర్ల పనులు 60 శాతం పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈ కె.తిలక్‌కుమార్ మాట్లాడుతూ పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పనులు పూర్తయితే ఇక విద్యుత్తు అంతరాయం ఉండదన్నారు.

కొత్తగా ఆరు పీఎంశ్రీ పాఠశాలలు

సీతానగరం, న్యూస్‌టుడే: విద్యారంగంలో మెరుగైన మార్పులు తీసుకురావడం, మౌలిక వసతులే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకాన్ని తీసుకొచ్చిందని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్, ట్రైనింగ్ (సిమాట్) ప్రొఫెసర్ ప్రసాదరావు పేర్కొన్నారు. ఎంపికైన పాఠశాలలు రూపురేఖలు మారడమే కాకుండా ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు బోధన మెరుగుపడుతుందన్నారు. సీతానగరం మండలం రఘుదేవపురంలోని పీఎంశ్రీ ఉన్నత పాఠశాలను బుధవారం సిమాట్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 20 పాఠశాలలను ఎంపికచేస్తే కేంద్రం 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తోందన్నారు. ఎంపికచేసిన పాఠశాలల్లో అదనపు తరగతులు, ప్రయోగశాలల నిర్మాణం, ల్యాబ్‌ల్లో పరికరాలు, క్రీడామైదానాల అభివృద్ధి తదితర వాటికి అవసరమైన నిధులు వస్తున్నాయన్నారు. నీటి సంరక్షణ ప్రాధాన్యం ఇస్తూ పీఎంశ్రీ పాఠశాలల్లో ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 64 పీఎంశ్రీ పాఠశాలలు కొత్తగా మంజూరైతే జిల్లాలో పందలపాక, నిడదవోలు, ఉండ్రాజవరం, చాగల్లు, నల్లజర్ల, కామరాజుపేట ఆరు చోట్ల మంజూరు అయ్యాయన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్యామలా దేవి, ఎంఈవో కె.స్వామినాయక్, సీఆర్పీ చంటిబాబు పాల్గొన్నారు.

పాఠశాల పర్యవేక్షణ చేస్తున్న సిమాట్ ప్రొఫెసర్ ప్రసాదరావు బృందం

కబ్జా చేసినా పట్టదు.. వినతులిస్తే గిట్టదు

బలరామయ్య చెరువు కాలువ మాయమై ఆవేదన

ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని చూపుతున్న రైతులు

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, కోరుకొండ, గోకవరం: ఆయకట్టుకు ఇబ్బందిలేకుండా అంతటికీ నీరందించాలని ఓ వైపు ప్రభుత్వం యోచిస్తుంటే.. అందుకు భిన్నంగా కోరుకొండ మండలంలోని జలవనరుల శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఓ వ్యక్తి కాలువ ఆక్రమించి సాగుచేస్తూ, వందల ఎకరాలకు జలం వెళ్లకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఫిర్యాదు చేస్తే స్పందించకుండా సొంత డబ్బుతో బోదె తవ్వుకోవాలని ఉచిత సలహా ఇచ్చిన వైనమిది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుచేసినా పట్టకపోగా పరిష్కారమైనట్లు సందేశం పంపించి మరింత ఆశ్చర్యపరిచారు. కోరుకొండ పరిధి జంబూపట్నంలోని బలరామయ్య చెరువు నుంచి శివారుకు వచ్చే కాలువను ఆక్రమించిన వైనంపై 'ఈనాడు-ఈటీవీ' బృందం పరిశీలించింది. రైతులు తమకు జరిగిన నష్టాన్ని ఏకరవు పెట్టారు.

అడ్డగోలుగా మెరక చేసి.. కాలువ పూడ్చేసి

బలరామయ్య చెరువు కింద వందల ఎకరాల ఆయకట్టు ఉంది. గోకవరం-రాజమహేంద్రవరం రహదారి దాటిన తరువాత దాదాపు 650 అడుగుల పొడవున్న కాలువ పూర్తిగా ఆక్రమణకు గురవడంతో దిగువన ఉన్న సుమారు 500 ఎకరాలకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. కల్వర్టు వద్ద 60 అడుగులు, చివరికి వచ్చేసరికి 30 అడుగుల వెడల్పుతో కాలువ ఉండేదని, అక్కడి నుంచి పంట బోదెల ద్వారా ఆయకట్టుకు ఏళ్ల తరబడి నీరు వెళ్లేదన్నారు. ప్రస్తుతం కాలువను పూర్తిగా ఆక్రమించారని, బోదె ఏర్పాటుకు సైతం అవకాశం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కౌలు రైతులు చెబుతున్నారు. సర్వే నం 431లో ఉన్న కాలువకు సంబంధించి 1.82 సెంట్లలో ఆక్రమణలుండడంపై గతనెల 30న కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. జలవనరుల శాఖ ఏఈ వచ్చి కారులోంచే రైతులతో మాట్లాడి.. మీటరు వెడల్పుతో బోదె తీసేందుకు అనుమతిస్తామని, రైతులే ఖర్చు భరించాలని చెప్పారని స్థానికులు నీరుకొండ నాగేశ్వరరావు, తేలు సత్యనారాయణమూర్తి తదితరులు తెలిపారు. దీనిపై 7న మళ్లీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదుచేయగా సమస్య పరిష్కారమైనట్లు జులై 13న సందేశం రావడంతో ఆశ్చర్యపోయారు. 14న మళ్లీ వెళ్లి పీజీఆర్ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) ఫిర్యాదు చేస్తే సర్వే చేయిస్తామని, 75 రోజులు పడుతుందని అధికారులు సెలవిచ్చారు. అసలే వర్షాలు లేక వరినారుకు ఎలా నీరందించాలో తెలియక అవస్థలు పడుతున్నామని, సకాలంలో సమస్య పరిష్కరిస్తేనే ఈ సీజన్‌లో మేలు చేకూరుతుందన్నారు. కనీసం కాలువ ఆనవాళ్లు కూడా లేవని మరో రైతు తేలు సత్యనారాయణమూర్తి వాపోయారు.



పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారమైనట్లు వచ్చిన సంక్షిప్త సందేశం

జేఈఈ, నీట్‌కు దీర్ఘకాలిక శిక్షణ

అమలాపురం కలెక్టరేట్: జేఈఈ, నీట్‌లో త్రుటిలో సీట్లు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు దీర్ఘకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఐఐటీ, నీట్ ఎక్సలెన్స్ కేంద్రాలను పదికి పెంచామన్నారు. బుధవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలో పర్యటించారు. గురుకుల పాఠశాలల పరిశీలన సందర్భంగా మాట్లాడారు. వైకాపా హయాంలో వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. సౌకర్యాల కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వీటి అభివృద్ధికి రూ.300 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు చెప్పారు. అధికారం పోయాక వైకాపా నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు. కూటమి నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

కడలిలోకి 1.64లక్షల క్యూసెక్కులు విడుదల

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం 1,64,092 క్యూసెక్కుల అదనపు జలాలను 175 గేట్లు 0.30 మీటర్ల మేర పైకెత్తి సముద్రంలోకి విడుదల చేశారు. వ్యవసాయ అవసరాలకు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు 5000, 2600, 7000 క్యూసెక్కులు విడుదల చేశారు. కాటన్ బ్యారేజీ వద్ద 10.90 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది.

సాంకేతిక విద్యలో పరిశోధనలకే పెద్దపీట

ఘనంగా జేఎన్‌టీయూకే ఓక్ ఉత్సవాలు ప్రారంభం



ఉత్సవ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు అగర్వాల్, వేద్‌ప్రకాష్, ఉపకులపతి సీఎస్ఆర్‌కె.ప్రసాద్, ఓక్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ పి.ఉదయభాస్కర్ తదితరులు

గాంధీనగర్(కాకినాడ): సాంకేతిక విద్యలో ఆవిష్కరణలకు, పరిశోధనలకు పెద్దపీట వేయాలని న్యూఢిల్లీ సౌత్ ఏషియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె.కె.అగర్వాల్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకే 80వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఏడాది పాటు జరిగే ఓక్ ఉత్సవాలను బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా అగర్వాల్, గౌరవ అతిథిగా యూజీసీ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ వేద్‌ప్రకాష్, ప్రత్యేక అతిథిగా పూర్వ విద్యార్థి, ఐఐటీ మద్రాస్ సీఎస్ఈ ప్రొఫెసర్ డి.జానకిరామ్, బెంగళూరు ఎక్స్ఐఎంఈ పరిశోధన విభాగం డీన్ ప్రొ ఎన్ఎంకే భట్టా హాజరయ్యారు. జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం బీటెక్ విద్య ఏఐతో ముడిపడి నూతన పుంతలు తొక్కుతోందన్నారు. ఏ ఐఐటీలోనూ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు లేదని, కేవలం పుట్టగొడుగుల్లా వచ్చిన ప్రైవేట్ కళాశాలలు మాత్రమే విద్యార్థులను ఎక్కువ చేర్చుకునేందుకు ఐటీ విభాగాన్ని ప్రారంభిస్తున్నాయని పేర్కొన్నారు. వేద్ ప్రకాష్ మాట్లాడుతూ గత 50 ఏళ్లలో 47 యూనివర్సిటీలను కొలమానంగా తీసుకోగా, మూడు విశ్వవిద్యాలయాలు మాత్రమే నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాయన్నారు. రష్యా, చైనా మాదిరిగా ప్రగతి సాధించాలంటే సైన్స్‌ను బోధించడంలో ముందడుగు వేయాలని సూచించారు. వీసీ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఐఆర్ఎఫ్‌లో మెరుగైన ర్యాంకు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. విదేశీ విద్యార్థులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అధ్యాపకులు అంతర్జాతీయ జర్నల్స్‌లో తమ ఆర్టికల్స్‌ను ప్రచురించేలా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఉత్సవాల కమిటీ ఛైర్మన్ పి.ఉదయభాస్కర్ మాట్లాడుతూ విద్యాసంస్థ ప్రగతి, ప్రయాణాన్ని వివరించారు.

గత పాలకులు ఇళ్ల లబ్ధిదారుల రుణాలూ వాడేశారు

పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ

మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ.. చిత్రంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య, ఎమ్మెల్యేలు వనమాడి, నానాజీ తదితరులు

ఈనాడు, కాకినాడ: గత ప్రభుత్వంలో దొంగ పట్టాలు సృష్టించి ప్రజలను మోసం చేశారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఆరోపించారు. కాకినాడలో బుధవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిఠాపురంలో కొంతమంది లబ్ధిదారులకు పట్టాలిచ్చినా స్థలాలు చూపలేదని, ఆరాతీస్తే అప్పట్లో నకిలీ పట్టాలు ప్రింట్‌చేసి ఇచ్చేసినట్లు తెలిసిందన్నారు. టిడ్కో ఇళ్ల విషయానికొస్తే తెదేపా ప్రభుత్వం నిర్మించినవాటికి టెండర్ లేకుండానే రంగులు మార్చుకున్నారు తప్ప కొత్తగా ఒక్క ఇల్లు కట్టించి ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు లేదా టిడ్కో ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని గుర్తుచేశారు.

బ్యాంకులకు రూ.140 కోట్ల ఎన్‌పీఏ పెట్టేశారు..

వైకాపా ప్రభుత్వంలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇవ్వకుండానే వారిపేరున బ్యాంకుల్లో రుణాలు వాడేశారని.. తద్వారా బ్యాంకులకు రూ.140 కోట్లు ఎన్‌పీఏ పెట్టేశారని మంత్రి విమర్శించారు. తర్వాత రుణాలివ్వడానికి బ్యాంకులు ముందుకు రాకపోవడంతో వారు పెట్టిన ఎన్‌పీఏ సొమ్ము మొత్తం తమ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. టీడీఆర్ కుంభకోణంపై విజిలెన్స్ నివేదికలు వచ్చాయన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వాస్తవ ధర ఎంత ఉందో ఆ మేరకు టీడీఆర్ తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చామన్నారు.

స్మార్ట్‌సిటీ పనులు పూర్తిచేయిస్తాం..

2014-19లో విశాఖ, కాకినాడ, తిరుపతి జిల్లాలను స్మార్ట్‌సిటీలుగా ప్రకటించారని.. వీటికి కేంద్రం తరపున రూ.500 కోట్లు ఇచ్చారన్నారు. రాష్ట్ర వాటాధనం చెల్లించకుండా వైకాపా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలు పన్నులు రూపం కట్టిన సొమ్మును సీఎఫ్ఎంఎస్‌లో పెట్టేశారని.. ఇలా సుమారు రూ.3600 కోట్లు పక్కదారి పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక సంస్థల ఆదాయాన్ని వారే ఖర్చు చేసుకునేలా స్వేచ్ఛనిచ్చామని తెలిపారు.

భూసేకరణపై మంత్రుల కమిటీ పనిచేస్తోంది

రాజధాని భూసేకరణ ఆగిపోలేదని, దీనిపై మంత్రుల కమిటీ పని చేస్తోందన్నారు. అన్నదమ్ముల మధ్య వివాదాలున్నవారికి, కృష్ణానదిలో భూములు కలిసిపోయిన వారికి స్థలాలు ఇవ్వలేదన్నారు. పెనుబాక, ఉండవల్లిల్లో కొంతమంది భూములు ఇచ్చారని.. వారిలో కొందరు నివాస, వాణిజ్య ప్లాట్లు ఒకేసారి ఇమ్మని డిమాండ్ చేస్తున్నారన్నారు. దీనిపై ఓ పరిష్కారం సూచించామని, చర్చలు జరుగుతున్నాయన్నారు.

కలల వారధికి నిధుల వరద

పనులకు మార్చి 2027 వరకు గడువు పెంపు

గోదావరిలో వంతెన కోసం వేసిన స్తంభాలు

సీతానగరం(కొంతమూరు): గోదావరి వరదల సమయంలో లంక గ్రామాల ప్రజలకు కష్టాలు తప్పవు. అది గుర్తించిన అప్పటి తెదేపా ప్రభుత్వం 2018-19లో సీతానగరం మండలం ములకల్లంక-బొబ్బిల్లంక గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు చేసింది. 18 నెలల్లో పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈలోగా సార్వత్రిక ఎన్నికలు రావడంతో వైకాపా అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వైకాపా వంతెన పనులు ప్రారంభించడంతో లంక గ్రామాల ప్రజలు ఎంతో సంబరపడ్డారు. కాలవ్యవధి గడువు 24 నెలలకు పెంచి అయిదేళ్ల వైకాపా పాలనలో ఆరు నెలలు చొప్పున పెంచుకుంటూ పోయారే తప్ప, నిర్మాణం పూర్తి చేయలేదు.

రూ.4.85 కోట్ల బకాయిలు..

300 మీటర్ల వంతెన పనులకు గుత్తేదారుడు సుమారు రూ.15 కోట్లు ఖర్చుపెట్టి 40 శాతం పనులు పూర్తి చేశారు. 2022 లోనే గుత్తేదారుకు రూ.4.86 కోట్లు బిల్లులు బకాయిలు పెట్టారు. అప్పట్లోనే గుత్తేదారుడు పనులు చేయడానికి నిరాకరించడంతో సుమారుగా రూ.20 కోట్ల పనులు (పిర్స్, గడ్డర్స్, శ్లాబు) ఆగిపోయాయి. వంతెన నిర్మాణానికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) మంజూరు చేసిన నిధులు 2024 మార్చి 31తో గడువు ముగిసింది. ఇలా ఉండగా సార్వత్రిక ఎన్నికల వేళ వంతెన పనులకు తెచ్చిన యంత్ర సామగ్రిని తీసుకెళ్లిపోయారు.

అసెంబ్లీలో చర్చించారు..

కూటమి అధికారంలోకి వచ్చాక ములకల్లంక, బొబ్బిల్లంక వంతెన పనులు పూర్తిచేసేందుకు రాజానగరం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పలుసార్లు చర్చించారు. నిధుల గడువు ముగిసిపోవడమే కాకుండా బిల్లుల బకాయిలు, పనులు చేపట్టే సమయంలో నిధులు పెంచాలని విన్నవించారు. దీనిపై అసెంబ్లీలో చర్చించారు. 'వంతెన పనులకు ఏఐఐబీ రూ.45 కోట్లు పెంచుతూ ఆదేశాలు వచ్చాయి. మార్చి 2027 వరకు పనులు చేసేందుకు గడువు పెంచారు. ములకల్లంక, బొబ్బిల్లంక 1,400 మీటర్ల అప్రోచ్ రోడ్డు పూర్తి చేసేందుకు అదనంగా వచ్చిన నిధులతో అంచనాలు సిద్ధం చేశాం. ఈనెలాఖరుకు గుత్తేదారుకు ఇవ్వాల్సిన బిల్లులు మంజూరు అవుతాయి.' అని డీఈ (పీఆర్) శ్రీనివాసరావు అన్నారు.

అటవీ సంరక్షణలో ఎఫ్‌బీవోల పాత్ర కీలకం

రాజానగరం, న్యూస్‌టుడే: అటవీ సంరక్షణలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల (ఎఫ్‌బీఓ) పాత్ర కీలకమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అదనపుముఖ్య సంరక్షణాధికారి (ఏపీసీసీఎఫ్) శాంతిప్రియ పాండే అన్నారు. దివాన్‌చెరువు అభయారణ్యం పరిధిలోని రాష్ట్ర అటవీ అకాడమీలో 12వ ఎఫ్‌బీఓ బృందానికి ఆరు నెలల శిక్షణ ముగిసిన నేపథ్యంలో బుధవారం స్నాతకోత్సవం నిర్వహించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో అమలు చేసి వృత్తిలో, జీవితంలో అభివృద్ధిలోకి రావాలని శాంతిప్రియ ఆకాంక్షించారు. రాజమహేంద్రవరం అటవీశాఖ సర్కిల్ సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో 21.5 శాతం అటవీ భూములను రక్షించే విధులలో అటవీశాఖ ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఎఫ్‌బీవోలకు ధ్రువపత్రాలు అందజేశారు. శిక్షణలో అకడమిక్, స్పోర్ట్స్ తదితర విభాగాలలో ప్రతిభ కనబరచిన రాజమహేంద్రవరం డివిజన్ ఎఫ్‌బీవో కె.జయశ్రీ, చింతూరు డివిజన్ ఎఫ్‌బీవో కె.సునీతకు స్వర్ణ పతకాలు అందజేశారు. క్రీడా మైదానంలో ఎఫ్‌బీవోల మార్చ్‌ఫాస్ట్, గార్డ్ ఆఫ్ ఆనర్‌ను అటవీ అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో అటవీ అకాడమీ డైరెక్టర్ బి.విజయకుమార్, జిల్లా అటవీ అధికారి వి.ప్రభాకరరావు, పీడీలు ఆడమ్ రాజు, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ పతకం అందుకుంటున్న కె.జయశ్రీ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఉపాధ్యాయులు

మంత్రి లోకేశ్‌కు వినతి అందిస్తున్న సంఘ సభ్యులు

కడియం, న్యూస్‌టుడే: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల సంఘం సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను బుధవారం ఉండవల్లిలో కలిశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలను ఆయనకు వారంతా వివరించారు. ఏపీలో పాటు సర్వీసు పొడిగింపు, బదిలీల్లో పది అదనపు పాయింట్లు వంటి రాయితీలు తొలగించినట్లు మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన బదులిచ్చినట్లు ఆ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పిలుకలూరి శ్రీనివాసరావు వివరించారు. ఎల్లా ఎస్.ఎస్.వి.ఎస్ చక్రవర్తి, కొంతాల పణి భూషణ్ శ్రీధర్, గోరంట్ల శ్రీనివాస్, క్రైవెల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

నాన్నకు వందనం సాధించిన అక్కచెల్లెళ్లు

ఈనాడు కథనానికి స్పందన

ఇంటి వద్ద అక్కచెల్లెళ్లు సంధ్యన, సునైనా

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలం బొబ్బిల్లంకకు చెందిన సంధ్యన, సునైనా అక్కచెల్లెళ్లు అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్నారు. కొన్ని కారణాలతో తల్లి విడిపోయి తండ్రి వద్ద తమను విడిచిపెట్టిన సమయంలో ప్రభుత్వం అందించే 'తల్లికి వందనం' నగదు అమ్మ ఖాతాలో పడుతోంది. అమ్మ ఆ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో చదువుకునేందుకు ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నామని ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అక్కచెల్లెళ్లు వినతి ఇచ్చారు. 'తల్లికి వందనం..నాన్నకు ఇవ్వండి..' అనే శీర్షికన ఈనెల 15న 'ఈనాడు'లో వచ్చిన కథనంపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. వచ్చే ఏడాది అక్కచెల్లెళ్లు పదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలోకి వెళ్తారని వీరికి అందించే తల్లికి వందనం నగదును తండ్రి చిత్రపు అబ్బులుకు జమచేసేలా ఏర్పాట్లు చేశామని ఎంఈవో కె.స్వామినాయక్ 'న్యూస్‌టుడే'కు బుధవారం తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నతాధికారుల ఆదేశాలపైనే జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ లాగిన్‌లో మాత్రమే మార్పు చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది ప్రభుత్వపరంగా వచ్చిన పథకాలను అందిస్తూనే ఇతరత్రా సాయం చేసే అంశాలను పరిశీలించాల్సిందిగా ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణను ఆదేశించామన్నారు.

మాజీ సర్పంచి పాడె మోసిన ఎమ్మెల్యే మద్దిపాటి

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం దుద్దుకూరులోని పారిశ్రామిక వేత్త కరుటూరి ధనుంజయ తండ్రి, మాజీ సర్పంచి కరుటూరి సూర్యారావు(85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో మద్దిపాటి పాడె మోశారు. సూర్యారావు 1970-75 మధ్య సర్పంచిగా పనిచేశారు.

సూర్యారావు పాడె మోస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

కొలువు లక్ష్యం.. ఎన్‌సీసీతో సులభం

దేవీచౌక్, న్యూస్‌టుడే: ఆ యువతీయువకులు డిగ్రీ పూర్తవ్వగానే కొలువు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నారు. అందుకోసం ఎన్‌సీసీని మంచి వేదికగా భావించారు. అందులో చేరి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న వీరంతా విశేషంగా రాణిస్తున్నారు. ఈ ఏడాది ఆర్డీసీకి ఒకరు, థలసైనిక్ క్యాంపునకు ఇద్దరు, రాక్ క్లైంబింగ్‌కు ఒకరు, ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్‌కు ఇద్దరు, ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపునకు ఏడుగురు ఎంపికయ్యారు. సెప్టెంబరులో జరిగే ఇంటర్ గ్రూప్ థలసైనిక్ క్యాంపునకు ఏడుగురు ఎంపికయ్యారు. ఈనెల 4న జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్‌సీసీ ఎయిర్ కమాండర్ నరసింగ్ సైలాని చేతులమీదుగా ప్రవీణ్‌కుమార్, కవిత ఉత్తమ క్యాడెట్స్ మెడల్స్ అందుకున్నారు. జూన్ 22 నుంచి జులై 1 వరకు జరిగిన శిబిరంలో కళాశాల క్యాడెట్లు డ్రిల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, సోలో సింగింగ్ అంశాల్లో ప్రథమ, కోకోలో ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా తమ లక్ష్యాల గురించి చెప్పారిలా..

ఆర్మీలో చేరాలని..

ఆర్మీలో చేరాలనే కల నెరవేర్చుకునేందుకు ఎన్‌సీసీలో చేరాను. ఐడీఎస్ఎస్‌సీ శిబిరానికి ఎంపికయ్యాను. ఇప్పటివరకు తొమ్మిది క్యాంపుల్లో పాల్గొన్నాను. చదువుతో పాటు ఎన్‌సీసీకి కూడా ప్రాధాన్యం ఇస్తున్నా. అధ్యాపకుల ప్రోత్సాహం బాగుంది.
- ఎ.వి.హేమలత, బీఎస్సీ తృతీయ సంవత్సరం

అగ్నివీర్ పరీక్షకు..

ఐడీఎస్ఎస్‌సీ క్యాంపులో షూటింగ్‌లో శిక్షణ పొందే అవకాశం లభించింది. ఇందులో ఇప్పటివరకు ఆరు క్యాంపుల్లో పాల్గొన్నా. మరో రెండింట్లో పాల్గొనే అవకాశం ఉంది. అక్కడ ప్రతిభ కనబరిస్తే మౌలాంకర్ జాతీయ క్యాంపునకు ఎంపికవచ్చు. డిగ్రీ తర్వాత ఆర్మీలోకి వెళ్తాను. ఈ నెలలో జరిగిన అగ్నివీర్ పరీక్షకు హాజరయ్యాను.
- ఎం.రవిశంకర్, బీఎస్సీ ప్రథమ సంవత్సరం

కర్తవ్యపథ్‌లో పాల్గొన్నా..

దిల్లీలో జరిగిన ఆర్డీసీ క్యాంపులో పాల్గొనడంతో కర్తవ్య పథ్‌కు ఎంపికయ్యాను. దీంతో డీడీజీ మెడల్ సాధించడంతో పాటు ఆర్మీ అటాచ్‌మెంట్ శిబిరానికి ఎంపికయ్యాను. ఇప్పటి వరకు 12 క్యాంపుల్లో పాల్గొన్నా. పోలీసు లేదా ఆర్మీలో చేరేందుకు ఎన్‌సీసీని ఎంచుకున్నాను. - ఎ.కవిత, బీఎస్సీ తృతీయ సంవత్సరం

15 శిబిరాలకు హాజరు..

ఎన్‌సీసీలో ఇప్పటి వరకు 15 క్యాంపులకు హాజరయ్యాను. థలసైనిక్ క్యాంపులో పాల్గొని జడ్జింగ్ డిస్టెన్స్‌లో ద్వితీయ స్థానం సాధించాను. ఈనెల 15 నుంచి జరిగే ఆర్మీ అటాచ్‌మెంట్ శిబిరానికి ఎంపికయ్యాను. సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేయాలనే ఆలోచన ఉంది.
- ఎం.ప్రవీణ్‌కుమార్ దొర, బీఎస్సీ తృతీయ సంవత్సరం

దళిత చట్టాలు సక్రమంగా అమలు చేయాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజ్యాంగ్యం ప్రకారం దళిత చట్టాలను సక్రమంగా అమలు చేసేందుకు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రన్, ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గెడ్డం సునీల్‌కుమార్ బాబు సూచించారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని పలు అంశాలపై ఫిర్యాదులు చేశారు. పోలీసుస్టేషన్‌లో దళితులు ఫిర్యాదులు చేస్తున్నా, సకాలంలో కేసులు నమోదు చేయట్లేదని, కమిషన్ పరిశీలించాలని వినతిపత్రం అందజేశారు. ఆయా బ్యాంకులు రుణాల మంజూరులో కూడా లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరించట్లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. దళితులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులకు ప్రత్యేక నిధులు జమచేసినా చొరవ చూపించట్లేదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలకు జాయింటు యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కమిషన్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారిని గజమాలలతో సత్కరించారు. ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ యశ్వంత్, సంఘాల ప్రతినిధులు కోరుకొండ చిరంజీవి, జార్జి ఆంటోని, గొల్ల రాజీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


కమిషన్ సభ్యులు రామచంద్రన్‌ను సత్కరిస్తున్న దళిత సంఘాల ప్రతినిధులు

అటవీశాఖలో ఉద్యోగాల భర్తీకి చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న శాంతిప్రియ పాండే

రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర అటవీశాఖలో 680 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఏపీసీసీఎఫ్) శాంతిప్రియ పాండే తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలోని దివాన్‌చెరువు పరిధిలోని రాష్ట్ర అటవీ అకాడమీలో బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఎస్సీ వర్గీకరణపై సాంఘిక సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి కేటగిరీల వారీగా పోస్టులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో ఇంకా శిక్షణ పొందాల్సిన అధికారులు 400 మంది ఉన్నారన్నారు. రాజమహేంద్రవరంలో రాష్ట్ర అటవీ అకాడమీ నూతన భవన నిర్మాణానికి ఇటీవల భూమిపూజ జరిగిందని, నిర్మాణ పనులు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ విభాగానికి అప్పగించామన్నారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేయడమే లక్ష్యమన్నారు.

రాజగోపాలరాజు మృతితో ఖండవల్లిలో విషాదం

తన గురువు రాయపరాజుతో భూపతిరాజు రాజగోపాలరాజు

పెరవలి: సినీహీరో రవితేజ తండ్రి భూపతిరాజు రాజగోపాలరాజు(90) హైదరాబాద్‌లో మంగళవారం మృతిచెందారు. ఈయనది పెరవలి మండలం ఖండవల్లి. రాజగోపాలరాజుకు అదుగురు సోదరులు, సోదరి ఉన్నారు. బీఎస్సీ చదివిన ఆయన హైదరాబాద్, జయపూర్, ముంబయి తదితర ప్రాంతాల్లో ఫార్మసిస్టుగా పనిచేశారు. ఈయనకు సినీహీరో రవిశంకర్ రాజు(రవితేజా)తోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరికి ఖండవల్లి గ్రామంలో సొంతస్థలంలో డాబా ఉండేది. ఇటీవల దీనిని తీసివేసి ఇళ్ల స్థలాలుగా మార్చారు. రాజగోపాలరాజు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు

ఎస్సై, కానిస్టేబుల్ కుటుంబాలకు చేయూత

ఆలమూరు: ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల రహదారి ప్రమాదంలో మృతిచెందిన అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. దాతల సహకారంతో సమకూర్చిన రూ.16.5 లక్షలను ఆయా కుటుంబాలకు అందజేశారు. రాజమహేంద్రవరంలోని ఎస్సై అశోక్ కుటుంబానికి రూ.12 లక్షలు, ఆలమూరులోని కానిస్టేబుల్ కుటుంబానికి రూ.4.5 లక్షలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్, మండల తెదేపా అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, సాలి సత్యనారాయణ, నెల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి సకాలంలో వస్తోందా..?

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఉపాధి పనుల కూలి సకాలంలో ఖాతాల్లో జమవుతోందా..? అడిగిన వెంటనే అధికారులు పనులు కల్పిస్తున్నారా అని ఉపాధి కూలీలను కేంద్ర బృందం సభ్యులు ప్రశ్నించారు. రెండో రోజు బుధవారం బృందం సభ్యులు నాగరాజు, వినోద్ రంగాపురంలో పర్యటించి పనులు చేసున్నవారితో మాట్లాడారు. ఈ ఏడాదిలో డబ్బులు ఆలస్యంగా వస్తున్నాయని, మే నెల 24 వరకు మాత్రమే చెల్లించారని చెప్పారు. ఉపాధి హామీ నిధులతో గతేడాదిలో వేసిన జీడిమామిడి తోటలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. రంగాపురం సంసద్ ఆదర్శగ్రామ యోజన (సాగి)లో అప్పటి ఎంపీ మురళీ మోహన్ దత్తత తీసుకున్నారు కదా.. అభివృద్ధి ఎలా జరిగిందని వివరాలు ఆరా తీశారు. అప్పట్లోనే గ్రామంలో సీసీరోడ్లు వేశారని, మళ్లీ అభివృద్ధి జరగలేదని రైతు చిరంజీవిరాజు తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించిన ఇళ్లు, సీసీరోడ్లు పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో అగస్టీన్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ డీఈఈ వనమయ్య తదితరులు పాల్గొన్నారు.

జీడిమామిడి తోటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

డంపింగ్‌యార్డ్‌లో భారీ మంటలు

బొమ్మూరు డంపింగ్‌యార్డ్ వద్ద చెలరేగుతున్న మంటలు

బొమ్మూరు: బొమ్మూరు డంపింగ్‌యార్డ్‌లో భారీ మంటల వల్ల చుట్టు పక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం రాత్రి ఆకతాయిలు నిప్పుపెట్టడం వల్ల మంటలు చెలరేగాయని స్థానికులు తెలిపారు. రాత్రి 9 గంటలకు డంపింగ్‌యార్డ్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సమీపంలో ఉన్న మురళీకొండ ప్రాంతవాసులు భయాందోళన చెందారు. వెంటనే పంచాయతీ సిబ్బంది, వీఆర్వో అక్కడకు చేరుకున్నారు. కొండ ప్రాంతం కావడంతో అగ్నిమాపక వాహనం వచ్చే అవకాశం లేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. గొట్టాలు ఏర్పాటు చేసి మంటలు ఆపేందుకు ప్రయత్నం చేస్తామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

చేపలకు మేతగా కోళ్ల వ్యర్థాలా?

ఆందోళనలో యాదవోలు గ్రామస్థులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: ఎక్కువ లాభాలు ఆర్జించాలన్న దురాశతో కొందరు తమ చెరువుల్లో చేపలకు మేతగా కోడి, ఇతర వ్యర్థాలను వేస్తున్నారు. ప్రభుత్వం తొమ్మిదేళ్ల క్రితమే కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకాన్ని నిషేధించినా అక్రమార్కులు ఆపడం లేదు. దేవరపల్లి మండలం యాదవోలులోని ఆరిపాటి దిబ్బలు వెళ్లే రహదారిలో కొండా చెరువు సమీపంలో కోరుమామిడికి చెందిన ఓ రైతు, అలాగే చిన్నాయిగూడెంకి చెందిన మరో రైతు తమ చెరువుల్లో చేపలకు కోళ్ల వ్యర్థాలను వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్కువ సమయంలో చేపలు వేగంగా పెరగడానికి వీటిని వేస్తున్నారని, వాటిని తిన్న వారు అనారోగ్యాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కోళ్ల వ్యర్థాలను ముక్కలు చేయడానికి ఏర్పాటుచేసిన యంత్రం

మాంసం దుకాణాల వద్ద..

మాంసం దుకాణాల వద్ద కోళ్ల వ్యర్థాలకు ఏడాదికి రూ.10 వేలు నుంచి రూ.లక్ష వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. వీటిని మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో చెరువు వద్దకు తీసుకొచ్చి యంత్రం సహాయంతో చిన్నచిన్న ముక్కలుగా కోయించి చేపలకు మేతగా వేస్తున్నారు. సమీప రైతులు ప్రశ్నిస్తే మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారు.

దూడలపై దాడి చేస్తున్న కుక్కలు..

చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలను తినడానికి అలవాటు పడ్డ వీధి కుక్కలు అవి దొరకనప్పుడు సమీప రైతుల దూడలపై దాడి చేసి చంపి తినేస్తున్నాయి. ఇలా ఏడాదిలో సుమారు పది దూడల వరకు మృత్యువాత పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యాదవోలు చేపల చెరువులో ఇలా..

కఠిన చర్యలు తీసుకుంటాం..

కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేస్తాం. ఆయా చెరువుల్లో చేపల పెంపకాన్ని నిలుపుదల చేస్తాం. - ఎన్.నిర్మలకుమారి, జిల్లా మత్స్యశాఖ అధికారి, రాజమహేంద్రవరం

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావు పేట, కాకినాడ-533004

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తులు అమ్మకం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: శ్రీ కస్తూరి రాజగోపాల కృష్ణమోహన్, తండ్రి.వెంకటరాజు, డోర్ నెం.12-6-38/1, చల్లావారి వీధి, రామచంద్రపురం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా-533255.

అకౌంట్ నెంబర్ : EB-TL-Personal-Loan Against Property A/c. No. 41605871738

చెల్లించవలసిన బకాయి మొత్తం : ది.19-11-2024 నాటికి రూ.22,99,273.00 (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల డెబ్బై మూడు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును).

బ్యాంకు వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

శ్రీ కస్తూరి వెంకటరాజు గారి కుమారుడు శ్రీ కస్తూరి రాజగోపాల కృష్ణమోహన్ గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.145/2001, ది.29-01-2001ప్రకారం.

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం సబ్ రిజిస్ట్రీ, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం మునిసిపాలిటీ, రామచంద్రపురం టౌన్ చల్లావారి వీధి నందు అసెస్‌మెంట్ నెం.2065, సర్వే నెం.446/5, బి.ఎల్.ఆర్ నెంబర్ 170/2001 ది.09-11-2001న రామచంద్రపురం మున్సిపల్ కమీషనర్ వారిచే ఆమోదం పొందిన రెండు ఐటమ్స్‌గా విభజించిన స్థలం 124.5/9 చ॥గ॥లు లేదా 104.13 చ॥మీ॥లు నందు డోర్ నెం.12-6-38/1 గాగల రెండు అంతస్తుల నివాస భవనానికి హద్దులు.

ఐటమ్ నెం.1 : 64.5/9 చ॥గ॥లు లేదా 53.97 చ॥మీ॥లు విస్తీర్ణం : హద్దులు (సేల్ డీడ్ ప్రకారము): తూర్పు : 16'-02" ఐటమ్ నెం.2; పడమర : 17'-10" రోడ్డు; ఉత్తరం : 34'-02" గోలి పద్మావతి గారికి చెందిన గోడ; దక్షిణం : 34'-02" గరిమెళ్ళ వెంకటకృష్ణ సుబ్రహ్మణ్యశర్మ గారి స్థలం ప్రహారి గోడ ఈ క్రయాస్తిలోనిది అయివున్నది. ఐటమ్ నెం.2 : 60 చ॥గ॥లు లేదా 50.17 చ॥మీ॥లు విస్తీర్ణం : హద్దులు (సేల్ డీడ్ ప్రకారము): తూర్పు : 15'-00" గోలి పద్మావతి గారికి చెందిన గోడ; పడమర : 16'-02" ఐటమ్ నెం.1; ఉత్తరం : 34'-02" గోలి పద్మావతి గారికి చెందిన గోడ; దక్షిణం : 34'-02" గరిమెళ్ళ వెంకటకృష్ణ సుబ్రహ్మణ్యశర్మ గారి స్థలం.

(ఎ) రిజర్వు ధర : రూ.33,00,000/- (బి) ధరావత్తు : రూ.3,30,000/- (సి) బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 21-08-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥లు)

Auction ID : 150371 Property ID : SBIN80844953004

ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. : 99485 11116, 99126 03678

ఆస్తి తనిఖీ తేది : ది.21-08-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91-8291220220, Mail ID: support.BAANKNET@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
3) ఆసక్తిగల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్‌బ్యాంక్, RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావు పేట, కాకినాడ, ఇ-మెయిల్ ఐడీ : sbi.05255@sbi.co.in, మరియు బ్యాంకు వారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్, మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, విశాఖపట్నం/రాజమహేంద్రవరం/కాకినాడ వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
4) ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై టి.డి.ఎస్ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలు దారు అమ్మకం ధరలో 1% టి.డి.ఎస్‌ను తగ్గించుకొని సదరు మొత్తమును అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదు చేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ టి.డి.ఎస్ సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
5) బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు ఇ-వేలం వెబ్‌సైట్‌లో పొందుపరచబడిన అఫిడవిట్‌ను తప్పనిసరిగా సమర్పించవలెను.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు : ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 15-07-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : కాకినాడ భారతీయ స్టేట్ బ్యాంక్

యోగా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

వీసీ ప్రసన్నశ్రీ

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా శ్రీరాప్తి రామా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమో ఇన్ యోగా (ఒక సంవత్సరం పార్ట్ టైమ్ కోర్సు), 3నెలలు యోగా సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ బుధవారం తెలిపారు. కానవరంలోని సంస్థలో 50 సీట్ల చొప్పున కోర్సు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 17 నుంచి, ఆగస్టు 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆగస్టు 21న కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. మూడు నెలల యోగా సర్టిఫికెట్ కోర్సు నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అందిస్తున్నామన్నారు. దీనికి ఆగస్టు 25న కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7382308440 నంబరుకి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	97-00
రిటైల్ లైవ్	119-00
డ్రెస్డ్	173-00
స్కిన్‌లెస్	196-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మీ లాడ్జిలో మందులు. SVG మార్కెట్‌రోడ్, ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 3, 17 తేదీల్లో.

PEOPLE CARE
OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE
PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM RURAL
రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ॥గ॥ RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

GENERAL
★★★ బంపర్ ఆఫర్! 60% పేమెంట్ చేస్తే కంప్లీట్ రిజిస్ట్రేషన్, మిగతా 40% కంపెనీకి Instalmentలో కట్టవచ్చు. సాయిశంకర్ నగర్, సామర్లకోట, పిఠాపురం రోడ్. ★ ఓపెన్ ప్లాట్స్ ★ ఇండివిడ్యువల్ హౌస్. ✆ 94922 22424.

EENADU e Classifieds

TO LET
సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

SECOND SALE
3x6 మంచాలు-2 (8 అంగుళాల పరుపులతో సహా), 20 ఇంచెస్ Haier Colour TV-1, Hitachi 1.5 Ton AC-1, 4x5 వాల్ కబోర్డ్-1, మొత్తం 16 సెట్లు (లాడ్జ్ కు, హాస్పిటల్‌కు అనుకూలమైనవి) మంచి కండీషన్‌తో మొత్తంగా గాని, విడివిడిగా గాని అమ్మకమునకు కలవు. కాకినాడ. ✆ 94403 14606.

JOBS
WANTED: To teach Maths and English-02 Nos, Primary and High School. Cont: GTLC EM School, Rajahmundry, ✆ 98497 02543, 85007 37977.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు రాజమండ్రిలో పనిచేయుటకు కలెక్షన్ టెలికాలర్స్ (మేల్ & ఫీమేల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు కాకినాడలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

EENADU for Advertisement Contact: 8008597607

కావలెను స్త్రీ/పు
యాక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ, హుకుంపేట, రాజమండ్రి వారికి ఎకౌంటెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Tally, ERP, Prime, M.S.Office నందు పూర్తి అనుభవం. (3 సంవత్సరములు అనుభవం) కలిగి ఉండి, డిగ్రీ పాసై, ఇంగ్లీష్ మాట్లాడగలిగే అభ్యర్థులు కావలెను. జీతం: 18,000/- PM. తగిన అర్హతలు కలిగి ఉండి, రాజమండ్రిలో నివాసము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈక్రింది emailకు మీ బయోడేటాలను పంపించగలరు. actionap@gmail.com

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

శ్రీసాయి కార్తీక్ డేటా ఎంట్రీ ఆఫీసు, మోరంపూడి సెంటర్, రాజమండ్రిలో డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000 to 15,000. Cont: 99633 66355.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

కావలెను
ఆదిత్య యూనివర్శిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హత తో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667

SECURITY GUARDS
కాకినాడ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, ఉచిత వసతి కలదు. Cont: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-96 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

అంగన్‌వాడీల్లో వైద్యపరీక్షలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని వైద్య అధికారులు, ఏఎన్‌ఎం, ఎమ్‌హెచ్‌పీలకు పిల్లల వైద్యాధికారి ఇంద్రజ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ప్రతి విద్యార్థి వివరాలను హెల్త్‌కార్డులో నమోదు చేసి వారి ఆరోగ్య సమస్యలకు అవసరమైన చికిత్సలు అందజేస్తామని తెలిపారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-27, వంకాయలు నలుపు-34/ గులాబీ-40/ తెలుపు-34/ దొండ-44, బెండ-20, బీర పందిరి-28, దొండ-26, క్యారెట్-34, బీట్‌రూట్-34, గోరుచిక్కుళ్లు-40, దోస-16, ఆనపకాయ-22, చిక్కుళ్లు-54, పచ్చిమిర్చి-74/ లావులు-70, బంగాళదుంపలు-22, ఉల్లిపాయలు-22.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక తారక రామనగర్‌లో వారాల తరబడి చెత్త తొలగింపు వాహనాలు రాకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దుర్వాసనతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. స్థానిక నివాసితులం ఇబ్బందులు పడుతున్నాం. - షరీఫ్, స్థానికుడు

సమస్య: స్థానిక సాయినగర్ సమీపంలో నిమ్మకాయల మార్కెట్‌కు వెళ్లే రోడ్డులోని ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు, తుప్పలు విపరీతంగా పెరిగాయి. విషకీటకాలకు నిలయంగా మారింది. పాములు ఇళ్లలోకి వస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నాం. - కృష్ణ, స్థానికురాలు

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - వినూత్న, ఎంహెచ్‌వో

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి కోర్టు సముదాయానికి వెళ్లే రహదారి మలుపులో అగ్నిమాపక కేంద్రానికి ఎదురుగా మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతం కావడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈనెల 5న 'ఈనాడు'లో ప్రచురించిన 'కుంగిన మ్యాన్‌హోల్' అనే చిత్రవార్తపై అధికారులు స్పందించారు. మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రైల్వేస్టేషన్ వద్ద అవగాహన ర్యాలీ

మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేద్దాం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: అందరి సహకారంతో మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయొచ్చని చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ కోఆర్డినేటర్ బి.రాజ్‌కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 30 వరకు ప్రత్యేక డ్రైవ్, అవగాహన, ప్రచార ర్యాలీలు నిర్వహించనున్నారు. బుధవారం స్థానిక ప్రధాన రైల్వేస్టేషన్‌లోని ఒకటో ప్లాట్‌ఫామ్ చెంతనున్న రైల్వే రక్షక దళం(ఆర్పీఎఫ్) స్టేషన్ వద్ద బ్యానర్లు, గోడపత్రికలు, ఆడియో, వీడియో ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్పీఎఫ్, జీఆర్పీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం సహకారంతో మానవ అక్రమ రవాణా నిరోధం, మహిళా భద్రత అంశాలపై తమ ఫౌండేషన్ దృష్టి కేంద్రీకరించిందన్నారు. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఇటీవల కొన్ని సంఘటనలు, హెల్ప్‌లైన్ నంబర్లు 139, 1098, 100ల ప్రాధాన్యం గురించి వివరించారు. ఆర్పీఎఫ్ ఎస్సై విశ్వనాథ్, ఏఎస్ఐ దాసు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి అనంతప్రదీప్, ప్రొటెక్షన్ అధికారి క్రాంతిలాల్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

● నగరంలోని సీతంపేటకు చెందిన రాజేష్ ఇటీవల ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని గమనించలేదు. ఢీకొని ఇద్దరూ కింద పడిపోయారు. తల రోడ్డుకు తగలడంతో తీవ్ర రక్తస్రావమైంది. అందులో ఒకరు కోమా స్థితికి వెళ్లిపోయారు. 15 రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందగా రూ.4 లక్షలు ఖర్చయింది. చిన్న ప్రమాదమే అయినా శిరస్త్రాణం ధరించకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడింది.

● లలితానగర్ మూడో వీధికి చెందిన మహిళ ద్విచక్రవాహనంపై వైజంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొంది. ఆమె ఎగిరి రోడ్డుపై పడ్డారు. శిరస్త్రాణం ధరించడంతో తలకు ఎలాంటి గాయం కాలేదు. చేతులు, కాళ్లకు చిన్న చిన్న రక్తపు గాయాలతో బయటపడ్డారు.

శిరస్త్రాణం.. శిరసా ధరిద్దాం..

● ఇకపై కొత్త వాహన చట్టం ప్రకారం జరిమానాలు

రాజమహేంద్రవరంలో శిరస్త్రాణం ధరించాలని అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతున్న వారు అధికశాతం శిరస్త్రాణం ధరించకుండా ప్రయాణం సాగిస్తున్నవారే ఉంటున్నారు. రహదారి ప్రమాదాల నివారణకు పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నా ప్రజల్లో చైతన్యం లేక సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం శిరస్త్రాణం కచ్చితంగా ధరించాలని.. కొత్త మోటారు వాహన చట్టం ప్రకారం పడుతున్న జరిమానాలు, భద్రత చర్యలపై జిల్లా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రూ.1,035 జరిమానా..

పాత వాహన చట్టం ప్రకారం శిరస్త్రాణం ధరించకుంటే పోలీసులు రూ.135 జరిమానా విధించేవారు. 2025లో ఇప్పటివరకు జిల్లాలో 14,922 శిరస్త్రాణం ధరించని కేసులు నమోదయ్యాయి. గత మార్చి నుంచి కొత్త వాహన చట్టం అమల్లోకి వచ్చింది. ఆ ప్రకారం పూర్తిస్థాయిలో జరిమానాలు వేయట్లేదు. ఇకపై కొత్త వాహన చట్టం ప్రకారం రూ.1,035 కట్టల్సిందేనని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. దీనిపై నగరంలోని పలు ముఖ్యకూడళ్ల వద్ద వాహనదారులకు అవగాహన కలిగేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరంలోకి వచ్చే కూడళ్ల వద్ద నిత్యం ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించని వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

అపోహలు నమ్మొద్దు..

నగరాలు, పట్టణాల్లో శిరస్త్రాణం ధరించాల్సిన అవసరం లేదని కొందరు సామాజిక మాధ్యమాల్లో ఓ నకిలీ సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నారు. అలాంటి అపోహలను నమ్మొద్దని.. ఎక్కడా అటువంటి ఉత్తర్వులు లేవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. అవగాహన లేక అవాస్తవాలు నమ్మి ద్విచక్రవాహనంపై శిరస్త్రాణం లేకుండా ప్రయాణిస్తే పర్యవసానాలు తప్పవని రాజమహేంద్రవరం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ నబీ హెచ్చరిస్తున్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఎస్.కె.ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపల్ డా. రాఘవ కుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో కనీసం 55శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. ఏపీ సెట్/ నెట్/ పీహెచ్‌డీలో అర్హత సాధించాలన్నారు. జువాలజీ, కంప్యూటర్ సైన్స్, బోటని, ఫిజిక్స్, ఇంగ్లీష్, తెలుగు, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కామర్స్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 19లోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈనెల 23 ఉదయం 9.30 ముఖాముఖి జరుగుతుందన్నారు. విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈనెల 18వ తేదీ (శుక్రవారం) పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోర్లమ్మపేట, రామచంద్రరావుపేట, సాంబశివరావుపేట, తుమ్మలావ, దేవీచౌక్, నందం గనిరాజు సెంటర్, కంబాలపేట, జాంపేట, అశోక థియేటర్ ప్రాంతం, అన్నపూర్ణమ్మపేట, మదన్‌సింగ్‌పేట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

బ్యాట్‌తో క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్న ఎమ్మెల్సీ సోమువీర్రాజు

వయసుతో పనిలేదు.. ఆడేద్దాం..

నలభై ఏళ్లు దాటిన వారంతా క్రికెట్‌లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. భారత్‌రైజింగ్ ఫౌండేషన్, జైకిషన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు క్రీడామైదానంలో జరుగుతున్న మాస్టర్స్ క్రికెట్ కప్ పోటీలకు ఆయన బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయసు పెరుగుతుందనే భావన దరి చేరనీయకుండా పాల్గొనడంతో మరింత ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటారన్నారు. అనంతరం మైదానంలో బ్యాట్‌పట్టి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మిధున్ వర్మ, మూర్తి చౌదరి, చల్లా బాల మురళి, పిల్లి గంగరాజు, సత్యసాయిరాం తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

అర్హులకు సంక్షేమ ఫలాలు

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

టి.నగర్, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలో 13, 14 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం సృష్టించారన్నారు. అన్ని వర్గాల ప్రజలను రాజకీయ కక్షలతో ఇబ్బంది పెట్టారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలన సాధ్యమవుతుందన్నారు. వైకాపా హయాంలో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టలేదని, కేవలం ఆర్భాటాలు, హంగులకు డబ్బులు వృథా చేశారన్నారు. ప్రస్తుతం నగరంలో ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతున్నాయన్నారు. కాలువల విస్తరణ, రహదారుల వెడల్పు, పచ్చదనానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పాలనపై ప్రజాభిప్రాయాలను యాప్‌లో పొందుపర్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు దేశం కోసం మధ్యవర్తిత్వం వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాజమహేంద్రవరంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, మధ్యవర్తిత్వంపై శిక్షణ తీసుకున్న న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద ట్రస్టుకు రూ.లక్ష విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి శాశ్వత అన్నప్రసాద ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన కొంపెల్ల అలివేలు, కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని బుధవారం సమర్పించారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

ఇదేం తీరు.. పట్టించుకోరా మీరు..

నగరంలో నిత్యం రద్దీగా ఉండే కూడళ్లలో లాలాచెరువు కూడలి కూడా ఒకటి. దీనికి సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గల బస్టాప్ మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రయాణికుల కోసం నిర్మించిన ఈ ప్రదేశం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. జాతీయ రహదారి కావడంతో నిత్యం రాకపోకలు ఎక్కువ ఉంటాయి. వృద్ధులు, విద్యార్థులు, మహిళలు, యువతులు ఇక్కడకు వస్తుంటారు. అలాంటి చోట ఇలాంటి పనులేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక ఆక్రమణలకు గురవుతోందనే వాదనా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మూడు నెలలుగా అంధకారమే..

స్థానిక ఇన్నీసుపేట పచ్చమట్లవారి వీధిలో మూడు నెలలుగా వీధిదీపాలు వెలగట్లేదు. చీకటి పడితే వీధంతా అంధకారం నెలకొంటోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. వీధి మొత్తానికి ఒకటే దీపం వెలుగుతుందని, మిగతావన్నీ పనిచేయట్లేదని స్థానిక నివాసి, న్యాయవాది పి.దుర్గాదివాకర్ చెబుతున్నారు. ఇక్కడి వీధిదీపాల సమస్యపై గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవట్లేదని, సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

తీవ్ర దుర్వాసన.. తీరని వేదన

స్థానిక ఆర్యాపురం వర్షపు నీరు స్టోరేజి ట్యాంకు వద్ద చెత్త పేరుకుపోయింది. గత కొన్ని రోజులుగా వ్యర్థాలు తొలగించట్లేదు. దీంతో చెరువును ఆనుకొని చుట్టుపక్కల చెత్తాచెదారం పేరుకుపోయింది. పేపరుమిల్లు నుంచి దిగువకు వచ్చే వాహనదారులు వీటిని దాటుకొని వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తీవ్ర దుర్వాసన వస్తుండటంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణం ఓ ప్రహసనంగా మారింది. యంత్రాంగం స్పందించి ఇప్పటికైనా చెత్త తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

ఏ క్షణమైనా కూలేలా.. ఫోకస్

నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి, కుంగిపోయి, అడుగు భాగం దెబ్బతిని ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. విద్యాలయాలు, ప్రధాన కూడళ్లు, ముఖ్య రహదారులు, నివాసిత ప్రాంతాల్లో ఇలా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వర్షాకాలం నేపథ్యంలో ఏ క్షణమైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తుమ్మలావలో ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభం

ఇన్నీసుపేట సూర్యదీప్ పాఠశాల వద్ద..

25వ వార్డులో..

ఆషాఢంలో అమ్మ దర్శనం..

● ఈనెల 18, 20 తేదీల్లో ఆర్టీసీ ప్రత్యేక యాత్ర బస్సులు

యాత్రకు ఏర్పాటు చేసే ఎక్స్‌ప్రెస్ బస్సు

మీ కోసం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా భక్తులకు అమ్మవార్ల దర్శన భాగ్యాన్ని ఆర్టీసీ కల్పిస్తోంది. 'ఆషాఢం.. దేవి దర్శనం' పేరిట ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎనిమిది చోట్ల ఉన్న అమ్మవార్ల ఆలయాలను ఒకేరోజు దర్శించుకునేలా రాజమహేంద్రవరం డిపో నుంచి ప్రత్యేక యాత్ర బస్సులను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే ఒక బస్సును దేవీ దర్శనం యాత్రకు పంపగా ఇప్పుడు మరో మూడు ఎక్స్‌ప్రెస్ బస్సులను సిద్ధం చేసింది. ఈనెల 18న రెండు, 20న ఒకటి ఇక్కడి డిపో నుంచి బయలుదేరుతాయని రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో మేనేజర్ కె.మాధవ్ తెలిపారు. భక్తుల డిమాండ్ ఉంటే 20వ తేదీన మరొక యాత్ర బస్సు కూడా ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 5 గంటలకు భక్తులతో ఇక్కడి నుంచి బయలుదేరే ఈ బస్సులు యాత్రలో భాగంగా ఎనిమిది క్షేత్రాల్లో అమ్మవార్ల దర్శనం అనంతరం తిరిగి అదేరోజు సాయంత్రం ఎనిమిది గంటలకు డిపోనకు చేరుకుంటాయని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచిస్తున్నారు.

దర్శించే క్షేత్రాలివి..: యాత్రలో భాగంగా ఒక రోజులో ఎనిమిది క్షేత్రాలు దర్శించుకోవచ్చు. చింతలూరులో నూకాలమ్మ, మట్లపాలెంలో మహాలక్ష్మి, కాకినాడలో వారాహి, పిఠాపురంలో పురుహూతిక, తాటిపర్తిలో అపర్ణాదేవి, పెద్దాపురంలో మరిడమ్మ, కాండ్రకోటలో నూకాలమ్మ, కడియపులంకలో ముసలమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకోవచ్చు. ఒక్కొక్కరికీ టికెట్ ధర రూ.500లుగా నిర్ణయించారు.

మరిన్ని వివరాలకు 73829 12141, 95023 00189 నంబర్లలో సంప్రదించవచ్చు.

జిల్లా శిక్షణ సంస్థలో పుస్తకావిష్కరణ

బొమ్మూరు: జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో ప్రిన్సిపల్ జయశ్రీ విద్యా గౌతమి మ్యాగజైన్‌ను బుధవారం ఆవిష్కరించారు. కళాశాలలో జరిగే కార్యక్రమాలు, విద్యార్థుల కథలు, కవితలు, వ్యాసాలు, అధ్యాపకుల రచనలతో మ్యాగజైన్ నిరంతరం కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రంలో అన్ని డైట్‌లకు ఫ్లిప్ బుక్ రూపంలో పంపిస్తామని తెలిపారు. మేగజైన్ సంపాదకులు జిలాని, రాజేష్, దుర్గబాబు పాల్గొన్నారు

రూ.6లక్షలు సీఎంఆర్‌ఎఫ్ సాయం

కడియం: మురమండ గ్రామానికి చెందిన కర్రా నాగ సూరిబాబు అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. వైద్యఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి తెలియజేశారు. ఆమె సిఫార్సుల మేరకు బాధితుడికి రూ.6లక్షల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేస్తూ ఎల్‌ఓసీని జారీ చేశారు.

రహదారి విస్తరణ.. కలేనా..!

ఇన్నీసుపేటలో గతంలో కాలువలపై ఆక్రమణల తొలగింపు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నగరంలో రహదారుల విస్తరణకు నగరపాలక సంస్థ నాంది పలికింది. రాబోయే పుష్కరాల నేపథ్యంలో రోడ్ల విస్తరణ ఆవశ్యకతను గుర్తించి, ఇప్పటి నుంచే పనులు చేపట్టింది. ఇదంతా ఆర్భాటానికే పరిమితమైంది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు చేయాలంటే ముందుగా ఆక్రమణలు తొలగించాలి. ఈ మేరకు యంత్రాంగం ఒక అడుగు ముందుకేసి ఆక్రమణలు తొలగించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. కొంతకాలం ఈ ప్రక్రియ చేపట్టారు. ఆ తర్వాత పక్కన పెట్టారు. ఫలితంగా ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి.

మొదటి దశలో..: పుష్కర పనుల్లో భాగంగా రెండు విభాగాల్లో పనులు చేపట్టాలని పట్టణ ప్రణాళికా విభాగం నిర్ణయించింది. మొదటి దశలో తూర్పు రైల్వేస్టేషన్ రోడ్డు, మోరంపూడి రోడ్డు, గుండువారి వీధి, కోరుకొండ రోడ్డు, గాదాలమ్మనగర్ రోడ్డు, మెయిన్ రోడ్డును విస్తరించేందుకు సన్నాహాలు చేశారు. ఆదిలో జేసీబీలతో ఏకంగా రోడ్డును, కాలువలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను లక్ష్యంగా చేసుకొని తొలగించారు. దీంతో నగరానికి మోక్షం లభించిందని, ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని అంతా భావించారు. అంతలోనే దీనికి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

రెండో దశలో..: రెండో దశలో కోటిలింగాలపేట, జెండాపంజా రోడ్డు, పాత బైపాస్ రోడ్డు, టింబర్ మర్చంటు రోడ్డు, ఉండవల్లి వారి వీధి, కాతేరు రోడ్డు, స్టేడియం రోడ్డు, సీతంపేట రోడ్డు, మూలగొయ్యి, శేషయ్యమెట్ట ప్రాంతాల్లో రోడ్లు వెడల్పు చేయాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం వీటి మాటే లేదు.

అమలు కాని ప్రణాళిక..: కేవలం రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే రహదారుల విస్తరణ పనులు ముందుకు వెళ్లట్లేదనే విమర్శలు ఉన్నాయి. ఇలా ఉండగా పుష్కరాలను పక్కన పెడితే నగరపాలక సంస్థకు 2017లో కొత్త బృహత్తర ప్రణాళిక అమలు చేశారు. అప్పటి కమిషనర్ విజయ్‌రామరాజు హయాంలో ప్రతిపాదించగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత కొత్త మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి రోడ్లను విస్తరించడం లేదు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణ ప్రక్రియ, ట్రాఫిక్ ఇబ్బందులు, రద్దీ రోడ్లను ఎదుర్కొనేందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. ఆ ప్రకారం 40 అడుగుల మార్గాన్ని 60 అడుగులకు, ఆ పైన వాటిని 80 లేదా 100 అడుగుల రోడ్లుగా విభజించాలి. అలాంటిది ఈ విధానం ఇప్పటికీ అమలుకు నోచుకోవట్లేదు.

ఈ ప్రాంతాల్లో హడల్..

ద్విచక్రవాహనాలు, ఆటోలు, సొంత వాహనాలు పెరగడంతో రోడ్లన్నీ నిత్యం రద్దీగా మారుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో నగరంలో మెయిన్ రోడ్డు, దేవీచౌక్, కంబాలచెరువు, కోటగుమ్మం, పుష్కరఘాట్, గోకవరం బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వెళ్లాలంటే హడలిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యంత్రాంగం చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

రోడ్డుపై ఇలా.. రాకపోకలు ఎలా..?

లాలాచెరువు ప్రాంతంలో స్పిన్నింగ్ మిల్ కాలనీ-2లో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రోడ్డులో మార్గమంతా చెరువును తలపిస్తోంది. ఇక్కడ డ్రైనేజీ సమస్య ఉండడంతో ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు పెద్దఎత్తున రోడ్డుపై చేరి నిలిచిపోతోంది. పాదచారులు, వాహనదారులకు అవస్థలు తప్పలేదు. రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. పరిష్కారం చూపాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

చాణక్య మల్టీపర్పస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

(రి.నెం. AMC/EGDT/DCO/2010/332)

హెడ్ ఆఫీస్: 73-17-6, ఎ.వి.ఎ.రోడ్, సెంట్రల్ ఫార్మసీ ప్రక్కవీధి, రాజమహేంద్రవరం

macs

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా సొసైటీ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకున్న ఈ క్రింది ఋణగ్రహీతలు ది.24-07-2025 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు అసలు, వడ్డీ మరియు సొసైటీ ఖర్చులు మొత్తం చెల్లించి విడిపించుకొనవలెను. లేనియెడల అదే రోజు సాయంత్రం 4 గంటలకు సొసైటీ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. ఈ క్రింది ఋణగ్రహీతలకు నోటీసులు పంపటం జరిగినది. ఏ కారణం చేతనైనా నోటీసులు అందనివారు ఆదే ఆఖరు నోటీసుగా భావించి, చివరిగా పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. తమ నగలు విడిపించుకోవలెను. వేలం వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని, సొసైటీ వారికి పూర్తి అధికారము కలదు. ఈ వేలములో పాల్గొనదలచినవారు రూ.10,000/-లు ధరావతు చెల్లించి సొసైటీ నియమ నిబంధనలకు కట్టుబడి వేలములో పాల్గొనవలెను. ఆభరణముల బరువునకు, నాణ్యతకు సొసైటీ వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.

వ.నెం.	లోను అకౌంట్ నెం.	పేరు/ చిరునామా	మొత్తంబంగారం గ్రాముల్లో
01	100030010002697	మధాల సత్యశివ, తండ్రి: మధాల మావులయ్య పెద్దవీధి, వి.యల్.పురం, రాజమండ్రి	16.000
02	100030010002802	మధాల సత్యశివ, తండ్రి: మధాల మావులయ్య పెద్దవీధి, వి.యల్.పురం, రాజమండ్రి	9.500
03	100030010003229	కొట్టాని కిరణ్మయి, భర్త: మధాల సత్యశివ పెద్దవీధి, వి.యల్.పురం, రాజమండ్రి	18.500

తేది: 16-07-2025, రాజమహేంద్రవరం. సం/- సి.ఇ.ఒ.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రాజానగరం: శ్రీకృష్ణపట్నం సబ్‌స్టేషన్ పరిధిలో మరమత్తుల నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ జె.పి.బి.నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణపట్నం, భూపాలపట్నం, పాతతుంగపాడు గ్రామాల్లో వ్యవసాయబోర్లకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 18న శ్రీకృష్ణపట్నంలోని గృహ అవసర విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. జి.యర్రంపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తతుంగపాడు, జి.యర్రంపాలెం గ్రామాల్లో వ్యవసాయబోర్లకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం కలుగుతుందన్నారు.

రైతుల సేవలో అగ్రిల్యాబ్

రాజానగరం: కోరుకొండ, అనపర్తి సబ్‌డివిజన్‌లో ఉన్న అగ్రిల్యాబ్‌లు రైతులకు సేవలందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని కోరుకొండ ఏడీఏ బి.కె.మల్లిఖార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను విత్తనాలైతే వారంరోజులు, ఎరువులైతే మూడు రోజుల లోపు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. కొత్తమిషన్ కొనేందుకు జిల్లా వ్యవసాయశాఖ బడ్జెట్ మంజూరు చేసిందన్నారు. అగ్రిల్యాబ్‌లలో యాక్ట్, ఆర్ఎస్‌కే, ట్రేడ్, ఫార్మా నమూనాలను విశ్లేషణ చేయడం జరుగుతుందన్నారు. భూసార పరీక్షలు జిల్లాలోని ఏఎన్‌సీ రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నారు. 2024 - 25కు సంబంధించి 1282 నమూనాలు ఇప్పటి వరకు విశ్లేషణ చేసామన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గోకవరం: ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు విక్రయిస్తున్న దుకాణాలలో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గోకవరం, కొత్తపల్లి గ్రామాలలో ఉన్న దుకాణాలను బుధవారం తనిఖీ చేసి అక్కడ ఏవిధమైన సరకును విక్రయిస్తున్నారు. నిబంధనలు పాటిస్తున్నారా..? రిజిస్టర్‌లలో, దుకాణాల్లో ఉన్న సరకులో వ్యత్యాసాలు ఏమైనా ఉన్నాయా? వాటి బిల్లులను పరిశీలించడంతో పాటు తుకాలలో వ్యత్యాసాలు ఏమైనా ఉన్నాయో పరిశీలించారు. ఎక్కడ ఏవిధమైన కేసులు నమోదు కాలేదని ఏవో రాజేశ్వరి తెలిపారు. వీరి వెంట ఏడీఏలు వి.రవీంద్రనాద్, మల్లికార్జునరావు, ఏవో రాజేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

పంట బీమా.. అన్నదాతకు ధీమా!

సీతానగరం, తొర్రేడు, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే వరకు అన్నదాతలకు ఆందోళన తప్పడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలతో పంటకు నష్టం వాటిల్లితే, కర్షకులకు ఇబ్బందులు లేకుండా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన దశాబ్ద కాలంగా రైతుకు ధీమానిస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరితో పాటు ఇతరత్రా పంటలకు బీమా చేసుకునేలా వ్యవసాయశాఖ కార్యాచరణ ప్రణాళిక, ఇతరత్రా వివరాలను రైతులకు అందిస్తోంది.

డివిజన్ పరిధిలో పంటల వివరాలిలా..

నియోజకవర్గం	వరి హెక్టార్లలో	మినుము
రాజానగరం	16,152	27
రా॥ గ్రామీణం	3,597	06
అనపర్తి	12,667	1,243
గోకవరం	5,195	24

నేరుగా చెల్లించేలా..

డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లో 37,611 హెక్టార్లలో వరి పంట అత్యధికంగా సాగుచేస్తున్నారు. రంగంపేట మండలంలోనే అత్యధికంగా 1,243 హెక్టార్లలో మినుము ఉంది. మిగతా చోట్ల కొంత విస్తీర్ణంలో అపరాలు వేశారు. పంటపై రుణం తీసుకున్న రైతులకు బ్యాంకులు, సహకార సంఘాలు ప్రీమియం మినహాయించుకుంటున్నాయి. మిగతావారు నేరుగా చెల్లించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. వరికి ఎకరాకు రూ.576.92, మినుము రూ.303.64 ప్రీమియం చెల్లిస్తే సరిపోతోంది. బీమా పొందడానికి రైతులు ఆధార్, భూమి పత్రం, కౌలురైతులు తహసీల్దార్ అందించే కౌలుపత్రం, పంట ధ్రువపత్రం (ఆర్ఎస్‌కేలో ఇస్తారు) చరవాణి, బ్యాంకు ఖాతా నంబర్లు ఇవ్వాలి. పంటకు నష్టం వాటిల్లితే ప్రీమియం చెల్లించిన రైతులకు నష్టపరిహారం వస్తోంది. వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)లో తుపాన్లు, కరవు, అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థికసాయం అందనుంది.

సీతానగరంలో పంట బీమా నమోదు చేస్తున్న ఏడీఏ మల్లిఖార్జునరావు

బీమా చెల్లించడం వల్ల మేలు

పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల నుంచి బయటపడేందుకు బీమా చేయించుకోవడం వల్ల కొంత సాయం పొందవచ్చు. వరి పంటకు ఆగస్టు 15, మినుము పంటకు ఈనెల 31లోగా ప్రీమియం చెల్లించేందుకు గడువు సమయం ఉంది. అరటికి ఈనెల 15 తేదితో గడువు పూర్తికానుంది. బీమా చేయించుకునే రైతులు ఆర్ఎస్‌కేల్లో క్షేత్రస్థాయి సిబ్బంది, వ్యవసాయాధికారులను కలిస్తే అవసరమైనే సమాచారం ఇచ్చి నమోదు చేయిస్తారు.

-బీకే మల్లికార్జునరావు, ఏడీఏ, కోరుకొండ సబ్‌డివిజన్

అంగన్‌వాడీల్లో వైద్యపరీక్షలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ బాలస్వాస్త కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని వైద్య అధికారులు, ఏఎన్ఎం, ఎమ్‌హెచ్‌పీలకు పిల్లల వైద్యాధికారి ఇంద్రజ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ప్రతి విద్యార్థి వివరాలను హెల్త్ కార్డులో నమోదుచేసి వారి ఆరోగ్య సమస్యలకు అవసరమైన చికిత్సలు అందజేస్తామని తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు

కడియం: నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగలత హెచ్చరించారు. వేమగిరిలోని పలు దుకాణాల్లో స్థానిక పంచాయతీ కార్యదర్శి రూప్‌చంద్‌తో కలిసి తనిఖీలు జరిపారు. దుకాణాల్లో లభ్యమైన కవర్లను స్వాధీనం చేసుకుని, నిర్వాహకులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై నిఘానేత్రంతో ముందుకు సాగుతుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వేమగిరిలో దుకాణ నిర్వాహకురాలికి సూచనలిస్తున్న డీఎల్‌పీఓ ఎం.నాగలత

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి

రాజానగరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకులు, సీ మ్యాట్ అధ్యాపకులు ప్రసాద్ అన్నారు. మండలంలోని మల్లంపూడిలో ప్రధానోపాధ్యాయుల శిక్షణ తరగతులను బుధవారం ఆయన పరిశీలించారు. శిక్షణ పొందుతున్న హెచ్‌ఎంల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మాస్టర్ ఫెసిలిటేటర్స్ శిక్షణ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలని, పాఠశాలల అభివృద్ధి చేసేందుకు హెచ్‌ఎంలు నాయకత్వాన్ని వహించాలన్నారు. సమగ్ర శిక్ష ఏఎమ్‌వో గౌరీ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రసాద్

డైట్‌లో సంచిక ఆవిష్కరణ

బొమ్మూరు: జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో ప్రిన్సిపల్ జయశ్రీ విద్యా గౌతమి సంచికను బుధవారం ఆవిష్కరించారు. కళాశాలలో జరిగే కార్యక్రమాలు, విద్యార్థుల కథలు, కవితలు, వ్యాసాలు, అధ్యాపకుల రచనలతో సంచిక నిరంతరం కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రంలో అన్ని డైట్‌లకు ఫ్లిప్ బుక్ రూపంలో పంపిస్తామని తెలిపారు. సంచిక సంపాదకులు జిలాని, రాజేష్, దుర్గబాబు పాల్గొన్నారు

మ్యాగజైన్ ఆవిష్కరిస్తున్న డైట్ సిబ్బంది

పడాల అమ్మిరెడ్డి చిరస్మరణీయుడు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సేవతో ప్రజల మనసులో శాశ్వత స్థానం ఏర్పరుచుకున్న నేత మాజీ ఎమ్మెల్యే పడాల అమ్మిరెడ్డి అని అనపర్తి నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, తెదేపా నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. అనపర్తి జీబీఆర్ కళాశాలలో జరిగిన అమ్మిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి నివాళి అర్పించారు. జడ్పీ మాజీ ప్రతిపక్షనేత సత్తిరామారెడ్డి, పడాల వెంకటరామారెడ్డి, పడాల అబిరామరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నేతలు

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

కడియం, రాజానగరం, అనపర్తి గ్రామీణం, రంగంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజాహృదయాల్లో ఉంటుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. కడియపులంకలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆయన గ్రామస్థులకు వివరించారు. వెంకాయమ్మపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో నూతన సామగ్రిని నిర్వాహకులకు అందించారు. ఎంపీపీ సత్యప్రసాద్, సర్పంచి రాంజీ, మండల తెదేపా అధ్యక్షుడు రఘురామ్ పాల్గొన్నారు. ● అనపర్తి మండలం పీరారామచంద్రపురం, నల్లమిల్లిలో జరిగిన కార్యక్రమంలో తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు. ● రాజానగరం మండలంలోని శ్రీరాంపురం, రఘునాధపురం గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో బీబీఆర్ చౌదరి పార్టీ నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. స్థానిక సమస్యలను ఆయా గ్రామ ప్రజలు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగిశెట్టి చంటిబాబు, రాజబాబు, శ్రీను, మల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.



సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

నీటి తీరువా బకాయిలు రూ.55 లక్షలు

బిక్కవోలు: మండలంలో నీటి తీరువా బకాయిలు రూ.55 లక్షలు వరకు ఉన్నాయని, వసూలు చేసేందుకు చర్యలు చేపట్టాలని తహసీల్దారు బిఎస్‌వీవీ కృష్ణ సూచించారు. బిక్కవోలులోని తన కార్యాలయంలో బుధవారం వీఆర్‌వోలతో ఆయన సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. మండలంలో రూ.1,06,45,522 వసూలు చేయాలని, ఇప్పటివరకు రూ.50,88,672 వసూలు చేశారని వివరించారు. బిక్కవోలులో అత్యధికంగా రూ.15,82,321 బకాయిలు ఉన్నాయని, తరవాత వరుసగా పందలపాక, ఊలపల్లి, కొంకుదురు, కొమరిపాలెం, గ్రామాలు ఉన్నాయన్నారు. ఆర్ఐ. రవికుమార్ మాట్లాడారు.

సచివాలయ ఉద్యోగ బృందానికి వీడ్కోలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: కొంకుదురు 1, 2, సచివాలయాల్లో పనిచేసి బదిలీపై వెళ్తున్న తొమ్మిది మందిని కొంకుదురు గ్రామస్థులు బుధవారం సత్కరించి వీడ్కోలు పలికారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో సర్పంచి సత్తి వీరమణి, కొమరిపాలెం నీటి సంఘం చైర్మన్ కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, పంచాయతీ కార్యదర్శి కర్రి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ✦ పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను హెచ్‌ఎం దిద్ది శ్రీనివాసరెడ్డి, సిబ్బంది సత్కరించారు.

పొలం పనులు చేస్తుండగా పాముకాటు

బిక్కవోలు, న్యూస్‌టుడే: పొలంలో వరినాట్లు వేస్తుండగా బుధవారం ఎం.ఇల్లపల్లి రామాయమ్మ అనే వృద్ధురాలిని పాము కాటేసింది. వెంటనే కుటుంబ సభ్యులు అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేదని చెప్పారు. దీంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

రాజానగరంలో కళాశాలల ఏర్పాటుకు చర్యలు

రాజానగరం: రాజానగరంలో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు, దివాన్‌చెరువులో జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కార్యాచరణ ప్రణాళికపై రాజానగరంలో బుధవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండల కేంద్రాల్లో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పామాయిల్, రైస్ రీసెర్చ్ సెంటర్లు, బూరుగుపూడి - గాడాల రహదారిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గస్థాయిలో బ్లడ్‌బ్యాంక్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. పీటర్ లింక్ రోడ్లు వేయడానికి రూ.180 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 104 ఎకరాల కలవచర్లలో పారిశ్రామికవాడను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన 25 శాఖల మండల, జిల్లా స్థాయి అధికారులతో పలు అంశాలపై చర్చించారు. కూటమి నాయకులతో పాటు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల

రూ.6లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

కడియం: మురమండ గ్రామానికి చెందిన కర్రా నాగ సూరిబాబు అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. వైద్యఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి తెలియజేశారు. ఆమె సిఫార్సుల మేరకు బాధితుడికి రూ. 6లక్షల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేస్తూ ఎల్‌ఓసీని జారీ చేశారు. బీజేపీ నేతలు సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి ఆసుపత్రి సిబ్బంది సంప్రదింపులు జరిపారు.

ప్రకటన

రాజమండ్రి నగరం, ... [illegible] ... R.S.No.196/1 ... L.P.S.7/2/700 ... Approval ... Plot No 67 ... 267 చదరపు గజాల ... Dt.5-10-1989, Doc. No.7191/1989 ... Zerox Copies ... 14-07-2025 సమయం 11.30 am ... 05-10-1989, Doc. No.7191/1989 Original ... [illegible] ... గాని అందజేయవలసినదిగా యావన్మందికిని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమయినది.

సత్యవోలు శ్రీరామచంద్రమూర్తి
అడ్వకేట్
రాజమండ్రి, Plot No.12, శ్యామలానగర్
ది. 16-07-2025. రాజమండ్రి, సెల్: 94408 90852

ఎయిడ్స్ నివారణపై సమీక్ష

ధవళేశ్వరం: జాతీయ ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కార్యాలయంలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ జాయింట్ డైరెక్టర్ శిల్పా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గర్భిణికి మొదటి మూడు నెలల లోపే హెచ్‌ఐవీ, సిఫిలిస్ పరీక్షలు నిర్వహించాలన్నారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పుట్టబోయే పిల్లలకు వ్యాధిసోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా లెప్రసీ, టీబీ అధికారి డాక్టర్ వసుంధర, రాష్ట్ర సమన్వయకర్త రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని విగ్రహం ధ్వంసం

రాజానగరం: రాజానగరంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం కుడి మోచేతి కింద భాగాన్ని ఆకతాయిలు ఎవరో విరగొట్టారు. చేతి భాగంలో ఉన్న కర్రను పక్కన ఉన్న స్తంభానికి జారవేసి ఉంచారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విరిగిన చేతితో ఉన్న విగ్రహం

ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన

రాజానగరం: విద్యార్థులు ట్రాఫిక్ ఎడ్యుకేషన్, సైబర్ క్రైమ్, మహిళా భద్రత విషయాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సుబ్బరాజు అన్నారు. మండలంలోని నామవరంలోని భారతీయ విద్యా భవన్స్‌లో బుధవారం విద్యార్థి నాయకుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజం పట్ల పోలీసుల బాధ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో భవన్స్ ప్రాంతీయ విద్యా అధికారి జె.ఎస్.ఎన్.మూర్తి, పాఠశాల మెంటర్ గోపీకాంత్, ప్రిన్సిపల్ సూర్యన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలను అందజేస్తున్న ఎస్సై సుబ్బరాజు

కార్మికులకు ఆరోగ్య కిట్లు పంపిణీ

బిక్కవోలు: ఊలపల్లి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నిత్య అవసరాల కిట్లను సర్పంచి బండారు రమ్య, అందించారు. మొత్తం 14మంది కార్మికులకు సబ్బులు, నూనె వంటి వాటిని అందజేశారు. కూటమినేత సురేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దీంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

కార్మికులకు ఆరోగ్యకిట్లు అందిస్తున్న సర్పంచి

ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

రాజానగరం: ట్రాక్టర్ కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం గైట్ కళాశాల వద్ద రహదారిపై జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన పెనుమత్స హరీష్ (32) ట్రాక్టర్‌పై ఎరువుల బస్తాల లోడుతో శంఖవరం వెళ్తున్నారు. అదే సమయంలో జాతీయ రహదారిపై నుంచి గైట్ కళాశాల లోపలికి వెళ్తున్న బస్సును వెనుకవైపు ఢీ కొట్టారు. ట్రాక్టర్ అదుపు చేయలేకపోవడంతో రోడ్డుపై బోల్తా పడింది. డ్రైవర్ హరీష్ ఛాతిపై నుంచి ట్రాక్టర్ చక్రం ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన హరీష్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్యగౌడ్ తెలిపారు.

ప్రమాదంలో గాయపడి..

రాజానగరం: రాజమహేంద్రవరం నుంచి స్వగ్రామమైన కేశవరానికి వస్తున్న సందర్భంలో ద్విచక్రవాహనం నుంచి కిందపడి తీవ్రగాయాల పాలైన ఎం.కృష్ణమూర్తి (30) చికిత్స పొందుతూ మృతి చెందారని సీఐ వీరయ్యగౌడ్ బుధవారం తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. కేశవరానికి చెందిన కృష్ణమూర్తి హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఈ నెల 14న కేశవరం వచ్చారు. అదే రోజు సాయంత్రం రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జి.యర్రంపాలెం సమీపంలో తాను నడుపుతున్న ద్విచక్రవాహనం అదుపుతప్పడం వల్ల రహదారిపై పడిపోయారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. జీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

యువకుడి అదృశ్యంపై కేసు

జి.దొంతమూరు (రంగంపేట): రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామానికి చెందిన కొంబర్ల నాగేశ్వరరావు అనే యువకుడు అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదుపై రంగంపేట పోలీసులు బుధవారం కేసు నమోదుచేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక విశ్వజనని కోళ్లఫారంలో పనిచేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం రామవరానికి చెందిన ఓ కుటుంబం వచ్చింది. కుటుంబంలోని నాగేశ్వరరావు వ్యసనాలకు బానిసగా మారడంతో కుటుంబసభ్యులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన ఆయన ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయారు. ఘటనపై అతని బావ మంగ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

కొవ్వూరు
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తం

సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటేశ్వరరావు అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం పీహెచ్‌సీని బుధవారం ఆయన సందర్శించారు. శిశు ఆరోగ్యం, సంస్థాగత ప్రసవాలు, ఆర్‌బీఎస్‌కే, క్షయ పరీక్షలు తదితర విషయాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల నాణ్యతను పెంచి సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. ● జిల్లా వైద్యాధికారి కె.వెంకటేశ్వరరావు తన బృందంతో ఉండ్రాజవరం, పెరవలి, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. రోగులకు చేస్తున్న వైద్య సేవలు, ఓపీ, ఇతర కార్యక్రమాలను పరిశీలించారు.

విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

దేవరపల్లి: దేవరపల్లిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద మండల శాఖ సమావేశం బుధవారం నిర్వహించారు. రాబోయే మూడు సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పల్లా సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా కేశిరాజు సీతారామయ్య, అధ్యక్షులుగా పప్పు వెంకట రామారావు, సహా అధ్యక్షులుగా సయ్యద్ అలీ సాహెబ్, వెలిచెర్ల సూర్యనారాయణమూర్తి, తదితరలను ఎన్నుకున్నారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ

నిడదవోలు: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో వేంచేసిఉన్న కోటసత్తెమ్మ వారిని ఎమ్మెల్సీ సోము వీర్రాజు బుధవారం దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని ఆయనకు అందించారు. ఆలయ సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, భాజపా నియోజకవర్గ సమన్వయకర్త బండి సత్యనారాయణ, ప్రమోద్ కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వీర్రాజుకు కోటసత్తెమ్మ చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అధికారులు

బీసీవై పార్టీని బలోపేతం చేస్తాం

నల్లజర్ల, న్యూస్‌టుడే: భారత చైతన్య యువజన పార్టీని(బీసీవై) బలోపేతం చేసి బీసీలు, రైతులు, యువతులు, మహిళల తరపున పోరాటం చేస్తామని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. బుధవారం బుట్టాయిగూడెం సమీపంలో ఉన్న గుబ్బలమ్మ మంగమ్మతల్లి ఆలయానికి వెళ్తూ మార్గమధ్యలోని కవులూరు, పోతవరం గ్రామస్థులతో మాట్లాడారు. అనంతరం కవులూరులోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన పార్టీలు బీసీలను వాడుకోవడం తప్ప తగిన ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు.

రామచంద్ర యాదవ్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

కొవ్వూరు పట్టణం: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని పురపాలక పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. కొవ్వూరు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు నిరసన చేపట్టారు. సమ్మెలో భాగంగా విధులను బహిష్కరించి న్యాయమైన తమ కోర్కెలు తీర్చాలంటూ పురపాలక కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగించారు. జేఏసీ నాయకులు రాజాన అప్పారావు, ఎం.సుందరబాబు మాట్లాడుతూ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆప్కాస్ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలకు అధికారం ఇవ్వాలన్న ప్రతిపాదనలు ఉపసంహరించాలని, ఒప్పంద పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలన్నారు. అనంతరం విజయవిహార్ కూడలి వరకు ప్రదర్శన చేశారు. అధ్యక్షుడు భూపతి రవీంద్ర, పూజారి వాసు, పి.వాసు, కల్యాణ రాజేష్, రాష్ట్ర ఇంజినీరింగ్ వర్కర్ల అసోసియేషన్ సలహాదారు పి.గుర్నాథ్, మీసాల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ఫాగింగ్ జరగక.. దోమలు వీడక

దేవరపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేస్తోంది. మురుగుకాలువలు, గుంతల్లో నీరు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు ఉపయోగించవలసిన ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురై మూలకు చేరడంతో సమస్య మరింత జఠిలం అవుతోంది. కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని 9 మండలాల్లో 153 పంచాయతీలకు 141 ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండగా నిర్వహణ లేక సగం పైనే నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వం ఒక్కో యంత్రానికి రూ.35 వేలు నుంచి రూ.40 వేలు ఖర్చు పెట్టి పంచాయతీలకు అందజేసింది. వీటి నిర్వహణకు ఇంధనం అవసరం ఉండగా వాటికి నిధుల మంజూరు సరిగా జరగలేదు. దీంతో యంత్రాలను వినియోగించక మూలన పెట్టేయగా అవి ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. వీటిని అందుబాటులోకి తీసుకొచ్చి దోమల బెడదను తొలగించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గం	పంచాయతీలు	ఫాగింగ్ యంత్రాలు
కొవ్వూరు	40	38
గోపాలపురం	57	53
నిడదవోలు	56	50

మరమ్మతులకు గురైన యంత్రం

చర్యలు తీసుకుంటాం..

మరమ్మతులకు గురైన ఫాగింగ్ యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా సిబ్బందిని ఆదేశిస్తాం. ప్రతి మూడు రోజులకు ఫాగింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్యం, మురుగు సమస్యల పరిష్కారంపై రోజూ కార్యదర్శులకు సమీక్ష నిర్వహిస్తున్నాం.

- వై.అమ్మాజీ, డీఎల్‌పీవో, కొవ్వూరు

మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

ప్రదర్శన ప్రారంభిస్తున్న జిల్లా సెషన్స్ జడ్జి అనురాధ

కొవ్వూరు పట్టణం, నిడదవోలు: కక్షిదారులు మనస్పర్ధలను వీడి మధ్యవర్తిత్వం ద్వారా సత్వర న్యాయాన్ని పొందవచ్చని 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం అంశంపై అవగాహనకు ద్విచక్ర వాహన ప్రదర్శనను బుధవారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. కొవ్వూరు న్యాయస్థాన ప్రాంగణం నుంచి బస్టాండు, డీఎస్పీ కార్యాలయం, రైల్వే స్టేషన్, విజయవిహార్ కూడలి వరకు ప్రదర్శన కొనసాగింది. న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యాచరణ చేపట్టామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వర్రే నాగ మురళి, మధ్యవర్తిత్వ న్యాయవాదులు, సీఐ పి.విశ్వం, న్యాయవాదులు పాల్గొన్నారు. ● నిడదవోలులో మధ్యవర్తిత్వం-దేశం కోసం అనే అవగాహన ప్రదర్శనను నిర్వహించారు. అడిషనల్ సివిల్ జడ్జి ఖ్వాజా రెహమాన్, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఎం.మహబూబ్, న్యాయవాదులు ఎం.రవికుమార్, పి.వీరాంజనేయ చౌదరి, ఎ.సతీష్‌కుమార్, ఎంవీకే రాజేశ్వరరావు, ఎస్సైలు జగన్‌మోహనరావు, బాలాజీ సుందరరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పురోభివృద్ధి

నందమూరులో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు పట్టణం: కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నందమూరు, దొమ్మేరు గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను అందించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి కొత్తగా మంజూరైన టీవీలను అందజేశారు. మండల పరిషత్తు నిధులు రూ.10 లక్షలతో రెండు సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దొమ్మేరులో గుంటూరు అనంతలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25 వేలు చెక్కు అందించారు. ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్, కంటిపూడి శ్రీనివాసరావు, కలగర సుబ్బారావు, జుజ్జవరపు నాగేశ్వరరావు, కేవీకే రంగారావు, గారపాటి రామకృష్ణ, మాముదూరి పాపారావు, ఇంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రజాశ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. బుధవారం రూ.50 లక్షలు జడ్పీ నిధులతో ప్రకాశరావుపాలెంలోని పొలాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పొక్లెయిన్ నడుపుతూ పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. రోడ్లన్నీ ఛిద్రమైనా పట్టించుకోకపోవడం వల్ల పండించిన పంటలను రైతులు తమ ఇళ్లకు తీసుకురావడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజల కష్టాలను తీర్చే విధంగా పాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, సర్పంచి కొత్తూరి జాన్ విక్టర్‌బాబు, పాతూరి గోపాలం, సుంకవల్లి రామకృష్ణ, బోయపాటి గంగరాజు, దాసు కనకాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

నిడదవోలు: తాడిమళ్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని వ్యవసాయ ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ ఎస్.నారాయణ అప్పారావు బుధవారం తెలిపారు. తిమ్మరాజుపాలెం, రావిమెట్ల, శంకరాపురం, తాడిమళ్ల గ్రామాల పరిధిలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదన్నారు. ● పురుషోత్తపల్లి ఉపకేంద్రం పరిధిలో గోపవరం, విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి, పందలపర్రు, డి.ముప్పవరం, కలవచర్ల, జీడిగుంట, కోరుపల్లి, మునిపల్లి, పెండ్యాల గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా ఉండదన్నారు.

కొవ్వూరు పట్టణంలో..

కొవ్వూరు పట్టణం: వాడపల్లి, వేములూరు ఫీడర్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదు. మహాపుష్కరం ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సరఫరా ఉండదు. వేములూరు, దొరయ్యచెరువు, సత్యవతినగర్, ఇందిరమ్మ కాలనీ, బాపూజీనగర్ పార్కు సమీప ప్రాంతాల వినియోగదారులు సహకరించాలన్నారు. ● పశివేదల ఉపకేంద్రం పరిధిలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదు.

నల్లజర్ల మండలంలో..

నల్లజర్ల: పోతినీడుపాలెం ఉపకేంద్రం పరిధిలో పోతినీడుపాలెం, చాదరాశిగుంట గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు. వ్యవసాయ బోర్లకు త్రీఫేస్ సరఫరా ఉదయం 4 నుంచి 7 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు.

చెట్ల తొలగింపు పనులతో..

దేవరపల్లి: దేవరపల్లి, గౌరీపట్నం, దేచర్ల విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో చెట్లు తొలగింపు పనుల నిమిత్తం దేవరపల్లి, దుద్దుకూరు, గొల్లగూడెం, కొండగూడెం గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నారు.

కాల్దరి ఉపకేంద్రం పరిధిలో నేడు

ఉండ్రాజవరం: కాల్దరి ఉపకేంద్రం పరిధిలో చిలకపాడు, కాల్దరి గ్రామాలకు గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నారు.

విత్తన ఎంపిక కీలకం

ఉండ్రాజవరం, నిడదవోలు: ఉద్యాన సాగులో విత్తనం ఎంపిక కీలకమని ఉండ్రాజవరం మండల వ్యవసాయాధికారి బి.రాజారావు అన్నారు. వెలగదుద్రు తదితర గ్రామాల్లో పొలం పిలుస్తోంది. కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో అరటి, కొబ్బరి, కోకో, వరి తదితర పొలాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ● కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని కొవ్వూరు సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. నిడదవోలు మండలం కోరుమామిడిలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులంతా తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలన్నారు. వచ్చేనెల 15 వరకు అవకాశం ఉందని, అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బయోచార్ అనే సేంద్రియ ఎరువును తయారుచేసే పద్ధతిని రైతులకు చూపించారు. మండల వ్యవసాయాధికారి సత్యనారాయణ, గ్రామ సర్పంచి గోపమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు సూర్యప్రకాష్, భాను శేఖర్ పాల్గొన్నారు.

ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉ॥ 10 - మ॥ 1
ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

సమస్య: చిలకపాడు నుంచి మోర్త వెళ్లే పంట దారి అధ్వానంగా తయారైంది. పొలాలకు వెళ్లేటప్పుడు పశువులు మకాం వద్దకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - ఎం.వెంకట్రావు, రైతు

సమాధానం: చిలకపాడు పంట రోడ్డు పరిశీలించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. - ఏడుకొండలు, ఏఈ, పీఆర్, - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

సమస్య: పెండ్యాల పంపింగ్ పథకం ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. - రాంబాబు, రైతు, కానూరు అగ్రహారం

సమాధానం: పెండ్యాల పంపింగ్ పథకం నుంచి మూడు పంపుల ద్వారా సాగునీరు సరఫరా చేస్తున్నాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఈ, ఇరిగేషన్, సెట్టిపేట, - న్యూస్‌టుడే, నిడదవోలు

తుప్పలు పెరిగి తిప్పలు

పెరవలి-మోర్త రహదారిలో వెలగదుద్రు, అజ్జరం తదితర గ్రామాల పరిధిలో రహదారికి ఇరుపక్కల తుప్పలు పెరిగాయి. ఇటీవల కురిసిన వర్షాలకు అవి మరీ పెద్దవయ్యాయి. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గడిచిన రెండు నెలల వ్యవధిలో ఆరుసార్లు ప్రమాదాలు జరిగాయి. తుప్పలు తొలగించాలని పలుసార్లు గ్రామాల ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఆర్.అండ్.బి. శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లగా రహదారిని పరిశీలించి తుప్పలు తొలగించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

హైమాస్టు దీపాలు.. అలంకారప్రాయం

కొవ్వూరు పట్టణంలోని మెరకవీధి, రైల్వేస్టేషన్ సమీపం, నందమూరు రోడ్డు బుద్ధుడి కూడలి తదితర చోట్ల ఏర్పాటు చేసిన హైమాస్టు దీపాలు అలంకారప్రాయంగా మారాయి. స్తంభానికి ఉండే ఆరు దీపాలకు రెండు అరకొరగా వెలుగుతున్నాయి. రాత్రి 7 గంటలు దాటితే ఆయా ప్రదేశాల్లో చీకటి రాజ్యమేలుతోంది. గోష్పద క్షేత్రంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పురపాలక కమిషనర్ (ఎఫ్ఏసీ) సందీప్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి దీపాలు సక్రమంగా వెలిగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

సారా రహిత మండలంగా నిడదవోలు

ప్రదర్శనలో అధికారులు, పోలీసులు

నిడదవోలు: నిడదవోలు మండలాన్ని సారా రహిత మండలంగా బుధవారం ప్రకటించారు. ఆబ్కారీ అధికారులు మాట్లాడుతూ గతంలో నాటుసారా కేసులు నమోదైన మునిపల్లి, కోరుమామిడి, తాడిమళ్ల గ్రామాలను సీ కేటగిరీగా వర్గీకరించారన్నారు. నిందితులు ప్రస్తుతం వేరే వృత్తుల్లోకి మారడంతో మండలాన్ని సారా రహిత మండలంగా ప్రకటిస్తున్నామని ఎక్సైజ్ సీఐ జైరామ్ సతీష్ తెలిపారు. ఎంపీడీవో వీఎస్‌వీఎల్ జగన్నాథరావు, తహసీల్దార్ బి.నాగరాజునాయక్, సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు, జడ్పీటీసీ సభ్యుడు కె.సూరిబాబు, ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే అవకాశాలు

తాళ్లపూడి: యువత నైపుణ్యం సాధించడం ద్వారా ఉన్నత అవకాశాలు పొందవచ్చని ఎంఈవో బాలాజీ తెలిపారు. ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వృత్తివిద్య కోర్సుల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. వృత్తివిద్యా కోర్సుల శిక్షకులు సతీష్, నాగపోశికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దు

నిడదవోలు: ప్రజలపై భారం మోపే విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వినియోగించొద్దని నిడదవోలు గణపతికూడలిలో ప్రజావేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. సీపీఎం జిల్లా నాయకుడు రాంబాబు మాట్లాడుతూ ఆదానీకి లాభం కలిగించే విధంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు.

రూ.1,17,558 రికవరీకి ఆదేశం

చాగల్లు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రికార్డులు, ఇతర ఆధారాలు సరిగా లేకపోవడంతో రూ.1.78 లక్షలు రికవరీ ఆదేశాలు జారీ చేసినట్టు డ్వామా పీడీ ఏ.నాగమహేశ్వరరావు తెలిపారు. చాగల్లు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో ఆర్.శ్రీదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో వివిధ అభివృద్ధి పనులకు

నివేదికలు పరిశీలిస్తున్న డ్వామా పీడీ నాగమహేశ్వరరావు

రూ.7.50 కోట్లు ఖర్చు చేశారన్నారు. వీటిలో రూ.53.60 లక్షల పనుల నిర్వహణలో లోపాలు గుర్తించగా, ప్రత్యేక బృందాన్ని నియమించి తనిఖీలు చేపట్టామన్నారు. ఆధారాలు సరిగా లేకపోవడంతో రూ.1.17లక్షల రికవరీకి నిర్దేశించి, వాటిని సిబ్బంది నుంచి వసూలు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని సూచించామన్నారు. కార్యక్రమంలో ఈఓ రత్నకుమారి, ఎంపీపీ ఎం.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

చౌక దుకాణం ఆకస్మిక తనిఖీ

గోపాలపురం: కరగపాడులోని చౌక దుకాణం 33లో డీఎస్‌వో వి.పార్వతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఐటీడీఏ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామం వచ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు పలువురు ప్రజలు నిత్యావసర సరకుల సక్రమంగా అందడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆయన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. డీఎస్‌వో వచ్చి దుకాణం తనిఖీ చేసి కేవలం 100 కిలోల బియ్యం మాత్రమే నిల్వ ఉన్నట్లు గుర్తించారు. గతంలో ఇదే దుకాణంపై రెండు కేసులు నమోదయ్యాయి. వాటికి సంబంధించి బియ్యం 1,500 కిలోలు, ఈ నెలకు సంబంధించి 1,320 కిలోలు ఉండాల్సి ఉండగా కేవలం 100 కిలోలు మాత్రమే ఉన్నాయి. దీనిపై డీఎస్‌వో, ఆర్‌ఐ సునీత, డీటీ దివాకర్, వీఆర్‌వో గొంది రామయ్య ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రజల నుంచి మంచి స్పందన రాకపోవడంతో ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ డీలర్‌గా ఉన్న దుకాణాన్ని స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని మండల పౌర సరఫరా శాఖాధికారులను ఆదేశించారు.

స్థానికులతో మాట్లాడుతున్న డీఎస్‌వో పార్వతి

నేత్ర పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: నేత్ర పరిరక్షణకు అధిక ప్రాధాన్యమివ్వాలని.. వైద్యుల సలహాలను పాటించాలని శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు అన్నారు. కొవ్వూరు సత్యసాయి కేంద్రంలో పరమహంస యోగానంద నేత్రాలయ నిపుణులతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు.

వృద్ధాశ్రమానికి ప్లేట్లు అందజేత

నిడదవోలు, న్యూస్‌టుడే: తిమ్మరాజుపాలెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సంకపల్లి శ్రీధర్, విజయలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచి చైర్మన్ ఎస్.సరోజ్ వారికి భోజన ప్లేట్లు అందించారు. అరుణకుమారి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

ఉండ్రాజవరం: మండలంలోని ఆయా గ్రామాల్లో 'నమస్తే' కార్యక్రమంలో భాగంగా సర్పంచుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను బుధవారం సత్కరించారు. సర్పంచి కరుటూరి నరేంద్రబాబు, ఎంపీడీవో వి.రామారావు, తహశీల్దార్ పీఎన్‌డీ ప్రసాదు, కె.ఆంజనేయశర్మ, కత్తుల ప్రకాష్ పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనపై అవగాహన సదస్సు రేపు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఓ వ్యాపారవేత్తను తయారు చేయాలనే ఆశయంతో పని చేయాలని వెలుగు ఏపీఎం మంగాయమ్మ తెలిపారు. చిన్న పరిశ్రమలు స్థాపనపై ఈ నెల 18న వెలుగు కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

తెదేపా సీనియర్ నేత మృతి

వెంకటరావు

గోపాలపురం, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత కొర్లపాటి వెంకటరావు(100) మంగళవారం మృతి చెందారు. గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన ఆయన తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తున్నారు. వెంకటరావు మృతదేహాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సందర్శించి నివాళులర్పించారు.

మహిళను గాయపర్చిన ఘటనపై కేసు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పట్టణ పరిధి రెండో వార్డు శ్రీరామాకాలనీకి చెందిన మాసా ఏసురత్నం ఈనెల 15న పాత టీవీని అమ్మగా కొనుక్కున్న వ్యక్తి వాటిలో కొన్ని భాగాలు తీసుకుని మిగిలిన వాటిని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో వేశాడు. దీంతో కల్లు సీనమ్మ వచ్చి గొడవ పడి ఏసురత్నాన్ని ఇటుకతో కొట్టారు. మాసా మార్త, బీరా అప్పియమ్మ, బీర సంజన కూడా దాడి చేశారు. ఆమె ఫిర్యాదుపై మహిళా పోలీసు వి.లలిత కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనం చోరీపై..

కొవ్వూరు పట్టణం: కుమారదేవానికి చెందిన మామిడి సతీష్ అరటి ఆకుల వ్యాపారం చేస్తుంటారు. ఈనెల 10న ద్విచక్ర వాహనంపై ఆకులను తీసుకుని రాజమహేంద్రవరం వెళుతుండగా రోడ్‌కం రైలు వంతెన టోల్‌గేటు వద్ద టైరు పంక్చరు అయ్యింది. దీంతో వాహనాన్ని అక్కడ నిలిపి పట్టణంలోకి వచ్చి మెకానిక్‌ను తీసుకుని వెళ్లారు. అక్కడ నిలిపిన వాహనం కనిపించలేదు. ఎంత వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ కేసు నమోదు చేశారు.

కుట్టు.. స్వయం ఉపాధికి మెట్టు

• శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు

శిక్షణలో నిమగ్నమైన మహిళలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో యువతులు, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పనకు చర్యలు చేపడుతున్నారు. ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు మండల కేంద్రాల్లో శిక్షణ కేంద్రాల్లో 380 మంది శిక్షణ పొందుతున్నారు. 90 రోజుపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో ఇప్పటికే 70 రోజులు పూర్తయ్యాయి. ఉండ్రాజవరంలోని ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాలకు చెందిన 120 మంది యువతులు, మహిళలు శిక్షణ పొందుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిష్ణాతులైన వారితో శిక్షణ ఇస్తున్నారు. ఉండ్రాజవరం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఇటీవల మంత్రి కందుల దుర్గేష్, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు తదితరులు సందర్శించారు. వారితో మాట్లాడి శిక్షణ పొందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి కుట్టు మిషను ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, ధ్రువపత్రం అందజేస్తామని తెలిపారు.

కుటుంబానికి ఆర్థిక చేయూత..

అరకొరగా చదివి, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మాలాంటి మహిళల కోసం ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తోంది. గ్రామానికి దూరం అయినప్పటికీ రోజూ కేంద్రానికి వచ్చి శ్రద్ధతో కుట్టు పనులు నేర్చుకుంటున్నాం. శిక్షణ అనంతరం ఇంటి వద్ద కుట్టు పని చేసి కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిస్తాం.

- అనదారి కుమారి, తాడిపర్రు

బాధ్యతగా శిక్షణ..

పల్లెల నుంచి కేంద్రానికి వస్తున్న యువతులు, మహిళలందరికీ బాధ్యతతో కుట్టు శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే కుట్టు పని బాగా అలవాటు అయ్యింది. పలు రకాల డిజైన్‌లు సైతం కుడుతున్నారు. ప్రభుత్వం ఉద్దేశాన్ని నూరుశాతం అమలు చేసి పనులు నేర్పుతున్నాం.

- ఎం.మాణిక్యం, యు.సాజన్య, శిక్షకులు

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IP NO: 24/2025

పిటీషనర్: ఆళ్ళ వెంకట రామ గంగాధర రాజా
S/o బ్రహ్మానందరావు, సజ్జాపురం, తణుకు. మరియు
రెస్పాండెంట్స్: 1) ఈడుపుగంటి శేషగిరి, S/o రామ బ్రహ్మం, మోర్త, ఉండ్రాజవరం మండలం 2) వావిలాల వీర వెంకట పవన్ కుమార్, S/o రమేష్, తణుకు 3) అఫీషియల్ రిసీవర్, ప॥గో॥ జిల్లా.

పిటీషనర్ వేయించిన ప్రకటన

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ అయిన ఆళ్ళ వెంకట రామ గంగాధర రాజాకు 1వ రెస్పాండెంట్ అయిన ఈడుపుగంటి శేషగిరి వ్రాయించి ఇచ్చిన Pro-note బాకీ గురించి 1వ రెస్పాండెంట్ ఆస్తిని, 2వ రెస్పాండెంట్ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది. 01-01-2025వ తేదీన తణుకు సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన లాలూచీగా వ్రాసుకున్న దస్తావేజు నెం: 5/2025రు దస్తావేజును రద్దు పరిపించవలసినదిగా పై కోర్టు వారి వద్ద పిటీషనర్, పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌పై మోర్త, ఉండ్రాజవరం తణుకు గ్రామ పట్టణ ప్రజలకు గాని ఏ విధమైన ప్రజానీకానికి గాని సదరు పిటీషన్‌పై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నను ది. 01/08/2025వ తేది ఉదయం 10:30 గం॥ ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు లిఖిత పూర్వకముగా తెలియపరుచుకోగలరు. లేనియెడల పిటీషనర్ తరుపున పరోక్షముగా తీర్మానించబడునని ప్రజానీకానికి తెలియ పరుచుచున్నాను.

షెడ్యూల్: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రార్ వారి పరిధిలోని తణుకు నుండి ఉండ్రాజవరం మండలం, మోర్త గ్రామ పంచాయతీ ఏరియాలోని మోర్త గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స.నెం 147/2రుకు యిప్పటి సబ్ డివిజన్ సర్వే నెం. 147/2ఎ రు దాఖలా య. 0-18ట్లున్నూ, రి.స.నెం. 147/2బి రు దాఖలా య. 0-09ట్లున్నూ, వెరశి ఏకక్షేత్రముగా వున్న య. 0-27ట్లులో ఉత్తరము వైపు య. 0-23ట్లు లేక చ.గ. 1113.2లు స్థలములో డోర్ నెం. 1-166రుకు కొత్త డోరు నెం. 10-115 రు, అసిస్మెంటు నెం.600రు గల R.C.C. డాబా వగైరా ఆస్తికి హద్దులు: తూర్పు: సుబ్బారాయుడు కాలవ గట్టు, పడమర: డి.యల్.కె. రోడ్డు (కానూరు టు లంకలకోడేరు రోడ్డు) ఉత్తరం: యీడుపుగంటి రాములు వగైరాలు తాలూకు భూమి, దక్షిణం: తాతిని జగ్గయ్య గారి భూమి. యీ హద్దుల మధ్య యిందలి యావత్తు గృహోపకరణములు, ఎలక్ట్రికల్ సర్వీసులు సర్వం సహా.

Sd/- G.N.V.S.CH.Y.PRASAD ADVOCATE
D.No. 21-9-2, Yarrapragada Street, TANUKU-534211, W.G.Dt
Cell: 77992 35999, 92480 11366

(c) eenadu

☛ అయిదేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాలోని తాడేపల్లిగూడెం, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విలువైన రిజిస్ట్రేషన్ దస్త్రాల వాల్యూములు మాయమయ్యాయి. దీనిపై ఫిర్యాదులు అందడంతో శాఖాపరంగా, విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. తాడేపల్లిగూడెంలో 71, భీమడోలులో 80 వాల్యూములు మాయమైనట్లు తేలింది. కొవ్వూరులోనూ ఇదే పరిస్థితి. దాంతో జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వాల్యూములు, దస్త్రాలు పరిశీలించారు. ఆ విచారణ నేటికీ తేలలేదు.

☛ తాజాగా చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ ఓ దస్తావేజు ఇండెక్స్ వాల్యూములోని కాగితాన్ని ఓ వ్యక్తి ఆ శాఖ ఐజీకి పంపారు. భద్రంగా ఉంచాల్సిన వాల్యూముల కాగితాన్ని ఆగంతకుడు ఉన్నతాధికారులకు పంపడంపై ఉన్నతాధికారులు ఆగ్రహించి, విచారణకు ఆదేశించారు. కార్యాలయ సిబ్బందిని బాధ్యులను చేస్తూ.. అయిదుగురిని వేర్వేరు ప్రాంతాలకు డిప్యుటేషన్లపై పంపారు.

పైసలిచ్చారా.. పత్రాలిచ్చేద్దాం!

● మాయమవుతున్న కీలక దస్త్రాలు ● రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇష్టారాజ్యం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో 27 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. అయిదేళ్ల క్రితం కొన్ని కార్యాలయాల్లో రూ.కోట్లు విలువైన ఆస్తులకు సంబంధించిన కీలక దస్త్రాలు మాయమయ్యాయి. గతంలో తాడేపల్లిగూడెం, భీమడోలు, కొవ్వూరు; తాజాగా చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వాల్యూములు కనిపించకుండా పోయాయి. ఆస్తుల రిజిస్ట్రేషన్ల వివరాలు నమోదు చేసే ముఖ్య దస్త్రాలు, కక్షిదారుల వేలిముద్రలు సేకరించే పుస్తకాలు మాయమైనట్లు విచారణలో తేల్చారు.

డిప్యుటేషన్లపై పంపుతూ.. కొందరు ఉద్యోగులను బాధ్యులుగా గుర్తించి, వారిని వేర్వేరు ప్రాంతాలకు డిప్యుటేషన్లపై పంపారు. తాజాగా చింతలపూడిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఏళ్లుగా విచారణ తేలకపోవడంతో.. బాధ్యులపై చర్యలుండటం లేదు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొందరు సిబ్బంది అవినీతి పరాకాష్ఠకు చేరింది. ప్రైవేటు వ్యక్తులు చక్రం తిప్పుతుండటంతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్య తనిఖీల్లేకపోవడంతో.. రహస్య దస్త్రాల సమాచారం బయటకు పొక్కుతోంది. ఉన్నతాధికారులు స్పందించి దస్త్రాల భద్రతకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని క్రయవిక్రయదారులు కోరుతున్నారు.

'చింతలపూడి వ్యవహారంపై విచారణ కొనసాగుతోంది. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని దస్త్రాలు భద్రపరిచే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నాం. పోలీసులు రాత్రివేళ గస్తీ తిరిగేలా అధికారులను కోరాం' అని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాస్ తెలిపారు.

ప్రథమ స్థానంలో నిలుపుదాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీ4 అమల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో కార్యక్రమ అమలుపై నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, పీ4 సర్వే విజన్ బృంద సభ్యులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని 547 గ్రామాల్లో సభలు నిర్వహించి, కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు 15 నాటికి వంద శాతం లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. సీపీవో వాసుదేవరావు, జడ్పీ సీఈవో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారుల విచారణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులు బుధవారం విచారించారు. 2023 మేలో అనిశా అధికారులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై దాడులు చేశారు. అనధికారిక నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీంట్లో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎంపిక చేసిన దస్తావేజులకు సంబంధించి క్రయ, విక్రయదారులను కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం: ఐజీ

గోడపత్రాలు ఆవిష్కరించిన రవికృష్ణ, అశోక్‌కుమార్, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తదితరులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలు వినియోగించినా, రవాణా చేసినా శిక్షార్హులని.. భవిష్యత్తు అంధకారమవుతుందని ఈగల్ బృందం ఐజీ రవికృష్ణ హెచ్చరించారు. స్థానిక ఆశ్రం వైద్య కళాశాల సమావేశ మందిరంలో ఈగల్ బృందం ఆధ్వర్యాన వైద్య విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం.. అనర్థాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐజీ మాట్లాడుతూ.. హత్య కేసులో 14 ఏళ్ల జైలు శిక్ష ఉంటుందని, ఈ కేసుల్లో ఇరుక్కుంటే 20 ఏళ్లు కటకటాల్లో మగ్గిపోవాల్సిందేనని స్పష్టం చేశారు. విద్యార్థి దశలో యువత మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితం నాశనమవుతుందని ఆయన పేర్కొన్నారు.

స్వేచ్ఛను దుర్వినియోగం చేయొద్దు.. ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని, దాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. క్రమశిక్షణతో ఉజ్వల భవిత ఉంటుందని వివరించారు. మంచి వైద్యుడు ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించేందుకు దోహదపడతాడని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈగల్ ఎస్పీ నగేశ్‌బాబు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుకుమార్, ఆశ్రం ఆసుపత్రి ఎండీ రతీదేవి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సీఈవో హనుమంతురావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్ ఎస్బీ సీఐ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.392కు చేరిన పొగాకు ధర

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు రికార్డు స్థాయిలో బుధవారం రూ.392 ధర పలికింది. మొదటి రకానికి జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రంలో బుధవారం ఈ ధర లభించింది. ఎన్ఎల్ఎస్‌లోని మిగిలిన కేంద్రాల్లో రూ.389 నుంచి రూ.391 మధ్య నమోదైంది. గడచిన కొద్ది వారాలుగా మేలు రకం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గరిష్ఠ ధర కిలోకు రూ.359 ఉండగా, బుధవారం రూ.33 పెరిగి రూ.392కు చేరింది. గత సీజన్‌లో కిలోకు రూ.411 నమోదైంది. ఈ ఏడాది దీనిని అధిగమించి రూ.500కు చేరవచ్చన్న ఆశతో రైతులు ఉన్నారు. అయితే కనిష్ఠ ధర రూ.200కు పడిపోయింది. కంపెనీలు తక్కువ గ్రేడ్ కొనడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ పరిస్థితి మారాలని కర్షకులు ఆకాంక్షిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య గరిష్ఠం పెరిగినా సగటున కిలోకి రూ.278.34 మించలేదు. సగటు కూడా పెరిగితేనే ఈ సీజన్‌లో గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు.

పేదలకు చేయూత.. పీ4 వేదిక

☛ ఆర్థిక అసమానతలు తొలగించడమే లక్ష్యం ☛ అమలులో ఎవరిపైనా ఒత్తిడి ఉండదు : ఇన్‌ఛార్జి మంత్రి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించడమే పీ-4 కార్యక్రమం ఉద్దేశమని, దీని అమలులో ఎవరిపై ఒత్తిడి ఉండదని పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం అమలు తీరుపై బుధవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించడంతోపాటు పేదల అభ్యున్నతికి అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. బుట్టాయగూడెంలో గిరిజనులకు వస్తువులను తయారు చేసేందుకు అవసరమైన వెదురు పొందడానికి ఆటవీ శాఖాధికారులు ఆటంకం కలిగిస్తుండటంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఉపాధిని దెబ్బతీసే విధంగా వెదురు సేకరణపై ఆంక్షలు విధించొద్దని ఆదేశించారు. సమావేశానికి హాజరైన వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తాము మార్గదర్శకులుగా చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. జేసీ పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, డీఆర్వో విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మనోహర్, వేదికపై చింతమనేని, రోషన్‌కుమార్, వెట్రిసెల్వి, పద్మశ్రీ, ధాత్రిరెడ్డి

సమాజంలో 10 శాతం ఉన్న సంపన్నులు నిరుపేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచాలి. ఇందుకు పీ4 కార్యక్రమం ఒక వేదిక. ఇప్పటి వరకు 5,181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారు. మార్గదర్శకులు నిధులు ఇవ్వడమే కాకుండా పేదలకు అన్ని విధాలుగా చేయూత అందించాలి. బంగారు కుటుంబాల సమస్యలను తెలుసుకుని వారి పిల్లలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. **- నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి**

జిల్లాలో నిర్వహించిన సర్వే ద్వారా 99,905 బంగారు కుటుంబాలను గుర్తించాం. పీ4 కార్యక్రమం అమల్లో భాగంగా మార్గదర్శకులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించాం. పేదలకు సేవలు అందించేందుకు వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. **-వెట్రిసెల్వి, కలెక్టర్**

ఆర్థిక అసమానతలు తొలగించాలనే ఉద్దేశంలో సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నేను కూడా రూ.10 లక్షల విలువ చేసే 100 గొర్రెలను పేద కుటుంబాలకు అందిస్తా. దెందులూరు నియోజకవర్గంలో పాము కాటు, ఇతర ప్రమాదాల కారణంగా పాడి పశువులను కోల్పోయిన వారికి పాడి పశువులను అందిస్తున్నా. **- ప్రభాకర్, దెందులూరు ఎమ్మెల్యే**

చింతలపూడి నియోజకవర్గంలో పీ4 అమల్లో భాగంగా పారిశ్రామిక వేత్తలతో పేదలకు సేవలు అందిస్తున్నాం. ఈ కార్యక్రమ సంకల్పం గురించి సమగ్రంగా అవగాహన కల్పించడం ద్వారా మరింతమంది మార్గదర్శకులను ప్రోత్సహించొచ్చు. **- రోషన్ కుమార్, చింతలపూడి ఎమ్మెల్యే**

నిరుపేద కుటుంబాల్లోని పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్నారు. వారికి చేయూత అందించేందుకు ప్రవాసాంధ్రులు ఎంతోమంది ఉన్నారు. ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వారికి తెలియజేయాల్సిన అవసరం ఉంది. **- పద్మశ్రీ, జడ్పీ ఛైర్‌పర్సన్**

మొక్కా.. మొక్కా.. ఎక్కడున్నావ్?

కుక్కునూరు, న్యూస్‌టుడే: అటవీశాఖ మొక్కల పెంపకం లెక్కలు కాగితాల్లోనే కనిపిస్తున్నాయి. ఏటా లక్షల్లో నాటినట్లు చెబుతున్నా.. సంరక్షిస్తున్నవి పదుల సంఖ్యలో కూడా కనిపించడం లేదు. పోడు సేద్యం, అక్రమ రవాణా తదితర కారణాలతో అంతరించిపోతున్న అడవులను తిరిగి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా భారీగా నిధులు విడుదల చేస్తోంది. వాటితో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కల ఉత్పత్తి, పెంపకం చేపట్టి ఏటా జులై నెలలో మొక్కలు నాటుతున్నారు. అయితే మొక్కలు పెరిగి అడవుల శాతం ఎంత పెరిగిందంటే.. ప్రశ్నార్థకమే.

అమరవరం రేంజిలోని చీపురు గుంపు వద్ద 15 హెక్టార్లలో మొక్కలు నాటారు..2022-23లో నాటిన ఆ మొక్కల్లో మచ్చుకు ఒక్కటీ కనిపించని పరిస్థితి.

కుక్కునూరు మండలం అమరవరం అటవీ రేంజి పరిధిలోని చీపురుగుంపు గ్రామ సమీపంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15 హెక్టార్లలో నాటారు. తర్వాత శ్రద్ధతో పెంచి ఉంటే, ఇప్పటికల్లా అక్కడ అడవి తయారై ఉండేది. ప్రస్తుతం అక్కడి శిలాఫలకం సమీపంలో కనుచూపు మేర ఒక్క మొక్క కూడా బతికిన దాఖలాలు లేవు. 16 వేల మొక్కల్లో 50 శాతం బతికినా పెట్టిన ఖర్చుకు ప్రయోజనం ఉండేది. ఒక్క మొక్క కూడా బతకలేదంటే అటవీశాఖ అడవుల అభివృద్ధిపై ఏ పాటి శ్రద్ధ చూపుతుందో అర్థమవుతుంది.

కిట్టు.. వాడితే ఒట్టు

తెరచి చూడని ఇంజినీరింగ్ సహాయకులు

మండవల్లి, కైకలూరు, ఉంగుటూరు, నూజివీడు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నీటి పరీక్షల నిర్వహణకు గతేడాది జూన్ మొదటి వారంలో పంచాయతీలకు నీటి పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. వీటి ద్వారా సచివాలయంలోని ఇంజినీరింగ్ సహాయకులు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్షిత నీటిని పరీక్షించి వచ్చిన ఫలితాలను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు నివేదించాల్సి ఉంది. చాలా పంచాయతీల్లో కిట్లు తెరవకపోవడంతో అటకలపై, బీరువాలలో దుమ్ముపట్టిపోతున్నాయి. పరీక్షలు లేకుండానే నేరుగా నీటిని విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

జిల్లాలోని 655 గ్రామాల్లో 624 గ్రామాలకు అధికారులు కిట్లను అందించారు.

కొత్తగా ఉన్న ఇంగిలిపాకలంక కిట్

పెరికెగూడెంలో రక్షిత నీటి పథకం నీరు

ఫలితాల నమోదు వద్దు.. కొన్ని గ్రామాల్లో ఇంజినీరింగ్ సహాయకులు పరీక్షలు చేస్తుంటే క్లోరిన్, మట్టి, ఇతర పురుగు మందుల అవశేషాలు బయటపడుతున్నాయి. వీటిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు యాప్‌లో నమోదు చేయవద్దంటున్నారంటూ ఓ ఇంజినీరింగ్ సహాయకుడు వాపోయాడు. వచ్చిన ఫలితాలను నమోదు చేయవద్దన్నప్పుడు పరీక్షలు ఎందుకు చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

కొరవడిన పర్యవేక్షణ.. నూజివీడు, కైకలూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో రక్షిత నీటి ట్యాంకులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. జిల్లా స్థాయి అధికారులు ఏమైనా ఆదేశాలు ఇచ్చినప్పుడు మాత్రమే నామమాత్రంగా నీటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ట్యాంకుల క్లోరినేషన్ ప్రక్రియ సరిగా జరగడం లేదు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో తాగునీరు కలుషితమైతే రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

13 రోజుల్లో.. 6.01 టీఎంసీలు

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా 13 రోజులుగా ప్రాజెక్టు కుడికాలువలోకి నీరు విడుదల చేస్తున్నారు. బుధవారం నాటికి 6.01 టీఎంసీలు కుడికాలువలోకి తరలించినట్లు పర్యవేక్షణ డీఈ సురేష్ చెప్పారు. గత కొన్ని రోజులుగా 22 పంపులు ద్వారా 7.700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామన్నారు.

స్పిల్‌వే గేట్ల నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు.. గోదావరికి వరద పూర్తిగా తగ్గుముఖం పట్టింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద బుధవారం సాయంత్రానికి నీటిమట్టం 27.60 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు తిరిగి గోదావరిలోకి వెళ్తున్నట్లు జలవనరులశాఖాధికారులు పేర్కొన్నారు.

పసిగట్టి.. పనిబట్టి!

● డ్రోన్లతో ట్రాఫిక్ పర్యవేక్షణ ● నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఎవరూ చూడటం లేదని రయ్‌మంటూ దూసుకుపోతున్నారా.. ఫోన్లో మాట్లాడుతూ బండి నడుపుతున్నారా.. అపసవ్య దిశలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారా.. ముగ్గురిని ఎక్కించుకున్నారా.. దుందుడుకుగా నడుపుతూ హడలెత్తిస్తున్నారా..! అయితే డ్రోన్ కెమెరాల్లో చిక్కుకున్నట్లే. పోలీసులు చూడలేదనుకుంటే పొరపడినట్లే. అప్పటికే మీ వాహనం నంబరు, వాహనాన్ని డ్రోన్ పసిగట్టేస్తుంది. ఏలూరు నగరంలో డ్రోన్ కెమెరాలతో రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నిఘా పెడుతున్నారు. నిబంధనలు మీరిన వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్నారు.

ఫోన్ చూస్తూ ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు

గగనతలంలో విహరిస్తూ.. ఏలూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్ కెమెరాలు కేటాయించారు. వీటి ద్వారా జీవీ మాల్ కూడలి, ఆర్‌ఆర్‌పేట, కొత్త బస్టాండ్ కూడలి, తితిదే కల్యాణ మండపం, సత్రంపాడు, డీమార్టు కూడలి, పత్తేబాద నాలుగుగుళ్ల కూడలి, పవర్‌పేట, పాత బస్టాండ్ కూడలి తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు డ్రోన్లు ఎగురవేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను డ్రోన్ కెమెరాలు గుర్తించగా.. వాటి ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నాయి. ఇప్పటి వరకు 31 నమోదు చేసి.. రూ.16,300 అపరాధ రుసుము విధించారు.

బాలలపై దృష్టి.. బాలల డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు ప్రధానంగా దృష్టి పెట్టారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రోన్లతో నిఘా పెడుతున్నారు. బాలలు వాహనాలు నడిపితే వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. డ్రోన్ కెమెరాల్లో చిక్కిన కొందరు బాలలు, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. 'ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం. అపరాధ రుసుం విధిస్తున్నాం. డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ఏలూరు ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు తెలిపారు.

ఓపికతో నిలబడాల్సిందే!

జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో నమోదులో జాప్యం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో ఓపీ నమోదు చేయించుకోవడానికి రోగులు, వారి సహాయకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక్కడ గడచిన కొద్ది రోజులుగా ఓపీ బాగా పెరిగింది. సుమారు 300 వరకు నమోదవుతోంది. అయితే నమోదు కేంద్రం వద్ద ముగ్గురు సిబ్బంది చేస్తున్నప్పటికీ ఒక్కొక్కరికీ చాలా సమయం పడుతోంది. పైగా రెండు సార్లు లైన్లలో నిలబడాల్సి వస్తోంది. ఈ కారణంగా ఎడతెగని జాప్యం జరుగుతోందని రోగులు వాపోతున్నారు. ఇక్కడ ఒక వరుసలో నిలబడితే పేరు, ఇతర వివరాలు నమోదు చేస్తున్నారు. అనంతరం మరో వరుసలో నిలబడితే ముద్రిత ఓపీ చీటీ ఇస్తున్నారు. ప్రతి ఒక్కరూ రెండు పర్యాయాలు వరుసలలో నిలబడాల్సి రావడం ఒక పరీక్షగా మారింది. కనీసం పావు గంట నుంచి అరగంట సమయం నమోదు కోసమే సరిపోతోంది. ఆ తర్వాత వైద్యుల గదుల వద్ద క్యూ ఉంటోంది. ఈ సమయం తగ్గించేందుకు మరి కొన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చాలా కాలంగా ఈ సమస్య ఉన్నా వైద్యాధికారులు పెద్దగా దృష్టి పెట్టలేదు.

సదరం సైతం వాయిదా.. సదరం నిర్వహణ కూడా ఇక్కడ వాయిదా పడుతోంది. దీని వల్ల దూరప్రాంతాల నుంచి వచ్చినవారు ఉసూరుమంటూ వెనక్కి వెళ్తున్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో మంగళవారం జరగాల్సిన కంటి సంబంధ సదరం శిబిరం శుక్రవారానికి వాయిదా వేశారు. ఇక్కడ కంటి వైద్యుడు సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు డ్యూటీ చేయడం వల్ల ఈ విభాగంలో మరో డాక్టర్ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు చెబుతున్నారు. సదరంతోపాటు మంగళవారం కంటి సంబంధ రోగులకు వైద్యం అందలేదు. ఈ కారణంగా కొందరు వెనక్కి వెళ్లారు. రాత్రి డ్యూటీ చేసే వైద్యులకు సంబంధించిన విభాగాలలో మరుసటి రోజు ఓపీ ఉండటం లేదు. ఏఏ విభాగాలలో ఓపీ ఉండదన్న విషయం ముందు రోజే తెలుసుకునే అవకాశం ఉంటే ఆసుపత్రికి వెళ్లి పడిగాపులు పడాల్సిన అవసరం ఉండదని రోగులు వాపోతున్నారు.

నూరుశాతం ప్లేస్‌మెంట్లను సాధించడమే ధ్యేయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ పరిధిలో విద్యార్థులు నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధించేలా చూడటమే యూనివర్సిటీ ధ్యేయమని ట్రిపుల్ ఐటీ నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. బుధవారం క్యాంపస్‌లోని ఆడిటోరియంలో పీయూసీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 90 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేరితే ఇందులో 70 శాతం.. బాలికలే ఉండటం విశేషమన్నారు. ప్రతి ఒక్కరికీ యూనిఫాంతోపాటు, పాఠ్య పుస్తకాలను అందిస్తామన్నారు. పరిపాలనాధికారి బి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఏదైనా సమస్య వస్తే కేర్‌టేకర్ల ద్వారా ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. ఆరు సంవత్సరాల విద్యా విధానాన్ని డీన్ అకడమిక్స్ చిరంజీవి విద్యార్థులకు వివరించారు. 17న రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

జన్‌మన్‌తో తారు రోడ్ల నిర్మాణం

మారుతున్న గ్రామాల రూపురేఖలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యంలోని మారుమూల గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. అధ్వానంగా ఉన్న దారులలో రాకపోకలకు గిరిజనులు పడుతున్న అవస్థలు తీరనున్నాయి. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చేపట్టిన పనులతో తారురోడ్డు సదుపాయం కలుగనుంది. మొదటి విడతగా బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం నుంచి ఇనుమూరు, నిమ్మలగూడెం అడ్డరోడ్డు నుంచి దండిపూడి, దొరమామిడి నుంచి వేరుమద్దిగూడెం, గురుగుమిల్లి నుంచి చింతకొండ, గొట్టాలరేవు గ్రామాల మీదగా పూచికగొంది, లంకపాకల (డోలుగండి) నుంచి రేగులపాడు గ్రామాలకు తారురోడ్లు మంజూరు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.13.55 కోట్ల అంచనాతో నిధులు కేటాయించారు. ఇందులో రూ.8.13 కోట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూ.5.42 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తాయి. మొత్తం 22 కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మించనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పనులు చేపట్టారు.

రహదారికి ఇరుపక్కలా అంచులు సరిచేస్తున్న యంత్రాలు

నూతన శోభ.. ఇనుమూరు రహదారి అడుగడుగునా గోతులతో నిండి, రాళ్లు లేచి, పలుచోట్ల కోతకు గురై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండేది. పాత రహదారిని తొలగించి, ఇరుపక్కలా అంచులు సరిచేసి, మెటల్ పరిచి పనులు చేస్తున్నారు. రేగులపాడు రహదారి పనులకు టెండర్ల ప్రక్రియ జరుగుతుందని చురుగ్గా పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పంచాయతీరాజ్ శాఖ పీఐయూ విభాగ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

గ్రామాల వారీగా తారురోడ్లు మంజూరు వివరాలు

	కిలోమీటర్లు	అంచనా విలువ (రూ. కోట్లలో)
పందిరిమామిడిగూడెం నుంచి ఇనుమూరు	1.70	0.91
నిమ్మలగూడెం అడ్డరోడ్డు నుంచి దండిపూడి	5.30	2.81
దొరమామిడి నుంచి వేరుమద్దిగూడెం	4.90	2.65
లంకపాకల (డోలుగండి) నుంచి రేగులపాడు	3.80	3.50
గురుగుమిల్లి నుంచి పూచికగొంది	6.30	3.68

బియ్యం కొంటాం.. దండిగా తింటాం

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండలానికి చెందిన ఒక చిరుద్యోగి నాకు బియ్యం వద్దు. . డబ్బులు ఇచ్చేయమని డీలరుతో అనడంతో 20 కిలోలు రూ.13 చొప్పున తీసుకున్నాడు. డీలరు లబ్ధిదారుల నుంచి ఇలా సేకరించిన బియ్యాన్ని ఓ వ్యాపారికి కిలో రూ.19కి అమ్మేశాడు.

జిల్లాలో రేషన్ దుకాణాలు 1123

పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా దర్జాగా సాగుతోంది. డీలర్లు బియ్యానికి బదులు డబ్బులు ఇస్తామనడంతో లబ్ధిదారుల్లో ఎక్కువ మంది తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వేలిముద్రలు తీసుకుని కిలోకు రూ.12,రూ.13 ఇస్తున్నారు. ఇలా కొన్నవి మెట్ట ప్రాంతాల్లో నెలకు 30కి పైగా లారీల్లో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.

నేరుగా కాకినాడ పోర్టుకు.. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు జిల్లాలోని 1123 దుకాణాల ద్వారా 6,31,044 కార్డుదారులకు రేషన్ అందిస్తున్నారు. వీరిలో దాదాపు 50 శాతం మంది డీలర్లకే బియ్యాన్ని అమ్మేస్తున్నారు. వారు నిత్యం వచ్చిన బియ్యాన్ని వ్యాపారులకు రాత్రి సమయాల్లో ఇస్తున్నారు. వాటిని వాహనాల్లో కాకినాడ పోర్టు ద్వారా ఇతర దేశాలకు, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. డీలర్లను ప్రసన్నం చేసుకునేందుకు ముందస్తుగా వ్యాపారులు రూ.20 వేలు, రూ.30 వేలు అడ్వాన్స్ ఇస్తున్నారు.

మెట్ట ప్రాంతాలే లక్ష్యం.. తూర్పుగోదావరి, కాకినాడ, తాడేపల్లిగూడెం, అమలాపురం తదితర ప్రాంతాల నుంచి దళారులు పెద్ద ఎత్తున మెట్ట ప్రాంతాల్లో 1 నుంచి 15వ తేదీ వరకు వాలిపోతున్నారు. చాట్రాయి, ముసునూరు, చింతలపూడి, లింగపాలెం మండలాలను ఒకరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, కామవరపుకోట, ద్వారకాతిరుమల ఇంకొకరు, నూజివీడు ప్రాంతాన్ని మరొకరు ఇలా పంచుకుని మరీ వ్యాపారం చేస్తున్నారు. పోలీసులు, పౌరసరఫరాల శాఖ, రాజకీయ నాయకులకు పెద్దఎత్తున మామూళ్లు అందుతుండటంతో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సమాచారం ఇచ్చినా ముందుగా వారంతా దళారులకు చెబుతుండటంతో అప్రమత్తం అయిపోతున్నారు. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంపై ప్రత్యేకంగా నిఘా పెట్టామని, ఆకస్మిక దాడులు చేసి అడ్డుకుంటామని ఏలూరు డీఎస్‌వో విలియమ్స్ తెలిపారు.

చిన వేంకన్న ఆలయంలో తనిఖీలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ప్రసాదాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని దేవాదాయ శాఖ సంయుక్త కమిషనర్ డి.భ్రమరాంబ సూచించారు. ద్వారకాతిరుమల చినవేంకన్న ఆలయంలోని అన్ని విభాగాల్లో బుధవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆలయంలో క్యూలైన్లు, అన్నదాన విభాగం, పార్కింగ్, ప్రసాదాల తయారీ కేంద్రం, సెంట్రల్ స్టోర్, సీసీ కెమెరాలు పనితీరు తదితరాలను పరిశీలించారు. అన్నప్రసాదం ఎలా ఉందని భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. దేవస్థానంలో ప్రసాదాల తయారీ ఎలా ఉందో ఆరా తీశారు. అనంతరం ఆమె ప్రసాదాల్లో కాస్త యాలకులను అదనంగా వేస్తే లడ్డూకు రుచి వస్తుందని సూచించారు.

దూరాభారం.. మేమెళ్లలేం

అధికారుల అత్యుత్సాహం.. మూతపడిన ప్రాథమికోన్నత పాఠశాలలు

6 లో

నీరు లేక.. ఊపిరి ఆడక

చెరువులకు నీళ్లివ్వకపోతే చేపల సాగు కష్టమే

(c) eenadu

భగీరథ ప్రయత్నం చేయాల్సిందే!

కుండపోత వానలు కురవాల్సిన జులై నెలలో మండు వేసవిలా భానుడు భగభగలాడుతున్నాడు. వరుణుడు కరుణించకపోవడంతో పంటకాలువల్లో నీరు ప్రవహించ లేదు. పక్షం రోజుల కిందట వేసిన వరినారు మళ్లు నీరలేక నెర్రెలిచ్చి ఎండిపోతున్నాయి. నారును కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. వరినారు చేతికందే సమయంలో పంట కాలువల్లో నీరు లేకపోవడంతో వేలాది ఎకరాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అధికారులు పరిశీలించి నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. ఏలూరు మండలం లింగారావుగూడెం, జాలిపూడిలలో కనిపించిన చిత్రాలివి. – ఈనాడు, ఏలూరు

జాలిపూడిలో నెర్రెలిచ్చిన నారు మడిని చూపుతున్న కౌలు రైతు

ఎండిపోతున్న వరినారుపై బకెట్లతో నీటిని చల్లుతున్న లింగారావుగూడెం కౌలు రైతులు శ్రీనివాసరావు, రత్నంరాజు

నీరు లేక.. ఊపిరాడక!

చెరువులకు నీళ్లివ్వకపోతే చేపల సాగు కష్టమే

కలిదిండి, న్యూస్‌టుడే : 50 ఎకరాల్లో చేపల సాగు చేస్తున్నా. ఎండల తీవ్రత పెరగడంతో నీటి మట్టం తగ్గిపోతుంది. మరో 10 రోజులు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో ఉండే నీరు అడుక్కి చేరిపోయే ప్రమాదం ఉంది. ఈలోపు నీరు పెట్టుకోకపోతే రూ.లక్షల్లో నష్ట మూటగట్టుకోవాల్సి వస్తుందని ఆందోళనగా ఉంది' అని కొండంగికి చెందిన ఓ చేపల రైతు వాపోతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి తలసరి ఆదాయంలో సింహభాగాన్ని అందిస్తోన్న ఆక్వా రంగం ఒడుదొడుకులు ఎదుర్కొంటోంది. ఓ వైపు రొయ్యల సాగు కత్తిమీద సాములా మారింది. ధరల పతనం.. వ్యాధుల దాడితో చెరువులు ఖాళీ అవుతున్నాయి. మరో వైపు చేపలకూ కష్టం వచ్చింది. చెరువుల్లోని నీరు అడుగంటి పోయి.. ఉక్కబోతకు కళ్లు తేలేస్తున్నాయి. చెరువుల్లో నీరు నింపకపోతే మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉంది.

కొండంగిలోని చేపల చెరువు

85 వేల ఎకరాల్లో సాగు.. కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి, మండవల్లి, కైకలూరు, ముదినేపల్లి మండలాల్లో సుమారు 85 వేల ఎకరాల్లో చేపలు, రొయ్యలు పండిస్తున్నారు. దీనిలో మూడొంతులు చేపల సాగు జరుగుతోంది. 30 వేలకు పైగా రైతులు ఈ సాగుపై ఆధారపడి ఉన్నారు.

వానాకాలంలో ఎండలు.. ఈ ఏడాది మే నెలంతా వర్షాలు పడటంతో వాతావరణం చల్లబడిపోయి చేపలు, రొయ్యలు మృత్యువాత పడ్డాయి. అవసరానికి మించి నీరు ఉండటంతో సరిపడా నీరు ఉంచి.. మిగిలిన నీటిని బయటకు వదిలేశారు. జూన్ నెలలో వానలు పడతాయన్న భావనతో ఉన్న సాగుదారులకు భానుడు షాకిచ్చాడు. భగ్గుమంటూ ఎండలు కాస్తుండటంతో చెరువుల్లో నీటి మట్టం గణనీయంగా తగ్గుముఖం పడుతోంది.

చేపకు నీరివ్వాలని.. శివారు గ్రామాలు మినహా మూడొంతుల గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీరు పుష్కలంగా ఉంది. ఈ నేపథ్యంలో కాలువలకు నీటి సరఫరా ఆశాజనకంగా ఉండటంతో చేపల చెరువులకు నీరు పెట్టుకునే వెసులుబాటు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

తాగు, సాగునీటికి ప్రాధాన్యం.. ప్రస్తుతం తాగునీటి అవసరాల నిమిత్తం నీరు విడుదల చేశారు. శివారు గ్రామాల్లోని చెరువులు నిండాల్సి ఉంది. తరువాత వ్యవసాయ భూములకు సాగునీరు సరఫరా చేస్తాం. ఆ తరవాత చేపల చెరువులకు నీరిచ్చే అంశం పరిశీలిస్తామని జల వనరుల శాఖ ఏఈ ఫణికుమార్ వివరించారు.

కలల రాజధానికి రూ.వంద కోట్ల సేకరణే లక్ష్యం

'ఈనాడు-ఈటీవీ'తో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి

ముదినేపల్లి, కైకలూరు, న్యూస్‌టుడే: కలల రాజధాని అమరావతి అభివృద్ధికి ఏడాదిలో రూ.వంద కోట్ల విరాళాలు సేకరించడం లక్ష్యంగా మొదలు పెట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి అన్నారు. ముదినేపల్లిలో బుధవారం ఆమె 'ఈనాడు-ఈటీవీ'తో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తనను రెండోసారి అమరావతి బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించడం సంతోషమన్నారు. తాను ఎవరిని అడిగినా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై.. ఇలా ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నామని చెబుతున్నారని, విజయవాడలో ఉద్యోగం చేస్తున్నామని అన్న వారు లేరని తెలిపారు. ఆ ఆవేదనలో నుంచి పుట్టిన ఆలోచనే అమరావతి అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయాలనే ఉద్దేశం నుంచి 'రూ.116 సాయం' ఆలోచన పుట్టిందన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. ఆయన, పురపాలక శాఖ మంత్రి నారాయణ, కమిషనర్ కన్నబాబు అంగీకరించి.. వీటిలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. గతంలో అమరావతి నిర్మాణానికి ఒక్కో ఇటుక విరాళం అందించడానికి తెరచిన సీఆర్డీఏ బ్యాంకు ఖాతా నంబర్‌నే ఇప్పుడు విరాళాల సేకరణకు వినియోగిస్తున్నామన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులు త్వరితగతిన పరిష్కరించవచ్చని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. స్థానిక జిల్లా న్యాయస్థాన ప్రాంగణం నుంచి బుధవారం ద్విచక్ర వాహన ప్రదర్శనను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. శ్రీదేవి మాట్లాడుతూ.. న్యాయ సేవాసంస్థ ప్రజలకు అవగాహన కల్పించాలని బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఆవశ్యకతపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నారన్నారు. ఇందుకు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రతువులో విద్యావంతులు సైతం భాగస్వాములు కావాలని ఆమె కోరారు. న్యాయమూర్తులు శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, రత్నప్రసాద్, బులికృష్ణ, రఘునాథ్, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రదర్శన ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

సమర్థంగా సూర్యఘర్ అమలు: పీడీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థంగా అమలు చేయాలని ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వనజ ఆదేశించారు. స్థానిక విద్యుత్తు భవన్ సమావేశ మందిరంలో అధికారులు, సౌర ఫలకాల విక్రేతలు, బ్యాంకు అధికారులతో బుధవారం సమావేశమయ్యారు. ఎస్ఈ సాల్మన్‌రాజు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ.. సౌర విద్యుత్తు వినియోగాన్ని ప్రతి కుటుంబానికి చేరువ చేయాలన్నారు. జిల్లాకు 12 వేల సర్వీసులు లక్ష్యంగా నిర్ణయించామని, ప్రతినెలా కనీసం 1500 సర్వీసులు పూర్తి చేయాలన్నారు. బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరయ్యేలా వెసులుబాటు కల్పించాలన్నారు. లబ్ధిదారులు ముందుకొచ్చేలా చైతన్యం తేవాలన్నారు. ఎస్ఈ మాట్లాడుతూ.. జిల్లాలో 27 వేల సర్వీసులకు సౌర ఫలకాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో జిల్లా ముందుండి, ఇంకా సమష్టిగా కృషి చేయాలని కోరారు. [illegible]

మాట్లాడుతున్న వనజ

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, విద్యార్థులు

విశ్వ మానవుడు గాంధీజీ

నిడమర్రు, న్యూస్‌టుడే: విశ్వ మానవుడు గాంధీజీ అని.. ఆయన అనుసరించిన సత్యం, అహింస, స్వదేశీ మార్గాలు మానవాళి వికాసానికి దోహదపడుతున్నాయని సర్వోదయ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బందకాని ప్రసాదరావు అన్నారు. పెదనిండ్రకొలను గాంధీ భవనంలో బుధవారం గాంధీ సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. హింసకు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికాలో మొదటిసారి సత్యాగ్రహంతో పోరాటానికి నాంది పలికారన్నారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో సత్యాగ్రహి ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు గాంధీజీ, మూర్తిరాజు సత్యవతీదేవి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. పత్సమట్ల లక్ష్మీపతిరాజు, పెన్మత్స సత్తిరాజు, ఎంసీహెచ్ అప్పారావు, సత్యనారాయణమూర్తి, వేగేశ్న వెంకట సుబ్బరాజు, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

18న ధర్నాకు మద్దతు: ఏపీటీఎఫ్

ఏలూరు విద్య విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని కోరుతూ.. ఈ నెల 18న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు తాము మద్దతు ఇస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర తెలిపారు. ఏపీటీఎఫ్ నాయకులు, జిల్లా ఉప కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని వారు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

సరకుల రవాణాపై దృష్టి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారీ వాహనాల్లో సరకుల రవాణాపై అధికారులు దృష్టి సారించాలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో రవాణా శాఖాధికారులతో బుధవారం సమావేశమై మాట్లాడారు. పరిమితికి మించి సరకులు రవాణా చేసే వాహనాలపై నిఘా పెంచాలన్నారు. రవాణా చట్టం ప్రకారం వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

దూరాభారం.. మేమెళ్లలేం..

అధికారుల అత్యుత్సాహం.. మూతపడిన ప్రాథమికోన్నత పాఠశాలలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక సంస్కరణలతో తొమ్మిది రకాల బడులను అమలులోకి తీసుకువచ్చింది. ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి తగ్గించి ప్రాథమిక పాఠశాలలుగా మార్చారు. అలాగే మండలానికి రెండు చొప్పున అప్‌గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలలుగా తీర్చిదిద్దారు. కొన్నింటిని స్థాయి తగ్గించడం సబబే అయినా, మరికొన్ని పాఠశాలలను నిబంధనలకు విరుద్ధంగా చేశారు. ఉన్నత పాఠశాలలు దూరంగా ఉండగా సరైన రవాణా సౌకర్యం లేక చదువుకు దూరమవుతున్నారు. పలువురు ప్రైవేటు పాఠశాలల బాట పట్టారు. కలిదిండి మండలంలో ఆరు యూపీ పాఠశాలల్లో ఒక్క పాఠశాలే విలీనం కాగా మిగిలిన అయిదు యథాతథంగా కొనసాగుతున్నాయి. ముదినేపల్లి మండలంలో మాత్రం ఉన్న తొమ్మిది పాఠశాలలను విలీనం చేశారు. దాదాపు 22 రోజుల పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పోరాటంతో మంత్రి లోకేశ్ చొరవతో కోడూరు యూపీ పాఠశాల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

ఆందోళన చేస్తున్న కోడూరు విద్యార్థులు (పాత చిత్రం)

మచ్చుకు కొన్ని..

☛ ముదినేపల్లి మండలంలో ప్రాథమికోన్నత తరగతుల విలీన సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో తిరిగి అభిప్రాయాలు, తీర్మానాలు సేకరించారు.

జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాలల వివరాలు..	
గతంలో	201
ప్రస్తుతం	78

వాటిని కొనసాగించాలని, లేకుంటే ప్రైవేటు పాఠశాలలకు వెళ్లడం తప్పదని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

☛ దాకరం యూపీ పాఠశాల విలీనంతో 4 కిలోమీటర్లు జాతీయ రహదారిపై వెళ్లాలి. నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో వారిలో ఎక్కువ మంది ప్రైవేటు పాఠశాలల్లో చేర్చుతామని స్పష్టం చేశారు.

☛ మండవల్లి మండలం పెనుమాకలంక యూపీని ఇంగిలింపాకలంకలో విలీనం చేశారు. 22 మంది పిల్లలు అక్కడకు వెళ్లాలంటే సుమారు 6 కిలోమీటర్లు మేర రహదారి దారుణంగా ఉండటంతో పాటు రవాణా సౌకర్యం లేదు. వారు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

తీర్మానాలు తీసుకుని మార్పు: డీఈవో

డీఈవో వెంకట లక్ష్మమ్మను సంప్రదించగా అన్ని పాఠశాలల నుంచి తీర్మానాలు తీసుకునే మార్పు చేశామన్నారు. కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల పాఠశాలల విలీనం కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారులు చేశారన్నారు. అప్పట్లో ఎవరూ అభ్యంతరాలు చెప్పలేదని, ప్రస్తుతం అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నామన్నారు. వాటిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించనున్నామని వివరించారు.

నిబంధనలు ఘనం.. అమలు శూన్యం

ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరిపై నడిపించే బోట్లు, లాంచీల చోదకులకు లైసెన్సులు, లైఫ్‌జాకెట్లు ఉంటేనే నదిలో రాకపోకలకు కాకినాడ పోర్టు అధికారులు అనుమతులివ్వాలని ప్రభుత్వం షరతులు విధించింది. కానీ ఆదాయం ఎక్కువ వస్తుందని లైసెన్సులు, లాంచీలు లేకపోయినా ఫెర్రీపాటల్లో పాల్గొనడానికి మండల అధికారులు అనుమతులిస్తున్నారు. 2025-26 సంవత్సరానికి ఏప్రిల్ 4న మండల, పంచాయతీ అధికారులు నిర్వహించిన పట్టిసీమ ఫెర్రీ పాటను రూ.11.85 లక్షలకు ఖరారు చేసి భక్తుల వద్ద రూ.30 వసూలు చేయాలన్నారు. ఆ రేవు పాటదారుడు వద్ద లాంచీ లేదు. పది రోజుల్లో తీసుకొస్తానంటే అధికారులు అతడికి అనుమతి ఇవ్వడం శోచనీయం. ఇప్పటికీ లాంచీ తీసుకు రాకుండా లైసెన్స్ లేని పడవపై రూ.50 తీసుకుని భక్తులను దాటిస్తున్నారు. స్థానిక మహిళ జిల్లా అధికారులకు ఈ నెల ఒకటిన ఫిర్యాదు చేయడంతో వారం నుంచి పడవను నిలిపేసి అనుమతి పత్రాలు అందజేయాలని పాటదారుడికి అధికారులు నోటీసులు జారీ చేశారు.

పట్టిసీమ వద్ద పడవపై నది దాటుతున్న భక్తులు (ఇటీవల తీసిన చిత్రం)

28న జాయింట్ కౌన్సిల్ సభ్యులతో..

పోలవరం, పురుషోత్తపట్నం ఫెర్రీపాటదీ ఇదే పరిస్థితి. సోమవారం జాయింట్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో నిర్వహించిన వేలం పాట రసాభాసగా మారడంతో వాయిదా పడింది. నలుగురు రేవు పాటను దక్కించుకునేందుకు ముందుకొచ్చారు. వీరిలో ఒకరి వద్ద లాంచి, మరొకరి వద్ద లైసెన్స్ పత్రాలు లేవు. పది రోజుల్లో లాంచీ, లైసెన్స్ తీసుకొస్తానని వారు చెప్పడం గమనార్హం. గురువారం పోలవరంలో వేలంపాట నిర్వహించాల్సి ఉండగా జడ్పీ సీఈవో నుంచి ఉత్తర్వులు రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాసబాబు పేర్కొన్నారు. ఈనెల 28న నలుగురు ఫెర్రిపాటదారులు, జాయింట్ కౌన్సిల్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.

సమర్థంగా విధుల నిర్వహణ: పద్మశ్రీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిబద్ధత, సేవా మార్గంలో పని చేసి ఉద్యోగోన్నతులు పొందడం ఆనందదాయకమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జడ్పీ యాజమాన్యంలో దిగువ శ్రేణి సహాయకులుగా సేవలందిస్తున్న ఎనిమిది మందికి ఎగువ శ్రేణి సహాయకులుగా ఉద్యోగోన్నతి లభించింది. స్థానిక జడ్పీ కార్యాలయంలో బుధవారం ఛైర్‌పర్సన్ చేతులమీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి ఉత్తర్వు పొందిన సిబ్బందితో జడ్పీ ఛైర్‌పర్సన్

బెదిరించి నగదు లాక్కెళ్లిన దొంగల అరెస్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఒకరిని బెదిరించి నగదు లాక్కెళ్లిన దుండగులను జంగారెడ్డిగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ సుభాష్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణం సుబ్బంపేటకు చెందిన నార్ని వెంకట సుబ్బారావు మంగళవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. నాగులగూడెం పెట్రోల్ బంకు సమీపంలో కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేటకు చెందిన నేకూరి ప్రదీప్‌కుమార్, జువ్వ సురేశ్, పాలమోలు కల్యాణ్‌లు అడ్డగించారు. వారు వెంకట సుబ్బారావును బెదిరించి అతడి వద్ద ఉన్న చరవాణి, రూ.5 వేలు లాక్కుని అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై బాధితుడు జంగారెడ్డిగూడెం పోలీసులను ఆశ్రయించగా బుధవారం ముగ్గురు నిందితులను స్థానిక బైపాస్ రోడ్డులో ఎస్సై జబీర్ అదుపులోనికి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి చరవాణి, రూ. వెయ్యి నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

పోక్సో కేసులో ఇద్దరు నిందితులకు జీవితఖైదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు జీవితఖైదు విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పునిచ్చారు. డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరు మండలం కేపీపాలెంసౌత్‌కు చెందిన మైలాబత్తుల దిలీప్, మైలాబత్తుల కమల్‌కుమార్, బాలం శివ 2016 మే 5న ఒక గ్రామానికి చెందిన బాలికపై లైంగిక వేధింపులు, దాడి, నేరపూరితమైన బెదిరింపులు, మహిళ గౌరవానికి విఘాతం కల్పించారని బాధితురాలు అదే ఏడాది మే 9న మొగల్తూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రక్రియ పూర్తిచేసి న్యాయస్థానంలో నివేదించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి మైలాబత్తుల దిలీప్, బాలం శివపై నేరం రుజువు కావడంతో వారిద్దరికీ చెరో ఆరేళ్ల కఠిన కారాగార శిక్షతో జీవిత ఖైదు, ఒక్కొక్కరికీ రూ.25వేల చొప్పున అపరాధ రుసుము విధిస్తూ తీర్పునిచ్చారు. మైలాబత్తుల కమల్‌కుమార్‌పై అభియోగం వీగిపోవడంతో నిర్దోషిగా తేల్చి విడుదల చేశారని డీఎస్పీ వివరించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

మహిళను స్తంభానికి కట్టేసి దాడి

వివాహేతర సంబంధమే కారణం

పాలకోడేరు, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక మహిళను గుడి వద్ద స్తంభానికి కట్టేసి కొట్టిన అమానుష ఘటన బుధవారం పాలకోడేరు మండలంలో జరిగింది. పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం.. మోగల్లు గ్రామానికి చెందిన సుబ్బారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతను కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తూ అదే గ్రామానికి చెందిన మరో ఒంటరి మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. సుమారు రెండు నెలల కిందట సమీప మండలమైన అత్తిలిలో ఇల్లు అద్దెకు తీసుకుని ఆమెతో సహజీవనం సాగిస్తున్నాడు. ఇతని కుమారుడు దుబాయ్ నుంచి పంపుతున్న సొమ్ముతో పాటు ఇతర ఆస్తి దస్త్రాలు కూడా ఆమెకు ఇవ్వడంతో భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు పలుమార్లు తీరు మార్చుకోవాలని మందలించినా సుబ్బారావులో ఎటువంటి మార్పు రాలేదు. విసిగిపోయిన అతని భార్య, కుటుంబ సభ్యులు బుధవారం వేకువజామున అత్తిలిలో ఉన్న సుబ్బారావు, ఒంటరి మహిళను గ్రామానికి తీసుకొచ్చి స్థానిక గుడి వద్ద ఉన్న షెడ్డులోని స్తంభానికి కట్టి కొట్టినట్లు సమాచారం. పోలీసులకు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకుని మహిళను విడిపించి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు పాల్పడిన సుబ్బారావు భార్యతో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో జూద శిబిరంపై దాడి

రూ.2,70,000 స్వాధీనం, కేసు నమోదు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం సాలిపేట రోడ్డులోని డీకేడీ సత్యనారాయణ ఇంట్లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై మంగళవారం రాత్రి పోలీసులు మెరుపు దాడి చేశారు. డీకేడీ సత్యనారాయణతో పాటు వీరమనేని వెంకట సత్య జగదీశ్‌కుమార్, చీకటి రామారావు, మొరారినేని చంద్రశేఖర్, బిక్కిన వెంకటేశ్వరరావు, కొల్లూరి రాంబాబు, దాసరి రామచంద్రరావు, నాయుడు వెంకటేశ్వరరావు, మట్టా అజయ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకుని.. వీరివద్ద నుంచి రూ.2,70,000 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా జంగారెడ్డిగూడెం, టి.నర్సాపురం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, సత్తుపల్లి మండలాలకు చెందిన వారిగా గుర్తించామని... వీరిపై ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీఐ సుభాష్ వెల్లడించారు.

విత్తన శుద్ధి కర్మాగారంలో విజిలెన్స్ తనిఖీలు

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు సొసైటీకి చెందిన వరి విత్తనశుద్ధి కర్మాగారంలో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ డీఎస్పీ తాతారావు ఆధ్వర్యంలో సొసైటీ, విత్తనశుద్ధి కర్మాగారాల్లోని వరి విత్తనాల నిల్వలు, దస్త్రాలు పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఎరువుల అమ్మకాలకు సంబంధించి కర్మాగారానికి 2027 వరకు లైసెన్స్ ఉందన్నారు. మార్క్‌ఫెడ్ నుంచి ఫారమ్-ఓ రెన్యువల్ చేయించుకోవాలన్నారు. అప్పటి వరకు ఎరువుల అమ్మకూడదని సొసైటీ సీఈవో సుబ్బారావును ఆదేశించారు. ఏడీఏలు అనిల్‌కుమార్, డీవీ కృష్ణ, ఇన్‌ఛార్జి ఏవో సృజన పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో మండలంలోని బత్తులవారిగూడేనికి చెందిన చాకిరి రాజేశ్ బాబు(20) మృతి చెందాడు. మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సత్య శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండలంలోని బత్తులవారిగూడెం నుంచి చాకిరి రాజేశ్‌బాబు, సిద్ధమూరి సిరిల్ బాబు ద్విచక్రవాహనంపై నూజివీడు వస్తున్నారు. ఫైర్ స్టేషన్ వద్దకు వచ్చే సరికి యానాది కాలనీలో నుంచి టీవీఎస్ మోపెడ్‌పై వస్తున్న సూరజ్ రహదారిపైకి ఎక్కేందుకు యత్నిస్తున్నాడు. పల్సర్ వాహనంపై అతి వేగంగా వచ్చిన వ్యక్తులు టీవీఎస్ మోపెడ్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో సూరజ్, రాజేశ్ బాబు, సిరిల్ బాబులకు తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురిని ఆస్పత్రికి తరలించగా రాజేశ్‌బాబు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. ఈ సంఘటన పైన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాజేశ్ బాబు (పాత చిత్రం)

వ్యాను ఢీకొని ట్రాక్టరు డ్రైవర్..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ట్రాక్టర్‌ను మినీ వ్యాను ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందిన ఘటన తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి జాతీయ రహదారి 216ఏపై బుధవారం చోటు చేసుకొంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ద్వారకాతిరుమల మండలం కోడిగూడెం గ్రామానికి చెందిన దిర్శిపాము శ్రీను(40) ట్రాక్టర్ డ్రైవర్. ఆయన కోడి పెంట లోడు కోసం ట్రాక్టర్‌పై తణుకు వెళ్తుండగా పెదతాడేపల్లి జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి మామిడి కాయల లోడుతో వస్తున్న మినీ వ్యాను ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ శ్రీను ఇంజిన్ చక్రం కింద పడి మృతి చెందారు. చిత్తూరు జిల్లా బంగారుపాలేనికి చెందిన పనిగంటి హరీశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై గ్రామీణ ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనా స్థలిలో వాహనాలు

శ్రీను (పాతచిత్రం)

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్. VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

JOBS

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

REAL ESTATE

LAND FOR SALE

మెగా ★అవకాశం★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

తాడేపల్లిగూడెం మండలం, అప్పారావుపేట గ్రామంలో 1 ఎకరం పొలం, మూడు పంటలు పండుచున్నది, బోరు నీరు సదుపాయంతో పుల్లాయిగూడెం రోడ్డులో అమ్మకమునకు కలదు. ✆ 99124 79078.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.96 పైగా
తణుకు ఆఫీసు: 08819-224254

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

పోలీసుస్టేషన్ వద్ద నిరసన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: తమ గ్రామానికి చెందిన లక్ష్మణుడు అనే వ్యక్తిని కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని వీరన్నపాలేనికి చెందిన గ్రామస్థులు, బాధితుని బంధువులు బుధవారం రాత్రి బుట్టాయగూడెం పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేశారు. స్టేషన్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని కోరుతూ పలు నినాదాలు చేశారు. ఒక కేసు విషయమై పిలిచి కొట్టారని ఆరోపిస్తున్నారు. బాధితుడ్ని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

ఆందోళన చేస్తున్న గ్రామస్థులు, బంధువులు

గురుకుల విద్యార్థులకు అంతర్జాతీయ ర్యాంకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గురుకులానికి చెందిన అయిదుగురు విద్యార్థులు ఎస్ఓఎఫ్ (సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్)లో అంతర్జాతీయ స్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు భీమడోలు రాజారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 72 దేశాల నుంచి 96,449 మంది విద్యార్థులు ఎస్ఓఎఫ్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. గురుకులం నుంచి 158 పాల్గొనగా సీహెచ్.సాహస్ 131, డి.వర్షవర్ధన్ 150, ఎ.పాల్షన్ 149, జి.హర్షవర్ధన్ 176, టి.మురళి 12,101 ర్యాంకులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కృష్ణా డెల్టా శివారుకు నీరివ్వాలని ఆందోళన

ఏలూరు వన్‌టౌన్, పెదపాడు, న్యూస్‌టుడే: కృష్ణా డెల్టా శివారు ప్రాంత భూములకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ.. ఏలూరు - కైకలూరు, వట్లూరు - పెదపాడు రహదారులపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరందక నారుమళ్లు, నాట్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ మండలంలో పదివేల ఎకరాలకు పైగా నీరందడం లేదన్నారు. మాదేపల్లి కాలువ గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిందని, దాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. రెండ్రోజుల్లో నీరు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పచ్చ జెండాలు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న రైతులు

(c) eenadu

ఏలూరు

●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని విశ్రాంత సహాచార్యులు ఎల్.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా స్థాయి శిక్షణ కేంద్రంలో బుధవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. వాతావరణ మార్పులతో జ్వరాలొచ్చే అవకాశముందని, విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 250 మంది విద్యార్థులు, సిబ్బందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. డీఎల్‌టీసీ వైస్ ఛైర్మన్ భాస్కరరామం, ఇన్‌ఛార్జి అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం తదితరులున్నారు.

పరిశ్రమను ఆదుకోవాలని వినతి

మంత్రి, కలెక్టర్‌కు తివాచీ చూపుతోన్న ఇంతియాజ్ అహ్మద్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలో ప్రసిద్ధిగాంచిన తివాచీ పరిశ్రమకు ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని ఏలూరు కార్పెట్ సంస్థ ప్రతినిధి ఇంతియాజ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో మంత్రిని సంస్థ ప్రతినిధులు బుధవారం కలిసి తివాచీలు చూపించారు. తివాచీ పరిశ్రమకు పూర్వ వైభవం వచ్చేలా తోడ్పాటునివ్వాలని వారు కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు టూటౌన్: 80085 74487	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ? శాంతినగర్ రెండో వీధి పెట్రోల్ బంకు వైపు చెత్తకుప్పలు పేరుకుపోయాయి. పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తొలగించడం లేదు. **- వెంకటేశ్వరమ్మ**

? రెండో పట్టణం పవరుపేట గిలకలగేటు నాలుగో నంబరు రోడ్డులోని ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో చెత్తాచెదారం వేస్తున్నారు. పరిసరాలు దుర్గంధంగా మారుతున్నాయి. **- నాగమణి**

✔ ఆయా సమస్యలు నా దృష్టికి రాలేదు. చెత్త పారబోయకుండా చర్యలు తీసుకుంటాం. **- చంద్రయ్య, సహాయ కమిషనర్**

? శాంతినగర్ 13వ రోడ్డులో కుళాయిల నుంచి మురుగునీరు సరఫరా అవుతోంది. దుర్వాసన వస్తోంది. **- నాగేశ్వరరావు**

✔ పైపులైనులు లీకేజీ అవుతుండొచ్చు. వాటిని బాగు చేయిస్తాం. **- సాంబశివరావు, నీటి నిర్వహణ పనుల ఏఈ**

? బాలాజీ థియేటర్ సమీప జంగావారివీధిలోని ఖాళీ స్థలంలో చెత్త వేస్తున్నారు. దోమలు విజృంభిస్తున్నాయి. **- శేషగిరిరావు**

✔ ఖాళీ స్థలంలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. యజమానులకు నోటీసులిస్తాం. **- శివారెడ్డి, ఉప కమిషనర్**

పెదపాడు, న్యూస్‌టుడే: ? స్థానిక బస్టాండ్ కూడలి వద్ద రోడ్డుకు అడ్డుగా ఆటోలు నిలిపివేస్తున్నారు. పాఠశాల విద్యార్థులు ఇళ్లకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. **- సురేశ్**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- శారదాసతీశ్, ఎస్సై**

లోపాల వెల్లువ!

● నిరుపయోగంగా యంత్రాలు
● రూ.లక్షల ప్రజాధనం వృథా

భీమడోలు మండలం కోడూరుపాడులో నిరుపయోగంగా మారిన పాల సేకరణ పరికరమిది. ఇక్కడ మూడున్నరేళ్ల కిందట పాల వెల్లువ కేంద్రం ఏర్పాటు చేశారు. పాలు పోసేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. ఫలితంగా కేంద్రం ఆరంభ శూరత్వంగా మారింది.

భీమడోలు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పోషణే జీవనాధారం. రైతులకు అండగా ఉంటాం, వారికి మేలు చేస్తామన్న ముసుగులో.. గత వైకాపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు శరాఘాతంలా మారాయి. గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల ద్వారా 'పాల వెల్లువ' పథకాన్ని ప్రారంభించి.. రైతుల నుంచి పాల సేకరణకు యంత్ర పరికరాలు సమకూర్చింది. ఈ పథకం నిర్వహణ, పర్యవేక్షణకు యంత్రాంగం లేకపోవడంతో.. ప్రక్రియ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.

నష్టం మిగిల్చిన పథకం.. గ్రామాల్లో మహిళా పాల వెల్లువ పథకం పేరుతో మినీ బీఎంసీయూ(మినీ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు) ఏర్పాటు చేశారు. పాడి రైతుల నుంచి పాలు సేకరించి.. వాటిని శీతలీకరించి.. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే డెయిరీలకు పంపాలన్న ఉద్దేశంతో.. కంప్యూటర్, వెన్న శాతం, తూకం పరికరాలు సమకూర్చారు. తొలినాళ్లలో సరైన విధివిధానాలు లేకపోవడంతో యూనిట్లు మూతపడ్డాయి. పరికరాలు తుప్పు పట్టి పనికిరాకుండా పోయాయి.

దుద్దేపూడిలో దెబ్బతిన్న పరికరాలు

ఎందుకు పనికిరాకుండా.. 'పాల వెల్లువ'లో భాగంగా ఉంగుటూరులో 16, భీమడోలు మండలంలో 8 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎక్కడా సొంత భవనాలు ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం అన్ని కేంద్రాలూ మూతపడ్డాయి. 'పాల వెల్లువ పథకం ప్రస్తుతం నిర్వహణలో లేదు. కూటమి ప్రభుత్వం ఎండీఎస్ఎస్(సహకార మహిళా పాల సంఘాలు)ను ప్రోత్సహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాల సేకరణకు చర్యలు తీసుకుంటున్నాం' అని పశుసంవర్ధకశాఖ భీమడోలు ఏడీ రవిచంద్ తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: తంగెళ్లమూడి ఉపకేంద్రం పరిధిలో తీగలు మార్చడం, చెట్ల కొమ్మలు తొలగింపు పనులు చేస్తున్నందున.. గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామని ఈఈ తెలిపారు. ఎమ్మార్సీ కాలనీ, గవరపేట, మాదయ్యగారి తోట, కబాడీగూడెం, యాదవ్ నగర్, తంగెళ్లమూడి కాలనీ, ఆర్ఆర్ పేట, బడేటి నగర్, రెప్పల్లి వీధి, శివగోపాలపురం, రాజీవ్ నగర్, లంకపేట తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

చాటపర్రు పరిధిలో రేపు.. చాటపర్రు విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. చాటపర్రు, చాటపర్రు రోడ్డు, తిమ్మారావుగూడెం, కోటేశ్వర దుర్గాపురం, సీబీఎన్ కాలనీ, కొమడవోలు పీడర్‌లోని కొమడవోలు, హమాలీ కాలనీ, దుర్గా గ్రాండ్ సిటీ, అందమమ్మ తోట, మారుతీనగర్, మన్నేమమ్మ కాలనీ, రామానగర్, నాగేంద్రనగర్, శ్రీరామ్‌నగర్ కాలనీ, శాస్త్రి కాలనీ, చెంచుల కాలనీ, ఆటో నగర్, తూర్పులాకులు, సాయినగర్, ఎన్టీఆర్ నగర్, మల్కాపురం, ఇంది రమ్మ కాలనీ, మాదేపల్లి రోడ్డు ఫీడర్‌లోని పోణంగిలో తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పెదపాడు: పాతముప్పర్రు, కలపర్రు, పెదపాడు, వీపూరు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ తెలిపారు.

మంత్రిని కలిసిన జనసేన నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ బుధవారం సాయంత్రం ఏలూరొచ్చారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహంలో ఆయన్ను ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, పార్టీ నాయకుడు నారా శేషు తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: చింతమనేని

నీరు విడుదల చేసి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి, న్యూస్‌టుడే: రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కొప్పులవారిగూడెంలో పోలవరం కుడికాలువ వద్ద బుధవారం లాకులు వదిలి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గోదావరి నీటికి హారతి ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. తాజాగా విడుదల చేసిన నీటి ద్వారా జోగన్నపాలెం, దెందులూరు, శ్రీరామవరం, కొత్తగూడెం తదితర గ్రామాల్లోని ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ● 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా గార్లమడుగు, పెదవేగి, న్యాయంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రభాకర్ పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధిపై కరపత్రాలు పంచిపెట్టారు. ● పెదవేగి వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. చింతమనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సొసైటీ ఛైర్మన్ తాతా సత్యనారాయణ, సభ్యులు కొమ్మిన సతీశ్, పోతురాజు రాటాలుతో ప్రమాణం చేయించారు.

రైతులకు మెరుగైన సేవలు: పత్సమట్ల

వృద్ధురాలి సమస్య ఆలకిస్తున్న ధర్మరాజు

నిడమర్రు, న్యూస్‌టుడే: సహకార సంఘాల త్రిసభ్య కమిటీ పాలకవర్గాలు రైతులకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. పెదనిండ్రకొలనులో బుధవారం నిర్వహించిన త్రిసభ్య కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు కమిటీ అధ్యక్షుడిగా కందులపాటి సత్యనారాయణ, సభ్యులుగా బద్దిరెడ్డి శ్రీనివాస్, అల్లూరి గోపాలకృష్ణంరాజులతో ప్రమాణం చేయించారు.

● ఎన్నికల హామీలన్నీ అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరణ చూరగొంటోందని ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. 'పల్లెపల్లెకు పత్సమట్ల'లో భాగంగా బుధవారం మండలపర్రులో పర్యటించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

నిడమర్రు గ్రామీణం: బువ్వనపల్లి, ఎనికేపల్లి, అడవికొలను గ్రామాల్లో ఎమ్మెల్యే పత్సమట్ల బుధవారం పర్యటించారు. స్థానికులతో సమావేశమై, వారి సమస్యలు తెలుసుకున్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం: బడేటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా బుధవారం 42వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అంతకుముందు ఇంటింటికీ వెళ్లి సర్కారు ఏడాది పాలనలో ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను వివరించారు. తెదేపా నాయకులు పార్థసారథి, వెంకటరత్నం, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన

ఉంగుటూరు: డెంగీపై అవగాహన అవసరమని పూళ్ల సీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మణరావు అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కైకరంలో అవగాహన ప్రదర్శన చేపట్టారు.

మధ్యవర్తిత్వం పాత్ర కీలకం

ర్యాలీలో న్యాయమూర్తి, న్యాయవాదులు, విద్యార్థులు

భీమడోలు, న్యూస్‌టుడే: కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం పాత్ర కీలకమని.. దీనిపై కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులు అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి అన్నారు. స్థానిక న్యాయస్థానం ఆధ్వర్యంలో మీడియేషన్ ఫర్ నేషన్ నినాదంతో బుధవారం వన్ కె వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, విద్యార్థులు అవగాహన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశానుసారం 90 రోజులు మీడియేషన్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

పెదపాడు, న్యూస్‌టుడే: నాయుడుగూడేనికి చెందిన విద్యార్థిని తబితశ్రీ డిగ్రీ చదువుకు వల్లూరి సుష్మ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ దంపతులు వెంకటకృష్ణయ్య, సుభద్రాదేవి బుధవారం రూ.24 వేలు ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థిని చదువుకు సహకారం అందజేస్తామని వారు తెలిపారు.

సీసీ కెమెరాల వితరణ

ఉంగుటూరు: పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సాయం ఎనలేనిదని ప్రధానోపాధ్యాయుడు తోట పోతురాజు అన్నారు. నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1988-89 మధ్య పదో తరగతి చదివిన విద్యార్థులు సీసీ కెమెరాలు సమకూర్చారు.

ఐసీఎం అగ్ర పీఠాధిపతికి సన్మానం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ నూతన అధ్యక్షుడిగా ఐసీఎం సంఘాల అగ్ర పీఠాధిపతి బిషప్ నక్కా జాన్ ఎస్‌డీ రాజు ఎన్నికయ్యారు. స్థానిక ఐసీఎం చర్చి ఆవరణలో ఆయన్ను పలు ఐసీఎం సంఘాల పాస్టర్లు, ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. ఎన్.డానియల్, ఎన్.జాన్‌లియో, ఆర్.రవికుమార్, రెవ.యోబు, ఏసురత్నం, ఆర్.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు కార్డు పొందిన రైతులకు రుణం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కౌలు కార్డులు పొందిన ప్రతి రైతుకు రుణం ఇప్పిస్తామని, వరి పంట బీమా చేయించుకోవాలని ఏడీఏ ఎ.అనిల్‌కుమారి సూచించారు. పోణంగిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. అక్కడ నూతన వంగడాలపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్, కౌలు కార్డులపై సూచనలిచ్చారు.

కూడలి.. ప్రమాద లోగిలి

గణపవరం మండలం వరదరాజపురం చెక్‌పోస్టు కూడలిలో రహదారి ఛిద్రమైంది. వాహనదారులు దెబ్బతిన్న రోడ్డును గమనించక, వేగాన్ని అదుపు చేయలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. వివిధ గ్రామాల ప్రజలు మండల కేంద్రం గణపవరం చేరుకునేందుకు ప్రధాన మార్గం కావడంతో.. రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రాధాన్యమున్న రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేయకపోవడంతో పలువురు పెదవి విరుస్తున్నారు. చెక్‌పోస్టు కూడలిలోని రహదారికి త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని తాడేపల్లిగూడెం ర.భ.శా. ఏఈ రవిబాబు తెలిపారు.

- న్యూస్‌టుడే, వరదరాజపురం(గణపవరం)

IN THE COURT OF THE HON IVth ADDL CIVIL JUDGE (EXCISE COURT JUNIOR DIVISION,ELURU) O.S.No.17/2025

Between:
REPAKA VENKATA MANIKIKYA CHANDRA SEKHAR ...Plaintiff
Smt.KORUKONDA KOTESWARI DHANA LAKSHMI @LAKSHMI &Others...Defendants
TO:
D2.Smt. Korukonda Lalitha Sai Apparao, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.
D3. Korukonda Karthik, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.

(2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తల్లి గారు గార్డియన్ గా 1వ ప్రతి వాది హాజరు కాగలరు)

పై నెంబరు గ్రంధములో Deceased Borrower Korundona Divya Apparao Rama krishna వాదికి వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీని వసూలు చేసు కొనుటకు దాఖలు చేసిన పై నెంబరు దావాలో 2,3 ప్రతివాదులు తరువున గార్డియన్ అయిన Smt. Korukonda Koteswari Dhana lakshmi @Lakshmi,ది.24-07-2025వ తేదిన ఉదయం10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుటస్వయంగా గాని,అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియ జేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు చేయబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

శ్రీ పి.బి. నరసింహమూర్తి
అడ్వకేట్,ఏలూరు

IN THE COURT OF THE HON IVth ADDL CIVIL JUDGE (EXCISE COURT JUNIOR DIVISION,ELURU) IA 105/2025 O.S.No.18/2025

Between :
REPAKA RAVEENDRA KUMAR ...Petitioner/Plaintiff
Smt.KORUKONDA KOTESWARI DHANA LAKSHMI @ LAKSHMI & OTHERS .. Respondents/Defendants
TO:
R1.Smt.Korukonda Koteswari Dhanalakshmi @Lakshmi,W/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters, Agragaram , Eluru,
R2. Korukonda Lalitha Sai Apparao, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.
R3. Korukonda Karthik, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.
R4. Korukonda Janakamma , S/o. Late Korundona Apparao ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.

(2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తల్లి గారు గార్డియన్ గా 1వ ప్రతి వాది హాజరుకాగలరు)

పై నెంబరు గ్రంధములో Korundona Divya Apparao Rama krishna చనిపోయినందున వారు ఆర్.ఆర్.పేట ఇండియన్ బ్యాంకులో ఆస్తి హామీ పెట్టి లోను తీసుకుని సదరు బ్యాంకువారు సదరు ఆస్తిన్ని అమ్మగా బ్యాంకు బాకీ పోను మిగతా బ్యాలెన్స్ అమౌంట్ వాదికి రావల్సిన బాకీ వసూలుచేసుకొనుటకు కోర్టు ఆర్డరు ప్రకారం రూ.15,03,157/-లు అకౌంట్ లో వున్న సొమ్మును జప్తుచేయమని కోర్టులో దాఖలు చేసిన పై నెంబరు ఐ.ఎ లో R1 to R4 ప్రతివాదులకు ఏమైన అభ్యంతరము ఉన్న యెడల ది.24.07.2025వ తేదిన ఉదయం10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు చేయబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

శ్రీ పి.బి. నరసింహమూర్తి
అడ్వకేట్,ఏలూరు

IN THE COURT OF THE HON IVth ADDL CIVIL JUDGE (EXCISE COURT JUNIOR DIVISION,ELURU) IA 102/2025 O.S.No.17/2025

Between:
REPAKA VENKATA MANIKIKYA CHANDRA SEKHAR ...Petitioner/Plaintiff
Smt.KORUKONDA KOTESWARI DHANA LAKSHMI @LAKSHMI & OTHERS .... Respondents/Defendants
TO:
R1.Smt.Korukonda Koteswari Dhanalakshmi @Lakshmi,W/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters, Agragaram , Eluru.
R2. Korukonda Lalitha Sai Apparao, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.
R3. Korukonda Karthik, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.
R4. Korukonda Janakamma, W/o. Late Korundona Apparao R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.

(2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తల్లి గారు గార్డియన్ గా 1వ ప్రతి వాది హాజరుకాగలరు)

పై నెంబరు గ్రంధములో Korundona Divya Apparao Rama krishna చనిపోయినందున వారు ఆర్.ఆర్.పేట ఇండియన్ బ్యాంకులో ఆస్తి హామీ పెట్టి లోను తీసుకుని సదరు బ్యాంకువారు సదరు ఆస్తిన్ని అమ్మగా బ్యాంకు బాకీ పోను మిగతా బ్యాలెన్స్ అమౌంట్ వాదికి రావల్సిన బాకీ వసూలుచేసుకొనుటకు కోర్టు ఆర్డరు ప్రకారం రూ.13,30,331/-లు అకౌంట్ లో వున్న సొమ్మును జప్తుచేయమని కోర్టులో దాఖలు చేసిన పై నెంబరు ఐ.ఎ లో R1 to R4 ప్రతివాదులకు ఏమైన అభ్యంతరము ఉన్న యెడల ది.24.07.2025వ తేదిన ఉదయం10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు చేయబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

శ్రీ పి.బి. నరసింహమూర్తి
అడ్వకేట్,ఏలూరు

IN THE COURT OF THE HON IVth ADDL CIVIL JUDGE (EXCISE COURT JUNIOR DIVISION,ELURU) O.S.No.18/2025

Between:
REPAKA RAVEENDRA KUMAR ...Plaintiff
Smt.KORUKONDA KOTESWARI DHANA LAKSHMI @LAKSHMI & **Others** ...Defendants
TO:
D2.Smt. Korukonda Lalitha Sai Apparao, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.
D3. Korukonda Karthik, S/o. Late Korundona Divya Apparao Rama krishna ,R/o. Flot 401, 4th Floor, sivakesava residency ,Dr.No. 4-3-19, Near police quarters , Agragaram , Eluru.

(2,3 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తల్లి గారు గార్డియన్ గా 1వ ప్రతి వాది హాజరు కాగలరు)

పై నెంబరు గ్రంధములో Deceased Borrower Korundona Divya Apparao Rama krishna వాదికి వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీని వసూలు చేసు కొనుటకు దాఖలు చేసిన పై నెంబరు దావాలో 2,3 ప్రతివాదులు తరువున గార్డియన్ అయిన Smt. Korukonda Koteswari Dhana lakshmi @Lakshmi, ది.24.07.2025వ తేదిన ఉదయం10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని,అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియ జేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు పాస్ చేయబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

శ్రీ పి.బి. నరసింహమూర్తి
అడ్వకేట్,ఏలూరు

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఏలూరు జిల్లా, ఏలూరు నగరం, బావిశెట్టివారిపేట, డోర్ నెం.12-7-59 కాపురస్థులు పల్లంట్ల దాక్టరు బాబు గారి భార్య పల్లంట్ల దుర్గ అను వారు నాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేయు నిమిత్తం నా క్లయింటు కృష్ణా జిల్లా, మచిలీపట్నం, ఆదర్శనగర్, రాడార్ స్టేషన్, 2వ రోడ్డు కాపురస్థులు (లేటు) పల్లంట్ల పాండురంగా రావు గారి కుమారుడు ఉమా మహేశ్వర రావు గారి నుండి ది.10.07.2025 తేదీన విక్రయ అగ్రిమెంటు పొంది యున్నారు. సదరు అగ్రిమెంటు రీత్యా నా క్లయింటు సక్రమమైన దస్తావేజు పొందవలసియున్నది. కావున యిందు విషయమై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ తేదీ నుండి 15 రోజుల లోపు నాకు గానీ నా క్లయింటుకు గానీ తెలియచేయగలరు. లేనిచో నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు సక్రమమైన క్రయ దస్తావేజు పొందుదురు. తదుపరి వచ్చు క్లెయిమ్‌లకు నా క్లయింటు బాధ్యత వహించజాలరు అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తి వివరం : ఏలూరు జిల్లా ఏలూరు సబ్‌డి, ఏలూరు నగరం, బావిశెట్టివారి పేట, మునిసిపల్ ఇ.పి. వార్డు, 14వ బ్లాక్ లోని టి.ఎస్. నెం. 8, 9 ల్లు దాఖలా డోరు నెం.12-7-59 రు గల చ.గ. 72-4-6 లు స్థలము, ఇందులోని అసెస్‌మెంట్ నెం.1075006355 రు గల గ్రౌండ్ ఫ్లోర్ – యమ్.టి.సి., ఫస్ట్ ఫ్లోర్ – ఎ.సి.సి పై కప్పు గల ఇల్లు వగైరా ఆస్తికి హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : అలిగి గురుపులు గారి స్థలం, పడమర : పట్నాల రామయ్య, సౌన వెంకయ్య గార్లు విక్రయించిన స్థలం, ఉత్తరం : మీ తాలూకు ఆస్తి.

యీ హద్దుల మధ్య చ.గ. 72-4-6 లు స్థలమున్నూ, ఈ స్థలములో గల ఇల్లున్నూ, యీ ఇంటికి తాలూకు యావత్తు కట్టడములు, కరెంటు సర్వీసులు, మీటర్లు, డిపాజిట్లు, నీటి శానిటరీ వసతులు మరియు ఈ ఆస్తికి పూర్వం నుంచీ గల రాకపోకల యావత్తు యాజమెంటు హక్కులతో సహా.

ఎమ్. కేదారి, డి.వి. అప్పారావు, అడ్వకేట్స్, ఏలూరు.
ఫోన్ : 94401 11127 & 83414 94545

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	లోపలికి రా చెప్తా
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	జురాసిక్ వరల్డ్ రీబర్త్
బాలాజీ	ఓ భామ అయ్యో రామ
సత్యనారాయణ స్క్రీన్ 1	సూపర్‌మ్యాన్
సత్యనారాయణ స్క్రీన్ 2	మార్గన్
సత్యనారాయణ స్క్రీన్ 3	తమ్ముడు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	వర్జిన్ బాయ్స్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ది 100
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	3 బీహెచ్‌కే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కన్నప్ప
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తమ్ముడు
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	3 బీహెచ్‌కే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
రైతు బాంధవులు, ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజానాయకులు దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి ఆశీస్సులతో నేడు గంగన్నగూడెం విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ కూచిపూడి వెంకట కిషోర్ (బాబి) గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. కుటుంబసభ్యులు
కూచిపూడి రామ్‌చంద్ | కూచిపూడి శ్రీనివాస్
కూచిపూడి హరికృష్ణ | కూచిపూడి రాధాకృష్ణ, అడ్వకేట్, ఏలూరు
గూడూరి V.S.ప్రసాద్, ఇంజనీర్ - శ్రీదేవి, ఏలూరు | మైనేని రవికుమార్-రాధిక, USA
పర్వతనేని అభిషేక్-నవ్యశ్రీ, దుబాయ్ | డా॥ రాయల చంద్రశేఖర్, ఏలూరు
రాయల గోపి, రజనీకాంత్, రాట్నాలకుంట | మందలపు జయబాబు & సన్స్, మరంగూడెం

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
మా బాల్యమిత్రుడు, శ్రేయోభిలాషి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు గంగన్నగూడెం సొసైటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్నందుకు శ్రీ కూచిపూడి వెంకట కిషోర్ (బాబి) గారు ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
అధ్యక్షులు: గంగన్నగూడెం LSCS
యిడ్పుగంటి సతీష్‌కుమార్ మరియు వారి కుటుంబసభ్యులు
శ్రీ వెంకటరమణ ఎంటర్‌ప్రైజెస్
ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్, 40-7
7వ మైలు రాయి వద్ద, ఏలూరు జిల్లా, సెల్: 97399 77444

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
రైతుబాంధవులు, దెందులూరు, MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి ఆశీస్సులతో దెందులూరు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీ గారపాటి కాండయ్య చౌదరి గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
కూచిపూడి ఉదయభాస్కర్ | కూచిపూడి ఫణికుమార్
ముక్కామల అజయకుమార్ మేనేజర్ SBI, గుంటూరు | కూచిపూడి సురేంద్ర
కూచిపూడి వెంకటకృష్ణారావు | గుణ్ణం రాధాకృష్ణ
ముళ్ళపూడి అమ్మిరాజు | కూచిపూడి గోపికుమార్
కూచిపూడి రాంబాబు | చెరుకూరి శేషారావు
కోడూరి సత్యనారాయణ | గూడపాటి మురళీకృష్ణ
ముళ్ళపూడి రవీంద్ర | ముళ్ళపూడి సుధాకర్
యిప్పిలి వెంకటేశ్వరరావు | గద్దె వెంకటరత్నం
వేమూరి మురళి | వడ్లపట్ల నరేంద్ర

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
రైతు బాంధవులు, దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి ఆశీస్సులతో దెందులూరు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా మా అన్నయ్య శ్రీ గారపాటి కాండయ్య చౌదరి గారు నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
నిఖిల్ ఎంటర్‌ప్రైజెస్, G.N.T. రోడ్, ఏలూరు - గారపాటి శ్రీనివాస్
ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ - గారపాటి సురేష్
ముక్కామల అజయ్‌కుమార్, మేనేజర్ SBI, గుంటూరు

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు
రైతు బాంధవులు, ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజానాయకులు దెందులూరు MLA శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి ఆశీస్సులతో నేడు గంగన్నగూడెం విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ కూచిపూడి వెంకట కిషోర్ (బాబి) గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ కూచిపూడి వెంకట కిషోర్ (బాబి) గారు, అధ్యక్షులు: గంగన్నగూడెం LSCS, దెందులూరు మండలం
ఘంటా ప్రసాద్ VLT
బొల్లినేని త్రిలోక్‌చంద్, వైస్ ప్రెసిడెంట్, గంగన్నగూడెం | బొల్లినేని రాజా
బొల్లినేని రాము | నెల్లూరి నగేష్‌బాబు
సుంకర రామకోటేశ్వరరావు | యలవర్తి చందు
ఉప్పలపాటి సురేంద్ర | ఈడ్పుగంటి నాని
ఉప్పలపాటి శివకుమార్ | ఈడ్పుగంటి నాగభూషణం
ఈడ్పుగంటి వెంకటరత్నం | ఉప్పలపాటి రాధాకృష్ణ
బలుసు గంగాధర్ | తుమ్మల రాంబాబు
ఈడ్పుగంటి ఉమాశంకర్, హైదరాబాద్ | చింతమనేని సురేష్
బలుసు రాంబాబు, MPTC | మొటపర్తి రమేష్
త్రిపురనేని అమర్‌చంద్, గంగన్నగూడెం గ్రామ TDP అధ్యక్షులు | పొతిరెపల్లి సురేంద్ర & బ్రదర్స్
బలుసు గిరి, బొల్లినేనివారి గూడెం | మల్లెల వెంకట్, కెనడా
ఆళ్ల సుధీర్, హైదరాబాద్ | మేడికొండ మల్లిఖార్జునరావు

(c) eenadu

భగీరథ ప్రయత్నం చేయాల్సిందే!

కుండపోత వానలు కురవాల్సిన జులై నెలలో మండు వేసవిలా భానుడు భగభగలాడుతున్నాడు. వరుణుడు కరుణించకపోవడంతో పంటకాలువల్లో నీరు ప్రవహించ లేదు. పక్షం రోజుల కిందట వేసిన వరినారు మళ్లు నీరలేక నెర్రెలిచ్చి ఎండిపోతున్నాయి. నారును కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. వరినారు చేతికందే సమయంలో పంట కాలువల్లో నీరు లేకపోవడంతో వేలాది ఎకరాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అధికారులు పరిశీలించి నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. ఏలూరు మండలం లింగారావుగూడెం, జాలిపూడిలలో కనిపించిన చిత్రాలివి. – ఈనాడు, ఏలూరు

జాలిపూడిలో నెర్రెలిచ్చిన నారు మడిని చూపుతున్న కౌలు రైతు

ఎండిపోతున్న వరినారుపై బకెట్లతో నీటిని చల్లుతున్న లింగారావుగూడెం కౌలు రైతులు శ్రీనివాసరావు, రత్నరాజు

నీరు లేక.. ఊపిరాడక!

చెరువులకు నీళ్లివ్వకపోతే చేపల సాగు కష్టమే

కలిదిండి, న్యూస్‌టుడే : 50 ఎకరాల్లో చేపల సాగు చేస్తున్నా. ఎండల తీవ్రత పెరగడంతో నీటి మట్టం తగ్గిపోతుంది. మరో 10 రోజులు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో ఉండే నీరు అడుక్కి చేరిపోయే ప్రమాదం ఉంది. ఈలోపు నీరు పెట్టకోకపోతే రూ.లక్షల్లో నష్ట మూటగట్టుకోవాల్సి వస్తుందని ఆందోళనగా ఉంది' అని కొండంగికి చెందిన ఓ చేపల రైతు వాపోతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి తలసరి ఆదాయంలో సింహభాగాన్ని అందిస్తోన్న ఆక్వా రంగం ఒడుదొడుకులు ఎదుర్కొంటోంది. ఓ వైపు రొయ్యల సాగు కత్తిమీద సాములా మారింది. ధరల పతనం.. వ్యాధుల దాడితో చెరువులు ఖాళీ అవుతున్నాయి. మరో వైపు చేపలకూ కష్టం వచ్చింది. చెరువుల్లోని నీరు అడుగంటి పోయి.. ఉక్కబోతకు కళ్లు తేలేస్తున్నాయి. చెరువుల్లో నీరు నింపకపోతే మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉంది.

కొండంగిలోని చేపల చెరువు

85 వేల ఎకరాల్లో సాగు.. కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి, మండవల్లి, కైకలూరు, ముదినేపల్లి మండలాల్లో సుమారు 85 వేల ఎకరాల్లో చేపలు, రొయ్యలు పండిస్తున్నారు. దీనిలో మూడొంతులు చేపల సాగు జరుగుతోంది. 30 వేలకు పైగా రైతులు ఈ సాగుపై ఆధారపడి ఉన్నారు.

వానాకాలంలో ఎండలు.. ఈ ఏడాది మే నెలంతా వర్షాలు పడటంతో వాతావరణం చల్లబడిపోయి చేపలు, రొయ్యలు మృత్యువాత పడ్డాయి. అవసరానికి మించి నీరు ఉండటంతో సరిపడా నీరు ఉంచి.. మిగిలిన నీటిని బయటకు వదిలేశారు. జూన్ నెలలో వానలు పడతాయన్న భావనతో ఉన్న సాగుదారులకు భానుడు షాకిచ్చాడు. భగ్గుమంటూ ఎండలు కాస్తుండటంతో చెరువుల్లో నీటి మట్టం గణనీయంగా తగ్గుముఖం పడుతోంది.

చేపకు నీరివ్వాలని.. శివారు గ్రామాలు మినహా మూడొంతుల గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీరు పుష్కలంగా ఉంది. ఈ నేపథ్యంలో కాలువలకు నీటి సరఫరా ఆశాజనకంగా ఉండటంతో చేపల చెరువులకు నీరు పెట్టుకునే వెసులుబాటు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

తాగు, సాగునీటికి ప్రాధాన్యం.. ప్రస్తుతం తాగునీటి అవసరాల నిమిత్తం నీరు విడుదల చేశారు. శివారు గ్రామాల్లోని చెరువులు నిండాల్సి ఉంది. తరువాత వ్యవసాయ భూములకు సాగునీరు సరఫరా చేస్తాం. ఆ తరవాత చేపల చెరువులకు నీరిచ్చే అంశం పరిశీలిస్తామని జల వనరుల శాఖ ఏఈ పణికుమార్ వివరించారు.

రాట్నాలమ్మకు ఆషాఢ సారె

రాట్నాలకుంట (పెదవేగి), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా రాట్నాల కుంటలోని రాట్నాలమ్మకు మహిళలు బుధవారం సారె సమర్పించారు. గార్లమడుగు, రాయన్నపాలెం గ్రామాల మహిళలు అమ్మవారిని ఆడపడుచుగా భావించి సంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు. అంతకుముందు వారికి అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

గణనాథుడికి ప్రత్యేకాలంకారం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక సత్రంపాడులోని లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం గణనాథుడిని పట్టువస్త్రాలు, వివిధ ఫలాలతో విశేషంగా అలంకరించారు. భక్తులు ఆలయ ప్రదక్షిణ చేపట్టి.. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆలయాభివృద్ధికి దాతల విరాళం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: కొత్తపేటలోని కల్యాణ వేంకటేశ్వర జానకి రామాంజనేయ గౌరీ శంకర సాయి మందిరం అభివృద్ధికి తంగెళ్ల సత్యనారాయణ, శ్రీదేవి రూ.50 వేలు విరాళమిచ్చారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. దాతలను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

జెండా ఊపి ప్రదర్శన ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులు త్వరితం పరిష్కరించవచ్చని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. స్థానిక జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి బుధవారం ద్విచక్ర వాహనాల ప్రదర్శనను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. శ్రీదేవి మాట్లాడుతూ.. న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఆవశ్యకతపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఇందుకు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రతువులో విద్యావంతులు సైతం భాగస్వాములు కావాలని ఆమె కోరారు. న్యాయమూర్తులు శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, రత్నప్రసాద్, బులికృష్ణ, రఘునాథ్, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమర్థంగా సూర్యఘర్ అమలు: పీడీ

మాట్లాడుతున్న వనజ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థంగా అమలు చేయాలని ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వనజ ఆదేశించారు. స్థానిక విద్యుత్తు భవన్ సమావేశ మందిరంలో అధికారులు, సౌర ఫలకాల విక్రేతలు, బ్యాంకు అధికారులతో బుధవారం సమావేశమయ్యారు. ఎస్‌ఈ సాల్మన్‌రాజు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ.. సౌర విద్యుత్తు వినియోగాన్ని ప్రతి కుటుంబానికి చేరువ చేయాలన్నారు. జిల్లాకు 12 వేల సర్వీసులు లక్ష్యంగా నిర్ణయించామని, ప్రతినెలా కనీసం 1500 సర్వీసులు పూర్తి చేయాలన్నారు. బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరయ్యేలా వెసులుబాటు కల్పించాలన్నారు. లబ్ధిదారులు ముందుకొచ్చేలా చైతన్యం తేవాలన్నారు. ఎస్‌ఈ మాట్లాడుతూ.. జిల్లాలో 27 వేల సర్వీసులకు సౌర ఫలకాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయంలో జిల్లా ముందుందని, ఇంకా సమష్టిగా కష్టపడి సత్ఫలితాలు సాధించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈఈ అంబేడ్కర్, డీఈఈ రాధాకృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

18న ధర్నాకు మద్దతు: ఏపీటీఎఫ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని కోరుతూ.. ఈ నెల 18న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు తాము మద్దతు ఇస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర తెలిపారు. ఏపీటీఎఫ్ నాయకులు, జిల్లా ఉప కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని వారు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

సరకుల రవాణాపై దృష్టి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారీ వాహనాల్లో సరకుల రవాణాపై అధికారులు దృష్టి సారించాలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో రవాణా శాఖాధికారులతో బుధవారం సమావేశమై మాట్లాడారు. పరిమితికి మించి సరకులు రవాణా చేసే వాహనాలపై నిఘా పెంచాలన్నారు. రవాణా చట్టం ప్రకారం వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, విద్యార్థులు

విశ్వ మానవుడు గాంధీజీ

నిడమర్రు, న్యూస్‌టుడే: విశ్వ మానవుడు గాంధీజీ అని.. ఆయన అనుసరించిన సత్యం, అహింస, స్వదేశీ మార్గాలు మానవాళి వికాసానికి దోహదపడుతున్నాయని సర్వోదయ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. పెదనిండ్రకొలను గాంధీ భవనంలో బుధవారం గాంధీ సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. హింసకు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికాలో మొదటిసారి సత్యాగ్రహంతో పోరాటానికి నాంది పలికారన్నారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో సత్యాగ్రహ ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు గాంధీజీ, మూర్తిరాజు సత్యవతీదేవి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. పత్సమట్ల లక్ష్మీపతి రాజు, పెన్మత్స సత్తిరాజు, ఎంసీహెచ్ అప్పారావు, సత్యనారాయణమూర్తి, వేగేశ్న వెంకట సుబ్బరాజు, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

దూరాభారం.. మేమెళ్లలేం..

అధికారుల అత్యుత్సాహం.. మూతపడిన ప్రాథమికోన్నత పాఠశాలలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక సంస్కరణలతో తొమ్మిది రకాల బడులను అమలులోకి తీసుకువచ్చింది. ప్రాథమికోన్నత పాఠశాలలు స్థాయి తగ్గించి ప్రాథమిక పాఠశాలలుగా మార్చారు. అలాగే మండలానికి రెండు చొప్పున అప్‌గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలలుగా తీర్చిదిద్దారు. కొన్నింటిని స్థాయి తగ్గించడం సబబే అయినా, మరికొన్ని పాఠశాలలను నిబంధనలకు విరుద్ధంగా చేశారు. ఉన్నత పాఠశాలలు దూరంగా ఉండగా సరైన రవాణా సౌకర్యం లేక చదువుకు దూరమవుతున్నారు. పలువురు ప్రైవేటు పాఠశాలల బాట పట్టారు. కలిదిండి మండలంలో ఆరు యూపీ పాఠశాలల్లో ఒక్క పాఠశాల విలీనం కాగా మిగిలిన అయిదు యథాతథంగా కొనసాగుతున్నాయి. ముదినేపల్లి మండలంలో మాత్రం ఉన్న తొమ్మిది పాఠశాలలను విలీనం చేశారు. దాదాపు 22 రోజుల పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పోరాటంతో మంత్రి లోకేశ్ చొరవతో కోడూరు యూపీ పాఠశాల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

మచ్చుకు కొన్ని..

ఆందోళన చేస్తున్న కోడూరు విద్యార్థులు (పాత చిత్రం)

● ముదినేపల్లి మండలంలో ప్రాథమికోన్నత తరగతుల విలీన సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో తిరిగి అభిప్రాయాలు, తీర్మానాలు సేకరించారు. వాటిని కొనసాగించాలని, లేకుంటే ప్రైవేటు పాఠశాలలకు వెళ్లడం తప్పదని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

● దాకరం యూపీ పాఠశాల విలీనంతో 4 కిలోమీటర్లు జాతీయ రహదారిపై వెళ్లాలి. నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో వారిలో ఎక్కువ మంది ప్రైవేటు పాఠశాలల్లో చేర్చుతామని స్పష్టం చేశారు.

● మండవల్లి మండలం పెనుమాకలంక యూపీని ఇంగిలిపాకలంకలో విలీనం చేశారు. 22 మంది పిల్లలు అక్కడికి వెళ్లాలంటే సుమారు 6 కిలోమీటర్ల మేర రహదారి దారుణంగా ఉండటంతో పాటు రవాణా సౌకర్యం లేదు. వారు వెళ్లేక ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాలల వివరాలు..	
గతంలో	201
ప్రస్తుతం	78

తీర్మానాలు తీసుకుని మార్పు: డీఈవో

డీఈవో వెంకట లక్ష్మమ్మను సంప్రదించగా అన్ని పాఠశాలల నుంచి తీర్మానాలు తీసుకుని మార్పు చేశామన్నారు. కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల పాఠశాలల విలీనం కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారులు చేశారన్నారు. అప్పట్లో ఎవరూ అభ్యంతరాలు చెప్పలేదని, ప్రస్తుతం అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నామన్నారు. వాటిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించనున్నామని వివరించారు.

వాహనాలు ఆపి.. రాకపోకలు ఆగి!

అండర్‌పాసుల వద్ద తరచూ ఇబ్బందులు

పెదవేగి, న్యూస్‌టుడే: పదహారో నంబరు జాతీయ రహదారిని కృష్ణా జిల్లా పెదఅవుటపల్లి నుంచి ఏలూరు జిల్లా భీమడోలు మండలం గుండుగొలను వరకు ఆరు వరుసలుగా విస్తరణ చేశారు. ఇందులో భాగంగా సుమారు 26 చోట్ల అండర్‌పాసులు నిర్మించారు. వీటి వద్ద సర్వీసు రహదారుల మీదుగా సమీప గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు రోడ్లు ఏర్పాటు చేశారు. అయితే అండర్‌పాసుల కింద సర్వీసు మార్గాల్లో ఇష్టానుసారంగా వాహనాలు నిలిపేస్తున్నారు.

స్పందించే వారేరి?

రోజుల తరబడి వాహనాలను తొలగించకపోవడంతో.. ఆయా మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ వాటిని గుర్తించలేక ద్విచక్ర వాహనదారులు ఢీకొని గాయాల పాలవుతున్నారు. జాతీయ రహదారుల వెంబడి సర్వీసు రోడ్లలో రోజులుగా వాహనాలు తీయకపోతే.. హైవే పెట్రోలింగ్, పోలీసులు విచారించి తొలగించేయాలి. ఆ దిశగా అధికారులు చొరవ చూపకపోవడంతో పలువురు పెదవి విరుస్తున్నారు. 'అండర్‌పాసుల వద్ద, జాతీయ రహదారులపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే జరిమానాలు విధిస్తాం' అని పెదవేగి సీఐ సీహెచ్ రాజశేఖర్ హెచ్చరించారు.

పెదవేగి మండలం భోగాపురం వద్ద నిర్మించిన అండర్‌పాసులో లారీలు నిలిపి ఉన్న దృశ్యమిది. ఈ అండర్‌పాసు మీదుగా జిల్లా కేంద్రం ఏలూరు నుంచి వట్లూరు మీదుగా నూజివీడుకు రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోజుల తరబడి వాహనాలు ఉంచేయడంతో.. వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

సమర్థంగా విధుల నిర్వహణ: పద్మశ్రీ

ఉద్యోగోన్నతి ఉత్తర్వు పొందిన సిబ్బందితో జడ్పీ ఛైర్‌పర్సన్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిబద్ధత, సేవా మార్గంలో పని చేసి ఉద్యోగోన్నతులు పొందడం ఆనందదాయకమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జడ్పీ యాజమాన్యంలో దిగువ శ్రేణి సహాయకులుగా సేవలందిస్తున్న ఎనిమిది మందికి ఎగువ శ్రేణి సహాయకులుగా ఉద్యోగోన్నతి లభించింది. స్థానిక జడ్పీ కార్యాలయంలో బుధవారం ఛైర్‌పర్సన్ చేతులమీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఇద్దరు నిందితులకు జీవితఖైదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు జీవితఖైదు విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పునిచ్చారు. డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరు మండలం కేపీపాలెంసౌత్‌కు చెందిన మైలాబత్తుల దిలీప్, మైలాబత్తుల కమల్‌కుమార్, బాలం శివ 2016 మే 5న ఒక గ్రామానికి చెందిన బాలికపై లైంగిక వేధింపులు, దాడి, నేరపూరితమైన బెదిరింపులు, మహిళ గౌరవానికి విఘాతం కల్పించారని బాధితురాలు అదే ఏడాది మే 9న మొగల్తూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రక్రియ పూర్తిచేసి న్యాయస్థానంలో నివేదించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి మైలాబత్తుల దిలీప్, బాలం శివపై నేరం రుజువు కావడంతో వారిద్దరికీ చెరో ఆరేళ్ల కఠిన కారాగార శిక్షతో జీవిత ఖైదు, ఒక్కొక్కరికీ రూ.25వేల చొప్పున అపరాధ రుసుము విధిస్తూ తీర్పునిచ్చారు. మైలాబత్తుల కమల్‌కుమార్‌పై అభియోగం వీగిపోవడంతో నిర్దోషిగా తేల్చి విడుదల చేశారని డీఎస్పీ వివరించారు.

యువతి ఆత్మహత్యాయత్నంపై కేసు

పెదవేగి, న్యూస్‌టుడే: వివాహం చేసుకుంటానని నమ్మించిన యువకుడు.. మరొకరిని పెళ్లాడేందుకు సిద్ధమవడంతో ఓ యువతి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించింది. ఎస్సై కె.రామకృష్ణ కథనం మేరకు... కవ్వకుంటకు చెందిన యువతికి ఫోన్లో భీమడోలు మండలం ఆగడాలలంకకు చెందిన మంటి అజయ్ నాలుగేళ్ల కిందట పరిచయమయ్యాడు. అప్పట్నుంచి తరచూ ఫోన్లో మాట్లాడేవారు. ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మబలికి లోబర్చుకున్నాడు. ఆపై వివాహం చేసుకునేందుకు తిరస్కరించాడు. మరో యువతిని వివాహం చేసుకునేందుకు సిద్ధం కావడంతో.. బాధితురాలు ఈ నెల 15న ఇంటి వద్ద ఎలుకల మందు తిన్నారు. కుటుంబ సభ్యులు గమనించి ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

మహిళను స్తంభానికి కట్టేసి దాడి

వివాహేతర సంబంధమే కారణం

పాలకోడేరు, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక మహిళను గుడి వద్ద స్తంభానికి కట్టేసి కొట్టిన అమానుష ఘటన బుధవారం పాలకోడేరు మండలంలో జరిగింది. పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం.. మోగల్లు గ్రామానికి చెందిన సుబ్బారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతను కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తూ అదే గ్రామానికి చెందిన మరో ఒంటరి మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. సుమారు రెండు నెలల కిందట సమీప మండలమైన అత్తిలిలో ఇల్లు అద్దెకు తీసుకుని ఆమెతో సహజీవనం సాగిస్తున్నాడు. ఇతని కుమారుడు దుబాయ్ నుంచి పంపుతున్న సొమ్ముతో పాటు ఇతర ఆస్తి దస్త్రాలు కూడా ఆమెకు ఇవ్వడంతో భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు పలుమార్లు తీరు మార్చుకోవాలని మందలించినా సుబ్బారావులో ఎటువంటి మార్పు రాలేదు. విసిగిపోయిన అతని భార్య, కుటుంబ సభ్యులు బుధవారం వేకువజామున అత్తిలిలో ఉన్న సుబ్బారావు, ఒంటరి మహిళను గ్రామానికి తీసుకొచ్చి స్థానిక గుడి వద్ద ఉన్న షెడ్డులోని స్తంభానికి కట్టి కొట్టినట్లు సమాచారం. పోలీసులకు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకుని మహిళను విడిపించి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు పాల్పడిన సుబ్బారావు భార్యతో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వినూత్న పరిశోధనలపై దృష్టి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు వినూత్న పరిశోధనలపై దృష్టి సారించాలని గుహవాటి ఐఐటీ ఆచార్యుడు డి.పామ్ అన్నారు. స్థానిక సెయింట్ థెరిసా కళాశాలలో బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చేసే పనిపై శ్రద్ధ వహిస్తే.. మంచి పరిశోధకులు అవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రధానాచార్యురాలు పి.మెర్సీ, ఉప ప్రధానాచార్యురాలు సునీలరాణి తదితరులు పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన లారీ

గణపవరం, న్యూస్‌టుడే: గొల్లలదిబ్బలో లారీ అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకెళ్లింది. గణపవరం నుంచి పిప్పర వైపు లారీ వెళుతోంది. మార్గం మధ్యలో అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొని పంట కాలువలోకి దూసుకెళ్లింది. ఘటనలో ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. లారీ డ్రైవర్ పరారయ్యాడు. పెంటపాడుకు చెందిన క్లీనర్ పితాని ముసలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.

విత్తన శుద్ధి కర్మాగారంలో విజిలెన్స్ తనిఖీలు

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు సొసైటీకి చెందిన వరి విత్తనశుద్ధి కర్మాగారంలో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ డీఎస్పీ తాతారావు ఆధ్వర్యంలో సొసైటీ, విత్తనశుద్ధి కర్మాగారాల్లోని వరి విత్తనాల నిల్వలు, దస్త్రాలు పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఎరువుల అమ్మకాలకు సంబంధించి కర్మాగారానికి 2027 వరకు లైసెన్స్ ఉందన్నారు. మార్క్‌ఫెడ్ నుంచి ఫారమ్-ఓ రెన్యువల్ చేయించుకోవాలన్నారు. అప్పటి వరకు ఎరువుల అమ్మకూడదని సొసైటీ సీఈవో సుబ్బారావును ఆదేశించారు. ఏడీఏలు అనిల్‌కుమార్, డీవీ కృష్ణ, ఇన్‌ఛార్జి ఏవో సృజన పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

రాజేశ్ (పాత చిత్రం)

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో మండలంలోని బత్తులవారిగూడేనికి చెందిన చాకిరి రాజేశ్ బాబు(20) మృతి చెందాడు. మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సత్య శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండలంలోని బత్తులవారిగూడెం నుంచి చాకిరి రాజేశ్‌బాబు, సిద్ధమూరి సిరిల్ బాబు ద్విచక్రవాహనంపై నూజివీడు వస్తున్నారు. ఫైర్ స్టేషన్ వద్దకు వచ్చే సరికి యానాది కాలనీలో నుంచి టీవీఎస్ మోపెడ్‌పై వస్తున్న సూరజ్ రహదారిపైకి ఎక్కేందుకు యత్నిస్తున్నాడు. పల్సర్ వాహనంపై అతి వేగంగా వచ్చిన వ్యక్తులు టీవీఎస్ మోపెడ్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో సూరజ్, రాజేశ్ బాబు, సిరిల్ బాబులకు తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురిని ఆస్పత్రికి తరలించగా రాజేశ్‌బాబు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. ఈ సంఘటన పైన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాను ఢీకొని ట్రాక్టరు డ్రైవర్..

ఘటనా స్థలిలో వాహనాలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ట్రాక్టర్‌ను మినీ వ్యాను ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందిన ఘటన తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి జాతీయ రహదారి 216ఏపై బుధవారం చోటు చేసుకొంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ద్వారకాతిరుమల మండలం కోడిగూడెం గ్రామానికి చెందిన దిర్శిపాము శ్రీను(40) ట్రాక్టర్ డ్రైవర్. ఆయన కోడి పెంట లోడు కోసం ట్రాక్టర్‌పై తణుకు వెళ్తుండగా పెద తాడేపల్లి జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి మామిడి కాయల లోడుతో వస్తున్న మినీ వ్యాను ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ శ్రీను ఇంజిన్ చక్రం కింద పడి మృతి చెందారు. చిత్తూరు జిల్లా బంగారుపాలేనికి చెందిన పనిగంటి హరీశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై గ్రామీణ ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీను (పాతచిత్రం)

పోలీసుస్టేషన్ వద్ద నిరసన

ఆందోళన చేస్తున్న గ్రామస్థులు, బంధువులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: తమ గ్రామానికి చెందిన లక్ష్మణుడు అనే వ్యక్తిని కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని వీరన్నపాలేనికి చెందిన గ్రామస్థులు, బాధితుని బంధువులు బుధవారం రాత్రి బుట్టాయగూడెం పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేశారు. స్టేషన్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని కోరుతూ పలు నినాదాలు చేశారు. ఒక కేసు విషయమై పిలిచి కొట్టారని ఆరోపిస్తున్నారు. బాధితుడ్ని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వాలి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్ ద్వారా బదిలీయైన ఉపాధ్యాయులకు వెంటనే పొజిషన్ ఐడీలు మంజూరు చేసి జీతాలివ్వాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నగర శాఖాధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక ఆర్‌పీ లైన్స్ పురపాలక పాఠశాలలో బుధవారం సంఘ నగర శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నగరపాలక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పీఎఫ్ రుణాలు మంజూరు చేయాలన్నారు. జడ్పీ పీఎఫ్ ఖాతాలు తెరచి నగదు జమయ్యేలా చూడాలన్నారు. 12వ పీఆర్సీ కమిటీ ప్రకటించి వెంటనే మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు. సంఘ నగర ప్రధాన కార్యదర్శి జి.సాయిశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా డెల్టా శివారుకు నీరివ్వాలని ఆందోళన

ఏలూరు వన్‌టౌన్, పెదపాడు, న్యూస్‌టుడే: కృష్ణా డెల్టా శివారు ప్రాంత భూములకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ.. ఏలూరు - కైకలూరు, వట్లూరు - పెదపాడు రహదారులపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరందక నారుమళ్లు, నాట్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ మండలంలో పదివేల ఎకరాలకు పైగా నీరందడం లేదన్నారు. మాదేపల్లి కాలువ గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిందని, దాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. రెండ్రోజుల్లో నీరు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పచ్చ జెండాలు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న రైతులు

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

JOBS

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

REAL ESTATE

LAND FOR SALE

మెగా ★ఆవకాడో★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

తాడేపల్లిగూడెం మండలం, అప్పారావుపేట గ్రామంలో 1 ఎకరం పొలం, మూడు పంటలు పండుచున్నది, బోరు నీరు సదుపాయంతో పుల్లాయిగూడెం రోడ్డులో అమ్మకమునకు కలదు. ✆ 99124 79078.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.96 పైౖ తణుకు ఆఫీసు: 08819-224254

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

పోలవరం

• పోలవరం • చింతలపూడి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెంలోని పలు ప్రాంతాలతోపాటు, గ్రామీణ మండలంలోను గురువారం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. జంగారెడ్డిగూడెం టౌన్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాజులకాలనీలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు గురువారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు. రామచంద్రపురంలో వ్యవసాయ విద్యుత్తు నిలుపుదల చేయనున్నామన్నారు. గ్రామీణ మండలం నిమ్మలగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని కట్టవపాదలవారిగూడెం గ్రామానికి 24గంటల విద్యుత్తు లైన్ నిర్మాణం నిమిత్తం గురువారం మధ్యాహ్నం వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: టి.నరసాపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అహ్మద్‌ఖాన్ బుధవారం తెలిపారు.

హరిహరసుతునికి విశేష పూజలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు.

పచ్చిరొట్ట సాగు..భూసారం బాగు..

లింగపాలెం, న్యూస్‌టుడే: రసాయన ఎరువులు ఇష్టారాజ్యంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని లింగపాలెం వ్యవసాయాధికారి వి.ప్రదీప్ తెలిపారు. మండలంలోని ఆసన్నగూడెం, కొణిజర్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో 50శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ప్రత్యేక కార్యాచరణతో పారిశుద్ధ్య నిర్వహణ

ఈనాడు మీతోడు

? **సమస్య:** టి.నరసాపురం మండలం బొర్రంపాలెం పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైంది. 50 సెంట్లు ఉండాల్సిన స్థలాన్ని ఆన్‌లైన్‌లో 20 సెంట్లుగా మార్చారు. దీనిపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశా. పట్టించుకోలేదు. **- గుండె పాండురంగా**

➡ **సమాధానం :** దస్త్రాలు పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? పోలవరంలో గోదావరి రేవు బాగా పాడైంది. కిందకు దిగేందుకు ఇబ్బంది పడుతున్నారు. దహన సంస్కారాలు సమస్యగా మారాయి. నూతనగూడెంలో రెండు రేవులు పాడయ్యాయి. **- సింగం హనుమంతురావు, కె.సూరిబాబు**

➡ రేవులు బాగు చేయించి, శ్మశాన వాటిక వద్ద తుప్పలు తొలగిస్తాం.

? పోలవరం ఏటిగట్టులో వీధి దీపాలు వెలగడం లేదు. **- గణపతి త్రిమూర్తులు, ఐ.వెంకటేశ్వరరావు**

? పరింపూడి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు **- ఆరేటి వీరపండు**

➡ మరమ్మతులు చేయిస్తాం.

? మంచినీటి ట్యాప్‌లు లీకై నీరు వృథాగా పోతోంది. **- కాకి లక్ష్మి**

➡ లీకేజీ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

? కృష్ణాపురం తండాను ప్రత్యేక పంచాయతీ చేస్తామన్నారు. అమలు చేయలేదు. మాకు డ్రెయిన్లు, రహదారులు లేవు **- భూక్యా వేణుగోపాల్, సర్వేశ్వరరావు**

➡ మీ అభ్యర్థన ఉన్నతాధికారులకు పంపిస్తాం, నిధుల ఆధారంగా డ్రెయిన్లు, రోడ్లు నిర్మిస్తాం.

? తాడువాయిలో ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్ల వాడకం నీరు ఊళ్లోకి వస్తోంది. **- ఎస్.ఎస్.ఇస్మాయిల్**

➡ తగిన చర్యలు తీసుకుంటాం.

? వేలేరుపాడు మండలం శివకాశీపురంలో దోమలు అధికంగా ఉన్నాయి. హాస్టల్ విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారు. **- దేవిరెడ్డి సుధాకర్, వి.మహేశ్‌గౌడ్**

➡ దోమల మందు చల్లిస్తాం.

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో డీఎల్పీవో రాజు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని డీఎల్పీవో ఎం.రాజు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో పలువురు తాము ఎదుర్కొంటున్న సమస్యలను డీఎల్పీవో రాజు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ఇన్ ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను మూడు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో మురుగునీటి పారుదల, వీధి దీపాలు, క్లోరినేషన్, ట్యాంకుల శుభ్రతపై దృష్టి పెడతానన్నారు.

? కామవరపుకోట ఒకటో వార్డులో డ్రెయిన్ కట్టారు. రోడ్డుకు డ్రెయిన్‌కు మధ్య మట్టి నింపలేదు. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తే తప్పు నివేదికలు ఇచ్చారు. **- వీర్ల వెంకటేశ్వరరావు**

➡ మట్టి వేయిస్తాం.

? టి.నరసాపురం మండలం తిరుమలదేవిపేట బీసీ కాలనీలో డ్రెయిన్లు లేక ఇబ్బంది పడుతున్నాం. **- గన్ని సూర్యారావు**

➡ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

? లక్కవరం లేఅవుట్ కాలనీలో అనర్హులకు స్థలాలు ఇవ్వడం వల్ల చాలా మంది ఇళ్లు కట్టలేదు. ఈ కాలనీ స్థలాలు పిచ్చి మొక్కలతో నిండిపోయాయి.

➡ తుప్పలు తొలగిస్తాం.

? లక్కవరంలో పారిశుద్ధ్య నిర్వహణ బాగా లేదు. **- అడ్డాల సంతోష్**

? బొర్రంపాలెంలో బ్లీచింగ్ చల్లడం లేదు. కల్వర్టులు కట్టడానికి పంచాయతీ తీర్మానాలు ఇవ్వడం లేదు. **- పల్లా రమేశ్**

? కొయ్యలగూడెం మండలం పరింపూడి పంచాయతీలో రహదారులు, కన్నాపురం రోడ్డులో డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు **- కొల్లూరి సతీశ్**

? గవరవరం ఉన్నత పాఠశాల రోడ్డులో మురుగు పారడం లేదు. ఇదే కూడలిలో రోడ్డుపై చెత్త వేస్తున్నారు. **- బొబ్బర కిశోర్**

? అల్లంచెర్లరాజుపాలెంలోని డ్రెయిన్లలో పూడిక తీయడం లేదు. **- పెద్దింటి వరప్రసాద్**

? గవరవరం గ్రామంలో డ్రెయిన్లలో పూడిక తీయడం లేదు. **- నల్లూరు గోపి**

? వెలగపాడులో డ్రెయిన్లలో మురుగు తీయడం లేదు **- పేరుబోయిన సీతయ్య**

➡ వెంటనే రహదారులు, డ్రెయిన్లు శుభ్రం చేయిస్తాం. పారిశుద్ధ్యం మెరుగు పరుస్తాం.

లంపీ స్కిన్ నివారణ టీకాలు తప్పనిసరి

శ్రీవారి గోశాలలో ఆవుకు టీకా వేస్తున్న ఏడీ రవిచంద్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఆవు దూడలకు, ఆవులకు లంపీ స్కిన్ డిసీజ్ నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని పశుసంవర్ధక శాఖ భీమడోలు ఏడీ రవిచంద్ అన్నారు. ద్వారకాతిరుమల శ్రీవారి గోశాలలో 310 ఆవులకు ఈ టీకాలు బుధవారం వేశారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడారు. పశువైద్యాధికారి అంగర సురేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు ఇంజక్షన్ల సరఫరా

స్పందనకు వందనం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మలేరియా నివారణకు ఉపయోగించేందుకు అవసరమయ్యే ఆర్టిసినేట్ ఇంజక్షన్లను సరఫరా చేశారు. 'ఈనాడు- మీ తోడు' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న ఐటీడీఏ వద్ద కేఆర్‌పురం ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సురేశ్‌కుమార్‌తో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో పలువురు మలేరియా నివారణకు మందుల కొరత సమస్యను ఏకరవు పెట్టారు. ఐటీడీఏ ద్వారా పదివేల ఇంజక్షన్లను కొనుగోలు చేశామని, మలేరియా కేసులు అధికంగా నమోదు అవుతున్న పీహెచ్‌సీలను గుర్తించి రెండు వేలు చొప్పున సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు.

జనవాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వినతులు స్వీకరించారు.

గుబ్బలమంగమ్మను దర్శించుకున్న నేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బీసీ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ బుట్టాయగూడెం మండలం కామవరం అడవిలోని గుబ్బలమంగమ్మ గుడిని బుధవారం సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడిలో శిరస్త్రాణం ధరించి ప్రదర్శన చేస్తున్న న్యాయవాదులు, పోలీసులు

రాజీ మార్గమే రాజమార్గం

చింతలపూడి, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకుంటే సమయంతోపాటు డబ్బు ఆదా అవుతుందని జూనియర్ సివిల్ జడ్జి హెచ్.మధుబాబు అన్నారు. లోక్ అదాలత్‌లో కార్యక్రమంలో మధ్యవర్తిత్వంపై విస్తృత ప్రచారంలో భాగంగా బార్ అసోసియేషన్, పోలీసుల సంయుక్తంగా పట్టణంలో బుధవారం ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. రాజీ మార్గమే రాజమార్గం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనతో పాటు ఎస్సై సతీశ్, బార్ అసోసియేషన్ సభ్యులు శిరస్త్రాణం ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు.

కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథం

చింతలపూడి, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. నగర పంచాయతీలోని సమ్మెటవారిగూడెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను వచ్చిన ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అమలు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరుపై ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు.

సమ్మెటవారిగూడెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

అన్ని వర్గాలకు సముచిత న్యాయం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ట్రైకార్ ఛైర్మన్, తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు తెలిపారు. నిమ్మలగూడెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ప్రచార కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీనియర్ నాయకులు వెత్సా చిట్టిబాబు, నిమ్మ నాగు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోటలోని బచ్చు కృష్ణమూర్తి ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. గిడ్డంగులో రూ.17,14,784 విలువైన 94.850 టన్నుల ఎరువులకు సంబంధించి అనుమతులు లేని రూ.51,959 విలువైన 65,500 లీటర్ల పురుగు మందులను గుర్తించారు. పూర్తి స్థాయిలో అనుమతులు పొందకుండా నిల్వచేసిన కారణంగా వాటి అమ్మకాలు నిలుపుదల చేసినట్లు అధికారులు వెల్లడించారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడిలోని శ్రీ వెంకటేశ్వర, శ్రీ శ్రీనివాస ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. సరైన పత్రాలు లేని రూ.66,756 విలువల గల ఎరువులను సీజ్ చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఏడీఏ బి.వెంకటేశ్వరరావు, విజిలెన్స్ సీఐ మధుబాబు, చింతలపూడి ఏడీఏ సుబ్బారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పరింపూడిలో పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకుంటున్న తహసీల్దారు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో అధికంగా ఓటర్లు నమోదైన పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు ఎన్.నాగరాజు బుధవారం పరిశీలించారు. మండలంలో 60 కేంద్రాలు ఉండగా వాటిలో 12 కేంద్రాల్లో 1200 మందికిపైగా ఓటర్లు నమోదైనట్లు గుర్తించారు. ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో ఆయా కేంద్రాలలో అదనపు ఓటర్ల కోసం మరిన్ని కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు గల అవకాశాలను తహసీల్దార్ ఆరా తీశారు. ఈ మేరకు నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయనున్నామని చెప్పారు. కన్నాపురం, దిప్పకాయలపాడు, కొయ్యలగూడెం, బొప్పనపల్లిగూడెం, రాజవరం, గంగవరం గ్రామాల్లో 12 చోట్ల అదనంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని తహసీల్దార్ తెలిపారు. ఈ నేపథ్యంలో గంగవరం, మంగపతిదేవిపాలెం గ్రామాలకు చెందిన ఓటర్లు రాను రోజుల్లో స్థానికంగానే ఓటు వేసే అవకాశం దక్కనుంది. ఆయన వెంట పలువురు వీఆర్వోలు ఉన్నారు. ● అదనంగా ఓటర్ల కల పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలవరం నియోజకవర్గంలో మండలాల వారీగా కుకునూరు 05, వేలేరుపాడు 01, టి.నరసాపురం 13, జీలుగుమిల్లి 03, బుట్టాయగూడెం 03, కొయ్యలగూడెం 12, పోలవరం మండలంలో 04 మొత్తం 41చోట్ల అదనపు కేంద్రాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

పోలవరం, న్యూస్‌టుడే: బూత్ స్థాయి అధికారులకు కొత్త ఓటర్ల నమోదుపై పోలవరం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు. టి.నర్సాపురం తహసీల్దార్ కార్యాలయం నుంచి వచ్చిన ట్రైనీ అసిస్టెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఫామ్ 7, 8లకు సంబంధించి చేర్పులు, మార్పులపై వివరించారు. డిప్యూటీ తహసీల్దార్లు శ్రీనివాస్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: తడికలపూడి శివారు పుంత సమీపంలోని చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. జలవనరుల శాఖ అధికారులు తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు ఈ విషయమై విచారణ జరిపి చర్యలు చేపడతామని తెలిపారు. గతంలో ఇదే చెరువులో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారంలో రెండు వర్గాలు గొడవలు పడ్డాయి. గుట్టుగా రాజీ చేసుకొని ప్రస్తుతం జోరుగా తవ్వకాలు చేస్తున్నారు.

మురుగు పారదు.. సమస్య తీరదు

వేలేరుపాడులోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న డ్రెయినేజీలో మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. కాలువలో పొదలు, ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచి పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. 'రెండ్రోజుల్లో వ్యర్థాలను తొలగించి పూడిక తీయిస్తాం' అని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

టిప్పర్లతో రహదారి ధ్వంసం

పోలవరం, న్యూస్‌టుడే: వింజరం చెరువులో భారీగా మట్టి తవ్వకాలు చేపట్టారు. పోలవరం వెళ్లే ఈ దారి గోతులతో అధ్వానంగా ఉందని టిప్పర్ల రాకపోకలతో మరింత పాడవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి గురించి పట్టించుకునే నాథుడే లేరని స్థానికులు వాపోతున్నారు. దీనిపై మైనర్ ఇరిగేషన్ డీఈ వరప్రసాద్‌ను సంప్రదించగా తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని, సిబ్బందిని పంపి టిప్పర్లను అడ్డుకుంటామన్నారు.

ప్రసూతి వైద్య సేవలు అందక అగచాట్లు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి వారం పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే సుమారు పది మంది గర్భిణులు బుధవారం వైద్యురాలు లేక వెనుదిరిగారు. పోలవరం పరిసరాలతోపాటు వింజరం, ఎల్ఎన్డీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని గర్భిణులను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తారు. ప్రసూతి వైద్యురాలు వారందరికీ స్కానింగ్ చేయడం కడుపులో బిడ్డ పరిస్థితిని వివరించడంతో పాటు అవసరమైన మందులు అందజేసి జాగ్రత్తలు చెప్పేవారు. మొన్నటి వరకు ఇక్కడ ఒప్పంద పద్ధతిలో పనిచేసిన ప్రసూతి వైద్యురాలు విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో తొలగించారు. ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీ ఏర్పడింది. దీంతో వచ్చిన వారంతా తాళ్లపూడి లేదా రాజమహేంద్రవరం ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆరోగ్యకేంద్ర సూపరింటెండెంట్ పూనెం రాంబాబుదొరను సంప్రదించగా సమస్యపై డీసీహెచ్ఎస్‌కు లేఖ రాశామని చెప్పారు.

పేద ముస్లిం విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పేద ముస్లిం విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని జంగారెడ్డిగూడెం ముస్లిం జేఏసీ సభ్యులు షేక్ ముస్తఫా అన్నారు. మండలంలోని తాడువాయి బిలాల్ మసీదులో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

జర్మనీలో ఉద్యోగ అవకాశాలకు ప్రత్యేక శిక్షణ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 2023 కల్లా బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన గిరిజన యువతులకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు కేఆర్‌పురం ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. ఆరు నెలల పాటు జర్మనీ భాషపై శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారన్నారు. ఆ తర్వాత వీసా తదితర ప్రక్రియ పూర్తి చేసి జర్మనీ పంపుతారన్నారు. ఆసక్తి కల వారు చరవాణి నంబరు: 94410 33323కు వివరాలు తెలపాలని సూచించారు.

కాలువ నుంచి చెరువులోకి నీటి విడుదల

పోలవరం, న్యూస్‌టుడే: వెంకటరెడ్డిగూడెం సమీపంలో కుడికాలువ ఎడమ గట్టున నిర్మించిన రెగ్యులేటర్ నుంచి బుధవారం కొత్తూరు చెరువులోకి నీరు విడుదల చేసినట్లు నీటి సంఘం అధ్యక్షుడు పాదం ప్రసాద్ చెప్పారు. వర్షాలు పడకపోవడంతో కొండవాగులతో నిండే చెరువు అడుగంటడంతో ఆయకట్టు పరిధిలో వేసిన వరినారుమళ్లు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పరిస్థితిని అధికారులకు వివరించడంతో నీటిపారుదలశాఖాధికారుల ఆదేశాల మేరకు కుడికాలువ రెగ్యులేటర్ నుంచి గోదారమ్మను మళ్లించినట్లు నీటి సంఘం అధ్యక్షుడు చెప్పారు.

నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నల్ల బ్యాడ్జీలతో బుధవారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు పార్వతి మాట్లాడుతూ కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వకుండా రూ.15 వేలు ఇచ్చి మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

స్మార్ట్ మీటర్ల విధానం వద్దు

కుక్కునూరు సమావేశంలో పాల్గొన్న నాయకులు

కుక్కునూరు, వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానం, విద్యుత్తు ఛార్జీల పెంపుతో ప్రజలపై పెనుభారం మోపిందని సీపీఐ మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య ఆరోపించారు. బుధవారం కుక్కునూరులో సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీ కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందాలను రద్దుచేసి, ప్రమాదకర విద్యుత్తు సంస్కరణలు, చట్ట సవరణలు నిలిపివేయాలని కోరారు. వేలేరుపాడు సీపీఐ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మునీర్, జిల్లా నాయకుడు సాయిబాబు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు రామారావు, ముత్యాలరావు, కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ, సీపీఎం జిల్లా నాయకుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

డిగ్రీ కళాశాల వద్ద నిరసన.. **బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** బుట్టాయగూడెం శివాలయం సమీపాన చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక కళాశాల వద్ద బుధవారం నిరసన ప్రదర్శన చేశారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న క్షత్రియ సేవా సమితి నాయకులు

ఆనందరాజు మృతి తీరని లోటు.. **జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** సేవా తత్పరుడు రాజు వేగేశ్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆనందరాజు మృతి తీరని లోటని అప్‌ల్యాండ్ క్షత్రియ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెన్మెత్స రంగరాజు, నంబూరి రామచంద్రరాజు పేర్కొన్నారు. స్థానిక వేగేశ్న ఫౌండేషన్ నీటి శుద్ధి ప్లాంట్ వద్ద బుధవారం ఆనందరాజుకు సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సత్యసాయి సేవా సంస్థ ద్వారా ప్రాంతీయ ఆసుపత్రిలోని రోగుల సహాయకులకు భోజనం సరఫరా చేశారు.

విద్యార్థి వైద్యానికి ఉపాధ్యాయుల సాయం .. **వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే:** విద్యార్థి వైద్యానికి ఆదివాసీ ఉపాధ్యాయులు ఆర్థిక సాయాన్ని తల్లిదండ్రులకు బుధవారం అందించారు. రామవరం ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మడివి అభి కొద్ది రోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని వైద్యానికి స్థానిక ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బందం వీరబాబు, నాగులు సత్యవతి, మడెం అంజలి, కట్టం రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి జరిమానా.. **టి.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** నాటు సారా కేసులో బైండోవర్ కేసులను ఉల్లంఘించిన నలుగురికి జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ బుధవారం తెలిపారు. టి.నరసాపురం మండలం గండిగూడెం, తెడ్లం, మధ్యాహ్నపువారిగూడెంకు చెందిన వెంకటేశ్వరరావు, కృష్ణ, బత్తుల ఏసు, కటారి ఏసులను గతంలోనే తహసీల్దార్‌కు బైండోవర్ చేసినట్లు తెలిపారు. దానిని ఉల్లంఘించి సారా విక్రయిస్తుండటంతో తహసీల్దార్ ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఆయన చెప్పారు.

నాటుసారా స్వాధీనం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చింతలపూడి మండలం ఫాతిమాపురంలో ద్విచక్ర వాహనంపై సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతడి నుంచి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అతడికి సారా సరఫరా చేసిన మరో వ్యక్తిని అరెస్టు చేశారు. నామవరంలో పార్వతి అనే మహిళను అరెస్టు చేశారు. నాగిరెడ్డిగూడెంలో 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ప్రసాద్ అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎనిమిది మంది యువకులపై కేసు

చింతలపూడి, న్యూస్‌టుడే: స్థానిక హయగ్రీవ ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ సాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎనిమిది మంది యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.... ఈ నెల 15వ తేదీన ఎనిమిది మంది వ్యక్తులు స్టూడెంట్స్ యూనియన్ అని చెప్పి స్థానిక హయగ్రీవ పాఠశాలకు వెళ్లి నగదు డిమాండ్ చేశారు. పాఠశాల కార్యాలయంలోకి వెళ్లి కుర్చీలు, బెంచీలు విసిరేసి యాజమాన్యంపై వాగ్వాదానికి దిగారు. వీరిపై గతంలో టి.నర్సాపురం, చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట గ్రామాల్లో ఉన్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలను బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయ. వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా, స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

బాలికను మోసగించిన వారిపై..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: బాలికకు మాయమాటలు చెప్పి మోసగించిన యువకుడితోపాటు సహకరించిన మరో ఇద్దరిని జంగారెడ్డిగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్సై జబీర్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన ఓ బాలిక (16)ను అదే మండలానికి చెందిన లాగు నవదీప్ ప్రేమ పేరుతో కొంత కాలంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 14న బాలికను బలవంతంగా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. దీనిపై బాలిక కుటుంబ సభ్యులు అదేరోజు జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా నవదీప్‌తోపాటు అతడికి సహకరించిన తగరం సత్తిరాజు, మరో బాలుడు(17)లను బుధవారం అదుపులోకి తీసుకుని బాలికను ఆమె కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అధిక రవాణా వాహనాలకు జరిమానాలు విధించండి

చింతలపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అధిక లోడ్‌తో ప్రయాణిస్తున్న రవాణా వాహనాల వల్ల రహదారులు పాడైపోతున్నాయని, వీటిపై జరిమానాలు విధించాలని రవాణాశాఖ అధికారులకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సూచించారు. ఏలూరులోని ప్రైవేటు సమావేశ మందిరంలో రవాణాశాఖ అధికారులతో ఎమ్మెల్యే బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిమితికి మించి సరకు రవాణా చేస్తున్న వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి డీటీసీ కృష్ణారావు, జంగారెడ్డిగూడెం, నూజివీడు రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయండి

కుక్కునూరు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొలికపోగు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ సమస్యలపై సీపీఐ, సీపీఎం, వైకాపా, కాంగ్రెస్, సీఐటీయూ, ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు, కొన్నే లక్ష్మయ్య, యర్నం సాయికిరణ్, మల్లెల చంటినాయుడు, వడ్డే రఘు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై జయబాబు బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. టి.నరసాపురం మండలం కొరివిరామన్నపాలెంకు చెందిన మానికల సుబ్బారావు (40) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కడుపు నొప్పితో బాధపడుతూ ఈ నెల 4న ఇంటి వద్ద మద్యంలో కలుపు మందు కలిపి తాగినట్లు చెప్పారు. గమనించిన కుటుంబ సభ్యులు చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి ఏలూరు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు
శ్రీ కలగర రామచంద్ర రావు గారి సతీమణి
శ్రీమతి కలగర సుభద్ర దేవి గారి
మరణానికి చింతిస్తూ..
వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

పుట్టా మహేష్‌కుమార్ - ఏలూరు పార్లమెంట్‌సభ్యులు
బొరగం శ్రీనివాసులు - రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్
మొగపర్తి సోంబాబు - Ex.మండల టి.డి.పి. అధ్యక్షులు
కాకర్ల సురేష్ - Ex.AMC ఛైర్మన్
గద్దే సత్యనారాయణ (అబ్బులు) - టి.డి.పి.నాయకులు, బుట్టాయగూడెం
నల్లూరి కృష్ణమోహన్ - Ex.మండల టి.డి.పి. అధ్యక్షులు, బుట్టాయగూడెం
కలగర వీర్రాజు - జంగారెడ్డిగూడెం
మానుకొండ నాగేశ్వరరావు & సన్ - బుట్టాయగూడెం
అల్లూరి చంద్రశేఖర్ - జంగారెడ్డిగూడెం
కూచిపూడి రమేష్‌చౌదరి - జంగారెడ్డిగూడెం
కుందుల శ్రీనివాసరావు - బుట్టాయగూడెం
కూచిపూడి వెంకట భాస్కరరావు & బ్రదర్స్ - బుట్టాయగూడెం
గద్దే శ్రీధర్ - బుట్టాయగూడెం
గద్దే శ్రీహరి - బుట్టాయగూడెం
నిమ్మగడ్డ రాంబాబు - ముప్పినవారిగూడెం
ఇమ్మణ్ణి దిలీప్‌కుమార్ - బుట్టాయగూడెం
ఉండవల్లి సురేష్ - బుట్టాయగూడెం
ముళ్ళపూడి మునేంద్రకుమార్ - సూరపవారిగూడెం

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

వ్యవసాయశాఖ సేవలు అందడం లేదా ?

ఏడీఏతో ఫోన్ ఇన్ నేడు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా.. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయా.. భూసార పరీక్షలను నిర్వహించలేదా, ఇటీవల అన్నదాత సుఖీభవ జాబితాల్లో మీ పేరు లేదా.. వ్యవసాయశాఖ పరిధిలో నెలకొన్న సమస్యలను వ్యవసాయశాఖ ఏడీ ఎ. చాముండేశ్వరి దృష్టికి తీసుకు వెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తుంది. కింద పేర్కొన్న సమయంలో ఫోన్ చేయవచ్చు.

తేదీ: 17-7-2025
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
ఫోన్ నంబరు 9440696489

నేడు ముట్టడి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఇంటర్ ఫలితాలు విడుదలై మూడు నెలలైనా డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించక పోవడంపై గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. బుధవారం నూజివీడు డీఏఆర్ కళాశాల వద్ద నిరసన తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	కైకలూరు :73060 88555
ముసునూరు:93983 81268	కలిదిండి :90594 84862

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు 8వ వార్డులో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురుగు ముందుకు కదలక తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. **- కృష్ణమూర్తి, కైకలూరు**

✔ సమస్య పరిష్కరిస్తాం. **- వై.ప్రసాద్, పంచాయతీ ఈవో**

ముసునూరు, న్యూస్‌టుడే: ?ముసునూరు మండలం లోపూడిలో స్థానికులు చెరువులో నుంచి మట్టి తీసుకొచ్చి ఇంటి ముందు వేసుకుంటూ.. మిగిలిన మట్టిని డ్రెయినేజీలో వేస్తున్నారు. దీని వల్ల మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోంది. దోమల బెడద అధికంగా ఉంది. **-మల్లేశ్వరరావు, లోపూడి**

✔ సమస్యను పరిష్కరిస్తాం. **-సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో**

? ముసునూరు మండలం వేల్పుచర్ల నుంచి గోపవరం, ముసునూరు, సింహాద్రిపురం మీదుగా నూజివీడు వైపు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి గుంతలు పడి అధ్వానంగా తయారైంది. దీనివల్ల ప్రజలు రాకపోకలు సాగించే క్రమంలో ఇబ్బందులు పడుతున్నారు. **- ప్రసాద్, వేల్పుచర్ల**

✔ చర్యలు తీసుకుంటున్నాం. **-బాబూరావు, డీఈ, ఆర్అండ్‌బీ**

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామవరం నుంచి దొడ్డిపట్ల వచ్చే ప్రధాన రోడ్డు మార్గంలో పంచాయతీ వీధి దీపాలు సక్రమంగా వెలగక స్థానిక నివాసితులు ఇక్కట్లు పడుతున్నారు. గ్రామస్థులు 'ఈనాడు' మేమున్నాం మీకు తోడుగా ద్వారా సమస్యను తెలిపారు. ఈ నెల 13న కథనం రూపంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ కార్యదర్శి జీవన్‌కుమార్ వెంటనే స్పందించారు. వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

వెలిగాయి..!.. సొనాలపురం (కలిదిండి), న్యూస్‌టుడే : సొనాలపురం పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదంటూ గ్రామస్థుడొకరు 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక ద్వారా ఈ నెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీనికి సర్పంచి నున్న రాజేశ్వరమ్మ స్పందించారు. పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు నేతృత్వంలో ఎస్సీ కాలనీలో వెలగని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 8.30 గంటల నుంచి 10.30 వరకు గోకులం, కొన్నంగుంట రోడ్డు, సిలువ గట్టు ప్రాంతాల్లో, ఉదయం 8.30 గంటల నుండి 12.30 వరకు మలిశెట్టి జగదీశ్ ఇంటి ప్రాంతం, గాంధీనగర్, పోలీస్ క్వార్టర్స్ వెనుక వైపు స్టేషన్ తోట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపేయనున్నట్లు విద్యుత్తు ఈఈ సత్యనారాయణ తెలిపారు.

ఎండాకాలాన్ని తలపిస్తున్న వాతావరణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: నాలుగు రోజులుగా సెగతో పాటు వడ గాలులు వీస్తున్నాయి. ప్రతిరోజు కనీసం 35 డిగ్రీలకు తగ్గకుండా ఉష్ణోగ్రత నమోదు కావడంతో వాతావరణం ఎండాకాలాన్ని తలపిస్తోంది. ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఫలితంగా మధ్యాహ్నం 12 గంటలకే రోడ్లపై జనసంచారం తగ్గుతోంది. ఎండలు తీవ్రంగా ఉండాల్సిన మేలో వర్షాలు కురవడంతో ఈ పరిస్థితి నెలకొందని నిపుణులు పేర్కొంటున్నారు.

రాట్నాలమ్మకు ఆషాఢ సారె

రాట్నాలకుంట(పెదవేగి), న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా రాట్నాలకుంటలోని రాట్నాలమ్మకు మహిళలు బుధవారం సారె సమర్పించారు. గార్లమడుగు, రాయన్నపాలెం గ్రామాల మహిళలు అమ్మవారిని ఆడపడుచుగా భావించి సారె సమర్పించారు.

ఆయుష్ పోస్తే ఆరోగ్యమే!

❒ ఆగిన వైద్య సేవలు ❒ వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి ఆయుర్వేదిక్ వైద్యశాల వైద్యురాలిని 9 నెలల క్రితం మరో ప్రాంతానికి బదిలీ చేసి ఇక్కడ పోస్టును భర్తీ చేయలేదు. దాంతో వైద్యశాల మూత పడింది. ఫలితంగా ఆగిరిపల్లి మండలంలోని 25 గ్రామాలకు చెందిన 75 వేల మంది ప్రజలకు ఆయుర్వేదిక్ వైద్య సేవలు నిలిచి అవస్థలు పడుతున్నారు. హోమియోపతి ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆ పోస్టులను భర్తీ చేయడం లేదు.

✦ ముసునూరు, చాట్రాయి మండలాల్లోనూ ఆయుర్వేదిక్ వైద్యశాలలు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ లేక మూతపడ్డాయి. భారతీయ సంప్రదాయ వైద్యం ప్రజలు దూరం అవుతోంది. ప్రకృతి సిద్ధ పద్ధతుల్లో చికిత్స అందించేందుకు తీసుకువచ్చిన ఆయుష్ విభాగం (ఆయుర్వేదిక్, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి) అంతకంతకూ ఉనికిని కోల్పోతోంది. తక్కువ ప్రభావంతో రోగాలకు చికిత్స విధానాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయుష్ వైద్యాన్ని ప్రవేశపెట్టింది. వైద్యులు, సిబ్బంది కొరతతో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. నియోజకవర్గంలో చాలా చోట్ల డిస్పెన్సరీల్లో వైద్యులు, సిబ్బంది లేరని మూసేశారు.

ఆగిరిపల్లిలో మూతపడిన వైద్యశాల

ఇదీ ప్రాముఖ్యత.. దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, పక్షవాతం, రక్తహీనత, మూత్ర సంబంధిత వ్యాధులు, అసిడిటీ తదితరాల నియంత్రణకు ఆయుర్వేదం చక్కటి పరిష్కారం చూపుతోందని ప్రజల్లో గట్టి నమ్మకం. కరోనా సమయంలో ఈ విభాగానికి మంచి ఆదరణ వచ్చింది. దీంతో కొత్త వారు సైతం ఈ విభాగం వైపు అడుగులు వేస్తున్నారు.

భర్తీకి నోచని పోస్టులు.. ఆసుపత్రుల్లో వైద్యుడు, మెటర్నిటీ అసిస్టెంట్, ఎఫ్ఎన్‌వో, నర్సింగ్ అర్డర్లీ, ఏఎన్ఎం, ఎస్‌సీఎస్, కాంపౌండర్ పోస్టులు ఉండాలి. చాలా చోట్ల పోస్టుల భర్తీకి నోచుకోక ఆసుపత్రులు మూతపడ్డాయి. దీంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి పెద్ద మొత్తంలో చేతి చమురు వదిలించుకుంటున్నారు.

త్వరలో చర్యలు.. ఖాళీల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలోనే భర్తీ చేసి వైద్య సేవలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

- డా.కల్పనా కటాక్షం, ఆయుష్ ప్రాంతీయ ఉప సంచాలకురాలు.

కొమ్మ కత్తిరింపులతోనే తెగుళ్ల ఉద్ధృతి తగ్గుముఖం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మామిడి తోటల్లో కొమ్మ కత్తిరింపులు నిర్వహించడం వల్ల గాలి, వెలుతురు ప్రసరణతో పూత కాపుసరిగా వచ్చి పురుగులు, తెగుళ్ల ఉద్ధృతి తగ్గుతుందని శాస్త్రవేత్త జి.శాలిరాజు తెలిపారు. బుధవారం నూజివీడు మండలంలోని బత్తులవారిగూడెంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి తోటల్లో యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెట్టు మొదలు కొమ్మలను ఏటవాలుగా కత్తిరించి బైటాక్స్ పూయాలన్నారు. కాయ కోత అనంతరం కొమ్మలను 15 సెంటీమీటర్లు వెనక్కి కణుపు ముందు కత్తిరించాలన్నారు. తోటలను దుక్కి దున్ని పాదుల చేసి పది సంవత్సరాలపై బడిన చెట్టకు యూరియా 2 కేజీలు, సింగిల్ సూపర్ ఫాస్పేట్ 4 కేజీలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 2 కేజీలు, బోరాన్ 100 గ్రాములు, జింక్ సల్ఫేట్ 100 గ్రాముల చొప్పున ఒక్కో చెట్టుకు వేయాలని సూచించారు. ఉద్యాన అధికారి ఆర్.హేమ మాట్లాడుతూ పండ్ల తోటల విస్తీర్ణ పథకం కింద మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి తదితర పంటలకు రాయితీ ఉందని తెలిపారు. మామిడి కొమ్మల కత్తిరింపు పథకంలో కొమ్మలు కత్తిరించడం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు ఒక హెక్టారుకు రూ.20 వేలు రాయితీ ఇస్తున్నామన్నారు. ఒక రైతుకు ఒక హెక్టారుకు మాత్రమే పరిమితి ఉందని చెప్పారు. గ్రామ సర్పంచి ముసునూరు లక్ష్మీకాంతమ్మ, వీహెచ్ఏ పి.రామ్ రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త శాలిరాజు, ఉద్యానాధికారిణి హేమ

న్యాయమూర్తుల ద్విచక్ర వాహన ప్రదర్శన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం దేశం కోసం అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం నూజివీడు న్యాయస్థానాల పరిధిలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయస్థానం సిబ్బంది పోలీసులు కలిసి ద్విచక్రవాహనాల ప్రదర్శన నిర్వహించారు. 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి నాగ్రేలజ ఈ ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి షేక్ షెహనాజ్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఒ. అనూష, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.గ్రహణి పాల్గొన్నారు. ప్లకార్డులను పట్టుకుని పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి నాగ్రేలజ

మురుగు కాలువకు మోక్షం

వాక్‌విత్ కమిషనర్ కార్యక్రమానికి స్పందన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో ఎరిగేషన్ కార్యాలయ సమీపంలో మురుగు కాలువను పురపాలక సంఘం అధికారులు శుభ్రం చేయించారు. జూన్ 19న 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ మురుగు కాలువ పరిస్థితిని మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మురుగు కాలువలను శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. అనేకసార్లు పని చేయించేందుకు కమిషనర్ యత్నించినా పొక్లెయిన్‌తో వివిధ పనులు చేయించాల్సి రావడంతో వాయిదా పడుతూ వస్తోంది. ఈ విషయాన్ని న్యూస్‌టుడే' మరోసారి కమిషనర్‌తో ప్రస్తావించగా.. ఆయన బుధవారం పొక్లెయిన్‌తో కాలువ మొత్తాన్ని శుభ్రం చేయించారు. దీంతో ఆ ప్రాంత వాసులు మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాలువను శుభ్రం చేసిన అనంతరం పరిస్థితి

ప్రజాపక్ష పాలనే ప్రభుత్వ ధ్యేయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రజా పక్ష పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని భాజపా నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లిపూడి నాగరాణి అన్నారు. ఐదేళ్లుగా నూజివీడు డిపో నుంచి ఎయిమ్స్‌కు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని భాజపా విజ్ఞప్తి చేసిందన్నారు. భాజపా చేసిన అభ్యర్థన మేరకు విస్సన్నపేట నుంచి నూజివీడు విజయవాడ మీదుగా మంగళగిరి ఎయిమ్స్‌కు బస్సు సర్వీస్‌ను ఆమె ప్రారంభించారు. తమ వినతికి స్పందించిన బస్సు సర్వీస్ మంజూరు చేయించిన మంత్రి కొలుసు పార్థసారథి, ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

కలిదిండి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సూపర్ సిక్స్ పథకాలు అందిస్తుందని, అదే సమయంలో అభివృద్ధిలోనూ ముందుందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు తెలిపారు. కలిదిండిలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు.

మండవల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెదేపా నాయకుడు కూపనరెడ్డి కోటేశ్వరరావు తెలిపారు. మండవల్లి మండలం గన్నవరంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై కరపత్రాలు పంచారు.

కలిదిండిలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సుపరిపాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెదేపా నాయకులు తెలిపారు. బుధవారం రాత్రి ఆగిరిపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం

కైకలూరు, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటామని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వీవీఎస్ మాల్యాద్రి అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా రాజధాని ప్రాంతంలో ఆయన పేరిట స్మృతివనంలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు స్థానిక గాంధీ బొమ్మ కూడలిలో మాల్యాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.

నాయకుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాల్యాద్రి, నాయకులు

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

కైకలూరు, న్యూస్‌టుడే: మొక్కలు మానవుడి మనుగడకు దోహదపడతాయని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకట రాంప్రసాద్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు తల్లి పేరు మీద మొక్క కార్యక్రమంలో భాగంగా బుధవారం పార్టీ నాయకులతో కలిసి స్థానిక సంతాన నాగేంద్ర స్వామి దేవస్థాన ప్రాంగణంలో మొక్కలు నాటారు.

మొక్క నాటుతున్న భాజపా నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మొక్కల పెంపకం ద్వారా పర్యావరణానికి, మానవాళికి మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్సై వీరభద్రరావు సూచించారు. ముదినేపల్లిలోని వికాస్ జూనియర్ కళాశాలలో బుధవారం మేరా యువ భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఒక చెట్టు తల్లి పేరుతో' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత ఒక చెట్టును తల్లి పేరుతో నాటి భూమాతను కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం వన శాఖ సహకారంతో మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి జి. రమేశ్, వీఏఏ ప్రియాంక, కళాశాల కరస్పాండెంట్ మదన్ కిశోర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.కిశోర్, రామ్మోహన్‌రావు, సుబ్బారావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వరి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

కోడూరు (ముదినేపల్లి), న్యూస్‌టుడే: వరి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని మండల ఏవో బి.వేణుమాధవ్ అన్నారు. పెదపాలపర్రు, కోడూరులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరినాట్లలో దూరం పాటించాలని, గాలి, వెలుతురు వెళ్లే వీలుంటే దుబ్బులు వేసి పెరుగుదల బాగుంటుందని సూచించారు. రైతులు శివాజీ, కుసుమకుమార్, ఆయా గ్రామాల వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పంటల బీమాతో రైతుకు భరోసా లభిస్తుందని మండల వ్యవసాయాధికారిణి జె.భవాని తెలిపారు. ఆగిరిపల్లి మండలం ఈదరలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరి పంటకు ఎకరాకు రూ. 840 ప్రీమియం చెల్లించి రూ. 42,000 బీమా పొందవచ్చని తెలిపారు. గ్రామ యూనిట్‌గా బీమా అమలు చేస్తున్నారని తెలిపారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి కె.జ్యోతి ప్రియాంక, వ్యవసాయ విస్తరణాధికారి కె. ధనబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడూరులో రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో

ప్రతి గ్రామానికి తాగు, సాగు నీరు

కైకలూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగు, సాగునీరు అందిస్తామని జలవనరుల శాఖ డీఈఈ శిరీష అన్నారు. ఆమె అధ్యక్షతన స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం డ్రెయినేజీ డీఈఈ రామకృష్ణతో కలిసి సాగునీటి సంఘాల డీసీ, టీసీ ఛైర్మన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం గుడ్లవల్లేరు లాకుల నుంచి పోల్‌రాజ్, క్యాంప్‌బెల్ కాలువలకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు. నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో మెరక ప్రాంతాలకు నీరు చేరడం కష్టతరంగా మారిందన్నారు. ఈ క్రమంలో గుడ్లవల్లేరు ప్రధాన లాకుల వద్ద 400 క్యూసెక్కులకు నీటి ప్రవాహం పెంచితే సమస్య కొంత పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించిన ప్రతిపాదనను జలవనరుల శాఖ ఈఈకి పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీ ఛైర్మన్లు పొత్తూరి వాసురాజు, నారగాని వెంకటనాగేశ్వరరావు, ఏఈ సత్యనారాయణ, డీసీ వైస్ ఛైర్మన్ పెద్దిరాజు, టీసీ ఛైర్మన్లు ఏసురాజు, కృష్ణారావు, రమేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జలవనరుల శాఖ డీఈఈ శిరీష పక్కన డ్రెయినేజీ డీఈఈ రామకృష్ణ

పూడిక తీయక.. నీరు కదలక

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం రమణక్కపేటలో ఏ వీధిలో చూసినా పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడే మురుగు నిలిచిపోతోంది. వ్యర్థాలు కాలువల్లో ఎక్కువగా పేరుకుపోవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. రోజుల తరబడి నిల్వ ఉండడంతో తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు ఇళ్ల నుంచి వాడుక నీరంతా రహదారిపైనే తిష్ఠ వేస్తుండటంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నామని కాలనీల వాసులు వాపోతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో సత్యనారాయణను వివరణ కోరగా.. సిబ్బందిని పంపించి కాలువలు శుభ్రం చేయిస్తామని చెప్పారు.

విడాకులు ఇవ్వనందుకు దాడి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: విడాకులు ఇవ్వనందుకు వివాహితతో పాటు ఆమె తల్లిదండ్రులపై దాడి చేసి ఇంటిలో పెట్టి గడియ పెట్టిన సంఘటనపై బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అల్లూరుకు చెందిన అర్జా మున్నికి బంటుమిల్లి మండలం పెదతుమ్మిడికి చెందిన దుర్గాప్రసాద్‌తో 2023లో రూ.2 లక్షలు కట్నం ఇచ్చి వివాహం చేశారు. వ్యసనాలకు బానిసైన భర్త అదనపు కట్నం తీసుకు రమ్మని వేధిస్తున్నాడు. గత నెల 14న మున్నీని కట్నం కోసం ఇంటి నుంచి పంపించేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. ఈ నెల 2న అల్లూరులోని పుట్టింటికి ఆమె భర్త, అత్త, మామ, బావలు వచ్చి విడాకులు ఇవ్వాలని పట్టుబట్టారు. అందుకు నిరాకరించడంతో ఆమెతో పాటు తల్లిదండ్రులపై దాడి చేశారు. పెద్దల సమక్షంలో సమస్య పరిష్కారం కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ సుధారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్తి పంపకాల గొడవలో తల్లి, సోదరిపై..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని పాత రావిచర్లలో ఆస్తి పంపకాల గొడవలో తల్లి, సోదరిపై ఒకరు దాడి చేసి గాయపర్చిన సంఘటన ఇది. రూరల్ హెచ్‌సీ టి.అజయ్‌బాబు కథనం మేరకు మరీదు రమాదేవిపై కొడుకు అనిల్‌కుమార్ దాడి చేసి కొట్టాడు. మధ్యలో వెళ్లి ప్రశ్నించిన సోదరి బి. అమ్మాజి పైనా దాడి చేశాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అజయ్‌బాబు తెలిపారు.

ముంపు బారిన కలిదిండి

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

కలిదిండి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కలిదిండి మాటి మాటికీ ముంపు బారిన పడుతోంది. కొద్దిపాటి వర్షానికే రోడ్లు జలమయం అవుతున్నాయి. ఇది ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య. దీనిని పరిష్కరించేందుకు అటు పాలకులు, ఇటు అధికారులు ఏమాత్రం చొరవ తీసుకోవడం లేదు.

బస్టాండు - పోలీస్ స్టేషన్ కూడలిలో ఇలా..

ఇదీ పరిస్థితి.. బస్టాండు-పోలీసు స్టేషన్ కూడలిలో ప్రధాన రహదారి జల దిగ్బంధం అవుతోంది. గంటల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. కోటకలిదిండికి వెళ్లే మార్గం పూర్తిగా నీటిలోనే నానుతోంది. గ్రంథాలయం సమీపంలో రోడ్డు మునిగిపోవడంతో ఆ నీరంతా నేరుగా గ్రంథాలయంలోకి వెళ్లిపోతోంది. ఆదర్శనగర్ నుంచి వర్షం నీరు బయటకు వెళ్లడానికి అసలు దారే లేదు. మిలటరీ పేటలోనూ ఓ మోస్తరు వానకు గృహాల్లోకి నీరు వస్తోంది.

డ్రెయిన్లు ఏర్పాటు చేస్తున్నాం.. కోటకలిదిండి, పేట కలిదిండిలో పక్కా డ్రెయిన్లు ఏర్పాటు చేశాం. లార్వా కాలువ పూడుకుపోవడం వల్ల ఈ సమస్య ఎదురవుతోంది. ఆదర్శనగర్, మిలటరీపేటలోనూ మురుగు నీరు నిల్వ లేకుండా తగు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఈవో ఉదయ్‌కుమార్ వివరించారు.

వివాహిత అదృశ్యం

కలిదిండి, న్యూస్‌టుడే : వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వివాహిత (26) భర్తకు విడాకులు ఇచ్చి, ఐదేళ్ల కొడుకుతో కలిదిండిలోని తండ్రి వద్ద కొంతకాలంగా ఉంటోంది. ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం సమయంలో ఆమె పని మీద బయటకు తిరిగి ఇంటికి రాలేదు. దీనిపై ఆమె తండ్రి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఎంఈవో-I పోస్టు భర్తీ కాక అవస్థలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఎంఈవో-1 పోస్టు భర్తీ చేయకపోవడంతో మండలంలోని ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.శామ్యూల్, మండల అధ్యక్షుడు మక్కే వేణుగోపాలరావు తెలిపారు. ఆగిరిపల్లి ఎంఈవో-1 ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఆ పోస్టు ఖాళీ అయింది. ఇప్పటి వరకు భర్తీ చేయలేదు. ఫలితంగా ఉపాధ్యాయుల బకాయిలు, రెగ్యులర్ బిల్లులు ఆలస్యమవుతున్నాయని అన్నారు. దీనిపై తోటపల్లిలోని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రధానోపాధ్యాయుల నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ ఆర్జేడీతో మాట్లాడి ఎంఈవో-1 పోస్టును త్వరలో భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

నిరసన తెలుపుతున్న ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

అవీ ఇవీ అన్నీ

మీర్జాపురం సొసైటీ ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మండలంలోని మీర్జాపురం సొసైటీ ఛైర్మన్‌గా కన్నికంటి శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. సభ్యులుగా జక్కుల రంగారావు, దేవరపల్లి డేవిడ్‌రాజ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ అభివృద్ధికి రైతులకు రుణాల మంజూరుకు కృషి చేస్తామని చెప్పారు.

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో గృహాలకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను ఉప సంహరించుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగులకొట్టండని లోకేశ్ పిలుపు ఇచ్చారన్నారు. పెరిగిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలన్నారు.

మూడో రోజుకు చేరిన ఇంజినీరింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పురపాలక సంఘం పరిధిలో ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కార్మికులు పురపాలక కార్యాలయం గేటు వద్ద నిరసన తెలిపారు. న్యాయమైన కార్మికుల డిమాండ్‌లు పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి జి.రాజు కోరారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి చిన్నగాంధీ బొమ్మ సెంటరు వరకు వెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం.. **కైకలూరు, న్యూస్‌టుడే:** చదువుకున్న పాఠశాలకు తోడ్పాటు అందిస్తూ విద్యార్థుల అవసరాలను తీరుస్తున్న పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి సూర్యప్రకాశరావు అన్నారు. మండలంలోని తామరకొల్లు ప్రభుత్వ జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థులు బుసనబోయిన శ్రీరామమూర్తి, బండారు నాగ కోటేశ్వరరావు ఆర్థిక సహకారంతో రూ. 30 వేలు విలువ చేసే భోజనం స్టీలు కంచాలు, గ్లాసులను వితరణగా అందించారన్నారు.

కావడి ఉత్సవానికి స్టీల్ బిందెల వితరణ.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** సింగరాయపాలెం- చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తొలిసారి నిర్వహిస్తున్న ఆడి కృత్తిక కావడి సేవకు అవసరమైన స్టీల్ బిందెలను భక్తులు విరాళంగా అందిస్తున్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కలిదిండి మండలం ఆవకూరుకు చెందిన చలమలశెట్టి నిరంజన్‌బాబు, ఉత్తమ కుమార్‌లు 32 బిందెలు, ఆనందదాసు ఉదయ్ సాయి కుమార్‌లు 24 బిందెలను ఆలయ సహాయ కమిషనర్ ఆర్. గంగాశ్రీదేవికి అందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** ముదినేపల్లిలో బుధవారం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, మాజీ ఎంపీపీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణలో సంపదపై దృష్టి అవసరం

చాట్రాయి, న్యూస్‌టుడే: చెత్త సేకరణలో సంపదపై దృష్టి పెట్టి పంచాయతీల్లో ఆదాయ వనరులు పెంచుకునేలా చూడాలని స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందంలో ఎ.ఎం.ఎస్. సభ్యురాలు కె.శివకుమారి కోరారు. సోమవరం పంచాయతీలో బుధవారం జిల్లా సమన్వయకర్త ఎం.ఉషారాణి, వి.ప్రేమ్‌జిత్, ఇ.సురేశ్ కుమార్‌లతో కలిసి ఆమె పర్యటించారు. డీఎల్‌పీవో సుందరి కేంద్ర బృందానికి సహకరించారు. చెత్త సంపద కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో బృంద సభ్యులు పర్యటించి అక్కడ మరుగు దొడ్ల వినియోగం, నీటి సరఫరా, ఇతర వసతుల తీరుపై పరిశీలన చేసి వారితో మాట్లాడారు. గ్రామంలో 375 గృహాల పరిధిలో వృథా నీటిని భూమిలో ఇంకిపోయేలా చేసిన చర్యలపై ఆరా తీశారు. వీటిని భూమిలో ఇక్కడే కలిసేలా చేయాలని సూచించారు. సర్పంచి ఉబ్బల శోభన్‌బాబుతో అభివృద్ధిపై మాట్లాడారు. ఇకపై వీటి అమలు తీరుపై సమీక్షలు చేస్తామని కేంద్ర బృంద సభ్యులు తెలిపారు.

సోమవరం అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన

(c) eenadu

ఆర్టీసీ బస్సులతో సమస్యలా..?

అధికారితో నేడు ఫోన్-ఇన్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం కాకినాడలోని ఆర్టీసీ బస్టాండులోని జిల్లా ప్రజారవాణా అధికారి కార్యాలయంలో 'డయల్ యువర్ డీపీటీవో' కార్యక్రమం జరగనుంది. జిల్లాలోని కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల పరిధిలో ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు తెలపవచ్చు.

సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబరు: 99483 97969

కబడ్డీ.. కబడ్డీ

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల క్రీడా మైదానంలో వార్షిక క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. విద్యార్థులు వివిధ పోటీల్లో తమ సత్తా చాటుతున్నారు. కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ పర్యవేక్షణలో స్పోర్ట్స్ వైస్‌ప్రెసిడెంట్ ముఖర్జీ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో బుధవారం ఎంబీబీఎస్ విద్యార్థులు, పీజీలు, హౌస్‌సర్జన్లు.. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో తలపడ్డారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

బొర్రంపాలెంలో ప్రహరీ లేకుండా ఇళ్ల మధ్య పాఠశాల

బడి.. రక్షణ కొరవడి

ప్రహరీలు లేక తప్పని ఇక్కట్లు

గండేపల్లి, జగ్గంపేట న్యూస్‌టుడే: ప్రభుత్వ బడులే కదా.. మనల్ని ఆపేదెవరు అంటూ కొందరు ఆకతాయిలు ఆవరణను, విలువైన సామగ్రిని పాడుచేస్తున్నారు. వైకాపా హయాంలో బడులకు పూర్తిస్థాయిలో ప్రహరీలు నిర్మించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారు. దీంతో అవి నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. కొన్ని బడులు ఇళ్ల మధ్యనే ఉండడంతో ఉపాధ్యాయులు సైతం అవస్థలు పడుతున్నారు.

సమస్యలు ఎలా ఉన్నాయంటే..

జిల్లాలో మొత్తం 1282 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ప్రహరీలు మరమ్మత్తులకు గురైనవి, సగం ఉండి సగం లేనివి 198 పాఠశాలలు ఉన్నాయి. 261 పాఠశాలలకు అసలు ప్రహరీలు లేవు. గ్రామాల్లో ఇళ్ల మధ్య పాఠశాలలు ఉండడంతో ప్రహరీ నిర్మించేందుకు స్థలం ఉండడం లేదు. దీంతో విద్యార్థులు ఆటలాడాలన్నా, ఉపాధ్యాయులు మరుగుకు వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. రాత్రయితే కొందరు ఆకతాయిలు ఆగమాగం చేస్తున్నారు. ఉదయం బడికి వచ్చేసరికి విద్యార్థులు, ఉపాధ్యాయులకు పరిసరాలను శుభ్రం చేసుకోవడం ఇబ్బందిగా ఉంటోంది. కొన్ని పాఠశాలల్లో విలువైన బెంచ్‌లు, సామగ్రి ధ్వంసం చేయడం, 'నాడు-నేడు' సామగ్రి అపహరణకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయి.

జిల్లా: కాకినాడ
మండలాలు: 21
మొత్తం ప్రభుత్వ పాఠశాలలు: 1282
మొత్తం విద్యార్థులు: 1,28,981
ప్రహరీలు లేని పాఠశాలలు: 261

ప్రహరీలు లేని కొన్ని పాఠశాలలు

జగ్గంపేటలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఇళ్ల మధ్యన ఉంది. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేదు. మరుగు దొడ్డు, తాగునీటి ట్యాంకు బయటే ఉండడంతో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. మల్లేపల్లి పాతూరులో ప్రాథమిక పాఠశాల ప్రహరీ లేకపోవడం, ఇక్కడ అంగన్వాడీ కేంద్రం, పాఠశాల కలిపి ఉన్నప్పటికీ మరుగు లేదు. పిఠాపురం మండలం జమ్ములపల్లి ప్రాథమిక పాఠశాల, గోకివాడ గ్రామంలోని పాఠశాలకు నూతన భవనాలు నిర్మించినప్పటికి ప్రహరీ లేక విద్యార్థులు ఆరుబయటే ఆడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

'నాడు-నేడు' నిధుల్లేవు

జిల్లాలో ఎక్కువశాతం ప్రహరీలు అవసరమో గతంలోనే ఎంఈవోల ద్వారా వివరాలు సేకరించాం. ప్రస్తుతం నాడు-నేడు నిధులు లేవు. ... లేదు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చిన చోట్ల ప్రహరీలు నిర్మిస్తున్నాం.
- వెంకటేశ్వరరావు, డివైఈవో, కాకినాడ

బంగారు కుటుంబాలకు భరోసా

లబ్ధిదారుల అవసరాలు గుర్తించేందుకు సర్వేలు

ఈనాడు, కాకినాడ: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న బంగారు కుటుంబం-మార్గదర్శి (పీ4) పథకాన్ని మరింత సమర్థమంతంగా ముందుకు తీసుకువెళ్లబోతున్నారు. ఆగస్టు 15 నాటికి జిల్లాలో 80,158 మంది లబ్ధిదారులను మార్గదర్శులు దత్తత తీసుకునేలా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే గుర్తించినవారి జాబితాల్లో చేర్పులు, మార్పులు చేయడానికి గురువారం నుంచి ఆగస్టు 5 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తారు. లబ్ధిదారుల వాస్తవ అవసరాలను గుర్తించేందుకు ఈనెల 18 నుంచి ఆగస్టు 10 వరకు ఇంటింటా సర్వే చేపట్టనున్నారు.

ప్రత్తిపాడులో ఓ కుటుంబంతో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్ (పాతచిత్రం)

నియోజకవర్గం	బంగారు కుటుంబాలు	ఇప్పటికి దత్తత పూర్తి
జగ్గంపేట	8,837	246
కాకినాడ నగరం	10,936	952
కాకినాడ గ్రామీణం	9,149	376
పెద్దాపురం	10,017	692
పిఠాపురం	11,525	825
తుని	10,343	267

(పెదపూడిలో 3,280 కుటుంబాలను గుర్తించగా 80, తాళ్లరేవులో 2,490కు 85, కాజులూరులో 2,023కు 48 కుటుంబాల దత్తత పూర్తయింది)

పీ4 ఫౌండేషన్ కమిటీలు ఏర్పాటు..

బంగారు కుటుంబాలకు భరోసానివ్వడం.. మార్గదర్శులకు బాధ్యతలను అప్పగించడంలో కీలకంగా పనిచేయడానికి జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో పీ4 ఫౌండేషన్ కమిటీలు ఏర్పాటుచేశారు. జిల్లా కమిటీకి ఇంఛార్జి మంత్రి ఛైర్మన్‌గా, ఎంపీ వైస్ ఛైర్మన్, కలెక్టర్ సభ్య కార్యదర్శిగా ఉంటారు. డీఆర్‌డీఏ పీడీ, పరిశ్రమల కేంద్రం జీఎం, డీపీవో సభ్యులుగాను.. ముఖ్య ప్రణాళిక అధికారి సభ్య, సమన్వయకర్తగా ఉంటారు. పారిశ్రామిక, కార్పొరేట్ కంపెనీలు, విద్యా, వైద్యసంస్థల ప్రతినిధులను సభ్యులుగా నియమిస్తారు. నియోజకవర్గ కమిటీకి ఎమ్మెల్యే ఛైర్మన్, ఎంపీడీవోలు, ఏఎస్‌వోలు సభ్యులుగా ఉంటారు. కంపెనీలు, సంపన్నులు, ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సంస్థలు, ఉదాత్త స్వభావమున్న వ్యక్తులతో ఎమ్మెల్యేలు సమావేశాలు నిర్వహించి దత్తత తీసుకునేలా ప్రోత్సహించాల్సి ఉంటుంది.

జిల్లా కమిటీలో సభ్యులు: ఓఎన్‌జీసీ ఈడీ రత్నేశ్‌కుమార్, కాకినాడ సీపోర్టు సీఈవో మురళీధర్, ఇండియన్ రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు, కోరమండల్ యూనిట్ హెడ్ సీహెచ్ శ్రీనివాసరావు, జేఎన్‌టీయూ ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్.

నియోజకవర్గ కమిటీల్లో సభ్యులు

తుని: దివీస్ ల్యాబ్ జీఎం సుధాకర్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ నుంచి సూర్యనారాయణరాజు
ప్రత్తిపాడు: సామాజిక కార్యకర్తలు రెడ్డి అమర్‌నాథ్ చౌదరి, వేమన శివకుమార్
పిఠాపురం: సామాజిక కార్యకర్తలు గొల్లపూడి సత్యానందం, అడ్డూరి భాస్కర్
కాకినాడ గ్రామీణం: కోరమండల్ ఇంటర్నేషనల్ నుంచి కె.వంశీకృష్ణ, టైకి ఇండస్ట్రీస్ జీఎం టి.మధుసూదనరెడ్డి
పెద్దాపురం: పట్టాభి ఆగ్రో ఫుడ్స్ నుంచి కొడవాటి గాంధీ, లలితా ఇండస్ట్రీస్-ఎం.శ్రీనివాస్ ప్రసాద్
కాకినాడ నగరం: కాకినాడ సీపోర్టు ఎండీ కేవీ రావు, గ్రీన్‌ఫీల్డ్ స్కూల్ నుంచి గ్రంధి బాబ్జి

అటవీ సంరక్షణలో ఎఫ్‌బీవోల పాత్ర కీలకం

రాజానగరం, న్యూస్‌టుడే: అటవీ సంరక్షణలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల (ఎఫ్‌బీఓ) పాత్ర కీలకమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అదనపుముఖ్య సంరక్షణాధికారి (ఏపీసీసీఎఫ్) శాంతిప్రియ పాండే అన్నారు. దివాన్‌చెరువు అభయారణ్యం పరిధిలోని రాష్ట్ర అటవీ అకాడమీలో 12వ ఎఫ్‌బీఓ బృందానికి ఆరు నెలల శిక్షణ ముగిసిన నేపథ్యంలో బుధవారం స్నాతకోత్సవం నిర్వహించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో అమలు చేసి వృత్తిలో, జీవితంలో అభివృద్ధిలోకి రావాలని శాంతిప్రియ ఆకాంక్షించారు. రాజమహేంద్రవరం అటవీశాఖ సర్కిల్ సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో 21.5 శాతం అటవీ భూములను రక్షించే విధులలో అటవీశాఖ ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఎఫ్‌బీఓలకు ధ్రువపత్రాలు అందజేశారు. శిక్షణలో అకడమిక్, స్పోర్ట్స్ తదితర విభాగాలలో ప్రతిభ కనబరచిన రాజమహేంద్రవరం డివిజన్ ఎఫ్‌బీఓ కె.జయశ్రీ, చింతూరు డివిజన్ ఎఫ్‌బీవో కె.సునీతకు స్వర్ణ పతకాలు అందజేశారు. క్రీడా మైదానంలో ఎఫ్‌బీవోల మార్చ్‌ఫాస్ట్, గాడ్ ఆఫ్ ఆనర్‌ను అటవీ అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో అటవీ అకాడమీ డైరెక్టర్ బి. విజయకుమార్, జిల్లా అటవీ అధికారి వి. ప్రభాకరరావు, పీడీలు ఆడమ్ రాజు, శ్యాంబాబు పాల్గొన్నారు.

స్వర్ణ పతకం అందుకుంటున్న కె.జయశ్రీ

డిసెంబరులో టిడ్కో గృహాలు అప్పగింత

- పుష్కర, పురుషోత్తపట్నం నుంచి సాగునీరు
- డీఆర్‌సీ సమావేశంలో మంత్రి నారాయణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అసంపూర్ణంగా ఉన్న టిడ్కో గృహాలను డిసెంబరు నాటికి పూర్తి చేసి, లబ్ధిదారులకు అప్పగిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సమీక్ష కమిటీ(డీఆర్‌సీ) సమావేశం నిర్వహించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బంగారు కుటుంబాల దత్తత స్వీకరణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. గత డీఆర్‌సీలో చర్చించిన అంశాలు, అమలుతీరు, జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్ షాన్‌మోహన్ వివరించారు. ప్రభుత్వ విప్‌లు దాట్ల బుచ్చిబాబు, యనమల దివ్య, ఎమ్మెల్సీలు పేరబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ, పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ, పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, జేసీ రాహుల్‌మీనా, కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న మంత్రి నారాయణ, చిత్రంలో కలెక్టర్ షాన్‌మోహన్, ప్రభుత్వ విప్ యనమల దివ్య, జేసీ రాహుల్‌మీనా, కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన

ఇవీ నిర్ణయాలు: పుష్కర, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాల నుంచి ఏలేరు, పీబీసీకి సరఫరా చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరగా, మంత్రి నారాయణ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ఈ రెండు ఎత్తిపోతల పథకాలతో నీటిని అందించాలని ఆదేశించారు. ● కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలోని ఏడు గ్రామాలకు ఎన్నికలు జరగక.. ఆర్థిక సంఘం నిధులు రావడం లేదని, వీటిని కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు. ● గత ప్రభుత్వంలో అనువు గాని స్థలాలు కేటాయించడంతో చాలా మంది ఇళ్లు నిర్మించుకోలేకపోయారని, వీటికి ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేలు మంత్రిని కోరారు.

'గత పాలకులు ఇళ్ల లబ్ధిదారుల రుణాలూ వాడేశారు'

ఈనాడు, కాకినాడ: గత ప్రభుత్వంలో దొంగ పట్టాలు సృష్టించి ప్రజలను మోసం చేశారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఆరోపించారు. కాకినాడలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ పిఠాపురంలో అప్పట్లో నకిలీ పట్టాలు ప్రింట్‌చేసి ఇచ్చేసినట్లు తెలిసిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇవ్వకుండానే వారిపేరున బ్యాంకుల్లో రుణాలు వాడేశారని.. తద్వారా బ్యాంకులకు రూ.140 కోట్లు ఎన్‌పీఏ పెట్టేశారని మంత్రి విమర్శించారు. 2014-19లో విశాఖ, కాకినాడ, తిరుపతిలను స్మార్ట్‌సిటీలుగా ప్రకటించి, కేంద్రం తరపున రూ.500 కోట్లు ఇచ్చారన్నారు. రాష్ట్ర వాటాధనం చెల్లించకుండా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని నారాయణ అన్నారు. ప్రజలు పన్నుల రూపం కట్టిన సొమ్మును సీఎఫ్ఎంఎస్‌లో పెట్టేశారని.. ఇలా సుమారు రూ.3600 కోట్లు పక్కదారి పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక సంస్థల ఆదాయాన్ని వారే ఖర్చుచేసుకునేలా స్వేచ్ఛనిచ్చామని తెలిపారు. స్మార్ట్‌సిటీ మిగులు పనులు పూర్తిచేయడానికి కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. రాజధాని భూసేకరణ ఎక్కడా ఆగిపోలేదని, దీనిపై మంత్రుల కమిటీ పనిచేస్తుందని నారాయణ అన్నారు.

సాంకేతిక విద్యలో పరిశోధనలకే పెద్దపీట

ఘనంగా జేఎన్‌టీయూకే ఓక్ ఉత్సవాలు ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్వయంప్రతిపత్తితో సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతూ పరిశోధనలకు పెద్దపీట వేయాలని న్యూఢిల్లీ సౌత్ ఏషియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె.కె. అగర్వాల్ పేర్కొన్నారు. కాకినాడలో 1946లో ఏర్పాటైన గవర్నమెంట్ ఇంజినీరింగ్ కళాశాల, ప్రస్తుత జేఎన్‌టీయూకే 80వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏడాది పాటు జరిగే ఓక్ ఉత్సవాలను బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా అగర్వాల్, గౌరవ అతిథిగా యూజీసీ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ వేద్‌ప్రకాష్, ప్రత్యేక అతిథిగా పూర్వ విద్యార్థి, ఐఐటీ మద్రాస్ సీఎస్ఈ ప్రొఫెసర్ డి.జానకిరామ్, బెంగళూరు ఎక్స్‌ఐఎంఈ పరిశోధన విభాగం డీన్ ప్రొ ఎన్ఎంకే భట్టా హాజరయ్యారు. జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం బీటెక్ విద్య ఏఐతో ముడిపడి నూతన పుంతలు తొక్కుతోందని చెప్పారు. ఏ ఐఐటీలోనూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు లేదని, కేవలం ప్రైవేట్ కళాశాలలు మాత్రమే విద్యార్థులను ఎక్కువ చేర్చుకునేందుకు ఐటీ విభాగాన్ని ప్రారంభిస్తున్నాయని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలని చెప్పారు. గౌరవ అతిథి వేద్ ప్రకాష్ మాట్లాడుతూ గత 50 ఏళ్లలో 47 యూనివర్సిటీలను కొలమానంగా తీసుకోగా, మూడు మాత్రమే నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాయన్నారు. రష్యా, చైనా మాదిరిగా ప్రగతి సాధించాలంటే సైన్స్‌ను బోధించడంలో ముందడుగు వేయాలని సూచించారు. ఒక సంఘం మెరుగుపడాలంటే విద్య ఎంతో అవసరమని, దీనికి రాజకీయవేత్తల జోక్యం ఉండకూడదన్నారు.

ఉత్సవ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు అగర్వాల్, వేద్‌ప్రకాష్, ఉపకులపతి సీఎస్ఆర్‌కె.ప్రసాద్, ఓక్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ పి.ఉదయభాస్కర్ తదితరులు

మెరుగైన ర్యాంకుకు కృషి

ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఐఆర్ఎఫ్‌లో మెరుగైన ర్యాంకు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. విదేశీ విద్యార్థులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిస్తామని, పరిశోధన, మౌలిక సదుపాయాలు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, స్మార్ట్‌బోర్డుల ఏర్పాటు, అధ్యాపకులు అంతర్జాతీయ జర్నల్స్‌లో తమ ఆర్టికల్స్‌ను ప్రచురించేలా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఓక్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ పి.ఉదయభాస్కర్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుంచి ప్రస్తుతం వరకూ జరిగిన విద్యాసంస్థ ప్రగతి, ప్రయాణాన్ని వివరించారు. అనంతరం ఏడాది నిర్వహించే కార్యక్రమాల క్యాలెండర్‌ను అతిథులు విడుదల చేశారు. రెక్టార్ వీవీ సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఓక్ ఉత్సవ కమిటీ వైస్ ఛైర్మన్ ఎస్.శ్రీనివాసకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.పద్మరాజు, డైరెక్టర్లు, మాజీ ఉపకులపతులు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులుపాల్గొన్నారు.

గురుకులాల్లో మిగులు సీట్లకు కౌన్సెలింగ్ 21న

కాకినాడ నగరం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అంబేడ్కర్ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు మిగుల సీట్ల భర్తీకి ఈ నెల 21న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల జిల్లా సమన్వయకర్త శైలజ తెలిపారు. కాకినాడ సాంబమూర్తినగర్‌లో అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆ రోజు ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర తరగతుల్లో మిగిలిన సీట్లను కూడా భర్తీచేస్తామని వివరించారు. పదో తరగతిలో ప్రవేశానికి 9వ తరగతి ఫైనల్ మార్కుల వివరాలు, స్టడీ ధ్రువీకరణ తీసుకురావాలని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి మొదటి సంవత్సరంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు అర్హులని చెప్పారు.

వాటా పేరుతో 'ద్వారంపూడి' అనుచరుడి మోసం

'ప్రజాదర్బార్'లో మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు

తాడేపల్లి: వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైకాపా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరుడు రాజ భాస్కర్‌రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్‌ను ప్రజాదర్బార్‌లో కలసి వినతిపత్రం అందజేశారు. వైకాపా హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేశారని, చంపుతామని బెదిరిస్తున్నట్లు విష్ణు ఆవేదన వ్యక్తం చేయగా.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అంతర్వేదిలో పర్యాటకంపై ప్రత్యేక శ్రద్ధ

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం శ్రద్ధ పెట్టింది. ఇప్పటికే కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్షేత్రం అనేక ఆలయాల కూడలితో పాటు గోదావరి సంగమం, లైట్‌హౌస్, విశాలమైన బీచ్‌లాంటి వనరులు ఉండటంతో వేలాదిమంది భక్తులు, సందర్శకులు నిత్యం వస్తుంటారు. వీరికి మరింత ఆనందాన్ని కల్పించడానికి బోటింగ్, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే ప్రత్యేక బృందం పరిశీలన చేయనుంది. ఇప్పటికే పర్యాటకశాఖ అనుమతితో ప్రైవేట్ వ్యక్తులు సుమారు ఎనిమిది బోట్లు గోదావరిలో తిప్పుతూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వానికి కొంత ఆదాయాన్ని చెల్లిస్తున్నారు. వీరికి తోడు ప్రభుత్వం రంగంలో కూడా ఇక్కడ పర్యాటకంగా అభివృద్ధి చేస్తే మరింత మందిని ఆకర్షించడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తక్కువ వ్యయంతో బోటింగ్ చేయడానికి వీలుంటుందని, వందలాది మందికి జీవనోపాధి కలుగుతుందని పర్యాటక ప్రేమికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
-న్యూస్‌టుడే, అంతర్వేది

స్థానికుల పర్యాటక బోట్లు

జేఈఈ, నీట్‌కు దీర్ఘకాలిక శిక్షణ

అమలాపురం కలెక్టరేట్: జేఈఈ, నీట్‌లో త్రుటిలో సీట్లు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు దీర్ఘకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఐఐటీ, నీట్ ఎక్సలెన్స్ కేంద్రాలను పదికి పెంచామన్నారు. బుధవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా హయాంలో వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. సౌకర్యాల కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వీటి అభివృద్ధికి రూ.300 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు చెప్పారు.

ఉపముఖ్యమంత్రి చొరవతో రహదారులకు మహర్దశ

రూ.12.90 కోట్లు మంజూరు

న్యూస్‌టుడే, పిఠాపురం

వైకాపా హయాంలో ర.భ. శాఖ రహదారులు అధ్వానంగా ఉండేవి. ఇంటి నుంచి బయటకి వచ్చిన వారు క్షేమంగా తిరిగి చేరతారనే నమ్మకం ఉండేది కాదు. గుంతల వల్ల ప్రమాదాలకు గురై కొందరు ప్రాణాలు కోల్పోగా, మరి కొందరు గాయాలపాలయిన ఘటనలు ఉన్నాయి. ఇలాంటి కష్టాలకు ముగింపు పలుకుతూ కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ఏడాదిగా నిధులు ఇస్తూనే ఉంది. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో ఏడాది కాలంలో సామర్లకోట, గొల్లప్రోలు-మల్లవరం, రాపర్తి-బి.కొత్తూరు రహదారులు నిర్మించారు. అనేక రోడ్లలో గుంతలను పూడ్చి రాకపోకలకు వీలుగా తీర్చిదిద్దారు. ఇప్పుడు తాజాగా నాలుగు ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ. 12.90 కోట్లు మంజూరయ్యాయి, మరోపక్క సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కొత్తపల్లి మీదుగా బీచ్ రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి.



పిఠాపురం నుంచి ఉప్పాడ వెళ్లే రహదారి

మరో నాలుగు రోడ్లకు నిధులు

పిఠాపురం మండలంలో కుమారపురం నుంచి ఉప్పాడ వెళ్లే 14 కిలో మీటర్ల రహదారికి రూ.5.10 కోట్లు, కాకినాడ గ్రామీణం పండూరు నుంచి కొత్తపల్లి వెళ్లే 9 కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు మంజూరుకాగా టెండర్లు పూర్తయ్యాయి. యండపల్లి-రావివారిపోడు 7.5 కిలోమీటర్లకు రూ.3.50 కోట్లు, గొల్లప్రోలు మండలం మల్లవరం-రమణక్కపేట 5 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి నాబార్డు నుంచి రూ.2కోట్లు మంజూరయ్యాయి. పరిపాలనామోదం లభించగా, టెండర్ల ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు.

త్వరలో పనులు మొదలు..

పిఠాపురం నుంచి ఉప్పాడ, పండూరు నుంచి కొత్తపల్లి రహదారుల నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయి. మిగిలిన రెండు రోడ్లకు త్వరలో టెండర్లు పిలుస్తాం. సత్వరమే పనులు మొదలు పెట్టి ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - లోవరాజు, ఏఈ, ర.భ.శాఖ, పిఠాపురం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

20న జిల్లా స్థాయి యోగాసన పోటీలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ క్రీడల మంత్రిత్వశాఖ, యోగాసన భారత్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో కాకినాడ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న జిల్లా స్థాయి యోగాసనా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సానా సతీష్‌బాబు, అధ్యక్షుడు తుమ్మల రామస్వామి(బాబు), ఉపాధ్యక్షులు సి.హెచ్.సుధాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. పోటీల్లో 10 ఏళ్ల వయస్సు నుంచి 55 సంవత్సరాల వయస్సు వారి వరకు వివిధ కేటగిరీల్లో నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 91334 33491 నంబరులో సంప్రదించాలని సూచించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావు పేట, కాకినాడ-533004

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము)

అకౌంట్ నెంబర్: EB-TL-Personal-Loan Against Property A/c. No. 41605871738

(a) రిజర్వు ధర: రూ.33,00,000/- (b) ధరావత్తు: రూ.3,30,000/- (c) బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ: 21-08-2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥లు)

Auction ID : 150371 Property ID : SBIN80844953004

ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.: 9948511116, 99126 03678

ఆస్తి తనిఖీ తేదీ: ది.21-08-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

తేది : 15-07-2025 సం/- అధీకృత అధికారి
స్థలము : కాకినాడ భారతీయ స్టేట్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట, కాకినాడ

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము

సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఈ-వేలం "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "ఏది ఉంటే అక్కడ అది" పద్ధతిపై నిర్వహించ బడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ పెచ్చెట్టి శ్రీధర్‌రావు, తండ్రి: నాగేశ్వరరావు, డో.నెం. 16-23-85/501, ఫ్లాట్ నెం. 501, 4వ ఫ్లోర్, శ్రీనివాస సౌధ, రోడ్ నెం.2, బ్లాక్ నెం. 16, వార్డు నెం.11, అయోధ్యనగర్, కాకినాడ-533001.

అకౌంట్ నెంబర్స్: హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 35521417784, SBI RINn Raksha అకౌంట్ నెం. 35521457182.

మొత్తం చెల్లించాల్సిన బకాయి: తేది. 19-10-2024 నాటికి హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 35521417784కు Rs.20,89,939.00 (అక్షరాల ఇరవై లక్షల ఎనభైతొమ్మిదివేల తొమ్మిదివందల ముప్పైతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు SBI RINn Raksha అకౌంట్ నెం. 35521457182కు Rs.19,452.00 (అక్షరాల పంతొమ్మిది వేల నాలుగువందల యాభైరెండు రూపాయలు మాత్రమే) వెరశి మొత్తం Rs.21,09,391.00 (అక్షరాల ఇరవైఒక్క లక్షల తొమ్మిదివేల మూడువందల తొంభైఒక్క రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీస్ జారీచేసిన తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును.)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెసర్స్ S.V.లాజిస్టిక్స్ మేనేజింగ్ పార్టనర్: శ్రీ పినపోతు శ్రీనివాసరావు తండ్రి: ధర్మారావు, డో.నెం. 16-24-33/1డి, డెయిరీఫార్మ్ సెంటర్ దగ్గర, కాకినాడ -533001, మెసర్స్ S.V. లాజిస్టిక్స్ పార్టనర్: శ్రీ పినపోతు ధర్మారావు తండ్రి: వీర్రాజు, డో.నెం. 16-24-33/1డి, డెయిరీఫార్మ్ సెంటర్ దగ్గర, కాకినాడ -533001, హామీదారులు: (1) శ్రీ పినపోతు శ్రీనివాసరావు తండ్రి: ధర్మారావు, డో.నెం. 16-23-ఎఫ్ /4ఏ, ఫ్లాట్ నెం. 1ఏ , పవన్ గార్డెన్స్, బ్లాక్ -బి, రోడ్ నెం.1, పల్లంరాజు నగర్, కాకినాడ - 533001 (2) శ్రీ పినపోతు ధర్మారావు తండ్రి: వీర్రాజు, డో.నెం. 16-23-ఎఫ్ /4ఏ, ఫ్లాట్ నెం. 1ఏ , పవన్ గార్డెన్స్, బ్లాక్ -బి, రోడ్ నెం.1, పల్లంరాజు నగర్, కాకినాడ - 533001, (3) శ్రీ పెచ్చెట్టి శ్రీధర్‌రావు, తండ్రి: నాగేశ్వరరావు, డో.నెం. 16-23-85/501, ఫ్లాట్ నెం. 501, 4వ ఫ్లోర్, శ్రీనివాస సౌధ, రోడ్ నెం.2, బ్లాక్ నెం. 16, వార్డు నెం.11, అయోధ్యనగర్, కాకినాడ-533001.

అకౌంట్ నెంబర్స్: క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 35838347339

మొత్తం చెల్లించాల్సిన బకాయి: తేది. 03-10-2024 నాటికి క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 35838347339కు Rs.24,60,382.00 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవైవేల మూడువందల ఎనభైరెండు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీస్ జారీచేసిన తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే తగ్గించబడును.)

బ్యాంక్ వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు:

రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంటు నెం. 792/2016 తేది 25-01-2016 కాకినాడ యస్.ఆర్.ఒ. కాకినాడ. శ్రీ పెచ్చెట్టి శ్రీధర్‌రావు, తండ్రి నాగేశ్వరరావు గారికి చెందిన స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు ఎ: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రిజిస్ట్రీ, కాకినాడ, సూర్యారావుపేట, అయోధ్యనగర్ ఏరియా, సర్వే నెం. 275/3, టి.ఎస్. నెం. 129/1బి, పట్టా నెం. 65, మున్సిపల్ బ్లాక్ నెం. 16, వార్డు నెం. 11 సమీప డోర్. నెం. 16-23-85/1ఏ సందు మొత్తం స్థలం 677.54 చ.గ. లేదా 566.49 చ.మీ.లు ఒకే ఐటమ్‌గా గల ప్లాట్ నెంబర్లు 24 మరియు 25కు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 23 స్థలం, 62-09 అ.లు, పడమర: ప్లాట్ నెం. 26 స్థలం, 64-04 అ.లు, ఉత్తరం: 30 అ॥లు వెడల్పు గల దారి, 96-00 అ.లు దక్షిణం: ప్లాట్ నెంబర్లు 43 మరియు 44 లకు చెందిన స్థలం - 96-00 అ.లు.

పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలం 677.54 చ॥గ॥లకు అన్ని ఈజిమెంటరీ హక్కులతోసహా పైన తెలిపిన 'ఎ' షెడ్యూల్ నందుగల అనిర్దిష్ట, అవిభాగ్య ఆస్తి వాటా 65.75 చ॥గ॥లకు అన్ని ఈజిమెంటరీ హక్కులు, ఉమ్మడి మార్గాలు మొదలైనవి.

షెడ్యూలు బి: శ్రీనివాస సౌధ, (స్టిల్ట్, గ్రౌండ్ + 4 ఫ్లోర్స్) నందు, 1800 చ॥అ॥లు కామన్ ఏరియాతో కార్ పార్కింగ్ గల 4వ ఫ్లోర్ నందు 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.501కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు మెట్లమార్గం, ఈ ఫ్లాటు మరియు ఫ్లాట్ నెం. 502నకు మధ్యలో, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

'ఎ' షెడ్యూల్ నందు తెలిపిన అనిర్దిష్ట భాగం కార్ పార్కింగ్, షెడ్యూల్ 'బి' నందు తెలిపిన అన్ని ఈజిమెంటరీ హక్కులు, ఉమ్మడి దారిమార్గాలు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవి.

(a) రిజర్వు ధర: రూ. 48,00,000/- (b) ధరావత్తు: రూ. 4,80,000/- (c) బిడ్ పెంపుదల రూ. 10,000/-

ఈ-వేలం తేది. 20-08-2025 సమయం: ఉ॥ 11 గం॥ల నుండి సా॥5 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥లు)

Auction ID : 150441 Property ID : SBIN35521417784

ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.: 9948511116 & 9912603678

ఆస్తి తనిఖీ తేది: ది. 20-08-2025 లోపు ఏదైనా బ్యాంకు పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో..

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలంయొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 91-8291220220, Mail ID: support.BAANKNET@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన / నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
(3) ఆసక్తిగల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్ RASMECCC & SARC, నూకాలమ్మ గుడివీధి, రామారావు పేట, కాకినాడ, ఇ-మెయిల్ ఐడి: sbi.05255@sbi.co.in, మరియు బ్యాంకువారి అప్రూవ్డ్ రీసొల్యూషన్ ఏజెంట్స్, మెస్సర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, విశాఖపట్నం / రాజమహేంద్రవరం / కాకినాడ వారిని కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
(4) ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై టి.డి.ఎస్ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు / కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% టి.డి.ఎస్.ను తగ్గించుకొని సదరు మొత్తమును అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెంబరు విధిగా నమోదు చేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ టి.డి.ఎస్. సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
(5) బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు ఇ-వేలం వెబ్‌సైట్‌లో పొందుపొరచబడిన అఫిడవిట్‌ను తప్పనిసరిగా సమర్పించవలెను.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటనపై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైనతెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 15.07.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కాకినాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తాండ్ర పరిశ్రమ.. ధరకేదీ ధీమా..

న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్ (కాకినాడ)

తమ్మవరంలో చాపలపై తయారీ ఇలా..

మామిడి రుచులను ఏడాదంతా ఆస్వాదించాలంటే తాండ్ర తినాల్సిందే. ఉమ్మడి జిల్లాలో దీని తయారీ మధ్య, చిన్నతరహా, కుటీర పరిశ్రమగా కొనసాగుతోంది. ఉభయ గోదావరి, కృష్ణా, ఖమ్మం, విశాఖ జిల్లాల నుంచి మామిడి కాయలు కొనితెచ్చి వేసవిలో ఇక్కడ సంప్రదాయ పద్ధతిలో తాండ్ర తయారు చేస్తుంటారు. ఏడాదిలో 45 రోజుల మాత్రమే మామిడికాయలు లభిస్తాయి. వాటి రసం తీసి భద్రపరిచి తాండ్ర తయారీకి ఉపయోగిస్తారు. కాకినాడ జిల్లా కాకినాడ గ్రామీణంలోని పండూరు, తమ్మవరం, సర్పవరం గ్రామాలతోపాటు గొల్లప్రోలు, కత్తిపూడి, తొండంగి, జగ్గంపేట, పి.చిన్నాయపాలెం, చేబ్రోలు, ధర్మవరం, కొమ్మనాపల్లి, మల్లిశాల, తూర్పుగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాలు, కోనసీమలోని ఆత్రేయపురం తదితర ప్రాంతాల్లో తాండ్ర తయారు చేస్తుంటారు. ఇలా 10 మధ్య, చిన్నతరహా, 40 కుటీర పరిశ్రమలు ఉన్నాయి. కుటీర పరిశ్రమల్లో 3, మిగిలిన పరిశ్రమల్లో 10 నెలలపాటు తయారీ ఉంటుంది. కాయలు గ్రేడింగ్, జ్యూసింగ్ చేశాక ఒక లేయర్ తయారీకి 25 రోజులు పడుతుంది. ఆధునిక సాంకేతిక యంత్రాల్లేక తయారీదారులు వ్యయప్రయాసలకోర్చడం తప్పడం లేదు.

ఇక్కడ్నుంచి విదేశాలకూ..

మన ఉమ్మడి జిల్లాలో తయారైన మామిడి తాండ్ర ఇతర రాష్ట్రాలకు వెళ్తుంది. అక్కడ్నుంచి 7 వేల టన్నులు మేర గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేస్తారు. ఇటీవల యుద్ధం కారణంగా పాకిస్థాన్‌కు 2 వేల టన్నులు, ప్రత్యేక పరిస్థితులతో బంగ్లాదేశ్‌కు 3 వేల టన్నుల ఎగుమతులు ఈ ఏడాది నిలిచిపోయాయి. మన తయారీ 20 వేల టన్నుల్లో సగం స్థానికంగా, మిగతాది గల్ఫ్ దేశాలకు వెళ్తుంది. సాలీనా రూ.150 కోట్ల వ్యాపారం జరుగుతుంది. ఒడిశా, బిహార్, పశ్చిమ్‌బంగా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో తాండ్రను వినియోగిస్తుంటారు.

ఐక్యత లేక ఇబ్బందులు



మామిడి తాండ్ర తయారీ రైతుల్లో ఐక్యత లేకపోవడం, సమష్టిగా అమ్మకాలు చేయకపోవడంతో దళారుల చేతిలోపడి ధర పడిపోతోంది. హోల్‌సేల్ ధర టన్నుకు రూ.65 వేల నుంచి రూ.70 వేలు పలికితేనే రైతులు గట్టెక్కుతారు. ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు మొదలు కాక, విదేశాలకు వెళ్లక ఇబ్బందులు తప్పడం లేదు.

- వలవల వెంకటేశ్వరరావు, కాకినాడ గ్రామీణం

నిల్వకు అద్దె భారం..

ఎగుమతుల్లేక తయారైన తాండ్రను శీతల గిడ్డంగిలో పెట్టాం. టన్నుకు రూ.1000 చెల్లించడం భారంగా మారింది. ఇతర రాష్ట్రాలకు లోడు ఎత్తిన తర్వాత 15 నుంచి 45 రోజుల వరకు సొమ్ము రాదు. ముడి పదార్థాలను మేం నగదు చెల్లించే కొనాలి. అలవాటైన పని కావడంతో నష్టపోతున్నా, కొనసాగిస్తున్నాం. ప్రభుత్వం చేయూత అందిస్తే బాగుంటుంది.

- మామిడాల బాబ్జీ, తమ్మవరం

సుపరిపాలనపై ప్రజల్లో సంతృప్తి: మంత్రి నారాయణ

ఉచిత గ్యాస్ సిలిండర్ల గురించి మహిళలతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: సుపరిపాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెబుతున్నారని జిల్లా ఇన్‌ఛార్జి, పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. బుధవారం పిఠాపురంలోని మిరపకాయల వీధిలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత తెదేపా కార్యాలయం నుంచి మిరపకాయల వీధి వరకు ర్యాలీగా వచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద విద్యార్థులు, పింఛన్‌దారులు, మహిళలతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఆ ప్రాంతంలో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచి, కూటమి పాలన గురించి వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. మహిళలకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రెండు నెలల్లో 70 అన్నక్యాంటీన్లను రాష్ట్రంలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. 67 లక్షల మందికి తల్లికి వందనం రూ.10 వేల కోట్లు జమ అయ్యిందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతుందన్నారు. ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని, అందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాయణను మాజీ ఎమ్మెల్యే వర్మ కోరారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, వర్మ తనయుడు గిరీష్ వర్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వర్మకి రాజకీయ ఇబ్బందులు

మాజీ ఎమ్మెల్యే వర్మ రాజకీయంగా ఇబ్బందుల్లో ఉన్నారని, అయినప్పటికీ పార్టీని కాపాడాలనే ఉద్దేశంతో ఆయన ముందుకు సాగుతుంటే, కార్యకర్తలు అండగా నిలుస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. ఒకటి రెండ్రోజులు ఆలస్యం కావొచ్చుగానీ ఆయనకు మంచి స్థానం కల్పించే దిశగా పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. అప్పటి వరకు కుంగిపోకుండా కార్యకర్తలు నడుచుకోవాలని సూచించారు.

నేను సీఎం అవుతా..

పిఠాపురం: తల్లికి వందనం తీసుకున్న విద్యార్థులతో స్టాల్ వద్ద ఫొటో బూత్‌ను మంత్రి నారాయణ సందర్శించిన సందర్భంలో.. స్థానిక ఆర్‌ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి మణికంఠ ఈశ్వర్‌ను పెద్దయ్యాక ఏమవుతావని ప్రశ్నించారు.. సీఎం అవుతానని చెప్పడంతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఈ విషయాన్ని మంత్రి వర్మకు చెప్పి, మరోసారి విద్యార్థిని ప్రశ్నించగా.. మళ్లీ సీఎం అవుతానని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. పిఠాపురంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కోలాటి మణికంఠ ఈశ్వర్, వెంకటరమణ, పావనికి తల్లికివందనం జమ అయిందని తెలుసుకుని మంత్రి ఆనందం వెలిబుచ్చారు.

నాగేశ్వరరావు చిత్రపటం వద్ద మాజీ ఎంపీ బాబూరావు తదితరుల నివాళి

ఉద్యమాల్లో గొల్లమూడి పాత్ర కీలకం

గాంధీనగర్: ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే, ప్రజా, సైన్స్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొల్లమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయులని మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. నాగేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం బుధవారం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కె.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబూరావు, కరణం ప్రసాదరావు, దువ్వా శేషబాబ్జి, జి.బేబీరాణి తదితరులు గొల్లమూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కాకినాడ నగర కార్పొరేటర్‌గా గొల్లమూడి ప్రజాసేవలోనూ మన్ననలు పొందారని చెప్పారు. పలివెల వీరబాబు, కె.సత్తిరాజు, రాజ్‌కుమార్, అజయ్‌కుమార్, రామకృష్ణ, కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'దిల్లీ నుంచి ఒక్కరూపాయీ తేలేదు'

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు, కార్మికులు

సామర్లకోట, న్యూస్‌టుడే: నరేంద్రమోదీని చంద్రబాబు పొగడ్తలతోనే సరిపెడుతున్నారని, ఇప్పటి వరకు 21సార్లు దిల్లీ వెళ్లి కనీసం ఒక్కరూపాయి కూడా తీసుకురాలేదని, అప్పులు రూ.31 వేలకోట్లు తీసుకువచ్చారని, మరో రూ.34 వేలకోట్లు అప్పు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్ విమర్శించారు. జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ అధ్యక్షతన సామర్లకోట పట్టణంలో నీలమ్మ చెరువు గట్టు వద్ద బుధవారం జరిగిన సీపీఎం కాకినాడ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన మాట్లాడారు. రాజధాని పేరుతో నరేంద్రమోదీ రెండోసారి శంకుస్థాపన చేసి రాష్ట్రానికి ఏమిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.దుర్గాభవాని మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం ఆపాలని, బిగించిన వాటిని తక్షణం తొలగించాలన్నారు. ఈ విధానం రద్దు చేసే వరకు తీవ్ర స్థాయిలో ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలతో కలసి ఉద్యమం చేస్తామన్నారు. ఆదానీతో జరిగిన ఒప్పందం దాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్ర నాయకుడు తాటిపాక మధు, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, నాయకులు కిర్ల కృష్ణారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు, పీఎస్.నారాయణ, టి.అన్నవరం, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనతో ఎరుపెక్కిన వీధులు

సీపీఎం మహాసభ అనంతరం పార్టీ శ్రేణులతో పట్టణ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక నీలమ్మ చెరువు నుంచి డప్పులతో ప్రజా నాట్యమండలి కళాకారుల విన్యాసాలతో గాంధీబొమ్మ కూడలి మీదుగా రైతుబజారుకు చేరుకున్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, ప్రజా నాట్యమండలి కళాకారులు మడగల రమణ, పెదిరెడ్ల అర్జునరావు, సూరిబాబు, చిట్టిబాబు, జిల్లాలో పలు ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూర్పు రాజగోపురం వద్ద ఎస్పీ, కుటుంబ సభ్యులు

సత్యదేవుని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

అన్నవరం: అన్నవరం సత్యనారాయణ స్వామిని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ బుధవారం దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన ఆయనకు ఈవో సుబ్బారావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజాకార్యక్రమాల అనంతరం వేదపండితులు ఆశీర్వచనం గావించారు. స్వామి చిత్రపటం, ప్రసాదం ఎస్పీకి ఈవో అందజేశారు.

యోగాంధ్ర రాష్ట్రస్థాయి విజేతలకు అభినందన

కాకినాడ కలెక్టరేట్: యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా ఛాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన కాకినాడ జిల్లాకు చెందిన పలువురిని మంత్రి నారాయణ బుధవారం అభినందించారు. కలెక్టర్ షాన్ మోహన్, ప్రజాప్రతినిధులతో కలిసి వారికి జ్ఞాపికలు అందజేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఆంధ్ర ప్రదేశ్ యోగా విద్యపీఠం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టూరి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ మున్సిపల్ కమిషనర్ తీరుపై ఎమ్మెల్యేల అసంతృప్తి

సీఎం దృష్టికి తీసుకువెళతానన్న మంత్రి నారాయణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పురపాలక మంత్రి పి.నారాయణ అధ్యక్షతన జరిగిన డీఆర్సీ సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన తీరుపై వాడివేడి చర్చ జరిగింది. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయినా నగరంలో కమిషనర్ తీరుతో తీవ్రంగా నష్టపోయామని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు కుమారుడు, మున్సిపల్ కాంట్రాక్టర్ గంగాధర్‌బాబుకు రావాల్సిన బిల్లులపై కమిషనర్‌ను నిలదీస్తున్నందుకే కేసు పెట్టించారని ఏసుదాసు ఎమ్మెల్యేల నిమ్మకాయల చినరాజప్ప, కొండబాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ ప్రశ్నించారు. కమిషనర్ తీరు అభ్యంతరకరంగా ఉందని చెప్పారు. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అత్తాకోడళ్ల తగవులు తీర్చలేక ఆత్మహత్య

కరప, న్యూస్‌టుడే: అత్త, కోడళ్ల మధ్య గొడవల కారణంగా మనస్తాపం చెంది కరప మండలం గురజనాపల్లిలో తాపీ కార్మికుడు పోతేకెట్టి మణికంఠం(34) మంగళవారం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందారు. కరప పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రెండేళ్ల క్రితం మణికంఠకు కీర్తనతో వివాహమైంది. ఒక కుమార్తె ఉంది. మణికంఠం తల్లికి, భార్య కీర్తనకు మధ్య కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇద్దరికీ సర్దిచెప్పలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చరవాణిలో స్నేహితుడికి విషయాన్ని చెప్పడంతో అపస్మారకస్థితిలో ఉన్న ఆయనను ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై ఆర్వీఎస్‌ఎస్ మూర్తి తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లు)	ధర (రూపాయలలో)
[illegible]	23,000
[illegible]	29,000
[illegible]	27,000
[illegible]	28,000
[illegible]	26,000
[illegible]	20,000-21,000
[illegible]	19,000-20,000
[illegible]	6,000
[illegible]	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు రోజువారీ మారుతుంటాయి.

వెంకటేశ్వర ఆయిల్ మిల్స్ (రూ.॥లో)

[illegible]	97-00
[illegible]	119-00
[illegible]	173-00
[illegible]	196-00

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మి లాడ్జిలో మందులు. SVC మార్కెట్‌రోడ్, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, బొమ్మూరులో తక్షణం ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయములతో 150 చ||గ|| RUDA అప్రూవ్డ్ స్థలములు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 78424 28888.

GENERAL

★★★ బంపర్ ఆఫర్! 60% పేమెంట్ చేస్తే కంప్లీట్ రిజిస్ట్రేషన్, మిగతా 40% కంపెనీకి Instalmentలో కట్టవచ్చు. సాయిశంకర్ నగర్, సామర్లకోట, పిఠాపురం రోడ్. ★ ఓపెన్ ప్లాట్స్ ★ ఇండివిడ్యువల్ హౌస్. ✆ 94922 22424.

EENADU eClassifieds

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

SECOND SALE

3x6 మంచాలు-2 (8 అంగుళాల పరుపులతో సహా), 20 ఇంచెస్ Haier Colour TV-1, Hitachi 1.5 Ton AC-1, 4x5 వాల్ కప్‌బోర్డ్-1, మొత్తం 16 సెట్లు (లాడ్జ్ కు, హాస్పిటల్‌కు అనుకూలమైనవి) మంచి కండీషన్‌తో మొత్తంగా గాని, విడివిడిగా గాని అమ్మకమునకు కలవు. కాకినాడ. ✆ 94403 14606.

JOBS

WANTED: To teach Maths and English-02 Nos, Primary and High School. Cont: GTLC EM School, Rajahmundry. ✆ 98497 02543, 85007 37977.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు రాజమండ్రిలో పనిచేయుటకు కలెక్షన్ టెలికాలర్స్ (మేల్ & ఫీమేల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు కాకినాడలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

EENADU for Advertisement Contact: 8008597607

కావలెను స్త్రీ/పు

యాక్షన్ స్వచ్ఛంద సేవా సంస్థ, హుకుంపేట, రాజమండ్రి వారికి ఎకౌంటెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Tally, ERP, Prime, M.S.Office నందు పూర్తి అనుభవం. (3 సంవత్సరముల అనుభవం) కలిగి ఉండి, డిగ్రీ పాసై, ఇంగ్లిష్ మాట్లాడగలిగే అభ్యర్థులు కావలెను. జీతం: 18,000/- PM. తగిన అర్హతలు కలిగి ఉండి, రాజమండ్రిలో నివాసము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈక్రింది emailకు మీ బయోడేటాలను పంపించగలరు. actionap@gmail.com

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజీహోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

శ్రీసాయి కార్తీక్ డేటా ఎంట్రీ ఆఫీసు, మోరంపూడి సెంటర్, రాజమండ్రిలో డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు లేడీస్ కావలెను. జీతం: 12,000 to 15,000. Cont: 99633 66355.

రామకృష్ణ ఓల్డేజీహోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

కావలెను
ఆదిత్య యూనివర్సిటీ
సూరంపాలెంలో పనిచేయుటకు
బస్సు డ్రైవర్లు
హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటుగా 5 సం॥ల డ్రైవింగ్ అనుభవం కలిగి ఉండవలెను.
రాజమండ్రి సిటీ, రావులపాలెం ప్రాంతముల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చుటకు
సూపర్‌వైజర్లు
ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు, బస్సు నిర్వహణలో అనుభవం కలిగి ఉండి కాకినాడ, రాజమండ్రి, మండపేట మరియు ఇతరప్రాంతాల నుండి వచ్చే బస్సుల కొరకు
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు
79976 86661, 80960 26667

SECURITY GUARDS

కాకినాడ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, ఉచిత వసతి కలదు. Cont: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-96 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 18, 20, వంకాయలు- 36, 38, బెండకాయలు- 22 పచ్చిమిర్చి- 64, 80, కాకరకాయ- 40, బీర- 22, 28, క్యాబేజీ- 30, క్యారెట్- 36, దొండకాయలు- 26, బంగాళాదుంపలు- 20, 23, ఉల్లి- 23, 29, గోరుచిక్కుళ్లు- 40, దోసకాయలు- 18, చిక్కుళ్లు- 54, చేమదుంపలు- 40, బీట్‌రూట్- 36, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 100, అల్లం- 48, క్యాప్సికం- 106, బొబ్బర్లు- 18, చిలకడ దుంపలు- 36, ఒకటి చొప్పున ఆనపకాయ- 20, 25, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 7, 8, మునగ కాడ- 6, 7, మామిడికాయ- 6, 8, నిమ్మకాయలు(డజన్) - 24, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- సూపర్‌మ్యాన్, జురాసిక్ వరల్డ్ రీబర్త్, ఓ భామా అయ్యో రామ, కుబేర, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఓ భామా అయ్యోరామ, మార్గాన్, ది 100, లక్ష్మీ- సూపర్‌మ్యాన్, సత్యగౌరి - వర్జిన్ బాయ్స్, తిరుమల - తమ్ముడు, సీఅండ్‌సీ 1- సూపర్‌మ్యాన్, సీఅండ్‌సీ 2- కుబేర, శ్రీప్రియ - జురాసిక్ వరల్డ్ రీబర్త్(ఉ,సా), 3బిహెచ్‌కే (మ,రా), పద్మప్రియ- సూపర్‌మ్యాన్, సూర్య1(వాకలపూడి) - తమ్ముడు, సూర్య 2 - సూపర్‌మ్యాన్..

కూటమి పాలనలో ప్రజలు సుభిక్షం: ఎమ్మెల్యే

పథకాలపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నగరంలోని 30, 46 డివిజన్లలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీచేసి వివరించారు. కొండబాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో రౌడీయిజం, దందాలు, భూకబ్జాలు, గంజాయి బ్యాచ్‌లు పెట్రేగిపోవడంతో తమ ఆస్తులు ఉంటాయో?, లేదోనని ప్రజలు భయాందోళన చెందేవారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలోనే కాదు, నగరంలోనూ అటువంటి బ్యాచ్ మాయమైపోయిందన్నారు. ఇప్పుడు ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకులు గ్రంధి బాబ్జి, బచ్చు శేఖర్, పిన్నమరెడ్డి బుజ్జి, అమన్‌జైన్, సతీష్, లక్ష్మి, సాయిభరత్, తోట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి అడుగులు

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

నగరంలో ప్లాస్టిక్ భూతం విలయతాండవం చేస్తోంది. కాలువల్లో, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. గతంలోనే నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినా అమలులో చిత్తశుద్ధి కొరవడటంతో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబరు 2 నుంచి పక్కాగా నిషేధిస్తామని ప్రకటించింది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

కాకినాడ నగరంలో వ్యాపార సంస్థలు, హోటళ్లు, టీ, మాంస దుకాణాలు.. ఇలా ప్రతి చోటా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నగరంలో 50 డివిజన్ల పరిధిలో రోజుకు 130 నుంచి 140 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తుండగా, ఇందులో 30 నుంచి 40 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. పైగా వినియోగించిన వాటిని నేరుగా కాలువల్లో పడేస్తున్నారు. అవి కల్వర్టుల కింద చిక్కుకుని మురుగు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసి జరిమానాలు విధిస్తూ, తర్వాత ఊరుకుంటున్నారు. దీంతో దీనికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడలేదు.

అక్టోబరు నుంచి పక్కాగా అమలుకు సన్నాహాలు

దుమ్ములపేట వద్ద కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

ఆరోగ్యానికి హానికరం

ప్రస్తుతం వేడి ఆహారపదార్థాలు, టీ, కాఫీ లాంటి వాటిని కూడా ఈ పాలిథిన్ సంచులనే వాడుతున్నారు. దీంతో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పైగా వాడేసిన వాటిని ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో భూమిలో కలవడానికి ఎన్నో ఏళ్లు పడుతుంది. దీంతో నేల కలుషితమై అక్కడ పండే పంటలు సైతం విషతుల్యమవుతున్నాయి. చెరువులు, కాలువలు, సముద్రంలో కూడా ఈ వ్యర్థాలతో మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

ప్రత్యేక కార్యాచరణ

ప్రమాదకర ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వ ఆదేశాలతో పక్కాగా నిషేధం అమలుకు ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందిస్తున్నాం. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను నియమిస్తాం. ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ సంచులు, గ్లాసులు, ప్లేట్లు, స్ట్రాలు వంటికి సమకూర్చుకోవాలని వ్యాపారులకు చెబుతున్నాం. లేకుంటే భారీ జరిమానాలు, కేసులు, దుకాణాల సీజ్ వంటి కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా వస్త్ర, ఇతర సంచులు వినియోగించాలి.

- డాక్టర్ పృథ్వీచరణ్, ప్రజారోగ్య అధికారి, నగరపాలక సంస్థ, కాకినాడ

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని పలు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎన్.ఉదయ్‌భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ✦ శాంతినగర్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వెంకట్‌నగర్, రాజ్యలక్ష్మినగర్ ప్రాంతాల్లో, శారదాంబ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధురానగర్, నరసన్ననగర్, గోకులం ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. అన్నమ్మఘాటీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నరసింహరోడ్డు, తారకరామనగర్, అన్నమ్మఘాటీ కూడలి, కొవ్వూరు రోడ్డు, పద్మనాభనగర్, సత్యదేవినగర్, ముగ్గుపేట, రెల్లిపేట, బాపూజీనగర్, తూరంగి, సుందర్‌నగర్, మేకా నారాయణమ్మతోట, మునిసబు వీధి, కాపుల వీధిలో సరఫరా ఉండదని చెప్పారు.

18న శాకంబరిగా బాలాత్రిపుర సుందరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలో దేవాలయం వీధిలోని పురాతన బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని ఈ నెల 18న శాకంబరిగా అలంకరించనున్నట్లు ఆలయ ఈవో ఆర్.రాజేశ్వరరావు తెలియజేశారు. భక్తులు అలంకరణకు సంబంధించి గురువారం సాయంత్రంలోగా ఆలయంలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను అందజేయవచ్చని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ నగరం : 80085 74157
సాంబమూర్తినగర్ : 91548 46719, మసీదుసెంటర్ : 91541 18210
గాంధీనగర్ : 80085 74159, బాలాజీచెరువు : 80085 74154

బస్టాండులో కుక్కల బెడద

సమస్య: కాకినాడ ఆర్టీసీ డిపోలో ప్రయాణికులు కూర్చునే బెంచీల వద్ద కుక్కలు సంచరిస్తున్నాయి. ఎక్కడ దాడిచేస్తాయోనని భయాందోళనగా ఉంటోంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. -గణపతి, ప్రయాణికుడు

సమాధానం: కుక్కలు సంచరించకుండా కట్టడి చర్యలు తీసుకుంటాం. - ఎయూవీ మనోహర్, ఏసీ, కాకినాడ డిపో

వెలగని వీధి దీపం



సమస్య: ప్రతాప్‌నగర్ ట్రెజరీకాలనీలో బాల విద్యాలయ స్కూల్ సమీపంలో డోర్ నంబరు 64-1ఎ-5 వద్ద వీధి దీపం గత కొన్ని రోజులుగా వెలగడం లేదు. రాత్రిపూట చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు, ప్రతాప్‌నగర్

సమాధానం: సిబ్బందిని పంపి వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - అర్జున్, ఏఈ, నగరపాలకసంస్థ

విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు..

సమస్య: కాకినాడ నగరం బ్యాంక్ కాలనీలో విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు వస్తున్నాయి. ఈ కారణంగా ఇంట్లో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతింటున్నాయి. -నాగేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగి

సమాధానం: సిబ్బందిని పంపి సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా సరిచేస్తాం. - విద్యుత్ శాఖ ఏఈ, కాకినాడ

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

తెలుగు మాధ్యమంలోనే పరీక్షలకు అనుమతించాలి

అరసం అధ్యక్షుడు సుబ్బరాజు డిమాండ్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షలు ఆంగ్లంలోనే రాయాలని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) సంచాలకులు ఆదేశాలు జారీ చేయడాన్ని జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్షుడు పి.సుబ్బరాజు తప్పుపట్టారు. రామారావుపేటలోని అరసం కార్యాలయంలో బుధవారం సుబ్బరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలుగు మాధ్యమాన్ని రద్దుచేసి తెలుగు రాష్ట్రంలో తెలుగు చదువుకునే అవకాశం లేకుండా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగు మాధ్యమంలో చదువుకునే అవకాశం కల్పిస్తుందని అందరూ ఆశించగా, ఇప్పుడు తెలుగులో పరీక్షలు రాసే విధానాన్ని రద్దు చేయడం సబబుకాదన్నారు. ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకుని తెలుగులో పరీక్షలు రాసేలా ఆదేశాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అరసం కార్యదర్శి పి.పద్మజావాణి, జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మన తాతారావు, పోతుల రామకృష్ణ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు

మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ చేసుకోవాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ కుదుర్చుకోవాలని కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది తెలిపారు. బుధవారం కాకినాడలో మధ్యవర్తిత్వ వారోత్సవాల్లో భాగంగా కోర్టు ప్రాంగణం నుంచి బాలాజీచెరువు వరకూ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంచారు. సీనియర్ సివిల్ జడ్జిలు బి.శ్రీనివాస్, ఎన్.విజయబాబు, కె.మోతీలాల్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి), న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో హాకీ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు వినతి

మాండవీయను కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఎంపీ సతీష్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడలో హాకీకి ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన, క్రీడల శాఖ మంత్రి మాండవీయను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లతో కలిసి దిల్లీలో మాండవీయను ఎంపీ మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ డీఎస్‌ఏ మైదానంలో ఈ కేంద్రం ఏర్పాటు చేస్తే యువతకు ప్రపంచస్థాయి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని సతీష్‌బాబు పేర్కొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మోటార్ సైకిల్ నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ రమేష్ అన్నారు. బుధవారం స్థానిక జగన్నాధపురం, రవీంద్రభారతి పాఠశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్‌తో జరిగే నష్టాలను వివరించారు. సైబర్‌నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

నైపుణ్యాలను వెలికితీయండి

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమలోని నైపుణ్యాలను వెలికితీయాలని జేఎన్టీయూకే ప్రొఫెసర్ డాక్టర్ సుమలత అన్నారు. కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధ అభినందన దినోత్సవం బుధవారం నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ ఈవీఎల్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా సుమలత పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఏఐ విభాగాన్ని విద్యాసంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ డా.సుగుణారెడ్డి అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, మూర్తి, ఆర్.కార్తీక్, సిద్ధార్థరెడ్డి, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

డాబాపై డ్రాగన్.. పండు అదిరెన్!

సాధారణంగా మనం ఇంటి ఆవరణలో, మిద్దెలపై ఆకుకూరలు, కాయగూరలు వంటివి పండిస్తారు. కాకినాడ దుర్గా విద్యుత్‌నగర్‌కు చెందిన కంకనాలపల్లి రాధ తమ భవనం మిద్దెపై కుండీల్లో డ్రాగన్ ఫ్రూట్స్‌ను పండిస్తూ అబ్బుర పరుస్తున్నారు. సంరక్షణ పద్ధతులు పాటిస్తూ ఇంట్లో తయారు చేసిన సేంద్రియ ఎరువు వినియోగంతో పెద్ద సైజులో కాయలు వచ్చాయని ఆమె తెలిపారు. వీటిని పలువురు ఆసక్తిగా తిలకిస్తున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

పొదలు తొలగించారు..

స్పందనకు వందనం

కాకినాడ డీఎస్‌ఏ మైదానంలో వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయి అధ్వానంగా మారింది. మార్గం కుంచించుకుపోవడంతో నడిచేందుకు వాకర్స్ క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి పొదలను తొలగించారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

పొంచి ఉన్న ప్రమాదం

గొడారిగుంట మూడుగుళ్ల సమీపంలోని బైపాస్ రహదారిలో బీరేశ్వర గుడి నాలుగు రోడ్ల కూడలి వద్ద మ్యాన్‌హోల్‌పై ఇనుపచట్రం లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ప్రమాదాలు జరగకుండా స్థానికులు థర్మాకోల్ పెట్టెను అడ్డుగా ఉంచారు. నెలలు గడుస్తున్నా సచివాలయం సిబ్బంది ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

నల్గొండ నేరవిభాగం: నల్గొండ జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 13 దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసినట్లు నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి బుధవారం తెలిపారు. వారి నుంచి రూ.12 లక్షల విలువ చేసే ఆభరణాలు, రూ.25 వేల నగదు, స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఏపీలోని పల్నాడు జిల్లా మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీజోరు శాంసన్(27), బాపట్ల మండలం చిన్నబేతపూడి ప్రాంతానికి చెందిన కంకరకొండ కృష్ణకిశోర్(48), కాకినాడ ప్రాంతానికి చెందిన దర్శిడి దుర్గాప్రసాద్(30)లు పాత కేసుల్లో చర్లపల్లి జైలులో శిక్షను అనుభవిస్తుండగా పరిచయం ఏర్పడింది. శాంసన్, కృష్ణకిశోర్‌లు తాళం వేసిన ఇళ్లతో పాటు, ద్విచక్రవాహన డిక్కీల్లో ఉన్న నగదును అపహరిస్తున్నారు. పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఈ ఇద్దరు అనుమానాస్పదంగా కన్పించడంతో అదుపులోకి తీసుకున్నారు. దుర్గాప్రసాద్ ఓ బంగారం షాపు వద్ద వస్తువులు అమ్ముతుండగా గస్తీ పోలీసులకు అనుమానం వచ్చి పట్టుకొని విచారించారు. ఈ ముగ్గురూ దొంగతనాలు చేసినట్లు అంగీకరించడంతో రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ-యానాం సరిహద్దు మల్లవరం చెక్‌పోస్టు వద్ద బుధవారం రాత్రి పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. యానాం నుంచి ఇతర జిల్లాలకు పెట్రోలు, డీజిల్, మద్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కాకినాడ జిల్లా వైపు వచ్చే కార్లు, మోటారు సైకిళ్లు, ఇతర వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.

40 మందికి జైలు, జరిమానా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన 40 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా ఇద్దరికి 3 రోజుల జైలు, 8 మందికి రెండు రోజుల జైలు శిక్ష, 30 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ మేరకు కాకినాడ నాల్గో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి షరీన్ బుధవారం తీర్పు చెప్పారని సీఐలు ఎన్.రమేష్, రామారావు తెలిపారు.

స్టాఫ్‌నర్సు వేధింపులపై ఎఫ్‌ఎన్‌వో ఫిర్యాదు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జీజీహెచ్‌లోని ఓ స్టాఫ్‌నర్సు తనను మానసికంగా, వేధిస్తున్నారని ఓ ఎఫ్‌ఎన్‌వో ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్, జీజీహెచ్ వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 9న రాత్రి విధులు వెళ్లగా అదేరోజు అర్ధరాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో ఎస్1, ఎస్2 విభాగంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్సు.. తనకు ఫోన్ చేసి డెత్ రిపోర్టు ఇవ్వాలని చెప్పగా రాత్రిపూట భయంగా ఉంటుందని ఇవ్వలేని చెప్పగా, దానికి ఆమె అరుస్తూ అసభ్యకరంగా మాట్లాడారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈనెల 11న బ్లాక్ సూపర్‌వైజర్‌తో చెప్పగా ఇద్దరి మధ్య వివాదం సద్దుమణిగేలా చేశారని, అయినా మళ్లీ వేధింపులకు గురిచేస్తున్నారని, విచారణ జరిపి తగు న్యాయం చేయాలని ఎఫ్‌ఎన్‌వో కోరారు.

పెద్దాపురం సిల్క్‌కు పురస్కారంపై మంత్రి ప్రశంస

ఎమ్మెల్యే చినరాజప్ప, చేనేత జౌళిశాఖ ఏడీ పెద్దిరాజులకు పురస్కారాన్ని అందజేస్తున్న మంత్రి నారాయణ, చిత్రంలో కలెక్టర్ షాన్‌మోహన్, విప్ దివ్య

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి విభాగంలో జాతీయ స్థాయిలో పెద్దాపురం సిల్క్‌కు అవార్డు దక్కడం జిల్లాకు ఎంతో గర్వకారణమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన డీఆర్‌సీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అందించిన పురస్కారాన్ని ఆయన చేతుల మీదుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, చేనేత, జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పెద్దిరాజులకు కలెక్టర్ షాన్‌మోహన్ సమక్షంలో అందించారు. నేతన్నలను అందరూ ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ విప్ యనమల దివ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి యంగ్‌మైండ్స్ సేవలు

కాకినాడ నగరం: నగరంలో ఏడాది కాలంగా యంగ్‌మైండ్స్ స్వచ్ఛంద సంస్థ తరపున విద్యార్థులు, నిరుద్యోగులు, పేద వర్గాల కోసం అందిస్తున్న సేవలను ఆ సంస్థ ఛైర్మన్ వాకాడ చిన్న బుధవారం కాకినాడ వచ్చిన పురపాలక మంత్రి నారాయణకు వివరించారు.

పరీక్షల నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ ప్రసాద్

గాంధీనగర్, న్యూస్‌టుడే: పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, అత్యున్నత ప్రమాణాలను జేఎన్‌టీయూకే పాటిస్తుందని ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జేఎన్‌టీయూకే పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కార్యదర్శులు, కరస్పాండెంట్లతో మీట్ అండ్ గ్రీట్ విత్ వైస్ ఛాన్సలర్ పేరుతో కార్యక్రమం జరిగింది. దీనికి హాజరైన వీసీ ప్రసాద్ మాట్లాడుతూ అనుబంధ కళాశాలల్లో నైపుణ్యతా ప్రమాణాలను పెంచడానికి చేపట్టిన వినూత్న విషయాలను వివరించారు. సిలబస్, రెగ్యులేషన్స్, నవీకరణ, పరిశోధనలకు పెద్ద పీట వేయడం, విద్యార్థుల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉండే అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. రెక్టార్ వివి.సుబ్బారావు, ఓఎస్‌డీ డి.కోటేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంఘ కార్యదర్శి కృపావరం, సంఘ సభ్యురాలు రాగిణిలను సత్కరించిన సంఘ కార్యవర్గసభ్యులు

పింఛనుదారులకు సేవలు అభినందనీయం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడలోని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయాన్ని తిరుపతి జిల్లా, పుత్తూరు యూనిట్ అధ్యక్షురాలు, రాష్ట్ర సంఘ కార్యదర్శి కృపావరం, సంఘ సభ్యులు రాగిణి బుధవారం సందర్శించారు. సంఘ పనితీరు, నిర్వహణను పరిశీలించి, పింఛనుదారులకు విలువైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా కాకినాడ జిజిల్లా సంఘ అధ్యక్షుడు కె.పద్మనాభం మాట్లాడుతూ కాకినాడ జిల్లా సంఘం స్థాపించి 50 ఏళ్లు అయిన సందర్భంగా అక్టోబర్‌లో స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వేడుకల్లో తాను భాగస్వామిని అవుతానని తన వంతు విరాళంగా రూ.10,116 కృపావరం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శాస్త్రి, కార్యదర్శి ఇబ్రహీం, శేషగిరి, నూకరాజు, నరసింహారావు, అర్జునరావు, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

రంగస్థలం.. రజతోత్సవ సంబరం

నేటి నుంచి ఉభయ తెలుగురాష్ట్రాల నాటికల పోటీలు

న్యూస్‌టుడే, గాంధీనగర్

సమాజ చైతన్యానికి నాటకం ఒక పదునైన ఆయుధంగా చెబుతారు. సినీ పరిశ్రమలో ఉన్న ఎంతో మంది నటులు రంగస్థలం నుంచి వచ్చినవారే. కాలక్రమేణా వచ్చిన మార్పులతో ప్రస్తుతం వాటిని ఆదరణ తగ్గుతోంది. ఈ కళను బతికించడానికి, కళాకారులను ప్రోత్సహించడానికి పలు సంస్థలు కృషిచేస్తున్నాయి. అటువంటి నాటక కళా యజ్ఞాన్ని గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తోంది అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్. రజతోత్సవాలను పురస్కరించుకుని గురువారం నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయంగా...

కళాపరిషత్ పోటీల్లో నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు(పాత చిత్రం)

అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్‌ను 1999లో కళల కాణాచి కాకినాడలో నటుడు, దర్శకుడైన పంపన దయానందబాబు ప్రారంభించారు. గత 25 సంవత్సరాలుగా నాటక, కళారంగానికి ఎందరో వర్ధమాన నటీనటులు, సాంకేతిక వర్గాన్ని అందించిన ఘనత ఈ సంస్థకు ఉంది. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే శక్తి కళారంగానికే ఉందని భావించిన నిర్వాహకులు... కళాపోషకులు, కళాభిమానుల సహకారంతో నాటకపోటీలు నిర్వహిస్తున్నారు. వీటికి రాష్ట్రంలోని ఎన్నో కళాపరిషత్‌లు హాజరై పోటీ పడుతుంటాయి. దీంతో పాటు సంగీత విభావరులు, ఏకపాత్రాభినయ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా అల్లూరి సీతారామరాజు విశిష్ట సాంస్కృతిక సేవా, రంగ పురస్కారాలను ప్రముఖులకు అందజేస్తున్నారు.

కళలంటే అభిమానం కలిగించేలా...

కళలతో సమాజాన్ని చైతన్యపరచాలి. నాటక రంగానికి ఆదరణ తగ్గుతున్న ప్రస్తుత తరుణంలో కళాపరిషత్‌ల ద్వారా నాటకాన్ని బతికించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజలకు కళలపై మక్కువ కలగాలనే భావంతో పోటీలు నిర్వహించే సమయంలో చూడడానికి వచ్చిన ప్రేక్షకులకు లక్కీడీప్ ద్వారా బహుమతులు అందజేస్తున్నాం.

- క్రరి అచ్యుతరామారెడ్డి, అధ్యక్షుడు, అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్

వర్ధమాన కళాకారుల శిక్షణ ఇచ్చేలా..

కళావేదిక తరపున యువత, చిన్నారులను ప్రోత్సహించాలని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వర్ధమాన కళాకారులకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నాం. దీనికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరుతున్నాం. తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

- పంపన దయానందబాబు, సీతారామరాజు స్మారక కళావేదిక వ్యవస్థాపక కార్యదర్శి

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
కాకినాడ లో
19 జులై 2025 | 9 AM - 12 PM
డా ఎం.వి. రమణరావు హాస్పిటల్, రామారావు పేట.
20 జులై 2025 | 9 AM - 12 PM
సన్ రైజ్ హాస్పిటల్, భానుగుడి జంక్షన్.
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా. సోమశేఖర్ రెడ్డి
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
MBBS, MS (Orthopaedic), MCh (Orthopaedic)
• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు • మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు.
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.
అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పెద్దాపురం సిల్క్‌కు పురస్కారంపై ప్రశంస

అవార్డు అందజేస్తున్న మంత్రి నారాయణ

కాకినాడ కలెక్టరేట్: ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి విభాగంలో జాతీయ స్థాయిలో పెద్దాపురం సిల్క్‌కు అవార్డు దక్కడం జిల్లాకు గర్వకారణమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన డీఆర్సీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అందించిన పురస్కారాన్ని కలెక్టర్ షాన్‌మోహన్ సమక్షంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, చేనేత జౌళిశాఖ ఏడీ పెద్దిరాజులకు ఆయన అందించారు. ప్రభుత్వ విప్ యనమల దివ్య పాల్గొన్నారు.

సంపద కేంద్రాల నిర్వహణతో అదనపు ఆదాయం

కరప: ఇంటింటా సేకరించే తడి, పొడి చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించి సేంద్రియ ఎరువు తయారుచేసి విక్రయించడం ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని, వీటిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్‌డీవో వాసుదేవరావు సూచించారు. గురజానపల్లిలో బుధవారం ఆయన ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డును, తాగునీటి ట్యాంక్ శుభ్రత, క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి 15 రోజులకొకసారి ట్యాంకులను శుభ్రం చేయాలని, పైపులైన్ లీకేజీలు లేకుండా చూడాలని సూచించారు. నడకుదురులో డీఎల్‌డీవో అన్నామణి పర్యటించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎంపీడీవో ఎం.అనుపమ, డిప్యూటీ ఎంపీడీవో ఎస్‌వీ శ్రీనివాసరావు, కార్యదర్శులు సురేష్, వారిజ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ. 10 - మ. 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: పెద్దాపురం వక్కలంకవారి వీధిలో మురుగు కాలువలో చెత్త పేరుకుపోయింది. శుభ్రం చేయడానికి చర్యలు తీసుకోవాలి. - ప్రసాద్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా, కార్మికులను పంపి సమస్యను పరిష్కరించారు.

సమస్య: కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామంలో యండపల్లి కూడలి వద్ద చెత్త పేరుకుపోయింది. - స్థానికులు

పరిష్కారం: ఇన్‌ఛార్జి ఎంపీడీవో సత్యన్నారాయణకు తెలిపారు. సిబ్బందిని పంపి చెత్త తొలగింపజేశారు.

సమస్య: గొల్లప్రోలు కరణంగారి తోట వీధిలో కాలువ పూడుకుపోయి మురుగునీరు నిలిచి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్.. సిబ్బంది ద్వారా పూడికను తొలగింపజేశారు.

సమస్య: కరప మండలం యండమూరు శివారు వడ్డిపాలెంలో వీధి దీపాలు సరిగా వెలగక ఇబ్బంది పడుతున్నాం. - త్రిమూర్తులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందం దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయించారు.

సమస్య: పిఠాపురం మంగాయమ్మరావు పేటలోని పలు వీధుల్లో కాలువల్లో పూడికలు పేరిపోయి మురుగు ప్రవాహం జరగడం లేదు. - రమేష్, స్థానికుడు

పరిష్కారం: సమస్యను పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా కార్మికులతో కాలువలను శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, కరప, పిఠాపురం

దాతల ఔదార్యం.. బంగారు భవితవ్యం

616 కుటుంబాల దత్తత

న్యూస్‌టుడే, పెద్దాపురం

పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ-4 పేరుతో 'బంగారు కుటుంబాల దత్తత' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందు కోసం ప్రభుత్వం ఫౌండేషన్ కమిటీలు ఏర్పాటు చేసింది. ముందుగా అధికారులను ఆయా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో వారి ఆర్థిక స్థితిగతులు, కుటుంబ నేపథ్యం వివరాలు తెలుసుకుని దత్తత తీసుకోమని సూచించింది. అధికార యంత్రాంగం తర్వాత పారిశ్రామికవేత్తలకు కూడా దత్తత బాధ్యతలు అప్పగించనుంది. ఇప్పటికే పెద్దాపురం నియోజకవర్గంలో మొదటిగా పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని ఒక పేద కుటుంబాన్ని కలెక్టర్ దత్తత తీసుకున్నారు. ఇందుకు సంబంధించి పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వెనుక భాగంలోని పాత ఆర్డీవో బంగ్లాలో నియోజకవర్గానికి సంబంధించి కార్యాలయం త్వరలో ప్రారంభించనున్నారు.

మండలం	సచివాలయాలు	మొత్తం కుటుంబాలు	బంగారు కుటుంబాలు	దత్తత
పెద్దాపురం పట్టణం	14	6,218	2,319	119
గ్రామీణం	22	10,648	3,947	400
సామర్లకోట పట్టణం	15	6,988	2,542	23
గ్రామీణం	21	10,609	3,995	74

వడ్లమూరులో దత్తత కుటుంబంతో కలెక్టర్ షాన్‌మోహన్ (పాత చిత్రం)

ఆర్థిక స్థితి మెరుగుకు చర్యలు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ-4 బంగారు కుటుంబం పథకం ద్వారా పేదవారిని దత్తత తీసుకుని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు పెద్దాపురం నియోజకవర్గంలో 616 మందిని దత్తత తీసుకున్నాం. ఇంకా గుర్తించి అధికారులు మరింత మందిని తీసుకునేలా చర్యలు చేపడతాం. - శ్రీకాంత్‌రెడ్డి, శ్రీవిద్య, కమిషనర్లు పెద్దాపురం, సామర్లకోట పురపాలకసంఘాలు

మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురంలో ఈ నెల 22న సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగణంలో పీరికాపుర కళావేదికపై జరగనున్న ఏఐఎస్ఎఫ్ మహాసభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు పిలుపునిచ్చారు. గొల్లప్రోలులో ఎర్రజెండాలతో ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజలను కలిసి కరపత్రాలు పంచారు. ఉదయం 10 గంటలకు పట్టణంలో ఉద్యమకారుల ప్రదర్శన జరుగుతుందన్నారు. వల్లూరి రాజబాబు, రమేష్, సతీష్, సంగీత, దుర్గాదేవి, రత్నం, సత్యం, నారాయణమూర్తి, సోమరాజు పాల్గొన్నారు.

ఉద్యమంగా మొక్కలు సంరక్షించాలి

సర్పవరం జంక్షన్: భవిత రాల అవసరాల కోసం ప్రతి ఒక్కరు ఉద్యమంలా మొక్కలు నాటి సంరక్షించాలని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ కాకినాడ అధ్యక్షురాలు భానుమతి పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ ఆర్బన్ 1వ డివిజన్ బోటుక్లబ్ ఉద్యానంలో క్లబ్ ప్రతినిధులు మొక్కలు నాటారు. లక్ష్మి, మల్లీశ్వరి, అనిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బోటుక్లబ్ ఉద్యానంలో మొక్క నాటుతున్న ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు

ఇళ్ల స్థలాలిచ్చి న్యాయం చేయండయ్యా..

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఉప్పాడ తీరం వెంబడి ఉన్న తమ ఇళ్లు సముద్రగర్భంలో కలిసిపోయినా గత వైకాపా ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని మత్స్యకార మహిళలు మంత్రి నారాయణను మొరపెట్టుకున్నారు. బుధవారం పిఠాపురంలో పర్యటించిన ఆయనకు సమస్యలను వెల్లడించారు. ఉప్పాడ తీరం వెంబడి నాలుగు వరుసల గృహాలు కోతకు గురై సముద్రంలో కలిసిపోయాయని తెలిపారు. ఇంటి పట్టాలు, విద్యుత్తు మీటర్లు తమ పేరిట ఉండడంతో అర్హులైనా గుర్తించి వైకాపా ప్రభుత్వం స్థలాలు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఒకే ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అర్హులను గుర్తించి స్థలాలు మంజూరు చేయాలని వేడుకున్నారు.

మంత్రి నారాయణకు సమస్య వివరిస్తున్న మహిళలు

ఎమ్మెల్యే చినరాజప్పకు సత్కారం

సామర్లకోట గ్రామీణం: నవర పీఏసీఎస్ అధ్యక్షుడిగా తోట వెంకటేశ్వరరావును నియమించడంపై గ్రామానికి చెందిన కూటమి నాయకులు బుధవారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. నాయకులు వెన్నా దివాణం, అగ్గిరాముడు, తోట నాగభూషణం, మల్లిరెడ్డి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నియంత్రణకు కృషి

పిఠాపురం, న్యూస్‌టుడే: బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు కృషి చేయాలని ఎంపీడీవో స్వప్న అన్నారు. బుధవారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ, ఐసీడీఎస్ సీడీపీవో దుర్గాదేవి ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ, చట్టాలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ అధికారులు వెంకన్న, శ్రీనివాస్, జిల్లా కౌన్సెలర్ దుర్గారాణి మాట్లాడుతూ గ్రామస్థాయి కమిటీలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

పెద్దాపురం: స్థానిక శ్రీసత్యసాయి సేవా కేంద్రంలో గురువారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని సేవా కేంద్రం కాకినాడ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేమగిరికి చెందిన పరమహంస యోగానంద నేత్రాలయం వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, కంటి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు.

సినీరంగానికి కోట, సరోజ సేవలు మరువలేం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: సినీ నటులు కోట శ్రీనివాసరావు, సరోజ సినీ రంగానికి అందించిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. బుధవారం మహానటి సావిత్రి కళావేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారికి నివాళి అర్పించారు. వుంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి ఈశ్వరరావు, యనమండ్ర విజయకుమార్, అత్తిలి బాబూరావు, కామిశెట్టి గోపాలరావు, పేరూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే మెరుగైన సమాజం

కాజులూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెరుగైన సమాజం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. బుధవారం కాజులూరు మండలంలోని సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటా పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. వారికి మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కూటమి నాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాజులూరులో కరపత్రాలు అందిస్తున్న మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్

పెద్దాపురం: కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధికి కృషి చేస్తోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 20, 22 వార్డుల్లో ఆయన పర్యటించి కరపత్రాలు పంచారు. నియోజకవర్గ ప్రత్యేక స్వచ్ఛంద జలాల అందించడానికి ఏలేరు జలాశయాలను తీసుకొస్తున్నట్లు తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు, నిమ్మకాయల రంగనాగ్, పట్టణ తెదేపా అధ్యక్ష, కార్యదర్శి రంది సత్యనారాయణ, తూతిక రాజు, పురపాలకసంఘ మాజీ ఉపాధ్యక్షుడు కొరుపూరి రాజు పాల్గొన్నారు.

మహిళకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

కరప: కొరిపల్లిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తెదేపా కాకినాడ గ్రామీణ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంచారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్‌గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ శ్రీనివాస్ తెలిపారు. రఘుపతి, సూరపర్వపాడే వీధి, ఆర్టీసీ కాంప్లెక్స్, సాయిబాబా గుడి, చర్చి సెంటర్, ఎస్‌బీఐ రోడ్డు, మెయిన్ రోడ్డు, కోటగుమ్మం సెంటర్, ఉప్పాడ కూడలి, అంబేడ్కర్ సెంటర్, మిరపకాయల వీధి, పాత బస్టాండు, శ్రీపాదవల్లభ వీధి, రాజుగారికోట, ఇందిరానగర్, రైల్వే స్టేషన్, రావర్తి రోడ్డు, స్వేహరపు పేట ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

పెద్దాపూడి: పెద్దాపూడి మండలంలో శుక్రవారం ఎనిమిది గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని కాకినాడ విద్యుత్తు శాఖ ఈఈ ఎన్.ఉదయ్ భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని జి.మామిడాడ, గండ్రేడు, పైన, రాజుపాలెం, వేండ్ర, పెద్దాడ, కుమారప్రియం, కైకవోలు గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం విద్యుత్తును నిలిపివేస్తామని వివరించారు.



చెత్తతో చెరువును పూడ్చేస్తున్నారు..

గొల్లప్రోలు రంగప్పచెరువు గర్భాన్ని చెత్త వేసి పూడ్చేస్తున్నారు. గతంలో చెరువులో కొంత భాగాన్ని గ్రావెల్‌తో పూడ్చివేయగా ఆలయాలు నిర్మించారు. చెరువు గర్భం గుర్రపుడెక్కతో నిండిపోవడం, చెత్తతో పూడ్చేస్తుండడంతో పశువులకు తాగునీరు లభించని పరిస్థితి ఉంది. చెరువులో చెత్త వేయకుండా చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ప్రమాదకరం.. విద్యుత్తు స్తంభం

కూరాడలో వెంకటేశ్వర స్వామి ఆలయం వీధి మధ్యలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉండటంతో వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో స్తంభాన్ని గమనించని పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ ఈశ్వర్‌ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్తు స్తంభాన్ని వేరే చోట ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కరప

మంచి పద్ధతులతో పాలనలో ముందుకు

మహిళా నేతలకు ఆటలతో శిక్షణ

సామర్లకోట: మంచి పద్ధతులు పాటిస్తే నిచ్చెనలు ఎక్కి ఎలా ముందుకు వెళ్లొచ్చు, భర్తలకు పాలన అప్పగిస్తే పాముల రూపంలో ఎలా వెనుకబడిపోతామనేది.. వైకుంఠపాళి ఆట ద్వారా మహిళా ప్రజాప్రతినిధులకు బుధవారం సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో అవగాహన కల్పించారు. 'మార్పు ద్వారా విజేతలు' పేరిట ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మహిళా ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులకు ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఈటీసీలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. శిక్షణార్థులకు ప్రిన్సిపల్ ప్రసాదరావు ధ్రువపత్రాలు అందజేశారు. ఉప ప్రిన్సిపల్ రమణ, డీడీవో శ్రీనివాసరావు, ఎంపీడీవోలు శర్మ, సుశీల పాల్గొన్నారు.

శిక్షణలో వైకుంఠపాళి ఆటాడుతున్న మహిళా నేతలు

త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

కాజులూరు: తణుకువాడ సొసైటీ అధ్యక్షుడిగా పితాని సతీష్‌కుమార్, సభ్యులుగా పి.అప్పారావు, దేగల వీరబద్రరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.

వాసిరెడ్డి ఆధ్వర్యంలో కంటి శస్త్రచికిత్సలు

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో బుధవారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో బుధవారం 25 మంది పేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో గుర్తించిన 40 మందిలో తొలివిడతగా శస్త్రచికిత్సలు చేయించారు.

విద్యుత్తు మీటర్ల అనుసంధానంతో పథకాలకు దూరం

సామర్లకోట: పట్టణంలో కటకం నాగసత్యగంగాభవాని, నమ్మి అప్పన్నబాబు తోపాటు అనేక మంది ఆధార్‌లకు వారి మీటర్లతోపాటు ఇతర మీటర్లను అనుసంధానం చేయడంతో తల్లికి వందనం పథకాలకు దూరమయ్యారని మానవహక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆయా మీటర్లను ఉచితంగా తొలగించి అర్హులకు తల్లికి వందనం వర్తింపజేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌కు మెయిల్ చేసినట్లు తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి దుర్గాబాయి దేశ్‌ముఖ్

సర్పవరం జంక్షన్: రాజమహేంద్రవరంలో జన్మించిన దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ బహుముఖ ప్రజ్ఞాశాలని, స్త్రీ జనోద్ధరణ, సంఘ సంస్కర్తగా సేవలు అందించారని సాహితీవేత్త డా.వేదుల శ్రీరామశర్మ తెలిపారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో దేశ్‌ముఖ్ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ట్రస్టు అధ్యక్షుడు రత్నప్రసాదరావు, వెంకటేశ్వరావు, ప్రసాదరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గడ్డిమందు తాగి వృద్ధుడి మృతి

పెద్దాపురం, న్యూస్‌టుడే: కొన్నాళ్లుగా అనారోగ్యం, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న కట్టమూరుకు చెందిన భువనాసి శంకరుడు (67) మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అతడి భార్య ఐదేళ్ల క్రితం మృతి చెందగా, కొడుకు, కోడలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దాపురం ఎస్సై వి.మౌనిక తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసులు దాడి

తాళ్లరేవు: నీలపల్లి జగనన్న కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో కోరింగ పోలీసులు బుధవారం రాత్రి దాడి చేశారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.సత్యనారాయణ తెలిపారు.

స్వల్ప మార్పులతో సమాజాభివృద్ధి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చిన్నపాటి మార్పులతో కుటుంబాలు, సమాజాభివృద్ధికి అవకాశం కలుగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏనుగుల చైతన్యమురళి అన్నారు. గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నవోదయం 2.0 సదస్సు బుధవారం సాయంత్రం నిర్వహించారు. విద్యార్థులను చైతన్యపరిచేలా ప్రశ్నిస్తూ.. సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందించి ప్రోత్సహించారు. నాటుసారా తాగడం వల్ల ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడతాయని చెప్పారు. గంజాయి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను తెలియజేశారు. ఎంఈవో-2 శివప్రసాద్, ఎక్సైజ్‌శాఖ ఎస్సై ఎం.సూర్యనారాయణ, హెచ్ఎం సూర్యప్రకాశరెడ్డి, దాడి పద్మనాభం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్యమురళి

ఎన్నికల విధులపై అవగాహన

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఎన్నికల విధుల నిర్వహణలో బూత్ స్థాయి అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో బుధవారం పోలింగ్ నిర్వహణ విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ కాద మల్లి, వీఆర్వో కె.బాలాజీ బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం పరీక్ష నిర్వహించారు.

గోదాములను సద్వినియోగం చేసుకోవాలి

కరప, న్యూస్‌టుడే: పంట ఉత్పత్తులకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోతే తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకుండా ప్రభుత్వ గోదాములను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీఎం ప్రోగ్రాం డైరెక్టర్ శ్యామ్‌కుమార్ సూచించారు. కరప పీఏసీఎస్‌లో బుధవారం రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గోదాముల్లో ఉంచిన ఉత్పత్తులపై బ్యాంకుల నుంచి 80 శాతం రుణం కూడా తీసుకోవచ్చన్నారు. సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, నక్కా వీరభద్రరావు, బేరి రామకృష్ణ, రెడ్డి భద్రం, ఆచంట నాగు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసీఎం ప్రోగ్రాం డైరెక్టర్ శ్యామ్‌కుమార్

పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

కరప, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పాఠశాలల్లో పరిశుభ్రం, శుద్ధజలం, చేతులు శుభ్రం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని జల్‌శక్తి మినిస్ట్రీస్ ప్రతినిధి వీరభద్రరావు సూచించారు. కరప జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి వసతులను పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకటశ్రీనివాసరావు, కార్యదర్శి నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లముందు డ్రమ్ములు.. తాగునీటికి పడిగాపులు

గొల్లప్రోలు శివారు ప్రత్యేక దీవిలా ఉండే సూరంపేట ప్రజలు స్థానికంగా వాడుకనీరు లభించక ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న పంట కాలువ నీటిని నిత్యం వినియోగిస్తారు. గత 40 రోజులుగా ఏలేరు, పీబీసీ నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలువలో మురుగు నీరు చేరింది. వాడుక నీటి కోసం ప్రజల ఇబ్బందులను గుర్తించిన నగర పంచాయతీ అధికారులు ట్యాంకరుతో సరఫరా చేపట్టారు. సూరంపేటలో ప్రతీ ఇంటి ముంగిట ఉంచిన ప్లాస్టిక్ డ్రమ్ముల్లో ట్యాంకరు ద్వారా వచ్చే నీటిని పట్టుకుంటున్నారు. తాగునీటిని పొలాల్లో బావి నుంచి తెచ్చుకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. సూరంపేటకు పైపులైను, జీఎల్ఆర్ ట్యాంకు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రస్తుతం ట్యాంకరు ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు ఏఈ ప్రభాకరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సూరంపేటలో ఇంటి ముంగిట ఉంచిన ప్లాస్టిక్ డమ్ములు

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

భాస్కర్ నగర్ బ్రాంచ్
2-43-45, భాస్కర్ నగర్,
50 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ

APPENDIX – IV {RULE-8(1)}
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి ఇండియన్ బ్యాంక్, భాస్కర్‌నగర్ బ్రాంచ్, కాకినాడ జిల్లాకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ శ్రీనివాస ఇండస్ట్రీస్ (ఋణగ్రహీత) ప్రొప్రయిటర్: శ్రీ కోటి హరీష్ వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము రూ. 1,12,04,519/- (అక్షరాల ఒక కోటి పన్నెండు లక్షల నాలుగు వేల ఐదువందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలకు డిమాండు నోటీసు తేది. 19.04.2025 న జారీచేయబడినది.
బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.11-07-2025 న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా ది.18.04.2025 నాటికి రూ. 1,12,04,519/- (అక్షరాల ఒక కోటి పన్నెండు లక్షల నాలుగు వేల ఐదువందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్, భాస్కర్‌నగర్ బ్రాంచ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.
"మేము SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నిబంధనలకు మరియు సెక్యూరిటీల పై మీ విముక్తి హక్కులకు సంబంధించి రూపొందించబడిన నిబంధనలకు దృష్టి సారిస్తాము"

స్థిరాస్తి వివరములు
కాకినాడ జిల్లా, తాళ్లరేవు ఎస్ఆర్ఓ, తాళ్ళరేవు మండలం, పోలేకుర్రు గ్రామం మరియు గ్రామ పంచాయతీ నందుగల 1192 చ.అ. లేదా 1001.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఇండస్ట్రీయల్ షెడ్ మరియు భవనము, సమీప డోర్ నెం. 1-219, సర్వే నెం. 82-2, 82-2బి, పట్టా నెంబర్లు: 60 మరియు 30 కు సరిహద్దులు: తూర్పు: 114 అడుగులు, మిగిలిన వెండె భూమి, పడమర: 111.6 అడుగులు, సరెల్ల సుశీలకు చెందిన స్థలము, ఉత్తరం: 95 అడుగులు, బైపాస్ రోడ్, దక్షిణం: 95 అడుగులు, మిగిలిన వెండె భూమి. హైపోథికెటేడ్ ఆస్తులు: కింది ప్లాంట్ మరియు యంత్రాలు స్టాక్‌లు మరియు బుక్ అప్పులతో పాటు 1) 30 కెవిఎ కిర్లోస్కర్ గ్రీన్ జనరేటర్, 2) బ్లాక్ ఐస్ ప్లాంట్ 702 డబ్బాల సామర్థ్యం. 3) 3 హెచ్‌టీ-111 (ఎ) ట్రాన్స్‌ఫార్మర్
ప్రదేశం: కాకినాడ
తేది:11.07.2025
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, భాస్కర్‌నగర్ శాఖ, కాకినాడ జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ,
శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం
పిఠాపురం పట్టణం మరియు మండలం, కాకినాడ జిల్లా

భూములు కౌలు హక్కునకు బహిరంగ వేలం ప్రకటన
(హెచ్చుపాటదారుడు పాట జరిగిన వెంటనే ఒక సంవత్సరం శిస్తు ముందుగా చెల్లించవలెను)

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం మరియు పట్టణంలో వేంచేసియున్న శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన భూమి ఈ క్రింద చూపబడిన పట్టిక ప్రకారం భూమి నందు వ్యవసాయము చేసుకొనే కౌలు హక్కునకు 3 సంవత్సరముల కాలపరిమితికి అనగా 2025-2026 సంవత్సరము నుండి 2027-2028 వరకు ది.31-07-2025 తేదీన పట్టికలో తెలిపిన సమయమునకు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలం జరుపబడును.

వ. నెం.	సర్వే నెం.	విస్తీర్ణము య.సెంట్లు	భూమి గల ప్రదేశం	ప్రథమ ధరావతు రూపాయలు	కౌలు కాల పరిమితి	వేలంపాట తేది, సమయం, ప్రదేశం
1	271 154/4	7-28 0-14	చంద్రంపాలెం గ్రామం సామర్లకోట మండలం	25,000/-	2025-26 నుండి 2027-28	31-07-2025 మధ్యాహ్నం 03.00 గంటల నుండి చంద్రంపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణం నందు
	మొత్తం	7-42				

పాట ముఖ్యషరతులు: ఏ కారణము చేతనైన పాటను నిలుపుదల గాని, వాయిదా వేయుటకు గాని ఏ కారణము తెలుపక నిలుపుదల చేయుటకు దేవస్థానము అధికారులకు పూర్తి అధికారము కలదు. మిగిలిన షరతులు పాటదారులు దేవస్థానము కార్యాలయము పనిచేయువేళలలో అడిగి తెలుసుకొనవలెను. ఫోన్: 93467 03345, 85008 53737, 85008 56767, 94910 03737.

పిఠాపురం,
తేది. 16-07-2025.

శ్రీ స్వామివారి సేవలో
సహాయ కమిషనర్ మరియు
కార్యనిర్వహణాధికారి

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

పుష్కర నీరు విడుదల

గండేపల్లి: పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి సుమారు 15 గ్రామాల్లో 13 వేల ఎకరాలకు సార్వా పంట సాగు చేసేందుకు పుష్కర ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ అడబాల భాస్కరరావు బుధవారం నీటిని విడుదల చేశారు. తాళ్లూరు లిఫ్టు వద్ద రూ.55 కోట్లతో పవర్ పైపులు వేసే పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. వైస్ ఎంపీపీ కుంచె రాజా, సొసైటీ ఛైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ పాల్గొన్నారు.

అనుమానిత ప్రదేశాల్లో డ్రోన్‌తో నిఘా

జగ్గంపేట గ్రామీణం: విద్యార్థుల శాంతి భద్రతల పరిరక్షణ, పాఠశాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిఘా పెంచుతున్నామని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అన్నారు. రాజపూడి హైస్కూల్ పరిసరాలను బుధవారం డ్రోన్‌తో పరిశీలన చేసినట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలని కోరారు.

కొనసాగుతున్న శ్రీసంస్థాన్ భూముల కౌలు వేలం

తొండంగి: పిఠాపురం శ్రీసంస్థాన్ ఈవో శ్రీరాముల ఆధ్వర్యంలో తొండంగి రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కౌలు వేలం పాటలు కొనసాగాయి. ఆ శాఖ ఈవోలు ఫణీంద్రకుమార్, వీరభద్రరావు, సూర్యనారాయణ, ఎస్.రామచంద్రరావు, వి.శ్రీనివాసరావులు పరిశీలకులుగా హాజరయ్యారు. 53.39 ఎకరాలకు వేలం నిర్వహించగా 30 మంది రైతులు రూ.5,34,000 కు దక్కించుకున్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విద్యుత్తు లైన్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు. దీని దృష్ట్యా ఈ కింది ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

జగ్గంపేట: జగ్గంపేటలోని పద్మనాభనగర్, పల్లపువీధి, కాకినాడ రోడ్డు, మెయిన్ రోడ్డు, కోనేటివారి వీధి, మార్కెట్ వీధి, నరేంద్రపట్నం, మామిడాడ, బోర్లకు సరఫరా ఉండదు.

తుని పట్టణం: తుని మండలంలోని తిమ్మాపురం, వెంకటాపురం, గవరపేట, ఎర్రకోనేరు, తాళ్లూరు గ్రామాలకు సరఫరా ఉండదు.

తొండంగి: అన్నవరం, సుబ్బరాయపురం, గోపాలపట్నం, ఎ.కొత్తపల్లి, తదితర గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

వైఫై ఉచితంగా వస్తోందని వాడొద్దు: సీఐ

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై సదస్సు

మాట్లాడుతున్న సీఐ గీతా రామకృష్ణ, చిత్రంలో ఎస్సై విజయబాబు, ప్రిన్సిపల్ రామకృష్ణ

హాజరైన విద్యార్థులు

తుని, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థల అంతర్జాల వైఫై ఉచితంగా వస్తోందని వాడుకోవద్దని పట్టణ సీఐ ఎం. గీతా రామకృష్ణ, ఎస్సై జె.విజయబాబు హెచ్చరించారు. పట్టణంలోని సినిమారోడ్డులో ఉన్న వివేక్ డిగ్రీ కళాశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉండి కూడా మనపై వల విసురుతున్నారు. ● ముఖ్యంగా ఆధార్, ఫోన్, బ్యాంకు ఖాతా నంబర్లు ఎవరికిపడితే వారికి చెప్పకూడదు. ● వాట్సాప్, ఎక్స్ ఇన్‌స్టా వంటి సామాజిక మాధ్యమాల్లోను వ్యక్తిగత వివరాలు పెట్టవద్దు. ● డిజిటల్ చెల్లింపులు, ఇంటి నుంచే ఉద్యోగం అని ప్రకటనలు, పోస్టుకు వచ్చే తెలియని లింకులు తెరవడం వంటి విషయాల్లో అవగాహనతో మెలగాలి. ● అర్ధరాత్రి వేళ తెలియని నంబర్ల నుంచి వచ్చే వీడియో కాల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ లిఫ్ట్ చేయొద్దు. ● వివిధ శాఖల అధికారులమని, బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఇలా వివిధ రకాలుగా ఫోన్లు చేసి ఓటీపీ నంబర్లు అడిగితే చెప్పవద్దని స్పష్టం చేశారు. ● విద్యార్థులు తాము తెలుసుకున్న విషయాలను కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులకు చెప్పి ఎవరూ కూడా జాగ్రత్తగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరానికి తీరని బెంగ..!

◆ నాలుగు బ్లాక్‌స్పాట్ల వద్ద హడలే
◆ రోజూ హైవే దాటడం చిన్నారులకు సవాలే

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

జాతీయ రహదారి విస్తరణ జరిగి రెండు దశాబ్దాలు దాటింది. మండలంలోని ధర్మవరంలో విద్యార్థులు, రైతులతో సహా రోజూ 15 వేల మంది ప్రమాదం అంచున రోడ్డు దాటుతున్నారు. హైవే నిర్మాణ సమయంలో అవసరమైన చోట భూగర్భ మార్గాలను నిర్మించలేదు. నాలుగు బ్లాక్ స్పాట్ల వద్ద రోజూ హైవేను దాటాలి. సర్వీసు రోడ్లలో రెండుచోట్ల భూగర్భమార్గం నిర్మించాల్సి ఉంది. గ్రామశివారు సత్తెమ్మతల్లి గుడి వద్ద మాత్రమే హైవేకు ఈ మార్గాన్ని ఏర్పాటు చేశారు. రైతులు ఈ మార్గాన్ని వినియోగించడం లేదు. వర్షం నీరు, మురుగు పారేందుకే ఉపయోగపడుతోంది. హైస్కూలుకు వెళ్లే 600 మంది విద్యార్థులు జాతీయరహదారి దాటే చోట అండర్‌పాస్ ఉండి తీరాలి. రోజూ రెండుసార్లు విద్యార్థులు దూసుకెళ్లే వాహనాలను దాటుకుంటూ బడికి వెళ్లివచ్చేవరకు తల్లిదండ్రులకు ఆందోళనగా ఉంటోంది. పోలీసు సిబ్బంది రోజూ విద్యార్థులను హైవే దాటిస్తున్నారు.

హైస్కూలు విద్యార్థులు హైవే దాటేందుకు పోలీసుల రక్షణ

ధర్మవరంలో పొలాలకు వెళ్లేందుకు నిర్మించిన భూగర్భ మార్గం

పరిశీలనలే.. పని జరగలేదు..

ఇక్కడ భూగర్భమార్గం ఏర్పాటుకు హైవే అథారిటీ వర్గాలు పరిశీలించి వెళ్లడం తప్ప ఏళ్లు గడుస్తున్నా చర్యలు లేవు. ధర్మవరం నుంచి సింహాద్రిపురం వెళ్లే రహదారి కొట్టిస్తే రేజి ప్లాంటు వద్ద హైవేకు అనుసంధానం అవుతుంది. ఇక్కడ ప్రమాదాలకు అంతు లేదు. భూగర్భ మార్గం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన లక్ష్య పెట్టలేదు. ఈ కూడలిలో హైవేను దాటడం కొండెక్కి దిగినట్లే ఉంటుంది. ప్రత్తిపాడు మండల ప్రజలు కాకినాడ, పిఠాపురం వైపు వెళ్లేందుకు ఈ కూడలి దాటి వెళ్తుంటారు. వేగంగా వెళ్లే వాహనాలను తప్పించుకుంటూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోంది. హైవే దాటే చోట ఉన్న కష్టాలను అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని సర్వత్రా డిమాండు చేస్తున్నారు. అవసరమైన చోట భూగర్భ మార్గాల ఏర్పాటుపై ఇప్పటికే ఎన్‌హెచ్ వర్గాలకు లేఖ రాశామని ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

మాట్లాడుతున్న రామ్‌కుమార్

శంఖవరం: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని జిల్లా మాజీ అధ్యక్షుడు బిక్కిన రామ్‌కుమార్ అన్నారు. శంఖవరంలోని ఆర్యవైశ్యకల్యాణ మండపంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే చాలాచోట్ల ఎమ్మెల్యే సత్యప్రభ సహకారంతో రహదారులు, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. శంఖవరం-రౌతులపూడి మండలాల్లో రోడ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇకపై రోజూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

యర్రంపాలెంలో సుపరిపాలన తొలిఅడుగు

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

గండేపల్లి: యర్రంపాలెంలో బుధవారం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా 'సుపరిపాలన తొలి అడుగు' నిర్వహించారు. ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోతుల మోహనరావు, ఎస్ఎస్‌వీ అప్పలరాజు, కొత్త కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఏలేశ్వరం: ఏలేశ్వరంలోని మరిడమ్మ తల్లికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీహెచ్‌పీ, అనుబంధ మాతృశక్తి, దుర్గావాహిని మహిళలు ముందుగా అమ్మవారికి చీర, సారె సమర్పించారు. అమ్మను కొలుస్తూ పారాయణ చేశారు. వీహెచ్‌పీ నాయకులు అలమండ దుర్గాప్రసాద్, కటకం కిరీటి, తూమురొతు గుర్రయ్య, జి.గిరిజ, ఐందిర తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలు 14,774

రౌతులపూడి, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గంలో 14,774 బంగారు కుటుంబాలను గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో సిబ్బంది సర్వే నిర్వహించి ఆదాయంలో అట్టడుగున ఉన్న 20 శాతం బంగారు కుటుంబాలుగా గుర్తించారు. నియోజకవర్గంలో పది వేల కుటుంబాలను దత్తత తీసుకుని ఆగస్టు 15 నుంచి ఆయా కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ప్రత్తిపాడు మండలంలో 4914, ఏలేశ్వరంలో 1248, ఏలేశ్వరం(గ్రామీణం) 2594, రౌతులపూడి 3342, శంఖవరం 2676 బంగారు కుటుంబాలున్నట్లు సర్వేలో గుర్తించారు.

పొట్టి శ్రీరాములు ట్రస్టుకు స్థలం కేటాయింపుపై హర్షం

అమరజీవి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న స్థానికులు

జగ్గంపేట: రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి 6 ఎకరాల 80 సెంట్ల స్థలం కేటాయింపుపై జగ్గంపేటలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బి. సూరిబాబు, కంచర్ల శ్రీనివాస్, కొత్త నాగసుందర, మాతంశెట్టి సాయిబాబా, మాతంశెట్టి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు సీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయండి

మంత్రి నారాయణకు వినతిపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, ఏలేశ్వరం: ప్రత్తిపాడులోని సీహెచ్‌సీ పరిధి, అవసరాల దృష్ట్యా ఏరియా ఆసుపత్రిగా మార్చాలని ఇన్‌ఛార్జి మంత్రి నారాయణను ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. డీడీఆర్సీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే తన నియోజకవర్గంలోని అవసరాలను మంత్రికి నివేదించారు. ఏలేశ్వరంలో రమణయ్యపేట-జె.అన్నవరం, రౌతులపూడి-శంఖవరం, చిన్నింపేట-లింగారు రహదారులను త్వరితగతిన నిర్మించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలు పూర్తిచేయించాలని, తాగునీటి పైపులైన్ల విస్తరణ తదితర అవసరాలను మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు లేక ఇబ్బందులు అధికమవుతున్నాయని, విద్యుత్తు వ్యవస్థ పటిష్ఠ మెరుగుకు ఆదేశించాలని కోరారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాల పూర్తికి నిధులు కేటాయించాలన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఛైర్‌పర్సన్

తుని, న్యూస్‌టుడే: కాకినాడ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో పురపాలక మంత్రి పి.నారాయణను ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కలెక్టర్ షాన్ మోహన్, ఎస్పీ బిందు మాధవ్‌లతో మాట్లాడారు.

తుని అభివృద్ధికి సహకరించండి

మంత్రి నారాయణకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే దివ్య

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని కోరుతూ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణకు పలు ప్రతిపాదనలతో ఎమ్మెల్యే యనమల దివ్య వినతిపత్రాన్ని బుధవారం అందించారు. కాకినాడలో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం (డీడీఆర్సీ)లో ఆమె పాల్గొన్నారు. మంత్రి నారాయణను కలిసి పట్టణంలోని కల్వర్టులు, కాలువల అభివృద్ధి, ఇసుకలపేట వద్ద 2.80 ఎకరాల డంపింగ్‌యార్డు స్థల సేకరణ అవసరాలను వివరించారు.

రావికంపాడులో ప్రజాదర్బార్

తొండంగి: ప్రజాదర్బార్‌లో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. రావికంపాడులో బుధవారం తెదేపా నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. నాయకులు ఆరిగెల నరసింహమూర్తి, వెల్లంకి భరత్, సిద్ధరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తుని గ్రామీణం: సూపర్‌సిక్స్ హామీలన్నీ మరో ఆరు నెలల్లో అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దివ్య తెలిపారు. ఎస్.అన్నవరంలో ఇంటింటా పర్యటించి, కరపత్రాలు పంపిణీ చేస్తూ సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు చింతంనీడి అబ్బాయి, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు వద్ద అపరిశుభ్రత..

రామవరం శివారు కొత్త ఎస్సీ కాలనీలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన జీయ లీటర్ ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. ట్యాంకువద్ద నాచు, మురుగు పేరుకుపోవడంతో నీటిని పట్టుకునేందుకు కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాల్సిన అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. ట్యాంకు వద్ద శుభ్రత చర్యలు చేపట్టి నీటిని శుద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

రహదారి నిర్మించరూ..

శంఖవరం మండలంలోని మండపం పంచాయతీ పరిధిలోని తాళ్లపాలెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉంది. చాలా కాలంగా రహదారి నిర్మాణం కోరుతూ అక్కడి ప్రజలు నిరసనలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనైనా రహదారి నిర్మాణం చేపట్టి రహదారి సమస్యను పరిష్కరిస్తారని అంతా కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, శంఖవరం

బస్సులు లేక ప్రయాణికుల పాట్లు

నియోజకవర్గ కేంద్రం జగ్గంపేటలోని వందల సంఖ్యలో బస్సుల్లో ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. అయితే బుధవారం సాయంత్రం బస్సులు రావడం ఆలస్యం కావడంతో బస్టాండ్ ప్రజలతో కిక్కిరిసింది. దీంతో సాయంత్రం సమయాన విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలు పడ్డారు. ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు వీలు లేకపోవడంతో బస్టాండ్‌లోనే నిల్చోవాల్సి వచ్చింది. సంబంధిత అధికారులు స్పందించి బస్సులు పెంచి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, జగ్గంపేట

పారిశుద్ధ్యలోపం.. భక్తులకు అవస్థలు

లోవ దేవస్థానంలో ఆషాఢ మాస ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుంది. దీనికి అనుగుణంగా పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో భక్తులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆది, మంగళ, గురు, బుధవారాల్లో వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలోనే వంటా వార్పు చేసుకొని సామూహిక భోజనాలు చేయడం ఇక్కడ సాంప్రదాయంగా మారింది. దీనికి అనుగుణంగా పేరుకుపోతున్న చెత్తను తొలగించడంపై అధికారులు తగు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తుని గ్రామీణం

నీటిశుద్ధి పరికరం అందజేత

కూలింగ్ ఫ్రిజ్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

జగ్గంపేట గ్రామీణం: కాట్రావులపల్లిలో ప్రధాన రహదారిని ఆనుకుని అఖిలభారత అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రానికి నెక్కంటి సీఫుడ్స్ కూలింగ్ వాటర్‌ఫిల్టర్ అందజేశారు. విద్యార్థులు, రైతులు, వాహనదారులు అధికసంఖ్యలో ఈ మార్గంలో ప్రయాణాలు సాగిస్తుంటారు. గ్రామ పెద్దలు, నాయకులు నెక్కంటి సంస్థ అడ్మిన్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా రూ.50వేల విలువైన కూలింగ్ వాటర్ ఫ్రిజ్ పరికరాన్ని అందజేశారు. పంచాయతీ కార్యదర్శి వై. గణేష్‌బాబు, గ్రామపెద్దలు మంచినీటి పథకాన్ని బుధవారం ప్రారంభించారు. గ్రామ పెద్దలు ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, యడ్లపల్లి రమేష్, నెక్కంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరి

గండేపల్లి: సింగరంపాలెం గ్రామంలో మండల వ్యవసాయాధికారి రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. డీఆర్‌సీ ఏడీఏ మాలకొండయ్య మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో అపరాల ఆవశ్యకత, రాయితీపై ఇస్తున్న కందులు, మినుములను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిఆర్‌సి ఏవో సంజయ్, మండల వ్యవసాయాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ.. కౌలు రైతులు కౌలు గుర్తింపుకార్డులను తక్షణమే చేయించుకోవాలని తెలిపారు. అనంతరం తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు పోతుల మోహనరావు రైతులకు రాయితీతో వచ్చిన కందులు, మినుములు విత్తనాలను అందజేశారు.

పంటలకు బీమా తప్పనిసరి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే పంటలకు బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని ఏడీఏ పద్మశ్రీ సూచించారు. కోటనందూరు మండలం జగన్నాథపురంలో బుధవారం 'పొలం పిలుస్తోంది'లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. పంట రుణాలు తీసుకొని రైతుసేవా కేంద్రంలో రూ.769 చెల్లించి బీమా చేయించుకోవాలని తెలిపారు.

బీఎల్వోలకు శిక్షణ

శంఖవరం: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం బీఎల్వోలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ తాతారావులు ఓటర్ల జాబితాలపై అవగాహన కల్పించారు. శిక్షణపై పరీక్షలు నిర్వహించి ధ్రువపత్రాలు అందజేశారు.

రాయితీపై ఆయిల్‌పామ్ మొక్కలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలుచేస్తున్నాయని ఏలేశ్వరం మండల ఉద్యానశాఖాధికారిణి కె.దివ్యశ్రీ చెప్పారు. ఆమె బుధవారం క్షేత్రాలను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఒక హెక్టార్‌లో సాగుకు 143 మొక్కలు అవసరమవుతాయని, నూరు శాతం రాయితీపై రైతులకు తమ శాఖ అందిస్తుందన్నారు. వివరాలకు 7995086858లో సంప్రదించాలని ఉద్యానశాఖాధికారిణి సూచించారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు, జూనియర్ సివిల్ జడ్జి

ప్రత్తిపాడు: నల్సా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'దేశం కోసం మధ్యవర్తిత్వం' వారోత్సవాల్లో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ నేతృత్వంలో ప్రత్తిపాడులో బుధవారం బైకు ర్యాలీ జరిగింది. ప్రత్తిపాడు కోర్టు నుంచి ప్రధాన రహదారి, హైవే మీదుగా ఈ ర్యాలీ సాగింది. మధ్యవర్తిత్వం వల్ల కాలయాపన జరగకుండా వివాదాలు పరిష్కరించుకోవచ్చన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.చిట్టిబాబు, న్యాయవాదులు, కొల్లా వీర్రాజు, అనిసింగరాజు కుక్కుటేశ్వరరావు, బుగత శివ, ఆడారి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు సత్కారం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దిపాలెం గ్రామ సచివాలయంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు గ్రామస్థులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. సర్పంచి దేవర మానస రమేష్, కూటమి నాయకులు ఆర్.సత్యనారాయణ, కె.అప్పారావు, ఎల్.వెంకటేశ్, గ్రామ కార్యదర్శి నాగమణి, వీఆర్వో సత్యనారాయణ తదితరులు సచివాలయ ఉద్యోగులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

మండల వ్యవసాయాధికారిగా పద్మశ్రీ

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి మండల వ్యవసాయశాఖ అధికారిగా ఎం.ఎం.వి.ఎస్.పద్మశ్రీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె సామర్లకోట భూసార పరీక్ష కేంద్రం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఏవో నరసింహం జగ్గంపేట బదిలీపై వెళ్లారు. కౌలురైతులు సీసీఆర్‌సీ కార్డులు చేయించుకోవాలని ఏవో పద్మశ్రీ సూచించారు. శృంగవృక్షంలో బుధవారం ఆమె ఏఈవో సతీష్‌తో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు.

సాగుకు సర్వం సిద్ధం..

అందుబాటులో విత్తనాలు, ఎరువులు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

మెట్టప్రాంతంలో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. తాండవ, పుష్కర, పంపా ప్రాజెక్టు ద్వారా అందించే సాగునీటి పరిస్థితికి అనుగుణంగా అన్నదాతలు వ్యవసాయక్షేత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఈయేడు మంచి దిగుబడులు వస్తాయి.

కొలిమేరులో పొలాన్ని పంటకు సిద్ధం చేస్తున్న రైతు

38,165 ఎకరాల్లో వరి సాగు

తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి మండలాల పరిధిలో సుమారు 38,165 ఎకరల్లో వరిసాగు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి అనుగుణంగా రైతులకు రాయితీపై వరి విత్తనాలు, ఎరువులను 91 రైతు సేవాకేంద్రాల్లో సుమారు, 1,921 క్వింటాళ్ల వరి విత్తనాలు, 2,209 మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచారు. ఆదే విధంగా ప్రైవేటు డీలర్ల వద్ద వివిధ రకాల వరి విత్తనాలకు విక్రయాలకు వ్యవసాయాధికారులు అనుమతులు ఇచ్చారు.

మెరక ప్రాంతాల్లో చిరుధాన్యాల సాగు

నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న మెరకప్రాంతాల్లోని రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టిసారించాలి. అందుకు కావల్సిన విత్తనాల మినీ కిట్లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది. కందులు, రాగులు, మినుము విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. కౌలురైతులు పేర్లను గడువులోగా నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు తీసుకోవాలి.

– పద్మశ్రీ, ఏడీఏ, తుని సబ్‌డివిజన్

మండలాల వారీగా వరి సాగుకు చేపట్టిన చర్యలు

మండలం	విస్తీర్ణం ఎకరాలు	విత్తనాలు క్వింటాళ్లు	ఎరువులు ఎంటీలు
తుని	6,877	369	667
తొండంగి	5,183	0	278
కోటనందూరు	4,025	847	592
రౌతులపూడి	2,066	279	395
శంఖవరం	1,111	426	277

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో గ్రంథాలయం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 2025 ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ఈ దినోత్సవం 10వ వార్షికోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ 2025 థీమ్ ఏఐ, డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువత సాధికారిత డిజిటల్ ప్రపంచంలో ఉద్యోగాలు, వ్యవస్థాపకత కోసం యువతను సిద్ధం చేయడంపై ఈ దినోత్సవం దృష్టి పెడుతున్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

శంఖవరం: కత్తిపూడిలోని ఎరువుల దుకాణాల్లో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భక్తాంజనేయ ఎరువుల దుకాణంలో తేడాలు గుర్తించి అమ్మకాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. సుమారు రూ.2లక్షల విలువ చేసే విత్తనాల తేడాలను గుర్తించామన్నారు. విజిలెన్స్ ఎస్సై శివరామకృష్ణ, ఏడీఏ తదితరులు తనిఖీలు చేసిన వారిలో ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

గండేపల్లి: ఎన్‌హెచ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందారు. ఎస్ఐ శివనాగబాబు తెలిపిన వివరాలివీ.. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన శీలం రామకృష్ణ(64) అతని సోదరుడు అప్పారావు తాగునీరు తెచ్చుకునేందుకు ద్విచక్ర వాహనంపై మల్లేపల్లి వచ్చారు. మల్లేపల్లి మార్కెట్ సెంటర్ వద్ద కూడలి దాటుతుండగా అదే సమయంలో జగ్గంపేట వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న రామకృష్ణ ఎన్‌హెచ్‌పై పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందారు. వెనుక నుంచి ఢీ కొట్టిన బైక్‌పై ఉన్న ఇద్దరికి కూడా బలమైన గాయాలయ్యాయి. మృతుడు రామకృష్ణకు భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

ముగ్గురిపై బైండోవర్

జగ్గంపేట: జగ్గంపేట సర్కిల్ పరిధిలో అల్లరిచిల్లరిగా తిరుగుతున్న జగ్గంపేటకి చెందిన ఇద్దరు, రాజమహేంద్రవరానికి చెందిన ఒకరిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టి సత్ప్రవర్తనపై బైండోవర్ కేసు నమోదు చేసి, అనంతరం వారికి సర్కిల్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఐ.టి.ఐ - జగ్గంపేట
గోకవరం రోడ్, సెల్: 92474 30301
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్లందు
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కొద్ది సీట్లు మాత్రమే కలవు

(c) eenadu

ప్రధాని అభ్యర్థిగా ఖర్గేని ప్రకటిస్తారా?

ముఖ్యమంత్రికి విజయేంద్ర సవాల్

విలేకరులతో మాట్లాడుతున్న విజయేంద్ర

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : షెడ్యూల్డు కులాలు, తెగలపై కాంగ్రెస్‌కు కొంచెమైనా బాధ్యత ఉంటే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వచ్చే ఎన్నికల నాటికి ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు భాజపా రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర సవాలు విసిరారు. ఓబీసీ నాయకుల సమావేశానికి నేతృత్వం వహించిన సిద్ధరామయ్య తీసుకునే నిర్ణయాన్ని ఆ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ, సోనియాగాంధీలే తిరస్కరిస్తారని ఎద్దేవా చేశారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. అబ్దుల్ కలాంను భాజపానే రాష్ట్రపతిగా చేసిందని, దేశంలోని ఆరు రాష్ట్రాల్లో షెడ్యూల్డు కులాలు, తెగలు, నాలుగు రాష్ట్రాల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి భాజపా ముఖ్యమంత్రులుగా అవకాశం కల్పించిందని అన్నారు. భాజపా నుంచి సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తూ వస్తోందని ముఖ్యమంత్రి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివాసీ మహిళ అని మరిచిపోయినట్లు ఉన్నారన్నారు. వెనుకబడిన వర్గాలు, అల్పసంఖ్యాకులను ఓటు బ్యాంకుగా చూసే కాంగ్రెస్ తీరును ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు. కాంతరాజు కమిషన్‌కు రూ.165 కోట్లను కేటాయించి తెప్పించుకున్న నివేదికను పక్కన పడేసి, మళ్లీ కొత్తగా సమీక్ష చేయిస్తామని చెప్పడం సరికాదన్నారు. కేంద్రమే కుల గణన, ఆర్థిక సమీక్ష చేయిస్తానని ప్రకటించిన అనంతరం ముఖ్యమంత్రి హడావిడిగా ఈ నిర్ణయాన్ని ప్రకటించారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు సిద్ధరామయ్య, రాహుల్ నేతృత్వం వహించినన్ని రోజులు తాము భయపడవలసిన అవసరం లేదన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టి బలికావటమనేదుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.

పరిహారమే ప్రగతికి సవాలు

● భూసేకరణ.. పెద్ద రణం ● ఆదేశాల దశలోనే ఆక్షేపణలు

విమానాల వ్యవస్థకూ దొరకని దారి

ఈనాడు, బెంగళూరు : కన్నడనాట 1986లో కోర్టులో దాఖలైన ఓ భూసేకరణ వ్యాజ్యానికి 33 ఏళ్ల తర్వాత తీర్పు సాధ్యమైంది. అది కూడా సుప్రీంకోర్టు జోక్యంతో. మైసూరుకు చెందిన విజయలక్ష్మమ్మ అనే మహిళకు చెందిన రెండెకరాల భూమిని విజయనగర లేవుట్ కోసమని సర్కారు సేకరించింది. భూమికి సరైన పరిహారం లెక్కకట్టలేదని ఆ బాధితురాలు కోర్టులో కేసు వేయగా మూడు దశాబ్దాల తర్వాత తగిన పరిహారం పొందింది. ఇలాంటి కేసులు కన్నడనాట 25 వేలకు పైగా ప్రస్తుతం విచారణ దశలోనే మగ్గుతున్నాయి. మార్కెట్‌కు తగిన పరిహారం చెల్లించటమే కాదు.. దానిని లెక్కగట్టడం ఏ సర్కారుకైనా సవాలే. ఈ సమస్యే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అడుగడుగునా అడ్డు తగులుతూ ప్రగతిని ప్రశ్నించేలా చేస్తోంది. తాజా 'ఏరోస్పేస్ పార్క్' విషయంలోనూ మరింత విస్తృతంగా ఈ సమస్య చర్చకు వచ్చింది.

అన్నీ ఉన్నా.. సమస్య

దేవనహళ్లి పరిసరాల్లో ఏరోస్పేస్ పార్క్ ఏర్పాటు కోసం మూడేళ్ల కిందట జారీ చేసిన ఆదేశాన్ని సర్కారు రద్దు చేసింది. ఇందుకు కారణం.. ఎంతో విలువైన భూములు సర్కారు చేతికొస్తే అంత విలువైన పరిహారం దక్కదన్న భయమే రైతును వెన్నాడింది. భూమిని దక్కించుకునే క్రమంలో రైతులకు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు తోడై సర్కారు తలలు వంచి విజయం సాధించారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే కన్నడ నాట బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ ఉంది. అంతే సమర్థమంతమైన మానవ వనరులున్నాయి. ఉపాధి అవకాశాలు, సహకరించే ప్రభుత్వం ఉన్నా భూసేకరణకు రైతులు, యజమానులు ముందుకు రాకపోయేందుకు పరిహారమే కారణమని కోర్టులు పలుమార్లు తేల్చి చెప్పాయి. రాష్ట్రంలో హెచ్‌ఏఎల్, బీఈఎస్, ఇస్రో, డీఆర్‌డీఓ వంటి ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు బోయింగ్, ఎయిర్‌బస్ వంటి విదేశీ దిగ్గజ సంస్థలున్నాయి. వీటికి రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నా పోటీ ప్రపంచంలో ఈ ప్రోత్సాహకాలు, భూపరిహారం ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సంక్లిష్టమైన సవాళ్లను సృష్టిస్తుండటం గమనార్హం.

పదేపదే ఇక్కట్లు

రాష్ట్రంలో బసవరాజ బొమ్మై సర్కారు ఉన్న సమయంలో టెస్లాతో పాటు ఫాక్స్‌కాన్ సంస్థ ఒప్పందం దశలోనే తమ ప్రాజెక్టును రద్దు చేసుకోగా, 30 వేల మందికి ఉపాధి అందించే టయోటా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ మహారాష్ట్రకు, యాపిల్- ఫాక్స్‌కాన్ సంస్థ తమిళనాడుకు, ఇన్ఫోసిస్ కొత్త శాఖ హైదరాబాద్‌కు తరలి వెళ్లాయి. తాజా ఏరోస్పేస్ పార్క్ అంశంలో కూడా ఆంధ్రప్రదేశ్ కీలక పోటీదారుగా మారగా, మరిన్ని సంస్థలు రాష్ట్రం వైపు దృష్టి సారించేందుకు ఆలోచిస్తున్నాయి. రెండు దశాబ్దాల కిందట పెరిఫెరల్ వలయ రహదారి కోసం భూసేకరణ ప్రక్రియ మొదలైనా ఇప్పటికీ ఇందు కోసం 20 శాతం భూమిని కూడా సేకరించకపోగా ఈ ప్రాజెక్టు పూర్తి కావటం కష్టతరమన్న వాదనలు వినిపిస్తున్నాయి. రూ. కోట్ల విలువైన రాయితీలు, నీరు, విద్యుత్తు అందించేందుకు ముందుకు వచ్చినా భూములు, వాటి పరిహారాన్ని తేల్చేందుకు ఏ సర్కారుకైనా సవాలుగానే మారింది. తాజాగా కేంద్ర రోడ్డు రవాణా, మౌలిక సదుపాయాల శాఖ వెల్లడించిన నివేదిక ప్రకారం కర్ణాటక- దేశంలో భూసేకరణ వ్యాజ్యాలు అత్యధికంగా విచారిస్తున్న రాష్ట్రాల్లో రెండో స్థానంలో ఉందని తేలింది. మహారాష్ట్రలో 40 వేలకు పైగా కేసులు పరిహారాన్ని తేల్చుకునేందుకు విచారణ కొనసాగిస్తుండగా రాష్ట్రంలో వీటి సంఖ్య 26 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించారు.

రాజకీయ కారణాలు..

పరిశ్రమలు స్థాపించాలన్న సంకల్పమే కాదు. . అందుకు రాజకీయ సమన్వయం కూడా అవసరమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు మోహన్‌దాస్‌పై వివరించారు. ఏ ప్రభుత్వం వచ్చినా భూసేకరణ విషయంలో పరిహారాన్ని నిర్ధరించేందుకు పారదర్శకంగా ఆలోచించకపోవటం, అధికారుల అవినీతి కూడా పరిశ్రమల ప్రగతికి అడ్డంకిగా మారినట్లు ఆరోపించారు. మార్కెట్ ధరల నిర్ణయంతో పాటు రాజకీయపరమైన కక్షలు ఈ వ్యాజ్యాల నమోదుకు కారణంగా మారాయి. దశాబ్దాలుగా నలుగుతున్న నీటిపారుదల, పారిశ్రామిక ప్రాజెక్టులు ఈ కారణాలతో ఆమోదానికి నోచుకోవటం లేదు. 'బియాండ్ బెంగళూరు' కార్యక్రమంలో భాగంగా ఆమోదించే ఎన్నో ప్రాజెక్టులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతుండగా, సరైన పరిహారం కోసం బాధితులంతా కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన పారిశ్రామిక ప్రగతికి అడ్డంకిగా మారుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు, బెంగళూరు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆర్థికశాఖ ఆచార్యులు డాక్టర్ శంకరమంచి అభిప్రాయపడుతున్నారు.

సేకరణ దశలోనే అడ్డుకట్ట

హింసకు పాల్పడితే ఉక్కుపాదమే

హెచ్చరించిన ముఖ్యమంత్రి సిద్ధు

భవన సముదాయానికి ప్రారంభోత్సవ సంబరం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : శాంతిభద్రతలు చక్కగా ఉంటే అభివృద్ధి వేగంగా కొనసాగుతుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. హింస, విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని సూచించారు. కర్ణాటక రాష్ట్ర పోలీసు, బీఎఆర్‌సీఎల్ సహకారంతో సిల్కు బోర్డు వద్ద నిర్మించిన కేఎస్‌ఆర్‌పీ సముదాయ భవంతిని, పాత సెంట్రల్ జైలు ఆవరణ వద్ద నిర్మించిన కారాగార శాఖకు చెందిన వసతి గృహాల సముదాయాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంతకుమునుపు ఏడాదితో పోల్చితే 2024లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నేరాలను పూర్తిగా నియంత్రణలోకి తీసుకువచ్చేందుకు శ్రమించాలని పోలీసులకు పిలుపునిచ్చారు. నిజాయతీతో వ్యవహరిస్తూ పని చేసే అధికారులకు విలువ కట్టడం సాధ్యం కాదన్నారు. వారి అనుభవాన్ని, పనితీరును ఇతర సిబ్బంది అనుసరించాలని కోరారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, తీరప్రాంత జిల్లాల్లో మత ఘర్షణలను రెచ్చగొడుతున్న వారిని నియంత్రించేందుకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, సిబ్బందికి మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రులు పరమేశ్వర్, రామలింగారెడ్డి, డీజీపీ డాక్టర్ సలీం, కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రారంభ వేదికపై సీఎంకు స్మరణిక అందిస్తున్న అధికారిణి మాలిని కృష్ణమూర్తి

రాహుల్ పోరాట స్ఫూర్తి భళా

మైసూరు తలపాగా, గంధం హారంతో భైరతి సురేశ్, పక్కనే సిద్ధరామయ్య

సదాశివనగర, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం కోసం చేస్తున్న పోరాటం తమ నాయకులందరికీ స్ఫూర్తిగా నిలిచిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివరించారు. బెంగళూరులో బుధవారం ముగిసిన ఏఐసీసీ ఓబీసీ సలహా సమితి సమావేశంలో ఆయన కీలకోపన్యాసం చేశారు. సమాజంలోని బడుగు వర్గాలకు మద్దతుగా నిలిచేందుకు, మనువాదులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అడ్డుకునేందుకు అందరం కలిసి పని చేస్తామని చెప్పారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాల కమిషన్ సమీక్ష పూర్తి చేసి 2018లో నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. మరోసారి అధికారంలోకి రాకపోవడంతో ఆ నివేదికను అప్పుడు అమలు చేయడం సాధ్యం కాలేదన్నారు. దానిపై విపక్షాలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో మరోసారి సమీక్షకు ఆదేశించామని తెలిపారు. గరిష్ఠ రిజర్వేషన్ 50 శాతం నుంచి కాస్త సడలించి, విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరి కొంత మందికి అవకాశాలు ఇవ్వడం, ప్రైవేటు సంస్థల్లోనూ కొంత శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు చర్యలు తీసుకునేలా సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. కులగణన చేపట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటకేనని తెలిపారు. కాంగ్రెస్ ఎప్పుడూ బడుగులకు మద్దతు ఇస్తుందన్నారు.

వేదికపై పార్టీ నేతలకు నమస్కరిస్తున్న సిద్ధరామయ్య

రోల్స్‌రాయిస్‌లో రాజసం!

రాష్ట్ర యువతికి మహా కొలువు

రీతూపర్ణను సత్కరిస్తున్న స్పీకర్ యు.టి.ఖాదర్

ఈనాడు, బెంగళూరు : కేవలం పదోతరగతి పరీక్షలో తప్పినందుకో.. ఎంబీబీఎస్‌లో సీటు రానందుకో తీవ్ర మనోవేదనకు గురై బలవన్మరణానకు పాల్పడిన విద్యార్థులెందరో. కన్నడనాట ఓ యువతి వైద్య విద్య ప్రవేశానికి ప్రత్యేకించిన 'నీట్'లో ఆశించినంత ర్యాంకు సాధించక కొన్ని రోజులు బాధపడింది. అంతలోనే మనసు కుదుటపరచుకుని డిగ్రీ పూర్తి చేసి యూపీఎస్సీ పరీక్షలకు వైపు దృష్టి సారించాలనుకుంది. నాన్న ఇచ్చిన సలహాతో అదీ మానుకుని ఇంజినీరింగ్‌లో చేరింది. ఈసారి కోర్సు పూర్తయ్యేలోగా బ్రిటన్‌కు చెందిన దిగ్గజ సంస్థ రోల్స్‌రాయిస్‌లో ఏకంగా రూ.72.3 లక్షల వార్షిక వేతనంతో కొలువు సాధించి ఔరా అనిపించింది! మార్గమేదైనా లక్ష్యం స్పష్టంగా ఉంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని నిరూపించింది. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లా తీర్థహళ్లికి చెందిన 20 ఏళ్ల రీతూపర్ణ ఇంటర్ పరీక్షల తర్వాత 2022లో నీట్ పరీక్ష రాసినా ప్రభుత్వ సీటు దొరికేంత ర్యాంకు సాధించలేదు. ఆపై నాన్న సలహాతో కర్ణాటక సీఈటీ పరీక్ష రాసి మంగళూరు జిల్లా అడియార్‌లోని సహ్యాద్రి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ కోర్సులో చేరింది. ఈ కోర్సులో చేరిన తర్వాత సీనియర్లతో కలిసి జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టుల్లో పాల్గొని ఆటోమేషన్, మిషన్ డిజైన్‌లో నైపుణ్యాన్ని పెంచుకుంటూ తనదైన శైలిలో నవ్యాలోచనలకు పదును పెట్టింది. ఇదే క్రమంలో 2023 డిసెంబరులో గోవాలో నిర్వహించిన అంతర్జాతీయ నవ్యాలోచనల పోటీ 'ఐనెక్స్'లో పాల్గొని వక్క చెట్లకు రసాయనాలు చల్లే 'హార్వెస్ట్ అండ్ స్ప్రేయర్ మోడల్'ను ప్రదర్శించి స్వర్ణపతకాన్ని సాధించింది. ఇదే ఉత్సాహంతో ఎన్ఐటీ- సురత్కళ్ పరిశోధన బృందంతో కలిసి వైద్య రంగానికి రోబోటిక్ యంత్రాలు, వ్యర్థ నిర్వహణ కోసం యాప్‌లను రూపొందించింది. కోర్సు పూర్తి చేసే క్రమంలో రూపొందించిన సృజనలు, పాల్గొన్న ఇంటర్వ్యూలతో ఆమెకు రోల్స్ రాయిస్‌లో ఇంటర్న్‌షిప్ లభించింది. ఆరు నెలల ఇంటర్న్‌షిప్ పూర్తి చేయగానే గతేడాది ఇదే కంపెనీలో రూ.39.58 లక్షల వేతనంతో నియామక పత్రాన్ని పొందినా.. తాజాగా రూ.72.3 లక్షల సవరించిన వేతనంతో నేరుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు.

భైరతి బసవరాజుకు సంకటస్థితి

హత్య కేసులో పేరు నమోదు

భైరతి బసవరాజు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో రౌడీషీటర్ శివప్రకాశ్ అలియాస్ బిక్లుశివ (36) హత్య కేసుకు సంబంధించి కృష్ణరాజపుర శాసనసభ్యుడు భైరతి బసవరాజు (భాజపా)కు వ్యతిరేకంగా భారతినగర పోలీసులు బుధవారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం కలకలం రేపింది. కేసులో ఆయనను ఐదో నిందితుడిగా చేర్చారు. 'నా కుమారుడి హత్యకు ఎమ్మెల్యే భైరతి బసవరాజు కుట్ర పన్ని.. హత్య చేయించారు' అని శివ తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు జగదీశ్, విమల్, కిరణ్, అనిల్ అనే వ్యక్తులపైనా అభియోగాలు దాఖలు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. ఆమెకు శివప్రకాశ్, ప్రవీణ్‌కుమార్ సంతానం. కొడుకులు, కోడళ్లతో కలిసి జీవనం సాగిస్తున్నారు. శివప్రకాశ్ ఏడాది కిందట ఓ స్థిరాస్తి వ్యాపార సంస్థలో విధుల్లో చేరారు. 2023లో కొత్తనూరులో భూమి కొనుగోలు చేసి ఓ షెడ్ నిర్మించారు. ఆ భూమికి కాపలాగా జ్యోతి, హంస అనే వారిని పనికి పెట్టారు. ఫిబ్రవరి 11న జగదీశ్, కిరణ్ అనే వారు ఆ భూమి వద్దకు వచ్చి కాపలాదారులను బెదిరించి, షెడ్ ఖాళీ చేయించారని ఆమె ఆరోపించింది. శివప్రకాశ్‌కు ఫోన్ చేసి ఆ భూమి మాకు వదిలేయండి.. అంటూ డిమాండ్ చేశారని తెలిపింది. అలా చేయించకపోతే ప్రాణాలు తీస్తామని బెదిరించారని, ఆ భూమికి సంబంధించి ఇలా గొడవలు మొదలయ్యాయన్నారు. ఇదే విషయంలో ఎమ్మెల్యే భైరతి బసవరాజు, విమల్ తదితరుల నుంచి ప్రాణహాని ఉందని శివ ఇంట్లో చెప్పి భయపడ్డాడట. 'ప్రాణ భయంతో నా కుమారుడు అప్పుడప్పుడు ఇంటికి వచ్చేవాడు కాదు. ఈనెల 15న రాత్రి భోజనం చేసి బయటకు వెళ్లాడు. బయట డ్రైవర్ ఇమ్రాన్‌ఖాన్, లోకేశ్‌తో కలిసి మాట్లాడుతుండగా హఠాత్తుగా వాహనాల్లో తొమ్మిది మంది వచ్చి నా కుమారుడిపై కత్తులతో దాడికి దిగారు. అడ్డువచ్చిన ఇమ్రాన్‌ఖాన్ పైనా కత్తి దూశారు. ఆ ఘటనను లోకేశ్ తన చరవాణిలో చిత్రించాడు. నేను బయటకు వచ్చి గట్టిగా కేకలు వేస్తూ అక్కడికి వెళ్లే లోపు నిందితులు కారులో పరారయ్యారు' అని నాటి ఘటనను వివరించింది. ఈ హత్య వెనక భైరతి హస్తం ఉందని ఆరోపించింది.

నాకు సంబంధం లేదు..

రౌడీషీటర్ శివప్రకాశ్ హత్యతో నాకెలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే భైరతి బసవరాజు ఖండించారు. హత్యకు గురైన వ్యక్తి, నిందితులూ నాకేనాడూ తెలియదని స్పష్టం చేశారు. కేసు నమోదు నేపథ్యంలో ముందస్తు బెయిల్ కోసం ఆయన కోర్టు మెట్లెక్కారు.

దయానాయక్ పేరిట దందా

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : ముంబయిలో పోలీస్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు, కన్నడిగుడు దయానాయక్ పేరు చెప్పి విశ్రాంత అధికారి బీకే రామచంద్రప్పను కొందరు వంచించారు. గనులు, భూవిజ్ఞాన శాఖలో సేవలు అందించి పదవీ విరమణ చేసిన రామచంద్రప్పకు వీడియో కాల్ చేసిన నిందితులు తాము ముంబయిలోని కోబ్లా ఠాణా నుంచి ఫోన్ చేస్తున్నామని పోలీసు దుస్తుల్లో ఉన్న నిందితులు బెదిరించారు. మీ ఖాతా నుంచి పెద్ద మొత్తంలో నగదు వేర్వేరు ఖాతాలకు వెళ్లిందని, అక్రమంగా నగదు బదిలీ అయిందని చెప్పారు. కేసును దయానాయక్ పర్యవేక్షిస్తున్నారని చెప్పి తమ ఖాతాకు రూ.12 లక్షలు బదిలీ చేయించుకున్నారు. తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు చిక్కబళ్లాపుర సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

కపట నాటక కాంతామణి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : ఇది సామాజిక మాధ్యమాల యుగం. సామాజిక మాధ్యమాలతో హాని ఎక్కువైందని నిపుణులు ప్రతిసారీ హెచ్చరిస్తూనే వస్తున్నారు. చిక్కబళ్లాపుర జిల్లా తాలూకా ద్వారసంద్రకు చెందిన నవనీత్ (25)కు ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్కువగా వీడియోలు చూసేవాడే. చిక్కమగళూరు జిల్లా మూడిగెరె తాలూకా హాసకెరెకు చెందిన అన్నపూర్ణ అనే మహిళతో పరిచయం పెంచుకున్నాడు. ఆన్‌లైన్‌లోనే ప్రేమ అంకురించింది. ఏడాదిగా ఇద్దరూ చాటింగ్ చేసుకుంటూ వచ్చారు. మూడిగెరె నుంచి చిక్కబళ్లాపురకు వచ్చి మూడు రోజులు అతనితో గడిపి వెళ్లింది. ఇద్దరం వివాహం చేసుకుందాం అని చెబుతూ వచ్చింది. ఆమెకు కావలసినప్పుడల్లా నగదు ఇస్తూ వచ్చాడు. తనను కలిసేందుకు వచ్చిన సమయంలో ఆభరణాలు కూడా ఇచ్చాడు. వివాహాన్ని వాయిదా వేస్తూ రావడంతో ఆమె కుటుంబ సభ్యులతోనే సంబంధం మాట్లాడదామని నవనీత్ హాసకెరె గ్రామానికి వెళ్లాడు. ఆమెకు అప్పటికే వివాహమైందని, ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారని తెలుసుకుని నవనీత్ కంగుతిన్నాడు. తాను ఇచ్చిన నగదు, నగలు వెనక్కు ఇవ్వాలని కోరాడు.

ఏరువాక : జోరువానల నేపథ్యంలో బెళగావి జిల్లా బసవ కుడచి సమీపాన వరినాట్లు

బెంగళూరు నాగవారలో వాననీటి వాగులా మారిన ప్రధాన రహదారి

పల్లెల్లో నాట్లు.. పట్టణాల్లో పాట్లు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కొడగు, దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాల్లో భారీవర్షాల నేపథ్యంలో బుధవారం ఆరెంజ్ అలర్ట్ కొనసాగింది. నేడు (గురు) ఉడుపి, ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, చిక్కమగళూరు, హాసన, కొడగు, బెళగావిల్లో ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొడగు, దక్షిణ కన్నడ, చిక్కమగళూరుల్లోని కొన్ని తాలూకాల్లో అంగన్‌వాడీలు, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. మైసూరు, మండ్య, శివమొగ్గ, చిక్కబళ్లాపుర, బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, చామరాజనగరల్లో ఎల్లో అలర్ట్ ఉంటుంని ప్రకటించారు. బీదర్, హావేరి, గదగ, ధార్వాడ, కలబురగి, కొప్పళ, రాయచూరు, విజయపుర, యాదగిరి జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపారు. వచ్చే వారం పాటు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కొనసాగనున్నాయి. వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో అన్ని జిల్లాల్లో సాగు పనులు ఊపందుకున్నాయి. జలాశయాల కింద పంటలపై గంపెడాశలు మొదలయ్యాయి. బెంగళూరులో బుధవారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి. కొన్ని చోట్ల చెట్టుకొమ్మలు విరిగి పడ్డాయి. మరికొన్ని చోట్ల విద్యుత్తు, అంతర్జాల సేవలకు అంతరాయం కలిగింది. విపత్తు ఎదురు కాకుండా బెస్కాం, పాలికె సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించారు.

పోలీస్ ఊపిరితీసిన ఆన్‌లైన్ జూదం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : మంచేనహళ్లి ఠాణాలో కానిస్టేబుల్‌గా సేవలందిస్తున్న రాజశేఖర్ తన వసతి గృహంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్, జూదానికి అలవాటు పడిన ఆయన పలువురి నుంచి రూ.లక్షల నగదు రుణం తీసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతని తల్లిదండ్రులు రుణం తీర్చేందుకు కొంత సహాయం చేశారు. అప్పటికీ బకాయిలు చెల్లించలేకపోవడంతో ఆవేదనతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంచేనహళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆ వైద్య విద్యార్థిని ఏమైనట్లు?

మంగళూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో 2003లో కనిపించకుండా పోయిన తన కుమార్తె, ఎంబీబీఎస్ విద్యార్థిని అనన్య భట్ కేసు దర్యాప్తు చేయాలని కోరుతూ సుజాతా భట్ అనే వృద్ధురాలు దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీకి బుధవారం ఫిర్యాదు చేశారు. తన న్యాయవాదితో కలిసి ఎస్పీ డాక్టర్ అరుణ్‌ను ఆమె కలిసి, తన చేదు జ్ఞాపకాల దొంతర కదిలించారు. ధర్మస్థలలో రెండు దశాబ్దాల కిందట ఫిర్యాదు చేస్తే పోలీసుల నుంచి స్పందన రాలేదని చెప్పారు. కేసు కూడా నమోదు చేసుకునేందుకు అంగీకరించడకుండా, తనను బెదిరించి పంపించారని ఆక్రోశించారు. తన కుమార్తె మణిపాల్ కస్తూరిబా వైద్య కళాశాలలో చదువుతూ.. తన ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి ధర్మస్థలకు వచ్చి కనిపించకుండా పోయిందని వాపోయారు. ఆమె మృతదేహం, అవశేషాలు లభిస్తే, డీఎన్ఏ పరీక్షలు చేయించాలని, తమ కులాచారానికి అనుగుణంగా అంత్యక్రియలు చేసుకుంటామని ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో విన్నవించారు. ధర్మస్థలలో గత రెండు దశాబ్దాల్లో పలువురు హత్యకు గురయ్యారని, వారి మృతదేహాలను తనే పూడ్చి పెట్టానని విశ్రాంత డీ-గ్రూపు ఉద్యోగి ఒకరు ఇటీవల ఎస్పీకి లేఖ రాశారు. బెళ్తంగడి న్యాయస్థానం ముందు హాజరై తాను వాంగ్మూలం ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించాడు. మరో వైపు పుష్కరం కిందటి హత్యాచారానికి గురైన విద్యార్థిని సౌజన్య కేసులో నిందితులకు శిక్ష పడాలని కోరుతూ పౌర సంఘాలు, ఆమె కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు గత కొంత కాలంగా తమ ఆందోళనను తీవ్రం చేశాయి. ఈ ధైర్యంతోనే తాను ముందుకు వచ్చి ఎస్పీకి ఫిర్యాదు చేశానని సుజాతా భట్ తెలిపారు. ఎస్పీ అరుణ్ సూచనలతో ధర్మస్థల ఠాణాలో తాజాగా కొత్తగా ఫిర్యాదు చేస్తానని ఆమె వెల్లడించారు.

వేదికపై నాయకులతో కలిసి నిఖిల్ సందడి

విజయపురలో నిఖిల్ విజయనాదం

విజయపుర, న్యూస్‌టుడే : కర్ణాటకలో మళ్లీ భాజపాతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి ధీమా వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు ప్రక్రియకు చక్కని స్పందన వస్తోందన్నారు. దళ్‌లో కార్యకర్తల అభిప్రాయాలకు పెద్ద పీట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇండి నియోజకవర్గంలోని ఇంజుటగి గ్రామంలో రాయణ్ణ విగ్రహానికి ఆయన బుధవారం పూలహారం వేశారు. బైకు ర్యాలీని ప్రారంభించి బసవనబాగేవాడి వరకు కార్యకర్తలతో కలిసి ముందుకు సాగారు. అన్ని నియోజకవర్గాల్లో అద్భుతంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. విజయపుర జిల్లాలో దళ్ బావుటాను ఎగురవేసేందుకు అందరి సహకారం అవసరమని కోరారు. మాజీ మంత్రులు నాడగౌడ, హనుమంతప్ప ఆల్కోడ్, ఎమ్మెల్యే రాజుగౌడ పాటిల్, మాజీ ఎమ్మెల్యే వీరభద్రప్ప హాలహారవి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సంగొళ్లి రాయణ్ణ విగ్రహం వద్ద నిఖిల్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

దేవనహళ్లి.. చందన కల్పవల్లి!

టిప్పు సుల్తాన్ తండ్రి హైదరాలీ నిర్మించిన దేవనహళ్లి కోట

దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయంలోని రెండో టర్మినల్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : వైమానికరంగంలో పేరొందిన సంస్థల స్థాపనకు నెలవుగా విరాజిల్లిన దేవనహళ్లి పరిసరాలు మరోసారి వార్తల్లోకెక్కాయి. ఎంతో విలువైన ద్రాక్ష, పంపర పనస, పూలసాగుకు పెట్టింది పేరైన బెంగళూరు నగర శివార్లలోని ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి కోసం సుమారు రెండు వేల ఎకరాలను స్వాధీనం చేసుకోవాలనే సర్కారు ఆలోచనను రైతులు వ్యతిరేకించి.. పోరాడి నెగ్గారు. ఒక్క వ్యవసాయానికే కాదు.. పర్యాటక, చారిత్రకాంశాల్లోనూ పేరెన్నికగన్న దేవనహళ్లి.. కన్నడనాట అత్యంత అద్భుత సందర్శన ప్రాంతంగా విరాజిల్లుతోంది. దేవనహళ్లికి చేరువలోనే కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు జాతీయ రహదారి, రైల్వే వ్యవస్థ సమకూరడంతో పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ద్రాక్ష, పంపర పనస సాగుకు చక్కని గుర్తింపు ఉన్న ఈ ప్రాంతంలో కర్ణాటక ద్రాక్ష మండలితో పాటు, పలు ప్రైవేటు కంపెనీలు ద్రాక్షసవాన్ని తయారు చేసే పరిశ్రమలను నెలకొల్పాయి. చిక్కబళ్లాపురతో పాటు ద్రాక్ష సాగు చేసే ప్రాంతాలకు చెందిన రైతులు ఇక్కడి నర్సరీల నుంచే మొక్కలను కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. కొన్ని సంస్థలు 'వైన్ టూరిజం' నిర్వహిస్తున్నాయి. టిప్పుసుల్తాన్ తండ్రి హైదరాలీ 17వ శతాబ్దంలో నిర్మించిన కోట ఇక్కడే చూడొచ్చు. నేటికీ అది భద్రంగా ఉంది. టిప్పు జన్మస్థలం కూడా దేవనహళ్లే. కోట గోడల్లోని రాళ్లను తీసుకువెళ్లిన కొందరు స్థానికులు ఇళ్ల పునాదులకు వినియోగించుకుంటూ వచ్చారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం ఇప్పుడు కోట సంరక్షణకు చర్యలు చేపట్టింది. దేవనహళ్లికి చేరువలోనే కనిపించే నందీహిల్స్‌పై టిప్పు సుల్తాన్ తన విశ్రాంతి మందిరాన్ని నిర్మించుకున్నారు. శత్రువులను విచారించాక.. కొండపై నుంచి కిందకు తోసి చంపేసే వాలు ప్రాంతాన్ని 'టిప్పు డ్రాప్'గా వ్యవహరిస్తారు. వేసవిలోనూ చల్లగా ఉండే ఈ కొండను బ్రిటిష్ దొరలు విడిదిగా చేసుకున్నారు. తమ కోసమే బెంగళూరు నుంచి చిక్కబళ్లాపుర వరకు బ్రిటిష్ పాలకులు రైలు మార్గాన్ని ఏర్పాటు చేశారు. వందేళ్లకు పైబడిన ఈ మార్గంలోని రైల్వే స్టేషన్లను అప్పటి తరహాలోనే పునరుద్ధరణ చేసి- సాంస్కృతిక వైభవాన్ని చాటుతున్నారు. 'నంది' సానువుల్లోని భోగనందీశ్వరుని స్వామి ఆలయానికి సుమారు వెయ్యేళ్ల చరిత్ర ఉంది. విఖ్యాత ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య నివాసం, సమాధి ఇక్కడికి సమీపంలోని ముద్దేనహళ్లిలోనే విస్తరించాయి. చిక్కబళ్లాపుర సమీపంలో ఈషా ఫౌండేషన్ నిర్మించిన ఆదియోగి విగ్రహం పనులు పూర్తయ్యాక బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశీ పర్యాటకులు వచ్చి వెళుతున్నారు. ఆయా పర్యాటక కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు పర్యాటక శాఖ ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ప్రస్తావనార్హం.

సూర్యోదయాన్ని వీక్షించేందుకు నంది బెట్టపై ఏర్పాటు చేసిన మంచె

భోగనందీశ్వరుని ఆలయంలో బొమ్మల కొలువుగా స్తంభాలు

భోగనందీశ్వరుని ఆలయం ఆవరణలోని పుష్కరిణి

తుంగ భద్రతపై ఇంత నిర్లక్ష్యమా?

డ్యాంలో గేటు బిగింపు వివరాలను తెలుసుకుంటున్న బళ్లారి ఎంపీ ఇ.తుకారామ్

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్రలో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో కొత్త బిగింపు, మిగిలిన 32 గేట్ల మార్పిడిలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకూడదని బళ్లారి లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ తుంగభద్ర మండలి ఇంజినీర్లకు సూచనలిచ్చారు. బుధవారం ఆయన టీబీడ్యాంలో పరిశీలన చేపట్టి, ఇప్పటికే దిగుమతి చేసుకున్న 19వ గేటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంగభద్రకు వరద రాక తగ్గిన వెంటనే గేట్ల బిగింపు పనులు పూర్తిచేయాలి, వచ్చే ఏడాదికల్లా 33 కొత్త గేట్ల బిగింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది జలాశయంలో కేవలం 80 టీఎంసీలను మాత్రమే నిల్వ చేయాలని నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా నీటినిర్వహణ చేయాలని తెలిపారు. తుంగభద్ర మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంజినీరు రామచంద్ర పాల్గొన్నారు.

విజయనగర ప్రజలు శాంతి ప్రియులు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా ప్రజలు శాంతి ప్రియులు. తన రెండున్నరేళ్ల వ్యవధిలో పోలీస్ శాఖకు పూర్తిగా సహకారం అందించారని ఇక్కడి నుంచి బదిలీ అయిన ఎస్పీ డాక్టర్ శ్రీహరిబాబు అభిప్రాయపడ్డారు. మంగళవారం రాత్రి కొత్త ఎస్పీ ఎస్.జాహ్నవికి స్వాగతం, బదిలీ అయిన ఎస్పీ శ్రీహరిబాబుకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేరాల నియంత్రణలో సిబ్బందితో కలిసి రేయింబవళ్లు కృషి చేశామని తెలిపారు. జిల్లాకు సైబర్ క్రైం పోలీస్ ఠాణాలు రావాల్సి ఉందని వివరించారు. డీఎస్పీలు డాక్టర్ టి.మంజునాథ్, డాక్టర్ వెంకటప్ప నాయక, మల్లేశ్ దొడ్డమని తదితరులు పాల్గొన్నారు. పలు సంఘాల ప్రముఖులు ఎస్పీని సన్మానించి వీడ్కోలు పలికారు. కొత్త ఎస్పీ ఎస్.జాహ్నవికి స్వాగతం పలికారు.

కొత్త ఎస్పీ జాహ్నవికి బాధ్యతలు అప్పగిస్తున్న ఎస్పీ డాక్టర్ శ్రీహరిబాబు

అనధికార నిర్మాణాల కూల్చివేత

సణాపురలో అనుమతి లేని నిర్మాణాన్ని కూల్చివేస్తున్న హంపీ ప్రాధికార అధికారులు

గంగావతి,న్యూస్‌టుడే: హంపీ ప్రాధికార పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇళ్లు, హోంస్టేలను అధికారులు బుధవారం కూల్చివేశారు. గంగావతి తాలూకాలోని సణాపుర, ఆనెగుంది, విరుపాపురగడ్డ, హనుమనహళ్లిలో ఈ కార్యాచరణ నిర్వహించారు. సణాపురలో రెండు, విరుపాపురగడ్డలో నిర్మాణ దశలో ఉన్న ఐదు ఇళ్లు, ఆనెగుంది, హనుమనహళ్లిలో రెండు హోంస్టేలను కూల్చివేశారు. విరుపాపురగడ్డలో ఇళ్ల కూల్చివేతను వాటి యజమానులు వ్యతిరేకించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. తమకు ఇక్కడ కనీసం ఇళ్లకైనా అవకాశం ఇవ్వాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. హంపీ ప్రాధికార పరిధిలో అనుమతులు లేకుండా కొందరు నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేస్తున్నట్లు ప్రాధికార కమిషనర్ వి.రమేశ్ తెలిపారు. ఇలాంటి నిర్మాణాలపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యాచరణలో గంగావతి తహసీల్దార్ యు.నాగరాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బషీర్, ప్రాధికార ప్రతినిధులు యమునా నాయక్, ధనంజయ పాల్గొన్నారు.

విరుపాపురగడ్డలో ఇళ్లు కూల్చొద్దంటూ రోదిస్తున్న మహిళ

నగర సమస్యలపై సంతకాల సేకరణ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బళ్లారి నాగరిక పోరాట సమితి లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సమితి అధ్యక్షుడు సోమశేఖరగౌడ, విశ్రాంత ఉపన్యాసకుడు నరసప్ప నేతృత్వంలో బుధవారం బళ్లారి నగరంలో వివిధ కళాశాలలు, కాలనీలు, తదితర ప్రాంతాల ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. నగర వాసులకు సక్రమంగా తాగునీటిని సరఫరా చేయాలి. నిలిచిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి, నగర స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. లక్ష సంతకాలు సేకరించి ఈ నెల 27న బహిరంగ సమావేశం నిర్వహించి, సంతకాలను డీసీ ద్వారా ముఖ్యమంత్రికి పంపుతున్నట్లు వారు పేర్కొన్నారు. సభ్యులు గోవిందు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నుంచి సంతకాలు సేకరిస్తున్న విశ్రాంత ఉపన్యాసకుడు నరసప్ప, చిత్రంలో గోవిందు, శాంతి

శ్రీరామనగర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

జ్యోతి వెలిగించి ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: గంగావతి తాలూకా శ్రీరామనగర్‌లోని ఏకేఆర్‌డీ పీయూ కళాశాలలో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరం జరిగింది. శిబిరంలో నేత్ర, కీళ్లు, గుండె, నరాలు, రొమ్ము క్యాన్సర్, మధుమేహం, రక్త పోటు తదితర వ్యాధులను పరీక్షించారు. దాదాపు 900 మందికి పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళ్లద్దాలు సైతం ఇస్తామని బెంగళూరు విజయనగర లయన్స్ క్లబ్ ప్రతినిధి వడ్డె గంగాధర రావు తెలిపారు. బెంగళూరు విజయనగర లయన్స్ క్లబ్, గంగావతి లయన్స్ క్లబ్, భారత వైద్యుల సంఘం, బెంగళూరు వైదేహి ఆసుపత్రి, హైదరాబాద్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. జీపీ అధ్యక్షుడు శాంతప్ప, డాక్టర్ శివకుమార్ మాలిపాటిల్, సతీశ్ ఆదిత్య, రెడ్డి శ్రీనివాస్, కె.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎస్.ఆనంద్, సుదేశ్ కుమార్, వెంకటేశ్వర రావు, ఆర్.సుబ్బరాజు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శిబిరంలో మహిళల కళ్లను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

భార్యకు జీవిత ఖైదు

దావణగెరె, న్యూస్‌టుడే : తన ప్రియునితో కలిసి భర్తను హత్య చేసి, పూజ గదిలో పూడ్చిపెట్టిన ఆరోపణలు రుజువు కావడంతో నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ దావణగెరె జిల్లా న్యాయస్థానం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. గంగమ్మ (54), ఆమె ప్రియుడు (64)లను నిందితులుగా గుర్తించారు. వారి చేతిలో హతమైన వ్యక్తి లక్ష్మణ. హొన్నాళి తాలూకా నెలహొన్న గ్రామంలో 2015 సెప్టెంబరు 8న లక్ష్మణను హత్య చేశారు.

మహాత్మాగాంధీ కాలనీకి హైమాస్ట్ వెలుగులు

సిరివార (మాన్వి): పట్టణంలోని మహాత్మా గాంధీ కాలనీలో హైమాస్ట్ విద్యుత్తు వీధి దీపాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.3.5లక్షలతో నిర్మించే విద్యుత్తు దీపాల పనులకు పట్టణ పంచాయతీ సభ్యుడు సూరి దురుగణ్ణనాయక్ ఇతర సభ్యులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఎప్పటి నుంచో వార్డు ప్రజల కోరిక త్వరలో తీరనుందని సభ్యులు పేర్కొన్నారు. వార్డులో ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పట్టణ పంచాయతీ అధికారులు, వివిధ సంఘ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

హైమాస్ట్ విద్యుత్తు దీపాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తున్న పంచాయతీ సభ్యులు

కృష్ణవేణిలో పెరిగిన ప్రవాహ ఉద్ధృతి

రాయచూరు, న్యూస్‌టుడే: నదీ పరివాహక ప్రదేశంలో కురుస్తున్న జోరు వానల నేపథ్యంలో కృష్ణమ్మలో తిరిగి ప్రవాహం పుంజుకుంది. ఆలమట్టి, నారాయణపుర ఆనకట్టల ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో మంగళవారంతో పోలిస్తే పెరిగింది. బుధవారం సాయంత్రం ఆలమట్టి జలాశయంలోకి 58,833 క్యూసెక్కుల వరద నీరు దుముకుతుంటే, దిగువకు 70వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపురలోకి 45వేల క్యూసెక్కులు చేరుతుంటే, నదికి, జల విద్యుత్తు ఉత్పాదనకు 65,955 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆలమట్టిలో 98.583 శతకోటి ఘనపుటడుగుల నీటి మట్టం నమోదైంది. మరో 1.417 టీఎంసీల నీరు చేరితే శత టీఎంసీలకు చేరుకుంటుంది. ఒకటి, రెండు రోజుల్లో ఇది సాధ్యపడుతుందని కృష్ణ జలభాగ్య నిగమ ఇంజినీర్లు అంచనా వేస్తున్నారు. నారాయణపుర 30.435 శతకోటిఘనపుటడుగుల నిల్వతో గరిష్ఠ మట్టానికి చేరువైంది.

వివాదాలు తెంచిన 'లోక్‌అదాలత్'

35.84 లక్షల కేసుల పరిష్కరించాం

సమావేశంలో పాల్గొన్న జస్టిస్ వి.కామేశ్వరరావు, అకాడమి ప్రతినిధులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 35.84 లక్షల కేసులను పరిష్కరించామని ఉన్నత న్యాయస్థానంలోని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి.కామేశ్వరరావు వెల్లడించారు. వాటితో పాటు కొత్తగా దాఖలైన 55.56 లక్షల కేసులను కక్షిదారులు ఉపసంహరించుకునేందుకు న్యాయవాదులు సహకరించారని చెప్పారు. రాజీ సంధానం ద్వారా రూ..2878 కోట్ల పరిహారాన్ని వితరణ చేశామని వివరించారు. కర్ణాటక న్యాయ సేవల ప్రాధికారలో ఇతర సభ్యులు, న్యాయమూర్తులతో కలిసి ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. విడాకులకు సంబంధించి 1,756 కేసులను పరిష్కరించగా, 331 జంటలకు రాజీ కుదిర్చి మళ్లీ ఒక్కటి చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో 4,961 ప్రమాద కేసుల్లో రూ.290 కోట్ల పరిహారం ఇప్పించామని వివరించారు. మరో 13,542 చెక్కు బౌన్సు కేసులు, 375 వినియోగదారుల వ్యాజ్యాలు, ఐదేళ్ల కన్నా పాత 2377, పదేళ్ల కన్నా పాత 275, పదేళ్లకు పైగా పాత 275 కేసులు, 15 ఏళ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్న 37 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారని వివరించారు.

హంపీ జంతుప్రదర్శనశాలకు హిప్పోపోటమస్

హొసపేటె, న్యూస్‌టుడే: కమలాపుర సమీపంలోని అటల్ బిహారి వాజ్‌పేయీ జంతుప్రదర్శనశాల (హంపీ జూ)కు బుధవారం హిప్పోపోటమస్ వచ్చింది. మంగళూరు పిలికుళ జంతుప్రదర్శనశాల నుంచి దీన్ని తీసుకొచ్చారు. ఆరేళ్ల మంగ హిప్పోపోటమస్‌కి చింటూ అని పేరు పెట్టారు. దానికోసం ముందుగానే ఓ నీటిమడుగును ఏర్పాటు చేశాం. అందులో ఆనందంగా విహరిస్తోందని ప్రదర్శన శాఖ కార్యనిర్వహణ సంచాలకుడు డాక్టర్ రాజేశ్‌నాయక్ తెలిపారు.

నీటి మడుగులో హిప్పోపోటమస్ విహారం

EENADU Classifieds

JOBS

అగ్రికల్చర్ మోటర్‌ల అడ్రస్‌ల కలెక్షన్స్‌కు బైక్ ఉన్న బాయ్స్ కావలెను. నో కాల్స్. Only వాట్సప్. మీ పేరు, జిల్లా పేరు పంపండి. రోజుకు 900/- రూ॥. Cell: 7075945321.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఘనంగా ధన్వంతరి హోమం

సింధనూరు, న్యూస్‌టుడే: స్థానిక పీడబ్ల్యూడీ క్యాంపులోని శ్రీసత్యమారుతీ ఆలయంలో జయతీర్థుల ఆరాధన మహోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కైంకర్యాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా జరిగిన ధన్వంతరి హోమాన్ని భక్తులు భక్తితో తిలకించారు. ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, అలంకార సేవ అనంతరం పారాయణం జరిగింది. వేద పాఠశాల పండితులు తోలేటి రామచంద్ర సోమయాజులు ధన్వంతరి హోమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా పండిత్ పాండురంగ అచార్యులు జయతీర్థులపై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో పెద్దలు వెంకటగిరి ఆచార్, గోర్కర్, మనోహర్ కులకర్ణి, గురురాజ్ పాల్గొన్నారు.

హోమం ఆచరింపజేస్తున్న తోలేటి రామచంద్ర సోమయాజి

మరణోత్తర పరీక్షలకు మొసలి కళేబరం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లికోటె వద్ద తుంగభద్ర నది మధ్యలో రాయిపై మృతి చెందిన మొసలి కళేబరాన్ని కమలాపుర దరోజీ కరడిధామ ఉప వలయ అటవీ అధికారి రాఘవేంద్ర, సిబ్బంది బుధవారం మరణోత్తర పరీక్షలకు తీసుకెళ్లారు. వయసుపైబడిన మగ మొసలి సహజంగానే మృతి చెందింది. నదిలో వరద ఉద్ధృతి అధికంగా ఉంది. ఒడ్డుకు చేరలేక నది మధ్యలో రాళ్లకు తగిలి మృతి చెంది ఉండొచ్చు. మరణోత్తర పరీక్షల నివేదిక వచ్చిన అనంతరం మృతికి కారణాలు తెలుస్తాయని అధికారులు తెలిపారు.

తెప్పలో మొసలి కళేబరాన్ని తీసుకెళుతున్న సిబ్బంది

కిరీటాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రాజముడి వేడుకల ఢంకా

మండ్య, న్యూస్‌టుడే : చారిత్రక మేలుకోటె చెలువ నారాయణ స్వామి ఆలయంలో బుధవారం రాత్రి రాజముడి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఖజానా నుంచి తీసుకువచ్చిన రాజముడి కిరీటం, ఇతర ఆభరణాలను తహసీల్దారు శ్రీనివాస్, ఇతర అధికారులు పరిశీలించారు. వారం పాటు కొనసాగే వేడుకల్లో ఒక్కో రోజు ఒక్కో రూపంలో చెలువరాయస్వామి, శ్రీదేవి, భూదేవిలను అలంకరించి, ఆలయ వీధుల్లో ఊరేగిస్తామని దేవాదాయ శాఖ అధికారిణి శిల్ప తెలిపారు.

శివుడి అభిమానుల దీక్షాకంకణం

దావణగెరె, న్యూస్‌టుడే : ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ త్వరలో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ అభిమానులు దావణగెరె నగర దేవత దుగ్గమ్మ దేవికి మొక్కులు మొక్కుకున్నారు. ఆలయం ఆవరణలో 101 కొబ్బరికాయలు కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, 135 స్థానాల్లో ఘన విజయం సాధించేందుకు శివకుమార్ కారణమని డీకే శివకుమార్ అభిమానుల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ పేర్కొన్నారు. సిద్ధరామయ్య రెండున్నరేళ్ల పాలన అనంతరం శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారని అభిమానులు అందరూ భావిస్తున్నారని తెలిపారు. దుగ్గమ్మ దేవి ఆశీస్సులతో తమ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కొబ్బరి కాయలు కొడుతున్న అభిమానులు

రోగుల దస్త్రంలో పాటలు, ముగ్గులు!

కలబురగి, న్యూస్‌టుడే : జీవర్గి తాలూకా మారగడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 70కు పైగా బాలలు అనారోగ్యానికి గురయ్యారు. వారిని చికిత్స కోసం జీవర్గి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన లోకాయుక్త ఎస్పీ సిద్ధరాజు, డీవైఎస్పీ గీతా బేనాళ, ఇతర అధికారులు అక్కడి ఓపీడీ పుస్తకాన్ని పరిశీలించారు. అందులో భక్తి గీతాలు, కొన్ని సినిమా పాటలు రాసి ఉన్నట్లు గుర్తించి కంగుతిన్నారు. రోగుల వివరాలు రాయాల్సిన పుస్తకంలో పాటలు, ముగ్గులతో నింపిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సిద్ధరాజు తెలిపారు.

సినిమాలకు ఏకరూప పన్ను

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లలో అన్ని భాషల సినిమాలకు టికెట్ ధర రూ.200 మించకూడదని ప్రభుత్వం ఆదేశించింది. ఏ థియేటర్ అయినా ఒకే విధమైన మనోరంజన పన్ను విధిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరాలు, ఆక్షేపణలు వ్యక్తం చేసేందుకు 15 రోజుల గడువు ఇచ్చారు. కొన్ని థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరలు ఎక్కువగా ఉండడం, కొత్త సినిమా విడుదల సందర్భంలో వసూలు చేస్తున్న అదనపు నగదు తమకు రావడం లేదని చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల సంఘం ప్రతినిధులు ఆరోపిస్తూ వచ్చారు. టికెట్ ధరల నియంత్రణతో థియేటర్ల అద్దె కూడా తగ్గుతుందని, ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా హాళ్లకు వస్తారని నిర్మాతలు, మండలి ప్రతినిధులు భావిస్తున్నారు.

'బలవంతంగా మతమార్పిడి'

గదగ, న్యూస్‌టుడే : తాను ప్రేమించిన ముస్లిం యువతితో వివాహానికి అంగీకరించిన ఆమె కుటుంబ సభ్యులు చివరి క్షణంలో తన పేరును మార్చారని విశాల్‌కుమార్ అనే యువకుడు బేటగేరి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. నిఖానామాలో తన పేరును విరాజ్ సాబ్ అని మార్చారని ఆక్రోశించాడు. కురహట్టికి చెందిన ఓ యువతితో ఇటీవలే ఆయనకు వివాహమైంది. ముస్లిం, హిందూ మతాచారాలకు అనుగుణంగా గత ఏడాది నవంబరులో వివాహం చేసుకున్నాడు. వివాహం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నిఖానామాలో తన పేరును మార్చారని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భార్య తహసీన్, అత్త బేగం బాను, తన భార్యకు మేనమామ ఇబ్రహీం ఖాన్ దావల్ సాబ్‌లు తన మతాన్ని మార్పిడి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో అభ్యంతరం తెలిపాడు.

పిరికివాడి ఆఖరి అస్త్రం ఆత్మహత్య

హొసపేటె, న్యూస్‌టుడే: అద్భుతమైన జీవితాన్ని ఆత్మహత్యతో అంతం చేసుకోవడం హేయమని కన్నడ సినీరంగం ప్రముఖ దర్శకుడు సాయిప్రకాశ్ పేర్కొన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'సెప్టెంబరు-10' సినిమా విడుదల పూర్వ ప్రచారానికి హొసపేటె వచ్చిన ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల చిన్న కారణానికి ఆత్మహత్యకు పాల్పడేవారి సంఖ్య పెరిగింది. పెద్దలు పెళ్లికి ఒప్పుకోలేదని ప్రేమికులు, పది, పీయూసీ పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థులు, కళాశాలల్లో ఈవ్‌టీజింగ్ జరిగిందని విద్యార్థినులు, రుణాలు తీర్చలేకున్నామని రైతులు ఇలా పలు చిన్నకారణాలతో ఆత్మహత్య చేసుకుంటున్నవారి సంఖ్య పెరిగిందన్నారు. ఆత్మన్యూనతాభావంతో బాధపడేవారు చివరికి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. సెప్టెంబరు-10ని ఆత్మహత్యల నిర్మూలన దినోత్సవంగా ఆచరిస్తున్నా ఆగడంలేదు. అన్నింటికీ ఆత్మహత్య శరణ్యంకాదని మంచి సందేశం ఇవ్వటానికి సెప్టెంబరు-10 పేరుతో సినిమా తీశామని చెప్పారు. వచ్చేనెల 8న రాష్ట్రవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ప్రముఖులు శశికుమార్, రమేశ్‌భట్, గణేశ్‌రావు, శ్రీనివాసమూర్తి, పద్మవాసంతి ఇందులో అభినయించారు. యువనటుడు జయసింహ కథానాయకుడి పాత్ర పోషించారని అన్నారు. అన్ని వర్గాల వారూ ఈ సినిమాను చూసే విధంగా తీర్చిదిద్దామన్నారు. తన దర్శకత్వంలో ఇది 105 సినిమా అని వివరించారు. కర్ణాటక రక్షణవేదిక ప్రముఖులు గుజ్జల నాగరాజ్, తారిహళ్లి హనుమంతప్ప పాల్గొన్నారు.

సినిమా పోస్టర్ విడుదల చేస్తున్న దర్శకుడు సాయిప్రకాశ్, ఇతరులు

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ఉపన్యాసకులను కఠినంగా శిక్షించాలి

అత్యాచార ఘటనను ఖండిస్తూ నిరసన తెలియజేస్తున్న ఏఐడీఎస్‌ఓ విద్యార్థులు

బళ్లారి: బెంగళూరులో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ఉపన్యాసకుల తీరును ఖండిస్తూ ఏఐడీఎస్‌ఓ నేతృత్వంలో బుధవారం నగరంలో ఆందోళన నిర్వహించారు. ఏఐడీఎస్‌ఓ జిల్లా కార్యదర్శి కంబళి మంజునాథ మాట్లాడుతూ బెంగళూరులో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ఉపన్యాసకులను కఠినంగా శిక్షించాలి. బాలికలపై నిత్యం దౌర్జన్యాలు, వేధింపుల సంఖ్య పెరిగాయి. గతంలో ఓ విద్యార్థినిపై ఉపాధ్యాయులు వేధింపులకు పాల్పడటంతో ఆమె జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేయించి దుష్టులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏఐడీఎస్‌ఓ జిల్లా అధ్యక్షుడు ఈరణ్ణ, ఉపాధ్యక్షులు శాంతి, సభ్యులు హొన్నూరస్వామి, గిరీష్ పాల్గొన్నారు.

రాతపుస్తకాల వితరణ

విద్యార్థులకు రాతపుస్తకాలు అందజేస్తున్న పురోహిత కార్మిక పరిషత్తు రాష్ట్ర కార్యదర్శి మంజునాథభట్, జిల్లా అధ్యక్షుడు గోపీనాథశర్మ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: అఖిల భారత పురోహిత, అర్చక కార్మిక పరిషత్తు కర్ణాటక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిషత్తు జిల్లా అధ్యక్షుడు గోపీనాథశర్మ మాట్లాడుతూ పురోహిత, అర్చకుల పిల్లలు 400 మంది విద్యార్థులకు గత వారం నుంచి రాతపుస్తకాలు, పెన్నులు అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మంజునాథ భట్, శ్రీనివాసరావు, విజయవిఠల్, ముకుందరావు, తదితరులు పాల్గొన్నారు.

హుండీ నిండగా.. అభివృద్ధికి అండగా!

☛ భక్తుల కానుకలే ఆసరా ☛ మూడేళ్లలో రూ.53 కోట్ల ఆదాయం

బళ్లారి కనక దుర్గమ్మ కోవెల

బళ్లారి, న్యూస్‌టుడే: ఉమ్మడి బళ్లారి జిల్లాలో ఏ, బీ గ్రేడ్ ఆలయాల నుంచి వచ్చే ఆదాయం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా దేవాదాయ శాఖ ఆలయాల పురోభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. బళ్లారి, విజయనగర జిల్లాల్లో మొత్తం ఏ, బీ గ్రేడ్ ఆలయాలు 689 ఉన్నాయి. సీ గ్రేడ్ మరిన్ని ఎక్కువగా ఉన్నాయి. సిరుగుప్ప తాలూకాలో సీ గ్రేడ్ సంఖ్య అధికంగా ఉంది. మూడేళ్లలో బళ్లారి కనక దుర్గమ్మ ఆలయానికి మొత్తం రూ.10.20 కోట్లు, ఎత్తినబూదిహాళ్ గ్రామంలోని కట్టిబసవేశ్వర ఆలయానికి రూ.1.18 కోట్లు, కురుగోడు దొడ్డ బసవేశ్వర స్వామి కోవెలకు రూ.2.42 కోట్లు వెచ్చించి పలు కార్యక్రమాలు చేపట్టారు.

★ కొట్టూరు గురు బసవేశ్వర ఆలయం 7.53 కోట్లు, సిరుగుప్ప తాలూకా బలకుంది గ్రామంలోని బన్ని మహంకాళమ్మ కోవెల రూ.1.18 కోట్లు, హంపీ విరూపాక్షేశ్వర ఆలయం రూ.4.35 కోట్లు, హూవినహడగలి మైలారలింగేశ్వర స్వామి ఆలయం రూ.12.89 కోట్లు, హరపనహళ్లి ఉచ్చంగి దర్గా ఉత్సవాంబదేవి ఆలయాన్ని రూ.3.73 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. బుక్కసాగర ఏళుహెడె నాగప్ప ఆలయంలో రూ.1.28 కోట్లు, కోటేమల్లేశ్వర కోవెల రూ.66.79 లక్షలు, దరూరు గ్రామంలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో రూ.28.20 లక్షలు, వరవిన మల్లేశ్వర ఆలయం రూ.37.72 లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు.

బళ్లారి కనకదుర్గమ్మకు అలంకరణ

రూపుమారిన కోవెలలు

ఉమ్మడి బళ్లారి జిల్లాలోని ఏ, బీ గ్రేడ్ ఆలయాల నుంచి మూడేళ్లలో రూ.53.15 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ నిధుల్లో రూ.47.64 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారు. హంపీ విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో వివిధ అభివృద్ధి పనులను రూ.20.64 కోట్లతో చేపట్టారు. బళ్లారి కనక దుర్గమ్మ గుడిలో వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావడంతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

మౌలిక సౌకర్యాలకు పెద్దపీట

వివిధ ఆలయాలకు విరాళాల రూపంలో వచ్చిన నిధులతో పలు పనులు చేపట్టారు. తాగునీరు, వీధిదీపాలు, మరుగుదొడ్లు, విశ్రాంత గదులు, ఆవరణాల్లో బండ్ల పరుపు, పండగలు, ఉత్సవాల సందర్భంగా స్వామివారికి విశేష, దీపాలంకరణ, జాతర, కుంభోత్సవం, భజన, తదితర సాంస్కృతిక కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు.

గోపురానికి నగిషీలు

ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు

ప్రగతికి ప్రాధాన్యం ఇస్తున్నాం

ఉమ్మడి బళ్లారి జిల్లాలోని ఆలయాల్లో హుండీల్లోకి భక్తులు వేసిన విరాళాలను సేకరిస్తున్నాం. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా ఆలయ ఆవరణాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే ప్రారంభించిన పనులను ఈ ఏడాది చివరిలోపు పూర్తి చేస్తాం. అభివృద్ధి పనులకు భక్తులు సహకరించాలి.

- సవితా, దేవాదాయ శాఖ కమిషనర్, బళ్లారి జిల్లా

'ప్రియాంక్ ఖర్గే.. పదవి నుంచి వైదొలగండి'

ప్రియాంక్‌పై విమర్శలు గుప్పిస్తున్న వీరనగౌడ పాటిల్

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విపరీతంగా పెచ్చుమీరుతుంది. దీనికి కారణం ఐటీ-బీటీ మంత్రి ప్రియాంక్ ఖర్గేనే అని, ఆయన అనుచరులు.. అప్పులే ఈ మాఫియా నాయకులని భాజపా రాయచూరు జిల్లా అధ్యక్షుడు వీరనగౌడ పాటిల్ లెక్కిహాళ ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేనంతగా కలబురగి, బెంగళూరు, మంగళూరుల్లో డ్రగ్స్ వీధి సరకుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా అనేక మంది యువత, బడి పిల్లలు కూడా డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని తెలిపారు. ఆయన బుధవారం సింధనూరులో విలేకరులతో మాట్లాడుతూ ఖర్గేపై మూడు ప్రశ్నలు చిట్టా విడుదల చేశారు. ఐటీపల డ్రగ్స్ కేసులో మహారాష్ట్ర పోలీసులకు చిక్కిన లింగరాజ్ కణ్ణి మంత్రి ప్రియాంక్‌కు అప్తుడే అన్నారు. మంత్రి పదవికి న్యాయం చేయని ఆయన నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రానికి డ్రగ్స్‌ని అనే సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని దుయ్యబట్టారు. వీటన్నిటి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణం మంత్రి ప్రియాంక్ తన పదవికి రాజీనామా చేయాలని వీరనగౌడ డిమాండ్ చేశారు. ప్రముఖులు ఎం.దొడ్డబసవరాజ్, యంకప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు ప్రశాంత్ కుమార్ బదిలీని రద్దు చేయండి

తహసీల్దార్ గౌసియా బేగంకు వినతిపత్రం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌గా పనిచేస్తున్న వైద్యుడు ప్రశాంత్ కుమార్ బదిలీ రద్దు చేయాలని దళిత సంఘర్ష సమితి (డి.జి.సాగర్ బణ) ప్రతినిధులు కోరారు. సంఘం ప్రతినిధులు బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని జిల్లా సంచాలకుడు హెచ్.డి.గంగప్ప మాట్లాడుతూ సిరుగుప్ప, తెక్కలకోట పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, బడుగు, బలహీన వర్గాల వారు ఎక్కువగా సిరుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. వీరికి వైద్యుడు ప్రశాంత్ కుమార్ ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజాదరణ పొందారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బదిలీ చేసిన వైద్యుడు ప్రశాంత్‌కుమార్‌ను తిరిగి సిరుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేయాలని తహసీల్దార్ గౌసియాబేగంకు వినతిపత్రం అందించారు. ఆమె స్పందిస్తూ విషయం జిల్లాధికారి దృష్టికి తీసుకెళ్లి ఆరోగ్యశాఖ ద్వారా ఆయనను తిరిగి ఇక్కడికే కేటాయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నగరసభ సభ్యుడు మహాదేవ, సంఘం తాలూకా సంచాలకుడు దుర్గప్ప, సభ్యులు వీరేశ్, రఫీ, హనుమేశ్, పవన్‌కల్యాణ్, కుమార్, ముదకప్ప, లక్ష్మణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన పంపుసెట్ల వినియోగంతో విద్యుత్తు ఆదా

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కంప్లి, న్యూస్‌టుడే: రైతులు నాణ్యమైన వ్యవసాయ పంపుసెట్లను వినియోగించి విద్యుత్తు పొదుపు చేయాలని బళ్లారి వ్యవసాయ శాఖ ఉప నిర్దేశకుడు ఎస్.ఎన్.మంజునాథ్ సూచించారు. కంప్లిలోని వ్యవసాయ శాఖ వ్యవసాయ కేంద్రంలో బుధవారం జరిగిన పంపుసెట్ల వినియోగం, జల సంరక్షణ జాగృతి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు కేవలం జల విద్యుత్తుపైనే ఆధారపడకుండా సౌర విద్యుత్తును వినియోగించాలన్నారు. శిక్షణ కేంద్రం సహాయ నిర్దేశకుడు డాక్టర్ సి.ఆర్.అభిలాష మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెస్కాం ఏఈఈ మల్లికార్జున గౌడ, గంగావతి డాక్టర్ ఆర్.బదరి ప్రసాద్ విద్యుత్తు వినియోగం, జల సంరక్షణ తదితర అంశాలపై ఉపన్యసించారు. వ్యవసాయ అధికారులు విద్యాధర, నవ్య, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లాధ్యక్షురాలి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

విద్యారంగం అభివృద్ధికి ఏఐ సాయం

హొసపేటె, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో సంచలనం సృష్టిస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ)ను విద్యారంగంలోనూ వినియోగించి అభివృద్ధి సాధించాలని ఇన్నర్‌వీల్ క్లబ్ జాతీయ అధ్యక్షురాలు జ్యోతి మహిపాల్ పిలుపునిచ్చారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా అధ్యక్షురాలు, సభ్యుల పదవీ స్వీకరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కృత్రిమ మేధస్సు సాంకేతిక పరిజ్ఞానం ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించలేదు, ఆ దిశలో ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు కృషి చేయాలి. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే భవిష్యత్తరం బలపడుతుందని నొక్కిపలికారు. సమాజం మనకేంతో ఇచ్చింది, కొంత ఉడిరిగిచ్చే సమాజానికి కొంతైనా కానుక ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్ క్లబ్-316 అధ్యక్షురాలిగా జయశ్రీ రాజేగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షురాలు మంజులమల్లి, కార్యదర్శి శోభారాణి ప్రముఖులు డాక్టర్ పార్వతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ఉమాదేవి, చిత్రాదేవి బల్లోటా, యశోధర దేవి హార్గీరే, మేఘనా హిరేమఠ్, సౌమ్యా పాల్గొన్నారు.

నీరు అక్రమంగా మళ్లిస్తే కఠిన చర్యలు

మాన్వి, న్యూస్‌టుడే: తాలూకాలోని డిస్ట్రిబ్యూటరీ నంబర్-76 పరిధిలోని ఉప కాలువ-3 వివిధ ఔట్ తూములను ఏర్పాటు చేసి నీటిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్ష సమితి డిమాండ్ చేసింది. బుధవారం సమితి ఆధ్వర్యంలో హిరే కొట్నేకల్ నీటి పారుదల శాఖ కార్యాలయం వద్ద నక్కుండి గ్రామ రైతులు నిరవధిక ధర్నాకు దిగారు. డిస్ట్రిబ్యూటరీ అక్రమంగా తూములను ఏర్పాటు చేసుకుని నీటిని అక్రమంగా తరలిస్తుండటంతో కాలువ దిగువ ప్రాంతాల్లోని రైతుల పొలాలు చేరకుండా సమస్య ఎదురవుతుందన్నారు. నీరు సాగు సమస్యగా కల్పించుకుంటూ నీటిపారుదల శాఖ అధికారులు పాత్ర ఉందన్నారు. అక్రమాలకు పాల్పడిన నీటిపారుదల శాఖ ఏఈఈ ఈశ్వర్, జేఈ రమేశ్, లక్ష్మీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 50 ఎకరాలకు పైగా అక్రమంగా నీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ప్రముఖులు బసవరాజ్ నక్కుండి, తిమ్మణ్ణ బాగలవాడ, హాలిగిప్ప, వీరేశ్, శివమహంతేశ్ పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

16-07-2025 (ఉ.8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1608.91
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	40,117	28,153
ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	29,607	211
నీటి నిల్వ (టీ.ఎం.సి)	80.003	35.473

నిల్వసామర్థ్యం (133 టీఎంసీలు) ప్రస్తుతసామర్థ్యం 105.788 టీఎంసీలు

పోలీసు వసతి గృహాల నిర్మాణానికి భూమిపూజ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం డీఏఆర్ ఆవరణలో రూ.8 కోట్లతో నిర్మిస్తున్న 36 పోలీస్ వసతి గృహాల నిర్మాణానికి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాల నిర్మాణం నాణ్యతా లోపాలకు తావులేకుండా నిర్దిష్ట సమయం లోపు పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. వసతి గృహాలు నిర్మిస్తే పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బళ్లారి పోలీస్ విభాగం డీజీపీ వర్తికా కటియార్, ఎస్పీ డా.శోభారాణి, ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీ నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నారా భరతరెడ్డి, ఐజీ వర్తికా కటియార్, ఎస్పీ శోభారాణి, ఏఎస్పీ రవికుమార్ తదితరులు

గడిగి చెన్నప్ప కూడలిని ప్రారంభిస్తాం

నగర నడిబొడ్డున గడిగి చెన్నప్ప కూడలి అభివృద్ధి పనులు ముగింపు దశలో ఉన్నాయి. వాహనదారులకు ఇబ్బంది లేకుండా త్వరలో కూడలిని, గడియార స్తంభం ప్రారంభిస్తామన్నారు. బుధవారం ఉదయం వివిధ అభివృద్ధి పనుల ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే భరత్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిగి చెన్నప్ప కూడలి అభివృద్ధి పనులపై కొందరు కోర్టుకు వెళ్లారు. కొన్ని పనులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంలో ఆలస్యం కావడం, ఇతర కారణాలతో పనులు ఆలస్యం మందగించినట్లు పేర్కొన్నారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పనిస్థలాల్లో మహిళలను వేధించినట్లు ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పాలనాధికారి ఎం.ఎస్.దివాకర్ హెచ్చరించారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన జిల్లా అంతర్గత ఫిర్యాదు సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యాలయంలోనూ ఓ ఆంతరిక ఫిర్యాదు సమితి ఏర్పాటు చేయడం తప్పనిసరన్నారు. పనిస్థలాల్లో మహిళలపై జరిగే వేధింపులను నిర్మూలించేందుకు 2013లో బలమైన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమితిలో మహిళలే అధ్యక్ష, సభ్యులుగా ఉండాలి. మూడేళ్లకోసారి కొత్త సమితి ఏర్పాటు చేయడం అవసరమని నొక్కిపలికారు. అదనపు డీసీ ఇ.బాలకృష్ణప్ప, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ శంకర్ నాయక్, కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయక సంచాలకుడు సిద్ధలింగేశ రంగణ్ణనవర్ పాల్గొన్నారు.

అంతర్గత ఫిర్యాదు సమితి సమావేశంలో అధికారులకు సూచనలు ఇస్తున్న డీసీ దివాకర్

సమాజ సంక్షేమాధికారిపై విచారణకు డిమాండ్

ఏడీసీ మంజునాథ ఝుభేరకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: సమాజ సంక్షేమ శాఖ ఉప నిర్దేశకుడిగా విధులు నిర్వహించి ఈ మధ్యలో బదిలీ అయిన మల్లికార్జునపై విచారణ చేయించాలని దళిత హక్కుల సమితి ఆధ్వర్యంలో ఏడీసీ మహమ్మద్ ఝుభేరకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలేని దళితులకు ప్రభుత్వ భూ పంపిణీ విషయంపై ఉప నిర్దేశకుడు ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకుండా అనుకూలమైన రైతులు నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఉప నిర్దేశకుడు మల్లికార్జునపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సమితి సభ్యులు శివశంకర్, మానయ్య, సంగనకల్లు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలువాది సమాజ ప్రజలను ఆదుకోండి

తహసీల్దార్ గౌసియాబేగంను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: చలువాది సమాజం ప్రజల, సంక్షేమం, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సమాజం ప్రతినిధులు తహసీల్దార్ గౌసియాబేగంను కోరారు. తాలూకా చలువాది మహాసభ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నగరసభ సభ్యుడు, తాలూకా అధ్యక్షుడు హెచ్.గణేశ్, గౌరవాధ్యక్షుడు బాగేవాడీ రామణ్ణ తదితరులు మాట్లాడారు. సిరుగుప్ప, తెక్కలకోట పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చలువాది సమాజం ప్రజలు, నిరక్షరాస్యులు, పేదలు ఉన్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి దరఖాస్తు వారికి పథకాలు అందేలా చూడాలని సమాజ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నూతనంగా వచ్చిన తహసీల్దార్‌ను సన్మానించారు. సంఘం ప్రతినిధులు బసవరాజ్, విరేశ్, హనుమంత, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పీర్లకు అలంకరణ

తరలివచ్చిన భక్తులు

భక్తిశ్రద్ధలతో చిన్న మొహర్రం

తోరణగల్లు(బళ్లారి): సండూరు తాలూకా తోరణగల్లు ఆర్.ఎస్.లో చిన్న మొహర్రంను మంగళవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తోరణగల్లుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు బెల్లం, చక్కెర చదివింపులు చేయించున్నారు. ముందు జాగ్రత్తగా డీఎస్పీ ప్రసాద్ గోఖలే నేతృత్వంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆచార్యుడు డా.శశికంత్, ఉపకులపతి మునిరాజు తదితరులు

గాయాలకు బ్యాండేజ్ వేయడం చూపుతున్న ఎం.ఎ.షకీబ్

ప్రాథమిక చికిత్స.. ప్రాణాలకు రక్ష

అందరికీ అవగాహన అవసరం

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడిన బాధితుల ప్రాణాలను కాపాడి.. వృత్తిపర వైద్యులకు సహకరించడానికి ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్సపై ప్రాథమిక పరిజ్ఞానం పొందాలని భారతీయ రెడ్ క్రాస్ బళ్లారి జిల్లా శాఖ కార్యదర్శి ఎం.ఎ.షకీబ్ విద్యార్థులకు సూచించారు. బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, బళ్లారి భారతీయ రెడ్ క్రాస్ సంస్థ, జీవశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వీఎస్కేయూలో ప్రాథమిక చికిత్సపై ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రాథమిక చికిత్స ప్రాణాలు కాపాడటంతో పాటు, బాధితుడి ఆరోగ్యం కాపాడటానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఆకస్మికంగా వచ్చే వ్యాధులు, ప్రమాదంలో గాయపడి ప్రాణపాయస్థితిలో ఉన్న వారిని ప్రాథమిక చికిత్స అందజేసి ఆసుపత్రికి తీసుకెళ్తే బతకడానికి అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రార్ సి.నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక చికిత్సపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉపకులపతి ఎం.మునిరాజు మాట్లాడుతూ ప్రమాదాలు చెప్పి జరగవు.. ఇలాంటి సందర్భంలో గుర్తించి వారు బాధితులకు ప్రాథమిక చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడతారని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక చికిత్సపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆచార్యులు డా.శశికంత్ హెచ్.మజగి ప్రాథమిక చికిత్స గురించి వివరించారు. కార్యక్రమంలో ఆచార్యులు, పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుకు గురైన వ్యక్తికి ప్రాథమిక చికిత్స

హమ్మయ్య.. గుంతలు పూడ్చారు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె వ్యాప్తిలోని బళ్లారి నగర, గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు రహదారులు గుంతలు పడ్డాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారులను వేయాలని పాలికె అధికారులు, ఎమ్మెల్యేలకు తెలియజేసినా ప్రయోజనం శూన్యం. బళ్లారి నగర పాలికె గ్రామీణ నియోజకవర్గ వ్యాప్తిలోని రేడియోపార్క్ నుంచి కౌల్‌బజార్ పై వంతెన వరకు ఉన్న రహదారి గుంతలు పడింది. వాహనదారులకు ఇబ్బందిగా మారింది. స్థానిక నగర పాలికె జేఈ ఈసమ్మకు స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడంతో బుధవారం వాహనంలో బస్తాల్లో మట్టి తీసుకుని వచ్చి గుంతలను మట్టితో పూడ్చివేయించారు. బళ్లారి నగర పాలికె వ్యాప్తిలోని హెచ్.ఆర్.గవియప్ప కూడలి, ఏపీఎంసీ రహదారి, కేసీ రహదారిపై పడిన గుంతలను కనీసం మట్టితో పూడ్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఆటోలో మట్టి తీసుకుని వచ్చి గుంతలను పూడుస్తున్న సిబ్బంది

మట్టితో గుంతలను పూడ్చిన తర్వాత..

భక్తిశ్రద్ధలతో జయతీర్థుల ఆరాధనోత్సవం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: ధార్మిక ప్రపంచానికి విలువైన సేవలందించిన గొప్ప యతీంద్రులు జయతీర్థ శ్రీపాదులని పండితుడు పాండురంగాచార్ పేర్కొన్నారు. రేడియోపార్కులోని వ్యాసరాజమఠంలో జయతీర్థుల ఆరాధన ఉత్సవాలు వైభవంగా జరిపారు. పంచబృందావనాలకు, కృష్ణయ్యకు అభిషేకాలు చేశారు. పట్టువస్త్రాలు, రజతకవచం, పుష్పాలతో అలంకరించారు. జయతీర్థుల ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఉంచి మఠంలో ఊరేగించారు. భజనమండలి సభ్యులు, మఠం కమిటీ సభ్యులు భక్తిగీతాలు ఆలపించారు. సత్యనారాయణ పేట ఉత్తరాధిమఠంలో జయతీర్థుల బృందావనానికి పుష్పాలు, రజతకవచంతో అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవస్థాపకుడు ప్రవీణ్‌ఆచార్, నవీన్ ఆచార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరాజమఠంలో పంచబృందావనాలకు విశేష అలంకరణ

సత్యనారాయణ పేట ఉత్తరాధిమఠంలో జయతీర్థులకు పుష్పాలంకరణ

19న రక్తదాన శిబిరం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: దుర్గాదేవి ట్రస్ట్, సాయి ఆప్టికల్స్, నంది పదవీకళాశాల, వివేకానంద రక్తకేంద్రం సంయుక్తాధ్వర్యంలో ఈనెల 19న పటేల్‌నగర్ చిన్నదుర్గమ్మ ఆలయం వద్ద బృహత్ రక్తదానం శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆలయ అధ్యక్షుడు మీనళ్లి తాయణ్ణ తెలిపారు. నగరప్రజలు పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

(c) eenadu

దేవనహళ్లి.. చందన కల్పవల్లి!

టిప్పు సుల్తాన్ తండ్రి హైదరాలీ నిర్మించిన దేవనహళ్లి కోట

దేవనహళ్లి అంతరాతీయ విమానాశ్రయంలోని రెండో టర్మినల్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : వైమానికరంగంలో పేరొందిన సంస్థల స్థాపనకు నెలవుగా విరాజిల్లిన దేవనహళ్లి పరిసరాలు మరోసారి వార్తల్లోకెక్కాయి. ఎంతో విలువైన ద్రాక్ష, పంపర పనస, పూలసాగుకు పెట్టింది పేరైన బెంగళూరు నగర శివార్లలోని ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి కోసం సుమారు రెండు వేల ఎకరాలను స్వాధీనం చేసుకోవాలనే సర్కారు ఆలోచనను రైతులు వ్యతిరేకించి.. పోరాడి నెగ్గారు. ఒక్క వ్యవసాయానికే కాదు.. పర్యాటక, చారిత్రకాంశాల్లోనూ పేరెన్నికగన్న దేవనహళ్లి.. కన్నడనాట అత్యంత అద్భుత సందర్శన ప్రాంతంగా విరాజిల్లుతోంది. దేవనహళ్లికి చేరువలోనే కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు జాతీయ రహదారి, రైల్వే వ్యవస్థ సమకూరడంతో పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ద్రాక్ష, పంపర పనస సాగుకు చక్కని గుర్తింపు ఉన్న ఈ ప్రాంతంలో కర్ణాటక ద్రాక్ష మండలితో పాటు, పలు ప్రైవేటు కంపెనీలు ద్రాక్షసవాన్ని తయారు చేసే పరిశ్రమలను నెలకొల్పాయి. చిక్కబళ్లాపురతో పాటు ద్రాక్ష సాగు చేసే ప్రాంతాలకు చెందిన రైతులు ఇక్కడి నర్సరీల నుంచే మొక్కలను కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. కొన్ని సంస్థలు 'వైన్ టూరిజం' నిర్వహిస్తున్నాయి. టిప్పుసుల్తాన్ తండ్రి హైదరాలీ 17వ శతాబ్దంలో నిర్మించిన కోట ఇక్కడే చూడొచ్చు.

సూర్యోదయాన్ని వీక్షించేందుకు నంది బెట్టపై ఏర్పాటు చేసిన మంచె

నేటికీ అది భద్రంగా ఉంది. టిప్పు జన్మస్థలం కూడా దేవనహళ్లే. కోట గోడల్లోని రాళ్లను తీసుకువెళ్లిన కొందరు స్థానికులు ఇళ్ల పునాదులకు వినియోగించుకుంటూ వచ్చారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం ఇప్పుడు కోట సంరక్షణకు చర్యలు చేపట్టింది. దేవనహళ్లికి చేరువలోనే కనిపించే నందీహిల్స్‌పై టిప్పు సుల్తాన్ తన విశ్రాంతి మందిరాన్ని నిర్మించుకున్నారు. శత్రువులను విచారించాక.. కొండపై నుంచి కిందకు తోసి చంపేసే వాలు ప్రాంతాన్ని 'టిప్పు డ్రాప్'గా వ్యవహరిస్తారు. వేసవిలోనూ చల్లగా ఉండే ఈ కొండను బ్రిటిష్ దొరలు విడిదిగా చేసుకున్నారు. తమ కోసమే బెంగళూరు నుంచి చిక్కబళ్లాపుర వరకు బ్రిటిష్ పాలకులు రైలు మార్గాన్ని ఏర్పాటు చేశారు. వందేళ్లకు పైబడిన ఈ మార్గంలోని రైల్వే స్టేషన్లను అప్పటి తరహాలోనే పునరుద్ధరణ చేసి- సాంస్కృతిక వైభవాన్ని చాటుతున్నారు. 'నంది' సానువుల్లోని భోగనందీశ్వరుని స్వామి ఆలయానికి సుమారు వెయ్యేళ్ల చరిత్ర ఉంది. విఖ్యాత ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య నివాసం, సమాధి ఇక్కడికి సమీపంలోని ముద్దేనహళ్లిలోనే విస్తరించాయి. చిక్కబళ్లాపుర సమీపంలో ఈషా ఫౌండేషన్ నిర్మించిన ఆదియోగి విగ్రహం పనులు పూర్తయ్యాక బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశీ పర్యాటకులు వచ్చి వెళుతున్నారు. ఆయా పర్యాటక కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు పర్యాటక శాఖ ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ప్రస్తావనార్హం.



భోగనందీశ్వరుని ఆలయంలో బొమ్మల కొలువుగా స్తంభాలు

భోగనందీశ్వరుని ఆలయం ఆవరణలోని పుష్కరిణి

పడమటి కనుమల్లోని కుమార పర్వతశ్రేణుల అందాలు

కుమారపర్వతం.. కనులవిందే!

సాహస పర్యాటకానికి పచ్చజెండా

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : పడమటి పర్వత ప్రాంత ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే యువత.. సాహస విహారానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పర్వతారోహణ (ట్రెక్కింగ్)కి విధించిన నిబంధనలను సవరించినట్లు చిక్కమగళూరు జిల్లాధికారి మీనా నాగరాజు వెల్లడించారు. వారాంతపు సెలవుల్లో మూడువేల వాహనాలు పర్వత ప్రాంతాల పర్యాటకానికి అనుమతిస్తామని వివరించారు. కొండలను ఎగబాకుతూ, ప్రకృతిని ఆస్వాదించే యువతకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నట్లు పర్యాటకశాఖ సంచాలకుడు ఎం.ఆర్.లోహిత్ హామీనిచ్చారు. బుధవారం ఈ నిబంధనలు ఎత్తివేసిన గంటలోపే బెంగళూరు, మైసూరు, మంగళూరు, ధార్వాడ, ముంబయి, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన వెయ్యి మంది యువతీ, యువకులు పేర్లను నమోదు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కొండల్లో కీలకమైన కుమారపర్వతం (పుష్పగిరి) దిశగా మరికొన్ని రోజులు నిబంధనలు కొనసాగనున్నాయి. భారీ వర్షాల కారణంగా తక్కువ సంఖ్యలో సాహసికులను అనుమతిస్తారు. కుమారపర్వతాన్ని అధిరోహించే మార్గంలో అనేకానేక చిన్న, పెద్ద గిరులు దాటాలి. చిక్కమగళూరు జిల్లా కేంద్రానికి చేరువలోని ప్రధాన రహదారి నుంచి ఇలా 28 కిలోమీటర్ల దూరం కాలినడకన పయనిస్తేనే గమ్యానికి చేరుకోవచ్చు. కొడగు జిల్లాలోని సోమవారపేట నుంచి 20 కిలోమీటర్ల దూరం నడిచినా గిరిశిఖరంపై అడుగు పెట్టడానికి వీలుంది.



మార్గం మధ్యలో కల్లుమంటపం ముంగిట ఒకింత విశ్రాంతి (పాతచిత్రం)

కుమారధామాన్ని దాటితే.. ప్రసిద్ధ కుక్కే సుబ్రహ్మణ్య దేవాలయ దర్శన భాగ్యం కలుగుతుంది.

● పుష్పగిరి వన్యజీవుల అభయారణ్యంలో భాగమైన ఉష్ణమండల వర్షారణ్యం గుండా నడక సాగించడానికి యువత ఉవ్విళ్లూరుతుంటుంది. ఎండసోకని కీకారణ్యంలో నడక అనేక చోట్ల కొత్త అనుభూతినిస్తుంది. నడక ప్రారంభించిన ఏడు కిలోమీటర్ల అనంతరం 'భీమాస్‌రాక్' అనే ప్రాంతంలో భోజనాలు ముగించుకుంటే.. ఇక ప్రధాన గిరిమార్గానికి చేరుకున్నట్లే. అక్కడక్కడా నిర్మించిన రాతి మండపాలే విశ్రాంతి కేంద్రాలు. శేషపర్వతంపై అడుగు పెట్టిన వారికి అల్లంత దూరాన కుమారపర్వతాన్ని వీక్షించారంటే.. నడక దానంతట అదే సులువుగా సాగుతుంది! సముద్ర మట్టానికి 5626 అడుగుల ఎత్తుకు చేరుకుని.. యువత మోగించే ఆనంద ఢంకా వర్ణనాతీతమే.

తుంగ'భద్ర'తలో ఇంత నిర్లక్ష్యమా?

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్రలో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో కొత్తది బిగింపు, మిగిలిన 32 గేట్ల మార్పిడిలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకూడదని బళ్లారి లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ తుంగభద్ర మండలి ఇంజినీర్లకు సూచనలిచ్చారు. బుధవారం ఆయన టీబీడ్యాంలో పరిశీలన చేపట్టి, ఇప్పటికే దిగుమతి చేసుకున్న 19వ గేటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తుంగభద్రకు వరద రాక తగ్గిన వెంటనే గేట్ల బిగింపు పనులు పూర్తిచేయాలి, వచ్చే ఏడాదికల్లా 33 కొత్త గేట్ల బిగింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది జలాశయంలో కేవలం 80 టీఎంసీలు మాత్రమే నిల్వ చేయాలని నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా నీటినిర్వహణ చేయాలని తెలిపారు. తుంగభద్ర మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంజినీరు రాఘవేంద్ర పాల్గొన్నారు.

డ్యాంలో గేటు బిగింపు వివరాలను తెలుసుకుంటున్న బళ్లారి ఎంపీ ఇ.తుకారామ్

ఐపీఎస్ అధికారి విచారణ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఆదాయం కన్నా ఎక్కువ ఆస్తులు ఉన్నాయని బెదిరించి, నగదు వసూళ్లకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి శ్రీనాథ్ జోషి లోకాయుక్త అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన దళారి నింగప్పతో మీకు పరిచయం ఎలా సాధ్యపడింది? అతను పలువురిని బెదిరించి నగదు తీసుకున్న విషయం మీకు తెలుసా? కోడ్ వర్డ్ 'కేజీ' అంటే ఏమిటి? నల్లధనాన్ని వైట్ చేసుకునేందుకు క్రిప్టో కరెన్సీలో మదుపు చేశారా? అంటూ దర్యాప్తు అధికారి- డీవైఎస్పీ తిప్పేస్వామి ప్రశ్నించారు. మరోసారి విచారణకు హాజరు కావలసి ఉంటుందని చెప్పి పంపించారు. లోకాయుక్త ఎస్పీ-1గా శ్రీనాథ్ జోషి సేవలు అందిస్తున్న సమయంలో ఆరోపణలు వచ్చిన వెంటనే ఆయన నుంచి రెండు చరవాణులు జప్తు చేసుకున్నారు. అప్పటికే అందులో నుంచి పలు ఫొటోలు, వివరాలు డిలీట్ చేసినట్లు గుర్తించారు. తొలగించిన చిత్రాలు, వివరాలను రాబట్టేందుకు ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించామని తిప్పేస్వామి తెలిపారు. నివేదిక అందిన అనంతరం దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	90
బీరకాయలు-	45
క్యాబేజి-	30
క్యాలీఫ్లవర్(ఒక్కొటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
పచ్చి మిరపకాయలు-	130
కాకర కాయలు-	65
టమాటా(నాటు)-	25
టమాటా-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి (సాధారణ)-	25
వెల్లుల్లి-	170
సాంబారు ఉల్లి-	180
బీట్‌రూట్-	45
వంకాయలు-	55
బెండకాయలు-	45
ముల్లంగి-	45
నిమ్మకాయ-	270

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	215
బత్తాయి-	85

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ప్రగతి సాధనకు సేద్యమే ఊతం

బెంగళూరు (హొయసలనగర), న్యూస్‌టుడే : 'పరిపూర్ణ వ్యవసాయం- వికసిత భారత్' నినాదంతో నవంబరు 13 నుంచి 16 వరకు బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయ గాంధీ కృషి విజ్ఞానకేంద్రం ఆవరణలో 'కృషి మేళా- 2025' నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ విశ్వవిద్యాలయ 60వ వార్షికోత్సవ నేపథ్యంలో ఈ వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధాన అతిథులుగా రైతులే విచ్చేయనున్నారు. పొదుపుగా నీరు వినియోగించి ఎక్కువ దిగుబడి సాధించడానికి రైతులకు మెలకువలు నేర్పుతారు. వాననీటి సంరక్షణ, తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి సాధించే పంటలను అన్నదాతలకు పరిచయం చేస్తారు. ఉద్యానవనాల పంటల సాగుకు ఉపకరించే మార్గాలు బోధిస్తారు. సేద్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారానే వికసిత్‌భారత్ సాధ్యమని అధికారులు వివరించారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగంలోకి కృత్రిమ మేధ (ఏఐ) ప్రవేశ అంశాలపై చర్చా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.

బెంగళూరు కృషిమేళలో సందర్శకులు (పాతచిత్రం)

హంపీ జంతుప్రదర్శనశాలకు హిప్పోపోటమస్

హొసపేటె, న్యూస్‌టుడే: కమలాపుర సమీపంలోని అటల్ బిహారి వాజ్‌పేయీ జంతుప్రదర్శనశాల (హంపీ జూ)కు బుధవారం హిప్పోపోటమస్ వచ్చింది. మంగళూరు పిలికుళ జంతుప్రదర్శనశాల నుంచి దీన్ని తీసుకొచ్చారు. ఆరేళ్ల మంగ హిప్పోపోటమస్‌కి చింటూ అని పేరుపెట్టారు. దానికోసం ముందుగానే ఓ నీటి మడుగును ఏర్పాటు చేశాం. అందులో ఆనందంగా విహరిస్తోందని ప్రదర్శన శాఖ కార్యనిర్వహణ సంచాలకుడు డాక్టర్ రాజేశ్‌నాయక్ తెలిపారు.

నీటి మడుగులో హిప్పోపోటమస్ విహారం

'గాలి' ఆలయ నిర్వాహకులకు హైకోర్టులో చుక్కెదురు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : మైసూరు రోడ్డు గాలి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనపరుచుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దేవాలయ ట్రస్టు సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలకు ఆక్షేపణలు తెలిపేందుకు ప్రభుత్వానికి జస్టిస్ సునీల్ దత్ యాదవ్ అవకాశం కల్పించి విచారణను వాయిదా వేశారు. ట్రస్టు నిర్వహణలో పారదర్శకత లేదని, హుండీలో కానుకలను లెక్కించే సమయంలో వాటిని కొందరు దొంగిలిస్తున్నట్లు సీసీ కెమెరా ఫుటేజ్‌లలో రికార్డయింది. ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వస్తున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ పరిధిలోకి ఆ ఆలయాన్ని తీసుకువచ్చామంటూ అధికారులు ఇప్పటికే వివరణ ఇచ్చారు.

వివాదాలు తెంచిన 'లోక్‌అదాలత్'

35.84 లక్షల కేసుల పరిష్కరించాం

సమావేశంలో పాల్గొన్న జస్టిస్ వి.కామేశ్వరరావు, అకాడమీ ప్రతినిధులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 35.84 లక్షల కేసులను పరిష్కరించామని ఉన్నత న్యాయస్థానంలోని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి.కామేశ్వరరావు వెల్లడించారు. వాటితో పాటు కొత్తగా దాఖలైన 55.56 లక్షల కేసులను కక్షిదారులు ఉపసంహరించుకునేందుకు న్యాయవాదులు సహకరించారని చెప్పారు. రాజీ సంధానం ద్వారా రూ..2878 కోట్ల పరిహారాన్ని వితరణ చేశామని వివరించారు. కర్ణాటక న్యాయ సేవల ప్రాధికారలో ఇతర సభ్యులు, న్యాయమూర్తులతో కలిసి ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. విడాకులకు సంబంధించి 1,756 కేసులను పరిష్కరించగా, 331 జంటలకు రాజీ కుదిర్చి మళ్లీ ఒక్కటి చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో 4,961 ప్రమాద కేసుల్లో రూ.290 కోట్ల పరిహారం ఇప్పించామని వివరించారు. మరో 13,542 చెక్కు బౌన్సు కేసులు, 375 వినియోగదారుల వ్యాజ్యాలు, ఐదేళ్ల కన్నా పాత 2377, పదేళ్ల కన్నా పాత 275, పదేళ్లకు పైగా పాత 275 కేసులు, 15 ఏళ్లకు పైగా పరిష్కరణకు నోచుకోని 37 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారని వివరించారు.

కాళ్లకు గొలుసులతో బందీ

దాండేలి తాలూకాలో దారుణం

కార్వార, న్యూస్‌టుడే : దాండేలి తాలూకా ఆలూరు గ్రామంలో పాడుబడిన ఇంట్లో కాళ్లకు గొలుసులు వేసి కట్టిఉంచిన వినాయక వసంత సోనశేట్ (40) అనే వ్యక్తిని పోలీసులు రక్షించారు. స్థానికులు, రెడ్‌క్రాస్ సంస్థకు చెందిన విపత్తు నిర్వహణ సమితి, ఆరోగ్య శాఖ, తాలూకా పాలన అధికారులు సంయుక్తంగా బుధవారం ఆ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టారు. వినాయక్ తండ్రి తపాలా ఉద్యోగి. విధి నిర్వహణలో చనిపోగా, ఆయన ఉద్యోగాన్ని వినాయక్‌కు ఇచ్చారు. కొద్ది రోజులు పని చేసిన అనంతరం విధులకు హాజరు కాకపోవడం, తమ చెరకు తోటకు నిప్పు పెట్టడం, పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తూ రావడంతో ఉద్యోగం పోయింది. అప్పటి నుంచి వినాయక్ కుటుంబ సభ్యులు ఇంటి వెనుక ఉన్న పాత భవంతిలో అతన్ని కట్టి ఉంచారు. దాండేలి ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుడ్ని చేర్పించారు.

భర్తను హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు

దావణగెరె, న్యూస్‌టుడే : తన ప్రియునితో కలిసి భర్తను హత్య చేసి, పూజ గదిలో పూడ్చి పెట్టిన ఆరోపణలు రుజువు కావడంతో నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ దావణగెరె జిల్లా న్యాయస్థానం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. గంగమ్మ (54), ఆమె ప్రియుడు (64)లను నిందితులుగా గుర్తించారు. వారి చేతిలో హతమైన వ్యక్తి లక్ష్మణ. హొన్నాళి తాలూకా నెలహొన్న గ్రామంలో 2015 సెప్టెంబరు 8న లక్ష్మణను హత్య చేశారు. గంగమ్మ కుమార్తె ఉష ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని, వారిని అరెస్టు చేశారు. నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

మరణోత్తర పరీక్షలకు మొసలి కళేబరం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లికోటె వద్ద తుంగభద్ర నది మధ్యలో రాయిపై మృతి చెందిన మొసలి కళేబరాన్ని కమలాపుర దరోజీ కరడి ధామ ఉప వలయ అటవీ అధికారి రాఘవేంద్ర, సిబ్బంది బుధవారం మరణోత్తర పరీక్షలకు తీసుకెళ్లారు. వయసుపైబడిన మగ మొసలి సహజంగానే మృతి చెందింది. నదిలో వరద ఉద్ధృతి అధికంగా ఉంది. ఒడ్డుకు చేరలేక నది మధ్యలో రాళ్లకు తగిలి మృతి చెంది ఉండొచ్చు. మరణోత్తర పరీక్షల నివేదిక వచ్చిన అనంతరం మృతి చెందిన కారణాలు తెలుస్తాయని అధికారులు తెలిపారు.

తెప్పలో మొసలి కళేబరాన్ని తీసుకెళుతున్న దృశ్యం

EENADU Classifieds

JOBS

అగ్రికల్చర్ మోటర్ల అడ్రస్‌ల కలెక్షన్స్‌కు బైక్ ఉన్న బాయ్స్ కావలెను. నో కాల్స్. Only వాట్సప్. మీ పేరు, జిల్లా పేరు పంపండి. రోజుకు 900/- రూ॥. Cell: 7075945321.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కిరీటాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రాజముడి వేడుకల ఢంకా

మండ్య, న్యూస్‌టుడే : చారిత్రక మేలుకోటె చెలువ నారాయణ స్వామి ఆలయంలో బుధవారం రాత్రి రాజముడి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఖజానా నుంచి తీసుకువచ్చిన రాజముడి కిరీటం, ఇతర ఆభరణాలను తహసీల్దారు శ్రీనివాస్, ఇతర అధికారులు పరిశీలించారు. వారం పాటు కొనసాగే వేడుకల్లో ఒక్కో రోజు ఒక్కో రూపంలో చెలువరాయస్వామి, శ్రీదేవి, భూదేవిలను అలంకరించి, ఆలయ వీధుల్లో ఊరేగిస్తామని దేవాదాయ శాఖ అధికారిణి శిల్ప తెలిపారు.

శివుడి అభిమానుల దీక్షాకంకణం

దావణగెరె, న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ త్వరలో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ అభిమానులు దావణగెరె నగర దేవత దుగ్గమ్మ దేవికి మొక్కులు మొక్కుకున్నారు. ఆలయం ఆవరణలో 101 కొబ్బరికాయలు కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, 135 స్థానాల్లో ఘన విజయం సాధించేందుకు శివకుమార్ కారణమని డీకే శివకుమార్ అభిమానుల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ పేర్కొన్నారు. సిద్ధరామయ్య రెండున్నరేళ్ల పాలన అనంతరం శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారని అభిమానులు అందరూ భావిస్తున్నారని తెలిపారు. దుగ్గమ్మ దేవి ఆశీస్సులతో తమ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కొబ్బరి కాయలు కొడుతున్న అభిమానులు

రోగుల దస్త్రంలో పాటలు, ముగ్గులు!

కలబురగి, న్యూస్‌టుడే : జీవర్గి తాలూకా మారగడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 70కు పైగా బాలలు అనారోగ్యానికి గురయ్యారు. వారిని చికిత్స కోసం జీవర్గి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన లోకాయుక్త ఎస్పీ సిద్ధరాజు, డీవైఎస్పీ గీతా బేనాళ, ఇతర అధికారులు అక్కడి ఓపీడీ పుస్తకాన్ని పరిశీలించారు. అందులో భక్తి గీతాలు, కొన్ని సినిమా పాటలు రాసి ఉన్నట్లు గుర్తించి కంగుతిన్నారు. రోగుల వివరాలు రాయాల్సిన పుస్తకంలో పాటలు, ముగ్గులతో నింపిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సిద్ధరాజు తెలిపారు.

పిరికివాడి ఆఖరి అస్త్రం ఆత్మహత్య

హొసపేటె, న్యూస్‌టుడే: అద్భుతమైన జీవితాన్ని ఆత్మహత్యతో అంతం చేసుకోవడం హేయమని కన్నడ సినీరంగం ప్రముఖ దర్శకుడు సాయిప్రకాశ్ పేర్కొన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'సెప్టెంబరు-10' సినిమా విడుదల పూర్వ ప్రచారానికి హొసపేటె వచ్చిన ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల చిన్న కారణానికి ఆత్మహత్యకు పాల్పడేవారి సంఖ్య పెరిగింది. పెద్దలు పెళ్లికి ఒప్పుకోలేదని ప్రేమికులు, పది, పీయూసీ పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థులు, కళాశాలల్లో ఈవ్‌టీజింగ్ జరిగిందని విద్యార్థినులు, రుణాలు తీర్చలేకున్నామని రైతులు ఇలా పలు చిన్నకారణాలతో ఆత్మహత్య చేసుకుంటున్నవారి సంఖ్య పెరిగిందన్నారు. ఆత్మన్యూనతాభావంతో బాధపడేవారు చివరికి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. సెప్టెంబరు-10ని ఆత్మహత్యల నిర్మూలన దినోత్సవంగా ఆచరిస్తున్నా ఆగడంలేదు. అన్నింటికీ ఆత్మహత్య శరణ్యంకాదని మంచి సందేశం ఇవ్వటానికి సెప్టెంబరు-10 పేరుతో సినిమా తీశామని చెప్పారు. వచ్చేనెల 8న రాష్ట్రవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ప్రముఖులు శశికుమార్, రమేశ్‌భట్, గణేశ్‌రావు, శ్రీనివాసమూర్తి, పద్మవాసంతి లు ఇందులో అభినయించారు. యువనటుడు జయసింహ కథానాయకుడి పాత్ర పోషించారని అన్నారు. అన్ని వర్గాలవారు ఈ సినిమాను చూసే విధంగా తీర్చిదిద్దామన్నారు. తన దర్శకత్వంలో ఇది 105 సినిమా అని వివరించారు. కర్ణాటక రక్షణవేదిక ప్రముఖులు గుజ్జల నాగరాజ్, తారిహళ్లి హనుమంతప్ప పాల్గొన్నారు.

సినిమా పోస్టర్ విడుదల చేస్తున్న దర్శకుడు సాయిప్రకాశ్, ఇతరులు

సినిమాలకు ఏకరూప పన్ను

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లలో అన్ని భాషల సినిమాలకు టికెట్ ధర రూ.200 మించకూడదని ప్రభుత్వం ఆదేశించింది. ఏ థియేటర్ అయినా ఒకే విధమైన మనోరంజన పన్ను విధిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరాలు, ఆక్షేపణలు వ్యక్తం చేసేందుకు 15 రోజుల గడువు ఇచ్చారు. కొన్ని థియేటర్లు, మల్టీపెక్స్‌లలో టికెట్ ధరలు ఎక్కువగా ఉండడం, కొత్త సినిమా విడుదల సందర్భంలో వసూలు చేస్తున్న అదనపు నగదు తమకు రావడం లేదని చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల సంఘం ప్రతినిధులు ఆరోపిస్తూ వచ్చారు. టికెట్ ధరల నియంత్రణతో థియేటర్ల అద్దె కూడా తగ్గుతుందని, ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా హాళ్లకు వస్తారని నిర్మాతలు, మండలి ప్రతినిధులు భావిస్తున్నారు.

'బలవంతంగా మతమార్పిడి'

గదగ, న్యూస్‌టుడే : తాను ప్రేమించిన ముస్లిం యువతితో వివాహానికి అంగీకరించిన ఆమె కుటుంబ సభ్యులు చివరి క్షణంలో తన పేరును మార్చారని విశాల్‌కుమార్ అనే యువకుడు బేటగేరి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. నిఖానామాలో తన పేరును విరాజ్ సాబ్ అని మార్చారని ఆక్రోశించాడు. కురహట్టికి చెందిన ఓ యువతితో ఇటీవలే ఆయనకు వివాహమైంది. ముస్లిం, హిందూ మతాచారాలకు అనుగుణంగా గత ఏడాది నవంబరులో వివాహం చేసుకున్నాడు. వివాహం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నిఖానామాలో తన పేరును మార్చారని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భార్య తహసీన్, అత్త బేగం బాను, తన భార్యకు మేనమామ ఇబ్రహీం ఖాన్ దావల్ సాబ్‌లు తన మతాన్ని మార్పిడి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో అభ్యంతరం తెలిపాడు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఎఫ్ఐఆర్ రద్దుకు ఎమ్మెల్యే అర్జీ

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే: రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో తనను 5వ నిందితుడిగా చేర్చడం వెనుక కుట్ర ఉందని ఎమ్మెల్యే భైరతి బసవరాజ్ ఆరోపించారు. తనపై భారతినగర ఠాణా పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. భైరతి తరఫున న్యాయవాదులు దాఖలు చేసి అర్జీ జస్టిస్ కృష్ణకుమార్ పీఠం ముందుకొచ్చింది. బుధవారం మధ్యాహ్నం వరకు విచారణ చేసిన న్యాయమూర్తి గురువారానికి కేసును వాయిదా వేశారు. హత్య కేసులో తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పార్టీ అధ్యక్షుడు విజయేంద్రను కలిసి వివరణ ఇచ్చినట్లు భైరతి తెలిపారు.

'నవంబరులో సీఎం మార్పు తథ్యం'

మంగళూరు, న్యూస్‌టుడే: నవంబరు నెలలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గద్దె దిగడం ఖాయమని మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఆయన బుధవారం సుప్రసిద్ధ కటీలు దుర్గా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని, కడబ తాలూకా సవణూరు ఆరేల్తడిలోని వేర్వేరు ఆలయాలకు వెళ్లారు. పార్టీ మాజీ అధ్యక్షుడు నళిన్‌కుమార్ కటీల్‌తో కలిసి పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేవరాజ అరసుకన్నా ఒక రోజు ఎక్కువ ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తర్వాత ఆ పీఠాన్ని వదిలి పెడతానని కాంగ్రెస్ హైకమాండ్‌కు సిద్ధరామయ్య చెప్పారని తెలిపారు. ఒకవేళ ఆయన సీఎం స్థానాన్ని వీడకపోతే శివకుమార్ పోరాటం చేసి దాన్ని లాక్కొంటారని వ్యాఖ్యానించారు.

హో సూ రు క బు ర్లు

తెలుగు భాషాభివృద్ధే లక్ష్యం

హోసూరు, న్యూస్‌టుడే: తమిళనాడులో తెలుగు భాషాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీ కె.గోపినాథ్ అన్నారు. రాష్ట్రేతర తెలుగు సమాఖ్య అధ్యక్షుడు రాళ్లపల్లి సుందరరావు, కార్యదర్శి ప్రసాద్ కలిసి హోసూరుకు చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి, తెలుగు భాషాభిమాని సీతారామయ్యను తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి, అధికారులను తరచూ సంప్రదించడానికి ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీతారామయ్యను ఎంపీ గోపినాథ్ బుధవారం తన నివాసానికి ఆహ్వానించి ఆయనను సత్కరించారు. అనంతరం గోపినాథ్ మాట్లాడుతూ తెలుగు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సీతారామయ్య చేసే పోరాటానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రేతర తెలుగు సమాఖ్య పదాధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు భాషాభిమానులు చిన్నగుట్టప్ప, వెంకటేష్, మూకండపల్లి నారాయణరెడ్డి, మునిస్వామిరెడ్డి, ఎం.జయరాం, ఉద్దనపల్లి పంచాయతీ మాజీ అధ్యక్షుడు కె.ఎన్.రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామయ్యను సత్కరిస్తున్న ఎంపీ గోపినాథ్ తదితరులు

పాల సమాఖ్య పరిశీలన

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: హోసూరు రోడ్డులోని కర్ణాటక పాల సమాఖ్య, బమూల్ డెయిరీని ఎమ్మెల్సీ, ప్రభుత్వ హామీల సమితి అధ్యక్షుడు టీఏ శరవణ ఇతర సభ్యులతో కలిసి బుధవారం పరిశీలించారు. పాల ప్యాకెట్లు, నాణ్యత, ఇతర ఉత్పత్తుల తయారీ, విక్రయాలను పెంచేందుకు తీసుకుంటున్న చర్యలపై సమాఖ్య సభ్యులతో చర్చించారు. డెయిరీ సేవల విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు కె.గోవిందరాజు, డీఎస్ అరుణ్, నిరాణి హనుమంతప్ప రుద్రప్ప, ప్రశాంత్ సింహనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాల ప్యాకెట్‌ను ప్రదర్శిస్తున్న గోవిందరాజు, శరవణ తదితరులు

మహీంద్ర శాఖల విస్తరణకు చర్యలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా తమ శాఖల సంఖ్యను విస్తరించుకుంటున్నామని మహీంద్ర మోటార్స్ ప్రతినిధి బసేశ్వర్ బెల్లారి తెలిపారు. కనకపుర రోడ్డులో వీవీఎస్ మోటార్స్ కొత్తగా ఏర్పాటు చేసిన శాఖను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కర్ణాటకలో వీవీఎస్ మోటార్స్ 12 శాఖలను నిర్వహిస్తోందని చెప్పారు. తాము కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడుల్లో 137 శాఖలను కలిగి ఉన్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో పైన తెలిపిన రాష్ట్రాల్లో 37వేలకు పైగా వాహనాలు విక్రయించామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దీపక్ సిన్హా, రాజీవ్ సాంప్సై తదితరులు పాల్గొన్నారు.

వివిధ కేసుల్లో నిందితుల అరెస్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న వివిధ నేరాల్లో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఐదు నక్షత్రాల హోటళ్లలో జరిగిన కార్యక్రమాలకు హాజరైన విదేశీ ప్రతినిధుల సంచుల్లో నగదు దొంగిలించారనే ఆరోపణపై హైదరాబాద్ వాసి శ్రీనివాసులును హైగ్రౌండ్స్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 230 అమెరికన్ డాలర్లు, 2వేల థైరాన్, 320 ఆస్ట్రేలియా, 10వేల దావూస్ కరెన్సీతో పాటు రూ.41 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

● ఆటోడ్రైవర్ దర్శన్ హత్య కేసుకు సంబంధించి ఒక నిందితుడు మంజును హెబ్బగోడి పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 13న రాత్రి కొందరు దర్శన్‌ను హత్య చేసి పారిపోయిన విషయం తెలిసిందే.

● 14 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఆటో డ్రైవర్ గుడ్డహళ్లి వాసి దీపు(26)ను మాదనాయకనహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. బాలికకు మాయమాటలు చెప్పి అప్పుడప్పుడు కానుకలు ఇస్తూ నిందితుడు అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే: వేగంగా సంచరిస్తున్న సిమెంట్ మిక్సర్ లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మిట్టకెరె- బీకేనగర వాసి ఆయేషాఖానం(30) మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి బాణసవాడి సంచార పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న ఆమె విధులు ముగించుకుని రాత్రి 9 గంటల సమయంలో ద్విచక్ర వాహనంలో వస్తుండగా భద్రప్ప లేఅవుట్ వద్ద వేగంగా దూసుకొచ్చిన సిమెంట్ మిక్సర్‌లారీ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ దిలీప్‌కుమార్‌ను స్థానిక పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

నేడు దర్శన్ బెయిలుపై విచారణ

బెంగళూరు (గ్రామీణ) న్యూస్‌టుడే: చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రా గౌడ, ఇతర నిందితులకు ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన బెయిలుపై సర్వోన్నత న్యాయస్థానంలో గురువారం విచారణ జరగనుంది. బెయిలు రద్దు చేయాలని కోరుతూ నగర పోలీసులు వేసుకున్న అర్జీపై ఇప్పటివరకు విచారణ వాయిదా పడుతూ వస్తోంది. సర్వోన్నత న్యాయస్థానంలో వేసవి సెలవులు పూర్తవడంతో పీఠం ముందు విచారణ జరుగుతుందని పోలీసుల తరఫు న్యాయవాదులు తెలిపారు.

పాఠకులు ఎక్కువ-వసతులు తక్కువ

ఇదీ పావగడ గ్రంథాలయం తీరు

పావగడ, న్యూస్‌టుడే: పావగడ పట్టణం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్నత చదువులు ముగించి ఉద్యోగాల వేటలో తలమునకలై ఉన్నారు. ఈక్రమంలో వివిధ పోటీ పరీక్షలు రాయడానికి వర్తమాన అంశాలు, సాధారణ పరిజ్ఞానం సముపార్జనకు ఆరాటపడుతున్నారు. పట్టణంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం పక్కన శిథిలావస్థకు చేరిన ఓ గదిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆశ్రయించి అవస్థలు పడుతున్నారు. మరోవైపు గ్రంథాలయ వేళల్లో విశ్రాంత ఉద్యోగులు నిరుద్యోగులతో కలిసి ఒకేసారి దుస్థితికి చేరిన గదిలో కూర్చొని చదవడానికి వీల్లేక పోతుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం 20మంది కూర్చునేందుకు వసతి ఉన్న చిన్న గదిని గ్రంథాలయంగా ఎలా ఏర్పాటు చేస్తారని మండిపడుతున్నారు. పైగా వర్షం కురిస్తే గది పైకప్పు ఉరుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కొందరు పాఠకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పీహెచ్‌డీ పట్టభద్రుడు ఎన్.మల్లికార్జున మాట్లాడుతూ వేలాది విద్యార్థులు, పాఠకులు ఉన్న పట్టణంలో చిన్న గదిలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు లేకపోవడంతో నిరుద్యోగులు, విద్యార్థులు తుమకూరు, బెంగళూరు నగరాలకు వెళ్లి అద్దె గదులు తీసుకొని అక్కడి గ్రంథాలయాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యూస్‌టుడే గ్రంథాలయ సహాయకుడు టి.కె.బసవరాజు దృష్టికి తేగా ఆయన స్పందించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు లేకపోవడం వాస్తవమేనన్నారు. గది చిన్నగా ఉండటంతో పాఠకులకు ఇబ్బందిగానే ఉందని, పట్టణానికి సమీపంలో బాబా ఆలయం వద్ద కొత్త గ్రంథాలయానికి ప్రభుత్వం స్థలం కేటాయించిందని చెప్పారు. త్వరలోనే భవన నిర్మాణం చేపడతామని ఉన్నతాధికారులు తెలిపారని ఆయన వివరించారు.

శిథిలావస్థలోని గ్రంథాలయ గది

కానిస్టేబుల్ వక్రబుద్ధిపై ఫిర్యాదు

మంగళూరు, న్యూస్‌టుడే: తన భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన గృహిణిపై కావూరు ఠాణాలో పనిచేస్తున్న చంద్రనాయక్ లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలిని ఆమె భర్త బెదిరించి తన స్నేహితుల ఇళ్లకు పంపించేవాడు. ఆమె వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు చరవాణితో వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తూ వచ్చాడు. భర్త పనులతో విసిగిపోయి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వస్తే, ఆమెపై చంద్రనాయక్ లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డాడు. బాధితురాలు కావూరు ఠాణాలో న్యాయం దొరకదని కంకనాడి ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కార్యాచరణ చేపట్టి ఆమె భర్తతో పాటు కానిస్టేబుల్ చంద్రనాయక్‌ను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

గ్యారంటీ పథకాలు కొనసాగుతాయి

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు గ్యారంటీ పథకాలను కొనసాగిస్తామని రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి స్పష్టం చేశారు. శక్తి పథకం కింద ప్రభుత్వ బస్సుల్లో 500 కోట్ల సార్లు మహిళలు సంచరించిన సందర్భంగా బుధవారం ఇక్కడి బీటీఎం లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్యారంటీ పథకాలను నిలిపివేస్తారని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పేదల సంక్షేమ పథకాలంటే భాజపా నేతలకు చిన్నచూపని, ఆ పథకాల రద్దుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. శక్తితో పాటు గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్నభాగ్య తదితర పథకాలను కొనసాగించి తీరుతామన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ మంజునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రామలింగారెడ్డి, మాజీ మేయర్ మంజునాథ్‌రెడ్డి తదితరులు

ముగిసిన ఎన్‌సీసీ శిక్షణ శిబిరం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: నగరంలోని మూడబిదిరే ఆళ్వాస్ విద్యాగిరి ఆవరణలో ఎన్‌సీసీ, కర్ణాటక బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పది రోజుల వార్షిక శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. మంగళూరులోని ఎన్‌సీసీ సమూహ ముఖ్య కార్యాలయానికి చెందిన వివిధ బెటాలియన్ల నుంచి 598 మంది క్యాడెట్లు శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ సమూహ (గ్రూప్) కమాండర్ కర్నల్ విరాజ్ కామత్ మాట్లాడుతూ శిబిరంలో నేర్చుకున్న అంశాలను నిరంతరం సాధన చేస్తూ ఉండాలన్నారు. అవి క్రమశిక్షణ, దేశభక్తి, ఓర్పు, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మైసూరులో త్వరలో జరుగనున్న థల్ సేనా పోటీలకు ఎన్‌సీసీ క్యాడెట్లను సిద్ధం చేసేందుకు నిర్వహించిన ఈ శిబిరంలో ఫైరింగ్, బ్యాటిల్‌క్రాఫ్ట్, డ్రిల్, రైఫిల్ నిర్వహణ, ఫీల్డ్‌క్రాఫ్ట్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కర్ణాటక బెటాలియన్ కర్నల్ రాహుల్‌చౌహాన్, పాలనాధికారి లెఫ్టినెంట్ కర్నల్ గురీందర్‌సింగ్, సుబేదార్ మేజర్ ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరార్థులను అభినందిస్తున్న విరాజ్‌కామత్, రాహుల్‌చౌహాన్ తదితరులు

నిల్వ నీటితో అప్రమత్తం

బెంగళూరు (కుమారస్వామి లేఅవుట్), న్యూస్‌టుడే: వర్షకాలం నేపథ్యంలో సేకరించి నిల్వచేసే నీరు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, లేదంటే రకరకాల వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని సింటెక్స్ సంస్థ ఎండీ యశోవర్ధన్ అగర్వాల్ తెలిపారు. సురక్షిత వాడుక నీరు అవసరమని, వర్జిన్ ప్లాస్టిక్‌తో తయారు చేసిన నీటి ట్యాంకులను వినియోగించాలని సూచించారు. నాసిరకం ట్యాంకులను వాడితే నీటిలో బ్యాక్టీరియా పెరిగి అనారోగ్యం పాలవుతారని అన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

రాతపుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఆసరే సంస్థ ప్రతినిధులు

బెంగళూరు (బ్యాటరాయనపుర), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థానాలు అందుకుంటారని ఆసరే సేవా సంస్థ అధ్యక్షుడు ఆర్.జయరామిరెడ్డి అన్నారు. ఆయన ఇక్కడి మోహన్‌కుమార్ నగరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు, సంచులందజేసి మాట్లాడారు. దాతల సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుని బాగా చదవాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది తమ సంస్థ నిరుపేద విద్యార్థులకు చేయూత ఇస్తుందన్నారు. ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆనంద్, సునీల్, కుమార్, భరత్‌సింగ్, రాజు, నంజుండయ్య, నారాయణస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాసరహళ్లి నియోజకవర్గ ప్రగతే ధ్యేయం

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే: దాసరహళ్లి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే మునిరాజు అన్నారు. ఆయన బుధవారం హెగ్గనహళ్లి వార్డులో తారురోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటికే హెగ్గనహళ్లి వార్డులోని పలు వీధుల్లో సీసీ రోడ్లు వేశామన్నారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను నాణ్యతగా వేగంగా చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయన దృష్టికి పలు సమస్యలు తెచ్చారు. డ్రైనేజీని సక్రమంగా శుభ్రం చేయడం లేదని, చెత్తాచెదారం తొలగించడం లేదన్నారు. స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని బీబీఎంపీ అధికారులను ఆదేశించారు.

తారురోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు తదితరులు

పౌర కార్మికుల సేవలు అనన్యం

సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటున్నారంటే అది పౌర కార్మికుల సేవల ఫలితమేనని భాజపా శెట్టిహళ్లి వార్డు అధ్యక్షుడు బి.సురేష్ అన్నారు. ఆయన బుధవారం మహిళా పౌర కార్మికులకు తన సొంత డబ్బుతో వెచ్చించి కొన్న చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. వీధులు, రహదారుల్లో చెత్తాచెదారం తొలగించడంతో పాటు మురుగుకాలువలను శుభ్రం చేసి ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చూస్తున్నారని వారిని కొనియాడారు. కరోనా వేళ వారందించిన సేవలకు ఎన్నటికీ విలువ కట్టలేమన్నారు. **-న్యూస్‌టుడే, బెంగళూరు (జాలహళ్లి)**

విద్యార్థులకు పుస్తకాల సంచుల పంపిణీ

నగరంలోని నజక్కూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్, సోమలరాజు ఫౌండేషన్ల ఆధ్వర్యంలో పుస్తకాల సంచులు, జామెట్రీ బాక్సులు, తాగునీటి సీసాలు, రాత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ల గౌరవాధ్యక్షుడు డాక్టర్ రుద్రరాజు వెంకటరవి మాట్లాడుతూ తమ సంస్థ చేపట్టిన విద్యా ప్రాజెక్టులో భాగంగా పేద విద్యార్థులకు సంచులు, పుస్తకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. గతేడాది 20 ప్రభుత్వ పాఠశాలల్లో 750 మంది విద్యార్థులకు వీటిని ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. **-న్యూస్‌టుడే, బెంగళూరు (యలహంక)**

కోటే మారమ్మకు మహాహారతి

శిర (తుమకూరు), న్యూస్‌టుడే: తుమకూరు జిల్లా శిర తాలూకా కేంద్రంలోని గ్రామ దేవత కోటే మారమ్మ తల్లికి భక్తులు మహా హారతి సమర్పించారు. శిరతో పాటు కల్లుకోటే, ఓజుకుంటే, ఎమ్మెరహళ్లి, అరేహళ్లి, గజమారనహళ్లి, గుడ్డదహట్టి, చెన్ననకుంటే తదితర గ్రామాలతో పాటు ఆంధ్ర సరిహద్దు మండలాలు అగళి, అమరాపురం, రొళ్లలోని గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి మహాహారతి సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయం కిటకిటలాడింది. ప్రతి ఇంటిలో పండగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రత్యేకాలంకారంలో మారమ్మ తల్లి

ఎమ్మెల్యే జయచంద్ర దర్శనం: మారమ్మ తల్లిని శిర ఎమ్మెల్యే టి.బి.జయచంద్రతో పాటు మాజీ ఎమ్మెల్యే రాజేష్‌గౌడ, ఎమ్మెల్సీ చిదానందగౌడ, ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకొని పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి రైతులు, ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే జయచంద్ర తెలిపారు.

అమ్మవారి దర్శనానికి వేచిఉన్న భక్తులు

బీసీ రాయ్ ట్రోఫీకి కర్ణాటక జట్టు ఎంపిక

సంఘం ప్రతినిధి కుమార్ తదితరులతో జట్టు క్రీడాకారులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో ఈ నెల 20 నుంచి 30 వరకు జరగనున్న బీసీరాయ్ ట్రోఫీ జాతీయ జూనియర్ (బాలుర) ఫుట్‌బాల్ పోటీలో తలపడనున్న కర్ణాటక జట్టును ఎంపిక చేశారు. బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ ఆటగాడు నితిన్‌బద్రి కెప్టెన్‌గా ఉన్న ఈ జట్టులో ఇతర క్రీడాకారుల జాబితాను కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఎం.కుమార్ బుధవారం విడుదల చేశారు. ఇందులో షాన్‌చౌదరి, అగ్రీం గంగ్‌వర్, ఉమేర్ సోయఫ్, అమరన్‌బిర్‌జిత్ సింగ్, శ్రేయస్ పాటీల్, స్వరూప్ సురద్, పవీష్ కుమార్, సందీప్ సింగ్, తియమ్ సంబే, హృషికేష్ చరణ్, అర్విన్ చిరాక్కర, తరుణ్ దేవ్, రిషాన్ చౌదరి, ఎల్‌కే యువన్, హిమగ్న సన్యాల్, నోహ అరుణ్, కార్తిక్ మనకందన్, రిదిత్ మహేశ్వరి, ఏపీ అధినాథ్ ఉన్నారు. ప్రధాన కోచ్‌గా డీఎస్ గోవర్ధన్, సహాయక కోచ్‌గా బి.రమేష్, మేనేజర్‌గా ఎస్.శివ, ఫిజియోథెరపిస్ట్‌గా నవనీత్ భరద్వాజ్ వ్యవహరించనున్నారు.

న్యాయశాస్త్రంపై అవగాహన తప్పనిసరి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: సమాజంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు తప్పనిసరిగా న్యాయశాస్త్రంపై కనీస అవగాహన పెంచుకోవాలని జాతీయ న్యాయ కళాశాల ప్రతినిధి సుధీంద్ర అన్నారు. బుధవారం బెంగళూరు నగర విశ్వ విద్యాలయంలో సమాజ శాస్త్ర విభాగం 'సమాజంలో న్యాయశాస్త్రం పాత్ర' అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సుధీంద్ర పాల్గొని మాట్లాడారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న దౌర్జన్యాలు, బాల్య వివాహాలు, గృహహింస, వరకట్న వేధింపులు, అవినీతి తదితరాలను ఎదుర్కోవాలంటే చట్టంపై ఎంతోకొంత అవగాహన ఉండాలన్నారు. హక్కుల ఉల్లంఘన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పోక్సో తదితర చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, కంపెనీల్లో మహిళలపై జరిగే దౌర్జన్యాల అడ్డుకట్టకు తప్పనిసరిగా సమితులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఆయా సంస్థల యాజమాన్యాలపై ఉందని అన్నారు. ప్రజలు ఉచిత న్యాయ సేవల సదుపాయాన్ని అందించేందుకు స్వయం సేవా సంస్థలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సమాజశాస్త్ర విభాగం ముఖ్యురాలు ప్రొ.రిత్తికాసిన్హా, అధ్యాపకుడు డా.సంగప్ప, ఇతర విభాగాల ఉపన్యాసకులు పాల్గొన్నారు.

సంగప్ప, రిత్తికాసిన్హా తదితరుల మధ్య జ్ఞాపిక అందుకుంటున్న సుధీంద్ర

అభివృద్ధి పథంలో తుముల్

తుమకూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని నందిని నెయ్యిని తిరుమలలో తయారు చేస్తున్న శ్రీవారి ప్రసాదంలో వినియోగిస్తుండటం చాలా ఆనందంగా ఉందని తుమకూరు పాల సంఘం (తుముల్) అధ్యక్షుడు, పావగడ ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ అన్నారు. ఆయన బుధవారం తితిదేకు పంపుతున్న నెయ్యి ట్యాంకర్‌కు పచ్చజెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తుముల్‌లో ప్రస్తుతం రోజూ 10.50 లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతోందన్నారు. అందులో బెంగళూరుకు 1.95 లక్షలు, తుమకూరుకు 1.20 లక్షల లీటర్ల పాలు పంపిస్తున్నట్లు చెప్పారు. కేరళలో సుమారు 50వేల నుంచి 60వేల లీటర్లు, ముంబయిలో లక్ష లీటర్ల పాల విక్రయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం క్షీరభాగ్య పథకం కింద రోజూ పాఠశాలల పిల్లలకు తాగడానికి 80 వేల లీటర్ల పాలు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. లక్ష లీటర్ల పెరుగు, నాలుగు ట్యాంకర్ల నెయ్యి అమ్ముతున్నట్లు చెప్పారు. మొత్తం మీద తుముల్ దినాదినాభివృద్ధి చెందుతోందన్నారు. తుమకూరు మిల్క్ యూనియన్‌కు పాలందించే పాడి రైతులకు ఎలాంటి బకాయిలు లేకుండా బట్వాడా చేస్తున్నట్లు తెలిపారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాలక మండలి డైరెక్టర్లు అన్నివిధాలా సహకారం ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో తుముల్ డైరెక్టర్లు డి.కృష్ణకుమార్, మహాలింగప్ప, ఎం.కె.ప్రకాష్, భారతీ శ్రీనివాస్, చిక్కనాయకనహళ్లి ప్రకాష్, నంజేగౌడ, నాగేష్‌బాబు, సిద్ధలింగయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఎండీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు వెళుతున్న నెయ్యి ట్యాంకర్‌కు పచ్చజెండా ఊపుతున్న ఎమ్మెల్యే వెంకటేష్ తదితరులు

కొల్లాపురమ్మకు విశేష పూజలు

తుమకూరు నగర పరిధి హనుమంతపురంలోని పేటే కొల్లాపురమ్మ ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు చేసి ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గురువారమూ పూజలు కొనసాగుతాయని, అమ్మవారిని ఎమ్మెల్యేలు సురేష్‌గౌడ, జ్యోతి గణేష్ తదితరులు దర్శించుకుంటారని పాలక మండలి సభ్యులు తెలిపారు. **-న్యూస్‌టుడే, తుమకూరు**

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

శివ అభిమానుల దీక్షాకంకణం

దావణగెరె, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ త్వరలో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ అభిమానులు దావణగెరె నగర దేవత దుర్గమ్మ దేవికి మొక్కులు మొక్కుకున్నారు. ఆలయం ఆవరణలో 101 కొబ్బరికాయలు కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, 135 స్థానాల్లో ఘన విజయం సాధించేందుకు శివకుమార్ కారణమని డీకే శివకుమార్ అభిమానుల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ పేర్కొన్నారు. సిద్ధరామయ్య రెండున్నరేళ్ల పాలన అనంతరం శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారని అభిమానులు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. దుర్గమ్మ దేవి ఆశీస్సులతో తమ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

'గాలి' ఆలయ నిర్వాహకులకు హైకోర్టులో చుక్కెదురు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: మైసూరు రోడ్డు గాలి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనపరుచుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దేవాలయ ట్రస్టు సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలకు ఆక్షేపణలు తెలిపేందుకు ప్రభుత్వానికి జస్టిస్ సునీల్ దత్ యాదవ్ అవకాశం కల్పించి విచారణను వాయిదా వేశారు. ట్రస్టు నిర్వహణలో పారదర్శకత లేదని, హుండీలో కానుకలను లెక్కించే సమయంలో వాటిని కొందరు దొంగిలిస్తున్నట్లు సీసీ కెమెరా ఫుటేజ్‌లలో రికార్డయింది. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వస్తున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ పరిధిలోకి ఆ ఆలయాన్ని తీసుకువచ్చామంటూ అధికారులు ఇప్పటికే వివరణ ఇచ్చారు.

గణితంతో ఉపాధి అవకాశాలు అధికం

వేదికపై ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ చెన్నప్ప

రాయచూరు, న్యూస్‌టుడే: లెక్కలపై విద్యార్థుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, అధ్యాపకులపైనే ఉందని మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. చెన్నప్ప అన్నారు. ఆయన బుధవారం విశ్వవిద్యాలయం సభా భవనంలో పీజీ (గణిత) విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లెక్కలు చదివితే ఉపాధి అవకాశాలు ఎక్కువ దొరుకుతాయన్నారు. గణిత విభాగం ముఖ్యుడు ఆచార్య పి. భాస్కర్ ప్రసంగిస్తూ పీజీ గణితం అభ్యర్థులకు భారీ డిమాండు ఉందన్నారు. విద్యాభ్యాసం ముగిసినా నిరంతర సాధన చేస్తుంటే గణితంపై పట్టు సడలదన్నారు. ఒకవైపు ప్రైవేటు విద్యాలయాల్లో పనిచేస్తూ, మరోవైపు ట్యూషన్లు చెప్పుకొని అధికంగా ఆర్జించేందుకు అవకాశాలు దండిగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప రిజిస్ట్రార్ వెంకటేష్, ఆచార్యులు పార్వతి, విద్యార్థి సంక్షేమ అధికారి బిరాదార్, అతిథి అధ్యాపకులు మహాలక్ష్మి, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

రైల్వే వంతెనలు మంజూరు

సంచార రద్దీ కష్టాలకు చెక్

విద్యాభారతి పాఠశాల సమీపంలోని కింది వంతెన

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా పరిధిలో నాలుగు రహదారి ఉపరితల వంతెన(ఆర్‌వోబీ)ల నిర్మాణానికి రైల్వే శాఖ పచ్చజెండా ఊపింది. దీనిపై దక్షిణమధ్య రైల్వే జోన్ (సికింద్రాబాద్) జీఎం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. గత వారం టెండర్లు ఆహ్వానించారు. మంత్రాలయం(హనుమాపుర)-మటమారి (లెవెల్‌క్రాసింగ్ 209 కి.మీ.) మధ్య ఒకటి, మర్చటాల్- రాయచూరు మధ్య రెండు వంతెనలు (లెవెల్ క్రాసింగ్ 216, 217 కి.మీ.), రాయచూరు-యరమరస్ (లెవెల్ క్రాసింగ్ 219 కి.మీ.) మధ్య ఒక వంతెన నిర్మిస్తారు. రోజూ ఈ మార్గాల మీదుగా 30పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు, గూడ్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. అవి ఏ సమయంలో వస్తాయో తెలియక వాహనదారులు, పాదచారులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేస్తున్నారు. పాఠశాలల ప్రారంభం, విడిచే వేళల్లో లెవెల్ క్రాసింగ్ వద్ద ఆటోలు చాలాసేపు నిలిచిపోవాల్సి వస్తోంది. దీనివల్ల విద్యార్థులు సకాలంలో విద్యాలయాలు, ఇళ్లకు చేరుకోలేకపోతున్నారు. రెండేళ్ల క్రితం మటమారి స్టేషన్ దగ్గర్లో ఒక వంతెన కట్టారు. పైన తెలిపిన నాలుగు ప్రాంతాల్లో ఆర్వోబీలు కావాలని ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రైల్వే అభివృద్ధిపై దృష్టి సారించిన నేపథ్యంలో ఏకకాలంలో నాలుగు వంతెనలు మంజూరయ్యాయి. ఇవి పూర్తయితే సంచార రద్దీ సమస్య తీరిపోవడమే కాకుండా ప్రమాదాలకు కళ్లెం పడుతుంది. 2009-14 మధ్య స్థానిక విద్యాభారతి పాఠశాలకు దగ్గర్లో కింది వంతెన నిర్మించారు. ఇదే అవధిలో రాయచూరు పరిధి లింగసూగూరు ఉపరితల వంతెనను వెడల్పు చేశారు.

దీపకాంతుల్లో తళుకులీనుతున్న కోట

శోభాయమానంగా బస్తాండు కోట

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరును సుందర నగరంగా మార్చేందుకు చేపట్టిన డెమోలో భాగంగా మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్టాండు సమీపంలోని కోటను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. జిల్లా పాలనాధికారి నితీష్, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర వీక్షించారు. బెంగళూరు విధానసౌధ మాదిరి రాయచూరు కోటలు సుందరంగా ఉండేలా చేయాలని లెక్సా లైటింగ్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సాంకేతిక బృందానికి వారు సూచించారు. జాతీయ పండగలు ఆగస్టు 15, జనవరి 26, సెప్టెంబరు 17 (కల్యాణ కర్ణాటక విమోచన దినోత్సవం)న, నవంబరు 1 కన్నడ రాష్ట్ర అవతరణ రోజున కోటల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అక్కడికి వచ్చే ప్రజలు మెచ్చుకునేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కోరారు. బసవేశ్వర కూడలి నుంచి బస్తాండు కోట వరకు, బస్తాండును ఆనుకుని ఉన్న కోట గోడకు కలిపి మొత్తం 400 విద్యుద్దీపాలు అమర్చేందుకు సిద్ధంగా ఉన్నామని సాంకేతిక నిపుణులు తెలిపారు.

యరగేరాకు ఆరోగ్య కేంద్రం అవసరం

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సమితి ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా యరగేరా ఫిర్కాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ తాలూకా సమితి ప్రతినిధులు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దినేష్ గుండూరావుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం సమితి అధ్యక్షుడు మహ్మద్‌అనీస్ నేతృత్వంలో ఇక్బాల్ హుసేన్, భీమేశ్, జిలానీ, ఫయాజ్, చంద్రశేఖర్ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. యరగేరా దాని చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలకు దగ్గర్లో ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో వైద్యం కోసం నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూరంగా ఉన్న గుంజళ్లిలో కేంద్రం ఉన్నా, వైద్యులు సమయానికి రావడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రాలయం రహదారి కావడంతో వాహనాల రద్దీతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, క్షతగాత్రులను తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో లేదని ఫిర్యాదు చేశారు.

నీరు అక్రమంగా మళ్లిస్తే కఠిన చర్యలు

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకాలోని డిస్ట్రిబ్యూటరీ నంబర్-76 పరిధిలోని ఉప కాలువ-3 వివిధ చోట్ల తూములను ఏర్పాటు చేసి నీటిని అక్రమంగా తరలిస్తున్న మోతుబరి రైతులపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్ష సమితి డిమాండ్ చేసింది. బుధవారం సమితి ఆధ్వర్యంలో హిరేకొట్నేకల్ నీటి పారుదల శాఖ కార్యాలయం వద్ద నక్కుంది గ్రామ రైతులు నిరవధిక ధర్నాకు దిగారు. డిస్ట్రిబ్యూటరీకి అక్రమంగా తూములు ఏర్పాటు చేసుకుని నీటిని అక్రమంగా తరలిస్తుండటంతో కాలువ దిగువ ప్రాంతాల్లోని రైతుల చేలు ఎండిపోతున్నాయన్నారు. అక్రమంగా సాగునీటి సదుపాయం కల్పించడంలో నీటిపారుదల శాఖ అధికారుల పాత్ర ఉందన్నారు. అక్రమాలకు పాల్పడిన నీటిపారుదల శాఖ ఏఈఈ ఈశ్వర్, జేఈ రమేష్, లక్ష్మీపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 50 ఎకరాలకు పైగా అక్రమంగా నీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ప్రముఖులు బసవరాజ్ నక్కుంది, తిమ్మణ్ణ బాగలవాడ, హులిగెప్ప, వీరేశ్, శివమహాంతేశ్ పాల్గొన్నారు.

'ప్రియాంక్ ఖర్గే.. పదవి నుంచి వైదొలగండి'

ప్రియాంక్‌పై విమర్శలు గుప్పిస్తున్న వీరనగౌడ పాటిల్

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విపరీతంగా వేళ్లూనుకుంది.. దీనికి కారణం ఐటీ-బీటీ మంత్రి ప్రియాంక్ ఖర్గేనే అని, ఆయన అనుచరులూ.. అప్పులే ఈ మాఫియా నాయకులని భాజపా రాయచూరు జిల్లా అధ్యక్షుడు వీరనగౌడ పాటిల్ లెక్కిహాళ ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేనంతగా కలబురగి, బెంగళూరు, మంగళూరుల్లో డ్రగ్స్ వీధి సరకుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా అనేక మంది యువత, బడి పిల్లలు కూడా డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని తెలిపారు. ఆయన బుధవారం సింధనూరులో విలేకరులతో మాట్లాడుతూ ఖర్గేపై మూడు ప్రతుల చిట్టా విడుదల చేశారు. ఇటీవల డ్రగ్స్ కేసులో మహారాష్ట్ర పోలీసులకు చిక్కిన లింగరాజ్ కణ్ణి మంత్రి ప్రియాంక్‌కు ఆప్తుడే అన్నారు. మంత్రి పదవికి న్యాయం చేయని ఆయన నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రానికి రావాల్సిన అనేక సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని దుయ్యబట్టారు. వీటన్నిటికీ నైతిక బాధ్యత వహిస్తూ తక్షణం మంత్రి ప్రియాంక్ తన పదవికి రాజీనామా చేయాలని వీరనగౌడ డిమాండ్ చేశారు. ప్రముఖులు ఎం. దొడ్డబసవరాజ్, యంకప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాంపూరులో ఎమ్మెల్సీ పర్యటన

అర్జీని చదువుతున్న ఎమ్మెల్సీ వసంత్‌కుమార్

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు నగరపాలక సంస్థ పరిధి రాంపూరు (35 వార్డు)లో బుధవారం పర్యటించిన ఎమ్మెల్సీ వసంత్‌కుమార్ దృష్టికి ప్రజలు పలు సమస్యలు తెచ్చారు. మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, భూగర్భ డ్రైనేజీల నిర్వహణ సక్రమంగా చేయడం లేదని, రథోత్సవం జరుపుకొనే స్థలంపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన వసంత్ నగరపాలక సంస్థ అధికారులతో చరవాణిలో మాట్లాడి మురుగు కాల్వలను తరచూ శుభ్రం చేయాలని, ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాలని, అదనంగా మరుగుదొడ్లను కట్టించాలని ఆదేశించారు. ఇతర మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్సీ నిధి నుంచి ఆర్థిక సాయాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కేపీసీసీ ప్రతినిధి రజాక్ ఉస్తాద్, జిల్లా కాంగ్రెస్ బీసీ విభాగం అధ్యక్షుడు మురళీయాదవ్, నాయకులు ఇక్బాల్ అహ్మద్, శ్రీనివాస సింధె, అంజినకుమార్ తదితరులున్నారు.

వైద్యాధికారికి సూచనలు చేస్తున్న నితీష్

ట్రామాకేర్ సెంటర్ పరిశీలన

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారి నితీష్ బుధవారం ఒపెక్ ఆసుపత్రిని సందర్శించారు. దాని ఆవరణలో నిర్మాణ దశలో ఉన్న ట్రామాకేర్ సెంటర్‌ను పరిశీలించారు. పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయించాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం వైద్యులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కొత్త వైద్య విభాగాలను తెరవాలని, రోగులకు ఇంకా మెరుగైన చికిత్సలు అందించాలని కోరారు. కార్డియాలజీ కేంద్రాన్ని మరింత బలోపేతం చేయాలని సలహా ఇచ్చారు. ఒపెక్ వెలుపల రోగుల బంధువులు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బెంచీలను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఇక్కడ మెరుగైన వైద్యం, నిపుణులైన వైద్యులున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఆయన వెంట ఆసుపత్రి నిర్దేశకుడు డాక్టర్ బి. హెచ్. రమేష్, ప్రత్యేక అధికారి రమేష్ సాగర్, పరిపాలనాధికారిణి నీల ప్రభ, డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు, సర్జన్ విజయశంకర్ ఉన్నారు.

దేవనహళ్లి.. చందన కల్పవల్లి!

టిప్పు సుల్తాన్ తండ్రి హైదరాలీ నిర్మించిన దేవనహళ్లి కోట



దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయంలోని రెండో టర్మినల్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : వైమానికరంగంలో పేరొందిన సంస్థల స్థాపనకు నెలవుగా విరాజిల్లిన దేవనహళ్లి పరిసరాలు మరోసారి వార్తల్లోకెక్కాయి. ఎంతో విలువైన ద్రాక్ష, పంపర పనస, పూలసాగుకు పెట్టింది పేరైన బెంగళూరు నగర శివార్లలోని ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి కోసం సుమారు రెండు వేల ఎకరాలను స్వాధీనం చేసుకోవాలనే సర్కారు ఆలోచనను రైతులు వ్యతిరేకించి.. పోరాడి నెగ్గారు. ఒక్క వ్యవసాయానికే కాదు.. పర్యాటక, చారిత్రకాంశాల్లోనూ పేరెన్నికగన్న దేవనహళ్లి.. కన్నడనాట అత్యంత అద్భుత సందర్శన ప్రాంతంగా విరాజిల్లుతోంది. దేవనహళ్లికి చేరువలోనే కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు జాతీయ రహదారి, రైల్వే వ్యవస్థ సమకూరడంతో పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ద్రాక్ష, పంపర పనస సాగుకు చక్కని గుర్తింపు ఉన్న ఈ ప్రాంతంలో కర్ణాటక ద్రాక్ష మండలితో పాటు, పలు ప్రైవేటు కంపెనీలు ద్రాక్షసవాన్ని తయారు చేసే పరిశ్రమలను నెలకొల్పాయి. చిక్కబళ్లాపురతో పాటు ద్రాక్ష సాగు చేసే ప్రాంతాలకు చెందిన రైతులు ఇక్కడి నర్సరీల నుంచే మొక్కలను కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. కొన్ని సంస్థలు 'వైన్ టూరిజం' నిర్వహిస్తున్నాయి. టిప్పుసుల్తాన్ తండ్రి హైదరాలీ 17వ శతాబ్దంలో నిర్మించిన కోట ఇక్కడే చూడొచ్చు. నేటికీ అది భద్రంగా ఉంది. టిప్పు జన్మస్థలం కూడా దేవనహళ్లే. కోట గోడల్లోని రాళ్లను తీసుకువెళ్లిన కొందరు స్థానికులు ఇళ్ల పునాదులకు వినియోగించుకుంటూ వచ్చారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం ఇప్పుడు కోట సంరక్షణకు చర్యలు చేపట్టింది. దేవనహళ్లికి చేరువలోనే కనిపించే నందిహిల్స్‌పై టిప్పు సుల్తాన్ తన విశ్రాంతి మందిరాన్ని నిర్మించుకున్నారు. శత్రువులను విచారించాక.. కొండపై నుంచి కిందకు తోసి చంపేసే వాలు ప్రాంతాన్ని 'టిప్పు డ్రాప్'గా వ్యవహరిస్తారు. వేసవిలోనూ చల్లగా ఉండే ఈ కొండను బ్రిటిష్ దొరలు విడిదిగా చేసుకున్నారు. తమ కోసమే బెంగళూరు నుంచి చిక్కబళ్లాపుర వరకు బ్రిటిష్ పాలకులు రైలు మార్గాన్ని ఏర్పాటు చేశారు. వందేళ్లకు పైబడిన ఈ మార్గంలోని రైల్వే స్టేషన్లను అప్పటి తరహాలోనే పునరుద్ధరణ చేసి- సాంస్కృతిక వైభవాన్ని చాటుతున్నారు. 'నంది' సానువుల్లోని భోగనందీశ్వరుని స్వామి ఆలయానికి సుమారు వెయ్యేళ్ల చరిత్ర ఉంది. విఖ్యాత ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య నివాసం, సమాధి ఇక్కడికి సమీపంలోని ముద్దేనహళ్లిలోనే విస్తరించాయి. చిక్కబళ్లాపుర సమీపంలో ఈషా ఫౌండేషన్ నిర్మించిన ఆదియోగి విగ్రహం పనులు పూర్తయ్యాక బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశీ పర్యాటకులు వచ్చి వెళుతున్నారు. ఆయా పర్యాటక కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు పర్యాటక శాఖ ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ప్రస్తావనార్హం.

సూర్యోదయాన్ని వీక్షించేందుకు నంది బెట్టపై ఏర్పాటు చేసిన మంచె



భోగనందీశ్వరుని ఆలయంలో బొమ్మల కొలువుగా స్తంభాలు

భోగనందీశ్వరుని ఆలయ ఆవరణలోని పుష్కరిణి

కృష్ణవేణిలో పెరిగిన ప్రవాహ ఉద్ధృతి

రాయచూరు, న్యూస్‌టుడే: నదీ పరివాహక ప్రదేశంలో కురుస్తున్న జోరు వానల నేపథ్యంలో కృష్ణమ్మలో తిరిగి ప్రవాహం పుంజుకుంది. ఆలమట్టి, నారాయణపుర ఆనకట్టల ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో మంగళవారంతో పోలిస్తే పెరిగింది. బుధవారం సాయంత్రం ఆలమట్టి జలాశయంలోకి 58,833 క్యూసెక్కుల వరద నీరు దుముకుతుంటే, దిగువకు 70వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపురలోకి 45వేల క్యూసెక్కులు చేరుతుంటే, నదికి, జల విద్యుత్తు ఉత్పాదనకు 65,955 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆలమట్టిలో 98.583 శతకోటి ఘనపుటడుగుల నీటి మట్టం నమోదైంది. మరో 1.417 టీఎంసీల నీరు చేరితే శత టీఎంసీలకు చేరుకుంటుంది. ఒకటి, రెండు రోజుల్లో ఇది సాధ్యపడుతుందని కృష్ణ జలభాగ్య నిగమ ఇంజినీర్లు అంచనా వేస్తున్నారు. నారాయణపుర 30.435 శతకోటిఘనపు అడుగుల నిల్వతో గరిష్ఠ మట్టానికి చేరువైంది.

ఘనంగా ధన్వంతరి హోమం

హోమం ఆచరింపజేస్తున్న తోలేటి రామచంద్ర సోమయాజి

సింధనూరు, న్యూస్‌టుడే: స్థానిక పీడబ్ల్యూడీ క్యాంపులోని శ్రీసత్యమారుతీ ఆలయంలో జయతీర్థుల ఆరాధన మహోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కైంకర్యాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా జరిగిన ధన్వంతరి హోమాన్ని భక్తులు భక్తితో తిలకించారు. ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, అలంకార సేవ అనంతరం పారాయణం జరిగింది. వేద పాఠశాల పండితులు తోలేటి రామచంద్ర సోమయాజులు ధన్వంతరి హోమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా పండిత్ పాండురంగ అచార్యులు జయతీర్థులపై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో పెద్దలు వెంకటగిరి ఆచార్, గోర్కర్, మనోహర్ కులకర్ణి, గురురాజ్ పాల్గొన్నారు.

తుంగ'భద్ర'తపై ఇంత నిర్లక్ష్యమా?

డ్యాంలో గేటు బిగింపు వివరాలను తెలుసుకుంటున్న బళ్లారి ఎంపీ ఇ.తుకారామ్

హొసపేటె, న్యూస్‌టుడే: తుంగభద్రలో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో కొత్తది బిగింపు, మిగిలిన 32 గేట్ల మార్పిడిలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకూడదని బళ్లారి లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ తుంగభద్ర మండలి ఇంజినీర్లకు సూచనలిచ్చారు. బుధవారం ఆయన టీబీ డ్యాంలో పరిశీలన చేపట్టి, ఇప్పటికీ దిగుమతి చేసుకున్న 19వ గేటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంగభద్రకు వరద రాక తగ్గిన వెంటనే గేట్ల బిగింపు పనులు పూర్తిచేయాలి, వచ్చే ఏడాదికల్లా 33 కొత్త గేట్ల బిగింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది జలాశయంలో కేవలం 80 టీఎంసీలు మాత్రమే నిల్వ చేయాలని నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా నీటినిర్వహణ చేయాలని తెలిపారు. తుంగభద్ర మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఇంజినీరు రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆర్టీఓ కార్యాలయం తనిఖీ

రాయచూరు, న్యూస్‌టుడే: అధికారులు, సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని, లైసెన్సులు, వివిధ ధ్రువీకరణ పత్రాల మంజూరులో జాప్యం చేస్తున్నారన్న ఫిర్యాదులపై స్పందించిన లోకాయుక్త అధికారులు బుధవారం నగరంలోని ఆర్టీఓ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. డీవైఎస్పీ రవి పురుషోత్తం నేతృత్వంలో సకాల్ యాప్ ద్వారా పంపిన దరఖాస్తులు, పరిష్కరించని వివిధ దాఖలాలపై ఆరా తీశారు. దరఖాస్తుదారులను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా గడువులోపు వారి సమస్యలు పరిష్కరించాలని బ్రేక్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. ఆఫీసుకు వచ్చే వారితో గౌరవంగా మెలగాలని సిబ్బందికి సలహా ఇచ్చారు. కొన్నేళ్లుగా లోకాయుక్త ఆర్టీఓలో సోదాలు చేయలేదు. ఇప్పుడు తనిఖీలు చేపట్టడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మధ్యవర్తుల బెడద నివారించాలని కోరుతున్నారు. కార్యాలయంలో వివిధ పనులకు నిర్ణయించిన ఫీజుల కంటే రెండింతలు అధికంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

18న లింగసూగూరులో లోకాయుక్త: జిల్లాలోని లింగసూగూరు తహసీల్దార్ కార్యాలయంలో 18న ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని లోకాయుక్త ఎస్పీ ఎం.ఎన్. శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు ఫిర్యాదులు అందజేయాలన్నారు. తాలూకా వాసులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని అందులో పేర్కొన్నారు.

సినిమాలకు ఏకరూప పన్ను

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లలో అన్ని భాషల సినిమాలకు టికెట్ ధర రూ.200 మించకూడదని ప్రభుత్వం ఆదేశించింది. ఏ థియేటర్ అయినా ఒకే విధమైన మనోరంజన పన్ను విధిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరాలు, ఆక్షేపణలు వ్యక్తం చేసేందుకు 15 రోజుల గడువు ఇచ్చారు. కొన్ని థియేటర్లు, మల్టీపెక్స్‌లలో టికెట్ ధరలు ఎక్కువగా ఉండడం, కొత్త సినిమా విడుదల సందర్భంలో వసూలు చేస్తున్న అదనపు నగదు తమకు రావడం లేదని చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల సంఘం ప్రతినిధులు ఆరోపిస్తూ వచ్చారు. టికెట్ ధరల నియంత్రణతో థియేటర్ల అద్దె కూడా తగ్గుతుందని, ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా హాళ్లకు వస్తారని నిర్మాతలు, మండలి ప్రతినిధులు భావిస్తున్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

16-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1608.91
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	40,117	28,153
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	29,607	211
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	35.473

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మహాత్మాగాంధీ కాలనీకి హైమాస్ట్ వెలుగులు

హైమాస్ట్ విద్యుత్తు దీపాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తున్న పట్టణ పంచాయతీ సభ్యులు

సిరివార(మాన్వి): పట్టణంలోని మహాత్మా గాంధీ కాలనీలో హైమాస్ట్ విద్యుత్తు వీధి దీపాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.3.5లక్షలతో నిర్మించే విద్యుత్తు దీపాల పనులకు పట్టణ పంచాయతీ సభ్యుడు సూరి దురుగణ్ణనాయక్ ఇతర సభ్యులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఎప్పటి నుంచో వార్డు ప్రజల కోరిక త్వరలో తీరనుందని సభ్యులు పేర్కొన్నారు. వార్డులో ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పట్టణ పంచాయతీ అధికారులు, వివిధ సంఘ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ఐపీఎస్ అధికారి విచారణ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఆదాయం కన్నా ఎక్కువ ఆస్తులు ఉన్నాయని బెదిరించి, నగదు వసూళ్లకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి శ్రీనాథ్ జోషి లోకాయుక్త అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన దళారి నింగప్పతో మీకు పరిచయం ఎలా సాధ్యపడింది? అతను పలువురిని బెదిరించి నగదు తీసుకున్న విషయం మీకు తెలుసా? కోడ్ వర్డ్ 'కేజీ' అంటే ఏమిటి? నల్లధనాన్ని వైట్ చేసుకునేందుకు క్రిప్టో కరెన్సీలో మదుపు చేశారా? అంటూ దర్యాప్తు అధికారి- డీవైఎస్పీ తిప్పేస్వామి ప్రశ్నించారు. మరోసారి విచారణకు హాజరు కావలసి ఉంటుందని చెప్పి పంపించారు. లోకాయుక్త ఎస్పీ-1గా శ్రీనాథ్ జోషి సేవలు అందిస్తున్న సమయంలో ఆరోపణలు వచ్చిన వెంటనే ఆయన నుంచి రెండు చరవాణులు జప్తు చేసుకున్నారు. అప్పటికే అందులో నుంచి పలు ఫొటోలు, వివరాలు డిలీట్ చేసినట్లు గుర్తించారు. తొలగించిన చిత్రాలు, వివరాలను రాబట్టేందుకు ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించామని తిప్పేస్వామి తెలిపారు. నివేదిక అందిన అనంతరం దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

(c) eenadu

కుంగిన అలగనూరు జలాశయం

జలనివేదిక

- సిద్ధం చేసిన అధికారులు
- నేడు ముఖ్యమంత్రి దృష్టికి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: 'సీమ' ప్రాజెక్టులపై అధికారులు సమగ్ర నివేదిక రూపొందించారు. హంద్రీనీవా కాల్వకు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో గురువారం మల్యాలకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఇవ్వనున్నారు. పోతిరెడ్డిపాడు నుంచి ఎన్నిరోజులు.. ఎంతమేర నీటి విడుదల చేయొచ్చు.. ఈ నిధులతో ఎన్ని జలాశయాల్లో ఎంతమేర నీరు నిల్వ చేసేందుకు అవకాశ ముంది తదితర సమగ్ర సమాచారాన్ని అందులో పొందుపరిచారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై మరో నివేదిక సిద్ధం చేశారు. 'గుండ్రేవుల', వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులతోపాటు గురురాఘవేంద్ర ప్రాజెక్టుకు అదనపు నిధుల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేశారు.

● గుండ్రేవులపై సీఎంతోపాటు, మంత్రి నిమ్మలతో చర్చించేందుకు జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు.

● గోరుకల్లు పాజెక్టుకు సంబంధించి గతేడాది రూ.99 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఈ నిధులతో కరకట్ట బలోపేతం, రివిట్‌మెంట్ సిద్ధం చేయడం, గేట్లు ఏర్పాట్లు చేసేందుకు అవకాశముంటుంది.

● అలగనూరు జలాశయం నాలుగేళ్ల కిందట కుంగిపోయింది. గత ప్రభుత్వం మొక్కుబడిగా పనులు చేసి తప్పుకొంది. ఈ జలాశయం పునరుద్ధరణకు రూ.34 కోట్లు అవసరమని ప్రతిపాదించారు.

సీమ నేలలో కృష్ణమ్మ పరవళ్లు

■ నేడు నీటిని విడుదల చేయనున్న ముఖ్యమంత్రి

నందికొట్కూరు, నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం నీటిని విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం సమీపంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణమ్మకు జలహారతి ఇస్తారు.. అనంతరం ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం అవుతారు. తర్వాత అల్లూరు టేకు చెట్ల సమీపంలోని బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. మల్యాల వద్ద చిత్ర ప్రదర్శన, మోటార్లు, జలహారతి వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. తొమ్మిదో నంబరు పంపు నుంచి ముఖ్యమంత్రి నీటిని విడుదల చేస్తారు. తర్వాత మరో పంపు నుంచీ వదులుతారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌లు బుధవారం ఓర్వకల్లు విమానాశ్రయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. పర్యటనకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తదితరులు

ఊటొస్తే ఊరు మారుతుంది

■ 68 చెరువుల పథకాన్ని సరిదిద్దాలి ■ హంద్రీ నీవా కాల్వ విస్తరణతో ఆశలు

పత్తికొండ, కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: సీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ పనులను 'కూటమి' ప్రభుత్వం వే'గంగా' పూర్తి చేసింది. రూ.696 కోట్లు వెచ్చించి వంద రోజుల్లో 93 శాతం మేర పూర్తి చేశారు.. 3,850 క్యూసెక్కులు ప్రవహించేలా కాల్వ సామర్థ్యాన్ని పటిష్ఠం చేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం మల్యాల వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్నారు.. హంద్రీ కాల్వకు నీటిని విడుదల చేయనున్నారు.. దశలవారీగా 12 పంపులను నడిపిస్తారు.. 40 టీఎంసీల మేర 'సీమ' ప్రాంతానికి తరలిస్తారు. హంద్రీకాల్వ ఆధారంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని రైతులు విన్నవిస్తున్నారు.

రూ.1.70 కోట్లు ఇస్తే..

పశ్చిమ ప్రాంతంలోని చెరువులకు కృష్ణా జలాలు చేరాలంటే నిర్వహణ నిధులు విడుదల చేయాల్సి ఉంది. 2025-26లో 68 చెరువులకు రూ.1.70 కోట్లు అవసరమని ఇంజినీర్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు రాలేదు. నిర్వహణ నిధులు రాకుంటే క్షేత్రస్థాయిలో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. కర్నూలు ఎంఐ పరిధిలోని ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ హయాంలో కర్నూలు ఎఫ్ఆర్ఎల్ డివిజన్‌కు అప్పగించారు. ఇక్కడి ఇంజినీర్లకు వాహన వసతి లేకపోవడంతో క్షేత్ర పర్యటన ఇబ్బందిగా మారుతోంది.

మండలం	చెరువులు	నీటి సామర్థ్యం (టీఎంసీ)	ఆయకట్టు (ఎకరాలు)
పత్తికొండ	3	0.061	185
తుగ్గలి	12	0.172	1345
మద్దికెర	1	0.034	752
దేవనకొండ	3	0.049	197
కల్లూరు	2	0.063	155
కృష్ణగిరి	5	0.216	1474
వెల్దుర్తి	13	0.436	1950

మద్దికెర మండలం మదనంతపురం చెరువును రూ.4 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేసినట్లు వైకాపా హయాంలో గొప్పలు చెప్పారు. 750 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలి. కుడి, ఎడమ కాల్వలు ఉన్నాయి.. తూము పూర్తిగా శిథిలమైంది. ఒక్క ఎకరానికీ నీరివ్వలేదు.

ఛిద్రం చేసిన వైకాపా

▸▸ 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అంచనా విలువను రూ.268 కోట్లకు పెంచింది. చెరువుల సంఖ్యను 75 వరకు పెంచారు. సిమెంటు పైపులకు బదులు ఎం.ఎస్. ప్లాస్టిక్ పైపులు వినియోగించేలా మార్పులు చేశారు.

▸▸ ఏ ఒక్క చెరువు వద్ద పూర్తిస్థాయిలో పనులు చేపట్టలేదు. మొక్కుబడిగా చేసి నిధులు మింగేశారు. 17 చెరువులకు ట్రయల్‌రన్‌తో నీటిని విడుదల చేసి మమ అనిపించారు. ఎన్నికలు వస్తున్న వేళ ఆర్భాటంగా ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఇంకా చాలా చెరువులకు పైపులైన్ పనులే పూర్తి చేయలేదు.

2018లో తెదేపా పునాది

▸▸ హంద్రీ నీవా కాల్వ ద్వారా డోన్, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలో 10,130 ఎకరాలకు సాగు, 57 గ్రామాలకు మంచినీరు అందించాలని తెదేపా హయాంలో ప్రణాళిక రూపొందించారు.

▸▸ మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, కృష్ణగిరి, డోన్, ప్యాపిలి, వెల్దుర్తి తదితర మండలాల్లోని 68 చెరువుల్లో కృష్ణా జలాలు నింపాలని నిర్ణయించారు.

▸▸ హంద్రీనీవా ప్రధాన కాలువ 90 కి.మీ. వద్ద ఆలంకొండ నుంచి కటారుకొండ వరకు నీటిని ఎత్తిపోస్తారు. 90 రోజుల్లో 1.238 టీఎంసీల మేర నీటిని చెరువులకు తరలించాలని ప్రతిపాదించారు.

▸▸ 2018 ఏడాదిలో రూ.224.31 కోట్లతో పనులు ప్రారంభించారు. 2019 ఎన్నికల నాటికి 40 శాతం పనులు పూర్తయ్యాయి.

నిండుకుండలా తుంగభద్ర

హళహర్వి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలు కురుస్తుండటంతో బుధవారం సాయంత్రం 4 గంటల సమయానికి 38,858 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. వివిధ కాల్వలతో పాటు 9 గేట్లు ద్వారా 38,956 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 80 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

పిడుగుపాటు బాధితులకు పరిహారం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో కౌతాళం, ఎమ్మిగనూరు మండలాల్లో ఏప్రిల్‌లో పిడుగుపాటు కారణంగా మృతి చెందిన బాధితులకు సంబంధించి వారి కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. కందనాతికి చెందిన రవి, కాత్రికి గ్రామానికి చెందిన తెలుగు అశోక్ కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేసింది.

కేంద్ర బృందం పర్యటన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: తిమ్మాపురం, పెసలదిన్నె గ్రామాల్లో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. ఉపాధి హామీ పనుల్లో భాగంగా చేపట్టిన మట్టి, మినీ గోకులం, ఉద్యానవన పనులను బృంద సభ్యులు సంతోష్, సూర్యకాంత్ పరిశీలించారు. పండ్ల తోటలు సాగు చేసిన రైతులతో మాట్లాడారు.

ఇంటర్ విద్యలో అక్రమ రాతలు

■ అడ్డగోలుగా పోస్టుల భర్తీ

ఈనాడు, కర్నూలు : ఇంటర్మీడియట్ విద్యా విభాగంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన నియామక ప్రక్రియలో భారీఎత్తున అక్రమాలు వెలుగుచూశాయి. రాయలసీమ జిల్లాలన్నీ జోన్-4 పరిధిలోకి వస్తాయి. వైకాపా హయాంలో 2023లో బోధనేతర సిబ్బంది కోటా నుంచి సివిక్స్ పోస్టులు-3, అర్థశాస్త్రం-3, చరిత్ర పోస్టు-1 చొప్పున భర్తీ చేశారు. నియామకాలన్నీ అక్రమమేనని తేలింది. ఆయా సబ్జెక్టుల్లో బోధనేతర సిబ్బందికి కేటాయించిన పోస్టులేవీ ఖాళీగా లేవని.. అయినప్పటికీ తమకు నచ్చిన వారికి పోస్టింగులు ఇప్పించుకోవాలన్న ఉద్దేశంతో నిబంధనలను తుంగలో తొక్కి పదోన్నతులు ఇచ్చినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది.

నిబంధనలు ఏం చెబుతున్నాయి

❐ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో విధులు నిర్వర్తించే బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించి నేరుగా అధ్యాపకులుగా నియమించే అవకాశం ఉంది.

❐ బోధనేతర సిబ్బందిలో కనీసం 55 శాతం మార్కులతో పీజీ పూర్తిచేసిన వారికి అధ్యాపకులుగా పదోన్నతి కల్పించొచ్చు. మొత్తం పోస్టుల్లో పది శాతం వరకు మాత్రమే అంతర్గత పదోన్నతులతో భర్తీ చేయాలి. అంతకుమించి భర్తీ చేయకూడదు.

❐ చిన్న హోదా నుంచి ఒకేసారి గెజిటెడ్ హోదా అధ్యాపకుడిగా మారే అవకాశంతోపాటు జీతంలోనూ భారీ పెరుగుదల ఉంటుంది. ఈ నేపథ్యంలో అధ్యాపక పోస్టులను దక్కించుకునేందుకు ఇంటర్, డిగ్రీ కళాశాలల్లోని బోధనేతర సిబ్బంది పోటీ పడుతుంటారు.

❐ పలువురు బోధనేతర సిబ్బంది దూరవిద్య విధానంలో పీజీ పూర్తిచేసి తమ సేవా పుస్తకాల్లో (సర్వీసు రిజిస్టర్) పీజీ పూర్తిచేసినట్లు వివరాలు నమోదు చేయించుకుంటారు. వైకాపా పాలనలో కొందరు పెద్దలు దీనిని తమ అవినీతికి మార్గంగా ఎంచుకున్నారు. .ఎక్కడ ఏం జరిగింది

❐ పెండ్లిమర్రి జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన ప్రిన్సి రూపిక అనే ఉద్యోగిని ఇంగ్లిషు అధ్యాపకురాలిగా గతేడాది పదోన్నతి పొందారు. ఆమె ద్రవిడ విశ్వవిద్యాలయం నుంచి పీజీ చేసినట్లు చూపారు. వాస్తవానికి ఆ విశ్వవిద్యాలయ పీజీ పరీక్షలు జరిగిన తేదీలో ఆమె కళాశాలలో విధులు నిర్వర్తించినట్లు కమిషనరేట్‌కు ఫిర్యాదులు అందాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినా నేటి వరకు పూర్తి చేయలేదు.

❐ బోధనేతర సిబ్బందికి కేటాయించిన పోస్టుల సంఖ్య కన్నా అధిక సంఖ్యలో పోస్టులను భర్తీ చేయడంతో ఆయా పోస్టుల కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న ఆయా సబ్జెక్టుల నిరుద్యోగులు నష్టపోవాల్సిన దుస్థితి తలెత్తింది.

❐ సేవా పుస్తకంలో పీజీ పూర్తి చేసినట్లు నమోదు చేయకుండానే సీనియారిటీ జాబితాలో కొందరు తమ పేర్లు నమోదు చేయించుకుని పోస్టింగులు పొందినట్లు ఆరోపణలున్నాయి.

❐ దీనిపై ఇంటర్మీడియట్ విద్య సంచాలకులు కృతికాశుక్లాను 'ఈనాడు' ప్రతినిధి సంప్రదించగా ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని.. ఒక ఫిర్యాదుపై విచారణకు ఆదేశించామని, నివేదిక అందాల్సి ఉందన్నారు.

నీరుపోసి.. నారునాటి

పశ్చిమ ప్రాంత రైతులు వర్షాధారంగానే పంటలు సాగు చేస్తుంటారు. పత్తికొండ మండలం నలకదొడ్డికి చెందిన రైతు దాదావలికి ఆస్పరి సమీపంలో 1.75 ఎకరాల పొలం ఉంది. వర్షం కురిస్తే టమాట సాగు చేయాలనుకున్నారు. నారు కొనుగోలు చేశారు.. ఒక మొక్కకు 50 పైసల చొప్పున 16వేల మొక్కలకు రూ.10 వేలు వెచ్చించారు. 20 రోజులుగా చినుకు జాడ లేదు.. అదను దాటుతోంది.. చేసేది గునపంతో పొలంలో రంధ్రాలు చేసి, అందులో నీరు పోస్తూ.. టమాట నారు నాటుతున్నారు. కూలీలకు డబ్బులు చెల్లించలేక తల్లి, భార్యతో పాటు తానూ పనిలో నిమగ్నమయ్యారు. సైకిల్‌పై ఆరు బిందెలతో నీరు తెచ్చి తడి అందిస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆస్పరి

కాడితప్పిన బీమా

■ అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ విఫలం
■ ముగిసిన వాతావరణ ఆధారిత పంటల బీమా గడువు

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే : అధికారుల అలసత్వం వల్ల అన్నదాతలు బీమాకు దూరమయ్యారు. వాతావరణ ఆధారిత పంటల బీమా కింద 15వ తేదీతో గడువు ముగిసింది. జిల్లాలో పత్తి, వేరుసెనగ పంటలకు సంబంధించి 7,953 మంది రైతులు 11,005 హెక్టార్లకు బీమా చేయించుకున్నారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద జిల్లాలో మండలం యూనిట్‌గా పత్తి హెక్టారుకు రూ.లక్ష బీమాకు రైతు వాటాగా 5 శాతం (రూ.5 వేలు) చెల్లించాలి.

● వేరుసెనగ మండలం యూనిట్‌గా హెక్టారుకు రూ.70 వేల బీమాకు రైతు వాటాగా 2 శాతం (రూ.1,400) చెల్లించాల్సి ఉంది. వాతావరణ ఆధారిత బీమాకు రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీని నోడల్ ఏజెన్సీగా నియమించారు.

'ఫసల్' అమల్లో వెనకడుగు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద జిల్లా యూనిట్‌గా సజ్జ, కొర్ర, ఉల్లి పంటలు, మండల యూనిట్‌గా ఆముదం, జొన్న, ఎండుమిర్చి, కంది, మొక్కజొన్న పంటలు, గ్రామ యూనిట్‌గా వరి పంటలను నోటిఫై చేశారు.

● టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ నోడల్ ఏజెన్సీగా ఉంది. ఈనెలాఖరు వరకు గడువు ఉంది. జిల్లాలో 592 మంది రైతులు 754.53 హెక్టార్లకు మాత్రమే బీమా చేయించుకున్నారు.

● కోసిగి మండలంలో ఒక్క రైతు కూడా చేయించుకోలేదు. మంత్రాలయం, ఓర్వకల్లు, వెల్దుర్తి మండలాల పరిధిలో ఒక్కో రైతు చేయించుకున్నారు.

పెంచాలని లేఖ

వాతావరణ ఆధారిత పంటల బీమాకు అత్యధికంగా తుగ్గలి మండలంలో 6,327.25 హెక్టార్లకు 4,708 మంది, అత్యల్పంగా పెద్దకడబూరు మండలంలో ఐదుగురు రైతులు 4.75 హెక్టార్లకు బీమా చేయించుకున్నారు.

● జిల్లాలో పత్తి, వేరుసెనగ కలిపి మూడు లక్షల హెక్టార్లకు పైగా సాగవనుండగా.. కేవలం 11,005 హెక్టార్లకు బీమా చేయించడం గమనార్హం.

● గడువు పెంచాలని రైతులు విన్నవించగా వ్యవసాయ శాఖ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది.

● 'జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బీమా ప్రీమియం గడువును ఈనెలాఖరు వరకు పొడిగించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రభుత్వానికి లేఖ పంపారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

● ప్రచారానికి 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక
● 'ఈనాడు'-ఈటీవీతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

కోర్టుల్లో అపరిష్కృత కేసుల సంఖ్య అధికమవుతున్న నేపథ్యంలో త్వరితగతిన పరిష్కరించేందుకు 'మధ్యవర్తిత్వం' ఏకైక ప్రత్యామ్నాయ మార్గంగా మారింది. 'దేశం కోసం మధ్యవర్తిత్వం' అన్న సుప్రీంకోర్టు పిలుపుమేరకు ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి 90 రోజుల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మధ్యవర్తిత్వం అమలుకు చేపట్టిన అంశాలను ఆయన బుధవారం 'ఈనాడు'-ఈటీవీకి వివరించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రీ ఎస్టేట్

రాజీ కుదిర్చేలా..

సివిల్ ప్రొసీజర్ కోడ్ 89 ప్రకారం మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించవచ్చు. ఇరువురితో మధ్యవర్తులు చర్చలు జరిపి వారికి అనుకూలమైన ఒప్పందంతో రాజీ కుదిర్చి కేసులు పరిష్కరించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశం. దిల్లీలో మధ్యవర్తిత్వం మంచి ఫలితమిచ్చి అధిక కేసులు పరిష్కారమయ్యాయి. ఈ మేరకు సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మధ్యవర్తిత్వంపై 90 రోజులు పాటు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించింది. అందులో భాగంగా రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో న్యాయాధికారులు మధ్యవర్తిత్వంపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఎక్కువ కేసుల పరిష్కారానికి కసరత్తు చేపట్టాం.

40 గంటల ప్రత్యేక శిక్షణ

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో కేవలం 14 మంది మధ్యవర్తులు ఉండగా ప్రస్తుతం మరో 60 మంది ఎంపికయ్యారు. ఇటీవల న్యూదిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన న్యాయ నిపుణులు అనుజ సక్సేనా, నీనా కరేలు వీరికి 40 గంటలపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కక్షిదారులతో ఏవిధంగా చర్చలు జరిపి కేసులు పరిష్కరించాలో మధ్యవర్తులకు అవగాహన కల్పించారు.

549 కేసుల పరిష్కారం

ఈ ఏడాది జూన్ 30 వరకు మధ్యవర్తిత్వానికి సంబంధించి 1,527 పెండింగ్ కేసులు సిఫారసు చేయగా 549 వరకు పరిష్కారమయ్యాయి. రాజీకి అర్హంకాని క్రిమినల్ కేసులు మినహా ఇతర అన్ని కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు. సివిల్ కేసులు, బ్యాంకు వివాదాలు, రహదారి ప్రమాదాలు, బీమా పరిహార వివాదాలు, ప్రభుత్వ శాఖలతో ఏర్పడిన వివాదాలు తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు అనుకూలమైన పరిష్కారం లభిస్తుంది. దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లోని న్యాయవాదులను ఎంపిక చేసి ఇందులో శిక్షణ ఇచ్చాం. కక్షిదారులు మధ్యవర్తిత్వం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు. దరఖాస్తు చేసుకుంటే ఎక్కడికక్కడే కేసులు పరిష్కరించుకోవచ్చు. అక్షరాస్యులు సైతం మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు ముందుకు వస్తున్నారు. కక్షిదారులు అపోహలు వీడి ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

లోపలి పేజీల్లో | అడుగుల్లో నాయకత్వం.. పిడికిలిలో ధైర్యం | సమస్యల నిలయం.. సరస్వతి క్షేత్రం 6

పాతవని పక్కదారి

■ పాఠశాలల్లో బియ్యం మాయం

కర్నూలు నగరంలోని ఓ పాఠశాలలో పాత బియ్యం నిల్వలు.. పక్కనే కొత్తగా సరఫరా చేసిన సన్న బియ్యం నిల్వలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలలో గత విద్యా సంవత్సరం ముగింపు నాటికి పది క్వింటాళ్ల బియ్యం మిగిలింది.. ఆ నిల్వలు మాయం చేశారు. ఇలా చాలా పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం ఏప్రిల్ నెల వరకు సరఫరా చేసిన బియ్యం నిల్వలో మిగులు మాయమైనట్లు ఫిర్యాదులందడంతో అధికారులు లెక్కలు తీస్తున్నారు. ఈ ఏడాది పాఠశాలలు పునఃప్రారంభం నుంచే సన్న బియ్యంతో భోజనం పెట్టాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలకు 25 కిలోల సన్నబియ్యం ప్యాకెట్లు అందించారు. కర్నూలు జిల్లాకు ప్రతి నెలా 880 టన్నులు, నంద్యాలకు 620 టన్నుల మేర సరఫరా చేస్తున్నారు.

ఆ సరకంతా ఏమైనట్లు

పాత నిల్వలను జులై నెలలో వారంలో రెండు, మూడు రోజులపాటు అన్నం వండి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు కంగుతిన్నారు. అప్పటికే సగానికి పైగా పాఠశాలలు, వసతిగృహాలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయాల్లో పాత బియ్యం నిల్వలు మాయమయ్యాయి. ఒక్కో పాఠశాల, వసతి గృహంలో కనీసం రెండు, మూడు క్వింటాళ్లు ఉండాలి. ఒక్క క్వింటా లేని పాఠశాలలు, వసతి గృహాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 160-200 మెట్రిక్ టన్నుల పాత బియ్యం నిల్వలను అమ్మేసుకున్నారన్న ఆరోపణలున్నాయి.

డీలర్లతో ఒప్పందం

బియ్యం నిల్వలు లేకపోవడంతో ఒకటి, రెండు బస్తాలను చౌక దుకాణాల నుంచి పాఠశాలల్లో తెప్పించి పెట్టారు. జులైలో విద్యాశాఖ అధికారులు పాఠశాలలకు తనిఖీలకు రాకుంటే మీ బియ్యం మీకే ఇచ్చేస్తామంటూ డీలర్లతో అనధికారిక ఒప్పందాలు చేసుకున్నారు. ఆ మేరకు ఆగమేఘాలపై చౌక దుకాణాలు, ఇతర మార్గాల్లో పాత బియ్యాన్ని కొన్ని పాఠశాలల్లో నిల్వ ఉంచగా.. మరికొన్ని పాఠశాలలు, వసతిగృహాల్లో పాత నిల్వలు లేంటూ అధికారులకు నివేదికలు ఇస్తున్నారు. మరికొందరు ఓ అడుగు ముందుకేసి విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినప్పటి నుంచి పాత బియ్యంతోనే విద్యార్థులకు భోజనం పెడుతున్నామని కాకి లెక్కలు రాసుకుంటున్నారు. లేని బియ్యం ఉన్నట్లు రికార్డుల్లో రాసుకొని మాయ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వేగంగా నగరాభివృద్ధి పనులు

■ మంత్రి టీజీ భరత్

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలని, ఆ దిశగా నగరపాలక అధికారులు పనిచేయాలని మంత్రి టీజీ భరత్ ఆదేశించారు. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో నగరపాలక అధికారులతో బుధవారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. భూమి పూజ చేసిన పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను ప్రారంభించని గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్‌విహార్ సమీపంలో ఎల్లమ్మ దేవాలయం నుంచి జమ్మిచెట్టు వరకు హంద్రీనది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల సామర్థ్యాన్ని పరిశీలించాలన్నారు. ఆగస్టు నెలాఖరుకు ఉద్యానవనాల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు. డిసెంబరు నాటికి 30 వేల మొక్కలు నాటడమేకాక వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రహదారుల విస్తరణ పనుల్లో జాప్యమొద్దని.. స్థలం కోల్పోయే బాధితులతో మాట్లాడి వారికి నష్టపరిహారం అందించాలన్నారు. వెండర్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్యాధికారి డా. కె.విశ్వేశ్వరరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పురమిత్ర యాప్ ఉపయోగించుకోండి

నగరవాసులు తమ సమస్యలను తెలిపేందుకుగాను పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ అన్నారు. పురమిత్ర యాప్ ద్వారా సమస్యలకు సంబంధించిన చిత్రం తీసి పోస్టు చేయాలని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిస్తారని చెప్పారు.

కుంగిన నాణ్యత

ఆదోనిలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ (ఐసీడీఎస్) కార్యాలయ భవనానికి అవినీతి పగుళ్లు కనిపిస్తున్నాయి. పట్టణ శివారు ఆస్పరి రహదారిలో 2020లో అప్పటి వైకాపా ప్రభుత్వ హయాంలో ఐసీడీఎస్ కార్యాలయ నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం ఎస్‌డీపీ, డీఎంఎఫ్ గ్రాంట్ కింద రూ.29 లక్షలు వెచ్చించి రెండంతస్తుల భవనం నిర్మించారు. నాలుగేళ్లకే పగుళ్లిచ్చింది. లోపలి వైపు భూమి కుంగిపోవడంతో టైల్స్ దిగబడిపోయాయి. భవనంలోని గోడలు పగుళ్లిచ్చాయి. పైభాగంలోనూ నెర్రలు పెరిగిపోతున్నాయి.

– న్యూస్‌టుడే, ఆదోని

కార్యాలయంలో కుంగిపోయిన బండలు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

వంతెన శిథిలం.. ప్రయాణ భయం

ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె మెట్ట సమీపంలోని 40వ జాతీయ రహదారిపై నల్లవాగు వంతెన రక్షణ గోడ ప్రమాదకరంగా మారింది. గోడ దెబ్బతిని ఇనుప కడ్డీలు బయటపడి ఒక వైపు కుంగింది. హైవే కావడంతో నిత్యం వేలాది వాహనాలు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో రక్షణ గోడను వాహనాలు ఢీ కొట్టి ప్రమాదాలు చోటుచేసుకున్న ఘటనలు ఉన్నాయి. జాతీయ రహదారి నిర్వాహకులు దృష్టి సారించి గోడ నిర్మించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ,గ్రామీణం

నీరు పారె.. బెంగ తీర్చె

బనగానపల్లి మండల పరిధిలోని ఎస్సార్బీసీ కాల్వలు జలకళ సంతరించుకున్నాయి. ఇటీవల గోరుకల్లు జలాశయం నుంచి నీరు వదలడంతో పంట కాల్వలు నిండుగా ప్రవహిస్తున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరి నారుమడులు, మొక్కజొన్న పంటకు సిద్ధమవుతున్నారు.

– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

అడుగుల్లో నాయకత్వం.. పిడికిలిలో ధైర్యం

◆ ఆటల పోటీల్లో వరించిన పతకాలు

◆ ఎన్‌సీసీ శిబిరంలో ఆదోని బాలికల ప్రత్యేకత

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన కొందరు బాలికలు ఓ వైపు చదువుతూనే మరోవైపు ఎన్‌సీసీ క్యాడెట్లుగా శిక్షణ పొందుతున్నారు. క్రమశిక్షణ.. నాయకత్వ లక్షణాలు.. సమయస్ఫూర్తి.. సమస్యలు ఎదురైనపుడు ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలను తెలుసుకొంటున్నారు. గత నెల నంద్యాలలో జరిగిన పది రోజుల శిక్షణ శిబిరంలో ఆదోని పట్టణానికి చెందిన 43 మంది ఎన్‌సీసీ విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఆ శిబిరంలో జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ఏకంగా 14 పతకాలు సొంతం చేసుకున్నారు.

◆ ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో గత యేడాది ఎన్‌సీసీ అధికారిణి ఎస్.పరిమళ ఆధ్వర్యంలో ఎన్‌సీసీలో విద్యార్థినులు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రక్తదానం వంటి మానవత్వం చాటే అంశాలతోపాటు బాలురకు దీటుగా పలు పోటీల్లో తమదైన ప్రతిభ చాటారు. గత నెల జూన్ 8 నుంచి 17వ తేదీ వరకు నంద్యాలలో సీఏటీసీ-4 ఎన్‌సీసీ క్యాడెట్ల విద్యార్థినుల శిక్షణ శిబిరం జరిగింది. విద్యార్థినులకు ఫైరింగ్, యోగా, వాకింగ్, డ్రిల్, సాంస్కృతిక కార్యక్రమాలు, మొక్కలు నాటడం, రక్తదానం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరంతో విద్యార్థినుల్లో భయాన్ని పోగొట్టి, సమస్యలు ఎదురైనపుడు ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పాఠశాల స్థాయిలో రెండేళ్ల పాటు ఎన్‌సీసీలో శిక్షణ తీసుకుంటే భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగంలో చేరేందుకు మంచి అవకాశాలు ఉంటాయని ఎన్‌సీసీ అధికారులు చెబుతున్నారు.

నంద్యాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థినులు

సమయపాలన ప్రధానం

ఆదోని పట్టణానికి చెందిన ఎస్.ఇస్మాయిల్, రెహెనా దంపతుల కుమార్తె ఎస్.రిజ్వానా ఆదోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ఎన్‌సీసీ శిబిరంలో నాయకత్వ లక్షణం, క్రమశిక్షణ, సమయ పాలన తదితర అంశాలపై అవగాహన పెంచుకొని దానికి అనుగుణంగా సాగుతున్నారు. పాఠశాలల్లో ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించే పరేడ్‌ను చూసి తాను సైతం ఎన్‌సీసీలో చేరానని, ఇలాంటి శిబిరాలు తమలాంటి విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తోంది రిజ్వానా. భవిష్యత్తులో ఐపీఎస్ కావడం తన లక్ష్యమని చెబుతోంది.

బృందాన్ని నడపించడం

ఆదోని పట్టణం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన యు.హనుమేశ్, శోభ దంపతుల కుమార్తె యు.ప్రియాంక తొమ్మిదో తరగతి చదువుతోంది. ఎన్‌సీసీలో చేరడం వల్ల నాయకత్వం వహించడం, బృందాన్ని నడిపించడంలో అవగాహన కలిగింది. నాలో ధైర్యం పెరిగింది. భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతోంది. కష్టపడి చదివి వైద్యురాలిగా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్నా. అందుకు అనుగుణంగా సాధన చేస్తున్నానంటోంది విద్యార్థిని ప్రియాంక.

బాలికల్లో ధైర్యం నింపేలా..

- ఎస్.పరిమళ, ఎన్‌సీసీ అధికారిణి, ఆదోని

విద్యార్థినులు చదువుతో పాటు ఎన్‌సీసీ కోర్సు చేయడం బహుళ ప్రయోజనాలు ఉంటాయి. సాధారణంగానే బాలికల్లో భయం ఎక్కువగా.. ధైర్యం తక్కువగా ఉంటుంది. ఇలాంటి క్రమంలో ఎన్‌సీసీ శిక్షణతో బాలికలకు ధైర్యంతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా ఎలా ఎదుర్కోవాలనే దానిపై అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యానికి చేరుకోవచ్చు. ఎన్‌సీసీలో చేరడం వల్ల సమయపాలన.. క్రమశిక్షణ విద్యార్థుల్లో పెరుగుతుంది. శిక్షణ ప్రయోజనకరంగా ఉంటుంది.

నిర్లక్ష్య ప్రయాణం.. ఆదమరిస్తే ప్రమాదం

డోన్ మండలంలోని గ్రామాల్లో ప్రజలు ప్రమాదకర పరిస్థితిలో ప్రయాణిస్తున్నారు. పంట ఉత్పత్తులతో వస్తున్న ట్రాక్టరు ముందుభాగంలోని కూలీలు ఓ ఇనుప పైపుపై కూర్చుని ప్రమాదకర పరిస్థితిలో ప్రయాణిస్తున్నారు. ఎదుట నుంచి వచ్చే వాహనాలు ఏమాత్రం ఎమరపాటుగా వచ్చినా ఇద్దరి ప్రాణాలకు ముప్పు తప్పదు.

– న్యూస్‌టుడే, కొచ్చెర్వు(డోన్)

భక్తులను మోసం చేసిన యువకుడిపై కేసు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో ఈనెల 14న భక్తులకు అభిషేకం చేయిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన పవన్ అనే యువకుడిపై బుధవారం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. భక్తులు దర్శనం, వసతి గదుల కోసం దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం, ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోకూడదని సీఐ చెప్పారు.

సమస్యల నిలయం.. సరస్వతి క్షేత్రం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి క్షేత్రంగా వెలసిల్లుతున్న కొలనుభారతి ఆలయం సమస్యలకు నిలయంగా మారింది. గతంలో తెదేపా హయాంలో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి గోపురం వరకు పనులు పూర్తి చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా దీనిని పట్టించుకోకపోవడంతో పనులన్నీ మధ్యలోనే నిలిచాయి. ఇటీవల కొత్తపల్లి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే జయసూర్య.. ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి సారించిందని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని, ఆలయ నిర్మాణానికి హామీ ఇచ్చారని చెప్పారు.

మధ్యలో నిలిచిన ఆలయ నిర్మాణం

అసంపూర్తిగా పనులు

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఎత్తైన కొండ మధ్య చారుఘోషిణి నది ఒడ్డున సరస్వతి ఆలయం ఉంది. తెలుగు, ఇతర రాష్ట్రాల నుంచి నిత్యం వందలాది భక్తులు వస్తుంటారు. కానీ, సరైన మౌలిక వసతులు కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. తొమ్మిదేళ్ల క్రితం ఆలయ నిర్మాణానికి తెదేపా ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసింది. గోపురం వరకు పనులు పూర్తయ్యాయి. తర్వాత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే ఆలయ అభివృద్ధి కుంటుపడిందని భక్తులు ఆరోపిస్తున్నారు. దాదాపు దశాబ్దం కావస్తున్నా పనులు పూర్తి కాకపోవడంపై ఆందోళన చెందుతున్నారు.

వసతుల్లేక సతమతం

◆ ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేరు కళతప్పింది. గతంలో కార్తీకమాసం, శ్రావణమాసం, శివరాత్రి వేళల్లో కోనేరులో భక్తులు స్నానాలు చేసి సరస్వతి దేవిని దర్శించుకునే వారు. ప్రస్తుతం నీరు లేకపోవడంతో స్నానాలు చేయలేని పరిస్థితి నెలకొంది.

◆ ఆలయంలో కనీస వసతులు లేవు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు విశ్రాంతి గదుల్లేవు. ఆలయ ప్రాంగణంలోని మూడు శౌచాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. క్షేత్రానికి బీటీ రహదారి లేదు. రెండు వారాల క్రితం కురిసిన వర్షానికి దారంతా గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

◆ మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మూడు సీసీ కెమెరాలు పని చేయడం లేదు. అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రూ.వేల కోట్లతో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఆధునికీకరణ పనులు పూర్తి చేయించారని.. కాలువలో నీటి విడుదల కోసం నందికొట్కూరు మండలం మల్యాల గ్రామానికి ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం వస్తారని చెప్పారు. నీటి విడుదల అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు.

31లోగా బంగారు కుటుంబాల దత్తత పూర్తవ్వాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం ఈ నెలాఖరులోగా పూర్తవ్వాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు తదితరులతో పీ4 పాలసీ అమలుపై బుధవారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 64,128 బంగారు కుటుంబాలను గుర్తించామని అన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఈనెల 25 వరకు గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు. బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలించి అర్హులైన వారితో తుది జాబితా తయారు చేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

ఈనెల 31వ తేదీ నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పీ4 పాలసీ స్టేట్ కన్సల్టెంట్ స్పర్శ్, సీపీవో హిమప్రభాకర్ రాజు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్సకు సాయం.. బాధితులకు ధైర్యం

◆ సీఎం సహాయ నిధితో ఊరట

పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అనారోగ్యం బారిన పడితే, ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి అందుతున్న సాయంతో వేలాది మందికి స్వాంతన చేకూరుతోంది. అనారోగ్య సమస్య తీవ్రతను బట్టి లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇచ్చి వైద్యం అందేలా కూడా సాయం చేస్తున్నారు. ఆయా కుటుంబాల పరిస్థితి, ఆరోగ్య తీవ్రత ఆధారంగా రూ.50 నుంచి రూ.30 లక్షల వరకు అందిస్తున్నారు. ఈ ఆర్థిక సాయంతో బాధితులు ఊరట పొందుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్

ఈ చిత్రంలో కన్పిస్తున్నది డోన్ మండలం తాడూరుకు చెందిన ప్రకాష్‌గౌడ్. ఈయన డోన్‌లో మీ సేవ నిర్వహించేవారు. అనారోగ్యం కారణంగా 2016లో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు వెళ్లగా వైద్యులు పరీక్షించి ఇడ్నీక్యాన్సర్‌గా నిర్ధారించారు. అప్పటి నుంచి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. గతేడాది తీవ్ర అనారోగ్యంతో ఇడ్నీక్యాన్సర్‌కు అవసరం అయిన రెండు ఇంజక్షన్లు ప్రతినెలా తప్పకుండా వేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఒక్కో ఇంజక్షన్ రూ.23వేల వరకు ఖర్చు అవుతుంది. ఇలా రెండు ఇంజక్షన్లు, మందుల ఖర్చుల నిమిత్తం ప్రతి నెలా రూ.60వేలకు పైగా ఖర్చు వస్తుంది. ఆర్థిక సమస్యలతో చికిత్స నిమిత్తం ఎమ్మెల్యేను కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా గతేడాది డిసెంబరులో రూ.2.50లక్షల సీఎం సహాయనిధి మంజూరైంది. ఈ నిధులతో ప్రతినెలా సూది మందు తెచ్చుకుని వాడుతున్నట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వ సాయంతో కొన్ని నెలలపాటు సూది మందు వాడుకుంటున్నట్లు ప్రకాష్‌గౌడ్ తెలిపారు.

ఈ చిత్రంలో కన్పిస్తున్నది డోన్‌కు చెందిన సుంకన్న, మద్దమ్మ దంపతులు. వీరి ఏకైక కుమారుడు మధుసూదన్‌గౌడ్ పేగుక్యాన్సర్ వ్యాధికి గురయ్యారు. అతనికి చికిత్స అందించేందుకు వారు దాదాపు రూ.18 లక్షలకు పైగా ఖర్చు చేశారు. సుంకన్న టైలరింగ్ మెటీరియల్ దుకాణం నిర్వహిస్తున్నారు. కుమారుడు అనారోగ్యం బారిన పడటంతో ఆ కుటుంబంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఎలాగైనా, ఎంత ఖర్చు చేసి అయినా కుమారుడిని బతికించుకునేందుకు వారు తాపత్రయపడ్డారు. ఇల్లు తాకట్టుపెట్టి, అప్పులు చేసి కుమారుడికి వైద్యం చేయించారు. ఇంకా వైద్య ఖర్చులు అధికంగా కావడంతో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని కలిసి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. కర్నూలు, హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో రూ.లక్షలు ఖర్చు చేసినా కుమారుడు ప్రాణాలతో దక్కలేదు. రూ.లక్షలు ఖర్చు చేసినా కుమారుడిని బతికించుకోలేకపోయామని తల్లిదండ్రులు బాధ పడ్డారు. ముఖ్యమంత్రి సహాయనిధితో వారు ఖర్చు చేసిన సొమ్ములో రూ.6.90లక్షలు చెక్కు వచ్చింది. కుమారుడు లేకపోయినా వైద్యానికి చేసిన అప్పులు కొంత మేర తీర్చేందుకు ఉపయోగపడ్డాయని సుంకన్న తెలిపారు.

గ్రామీణ వైద్యుల సేవలు ఎనలేనివి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : క్షేత్రస్థాయిలో ప్రాథమిక వైద్యం అందించడంలో గ్రామీణ వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు బిర్లాగేట్ ప్రాంతంలోని కల్యాణ మండపంలో ఉమ్మడి జిల్లా గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభ డాక్టర్ కేజీ గోవిందురెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు జనార్దన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రాథమిక చికిత్స చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని చెప్పారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, శ్యాంబాబు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సేవలు గుర్తించేలా అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. డాక్టర్ గోవిందురెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తూ.. పేద ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సదస్సులో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి, గుడివాడ మాజీ మేయర్ వరప్రసాద్, గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఎంఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టి.డి.జనార్దన్, వేదికపై మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, శ్యాంబాబు, తిక్కారెడ్డి తదితరులు

'జగన్‌కు మతి భ్రమించి మాట్లాడుతున్నాడు'

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు

కర్నూలు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ.. సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేక జగన్ మతి భ్రమించి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా చేస్తున్నారన్నారు. అనంతరం ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ.. ప్రతి నాయకుడు ప్రజల్లో మమేకమై ఏడాది పాలన విజయాలు వివరించడంతో పాటు, సమస్యలు అడిగి తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమనాయుడు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారమే లక్ష్యం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వంతో త్వరితగతిన కేసులు పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి సూచించారు. ఆయన ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కోర్టు నుంచి కొండారెడ్డి బురుజు వరకు మధ్యవర్తిత్వంపై బుధవారం వన్ కే ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి దివాకర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరిలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ వెంకటహరినాథ్, అదనపు జిల్లా జడ్జీలు, జడ్జీలు, న్యాయవాదులు నాగశేషయ్య, యు.వి.లక్ష్మి, ఉమాదేవి, ఆశాబాయి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, న్యాయవాదులు

రహదారి పనులకు నాబార్డు నిధులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నాబార్డు కింద గ్రామీణ, రోడ్లు భవనాల శాఖ కింద రూ.120 కోట్లతో 48 పనులను చేపడుతున్నట్లు నాబార్డు కర్నూలు ఏజీఎం సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సదస్సుకు హాజరై ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద ఆదోనిలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.434 కోట్లు విడుదల చేశామన్నారు. పాఠశాల అభివృద్ధి, తరగతి గదులు, ఇతర పనుల కోసం నిధులు విడుదలైనట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలన్నింటిని నాబార్డు నిధులతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

స్థలం కేటాయించడం అభినందనీయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఎన్నికల ముందు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ మేరకు రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు 50 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం నగరంలోని తెదేపా కార్యాలయంలో మాట్లాడారు. అమరజీవి విగ్రహ ఏర్పాటుకు 6.8 ఎకరాలు కేటాయించడం సంతోషకరమని చెప్పారు.

❍ అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు స్థలం కేటాయించడంపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ తదితరులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర ధన్యవాదాలు తెలిపారు.

538 మంది పోలీసులతో బందోబస్తు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నందికొట్కూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల కోసం పొరుగు జిల్లాల నుంచి 538 మంది పోలీసు సిబ్బందిని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ రప్పిస్తున్నారు.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉత్పాదక, సేవా రంగాల్లో 25 యూనిట్లకు మొత్తం రూ.96.08 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేసినట్లు డీఆర్వో రామునాయక్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావల వడ్డీ, విద్యుత్తు, వాణిజ్య పన్ను తదితర రాయితీల కింద ఈ మొత్తం ప్రయోజనాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

కొకైన్‌తో పట్టుబడిన హైదరాబాద్ యువకుడు

కృష్ణగిరి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యం అక్రమ రవాణా చేస్తున్న అఖిల్ చౌదరి అనే యువకుడిని కర్నూలు జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కృష్ణగిరి మండల పరిధిలోని 44వ నెంబరు జాతీయ రహదారిపై అమకతాడు టోల్‌ప్లాజా సమీపంలో హైదరాబాద్‌కు చెందిన యువకుడిని అరెస్టు చేశారు. అతని నుంచి 10 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, వెల్దుర్తి సీఐ మధుసూదన్‌రావు తెలిపారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తూ ప్రయాణం మధ్యలో ఓ హోటల్ వద్ద దిగాడు. అతని దగ్గర కొకైన్ ఉన్నట్లు గుర్తించిన కృష్ణగిరి ఎస్సై జి.కృష్ణమూర్తి తన సిబ్బందితో వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామన్నారు.

అవ్వాచారి కోనలోకి దూకేసిన డ్రైవర్

తిరుమల, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని అవ్వాచారి కోనలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఆళ్లగడ్డకు చెందిన మాధవ రాయుడు(30) తిరుపతిలో నివాసం ఉంటూ ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తిరుమల-తిరుపతి మధ్య జీపు నడిపేవాడు. కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందిపడుతున్న అతను మనస్తాపంతో ఘాట్‌రోడ్డులోని అక్కగార్ల గుడికి సమీపంలోని అవ్వాచారి కోనలో దూకేశాడు. భక్తులు గుర్తించి తితిదే భద్రతాధికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది, తితిదే విజిలెన్స్, పోలీసులు లోయలోకి దిగి అతికష్టం మీద అతడిని స్ట్రెచర్‌పై బయటకు తీసుకువచ్చారు. అనంతరం తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని బుగ్గానిపల్లెకు చెందిన చిన్న మాధవస్వామి(55) తాపీమేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో మంగళవారం ఓ ఇంటి మిద్దెపై సిమెంట్ పని చేస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. తలకు గాయాలు కావడంతో కర్నూలులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మృతుడి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

వ్యాధి నివారణకు టీకా తప్పనిసరి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ముద్దచర్మ వ్యాధి నివారణకు ఆవులు, ఎద్దులకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని, ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం ఈనెల 11 నుంచి 31 వరకు జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యశాల సహాయ సంచాలకురాలు వసంతలక్ష్మి సూచించారు. బుధవారం పట్టణంలోని పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించిన ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ముద్దవరం, ఎంబాయి, పెండేకల్లు, ఆర్‌ఎస్ రంగాపురం గ్రామాల్లో పశువైద్యశాలలో ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు.

ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

చాగలమర్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు అన్నిరకాల వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రసవాలు అయ్యేలా చూడాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.అంకిరెడ్డి తెలియజేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతల నమోదు వివరాల దస్త్రాలను పరిశీలించారు. అనంతరం చాగలమర్రి-2, 3, మద్దూరు గ్రామాల్లోని విలేజీ హెల్త్ క్లినిక్‌లను పరిశీలించారు. ఈ 5వ వార్డులో జరిగిన సంచార చికిత్స కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శివరామయ్య, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు హుసేన్, సురేంద్రబాబు, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి డా.అంకిరెడ్డి

సాగుపై రైతులకు మేలైన సలహాలివ్వాలి

డోన్, న్యూస్‌టుడే: రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలపై ఎప్పటికప్పుడు మేలైన సలహాలు ఇవ్వాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త జి.ధనలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులోని సమావేశ భవనంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి భూసార ఆధారిత ఎరువుల ద్వారా మేలైన దిగుబడులు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సిబ్బంది ఇచ్చే సలహాలు రైతులకు ఉపయోగపడాలన్నారు. ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టే అంశాలపై వారికి వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రవిగౌడ్ పాల్గొన్నారు.

పండ్లతోటల సాగుకు ప్రభుత్వం సహకారం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం కింద కోవెలకుంట్ల క్లస్టర్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 1150ఎకరాల్లో పండ్లతోటల సాగు లక్ష్యాన్ని సాధించాలని డ్వామా పీడీ సూర్యనారాయణ అన్నారు. కోవెలకుంట్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమావేశ భవనంలో కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందికి క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంలో 16 రకాల పండ్ల మొక్కలను అందిస్తామని రైతులకు అవగాహన కల్పించి సాగుకు ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో పశువులు మినీ గోకులం షెడ్లకు ఎవరైనా అర్హులు ఉండే దరఖాస్తు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ సాంబశివరావు, ఏడు మండలాల ఏపీవోలు, ఈసీ, టీఏ, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

EV బైక్‌లు కావలెను. నెలకు 5,000/- అద్దెకు (డెలివరీ కోసం) మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి లేదా WhatsApp 9000186267 చేయండి.

JOBS

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

వాహనాల వేలంతో ఆదాయం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బుధవారం ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత, సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. మొత్తం 20 ద్విచక్రవాహనాలకు వేలం వేయగా.. గుత్తేదారులు రూ.60వేలకు దక్కించుకున్నారు. జీఎస్‌టీతో కలిపి మొత్తం రూ.70,800 ప్రభుత్వానికి ఆదాయం చేకూరిందని అధికారులు తెలిపారు.

పొంగి పొర్లిన వాగులు

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి, పగిడిరాయి, అమీనాబాద్, గిరిగెట్ల, చెన్నంపల్లి గ్రామ పరిసరాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షం దాటికి పగిడిరాయి సమీపంలోని వాగు, గిరిగెట్ల పక్కనే ఉన్న లింగాల వాగు ఉద్ధృతంగా ప్రవహించింది. ఆయా వాగులపై ఉన్న వంతెనలపై నీటి ప్రవాహనికి చాలాసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. జొన్నగిరి ఎస్సై మల్లికార్జున ప్రజలను అప్రమత్తం చేశారు. వంతెనలు వద్దకు వెళ్లి ఎస్సై పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షం కురవడంతో రైతన్నల్లో హర్షం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని గోకర్ జెండా ప్రాంతంలో కాలిబొడి ఎదుటి వీధిలో మసీదు ముందు చేతిపంపునకు మరమ్మతులు చేయించాలి. చేతిపంపు పనిచేయక నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. - శివ, ఆదోని

✔: పురపాలక నీటి విభాగం ద్వారా సమస్య పరిష్కరిస్తాం. - కృష్ణ, కమిషనరు, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని పారువేట మిట్ట వద్ద ఉన్న నీటి పథకం పనిచేయడం లేదు. - రామాంజులు, మద్దికెర

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

యూరియా కొరత రాకుండా చర్యలు

హొళగుంద, న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు యూరియా కొరత రాకుండా చూస్తామని ఆలూరు ఏడీఏ చెంగళరాయుడు అన్నారు. మండల కేంద్రం రైతు సేవ కేంద్రంలో రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరకు అమ్మితే అలాంటి దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హొళగుంద ఏవో ఆనంద్ లోకేదళ్, ఏఈవో విరుపాక్షి, రైతులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం కేడీసీఎంఎస్ గోదాంలో ఎరువుల నిల్వలను ఆదోని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, రైతు సేవా కేంద్రాల్లో బుధవారం 327 మంది రైతులకు యూరియా పంపిణీ చేశామన్నారు. కేడీసీఎంఎస్ గోదాం ద్వారా రైతులకు 1330 బస్తాల యూరియా పంపిణీ చేశామన్నారు. మండల పరిధిలోని పెద్దహరివాణం, ఢణాపురం, చిన్న పెండేకల్లు రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియా అందిస్తున్నామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బుధవారం గుంటూరు నుంచి వచ్చిన ఉన్నతాధికారులు సుదర్శనరావు, వెంకట ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. తనిఖీ సమయంలో ఈరలింగేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణంలోని రూ.5 లక్షలు, ప్రసన్న ఆంజనేయ సీడ్స్‌లో రూ.2.83 లక్షలు విలువైన ఎరువుల అమ్మకాలు నిలిపివేశారు. ఆయన వెంట చెంగళరాయుడు ఏడీఏ ఆలూరు, ఆనంద్ లోకదళ్ ఏవో హొళగుంద ఉన్నారు. విజిలెన్స్‌ల తనిఖీలను చేపడుతున్న సమాచారం తెలియడంతో మండల కేంద్రంలోని పలు దుకాణాలు మూత పడ్డాయి.

30 గ్రామాలు.. 45 వేల ఎకరాలు.. రూ.200 కోట్లు

దేవనకొండ, న్యూస్‌టుడే: జిల్లాలో హంద్రీనీవా కాల్వతో 80వేల ఎకరాలకు సాగునీరు సరఫరా చేయాలి. ఒక్క దేవనకొండ మండలంలోనే 45వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. గత ప్రభుత్వం హంద్రీనీవా కాల్వకు, పిల్లకాల్వలకు పైసా కూడా మంజూరు చేయలేదు. నిర్వహణకు నోచుకోక శిథిలావస్థకు చేరాయి. ఈ పనులు చేపట్టేందుకు రూ.200 కోట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. నిధులు మంజూరైతే దేవనకొండ మండలం ఇక సస్యశ్యామలంగా ఉంటుందని, ఇక్కడ వలసలు కూడా నివారించవచ్చని రైతులు ఆశిస్తున్నారు.

◆ కరివేముల సమీపంలోని కర్నూలు-బళ్లారి రహదారిలో వంతెన ఏర్పాటు చేయాలి. ఒక్క చోట రైతులంతా కలిసి చిన్న పైపు ఏర్పాటు చేసుకున్నారు. ఈ పైపులో వచ్చే నీరు సుమారు 14.5 కి.మీ. దూరం వరకు పారాలి, 10వేల ఎకరాలకు చేరాలి. ఆయకట్టు రైతులు సాగునీరు అందక, వర్షాలు లేక పంటలు పండక అప్పుల పాలవుతున్నారు.

వంతెనలు లేక తప్పని తిప్పలు

దేవనకొండ మండలంలో హంద్రీనీవా పిల్లకాల్వకు చెందిన రస్తాను ఆక్రమించుకోవడం, చాలా చోట్ల కాల్వలకు వంతెనలు ఏర్పాటు చేయకపోవడంతో రస్తా లేక తమ పంటల దిగుబడి తరలించేందుకు, వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పాలకుర్తి, గుమ్మరాళ్ల, కరివేముల, కరిడికొండ తదితర ప్రాంతాల్లో కల్వర్టులు, వంతెనలు నిర్మించాల్సి ఉంది. మండలంలోని మాచాపురం, నేలతలమర్రి చెరువులకు హంద్రీనీవా నీటిని మళ్లించాలని స్థానిక రైతులు పదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. గుండ్లకొండ దగ్గర స్లూయాజ్ కాలువ ఏర్పాటు చేస్తే.. మరో పది గ్రామాలకు తాగునీరు, 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయా గ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

దేవనకొండ మండలం సమీపంలో కొత్తపల్లి జలాశయం ఉంది. దీని కుడి కాల్వ దేవనకొండ వైపు 50,625 ఎకరాలకు, పత్తికొండ వైపు వెళ్లే ఎడమ కాల్వ 10,774 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. వైకాపా అధికారం చేపట్టిన నాటి నుంచి ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. దీంతో ఆయకట్టు రైతుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

నేషనల్ మజ్దూర్ యూనిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన సభ్యులకు సన్మానం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని ఆర్టీసీ డిపోకు చెందిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. ఆదోని డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నూతన కమిటీ ముఖ్య సలహాదారుడిగా ఆరోగ్యప్ప, అధ్యక్షుడిగా బసవరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.ఆంజనేయులు, డిపో ప్రధాన కార్యదర్శిగా టి.రామలింగప్ప, గ్యారేజీ అధ్యక్షుడుగా ఎస్.ఎజాజ్, గ్యారేజీ కార్యదర్శిగా షరీఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజశాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

H.M.శివకుమార్‌స్వామి, అడ్వకేట్, ఆదోని. సెల్: 94405 96413.

వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు

హాలహర్వి, న్యూస్‌టుడే: గ్రామస్థులకు ఇబ్బందులు, ప్రమాదాలు కలగకుండా రెండు కాలనీలను కలిపే వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని డ్వామా పీడీ వెంకటరమణ, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు అన్నారు. 'ఈనాడు'లో గత నెల 13న ప్రచురితమైన 'ఊరు దాటేలోపే ఊపిరి ఆగింది' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి తోడు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడంతో గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగప్ప, పీఆర్ డీఈ మనోహర్, ఏఈ సోమప్ప, ఏపీవో చక్రవరి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచికు సమాచారం ఇవ్వకుంటే ఎలా?

గ్రామానికి జిల్లా అధికారి వచ్చినా స్థానిక సర్పంచి సమాచారం ఇవ్వకుంటే ఎలా అని నిట్రవట్టి సర్పంచి విజయమ్మ, గ్రామ పెద్దలు గాదిలింగ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ.. గ్రామానికి జిల్లా డ్వామా పీడీ, పీఆర్ అధికారులు వచ్చినా మండల, గ్రామ స్థాయి అధికారులు కనీసం సమాచారం ఇవ్వలేదన్నారు. మండల స్థాయి అధికారులు తీరుపై కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామన్నారు.

మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

ఆలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కక్షిదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సీనియర్ న్యాయవాది వాయుజీవోత్తమరావు అన్నారు. ఆలూరులో కోర్టు నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. భూ వివాదాలు, గొడవలకు సంబంధించిన వివిధ రకాల కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటును సుప్రీం కోర్టు కల్పించిందని కక్షిదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏజీపీ సిద్ధప్ప, న్యాయవాదులు భాస్కర్, శేక్షావలి, రంగప్ప, శ్రీధర్, హెచ్‌కే రవి, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కరించుకోవచ్చని ఆదోని జిల్లా రెండో అదనపు జడ్జి సుధా అన్నారు. ఆదోని పట్టణంలోని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

ఆదోని: ర్యాలీలో పాల్గొన్న ఆదోని జిల్లా రెండో అదనపు జడ్జి సుధా, తదితరులు

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజశాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

P.Raja Rathnam, B.A. LL.B., Advocate, Joint Secretary of Adoni Bar Association, 99890 41430

D.Nagaraju, Advocate, Adoni, 97045 37307

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి శాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

పద్మదేశాయి, B.A., LL.B., అడ్వకేట్, ఆదోని

తెదేపా హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ వ్యవసాయ పరపతి సంఘం నూతన ఛైర్మన్‌గా చందోలి రంగప్ప బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రంగప్పను ఎంపిక చేసినట్లు ప్రభుత్వం ప్రకటించగా బుధవారం మరో ఇద్దరు డైరెక్టర్లు ఎరుకలచెర్వు సురేంద్ర, పందికోన జగన్నాథ్‌యాదవ్‌తో కలిసి ఆయన బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బత్తినలోక్‌నాథ్, తిమ్మయ్యచౌదరి, ఎంపీటీసీ సభ్యుడు రాజు, సోమ్లానాయక్, ఈశ్వరప్ప, తిప్పన్న, శ్రీనివాసులు, మీరాహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఉచితమైతే... అధికారులు ఎందుకు అడ్డుకుంటున్నారు..?

హాలహర్వి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచితంగా ఇసుక విధానం అమలు చేస్తుంటే అధికారులు మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని జడ్పీటీసీ సభ్యుడు లింగప్ప అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ.. ప్రభుత్వ పనులకు మాత్రం అధికారులు ప్రత్యేకంగా లేఖలు ఇస్తున్నారని, గ్రామాల్లో సొంతంగా ఇళ్లు, ఆలయాల నిర్మాణానికి ఇసుక కావాల్సి వస్తే మాత్రం కొందరు అధికారులు అడ్డుచెప్పి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై తహసీల్దారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇసుక అనుమతి ఇచ్చేందుకు రెవెన్యూ వారికి అధికారం లేదని, మండలంలో ఇసుక రీచ్‌లు లేవన్నారు. స్థానికంగా మూడు కి.మీ. పరిధిలోని అదే గ్రామానికి చెందిన వారు ఇసుక తీసుకొనేందుకు నిబంధనలు ఉన్నాయని వివరించారు. ఇసుక కోసం మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై జిల్లా అధికారులకు తీర్మానం చేసి పంపించాలని ఎంపీడీవో వరలక్ష్మికి సూచించారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి సమాజశాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

కె.విరుపాక్ష రెడ్డి, Advocate, Adoni. Cell: 94410 54806

కర్నాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంకు, దేశంలో ఎక్కడైనా.

ఎఆర్ఎంబి-కలబుర్గి, 2వ అంతస్తు, ఓం కాంప్లెక్సు, రాజీవ్‌గాంధి కాలేజి వద్ద పాత జెవర్గి రోడ్డు, కలబుర్గి - 585102.
ఫోన్ : 08472-227441. ఇమెయిల్: kal.arm@ktkbank.com Website: www.karnatakabank.com CIN: L85110KA1924PLC001128.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారుడు, కర్ణాటక బ్యాంకు లిమిటెడ్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3తో కలిపి చదువుకోవలసిన సెక్షను 13(12) కింద ఆపాదించబడిన అధికారాలను వాడుకొంటూ, దిగువ రుణగ్రహీత/లు/గ్యారంటరు/ర్లు/సహ రుణగ్రహీత/లుకు **(పిఎస్‌టిఎల్ అకౌంట్ నం. 314700180005420l, పిఎస్‌టిఎల్ అకౌంట్ నం. 314700180005560l మరియు పిఎస్ఒడి అకౌంట్ నం. 314700060001880l కి చెందిన) నోటీసులో తెలిపిన రూ. 3,50,32,716.93 (రూపాయలు మూడు కోట్ల ఏభై లక్షల ముప్పైరెండు వేల ఏడువందలపదహారు మరియు తొంబైమూడు పైసలు మాత్రమే)**లను ఈ నోటీసు అందుకోబడిన 60 రోజులలోగా చెల్లించాలని డిమాండు నోటీసు **తేది 20.11.2024**న జారీ చేసారు.

1. మెసర్స్ శశి మైనింగ్ సొల్యూషన్స్ పార్టనర్‌షిప్ ఫర్మ్, (ప్రతినిధులు: ఎ) శ్రీ శ్యాం చౌదరి బి) శ్రీ రిషబ్ చౌదరి సి) శ్రీమతి ఉషా ఎస్ చౌదరి, డి) శ్రీ సునీల్ ధన్‌రాజ్ కథారియా ఇ) శ్రీ సజ్జన్ కుమార్ ఎఫ్) శ్రీ సతీష్ రాజాపూర్, అందరూ రామానంద్ రెసిడెన్సీ, 1వ మెయిన్ క్రాస్, ఎస్.సి.కాలని, 31వ వార్డు, హోసపేట్, విజయనగర జిల్లా-583201 నివాసులు **2) శ్రీ శ్యాం చౌదరి, తండ్రి పేరు రామ్‌నివాస్ చౌదరి,** నివాసం రామానంద్ రెసిడెన్సీ, 1వ మెయిన్ క్రాస్, ఎస్.సి.కాలని, 31వ వార్డు, హోసపేట్, విజయనగర జిల్లా-583201. **3) శ్రీ రిషబ్ చౌదరి, తండ్రి పేరు శ్యాం చౌదరి,** నివాసం రామానంద్ రెసిడెన్సీ, 1వ మెయిన్ క్రాస్, ఎస్.సి.కాలని, 31వ వార్డు, హోసపేట్, విజయనగర జిల్లా-583201. **4) శ్రీమతి ఉషా శ్యాం చౌదరి, భర్త పేరు శ్యాం చౌదరి,** నివాసం రామానంద్ రెసిడెన్సీ, 1వ మెయిన్ క్రాస్, ఎస్.సి.కాలని, 31వ వార్డు, హోసపేట్, విజయనగర జిల్లా-583201. **5) శ్రీ సునీల్ ధన్‌రాజ్ కథారియా,** నివాసం 1వ మెయిన్, గౌరి నివాస్, కల్పతరు వెనుక, 6వ క్రాస్, గాంధి కాలని, హోసపేట్, విజయనగర జిల్లా-583201. **6) శ్రీ సజ్జన్ కుమార్,** ఇ.నెం.266, 29వ వార్డు, సిటి ఆసుపత్రి లేన్ వెనుక, ఎం జె నగర్, హోసపేట్, విజయనగర జిల్లా-583201. **7) శ్రీ సతీష్ రాజాపూర్,** నివాసం 1వ మెయిన్, గౌరి నివాస్, కల్పతరు వెనుక, 6వ క్రాస్, గాంధి కాలని, హోసపేట్, విజయనగర జిల్లా-583201.

రుణగ్రహీత/లు/గ్యారంటరు/ర్లు/సహ రుణగ్రహీత/లు సదరు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలం అయినందున, వారికి మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇచ్చేదేమంటే, దిగుపసంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో కలిపి చదువుకోవలసిన సెక్షను 13 (4) కింద ఆయనకు ఆపాదించబడిన అధికారాలను వాడుకొంటూ, **జులై 10, 2025** రోజున దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకొన్నారు.

రుణగ్రహీత/లు/గ్యారంటరు/ర్లు/సహ రుణగ్రహీత/లను ప్రత్యేకించి మరియు సాధారణప్రజలను హెచ్చరించేదేమంటే, వారు దిగువ షెడ్యూలు తాకట్టు పెట్టిన ఆస్తులతో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులతో జరుపు ఏ లావాదేవీలు అయినా దిగువ తెలిపిన విధంగా **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, హోసపేట్ బ్రాంచి** ఛార్జికి గురి అవుతాయి.

రుణసదుపాయం రకం	బకాయి (రూ.లలో)
పిఎస్‌టిఎల్ అకౌంట్ నం.314700180005420l	రూ.1,62,78,799.95 (రూపాయలు ఒకకోటి అరవైరెండు లక్షల డెబ్బై ఎనిమిదివేల ఏడువందల తొంబైతొమ్మిది మరియు తొంబైఐదు పైసలు మాత్రమే + 19.06.2025 నుంచి వడ్డీ మరియు ఖర్చులు
పిఎస్‌టిఎల్ అకౌంట్ నం.314700180005560l	రూ.86,87,454.08 (రూపాయలు ఎనభై ఆరులక్షల ఎనభైఏడు వేల నాలుగువందల యాభైనాలుగు మరియు ఎనిమిది పైసలు మాత్రమే + 11.06.2025 నుంచి వడ్డీ మరియు ఖర్చులు.
పిఎస్ఒడి అకౌంట్ నం.314700060001880l	రూ.1,01,43,889.54 (రూపాయలు ఒకకోటి ఒక లక్షా నలభైమూడువేల ఎనిమిదివందల ఎనభైతొమ్మిది మరియు యాభైనాలుగు పైసలు మాత్రమే + 1.7.25 నుంచి వడ్డీ మరియు ఖర్చులు.
మొత్తం	రూ.3,51,10,143.57 (రూపాయలు మూడు కోట్ల ఏభై ఒక్క లక్షల పదివేల నూటనలభైమూడు మరియు యాభైఏడు పైసలు మాత్రమే)

లభించు సమయం దృష్ట్యా ఆస్తులను తిరిగి పొందడానికి, రుణగ్రహీత/లు/గ్యారంటరు/ర్లు/సహ రుణగ్రహీత/లను చట్టంలోని సెక్షను 13 సబ్ సెక్షను (8) లోని ప్రొవిజనులను గమనించవలసిందిగా కోరుతున్నాము.

స్థిరాస్తుల వివరాలు: ఐటం నం.2. చిన్నహ్యాత గ్రామం, హోలగుండ మండలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్‌లోని సర్వే నం.197లో, 3 ఎకరాల 18 సెంట్ల భూమి మరియు దానిలో 22750 చ.అడుగుల విస్తీర్ణంతో నిర్మించబడిన స్టీల్ ఫ్రేమ్ బిల్డింగ్‌గా గల వ్యవసాయేతర పారిశ్రామిక ఆస్తి. హద్దులు: **తూర్పు:** రస్తా మరియు 0.05 సెంట్ల మిగిలిన స్థలం. **పడమర:** హరిజన లక్ష్మీపతి భూమి. **ఉత్తరం:** కొండ. **దక్షిణం:** మజ్జిగ పంపాపతి భూమి. **ఐటం నం.3.** చిన్నహ్యాత గ్రామం, హోలగుండ మండలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్‌లోని సర్వేనం.197లో, 3 ఎకరాల 18 సెంట్ల భూమి మరియు దానిలో 22750 చ.అడుగుల విస్తీర్ణంతో నిర్మించబడిన స్టీల్ ఫ్రేమ్ బిల్డింగులో అమర్చిన మరియు తనఖా పెట్టబడిన న్యూ క్వార్ట్జ్ క్రషింగ్ మరియు స్క్రీనింగ్ ప్లాంటు .

స్థలం: కలబుర్గి
తేది: 10.07.2025

సం/- కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ కొరకు
ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

సెపక్‌తక్రా.. మధు సత్తా

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు పట్టణానికి చెందిన బసవరాజు, సరస్వతి దంపతులది మధ్య తరగతి కుటుంబం. పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఓ దుకాణం ఏర్పాటు చేసుకుని రాత్రి వేళల్లో ఫాస్ట్ ఫుడ్ తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బసవరాజు, సరస్వతి దంపతులకు ఇద్దరు కుమారులు. ఉన్నదాంట్లో ఇద్దరినీ ఉన్నత చదువులు చదివించారు. అందులో మొదటి కుమారుడైన మధు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాడు. పాఠశాల స్థాయి నుంచే వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణలో సెపక్‌తక్రా క్రీడలో పట్టు సాధించాడు. దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవడంతో సెపక్‌తక్రాలో మంచి ప్రతిభ చూపుతూ.. గల్లీ నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగాడు.

ఆలూరు నుంచి చైనా దాక

జిల్లాలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న మొదటి క్రీడాకారుడిగా మధు నిలిచాడు. ఇప్పటి వరకు 20 సార్లు రాష్ట్ర స్థాయిలో, 15 సార్లు ఆంధ్ర జట్టు తరఫున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. జాతీయ స్థాయిలో కెప్టెన్‌గా 'ఆటాడించాడు'. ఆంధ్రప్రదేశ్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, అస్సోం, కర్ణాటక, తెలంగాణ, బీహార్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి పలు మార్లు బంగారు, కాంస్య పతకాలు, ప్రశంసా పత్రాలు, షీల్డులు అందుకున్నాడు. గత ఏడాది సెప్టెంబరులో చైనాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఏషియన్ బీచ్ సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన ఐదుగురితో పాటు మధు భారత జట్టు తరఫున పాల్గొని ప్రతిభ చూపాడు. అంతర్జాతీయ స్థాయిలోనూ భారత జట్టు సెమీ ఫైనల్ వరకు వెళ్లడంలో కీలకంగా వ్యవహరించాడు. కొంత మంది విద్యార్థులకు సైతం సెపక్‌తక్రా క్రీడల్లో శిక్షణ ఇస్తు ప్రోత్సహిస్తున్నాడు. మరిన్ని అంతర్జాతీయ స్థాయి పోటీల్లో భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ఎప్పటికైనా క్రీడా కోటా కింద ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని మధు చెడున్నాడు.

మధు

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి, సమాజ శాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

B.రామాంజిని, M.A., LL.M. న్యాయవాది, హాలిగేర (గ్రా॥), ఆస్పరి (మం॥). Adoni Bar Association, Kurnool (Dt), A.P. Cell No: 96422 88913

సమస్యలు పరిష్కరించాలని లోకేశ్‌కు వినతి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెదేపా ఆదోని బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు బుధవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి విన్నవించారు. ఇందుకు స్పందించిన నారా లోకేశ్.. అవసరమైన నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

హొళగుంద, న్యూస్‌టుడే: కళాశాల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, విద్యార్థులను ఇబ్బంది పెట్టడం వంటివి చేస్తే.. ఎవరినీ ఉపేక్షించమని డీవీఈవో సి.సురేష్ బాబు అన్నారు. ఇటీవల మద్యం తాగి విద్యార్థుల తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించిన రికార్డు అసిస్టెంట్‌పై విచారణ నిమిత్తం బుధవారం వచ్చారు. కళాశాలలో విద్యార్థులకు అటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, తల్లికి వందనం త్వరితగతిన పూర్తిచేయించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించి శాఖా పరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తల్లిదండ్రులు వృత్తి విద్యా నైపుణ్య కళాశాలను ఏర్పాటు చేయించాలని కోరారు.

కలెక్టరు రంజిత్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న మీనాక్షినాయుడు, యల్లంకి రజనీ నాగరాజు

సీసీ రహదారికి రూ.40 లక్షలు మంజూరు

చిప్పగిరి, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా సమస్యాత్మకంగా మారిన ఏరూరు రహదారి నిర్మాణానికి కలెక్టరు రంజిత్‌బాషా రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు జడ్పీటీసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షినాయుడు, తెదేపా నాయకులు యల్లంకి రజనీ నాగరాజు తెలిపారు. కర్నూలులో కలెక్టరును బుధవారం కలిసి మండల సమస్యలను వివరించారు. మురికికూపంగా మారిన ఏరూరు ప్రధాన రహదారి దుస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 'ఈనాడు'లో పలు మార్లు ప్రచురితమైన కథనాలు, సమస్యకు సంబంధించిన వీడియోలను చూపించారు. దీంతో స్పందించిన కలెక్టరు రూ.40 లక్షలతో సీసీ రహదారి, మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా డ్వామా పీడీని ఆదేశించినట్లు తెలిపారు. చిప్పగిరి-ఏరూరు బంటనహాల్ గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఉన్న వంతెన మరమ్మతులకు రూ.3 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడు ఏరూరు చంద్రశేఖర్, రావూరు ప్రతాప్ పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

మణేకుర్తి(ఆలూరు గ్రామీణం): గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే నీటి నిల్వ ఉన్న కుంటలో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు పెరిగిపోయాయి. వాటిలో ఆయిల్ బాల్స్ వంటివి వేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కృష్ణ, రంగన్న, రాముడు కోరారు. ప్రజలు రాత్రిళ్లు ఆరుబయట కూర్చోలేని పరిస్థితి తలెత్తిందన్నారు.

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోయనగర్ కాలనీలో కొలువుదీరిన కౌడి పీర్లకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులు మొక్కులు చెల్లించారు. బుధవారం సాయంత్రం రాత్రి అలాయి చుట్టూ కేరింతలతో నృత్యప్రదర్శన చేశారు.

విద్యుత్తు శాఖ కార్యాలయంలో వాగ్వాదం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఎస్కేడీ కాలనీలోని విద్యుత్తు శాఖ కార్యాలయంలో వినియోగదారులకు, విద్యుత్తు శాఖ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని లక్ష్మమ్మవ్వ నగర్‌లో విద్యుత్తు బిల్లులు చెల్లించని ఆరు ఇళ్లకు ఈ నెల 15వ తేదీ సాయంత్రం విద్యుత్తు శాఖ సిబ్బంది సరఫరా నిలిపివేశారన్నారు. దీంతో కాలనీకి చెందిన వడ్డే నాగరాజుతో పాటు మరో 8 మంది కార్యాలయానికి వెళ్లి సిబ్బందితో పెద్దఎత్తున వాగ్వాదానికి దిగారు. సిబ్బందిని బెదరించడంతో విద్యుత్ శాఖ ఏఈ లోకేశ్ స్థానిక రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు విచారణ చేస్తున్నామని ఎస్సై రాంనాథ్ తెలిపారు.

ఆలయంలో చోరీ

చిప్పగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని గోవిందప్పస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం తాళాలు పగలగొట్టి రూ.లక్ష విలువ చేసే వెండి ఆభరణాలు, హుండీ ఎత్తుకెళ్లినట్లు దేవాలయ నిర్వాహకులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్సై ఏపీ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి సమాజశాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

సి.గిరిధర్ B.Sc, LL.B అడ్వకేట్, ఆదోని
టి.రవీంద్ర B.Sc, LL.B అడ్వకేట్, ఆదోని
కె.వెంకట స్వామి B.A, LL.B., అడ్వకేట్, ఆదోని
N.విజయ కృష్ణసింహ B.A, LL.B., అడ్వకేట్, ఆదోని
C.రంగన్న B.Com, LL.B., అడ్వకేట్, ఆదోని
M.M.Kedaresh B.A., LL.B. అడ్వకేట్, ఆదోని
K.రాజశేఖర్ B.Sc., LL.B. అడ్వకేట్, ఆదోని
R.వెంకటేష్ ఆదోని
K.లోకేష్ ఆదోని

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

సాగు, తాగు నీటి కొరత తీరుస్తాం

కరపత్రం అందజేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గాజులదిన్నె ప్రాజెక్టు ఎడమ కాల్వకు ప్రత్యేక షట్టరు ఏర్పాటు చేయించి తుంగభద్ర దిగువకాల్వ ఆయకట్టు రైతులకు సాగునీటి కొరత తీరుస్తానని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అల్వాలలో పర్యటించారు. అనంతరం గ్రామంలో తెదేపా కార్యాలయాన్ని ప్రారంభించారు. చిన్నమర్రివీడులో రూ.20 లక్షలతో నిర్మించిన తాగునీటి పైపులైను పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.19.5 కోట్లతో చేపట్టే జలజీవన్ మిషన్ పనులతో నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, సర్పంచి బాషా తదితరులు పాల్గొన్నారు.

పెద్దమర్రివీడు(గోనెగండ్ల): పెద్దమర్రివీడుకు తాగునీటి సమస్య పరిష్కరించి ఎమ్మెల్యే బీవీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెదేపా నాయకులు ప్రభుదాస్, నాగరాజు అన్నారు. రూ.20 లక్షలతో ప్రత్యేక పైపులైను మంజూరు చేయించడంతో నీటి కష్టాలు తీరాయన్నారు.

పెద్దకడబూరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మంత్రాలయం బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, పార్టీ రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రామాకాంతరెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న అన్నారు. నాగులాపురంలో బుధవారం ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వ ఏడాది పాలన విజయాల గురించి వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యుత్తు మోటరు ప్రారంభోత్సవం

స్విచ్ ఆన్ చేసి మోటారును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బి.దస్తగిరి

గుండ్రేవుల(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని గుండ్రేవుల గ్రామం తుంగభద్రనది తీరంలో ఉన్న పులకుర్తి ఎత్తిపోతల పథకం పంపుహౌస్‌లో ఎమ్మెల్యే బి.దస్తగిరి విద్యుత్తు మోటారును బుధవారం ప్రారంభించారు. అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ పథకం కింద 10,000 ఎకరాలకు సాగునీరు అందుతున్నట్లు గురురాఘవేంద్ర డీఈఈ చిదంబరరెడ్డి తెలిపారు. టీబీపీ ఎల్ఎల్‌సీ డీఈఈ సుబ్బరాయుడు, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గెలిచేలా... నిలిచేలా

◆ పోటీ పరీక్షల్లో రాణించేలా తర్ఫీదు

కోసిగి న్యూస్‌టుడే: మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం, మంత్రాలయం మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా, ఆదర్శ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉన్నత విద్యాభ్యాసానికి వారధి ఇంటర్మీడియట్.. ఈ దశలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తును నిర్దేశిస్తుంది. ఇంటర్ పూర్తవగానే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్, ఈఏపీ సెట్ తదితర పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవుతుంటారు. వీటిలో మంచి ఫలితాలు సాధిస్తే భవితను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చు. ఈ విషయంలో ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు ముందంజలో నిలుస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి శిక్షణ పొందలేని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. దాంతో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది.

ఆదర్శ పాఠశాల తరగతి గదిలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు

కళాశాల	పెద్దకడబూరు	కౌతాళం	మంత్రాలయం	కోసిగి
ఆదర్శ	92	...	56	60
కస్తూర్బా	20	16	31	19
జూనియర్	...	116	85	220

ప్రత్యేక తరగతులు

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ బోర్డు నిపుణులు తయారు చేసిన పాఠ్యాంశాలను ఐఎఫ్‌పీ ద్వారా ఆన్‌లైన్‌లో నేర్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ ఏడాది నుంచే..

ఈ ఏడాది నుంచే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల తరహాలో శిక్షణ అందిస్తున్నారు. ఇప్పటికే గణితం, జంతు, భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు పంపిణీ చేశారు.

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో 80శాతం ఫలితాలు సాధించాలని మాజీ ఎమ్మెల్సీ షేక్‌మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. సి.బెళగల్‌లోని ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి మాట్లాడుతూ.. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉన్నత పాఠశాల విద్యాక మిటీ ఛైర్మన్ ఎం.గోవింద విరాళాలు సేకరించి పాఠశాలకు సదుపాయాలు కల్పించడానికి కృషి చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఎమ్మిగనూరు గ్రామీణం	కోసిగి
80085 73794	9550434095

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: గంజహళ్లి రహదారి గుంతల పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - సోమేష్

✔: మరమ్మతులు చేయిస్తాం. - శరత్ ఏఈ

?: మాత్రాల తిమ్మప్ప కాలనీలో నాలుగో వీధిలో మురుగు కాల్వలో చెత్త పేరుకుపోయింది. పరిష్కరించగలరు. - కాలనీవాసులు

✔: సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: పెద్ద పార్కు రహదారిలో వీధి దీపం వెలగటం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. -లక్ష్మన్న

✔: వీధి దీపం ఏర్పాటు చేయిస్తాం- శరత్, ఏఈ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సోమప్పనగర్ కాలనీలో ప్రధాన రహదారి గుంతల పడి అధ్వానంగా మారింది. - లక్ష్మన్న కాలనీవాసి

✔: మరమ్మతులు చేయిస్తాం - శరత్, ఏఈ

?: మునెప్పనగర్ కాలనీ ఐదో వీధిలో కాలువలు నిర్మించలేదు. మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - సోమశేఖర్

✔: కాల్వల నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తాం. - శరత్, ఏఈ

?: హనుమాన్ నగరంలో వీధి దీపాలు వెగడం లేదు. - లక్ష్మన్న, కాలనీవాసి

✔: విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - శరత్, ఏఈ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్లు లేవు. వర్షాకాలం కావడంతో రహదారులు బురదమయంగా తయారయ్యాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - గ్రామస్థులు, బసలదొడ్డి

✔: సీసీ రోడ్ల సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి సీసీ రహదారుల ఏర్పాటుకు చర్యలు చేపడతాం.

- ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

వైవిధ్యమైన పంటలు సాగు చేయాలి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు వైవిధ్యమైన పంటల సాగు చేయడం ద్వారా ఆశాజనకమైన దిగుబడులు పొందడమే కాకుండా భూసారం పెరుగుతుందని మారుటేరు పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ తేజేశ్వరరావు తెలిపారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం సంస్థ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన రైతులకు సోయాబీన్ కేడీఎస్‌-726, సజ్జ ఏబీవీ-04 రకం విత్తనాలు పంపిణీ చేశారు.

కంకర పరిచారు.. రోడ్డు మరిచారు

పట్టణంలోని శివన్ననగర్ కాలనీలో పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారిపై కంకర పరిచి రోడ్డు వేయడం మరిచారు. ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు కంకర రాళ్లతో అవస్థలు పడుతున్నారు. సీసీ రహదారి కోసం రూ.25 లక్షలతో నిర్మించే పనులను మధ్యలోనే ఆపేశారు. మూడు నెలలుగా కాలనీవాసులు కంకర రాళ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

తాగునీటి గోస.. పెట్టండి ధ్యాస

మండలంలోని రాయచోటి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన మినీ నీటిట్యాంకు నిరుపయోగంగా మారింది. దాంతో కాలనీలో తాగునీటి సమస్య తలెత్తుతోంది. గ్రామస్థులు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద నీటిని కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో నీటిట్యాంకులు వృథాగా మారాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకును వినియోగంలోకి తెచ్చి నీటి సమస్యను తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి(నందవరం)

వృథాను అరికట్టకుంటే వ్యధ

గోనెగండ్లలోని చదువుల రామయ్య పాఠశాల సమీపంలో ప్రధాన తాగునీటి పైపు లీకేజీ అవుతోంది. దాంతో నీరు వృథాగా పారడంతో తాగునీరు కలుషితం అవుతోంది. ఆ నీటిని తాగడంతో రోగాలు వ్యాప్తి చెందుతాయి. పరిసరాల అపరిశుభ్రతతో దోమలకు నిలయంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. లీకేజీ అరికట్టాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి తాగునీటి పైపులైను మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

ముడుమాలలో వైద్య శిబిరం ఏర్పాటు

ముడుమాల (సి.బెళగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ముడుమాల గ్రామాన్ని జిల్లా వైద్యాధికారులతో పాటు మండల అధికారులు బుధవారం సందర్శించారు. 'ముడుమాల.. జ్వరంతో విలవిల' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. డిప్యూటీ డీఎంఅండ్‌ హెచ్‌వో భాస్కర్, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, సంచార చికిత్స నోడల్ అధికారి రఘు, ఆర్‌డబ్ల్యూఎస్‌ డీఈ శ్రీనివాసులు, ఎంపీడీవో రాణెమ్మ తదితర అధికారులు పారిశుద్ధ్యం లోపించిన కాలనీలో పర్యటించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నీటి, రక్త నమూనాలను సేకరించారు. ల్యాబ్‌కు పంపించి వచ్చిన ఫలితాలను బట్టి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు. మురుగు కాలువల ఏర్పాటుకు, పందులను తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెల్లడించారు.

పీఠాధిపతి దండోదక స్నానం

మంత్రాలయం, న్యూస్‌టుడే: తుంగభద్ర నదిలో పీఠాధిపతి దండోదక స్నానం చేశారు. బుధవారం ఉత్తరాయన పుణ్య కాలాన్ని పురస్కరించుకుని శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు శిష్యులతో కలిసి మంత్రాలయంలో తుంగభద్ర నదిలో ఏకదండోదక స్నానం చేశారు. శిష్యులపై పవిత్ర తుంగ జలం చల్లారు. అనంతరం శ్రీమఠం చేరుకుని పూజలు నిర్వహించారు.

శిష్యులతో కలిసి స్నానమాచరిస్తున్న సుబుధేంద్ర తీర్థులు

శ్రీమఠం పూజల్లో మార్పులు

మంత్రాలయం: ఉత్తరాయణ పుణ్య కాలం పురస్కరించుకుని శ్రీమఠంలో నిర్వహించే నిత్య పూజల్లో మార్పులు చేశారు. బుధవారం మధ్యాహ్నం 12:20 నిమిషాల తర్వాత శ్రీమఠంలో పూజలు ప్రారంభించారు. మధ్యాహ్నం వరకు మఠంలో నిజబృందావనం రూపంలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం తర్వాత వివిధ రకాల పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

రాజీ మార్గంతోనే కేసుల సత్వర పరిష్కారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాజీమార్గంతో కేసుల పరిష్కారం సులభమని ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జి జూనియర్ సివిల్ జడ్జి హేమ అన్నారు. మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేసుల రాజీ వల్ల ఏళ్ల తరబడి పెండింగ్‌లో కేసులు త్వరగా పరిష్కారమై న్యాయం జరుగుతుందన్నారు. అలాగే కొత్త కేసులు, న్యాయ సేవలు విస్తృతంగా అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రషీదుల్లా, మురళీకృష్ణ, దామోదర్‌రెడ్డి, రఘురామ్, రామకృష్ణ, రాంమూర్తి, యేసేపు, ప్రసాద్, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న జడ్జి, న్యాయవాదులు

రూ.8.92 లక్షల ఎరువుల అమ్మకాల నిలిపివేత

దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మాధవరంలో ఎరువుల దుకాణాలను బుధవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని రూ.8.92 లక్షల విలువైన ఎరువుల విక్రయాలను నిలిపివేశారు. ఒంగోలు ఏడీఏ రమేశ్ బాబు, కడప సీఐ నారాయణప్ప తమ సిబ్బందితో మాధవరంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఆదోని రోడ్డులోని ఓ దుకాణంలో రికార్డులు సరిగా లేని దాదాపు రూ.8.92 లక్షల విలువైన ఎరువుల విక్రయాన్ని నిలుపుదల చేశారు. ఎరువులు, పురుగు మందుల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం పరిశోధనా కేంద్రానికి పంపించినట్లు ఏవో జీరా గణేశ్ తెలిపారు. నాగలదిన్నె రోడ్డులో ఎరువుల దుకాణాల్లోనూ రికార్డులు, స్టాకు వివరాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

వివరాలు నమోదు చేస్తున్న జిల్లా వైద్యాధికారులు

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగప్రసాద్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ రఘు రామిరెడ్డి, మండల వైద్యాధికారిణి శ్రీలేఖ సూచించారు. ఇంటింటి పర్యవేక్షణలో భాగంగా మండలంలోని ముగతిలో బుధవారం ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ముందస్తు జాగ్రత్తలతో డెంగీ, మలేరియా ప్రబలకుండా నియంత్రించాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు

విధుల్లో సమయపాలన తప్పనిసరి

సి.బెళగల్, న్యూస్‌టుడే: బదిలీల్లో నూతనంగా చేరిన వ్యవసాయ సహాయకులు సమయపాలన పాటించి రైతులకు సేవలు అందించాలని మండల వ్యవసాయాధికారి మల్లేశ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బదిలీపై వచ్చిన రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ సూచించారు. వ్యవసాయ కార్యాలయంలో బుధవారం బదిలీపై వచ్చిన కొత్త సిబ్బందితో ఖరీఫ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందించే పథకాలను రైతులకు చేరేలా చూడాలన్నారు.

ఓటరు జాబితాలో సవరణలపై శిక్షణ

కౌతాళం: ఓటరు జాబితాలో తప్పొప్పులను సవరించాలని బీఎల్‌వోలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాధ సూచించారు. ఓటరు జాబితా సవరణపై తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పలు సూచనలు చేశారు. తప్పులు లేకుండా సమగ్రమైన జాబితా రూపొందించాలన్నారు.

గోనెగండ్ల: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ జాబితాలో సవరణలపై శిక్షణ ఇచ్చినట్లు తహసీల్దారు రాజేశ్వరి చెప్పారు. నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

పంట కాల్వలకు నీరు విడుదల

కౌతాళం, న్యూస్‌టుడే: ఈ నెల 20వ తేదీ తర్వాత పంట కాల్వలకు నీటిని విడుదల చేస్తామని తుంగభద్ర ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పుసుల్తాన్, ఎల్లెల్సీ డీఈ మహమ్మద్ షఫీ తెలిపారు. కర్ణాటకలోని హోసపేట తుంగభద్ర జలాశయం నుంచి ఎల్లెల్సీ దిగువ కాల్వకు విడుదల చేసిన నీరు బుధవారం మండలంలోని హనవాళు వద్ద చేరుకున్నాయి. దాంతో ఛైర్మన్, షఫీ, నీటి సంఘం అధ్యక్షులు రామస్వామి కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పంటపొలాలకు నీరందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్లెల్సీ అధికారులు ఉషారాణి, మాధవరెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ.. పక్కదారి పట్టకుండా..

■ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక యాప్‌ల ద్వారా సరకుల పంపిణీ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సరకుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు అమలులోకి తీసుకొచ్చింది. పౌష్టికాహారం, సరకుల పంపిణీ పారదర్శకంగా చేపట్టేందుకు ముఖ ఆధారిత హాజరు నమోదు తప్పనిసరి చేసింది. ఇందుకోసం కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై ఈ యాప్ ద్వారానే హాజరు తీసుకుని పోషకాహారం, బాలసంజీవిని కిట్లు పంపిణీ చేయనున్నారు.

☛ నియోజవర్గంలో ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లో 282 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన యాప్‌లు లోపభూయిష్టంగా ఉండటంతో కేంద్రాల్లో సరకులు పక్కదారి పడుతుండేవి. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి సర్కారు లబ్ధిదారులకు పక్కాగా పోషకాహారం అందేలా కీలక నిర్ణయం తీసుకుంది.

ముఖ ఆధారిత హాజరు తీసుకొంటున్న అంగన్‌వాడీ కార్యకర్త

నియోజవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు ఇలా...

మండలం	6 నెలలు-ఏడాదిలోపు	1-3 సంవత్సరాలు	3- 6 ఏళ్ల చిన్నారులు	గర్భిణులు	బాలింతలు
ఎమ్మిగనూరు	879	3310	3524	889	861
ఎమ్మిగనూరు అర్బన్	871	3109	2460	767	832
నందవరం	585	2474	2448	603	631
గోనెగండ్ల	743	3020	2680	746	766

ఇకపై రెండు యాప్‌లలో హాజరు

ఇటీవల బాలసంజీవిని యాప్ 2.0ను ప్రభుతం కొత్తగా అమలులోకి తీసుకొచ్చింది. ఉదయం, సాయంత్రం ముఖ హాజరు తప్పనిసరి చేశారు. దీంతోపాటు ఈ నెల 1 నుంచి కేంద్ర ప్రభుత్వం పోషణ్ ట్రాకర్ పేరుతో మరో ముఖ ఆధారిత యాప్‌ను అందుబాటులోకి తసుకొచ్చింది. ఇకపై అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ రెండింటిలోనూ వివరాలు నమోదు చేసి ఈ-కేవైసీ, హాజరు నమోదు చేయాల్సి ఉంది.

అక్రమాలకు తావుండదు

సఫరున్నీసాబేగం, సీడీపీవో, ఎమ్మిగనూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ముఖ ఆధారిత హాజరు ద్వారా అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు సరుకులు అందుతాయి. గర్భిణులు, బాలింతలు కచ్చితంగా కేంద్రాలకు వచ్చి సహకరించాలి. ప్రతి కేంద్రంలో పూర్తి స్థాయిలో ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం.

పంచ్‌తో పతకాలు కొల్లగొట్టి..

■ తైక్వాండోలో రాణిస్తున్న సర్కారు బడి విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆత్మరక్షణ కళలో అద్భుతంగా రాణిస్తున్నారు ఆ విద్యార్థులు. కిక్, పంచ్‌లతో ప్రత్యర్థులను ఓడిస్తూ ఔరా అనిపిస్తున్నారు. మూడేళ్ల పాటు శిక్షణ పొంది మెలకువలు నేర్చుకున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో రాణిస్తున్న ఎమ్మిగనూరు వీవర్స్‌కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెంకటేష్, మహేష్, నరేంద్రలపై 'న్యూస్‌టుడే' కథనం.

రాష్ట్ర స్థాయిలో రెండు స్వర్ణాలు: వెంకటేష్

9వ తరగతి చదువుతున్న వెంకటేష్ ప్రత్యర్థికి కిక్‌లు ఇవ్వడంలో దిట్ట. అమ్మనాన్నలు కూలీ పనులు చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి తైక్వాండో పోటీల్లో రాణించాలన్న లక్ష్యంతో బాగా సాధన చేశాడు. ఫేస్‌కిక్, సైడ్ కిక్‌లు ఇవ్వడంలో నైపుణ్యం సాధించాడు. 2023లో మొదటసారి కర్నూలులో జరిగిన పోటీల్లో ప్రతిభా పురస్కారం అందుకున్నాడు. 2024లో కర్నూలు, నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో రెండు రజత పతకాలు సాధించాడు. 2025 మే నెలలో రాష్ట్రస్థాయి విభాగంలో రెండు బంగారు పతకాలు సాధించాడు. జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.

కిక్‌లు ఇవ్వడంలో మేటి - మహేష్

మహేష్ కూడా 9వ తరగతి చదువుతున్నాడు. ఫేస్ కిక్, హెడ్ కిక్, సైడ్ కిక్‌లతో పాయింట్లు సాధించి పతకాలు పట్టేస్తున్నాడు. గతేడాది కర్నూలుతో పాటు విజయవాడలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు. రాష్ట్ర స్థాయిలో రజతం సాధించాడు. ఈ ఏడాది జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణం కైవసం చేసుకున్నాడు. భవిష్యత్తులో కరాటే, తైక్వాండో పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించేందుకు సాధన చేస్తున్నాడు.

రక్షణ కోసం మొదలుపెట్టా: నరేంద్ర

8వ తరగతి చదువుతున్న నరేంద్ర ఏడాదిగా తైక్వాండోలో శిక్షణ తీసుకుంటున్నాడు. రక్షణ కోసం నేర్చుకోవడం మొదలుపెట్టి పతకాలు సాధిస్తున్నాడు. ఈ ఏడాది మే 25, 26 తేదీల్లో కర్నూలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రజత, స్వర్ణ పతకాలు సాధించాడు. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలన్నదే తన లక్ష్యమంటున్నాడు.

సంక్షిప్త సమాచారం

గూడూరు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల యజమానులతో కుమ్మక్కై అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ఎంఈవో సునిలమ్మపై విద్యార్థి సంఘాలు డీఈవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దాంతో డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్ బుధవారం గూడూరు ఎంఈవో కార్యాలయంలో విచారణ చేపట్టారు.

గూడూరు, న్యూస్‌టుడే: అసౌకర్యాలతో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌యూఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ డిమాండ్ చేశారు. ఎంఈవో కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్‌కు ఆర్‌యూఎస్‌ఎఫ్ నాయకులు బుధవారం వినతి పత్రం అందించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులో కర్నూలు, బళ్లారి రహదారిలో అయ్యప్పస్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఎస్సై డీవై స్వామి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.

కౌతాళం, న్యూస్‌టుడే: మండలంలోని హాల్వి గ్రామంలో పీర్ల సరిగేత్తు మంగళవారం రాత్రి నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున గ్రామ పురవీధులలో ఊరేగించి నిమజ్జనానికి తీసుకెళ్లారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలో ఓ యువతి అదృశ్యమైనట్లు బుధవారం సీఐ శ్రీనివాసులు తెలిపారు. యువతి మంగళవారం అర్ధరాత్రి నుంచి కనిపించడంలేదని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని డీసీహెచ్‌ఎస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆసుపత్రి సమావేశ భవనంలో వైద్యులు, సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో దోపిడీని అరికట్టాలని ఆర్‌పీవీఎఫ్ విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, కృష్ణ డిమాండ్ చేశారు. ఎంఈవోలకు బుధవారం వినతిపత్రం అందజేశారు.

మంత్రాలయం: మంత్రాలయం రాఘవేంద్రపురం కాలనీకి చెందిన మిడిగలదిన్నె భీమయ్యకు సంబంధించిన గడ్డివాము బుధవారం తగలబడింది. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తగలబెట్టారని.. రూ.50 వేల మేర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఎమ్మిగనూరు గ్రామీణం: మోదీ 11 ఏళ్ల దేశంలో పలు రంగాలు అభివృద్ధి చెందాయని కౌన్సిలర్ దయాసాగర్ అన్నారు. బుధవారం 5వ వార్డులో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. గుడేకల్‌లో నియోజకవర్గ సహాయ కన్వీనర్ నరసింహులు అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పాలనపై కరపత్రాలు పంపిణీ చేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI
GUARDIAN O.P.No.6/2025
Between: Sangati Kalpana, D/o. S.Nagaraju, H.No.9/27, Siddappapalem, Kosigi (Vil. & Mandal), Cell No.63013 35087 ...Petitioner
V/s.
NIL ...Respondent
NOTICE
Whereas the above named Petitioner filed the above petition against to whomsoever it may concerned.
It is hereby informed that the above named Petitioner has put-in an application before this Hon'ble Court to appoint her as Guardian to "MINOR SANGATI ANJALI". In this Connection, if anybody have any objection, he/she/they may appear in-person or through an Advocate before this Hon'ble Court on 24-07-2025 at 10.30 A.M., else the matter will be decided accordingly.
(By Court Order)
Sd/- J.VENKATESULU
Advocate for Petitioner
Adoni. Cell: 99852 83617.

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, న్యాయమూర్తులకు, న్యాయవాదమిత్రులకు, అందరికీ ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలతో...
రషీద్, M.A., M.S.W., LL.B., అడ్వకేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు
ఎమ్మిగనూరు. 94945 08294.

కర్నూలు
•కర్నూలు • పాణ్యం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. కల్లూరు పట్టణం 29, 30 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు రెండో పట్టణ పోలీసులు బుధవారం వివిధ కళాశాలల వద్ద తనిఖీలు జరిపి ముగ్గురు ఆకతాయి విద్యార్థులను పట్టుకున్నారు. పోలీసుస్టేషన్‌కు తరలించి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో పోలీసు అధికారులు మంత్రణం చేశారు. మరోసారి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి వదిలేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ : ?: గణేశ్ నగర్ వీధుల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. రాత్రివేళల్లో చాలా ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు**

?: బాలాజీ నగర్‌లోని పలు వీధుల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. కుక్కల బెడద తీవ్రంగా ఉంది. చర్యలు అవసరం. - **సునీల్ కుమార్**

?: శ్రీనివాసనగర్‌లో కాలువలు శుభ్రం చేయాలి. వ్యర్థాలు పేరుకుపోయాయి. - **ఉదయ్**

✔: సమస్యలు పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తాం. - **నగరపాలక సంస్థ అధికారులు**

రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

స్థానికులతో మంత్రి టీజీ భరత్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. నగరంలోని ఇందిరా గాంధీ నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తామని చెప్పారు. ఇంటింటికి తిరుగుతున్న సమయంలో పింఛన్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని.. గత ప్రభుత్వం కొర్రీలు పెట్టి పింఛన్లు తొలగించిందని చెప్పారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు.

ఆర్‌యూ అభివృద్ధికి సహకరించండి

ఎంపీని సన్మానిస్తున్న వీసీ తదితరులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును రాయలసీమ విశ్వవిద్యాలయం వీసీ వెంకట బసవరావు, రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ నాయుడు బుధవారం నగరంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఆర్‌యూ క్యాంపస్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించినట్లు సమాచారం. విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. పలు అంశాలపై వారు చర్చించారు.

కంచె మాయం.. జనులకు ప్రాణభయం

○ నిండుగా ప్రవహిస్తున్న కేసీ కాలువ ○ గతంలో పలువురి మృత్యువాత

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కర్నూలు నగరం మీదుగా ప్రవహించే కేసీ కాలువ నిర్వహణను అటు నగరపాలక సంస్థ, ఇటు జలవనరుల శాఖ అధికారులు గాలికొదిలేశారు. డంపింగ్ యార్డులా మారిపోయినా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం కాలువలో నీరు నిండుగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో కాలువ వెంబడి కాలనీల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టడం లేదు.

కేసీ కాలువకు ఒకవైపు కానరాని కంచె

1,500 క్యూసెక్కుల వరకు..

ఎగువన భారీ వర్షాలు కురవడంతో తుంగభద్ర జలాశయం నిండిపోగా దిగువకు నీరు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో సుంకేసుల జలాశయం వద్ద కేసీ కాలువకు నీరు వదిలారు. ప్రస్తుతం 1,500 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కర్నూలు నగరం మీదుగా సుమారు 5 కి.మీ. మేర కేసీ కాలువ వెళుతుంది. గతంలో వివిధ దశల్లో రూ. 30 లక్షలకుపైగా నిధులు వెచ్చించి కాలువకు ఇరువైపులా రక్షణ కంచె అమర్చారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా.. ఎవరూ కాలువలో దిగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

నిర్వహణ కరవై..

కేసీ కాలువ నిర్వహణను గాలికొదిలేయడంతో అధ్వానంగా మారింది. కొందరు వ్యక్తులు రక్షణ కంచెను ధ్వంసం చేశారు. ఇనుప కంచె కావడంతో అపహరించారు. ఫలితంగా చాలా ప్రాంతాల్లో కంచె మాయమై ప్రమాదకరంగా మారింది. కంచె లేని ప్రాంతాల్లో కనీసం హెచ్చరిక బోర్డులు కానరావడం లేదు. ఈ నేపథ్యంలో ఎవరైనా కాలువలో దిగితే కొట్టుకుపోయే ప్రమాదముంది. వాస్తవానికి కాలువ వెంబడి జలవనరుల శాఖ, నగరపాలక సంస్థ సిబ్బంది పర్యటించి ఎక్కడెక్కడ కంచె లేదో ఆ ప్రాంతాల్లో తాత్కాలికంగానైనా రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. గతేడాది కేసీ కాలువలో కొట్టుకుపోయి సుమారు 10 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

కాలనీవాసుల్లో ఆందోళన

నగర శివారులోని మునగాలపాడు, మాసా మసీదు, అశోక్‌నగర్, ధర్మపేట, బంగారుపేట, స్వామిరెడ్డినగర్ తదితర ప్రాంతాల మీదుగా కేసీ కాలువ వెళుతుంది. నిన్నమొన్నటి వరకు కాలువలో మురుగు నీరు పెద్దఎత్తున కలిసేది. పలువురు చెత్తాచెదారాలను అందులో వేసేవారు. భరింపరాని దుర్గంధం కారణంగా ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుతం కాలువ నిండుగా ప్రవహిస్తుండటం.. కొన్ని ప్రాంతాల్లో కంచె లేకపోవడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని భయాందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన భద్రత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

కేటాయించిన స్థలంలోకి తరలించాలి

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పందుల బెడద నివారణకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటోందని కమిషనర్ పి.విశ్వనాథ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో యూఎల్‌బీ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు పందుల పెంపకందారులకు బస్తిపాడులో 362, 552 సర్వే నంబర్లలో 4.15 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని, పందులను అక్కడికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ బీవై రామయ్య, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్యాధికారి డా.కె.విశ్వేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ఉంటాం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని.. వారి సంక్షేమమే లక్ష్యమని ఆ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయుడు అన్నారు. నగరంలోని కార్యాలయంలో సంఘం మాజీ అధ్యక్షుడు ఎల్లప్ప సమక్షంలో నూతన కమిటీని బుధవారం ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా సురేష్‌నాయుడు, ఉపాధ్యక్షులుగా పద్మావతి, రామదాసు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా పుల్లన్న, వెంకటగిరి రాజు, సభ్యులను ఎన్నుకున్నారు.

IN THE COURT OF THE PRINICPAL DISTRICT JUDGE:: KURNOOL
E.P. 28/2014
in Arbitration
Award Dated: 28/12/2007

Between:
Raymond Limited, A Company Incorporated Under the Indian Companies Act., Head Office at New Hind House, Mumbai- 400 001. - D.Hr
V/s
1) Zakaria Shaik 2) Mr. Najamasulthana & (another) - J.Drs

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా సర్వజనాలకు తెలియజేయడము ఏమనగా పైన తెలిపిన డి.హెచ్.ఆర్. తనకు రావలసిన తనఖా అప్పు వసూళ్ల నిమిత్తం పై కోర్టు యందు అర్జీ ద్వారా పై తెలిపిన J.Dr No.2 యొక్క క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిని కోర్టు వారి ద్వారా వేలంనకు తీసుకొనివచ్చుటకు ఆర్డరు పొందియున్నారు.
సదరు వేలము పైన తెలిపిన కోర్టు యందు తేది 04-08-2025 ఉదయం 10-30 నిమిషములకు వేలము వేయబడును. కావున సదరు వేలములో ఎవ్వరైన పాల్గొని షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయవచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

Schedule-A: All that Second floor, building bearing door No: 40/807-B, (Assessment No: 177776) Constructed on Plot No: A/13 in Sy. No. 74/2 at Nehru Nagar (Near Srinivasa Nagar) within the Municipal Corporation Limits. Boundaries: North: Public Road, South: Plot No: 40/807-C, East: Polimera Raja Sekhar Reddy House, West: Public Road.
Schedule-B: All that Second Floor Building bearing Door No. 40/807-C2 (Assessment No: 177776) Constructed on Plot No: 1/13 in Survey No: 74/2 at Nehru Nagar (Near Srinivasa Nagar) with in the Municipal Corporation Limits. Boundaries: North: Public Road, South: Plot No. 40/807-D, East: Polimera Raja Sekhar Reddy House, West: Public Road.
Amin Value: Rs. 41,00,000/- for each Schedule.
Market Value: Rs. 32,26,800/- for each Schedule.
S.Shashavali, Advocate
Kurnool. Cell: 94400 66118.

కూటమి ప్రభుత్వ పాలనలో మెరుగైన సేవలు

ఓర్వకల్లు : కరపత్రం అందజేస్తున్న తెదేపా నాయకులు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మండల పరిధిలోని పూడూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పథకాల అమలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ నాయుడు, రామాంజనేయులు, నాగ మధు, నాగేశ్వర్ రావు, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా సీనియర్ నేత సీఎన్ సుధాకరరెడ్డి అన్నారు. గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని అన్నారు. సర్పంచి సుజాతమ్మ, నాయకులు రామమద్దిలేటి, సత్యనారాయణ, గోపాల్‌రెడ్డి, రాజు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు పెద్దపీట

☛ 22 తీర్మానాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

సమావేశంలో పాల్గొన్న మేయర్ బీవై రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ, సభ్యులు, ఆయా విభాగాల అధికారులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగరపాలక కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. మొత్తం 22 తీర్మానాలు చేశారు. రూ.7.31 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మేయర్ బీవై రామయ్య, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ, స్టాండింగ్ కమిటీ సభ్యులు విక్రమసింహారెడ్డి, జుబేర్, యూనుస్, క్రాంతికుమార్, మిద్దె చిట్టెమ్మ, ఆయా విభాగాల అధికారులు హాజరయ్యారు. వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

- 200 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికుల కాలపరిమితి మరో ఐదు నెలలకు పొడిగింపు. దీనికిగాను సుమారు రూ.1.72 కోట్ల మేర నిధుల కేటాయింపు.
- మొక్షగుండం విశ్వేశ్వరయ్య కూడలి విస్తీర్ణం తగ్గించి అభివృద్ధి చేసేందుకు రూ.25 లక్షల మంజూరు.
- తుంగభద్ర నది వద్ద పాత పంప్‌హౌస్ ప్రాంతంలో రూ.22.50 లక్షలతో వాహనాల గ్యారేజ్ నిర్మాణానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం.
- 22 రకాల విద్య, వైద్య సంస్థలకు సంబంధించి 12 ఏళ్ల కిందట పెంచిన శానిటేషన్, నో అబ్జెక్షన్ పత్రాల జారీ రుసుము పెంచుతూ తీర్మానం.
- సీఎన్‌జీ వ్యర్థాలను ఆగస్టు 1 నుంచి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా నగరపాలక తెలిపిన ప్రైవేటు సంస్థల ద్వారా ట్రాక్టర్‌కు రూ.వెయ్యి, టిప్పర్‌కు రూ.2 వేలు చెల్లించి జొహరాపురం సీ, డీ రీసైక్లింగ్ ప్లాంటుకు తరలించడం. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.1,000 నుంచి రూ.25 వేల జరిమానా విధించేలా నగరపాలక కమిషనర్‌కు అధికారాల బదలాయింపు.
- వివిధ ప్రాంతాల్లో సిమెంటు రహదారులు, కాలువల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజ శాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
M.V.చక్రపాణి, B.Com., LL.B.
Advocate & Notary
Ex.జనరల్ సెక్రటరీ, Kurnool
BAR ASSOCIATION, Kurnool Cell: 94413 00262

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అపరాధుల పాలిట కరకు కరవాలమై, నిరపరాధులకు రక్షణ కవచమై, న్యాయ పరిరక్షణకు పరిశ్రమించే న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
ఎం.ఆర్.క్రిష్ణా, అడ్వకేట్, కర్నూలు, సెల్: 94410 92644
సి.సి.వి.రంగారెడ్డి, అడ్వకేట్, కర్నూలు, సెల్: 94410 32210

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
దేశం బాగుపడాలంటే న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. న్యాయంగా అందరికీ న్యాయం జరగాలి. న్యాయమూర్తులకు, సీనియర్లకు, నా తోటి న్యాయవాద మిత్రులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు..
H.K.Aruna, Advocate
Lady Representative,
Kurnool: 94918 53101

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు & న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
M.UDHAYA PRATHAP, M.Tech., LL.B., Kurnool. 77995 04951.
M.C.SHANTHA KUMAR, M.A., B.Ed., LL.B., Kurnool. 81848 08613.

ఎన్‌సీసీ గ్రూప్ అధికారులతో సమావేశమైన నర్సింగ్ సైలాని

ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని ఉమ్మడి రాష్ట్రాల ఎన్‌సీసీ డైరెక్టరేట్ డిప్యూటీ జనరల్ ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలాని అన్నారు. నగరంలోని ఎన్‌సీసీ గ్రూప్ కార్యాలయాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ముందుగా ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐకమత్యం, దేశభక్తి పెంపొందించేందుకు ఎన్‌సీసీ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్‌త్రిపాఠి, పర్యవేక్షణాధికారి కల్నల్ డోనాల్డ్ సైమన్స్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

కందులు క్వింటా గరిష్ఠ ధర రూ.6,340

కర్నూలు మార్కెట్ న్యూస్‌టుడే: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి. వేరుసెనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.7,060, పూల విత్తనాలు రూ.3,599, కందులు రూ.6,340, కందులు వడకలు రూ.3,056, శనగలు రూ.5,757, ఉల్లి రూ.1,295, కొర్రలు రూ.2,420, మినుములు రూ.6,612కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

పోరాటాలకు సిద్ధమవ్వాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నగరంలోని కేకే భవన్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ మీటర్లతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని చెప్పారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ సీఐటీయూ ఆలిండియా మహాసభలు డిసెంబరు 31న విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు, నిర్మలమ్మ, సాయిబాబా, విజయ్, నారాయణ స్వామి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు

సంక్షిప్త సమాచారం

పెద్దకొట్టాల (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పెద్దకొట్టాల గ్రామంలో డీఎల్‌డీవో రమణారెడ్డి, ఎంపీడీవో జీఎన్‌ఎస్ రెడ్డి బుధవారం పర్యటించారు. గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని పేర్కొన్నారు.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : వైద్య కళాశాల క్యాంటీన్‌ను కేఎంసీకి సంబంధం లేని వ్యక్తి నిర్వహిస్తున్నారని.. వెంటనే ఖాళీ చేయాలని ఏపీజీడీఏ అధ్యక్షుడు డా.బ్రహ్మాజీ మాస్టారు, సభ్యుడు డా.రామ్‌శివనాయక్ అన్నారు. క్యాంటీన్‌ను నిర్వహిస్తున్న సిబ్బందిని బుధవారం బయటకు పంపి తాళాలు వేశారు.

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నగరంలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయంలో మూల విరాట్‌కు అర్చకులు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, అర్చనలు చేశారు.

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక మద్దూరు నగర్ తెలుగుతోటలో గాడిచెర్ల ఫౌండేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్ కల్కూర అధ్యక్షతన జిల్లా మేధావుల వేదిక సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఆచార్య మన్సూర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికులది కీలక పాత్ర అని పసుపల సర్పంచి బొగ్గుల శీలమ్మ అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను బుధవారం సన్మానించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : సీపీఐ జిల్లా మహాసభలను ఆగస్టు 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జగన్నాథం, కోశాధికారి మునెప్ప, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, మహేష్ తెలిపారు. నగరంలోని సీఆర్ భవన్‌లో బుధవారం కరపత్రాలు విడుదల చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు నరసింహులు, షేక్ మాబాషా బుధవారం డిమాండ్ చేశారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: భక్తుల కోసం విరాళాలు ఇచ్చే దాతలే దేవుళ్లు అని మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ అన్నారు. వాసవీ సత్ర సముదాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దేవకీ వెంకటేశ్వర్లు, ఇల్లూరి లక్ష్మయ్యలు బుధవారం టీజీ వెంకటేశ్‌ను కలిశారు. తిరుపతి, విజయవాడలో సంఘానికి సంబంధించిన సత్రాలు ఈ నెలలో ప్రారంభమవుతాయని చెప్పారు.

ఉలిందకొండ (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ఉలిందకొండ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అక్షరాస్యతపై సభ్యులు, రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పలు అంశాలను ప్రతినిధులు వివరించారు. నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకటకృష్ణ, సీఈవో రామాంజనేయులు, ఎల్‌డీఎం రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వారి సంక్షేమానికి కృషి చేస్తోందని తెదేపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. గుట్టపాడులో బుధవారం వారికి పండ్లు తదితరులు పంపిణీ చేశారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజ శాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
వై.ప్రకాష్ రెడ్డి, B.A., B.L,
అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్
4th Additional Dist & Sessions Judge Court,
Kurnool, A.P. సెల్: 99490 79234.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజ శాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
H.No. 40/37L-12C, Beside LIC Office, Riverview Colony, Kurnool
M.L.SRINIVASA REDDY, B.Sc., LL.B., Cell: 94402 90266
M.ANUDEEP REDDY, B.A., LL.B., Cell: 95501 06166

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజ శాంతికి తోడ్పడుతున్న, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, మిత్రులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
POLURU ASSOCIATES
పోలూరు హరినాథ్ చౌదరి
B.A, B.L, Advocate
అధ్యక్షులు, కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం
సెల్: 94404 20927
A.కాశీ విశ్వనాథ్, అడ్వకేట్
వై. సత్యనారాయణ ప్రసాదరావు, అడ్వకేట్
ఎ.పుల్లరాజు, అడ్వకేట్
పల్లె జయసింహ రెడ్డి, అడ్వకేట్
ఉప్పర మీనా రాణి, అడ్వకేట్
ఎ.దీపిక, అడ్వకేట్

నిత్య సాధన.. విజయ పథాన

☛ అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న ఉషశ్రీ, రూప

కర్నూలు క్రీడలు (బి.క్యాంపు), న్యూస్‌టుడే : వారు మొదటి నుంచి క్రీడలపై మక్కువ చూపారు. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు శిక్షణ తీసుకోవడం ప్రారంభించారు. స్వశక్తితో మెలకువలు నేర్చుకుంటూ అథ్లెటిక్స్‌పై దృష్టి పెట్టారు. వరుస విజయాలు సాధించి అందరి మన్ననలు అందుకున్నారు. రానున్న పోటీలపైనా గురి పెట్టారు. నిత్యం సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారు. వారే కర్నూలుకు చెందిన ఉషశ్రీ, రూప.

పతకంతో ఉషశ్రీ

కర్నూలు కృష్ణానగర్‌కు చెందిన ఉషశ్రీ నగరంలోని పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు కవిత, వేణుగోపాల్. ఉషశ్రీకి మొదటి నుంచి క్రీడలంటే ఆసక్తి. ఈ నేపథ్యంలో అథ్లెటిక్స్‌పై దృష్టి సారించారు. గతేడాది నగరంలోని డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగులో వెండి పతకం అందుకున్నారు. షాట్‌పుట్‌లో కాంస్యం, లాంగ్ జంప్‌లో బంగారు పతకం అందుకున్నారు. గతేడాది అక్టోబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన దక్షిణ మండలం అంతర జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగులో కాంస్యం, లాంగ్ జంప్‌లో వెండి పతకం సాధించడం విశేషం. ఈ ఏడాది జులైలో నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి లేజర్‌రన్ పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకున్నారు. జూన్‌లో కర్నూలులో జరిగిన ఒలింపిక్ డే ఉత్సవాల్లో భాగంగా జరిగిన పోటీల్లో లాంగ్‌జంప్‌లో వెండి, 100 మీటర్ల పరుగులో బంగారు పతకం సాధించారు.

జాతీయస్థాయిలో ప్రతిభ చాటేలా..

రూప

కర్నూలు ముజఫర్‌నగర్‌కు చెందిన రూప తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు రమాదేవి, చంద్రశేఖర్. ఆమె సైతం మొదటి నుంచి క్రీడలపై ఆసక్తి పెంచుకున్నారు. గతేడాది కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 అథ్లెటిక్స్ పోటీల్లో 600 మీటర్లు, 60 మీటర్ల పరుగులో ప్రతిభ చాటి కాంస్య పతకాలు సాధించారు. అదే ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన దక్షిణ మండలం అంతర జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో 600 మీటర్ల పరుగులో కాంస్య పతకం అందుకున్నారు. ఈ ఏడాది జులైలో నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి లేజర్‌రన్ పోటీల్లో బంగారు పతకం సాధించడం విశేషం. జూన్‌లో కర్నూలులో జరిగిన పోటీల్లో భాగంగా 600 మీటర్ల పరుగు, షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించేందుకు రూప నిత్యం కృషి చేస్తున్నారు.

అవగాహన సదస్సు

పందిపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పందిపాడులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.రామకృష్ణారావు, మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. పత్తి, కంది, మొక్కజొన్నలో ఆశించే పురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరంలో 25 నీటి బావులను గుర్తించి అందులో 25 వేల గంబూజియా చేపలను వదిలినట్లు నగరపాలక సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. నగరంలో దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి సమాజశాంతికి తోడ్పడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
S.షహాబుద్దీన్, B.Sc, LLB,
Asst. Government Pleeder, Kurnool.
సెల్: 94409 84959, 98496 02437.

జలనివేదిక

● సిద్ధం చేసిన అధికారులు
● గుండ్రేవులపై చర్చించనున్న ప్రజాప్రతినిధులు

కుంగిన అలగనూరు జలాశయం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: 'సీమ' ప్రాజెక్టులపై అధికారులు సమగ్ర నివేదిక రూపొందించారు. హంద్రీనీవా కాల్వకు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో గురువారం మల్యాలకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఇవ్వనున్నారు. పోతిరెడ్డిపాడు నుంచి ఎస్సార్బీసీ.. ఎంతమేర నీటి విడుదల చేయొచ్చు.. ఈ ఏడాది ఎన్ని జలాశయాల్లో ఎంతమేర నీరు నిల్వ చేసేందుకు అవకాశముంది తదితర సమగ్ర సమాచారాన్ని అందులో పొందుపరిచారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై మరో నివేదిక సిద్ధం చేశారు. 'గుండ్రేవుల', వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులతో పాటు గురురాఘవేంద్ర ప్రాజెక్టుకు అవసరపు నిధుల విడుదలకు సంబంధించి ప్రతిపాదనలు తయారుచేశారు.
● గుండ్రేవులపై సీఎంతోపాటు, మంత్రి నిమ్మలతో చర్చించేందుకు జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు.
● గోరుకల్లు పాజెక్టుకు సంబంధించి గతేడాది రూ.99 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఈ నిధులతో కరకట్ట బలోపేతం, రివిట్‌మెంట్ సిద్ధం చేయడం, గేట్లు ఏర్పాటు చేసేందుకు అవకాశముంటుంది. ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉంది.
● అలగనూరు జలాశయం నాలుగేళ్ల కిందట కుంగిపోయింది. గత ప్రభుత్వం మొక్కుబడిగా పనులు చేసి తప్పుకొంది. ఈ జలాశయం పునరుద్ధరణకు రూ.34 కోట్లు అవసరమని ప్రతిపాదించారు.

సీమ నేలలో కృష్ణమ్మ పరవళ్లు

● నేడు హంద్రీనీవాకు నీటిని విడుదల చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



నందికొట్కూరు, నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం నీటిని విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం సమీపంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జలహారతి ఇస్తారు.. అనంతరం ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం అవుతారు. తర్వాత అల్లూరు టీకే చెట్ల సమీపంలోని బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అదిరాజ్‌సింగ్, సీఈ నాగరాజు, ఎస్‌ఈ పాండురంగయ్య, ఈఈ ప్రసాద్‌లు పరిశీలించారు. మల్యాల వద్ద చిత్ర ప్రదర్శన, మోటార్లు, జలహారతి వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. తొమ్మిదో నంబరు పంపు నుంచి ముఖ్యమంత్రి నీటిని విడుదల చేస్తారు. తర్వాత మరో పంపు నుంచి వదులుతారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ పథకం పర్యటన కార్యక్రమం ప్రశాంతంగా జరగాలని జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ సూచించారు. బందోబస్తుకు వచ్చిన పోలీసులతో బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి తిరిగి వెళ్లే వరకు ఎవరు, ఎక్కడ విధులు నిర్వహించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత నిర్వహించాలన్నారు. ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐ, ఎస్సైలు, సిబ్బంది, హోంగార్డులు, సాయుధ బలగాలు, బాంబ్‌స్క్వాడ్, స్పెషల్ పార్టీ బృందాలు పాల్గొన్నాయి.

ఊటొస్తే ఊరు మారుతుంది

● 68 చెరువుల పథకాన్ని సరిదిద్దాలి ● హంద్రీనీవా కాల్వ విస్తరణతో ఆశలు

సీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ పనులను 'కూటమి' ప్రభుత్వం వేగంగా పూర్తి చేసింది. రూ.696 కోట్లు వెచ్చించి వంద రోజుల్లో 93 శాతం మేర పూర్తి చేశారు. 3,850 క్యూసెక్కుల ప్రవాహంతో కాల్వ సామర్థ్యాన్ని పటిష్ఠం చేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం మల్యాల వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్నారు. హంద్రీ కాల్వకు నీటిని విడుదల చేయనున్నారు. దశలవారీగా 12 పంపులను నడిపిస్తారు. 40 టీఎంసీల మేర 'సీమ' ప్రాంతానికి తరలిస్తారు. హంద్రీకాల్వ ఆధారంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన చెరువులకు పూర్తిస్థాయిలో నింపాలని రైతులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, డోన్ గ్రామీణ, ప్యాపిలి, కర్నూలు జలమండలి

2018లో తెదేపా పునాది

● హంద్రీ నీవా కాల్వ ద్వారా డోన్, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలో 10,130 ఎకరాలకు సాగు, 57 గ్రామాలకు మంచినీరు అందించాలని తెదేపా హయాంలో ప్రణాళిక రూపొందించారు.
● పత్తికొండ, తుగ్గలి, పత్తికొండ, కృష్ణగిరి, డోన్, ప్యాపిలి, వెల్దుర్తి తదితర మండలాల్లోని 68 చెరువుల్లో కృష్ణా జలాలు నింపాలని నిర్ణయించారు.
● హంద్రీనీవా ప్రధాన కాలువ 90 కి.మీ. వద్ద ఆలంకొండ నుంచి కటారుకొండ వరకు నీటిని ఎత్తిపోస్తారు. 90 రోజుల్లో 1.238 టీఎంసీల మేర నీటిని చెరువులకు తరలించాలని ప్రతిపాదించారు.
● 2018 ఏడాదిలో రూ.224.31 కోట్లతో పనులు ప్రారంభించారు. 2019 ఎన్నికల నాటికి 40 శాతం పనులు పూర్తయ్యాయి.

ఛిద్రం చేసిన వైకాపా

● 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అంచనా విలువను రూ.268 కోట్లకు పెంచింది. చెరువుల సంఖ్యను 75 వరకు పెంచారు. సిమెంటు పైపులు బదులు ఎం.ఎస్. ప్లాస్టిక్ పైపులు వినియోగించాలా మార్పులు చేశారు.
● ఏ ఒక్క చెరువు వద్ద పూర్తిస్థాయిలో పనులు చేపట్టలేదు. మొక్కుబడిగా చేసి నిధులు మింగేశారు. 17 చెరువులకు ట్రయల్‌రన్‌తో నీటిని విడుదల చేసి మమ అనిపించారు. ఎన్నికల సమయంలో హడావుడిగా ఆర్భాటం ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఇంకా చాలా చెరువులకు పైపులైన్ పనులే పూర్తి చేయలేదు.

డోన్ మండలం కొచ్చెర్వు 3 కి.మీ. దూరంలో పైపులైన్ పనులు చేపట్టి వదిలేశారు. ఇక్కడి నుంచి చెరువుకు నీరు చేరాలంటే కనీసం ఐదారు రోజులు పడుతుంది. చెరువు నిండితే సమీపంలో 10 కి.మీ.మేర భూగర్భ జలాలు వృద్ధి చెందే అవకాశం ఉంది. పైపులు సుదూరంలో వదిలేయడంతో తటాకంలోకి నీరు చేరడం లేదు.

మండలం	చెరువులు	నీటి సామర్థ్యం (టీఎంసీ)	ఆయకట్టు (ఎకరాలు)
డోన్	18	0.466	2210
ప్యాపిలి	18	0.262	1837

రూ.1.70 కోట్లు ఇస్తే..

పశ్చిమ ప్రాంతంలోని చెరువులకు కృష్ణా జలాలు చేరాలంటే నిర్వహణ నిధులు విడుదల చేయాల్సి ఉంది. రూ.1.70 కోట్లు అవసరమని ఇంజినీర్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు రాలేదు. నిధులు రాకుంటే క్షేత్రస్థాయిలో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. కర్నూలు ఎంఐ పరిధిలోని ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ హయాంలో కర్నూలు ఎఫ్ఆర్ఎల్ డివిజన్‌కు అప్పగించారు. ఇక్కడి ఇంజినీర్లకు వాహన వసతి లేకపోవడంతో ఇబ్బందిగా మారుతోంది.

పరిశీలన

ప్యాపిలి మండలం గుడిపాడు చెరువుకు 5 కి.మీ. మేర పైపులైన్ వేసి వదిలేశారు. గత మూడేళ్లుగా చెరువుకు చుక్కనీరు చేరలేదు. దీని కింద 15 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు పైపును ఎత్తుకెళ్లారు.

శ్రీశైలం హుండీలో నగదు మాయం

● సీసీ ఫుటేజీలో గుర్తించిన ఈవో

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం హుండీ నగదును దొంగిలించిన ఒప్పంద పరిచారకుడు హెచ్.విద్యాధర్ పట్టుబడ్డారు. వేదపఠనానికి అతడు విధులకు హాజరై ఆలయంలో ప్రవేశించాడు. హుండీ వద్ద అతను అనుమానాస్పదంగా ఉన్న విషయాన్ని ఈవో ఎం.శ్రీనివాసరావు తన క్యాంపు కార్యాలయం నుంచి సీసీ పుటేజీ ద్వారా పరిశీలించారు. అతన్ని తనిఖీ చేయాలని ముఖ్యభద్రతాధికారి, పర్యవేక్షకులను ఆదేశించారు. హెచ్.విద్యాధర్ రత్నగర్భగణపతి వద్ద ఉన్న ఖాళీ హుండీ నుంచి రూ.24,220 నగదును దొంగిలించి లోపల దాచినట్లు గుర్తించారు. ఆలయ ప్రధాన అర్చకులు హెచ్.వీరన్నస్వామి, ఏఈవో ఎం.హరిదాస్ సమక్షంలో పంచనామా నిర్వహించారు. అతడిని విధుల నుంచి తొలగిస్తూ ఈవో ఆదేశించారు. దొంగతనంపై ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

చికిత్సకు సాయం.. బాధితులకు ధైర్యం 6లో

చెరువు పొలానికి బేరం

● రూ.2 కోట్ల విలువైన భూమి కబ్జా

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కానాల గ్రామంలో రూ.2 కోట్ల విలువైన నాగమ్మ చెరువు కాల్వ భూమి కబ్జాకు గురైంది. నాగమ్మ చెరువు నుంచి గోస్పాడు మండలం చింతకుంట, జూనేపల్లె తదితర గ్రామాల్లోని పొలాలకు నీరు పారేందుకు ఏళ్ల కిందట కాల్వ తవ్వారు. నీటి విషయంలో చింతకుంట, జూనేపల్లె గ్రామాలు రైతుల మధ్య వివాదం చోటుచేసుకొంది. రెండు గ్రామాల రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కానాల రైతులకు అనుకూలంగా 2019లో న్యాయస్థానం తీర్పు వెలువరించింది. చెరువు తూము పూడ్చేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ స్థలంపై గ్రామానికి చెందిన ఓ వైకాపా నాయకుడి కన్నుపడింది. కానాలకు చెందిన ఓ మహిళ కుటుంబ సభ్యులకు గతంలో చెరువు కింద పొలం ఉండేది. ఆ పొలాన్ని కొన్నేళ్ల కిందట అమ్మేశారు. సదరు నాయకుడు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఎవరికీ అనుమానం రాకుండా ఆ మహిళ పేరుతో 1.27 ఎకరాల ఆన్‌లైన్ చేయించారు. ఈ అంశం సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది.

కబ్జాకు గురైన కాల్వ

సెంటు లెక్కన విక్రయం

కాల్వకు ఇరువైపులా భూములున్న రైతులకు సెంటు రూ.1.5 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. ఇక్కడ స్థిరాస్తి వ్యాపారం జోరుకు కొనసాగుతోంది. కాల్వను కాజేస్తే భవిష్యత్తులో రైతులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది.. "మా దృష్టికి వచ్చింది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని" తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో యూరియా

● 'ఈనాడు-ఈటీవీ' ఫోన్‌ఇన్‌లో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా అందిస్తాం.. జిల్లాకు సరిపడా నిల్వలు ఉన్నాయి.. రైతులు ఆందోళన చెందొద్దు.. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. యూరియా లభ్యతపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ఫోన్ ఇన్ నిర్వహించారు. రైతులు అడిగిన పలు సందేహాలకు జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ అధికారి హరినాథరెడ్డి, ఏవో ఆయూబ్‌లు సమాధానాలిచ్చారు. ఖరీఫ్ సాధారణ సాగు 2.38 లక్షల హెక్టార్లు.. ఇప్పటి వరకు 70 వేల హెక్టార్లలో సాగు చేపట్టారు. సిబ్బంది బదిలీల నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలకు యూరియా పంపించడం ఆలస్యమైంది.. నివేదికలు పంపించారు.. ఆమేరకు అందుబాటులో ఉంచుతామని అధికారులు కర్షకులకు భరోసా ఇచ్చారు.

– న్యూస్‌టుడే, నంద్యాల వ్యవసాయం

రైతులతో ఫోన్‌లో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

? వరి, మిరప పంటలు వేశాం. పాణ్యం సొసైటీకి కేటాయించిన యూరియాను ఆయా గ్రామాల రైతులకే ఇవ్వాలి. సొసైటీలకు ఎప్పుడు వస్తుందో అర్థం కావడం లేదు - మురళీధర్‌రెడ్డి (బలపనూరు), మురళి (కొండజూటూరు).

✔ నివేదిక పంపిస్తే పాణ్యం సొసైటీకి వెంటనే పంపిస్తాం.

? మా గ్రామంలో మూడు ఎరువుల దుకాణాలు ఉన్నాయి. వారి ఇళ్లల్లో నిల్వ చేసుకొని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అందులో నాణ్యత లేదు .- నాగేశ్వరరెడ్డి, తొగర్చేడు.

✔ పరిశీలించి నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటాం. నాణ్యతపై అనుమానాలుంటే నమూనాలు తీసుకురండి ల్యాబ్‌కు పంపిస్తాం.

? పంటలు సాగు చేశాం.. యూరియా దొరక్క అవస్థలు పడుతున్నాం.- జాకీర్‌హుసేన్(పాణ్యం), రామసుబ్బారెడ్డి(కొత్తూరు), శ్రీనివాసులు(కొండజూటూరు), రమణ(కొండజూటూరు), మహేష్(ప్యాపిలి).

✔ అవసరమైన గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు పంపిస్తున్నాం. అవసరం మేరకే యూరియాను వాడాలి..మొక్కజొన్నకు 3 నుంచి 4 సంచులు, వరికి రెండు సంచులు సరిపోతుంది.

? సహకార సంఘాల్లో ఎకరాకు ఒక సంచి మాత్రమే ఇస్తున్నారు. తూడిచెర్ల రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో లేదు. దీంతో 40 కి.మీ. దూరంలో ఉన్న జూపాడుబంగ్లాకు వెళ్లాల్సి వస్తోంది. ఎరువుల దుకాణాలు, గ్రోమోర్ కేంద్రాల్లో గుళికలు, ఇతర ఎరువులు అంటకడుతున్నారు. - ప్రసాద్ (తూడిచెర్ల), అహమ్మద్ (తూడిచెర్ల).

✔ తూడిచెర్లకు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రానికి ఎరువులు పంపిస్తాం. క్షేత్రస్థాయిలో విచారణ చేసి అధిక ధరకు విక్రయించేవారిపై చర్యలు తీసుకుంటాం.

? కాల్వకు నీరు రావడంతో ఈనెల 2న సాలువరి సాగు చేశాం. దిబగుంట్ల సొసైటీకి వచ్చే ఎరువులు, యూరియా కొందరికే చేరుతుంది. రాజకీయ పలుకుబడి లేనివారికి ఇవ్వడం లేదు. - సతీష్‌రెడ్డి (ఎస్‌నాగలాపురం), గోస్పాడు.

✔ ఒకసారి పరిశీలించి చర్యలు తీసుకుంటాం. నానో యూరియా వైపు వెళ్లాలి. డ్రోన్‌తో పిచికారీ చేసుకుంటే పంటలకు ఎంతో మేలు జరుగుతుంది.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

● ప్రచారానికి 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక
● కక్షిదారులకు అనుకూల పరిష్కారం
● 'ఈనాడు'-ఈటీవీతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి

కోర్టుల్లో అపరిష్కృత కేసుల సంఖ్య అధికమవుతున్న నేపథ్యంలో త్వరితగతిన పరిష్కరించేందుకు 'మధ్యవర్తిత్వం' ఏకైక ప్రత్యామ్నాయ మార్గంగా మారింది. 'దేశం కోసం మధ్యవర్తిత్వం' అన్న సుప్రీంకోర్టు పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి 90 రోజుల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మధ్యవర్తిత్వం అమలుకు చేపట్టిన అంశాలను ఆయన బుధవారం 'ఈనాడు'-ఈటీవీకి వివరించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రీ ఎస్టేట్

రాజీ కుదిర్చేలా..

సివిల్ ప్రొసీజర్ కోడ్ 89 ప్రకారం మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించవచ్చు. ఇరువురితో మధ్యవర్తులు చర్చలు జరిపి వారికి అనుకూలమైన ఒప్పందంతో రాజీ కుదిర్చి కేసులు పరిష్కరించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశం. దిల్లీలో మధ్యవర్తిత్వం మంచి ఫలితమిచ్చి అధిక కేసులు పరిష్కారమయ్యాయి. ఈ మేరకు సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మధ్యవర్తిత్వంపై 90 రోజులు పాటు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించింది. అందులో భాగంగా రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో న్యాయాధికారులు మధ్యవర్తిత్వంపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఎక్కువ కేసుల పరిష్కారానికి కసరత్తు చేపట్టాం.

40 గంటల ప్రత్యేక శిక్షణ

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో కేవలం 14 మంది మధ్యవర్తులు ఉండగా ప్రస్తుతం మరో 60 మంది ఎంపికయ్యారు. ఇటీవల న్యూదిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన న్యాయ నిపుణులు అనుజ సక్సేనా, నీనా కరేలు వీరికి 40 గంటలపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కక్షిదారులతో ఏవిధంగా చర్చలు జరిపి కేసులు పరిష్కరించాలో మధ్యవర్తులకు అవగాహన కల్పించారు.

549 కేసుల పరిష్కారం

ఈ ఏడాది జూన్ 30 వరకు మధ్యవర్తిత్వానికి సంబంధించి 1,527 పెండింగ్ కేసులు సిఫారసు చేయగా 549 వరకు పరిష్కారమయ్యాయి. రాజీకి అర్హంకాని క్రిమినల్ కేసులు మినహా ఇతర అన్ని కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు. సివిల్ కేసులు, బ్యాంకు వివాదాలు, రహదారి ప్రమాదాలు, బీమా పరిహార వివాదాలు, ప్రభుత్వ శాఖలతో ఏర్పడిన వివాదాలు తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు అనుకూలమైన పరిష్కారం లభిస్తుంది. దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లోని న్యాయవాదులను ఎంపిక చేసి ఇందులో శిక్షణ ఇచ్చాం. కక్షిదారులు మధ్యవర్తిత్వం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు. దరఖాస్తు చేసుకుంటే ఎక్కడికక్కడే కేసులు పరిష్కరించుకోవచ్చు. అక్షరాస్యులు సైతం మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు ముందుకు వస్తున్నారు. కక్షిదారులు అపోహలు వీడి ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

రాయలసీమకు ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమకు ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టులో కొన్ని పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. సీమలో వ్యవసాయ యోగ్యమైన భూమి 90 లక్షల ఎకరాలు ఉంటే 8.8శాతం ఆయకట్టుకు మాత్రమే నీళ్లు లభిస్తున్నాయన్నారు.

శ్రీగిరిలో నృత్య ప్రదర్శన

శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల కోసం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా బుధవారం జరిగిన నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. నందిక్కొటూరుకు చెందిన కళాకారులు బృందం సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాకారులను దేవస్థానం ప్రతినిధులు సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, శ్రీశైలం, నంది సర్కిల్

నిండుకుండలా శ్రీశైలం

ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 53,301 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 68,338 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నీటి మట్టం బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి 881.70 అడుగులు, నీటినిల్వ 197.4616 టీఎంసీలుగా నమోదైంది.

–న్యూస్‌టుడే, సున్నిపెంటసర్కిల్

పాతవని పక్కదారి / ● పాఠశాలల్లో బియ్యం మాయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలలో గత విద్యా సంవత్సరం ముగింపు నాటికి పది క్వింటాళ్ల బియ్యం మిగిలింది.. ఆ నిల్వలు మాయం చేశారు. ఇలా చాలా పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం ఏప్రిల్ నెల వరకు సరఫరా చేసిన బియ్యం నిల్వలో మిగులు మాయమైనట్లు ఫిర్యాదులందడంతో అధికారులు లెక్కలు తీస్తున్నారు. ఈ ఏడాది పాఠశాలలు పునఃప్రారంభం నుంచే సన్నబియ్యంతో భోజనం పెట్టాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలకు 25 కిలోల సన్న బియ్యం ప్యాకెట్లు అందించారు. కర్నూలు జిల్లాకు ప్రతి నెలా 880 టన్నులు, నంద్యాలకు 620 టన్నుల మేర సరఫరా చేస్తున్నారు.

ఆ సరకంతా ఏమైనట్లు

పాత నిల్వలను జులై నెలలో వారంలో రెండు, మూడు రోజులపాటు అన్నం వండి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు కంగుతిన్నారు. అప్పటికే సగానికి పైగా పాఠశాలలు, వసతిగృహాలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయాల్లో పాత బియ్యం నిల్వలు మాయమయ్యాయి. ఒక్కో పాఠశాల, వసతి గృహంలో కనీసం రెండు, మూడు క్వింటాళ్లు ఉండాలి. ఒక్క క్వింటా లేని పాఠశాలలు, వసతి గృహాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 160-200 మెట్రిక్ టన్నుల పాత బియ్యం నిల్వలను అమ్మేసుకున్నారన్న ఆరోపణలున్నాయి.

డీలర్లతో ఒప్పందం

బియ్యం నిల్వలు లేకపోవడంతో ఒకటి, రెండు బస్తాలను చౌక దుకాణాల నుంచి పాఠశాలల్లో తెప్పించి పెట్టారు. జులైలో విద్యాశాఖ అధికారులు పాఠశాలలకు తనిఖీలకు రాకుంటే మీ బియ్యం మీకే ఇచ్చేస్తామంటూ డీలర్లతో అనధికారిక ఒప్పందాలు చేసుకున్నారు. ఆ మేరకు ఆగమేఘాలపై చౌక దుకాణాలు, ఇతర మార్గాల్లో పాత బియ్యాన్ని కొన్ని పాఠశాలల్లో నిల్వ ఉంచగా.. మరికొన్ని పాఠశాలలు, వసతిగృహాల్లో పాత నిల్వలు లేంటూ అధికారులకు నివేదికలు ఇస్తున్నారు. మరికొందరు ఓ అడుగు ముందుకేసి విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినప్పటి నుంచి పాత బియ్యంతోనే విద్యార్థులకు భోజనం పెడుతున్నామని కాకి లెక్కలు రాసుకుంటున్నారు. లేని బియ్యం ఉన్నట్లు రికార్డుల్లో రాసుకొని మాయ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

శ్రీశైలం ఆలయ పూర్వ ఏఈకి మళ్లీ పోస్టింగు

ఈనాడు, నంద్యాల: శ్రీశైలం ఆలయ ఒప్పంద ఏఈగా విధులు నిర్వర్తించిన వి.భవన్‌కుమార్‌కు మళ్లీ పోస్టింగు ఇవ్వడం ఆలయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు క్యూలైన్లలో సౌకర్యవంతంగా కూర్చోవడానికి ఎయిర్‌పోర్ట్ కుర్చీలను కొనుగోలు చేశారు. సుమారు రూ.40 లక్షల వరకు కొనుగోళ్లకు వెచ్చించినట్లు సమాచారం. కొనుగోలు చేసిన కుర్చీలు కొద్ది వారాలకే దెబ్బతినడంతో వాటి నాణ్యతపై పలు అనుమానాలు తలెత్తాయి. ఈవో ఎం.శ్రీనివాసరావు వాటిని పరిశీలించి వాటి నాణ్యత సరిగ్గా లేనట్లు గుర్తించారు. ఖరీదైన ఎయిర్‌పోర్ట్ కుర్చీల పేరుచెప్పి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు రావడంతో ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు విచారణకు ఆదేశించారు. ఇ.ఇ. మురళీకి ఆ విచారణ బాధ్యతలు అప్పగించారు. కొనుగోళ్ల వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన ఏఈ వి.భవన్‌కుమార్‌ను విధుల నుంచి తప్పించారు. ఆయన కాంట్రాక్టు ఉద్యోగి కావడంతో నేరుగా విధులు నుంచి తొలగించారు. అయితే ఆయనను ఎలాగైనా విధుల్లోకి తీసుకోవాలంటూ కొందరు తెదేపా నాయకుల నుంచి ఆలయ ఉన్నతాధికారులపై తీవ్రమైన ఒత్తిళ్లు వచ్చినట్లు సమాచారం. దాంతోపాటు భవన్‌కుమార్‌పై విచారణ చేయాల్సిన ఇ.ఇ. మురళి కూడా తాను విచారణ బాధ్యతలు నిర్వర్తించలేనని తేల్చిచెప్పారు. వేరే ఎవరికైనా ఆ బాధ్యత అప్పగించాలంటూ ఈవోకు అధికారికంగానే లేఖ రాశారు. దాంతో నేటి వరకు ఆ కుర్చీల కొనుగోళ్లపై విచారణ ఇంకా మొదలే కాని పరిస్థితి తలెత్తింది. విచారణ బాధ్యతలను ఎవరికి అప్పగించారన్న విషయాన్ని నేటికీ అధికారికంగా ప్రకటించలేదు. మరోపక్క భవన్‌కుమార్‌ను విధుల్లోకి తీసుకోవాలన్న ఒత్తిళ్లు అధికం కావడంతో ఈవో ఆయన్ను మళ్లీ విధుల్లో చేర్చుకున్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ ఓబులయ్య గారి సుభద్రమ్మ
గీతాశ్రమం వీధి, ప్రొద్దుటూరు. మరణం : 03-07-2025

చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమిస్తూ మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఆదర్శ గృహిణి కీ॥శే॥ ఓబులయ్య గారి సుభద్రమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : డా॥ ఓబులయ్య గారి లక్ష్మన్న యాదవ్, B.V.Sc., రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్
కుమారుడు : ఓబులయ్య గారి మధుసూధన్ యాదవ్, సెల్ : 9886075814
కోడలు : శ్రీమతి ఓ.సుప్రియ, మనుమడు : సాయితేజస్ శశాంక్ యాదవ్
కుమార్తె : శ్రీమతి జి.నిర్మల అల్లుడు : జి.రామస్వామి
మనుమరాండ్రు : లక్ష్మిప్రియాంక, శ్రీతేజ, శ్రీలేఖ మరియు కుటుంబ సభ్యులు

గమనిక : 17-07-2025వ తేదీ గురువారం సాయంత్రం గీతాశ్రమం వీధి, ప్రొద్దుటూరులోని మా స్వగృహం నందు పెద్దకర్మ నిర్వహించబడును.

(c) eenadu

వంతెన శిథిలం.. ప్రయాణ భయం

ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె మెట్ట సమీపంలోని 40వ జాతీయ రహదారిపై నల్లవాగు వంతెన రక్షణ గోడ ప్రమాదకరంగా మారింది. గోడ దెబ్బతిని ఇనుప కడ్డీలు బయటపడి ఒక వైపు కుంగింది. హైవే కావడంతో నిత్యం వేలాది వాహనాలు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో రక్షణ గోడను వాహనాలు ఢీ కొట్టి ప్రమాదాలు చోటుచేసుకున్న ఘటనలు ఉన్నాయి. జాతీయ రహదారి నిర్వాహకులు దృష్టి సారించి గోడ నిర్మించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

నీరు పారె.. బెంగ తీర్చె

బనగానపల్లి మండల పరిధిలోని ఎస్సార్బీసీ కాల్వలు జలకళ సంతరించుకున్నాయి. ఐజీఎల గోరుకల్లు జలాశయం నుంచి నీరు వదలడంతో పంట కాల్వలు నిండుగా ప్రవహిస్తున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరి నారుమడులు, మొక్కజొన్న పంటకు సిద్ధమవుతున్నారు.

– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

అడుగుల్లో నాయకత్వం.. పిడికిలిలో ధైర్యం

◆ ఆటల పోటీల్లో వరించిన పతకాలు

◆ ఎన్‌సీసీ శిబిరంలో ఆదోని బాలికల ప్రత్యేకత

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన కొందరు బాలికలు ఓ వైపు చదువుతూనే మరోవైపు ఎన్‌సీసీ క్యాడెట్లుగా శిక్షణ పొందుతున్నారు. క్రమశిక్షణ.. నాయకత్వ లక్షణాలు.. సమయస్ఫూర్తి.. సమస్యలు ఎదురైనపుడు ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలను తెలుసుకొంటున్నారు. గత నెల నంద్యాలలో జరిగిన పది రోజుల శిక్షణ శిబిరంలో ఆదోని పట్టణానికి చెందిన 43 మంది ఎన్‌సీసీ విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఆ శిబిరంలో జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ఏకంగా 14 పతకాలు సొంతం చేసుకున్నారు.

◆ ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో గత యేడాది ఎన్‌సీసీ అధికారిణి ఎస్.పరిమళ ఆధ్వర్యంలో ఎన్‌సీసీలో విద్యార్థినులు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రక్తదానం వంటి మానవత్వం చాటే అంశాలతో పాటు బాలురకు దీటుగా పలు పోటీల్లో తమదైన ప్రతిభ చాటారు. గత నెల జూన్ 8 నుంచి 17వ తేదీ వరకు నంద్యాలలో సీఏటీసీ-4 ఎన్‌సీసీ క్యాడెట్ల విద్యార్థినుల శిక్షణ శిబిరం జరిగింది. విద్యార్థినులకు ఫైరింగ్, యోగా, వాకింగ్, డ్రిల్, సాంస్కృతిక కార్యక్రమాలు, మొక్కలు నాటడం, రక్తదానం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరంతో విద్యార్థినుల్లో భయాన్ని పోగొట్టి, సమస్యలు ఎదురైనపుడు ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పాఠశాల స్థాయిలో రెండేళ్ల పాటు ఎన్‌సీసీలో శిక్షణ తీసుకుంటే భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగంలో చేరేందుకు మంచి అవకాశాలు ఉంటాయని ఎన్‌సీసీ అధికారులు చెబుతున్నారు.

నంద్యాలలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థినులు

సమయపాలన ప్రధానం

ఆదోని పట్టణానికి చెందిన ఎస్.ఇస్మాయిల్, రెహానా దంపతుల కుమార్తె ఎస్.రిజ్వానా ఆదోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ఎన్‌సీసీ శిబిరంలో నాయకత్వ లక్షణం, క్రమశిక్షణ, సమయపాలన తదితర అంశాలపై అవగాహన పెంచుకొని దానికి అనుగుణంగా సాగుతున్నారు. పాఠశాలల్లో ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించే పరేడ్‌ను చూసి తాను సైతం ఎన్‌సీసీలో చేరానని, ఇలాంటి శిబిరాలు తమలాంటి విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తోంది రిజ్వానా. భవిష్యత్తులో ఐపీఎస్ కావడం తన లక్ష్యమని చెబుతోంది.

బృందాన్ని నడిపించడం

ఆదోని పట్టణం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన యు.హనుమేశ్, శోభ దంపతుల కుమార్తె యు.ప్రియాంక తొమ్మిదో తరగతి చదువుతోంది. ఎన్‌సీసీలో చేరడం వల్ల నాయకత్వం, సహనం, బృందాన్ని నడిపించడంలో అవగాహన కలిగింది. నాలో ధైర్యం పెరిగింది. భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతుంది. కష్టపడి చదివి వైద్యురాలిగా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్నా. అందుకు అనుగుణంగా సాధన చేస్తున్నానంటోంది విద్యార్థిని ప్రియాంక.

బాలికల్లో ధైర్యం నింపేలా..

- ఎస్.పరిమళ, ఎన్‌సీసీ అధికారిణి, ఆదోని

విద్యార్థినులు చదువుతో పాటు ఎన్‌సీసీ కోర్సు చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉంటాయి. సాధారణంగానే బాలికల్లో భయం ఎక్కువగా.. ధైర్యం తక్కువగా ఉంటుంది. ఇలాంటి క్రమంలో ఎన్‌సీసీ శిక్షణతో బాలికల్లో ధైర్యంతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. సమస్యలు ఎదురైనపుడు భయపడకుండా ఎలా ఎదుర్కోవాలనే దానిపై అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యానికి చేరుకోవచ్చు. ఎన్‌సీసీలో చేరడం వల్ల సమయపాలన.. క్రమశిక్షణ విద్యార్థుల్లో పెరుగుతుంది. శిక్షణ ప్రయోజనకరంగా ఉంటుంది.

నిర్లక్ష్య ప్రయాణం..

ఆదమరిస్తే ప్రమాదం

డోన్ మండలంలోని గ్రామాల్లో ప్రజలు ప్రమాదకర పరిస్థితిలో ప్రయాణిస్తున్నారు. పంట ఉత్పత్తులతో వస్తున్న ట్రాక్టరు ముందుభాగంలోని కూలీలు ఓ ఇనుప పైపుపై కూర్చుని ప్రమాదకర పరిస్థితిలో ప్రయాణిస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు ఏమాత్రం ఏమరపాటుగా వచ్చినా ఇద్దరి ప్రాణాలకు ముప్పు తప్పదు.

– న్యూస్‌టుడే, కొప్పెర్ల(డోన్)

భక్తులను మోసం చేసిన యువకుడిపై కేసు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో ఈనెల 14న భక్తులకు అభిషేకం చేయిస్తానని డబ్బులు తీసుకున్న యువకుడిపై బుధవారం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. భక్తులు దర్శనం, వసతి గదుల కోసం దేవస్థాన కేంద్రీయ విచారణ కార్యాలయం, ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోకూడదని సీఐ చెప్పారు.

సమస్యల నిలయం.. సరస్వతి క్షేత్రం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి క్షేత్రంగా వెలసిల్లుతున్న కొలనుభారతి ఆలయం సమస్యలకు నిలయంగా మారింది. గతంలో తెదేపా హయాంలో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి గోపురం వరకు పనులు పూర్తి చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా చొరవ తీసుకోకపోవడంతో పనులన్నీ మధ్యలోనే నిలిచాయి. ఇటీవల కొత్తపల్లి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే జయసూర్య.. ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని, ఆలయ నిర్మాణానికి హామీ ఇచ్చారు.

మధ్యలో నిలిచిన ఆలయ నిర్మాణం

అసంపూర్తిగా పనులు

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఎత్తైన కొండల మధ్య చారుఘోషిణి నది ఒడ్డున సరస్వతి ఆలయం ఉంది. తెలుగు, ఇతర రాష్ట్రాల నుంచి నిత్యం వందలాది భక్తులు వస్తుంటారు. కానీ, సరైన మౌలిక వసతులు కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. తొమ్మిదేళ్ల క్రితం ఆలయ నిర్మాణానికి తెదేపా ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసింది. గోపురం వరకు పనులు పూర్తయ్యాయి. తర్వాత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే ఆలయ అభివృద్ధి కుంటుపడిందని భక్తులు ఆరోపిస్తున్నారు. దాదాపు దశాబ్దం కావస్తున్నా పనులు పూర్తి కాకపోవడంపై ఆందోళన చెందుతున్నారు.

వసతుల్లేక సతమతం

- ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేరు కళతప్పింది. గతంలో కార్తికమాసం, శ్రావణమాసం, శివరాత్రి వేళల్లో కోనేరులో భక్తులు స్నానాలు చేసి సర్వసతి దేవిని దర్శించుకునే వారు. ప్రస్తుతం నీరు లేకపోవడంతో స్నానాలు చేయలేని దుస్థితి నెలకొంది.
- ఆలయంలో కనీస వసతులు లేవు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు విశ్రాంతి గదుల్లేవు. ఆలయ ప్రాంగణంలోని మూడు శౌచాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. క్షేత్రానికి బీటీ రహదారి లేదు. రెండు వారాల క్రితం కురిసిన వర్షానికి దారంతా గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మూడు సీసీ కెమెరాలు పని చేయడం లేదు. అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

ఉత్పాదక, సేవా రంగాల్లో రూ.96.08 లక్షల రాయితీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉత్పాదక, సేవా రంగాల్లో 25 యూనిట్లకు మొత్తం రూ.96.08 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేసినట్లు డీఆర్వో రామునాయక్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావల వడ్డీ, విద్యుత్తు, వాణిజ్య పన్ను తదితర రాయితీల కింద ఈ మొత్తం ప్రయోజనాలు కల్పించినట్లు పేర్కొన్నారు. త్రైమాసిక కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం 116 దరఖాస్తులు వచ్చాయన్నారు. సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 94 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. విశ్వకర్మ పథకం కింద నమోదైన దరఖాస్తులను పరిశీలించి స్టేజ్-3కి పంపడం జరిగిందన్నారు. పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్‌బాషా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం రవీంద్రకుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాజమహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న డీఆర్వో రామునాయక్

సాగుపై రైతులకు మేలైన సలహాలివ్వాలి

డోన్, న్యూస్‌టుడే: రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలపై ఎప్పటికప్పుడు మేలైన సలహాలు ఇవ్వాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త జి.ధనలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులోని సమావేశ భవనంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి భూసార ఆధారిత ఎరువుల ద్వారా మేలైన దిగుబడులు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సిబ్బంది ఇచ్చే సలహాలు రైతులకు ఉపయోగపడాలన్నారు. ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టే అంశాలపై వారికి వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రవిగౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త జి.ధనలక్ష్మి

పండ్లతోటల సాగు లక్ష్యాన్ని సాధించాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం కింద కోవెలకుంట్ల క్లస్టర్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 1150ఎకరాల్లో పండ్లతోటల సాగు లక్ష్యాన్ని సాధించాలని డ్వామా పీడీ సూర్యనారాయణ అన్నారు. కోవెలకుంట్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమావేశ భవనంలో కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంలో 16 రకాల పండ్ల మొక్కలను అందిస్తామని రైతులకు అవగాహన కల్పించి సాగుకు ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో పశువులు మినీ గోకులం షెడ్లకు ఎవరైనా అర్హులు ఉండే దరఖాస్తు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ సాంబశివరావు, ఏడు మండలాల ఏపీవోలు, ఈసీ, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

రహదారి పనులకు నాబార్డు నిధులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నాబార్డు కింద గ్రామీణ, రోడ్లు భవనాల శాఖ కింద రూ.120 కోట్లతో 48 పనులను చేపడుతున్నట్లు నాబార్డు కర్నూలు ఏజీఎం సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సదస్సుకు హాజరై ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద ఆదోనిలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.434 కోట్లు విడుదల చేశామన్నారు. పాఠశాల అభివృద్ధి, తరగతి గదులు, ఇతర పనుల కోసం నిధులు విడుదలైనట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలన్నింటిని నాబార్డు నిధులతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి డా.అంకిరెడ్డి

ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

చాగలమర్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు అన్నిరకాల వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రసవాలు అయ్యేలా చూడాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.అంకిరెడ్డి తెలియజేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతల నమోదు వివరాల దస్త్రాలను పరిశీలించారు. అనంతరం చాగలమర్రి-2, 3, మద్దూరు గ్రామాల్లోని విలేజీ హెల్త్ క్లినిక్‌లను పరిశీలించారు. ఈ 5వ వార్డులో జరిగిన సంచార చికిత్స కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శివరామయ్య, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు హుసేన్, సురేంద్రబాబు, విష్ణుప్రియ పాల్గొన్నారు.

చికిత్సకు సాయం.. బాధితులకు ధైర్యం

◆ సీఎం సహాయ నిధితో ఊరట

పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అనారోగ్యం బారిన పడి, ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి అందుతున్న సాయంతో వేలాది మందికి సాంత్వన చేకూరుతోంది. అనారోగ్య సమస్య తీవ్రతను బట్టి లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇచ్చి వైద్యం ఆలస్యం కాకుండా సాయం అందుతోంది. ఆయా కుటుంబాల పరిస్థితి, అనారోగ్య తీవ్రత ఆధారంగా రూ.50 నుంచి రూ.30 లక్షల వరకు అందిస్తున్నారు. ఈ ఆర్థిక సాయంతో బాధితులు ఊరట పొందుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్

ఈ చిత్రంలో కన్పిస్తున్నది డోన్ మండలం తాడూరుకు చెందిన ప్రకాష్‌గౌడ్. ఈయన డోన్‌లో మీ సేవ నిర్వహించేవారు. అనారోగ్యం కారణంగా 2016లో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు వెళ్లగా వైద్యులు పరీక్షించి బ్లడ్‌క్యాన్సర్‌గా నిర్ధారించారు. అప్పటి నుంచి నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. గతేడాది తీవ్ర అనారోగ్యంతో బ్లడ్‌క్యాన్సర్‌కు అవసరం అయిన రెండు ఇంజెక్షన్లు ప్రతినెలా తప్పకుండా వేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఒక్కో ఇంజెక్షన్ రూ.23వేల వరకు ఖర్చు అవుతుంది. ఇలా రెండు ఇంజెక్షన్లు, మందుల ఖర్చుల నిమిత్తం ప్రతి నెలా రూ.60వేలకు పైగా ఖర్చు వస్తుంది. ఆర్థిక సమస్యలతో చికిత్స నిమిత్తం ఎమ్మెల్యేను కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా గతేడాది డిసెంబరులో రూ.2.50లక్షల సీఎం సహాయనిధి మంజూరైంది. ఈ నిధులతో ప్రతినెలా సూది మందు తెచ్చుకుని వాడుతున్నట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వ సాయంతో కొన్ని నెలలపాటు సూది మందు వాడుకుంటున్నట్లు ప్రకాష్‌గౌడ్ తెలిపారు.

ఈ చిత్రంలో కన్పిస్తున్నది డోన్‌కు చెందిన సుంకన్న, మద్దమ్మ దంపతులు. వీరి ఏకైక కుమారుడు మధుసాగర్ గతేడాది పేగుక్యాన్సర్ వ్యాధికి గురయ్యారు. అతనికి చికిత్స అందించేందుకు వారు దాదాపు రూ.18 లక్షలకు పైగా ఖర్చు చేశారు. సుంకన్న టైలరింగ్ మెటీరియల్ దుకాణం నిర్వహిస్తున్నారు. కుమారుడు అనారోగ్యం బారిన పడటంతో ఆ కుటుంబంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఎలాగైనా, ఎంత ఖర్చు చేసి అయినా కుమారుడిని బతికించుకునేందుకు వారు తాపత్రయపడ్డారు. ఇల్లు తాకట్టుపెట్టి, అప్పులు చేసి కుమారుడికి వైద్యం చేయించారు. ఇంకా వైద్య ఖర్చులు అధికంగా కావడంతో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని కలిసి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. కర్నూలు, హైదరాబాద్‌ల లోని ఆసుపత్రుల్లో రూ.లక్షలు ఖర్చు చేసినా కుమారుడు ఫిబ్రవరిలో మృతిచెందారు. రూ.లక్షలు ఖర్చు చేసినా కుమారుడిని బతికించుకోలేకపోయామని తల్లిదండ్రులు బాధ పడ్డారు. ముఖ్యమంత్రి సహాయనిధితో వారు ఖర్చు చేసిన సొమ్ములో రూ.6.90లక్షలు చెక్కు వచ్చింది. కుమారుడు లేకపోయినా వైద్యానికి చేసిన అప్పులు కొంత మేర తీర్చేందుకు ఉపయోగపడ్డాయని సుంకన్న తెలిపారు.

సవరణ

16.07.2025 న ఈ దిన పత్రికలో ప్రచురితమైన తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క M/s. శ్రీ ఈశ్వరి ట్రేడర్స్‌కి సంబంధించి అప్‌సెట్ ధర రూ. 75 లక్షలు ఉన్న అమ్మకం ప్రకటనలో శీర్షికను "ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన" కు బదులుగా "స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన" అని చదువుకొనగలరు

టీబీ డ్యాంలో 80 టీఎంసీలు నిల్వ

హాలహర్వి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయంలో బుధవారం 80 టీఎంసీల నీటి నిల్వ చేరిందని బోర్డు అధికారులు తెలిపారు. ఎగువన వర్షాలు కురుస్తుండటంతో బుధవారం సాయంత్రం 4 గంటల సమయానికి 38,858 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా వివిధ కాల్వలతో పాటు 9 గేట్లు తెరిచి 38,956 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో జలాశయంలో 1626.06 అడుగులకు గాను 80.00 టీఎంసీలు నీటి నిల్వ ఉందని వివరించారు. దిగువ కాల్వకు నీరు రావడంతో వ్యవసాయ పనులు చేసేందుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం, శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా

ఇ-ప్రొక్యూర్మెంట్-కం-బహిరంగవేలం ప్రకటన

ఆర్.సి.నెం.సి2/444/2023, తేదీ. 15-07-2025.

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములలోని ఈ క్రింద తెలిపిన ఐటములకు లీజు హక్కులు మంజూరు కొరకు తేదీ. 28-07-2025న ఉదయం గం. 11-00ల నుండి పరిపాలన భవనము నందు బహిరంగవేలం నిర్వహించబడును.

క్ర.సం.	వివరములు	కొలతలు	లీజు కాలము	ధరావత్తు రూ.	Upset Price Per Month
I	సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయం				
a	షాపు నం.2	14'0"X16'0" 224 Sft	స్వాధీనపరచిన తేది నుండి (3) సం.ముల కాలపరిమితికి	1,00,000/-	40,000/-
b	షాపు నం.3	14'0"X16'0" 224 Sft	-do-	1,00,000/-	40,000/-
c	షాపు నం.5	14'0"X16'0" 224 Sft	-do-	1,00,000/-	40,000/-
d	షాపు నం.6	14'0"X16'0" 224 Sft	-do-	1,00,000/-	40,000/-
II	హటకేశ్వరం వద్ద				
a	షాపు	13'0"X10'6" 137.8 Sft	స్వాధీనపరచిన తేది నుండి ఒక్క (1) సంవత్సర కాలపరిమితికి	1,00,000/-	8,000/-
III	శిఖరం వద్ద				
a	షాపు	23'0"X13'0" 299 Sft	స్వాధీనపరచిన తేది నుండి ఒక్క (1) సంవత్సర కాలపరిమితికి	1,00,000/-	10,000/-
b	షాపు నం.1	10X10 100 Sft	-do-	1,00,000/-	10,000/-
c	షాపు నం.2	10X10 100 Sft	-do-	1,00,000/-	10,000/-
d	షాపు నం.3	10X10 100 Sft	-do-	1,00,000/-	10,000/-
e	షాపు నం.4 (చెప్పులు భద్ర పరచుకొని తగు రుసుము వసూలు చేసుకొను హక్కు)	10X10 100 Sft	-do-	1,00,000/-	10,000/-
IV	గణేష్ సదనం (A Block)				
a	షాపు నం.1	13'0"X14'9" 193.7 Sft	స్వాధీనపరచిన తేది నుండి మూడు (3) సంవత్సరముల కాలపరిమితికి	1,00,000/-	25,000/-
b	షాపు నం.2	10'0"X14'9" 149 Sft	-do-	1,00,000/-	25,000/-
c	షాపు నం.3	13'0"X14'9" 193.7 Sft	do-	1,00,000/-	25,000/-
d	షాపు నం.4	13'0"X14'9" 193.7 Sft	-do-	1,00,000/-	25,000/-
e	షాపు నం.5	10'0"X14'9" 149 Sft	-do-	1,00,000/-	20,000/-
f	షాపు నం.6	13'0"X14'9" 193.7 Sft	-do-	1,00,000/-	20,000/-

ఆసక్తి గల వారు శ్రీయుత కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం పేరున ధరావత్తుగా డి.డి & 3 పోస్టు డేటెడ్ చెక్కులు మరియు గుర్తింపు కార్డు సమర్పించి పాల్గొనవచ్చును. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు పాల్గొనుటకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in ను సందర్శించి పాల్గొనవచ్చును. ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయ పనివేళలలో సెల్ నెం. 8801192939, 9441096182 & 6300057600 ను సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- యం.శ్రీనివాస రావు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి.

కేసుల పరిష్కారమే లక్ష్యం

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, న్యాయవాదులు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వంతో త్వరితగతిన కేసులు పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి సూచించారు. ఆయన ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కోర్టు నుంచి కొండారెడ్డి బురుజు వరకు మధ్యవర్తిత్వంపై బుధవారం వన్ కే ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి దివాకర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరిలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ వెంకటహరినాథ్, అదనపు జిల్లా జడ్జీలు, జడ్జీలు, న్యాయవాదులు నాగశేషయ్య, యు.వి.లక్ష్మి, ఉమాదేవి, ఆశాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు దారి.. అవస్థలే మరి

మండల పరిధిలోని పగిడ్యాల, పాలమర్రి, లక్ష్మాపురం, ప్రాతకోట గ్రామాల నుంచి నందికొట్కూరు వెళ్లే ప్రధాన రహదారులు చిన్న వర్షానికే బురదమయంగా మారుతున్నాయి. రహదారులన్నీ ఇరుకుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలతో ట్రాఫిక్ ఏర్పడుతోంది. ఒక్కోసారి గంటల తరబడి ట్రాఫిక్ ఉంటుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగిడ్యాల నుంచి నందికొట్కూరు జీవనజ్యోతి సర్కిల్ (14 కి.మీ.) రహదారి అడుగుకో గుంతగా మారడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని వాహనచోదకులు కోరుతున్నారు. - **పగిడ్యాల, న్యూస్‌టుడే**

అవ్వాచారి కోనలోకి దూకేసిన డ్రైవర్

తిరుమల, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని అవ్వాచారి కోనలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆళ్లగడ్డకు చెందిన మాధవ రాయుడు(30) తిరుపతిలో నివాసం ఉంటూ ట్యాక్సీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తిరుమల-తిరుపతి మధ్య జీపు నడిపేవాడు. కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందిపడుతున్న అతను మనస్తాపంతో ఘాట్‌రోడ్డులోని అక్కగార్ల గుడికి సమీపంలోని అవ్వాచారి కోనలో దూకేశాడు. భక్తులు గుర్తించి తితిదే భద్రతాధికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది, తితిదే విజిలెన్స్, పోలీసులు లోయలోకి దిగి అతికష్టం మీద అతడిని స్ట్రెచర్‌పై బయటకు తీసుకువచ్చారు. అనంతరం తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు.

వ్యాధి నివారణకు టీకా తప్పనిసరి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ముద్దచర్మ వ్యాధి నివారణకు ఆవులు, ఎద్దులకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని, ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం ఈనెల 11 నుంచి 31 వరకు జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యశాల సహాయ సంచాలకురాలు డా.వసంతలక్ష్మి సూచించారు. బుధవారం పట్టణంలోని పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించిన ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ముద్దవరం, ఎంబాయి, పెండేకల్లు, ఆర్ఎస్ రంగాపురం గ్రామాల్లో పశువైద్యశాలలో ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర బృందం పర్యటన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాపురం, మెసలదిన్నె గ్రామాల్లో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. ఉపాధి పనుల్లో భాగంగా చేపట్టిన మట్టి, మినీ గోకులం, హార్టికల్చర్ పనులను బృంద సభ్యులు సంతోష్ పరీద, సూర్యకాంత్ పరిశీలించారు. పండ్ల తోటల పెంపకం కింద సాగు చేసిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ కింద చేపట్టిన సీసీ రోడ్ల నాణ్యతపై ఆరా తీశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని బుగ్గానిపల్లెకు చెందిన చిన్న మాధవస్వామి(55) తాపీమేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో మంగళవారం ఓ ఇంటి మిద్దెపై సిమెంట్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. తలకు గాయాలు కావడంతో కర్నూలులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మృతుడి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

EV బైక్‌లు కావలెను. నెలకు 5,000/- అద్దెకు (డెలివరీ కోసం) మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి లేదా WhatsApp 9000186267 చేయండి.

JOBS

WANTED Marketing Executives for Reputed Company, No Targets, Permanent Salary: 10,000/- to 15,000/- & Good Incentives. ✆ 93912 50272.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

పగిడ్యాల: కూటమి పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల తెదేపా ఇన్‌ఛార్జి మాండ్ర శివానందారెడ్డి పేర్కొన్నారు. పగిడ్యాల మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటింటికీ తిరిగి కరపత్రాలను అందజేశారు. సర్పంచి రాజేశ్వరి, తెదేపా నాయకులు లోకానందారెడ్డి, రామిరెడ్డి, నాగరాజు, రవి, సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

బుక్కాపురం (మహానంది): బుక్కాపురం గ్రామంలో బుధవారం మండల తెదేపా అధ్యక్షుడు కంచర్ల శివశంకరరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కేసీ కెనాల్ నంద్యాల ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూర్ రామలింగారెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమయాజులపల్లె(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సోమయాజులపల్లె గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. తర్వాత శింగవరం గ్రామానికి చెందిన తిరుపతి అనే తెదేపా కార్యకర్త ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగు గంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి, తెదేపా మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, అల్లె చెన్నారెడ్డి, అల్లె ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న శివానందారెడ్డి, జయసూర్య

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఏవీ.సుబ్బారెడ్డి

పాదయాత్ర పుస్తకాన్ని అందజేస్తున్న ఏవీ.సుబ్బారెడ్డి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్, తెదేపా సీనియర్ నాయకుడు ఏవీ.సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఉండవల్లిలోని ఆయన నివాసంలో బుధవారం కలిసి ఎన్నికల సమయంలో లోకేశ్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందజేశారు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

బాలికలకు కేజీబీవీలు వరం

నంద్యాల పాతపట్టణం: కస్తూర్బా గాంధీ విద్యాలయాలు బాలికలకు వరం లాంటివని భాజపా జిల్లా అధ్యక్షుడు డా.అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల పట్టణం వైఎస్సార్‌నగర్‌లోని మైనార్టీ, జనరల్ కేజీబీవీలను బుధవారం ఆయన సందర్శించారు. బాలికలకు ఉన్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. సొంత నిధులతో ఫర్నిచర్ సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: రంగమహల్ థియేటరు వెనక భాగంలో నియంత్రిక స్విచ్ బోర్డు తలుపు తెరుచుకుని ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతంలో పశువులు సంచరిస్తుంటాయి. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి. **- రబ్బానీ, స్థానికుడు.**

✔: నియంత్రిక స్విచ్ బోర్డు పరిశీలించి పరిష్కరిస్తాం.
- జయశంకర్, ట్రాన్స్‌కో ఈఈ

?: గరీబ్‌నగర్‌లో థెరిస్సా కళాశాల ఎదురుగా ఉన్న మురుగుకాల్వలో పూడిక, వ్యర్థాలు నిండి మురుగు ముందుకు పారడం లేదు. **- సుబ్బయ్య, స్థానికుడు.**

✔: పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తొలగిస్తాం.
- జీవన్ కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు.

తరచూ లీకేజీలు.. తాగునీటికి ఇబ్బందులు

బైర్మల్ వీధిలోని కాల్వలో మంచినీటి కుళాయి పైపులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో కలుషిత నీటి సమస్య కలవరపెడుతోంది. పట్టణంలో ఇళ్లకు సరఫరా చేసే మంచినీటి కుళాయిలు చాలా వరకు మురుగు కాల్వల్లోనే ఉన్నాయి. రోజూ ఏదో ఒక చోట పైప్‌లైన్‌లు పగలడం, లీకవ్వడం జరుగుతోంది. దీంతో కాల్వల్లోని మురుగు పైప్‌లైన్లలో కలిసిపోయి నీరు కలుషితమై గృహాలకు నేరుగా సరఫరా అవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నూనెపల్లె ప్రాంతంలో కలుషిత నీరు తాగి పలువురు అనారోగ్యానికి గురయ్యారు.

వార్డులు:	42
జనాభా:	3 లక్షలు
కుళాయి కనెక్షన్లు:	32,394
నీటి పైప్‌లైన్లు:	199 కి.మీ.
కాల్వల్లో వెళ్లే పైప్‌లైన్లు:	5 కి.మీ
రోజూ లీకేజీలు:	20-25 వరకు

పట్టణంలో చాలావరకు..

పట్టణంలోని వివిధ కాలనీల్లోని మంచి నీటి పైప్‌లైన్‌లు చాలావరకు మురుగు కాలువల్లోనే మునిగి ఉన్నాయి. బంగారు వీధి, బైర్మల్ వీధి, రోజాకుంట, సలీంనగర్, కోట వీధి, చిత్తలూరువారి వీధి, జగజ్జననీనగర్, విజయపురి కాలనీ, సాధిక్‌నగర్, సాయిబాబానగర్, ఎస్బీఐ కాలనీ వంటి కాలనీల్లో నీటి పైప్‌లైన్లు మంచినీటి కాల్వల్లోనే ఉన్నాయి.

★ మురుగు కాల్వల్లో పైపులతో కలుషితమవుతున్న నీరు

వర్షాకాలంలో అధికం

నంద్యాలలో ఇళ్లకు సరఫరా చేసే పైప్‌లైన్ల లీకేజీలు అధికంగా ఉన్నాయి. పైపులు దెబ్బతిని లీకేజీలు ఏర్పడినప్పుడు మురుగు కాల్వల్లోని నీరు నేరుగా పైపుల ద్వారా ఇళ్లకు సరఫరా అవుతోంది. వర్షాకాలంలో ఇలాంటి సంఘటనలు అధికంగా జరుగుతుంటాయి. పట్టణంలో రోజూ 20నుంచి 25 లీకేజీలు ఉంటున్నాయి. రోజూ 5 పైప్‌లైన్ లీకేజీలకు పురపాలక సిబ్బంది మరమ్మతులు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. లీకేజీలను త్వరగా గమనించకపోవడంతో నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పబ్లిక్ కుళాయి కనెక్షన్‌లు సైతం చాలావరకు కాల్వల వద్దే ఉన్నాయి. అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం'

మాట్లాడుతున్న ఎంఆర్‌నాయక్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఆర్. నాయక్ అన్నారు. ఆత్మకూరు ధనుంజయ సమావేశ భవనంలో గురువారం ఎస్ఎఫ్ఐ మండల ప్లీనరీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై చర్చించి, విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగ కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాయకులు రణధీర్, దినేష్, సాయిప్రశాంత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువకు మహర్దశ

గత వైకాపా ప్రభుత్వం మల్యాల హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకానికి ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో పూడిపోయి పంటకాల్వలా దర్శనమిచ్చేది. దీని ద్వారా నంద్యాల జిల్లాలో 80వేల ఎకరాలకు సాగునీరు అందాల్సినా.. 25వేల ఎకరాలకు మాత్రమే నీరందేది. నేడు తెదేపా ప్రభుత్వం ప్రతి ఎకరాకు నీరందించాలన్న లక్ష్యంతో హంద్రీనీవా కాలువ విస్తర్ణ పనులు చేపట్టి పూర్తి చేసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.
– న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

గుంత.. విద్యార్థులకు చింత

బొమ్మలసత్రంలోని రైల్వే ట్రాక్ పక్కన అధికారులు ప్రహరీగోడ నిర్మాణానికి రెండు నెలల క్రితం గుంతను తవ్వారు. సమీపంలోనే ఇంటర్, డిగ్రీ కళాశాలలు, హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థులు, ప్రజలు ఆ గుంతను దాటుకుని ట్రాక్ అవతలి వైపునకు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో గుంత ప్రమాదకరంగా మారింది. రైల్వే అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఇరుకు రోడ్డు.. ప్రయాణికుల ఇక్కట్లు

మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో ప్రధాన రహదారి ఎస్ ఆకారంలో మలుపు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే ట్రాఫిక్ ఏర్పడుతోంది. కడప వైపు నుంచి ఆత్మకూరు, శ్రీశైలం, మహానందికి వెళ్లే వాహనచోదకులు నంద్యాల పట్టణం నుంచి వెళ్తే దూరం అవుతుందని ఈ దారిని ఎంచుకుంటున్నారు. దీంతో ఈ దారిలో గంటల తరబడి ట్రాఫిక్ ఏర్పడుతోందని వాహనచోదకులు వాపోతున్నారు.
– న్యూస్‌టుడే, పెద్దకొట్టాల(నంద్యాల గ్రామీణం)

బురద దారి.. పడతారు జారి

పురపాలక సంఘంలోని రంగమహల్ థియేటరు ఎదురుగా ఉన్న సిమెంటు రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారిలో కాల్వలు లేకపోవటంతో వర్షపు నీరు, ఇళ్లల్లో నుంచి వెలువడే వ్యర్థపు నీరు నిలిచిపోతుంది. ఈ ప్రాంతంలోని ప్రజలు ప్రధాన రహదారిపైకి చేరుకోవాలంటే ఈ రోడ్డుపై, బురద నీటిలోనే నడవాల్సి వస్తుంది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు కిందపడుతున్నారు. రోజుల తరబడి నిలబడటంతో దుర్వాసన వెదజల్లుతూ రోగాలకు కారణమవుతున్నాయి.
– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

మహానందిలో ఎమ్మెల్యే పూజలు

మహానంది, న్యూస్‌టుడే : మహానందిలో పుణ్యక్షేత్రంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బుధవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

దస్తగిరికి ప్రసాదం అందిస్తున్న పండితులు

గంగమ్మకు జలహారతి, సారె సమర్పణ

మహానంది, న్యూస్‌టుడే : మహానంది మండలం అయ్యన్ననగర్ తెలుగు గంగ ప్రధాన కాలువలోని వినాయక ఘాట్ వద్ద గంగమ్మకు జలహారతి, సారెను కూటమి నేతలు సమర్పించారు. వెలుగోడు రిజర్వాయర్ వద్ద బుధవారం జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, జంగమ మహేష్, నల్లబోతుల మల్లికార్జున, తెలుగు గంగ మూడో బ్లాక్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సీహెచ్ క్రాంతికుమార్ యాదవ్, తెదేపా మండల యూనిట్ ఇన్‌ఛార్జి కాకర్ల శివ, తోట కిట్టు, ఉమాదేవి తదితరులు గంగమ్మకు హారతి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాయకులు గని రంగస్వామి, డిపి మురళి, వెంకటస్వామి, మల్లేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మౌలాలి స్వామికి జియారత్

గాజులపల్లి, (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం గాజులపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని గాజులపల్లి మెట్టలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు హజరత్ మౌలాలి స్వామికి భక్తులు జియారత్ భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. మొహర్రం జరిగిన 11వ రోజు జియారత్‌ను ముజావర్లు నిర్వహించారు. స్వామికి దట్టీలు, పూల బాసింగాలు, వెండి గొడుగులు, ఎండు కొబ్బరి గిన్నెలు, మిఠాయిలు ఫాతేహాలు సమర్పించారు. స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. యువకుల మదీనా నృత్యాలు ఆకట్టుకున్నాయి.

'పాము కాటుకు నాటు వైద్యం తగదు'

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పాము కాటుకు గురైన వారికి నాటు వైద్యం పని చేయదని, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని జిల్లా అటవీశాఖ అధికారిణి నాగమణేశ్వరి, నంద్యాల అటవీ రేంజ్ అధికారి ప్రవీణ్ అన్నారు. పట్టణంలోని సెంటనరీ హాల్‌లో బుధవారం ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఫౌండేషన్ వైల్డ్ లైఫ్ హెడ్ మహమ్మద్ ఇద్రిస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ, జీవ, భౌగోళిక సమతుల్యతను కాపాడడంలో ప్రతి జీవికి ప్రాధాన్యం ఉంటుందని రేంజర్ కృష్ణప్రసాద్ అన్నారు. ప్రపంచ పాము కాటు దినోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పాముల ప్రాధాన్యంపై ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ పద్మావతిబాయి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: డోన్‌లో ఈ నెల 30, 31న నిర్వహించే సీపీఐ పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను సీపీఐ, ఏఐటీయూసీ, రైతు సంఘాల నాయకులు ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనగర్ సుశీలమ్మ, నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

పొగాకు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వడం లేదని, వారి కుటుంబాలకు ఉపాధి చూపడం లేదన్నారు. దీనికి వ్యతిరేకంగా బాధిత రైతులతో ఈ నెల 20న నంద్యాల నేషనల్ పీజీ కళాశాలలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సహాయ కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

నిరుపేద కుటుంబాలకు చేయూతనివ్వాలి

మిడుతూరు, న్యూస్‌టుడే: నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు గ్రామ పెద్దలు, అధికారులు చేయూతనివ్వాలని మండల ప్రత్యేకాధికారి జాకిర్ హుస్సేన్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం బంగారు కుటుంబాల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో సుమారుగా 1163 నిరుపేద కుటుంబాలను గుర్తించారు. త్వరగా నిరుపేద కుటుంబాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీవో దశరథ రామయ్య, మండల స్థాయి అధికారులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి జాకిర్ హుస్సేన్

వసుంధర సేవలు అభినందనీయం

మహానంది, న్యూస్‌టుడే: గ్రామీణ రైతన్నలకు వసుంధర సేవలు అభినందనీయమని తెలుగు గంగ మూడో బ్లాక్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ సి.హెచ్.క్రాంతికుమార్ యాదవ్, మండల తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జి కాకర్ల శివ పేర్కొన్నారు. అయ్యన్ననగర్ వద్ద మహానంది, బుక్కాపురం, శ్రీనగరం, అల్లినగరం గ్రామాల ఉద్యానశాఖ సహాయ అధికారిని వసుంధరకు బుధవారం సన్మానం చేసి వీడ్కోలు పలికారు. తెదేపా, జనసేన నాయకులు తోట కిట్టు సుబ్రహ్మణ్యం, మారెడ్డి రామయ్య, జంగమ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారిని సత్కరిస్తున్న కూటమి నాయకులు

'వన్ నేషన్- మీడియేషన్'పై ప్రదర్శన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో వన్ నేషన్- మీడియేషన్ కార్యక్రమంపై బుధవారం వన్‌కే వాక్ ప్రదర్శన నిర్వహించారు. 'మీడియేషన్ ఫర్ ది నేషన్' కార్యక్రమంలో భాగంగా స్థానిక న్యాయస్థానాల సముదాయం నుంచి టెక్కె కూడలి వరకు ఈ ప్రదర్శన సాగింది. మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన రాజు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, రెండో అదనపు జిల్లా జడ్జి కిరణ్‌కుమార్, స్పెషల్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏసురత్నం, మీడియేషన్ ట్రైనర్స్ సీనియర్ న్యాయవాదులు వెదుర్ల రామచంద్రరావు, సాయి స్వరూప్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బినామీ హోటళ్ల లైసెన్సులు రద్దు చేయాలి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల దేవస్థానం పరిధిలోని రెండు బినామీ హోటళ్ల లైసెన్సులను రద్దు చేయాలని బుధవారం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావుకు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి అంతిరెడ్డి అరవింద్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. సదరు రెండు బినామీ హోటళ్లకు తక్కువ అద్దెలు చెల్లిస్తూ, కొందరు వ్యాపారులు రూ.లక్షల్లో వసూలు చేసుకుంటున్నారని ఆరోపించారు. బినామీ హోటళ్లతోపాటు మరికొన్ని దుకాణాలకు వైకాపా హయాంలో మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులు ఒకసారి, 11ఏళ్ల కాలపరిమితి ఉత్తర్వులు మరోసారి జారీ చేయడంపై విచారణ చేయాలని కోరారు.

ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డీఆర్వో రామునాయక్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని నిర్వహించారు. మాక్ డ్రిల్స్‌లో అధికారులందరూ పాల్గొనేలా చూడాలని జీఎంను ఆదేశించారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ నారాయణరెడ్డి ప్రమాదాల నివారణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్‌రెడ్డి, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో రామునాయక్

వినియోగదారులతో బీఎస్ఎన్ఎల్ మమేకం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వినియోగదారులతో బీఎస్ఎన్ఎల్ మమేకవుతోందని కర్నూలు జిల్లా సేల్స్ అండ్ మార్కెటింగ్ సహాయ మేనేజర్ ఎన్.దేవచంద్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యలయంలో వినియోగదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన సంఖ్యలో వినియోగదారుల సేవా శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఏజీఎం సి.వేణుగోపాల్, ఎస్డీఈలు కేవీఆర్ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గడివేముల: గడివేముల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా దేశం సత్యనారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా కరిమద్దెల అంబటి శివారెడ్డి, యుగంధర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

కొత్తపల్లి: మండలంలోని అటవీ ప్రాంత పరిసర గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటలపై అడవి పందులు పంటను ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దగుమ్మడాపురంలో నాగశేషులు అనే రైతు మూడెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటను బుధవారం తెల్లవారుజామున అడవి పందులు ధ్వంసం చేశాయి.

నంద్యాల రైతునగరం: అలగనూరు రిజర్వాయర్‌కు రూ.32 కోట్ల నిధులు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆత్మకూరు: రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని టీబీ సూపర్‌వైజర్ రవి కుమార్ అన్నారు. కొట్టాల చెరువు గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నంద్యాల పట్టణం: గోస్పాడు, దీబగుంట్ల సొసైటీ అధ్యక్షుడు వీరేంద్ర సింహారెడ్డి, ఓబులరెడ్డిలను తెదేపా నాయకుల ఎన్ఎండీ. ఫయాజ్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన వీరిని తెదేపా కార్యాలయంలో సన్మానించారు.

నంద్యాల పట్టణం: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విదార్థులకు ప్రిన్సిపల్ డా.ఎన్.శశికళ ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన కల్పించారు.

పాణ్యం గ్రామీణం: తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలని తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యం ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలకు ఓటరు జాబితా తయారీపై అవగాహన కల్పించారు.

నంద్యాల రైతునగరం: నంద్యాల విద్యుత్తు డివిజన్ కార్యాలయంలో ఈనెల 19న ఉదయం 11నుంచి 1.30 గంటల వరకు విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఈఈ శ్రీనివాసులు రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మహానంది: మండలంలోని బొల్లవరం, నందిపల్లి గ్రామాల రైతులతో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ చెన్నయ్య మాట్లాడుతూ.. అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వేయరాదన్నారు.

ముఖ్యమంత్రికి ప్రజల విన్నపాలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం నందికొట్కూరుకు రానున్న నేపథ్యంలో నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

● మిడుతూరు మండలం రైతులు వర్షాధారంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఏటా అతివృష్టి, అనావృష్టి కారణంగా నష్టపోతున్నారు. ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి ప్రతి ఎకరాకు నీటిని అందించాలి. ● జూపాడుబంగ్లా మండలం తంగడంచ సమీపంలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక వాడలో పరిశ్రమలను నెలకొల్పి స్థానికంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. ● మిడుతూరు మండలం అలగనూరు రిజర్వాయర్ గత వైకాపా ప్రభుత్వం పాలనలో శిథిలమైంది. ఐదు సంవత్సరాలుగా స్థానిక మత్స్యకారులు ఉపాధితోపాటు ఆయకట్టుకు నీరు లేక వర్షాధారంగా పంటలు పండించుకుంటున్నాం. రిజర్వాయర్‌కు మరమ్మతులు చేపట్టి రైతులు, మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి. ● నందికొట్కూరు పురపాలకకు ఇంటింటికీ శుద్ధ జలాలు అందించే లక్ష్యంతో రూ.101 కోట్లతో పనులు చేపట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆ పనులు నిలిచిపోయాయి. పథకం లక్ష్యం నీరుగారింది. పట్టణంలో ఏటా వేసవిలో నీటి కొరత నెలకొంటుంది. పథకాన్ని పూర్తి చేయించి ఇంటింటికీ నీటి సరఫరా కల్పించాలి.

మధ్యవర్తిత్వంతో వేగంగా కేసుల పరిష్కారం

ఆత్మకూరు: వివిధ కేసుల్లో మధ్యవర్తిత్వం చేయడం ద్వారా వేగంగా కేసులు పరిష్కారమవుతాయని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేడ్కర్ అన్నారు. ఆత్మకూరులో వన్‌కెవాక్, కోర్టు భవనంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను కక్షిదారులు మధ్యవర్తిత్వంతో రాజీకి ప్రయత్నించవచ్చన్నారు. న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మాణిక్యరావు, రామకృష్ణుడు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వన్‌కె వాక్‌లో న్యాయమూర్తి, న్యాయవాదులు

మహిళ, పిల్లల అప్పగింత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: భర్త వేధింపులు తాళలేక ఇంటి నుంచి వెళ్లిపోయిన పావని(28), ఇద్దరు పిల్లలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ రాము తెలిపారు. ఈ నెల 10న ఆత్మకూరు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. పావని భర్త తాగి వచ్చి ఇబ్బంది పెడుతున్నాడని, పిల్లల్ని తీసుకుని వెళ్లిపోయిందన్నారు. వారిని నెల్లూరులో గుర్తించి ఆమె తల్లి ప్రమీలమ్మకు అప్పగించడం జరిగిందన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

దీబగుంట్ల(గోస్పాడు), న్యూస్‌టుడే: దీబగుంట్ల వద్ద నంద్యాల ఆళ్లగడ్డ జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమైనట్లు ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు. వయసు 40 సంవత్సరాలు ఉంటుందని, ఎవరైనా తప్పిపోయి వుంటే ఠాణా వద్ద వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

భార్యపై గొడ్డలితో దాడి

గడివేముల: చిందుకూరు గ్రామంలో ఉసేన్‌బీ అనే మహిళపై ఆమె భర్త కాశీంవలి బుధవారం గొడ్డలితో దాడి చేసి గాయపరిచినట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. దొర్నిపాడు మండలం డబ్ల్యూ కొత్తపల్లె గ్రామానికి చెందిన ఉసేన్‌బీని ఐదేళ్ల క్రితం కాశీంవలికి వివాహం చేశారు. వారికి కుమార్తె ఉంది. ఇటీవల భార్యను అనుమానిస్తూ వేధించడం మొదలెట్టాడు. మంగళవారం భార్యతో గొడవ పడి పుట్టింటిలో వదిలొచ్చాడు. బుధవారం సమస్య పరిష్కారం కోసం పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుతుండగా భార్యపై గొడ్డలితో దాడికి దిగాడు. ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. ఆమె ఫిర్యాదు మేరకు భర్త, అత్తపై కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఆటలాడుకుంటూ కిందపడి గాయాల పాలై కోలుకోలేక ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఎదురుపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజు, రేణుకమ్మ దంపతుల కుమారుడు(8) ఎదురుపాడు ఎంపీయూపీ పాఠశాల పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం ఆటలాడుకుంటూ కిందపడి చేతి భుజానికి గాయమైంది. కుటుంబీకులు ఆత్మకూరులోని ఓ నాటువైద్యుడి వద్ద కట్టుకట్టించారు. తర్వాత ఆరోగ్యం క్షీణించడంతో ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

(c) eenadu

ఘనంగా యువత నైపుణ్య దినోత్సవం

విద్యార్థుల నమూనాలతో ఉపాధ్యాయులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్‌ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం యువత నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వీర వసంతరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శన ఉంచారు.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

వినియోగదారులతో బీఎస్‌ఎన్‌ఎల్ మమేకం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వినియోగదారులతో బీఎస్‌ఎన్‌ఎల్ మమేకమవుతోందని కర్నూలు జిల్లా సేల్స్ అండ్ మార్కెటింగ్ సహాయ మేనేజర్ ఎస్.దేవదత్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో వినియోగదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన సంఖ్యలో వినియోగదారుల సేవా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఏజీఎం సి.వేణుగోపాల్, ఎస్‌డీఈలు కేవీఆర్ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916, డోన్ పట్టణం: 94408 57790, బనగానపల్లె: 80085 73763

ప్యాపిలి, న్యూస్‌టుడే: ?: ఎస్.రంగాపురం గ్రామంలో ప్రధాన రహదారిపై మినీ ట్యాంకు వద్ద మురుగు నిలిచి అపరిశుభ్రంగా మారింది. - సరళ, కాలనీవాసి.

✓: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - రమాదేవి, సర్పంచి.

?: బావిపల్లె గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. - లక్ష్మీదేవి, కాలనీవాసి.

✓: ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. - లింగన్న, సర్పంచి.

బనగానపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నందివర్గం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బండలు హెచ్చుతగ్గులుగా ఉండి దారి అధ్వానంగా ఉంది. - వినయ్, గ్రామస్థుడు.

✓: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, బనగానపల్లె.

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులోని మెట్టుపల్లె రహదారిలో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - రమణయ్య, అవుకు.

✓: వీధిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, అవుకు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ?: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయుడు.

✓: కుక్కలకు శస్త్రచికిత్సలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఊరికి దూరంగా తరలించి వీటి బాగోగులు చూసే వారు ఎవరైనా ముందుకు రావాలని ఇప్పటికే ఎమ్మెల్యే అఖిల ప్రియ కోరారు. - పి.కిశోర్, కమిషనర్.

?: పట్టణంలోని టీచర్స్ కాలనీలో రహదారిని సగం వరకు మాత్రమే వేసి వదిలేశారు. - కిశోర్, ఉపాధ్యాయుడు.

✓: త్వరలో సీసీ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. - పి.కిశోర్, కమిషనర్.

రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

బేతంచెర్ల, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని ఉన్నం చంద్రశేఖర్ పేర్కొన్నారు. బేతంచెర్ల మండల వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా ఉన్నం చంద్రశేఖర్, కమిటీ సభ్యులుగా ఆర్‌ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన రాధాకృష్ణ, శంకలాపురం గ్రామానికి చెందిన హనుమంతరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఛైర్మన్ ఉన్నం చంద్రశేఖర్‌తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, ఉన్నం సుధాకర్, షేక్షావలిచౌదరి, తిరుమలేష్ చౌదరి, రూబెన్, మేకల నాగరాజు, సర్పంచి నాగరాజు పాల్గొన్నారు.

ఉన్నం చంద్రశేఖర్ తదితరులను పూలమాలతో సత్కరిస్తున్న తెదేపా కార్యకర్తలు, నాయకులు

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆ శాఖ జిల్లా డీపీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవిందిన్నె, యనకండ్ల, కైప తదితర గ్రామాల్లో రైతులు సాగుచేసిన నవ ధాన్యాల పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. రైతులకు తగిన సూచనలు చేశారు.

శుద్ధ జలం.. అందని దైన్యం

◆ సర్కారు బడుల్లో నిరుపయోగంగా యంత్రాలు

సర్కారు బడుల్లో నీటి శుద్ధ జల కేంద్రాలు ఎక్కడికక్కడ నిరుపయోగంగా ఉండటంతో విద్యార్థులు గుక్కెడు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. యంత్రాలు పనిచేయకపోవడం, కొన్ని పాఠశాలల్లో ప్లాంట్లు లేకపోవడంతో ఇళ్ల నుంచి సీసాల్లో నీటిని తెచ్చుకొని తాగుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం తాగు నీటి శుద్ధ జల యంత్రాలు బాగుకు నిధులు విదల్చకపోవడంతో ఎక్కడికక్కడ ఇవి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఆర్వో ప్లాంట్ల సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

పరిశీలన

నిధులు నీళ్ల పాలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల మండలంలో ముద్దవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 91 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం 2022లో రూ.1.70 లక్షలతో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా పాఠశాల గదిలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ఎన్నికల విధులకు అడ్డు వస్తుందని అధికారులు వాటిని తొలగించి పక్కన పెట్టారు. ఎన్నికలు పూర్తయినా నేటికీ ప్లాంటును అమర్చక మూలన వదిలేశారు. బేతంచెర్ల మండలంలో మొత్తం 56 పాఠశాలల్లో 19 చోట్ల నాడు-నేడు కింద విద్యార్థులకు శుద్ధ జల యంత్రాలను సరఫరా చేసింది. ఇందులో 35 పాఠశాలలకు నీటి ప్లాంట్లు మంజూరు కాలేదు. ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 337 మంది విద్యార్థులు చదువుతున్నారు. నాడు-నేడు కింద ఏర్పాటైన ఆర్వో ప్లాంటు ప్రస్తుతం మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పట్టించుకోని అధికార యంత్రాంగం

బనగానపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లె మండలంలోని చాలా పాఠశాలల్లో యంత్రాలు పనిచేయక శుద్ధ జలం విద్యార్థులకు అందడం లేదు. యనకండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దాదాపుగా 140 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడు కింద శుద్ధజల యంత్రాన్ని ఏర్పాటు చేసింది. అయితే మరమ్మతులకు గురై నేడు నిరుపయోగంగా మారింది. దీంతో విద్యార్థులకు తాగు నీరు అందడం లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే బనగానపల్లెలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుమారు 500 మంది, కస్పా ఎంపీపీ పాఠశాలలో 140 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ రెండు చోట్ల తాగు నీటి సమస్య ఉంది. ఆయా బడుల్లో తాగు నీటి సమస్యను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్వానంగా రహదారి.. ప్రయాణం వేసారి

దొర్నిపాడు మండలంలోని గుండుపాపల-ఉమాపతినగర్ గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఉమాపతినగర్ గ్రామంలోని పక్షవాత నివారణ కేంద్రానికి రోగులు వస్తుంటారు. రహదారి వెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రానికి 3 కి.మీ. దూరంలోనే రహదారి కంకర లేచి గుంతలు పడి అధ్వానంగా తయారైంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని రోగులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుండుపాపల (దొర్నిపాడు)

నూతన శౌచాలయాలు నిర్మించరూ..

డోన్ పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహంలో బాలికల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. వసతిగృహంలో 350కి పైగా విద్యార్థినులు ఉన్నారు. వసతిగృహంలో మరుగుదొడ్లు ఉన్నా.. విద్యార్థినుల సంఖ్యకు తగ్గట్టు ఇంకా నిర్మించాల్సిన అవసరం ఉందని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లను కూల్చివేసి.. నూతనంగా సముదాయాన్ని నిర్మించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

దారిలో స్తంభం.. రాకపోకలకు అడ్డం

కోవెలకుంట్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వెనక నుంచి ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారి మధ్యలో విద్యుత్తు స్తంభం ఇబ్బందిగా మారింది. ఎన్నో ఏళ్లుగా కాలనీకి వెళ్లేందుకు దారి లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతుండటంతో 6 నెలల కిందట ఈ మార్గంలో మట్టిదారి నిర్మించారు. దారి మధ్యలోనే విద్యుత్తు స్తంభం ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని కాలనీవాసులు చెబుతున్నారు. స్తంభం తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

వంతెన శిథిలం.. ప్రయాణం కష్టం

ఉయ్యాలవాడ మండలం ఇంజేడు- కొండుపల్లె గ్రామాల మధ్య కుందర వాగుపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకొంది. ఏటా వాగు ఉద్ధృతికి వంతెన రక్షణ గోడలు కోతకు గురై దెబ్బతిన్నాయి. వర్షాకాలం నేపథ్యంలో రక్షణ గోడ కోతకు గురై నేలకూలే ప్రమాదం ఉంది. తక్షణమే ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఇంజేడు(ఉయ్యాలవాడ)

మధ్యవర్తిత్వంతో త్వరితగతిన పరిష్కారం

ఆళ్లగడ్డలో అవగాహన కార్యక్రమంలో సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులకు సులభంగా, వేగంగా పరిష్కారం లభిస్తుందని సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ తెలిపారు. బుధవారం కేసుల సులభ పరిష్కారం కోసం న్యాయశాఖ అందుబాటులో ఉంచిన మార్గాలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అపరిష్కృతంగా ఉన్న కేసులను పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్, ఏపీపీ శివప్రసాదరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి, ఏజీపీ బాలగురెడ్డి పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: సివిల్, క్రిమినల్ కేసులైనా మధ్యవర్తిత్వంతో ఇరువర్గాలు న్యాయవాదుల సమక్షంలో రాజీ చేసుకోవచ్చని డోన్ బార్‌అసోషియేషన్ అధ్యక్షులు భాస్కర్ నాయుడు అన్నారు. బుధవారం డోన్ మండల లీగల్ సర్వీస్ అథారిటీ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం న్యాయసేవా సంస్థల ద్వారా మధ్యవర్తిత్వంపై ప్రత్యేక శిక్షణ పొందిన న్యాయవాది నందిపల్లె నారాయణ మధ్యవర్తిత్వం గురించి వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్దయ్య, ఉపాధ్యక్షులు కె.జి.చంద్రశేఖర్, కోశాధికారి మంగమూరి శ్రీనివాసులు, న్యాయవాదులు టీఈ.వేణుగోపాల్ గౌడ్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బార్‌అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం సేవలు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ పేర్కొన్నారు. బుధవారం మధ్యవర్తిత్వంపై పట్టణంలో మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ల వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ఆళ్లగడ్డ గ్రామీణం, శిరివెళ్ల, రుద్రవరం, చాగలమర్రి, న్యూస్‌టుడే: ఎరువులు, విత్తన దుకాణాల్లో అనుమతులు, సరైన దస్త్రాలు లేకుండా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి హెచ్చరించారు. ఆళ్లగడ్డ, శిరివెళ్ల, రుద్రవరం గ్రామాల్లో విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలను క్రయ, విక్రయాలకు సంబంధించిన పత్రాలు, బిల్లులు పరిశీలించారు. ఆళ్లగడ్డలో సరైన పత్రాలు లేని రూ.2.95 లక్షలు విలువజేసే విత్తనాల విక్రయాలను నిలుపుదల చేశారు. శిరివెళ్లలో శ్రీలక్ష్మీనరసింహ ఎరువుల దుకాణంలో రూ.3.52 లక్షల విలువైన ఎరువులు, శ్రీకాంత్ ట్రేడర్స్‌లో రూ.6.61 లక్షల విలువైన ఎరువులకు సంబంధించిన దస్త్రాలు సక్రమంగా లేకపోవడంతో వీటి అమ్మకాలను నిలిపివేశారు. చాగలమర్రి సరైన పత్రాలు లేని రూ.2.34లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్సై గోపాలుడు, ఆళ్లగడ్డ ఏడీఏ విజయశేఖర్, ఏవో కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో దస్త్రాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అవుకు, న్యూస్‌టుడే: స్థానిక ఎరువుల దుకాణాల్లో బుధవారం వ్యవసాయాధికారి కలీమున్నీసా తనిఖీలు చేశారు. సరైన వివరాల్లేని 1170 బస్తాల యూరియా, 570 బస్తాల కాంప్లెక్సు ఎరువుల విక్రయాలను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు ఆమె వివరించారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గుంటూరు వ్యవసాయశాఖ కమిషనరేటు ఉపసంచాలకులు ప్రసాద్, విజిలెన్స్ సీఐ శ్రీనివాసులు తదితరులు పట్టణంలోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో ఎరువులు, మందులకు సంబంధించి రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రూ.1.75 లక్షల విలువైన సరకు విక్రయాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో ఏడీఏ సునీత, వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ ఏఓ ఉదయ్‌కుమార్, ఏఈఓ మధు పాల్గొన్నారు.

డోన్: దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న తనిఖీ బృందం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్‌నాయుడు అన్నారు. కోవెలకుంట్లలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నమస్తే కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

అవుకు, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మి కంబగిరిస్వామి ఆలయంలో బుధవారం ఆలయ హుండీని లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో 8 నెలల పాటు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.19.72 లక్షల ఆదాయం వచ్చింది.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఎరువుల దుకాణాల డీలర్లతో బుధవారం ఏవో ప్రమీల సమావేశం నిర్వహించారు. వారికి సూచనలు చేశారు.

సంక్షిప్త సమాచారం

ఉయ్యాలవాడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్మించే మరుగుదొడ్లను బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మురళీధర్ పరిశీలించారు.

సంజామల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఎంపీపీ పోచా రమాదేవి అధ్యక్షతన ఈ నెల 23న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాల్మన్ బుధవారం చెప్పారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: చిగురుమానుపేటలో మాంసం కొనుగోలు విషయంలో సంపత్, లోకేశ్‌లపై దాడి జరిగిందని పట్టణ పోలీసులు తెలిపారు. మనోహర్, నాగరాజు, దిలీప్, బబ్లు, దేవా, సింహాలపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిన్నమల్కాపురం, ఎర్రగుంట్ల(డోన్), న్యూస్‌టుడే: ఎర్రగుంట్లలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్థులు భాజాపా కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో రెండో విడతకు సంబంధించి ప్రవేశాలకు గడువు ఈ నెల 20 వరకు పొడిగించినట్లు ఐటీఐ కళాశాలల నంద్యాల జిల్లా కన్వీనర్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ప్రసాదరెడ్డి తెలిపారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని రామకృష్ణాపురం పరిధిలోని కొత్త 11 కేవీ ఫీడర్ నిర్మాణం కారణంగా ఈ నెల 17న, 18న విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు. గార్లదిన్నె, మాధవరం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 3 గం. వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆషాఢమాసం పురస్కరించుకుని అమ్మవారిశాలలో కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు ఊరేగింపుగా నృత్యం చేసుకుంటూ వివిధ ఆలయాల్లో కొలువైన అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని తహసీల్దారు విజయ్‌కుమార్ తెలియజేశారు. పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో బుధవారం వీఆర్వోలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: వసుధ ఫౌండేషన్ సేవలు పేదలకు వరంగా మారాయని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. బుధవారం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.40వేల చెక్కులను నలుగురు బాధితులకు ఆమె అందజేశారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన కానిస్టేబుల్ మహబూబ్‌బాషా(52) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ శ్రీనివాసులు నివాళులర్పించారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెదేపా కార్యాలయంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల 15వ తేదీన ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, తెదేపా రాష్ట్రకార్యదర్శి కొట్రికె ఫణిరాజ్, నాయకులు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, మండల నాయకులు శ్రీనివాసులు, రాఘవేంద్రగౌడ్, ఖాజా, సుదర్శన్, గడ్డం ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలోని 7వ వార్డులో బుగ్గన ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, బుగ్గన మాధవిరెడ్డి, విక్రమసింహారెడ్డి, బాలదస్తగిరిరెడ్డి, మహేశ్వరుడు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఉయ్యాలవాడలో బుధవారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు.

రైల్వేస్టేషన్‌లో సౌకర్యాల కల్పనకు కృషి

రైల్వే బోర్డు కమిటీ సభ్యులు ఏవీ రంగయ్యకు వినతిపత్రం ఇస్తున్న పారిశ్రామికవేత్తలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని రైల్వే జోనల్ కమిటీ సభ్యులు ఏవీ రంగయ్య అన్నారు. బుధవారం బేతంచెర్ల రైల్వేస్టేషన్‌ను సందర్శించి స్టేషన్ సిబ్బందితో, ప్రయాణికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు గుండా గోపాల్, ఈవీ మారుతీకృష్ణ తదితరులు కరోనా తర్వాత నుంచి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపకపోవడంతో ప్రయాణికులు, దూరప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. విజయనాగరాజు, ధనుంజయ, నాగమోహన్, శేషు ఉన్నారు.

అందరి సహకారంతోనే పేదరిక నిర్మూలన

చాగలమర్రి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పీ-4 కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్రమైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా తెలియజేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచి తులశమ్మ అధ్యక్షతన పీ-4 గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో 461 కుటుంబాలను పీ-4 సర్వే ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అన్సర్‌బాషా

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీ నగర్, కేవీఎస్ కాలనీల్లోని 1, 2 సచివాలయాల్లో పీ-4 వార్డు సభలను మున్సిపల్ అధికారులు బుధవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పేదరికం నిర్మూలించాలన్నదే సంకల్పంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సురేష్, మేనేజర్ ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సమస్యలపై తీర్మానం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు కేపీవీ సుబ్బారావు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణులకు చేసిన లబ్ధిని, సమస్యలపై బ్రాహ్మణ చైతన్య వేదికలో చర్చించామన్నారు. ప్రస్తుతం బ్రాహ్మణ సమాజం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా తీర్మానం చేశామన్నారు. త్వరలోనే బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రజల సహకారంతో శుభ్రత సాకారం

◆ మేజర్ పంచాయతీ కాలనీల్లో సమస్యలు ◆ బనగానపల్లిలో వాక్‌విత్ ఈవో కార్యక్రమం

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రజల సహకారం ఉంటే బనగానపల్లి మేజర్ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం వాక్‌విత్ ఈవో కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కొండపేట, ఒకటో వార్డు పరిధిలోని కాలనీలు తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన పర్యటించిన కాలనీల్లో కొన్ని సమస్యలు ఇవే..

ఈనాడు తోడుగా

?: పాండురంగస్వామి ఆలయం ఎదురుగా ఉన్న వీధిలో ఇళ్ల ముందు మురుగు నిల్వ ఉంటోంది. కాల్వలు ఎత్తు లేక పోవడంతో చిన్నపాటి వర్షానికే ఇబ్బందులు పడుతున్నాం. - ఖాదర్‌బాషా, కాలనీవాసి.

?: కొండపేటలోని ప్రధాన రహదారిలో మురుగు రోడ్డుపై పారుతోంది. చిన్న కాల్వలు కావడంతో మురుగు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. చెత్తను తీసుకెళ్లేందుకు పంచాయతీ సిబ్బంది రావడం లేదు. - రామ్మోహన్‌రెడ్డి, కాలనీవాసి.

?: ఒకటో వార్డులోని ఎస్సీ కాలనీ సమీపంలో కాల్వలు చిన్నవిగా ఉండటంతో మురుగు పోవడానికి వీలు లేకుండా పోయింది. సీసీ రోడ్లు లేక పోవడంతో వానకు దారి బురదమయంగా మారిపోతోంది. సీసీ రోడ్లు నిర్మించాలి. - రమణమ్మ, కాలనీవాసి.

?: మంగళవారంపేట ప్రధాన వీధిలో రోడ్డు పక్కనే చెత్తాచెదారం వేస్తున్నారు. కుండీ ఏర్పాటు చేయండి. - మద్దిలేటి, కాలనీవాసి.

?: పాతబస్టాండు సమీపంలోని ఎనిమిదో వార్డులో కుళాయికి తాగు నీరు సరిగా రావడం లేదు. - సాంబశివయ్య, కాలనీవాసి.

మంత్రి సహకారంతో శాశ్వత పరిష్కారం - సతీష్‌కుమార్‌రెడ్డి, ఈవో

మురుగు సమస్యపై స్థానికులతో మాట్లాడుతున్న ఈవో

బనగానపల్లి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. రూ.12కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టారు. మొదటి దశలో రూ.12కోట్లతో పనులు చేపట్టాం. మొత్తం రూ.30కోట్లు డ్రైనేజీ కోసం ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికే పట్టణంలో చాలా చోట్ల సీసీ రోడ్లు వేశాం. పాతబస్టాండు సమీపంలో మురుగు కాల్వ పనులు శరవేగంగా చేస్తున్నాం. కొన్ని చోట్ల పైపులైన్ల సమస్యతో కుళాయిలకు నీరు రావడం లేదని ఫిర్యాదు చేశారు. వాటిని తక్షణమే పరిష్కరిస్తాం. పారిశుద్ధ్య పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాం. ఇటీవలే ట్యాంకులను శుభ్రం చేయించాం. అవసరమైన చోట వీధి దీపాలు అమర్చే ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇస్తున్నాం. ఖాళీ ప్రదేశాల్లో ముళ్లకంపలు తొలగించేలా యజమానులకు నోటీసులు ఇస్తున్నాం. వచ్చే నాలుగేళ్లలో ప్రతి కాలనీలో సీసీ రోడ్డు వేస్తాం. భూగర్భ డ్రైనేజీ పనులతో శాశ్వత పరిష్కారం చూపుతాం.

వినాయక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలో వినాయక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలని గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు సందువెంకటరమణ, అధ్యక్షులు ఫణిరాజ్ పేర్కొన్నారు. వినాయక చవితి పండగ నేపథ్యంలో పట్టణంలోని మండపాల్లో గణేష్ విగ్రహాలను 5 రోజులపాటు పూజలు నిర్వహించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేస్తారు, వాటిని ఎక్కడెక్కడ నిమజ్జనం చేసేందుకు అనువుగా ఉంటుంది, చేపట్టాల్సిన ఏర్పాట్లు తదితరాలపై కమిటీ సభ్యులందరితో చర్చించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి హనుమంతురెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, సభ్యులు బచ్చుచక్రి, ఈశ్వర్‌నాయుడు, ఉషాలక్ష్మి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: తెలుగు గంగ చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని తెలుగు గంగ పీసీ ఛైర్మన్ సంజీవ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గాజులపల్లె ఆర్‌ఎస్ వద్ద 14వ స్లూయిజ్ నుంచి నీటిని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నెల ముందే సాగునీటిని రైతులకు అందిస్తున్నామన్నారు. ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎకరానికి నీటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీ క్రాంతికుమార్, డీఈలు ఓబుల్‌రెడ్డి, వెంకటరెడ్డి, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

న్యాయమూర్తులకు & న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

నందిపల్లె నారాయణ, M.A (Eng), B.Ed., M.L అడ్వకేట్, బేతంచెర్ల, డోన్. సెల్: 98498 54854

మీనిగ కుమారి, అడ్వకేట్, బేతంచెర్ల, డోన్. సెల్: 98489 18186

నందిపల్లె వెంకటేష్, అడ్వకేట్, A.P. హైకోర్టు సెల్: 70130 49491

లీగల్ అడ్వయిజర్స్: భాగ్యోదయ హైస్కూల్ (E.M), భాగ్యోదయ ఓపెన్ స్కూల్ (SSC, INTER), బేతంచెర్ల.

(c) eenadu

రణరంగంగా లోయర్ పీఎంజీ

* సచివాలయం వద్ద బిజద ఆందోళన
* బారికేడ్లు తోసుకొని వెళ్లి పోలీసులతో ఘర్షణ
* టియర్ గ్యాస్, నీరు పిచికారీ, పలువురికి గాయాలు
* సౌమ్యశ్రీ మృతికి నిరసనగా బాలేశ్వర్ బంద్

కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'మోహన్ గద్దె దిగు, డబుల్ ఇంజిన్ డౌన్ డౌన్' అన్న నినాదాలతో బుధవారం భువనేశ్వర్‌లోని లోయర్ పీఎంజీ ఆవరణ మార్మోగింది. బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ మృతికి నిరసనగా బిజద నేతలు, కార్యకర్తలు లోక్‌సేవా భవన్ (సచివాలయం) ఘెరావ్ యత్నం చేశారు. మరోవైపు బాలేశ్వర్‌లో బంద్ నిర్వహించారు.

బారికేడ్లు తొలగిస్తూ...

వేలాది మంది ర్యాలీ

సచివాలయం ఘెరావ్ యత్నంలో వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గాంధీమార్గ్ మీదుగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ వచ్చిన వారిని పీఎంజీ వద్ద పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు ఇక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లు విరగ్గొట్టి రెండో సురక్షిత వలయం వద్దకు చొచ్చుకు రాగా, పోలీసు అధికారులు హెచ్చరికలు చేశారు. బిజద అగ్రనేతలు ప్రణవప్రకాష్‌దాస్ (బొబి), అరుణ్‌కుమార్ సాహు, ప్రీతిరంజన్ ఘడై, రాణేంద్రప్రతాప్ స్వయిన్, దేవీరంజన్ త్రిపాఠి ముందుకు పదండని శ్రేణులకు సూచించారు. ఈ నేపథ్యంలో తొలుత పోలీసులు నీరు పిచికారీ చేసి వారందర్నీ ముందుకు రాకుండా నిలవరించారు. తర్వాత టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో తొక్కిసలాట జరిగింది. బొబిదాస్, ప్రీతిరంజన్ గాయపడ్డారు. వార్ని కేపిటల్ ఆసుపత్రిలో చేర్పించారు. పీఎంజీ ఆవరణ సుమారు 40 నిమిషాలపాటు రణరంగంగా మారింది. తర్వాత పోలీసులు అందర్నీ అదుపులోకి తీసుకుని వాహనాల్లోకి తరలించారు. అంతకుముందు కొన్నిచోట్ల బిజద నేతలు భాజపా నేతల దిష్టిబొమ్మలు దహనం చేశారు.

బారికేడ్లు దూకి వెళుతూ...

నీటితో నేతలు, కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు

స్తంభించిన రాకపోకలు

బాలేశ్వర్ జిల్లా బిజద నేతలు బుధవారం బాలేశ్వర్ పట్టణంలో బంద్ చేపట్టి రాకపోకలు అడ్డుకున్నారు. దుకాణాలు, పాఠశాలలు, కార్యాలయాలు మూయించారు. జిల్లా కేంద్రానికి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా చోట్ల ర్యాలీలు నిర్వహించారు. సౌమ్యశ్రీ మృతి ఘటనపై న్యాయ విచారణ లేదా సీబీఐ ద్వారా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో విద్యార్థి సంఘాలూ పాల్గొన్నాయి.

ఆసుపత్రిలో మాజీ మంత్రి ప్రీతిరంజన్ ఘడై

బిజద శ్రేణుల ర్యాలీ

దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న ఆందోళనకారులు

చికిత్స పొందుతున్న బొబిదాస్

క్రైంబ్రాంచ్‌తో దర్యాప్తునకు ఆదేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సౌమ్యశ్రీ మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు బాధ్యతను ప్రభుత్వం క్రైంబ్రాంచ్‌కు అప్పగించింది. బుధవారం రాత్రి క్రైంబ్రాంచ్ డీజీ వినయ్‌తోష్ మిశ్ర జారీ చేసిన పత్రికా ప్రకటన మేరకు ఈ కేసు దర్యాప్తు బాధ్యత డీఎస్పీ హిమన్ కళ్యాణ్‌నాయక్‌కు అప్పగించారు. ఆయనకు ఇన్‌స్పెక్టర్ పాంచాలిరౌత్ సహకరిస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు: సురేష్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్.ఎం. కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ మృతి ఘటనపై విపక్షాలు ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ఉపముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ, మంత్రులు సురేష్ పూజారి, పృథ్వీరాజ్ హరిచందన్ ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితి సమీక్షించారు. అనంతరం మంత్రి సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ కళాశాలలో ఏం జరిగింది? సౌమ్యశ్రీ పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకొనేలా ప్రేరేపించిందెవరు? ఈ ఘటన ముందు జరిగిన పరిణామాలన్నింటిపైనా దర్యాప్తునకు ఆదేశించామన్నారు. తొలుత ఆత్మహత్యాయత్నం కింద భారతీయ నాగరిక శిక్షాస్మృతి చట్టాల ప్రకారం కేసులు నమోదు కాగా, ఇప్పుడు హత్య కేసుగా పరిగణించి సెక్షన్లు నమోదవుతాయన్నారు. సౌమ్యశ్రీ తండ్రి బలరాం వినతి మేరకు ఈ ఘటనతో ప్రమేయం ఉన్న వారందరిపై కఠిన చర్యలు చేపట్టాని ఆదేశించామని, ఈ దిశగా దర్యాప్తు జరుగుతున్నట్లు చెప్పారు.

21న పార్లమెంటు ఘెరావ్

★ అలకాలంబా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థిని సౌమ్యశ్రీ మృతిపై ఈ నెల 21న (సోమవారం) కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంటును ఘెరావ్ చేయనున్నట్లు కేంద్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకాలంబా చెప్పారు. బుధవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం తొలిరోజున సౌమ్యశ్రీ మృతిపై ఘెరావ్ చేయనున్నట్లు వివరించారు. ఒడిశాలో మహిళలకు రక్షణ కరవైందని, విద్యాసంస్థల్లోనూ అమ్మాయిలకు భద్రత లేదన్నారు. ఒడిశాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ ఆందోళనలు చేపడుతుందన్నారు. దీనికి ముందుగా బాలేశ్వర్ వెళ్లిన అలకాలంబ పొలాసియా గ్రామానికి వెళ్లి సౌమ్యశ్రీ తల్లిదండ్రుల్ని కలిసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అలకాలంబా

జంట నగరాల్లో ప్రార్థనలు, నిరసనలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థిని సౌమ్యశ్రీ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లోని రామాలయం ఆవరణలో భాజపా నేతలు ప్రార్థనలు చేశారు. ఉపముఖ్యమంత్రులు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడ, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బిజద మహిళలు భువనేశ్వర్‌లో దీపాలు వెలిగించి ముక్తేశ్వరాలయం ఆవరణలో సౌమ్యశ్రీ ఆత్మకు శాంతి కలగాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు భువనేశ్వర్, కటక్‌లలో దీపాలు వెలిగించి మౌన ప్రార్థనలు చేశారు. బుధవారం వాణివిహార్ (ఉత్కళ విశ్వవిద్యాలయం) ఏబీవీపీకి చెందిన విద్యార్థులు కొద్దిసేపు రాస్తారోకో చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో అంతర్గత కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రార్థన చేస్తున్న ఉపముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు

బిజద మహిళల ప్రార్థన

కాంగ్రెస్ నాయకుల దీపారాధన

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థిని సౌమ్యశ్రీ మృతికి ప్రభుత్వ వైఫల్యం కారణమని ఆరోపిస్తున్న కాంగ్రెస్ గురువారం (17న) రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భువనేశ్వర్ కమిషన్‌రేట్ పోలీసు యంత్రాంగం భువనేశ్వర్, కటక్ జంట నగరాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. పోలీసు కమిషనర్ సురేష్‌దేవదత్తసింగ్ బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ బంద్ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు హింసకు పాల్పడినా, చట్టాలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లోక్‌సేవా భవన్, శాసనసభ, రాజీవ్ భవన్, కృషిభవన్‌ల వద్ద గట్టి బందోబస్తు చేశామన్నారు. ఏఐ కెమెరాలు, డ్రోన్లతో నిఘా ఉంటుందన్నారు. శాంతిభద్రతల్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. కాంగ్రెస్, వామపక్షాలు కలిసి గురువారం బంద్‌కు పిలుపిచ్చిన సంగతి తెలిసిందే.

సౌమ్యశ్రీ తండ్రితో మాట్లాడిన రాహుల్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బుధవారం ఉదయం సౌమ్యశ్రీ తండ్రి బలరాం బిశితో ఫోన్‌లో మాట్లాడారు. తామంతా వారి కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. సౌమ్యశ్రీ మృతి తనను కదిలించిందని, తీవ్ర వేదనకు గురైనట్లు చెప్పారు.

ఆర్‌యూబీలో మూడు రోజులు రాకపోకలు నిలిపివేత

రహదారి ప్రవేశానికి ఓవైపు ఏర్పాటు చేస్తున్న బ్యానరు

ఆర్‌యూబీలో మరమ్మతు పనులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో వాహనాల రాకపోకలకు అనువుగా ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ)ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. ఈ మార్గంలో రహదారి మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఈ నెల 16 నుంచి 18 వరకు వాహన రాకపోకలకు బంద్ ప్రకటించారు. ఈమేరకు బుధవారం ఆర్‌యూబీ ప్రవేశ మార్గానికి ఇరువైపులా బ్యానర్లు కట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రధాన బజారు, డైలీ మార్కెట్, ఆర్కే సాగర్, జిల్లా కేంద్రాసుపత్రి, పోలీసుస్టేషన్ తదితర ప్రాంతాలకు వాహనాల రాకపోకలకు వీలుగా ఉన్న ఈ రహదారి గుంతలు ఏర్పడి పూర్తిగా శిథిలమైంది. వర్షం పడితే గుంతల్లో నీరు చేరి ప్రమాదంగా మారుతోంది. ఈ పరిస్థితిపై ఇటీవల వివిధ పత్రికల్లో(ఈనాడుతో కలిపి) వరుస కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో రైల్వే యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది.

చిరుత చర్మాలతో పూజలు

ఉపాధ్యాయుడు సహా ఆరుగురి అరెస్టు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అటవీశాఖ అధికారులు, సిమిలిపాల్ సిబ్బంది పలుచోట్ల సంయుక్తంగా దాడులు నిర్వహించి మూడు చిరుత చర్మాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఏడుగురు నిందితులను అరెస్టు చేయగా, వీరిలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉండటం గమనార్హం. సిమిలిపాల్ ఉప సంచాలకుడు సామ్రాట్ గౌడ తెలిపిన వివరాల మేరకు.. కప్తిపద, బొడొసాహి, దుకుర, ఖుంటారేంజ్ పరిధి వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో చిరుత చర్మాలను గుర్తించారు. సిరి సంపదలు వరిస్తాయన్న నమ్మకంతో నిందితులు పులి చర్మాలను వారి ఇళ్లల్లో ఉంచి పూజిస్తున్నట్లు విచారణలో తేలింది. వీటిని ఛత్తీస్‌గఢ్ నుంచి తెప్పించగా, దీనికి సంబంధించి మరికొంతమంది అరెస్టు కావొచ్చని అటవీ అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ వారిలో మయూర్‌భంజ్ జిల్లా చందనచతురి గ్రామానికి చెందిన రైసేన్ టేప్యర్, మనోరంజన్ టిపీరియా, గురుప్రసాద్ పాత్ర (పొంసియా), సెర్మసిరి సోరేన్ (క్రొన్రాపాల్), చంపాయి ముర్ము (కుట్లింగ్), సునారాం హేంబ్రమ్(బాలేశ్వర్), అమర్‌కుమార్ సింగ్(టెండా) ఉన్నట్లు గౌడ పేర్కొన్నారు.

అదుపులో నిందితులు. స్వాధీనం చేసుకున్న చిరుత చర్మాలు

మావోయిస్టుల నియంత్రణకు మరిన్ని చర్యలు

టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తేనున్న పోలీసులు

సంజీబ్ పండా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మావోయిస్టుల నియంత్రణకు సర్కారు మరిన్ని చర్యలు తీసుకోనుంది. వారి కార్యకలాపాల గురించి సమాచారాన్ని చేరవేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబరును రాష్ట్ర పోలీసుశాఖ ప్రవేశపెట్టనుంది. అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ఏడీజీపీ), మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణ ఇన్‌ఛార్జ్ సంజీబ్ పండా ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని తీర్చిదిద్దాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తాజాగా పేర్కొన్న నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకుంటున్నట్లు పండా చెప్పారు. మావోయిస్టు కార్యకలాపాల సమాచారాన్ని అందించే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచనున్నట్లు భరోసా ఇచ్చారు. టోల్‌ఫ్రీ నంబర్ వ్యవస్థ సమాచారాన్ని చేరవేసే ప్రజల భద్రతకు భరోసా ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో ఇప్పటికే గట్టి నిఘా ఉంచామన్నారు. ఈ నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల మావోయిస్టు కేంద్ర కమిటీ విడుదల చేసిన 24 పేజీల బుక్‌లెట్‌లో చనిపోయిన మావోయిస్టుల వివరాలను ప్రస్తావించింది. 357 మంది చనిపోగా, అందులో 136 మంది మహిళలు, నలుగురు కేంద్ర కమిటీ, మరో 15 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.

అత్యాధునిక మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం

సమావేశంలో ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్, మంత్రులు హరిచందన్, సంపద్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్, కటక్ (జంట నగరాలు)ల మధ్య అత్యాధునిక మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం పనులు జరుగుతాయని, దీనికి సంబంధించి ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ అధ్యక్షతన సంఘం ఏర్పాటైనట్లు ప్రజాపనుల శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. బుధవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో సింగ్‌దేవ్ అధ్యక్షతన మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సమావేశం జరిగింది. మంత్రులు హరిచందన్‌తోపాటు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్, పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వయిన్, ఇతర అధికారులు, మెట్రో ప్రాజెక్టు ఇంజినీర్లు పాల్గొన్నారు. అనంతరం హరిచందన్ విలేకర్లతో మాట్లాడుతూ భూగర్భ మెట్రో రైలు నిర్మాణం చేపట్టాలని ఇదివరకు నిర్ణయించగా, దీనిపై కూలంకషంగా చర్చ జరిగిందన్నారు. త్వరలో మరో విడత సమావేశం జరగనుందని, పూర్తి వివరాలు ప్రకటిస్తామని చెప్పారు.

పిడుగుపాటుకు ఇద్దరు మహిళల మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంఝర్ జిల్లా తెల్కోయి సమితిలోని బింజాబహల్ గ్రామం వద్ద పంట పొలంలో బుధవారం మధ్యాహ్నం మహిళలు పనులు చేస్తున్న సమయంలో గాలితో కూడిన వాన కురిసింది. అదే సమయంలో పిడుగు పడడంతో ఇద్దరు మహిళలు ఘటనాస్థలంలో మృతిచెందారు.

పోలీసులపై బిజద నేతల మండిపాటు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని సచివాలయం (లోక్‌సేవా భవన్) వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన తమపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని బిజద నేతలు మండిపడ్డారు. ఆ పార్టీ నాయకుడు అరుణ్‌కుమార్ సాహు బుధవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ లోయర్ పీఎంజీ ఆవరణలో తమకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వని పోలీసు అధికారులు తమను చుట్టుముట్టారని, కార్యకర్తల్ని నెట్టేశారన్నారు. ఉద్దేశపూర్వకంగా నీరు పిచికారీ చేసి టియర్ గ్యాస్ ప్రయోగించారని, ప్రభుత్వ మెప్పు కోసం దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై జంట నగరాల కమిషనర్ సురేష్‌దేవదత్తసింగ్ విలేకర్లతో మాట్లాడుతూ బారికేడ్లు విరగ్గొట్టి ముందుకొచ్చిన వారికి నచ్చజెప్పినా వినిపించుకోలేదని, తప్పనిసరి పరిస్థితుల్లో చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

బిజద నేతల ఆందోళన

20 వరకు వర్షాలు: ఐఎండీ

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం దక్షిణ, పశ్చిమ బిహారు, తూర్పు ఉత్తరప్రదేశ్ సరిహద్దులో కొనసాగుతున్నట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ బుధవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వరుస పీడనాల వల్ల రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు క్రియాశీలకంగా ఉన్నాయని, మరోవైపు క్యూములోనింబస్ మేఘాల (థండర్‌స్టార్మ్) ప్రభావం కూడా ఉన్నందున 20వ తేదీ వరకు వర్షాలకు అవకాశం ఉందన్నారు. గడిచిన 24 గంటల్లో పశ్చిమ, ఉత్తరకోస్తా తీర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయన్నారు. మయూర్‌భంజ్‌లోని బరిపద, కేంఝర్‌లోని హతాడిహి ప్రాంతాల్లో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, గజపతిలో గుసాని, బరగడ్, రవుర్కెలాల్లో 6 సెంటీమీటర్ల వాన కురిసిందన్నారు. మిగతా కేంద్రాల్లో 2 నుంచి 5 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. గురువారం (17న) సుందర్‌గడ్, ఝార్సుగుడ, బరగడ్, సంబల్‌పూర్, దేవగడ్, అనుగుల్, ఢెంకనాల్, కేంఝర్, మయూర్‌భంజ్, సోన్‌పూర్, బౌద్ధ్, నువాపడ, బొలంగీర్, కలహండి, కొంధమాల్, నవరంగపూర్, రాయగడ, కొరాపుట్, మల్కాన్‌గిరి, బాలేశ్వర్, భద్రక్, గంజాం, గజపతి జిల్లాలో గంటకు 30 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, వర్షాలు కురిసే సూచనలున్నాయని వివరించారు. పిడుగుపాట్లకూ అవకాశం ఉన్నందున 'ఎల్లో' హెచ్చరికలు జారీ చేశామన్నారు.

21న 'వినతుల స్వీకరణ' ఉండదు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ నెల 21న (సోమవారం) ముఖ్యమంత్రి వినతుల స్వీకరణ ఉండదని, అనివార్య కారణాల వల్ల నిర్వహించలేకపోతున్నట్లు బుధవారం సీఎంవో అధికార వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమం 14న కూడా చేపట్టని సంగతి తెలిసిందే.

మునిగిన పంట పొలాలు

బ్రాహ్మణి నదిలో పెరిగిన నీటి ప్రవాహం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బ్రాహ్మణినది పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో బుధవారం నదిలో నీటిమట్టం పెరిగింది. వరద కేంద్రపడ జిల్లాలోని పట్టాముండై సమితిని చుట్టుముట్టింది. బలభద్రపూర్, శ్రీరాంపూర్, డమరపూర్ పంచాయతీలు ప్రభావితమయ్యాయి. గ్రామాల్లోకి నీరు పంట పొలాలను ముంచేసింది. పట్టాముండై పట్టణంలోని వార్డుల్లో మూడడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. బ్రాహ్మణి నదిలో మొసళ్లు ఉంటాయని, ఇవి వరదలో కొట్టుకొస్తాయని ప్రభావిత గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముంపు నీటివల్ల పట్టాముండై, రాజ్‌నగర్ సమితుల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. జల వనరుల శాఖ చీఫ్ ఇంజినీరు చంద్రశేఖర్ పాఢి భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ బ్రాహ్మణి ప్రమాదస్థాయి దాటలేదని, స్వల్పంగా నీటిమట్టం పెరగడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వరద పరిస్థితి లేదని, ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు.

బలభద్రపూర్ వద్ద నీరు

పట్టాముండై పట్టణంలో బ్రాహ్మణి వరద

శ్రీరాంపూర్‌లో వరద నీటిలోనే రాకపోకలు

ఎవరూ చూడరనా... ఎవరికీ తెలియదనా?

అన్నంలో పురుగు

జయపురం, న్యూస్‌టుడే: ఆ పాఠశాలలో ఉపాధ్యాయులున్నారు.. వంట మనుషులున్నారు. వారంతా కళ్లుమూసుకున్నారో, తినేది చిన్నారులే కదా అని చూసీచూడనట్లుగా వ్యవహరించారు. పురుగులు పట్టిన బియ్యంతో అన్నం వండి పిల్లలకు పెడుతున్నారు. వారెవరికి చెప్తారులే అనే నిర్లక్ష్యం చేశారే తప్ప ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బియ్యం మార్చే ఆలోచన చేయలేదు. ఆ అన్నం తినలేక ఆకలితో అలమటించిన చిన్నారులు కొందరైతే, తినక తప్పని పరిస్థితుల్లో పురుగులు తీసి పక్కన పడేసి ఆరగించినవారు మరి కొందరు. ఈ పరిస్థితి కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి కకలపొడ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం కోసం ఉపయోగించే బియ్యం బస్తాలు పురుగులు పట్టి పాడైపోయాయి. ఆ అన్నం తినలేక 9, 10 తరగతుల విద్యార్థులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పారు. వారు తమ పిల్లలను తీసుకొని దశమంత్‌పూర్ సర్పంచి రోహిత్‌కుమార్ వద్దకు మంగళవారం వెళ్లి ఫిర్యాదు చేశారు. బుధవారం రోహిత్ బియ్యం పరిశీలించి ఆశ్చర్యపోయారు. దీని గురించి బీడీవో అభిమన్యు కబిశత్పథి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పురుగులు పట్టి పాడైన బియ్యం

(c) eenadu

ఈ గౌరవం రాష్ట్ర ప్రజలది: ధర్మేంద్ర

ధర్మేంద్రను సత్కరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీముర్ము

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ప్రతిష్ఠాత్మక 'కళింగ రత్న' అవార్డు వరించింది. కటక్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన సరళా సంసద్ వార్షికోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనను ఈ అవార్డుతో సత్కరించారు. విద్యార్థి దశ నుంచి రాష్ట్రానికి విశేష సేవలందించిన ఆయన కేంద్రంలోనూ కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు నెరవేరుస్తున్నారు. ధర్మేంద్ర విలేకర్లతో మాట్లాడుతూ తనకు అందిచ్చిన కళింగ రత్నను రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తున్నట్లు చెప్పారు.

పనులు చేయనివారికి ఉద్వాసన

ప్రిన్సిపల్ కార్యదర్శులతో మాట్లాడుతున్న సీఎస్ మనోజ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాలకొచ్చి విధులు నిర్వర్తించని అధికారులు, ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రధాన కార్యదర్శి (సీఎస్) మనోజ్ అహుజా అధ్యక్షతన అన్ని శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఆయా శాఖల పనితీరు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు, ఇంతవరకు ఖర్చయిన నిధుల గురించి సీఎస్ వివరాలడిగారు. ముఖ్యంగా కొంతమంది అధికారులు, ఉద్యోగులు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, వారి జాబితా సిద్ధం చేయాలని సాధారణ పాలనా విభాగం (జీఏ) ఉన్నతాధికారులకు సీఎస్ ఆదేశించారు.

సిమిలిగుడ: కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నేతలు

గుణుపురం: సౌమ్యశ్రీ చిత్రపటం వద్ద మౌనం పాటిస్తున్న యువత

పర్లాఖెముండి: కృష్ణచంద్ర గజపతి స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రాంగణంలో నిరసన

సౌమ్యశ్రీ మృతికి సంతాపం

సిమిలిగుడ, పర్లాఖెముండి, జయపురం, గుణుపురం, సిమిలిగుడ, నవరంగపూర్, బ్రహ్మపుర, బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ ఎఫ్ఎం కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ మృతికి నివాళులర్పిస్తూ మంగళ, బుధవారాల్లో పలు రాజకీయ, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించే వరకూ నిరసనలు ఆగవని పేర్కొన్నారు.

ఎమ్మెసీజీలో సమస్యలపై చర్చ

మాట్లాడుతున్న ఆర్డీసీ రూపా రోషన్ సాహు. చిత్రంలో బ్రహ్మపుర ఎంపీ పాణిగ్రహి, ఎమ్మెల్యే అనిల్ కుమార్, మేయరు, జిల్లా పాలనాధికారి, ఎస్పీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మహారాజా కృష్ణచంద్ర గజపతి (ఎమ్మెసీజీ) వైద్య కళాశాల, ఆసుపత్రి స్వాస్థ్య వికాస్ సమితి సమావేశం మంగళవారం సాయంత్రం స్థానిక దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. సమితి అధ్యక్షురాలు, ఆర్డీసీ రూపా రోషన్ సాహు అధ్యక్షతన ఇది ఏర్పాటైంది. బ్రహ్మపుర ఎంపీ ప్రదీప్ కుమార్ పాణిగ్రహి, బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్, బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, గంజాం పాలనాధికారి దివ్య జ్యోతి పరిడా, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ వివేక్ ఎం., బీఈఎంసీ కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కే, బ్రహ్మపుర సబ్‌కలెక్టరు దీనహ దస్తాగీర్ పాల్గొన్నారు. ఎమ్మెసీజీలో భద్రత, అదనంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పాత లోపలి వార్డు భవనం కూల్చివేత, ప్రైవేటు భద్రతా సిబ్బంది పెంపు, సిద్ధార్థనగర్-గొయిలుండికి అనుసంధానిస్తూ కొత్తగా ప్రత్యామ్నాయ మార్గం తదితర అంశాలపై చర్చించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

మాట్లాడుతున్న ఎస్డీపీవో

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని రాయగడ ఎస్డీపీవో గౌరచర సాహు అన్నారు. మన పోలీసు(అమో పోలీసు) కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం రాయగడ 7వ వార్డులో గ్రామదేవత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏడీపీవో సాహు, రాయగడ ఐఐసీ ప్రసన్న కుమార మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు నిత్యం అందుబాటులో ఉంటారన్నారు.

బంగాళ దుంపల విత్తనాలు పంపిణీ

విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

సిమిలిగుడ, కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో రైతులు ఖరీఫ్‌లో బంగాళదుంపల పంట పండించేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఈ మేరకు ఆలు మిషన్ కింద జిల్లాకు చేరిన బంగాళదుంపల విత్తనాలను రాజ్‌పుట్ ప్రాంతంలో బుధవారం రైతులకు పంపిణీ చేసినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి శరత్‌కుమార్ పట్నాయక్ తెలిపారు.

అతివలకు ఉపాధి కల్పించడం ప్రశంసనీయం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: మహిళలకు ఉపాధి కల్పించడంలో మిషన్ శక్తి పాత్ర ప్రశంసనీయమని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత అన్నారు. నియోజకవర్గ పరిధిలో బందుగాం సమితిలో అలమండలో మిషన్‌శక్తి ఆధ్వర్యంలో వివిధ సంఘాలకు సంబంధించిన మిషన్‌శక్తి కేఫ్, షాపింగ్ మార్ట్, సుభద్ర కేఫ్‌లను ఆయన బుధవారం ప్రారంభించారు. సీడీపీవో గీతాంజలి మహారాణా, సమితి అభివృద్ధి అధికారిని మినోతీ జగదేవ్, సమితి అధ్యక్షురాలు లక్ష్మీ మాణిక్య, కోఆర్డినేటర్ అమృత పాఢి, బ్లాక్ కోఆర్డినేటర్ చైతన్య సాగరియా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటి పాల్గొన్నారు.

కేఫ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పవిత్ర

నేడు రాయగడ జిల్లా బంద్

రాయగడ, రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: సౌమ్యశ్రీ మృతికి నిరసనగా పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రాయగడ జిల్లాలో గురువారం బంద్ పాటించనున్నారు. రవాణా నిలిపివేయాలని, విద్య, వ్యాపార సంస్థలు మూసివేయాలని డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పండా కోరారు.

సిమిలిగుడపై ప్రత్యేక దృష్టి

సిమిలిగుడ: వర్షాకాలంలో పారిశుద్ధ్యం కారణంగా వ్యాధులు వ్యాపిస్తుండటంతో పురపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సిమిలిగుడ బస్తీ ప్రాంతాల్లోని వీధుల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికుల డిమాండ్ మేరకు సునాబెడ పురపాలక సంస్థ అధికారులు స్పందించారు. మంగళవారం కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. దోమల నివారణ కోసం స్ప్రే చేశారు. పురపాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్రకుమార్ పాత్ర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మన్యం వణుకుతోంది..చర్యలు చేపట్టండి

రాయగడ, న్యూస్‌టుడే: ఆదివాసీలు అత్యధికంగా నివసించే గిరిజన గ్రామాల్లో సమస్యలు తిష్ఠ వేయడం, అనారోగ్యంతో ప్రజలు వణుకుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు జిల్లా యంత్రాంగాన్ని కోరారు. బుధవారం జడ్పీ సమావేశ భవనంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కమిటీ సర్వసభ్య సమావేశం జిల్లా పాలనాధికారి పరుల్ పట్వారి అధ్యక్షతన నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది కొరత వేధిస్తున్నా పట్టించుకోవడం లేదని, [illegible] పిల్లలు రోగాల బారిన పడుతున్నారని సభ్యులు పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దీనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో శాసన సభ్యులు అప్పలస్వామి, సత్యజిత్, నీలామాధవ, జడ్పీ అధ్యక్షురాలు సరస్వతి మాఝి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వేదికపై గొమాంగో, సరస్వతి, పరుల్ తదితరులు

పురాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు

సమావేశంలో పాల్గొన్న కొరాపుట్, సునాబెడ పురపాలక చైర్మన్లు, జిల్లా పాలనాధికారి కీర్తివాసన్, ఎమ్మెల్యే రఘురాం మచ్చో

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక పురపాలక సభామందిరంలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సమావేశంలో కొరాపుట్ పురపాలక చైర్మన్ లలాటరంజన్ సెని, సునాబెడ పురపాలక చైర్మన్ రాజేంద్రపాత్ర్, కౌన్సిలర్లు, ఎమ్మెల్యే రఘురాం మచ్చో పాల్గొన్నారు. పురపాలక మండలి పరిధిలో అభివృద్ధి అంశాలపై చర్చించారు.

ఒడిశా మహిళా జట్టుకు క్రీడాశాఖ అభినందనలు

ట్రోఫీ, పతకాలతో క్రీడాకారిణులు. చిత్రంలో దిలీప్ తిర్కి, అధికారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ సబ్‌జూనియర్ మహిళా హాకీ పోటీల్లో ద్వితీయస్థానంలో నిలిచి ట్రోఫీ గెలుచుకున్న రాష్ట్ర క్రీడాకారిణులకు రాష్ట్ర క్రీడాశాఖ అభినందనలు తెలిపింది. భువనేశ్వర్‌లోని కళింగ మైదానం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బుధవారం ఏర్పాటైన సత్కార కార్యక్రమంలో క్రీడాశాఖ సంచాలకుడు దీపాంకర్ మహాపాత్ర్, ఒడిశా హాకీ అధ్యక్షుడు దిలీప్ తిర్కి, జట్టు క్రీడాకారిణులను పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

జాతీయ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ విజేతలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎనిమిది రోజులు జరిగిన జాతీయ సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. ఇందులో పురుషుల, మహిళా సింగిల్స్, డబుల్స్ తుదిపోరు మ్యాచుల్లో గిన్ పాల్.ఎస్, ఇషాని బరువా, నితిన్ హెచ్.వి., శ్రీనిధి ఎన్, శ్రేయా లాజి, దీప్తి ఎస్, సూరజ్ గోలా, ధ్రువ్‌రావత్ విజేతలుగా నిలిచారు. పోటీలనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి భాస్కర్‌జ్యోతి శర్మ విన్నర్, రన్నర్లకు బహుమతులందజేశారు.

బహుమతులతో విన్నర్, రన్నర్ క్రీడాకారులు. చిత్రంలో భాస్కర్‌జ్యోతి శర్మ తదితరులు

అంతర జిల్లా సహని కప్ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అథ్లెటిక్ సంఘం (జీడీఏఏ) తరపున బ్రహ్మపురలో మొదటిసారిగా 64 అంతర జిల్లా సహనీకప్ సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని నాలుగుజోన్లలో ఏర్పాటైన పోటీల్లో భాగంగా స్థానిక మహాత్మాగాంధీ క్రీడామైదానంలో బ్రహ్మపుర జోన్‌లో నిర్వహిస్తున్న పోటీని అతిథులుగా విచ్చేసిన పోలీసు అధికారి భక్తబల్లవ దాస్, ఒడిశా ఫుట్‌బాల్ సంఘం కౌన్సిల్ సభ్యుడు నబకిశోర్ మిశ్ర, వెటరన్ క్రీడాకారుడు గోపబంధు సాహు ప్రారంభించారు. నిర్వాహక సంఘం కార్యదర్శి జి.కామేశ్వరరావు మాట్లాడుతూ పోటీల నిర్వాహణకు సహకరిస్తున్న క్రీడాశాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇందులో గంజాం, గజపతి, నవరంగపూర్, భువనేశ్వర్, మయూర్‌భంజ్, కొరాపుట్, మల్కాన్‌గిరి, రాయగడ జట్లు తలపడతాయని ఆయన చెప్పారు. అనంతరం తొలిరోజు నవరంగపూర్, భువనేశ్వర్, గంజాం, గజపతి జట్ల మధ్య ప్రారంభమ్యాచులు జరిగాయి.

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న దాస్. చిత్రంలో కామేశ్వరరావు తదితరులు

బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

డిజిటల్ మీడియా అసోసియేషన్ ప్రతినిధుల ప్రదర్శన

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా మోటు ఠాణా పరిధిలో వెబ్ ఛానెల్ విలేకరి సి.హెచ్.నరేష్ హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒడిశా డిజిటల్ మీడియా అసోసియేషన్ డిమాండు చేసింది. సంఘం గంజాం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం బయట ప్రదర్శన నిర్వహించింది.

మధ్యవర్తిత్వంతోనే కేసుల రాజీ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయ సేవల కమిషన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జులై నుంచి సెప్టెంబర్ వరకు ప్రత్యేక మధ్యవర్తిత్వ సేవలు సంబంధిత శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవల కమిషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. న్యాయస్థానంలో మూలుగుతున్న కేసుల విచారణ నిష్పాక్షిక మైన మూడో పక్షం సహాయంతో ఆమోదయోగ్యమైన, సృజనాత్మక పద్ధతిలో వివాదాలను పరిష్కరించడం, నిర్మాణాత్మక చర్చల ద్వారా వివాదాలు పరిష్కరించడం దీని లక్ష్యమని వెల్లడించింది.

పీజీ టాపర్లుగా యువతులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో విక్రమ్ దేవ్ విశ్వవిద్యాలయంలో తొలి పీజీ బ్యాచ్ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. స్థానిక నువాసాహికి చెందిన మోనికా మహంతి 87.5, సిమిలిగుడకు చెందిన స్నూపీ ఖెముండు 86.5 శాతం మార్కులతో టాపర్లుగా నిలిచారు. వివిధ విభాగాల్లో అధికశాతం ఉత్తీర్ణత వచ్చిందని వర్సిటీ అధ్యక్షుడు బిబేకానంద్ సునా పేర్కొన్నారు.

మోనికా మహంతి

స్నూపీ ఖెముండు

బెంగాల్‌లో స్త్రీలకు రక్షణ లేదు

ర్యాలీలో సుబేందు అధికారి, హిరణ్మై తదితరులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని భాజపా నాయకుడు, ప్రతిపక్ష నేత సుబేందు అధికారి మమతా సర్కారుపై మండిపడ్డారు. నారీ సురక్షా యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో నిరసనలకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఖరగ్‌పూర్‌లో జరిగిన యాత్రలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని మలంచా ప్రేమ్‌హరి భవన్ నుంచి సెన్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే హిరణ్మయి చట్టోపాధ్యాయ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంగాబడో పంచాయతీలో కలెక్టర్ పర్యటన

గ్రామ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పాలనాధికారి దాస్, ఇతర అధికారులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితి ఒడిశా-ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన గంగాబడో పంచాయతీలోని మాణిక పట్నా, ఓమరింగి గ్రామాల్లో ఆంధ్ర అధికారులు పర్యటించి ఆ ప్రాంతపు వాసులకు ఈ భూభాగం తమదని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం పాలనాధికారి బిజయ్‌కుమార్ దాస్, ఎస్పీ జెకె పండా, జిల్లా విద్యాధికారి మాయదర్ సాహు, ఇతర ఉన్నత శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజల సేవలో ముందుంటాం: ఐఐసీ

గుణుపురం, న్యూస్‌టుడే: ప్రజల కోసం పోలీసు యంత్రాంగం సేవ చేస్తుందని గుణుపురం ఐఐసీ కమలాకాంత్ వసంత కుమార్ కుంహార్ అన్నారు. బుధవారం ఉదయం గుణుపురం పోలీస్‌స్టేషను ఆవరణలో మన పోలీసు (అమొ పోలీసు సమితి) సమావేశం జరిగింది.

గుప్తేశ్వరుని దర్శించుకున్న మాజీ మంత్రి

జయపురం, న్యూస్‌టుడే: క్రీడాశాఖ మాజీ మంత్రి చంద్రసారథి బెహరా బుధవారం బొయిపరిగుడ సమితి గుప్తేశ్వర శైవపీఠాన్ని దర్శించుకున్నారు. ఆయనతోపాటు బిజద కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త హేమంత్‌కుమార్ తదితరులున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

అట్టహాసంగా ఖరగ్‌పూర్ ఐఐటీ స్నాతకోత్సవం

విద్యార్థినికి పట్టా ప్రదానం చేస్తున్న అతిథులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ ఐఐటీ 71వ స్నాతకోత్సవం మంగళవారం స్థానిక నేతాజీ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగింది. డైరెక్టర్ సుమన్ చక్రవర్తి స్వాగత ప్రసంగం చేశారు. ఐఐటీ సాధించిన ప్రగతిని వివరించారు. 3,731 మంది విద్యార్థులకు ఆయన పట్టాప్రదానం చేశారు. స్నాతకోత్సవంలో ఇస్రో పూర్వ అధ్యక్షుడు, డా.విక్రమ్ సారాబాయ్ విశిష్ట ఆచార్యుడు ఎస్.సోమనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలతో సత్కరించారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఎన్‌సీసీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న పాలనాధికారి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఎన్‌సీసీ తరపున యువ నైపుణ్య అభివృద్ధి దినోత్సవం బుధవారం జరిగింది. ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి సునీల్ కుమార్, జిల్లా సమాచార, ప్రజాసంబంధాల అధికారి మనోజ్ బెహరా, ఉమ్మర్‌కోట్ ఐటీఐ ఛైర్మన్ సంజయ్‌ఠాకూర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలనాధికారి శుభంకర్ మహాపాత్ర్ పాల్గొన్నారు. విద్యార్థులు సమర్థంగా అన్ని రంగాల్లో రాణించి, నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని, మెరుగైన శిక్షణ, డిజిటల్ టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ జిల్లాల నుంచి దాదాపు 500 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

మాట్లాడుతున్న క్లబ్ సభ్యుడు సందీప్

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో రోటరీక్లబ్ ఆఫ్ జయపురం ఇన్నర్ వీల్‌క్లబ్ వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఓ హోటల్‌లో సందడిగా జరిగింది. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా ఆర్‌టీఎన్ అమర్ బుద్వార్, ఎడిటర్ ఆర్‌టీఎన్ నారాయణ నిషక్ తదితరులను సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జగదల్‌పూర్, మల్కాన్‌గిరి, రాయగడ రోటరియన్లు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయి దర్యాప్తు చేయించాలి

బాధిత బంధుమిత్రులు, వివిధ సంస్థల ప్రతినిధుల ప్రదర్శన

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలికి శస్త్ర చికిత్స చేయడంలో నిర్లక్ష్యం వల్ల గంజాం జిల్లా బఘలటి గ్రామానికి చెందిన బలరామ్ గౌడ (28) మృతి చెందాడని, ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేయించాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండు చేశారు. వారి బంధుమిత్రులు, గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీలు, ఇతర సంస్థల ప్రతినిధులు బుధవారం సాయంత్రం దక్షిణ మండల ఆర్డీసీ, బ్రహ్మపుర ఎస్పీ కార్యాలయాల బయట భారీ ప్రదర్శన జరిపారు. అనంతరం ముఖ్యమంత్రి పేరిట వినతిపత్రాలను ఆయా కార్యాలయాల అధికారులకు అందజేశారు. ఈ నెల 10న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గౌడను ఎమ్కేసీజీ ఆసుపత్రిలో చేర్పించగా, అతడి కాలు ఎముకలు విరిగినట్లు వైద్యులు చెప్పారని బలరామ్ సోదరుడు జగన్నాథ గౌడ విలేకరులకు చెప్పారు. తన సోదరుడ్ని ఎమ్కేసీజీ ఎముకల విభాగానికి పంపించారని, కొందరు దళారులు ఎమ్కేసీజీలో సౌకర్యాలు లేవని చెప్పి తన సోదరుడు బలరామ్‌ను శస్త్ర చికిత్స కోసం సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాలని పేర్కొన్నారన్నారు. అక్కడ చికిత్స అనంతరం ఆయన మృతిచెందాడని తెలిపారు.

కిన్నెరకు భూ పట్టా పంపిణీ

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లా కిన్నెర సంఘ సభ్యుడు మంగళదేయి నాయక్‌కు డాబుగావ్ తహసీల్ 4 సెంట్ల పంట భూమి పట్టాను బుధవారం అందజేసింది. గతంలో లేబరు కార్డులు, బస్సు పాస్‌లు, ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇప్పుడు భూమి పట్టాలు అందజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు కాజల్ సంతోషం వ్యక్తం చేశారు. తహసీల్దార్ మృత్యుంజయ్ త్రిపాఠి, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు సిరాజుద్దీన్ అహ్మద్, న్యాయవాదులు కిన్నెరకు పట్టాను అందజేశారు.

బ్రహ్మపురకు నవరంగపూర్ జట్టు

ఎంపికైన క్రీడాకారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: బ్రహ్మపురలో జరగనున్న అంతర్‌జిల్లా సహని కప్ ఆఫ్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో తలపడేందుకు నవరంగపూర్‌కు చెందిన 22 మంది క్రీడాకారుల జట్టు మంగళవారం రాత్రి బయలుదేరింది. ఈ నెల 16, 18, 20 తేదీల్లో జరిగే పోటీల్లో భువనేశ్వర్, గజపతి, గంజాంతోపాటు జిల్లా జట్టు పోటీ పడనున్నట్లు క్రీడా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణారావు తెలిపారు.

దివ్యాంగులకు ఉపకరణాల అందజేత

చక్రాల కుర్చీలు, ఇతర ఉపకరణాలు అందుకున్న దివ్యాంగులతో అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని కాశీపూర్ సమితిలో దివ్యాంగులకు బీమోబోయి శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకున్న దివ్యాంగుల్లో కొందరికి చక్రాల కుర్చీలు, ఊతకర్రలు, ఇతరత్రా ఉపకరణాలను పంపిణీ చేశారు. వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. దివ్యాంగ ధ్రువపత్రాలను త్వరలో అందజేస్తామని సామాజిక సురక్ష అధికారి శ్రీకాంత్ పాణిగ్రహి తెలిపారు. కాశీపూర్ బీఎస్‌ఎస్‌వో రమాకాంత్ కుంబ్రిక, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి అమరేంద్రనాథ్, పూర్ణిమ మాఝి పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

అరెస్టయిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న కత్తి, చరవాణి. చిత్రంలో పోలీసులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గొళంత్రా ఠాణా పరిధిలోని సింఘబాడి గ్రామంలో ఈ నెల 6న రాత్రి జరిగిన దిలీప్ పాత్ర్ అనే వ్యాపారి హత్య కేసులో మరో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి మంగళవారం న్యాయస్థానానికి తరలించారు. నిందితుడు అదే గ్రామానికి చెందిన మానస్ ఎలియాస్ కామనా గౌడ (24) అని, ఆయన నుంచి ఓ కత్తి, చరవాణి స్వాధీనం చేసుకున్నామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో ఇంతకుముందు అదే గ్రామానికి చెందిన పితబాస సాహు (38)ను అరెస్టు చేశామని ఆయన పేర్కొన్నారు. గతంలో హతుడు, పితబాస సాహుల ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. సాహుకు గాయాలవగా, నష్టపరిహారం కింద కొంత సొమ్ము ఇస్తానని అప్పట్లో దిలీప్ చెప్పాడు. ఈ సొమ్ము విషయమై సాహు అడిగినా పొడిగిస్తూ రావడంతో కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 6న రాత్రి నిందితులు పితబాస, ఆయన స్నేహితుడు కామనాలు దిలీప్ ఇంటికి వెళ్లి సొమ్ము కోసం మళ్లీ అడిగారు. ఆయన నిరాకరించడంతో కత్తులతో దాడి చేయడంతో ఘటనా స్థలంలోనే దిలీప్ మృతిచెందాడు.

గోడను ఢీకొన్న కారు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కోటినాడ ఠాణా పరిధిలోని కోటినాడ నువాపల్లి కూడలి వద్ద బుధవారం వేకువన ఓ కారు అదుపుతప్పి రహదారి పక్కనున్న దుకాణం గోడను బలంగా ఢీకొంది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఖారియా గ్రామానికి చెందిన ధొబా మహంతి (57), ఆయన కుటుంబానికి చెందిన మరో ముగ్గురు సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స కోసం అస్కాలోని సబ్ డివిజనల్ ఆసుపత్రిలో చేర్పించగా, ధొబా మహంతి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మిగిలిన ముగ్గురు క్షతగాత్రుల్ని మెరుగైన చికిత్సకు స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మహంతి మృతదేహాన్ని పరీక్షకు తరలించి దర్యాప్తు చేపట్టారు. మహంతి కుటుంబ సభ్యులు సంబల్‌పూర్ నుంచి కారులో గంజాం జిల్లా కవిసూర్యనగర్‌వైపు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

డీహెచ్‌హెచ్ కేసులో ఇద్దరి అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న జిల్లా ప్రధానాసుపత్రి శిశు వార్డులోకి ఈ నెల 7వ తేదీన నలుగురు దుండగులు చొరబడి గందరగోళం చేశారు. మహిళా నర్సుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, దుర్భాలాషడమే కాకుండా చికిత్స పొందుతున్న శిశువులకు ఎక్కిస్తున్న సెలైన్లు తీసేసిన విషయం విదితమే. ఈ సంఘటనపై ఈ మేరకు ఆసుపత్రి డీఎంవో రబీంద్రమిశ్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపారు. నిందితులు ఉమురి ప్రాంతం భల్లాసాహికి చెందిన సూరజ్‌ఖోస్లా (26), హరిజన్‌సాహికి చెందిన సూరజ్‌బాగ్ (27)గా గుర్తించారు.

వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 నుంచి దూకిన వ్యక్తి

తీవ్రంగా గాయపడిన ఎల్లయ్య రెడ్డి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి వచ్చిన భక్తుడు మానసిక అనారోగ్యంతో వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 పై నుంచి దూకి తీవ్రంగా గాయపడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. తిరుమల వన్‌టౌన్ ఏఎస్‌ఐ మోహన్‌నాయుడు వివరాలమేరకు.. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా బ్రహ్మపురకు చెందిన ఎల్లయ్య రెడ్డి (50) నలుగురు స్నేహితులతో కలిసి మంగళవారం తిరుమలకు వచ్చారు. స్థానిక సుదర్శన్ సత్రంలో గది అద్దెకు తీసుకుని సర్వదర్శనానికి వెళ్లారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 సమీపంలో క్యూలైన్‌లో స్నేహితుల నుంచి విడిపోయిన అతను క్యూకాంప్లెక్స్ రెండో అంతస్తుకు చేరుకునే క్రమంలో జారి కిందపడ్డారు. అర్ధరాత్రి సమయంలో ఘటన చోటుచేసుకోగా ఎవరూ గుర్తించలేదు. బుధవారం ఉదయం గుర్తించిన తితిదే భద్రతా సిబ్బంది, పోలీసుల ద్వారా తీవ్రంగా గాయపడిన అతడిని తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో అతని చేతులు, కాళ్లు విరిగిపోయి, తలకు తీవ్ర గాయమైంది. ప్రస్తుతం ఆసుపత్రిలోని ఐసీయూలో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. స్నేహితులను పోలీసులు విచారించగా మానసికంగా కొంత ఇబ్బంది పడుతున్నాడని, ఈక్రమంలో ఆందోళనకు గురై ఇటువంటి చర్యలకు పాల్పడినట్లు వారు పేర్కొన్నారు. తిరుమల పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

యూరియాకు కొరత లేదు

వీరఘట్టం, న్యూస్‌టుడే: రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలో 3,112 టన్నులు అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ తెలిపారు. మండలంలోని చలివేంద్రి, వండువ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా జరుగుతున్న ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో జులై నెలాఖరు నాటికి 11,327 టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకూ 10,084 టన్నులు సరఫరా చేశామన్నారు.

గిరి గ్రామాల రహదారులకు ప్రతిపాదనలు

విద్యార్థినుల థింసా నృత్యాన్ని తిలకిస్తున్న మంత్రి సంధ్యారాణి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శిలాఫలకాలు వేసి వెళ్లిపోయే పార్టీల నాయకులం కాదని. . అభివృద్ధి చేసి చూపిస్తున్నామని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మండలంలోని కురుకుట్టి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దిగువకాశాయవలస, ఎగువకాశాయవలస, సొంపిగాం తదితర గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, త్వరలో మంజూరవుతాయని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మారుమూల పల్లెలకు రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో సెల్‌టవర్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అరటి సాగు.. లాభాలు బాగు

న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

నీటి వసతి ఉన్న ప్రాంతాలను సాగుకు సక్రమంగా వినియోగించుకుంటే అరటి పంటతో మంచి లాభాలు సాధించొచ్చని నిరూపిస్తున్నారు జియ్యమ్మవలస మండలంలోని రైతులు. పలు ప్రాంతాల్లో 2500 మంది అరటిపైనే ఆధారపడి సిరులు కురిపిస్తున్నారు. పెదబుడ్డిడి గ్రామానికి చెందిన రైతు ఏగిరెడ్డి మోహనరావు ఇందుకు నిదర్శనం.

గ్రామంలోని నాలుగు ఎకరాల్లో ముకిరీలు, కూర, దేశవాళీ రకం అరటి సాగు చేస్తున్నారు. ఎకరాకు 800-900 మొక్కలు వేశారు. పిలక మొక్క రూ.5, ముకిరీ రూ.10 కొనుగోలు చేశారు. మొత్తంగా రూ.20 వేలు ఖర్చు చేశారు. పొలం వద్దే తవ్విన బోరు ద్వారా పంటకు నీరందిస్తున్నారు. 20 రోజులకు ఒకసారి నీటి తడులు పెడుతున్నారు. రెండు నెలలు ఒకసారి మొక్క చుట్టూ గొప్పులు తవ్వాలి. 40-50 రోజులకు ఒకసారి పనికిరాని మొక్కలు తొలగించాలి. ఏటా ఎకరాకు సమారు 700 గెలలు కాస్తాయి. డిమాండు బట్టి ముకిరీ గెల రూ.200-250, కూర రూ.250, దేశవాళీ రూ.100-120 వరకు ధర పలుకుతోంది. కూలీలు, గెలల కోత, నిర్వహణ, నీరు పెట్టడం మొత్తం పెట్టుబడులు పోగా ఎకరాకు రూ.50 వేలు ఆర్జించారు.

ఇతర రాష్ట్రాలకు రవాణా..

ఇక్కడ పండించిన అరటి గెలలను సీజన్‌లో రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ వ్యాపారులకు విక్రయిస్తుంటారు. అరటి ఆకులను 50 ఒక కట్టగా కట్టి ఒక్కొక్కటి రూ.30 చొప్పున విక్రయిస్తున్నారు.

పదేళ్ల పంట..

అరటి పంట ఎప్పటికీ లాభమే. సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి గెలలు పండుతాయి. ఒక్కోసారి డిమాండును బట్టి అధిక ధర వస్తుంది. ఒక్కసారి మొక్క వేస్తే పదేళ్ల వరకు పంట పొందొచ్చు.

- ఏగిరెడ్డి మోహనరావు, రైతు

రైతేరాజు

కీటక నివారణ.. పంటకు రక్షణ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పంటల సాగులో పురుగులు, తెగుళ్ల నివారణపై ప్రత్యేక దృష్టిసారించడం వల్ల సాగుకు రక్షణ కల్పించి ఆశించిన దిగుబడులు సాధించొచ్చని కేవీకే సమన్వయకర్త ధృవ తెలిపారు. రైతుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

ప్రశ్న: వరిలో పురుగులు, తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు చెప్పండి? - **శంకరరావు, భామిని**

సమాధానం: సాధారణ వరి సాగుతో పోల్చుకుంటే డ్రమ్ సీడర్ పద్ధతిలో పురుగులు, తెగుళ్ల తాకిడి తక్కువగా ఉంటుంది. వరుసల్లో నాటడం లేదా నాటే యంత్రం ఉపయోగించడం వల్ల మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించి మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి. చీడపీడల నివారణకు సాధారణ వరి సాగు మాదిరిగానే సస్యరక్షణ చేపట్టాలి.

ప్రశ్న: ఉల్లికోడు నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి? - **సత్యనారాయణ, రేగిడి**

సమాధానం: ఉల్లికోడు నారుమడి దశ నుంచి పిలక దశ వరకు నష్టపరుస్తుంది. అంకురం ఉల్లికాడలా పొడుగాటి గొట్టంగా మారి బయటకు వస్తుంది. కంకి వేయదు. నివారణకు ఒక సెంటు నారుమడిలో 160గ్రా. కార్బోఫ్యూరాన్, 3% సీజీ గుళికలు, విత్తనం మొలకెత్తిన 10 నుంచి 15 రోజుల్లోపు వేయాలి. నాటిన 10 నుంచి 15 రోజులకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3% సీజీ 10 కిలో గుళికలు వాడాలి.

పాలీకల్చర్‌తో నష్టాల నివారణ!

వాతావరణ మార్పుల ప్రభావంతో రొయ్యలు, చేపలు తెగుళ్ల బారిన పడి అధిక సంఖ్యలో మృత్యువాత పడుతుంటాయి. ఫలితంగా ఆక్వారైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. పాలీకల్చర్ (రొయ్యలు, చేపలు) విధానంలో ఒకే చెరువులో కలిపి సాగు చేయడంతో లాభాలు ఆర్జించవచ్చని ఆక్వా నిపుణుడు ఎస్.మహేశ్వరరావు తెలిపారు. వర్షాల ప్రభావంతో వనామీ రొయ్యలకు వైరస్, బ్యాక్టీరియా తెగులు సోకి మృత్యువాత పడుతుంటాయి. చేపలతో కలిసి రొయ్యలు సాగు చేయడంతో తెగుళ్లు సోకే అవకాశం తక్కువగా ఉంటుంది.

సాగు విధానం ఇలా...

ఎకరాకు వేయి నుంచి రెండు వేల వరకు శీలావతి, కట్ల రకం చేప పిల్లలను వదలాలి. అదే చెరువులో 20 వేల నుంచి 30 వేల వరకు వనామీ రొయ్య పిల్లలను వేయాలి. వాటికి ప్రత్యేకంగా మేత వినియోగించే అవసరం ఉండదు. చేప పట్టుబడి దశకు చేరుకునే సరికి వనామీ రొయ్యలను రెండు, మూడు పట్టుబడులు చేయొచ్చు. ఎకరాకు టన్ను నుంచి రెండు టన్నుల వరకూ చేపల దిగుబడికి అవకాశం ఉంటుంది. దీంతో ఆక్వారైతులు లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుందని తెలిపారు. - కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే

పచ్చిరొట్టతో భూసారం

కురుపాం గ్రామీణం, వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: పచ్చిరొట్టతో భూసారం పెరగడంతో ఎరువులు, పురుగుమందుల ఖర్చు తగ్గుతుందని విజయనగరం ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆ వివరాలు ఇవీ.. **విత్తనాలు:** జనుము ఎకరానికి 15 కిలోలు, జీలుగు 12, పిల్లి పెసర 8 కిలోల విత్తనాలు అవసరం. వీటి ద్వారా వరుసగా 6, 10, 4 టన్నుల పచ్చిరొట్ట వస్తుంది. **పోషకాలు:** టన్ను జీలుగులో నత్రజని 5-7 కిలోలు, భాస్వరం 1-1.5, పొటాషియం 7-8 కిలోలు లభిస్తుంది. జనుములో నత్రజని 6-9, భాస్వరం 1-2, పొటాషియం 7-10 కిలోలు లభిస్తుంది. పిల్లి పెసరలో నత్రజని 9-11, భాస్వరం 1.5-2, పొటాషియం 8-10 కిలోలు లభిస్తుంది.

సాగు విధానం-లాభాలెన్నో..: ప్రధాన పంట కోతకు ముందు నేలలో తేమ ఉండగానే విత్తనాలను చల్లుకోవాలి. రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. పంట దిగుబడి 15 నుంచి 20 శాతం పెరుగుతుంది. పంట నాణ్యంగా ఉంటుంది. నేల గుల్లగా మారి, నీరు ఇంకే గుణం పెరుగుతోంది. కలుపు మొక్కలను అదుపు చేస్తుంది. భాస్వరం, గంధకం వంటి పోషకాల లభ్యత గణనీయంగా పెరుగుతోంది.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు: మహిళపై కేసు: జియ్యమ్మవలస: ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన మహిళపై కేసు నమోదు చేశారు. జియ్యమ్మవలస ఎస్సై ఎన్.ప్రశాంత్‌కుమార్ వివరాల ప్రకారం.. మండలంలోని తురకనాయుడువలస గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త ఎత్తిలి మణి ఇటీవల సామాజిక మాధ్యమంలో విప్ జగదీశ్వరిపై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై గరుగుబిల్లి మండలానికి చెందిన కూటమి నాయకుడు అశోక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వైద్య సేవలు వరం భోజనం గగనం..!

సామాజిక ఆసుపత్రుల్లో అందని పోషకాహారం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం/గ్రామీణం

ఇంటి నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని తింటున్న రోగులు, సహాయకులు

ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్య సేవలు బాగున్నా పోషకాహారం మాత్రం భారంగా మారింది. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు సీహెచ్‌సీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రాల్లోని వైద్యశాలలకు వచ్చే రోగులు, వారి బంధువులు భోజనానికి నానా పాట్లు పడుతున్నారు.

❖ జిల్లా వ్యాప్తంగా 13 సామాజిక ఆసుపత్రులు రోగులకు సేవలందిస్తున్నాయి. వైద్యంపై రోగులు సంతృప్తి చెందుతున్నా, పోషకాహారం అందక అవస్థలు పడుతున్నారు. వాస్తవానికి ఆసుపత్రుల్లో రోగులకు పోషకాహారం అందించేందుకు రోజుకు ఒకరికి రూ.80 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. ప్రభుత్వం కేటాయించిన సొమ్ము సరిపోక గుత్తేదారులు ముందుకు రావడం లేదు. దీంతో కొన్ని చోట్ల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చొరవ చూపి బయటి నుంచి ఆహారం తెప్పించి అందిస్తున్నారు. ఇచ్ఛాపురం, హరిపురం, పలాస, కవిటి తదితర సీహెచ్‌సీల్లో రోగులు తమ ఇళ్ల లేదా బయట సత్రాల నుంచి ఆహారం తెచ్చుకుంటున్నారు.

రోగుల పరిస్థితి ఇది..

ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పురుషోత్తపురానికి చెందిన బందారు మీనాక్షి 14 రోజులుగా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా చికిత్స పొందుతున్నారు. వైద్యం బాగానే ఉందని, ఆమె కోలుకుంటోందని, కానీ రోజూ ఇంటి నుంచి భోజనం తీసుకురావాల్సి వస్తోందని రోగి బంధువులు వాపోయారు. బెల్లుపడ చెందిన కుంచాల పట్టిబాలు, తెలుకుంచికి చెందిన పి.సావిత్రి కూడా ఇలానే అవస్థలు పడుతున్నారు. తాగు నీరు ఉండని, ఆహారం కూడా అందించాలని కోరుతున్నారు.

మెనూ ఇది..

సామాజిక ఆసుపత్రుల్లో మెనూ చూస్తే.. రోగులకు ఉదయం ఇడ్లీ, కిచిడి, ఉప్మా తదితర ఆహార పదార్థాల్లో ఒకటి, ఐదు రొట్టె ముక్కలు, టీ లేదా పాలు. మధ్యాహ్నం అన్నం, కూర, సాంబారు, ఉడకబెట్టిన కోడిగుడ్డు ఎనిమిది పుల్కాలు. రాత్రి అరటి పుల్కాలు, కూర, ఉడకబెట్టిన కోడుగుడ్డు. ఇవన్నీ రూ.80లో అందించడం సాధ్యం కాదంటూ గుత్తేదారులెవరూ ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో సమీప పాఠశాల మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలతో, అన్న క్యాంటీన్ నిర్వాహకులతో అప్పగిస్తే ఇబ్బందులు తప్పుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నాలుగేళ్లుగా ఇబ్బంది..

ఇచ్ఛాపురంతోపాటు పలు సీహెచ్‌సీల్లో పోషకాహార సరఫరా కోసం ఏజెన్సీలను నియమించాలని ప్రభుత్వం టెండర్లు పిలుస్తున్నా ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం. వారి సూచనల మేరకు ముందుకు సాగుతాం. రోగులు ఏ ఏ ఆహారం తీసుకోవాలో వారికి, వారి బంధువులకు అవగాహన కల్పిస్తున్నాం.

– డా.పాతిర్ల దేవేంద్రరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇచ్ఛాపురం

రైతుకు ఊరట.. తోటకు బాసట..!

ఉద్దానం కొబ్బరి సీమ పూర్వవైభవానికి ప్రభుత్వం చర్యలు

– న్యూస్‌టుడే, సోంపేట, కంచిలి గ్రామీణం

వరుస తుపాన్లు, చీడపీడలతో ఉద్దానం కొబ్బరి సీమ అతలాకుతలమైంది. తిత్లీ తుపాను తర్వాత మిగిలిన చెట్లు 60 ఏళ్లపై బడినవి కావడంతో దిగుబడులు పెద్దగా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం, కొబ్బరి అభివృద్ధి బోర్డు భాగస్వామ్యంతో అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తోంది. రైతులందరికీ పథకం లబ్ధి అందజేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే సాయం అందుకుంటున్నవారి క్షేత్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకుంటున్నారు. దిగుబడులు పెంచుకునే మార్గాలను సూచిస్తున్నారు.

కత్తివరంలో చీడపీడలతో దిగుబడులకు దూరమైన చెట్లు

ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, మందస, పలాస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, మండలాల పరిధిలోనే 90 శాతం కొబ్బరి తోటలున్నాయి. లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల మండలాల్లోని కొంత విస్తీర్ణంలో తోటలు సాగువుతున్నాయి. 2018లో తిత్లీ తుపాను ధాటికి 16 లక్షల చెట్లు నేలకొరిగాయి. సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి మండలాల్లోని తోటల్లో 10 శాతం చెట్లు కూడా మిగల్లేదు. కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లో కొంత పర్వాలేదు. ఆ తర్వాత నాలుగేళ్ల పాటు దిగుబడుల్లేని పరిస్థితి ఏర్పడింది. అనంతరం ప్రభుత్వం కొబ్బరి అభివృద్ధి బోర్డు సాయంతో మొక్కలు సరఫరా చేయడం, నిర్వహణకు సహకారం అందించడంతో పరిస్థితి మెరుగైంది. మూడేళ్లుగా తెల్లదోమ, గ్యానోడెర్మా వంటి చీడపీడలు వేధిస్తున్నాయి.

అన్ని అంశాలు వివరిస్తూ..

60 ఏళ్లు దాటిన తర్వాత కొబ్బరి చెట్టు ద్వారా పెద్దగా దిగుబడులు రావు. కొన్నింటిని చీడపీడలు ఆశించడంతో ఇతర చెట్లను నాశనం చేస్తుంటాయి. అలాంటి వాటిని తొలగించి కొత్తవి నాటుకోవాలి. దీనిపై రైతులకు పెద్దగా అవగాహన లేకపోవడం, యాజమాన్య చర్యలు తీసుకోకపోవడంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యాన అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అన్ని అంశాలు వివరిస్తున్నారు. ప్రభుత్వ సాయం సద్వినియోగం చేసుకుంటే మంచి దిగుబడులు ఎలా సాధించవచ్చో తెలియజేస్తున్నారు.

★ కొబ్బరి అభివృద్ధి పథకంలో భాగంగా హెక్టారు విస్తీర్ణం కలిగిన తోటకు గరిష్ఠంగా రూ.53,500 వరకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.

★ సరిగ్గా దిగుబడులు ఇవ్వని చెట్లు తొలగించేందుకు గరిష్ఠంగా 32 చెట్లకు రూ.1,000 చొప్పున మంజూరు చేస్తున్నారు.

★ వంద మొక్కల కొనుగోలుకు ఒక్కోదానిపై రూ.40 రాయితీతో పాటు నిర్వహణ, ఎరువుల యాజమాన్యానికి ఏడాదికి రూ.8,750 చొప్పున రెండేళ్ల పాటు ఇస్తున్నారు.

దిగుబడులు పెంచేందుకు చర్యలు..

కొబ్బరి దిగుబడులు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల మూలంగా ఎదురయ్యే ఇబ్బందులు అధిగమించేందుకు అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తున్నాం. దాని అమలు తీరును ఇటీవల బోర్డు అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. సందేహాలుంటే సమీపంలోని ఉద్యాన అధికారులను సంప్రదించాలి.

– రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి

జిల్లాలో సాగు విస్తీర్ణం	పథకం వర్తింపు	లబ్ధిదారులు	ఇప్పటి వరకు అందించిన	సరఫరా చేసిన
40 వేల ఎకరాలకుపైగా..	13 వేల ఎకరాలు	11 వేల మంది	ఆర్థిక సాయం: రూ.37 కోట్లు	మొక్కలు: 4 లక్షలు

ప్రేమ విఫలం.. కార్మికుడి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: ప్రేమ విఫలమైన ఓ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పేట్‌బషీరాబాద్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన సౌరవ్ రంజన్ సాహో(23) రెండు నెలల క్రితం ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి కొంపల్లిలో నివసిస్తున్నాడు. స్థానికంగా భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. సొంతూరులో ఉన్నప్పుడు ఓ యువతితో ప్రేమలో ఉన్నాడు. ఆమెతో తరచూ చరవాణిలో మాట్లాడుతూ బాధపడేవాడు. అనంతరం మంగళవారం రాత్రి గదిలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తోటి కార్మికులు గమనించి తలుపులు పగలకొట్టి చూసే సరికి ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. దీనిపై పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాటర్ స్టోరేజ్ ద్వారా విద్యుదుత్పత్తి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి అధ్యక్షతన బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో కేబినెట్ సమావేశం జరిగింది. కడపటి సమాచారం మేరకు ప్రభుత్వం విద్యుదుత్పత్తి పెంచడానికి వాటర్ స్టోరేజ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. వీటి పర్యవేక్షణ బాధ్యత గ్రిడ్కో చేపడుతుంది. ఆదర్శ విద్యాలయాల్లో చదువుతున్న బాలబాలికలకు ఇంతవరకు వసతి సౌకర్యం లేదు. వారంతా ప్రైవేటు అతిథి భవనాల్లో ఉంటున్నారు. నెలకు రూ.2 వేలు చొప్పున చెల్లిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం మాఫీ చేసింది. విద్యార్థుల వసతిగృహాలకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించనుంది. దీని కింద రానున్న ఐదేళ్లకు రూ.350 కోట్లు ఖర్చు చేస్తుంది. మరిన్ని వివరాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలియజేయాల్సి ఉంది.

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత అవసరం

తాలాడలో వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయపార్వతి

భామిని, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి అన్నారు. బుధవారం ఆమె వైద్య సిబ్బందితో కలిసి మండలంలోని తాలాడ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జ్వరాల సర్వేను పరిశీలించారు. శిబిరంలో 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 11 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు. తీవ్ర జ్వరం ఉన్న ఆరుగురిని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంతా కాచి వడబోసిన నీటినే తాగాలని సూచించారు. అనారోగ్య సమస్యలొస్తే వెంటనే పీహెచ్‌సీలకు వెళ్లాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పరిశీలించి, పంచాయతీ కార్యదర్శికి సూచనలిచ్చారు. ఎంపీడీవో వసంతకుమారి, వైద్యాధికారి శివకుమార్ పాల్గొన్నారు.

నరకం చూస్తున్నాం..

కవిటి మండలం సన్యాసిపుట్టుగలోని రోడ్డు వీధిలో కాలువ లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన, దోమలతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బంది మురుగును తొలగించాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అసంపూర్తి నిర్మాణాలు.. వంటకు తంటాలు!

మందస మండలం కుసుమాల ప్రాథమిక పాఠశాలకు చెందిన వంట గది ఇది. చివరి దశ పనులతో ఆపేశారు. కింద గచ్చు, గోడలకు రంగులు వేయాల్సి ఉంది. మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రస్తుతం పాఠశాలకు ఎదురుగా చెట్టు కింద వంట చేస్తున్నారు. వర్షం పడినప్పుడు బడి వరండాలో వండుతున్నారు. పరిశీలించి వంట గది పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

విద్యుత్తు తీగలా.. మృత్యుపాశాలా..?

● ఆరేళ్లలో 134 మంది మృత్యువాత

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

విద్యుత్తు తీగలు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఏటా ఎంతో మందిని బలిగొంటున్నాయి. ప్రస్తుతం వానాకాలం ప్రారంభమైంది. ఈ సమయంలో సర్వీసు వైర్లు, వ్యవసాయ మోటార్ల కారణంగా ఎక్కువగా విద్యుత్తు ప్రమాదాలు జరుగుతుంటాయి. పశువులు గడ్డి మేసేందుకు వెళ్లి మృత్యువాత పడిన ఘటనలు గతంలో అనేకం ఉన్నాయి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా గత ఆరేళ్లలో 134 మంది విద్యుత్తు ప్రమాదాల్లో చనిపోయారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 167 మూగజీవాలు విద్యుదాఘాతంతో మృతి చెందాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1.87 కోట్ల నష్ట పరిహారం చెల్లించినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

నందిగాం: నౌగాంలో విద్యుదాఘాతంతో ఇటీవల మృతి చెందిన ఆవు

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

★ పొలాల్లో మోటార్లకు ఎర్త్ వైర్లు అమర్చుకోవాలి. మోటార్లు, స్టాటర్లు ఉన్న చోట తడి లేని రబ్బరు మ్యాట్లు వేసుకోవాలి.

★ ఎక్కడైనా తీగలు తెగి పడితే వాటిని తాకకుండా సిబ్బందికి వెంటనే సమాచారం అందజేయాలి.

★ ఇళ్లలో తడి చేతులతో స్విచ్‌లు వేయకూడదు.

★ మేడలపై దుస్తులు ఆరేసేటప్పుడు పక్కన ఉన్న విద్యుత్తు తీగలను గమనించాలి.

★ సర్వీసు వైర్లకు ఆధారంగా ఉండే తీగలపై దుస్తులు ఆరేయకూడదు.

★ ఇంటి వైరింగ్‌కు నాణ్యమైన తీగలు వినియోగించాలి.

ప్రమాదాలకు ప్రధాన కారణాలివే..

తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు వేయడం, స్తంభాల మధ్య దూరం క్రమ పద్ధతిలో లేకపోవడం, నియంత్రికల వద్ద అనధికారిక ఫ్యూజుల ఏర్పాటు, తెగిన, వేలాడుతున్న తీగలు అలాగే వదిలేయడం, స్తంభాలకు ఆధారంగా ఉన్న స్టే తీగలు, విద్యుత్తు లైన్ల నుంచి అనధికారికంగా తీగలు వేయడం, స్తంభాలకు పశువులను కట్టడం వంటివి ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణాలు.

అవగాహన కల్పిస్తున్నాం..

విద్యుత్తు ప్రమాదాల విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. సిబ్బందికి కూడా అవగాహన కల్పిస్తున్నాం. ప్రమాదాల్లో మరణించే వారికి నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తున్నాం. సకాలంలో మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

– ఎన్.కృష్ణమూర్తి, ఎస్‌ఈ, శ్రీకాకుళం సర్కిల్, ఈపీడీసీఎల్

అతివలకు అండగా వన్‌స్టాప్ కేంద్రం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: హింసకు గురైన మహిళలకు వన్‌స్టాప్ కేంద్రం అండగా నిలుస్తుందని ఏఎస్పీ అంకిత సురాన తెలిపారు. బుధవారం డీఆర్వో హేమలత, ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గతో కలిసి పట్టణంలోని కేంద్రాన్ని సందర్శించారు. దస్త్రాలు పరిశీలించారు. అందుతున్న సేవలపై ఆరా తీశారు. పోక్సో కేసుల బాధితులకు ఎటువంటి సేవలు అందిస్తున్నారో తెలుసుకున్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళల రక్షణ కోసం అంతర్గత ఫిర్యాదుల స్వీకరణ కమిటీల విషయం మాట్లాడారు. ఇప్పటివరకు 435 కమిటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని ఏఎస్పీ ఆదేశించారు. కేంద్రం పరిపాలన అధికారిణి శాంతికుమారి, కౌన్సిలర్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఏఎస్పీ అంకిత సురాన, డీఆర్వో హేమలత



పొగాకు రైతుల ఆందోళన

జాతీయ రహదారిపై పొగాకు పారబోసి నిరసన

దాచేపల్లి: గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ పొగాకు రైతులు రోడ్డెక్కారు. క్వింటాల్‌కు రూ.18 వేల ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం దాచేపల్లి మండలం గామాలపాడు సమీపంలోని జీపీఐ కొనుగోలు కేంద్రం వద్ద జాతీయ రహదారిపై పొగాకు పడేసి పల్నాడు, ప్రకాశం జిల్లాల రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ లాభసాటిగా ఉంటుందని రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పొగాకు పంట సాగు చేశామన్నారు. దిగుబడి తగ్గినా గిట్టుబాటు ధర లభిస్తుందన్న ఆశతో కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే, ఇక్కడి యాజమాన్యం కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ సంఖ్యలో బేళ్లను తిరస్కరించారని, వాటిని తిరిగి ఇళ్లకు తీసుకెళ్లాలంటే రైతులకు అదనపు భారం అవుతుందని వాపోయారు. నష్టాల ఊబిలో కూరుకుపోయామని, కొనుగోలుదారులు కుమ్మక్కై రైతు పొట్ట కొడుతున్నారన్నారు. ఒక్కో రైతు సుమారు పది క్వింటాళ్ల బేళ్లు తీసుకొస్తే.. అందులో రెండు క్వింటాలే కొనుగోలు చేశారన్నారు. కొన్ని కంపెనీలు క్వింటా పొగాకు రూ.18 వేలతో కొనుగోలు చేస్తామని చెప్పాయని, తీరా పంట చేతికొచ్చాక రూ.3 వేలు మాత్రమే ఇస్తామంటున్నారని ఆవేదన చెందారు. గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏపీఐ కృష్ణదేవరాయలు, ఏవో వెంకటేశ్వర్లు, సీఐ భాస్కర్, ఎస్సై పాపారావు కొనుగోలు కేంద్రం యాజమాన్యంతో చర్చలు జరిపి మద్దతు ధర రైతుకు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మురళీకృష్ణ

ఆకర్షించి... అమ్మేస్తున్నారు!

పల్లెల్లో మిర్చి విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, బొల్లాపల్లి

కారులో తెచ్చి బొల్లాపల్లిలో విత్తనాల అమ్మకం

రెండేళ్లపాటు వరుసగా మిరప ధరలు పతనం కావడంతో అన్నదాతలు నష్టాల ఘాటును చవిచూశారు. ఈఏడాది మిర్చి సాగుపై తర్జనభర్జన పడుతున్నారు. జూన్ నుంచి మొదలైన విత్తనాల అమ్మకంలోనే సమస్య తేటతెల్లమవుతోంది. ఇప్పటికే 70 శాతంపైన జరగాల్సిన విత్తన విక్రయాలు 30 శాతం కూడా జరగలేదు. దీంతో కంపెనీలకు పెద్ద మొత్తంలో అడ్వాన్సులు కట్టిన వ్యాపారులకు సరకు ఏంచేయాలో పాలుపోవడం లేదు. టోకు, చిల్లర వ్యాపారులతోపాటు కంపెనీల పరిస్థితి సైతం ఇలాగే ఉంది. విత్తనాల ధరలను తగ్గించి ఇస్తామని చెప్పినా అన్నదాతలు ముందుకు రావడం లేదు. కనీసం 50 శాతం వరకు మిర్చి సాగు పడిపోవచ్చని వ్యాపారుల్లో అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో మిర్చి విత్తనాలు అమ్ముకునేందుకు వ్యాపారులు పోటీపడుతున్నారు. రైతులు దుకాణాల వద్దకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వ్యాపారులే వారి ఇళ్ల వద్దకు వెళ్లి ధర తగ్గించి అమ్ముతున్నారు. మిర్చి విత్తనాలు కొన్న వారికి బహుమతులు ఇస్తామని బహిరంగంగానే ప్రకటించినా కర్షకుల నుంచి స్పందన రాలేదు. దీంతో విత్తన వ్యాపారులు పల్లెబాట పట్టారు. గ్రామాలకు వెళ్లి విత్తన ప్యాకెట్లను ప్రదర్శించి విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారు.

మారుమూల పల్లెల కేంద్రంగా..

విత్తన వ్యాపారులు పల్నాడు జిల్లా సరిహద్దు మండలాల్లోని గ్రామాల్లో మిర్చి ఎక్కువగా పండించే ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నారు. ఆయా గ్రామాల్లో పరిచయమున్న రైతుల వద్దకు వెళ్లి ధర తగ్గించి విత్తన సంచులు ఇచ్చి తోటి రైతులకు విక్రయించాలని చెబుతున్నారు. కొందరు వ్యాపారులు వాహనాల్లో విత్తనాలు తీసుకెళ్లి తెలిసిన రైతుల ద్వారా అక్కడే విక్రయిస్తున్నారు. ఇలాంటి వ్యాపారం చాపకిందనీరులా విస్తరిస్తుండటంతో నకిలీలు కూడా మార్కెట్‌లోకి వచ్చే ప్రమాదం ఉంది. గతంలో గ్రామాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు దిగుబడులు రాక రోడ్డెక్కిన సందర్భాలు ఉన్నా మళ్లీ కొంటున్నారు. దీనికి అధికారులు అడ్డుకట్ట వేయకపోతే నకిలీలు, నాణ్యత లేని విత్తనాలతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. వినుకొండ, మాచర్ల నియోజకవర్గాల్లో బోరుబావుల కింద మిర్చి సాగుతోపాటు కొందరు మిర్చి నారు పెంచుతున్నారు. ఇలాంటివారు గ్రామాల్లోనే విత్తనాలు కొనుగోలు చేస్తుండటంతో వ్యాపారులు అక్కడికే వెళుతున్నారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయి

✦ విత్తనచట్టం ప్రకారం విత్తనాలను విక్రయించాలంటే నిర్దేశిత దుకాణం కేంద్రంగా డీలరు లైసెన్సు తీసుకోవాలి. ✦ విత్తనాలు విక్రయించడానికి సంబంధిత కంపెనీ నుంచి అధీకృత అనుమతి పొంది ఉండాలి. ✦ విత్తన వివరాలను తెలియజేసే అంశాలు బిల్లులోనూ పొందుపరచాలి. బ్యాచ్‌నంబరు కూడా నమోదు చేయాలి. ✦ దుకాణంలో కాకుండా ఆరుబయట, బహిరంగంగా వాహనాల్లో విత్తనాలను అమ్మకూడదు. ఇలా విక్రయిస్తే లైసెన్సు పొందిన కంపెనీదారులు, డీలర్ల లైసెన్సులను రద్దు చేయొచ్చు. ✦ లైసెన్సు లేని వ్యక్తులైతే క్రిమినల్ కేసులు పెట్టొచ్చు. ఇలాంటి కార్యకలాపాలు మళ్లీ జరగకుండా విత్తన కంపెనీలు, డీలర్లకు హెచ్చరికలు జారీచేయవచ్చు.

ఒకప్పుడు ఉద్యోగం సంపాదించాలంటే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి చెప్పులు అరిగేలా కంపెనీల చుట్టూ తిరిగే పరిస్థితి. అదీకాక ఫ్రెషర్ ఉద్యోగ ప్రకటనలు చూసుకునే వాళ్లం. అంతేసినా సరైన ఉద్యోగం దొరికేది కాదు. ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోయి పస్తులుండలేక దొరికిన ఉద్యోగం చేస్తూనే.. మన అర్హతలకు తగిన ఉద్యోగం కోసం ప్రయత్నించేవాళ్లం. కానీ ఇప్పుడు జాబ్ మేళాల పేరిట సొంతూళ్లకు సమీపానికే పెద్ద కంపెనీలు వచ్చి ఎంపిక నిర్వహించి ఉద్యోగాలిస్తున్నాయి. నైపుణ్యం ఉంటే ఉద్యోగం దొరకడం సులువు. కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నా కొంతమంది యువత 'ఎక్కడో దూరం.. తక్కువ జీతం' అని సాకులు చెబుతూ సొంతూరు నుంచి కదలడం లేదు.

అంత దూరమా.. తక్కువ వేతనమా!

జాబ్ మేళాలు నిర్వహిస్తున్నా నెరవేరని లక్ష్యం

జిల్లాలో జాబ్ మేళాకు హాజరైన యువత

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నియోజకవర్గంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. పెద్ద కంపెనీలు పాల్గొంటున్నాయి. హెటిరో, దివీస్, ముత్తూట్, టెక్ మహీంద్ర, శ్రీసిటీలోని తయారీ ఉత్పత్తుల కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళాకు హాజరై నైపుణ్యం ఉన్న వారిని ఎంపిక చేసుకుంటున్నారు. అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు ఇస్తున్నారు. అయితే అవి అందుకున్న వారంతా ఉద్యోగాల్లో చేరడం లేదు. 30 శాతం లోపు మాత్రమే చేరుతున్నారని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు చెబుతున్నారు. జాబ్‌మేళాల విజయవంతం నిర్వహిస్తున్నా లక్ష్యం నెరవేరడం లేదు.

✦ చాలామంది నిరుద్యోగులు మొదట్లోనే రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వేతనం ఆశిస్తున్నారు. సరైన అనుభవం లేకుండా ఏ కంపెనీ కూడా అధిక వేతనం ఇవ్వదని గుర్తించడం లేదు. సొంతజిల్లాలోనే ఉద్యోగం వస్తే బాగుంటుంది అని మరికొందరు భావిస్తున్నారు. తక్కువ జీతానికి దూరం వెళ్లడం అనవసరం అని కొందరు భావిస్తున్నారు. దీనిపై జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు మాట్లాడుతూ నైపుణ్యానికి తగిన వేతనం మాత్రమే వస్తుందనేది యువత గ్రహించాలి. ఉద్యోగంలో చేరాక నైపుణ్యం పెంచుకుని అనుభవంతో అధిక వేతనం ఇచ్చే పెద్ద కంపెనీల్లో చేరవచ్చని చెబుతున్నారు.

జిల్లాలో 7 నెలల్లో నిర్వహించిన జాబ్‌మేళాలు

నియోజకవర్గం	హాజరైనవారు	ఎంపికైనవారు
నరసరావుపేట	675	264
వినుకొండ	1666	521
సత్తెనపల్లి	170	54
మాచర్ల	250	132
గురజాల	214	60
చిలకలూరిపేట	185	72
పెదకూరపాడు	225	88
మొత్తం	3385	1191

మన్నించు మాతా.. కాగితాల్లోనే ప్రసూతి

న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

వైద్యశాలకు వచ్చిన మహిళలు

పల్నాడు జిల్లా జనాభా 20 లక్షలు. ఏటా శిశు జననాలు సుమారు 15 వేలు. అయినా మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం లేదు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నామమాత్రపు సేవలకే పరిమితం. ఆయా కేంద్రాల్లో మరిన్ని ప్రసవాలు చేయాలని అధికారులు చెబుతున్నా జరుగుతున్న దాఖలాల్లేవు. పలువురు తల్లులు రక్తహీనత, రక్తపోటు సమస్యలు ఎదుర్కొంటున్నారు. రక్తహీనత ఉండి ప్రసవానికి ప్రభుత్వాసుపత్రులకు వెళ్తే గుంటూరు పంపుతున్నారు.

పడకలు కరవు.. నరసరావుపేటలోని 300 పడకల ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలను ఉన్నతీకరించామని అధికారులు చెబుతున్న మాటలు నీటిమూటలే. లేని పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. కొత్త భవనం నిర్మించిన గైనకాలజీ విభాగాన్ని పల్నాడు రోడ్డులోని పాత వైద్యశాలలోనే కొనసాగిస్తున్నారు. ఇక్కడ సరైన వసతులు లేవు. నిత్యం 100 మంది మహిళలు ఆసుపత్రికి వస్తుంటారు. వారిలో గర్భిణులు 70 మంది వరకు ఉంటారు. వీరికి పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితిని తెలియజేసి.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాల్సి ఉంది. అందుకు ప్రతి గర్భిణికి స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. స్కానింగ్ చేసి నివేదిక ఇచ్చేందుకు రేడియాలజిస్టు తప్పనిసరి. అయితే రేడియాలజిస్టును నియమించనందున సాంకేతిక సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఆ బాధ్యతలు అప్పగించారు. వారు సాధారణ పరిస్థితుల్లో మాత్రమే స్కానింగ్ చేయగలరు. క్లిష్టమైన అంశాలు ఏవైనా ఉంటే గుర్తించలేరు. ఈ కారణంగా గర్భిణులను ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలకు పంపుతున్నారు.

ఆమోదం రాగానే తరలిస్తాం..

పాత వైద్యశాలలోని గైనకాలజీ విభాగాన్ని కొత్త ఆసుపత్రికి తరలించేందుకు ప్రతిపాదనలు పంపాం. రూ.20 లక్షలతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే కొత్తదాంట్లోకి తరలిస్తామని నరసరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్‌కుమార్ తెలిపారు.

పీ-4 విధానంపై అపోహలు తొలగించాలి

సమావేశంలో కలెక్టర్ అరుణ్‌బాబు, అధికారులు

నరసరావుపేట అర్బన్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమం పీ-4 విధానంపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాలని కలెక్టర్ అన్నారు. పీ-4, జనాభా నిర్వహణ కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో బుధవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పీ-4 విధానంతో ప్రభుత్వ పథకాలకు దూరమవుతామన్న అభిప్రాయం పేదల్లో ఉందన్నారు. దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే పారిశ్రామికవేత్తలు, సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పీ-4 కార్యక్రమాలుగానే గుర్తిస్తామన్నారు. జనాభా నిర్వహణలో భాగంగా ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే ఎంత ప్రయోజనమన్నది వివరించాలన్నారు. రానున్న రోజుల్లో ఎక్కువ మంది పిల్లలుంటే వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సీపీవో శ్రీనివాస్, నోడల్ అధికారి వెంకటరెడ్డి, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఎన్‌ఎంల పడిగాపులు

గుంటూరు వైద్యం: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్‌ఎం గ్రేడ్-3గా పని చేస్తున్న వారు బదిలీల ఉత్తర్వుల్లో మార్పులు, చేర్పుల కోసం బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద పడిగాపులు పడ్డారు. ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కొందరు విధుల్లో చేరకుండా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. నేరుగా డీఎంహెచ్‌వో విజయలక్ష్మిని కలిసి వినతిపత్రాలు అందజేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేల కార్యాలయాల నుంచి సిఫార్సు చేయించుకుంటున్నారు. ఇప్పటికే తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహణ సక్రమంగా జరగలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ కౌన్సెలింగ్‌ను పూర్తిగా రద్దుచేయాల్సిన దుస్థితి ఏర్పడింది. రెండోసారి నిర్వహించిన కౌన్సెలింగ్‌లోనూ సీనియారిటీలో తప్పులున్నాయని, దీనివల్ల తమకు అన్యాయం జరిగిందని పలువురు ఏఎన్‌ఎంలు డీఎంహెచ్‌వోను కలిసి ఫిర్యాదు చేస్తున్నారు.

అదును పోతున్నా.. పదునెక్కని పుడమి

అనుకూలించని వాతావరణంతో ఆందోళన

యడ్లపాడు మండలం జాలాదికి చెందిన రైతు దండా వెంకట్రావు తనకు ఉన్న పొలంతో పాటు ఈ ఏడాది 25 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. ఎకరాకు రూ.12 వేలు వంతున ముందస్తు కౌలు చెల్లించాడు. మరో రూ.5 వేలు వ్యయం చేసి దుక్కి దున్నించాడు. ఇప్పటికే రూ.3 లక్షలు ఖర్చు చేసి ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నాడు. మరో పక్షం రోజులు దాటితే అతని వ్యవసాయ ప్రణాళిక గతి తప్పుతుంది. నెల రోజులు గడిచినా తొలకరి వర్షం లేక ఇక పత్తి విత్తనం వేయడం సాధ్యం కాదనే బెంగ అతన్ని వెంటాడుతుంది.

ముప్పాళ్ల మండలం తురకపాలేనికి చెందిన రైతు పి.రమేష్‌బాబు ఆరు ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. వీళ్లే కాదు పల్నాడు జిల్లా వ్యాప్తంగా కర్షకులందరి పరిస్థితి ఇలానే ఉంది.

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, న్యూస్‌టుడే

ఏరువాక అదునొచ్చినప్పటికి వర్షం జాడ లేక భూమి పదునెక్కలేదు. పల్నాడులో ఈపాటికి ముమ్మరంగా సాగాల్సిన వ్యవసాయ పనులు మందగించాయి. వేసవి దుక్కులు దున్ని విత్తనం వేసుకునేందుకు రైతులు సిద్ధమయ్యారు. పంటలు సకాలంలో సాగు చేస్తేనే దిగుబడులు సక్రమంగా చేతికి అందివచ్చేది. ఈ ఏడాది పరిస్థితులు అనుకూలించకపోవడడంతో అన్నదాతలు దిగాలు చెందుతున్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, పెదకూరపాడు, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల నియోజవర్గాల పరిధిలో 6.13 లక్షల ఎకరాల విస్తీరణంలో పత్తి, మిరప, వరి, కంది, మొక్క జొన్న, శనగ, మినుము, పెసర, కూరగాయల పంటలను ప్రధానంగా సాగు చేస్తుంటారు. గతేడాది ఈపాటికి 41,550 ఎకరాల్లో వేసిన పంట ప్రస్తుతం 31,369 ఎకరాలకు పరిమితమైంది. అది కూడా మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో బోరు బావుల ఆధారంగా పత్తి పంటను సాగు చేస్తున్నారు.

కృష్ణమ్మ గలగల.. రైతన్నలు వెలవెల

శ్రీశైలం జలాశయం నిండి దిగువకు ప్రవాహం చేరుతోంది. నాగార్జున సాగర్‌లో నీటి చేరికకు డోకా ఉండదని అధికారులు చెబుతున్నారు. సాగు నీరు కూడా సకాలంలో విడుదల చేసే అవకాశాలున్నాయి. ఆగస్టు-సెప్టెంబరు మాసాల్లో మిరప పంట నాటేందుకు అనుకూలమైనా ఈ సంవత్సరం ఆ పరిస్థితి కనిపించడం లేదు. కృష్ణా నదిలో నీటి ప్రవాహాన్ని అంచనా వేసుకుని ఈపాటికే నర్సరీల్లో నారు పెంపకం జోరుగా సాగుతుండేది. అయితే తామర నల్లి, తగ్గుతున్న దిగుబడులు, పెరిగిన పెట్టుబడి భారం, గిట్టుబాటు ధర లభించకపోవడంతో విలువైన వాణిజ్య పంట మిరప సాగుకు రైతులు దూరమవుతున్నారు. మెట్టతో పాటు మాగాణి భూముల్లో మొక్కజొన్న పంట సాగు చేసుకుందామని ఎక్కువ మంది రైతులు రబీ వరకు వేచిచూసే ధోరణిలో ఉన్నారు.

గొరిజవోలు వద్ద మొక్కజొన్న పొలం

వర్షపాతం లోటుతో..

ఏటా జూన్ రెండో వారంలోనే నైరుతి రుతుపవనాల రాకతో తొలకరి వర్షం పడి భూమి పదునెక్కాల్సి ఉంది. ఏరువాక పౌర్ణమికి ముందే వాగులు, వంకల్లో నీటి ప్రవాహం చేరుతుండేది. ఈ సారి జూన్ ముగిసినా వాన జాడ లేదు. మే నెలలో కురిసిన వర్షానికి అక్కడక్కడ వేసిన పత్తి పంట బెట్టకొచ్చింది. బావుల ఆధారంగా వేసిన పంటలకు నీటి తడులు సరిపడా అందక బెట్టకొచ్చింది. చిరుజల్లులు మమ అనిపిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతకు మొక్కలు మాడిపోతున్నాయని రైతులు గగ్గోలుపెడుతున్నారు.

పచ్చి మిర్చి @ రూ.75

ఈనాడు, అమరావతి

పచ్చి మిరప ధరలు అనూహ్యంగా పెరిగాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కిలో పచ్చి మిర్చి రూ.75 పలుకుతోంది. మిర్చి పండించే ప్రాంతాల్లో సాగు తగ్గిపోవడం, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట ఎదుగుదల మందగించడం వల్ల ఉత్పత్తి క్షీణించింది. పంట కొరత ఏర్పడడంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేనందున ధరలు పుంజుకుంటున్నాయి. సాధారణంగా ఈ సమయంలో గుంటూరు నగరానికి నిత్యం 2500 నుంచి 3వేల బస్తాల వరకు సరకు వచ్చేది. నగరంలో వినియోగంతో పాటు పరిసర ప్రాంతాలకు ఇక్కడి నుంచి సరఫరా అయ్యేది. కొరత నేపథ్యంలో ప్రస్తుతం 1000 బస్తాల వరకు మాత్రమే వస్తోంది.

☛ రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా పులివెందుల సమీప ప్రాంతాల్లో పండించే పంట గుంటూరుకు వస్తోంది. మిర్చి పండే ప్రాంతాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు సరఫరా చేస్తుండడంతో డిమాండ్ ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి. ఎక్కడా పంట లేకపోవడంతో గిరాకీ ఏర్పడింది. సుమారు 300 కిలోమీటర్లకు పైగా దూరం నుంచి పచ్చి మిరపకాయలను రవాణా చేయడంతో సరకు డ్యామేజ్ కావడం, కాయలు వడలిపోవడం వంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఈ డిమాండ్ మరో 15 నుంచి 20 రోజులు కొనసాగవచ్చని అంచనా. ఇతర ప్రాంతాల్లో సాగు చేసిన పంట చేతికొస్తే ఆగస్టు మాసంలో ధరలు దిగివచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

స్థానికంగా తగ్గిన సాగు

సాధారణంగా బాపట్ల జిల్లాలో చెరుకుపల్లి, కర్లపాలెం, నిజాంపట్నం, బాపట్ల తదితర మండలాల్లో పచ్చిమిరప సాగు ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ సాగు చేసిన తోటలు చివరి దశకు చేరుకోవడంతో పంట తొలగించి ఇప్పుడు మళ్లీ నాట్లు వేసుకోవాల్సి ఉంది. మరోవైపు మే నెలాఖరు, జూన్ మొదటివారంలో సాగు ప్రారంభమై ఆగస్టు నెలలో మార్కెట్‌కు వస్తుంది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈసారి దిగుబడులు బాగా దిగజారాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ బోరుబావుల కింద సాగునీటి వసతి ఉన్న రైతులు జూన్ నెలలో నర్సరీల్లో నారు పెంచి నాటుతారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జూన్ నెలలో వానలు తక్కువగా ఉండడంతో పచ్చిమిరప సాగు పూర్తిగా తగ్గిపోయింది. దీంతో స్థానికంగా వచ్చే పంట అందుబాటులోకి రాకపోవడం, రాయలసీమ ప్రాంతం నుంచి రవాణా చేస్తుండడంతో ధరలు పెరిగాయి. స్థానికంగా ఉన్న పంట ఆగస్టు మాసానికి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు.

గుంటూరు మాజీ మేయర్ విచారణ

యడ్లపాడు, న్యూస్‌టుడే: గుంటూరు నగర మాజీ మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడును యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విచారించారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో మే 9న గుంటూరుకు చెందిన తన్నీరు రాజేష్, కారసాని వెంకటరత్నం (32) ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గుంటూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకటరత్నం మృతి చెందాడు. ప్రమాద సమయంలో వాహనం నడుపుతున్న తన్నీరు రాజేష్‌పై అప్పట్లో కేసు నమోదైంది. ఈ ఘటనపై మృతుడి తల్లి పద్మావతి అప్పట్లో పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుమారుడి మృతిపై న్యాయం చేయాలంటూ తదుపరి ఆమె సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, డీజీపీలను ఆశ్రయించారు. తన కుమారుడు కావటి శివనాగమనోహర్‌నాయుడు వద్ద పని చేసేవాడని, అతను మృతి చెందిన తర్వాత మనోహర్‌నాయుడు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా కావటి శివనాగమనోహర్‌నాయుడు, రాజేష్‌ను యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు బుధవారం పిలిపించి చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బనాయుడు విచారించారు. మృతుడితో వారికి ఉన్న సంబంధాలు, ఘటన జరిగి రోజు ఎక్కడ ఉన్నది తదితర వివరాలు సేకరించారు. వారు చెప్పిన వివరాలను రాతపూర్వకంగా నమోదు చేసుకున్నారు. వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని గ్రామీణ సీఐ తెలిపారు.

మనోహర్‌నాయుడిని విచారిస్తున్న చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బనాయుడు

రూ. 16.25 లక్షల అపరాధరుసుం

గుంటూరు విద్యుత్తు: విద్యుత్తు చౌర్యానికి పాల్పడే వారితోపాటు అదనపు లోడ్ వినియోగిస్తున్నవారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు రమేష్ తెలిపారు. గుంటూరులోని డి.12 సెక్షన్ పరిధిలో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 337 మందికి నోటీసులు జారీచేసి రూ.16.25 లక్షల అపరాధ రుసుం వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో అనుమతించిన లోడ్ కన్నా ఎక్కువ వినియోగిస్తున్నవారే అధికంగా ఉన్నారన్నారు. అక్రమంగా విద్యుత్తును వాడుకుంటున్న నలుగురిని గుర్తించామన్నారు. విద్యుత్తు చౌర్యం సామాజిక నేరం అని అందరూ తెలుసుకోవాలన్నారు. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వరరావు, ఈఈ శ్రీనివాసబాబు, డిప్యూటీ ఈఈలు రవికుమార్, మల్లికార్జునప్రసాద్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

ఆ స్థలం ఏపీఎస్‌ఐడీసీకి చెందినదే

ఆక్రమణలు తొలగించాలని లేఖ

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్‌ఐడీసీ)కి అంకిరెడ్డిపాలెంలో సర్వే నంబరు 167/బీ2లో 1840.83 చదరపు మీటర్ల స్థలం జిల్లా కలెక్టర్, పట్టణ భూకేటాయింపు ఛైర్మన్ 1991లో కేటాయించారని, ఆస్థలం తమకే చెందుతుందని ఏపీఎస్‌ఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీరు పి.భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న ఈనాడు అమరావతిలో 'నివేదిక ఇవ్వరు.. నిగ్గు తేల్చరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన కార్యనిర్వాహక ఇంజినీరు ఏపీఎస్‌ఐడీసీకి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైందని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని లేఖలో కోరారు. మూడు దశాబ్దాలకు పైగా ఏపీఎస్‌ఐడీసీలో ఉన్న స్థలాన్ని 2022లో ఆక్రమించారన్నారు. ఈ స్థలానికి సంబంధించి గుంటూరు నగరపాలక సంస్థకు ఏపీఎస్‌ఐడీసీ పన్నులు కూడా చెల్లించిందని, నూతన భవన నిర్మాణానికి ప్లాన్ కూడా తీసుకున్నామన్నారు. ఆక్రమణలను నివారించడానికి రూ.3లక్షలతో ప్రహరీ నిర్మించినట్లు తెలిపారు. అయినప్పటికీ స్థలం ఆక్రమణకు గురైందన్నారు. దీనిపై గతంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సైతం ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రైవేటుకు పెత్తనం.. పరిశోధనలకు గ్రహణం..!

ఏఎన్‌యూలోని ఆక్వాకల్చర్ పరిశోధన కేంద్రం దుస్థితి

తాజాగా మరో సంస్థకు కట్టబెట్టేందుకు ప్రయత్నం

ఈనాడు,అమరావతి

ఏఎన్‌యూ అధికారులు ప్రైవేటు వ్యవహారాలంటే తరించిపోతున్నారు. కీలకమైన కేర్ విభాగాన్ని పదేళ్ల క్రితం ప్రైవేటు సంస్థకు అప్పగించి.. పరిశోధనలకు కాలగ్రహణ పట్టించి.. . తాజాగా మరో సంస్థను తెరపైకి తీసుకొచ్చేందు ప్రయత్నిస్తున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (కేర్)ను 2014లో అప్పటి ఉన్నతాధికారులు ఓ ప్రైవేటు సంస్థకు పదేళ్లపాటు లీజుకిచ్చారు. ఇది నిబంధనలకు విరుద్ధమైనా పట్టించుకోలేదు. ఆక్వాలో పరిశోధనలు ప్రోత్సహించడం, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం దీని ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు, పరిశోధకులకు క్షేత్రస్థాయి అధ్యయనానికి ఉపయోగపడాలి. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోనే సిమెంట్ పాండ్స్, ప్రయోగశాల, ఇతర మౌలిక వసతులు కల్పించారు. చాలా ఏళ్లపాటు లబ్ధిదారులకు చేప పిల్లలు పంపిణీ చేశారు. కొన్నాళ్లకు ఎస్సీ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ప్రైవేటుకు అప్పగించేశారు.

ఎన్‌ఎఫ్‌డీబీ నుంచి రూ. 80 లక్షలు

ఎంవోయూ ప్రకారం సదరు సంస్థ ఇక్కడ సిమెంటు పాండ్స్ పునర్నిర్మించాలి. తరగతి గదులు, ప్రయోగశాల ఏర్పాటు చేయాలి. ఆక్వాకల్చర్ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలి. ఇవేమీ చేయలేదు. పైపెచ్చు కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎన్‌ఎఫ్‌డీబీ) - హైదరాబాద్ నుంచి రూ.80 లక్షలు ఏఎన్‌యూ వర్గాల ప్రతిపాదనలతో దక్కించుకుంది. వీటితో కొన్ని పనులు చేసింది. ఏఎన్‌యూలోని ఆక్వా కోర్సులను నీరుగార్చేందుకే ఆ ప్రైవేటుసంస్థతో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించారన్న ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయి.

★ ఏడాదికి రూ.50 వేల నామమాత్రపు ఫీజు చెల్లించేలా నాలుగెకరాలను ఆ సంస్థకు అప్పగించారు.

★ ఆ సంస్థ నిబంధనలను పాటించడం లేదని 2016లో జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఫ్యాకల్టీ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసినా ఎవరికీ పట్టలేదు. విజిలెన్స్‌వర్గాలు ఈ వ్యవహారంపై లోతుగా దృష్టి సారించాల్సి ఉంది.

పిచ్చిమొక్కల మధ్య భవనం

మళ్లీ మరో సంస్థకు..

గతేడాదే లీజు గడువు ముగిసినా.. సదరు సంస్థ గత ఏప్రిల్‌లో కేర్‌ను వర్సిటీకి అప్పగించింది. ఈ మేరకు ఏఎన్‌యూ ఉన్నతాధికారులు. నలుగురితో ఓ కమిటీని వేసి ఎంవోయూ క్లోజింగ్‌పై పరిశీలించాలని కోరారు. ఆలోపే సదరు సంస్థకు క్లీన్‌చిట్ ఇచ్చి పంపేయడం గమనార్హం. చివరకు మరమ్మతుల భారాన్నీ మీదేసుకున్నారు. ఇప్పుడు ఆగమేఘాలపై మరో సంస్థకు లీజుకిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పట్లో ఆక్వాకల్చర్ విభాగంలో 30 మంది విద్యార్థులుండేవారు. ఇప్పుడు వారి సంఖ్య 60కు చేరింది. శాఖాపరంగానే కేర్‌ను నిర్వహించుకునే అవకాశం ఉన్నా.. ప్రైవేటుపై ఎందుకంత ప్రేమ చూపుతున్నారన్నది అంతుచిక్కని ప్రశ్న.

(c) eenadu

బెంచీలున్నా.. నేలపై చదువులే!

కింద కూర్చున్న విద్యార్థులు

వృథాగా బెంచీలు

చిలకలూరిపేట పట్టణం సుగాలికాలనీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో బెంచీలు ఉన్నా విద్యార్థులు నేలపైనే కూర్చొని విద్యాభ్యాసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు 104 మంది ఉన్నారు. తరగతుల నిర్వహణకు అయిదు గదులు అవసరం కాగా మూడు గదులు మాత్రమే ఉండటంతో కొందరు పాఠశాల వరండాలో కూర్చొని విద్యనభ్యసిస్తున్నారు. వరండాలో బెంచీలు వేసేందుకు ఖాళీ లేకపోవడంతో విద్యార్థులను కింద కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. బెంచీలను నిరుపయోగంగా ఉంచారు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంఈవో శ్రీనివాసరావును సంప్రదించగా పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరు కాగానే వాటిని నిర్మించి బెంచీలు వినియోగంలోకి తెస్తామన్నారు. - **న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

వంతెన శిథిలం.. గొయ్యితో ప్రమాదం

కూలిపోతున్న వంతెన కింది గోడ
వంతెనపై పడిన రంధ్రం

వినుకొండ మండలం విఠంరాజుపల్లి నుంచి బ్రాహ్మణపల్లి మీదుగా కారంపూడికి వెళ్లే మార్గంలోని వంతెన శిథిలావస్థకు చేరింది. దానిపై పెద్ద గొయ్యి ఏర్పడింది. అది దగ్గరకు వచ్చే వరకూ కనిపించడం లేదు. ఈ కారణంగా వేగంగా వచ్చేవారు.. రాత్రివేళ రాకపోకలు సాగించే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వంతెన కింద ఉండే గోడలు కొంతవరకు కూలి పోగా.. మిగిలినవి పగిలిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. భారీ వాహనాలు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాస రావు మాట్లాడుతూ వంతెనపై గొయ్యి ఉన్నట్లు అక్కడ బోర్డు. . భారీ వాహనాలు రాకుండా సూచికలు ఏర్పాటు చేస్తామన్నారు. - **న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి నోటీసులు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ఇటీవల రెంటపాళ్లలో జగన్ పర్యటన నేపథ్యంలో సత్తెనపల్లిలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, ప్రజల ఆస్తుల ధ్వంసంపై నమోదైన కేసుకు సంబంధించి విచారణకు ఈనెల 18న హాజరుకావాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు బుధవారం నోటీసులు జారీ చేశారు. గుంటూరులోని ఆయన నివాసంలో నోటీసులు అందించినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

బ్రాహ్మణపల్లిలో ఉపాధి కూలీలు, రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

రాజుపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించి పలు శాఖల పనితీరును పరిశీలించి, లబ్ధిదారులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఆకులగణపవరంలో పీఎం సూర్యఘర్ ద్వారా ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్తు ఫలకలను పరిశీలించి గృహ యజమాని పద్మావతితో మాట్లాడారు. ప్రస్తుతం తమకు పూర్తిగా విద్యుత్తు బిల్లు ఆదా అవుతుందని, నెలకు సుమారు 200 యూనిట్ల వరకు తిరిగి గ్రిడ్‌కు సరఫరా చేస్తున్నట్లు ఆమె చెప్పారు. అనంతరం అనుపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించి మూడో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి బహుమతులు అందజేశారు. కొత్తబోదనంలో సూక్ష్మ బిందు సేద్యం ద్వారా సాగుచేస్తున్న మామిడి తోటను పరిశీలించి రైతులతో ముచ్చటించి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. రాజుపాలెం పీహెచ్‌సీని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న టీకాలు, మందుల వివరాలపై ఆరా తీశారు. బ్రాహ్మణపల్లిలో రైతు సోదరులు గుర్రాల మల్లికార్జునరావు, జగన్మోహనరావు ఏర్పాటు చేసుకుంటున్న సేద్యపు నీటి కుంటను చూసి, ఉపాధి పథకం ద్వారా ఎంత నిధులు అందాయి, ఇంకా ఎంత రావాలి వంటి వివరాలు రాబట్టారు. ఆయన వెంట డీఈవో చంద్రకళ, డ్వామా పీడీ సిద్ధా లింగప్ప, ఆర్డీవో రమణకాంతరెడ్డి, ఏపీఎంఐపీ పీడీ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యన్నారాయణ, తహసీల్దారు దుర్గేశ్వరరావు పాల్గొన్నారు.

చిట్టి బుర్ర.. గట్టి ఆవిష్కరణ

వన్ డే సైంటిస్ట్ ప్రోగ్రామ్‌కు ఎంపిక ★ 75 త్యాళ్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

స్మార్ట్ రోబోటిక్ ఆర్మ్‌తో హేమంత్ సాయిరెడ్డి

75త్యాళ్లూరు (పెదకూరపాడు), న్యూస్‌టుడే: మానవ జీవితం శాస్త్ర, విజ్ఞాన అంశాలతో ముడిపడి ఉంది. దానికి అనుగుణంగానే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తూ.. వారిలోని వినూత్న ఆలోచనలు వెలికితీస్తున్నారు. భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు విద్యాసంస్థల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించగా.. తన ఆవిష్కరణతో అబ్బురపరిచి జాతీయ స్థాయిలో నిర్వహించే "వన్ డే యూజ్ ఎ సైంటిస్ట్ ప్రోగ్రామ్'కు 75త్యాళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి కల్లి హేమంత్ సాయిరెడ్డి ఎంపికయ్యారు.

శాస్త్రవేత్త కావటమే లక్ష్యం

విద్యార్థి సాయిరెడ్డిది 75 త్యాళ్లూరు గ్రామం. అతడి చిన్నవయసులోనే తండ్రి చంద్రశేఖర్ మృతి చెందారు. తల్లి సుజాత కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. తల్లి కష్టం చూసిన విద్యార్థి చదువులో రాణిస్తున్నాడు. భావి శాస్త్రవేత్తగా ఎదగాలని లక్ష్యం పెట్టుకున్నాడు. ఆవిష్కరణలపై ఇష్టం పెంచుకున్నాడు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో ఆటోమేటిక్ రైల్వే గేట్ సిస్టం, కార్ పార్కింగ్, స్మార్ట్ రోబోటిక్ ఆర్మ్ వంటి పలు ఆవిష్కరణలు చేశాడు. గతంలో శ్రీహరికోట ఇస్రో నుంచి వచ్చిన ఆహ్వానం మేరకు వెళ్లి తన ప్రతిభను ప్రదర్శించాడు. ఉత్తమ ప్రదర్శనకు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో పలు అవార్డులు పొందాడు. సైన్స్‌ఫేర్ జిజ్ఞాస నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటి, ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే 'వన్ డే యూజ్ ఎ సైంటిస్ట్ ప్రోగ్రామ్'లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) అంతర్జాతీయ స్థాయి ప్రసిద్ధి చెందిన పరిశోధన సంస్థల్లో ఈ విద్యార్థి ఒకరోజు సైంటిస్ట్‌గా గడపనున్నాడు. శాస్త్రవేత్తలతో కలిసి పనిచేయడం, ముఖాముఖి, ప్రయోగాలు, ప్రయోగశాల పర్యటన, జీవశాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రం, జీవకణ పరిశోధన వంటి అంశాలపై ప్రయోగ అనుభవం పొందడమే కాకుండా ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలతో మమేకం అయ్యే అవకాశం పొందాడు. విద్యార్థిని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ తదితరులు అభినందించారు.

ఆదర్శ వసతిగృహ వార్డెన్ తొలగింపు

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ

కారంపూడి, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థినుల పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించటంతోపాటు స్నానాల గదుల్లో ఉన్నప్పుడు వీడియోలు, చిత్రాలు తీసిన వార్డెన్ శౌరిబాయిని విధుల నుంచి తొలగించారు. బుధవారం సాయంత్రం పాఠశాలను సందర్శించి డీఈవో చంద్రకళ అక్కడి పరిస్థితులు, వసతి గృహంలో జరుగుతున్న ఘటనలపై ఉపాధ్యాయులతో ఆరా తీశారు. ఈ మేరకు డీఈవో మాట్లాడుతూ వార్డెన్‌పై వచ్చిన ఆరోపణలన్నీ నిజమని తేలడంతో విధుల నుంచి తొలగించామన్నారు. వసతి గృహం అధ్వానంగా ఉండటంతో ప్రిన్సిపల్ నయోమీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి చేయండి

చెత్త సేకరణ పనులు పరిశీలిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణ్‌రావు తదితరులు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణ్‌రావు అన్నారు. రొంపిచర్లలో చెత్త సేకరణ పనులను ఆయన బుధవారం తనిఖీ చేసి మాట్లాడుతూ గ్రామంలో చెత్త సేకరణ పనులపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ సర్వేలో ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తం కావటంతో క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశామన్నారు. వీధుల్లో చెత్త లేకుండా నిత్యం చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి తిరిగి చెత్త సేకరించటంతో పాటు వీధులను శుభ్రంగా ఉంచాలని హరిత రాయబారులకు సూచించారు. పలు కూడళ్లలో చెత్త సేకరణపై ప్రజలను ఆయన ప్రశ్నించగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ సతీష్‌కుమార్, పీఎస్ నాగేశ్వరరావు, మాజీ సర్పంచి చక్రారెడ్డి తదితరులు ఉన్నారు.

రాజీమార్గంతో కేసుల పరిష్కారం

ప్రదర్శన చేస్తున్న న్యాయాధికారులు, న్యాయవాదులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న దావాలు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ మార్గంలో పరిష్కారం చేసుకోవచ్చని ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మధుస్వామి అన్నారు. నరసరావుపేట మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. న్యాయస్థానం నుంచి మల్లమ్మ సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయస్థాన ప్రాంగణంలో కక్షిదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో దావాల పరిష్కారం ద్వారా ఇరుపక్షాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయాధికారులు ఎన్.సత్యశ్రీ, ఆర్.ఆశీర్వాదంపాల్, ఎ.సలోమి, ఎం.గాయత్రి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీవీ సుబ్బారావు, ప్యానెల్ న్యాయవాదులు, ఒకటో పట్టణ సీఐ విజయ్‌చరణ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి కిసాన్ మేళా

దాచేపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడం ఎలా? యాంత్రీకరణపై జిల్లా స్థాయి కిసాన్ మేళా గురువారం నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ పి.అరుణ్‌బాబుతోపాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పాల్గొననున్నారు. శాస్త్రవేత్తలతో చర్చాగోష్ఠి నిర్వహించనున్నారు. వివిధ యంత్ర పరికరాలు ప్రదర్శించనున్నారు. బుధవారం కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే యరపతినేని పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

గిట్టుబాటు కాలేదని.. పొగాకు తగలబెట్టిన రైతు

తిరస్కరించిన పొగాకులో కొంత తగులబెట్టిన రైతు

మాట్లాడుతున్న రైతు పుల్లారావు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట కొత్త మార్కెట్ యార్డులోని పొగాకు కొనుగోలు కేంద్రంలో తాను తెచ్చిన పొగాకుకు గిట్టుబాటు ధర వేయకపోవటంతో నిరసనగా ఓ రైతు సుమారు 10 కిలోల పొగాకు తగులబెట్టి తన ఆక్రోశం వెళ్లగక్కారు. 70 ఎకరాల్లో పొగాకు సాగు చేస్తే కనీసం ఖర్చులు కూడా రావటం లేదని కమ్మవారిపాలెంకు చెందిన రైతు కిలారు పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలుదారు పక్షపాతం చూపిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని, కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన పొగాకును తిరస్కరిస్తుండటంతో దిక్కు తోచని స్థితిలో తాను పొగాకు తగులబెట్టినట్లు వాపోయాడు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతులంతా కొనుగోలు కేంద్రాన్ని ముట్టడిస్తారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మైనారిటీ బాలుర కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు: ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(మైనారిటీ బాలుర కళాశాల)లో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో విద్యార్థులు చేరవచ్చని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం బైపీసీ 20, సీఈసీ 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన వారు నందివెలుగురోడ్డులోని కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జులై 31వ తేదీ వరకు చేరేందుకు అవకాశం ఉందని వెల్లడించారు.

మత్తుతో జీవితం చిత్తు

మద్దిరాల జవహర్ నవోదయలో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు, పక్కన డాక్టర్ ప్రశాంతి, ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచి చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు సూచించారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో 6 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 500 మంది విద్యార్థులకు 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చట్టపరంగా తీసుకునే చర్యలను వివరించారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు వివరించారు. వాటికి అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవటం వల్ల ఆరోగ్యపరంగా కలిగే దుష్ఫలితాలు వివరించారు. విద్యార్థులు వీటికి దూరంగా ఉంటూ లక్ష్యం నిర్దేశించుకుని గమ్యం వైపు పయనించాలన్నారు. ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ఈనాడు, ఈటీవీ' ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా ఎంతో మంది విద్యార్థులను చైతన్యం చేస్తూ వారు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు ఎం..వెంకటేశ్వర్లు, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంతో ధైర్యం వచ్చింది

ఈవ్‌టీజింగ్‌కు గురైనప్పుడు ధైర్యంగా ఉండటంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయటం వంటి అంశాలు సదస్సు ద్వారా తెలుసుకున్నాను. మంచి, చెడు స్పర్శల గురించి, పోక్సో చట్టం గురించి తెలుసుకున్నారు. మత్తు పదార్థాల వల్ల అనర్థాలపై అవగాహన కలిగింది. చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండడం వల్ల లాభాలను సదస్సులో చక్కగా వివరించారు. **- లావణ్య క్రిస్టినా, 12వ తరగతి**

స్నేహితులతోనూ అప్రమత్తంగా మెలగాలి

ఒక్కోసారి తెలియకుండానే స్నేహితుల ద్వారా చెడు అలవాట్లు, వ్యసనాలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. తద్వారా జరిగే అనర్థాలపై సీఐ సుబ్బానాయుడు అవగాహన కల్పించారు. సదస్సు ద్వారా సందేహాలు నివృత్తి చేసుకున్నాం. జీవితంలో మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకున్నాం. 'ఈనాడు, ఈటీవీ'కి కృతజ్ఞతలు. **- మహేష్, పదో తరగతి**

నిద్రిస్తున్న దంపతులపై పెట్రోలు పోసి నిప్పు

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి ★ కుటుంబంలో వివాదాలే కారణం?

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

మంగమ్మ (పాతచిత్రం)

కాలిన గాయాలతో పెద్ద శ్రీను

నూజండ్ల, న్యూస్‌టుడే: ఆరుబయట నిద్రిస్తున్న దంపతులపై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పు పెట్టిన దారుణమైన సంఘటన పల్నాడు జిల్లా నూజండ్ల మండలం ఐనవోలులో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన నీలబోయిన పెద శ్రీను ఆయన భార్య మంగమ్మ రోజూ మాదిరిగా మంగళవారం రాత్రి ఒకే మంచంలో నిద్రపోయారు. తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వారిపై పెట్రోలు పోసి నిప్పు పెట్టి పరారయ్యారు. ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో ఆ దంపతులు కేకలు వేశారు. దీంతో చుటుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పి హుటాహుటిన గ్రామంలోని ఆటోలో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగమ్మ (50) మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్సై కృష్ణారావు సిబ్బందితో వెళ్లి విచారణ చేపట్టారు. అనంతరం రూరల్ సీఐ ప్రభాకర్‌తో కలిసి డీఎస్పీ నాగేశ్వరరావు, సాయంత్రంగా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. ప్రాథమికంగా వారి కుటుంబంలో వివాదాలు ఉన్నట్లు గుర్తించారు. వేరే కోణంలో కూడా విచారణ చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. త్వరలో పూర్తి ఆధారాలతో నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.

17న గృహ ప్రవేశం చేయాల్సి ఉండగా.. : నీలబోయిన పెద శ్రీను కుటుంబం పాత ఇల్లు మరమ్మతులు చేయిస్తున్నందున బీసీ కాలనీ సమీపంలో డేరా ఇల్లు వేసుకొని కుమారుడు బ్రహ్మం, కోడలు నాగలక్ష్మి, మనవడు మనికంఠతో కలిసి ఉంటున్నారు. ఇంటి పనులు పూర్తవడంతో ఈనెల 17న గృహ ప్రవేశం చేయాలని ముహూర్తం నిర్ణయించారు. ఈ లోపే ఇలా జరగడంతో గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. వీరి బాబాయి కుంటుంబంలోని వారితో వీరికి స్థల వివాదాలు ఉన్నాయి. ఈ విషయమై పలుమార్లు గొడవలు జరిగినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. కుటుంబ కలహాలే దంపతులకు నిప్పు పెట్టడానికి కారణమా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

అదనపు జిల్లా కోర్టు ఏపీపీ రాజీనామా

నరసరావుపేట అర్బన్: 13వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ దేశిరెడ్డి మల్లారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా పత్రాన్ని న్యాయాధికారికి సమర్పించారు. ప్రాసిక్యూషన్ డైరెక్టర్‌కు పోస్టు ద్వారా పంపారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 102, రిటైల్ ధర - 124, చికెన్ విత్‌స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 101, 109, 120 చికెన్ విత్ స్కిన్ - 194 చికెన్ స్కిన్‌లెస్ - 204.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

గంజాయి మత్తులో యువకుడు హల్‌చల్

మల్లమ్మసెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి మత్తులో యువకుడు హల్‌చల్ చేశాడు. మొదటి గేటు సమీపంలో రైలు పట్టాలపై పడుకున్నాడు. స్థానికులు, రైల్వే సిబ్బంది జీఆర్పీ పోలీసులకు సమాచారం ఇవ్వగా యువకుడికి దేహశుద్ధి చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన కారణంగా లోకో పైలట్ కొద్దిసేపు రైలు ఆపేశారు. దీనిపై రైల్వే ఎస్సై శ్రీనివాసనాయక్ అడగ్గా యువకుడి మానసిక పరిస్థితి బాలేదని, మత్తులో ఉన్నాడని కౌన్సెలింగ్ ఇచ్చి పంపినట్లు పేర్కొన్నారు.

కుమారుడి హత్య కేసులో తండ్రి అరెస్టు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: కుమారుడిని హతమార్చిన తండ్రిని క్రోసూరు పోలీసులు అరెస్టు చేశారు. క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామంలో కన్నతండ్రే కాలయముడై కుమారుడిని హత్య చేసి కాలువలో పూడ్చివేసిన విషయం తెలిసిందే. అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వర్లు నాయక్‌ను అరెస్టు చేసి బుధవారం సత్తెనపల్లి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ సురేష్, ఎస్సై రవిబాబు తెలిపారు. ఆస్తిలో వాటా అడుగుతున్నాడనే కారణంతో కుమారుడిని హత్య చేసినట్లు తెలిసింది. గతంలోనూ వెంకటేశ్వర్లు తన తల్లిని గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి హత్య చేసిన ఘటనపై కేసు నమోదైంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

మెగా ★ అవకాడో ★ఫామ్ ల్యాండ్‌లో 11 సెంట్లు ★5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

JOBS

Wanted experienced teachers 1st to 5th class all subjects. Sumedha Primary School At agraharam 7th line Guntur 4. 94408 84154.

శ్రీ సాయి EM స్కూల్ నాదెండ్ల నందు 5th (to) 10th వరకు మాథ్స్ చెప్పుటకు టీచర్స్ కావలెను. చిలకలూరిపేట, నరసరావుపేట, నాదెండ్ల మండలం వారు మాత్రమే. ✆: 95059 77315.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం. VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. బో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ✆ 81065 22261, 08644 228103 (9am to 9pm).

Wanted Lady Faculty to Teach MS Office, Faculty (M/F) to Teach Tally, DTP, Multimedia, C, C++, Java, Python. Cont: 94944 99254.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. బో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Raza Hindustan Nidhi Bank నందు తెనాలి, బాపట్లలో పనిచేయుటకు స్టాఫ్, సేల్స్ ఆఫీసర్స్ (M/F) కావలెను. Q: 10th పైన, ఇంటర్వ్యూ: 17,18. ✆ : 79898 91695.

ప్రముఖ విద్యాసంస్థకు టెలికాలర్స్ (Female), PRO లు కావలెను. Time: 9 to 6. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ఆకర్షణీయమైన జీతం కలదు. 99661 34446.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

బాల్యం వివాహం అడ్డగింత

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నరసరావుపేట మండలంలోని ఓ గ్రామంలో బాల్యం వివాహం చేస్తున్నారని 1098 టోల్ ఫ్రీ నంబరులో వచ్చిన సమాచారం మేరకు అధికారుల వివాహాన్ని అడ్డగించారు. 17 ఏళ్ల బాలికకు వివాహం చేయడం వల్ల జరిగే నష్టాన్ని కుటుంబ సభ్యులకు వివరించారు. బైండోవర్ చేశారు. బాలికను చదివించాలని సూచించారు. అధికారులు శైలజ, పార్వతి, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఇన్‌ఛార్జి డీఈఈ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి డీఈఈగా యడ్లపాడు ఏఈ ఏవీఎస్ బాలకుమార్ బాబు బాధ్యతలు చేపట్టారు. నియోజకవర్గంలోని 3 మండలాల్లో పర్యటించి అన్ని పంచాయతీ రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపి.. నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు.

ప్రజలను వంచించడం జగన్ నైజం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలను ఎంతగా మోసగించైనా, ఏ విధంగా ఏమార్చి అయినా సీఎం కావాలన్న దురాశతో జగన్ 2019లో ప్రజలకు అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మాట్లాడారు. చంద్రబాబు 143 హామీలు ఇచ్చారని అబద్ధాలు ఆడుతున్న జగన్ ముందు తాను ప్రజలకు చెప్పిన హామీలపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. హామీలు విస్మరించి ప్రజలను వంచించడం జగన్ నైజమైతే చెప్పినవే కాకుండా ఇంకా చేసేవి కూడా ప్రజల్లోకి వెళ్లి చెప్పడం చంద్రబాబు గొప్పతనమని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? నరసరావుపేట లింగంగుంట్ల ఏరియా వైద్యశాల ఎదురు ఆటోలు నిలిపేస్తున్నారు. రోగులకు, అంబులెన్స్ వచ్చినప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. - **జోగేశ్వరరావు, స్థానికుడు** ✔ ఆటోలు ఆసుపత్రి ఎదుట నిలపకుండా చూస్తాం. - **లోకనాథం, ట్రాఫిక్ సీఐ**

? బరంపేట చాకిరాలమిట్ట వాగు పక్క లైనులో డ్రైనేజీ పూడిక తీయడం లేదు. దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం. దోమలతో అల్లాడుతున్నాం. - **శ్రీనివాస్, స్థానికుడు** ✔ త్వరలోనే పూడిక తీయిస్తాం. - **రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి**

– న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

అనుమతి లేకుండా ఎరువులు అమ్మితే కేసులు

నూజండ్ల, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా పురుగు మందులు, ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదవుతాయని విజిలెన్స్, వ్యవసాయాధికారులు హెచ్చరించారు. బుధవారం నూజండ్ల మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. నిల్వలు, బిల్లులు సరిపోల్చి చూశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తే దుకాణాల సీజ్ చేస్తామన్నారు. విజయవాడ రీజనల్ విజిలెన్స్ విభాగం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ ఉమర్, ఏడీఏ బుజ్జి, వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరువులు, పురుగు మందు దుకాణాలను వ్యవసాయ, విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీ చేసింది. అధికారులు నిల్వలు పరిశీలించారు.

బురదలో నడక.. క్రీడాభిమానుల కినుక

నిర్వహణ కొరవడిన స్టేడియం

నరసరావుపేట క్రీడలు, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే:

బురదలోనే నడుస్తున్న క్రీడాకారులు

నిరుపయోగంగా స్విమ్మింగ్ పూల్

ఆటలకు నిలయం.. ఆరోగ్యానికి ఆలయంగా అందరికీ అందుబాటులో ఉండే నరసరావుపేట డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణాన్ని వైకాపా పాలనలో పాడు బెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్టేడియం దశ మారుతుందని అందరూ భావించారు. సంవత్సరం గడిచినా స్టేడియానికి మాత్రం పూర్వ వైభవం తీసుకు రావటంలో పాలకులు, క్రీడాభివృద్ధి సంస్థ విఫలమయ్యాయి. స్టేడియంలో నీళ్ల పైప్ లీకేజీతో నడక దారిపై నీరు చేరి బురదగా మారింది. ప్రజలు బుధవారం ఆ బురదలోనే నడక సాగించాల్సిన దుస్థితి నెలకొంది. స్టేడియం నిర్వహణపై పట్టణవాసులు, క్రీడాభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నేతృత్వంలో అపరిశుభ్రంగా ఉన్న స్టేడియంను శుభ్రం చేశారు. వాకింగ్ ట్రాక్‌ను శుభ్రం చేసిన కొద్ది రోజులకే ఈ దుస్థితి నెలకొంది.

నీటి వృథా పట్టదా

నిత్యం వందలాది మంది క్రీడా ప్రాంగణంలో వ్యాయామం చేసేందుకు వస్తుంటారు. దాహార్తి తీర్చుకునేందుకు కుళాయి నీరు వినియోగిస్తుంటారు. పైపులైను లీకైతే మంచి నీరు వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోరా అని క్రీడాభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఇంజినీర్ రఫీని వివరణ అడగ్గా మంచినీటి పైపు లైను మరమ్మతులు చేయిస్తానని తెలిపారు.

పగిలిన నీళ్ల పైపు

మూతపడిన ఈత కొలను

జిల్లాలో ఎక్కడా లేని విధంగా నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో 2019లో రూ.2.10 కోట్లతో స్విమ్మింగ్‌పూల్‌ను నిర్మించి అప్పటి సభాపతి కోడెల పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత స్విమ్మింగ్‌పూల్‌ను లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. ఎవరూ ముందుకు రాకపోవడంతో దానిని పాడుబెట్టారు. కూ.కోట్ల వ్యయంతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌కు వేసిన తాళాలు నేటికీ తెరుచుకోలేదు. దీనిని నిరుపయోగంగా ఉంచటంపై క్రీడాభిమానులు, పట్టణ వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సమాజంలో మానవతా విలువలు పెంపొందించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలు, మానవతా విలువలు లోపించడమే కారణమని వాటిని పెంపొందించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత సామాజికవేత్తలపై ఉందని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నరసరావుపేట శాఖ ప్రారంభానికి సంబంధించిన బ్రోచర్లు బుధవారం ఆవిష్కరించారు.

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

✦ ఎమ్మెల్యే అరవిందబాబు బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ మున్సిపల్ పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా బాల, బాలికలకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరీక్షించారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచండి

ఈపూరు, న్యూస్‌టుడే: వర్షాలు రానున్న నేపథ్యంలో డ్రెయినేజీలు బాగు చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని నరసరావుపేట డీఎల్పీవో కె.లక్ష్మణరావు అన్నారు. ఈపూరు సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. హరిత రాయబారులతో సమావేశం నిర్వహించి వారి బాగోగులు తెలుసుకున్నారు. వారికి ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో చెత్తాచెదారం మురుగు నిల్వలు లేకుండా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వం అప్పగించిన సర్వేలు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో నాగెండ్ల రత్నం, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

హరిత రాయబారులను సన్మానిస్తున్న డీఎల్పీవో లక్ష్మణరావు

సుపరిపాలన ఫలాలు అందరికీ అందాలన్నదే లక్ష్యం

వినుకొండ రూరల్, వినుకొండ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ సుపరిపాలన ఫలాలు అందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం శివాపురం, అందుగుల కొత్తపాలెం గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, గత ప్రభుత్వం మాదిరి పార్టీ నాయకులు, కార్యకర్తలే అర్హత కాదని చెప్పారు. చెప్పిన విధంగా తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ అమలు చేశామని.. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు, ఉపాధ్యాయుల నియామకం పూర్తి చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. డీసీ ఛైర్మన్ ముత్తినేని ఏడుకొండలు, రామాంజిరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వినుకొండ పట్టణంలోని రెండో వార్డు ఇందిరా నగర్‌లో బుధవారం సుపరిపాలన, తొలి అడుగు కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ అంజనేయులు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలు అందిస్తున్న జీవీ ఆంజనేయులు

జీవన ఎరువులతో నేల ఆరోగ్యం

తూబాడు (చిలకలూరిపేట గ్రామీణ): నేల ఆరోగ్య పరిరక్షణకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ, జీవన ఎరువులను వాడుకోవాలని జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త ఎం.శివకుమారి రైతులకు సూచించారు. నాదెండ్ల మండలం తూబాడులో బుధవారం నిర్వహించిన రైతు శిక్షణా కేంద్రంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జీవన ఎరువుల్లో వామ్ మిరప ఇతర మెట్ట పంటలకు చాలా అనుకూలంగా ఉంటుందని, దీని వల్ల సూక్ష్మ పోషకాలు మొక్కలకు బాగా అందటంతో పాటు నేలలోని భాస్వరం అందుతుందని, ఎండు తెగులు రాదని చెప్పారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎం.అరుణ మాట్లాడుతూ నేలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంటతో కప్పి ఉంచితే సూక్ష్మ జీవులు పెంపొంది.. నేల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఏవో శ్రీలత, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. చిలకలూరిపేట మండలంలోని రాజాపేట, గోపాలంవారిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో నరసరావుపేట సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు కేవీ శ్రీనివాసరావు పాల్గొని రైతులు ఖరీఫ్ సాగు చేయనున్న పంటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. ఏవో సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త శివకుమారి

అవగాహన ర్యాలీ

వినుకొండ: మధ్యవర్తిత్వం కేంద్రం ప్రారంభిస్తున్న జడ్జి మహతి

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారానికి అవకాశం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రవేశపెట్టిన మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, స్థానిక జడ్జి నరేంద్రరెడ్డి అన్నారు. మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. స్థానిక కోర్టులో నూతనంగా మధ్యవర్తిత్వం కమిటీని నియమించామని, ప్రతిరోజు ఈ కమిటీ పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. బార్ అసోసియేషన్ నాయకులు, పోలీసులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ: మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకున్న కేసుల్లో ఇరుపక్షాలు గెలిచినట్లేనని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.మహతి తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వం-దేశం కోసం 90 రోజులు కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన ర్యాలీలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బందితో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ సురేష్, న్యాయవాదుల సంఘం కార్యదర్శి గౌస్ మొహిద్దీన్‌ఖాన్, ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, కోశాధికారి శివశంకర్, ప్యానల్ న్యాయవాదులు సామ్రాజ్యం, మహేశ్వరరెడ్డి, ఎస్సై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

నెరవేరనున్న ఆర్యవైశ్యుల కల

చిలకలూరిపేట గ్రామీణ: అమరావతి రాజధాని ప్రాంతంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు 6.8 ఎకరాల స్థలం కేటాయించిన సీఎం చంద్రబాబుకు బుధవారం చిలకలూరిపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పట్టణంలోని చౌత్రా కూడలి వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి ముందుగా పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కల నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని, తమ సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి రాచమల్లు సూర్యారావు, కోశాధికారి కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ మీట్‌లో విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బుధవారం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ మీట్‌లో వాగ్దేవి డిగ్రీ కళాశాల క్రీడాకారులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ పోటీలకు 400 మంది విద్యార్థులు హాజరు కాగా వాగ్దేవి కళాశాలకు చెందిన కె.ప్రవీణ్‌కుమార్ 400, 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, షేక్ అల్మాస్ 110 హర్డిల్స్‌లో ప్రథమస్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, జె.యశ్వంత్‌కుమార్ 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం, 1500 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, వి.లక్ష్మీనారాయణ లాంగ్‌జంప్‌లో ద్వితీయస్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం, బి.పవన్ నాయక్ 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం, చంద్ర వైష్ణవి హైజంప్‌లో ప్రథమస్థానం, నవ్యశ్రీ 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం, వై.ఉదయ్‌శంకర్ హై జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు అభినందించారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులతో కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్లు

చిలకలూరిపేట గ్రామీణ: ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో చిలకలూరిపేట హీలియేస్ సాధినేని చౌదరయ్య ఫ్యూచరిస్టిక్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ కైవసం చేసుకున్నారు. అండర్-14, అండర్-16 విభాగాల్లో పాల్గొన్న 30 మంది విద్యార్థులు 28 పతకాలు సాధించారు. ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థులను స్కూల్ ఛైర్మన్ ప్రత్తిపాటి సురేష్, డైరెక్టర్ రాజేష్, ప్రిన్సిపల్ బాషా, వైఎస్ ప్రిన్సిపల్ రమ్య, పీఈటీలు రాజు, శ్రవణ్‌లు అభినందించారు.

ఇంటి స్థలాల దరఖాస్తులు తీసుకోరేం?

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తాం.. దరఖాస్తులు చేసుకోండని చెబుతుంటే గ్రామస్థాయి నాయకులకు ఇబ్బంది ఏంటని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల సూచనల ప్రకారం బ్రాహ్మణపల్లి సచివాలయంలో ఎస్సీ కాలనీవాసులు దరఖాస్తులు చేయడానికి వెళితే, అధికార పార్టీ నాయకులు అడ్డు తగులుతున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం సచివాలయ గోడకు అర్జీలను అతికించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి కొప్పురపు మల్లికార్జున, ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

సచివాలయ గోడపై దరఖాస్తు అతికించి నిరసన తెలుపుతున్న సీపీఐ నేతలు

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేత

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పాఠశాల ప్రగతి చాలా బాగుంది.. భవిష్యత్తులోనూ పాఠశాలకు సహాయ, సహకారం అందిస్తామని నరసరావుపేటకు చెందిన శిర్డీ సాయి బాబా క్షేత్రం నిర్వాహకులు మురారిశెట్టి గోపాలబాబు అన్నారు. మండలంలోని గోగులపాడు జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని, దివ్యాంగురాలు మరియమ్మకి ట్రైసైకిల్, విద్యార్థులకు భోజనం ప్లేట్లను అందజేశారు. హెచ్‌ఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగులో హరిత రాయబారులే కీలకం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పల్లెలో పారిశుద్ధ్యం మెరుగు పర్చడంలో హరిత రాయబారులే కీలకమని పంచాయతీ విస్తరణాధికారి సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం నమస్తే హరిత రాయబారులు కార్యక్రమం నిర్వహించారు. రొంపిచర్ల హరితరాయబారులను పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బందితో కలిసి సన్మానించారు.

నేటి నుంచి వార్డు సభలు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని 12 వార్డు సచివాలయాల పరిధిలో బంగారు కుటుంబాల జాబితాను ఖరారు చేసేందుకు ఈనెల 17 నుంచి 23 వరకు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. తొలి రోజు కొత్తపేట-1, 2, మరుసటి రోజు ఎన్ఎస్‌పీ-1, 2 మూడోరోజున లాయర్స్ట్రీట్-1, 2, 21న శాలివాహననగర్-1, 2, 22న ఓబయ్య కాలనీ, కట్టకింద బజారు, 23న హనుమాన్‌నగర్ 1, 2 వార్డు సచివాలయాల పరిధిలో సభలు జరుపుతామని తెలిపారు.

మంచినీళ్లు అనుకుని ఫినాయిల్ తాగిన విద్యార్థి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: మంచినీళ్లు అనుకుని ఓ అంధ విద్యార్థి ఫినాయిల్ తాగిన ఘటన నరసరావుపేటలో బుధవారం చోటుచేసుకుంది. ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు.. నరసరావుపేట లూథరన్ అంధుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న అనిల్ కుమార్ మంచినీళ్లు అనుకుని ఫినాయిల్ తాగాడు. స్వీపర్ గది శుభ్రం చేసి పొరపాటున మంచినీళ్లు తాగే చోట ఫినాయిల్ బాటిల్ ఉంచింది. దీంతో బాలుడికి తెలియక కొద్దిగా తాగాడు. వెంటనే విద్యార్థిని స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు విద్యార్థిని పరీక్షించి ప్రమాదమేమీ లేదని తెలిపారు.

మద్యం అక్రమంగా కలిగి ఉన్న నిందితుడి బైండోవర్

ఈపూరు: ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మేళ్లవాగులో మద్యం అక్రమంగా కలిగి ఉన్న కేసులో నిందితుడిని బుధవారం బైండోవర్ చేసినట్లు సీఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. బొల్లాపల్లి తహసీల్దారు కార్యాలయంలో నిందితుడిని హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు. ఆరేపల్లి, ఈపూరు, ముప్పాళ్ల గ్రామాల్లోని మద్యం దుకాణాల్లో ధరలను నిర్ధారించుకోడానికి ప్రత్యేక తనిఖీ నిర్వహించినట్లు సీఐ తెలిపారు. బహిరంగంగా మద్యం తాగడం చట్టరీత్యా నేరమని, వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

అవీ ఇవీ

18న పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం 18న నిర్వహిస్తున్నట్లు పురపాలక సంఘ ఛైర్మన్ షేక్ రఫానీ తెలిపారు. సమావేశంలో ఎజెండాలో ఉన్న 27 కీలక అంశాలను చర్చించి ఆమోదించనున్నట్లు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు హాజరు కావాలని కోరారు. ✦ పట్టణంలోని 9, 11 వార్డుల్లో పురపాలక సంఘం ఛైర్మన్ షేక్ రఫానీ పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మాణాలు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ✦ పట్టణంలో రోడ్లపై పశువులను వదిలేస్తున్న యజమానులకు పురపాలక కమిషనర్ శ్రీహరిబాబు బుధవారం హెచ్చరిక జారీ చేశారు. ఆవులు, గేదెలు రోడ్లపై తిరగటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. పశువుల కారణంగా పారిశుద్ధ్య పనులకు కూడా ఆటంకం కలుగుతోందని, వాటి యజమానులు రోడ్లపైకి వదలకుండా సంరక్షించుకోవాలని సూచించారు. లేని పక్షంలో గోశాలకు తరలిస్తామని చెప్పారు

విజేతలకు బహుమతుల పంపిణీ

ద్వితీయ బహుమతి సాధించిన జట్టుకు కప్ అందజేస్తున్న వెంకట్రావు

వినుకొండ, న్యూస్‌టుడే: రణా హుస్సేన్ బజారు క్రికెట్ కమిటీ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు పోటీల్లో గెలుపొందిన వారికి బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. మొదటి బహుమతి కింద ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ. 30,116, ద్వితీయ బహుమతి కింద డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు రూ. 25,116, తృతీయ బహుమతి కింద ఇంజన్ కరిముల్లా రూ. 15,116 నగదుతో పాటు మెడల్, కప్ బహుమతులు అందజేశారని నిర్వాహకులు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

గోరిజవోలు(చిలకలూరిపేట గ్రామీణ): గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాదెండ్ల ఎస్సై పుల్లారావు హెచ్చరించారు. మండలంలోని గోరిజవోలులో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

నరసరావుపేట అర్బన్: రాష్ట్రంలో 2003 డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా నియామకాలు పొందిన ఉపాధ్యాయులు పాత పింఛన్‌కు అర్హులని, వారికి న్యాయం చేయాలని ఎస్టీయూ నేతలు ఎల్‌వీ రామిరెడ్డి, చంద్రజిత్‌యాదవ్ కోరారు. 2004 నుంచి కొత్త పింఛన్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. నియామకాలకు సంబంధించిన జాప్యం ప్రభుత్వం కారణంగా జరిగిందని పేర్కొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

నరసరావుపేట అర్బన్: పట్టణంలోని ఆలయాల్లో సుబ్రహ్మణ్యషష్ఠి సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. సత్తెనపల్లి రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం, పాలపాడురోడ్డులోని ఆలయం, లింగంగుంట్ల రోడ్డులోని శ్రీమానసాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. విశేష అలంకరణలు చేశారు. మానసాదేవి ఆలయంలో స్వామి కల్యాణం నిర్వహించారు.

స్వామికి అలంకరణ

అమ్మో.. రైలు ప్రయాణమా!

వరుస దోపిడీలతో ప్రయాణికుల్లో భయం

న్యూస్‌టుడే మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

రైల్వే ప్రయాణమంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఏ సమయంలో దారి దోపిడీదారులు, నకిలీ టీటీలు దోచుకుంటారని ఆందోళన చెందుతున్నారు. రైలు ఎక్కినప్పటి నుంచి దిగే వరకు ఏం జరుగుతుందోనని భయం గుప్పెట్లో రాకపోకలు సాగిస్తున్నారు. తరచూ జరుగుతున్న పరిణామాలే వారి భయానికి కారణం అవుతున్నాయి. రైల్వే భద్రతపై పోలీసులు, సిబ్బంది దృష్టిసారించాల్సి అవశ్యకత ఎంతైనా ఉందని సూచిస్తున్నారు.

ఇటీవల జరిగిన సంఘటనలు

రెండు రోజుల క్రితం మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైల్లో గుంటూరు గోరంట్లకు చెందిన విశ్రాంత రైల్వేగార్డు ఆకుల అవినాష్ కృష్ణ నకిలీ టీటీగా అవతారమెత్తాడు. టికెట్ లేని ప్రయాణికుల వద్ద నగదు వసూలు చేస్తూ నిజమైన టీటీ జాన్ వెస్లీకి చిక్కాడు. అడిగితే నరసరావుపేట రైల్వేస్టేషన్‌లో దిగి పరారయ్యాడు. టీటీ ఫిర్యాదు మేరకు నరసరావుపేట ఆర్పీఎఫ్ సీఐ నాగరాజు నిందితుడిని పట్టుకుని రైల్వే ఎస్సై శ్రీనివాసనాయక్‌కు అప్పగించారు. అతనిపై కేసు నమోదు చేశారు.

రైల్లో తనిఖీలు చేస్తున ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్, ఈగల్ సభ్యులు

★ గత నెల 23న కాకినాడ నుంచి చర్లపల్లి ఎక్స్‌ప్రెస్‌లో పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ పరిధిలోని తుమ్మల చెరువు సమీపంలోకి రాగానే ఆగంతుకులు సిగ్నల్ ట్యాపరింగ్ చేశారు. పట్టాల మధ్య ఇనుప వస్తువులు ఏర్పాటు చేసి సిగ్నల్ వ్యవస్థ ఆపేశారు. పైలట్ రైలు నిలపగానే ఓ బోగిలోకి ప్రవేశించి అమలాపురానికి చెందిన మీనాక్షి మెడలో గొలుసు లాక్కుని పరారయ్యారు. అదే నెలలో నాలుగుపైనే చోరీలకు పాల్పడ్డారు. ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రత వ్యవస్థ పటిష్ఠపరచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

భద్రత పటిష్ఠం చేశాం: రైల్వే ఎస్సై శ్రీనివాస నాయక్

ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రయాణికుల రాకపోకల్లో అనుమానితులు తారసపడినా, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలు ఉన్నాయని అనుమానం వచ్చినా, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినా 139 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇస్తే సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేస్తామన్నారు. రాత్రుళ్లు సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశాం. ప్రయాణికుల భయాందోళన చెందనవసరం లేదు.

పంటల సస్యరక్షణపై అవగాహన

యడ్లపాడు: రైతులు ప్రభుత్వ అనుమతులు ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని ఏవో హరిప్రసాద్ అన్నారు. లింగారావుపాలెం, సొలస గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పత్తి, మొక్కజొన్న, కంది తదితర పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవోలు జీవన్‌నాయక్, ప్రసన్నకుమార్, వ్యవసాయ సహాయకులు వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, ALLURI RAMADEVI, W/o. Alluri Koteswara Rao, Resident at D.No. 1-70, Near Poleramma Temple, Karlakunta Village, Rompicherla Mandal, Palnadu District, (Old Guntur District) 522 615. A.P. I have Changed my name from **Jujjuri Ramadevi (Old Name) to ALLURI RAMADEVI (New Name)** for all Purpose.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

గ్రామ దేవతలకు అభిషేకం

జలాలు తీసుకొస్తున్న గ్రామస్థులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని కోరుతూ పెదకూరపాడులో బుధవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. బిందెలతో నీళ్లు తెచ్చి బొడ్రాయి, గ్రామ దేవతలు, ఆలయాల్లోని దేవతామూర్తులకు అభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ బాబు, రైతు సంఘం నేత భాష్యం ఆంజనేయులు, సీహెచ్‌సీ డైరెక్టర్ ఆంధ్ర ప్రసాద్, తెలుగు యువత నాయకుడు శివ తదితరులు పాల్గొని పూజలు చేశారు.

బంగారు ఆభరణాలు బహూకరణ

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో పల్నాటి యాదాద్రి నరసింహస్వామి ఆలయంలో కొలువైన వేంకటేశ్వరస్వామికి హైదరాబాద్‌కు చెందిన పమిడిముక్కల వెంకటరమణ, యోగలక్ష్మి దంపతులు బుధవారం సుమారు రూ.2 లక్షల విలువ చేసే కర్ణాభరణాలను సమర్పించారు. తొలుత స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంగారు ఆభరణాలను ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యులకు అందజేశారు.

ఆభరణాలను పూజారికి అందిస్తున్న వెంకటరమణ దంపతులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో, నాయుడు బజారులో చేతి పంపు మరమ్మతులకు గురైంది. నీటికి ఇబ్బంది పడుతున్నాం. - **నాగేశ్వరరావు, మాచవరం** ✔ సిబ్బందిని పంపించి, మరమ్మతులు నిర్వహిస్తాం. - **సురేష్, ఏఈ** – న్యూస్‌టుడే, మాచవరం

? నీలేశ్వరపాలెం గ్రామ పంచాయతీ భవనం వెనుక వీధిలో మురుగు కాలువలు పూడికతో నిండాయి. - **కాలనీవాసులు** ✔ వెంటనే పూడిక తీయించే ఏర్పాటు చేస్తాం. - **వంతులు నాయక్, ఇన్‌ఛార్జి కార్యదర్శి**– న్యూస్‌టుడే, అచ్చంపేట

? పల్లెగుంత ఎస్సీ కాలనీ నుంచి పొలాలకు వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. - **స్థానికులు** ✔ ఈ విషయాన్ని ఏఈ విజ్ఞాన్ ప్రసాద్‌ను దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో అక్కడకు చేరుకుని స్తంభాన్ని సరిచేశారు. – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

వాణిజ్య దుకాణాల నిర్మాణానికి రూ.2.07 కోట్లు మంజూరు

మాచర్ల (కారంపూడి): మాచర్ల మార్కెట్ కమిటీలో వాణిజ్య దుకాణాల నిర్మాణానికి రూ.2.07 కోట్లు మంజూరు చేశారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చొరవతో నిధులు కేటాయించారు. ప్రధాన ద్వారం, ఆర్చీ నిర్మాణానికి మరో రూ.7.50 లక్షలు మంజూరు చేశారు.

కరుణించని వరుణుడు

★ పొలాలన్నీ బీళ్లు
★ రైతుల ఆందోళన

గురజాల, దాచేపల్లి, న్యూస్‌టుడే

ఖరీఫ్ సీజన్ మొదలై నెలన్నర గడిచింది. ఆకాశంలో మబ్బులు ఊరిస్తూనే ఉన్నాయి.. వరుణ దేవుడు మాత్రం కరుణించడం లేదు. వర్షాలు పడకపోవడంతో పంటల సాగుకు నోచుకోలేదు. పొలాలన్నీ బీళ్లుగా కనిపిస్తున్నాయి. వివిధ పంటల సాగుకు సిద్ధంగా ఉన్న రైతులు ఆందోళనలో ఉన్నారు. అదును దాటుతున్నా పదును కావడం లేదని నిరాశ చెందుతున్నారు. కాలువల నీరుపైనే ఆశలు పెట్టుకున్నారు.

సాగుకు సిద్ధంగా భూమి

లోటు వర్షపాతం.. గురజాల రెవెన్యూ డివిజన్ పరిధిలో జూన్, జులై మాసాల్లో సరైన వర్షాలు కురవలేదు. జూన్‌లో 73 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 33 మి.మీ. మాత్రమే కురిసింది. అలాగే జులైలో సాధారణ వర్షపాతం 64.79 మి.మీ.కాగా.. ఇప్పటివరకు 16.43 మి.మీ.మాత్రమే పడింది. బోర్లపై ఆధారపడి ఏప్రిల్ నెలాఖరు, మేలో పత్తి సాగు చేశారు. ప్రస్తుతం వర్షాభావంతో బోర్లు అడుగంటి, పత్తికి నీరు అందక ఎండిపోతోంది.

రైతన్న నిరీక్షణ.. గురజాల రెవెన్యూ డివిజన్‌లో ప్రధానంగా పత్తి, మిరప, వరి సాగు చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో 45 వేల హెక్టార్లలో పత్తి సాగు కావాల్సి ఉండగా.. బోర్ల కింద మాత్రమే 15 వేల హెక్టార్లలో పంట వేశారు. 30 వేల హెక్టార్లు బీడుగానే ఉంది. ఇతర పంటల పరిస్థితి అంతే. రైతులు మే నెల నుంచే వేసవి దుక్కులు చేశారు. విత్తనం, ఎరువులు సమకూర్చుకున్నారు. వర్షం కురిసిన వెంటనే మరోసారి దుక్కి చేసి, విత్తనం వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అంతా వరుణుడి జాడ కోసం ఎదురుచూస్తున్నారు.

దిక్కుతోచని పరిస్థితి

గతేడాది ఖరీఫ్ ప్రారంభంలోనే వర్షాలు కురిశాయి. పంటలు కూడా బాగా పండాయి. ఈసారి వాతావరణం భిన్నంగా ఉంది. వర్షాలు పడలేదు. ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. కౌలు రైతులు ముందస్తుగా కౌలు చెల్లించి భూములు సిద్ధం చేసుకున్నారు. దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. - **రొల్ల శ్రీనివాసరావు, గామాలపాడు**

ప్రభుత్వమే ఆదుకోవాలి

నాకు రెండెకరాల సొంతభూమి ఉంది. దానికితోడు ఎకరం రూ.17,000 ముందస్తుగా చెల్లించి కౌలుకు తీసుకున్నాం. ఇప్పటివరకు విత్తనం, ఎరువులకు రూ.6,000 వరకు ఖర్చు చేశా. పంట కాలం మించిపోతోంది. ఇప్పుడు పంట వేసినా దిగుబడి వస్తుందన్న నమ్మకం లేదు. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి. - **ఆరే వెంకటేశ్వర్లు, దాచేపల్లి**


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఛైర్మన్ నాగార్జున, పక్కన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

మునగోడు సంఘ ఛైర్మన్‌గా నాగార్జున ప్రమాణస్వీకారం

అమరావతి, న్యూస్‌టుడే: సహకార సంఘాల్లో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేలా సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. బుధవారం మునగోడు పీఏసీఎస్‌లో నూతన ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఛైర్మన్‌గా లింగాపురానికి చెందిన నాగోతు నాగార్జున, డైరెక్టర్లుగా షేక్ ఖాసిం షరీఫ్ (మునగోడు), వెంగళరావు (అత్తలూరు) ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవి అలంకారం కాకుండా బాధ్యతగా భావించి సేవలందించాలన్నారు. సహకార సంఘాలు బలోపేతం చేస్తే రైతులకు మరిన్ని సేవలు అందించడానికి వీలవుతుందన్నారు. మునగోడు సంఘం ద్వారా ఎక్కువ మంది రైతులకు రుణాలు అందించి, వ్యవసాయాభివృద్ధికి సహకరించేలా నూతన సభ్యులు కృషి చేయాలన్నారు. సీఈవో సాంబశివరావు, తెదేపా నేతలు వెన్నాసాంబశివారెడ్డి, శౌరయ్య, వసంతరావు, రాజ, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

మురికి వ్యాఖ్యలను సమర్థిస్తారా?

అమరావతి, న్యూస్‌టుడే: మహిళల పట్ల వైకాపా నేతలు చేస్తున్న మురికి వ్యాఖ్యలను జగన్ సమర్థించేలా వ్యవహరిస్తున్నాడని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మునగోడులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మూడేళ్లు కళ్లు మూసుకుంటే తానే సీఎం అంటున్న జగన్ మరో ముప్పై ఏళ్లైనా అది జరగదన్న విషయం తెలుసుకోవాలన్నారు. తెదేపా నేతలు మంచినేని రాజ, వసంతరావు, షరీఫ్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పేదల ఆర్థిక ప్రగతే ధ్యేయం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: పేద కుటుంబాల ఆర్థిక ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని యార్డు మాజీ ఛైర్మన్ కాంద్రు కాశయ్య అన్నారు. బుధవారం ఆయన క్రోసూరు ఎస్టీకాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియోజకవర్గంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. నాయకులు నలజాల కోటి, మన్నెం శ్రీను, తెదేపా జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు యోహాను పాల్గొన్నారు.

గురజాలలో ప్రదర్శన నిర్వహిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు

సత్తెనపల్లిలో..

మధ్యవర్తిత్వంతో కేసులకు పరిష్కారం

గురజాల, న్యూస్‌టుడే: గురజాల కోర్టు ఆవరణలో 'దేశం కోసం మధ్యవర్తిత్వం' సెంటరును బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఆర్.శరత్‌బాబు సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సెంటరులో మధ్యవర్తిత్వం నిర్వహించి, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపనున్నారు. దీనిపై అవగాహన కల్పిస్తూ కోర్టు నుంచి గాంధీబొమ్మ సెంటరు మీదుగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, న్యాయవాదులు రామిరెడ్డి, హనుమంతరావు, సీఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో..

సత్తెనపల్లి: సుప్రీంకోర్టు ప్రవేశపెట్టిన మధ్యవర్తిత్వం విధానంతో ఎలాంటి కేసులనైనా సత్వరం పరిష్కరించుకోవచ్చని మండల న్యాయసేవా కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నూతన విధానంలో కేసుల పరిష్కారంపై చైతన్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్, ఒకటో అదనపు సివిల్ జడ్జి ప్రియదర్శిని, రెండవ అదనపు సివిల్ జడ్జి సుజన్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్, సీఐలు నాగమల్లేశ్వరరావు, కిరణ్ పాల్గొన్నారు.

మాచర్ల: కేసుల పరిష్కారంలో మధ్యవర్తుల ప్రమేయం అవసరమని, తద్వారా ఇరువర్గాలకు అనువైన పరిష్కారం దొరుకుతుందని న్యాయమూర్తి శ్రీనివాస కల్యాణ్ అన్నారు. మాచర్లలో న్యాయస్థానం నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ సీఐ ప్రభాకరరావు, న్యాయవాదులు రమేష్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: మధ్యవర్తిత్వం ద్వారా కేసులు, వివాదాలను పరిష్కరించుకునే అవకాశం కల్పించారని జూనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి ప్రవళిక చెప్పారు. మధ్యవర్తిత్వం, రాజీమార్గంపై అవగాహన కార్యక్రమం కోర్టు వద్ద నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి లోకేశ్వరి, సంయుక్త కార్యదర్శి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

నిరసన ప్రదర్శనలో మున్సిపల్ కార్మికులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ కార్మికులకు తల్లికి వందనంలాంటి సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయాలని కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి పురపాలక సంఘ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పురవీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టి జీవో 26 అమలు చేయాలని నినాదాలు చేశారు.

పిడుగురాళ్ల: పురపాలక సంఘం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు నాలుగో రోజు సమ్మె కొనసాగించారు. బుధవారం జానపాడు రోడ్డులో కార్మికులు దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు మద్దతుగా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. శిబిరానికి పీడీఎం నాయకుడు శ్రీనివాసరావు మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తుళ్లూరుకు చెందిన న్యాయవాది మోహనరావుతోపాటు ఆయన భార్యపై దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని నాలుగు కోర్టుల విధుల్ని న్యాయవాదులు బహిష్కరించి నిరసన తెలిపారు. తాలుకా కోర్టులోని న్యాయదేవత ప్రతిమవద్ద ఆందోళన నిర్వహించారు. న్యాయవాదులకు భద్రత, రక్షణ కల్పించే చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. న్యాయవాదులు చిన్నయ్య, మణిబాబు, జానీఖాజావలి, శ్రీనివాసరావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవనంలోనే పార్కింగ్

ఆసుపత్రి సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రోగులకు సౌకర్యాలు అందాల్సిన చోట ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అత్తలూరు పీహెచ్‌సీ సిబ్బంది ద్విచక్ర వాహనాన్ని ఆసుపత్రి లోపల పార్కింగ్ చేసిన దృశ్యమిది. తమ వాహనాలకు ఎండ, వాన తగలకుండా సురక్షితం చేసుకుంటున్నారు. రోగులు వచ్చిన సమయంలోనూ వాటిని బయటకు తీయడం లేదు. – న్యూస్‌టుడే, అమరావతి

దారి నిర్మించినా కష్టాలే

అధికారుల నిర్లక్ష్యం స్థానికులు, వాహన చోదకులకు శాపంగా మారింది. పల్లెగుంత ఎస్సీ కాలనీలో చక్కగా సీసీ రహదారులు నిర్మించారు. మురుగు కాలువలు నిర్మించలేదు. మురుగు వెళ్లే దారి లేక ఇళ్ల మధ్య నీరు నిలుస్తోంది. దోమల బెడద పెరుగుతోంది. మరోవైపు రోడ్డు అంచున మట్టితో చదును చేయకుండా వదిలేయడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

చెత్త తొట్టెలు నిరుపయోగం

నకరికల్లు మండలం చేజర్ల పంచాయతీలోని చెత్త సేకరణ కేంద్రం వద్ద తడి, పొడి చెత్తను వేరు చేసేందుకు వీలుగా సిమెంట్ తొట్టెలు నిర్మించారు. వాటిని వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. దానికితోడు తొట్టెలు నాసిరకంగా నిర్మించడంతో పగుళ్లు వచ్చాయి. పాలకులు, అధికారులు చొరవ తీసుకుని, వాటికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నకరికల్లు

వైకాపా నాయకుల విచారణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటన సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, ప్రజల ఆస్తుల ధ్వంసంపై నమోదైన కేసులో ఆ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు 10 మందిని బుధవారం సీఐ నాగమల్లేశ్వరరావు విచారించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నాగూర్‌మీరాన్, వైకాపా పట్టణ అధ్యక్షుడు మౌలాలితోపాటు పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుల్ని జగన్ పర్యటనకు జన సమీకరణ, ఫ్లకార్డుల ప్రదర్శన, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలో ప్రమేయంపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.

ఉపకేంద్రంలో లైన్ బ్రేకర్ ప్రారంభం

కారంపూడి, న్యూస్‌టుడే: మిరియాల గ్రామంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో గ్రామీణ అభివృద్ధి పథకం కింద రూ.కోటితో ఏర్పాటు చేసిన లైన్ బ్రేకర్‌ను బుధవారం మాచర్ల ఈఈ సింగయ్య నేతృత్వంలో ఏఈ వీరాంజనేయులు ప్రారంభించారు. ఏఈ మాట్లాడుతూ మిరియాల ఉపకేంద్రం పరిధిలోని గృహ అవసరాలకు ఇకపై 24 గంటల విద్యుత్తు సరఫరా జరుగుతుందని, ఇదే క్రమంలో వ్యవసాయానికి సరఫరా అందించేందుకు వీలుకలుగుతుందన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు రెండు మండలాలు ఎంపిక

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఎనిమిది మండలాలను ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎంపిక చేయగా, వాటిలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి, రాజుపాలెం మండలాలు ఎంపికయ్యాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం భట్లూరులో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌పై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్లో నిరంతరం డిమాండు ఉన్న నూనె పంట సాగుకు రైతులు మొగ్గు చూపాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకటరావు మాట్లాడుతూ భట్లూరులో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టి 15 ఎకరాల్లో మొక్కలు నాటామన్నారు. గోద్రెజ్ డీజీఎం మురళి, హెచ్‌వో సురేష్, యార్డు ఛైర్మన్ కోమటినేని శోభారాణి, సర్పంచి రామారావు, సంగం డెయిరీ డైరెక్టర్ శేషగిరికుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

వేల్పూరు(అచ్చంపేట): మండలంలోని వేల్పూరు ఎస్సీకాలనీలోని ప్రాథమిక పాఠశాలకు బుధవారం స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని సర్పంచి జువ్వా శంకర్, డీసీమాజీ ఛైర్మన్ గోవిందరావు, పెదనాగయ్య తదితరులు అందజేశారు. 63 మందికి సామగ్రి అందజేసినట్లు స్నేహహస్తాలు ప్రతినిధి కరిముల్లాబాబు తెలిపారు.

రెంటచింతల: దత్తత గ్రామాల్లో విద్యాభివృద్ధికి పరాశక్తి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సంస్థ ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు తెలిపారు. బుధవారం జెట్టిపాలెం, మల్లవరం, గోలి, పశర్లపాడు పాఠశాలకు చెందిన 560 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, ఆట వస్తువులు సుమారు రూ.1.20 లక్షల విలువ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్లు రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరావు, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అసంతృప్తి

రెంటచింతల, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యంపై ఐవీఆర్ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదుల మేరకు పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు హాజరు కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయ సమాచారం పంపింది. తుమృకోట, జెట్టిపాలెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని సర్వేలో తేలింది. తక్షణమే రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ వీడియో సమావేశానికి గురువారం హాజరు కావాలని ఆదేశించారు. ఎంపీడీవో శ్రీనివాసులు కూడా పాల్గొనాలని సూచించారు.

జూద కేంద్రంపై దాడి

కారంపూడి, న్యూస్‌టుడే: మండలంలోని చింతపల్లి గ్రామ శివారుల్లోని జూద స్థావరంపై పోలీసులు దాడులు చేసి 17 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై వాసు వివరాల ప్రకారం.. చింతపల్లి శివారులోని పొలాల్లో జూదం ఆడుతున్నట్లు సమాచారం వచ్చిందని, బుధవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించామన్నారు. నిందితుల నుంచి రూ.1,70,500, ఏడు ద్విచక్ర వాహనాలు, కారు, 17 చరవాణులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని గురజాల కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు.

విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టండి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ప్రతి పిల్లవాడికి చదవటం రాయటం నేర్పించాలని జిల్లా విద్యాధికారిణి చంద్రకళ ఉపాధ్యాయులకు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని లెనిన్‌నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను డీఈవో సందర్శించారు. ఆమె తరగతుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చదవలేని విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా నేర్పించాలని సూచించారు. పల్నాడులోని కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విలేకరులు అడగ్గా.. వెల్దుర్తి మండలంలో 32 మంది వాలంటీర్లను నియమించామని, ఎక్కడైనా ఖాళీలు ఉంటే ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. ఎంఈవో శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం

దాచేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని 6, 7, 8 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏడాది కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను అందజేశారు. తెదేపా మండల కన్వీనర్ బద్రి, తంగెళ్ల శ్రీను, నయూబ్ అబ్దుల్లా, బాలయ్య, నారాయణ, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు అమ్మితే చర్యలు

గురజాల, న్యూస్‌టుడే: నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ సీఐ అపర్ణ అన్నారు. గురజాలలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని రూ.1.33 కోట్ల విత్తనాల విక్రయాలను నిలుపుదల చేశారు. తనిఖీల్లో వ్యవసాయ కమిషనరేట్ సహాయ సంచాలకులు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: రెంటచింతలలో రెండు విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు బుధవారం రాత్రి తనిఖీ చేశారు. ఏడీఏ కన్నయ్య, సీఐ అపర్ణ, ఏవోలు వేణుగోపాల్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

దుర్గి: దుర్గిలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారం నిల్వలు ఉన్నాయా లేవా, అనుమతిలేని ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఏవైనా విక్రయిస్తున్నారా అనే కోణంలో ఆరా తీశారు.

మాచర్ల: మాచర్లలోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఏవోలు కన్నయ్య, పాపకుమారి, జగదీశ్వరరెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఈనాడు
పార్వతీపురం మన్యం
గురువారం జులై 17, 2025

నిలువెత్తు పునాదులు.. నిర్లక్ష్యపు ఆనవాళ్లు!



ఈ చిత్రం చూసి ఇదేదో అడవి అనుకుంటున్నారా.. కాదండీ సాలూరు పట్టణంలో పేదలకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించిన గుమడాం లేఅవుట్-5. ఇక్కడ 1337 మందికి 2020లో పట్టాలిచ్చారు. ఐదులో ఏడిళ్లు మాత్రమే పూర్తయ్యాయి. పనులు చేయకుంటే రద్దు చేస్తామని చెప్పడంతో 570 వరకు పునాదులు వేశారు. తర్వాత వదిలేశారు. మౌలిక సదుపాయాలు లేక, అనువైన ప్రాంతం కాకపోవడంతో నిర్మాణాలకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఖాళీ స్థలాలు, పునాదుల్లో మొక్కలు, ముళ్ల పొదలు పెరిగి లేఅవుట్ ఆనవాళ్లే కనిపించడం లేదు. గతంలో చేసిన వాటికి నిధులు చెల్లించక గుత్తేదారులు పనులు నిలిపేశారు. కొత్తగా ప్రతిపాదనలు చేస్తామని పుర కమిషనర్ ప్రసాద్ తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

గురుకులాల్లో 160 అదనపు సీట్లు

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలల్లో అదనపు సీట్లను గురుకుల సొసైటీ మంజూరు చేసింది. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని భద్రగిరి, పి.కోనవలస గురుకుల జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో బాలురకు 40, బాలికలకు 40 వంతున పెంచారు. సీతంపేట బాలికల గురుకులంలో ఎంపీసీకి 30, బైపీసీకి 30 సీట్లను అదనంగా కేటాయించారు. హెచ్ఈసీ, సీఈసీ గ్రూపుల్లో భద్రగిరి, పి.కోనవలసలో బాలబాలికలకు పదేసి చొప్పున కేటాయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఆయా కళాశాలల ప్రధానాచార్యులు, జిల్లాకు ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు.

ఒంట్లో ఉప్పెన

న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

'మీ టూత్ పేస్ట్‌లో ఉప్పుందా'.. వాణిజ్య ప్రకటనల్లో వినిపించే మాటలివి. పేస్ట్ విషయం కాసేపు పక్కన పెడితే.. ఆహారంలో మాత్రం అధికంగా ఉంటోంది. మోతాదుకు మించి వినియోగిస్తున్నారని ఐసీఎంఆర్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ(ఎన్ఐఈ) తాజాగా స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఓ వ్యక్తి రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు వాడాలి. కానీ మన దేశంలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లో కలిపి సరాసరి 7.4 గ్రా. తినేస్తున్నారు. దీంతో ముప్పు వెంటాడుతోంది.

2021 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 53,718 రక్తపోటు కేసులు నమోదయ్యాయి. మధుమేహం బాధితులు 24,659 మంది నమోదయ్యారు. వీరిలో 5 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా అయోడిన్ లోపం, అధిక ఉప్పు కారణంగా ఆయా వ్యాధులకు గురయ్యారని వైద్యారోగ్యశాఖ చెబుతోంది.

నాణ్యత ఎంత..

కొంతమంది ఉప్పు తక్కువగా తీసుకున్నా వ్యాధుల ముప్పు ఎదుర్కొంటున్నారు. దీనికి కారణం నాణ్యత లేకపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మనం అధిక మొత్తంలో రిఫైన్డ్ చేసిన లేదా సాధారణ ఉప్పును వినియోగిస్తాం. ఇందులో 97-99 శాతం సోడియం క్లోరైడ్ ఉంటుంది. కాబట్టి లైట్ సాల్ట్ లేదా సోడియం సాల్ట్‌ను తీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయోడైజ్డ్ ప్రక్రియ పూర్తయిన దానిని వినియోగిస్తే మరింత మేలని.. మెదడు అభివృద్ధికి ఇది దోహదపడుతుందని.. అయోడిన్ లోపాన్ని నివారిస్తుందని చెబుతున్నారు.

ఇబ్బందులివీ..

★ అధికంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు దరిచేరుతాయి. వ్యాధి నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుంది. ★ మూత్ర పిండాలు ఇబ్బందికి గురవుతాయి ★ కడుపులోని పలు అవయవాలను క్యాన్సర్ వెంటాడుతుంది.

జిల్లాలో పర్యవేక్షణేదీ..

జిల్లాలో నాణ్యత, అయోడిన్ పరీక్షలు చేపట్టేందుకు గతంలో ఏఎన్ఎంలు పనిచేసే వారు. ప్రస్తుతం ఎంఎల్‌హెచ్‌పీలకు ఆ బాధ్యతను అప్పగించారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో నెలకు కనీసం 25 నమూనాలను పరిశీలించాలి. లోపాలను గుర్తించి, ఉన్నతాధికారులకు తెలియజేయాలి. ఆయా నివేదికల ఆధారంగా వారు ప్రజలకు జాగ్రత్తలు సూచిస్తారు. ఈ ప్రక్రియ సాగడం లేదు.

సమపాళ్లలో ఉండాల్సిందే..

ఉప్పును తగిన మోతాదులో వాడాలి. ఎక్కువైనా, తక్కువైనా ఇబ్బందే. గతంలో అయోడిన్ లోపం వెంటాడేది. వంటల్లో ఎక్కువగా వినియోగిస్తే ముప్పు తప్పదు. అయోడిన్‌తో కూడిన ఉప్పును వాడితే మేలు. మా దగ్గరకు వచ్చే రోగుల్లో కొందరు ఈ లోపంతో బాధపడుతున్నవారే.

- జి.మురళీకృష్ణ, ఎన్‌సీడీ సెల్ వైద్యాధికారి

అవగాహన కార్యక్రమాలు చేపడతాం

అయోడిన్ పరీక్షల కోసం ప్రత్యేకంగా ఒక విభాగం ఉంది. క్షేత్రస్థాయిలో కచ్చితమైన నమూనాలు తీసుకోవాలని ఆదేశిస్తాం. ఉప్పుతో పాటు ఆహారం, భూగర్భ జలాలను కూడా పరిశీలిస్తాం. ప్రభుత్వం నుంచి వచ్చే కిట్ల ద్వారా ఆయా పరీక్షలు జరుగుతాయి. ప్రక్రియను ముమ్మరం చేస్తాం. ఫలితాల ఆధారంగా అవగాహన కార్యక్రమాలు చేపడతాం.

- ఎస్.జీవనరాణి, డీఎంహెచ్‌వో

విద్యకు వనరులు

కేంద్రాలకు రూ.70 వేల చొప్పున కేటాయింపు

కొత్తవలస, న్యూస్‌టుడే: మండల విద్యా వనరుల కేంద్రాల(ఎమ్మార్సీలు)కు కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు విడుదల చేసింది. ఈమేరకు సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రొసీడింగ్స్ జారీ చేశారు. కేంద్రానికి రూ.70 వేలు చొప్పున మంజూరయ్యాయి. విజయనగరం జిల్లాలోని 27 కేంద్రాలకు రూ.18.9 లక్షలు, పార్వతీపురం మన్యం జిల్లాలోని 15 కేంద్రాలకు రూ.10.5 లక్షలు మంజూరు చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వరుసగా రెండేళ్లు ఈ గ్రాంటు ఎగ్గొట్టారు. ఫలితంగా ఎమ్మార్సీల నిర్వహణకు ఎంఈవోలు సొంత నగదు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నిధులిచ్చింది. ఇప్పుడు రెండో ఏడాదీ మంజూరు చేసింది.

వినియోగం ఇలా...

మంజూరు చేసిన ఈ నిధుల్లో నిర్వహణ ఖర్చుల కింద రూ.20 వేలు, టీఎల్ఎం గ్రాంటుగా రూ.15 వేలు, సమావేశాలు, రవాణా ఛార్జీల కింద రూ.15 వేలు, కంటింజెన్సీ గ్రాంటుగా రూ.20 వేలు కేటాయించారు.

◆ నిర్వహణ ఖర్చుల నుంచి ఎమ్మార్సీ భవనం విద్యుత్తు ఛార్జీలు, మరుగుదొడ్ల నిర్వహణ, కంప్యూటర్లు, కార్యాలయ పరికరాల మరమ్మతులు-నిర్వహణకు ఇస్తారు.

◆ టీఎల్ఎం గ్రాంటు నుంచి రిఫరెన్స్ గ్రంథాలయ పుస్తకాలు, మ్యాగజైన్లు, పత్రికలకు వెచ్చించొచ్చు.

◆ టీఎల్ఎం కొనుగోలు, మండల స్థాయి ఫెయిర్లు, క్విజ్ పోటీల నిర్వహణ, ల్యాబ్ పరికరాల కొనుగోలుకు.. వినియోగించడానికి అవకాశం కల్పించారు.

◆ రవాణా గ్రాంటు నుంచి సబ్జెక్టు మేటర్ ఎక్స్‌పర్ట్‌ల రవాణా భత్యం, పాఠశాలల సందర్శనకు ఛార్జీలు, ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశాలకు వినియోగించవచ్చు.

◆ కంటిన్‌జెంట్ గ్రాంటు నుంచి అంతర్జాల ఛార్జీల చెల్లింపు, స్టేషనరీ కొనుగోలు, ఎమ్మార్సీ భవనం గచ్చులు-కిటికీల మరమ్మతులు, సమావేశాలకు వినియోగించొచ్చు.

ఎరువు.. గుండె బరువు!

నకిలీ, కృత్రిమ కొరతతో రైతన్నకు యాతన

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, మక్కువ

ఎక్కడా ఎరువుల కొరత లేదు.. కావాల్సినంత ఉందని అధికారులు చెబుతుంటే.. రైతులు మాత్రం కాళ్లరిగేలా ఆర్ఎస్‌కేలు, పీఏసీఎస్‌ల చుట్టూ తిరుగుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అన్నదాత వాపోతున్నాడు. హలధారి అవసరాన్ని అదనుగా చేసుకొని కొందరు నకిలీ సరకు తీసుకొస్తున్నారు.

ఈ ఖరీఫ్ సీజన్‌కు 45,277 టన్నుల ఎరువు జిల్లాకు కేటాయించారు. జులై నెలాఖరు వరకు 11,327 టన్నుల యూరియా అవసరం అవుతుందని అంచనా వేశారు. నేటికి 10,084 టన్నులు సరఫరా చేయగా.. 6,972 టన్నులు వినియోగించుకున్నారు. మరో 3,112 టన్నులు అందుబాటులో ఉందని అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

మక్కువ మండలం సన్యాసిరాజుపురంలో నకిలీ ఎరువు(పాతచిత్రం)

దాడుల్లో పట్టుబడుతున్న సరకు..

రైతుల అవసరం దృష్ట్యా కొందరు వ్యాపారులు నకిలీ సరకు పట్టుకొస్తున్నారు. వ్యవసాయ శాఖ, విజిలెన్స్ సిబ్బంది దాడులు నిర్వహించి నిల్వలను గుర్తిస్తున్నారు. ఇటీవల మక్కువ మండలం శంబర గ్రామంలో లెక్కల్లో తేడాలు రావడంతో అధికారులు రూ.28 లక్షల విలువైన ఎరువులను సీజ్ చేశారు. గతంలోనూ ఇలా పలుచోట్ల స్వాధీనం చేసుకున్నారు.

పట్టుకున్నా ఏం లాభం..

విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు నకిలీవని గుర్తిస్తే నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తారు. దీనికి కొంత సమయం తీసుకోవడం, రుజువయ్యాక కేసులు తేలకపోవడంతో పెద్ద ఉపయోగం ఉండటం లేదు. 2010-24 మధ్య 69 నకిలీ నమూనాలు సేకరించి కేసులు వేశారు. వీటిలో 61 కోర్టు వరకు వెళ్లాయి. 10 ఫలితాలు రాగా, 51 వివిధ దశల్లో ఉన్నాయి.

2010-24 మధ్య దుకాణాలపై నమోదైన కేసులు..

అంశం	6ఎ	క్రిమినల్
విత్తనాలు	10	4
ఎరువులు	20	-
క్రిమిసంహారక మందులు	-	3

తనిఖీలు ముమ్మరం...: జిల్లాలో ఎరువుల కొరత లేదు. అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయి. అధిక ధరలకు ఎరువులు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవు. ఎక్కడైనా ఇబ్బంది ఎదురవుతున్నట్లు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం.

- రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయాధికారి

సొంతింట్లో లబ్ధిదారులు పండగ చేసుకోవాలి

టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్

సాలూరులో టిడ్కో గృహాల మురుగునీటి వ్యవస్థ పరిశీలిస్తున్న అజయ్‌కుమార్

సాలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో టిడ్కో గృహాల నిర్మాణ పనులు పూర్తిచేస్తామని, నగదు చెల్లించిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, వచ్చే సంక్రాంతికి పేదలు సొంతింట్లో పండగ చేసుకోవాలనేదే ప్రభుత్వ ధ్యేయమని టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. సాలూరు పట్టణం చంద్రంపేట సమీపంలో నిర్మిస్తున్న టిడ్కో గృహ సముదాయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక టిడ్కో లబ్ధిదారుల కష్టాలు తెలుసుకుని, నిధులు సమీకరించి లబ్ధిదారుల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. తక్కువ నిధులు అవసరమైన చోట పనులు వేగవంతం చేశామన్నారు. గతంలో డీడీలు కట్టిన వారికి తిరిగి డబ్బులిప్పిస్తామని చెప్పారు. ఇల్లు రద్దయినవారికీ న్యాయం చేసేలా యోచిస్తున్నామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ, కాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పి.యశస్వి, టిడ్కో అధికారులు ఉన్నారు.

విద్యార్థినుల థింసా నృత్యాన్ని తిలకిస్తున్న మంత్రి సంధ్యారాణి

గిరి గ్రామాలకు త్వరలో రహదారులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శిలాఫలకాలు వేసి వెళ్లిపోయే పార్టీల నాయకులం కాదని.. అభివృద్ధి చేసి చూపిస్తున్నామని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మండలంలోని కురుకుట్టి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దిగువకాశాయవలస, ఎగువకాశాయవలస, సొంపిగాం తదితర గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, త్వరలో మంజూరవుతాయని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మారుమూల పల్లెలకు రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో సెల్‌టవర్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మూడు గొంతులు కలిసేనా?

జీవో- 3పై గి.సం.శాఖ డైరెక్టరు సమావేశం నేడు

న్యూస్‌టుడే, పార్వతీపురం

జీవో నంబరు మూడుకు ప్రత్యామ్నాయంగా గిరిజనుల ఆలోచనలు తెలుసుకొని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ సంస్థ డైరెక్టరు సదాభార్గవి ఆధ్వర్యంలో గురువారం పార్వతీపురం ఐటీడీఏలో ప్రత్యేక సమావేశం జరగనుంది. దీనిపై గిరిజన సంఘాల నాయకులతో ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ మంగళవారం ముందస్తుగా సమావేశం నిర్వహించారు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే.. జిల్లాలో ప్రత్యేక పరిస్థితులున్నాయి. షెడ్యూల్డు, సబ్‌ప్లాన్, మైదాన ప్రాంతాల్లో గిరిజనులు నివసిస్తున్నారు. వీరి మధ్య ఈ జీవోపై మూడు భిన్నాభిప్రాయాలున్నాయి. ఈ నేపథ్యంలో మూడు ప్రాంతాల వారు ఏకస్వరం వినిపించే అవకాశం ఏ మేరకు ఉందనే విషయం తేలాల్సి ఉంది.

జిల్లాలో 2011 లెక్కల ప్రకారం మొత్తం గిరిజన జనాభా 2,56,697 మంది. ఇటీవల నిర్వహించిన పీఎం జనమన్ తదితర సర్వేల్లో 1.10 లక్షల మంది షెడ్యూల్డు ప్రాంత గిరిజనులు ఉన్నట్లు గుర్తించారు. షెడ్యూల్డు ప్రాంతాల్లోని శతశాతం నియామకాలు, ఉన్నతుల్లో ఆ ప్రాంత గిరిజనులకు మాత్రమే అవకాశం కల్పించాలనేది జీవో 3 ప్రధాన సారాంశం. ఎక్కడా 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయకూడదనే కారణంగా సుప్రీం కోర్టు ఈ ఉత్తర్వులను రద్దు చేసింది. దీన్ని యథావిధిగా.., ప్రత్యామ్నాయ మార్గాల్లో గానీ అమలు చేయాలని షెడ్యూల్డు ప్రాంత గిరిజనులు డిమాండు చేస్తున్నారు. దీనిపైనే ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

షెడ్యూల్డుగా గుర్తించాలని పలువురి విన్నపం

ఉప ప్రణాళిక మండలాల్లో ఉన్నప్పటికీ షెడ్యూల్డు ప్రాంత గిరిజనులుగా గుర్తింపు లేకపోవడం వల్ల కొందరు ఇప్పటికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. ఈ నష్టాన్ని భర్తీ చేయాలని వారు కోరుతున్నారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని ఎనిమిది మండలాలు, సీతంపేట ఐటీడీఏ పరిధిలో సీతంపేట, భామిని, వీరఘట్టం మండలాలు పూర్తిగా షెడ్యూల్డు ప్రాంతంగానే పరిగణించాలని కోరుతున్నారు. ఇలాగైతే జీవో నంబరు 3 వర్తిస్తుందని అభిప్రాయపడుతున్నారు. ◆ మైదాన ప్రాంతాల్లో ప్రధానంగా పీవీటీజీ గిరిజనులుగా గుర్తింపు ఉన్న గదబ, ఎరుకల, కొండదొర వంటి తెగలు ఉంటాయి. ఈ జీవో వల్ల వీరికి ప్రయోజనం లేదు. అందువల్ల ఈ విషయంపై వీరి వాదన.. మిగిలిన రెండు వర్గాలకు భిన్నంగా ఉండే అవకాశముంది.

అమ్మాయి.. నవ్యదారుల్లో నడిచేయ్..!

బాలికల నైపుణ్య శిక్షణకు ఏర్పాట్లు

న్యూస్‌టుడే- పార్వతీపురం

కౌమార బాలికలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి.. భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించేలా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం 'నవ్య' పథకాన్ని రూపొందించింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని జిల్లాల్లోనే దీన్ని అమలుచేయాలని నిర్ణయించారు. మన రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లాలో శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని గుమ్మలక్ష్మీపురంలోని యువశిక్షణా కేంద్రం (వైటీసీ)లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అధికారులు అవసరమైన చర్యలు ప్రారంభించారు.

ఈ కార్యక్రమం అమలు చేస్తున్న ప్రతి చోటా పాలిటెక్నికల్ కళాశాలల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్దేశించారు. నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వేతర సంస్థలకు అప్పగించారు. జిల్లాలో మాత్రం ఇది సాధ్యపడలేదు. పాలిటెక్నికల్ కళాశాలలో శిక్షణ ఇచ్చేందుకు అన్నీ అనుకూలంగా ఉన్నా.. బాలికలకు వసతి సౌకర్యం కల్పించడానికి అనువైన పరిస్థితులు లేవు. దీంతో ప్రభుత్వ యంత్రాంగమే నిర్వహించేలా చర్యలు తీసుకుంది. కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని గుమ్మలక్ష్మీపురం వైటీసీని ఎంపిక చేశారు. ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గ బుధవారం దీనికి సంబంధించి అనుమతులు తీసుకున్నారు.

శిక్షణకు సిద్ధం చేస్తున్న భద్రగిరిలోని వైటీసీ

ఇప్పటివరకు 60 మంది ఎంపిక

★ చదువుకు మధ్యలో స్వస్తిచెప్పిన కౌమార బాలికలను గుర్తించి, వారికి శిక్షణ ఇవ్వాలనేది ఈ కార్యక్రమం ఉద్దేశం. ★ జిల్లాలో ఇప్పటి వరకు 60 మందిని ఎంపిక చేశారు. ★ సాంకేతిక విభాగాల్లో పనిచేసే అనుభవం పొందేందుకు వీలుగా కంప్యూటరు కోర్సులు నేర్పించాలని కేంద్రం సూచిస్తోంది. ★ స్థానికులు మాత్రం కుట్టు శిక్షణనే కోరుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు.

వివరాలు సమర్పించాం..

కౌమార బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సమాచారాన్ని సంబంధిత అధికారులకు సమర్పించాం. త్వరలోనే శిక్షణలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. కార్యక్రమం నిత్యం కొనసాగుతుంది. మరింత మందిని గుర్తించే ప్రక్రియ చేపడుతున్నాం. వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడమే లక్ష్యం. – టి.కనకదుర్గ, పీడీ, ఐసీడీఎస్

అతివలకు అండగా వన్‌స్టాప్ కేంద్రం

దస్త్రాలు పరిశీలిస్తున్న ఏఎస్పీ అంకిత సురాన, డీఆర్వో హేమలత

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: హింసకు గురైన మహిళలకు వన్‌స్టాప్ కేంద్రం అండగా నిలుస్తుందని ఏఎస్పీ అంకిత సురాన తెలిపారు. బుధవారం డీఆర్వో హేమలత, ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గతో కలిసి పట్టణంలోని కేంద్రాన్ని సందర్శించారు. దస్త్రాలు పరిశీలించారు. అందుతున్న సేవలపై ఆరా తీశారు. పోక్సో కేసుల బాధితులకు ఎటువంటి సేవలు అందిస్తున్నారో తెలుసుకున్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళల రక్షణ కోసం అంతర్గత ఫిర్యాదుల స్వీకరణ కమిటీల విషయం మాట్లాడారు. ఇప్పటివరకు 435 కమిటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని ఏఎస్పీ ఆదేశించారు. కేంద్రం పరిపాలన అధికారిణి శాంతికుమారి, కౌన్సిలర్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో 250 మెట్రిక్ టన్నుల దాణా

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పశుదాణాను వినియోగించి పాడి రైతులు అధిక పాల దిగుబడి సాధించవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్.మన్మథరావు తెలిపారు. బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయం తరువాత రైతులు పశుపోషణపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో 250 మెట్రిక్ టన్నుల పశుదాణా 50 శాతం రాయితీపై పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు. 50 కిలోల దాణాకు రాయితీ పోనూ రూ.555 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఆన్‌లైన్‌లోనే నగదు చెల్లించి, రసీదు చూపిస్తే జిల్లాలోని అన్ని పశువైద్య కేంద్రాలు, ఆసుపత్రుల వద్ద దాణా లభిస్తుందన్నారు. ఒకరికి మూడు బస్తాల వరకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఈ వృద్ధురాలు.. పింఛనుకు అర్హురాలు

గజలక్ష్మి

ఈనాడు కథనానికి స్పందన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణంలోని కస్పావీధికి చెందిన దార గజలక్ష్మి ఎట్టకేలకు వితంతు పింఛనుకు అర్హురాలైంది. ఈమె ఆధార్ కార్డుకు 17 విద్యుత్తు సర్వీసులు అనుసంధానం అయినట్లు రికార్డులు చూపడంతో పింఛనుకు అనర్హురాలుగా చేశారు. దీంతో ఈమె పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈ నెల 13న '17 విద్యుత్తు మీటర్లు ఆమెవేనట.. పింఛను ఇవ్వరట' శీర్షికన ఇచ్చిన కథనంపై ట్రాన్స్‌కో ఏఈ శ్యామ్ స్పందించారు. ఈ వృద్ధురాలి ఆధార్‌కు అనుసంధానమైన విద్యుత్తు మీటర్లు ఎవరెవరి పేర్లతో ఉన్నాయో గుర్తించారు. పట్టణంలో పలు వీధుల్లో ఉన్న 16 మంది విద్యుత్తు వినియోగదారుల ఇళ్లకు సిబ్బందితో వెళ్లి వారి ఆధార్ వివరాలు సేకరించి, ఈమె పేరిట అనుసంధానమైనవి తొలగించారు. ప్రస్తుతం ఈమె పేరిట ఒక్క విద్యుత్తు మీటరే ఉందని, సమస్య పరిష్కారమైందని ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు.

విప్‌పై అనుచిత వ్యాఖ్యలు: మహిళపై కేసు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన మహిళపై కేసు నమోదు చేశారు. జియ్యమ్మవలస ఎస్సై ఎన్.ప్రశాంత్‌కుమార్ వివరాల ప్రకారం.. మండలంలోని తురకనాయుడువలస గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త ఎత్తిలి మణి ఇటీవల సామాజిక మాధ్యమంలో విప్ జగదీశ్వరిపై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టారు. ఇలాంటి పోస్టులతో గ్రామాల్లో గొడవలు జరిగి, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని గరుగుబిల్లి మండలానికి చెందిన కూటమి నాయకుడు అశోక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కష్టం బారెడు.. ఫలితం మూరెడు

గిరిజన ఉత్పత్తులకు దక్కని ధర

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

గిరివాసుల కష్టానికి ఫలితం మాత్రం దక్కడం లేదు. సరైన మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో పండించిన పంటంతా దళారుల పాలవుతోంది. ప్రభుత్వం గతంలో ప్రోసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉత్పత్తులకు ధరతో పాటు యువతకు ఉపాధి కల్పించాలని ప్రయత్నించినా అడుగులు ముందుకు పడక అవస్థలు మిగులుతున్నాయి.

మన్యంలో ఏటా రూ.కోట్ల విలువైన పంటలు పండుతున్నా ప్రభుత్వం మార్కెటింగ్‌పై దృష్టి సారించడం లేదు. సీతంపేట ప్రాంతంలో జీడి, పసుపు ప్రోసెసింగ్ చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో అలాంటి ప్రక్రియ లేదు. వన్‌దన్ కేంద్రాలు 52 వరకు ఏర్పాటు చేసినా ఆశించిన ఫలితాలు రావడంలేదు. జిల్లాలో జీడి 60 వేల ఎకరాలు, అరటి 10 వేలు, అనాస 7 వేలు, మామిడి 1,400, సీతాఫలం 500, పసుపు 500, పనస 200, చింత 200 ఎకరాల్లో సాగవుతున్నాయి. వీటితో ఉత్పత్తులు తయారు చేస్తే మేలు జరుగుతుంది.

సీతంపేట సంతలో అనాస విక్రయాలు

అలా వదిలేశారంతే..

జీడి పిక్కలు కొనుగోలు చేసి ప్రోసెసింగ్ చేయాలన్న ఉద్దేశంతో ఐటీడీఏ పరిధిలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, సాలూరు, మక్కువ ప్రాంతాల్లో కేంద్రాలను గతంలో నిర్మించారు. యువతకు శిక్షణ ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది. రూ.లక్షల వ్యయంతో సమకూర్చిన పరికరాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం పార్వతీపురంలో రూ.2.50 కోట్లతో మరో కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు.

దళారులకే ధర..

100 కాయలుండే సీతాఫలం బుట్ట మైదాన ప్రాంతాల్లో రూ.700 నుంచి 900 మధ్య పలకగా ఏజెన్సీలో రూ.300-400కే దళారులు కొంటున్నారు. ప్రస్తుతం సీతంపేటలో అనాస విస్తారంగా పండుతోంది. సంతలో కాయను రూ.7-10 మధ్య కొని బయట మార్కెట్లో రూ.20-30కి అమ్ముతున్నారు. దీంతో కొండల పైనుంచి కాలినడకన సంతలకు తీసుకొస్తున్న గిరిజనులకు కష్టమే మిగులుతోంది.

అమ్మకాలకు అవకాశం..

అనాస అమ్మకాలకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, మన్యంలోని రైతు బజార్లలో 20 స్టాళ్లు ఏర్పాటు చేశాం. కిలో రూ.30 నుంచి రూ.40 వరకు అమ్మొచ్చు. సీతంపేట, పార్వతీపురంలో జీడి ప్రోసెసింగ్ కేంద్రాలు నడుస్తున్నాయి. అరటి, పసుపు పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉంది.

– క్రాంతికుమార్, ఇన్‌ఛార్జి డీహెచ్‌వో



(c) eenadu

అన్నలా.. అండగా

క్యాంటీన్లతో నిరుద్యోగులకు మేలు

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం విద్యల నగరంగా ఎదిగింది. ఇక్కడ నిత్యం వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగులు కనిపిస్తారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. వీరిలో చాలామంది నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చిన వారే. గదులను అద్దెకు తీసుకుని, వంటలు చేసుకుంటూ ఉండాల్సిన పరిస్థితి. ఈక్రమంలో వారికి అన్న క్యాంటీన్లు అండగా నిలుస్తున్నాయి. మూడు పూటలా ఆకలి తీరా తింటూ చదువులపై శ్రద్ధ పెడుతున్నారు.

విజయనగరంలోని అన్న క్యాంటీన్‌లో భోజనం చేసేందుకు వచ్చిన యువత

రూ.15కే లభ్యం..: పూటకు రూ.5 చెల్లిస్తే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం అందిస్తున్నారు. విజయనగరంలోని మూడు ప్రాంతాలతో పాటు బొబ్బిలి, నెల్లిమర్ల, పార్వతీపురం, పాలకొండ, రాజాంలో కొనసాగుతున్నాయి. సాలూరులో త్వరలో అందుబాటులోకి రానుంది. ఆయా ప్రాంతాలన్నింటిలో నిత్యం 8,950 మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. వీరిలో అధిక శాతం మంది నిరుద్యోగులు ఉంటున్నారని **విశాఖ రీజియన్ ఆర్డీ రవీంద్ర** 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పరిశుభ్రత పాటించేలా, నాణ్యమైన పదార్థాలు అందేలా కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశామని, రోజూ తనిఖీ చేయాలని సూచించామన్నారు.

ఆ ఖర్చు తగ్గింది..



విజయనగరంలో అద్దె గదిలో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. బీఎస్సీ పూర్తయ్యాక రెండేళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నా. గతంలో అద్దెతో పాటు అల్పాహారం, భోజనాల కోసం రూ.7 వేల వరకు ఖర్చయ్యేది. ప్రస్తుతం అన్నింటికి కలిపి రూ.3 వేలు సరిపోతోంది. రోజూ ప్రకాశం పార్కు సమీపంలోని క్యాంటీన్‌కు వెళ్తున్నా. నెలకు రూ.450 సరిపోతోంది. వంట కష్టాలు కూడా దూరమయ్యాయి.

– కె.సంతోష్, కోటబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా

రుచికరంగా ఉంటున్నాయి..

నా స్నేహితులతో పాటు మూడేళ్లుగా ఇక్కడే ఉంటున్నా. గతంలో ఉద్యోగ ప్రకటనలు వచ్చిన సమయంలో వంట చేసుకునేందుకు సమయం ఉండేది కాదు. కోచింగ్ సెంటర్ల నుంచి వచ్చాక ఏదుంటే అదే తినేవాళ్లం. లేకుంటే బయటకు వెళ్లే వాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ క్యాంటీన్లు వచ్చాక వంట ధ్యాసే లేదు. ఏదో ఒక సమయంలో అక్కడికి వెళ్లి తినేసి వస్తున్నాం. రుచికరంగా ఆహార పదార్థాలు అందిస్తున్నారు.

– కె.గుప్తేష్, సాలూరు

విద్యార్థులకూ ఉపయోగం..

బీఎస్సీ పూర్తి చేశా. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం గతంలో కాకినాడలో కోచింగ్ తీసుకున్నా. కొన్ని నెలలుగా నగరంలో ఉంటున్నా. నాలాంటి నిరుద్యోగులతో పాటు ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు కూడా క్యాంటీన్లకే వస్తున్నారు. నగదు, సమయం ఆదా అవుతున్నాయి.

– డి.రాంప్రసాద్, కిత్తన్నపేట, ఎల్.కోట మండలం

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోండి

కలెక్టర్‌తో చర్చిస్తున్న అశోక్ గజపతిరాజు

ఈనాడు, విజయనగరం: గోవా గవర్నర్‌గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు బుధవారం కలెక్టర్ అంబేడ్కర్‌ను ఆయన చాంబరులో కలిశారు. జిల్లాలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రధానంగా నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో తమ కుటుంబానికి చెందిన స్థలంలో ఆక్రమణలు తొలగించి, అప్పగించాలని కోరినట్లు తెలిసింది. ఎంఆర్ హెచ్ రైతు బజారును గతంలో పూసపాటి వంశస్థులకు చెందిన స్థలంలో పెట్టారు. దానిని యజమానులకు అప్పగించాలని సుప్రీం కోర్టు గతంలో ఉత్తర్వులిచ్చింది. సుమారు ఎకరన్నర స్థలం నిషేధిత భూముల జాబితాలో ఉండడంతో ఇప్పటికే అధికారులు అందులో నుంచి తొలగించారు. ఆ స్థలాన్ని వెంటనే అప్పగించాలని అశోక్ కోరినట్లు విశ్వసనీయ సమాచారం. ఈమేరకు మార్కెటింగ్ శాఖ ఏడీ రవికిరణ్‌ను కలెక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

మధ్యవర్తిత్వంతో సకాలంలో కేసుల పరిష్కారం

విజయనగరం న్యాయవార్త విభాగం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు సకాలంలో కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత సూచించారు. విజయనగరంలోని జిల్లా కోర్టులో సంబంధిత అంశాలపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులకు, బీమా సంస్థ అధికారులకు బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజల్లోకి తీసుకెళ్తే సద్వినియోగం చేసుకుంటారని చెప్పారు. మధ్యవర్తిత్వం ప్రక్రియ ఎంతో సులువైనదని, సమయం ఆదా అవుతుందని, ఎలాంటి ఖర్చులుండవని పేర్కొన్నారు. అంతకుముందు కోర్టు ఆవరణ నుంచి ఫూల్‌బాగ్ కాలనీ వరకు ర్యాలీ చేపట్టారు. పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, ఇతర న్యాయమూర్తులు తదితరులు

ఎల్‌ఈ ప్రవేశాలకు విద్యార్థులు దూరం

రెండు జిల్లాల్లో భర్తీ కాని సీట్లు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డిప్లొమా కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ(ఎల్‌ఈ) కింద నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు అభ్యర్థులు దూరమవుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ఈ కోటా సీట్లు అధిక సంఖ్యలో మిగిలిపోయాయి. స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఈనెల 19న అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో వృత్తివిద్య, ఐటీఐ చేసిన వారు అర్హులు. వృత్తివిద్య అభ్యర్థులకు మార్కుల ప్రాతిపదికన, ఐటీఐ వారికి బ్రిడ్జి కోర్సు ద్వారా అవకాశం కల్పించనున్నారు.

డిప్లొమా విద్యార్థులు

ప్రైవేటులోనూ అంతే..

ప్రస్తుతం ఇంటర్ వృత్తివిద్య అభ్యర్థులకు ప్రవేశాలు జరుగుతున్నాయి. ఇప్పటికే వారికి ఒక విడత కౌన్సెలింగ్ జరిగింది. ఇంకా సీట్లు మిగిలిపోవడంతో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో ఒక్కో బ్రాంచికి గరిష్ఠంగా 60 సీట్లు ఉంటాయి. వీటిలో పది శాతం అంటే ఆరు సీట్లను ఎల్‌ఈకి కేటాయిస్తారు. ఉమ్మడి జిల్లాలో 14 ప్రభుత్వ, 15 ప్రైవేటు పాలిటెక్నికల్ కళాశాలలున్నాయి. ప్రభుత్వ విద్యాలయాల్లో లేటరల్ ఎంట్రీ కింద 109 మంది చేరవచ్చు. ప్రైవేటులో ఉండే 500 సీట్లకు ఇవి అదనం. ప్రస్తుతం అవన్నీ ఖాళీగానే ఉన్నాయి.

ప్రధాన విభాగాల్లో..

బ్రాంచి	సీట్లు	భర్తీ
ఎలక్ట్రికల్	12	01
సివిల్	12	01
మెకానికల్	12	04
ఈసీఈ	06	01

రెండు జిల్లాల్లో..

★ విజయనగరంలోని మహారాజా ఆనంద గజపతిరాజు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ విభాగాలకు సంబంధించి 30 సీట్లలో ప్రవేశాలకు అవకాశం ఉన్నా.. ఆరుగురే చేరారు.

★ పార్వతీపురంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యాలయంలో ఎలక్ట్రికల్, ఈసీఈ విభాగాలకు సంబంధించి 12 సీట్లలో ఒక్కరే చేరారు.

విస్తృత ప్రచారం

'ఐటీఐ విద్యార్థులు ప్రవేశాలకు ముందుకు రావడం లేదు. అవగాహన లేకపోవడమేనని భావిస్తున్నాం. ఈ ఏడాది బ్రిడ్జి కోర్సుకు 16 మంది ఎంపికయ్యారు. వీరిలో ఎంతమంది చేరారన్న దానిపై మా వద్ద సమాచారం లేదు. విస్తృత ప్రచారం కల్పిస్తాం' అని **ఐటీఐ విద్య కన్వీనర్ టీవీ.గిరి** తెలిపారు. సీట్ల భర్తీకి గానూ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని **జిల్లా సమన్వయాధికారిణి ఆశారమణి** 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

మన్యం శాస్త్రవేత్తకు జాతీయ పురస్కారం

మక్కువ, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్‌లో మన్యం జిల్లాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డా.వైకుంఠపు పాపారావు రాష్ట్రీయ కృషి విజ్ఞాన జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. ఐసీఏఆర్ స్థాపన దినోత్సవం సందర్భంగా దిల్లీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతులమీదుగా తీసుకున్నారు. మక్కువ మండలం చప్పబుచ్చింపేటకు చెందిన పాపారావు వ్యవసాయ రంగంలో చేసిన పరిశోధనలు, కృషికి గానూ ఈ అవార్డు దక్కింది.

ప్రశంసాపత్రంతో పాపారావు

క్రీడా వికాసం.. వీడని గ్రహణం

– న్యూస్‌టుడే, గరివిడి

క్రీడారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. మౌలిక వసతులు కల్పించి ఆటగాళ్లలోని ప్రతిభను వెలికితీయడానికి జిల్లాకో క్రికెట్ స్టేడియం, నియోజకవర్గానికో క్రీడా మైదానం ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్రాలపై దృష్టిసారించాలని క్రీడాకారులు, యువత కోరుతున్నారు.

వైకాపా ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో క్రీడా రంగాన్ని నిర్లక్ష్యం చేసింది. 2014-19 మధ్య తెదేపా అధికారంలో ఉండగా.. ప్రతి నియోజకవర్గంలో క్రీడా వికాస కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. మొదటి దశలో రెండు జిల్లాల పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో క్రీడా వికాస కేంద్రాలు, ఒక నియోజకవర్గంలో వాటర్ స్పోర్ట్స్ అకాడమీ పనులు ప్రారంభించారు. ఒక్కో కేంద్రానికి రూ.2 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారు. వీటితో ఇండోర్ స్టేడియం, పెవిలియన్, 200 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, లాంగ్- ట్రిపుల్ జంప్, క్రికెట్ ప్రాక్టీస్ పిచ్, కబడ్డీ-ఖోఖో ప్రాంగణం, వాలీబాల్ కోర్టు తదితరాలు నిర్మించాలని సంకల్పించింది. 2019లో వైకాపా అధికారంలోకి రావడంతో వీటిపై క్రీనీడలు అలుముకున్నాయి. ఆయా కేంద్రాల పనులన్నీ ఆగిపోయాయి.

చీపురుపల్లి-గరివిడి మధ్యలో గత ఏడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్ర భవనం

వీటిపై దృష్టి సారిస్తే మేలు

● చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని గరివిడి మండలం కోడూరు కొండను ఆనుకుని అయిదెకరాల విస్తీర్ణంలో వికాస కేంద్రం ఏర్పాటుకు 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.2 కోట్లతో పనులు చేపట్టింది. దాదాపు రూ.50 లక్షల వరకు నిధులు వెచ్చించి స్టేడియం భవనం పైకప్పు వరకు నిర్మించింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులను నిలిపివేసింది. ● విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురంలో మంజూరైన భవనాలు పైకప్పు వరకు నిర్మాణాలు జరిగి అసంపూర్తిగా ఉన్నాయి. ● నెల్లిమర్ల మండలం డెంకాడ, రాజాం మండలం కంచరాంలో పునాదుల్లోనే నిలిచిపోయాయి. ● గజపతినగరంలో మంజూరైనా స్థలం సమకూర్చలేక పోయారు. ● గంట్యాడ మండలం తాటిపూడి జలాశయం దగ్గర తలపెట్టిన 'వాటర్ స్పోర్ట్స్ అకాడమీ' పనులు కూడా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. వీటిని పూర్తిచేస్తే క్రీడా వనరులు అందుబాటులోకి వస్తాయి.

ప్రతిపాదనలు పంపించాం.. జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్రాల పెండింగు పనుల పూర్తికి ప్రభుత్వానికి ప్రతిపాదించాం. ఎక్కడెక్కడ ఏ మేర పనులు జరిగాయి, పూర్తి చేయాల్సిన వాటి వివరాలు నివేదించాం. తాటిపూడి వద్ద వాటర్ స్పోర్ట్స్ అకాడమీ పూర్తికి రూ.4.5 కోట్లు కేటాయించాలని కోరాం.

– వెంకటేశ్వరరావు, డీఎస్‌డీవో

వాయుసేనలో ఉద్యోగాలు

రింగురోడ్డు, న్యూస్‌టుడే: అగ్నిపథ్ పథకం ద్వారా భారత వాయుసేనలో చేరేందుకు అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సెట్విజ్ ఇన్‌ఛార్జి సీఈవో డి.వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 31లోగా https://airmenselection.cdac.in, https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్లలో వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారం కోసం 79898 62755 నంబరును సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నారాయణమూర్తి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రముఖ సినీనటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి బుధవారం ఎమ్మెల్యే విజయచంద్రను పార్వతీపురంలోని నివాసంలో కలిశారు. ఈనెల 22న విడుదల కానున్న యూనివర్సిటీ(పేపర్‌లీక్) సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా వచ్చినట్లు తెలిపారు. సినిమాను విజయవంతం చేసేలా సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నారాయణమూర్తిని ఎమ్మెల్యే సత్కరించి, బొబ్బిలి వీణను కానుకగా ఇచ్చారు.

బొబ్బిలి వీణను అందజేస్తున్న విజయచంద్ర

భారత బ్యాడ్మింటన్ జట్టు కోచ్‌గా ప్రసాద్



సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కనకల ప్రసాద్ ఏషియన్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొననున్న జట్టుకు కోచ్‌గా ఎంపికైనట్లు చందులూరు పీడీ శ్రీరాములు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి ఇండోనేషియాలో జరగనున్న టోర్నీకి దేశ క్రీడాకారులు ఆయన ఆధ్వర్యంలో వెళ్లనున్నారన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామాల పరిశుభ్రతతో ఆరోగ్యం

క్లాప్‌మిత్రలతో పంచాయతీ అధికారిణి శిరీష తదితరులు

డెంకాడ, న్యూస్‌టుడే: గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా పంచాయతీ అధికారి రౌతు శిరీష అన్నారు. డెంకాడ మండలంలోని పెదతాడివాడ పంచాయతీలో బుధవారం 'నమస్తే డే' (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పరిశీలనకు వచ్చిన శిరీష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాప్ మిత్రలను సత్కరించి వారికి బియ్యం బస్తాలు, పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.

మన్యంలో యూరియా కొరత లేదు

వీరఘట్టం, న్యూస్‌టుడే: రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతానికి 3,112 టన్నుల మేర అందుబాటులో ఉందని మన్యం జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ తెలిపారు. వీరఘట్టం మండలంలోని చలివేంద్రి, వండువ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా జరుగుతున్న ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జులై నెలాఖరు నాటికి 11,327 టన్నులు అవసరం కాగా, ఇప్పటి వరకు 10,084 టన్నుల మేర సరఫరా చేశామన్నారు. అన్నదాతలు 6,972 టన్నులు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్‌ఎస్‌కేల ద్వారా సరఫరా చేస్తామన్నారు. గుర్తింపు కార్డులున్న కౌలు రైతులకూ అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం నారుమడుల్లో వేసుకోవడానికి ఇస్తున్నామన్నారు. వీరఘట్టం మండలంలోని ఆరు ఆర్‌ఎస్‌కేల ద్వారా 60 టన్నుల ఎరువును ఇప్పటికే సరఫరా చేశామన్నారు. తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమస్యలు చెబితే పరిష్కరిస్తామన్నారు. తూడి ఆర్‌ఎస్‌కే వద్ద ఏడీఏ రత్నకుమారి సరఫరాను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో జె.సౌజన్య, వీఏఏ సౌమ్య పాల్గొన్నారు.

చలివేంద్రి గ్రామంలో యూరియా పంపిణీని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్

పోలీసు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విధుల్లో నిమగ్నమై పోలీసులు, హోంగార్డులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, వారిని అప్రమత్తం చేసేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. విజయనగరంలోని పోలీసు కార్యాలయంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తిరుమల- మెడికవర్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని, సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఓ వైద్యుడిని నియమించామన్నారు. ఏఎస్పీ సౌమ్యలత, ఏఆర్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

సహకార రంగంలో ఉత్తమ విధానాలపై అధ్యయనం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆప్కాబ్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన డీసీసీబీల ఛైర్మన్ల బృందం బుధవారం అయోధ్యలోని డీసీసీబీని సందర్శించింది. ఈ బృందంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ కిమిడి నాగార్జున ఉన్నారు. సహకార రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలపై ప్రత్యక్షంగా అధ్యయనం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్థిక వనరుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన, ఆదాయ మార్గాలు విస్తరించడం, సంక్షేమ పథకాలను వినియోగదారులకు చేరవేయడం, పీఏసీఎస్‌ల పర్యవేక్షణ, నిధుల వినియోగం, బలోపేతంపై అవగాహన ఏర్పడిందన్నారు.

అయోధ్యలోని డీసీసీబీ వద్ద ఇతర ఛైర్మన్లతో కిమిడి నాగార్జున

EENADU e Classifieds

BUSINESS SERVICES
PROFESSIONAL SERVICES
REAL ESTATE

BUSINESS OFFER

Mega Business opportunity seminar no qualification needed Part / Full time opportunity work online / off line Dt: 18th July 2025 Registration & Details 9494294593.

ASTROLOGY

శ్రీగాయత్రి జోతిష్యం, గతం 25 సంకు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

PLOT FOR SALE

విజయనగరానికి అత్యంత చేరువలో వైజాగ్ వెళ్లు NH-26కు ప్రక్కన, చెల్లూరు బైపాస్ రోడ్డుకి దగ్గరలో VMRDA గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు కంపెనీ ధరలో అమ్మకమునకు కలవు. ✆ 8883375999.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

JOBS

విజయనగరం సాయి గోల్డెన్ వెంచర్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ 5, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 5, టెలీ కాలర్లు 5, ఆఫీస్ బాయ్ 1, కారు డ్రైవరు 1, అకౌంటెంట్ 1, వంట మనిషి కావలెను. ట్రైనింగ్ అండ్ సపోర్ట్ కలదు, మంచి జీతం, అలవెన్స్, బోనస్, భోజనం కలదు. ✆ 8247755114, 8125159959.

DRIVERS

4MT వ్యాన్ డ్రైవర్ కావలెను. Cont ఆంజనేయ రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రై|| లి|| విజయనగరం Ph:6301413962.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోట మండలంలోని చందులూరులో జరిగిన ఓ ఘటనకు సంబంధించి ఎ.కార్తీక్(22) అనే యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ పడాల్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. చందులూరు శివారు రొంగలివానిపాలేనికి చెందిన ఈ యువకుడు డిగ్రీ మధ్యలో చదువు ఆపేశాడు. ఏడాదిగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని(17)తో ప్రేమ వ్యవహారం సాగిస్తున్నాడు. ఇటీవల సదరు బాలిక గర్భం దాల్చింది. ఈ క్రమంలో రక్తస్రావం ఎక్కువ కావడంతో విశాఖ కేజీహెచ్‌కు తీసుకువెళ్లారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు బుధవారం యువకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. డీఎస్పీ విచారణ చేపడతారన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	93	156	176

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

37.5 కిలోల గంజాయి స్వాధీనం

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం చింతలవలసలోని అయిదో పోలీసు బెటాలియన్ ప్రధాన ద్వారం సమీపంలో స్థానిక పోలీసులు, ఈగల్ బృందం చేపట్టిన వాహన తనిఖీల్లో 37.550 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశాలోని కొరాపుట్ జిల్లా కతబరకు చెందిన బసుదేవ్ సిసా అలియాస్ భాస్కర్ గొల్లారి, పొట్టంగి బ్లాక్ చందక గ్రామానికి చెందిన అజయ్, గణేష్ ఒడిశా నుంచి విశాఖపట్నం వైపు కారులో సరకు తరలిస్తుండగా మంగళవారం పట్టుబడ్డారన్నారు. గణేష్ పరారయ్యాడని, మిగిలిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసులో క్రియాశీలకంగా పనిచేసిన విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ, డెంకాడ ఎస్సై ఎ.సన్యాసినాయుడు తదితరులను ఎస్పీ అభినందించారు.

పట్టుబడిన గంజాయి, కారు, నిందితులతో పోలీసులు

చరవాణి చోరుడికి జైలు శిక్ష

విజయనగరం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: రైలులో చరవాణి దొంగతనానికి పాల్పడి, పోలీసులకు పట్టుబడిన ఓ నిందితుడికి ఏడు నెలల జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నంలోని రైల్వే కోర్టు తీర్పు ఇచ్చినట్లు రైల్వే ఎస్సై బాలాజీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వీరఘట్టం మండలం విక్రాంపురం గ్రామానికి చెందిన కె.రవికుమార్ గతేడాది మార్చిలో ఓ రైలు ప్రయాణికుడి నుంచి చరవాణి దొంగిలించాడు. దీనిపై అప్పట్లో కేసు నమోదైంది. కోర్టులో నేరారోపణ రుజువు కావడంతో జైలు శిక్ష పడినట్లు ఎస్సై తెలిపారు.

బుల్లెట్ కనిపిస్తే వారికి భోగమే!

ద్విచక్ర వాహన చోరుల అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: బుల్లెట్ కనిపిస్తే చాలు ఒకరు చోరీచేస్తే, మరొకరు దాన్ని తనఖా పెట్టి నగదు తెస్తాడు. ఆ సొమ్ముతో దేశంలో నచ్చిన చోటుకెళ్లి జల్సాలు చేసి.. మళ్లీ మరో చోరీకి సిద్ధమవుతారు. ఇలా 13 వాహనాలను దొంగలించిన వారిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ ఒకటో పట్టణ స్టేషన్‌లో బుధవారం వెల్లడించారు. నగరంలోని తోటపాలెం వైఎస్ఆర్ కాలనీకి చెందిన యు.రాము ప్రస్తుతం వీటీఅగ్రహారం బీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. పాత నేరస్థుడు. ఇటీవల జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. అప్పటి నుంచి బుల్లెట్ వాహనాలను ఎత్తుకెళ్లడమే పనిగా పెట్టుకున్నాడు. వాటిని అమ్మి, ఆ సొమ్ముతో దేశమంతా తిరిగి జల్సాలు చేసేవాడు. బుధవారం బాలాజీ కూడలి సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఎస్సై సురేంద్ర నాయుడుకు కనిపించాడు. పత్రాలు చూపమని కోరగా.. పారిపోయేందుకు ప్రయత్నించాడు. అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని ఒప్పుకొన్నాడు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసకు చెందిన ఎం.నవీన్‌కు వాహనాలు ఇస్తే.. అతడు వేరేచోట తనఖా పెట్టి నగదు తెచ్చేవాడని చెప్పాడు. ఇద్దరి నుంచి 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

మానసిక వేదనతో మహిళ ఆత్మహత్య

పాచిపెంట, న్యూస్‌టుడే: కుటుంబ సమస్యలతో తీవ్ర మానసిక వేదనకు గురైన ఓ గిరిజన మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన పాచిపెంట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకట సురేష్ వివరాల ప్రకారం.. పి.కోనవలస పంచాయతీ పనసలపాడు గ్రామానికి చెందిన కె.జయమ్మ(24) అదే గ్రామానికి చెందిన రవిని రెండేళ్ల కిందట వివాహం చేసుకుంది. ఏడాది కిందట వీరికి మగబిడ్డ పుట్టాడు. అనారోగ్యానికి గురై శిశువు మృతి చెందాడు. దీనికితోడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కూలి పనుల కోసం భర్త హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. ఈక్రమంలో ఒంటరైన ఆమె తీవ్ర మానసిక వేదనకు గురై ఈనెల 7న పురుగు మందు తాగడంతో అస్వస్థతకు గురైంది. స్థానికులు, ఇతర కుటుంబ సభ్యులు వెంటనే సాలూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి విజయనగరం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. ఆమె తల్లి సోమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మైదానం కాదండి..!

వీరఘట్టం మండలం కంబరవలస విశాగ్రం చెరువు ఆక్రమణలు, పనికిరాని మొక్కలతో రూపు కోల్పోయింది. సుమారు 18.25 ఎకరాల విస్తీర్ణం ఉన్న చెరువు ఆక్రమణలతో కుచించుకుపోయింది. దిగువన ఉన్న 50 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం ప్రశ్నార్థకంగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువును బాగు చేయాలని కోరుతున్నారు. విషయం ఎంపీడీవో బి.వెంకటరమణ వద్ద ప్రస్తావించగా.. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని, ఆక్రమణలు, పూడికలు లేకుండా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం

ఇంకెన్నాళ్లీ అవస్థలు?

పాచిపెంట మండలం కోడికాళ్లవలస నుంచి కొటికిపెంట, కేసలి రహదారి అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడ గోతులు, రాళ్లు తేలడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీని మరమ్మతులకు రూ.70 లక్షలు మంజూరై నెలలు గడుస్తున్నా.. పనులు చేపట్టడంలేదు. అధికారులు స్పందించి, పనులు ప్రారంభించి, రోడ్డు బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. విషయం జేఈ విజయకుమార్ వద్ద ప్రస్తావించగా.. పనులు చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

మలుపు వద్ద గుంత.. ప్రయాణికులకు చింత

పార్వతీపురం నుంచి ఎమ్మార్‌నగరం వెళ్లే దారిలో ఎల్‌ఎన్‌పురం ఖానా మలుపు వద్ద గుంత పెరుగుతోంది. ఇటీవల వర్షాలకు సుమారు 2 మీటర్ల మేర కోతకు గురైంది. ఈ మార్గంలోనే పార్వతీపురం, మక్కువ మండలాలకు చెందిన 30 గ్రామాలు, ఒడిశా రాష్ట్రానికి నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఈ నేపథ్యంలో రోడ్డు బాగు చేయాలని పలువురు కోరుతున్నారు. విషయం పీఆర్ ప్రాజెక్టు జేఈ శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా.. ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	- 8008566244
పాలకొండ	- 8008574299
సాలూరు	- 8008786820
కురుపాం	- 9849044696

? పులిగుమ్మి శ్మశాన మార్గం రాళ్లు తేలి పాడైంది. - **వెంకటరావు** ★ పరిశీలించి, కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - **పాపారావు, ఉప ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం ? సీతానగరం మండల కేంద్రంలోని ప్రధాన వీధిలో సాయిరాం కూడలి వద్ద వీధి దీపాలు వెలగం లేదు. - **ప్రసాద్** ★ పరిశీలించి కొత్త దీపాలు ఏర్పాటు చేస్తాం. - **సురేష్, ఈవో** – న్యూస్‌టుడే, సీతానగరం ? మొండెంఖల్లు ప్రధాన రహదారిపై వాడుకనీరు నిలిచిపోయింది. మురుగు పేరుకుపోతోంది. - **శ్రీనివాసరావు** ★ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **గౌరీశంకరరావు, సర్పంచి** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం ? ఆర్టీసీ కాంప్లెక్స్ వీధిలో వీధి దీపం మరమ్మతులకు గురైంది. - **శివ, స్థానికుడు** ★ మరమ్మతులు చేయిస్తాం. - **గౌరీశంకరరావు, సర్పంచి** – గుమ్మలక్ష్మీపురం

పాతదుగ్గిలో గజరాజులు.. కొమరాడ: ఉమ్మడి జిల్లాలో సంచరించిన ఏనుగుల గుంపు పాత దుగ్గి పరిసర ప్రాంతానికి చేరుకుంది. వరి నాళ్లు మొలకెత్తే సమయంలో ధ్వంసం చేస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిర్వహణ కొరవడి.. అధ్వానంగా మారి

దారుణంగా పట్టణాల్లోని మరుగుదొడ్లు

న్యూస్‌టుడే– సాలూరు, పార్వతీపురం పురపాలిక, పాలకొండ

ఒకప్పుడు స్వచ్ఛతకు మారుపేరుగా నిలిచిన పట్టణాల్లో నేడు పారిశుద్ధ్య నిర్వహణ కొరవడింది. రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందుకున్న పార్వతీపురం, సాలూరు, పాలకొండ పట్టణాల్లో మరుగుదొడ్లు మరమ్మతులకు గురై అధ్వానంగా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కనీసం పట్టించుకోకపోవడంతో కొన్ని మూతబడ్డాయి. మరికొన్ని పాడవడంతో ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి.

ఆరేళ్లుగా మూత..

సాలూరులోని 29 వార్డుల్లో 35 సామాజిక మరుగుదొడ్లున్నాయి. వాటిలో బంగారమ్మపేట, బొడ్డవలస, మక్కువ బైపాస్ రోడ్డు, ప్రాంతీయ ఆసుపత్రి వెనక, బోనువీధి, చినహరిజనపేట, నెయ్యిలవీధి, పుర కార్యాలయం వద్ద ఆరేళ్లుగా మూతపడ్డాయి. మరమ్మతులకు గురైన మిగిలిన చోట్ల అరకొరగా వినియోగిస్తున్నారు. వైకాపా పాలనలో వీటి మరమ్మతులకు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముఖం చాటేశారు. శ్యామలాంబ పండగ ముందు రూ.23 లక్షలతో టెండర్లు పిలిచినా రాలేదు. దీంతో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు ఏడాదిగా ఫినాయిల్, బ్లీచింగ్, నిర్వహణ బిల్లులు చెల్లించడం లేదు. ఈ విషయమై ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లిస్తే గాని మరుగుదొడ్లు శుభ్రం చేయబోమని సాలూరు పట్టణ కార్మికులు గతేడాది పనులు ఆపేశారు. పనులు చేయకుంటే కాంట్రాక్టు రద్దు చేస్తామని బెదిరించారు తప్ప డబ్బులు ఇవ్వలేదు.

సాలూరు పురపాలిక కార్యాలయం వద్ద మూతపడిన మరుగుదొడ్డు

నిధులొచ్చాయ్.. పనులు చేస్తాం..

సామాజిక మరుగుదొడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు తయారు చేశాం. నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పిలిచి త్వరలో పనులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. నిర్వాహకులకు బిల్లులు చెల్లిస్తాం. – వెంకటేశ్వర్లు, బీవీ. ప్రసాద్, రత్నరాజ్ కమిషనర్లు, పార్వతీపురం, సాలూరు, పాలకొండ

సమస్యలతో సతమతం

జిల్లా కేంద్రం పార్వతీపురం పట్టణంలో ఏడు సామాజిక మరుగుదొడ్లు ఉన్నాయి. రాయగడ రోడ్డులో పూర్తిగా మూతపడగా, రెడ్డివీధి, రజక వీధి, పండావీధి, జగన్నాథపురం, గాసివీధి, ఇందిరాకాలనీ ప్రాంతాల్లో మరమ్మతులకు గురయ్యాయి. బేసిన్లు, నీటి పైపులు, తలుపులు పాడయ్యాయి. తప్పనిసరి పరిస్థితుల్లో వినియోగిస్తున్నారు. నిర్వాహకులకు ఏడాదిగా బిల్లులు చెల్లించలేదు. ● పాలకొండలో చీమలవీధి, సెగిడివీధి, రెల్లివీధిలో సామాజిక మరుగుదొడ్ల పరిస్థితి ఇదే. దీంతో స్థానికులు ఆరుబయటకు వెళ్తున్నారు. గతంలో ప్రతిపాదనలు చేసి నిధులు కేటాయించినా పనులు జరగలేదు.

పార్వతీపురం పండావీధిలో తలుపులు పాడైన మరుగుదొడ్డు

గ్రామాలను పరిశుభ్రంగా మార్చాలి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న మంత్రి సంధ్యారాణి, డీపీవో, అధికారులు

సాలూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పక్షోత్సవాల్లో ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించి గ్రామాలను పరిశుభ్రంగా మార్చాలని గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి కోరారు. తన కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ్య పక్షోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పల్లెల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. డ్రైడే పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీపీవో కొండలరావు, ఎంపీడీవో పార్వతి పాల్గొన్నారు. ● పార్వతీపురం గ్రామీణం: అడారు, డీకేపట్నం పంచాయతీల్లో ఎంపీడీవో రమేష్ పారిశుద్ధ్య పక్షోత్సవాలను ప్రారంభించారు. ఉప ఎంపీడీవో పాపారావు పాల్గొన్నారు. ● వీరఘట్టం: నడిమికెల్ల గ్రామంలో కార్యదర్శి రూప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: బాలికలు పాఠశాల స్థాయి నుంచే అన్ని రంగాల్లో రాణించాలని పాలకొండ డీఎస్పీ రాంబాబు అన్నారు. గుమ్మలక్ష్మీపురం కేజీబీవీలో బుధవారం సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఐ హరి, శిక్షణ ఎస్‌ఐలు అఖిల్‌కుమార్, అనిల్‌కుమార్, వెంకటలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ రేణుక పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజానికి కృషి

ప్రమాణం చేస్తున్న ఐటీడీఏ పీవో, డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఐసీడీఎస్ పీడీ తదితరులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పొగాకు రహిత సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషిచేయాలని పార్వతీపురం ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ కోరారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక సంతకాల ప్రచారం ప్రారంభించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఖైనీలు, గుట్కాలు, పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ఆపేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి, ఐసీడీఎస్ పీడీ కనకదుర్గ, ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గం

ర్యాలీలో మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు హరిప్రియ, న్యాయవాదులు

పాలకొండ, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ఉత్తమమైన మార్గమని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు సీహెచ్ హరిప్రియ పేర్కొన్నారు. బుధవారం పాలకొండలో కోర్టు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీఐ చంద్రమౌళి, ఏపీపీ ప్రయోగమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. ● కురుపాం గ్రామీణం: మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో కురుపాంలో అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

యాంత్రీకరణతో అధిక దిగుబడులు

డ్రోన్, రాయితీ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ

సాలూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ యాంత్రీకరణతో రైతులు అధిక దిగుబడులు సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని సాలూరు ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం ఏఎంసీ ఆవరణలో రాయితీ పరికరాలు, విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత, మామిడిపల్లి రైతు సంఘాలకు 80 శాతం రాయితీతో రూ.9.80 లక్షల విలువైన రెండు డ్రోన్లు, విత్తనాలు అందజేశారు. ఏడీ సత్యవతి, సాలూరు, పాచిపెంట మండలాల తెదేపా అధ్యక్షులు పరమేశు, యుగంధర్ పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లోనే బదిలీ చేయాలి

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శంకరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

సీతంపేట, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పని చేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులను ఏజెన్సీ ప్రాంతాల్లోనే బదిలీ చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డీవీజీ శంకరరావును ట్రైబల్ డెవలప్‌మెంట్ మిషన్ సంస్థ(టీడీఎం) ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం విజయనగరంలోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. టీడీఎం ఛైర్మన్ టి.తిరుమలరావు, నాయకులు చిరంజీవి, వి.నాగరాజు, ఎస్.రాజారావు, సురేష్, మిన్నారావు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

భామిని, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి అన్నారు. బుధవారం తాలాడ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాల సర్వే చేశారు. శిబిరంలో 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 11 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. తీవ్ర జ్వరం ఉన్న ఆరుగురిని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. వర్షాలు కురుస్తున్నందున కాచి వడబోసిన నీటినే తాగాలని సూచించారు. అనారోగ్య సమస్యలొస్తే వెంటనే పీహెచ్‌సీలకు వెళ్లాలన్నారు. ఎంపీడీవో వసంతకుమారి, వైద్యాధికారి శివకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

సీతంపేట, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, డిప్యూటీ వార్డెన్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులతో నిర్వహించిన దూరదృశ్య శ్రవణ సమావేశంలో మాట్లాడారు. మలేరియా వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రుల్లో చేర్పించాలన్నారు. విద్యార్థులకు వేడినీరు అందించాలన్నారు. పరిసరాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని, శుద్ధ జల ప్లాంట్లు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏపీవో జి.చిన్నబాబు, డీడీ ఎం.అన్నాదొర పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

చినమేరంగిలో తనిఖీ చేస్తున్న అధికారులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: చినమేరంగిలోని ఓ ఎరువుల దుకాణంలో వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు బుధవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల నిల్వలు, స్టాక్ బోర్డు తదితర వివరాలు తెలుసుకున్నారు. సీఎంఎస్ 12.5 మెట్రిక్ టన్నుల విక్రయాలు నిలిపేశారు. విజిలెన్స్ సీఐ పి.రామయ్య, వ్యవసాయశాఖ ఏడీ చంద్రశేఖరరావు ఉన్నారు. ● **బలిజిపేట**: మండల కేంద్రంలోని రెండు ఎరువుల దుకాణాల్లో విజిలెన్సు అధికారులు తనిఖీ చేశారు. దస్త్రాల ఆధారంగా నిల్వలు, అన్ని రకాల ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. విశాఖపట్నానికి చెందిన విజిలెన్సు సీఐ రమణయ్య, రాజాం వ్యవసాయశాఖ ఏడీ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ● **కురుపాం గ్రామీణం**: కురుపాం, చినమేరంగి, ఖడ్గవలసల్లోని పురుగు మందు దుకాణాల్లో విజిలెన్స్ అధికారి రమణయ్య తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు రవీంద్ర, నాగేశ్వరరావు ఉన్నారు.

పురదస్త్రాల పరిశీలన



దస్త్రాలు పరిశీలిస్తున్న రాష్ట్ర ఆడిట్ అధికారులు

సాలూరు, న్యూస్‌టుడే: పురపాలిక ఆదాయ వ్యయాలకు సంబంధించిన దస్త్రాలను బుధవారం రాష్ట్ర ఆడిట్ అధికారులు పరిశీలించారు. గత పదేళ్లలో వచ్చిన ఆదాయాన్ని పాలకవర్గ తీర్మానానికి లోబడి ఖర్చు చేశారా లేదా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులు, ఖర్చుల వివరాలను విజయవాడ ఏజీ కార్యాలయం నుంచి వచ్చిన సీనియర్ ఆడిట్ అధికారి రమణ, మరో ఇద్దరు లోపాలను నమోదు చేశారు. 10 శాతం రికార్డులు పరిశీలించి వాటిలో ఏమైనా తప్పులుంటే పుర అధికారుల నుంచి వివరణ కోరతామన్నారు. సమగ్ర నివేదికను ఏజీ కార్యాలయానికి పంపిస్తామన్నారు.

సకాలంలో టీకాలు వేయాలి.. బెలగాం, పార్వతీపురం గ్రామీణం: పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్మోహనరావు సూచించారు. మండలంలోని క్రిష్ణపల్లిలో టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గడువు దాటకముందే టీకా వేసి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

ఏళ్లనాటి కల.. నెరవేరక విలవిల

రహదారిపై కూరగాయలు విక్రయిస్తున్న మహిళలు

న్యూస్‌టుడే– పాలకొండ, గ్రామీణం

పాలకొండ పట్టణ ప్రజలకు రైతు బజారు ఏర్పాటు కలగానే మిగిలింది. గత ప్రభుత్వ హయాంలో రూ.కోటి వ్యయంతో పట్టణ నడిబొడ్డున నాగవంశంవీధి కూడలి వద్ద డీసీఎంఎస్ స్థలంలో నిర్మాణానికి అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు. దీంతో ప్రజలు, వర్తకులు నానా అవస్థలు పడుతున్నారు. వేరే దిక్కు లేక రోడ్లపై విక్రయాలు చేపడుతున్నారు.

ప్రతిపాదనలకే పరిమితం..

డీసీఎంఎస్ నిబంధనలు ప్రకారం ఆ సంస్థ స్థలాలు లీజుకు మాత్రమే ఇస్తుంది. రైతుబజారు నిర్మించాల్సిన మార్కెటింగ్ శాఖకు ఉచితంగా స్థలం ఇస్తేనే నిర్మాణం చేపట్టాలనే నిబంధన ఉంది. ఈ కారణంగా రైతుబజారు ప్రతిపాదనకే పరిమితమైంది. పాలకొండ పట్టణంతో పాటు పలు గ్రామాలు, శ్రీకాకుళం జిల్లాలోని సమీప మండలాల్లో కూరగాయలు పండించే రైతులు అధికంగా ఉన్నారు. వీరంతా నిత్యం పాలకొండ పట్టణంలోని వ్యాపారులకు విక్రయించుకోవాల్సి వస్తోంది. దీన్ని అనువుగా తీసుకుని వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారు. దీంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆర్థికభారం తప్పడంలేదు. కొందరు దళారులకు ఇవ్వలేక రహదారుల పక్కన విక్రయిస్తున్నారు.

మంత్రి దృష్టికి తీసుకువెళ్లాం..

పాలకొండ, వీరఘట్టంలో రైతు బజారులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లాం. ఇక్కడ రైతుబజారు ప్రాధ్యాతను వివరించాం.

– నిమ్మక జయకృష్ణ, ఎమ్మెల్యే

లారీ చక్రాలు ఊడి పడ్డాయ్..

ఆర్టీసీ కాంప్లెక్స్ సిగ్నల్ వద్ద నిలిచిన లారీ

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని పోలీస్ సిగ్నల్ పాయింట్ మలుపు వద్ద బుధవారం రాత్రి బొగ్గు లారీ వెనుక చక్రాలు ఊడి పడ్డాయి. ఇరుసు రోడ్డును తాకి బండి నిలిచిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ లారీ విశాఖ నుంచి రాయపూర్‌కు బొగ్గు లోడుతో వెళ్తున్నట్లు తెలిపారు.

ఊడిన చక్రాలు

తోటపల్లి నీరు విడుదల.. గరుగుబిల్లి: తోటపల్లి జలాశయం ప్రాజెక్టు ఛైర్మన్ ఎం.విజయరత్నం బుధవారం నాగావళి ఎడమ కాలువ నుంచి సాగు నీరు విడుదల చేశారు. వీరఘట్టం, పాలకొండ, గరుగుబిల్లి మండలాల రైతులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఖరీఫ్‌లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని జలవనరుల శాఖ ఎస్ఈ ఆర్.అప్పారావు అన్నారు. ఏఈ డీవీ.రమణ, నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

పాలకొండ: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు అన్నారు. నగర పంచాయతీ కార్యాలయం శిబిరంలో నాలుగో రోజు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు.

'ఎమ్మెల్యేపై విమర్శలు తగదు'

జియ్యమ్మవలస: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపై మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి చేసిన వ్యాఖ్యలు తగవని తెదేపా మండల కన్వీనరు జోగి భుజంగరావు అన్నారు. చినమేరంగి కోటలో మాట్లాడారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూడలేక విమర్శలు చేస్తున్నారన్నారు.

చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

జియ్యమ్మవలస: సామాజిక మాధ్యమాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణిపై తప్పుడు కామెంట్లు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు, కార్యకర్తలు బుధవారం చినమేరంగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు శశికళ ఆధ్వర్యంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.



జ్ఞానానంద కవికి నివాళి

బలిజిపేట, గ్రామీణం: పెదపెంకి గ్రామానికి చెందిన సురగాలి తిమోతి జ్ఞానానంద కవి 103వ జయంతిని గ్రామంలోని యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు ఎదిగారని, ఎన్నో రచనలు చేసి పద్మశ్రీ పురస్కారాన్ని పొందారని కొనియాడారు. గ్రామపెద్దలు గుల్లిపల్లి అప్పలనాయుడు, ఈర్ల సంజీవినాయుడు, నగిరి పాపారావు పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి

పార్వతీపురం పట్టణం: సాలూరు మండలం కరాసవలస కేజీబీవీ ప్రత్యేకాధికారి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మూడు నెలల క్రితం మంత్రి సందర్శించి భోజనం బాగోలేదని చెప్పిన ఘటన ఆధారంగా ఇప్పుడు సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు.

ఆక్రమణ తొలగించాలని వినతి

పార్వతీపురం గ్రామీణం: పట్టణంలోని రాయగడ రోడ్డులో డంపింగు యార్డు సమీపంలో గోపసాగరం చెరువుకు వెళ్లే గెడ్డ గట్టు ఆక్రమణకు గురైందని, వెంటనే తొలగించాలని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు దాలినాయుడు తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బొబ్బిలి గ్రామీణం: లారీ ఢీకొని జేసీబీ చోదకుడికి తీవ్ర గాయాలైన ఘటన బొబ్బిలి మండలంలో చోటుచేసుకుంది. బలిజిపేట మండలం అరసాడ గ్రామానికి చెందిన జేసీబీ చోదకుడు వంగపండు సత్యనారాయణ బుధవారం సాయంత్రం బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పని ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. మెట్టవలస వద్ద లారీ బలంగా ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో ఒక కాలు నుజ్జయ్యింది. స్థానికులు 108లో బొబ్బిలి ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి విజయనగరం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కొమరాడ, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. బుధవారం లాబేసులో రూ.28.60 లక్షలు, తులసివలసలో రూ.24.20 లక్షలతో నిర్మించిన మంచి నీటి పథకాలను ప్రారంభించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ● **పార్వతీపురం పురపాలక**: ఎమ్మెల్యే విజయచంద్ర పుర పరిధిలోని 6వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ సందర్భంగా న్యాయాధిపతులకు, న్యాయవాదులకు, క్లైంట్స్‌కు, శ్రేయోభిలాషులకు "అంతర్జాతీయ న్యాయదినోత్సవ" శుభాకాంక్షలు.

యాండ్రాపు మధుసూదనరావు
Advocate
DCCB Standing Counsel
Ex. Muncipal Standing Counsel
బొబ్బిలి, Cell: 9573577339

భారతీయ స్టేట్ బ్యాంక్ - వ్యవసాయ వాణిజ్య శాఖ (ADB)
పార్వతీపురం (బ్రాంచ్)

బంగారు నగలు వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ కనబరచిన వ్యక్తి మా బ్యాంకునందు బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణంను సకాలంలో తిరిగి చెల్లించలేదు. కావున తేది: 18-07-2025 శుక్రవారం నాడు సాయంత్రం 4.00 గం॥లకు బ్యాంకు ఆవరణలో బహిరంగవేలం వేయబడును. కావున ఈ ప్రకటన నిమిత్తం అయిన ఖర్చుకు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. వేలం పాడిన వారు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకొనవలెను. వేలంలో బంగారునగలు "ఎలా ఉన్నవి అలా" అనే షరతుపై నిర్వహించబడును. వేలందారుల చిరునామా నిర్ధారించు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు లేదా పాన్‌కార్డును జత పరచవలెను. ఒకసారి వేలం పూర్తి అయిన తర్వాత నగల నాణ్యత, బరువులకు సంబంధించిన ఏ విధమైన ఫిర్యాదులు బ్యాంకు అనుమతించదు. బకాయి నోటీసు అందని వారు లేక తిరస్కరించిన వారు ఈ ప్రకటనను ఆఖరి నోటీసుగా భావించి వేలం తేదీ లోపుగా సొమ్ము చెల్లించగలరు. ఎటువంటి కారణములు తెలుపకనే వేలం వాయిదా వేయుటకు, నిలుపుదల చేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు. ఇతర వివరములకు బ్యాంకు మేనేజర్ గారిని సంప్రదించగలరు.

క్ర.సం.	ఖాతా నెం.	చిరునామా	బంగారం బరువు గ్రా.	తీసుకున్న ఋణం	చెల్లించవలసిన ఋణం (వడ్డీతో)
1.	42009577678	గరుగుబిల్లి చిరంజీవి, కృష్ణపల్లి (గ్రామం), పార్వతీపురం (మం)	9.02 గ్రా.	26,000/-	34,637/-

*షరతులకు లోబడి పత్రికా ప్రకటనల ఛార్జీలు అదనం.

సం/- బ్రాంచ్ మేనేజర్, SBI
వ్యవసాయ వాణిజ్య శాఖ(ADB), పార్వతీపురం. Cell: 9550745799

File No. DCSMO- APSCSCL-PVPNo.PDS/Stage-II/2025-27, Dt:17.07.2025

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, పార్వతీపురం మన్యం జిల్లా.

ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన

టెండరు నోటిఫికేషన్ 03/PDS/Stage-II/2025-27 తేది: 17-07-2025

2025-27 ఆర్థిక సంవత్సరమునకు జిల్లా పట్టణ ప్రాంతములో గల పార్వతీపురం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, సీతంపేట మండలస్థాయి గోదాములు నుండి చౌకధరల దుకాణాలకు మరియు మధ్యాహ్న భోజనం (MDM) పథకం క్రింద స్కూల్స్ & హాస్టల్స్‌లకు సకాలంలో సంబంధిత మండలములకు అనుసంధానము చేయబడిన చౌకధరల దుకాణములన్నింటికి ప్రజాపంపిణీ పథకం మరియు ఇతర ప్రభుత్వ పథకముల క్రింద నిత్యావసర వస్తువులు రెండవ దశలో రవాణా చేయుటకు ఇ-టెండర్లు ఏ.పి.ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా కోరబడుచున్నవి. టెండరు ఫారము/నోటిఫికేషన్ వివరములు: www.apeprocurement.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం తేది	: 17.07.2025
సమయం	: ఉదయం 10.00 గం.ల నుండి
2. బిడ్ దాఖలు చేయు ఆఖరి తేదీ	: 26.07.2025
సమయం	: సాయంత్రం 4.00 గం.ల వరకు
3. బిడ్ తెరుచు సమయం	: 29.07.2025 ఉదయం 11.00 గంటలకు

4. పూర్తి వివరాలకు సెల్ నెం: 7702003551 & 9849863891 లకు సంప్రదించగలరు.

సం/- జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్,
పార్వతీపురం మన్యం జిల్లా.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

మాట్లాడుతున్న అరకు ఎంపీ తనూజారాణి

బలిజిపేట, న్యూస్‌టుడే: అమలు కాని హామీలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అరకు ఎంపీ జి.తనూజారాణి అన్నారు. బుధవారం బలిజిపేటలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. వైకాపా మండలాధ్యక్షుడు పాలవలస మురళీకృష్ణ, నాయకులు మామిడి శ్రీకాంత్, రవికుమార్, నాగమణి పాల్గొన్నారు. ★ **పార్వతీపురం గ్రామీణం**: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యమని ఎంపీ తనూజారాణి అన్నారు. మాజీ ఎమ్మెల్యే అలజంగి క్యాంపు కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. ముందుగా ఎంపీపీ శోభారాణి దంపతులు ఎంపీని సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే జోగారావు, పట్టణ, మండలాధ్యక్షులు బాలకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

క్వాంటమ్ టెక్నాలజీపై కార్యశాల

కార్యశాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులు

సీతంపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సుశాంత్ జనా అధ్యక్షతన క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ, ఎంఎల్(మిషీన్ లెర్నింగ్) అంశంపై కార్యశాల (వర్క్‌షాప్) నిర్వహించారు. సాంకేతికతపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాలకొండ తమ్మినాయుడు డిగ్రీ కళాశాల సైన్సు అధ్యాపకులు పి.బాబూరావు, చంద్రశేఖర్ రిసోర్సుపర్సన్లుగా వ్యవహరించి టెక్నాలజీ (సాంకేతికతను) ఉపయోగం వివరించారు. వైస్ ప్రిన్సిపల్ వి.ప్రభాకరరావు, కంప్యూటర్ సైన్సు అధ్యాపకుడు ఎం.రవికిరణ్‌కుమార్, అధ్యాపకులు మంజుల, లలితకుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సైబర్ నేరాలపై జరభద్రం

▶ 'ఈనాడు -ఈటీవీ' సదస్సులో ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్, వేదికపై జిల్లా ఔషధ నియంత్రణ విభాగం సహాయ సంచాలకులు వి.ఎస్.జ్యోతి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ నిర్మలామణి, ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటీ కోర్‌టీం ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు, బెట్టింగ్‌లు, మత్తు పదార్థాలపై యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని, లేదంటే ఒక్కోసారి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు. 'సైబర్ నేరాలపై అవగాహన... మాదకద్రవ్యాల కట్టడి'పై ఒంగోలు నగరంలోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ తరహా నేరాలను అరికట్టడంలో విద్యార్థులు, యువత అప్రమత్తంగా వ్యవహరించటమే కాకుండా తమ కుటుంబసభ్యులు, స్నేహితులను సైతం చైతన్యపరిచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరికివారు బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా వ్యవహరిస్తేనే సమాజాన్ని కబళిస్తున్న మహమ్మారి నుంచి రక్షించుకోగలమని సూచించారు. అనంతరం ఐటీ కోర్‌టీం ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ సైబర్ నేరాలు, బెట్టింగ్‌లు, మత్తుపదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సదస్సులో జిల్లా ఔషధ నియంత్రణ విభాగం సహాయ సంచాలకులు వి.ఎస్.జ్యోతి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ నిర్మలామణి, ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

భానుడు భగభగ... మీటరు గిరగిర..!

▶ ఎండల తీవ్రతకు పెరిగిన ఏసీల వినియోగం
▶ 25 శాతం మేర అదనంగా విద్యుత్తు వాడకం

భానుడి భగభగలతో విద్యుత్తు మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. శీతల యంత్రాలు (ఏసీలు) వినియోగం పెరగడంతో ఆ మేర విద్యుత్తు వినియోగం అమాంతం పెరిగింది. మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. రహదారులపై చిరు వ్యాపారాలు చేసేవారు, కూలీలు ఎండ దెబ్బకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొద్ది రోజులపాటు ఎండలు ఇలాగే కొనసాగితే కరెంటు కష్టాలు తప్పవని విద్యుత్తుశాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు

ఒంగోలు నగరంలోని ఓ బహుళంతస్తుల భవనానికి బిగించిన శీతల యంత్రాలు

▶ జిల్లాలో 12 లక్షల మేర గృహ విద్యుత్తు కనెక్షన్లకు తోడు వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయ అవసరాలకు కలిపి మొత్తం 16 లక్షల మేర కనెక్షన్లు ఉన్నాయి. రోజువారీ జిల్లాలో 7.233 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్తు వినియోగం జరుగుతుండగా, ప్రస్తుతం ఎండ తీవ్రతకు 9.128 మిలియన్ యూనిట్లకు చేరింది. ప్రస్తుత అవసరాలకు సరిపడా విద్యుత్తు అందుబాటులో ఉండడంతో ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ (ఈఎల్‌ఆర్) అమలు చేయడం లేదు. పట్టణాల్లో గానీ, పల్లెల్లో గానీ కోతలు విధించడం లేదు. లోడ్ పెరిగి నియంత్రికలకు మరమ్మతులు వంటి సాంకేతిక సమస్యలు తలెత్తితే తప్ప ఎక్కడా సరఫరా నిలిచిపోవడం లేదు. సౌర, పవన విద్యుత్తు అందుబాటులో ఉండడం, కృష్ణా జలాశయాల్లో నీటి ప్రవాహాలు పెరగడంతో విద్యుదుత్పత్తికి ఆటంకాలు లేకపోవడంతో సమస్య లేకుండా పోయింది. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల మేర నమోదు కావడంతో ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడంతో విద్యుత్తుకు డిమాండు నెలకొంది. వినియోగం పెరిగినా అవాంతరాలు తలెత్తకుండా విద్యుత్తుశాఖ అధికారులు సరఫరా చేస్తున్నారు.

వారం రోజులుగా జిల్లా కేంద్రంలో నమోదైన ఉష్ణోగ్రతలు	తేదీ	10	11	12	13	14	15	16
	డిగ్రీలు	36.0	38.0	38.1	36.7	37.3	37.9	38.7

వ్యవసాయానికి 9 గంటల విద్యుత్తు

ప్రస్తుతం వరినాట్లు, విత్తనాలు విత్తే సమయం కావడంతో పొలాలకు విద్యుత్తు వినియోగం పెరిగింది. జిల్లాలో 2.37 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉండగా, ఆరొందలకుపైగా ఉన్న ఫీడర్లను రెండు భాగాలుగా చేసి సరఫరా అందిస్తున్నారు. కొన్నిఫీడర్ల పరిధిలో ఉదయం 8.45 నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు, మరికొన్ని ఫీడర్లలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పంటల సాగుకు విద్యుత్తు సరఫరా చేస్తున్నారు.

ఇబ్బందుల్లేకుండా చర్యలు

లోడ్ పెరగడంతో సాంకేతిక సమస్యలు తలెత్తి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే వాటిని సిబ్బంది పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. నియంత్రికలు మరమ్మతులకు గురైతే వెంటనే మారుస్తున్నాం. ప్రస్తుతం ఇబ్బంది లేకున్నా, వర్షాలు కురవకపోతే కరెంటు కష్టాలు తప్పవు. – కట్టా వెంకటేశ్వర్లు, ఎస్‌ఈ

ఇళ్ల వద్దే పొగాకు.. కళ్లకేది కునుకు?

▶ కొనుగోలుకు రైతుల ఎదురు చూపులు
▶ గిద్దలూరులో 18,211 క్వింటాళ్ల నిల్వలు

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

గిద్దలూరు వ్యవసాయశాఖ సబ్‌డివిజన్‌లో గత రబీలో 3,244 ఎకరాల్లో 1,507 మంది రైతులు తెల్ల, నల్లబర్లీ పొగాకు సాగు చేశారు. ఎకరా సాగుకు రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. అత్యధిక శాతం రైతులు పెట్టుబడులకు అప్పులు చేశారు. తీరా పంట చేతికొచ్చేసరికి కంపెనీలు కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల వద్ద ఎంతమేర నిల్వలున్నాయో వ్యవసాయశాఖ అధికారులతో నివేదికలు తెప్పించుకున్నారు. ప్రస్తుతం రైతుల వద్ద 2,800 నల్లబర్లీ, 15,411 క్వింటాళ్ల తెల్లబర్లీ పొగాకు నిల్వలున్నాయి. రైతుల వద్ద ఉన్న నిల్వలను కొనుగోలు చేయాలని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించినా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కలిసి పొగాకు రైతుల సమస్యలను విన్నవించారు.

గిద్దలూరు మండలం దిగువమెట్ట తండా గ్రామంలో రైతు పుల్లయ్య ఇంట్లో పొగాకు బేళ్లు

▶ కొమరోలు, రాచర్ల మండలాల్లో 117 మంది రైతులు తమ వద్ద 2,800 క్వింటాళ్ల నల్లబర్లీ పొగాకు నిల్వలున్నట్లు సీఎం యాప్‌లో నమోదు చేసుకున్నారు. మద్దిపాడు మండలం గుళ్లాపల్లిలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో అమ్ముకునేందుకు అవకాశం కల్పించారు. గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారిపేట మండలాల్లో 1,390 మంది రైతుల వద్ద 15,411 క్వింటాళ్ల తెల్లబర్లీ పొగాకు నిల్వలున్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ ప్రారంభం కావడంతో రైతులు పంటల సాగుకు పెట్టుబడుల కోసం అప్పు దొరక్క నానా అవస్థలు పడుతున్నారు. తమ ఇళ్లలోని పొగాకు నిల్వలను కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తే కొంత ఊరట కలుగుతుందని రైతులు చెబుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు కంపెనీ ప్రతినిధులతో చర్చించి పొగాకు నిల్వల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కంపెనీ ప్రతినిధులతో చర్చిస్తున్నాం

రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు నిల్వలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. తెల్లబర్లీ పొగాకు నిల్వలు కొనుగోలు చేయాలని కంపెనీ ప్రతినిధులతో చర్చిస్తున్నాం. పొగాకు నిల్వలు కొనుగోలు చేస్తామని కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చారు.
–మహబూబ్‌బాషా, ఇన్‌ఛార్జి ఏడీఏ, గిద్దలూరు

అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న గృహనిర్మాణశాఖ సీజీఎం అన్నపూర్ణ

గృహ నిర్మాణాలు ప్రారంభించండి

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహాలు నిర్మించుకునేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ సీజీఎం అన్నపూర్ణ అధికారులను ఆదేశించారు. త్రిపురాంతకంలోని జగనన్న కాలనీని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణాలను పరిశీలించి అక్కడ లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిల్లులు తొందరగానే జమవుతున్నాయని, వెంటనే నిర్మాణాలను ప్రారంభించి పూర్తిచేసుకోవాలని సూచించారు. ఆమె వెంట గృహనిర్మాణశాఖ జిల్లా అధికారి శ్రీనివాసప్రసాద్, డివిజన్ అధికారి వెంకటరావు, అధికారులు, తదితరులున్నారు.

తీరం.. ఘోరం!

జిల్లాలోని కొత్తపట్నం సముద్ర తీరం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. ఫలితంగా చేపలు, పీతలు తదితర సముద్ర జీవులు మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఒంగోలు నగరం, పరిసర గ్రామాల నుంచి ప్లాస్టిక్, చెత్త, మురుగునీరంతా సముద్రంలో కలుస్తుండడంతో జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. ఆ చిత్రమే ఇది. – ఈనాడు, ఒంగోలు

2,548 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో బుధవారం 2,548 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,583 బేళ్లు రాగా 1,218, ఎస్‌ఎల్‌ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,512 బేళ్లు రాగా 1,330 బేళ్లు తిరస్కరించారు. కొండపి కేంద్రంలో కిలో అత్యధిక ధర రూ.281 పలికింది.

బీఎడ్ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీఎడ్ మొదటి సెమిస్టర్ ఫలితాలను బుధవారం రిజిస్ట్రార్ హరిబాబు విడుదల చేశారు. మొత్తం 110 కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరం మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 11,331 మంది విద్యార్థులు నమోదు కాగా, 10,481 మంది పరీక్షలు రాశారు. వీరిలో 10,394 మంది (99.16 శాతం) ఉత్తీర్ణులయ్యారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపకులపతి డీవీఆర్ మూర్తి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మలామణి, సీఈ సోమశేఖర, సీడీసీ డీన్ కేవీఎన్ రాజు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రంలో వివరాలు ఆరా తీస్తున్న డీఆర్వో ఓబులేసు

ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాల పరిశీలన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అధ్యాపక పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఒంగోలులో బుధవారం నిర్వహించిన పరీక్షల సరళిని డీఆర్వో ఓబులేసు పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు కల్పించిన వసతులపై ఆరా తీశారు. స్థానిక మామిడిపాలెంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కేంద్రంలో ఉదయం జరిగిన పరీక్షకు 170 మంది అభ్యర్థులకు 68 మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 135 మందికి 62 మంది హాజరయ్యారన్నారు. బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కేంద్రంలో 97 మందికి 41 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు.

గురుకులాల్లో పది, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: డా.బీఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి జిల్లాలోని పాఠశాల, కళాశాలల్లో పదోతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త జయ తెలిపారు. 9వ తరగతిలో 60 శాతం, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు ఆయా పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

వరుణుడా... పత్తించుకోవా?

వేసవిలో వర్షాలు కురవడంతో రైతులు దుక్కులు దున్నుకుని తమ భూములను విత్తనాలు నాటుకునేందుకు సిద్ధం చేసుకున్నారు. గత 40 రోజులుగా వర్షాలు కురవకపోవడంతో అదును దాటుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో పత్తి మొక్కలు ఎండిపోతున్నాయని వారంతా ఆవేదన చెందుతున్నారు. దొనకొండ మండలంలో ఈ ఏడాది 6 వేల హెక్టార్లలో రైతులు భూములను దున్నుకున్నారు. గత జూన్‌లో 200 హెక్టార్లలో పత్తి విత్తనాలు నాటారు. ఆరవల్లిపాడులో వాడిపోతున్న పత్తి మొక్కలను చిత్రంలో చూడొచ్చు.
–న్యూస్‌టుడే, దొనకొండ

కట్టలు తెంచుకున్న కబ్జా

కాలువ కట్టపై నిర్మించిన మట్టి రహదారి

గిద్దలూరు పురపాలక సంఘంలో స్థిరాస్తి వ్యాపారులు బరితెగించి సాగునీటి కాలువ కట్టనే ఆక్రమించేశారు. జలవనరులశాఖకు చెందిన సగిలేరు సాగునీటి కాలువ కట్టను ధ్వంసం చేసి రహదారి నిర్మించడం గమనార్హం. గతంలో కట్టపై చదును పనులు చేస్తుంటే రైతులు అడ్డుకుని జలవనరులు, రెవెన్యూశాఖల అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు పనులు నిలుపుదల చేశారు. అనంతరం ఆయా శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో తాజాగా తిరిగి కట్టను ఆక్రమించి రహదారి నిర్మించారు. మరోపక్క వారు కొనుగోలు చేసిన పొలంలో పురపాలక సంఘం అధికారుల అనుమతుల్లేకుండా ప్లాట్లు వేసి హద్దురాళ్లు సైతం నాటారు. లేఅవుట్ ఏర్పాటు చేయాలంటే కొనుగోలు చేసిన పొలాన్ని వ్యవసాయేతర భూమిగా మార్చాల్సి ఉండగా నిబంధనలు తుంగలో తొక్కేశారు. సాగునీటి కాలువ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ డీఈ రామారావు మాట్లాడుతూ కాలువను గురువారం పరిశీలించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
–న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

వినియోగంలోకి బ్యాటరీ వాహనాలు

ఈనాడు కథనానికి స్పందన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మూలకు చేరిన బ్యాటరీ వాహనాలు బుధవారం వినియోగంలోకి వచ్చాయి. 'ఈనాడు'లో బుధవారం 'మూలకు చేరిన వాహనం.. రోగుల ఒళ్లు హూనం' శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆర్‌ఎంవో డాక్టర్ మాధవీలత స్పందించి చర్యలు చేపట్టారు. ఆసుపత్రిలో క్యాజువాలిటీ విభాగం నుంచి ఓపీ, ఇతర విభాగాలకు రోగులను తరలించేందుకు వాహనాలను వినియోగిస్తున్నట్లు ఆమె తెలిపారు. రెండు వాహనాల ద్వారా రోగులకు సేవలందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

బ్యాటరీ వాహనాల్లో రోగులను తరలిస్తున్న సిబ్బంది

ఒంగోలులో పుస్తక పండగ

ఒంగోలు నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వచ్చే నెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పుస్తక మహోత్సవం నిర్వహించనున్నారు. విజయ వాడ బుక్ ఫెస్టివల్స్ సొసైటీ, ఏపీ సాంస్కృతిక, గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుక గోడపత్రాలను సంబంధిత ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం ఆవిష్కరించారు.
– న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

పల్లె... భవనాల్లేక తల్లడిల్లె!

▶ గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రహణం
▶ వినియోగంలోకి తెస్తేనే ఉపయోగం

టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో నిరుపయోగంగా మారిన సచివాలయ, రైతు సేవా కేంద్రం భవనాలు

న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

గత వైకాపా ప్రభుత్వం 2019, అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సచివాలయ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త భవనాలు నిర్మించేందుకు ఉపాధిహామీ పథకం అనుసంధాన నిధులు కేటాయించింది. దీంతో గ్రామ పంచాయతీలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. అప్పట్లో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు కావడంతో రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల నుంచి జిల్లా, మండల అధికార యంత్రాంగంపైనా ఒత్తిడి పెంచారు. దీంతో వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్న ఉద్దేశంతో గ్రామానికి దూరంగా ఉన్న ప్రభుత్వ, ఇతరత్రా భూముల్లో భవనాల నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాంటి ప్రాంతాల్లో భవనాలు ప్రారంభించినా ఊరికి దూరమన్న కారణంతో మూతపడ్డాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రారంభోత్సవాలు చేశారే తప్ప ప్రజలకు వినియోగంలోకి రాలేదు. ఇప్పటికీ సగం భవనాలు పలు దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తోంది. దీంతో మధ్యలో నిలిచిపోయిన భవనాలు సంగతి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇవి పూర్తయి వాడుకలోకి రానిచోట ఏదైనా ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు కేటాయించాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పని వివరాలు	మంజూరైన భవనాలు	నిధులు (రూ.కోట్లల్లో)	పూర్తయిన భవనాలు	పురోగతిలో ఉన్నవి
గ్రామ సచివాలయం	591	226.55	422	109
రైతు సేవా కేంద్రం	593	125.53	410	74
ఆరోగ్య కేంద్రం	492	86.11	252	113
పాల సేకరణ భవనం	161	28.44	16	55

నిధుల విడుదలలో జాప్యమే కారణం... : గ్రామ పంచాయతీల్లో సొంత భవనం లేకపోవడం లేదా శిథిలావస్థకు చేరిన ప్రాంతాల్లో నూతన సచివాలయ భవనం నిర్మించేందుకు రూ.40 లక్షల చొప్పున మంజూరు చేశారు. రైతులకు స్థానికంగానే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచేవిధంగా రైతు భరోసా కేంద్రం, గ్రామీణ ప్రాంత వాసులకు వైద్య సేవలను సులభతరం చేసేవిధంగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించాలని నిర్ణయించారు. ఆర్‌బీకే భవనాల నిర్మాణం నిమిత్తం ఒక్కో దానికి రూ.21.80 లక్షలు; వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌కు రూ.17.50 లక్షలు; పాల సేకరణ భవనాలకు రూ.15.74 లక్షల చొప్పున మంజూరయ్యాయి. ఆయా పనులన్నీ విడతల వారీగా 2020, జనవరి నుంచే ప్రారంభించారు. మొదటి నుంచి గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో నెలల తరబడి జాప్యం జరగడమే ప్రధాన సమస్యగా మారింది. నెలల తరబడి బిల్లులు పెండింగ్ ఉండడంతో స్థానిక గుత్తేదారులు పనులు మధ్యలోనే నిలిపేశారు. దీంతో 2024 సార్వత్రిక ఎన్నికల సమయానికి సగం మేర భవనాల పనులు పలు దశల్లో నిలిచిపోయాయి. ఆయా భవనాలు ఊరికి దూరంగా ఉండటంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

విద్యారంగంలో 30 సం॥ల సుదీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి
SRI HARSHINI
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE, PRAKASAM (DT), A.P. - 523101
COURSES OFFERED
Counselling Code SHEC
B.Tech :
✦ CSE (Computer Science & Engineering)
✦ CSE (Artificial intelligence)
✦ CSE (Artificial Intelligence & Data Science)
✦ CSE (Artificial intelligence & Machine learning)
✦ ECE (Electronics & Communication Engineering)
✦ IT (Information Technology)
MBA
MCA
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా
A/C & NON AC HOSTEL FACILITY & BUS FACILITY AVAILABLE
Cell: 98482 46222, 92464 62444
70939 73777, 92464 62446
Gorantla Ravi Kumar
Chairman
Smt. Gorantla Kavitha
Secretary & Correspondent
KALYANI ADS

నేరాల కట్టడిలో యువతే కీలకం

● 'ఈనాడు - ఈటీవీ' సదస్సులో ఎస్పీ దామోదర్

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: 'చోరీలు.. దోపిడీల వంటి ఘటనల్లో దొంగలు నేరుగా పాల్గొంటారు.. సైబర్ నేరాలు అందుకు భిన్నం, ఏం జరుగుతుందో తెలుసుకునేలోగానే సర్వం కోల్పోతామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. 'సైబర్ నేరాలపై అవగాహన... మాదక ద్రవ్యాల కట్టడి'పై ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల కట్టడిలో యువత, విద్యార్థులదే కీలకపాత్ర అని అభిప్రాయపడ్డారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు లేనిరోజుల్లో ఇలాంటి మోసాలు లేవన్నారు. ప్రజల అత్యాశ, భయం, నమ్మకం, తీవ్రమైన ఆందోళన సైబర్ నేరాలకు పెట్టుబడి అని పేర్కొన్నారు. పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ పేరిట కృత్రిమ సెటప్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సమాజాన్ని ప్రస్తుతం ఓ కుదుపు కుదిపేస్తున్న అంశం ఇదేనని, సైబర్ నేరాల్లో ఏటా రూ.వేల కోట్ల మోసాలు జరుగుతున్నాయన్నారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవితను నిర్వీర్యం చేస్తోందని, జీవితం అంధకారమయమవుతుందని హెచ్చరించారు. సరదా కోసం గంజాయి వంటి మత్తు పదార్థాల బారినపడవద్దని, ఒక్కసారి రుచి చూద్దామనే ఆలోచన కూడా తీసుకురావొద్దని హితవు పలికారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలోనే జిల్లాలో 42 గంజాయి కేసులు నమోదు చేసి 250 మందిని అరెస్టు చేశామన్నారు. పలువురు విద్యార్థులు మత్తుపదార్థాల బారినపడి జైలుపాలైన ఉదంతాలు ఉన్నాయన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

ఈ నంబర్లకు సమాచారమివ్వండి...

క్రికెట్ బెట్టింగులు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా టోల్ ఫ్రీ నెం 1972తో పాటు డయల్ 100/112కు ఫోన్ చేసి సమాచారమివ్వాలన్నారు. వీటి నియంత్రణకు జిల్లాలో ఓ సీఐ, అయిదుగురు ఎస్సైలు, 40 మంది సిబ్బందితో ఈగల్ టీమ్ పనిచేస్తోందన్నారు. వారికి సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా ఔషధ నియంత్రణ విభాగం సహాయ సంచాలకురాలు వి.ఎస్.జ్యోతి మాట్లాడుతూ కౌమార దశ దాటిన తర్వాత హార్మోన్ల ప్రభావంతో కొందరు యువకులు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందుల దుకాణాల్లో లభ్యమయ్యే వైట్‌నర్, ఇతర మత్తు పదార్థాలను వినియోగిస్తూ మరో ప్రపంచంలో విహరిస్తున్న భ్రాంతికి లోనవుతున్నారని, ఇలాంటి వారు సమాజంలో ధైర్యంగా తిరగలేరన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ నిర్మలామణి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో అవయవాలు దెబ్బతిని మరణానికి దారితీసే ప్రమాదముందన్నారు. ఐటీ కోర్ టీమ్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ బృంద సభ్యులు సైబర్ నేరాలు, బెట్టింగులు, మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే అనర్థాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్పీ దామోదర్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఏడీ జ్యోతి, విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ నిర్మలామణి తదితరులు

చట్టపర మధ్యవర్తిత్వంతో సత్ఫలితాలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం అనేది సరళ, వేగవంతమైన విధానమని, దీని ద్వారా ఇరువర్గాలు సత్ఫలితాలు పొందొచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి సీవీఎన్ రీడింగ్ రూం వరకు నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే న్యాయస్థానానికి చెల్లించిన కోర్టు ఫీజును వాపసు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. భాస్కరరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి. రాఘవులు, ఏజీపీ శివరామకృష్ణ, శిక్షణ పొందిన న్యాయవాదులు కె. తెప్పలనీడు, ఐ.సుబ్బారావు, ఎస్.సరళ, ఎన్. దేవకుమారి, ఎన్.ధనలక్ష్మి, వి.గ్రేస్‌కుమారి, ఎన్. రవికుమార్, ఎ.రామసుబ్బారావు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్, న్యాయవాదులు

జిల్లా రోల్‌బాల్ జట్ల ఎంపిక నేడు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా బాలబాలికల రోల్‌బాల్ జట్ల ఎంపిక ఒంగోలు మంగమూరురోడ్డు మర్రిచెట్టు సమీపంలోని ప్రగతి ఎన్‌క్లేవ్ వద్ద గురువారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ఇన్‌ఛార్జి ఎ.అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాలబాలికలకు అండర్-11, 14, 17, 17+ వయస్సు విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, రోల్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన గుర్తింపుకార్డుతో హాజరుకావాలని సూచించారు. ఇక్కడ ఎంపికైన జట్లు ఈ నెల 19, 20 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 910055 3717కు సంప్రదించాలని సూచించారు.

నారు వేయలేక.. ఊరు ఆదుకోక..

● మిర్చి, పసుపు సాగు ఊసెత్తని రైతన్న

కంభం, న్యూస్‌టుడే

జిల్లాలో చినుకు జాడ లేక..రైతులకు దిక్కుతోచడం లేదు. ప్రతి ఏటా పశ్చిమ ప్రాంతంలో వేల ఎకరాల్లో పసుపు సాగు చేసేవారు. ప్రస్తుతం అది కాస్తా వందల ఎకరాలకే పరిమితమైంది. జులై, ఆగస్టు నెలల్లో పంటకాలం మొదలవుతుంది. ప్రతికూల వాతావరణంతోనే కొన్నేళ్లుగా సాగు విస్తీర్ణం క్షీణిస్తూ వస్తోంది. తెగుళ్లు ఎక్కువగా ఆశించడంతో దిగుబడులు తగ్గిపోతున్నాయి. దానికితోడు స్థానికంగా సరైన మార్కెట్ సదుపాయం లేదు. ఉడకబెట్టడం, ఆరబెట్టడం వంటి ప్రక్రియ శ్రమతో కూడుకున్నది కావడం, దుగ్గిరాలలోని మార్కెట్‌కు తరలించడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది కావడంతో వారు ఆసక్తి చూపడం లేదు. ఏటా వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొన్నేళ్లుగా గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఎకరం సాగు చేసేందుకు పెట్టుబడి సుమారు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకూ అవుతోంది. గతేడాది క్వింటా రూ.6 వేల నుంచి రూ.8 వేలు మాత్రమే ధర పలికింది. ఇప్పటికీ కొంతమంది రైతులు పసుపు కొమ్ములు అమ్ముకోలేదు. ఇళ్లు, శీతల గోదాముల్లో నిల్వ చేసుకుని మంచి ధర కోసం ఎదురుచూస్తున్నారు.

> ఇటు వర్షాభావం.. అటు మద్దతు ధర లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. జిల్లాలో పసుపు, మిర్చి వంటి వాణిజ్య పంటలు సాగుచేసినా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వారిలో నైరాశ్యం ఆవరించింది. ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. రూ.లక్షలు పెట్టుబడి పెట్టేందుకు ఊళ్లలో అప్పులు పుట్టక వారు సాగుకు దూరంగా ఉండిపోతున్నారు.

జిల్లాలో గత మూడేళ్లుగా సాగు చేసిన పసుపు, మిరప వివరాలు

పంట	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)		
	2022–23	2023–24	2024–25
పసుపు	293	107	170
మిరప	34,144	38,051	26,564

మిరప పెట్టుబడులు పెరిగి.. : జిల్లాలో ఎక్కువగా మిరప సాగు చేస్తారు. ఇటీవలికాలంలో పెట్టుబడులు విపరీతంగా పెరిపోయాయి. ఎకరానికి రూ.లక్షకు పైగా ఖర్చవుతోంది. గుంటూరు ప్రధాన మార్కెట్‌లో దళారుల బెడద అధికంగా ఉంటోందని రైతులు చెబుతున్నారు. గతేడాది ధరలు బాగా పడిపోయాయి. క్వింటా రూ.8 వేల నుంచి రూ.10 వేలు మాత్రమే పలకడంతో నష్టపోయారు. దీంతో జులై, ఆగస్టు సాగుకు శ్రీకారం చుట్టాల్సిన రైతులు మిర్చి వైపు చూడటం లేదు. నర్సరీల్లో నారు కొనేందుకు ఎవరూ రావడంలేదని నిర్వాహకులు చెబుతున్నారు.

నిల్వ చేసిన పసుపు కొమ్ములు (పాత చిత్రం)

నూతన సాంకేతికతతోనే నైపుణ్యం పెంపు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతికతను వినియోగించుకుని పోలీసులు ఎప్పటికప్పుడు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచించారు. పోలీసు శాఖ ఆధునికీకరణ లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ ప్రాజెక్టు కింద జిల్లాలోని పోలీసుస్టేషన్లకు ఆల్ ఇన్ వన్ కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు, ప్రింటర్లను ఎస్పీ చేతుల మీదుగా వివిధ స్టేషన్లకు బహూకరించారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ ప్రతి పోలీసుస్టేషన్‌లో టెక్నాలజీ వినియోగం పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్స్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్కింగ్ సిస్టమ్) వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించడంలో భాగంగా కంప్యూటర్లను అందజేస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, న్యాయ ప్రక్రియ, కేసు ఫైనల్ డిస్పోజల్ వరకు సాగే ప్రతి దశను డిజిటల్‌గా ప్రాసెస్ చేసే విధంగా వీటిని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాకు 176 కంప్యూటర్లతో పాటు 44 వెబ్ కెమేరాలు, 48 ప్రింటర్లను అందజేసినట్లు చెప్పారు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా మార్గదర్శకత్వంలో టెక్నాలజీ నవీకరణలో భాగంగా వీటిని అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మహిళా పీఎస్ డీఎస్పీ రమణకుమార్, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ కె.వి.రాఘవేంద్ర, ఐటీ కోర్‌టీమ్ సీఐ వి.సూర్యనారాయణ, వన్ టౌన్, టూ టౌన్, తాలూకా, ట్రాఫిక్, గ్రామీణ, సింగరాయకొండ సీఐలు వై.నాగరాజు, మేడా శ్రీనివాసరావు, టి.విజయ్‌కృష్ణ, వై.పాండురంగారావు, ఎన్.శ్రీకాంత్‌బాబు, డీటీసీ ఇన్‌స్పెక్టర్ షేక్ షమీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్లను పంపిణీ చేస్తున్న ఎస్పీ దామోదర్, పక్కన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, పోలీసు అధికారులు

వెలుగు అక్రమార్కులపై చర్యలకు డిమాండు

పామూరు, న్యూస్‌టుడే: వెలుగు కార్యాలయం అవినీతిమయంగా మారిందని, తక్షణం ప్రక్షాళన చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ డిమాండ్ చేశారు. పామూరులో బుధవారం జరిగిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడారు. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలు కాయకష్టం చేసి పొదుపు చేసిన నగదును సంఘంలో కడితే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలపురం గ్రామైక్య సంఘంలో రూ.లక్షల అవినీతి జరిగిందని, దీనిపై అప్పట్లో వెలుగు కార్యాలయం ఎదుట నిరసన తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వెలుగు అధికారులు, గ్రామైక్య సంఘం ప్రతినిధి, బ్యాంకు అధికారులు రూ.లక్షల నగదును కాజేశారని ఆరోపించారు. ఇందులో కొందరు అధికారులు హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో జరగనున్న ఐద్వా మండల, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నేతలు జి.భానుమతి, మదారమ్మ, అంకమ్మ, ఖాదర్ నిషా, మస్తానమ్మ, రజియా, మైమూన్ పాల్గొన్నారు.

రూ.17.56 లక్షల విలువైన విత్తనాల జప్తు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలోని విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో బుధవారం రాష్ట్రస్థాయి వ్యవసాయ అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో మార్కాపురం పట్టణంలోని గాయత్రీ ట్రేడర్స్, ఓంసాయి ట్రేడర్స్, భాగ్యలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్ దుకాణాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు కొనసాగాయి. గోదాముల్లో నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను పరిశీలించి సరైన బిల్లులు లేని రూ.17.56 లక్షల విలువైన విత్తనాలను జప్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో ఎవరైనా విత్తన దుకాణదారులు ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణం అనుమతులను రద్దు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సీఐ షేక్ సుభానీ, వ్యవసాయ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్, మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం : దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

కలెక్టర్ ఆదేశాలతో సర్వేయరుపై విచారణ

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరు మండలం శివరాంపురంలో ఇటీవల వరకూ పనిచేసిన గ్రామ సర్వేయరు కె.చంద్రశేఖర్‌పై బుధవారం జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. గ్రామంలో గతంలో జరిగిన రీ సర్వేలో తప్పిదాలు చేయడమే కాకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని కొందరు జిల్లా కలెక్టర్‌ను కలసి ఫిర్యాదు చేశారు. భూ విస్తీర్ణాలను తప్పుగా నమోదు చేయడం వల్ల పథకాల ప్రయోజనాలను కోల్పోతున్నామని వారు నివేదించారు. దీంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో ఒంగోలు సర్వే విభాగం ఇన్‌స్పెక్టర్ టీవీ.రమణ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు పరిశుద్ధరావు, భాస్కర్, మండల సర్వేయరు మహేష్‌లు కలసి విచారణ చేపట్టారు. రైతులు, ఫిర్యాదుదారులతోపాటు సర్వేయరు చంద్రశేఖర్‌ను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇక్కడ విచారణలో గుర్తించిన అంశాలపై జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు.

తాళ్లూరు తహసీల్దారు కార్యాలయంలో విచారణ చేస్తున్న ఉన్నతాధికారులు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

సింగరాయకొండ: మండలంలోని ఉపాధి పనుల అవినీతికి పాల్పడిన సిబ్బందిపై కఠిన చర్యలు చేపడతామని పీడీ జోసెఫ్‌కుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం కొండపి ఏపీడీ సుబ్బారావు ఆధ్వర్యంలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో సుమారు రూ. 11.32 కోట్ల పనులు నిర్వహించారని, రూ. 2.53 లక్షలు నిధులు బినామీ పేర్లతో దోచుకున్నట్లు పేర్కొన్నారు. రూ. 1.64 కోట్ల పనులను తక్షణం తనిఖీలు చేపట్టాలని ఏపీడీ సుబ్బారావును ఆదేశించారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్లు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 102, రిటైల్ లైవ్ - 127, చికెన్ విత్ స్కిన్ - 184, చికెన్ స్కిన్‌లెస్- 210

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం. 14/16, 1వ అంతస్తు, ఐసిఎస్‌రోడ్డు, గూడూరు మండలం, తిరుపతి జిల్లా - 524101

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.16.07.2025 న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) మేకల అమాసయ్య తండ్రి నరసింహులు, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
2) మేకల ఆదిలక్ష్మి భర్త అమాసయ్య, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
3) అప్పన్నగారి రాజ్యలక్ష్మి భర్త రవిచంద్ర, తూపిలిపాళెం, వాకాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.97,18,440 (తొంభై ఏడు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే)
ఋణఖాతా నెం.GUDRBTF2303280007 డిమాండ్ నోటీసు తేది:21.02.2025

స్థిరాస్తుల వివరములు:-

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్.జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట సర్వేనెం.678, 679 & 598/4 లో ఎ.2.90 సెంట్లు లేదా 14036 చ.గ. లేదా 11790చ.మీ. స్థలం మరియు 110 చ.అ. జింక్‌షీట్ రూఫ్ గల ఇల్లు, ఎన్‌హెచ్-5కు రాకపోకలకు అవసరమయ్యే 30అ. వెడల్పు గల రోడ్డుతో సహా. హద్దులు: (డి.నెం.2-18సమీపంలో): తూర్పు: కె.పిచ్చిరెడ్డి మరియు విజయమోహనమ్మ భూమి కొంత భాగం, రోడ్డు కొంత భాగం మరియు మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ యొక్క భాగస్వామి ఎ.లలిత యొక్క భూమి కొంత భాగం. దక్షిణం: మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ భాగస్వామి ఎ.లలిత భూమి కొంత భాగం మరియు కె.పిచ్చిరెడ్డి, టీ.ఎల్లమంద భూమి కొంత భాగం, పడమర: కె.పట్టాభిరామిరెడ్డిభూమి, ఉత్తరంం ఎం.కోటేశ్వరమ్మ మరియు మల్లవరపు రమణయ్య భూమి అన్ని ఈజ్‌మెంట్‌రీ హక్కులు & అనుబంధాలతో సహా. పై ఆస్తి శ్రీ మేకల అమాసయ్య తండ్రి నరసింహులు పేరున వున్నది.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు
తేది: 16.07.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాల తొలగింపు

కంభం, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన లింగోజిపల్లి అంగన్‌వాడీ కార్యకర్త కె.గోవిందమ్మ, ఆయా కృష్ణకుమారిలను బుధవారం విధుల నుంచి తొలగించినట్లు ఐసీడీఎస్ పీడీ సువర్ణ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ నెల 8న రెండున్నరేళ్ల చిన్నారి పోదిలి లక్షిత్‌ను తల్లి సురేఖ స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో విడిచిపెట్టి వచ్చారు. ఆ తర్వాత చిన్నారి 11.20 గంటలకు కేంద్రం నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు. చిన్నారి వెళ్లిపోయిన విషయం తల్లికి తెలపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చర్యలు తీసుకున్నారు. ఈ నెల 10న సూరేపల్లి శివార్లలోని పొలంలో బాలుడి మృతదేహాన్ని గుర్తించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం

పొదిలి: ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేసిన సంఘటన బుధవారం పొదిలి పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు..కంభాలపాడులోని ఓ కళాశాలలో పనిచేస్తున్న భార్గవ్ అనే యువకుడి చరవాణికి బుధవారం పొదిలి విద్యుత్తు శాఖ ఏఈ అంటూ ఒకరు ఫోన్ చేశారు. తమ శాఖలో ఒప్పంద ఉద్యోగాలున్నాయని రూ.1400 ఫోన్ పే ద్వారా పంపాలని అతను కోరగా, బాధితుడు పంపించారు. ఇంకొందరికి ఉద్యోగావకాశాలు కల్పిస్తానని భరోసా ఇవ్వడంతో బాధితుడి స్నేహితులు ఆరుగురు కూడా నగదు పంపారు. అనంతరం ఫోన్ చేయగా, స్విచ్ఛాఫ్ కావడంతో..తాము మోసపోయామని గుర్తించి స్థానిక పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేమన తెలిపారు.

ఇసుక టిప్పర్ల స్వాధీనం

మద్దిపాడు, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి సహాయ మోటారు వాహనాల తనిఖీ అధికారి ధర్మేంద్ర మండల పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బుధవారం సాయంత్రం మోటారు వాహనాల తనిఖీ అధికారి రామచంద్రరావు గుండ్లపల్లి వద్ద ఇసుక తరలిస్తున్న మరో టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్వాధీనం చేసుకున్న టిప్పర్లు

విద్యుదాఘాతంతో రైతు మృతి

దర్శి, న్యూస్‌టుడే: పొలానికి నీళ్లు పెట్టే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఓ రైతు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన దర్శి మండలం ఎర్ర ఓబనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన పేరం రమణారెడ్డి (45) రైతు. బుధవారం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి పరివర్తకం వద్ద తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయారు. సమీప పొలంలో పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న అతని సోదరుడు నాగిరెడ్డి గమనించి పరిశీలించగా అప్పటికే మృతిచెందారు. పరివర్తకం వద్ద ఫ్యూజు సరిచేసేముందు ఆయన లైన్‌మెన్‌కు ఫోన్ చేసినట్లు కాల్ రికార్డులో ఉంది. మృతునికి భార్య, పిల్లలున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాంబాబు తెలిపారు.

ఆస్తి కోసం వేధించిన కూతుళ్లు, అల్లుళ్లపై కేసు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఆస్తి కోసం ఇద్దరు కూతుళ్లు, అల్లుళ్లు తనను వేధిస్తున్నారని యేరువ చిన్నమ్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..కొత్తూరుకు చెందిన యేరువ చిన్నమ్మికి 0.87 ఎకరాల పొలం ఉంది. అందులో పత్తి సాగు చేయగా, తమకు పొలం ఇవ్వలేదన్న అక్కసుతో కూతుళ్లు, అల్లుళ్లు అందులోని పత్తి మొక్కలను పీకేశారని ఆమె ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : చెల్లని చెక్కు అందించిన కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ గిద్దలూరు అదనపు కోర్టు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర బుధవారం తీర్పు వెలువరించారు. కంభం మండలం రావిపాడుకు చెందిన దాసరి బాలసుబ్బయ్య హనుమంతునిపాడు మండలానికి చెందిన రాచూరి రంగారావుకు 2016లో వ్యక్తిగత అవసరాల నిమిత్తం రూ.10 లక్షలు అప్పుగా ఇచ్చారు. అప్పు చెల్లింపులో భాగంగా రంగారావు చెక్కు ఇవ్వగా అది చెల్లుబాటు కాలేదు. దీంతో బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా పూర్వాపరాలు విచారించిన న్యాయమూర్తి కె.భరత్‌చంద్ర నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధించారు. బాధితుడికి రూ.10 లక్షల నగదును నెల లోపు చెల్లించాలని, లేకుంటే అదనంగా మరో 30 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తుది తీర్పులో పేర్కొన్నారు.

అత్యాచారం కేసులో ఒకరి అరెస్టు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. ముండ్లమూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మహిళకు సంతనూతలపాడు మండలంలోని మరో గ్రామానికి చెందిన యువకుడితో వివాహమైనా గొడవల కారణంగా విడిపోయారు. తరువాత నాగరాజు బంధువు యద్దనపూడి సుధాకర్ అనే వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని.. పెళ్లి కూడా చేసుకుంటానని నమ్మించాడు. నెల క్రితం తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని హైదరాబాద్‌లో పెళ్లి చేసుకుందామని తీసుకువెళ్లాడు. మాయమాటలతో లోబరుచుకున్నాడు. తాను మోసపోయానని గ్రహించిన ఆమె ఫిర్యాదు చేసింది. కేసులో నిందితుడు సుధాకర్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

PEOPLE CARE

OLD AGE HOME

EDUCATION

DISTANCE EDUCATION

TO LET

COMMERCIAL

JOBS

గమనిక

97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B&W : రూ. 500
Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

మార్కాపురం
● మార్కాపురం ● గిద్దలూరు ● యర్రగొండపాలెం

విలువలతో కూడిన విద్యనందించండి

మాట్లాడుతున్న మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసులు

మార్కాపురం, త్రిపురాంతకం (గ్రామీణం), కంభం, న్యూస్‌టుడే: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మార్కాపురం ఎస్సీ బీసీకాలనీలోని డాక్టర్ బజారులో మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ● త్రిపురాంతకం మండలంలోని గణపవరం బాలుర గురుకుల పాఠశాల, వెల్లంపల్లి, గణపవరం జడ్పీ పాఠశాలలను సిమ్యాట్ లెక్చరర్, రాష్ట్ర పరిశీలకులు పి. రమేష్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ● కంభం మండలంలోని కందులాపురం ప్రాథమిక పాఠశాలను ఎంఈవో వీరభద్రాచారి, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు.

ఓటర్ల జాబితా తయారీలో అలసత్వం వద్దు

కంభం: తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడం బీఎల్వోల బాధ్యతని, అందులో అలసత్వం వహించవద్దని నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. బీఎల్వోలకు పరీక్ష నిర్వహించారు.

పుస్తకం అందజేత: త్రిపురాంతకం: త్రిపురాంతకానికి చెందిన కవి, రచయిత జి.నాసరయ్య తాను రాసిన నడిచే నీడలు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్‌కు బుధవారం అందించారు.

అన్న క్యాంటీన్ ఏర్పాటుకు శంకుస్థాపన

యర్రగొండపాలెం పట్టణం: వై.పాలెం పట్టణంలోని రాజీవ్ అతిథి గృహం ఆవరణలో అన్న క్యాంటీన్ భవన నిర్మాణ శంకుస్థాపనకు బుధవారం తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేకూరి సుబ్బారావు, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

మెకానిక్‌లకు ప్రత్యేక శిక్షణ

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణం హవేలీ హోటల్‌లోని ఫంక్షన్ హాలులో బుధవారం క్యాస్ట్రాల్ కంపెనీ ఆధ్వర్యంలో మెకానిక్‌లకు ద్విచక్ర వాహనాల మరమ్మతులపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.

రీసర్వే తప్పులు.. కొలుకులకు తిప్పలు

● జాయింట్ ఎల్‌పీఎంలతో 70 మందికి అనర్హత


కొలుకుల గ్రామ ముఖచిత్రం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: భూముల రీ-సర్వే తెచ్చిన తిప్పలు కొలుకుల గ్రామంలోని నిరుపేదలకు శరాఘాతంలా మారింది. ఇటీవల ప్రభుత్వం అందించిన 'తల్లికి వందనం' పథకానికి ఏకంగా 132మంది లబ్ధిదారులు అనర్హత జాబితాలో చేరారు. గ్రామంలో వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీ-సర్వేలో అనేక లోపాలు, అధికారుల నిర్లక్ష్యం వెరసి వందల సంఖ్యలో జాయింట్ ఎల్‌పీఎంలు జారీ చేశారు. సర్వే తంతు ముగిసి మూడేళ్లయినా నేటికీ రైతుల సమస్యలు పరిష్కరించలేకపోయారు. ఇలాంటి రైతులందరికీ ఒక సర్వే నంబరులో ఏడుగురు రైతులకు కలిపి 20ఎకరాల భూమి ఉంటే.. జాయింట్ ఎల్‌పీఎం కారణంగా ఒక్కొక్కరికీ 20ఎకరాలు కలిపి ఉన్నట్లు చూపిస్తోంది. ఇవి వారి ఆధార్ డేటాకు లింక్ అవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. తల్లికి వందనం పథకానికి ఈ ఎఫెక్ట్ పడింది. గ్రామంలోని 132మంది వివిధ కారణాలతో అనర్హత జాబితాలో చేరగా 70మందికి భూమి ఎక్కువ ఉన్నట్లు వచ్చింది. వీరందరూ నిరుపేదలే కావడం గమనార్హం. రెవెన్యూ అధికారుల తప్పులు వీరికి శాపంలా మారాయి. న్యాయం చేయాలంటూ లబ్ధిదారులందరూ ఆన్‌లైన్‌లో విజ్ఞప్తులు సమర్పించారు.

వంటా వార్పుతో.. నిరసన : మార్కాపురం, గిద్దలూరు పట్టణం : మార్కాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న ఆందోళన బుధవారంతో నాల్గో రోజుకు చేరుకుంది. కార్యాలయం ఎదుట వంటా-వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే భోజనం చేశారు. ● గిద్దలూరు పట్టణంలో 4వ రోజు ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె కొనసాగించారు. పట్టణంలో ర్యాలీ చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

రాచర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. రాచర్ల మండలంలోని జేపీ చెరువు, అనంపల్లి, గౌతవరం గ్రామాల్లో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలు పంపిణీ చేశారు. ● కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. తర్లుపాడు మండలంలోని సూరేపల్లె, తుమ్మలచెరువు, చెన్నారెడ్డిపల్లె, నాగెళ్లముడుపు, తాడివారిపల్లె గ్రామాల్లో 'సుపరిపాలనలో ముందు అడుగు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కందుల ఇంటింటికి తిరిగి కర్రపత్రాలను అందించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

రాచర్లలో మహిళకు కరప్రతం అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

తర్లుపాడు మండలం సూరేపల్లెలో కర్రపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే

PUBLIC NOTICE

I am duly instructed by my client Kanamarlapudi Rajendra, S/o Venkateswarlu of Door No. 3-2B, Ramachandrapuram Village, Vemulakota Post, Markapur mandal (Cell No: 99129 48124) to issue this public notice.

On 08-01-2024 my client got executed a Regd. Sale Deed under Doc. No. 241/2024 of S.R.O. markapur Regarding the schedule property, through his Vendor Kanamarlapudi Narayana, S/o Ramaiah and took possession of the schedule property and my client is in possession and enjoyment of the same with absolute rights.

On 26-05-2025 while my client was proceeding to M.R.O. Office-Markapur mandal with the above stated Original documents on bike, he lost the said document on the way. If anybody found the same please handover the same to my client or to me. Attractive gift will be given to them who hands over the said document to me or to my client.

Markapur,
Date:15-07-2025 Sd/- SHAIK YUSUF ALI,
B.Com., L.L.B.
Advocate, House No. 10-795C, 10th Ward,
Beside Makka Masjid, Markapur-533 316
Prakasam District (Cell No. 94405 65787)

రైతులకు మెరుగైన సేవలందించండి

మార్కాపురం, బేస్తవారపేట, కంభం, యర్రగొండపాలెం : రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కమిటీ కృషి చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం జవహర్‌నగర్‌కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ● కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పూనూరు భూపాల్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు.● యర్రగొండపాలెం మండలం వీరభద్రాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్) అధ్యక్షుడిగా వీరభద్రాపురం జనసేనపార్టీ నాయకుడు గుడిపాటి కోటయ్య నియమితులయ్యారు. సభ్యులుగా ఆరికట్ల మల్లయ్య, గంగినేని ఆంజనేయులు మార్కాపురం డీసీవో నుంచి నియామక పత్రం అందుకున్నారు.



మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: యర్రగొండపాలెం మండలం మిల్లంపల్లెలోని ఎన్టీఆర్-చంద్రన్న కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. గృహాల నిర్మాణానికీ, తాగునీటికీ సమస్యగా ఉంది. ఇబ్బంది పడుతున్నాం.
– మహ్మద్, స్థానికుడు

✓: తాత్కాలికంగా నీరందించేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. మంజూరు కాగానే ట్యాంకర్లతో సరఫరా చేస్తాం.- జడ్‌సన్‌పాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ

మార్కాపురం, న్యూస్‌టుడే : కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు మధ్యవర్తిత్వంతో రాజీ చేసుకుంటే ఉత్తమంగా ఉంటుందని న్యాయవాది ఎస్. మహబూబ్ అలీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.





ఈ-పంట నమోదు తప్పనిసరి

త్రిపురాంతకం గ్రామీణం, బేస్తవారపేట, పెద్దదోర్నాల, రాచర్ల, యర్రగొండపాలెం పట్టణం : ఈ-పంట డిజిటల్ సర్వేలో తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని ఏవో బి.సంగమేశ్వరరెడ్డి రైతులకు సూచించారు. త్రిపురాంతకం మండలంలోని మిట్టపాలెం, రామసముద్రం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ● బేస్తవారపేట మండంలోని ఎంపీ చెరువు, ఖాజీపురం గ్రామాల్లో ఏవో అబ్దుల్ రఫీక్ పర్యటించారు. ● పెద్దదోర్నాల నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామాల్లో ఏవో జవహర్‌లాల్‌నాయక్ మొక్కజొన్న, ఆముదం పంటలను పరిశీలించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.● రాచర్ల మండలంలోని రాచర్ల, అనుమలవీడు గ్రామాల్లో ఏవో మహబూబ్ బాష పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. ● వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై మంజూరైన డ్రోన్‌ను ఎరిక్షన్‌బాబు పాలుట్లకు చెందిన దేశావత్ గణపతి నాయక్ రైతు గ్రూపు అందజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కంభం, యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని సీఐ మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక వాసవీ కళాశాలలో బుధవారం మండలంలోని ఉపాధ్యాయులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించి, వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని చెప్పారు. ● యర్రగొండపాలెం విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఎంఈవో ఆంజనేయులు అధ్యక్షతన సైబర్ మోసాలపై ప్రధానోపాధ్యాయులకు ఎస్సై చౌడయ్య చట్టాల గురించి అవగాహన కల్పించారు.



పురుగు మందుల విక్రయాల నిలిపివేత

కుంటలోని ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

పెద్దారవీడు, త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంటలోని పలు దుకాణాల్లో బుధవారం నెల్లూరు విజిలెన్స్ సీఐ షేక్.సుభాని ఆధ్వర్యంలోని బృందం తనిఖీలు చేసి రూ. 58.28లక్షల విలువ చేసే మందులను సీజ్‌చేశారు ●త్రిపురాంతకంలోని బాలాజీ సీడ్స్ దుకాణంలో విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేని రూ.6,67,800 విలువ కలిగిన వివిధ రకాల విత్తనాల అమ్మకాలు నిలిపివేసినట్లు ఏవో బి.సంగమేశ్వరరెడ్డి తెలిపారు.



(c) eenadu

నేరాల కట్టడిలో యువతే కీలకం

● 'ఈనాడు - ఈటీవీ' సదస్సులో ఎస్పీ దామోదర్

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: 'చోరీలు.. దోపిడీల వంటి ఘటనల్లో దొంగలు నేరుగా పాల్గొంటారు.. సైబర్ నేరాలు అందుకు భిన్నం, ఏం జరుగుతుందో తెలుసుకునేలోగానే సర్వం కోల్పోతామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. 'సైబర్ నేరాలపై అవగాహన... మాదక ద్రవ్యాల కట్టడి'పై ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల కట్టడిలో యువత, విద్యార్థులదే కీలకపాత్ర అని అభిప్రాయపడ్డారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు లేనిరోజుల్లో ఇలాంటి మోసాలు లేవన్నారు. ప్రజల అత్యాశ, భయం, నమ్మకం, తీవ్రమైన ఆందోళన సైబర్ నేరాలకు పెట్టుబడి అని పేర్కొన్నారు. పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీఐడీ పేరిట కృత్రిమ సెటప్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సమాజాన్ని ప్రస్తుతం ఓ కుదుపు కుదిపేస్తున్న అంశం ఇదేనని, సైబర్ నేరాల్లో ఏటా రూ.వేల కోట్ల మోసాలు జరుగుతున్నాయన్నారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవితను నిర్వీర్యం చేస్తోందని, జీవితం అంధకారమయమవుతుందని హెచ్చరించారు. సరదా కోసం గంజాయి వంటి మత్తు పదార్థాల బారినపడవద్దని, ఒక్కసారి రుచి చూద్దామనే ఆలోచన కూడా తీసుకురావొద్దని హితవు పలికారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలోనే జిల్లాలో 42 గంజాయి కేసులు నమోదు చేసి 250 మందిని అరెస్టు చేశామన్నారు. పలువురు విద్యార్థులు మత్తుపదార్థాల బారినపడి జైలుపాలైన ఉదంతాలు ఉన్నాయన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

ఈ నంబర్లకు సమాచారమివ్వండి...

క్రికెట్ బెట్టింగులు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా టోల్ ఫ్రీ నెం 1972తో పాటు డయల్ 100/112కు ఫోన్ చేసి సమాచారమివ్వాలన్నారు. వీటి నియంత్రణకు జిల్లాలో ఓ సీఐ, అయిదుగురు ఎస్సైలు, 40 మంది సిబ్బందితో ఈగల్ టీమ్ పనిచేస్తోందన్నారు. వారికి సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా ఔషధ నియంత్రణ విభాగం సహాయ సంచాలకురాలు వి.ఎస్.జ్యోతి మాట్లాడుతూ కౌమార దశ దాటిన తర్వాత హార్మోన్ల ప్రభావంతో కొందరు యువకులు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందుల దుకాణాల్లో లభ్యమయ్యే వైట్‌నర్, ఇతర మత్తు పదార్థాలను వినియోగిస్తూ మరో ప్రపంచంలో విహరిస్తున్న భ్రాంతికి లోనవుతున్నారని, ఇలాంటి వారు సమాజంలో ధైర్యంగా తిరగలేరన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ నిర్మలామణి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో అవయవాలు దెబ్బతిని మరణానికి దారితీసే ప్రమాదముందన్నారు. ఐటీ కోర్ టీమ్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ బృంద సభ్యులు సైబర్ నేరాలు, బెట్టింగులు, మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే అనర్థాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్పీ దామోదర్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఏడీ జ్యోతి, విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ నిర్మలామణి తదితరులు

చట్టపర మధ్యవర్తిత్వంతో సత్ఫలితాలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం అనేది సరళ, వేగవంతమైన విధానమని, దీని ద్వారా ఇరువర్గాలు సత్ఫలితాలు పొందొచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి సీవీఎన్ రీడింగ్ రూం వరకు నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే న్యాయస్థానానికి చెల్లించిన కోర్టు ఫీజును వాపసు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. భాస్కరరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి. రాఘవులు, ఏజీపీ శివరామకృష్ణ, శిక్షణ పొందిన న్యాయవాదులు కె. తెప్పలనీడు, ఐ.సుబ్బారావు, ఎస్.సరళ, ఎన్. దేవకుమారి, ఎన్.ధనలక్ష్మి, వి.గ్రేస్‌కుమారి, ఎన్. రవికుమార్, ఎ.రామసుబ్బారావు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్, న్యాయవాదులు

జిల్లా రోల్‌బాల్ జట్ల ఎంపిక నేడు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా బాలబాలికల రోల్‌బాల్ జట్ల ఎంపిక ఒంగోలు మంగమూరురోడ్డు మర్రిచెట్టు సమీపంలోని ప్రగతి ఎన్‌క్లేవ్ వద్ద గురువారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ఇన్‌ఛార్జి ఎ.అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాలబాలికలకు అండర్-11, 14, 17, 17+ వయస్సు విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, రోల్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన గుర్తింపుకార్డుతో హాజరుకావాలని సూచించారు. ఇక్కడ ఎంపికైన జట్లు ఈ నెల 19, 20 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 910055 3717కు సంప్రదించాలని సూచించారు.

నారు వేయలేక.. ఊరు ఆదుకోక..

● మిర్చి, పసుపు సాగు ఊసెత్తని రైతన్న

కంభం, న్యూస్‌టుడే

జిల్లాలో చినుకు జాడ లేక, రైతులు దిక్కుతోచడం లేదు. ప్రతి ఏటా పశ్చిమ ప్రాంతంలో వేల ఎకరాల్లో పసుపు సాగు చేసేవారు. ప్రస్తుతం అది కాస్తా వందల ఎకరాలకు పరిమితమైంది. జులై, ఆగస్టు నెలల్లో పంట కాలం మొదలవుతుంది. ప్రతికూల వాతావరణంతోపాటే కొన్నేళ్లుగా సాగు విస్తీర్ణం క్రమేపీ తగ్గిపోయింది. తెగుళ్లు ఎక్కువగా ఆశించడంతో దిగుబడులు తగ్గిపోతున్నాయి. దానికితోడు స్థానికంగా సరైన మార్కెట్ సదుపాయం లేదు. ఉడకబెట్టడం, ఆరబెట్టడం వంటి ప్రక్రియ శ్రమతో కూడుకున్నది కావడం, దుగ్గిరాలలోని మార్కెట్‌కు తరలించడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది కావడంతో

> ఇటు వర్షాభావం.. అటు మద్దతు ధర లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. జిల్లాలో పసుపు, మిర్చి వంటి వాణిజ్య పంటలు సాగుచేసినా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వారిలో నైరాశ్యం ఆవరించింది. ఈ ఏడాది మిర్చి సాగు గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. రూ.లక్షలు పెట్టుబడి పెట్టినందుకు ఊళ్లో అప్పులు పుట్టక వారు సాగుకు దూరంగా ఉండిపోతున్నారు.

నిల్వ చేసిన పసుపు కొమ్ములు (పాత చిత్రం)

వారు ఆసక్తి చూపడం లేదు. ఏటా వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొన్నేళ్లుగా గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఎకరా సాగు చేసేందుకు పెట్టుబడి సుమారు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకూ అవుతోంది. గతేడాది క్వింటా రూ.6 వేల నుంచి రూ.8 వేలు మాత్రమే ధర పలికింది. ఇప్పటికీ కొంతమంది రైతులు పసుపు కొమ్ములు అమ్ముకోలేదు. ఇళ్లు, శీతల గోదాముల్లో నిల్వ చేసుకుని మంచి ధర కోసం ఎదురుచూస్తున్నారు.

మిరప పెట్టుబడులు పెరిగి.. : జిల్లాలో ఎక్కువగా మిరప సాగు చేస్తారు. ఇటీవలికాలంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ఎకరానికి రూ.లక్షకు పైగా ఖర్చవుతోంది. గుంటూరు ప్రధాన మార్కెట్లో దళారుల బెడద అధికంగా ఉంటోందని రైతులు చెబుతున్నారు. గతేడాది ధరలు బాగా పడిపోయాయి. క్వింటా రూ.8 వేల నుంచి రూ.10 వేలు మాత్రమే పలకడంతో నష్టపోయారు. దీంతో జులై, ఆగస్టు సాగుకు శ్రీకారం చుట్టాల్సిన రైతులు మిర్చి వైపు చూడటం లేదు. నర్సరీల్లో నారు కొనేందుకు ఎవరూ రావడంలేదని నిర్వాహకులు చెబుతున్నారు.

జిల్లాలో గత మూడేళ్లుగా సాగు చేసిన పసుపు, మిరప వివరాలు

పంట	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)		
	2022–23	2023–24	2024–25
పసుపు	293	107	170
మిరప	34,144	38,051	26,564

నూతన సాంకేతికతతోనే నైపుణ్యం పెంపు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతికతను వినియోగించుకుని పోలీసులు ఎప్పటికప్పుడు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచించారు. పోలీసు శాఖ ఆధునీకరణ లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ ప్రాజెక్టు కింద జిల్లాలోని పోలీసుస్టేషన్లకు ఆల్ ఇన్ వన్ కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు, ప్రింటర్లను ఎస్పీ చేతుల మీదుగా వివిధ స్టేషన్లకు బుధవారం అందించారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ ప్రతి పోలీసుస్టేషన్‌లో టెక్నాలజీ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్స్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్కింగ్ సిస్టమ్) వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించడంలో భాగంగా కంప్యూటర్లను అందజేస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, న్యాయ ప్రక్రియ, కేసు ఫైనల్ డిస్పోజల్ వరకు సాగే ప్రతి దశను డిజిటల్‌గా ప్రాసెస్ చేసే విధంగా వీటిని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాకు 176 కంప్యూటర్లతో పాటు 44 వెబ్ కెమెరాలు, 48 ప్రింటర్లను అందజేసినట్లు చెప్పారు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా మార్గదర్శకత్వంలో టెక్నాలజీ సేవలతో భాగంగా వీటిని అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మహిళా పీఎస్ డీఎస్పీ రమణకుమార్, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ కె.వి.రాఘవేంద్ర, ఐటీ కోర్‌టీమ్ సీఐ వి.సూర్యనారాయణ, వన్ టౌన్, టూ టౌన్, తాలూకా, ట్రాఫిక్, గ్రామీణ, సింగరాయకొండ సీఐలు వై.నాగరాజు, మేడా శ్రీనివాసరావు, టి.విజయ్‌కృష్ణ, వై.పాండురంగారావు, ఎన్.శ్రీకాంత్‌బాబు, డీటీసీ ఇన్‌స్పెక్టర్ షేక్ షమీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్లను పంపిణీ చేస్తున్న ఎస్పీ దామోదర్, పక్కన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, పోలీసు అధికారులు

వెలుగు అక్రమార్కులపై చర్యలకు డిమాండు

పామూరు, న్యూస్‌టుడే: వెలుగు కార్యాలయం అవినీతిమయంగా మారిందని, తక్షణం ప్రక్షాళన చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ డిమాండ్ చేశారు. పామూరులో బుధవారం జరిగిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడారు. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలు కాయకష్టం చేసి పొదుపు చేసిన నగదును సంఘంలో కడితే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలపురం గ్రామైక్య సంఘంలో రూ.లక్షల అవినీతి జరిగిందని, దీనిపై అప్పట్లో వెలుగు కార్యాలయం ఎదుట నిరసన తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వెలుగు అధికారులు, గ్రామైక్య సంఘం ప్రతినిధి, బ్యాంకు అధికారులు రూ.లక్షల నగదును కాజేశారని ఆరోపించారు. ఇందులో కొందరు అధికారులు హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో జరగనున్న ఐద్వా మండల, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నేతలు జి.భానుమతి, మదారమ్మ, అంకమ్మ, ఖాదర్ నిషా, మస్తానమ్మ, రజియా, మైమూన్ పాల్గొన్నారు.

రూ.17.56 లక్షల విలువైన విత్తనాల జప్తు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలోని విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో బుధవారం రాష్ట్రస్థాయి వ్యవసాయ అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో మార్కాపురం పట్టణంలోని గాయత్రీ ట్రేడర్స్, ఓంసాయి ట్రేడర్స్, భాగ్యలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్ దుకాణాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు కొనసాగాయి. గోదాముల్లో నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను పరిశీలించి సరైన బిల్లులు లేని రూ.17.56 లక్షల విలువైన విత్తనాలను జప్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో ఎవరైనా విత్తన దుకాణదారులు ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణం అనుమతులను రద్దు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సీఐ షేక్ సుభానీ, వ్యవసాయ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్, మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం : దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఎట్టకేలకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు

గిద్దలూరు పట్టణం: గిద్దలూరు మండలం చట్టిరెడ్డిపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 179-ఏబీలోని భూమిని ఆక్రమించి బోర్లు వేసి సాగుచేస్తున్న భూమిని ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. చట్టిరెడ్డిపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 179లో ప్రభుత్వ స్థలం ఆక్రమణపై 'ఈనాడు'లో ఈ ఏడాది మార్చి 14వ తేదీన 'కబ్జా చేసి ఆపై కెమెరాలు బిగించి' అన్న శీర్షికన కథనం వెలువడింది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు స్థలం ఆక్రమించిన వ్యక్తికి ఆధారాలు ఉంటే తీసుకురావాలని నోటీసులు జారీ చేశారు. సదరు వ్యక్తి సరైన ఆధారాలు చూపకపోవడంతో బుధవారం ఉదయం రెవెన్యూ సిబ్బంది పొలంలో ఇది ప్రభుత్వ స్థలమని, ఎవరైనా ఆక్రమిస్తే శిక్షార్హులు అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూశాఖ సిబ్బంది

ఇంటింటా చెత్త సేకరణ పరిశీలన

బేస్తవారపేట, పుల్లలచెరువు: గ్రీన్‌గార్డులు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని ఎంపీడీవో రంగనాయకులు సూచించారు. మండలంలోని పెద్ద ఓబినేనిపల్లిలో ఇంటింటా చెత్తసేకరణ కార్యక్రమాన్ని బుధవారం క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ః మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి బి.బాలునాయక్ బుధవారం పుల్లలచెరువులోని సచివాలయం-2 ను తనిఖీ చేశారు. చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

నేటితో దరఖాస్తుకు గడువు పూర్తి

త్రిపురాంతకం గ్రామీణం: దూపాడు సాంఘిక, సంక్షేమ బాలికల గురుకులంలో ఇంటర్ మొదటి ఏడాదికి ఖాళీగా ఉన్న మిగిలిన సీట్లలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్.భారతి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు గురువారంలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 102, రిటైల్ లైవ్ - 127, చికెన్ విత్ స్కిన్ - 184, చికెన్ స్కిన్‌లెస్- 210

ఆర్టీసీ బలోపేతానికి చర్యలు: మార్కాపురం: ప్రభుత్వం ఆర్టీసీని బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇచ్చిన రెండు నూతన బస్సులను ఆయన ప్రారంభించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం. 14/16, 1వ అంతస్తు, ఐపిఎస్‌రోడ్డు, గూడూరు మండలం, తిరుపతి జిల్లా - 524101

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిస్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.16.07.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **మేకల అమాసయ్య** తండ్రి నరసింహులు, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
2) **మేకల ఆదిలక్ష్మి** భర్త అమాసయ్య, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
3) **అప్పన్నగారి రాజ్యలక్ష్మి** భర్త రవిచంద్ర, తూపిలిపాళెం, వాకాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: **రూ.97,18,440** (తొంభై ఏడు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే)

ఋణఖాతా నెం.**GUDRBTF2303280007** డిమాండ్ నోటీసు తేది:**21.02.2025**

స్థిరాస్తుల వివరములు:-

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్.జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట సర్వేనెం.678, 679 & 598/4 లో ఎ.2.90 సెంట్లు లేదా 14036 చ.గ. లేదా 11790చ.మీ. స్థలం మరియు 110 చ.అ. జింక్‌షీట్ రూఫ్ గల ఇల్లు, ఎన్‌హెచ్-5కు రాకపోకలకు అవసరమయ్యే 30అ. వెడల్పు గల రోడ్డుతో సహా. హద్దులు: (డి.నెం.2-18సమీపంలో): తూర్పు: కె.పిచ్చిరెడ్డి మరియు విజయమోహనమ్మ భూమి కొంత భాగం, రోడ్డు కొంత భాగం మరియు మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ యొక్క భాగస్వామి ఎ.లలిత యొక్క భూమి కొంత భాగం. దక్షిణం: మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ భాగస్వామి ఎ.లలిత భూమి కొంత భాగం మరియు కె.పిచ్చిరెడ్డి, టి.ఎల్లమంద భూమి కొంత భాగం, పడమర: కె.పట్టాభిరామిరెడ్డిభూమి, ఉత్తరం: ఎం.కోటేశ్వరమ్మ మరియు మల్లవరపు రమణయ్య భూమి అన్ని ఈజ్‌మెంట్‌రీ హక్కులు & అనుబంధాలతో సహా. పై ఆస్తి శ్రీ మేకల అమాసయ్య తండ్రి నరసింహులు పేరున వున్నది.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు
తేది: 16.07.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాల తొలగింపు

కంభం, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన లింగోజిపల్లి అంగన్‌వాడీ కార్యకర్త కె.గోవిందమ్మ, ఆయా కృష్ణకుమారిలను బుధవారం విధుల నుంచి తొలగించినట్లు ఐసీడీఎస్ పీడీ సువర్ణ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ నెల 8న రెండున్నరేళ్ల చిన్నారి పొదిలి లక్షిత్‌ను తల్లి సురేఖ స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో విడిచిపెట్టి వచ్చారు. ఆ తర్వాత చిన్నారి 11.20 గంటలకు కేంద్రం నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు. చిన్నారి వెళ్లిపోయిన విషయం తల్లికి తెలపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చర్యలు తీసుకున్నారు. ఈ నెల 10న సూరేపల్లి శివార్లలోని పొలంలో బాలుడి మృతదేహాన్ని గుర్తించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం

పొదిలి: ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేసిన సంఘటన బుధవారం పొదిలి పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు..కంభాలపాడులోని ఓ కళాశాలలో పనిచేస్తున్న భార్గవ్ అనే యువకుడి చరవాణికి బుధవారం పొదిలి విద్యుత్తు శాఖ ఏఈ అంటూ ఒకరు ఫోన్ చేశారు. తమ శాఖలో ఒప్పంద ఉద్యోగాలున్నాయని రూ.1400 ఫోన్ పే ద్వారా పంపాలని అతను కోరగా, బాధితుడు పంపించారు. ఇంకొందరికి ఉద్యోగావకాశాలు కల్పిస్తానని భరోసా ఇవ్వడంతో బాధితుడి స్నేహితులు ఆరుగురు కూడా నగదు పంపారు. అనంతరం ఫోన్ చేయగా, స్విచ్ఛాఫ్ కావడంతో..తాము మోసపోయామని గుర్తించి స్థానిక పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేమన తెలిపారు.

ఇసుక టిప్పర్ల స్వాధీనం

మద్దిపాడు, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి సహాయ మోటారు వాహనాల తనిఖీ అధికారి ధర్మేంద్ర మండల పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బుధవారం సాయంత్రం మోటారు వాహనాల తనిఖీ అధికారి రామచంద్రరావు గుండ్లాపల్లి వద్ద ఇసుక తరలిస్తున్న మరో టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్వాధీనం చేసుకున్న టిప్పర్లు

విద్యుదాఘాతంతో రైతు మృతి

దర్శి: పొలానికి నీళ్లు పెట్టే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఓ రైతు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన దర్శి మండలం ఎర్ర ఓబనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన పేరం రమణారెడ్డి (45) రైతు. బుధవారం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి పరివర్తకం వద్ద తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయారు. సమీప పొలంలో పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న అతని సోదరుడు నాగిరెడ్డి గమనించి పరిశీలించగా అప్పటికే మృతిచెందారు. పరివర్తకం వద్ద ఫ్యూజు సరిచేసేముందు ఆయన లైన్‌మెన్‌కు ఫోన్ చేసినట్లు కాల్ రికార్డులో ఉంది. మృతునికి భార్య, పిల్లలున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాంబాబు తెలిపారు.

ఆస్తి కోసం వేధించిన కూతుళ్లు, అల్లుళ్లపై కేసు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఆస్తి కోసం ఇద్దరు కూతుళ్లు, అల్లుళ్లు తనను వేధిస్తున్నారని యేరువ చిన్నమ్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..కొత్తూరుకు చెందిన యేరువ చిన్నమ్మికి 0.87 ఎకరాల పొలం ఉంది. అందులో పత్తి సాగు చేయగా, తమకు పొలం ఇవ్వలేదన్న అక్కసుతో కూతుళ్లు, అల్లుళ్లు అందులోని పత్తి మొక్కలను పీకేశారని ఆమె ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : చెల్లని చెక్కు అందించిన కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ గిద్దలూరు అదనపు కోర్టు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర బుధవారం తీర్పు వెలువరించారు. కంభం మండలం రావిపాడుకు చెందిన దాసరి బాలసుబ్బయ్య హనుమంతునిపాడు మండలానికి చెందిన రాచూరి రంగారావుకు 2016లో వ్యక్తిగత అవసరాల నిమిత్తం రూ.10 లక్షలు అప్పుగా ఇచ్చారు. అప్పు చెల్లింపులో భాగంగా రంగారావు చెక్కు ఇవ్వగా అది చెల్లుబాటు కాలేదు. దీంతో బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా పూర్వాపరాలు విచారించిన న్యాయమూర్తి కె.భరత్‌చంద్ర నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధించారు. బాధితుడికి రూ.10 లక్షల నగదును నెల లోపు చెల్లించాలని, లేకుంటే అదనంగా మరో 30 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తుది తీర్పులో పేర్కొన్నారు.

అత్యాచారం కేసులో ఒకరి అరెస్టు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. ముండ్లమూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మహిళకు సంతనూతలపాడు మండలంలోని మరో గ్రామానికి చెందిన యువకుడితో వివాహమైనా గొడవల కారణంగా విడిపోయారు. తరువాత నాగరాజు బంధువు యద్దనపూడి సుధాకర్ అనే వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని.. పెళ్లి కూడా చేసుకుంటానని నమ్మించాడు. నెల క్రితం తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని హైదరాబాద్‌లో పెళ్లి చేసుకుందామని తీసుకువెళ్లాడు. మాయమాటలతో లోబరుచుకున్నాడు. తాను మోసపోయానని గ్రహించిన ఆమె ఫిర్యాదు చేసింది. కేసులో నిందితుడు సుధాకర్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం, ఒంగోలు. కోర్సులు: M.Sc ఫుడ్ & న్యూట్రిషన్, M.Sc మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, M.Sc బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, డిగ్రీ: B.A, B.Com, B.Com కంప్యూటర్స్. సంప్ర॥ ప్రకాశం అకాడమీ, ఒంగోలు. 70936 21555.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

TO LET

COMMERCIAL

దరిశి, కురిచేడురోడ్ చెట్టు క్రింద బడిఎదురుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంక్ క్రింద గ్రౌండ్ ఫ్లోర్ 3500 S.F.T. హాస్పిటల్‌కి ఆఫీసులకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. ✆ 98489 85007.

JOBS

సింగరాయకొండ శ్రీచైతన్య స్కూల్ నందు పనిచేయుటకు P.E.T, హిందీ టీచర్లు (Primary) మరియు ఆఫీసు స్టాఫ్ కావలెను. సెల్ : 96038 45549.

ఒంగోలు, మంగమ్మ కాలేజీ పక్కన, క్యాన్సర్ హాస్పిటల్ ఎదురుగా గీత ఫిల్లింగ్ స్టేషన్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 14000+ రాత్రి భోజనం కలదు. సంప్ర: ✆ 84980 10783, 98487 58885.

Wijon AI Private Ltd Software Company లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను 10th పాస్ or ఫెయిల్. సంప్ర॥ 89851 88844.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకాశం జిల్లా అన్ని మండలాలలో పనిచేయుటకు ఏరియా ఇన్‌ఛార్జులు రికవరీ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ: 16K + ఇన్సెంటివ్స్. వ: 30 సం॥లోపు. సంప్ర: వరప్రసాద్ కాంప్లెక్స్, నెల్లూరు బస్‌స్టాండ్ దగ్గర ఒంగోలు. 73823 80603.

పయనీర్ హోండా, ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ 97054 61160, 93980 27849.

పద్మప్రియ ఆటోఫైనాన్స్ ఒంగోలు బ్రాంచినందు పని చేయుటకు లేడీ టెలికాలర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. నెహ్రూనగర్, గుంటూరు రోడ్డు, ఒంగోలు. 93939 88877, 80191 91144.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కనిగిరి

● కనిగిరి ● దర్శి ● కొండపి

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

వెలిగండ్లలో తెదేపా కరపత్రాల పంపిణీ

వెలిగండ్ల, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి లక్ష్యమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గవదగట్ల హరికృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని ఇమ్మడిచెరువు పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

◗ హనుమంతునిపాడు: మండలంలోని హెచ్ఎం పాడు, మిట్టపాలెం, గ్రామాల్లో తెదేపా మండల అధ్యక్షులు ఎస్.తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◗ పామూరు, సి.ఎస్.పురం: మండల తెలుగురైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య మండలంలోని కంబాలదిన్నె, రావిగుంటపల్లి, పామూరు, సి.ఎస్.పురం మండలంలోని వి.బైలు గ్రామాల్లో ప్రచారం చేసి మాట్లాడారు.

◗ ముండ్లమూరు: పేదల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెదేపా మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని బొప్పూడివారిపాలెం గ్రామంలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడారు.

ర్యాలీలో పాల్గొన్న కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ, న్యాయవాదులు

దర్శిలో ర్యాలీలో న్యాయవాదులు ఆదినారాయణ, మనోహరమ్మ, సుబ్బారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు

మధ్యవర్తిత్వంతోనే కేసుల పరిష్కారం

కనిగిరి, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతోనే కేసులు పరిష్కరించ వచ్చని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ తెలిపారు. బుధవారం కనిగిరి పట్టణంలో దేశం కోసం మధ్యవర్తిత్వంపై అనే అంశంపై మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడితే కలిగే ప్రయోజనాలు వివరించారు. న్యాయ సహాయం కోసం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టోల్ ఫ్రీ నంబరు 15100 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ షేక్ ఖాజావలి, న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేవీ విద్యార్థులకు మ్యాజిక్ పలకలు

మ్యాజిక్ పలకలు అందుకున్న చిన్నారులతో ప్రతినిధులు

ఒంగోలు నగరం: నగరంలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం ఒకటో తరగతి విద్యార్థులకు బుధవారం మ్యాజిక్ పలకలు అందజేశారు. రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎ.శ్రీదేవి, దంత వైద్యురాలు దేదీప్య చేతులమీదుగా వీటిని పంపిణీ చేశారు. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఆదేశాల మేరకు 120 మంది పిల్లలకు వీటిని అందజేసినట్లు ప్రిన్సిపల్ మనీష్‌కుమార్ తెలిపారు.

రాత్రివేళ గస్తీ ముమ్మరం చేయండి

ముండ్లమూరు: పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని దర్శి సీఐ వై.రామారావు అన్నారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేసి మాట్లాడారు. రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి

కనిగిరి, న్యూస్‌టుడే: కుట్టు శిక్షణ మహిళకు ఉపాధికి మార్గమని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. బుధవారం కనిగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముప్పూరి వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించి మాట్లాడారు.

శుభాంశు శుక్లా చిత్రపటానికి క్షీరాభిషేకం

దర్శి, న్యూస్‌టుడే: భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన యువ అంతరిక్ష పరిశోధకుడు శుభాంశు శుక్లా చిత్రపటానికి దర్శి గురుకుల పాఠశాలలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఆయన సాహసాన్ని మెచ్చుకున్నారు. దేశానికి ఎనలేని కీర్తిని తెచ్చారన్నారు. మానవతా సంస్థ సభ్యులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మీరాసాహెబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

సంఘం కొత్త సభ్యులకు సన్మానం

దర్శి, న్యూస్‌టుడే: దర్శి రీజియన్ గ్రేస్ పాస్టర్స్ అసోసియేన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దర్శిలో కృపానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షునిగా గొంగటి జాన్, ఉపాధ్యక్షునిగా దారా నాగేశ్వరరావు, కార్యదర్శిగా మేకా లూకా, కోశాధికారిగా ఏసుదాస్, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

అప్రమత్తతే అస్త్రం.. పైసలు భద్రం

● సైబర్‌నేరాలపై 'ఈనాడు- ఈటీవీ' అవగాహన సదస్సు

న్యూస్‌టుడే, కనిగిరి: మోసాల విషయంలో అప్రమత్తతే అసలైన అస్త్రమని సీఐ షేక్ ఖాజావలి తెలిపారు. కనిగిరి పట్టణం విజేత జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో 'సైబర్ నేరాల నియంత్రణ'పై విశ్రాంత ఉద్యోగులకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్ అంటూ రకరకాల ప్రభుత్వ శాఖల నుంచి మాట్లాడుతున్నామని వచ్చే ఫోన్ కాల్స్‌ను ఎవరూ నమ్మవద్దన్నారు. ఒక వేళ ప్రభుత్వ శాఖల పేరుతో బెదిరిస్తే ఇది కచ్చితంగా సైబర్ నేరగాళ్ల పని అని అర్థం చేసుకోవాలని వెంటనే 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఇప్పటికే కనిగిరి ప్రాంతంలో కొందరు విశ్రాంత ఉద్యోగులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి రూ.లక్షలాది రూపాయలు పోగొట్టుకున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ ఆసుల రవిశంకర్, ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షులు దేవిరెడ్డి రామిరెడ్డి సైబర్ నేరాల పాలుకాకుండా అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తమ్మినేనిపెద్దిరెడ్డి, కళాశాల కరస్పాండెంట్, డైరెక్టర్ పసుపులేటి అరుణోదర్, శ్రీరాములు, ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి సుబ్రహ్మణ్యం, జేవీవీ జాతీయ నాయకులు షేక్ గయాజ్ బాషా, విశ్రాంత ఎంఈవో సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన విశ్రాంత ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సీఐ షేక్ ఖాజావలీ

ఇది మాకు మేలు కొలుపు

ఈ సదస్సు మాకు మేలుకొలుపు లాంటిది. సీఐ తెలిపిన సూచనలు తప్పక పాటిస్తాం. అనుమానం వస్తే 1930కు ఫిర్యాదు చేస్తాం. – తమ్మినేని పెద్దిరెడ్డి (విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు), కనిగిరి

ఫోన్ ఎంతవరకు వాడాలో తెలిసింది

ఈ సదస్సులో సెల్ ఫోన్ ఎంతవరకు వాడాలో తెలుసుకున్నాం. ప్రైవేట్ యాప్‌ల ద్వారా మోస పోకుండా ఇకపై జాగ్రత్తగా ఉంటాం. – బ్యూలా, ఇంటర్

ఎలా ఫిర్యాదు చేయాలో తెలుసుకున్నా

మోసపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలిసేది కాదు. సదస్సు ద్వారా తెలుసుకున్నాను. సీఐ, ఇతర అధికార్లు ఎంతో అవగాహన కల్పించారు. - అల్లాటపల్లి నారాయణరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు

ఆదమరిస్తే ఖాతా ఖాళీ అయినట్లే

సైబర్ నేరగాళ్ల మాయ మాటలకు ఎవరైనా ఆకర్షితులైతే ఇక ఇళ్లు, ఒళ్లు గుల్లే.. అందుకే అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తా. – షేక్ గయాజ్ బాషా. జేవీవీ నాయకులు

సమ్మెకాలపు వేతనం చెల్లించాలని ర్యాలీ

కనిగిరి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులకు సమ్మెకాలపు వేతనాన్ని చెల్లించాలని కోరుతూ బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలోకి దిగారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సీఐటీయూ జిల్లా నాయకులు పిసి కేశవరావు మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ ప్రజా అవసరాలకు తగ్గట్లుగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు.

నిపుణ్ భారత్ లక్ష్యాలు సాధించాలి

సి.ఎస్.పురం: నిపుణ్ భారత్ లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈవో రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని ఆరెపాలెం, సి.ఎస్.పురం ఎస్టీ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీచేసి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆయన మాట్లాడారు.

క్షేత్ర స్థాయి పనులపై అవగాహన అవసరం

దర్శి, న్యూస్‌టుడే: ప్రతి ఒక బీఎల్వో బూత్‌స్థాయిలో చేయవలసిన పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని దర్శి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎన్.జాన్సన్ అన్నారు. దర్శి ఉప ఖజానా కార్యాలయ ఆవరణలో బుధవారం క్షేత్రస్థాయి ఏజెంట్లకు రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

బీఎల్వోలకు పరీక్ష నిర్వహించి, ధ్రువపత్రాలు అందచేస్తున్న ఎన్నికల డీటీ దేవప్రసాద్

ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గ్రామంలో ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి, పొడి చెత్తను వేరువేరుగా చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. మండలంలోని వేముల గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు తప్పని సరిగా నిర్వహించాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపులా చెత్త కుప్పలు ఉంటే వెంటనే తొలగించాలనీ, కాలువలను శుభ్రం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ముండ్లమూరులో ప్రజాదర్బార్

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ముండ్లమూరులో ప్రభుత్వ కార్యాలయ సముదాయం వద్ద గురువారం ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. ప్రజలు నుంచి అన్ని రకాల సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

హనుమంతునిపాడు: హనుమంతునిపాడు మండల సర్వసభ్య సమావేశం నేడు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం. రంగసుబ్బారాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కావాల్సి ఉందన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-II Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Bijjam Divya, D/o. Srinivasulu Reddy, W/o Gunapati Naveen Reddy, R/o. Talluru, Bhogol, Nellore District, Andhra Pradesh**, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Santhanuthalapadu Sub Registration, Ongole Municipal Corporation, Pernamitta village Sy.No.95/2 out of an extent of Ac.1.70 cents, as per plan Plot Nos.106 northern side covering an extent of 1087.5 sq.feet or 120.83 sq.yards or 100.86 sq.meters or 15 gadies 71/2 sq.feet, of vacant site bounded by:

East : 25feet vide road -18.9feet **South :** Site in plot no.106 -58feet **West :** Site in plot no.89 - 18.9feet **North :** Site in Plot no.107 - 58feet

Sd/- DANDURI VENKATESWARLU
Advocate & Legal Advisor, AP/793/1988
Shriram Finance Ltd., Ongole

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: హనుమంతునిపాడు మండలంలోని కనిగిరి - కంభం రహదారి అంచుల్లో గుంటలు ఏర్పడి చిన్నపాటి వర్షం కురిసినా వాహన చోదకులకు ఇబ్బందిగా ఉంటోంది. భారీ వాహనాలు మార్జిన్ దిగేందుకు వీలు కావడంలేదు. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంచులలో మరమ్మతులు చేయగలరు. – ఎస్..శ్రీనివాసులు, హనుమంతునిపాడు.

✓: ఆగిన డబుల్ రోడ్డు నిర్మాణం తిరిగి జరుగుతుంది. అంచుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – ఎస్.షఫీ, ఆర్ అండ్ బీ డీఈ.

?: కురిచేడు నుంచి గొల్లపాలెం వెళ్లే రహదారికి ఓ వైపు చెత్త చెదారాలు చేరి అధ్వానంగా ఉండటంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థ పడుతున్నాం. చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించండి. – నారాయణరావు, కురిచేడు.

✓: వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – చాంద్‌బి, పంచాయతీ కార్యదర్శి

?: మర్రిపూడి మండలంలోని తంగెళ్ల బీసీ కాలనీలో వీధిదీపాలు మరమ్మతుకు గురి కావటంతో రాత్రి పూట చీకట్లో తిరగాల్సి వస్తోంది. – చంద్రయ్య, మర్రిపూడి.

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వీధిదీపాలు మరమ్మతు చేయిస్తాం. – నాగూర్‌వలీ, డిప్యూటీ ఎంపీడీవో.

న్యూస్‌టుడే, హనుమంతునిపాడు, కురిచేడు, మర్రిపూడి,

మలుపులు కనిపించవు.. సూచికలుండవు

పొన్నలూరు నుంచి రావులకొల్లు వెళ్లే దారిలో పలు చోట్ల మలుపులు, అవి కనిపించనట్లుగా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు ప్రమాదాలకు వీలు కల్పిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో నిత్యం వందలాది వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడమే కాకుండా చెట్ల కారణంగా మలుపులు సక్రమంగా కనిపించక తరచూ ప్రమాదాల పాలు కావాల్సి వస్తోందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ములుపుల్లో వెంటనే ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై పీఆర్ పీఐయూ రమణయ్యను వివరణకోరగా సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొన్నలూరు

నాడు దాహం తీర్చి.. నేడు వ్యర్థంగా మార్చి

తాళ్లూరు ఎస్సీ కాలనీలో ఉన్న బావిని ఎవరూ పట్టించుకోక పోవడంతో చెత్తకు నిలయంగా తయారవుతోంది. దశాబ్దాల క్రితం అప్పటి ప్రజల అవసరాలకు తగినట్లుగా బావిని తవ్వించారు. చాలా కాలం వరకూ బావి నీరు దాహం తీర్చింది. మూడున్నర దశాబ్దాల కాలంనుంచి బావిలో చుక్కనీరు కూడా లేకుండా ఎండి పోవడంతో సమస్య తలెత్తింది. దీంతో కొందరు ప్రజలు చెత్త, చెదారాలు బావిలో వేసి చెత్తకుండీగా మారుస్తున్నారు. పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొంటోంది. ఈ విషయమై ఎంపీడీఓ దారా హనుమంతరావును వివరణ కోరగా వెంటనే ఆ సమస్యపై విచారించి త్వరలోనే బావిని పూడ్పించి ప్రమాదాలకు తావులేకుండా చూస్తామన్నారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

ఉద్యోగ మేళాకు మంచి స్పందన

ఉద్యోగాలకు ఎంపికైన వారితో కళాశాల యాజమాన్యం, వికాస్ ఫౌండేషన్ సభ్యులు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి గౌతమీ కళాశాల, వికాస్ ఫౌండేషన్ తెగ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు నిరుద్యోగుల నుంచి మంచి స్పందన లభించింది. కళాశాల ఆవరణలో జరిగిన మేళాలో 392 మంది హాజరవగా 77 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండారెడ్డి తెలిపారు.

సాయిబాబా దేవస్థానానికి రూ.2 లక్షల విరాళం అందజేత

వెంకటసుబ్బయ్యకు నగదు అందజేస్తున్న డాక్టర్ ఓగిరాల గోపాలకృష్ణ

పామూరు, న్యూస్‌టుడే: పామూరులోని పాత పోస్టాఫీస్ వద్దగల సాయిబాబా దేవస్థానానికి నెల్లూరు పొగతోటలో ఉన్న అర్క కంటి వైద్యశాల అధిపతి డాక్టర్ ఓగిరాల గోపాలకృష్ణ, అంజని దంపతులు రూ.2 లక్షల నగదును విరాళంగా ఇచ్చారు. గోపాలకృష్ణ వైద్యశాలలో బుధవారం ఆయన విరాళ నగదును సాయిబాబా దేవస్థానం అధ్యక్షుడు పబ్బతి వెంకటసుబ్బయ్యకు అందజేశారు. సమాజసేవకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

పామూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసినా అందుకు ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనిగిరి సీడీపీవో పి.సరోజిని హెచ్చరించారు. మండలంలో బాల్య వివాహం చేయబోతున్నారని తెలిసి బుధవారం ఆమె బాలిక ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు జి.పద్మజ, మహిళా పోలీస్ హరిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని నుచ్చుపొద, గోపాలపురం, పామూరులోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.

50 మందికిపైగా సచివాలయాల ఉద్యోగుల బదిలీ

తాళ్లూరు, న్యూస్‌టుడే: పలు గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సుమారు యాభైమందిపైగా ఉద్యోగులు జిల్లా పరిధిలోని ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించి మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ మేరకు ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీలు ఖరారు చేశారు.

భూసార పరీక్షలతో ఆశించిన ఫలితాలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగుకు ముందు భూసార పరీక్షల అనంతరం పంటలు సాగుచేస్తే రైతులు ఆశించిన ఫలితాలు పొందవచ్చని జిల్లా వనరులశాఖ వ్యవసాయ అధికారిణి వి.వి.శేషమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కిష్టంపల్లి వనరుల కేంద్రంలో ఖరీఫ్‌లో సాగు చేసే పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి రవికుమార్ అధ్యక్షతన రైతులకు శిక్షణ నిచ్చారు. వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల గురించికూడా రైతులు ఆలోచించాలన్నారు. ఖరీఫ్ పంటల రక్షణకు కొన్ని సూచనలు చేశారు.

క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ

కొండపి గ్రామీణం: కొండపి బూత్ లెవల్ అధికారులకు బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎన్నికల అధికారి అరవ కుమార్ పాల్గొని మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా తయారీ, సవరణలో తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు.

సేవల్లో సమున్నతం.. సమాజానికి స్ఫూర్తిదాయకం

పేదలకు అండగా నిలుస్తున్న మానవతా సంస్థ

న్యూస్‌టుడే, దర్శి: సమాజంలో అనాథలు జీవించటమే కష్టంగా మారిన నేటి కాలంలో మృతి చెందిన సమయంలో వారి అంత్యక్రియలు నిర్వహించటం గురించి పట్టించుకునే వారే లేకపోతున్నారు. ఇలాంటి వారికి 'మేమున్నాం' అంటూ ముందుకు వస్తున్నారు 'మానవతా' స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు.

అనతికాలంలోనే చేరువ..

దర్శిలో ఏడాది క్రితం ప్రారంభమైన ఈ సంస్థ అనతికాలంలోనే పేద ప్రజలకు పలు విధాలుగా సాయం అందిస్తూ జులై 17న తొలి వార్షికోత్సవాన్ని చేసుకుంటోంది. అనాథలకు చివరి మజిలీ గౌరవంగా సాగేలా సేవలు అందించటంతో పాటు అభాగ్యులకు, వ్యాధిగ్రస్తులకు 'మేమున్నాం' అంటూ అండగా నిలుస్తున్నారు. దాతల సాయంతో మూడు ఫ్రీజర్ బాక్సులతో పాటు మృతదేహాలను తరలించేందుకు దర్శికి చెందిన దేవతి సోదరుల సాయంతో రూ.9 లక్షల వ్యయంతో శాంతిరథం సంస్థకు చేకూరాయి.

670కి చేరిన సభ్యుల సంఖ్య...

దర్శిలో గత ఏడాది జులై 16న 10 మంది సభ్యులతో ఈ సంస్థ ప్రారంభమైంది. వ్యాపారులు, ఉద్యోగులు, వివిధ వర్గాలకు చెందిన వారు సంస్థలో చేరటంతో అతి తక్కువ కాలంలో 670 మంది సభ్యులు సంస్థలో చేరారు. వీరు ఏడాదికి దాదాపు రూ.5 లక్షల వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. ఎవరికైనా ఆపదవచ్చినా, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా, కుటుంబ పోషణా కష్టంగా మారినా, చదువులకు, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నా వీరి దృష్టికి వస్తే వెంటనే స్పందించి సాయం అందిస్తున్నారు.

శాంతి రథాన్ని మానవత సంస్థకు అందజేస్తున్న దేవతి సోదరులు

◗ దర్శికి సమీపంలోని వెంకటాచలం కొండకు సమీపంలో కాశీనాయన ఆశ్రమంలో అనాథలుగా మృతి చెందిన నలుగురు వృద్ధులకు అంత్యక్రియలు నిర్వహించి ఆఖరి మజిలీ గౌరవంగా సాగేలా చేశారు. ◗ దర్శి క్రిస్టియన్‌పాలెంలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ◗ సమాజంలో ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో సంస్థ తరపున సాయం అందిస్తున్నట్లు సభ్యులు తెలిపారు.

వాహనాలకు సైలెన్సర్లు మార్చితే చర్యలు

టంగుటూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు మార్చితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. టంగుటూరు ప్రధాన కూడళ్లలో బుధవారం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశారు. అతివేగంగా వాహనాలు నడుపుతున్న పలువురిని నిలుపుదల చేసి హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడపడం, పోకిరీ చేష్టలు చేయడం వంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పద్ధతిగా నడుచుకోవాలని సూచించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
దర్శి బ్రాంచ్-13641, కురిచేడు రోడ్డు, దర్శి-523247. ఫోన్: 9440905256

లాకర్ ఓపెనింగ్ (బ్రేక్ ఓపెన్) నోటీసు

కెనరా బ్యాంక్ యొక్క దర్శి శాఖలో శ్రీ కోటయ్య బల్లగిరి గారు సేఫ్ డిపాజిట్ లాకర్ల సౌకర్యాన్ని పొందారని సంబంధిత వ్యక్తులందరికీ మరియు సాధారణంగా ప్రజలకు పబ్లిక్ నోటీసు ఇవ్వబడుతుంది. కెనరా బ్యాంక్, దర్శి బ్రాంచ్ నుండి ఇప్పటికే మా బ్యాంక్ రికార్డుల ప్రకారం లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థనతో మా బ్యాంక్ రికార్డుల ప్రకారం అందుబాటులో ఉన్న తాజా చిరునామాలో లాకర్ అద్దెదారులకు/ LOAకి అక్నాలెడ్జ్‌మెంట్ (AD)తో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లేఖలు / నోటీసులను ఇప్పటికే పంపడమైనది. అయినను, లాకర్ అద్దెదారులు/ LOA మా శాఖను సంప్రదించలేదు మరియు లాకర్ అద్దె బకాయిలను చెల్లించలేదు. క్రింద పేర్కొన్న లాకర్ హైరర్లు మరియు వారి చట్టపరమైన వారసులు దీనిని తుది నోటీసుగా పరిగణించి, అవసరమైన పత్రాలతో మా శాఖను సంప్రదించవలసిందిగా అభ్యర్థించడమైనది. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు లాకర్ అద్దె బకాయిలను చెల్లించండి, అది విఫలమైతే బ్యాంక్ ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా లాకర్లను తెరువబడును మరియు దాని అద్దెదారులు మరియు వారి చట్టపరమైన ప్రతినిధులు బాధ్యులగుదురు.

వ.నెం.	లాకర్ నెం.	లాకర్ అద్దె బకాయి	లాకర్ అద్దెదారు పేరు & చిరునామా
1.	21	రూ. 1,770/-	శ్రీ కోటయ్య బల్లగిరి, తండ్రి : చెన్నయ్య, DVS నగర్, కురిచేడు రోడ్డు, దర్శి-523247.

తేది: 16-07-2025, ప్రదేశం : దర్శి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

గోవులకు ముద్దచర్మ వ్యాధి టీకాలు

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ముద్ద చర్మ వ్యాధి నిర్మూలనలో భాగంగా నగరంలోని బాపూజీ గోసంరక్షణ సంఘంలో ఉన్న ఆవులకు బుధవారం టీకాలు వేశారు. జేడీఏ ఎన్.జగత్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ నెల 30 వరకు టీకా శిబిరం కొనసాగుతుందని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యులు సురేంద్ర ప్రసాద్, వెంకట్రావు, సిబ్బంది కుసుమ, నవ్య, కౌశల్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన సేవలందించాలని డీఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎం.వేములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. దస్త్రాలు పరిశీలించి... సేవల మెరుగుకు పలు సూచనలు చేశారు. వైద్యాధికారిణి జి.కమల, సూపర్‌వైజర్లు అరుణకుమారి, సురేఖ, శేషారావు, ఫార్మసీ అధికారి కె.రత్నాకర్‌బాబు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

సంతనూతలపాడు: ఉపాధి హామీ పనుల్లో భాగంగా రైతాంగ్రీ కుంటల పనులు ప్రారంభించాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. ఉపాధి హామీ సిబ్బంది బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కూలీలకు పూర్తి వేతనం వచ్చేలా పనులు కల్పించాలన్నారు. ఏపీవో వాసంతి, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెదేపా'లో భాగంగా ఉలిచి, బొద్దులూరివారిపాలెం, దేవరంపాడు, దేవరపాలెం తవాద, గుండాయపాలెం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది రూ.7.50 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని... త్వరలోనే మిగతావీ పూర్తి చేస్తామని తెలిపారు. వైకాపా హయాంలో ఎదురైన ఇబ్బందులను పలువురు తెలియజేశారు. పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీడీవో రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో బాలచెన్నయ్య, నాయకులు యర్రంనేని నరసింహారావు, గుండపనేని శ్రీనివాసరావు, నలమోతు బాల గంగాధర్, పిల్లుట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉలిచిలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

సమస్యలు పరిష్కరిస్తాం...: చీమకుర్తి, న్యూస్‌టుడే: పి.నాయుడుపాలెంలో ఎమ్మెల్యే బీఎన్. విజయ్‌కుమార్ పర్యటించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఏఎంసీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, తెదేఆప మండల అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి రాఘవరావు, ఇస్తర్ల ఏడుకొండలు, కూనంనేని లోకేష్, కాట్రగడ్డ రమణయ్య, శ్రీనివాసరెడ్డి, తిరుపతి స్వామి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

రేపు ఎంపీ మాగుంట పర్యటన

ఒంగోలు గ్రామీణం: ఈ నెల 18న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలులో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు నగరంలో నిర్వహించనున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు రైల్వే అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.

'అమరజీవి స్మృతివనం' నిర్ణయంపై హర్షం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించడంపై ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ స్మృతివనం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక కార్యదర్శి పల్లపోతు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ యక్కల తులసీరావు, నాయకులు కొల్లిపల్లి సురేష్, కొప్పురావూరు సురేష్, మోదుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **ఒంగోలు అర్బన్:** పేర్నమిట్ట సుందరయ్య కాలనీ మొదటి లైన్‌లోని విద్యుత్తు స్తంభాలు ఓ పక్కగా ఒరిగాయి.– చిరంజీవి, స్థానికుడు
✓: పరిశీలించి... సరి చేస్తాం.
– సంతోష్‌కుమార్, విద్యుత్తు ఏఈ

?: **ఒంగోలు అంజయ్యరోడ్డు:** విజయనగర కాలనీ, కొత్తపట్నం మండలం పిన్నివారిపాలెంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది.
– నాగలక్ష్మి, కాలనీ మహిళ; ప్రసాద్, గ్రామస్థుడు
✓: సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం.- షేక్ బాబ్జీ, శానిటరీ సూపర్‌వైజర్; లావణ్య, పంచాయతీ కార్యదర్శి

?: **మద్దిపాడు:** గుండ్లాపల్లి పారిశ్రామికవాడ కూడలిలో వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపుతుండడంతో ట్రాఫిక్ చిక్కులు తలెత్తి ప్రయాణికులు, కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.
– రాయపాటి హనుమంతరావు, అన్నంగి
✓: పోలీసు సిబ్బందిని పంపి సమస్య లేకుండా చూస్తాం.- శివరామయ్య, ఎస్సై

?: **మద్దిపాడు:** ఘడియాపూడి గ్రామ ఆరంభంలో వ్యర్థాలు, ఖాళీ కొబ్బరి బొండాలు పారబోస్తుండడంతో... సమీప నివాసితులు, అటుగా వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు.
– బొమ్మల రవీంద్ర, స్థానికుడు
✓: ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి.. అక్కడ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం.– సురేష్‌బాబు, కార్యదర్శి

27న ఏఎంసీ పాలకవర్గ ప్రమాణం

చీమకుర్తి, సంతనూతలపాడు : మద్దిపాడు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఈ నెల 27న ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ మేరకు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌తో... ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లుగా ఎంపికైన మన్నం రాజేశ్వరి ప్రసాద్, షేక్ ఖాజావలి, ఇతర సభ్యులు బుధవారం సమావేశమయ్యారు. మంత్రులు గొట్టిపాటి, స్వామి, ఎమ్మెల్యేల సమక్షంలో వేడుక నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు. ❖ చీమకుర్తి: విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా నియమితులైన పూనాటి వెంకట్రావును తెలుగుదేశం నాయకులు బుధవారం సత్కరించారు.

ప్రకటన

నా క్లయింట్స్ విజయవాడ కాపురస్తులు సుంకర రామమోహనరావు గారి కుమారుడు సుంకర కృపాకర్‌రావు, వారి భార్య సుంకర లక్ష్మీ కామేశ్వరి గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...

ప్రకాశం జిల్లా, ఒంగోలు కాపురస్తులు లింగమనేని వేంకటేశ్వరరావు గారి కుమారుడు లింగమనేని వెంకట్రామయ్య గారు, విక్రయ దస్తావేజు నెం. 7344/2023రు (కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్) ద్వారా క్రయం పొంది, వారికి మాత్రమే సర్వ హక్కులు కల ఆస్తి అయిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్స్ క్రయం పొందుటకు నిర్ణయించుకునియున్నారు. కావున షెడ్యూల్ స్థిరాస్తి కొనుగోలుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, ఋణములు, కోర్టు డిక్రీలు, హక్కులు, బాధ్యతలు, పాసేజ్ రైట్స్, సరిహద్దు వివాదములు మొదలగునవి ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 (పది) దినములలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు లిఖిత పూర్వకంగా ఎకనాలెడ్జ్‌మెంట్‌తో కూడిన రిజిస్టర్ పోస్ట్ ద్వారా తెలియజేయవలెను. అట్లు నిర్ణీత గడువులోగా ఎవ్వరునూ ఎట్టి అభ్యంతరములు తెలియపరచనిచో నా క్లయింట్స్ షెడ్యూల్ ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింట్స్ పేర్లతో గాని, నా క్లయింట్స్ కోరిన వారి పేరు/ర్లతో గాని షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ క్రయ దస్తావేజు/లు ద్వారా పొందగలరనియు, గడువు తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింట్స్‌ను గాని, షెడ్యూల్ ఆస్తిని గాని ఏవిధముగానూ బైండు చేయజాలవనియు తెలియజేయడమైనది.

షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా, పెనమలూరు మండలం, గంగూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన గంగూరు గ్రామ ఖాతా నెం.913రు, ఎల్.పి.నెం.107రు, రీ. సర్వే నెం. 20/2రు దాఖలా య.0-17 సెంట్లు, రీ.సర్వే నెం.20/3రు దాఖలా య.0-12 సెంట్లు, రీ. సర్వే నెం.19/4రు దాఖలా య.0-34 సెంట్లు & రీ. సర్వే నెం.19/5రు దాఖలా య.0-20 సెంట్లు వెరశి య. 0-83 సెంట్లు శేరి పల్లం వ్యవసాయ భూమికి హద్దులు: **తూర్పు:** అర్జపల్లి బోసు వగైరాల భూమి, **దక్షిణం:** ముప్పాళ్ళ ప్రదీప గారి భూమి, **పడమర:** లింగమనేని రామారావు, వీరమాచనేని సురేష్ గార్ల భూమి, **ఉత్తరం:** ఉప్పలూరు సీతారామయ్య వగైరాల భూమి. యీ నాలుగు హద్దుల మధ్య య. 0-83 సెంట్లు లేక హె.0-336ర్లు శేరి పల్లం వ్యవసాయ భూమి మరియు సదరు భూమిపై గల యావత్తు యీజ్మెంట్ హక్కులు అనగా సాగు నీరు, మురుగు నీరు, బండ్ల బాటతో సహా....

ఇట్లు: శ్రీనివాస్ పాటిబళ్ళ, అడ్వకేట్
ప్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం.29-19-8/1, డోర్నకల్ రోడ్
సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్ నెం. : 0866-2438901.
ది.16-07-2025, విజయవాడ-2.

ప్రకటన

నా క్లయింట్స్ విజయవాడ కాపురస్తులు సుంకర రామమోహనరావు గారి కుమారుడు సుంకర కృపాకర్‌రావు, వారి భార్య సుంకర లక్ష్మీ కామేశ్వరి గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...

కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, హనుమంతపురం కాపురస్తులు లింగమనేని సత్యనారాయణ గారి కుమారుడు లింగమనేని రామారావు మరియు ప్రకాశం జిల్లా, ఒంగోలు కాపురస్తులు వీరమాచనేని సాంబశివరావు గారి కుమారుడు వీరమాచనేని సురేష్ గార్లు విక్రయ దస్తావేజు నెం.7345/2023రు (కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్) ద్వారా జాయింట్ క్రయం పొంది, వారిరువురికి మాత్రమే సర్వ హక్కులు కల ఆస్తి అయిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్స్ క్రయం పొందుటకు నిర్ణయించుకునియున్నారు. కావున షెడ్యూల్ స్థిరాస్తి కొనుగోలుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, ఋణములు, కోర్టు డిక్రీలు, హక్కులు, బాధ్యతలు, పాసేజ్ రైట్స్, సరిహద్దు వివాదములు మొదలగునవి ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 (పది) దినములలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు లిఖిత పూర్వకంగా ఎకనాలెడ్జ్‌మెంట్ కూడిన రిజిష్టర్ పోస్ట్ ద్వారా తెలియజేయవలెను. అట్లు నిర్ణీత గడువులోగా ఎవ్వరునూ ఎట్టి అభ్యంతరములు తెలియపరచనిచో నా క్లయింట్స్ షెడ్యూల్ ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింట్స్ పేర్లతో గాని, నా క్లయింట్స్ కోరిన వారి పేరు/ర్లతో గాని షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ క్రయ దస్తావేజు/లు ద్వారా పొందగలరనియు, గడువు తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింట్లనుగాని, షెడ్యూల్ ఆస్తిని గాని ఏవిధముగాను బైండు చేయజాలవనియు తెలియజేయడమైనది.

షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా, పెనమలూరు మండలం, వైయస్ఆర్ తాడిగడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పోరంకి గ్రామ రీ. సర్వే నెం.287/2రు. సమీప డోర్ నెం.6-56రు దాఖలా య.0-07 సెంట్లు లేక చ.గ. 338-8లు లేక చ.మీ.283-27ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** లింగమనేని వెంకట్రామయ్య గారి ఆస్తి, **దక్షిణం:** ముప్పాళ్ళ ప్రదీప్ గారి ఆస్తి, **పడమర:** డొంక, **ఉత్తరం:** ఉప్పలూరి సీతారామయ్య గారి ఆస్తి.

యీ నాలుగు హద్దుల మధ్య య. 0-07 సెంట్లు లేక చ.గ.338-8లు లేక చ.మీ.283-27ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు సదరు ఆస్తిపై గల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

ఇట్లు : శ్రీనివాస్ పాటిబళ్ళ, అడ్వకేట్
ప్లాట్ నెం.2, సుబ్రహ్మణ్య టవర్స్, డోర్ నెం.29-19-8/1, డోర్నకల్ రోడ్, సూర్యారావుపేట, విజయవాడ-2.
ఫోన్ నెం. 0866-2438901
ది.16-07-2025
విజయవాడ-2.

పదవీ బాధ్యతలు స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ బి.ఎన్. విజయ్‌కుమార్ గారు, శాసనసభ్యులు, ఎస్.ఎన్.పాడు.
శ్రీమతి కూకట్ల విజయమ్మ గారు, ఛైర్మన్: సిండికేట్ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్, సంతనూతలపాడు
శ్రీ మల్లవరపు రామకృష్ణారెడ్డి గారు, డైరెక్టర్: సిండికేట్ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్, సంతనూతలపాడు
శ్రీ పెరుగు రాము గారు, డైరెక్టర్: సిండికేట్ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్, సంతనూతలపాడు
గౌ॥శ్రీ బి.ఎన్. విజయ్‌కుమార్ గారి ఆశీస్సులతో నేడు సిండికేట్‌రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్, ఛైర్మన్‌గా శ్రీమతి కూకట్ల విజయమ్మ గారు డైరెక్టర్లుగా శ్రీ మల్లవరపు రామకృష్ణారెడ్డి గారు, శ్రీ పెరుగు రాము గార్లు నేడు పదవీ బాధ్యతలు స్వీకరించు చున్న శుభ సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ... వీరి ఆధ్వర్యంలో రైతు సోదరులకు మరిన్ని సేవలు అందాలని బ్యాంక్ అభివృద్ధి జరగాలని కోరుకుంటూ...
తానిపర్తి శ్రీనివాసరెడ్డి – మాజీ ఛైర్మన్: సిండికేట్ రైతు సేవాసహకార సంఘం లిమిటెడ్, ఎస్.ఎన్.పాడు
భీమని మల్లిఖార్జున్ – టి.డి.పి. అధ్యక్షులు, రుద్రవరం
ఆళ్ళ అవినాష్ – టి.డి.పి. నాయకులు, మైనంపాడు.
కాకర్ల చలపతిరావు – నీటి సంఘం అధ్యక్షులు, రుద్రవరం
మన్నం సుబ్బారావు – సీనియర్ టి.డి.పి. నాయకులు, రుద్రవరం
ఉప్పలపాటి వెంకటేశ్వర్లు – నీటి సంఘం ఉపాధ్యక్షులు, రుద్రవరం
శిరిగిరి హరినాథ్ – రాష్ట్ర టి.డి.పి. నాయకులు, రుద్రవరం
కుంచాల సుబ్బారావు – టి.డి.పి. నాయకులు, పి. గుడిపాడు
తుళ్ళూరి కృష్ణ – 31 డివిజన్ టి.డి.పి ఉపాధ్యక్షులు, ఒంగోలు
పసుపులేటి మోహన్‌రావు – టి.డి.పి. నాయకులు, పి.గుడిపాడు
కనగాల అనిత – టి.డి.పి. నాయకురాలు
నల్లూరి బ్రహ్మయ్య – టి.డి.పి. నాయకులు
టి.శేషారావు – టి.డి.పి. నాయకులు
కాకర్ల క్రిష్ణయ్య – టి.డి.పి. నాయకులు

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
నిరంతరం న్యాయ పరిరక్షణకు అంకితమైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు లా డే శుభాకాంక్షలు
పెండ్యాల శివ హరి, B.A.L, B.L., అడ్వకేట్, 1st ఫ్లోర్, రత్న వైడూర్య కాంప్లెక్స్, త్యాగరాజమందిరం వీధి, సెంట్రల్ కేఫ్ హోటల్ ప్రక్కన ఒంగోలు. సెల్: 9849862259, 9010596826

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ సేవలో ప్రజలకు సేవలందిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు ఉద్యోగస్తులకు, ప్లీడర్ గుమస్తాలకు, లా డే శుభాకాంక్షలు...
బి. సురేంద్రచక్రవర్తి - కె. సుమతి
అడ్వకేట్స్, దేవుడు చెరువు, ఒంగోలు. సెల్: 9848440105, 9948478105

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
న్యాయ కోవిదులకు, కక్షిదారులకు, శ్రేయోభిలాషులకు, అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు. న్యాయపరమైన సలహాలకు సంప్రదించగలరు.
శ్రీమతి & శ్రీ షేక్ ఉస్మాన్‌సాహెబ్ హషిరా బేగం, అడ్వకేట్స్, ఒంగోలు
సెల్: 9441280143, 7680990786

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
న్యాయాన్ని పరిరక్షిస్తున్న గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, కక్షిదారులకు లాడే శుభాకాంక్షలు...
బజ్జర రాజు అడ్వకేట్ & Ex అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఒంగోలు
సెల్: 9247444225, 9392819099

'లా డే శుభాకాంక్షలు
న్యాయాన్ని పరిరక్షిస్తున్న న్యాయమూర్తులకు న్యాయవాద సోదరులకు, కక్షిదారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు 'లా' డే శుభాకాంక్షలు.
తోట రాగసుధారాణి, B.Com., L.L.B., LLM., D/o తోట మోహనరావు
ఒంగోలు బార్ అసోసియేషన్ లేడీ ప్రెసిడెంట్
ఆఫీస్: రూమ్‌నెం: 3, A బ్లాక్, న్యాయవాది సదన్, జిల్లా కోర్టు ఆవరణ, ఒంగోలు. సెల్: 9885224292

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, మా తోటి న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కోర్టు సిబ్బందికి లా డే శుభాకాంక్షలు.
సుంకర సాయిబాబు, B.Sc.,LLM
రిటైర్డ్ అడిషనల్ S.P, అడ్వకేట్, ఒంగోలు
సెల్: 9573480100

"లా" డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాద సోదర, సోదరీమణులకు, కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "లా" డే శుభాకాంక్షలు.
నరసింగోలు శ్రీనివాస్ ప్రసాదు, B.Sc.,BL.
అడ్వకేట్, PVR గరల్స్ హైస్కూల్ ప్రక్కన, కోర్టు సెంటర్, ఒంగోలు. సెల్: 9949068958

లా డే శుభాకాంక్షలు
నిరంతరం న్యాయపరిరక్షణకు అంకితమైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, మా క్లయింట్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు లా డే శుభాకాంక్షలు.
శ్రీమతి & శ్రీ కొమ్మనబోయిన పిచ్చయ్య - పాలేరు రాజ్యలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు, సెల్: 9440563946

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకు తోడ్పడుచున్న న్యాయమూర్తులకు, తోటి అడ్వకేట్ సోదర సోదరీమణులకు, క్లయింట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "లా డే" శుభాకాంక్షలు తెలియజేస్తూ...
బొడ్డు రామలింగం (రాము) B.A., LLB (ఢిల్లీ యూనివర్సిటీ)
బోడపాటి శ్రీనివాసరావు B.Com.,MBA., LLB
ఆఫీస్ & రెసిడెన్సీ అడ్వకేట్స్ & లీగల్ అడ్వయిజర్స్ డోర్ నెం. 8-513/G1, శ్రీసాయి ఎన్‌క్లేవ్, బృందావన్‌నగర్ 2వ లైన్, ఒంగోలు. సెల్: 9866588599

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయ న్యాయమూర్తులకు, నా సహచర న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
దండూరి వెంకటేశ్వర్లు, అడ్వకేట్, ఒంగోలు
సెల్: 94402 65123

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు న్యాయవాదులకు, న్యాయవాద సిబ్బందికి తోటి మిత్రులకు , శ్రేయోభిలాషులకు న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
కరణం వాసుదేవరావు
Ex. పబ్లిక్ ప్రాసిక్యూటర్
సీనియర్ న్యాయవాది, ఒంగోలు.
సెల్: 9390410585

అంతర్జాతీయ లాడే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, నా సహచర న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అంతర్జాతీయ లాడే శుభాకాంక్షలు.
పేర్ల మల్లిఖార్జునరావు (అర్జున్)
(P.M.R), అడ్వకేట్, గోల్డెన్ టవర్స్, 1st ఫ్లోర్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు. సెల్: 8500327301

లా డే శుభాకాంక్షలు
న్యాయపరిరక్షణకు తోడ్పడుచున్న గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "లా" డే శుభాకాంక్షలు...
ఆర్.వి.ఎస్. భరద్వాజ, అడ్వకేట్, మంగమూరురోడ్, ఒంగోలు సెల్: 9493781705

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
నిరంతరం న్యాయ పరిరక్షణకు శ్రమిస్తున్న గౌరవనీయులైన న్యాయమూర్తులకు, మా తోటి న్యాయవాదులకు, క్లయింట్లకు, మిత్రులకు, కోర్టు సిబ్బందికి "లా" డే శుభాకాంక్షలు.
పంగులూరి గోవిందయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్: 9848394222, 9246464964

అంతర్జాతీయ 'లా'డే శుభాకాంక్షలు
సోదర, సోదరీమణులకు, లాయర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ అంతర్జాతీయ 'లా'డే శుభాకాంక్షలు
కాటుకూరి సంపత్‌కుమార్, అడ్వకేట్, M.B.A., L.L.B.
ఆఫీసు: జిల్లా కోర్టు ఎదురు, ఒగోలు. సెల్: 9177577299

లా డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు,న్యాయవాద మిత్రులకు, కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "లా" డే శుభాకాంక్షలు...
ఉడుతా రవికుమార్
బి-కాంప్లెక్స్ రూం.నెంబర్: 24
న్యాయవాదిసదన్, ఒంగోలు
సెల్: 9440236046

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాద సోదర సోదరీమణులకు, కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికి అంతర్జాతీయ 'లా' డే శుభాకాంక్షలు.
కొనకంచి శివనాగేశ్వరరావు
వి. పద్మావతి
సిహెచ్. కవితాదేవి
ఎ.సాయిలిఖిత
ఎన్.ఫణిరాజేంద్ర
అడ్వకేట్స్, Room No:15,B.బ్లాక్ న్యాయవాది సదన్ జిల్లా కోర్టు ఆవరణ, ఒంగోలు. సెల్: 9963376129

అంతర్జాతీయ 'లా'డే శుభాకాంక్షలు
న్యాయాన్ని పరిరక్షిస్తున్న న్యాయమూర్తులకు న్యాయవాద సోదర సోదరీమణులకు,మా క్లయింట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'లా' డే శుభాకాంక్షలు.
బొడు భాస్కరరావు
అడ్వకేట్, ఒంగోలు
అధ్యక్షులు: ఒంగోలు బార్ అసోషియేషన్,
సెల్: 9848793090

అంతర్జాతీయ 'లా' డే శుభాకాంక్షలు
సోదర, సోదరీమణుల లాయర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
గల్లా గాంధీ, B.Com., B.L
అడ్వకేట్ & నోటరీ
గోల్డెన్ టవర్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్: 9948736955, 9390510665

(c) eenadu

నేరాల కట్టడిలో యువతే కీలకం

● 'ఈనాడు - ఈటీవీ' సదస్సులో ఎస్పీ దామోదర్

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: 'చోరీలు.. దోపిడీల వంటి ఘటనల్లో దొంగలు నేరుగా పాల్గొంటారు.. సైబర్ నేరాలు అందుకు భిన్నం, ఏం జరుగుతుందో తెలుసుకునేలోగానే సర్వం కోల్పోతామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. 'సైబర్ నేరాలపై అవగాహన... మాదక ద్రవ్యాల కట్టడి'పై ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల కట్టడిలో యువత, విద్యార్థులదే కీలకపాత్ర అని అభిప్రాయపడ్డారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు లేనిరోజుల్లో ఇలాంటి మోసాలు లేవన్నారు. ప్రజల అత్యాశ, భయం, నమ్మకం, తీవ్రమైన ఆందోళన సైబర్ నేరాలకు పెట్టుబడి అని పేర్కొన్నారు. పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీఐడీ పేరిట కృత్రిమ సెటప్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సమాజాన్ని ప్రస్తుతం ఓ కుదుపు కుదిపేస్తున్న అంశం ఇదేనని, సైబర్ నేరాల్లో ఏటా రూ.వేల కోట్ల మోసాలు జరుగుతున్నాయన్నారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవితను నిర్వీర్యం చేస్తోందని, జీవితం అంధకారమయమవుతుందని హెచ్చరించారు. సరదా కోసం గంజాయి వంటి మత్తు పదార్థాల బారినపడవద్దని, ఒక్కసారి రుచి చూద్దామనే ఆలోచన కూడా తీసుకురావొద్దని హితవు పలికారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలోనే జిల్లాలో 42 గంజాయి కేసులు నమోదు చేసి 250 మందిని అరెస్టు చేశామన్నారు. పలువురు విద్యార్థులు మత్తుపదార్థాల బారినపడి జైలుపాలైన ఉదంతాలు ఉన్నాయన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

ఈ నంబర్లకు సమాచారమివ్వండి...

క్రికెట్ బెట్టింగులు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా టోల్ ఫ్రీ నెం 1972తో పాటు డయల్ 100/112కు ఫోన్ చేసి సమాచారమివ్వాలన్నారు. వీటి నియంత్రణకు జిల్లాలో ఓ సీఐ, అయిదుగురు ఎస్సైలు, 40 మంది సిబ్బందితో ఈగల్ టీమ్ పనిచేస్తోందన్నారు. వారికి సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా ఔషధ నియంత్రణ విభాగం సహాయ సంచాలకురాలు వి.ఎస్.జ్యోతి మాట్లాడుతూ కౌమార దశ దాటిన తర్వాత హార్మోన్ల ప్రభావంతో కొందరు యువకులు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందుల దుకాణాల్లో లభ్యమయ్యే వైట్‌నర్, ఇతర మత్తు పదార్థాలను వినియోగిస్తూ మరో ప్రపంచంలో విహరిస్తున్న భ్రాంతికి లోనవుతున్నారని, ఇలాంటి వారు సమాజంలో ధైర్యంగా తిరగలేరన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపల్ నిర్మలామణి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో అవయవాలు దెబ్బతిని మరణానికి దారితీసే ప్రమాదముందన్నారు. ఐటీ కోర్ టీమ్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ బృంద సభ్యులు సైబర్ నేరాలు, బెట్టింగులు, మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే అనర్థాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్పీ దామోదర్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఏడీ జ్యోతి, విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ నిర్మలామణి తదితరులు

చట్టపర మధ్యవర్తిత్వంతో సత్ఫలితాలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం అనేది సరళ, వేగవంతమైన విధానమని, దీని ద్వారా ఇరువర్గాలు సత్ఫలితాలు పొందొచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి సీవీఎన్ రీడింగ్ రూం వరకు నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే న్యాయస్థానానికి చెల్లించిన కోర్టు ఫీజును వాపసు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. భాస్కరరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి. రాఘవులు, ఏజీపీ శివరామకృష్ణ, శిక్షణ పొందిన న్యాయవాదులు కె. తెప్పలనీడు, ఐ.సుబ్బారావు, ఎస్.సరళ, ఎన్. దేవకుమారి, ఎన్.ధనలక్ష్మి, వి.గ్రేస్‌కుమారి, ఎన్. రవికుమార్, ఎ.రామసుబ్బారావు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్, న్యాయవాదులు

జిల్లా రోల్‌బాల్ జట్ల ఎంపిక నేడు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా బాలబాలికల రోల్‌బాల్ జట్ల ఎంపిక ఒంగోలు మంగమూరురోడ్డు మర్రిచెట్టు సమీపంలోని ప్రగతి ఎన్‌క్లేవ్ వద్ద గురువారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ఇన్‌ఛార్జి ఎ.అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాలబాలికలకు అండర్-11, 14, 17, 17+ వయస్సు విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, రోల్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన గుర్తింపుకార్డుతో హాజరుకావాలని సూచించారు. ఇక్కడ ఎంపికైన జట్లు ఈ నెల 19, 20 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 910055 3717కు సంప్రదించాలని సూచించారు.

నైరుతి నైరాశ్యం

❖ వేసవిని తలపిస్తున్న ఉష్ణోగ్రతలు
❖ ఖరీఫ్ సాగుపై రైతుల్లో ఆందోళన

న్యూస్‌టుడే - ఒంగోలు గ్రామీణం

సాధారణంగా ఏప్రిల్, మే, జూన్ నెలల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అటువంటిది మే నెలాఖరులో అల్పపీడన ద్రోణి ప్రభావంతో వర్షాలు పడ్డాయి. ఎండలూ తగ్గుముఖం పట్టాయి. ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించినందున భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సంకేతాలిచ్చింది. దీంతో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యారు. వివిధ రకాల పంటలు వేశారు. తరువాత పరిస్థితి మారింది. వరుణుడు ముఖం చాటేశాడు. జులై మూడో వారంలోకి ప్రవేశించినా... వేసవిని మించేలా ఎండలు మండుతున్నాయి. గత వారం రోజులుగా 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో పంటలన్నీ బెట్టకు వచ్చి ఎండుముఖం పడుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించినా... వడగాలులే తప్ప చినుకు జాడ లేకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఎండుతున్న నువ్వు పైరు...

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలోని ఆరు మండలాల్లో ప్రస్తుతం... పది వేల ఎకరాల్లో నువ్వు, మరో పది వేల ఎకరాల్లో పచ్చిరొట్ట పైర్లు వేశారు. ఇవి కాకుండా కంది... 1,850, మినుము 124 ఎకరాల్లో సాగులో ఉంది. పడమటి గాలుల తీవ్రతకు నువ్వు పైరు వడలి, పూత ఎండిపోతోంది. చేసేదేమీ లేక పలు గ్రామాల రైతులు పంటను కలియదున్నేస్తున్నారు. చీమకుర్తిలో కంది సాగు ఎక్కువ. ఎండ తీవ్రత కారణంగా మొక్క ఎదుగుదల తగ్గింది. ఈ తరుణంలో ఏమాత్రం వర్షం పడినా కొంతైనా కుదురుకునే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

బెట్టకొచ్చిన నువ్వు పంట

సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కమ్మవారి సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా మండువ మురళీకృష్ణ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఉత్తర బైపాస్‌లోని బృందావన్ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మురళీకృష్ణ జన్మదిన వేడుకలో మాట్లాడారు. తెదేపా క్రియాశీల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. వేడుకలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యక్కల తులసీరావు, మంత్రి శ్రీనివాసరావు, ప్రతినిధులు మండువ సుబ్బారావు, చుంచు శేషయ్య, గుండవరపు రామయ్య, మండువ కమలా సుభాష్, ఆలా హనుమంతరావు, కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మురళీకృష్ణకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

నూతన సాంకేతికతతోనే నైపుణ్యం పెంపు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతికతను వినియోగించుకుని పోలీసులు ఎప్పటికప్పుడు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచించారు. పోలీసు శాఖ ఆధునికీకరణ లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ ప్రాజెక్టు కింద జిల్లాలోని పోలీసుస్టేషన్లకు ఆల్ ఇన్ వన్ కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు, ప్రింటర్లను ఎస్పీ చేతుల మీదుగా వివిధ స్టేషన్లకు బహూకరించారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ పోలీసుస్టేషన్లలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్స్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్కింగ్ సిస్టమ్) వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించడంలో భాగంగా కంప్యూటర్లను అందజేస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, న్యాయ ప్రక్రియ, కేసు ఫైనల్ డిస్పోజల్ వరకు సాగే ప్రతి దశను డిజిటల్‌గా ప్రాసెస్ చేసే విధంగా వీటిని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాకు 176 కంప్యూటర్లతో పాటు 44 వెబ్ కెమెరాలు, 48 ప్రింటర్లను అందజేసినట్లు చెప్పారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మార్గదర్శకత్వంలో టెక్నాలజీ నవీకరణలో భాగంగా వీటిని అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మహిళా పీఎస్ డీఎస్పీ రమణకుమార్, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ కె.వి.రాఘవేంద్ర, ఐటీ కోర్‌టీమ్ సీఐ వి.సూర్యనారాయణ, వన్ టౌన్, టూ టౌన్, తాలూకా, ట్రాఫిక్, గ్రామీణ, సింగరాయకొండ సీఐలు వై.నాగరాజు, మేడా శ్రీనివాసరావు, టి.విజయ్‌కృష్ణ, వై.పాండురంగారావు, ఎన్.శ్రీకాంత్‌బాబు, డీటీసీ ఇన్‌స్పెక్టర్ షేక్ షమీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్లను పంపిణీ చేస్తున్న ఎస్పీ దామోదర్, పక్కన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, పోలీసు అధికారులు

మ్యాజిక్ పలకలు అందుకున్న చిన్నారులతో ప్రతినిధులు

కేవీ విద్యార్థులకు మ్యాజిక్ పలకలు

ఒంగోలు నగరం: నగరంలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం ఒకటో తరగతి విద్యార్థులకు బుధవారం మ్యాజిక్ పలకలు అందజేశారు. రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎ.శ్రీవిని, దంత వైద్యురాలు దేదీప్య చేతులమీదుగా వీటిని పంపిణీ చేశారు. కేంద్రీయ విద్యాలయ సంఘటన ఆదేశాల మేరకు 120 మంది పిల్లలకు వీటిని అందజేసినట్లు ప్రిన్సిపల్ మనీష్‌కుమార్ తెలిపారు. సిబ్బంది అబ్దుల్ హఫీజ్, రాజేందర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపులో జాగ్రత్తలు తప్పనిసరి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: పక్కాగా ఓటరు జాబితాల తయారీకి బీఎల్వోలు కృషి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎస్.వరకుమార్ తెలిపారు. నాగులుప్పలపాడు ఉన్నత పాఠశాలలో బీఎల్వోలకు బుధవారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో మాట్లాడారు. మార్పులు, చేర్పులు, ఓట్ల తొలగింపులో పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. శిక్షణలో పాల్గొన్న 45 మంది బీఎల్వోలకు ధ్రువపత్రాలు అందజేశారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న బీఎల్వోలతో ఎస్‌డీసీ వరకుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

ఒంగోలు నగరం: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పారిశుద్ధ్య కార్మికులు బుధవారం నుంచి సమ్మె బాట పట్టారు. కార్పొరేషన్ కార్యాలయం నుంచి అద్దంకి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పించాలని, కొవిడ్ సమయంలో తీసుకున్న వారిని ఆప్కాస్‌లో కలపాలని కోరారు. కొర్నెపాటి శ్రీనివాసరావు, రవి, బాబు, ఆర్.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, విజయమ్మ, అనిత, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు. సమ్మె కారణంగా నగరంలో ఇంటింటి చెత్తసేకరణ పనులు నిలిచిపోయాయి.

చీమకుర్తి: బస్టాండ్ కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ మండల కార్యదర్శి పి.ఆంజనేయులు మాట్లాడుతూ గత సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలన్నారు. జీవో 36 ప్రకారం ఇంజినీరింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని... పారిశుద్ధ్య పనులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలన్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు పి.ఏడుకొండలు, పి.పద్మ, టి.నరసయ్య, పి.కోటేశ్వరరావు, ఇ.నాగయ్య, బి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు నగర పాలక సంస్థ వద్ద నిరసన తెలుపుతున్న ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులు

అత్యాచారం కేసులో అరెస్టు

ముండ్లమూరు: మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. ముండ్లమూరు మండలానికి చెందిన ఓ మహిళకు సంతనూతలపాడు మండలానికి చెందిన యువకుడితో వివాహమైనా గొడవల కారణంగా విడిపోయారు. తరువాత భర్త బంధువు యద్దనపూడి సుధాకర్ అనే వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని.. పెళ్లి కూడా చేసుకుంటానని నమ్మించాడు. నెల క్రితం తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని హైదరాబాద్‌లో పెళ్లి చేసుకుందామని తీసుకువెళ్లాడు. మాయమాటలతో లోబరుచుకున్నాడు. తాను మోసపోయానని గ్రహించిన ఆమె ఫిర్యాదు చేసింది. కేసులో నిందితుడు సుధాకర్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 515 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 102, రిటైల్ లైవ్ - 127, చికెన్ విత్ స్కిన్ - 184, చికెన్ స్కిన్‌లెస్- 210

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం. 14/16, 1వ అంతస్తు, ఐసిఎస్‌రోడ్డు, గూడూరు మండలం, తిరుపతి జిల్లా - 524101

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.16.07.2025 న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **మేకల అమాసయ్య** తండ్రి నరసింహులు, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
2) **మేకల ఆదిలక్ష్మి** భర్త అమాసయ్య, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
3) **అప్పన్నగారి రాజ్యలక్ష్మి** భర్త రవిచంద్ర, తూపిలిపాళెం, వాకాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.97,18,440 (తొంభై ఏడు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే)
ఋణఖాతా నెం.GUDRBTF2303280007 డిమాండ్ నోటీసు తేది:21.02.2025

స్థిరాస్తుల వివరములు:-

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్.జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట సర్వేనెం.678, 679 & 598/4 లో ఎ.2.90 సెంట్లు లేదా 14036 చ.గ. లేదా 11790చ.మీ. స్థలం మరియు 110 చ.అ. జింక్‌షీట్ రూఫ్ గల ఇల్లు, ఎన్‌హెచ్-5కు రాకపోకలకు అవసరమయ్యే 30అ. వెడల్పు గల రోడ్డుతో సహా. హద్దులు: (డి.నెం.2-18సమీపంలో): తూర్పు: కె.పిచ్చిరెడ్డి మరియు విజయమోహనమ్మ భూమి కొంత భాగం, రోడ్డు కొంత భాగం మరియు మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ యొక్క భాగస్వామి ఎ.లలిత యొక్క భూమి కొంత భాగం. దక్షిణం: మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ భాగస్వామి ఎ.లలిత భూమి కొంత భాగం మరియు కె.పిచ్చిరెడ్డి, టీ.ఎల్లమంద భూమి కొంత భాగం, పడమర: కె.పట్టాభిరామిరెడ్డిభూమి, ఉత్తరం ఎం.కోటేశ్వరమ్మ మరియు మల్లవరపు రమణయ్య భూమి అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు & అనుబంధాలతో సహా. పై ఆస్తి శ్రీ మేకల అమాసయ్య తండ్రి నరసింహులు పేరున వున్నది.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు
తేది: 16.07.2025
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆలయ భూముల కౌలు వేలం అడ్డగింత

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఆలయ అభివృద్ధిని పట్టించుకోకుండా భూములకు వేలం నిర్వహించడాన్ని స్థానికులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... నాగులుప్పలపాడులోని శ్రీ వేణుగోపాలస్వామి, రామేశ్వర ఆలయాల మాన్యం భూములకు ఈవో సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం కౌలు వేలం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కొందరు గ్రామస్థులు... రామేశ్వర ఆలయ ధ్వజస్తంభం ఒరిగిపోయినా పట్టించుకోకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. వేణుగోపాలుడి దేవస్థానం అభివృద్ధినీ విస్మరించారని వాపోయారు. ఆదాయం కోసం వేలం నిర్వహించడంపై అభ్యంతరం తెలిపారు. దీంతో ఈవో ఆ ప్రక్రియను ఆపేశారు. ఇన్‌స్పెక్టర్ వేణు, ట్రస్టీ వెంకటరత్నం పాల్గొన్నారు.

అంబేడ్కర్ గురుకులంలో ప్రవేశాలకు అవకాశం

చీమకుర్తి: చీమకుర్తిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన వారు గురువారం సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రధానాచార్యులు వెంకట పద్మావతి తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి మొదటి ఏడాదిలో 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నగర పరిధిలోని చెరువు కొమ్ముపాలెం, పెళ్లూరుతో పాటు... సత్యనారాయణపురంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ పి.మధుసూదనరావు బుధవారం పరిశీలించారు. దివ్యాంగుల కోసం ర్యాంపుల నిర్మాణం, విద్యుత్తు, తాగునీటి వసతులపై ఆరా తీశారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ల స్వాధీనం

మద్దిపాడు, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి సహాయ మోటారు వాహనాల తనిఖీ అధికారి ధర్మేంద్ర మండల పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బుధవారం సాయంత్రం మోటారు వాహనాల తనిఖీ అధికారి రామచంద్రరావు గుండ్లాపల్లి వద్ద ఇసుక తరలిస్తున్న మరో టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్వాధీనం చేసుకున్న టిప్పర్లు

విద్యుదాఘాతంతో రైతు మృతి

దర్శి, న్యూస్‌టుడే: పొలానికి నీళ్లు పెట్టే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఓ రైతు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన దర్శి మండలం ఎర్ర ఓబనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పేరం రమణారెడ్డి (45) రైతు. బుధవారం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి పరివర్తకం వద్ద తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయారు. సమీప పొలంలో పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న అతని సోదరుడు నాగిరెడ్డి గమనించి పరిశీలించగా అప్పటికే మృతిచెందారు. పరివర్తకం వద్ద ఫ్యూజు సరిచేసేముందు ఆయన లైన్‌మెన్‌కు ఫోన్ చేసినట్లు కాల్ రికార్డులో ఉంది. మృతునికి భార్య, పిల్లలున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాంబాబు తెలిపారు.

జనసేనలో చేరిక

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తికి చెందిన యువ పారిశ్రామికవేత్త నూనె వంశీకృష్ణ... మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో బుధవారం చేరారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయాలకు ఆకర్షితుడినై జనసేనలో చేరినట్లు ఆయన తెలిపారు.

బాలినేనితో వంశీకృష్ణ

సాగు హక్కు పత్రం తప్పనిసరి

మద్దిపాడు, న్యూస్‌టుడే: కౌలు రైతులంతా పంట సాగు హక్కు పత్రం కలిగి ఉండాలని ఏవో స్వర్ణలత పేర్కొన్నారు. తద్వారా ఈ-క్రాప్ నమోదు, బీమా, రాయితీ పథకాలు పొందవచ్చన్నారు. రాచవారిపాలెం, నాగన్నపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో మాట్లాడారు. ఈ-పంట డిజిటల్ సర్వే వివరాలు తెలియజేశారు. వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ సత్యనారాయణకు నివాళి

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: ఆయుర్వేద వైద్య రంగానికి డాక్టర్ సత్యనారాయణాచార్యులు ఎనలేని సేవలందించారని వక్తలు కొనియాడారు. నగరంలో బుధవారం నిర్వహించిన ఆయన తృతీయ వర్ధంతి సమావేశంలో వారు మాట్లాడుతూ... ఘోషాసుపత్రిలో అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. పెద్దిశెట్టి వరలక్ష్మి, ఏనుగుల సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం, ఒంగోలు. కోర్సులు: M.Sc ఫుడ్ & న్యూట్రిషన్, M.Sc మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, M.Sc బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్. డిగ్రీ: B.A, B.Com, B.Com కంప్యూటర్స్. సంప్రః ప్రకాశం అకాడమీ, ఒంగోలు. 70936 21555.

ఈనాడు క్లాసిఫైడ్స్ - అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ. ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

TO LET

COMMERCIAL

దరిశి, కురిచేడురోడ్ చెట్టు క్రింద ఐడిఎదురుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంక్ క్రింద గ్రౌండ్ ఫ్లోర్ 3500 S.F.T. హాస్పిటల్‌కి ఆఫీసులకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. ✆ 98489 85007.

JOBS

సింగరాయకొండ శ్రీచైతన్య స్కూల్ నందు పనిచేయుటకు P.E.T, హిందీ టీచర్లు (Primary) మరియు ఆఫీసు స్టాఫ్ కావలెను. సెల్ : 96038 45549.

ఒంగోలు, మంగమ్మ కాలేజీ పక్కన, క్యాన్సర్ హాస్పిటల్ ఎదురుగా గీత ఫిల్లింగ్ స్టేషన్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 14000+ రాత్రి భోజనం కలదు. సంప్ర: ✆ 84980 10783, 98487 68885.

Wijon AI Private Ltd Software Company లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను 10th పాస్ or ఫెయిల్. సంప్రః 89851 88844.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకాశం జిల్లా అన్ని మండలాలలో పనిచేయుటకు ఏరియా ఇన్‌ఛార్జులు రికవరీ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ: 16K + ఇన్సెంటివ్స్. వ: 30 సంఃలోపు. సంప్ర: వరప్రసాద్ కాంప్లెక్స్, నెల్లూరు బస్‌స్టాండ్ దగ్గర ఒంగోలు. 73823 80603.

పయనీర్ హోండా, ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్రః 97054 61160, 93980 27849.

పద్మప్రియ ఆటోఫైనాన్స్ ఒంగోలు బ్రాంచినందు పని చేయుటకు లేడి టెలికాలర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. నెహ్రూనగర్, గుంటూరు రోడ్డు, ఒంగోలు. 93939 88877, 80191 91144.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఎండ తీవ్రతతో నిర్మానుష్యంగా నగరంలోని పొదలకూరు రోడ్డు

నడినెత్తిన నిప్పులు

అత్యధికంగా 40.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

తేదీ	గరిష్ఠం	కనిష్ఠం
10.7.2025	38.6	29.7
11	39.3	29.7
12	39.4	29.5
13	39.0	29.9
14	38.1	29.7
15	38.6	29.5
16	40.2	29.5

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: సూరీడు సుర్రుమంటూ మే నెలను గుర్తు చేస్తున్నాడు. బుధవారం జిల్లాలో అత్యధికంగా 40.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు అల్లాడిపోయారు. ఆషాఢం, శ్రావణం మధ్య రుతపవనాల ప్రభావంతో వర్షాలు కురవాల్సి ఉండగా.. పరిస్థితులు తారుమారయ్యాయి. ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ వర్షాలు పడలేదు. పైపెచ్చు ఎండలు దారెత్తిస్తుండగా- ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత కొన్ని రోజులుగా ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. దాంతో నగరంతో పాటు పలు ప్రాంతాల్లో జన సంచారం తగ్గింది. ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరిగి.. విద్యుత్తు వినియోగం రెట్టింపు అయింది. సాయంత్రం 6 గంటలకు కూడా వేడి గాలుల తీవ్రత తగ్గడం లేదు. రోడ్డుపై వెళుతుంటే సెగలు వస్తున్నాయి. ఎండ ప్రభావం పిల్లలు, వృద్ధులపై అధికంగా ఉంటుందని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

పంటలు వాడుముఖం

ఉదయగిరి, మర్రిపాడు, ఆత్మకూరు, సంగం, నెల్లూరు గ్రామీణం తదితర మండలాల్లో ఎండలు ఎక్కువగా కాస్తున్నాయి. వర్షాలు లేకపోవడం.. పగలే కాదు.. రాత్రిళ్లు సైతం వేడి గాలులు వీస్తుండటం తదితరాలతో పంటలు వాడుముఖం పట్టాయి. మెట్ట ప్రాంతాల్లో సాగు చేసిన కూరగాయలు, ఆకుకూరల తోటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

దుమ్ము దుమ్ము

కావలి-ఉదయగిరి జాతీయ రహదారి విస్తరణ పనులు సా..గుతున్నాయి. మల్లపరాజువాగు వంతెన వద్ద కంకర వేసి.. నీళ్లు పట్టకుండా నెల రోజులుగా వదిలేయడంతో దుమ్ము లేస్తోంది. వాహనాలు వెళ్లే సమయంలో.. వెనుక వచ్చేవారు కళ్లు కూడా తెరవలేని పరిస్థితి నెలకొంటోంది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఎన్‌హెచ్ డీఈ బి.నాగిరెడ్డి మాట్లాడుతూ.. దుమ్ము లేయకుండా త్వరలో తారు వేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, వింజమూరు

అవుదాం.. మార్గదర్శులం

ఆగస్టు 15 నాటికి దత్తత తీసుకునేలా కార్యాచరణ

ఈ చిత్రంలో ఉన్నది చెర్లోయడవల్లి ఎస్టీ కాలనీకి చెందిన కుటుంబం. మర్రిపాడుకు చెందిన సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేశ్వరరావు మార్గదర్శిగా.. ముఖ్యమంత్రి సమక్షంలో వీరి బాధ్యతను తీసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇటీవల 12 మేకలను ఇప్పించగా.. ఆర్డీవో పరిశీలించి.. వాటిని ఉంచేందుకు స్థలం చూపారు. ఇద్దరు పిల్లలు స్థానికంగా ఉండే బడికి వెళుతుండగా.. ప్రభుత్వం నుంచి ఇల్లు ఇప్పించడంతో పాటు ముఖ్యమంత్రి ఇస్తానన్న రూ. 4 లక్షల సొమ్ము కోసం ప్రభుత్వానికి అధికారులు లేఖ రాశారు.

ఈనాడు, నెల్లూరు: పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టిన పీ4 కార్యక్రమ అమలుకు తొలి అడుగు పడింది. ఆదాయంలో అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాల(బంగారు కుటుంబాలు)ను ఆర్థికంగా వృద్ధి చెందిన పది శాతం మంది (మార్గదర్శులు) ఆగస్టు 15 నాటికి దత్తత తీసుకోవాల్సి ఉండగా- జిల్లాలో ఇప్పుడిప్పుడే ఆ దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. డబ్బు సాయమే కాకుండా.. పేద కుటుంబంలోని నిరుద్యోగులకు ఉపాధి, నైపుణ్య శిక్షణ, యువతకు కెరీర్‌పై సూచనలు, సలహాలు సైతం ఇచి.. భవిష్యత్తులో వారు మరొకరిపై ఆధారపడకుండా చూడాలన్నది లక్ష్యం.

ఎంపికకు ప్రత్యేక కమిటీలు

ధనవంతులు, ప్రైవేటు సంస్థల నిర్వాహకులను చైతన్యవంతులను చేసి.. మార్గదర్శులుగా వారు ముందుకొచ్చేలా చూసేందుకు అధికారులకు లక్ష్యాలు నిర్దేశించారు. జిల్లా శాఖల అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు.. ఇలా అందరూ నమోదు చేయించే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామస్థాయిలో సచివాలయ ఉద్యోగులతో కమిటీలు ఏర్పాటు చేశారు.

లక్ష్యం దిశగా అడుగులు

జిల్లాలో మొత్తం 1.06 లక్షల బంగారు కుటుంబాలు ఉండగా- అందులో 50వేల కుటుంబాలను తీసుకునేలా చూడాలని ఆదేశించింది. ఈ ఏడాది మార్చి 30 నుంచి ఇప్పటి వరకు.. ఈ ప్రక్రియలో ఆశించిన పురోగతి లేదు. ఇప్పుడిప్పుడే ముందుకు సాగుతోంది. దీనిపై కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారంతా పేదలకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

మొత్తం మండలాలు (అర్బన్‌తో కలుపుకొని)	సచివాలయాలు	బంగారు కుటుంబాలు	మొత్తం సభ్యులు	దత్తత తీసుకున్న కుటుంబాలు	మొత్తం సభ్యులు	మార్గదర్శులు
44	769	1,06,878	2,84,610	3,469	1,03,409	490

ఏదయా.. యూరియా!

అనంతసాగరంలో రైతుల ఆందోళన

అనంతసాగరం, న్యూస్‌టుడే: అనంతసాగరంలో రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. గత నాలుగు రోజులుగా వేచి.. విసిగి వేసారి బుధవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా దిగారు. స్థానిక ప్రాథమిక సహకార సంఘం వద్ద ఆందోళన చేశారు. పనులన్నీ మానుకుని.. వాహనాలు బాడుగకు తీసుకుని. . సహకార సంఘం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేకుండా ఉందని వాపోయారు. నచ్చిన వారికే అందిస్తున్నారని ఆరోపించారు. తమను చూసి కార్యాలయ సిబ్బంది తాళాలు కూడా తీయకుండా వెనుదిరుగుతున్నారని మండిపడ్డారు. గత్యంతరం లేకనే ఆందోళనకు దిగామని అన్నారు. రైతుల ఆందోళన అనంతరం మధ్యాహ్నం సహకార కేంద్రం వద్దకు చేరుకున్న వ్యవసాయశాఖ అధికారులు.. సుమారు 200 మందికి ఒక్కొక్కరికి 3 బస్తాల చొప్పున అందించారు. ఆందోళన చేపడితేనే స్పందిస్తారా అని సీపీఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను నిలదీశారు.

ప్రాథమిక సహకార కేంద్రం వద్ద బారులు తీరిన రైతులు

నచ్చిన వారికే ఇస్తున్నారు

నేను 18 ఎకరాల్లో వరి సాగు చేశా. యూరియా చాలా అవసరం. నాలుగు రోజులుగా ప్రాథమిక సహకార కేంద్రం చుట్టూ తిరుగుతున్నా. సకాలంలో అందించడంలో యంత్రాంగం విఫలమవుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. సామాన్య రైతులకు అందడం లేదు. - నరసింహారెడ్డి, రైతు

అందరికీ అందించాం

ప్రాథమిక వ్యవసాయ కేంద్రానికి వచ్చిన రైతులందరికీ యూరియా అందించాం. ఒక్కసారి వస్తే తోపులాట జరిగే అవకాశం ఉండటంతో అందించడంలో కొంత జాప్యం జరిగింది. పోలీసుల సాయంతో 200 మందికి ఇచ్చాం. ప్రతి రైతుకు ఇవ్వడమే మా లక్ష్యం. - శైలజా కుమారి, వ్యవసాయాధికారి, అనంతసాగరం

పొలంలో 1బి అడంగల్ ఆధారాలను చూపుతున్న రైతులు

పేదల భూములపై పెద్దల కన్ను

న్యూస్‌టుడే, వరికుంటపాడు: సెంటు భూమి కనిపించినా అక్రమార్కులు గద్దల్లా వాలిపోతున్నారు. దర్జాగా ఆక్రమిస్తున్నారు. వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్లలో ఇదే జరిగింది. గ్రామంలోని 45 గిరిజన కుటుంబాలు 25 ఏళ్లుగా 70 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారు. అధికారులు 2012లో సర్వే నంబరు 260 నుంచి 270 వరకు భిన్నాలుగా విభజించి.. భూహక్కులు కల్పిస్తూ 1బీ అడంగల్‌లో వారి పేర్లను కూడా చేర్చారు. అవి రోడ్డు పక్కనే ఉండగా.. మంగళవారం రాత్రి కొందరు ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ రాళ్లు పాతారు. విషయం తెలుసుకున్న

రాత్రికి రాత్రే ఫెన్సింగ్ రాళ్ల ఏర్పాటు

బాధితులు పలుగు, పార చేతపట్టి ఆ రాళ్లను తొలగించారు. వాటిని సచివాలయం వద్ద పడేసి.. నిరసన తెలిపారు. తమ భూములు కబ్జా చేయాలనుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ విషయమై తహసీల్దారు పసుపులేటి హేమంత్‌కుమార్ వివరణ కోరగా.. పాతిన రాళ్లను గిరిజనులు తొలగించారని, ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. గ్రామంలో పర్యటించి.. దస్త్రాలు పరిశీలించి.. పాస్‌పుస్తకాలకు దరఖాస్తు చేసుకోమని వారికి సూచిస్తామన్నారు.

పుచ్చుకోమని అంటగట్టారు

గడువు దాటింది ఇవ్వడంపై సందేహాలు

న్యూస్‌టుడే, సంగం: జిల్లాలో పౌరసరఫరాలశాఖ ద్వారా చౌక దుకాణాలకు సరఫరా చేసిన కందిపప్పు అధ్వానంగా ఉండటంపై కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన. . అధ్వానంగా ఉన్న.. గత ఏడాది డిసెంబరు నెలకు ప్యాకెట్లను ఎలా అందిస్తారని ప్రశ్నిస్తున్నారు. ప్యాకింగ్ చేసిన వాటిని అయిదు నెలల్లోపే వినియోగించాలనే సూచన ఉన్నా బేఖాతరు చేయడం ఏమిటని మండిపడుతున్నారు. మరోవైపు సంబంధిత అధికారులు జిల్లాలో తాము ఎక్కడా కందిపప్పు సరఫరా చేయడం లేదని చెబుతుండటం అనుమానాలకు తావిస్తోంది.

కందిపప్పు

ప్యాకెట్‌పై గడువు తేదీ

మూడు మండలాల పరిధిలో...

బుచ్చి మండలంలో 14, సంగం, దగదర్తి మండలాల్లో ఏడేసి చొప్పున మొత్తం 28 చౌక దుకాణాలకు జులై నెల కోటాలో భాగంగా సంగం మండలం జెండా దిబ్బలోని పౌరసరఫరాలశాఖ గోదాము నుంచి కందిపప్పు సరఫరా చేశారు. బుచ్చిలోని దుకాణాలకు 989, సంగం, దగదర్తి మండలాలకు 539 కిలోల చొప్పున కేటాయించారు. కొంత కాలంగా చౌక దుకాణాల ద్వారా పంపిణీ లేకపోవడం.. బహిరంగ మార్కెట్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో.. కిలో రూ. 67 వంతున లభిస్తుండటంతో పలువురు తెల్లకార్డుదారులు దాన్ని తీసుకున్నారు.

అత్యంత నాసిరకం

ఇంటికి తీసుకువెళ్లి ఆ ప్యాకెట్లను తెరిచి చూసిన కార్డుదారులు.. కందిపప్పు పుచ్చిపోయి అత్యంత నాసిరకంగా ఉండటంతో విస్తుబోయారు. ప్యాకెట్ల వెనుక వివరాలు పరిశీలించి.. ఏడు నెలల కిందటి కందిపప్పు మాకెందుకంటూ చౌక దుకాణదారులను నిలదీస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- దీనిపై పౌరసరఫరాలశాఖ ఉప తహసీల్దారు మల్లికార్జునతో మాట్లాడగా.. డీడీలు కట్టిన డీలర్లకు సరఫరా చేశామని. . నాణ్యత లేకపోవడంపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
- జిల్లా పౌరసరఫరాల అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తాము జిల్లాలో ఎక్కడా చౌక దుకాణాలకు కందిపప్పు సరఫరా చేయలేదని పేర్కొన్నారు.

88 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో మే 31వ తేదీ నాటికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 88 నమోదు కాగా.. అన్నీ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయని జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారశాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ త్రైమాసిక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్రైమాసికానికి 86 కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా.. 35 కేసులకు రూ.15లక్షల నష్టపరిహారం ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా ఛార్జిషీట్ నమోదు చేసి పరిహారం ఇచ్చేందుకు రూ.2.7 కోట్లు అవసరమన్నారు. కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై స్పందించారు. కరేడులో 4,800 ఎకరాలకే నోటిఫికేషన్ ఇచ్చామని, అక్కడ నివాసం ఉంటున్న వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసినట్లు వివరించారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించే సమయంలో సభ్యులు, శాసనసభ్యులు, ఎంపీలు హాజరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో ఎస్పీ కృష్ణకాంత్, డీఆర్‌వో హుస్సేన్‌సాహెబ్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శోభారాణి, కమిటీ సభ్యులు ప్రవల్లిక, ఏసుబాబు, ప్రభాకర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

భూ కుంభకోణం కేసులో నిందితుడిగా కాకాణి

ఇదే కేసులో తాజాగా మరో ఇద్దరి అరెస్టు

నెల్లూరు, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలం కాకుటూరు పంచాయతీ పరిధిలో జరిగిన రూ. 60 కోట్ల భూ కుంభకోణం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నిందితుడిగా చేర్చిన పోలీసులు.. పీటీ వారంట్ దాఖలు చేసి కస్టడీ కోరారు. అదే సమయంలో తాజాగా మరో ఇద్దరిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపారు. 2021 ఆగస్టులో జరిగిన భూ కుంభకోణం జిల్లాలో సంచలనమైంది. నాటి గుడ్లూరు డిప్యూటీ తహసీల్దారు లాగిన్ ద్వారా వెంకటాచలం తహసీల్దారు లాగిన్‌ను హ్యాక్ చేసి.. రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారు. ప్రభుత్వ భూములను ప్రైవేటుగా మార్చారు. అప్పటి తహసీల్దారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వెంకటాచలం పోలీసులు.. వైకాపా నాయకుడు పెంచలభాస్కర్‌తో పాటు కంప్యూటర్ ఆపరేటర్ తదితరులను అరెస్టు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒంగోలు డీఎస్పీ ఆధ్వర్యంలో దీనిపై సిట్(ప్రత్యేక దర్యాప్తు బృందం) ఏర్పాటు చేయగా.. విచారించి ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. ఈ క్రమంలో వెంకటాచలం మండలం కంటేపల్లికి చెందిన బొడ్డు మస్తానయ్య, మనుబోలు మండలం బద్దెవోలు వెంకన్నపాళేనికి చెందిన బొడ్డు శ్రీహరిని అరెస్టు చేశారు.

బీపీసీఎల్‌కు భూములు ఇవ్వమంటూ అంటించిన పోస్టర్లు

భూసేకరణ రద్దు చేయాలంటూ పోస్టర్లు

గుడ్లూరు మండలం రావూరులో బుధవారం 'మా భూములు మాకు కావాలి. భూసేకరణ రద్దు చేయాల'ంటూ గోడలపై పోస్టర్లు వెలియడం తీవ్ర చర్చనీయాంశమైంది. పక్కనే ఉన్న ఉలవపాడు మండలం కరేడు ప్రాంత ప్రజలు ఇండోసోల్‌కు భూములు ఇవ్వబోమని ఉద్యమిస్తున్నారు. దాన్ని చూసి కొందరు బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా గ్రామంలోని పలుచోట్ల పోస్టర్లు అంటించినట్లు చర్చించుకుంటున్నారు. - న్యూస్‌టుడే, గుడ్లూరు

కార్మికుల కడుపు కొట్టడం తగదు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కార్మికుల కడుపు కొడుతూ ఏళ్లుగా చేస్తున్న పనులను గుత్తేదారులకు అప్పగించడం దుర్మార్గమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు, సీఐటీయూ రూరల్ కార్యదర్శి కె.పెంచలనరసయ్య విమర్శించారు. బుధవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ఆప్కాస్ కార్మికులు విధులు బహిష్కరించారు. బారాషహీద్ దర్గా ఆవరణ నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి.. ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిదో వార్డులో పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శిబిరం వద్దకు వచ్చిన మేయర్ స్రవంతికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు కొండా ప్రసాద్, నాయకులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, సుధాకర్, కత్తి పద్మ, కామాక్షమ్మ, సుజాతమ్మ, వజ్రమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

కాలువను మింగి.. కాసుల వేట!

ఓ వైపు ప్రధాన సాగు కాలువకు చెందిన చెందిన రూ. కోట్ల విలువైన స్థలం.. మరోవైపు పారిశ్రామిక ప్రాంతానికి వెళ్లే ప్రధాన మార్గం. ఇంతటి కీలక కృష్ణపట్నం కాలువ ఆక్రమణలకు గురవుతోంది. పెద్దఎత్తున నిర్మాణాలు వెలుస్తున్నా.. అధికారులు చోద్యం చూస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

నెల్లూరు నగరంలోని హరనాథపురం వద్ద సర్వేపల్లి కాలువ నుంచి ముత్తుకూరు వైపు కృష్ణపట్నం కాలువ వెళుతోంది. నగర పరిధిలో ధనలక్ష్మీపురం వరకు 7 కి.మీ.పైగా కాలువ వెంబడి ముత్తుకూరు రోడ్డు ఉంది. కాలువ ద్వారా నెల్లూరు గ్రామీణ మండలం, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు ప్రాంతాల్లోని 15వేల ఎకరాలకు పైగా సాగు నీరు వెళుతోంది. కొన్నిచోట్ల తాగునీటి, ఇతర అవసరాలు, చెరువులు నింపడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతోంది. ఇంతటి కీలకమైన కాలువ మనుగడ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతోంది.

కాలువ గట్టు ఆక్రమించి నిర్మించిన దుకాణాలు

మళ్లీ.. అదే తీరు

కృష్ణపట్నం కాలువ, ముత్తుకూరు రోడ్డు మధ్య స్థలంలో ఏళ్లుగా కొందరు నివాసాలు ఉండేవారు. రోడ్డు విస్తరణ సమయంలో అక్కడి నివాసాలు తొలగించారు. బాధితులకు కొత్తూరు సమీప ప్రాంతంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ వద్ద స్థలాలు ఇచ్చారు. ఇదంతా 13 ఏళ్ల కిందట జరిగింది. ప్రస్తుతం రోడ్డు పరిసరాలు విస్తరిస్తుండటం.. అంకణం స్థలం రూ. లక్షలు పలుకుతుండటంతో.. కొందరి చూపు ప్రభుత్వ భూములు, ఇరిగేషన్ కాలువ గట్లపై పడింది. కృష్ణపట్నం కాలువ- ముత్తుకూరు రోడ్డు మధ్య స్థలాన్ని ఇష్టానుసారం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. తొలుత తడికలు, రేకులతో నిర్మాణాలు చేసుకుని చిరువ్యాపారం చేసుకోవడం.. ఆనక పక్కా నిర్మాణాలు చేపట్టడం ఇక్కడ మామూలుగా మారింది. దీంతో కాలువ కుంచించుకుపోతుండగా.. ఆక్రమణలు రోడ్డుపైకి వస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే పూడిక తీయలేని పరిస్థితి నెలకొందని, అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదులు వస్తున్నాయి

ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తాం. కృష్ణపట్నం కాలువ ద్వారా ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఇబ్బంది లేకుండా చూస్తాం.
- దేశినాయక్, ఇరిగేషన్ ఎస్ఈ

మత్స్య క్షేత్రం.. మారితే ఊతం

న్యూస్‌టుడే, వెంకటాచలం

ముత్తుకూరులోని మత్స్య కళాశాల విద్యార్థులకు వివిధ ఉత్పత్తులపై అవగాహన కల్పించేందుకు వెంకటాచలం మండలం ఎగువమిట్ట వద్ద 47 ఎకరాల్లో ఏర్పాటు చేసిన బోధనా మత్స్య క్షేత్రం ప్రభను కోల్పోతోంది. అక్కడ కార్యక్రమాలను విస్తృతం చేయాలని మత్స్యసాగుదారులు కోరుతుండటం పరిస్థితికి అద్దం పడుతోంది.

ఆశయం: విద్యార్థులకు ఇక్కడ ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడంతో పాటు మత్స్య ఉత్పత్తిని పెంచి విక్రయాలు చేపట్టాల్సి ఉంది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. క్షేత్రంలో చేపలు, రొయ్యల సాగుతో పాటు నీటి నమూనాలు, గాఢత, లవణాలు, చేపల్లో వచ్చే వ్యాధుల పరిశీలనకు ఇక్కడ ప్రత్యేక ప్రయోగశాల అందుబాటులో ఉంది.

ఆచరణ: బీఎఫ్ఎస్సీ చదివే విద్యార్థులకు చివరి సెమిస్టర్‌లో మూడు నెలల పాటు ఇక్కడ శిక్షణ ఇస్తారు. ప్రతి విద్యార్థి తప్పక పాల్గొనాలి. వారే చేపల గుంతలను ఏర్పాటు చేసుకుని.. పిల్లలను వదిలి.. మేత వేస్తూ పర్యవేక్షించాలి. వాటి ఎదుగుదలను పరిశీలించడంతో పాటు సోకే వైరస్‌లను గుర్తించి.. నివారణ చర్యలు చేపట్టాలి. దిగుబడులను సైతం వారే విక్రయించాలి.

ప్రయోగశాలలో అందుబాటులో ఉన్న పరికరాలు

అవసరం: కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకోగా.. యంత్రాలు మూలకు చేరాయి. గతంలో కంటే తక్కువ విస్తీర్ణంలో చేపలు, రొయ్యలు వేస్తున్నారు. మిగిలిన భూమిలో వరి సాగు చేస్తున్నారు. గేదెలు, గొర్రెలు పెంచుతున్నారు. వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని విద్యార్థులకే వినియోగిస్తారు. ఆ విభాగంలో పీజీ చేసిన ఒకరు ఇన్‌ఛార్జిగా.. పర్యవేక్షిస్తున్నారు.

విస్తృతం చేస్తాం

విద్యార్థులకు ఏటా ఫైనల్ సెమిస్టర్‌లో మూడు నెలలు శిక్షణ ఇస్తున్నాం. వసతి, ల్యాబ్, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. చేపలతో పాటు రొయ్యల పెంపకం చేపడుతున్నాం. కార్యక్రమాలు విస్తృతం చేసేలా చర్యలు తీసుకుంటాం. - బాల సుబ్రహ్మణియన్, మత్స్య కళాశాల ప్రిన్సిపల్

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

ప్రణాళికాబద్ధంగా ట్రేడ్ లైసెన్సుల పునరుద్ధరణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో ట్రేడ్ లైసెన్సుల పునరుద్ధరణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కమిషనర్ వైవో నందన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రజారోగ్య విభాగం, వార్డు సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. అన్ని డివిజన్లలో నాట్ ట్రేస్డ్, డబుల్ ఎంట్రీ, పర్మినెంట్ క్లోజ్డ్ ట్రేడ్‌లను గుర్తించి.. డిక్లరేషన్ ఇవ్వాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని అరికట్టాలని, జౌళి, వస్త్ర, జనపనార సంచుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు నగర వ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కలుషితం.. కలవరం

నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి సమీపంలో తాగునీటి పైపు వాల్వ్ వద్ద లీకేజీ ఏర్పడింది. ప్రధాన రహదారి పైనే ఉన్న దీని నుంచి మూడు రోజులుగా నీరు లీకవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. లీకేజీ నీరు మురికిగా మారి తిరిగి పైపులోకి చేరుతుండటంతో తాగునీరు కలుషితమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

నెల్లూరు నగరం వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో బుధవారం స్థానిక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేశారు. వెంగళరావునగర్ ఎ, బి బ్లాకుల్లో తిరుగుతూ పరిశీలించారు. కొత్త వ్యక్తులు వచ్చినా.. ఎలాంటి సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

గతుకులు.. అతుకులు

నెల్లూరు నగరంలో నిత్యం ప్రజలు, వాహనాలతో రద్దీగా ఉండే గాంధీ బొమ్మ, వీఆర్‌సీ, స్టోన్‌హౌస్‌పేట వంటి ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతింటున్నాయి. హరినాథపురం అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు భారీగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. గతంలో గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేసినా మళ్లీ దర్శనమిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయపడుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: సివిల్, క్రిమినల్ కేసుల్లో రాజీపడదగిన వివాదాలపై కక్షిదారులు లోక్‌అదాలత్, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్‌జడ్జి ఎం.శోభ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు భవనాల సముదాయ ఆవరణలో మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కోర్టు నుంచి తపాలాశాఖ కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలేటి శ్రీధర్ నాయుడు, పవన్, కె.వి. లక్ష్మీనారాయణ, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న న్యాయమూర్తి ఎం.శోభ తదితరులు

21న పోస్టాఫీసుల్లో లావాదేవీలు నిలుపుదల

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: వేగవంతం, సురక్షితమైన సేవలు అందించేందుకు పోస్టాఫీసులు ఏపీటీ అప్లికేషన్ ఆధారంగా పనిచేయనున్నాయి. ఈనెల 22 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఏపీటీ అప్లికేషన్‌లోకి మార్పుచేస్తుండడంతో ఈనెల 21న పోస్టాఫీసుల్లో ఎటువంటి లావాదేవీలు జరగవని.. వినియోగదారులు సహకరించాలని నెల్లూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రకటనలో కోరారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

కావలి, న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లపాలెం పంచాయతీ మజరా లింగంగుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణారావుపై సస్పెన్షన్ వేటు పడింది. బుధవారం ఈమేరకు జిల్లా విద్యాధికారి బాలాజీరావు ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉపాధ్యాయుడు విధులకు సరిగా హాజరుకాకపోవడం, మండల విద్యావనరుల కేంద్రంలో పనిచేసే సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి చర్యలు తీసుకున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.

లక్ష్యం సంక్షేమం.. పోలీస్ క్షేమం

కుటుంబాలను ఆదుకుంటున్న అధికారుల సంఘం

పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటైంది.. జిల్లా పోలీసు అధికారుల సంఘం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిబ్బందికి అండగా నిలుస్తూ వారి పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తున్నారు. కారుణ్య నియామకాలతో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. పోలీసు శాఖలో ఎవరైనా చనిపోతే ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలు సంఘం సభ్యులే వీలైనంత త్వరగా వచ్చేలా చేస్తున్నారు.

న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

రాష్ట్ర పోలీసు అధికారుల సంఘానికి అనుబంధంగా జిల్లా సంఘం ఏర్పాటైంది. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే సంఘం ముఖ్య ఉద్దేశం. పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలనే లక్ష్యంగా ఎస్పీ. . ఆయా కళాశాలల యాజమాన్యాల సహకారంతో ప్రైవేటు కళాశాలల్లో నూరు శాతం ఫీజు రాయితీతో సీట్లు ఇప్పించారు. కొన్ని కళాశాలల్లో 50 శాతం రాయితీతో పిల్లలను చేర్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు కార్పొరేట్ పాఠశాలల్లో 30 శాతం వరకు ఫీజు రాయితీ కల్పించారు. ఈ సంవత్సరం 65 మంది ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉచితంగా చేరగా, 35 మంది రాయితీతో కూడిన కార్పొరేట్ విద్య అందుకున్నారు.

కార్పొరేట్ కళాశాలల్లో సీటు కోసం జరిగిన కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు(పాత చిత్రం)

150 మందికి కారుణ్య నియామకాలు

పోలీసు శాఖలో అధికారులు, సిబ్బంది ఉద్యోగ విరమణ చేస్తే కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య సన్మానం చేస్తారు. ఈ విధానం రాష్ట్రంలో ఎక్కడా లేదు. విధుల్లో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకాలు అందించడమే లక్ష్యంగా చేసుకుంది. 13 ఏళ్ల నుంచి 150 మందికి కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు ఇప్పించారు. అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటారు.

ఉన్నతాధికారుల సహకారంతోనే..

– ప్రసాదరావు, అధ్యక్షుడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం

జిల్లాకు వచ్చే ఎస్పీల సహాయ సహకారంతో పోలీసు పిల్లలకు ఉచిత విద్య, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలు అందేలా చూస్తున్నాం. సిబ్బందిని ఆదుకునేందుకు సంఘం ఎప్పుడు అందుబాటులో ఉంటుంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్లి..

– శ్రీనివాసులు, కోశాధికారి, జిల్లా పోలీసు అధికారుల సంఘం

సిబ్బందికి ఎలాంటి సమస్య వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. పోలీసు నుంచి అధికారి వరకు ప్రతినెలా సంఘానికి రూ.10 ఇస్తారు. ఇవి కాకుండా సంక్షేమ నిధులు ఖర్చు చేస్తున్నాం.

ఏపీఎల్ వేలంలో జిల్లా క్రీడాకారులు

రూ.10లక్షలతో అశ్విన్ హెబ్బార్

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ పోటీలకు సంబంధించి నిర్వహించిన వేలంలో జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు వివిధ ఫ్రాంచైజీలకు ఎంపికయ్యారు. వీరిలో రంజీ క్రీడాకారుడు అశ్విన్ హెబ్బార్‌ను విజయవాడ షన్‌షైనర్స్ అత్యధికంగా రూ.10లక్షలకు సొంతం చేసుకుంది. సాకేత్ రామ్‌ను రూ.2.20లక్షలకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ, రేవంత్ రెడ్డిని రూ.1.4లక్షలకు భీమవరం బుల్స్, భార్గవ మహేష్‌ను రూ.60వేలకు అమరావతి రాయల్స్, పి.రోషన్‌ను రూ.60వేలకు సింహాద్రి వైజాగ్ లైన్స్, టి.భరత్‌ను రూ.50వేలకు విజయవాడ షన్ షైనర్స్, తోషిత్ యాదవ్‌ను రూ.30వేలకు తుంగభద్ర వారియర్స్ కొనుగోలు చేశారు. జిల్లా నుంచి ఏడుగురు పోటీల్లో చోటు సాధించడం విశేషం. వీరంతా ఆగస్టు 8వ తేదీ నుంచి విశాఖపట్నంలో జరిగే ఏపీఎల్ పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు అభినందించారు.

పంటల బీమా పథకంతో రైతులకు ప్రయోజనం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరాలని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో పథకంపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్ వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత బీమా పథకాల్లో గుర్తించిన పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుపానులు, కరవు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. వరి, మినుము, శనగలు, పెసర, వేరుసెనగ సాగు చేస్తున్న వారు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయశాఖ జేడీ సత్యవాణి, ఎల్‌డీఎం మణిశేఖర్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

డెకాయ్ ఆపరేషన్లు ముమ్మరం చేయాలి

నెల్లూరు(టౌన్): జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్లు ఎక్కువగా నిర్వహించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతిక చట్టం అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోపరేట్ అథారిటీ సమావేశాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డీఎస్పీ రామారావు, డెమో కనకరత్నం, ఎన్జీవో కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతమా? మూర్ఛా?

పీజీ విద్యార్థి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పీజీ విద్యార్థి ఉన్నట్టుండి మృతి చెందారు. కారణం తెలియరాలేదు. విద్యుదాఘాతమా లేదా ఫిట్సా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఘటనపై విద్యార్థి స్నేహితులు ఆందోళన వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి చెందిన జానా శ్రీకాంత్(22) నెల్లూరుగ్రామీణ మండలంలోని ఓ ఫార్మసీ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. పార్ట్‌టైం కింద నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్నారు. బుధవారం ఆసుపత్రిలో పనిచేస్తుండగా ఉన్నట్టుండి కింద పడిపోయారు. ఫిట్స్ వచ్చిందని ఆసుపత్రిలో పనిచేసే నర్సులు సీపీఆర్ చేశారు. అనంతరం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మృతుని స్నేహితులు ఆసుపత్రికి చేరుకొని ఆందోళన చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఆరోపించారు. ఆసుపత్రి వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

తిరుపతయ్య (పాతచిత్రం)

సీతారామపురం, న్యూస్‌టుడే: మండలంలోని పోకలవారిపల్లికి చెందిన యువకుడు హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దియ్యాల చిన్నవెంకటసుబ్బయ్య, వెంకటలక్ష్మమ్మలకు ముగ్గురు సంతానం. ఇద్దరు కుమార్తెలకు వివాహం కాగా తిరుపతయ్య(24) హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో కొన్నేళ్లుగా పనిచేస్తున్నారు. రోజుమాదిరిగానే విధులు ముగించుకుని తన ద్విచక్రవాహనంపై మంగళవారం రాత్రి తను నివసించే ఇంటికి బయల్దేరారు. టిప్పర్ అడ్డురావడంతో అదుపు తప్పి కిందపడిపోయారు. తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రిలో చేర్చగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువస్తున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి..

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరుగ్రామీణ మండలం న్యూమిలటరీ కాలనీలో ముంగర విక్రమ్ కుమార్ రెడ్డి తన తల్లి వెంకటసుబ్బమ్మ(76)తో కలిసి ఉంటున్నారు. ఈ నెల 6న తల్లిని ఇంట్లో ఉంచి కుటుంబ సభ్యులంతా కలిసి దేవాలయానికి వెళ్లారు. ఇంట్లో దీపారాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె వస్త్రాలకు అంటుకుంది. పొట్ట భాగం, శరీరంపై ఇతర భాగాలు కాలి.. గాయాలయ్యాయి. వెంటనే ఫోను ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. మృతురాలి కుమారుడు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా... కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

నిరసన తెలుపుతున్న హమీద్ కుటుంబ సభ్యులు, బంధువులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆల్‌ఖైర్ ఫంక్షన్ హాల్‌లో షేక్ మహమ్మద్ హమీద్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్టు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు బుధవారం స్థానిక పంచాయతీ బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. హమీద్‌ను పథకం ప్రకారం ఉదయగిరికి పిలిపించి ఉమర్‌అలీ, హనీఫ్‌లు దారుణంగా హత్య చేశారన్నారు. ఇది జరిగి ఆరు రోజులు అవుతున్నా పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదంటూ రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీను అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. న్యాయం జరిగేలా చూస్తామని వారికి హామీ ఇవ్వడంతో అక్కడ నుంచి వెళ్లారు. నిరసనకారులు నిందితులకు సంబంధించిన మొబైల్ దుకాణంపై రాళ్లు విసరడంతోపాటు వెంగళరావు నగర్‌లోని వారి ఇంటిపై దాడి చేసి గేట్లు, ఆరుబయట ఉన్న ఇతర సామగ్రి ధ్వంసం చేశారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి: పీడీ

సీతారామపురం, ఉదయగిరి, న్యూస్‌టుడే: పక్కా గృహాల లబ్ధిదారులకు బిల్లులు సకాలంలోనే మంజూరు చేస్తున్నందున నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణశాఖ పీడీ వేణుగోపాల్ సూచించారు. పోలంగారిపల్లి, సీతారామపురంలోని హౌసింగ్ లేఅవుట్లల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను బుధవారం పరిశీలించారు. నీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఉదయగిరి మండలం గంగిరెడ్డిపల్లిలో లేఅవుట్‌ను పరిశీలించారు. గుత్తేదారుడితో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డీఈఈ పీరాన్, ఏఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురంలో పక్కా గృహాలను పరిశీలిస్తున్న పీడీ వేణుగోపాల్

పురుగు మందుల విక్రయాలు నిలిపివేత

ఉదయగిరి, కలిగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి పట్టణంలోని రెండు ఎరువు దుకాణాల్లో రూ.1,76,82,596 విలువ చేసే పురుగు మందుల విక్రయాలను నిలిపేయాలని సెంట్రల్ స్క్వాడ్, విజిలెన్స్ అధికారులు ఆయా దుకాణాల యజమానులకు సూచించారు. బుధవారం తనిఖీలు చేశారు. దస్త్రాలు, బిల్లులను పరిశీలించారు. అనంతరం చర్యలు తీసుకున్నారు. నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయాలు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. వినుకొండ ఏడీఏ రవికుమార్, ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాఘవరావు, నెల్లూరు డీఏవో కార్యాలయం ఏడీఏ నర్సోజిరావు తదితరులు పాల్గొన్నారు. కలిగిరి మండలంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు జరిపారు. కృత్రిమ కొరత సృష్టించకుండా స్టాకు వివరాలను నోటీసుబోర్డులో నమోదు చేయాలని విక్రయదారులకు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా పత్రాలు లేని కారణంగా 41.85 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు.

పరిహారం త్వరగా మంజూరు చేయాలి

జేసీ కార్తీక్‌కు సమస్యలను తెలుపుతున్న రైతులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని చేవూరులో సేకరించిన భూములకు వెంటనే పరిహారం మంజూరు చేయాలని రైతులు జేసీ కార్తీక్‌ను కోరారు. బుధవారం స్థానిక సచివాలయంలో జరిగిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కోర్టు కేసుల్లో ఉన్న వాటిని పరిష్కరించి సత్వరమే న్యాయం చేయాలన్నారు. రెండో విడతలో భూములు సేకరించడానికి ఇచ్చిన వాటిలో కొన్ని తొలగించాలని కోరారు. ఆయన ఎలాంటి ఆలస్యం లేకుండా పరిహారం ఇప్పిస్తామన్నారు. రైతులు అధైర్యపడొద్దని సూచించారు. సబ్‌కలెక్టరు శ్రీపూజ, ప్రత్యేక ఉపకలెక్టరు రాజశేఖర్, తహసీల్దారు విజయభాస్కర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

వెంకటాచలం, న్యూస్‌టుడే: తిరుపతిలో ఈనెల 12, 13న జరిగిన గ్రాప్లింగ్ రిస్లింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో మండలంలోని గొలగమూడి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. విద్యార్థిని మానస 30 కిలోల విభాగంలో పాల్గొని స్వర్ణ పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కాగా, విద్యార్థిని స్పందన 27 కిలోల విభాగంలో పాల్గొని వెండి పతకం దక్కించుకున్నారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కామేశ్వరి, పీడీ షబిక, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ విద్య

మాట్లాడుతున్న పోర్టు సీఈవో జగదీశ్ పటేల్

ముత్తుకూరు, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కంప్యూటర్ విద్యను అందించాలన్నదే అదాని కృష్ణపట్నం పోర్టు లక్ష్యమని సీఈవో జగదీశ్ పటేల్ అన్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో ఏసీ గదితో పాటు..18 కంప్యూటర్లు, అన్ని పరికరాలు కలిగిన సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం ఏర్పాటు చేశారు. వీటిని బుధవారం సీఈవో తన సతీమణి చాందిని పటేల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయాలు విద్యార్థులకు ఉపయుక్తం కానున్నాయన్నారు. స్థానికులు అదాని ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

EENADU Classifieds

EDUCATION

TOURS AND TRAVELS

JOBS

SECURITY GUARDS

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 600

Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా

బుచ్చిరెడ్డిపాళెం: అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా పడిన ఘటన బుధవారం ఉదయం రాచర్లపాడు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... గుంటూరు నుంచి చెన్నైకు మిర్చిలోడుతో వెళుతున్న లారీ కొడవలూరు మండలం రాచర్లపాడు వద్ద జాతీయ రహదారిపై వెళుతుండగా అదుపు తప్పి పక్కనున్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడటంతో చెన్నైకు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులుకు గాయాలయ్యాయి. హైవే మొబైల్ సిబ్బంది క్షతగాత్రుడిని నెల్లూరు వైద్యశాలకు తరలించారు.

జైలు నుంచి ఖైదీ పరార్

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని చెముడుగుంట కేంద్ర కారాగారం నుంచి ఖైదీ పరారైన ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు... సంగం మండలం గాంధీ జనసంఘం గ్రామానికి చెందిన ఇండ్ల సురేశ్ హత్య కేసులో నిందితుడిగా ఉన్నారు. 2015 మార్చి నుంచి జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. సోమవారం ములాఖత్‌లో కుటుంబ సభ్యులు కలిశారు. సత్ప్రవర్తనతో ఉండగా ఓపెన్ ఎయిర్‌జైలులో ఉంచారు. మంగళవారం దుస్తులు ఉతుకుతున్నట్లు నటిస్తూ... గోడ దూకి పరారైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రాత్రి 7:30 గంటల సమయంలో గుర్తించిన జైలు సిబ్బంది గాలించారు. కనిపించకపోవటంతో రాత్రి 12 గంటల సమయంలో వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే

ఎమ్మెల్యే కోటంరెడ్డి ఆగ్రహం

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: 'వైకాపా అధినేత జగన్ విలేకరుల సమావేశం అంటే ప్రజా సమస్యలు ప్రస్తావిస్తారని, రాష్ట్రానికి మేలు చేసే సూచనలు ఇస్తారని భావించా. కానీ అబద్ధాలతో కూడిన మాటలు మాట్లాడటం ఆశ్చర్యమేసింది' అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా జగన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. 'ఆంధ్రప్రదేశ్ అటవిక రాజ్యంగా తయారైందని జగన్ అన్నారు. రాష్ట్రాన్ని అటవిక రాజ్యంగా చేసింది ఆయనే. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తున్నది చంద్రబాబు నాయుడు. తెదేపా సైకోల పార్టీగా జగన్ అన్నారు. రాష్ట్ర ప్రజలు అసలు సిసలు సైకో పార్టీగా 11సీట్లకు పరిమితం చేశారు. ఐఏఎస్ ధనుంజయరెడ్డిని మచ్చలేని అధికారిగా జగన్ ప్రశంసించడం, అలాంటి అధికారిని వేధిస్తున్నారన్న జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉంది.

అయ్యా.. జగన్ ధనుంజయరెడ్డిపై అంత ప్రేమ ఉంటే, ఆయన ఏ తప్పు చేయలేదు, తప్పు చేస్తే కేసు నమోదు చేయమని సీబీఐకి లేఖ రాయగలవా. సూటిగా స్పష్టంగా తన ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగితే సంతోషం' అని అన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

కావలి, న్యూస్‌టుడే: మండలంలోని సిరిపురానికి చెందిన పేపాల దర్గాబాబు (62) అనే వృద్ధుడు మంగళవారం రాత్రి విద్యుదాఘాతానికి గురై దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల మేరకు ఇంటిలో తడి వస్త్రాన్ని ఆరేస్తుండగా, అదే కమ్మికి ఆనుకుని ఇంటి రేకులపై ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో విద్యుదాఘాతంతో మృత్యువాత పడ్డారు. ఆ మేరకు బుధవారం మృతుడి భార్య హైమావతి ఫిర్యాదు చేయడంతో ఎస్సై ఎం.బాజీబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవలు ఘనం.. వేతనాలందక సతమతం

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైన అనంతరం తల్లీబిడ్డలను ఇంటికి క్షేమంగా తీసుకెళ్లేందుకు 2015లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో సేవలు ప్రారంభించింది. జిల్లాకు 19 వాహనాలు కేటాయించారు. గత వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిబ్బంది సమస్యలను పట్టించుకోలేదు. కొద్దిపాటి మరమ్మతులకు గురైన వాహనాలను కనీసం మరమ్మతులు చేయలేదు. ప్రస్తుతం జిల్లాలో కేవలం పది వాహనాలు మాత్రమే అందుబాటులో ఉండగా మిగిలినవి జీజీహెచ్‌లో మూలనపడ్డాయి.

బాలింతలకు ఉపయోగకరం..

డ్రైవర్లకు వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మే నెలలో కలెక్టర్‌కు జిల్లా సంఘం నాయకులు వినతి పత్రమిచ్చారు. ఈ సేవలు నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. బాలింత ఆసుపత్రి నుంచి గ్రామానికి వెళ్లాలంటే దగ్గరైతే రూ.500 నుంచి రూ.800 దూరమైతే 1500 నుంచి రూ.2000పైగా వెచ్చించాల్సి వస్తోంది. ఈ వాహనాలు వచ్చాక తల్లీబిడ్డలు భద్రంగా ఇళ్లకు చేరుతున్నారు. ఎంతో ప్రాధాన్యమున్న సేవలు ఆగితే సిబ్బందికి పస్తులతో పాటు నిరుపేదలకు ఇబ్బందులు తప్పేలా లేవు.

జిల్లాలోని వాహనాల వివరాలు...	
మండలాలు	38
మొత్తం వాహనాలు	16
పనిచేస్తున్నవి	10
సిబ్బంది	10
రోజూ వారి కేసులు	20–30

పెరగని వేతనాలు..

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో సేవలందిస్తున్న సిబ్బందికి నాటి తెదేపా ప్రభుత్వం రూ.7870 వేతనమిచ్చారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జీతాలు పెంచమని సిబ్బంది ఎన్నో పర్యాయాలు అభ్యర్థించినా పట్టించుకోకపోడంతో చాలా మంది మానేశారు. ఇప్పటికీ అదే వేతనం ఇస్తున్నారు. అవి కూడా 2 నుంచి 4 నెలలకోసారి జమవుతోంది. నెలవారీ ఖర్చుల కోసం అప్పులు చేయక తప్పడం లేదని వాపోతున్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ... గత వైకాపా ప్రభుత్వ వ్యవహారంతో తామంతా విసిగిపోయామని, దీని వల్ల చాలా మంది సిబ్బంది వైదొలిగారన్నారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వమైనా సానుకూలంగా స్పందించి కనీస వేతనం అమలు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని విన్నవిస్తున్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.9,373
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.74,984
వెండి గ్రాము :	రూ.117.30

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్స్	184
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	116
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	190

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కావలి పట్టణం కచ్చేరిమిట్టలోని వివిధ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - **తాతా బంగారయ్య, స్థానికుడు**
సమాధానం: వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **సాయిరాం, డీఈఈ, - కావలి, న్యూస్‌టుడే**
? గట్టుపల్లిలో పలు బజారుల్లో ఏర్పాటు చేసిన వీధి దీపాలు పగలు సైతం వెలుగుతున్నాయి. - **రమణయ్య, స్థానికుడు**
✓ పగలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. - **ఎం.బ్రహ్మయ్య, ఎంపీడీవో, జలదంకి**
? కమతూరు పంచాయతీలోని చెర్లోపాలెంకి చెందిన ఉపాధికూలీలకు పనులు కల్పించడం లేదు. - **కొండయ్య, చెర్లోపాలెం**
✓ పనులు జరగడం లేదని స్థానికుల నుంచి ఫిర్యాదు అందలేదు. విచారించి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీవోకు సూచిస్తా. - **నరేంద్రదేవ్, ఎంపీడీవో**
- **న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**
? గుడ్లూరు ప్రధాన వీధిలో గ్రంథాలయం నుంచి శివాలయం వరకు వీధి దీపాలు వెలగడం లేదు. - **లతీశ్‌రెడ్డి, స్థానికుడు**
✓ పరిశీలించి ఏర్పాటు చేయిస్తాం. - **నరేశ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గుడ్లూరు**
? తూనుగుంట పొలాల్లో కొందరు విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారు. - **శ్రీవాసులు**
✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.- **ఫిరోజ్, ఏఈ - న్యూస్‌టుడే, లింగసముద్రం**

విజుమూరు ఉప సర్పంచిగా సుశీల ఏకగ్రీవం

విజుమూరు : విజుమూరు ఉప సర్పంచిగా గున్నం సుశీల బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచి గిరా ఉన్న మిదదల జయలక్ష్మి ఇటీవల రాజీనామా చేశారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. 11వ వార్డు సభ్యురాలైన సుశీల ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారిగా పీఆర్ ఏఈ తిరుమలయ్య ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం ప్రమాణస్వీకారం చేయించారు. సర్పంచి ఎస్.సుజన, వార్డు సభ్యులు హాజరయ్యారు.

సీహెచ్‌సీ తనిఖీ

విజుమూరు, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ తనిఖీ చేశారు. సిబ్బంది రాత్రి వేళల్లో విధులకు హాజరవుతున్నారా వైద్య సేవలు అందుతున్నాయా అనే విషయమై పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ శ్వేతను రోగులకు అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మత్తులో నడపొద్దు.. పోలీసులకు చిక్కొద్దు

ఇటీవల మద్యం తాగిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై మత్తులోనుంచి పాములూరు వైపుగా వెళుతూ తెట్టుపాడు సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పలువురు గాయాలపాలవుతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బందులు పాలవుతున్నాయి.

న్యూస్‌టుడే, కలిగిరి

మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడుతున్న వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా.. నేపథ్యంలో పోలీసులు దృష్టి సారించారు. ఇలాంటి వారికి జరిమానా విధించడంతోపాటు రెండు మూడుసార్లు చిక్కిన వారికి జైలు శిక్ష విధిస్తున్నారు.

మోతాదు మించితే.. జేబు చిల్లే

గత ఏడాది ఆగస్టు వరకు రూ.5వేల లోపు జరిమానాలు ఉండేవి. మద్యం తాగిన తీవ్రతను బట్టి ప్రస్తుతం రూ.పదివేల వరకు విధిస్తున్నారు. రెండో సారి ఇలాగే చిక్కితే అధిక జరిమానా, కూడళ్లలో, జైలుశిక్షతో పాటు మద్యం లైసెన్స్ రద్దవుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రోజుకో చోట తనిఖీలు చేస్తున్నారు. మండల కేంద్రాల నుంచి గ్రామాల్లోకి వెళ్లే రోడ్ల కూడళ్లలో, మద్యం దుకాణాల సమీపంలో బ్రీత్ ఎనలైజర్ ద్వారా మత్తులో బండి నడుపుతున్నవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, ఆటోలనూ తనిఖీ చేస్తున్నారు. ఎక్కువగా తాగిన వ్యక్తుల వాహనాలు స్వాధీనం చేసుకుని, తర్వాత రోజు అప్పగిస్తున్నారు. అదే మత్తులో నడిపితే సక్రమంగా వచ్చేవారిని సైతం ఢీకొట్టే అవకాశాలు ఉండటంతో ఇలా చేయాల్సి వస్తుందని పోలీసులు చెబుతున్నారు. అయినా ఉదయగిరి నియోజకవర్గంలో మార్పు అంతంత మాత్రంగానే ఉంది.

ఏడాదిన్నర కాలంలో మండలాలవారీగా వివరాలు ఇలా..	
మండలం	కేసులు
కలిగిరి	114
జలదంకి	133
వరికుంటపాడు	31
కొండాపురం	120
దుత్తలూరు	63

కలిగిరిలో వాహనదారుడికి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న పోలీసులు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు. తనిఖీల్లో పట్టుబడితే రూ.వేలల్లో జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. జైలు శిక్షపడే అవకాశం ఉంది. ప్రమాదాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. - **వెంకట నారాయణ, సీఐ, కలిగిరి**

తాగునీరు వృథా

కావలి పట్టణంలోని వెంగళరావునగర్ నవవికాస్ కేంద్రం సమీపంలో పురపాలక పైపులైన్ ఎయిర్‌వాల్వు నుంచి తాగునీరు వృథాగా పోతోంది. రోడ్డుపైకి చేరుతుండటంతో అటుగా వెళ్లే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై కావలి పురపాలక డీఈఈ సాయిరాం స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. - **న్యూస్‌టుడే, కావలి**

రహదారిపై గుంత.. చోదకులకు చింత

పట్టణంలోని ఉలవపాడుకు వెళ్లే మార్గంలో రహదారి మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. ద్విచక్రవాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ డీఈ గణపతి మాట్లాడుతూ మరమ్మతులు చేయిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

అమరావతిలో భూకేటాయింపుపై హర్షం

అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ఉద్యానవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం 6.8 ఎకరాల భూమిని కేటాయించడం హర్షణీయమని ఆర్యవైశ్య నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. - **న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

మందుల వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

దగదర్తి, న్యూస్‌టుడే: కలుపు మందుల వాడకంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేవీకే శాస్త్రవేత్త డా.కిరణ్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన వెలుపోడు, దగదర్తిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కవిత రైతులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

నా తాలూకా 27-04-2017 నాటి దావాల్ స.ర. బహిరంగ జిల్లావారీ నెం.1416/2017గా రిజిస్టరు చేయబడిన డాక్యుమెంట్లు ... 15-05-2025 ... పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.
1) రిజిస్ట్రరు సెటిల్మెంట్ డాక్యుమెంట్ తేది 09-12-1985 నెం: 1827/1985.
2) రిజిస్ట్రరు సేల్ అగ్రిమెంట్ తేది 13-02-2013, నెం.538/2013.
3) రిజిస్ట్రరు ... తేది: 04-02-2015 నెం.365/2015.
4) రిజిస్ట్రరు సేల్ అగ్రిమెంట్ తేది: 27-04-2017, తేది 18-05-2017 నెం.1709/2017.
5) రిజిస్ట్రరు ... తేది: 30-08-2017 నెం. 3224/2017.
7) రిజిస్ట్రరు ... తేది: 27-04-2017, నెం. 1416/2017
SHAIK KARIMULLA
Cell: 94939 37189

పేదరిక నిర్మూలనే ధ్యేయం: ఎమ్మెల్యే

కావలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2047కల్లా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే దేవీ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సభామందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో తొమ్మిదివేల కుటుంబాలు పీ-4 కార్యక్రమంలో లబ్ధి పొందనున్నాయన్నారు. అన్ని రంగాల్లో ప్రగతి బాటలో నియోజకవర్గం నిలపడమే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో ఆర్డీవో ఎం.వస్మినంశ్రీ కృష్ణ, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో చేపూరు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవీ కృష్ణారెడ్డి తదితరులు

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు

జలదంకి, దగదర్తి, విజుమూరు : కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెదేపా మండల అధ్యక్షుడు పి.మధు మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగిరెడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు వింతా సుబ్బారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు. దగదర్తిలో 'సుపరిపాలన - తొలి అడుగు' కార్యక్రమం తెదేపా రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో, విజుమూరు మండలంలోని ఎ.కిస్టిపురంలో తెదేపా మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్వర్లరెడ్డిలు వైకాపా నాయకులపై విరుచుకుపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం వైకాపా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎం.వీరయ్య చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు.

అసత్య ఆరోపణలు తగవు

బిట్రగుంట : రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అసత్య ఆరోపణలు చేయడం ఆపాలని తెదేపా నాయకులు గోవిందిస్తరి బోగోలు మండల తెదేపా నాయకులు ఎం.నాగేశ్వరరావు, సి.హెచ్.వెంకటేశ్వర్లు, కె.వెంకటే

ర్యాలీ ప్రారంభిస్తున్న పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్

'నమస్తే'పై అవగాహన ర్యాలీ

టేషన్ ఎకోసిస్టమ్)పై అవగాహన ర్యాలీ చేపట్టారు. బుధవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని పురపాలక కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ప్రధాన మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులు, భూగర్భ డ్రైనేజీలు యంత్ర సహాయంతోనే చేయాలన్నారు. నజీవన్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కావలి, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలో నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శాని

మాచవరంలో చోరీ

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మాచవరంలో తాళాలు వేసిన ఇంట్లో చోరీ జరిగింది. గ్రామీణ ఎస్సై బాల మహేంద్రనాయక్ తెలిపిన వివరాల మేరకు గ్రామంలో నివాసం ఉంటున్న కె.శోభ అనే మహిళ పనుల నిమిత్తం వినుకొండ వెళ్లారు. మూడు రోజుల క్రితం ఇంటి తలుపులు తెరచి ఉండటంతో చుట్టుపక్కల వారు ఆమెకు సమాచారం ఇచ్చారు. ఇంటికి వచ్చి పరిశీలించిన ఆమె ఎనిమిది సవర్ల బంగారం, రూ.70వేల నగదు అపహరణకు గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వైభవంగా గంధ మహోత్సవం

ఉదయగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని షాదీ మంజిల్ సమీపంలోని సయ్యద్ హజరత్ షాషావలి గంధ మహోత్సవాన్ని బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. హక్కుదారుల ఇంటి నుంచి గంధాన్ని పకీరుల జరుబుల ఊరేగింపుగా దర్గాకు చేర్చారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం భక్తులకు పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కలిగిరి విద్యార్థికి కాంస్య పతకం

కలిగిరి, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పెంటాథ్లాన్ లేజర్ రన్ పోటీల్లో నాగసముద్రం ఉన్నతపాఠశాల విద్యార్థి ఎ.వెంకటహర్ష కాంస్యపతకం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికవ్వడంతో సదరు పాఠశాల యాజమాన్యం బుధవారం అభినందన సభ నిర్వహించింది.

ఓటర్ల జాబితాలో బీఎల్వోల పాత్ర కీలకం

సీతారామపురం: పోలింగ్‌కేంద్రాల ఓటరు జాబితాలు రూపొందించడంలో బీఎల్వోల పాత్ర కీలకమని డిప్యూటీ తహసీల్దార్ సంధాని పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో బీఎల్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. జాబితాల్లో మృతుల పేర్లను తొలగించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

సీతారామపురం, న్యూస్‌టుడే: సోంపల్లికి చెందిన సురేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.. వారి కుటుంబానికి నియోజకవర్గ జనసేనపార్టీ పీఏసీ కొట్టే వెంకటేశ్వర్లు ఆర్థికసాయం చేశారు. రూ.10వేలు మృతుని భార్యకు అందజేశారు. ఉమామహేశ్వరాపురం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబానికి, ఐదుగురు ఆడపిల్లల భవిష్యత్తుకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు రమేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఇదే ఘటనలో తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతున్న వినోద్ సోంపల్లి గ్రామస్థులు, యువత రూ.10వేలు ఆర్థికసాయం అందించారు.

పొలం వివాదం.. కేసు నమోదు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొలం వివాదంలో అన్నదమ్ములు ఘర్షణ పడిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాల మహేంద్రనాయక్ తెలిపారు. స్థానికుల మేరకు దొండపాడుకు చెందిన బి.కృష్ణారెడ్డి, నారపరెడ్డివెంకట్రామిరెడ్డి అన్నదమ్ములు కాగా కృష్ణారెడ్డి పొలంలో జామాయిల్ కొట్టడంపై వివాదం జరిగింది. దీంతో వారు ఘర్షణకు దిగారు. అనంతరం పరస్పర ఫిర్యాదులు చేసుకోవడంతో కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భూసేకరణ నోటిఫికేషన్ విరమించుకోవాలి

కందుకూరు పట్టణం : ప్రభుత్వం కరేడు ప్రాంత వాస్తవ పరిస్థితులు గ్రహించి భూసేకరణ నోటిఫికేషన్‌ను విరమించుకోవాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరేడు పంచాయతీలో భూములు తీసుకుంటే వాటిపై ఆధారపడ్డ రైతులతో పాటు కూలీలూ ఉన్న సుమారు 12వేల మంది రోడ్డున పడతారన్నారు. ఇండోసోల్‌కు రావూరు, చేవూరు ప్రాంతంలో 5వేల ఎకరాలు ఇస్తున్నట్లు 2022లో జీవో ఇవ్వగా భూసేకరణకు సదరు సంస్థ అప్పట్లో రూ.417కోట్లు ఇచ్చిందన్నారు. 1300 ఎకరాలకు పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. వాటిని బీపీసీఎల్‌కు కట్టబెట్టడం దారుణమన్నారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపడం వల్లే 2024 ఎన్నికల్లో వైకాపా ఓడిపోయిందన్నారు. **ఉలవపాడు:** కరేడు ప్రాంతంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌లు పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. ఇండోసోల్ కంపెనీకి భూసేకరణ కోసం ఈ ప్రాంతాన్ని ఎంపిక చేయడం దారుణమన్నారు. మానవ హక్కుల సంఘం సభ్యులు పర్యటించారు. భూసేకరణను ఉపసంహరించుకోవాలని వారు కోరారు.

రోడ్లు నిర్మించారు.. అనుసంధానం మరిచారు

ఎస్సీకాలనీ నాలుగో వీధిలో ఇలా..

న్యూస్‌టుడే, గుడ్లూరు

సిమెంటు రోడ్లు వేస్తున్నారంటే సంతోషించారు. మురుగు నిల్వరికుండా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. నిర్మించిన రహదారులను అనుసంధానించకపోవడంతో పొట్లూరు ఎస్సీ కాలనీ వాసులకు అవస్థలు తప్పడం లేదు. ఇక్కడ 120 గృహాలుంటాయి. సుమారు 500 మంది జనాభా ఉన్నారు. ఆరేళ్ల క్రితం కాలనీలో అంతర్గత రహదారులను పూర్తిగా సిమెంటు కాంక్రీట్‌తో నిర్మించాలనే ఉద్దేశంతో సుమారు రూ.1.5 కోట్లు మంజూరు చేశారు. ఏడు నిలువు, ఎనిమిది అడ్డు వీధులను కలుపుతూ వీటిని నిర్మించారు. అయితే మురుగుకాలువలు నిర్మించాలనే ఉద్దేశంతో అనుసంధానించలేదు. అప్పటి నుంచి కాలనీలో పాదచారులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో రాకపోకలు చేసే క్రమంలో మధ్యలో పడిపోతున్నారు. వాహనాలు అదుపు తప్పుతున్నాయి. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు పెరుగుతున్నాయి. వ్యాధుల బారిన పడతామేమోనని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనలు పంపాం

రహదారుల అనుసంధాన విషయమై ప్రతిపాదనలు తయారు చేశాం. నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - **వెంకటేశ్వర్లురావు, ఎంపీడీవో**

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
జిల్లా మరియు కావలి పట్టణ న్యాయాధికారులకు, కావలి బార్ అసోసియేషన్ సభ్యులకు, సహచర న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు.
రావినూతల నాగేంద్రబాబు B.Com, B.L.,
Advocate, కావలి బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరి,
కావలి. సెల్ : 98492 29902

ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు
కావలి పట్టణ న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు.
GUNDLAPALLI CHANDRASEKHAR M.Com., B.L., (C.A)
Advocate & Tax Practitioner
Former founder State Joint Secretary to the sales tax practitioners and accountants association
Present president of Kavali Sales-Tax Practitioners and accountants association
జనతాపేట రోడ్, కావలి. సెల్ : 86391 15897, 08626-297833

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
జిల్లా మరియు కావలి న్యాయాధికారులకు, కావలి బార్ అసోసియేషన్ సభ్యులకు, సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు.
మల్లి సూర్యనారాయణ, B.Com., B.L.,
Advocate,
Joint Secretary
కావలి బార్ అసోసియేషన్, సెల్ : 79937 35411

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
జిల్లా న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు, మా కక్షిదారులకు మిత్రులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు.
బెల్లంకొండ వేణుమాధవ్ B.Sc, B.L., అడ్వకేట్, కావలి.
వి.భార్గవ లక్ష్మి B.Sc, B.L.,
ఆర్.వి.శ్రీవాణి B.A., L.L.B.,
బి.వేణుబాబు M.A., L.L.B.,
Cell : 90301 23080

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు, మా కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "ఇంటర్నేషనల్ లా" డే శుభాకాంక్షలు.
V.శ్రీధర్‌నాయుడు, B.Com., B.L.,
బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కందుకూరు
అడ్వొకేట్, కందుకూరు. సెల్: 98494 59336

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
మా గురువు గారైన శ్రీ ఎ.ప్రసాద్‌రెడ్డి గారికి న్యాయమూర్తులకు, సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు.
శ్రీ ఎ.ప్రసాద్‌రెడ్డి గారు B.Com, B.L Senior Advocate కావలి. Cell: 92471 11678
I. సాయిప్రసాద్, B.A., B.L
Advocate & Notary
కోటిపల్లి, కావలి. Cell: 92478 21966

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
మా గురువు గారైన శ్రీ సందిరెడ్డి రామారావు గారికి మరియు న్యాయమూర్తులకు, మా క్లయింట్స్‌కు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి న్యాయవాదులకు, ఇవే మా హృదయపూర్వక ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.
శ్రీ సందిరెడ్డి రామారావు గారు M.A., B.L., Ex. Asst. Govt. ప్లీడర్ Ex. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీనియర్ సివిల్ అడ్వకేట్, ఉదయగిరి. 94417 68202
P.J.SHARIF, M.A, (His) M.A (Tel), M.Ed., L.L.B.,
Advocate
Naguiabavi Street, Udayagiri, SPSR Nellore - 524 226
Cell: 94926 80005, 63007 99079

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయ న్యాయమూర్తులకు, నా సహచర న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
షేక్ మస్తాన్ వలి, B.A., L.L.B.
అడ్వకేట్, పిక్కిలివారిపాలెం రోడ్, వెంకటాద్రి టవర్ ప్రక్కన కందుకూరు, నెల్లూరు జిల్లా. సెల్: 9848956533

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
జిల్లా మరియు ఉదయగిరి డివిజన్ న్యాయాధికారులకు, ఉదయగిరి డివిజన్ సభ్యులకు, సహచర న్యాయవాదులకు, మరియు కక్షిదారులకు ఇంటర్నేషనల్ 'లా'డే శుభాకాంక్షలు.
K. సుధాకర్ రావు, M.A., L.L.B.,
అడ్వకేట్, దుత్తలూరు, ఉదయగిరి. SPSR నెల్లూరు జిల్లా
సెల్: 94416 85548

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
న్యాయాధికారులకు, కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులకు, సహచర న్యాయవాదులకు, ఇంటర్నేషనల్"లా" డే శుభాకాంక్షలు
పెన్నా క్రిష్ణయ్య, MA., B.L.,
Advocate, కందుకూరు,
MPP అధ్యక్షులు
లింగసముద్రం (మం).
Cell: 96035 16297, 94409 30850

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు
కావలి పట్టణ న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.
ఎ.ప్రసాద్‌రెడ్డి B.Com, B.L Senior Advocate కావలి. Cell: 92471 11678 73968 81199
గద్దె మాల్యాద్రి B.Com, B.L Ex. President కావలి బార్ అసోసియేషన్ Cell: 98492 92151

మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ లలితా ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్
శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఆయిల్స్
పామూరు రోడ్డు, కందుకూరు
మొదటి వార్షికోత్సవం సందర్భంగా మా కస్టమర్లందరికి కందుకూరు పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు
ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మా వద్ద అన్నిరకాల ప్రావిజన్స్ ఐటమ్స్, అన్నిరకాల ఆయిల్ ప్యాకెట్స్ అమ్మబడును.
SRILALITHA Exclusive Outlet
ఇట్లు: బొగ్గవరపు వెంకట సత్యనారాయణ - లవ ఫణీంద్ర
శ్రీ లక్ష్మీ వెంకటసాయి ఆయిల్స్, కందుకూరు

ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు
ఇంటర్నేషనల్ "లా" డే సందర్భంగా న్యాయాధికారులకు సహచర న్యాయవాదులకు మా కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ "లా" డే శుభాకాంక్షలు.
SK. SUBHAN BASHA M.A., L.L.B., Advocate, Udayagiri
O.MURALI, B.A., L.L.B., Advocate, Udayagiri
S.K. MD. KRT MASTAN L.L.B., Advocate, Udayagiri
Sk. RAHAMTHUNISA L.L.B., Advocate, Udayagiri

మురుగు కాలువలో పూడిక తొలగింపు

స్పందనకు వందనం

సంగంలో పోలీసుస్టేషన్ రహదారి నుంచి గ్రోమోర్ కేంద్రం వరకు జాతీయరహదారి పక్కనే ఉన్న కాలువలో బుధవారం యంత్ర సాయంతో పూడిక తొలగిస్తున్నారు. అది పూడిపోవడంతో నీరు రహదారిపై వెలుపలకు వస్తూ స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. 'మురుగు ఇలా రాకపోకలు ఎలా' శీర్షికతో 'ఈనాడు' ఈనెల 12న కథనం ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి నరసయ్య స్పందించి సమస్య పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, సంగం

విద్యుత్తు తీగలతో భయాందోళన

అనంతసాగరంలోని ప్రభుత్వ లేఅవుట్‌లో 33 కేవీ విద్యుత్తు తీగలు ఇంటి పైనుంచి వెళుతుండటంతో కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20 గృహాలపై నుంచి తీగలు వెళుతున్నాయి. చేతికందుతూ ప్రమాదకరంగా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. డిస్కం ఏఈ సురేష్ మాట్లాడుతూ త్వరలోనే స్థానికులకు ఇబ్బందులు లేకుండా మారుస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

ఒకే గదిలో రెండు కార్యాలయాలు

మండల కేంద్రంలో ఒకే భవనంలో రెండు కార్యాలయాలు ఉన్నాయి. అది గ్రంథాలయ భవనమైతే అందులో పశువైద్య కేంద్రం కూడా నిర్వహిస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. గ్రంథాలయానికి ప్రశాంత వాతావరణంలో చదువుకునేందుకు పాఠకులు వస్తారు. పక్కనే ఉన్న పశువైద్యకేంద్రానికి రైతులు తమ పశువుల వైద్యం కోసం వస్తుండటంతో ఇబ్బందికరంగా ఉంది. అధికారులు స్పందించి వైద్య కేంద్రాన్ని మరో చోటుకు మార్చాలని పాఠకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట

లీకేజీతో నీరు కలుషితం

ఇనమడుగు కూడలి ప్రాంతంలో తాగునీటి పైపులు ధ్వంసమై తాగునీరు కలుషితమవుతోంది. వారం రోజులుగా పైపులైన్ లీకేజీతో నీరు కలుషితమవుతున్నా పట్టించుకోవడం లేదని, వ్యాధులు ప్రబలముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

మురుగు కదలక..దుర్వాసన భరించలేక

కోవూరు పట్టణ పరిధిలోని రైల్వే రోడ్డు ప్రాంతంలోని కళ్యాణ మండపం సమీపంలో మురుగు కాలువలో కొన్ని నెలలుగా పూడిక తీయకపోవడంతో మురుగు కదలక అధ్వానంగా మారింది. దుర్వాసనతో పాటు వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలో పూడిక తీయించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

కూటమి పాలనలో యువతకు బంగారు భవిత

అభివృద్ధి పనుల శిలాఫలకాలు ఆవిష్కరించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్

మర్రిపాడు, ఆత్మకూరు, న్యూస్‌టుడే: మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలోని నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళాను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మర్రిపాడులో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి సుమారు 4.62 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మర్రిపాడు ఉన్నత పాఠశాలలో ప్రవాస భారతీయులు కొర్రపాటి ప్రియ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన శంకర్ నేత్రాలయ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను ప్రారంభించారు. మర్రిపాడు పీహెచ్‌సీలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న గదులను పరిశీలించారు. కృష్ణాపురం విద్యాలయంలో రూ.2.54 కోట్లతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాల అదనపు గదులు, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.27 లక్షలతో నిర్మిస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2, తేదీల్లో ఆత్మకూరు ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం ఆత్మకూరులో ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో జాబ్‌మేళాకు ఉన్న వసతులు పరిశీలించారు. అధికారులు, కళాశాల ప్రిన్సిపల్, కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఆత్మకూరులోని 23వార్డు పరిధిలోని అల్లీపురంలో సుపరిపాలన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పావని, డీఎస్పీ వేణుగోపాల్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవలు ఘనం.. వేతనాలందక సతమతం

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైన అనంతరం తల్లీబిడ్డలను ఇంటికి క్షేమంగా తీసుకెళ్లేందుకు 2015లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో సేవలు ప్రారంభించింది. జిల్లాకు 19 వాహనాలు కేటాయించారు. గత వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరవాత సిబ్బంది సమస్యలను పట్టించుకోలేదు. కొద్దిపాటి మరమ్మతులకు గురైన వాహనాలను కనీసం పట్టించుకోలేదు. ప్రస్తుతం జిల్లాలో కేవలం పది వాహనాలు మాత్రమే అందుబాటులో ఉండగా మిగిలినవి జీజీహెచ్‌లో మూలనపడ్డాయి.

బాలింతలకు ఉపయోగకరం..

డ్రైవర్లకు వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మే నెలలో కలెక్టర్‌కు జిల్లా సంఘం నాయకులు వినతి పత్రమిచ్చారు. ఈ సేవలు నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. బాలింత ఆసుపత్రి నుంచి గ్రామానికి వెళ్లాలంటే దగ్గరైతే రూ.500 నుంచి రూ.800 దూరమైతే 1500 నుంచి రూ.2000పైగా వెచ్చించాల్సి వస్తోంది. ఈ వాహనాలు వచ్చాక తల్లీబిడ్డలు భద్రంగా ఇంటికి చేరుతున్నారు. ఎంతో ప్రాధాన్యమున్న సేవలు ఆగితే సిబ్బందికి పస్తులతో పాటు నిరుపేదలకు ఇబ్బందులు తప్పేలా లేవు.

పెరగని వేతనాలు..

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో సేవలందిస్తున్న సిబ్బందికి నాటి తెదేపా ప్రభుత్వం రూ.7870 వేతనమిచ్చారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జీతాలు పెంచమని సిబ్బంది ఎన్నో పర్యాయాలు అభ్యర్థించినా పట్టించుకోకపోవడంతో చాలా మంది మానేశారు. ఇప్పటికీ అదే వేతనం ఇస్తున్నారు. అది కూడా 2 నుంచి 4 నెలలకోసారి జమవుతోంది. నెలవారీ ఖర్చులు సరిపోక అప్పులు చేయక తప్పడం లేదని వాపోతున్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ... గత వైకాపా ప్రభుత్వ వ్యవహారంతో తాముంతా విసిగిపోయామని, దీని వల్ల చాలా మంది సిబ్బంది వైదొలిగారన్నారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వమైనా సానుకూలంగా స్పందించి కనీస వేతనం అమలు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని విన్నవిస్తున్నారు.

జిల్లాలోని వాహనాల వివరాలు...	
మండలాలు	38
మొత్తం వాహనాలు	16
పనిచేస్తున్నవి	10
సిబ్బంది	10
రోజు వారి కేసులు	20–30

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు: 80085 73987, సర్వేపల్లి: 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: మనుబోలు మండలం మడమనూరులో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. ప్రధాన రహదారితో పాటు పలు వీధుల్లో మరమ్మతులకు గురయ్యాయి. – భాస్కర్, స్థానికుడు

సమాధానం : పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వీధిదీపాలు మరమ్మతులు చేయిస్తాం. – నారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? రాపూరు మండలం ఏపూరు ఎస్సీ కాలనీ నుంచి మాగాణి భూముల్లోకి వెళ్లాలంటే దారి లేక నరకయాతన పడుతున్నాం. సత్వరం కంపచెట్లు తొలగించాలి. – స్థానికులు

✓ కంపచెట్లు తొలగించి దారి సదును చేయిస్తాం. – లక్ష్మీనరసింహం, తహసీల్దార్

? పొదలకూరు మండలంలోని పలు చెరువుల్లో రాత్రి సమయంలో మట్టి తోలి గుంతలుగా మారుస్తున్నారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశముంది. – రైతు

✓ చెరువులకు ఎఫ్‌టీఎల్ లెవల్ నిర్ణయించాం. అందులో మట్టి తీసినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటాం. – అనిల్‌కుమార్, ఇరిగేషన్ ఏ.ఈ

? బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ 18వ వార్డు ఆరో వీధిలో వీధి దీపం సక్రమంగా వెలగడం లేదు. – దుర్గ, స్థానికురాలు

✓ పరిశీలించి వీధి దీపం ఏర్పాటు చేసేలా చూస్తాం. – బాలకృష్ణ, కమిషనర్

? పొదలకూరు రూరల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు దీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. – మహేష్, స్థానికుడు

✓ పరిష్కరిస్తాం. –యశ్వంత్ సింగ్, ఏఈఈ.

? విడవలూరు మండలం పొన్నపల్లిలో అలఘనాథస్వామి ఆలయం సమీపంలో మురుగు కాలువ పొంగి అధ్వానంగా ఉంది. దుర్వాసనతో సతమతమవుతున్నాం. – స్థానికులు

✓ పరిశీలించి కాలువలో పూడిక తీయిస్తాం. – తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

? చేజర్ల మండలం గ్రామ సచివాలయాల్లో సిబ్బంది లేక ధ్రువీకరణ పత్రాలు ఇతర సేవలందడం లేదు. – కోటెయ్య, గ్రామస్థులు

✓ సిబ్బంది బదిలీల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సేవలు పునరుద్ధరిస్తాం. – విజయలలిత, ఎంపీడీవో

? సంగం మండలం కోరిమెర్లలో ప్రాథమిక పాఠశాల సమీపంలో రహదారిపై వేగ నిరోధకాలు నిర్మించాలి. – బాబు, స్థానికుడు

✓ ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు తీసుకుంటాం. – సుధాకర్, పంచాయతీ కార్యదర్శి

జగన్‌కు ఇక నో'ఛాన్స్' : సోమిరెడ్డి

మనుబోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చారని, అది అయిపోయిందని, ఇక నో ఛాన్స్ అంటూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని మడమనూరు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరూరా అనుచరులతో కలసి అరాచకాలు చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఫలితం అనుభవించక తప్పదన్నారు.

● పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న తెదేపా సీనియర్ నేత రావుల అంకయ్య గౌడ్(67) అకాల మృతి బాధాకరమని సోమిరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆయన నాయకులతో కలిసి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారులు జితేంద్ర, విజయమోహన్‌రావును పరామర్శించి ఓదార్చారు. ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, నాయకులు రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు, రామిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంకయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పంట నమోదు తప్పనిసరి

విడవలూరు, చేజర్ల, న్యూస్‌టుడే: వేరుసెనగ పంటలో కాండం కుళ్లు, వేరు కుళ్లు తెగులుకు తగిన జాగ్రత్తలు పాటిస్తే నివారించుకోవచ్చని కోవూరు ఏడీఏ జి.అనిత సూచించారు. విడవలూరు మండలం ఊటుకూరు, అన్నారెడ్డిపాలెంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆమె వేరుసెనగ పంటలను పరిశీలించి సూచనలు చేశారు. పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పైర్లకు యూరియా తగిన మేరకు వినియోగించాలని పి.హిమబిందు సూచించారు. చేజర్ల మండలంలోని మడపల్లి, కోటితీర్థం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో మాట్లాడారు.

గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ విద్య

మాట్లాడుతున్న పోర్టు సీఈవో జగదీశ్ పటేల్

ముత్తుకూరు, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కంప్యూటర్ విద్యను అందించాలన్నదే అదాని కృష్ణపట్నం పోర్టు లక్ష్యమని సీఈవో జగదీశ్ పటేల్ అన్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో ఏసీ గదితో పాటు..18 కంప్యూటర్లు, అన్ని పరికరాలు కలిగిన సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం ఏర్పాటు చేశారు. వీటిని బుధవారం సీఈవో తన సతీమణి చాందిని పటేల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయాలు విద్యార్థులకు ఉపయుక్తం కానున్నాయన్నారు. స్థానికులు అదాని ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పొలానికి దారి విషయమై వివాదం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండలం పెద్దబ్బీపురంలో పొలానికి దారి విషయమై ఇద్దరి మధ్య వివాదం జరిగింది. నాలుగు దశాబ్దాలుగా తమ అధీనంలోని పొలానికి జేసీబీతో రోడ్డు వేసుకుంటుండగా వెంకట్రావు అడ్డుకుంటున్నారని అనసూయమ్మ తెలిపారు. స్థానికులు 100కు ఫోన్ చేయడంతో ఎస్సై సైదులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువురిని సర్దుబాటు చేయడంతో గొడవ సద్దుమణిగింది. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

బీఎల్వోలకు అవగాహన

సైదాపురం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా పరిశీలనపై బీఎల్వోలు అవగాహన కలిగి ఉండాలని మాస్టర్ ట్రైనర్ సైపుద్దీన్ సూచించారు. ఇక్కడి వెలుగు కార్యాలయంలో బుధవారం వారికి పరిశీలనపై అవగాహన కల్పించారు. రానున్నరోజుల్లో ఓటర్ల చేర్పులు, మార్పులు, సవరణలు, తొలగింపులపై క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు వారు తెలిపారు. దీనిపై వారికి అవగాహన కల్పించారు.

జైలు నుంచి ఖైదీ పరార్

వెంకటాచలం, న్యూస్‌టుడే: మండలంలోని చెముడుగుంట కేంద్ర కారాగారం నుంచి ఖైదీ పరారైన ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు... సంగం మండలం గాంధీ జనసంఘం గ్రామానికి చెందిన ఇండ్ల సురేశ్ హత్య కేసులో నిందితుడిగా ఉన్నారు. 2015 మార్చి నుంచి జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. సోమవారం ములాఖత్‌లో కుటుంబ సభ్యులు కలిశారు. సత్ప్రవర్తనతో ఉండగా ఓపెన్ ఎయిర్‌జైలులో ఉంచారు. మంగళవారం దుస్తులు ఉతుకుతున్నట్లు నటిస్తూ... గోడ దూకి పరారైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రాత్రి 7:30 గంటల సమయంలో గుర్తించిన జైలు సిబ్బంది గాలించారు. కనిపించకపోవటంతో రాత్రి 12 గంటల సమయంలో వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు	
గ్రాముధర:	రూ. 9,373
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 74,984
వెండి గ్రాము :	రూ. 117. 30

వెంకాబ్ కోళ్ల ధరలు	
బ్రాయిలర్ (రైతుధర)	105
రిటైల్	127
లేయర్	112
బ్రాయిలర్స్	184
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	210
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	116
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	190

ఉపాధ్యాయులకు సన్మానం

మనుబోలు, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రాధయ్య, మురళీధర్, రవీంద్ర, శ్రీనివాసులు, సరస్వతి, అన్నపూర్ణమ్మ, ఒమేరా, సరిత బదిలీపై వేరొక పాఠశాలలకు వెళ్లారు. వీరందరికీ ఘనంగా వీడ్కోలు పలికారు. శాలువా కప్పి పూలమాలలు వేసి జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరామయ్య, మల్లికార్జున్ రావు, అంజయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు రఫీ తదితరులు పాల్గొన్నారు.

విష పురుగులతో భయం..భయం

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మర్రిపల్లి ప్రధాన రహదారి వద్ద ఉన్న మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రాంగణం పిచ్చిమొక్కలు పెరిగిపోయి అధ్వానంగా మారింది. ప్రస్తుతం పాఠశాలలో 32 మంది విద్యనభ్యసిస్తున్నారు. ఇదే ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పది మంది పిల్లలు ఉన్నారు. పిచ్చి మొక్కలతో విషపురుగులు సంచరిస్తుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రధానోపాధ్యాయురాలు రజియా మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఫసల్ బీమా సద్వినియోగం చేసుకోండి

అనంతసాగరం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో శైలజా కుమారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వరికుంటపాడు, పాతాళపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆమె నిర్వహించి రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు బీమా పరిహారం పొందాలంటే ఈ-పంటను నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 15వ తేదీ లోగా బీమా చేసుకోవాలని వివరించారు.

సమయపాలన తప్పనిసరి

రాపూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు బడి వేళలు పాటించకుంటే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎంఈవో శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఆదూరుపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పిల్లల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా విద్యా బోధన జరగాలన్నారు. ఇంకా క్రమశిక్షణ, పచ్చదనం, పరిశుభ్రతపైనా వారిలో అవగాహన కల్పించాలన్నారు.

పొగాకు కనిష్ఠ ధర కిలో రూ.159

మర్రిపాడు, న్యూస్‌టుడే: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో బుధవారం జరిగిన పొగాకు అమ్మకాల్లో కనిష్ఠ ధర కిలో రూ. 159 పలికింది. వేలం కేంద్రానికి రైతులు 848 బేళ్లను వేలానికి తీసుకురాగా పరిశీలించిన కొనుగోలుదారులు 636 బేళ్లను కొనుగోలు చేశారు. 212 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ఠ ధర కిలో రూ.280 పలికింది.

యూరియా కొరతను నివారించండి

చేజర్ల, న్యూస్‌టుడే: యూరియా అందక మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని తెదేపా మండల అధ్యక్షులు సిరాజుద్దీన్ ఏవో హిమబిందును కోరారు. ప్రైవేటు దుకాణాల్లో అధిక ధరలకు యూరియా అమ్మకాల గురించి ఆయన బుధవారం ఏవోకు వివరించారు. రెండు రోజుల్లో ఇబ్బంది లేకుండా ఎరువులు అందజేస్తామని ఆమె తెదేపా నాయకులకు హామీఇచ్చారు.

జలాశయానికి 2,806 క్యూసెక్కుల వరద

అనంతసాగరం: సోమశిల జలాశయానికి బుధవారం ఎగువ ప్రాంతాల నుంచి 2,806 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 28.140 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 298.701 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 30, ఆరోక్రస్టు గేట్ ద్వారా 1,620, పవర్ టన్నల్ ద్వారా 2,100 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన దక్షిణ కాలువకు 400, ఉత్తర కాలువకు 375 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

ఏపీఎల్ వేలంలో జిల్లా క్రీడాకారులు

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ పోటీలకు సంబంధించి నిర్వహించిన వేలంలో జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు వివిధ ఫ్రాంఛైజీలకు ఎంపికయ్యారు. వీరిలో రంజీ క్రీడాకారుడు అశ్విన్ హెబ్బార్‌ను విజయవాడ షన్ షైనర్స్ అత్యధికంగా రూ.10లక్షలకు సొంతం చేసుకుంది. సాకేత్ రామ్‌ను రూ.2.20లక్షలకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ, రేవంత్ రెడ్డిని రూ.1.4లక్షలకు భీమవరం బుల్స్, భార్గవ మహేష్‌ను రూ.60వేలకు అమరావతి రాయల్స్, పి.రోషన్‌ను రూ.60వేలకు సింహాద్రి వైజాగ్ లైన్స్, టి.భరత్‌ను రూ.50వేలకు విజయవాడ షన్ షైనర్స్, తోషిత్ యాదవ్‌ను రూ.30వేలకు తుంగభద్ర వారియర్స్ కొనుగోలు చేశారు. జిల్లా నుంచి ఏడుగురు పోటీల్లో చోటు సాధించడం విశేషం. వీరంతా ఆగస్టు 8వ తేదీ నుంచి విశాఖపట్నంలో జరిగే ఏపీఎల్ పోటీల్లో పాల్గొంటారు.

మైపాడులో వైద్య శిబిరం

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట మండలం మైపాడు తూర్పుపాలెంలో సేవా భారతి ఆధ్వర్యంలో నెల్లూరు జయభారత్ హాస్పిటల్ వారు బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

వెంకటాచలం, న్యూస్‌టుడే: తిరుపతిలో ఈనెల 12, 13న జరిగిన గ్రాప్లింగ్ రెస్లింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో మండలంలోని గొలగమూడి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. విద్యార్థిని మానస 30 కిలోల విభాగంలో పాల్గొని స్వర్ణ పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కాగా, విద్యార్థిని స్పందన 27 కిలోల విభాగంలో పాల్గొని వెండి పతకం దక్కించుకున్నారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కామేశ్వరి, పీడీ షబిక, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

JOBS

విజయ కేర్ హాస్పిటల్, విజయమహల్ గేట్ దగ్గర, నెల్లూరు నందు పనిచేయుటకు (GNM, ANM, B.Sc., నర్సింగ్ అనుభవం) మరియు ఆయమ్మలు కావలెను. Cell: 99894 33567

నెల్లూరు మిని బైపాస్ రోడ్డు శ్రీహరి నగర్ ఇంటిలో వంట చేయుటకు లేడీ వంట మనిషి కావలెను. ఉదయం 8.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు మాత్రమే. సంప్ర: 90108 68509.

నెల్లూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు మేనేజర్ / ఇన్‌ఛార్జి కావలెను. Qly: డిగ్రీ, ఎంబీఏ, హోటల్ మేనేజ్‌మెంట్, హోటల్లో పనిచేసిన అనుభవం: 1-3 సంవత్సరాలు. ✆ 79815 40612, 89857 17076

నెల్లూరులోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ -2, సప్లయర్స్ -4, ఫైర్‌మ్యాన్ -1, స్టోర్ హెల్పర్ ప్యాకింగ్ -4, రైస్ మాస్టర్ -1, క్లీనింగ్ + హెల్పర్ -4, పార్శిల్ డ్యూటీ -2, క్యాషియర్స్-2 కావలెను. హోటల్ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత కలదు. ✆ 79815 40612, 89857 17076

కావలిలో ప్రముఖ క్వాసి బ్యాంకు నందు పనిచేయుటకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 8K to 18K. ✆ 91776 53965

మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను మరియు డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వారికి (పార్ట్ టైం జాబ్) అవకాశం, లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. ✆ 79897 82506

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను: నెల్లూరు ట్రంక్ రోడ్ ఏరియాలో పని చేయుటకు, జీతం: 13,000 - 14,000/-. సంప్ర: 80994 44758/ 72859 63951.

TOURS AND TRAVELS

వేదవిద్య పరిషత్‌వారిచే కార్తీక పౌర్ణమి & ప్రతి నెల కాశీయాత్ర VIP దర్శన్ టిక్కెట్ ఉచితం (గుడి నిబంధనలులోబడి) వసతి, భోజనం, నగర దర్శనం + ప్రయాగ యాత్ర *అభిషేకము, గ్రహశాంతులు, పిండదానం... రాలేనివారి తరఫున ఎప్పుడైన చేయించబడును. ✆ 9394142516.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కోళ్ల వ్యర్థాలు... ప్రబలుతున్న వ్యాధులు

అధికారుల మధ్య సమన్వయం లేక ఇష్టారాజ్యం

● కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనాల దుర్వాసన భరించలేకున్నామని రేబాలలో పర్యటించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కోరారు. భోజనం చేయలేకపోతున్నామని వివరించారు. స్పందించిన ఆమె వెంటనే స్థానిక పోలీసు అధికారులను తరలిస్తున్న వాహనాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలిచ్చారు. అయినా క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడా ఆగడం లేదు.

● ఇటీవల మత్స్యశాఖాధికారి బుచ్చిలో చేపల సాగుదారులతో సమావేశమయ్యారు. ఎవరైనా కోళ్ల వ్యర్థాలు వేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని ప్రకటించారు. రోజులు గడుస్తున్నాయే తప్ప ఒక్క లైసెన్సు కూడా రద్దు చేయలేదు

● జాతీయ రహదారిపై టోల్‌ప్లాజాల మీదుగా వ్యర్థాల వాహనాలు వివిధ ప్రాంతాల నుంచి చెరువులకు వద్దకు వస్తున్నా రవాణాశాఖాధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ.. తరలిస్తున్న వాహనాలు ఇక తిరగకుంటే సీజ్ చేస్తే వీటికి అడ్డుకట్ట పడే అవకాశముంది.

● కొన్ని చోట్ల పోలీసు స్టేషన్లకు డ్రోన్ కెమెరాలు అందజేశారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న ప్రాంతాల్లో నిఘావేయాలని ఇచ్చారు. వాటిని చేపల చెరువులు, వ్యర్థాల వాహనాలు వస్తున్న మార్గంలో వాటి ద్వారా నిఘా పెడితే అడ్డుకోవచ్చని ప్రజలు సూచిస్తున్నారు.

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

కోవూరు నియోజకవర్గ పరిధిలో చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని ఆదేశిస్తున్నా నెలలు గడుస్తున్నా రోజురోజుకు పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. పోలీసులు ఎన్ని వాహనాలు పట్టుకున్నా కేసులు నమోదు చేసినా ఎక్కడా ఆగడం లేదు. బుచ్చిరెడ్డిపాళెం, సంగం, వెంకటాచలం, కోవూరు,విడవలూరుమండలాల్లో వ్యర్థాలు ఎక్కువగా చెరువుల్లో వేస్తున్నారు.

రామన్నపాళెం, పాటూరు, కాగులపాడు, జొన్నవాడల్లో గ్రామస్థులు అడ్డుకొని ధర్నాలు చేశారు. కోవూరు నియోజకవర్గంలో ఎక్కువగా వాహనాలను పట్టుకొని పోలీసులు కేసులు నమోదుచేస్తున్నారు. వారానికి కనీసం నాలుగు వాహనాలు పట్టుకుంటుండగా అవి బుచ్చి మండల పరిధిలోనే అధికంగా ఉన్నాయి. కఠినంగా కేసులు లేకపోవడంతో వారం రోజుల్లో వాహనాలు విడిపించుకొని తీసుకెళ్లి తిరిగి వ్యాపారం మొదలుపెడుతున్నారు. చెన్నై, బెంగళూరు నుంచి లారీలు, వ్యాన్లలో జాతీయరహదారుల మీదుగా నెల్లూరుకు చేరుకుంటున్నాయి.

బుచ్చిలో తరలిస్తున్న కోళ్ల వ్యర్థాలు

కఠిన చర్యలు తీసుకుంటాం

– శ్రీనివాసులురెడ్డి, బుచ్చి సీఐ

చేపలకు కోళ్లవ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే బుచ్చిరెడ్డిపాళెంలో పదులసంఖ్యలో వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేశాం.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా

బుచ్చిరెడ్డిపాళెం: అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా పడిన ఘటన బుధవారం ఉదయం రాచర్లపాడు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... గుంటూరు నుంచి చెన్నైకు మిర్చిలోడుతో వెళుతున్న లారీ కొడవలూరు మండలం రాచర్లపాడు వద్ద జాతీయ రహదారిపై వెళుతుండగా అదుపుతప్పి పక్కనున్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. చెన్నైకు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులుకు గాయాలయ్యాయి. హైవే మొబైల్ సిబ్బంది క్షతగాత్రుడిని నెల్లూరు వైద్యశాలకు తరలించారు.

మినగల్లులో ఇసుక విక్రయాల నిలిపివేత

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి మండలం మినగల్లు ఇసుక యార్డులో నిల్వలు అయిపోవడంతో అధికారులు మూసివేశారు. బుధవారం మైనింగ్‌శాఖ అధికారుల ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటుచేశారు.

మహిళలను కించపరచడం తగదు

మాట్లాడుతున్న తెదేపా ముస్లిం మైనార్టీ నాయకులు

కోవూరు, న్యూస్‌టుడే: మహిళలను కించపరిచి బాగుపడిన దాఖలాలు చరిత్రలో లేవని నియోజకవర్గ తెదేపా ముస్లిం మైనార్టీ నాయకులు అన్నారు. కోవూరులోని ప్రమీలమ్మనగర్ వద్ద తెదేపా ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైకాపా పాలనలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని అవమానపరుస్తూ విమర్శలు చేయడం, రాజధాని మహిళలను దూషించడం వల్లనే వైకాపా ఘోరంగా ఓటమి పాలై 11 సీట్లకే పరిమితమైందని ధ్వజమెత్తారు. ప్రసన్న పని అయిపోయిందని.. గెలిచే ప్రసక్తే లేదని, ఇక విశ్రాంతి తీసుకోవాలని హితవు పలికారు. తెదేపా మైనార్టీ నాయకులు సయ్యద్ మసూద్, జమీర్, నాసిర్, జహంగీర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MOHAMMAD JAMEEL AHAMAD** (Old Name) has changed my Name to **MOHAMMAD JAMEEL AHAMED** (New Name) S/o. **MAHAMMAD KHALEEL,** residing at D.No: 6-50A, Old Busstand, Rapur, SPSR Nellore District, Andhra Pradesh - 524 408.

CHANGE OF NAME

I, **FAHEEM MAHAMMAD** (Old Name) has changed my Name to **FAHEEM MOHAMMAD** (New Name) W/o. **MOHAMMAD JAMEEL AHAMED,** residing at D.No: 6-50A, Old Busstand, Rapur, SPSR Nellore District, Andhra Pradesh - 524 408.

వేసవి తాపం.. ప్రయాణికుల సతమతం

ఎండలో బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: పొదలకూరు పంచాయతీ బస్టాండులో ప్రయాణికులు ఎండలోనే బస్సుల కోసం నిరీక్షిస్తూ నరకయాతన పడుతున్నారు. చిన్నారులు, గర్భిణులు, వృద్ధుల అవస్థలు వర్ణణాతీతం. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం ప్రాంగణంలో షెల్టరు నిర్మించగా కాలక్రమంలో శిథిలావస్థకు చేరింది. 25 వేలకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో కనీస వసతులు లేకపోవడంతో అల్లాడుతున్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు పొదలకూరు మీదుగా నిత్యం వందల సంఖ్యలో బస్సులు తిరుగుతున్నాయి. ఎక్కువగా నెల్లూరు, మనుబోలు, రాపూరు, చేజర్ల, కలువాయి, గూడూరు, సైదాపురం తదితర ప్రాంతాలకు ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తున్నారు. సమీపంలోని దుకాణాల్లో 'ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ' నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షెల్టరును వినియోగంలోకి తేవాలని, ప్రత్యామ్నాయంగా మరోచోట నిర్మిస్తే బాగుంటుందని ప్రయాణికులు విన్నవిస్తున్నారు.

బహిరంగ వేలం

జూలై నెల తేదీ : 17.07.2025

Vehicle No.	Desription	Year
AP37TD-3499	AL 1616 REEFER CONTAINER	2014
AP26TB-0819	AL 3116 IL FBT	2012
AP07TD2650	AL 1616 XL FBT-T	2012
AP39JC2025	TATA MAGIC EXPRESS BS6 DIESEL-P	2021
AP26BR7935	MAHINDRA 475 DI	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం. 53-54, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, దర్గామిట్ట షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418

మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసుల పరిష్కారం

కోవూరులో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

కోవూరు, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వరమే పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ న్యాయమూర్తి పి. చైతన్య తెలిపారు. కోవూరు కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం-దేశం కోసం' కార్యక్రమం ద్వారా అవగాహన ప్రదర్శన బుధవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ వివాహానికి, వాహనాల ప్రమాదాలు, ఇన్సూరెన్స్, బ్యాంకు వివాదాలకు సంబంధించిన కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని, అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేజిస్ట్రేట్ కృష్ణయ్య, కోవూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యలు పరిష్కరించండి

కొడవలూరు, న్యూస్‌టుడే: తాగు నీటి సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఎంపీడీవో వెంకటసుబ్బారావు తెలిపారు. కొడవలూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. పలువురు సర్పంచులు తమ గ్రామాల్లోని సమస్యలు సమావేశంలో చర్చించారు. సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

పొదలకూరు: మరుపూరులో కొందరు భూములు ఆక్రమించి సాగు చేస్తుండగా వాటిని ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

నెల్లూరు జిల్లా న్యాయవాదులకు, కోవూరు కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ "లా"డే శుభాకాంక్షలు.

Ch.శ్రీనివాసులురెడ్డి, అడ్వకేట్
కోవూరు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

సామాన్య మానవునికి న్యాయం జరిగేటట్లుగా తమ సేవలను అందించుచున్న తోటి న్యాయవాదులకు, సీనియర్ న్యాయవాదులకు మరియు జూనియర్ న్యాయవాదులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

చింతగుంట శ్రీనివాసులు
అడ్వకేట్, కోవూరు సెల్ : 99498 15209

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

జి.శేషమ్మ, B.Com., B.L.,
కోవూరు రూరల్ అసోసియేషన్ అడ్వకేట్
మెయిన్ రోడ్డు, కోవూరు. సెల్ : 92474 79525

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నీలగిరి సంఘం మూడో వీధిలో కాలువల్లో పూడిక తీశారు. వారం రోజులుగా రోడ్డుపై వేసిన వ్యర్థాలను తొలగించలేదు. మళ్లీ కాలువల్లోకి చేరుతున్నాయి. – జమీల

సమాధానం: వ్యర్థాలను తొలగిస్తాం. – డాక్టర్ చైతన్య, నగరపాలక ఆరోగ్యాధికారి

? కిసాన్‌నగర్‌లో కుక్కల సమస్య ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతంలో గుంపులుగా తిరుగుతున్నాయి. పిల్లలు బయటకు పంపాలంటే భయమేస్తోంది. – అనూరాధ

✓ కుక్కలను పట్టేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వసతి గృహంలో ట్యూటర్‌గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ గణితం, బీకాం చదివిన వారు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.6వేల జీతం, ఉచిత వసతి, భోజనం ఉంటుందని వివరాలకు 98660 48662 నంబరును సంప్రదించాలన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళం

ఈవో లీలాకుమార్‌కు నగదు అందజేస్తున్న దాత కౌషిక్

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలోని నిత్యాన్నదాన పథకానికి బుధవారం నెల్లూరుకు చెందిన శ్రీజ కౌషిక్ రూ.1,00,116 నగదును విరాళంగా ఈవో గోగినేని లీలా కుమార్‌కు అందజేశారు. స్వామి దర్శనం అనంతరం దాతకు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

కార్మికుల రక్షణకు ప్రాధాన్యం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: భూగర్భ డ్రైనేజీ కార్మికుల విధుల నిర్వహణలో తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలను వినియోగించాలని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. బుధవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో 'జాతీయ నమస్తే' దేను పురస్కరించుకుని భూగర్భ డ్రైనేజీ, సెప్టిక్‌ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను అందించి సత్కరించారు. కార్మికులకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ఉపకరణాలను అందించి వారి సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఈ రామమోహన రావు, ఈఈ అనిల్, ఏఈ నరేంద్ర, పీఎంయూ సాయికృష్ణ పాల్గొన్నారు.

నుడా.. పట్టించుకోదా!

నిరుపయోగంగా ఉద్యానవనం

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

మొక్కలు.. ఎటు చూసినా ఉట్టిపడే పచ్చదనం.. చిన్నారులు మొదలు పెద్దల వరకు అందుబాటులో సౌకర్యాలు.. వివిధ రకాల ఆట వస్తువులు.. పెద్దలు సేద తీరేందుకు అనుకూల వాతావరణం.. వెరసి నెల్లూరు నగరంలోని ఉద్యానవనాలకు గత తెదేపా ప్రభుత్వంలో పెద్ద పీట వేశారు. వీటిని ఉచితంగా వినియోగించుకునే అవకాశం రావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలు, పెద్దలతో కళకళలాడేవి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పార్కులను నిర్వీర్యం చేసింది. పిల్లల ఆట పరికరాలు మూలకు చేరాయి.

ప్రధాన గేటుకు తాళం

పిచ్చిచెట్ల మధ్య పార్కు

లక్ష్యం మరిచారు..

నగరంలోని పరమేశ్వరినగర్‌లో 2019 మార్చిలో నుడా నిధులు రూ.28లక్షలతో పార్కును ఏర్పాటు చేశారు. నిర్వహణ కొరవడి కళావిహీనంగా తయారైంది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అధ్వానంగా మారింది. ఇక్కడి పరికరాలను మాయమయ్యాయి. పిచ్చిమొక్కలు మొలిచి చిట్టడవిని తలపిస్తోంది. ఆకతాయిలకు అడ్డాగా మారిపోయింది. చుట్టుపక్కల నివాసాల వారు భయాందోళనలు చెందుతున్నారు. నుడా కూడా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి పొంగూరు నారాయణ నగరంలోని ఉద్యానవనాలను ఆధునికీకరిస్తున్నారు. ఇప్పటికే అనేకం బాగుపడి నగర వాసులకు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి. ఈ పార్కుపై కూడా దృష్టిసారించి వసతులు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

కనుల పండువగా సాయినాథుడి ఉత్సవం

నెల్లూరు(జడ్పీ): ట్రంకురోడ్డు గాంధీనగర్ సాయిబాబామందిరంలో గురుపౌర్ణమి వేడుకలు చివరి దశకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన కార్యక్రమం బాబావారి నగరోత్సవం బుధవారం నిర్వహించారు.

నెల్లూరు(దర్గామిట్ట): దర్గాబాబా, మాత వారి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం చిల్డ్రన్స్ పార్కు సమీపాన గల సాయిసదన్‌లో వారిద్దరి చిత్రపటాలకు పూజలు చేశారు. ఆలయ ప్రధాన కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, భక్తబృందం సేవకుడు శ్రీధర్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

సామాన్య మానవునికి న్యాయం జరిగేటట్లుగా తమ సేవలను అందించుచున్న తోటి న్యాయవాదులకు మరియు న్యాయశాస్త్ర నిపుణులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

పువ్వాడి శంకరయ్య, B.A., B.L., Advocate, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. Cell: 98495 04485

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

జిల్లా మరియు కావలి పట్టణ న్యాయాధికారులకు, కావలి బార్ అసోసియేషన్ సభ్యులకు, సహచర న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

రావినూతల నాగేంద్రబాబు, B.Com, B.L., Advocate, కావలి బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ, కావలి. సెల్: 98432 29902

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సీనియర్ న్యాయవాదులకు మరియు మహిళా న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

A. Chandrasekhara Gupta, B.A., B.L.,
(ACSGupta) హైకోర్టు న్యాయవాది / నెల్లూరు జిల్లా అవోపా అధ్యక్షులు
Member Mediation Cell, District Consumer Disputes Redressal Commission, Nellore
నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం లీగల్ అడ్వైజర్
Cell: 89852 61245, 94405 04037

ఖాళీ స్థలంలో దుర్గంధం

నవాబుపేట ఎస్‌ఏ కాలనీ షిరిడీ సాయిబాబా మందిరం ప్రాంతంలోని ఖాళీ స్థలంలో భారీగా మురుగునీరు చేరింది. ఇళ్ల మధ్య స్థలంలో దుర్గంధం వస్తుండటంతో చుట్టుపక్కల ప్రజలు అవస్థలు పడుతున్నారు. పందులు కలియబెడుతుండటంతో దుర్వాసన భరించలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఖాళీ స్థలాన్ని చదును చేయించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ప్రమాదకరంగా వాల్వుగుంత

నగరంలోని పరమేశ్వరినగర్‌లో ప్రధాన రోడ్డు పక్కనే తాగునీటి పైపులైను వాల్వు గుంత ప్రమాదకరంగా మారింది. గుంతపై ఉన్న సిమెంటు మూతలు పగిలిపోయాయి. వర్షం పడితే గుంత అంతా నీటితో నిండిపోతోంది. చిన్న పిల్లలు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, (పొదలకూరురోడ్డు)

ఇలా ఉంటే వాహనాలు ఎలా వెళ్లాలి?

నగరంలోని బృందావనం ఎల్‌ఐసీ కార్యాలయం రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ఇలాంటి రోడ్డులో వారం క్రితం నుంచి స్థానికంగా భవనాల మరమ్మతుల పేరుతో నడిరోడ్డుపై ఇసుక, ఇటుకలు, కంకర రాళ్లు నిల్వ ఉంచారు. ఈ ప్రాంతంలో ప్రయాణించే వారు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకులు, ఆసుపత్రులకు వచ్చేవారు ఇక్కట్లుకు గురవుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

రక్షణ లేని మ్యాన్‌హోల్స్

నగరంలోని కపాడిపాళెంలో రోడ్డు మధ్యలో రెండు మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా తయారయ్యాయి. కొన్ని నెలలుగా వీటిపై ఉన్న మూతలు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి వేళ పాదచారులు వీటిలో పడి గాయాల పాలవుతున్నారు. తక్షణమే వీటిపై మూతలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

న్యాయాధికారులకు, సహచర న్యాయవాదులకు మా కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

S.మురళీకృష్ణ, B.Tech., LLB.,
న్యాయవాది, సివిల్ మరియు క్రిమినల్ న్యాయ నిపుణులు
H.No. 25-9-160, 3rd Street, Z.P. Colony
A.K. Nagar Post, Near Old NCC Office,
Nellore-4. Cell : 62812 83584

కాలువలపై నిర్మాణాలు చేపట్టొద్దు

నెల్లూరు(టౌన్): నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని కమిషనర్ వైవో నందన్ సూచించారు. బుధవారం ఆరో డివిజన్ శెట్టిగుంటరోడ్డు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాలువల పూడికతీత పనులు క్రమం తప్పకుండా చేపట్టేలా కార్యదర్శులు పర్యవేక్షించాలని తెలిపారు.

అమరజీవి స్మృతి వనం హర్షణీయం

పెద్దబజార్‌లో నినాదాలు చేస్తున్న తెదేపా నాయకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగానికి గుర్తుగా రాజధాని అమరావతిలోని శాఖమూరి పార్కులో స్మృతి వనం, 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు 6.8 ఎకరాల స్థలం కేటాయించడంపై తెదేపా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. స్థలం కేటాయించడంపై నెల్లూరులోని పెద్దబజార్‌లో బుధవారం తెదేపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించి, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెదేపా, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు జమ కానున్నాయని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు గ్రామీణ మండలం కందమూరు గ్రామంలో సుమారు రూ.2.50కోట్లతో వ్యయంతో నిర్మిస్తున్న కందమూరు- ఉప్పుటూరు ప్రధాన రహదారి పనులకు బుధవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో కక్షలకు దూరంగా.. కులాలు, మతాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. రోడ్డు పనులను 90రోజుల్లో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భాజపా అధ్యక్షుడిని కలిసిన ఎస్సీ మోర్చా నాయకులు

నెల్లూరు(బృందావనం), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎంపికైన మాధవ్‌ను జిల్లాకు చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్ బుధవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పరసు మధు, జిల్లా నాయకులు తోట సుబ్రహ్మణ్యం, జయకుమార్, సాయి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

సామాన్య ప్రజలకు న్యాయం జరిగేటట్లు తమ సేవలందిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాస్త్ర నిపుణులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

శ్రీ పులిమి అయ్యప్పరెడ్డి గారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు

మీ మిత్రులు

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలతో

సామాన్య ప్రజలకు న్యాయం జరిగేటట్లుగా తమ సేవలందిస్తున్న నా తోటి న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాస్త్ర నిపుణులకు శుభాకాంక్షలు.

జల్లి పద్మాకర్, B.A., B.L.,
అడ్వకేట్, నెల్లూరు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్
రామలింగాపురం, ముత్యాలపాళెం, నెల్లూరు.
Ph: 94402 76270

పాతమీటర్లనే కొనసాగించాలి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : పాత విద్యుత్తు మీటర్లనే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ విధానాలను కూటమి ప్రభుత్వం కూడా అనుసరిస్తోందని తెలిపారు. అదాని దగ్గర ముడుపులు తీసుకొని జగన్ ప్రజలపై అధిక భారం మోపారని అధికారంలోకి రాక మునుపు మాట్లాడిన చంద్రబాబు.. ముఖ్యమంత్రి అయిన తరువాత అవే విధానాలను కొనసాగించడం దారుణమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, నగర కార్యదర్శి అరిగెల సాయి తదితరులు పాల్గొన్నారు.

'తీరు మారకుంటే మహిళలే గుణపాఠం నేర్పుతారు'

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మహిళలను గౌరవించకుండా నోరు పారేసుకుంటే.. తగిన గుణపాఠం నేర్పుతారని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న చేసిన వ్యాఖ్యలను ఉన్నత న్యాయస్థానం కూడా తప్పుపట్టిందన్నారు. గతంలో వేమిరెడ్డి దంపతులను శివపార్వతులని కొనియాడిన ప్రసన్న.. ప్రస్తుతం వ్యక్తిగత దూషణలు ఎలా చేస్తారని నిలదీశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సత్యనాగేశ్వరరావు, కప్పిర శ్రీనివాసులు, ప్రశాంత్, కువ్వారపు బాలాజీ, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

రెండోరోజూ సాగిన దీక్షలు

నెల్లూరు(జడ్పీ): కరేడులో భూసేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ కమిటీ బుధవారం రెండోరోజు నిరసన దీక్ష కొనసాగించింది. నగరంలోని వీఆర్‌సీ సెంటర్ వద్ద కార్యక్రమం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, నాయకులు మల్లికార్జునరెడ్డి, సి.నరేష్, సుధీర్, ఇర్ఫాన్, ధనుంజయ, హనీఫ్, సుజాత, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాల కాలువ - సమస్యలు వెల్లువ

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

కాలువ వద్ద కుంగిన రహదారి

నెల్లూరు నగరం మనుమసిద్ధి నగర్‌లోని ఉయ్యాల కాలువ ప్రాంతంలో సమస్యలు తిష్ఠ వేశాయి. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న కాలువ, నగరం మధ్యగా ప్రవహించి, పంట పొలాలకు సాగునీరు అందించేది. అప్పట్లో కాలువకు ఇరువైపులా భారీ చెట్లు ఉండటంతో మహిళలు ఉయ్యాలలు కట్టి ఊగేవారని, అందువల్లే ఉయ్యాల కాలువ అని పేరు వచ్చినట్లు చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. చరిత్ర ఉన్న ఇది ప్రస్తుతం దయనీయంగా మారింది. కాలువకు ఇరువైపులా వందలాది నివాసాలు ఉన్నాయి. ప్రస్తుతం మురుగు కాలువగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రహదారులు అధ్వానం

మనుమసిద్ధి నగర్ వద్ద కాలువకు రెండు వైపులా ఉన్న చిన్నపాటి రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే మురికి నీరు దీని ద్వారా పెన్నా నదిలో కలుస్తోంది. ఇందుకు కోసం రోడ్డు మధ్యలో పైపులు వేసి మురికి నీటిని పెన్నాలోకి మళ్లించారు. పైపులు వేసిన దగ్గర రోడ్డు కుంగి ప్రమాదకరంగా మారి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ వీధిలైట్లు వెలగని పరిస్థితి నెలకొంది. వీధుల్లో సగం వరకే వేశారు. రాత్రి వేళ రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో మంచినీరు కూడా సక్రమంగా రావడం లేదు. సమయం లేకుండా వదులుతున్నారని, అవి కూడా మురికిగా వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

పూడిక కొంత వరకే

ఉయ్యాలకాలువ గుర్రపుడెక్క, చెత్తాచెదారాలతో పూడిపోయింది. ఇటీవల అధికారులు పూడిక తీయించారు. వాకర్స్‌రోడ్డు ప్రధాన రహదారి నుంచి కొంత భాగం తొలగించారు. తీసిన మట్టి, వ్యర్థాలు కాలువ పక్కనే వేసి వదిలేశారు. ఏపుగా పెరిగిన గుర్రపుడెక్కతో మురుగునీరు ముందుకు పారక దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

In The Court of The Principal Senior Civil Judge, Nellore.
S.O.P.No: 23/2025

1) Kota Sujatha, W/o late Krishnaiah, Hindu, aged about 75 years,
2) Kota Sathish Kumar, S/o late Krishnaiah, Hindu, aged about 50 years,
3) Kota Nanda Kishore, S/o late Krishnaiah, Hindu, aged about 46 years,
4) Ramisetty Jhansi Lakshmi Rani, W/o Ramisetty Srinivasulu, Hindu, aged about 44 years,
Above 1 to 4 are R/o D.No: 24-7-550, Ravindra Nagar, 1st Street, Kondayapalem Gate, Nellore-524005
5) Kota Venkata Ramanaiah, S/o late Kota Narasaiah, Hindu, aged about 42 years,
6) Kota Lavanya Lakshmi, W/o Seshu, Hindu, aged about 40 years, D/o late Kota Narasaiah,
Above 5 & 6 are R/o D.No: 24-2-1596, 1st Street, Near Sai Baba Temple, Kondayapalem, Nellore-524005
... Petitioners
Vs
Nil ...Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీ కోట లక్ష్మీనారాయణ మరియు ఇతని భార్య శ్రీమతి కోట జయమ్మ గార్లకు ఎటువంటి సంతానం లేకుండానే చనిపోయినందున, సదరు వారలకు పై పిటిషనర్లను వారసులుగా గుర్తించి వారసత్వపు సర్టిఫికేట్ మంజూరు చేయమని కోరుతూ పై పిటిషనర్లు పై తెలిపిన కోర్టులో S.O.P.No: 23/2025ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను అక్షేపణలు ఉన్నయెడల తే: 28-07-2025దిన ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

T. శ్రీనివాసరావు, B.A., B.L., పిటిషనర్ల తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

సామాన్య మానవునికి న్యాయం జరిగేటట్లుగా సేవలను అందించుచున్న న్యాయవాదులకు మరియు న్యాయశాస్త్ర నిపుణులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

అంకిరెడ్డి జనార్ధన్, అడ్వకేట్, B.Com., LLM
యెగ్గం ఇందిరాప్రియ, అడ్వకేట్, B.A., LLB
Y.T. నాయుడువీధి, శెట్టిగుంట రోడ్డు, నెల్లూరు. ఫోన్ : 97012 45345

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజలందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

మీ ఎన్.యోగానంద్, M.A., B.L., లాయర్, తిరుపతి, సెల్: 94400-76039

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

సామాన్య మానవునికి న్యాయం జరిగేటట్లుగా తమ సేవలను అందించుచున్న తోటి న్యాయవాదులకు, సీనియర్ న్యాయవాదులకు మరియు జూనియర్ న్యాయవాదులకు ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

కోళ్లూరు శ్రీధర్, B.A., L.L.B., న్యాయవాది
Opp. యూనియన్ బ్యాంక్, రాజాగారివీధి, మూలాపేట, నెల్లూరు. Ph: 94400 18424

ఎం.1 సినిమాస్.: స్క్రీన్. 1 సూపర్‌మ్యాన్.3డి , తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్ ..2. ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్..3.జురాసిక్ వరల్డ్ 3డి తెలుగు రెండు షోస్, 100 తెలుగు రెండు షోస్, స్పైస్.సినిమాస్: స్క్రీన్ 1. జురాసిక్ వరల్డ్ 3డీ, మూడు షోస్, ఎఫ్1 ఇంగ్లీషు ఒక షో , స్క్రీన్..2 మైబేబీ తెలుగు రెండు షోస్, కుబేర తెలుగు రెండు షోస్ , స్క్రీన్..3.100 తెలుగు రెండు షోస్, ఎఫ్.1, ఇంగ్లీషు రెండు షోస్, స్రీన్.. 4 సూపర్‌మ్యాన్ 3డి, తెలుగు మూడు షోస్, సూపర్ మ్యాన్3డి, ఇంగ్లీషు ఒక షో, స్క్రీన్..5 ఓ భామ అయ్యో రామ తెలుగు, నాలుగు షోస్ , రెయిన్ సినిమా: స్క్రీన్ 1.. సూపర్ మ్యాన్3డి, తెలుగు, సూపర్ మ్యాన్3 డి ఇంగ్లీషు, స్క్రీన్..2. ఓ భామ అయ్యో రామ తెలుగు, జురాసిక్ వరల్డ్ 3డీ తెలుగు, స్క్రీన్..3.. కుబేరా తెలుగు, ఓ భామ అయ్యో రామ తెలుగు, ఎఫ్1, ఇంగ్లీషు, స్క్రీన్..4.. 100 తెలుగు, వర్జిన్ బాయ్స్ తెలుగు, దీర్ఘాయుష్మాన్‌భవ, తెలుగు, బకాసుర రెస్టారెంట్, తెలుగు

తెరపై ఈనాడు

14వేలకు పైగా బస్‌పాస్‌లు మంజూరు

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యను అభ్యసించేందుకు వీలుగా ప్రభుత్వం ఉచిత, రాయితీ బస్‌పాస్‌లను ఆర్టీసీ ద్వారా అందిస్తుండగా.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలో 14వేల మందికిపైగా పొందారు. విద్యార్థినులకు పదో తరగతి వరకు ఉచిత బస్‌పాస్‌లు ఇస్తుండగా.. బాలురకు 12 ఏళ్ల వరకు మంజూరు చేస్తారు. ఈ ఏడాది జూన్ ఒకటో తేదీ నాటికి 5,474 మంది విద్యార్థినులు, 1971 మంది బాలురు వాటిని తీసుకున్నారు. ఇంటర్, ఆపైన చదువుతున్న వారికి 33.17 శాతం రాయితీతో అందిస్తోంది. వీరికి వయో పరిమితి లేదు. కళాశాల ఐడీ కార్డుతో పాటు ప్రిన్సిపల్ ధ్రువీకరణ అవసరమవుతుంది. ఇలా ఇప్పటి వరకు 7,532 మంది రాయితీ పాస్‌లు పొందారు. ఉచిత పాస్‌లు సెప్టెంబరు నెల వరకు ఆర్టీసీ కౌంటర్లలో ఇస్తారని, రాయితీ పాస్‌లకు ఎలాంటి గడువు లేదని నెల్లూరు ఆర్టీసీ డిపో-1 మేనేజరు మురళీకృష్ణ వెల్లడించారు.

ఇవి అవసరం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేవారు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, పాత పాస్ జత చేయాల్సి ఉంటుంది. రాయితీ పాస్ తీసుకునేవారు స్టడీ సర్టిఫికెట్, పదో తరగతి మార్కుల జాబితా, పాస్‌పోర్టు సైజు ఫొటోతో పాటు ఆధార్ నకలును సమర్పించాల్సి ఉంటుంది.

బహిరంగ వేలం

జూలై నెల తేదీ : 17.07.2025

Vehicle No.	Desription	Year
AP37TD-3499	AL 1616 REEFER CONTAINER	2014
AP26TB-0819	AL 3116 IL FBT	2012
AP07TD2650	AL 1616 XL FBT-T	2012
AP39JC2025	TATA MAGIC EXPRESS BS6 DIESEL-P	2021
AP26BR7935	MAHINDRA 475 DI	2018

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం. 53-54, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, డబ్రా షోరూం దగ్గర, నెల్లూరు. ఫోన్ : 9849981316, 9849981418

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

సామాన్య ప్రజలకు న్యాయం జరిగేటట్లు తమ సేవలందిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, నాయ్యశాస్త్ర నిపుణులకు, మా హృదయ పూర్వక ఇంటర్నేషనల్ 'లా'డే శుభాకాంక్షలు.

అరిగెల నాగేంద్రసాయి, B.A., B.L., అడ్వకేట్, మాగుంట లేఅవుట్, నెల్లూరు.

ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు

న్యాయవాది పరిషత్ ద్వారా న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు.

దామా ధమరేశ్వర్
ప్రెసిడెంట్, న్యాయవాది పరిషత్ SPSR నెల్లూరు జిల్లా

(c) eenadu

ఉద్యోగులకు చదరంగం పోటీలు

'ఈనాడు-ఛాంపియన్' ఆధ్వర్యంలో బుధవారం జడ్పీ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. అనంత నగరంలోని నెహ్రూ యువ కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ఉద్యోగులు పాల్గొని సత్తా చాటారు. విజేతలకు సీఈఓ జి.శివశంకర్, ఉప సీఈఓ జి. వెంకటసుబ్బయ్య 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్ ట్రోఫీలు అందజేశారు.

–న్యూస్‌టుడే, అనంతపురం క్రీడలు

పూర్తి వివరాలు 6వ పేజీలో..

గుత్తి, కదిరి మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుత్తి, కదిరి మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు గుంతకల్లు డివిజన్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతి గురువారం డోన్, గుత్తి, తాడిపత్రి మీదుగా సికింద్రాబాద్ నుంచి తిరుపతికి రైలు వెళ్లనుంది. ఈనెల 31 నుంచి ఆగస్టు 28 వరకు ఈ సర్వీసు కొనసాగుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి ఇదేమార్గంలో ఆగస్టు 1 నుంచి 29 వరకు నడవనుంది. ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ధర్మవరానికి, ప్రతి ఆదివారం ధర్మవరం నుంచి నాందేడ్‌కు వెళ్లే రైలు నంద్యాల, ఎర్రగుంట్ల, కడప, తిరుపతి, పాకాల, కదిరి మీదుగా ధర్మవరానికి వెళ్లనుంది. ఈ సర్వీసులు ఆగస్టు 3 నుంచి 31 వరకు నడుస్తాయని తెలిపారు.

జోరుగా విక్రయాలు.. దక్కని ధరలు

● ఆందోళనలో చీనీ రైతులు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: చీనీ సాగుకు రైతులు ఆరుగాలం కష్టపడుతున్నారు. రూ.లక్షలు పెట్టుబడి పెడుతున్నారు. దిగుబడి భారీగా తీస్తున్నారు. తీరా పంట కోసి సంతకు తీసుకొస్తే దళారులు, వ్యాపారులు ఏకమై నిలువునా మోసం చేస్తున్నారు. రెండేళ్ల నుంచి చీనీకాయల ధరలు పెరగకపోవడంతో కనీసం పెట్టుబడి ఖర్చులు గిట్టుబాటు కాక రైతులు ఆందోళన చెందుతుంటే.. వ్యాపారులు తరుగు, కమీషన్ తీసుకోవడమే కాకుండా ధరలు తగ్గించి నడ్డి విరుస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇంత జరుగుతున్న మార్కెటింగ్‌శాఖ నిద్ర వీడలేదు. కనీసం జిల్లా యంత్రాంగమైన చీనీ సంతపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని సంతలో బుధవారం 1,227 టన్నుల చీనీకాయలను రైతులు విక్రయించారు. గైరంగకాయలు అసలు రాలేదని అంతా సీజనల్‌కాయలు వచ్చాయని యార్డు అధికారులు నివేదికలో స్పష్టం చేశారు. ధరలు పరిశీలిస్తే.. టన్ను గరిష్ఠం రూ.15 వేలు, మధ్యస్థం రూ.11 వేలు, కనిష్ఠం రూ.3 వేలు చొప్పున ధరలు పలికాయని యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు.

పుట్టపర్తిలో దొంగల బీభత్సం

■ 9 ఇళ్లలో భారీగా నగదు, నగలు మాయం

■ కలెక్టర్ క్యాంపు, ఎస్పీ కార్యాలయాలకు సమీపానే చోరీ

ఓ ఇంటిలో బీరువాలోని వస్తువులను పడేశారిలా..

ఈనాడు, పుట్టపర్తి -న్యూస్‌టుడే, పుట్టపర్తి: జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వసతిగృహాలకు సంబంధించి మూడు బ్లాక్‌ల పరిధిలోని తొమ్మిది ఇళ్లకు ఉన్న తాళాలు పగులగొట్టి రూ.8.25 లక్షల నగదు, 36 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. ఆసుపత్రిలో రాత్రి విధులకు వెళ్లిన వైద్యులు, సిబ్బంది ఇళ్లనే లక్ష్యంగా చేసుకున్నారు. బీరువాల్లో ఉన్న వస్తుసామగ్రిని చిందరవందరగా పడేశారు. ఉదయం విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న వైద్యులు, సిబ్బంది గుర్తించి ఆసుపత్రి వర్గాలకు తెలియజేశారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

అర్ధరాత్రి వచ్చి.. వేకువజామున వెళ్లి..

సీసీ కెమెరా చిత్రంలో దొంగలు

వసతి గృహాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించగా మసుగులు వేసుకున్న నలుగురు అర్ధరాత్రి 1.30 గంటలకు వచ్చి... వేకువజామున 4.10 గంటలకు బయటకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ ఆధారాలను సేకరించాయి. ఎస్పీ రత్న, డీఎస్పీ విజయ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రి డైరెక్టర్ గురుమూర్తి, వైద్యులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై లింగన్న తెలిపారు.

కానిస్టేబుళ్ల ద్విచక్రవాహనాలూ అపహరణ

పుట్టపర్తి పురపాలిక పరిధిలోని ప్రశాంతిగ్రామ్‌లో మంగళవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సత్యసాయి ఆసుపత్రి బయట ఎక్సైజ్ కానిస్టేబుల్ నందకుమార్, డీసీఆర్బీలో పనిచేస్తున్న కానిస్టేబుల్ భాస్కర్ ద్విచక్ర వాహనాలు చోరీకి గురికావడం గమనార్హం.

పోలీసులకు సవాల్

వరుస చోరీలు జరుగుతున్నా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టకపోవడంతో దొంగలు రెచ్చిపోతున్నారు. పుట్టపర్తిలో కలెక్టర్ క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయం సమీపాన ఒకేసారి తొమ్మిది ఇళ్లలో భారీ చోరీకి పాల్పడి పోలీసులకే సవాల్ విసిరారు. ఆసుపత్రి వసతిగృహాల్లోకి వెళ్లాలంటే రాత్రి, పగలు సేవాదళ్ సభ్యులు విధులు నిర్వర్తిస్తుంటారు. చుట్టూ ఎత్తైనా ప్రహరీ ఉంటుంది. అయినా గుర్తు తెలియని వ్యక్తులు ఆ ప్రాంతంలోకి రావడం, విధులకు వెళ్లిన వైద్యులు, సిబ్బంది ఇళ్లను గుర్తించారంటే పక్కా ప్రణాళికతో చేసినట్లు తెలుస్తోంది.

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం

- వి.రత్న, ఎస్పీ, శ్రీసత్యసాయి జిల్లా

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ముఠాలు తిరుగుతున్నట్లు సమాచారం ఉంది. చోరులను 15 రోజుల్లో పట్టుకుంటాం. ఇందుకోసం ఇప్పటికే రెండు బృందాలను ఏర్పాటు చేశాం. ఊరి బయట గుడారాలు వేసుకుని పగలు తాళం వేసిన ఇళ్లను గుర్తించి.. రాత్రివేళ చోరీలకు పాల్పడుతున్నారు. నిఘా పెంచి.. పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం.

కట్టుదిట్టమైన భద్రత కొరవడి..

శ్రీసత్యసాయి జిల్లాలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేనెలలో ధర్మవరం పట్టణంలో, జూన్ 1న కదిరిలోని వైశ్యాబ్యాంకు కాలనీలో చోరీలు జరిగాయి. పెద్దఎత్తున బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. రెండు ఘటనల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన ముఠా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

★ జూన్ 26న హిందూపురంలోని మిట్టమీదపల్లిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఓ ఇంట్లో చోరీకి పాల్పడింది.

★ ఈనెల 5న కదిరిలోని నిజాంవలి కాలనీలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. 7న ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

★ వీటిల్లో పోలీసులు ఏదీ పూర్తిస్థాయిలో ఛేదించలేదు. హిందూపురం ఘటనలో మాత్రమే ఓ నిందితుడిని పట్టుకున్నారు.

★ రెండు, మూడు ముఠాలు తిరుగుతున్నాయని పోలీసులు అంచనాకు వచ్చినా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టకపోవడం.. కేసులను ఛేదించకపోవడం, నిఘా ఉంచడంలో పోలీసులు విఫలమయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

'జగన్ యువతకు ఉగ్రవాదాన్ని నూరిపోస్తున్నాడు'

హిందూపురం, న్యూస్‌టుడే : ఎన్నికల అనంతరం ఏడాది వరకు బయటికి రాని జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం పరామర్శలు, పర్యటనలు అంటూ యువతకు ఉగ్రవాదాన్ని నూరి పోస్తున్నాడని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, సత్యసాయిజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లి, లేపాక్షి మండలం బిసలమానేపల్లి గ్రామాల్లో జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇక్కడ జన్మించక పోయినా వెనకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారన్నారు. అనేక విద్యాసంస్థలు తీసుకొచ్చి విద్యాహబ్‌గా మార్చారన్నారు. అదే బాటలో హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సహకారంతో పరిశ్రమలు తీసుకొచ్చి పరిశ్రమల హబ్‌గా తీర్చితిద్దుతున్నారన్నారు. ఈప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. తర్వాత మంత్రి హిందూపురంలో ఏర్పాటు చేసిన సూర్యఘర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీ బీకే పార్థసారథి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసలమానేపల్లిలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ బీకే తదితరులు

రామగిరి ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా

వైకాపా ఎంపీటీసీ సభ్యుల గైర్హాజరు

రామగిరి, న్యూస్‌టుడే: రామగిరి ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి సంజీవయ్య వెల్లడించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ ఎన్నికకు ఇద్దరు సభ్యులే హాజరు కావడం, ఎంపీపీ పదవీ మహిళా రిజర్వేషన్ ఉండటంతో వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ వాయిదా కొనసాగుతుందన్నారు. నసనకోట, పేరూరు-1 ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, కరెన్న హాజరుకాగా మిగిలిన 7 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. వీరిలో ఆరుగురు వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యులు ఉండటం గమనార్హం. పేరూరు-1, మాదాపురం ఎంపీటీసీ సభ్యులు ఇప్పటికే తెదేపా కండువాలు కప్పుకొన్నారు. మిగిలిన ఆరుగురు వైకాపా ఎంపీటీసీ సభ్యులు. వీరిలో సమన్వయ లోపం కారణంగానే ఎన్నికకు గైర్హాజరైనట్లు చర్చ జరుగుతోంది. ఎన్నికలు జరగకపోవడంతో ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న కరెన్న కొనసాగే అవకాశం ఉంది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

సమావేశానికి హాజరైన ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు

కొబ్బరి కొండెక్కింది!

హిందూపురం, న్యూస్‌టుడే: ఏ గుడికి వెళ్లినా భక్తులు టెంకాయ తీసుకెళ్తారు.. ఏ రుచికరమైన వంట చేయాలన్నా కొబ్బరి వాడకం తప్పనిసరి.. అలాంటి కొబ్బరి ధర నేడు ఆకాశాన్నంటింది. మార్కెట్‌లో ఇన్నాళ్లు రూ.20 ఉన్న కొబ్బరి కాయ నేడు రీటైల్ వ్యాపారులు రూ.50కి విక్రయిస్తున్నారు. కొన్ని మాసాల కింద కిలో ఎండుకొబ్బరి రూ.80 ఉండగా నేడు రూ.400కు చేరడంతో వినియోగదారులు కొనలేక లబోదిబోమంటున్నారు.

యళ్లనీరు ఎంత పని చేసింది..

కర్ణాటక ప్రాంతం టిప్పూటూరు, మాండ్య, సమీప ప్రాంతాలైన మధుగిరి, శిర, కునిగల్, అమరాపురం తదితర ప్రాంతాల్లో అధికంగా కొబ్బరి తోటలు ఉన్నాయి. ఇక్కడి నుంచి కొబ్బరికాయలు రాష్ట్రానికి సరఫరా చేస్తున్నారు. అయితే కర్ణాటక ప్రాంతంలో గత వేసవిలో ఎండలు అధికంగా ఉండటంతో కొబ్బరి నీళ్ల (యళ్లనీరు) వినియోగం పెరిగింది. దీంతో వీటి ధర కూడా పెరగటంతో రైతులు ఎక్కువ కాయలను కొబ్బరినీళ్ల వ్యాపారులకే విక్రయించారు. దీనివలన చెట్టులో కాయ పూర్తిస్థాయిలో సిద్ధం కాక ముందే వాటిని చెట్టునుంచి తొలగించటంతో చెట్టు రోగాల బారినపడింది. దీని ప్రభావంతో దిగుబడి తగ్గింది. డిమాండ్ మేరకు కాయల సరఫరా లేనందున ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు పెరిగాయి.

శ్రావణ మాసంలో పెరిగే అవకాశం: ప్రస్తుతం ఆషాఢ మాసంలోనే కొబ్బరి కాయల ధరలు ఈ విధంగా ఉంటే శ్రావణమాసం అంటే ఎంతో పవిత్రం. ప్రతి సోమ, శనివారాల్లో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, రథోత్సవాలు, గృహప్రవేశాలు, వివాహాది అనేక శుభకార్యక్రమాలు అధిక సంఖ్యలో జరుగుతాయి. ఈ సమయంలో వీటి ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు.

కలెక్టర్ సారూ.. పరిహారం పెంచండి..

ముదిగుబ్బ: సెంటు విలువ రూ.లక్షలు పలుకుతుంటే ఎకరానికి రూ.8 లక్షలు పరిహారం ఇస్తామంటున్నారు. కలెక్టర్ సారూ మీరే మాకు పరిహారం పెంచి ఇవ్వండి అంటూ భూనిర్వాసితులు వేడుకుంటున్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా ముదిగుబ్బ మండలంలోని మలకవేములక్రాస్‌లో జంక్షన్ నిర్మిస్తున్నారు. మలకవేములక్రాస్, ఎనుములవారిపల్లి పరిధిలోని సర్వే నంబరు 24-2బి, 24-3ఎ, 24-4ఎ2, 28ఎ-1ఎ2, 28ఎ-2ఎ2, 29-2, 32-3బి, 33ఎ-3ఎ భూముల్లో సుమారు 20 మంది రైతులకు చెందిన 15 ఎకరాల భూములు సేకరించారు. మలకవేములక్రాస్‌లో ఎకరానికి రూ.12 లక్షలు ఇవ్వగా, అక్కడి నుంచి 2 కి.మీ. దూరంలో ఉన్న ఎనుములవారిపల్లి పరిధిలోని భూములకు ఎకరానికి రూ.8లక్షలు కేటాయించారన్నారు.

కౌన్సెలింగ్‌లో ఒకటి.. ఉత్తర్వులో మరొకటి!

■ సర్వేయర్ల బదిలీలపై వివాదం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా సర్వే-భూమి రికార్డుల శాఖ అధికారులు బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియకు తూట్లు పొడిచారు. గ్రామ సర్వేయర్ల బదిలీల తీరుపై ఏకంగా ప్రభుత్వానికే ఫిర్యాదులు వెళ్లడం గమనార్హం. పారదర్శకంగా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని సర్కారు మార్గదర్శకాలు జారీ చేసినా సంబంధిత యంత్రాంగం ముడుపులకే ప్రాధాన్యం ఇవ్వడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధుల పేరుతో సొమ్ము చేసుకున్న వ్యవహారం వివాదానికి దారి తీసింది. అటు బాధితులు.. ఇటు ఇద్దరు ప్రజాప్రతినిధులు ఆధారాలతో సహా రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్‌కు (సీసీఎల్‌ఏ) ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

> అనంత గ్రామీణ మండల పరిధిలో పనిచేస్తున్న సర్వేయర్ ర్యాంకు 200లోపే. గత నెల 29న జరిగిన కౌన్సెలింగ్‌లో అదే మండలంలోని ఆకుతోటపల్లి సచివాలయాన్ని కోరుకున్నారు. బదిలీ ఉత్తర్వుల్లో ఆత్మకూరు మండలానికి వెళ్లాలని ఉంది. అన్యాయం చేశారంటూ బాధిత ఉద్యోగి జేసీ, ఏడీ దృష్టికి తీసుకెళ్లారు.

స్థానాలు తారుమారు

గత నెల 29న అనంత కలెక్టరేట్ ఆవరణలో అనంత, శ్రీసత్యసాయి జిల్లాల్లో పని చేస్తున్న గ్రామ సర్వేయర్లకు బదిలీల కౌన్సెలింగ్ జరిగింది. ర్యాంకుల ఆధారంగా కాకుండా ఇష్టారాజ్యంగా సీనియార్టీ జాబితా తయారీ చేసిన తీరుపై ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఆ రోజు అర్ధరాత్రి దాకా నిరసన తెలిపారు. ఎట్టకేలకు ర్యాంకుల ఆధారంగా మరొక జాబితా తయారీ చేసి కౌన్సెలింగ్ జరిపారు. అనంతలో 476, శ్రీసత్యసాయిలో 420 సచివాలయాల్లో 827 మంది సర్వేయర్లు పని చేస్తున్నారు. వీరిలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 624 మందికి బదిలీ చేసినట్లు రికార్డు నమోదు చేశారు. కౌన్సెలింగ్ తర్వాత మరో 180 మందికి పైగా స్థానాలు లేక వెనక్కి వచ్చారు. ఈక్రమంలో కౌన్సెలింగ్‌లో కోరుకున్న స్థానం, ఉత్తర్వులో పేర్కొన్నది తారుమారు అయింది. తక్కువ ర్యాంకుల వారిని సైతం దూర ప్రాంతాలకు ఉత్తర్వులు ఇవ్వడంతో వివాదం తలెత్తింది.

ఆ నలుగురు...: బదిలీల బాగోతంలో నలుగురు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అనంత ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న ఇద్దరు, శ్రీసత్యసాయి ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న ఒకరు, అనంత నగరానికి సమీపంలో ఉన్న ఓ మండల సర్వేయర్ కలిసి దళారీ అవతారమెత్తారు. ఆ నలుగురు అక్రమ బదిలీల తతంగాన్ని నడిపిస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేసిన ముగ్గురిని బెదిరించినట్లు సమాచారం. బదిలీలపై పీజీఆర్ఎస్‌లోనూ విజ్ఞప్తులు అందించారు. వారం రోజులుగా స్పందన లేకపోవడంతో సీసీఎల్ఏకు ఆధారాలతో ఫిర్యాదులు పంపినట్లు ఓ బాధితుడు తెలిపారు.

విచారణ చేయిస్తాం.. -శివనారాయణశర్మ, జేసీ

బదిలీల ప్రక్రియ అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి రాలేదు. కౌన్సెలింగ్ జరిగిన సమయంలో తాను లేను. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేస్తాం. అక్రమాలు జరిగినట్లు తేలితే తగిన చర్యలు తీసుకుంటాం.

మడకశిర నగరపంచాయతీ పీఠం తెదేపా కైవసం

● ఛైర్మన్‌గా నరసింహరాజ ఏకగ్రీవం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు, వైస్ ఛైర్‌పర్సన్ ప్రభావతి

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర నగర పంచాయతీ పీఠం ఎట్టకేలకు తెదేపా కైవసం చేసుకొంది. గడిచిన నాలుగేళ్లుగా వైకాపాకు చెందిన వారే ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లుగా కొనసాగారు. ఇటీవల బలపరీక్ష నిర్వహించి వారిని పదవి నుంచి తప్పించారు. నూతన ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక అనివార్యమైంది. బుధవారం నగరపంచాయతీ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ సమక్షంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక నిర్వహించారు. 20 మంది కౌన్సిలర్లు ఉండగా ఎన్నికలో 16 మంది కౌన్సిలర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పాల్గొన్నారు. 15వ వార్డు తెదేపా కౌన్సిలర్ కె.నరసింహరాజును ఛైర్మన్‌గా బలపరుస్తూ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నాలుగో వార్డు తెదేపా కౌన్సిలర్ ప్రభావతిని వైస్ ఛైర్‌పర్సన్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారి ఛైర్మన్, వైస్ ఛైర్‌పర్సన్‌లతో ప్రమాణస్వీకారం చేయించారు. వైకాపాకు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు గైర్హాజరు కావటంతో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

సమ్మెకు దిగిన మున్సిపల్ కార్మికులు

హిందూపురం పట్టణం: ఏడాది కాలంగా అన్ని రకాలుగా విన్నవించినా, తమ సమస్యలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ పొరుగు సేవల కింద పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ విభాగాల కార్మికులు విధులు బహిష్కరించి బుధవారం సమ్మెకు దిగారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి రాము, మల్లికార్జున, జగదీశ్, ఆనంద్, రామచంద్ర పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఏడీజే, న్యాయమూర్తులు, న్యాయవాదులు

కేసుల పరిష్కారానికి కృషి

హిందూపురం, న్యూస్‌టుడే : కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలకంగా వ్యవహరిస్తుందని జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ అన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలో మండల న్యాయాధికారి సంస్థ ఛైర్మన్, ఏడీజే ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏడీజే, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లునాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య మాట్లాడారు. న్యాయవాదులు రాజశేఖర్, సిద్ధూ, సంతోషికుమారి, కళావతి, శ్రీనివాసరెడ్డి, కేశవరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బస్సు ఛార్జీ తగ్గింపు

పెనుకొండ, న్యూస్‌టుడే : పెనుకొండ నుంచి గోరంట్లకు వెళ్లే సూపర్‌లగ్జరీ బస్సులో ఎక్స్‌ప్రెస్ ఛార్జీల ప్రకారం టికెట్ ధర రూ.55 మాత్రమే వసూలు చేసే విధంగా మార్పు చేశామని బుధవారం డిపో కంట్రోలర్ కలీముల్లా పేర్కొన్నారు. ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కృత్రిమ కొరత.. అన్నదాత కలత

● దొంగచాటుగా ఎరువుల నిల్వ

● అధికధరకు విక్రయించేలా పన్నాగం

ఈనాడు, అనంతపురం

వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో ఖరీఫ్ సాగు ఆలస్యమవుతున్న నేపథ్యంలో పుండు మీద కారం చల్లినట్లుగా కొందరు ప్రైవేటు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రాయితీపై ఎరువులను ఆధార్ కార్డు ద్వారా విక్రయించాల్సి ఉంది. వ్యాపారులు ఎక్కడికక్కడ నిల్వలను దాచేసి డిమాండ్ పెరిగిన సమయంలో ధరలు పెంచి అమ్ముతున్నారు. ఎవరికి ఎంత విక్రయించారనే వివరాలు నమోదు చేయడం లేదు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో అధికారులు తనిఖీ చేయగా ఎరువుల దుకాణాల్లో స్టాక్ మాయం అయినట్లుగా గుర్తించారు.

జిల్లాలో ఖరీఫ్‌కు ఇలా.. (మెట్రిక్ టన్నులు)

అందుబాటులో	
ఎరువులు	49,828
కాంప్లెక్స్	23,732
యూరియా	14,035
ఎంఓపీ	4,864
డీఏపీ	4,344

● రాయదుర్గంలోని ఓ ఎరువుల దుకాణంలో బుధవారం అధికారులు తనిఖీ చేశారు. అంతకుముందు రోజు 800 బస్తాలు స్టాక్ వచ్చినట్లుగా రికార్డులో ఉంది. గోదాములో 100 బస్తాలు మాత్రమే ఉన్నాయి. ఒక్కరోజులో 700 బస్తాలు ఎక్కడకెళ్లాయని ప్రశ్నించగా.. రైతులకు విక్రయించానంటూ వ్యాపారి బుకాయించాడు. అందుకు సంబంధించిన బిల్లులు మాత్రం లేవు. దీంతో అధికారులు 6ఏ కేసు నమోదు చేసి దుకాణాన్ని సీజ్ చేశారు.

● అనంతపురం పరిధిలో ఎరువులు, పురుగుల మందు డీలర్ల సంఘానికి చెందిన ఓ నాయకుడి దుకాణంలో తనిఖీ చేయడానికి అధికారులు వెళ్లారు. సదరు నాయకుడు స్థానిక ప్రజాప్రతినిధికి ఫోన్ చేసి తనిఖీలు జరగకుండా అడ్డుకున్నారు.

కొందరు వ్యాపారులు ప్రణాళికలు రచిస్తున్నారు. మరికొందరు తమకు కేటాయించిన ఎరువులను రైతులకు కాకుండా కాంప్లెక్స్ ఎరువులు తయారుచేసే పరిశ్రమలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

బస్తాపై రూ.50 పెంచి..

హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువలకు నీరు విడుదల చేస్తున్న నేపథ్యంలో ఎరువులకు డిమాండ్ మొదలవుతుంది. రాయదుర్గం, బొమ్మనహాళ్, కణేకల్లు, గార్లదిన్నె, శింగమల మండలాల్లో వరి రైతులకు యూరియా, డీఏపీ అధికమొత్తంలో ఎరువులు అవసరం అవుతాయి. ఈ నేపథ్యంలో కృత్రిమ కొరత సృష్టించి బస్తాపై రూ.50 నుంచి రూ.150 వరకు పెంచి విక్రయించేందుకు

రాయదుర్గంలోని ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

అలంకారప్రాయంగా ఈ-పాస్ యంత్రాలు

కేంద్ర ప్రభుత్వం రైతులకు రాయితీపై ఎరువులు అందిస్తోంది. వ్యాపారులు అక్రమాలకు పాల్పడకుండా ఈ-పాస్ వ్యవస్థను తీసుకొచ్చింది. రైతు ఆధార్‌కార్డు నంబరుతో బయోమెట్రిక్ వేయించుకుని ఎరువులు విక్రయించాల్సి ఉంటుంది. జిల్లాలో సగానికి పైగా దుకాణాల్లో ఈ-పాస్ యంత్రాలను మూలనపడేశారు. గోదాముల్లో నిల్వలకు ఈ-పాస్‌లో వివరాలకు పొంతన ఉండటం లేదు.

తనిఖీలు చేస్తున్నాం..

- ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయాధికారిణి

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్క్వాడ్ జిల్లాలో తనిఖీలు చేస్తోంది. ఇటీవల రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పరిశీలనలో తేలిన అంశాలపై త్వరలోనే నివేదిక అందజేస్తారు. దాన్ని బట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పూర్తి వివరములకు: 8008709784

(c) eenadu

సూర్యఘర్‌లో మహిళ భాగస్వామ్యమే కీలకం

మంత్రి అనగాని సత్యప్రసాద్

హిందూపురం, న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంలో మహిళల భాగస్వామ్యం కీలకమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని జేవీఎస్ ప్యాలెస్‌లో సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోటి నివాస గృహాలపై సూర్యఘర్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నామన్నారు. గ్రామాల్లో అందరూ ఇళ్లపై సోలార్ ఘర్ ఏర్పాటు చేసుకొంటే ఆదర్శగ్రామంగా ఎంపిక చేసి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు. పరోక్షంగా కాలుష్యం లేని గ్రామాలుగా మార్చవచ్చన్నారు. కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మీద రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అనంతరం సోలార్ వినియోగిస్తూ లబ్ధిపొందుతున్న వారిని మంత్రి, కలెక్టర్ సత్కరించారు. అంతకు ముందు ప్రచారపత్రాలు విడుదల చేశారు. మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఆర్డీవో ఆనందర్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, విద్యుత్తు ఎస్ఈ సంపత్‌కుమార్, డీపీవో సమత, ఈఈ భూపతి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, నియోజక వర్గం తెదేపా సమన్వయకర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కార్యదర్శి బాలాజీ, సూర్యఘర్ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

పథకం కరపత్రాలను విడుదల చేస్తున్న మంత్రి, కలెక్టర్, అధికారులు

క్రీడాపోటీలతో ఉద్యోగుల్లో నూతనోత్తేజం

'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో చదరంగం పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో విసుగెత్తిన ఉద్యోగులకు క్రీడాపోటీలు మానసిక ఉల్లాసం, నూతనోత్తేజాన్ని నింపుతాయని జడ్పీ సీఈఓ జి.శివశంకర్ అన్నారు. ఉద్యోగులు గెలుపోటములతో సంబంధం లేకుండా ఆటల పోటీల్లో పాల్గొని ఒత్తిడిని దూరం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం 'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్తు పరిధిలో పని చేసే ఉద్యోగులకు నెహ్రూ యువకేంద్రంలో చదరంగం పోటీలు జరిగాయి. ముగింపు కార్యక్రమానికి సీఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటల్లో గెలుపోటములను జీర్ణించుకునే వారు నిజ జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా లక్ష్యాలను అధిగమిస్తారని అభిప్రాయపడ్డారు. 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం పాఠకులకు వార్తలను అందించడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. జడ్పీ ఉప సీఈఓ జి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఉద్యోగుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభ పాటవాలను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు శాఖల వారీగా క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 'ఈనాడు' యాజమాన్యం సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. ప్రస్తుతం గెలిచిన వారు జిల్లాస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సతమతమవుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఆటవిడుపుగా చదరంగం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కేవలం వార్తలు అందించడమే కాకుండా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంలో 'ఈనాడు' ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

విజేతలు వీరే..

జడ్పీ ఉద్యోగులకు నిర్వహించిన చదరంగం పోటీల్లో ఎస్.షబ్బీర్ నియాజ్ ప్రథమస్థానం సాధించారు. నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో అందరిని ఓడించి ఫైనల్‌కు చేరారు. ఫైనల్లో పి.మోహన్‌స్వరూప్‌ను ఓడించి ట్రోఫీ అందుకున్నారు. రన్నరప్ ట్రోఫీని మోహన్‌స్వరూప్ అందుకున్నారు. ఫైనల్ వరకు ఇద్దరు చక్కటి ప్రతిభ ప్రదర్శించారు. నాకౌట్ దశ పోటీలు కావడంతో ప్రారంభం నుంచి ఆసక్తి రేపాయి. కొన్ని పోటీలు నిమిషాల వ్యవధిలోనే ముగిశాయి. విజేతలకు సీఈఓ జి.శివశంకర్, ఉప సీఈఓ వెంకటసుబ్బయ్య ట్రోఫీలు అందజేశారు.

విజేతలకు ట్రోఫీలు అందజేసిన జడ్పీ సీఈఓ శివశంకర్, ఉప సీఈఓ వెంకటసుబ్బయ్య

ఆనందంగా ఉంది

'ఈనాడు ఛాంపియన్' చెస్ పోటీల్లో ప్రథమస్థానం సాధించడం ఆనందం కలిగించింది. ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల నైపుణ్యాన్ని అంచనా వేసుకోవడానికి అవకాశం లభించింది. జిల్లాస్థాయి పోటీల్లోనూ రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.
- ఎస్.షబ్బీర్ నియాజ్, విజేత

ఇలాంటి పోటీలతో ఒత్తిడి దూరం

ఉద్యోగులు ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే ఇలాంటి పోటీల్లో పాల్గొనాలి. గెలవడం, ఓడటం ముఖ్యం కాదు. పోటీల్లో పాల్గొంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రెండోస్థానం సాధించడం సంతోషంగా ఉంది.
- మోహన్‌స్వరూప్, రన్నరప్

డంపింగ్ యార్డు వద్దంటూ నిరసన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: స్థానిక ప్రజల ఆరోగ్యం.. పచ్చని పొలాలను తీవ్రంగా దెబ్బతీసే డంపింగ్ యార్డు వద్దే వద్దంటూ నాలుగు గ్రామాల ప్రజలు బుధవారం అనంత కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. తొలుత అనంత నగర ప్రధాన రహదారుల వెంట నిరసన ప్రదర్శన చేపట్టారు. డంపింగ్ యార్డు వద్దు.. ప్రజల ఆరోగ్యం ముద్దు.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆ తర్వాత కలెక్టరేట్ ప్రధాన గేటు ముందు బైఠాయించారు. రాప్తాడు నియోజకవర్గం ఎ.నారాయణపురం, నరసనాయనికుంట, నాగిరెడ్డి పల్లి, కొడిమి గ్రామాల నుంచి వందలాది మంది ఈ నిరసనలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల పెద్దలు బళ్లారి వెంకటేశులు, జగన్‌మోహన్‌రెడ్డి, నాగరాజు, వెంకటేషు, పెద్దన్న, రామసుబ్బారెడ్డి, దామోదర్, నన్నప్పయ్య తదితరులు మాట్లాడుతూ నగర శివారులోని గుత్తిరోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును తమ గ్రామాల సమీపంలోని ప్రభుత్వ స్థలానికి తరలిస్తామంటూ కొన్ని రోజులుగా అధికారుల బృందాలు వచ్చాయి. త్వరలోనే ఇక్కడికి తరలిస్తామంటూ చెప్పారు. నగర చెత్తను తమ ప్రాంతాల సమీపంలో నిల్వ చేస్తే నాలుగు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. పొలాలపై ఆధారపడి జీవిస్తున్నాం. ఆ యార్డు వస్తే పచ్చని పొలాలు నాశనం అవుతాయి. ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని వాపోయారు. యార్డును తమ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ఒప్పుకొనేది లేదన్నారు. బలవంతంగా తరలించాలని చూస్తే అడ్డుకుంటామన్నారు. ఆ తర్వాత మూకుమ్మడిగా కలెక్టరేట్ లోపలికి చొచ్చుకెళ్లడానికి యత్నించారు. పది మందిని లోపలికి తీసుకెళ్తామని పోలీసులు సర్దిచెప్పడంతో ఉద్రిక్తత పరిస్థితులు సద్దుమణిగాయి. అనంతరం పలువురు కలెక్టర్‌ను కలిసి తమ వ్యథను విన్నవించారు.

అనంత నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

వేతనాలు ఇవ్వకపోతే తాగునీరు బంద్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణానికి తాగునీటిని అందించే గొల్లపల్లి తాగునీటి పథకం నిర్వహణలో కీలకంగా పని చేసే కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వినోద్ పేర్కొన్నారు. ఆయన కార్మికులతో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను బుధవారం కలిసి సమస్యను విన్నవించారు. సమ్మె నోటీసును అందజేశారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే ఆగస్టు 1వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని, పట్టణానికి నీటి సరఫరాను నిలిపివేస్తామని ప్రకటించారు. విధి లేని పరిస్థితుల్లో తాము సమ్మెలోకి వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఆరు నెలలుగా అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి రెడ్డి, రమేశ్, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మిక నాయకులు

హంద్రీనీవాతో రాయలసీమ సస్యశ్యామలం : కాలవ

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: హంద్రీనీవాతో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. హంద్రీనీవా కాలువ నిర్మాణానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. వాటి ఫలాలు, ఫలితాలను పూర్తిస్థాయిలో అనుభవించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అవాంతరాలు ఎదురైనప్పటికీ పనులు పూర్తి చేశారన్నారు. బుధవారం జిల్లా తెదేపా కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, కురుబ సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ నారాయణస్వామితో కలిసి మీడియా సమావేశంలో కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. హెచ్‌ఎన్ఎస్ఎస్ పథకం చరిత్రలో నిలిచిపోయే శుభ దినమన్నారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మల్యాల వద్ద కృష్ణాజలాలు విడదల చేయనున్నారని తెలిపారు. హంద్రీనీవాకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ఒక దశకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో ఈ పథకం ఎలాంటి ప్రగతి నోచుకోలేదన్నారు. గాలేరు-నగరి, హంద్రీనీవా రెండు పథకాల లక్ష్యాలు 40 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టి 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది అవసరాలకు తాగునీటిని తీర్చాలని ఎన్టీఆర్ కలలు కన్నారని, ఆ కలలు సాకారమవుతాయన్నారు. 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువలో నీరు పారడం, 40 టీఎంసీలు రాయలసీమకు రావడంతో చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారన్నారు. ముఖ్యమంత్రికి రాయలసీమ రైతులు, ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు, వెంకటశివుడుయాదవ్

EENADU eClassifieds

EDUCATION

GNM అడ్మిషన్స్: ఇంటర్మీడియట్‌లో Any Group పాస్ స్టూడెంట్స్‌కి G.N.M (Nursing)కి గవర్నమెంట్ సీట్స్ కలవు. అనంతపురం నందు గల గర్ల్స్ కాలేజీలో అడ్మిషన్స్ పొందవచ్చు. G.మురళి Cell: 9030661651, ATP.

JOBS

Wanted APTITUDE Trainer: Required Aptitude Trainer to Train Engineering Graduates, Experienced Candidates Preferred. Salary Negotiable for Deserving Candidates. Contact: Corporate Training (&) Placement Officer. 7799797555.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 81976 59359.

ATP నందు పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్లు, సూపర్‌వైజర్లు కావలెను. Males/ Females. ఆకర్షణీయమైన జీతం. ✆ : 94906 95786.

కేఎస్ఎన్‌లో పరీక్ష ఫలితాల విడుదల

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: స్వయం ప్రతిపత్తి కలిగిన కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ప్రిన్సిపల్ సత్యలత బుధవారం విడుదల చేశారు. 663 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 447 మంది ఉత్తీర్ణులయ్యారు. బీఏలో 85 మందికి 61 మంది, బీకాంలో 221 మందికి 160, బీబీఏలో 29 మందికి 12 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్ష ఫలితాలు కళాశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 21వ తేదీలోపు రీవాల్యూయేషన్, పర్సనల్ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. అధ్యాపకులు శివశంకర్, లక్ష్మీరంగయ్య, రామలింగారెడ్డి, నాగభూషణం, సింధు, రామకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పురం వైకాపాలో కుదుపు

■ ఫలించిన దీపిక మంత్రాంగం
■ అగ్ర నాయకులపై అధిష్ఠానం వేటు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం వైకాపా చరిత్రలో భారీ కుదుపు చోటుచేసుకుంది. కాంగ్రెస్, ఆ తరువాత వైకాపాలో 30 ఏళ్లుగా అగ్ర నాయకులుగా కొనసాగుతున్న పార్టీ మాజీ సమన్వయకర్తలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిలపై వేటుపడింది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాలతో వారిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం రాత్రి ఒక ప్రకటన జారీ అయింది. వారం రోజుల కిందట దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, ప్రస్తుత సమన్వయకర్త దీపికా వేణురెడ్డిలు వేరు వేరుగా, పోటాపోటీగా జనసమీకరణతో నిర్వహించారు. ఈ వేడుకల్లో వారిద్దరూ తాము పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల పార్టీ ఓటమి తరువాత, ఇక్కడ వర్గపోరు రాజుకోవడం, ఇటీవల అది మరింత ముదరడంతో అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

సమన్వయకర్త ఫిర్యాదుతోనే..

తనకు పోటీగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సమన్వయకర్త దీపికా, ఆమె భర్త వేణురెడ్డిలు బుధవారం పార్టీ అధ్యక్షుడు జగన్‌ను కలిసి విన్నవించారు. వారు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. దీంతో ఆయన వారిని పార్టీ నుంచి తొలగించాలని ఆదేశించడం, వెంటనే తొలగింపు ప్రకటన జారీ కావడం జరిగిపోయాయి.

ఇక గడ్డుపరిస్థితే!

నవీన్ నిశ్చల్ గతంలో మూడు ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ మెజార్టీతో ఓడిపోయాడు. 2009 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి భారీగా ఓట్లు తెచ్చుకొని రెండో స్థానంలో నిలిచిన చరిత్ర అతనికి ఉంది. వేటు పడిన ఇద్దరు నాయకులు నియోజకవర్గంలో పట్టు ఉన్నవారే కావడం, ఇక బలమైన నాయకులు వైకాపాలో లేకపోవడంతో ఇక ఆ పార్టీ కోలుకోవడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

పెద్దారెడ్డి విషయంలో తగ్గేదే లేదు..

జగన్ వెనకేసుకురావడంపై జేసీ ధ్వజం

తాడిపత్రి, న్యూస్‌టుడే: వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్లలో పెద్దారెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనేక అక్రమాలు చేశారని, ఆయన విషయంలో తగ్గేదే లేదని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడిపత్రిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి... పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వడం లేదని స్పందించడంపై జేసీ మండిపడ్డారు. ఎప్పటి నుంచో నేరస్వభావం ఉన్న వ్యక్తి అని, గిట్టని వారుంటే వారి చీనీ చెట్లను నరికి కక్ష తీర్చుకోవడం.. నాటుసారా, గంజాయి విక్రయాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంటారు. తన కుటుంబసభ్యులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపిన విషయం గుర్తు లేదా..? అని జగన్‌ను ప్రశ్నించారు. గత ఐదేళ్లలో జైళ్లకు పంపినా, బస్సులను నిలబెట్టి రూ.కోట్లు నష్టం వచ్చేలా చేసినా ఎన్నడూ బాధపడలేదన్నారు. పెద్దారెడ్డి నా ఇంట్లోకి వచ్చి అసభ్యకర వ్యాఖ్యలు చేశారని... అధికారంలోకి వచ్చినా, రాకపోయినా ఫ్యాక్షన్ చేస్తానని ఎన్నోసార్లు బహిరంగంగానే చెప్పిన వ్యక్తిని ఎలా తాడిపత్రికి రానిస్తానన్నారు. అలాంటి వ్యక్తిని జగన్ ఎలా వెనకేసుకొస్తారని ధ్వజమెత్తారు. పెద్దారెడ్డి వైకాపాలో ఉండటానికే అర్హతలేదన్నారు. ఐదేళ్లలో తాడిపత్రిని సర్వనాశనం చేశారని, అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించుకుని, పురపాలిక స్థలాన్ని ఆక్రమించాడని ఆరోపించారు. త్వరలోనే అక్రమ నిర్మాణాన్ని కూల్చేస్తామన్నారు.

చిత్తూరు జట్టు విజయకేతనం

రోహిత్‌రోషన్ (72)

చైత్రవర్ధన్ (69)

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా సీనియర్ క్రికెట్ విజేతగా చిత్తూరు జట్టు నిలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవడంతో మొదటి స్థానం దక్కింది. చివరి మూడురోజుల మ్యాచ్‌లో అద్భుతమైన విజయం సాధించిన అనంతపురం జట్టుకు రెండో స్థానం దక్కింది. ఎవరూ ఊహించని తరహాలో అనంతపురం జట్టు నెల్లూరు జట్టుపై 4 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. నెల్లూరు జట్టు సవాల్‌గా విసిరిన 315 పరుగుల లక్ష్యాన్ని అవలీలగా అధిగమించడంతో రన్నరప్‌గా నిలిచింది. ఈ గెలుపులో అనంత బ్యాటర్లు రోహిత్ రోషన్ (72), చైత్రవర్ధన్ (69) తక్కువ బంతుల్లోనే పరుగుల వరద పారించడంతో విజయం సులువైంది. నెల్లూరు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 319 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టుకు 5 పరుగుల ఆధిక్యత లభించిన విషయం తెలిసిందే. అనంతపురం జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 44.5 ఓవర్లలోనే 6 వికెట్లకు 315 పరుగులు చేయడం అద్భుతమే. కర్నూలు, కడప జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే కడప జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 249 పరుగుల ఆధిక్యం లభించింది. కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 74.1 ఓవర్లలో 268 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కడపకు మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత లభించడంతో 3 పాయింట్లు, కర్నూలుకు ఒక పాయింటు దక్కింది. సీనియర్ విభాగం అంతర్ జిల్లా క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలి

కమలానగర్, న్యూస్‌టుడే: కరవు జిల్లాలో ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ సమన్వయకర్త, మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి టవర్‌క్లాక్ వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బహుజనులకు ఏఐబీఎస్పీ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్న సమయంలో ఆర్డీటీ, సత్యసాయి ట్రస్ట్‌లు ముందుకు వచ్చి ఆదుకున్నాయన్నారు. ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా నిలిపివేయటం సరికాదన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏను వెంటనే పునరుద్ధరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త పరంజ్యోతి, రాజారావు, ఉపాధ్యక్షుడు శ్రీరాములు, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రరావు

మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేయాలి

ఎస్పీ జగదీశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి, మత్తు, ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగానికి అడ్డుకట్ట వేయాలని ఎస్పీ జగదీశ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్సు హాలులో పోలీసు అధికారులతో బుధవారం ఎస్పీ అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, కేసుల నమోదు, ఛేదనల గురించి సర్కిళ్ల వారీగా సమీక్షించి, సీడీ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అతివేగం, నిర్లక్ష్యం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిపై దృష్టి సారించాలన్నారు. బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఫాస్ట్ ట్రాక్ కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, నిందితులను సత్వరమే అరెస్టు చేయడం, దర్యాప్తు సకాలంలో పూర్తి చేయడం, పెండింగ్‌లో ఉన్న కేసులు తగ్గించడం వంటి అంశాల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసాపత్రాలను ఎస్పీ అందజేశారు. అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్, రూరల్ సీఐ శేఖర్, డీటీఆర్బీ విజయభాస్కర్‌గౌడ్, శివగంగాధర్ రెడ్డి, పీసీఆర్ సీఐ దేవానంద్, సీఐలు జయపాల్‌రెడ్డి, ధరణి కిశోర్, క్రాంతికుమార్, ఆర్ఐ పవన్‌కుమార్, ఎస్సై రాంబాబు, కానిస్టేబుల్ రాంబాబు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

అంతర్ జిల్లా క్రికెట్ పోటీలకు అండర్-16 జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కడపలో గురువారం నుంచి జరగనున్న అంతర్ జిల్లా అండర్-16 క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ప్రకటించారు. ఇటీవల అనంత క్రీడా గ్రామంలో ఎంపిక పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ పాటవాలు చూపిన క్రీడాకారులను తుది జట్టుకు ఎంపిక చేశారు. జట్టు వివరాలను జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి ప్రకటించారు. ఆర్.స్వస్తిక్ (కెప్టెన్), ఎన్.సంజయ్‌కుమార్ (వైస్ కెప్టెన్), జి.కౌశిక్ (వికెట్ కీపర్), కె.ఆశిష్, యు.తన్మయ్ కార్తీక్‌రెడ్డి, జేయిడ్ అభినయ్ సాత్విక్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కుశాల్‌సాయి, దేవాంశ్, కిరణ్‌కుమార్, లిఖిత్, సంతోష్, అఖిల్‌కుమార్, నీహార్, కార్తీక్ ఎంపికయ్యారు. శిక్షకుడిగా షోయబ్‌ను నియమించారు. ఎంపికైన జట్టును ఏసీఏ అడ్మిన్ మేనేజరు సాగర్‌చౌదరి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి, పలువురు సభ్యులు అభినందించారు. అంతర్ జిల్లా పోటీల్లో సత్తాచాటి విజేతగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఎంపికైన జట్టు ఇదే..

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు
ANDHRA PRADESH GRAMEENA BANK
(A Government Undertaking Sponsered by Union Bank of India)
HEAD OFFICE: GUNTUR REGIONAL OFFICE: KADIRI
16.07.2025

బంగారు నగల బహిరంగ వేలం నోటీసు

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియ చేయటం ఏమనగా క్రింద కనపరిచిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, రీజనల్ ఆఫీసు-కదిరి పరిధిలోనున్న వివిధ శాఖలలో ఋణ సదుపాయం పొందిఉన్నారు. ఈ వ్యక్తులు తమ ఋణ ఖాతాలలో బాకీ ఉన్న మొత్తాన్ని చెల్లించటంలో విఫలమైనట్లు ఇందుమూలంగా తెలియచేయటం అయినది. ఋణ బకాయి చెల్లింపు గురించి పలుమార్లు మా శాఖ వారు నోటీసులు పంపించినసూ వారి వద్ద నుండి ఎటువంటి స్పందనా లేదు. కావున సదరు వ్యక్తులు ఆయా శాఖలను సంప్రదించి బాకాయి ఉన్న ఋణ మొత్తం, వడ్డీ మరియు ఇతర చార్జీలను తేదీ 28.7.2025 లోగా చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు నగలు విడిపించుకోవలసినదిగా మనవి. లేని యెడల తనఖా పెట్టిన నగలను తదుపరి నోటీసు లేకుండా తేదీ 30.7.2025 నాడు సాయంత్రం 5.00 గంటలకు ఆయా బ్యాంక్ శాఖల ఆవరణలో బహిరంగ వేలం ద్వారా విక్రయించాల్సి ఉంటుందని మరియు ఋణ బకాయి, నోటీస్ ఖర్చులు, ఇతర చార్జీలు, వేలం ద్వారా వచ్చిన ఆదాయం నుండి వసూలు చేయబడతాయని తెలియచేయటం అయినది.

క్ర. సం.	శాఖ	ఋణ తేది	ఋణ ఖాతా సంఖ్య	ఋణ మొత్తం (Rs.)	ఋణ గ్రహీత పేరు మరియు చిరునామా
1	ధర్మవరం మెయిన్	06.06.2024	91184490122	825492/-	కొండరిపల్లి శ్రీరాములు, తండ్రి పేరు రామన్న, ఇంటి నంబరు. 1/172, బియస్ కొట్టాల, ధర్మవరం.
2	గోరంట్ల	31.07.2023	91171323188	76341/-	వి.రాధమ్మ, భర్త పేరు వి.శివప్ప, ఇంటి నంబరు. 4-564, పోలీసు స్టేషన్ దగ్గర, గోరంట్ల

గమనిక: 1 పైన పేర్కొన్న ఖాతాదారులలో ఎవరికైనా ఏ కారణం చేతైనా బ్యాంకు పంపిన నోటీసులు అందని యెడల, అట్టి వారికి ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయటమైనదిగా భావించవలెను.
2. ఖాతాదారులలో ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయటమైనదిగా భావించవలెను.

ఇట్లు: రీజనల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,
Cell: 9490158217, (గోరంట్ల), 9490158209 (ధర్మవరం), ప్రభుత్వ బాలికల కళాశాల ఎదురుగా, బైపాస్ రోడ్, కదిరి

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృత్యువాత

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మండల పరిధిలో బోయకొట్టాల గ్రామ శివారులో అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని యువకుడు మృతదేహం వెలుగులోకి వచ్చింది. 544-డి జాతీయ రహదారిలో బుధవారం ఉదయాన్నే స్థానికులు 30 ఏళ్ల లోపు వయసు ఉన్న గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం పక్కనే జాకీ కంపెనీ డ్రాయర్ పూర్తిగా చిరిగిపోయి ఉంది. చేతిపై ఆంగ్లంలో అల్లుఅర్జున్ పేరుతో పచ్చబొట్టు, ఎస్ అక్షరాలు ఉన్నాయి.

యువకుడి ఆత్మహత్య

మంజునాథ్

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని బాలేపల్లి గ్రామానికి చెందిన రామలింగప్ప, లక్ష్మీదేవిల కుమారుడు మంజునాథ్(30) బుధవారం తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంజునాథ్‌కు కడుపునొప్పి ఎక్కువగా ఉందని ఇంట్లో సరకుల గదిలో ఉరేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు ఏఎస్ఐ రమణ తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి వివాహం కూడా నిశ్చయమైందని, అంతలోనే ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్థులు తెలిపారు.

స్థల వివాదంతో ఆగిన ఉరుసు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని తుంగోడు మలుపు వద్దనున్న షా ఫక్రుద్దీన్ దర్గా ఉరుసు రెండు రోజుల ఉత్సవాలు స్థలం వివాదం కారణంగా మొదటి రోజు బుధవారం నిలిచి పోయాయి. తమ మధ్య నెలకొన్న వివాదంపై స్థానిక దర్గా పీఠాధిపతి జిక్రియ, ఇతర మత పెద్దలు, దర్గా స్థలం యజమాని సుధాకర్‌రెడ్డి, మరికొందరు కలిసి సీఐ రాఘవన్, ఇన్‌ఛార్జి ఎస్సై వెంకటేశ్వర్లు, స్థానిక ఉప తహసీల్దార్ రెడ్డిశేఖర్‌లను కలిసి ఇరువర్గాలు వినతిపత్రాలు అందజేశారు. ఉరుసు నిర్వాహణకు ఉన్నతాధికారులు తమకు అనుమతి ఇచ్చారని మత పెద్దలు చెబుతుండగా, ఈస్థలం సమస్యపై ఇన్‌ఛార్జి తహసీల్దార్ మారుతీ ప్రసాద్‌ను కలిసి విన్నవించాలని రెడ్డిశేఖర్ వారికి తెలియజేశారు. స్థలం సమస్యపై రికార్డుల పరిశీలించనున్న నేపథ్యంలో ఇరువర్గాలు సంయమనం పాటించాలని సీఐ వివరించారు.

పీజీ విద్యార్థి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పీజీ విద్యార్థి ఉన్నట్టుండి మృతి చెందారు. కారణం తెలియరాలేదు. విద్యుదాఘాతమా లేదా ఫిట్సా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఘటనపై విద్యార్థి స్నేహితులు ఆందోళన వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి చెందిన జానా శ్రీకాంత్(22) నెల్లూరుగ్రామీణ మండలంలోని ఓ ఫార్మసీ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. పార్ట్‌టైం కింద నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్నారు. బుధవారం ఆసుపత్రిలో పనిచేస్తుండగా ఉన్నట్టుండి కింద పడిపోయారు. ఫిట్స్ వచ్చిందని ఆసుపత్రిలో పనిచేసే నర్సులు సీపీఆర్ చేశారు. అనంతరం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మృతుని స్నేహితులు ఆసుపత్రికి చేరుకొని ఆందోళన చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఆరోపించారు. ఆసుపత్రి వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

(c) eenadu

పూజలందుకున్న పీర్ల సమూహం

జలధికి తరలిన పీర్లు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గౌడనహళ్లి గ్రామంలో పీర్లకు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. చావిడిలో పీర్లను వివిధ పూలతో అలంకరించి మొక్కులు చెల్లించారు. భక్తులు బొరుగులు, బెల్లం, చక్కెర చదివింపులు చేయించారు. సాయంత్రం పీర్లను జలధికి తీసుకెళ్లారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హిరేతుర్పి ఎస్సీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **స్థానికుడు: లోకేశ్**
సమాధానం: వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **-గౌరమ్మ, సర్పంచి, కలికెర**
సమస్య: ఇటికేపల్లి ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య ఉంది. **స్థానికుడు: నాగరాజు**
సమాధానం: రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తాం. **-అమరీశ్, పంచాయతీ కార్యదర్శి, ముతుకూరు** – న్యూస్‌టుడే, గుడిబండ

సమస్యలకు పరిష్కారం

హిందూపురం అర్బన్: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' కింద వార్తలు ఇవ్వడంతో సంబంధిత అధికారి స్పందించారు. ప్రధానంగా పట్టణంలోని పరిగి రోడ్డు నుంచి బెంగళూరు రోడ్డుకు వెళ్లే రహదారిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. తపాలా కార్యాలయానికి వెళ్లే రహదారి నుంచి సూరప్పకుంటకు వెళ్లే రహదారిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. వీటికి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువలను శుభ్రం చేయించారు.

పురంలో పాఠశాల విద్య బలోపేతం

నూతనంగా 13 ఉన్నత పాఠశాలల ఏర్పాటు

మదర్ థెరిసా పాఠశాల

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే : దాదాపు రెండు లక్షల జనాభా ఉన్న హిందూపురంలో నాలుగు దశాబ్దాల కిందట ఏర్పాటైన 8 ఉన్నత పాఠశాలలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు. దశాబ్దాలుగా విద్యారంగం గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో నూతన పాఠశాలల ఏర్పాటు ప్రైవేట్ రంగంలో మాత్రమే కొనసాగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టడం, ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవ చూపడంతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా హిందూపురం నియోజకవర్గంలోని 13 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. అన్ని పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించారు.

భరోసా కల్పిస్తూ..

● శ్రీ సత్యసాయి జిల్లాలో 31 ఉన్నత పాఠశాలలుగా మార్పు చెందగా, వీటిలో ఏకంగా 13 పాఠశాలలు హిందూపురానికి సంబంధించినవే కావడం విశేషం. పట్టణంలో 8 ఉన్నత పాఠశాలలు ఉంటే, ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా మరో 8 ఉన్నత పాఠశాలలు ఏర్పాటు కావడం సంతోషాన్ని కలిగించే అంశం.

● హిందూపురం మున్సిపాలిటీ ఏర్పడి 105 ఏళ్లు దాటింది. ఇప్పటిదాక ఇక్కడ స్థానిక చిన్న మార్కెట్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, నాలుగు మున్సిపల్ ఉన్నత పాఠశాలలు మాత్రమే ఏర్పాటయ్యాయి. వాటికి అదనంగా నాలుగు మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చారు.

● జడ్పీ, మండల పరిషత్‌ల ఆధీనంలో నడుస్తున్న మేళాపురం, ఆర్టీసీ కాలనీ, చౌడేశ్వరీ కాలనీల్లోని నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించారు.

ఉర్దూకు ప్రాధాన్యమిస్తూ..

● హిందూపురంలో ఒకే ఒక్క ఉర్దూ ఉన్నత పాఠశాల అందుబాటులో ఉండేది. దీంతో అందరూ అక్కడే చేరుతున్నారు. వసతులు లేకపోయినా ఏకంగా 700 మంది చదువుతున్నారు. దీంతో ఉర్దూ విద్యార్థుల కోసం నూతనంగా రెండు ఉన్నత పాఠశాలలు ఏర్పాటయ్యాయి.

● హిందూపురం గ్రామీణ మండలంలో 8 ఉన్నత పాఠశాలలు ఉండగా, తాజాగా మణేసముద్రం, గొల్లాపురం గ్రామాల్లో ఏర్పాటు చేయడంతో వాటి సంఖ్య 10కి చేరింది. లేపాక్షి మండలంలో 8 ఉన్నత పాఠశాలలు ఉంటే తిలక్‌నగర్, మైదుగోళం గ్రామాల్లో నూతనంగా ఉన్నత పాఠశాలలను మంజూరు చేశారు. చిలమత్తూరు మండలంలో 6 ఉన్నత పాఠశాలలు అందుబాటులో ఉండగా, నూతనంగా వెంకటాపురంలో ఏర్పాటు చేశారు. 13 ఉన్నత పాఠశాలల్లోనే ఏకంగా 2వేల మంది దాక విద్యార్థులు ఉన్నారు.

మడకశిరను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర నగర పంచాయతీలో నాలుగేళ్లుగా వైకాపా పాలకులు అవినీతిని ప్రోత్సహించి అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ముందు నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ నరసింహరాజా, వైస్ ఛైర్‌పర్సన్ ప్రభావతిలను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర నగర పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పట్టణంలోని గుంతలమయంగా ఉన్న అన్ని రోడ్లను నూతనంగా తారు రోడ్లు వేయించామన్నారు. మడకశిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తి, సింగిల్ విండో ఛైర్మన్ నరేశ్‌కన్నా, తెదేపా జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్, మండల కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్థల వివాదంపై విచారణ

బాధితురాలితో మాట్లాడుతున్న తహసీల్దారు ఉదయశంకర్‌రాజు

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని దొడగట్ట గ్రామంలో ఇరువురి మధ్య నెలకొన్న స్థల వివాదంపై తహసీల్దారు ఉదయశంకర్‌రాజు సందర్శించి విచారణ చేపట్టారు. గ్రామ కంఠానికి చెందిన సర్వేనంబరు 228లో ఇళ్ల మధ్య ఉన్న అర సెంటు ఖాళీ స్థలానికి అప్పట్లో అధికారులు ఇమాంబీతో పాటు మరో వ్యక్తికి కూడా పట్టాలు మంజూరు చేసిన ధ్రువపత్రాలను ఆయన పరిశీలించారు. గతంలో ఈ స్థల వివాదంపై కేసులు పెట్టుకుని కోర్టు వరకు వెళ్లారు. ఇమాంబీకి చెందిన స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఆక్రమించడానికి యత్నిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. స్థలాన్ని వదిలి పెట్టాలని ఆమెకు అధికారులు సూచించారు. అనంతరం స్థానిక సచివాలయం వద్ద అప్పట్లో పేదలకు కేటాయించిన వాటిలో ఖాళీగా ఉన్న స్థలాన్ని గుర్తించి ఆమెకు కేటాయించి పట్టా మంజూరు చేయాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఆయన వెంట వీఆర్వోలు, సర్వేయర్లు ఉన్నారు.

ద్విచక్రవాహనాల ఢీ.. ఒకరికి గాయాలు

కొడికొండ చెక్‌పోస్టు (చిలమత్తూరు): కొడికొండ చెక్‌పోస్టు వద్ద పెట్రోల్ బంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... చిలమత్తూరు బీసీకాలనీకి చెందిన నిఖిల్ సొంత పనుల నిమిత్తం గోరంట్లకు ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. మరవకొత్తపల్లి బీసీకాలనీకి చెందిన రామాంజనేయులు కొడికొండ చెక్‌పోస్టుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మరవకొత్తపల్లి బీసీకాలనీకి బయలుదేరారు. ఈ రెండు వాహనాలు ఎదురుపడి బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో నిఖిల్ తలకు తీవ్ర గాయాలయ్యాయి.

కేసుల్లో మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోండి

పెనుకొండ కోర్టు నుంచి ప్రదర్శనగా వెళుతున్న న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ టి.వాసుదేవన్, జడ్జీలు బుజ్జప్ప, రాకేశ్, తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే : వివిధ కేసులకు సంబంధించి 90 రోజుల మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ టి.వాసుదేవన్ కోరారు. బుధవారం స్థానిక కోర్టు వద్ద నుంచి పట్టణంలోని అంబేడ్కర్ కూడలి వరకు జడ్జిలు, న్యాయవాదులు, కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమానికి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు బుజ్జప్ప, రాకేశ్, ఎంపీడీవో నరేశ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

చిలమత్తూరు, న్యూస్‌టుడే : జులై 27, 28న కదిరిలో నిర్వహించనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాల ప్రతినిధులతో పాటు రాష్ట్రస్థాయి నాయకులు హాజరయ్యే ఈ మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించే వేదికగా సభలు నిలవనున్నాయి. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు సిద్ధారెడ్డి, మండల కార్యదర్శి వెంకటేశ్, రామచంద్ర, సుధాకర్, నాగరాజు, నారాయణప్ప, మంజు, అశ్వర్థరెడ్డి, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు

దస్త్రాలు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

పెనుకొండ, న్యూస్‌టుడే : స్థానిక ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల్లో మూల ధ్రువీకరణ పత్రం లేకుండా విక్రయిస్తున్న రూ.13.127 లక్షలు విలువ చేసే 46 క్వింటాళ్ల విత్తనాల అమ్మకాలను విజిలెన్స్ అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువులు, విత్తన దుకాణాల్లో వ్యవసాయశాఖ పెనుకొండ ఏడీఏ శివకుమార్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎం.కృష్ణ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా దుకాణదారులను మాట్లాడుతూ దుకాణదారులు స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, మందులు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని, రోజువారీ అమ్మకపు వివరాలను ఈపోస్ మిషన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో చందన తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యం

కరపత్రం అందజేస్తున్న రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

నల్లరాళ్లపల్లి (చిలమత్తూరు), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తోందని రెవెన్యూశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కర్ణాటక రాష్ట్రం దేవనహళ్లి విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి రోడ్డుమార్గంలో కారులో కోడూరు పంచాయతీ నల్లరాళ్లపల్లి గ్రామానికి చేరుకున్నారు. హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారథి, నియోజకవర్గ, మండల తెదేపా నాయకులు మంత్రికి పూలహారాలు, శాలువాలతో సత్కరించారు. తెదేపా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి, ఎంపీ, నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిశ్రమల స్థాపనకు అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. టేకులోడు గ్రామంలో పరిశ్రమల కోసం రైతులతో మాట్లాడి భూములు సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. అక్కడి గ్రామస్థులు గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని విన్నవించారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, వీరయ్య, మండల తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రఘువీరారెడ్డికి కరపత్రం అందజేస్తున్న జీబీపాళ్యం పంచాయతీ తెదేపా నాయకులు

జీబీపాళ్యంలో 'సుపరిపాలన తొలి అడుగు'

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం జీబీపాళ్యం పంచాయతీలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఇందులో భాగంగా నీలకంఠాపురం గ్రామంలో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డికి కరపత్రం అందజేసి సుపరిపాలనపై అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ తెదేపా అధ్యక్షుడు ఎన్.రవి, ఉపాధ్యక్షుడు రంగేగౌడు, యూనిట్ కన్వీనర్ ఆర్.ఆనంద్, ఆర్.రాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు

ఎస్ఎస్‌గుండ్లులో ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

గుడిబండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప పేర్కొన్నారు. ఎస్ఎస్ గుండ్లు, మందలపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సంక్షేమ పథకాలను వివరించారు. ఉపసర్పంచి మాజీ కమిటీ చైర్మన్ శివకుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొడిగెనహళ్లి (పరిగి): ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పరిగి, పెద్దరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పెద్దరెడ్డిపల్లిలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు.

సోమందేపల్లి: పేదలకు సంక్షేమ పథకాలు అమలు, రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మద్దిలేటి, బూత్ కన్వీనర్ బాబయ్య, నాయకులు హేమంత్, గంగాధర్ తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నబాబయ్యపల్లి, సోమందేపల్లిలోని బాలాజీనగర్, వివేకానంద నగర్ కాలనీల్లో స్వపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

రొళ్ల, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని నరసింహస్వామి ఆలయం వెనక భాగంలో ప్రమాదకరంగా ఉన్న ఐరన్ స్తంభాన్ని విద్యుత్తు అధికారులు బుధవారం తొలగించారు. శనివారం ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆప్రాంత వాసులు ఐరన్ విద్యుత్తు స్తంభం మురుగు కాలవ వద్ద ఉండటంతో విద్యుత్తు సరఫరా అవుతోందని తెలపడంతో ఏఈ నిజాముద్దీన్‌ను చరవాణిలో మాట్లాడుతూ స్తంభాన్ని వెంటనే తొలగించాలని ఆదేశించారు. స్పందించిన విద్యుత్తు సిబ్బంది ఐరన్ స్తంభాన్ని తొలగించి సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

పరిగి: మండలంలోని పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేయించాలని డీపీవో సమత మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. డీపీవో సమత బుధవారం మండల పరిధిలోని పి.నరసాపురంలో, పరిగిలో పర్యటించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. పరిగిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో డీపీవో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రెడ్డప్ప, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చౌక బియ్యం పట్టివేత

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని అమ్మవారిపల్లి వద్ద 44వ జాతీయ రహదారి పై మంగళవారం పోలీసులు తనిఖీల్లో పట్టుబడిన 60బస్తాల రేషన్‌బియ్యాన్ని బుధవారం పోలీసుల పెనుకొండ సీఎస్‌డీటీ ప్రభావతికి అప్పగించారు. బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న సోము, ముత్యాలప్పలను అరెస్టు చేసి, బొలెరోవాహనం సీజ్ చేసి కేసునమోదు చేసినట్లు కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్ ఎస్సై రాజేశ్ వివరించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు తీరుపై పరిశీలన

గ్రామ ప్రజలతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకుంటున్న రామాంజనేయులు, శ్రీనివాసులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2025లో భాగంగా కేంద్ర బృందం సభ్యులు రామాంజనేయులు, శ్రీనివాసులు బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పథకాల అమలు తీరు, పాఠశాలల్లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. మండలంలోని మెళవాయి, జక్కేపల్లి, యూ.రంగాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశీలించారు. పంచాయతీలోని సంపద తయారీ కేంద్రం, గ్రామాల్లో పరిశుభ్రత, 2018లో పంచాయతీకి మంజూరైన 16 వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. సర్పంచి రంగనాథ్, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థరెడ్డి, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు ఎంపిక

పెనుకొండ, న్యూస్‌టుడే : మండలంలోని గుట్టూరు జడ్పీఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసిన ఉషశ్రీ 577, మౌనశ్రీ 569, జాహ్నవిరాయల్ 569 అత్యధికంగా మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం నాగార్జునుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు

గుడిబండ, న్యూస్‌టుడే : మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వీరనరేశ్ పేర్కొన్నారు. మండలంలోని హిరేతుర్పి, కేఎన్‌పల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న పంటలో వ్యాప్తి చెందుతున్న తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలపై వివరించారు.

లక్ష్యంపై.. నిర్లక్ష్యం

గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్లకు నీరు నింపే వారే కరవయ్యారు. రైతులు పశువుల తాగునీటి కోసం పడుతున్న అవస్థలను గుర్తించిన కూటమి ప్రభుత్వం మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 309 నీటి తొట్లను నిర్మించారు. దాదాపు 60 శాతం వరకు ఎక్కడా నీటిని నింపలేదు. ఏపీడీ శివానందనాయక్ మాట్లాడుతూ నీటి తొట్టెలకు నీరు నింపనున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

నిరుపయోగంగా ట్యాంకు

బుళ్లసముద్రం గ్రామంలోని ఎస్సీకాలనీలో తాగునీటి కోసం నిర్మించిన ఉపరితల ట్యాంకు నిరుపయోగంగా మారింది. గతంలో ట్యాంకు నీటితో కాలనీ ప్రజల దాహం తీరేది. ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవడంతో నీరు నింపినా కారుతోందని స్థానిక ప్రజలు తెలిపారు. ట్యాంకుకు మరమ్మతు చేపట్టి నీటిని నింపాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ ట్యాంకుకు మరమ్మతులు చేయించి నీటిని నింపుతామని తెలిపారు.

–న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

పట్టణ వీధుల్లో మట్టి దారులు

ప్రజలకు తప్పని పాట్లు

సడ్లపల్లి నుంచి ఎన్టీఆర్‌కాలనీకి వెళ్లే రోడ్డులో తేలిన కంకర

పురపాలక సంఘం	: హిందూపురం
కాలనీలు	: సడ్లపల్లి, ఎన్టీఆర్‌కాలనీ
నివాసగృహాలు	: 1234
జనాభా	: 4948 మంది

హిందూపురం గ్రామీణం, అర్బన్, న్యూస్‌టుడే : హిందూపురం పట్టణ పరిధిలోని ఎస్.సడ్లపల్లి, ఎన్టీఆర్‌కాలనీల్లో ఇప్పటికీ కంకర తేలిన మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. సిమెంటు రోడ్ల నిర్మాణం కోసం జనం ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఆయా కాలనీలు మున్సిపాలిటీలోకి చేరి 20 ఏళ్లవుతున్నా ఎప్పుడో 15 ఏళ్ల కిందట వేసిన సిమెంటు రోడ్లు మినహా ఇటీవల కాలంలో కొత్తగా వేసినవి లేవు. తాత్కాలిక ఉన్న మట్టిరోడ్లు కూడా ప్రస్తుతం దెబ్బతిని కంకరరాళ్లు పైకితేలాడుతూ గుంతలు ఏర్పడ్డాయి. వర్షం వస్తే చాలు రోడ్లన్నీ బురదమయమై వాహనాల రాకపోకలకే కాదు కనీసం పాదచారులు కూడా సక్రమంగా నడవలేని పరిస్థితి నెలకొంది. ఆ పన్ను ఈ పన్ను అంటూ ముక్కుపిండి వసూళ్లు చేసే అధికారులు, పాలక వర్గం సభ్యులు కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

ఏ కాలనీకి వెళ్లినా.. అంతే!

సడ్లపల్లి నుంచి ఎన్టీఆర్‌కాలనీకి, వస్త్ర పరిశ్రమ మీదుగా వెళ్లే మార్గం, ఎన్టీఆర్ కాలనీలో సాయిబాబా ఆలయానికి వెళ్లే మార్గాలన్నీ మట్టిరోడ్లే. కనీసం నడవడానికి సైతం ఏమాత్రం అనుకూలంగా లేవు.

● శివారు ప్రాంతాల్లో సిమెంటు కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్లపై చేరుతోంది. ఈ కారణంగా దుర్వాసన ఎక్కువై దోమల బెడద తీవ్రంగా ఉంది. చాలా వీధుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. కుళాయిలకు నీరు సక్రమంగా రావడం లేదు. చెత్త వేయడానికి కుండీలు లేవు. పందుల స్వైర విహారంతో జనం ఇబ్బంది పడుతున్నారు.

పరిశీలించి చర్యలు చేపడతాం

కాలనీలు పరిశీలించి సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వచ్చిన నిధులతో వార్డుల వారీగా సమస్యను గుర్తించి వెచ్చిస్తున్నాం. సిబ్బందిని అప్రమత్తం చేసి పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుచేస్తాం. పందుల యాజమానులకు నోటీసులు జారీ చేస్తాం.
-మల్లిఖార్జున, మున్సిపల్ కమిషనర్

ఉపాధిహామీ ఏపీడీగా శివానందనాయక్

మడకశిర గ్రామీణం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడీగా శివానందనాయక్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఇన్‌ఛార్జి ఏపీడీ లక్ష్మీనారాయణ హిందూపురం సీడీసీఎల్ఆర్‌సీ కార్యాలయానికి వెళ్లారు. హిందూపురం ఏపీడీగా పని చేస్తున్న శివానందనాయక్ మడకశిర రెగ్యులర్ ఏపీడీగా వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వేగవంతమయ్యేందుకు చర్యలు చేపడతామన్నారు.

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

రొద్దం: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే అనుకున్న లక్ష్యానికి చేరుకోవచ్చని, తద్వారా మంచి గుర్తింపు వస్తుందని తహసీల్దారు ఉదయశంకర్‌రాజు పేర్కొన్నారు. బదిలీపై కదిరికి వెళ్తున్న మండల సర్వేయర్ మైనుద్దీన్‌ను రొద్దం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆయనకు అధికారుల, సిబ్బంది కలిసి సత్కరించారు. పరిగి నుంచి రొద్దానికి ఇటీవల బదిలీపై వచ్చిన డిప్యూటీ సర్వేయర్ కవితను అభినందించారు. తెదేపా సీనియర్ నాయకులు చిన్నప్పయ్య, చంద్రమౌళి, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, రీసర్వే ఉపతహసీల్దారు చంద్రశేఖర్, గ్రామ సర్వేయర్లు సురేశ్, శంకర్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

సంస్కృతీసంప్రదాయాలపై అవగాహన అవసరం

గోరంట్ల: గ్రామీణ ప్రాంతాల్లో సాయంత్రం వేళ చిన్నపిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి వేదవ్యాస్ పేర్కొన్నారు. గుమ్మయ్యగారిపల్లిలోని మారెమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించిన ఏకల్ అభియాన్ సంభాగ్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ పూజారి దేవరాజ్, ప్రసాద్, రామాంజనేయులు, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

ఇస్లాంపురం సింగిల్‌విండో అధ్యక్షుడిగా పోతిరెడ్డి

సత్కారం అందుకున్న పోతిరెడ్డి, డైరెక్టర్లు ఆదిశేషు, గోపాల్

పెనుకొండ, న్యూస్‌టుడే : స్థానిక ఇస్లాంపురం సింగిల్ విండో అధ్యక్షుడిగా పోతిరెడ్డి, డైరెక్టర్లుగా ఆదిశేషు, గోపాల్ బుధవారం ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ ఈశ్వర్‌ప్రసాద్, పార్టీ శ్రేణులు వారిని శాలువా, పూలహారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు త్రివేంద్రనాయుడు, సూర్యనారాయణ, చిన్నవెంకటరాముడు, రామకృష్ణ, సోమశేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలి

సోమందేపల్లిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంత కరవు జిల్లా పేదలకు కల్పతరువుగా నిలిచిన ఆర్డీటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్‌సీఆర్ఏ నవీకరించాలని కోరుతూ మండలంలోని చల్లాపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బుధవారం విద్యార్థులు పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఉప కార్యాలయం వరకు గ్రామ దళిత నాయకుడు ఈశ్వర్ ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ప్రదర్శన చేపట్టారు. అనంతరం గ్రామ సచివాలయం ఎదుట మానవహారం ఏర్పాటు చేసి, తపాలా పెట్టెలో పోస్ట్ కార్డులు వేశారు.

గోరంట్ల: ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని బుధవారం గోరంట్లలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఈసందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల వద్ద నుంచి తపాలా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తపాలాపెట్టెలోకి పోస్టు కార్డులు వేశారు. సుదర్శన్‌నాయుడు, నటరాజ్, చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం కొనసాగింది.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ఆర్డీటీ సంరక్షణకు పోస్టుకార్డుల ఉద్యమం

తలుపుల, న్యూస్‌టుడే: ఆర్డీటీని రక్షించుకుందాం.. 'పేదల అభివృద్ధికి ముందడుగు వేద్దాం'అంటూ సీపీఐ ఆధ్వర్యంలో తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వానికి 12 వందల పోస్టుకార్డులు పంపించారు. సంస్థకు విదేశాల నుంచి దాతలిచ్చే నిధులు రాకుండా ఆపేయడంతో పేదలకు అందాల్సిన సేవా కార్యక్రమాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏను తొలగించి సంస్థకు నిధులు వచ్చేలా చూడాలని కోరుతూ విద్యార్థులతో తలుపుల ప్రధాన వీధుల్లో ప్రదర్శన చేశారు. అనంతరం పోస్టాఫీసుకు వెళ్లి కార్డులు వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సంస్థకు నిధులు వచ్చేలా చూడాలని కోరారు. సీపీఐ నాయకుడు రమణ, ఆర్డీటీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేత్రాలు దానం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని యాదవ వీధికి చెందిన వెల్లుమదుగు ఆంజనేయులు నేత్రాలను బుధవారం కుటుంబ సభ్యులు దానం చేశారు. అనారోగ్యంతో మృతిచెందిన విషయం యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులకు తెలియడంతో అవగాహన కల్పించగా ముందుకొచ్చారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కుళ్లాయప్ప, సాంకేతిక నిపుణులు రాఘవేంద్ర, షేక్ సికిందర్ నేత్రాలను సేకరించారు. యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాసులు, డా. సుబ్బారావు, లోకేశ్ పాల్గొన్నారు. మండలంలోని గొట్లూరుకు చెందిన బండ్ల నారాయణ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. నారాయణ నేత్రాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కుళ్లాయప్ప, సాంకేతిక నిపుణులు రాఘవేంద్ర నేత్రాలు సేకరించారు. విశ్వదీప సేవా సంస్థ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సంఘం మండల కమిటీ ఎన్నిక

తనకల్లు, న్యూస్‌టుడే: రైతు సంఘం మండల కార్యదర్శిగా ప్రభాకర్‌నాయక్, అధ్యక్షుడిగా నాగేంద్ర నాయుడును బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, అధ్యక్షుడు హరి ఆధ్వర్యంలో తనకల్లులో సమావేశమైన నాయకులు 20 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అపరిశుభ్రత తొలగింపు

కదిరి పట్టణం: కదిరి పట్టణం నిజాంవలి కాలనీలోని ఎన్టీఆర్ ఆరోగ్య కేంద్రం సమీపంలోని నీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రంగా ఉన్న విషయమై 'ఈనాడు'లో మంగళవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ అధికారులు బుధవారం ట్యాంకు చుట్టూ పేరుకుపోయిన మురుగు, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు.

ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడి నియామకం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం గొల్లొల్లచెరువు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా కొండమనాయునిపాళ్యం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు నాగూరి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మండల కన్వీనర్ చెన్నకేశవులుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారినా కార్మికులకు వేతనాల చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 9వ తేదీ నుంచి జీతాల కోసం ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపి నిరసన వ్యక్తం చేశారు. నీటి సరఫరా కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డుకు ముళ్లకంచె వేయడం దారుణం

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని సుబ్బరావుపేట గ్రామాన్ని బుధవారం ఎస్సీ జనసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుళ్లాయప్ప, సంఘం నాయకులు సందర్శించారు. ఎస్సీ కాలనీలో పర్యటించి ఇటీవల జరిగిన ఘటనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. మొహర్రం సందర్భంగా అగ్నిగుండం వద్ద డప్పు వాయిస్తున్న చిన్న గంగన్నపై దాడి చేయడమే కాక మరుసటి రోజు పీర్ల ఊరేగింపునకు రాకుండా రహదారిపై ముళ్ల కంచె వేయడం దారుణమన్నారు.

'కార్మికుల హామీలు నెరవేర్చాలి'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: గత 21 రోజులుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపడుతున్న దీక్షను బుధవారం సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. జీవో నంబరు 36 ప్రకారం వేతనాలు అందజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, విధుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. సీఐటీయూ మండల కోకన్వీనర్ అయూబ్‌ఖాన్, యూనియన్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలి

రామగిరి, న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని తెదేపా నాయకుడు పరిటాల శ్రీరామ్ తెలిపారు. బుధవారం రామగిరిలోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. మండలాలు, పంచాయతీల వారీగా ఎన్ని కుటుంబాలను కలిశారని ఆరా తీశారు. కొన్నిచోట్ల 90 శాతం పూర్తి చేయడంతో వారిని అభినందించారు. కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రామ్మూర్తినాయుడు, సుధాకర్‌నాయుడు, ముత్యాల్‌రెడ్డి, సుధాకర్, శివకుమార్, ఆవుల ముత్యాలప్ప, మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● 'సుపరిపాలనలో తొలిఅడుగు, ఇంటింటికీ తెదేపా' కార్యక్రమంలో భాగంగా బుధవారం తెదేపా నాయకులు, బూత్ కన్వీనర్లు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఇంటికి వెళ్లారు. ప్రభుత్వ పనీతరుపై వారి అభిప్రాయాలు తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేశారు.

దుకాణాల అద్దె వసూళ్లలో నిర్లక్ష్యం

● రూ.లక్షల్లో పేరుకుపోయిన బకాయిలు ● పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

కదిరిలోని కూరగాయల మార్కెట్ వద్ద దుకాణాలు

కదిరి, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలికలకు దుకాణాల అద్దెలతోనూ రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది. అయితే వసూలు చేయడంలోనే మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పన్నులు, అద్దెల వసూళ్లకు ప్రత్యేకంగా రెవెన్యూ విభాగం ఉంది. పన్నుల వసూళ్లకు చేపట్టే ప్రచారానికి నిధులు కూడా కేటాయిస్తున్నారు. అయినా వ్యాపార దుకాణాల అద్దె వసూలు చేయటాన్ని విస్మరిస్తున్నారు. దీంతో రూ.లక్షల్లో బకాయిలు పేరుకుపోయాయి. అసలు వ్యక్తులు కాకుండా వేరొకరికి అధిక మొత్తాలకు అద్దెకు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. అయినా అధికారులు కనీస స్పందన చూపకపోవడం గమనార్హం. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపి అక్రమాలను అరికట్టి అద్దె వసూళ్లకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

● కదిరి పురపాలికలో అద్దెల వసూలు అధ్వానంగా మారాయి. మూడోవంతు గదులకు బకాయిలు ఉన్నట్లు రెవెన్యూ విభాగం సిబ్బందే అంటున్నారు. నిబంధనల మేరకు అద్దెలు వసూలు చేయటం లేదు. గదులు పొందిన వ్యక్తులు కొందరు మృతిచెందడం బకాయిలుగా మారాయి. బకాయి పెద్ద మొత్తంలో పేరుకుపోవటంతో కట్టకుండా మొండికేశారు. కొన్ని గదులకు పూచీకత్తుగా నకిలీ పత్రాలు పెట్టి అద్దె చెల్లించకుండా మూసేశారు. ఇతరులకు అద్దెకు ఇవ్వటం వంటి పలు అంశాలపై కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రశ్నించారు. ఇప్పటికే రెండు వారాలు గడిచినా ఎలాంటి చర్యలు కనిపించలేదు. దీనిపై ఇన్‌ఛార్జి కమిషనర్ సాయిప్రసాద్‌ను వివరణ కోరగా.. రెవెన్యూ విభాగం సిబ్బందితో మాట్లాడి అద్దెలు వసూలు చేసేలా సూచిస్తామని తెలిపారు.

మున్సిపాలిటీ	కదిరి	ధర్మవరం
గదుల సముదాయాలు	5	11
గదులు	72	99
అద్దె చెల్లించనివి	25	62
బకాయి (లక్షలు)	20	15

ధర్మవరం పురపాలికలో సగానికి మించి గదుల బకాయిలు వసూలు కాకపోవటం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. బకాయిలు రూ.లక్షల్లో పేరుకుపోతున్నాయి. అద్దె వసూలులో కఠినంగా వ్యవహరిస్తే రాజకీయ నాయకుల సిఫార్సులతో ఒత్తిళ్లకు పాల్పడుతున్నారు. మొండిబకాయి దారులను ఖాళీ చేయించడం, వేలానికి ఇవ్వడం లేదా అంశం నెలకొంది. మున్సిపల్ అధికారులు చొరవ చూపకపోవటంతో అద్దెలు బకాయిలుగా మారుతున్నాయి. ఈ విషయంపై కమిషనర్ ప్రమోద్‌కుమార్‌ను వివరణ కోరగా.. బకాయిదారులకు నోటీసులు ఇచ్చామన్నారు. గడువులోపు పూర్తిస్థాయి బకాయిలన్నింటినీ వసూలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM to 1 PM)

పుట్టపర్తి: 80085 73039, కదిరి: 80085 73033, ధర్మవరం: 99596 98222

సమస్య: ఈదులపల్లి శివారులో వీధిదీపాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. రాత్రివేళల్లో భయాందోళనకు గురవుతున్నాం. - **హరి**

సమాధానం: పరిశీలించి, ఏర్పాటు చేయిస్తాం. - **ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: ముదిగుబ్బలోని దొరిగల్లు రోడ్డు, టీచర్స్ కాలనీలో విద్యుత్తు తీగలు తక్కువ ఎత్తులో ఉన్నాయి. నివాసాలకు ఆనుకుని స్తంభాలు, తీగలు ఏర్పాటు చేయడంతో మిద్దెపైకి మెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశముంది. - **క్రాంతికుమార్**

సమాధానం: పరిశీలించి, తీగల ఎత్తు పెంచుతాం.

సమస్య: ముదిగుబ్బలోని గేట్‌కొట్టాలకు వెళ్లేమార్గంలో జాతీయ రహదారి పక్కన విద్యుత్తు నియంత్రిక తక్కువ ఎత్తులో ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా పెనుప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు.- **ప్రవీణ్‌కుమార్**

సమాధానం: దిమ్మె ఎత్తుపెంచి నియంత్రిక ఏర్పాటు చేస్తాం. (పై రెండు సమస్యలకు విద్యుత్తు శాఖ ఏఈ శివతేజ సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, ముదిగుబ్బ

సమస్య: కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ సున్నపుగుట్టతండా సమీపంలోని సీపీఐ కాలనీ శివారు ప్రాంతాల్లో గత కొన్ని నెలలుగా వీధిదీపాలు వెలగడం లేదు. - **రంగమ్మ**

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

సమస్య: సున్నపుగుట్టతండా పాఠశాల సమీపంలోని వీధుల్లోని ఇళ్లలో నీరు రహదారిపైకి చేరి అధ్వానంగా తయారైంది. నీరు బయటకు వదలకుండా చర్యలు తీసుకోవాలి. - **రవి నాయక్**

సమాధానం: నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకుంటాం. (పై రెండు సమస్యలకు కుమ్మరవాండ్లపల్లి ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

అర్హులకు సంక్షేమ పథకాలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సాయినగర్‌లో బైరాపురం సర్పంచి రవికుమార్ ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక తెదేపా నాయకులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సంక్షేమ పథకాల అమలును తెలుసుకునేందుకు ఇంటింటికీ వెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు అందించారు. అనంతరం నారాయణపురం, కమ్మవారిపల్లి గ్రామాల్లో జరిగిన జాతరలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం నియోజకవర్గంలో అర్హులైన పేదలు, చేనేత కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మాణాలు చేపట్టేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ధర్మవరంలో మంత్రి సత్యకుమార్‌యాదవ్ నిర్వహించిన పాదయాత్ర, తాను పాల్గొన్న సుపరిపాలన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరించాలని సూచించారు. గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన పొరపాట్ల వల్ల ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆగిన నిర్మాణాలు లబ్ధిదారులు పూర్తి చేసే విధంగా చూడాలని తెలిపారు. సమావేశంలో తహసీల్దారు సురేశ్, గృహనిర్మాణ శాఖ డీఈ శంకర్‌లాల్, పురపాలక ఆర్ఐ శివకుమార్, టీపీవో అలివేలమ్మ, విజయ్‌భాస్కర్, టిడ్కో ప్రతినిధి తిరుమని తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

కొండకు తరలిన నారసింహ ప్రతిమలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ఓబుళ లక్ష్మీనరసింహస్వామి ప్రతిమలను ఆలయ కాపులు, కమిటీ సభ్యులు బుధవారం కొండకు తరలించారు. తొలి ఏకాదశిని పురస్కరించుకుని కొండ నుంచి తీసుకువచ్చిన స్వామి ప్రతిమలను బ్రహ్మోత్సవాల అనంతరం 11 రోజుల తరువాత కొండకు తీసుకెళ్లారు. ప్రత్యేక వస్త్రాలలో స్వామివారి ప్రతిమలను ఉంచి గ్రామంలో ఊరేగిస్తూ కొండకు ప్రదర్శనగా వెళ్లారు. కొండ వద్ద ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేసి, గుహలో భద్రపరిచారు.

జలధికి తరలిన పీర్లు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కోడేకండ్లలో బుధవారం పెద్ద, చిన్న ఖాసీం స్వాములు గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు చక్కెర చదివించారు. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం చేశారు. అనంతరం పీర్లను జలధికి తరలించారు.

అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న పీర్లు

రస్తా సమస్య పరిష్కారానికి వినతి

ముదిగుబ్బ: మండలంలోని మర్తాడులో గత కొన్నినెలలుగా నెలకొన్న రస్తా సమస్యను పరిష్కరించాలని బుధవారం రైతులు, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తహసీల్దారు నారాయణ స్వామికి వినతిపత్రం అందించారు. గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకోవడంతో సుమారు 250 మంది రైతులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

'ప్రభుత్వ విద్యాలయాల రూపురేఖలు మారుస్తాం'

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యాలయాల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి కస్తూర్బా విద్యాలయంలో సర్వశిక్షలో భాగంగా రూ.1.60 కోట్లతో చేపట్టిన జూనియర్ కళాశాల అదనపు తరగతి భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుధవారం భూమిపూజ చేశారు. విద్యాలయంలోని సమస్యలపై ఆరా తీశారు. ఆ తర్వాత వెంకటాంపల్లి గ్రామంలో రాయితీపై మంజూరైన డ్రోన్ యంత్రాన్ని రైతుకు అందజేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ బాలకృష్ణుడు, ఎంఈఓలు మున్వర్‌బాషా, ప్రసన్నకుమార్, ఎస్ఓ సువర్ణ, తెదేపా నాయకులు ఎల్ నారాయణచౌదరి, ముత్యాలరెడ్డి, అమరేంద్ర, మార్కెట్‌యార్డు డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పిద్దాం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: సులభంగా కేసుల పరిష్కారంతో పాటు కక్షిదారులకు అనుకూలమైన మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పిద్దామని కదిరి సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం దేశం కోసం నినాదంలో భాగంగా బుధవారం కదిరిలో అవగాహన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు జయలక్ష్మి, లోకనాథం, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

ధర్మవరం: మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి ముందుకు రావాలని.. అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం - దేశం కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వరరావు, జూనియర్ డివిజన్ జడ్జి నందిని, న్యాయవాదులు పాల్గొన్నారు.

కదిరి పట్టణం: ప్రదర్శనలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

ధర్మవరం: ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వరరావు, న్యాయవాదులు

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై క్లాప్ మిత్ర, పంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కదిరి డివిజన్ డీఎల్‌పీవో వెంకటరత్నం సూచించారు. బుధవారం మండలంలోని మొటుకుపల్లి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవడంతో చెత్త సేకరణ ప్రణాళిక మేరకు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో పోలప్ప, ఈవోఆర్డీ శకుంతల, మాజీ సర్పంచి చంద్ర, జయచంద్ర, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఉట్ల పరుష

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం చిగిచెర్లలో మొహర్రం సందర్భంగా ఉట్ల పరుష నిర్వహించారు. గ్రామంలో ఆనవాయితీగా మౌలాలీ పీరును ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. పీర్ల చావిడి వద్ద ఏర్పాటు చేసిన ఉట్లమాను ఎక్కేందుకు యువకులు పోటీ పడ్డారు. మతసామరస్యానికి ప్రతీకగా గ్రామంలో కొన్నేళ్లుగా ఉట్ల పరుష నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

రోడ్డెక్కిన వ్యర్థాలు.. ప్రయాణానికి కష్టాలు

చెరువు కట్ట దారిలో మట్టి, చెత్త కుప్పలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: కొందరు అక్రమార్కుల దెబ్బకు పట్టణంలోకి రాకపోకలు సాగించే పలు గ్రామాల దారులు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయి. ఆ దారులకు ఇరువైపులా మట్టి వ్యర్థాలు, చెత్తచెదారం వేసి కప్పేస్తున్నారు. పట్టణంలోని దుకాణాలు, పాత భవనాలు కూల్చిన రాళ్లు, సిమెంట్ దిమ్మెలు, ఇళ్లలోని వృథా సామగ్రి, చెత్తను రోడ్డుపై పడేస్తున్నారు. దీంతో పట్టణంలోకి రావాలంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఈ దారుల్లో తీవ్రమైన మలుపులు ఉండటంతో రోజూ ఏదో ఓ చోట ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఢీకొంటున్నాయి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నట్లు చోదకులు ఆందోళన చెందుతున్నారు.

● పట్టణంలోని చెరువు కట్ట కింద ఉన్న దారిపై సుమారుగా 15 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ఈ గ్రామాల ప్రజలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేటు, ద్విచక్ర వాహనాల్లో పట్టణానికి వస్తుంటారు. ఈ క్రమంలో చెరువుకట్ట దారికి ఇరువైపులా మట్టి వ్యర్థాలు పేరుకున్నాయి.

● బత్తలపల్లి నుంచి ధర్మవరం వచ్చే దారిలోని నాగలూరు, గొట్లూరు గ్రామాల రోడ్లకు ఇరువైపులా మట్టి వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడంతో చోదకులకు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు.

● పుట్టపర్తి, మామిళ్లపల్లి ప్రధాన రహదారులకు ఇరువైపులా ఇదే దుస్థితి ఉండటంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

వ్యర్థాలు వేయకుండా కట్టడి చేస్తాం

పట్టణంలోకి వచ్చే దారుల్లో మట్టి వ్యర్థాలు వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. సిబ్బందిని అలర్ట్ చేశాం. ఇక నుంచి అక్కడ చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తాం. - **ప్రమోద్‌కుమార్, పురపాలక కమిషనర్**

ఘనంగా బొడ్రాయి జాతర

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని బండ్లపల్లి పంచాయతీలోని కమ్మవారిపల్లి, నారాయణపురం గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో బొడ్రాయి జాతర ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక రామాలయం, శివాలయాల దగ్గర బొడ్రాయిని ప్రతిష్ఠించారు. మహిళలు గ్రామదేవత గంగమ్మకు బోనాలు సమర్పించారు. బుధవారం ప్రత్యేక పూజలు చేసి జంతు బలులతో మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే సింధూరరెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

నగదు బదిలీ పథకం ఉపసంహరించుకోవాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: హమాలీల బతుకుల్లో శాపంగా మారే నగదు బదిలీ పథకం ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల గోదాముల హమాలీల వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆర్.కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సాయి ఆరామంలో ఆ యూనియన్ 5వ మహాసభ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి గణేశ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. నగదు బదిలీ వల్ల సామాన్య కుటుంబాల్లో కూడా ఆహార భద్రత కోల్పోవాల్సి ఉంటుందన్నారు. హమాలీలను ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం పంపిణీ చేసే బియ్యం బ్యాగులకు అదనంగా రూ.12 ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నూతన హమాలీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నేలకోటప్ప, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, చుక్కలింగం, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా రామదాసుతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
I.A.No: 578/2025 in O.S. No: 95/2013

Between:
1) **Ceylon and India General Mission No. 25,** Pottery Road, Bangalore - 560005, Rept by its Chairman Sri K.M.Thyagaraj.
2) **Bangalore Telugu Church No. 25,** Nataji Road, Frazer Town, Bangalore - 560005, Old No. 9-B, Tanneri Road, Presented by its Rev. Paster K.M.Thyagaraj S/o K.V.Muniswamappa, aged about 65 years R/at No. 4, Balanjaneya Temple Street, New BEL Road Cross, RMV II Stage, Bangalore - 94. **...Petitioners/Plaintiffs**
AND
1) **B.Elisha Hemanth Kumar** S/o B.Andrews, & 6 Others **...Respondents/Defendants**

NOTICE TO RESPONDENTS NO. 2, 3 & 4
To,
R2: N.Kishore Chandra Sekhar S/o Henry Pakyam, Majar, R/at D.No: 1/319-1, Kadiri Town, Sri Sathyasai District.
R3: D.Lakshminarayana S/o Venkata narayana, Major, R/at D.No. 1/1134-160, Kadiri Town, Sri Sathyasai District.
R4: K.Sreedhar S/o Venkatasubbaiah, Major, R/at Gutta Street, Pulivendula Town, Y.S.R. Kadapa District.
పై నెంబరు దావాలోని 2, 3, 4వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము పై కోర్టువారు 06-08-2025 వ తేదీనాడు వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.
"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"
K.ఈశ్వరమ్మ, అడ్వకేట్,
అనంతపురం. Cell: 98663 12145

నమ్మించి.. బంగారం ఎత్తుకెళ్లి..

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి వాసవీనగర్‌కు చెందిన కన్నయ్యను నమ్మించి, ఇంట్లోని బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన వ్యక్తిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. గాండ్లపెంట మండలం జీనులకుంటకు చెందిన రామ్మూర్తి ఫిర్యాదుదారుడి ఇంటికి వచ్చారు. తమ చిన్నమ్మ బంగారు నగలు మీ ఇంట్లో ఉన్నాయి కదా ఒకసారి తీసుకురా చూద్దామన్నారు. ఆయన మాటలకు కన్నయ్య బీరువాలోని రెండు గాజులు, గొలుసు, ఉంగరం తీసుకొచ్చి చూపారు. ఒక్కసారి ఇంట్లో చూపించి తిరిగి తీసుకొస్తానని రామమూర్తి వాటిని తీసుకెళ్లాడు. బంగారు తిరిగి ఇవ్వాలని అడిగితే ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దపల్లి సమీపంలోని గంగమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇనుప తలుపులకు ఉన్న తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించిన చోరులు హుండీని ధ్వంసం చేసి సుమారు రూ.5 వేలు నగదు ఎత్తుకెళ్లారు. బుధవారం అటుగా వెళ్లిన స్థానికులు గుర్తించి విషయం గ్రామస్థులకు తెలియజేశారు.

వాచ్‌మెన్‌పై దాడి.. కేసు నమోదు

ధర్మవరం: పట్టణంలోని సుందరయ్యనగర్‌లో వాచ్‌మెన్ అంకే వెంకటేశ్‌పై పోతురాజు కర్రతో దాడి చేశాడు. అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉన్న పోతురాజు అల్పాహారం తెచ్చివ్వాలని అడగడంతో తీసుకెళ్లి ఇచ్చానని, లోపలికి పిలిచి ఇంటిలో ఉన్న రూ.5వేలు తీసుకున్నావా? అని దూషణకు దిగి కర్రతో దాడి చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని రెండో పట్టణ సీఐ రెడ్డప్ప తెలిపారు.

పాముకాటుతో మహిళా రైతు మృతి

ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం సిద్దన్నగారిపల్లిలో పాముకాటుకు గురై సువర్ణమ్మ (40) అనే మహిళా రైతు బుధవారం మృతిచెందింది. శివారెడ్డి, భార్య సువర్ణమ్మతో కలిసి చీనీ తోటలో గడ్డిని తొలగిస్తున్నారు. గడ్డి మధ్యలో ఉన్న కట్లపాము ఆమెను కాటువేసింది. వెంటనే బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

అనుమతులు లేని ఎరువులు సీజ్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎరువుల దుకాణాన్ని ఏవో ముస్తఫా తనిఖీ చేశారు. అనుమతులు లేని క్రియాజన్ అగ్రి అండ్ బయోటెక్ ప్రైవేటు కంపెనీకి చెందిన మందులు సీజ్ చేశారు. రూ.1,54,354 విలువ గల ఎఫ్ 20 రకానికి చెందిన మందులు సీజ్ చేశామని తెలిపారు. మందులు, ఎరువుల ధరలు తెలిపే స్టాకు బోర్డులను దుకాణాల ముందు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

రామగిరి: పేరూరులోని ఎరువుల దుకాణాలను పుంగనూరు ఏడీఏ శివకుమార్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివన్న ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఒక దుకాణంలో మూల ధ్రువీకరణ పత్రం లేనందున రూ.5.6 లక్షల విలువైన 16.84 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు.

ఐక్యవేదికలో చేరిక

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదికలో చేరారు. ఈవిషయాన్ని శ్రీసత్యసాయి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కదిరి కుంట్లపల్లి పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు.

పుట్టపర్తిలో జోరుగా వర్షం

కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మధ్యన ఉన్న బుక్కపట్నం చెరువు వద్ద మధ్యాహ్నం 12.30 గంటలకు మేఘాలు నల్లగా కమ్ముకుని ఒక్కసారిగా జోరుగా వర్షం కురిసింది. దాదాపు గంటసేపు కురిసిన వర్షానికి పుట్టపర్తి వీధుల్లో నీరు ప్రవహించాయి. - **ఈనాడు, అనంతపురం**

(c) eenadu

సంయుక్త కలెక్టరుకు సమస్యలు చెప్పండి..

రేపు 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఫోన్‌ఇన్'

జిల్లాలో వ్యవసాయ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? చెరువులు, ప్రభుత్వ భూములు, ఆస్తులు ఆక్రమణకు గురవుతున్నాయా..? మీరిచ్చిన రెవెన్యూ ఫిర్యాదులు పరిష్కారం లభించడం లేదా..? కార్యాలయాలకు వెళితే అధికారులు సక్రమంగా స్పందించడం లేదా..? ప్రజా శ్రేయస్సుకోరే సమస్యలను జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. కింద పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేసి సమస్య వివరిస్తే పరిష్కారానికి చొరవ చూపిస్తారు.

తేదీ: 18-07-2025 (శుక్రవారం) | ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు | ఫోన్ నంబర్లు: 81431 93111, 80082 22985

నేడు మూలపేట నిర్వాసిత గ్రామంలో సర్వే

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్వాసిత గ్రామంలో గురువారం అధికారులు ఇంటింటా సర్వే చేపట్టనున్నారు. ఈనెల 8న గ్రామంలో పర్యటించిన టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి నిర్వాసితులతో సమావేశమయ్యారు. అర్హత ఉన్నప్పటికీ పరిహారం సక్రమంగా అందలేదని పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పది రోజుల్లో గ్రామంలో ఇంటింటికీ వచ్చి అధికారులతో సర్వే చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన సమావేశంలో ప్రకటించారు. దీంతో సంతబొమ్మాళి తహసీల్దార్ బి.హేమసుందర్ ఆధ్వర్యంలో 30 మంది సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, ఇతర అధికారులు గ్రామంలో సర్వే చేపట్టి నిర్వాసితుల నుంచి అర్జీలు తీసుకుంటారు.

ఓనిగెడ్డ ఆనకట్ట నుంచి నీటి విడుదల

బూర్జ మండల జీవనాడిగా పిలిచే ఓనిగెడ్డ ఆనకట్ట నుంచి గంగమ్మ పరవళ్లు తొక్కింది.. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టరు ఆనెపు రామకృష్ణ బుధవారం కాలువలోకి నీరు విడుదల చేశారు. ఆయకట్టు శివారు భూములకు సాగునీరు అందించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సుమారు 10వేల ఎకరాలకు సాగునీరు అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు ఛైర్మన్ కృష్ణ, పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీరామమూర్తి నాయుడు, గజ్జిలిగెడ్డ ఆనకట్ట ఛైర్మన్ బాలకృష్ణ, వివిధ నీటి సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, బూర్జ

32 మందికి కారుణ్య నియామకాలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో మరణించిన వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగుల కుటుంబ సభ్యులు 32 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించారు. కలెక్టరేట్‌లో బుధవారం జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి శాఖలను కేటాయించారు. రెవెన్యూశాఖకు 15 మంది, పాఠశాల విద్య నలుగురు, ఇంటర్ విద్యలో 8 మంది, సహకార, వైద్య, ఆరోగ్యశాఖ, ప్రభుత్వ వైద్య కళాశాల, ఖజానా, స్టేట్ ఆడిట్ విభాగాల్లో ఒక్కొక్కర్ని నియమించారు.

18, 19న ఈసెట్ ధ్రువపత్రాల పరిశీలన

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులకు బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు ఏపీ ఈసెట్-2025 తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసిందని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు, సహాయ కేంద్రం జిల్లా సమన్వయకర్త కె.నారాయణరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తొలి విడతలో సీటు పొంది మళ్లీ కళాశాల మారాలనుకునే విద్యార్థులు ఈ విడతలో వెబ్‌ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని, ఇప్పటి వరకు కౌన్సెలింగ్ హాజరుకాని వారు ఈ నెల 18, 19 తేదీల్లో ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాలు పరిశీలనకు అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈనెల 18 నుంచి 20 వరకు కళాశాలలు ఎంపికకు వెబ్‌ఆప్షన్లు పెట్టుకోవచ్చని, 21న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉందన్నారు. 22న సీట్ల కేటాయింపు జాబితా విడుదలవుతుందన్నారు. 23 నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

పాలిటెక్నిక్ రెండో ఏడాదిలోకి తక్షణ ప్రవేశాలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఇంటర్ ఒకేషనల్ గ్రూపులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా కోర్సుల్లో రెండో ఏడాదిలో ఈ నెల 19న శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రధానాచార్యులు, సహాయ కేంద్రం జిల్లా సమన్వయకర్త కె.నారాయణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చౌక బియ్యం.. చీకటి వ్యాపారం..!

● సరిహద్దులు దాటించేస్తున్న అక్రమార్కులు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

జిల్లా నుంచి పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇప్పటి వరకు విశాఖ, కాకినాడ పోర్టులకు గుట్టుగా తరలించిన అక్రమార్కులు దారి మార్చారు.. ప్రభుత్వం కఠిన చర్యలతో సరిహద్దు ఒడిశా రాష్ట్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.. జిల్లాలోని కొందరు మిల్లర్లే మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. రోజూ జిల్లా పరిధిలో ఏదో ఒక చోట అక్రమ నిల్వలు, రవాణా ఘటనలు కనిపిస్తూనే ఉన్నాయి.

తక్కువ ధరకు కొని..

జిల్లాలో నెలకు సగటున 10వేల మెట్రిక్ టన్నులకుపైగా బియ్యం అవసరం కాగా, ఇందులో 10 శాతం అక్రమంగా పోతున్నాయి. మాఫియాకు సహకరిస్తూ కొందరు మిల్లర్లు తెర వెనక చక్రం తిప్పుతున్నారు. ఒడిశా సరిహద్దు నియోజకవర్గాల్లో ఉన్నవారే అధికంగా రవాణా చేస్తున్నారు. గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి కొందరు కిలో రూ.10- 15 వరకు కొనుగోలు చేసి మధ్యవర్తులు, మిల్లర్లకు అమ్ముతున్నారు. ఒడిశాలో ఒప్పందం చేసుకున్న వ్యక్తులకు లారీల్లో తరలించి కిలో రూ.25-30 వరకు ధరకు విక్రయిస్తున్నారు. రాత్రివేళల్లో ఎక్కువగా ఆటోలు, ఇతర వాహనాలను రవాణాకు వినియోగిస్తున్నారు.

ఈ నెల 12న కొత్తూరు మండలం కడుమ గ్రామానికి చెందిన ఓ మిల్లరు రూ.15.83 లక్షల విలువైన 700 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని ఒడిశాకు తరలిస్తుండగా విజిలెన్స్ అధికారులు మన్యం జిల్లా పి.కోనవలస తనిఖీ కేంద్రం వద్ద పట్టుకున్నారు.

➤ జిల్లాలో గత నాలుగున్నరేళ్లలో 3,496.73 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
➤ వీటి విలువ రూ.1.38 కోట్లు ఉంటుందని అంచనా.
➤ అత్యధికంగా గత వైకాపా హయాంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.68.78 లక్షలు విలువజేసే 1,810.26 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు.

కేసులు పెట్టినా మారని తీరు..

బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై అధికారులు కేసులు నమోదు చేస్తున్నా దందాలో మార్పు రాలేదు. 1955 నిత్యావసర వస్తువుల చట్టం 6ఏ ప్రకారం ప్రభుత్వం ద్వారా సరఫరా సరకు పట్టుబడితే జప్తు చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో వేలం వేస్తారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 98 (6ఏ) కేసులు కట్టారు. 7(1) సెక్షన్ కింద క్రిమినల్ కేసులు కడుతున్నారు. దీని ప్రకారం తీవ్రతను అనుసరించి మూడు నెలల నుంచి ఏడాది జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. గత నాలుగేళ్లలో 84 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు

జిల్లాలో వివరాలిలా..

సంవత్సరం	పట్టుబడిన బియ్యం (కిలోల్లో)	విలువ (రూ.లక్షల్లో)	కేసులు	సీజ్ చేసిన వాహనాలు
2022–23	1,810.26	68.78	87	22
2023–24	907.08	34.46	72	20
2024–25	561.12	25.53	23	07
2025–26	218.27	9.99	09	09

కఠిన చర్యలు..

ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి పోషకాలు కలిగిన బియ్యాన్ని సరఫరా చేస్తోంది. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినా లేదా వాటిని విరుద్ధంగా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సరిహద్దులో తనిఖీలు పటిష్ఠం చేస్తున్నాం. ఇప్పటికే అక్రమ రవాణా చేసిన వాహనాలను సీజ్ చేశాం. క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నాం.
– బర్ల ప్రసాదరావు, ప్రాంతీయ విజిలెన్స్ అధికారి శ్రీకాకుళం

బియ్యం కార్డుదారులు: 6,60,884 నెలకు అవసరమయ్యే బియ్యం: 10,400 మెట్రిక్ టన్నులు మొత్తం మిల్లులు : 267 మొత్తం చౌక దుకాణాలు: 1,603

జిల్లా కేంద్రంలోని పాలకొండ రోడ్డులో ఇటీవల భవన నిర్మాణం జరుగుతున్న సమయంలో విద్యుత్తు తీగలు తాకడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో వంజంగి గ్రామానికి చెందిన ఓ కార్మికుడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు.

శ్రీకాకుళం నగరం విశాఖ బీ కాలనీలో భవన నిర్మాణం జరుగుతోంది. పై అంతస్థులో ప్లాస్టరింగ్‌పనులు చేస్తుండగా సెంట్రింగ్ విరిగి కింద పడ్డాడు. ఘటనలో ఆమదాలవలస మండలం చెవ్వాకులపేటకు చెందిన కార్మికుడి వెన్నెముకకు గాయమైంది. ఎనిమిది నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందినా నేటికీ ఆయన పూర్తిగా కోలుకోలేదు.

బతుకు దీనం.. భరోసా దైవాధీనం..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

దయనీయంగా భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి

మృతి చెందినా, గాయపడినా అందని పరిహారం

బతుకుదెరువుకు కష్టపడి పని చేయడమే వారికి తెలుసు.. ఎండనకా.. వాననకా.. ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో శ్రమిస్తుంటారు. భద్రత, సదుపాయాలు లేకున్నా పొట్టకూటికి పాటు పడుతుంటారు భవన నిర్మాణ కార్మికులు. ఏదైనా ప్రమాదం జరిగినా పట్టించుకునేవారు లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత వైకాపా హయాంలో వారికి తీరని అన్యాయం జరిగింది. కార్మికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భవిష్య నిధి నుంచి రూ.కోట్లు దారి మళ్లించేయడంతో పరిస్థితి దయనీయంగా మారింది.

భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు

ఇవి తప్పనిసరి..

● నిబంధనల ప్రకారం పై అంతస్థుల్లో పని చేసే కార్మికులు సేఫ్టీ బెల్ట్ వినియోగించాలి. ● అదుపు తప్పినా జారి పడకుండా మరో గోడ నుంచి రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ● పని ప్రదేశంలో శిరస్త్రాణం పెట్టుకోవాలి. ● నేలపై పని చేస్తున్నవారు, విద్యుత్తు కార్మికులు కాళ్లకు బూట్లు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవాలి. ●వాటిని కల్పించే బాధ్యతను ఇంటి నిర్మాణ పనులు చేయించే గుత్తేదారులు, యజమానులు తీసుకోవాలి.

పొందాల్సిన ప్రయోజనాలు..

పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందితే చంద్రన్న బీమా కింద రూ.5 లక్షలు అందజేస్తారు. తక్షణ సాయంగా రూ.20 వేలు చెల్లిస్తారు. క్షతగాత్రులకు అంగవైకల్యాన్ని బట్టి రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు, సాధారణ మరణం పొందిన కార్మికుడికి రూ.60 వేలు ఇస్తారు. కాన్పులకు రూ.20 వేల చొప్పున అందజేస్తారు.

అర్హులు వీరే.. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్నవారు సాయం పొందేందుకు అర్హులు. వివరాలు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులు ఏడాదికి 90 రోజుల పాటు పని చేయాలి. . కార్మికశాఖ అధికారులకు రూ.110 చెల్లిస్తే గుర్తింపు కార్డు ఇస్తారు. ఐదేళ్లకోసారి రూ.60 కట్టి దాన్ని రెన్యువల్ చేసుకోవాలి.

సంక్షేమ నిధి పునరుద్ధరణకు చర్యలు..

కార్మికులకు అందే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నాం. సకాలంలో గుర్తింపు కార్డు ఇస్తున్నాం. ప్రమాద సమయంలో కార్మికులు మరణిస్తే పోలీసు కేసు తప్పనిసరి. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. – పి.దినేష్ కుమార్, ఉప కమిషనర్, కార్మికశాఖ, శ్రీకాకుళం

ఆశలు రేకెత్తించి..ఆరేళ్లుగా వదిలేసి!

పొదల మధ్య హుద్‌హుద్ ఇళ్ల పరిస్థితి

హుద్‌హుద్ తుపాను ప్రభావంతో జిల్లాలో ఉద్దానం, తీర ప్రాంత ప్రజలు నష్టపోయారు. వజ్రపుకొత్తూరు మండలంలోని 37 పంచాయతీల పరిధిలో నిరాశ్రయులైన వారిని గుర్తించిన తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రత్యేక గ్రామీణ గృహ నిర్మాణ పథకం (హుద్‌హుద్) కింద బెండికొండ వద్ద 192 ఇళ్ల నిర్మాణం చేపట్టింది. 2019 ఫిబ్రవరిలోనే పూర్తికావడంతో అప్పటి ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ ప్రారంభించినా లబ్ధిదారులకు అప్పగించలేదు. ఆ తర్వాత ఏర్పడిన వైకాపా ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసింది. భవన సముదాయాల చుట్టూ పొదలు పెరిగాయి. లోపల తలుపులకు చెదలు పట్టి అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం అర్హులను గుర్తించి అప్పగించాలని కోరుతున్నారు. ఈ విషయమై గృహ నిర్మాణ సంస్థ ఏఈ శ్రీకాంత్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ప్రస్తుత పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

2019లో ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పుడు..

ఎండెక్కితే దుమ్ము.. వర్షం పడితే దమ్ము

ఆమదాలవలస మండలం రాగోలు-తొగరాం రహదారిలో ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగావళి నదీ ప్రాంతం నుంచి భారీగా ఇసుక లారీలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ఎండెక్కితే దుమ్ము చెలరేగుతోంది.. అదే వర్షం పడితే దమ్ము పొలంలా తయారవుతోంది. రహదారి నిండా పెద్ద పెద్ద గోతులు కావడంతో 20 గ్రామాల ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు కాగానే చర్యలు చేపడతామని ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

బాధ్యతగా ఎత్తిపోసేలా..

● ప్రైవేటు సంస్థలకు నిర్వహణ

– న్యూస్‌టుడే, సోంపేట, కంచిలి

జిల్లాలో వ్యవసాయానికి కీలకమైన ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఆయకట్టు రైతులే నిర్వహణ చేస్తున్నప్పటికీ కొన్నిచోట్ల పర్యవేక్షణ కొరవడింది. నియంత్రికలు, మోటార్లు, ఇతర పరికరాలు చోరీకి గురవడం, చిన్న సమస్యలైనా పరిష్కరించుకోలేక కొన్ని పథకాలు ఏళ్లుగా పని చేయని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో వాటి బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో చర్చించిన మేరకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

పునరుద్ధరించాల్సిన ఈదుపురం ఎత్తిపోతల పథకం

➤ సోంపేట మండలం బీల ఆధారంగా 1993లో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకానికి మూడుసార్లు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాల్సి వచ్చింది. విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో నియంత్రిక తొలగించారు. కొన్నేళ్లుగా మూలకు చేరడంతో పైపులు, మోటార్లు దెబ్బతిన్నాయి. పునరుద్ధరించిన తర్వాత నిర్వహణ లోపాలతో మళ్లీ నిరుపయోగంగా మారింది. రైతుల ఒత్తిడి మేరకు పనులు చేపట్టినా 2018లో తిత్లీ తుపాను తర్వాత పూర్తిగా దెబ్బతింది. ఈ పథకం ఏర్పాటు చేసిన తరువాత రూ.కోటి వరకు వ్యయం చేసినప్పటికీ ఐదారేళ్లు పూర్తిస్థాయిలో పని చేయకపోవడం గమనార్హం.

41 పథకాలు.. రూ.285 కోట్లు

జిల్లాలో 41 ఎత్తిపోతల పథకాల నిర్వహణ, పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.285 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 10 పథకాలు పూర్తిగా పని చేయకపోవడంతో వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. మిగిలిన వాటికి మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. గతంలో మాదిరిగా మరమ్మతులు చేపట్టిన తర్వాత వాటిని గాలికొదిలేయకుండా ఓ సంస్థకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారు.

పది రోజుల్లో అనుమతులొచ్చే అవకాశం..

జిల్లాలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, పునరుద్ధరణ, పదేళ్ల పాటు నిర్వహణకు అనుమతించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. 10 రోజుల్లో అనుమతులు వచ్చే అవకాశం ఉంది. ఇందుకు అవసరమయ్యే నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటాం.
– వి.త్రిమూర్తులు, ఇన్‌ఛార్జి కార్యనిర్వాహక ఇంజినీరు, ఏపీఎస్ఐడీసీ, శ్రీకాకుళం

➤ బాహుదా నది ఆధారంగా 2003లో ఈదుపురం వద్ద ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం ద్వారా ఇచ్ఛాపురం, కవిటి మండలాలకు సంబంధించి 1,200 ఎకరాలకు అధికారికంగా, మరో 500 ఎకరాలకు అనధికారికంగా సాగునీరు అందేది. నిర్వహణ లోపంతో ఎప్పటికప్పుడు మొరాయించడం పరిపాటిగా మారింది. తిత్లీ తుపాను తరువాత పట్టించుకోకుండా వదిలేయడంతో నిరుపయోగంగా మారింది. రైతుల సూచన మేరకు దీన్ని పునరుద్ధరిస్తే మరో వెయ్యి ఎకరాలకు అదనంగా సాగునీరందించే అవకాశం ఉంటుంది.

క్లినిక్‌లకు చికిత్స చేయండి..!

అసంపూర్తిగా విలేజ్ క్లినిక్ భవన నిర్మాణాలు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను తీసుకొచ్చింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ.16 లక్షల మేర నిధులు కేటాయించింది. కానీ ఐదేళ్ల పాలనాకాలంలో పూర్తి చేయలేకపోయింది. చాలావరకు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. ఫలితంగా లక్ష్యం నీరుగారిపోతోంది.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్) నిర్మాణాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో కొన్ని గ్రామాల్లో శిథిల గదులు, మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గ్రామీణులకు అరకొర సేవలే అందుతున్నాయి. కొన్నిచోట్ల పనులు పూర్తయినా సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం, ఇతర ప్రాంతాల నుంచి సకాలంలో రాకపోవడంతో అసలు కేంద్రాలే తెరుచుకోవడం లేదు. దీనికితోడు సంబంధిత పీహెచ్‌సీ వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

సారవకోట మండలం అలుదులో పూర్తి కాని నిర్మాణం

మొత్తం మంజూరు	పూర్తయిన కేంద్రాలు	వివిధ దశల్లో ఉన్నవి	ప్రారంభం కానివి
594	175	348	71

➡ నరసన్నపేట నియోజకవర్గంలో 74 భవనాలు మంజూరు కాగా కేవలం 17 మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

బిల్లులు చెల్లించకపోవడమే..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో 594 నూతన భవనాలు మంజూరు చేశారు. వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టిన గుత్తేదారులకు సకాలంలో బిల్లులు మంజూరు చేయలేదు. అప్పట్లో ఎన్నిసార్లు పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఆర్థిక భారంగా భావించి ఎక్కడ పనులు అక్కడ వదిలేశారు. దీంతో వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిపోయాయి. కట్టిన వరకైనా నాణ్యత లేకపోవడంతో బీటలు వారుతున్నాయి. 71 చోట్ల అసలు పనులే ప్రారంభం కాలేదు.

ప్రభుత్వానికి నివేదించాం

జిల్లావ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు విధులకు సకాలంలో హాజరుకావడం లేదని, కేంద్రాలు తెరవడం లేదని ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. త్వరలో వారికి ఎఫ్ఆర్ఎస్ విధానం అమలు చేసేందుకు యంత్రాంగం దృష్టిసారిస్తోంది. – కె.అనిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

ఆస్తి పన్ను అక్రమాలపై విచారణ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాల్లో ఆస్తిపన్ను విధింపులో గత వైకాపా హయాంలో అధికారులు అక్రమాలకు పాల్పడినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరపాలికలో గత ఐదేళ్లలో ఆస్తిపన్ను ఎలా విధించారనే దానిపై క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నారు. జీవీఎంసీలో రెవెన్యూ విభాగ సిబ్బందిని డెప్యుటేషన్‌పై ఇక్కడ నియమించారు. ఇక్కడి వారిని అక్కడికి పంపారు. ప్రతి వార్డు సచివాలయ పరిధిలో కొత్తగా పన్ను విధించిన భవనాలు పరిశీలించి, దస్త్రాల్లో నమోదు చేసిన కొలతలను సరిపోల్చుతున్నారు. సర్వే నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు తెలిపారు.

పీ-4 విజయవంతమే లక్ష్యం: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో జేసీ జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన 75,566 బంగారు కుటుంబాల్లో కేవలం 9,494 మాత్రమే దత్తతకు ఎంపికయ్యాయని వెల్లడించారు. పలాస, జి.సిగడాం మండలాల్లో దత్తత శాతం చాలా తక్కువగా ఉందని, మెళియాపుట్టిలో శతశాతం, శ్రీకాకుళం అర్బన్‌లో 94.98 శాతం పురోగతి నమోదైందని చెప్పారు. ఆగస్టు 15 నాటికి దత్తత ప్రక్రియ పూర్తి కావాలని చెప్పారు. కొన్ని మండలాల్లోని మార్గదర్శకుల గుర్తింపు ఆలస్యమవుతోందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 18 నుంచి 25లోగా గ్రామసభలు పూర్తి చేయాలని, జాబితాను సచివాలయ సిబ్బంది పరిశీలించి అవసరమైతే కొత్త కుటుంబాలను చేర్చవచ్చన్నారు. సమావేశంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

28న 'బుద్ధుడితో నా ప్రయాణం' నాటక ప్రదర్శన

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దళిత సంఘాల వికాస నాయకులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 28న 'బుద్ధుడితో నా ప్రయాణం' నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు దళిత బహుజన సంఘాల వికాస నాయకులు కల్లేపల్లి రాంగోపాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో బుధవారం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శన జరుగుతుందని చెప్పారు. యువత తమ కలలు సాకారం చేసుకునేందుకు బుద్ధుడి బోధనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ నెల 28న జరిగే కార్యక్రమానికి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. వివిధ సంఘాల నాయకులు కంఠ వేణు, బైర్రాయుడ్ శ్రీను, బి.మురళీకృష్ణ, యజ్జల గురుమూర్తి హాజరయ్యారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, విద్యార్థులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.పవిత్ర, డి.చందు డిమాండు చేశారు. శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రహదారి నుంచి కలెక్టరేట్ వరకు బుధవారం ర్యాలీ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలు వచ్చి మూడు నెలలవుతున్నా డిగ్రీ ప్రవేశాల ప్రారంభం చేపట్టకపోవడం సరి కాదన్నారు. పీజీ విద్యార్థులకు జీవో-77 రద్దు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతామని ఎన్నికల ముందు మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. తక్షణమే డిగ్రీలో డ్యుయల్ మేజర్ విధానాన్ని అమలు చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సీహెచ్ రాజు, జయరాం, కార్తీక్, శివ, నందిని, నందు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతోనే కేసుల సత్వర పరిష్కారం

ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, న్యాయమూర్తులు, న్యాయవాదులు

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం మేలైన మార్గమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం ప్రాధాన్యత వారోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం నగరంలోని జిల్లా బార్ అసోసియేషన్ భవనంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళమైన ఈ విధానంతో ఇష్టమైన ఒప్పంద పత్రం ద్వారా కక్షిదారులు కాలయాపన లేకుండా సులభంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చని వివరించారు. అనంతరం జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు నిర్వహించిన ర్యాలీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో 1, 3, 4 అదనపు జిల్లా జడ్జిలు పి.భాస్కరరావు, సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్.ఎం.ఫణి కుమార్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగి శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదర రావు, సీనియర్ న్యాయవాది ఇందిరాప్రసాద్, డీఎల్ఎస్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి ఆత్మహత్య

బుజ్జి (పాత చిత్రం)

హిరమండలం, న్యూస్‌టుడే: గులుమూరు గ్రామానికి చెందిన మజ్జి బుజ్జి (40) గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై ఎండీ యాసిన్ తెలిపిన వివరాల ప్రకారం.. బుజ్జి హిరమండలంలోని ఓ పరిశ్రమలో పర్యవేక్షకుడిగా పని చేస్తున్నారు. ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి డబ్బు పోగొట్టుకుని అప్పుల పాలయ్యారు. మనస్తాపానికి గురై ఈనెల 15న పరిశ్రమకు సమీపంలోని తోటలో గడ్డి మందు తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను స్థానికులు గుర్తించి హిరమండలం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యానికి శ్రీకాకుళం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



నరసింహారావు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మండలం జర్జంగి పంచాయతీ గుంజిలోవకు చెందిన శతాధిక వృద్ధుడు కడితి నరసింహారావు (108) బుధవారం వృద్ధాప్య సమస్యలతో కన్నుమూసినట్లు గ్రామస్థులు తెలిపారు. 1917లో జన్మించిన ఆయన గతంలో జర్జంగి పంచాయతీ ఉప సర్పంచిగా వ్యవహరించారు. భార్య నారాయణమ్మకు 98 ఏళ్లు. ఈమె ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్నారు. వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.

పాలిసెట్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఏపీ పాలిసెట్-2025 తుది విడత వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసిందని ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు, సహాయ కేంద్రం జిల్లా సమన్వయకర్త కె.నారాయణరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తొలి విడత కౌన్సెలింగ్‌కు హాజరై సీటు పొంది మళ్లీ కళాశాలలు, బ్రాంచులు మార్చుకునేవారు ఈ విడతలో వెబ్ ఆప్షన్లు పెట్టుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు కౌన్సెలింగ్‌కు హాజరుకాని విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజు ఈ నెల 17 నుంచి 19 లోపు చెల్లించాలన్నారు. ఈ నెల 18 నుంచి 20 వరకు సహాయకేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకొని కళాశాలలు, బ్రాంచ్ ఎంపికకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 21న సీట్ల కేటాయింపునకు సంబంధించిన జాబితా విడుదలవుతుందని, సీటు పొందిన విద్యార్థులు ఈనెల 24 నుంచి 26 లోపు ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలన్నారు.

కంప్యూటర్ అకౌంటెన్స్‌లో శిక్షణకు ప్రవేశాలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్లలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈనెల 23 నుంచి ప్రారంభిస్తున్న కంప్యూటర్ అకౌంటెన్స్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎస్.రాంజీ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో చేరేందుకు జిల్లాకు చెంది 19 నుంచి 45 ఏళ్ల వయసు గల బీపీఎల్ కేటగిరీకి చెందిన పదో తరగతి చదువుకున్న మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. 38 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

విశాఖ డెయిరీ

టెండరు నోటీసు

విశాఖ డెయిరీ, బ్రాంచ్-సెట్టిపేట, శ్రీకాకుళం డెయిరీ నుండి వివిధ రూట్లలో గల స్టాకిస్టులకు/రిటైలర్స్‌కు పాలు మరియు పాల పదార్థములను రవాణా చేయుటకు 1.5 నుండి 2.0 టన్నుల సామర్థ్యము గల (Insulated) ఆటో/మినీ వెహికల్స్ ద్వారా రవాణా చేయుటకు ఆసక్తి గల రవాణా కాంట్రాక్టర్స్ నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. మరిన్ని వివరముల కొరకు మా Website: www.visakhadairy.com నందు B2B ను సంప్రదించగలరు.

Ph: 9963553801 మేనేజింగ్ డైరెక్టర్

చేయూత అందుకో.. చక్కగా చదువుకో..!

☛ శ్రీకాకుళం నగరంలోని బలగ ప్రాంతానికి చెందిన అటవీశాఖ విశ్రాంత ఉద్యోగి ఎం.త్రినాథరావు 2015లో కుమారుడి ఎం.అవినాష్ విదేశాల్లో ఎంఎస్ చదివించేందుకు యూనియన్ బ్యాంకు నుంచి రూ.20 లక్షల విద్యా రుణం పొందారు. చదువు పూర్తయ్యాక ఆ కుర్రాడికి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత రుణం తీర్చేశారు.

☛ పొందూరు మండలం సింగూరు గ్రామానికి చెందిన పైడి శ్రీహరి కుమారుడు వెంకట శ్రీవినయ్‌కు ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 50వ ర్యాంకు వచ్చింది. ముంబయి ఐఐటీలో ప్రవేశం పొందారు. అందుకు అవసరమైన రూ.15 లక్షల విద్యారుణాన్ని ఎస్‌బీఐ అధికారులు ఎలాంటి తనఖాలు, పూచీకత్తు లేకుండానే కొద్దిరోజుల కిందట మంజూరు చేశారు.

జిల్లాలో విద్యారుణాల మంజూరు వివరాలిలా..

ఆర్థిక సంవత్సరం	లక్ష్యం (రూ.కోట్లలో)	మంజూరు
2022-23	39.31	98.41
2023-24	78.22	95.68
2024-25	92.04	50.77

– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

మీ ఇంట్లో ఇంజినీరింగ్, మెడిసిన్, చార్టర్డ్ అకౌంటెంట్, మేనేజ్‌మెంట్, హోటల్ మేనేజ్‌మెంట్, విమానయాన కోర్సుల్లో చేరాలనుకునే పిల్లలున్నారా..? ఆర్థికంగా ఏమైనా సాయం దొరుకుతుందని ప్రయత్నిస్తున్నా..? అలాంటి వారికి ఆసరా నిలుస్తోంది 'పీఎం విద్యాలక్ష్మి' పథకం. దీని ద్వారా బ్యాంకులు ఉన్నత విద్యనభ్యసించేవారికి రుణాలు మంజూరు చేస్తున్నాయి. ప్రతిభావంతులైన విద్యార్థుల చదువు సజావుగా సాగేందుకు సహకరిస్తున్నాయి.

పీఎం విద్యాలక్ష్మితో విద్యార్థులకు ఆర్థిక అండ

జిల్లాలో మొత్తం 26 బ్యాంకులున్నాయి. వాటి పరిధిలోని 318 శాఖల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 976 మందికి రుణాలు మంజూరు చేశారు. వారిలో 403 మంది అమ్మాయిలే ఉండటం గమనార్హం. రూ.92.04 కోట్ల మేర ఇవ్వాల్సి ఉండగా.. మార్చి నాటికి రూ.50.77 కోట్లు మాత్రమే ఇవ్వడంతో ఏప్రిల్ నుంచి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మరోవైపు అన్ని బ్యాంకులు విధిగా విద్యారుణాలు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకులు సైతం లక్ష్యాలను నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ఈ ఏడాది వీలైనంత ఎక్కువ మందికి రుణాలు మంజూరు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

రుణం ఎలా పొందాలంటే..

తొలుత విద్యాలక్ష్మి పోర్టల్ నమోదవ్వాలి. ఆ తర్వాత దరఖాస్తు పూరించి.. చివరిగా రుణం పొందాలనుకునే బ్యాంకును ఎంచుకోవాలి. ఒకేసారి గరిష్ఠంగా మూడు వేర్వేరు బ్యాంకుల్ని ఎంపిక చేసుకోవచ్చు. ఆ ప్రక్రియ పూర్తయితే రుణానికి సంబంధించిన వివరాలు చరవాణి, ఈ-మెయిల్‌కు సందేశాలు ఎప్పటికప్పుడు వస్తుంటాయి. అందుకు అనుగుణంగా ముందుకు సాగాలి.

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో ఉన్నత విద్యనభ్యసించాలనుకుని.. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు బ్యాంకుల ద్వారా ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలి. ఈ ఏడాది రూ.62 కోట్ల మేర విద్యారుణాలు ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. కోర్సు పూర్తయి. . ఉద్యోగంలో చేరిన తర్వాతే తిరిగి చెల్లించవచ్చు.

- పేడాడ శ్రీనివాసరావు, ఎల్‌డీఎం, శ్రీకాకుళం

- 'పీఎం విద్యాలక్ష్మి' ద్వారా మొత్తం 86 రకాల విద్యారుణాలు మంజూరు చేస్తున్నారు.
- దేశంలో పేరున్న 860 విద్యాసంస్థల్లో ప్రవేశం పొందినవారికి ఎలాంటి సెక్యూరిటీ, గ్యారంటీలు లేకుండానే ఆర్థిక సాయం అందిస్తారు.
- యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు అందించే కోర్సులకు సైతం కొన్ని షరతులు, నిబంధనలపై విద్యారుణం ఇస్తారు,
- విదేశాల్లో చదువుకునేవారు మాత్రం తప్పనిసరిగా సెక్యూరిటీ చూపించాలి.

మిగిలిన చెట్టు మొదలు

గంధపు చెట్ల చోరీ

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం బొందిలీపురంలోని తుల్జా భవానీ ఆలయ ప్రాంగణంలో ఓ ఇంటిని ఆనుకుని ఉన్న సిరి గంధపు చెట్టును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిపోయారు. దాని విలువ సుమారు రూ.లక్షకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఏడాది మేలో కూడా అదే ప్రాంగణంలో మరో చెట్టును కూడా దొంగిలించినట్లు ఇంటి యజమాని రాంగోపాల్ సింగ్ రెండో పట్టణ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొన్ని రోజుల కిందట నగరంలోని జామియా మసీదు ఆవరణలోని గంధపు చెట్లను కూడా అపహరించగా.. అప్పట్లో ఒకటో పట్టణ స్టేషన్లో కేసు నమోదైంది. తాజాగా బొందిలీపురంలోనూ ఓ చోట ఇదే తరహా చోరీ జరిగింది.

కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు మద్దతిద్దాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు మద్దతిచ్చి రేపటి తరాల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం ఆర్డీవో జి.వెంకటేశ్ ఆధ్వర్యంలో మందస, వజ్రపుకొత్తూరు మండలాల రైతులు, ముఖ్య నాయకులతో అభిప్రాయ సేకరణ, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 'గతంలో భావనపాడు పోర్టు ఇస్తామంటే వద్దని ఆయా గ్రామాల ప్రజలంతా కోరితే పక్కనే ఉన్న మూలపేటకు వెళ్లిపోయింది. ఇప్పుడు మూలపేట పోర్టులో ఉద్యోగాలిప్పించాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. అది ఎలా సాధ్యమవుతుందో మీరే చెప్పాలి. ఎన్నికల వేళ ఏవో మాటలు చెప్పే తత్వం నాది కాదు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని.. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కార్గో విమానాశ్రయం మంజూరు చేయించాం. భూములు కోల్పోయిన వారికి పరిహారం, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తా' అని భరోసా ఇచ్చారు.

తప్పుడు ప్రచారంతో ఆందోళన: ఆర్డీవో మాట్లాడుతూ విమానాశ్రయం ఏర్పాటుకు 1,200 ఎకరాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఇందులో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా.. మిగిలినవి జిరాయితీ భూములని చెప్పారు. రైతులందరూ తమ ప్రాంతం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని.. తమ గ్రామం పక్కనే వచ్చేస్తోందనే అపనమ్మకంతో ఉన్నారని.. విమానాశ్రయం చుట్టూ ప్రహరీ, ఖాళీ స్థలం వంటివి ఉంటాయనే విషయాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నిర్మాణానికి మూడు విడతలుగా భూ పరీక్షలు చేయాలని, 25 కిలోమీటర్ల మేర కొండలు, విద్యుత్తు తీగలు ఉండకూడదని తెలిపారు. ప్రస్తుతం చేస్తున్నది ప్రాథమిక సర్వే మాత్రమేనని, కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ రైతులు ఆందోళన చెందేలా వ్యవహరిస్తున్నారన్నారు. పలాస, మందస, వజ్రపుకొత్తూరు తహసీల్దార్లు టి.కల్యాణచక్రవర్తి, ఎం.శ్రీకాంత్, టి.సీతారామమూర్తి, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి, నాయకులు పి.విఠల్, డి.హేంబాబుచౌదరి, సూరాడ మోహనరావు పాల్గొన్నారు.

కేసుతో సంబంధం లేని వారిని అదుపులోకి తీసుకుంటారా?

కాశీబుగ్గలో మాజీ మంత్రి అప్పలరాజు ఆందోళన

పోలీసుస్టేషన్ వద్ద బైఠాయించిన మాజీ మంత్రి అప్పలరాజు, వైకాపా నాయకులు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: 'కాశీబుగ్గ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. తప్పు చేయని వారిని సైతం అరెస్టు చేస్తున్నారు' అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆక్షేపించారు. కాశీబుగ్గ వద్ద చిన్నబడాంలో మంగళవారం రాత్రి తెదేపా, వైకాపా వర్గాల మధ్య కొట్లాట జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వైకాపాకు చెందిన పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై ప్రశ్నించడానికి అప్పలరాజు బుధవారం స్టేషన్‌కొచ్చి సీఐ సూర్యనారాయణను నిలదీశారు. 'కేసుకు సంబంధం లేని వారిని ఎందుకు అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన వారిని వదిలేసి బాధితులు, ఏ సంబంధం లేని వారిపై కేసులు పెడుతున్నారు' అని విమర్శలు చేశారు. సీఐ స్పందిస్తూ దాడికి సంబంధించిన కేసులో కొందరిని విచారణ నిమిత్తం తీసుకొచ్చామని.. ఆ ఘటనతో సంబంధం లేకపోతే విడిచిపెడతామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, పలువురు వైకాపా నాయకులు స్టేషన్ ముందు బైఠాయించడంతో కాసేపు గందరగోళం నెలకొంది. గ్రామీణ సీఐ తిరుపతిరావు తదితరులు సాయంత్రంలోగా విడిచిపెడతామని నచ్చజెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. స్టేషన్ ముందు బైఠాయించిన సమయంలో పోలీసుల అదుపులో ఉన్న సుందరరావు భార్య జ్యోతి సీఐ సూర్యనారాయణ కాలు పట్టుకున్నారు. తన భర్తకు కేసుతో సంబంధం లేదని. . తక్షణం విడిచిపెట్టాలని విజ్ఞప్తి చేశారు.

స్నేహశీలి, సహృదయులు, ఆప్తులు, శ్రేయోభిలాషి, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ లాడె వాసుదేవరావు గారు సతీసమేతంగా USA (అమెరికా) పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు స్వదేశానికి (శ్రీకాకుళం) విచ్చేయుచున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు

డా॥ కె. పాండురంగారావు, డే & నైట్ హాస్పిటల్, శ్రీకాకుళం	అంధవరం రవిబాబు, శ్రీదమయంతి బస్ ఓనర్, హిరమండలం
గెంబలి శ్రీనివాసరావు, వీనస్ మెడికల్స్, శ్రీకాకుళం	గుమ్మా వాసు, శ్రీకాకుళం
బరాటం శ్రీనివాసరావు, (Laxmi Bar Srinu), శ్రీకాకుళం	బరాటం శ్రీరామమూర్తి, చార్టర్డ్ అకౌంటెంట్, శ్రీకాకుళం
శ్రీనివాస గుడ్‌విల్ సప్లయర్స్, చిన్నబజారు, శ్రీకాకుళం	ఊన్న జానకీరావు, విశాఖపట్నం
పొట్నూరు గోవింద గుప్త, (P.G.Gupta), శ్రీకాకుళం	పొట్నూరు మన్మధరావ్, NREDCAP, శ్రీకాకుళం
ఊన్న నాగభూషణరావు, H.K.STORES, శ్రీకాకుళం	వి. సుదర్శనరావు, శ్రీకాకుళం

B.N.R. వాకర్స్ క్లబ్ శ్రీకాకుళం

వీనస్ వాకర్స్ గ్రూప్ శ్రీకాకుళం

బోధనేతర పనుల నుంచి విముక్తి ఇంకెప్పుడు?

మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణమూర్తి, చిత్రంలో ఇతర నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి ఇంకెప్పుడు విముక్తి కల్పిస్తారని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి జి.రమణ ప్రశ్నించారు. శ్రీకాకుళం నగరంలోని క్రాంతి భవన్‌లో బుధవారం సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం (మెగా పీటీఎం-2.0) ముగిసి ఆరు రోజులవుతున్నా నేటికీ ఫొటోలు అప్‌లోడ్ చేయమని ఉన్నతాధికారులు ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. బడిలో పాఠాలు చెప్పలేకుండా చేస్తున్నారని వాపోయారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు, ఎం.మురళీధర్, ఎం.తేజ పాల్గొన్నారు.

సర్పంచులకు తిరుపతి దర్శనం కల్పించండి

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు భానోజీ

రణస్థలం, న్యూస్‌టుడే: సర్పంచులకు ఏడాదికోసారి తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించాలని, సర్పంచుల గౌరవవేతనం పెంచాలని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు పిన్నింటి భానోజీనాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడితో దిల్లీ వెళ్లిన ఆయన బుధవారం ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. జల్‌జీవన్ మిషన్ పథకాన్ని అన్ని గ్రామాలకు విస్తరించాలన్నారు.

శిక్షణ తీసుకున్న బీఎల్‌వోలతో ఆర్డీవో సాయిప్రత్యూష, ఇతర అధికారులు

తప్పుల్లేని జాబితా కోసమే శిక్షణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్న లక్ష్యంతోనే భారత ఎన్నికల సంఘం బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తోందని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని రెవెన్యూ అతిథి గృహంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొని సూచనలు చేశారు. బీఎల్‌వోలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించేందుకు సహకరించాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ గణపతిరావు, ఉప తహసీల్దార్ జి.కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై దృష్టి పెట్టండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. టెండర్లు ఖరారై ఇప్పటికే ప్రారంభం కాని పనులు తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాలు, తాగునీటి సరఫరా నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. పన్ను వసూళ్లు, అనధికారిక నిర్మాణాలు, రిజర్వు స్థలాలు, రహదారి పక్కన ఖాళీ స్థలాల ఆక్రమణలపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు పాల్గొన్నారు.

అధికార భాషపై అర్ధ వార్షిక సమావేశం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో నగరంలో బుధవారం యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో అధికార భాష అమలుపై అర్ధ వార్షిక సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో భాష అమలు విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ కృషి చేస్తున్న కార్యాలయాలకు జ్ఞాపికలు అందించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రిత్వశాఖ బెంగళూరు క్షేత్ర అధికార భాషా విభాగం ఉప సంచాలకులు అనిర్బన్ కుమార్ విశ్వాస్, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ ప్రధానాధికారి పైడిరాజు హాజరయ్యారు. వివిధ కేంద్ర ప్రభుత్వ అనుబంధ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బుల్లెట్ కనిపిస్తే వారికి భోగమే!

ద్విచక్ర వాహన చోరుల అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: బుల్లెట్ కనిపిస్తే చాలు ఒకరు చోరీచేస్తే, మరొకరు దాన్ని తనఖా పెట్టి నగదు తెస్తాడు. ఆ సొమ్ముతో దేశంలో నచ్చిన చోటుకెళ్లి జల్సాలు చేసి.. మళ్లీ మరో చోరీకి సిద్ధమవుతారు. ఇలా 13 వాహనాలను దొంగిలించిన వారిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ ఒకటో పట్టణ స్టేషన్‌లో బుధవారం వెల్లడించారు. విజయనగరంలోని తోటపాలెం వైఎస్ఆర్ కాలనీకి చెందిన యు.రాము పాత నేరస్థుడు. ప్రస్తుతం వీటీఅగ్రహారం బీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఇటీవల జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. అప్పటి నుంచి బుల్లెట్ వాహనాలను ఎత్తుకెళ్లడమే పనిగా పెట్టుకున్నాడు. వాటిని అమ్మి, ఆ సొమ్ముతో దేశమంతా తిరిగి జల్సాలు చేసేవాడు. బుధవారం బాలాజీ కూడలి సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఎస్సై సురేంద్ర నాయుడుకు కనిపించాడు. పత్రాలు చూపమని కోరగా.. పారిపోయేందుకు ప్రయత్నించాడు. అదుపులోకి తీసుకుని విచారించగా. నేరాన్ని ఒప్పుకొన్నాడు. ఆమదాలవలసకు చెందిన ఎం.నవీన్‌కు వాహనాలు ఇస్తే.. అతడు వేరేచోట తనఖా పెట్టి నగదు తెచ్చేవాడని చెప్పాడు. ఇద్దరి నుంచి 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

20న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం పీఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్‌లో ఈ నెల 20న రాష్ట్రస్థాయి స్కూల్ ర్యాంకింగ్ చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు అఖిల భారత చదరంగ క్రీడా సమాఖ్య సభ్యుడు సనపల భీమారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 16 సంవత్సరాల వయసు ఉన్నవారు పోటీల్లో పాల్గొనవచ్చని చెప్పారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోటీల్లో విజేతలకు రాష్ట్రస్థాయి వెయిటేజీ పాయింట్లు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు ముందుగా apchess.org వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ రుసుం, ఇతర వివరాలకు 99125 59735 నంబరును సంప్రదించాలని స్పష్టం చేశారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	100	155	175

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

EENADU Classifieds

JOBS

Experienced building supervisor required in Srikakulam town. Salary upto 14,000. Call: 9177278078

నూతనంగా ప్రారంభించబోతున్న రియల్ ఎస్టేట్ కంపెనీకి అప్రూవల్ లేఅవుట్స్ & ఫామ్ ల్యాండ్స్ మార్కెటింగ్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్, మార్కెటింగ్ లీడర్స్ & మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 9491683366.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

రైల్వే పనులతో రాకపోకలకు అంతరాయం

ఇచ్ఛాపురం రైలు నిలయం ఉత్తర క్యాబిన్ సమీపంలో పట్టాల దిగువ పాత సిమెంటు దిమ్మెలను తొలగించి కొత్తవి అమర్చే పనులను బుధవారం చేపట్టారు. భారీ యంత్రాల సాయంతో 50 మంది కార్మికులు శ్రమించి సుమారు రెండు కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేశారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు గేటును మూసేయడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పురుషోత్తపురం, కేదారిపురం, బెన్నుగానిపేట, బాలకృష్ణాపురం మీదుగా రాకపోకలు సాగించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పలాస, కవిటి, న్యూస్‌టుడే: పలాసలో 132/33 కేవీ ఉపకేంద్రం, సూదికొండలో 11 కేవీ ఫీడర్‌లో నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 18న విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలు, హరిశంకర్ థియేటర్ నుంచి పలాస మండలం రెంటికోట, ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి లక్ష్మీపురం టోల్‌గేట్ వరకు, ఇండస్ట్రియల్ ఏరియా, గాంధీనగర్, పాత జాతీయ రహదారి, నెమలినారాయణపురం, కె.టి.రోడ్డు, శివాజీనగర్, సూదికొండ, సాయిబుల కాలనీ, మారుతీనగర్, వివేకానంద కాలనీ, రోటరీ నగర్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు. ● కవిటి మండల పరిధి మాణిక్యపురం ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం మాణిక్యపురం, ప్రధానపుట్టుగ, కాకర్లపుట్టుగ, కణితి పుట్టుగ గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా
(10 AM TO 1 PM)
ఇచ్ఛాపురం : 9440437129
పలాస : 8008574279
కవిటి గ్రామీణం : 9063144707
పలాస గ్రామీణం: 7386408926
కంచిలి గ్రామీణం: 9063144708

?: ఇచ్ఛాపురం పట్టణ పరిధి దినవారీ బజారు ప్రధాన ద్వారం వద్ద రాకపోకలకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నాం. **-జె.నాగరాజు, ఇచ్ఛాపురం** ❖ : సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **-ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం**

?: పలాస మండలం హిమగిరిలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు వంటశాల లేదు. **- విద్యార్థులు** ❖ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- సత్యం, ఎంఈవో-2, పలాస**

?: వజ్రపుకొత్తూరు మండలం బత్సవాలవానిపేట ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. **- బచ్చల వైకుంఠరావు, బచ్చలవానిపేట** ❖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తాం. **- దాశరథి, ఎంఈవో-1, వజ్రపుకొత్తూరు**

?: జాతీయ రహదారి నుంచి గొల్లపుట్టుగకు గతంలో రహదారి నిర్మాణ పనులు చేపట్టి మధ్యలో నిలిపివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. **- టి.కృష్ణారావు, గొల్లపుట్టుగ** ❖ ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. **- ధనుంజయ, ఏఈ, పంచాయతీరాజ్ శాఖ** -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, పలాస గ్రామీణం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, కంచిలి గ్రామీణం

పనులు జరగక.. ఆశ తీరక!

అధ్వానంగా వంశధార కాలువలు

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వైకాపా పాలనలో వంశధార కాలువల నిర్వహణను గాలికొదిలేయడంతో అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం పూడిక తీయించడంతో రైతులకు కొంత ఉపశమనం కలిగినప్పటికీ సిమెంట్ పనులు జరగక రైతులు నష్టపోతున్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో మదుములు, చెక్‌డ్యాంలు, షట్టర్లు పాడయ్యాయి. కణితివూరు నుంచి సీతంపేట, యూజీపురం, ఉ.మెళియాపుట్టి, పాతటెక్కలి, పొల్లాడ, దేవునల్తాడ మీదుగా ఇతర ప్రాంతాలకు వంశధార 60 ఆర్ ఎల్, 60 ఆర్‌ఎల్9టీఈ కాలువలు విస్తరించి ఉన్నాయి. 18 చోట్ల సిమెంట్ పనులు దెబ్బతిన్నా గత ప్రభుత్వం పునరుద్ధరించలేదు. 15 ఏళ్ల కిందట షట్టర్ల కుంభకోణం చోటుచేసుకోవడంతో వాటి జోలికి వెళ్లలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు.

లింగాలపాడు వద్ద పాడైన ఇనుప షట్టర్లను చూపుతున్న రైతులు

ఇదీ పరిస్థితి

● కణితివూరు, లింగాలపాడు, పాతటెక్కలి వద్ద కాలువపై తలుపులు, చప్టాలు, కల్వర్టులు, ఇనుప షట్టర్లు దెబ్బతిన్నాయి. 6 చోట్ల మదుములు పాడవడంతో చెరువులో నీరు వృథాగా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● 58, 59, 60 ఆర్ కాలువల పరిధిలో 25 సిమెంట్ పనులకు రూ.90 లక్షలు మంజూరై టెండర్లు పూర్తయ్యాయి. నీటి సంఘం సభ్యులు పనులు చేయడానికి ముందుకొచ్చారు. చాలా చోట్ల అవి ప్రారంభం కాలేదు. ఈ ఏడాదైనా సాగునీరు అందుతుందా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

తుప్పు పట్టినా పనులు చేపట్టలేదు

లింగాలపాడు, పాతటెక్కలి పరిధిలో 500 ఎకరాలకు పైగా సాగు భూములున్నాయి. 60 ఆర్ కాలువ నుంచి మా గ్రామానికి పిల్ల కాలువ ఉంది. అది పూడిపోయి పూర్తిగా శిథిలమైంది. మా కుటుంబ సభ్యులంతా కలిసి 15 ఎకరాల వరకు సాగు చేస్తున్నాం. ఇక్కడ షట్టరు పూర్తిగా ధ్వంసమై తలుపులు తుప్పు పట్టి పాడయ్యాయి. 60 ఆర్ కాలువ మీదుగా వెళ్లే నీటిని అడ్డుకట్ట వేసి పిల్ల కాలువల ద్వారా మళ్లించే అవకాశం లేక ఏటా నష్టపోతున్నాం. సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. **-లమ్మత విశ్వనాథం, రైతు, లింగాలపాడు**

త్వరలోనే పూర్తి చేస్తాం..

టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో మొత్తం 36 పనులు మంజూరయ్యాయి. ఇప్పటికే 11 పూర్తయ్యాయి. కొన్నిచోట్ల ప్రారంభమయ్యాయి. షట్టర్లకు సంబంధించి గతంలో ఆరోపణలు ఉండటంతో వాటి జోలికి వెళ్లడం లేదు. త్వరలోనే అన్నిచోట్ల రైతులకు ఉపయోగపడేలా పనులు పూర్తిచేసేలా నిరంతరం చర్యలు తీసుకుంటాం. - భాస్కరరావు, ఈఈ, వంశధార సబ్‌డివిజన్, టెక్కలి

జీడికి మద్దతు ధర కల్పించరూ..

పలాస, న్యూస్‌టుడే: ఉద్దానంలో జీడి పిక్కలకు మద్దతు ధర కల్పించాలని రైతాంగ సమస్యల సాధన కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పలాస తెదేపా కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతిపత్రం అందజేశారు. వంశధార ఎడమ కాలువను పలాస మండలం బొడ్డపాడు వద్ద యాపోడు చెరువుకు అనుసంధానం చేస్తూ ఇచ్ఛాపురం వరకు పొడిగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

CHANGE OF NAME
PINAKANA TULASI RAM, S/o. Pinakana Mallayya, D.No.2-26, Pedda Veedhi, Chinanchala, VTC: Palasa, Srikakulam District, Andhra Pradesh-532221. My father name has changed from **MALLESWARA RAO PINAKANA** (Old Name) to **PINAKANA MALLAYYA** (New Name). Hearafter my father shall be known as **"PINAKANA MALLAYYA"** (New Name). Cell: **8143682017.**

CHANGE OF NAME
I, **SALINA MOHINAMMA** (New Name), W/o. SALINA DHARMARAO, Mother of **SALINA SIVA KUMAR**, previously called as **MOHINIMMA SALINA** (Old Name) residing at Door No. 2-28, Salinaputtuga Village, Makarampuram Post, Kanchili Mandal, Srikakulam District., A.P State. Now changed my name from **MOHINIMMA SALINA** to **SALINA MOHINAMMA**. Henceforth I will be called as **SALINA MOHINAMMA** (New Name) for all purposes.

CHANGE OF NAME
I, **BADRI LAKSHAMMA** (New Name), W/o. BADRI JAGANNADHAM, Mother of **BADRI KESAVA RAO**, previously called as **LAKMAMMA BADRI** (Old Name) residing at Door No.13-19, Gonapaputtuga Village, Borivanka Post, Kaviti Mandal, Srikakulam Dist. A.P State. Now changed my name from **LAKMAMMA BADRI** to **BADRI LAKSHAMMA**. Henceforth I will be called as **BADRI LAKSHAMMA** (New Name) for all purposes.

సగం సగం పనులు

మందస మండలం బేతాళపురంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. రెండేళ్లవుతున్నా పనులు పురోగతి కనిపించడం లేదు. సిబ్బంది ప్రస్తుతం పాఠశాలకు చెందిన పాత భవనంలో సేవలందిస్తున్నారు. బిల్లుల సమస్య నెలకొనడంతో పనులు ఆగాయని, అధికారులతో మాట్లాడి పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామని సర్పంచ్ ఎం.సింహాద్రి తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

అదే పేరు.. మారని తీరు

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా కవిటి మండలం శిలగాంలో రైతు భరోసా కేంద్రం పేరు మారలేదు. మాజీ ముఖ్యమంత్రి జగన్ చిత్రాన్నీ తొలగించకపోవడంతో స్థానికులు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో పి.శ్రీదేవిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి మార్పు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

శిథిలం..భయం భయం

కంచిలి మండల పరిధి జాడుపూడిలో రక్షిత నీటి పథకం శిథిలావస్థకు చేరింది. చుట్టూ నాచు పట్టి పెచ్చులు ఊడుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఊత కర్రే సూచిక

ఇచ్ఛాపురం మండలం బూర్జపాడులో హనుమాన్ ఆలయం సమీపంలో ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద రోడ్డుకు ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. డొంకూరు సమీపంలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఈ మార్గంలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గుంతలో ఊత కర్ర పెట్టి పూల దండ తగిలించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

డిమాండ్లు పరిష్కరించాల్సిందే

నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

పలాస, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులు బుధవారం సమ్మెబాట పట్టి నిరసన తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కె.వెంకటరావు, కార్యదర్శి ఎన్.శంకర్, సభ్యులు సీహెచ్ మురుగన్, గులాబి, ఎం.రవి, ప్రకాశ్, తిరుపతి, పార్వతి పాల్గొన్నారు.

పలాస పీఏసీఎస్ అధ్యక్షుడిగా కూర్మారావు

కూర్మారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష, తెదేపా నాయకులు

పలాస, న్యూస్‌టుడే: పలాస మండల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా లొద్దభద్రకు చెందిన వంకల కూర్మారావు ఎంపికయ్యారు. డైరెక్టర్లుగా బ్రాహ్మణతర్లాకు చెందిన రఘుపాత్రుని సుధాకర్, బొడ్డపాడుకు చెందిన బొడ్డు దుష్యంత్ నియమితులయ్యారు. తెదేపా కార్యాలయంలో బుధవారం వారిని ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి సత్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పి.విఠల్, ఎల్.కామేశ్వరరావు, జి.సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డి.శంకర్, కె.లక్ష్మణ్‌కుమార్, కె.డిల్లీరావు, డి.తాతారావు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మందస, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మందసలో బుధవారం వైకాపా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఎంపీపీ దానయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షుడు జానకిరావు, జడ్పీటీసీ సభ్యురాలు చంద్రమ్మ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో ఇంటింటా సంతోషం

ఇచ్ఛాపురం గ్రామీణం,పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం నెలకొందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మండపల్లిలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. పెద్దఎత్తున పాల్గొన్న మహిళలు ఆయనకు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. కూటమి నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై చర్చించారు. అండర్‌పాస్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నారీ శక్తి పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకు కోశారు. తెదేపా మండల అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, పీఏసీఎస్ అధ్యక్షుడు పి.బాబ్జీ, చీకటి కృష్ణయ్య, పాతిర్ల చంద్రశేఖర్, దక్కత కామేష్‌రెడ్డి, సహదేవురెడ్డి, గ్రామీణ ఎస్సై శ్రీనివాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నారీశక్తి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

● పలాస మండలం అల్లుఖోలలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, పీరికట్ల విఠల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బొగాబెణిలో పొలం పిలుస్తోంది

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొగాబెణిలో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.సురేశ్ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. కత్తివరం గ్రామానికి చెందిన ఎం.కామేశ్వరరావు, కె.కామేశ్వరరావులకు చెందిన కొబ్బరి తోటల్లో బహుళ పంటల సాగు విధానంతో కలిగే ప్రయోజనాలు వివరించారు.

పాఠశాలకు వితరణ.. వజ్రపుకొత్తూరు: మండలంలోని పల్లిసారధి ఉన్నత పాఠశాలకు బుధవారం విశ్రాంత ఉపాధ్యాయుడు బయ్య కృష్ణారావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రింటర్ అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కాంతరావు, కుసుమ, హేమంత్, పీఎంసీ ఛైర్‌పర్సన్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాపార పురోగతిలో స్వయంశక్తి సంఘాలే ప్రధానం

సోంపేట, న్యూస్‌టుడే: బ్యాంకుల వ్యాపార పురోగతిలో స్వయంశక్తి సంఘాలు ప్రధాన పాత్ర పోషించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని డీఆర్‌డీఏ పీడీ పి.కిరణ్‌కుమార్ అన్నారు. సోంపేట మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం 6 మండలాల్లోని బ్యాంకు మేనేజర్లు, సెర్ప్ ఏపీఎంలు, సీసీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని శత శాతం అమలు చేయడానికి సహకరించాలని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు కోరారు. డీపీఎంలు బి.నారాయణరావు, నాగలక్ష్మి, ఏపీఎంలు ఎస్. ప్రసాదరావు, గోవిందరావు, జాంబవతి, అప్పల నరసమ్మ, జి.ప్రసాదరావు, స్త్రీనిధి ఏజీఎం వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

సోంపేట, న్యూస్‌టుడే: సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని.. శక్తి యాప్ మహిళలను ఆపదలో ఆదుకుంటుందని సోంపేట సీఐ మంగరాజు అన్నారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎ.మోహన్‌రావు, ఏజీఎంవో పి.రజనీకుమారి, శక్తి టీం ఎస్సై రవికుమార్, అధ్యాపకులు వెంకటరావు, రామినాయుడు, ప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సీఐ మంగరాజు

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పలాస, చిన్నబడాంలో ప్రభుత్వ ఉన్నత, శాసనాంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలల నుంచి బదిలీపై వెళ్లిన గురువులను బుధవారం సత్కరించారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యాన్ని ఈ చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, పలాస, పలాస పట్టణం, పలాస గ్రామీణం

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రైతులకు ఎరువులు, పురుగు మందుల విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఏడీఏ టి.భవానీశంకర్ (సోంపేట) అన్నారు. ఇచ్ఛాపురం పట్టణ పరిధి దినవారీ బజారు వీధిలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. ధరలు పట్టికలో ప్రదర్శించాలని.. రైతులకు సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు. వ్యవసాయాధికారి పీవీవీ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తెదేపా నేతకు సన్మానం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం బస్టాండులో బుధవారం రాత్రి మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు జన్మదినాన్ని పురస్కరించుకుని తెదేపా పట్టణ, మండల నాయకులు ఆయన్ను సత్కరించారు. కేకు కోయించి పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, నాయకులు కాళ్ల జైదేవ్, బి.లోహిదాసు, నందిక జాని, దక్కత కామేష్ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల రాజీ

సోంపేట, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారానికి సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు కోరారు. సోంపేటలో బుధవారం 'మధ్యవర్తిత్వం-దేశం కోసం' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ఎస్ శైలేంద్ర, సీఐ మంగరాజు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయాధికారి పి.పరేష్‌కుమార్ ప్రదర్శన ప్రారంభించారు. ఫకీరుపేట, బస్టాండు కూడలి, బజారు, దాసన్నపేట, రథం వీధి మీదుగా ముందుకు సాగారు. మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారమయ్యే విధానాన్ని న్యాయాధికారి ప్రజలకు వివరించారు. పట్టణ ఎస్సై ఎం.ముకుందరావు, న్యాయవాదులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోలీసులు పాల్గొన్నారు.

సోంపేటలో మానవహారంగా ఏర్పడిన జడ్జిలు, న్యాయవాదులు

పైపులైన్‌కు మరమ్మతులు..గోతులతో అవస్థలు

న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట తపాలా కార్యాలయం కూడలి వద్ద పైపులైన్ మరమ్మతులకు గోతులు తవ్వి నెల దాటినా పనులు పూర్తి చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెగా వాటర్ స్కీం కింద ఏర్పాటు చేసిన పైపులైన్‌కు పగుళ్లు ఏర్పడటంతో నీటి సరఫరాకు సమస్య తలెత్తింది. మురుగు కాలువ పక్కనే ఉండడంతో కొంతకాలం పాటు మహాదేవిపేట, దగ్గుచెరువు గట్టు వీధి, కొండి వీధి, ఆంజనేయస్వామిపేట ఇతర వీధుల ప్రజలు కలుషిత నీటినే వినియోగించారు. సమస్యను గుర్తించిన స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మార్పునకు చర్యలు చేపట్టారు. ఇరుకు రోడ్డుకు ఇరువైపులా గోతులు తీసి మరమ్మతులు చేపట్టగా పెద్ద రంధ్రం ఏర్పడటంతో ఇబ్బందులు తలెత్తాయి.

సైకిల్‌ను దాటించడానికి ఇబ్బంది పడుతున్న బాలుడు

వరుస ప్రమాదాలతో బెంబేలు

10 అడుగుల వెడల్పు లేని ఐదు రోడ్ల కూడలి ప్రాంతంలో ఇరువైపులా గోతులు తీయడంతో నడిచి వెళ్లడానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది. సూర్యవాస వీధి, పట్టుశాలి వీధి, కోమటి వీధి, జాలరి వీధి, శ్రీశయన తదితర 20 వీధులకు ఇదే మార్గం కావడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పాదచారులు గోతుల్లో పడి క్షతగాత్రులవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. నీటి సరఫరా లేకపోవడంతో 7 వీధుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తపాలా కార్యాలయం, ఉన్నత పాఠశాల, డీసీసీ బ్యాంకు, కోదండరామస్వామి, జగన్నాథస్వామి ఆలయాలు ఈ మార్గంలో ఉండటంతో ప్రజలు యాతన పడుతున్నారు. వెంటనే పనులు పూర్తి చేసి సమస్యలు పరిష్కరించాలని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ ఫోరం కన్వీనర్ ఎస్.గోవిందరాజులు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎంపీడీవో, డీఈఈ, తహసీల్దారు, ఇతర అధికారులకు వినతిపత్రాలు అందజేసినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ లక్ష్మణరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పైపులు మార్చాల్సి ఉందని.. వర్షాలు పడుతుండటంతో ఆలస్యమవుతోందని తెలిపారు. వెంటనే పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే గోవిందరావు, నియోజకవర్గ నాయకులు

పాతపట్నం, కొత్తూరు, న్యూస్‌టుడే: పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. బుధవారం ఉండవల్లిలో ఎమ్మెల్యే, పలువురు నాయకులు మంత్రిని కలిసి మాట్లాడారు. బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, పాలిటెక్నికల్ కళాశాల మంజూరు చేయాలన్నారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు మాతల గాంధీ పాల్గొన్నారు.

పనులు తక్షణమే పూర్తి చేయాలి

మాట్లాడుతున్న ప్రసాదరావు, చిత్రంలో స్థానికులు

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు- శ్రీకాకుళం రహదారిలో గ్రామీణ వికాస బ్యాంకు సమీపంలో రోడ్డు మరమ్మతులకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు అన్నారు. రెండేళ్లుగా దీనిపై పోరాటం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిరసన వ్యక్తం చేసిన ప్రజలపై వైకాపా హయాంలో కేసు నమోదైంది. దీనిపై వీరంతా బుధవారం కోర్టుకు హాజరైన అనంతరం మాట్లాడారు. రోడ్డు బాగుకు కూటమి ప్రభుత్వం రూ.28 లక్షలు విడుదల చేయడం హర్షణీయమన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల రాజీ

నరసన్నపేట: ర్యాలీలో పాల్గొన్న జడ్జి వాణి, న్యాయవాదులు, విద్యార్థులు

పాతపట్నం ప్రధాన రహదారిపై జడ్జి రోషిణి నేతృత్వంలో..

కొత్తూరులో న్యాయమూర్తి రాణి ఆధ్వర్యంలో..

మధ్యవర్తిత్వంతోనే కేసులు రాజీ అవుతాయని న్యాయమూర్తులు పేర్కొన్నారు. 'మధ్యవర్తిత్వం దేశం కోసం' అనే అంశంపై దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట, పాతపట్నం, కొత్తూరు

సిలిండర్లపై అదనపు వసూళ్లు చేస్తే చర్యలు

వివరాలు సేకరిస్తున్న డీఎస్‌వో సూర్యప్రకాశ్, రెవెన్యూ ఉద్యోగులు

హిరమండలం, న్యూస్‌టుడే: గ్యాస్ ఏజెన్సీలు నుంచి ఇంటికి తెచ్చే సిలిండర్లకు బిల్లులో ఉన్న ధర మాత్రమే చెల్లించాలని, అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని డీఎస్‌వో జి.సూర్యప్రకాశ్ అన్నారు. బుధవారం హిరమండలం, గొట్ట గ్రామాల్లో డీఎస్‌వో, సీఎస్ డీటీలు, రెవెన్యూ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. డీఎస్‌వో మాట్లాడుతూ.. పెద్దకోరాడ సమీపంలోని ఓ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సరఫరా సిబ్బంది గ్యాస్ సిలిండర్లు సరఫరాకు రూ.20 వరకు అదనంగా తీసుకుంటున్నట్లు ఐవీఆర్ఎస్ సర్వేలో నమోదైందన్నారు. జిల్లాలో సాధారణ, దీపం, ఉజ్వల పథకాలకు సంబంధించి 6,92,825 కనెక్షన్లు ఉన్నట్లు చెప్పారు. ఆర్ఐ ఉమాశంకర్, డీటీ భీమారావు ఉన్నారు.

నాడు- నేడు.. అదే గోడు

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వైకాపా హయాంలో ముందు చూపు లేకుండా చేపట్టిన నాడు- నేడు పనులతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కొన్ని చోట్ల భవన నిర్మాణాలు అసంపూర్తి ఉండిపోయాయి. మరుగుదొడ్లు సైతం పూర్తికాక పోవడంతో విద్యార్థులు, సిబ్బంది అత్యవసర సమయంలో ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి. బాలికలు, మహిళా ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం.

తిలారు ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా అదనపు తరగతి గదుల భవనం

నీలంపేటలో ప్రమాదకరంగా పైకప్పు

ఎక్కడి సమస్యలు అక్కడే

★ నీలంపేట ఉన్నత పాఠశాలలో 155 మంది చదువుతున్నారు. నాడు- నేడులో రూ.22 లక్షలు మంజూరు కాగా రూ.3 లక్షలు ప్రస్తుతం పాఠశాల ఖాతాలో ఉన్నాయి. ఇక్కడ శిథిల భవనాలకు కనీసం మరమ్మతులు చేయలేదు. పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయని, నాలుగు గదులు వర్షం పడితే కారిపోతున్నాయని ప్రధానోపాధ్యాయుడు హేమనాచార్యులు పేర్కొన్నారు.

★ కొత్తపల్లిలో ప్రయోగశాల, అదనపు భవనాల పనులు మధ్యలో వదిలేశారు. విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవు. ఇరుకు గదుల్లో అవస్థలు పడుతున్నారు. జూనియర్ కళాశాలకు రూ.88 లక్షలు మంజూరు కాగా రూ.5 లక్షలకు పైగా నిధులు ఉన్నప్పటికీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ★ కోటబొమ్మాళి బాలికల ఉన్నత పాఠశాలలో 132 మంది ఉన్నారు. ప్రహరీ కూలిపోయింది. పక్కనే ఉన్న బాలుర వసతిగృహం నుంచి వ్యర్థాల వల్ల దుర్వాసన వస్తుండటంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. ఇక్కడ రూ.3 లక్షల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయి.

★ తిలారు ఉన్నత పాఠశాలలో 230 మంది చదువుతున్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలు చివరి దశలో నిలిచిపోయాయి. సామగ్రి బడి ఆవరణలోనే ఓ చోట పడేశారు.

★ హరిశ్చంద్రపురంలో 107 మంది విద్యార్థులున్నారు. ఇక్కడా అదనపు తరగతి గదుల పనులు పూర్తికాలేదు. లకందిడ్డి, నిమ్మాడ, కురుడు విద్యాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

కోటబొమ్మాళి మండలంలో పరిస్థితి

విద్యాలయాలు	చదువుతున్న వారు
ఉన్నత పాఠశాలలు (11)	2,246
జూనియర్ కళాశాల (1)	324
కేజీబీవీ (1)	285

ఉన్నతాధికారులకు తెలియజేస్తాం

పాఠశాలల్లోని సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. ప్రస్తుతం నాడు- నేడు పనులు ఎక్కడా జరగడం లేదు. వీటిపై ఎటువంటి ఆదేశాలు రాలేదు. నిధులున్నప్పటికీ రాష్ట్రస్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. - రామానందం, డీఈ, సమగ్ర శిక్షా, శ్రీకాకుళం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: పోలాకి పంచాయతీ నరసాపురం వార్డులో పది రోజులుగా రాత్రి పది గంటల తరువాత తరచూ విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - శ్యామలరావు, స్థానికుడు

★ అత్యవసర పరిస్థితిలో సరఫరా నిలుపుదల చేస్తున్నారు. సదరు వార్డులో త్వరలో నియంత్రిక ఏర్పాటు చేయిస్తాం. దీంతో సమస్య పరిష్కారమవుతుంది. - శ్రీనివాసరావు, ఏఈ, ఏపీ ట్రాన్స్‌కో, పోలాకి - న్యూస్‌టుడే, పోలాకి

?: నందిగాం మండలం కర్లపూడి పంచాయతీ చిన్నతామరాపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మూసేశారు. దీంతో పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించాల్సి వస్తోంది. - రంది ఢిల్లేశ్వరరావు, గ్రామస్థుడు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పిల్లల సంఖ్య ఆధారంగా బడి తెరిచేందుకు చర్యలు తీసుకుంటాం. - జి.నరసింహులు, ఎంఈవో, నందిగాం - న్యూస్‌టుడే, నందిగాం

రోడ్డుపై పశువులు.. ప్రజల పాట్లు

కొత్తూరు పంచాయతీ పరిధిలోని పలుచోట్ల రహదారిపై పశువులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రి కూడలి నుంచి నేతాజీనగర్ కాలనీకి వెళ్లే దారిలో సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ వసంత కుమారి దృష్టికి తీసుకెళ్లగా.. చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

సారూ.. కొంచెం ఇటు చూడరూ

నందిగాం మండలం సైలాడ గ్రామంలో రచ్చబండకు సమీపంలో ఉన్న చేతిపంపు నుంచి అరకొరగా నీరు వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నిముషాలు కొట్టిన తరువాత కొద్దిగా నీరు వస్తోంది. దీనిపై సుమారు 30 కుటుంబాలవారు ఆధారపడుతున్నట్లు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవిస్తామని కార్యదర్శి రవి పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నందిగాం

కుళాయి ఉన్నా.. ఉపయోగం సున్నా

హిరమండలం పరిధి ధనుపురంలో రెండేళ్ల కిందట కుళాయిలు, పైపులైన్లు ఏర్పాటు చేశారు. అనంతరం నీరు సరఫరా చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈఈ సాగర్ మాట్లాడుతూ.. నిధులు మంజూరు మేరకు జల్‌జీవన్ మిషన్ పనులు జరిగాయని, ఉద్దానం- 2 పథకం పనులు పూర్తయితే అవస్థలు తీరుతాయన్నారు. - న్యూస్‌టుడే, హిరమండలం

తరుగు వస్తే కఠిన చర్యలు

పౌరసరఫరాల గోదాం నుంచి చౌకధరల దుకాణాలకు అందించే సరకుల్లో తరుగు వస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయి ప్రత్యూష అన్నారు. ఈనెల 8న 'కాటా వేయరు.. తరుగు ఆగదు' ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. బుధవారం జలుమూరు పౌరసరఫరాల గోదాంలో దస్త్రాలు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్, గోదాం ఇన్‌ఛార్జి కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, జలుమూరు

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కొత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపం ఆవరణలో బుధవారం నేత్ర వైద్య శిబిరం జరిగింది. నేత్ర వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఏడీ జగన్మోహనరావు పేర్కొన్నారు. బుధవారం లకందిడ్డిలో నీటి సంఘ అధ్యక్షుడు అప్పారావుతో కలిసి రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. టెక్కలి పరిధిలో 789 టన్నుల డీఏపీ, 880 టన్నుల యూరియా నిల్వలను సిద్ధం చేసినట్లు ఏడీ చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది గోవిందరావు, అరుణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి సన్మానం

నరసన్నపేట గ్రామీణం: బడ్డవానిపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేసి, బదిలీపై వెళ్తున్న కె.శకుంతల ఉత్తమ సేవలు అందించారని సర్పంచి నరసింహమూర్తి పేర్కొన్నారు. బుధవారం బడ్డవానిపేటలో ఆమెను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో శాంతారావు, హెచ్‌ఎం సంధ్యారాణి పాల్గొన్నారు.

వృద్ధుడికి చేయూత

నరసన్నపేట గ్రామీణం: నిరుపేద వృద్ధుడికి ఆర్థిక సాయం అందించి పారశెల్లి సర్పంచి దల్లేపు కిరణ్‌బాబ్ పట్నాయక్ దాతృత్వం చాటుకున్నారు. గ్రామంలో బుధవారం బైరి గన్నయ్యకు సోదరుడు కోళ్లపట్నాయక్‌తో కలిసి రూ.25 వేలు నగదు అందించారు.

పాఠశాలలను పరిరక్షించండి

టెక్కలి, న్యూస్‌టుడే: ఉన్నత స్థాయిలో ప్లస్ పాఠశాలలను ప్రభుత్వం పరిరక్షించాలని రాష్ట్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చంద్రరావు కోరారు. బుధవారం టెక్కలిలోని విద్యాలయాన్ని సందర్శించారు. పీజీటీలు హైస్కూల్ ప్లస్‌ల నుంచి బయటకు వెళ్లిపోతుండటంతో ఖాళీలు ఏర్పడుతున్నాయని, వాటిని భర్తీ చేయాలన్నారు. సంఘ ప్రతినిధులు కోదండరామిరెడ్డి, రమణ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సాయం

జలుమూరు, న్యూస్‌టుడే: చల్లవానిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి పాగోటి భాస్కరరావు రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. హెచ్‌ఎం వి.నిర్మలాదేవికి బుధవారం నగదు అందజేశారు.

18న శాంతియుత ధర్నా

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మెమో 57ను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 18న కలెక్టరు కార్యాలయం వద్ద శాంతియుత ధర్నా నిర్వహిస్తున్నట్లు 2003 ఏపీ ఫోరం జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

గుర్తింపు కార్డులు అందించాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: వీధుల్లో విక్రయాలు చేపట్టే చిరు వ్యాపారులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి గుర్తింపుకార్డులు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు కోరారు. బుధవారం సంఘ కార్యాలయంలో కొల్లి ఎల్లయ్య, నంబూరు షణ్ముఖరావు ఆధ్వర్యంలో తోపుడుబళ్ల కార్మికుల సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనల పేరుతో తొలగింపు చర్యల్లో భాగంగా తామంతా రోడ్డున పడ్డామని ఉర్జాన మాధవరావు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇళ్ల వద్దే సరకులు ఇవ్వండి

సారవకోట, న్యూస్‌టుడే: 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, నడవలేని దివ్యాంగులకు డీలర్లు ఇంటి వద్దే నిత్యావసర సరకులు ఇవ్వాలని తహసీల్దార్ విజయలక్ష్మి సూచించారు. ప్రతి నెల 26 నుంచి నెలాఖరులోగా వీరికి రేషన్ అందించాలన్నారు. రేషన్ డిపోల వద్దకు రప్పించి సరకులు ఇస్తే చర్యలు తప్పవన్నారు.

నిరుపేద యువతి వివాహానికి చేయూత

యువతికి సాయం అందిస్తున్న సాయి భక్తులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలిలో తండ్రిలేని నిరుపేద యువతి వివాహానికి నిత్య అన్నపూర్ణ సేవా సంఘం బాసటగా నిలిచింది. సంఘ విజ్ఞప్తి మేరకు దాతలు ముందుకొచ్చి చేయూత అందించారు. బుధవారం స్థానిక జిల్లా ఆసుపత్రి ఆవరణలోని నిత్య అన్నపూర్ణ సేవా సంఘం భవనంలో రూ.50 వేల నగదుతో పాటు బంగారు శతమానం, పట్టు చీర ఇచ్చి ఆశీర్వదించారు. బంగారు శతమానాన్ని బెలుసొంటి మధు సమకూర్చగా, అన్నపూర్ణమ్మ, జగదీశ్వరరావు, టంకాల నాగరాణి, నాగరాజు దంపతులు చెరో రూ.10 వేలు చొప్పున అందించారు. కార్యక్రమంలో ఉప్పాడ భాస్కరరావు, చంటి, ఆదినారాయణ, సూర్యనారాయణ, వేణగోపాలరావు, రాములమ్మ, డిల్లేశ్వరరావు, కోదండరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట సమీపంలో బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొని ఇదే మండలం గడ్డిపేట గ్రామానికి చెందిన తుంగాన చిన్నవాడు కాలికి గాయమై తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నవాడు తవుడు కొనడానికి రైస్‌మిల్లుకు వెళ్లి ద్విచక్రవాహనంపై రోడ్డుపైకి వస్తుండగా పాతపట్నం నుంచి సారవకోట వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని హుటాహుటిన ద్విచక్రవాహనంపై సారవకోట పీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబసభ్యులు నరసన్నపేట తీసుకెళ్లారు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్ఐ బి.అనీల్‌కుమార్ తెలిపారు.

జాతీయ పోటీలకు జిల్లా క్రీడాకారులు

నెట్‌బాల్ జాతీయ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు నెట్‌బాల్ సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి బాడాన నారాయణరావు తెలిపారు. విజయవాడలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా నుంచి సీతయ్య, యాదగిరి పురుషుల జట్టుకు, పావని, జ్యోత్స్న, రుక్మిణి, హేమలత మహిళల జట్టుకు ఎంపికయ్యారని చెప్పారు. ఈనెల 17 నుంచి 20 వరకు తమిళనాడు రాష్ట్రంలో పోటీలు జరుగుతాయన్నారు. క్రీడాకారులను సంఘ ప్రతినిధులు రామిరెడ్డి, రఘునాథరావు అభినందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి

మోసాలపై చైతన్య పరచాలి

ఉర్లాంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కృష్ణదాస్

కోటబొమ్మాళి, నరసన్నపేట గ్రామీణం, హిరమండలం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ మోసాలపై ప్రజలను చైతన్య పరచాలని వైకాపా టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిలక్ పేర్కొన్నారు. కోటబొమ్మాళిలో బుధవారం పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు సంపతిరావు రాజు పాల్గొన్నారు. ★ కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కోరారు. ఉర్లాంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్పంచి పోలాకి నరసింహమూర్తి, ఎంపీపీ ఆరంగి మురళీధర్, పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన చైతన్య పాల్గొన్నారు. ★ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని వైకాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. హిరమండలం పరిధి ధనుపురంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు.

పది రోజుల్లో వివరణ ఇవ్వండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జలుమూరు తహసీల్దార్ కార్యాలయంలో గుర్తించిన అభియోగాలపై 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ముగ్గురు రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్వర్వులు జారీ చేసింది. 2023లో ఏప్రిల్ 26న అవినీతి నిరోధకశాఖ ఆకస్మిక తనిఖీల్లో గుర్తించిన అవకతవకలకు సంబంధించి తహసీల్దార్ బి.సత్యం, డీటీ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ బి.సతీష్‌కుమార్ లిఖిత పూర్వకంగా వివరణ కోరింది.

ఒకే ఆధార్‌కు 21 విద్యుత్తు మీటర్ల అనుసంధానం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: తల్లికి వందనం నగదు ఎందుకు జమ కాలేదని పరిశీలిస్తే...ఏకంగా తన ఆధార్‌కు 21 విద్యుత్తు మీటర్లు అనుసంధానమైనట్లు తెలుసుకున్న ఆ వ్యక్తి కంగుతిన్నారు. కోటబొమ్మాళి మండలం తర్లిపేట గ్రామానికి చెందిన గేదెల కృష్ణమూర్తికి ముగ్గురు పిల్లలు. తల్లికి వందనం పథకం డబ్బులు పడలేదు. కారణం ఏంటని సచివాలయానికి వెళ్లి పరిశీలిస్తే అసలు విషయం బయట పడింది. సమస్యను సంబంధిత యంత్రాంగానికి విన్నవించగా ఫలితం లేకపోయిందని బాధితుడు వాపోతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి వాడరేవు శ్రీనివాసరావు రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.

పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ఎంపీడీవో, ఈవోపీఆర్డీలతో చర్చిస్తున్న డీపీవో భారతి సౌజన్య

కొత్తూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డీపీవో భారతి సౌజన్య స్పష్టం చేశారు. కొత్తూరు మండలం సిరుసువాడ, పారాపురం, గూనభద్ర గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించారు. చెత్త సేకరణ విధానం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తూరు పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో నీరజ, ఈవోపీఆర్డీ వసంతకుమారి, సర్పంచి కృష్ణవేణి, కార్యదర్శి అప్పలరాజుతో సమావేశమయ్యారు.

పాడి రైతుకు దన్నుగా.. ముందుకంటే మిన్నగా

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

పాడికి ప్రధానంగా ఉండాల్సింది పశుగ్రాసం. ఇది పూర్తిస్థాయిలో పశువులకు అందక పోవడంతో పాలు శాతం పెరిగే పరిస్థితి లేదు. అలాగే మూగజీవాలు సైతం బక్కచిక్కి రైతులు నష్టాల బారిన పడుతున్నారు. అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఊరూరా ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు విడుదల చేసి బహువార్షిక పశుగ్రాసం పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో 2,500 ఎకరాల్లో సాగు చేపట్టడం లక్ష్యం కాగా 1,275 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని ఒక్కో మండలానికి 75 ఎకరాల చొప్పున ఐదు మండలాల్లో 375 ఎకరాలు లక్ష్యం కాగా 84.21 ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులను గుర్తించారు.

బొడ్డవలసలో సాగు చేస్తున్న పశుగ్రాసాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

పాతపట్నం నియోజకవర్గం వివరాలు

మండలం	సాగుకు గుర్తించిన భూమి (ఎకరాల్లో)
కొత్తూరు	11.07
ఎల్ఎన్‌పేట	11.7
హిరమండలం	12
పాతపట్నం	29.39
మెళియాపుట్టి	20.05

రాయితీ ఇలా.. (రూపాయిల్లో)

విస్తీర్ణం	కూలీల ఖర్చు	సామగ్రికి	మొత్తం
10	3,000	3,599	6,599
20	6,000	7,197	13,197
30	9,000	10,795	19,795
40	12,000	14,394	26,394
50	15,000	17,992	32,992

అర్హతలు ఇవీ..

జాబ్‌కార్డుతో పాటు 10 నుంచి 50 సెంట్లు పొలం ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. ఆధార్, తెల్లరేషన్, జాబ్ కార్డులు, వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలు, బ్యాంకు ఖాతా పుస్తకం నకలు తీసుకొని పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదిస్తే ప్రయోజనం పొందవచ్చు.

చర్యలు తీసుకుంటున్నాం

ప్రతీ మండలంలో కనీసం 75 ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేపట్టేలా చూడాలని సిబ్బందికి సూచించాం. లక్ష్యం చేరేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - నర్సింగరావు, డీడీ, పశుసంవర్ధక శాఖ, టెక్కలి

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ముగిసిన కోటి లలితా సహస్రనామ పారాయణం

నగరంలోని పాండురంగ వీధిలోని కామాక్షి పీఠంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న కోటి లలితా సహస్రనామ పారాయణం బుధవారం మహాపూర్ణాహుతి పూజలతో ముగిసింది. వేదుల వెంకటరమణ, సూర్యనారాయణ శర్మల నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

సామాజిక తనిఖీలు

లావేరు: కొత్తకోట పంచాయతీలో బుధవారం 2024-25లో రూ. 89.63 లక్షల ఉపాధి పనులకు సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్‌ఆర్పీ సూర్యనారాయణ తెలిపారు. ర్యాలీ నిర్వహించారు.

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఎచ్చెర్ల, లావేరు, పొందూరు, సరుబుజ్జిలి, రణస్థలం, శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో 11కేవీ ఫీడర్ విద్యుత్తు లైన్ నిర్వహణ, నియంత్రికల ఏర్పాటు తదితర పనులు శుక్రవారం ఉదయం 9 నుంచి 2 వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ పి.యోగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ★ లావేరు మండలం అదపాక విద్యుత్తు ఉపకేంద్రం, పొందూరు మండలంలో లోలుగు ఉపకేంద్రం పరిధి నందివాడ ఫీడర్, సరుబుజ్జిలి ఉపకేంద్రం రొట్టవలస ఫీడర్, రణస్థలం, పిసిని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ తెలిపారు. శ్రీకాకుళం నగరం 11 కేవీ ఐడీఏ కుశాలపురం ఫీడరులోని నవభారత్ నగర్, పెయ్యలవాని పేట, పారిశ్రామికవాడ, బైపాస్ కూడలి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వివేకానంద

రణస్థలం, పొందూరు గ్రామీణం, సరుబుజ్జిలి, శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మహిళలు, బాలికలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సీహెచ్.వివేకానంద అన్నారు. బుధవారం లంకపేట కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు. ★ పొందూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై సత్యనారాయణ, సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఐ సత్యనారాయణ, ఎస్సై హైమావతి, నగరంలోని మెప్మా కార్యాలయంలో రెండో పట్టణ సీఐ ఈశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఆరు ఆటోలు సీజ్

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పరిమితికి మించి విద్యార్థులను ఆటోల్లో ఎక్కించడంతో ప్రమాదాలు జరుగుతున్న కారణంగా ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం నగరంలోని పాత వంతెన వద్ద చేపట్టిన తనిఖీల్లో ఆరు ఆటోలను గుర్తించి సీజ్ చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై ఎం.సుధాకర్ తెలిపారు. ★ ఆమదాలవలస పట్టణ ప్రాంతాలతోపాటు అనుమానిత ప్రదేశాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఏఎస్సై సీపాన కాంతారావు అన్నారు. బుధవారం స్థానిక ఐజేనాయుడుకాలనీలో కార్డియన్ చర్చి నిర్వహించి, ఎలాంటి ధ్రువపత్రాలు లేని రెండు ద్విచక్రవాహనాలను స్టేషన్‌కు తరలించామన్నారు.

నత్తే నయం..

జగనన్న కాలనీల్లో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు

– న్యూస్‌టుడే, లావేరు

గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు కష్టాలు వీడటం లేదు. కొన్నిచోట్ల గ్రామాలకు దూరంగా స్థలాలు మంజూరు చేయడం.. మరికొన్నిచోట్ల సరైన మౌలిక సదుపాయాలు లేక నేటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని స్థలాల కేటాయింపు సక్రమంగా జరగకపోవడంతోపాటు కొండలు, గెడ్డ వాగులు, అడవి ప్రాంతాల్లో స్థలాలు మంజూరు చేయడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొన్నిచోట్ల ఇప్పటికీ పునాదులు వేయని పరిస్థితి.

ఎచ్చెర్ల నియోజకవర్గ వివరాలు

* జగనన్న లేఅవుట్లు : 136

మండలం	సచివాలయాలు	మంజూరు	పూర్తి	పూర్తి కానివి
లావేరు	23	2,730	2,113	617
రణస్థలం	27	3,993	2,356	1,637
ఎచ్చెర్ల	28	3,464	2,343	1,121
జి.సిగడాం	21	1,599	1,118	481

నడుపూరిపేట కొండపై కేటాయించిన స్థలంలో మొదలుకాని నిర్మాణ పనులు

ఇదీ పరిస్థితి..

లావేరు మండలం లావేరు, అప్పాపురం పంచాయతీలకు సంబంధించి మూడు కిలోమీటర్ల దూరంలో కొండ ప్రాంతంలో స్థలాలు కేటాయించడంతో లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టేందుకు నిరాకరించారు. తామాడ పంచాయతీలో 6 గ్రామాలకు సంబంధించి నడుపూరిపేట సమీపంలోని కొండపై ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో నిర్మాణాలు జరగలేదు. బెజ్జిపురం, గుమ్మడాం పంచాయతీలకు సంబంధించి మంజూరు చేసిన స్థలాల్లో నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ● రణస్థలం మండలంలోని లేఅవుట్లల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించకపోవడం తోపాటు బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. ● ఎచ్చెర్ల మండలంలో మత్స్యకార గ్రామాలకు దూరంగా స్థలాలు మంజూరు చేయడంతో నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపించలేదు. కొన్నిచోట్ల నిర్మాణాలు చేపట్టినప్పటికి పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరు చేయలేదు. ● జి.సిగడాం మండలంలో ఇసుక, సిమెంటు, కూలీల కొరత తీవ్రంగా ఉండటంతో లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాలేదు.

చర్యలు చేపడుతున్నాం..

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని అవగాహన కల్పిస్తున్నాం. గతంలో నిర్మించిన ఇళ్లకు సంబంధించి బిల్లులు మంజూరు చేశాం. ఇళ్లు మంజూరై నేటికీ ప్రారంభించని లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరిస్తున్నాం. ప్రస్తుతం నిర్మాణాలు చేపడుతున్న వారికి బిల్లులు పడుతున్నాయి. - రమేష్, యువరాజు, ఏఈఈలు, గృహనిర్మాణశాఖ, లావేరు, జి.సిగడాం

కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలు

ఆమదాలవలసలో ర్యాలీ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య, న్యాయవాదులు

పొందూరు: ర్యాలీలో పాల్గొన్న సివిల్ జడ్జి జ్యోత్స్న

ఆమదాలవలస పట్టణం, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలని జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం ఆమదాలవలస పట్టణంలోని ప్రధాన రహదారిలో జడ్జి, న్యాయవాదులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించారు. పొందూరులో సివిల్ జడ్జి జ్యోత్స్న ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ కోర్టు ప్రాంగణం నుంచి సిస్టం డిగ్రీ కళాశాల వరకు సాగింది. మధ్యవర్తిత్వంతో సమయం వృథా కాదని, అంతేకాక ఎలాంటి డబ్బు పెట్టుబడి అవసరం లేదని జడ్జి జ్యోత్స్న తెలిపారు. ఈ వేదిక జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరుగుతుందన్నారు. ఎస్సై సత్యనారాయణ, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

సుపరిపాలనే కూటమి లక్ష్యం

ప్రజలకు సుపరిపాలన అందించాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 43, 44, 45 వార్డుల్లో బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించారు. అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ నగర అధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం),

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే రవి కుమార్ సతీమణి ప్రమీల అన్నారు. తండ్యాంకు చెందిన ముగడ తారక రామకు సీఎం సహాయనిధి కింద రూ.1,85,000 చెక్కు అందించారు. -న్యూస్‌టుడే, పొందూరు

కిడ్నీ బాధితుడికి సాయం

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రఘుపాత్రుని శేఖర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా శిష్ట కరణ సేవా సంఘం నాయకులు రూ.82 వేల ఆర్థిక సహాయం అందించారు. నరసన్నపేటలో బుధవారం బాధితుడికి నగదు అందించారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఏబీవీపీ నగర కార్యదర్శిగా రోహిత్

కలెక్టరేట్(శ్రీకాకుళం): అఖిలభారత విద్యార్థి పరిషత్తు నగర కార్యదర్శిగా డి.రోహిత్‌ను ప్రకటించినట్లు జిల్లా కన్వీనర్ బి.గోపి తెలిపారు. బుధవారం జరిగిన నగర సభలో నూతన కార్యదర్శిని ఎన్నుకున్నారు.

జూదరుల అరెస్టు.. శ్రీకాకుళం గ్రామీణం: నిర్మానుష్య ప్రాంతాల్లో జూదమాడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.9,780 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కె.రాము తెలిపారు. పెద్ద గనగళ్లవానిపేటలో 8 మంది నుంచి రూ.7,630, మోపసుబందరులో నలుగురి నుంచి నుంచి రూ.2,150 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

CHANGE OF NAME

I. B TULASAMMA Mother of Service JC-443242K Nb Sub BODDEPALLI RAMBABU Door No. 3-48, Chinna Veedhi, Kanimetta Village, Srikakulam District. Andhra Pradesh Pin 532402. Have changed my name from B TULASAMMA (Old Name) to BODDEPALLI TULASAMMA (New Name) henceforth I am being Called as BODDEPALLI TULASAMMA (New Name) for all Purposes.

CHANGE OF NAME

I, BHADRI SATYAVATHI Mother of Service No.2618756M Nayak BADRI GOPALAKRISHNA Door No. 1-195, sc colony. Boddepalli- Village, Modalavalasa- Po, Srikakulam-District, Andhra Pradesh Pin-532 484. Have changed my name from BADRI SATHYAVATHI (Old Name) to BHADRI SATYAVATHI (New Name) henceforth I am being Called as BHADRI SATYAVATHI (New Name) For all purposes.

CHANGE OF NAME

I, BHADRI RAMARAO Father of Service No.2618756M Nayak BADRI GOPALAKRISHNA Door No. 1-195, sc colony, Boddepalli- Village, Modalavalasa- Po, Srikakulam- District, Andhra Pradesh Pin 532 484. have changed my name from BADRI RAMARAO (old name) to BHADRI RAMARAO (new name) henceforth I am being Called as BHADRI RAMARAO (new name) for all Purposes

CHANGE OF NAME

I, VANAPALLI JYOTHI BHASKAR, S/o Surya Rao, resident of Door No. 2-2-67/1, near Raithu Bazar Junction, Illisipuram, Srikakulam Town and District, Pin-532001, Andhra Pradesh, do hereby declare that my Son name is VANAPALLI NIHANTH who born on 09-11-2018 and issued Birth Certificate in the same name. His name is mentioned as Child of PAVANI instead of VANAPALLI NIHANTH in his Aadhar Card No.2503 9777 6729. Hence, my son's name in Aadhar card has to be changed as VANAPALLI NIHANTH.

వైకాపా ఎస్సీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా లక్ష్మణరావు

లావేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వైకాపా ఎస్సీ విభాగం సహాయ కార్యదర్శిగా మురపాకకు చెందిన పెయ్యల లక్ష్మణరావును ఆ పార్టీ నియమించింది. బుధవారం కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు.

హామీలు ఎన్నికల వరకేనా..?

బూర్జ: కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విషయాలు ఎంత మేర అమలు చేస్తున్నది క్షేత్రస్థాయిలో వివరించాలని వైకాపా నియోజకవర్గ కన్వీనర్ రవికుమార్ సూచించారు. బుధవారం కొల్లివలసలో సర్పంచి వేణు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ నిర్వహించారు.

యువతి అదృశ్యం.. శ్రీకాకుళం నేరవార్తా విభాగం: నగరంలో నివాసముంటున్న 24ఏళ్ల యువతి కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు రెండో పట్టణ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఆమె స్వస్థలం హిరమండలం మండలం కాగా 9నెలల కిందట జీవనోపాధి కోసం శ్రీకాకుళం వచ్చి ఓ దుస్తుల దుకాణంలో పని చేస్తూ సోదరి వరసైన దగ్గరి బంధువు ఇంట్లో ఉంటోంది. ఈనెల 9న స్వగ్రామానికి వెళ్లి వస్తానని చెప్పడంతో సోదరి భర్త ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద బైక్‌పై దించారు. సాయంత్రమైనా ఇంటికి చేరకపోవడంతో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. సీఐ ఈశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



(c) eenadu

ఈనాడు తమిళనాడు
గురువారం జులై 17, 2025

వైద్యవిద్యలో ప్రవేశాలకు 30 నుంచి కౌన్సెలింగ్

విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వైద్యవిద్యలో చేరేందుకు 72,743 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై సైదాపేటలోని బాలుర మహోన్నత పాఠశాలలో రూ.5.25కోట్లతో అధునాతన ఆడిటోరియం నిర్మాణం, కోడంబాక్కం రోడ్డులో రూ.3.55 కోట్లతో వర్షపునీటి పారుదల పనులను బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తమిళనాడులో బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్, బీడీఎస్ తదితర కోర్సులకు జూన్ 6 నుంచి 29 వరకు కౌన్సెలింగ్ జరిగిందన్నారు. అందులో 72,743 దరఖాస్తులు వచ్చాయన్నారు. పరిశీలనలో 20మంది నకిలీ ధ్రువపత్రాలు కలిగి ఉన్నట్టు తేలిందన్నారు. వారు కౌన్సెలింగ్‌లో పాల్గొనడానికి అనర్హులవుతారన్నారు. మూడేళ్లపాటు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు నిషేధం విధించినట్టు తెలిపారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులకు కౌన్సెలింగ్ జులై 30న ప్రారంభమవుతుందని వివరించారు.

బైబై స్టాలిన్‌తో డీఎంకేలో వణుకు: ఎడప్పాడి

సైదాపేట, న్యూస్‌టుడే: బైబై స్టాలిన్ హ్యాష్‌ట్యాగ్ డీఎంకేలో వణుకు పుట్టిస్తోందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. ఈపీఎస్ విడుదల చేసిన ప్రకటనలో... స్టాలిన్ ఎక్కువున్నా ఆయన ఆలోచనంతా తన పర్యటనపైనే ఉందని ఎద్దేవా చేశారు. సొంతంగా పథకాన్ని ఆలోచించి అమలు చేసే సామర్థ్యం డీఎంకేకు లేదని విమర్శించారు. చిన్నకాలంలో 46 సేవలను ముద్రించి ఎవరిని మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. 2011లో ప్రతిపక్షనేత కూడా కాలేక ఓడిపోయిందని ఎవరన్నారు. 2012లో శంకరన్‌కోవిల్ ఉప ఎన్నికలో ఓటమి, పెన్నాగరం ఉప ఎన్నికలో డిపాజిట్లు దక్కపని పోటీ చేయకపోవటం, 2013 ఏర్కాడు ఉప ఎన్నికలో ఓటమి, 2014 లోక్‌సభ ఎన్నికల్లో అన్నిచోట్లా పరాజయం, 2015 ఆర్కేనగర్ ఉప ఎన్నికలో పోటీ చేయకపోవటం, 2016 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, 2017 ఆర్కేనగర్ ఉప ఎన్నికలో ఓటమి పాలవటంతో పాటు మూడో స్థానానికి డీఎంకే పరిమితమైందన్నారు. ఇంతటి ఓటమి చరిత్ర ఉన్న డీఎంకే తనపై విమర్శలు చేయడం సబబేనా అన్నారు.

త్వరలో తిరుమావళవన్‌ను కలుస్తా: కేపీ రామలింగం

సైదాపేట, న్యూస్‌టుడే: తిరుమావళవన్ స్నేహితుడని, త్వరలో కలుస్తానని భాజపా నేత కేపీ రామలింగం తెలిపారు. నామక్కల్ జిల్లా అన్నాడీఎంకే జిల్లా కార్యదర్శి తంగమణిని భాజపా సేలం జోన్ ఇన్‌ఛార్జి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేపీ రామలింగం కలిశారు. మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా- అన్నాడీఎంకే కూటమి విజయం సాధిస్తుందని తెలిపారు. డీఎంకే ఎన్ని వ్యూహాలు రచించినా, ఎన్ని సమావేశాలు నిర్వహించినా ఫలితముండదని పేర్కొన్నారు. 10, 15 రోజుల్లో వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్‌ను కలుస్తానన్నారు. తిరుమావళవన్ డీఎంకే కూటమిలో ఉంటే దళిత ప్రజలు నష్టపోతారని తెలిపారు. ఒకటి, రెండు సీట్ల కోసం వీసీకే యువకులను తిరుమావళవన్ తప్పుదోవ పట్టించకూడదని కోరారు. ఆయన్ను తమ కూటమిలోకి రప్పించేందుకు యత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

సంకీర్ణ ప్రభుత్వమని అమిత్‌షా చెప్పలేదు: ఈపీఎస్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పలేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. మైలాడుదురైలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అమిత్‌షా మాటలను వక్రీకరించారని, భాజపా తమ కూటమిలోనే ఉందని, మరిన్ని పార్టీలు తమతో పొత్తు కుదుర్చుకుంటాయన్నారు. పీఎంకే ప్రస్తుతం అన్నాడీఎంకే కూటమిలో లేదని, ఆ పార్టీ వచ్చిన తర్వాత పాలనలో భాగస్వామ్యం అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.

పదునెక్కుతున్న విమర్శనాస్త్రాలు

ఎన్నికలకు సన్నద్ధమవుతున్న రాజకీయ పార్టీలు

స్టాలిన్

నయినార్ నాగేంద్రన్

విజయ్

ఎడప్పాడి పళనిసామి

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో రాజకీయ అంబులపొదిని పార్టీలు సిద్ధం చేసుకుంటున్నాయి. దీటైన విమర్శలు, ఘాటైన ఆరోపణలతో ప్రత్యర్థి పార్టీ కూటమి దూకుడుకు అడ్డుకట్ట వేసి ఎన్నికల రేసులో దూసుకెళ్లాలని భావిస్తున్నాయి. దీనికి అనుకూలంగా ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై ఉన్న విమర్శలు, ఆరోపణలను ఏర్చి కూర్చుతున్నాయి. శాసనసభ ఎన్నికలకు మరో 8 నెలలు సమయం ఉండటంతో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు చేపట్టాయి. అధికార డీఎంకేను ప్రతిపక్షాలు లక్ష్యంగా చేసుకోగా అన్నాడీఎంకే-భాజపా కూటమిని అధికారపక్షం లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలకు పదును పెడుతున్నాయి.

అధికారపక్షంపై ..

అధికార పార్టీ డీఎంకేపై అవినీతి, హిందూ వ్యతిరేక వంటి ఆరోపణలను భాజపా ఎక్కుపెట్టింది. వాటికి తోడు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మత్తుపదార్థాల చలామణి పెరిగిందని తదితర ఆరోపణలు చేస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, అన్నామలై, తమిళిసై సౌందరరాజన్ వంటివారు ఇప్పటికే డీఎంకేపై ఆరోపణాస్త్రాలు ప్రయోగించారు. అన్నాడీఎంకే సైతం ఇదే దారిలో పయనిస్తూ డీఎంకేపై విమర్శలు చేస్తోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తోంది. డీఎంకే హయాంలో సుమారు 8వేల హత్యలు జరిగాయని, రాష్ట్రంలో ఖనిజ వనరుల దోపిడీ పెరిగిందని, నాడు శాంతివనంగా ఉన్న రాష్ట్రం నేడు నేరాలతో నిండిందంటూ ప్రధాన ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. మరోవైపు డీఎంకే విమర్శలనూ తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. భాజపాతో పొత్తు పెట్టుకోవడాన్ని విమర్శిస్తున్న డీఎంకే 1999లో ఆ పార్టీతో ఎలా పొత్తు పెట్టుకుందని, అప్పుడు అది మతవాద పార్టీ అని డీఎంకేకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన టీవీకే అధ్యక్షుడు విజయ్ సైతం కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వాలపై ప్రత్యక్ష ఆరోపణలు చేస్తున్నారు. డీఎంకేను రాజకీయ ప్రత్యర్థి, భాజపాను సిద్ధాంత ప్రత్యర్థిగా ప్రకటించి ఆ పార్టీల తీరును ఎండగడుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా భాజపా ఉందని ఆరోపించడం పాటు ప్రజలను మోసగించి డీఎంకే అధికారంలోకి వచ్చిందని, 2021 ఎన్నికల్లో ఇచ్చిన నీట్ మినహాయింపు వంటి హామీలను నెరవేర్చలేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఘోరంగా దెబ్బతిన్నాయని ఆరోపిస్తున్నారు. ఇటీవల శివగంగై జిల్లాలో జరిగిన లాకప్ మరణం వ్యవహారంపై భారీ ఆందోళన సైతం చేపట్టి రాష్ట్ర ప్రజల దృష్టిని తనవైపు తిప్పుకొనే ప్రయత్నం చేశారు.

విజయ్‌ను పట్టించుకోని డీఎంకే

అధికార పార్టీపై భాజపా, అన్నాడీఎంకే చేస్తున్న ఆరోపణలకు దీటుగా స్పందిస్తున్న స్టాలిన్ టీవీకే అధ్యక్షుడు విజయ్ వ్యవహారంలో మాత్రం సంయమనం పాటిస్తున్నారు. విజయ్ చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు స్పందించడం లేదు. కొన్ని సందర్భాల్లో మాత్రం పరోక్షంగా విమర్శిస్తున్నారు. డీఎంకే ద్వితీయ శ్రేణి నేతలు, ఇతర నిర్వాహకులు మాత్రం విజయ్‌కు గట్టి సమాధానం ఇస్తున్నారు. విజయ్‌కు సమాధానం ఇచ్చి, ఆయన గురించి మాట్లాడి ఉనికిలోకి తీసుకురావడం స్టాలిన్ ఇష్టపడటం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ప్రజల్లోకి ప్రాంతీయ భావన

వచ్చే శాసనసభ ఎన్నికల్లో భాజపాను డీఎంకే లక్ష్యంగా చేసుకుంది. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రాష్ట్రానికి ప్రాజెక్టులు ఇవ్వడం లేదని, నిధులు మంజూరు చేయడంలేదని, తమిళ భాషాభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం లేదని, నీట్ పరీక్షల నుంచి మినహాయింపు కల్పించడంలేదని తదితర విమర్శలను ఇప్పటికే ఎక్కుపెట్టింది. రాష్ట్ర ప్రయోజనాలకు, తమిళానికి, తమిళులకు వ్యతిరేక వైఖరిని అవలంబిసోందని ఆరోపిస్తూ, అలాంటి పార్టీతో పొత్తు పెట్టుకుని తమిళనాడు ప్రయోజనాలను భాజపాకు తాకట్టు పెట్టిన అన్నాడీఎంకేకు తగిన గుణపాఠం చెప్పాలని డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ భావన ద్వారా భాజపా, అన్నాడీఎంకేను ఎన్నికల రేసులో నిలువరించవచ్చని డీఎంకే భావిస్తోంది. ఈ లక్ష్యంతోనే ఇటీవల 'ఓరణియిల్ తమిళ్‌నాడు' పేరిట పార్టీలకు అతీతంగా ప్రాంతీయ భావనతో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించడం గమనార్హం.

మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ కోర్టులో హాజరు

ప్యారిస్: నగదు మోసానికి పాల్పడిన కేసులో అన్నాడీఎంకే మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ కోర్టులో హాజరయ్యారు. విరుదునగర్ జిల్లా సాత్తూర్‌కి చెందిన అన్నాడీఎంకే నిర్వాహకుడు రవీంద్రన్ తన బంధువుకు ఆవిన్‌లో ఉద్యోగం ఇస్తారని తెలిపి రూ.30 లక్షలు తీసుకొని మోసానికి పాల్పడినట్లు విరుదునగర్ క్రైం బ్రాంచ్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2021లో రాజేంద్ర బాలాజీ, అన్నాడీఎంకే నిర్వాహకులు విజయ్ నల్లతంబి, మారియప్పన్‌లపై కేసు నమోదైంది. అదేరోజు అన్నాడీఎంకే నిర్వాహకుడు విజయ్ నల్లతంబి పలు ప్రభుత్వ ఉద్యోగాలకు పలువురి నుంచి నగదు తీసుకొని, రాజేంద్రబాలాజీకి రూ.3 కోట్లు ఇచ్చినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్ర బాలాజీ, ఆయన సహాయకుడు బాబురాజ్, బలరామన్, ముత్తుపాండి తదితరులపై క్రైం బ్రాంచ్ పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీవిల్లిపుత్తూర్ కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు బుధవారం విచారణకు వచ్చింది. రాజేంద్రబాలాజీ తదితర ఏడుగురు కోర్టులో హాజరయ్యారు. విచారణను ఆగస్టు 13కి వాయిదా వేస్తూ న్యాయమూర్తి జయకుమార్ ఉత్తర్వులు ఇచ్చారు.

అప్పావు వ్యాఖ్యలకు టీవీకే ఖండన

చెన్నై: టీవీకే అధ్యక్షుడు విజయ్ తల్లిపై సభాపతి అప్పావు చేసిన వ్యాఖ్యలను ఆ పార్టీ ప్రచార కార్యదర్శి రాజ్‌మోహన్ ఖండించారు. తన ప్రకటనలో... అప్పావు డీఎంకే వక్తగా వ్యవహరించడం బాధాకరమన్నారు. టీవీకే వ్యవహారంలో దిగజారుడు వాఖ్యలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు. విజయ్‌కు ప్రత్యేక విమానం ఎక్కడ ఉందన్నారు. విజయ్ తల్లి క్రైస్తవురాలిగా ఉన్నా తప్పేమిటన్నారు. మతపరంగా విభజించి చూడటం మైనారిటీ వ్యతిరేకత కాదా అని ప్రశ్నించారు.

చెట్ల సంరక్షణకు ఆగస్టు 17న మహానాడు

విలేకరులతో మాట్లాడుతున్న సీమాన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెట్లను కాపాడుకునేందుకు ఆగస్టు 17న మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎన్టీకే ప్రధాన సమన్వయకర్త సీమాన్ తెలిపారు. ఆయన బుధవారం తిరుచ్చిలో విలేకరులతో మాట్లాడారు. ఉంగళుడన్ స్టాలిన్ ద్వారా ప్రభుత్వం తన యంత్రాంగాన్ని ఎన్నికల ప్రచారం, పార్టీ పని కోసం పూర్తిగా ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. గృహిణులకు రూ.వెయ్యి అని ఎన్నికలకు ముందు చెప్పారని, గెలిచిన తర్వాత అర్హులకే అని మాట మార్చారన్నారు. ఎన్నికలకు ఆరునెలలే ఉండటంతో ఇప్పుడు లబ్ధి పొందనివారు దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారన్నారు. 50ఏళ్ల పాలన అధికారంలో ఉన్న డీఎంకే భాజపాను చూసి ఎందుకు భయపడుతోందన్నారు. చెట్లు నేల సంపద అని, వాటిని నాటి సంరక్షించడం మానవ ధర్మమని తెలిపారు.

యూ ఆకారం బెంచీల ఏర్పాటుపై
వైద్యుల సలహా తీసుకోవాలి: ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: పాఠశాల తరగతి గదుల్లో యూ ఆకారంలో బెంచీలు సీటింగ్ చేయడాన్ని గురించి వైద్యులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పాఠశాలల్లో చివరి బెంచీ అనేది లేకుండా విద్యార్థినీ, విద్యార్థులంతా మొదటి బెంచీనే అన్న ఉద్దేశంతో యూ ఆకారంలో సీటింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయని తెలిపారు. అయితే దీని ద్వారా విద్యార్థులకు మెడ నొప్పి తదితర సమస్యలు వచ్చే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారని అన్నారు. కావున ఈ వ్యవహారంలో వైద్య నిపుణులతో చర్చించి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కుంభకోణం విషాద ఘటనకు 21 ఏళ్లు

నివాళులర్పించిన తల్లిదండ్రులు

నివాళులర్పిస్తున్న బాధిత కుటుంబీకులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా కుంభకోణం కాశీరామన్ వీధిలోని శ్రీకృష్ణ ప్రాథమిక పాఠశాలలో 2004 జులై 16న సంభవించిన అగ్నిప్రమాదంలో 94 మంది విద్యార్థులు చనిపోయిన విషయం తెలిసిందే. 18మంది తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన పిల్లల జ్ఞాపకార్థం ఏటా స్మారకదినం నిర్వహిస్తున్నారు. బుధవారం 21వ స్మారకదినం సందర్భంగా 94మంది పిల్లల చిత్రపటాలతో కూడిన బ్యానర్ వద్ద తల్లిదండ్రులు, రాజకీయ నేతలు, స్థానికులు పువ్వులు చల్లి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కాసేపు మౌన అంజలి ఘటించారు.

ప్రపంచ పాముల దినోత్సవం సందర్భంగా గిండీ స్నేక్ పార్క్‌కు బుధవారం పెద్దసంఖ్యలో పర్యాటకులు వచ్చారు. పార్క్ అధికారి అల్బినో పైథాన్‌ను చూపడంతో ఆశ్చర్యంగా తిలకించారు.
-ప్యారిస్, న్యూస్‌టుడే

ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా శోళింగర్ పట్టణంలో ఉన్న ఆండాళ్ ఆలయంలో జేష్ఠ ఉత్సవాలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం ఆండాళ్ అమ్మకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైలు ఆపి గేటు మూసిన డ్రైవర్

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: నాగర్‌కోవిల్ నుంచి విళుపురం, తిరువణ్ణామలై, కాట్పాడి మీదుగా కాచిగూడ వీక్లీ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. ఈ రైలు మంగళవారం నాగర్‌కోవిల్ నుంచి బయలుదేరింది. దారిలో తిరుక్కోవిలూర్-తిరువణ్ణామలై మధ్య తన్‌డరై గ్రామం వద్ద రైలు వస్తుండగా సిగ్నల్ లభించలేదు. దీంతో దారి మధ్యలో రైలు ఆపిన ఇంజిన్ డ్రైవర్ కిందకు దిగి వెళ్లి చూడగా రైలు గేటు మూయకపోవడం చూసి షాక్ అయ్యాడు. గేట్ కీపర్ నిర్లక్ష్యంతో గేటు మూయలేదని తెలిసి అతనే గేటు మూసి రైలును నడిపారు. దీని గురించి ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్ తిరుచ్చి రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు గేట్ కీపర్ రామును సస్పెండ్ చేశారు.

ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన రాయి అందిస్తున్న మంత్రి సుబ్రమణియన్

చెన్నై, న్యూస్‌టుడే: పాఠశాల ఆడిటోరియం నిర్మాణానికి మంత్రి సుబ్రమణియన్ బుధవారం శంకుస్థాపన చేశారు. కోడంబాక్కం జోన్ 140వ వార్డులోని చెన్నై బాలుర మహోన్నత పాఠశాలలో రూ.5.25 కోట్లతో ఆధునిక ఆడిటోరియం నిర్మించనున్నారు. రెడ్డికుప్పం రోడ్డు, కోడంబాక్కం రోడ్డులో రూ.3.55 కోట్ల వ్యయంతో 455 మీటర్ల పొడవునా నిర్మించనున్న వాననీటి కాలువ నిర్మాణ పనులకూ శంకుస్థాపన చేశారు. మధ్య ప్రాంతీయ డిప్యూటీ కమిషనరు హెచ్.ఆర్.కౌశిక్, కోడంబాక్కం జోన్ కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి, కార్పొరేషన్ కౌన్సిలరు శ్రీధరన్, జోన్ అధికారి మురుగేశన్ తదితరులు పాల్గొన్నారు.

పళనిసామిని జనం నమ్మరు : సీఎం స్టాలిన్



పథకాలకు శంకుస్థాపన చేస్తున్న సీఎం స్టాలిన్ ◆ విదేశీ మహిళలను పలకరిస్తున్న ముఖ్యమంత్రి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: వరుసగా 10 సార్లు ఎన్నికల్లో ఓటమిపాలైన ఎడప్పాడి పళనిసామిని రాష్ట్ర ప్రజలు నమ్మరని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. మైలాడుదురై జిల్లాలో రూ.48.17 కోట్లతో ముగిసిన పనుల ప్రారంభోత్సవం, రూ.113.51 కోట్లతో కొత్తగా చేపట్టనున్న పథకాలకు శంకుస్థాపన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. స్టాలిన్ ప్రసంగిస్తూ మైలాడుదురై జిల్లా అల్లుడు అనే హక్కుతో మీలో ఒకరినైన తాను ఇక్కడికి వచ్చి పలు పథకాలకు శ్రీకారం చుట్టానన్నారు. ఎడప్పాడి పళనిసామి నాలుగేళ్ల పాలనలో ఏం చేశారని ప్రశ్నించారు. 2018లో పేదల వివాహ సహాయ పథకం, విద్యార్థులకు ల్యాప్‌టాప్ పథకాల్ని ఆయన రద్దు చేశారని తెలిపారు. పళనిసామికి తమిళనాడు వాసులు 2019 నుంచి బైబై చెప్పేశారని, వచ్చే ఎన్నికల్లోనూ ఆయనకు అదే పరిస్థితి ఎదురవుతుందన్నారు.

పొత్తుతో అన్నాడీఎంకేనే మోసపోయింది..

అన్నాడీఎంకేకు చెందిన వారే ఈపీఎస్‌ను నమ్మడానికి సిద్ధంగా లేరని స్టాలిన్ తెలిపారు. నేడు ఆయన బస్సును సిద్ధం చేసుకొని అందులో రాష్ట్రాన్ని చుట్టడానికి బయల్దేరారని ఎద్దేవా చేశారు. ఆ బస్సులో వచ్చే పొగలా పళనిసామి నోటివెంట అబద్ధాలే వస్తున్నాయన్నారు. వెయ్యి రూపాయలకు ప్రజలు మోసపోయారని ఆయన అంటున్నారన్నారు. జనం మోసపోలేదని, భాజపాతో పొత్తు పెట్టుకొని అన్నాడీఎంకేనే మోసపోయిందని చెప్పారు. స్వలాభం కోసం, ఆయన కుటుంబానికి చెందిన వారిని సోదాల నుంచి కాపాడటానికి దిల్లీ వెళ్లి అమిత్ షాతో మాట్లాడి అన్నాడీఎంకేను కుదువపెట్టారని ధ్వజమెత్తారు. జాలర్ల సంక్షేమాన్ని పట్టించుకోని కేంద్రం, 10 ఏళ్లకు పైగా ప్రభుత్వంలో ఉన్న భాజపా కచ్చతీవిని స్వాధీనం చేసుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

నీడూర్‌లో రైల్వే వంతెన..

మైలాడుదురై జిల్లాకు 8 కొత్త పథకాలను ముఖ్యమంత్రి ప్రకటించారు. తరంగంబాడి-మంగనల్లూర్ రహదారిని రూ.45 కోట్లతో రెండు వరుసలుగా అభివృద్ధి, కుత్తాలం కాలువ రూ.7 కోట్లతో పునరుద్ధరణ, నీడూర్ పంచాయతీలో రూ.84 కోట్లతో రైల్వే వంతెన నిర్మాణం, పోరాటయోధుడు నాగప్పన్‌కు విగ్రహం ఏర్పాటు, తాళంపేట, వెల్లకోవిల్ తీర ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన, సీర్గాళి పురపాలక సంఘానికి రూ.5 కోట్లతో కొత్త భవనం, పూంపుహార్ హర్బర్‌లో రూ.4 కోట్లతో పూడికతీత పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కెఎన్ నెహ్రూ, ఎమ్మార్కే పన్నీర్ సెల్వం, సి.వి.మెయ్యనాథన్, రాష్ట్ర ప్రభుత్వ దిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏకేఎస్ విజయన్, ఎంపీ ఆర్ సుధా, ఎమ్మెల్యేలు ఎం.పన్నీర్‌సెల్వం, నివేదా ఎం.మురుగన్, మైలాడుదురై కలెక్టర్ హెచ్.ఎస్ శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సంక్షేమసాయం అందిస్తూ..

చెన్నై రేవులో పార్కింగ్ ప్లాజా

పెరుగుతున్న స్పందన

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై రేవులో కొత్తగా నిర్మించిన వాహనాల పార్కింగ్ ప్లాజాకు మంచి స్పందన కనిపిస్తోంది. ఇక్కడ రోజుకు 700 వాహనాలు నిలుస్తున్నాయి. ఈ ఏడాది మొదట్లో రేవుకు వచ్చే రోడ్డులో ఉండే పార్కింగ్ వాహనాల రద్దీని నియంత్రించేందుకు వీలుగా 'చెన్నై పోర్ట్ అథారిటీ' (సీపీఏ) వాహనాల పార్కింగ్ నిర్మాణాన్ని పూర్తి చేసింది.

84 వేల చదరపు మీటర్లలో..

రూ.45 కోట్ల వ్యయంతో 84 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ క్యాంటీన్, మరుగుదొడ్లు, డ్రైవర్లకు విశ్రాంత గదులు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచి పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వచ్చాయి. పార్కింగ్ రుసుముపై ఆపరేటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమ్మెబాట పట్టాలనుకున్నారు. వాహన యజమానులు 'సీపీఏ'తో సమావేశాలు జరిపిన అనంతరం ఛార్జీలు రద్దు చేశారు. వాహనాల పార్కింగ్ ఛార్జీలను ఎగుమతి లేక దిగుమతిదారుల నుంచి వసూలు చేయనున్నట్లు సీపీఏ అధికారి ఒకరన్నారు.

నిర్వహణలో మార్పులు

వాహనాల పార్కింగ్ ఛార్జీలు ఎగుమతి, దిగుమతిదారుల నుంచి వసూలు చేయనున్న నేపథ్యంలో ఆపరేషన్స్, నిర్వహణలో కొన్ని మార్పులు చేసినట్లు చెప్పారు. ప్రత్యేకంగా వాహనాల కోసం ప్లాజా ప్రారంభించిన తర్వాత రేవుకు వచ్చే రోడ్డుపై రద్దీ తగ్గింది. ఇది డ్రైవర్లకు కూడా ఇంధన ఖర్చు తగ్గి ఉపయోగకరంగా ఉండనుంది. కంటైనర్ ట్రాఫిక్ దాదాపు 20శాతం మేర పెరిగింది. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఆ సమయంలో రద్దీ లేకుండా చూసుకోవాల్సి ఉంటుందని సీపీఏ ఉన్నతాధికారి ఒకరన్నారు.

కలిసొచ్చిన సమయం..

వాహనాలు చుట్టూ తిరిగి వచ్చే సమయం బాగా కలిసొచ్చిందని అధికారులు తెలిపారు. మరికొన్ని సమస్యలున్నాయని, వాటి పరిష్కారం తర్వాత ఇంకా సమయం తగ్గే అవకాశాలున్నాయని కూడా అధికారులు పేర్కొన్నారు.

పార్కింగ్‌లో నిలిపిన వాహనాలు

టీవీకే జెండా రంగుపై హైకోర్టులో కేసు

ప్యారిస్, న్యూస్‌టుడే: టీవీకే జెండా రంగు వ్యవహారమై మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఏనుగు గుర్తుకు వ్యతిరేకంగా బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) తరఫున చెన్నై సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. తుది ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఏనుగు గుర్తు ఉపయోగించడానికి టీవీకేకు మధ్యంతర నిషేధం విధించాలన్న మధ్యంతర పిటిషన్ విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో తొండై మండల సాన్రోర్ ధర్మ పరిపాలన సభ అనే సంస్థ తరఫున మద్రాసు హైకోర్టులో కేసు దాఖలైంది. రిజిస్ట్రేషన్ శాఖ నమోదు చేసిన తమ సభ జెండా రంగులో టీవీకే జెండా ఉందన్నారు. ఈ పిటిషన్ త్వరలో విచారణకు రానుంది.

ఏఐ సాంకేతికత నేర్చుకోవాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఏఐ సాంకేతికతను విద్యార్థులు నేర్చుకోవాలని ఎంపీ కనిమొళి అన్నారు. తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టి ప్రభుత్వ బాలికల హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఏఐ సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఎంపీ కనిమొళి, మంత్రి గీతాజీవన్, జిల్లా కలెక్టరు ఇళంభగవత్ తదితరులు పాల్గొన్నారు. కనిమొళి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏఐ సాంకేతికత అన్ని రంగాలకు విస్తరిస్తుందన్నారు. జ్ఞానమే శక్తి అని, ఈ విషయంలో స్త్రీ, పురుషుల మధ్య తేడా లేదన్నారు. ఎవరికీ ఎక్కువ జ్ఞానం, కొత్త సాంకేతికతపై పట్టు ఉంటుందో వారే ఉన్నత శిఖరానికి చేరుకుంటారని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపీ కనిమొళి

(c) eenadu

తీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం కళేబరం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నాగపట్నం జిల్లా వేదారణ్యం సమీపంలోని కోడియక్కరై సముద్రంలో తిమింగలాలు, చేపలు ఉన్నాయి. బుధవారం ఉదయం కొత్త కలంగరై విల్లుం ప్రాంతంలో భారీ తిమింగలం కళేబరం సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. స్థానికులు అటవీశాఖకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు పరిశీలించారు. సుమారు 7 అడుగుల పొడవు, 150 కిలోల బరువు ఉన్నట్లు తెలిపారు.

హల్వా దుకాణంలో అధికారుల తనిఖీ

టీనగర్: తెన్‌కాశి జిల్లా శంకరన్‌కోవిల్‌కు చెందిన సుగందన్ అన్బు ఈనెల 13న తిరునెల్వేలి జంక్షన్‌లోని ఓ ప్రసిద్ధ హల్వా దుకాణం నుంచి నాలుగున్నర కిలోల హల్వా కొనుగోలు చేశారు. ఇంటికి తీసుకెళ్లి చూడగా తేలు ఉన్నట్లు గుర్తించి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఆహార భద్రతా విభాగ అధికారి పుష్పరాజ్ నేతృత్వంలో ఓ బృందం బుధవారం హల్వా దుకాణంలో తనిఖీ చేసింది. దుకాణానికి నోటీసు జారీ చేసి వివరణ కోరారు.

హల్వా తయారీ పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన ప్రవేశాలు

■ ఈ ఏడాది 3.7 లక్షల మంది చేరిక

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో ఎల్‌కేజీ నుంచి 8వ తరగతి వరకు విద్యార్థుల చేరిక బాగానే ఉంది. గతేడాది 53వేల మంది చేరగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో 3.7 లక్షల మంది ప్రవేశాలు పొందారని ప్రభుత్వం పేర్కొంది.

కల్లకురుచ్చిలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

మార్చి నుంచి అవగాహన

- తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖ ఈ ఏడాది మార్చి నుంచి ఇంటింటికీ తిరిగి అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదులు, ఉదయం పూట అల్పాహారం, విద్యా హక్కు చట్టం(ఆర్టీఈ) కింద ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు లేకపోవడంపై తెలియజేశారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రవేశాలు పెరిగాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక విద్యాశాఖ(డీఈఈ) సేకరించిన డాటా మేరకు ఒకటో తరగతిలో తమిళ మాధ్యమంలో 1,99,547 మంది, ఆంగ్ల మాధ్యమంలో 61,086 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తేలింది.
- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ తరగతులు, మాధ్యమిక పాఠశాలల్లో హైటెక్ లేబొరేటరీలు ఉన్నాయి. వృత్తిపరమైన కోర్సుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి 7.5 శాతం రిజర్వేషన్, ఉదయం పూట అల్పాహారంవంటి సదుపాయాలు కల్పించడంతో చాలామంది చేరేందుకు ఆసక్తి కనబరిచారని ప్రాథమిక విద్యాశాఖ డైరెక్టర్ పీఏ నరేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకటో తరగతిలో తమిళ మాధ్యమంలో దాదాపు 2 లక్షల మంది చేరినట్లు గణాంకాలు నమోదయ్యాయి.

ప్రైవేటు కన్నా ముందుగానే

ప్రైవేటు పాఠశాలల కన్నా ముందుగానే ప్రభుత్వ పాఠశాలల్లో చేరే ప్రక్రియ ప్రారంభించడం కూడా ప్రవేశాలు పెరగడానికి ఒక కారణంగా అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పథకాల గురించి ప్రకటనల ద్వారా చాలామందికి తెలియజేశామని కరూరు జిల్లా కె. పరమతి గ్రామంలోని పంచాయతీ యూనియన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. సెల్వకణ్ణన్ పేర్కొన్నారు.

తెన్‌కాశిలో అత్యధికంగా..

ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో కేజీ నుంచి 8వ తరగతి వరకు 3,77,363 మంది చేరారు. జిల్లాల వారీగా అత్యధికంగా తెన్‌కాశిలో 7,924 మంది, కల్లకురిచ్చిలో 7,544, దిండిగల్లులో 7,294, శివకాశిలో 6,734, తిరువణ్ణామలైలో 6,561 మంది కొత్తగా ప్రవేశాలు పొందారు.

ఉపాధ్యాయుల చొరవతో..

- ఈ ఏడాది 'ఆర్టీఈ'లో ప్రవేశాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చాలామంది చేరారని కొందరు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.
- ఈ సంవత్సరం ప్రవేశాల కోసం చేపట్టిన ప్రత్యేక, వినూత్న తరహా చొరవలో 4,552 ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు 100 రోజుల ఛాలెంజ్ పేరిట కార్యక్రమాల్లో పాల్గొన్నాయని నరేష్ అన్నారు. అందులో భాగంగానే ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రాథమిక పఠనం, రాయడం, గణితంలో నైపుణ్యాలపై ముందుగా శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఎంతవరకు నేర్చుకున్నారో తెలుసుకునేందుకు విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, స్థానికంగా ఉన్న పౌర ప్రతినిధులను కూడా ఆహ్వానించారు. ఈ ఏడాది 12,650 పాఠశాలలు పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోవడానికి దోహదకారిగా, కొత్త విద్యార్థులను ఆకర్షించేందుకు ఓ మంచి ప్రకటనగా కూడా ఉపయోగపడుతుందని నరేష్ పేర్కొన్నారు.

కరుణానిధి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్టాలిన్

విగ్రహాలు ఆవిష్కరించిన సీఎం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: మైలాడుదురై సమీప మన్నంపంతల్ పంచాయతీ అంబేడ్కర్ వీధిలో ప్రజలను నేరుగా కలిసిన సీఎం స్టాలిన్ ఓరణియిల్ తమిళనాడు కింద సభ్యత్వ నమోదు చేపట్టారు. ఆయన వెంట మంత్రులు కేఎన్ నెహ్రూ, ఎంఆర్కే పన్నీర్ సెల్వం, సీవీ మెయ్యనాథన్, పార్టీ నిర్వాహకులు పాల్గొన్నారు. 'ఓరణియిల్ తమిళనాడు' కింద డీఎంకేలో 1,35,43,103 మంది సభ్యత్వం పొందినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

రెండు రోజుల పర్యటన.. కడలూర్, మైలాడుదురై జిల్లాల్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి 15న కడలూర్ జిల్లాకు చేరుకున్నారు. కడలూర్ జిల్లా చిదంబరం తాలూకా లాల్‌పురం, చిదంబరంలో ఉన్న పేట, అంబేడ్కర్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. మైలాడుదురై జిల్లాకు మంగళవారం సాయంత్రం చేరుకున్న సీఎం సెంబియన్ బజారుదీన్ ప్రాంతం బైపాస్‌రోడ్డులో, జిల్లా డీఎంకే కార్యాలయం ప్రాంగణం, అన్నా లైబ్రరీ ప్రాంతాల్లో కలైంజర్ కరుణానిధి విగ్రహాలను, బుధవారం ఉదయం మైలాడుదురై జిల్లా పళఫూర్ రోడ్డులో పార్టీ తరఫున ఏర్పాటు చేసిన కలైంజర్ ప్రతిమను ఆవిష్కరించారు.

సభ్యత్వ నమోదు చేస్తూ..

చేతికి ఆరో వేలు ఉందని ఉద్యోగానికి నిరాకరించకూడదు

మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: చేతికి ఆరో వేలు ఉందని సెంట్రల్ పోలీస్ ఫోర్స్ పోస్టుకు నిరాకరిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం రద్దు చేసింది. మదురైకి చెందిన బాలమురుగన్ దాఖలు చేసిన పిటిషన్‌లో... సెంట్రల్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 2023లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్‌ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్‌ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్) పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. తాను దరఖాస్తు చేసుకుని అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో 2024 అక్టోబర్ 7న వైద్య పరీక్షల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అనంతరం తన ఎడమచేతిలో అదనపు వేలు ఉందని పోస్టుకు నిరాకరించారని తెలిపారు. ఆ ఉత్తర్వులను రద్దు చేసి, పోలీసు పోస్టు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ వివేక్‌కుమార్ సింగ్ విచారణ జరిపారు. సవరించిన మార్గదర్శకాల ప్రకారం అదనపు వేలు ఉంటే అనర్హులుగా ప్రకటించవచ్చని కేంద్ర ప్రభుత్వం తరఫున తెలిపారు. అదనపు వేలు ఉంటే ఆయుధాలను నిర్వహించడం కష్టమవుతుందన్నారు. అనంతరం న్యాయమూర్తి జారీచేసిన ఉత్తర్వుల్లో.. వైకల్యం అనేది దేవుడు చేసినదని, మానవ తప్పిదంగా భావించలేరని తెలిపారు. సాధారణ వ్యక్తుల వ్యవహరించగలిగిన దివ్యాంగులను వైద్యపరంగా అనర్హులుగా ప్రకటించి ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించకూడదన్నారు. మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. పిటిషనర్ వైద్య నివేదికను రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెరుంగుడి, షోలింగనల్లూరు, నంగనల్లూరు, కుండ్రత్తూరు, సేలైయూరు, ఆలందూరు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు విద్యుత్తు శాఖ ప్రకటనలో పేర్కొంది.

సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు

ఎన్టీకే కార్యకర్తల ఆందోళన

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరు సమీప నాలూరు పంచాయతీ పరిధిలోని కేశవపురంలో నివాసాల మధ్య ఓ ప్రైవేటు టెలికాం సంస్థ టవర్ నిర్మిస్తోంది. టవర్ నిర్మిస్తే మనుషులు, పశువులు, పక్షులకు హాని కలిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇందుకు సంబంధించి మీంజూరు బీడీవో కార్యాలయంలో వినతి అందజేస్తే అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. నిరసనగా టవర్ ఏర్పాటు చేయరాదని కోరుతూ వారు నామ్ తమిళర్ కట్చి కార్యకర్తలతో కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు.

రూ.9.10 కోట్లతో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరునిండ్రవూరులో 350 హెక్టార్ల విస్తీర్ణంలో చెరువు ఉంది. చెరువుకు అతి సమీపంలో పెరియార్‌నగర్, మత్తుమీనగర్, కన్నికాపురం, స్వదేశీనగర్ ప్రాంతాలు ఉన్నాయి. లోతట్టు కావడంతో వర్షం కురిస్తే చెరువు పూర్తిగా నిండి అదనపు నీరు ఆ ప్రాంతాల్లోకి ప్రవేశిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని చెరువు నీరు లోతట్టు ప్రాంతాల్లోకి రాకుండా ఉండేలా 850 మీటర్ల దూరానికి ప్రహరీ నిర్మాణం చేయడం రాష్ట్ర ప్రభుత్వం రూ.9.10 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ బుధవారం జరిగింది. మంత్రి నాజర్ పనులను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఉషారాణి, ఆవడి డిప్యూటీ పోలీసు కమిషనర్ జయన్‌జుమాల్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి పనులు ప్రారంభిస్తున్న మంత్రి నాజర్

పీఎంకే కార్యకర్తల సమావేశం

మాట్లాడుతున్న ప్రకాష్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పీఎంకే కార్యకర్తల సమావేశం జనపన్‌స్త్రంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షత వహించారు. 20న విల్లుపురంలో అన్బుమణి అధ్యక్షతన జరగనున్న భారీ బహిరంగ సభ, 25న ఆయన ప్రారంభించనున్న పాదయాత్రలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన, మహిళా విభాగాలకు చెందిన వారు పాల్గొన్నారు.

టీవీకే మహానాడు పనులకు శ్రీకారం

ప్యారిస్, న్యూస్‌టుడే: మొదటి మహానాడులానే మదురై మహానాడు విజయవంతమవుతుందని టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అన్నారు. టీవీకే రెండో మహానాడు ఆగస్టు 25న మదురైలో జరగనుంది. పందిరి ఏర్పాటు చేసే పనులకు బుధవారం భూమిపూజ జరిగింది. ఇందులో బుస్సీ ఆనంద్, జిల్లా కార్యదర్శులు, మహిళా విభాగం, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడుకు అనుమతివ్వాలని, భద్రత కల్పించాలని ఎస్పీ అరవింద్‌కు వినతి ఇచ్చారు. ఎస్పీ కార్యాలయం నుంచి బయటికొచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మహానాడు నిబంధనలు పాటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహిస్తామని చెప్పారు. రెండో మహానాడుకు అత్యధికంగా హాజరయ్యే అవకాశం ఉందని, మొత్తం 506 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

పందిరి గుంజ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఆరు విమానాలు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నైకి రావాల్సిన మూడు, వెళ్లాల్సిన మూడు విమాన సర్వీసులు బుధవారం రద్దు కావడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. తెల్లవారుజామున 4.50కి సింగపూర్ వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఉదయం ఆకాశ ఎయిర్‌లైన్స్ 7.40కి అండమాన్, మధ్యాహ్నం 1.35కు ముంబై వెళ్లాల్సిన విమానాలను రద్దు చేశారు. ముంబై నుంచి ఉదయం 7.00కు, మధ్యాహ్నం 12.30కు రావాల్సిన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానాలు, సింగపూర్ నుంచి మధ్యాహ్నం 2.50కు రావాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు రద్దయ్యాయి. ప్రయాణికులు బాగా తక్కువగా ఉండటంతో రద్దు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విమానాల్లో ప్రయాణించే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

నిప్పుబంతులతో కర్రసాము చేస్తున్న విద్యార్థులు

ఫైర్‌బాల్ సిలంబంలో విద్యార్థుల ప్రతిభ

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండిలోని వరదరాజ్ ఆసాన్ ఉగ్రి సిలంబం శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిప్పు బంతులతో కర్రసాము(ఫైర్ బాల్ సిలంబం) పోటీలు మంగళవారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ ప్రారంభించారు. శిక్షణ కేంద్రానికి చెందిన విద్యార్థులు వ్యక్తిగత, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. విజేతలకు ఎమ్మెల్యే, శిక్షకుడు వరదరాజన్, పట్టణ డీఎంకే కార్యదర్శి అరివళగన్ బహుమతులు అందజేశారు.

జీతాలు పెంచండి

ప్రైవేటు కర్మాగార కార్మికుల డిమాండ్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లిలో ప్రైవేటు సంస్థకు చెందిన బీరు తయారీ కర్మాగారం ఉంది. ఇందులో 300 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏళ్ల తరబడి కోరుతున్నారు. సంస్థ యాజమాన్య పట్టించుకోలేదు. కార్మికులు బుధవారం ఆందోళనకు దిగారు. పోలీసులు వారితో చర్చలు జరిపారు. వేతనాలు పెంచే అంశానికి సంబంధించి యాజమాన్యంతో చర్చలు జరిపి మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో శాంతించారు.

పాలనలో భాగస్వామ్యం అన్బుమణి వ్యక్తిగత అభిప్రాయం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లా దిండివనం సమీప తైలాపురంలో పీఎంకే వ్యవస్థాపక 37వ వార్షికోత్సవాలను బుధవారం నిర్వహించారు. తోట ప్రాంగణంలోని కారల్‌మార్క్స్, అంబేడ్కర్ విగ్రహాలకు రామదాసు నివాళులర్పించారు. పీఎంకే జెండాను ఎగురవేసి నిర్వాహకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకలకు అన్బుమణి హాజరవలేదు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తే పాలనాధికారంలో భాగస్వామ్యమని అన్బుమణి చెప్పారని విలేకరులు ప్రశ్నించగా అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని రామదాసు సమాధానమిచ్చారు.

మార్క్స్, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన రామదాస్ తదితరులు

తిరుప్పోరూర్‌లో అన్బుమణి దంపతుల పూజ

మహాబలిపురం: పీఎంకే వ్యవస్థాపకుడు రామదాసు కుమారుడు అన్బుమణి తన సతీమణి సౌమ్యతో కలిసి బుధవారం పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్‌లోని కందసామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు అన్బుమణి దంపతులకు ప్రసాదాలు అందించారు.

కందసామి ఆలయంలో అన్బుమణి, సౌమ్య

వారాంతపు సెలవులకు 1,035 ప్రత్యేక బస్సులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వారాంతపు సెలవుల సందర్భంగా 1,035 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రభుత్వ ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ ఏర్పాట్లు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ మోహన్ ప్రకటన విడుదల చేశారు. 19, 20 వారాంతపు సెలవులు కావడంతో 18, 19 తేదీల్లో చెన్నై కిలాంబాక్కం నుంచి తిరువణ్ణామలై, తిరుచ్చి, కుంభకోణం, మదురై, తిరునెల్వేలి, నాగర్‌కోవిల్, కన్నియాకుమరి, తూత్తుకుడి, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ ప్రాంతాలకు 705 బస్సులు అదనంగా నడిపేందుకు నిర్ణయించామన్నారు. చెన్నై కోయంబేడు నుంచి తిరువణ్ణామలై, నాగపట్నం, వేలాంగణ్ణి, హోసూర్, బెంగళూర్‌కు 110 బస్సులు, మాధవరం నుంచి 20 బస్సులు, బెంగళూరు, తిరుప్పూర్, ఈరోడ్, కోయంబత్తూర్ నుంచి పలు చోట్లకు 200 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆదివారం సొంతూళ్ల నుంచి చెన్నై, బెంగళూరుకు తిరిగి వెళ్లేందుకు సౌకర్యంగా అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నామన్నారు.

ప్రధానోపాధ్యాయుల రాష్ట్రస్థాయి సమావేశం

కాంచీపురం, న్యూస్‌టుడే: పాఠశాల విద్యాశాఖ తరఫున కాంచీపురం సమీప కీళ్ కదిర్‌పూర్ పంచాయతీలోని ప్రైవేట్ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులతో మంత్రి అన్బిల్ మహేష్ పొయ్యామొళి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంచీపురం జిల్లా కలెక్టర్ కలైసెల్వి, సీఈఓ వి. వెట్రిసెల్వి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థల ప్రిన్సిపల్ తమిళ్ సెల్వి, డీఈవో(సెకండరీ గ్రేడ్)ప్రొఫెసర్ ఎ.నళిని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న మంత్రి అన్బిల్ మహేష్ పొయ్యామొళి

నటుడు రవిమోహన్ రూ.6 కోట్లు ఇవ్వాలి

☛ హైకోర్టులో చిత్ర నిర్మాణ సంస్థ పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: నటుడు రవి మోహన్ సినిమాలో నటిస్తారని తెలిపి తీసుకొన్న రూ.6 కోట్లు తిరిగివ్వాలని నిర్మాణ సంస్థ కేసు దాఖలు చేసింది. ఆయన ప్రస్తుతం పరాశక్తి, కరాతే బాబు తదితర చిత్రాల్లో సినిమాల్లో నటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై మద్రాసు హైకోర్టులో బాబీ టచ్ గోల్డ్ యునివర్సల్ సంస్థ డైరక్టరు బాలచంద్రన్ పిటిషన్ దాఖలు చేశారు. తమ సంస్థలో రెండు సినిమాల్లో నటించేందుకు రవి మోహన్ 2024 సెప్టెంబరులో ఒప్పందం కుదుర్చుకున్నారని, మొదటి సినిమాకు పారితోషికంగా రూ.15 కోట్లు మాట్లాడి రూ.6 కోట్లు అడ్వాన్స్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం తమ సినిమాలో కాక ఇతర సంస్థ చిత్రంలో నటించారన్నారు. నగదు తిరిగివ్వాలని అడిగితే ఒప్పందం నుంచి తప్పుకొంటున్నట్లు, అడ్వాన్స్ తిరిగిస్తానని అన్నారని, ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఈ పిటిషన్ జస్టిస్ అబ్దుల్ కుత్తూస్ ముందు మంగళవారం విచారణకు వచ్చింది. రవిమోహన్ జవాబివ్వాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ 23కి వాయిదా వేశారు.

రూ.9 కోట్లకు రవిమోహన్ వ్యాజ్యం

బాబి టచ్ గోల్డ్ యూనివర్సల్ సంస్థపై రవి మోహన్ బుధవారం కేసు వేశారు. ఆ సంస్థ సినిమాల్లో నటించేందుకు 2025 జనవరి నుంచి మార్చి వరకు 80 రోజుల కాల్‌షీట్ ఇచ్చానని, ఇప్పటి వరకు ప్రారంభించలేదన్నారు. ఆ తర్వాత జూన్‌లో కాల్‌షీట్ ఇచ్చినా మొదలుపెట్టలేదన్నారు. ఒప్పందం ముగిసిందని తాను కూడా సినిమా నుంచి తప్పుకొన్నట్లు తెలిపారు. మరో సినిమాలో నటించడం కుదరలేదని, తనకు కలిగిన నష్టానికి ఆ సంస్థ రూ.9 కోట్లు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ అబ్దుల్ కుత్తూస్ ముందు విచారణకు వచ్చింది. నిర్మాణ సంస్థ జవాబివ్వాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ 23కి వాయిదా వేశారు.

విధుల నుంచి గేట్‌కీపర్ తొలగింపు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా చెమ్మంగుప్పం రైల్వే లెవల్ క్రాసింగ్‌లో ఈనెల 8న పాఠశాల వ్యానును రైలు ఢీకొనడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం విదితమే. రైల్వే అధికారులు విచారణ చేపట్టి ప్రమాదానికి గేట్ కీపర్ పంకజ్‌శర్మ నిర్లక్ష్యమే కారణమని గుర్తించారు. అతన్ని అధికారులు సస్పెండ్ చేయడంతో చిదంబరం పోలీసులు అరెస్టు చేశారు. ఘటన అనంతరం గేట్ కీపర్ పంకజ్‌శర్మ మూడు రోజులు డ్యూటీ నిర్వహించినట్లు అధికారుల విచారణలో తేలడంతో అతన్ని ఉద్యోగం నుంచి తొలగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వేలూరు ఎస్పీగా మయిల్‌వాగనన్

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా కొత్త ఎస్పీగా మయిల్‌వాగనన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు తన కార్యాలయంలో జరిగే వారాంతపు ప్రజల సమస్యల పరిష్కార సమావేశంలో వినతులు స్వీకరించారు. మొదటి వినతిలో పెళ్లైన ఆరు నెలలకే భర్త వరకట్న వేధింపులు చేస్తున్నాడనే ఫిర్యాదు వచ్చింది. ఏడు రోజుల్లో చర్యలు తీసుకుంటామని లేదంటే మళ్లీ వచ్చి కలవాలని ఎస్పీ తెలిపారు.

డీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం నేడు

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం గురువారం జరగనుంది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరగనుంది. ఇందులో 'ఓరణియిల్ తమిళ్‌నాడు' ద్వారా సభ్యత్వ చేర్పుపై చర్చించనున్నట్లు పార్టీ ప్రధానకార్యదర్శి దురైమురుగన్ ఓ ప్రకటనలో వెల్లడించారు.

ఆసుపత్రుల్లో సదుపాయాలు కల్పించండి

నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుడే: శిశువులను నేలపై పడుకోబెట్టిన వీడియో చాలా బాధ కలిగించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. దీనికి సంబంధించి బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కళ్లకురిచ్చి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో శిశువులను నేలపై పడుకోబెట్టిన వీడియో దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు. శిశువులను పడుకోబెట్టేందుకు సౌకర్యాలు లేని ఈ వైద్య మౌలిక సదుపాయాలు ప్రపంచం మెచ్చుకునే ఉత్తమ వైద్య మౌలిక సదుపాయాలా అని ప్రశ్నించారు. సరైన సదుపాయాలు కల్పించటం పక్కన పెట్టి కేవలం ప్రకటనలపైన దృష్టి పెడుతున్న డీఎంకే ప్రభుత్వం దీనికి సిగ్గు పడాలని తెలిపారు.

రోడ్డుపై స్పృహ కోల్పోయిన వ్యక్తికి మంత్రి సాయం

టీనగర్, న్యూస్‌టుడే: రోడ్డుపై స్పృహ కోల్పోయిన ఓ వ్యక్తిని మంత్రి రాజేంద్రన్ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. రాజేంద్రన్ బుధవారం సేలంలోని సెంట్రల్ జైలు రోడ్ వద్ద వెళ్తుండగా ఎదురుగా ద్విచక్ర వాహనంలో వచ్చిన యువకుడు అనూహ్యంగా స్పృహ కోల్పోయి మంత్రి కారు వద్ద పడ్డాడు. వెంటనే కారు దిగిన మంత్రి తన సహాయకుల ద్వారా అతనికి నీరు తాగించి అంబులెన్స్‌లో అతనిని వైద్యశాలకు వెళ్లేందుకు సహకరించారు. స్పృహ కోల్పోయిన వ్యక్తిని అయ్యన్ తిరుమాళిగై ప్రాంతానికి చెందిన శరవణన్‌గా గుర్తించారు.

నీళ్లు తాగిస్తున్న సిబ్బంది

30.42 లక్షల మందికి వ్యవస్థాపక శిక్షణ

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇప్పటి వరకు 30.42 లక్షల మంది విద్యార్థులకు వ్యవస్థాపక శిక్షణ ఇచ్చినట్లు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి అన్బరసన్ తెలిపారు. ఎంఎస్ఎంఈ శాఖ కింద పనిచేసే ఎంటర్‌ప్రెన్యూర్ షిప్, ఇన్నోవేషన్ సంస్థ తరఫున బుధవారం అన్నా విశ్వవిద్యాలయంలో కార్యక్రమం జరిగింది. మంత్రి 65 కొత్త ఆవిష్కరణలకు రూ.40.50 లక్షల నగదు బహుమతి అందించారు. ఆయన మాట్లాడుతూ తమిళనాడు ఎంటర్‌ప్రెన్యూర్ షిప్, ఇన్నోవేషన్ సంస్థ ద్వారా విద్యార్థుల కొత్త ఆవిష్కరణలకు ఇప్పటి వరకు రూ.12.73 కోట్ల నగదు బహుమతి అందజేసినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్ ఆనంద్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న మంత్రి

ఆరు డివిజన్లలో ఉంగళుడన్ స్టాలిన్ శిబిరాలు

చెన్నై, న్యూస్‌టుడే: మహానగర చెన్నై కార్పొరేషన్‌లోని ఆరు డివిజన్లలో బుధవారం 'ఉంగళుడన్ స్టాలిన్' పథక శిబిరాలు జరిగాయి. 'ఉంగళుడన్ స్టాలిన్' పథకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ మేరకు మహానగర చెన్నై కార్పొరేషన్‌లోని ఆరు డివిజన్లలో ఈ శిబిరాలు బుధవారం జరిగాయి. తిరువొట్రియూర్ జోన్ 1వ డివిజన్‌లోని కె.హెచ్ రోడ్డు, కామరాజర్ నగర్‌లోని కమ్యూనిటీ హాలు, మణలి జోన్ 20వ డివిజన్ కామరాజర్ రోడ్డులోని మణలి జోన్ కార్యాలయం, అంబత్తూర్ జోన్ 79వ డివిజన్‌లోని మహాలక్ష్మీ పీటీఆర్ కల్యాణ మండపం, అన్నానగర్ జోన్ 94వ డివిజన్ సిడ్కో నగర్‌లోని రాజరాజేశ్వరి కల్యాణ మండపం, ఆలందూర్ జోన్ 167వ డివిజన్ నంగనల్లూర్ 100 అడుగుల రోడ్డులోని స్కేటింగ్ సెంటర్, అడయార్ జోన్ 179వ డివిజన్ కుప్పం బీచ్ రోడ్డులోని కమ్యూనిటీ హాలులో ఈ శిబిరాలు జరిగాయి. నంగనల్లూర్ జోన్‌లోని శిబిరాన్ని మంత్రి అన్బరసన్ పరిశీలించి లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ధ్రువపత్రాలు అందించారు.

శిబిరాన్ని పరిశీలిస్తున్న మంత్రి అన్బరసన్

చిత్రబృందానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న విశాల్

జీవా 46వ చిత్రానికి పూజ

చెన్నై, న్యూస్‌టుడే: జీవా 46వ చిత్రం కె.జి. బాలసుబ్రమణి దర్శకత్వంలో రూపొందనుంది. కె. ఆర్.గ్రూప్ పతాకంపై కన్నన్ రవి నిర్మిస్తున్నారు. జీవా, కె.జి.బాలసుబ్రమణి కాంబినేషన్‌లో ఇప్పటికే 'బ్లాక్' తెరకెక్కింది. ప్రస్తుత చిత్రంలో కథానాయికగా రమియా కదాన్ నటించనుండగా బబ్లూ పృథ్వీరాజ్, నైలా ఉష, ఆడుకళం నరేన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ పనులను పూజా కార్యక్రమంతో చిత్రబృందం ప్రారంభించింది. నటుడు విశాల్, నిర్మాత ఆర్.బి.చౌదరి తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

మారీచన్ ట్రైలర్‌కు 20 లక్షల వీక్షణలు

చెన్నై, న్యూస్‌టుడే: 'మామన్నన్' తర్వాత వడివేలు, ఫహద్ ఫాజిల్ కలిసి నటించిన చిత్రం 'మారీచన్'. సుదీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందింది. ఇది సూపర్‌గుడ్ ఫిల్మ్స్ 98వ చిత్రం. 25న థియేటర్లలో రానున్న నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. చిన్నతరహా దొంగతనాలకు పాల్పడే ఒకరికి, అల్జీమర్స్‌తో బాధ పడుతున్న ఒకరికి మధ్య చోటుచేసుకున్న మలుపుల ప్రయాణానికి సంబంధించిన సన్నివేశాలు ట్రైలర్‌లో చోటుచేసుకున్నాయి. విడుదలైన రెండు రోజుల్లో యూట్యూబ్‌లో 20లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి.

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

ఆశ చిత్రీకరణ ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: మలయాళ అగ్రనటి ఊర్వశి, జోజు జార్జ్ కలిసి నటిస్తున్న బహుభాషా చిత్రం 'ఆశ' పూజా కార్యక్రమం విళుపురం జిల్లాలోని వామనమూర్తి ఆలయంలో జరిగింది. జోజు జార్జ్ క్లాప్ కొట్టగా ఛాయాగ్రాహకుడు మధు నీలకంఠన్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. విజయరాఘవన్, ఐశ్వర్య లక్ష్మీ, రమేష్ గిరిజ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించనున్నారు. టైటిల్ లుక్ పోస్టరును పూజా కార్యక్రమంలో విడుదల చేశారు. అజిత్ వినాయక ఫిలిమ్స్ పతాకంపై వినాయక అజిత్ నిర్మిస్తున్నారు. కథ రాసిన సఫర్ సనల్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగానూ పరిచయమవుతున్నారు. స్క్రీన్‌ప్లే, సంభాషణలను జోజు జార్జ్, రమేష్ గిరిజ, సఫర్ సనల్ సమకూర్చారు.

కవిన్‌తో తణ్‌డట్టి

చెన్నై, న్యూస్‌టుడే: రామ్ సంగయ్య దర్శకత్వంలో కవిన్ కథానాయకుడిగా సినిమా రూపొందనుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'తణ్‌డట్టి' టైటిల్ ఖరారు చేశారు. చిత్రీకరణ త్వరలో మొదలవనుంది. ఇతర నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

దర్శకుడితో కవిన్



పూజా కార్యక్రమంలో చిత్రబృందం

ఫ్రాంక్‌స్టార్ రాహుల్‌తో కొత్త సినిమా

చెన్నై, న్యూస్‌టుడే: ఫ్రాంక్‌స్టార్ రాహుల్‌తో కొత్త సినిమా తెరకెక్కనుంది. ఎం.ఎస్.భాస్కర్ కీలకపాత్ర పోషించనున్నారు. కుట్టి స్టోరీ పిక్చర్స్ పతాకంపై భువనేశ్ చిన్నసామి నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా ఫ్రాంక్‌స్టార్ రాహుల్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పూజా కార్యక్రమం నగరంలో జరిగింది. చిత్రంలో నటి స్నీక, అరుళ్‌దాస్, మునీశ్‌కాంత్, శ్రీనాథ్, శివ, అరవింద్, ప్రియదర్శిని, అంజలి రావు, అభినయ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించనున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందించనున్నారు. కామెడీ విత్ హారర్ ఫ్యాంటసీ జానర్‌లో రూపొందించనున్నారు.

పోలీసు సిబ్బందికి అభినందన

రివార్డు అందిస్తున్న కమిషనర్ అరుణ్

ప్యారిస్, న్యూస్‌టుడే: రోడ్డుపై లభించిన రూ.1.46 లక్షలు అప్పగించిన వారిని, చోరీ చేసిన కారును గుర్తించిన పోలీసు బృందాన్ని గ్రేటర్ చెన్నై పోలీసు కమిషనర్ అభినందిచారు. ఈనెల 11న అర్ధరాత్రి సురేష్‌కుమార్ అనే వ్యక్తికి చెందిన కాల్‌టాక్సీలో మొహ్మద్ అజ్మల్ ప్రయాణించాడు. కొంత సేపటి తర్వాత తనకు కళ్లు తిరుగుతున్నట్లు, నీళ్లు కావాలని పక్కనే ఉన్న దుకాణం వద్ద కారు నిలపమని చెప్పాడు. వెంటనే సురేష్‌కుమార్ పూందమల్లి హైవేలో కారుని ఆపి నీళ్ల బాటిల్ తీసుకురావడానికి వెళ్లాడు. మొహ్మద్ అజ్మల్ కారు చోరీ చేసి వెళ్లిపోయాడు. ఈ విషయమై సురేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోయంబేడు పోలీసులు అప్రమత్తమై అన్ని ఠాణాలకు సమాచారం ఇచ్చి వాహన తనిఖీ చేపట్టారు. వలసరవాక్కం హెడ్‌కానిస్టేబుల్ ముత్తురాజ్, కానిస్టేబుళ్లు ప్రవీణ్‌కుమార్, పెరుమాళ్ కారును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొహ్మద్ అజ్మల్‌ని పోలీసులకు అప్పగించారు. పుదియతలైమురై అనే వార్తా సంస్థలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న మైఖెల్ ఫ్రాంక్లిన్, అతని స్నేహితుడు జోయల్‌తో ఈనెల 12న రాత్రి ద్విచక్ర వాహనంలో కోడంబాక్కం వంతెన వైపు వెళ్లారు. రోడ్డుపై నగదు సంచి కనిపించింది. అందులో రూ.1.46 లక్షలు ఉండడంతో కోడంబాక్కం పోలీసులకు అప్పగించాడు. వారిని కార్యాలయానికి పిలిపించి కమిషనర్ అరుణ్ అభినందించి రివార్డు అందించారు.

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల రద్దీ బుధవారం పెరిగింది. ఎటువంటి టికెట్లు లేని సర్వదర్శనం భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగు రోడ్డులోని శిలాతోరణం వరకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. వీరికి 16 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, తాగునీటిని పంపిణీ చేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు తితిదే ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం శ్రీవారిని 73,020 మంది దర్శించుకోగా రూ.4.19 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

ఓపీఎస్ పయనం ఎటువైపు?

సైదాపేట, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే హక్కుల పరిరక్షణ కమిటీ సమన్వయకర్త ఓ.పన్నీర్‌సెల్వం ఎటువైపు వెళతారనే విషయం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది. 2021 నుంచి పన్నీర్‌సెల్వం ఎదురుదెబ్బలు ఎదుర్కొంటున్నారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణ, ఆ తర్వాత పలు విషయాల్లో ఆయనకు భంగపాటే మిగిలింది. భాజపాపై నమ్మకంతో ఇంతకాలం ఉన్న ఓపీఎస్ ఆ పార్టీ అన్నాడీఎంకేతో కూటమి కుదుర్చుకున్నాక సందిగ్ధంలో పడ్డారు.

ఓ పన్నీర్‌సెల్వం

విజయ్

మూడు రకాల అస్త్రాలు..

ఈపీఎస్ అంగీకరిస్తే అన్నాడీఎంకేలో చేరటం, ప్రత్యేకపార్టీ పెట్టి ఎన్డీయే కూటమితో కొనసాగాలని ఓపీఎస్ భావిస్తున్నారు. ఇప్పుడు తెరపైకి మూడో అస్త్రం కూడా సిద్ధం చేసుకుంటున్నారు. తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధ్యక్షుడు విజయ్‌తో కూటమిపై ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఓపీఎస్ అన్నాడీఎంకేలో చేరడం అంత సులభంగా అనిపించడం లేదు. ఈపీఎస్ ససేమిరా అంటుండమే అందుకు ప్రధాన కారణం. ప్రత్యేకపార్టీ పెడితే పరిణామాలు ఎలా ఉంటాయోనని మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయ్‌తో జట్టుగా సాగడంవైపే ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. విజయ్‌తో ఆయన ఇప్పటివరకు బాగానే వ్యవహరిస్తున్నారు. ఓపీఎస్ కుమారుడు రవీంద్రనాథ్ కూడా విజయ్‌తో టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు.

మదురైలో మహానాడు..

ఈ నేపథ్యంలో సెప్టెంబరు 4న తనవర్గం తరఫున మదురైలో మహానాడు నిర్వహించనున్నట్లు ఓపీఎస్ ప్రకటించారు. దక్షిణ జిల్లాల కార్యకర్తలను భారీగా రప్పించి తనబలం నిరూపించుకోవాలనే లక్ష్యంతో ఉన్నారు. టీటీవీ దినకరన్, శశికళలను ఆహ్వానిస్తామని కూడా ఆయన చెప్పారు.

దిగిరాని ఈపీఎస్..

ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్, శశికళతో కలిసి దక్షిణ జిల్లాల్లో పట్టుసాధిస్తామని ఓపీఎస్ హెచ్చరించారు. మరోవైపు అన్నాడీఎంకేపై కేసులు వేశారు. చివరికి బేషరతుగా అన్నాడీఎంకేలో చేరేందుకు సిద్ధమని కూడా ప్రకటించారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి దేనికీ దిగిరాలేదు. ఓపీఎస్‌తో ఎలాంటి సంబంధాలు కొనసాగించకూడదని పట్టుదలగా ఉన్నారు.

అన్నాడీఎంకే- భాజపా కూటమికి సవాలే..

విజయ్‌తో ఓపీఎస్ పొత్తు కుదుర్చుకుంటే అన్నాడీఎంకే- భాజపా కూటమికి సవాలుగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. విజయ్‌కి ఉత్తర జిల్లాలతోపాటు దక్షిణ జిల్లాల్లోనూ మద్దతు ఉంది. ఓపీఎస్‌కు దక్షిణాది జిల్లాల్లో బలం ఎక్కువే. వారిద్దరూ కలిస్తే ఓటుబ్యాంకు భారీగా పెరుగుతుందని భావిస్తున్నారు. ఓపీఎస్ ఎటువైపు వెళతారో ఇంకా ప్రకటించలేదు.

భజనమండలి బృంద పారాయణం

ప్రత్యేక అలంకరణలో చిత్రపటాలు

సైదాపేట, న్యూస్‌టుడే: షావుకారుపేటలోని మహామంత్రి భజన మండలి 92వ వార్షిక శ్రీ షోడశ నామ అఖండ సంకీర్తన సప్తాహం మహోత్సవం ఈనెల 10 నుంచి వైభవంగా జరుగుతోంది. బుధవారం మండలి సభ్యుల నామ సంకీర్తనం, భక్తుల నారాయణీయం, బృంద పారాయణం భక్తిశ్రద్ధలతో జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమంలో రొట్టెల నిరంజన్ నిర్వహణలోని సాయి రాగ మాలిక బృంద సభ్యుల భక్తి గేయాలాపన ఆకట్టుకుంది. వేదికపై శ్రీరామ, శ్రీకృష్ణ, చైతన్య చిత్రపటాలను పలు రకాల పుష్పాలతో అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. అధ్యక్షులు వీరబొమ్మల జనార్దనరావు ఉత్సవ ఉభయదారులు, కళాకారులను సత్కరించారు. కార్యదర్శి కొత్తబాల నరసింహులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బృంద పారాయణంలో మహిళలు

కలశాలపై పవిత్రజలం పోస్తున్న అర్చకులు

ఘనంగా చెల్లాత్తమ్మన్ ఆలయ మహాకుంభాభిషేకం

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: పళ్లిపట్టు తాలూకా ఆర్‌కేపేట యూనియన్ రాఘవనాయుడు కుప్పం మధురమోహినిపురం గ్రామంలో చెల్లాత్తమ్మన్ ఆలయం ఉంది. ఈ ఆలయ మహాకుంభాభిషేకం బుధవారం జరిగింది. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన యాగశాలలో గణపతి హోమం, నవగ్రహ హోమం, దీపారాధనలు, వాస్తుశాంతి, ప్రవేశబలి, అంకురార్పణం, గోపూజ, ధనపూజ, లక్ష్మీహోమం, దీపారాధనలు జరిగాయి. ఆ తర్వాత పవిత్రజలం ఉన్న కలశాలను వేదమంత్రాల నడుమ ఊరేగించి ఆలయ కలశాలపై పోసి మహాకుంభాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో సత్తా చాటుతున్న చిన్నారి

పతకాలతో అన్విత

స్కేటింగ్ సాధనలో..

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇండోనేషియా దేశ రాజధాని జకార్తాలో ఇటీవల జరిగిన ఆరేళ్లలోపు పిల్లల అంతర్జాతీయ స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొన్న తూత్తుకుడికి చెందిన అన్విత(4) పలు విజయాలు సాధిస్తోంది. 500 మీటర్ల స్పీడ్ స్కేటింగ్ పోటీలో బంగారు పతకం, 200మీటర్ల విభాగంలో కాంస్య పతకం గెలిచింది. ఆమె తల్లిదండ్రులు శివకుమార్, నందిని. ఓ రోజు తల్లిదండ్రులతో సముద్రతీరానికి వెళ్లినప్పుడు పిల్లలు వేగంగా స్కేటింగ్ చేయడం చూసి తానూ అలా చేస్తానని అన్విత వారితో చెప్పింది. వాళ్లు తూత్తుకుడి ఐపీఎస్ స్పోర్ట్స్ అకాడమీలో చేర్పించారు. స్కేటింగ్ చేసేటప్పుడు పలుమార్లు కిందపడి గాయాలైనా స్కేటింగ్‌పై ఇష్టాన్ని వదులుకోలేదు. శిక్షణ కొనసాగించింది. అన్ని మెలకువలు నేర్చుకుని పోటీల్లో పాల్గొంది. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు అందుకుంది. అంతర్జాతీయ పోటీలోనూ డబుల్ పతకాలు గెలుచుకుంది. మరిన్ని విజయాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తోంది. శివకుమార్ మాట్లాడుతూ... అన్వితకు స్కేటింగ్‌పై ఆసక్తిని గమనించి శిక్షణ తీసుకునేందుకు ప్రోత్సహించామని తెలిపారు. శారీరక దృఢత్వం కోసం నిత్యం 2 కి.మీ. పరిగెడుతుందన్నారు. కుమార్తె ఆరోగ్యాన్ని కాపాడేందుకు చిరుధాన్యాలు, సూప్, పప్పుధాన్యాలను అందిస్తున్నామని చెప్పారు. అన్విత తూత్తుకుడి హోలీక్రాస్ ఆంగ్లో ఇండియన్ స్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతోంది. చదువులోనూ చక్కటి మార్కులు సాధిస్తోందని, ఉపాధ్యాయులు కూడా సహకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

నది ఒడ్డున మొసలి

హొగినేకల్‌లో స్నానానికి అనుమతి

సైదాపేట, న్యూస్‌టుడే: హొగినేకల్‌కు నీటి రాక తగ్గటంతో పర్యాటకులు స్నానం చేసేందుకు అధికారులు అనుమతించారు. మరోవైపు హొగినేకల్ చేపల పెంపకం కేంద్రం దగ్గర కావేరి నది ఒడ్డున ఓ మొసలి కనిపించడం కలకలం రేపింది. ఆ ప్రాంతంలో పర్యాటకులు స్నానం చేయటాన్ని అడ్డుకోవాలని, నది నుంచి బయటకు వచ్చే మొసళ్లను పునరావాస కేంద్రంలో వదిలిపెట్టాలని వన్యప్రాణుల ప్రేమికులు కోరుతున్నారు.

అలంకరణలో అమ్మవారు

వైభవంగా అగ్ని తిరునాల

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీప ఆండార్ కుప్పంలోని ప్రసిద్ధ పాతాళ గంగమ్మ వారి ఆలయంలో వారంరోజుల క్రితం అగ్ని తిరునాల ప్రారంభమైంది. అమ్మవారు వివిధ వాహనాల్లో దర్శనమిచ్చారు. భక్తులు కంకణం కట్టుకుని వ్రతం ప్రారంభించారు. ప్రధాన ఘట్టమైన అగ్నిగుండ ప్రవేశం మంగళవారం రాత్రి నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు నిప్పులు తొక్కి మొక్కు చెల్లించుకున్నారు.

కరుణానిధి విగ్రహంపై రంగుపోసిన వ్యవహారం
77 ఏళ్ల వైద్యుడి వద్ద విచారణ

టీనగర్, న్యూస్‌టుడే: సేలంలో మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహంపై నలుపు రంగు పోసిన వ్యవహారంలో పోలీసులు 77 ఏళ్ల వృద్ధ వైద్యుడిని నిందితుడిగా అనుమానిస్తున్నారు. సీసీ టీవీ కెమెరాల ఆధారంగా ఓ వృద్ధుడు రంగుడబ్బాతో అటువైపు వెళ్తున్న దృశ్యాలను పోలీసులు గుర్తించారు. ఆయన పేరు విశ్వనాథన్‌గా తెలిసింది. ప్రత్యేక పోలీసు బృందం అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతోంది.

వివాహిత ఆత్మహత్య

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా మప్పేడు సమీప కీళచ్చేరి జార్జ్‌వీధికి చెందిన స్టీఫన్‌రాజ్ చిరు వ్యాపారి. ఈయనకు భార్య మంజుల(37). ఈ దంపతులకు సంతానం కలగలేదు. స్టీఫన్‌రాజ్ అనారోగ్యంతో మే నెలలో మృతి చెందాడు. అప్పటి నుంచి మంజులను అత్తమామలు చిత్ర హింసలు పెట్టేవారు. తట్టుకోలేక ఆమె మంగళవారం రాత్రి పడక గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన బలవన్మరణానికి అత్త, మామతో పాటు బంధువులు ఐదుగురు కారణమని మంజుల రాసిన ఉత్తరాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో మిద్దె పైనుంచి పడి వ్యక్తి మృతి

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు పాగాయంకి చెందిన దంపతులు కణ్ణదాసన్(44), సెల్వి. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయభేదాలతో ఐదేళ్ల క్రితం విడిపోయారు. సెల్వి తిరువణ్ణామలై జిల్లా కణ్ణకుప్పంలో తల్లి ఇంట్లో పిల్లలతో ఉంటోంది. కణ్ణదాసన్ బెంగళూరులో ఉంటూ పెయింటింగ్ పనులు చేసేవాడు. నాలుగు రోజుల క్రితం సొంతూరికి వచ్చిన కణ్ణదాసన్ ఎక్కువ మోతాదులో మద్యం తాగాడు. మంగళవారం వేకువజామున మత్తులో మిద్దె పైనుంచి కిందపడ్డాడు. తర్వాత ఇంటిలోకి వెళ్లిన అతను నొప్పులు తట్టుకోలేక అడుక్కంపారై ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరణంలోనూ ఒక్కటిగా..

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఈరోడ్డు జిల్లా తాళవాడికి చెందిన రాధాకృష్ణన్(92) రిజిస్ట్రేషన్ రైటర్‌గా ఉన్నాడు. ఇతని భార్య సరోజ(82). వారికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ముగ్గురికీ వివాహమైంది. వృద్ధ దంపతులు కోయంబత్తూరు పెరియనాయకన్‌పాళైయంలోని కుమార్తె ఇంట్లో ఉంటున్నారు. అనారోగ్యంతో ఉన్న రాధాకృష్ణన్ మంగళవారం మృతి చెందాడు. సరోజ తన భర్త మృతదేహం వద్ద కూర్చొని స్పృహ కోల్పోయింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆమె మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటన బంధువుల్లో శోకాన్ని మిగిల్చింది.

వివాహాల పేరిట మోసం: మహిళ అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఓ మహిళ 11 మందిని వివాహం చేసుకొని మోసానికి పాల్పడిన ఘటన నామక్కల్‌లో జరిగిన నేపథ్యంలో చెన్నైలో వివాహం చేసుకుంటానని తెలిపి మహిళ వద్ద 110 సవర్ల నగలు మోసం చేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నామక్కల్ జిల్లా పరమత్తివేలూర్‌కు చెందిన శివషణ్ముగం మొదటి భార్య మృతి చెందడంతో బ్రోకర్ల సహాయంతో రెండో వివాహం కోసం వధువు కోసం గాలించాడు. అప్పుడు వారికి రూ.4 లక్షలు కమిషన్ ఇస్తానని చెప్పి రూ.1.20 లక్షలు అడ్వాన్స్ ఇచ్చాడు. అనంతరం విరుదునగర్‌కు చెందిన దీప అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. మరుసటి రోజే ఆమె నగలు, వెండి వస్తువులతో పారిపోయింది. మనస్తాపానికి గురైన అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి బ్రోకర్లు తమిళ్‌సెల్వి, శంకర్, వేల్‌మురుగన్, ముత్తులక్ష్మీ, కస్తూరి, నూతన వధువు దీపను అరెస్టు చేశారు. దీప అసలు పేరు జ్యోతిమణి అని, మదురైకి చెందిన ఆమెకు ఇదివరకే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. శివషణ్ముగంను వివాహం చేసుకునేందుకు మూడు రోజులకు రూ.30 వేలు తీసుకున్నట్లు తెలిసింది. ఇలాగే ఆమె 11 మందిని వివాహం చేసుకొని మోసం చేసినట్లు గుర్తించారు.

దీపను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

నగలు తీసుకొని..

ప్యారిస్: చెన్నై కొళత్తూర్‌కు చెందిన 33 ఏళ్ల మహిళ అన్నానగర్‌లో టీ దుకాణం నిర్వహిస్తోంది. ఆమెకు కొరట్టూర్‌కు చెందిన శివ(51)తో పరిచయం ఏర్పడింది. ఆమెను వివాహం చేసుకుంటానని చెప్పి సన్నిహితంగా ఉండడం ప్రారంభించాడు. తాను హోటల్ ప్రారంభిస్తున్నట్లు అందుకు 110 సవర్ల నగలు, రూ.లక్ష నగదు ఇవ్వాలని ఆ మహిళకు చెప్పాడు. నమ్మకంతో ఆమె నగలు, నగదు ఇచ్చింది. అతను మరో మహిళను వివాహం చేసుకునేందుకు యత్నించాడు. ఈ విషయం తెలిసిన ఆమె తన వద్ద తీసుకున్న నగలు, నగదు తిరిగివ్వాలని అడిగింది. అతను ఆమెపై దాడిచేయడమే కాకుండా తనతో సన్నిహితంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను సామాజిక మాధ్యమంలో పోస్టు చేస్తానని బెదిరించాడు. ఆమె ఈ విషయమై రాజమంగలం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు శివను అరెస్టు చేశారు.

మత్తుపదార్థాల కేసులో మరో ఇద్దరు..

అవినాశ్ • వినోదిని

ప్యారిస్, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల కేసులో పరారీలో ఉన్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై ఎంజీఆర్ నగర్ పోలీసులు శనివారం మధ్యాహ్నం ఎంజీఆర్ నగర్, కేకేనగర్ రోడ్డులో ఉన్న ఓ హోటల్ వద్ద గస్తీ చేపట్టారు. మెథాంఫెటమైన్ అనే మత్తు పదార్థంతో ఉన్న శంకరనారాయణన్, ప్రశాంత్, ఆకాశ్‌కుమార్, మణికంఠసామిని అరెస్టు చేశారు. ఇదే కేసులో పరారీలో ఉన్న అవినాశ్, వినోదినిలను మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

రౌడీ హత్య కేసులో నిందితులు..

టీనగర్, న్యూస్‌టుడే: సేలం హోటల్‌లో రౌడీ హత్యకు గురైన వ్యవహారంలో పోలీసులు బుధవారం నలుగురిని అరెస్టు చేశారు. మంగళవారం జిల్లాలోని అస్తంబట్టి పోలీసు స్టేషన్‌కు సమీపంలోని ఓ హోటల్‌లో రౌడీ మదన్‌కుమార్ భోజనం చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై కత్తితో దాడి చేసి హతమార్చిన విషయం తెలిసిందే. పోలీసులు దర్యాప్తు చేసి బుధవారం తూత్తుకుడికి చెందిన హరిప్రసాద్, సంతోష్, జయసూర్య, అంథోని అనే నలుగురిని అరెస్టు చేసి విచారిస్తున్నారు.

బాలికను వేధించిన యువకుడు..

తిరువళ్లూరు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పట్టాభిరాంకు చెందిన 28 ఏళ్ల మహిళ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగి. ఈమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిని సంరక్షించే బాధ్యతను అదే ప్రాంతానికి చెందిన సెల్వి అనే మహిళకు అప్పగించింది. ఈమెకు ప్రతినెలా జీతం అందించేది. ముగ్గురు పిల్లల్లో నాలుగేళ్ల బాలికను సెల్వి తమ్ముడు సెంథిల్ వేధించాడు. ఇందుకు సంబంధించి మహిళ పట్టాభిరాం మహిళా పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని బుధవారం అరెస్టు చేశారు.

నకిలీ దస్త్రాలతో రిజిస్ట్రేషన్..

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మాధవరం మిల్క్ డిపోకు చెందిన విజయకుమార్‌కు పొన్నేరి సమీప వయలూరులో ఖాళీ స్థలం ఉంది. ఇందుకు సంబంధించిన పత్రాలను చెన్నై పుళియంతోప్పుకు చెందిన యశోద వద్ద కుదువ పెట్టి రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొద్ది రోజుల కిందట అసలు, వడ్డీని చెల్లించి పత్రాలు అడగ్గా ఆమె ఇవ్వలేదు. అనుమానంతో విజయకుమార్ ఈసీ తీసి చూడగా యశోధ నకిలీ దస్త్రాలు తయారు చేసి తన మనవడు శరవణన్ పేరుపై స్థలాన్ని రిజిస్టర్ చేసినట్లు తెలిసింది. ఆయన ఆవడి క్రైం బ్రాంచ్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వారు దర్యాప్తు చేపట్టి శరవణన్‌ను బుధవారం అరెస్టు చేశారు.

హత్యా బెదిరింపుల కేసులో..

ప్యారిస్, న్యూస్‌టుడే: టీవీకే ఎన్నికల వ్యవహారాల విభాగం ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జునకు హత్యా బెదిరింపులకు పాల్పడిన కేసులో పోలీసులు ఒకరిని అరెస్టు చేశారు. చెన్నై అళ్వార్‌పేటలో ఉన్న తన కార్యాలయం వద్ద ఈ నెల 10న కొంత మంది ఆయుధాలతో తిరిగారని, తన ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆదవ్ అర్జున మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు అనుమానంతో ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.

రజనీతో కమల్ భేటీ

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు రజనీకాంత్‌తో సహ నటుడు, ఎంఎన్ఎం అధ్యక్షుడు కమల్‌హాసన్ భేటీ అయ్యారు. కమల్‌హాసన్ రాజ్యసభ ఎంపీగా 25న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రజనీకాంత్‌ను చెన్నై పోయెస్ గార్డెన్‌లోని నివాసంలో కలిసి తన సంతోషాన్ని పంచుకున్నారు. కమల్ తన 'ఎక్స్' పేజీలో.. కొత్త ప్రయాణాన్ని మిత్రుడు రజనీకాంత్‌తో పంచుకున్నాను, సంతోషించానని పోస్టు చేశారు.

రజనీకాంత్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమల్‌హాసన్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

నకిలీ ప్రకటనలతో రూ.కోటికి పైగా మోసం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు తొరప్పాడికి చెందిన ఓ వ్యక్తి స్థానిక ప్రైవేటు కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఇతని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో గుర్తుతెలియని వ్యక్తి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభం పొందొచ్చని ప్రకటన చేశాడు. ఇది నిజమని నమ్మిన ఆ వ్యక్తి రూ.23 లక్షలు పెట్టుబడి పెట్టాడు. కాట్పాడిలోని ప్రముఖ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ రూ.20.60 లక్షలు, కాట్పాడికి చెందిన బ్యాంకు మేనేజర్ రూ.66.27 లక్షలు పెట్టుబడి పెట్టారు. పెట్టిన పెట్టుబడి నగదు తిరిగి రాకపోగా ప్రకటన చేసిన వ్యక్తి నెంబర్‌ను సంప్రదించగా అందుబాటులో లేదు. మోసపోయినట్లు గుర్తించిన బాధితులు ఎస్పీ కార్యాలయంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రకటనలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని పోలీసులు తెలిపారు.

ఐదుగురిపై గూండాచట్టం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పేరంబాక్కం గాంధీనగర్‌కు చెందిన ముఖేష్(25) జూన్ 25న రాత్రి హత్యకు గురయ్యాడు. పోలీసులు పేరంబాక్కం పేట ప్రాంతానికి చెందిన ఆకాశ్, తరుణ్, మనీష్, వసంతకుమార్, డిల్లిభాస్కర్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచి పుళల్ జైలుకు తరలించారు. నిందితులు ఐదుగురిపై గూండాచట్టం ప్రయోగించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసపెరుమాల్ కలెక్టర్ ప్రతాప్‌కు సిఫార్సు చేశారు. ఈ మేరకు వారిపై గూండాచట్టం ప్రయోగిస్తూ కలెక్టర్ బుధవారం ఆదేశించారు.

(c) eenadu

సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల రద్దీ బుధవారం పెరిగింది. ఎటువంటి టికెట్లు లేని సర్వదర్శనం భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగ్ రోడ్డులోని శిలాతోరణం వరకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. వీరికి 16 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 73,020 మంది దర్శించుకోగా రూ.4.19 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

ఎమ్మెల్యేలూ ముందే పట్టించుకుంటేనా?

◆ తోతాపురి సమస్య తేలిగ్గా తీరేది ◆ అభిప్రాయం వ్యక్తం చేస్తున్న రైతాంగం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: ప్రజా సమస్యలపై అధికారులే కాకుండా శాసనసభ్యులూ చొరవ చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నా ప్రజాప్రతినిధులు అంతగా స్పందించడం లేదు. ప్రధానంగా తోతాపురి మామిడి ధరల పతనమైన సమయంలో రైతాంగంలో ఆందోళన తొలగించడంలో ఎమ్మెల్యేలు విఫలమయ్యారు. ఇది కేవలం సీఎం చంద్రబాబు, ఇరు జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, వెంకటేశ్వర్, ఉద్యాన శాఖ అధికారులకు సంబంధించిన అంశమే అన్నట్లు వ్యవహరించారు. వారు కూడా ఇదే తరహాలో ముందుగా స్పందించి ఉంటే మామిడి గుజ్జు పరిశ్రమలు దిగి వచ్చి ధరలు పెంచేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గంగాధరనెల్లూరు, పూతలపట్టు, చిత్తూరు, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఎక్కువగా మామిడి సాగవుతోంది. ఈ ప్రాంతాల్లోనే గుజ్జు పరిశ్రమలు, మామిడి మండీలు, ర్యాంపులు అధికంగా ఉన్నాయి. జూన్ మొదటి వారంలో తోతాపురి మామిడికి కనీస మద్దతు ధర కిలోకు రూ.12గా ప్రకటించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్, మురళీమోహన్ పాల్గొన్నారు. నిర్దేశిత ధరను యాజమాన్యాలు ఎక్కడా అమలు చేయలేదు. వారు కిలోకు రూ.8 చొప్పున చెల్లించాల్సి ఉండగా 70 శాతం కంపెనీలు కిలోకు రూ.5, మిగిలినవి రూ.6 ఇచ్చాయి.

వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి..

గుజ్జుపరిశ్రమలు సరిగా స్పందించని సమయంలో 15 రోజులపాటు కలెక్టర్లు రోజుకు మూడు- నాలుగు పరిశ్రమలకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన ధర ఇవ్వాలని కోరారు. కర్మాగారాల ప్రతినిధులు ససేమిరా అన్నారు. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పాకాల, గుడిపాల మండలాలకు వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకున్నారు. ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు మూడుసార్లు రెండు జిల్లాల్లో పర్యటించారు. ఎమ్మెల్యేలు మాత్రం రైతుల కష్టాలు తెలుసుకోవడానికి పరిశ్రమల వద్దకు విస్తృతంగా తిరగలేదు.

ర్యాంపు వద్ద మామిడిని అన్ లోడింగ్‌కు ఉన్న ట్రాక్టర్లు

ఇన్‌ఛార్జి మంత్రి ఎక్కడ?

అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం చేయాల్సిన ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. తోతాపురి అంశంపై స్పందించలేదు. యంత్రాంగంతో సమావేశం నిర్వహించలేదు. జగన్ పర్యటనకు వచ్చిన సందర్భంలోనే ఇన్‌ఛార్జి మంత్రి ఓ ప్రకటనతో సరిపెట్టారు. కేబినెట్‌లోనైనా ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెబితే ముందుగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవారు. తద్వారా రాష్ట్రానికి కొంతైనా ఉపశమనం కలిగేది.

టోకెన్ల కోసం ఫోన్లు చేశారంతే..

రాంప్రసాద్‌రెడ్డి బాటలోనే ఎమ్మెల్యేలు వీఎం థామస్, గురజాల జగన్, మురళీమోహన్ నడిచారు. ర్యాంపులు ఎక్కువగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా ఈ విషయంపై దృష్టి పెట్టలేదు. గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలకు టోకెన్ల కోసం ఫోన్లు చేశారే తప్ప ధరలను పట్టించుకోలేదు.

దోమలపై దండయాత్ర

◆ ఏఐ అస్త్రంతో నియంత్రణ

సూళ్లూరుపేటలో డ్రోన్‌తో మందుల పిచికారీ (పాత చిత్రం)

పుత్తూరు: పట్టణ ప్రాంతాల్లో వర్షాకాలంలో దోమల ఉద్ధృతి నియంత్రించేందుకు పురపాలికలు చర్యలు చేపట్టాయి. చెరువులు, గుంటలు, ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసేవారు. ఫాగింగ్ యంత్రాలతో మలాథియాన్ చల్లేవారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీతో దోమల నివారణ చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, చిత్తూరు నగరం, సూళ్లూరుపేట పురపాలికల్లో ఏఐ ఆధారిత స్మార్ట్ మస్కిటో సర్వైలెన్స్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చింది. తిరుపతిలో చాలా ప్రాంతాల్లో మురికి కూపాలు, ఇతర పట్టణాల్లో చెరువులు ఉన్నాయి. వీటిలో దోమల నివారణకు డ్రోన్లతో పిచికారీ చేశారు. త్వరలోనే అన్ని పురపాలికల్లో చర్యలు చేపట్టనున్నారు.

సాంకేతికతతో..

ఏఐ సాయంతో డ్రోన్లు దోమల గుడ్లు ఇట్టే పసిగట్టేస్తాయి. అక్కడ పిచికారీ చేయడం వల్ల సమయం, సిబ్బందిపై పనిభారం తగ్గుతుంది. గుడ్ల దశలోనే దోమలను నియంత్రించవచ్చు. ఉమ్మడి జిల్లాలో వచ్చే సత్ఫలితాలకు అనుగుణంగా ఇతర పట్టణాల్లోనూ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో బుధవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా బంగారు వాకిలి ముందున్న ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో మలయప్ప స్వామివారు వేంచేపు చేశారు. అనంతరం ఆనంద నిలయంలోని మూల విరాట్టుతోపాటు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, ప్రసాదాలు నివేదించారు. పెద్దజీయర్ ఊరేగింపుగా తరలివచ్చి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వెంట చిన్నజీయర్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఇతర ఉన్నతాధికారులు తరలివచ్చారు. సాయంత్రం పుష్పపల్లకీపై స్వామి, అమ్మవారు నాలుగుమాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. అంతకుముందు శ్రీరంగం శ్రీరంగనాథ స్వామివారి ఆలయ అధికారులు శ్రీవారికి పట్టువస్త్రాలు తీసుకొచ్చారు.

పుష్పపల్లకిపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

పట్టువస్త్రాలు తెస్తున్న పెద్దజీయర్, చిత్రంలో చిన్నజీయర్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు

ఆర్థిక సంఘం నిధులకు అర్హత

◆ ఆస్తిపన్ను వసూలు, పెంపులో కుప్పం 111 శాతం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఏటా విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది. ఆ మేరకు లక్ష్యాలను అధిగమించిన నగరపాలక, పురపాలక సంఘాలకు మాత్రమే ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేస్తోంది. ఆ లక్ష్యాలను చిత్తూరు, తిరుపతి నగరపాలక సంస్థలు సాధించాయి. శ్రీకాళహస్తి పురపాలక సంఘం మినహా మిగిలినవన్నీ పూర్తి చేసుకుని అర్హత సాధించాయి. వీటిల్లో కుప్పం పురపాలక సంఘం 111 శాతంతో ముందంజలో ఉంది.

◆ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు ఆర్థిక సంఘం నిధులు ప్రత్యేక వనరు. వాటి ద్వారా ఏటా రూ.కోట్లలో పనులు జరుగుతుంటాయి. ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధులు విడుదల కావాల్సి ఉంది. ప్రతి నగరపాలక, పురపాలక సంఘాల్లో సగటున 10.59 శాతం ఆస్తిపన్ను పెంచడం(కొత్త కట్టడాల నుంచి) వసూళ్లలో నిర్దేశించిన లక్ష్యానికి చేరువ కావాలి. ఆ మేరకు నివేదికలను తయారు చేశారు. ఇక ప్రభుత్వం నుంచి కేంద్రానికి వెళ్లనున్నాయి.

పెరిగిన వివరాలిలా..

ప్రాంతం	శాతం
తిరుపతి	38.59
శ్రీకాళహస్తి	0.61 (ఇన్‌ప్రోగ్రెస్)
పుత్తూరు	27.50
గూడూరు	19.17
వెంకటగిరి	17.19
సూళ్లూరుపేట	29.66
నాయుడుపేట	26.30

కొన్ని నిబంధనలు పరిశీలిస్తే

◆ రెవెన్యూ (ఆస్తిపన్ను) పది శాతం మేర పెరగాలి. అంటే కొత్త భవన నిర్మాణాలను గుర్తించి పన్ను మదింపు చేసి, వసూలు చేయాలి. ప్రతి భవనానికి నిర్ణీత కొలతలు నమోదు చేయాలి. ◆ ఆడిట్ పూర్తిస్థాయిలో జరగాలి. ◆ ఖర్చులకు ధ్రువపత్రాలు విధిగా ఉండాలి. ◆ స్వచ్ఛ సర్వేక్షణ్, ఓడీఎఫ్, జీఎఫ్‌సీ తదితరాలకు దరఖాస్తు చేయాలి.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్, చిత్రంలో శుభం భన్సల్, మౌర్య తదితరులు

సీఎం వస్తున్నారు.. పీ4 దత్తతకు సిద్ధం చేయండి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పేద కుటుంబాలను దత్తతకు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం జేసీ శుభంభన్సల్, నగరపాలక కమిషనర్ మౌర్యతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు వస్తున్నారని, అదే వేదికపై దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలను ముఖ్యమంత్రికి పరిచయం చేయాలన్నారు. అనంతరం సదరు కుటుంబాలకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత దాతలపై ఉందన్నారు.

చెరువులో నీరున్నా ఆగని అక్రమం

ఓజిలి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన ఓజిలి చెరువుకు సాగునీరు చేరినప్పటికీ అక్రమార్కులు మట్టి తవ్వకాలు వదిలిపెట్టలేదు. పెద్దపరియ సమీపంలోని ఓ లేఅవుట్‌ను చదును చేసేందుకు చెరువు నిండా నీరున్నా ఒక వైపు జేసీబీతో మట్టిని లారీలకు నింపి తరలిస్తున్నారు. చెరువులో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే గుంతలమయం చేస్తున్నారు.

మట్టి తవ్వకాలు జరుపుతున్న జేసీబీ

పుత్తూరు మండలం గొల్లపల్లిలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికుడు

చేనేత, మరమగ్గ కార్మికులకు ఉచిత విద్యుత్తు

వచ్చే నెల 7 నుంచి అమలుకు శ్రీకారం

వెంకటగిరి, పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేనేత, మరమగ్గ కార్మికులను ఆదుకునే దిశగా అడుగులు వేసింది.. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించనున్నట్లు మార్చి 16న ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు అప్పటి నుంచి ఆ శాఖ అధికారులు లబ్ధి పొందే కుటుంబాలను సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఈ నేపథ్యంలో చేనేత, మరమగ్గ కార్మికులకు ఆగస్టు ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్తు అమలు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించడంతో ఆ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

అర్హులెవరంటే..

చిత్తూరు జిల్లాలో పెనుమూరు, నగరి మండలంలోని మాం గాడు, పలమనేరు; తిరుపతి జిల్లాలో పుత్తూరు మండలం గొల్లపల్లి, నారాయణవనం, పాలమంగళం ఉత్తరం, దక్షిణం, వరదయ్యపాళెం, సత్యవేడు, వెంకటగిరి, పాపానాయుడుపేట, శ్రీకాళహస్తి, బీఎన్ కండ్రిగ తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులు ఉన్నారు. నగరి, పుత్తూరు, పాపానాయుడుపేట తదితర ప్రాంతాల్లో మరమగ్గాలున్నాయి. ఈ మేరకు ఆ శాఖ అధికారులు ఆయా కుటుంబాల విద్యుత్తు బిల్లులు పరిశీలించి అర్హుల జాబితా గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉచిత విద్యుత్తుకు 1,663 చేనేత కుటుంబాలు అర్హత సాధించాయి. 1,832 మంది మరమగ్గ కార్మికులకు ఈ రాయితీ వర్తించనుంది.

వైకాపా హయాంలో పట్టించుకోక..

గత వైకాపా ప్రభుత్వం చేనేతలకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదు. ఏడాదికి రూ.24 వేలు కొందరికే ఇచ్చి చేతులు దులుపుకొంది. తమకు రూ.24 వేలు వర్తింపజేయాలని పలుమార్లు అర్హులు విన్నవించినా బుట్టదాఖలు చేసింది. ఈ నేపథ్యంలో చేనేతల కుటుంబ పోషణ కష్టసాధ్యమైంది.

మార్గదర్శకాల ప్రకారం సర్వే..

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వే చేసి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశాం. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చేనేతలు 1,663 మంది, మరమగ్గాల కార్మికులు 1,832 మంది అర్హత పొందారు.– **రమేష్, ఏడీ, జిల్లా చేనేత, జౌళిశాఖ, ఉమ్మడి చిత్తూరు జిల్లా**

జిల్లాలో లబ్ధి ఇలా.. చేనేతలు: 1,472 మంది | మరమగ్గాలు: 884

సప్తవర్ణ శోభ..

శ్రీవారి ఆలయంపై బుధవారం సాయంత్రం ఇంద్ర ధనస్సు మెరిసింది. సాయంత్రం అకస్మాత్తుగా చిరుజల్లులు పడుతూ శ్రీవారి ఆలయం సప్తవర్ణాలు దిద్దుకోవడంతో భక్తులు అమితాసక్తితో తిలకించారు. ప్రకృతి రమణీయ దృశ్యాన్ని కొందరు చరవాణిలో బంధించి సంతోషించారు.

- న్యూస్‌టుడే, తిరుమల

తనిఖీలు లేకుండానే యార్డుకు రైలు?

బోగీ దగ్ధమైన ఘటనలో ఇద్దరు అధికారులపై వేటు!

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగిన రైలు బోగీ అగ్నిప్రమాద ఘటనపై బుధవారం ప్రత్యేక కమిటీ దర్యాప్తు కొనసాగింది. ఘటనకు బాధ్యులను చేస్తూ ఇద్దరు సెక్షన్ ఇంజినీర్లను సస్పెండ్ చేసినట్లు సమాచారం. సాధారణంగా స్టేషన్‌కు రైలు వచ్చి ప్రయాణికులను దింపిన తర్వాత ఇద్దరు రైల్వే సిబ్బంది ప్రతి బోగీని తనిఖీ చేసి కిటికీలు, ప్రధాన తలుపులు మూసివేయాలి. ఆ వ్యవస్థ స్టేషన్‌లో అమలులో లేదన్న విమర్శలున్నాయి. ఫలితంగానే హిసార్- తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలులోని జనరల్ బోగీ అగ్నిప్రమాదానికి గురైందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కిటికీలు, తలుపులు వేయకుండా యార్డ్‌లోకి వెళ్లడంతో సమీపంలో సంచరిస్తున్న ఆకతాయిలు, మందుబాబులు అగ్నిప్రమాద చర్యకు పాల్పడి ఉంటారనే అనుమానాలున్నాయి.

సెజ్‌కాలువల్లో గంగ జలాల వృథా

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ పరిధిలోని డ్రైనేజీ కాలువల్లో కొన్ని రోజులుగా తెలుగుగంగ జలాలు వృథాగా పరుగులు తీస్తున్నాయి. నాయుడుపేట, ఓజిలి మండలాల్లోని చెరువులకు గంగ జలాలు చేరేలా విడుదల చేశారు. రెండు నెలలుగా నీరు ఎక్కువగా చేరుతోంది. ఆర్ బ్రాంచి కాలువ నుంచి ఓజిలి మండలంలోని పలు గ్రామాలకు చేరుతోంది. ఈ నీరు నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ పరిధిలోని కాలువల ద్వారా మామిడి కాలువల్లోకి చేరుతోంది. నీరంతా ఎటుపడితే అటు వృథాగా ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. రైతులకు నీరందడం లేదు. రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లు తీసుకెళ్తున్నారు. కొన్ని రోజులుగా మేనకూరు సెజ్ పరిధిలోని గ్రీన్ టెక్ ఇతర ఖాళీ స్థలాల్లో నీరు భారీగా చేరింది. ద్వారకాపురం చెరువుకు విడుదల చేశారు. చెరువు నిండిపోయి చుట్టుపక్కల ఖాళీ స్థలాలకు చేరింది. ఇలా ఓజిలి నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు, చిట్టమూరు ఇతర మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో నీరు వృథాగా పోతున్నా.. అధికారులు కట్టడి చేయడంలో విఫలమవుతున్నారు.

హిందుస్థాన్ కంపెనీ ఎదుట కాలువలో పారుతున్న గంగ జలాలు

ఎస్వీయూకు రూ.59 కోట్ల రూసా నిధులు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే రూసా నిధులు రూ.59 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరాయి. ఇందుకు సంబంధించి గతంలో రూ.41 కోట్లు విడుదల కాగా నూతన భవనాలు నిర్మించారు. ప్రస్తుతం విడుదలైన రూ.59 కోట్లతో ఏఏ పనులు చేపట్టాలన్న విషయమై బుధవారం ఉన్నతాధికార యంత్రాంగం సమావేశం నిర్వహించింది. ఇందులో ప్రధానంగా సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కింద ఎనిమిది విభాగాలు ఎంపిక చేయగా ఇందుకు రూ.15-20 కోట్లు వెచ్చించే అవకాశం ఉంది. రూ.20 కోట్లతో రీసెర్చ్ ఇన్నోవేషన్ భవనం, రూ.6 కోట్లతో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ భవనం, అకడమిక్ భవనం రెండో అంతస్తు కోసం మరో రూ.5 కోట్లు, రూ.82 లక్షలతో ఇంజినీరింగ్ కళాశాలలోని మహిళల వసతిగృహం ప్రహరీకి వ్యయం చేయడంపై చర్చించారు. సైన్స్, ఆర్ట్స్ విభాగాల ఆచార్యులకు పరిశోధన, శిక్షణ కార్యక్రమాలకు నిధులు కేటాయించనున్నారు. ఆరు మాసాల్లో నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖకు యూసీలు సమర్పిస్తే సీఎంఎఫ్ విధానంలో నిధులు జమకానున్నాయి. పనులు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా జరగనున్నాయి.

నక్కినా చిక్కేలా..!

◆ ముక్కంటి ఆలయంలో దళారుల ఆటకట్టు
◆ సీసీ ఫుటేజీల పరిశీలనకు ఉద్యోగుల నియామకం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల కట్టడికి సాంకేతికత అందిపుచ్చుకోవాలని అధికారులు నిర్ణయించారు. పలు ప్రదేశాల్లో దాదాపు 340 నిఘా కెమెరాలు ఏర్పాటు చేశారు. ముక్కంటి భక్తులను మోసగించడం, వారి వెంట దర్శనాలకు వెళ్లడం, అధికారుల కళ్లుగప్పి దర్శనాలకు తీసుకెళ్లడం తదితర వాటిపై తరచూ విమర్శలు వస్తున్నాయి. రద్దీ రోజుల్లో ఈ తరహా ఘటనలు మరింత ఎక్కువనే చెప్పాలి. వీటికి దశల వారీగా చెక్ పెట్టేందుకు వీలుగా నిఘా కెమెరాల్లోని సీసీ ఫుటేజీల పరిశీలనకు ప్రత్యేకించి ఉద్యోగులను నియమించారు. ప్రవేశ ద్వారాలతో పాటు ప్రధానంగా మహద్వారం, స్వామి, అమ్మవార్ల ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల్లో ఐదు రోజులకు సంబంధించి సీసీ ఫుటేజీలను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అధికారులకు కన్పించకుండా నక్కి భక్త బృందాలకు దర్శనాలు చేయించిన ఐదుగురు భద్రతా సిబ్బందిని విధుల నుంచి తొలగించారు. మరికొందరు సిబ్బంది కూడా దళారులకు సహకారం అందిస్తున్నట్లు గుర్తించారు. వీరిపైనా త్వరలో చర్యలు తీసుకునే అవకాశముంది.

శీఘ్ర దర్శనం వద్ద రద్దీ కన్పించేలా ఏర్పాటు చేసిన కెమెరాలు

ఇకపై కేసులు!

ఇప్పటి వరకు దళారులను గుర్తించి పోలీసులకు అప్పగించడం.. వారు కౌన్సెలింగ్‌తో సరిపెడుతున్నారు. ఇకపై అలా కాకుండా అనధికారికంగా భక్తుల బృందాలను తీసుకెళ్లే దళారులపై గట్టిగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ప్రస్తుతం సీసీ ఫుటేజీల్లో గుర్తించిన దళారులపై కేసులు పెట్టాలని నిర్ణయించారు. భక్తులను మోసగించడం, తక్కువ టికెట్లు తీసుకుని ఎక్కువ మందిని దర్శనాలకు తీసుకెళ్లడం; స్వామి, అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేయిస్తామని డబ్బులు తీసుకోనే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులు భావిస్తున్నారు. అయితే ఇవన్నీ ఆచరణలోకి వస్తే వీలైనంత మేర దళారులు తగ్గుముఖం పట్టే అవకాశముంది.

ట్రేడింగ్ పేరిట బురిడీ

తిరుపతి (నేర విభాగం): అధిక ఆదాయం పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. కలర్స్ ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడులు పెడితే అధిక ఆదాయం సాధ్యమని సైబర్ నేరగాళ్లు తిరుపతి కెనడీనగర్‌కు చెందిన రూపకుమార్‌ను వాట్సప్ చాటింగ్ ద్వారా నమ్మించారు. రూ.10 వేలతో మొదలుపెట్టి రూ.6 లక్షలవరకు పెట్టుబడులు పెట్టించారు. చివరకు డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు తూర్పు పోలీసులను ఆశ్రయించారు.

(c) eenadu

కబ్జా చేసిన ప్రదేశంలో సాగుతున్న నిర్మాణాలు

సర్వేతో సరి.. నిర్మాణాలు మరి

వైకాపా నేతల అండతో కబ్జా భూముల్లో యథేచ్ఛగా కట్టడాలు

వైకాపా హయాంలో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వ భూములు, అనాధీన స్థలాలు ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. అప్పటి రెవెన్యూ అధికారుల అండతో అక్రమార్కులు ఇష్టానుసారంగా విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వం రాగానే అక్రమాలకు కొంతమేర అడ్డుకట్ట పడింది. రెవెన్యూ అధికారులు దాడులు చేసి అక్రమ స్థలాలపై సర్వే చేపట్టారు. ఆనక వదిలేశారు. - న్యూస్‌టుడే, రేణిగుంట

అధికారుల అండతో

మండలంలో 2022 నుంచి 2024 ఏప్రిల్ వరకు చాలా చోట్ల కబ్జాలు జరిగాయి. రూ. కోట్లు విలువ చేసే భూములను అప్పటి రెవెన్యూ అధికారులు అప్పనంగా వైకాపా నాయకులకు కట్టబెట్టారు. అనునిత్యం ప్రముఖుల రాకపోకలతో హడావుడిగా ఉండే విమానాశ్రయ మార్గంలో కబ్జాలు జరుగుతున్నా వారు పట్టించుకోకపోవడంతో అనేక అనుమానాలు వస్తున్నాయి.

విలువైన మిగులు భూమిపై కన్ను

1992లో అప్పటి ప్రభుత్వం లారీ యూనియన్ కార్మికులకు కొత్తపాళెం రెవెన్యూ సర్వే సంఖ్య 101లో ఇంటి పట్టాలు మంజూరు చేసింది. ఈ భూమి విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో ఉంటుంది. ఈ స్థలాలకు ఓ వైపు చెరువు. అక్కడ బురదమయంగా మారడంతో కార్మికులు ఇళ్లు నిర్మించుకోలేదు. రెండేళ్ల క్రితం చెరువు పక్కనే జాతీయ రహదారి నిర్మించారు. దీంతో ఈ స్థలాలు వెనక్కి తీసుకుంటున్నట్లు 2022లో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. తర్వాత ఇక్కడ భూమికి విలువ పెరగడంతో వైకాపాకు చెందిన కొందరు నాయకులు రోడ్డు నిర్మాణంలో పోయిన భూమి కాకుండా మిగులు భూమిపై కన్నేశారు.

చర్యలు తీసుకుంటాం

ఇటీవలే బాధ్యతలు స్వీకరించా. విషయం నా దృష్టికి రాలేదు. సాధ్యమైనంత త్వరలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం. - చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్, రేణిగుంట

పంచాయతీ అధికారుల సాయంతో

రద్దు చేసిన కార్మికుల పేర్లు మధ్యలో తమ వారికి అనుకూలమైన వారి పేర్లు ఎక్కించి నిర్మాణాలు చేపట్టి అప్పట్లో ఎల్లమందం పంచాయతీ నుంచి ఎన్‌వోసీలు, విద్యుత్తు శాఖ నుంచి విద్యుత్తు మీటర్లు ఇప్పించారు. రెవెన్యూ శాఖలో అందరిని మంచి చేసుకుని వారికి ముడుపులు ఇచ్చి తప్పుడు అనుభవ పత్రాలు సృష్టించారు. ఓ స్థలం రూ.10 లక్షలు, ఒక చిన్న గది నిర్మించిన ప్లాటు రూ.19 లక్షల చొప్పున విక్రయించారు. మళ్లీ ఇప్పుడు కార్యకలాపాలు ప్రారంభమైనట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రి పూట నిర్మాణాలు చేసి అమ్మేస్తున్నారు.

అధికారుల్లో స్పందన కరవు..

ఈ అక్రమాలపై గతంలో 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన రెవెన్యూ యంత్రాంగం వెంటనే సర్వే చేపట్టింది. పేరుకు కేవలం 7 ఇళ్లు నేలమట్టం చేసింది. అయితే మిగిలిన ఇళ్లను అలానే వదిలేశారు. నిత్యం విమానాశ్రయానికి వెళ్లే జిల్లా అధికారులు సైతం ఈ దందా చూసి మిన్నకుండిపోతున్నారు. ఆందోళన చేసిన కూటమి నేతలు ఇప్పుడు కనిపించడం లేదు. ఎల్లమండ్యం, గురవరాజుపల్లెకు చెందిన వైకాపా నాయకులే ఈ దందా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. వారికి కూటమి నేతల సహకారం కూడా ఉందని వినికిడి. ఇదివరకే రెవెన్యూ అధికారులను స్పందించకుండా అడ్డుకున్నారనే విమర్శలున్నాయి.

సాగులో సాంకేతికత

- డ్రోన్లతో పురుగుమందుల పిచికారీ
- అందిపుచ్చుకుంటున్న యువత

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. వ్యవసాయంలోనూ డ్రోన్ వినియోగం విస్తృతం చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందు కోసం రైతులకు రాయితీతో డ్రోన్లు అందుబాటులోకి తెచ్చింది. వినియోగంపై తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. తద్వారా యువ రైతులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని ఉపాధి పొందుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి, తొట్టంబేడు

డ్రోన్‌తో పంటపై పురుగు మందు పిచికారీ చేస్తున్న యువ రైతు

వ్యయం తక్కువ.. ఫలితం ఎక్కువ

ఎకరాలో పురుగు మందు పిచికారీ చేయాలంటే కూలీలైతే రెండు గంటలు పడుతుంది. అదే డ్రోన్‌తో 7 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. అలా రోజుకు 15 ఎకరాలకు తక్కువ లేకుండా పురుగుమందు పిచికారీ చేసుకోవచ్చు. కూలీలైతే రూ. 700 తీసుకుంటారు. డ్రోన్ ఖర్చు రూ.400తో ముగుస్తుంది.

డ్రోన్ ధర రూ.9.80 లక్షలు కాగా ఇందులో ప్రభుత్వం రూ.7.84 లక్షలు రాయితీగా ఇస్తోంది. రైతు వాటా కింద రూ.1.96 లక్షలు చెల్లిస్తే ఐదుగురి బృందం డ్రోను పొందే అవకాశముంది. రైతు వాటాను బ్యాంకులు రుణంగా అందిస్తున్నాయి. మూడేళ్లలో తిరిగి చెల్లించవచ్చు. మరింత మంది స్పందించాలని వ్యవసాయశాఖ ఏడీఏ రమేష్‌రెడ్డి తెలిపారు.

రుణసాయంతో చేయూత

డ్రోన్లు తీసుకోవడానికి రైతులకు చేయూతనిచ్చేలా ప్రభుత్వం రాయితీ అమలు చేస్తోంది. దీంతో యువతలో ఐక్యత, ఆదాయంపై దృష్టి సారించవచ్చు. వచ్చిన ఆదాయంతో రుణం కంతులు చెల్లిస్తే అప్పు తీరిపోతుంది. - చక్రి, పూడి

గ్రామీణం.. యువచైతన్యం..

ఇప్పటికే గ్రామాల్లో ఉన్నత విద్య అభ్యసించిన యువత వ్యవసాయం చేస్తూ కుటుంబ సభ్యులకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. అయితే కూటమి ప్రభుత్వం కారణంగా గ్రామీణ యువ రైతులందరూ సాంకేతిక విధానాలతో వ్యవసాయం చేపట్టే దిశగా చైతన్యవంతులు అవుతున్నారు. తొట్టంబేడు మండలానికి చెందిన యువత డ్రోన్ల ద్వారా సాగు చేపట్టేందుకు ఎంతో ఆసక్తి కనబరిచారు. ఇక్కడ ఆరుగురు తాడేపల్లిలో శిక్షణ తీసుకుని డ్రోన్లు తీసుకున్నారు.

పెట్టుబడి తగ్గుతుంది

డ్రోన్‌తో పురుగు మందులు పిచికారీ చేయడంతో ఖర్చు తగ్గించుకోవచ్చు. తద్వారా పెట్టుబడిలో యాభై శాతం తగ్గించుకోవచ్చు. రైతులకు ఎంతో ప్రయోజనకరం. - రాజు, దిగువకొణతనేరి

శిక్షణతో సమస్యలు దూరం

బృందంలో పైలట్‌కు శిక్షణ ఇవ్వడం మరింత ప్రయోజనకరం. తమ పొలాల్లోనే కాకుండా ఇతర రైతుల పొలాల్లో వినియోగించుకోవచ్చు. సాంకేతిక అంశాలపై తర్ఫీదు ఇవ్వడం సంతోషం - ప్రేమకుమార్, చిన్న కనపర్తి

BERGEN PIPE SUPPORTS
BERGEN PIPE SUPPORTS INDIA PVT. LTD., SRICITY

TENDER NOTICE FOR DISPOSAL OF SCRAP

Tenders are invited for the Disposal of scrap from the Scrap Vendors / suppliers who are well established in the relevant field. Interested Vendors / Suppliers can get the tender forms from the office in office hours

TERMS AND CONDITIONS:
- Scrap can be inspected between 10.30 am to 3.00 pm on weekly days or before 22.07.2025
- Quote should be given separately for each variety of scrap.
- The order will be issued for highest bidder Hydro/Mobile crane & manpower required for loading scope of the scrap customer and loading persons should wear the safety instruments while loading
- The weight made in Bergen weignbridge is final
- Truck should report before 10.00 AM at our Gate and loading should be completed before office hours
- Loading after office hours and late hours not permitted
- Loading should be done under the Supervision of Bergen representative and Bergen reserve the right to stop the loading if any goods other than scrap loaded.
- Tax Invoice will be issued and loaded truck will be released on receipt of 100% payment only
- GST @ 18% will be charged on the scrap value
- In case of any damage to Bergen property during loading by your person or crane, the cost of damage will be recovered from the scrap customer.
- Scrap can be discharged within three days from the date the work order is raised

INTERESTED CANDIDATES CAN CONTACT THROUGH EMAIL: guruswamy.raman@pipesupports.com Scrap@pipesupports.com or Call us at : +91 90632 75558

Sd/- AUTHORISED SIGNATORY

వైభవోపేతం.. స్కందుని ధ్వజారోహణం



అడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ ఘట్టాన్ని అద్భుతం అత్యంత వైభవోపేతంగా జరిపారు. బుధవారం ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీవళ్లీ దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి ఆలయం వద్ద ఆగమోక్తంగా జరిపారు. ఆలయం వద్ద ఉత్సవమూర్తులను ఉంచి మేళతాళాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంకల్ప పూజలు ప్రారంభించారు. దీక్షా గురుకుల్ సురేష్, నిరంజన్ నేతృత్వంలో పూజలు జరిపారు. ఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆరేళ్ల ఆకుపై ప్రత్యేకంగా నమూనా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసి ధ్వజారోహణ ఘట్టం చేపట్టడం సంప్రదాయంగా వస్తోంది. బ్రహ్మోత్సవాలకు సకల దేవ గణాలను ఆహ్వానించారు. ఆలయ ఏఈవో దేవస్థానరెడ్డి, ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ, తనిఖీ అధికారులు వెంకటస్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ఆలయం ఎదుట హీరోయిన్ ప్రణీత కుటుంబం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని సినీనటి ప్రణీత, గోవా ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ రాణే దర్శించుకున్నారు. ప్రముఖులకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

తితిదే బర్డ్ ట్రస్ట్‌కు రూ.10,01,116 విరాళం

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం చెక్కు అందిస్తున్న దాత ముప్పరాజు జగదీష్, చిత్రంలో బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే బర్డ్ ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన ప్రవాస భారతీయులు ముప్పరాజు జగదీష్, కదూరు విజయలక్ష్మిలు రూ. 10,01,116 విరాళం అందించారు. బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వారిని అభినందించారు. తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి భక్తులకు వసతులు కల్పించండి

నూతన కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు

తిరుమల: అన్నమయ్య భవన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తితిదే ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఈనెల 22వ తేదీన అందుబాటులోకి రానున్న నూతన కేంద్రాన్ని అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. శ్రీవాణి టికెట్ల వివరాలు భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శించాలన్నారు. అనంతరం ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న పనులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఆహార, నీటి తనిఖీ ల్యాబ్‌లోని ఏర్పాట్లను పరిశీలించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. www.shriramfinance.in ... గూడూరు - 524101

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన** తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.16.07.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **మేకల అమాసయ్య** తండ్రి నరసింహులు, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
2) **మేకల ఆదిలక్ష్మి** భర్త అమాసయ్య, ఎన్‌సిఆర్‌నగర్, తిన్నెలపూడి రోడ్డు, కోట గ్రామం & మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - 524411
3) **అప్పన్నగారి రాజ్యలక్ష్మి** భర్త రవిచంద్ర, తూపిలిపాళెం, వాకాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.97,18,440 (తొంభై ఏడు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే)
ఋణఖాతా నెం.GUDRBTF2303280007 డిమాండ్ నోటీసు తేది:21.02.2025

స్థిరాస్తుల వివరములు:-

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్.జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట సర్వేనెం.678, 679 & 598/4 లో ఎ.2.90 సెంట్లు లేదా 14036 చ.గ. లేదా 11790చ.మీ. స్థలం మరియు 110 చ.అ. జింక్‌షీట్ రూఫ్ గల ఇల్లు, ఎన్‌హెచ్-5కు రాకపోకలకు అవసరమయ్యే 30అ. వెడల్పు గల రోడ్డుతో సహా. హద్దులు: (డి.నెం.2-18సమీపంలో): తూర్పు: కె.పిచ్చిరెడ్డి మరియు విజయమోహనమ్మ భూమి కొంత భాగం, రోడ్డు కొంత భాగం మరియు మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ యొక్క భాగస్వామి ఎ.లలిత యొక్క భూమి కొంత భాగం. దక్షిణం: మెస్సర్స్ శ్రీ లలిత మెరైన్స్ భాగస్వామి ఎ.లలిత భూమి కొంత భాగం మరియు కె.పిచ్చిరెడ్డి, టి.ఎల్లమంద భూమి కొంత భాగం, పడమర: కె.పట్టాభిరామిరెడ్డిభూమి, ఉత్తరం: ఎం.కోటేశ్వరమ్మ మరియు మల్లవరపు రమణయ్య భూమి అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు & అనుబంధాలతో సహా. పై ఆస్తి శ్రీ మేకల అమాసయ్య తండ్రి నరసింహులు పేరున వున్నది.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు | సం/- అధీకృత అధికారి,
తేది: 16.07.2025 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

చికెన్ ధరలు	
వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	100
లైవ్	122
లేయర్	112
బ్రాయిలర్	177
బ్రాయిలర్ స్కిన్ లెస్	201
లేయర్ మాంసం	190

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ): శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో జూన్‌లో నిర్వహించిన ఒకేషనల్ ప్రోగ్రాం టెక్నాలజీ, న్యూట్రిషన్ అండ్ హెల్త్‌కేర్ సైన్సెస్ నాలుగో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయ అధికారులు బుధవారం తెలిపారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వారు సూచించారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో గూడూరు అధ్యాపకుడు

అధ్యాపకుడు పీర్‌కుమార్‌ని సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

గూడూరు పట్టణం: పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న పీర్‌కుమార్ ఇంటర్నేషనల్ కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కించుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. కళాశాలలో అధ్యాపకుడిని బుధవారం సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పీర్‌కుమార్ 25 ఏళ్లుగా అర్థశాస్త్ర అధ్యాపకుడుగా పని చేస్తూ, నటనపై మక్కువతో టీవీ, నాటక రంగంలో రాణిస్తూ రచయితగా గుర్తింపు తెచ్చుకున్నందుకుగా పలు అవార్డులకి ఎంపికయ్యారని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు సురేంద్ర, కోటేశ్వరరావు, శ్రీధర్‌శర్మ, రవిరాజు, లక్ష్మీహిమబిందు, గోపాల్ పాల్గొన్నారు.

సూచికబోర్డులోని అతిథిగృహాల పేర్ల మార్పు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి విచారణ కేంద్రం పరిధిలోని అతిథిగృహాలకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన సూచికబోర్డులో పేర్లను మార్పుచేశారు. మరికొన్నింటికి మార్పు చేస్తున్నారు. గతంలో పాత పేర్లతోనే సూచిక బోర్డు ఉండగా ప్రస్తుతం వాటి పేర్లను మార్చి భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అతిథిగృహాలు చేరుకునేలా ఏర్పాటు చేశారు.

ఈనాడు కథనానికి స్పందన

పాత పాలకమండలి చేతిలో..

అకడమిక్ కన్సల్టెంట్ల భవితవ్యం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ అకడమిక్ కన్సల్టెంట్ల భవితవ్యం త్వరలో తేలనుంది. ఎవరెవరిని తిరిగి కొనసాగించాలో నిర్ణయించడానికి ఈనెల ఐదో తేదీ వరకు వారి బోధనా సామర్థ్యాలను పరీక్షించారు. అంతకుమునుపే వారి దరఖాస్తులు, ధ్రువపత్రాల సేకరణ, పరిశీలన పూర్తిచేశారు. ఒక్కో విభాగం నుంచి అకడమిక్ కన్సల్టెంట్లను వీసీ ఛాంబర్‌కు పిలిపించి సంబంధిత నిపుణుల పర్యవేక్షణలో బోధనా నైపుణ్యాలు అంచనా వేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఎస్వీయూ నూతన పాలక మండలి ఏర్పాటు కాకపోవడంపై అధికార పక్షం నేతలు గుర్రుగా ఉన్నారు. పాతవారినే యథావిధిగా కొనసాగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైకాపా హయాంలో నియమించిన వారినే నేటికీ కొనసాగించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. ప్రస్తుతం అకడమిక్ కన్సల్టెంట్ల భవితవ్యం పాత కమిటీ చేతుల్లో ఉండగా వారంలో సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఆప్షే ఛైర్మన్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక విభాగం కార్యదర్శితో పాటు తితిదే ఈవో, ఎక్స్ అఫిషియో సభ్యులు ఆన్‌లైన్‌లో హాజరుకానున్నారు. ఎంపిక చేసిన జాబితాపై సమీక్షించి నిర్ణయం తీసుకోనున్నారు.

సామర్థ్య పరీక్షలో విఫలమై.. ఇటీవల సామర్థ్య మదింపు పరీక్షల నిర్వహణ సమయంలో అకడమిక్ కన్సల్టెంట్లు సమర్పించిన ధ్రువపత్రాల్లో ప్రతి అధ్యాపకుడు జాతీయస్థాయి జర్నల్స్‌లో కనీసం రెండు పరిశోధనాత్మక అంశాలు ప్రచురించి ఉండాలనే నిబంధన ఉంది. ఇందులో కొందరు విఫలమైనట్లు సమాచారం. బోధనా విధానంలో మరికొంత మంది వెనుకబడినట్లు తెలుస్తోంది. దీంతో వీరు పైరవీలు మొదలుపెట్టినట్లు ఆరోపణలున్నాయి. మరోవైపు వర్సిటీలోని 48 విభాగాల్లో 241 మంది అకడమిక్ కన్సల్టెంట్లను కొనసాగించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

వైకుంఠం క్యూకాంప్లెక్స్-I నుంచి పడిన వ్యక్తికి గాయాలు

ఎల్లయ్య రెడ్డి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి వచ్చిన భక్తుడు మానసిక అనారోగ్యంతో వైకుంఠం క్యూకాంప్లెక్స్-1పై నుంచి జారిపడి గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. తిరుమల వన్‌టౌన్ ఏఎస్ఐ మోహన్‌నాయుడు వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఎల్లయ్యరెడ్డి (50) నలుగురు స్నేహితులతో కలిసి మంగళవారం తిరుమలకు వచ్చారు. సుదర్శన్ సత్రంలో గది తీసుకుని సర్వదర్శనానికి వెళ్లారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 సమీపంలో క్యూలైన్‌లో స్నేహితుల నుంచి విడిపోయిన అతను క్యూకాంప్లెక్స్ రెండో అంతస్తుకు చేరుకునే క్రమంలో జారి కిందపడ్డారు. అర్ధరాత్రి సమయంలో ఘటన చోటుచేసుకోగా ఎవరూ గుర్తించలేదు. చేతులు, కాళ్లు విరిగిపోయి, తలకు తీవ్ర గాయమైన స్థితిలో ఉన్న అతడిని బుధవారం ఉదయం తితిదే భద్రతా సిబ్బంది, పోలీసుల ద్వారా తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మానసికంగా ఇబ్బంది పడుతున్న ఎల్లయ్యరెడ్డి ఆందోళనకు గురై కిందపడినట్లు స్నేహితులు పోలీసులకు తెలిపారు.

మొదటి ఘాట్‌రోడ్డులో కారు ప్రమాదం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో కారు ప్రమాదానికి గురై భక్తులు స్వల్ప గాయాల బారిన పడిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. బెంగళూరుకు చెందిన నలుగురు భక్తులు శ్రీవారి దర్శనానంతరం మొదటి ఘాట్‌రోడ్డు మీదుగా కిందకు దిగుతుండగా వినాయక స్వామి ఆలయ సమీపంలో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. భద్రతా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. గాయపడిన భక్తులను ఆసుపత్రికి తరలించారు. ఘటనను తిరుమల ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తున్నారు.

నగరిలో ఆదాయపన్ను శాఖ అధికారుల దాడులు

పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: నగరి పట్టణంలో ఆదాయపన్ను శాఖ అధికారులు రెండ్రోజుల క్రితం దాడులు చేసినట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో ఓ ట్యాక్స్ కన్సల్టెంట్ ప్రతినిధులు.. పలువురు ప్రైవేటు ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఎల్ఐసీ ఏజెంట్లకు సంబంధించి తప్పుడు రిటర్నులు, రిఫండ్ క్లెయిమ్‌లు దాఖలు చేశారు. రాజకీయ నాయకులకు విరాళాలు ఇచ్చినట్లు, హెల్త్ క్లెయిమ్‌లు అప్‌లోడ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆదాయ పన్నుశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులకు దీనిపై సమాచారం రావడంతో ఐపీ అడ్రస్‌ల ఆధారంగా ఏకకాలంలో రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో దాడులు చేశారు. నగరిలోనూ ఇలా తప్పుడు క్లెయిమ్‌లు దాఖలు చేసిన వారి నుంచి రెండు, మూడొంతుల మేర జరిమానా వసూలు చేశారు. కన్సల్టెన్సీకి సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

దుర్భాషలాడింది ఐదుగురు.. నలుగురిపైనే కేసు

ఎస్సై సారూ.. ఇదెక్కడి న్యాయమంటూ గ్రామస్థుల ఆందోళన

పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మొనపాలెం గ్రామస్థులు

వాకాడు, న్యూస్‌టుడే: 'మా గ్రామంలో ప్రభుత్వ భూమిలో భవనం నిర్మించడమేంటని అడిగినందుకు ఆశిరెడ్డి, ఆయన కుమారుడు ప్రతాప్, మరో ముగ్గురు తమను బెదిరిస్తూ, దుర్భాషలాడటంతో మంగళవారం పోలీసుస్టేషన్‌లో ఐదుగురిపై ఫిర్యాదు చేశాం. వారిలో నలుగురిపైనే ఎస్సై కేసు నమోదు చేసి పూడిశేఖర్ అనే వ్యక్తి పేరు తొలగించారు' అంటూ బుధవారం వాకాడు మండలం మొనపాలెం గ్రామస్థులు పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేశారు. శేఖర్ అనే వ్యక్తి తీర గ్రామాల్లో కోడి పందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తుండటంతో అతడికి పోలీసులు సహకరిస్తున్నారని, నెలమామూళ్లు ఇస్తున్నారని, అందుకే పేరు తొలగించారని వారు ఆరోపించారు. ఈ విషయమై ఎస్ఐ నాగబాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఫిర్యాదులో ఇచ్చిన ప్రకారం కేసులు కట్టామని, శేఖర్‌పై కూడా కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో బూదనం వెంకటరత్నం, మామిడి గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
విద్యానగర్ బ్రాంచ్-02811 (వాకాడు), తిరుపతి జిల్లా
బ్రాంచ్ మేనేజర్ : దవులూరి నవీన, మొబైల్ నెం.87903 01334, బ్రాంచ్ ఈ-మెయిల్ ఐడి : sbi.02811@sbi.co.in

స్వాధీనం చేసుకున్న వాహనం యొక్క ఇ-వేలం బహిరంగ ప్రకటన

ఈ దిగువ ఖాతాదారు వాహనము కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనము జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించబడమైనది. మా ఋణము ద్వారా పొందిన వాహనం "అక్కడ ఏమి ఉన్నదో" "ఏది ఉన్నదో అదే" స్థితిలో ఇ వేలం ద్వారా తేదీ 02-08-2025 న విక్రయం చేయుటకు కొటేషన్స్ ఆహ్వానించుచున్నాము.

ఋణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నెం.	వాహనం వివరాలు	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల	ఈ-వేలం తేదీ & సమయం
శ్రీ వి.సౌజన్య రెడ్డి, భర్త : వి.షనీల్ కుమార్ రెడ్డి, టిటిడి కళ్యాణ మండపం రోడ్, విద్యానగర్, కోట (మండలం), తిరుపతి జిల్లా లోన్ ఖాతా నెం. : 38231454268.	JEEP COMPASS AP 39 AB 6966 మోడల్ : 2019	రూ.5,40,000.00 + 18% GST / రూ.54,000.00 / రూ.10,000.00	తేది.02.08.2025 మ. 12.00 గంటల నుండి మ.1.00 గంటల వరకు

నియమ నిబంధనలు : 1) వాహనము రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు. 2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 15% శాతాన్ని వెంటనే డిపాజిట్ చేయవలెను మరియు మిగిలిన 75% మొత్తాన్ని విక్రయ తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. 3) వేలంను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు. 4) గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. వాహనాన్ని గెలుపొందిన బిడ్డరుకు మాత్రమే అప్పగించబడును మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే పేరు మార్చబడును. 5) వాహనాల పార్కింగ్ యార్డ్ అద్దెను గెలుపొందిన బిడ్డరు తప్పనిసరిగా చెల్లించవలెను. 6) ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదీకి మూడు రోజుల ముందుగా పైన తెలిపిన బ్రౌజర్‌లో https://baanknet.com నందు లేదా యూఆర్‌ఎల్ https://ebkray.in/baankenet.com/eauction-psb/x-login నందు ఎవరికి వారే రిజిస్ట్రేషన్ లేదా నమోదు చేసుకొనవలెను. 7) ఆసక్తి గల బిడ్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్‌లోని "Buyer / Guide for Login & Registration" విభాగంలో అందించిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకొని చూడవలసినదిగా సూచించడమైనది. 8) అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన URL https://ekray.in లేదా baanknet.com నందు వేలం తేదిని పరిశీలించి, యస్‌బిఐ బ్యాంకు ఎంచుకుని, నియమ నిబంధనలు అనుమతించి పాల్గొనవలెను. 9) తదుపరి వివరముల కొరకు 1) బ్రాంచ్ మేనేజర్ : దవులూరి నవీన, మొబైల్ నెం.87903 01334, 2) వి.కిరణ్ కుమార్, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం.86888 53636.

తేది: 15.07.2025, ప్రదేశం : విద్యానగర్ (వాకాడు) సం/- బ్రాంచ్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్

అవ్వాచారి కోనలోకి దూకేసిన డ్రైవర్

అతికష్టం మీద రక్షించిన సిబ్బంది

లోయలో నుంచి మాధవ రాయుడిని పైకి తీసుకువస్తున్న అగ్నిమాపకశాఖ, తితిదే విజిలెన్స్, పోలీసు సిబ్బంది, గాయపడిన మాధవ రాయుడు

తిరుమల, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని అవ్వాచారి కోనలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన మాధవ రాయుడు(30) తిరుపతిలో నివాసం ఉంటూ ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తిరుమల-తిరుపతి మధ్య జీపు నడిపేవాడు. కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందిపడుతున్న అతను మనస్తాపంతో ఘాట్‌రోడ్డులోని అక్కగార్ల గుడికి సమీపంలోని అవ్వాచారి కోనలో దూకేశాడు. భక్తులు గుర్తించి తితిదే భద్రతాధికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది, తితిదే విజిలెన్స్, పోలీసులు లోయలోకి దిగి అతికష్టం మీద అతడిని స్ట్రెచర్‌పై బయటకు తీసుకువచ్చారు. అనంతరం తితిదే అశ్విని ఆసుపత్రికి తరలించారు. లోయలోకి దూకడంతో కుడి చేయి విరిగినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి అతడి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

EENADU e Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, MBA, MCA Regular / Lateral Entry ✆ 93812 87629.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాన్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు Cell: 95154 83527.

LEASE/ RENT

GENERAL

RENTAL: Space Available for COMMERCIAL GODOWN 2800sft (80x34) Fire Extinguisher & CCTV Supervision Available. Near Standard Firework, Flipkart Mart Backside, Near Old EENADU Press, Bismillah Nagar, Renigunta if Interested Please Call: ✆ 90523 98044.

TO LET

1821sqft on each Floor, 1st, 2nd, 3rd Floors, Total 5463 sq.ft for Rent with Car Parking, Lift Facilities Available in Royal Nagar, Tirupati. Cont: ✆ 88866 67887, 96427 66788.

తిరుపతి, అశోక్ నగర్, అశోక్ ఎన్‌క్లేవ్ A బ్లాక్, 2nd ఫ్లోర్ నందు North Facing 2 BHK, Flat బాడుగకు ఇవ్వబడును. లిఫ్ట్, జనరేటర్ సౌకర్యం కలదు ✆ 93939 29311, 93999 29311.

JOBS

WANTED TEACHING STAFF : ASR DEGREE COLLEGE, PACHIKAPALLAM, COMPUTER STAFF, EXP: 2+ YEAR. PH: 95022 38828.

Srinadha Furnitures and Interiors Hiring for Sales, Marketing & Telecaller Positions Walk-in Interviews on 18th & 19th July 2025 Salary ₹18,000 + incentives for experienced, freshers welcome Venue: 5-71, Bommala Quarters, Mangalam, Tirupati ✆ 75691 23469.

WANTED: Front Office Executive to Work at Partha Dental Tirupati, Qual: Any Degree with Computer Knowledge. ✆ 95501 39755, 0877 - 2250105

తిరుపతిలో శ్రీ లక్ష్మీనరసింహ గ్యాస్ ఏజెన్సీ, అవిలాల టూవీలర్ వెహికల్ ఉండి గ్యాస్ డెలివరీ చేయుటకు బాయ్స్ (Sal: 18K to 25K) ఆటో డ్రైవింగ్ తెలిసినవారు గ్యాస్ డెలివరీ చేయుటకు కావలెను & Office Staff కావలెను. Cont: ✆ 91333 31415, 97052 25444.

తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ కావలెను. Salary Negotiable. ✆ 97015 10490.

తిరుపతిలో 17,18,19 తేదీలలో ఎగ్జిబిషన్ నందు పనిచేయుటకు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం D.R.మహల్ రోడ్డు, వివాహ భోజనంబు హోటల్ డ్యూటీ : 12 గం॥లు, 600/- భోజనం ఫ్రీ. ✆ 89789 96744.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వండి

కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: శ్రీసిటీని అనుకొని ఉన్న అటవీ, జలవనరుల శాఖకు చెందిన భూముల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారని పేర్కొంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను కోరింది. అక్రమ మైనింగ్ జరుగుతోందా? శ్రీసిటీలోని ఐఐఐటీని ఆనుకొని ఉన్న జలవనరుల శాఖకు చెందిన కాలువ పూడికతీత వల్ల పర్యావరణానికి నష్టం జరిగిందా? తదితర అంశాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనావేసి ఆ సొమ్మును రాబట్టాలని కోరింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, కోదండరామాలయం, శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయాల్లో బుధవారం ఆదివారం ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోవిందరాజ స్వామివారి సన్నిధిలో పెద్దజీయర్, చిన్నజీయర్, డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో భాస్కర నారాయణ చౌదరి పాల్గొన్నారు. కోదండ రామాలయంలో స్వామివారు హనుమంత వాహనంపై విహరించి భక్తులను కటాక్షించారు.

ప్రజా సంక్షేమమే తెదేపా లక్ష్యం..

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే : యల్లమంద పంచాయతీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. గోకులం షెడ్డును ప్రారంభించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పాకాల, న్యూస్‌టుడే: మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులు బాలాజీనాయుడు, జయచంద్రనాయుడు, గణపతి, దేవరాజులు, రేష్మలను హెచ్ఎం సుమలత అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానించారు.

త్వరలో శ్రీహరి బస్‌స్టేషన్ పునర్నిర్మాణం

రూ.45 లక్షలతో టెండర్ ఖరారు

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: కేంద్రీయ బస్‌స్టేషన్‌లో ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాల కూల్చివేతకు అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. మొదటిదశ పనులు త్వరలో ప్రారంభించనున్నారు. కేంద్రీయ బస్‌స్టేషన్‌లో రోజుకు 2,700 బస్సుల ద్వారా 1.20 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. శ్రీనివాస, శ్రీహరి, ఏడుకొండలు, పల్లెవెలుగు బస్టాండ్లు ఉండగా వీటిలో శ్రీహరి బస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరింది. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు రావడంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించారు. తొలిదశలో ఇక్కడి నిర్మాణాల కూల్చివేత, పునర్నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించడంతో పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ముందుకొచ్చారు.

ఈ విధంగా చర్యలు.. తిరుపతి బస్‌స్టేషన్‌ను రూ.500 కోట్లతో ఇంట్రా మోడల్ బస్‌స్టేషన్‌గా నిర్మించేందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉండగా ప్రయాణికుల భద్రత దృష్ట్యా తొలిదశలో పలు నిర్మాణాల కూల్చివేతకు అధికారులు చర్యలు చేపట్టారు. 1 నుంచి 5 ప్లాట్‌ఫాంలు, ప్రస్తుతం ఉన్న కార్గో పాయింట్, ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల రిజర్వేషన్ కౌంటర్లు, మూతబడిన మరుగుదొడ్లు, సహాయ ట్రాఫిక్ మేనేజర్ (ఏటీఎం) కార్యాలయాలను మార్చడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. డిపోకు పక్కనే ఖాళీగా ఉన్న దుకాణాలను మరమ్మతు చేసి ఏటీఎం కార్యాలయాన్ని మార్చనున్నారు. ఏడుకొండల బస్‌స్టేషన్‌కు ఎదుట ఉన్న తితిదే దివ్యదర్శన కేంద్రాన్ని, జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయం కింద ఖాళీగా ఉన్న దుకాణాలను కార్గో సేవలకు ఉపయోగించనున్నారు. కూల్చివేతకు రూ.15 లక్షలు, పునర్నిర్మాణానికి రూ.45 లక్షలతో టెండర్లు ఖరారయ్యాయి.

కూల్చివేయనున్న ఒకటి నుంచి ఐదు ప్లాట్‌ఫామ్‌లు

పనులు ప్రారంభిస్తాం

కూల్చివేత, పునర్నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు చేశాం. ప్రయాణికులకు, బస్సుల రాకపోకలకు ఎలాంటి అటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. **- చెన్నకేశవరావు, డీఈ ఆర్టీసీ ఇంజినీరింగ్ విభాగం**





పాఠశాలకు పంకాల వితరణ

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కొటాల పంచాయతీ జడ్పీ ఉన్నత పాఠశాలకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు పంకాలను వితరణ చేశారు. హెచ్ఎం కేశవయ్యకు సంస్థ ఛైర్మన్ కల్యాణ్ వాటిని బుధవారం అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి: 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే:

సమస్య: ఇస్కాన్ సమీపంలోని తితిదే ఉద్యోగుల క్వార్టర్స్ నుంచి వరదరాజనగర్‌కు వెళ్లే దారి నిండా వ్యర్థాలు ఉంటున్నాయి. మురుగునీరు, ప్లాస్టిక్‌ను నెలల తరబడి తొలగించడం లేదు. **- కేశవ్, వరదరాజ నగర్**

సమాధానం: పరిశీలించి వ్యర్థాలు తొలగిస్తాం. **- డా.యువ అన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

సమస్య: అన్నారావు కూడలి నుంచి తిరుమల బైపాస్ రోడ్డుకు వచ్చే ఖాదీకాలనీ రోడ్డులో కొంత దూరం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. రోడ్డు బాగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. **- సుకుమార్, ఖాదీ కాలనీ**

సమాధానం: ఖాదీకాలనీ రోడ్డులోని గుంతలు పూడ్చి సమస్యను పరిష్కరిస్తాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

వర్షంలోనే ఇంటికెళ్తున్న బడి పిల్లలు ▸ గ్రాండ్‌వరల్డ్ హోటల్‌కు వెళ్లే మార్గం వద్ద తిరుపతి-కరకంబాడి మార్గంలో

నగరంలో జోరువాన

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరునగరి బుధవారం జోరువానకు తడిసి ముద్దయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని గంటపాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో నగరంలోని రహదారులు, కాలువల నిండా వర్షపునీరు చేరి ఇబ్బంది పడ్డారు. సాయంత్రం పాఠశాలలు, కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరే సమయం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కడికక్కడ నిలిచిపోవాల్సి వచ్చింది. కాస్త విరామం ఇచ్చినా రాత్రి వరకు కొనసాగింది. వర్షంతో వాతావరణం చల్లబడటంతో ఉక్కపోత నుంచి నగరవాసులు ఊరట పొందారు.

IN THE COURT OF
THE PRINCIPAL JUNIOR CINIL
JUDGE: TIRUPATI
O.S No.267 of 2021

Canara Bank (previously Syndicate Bank) Main branch-II, Tirupathi, rep by its Chief Manager ...Plaintiff
Vs.
K.Janakiramaiah
E.Giri Babu ...Defendants

Suit summons to Defendant NO.2

D2) E.Giri Babu S/o Muniraja Emp: 250905748662, TKT No. 90577486, Tech-III, CWM/CRS/ CCTY, CRS, Renigunta Road, Tirupati.

The Plaintiff filed the suit for recovery of amount Rs. 4,76,669-00 against the defendant No 2 (Both the defendants). The above case is posted to 05-08-2025 at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date: 05-08-2025

G. MADHUSUDHAN REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell No. 9440934263

తాగునీటి ఏర్పాట్లు

ఈనాడు కథనానికి స్పందన

'పల్లె బస్టాప్‌పై.. చిన్నచూపేల' శీర్షికన బుధవారం ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. సెంట్రల్ బస్టాండ్ ఆవరణంలోని పల్లెవెలుగు బస్టాండ్‌లో ఆర్వో తాగునీటి కుళాయిల వద్ద గ్లాసులు ఏర్పాటు చేయించారు. కొత్తగా పంకాల ఏర్పాటు విషయాన్ని సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి నివేదించారు. పరిశీలించి త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. **- ఈనాడు, తిరుపతి**

మినిస్టర్ వైట్.. ద్వితీయ షోరూం ప్రారంభం

తిరుపతి (గాంధీరోడ్డు) : తిరుపతిలో చెన్నైకి చెందిన ప్రముఖ భారతీయ బ్రాండ్ 'మినిస్టర్ వైట్' ద్వితీయ షోరూం ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక గాంధీరోడ్డులో జరిగిన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తితిదే పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ, సీఈవో పోతిరాజ్ మాట్లాడుతూ స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని మొదటి స్టోర్‌కు ఎంతో ఆదరణ లభించిందని, ఆ ప్రోత్సాహంతోనే రెండోది ప్రారంభించామన్నారు. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ రామసుబ్రమణియం, ఒట్టో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వర్ష పోతి శివశంకరన్ పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు

IN THE COURT OF
THE PRINCIPAL JUNIOR CINIL
JUDGE: TIRUPATI
O.S No.355 of 2021

N.Vasntha Kumari ...Plaintiff
V/s
Jangam Ramamurthy ...Defendant

Suit summons to Defendant

Jangam Ramamurthy, S/O.Late Jangam Chengaiah, Working as V.A.O. Tirupati Rural Mandal And residing at D. No.2-109, Mallamgunta Harijanawada, Tirupati Rural Mandal.

The Plaintiff filed the above suit for recovery Rs.3,13,750-00 against you. The case posted to 06-08-2025 at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through an advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date: 06-08-2025

G. MADHUSUDHAN REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell No. 9440934263

ఉత్తమ పురస్కారం

కేంద్ర మంత్రి నుంచి పురస్కారం అందుకుంటున్న భాస్కర్‌రావు

తిరుపతి (జీవకోన) : రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠ్ ఆచార్యుడిగా పనిచేస్తున్న తిరుపతికి ఎస్వీ ఆయుర్వేద కళాశాల విశ్రాంత ఆచార్యుడు డా. మార్తభాస్కర్‌రావుకు నేషనల్ సుశ్రుత అసోసియేషన్ బెస్ట్ టీచర్-2024 పురస్కారం అందజేసింది. ఈనెల 14న దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయుష్ శాఖమంత్రి ప్రతాప్‌రావు జాదవ్ చేతుల మీదుగా ఆయన పురస్కారం అందుకున్నారు.

కేసుల విముక్తికి రాజీయే రాచమార్గం

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి, న్యాయవాదులు

పాకాల: చిన్న విషయాలకు కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడం సరికాదని, వాటి నుంచి విముక్తి పొందడానికి రాజీ చేసుకోవడమే రాజమార్గమని పాకాల జూనియర్ సివిల్ జడ్జి పి.పూర్ణిమాదేవి పేర్కొన్నారు. 'మీడియేషన్ ఫర్ ది నేషన్'లో భాగంగా బుధవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం కళాశాల నుంచి చిత్తూరు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ రెడ్డి రామరాజు, న్యాయవాదులు గురుస్వామినాయుడు, బీసీ రెడ్డెప్పనాయుడు, గౌరీశంకర్ రాజు, మురళినాయుడు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఎమ్మెల్సీ..

తిరుచానూరు: శ్రీపద్మావతి అమ్మవారిని తెదేపా ఎమ్మెల్సీ ఆలపాటి రాజా దర్శించుకున్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

తిరుపతి (నగరం) : మంత్రి నారా లోకేశ్‌ను బుధవారం కలిసినట్లు నగరానికి చెందిన రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. శెట్టిపల్లి పరిధిలో వంద ఎకరాల్లో ఐటీ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కలిసి విన్నవించినట్లు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కోడూరు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.

మూలస్థానమ్మ హుండీ ఆదాయం రూ.8,16,473

చంద్రగిరి : పట్టణంలోని శ్రీమూలస్థాన ఎల్లమ్మ దేవస్థానంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను బుధవారం దేవాదాయ శాఖ అధికారి పి.ఫణిరాజశయన పర్యవేక్షణలో లెక్కించారు. 112 రోజుల వ్యవధిలో రూ.8,16,473 సమర్పించినట్లు ఈవో మమత, ఉత్సవ కమిటీ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.



ఏనుగులు.. మళ్లీ వచ్చాయి

▸ నెరబైలు మామిడి తోటలో ఒంటరి ఏనుగు
▸ వరినాట్లు తొక్కుకుంటూ వెళ్లిన ఏనుగులు

చంద్రగిరి గ్రామీణ, యర్రావారిపాలెం, న్యూస్‌టుడే : శేషాచల సమీప గ్రామాల్లోకి ఏనుగుల గుంపు మళ్లీ ప్రవేశించింది. నెలకిందట అన్నమయ్య జిల్లా పరిధిలోకి వెళ్లిన ఏనుగులు చిన్నరామాపురం పంచాయతీ పరిధిలో కనిపించాయి. ఎల్లంపల్లి సమీప ప్రాంతాల్లోని పంటలను మంగళవారం రాత్రి ధ్వంసం చేశాయి. ఏడింటివరకు ఉన్న ఏనుగుల గుంపు ఎల్లంపల్లి పరిధిలో పెద్దఎత్తున వరి, బెండ, పశుగ్రాసం పొలాలను నాశనం చేశాయి. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారి చిన్నబాబు సిబ్బందితో కలిసి వాటిని అడవుల్లోకి తరిమేశారు. కొన్నిరోజులపాటు రైతులు రాత్రిపూట పంటపొలాల వైపు వెళ్లకుండా ఉండాలని, వాటి సంచారం గురించి తెలిస్తే తమకు తెలియజేయాలని వారు సూచించారు. చిన్నరామాపురం పరిధిలో ఏనుగుల దాడుల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని అటవీశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. కొద్ది రోజులపాటు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉండి ఏనుగులు పంటపొలాల వైపు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నెరబైలు పంచాయతీలో ఒంటరి ఏనుగు సంచరిస్తున్న నేపథ్యంలో అటవీ అధికారులు రైతులను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం పులిబోనుపల్లి సమీపంలోని మామిడి తోటలో సంచరిస్తున్నట్లు అటవీ సెక్షన్ అధికారి సలావుద్దీన్ తెలిపారు.

ఎస్వీయూలో పుస్తకావిష్కరణ

తిరుపతి (ఎస్వీయూ, నేరవిభాగం) : డా.సింగమాల చంద్రయ్య రచించిన 'రాచపూటి రమేష్ సాహిత్యం - పరిశీలన గ్రంథాన్ని' బుధవారం జరిగిన వేర్వేరు కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ వెంకటరాయుడు, ఎస్వీయూ ఉపకులపతి అప్పారావు ఆవిష్కరించారు. నిఘా విభాగంలో పనిచేస్తున్న డా.సింగమాల చంద్రయ్య ఓఆర్ఐలో పీహెచ్‌డీ పూర్తిచేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు.

బీసీ సంఘం నగరాధ్యక్షుడి నియామకం

తిరుపతి (భవానీనగర్) : ఏపీ బీసీ సంక్షేమ సంఘం నగరాధ్యక్షుడిగా ఎం.శేషాద్రిని నియమించినట్లు సంఘం జిల్లా అధికార ప్రతినిధి బుజ్జిబాబు తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

తిరుపతి (గ్రామీణ) : కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వేదాంతపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పరంధామయ్య పేర్కొన్నారు. తొలి అడుగులో భాగంగా ఇంటింటా పర్యటించారు.

40 మంది ద్విచక్ర వాహనదారులకు జరిమానా

తిరుపతి (నేర విభాగం), న్యూస్‌టుడే: మోటారు వాహన నిబంధనలు పాటించని ద్విచక్ర వాహనదారులపై కేసు నమోదు చేసి జరిమానా విధించారు. డీటీవో మురళీమోహన్ ఆధ్వర్యంలో బుధవారం కరకంబాడి రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, చోదక అనుమతులు లేని 40 ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. రూ.50 వేల జరిమానా వసూలు చేశారు. ఎంవీఐలు శ్రీనివాసరావు, అతికా నాజ్ పాల్గొన్నారు

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 14 మందికి జరిమానా

తిరుపతి (లీగల్): నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 14 మంది నిందితులు ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధిస్తూ నాలుగో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ బుధవారం తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ డీఎస్పీ పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టి మద్యం తాగిన వారిపై కేసులు నమోదుచేసి కోర్టులో హాజరుపరిచారు. వారిలో ఓ నిందితునికి మూడురోజుల జైలుశిక్ష అదనంగా విధించింది.



విచారణ అధికారి మార్పు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురపాలక సంఘ ఏఈగా గతంలో ఇక్కడ పనిచేసిన ఈశ్వర్‌బాబు అవినీతి, అక్రమాలపై విచారణాధికారిని మార్పు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి సురేష్ ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు ఇరవై ఏళ్ల క్రితం పురపాలక సంఘ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో గ్రావెల్ రోడ్డు నిర్మాణ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టడం, నాణ్యత లేకుండా చేశారన్న విషయమై ఇతనిపై అభియోగాలు. వీటిపై విచారణాధికారిగా గతంలో తిరుపతి పురపాలక సంఘ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని నియమించారు. ఆయన సస్పెన్షన్‌లో ఉండటంతో ఆ స్థానంలో ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ అమరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా రెండు నెలల్లో ఈ విచారణను పూర్తి చేసి నివేదికలు అందజేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి.. రేణిగుంట: బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ శాఖ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రెడ్డిప్రకాష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రేణిగుంటకు చెందిన రెడ్డిప్రకాష్‌కు ఇటీవల నెల్లూరులో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఇసుకపల్లి ప్రసాద్‌రావు పదవిలో నియమించారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆ ప్రకటనలో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) శ్రీకాళహస్తి: 80085 74555 నాగలాపురం: 98854 43308

ముసలిపేడు: కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

పేదల సంక్షేమానికే ప్రాధాన్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ముసలిపేడు పంచాయతీ బత్తినయ్య ఎస్టీకాలనీలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యలు తమదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షులు నాగరాజునాయుడు, మోహన్‌నాయుడు, శివశంకర్‌రెడ్డి, నిరంజన్‌బాబునాయుడు, రవినాయుడు పాల్గొన్నారు.

కేవీబీపురం: సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడిందని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని పెరిందేశంలో నిర్వహించారు. నిరుపేద 300 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు సహకరిస్తామని తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్ దత్తత తీసుకుంటారని ప్రకటించారు. సీసీ రోడ్డు, పశువుల తొట్టెలు ప్రారంభించారు. ఈనెల 23న పిచ్చాటూరులో నిర్వహించే ఉద్యోగ మేళా గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీడీవో మాలతి, తహసీల్దార్ రోశయ్య, ఎంఈవో లక్ష్మీపతి, తెదేపా నాయకులు అయ్యప్ప, విజయకుమార్‌నాయుడు, రమేష్ పాల్గొన్నారు.

కేవీబీపురం: పెరిందేశంలో సీసీరోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

దస్త్రం కదలాలంటే ముట్టజెప్పాల్సిందే!

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి ◆ ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లో రిజిస్ట్రేషన్లు

సత్యవేడు, న్యూస్‌టుడే: శ్రీసిటీ రావడం, అందులో ప్రపంచ దేశాలకు చెందిన ప్రఖ్యాత సంస్థలు పరిశ్రమలు నెల్పకొల్పడంతో ఇక్కడి భూముల విలువ అమాంతంగా పెరిగింది. బడా వ్యాపారులతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ భూములు కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడి పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు సైతం సొంతింటి కల నెరవేర్చుకునేందుకు స్థలాల కొనుగోలుకు యత్నిస్తున్నారు. దీంతో రియల్ భూమ్ పెరిగింది.

మచ్చుకు కొన్ని ఇలా..

ఇళ్ల స్థలాలు, భూముల రిజిస్టర్ చేయించుకోవాలంటే కార్యాలయంలోని ఓ వ్యక్తిని సంప్రదించాలి. బహిరంగ విపణి ధర కంటే తక్కువకు నమోదు చేస్తారు. డాక్యుమెంట్లతో పాటు, అధికారులకు ఇవ్వాల్సిన నగదు చేర్చి పెద్ద మొత్తంలో వసూలు చేస్తారు. ఇక్కడ నిత్యం 30- 40 మధ్య రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. మండలంలోని పేరడం గ్రామానికి చెందిన ఓ మహిళకు తమ పూర్వీకుల 10సెంట్ల భూమిలో ఆమె అనుభవంలో ఉంది. ఆ భూమి తమదేనని శిరణంబూదూరుకు చెందిన ఓ వ్యక్తి ఆరునెలల కిందట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ముడుపులు ఇచ్చి భార్య పేరిట గిఫ్ట్ డిడ్ చేయించుకున్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలోని 80 సెంట్ల భూమి చెన్నైకు చెందిన నలుగురు అన్నదమ్ములది. వారిలో ఇద్దరి దగ్గర అధికంగా ముడుపులు తీసుకుని ఇద్దరి పేరిట రిజిస్ట్రేషన్ చేశారు.

పేరుకే సిటిజన్ చార్టర్

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ గోడలకు సిటిజన్ చార్టు బోర్డులు అతికించి ఉంటాయి. అందులో పేర్కొన్న విధంగా సమయపాలన పాటించరు. డబ్బులు ఇవ్వకపోతే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఇదేమిటని కొందరు ప్రశ్నిస్తే ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండని సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వారే కీలకం

ఫలితంగా క్రయ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఇదే అదునుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా సాగుతుంది. డాక్యుమెంట్ విలువను బట్టి నగదు ఇస్తేనే పనులు చేస్తారు. వీటిని స్థానిక దస్తావేజు లేఖర్లతో పాటు, ప్రైవేట్ వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిన సత్యవేడు ప్రతిష్ఠ ఇలాంటి పనులతో మసక బారుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

కార్యాలయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న విషయం నా దృష్టికి రాలేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారించి కఠిన చర్యలు తీసుకుంటాం. వినియోగదారులు సైతం దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి పనులు చేసుకోవాలి.

– రూపావాణి, సబ్‌రిజిస్ట్రార్, సత్యవేడు

గంగమ్మకు సారె సమర్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో వెలసిన గంగమ్మ జాతర పురస్కరించుకుని వైకాపా నియోజక వర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి సారె సమర్పించారు. ఈ సందర్భంగా బుధవారం ముక్కంటి ఆలయ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులుతో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతర నిర్వాహక కమిటీ సభ్యులు ఆయనకు శేషవస్త్రంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎన్టీఆర్ నగర్‌లోని గంగమ్మకు సారెను సమర్పిస్తున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి

గ్రామ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు

వేడుకగా గంగమ్మ జాతర

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని సదాశివపురంలో గ్రామదేవత గంగమ్మ జాతర గ్రామస్థులు నిర్వహించారు. వారం రోజులుగా పలు కార్యక్రమాలు చేపట్టి తర్వాత అమ్మవారు స్థానికులకు దర్శనభాగ్యం కల్పించింది. మంగళవారం రాత్రి గ్రామవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. బుధవారం భక్తుల సందర్శనార్థం అమ్మవారిని ఆలయంలో ఉంచారు.

కాలనీల్లో పారిశుద్ధ్య పనులు

మట్టి తవ్విన ప్రదేశాల్లో పరిశీలన

రేణిగుంట, న్యూస్‌టుడే: మట్టి తవ్వకాలు చేపట్టిన ప్రాంతాలను పలు శాఖల అధికారులు బుధవారం పరిశీలించారు. బుధవారం ‘ఈనాడు’లో ‘గుట్టక్కుమంటున్నా గప్‌చుప్’ శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాలతో క్షేత్రస్థాయి సిబ్బంది తూకివాకం చెరువులో ఆరా తీశారు. మల్లెమడుగు వెనుక ప్రాంతంలో పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. మైన్స్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ అయేషా, వీఆర్వోలు మల్లికార్జున రెడ్డి, దిలీప్ పాల్గొన్నారు.

వైభవంగా ఆణివార ఆస్థానం

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా ఆణివార ఆస్థానం నిర్వహించారు. బుధవారం ఉదయం మూలవర్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాల అనంతరం నిత్యకైంకర్య పూజలు చేపట్టారు. సాయంత్రం అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత స్వామివారిని నూతన పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరించి శేష వాహనంపై ఉంచి ఆస్థానం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాధికారి నాగరాజు, అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, శ్రీనివాసరాఘవ భట్టాచార్య పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో కల్యాణ వెంకన్న

పురవీధుల్లో ఉత్సవర్ల శోభ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవళ్లీ, దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి ఉత్సవర్లకు విశేష అలంకరణలు చేపట్టారు. వెండి అంబారీపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవం సాగింది.

పురవీధుల్లో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

ముగిసిన పోలీసు వైద్య శిబిరం

రేణిగుంట, న్యూస్‌టుడే: అమర ఆస్పత్రి, కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్, అమరరాజ గ్రూప్స్ సంయుక్తంగా అమరరాజ ఆడిటోరియంలో మూడు రోజులు పాటు నిర్వహించిన వైద్య శిబిరం బుధవారం ముగిసింది. ఇందులో 2518 మంది పోలీసులకు వైద్య పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరం ఏర్పాటు చేసిన మూడు సంస్థలకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు బుధవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

హాజరు లేదు.. ఆహారం అందదు

మండలంలోని పల్లంపేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నెలరోజులుగా హాజరు, ఆహారం కరవుగా మారింది. ఆదర్శపాఠశాలలో భాగంగా ఇక్కడ 3,4,5 తరగతుల విద్యార్థులను పల్లం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు దీనికి నిరాకరిస్తూ విద్యార్థులను స్థానిక పాఠశాలకే పంపుతున్నారు. దీంతో విద్యార్థులకు హాజరుతో పాటు మధ్యాహ్న భోజనం అందడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరించకుంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

కూలేందుకు సిద్ధంగా..

మండలంలోని కరకంబాడి నుంచి తిరుపతి లీలామహల్ కూడలి వరకు తితిదే ఆధ్వర్యంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. అయితే తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. కొన్ని వెలగకుండా మొరాయిస్తున్నాయి. ఈ మార్గంలోని వెంకటాపురం సమీపంలోని ఓ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉంది. పక్కకు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఈ స్తంభం కూలితే పెద్ద నష్టమే జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

మండలంలోని చిందేపల్లి, మేర్లపాక సమీపంలోని వెంగమాంబ చెరువులో విచ్చలవిడిగా మట్టితవ్వకాలు చేపడుతున్నారు. కొందరు అక్రమార్కులు ముఠాగా ఏర్పడి నిత్యం యంత్రాలతో మట్టి తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. ఈ చెరువులో నాణ్యమైన ఎర్రమట్టి ఉండటంతో వైకాపా పాలనలో అధికారులు, స్థానిక నేతలు పెద్దఎత్తున తవ్వకాలు చేపట్టి జేబులు నింపుకున్నారు. అప్పుడే చెరువు కట్ట బలహీనమైంది. ప్రస్తుతం ఇదే తరహా తవ్వకాలు జరుగుతున్నాయి. చెరువులో బావులు తలపించేలా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇరిగేషన్ ఏఈ జయకుమార్ మాట్లాడుతూ మట్టితవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

సమావేశంలో మాట్లాడుతున్న డా. అనంత్ కిరణ్

అవగాహనతోనే ఆరోగ్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: అవగాహనతో పొంది జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవనం సాగించవచ్చని ప్రముఖ వైద్యనిపుణులు అనంత్ కిరణ్ అన్నారు. మండలంలోని నాగంపల్లి సమీపంలోని ఎస్‌వోఎస్ బాలల గ్రామంలో బుధవారం సమతుల్య ఆహారం- ఆరోగ్యకర జీవనశైలికి తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన సమావేశంలో మాట్లాడుతూ శరీరానికి అవసరమైన పోషక పదార్థాలు, విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్ల ప్రాముఖ్యత వివరించారు. జీవనశైలి నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత, మానసికధైర్యం, మంచి ఆహారపు అలవాట్లు సీజనల్ వ్యాధులను నివారించేందుకు దోహదపడతాయని వివరించారు. డా. గిరజాకుమారి, సత్యనారాయణ, మునిరత్నం, వెంకటరమణ పాల్గొన్నారు.

సద్యోముక్తికర వ్రతం పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఆలయ ఈవో బాపిరెడ్డి

‘సద్యోముక్తికర వ్రతం’ పుస్తకావిష్కరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సద్యోముక్తికర క్షేత్రంగా ఖ్యాతి గడించిన శ్రీకాళహస్తిలో చేపడుతున్న సద్యోముక్తికర వ్రతానికి సంబంధించి పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డి ఛాంబర్‌లో బుధవారం ఈవో చేతుల మీదుగా జరిగింది. వారణాసికి చెందిన అయ్యగారి సోమసుబ్రహ్మణ్యం ఈ వ్రత విధి, విధానాలకు సంబంధించిన వివరాలు సేకరించి పుస్తక రూపంలోకి తీసుకువచ్చారు. రచయిత, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రికి ప్రసాదాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐతా మురళీకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడలోని ఆయన ఛాంబర్‌లో కలసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే భాజపా రాష్ట్రాధ్యక్షులు మాధవ్, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, పార్టీ సంఘటన కార్యదర్శి మధుకర్‌ను కూడా కలసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

రేణిగుంట, న్యూస్‌టుడే: విమానాశ్రయ ప్రహరీ సమీపంలోని భూముల్లో కొందరు బుధవారం శాశ్వత నిర్మాణాలకు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వారిని అడ్డుకున్నారు. వివరాలు.. విమానాశ్రయ మార్గంలోని రన్‌వే ప్రహరీ గోడకు సమీపంలోని కొత్తపాలెం రెవెన్యూ సర్వే సంఖ్య 103లో కొంత భాగం తమదని 30 మంది తరలి వచ్చారు. టెంట్లు వేసుకుని అక్కడ శాశ్వత నిర్మాణ పనులు ప్రారంభించారు. గతంలోనూ ఇలాగే కొందరు ఆ భూమిని ఆక్రమించేందుకు యత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. తాజాగా మరో వర్గం రావడంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది అక్కడి చేరుకుని పనులు నిలిపేశారు. అయితే సిబ్బంది అటు వెళ్లగానే మళ్లీ పనులు ప్రారంభించినట్లు స్థానికులు చెప్పారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వండి

తిరుపతి జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: శ్రీసిటీని అనుకొని ఉన్న అటవీ, జలవనరుల శాఖకు చెందిన భూముల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారని పేర్కొంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపి నివేదిక సమర్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కోరింది. అక్రమ మైనింగ్ జరుగుతోందా? శ్రీసిటీలోని ఐఐటీని ఆనుకొని ఉన్న జలవనరుల శాఖకు చెందిన కాలువ పూడికతీత వల్ల పర్యావరణానికి నష్టం జరిగిందా? తదితర అంశాలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనావేసి ఆ సొమ్మును రాబట్టాలని కోరింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. శ్రీసిటీని ఆనుకొని ఉన్న భూముల్లో శ్రీసిటీ యాజమాన్యం అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతోందంటూ మద్రాసు బాబు అనే వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. ప్రభుత్వ న్యాయవాది (జీపీ) సోమరాజు వాదనలు వినిపిస్తూ కాలువ పూడికతీతకు ఐఐటీకి అనుమతి ఇచ్చినట్లు హైకోర్టు దృష్టికి తెచ్చారు. తవ్వితీసిన గ్రావెల్‌తో చెరువును పూడ్చి వేస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

‘కబ్జాదారుల నుంచి భూమిని కాపాడండి’

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: సత్యవేడు నియోజకవర్గంలోని పేదల భూములు ఆక్రమిస్తూ కొందరు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, వారి నుంచి తమ భూమిని కాపాడాలంటూ బాధితుడు వెంకటేశం ఇతర కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. కుటుంబ సభ్యులు రమేష్, పన్నీర్ సెల్వం, దొరైరాజ్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు 14 శాతం వాటా ఇవ్వాలి

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: సివిల్ సర్వీసు అధికారులతో పాటు సీపీఎస్ పరిధిలోని ప్రతి ఉద్యోగికి 14 శాతం వాటా చెల్లించాలని ఎన్జీవో అసోసియేషన్ నాయకుడు బొప్పన లలిత్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2019 జనవరి 1 నుంచి సీపీఎస్‌లోని ఐఏఎస్, ఐపీఎస్‌లకు ప్రభుత్వ వాటా 14 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. వారికి మాత్రమే ఇచ్చి మిగిలిన ఉద్యోగులకు పెంచకపోవడం రాజ్యాంగ విరుద్ధమని, ఉద్యోగులందరినీ ఒకేవిధంగా గుర్తించాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు.

కుటుంబానికి అండగా ఉంటాం

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలంలోని గంగలపూడికి చెందిన తెదేపా సీనియర్ నేత శంకర్‌నాయుడు (63) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి గ్రామానికి చేరుకుని శంకర్‌నాయుడు మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

‘శ్రీసిటీ-బెంగళూరు’ బస్సు ప్రారంభం

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: శ్రీసిటీ- బెంగళూరు బస్సు సర్వీసును ఓ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థ బుధవారం ప్రారంభించింది. ఇక్కడి నుంచి కర్ణాటకకు నేరుగా వెళ్లేందుకు గతంలో ఇబ్బందులు పడేవారు. ఈ బస్సు ఇక్కడి కార్మికులకు ఉపయుక్తంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

నలుగురికి డెంగీ లక్షణాలు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని అలిమేలుమంగాపురంలో డెంగీ లక్షణాలతో నలుగురు చికిత్స పొందుతున్నారు.

బహిరంగ ప్రకటన

మురుగు పారదు.. పూడిక తొలగదు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మండల కేంద్రం సమస్యలకు నిలయంగా మారింది. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రూ. లక్షలు పన్నులు వసూలు చేస్తూ కనీసం పరిశుభ్రత పనులు చేపట్టక పోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. కాల్వలు శుభ్రం చేయక ఎక్కడి మురుగు అక్కడే ఉంది. ఉన్నత పాఠశాలను ఆనుకుని ఉన్న కాల్వలో పూడికతీత పనులు చేపట్టక పోవడంతో దుర్వాసన వస్తోంది. లక్ష్మీపురం ఎస్టీకాలనీలో, తపాలా కార్యాలయం నుంచి శ్మశానానికి వెళ్లే రహదారి వెంబడి కాల్వల్లోనూ ఇదే దుస్థితి.

పీహెచ్‌సీ సమీపంలో పెరిగిన పిచ్చి మొక్కలు

ఉన్నత పాఠశాల వద్ద కాలువ దుస్థితి

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

నేటి నుంచి గ్రామసభలు

బాలాయపల్లి: ఈనెల 17 నుంచి 25 వరకు పీ-4 సర్వేలో భాగంగా బంగారు కుటుంబాల తుది జాబితా సిద్ధం చేయడానికి సచివాలయాల వారీగా రోజుకో చోట గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

స్వర్ణ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలి.. కోట, వాకాడు: స్వర్ణ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని డీఎల్‌పీవో వాణిరెడ్డి పేర్కొన్నారు. కోట, వాకాడు ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, గ్రామకార్యదర్శులతో బుధవారం ఆమె సమీక్షించారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగాలన్నారు. ప్రతి ఇంటిని ఆన్‌లైన్ చేయాలన్నారు. ఎంపీడీవో దిలీప్‌కుమార్, ఈవోపీఆర్డీ వేణు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యాపరమైన సాయం చేసేందుకు ముందుకు.. తడ: విద్యాపరంగా ఎవరైనా విద్యార్థులకు అవసరమైన సాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రామాపురం జీఈఏ బీజీఆర్ పరిశ్రమ ప్రతినిధి విజయ్ కుమార్ మార్గదర్శిగా ముందుకొచ్చారు. మండలంలోని రామాపురం, పెరియవట్టు పంచాయతీల్లో బుధవారం పీ4 గ్రామసభలు నిర్వహించారు. 238 బంగారు కుటుంబాలను గుర్తించారు. విజయ్‌కుమార్‌ను ఎంపీడీవో శేఖర్ నాయక్ సన్మానించారు.

'మహిళలంటే వైకాపాకు చులకన'

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

నాయుడుపేట, న్యూస్‌టుడే: మహిళలపై మొదటి నుంచి కూడా వైకాపా నాయకులు చులకన భావంతో వ్యవహరించడం అలవాటుగా మారిందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట అగ్రహారపేటలో తెదేపా నాయకులతో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. గతంలో అధికార అహంతో శాసనసభలో భువనేశ్వరమ్మను కించపరిచే విధంగా వైకాపా ఎమ్మెల్యేలు వ్యవహరించడం వల్లే ఆ పార్టీ ప్రజావిశ్వాసం కోల్పోయిందన్నారు. వైకాపా నాయకులు మహిళలను అవహేళనగా మాట్లాతుంటే పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సమర్థించుకోవడం సరికాదన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు శ్రీరామ్‌ప్రసాద్, కృష్ణయ్య, విజయ్‌కుమార్ నాయుడు, రవీంద్రారెడ్డి, రాజశేఖర్, సుజాత, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966

సమయం 10 AM TO 1 PM

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట తుమ్మూరు పరిధిలోని కాలనీల్లో తాగునీరు కలుషితమవుతోంది. **- ఎం.శ్రీనివాసులు**

సమస్య: నాయుడుపేట పోలీసుస్టేషన్ ఎదుట వీధి దీపం వెలగడం లేదు. **- రాజ**

సమస్య: నాయుడుపేట పిళ్లార ఆలయ వీధిలో రోడ్డుపై గాడులు పడి వాహనాల రాకపోకల సమయంలో సమస్యగా ఉంది. **- మణి**

సమస్య: నాయుడుపేట బీఎంఆర్ నగర్ వద్ద ప్రధాన రహదారి ఆనుకుని మురుగునీటి చెరువుతో విద్యార్థులు, తల్లిదండ్రులు తిప్పలు పడుతున్నారు. **- హనుమంతురావు**

సమాధానం: కలుషిత నీరు సరఫరా కాకుండా పైపులైన్ల మరమ్మతులు చేస్తాం. దీపాలు వేస్తాం. గుంతలు పూడ్చుతాం. డ్రైనేజీనీరు పోయేలా చేస్తాం. **- ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్**

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని నల్లజాలమ్మ వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- మణి**

సమాధానం: సిబ్బందితో ద్వారా ఏర్పాటు చేయిస్తాం. **- వెంకటేశ్వర్లు, కమిషనర్**

తడ, న్యూస్‌టుడే: సమస్య: తడకండ్రిగ బజారు కూడలిలో మరుగుదొడ్ల వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- పొట్టింగి భాస్కర్‌యాదవ్**

సమాధానం: స్థల పరిశీలన జరిపి, త్వరలోనే మరుగుదొడ్లు అందుబాటులోకి తెస్తాం. **- జయప్రద, సర్పంచి**

వెంకటగిరి: సమస్య: పట్టణంలోని 18వ వార్డు మార్కెట్‌లోని సైడు కాలువలో వ్యర్థాలు పేరుకుని మురుగంతా మార్కెట్‌లోకి వెళ్లే మార్గంలో నిలిచిపోయాయి. **- సాయి**

సమాధానం: కాలువలో వ్యర్థాలు తొలగిస్తాం. **- రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: పురపాలక సంఘం పరిధిలోని శ్రీకాళహస్తి రహదారిలో ఇలుపూరు మలుపు వద్ద విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన దీపానికి ముళ్ల చెట్టు అడ్డుగా ఉంది. **- చంద్రయ్య**

సమాధానం: పరిశీలించి, చెట్టు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- చిన్నయ్య, పుర కమిషనర్**

వ్యర్థాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కోట, న్యూస్‌టుడే: మండలంలోని 23 పంచాయతీల్లో బుధవారం డీఎల్‌పీవో వాణిరెడ్డి ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో రోడ్ల పక్కనే ఉన్న కొబ్బరిబొండాల వ్యర్థాలు, చెత్తను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. ఈనాడులో 'గుట్టలుగా కొబ్బరి బొండాల వ్యర్థాలు' కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఎల్‌పీవో సమావేశం నిర్వహించి తొలగింపజేశారు.

వీధి దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో వీధి దీపాలు వెలగకపోవడంతో 'ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు సిబ్బందితో వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

రక్తదాన శిబిరం నేడు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గురువారం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రామకృష్ణ కార్యాలయం వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే రామకృష్ణ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. తొలుత పోలేరమ్మ ఆలయంలో పూజలు, అనంతరం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రామకృష్ణ అందుబాటులో ఉంటారని చెప్పారు.

వందేభారత్ రైలు గూడూరులో ఆపాలని వినతి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: వందేభారత్ రైలు గూడూరు రైల్వే జంక్షన్‌లో ఆపాలని రైల్వే అధికారులకి విన్నవించినట్లు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కి, తిరుపతి నుంచి విజయవాడకి గూడూరు మీదుగా వెళ్లే వందే భారత్ రైలు గూడూరులో నిలుపుదల చేస్తే ఎంతో మంది ప్రజలకు ఉపయోగకరమని అధికారులు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. త్వరలోనే ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు వస్తాయని ఆయన చెప్పారు.

కోటలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

కోట, న్యూస్‌టుడే: స్థానిక శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలో తెదేపా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్ ఆధ్వర్యాన బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి కరపత్రాలు పంచి పెట్టారు. ఎంపీటీసీలు షంషుద్దీన్, దారసురేష్, నాయకులు నౌషాద్, పోలమ్మ, కోటేశ్వరరావు, వంశీ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

తెదేపా నేతల సేవా కార్యక్రమాలు .. సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తెదేపా పట్టణాధ్యక్షుడు ఆకుతోట రమేష్ జన్మదిన వేడుకలను బుధవారం ఆయన అభిమానులు, కార్యకర్తలు, నేతలు పురపాలక సంఘంలో పలుచోట్ల నిర్వహించారు. కేకు కోసి పంచి పెట్టారు. అన్నదానం చేశారు. నేతలు మునుస్వామి, శ్రీధర్, పెంచలయ్య పాల్గొన్నారు.

(c) eenadu

జనహృదయనేతకు జన్మదిన
శుభాకాంక్షలు
Happy
BIRTHDAY
MLA gaaru
JULY
17TH
అభిమానుల ఆదరణే అండగా..
పేదల అభ్యున్నతే పరమావధిగా..
సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా..
అనుక్షణం తపించే మా వెంకటగిరి శాసనసభ్యులు
శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారు
శాసనసభ్యులు, వెంకటగిరి
సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గ
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

సచివాలయం సరే.. ఏదీ నేమ్ బోర్డు?

వెంకటగిరి-గూడూరు రోడ్డుకు ఆనుకుని ఉండే వెంగమాంబాపురం గ్రామ సచివాలయం.. ఇరుకైన పురాతన పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న పరిస్థితి. వైకాపా ప్రబుద్ధులు అప్పట్లో సచివాలయ స్థల ఎంపికలోనూ సరైన శ్రద్ధ పెట్టక రోడ్డుకు కొంత దూరంగా ఈ నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు. గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఉత్తరాన రోడ్డుకు ఆనుకుని పడమర దిశలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణల్లో ఉన్నాయి. ఈ చెర నుంచి తీసి కొంత భూమిని సచివాలయానికి కేటాయించి నిర్మాణాలు చేస్తే బాగుంటుందనేది గ్రామంలోని పలువురి అభిప్రాయం. చివరకు ఇప్పుడు నిర్వహించే కార్యాలయానికి నేటికీ సచివాలయ కేంద్రం అనే నేమ్‌బోర్డు ఏర్పాటు చేయలేదంటే సచివాలయ బాధ్యులతో పాటు పర్యవేక్షించే మండల స్థాయి అధికారుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. **- న్యూస్‌టుడే, వెంగమాంబాపురం (బాలాయపల్లి)**

పనులు పూర్తికాక.. ట్రాఫిక్ సమస్య తీరక

పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్ద 71వ జాతీయ రహదారి సర్వీసు రోడ్డు పనులు పూర్తికాక నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పొడవునా రైతులకు రెవెన్యూ అధికారులు పరిహారం చెల్లించలేదు. దీంతో ఇక్కడి సర్వీసు రోడ్డు పనులు జరగనీయక అడ్డుకుంటున్నారు. సర్వీసుపై గ్రావెల్ మట్టి గుట్టలున్నాయి. వాహనాల రాకపోకలకు సమస్యగా ఉంది. నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు నుంచి బస్సులు ఇతర వాహనాలు పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్దనున్న బ్రిడ్జి అనువుగా ఉండటంతో తిరుపతి వైపు సాగుతున్నాయి. దీంతో రద్దీ ఎక్కువగా ఉంది. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

గురుకులం చెంత.. వ్యర్థాలతో చింత

సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని శ్రీహరికోట రోడ్డులో వైజంక్షన్ నుంచి బాలికల గురుకులం వరకు కొద్ది రోజుల కిందట పూడికతీత చర్యలు చేపట్టారు. డ్రెయిన్‌లోని పూడికను, వ్యర్థాలను తీసి పక్కనే వేశారు. అప్పటి నుంచి నేటి వరకు పూడికను తొలగించలేదు. చుట్టుపక్కల నివాసాల వారు, దుకాణదారులు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. దాంతోపాటు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

వాకాడు నుంచి చిట్టమూరు వెళ్లే రహదారిలో చెరువు కట్ట చివరిలో రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. దీంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మలుపు వద్ద పక్కనే చెట్లు ఉండడంతో వాహనదారులకు రోడ్డు కనపడక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ర.భ. అధికారులు స్పందించి రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగిస్తే వాహనదారులు ప్రమాదాల నుంచి బయటపడతారు. **- న్యూస్‌టుడే, వాకాడు**

'ప్రభుత్వ హామీలన్నీ నెరవేర్చాలి'.. సూళ్లూరుపేట: ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పురపాలక కార్మికులు సూళ్లూరుపేటలో బుధవారం సమ్మె చేపట్టారు. ర్యాలీ చేశారు. **గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లని పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె బుధవారం 4వ రోజుకు చేరుకుంది. కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు.

సీఎం సహాయనిధి.. పేదల పెన్నిధి

❖ ఏడాదిలో రూ.1.23 కోట్లు అందించిన ప్రభుత్వం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: అనుకోని ప్రమాదం.. అనారోగ్య పరిస్థితి ఏర్పడినప్పుడు ఆసుపత్రిలో చేరి కుటుంబ సభ్యుల్ని కాపాడుకోడానికి పేద, మధ్య తరగతి కుటుంబాలు పడే కష్టాలు వర్ణనాతీతం. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. వేలల్లో, రూ. లక్షల్లో అప్పులు చేసి వాటిని తీర్చేందుకు పడే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇలాంటి వారికి కూటమి ప్రభుత్వం వైద్య ఖర్చులకి భరోసా కల్పిస్తూ సీఎం సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలుస్తోంది. రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా నగదు మంజూరు చేస్తోంది. దీంతో పేద ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

మండలాల వారీగా వివరాలు

మండలం	లబ్ధిదారులు	నగదు(రూ.)
గూడూరు	63	52,98,799
చిల్లకూరు	23	33,96,915
కోట	8	9,15,966
వాకాడు	5	14,85,648
చిట్టమూరు	13	11,32,848,
ఇతరులు	2	91,084

ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..

బాధితులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెచ్చించిన నగదు బిల్లులను తీసుకొచ్చి స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే. పదిరోజుల్లో పరిశీలించి తగిన ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందజేస్తారు.

వైకాపా హయాంలో మొక్కుబడిగా..

జగన్ హయాంలో మొక్కుబడిగా సీఎం సహాయ నిధి కింద ఏ ఒకరికో, ఇద్దరికో తప్ప మిగిలిన వారికి ఆర్థిక భరోసా కల్పించిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక... ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించుకుని సరైన బిల్లులు సమర్పించిన వెంటనే, వైద్యఖర్చులకు చెక్కులను అందజేస్తున్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ప్రత్యేక చొరవతో త్వరితగతిన అర్హులకు సాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 114 మందికి రూ. 1.23కోట్లు సాయం అందజేశారు.

మూడు బస్సు సర్వీసులు పునఃప్రారంభం

చిట్టమూరు(కోట), న్యూస్‌టుడే: చిట్టమూరులో బుధవారం మూడు మార్గాలకు బస్సు సర్వీసులు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పునఃప్రారంభించారు. వాకాడు డిపో నుంచి దుగరాజపట్నం మీదుగా మల్లాం నుంచి తిరుపతికి, వాకాడు నుంచి చెన్నైకు, పల్లంపర్తి, కొక్కుపాళెం నుంచి మల్లాంకు సర్వీసులను నడుపుతారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రాంతాలకు సర్వీసులు పంపుతామన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై అభివృద్ధిని వివరించారు. తెదేపా మండలాధ్యక్షుడు కిషోర్‌నాయుడు, నాయకులు శివకోటేశ్వరరెడ్డి, భారతిరెడ్డి, కస్తూరయ్య, జనార్ధన్‌రెడ్డి, చెంచురామాచారి, ఆర్టీసీ డీఎం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తదితరులు

వేడుకగా హేమాలమ్మకు పొంగళ్లు

తడ: చేనిగుంటలో హేమాలమ్మకు పొంగళ్లు పెట్టే కార్యక్రమం బుధవారం వేడుకగా జరిగింది. తప్పెట్లు, బాణసంచా వేడుకల మధ్యన అమ్మణ్ని ఆలయానికి పొంగలి సామగ్రితో మహిళలు, పిల్లలు ఊరేగింపుగా తరలివెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మణ్నికి పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు.

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: యుక్త వయసులోకి వస్తున్న పిల్లలపై వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సూచించారు. మండలంలోని కల్లూరులో డ్రగ్స్ వద్దు జీవితం ముద్దుపై స్థానికులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులను పుస్తకాలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ చెంచుబాబు తదితరులు

జేఎల్ఎం గ్రేడ్-2 సమస్యలు పరిష్కరించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న జేఎల్ఎం గ్రేడ్-2 ఎనర్జీ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలని ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ నాయకుడు మదిర బాలయ్య తెలిపారు. పట్టణ సమీపంలోని గోగినేనిపురం వద్ద డిస్కం ఈఈ కార్యాలయంలో ఈఈ నరేంద్రరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు.

యుద్ధప్రాతిపదికన పనులు చేయండి.. సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘానికి తాగునీటిని అందించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద పనులను యుద్ధప్రాతిపదికన చేయాలని ఛైర్మన్ శ్రీమంత్ అధికారులకు సూచించారు. ఆయన బుధవారం కమిషనర్ చిన్నయ్య, డీఈఈ శ్రీనివాసులు, ఏఈలను వెంటబెట్టుకుని పిండిపాళెం వద్ద ఉన్న ఎస్ఎస్ ట్యాంకు వద్ద పరిస్థితులను పరిశీలించి మోటార్లకు మరమ్మతులు చేయడంతోపాటు, కొత్తవాటిని కొనుగోలు చేయాలన్నారు.

'కూటమి మోసాలపై ప్రచారం చేద్దాం'.. వెంకటగిరి: కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఇంటింటా ప్రచారం చేద్దామని వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నేదురుమల్లి నివాసంలో కార్యకర్తలు,నేతలతో సమావేశం నిర్వహించారు.

మోటారు సైకిళ్ల ప్రదర్శన.. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట బజారు వీధుల్లో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంజినీరింగు కార్మికులు మోటారుసైకిళ్ల ప్రదర్శన చేశారు. సమ్మెలో రెండో రోజున ప్రదర్శనగా నిరసన తెలిపారు.

యాచకుడి మృతి నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు ఆవరణలో బుధవారం ఉదయం యాచకుడు(70) మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో బస్టాండు వెనుక ప్రాంతంలో మృతి చెంది ఉండటంతో పోలీసులు మృతదేహాన్ని పురపాలక సంఘం పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా ఖననం చేశారు.

రాజీ మార్గమే.. రాచమార్గం

దీర్ఘకాలిక కోర్టు కేసుల్లో రాజీ మార్గమే రాచ మార్గమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో బుధవారం 1కే వాక్‌తో 'రాజీ మార్గమే. . రాచమార్గం' నినాదంతో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పోలీసులు, న్యాయవాదులు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

గూడూరు పట్టణం: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న జడ్జిలు, న్యాయవాదులు, సిబ్బంది

(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
గురువారం 17 జులై 2025 సిటీ 5

జనమంటే నిర్లక్ష్యం.. పనులంటే ఆలస్యం

నాలుగు నెలలుగా జాతీయ రహదారిపై అవస్థలు

పనులు నిలిచిన చోట వాహనాల రద్దీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఇసుకతోట పెట్రోల్ బంకు వద్ద సుమారు రూ. 75 లక్షల వ్యయంతో చేపట్టిన కల్వర్టు పనులు నత్తనడకన సాగడంతో వాహన చోదకులు, పాదచారులకు నిత్యం పరీక్షగా మారింది. ఏప్రిల్ నెలలో ప్రారంభమైన పనులు నాలుగు నెలలవుతున్నా కొలిక్కి రాకపోవడం గమనార్హం. రోజూ వేలాది భారీ వాహనాలు ప్రయాణించే జాతీయ రహదారిలో పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని ఇటుగా ప్రయాణించే ప్రతి ఒక్కరు అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

★ పనుల కోసం తెచ్చిన పొక్లయిన్, లారీలను సైతం కల్వర్టు పక్కనే నిలిపివేయడం, నిర్మాణం కోసం తవ్విన మట్టి, రాళ్లను రహదారిపై ఉంచడంతో మరింత ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి పరిస్థితిపై డీఈ పద్మావతిని వివరణ కోరగా వివిధ శాఖల నుంచి అనుమతుల రావడం ఆలస్యమైందని రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు.

తవ్వేసి రహదారి పక్కన ఉంచిన మట్టి, రాళ్లు

'సిటీస్' పథకానికి రూ.5.20 కోట్లు విడుదల

కార్పొరేషన్, న్యూస్‌టుడే: 'సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్ ఇంటిగ్రేటెడ్ అండ్ సస్టైన్ (సిటీస్)' పథకంలో భాగంగా గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ప్రభుత్వం రూ. 5.20 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు బుధవారం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్థిక సంవత్సరంలో విడుదలయ్యే ఈ నిధులతో ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ పాఠశాలలను స్మార్ట్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దే పనులు చేపట్టనున్నారు.

'జీవీఎంసీ' ఆన్‌లైన్ సేవలకు అంతరాయం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో సీడీఎంఏ (కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) పేరిట కొత్త వెబ్‌సైట్ అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వివరాలను అందులో పొందుపరిచి, బిల్లుల చెల్లింపునకు అవకాశం కల్పించారు. అయితే అందులో మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన కొన్ని ముఖ్యమైన సేవలు లేవు.

★ ఇన్నాళ్లు జీవీఎంసీ పరంగా **gvmc.gov.in** వెబ్‌సైట్ ఉండేది. నూతన వెబ్‌సైట్‌లోకి వివరాల మార్పిడి ప్రక్రియకు సంబంధించి సుమారు నెల రోజుల నుంచి జీవీఎంసీ వెబ్‌సైట్‌ను నిలిపేశారు. నగరంలో ఆస్తులు కలిగి... ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారంతా ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు చెల్లించడానికి వెబ్‌సైట్‌నే ఆశ్రయిస్తుంటారు. ముఖ్యంగా సెమీబల్క్ నీటి కనెక్షన్లు కలిగిన వారంతా ప్రతి నెలా జీవీఎంసీ సౌకర్యం కేంద్రాల చుట్టూ తిరగలేక, ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తుంటారు. ఇప్పుడు పాత వెబ్‌సైట్ పని చేయక, కొత్త వెబ్‌సైట్‌లో అన్ని వివరాలు లేక... పన్ను చెల్లింపుదారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ సమస్యను పరిష్కరించాలని నిత్యం ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని నీటి సరఫరా పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎన్. రవి తెలిపారు.

కొలువుల కోర్సులకు జై

★ ట్రిపుల్‌ఈ, మెకానికల్‌కూ ఆదరణ
★ 'పాలిటెక్నిక్' ప్రవేశాలకు ముగిసిన గడువు

కళాశాలలు.. ఆయా బ్రాంచిల్లో ■ సీట్లు ■ భర్తీ అయినవి

ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ (కంచరపాలెం)	సీట్లు	భర్తీ అయినవి
కెమికల్	58	55
ప్లాస్టిక్ పాలిమర్స్	57	55
ఆయిల్‌టెక్నాలజీ	58	52
పెట్రోకెమికల్	58	55

ప్రభుత్వ పాలిటెక్నిక్	సీట్లు	భర్తీ అయినవి
సివిల్	129	120
ట్రిపుల్‌ఈ	132	131
మెకానికల్	198	195
మెటలర్జీ	66	61

ప్రభుత్వ పాలిటెక్నిక్(పెందుర్తి)	సీట్లు	భర్తీ అయినవి
సివిల్	66	43
ఈసీఈ	66	62
ట్రిపుల్‌ఈ	66	59
మెకానికల్	66	59

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (భీమిలి)	సీట్లు	భర్తీ అయినవి
కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్	66	26
సివిల్	66	55
కంప్యూటర్	66	56
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్	66	60

ప్రయోగశాలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

కంచరపాలెం, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాల్లో తొలి ఏడాది ప్రవేశాలకు బుధవారం (జులై 16)వరకే గడువున్న నేపథ్యంలో ఆయా బ్రాంచిలను ఎంపిక చేసుకున్న వారంతా కళాశాలల్లో చేరారు. తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. 'కెమికల్' బ్రాంచిలకు ఆదరణ కనిపించింది. ట్రిపుల్‌ఈ, మెకానికల్ బ్రాంచిల వైపు విద్యార్థులు మొగ్గు చూపారు. భవిష్యత్తును ఊహించి విద్యార్థులు ఆచితూచి ఎంపిక చేసుకున్నట్లు అధ్యాపకులు చెబుతున్నారు.

అందుకే ప్రాధాన్యం: ఏ బ్రాంచి తీసుకుంటే త్వరగా ఉద్యోగం వస్తుందో వాటికే విద్యార్థులు ప్రాధాన్యం ఇచ్చారు. కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలోని నాలుగు బ్రాంచిల్లో సీట్లు భర్తీ అయ్యాయి. చాలా తక్కువ మిగిలాయి. ఇక్కడ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎప్పటికప్పుడు లభిస్తుండడంతో ఈ ఏడాది సైతం మంచి డిమాండ్ ఏర్పడింది. అలాగే ట్రిపుల్‌ఈ, మెకానికల్ బ్రాంచిలకు కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్, పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో డిమాండ్ కనిపించింది. ఆ బ్రాంచిలు కావలసిన వారు ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు రాని పక్షంలో 'ప్రైవేటు'లో చేరారు. ఇటీవల పాలిటెక్నిక్ విద్యకు డిమాండ్ పెరగడం, చదివిన విద్యార్థుల్లో అత్యధికులకు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు వస్తుండడంతో అందరి చూపు ఇటే నిలిచింది. పదోతరగతి అనంతరం పాలిటెక్నిక్ పూర్తి చేసిన తరువాత 19 ఏళ్లకే పలు కంపెనీల్లో విద్యార్థులు కొలువులు సాధిస్తున్నారు. ఈ పరిస్థితే వీరిని ఇటు వైపు తీసుకొచ్చింది. కొందరు విద్యార్థులు ఉన్నత విద్య లక్ష్యంగా బీటెక్ కోర్సుల వైపు వెళుతున్నారు.

ఊరూరా ప్రచారం.. గూడులేని గ్రహచారం

శిథిలమైన కార్యాలయం ఇలా...

తాత్కాలికంగా తయారైన ఇలా...

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పర్యాటక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించాలని రాష్ట్ర ప్రభుత్వం జోరుగా ప్రచారం సాగిస్తోంది. మరో వైపు క్షేత్రస్థాయి పరిస్థితులు ఆ ఉత్సాహాన్ని నీరుగారుస్తున్నాయి. అందుకు రుషికొండ బీచ్‌లో శిథిలావస్థకు చేరిన ఏపీటీడీసీ బోటింగ్ కంట్రోల్ రూం ఒక ఉదాహరణ. ప్రస్తుతం దీనిని మూసేశారు. ఇప్పటి వరకు ఇక్కడున్న సామగ్రి సమీపంలో మరో షెడ్‌లో ఉంచారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఓ స్టాల్ వద్ద స్పీడు బోటు టికెట్లను విక్రయిస్తున్నారు. స్పీడు పడవల నిర్వహణ, జల క్రీడలు, విన్యాసాలు సంబంధిత కార్యకలాపాల పర్యవేక్షణకు అనువుగా ఇక్కడ గతంలో కంట్రోల్ రూంను నెలకొల్పారు. సాగర గాలులకు అది తుప్పు పట్టడం, నిర్వహణ లేమి వంటి కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఖాళీ పోతోంది తెలియని దుస్థితి. దీంతో అధికారులు దాన్ని మూసేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ కూడా కొండెక్కింది. వారాంతాలు, సెలవు రోజుల్లో తీవ్ర రద్దీ దృష్ట్యా కంట్రోల్ రూంను పునరుద్ధరించాల్సి ఉంది.

కొందరి స్వార్థానికి ప్రజల ఆస్తులు పణం

ఇష్టారాజ్యంగా బీచ్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదన

'వీఎంఆర్‌డీఏ-2041' బృహత్తర ప్రణాళికపై ఫిర్యాదుల వెల్లువ

భీమిలి మండలం నేరెళ్లవలస వద్ద 400 ప్లాట్లు ఏ విధంగా ప్రభావితం అవుతున్నాయో వివరించి వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

ఈనాడు, విశాఖపట్నం : గత వైకాపా ప్రభుత్వంలో విశాఖ-భీమిలి బీచ్ రోడ్డును కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా ప్రతిపాదించారని బాధితులు వాపోయారు. వైకాపా నేతల ఆస్తుల విలువ పెరిగేలా, వారికి అనుకూలంగా విశాఖ మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ)-2041 బృహత్తర ప్రణాళిక (మాస్టర్‌ప్లాన్)ను రూపొందించారని ఆరోపించారు. '2041 మాస్టర్‌ప్లాన్'పై వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ విశాఖలో బుధవారం ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. వినతులు పరిశీలించి ప్లాన్‌లో ఎక్కడ తప్పిదం జరిగింది, దాన్ని ఎలా సవరించాలి వంటి అంశాలపై తెద మీద వివరిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించారు. వివిధ తుల్లో వాస్తవ పరిస్థితులను దగ్గరగా ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకుంటున్నారు. బీచ్ రోడ్డులో రుషికొండ వద్ద సర్వే నంబరు 25లో రోడ్డును ఒక వైపే విస్తరించే ప్రతిపాదన వల్ల 15కు పైగా ఆస్తులకు నష్టం కలుగుతుందని బాధితులు వినతిపత్రం అందజేశారు. వాస్తవానికి డివైడర్ మధ్య నుంచి లెక్కించి రెండు వైపులా స్థలం తీసుకోవాల్సి ఉండగా అక్కడ అలా చేయలేదని అన్నారు. ఇది కేవలం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయమన్నారు.

★ భీమిలి మండలం నేరెళ్లవలస వద్ద గత ప్రభుత్వంలో ఓ కీలక నేత కొనుగోలు చేసిన ఆస్తుల కోసం సర్వే నంబరు 24, 26, 27 మీదుగా 70 మీటర్ల రోడ్డు ప్రతిపాదించారన్నారు. దీనివల్ల 400 మంది ప్లాట్ల యజమానుల ఆస్తులకు నష్టం కలుగుతుందని, పదెకరాల లేఅవుట్‌లో ప్రతిపాదించిన రోడ్డు వల్ల మూడున్నర ఎకరాలు ప్రభావితం అవుతాయని వినతిపత్రం అందజేశారు. 'దసపల్లా' రోడ్డును వంద అడుగులకు విస్తరించడం అక్కడ ఉద్యానవనం నిర్మించాలని పలువురు కోరారు. గత ప్రభుత్వంలో కొందరికి భారీ నిర్మాణం కోసం ఆ రోడ్డు ప్రతిపాదించారని వినతిచ్చారు. భోగాపురం, డెంకాడ మండలాల్లో జలవనరులను చూపించిన భూములను వినియోగ విభాగంలోకి మార్చాలని, రద్దీ మార్గాల్లో రోడ్ల విస్తరణ చేపట్టాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరారు.

★ విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆనందపురం మండలంలో గంభీరం, యాత వలస, కల్లివానిపాలెం, కోమటిపాలెం మీదుగా బీచ్ రోడ్డును కలిపేలా 24 మీటర్ల రోడ్డు నిర్మించాలని కోరారు. గతంలో ఇదే రోడ్డును 36 మీటర్లుగా ప్రతిపాదించినా.. తుది ప్లాన్‌లో అసలు రోడ్డే లేకుండా చేశారని ఫిర్యాదు చేశారు.

ఏ సమస్యకైనా.. మధ్యవర్తిత్వంతో పరిష్కారం

వాకథాన్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : రాజీకి అనుమతించే సివిల్, క్రిమినల్ కేసులతో ఎలాంటి సమస్యలు ఉన్నా... మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవచ్చని మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.వెంకటరమణ అన్నారు. జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 'దేశం కోసం-మధ్యవర్తిత్వం' పేరిట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి '1కే' వాక్‌థాన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి వెంకటరమణ జెండా ఊపి వాక్‌థాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారానికి సుప్రీంకోర్టు ప్రత్యేకంగా మార్గదర్శకాలు రూపొందించిందన్నారు. అందరూ కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి పి.రాజారామ్ మాట్లాడుతూ... కుటుంబ వివాదాలను మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకుని, కొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చని సూచించారు. జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు, బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు ఎస్.కృష్ణమోహన్, సభ్యుడు కె.రామకోటేశ్వరరావు, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు, ఉమెన్ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.అనురాధ, లోక్ అదాలత్ మాస్టర్ ట్రైనర్ ఆర్.శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దిల్లీకి పయనమైన మేయర్, కమిషనర్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ అధ్వర్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ప్రకటించిన ప్రత్యేక అవార్డు అందుకునేందుకు మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్, ప్రధాన ఇంజినీర్ సత్యనారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ బుధవారం సాయంత్రం దిల్లీకి బయలుదేరి వెళ్లారు. గురువారం జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటించనున్నారు. కమిషనర్, మేయర్, ఇతర అధికారులు శుక్రవారం సాయంత్రానికి నగరానికి చేరుకుంటారు.

'మానవ అక్రమ రవాణా'

నిందితుల అరెస్టు

ఐదుగురు బాధితుల్ని రక్షించిన విశాఖ పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, ఐదుగురు బాధితుల్ని రక్షించామని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ తెలిపారు. బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

★ 'ఉద్యోగాల పేరిట మానవ అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో ఈనెల 14న విశాఖ విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించాం. గాజువాకకు చెందిన ఏజెంట్లు సురేశ్(42), ఆదిలక్ష్మి(38)ని అదుపులోకి తీసుకుని, వారి వద్ద రెండు సెల్‌ఫోన్లు, రూ.50 వేల నగదు, 2 వేల డాలర్లు, 20 సిమ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నాం. సురేశ్ గతంలో కంబోడియాలో పని చేశాడు. అక్కడ విజయ్‌కుమార్(సన్నీ)తో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత విశాఖ వచ్చి, ఆదిలక్ష్మి అనే మహిళతో కలిసి గాజువాకలో ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు కంబోడియా, మయన్మార్, థాయ్‌లాండ్, లావోస్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించారు. ఇప్పటి వరకు 12 మందిని విదేశాలకు పంపినట్లు విచారణలో తేలింది. వారందరినీ భారత్‌కు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం. విజయ్‌కుమార్ కంబోడియాలో ప్రధాన ఏజెంట్‌గా ఉంటూ, ఆంధ్ర, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నాడు' అని సీపీ వివరించారు. సమావేశంలో డీసీపీ అజిత, ఏసీపీ లక్ష్మణ్‌మూర్తి పాల్గొన్నారు.

నేడు అనకాపల్లికి ఎస్సీ కమిషన్ సభ్యుడు

కలెక్టరేట్(అనకాపల్లి), న్యూస్‌టుడే: జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ గురువారం అనకాపల్లి కలెక్టరేట్‌కు రానున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. షెడ్యూల్డ్ కులాల జనాభా, స్థితిగతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధి, ఎస్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల పరిస్థితులు, ప్రభుత్వపరంగా వారికి కల్పించే సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నారు.

బియ్యం కార్డులపై ఆశలెన్నో

40 వేల మందికిపైగా దరఖాస్తు

వన్‌టౌన్,న్యూస్‌టుడే: విశాఖ జిల్లా పరిధిలోని 610 గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా రైస్(బియ్యం) కార్డులకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. మే 7వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ఆరంభమైంది. ఓ వైపు దరఖాస్తులు స్వీకరిస్తూనే మరో వైపు ఆరంచెల విధానంలో పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన వారి వివరాలు తేలినప్పటికీ ఇంత వరకు కార్డులు జారీ కాలేదు. కార్డుల కోసం దరఖాస్తుదారులు ఎదురు చూస్తున్నారు. గత 70 రోజుల వ్యవధిలో జిల్లా పరిధిలో 40,541 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో దాదాపు 39 వేలు పరిశీలించారు. ఇంకా మిగిలిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది.

నిబంధనలు ఇలా..: రేషను కార్డు పొందాలంటే నగర పరిధిలో నెలకు రూ. 12 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. 10 వేల లోపు ఆదాయం కలిగి ఉండాలి. పదిఎకరాల లోపు భూములుండాలి. నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు. కరెంటు బిల్లు 300 యూనిట్లు లోపు రావాలి. నగర పరిధిలో 1,000 చదరపు అడుగుల లోపు ఇల్లు ఉండాలి. ఇంటిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు కాని, ప్రభుత్వ పింఛనుదారుడు కాని ఉండకూడదు. ఆదాయ పన్ను చెల్లింపు దారులు అనర్హులు. నాలుగు చక్రాల వాహనం కలిగిఉన్నప్పటికీ అతను ఆ వాహనాన్ని పోషణ (క్యాబ్)కు వినియోగిస్తే మినహాయింపు ఇస్తారు. ఆయా అంశాల ఆధారంగా కొత్తగా రైస్ కార్డులను జారీ చేయనున్నారు.

మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు	
ఆనందపురం	2,044
భీమునిపట్నం	3,125
గాజువాక	5,404
గోపాలపట్నం	4,722
మహారాణిపేట	3,432
ములగాడ	1,874
పద్మనాభం	1,530
పెదగంట్యాడ	2,419
పెందుర్తి	4,500
సీతమ్మధార	5,705
విశాఖపట్నం రూరల్	5,786

■ కూటమి ప్రభుత్వం రైస్‌కార్డుల్లో సమూల మార్పులు తీసుకొచ్చింది. ఎలక్ట్రానిక్ పద్ధతిలో వీటిని రూపొందించారు. ఎప్పటి నుంచి కొత్తకార్డులు పంపిణీ చేస్తారనే విషయమై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ప్రభుత్వం నుంచి తుది అనుమతి రాగానే జారీ ప్రారంభమవుతుంది. అంతవరకు దరఖాస్తులను స్వీకరిస్తారు.

వాస్తవాలు మాయం.. అక్రమాల మయం

★ పత్రాలు సృష్టించి విలువైన స్థలం స్వాహా
★ రెవెన్యూ ఉద్యోగి బరితెగింపు

జీవీఎంసీ నిర్మించిన రోడ్డును తవ్వేశారిలా..

ఈనాడు, విశాఖపట్నం: వీఎంఆర్‌డీఏ అనుమతించిన లేఅవుట్‌లోని భూములనూ అక్రమార్కులు వదల్లేదు. ఈ లేఅవుట్‌కు సమీపంలో 'బృహత్తర ప్రణాళిక రోడ్డు' ప్రతిపాదించడంతో అక్కడున్న ఖాళీ స్థలంపై కన్నేశారు. ఆ భూమికి తప్పుడు పత్రాలు సృష్టించి పాసుపుస్తకం చేయించి దర్జాగా విక్రయించేశారు. ఇదంతా చేసింది ఓ రెవెన్యూ ఉద్యోగి కావడం గమనార్హం. భీమిలి మండలంలో చోటుచేసుకున్న ఈ సంఘటన అధికారులను విస్మయానికి గురి చేసింది.

★ భీమిలి మండలం నేరెళ్లవలసలో సర్వే నంబరు 27లో 2004లో అప్పటి 'వుడా' అనుమతితో 12.85 ఎకరాల్లో లేఅవుట్ అభివృద్ధి చేశారు. అందులో చాలా మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. 1.5 ఎకరాలు 'ఓపెన్ స్పేస్'గా వదలగా... అందులో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. దీనిని వీఎంఆర్‌డీఏ బృహత్తర ప్రణాళికలోనూ 'గ్రీన్‌బెల్ట్'గానే పేర్కొన్నారు. లేఅవుట్ నిర్వాహకులు సైతం దాన్ని అలాగే అభివృద్ధి చేశారు. 2021లో వీఎంఆర్‌డీఏ కొత్త 'మాస్టర్‌ప్లాన్' తయారు చేసింది. అందులో ఈ లేఅవుట్‌కు దగ్గరగా 70 మీటర్ల రోడ్డును ప్రతిపాదించింది. నాటి వైకాపా ప్రభుత్వంలో కీలక నేత ఇక్కడికి సమీపంలోనే ఆస్తులు కొనుగోలు చేశారు. ఈ పరిణామాలతో ఇక్కడి ఖాళీ స్థలం విలువ భారీగా పెరిగింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.కోట్లలో ఉంటుంది. అప్పటి భీమిలి తహసీల్దార్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగుల కన్ను ఆ ఖాళీ స్థలం మీద పడింది. ఓ ఉద్యోగి అతని తల్లి పేరు మీద 80 సెంట్లకు తప్పుడు వివరాలతో పాసుపుస్తకం చేయించేశారు. ఇదంతా నాటి కీలక మండలాధికారి కనుసన్నల్లోనే జరిగినట్లు ఆరోపణలున్నాయి. అక్కడితో ఆగకుండా హైదరాబాద్‌లో ఓ నకిలీ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయించేశారు. గతంలో ఈ అంశంపై ఫిర్యాదులు వచ్చినా ఎవరూ పట్టించుకోలేదు.

పార్కు స్థలాన్ని ధ్వంసం చేసి: మూడు నెలల కిందట పార్కు స్థలాన్ని స్వాధీనంలోకి తెచ్చుకోవాలనే ఉద్దేశంతో అక్రమార్కులు కంచె నిర్మాణానికి ప్రయత్నించారు. ఈ సమయంలో అక్కడున్న ప్రహరీని పగులగొట్టి కొన్ని షెడ్లను కూల్చేశారు. పార్కు లోపలి స్థలాన్ని తవ్వేశారు. మురుగునీటి కాలువలను ధ్వంసం చేశారు. పార్కును ఆనుకొని జీవీఎంసీ నిర్మించిన తారు రోడ్డును భారీ యంత్రాలతో దర్జాగా తవ్వేశారు. అప్పట్లో భీమిలి పోలీసు స్టేషన్‌లో జీవీఎంసీ అధికారులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఇటీవల మళ్లీ కలెక్టర్‌కు ఫిర్యాదు అందగా కేసు నమోదుకు సిఫార్సు చేశారు. బుధవారం వీఎంఆర్‌డీఏ కమిషనర్‌కు ఇదే అంశంపై ఫిర్యాదు రాగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

పోర్టు అనుసంధాన మార్గానికి అనుమతివ్వండి

ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్‌కు వినతి అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన 'గంగవరం పోర్టు-జాతీయ రహదారి అనుసంధాన రోడ్డు' ప్రాజెక్టు మళ్లీ తెరపైకి వచ్చింది. బుధవారం దిల్లీలో ఎన్‌హెచ్‌ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్‌తో విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు ప్రత్యేకంగా సమావేశమై 'గంగవరం పోర్టు- హైవే 16, తుంగ్లాం మార్గం' ప్రాజెక్టుకు తక్షణ ఆమోదం కోరారు. డీపీఆర్ సిద్ధమైనా వైకాపా పాలనలో దస్త్రాలకే పరిమితమైందని, పోర్టుకు అనుసంధాన మార్గంలేక పారిశ్రామిక ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పెరిగిందని ఎంపీ, ఎమ్మెల్యే వివరించారు. దీంతో పాటు విశాఖ నగరం-పోర్టు-భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మధ్య రహదారి విస్తరణ అంశాన్ని వివరించారు. ఈ రెండు ప్రతిపాదనల అమలుకు చర్యలు తీసుకుంటానని ఛైర్మన్ హామీ ఇచ్చారన్నారు.

VAIBHAV JEWELLERS
18 stores across Andhra Pradesh & 3 stores at Telangana
WALK-IN
VISAKHAPATNAM SHOWROOM
BDE / Sr. BDE (05 Nos.) | Cashiers (05 Nos.)
Sales Promoters (10 Nos.) | Field Executives (03 Nos.)
Require Graduate / Inter with a minimum 1 to 10 years experience in JEWELLERY / RETAIL Field only.
"WALK-IN" for interview along with "CERTIFICATES, AADHAR & RESUME" on 18th July, 2025 (Friday) from 10 AM to 2 PM at V-SQUARE Building, Railway Station Road, Visakhapatnam.
Contact: 70329 64432 | 91774 03020
email: recruitment@vaibhavjewellers.in

మెట్లు ఇరుకయ్యే.. లిఫ్టుకు భారమయ్యే!!

మూడో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై మెట్ల మార్గం వద్ద..

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్స్ మధ్య రాకపోకలు సాగించేందుకు మూడు పైవంతెనలు ఉండగా.. నిర్వహణ పనుల నిమిత్తం కొద్ది రోజుల నుంచి ఒక దాన్ని మూసేశారు. ప్రస్తుతం రెండు వంతెనలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. రైళ్ల స్టేషన్‌కు చేరుకున్న సమయంలో ప్రయాణికులంతా ఒక్కసారిగా దిగి, బయటకు వచ్చేందుకు ఆయా వంతెనలపైకి వెళ్లాల్సి ఉంటోంది. దీంతో వివిధ ప్లాట్‌ఫామ్స్‌పై ఉన్న మెట్ల మార్గాలు, లిఫ్టుల వద్ద తీవ్ర రద్దీ ఏర్పడుతోంది. బుధవారం మూడో నంబర్ ప్లాట్‌ఫామ్ నుంచి ప్రయాణికులు బయటకు వచ్చే సమయంలో మెట్లమార్గం కిక్కిరిసింది. అధికలోడుతో లిఫ్ట్ ఆగిపోయిందిలా.

అధిక లోడుతో నిలిచిపోయిన లిఫ్ట్

శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులోని నొవాటెల్ హోటల్‌లో బుధవారం జరిగిన శాస్త్రవేత్తల సమావేశంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ పాల్గొని.. వివిధ అంశాలపై దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. మూడు రోజుల నగర పర్యటనకు వచ్చిన నారాయణన్... వివిధ సమావేశాలు, కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఈనెల 18న మధ్యాహ్నం 2.55 గంటల విమానంలో బయలుదేరి బెంగళూరు వెళ్లనున్నారు. ఇస్రో ఛైర్మన్ పాల్గొన్న శాస్త్రవేత్తల సమావేశానికి సంబంధించిన వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు.

సిబ్బందికి మెరుగైన వైద్య సేవలందించాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిస్పెన్సరీల్లో చికిత్స పొందుతున్న సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని ఆర్టీసీ డిస్పెన్సరీ, కాంప్లెక్సును బుధవారం ఆయన సందర్శించారు. డిస్పెన్సరీలో అందజేస్తున్న వైద్య సేవల గురించి చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారని విషయాలపై ఆరా తీశారు. బస్‌స్టేషన్‌లో ఎటువంటి సదుపాయాలు కావాలో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. కాంప్లెక్స్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఆర్టీసీ ఈడీ కె.ఎస్.బి. రెడ్డి, ఆర్ఎం బి.అప్పలనాయుడు, సీటీఎం సత్యనారాయణ, పద్మావతి, సీనియర్ మెడికల్ అధికారులు వాణి, నీలిమ, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

ఆక్రమణల క్రమబద్ధీకరణపై దృష్టి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో ఇతర అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగరంలో అభ్యంతరం లేని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ అంశంపై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ జీవో 30పై ప్రజలకు వివరించాలని, రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయాలకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు చూపాలన్నారు. సమావేశంలో డీఆర్వో బీహెచ్.భవానీశంకర్, ఆర్డీఓలు పి.శ్రీలేఖ, సంగీత్ మాథుర్, సర్వేశాఖ ఏడీ సూర్యారావు, కలెక్టరేట్ ఏఓ కేవీ ఈశ్వరరావు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

నేడు కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ గురువారం విశాఖ రానున్నారు. సాయంత్రం 6.45 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి నేరుగా నోవాటెల్ అతిథి గృహానికి వెళ్లి బస చేస్తారు. ★ ఈనెల 17న నగరానికి రావాల్సిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటన వాయిదా పడింది. ముందస్తు ప్రణాళిక ప్రకారం ఆయన 17, 18 తేదీల్లో విశాఖలో పర్యటించాల్సి ఉండగా, వాయిదా పడినట్లు అధికారులకు కలెక్టరేట్‌కు సమాచారం అందింది.

కక్షపూరితం... ఆ బృహత్తర ప్రణాళిక!!

- వైకాపా హయాంలో నచ్చినట్లు రూపొందించారు
- మార్పులు చేసి న్యాయం చేయాలని వినతుల వెల్లువ

ఈనాడు, విశాఖపట్నం: వైకాపా పాలనలో విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్‌డీఏ) రూపొందించిన 'బృహత్తర ప్రణాళిక-2041'లో కక్ష పూరితంగా చేపట్టిన ప్రతిపాదనలను పరిశీలించి తగు మార్పులు చేస్తామని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డు, భీమిలి, మరికొన్ని ప్రాంతాల్లో సామాన్యుల ఆస్తుల మీదుగా రోడ్లు ప్రతిపాదించడం, భూ వినియోగాల స్థితి మార్చడంపై ఎన్నో ఫిర్యాదులున్నాయన్నారు. వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ అభ్యంతరాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం సదరు మాస్టర్ ప్లాన్ పునఃపరిశీలనకు అవకాశం కల్పించడంతో కమిషనర్ విశ్వనాథన్‌తో కలిసి ఛైర్మన్ బుధవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలువురు తమ గోడును ఇలా వినిపించారు.

★ మాస్టర్‌ప్లాన్‌లో ప్రజలకు అవసరమున్న మేరకు కొత్త రహదారుల ప్రతిపాదన చేయాలేగాని అవసరం లేని చోట చేసి ఇబ్బందిపెట్టడం సరికాదని సర్పంచి బానోజీరావు అధికారులను కోరారు. ★ దసపల్లా రోడ్డులోని గ్యాస్ గోడౌన్ వెళ్లే దారిలో ప్రతిపాదించిన రోడ్డు విస్తీర్ణాన్ని తగ్గించాలని నిర్వాహకులు కోరారు. ఇప్పటికే గోడౌన్ కోసం 15 అడుగుల స్థలం వదిలేశామని, రోడ్డు కోసం మొత్తం తీసుకుంటే నష్టపోతామని వాపోయారు. ★ భీమిలి మండలం నిడిగట్టు వద్ద 70 మీటర్ల రోడ్డు ప్రతిపాదించడం వల్ల సర్వే నంబరు 69 నుంచి 83 వరకున్న స్థలాలు కోల్పోతామని బాధితులు వాపోయారు. సుమారు 30 మందికిపైగా రైతులు వారికి ఆస్తులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. ★ బీచ్ రోడ్డుకు వచ్చే పర్యాటకులు ఎర్రమట్టి దిబ్బల అందాలను వీక్షించేలా చేస్తే బాగుంటుందని స్థానికులు కోరారు. ఇందుకోసం కొత్తగా రహదారి ప్రతిపాదన చేయాలన్నారు. ★ విశాఖకు చెందిన ఓ యువకుడు సాగర్‌నగర్ ప్రాంతంలో 850 గజాల స్థలం కొనుగోలు చేశానని, ఇప్పుడు ఆ స్థలమంతా విస్తరణలో పోతుండడంతో న్యాయం చేయాలని వినతిచ్చారు. ఒక వైపు ప్రభుత్వ స్థలమున్నా అటువైపు తీసుకోకుండా...మరో వైపు ప్రతిపాదించడం న్యాయం కాదన్నారు. ★ సబ్బవరం మండలం అమరాంతపురంలో ప్రభుత్వ స్థలమున్నా జిరాయితీ స్థలం వైపు రోడ్డు ప్రతిపాదించడం సరికాదన్నారు. ఇదే మండలం అంతరపల్లిలో రహదారి ప్రతిపాదన సర్వే నంబర్లలో తప్పులను సరిదిద్దాలని కోరారు. ★ మధురవాడ సర్వే నంబరు 374లో 60 అడుగుల రోడ్డును ప్రతిపాదించడం వల్ల కొన్ని ప్లాట్లు పోతున్నాయి, దానికి సమీపంలో ఉన్న రోడ్డుకు దీన్ని అనుసంధానించాలని స్థానికులు కోరారు. ★ ఇప్పటికే రెండు దఫాలు అభ్యంతరాలు రహదారిని విస్తరించడంతో ఆస్తులు కోల్పోయామని, మళ్లీ విస్తరిస్తే నష్టపోతామని స్థానిక వ్యాపారులు ఫిర్యాదు చేశారు. ★ భీమిలి-తగరపువలస రహదారిని 45 మీటర్ల మేర కాకుండా 30 మీటర్ల వరకే విస్తరించాలన్నారు.



ప్రజల విన్నపాలు ఆలకిస్తున్న వీఎంఆర్‌డీఏ ఛైర్మన్, అధికారులు

ఎమ్మెల్యేలు ఇలా: కనకమహాలక్ష్మి ఆలయం నుంచి మోపాలపల్లికి వెళ్లే రోడ్డును బీచ్ వరకు విస్తరించాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సంపత్‌వినాయగర్ రోడ్డును మరింత విస్తరించేందుకు చేసిన ప్రతిపాదనపై పునరాలోచించాలన్నారు. వాస్తవ పరిస్థితుల ఆధారంగా దీన్ని చేపట్టాలని కోరారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే విజయకుమార్, జీవీఎంసీ కార్పొరేటర్లు పద్మారెడ్డి, స్టాలిన్ వినతులిచ్చారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.A.1335/2022 in O.S.1044/2013

Between:
Sri Yellapu Rama Koti ...Petitioner/Plaintiff
And
Sri Devireddy Vijaya Bhaskar Reddy and others ...Respondents/Defendants

To,
NOTICE

R-2: AP Co-Operative Housing Societies Federation Ltd., Rep. by Managing Director, Baghlingampalli Hyderabad. C/o. D.No.47-10-7, Near Diamond Park, DwarakaNagar, Visakhapatnam
R-3: The Visakhapatnam Co-Operative Building Society Ltd. Rep. by its President, D.No. 47-10-7, Near Diamond Park, Dwarakanagar, Visakhapatnam.
R-6: Shogum Constructions, VUDA Colony approach Road, China Mushidiwada Village, Pendurthy Mandal, Visakhapatnam.
R-7: Keerthana Developers, Rest-do-
R-8: Terapalli Surya Rao, R/at D.No.7-66, Kranthi Nagar, China Mushidiwada, Visakhapatnam.
R-9: Sri Koneti Srinivas, C/o. Siva Rama Krishnayya, Aditya Nagar Pendurthy Village, Visakhapatnam.
R-11: Sri Ravi Veera Raghavayya, C/o. Tempeny Back side, CBM Compound, Visakhapatnam.
R-12: Sri Mulagaleti Suryanarayana, C/o. Matta Babu Rao, Satyanarayana Puram, China Mushidiwada, Visakhapatnam.
R-13: Sri Patnayakuni Venkata Vijaya, C/o. Rest-do-
R-17: Sri Gorle Appa Rao, S/o. late Naidu, Near Maurya Theatre, Gopalapatnam, Visakhapatnam.

Whereas the above named petitioner filed the above I.A.1335/2022 for set aside the dismissal order dated 02-04-2019 and restore the suit. The said IA stands posted to 01-08-2025 for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 01-08-2025 at 10:30 A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
L.S. NAIDU, Advocate
Visakhapatnam. Cell: 9440662442

ఆనందరాజు సేవలు చిరస్మరణీయం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పారిశ్రామిక వేత్త, రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకులు వేగేశ్న ఆనందరాజు(67) సంతాప సభను బుధవారం నగరంలోని వాల్తేర్ క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు ఆనందరాజు చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలు, సేవానిరతి, దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్‌రాజు, బొత్స సత్యనారాయణ, పెన్మెత్స సురేష్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, వైకాపా జిల్లా అధ్యక్షుడు కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆనందరాజు చిత్రపటం వద్ద నివాళి అర్పించిన మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, తదితరులు

కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తదితరులు

అశోక్ గజపతిరాజుతో మర్యాదపూర్వక కలయిక

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజును స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆయనకు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

ఐక్యంగా పని చేస్తే లాభాలు

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: విశాఖ భెల్ యూనిట్‌ను బుధవారం భెల్ ఛైర్మన్ సదాశివమూర్తి సందర్శించారు. తొలుత కర్మాగారం ఉన్నతాధికారులతో సమావేశమై ఉత్పత్తి, ఇతర అంశాలపై ఆరా తీశారు. పలు విభాగాలను పరిశీలించి, కార్మికులతో మాట్లాడారు. సంస్థకు వర్క్ ఆర్డర్లు వస్తున్నాయన్నారు... అందరూ ఐక్యంగా పని చేస్తే, లాభాలు తీసుకురావచ్చని ఆయన సూచించారు. అనంతరం వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు ఛైర్మన్‌ను కలిసి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఉన్నతాధికారులు గోరేశంకర్, ఎస్.లీలా, గుర్నాథ్, సంఘం నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

భెల్ ఛైర్మన్ సదాశివమూర్తిని సత్కరిస్తున్న కార్మిక ప్రతినిధులు

మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధాసాగర్, చిత్రంలో ఇతర అధికారులు

'మెట్రో ప్రాజెక్ట్'పై ప్రజాభిప్రాయ సేకరణ

గాజువాక, గోపాలపట్నం, న్యూస్‌టుడే: విశాఖ మెట్రోరైలు ప్రాజెక్టు ఫేజ్-1 నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు సంబంధించి బుధవారం గాజువాక జోనల్ కార్యాలయంలో, 52వ వార్డు శాంతినగర్ సామాజిక భవనంలో వేర్వేరుగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ నుంచి గాజువాక, ఎన్ఏడీ కూడలి మీదుగా మధురవాడ శివారు వరకు 46.23 కిలోమీటర్ల పొడవైన మార్గంలో మూడు కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కారణంగా రహదారికి ఇరువైపులా ఉన్న పలు గృహ, వ్యాపార, నివాసాల తొలగింపుపై ఉన్నందున మెట్రో రైల్ భూ సేకరణ విభాగం ఎస్‌డీసీ ఎస్.సుధాసాగర్ అభిప్రాయ సేకరణ చేపట్టారు. ★ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాజువాక, చినగంట్యాడ, వడ్లపూడి, శ్రీనగర్, పాతగాజువాక, మింది, తుంగ్లాం, అక్కిరెడ్డిపాలెం, ఎన్ఏడీ, బుచ్చిరాజుపాలెం, మర్రిపాలెం, కప్పరాడ తదితర ప్రాంతాల్లో స్థల యజమానులు, వ్యాపారులు సహకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గాజువాక, గోపాలపట్నంతో పాటు గురుద్వారా, సంపత్‌వినాయగర్, పూర్ణమార్కెట్ ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నామన్నారు. సామాజిక ప్రభావ అంచనా నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందిస్తామని చెప్పారు. బాధితులకు చట్ట ప్రకారం పరిహారం, ఆర్‌ఆర్ ప్యాకేజీ లభిస్తుందన్నారు. ★ ఆయా కార్యక్రమాల్లో 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, సియా టీమ్ పర్యావరణ, సామాజిక నిపుణులు ఎ.మాధవరెడ్డి, పి.దేవరాజు, డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి, గాజువాక తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్వేయర్ శ్రీనుబాబు, ఆర్ఐ మురళీకృష్ణ, మెట్రో ప్రాజెక్టు ఇంజినీర్లు, సిబ్బంది, భూ బాధితులు, ప్రజలు పాల్గొన్నారు.

హాజరైన వ్యాపారులు, స్థల యజమానులు

ఇగ్నోలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులతో పాటు ఇతర ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. మరిన్ని వివరాల కోసం ignouadmission.samarth.edu.in వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

'పార్టీ ఫిరాయింపు'పై నోటీసులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ పూర్వ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాసం నేపథ్యంలో కొందరు వైకాపా కార్పొరేటర్లు పార్టీ మారారు. వారికి బుధవారం కలెక్టర్, ఎన్నికల ఎంఎన్.హరేంధిరప్రసాద్ నోటీసులు జారీ చేశారు. వారంలోగా సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. మేయర్‌పై అవిశ్వాసం సందర్భంగా 27 మంది కార్పొరేటర్లు వైకాపా విప్‌ను ధిక్కరిస్తూ మేయర్ హరి వెంకట కుమారిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా చేతులు ఎత్తారు. అలాంటి వారిపై చర్యలు చేపట్టాలని వైకాపా నాయకులు గతంలోనే కలెక్టర్‌ను కలిసి వినతి సమర్పించారు. స్పందించిన కలెక్టర్ 27 మంది కార్పొరేటర్లకు నోటీసులు జారీ చేశారు.

భద్రతా ప్రమాణాలపై అవగాహన

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఐఎన్ఎస్ డేగా, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అత్యవసర మాక్‌డ్రిల్ నిర్వహించారు. అత్యవసర సమయంలో విమానాల ల్యాండింగ్‌కు భద్రతా సిబ్బంది చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో వివిధ విమాన సంస్థల సిబ్బంది, హ్యాండ్లింగ్ సర్వీసెస్, జీవీఎంసీ, ఏపీహెచ్ఓ, ఎన్‌డీఆర్ఎఫ్, సివిల్ డిఫెన్స్, రెవెన్యూ, సేఫ్టీ, ఫైర్ అండ్ రెస్క్యూ, పోలీసులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న విమానాశ్రయం అధికారులు

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
S.O.P.16/2025

IN THE MATTER OF SUCCESSION CERTIFICATE TO THE ESTATE OF SRI LATE GANTI KAMESWARA RAO S/o. LATE GANTI SATYANARAYANA

BETWEEN:
1. Ganti Syamala Devi, D/o Late Ganti Satyanarayana, aged 71 years, residing at Door No. 04-147/8/2, Ajantha Park Colony, R.R Venkatapuram, Gopalapatnam, Visakhapatnam-530029.
2. Ganti Prabhakar, S/o Late Ganti Satyanarayana, aged 68 years, residing at Door No.04-147/8/2, Ajantha Park Colony, R.R Venkatapuram, Gopalapatnam, Visakhapatnam-530029.
3. Ganti Arun Kumar, S/o Late Ganti Satyanarayana, aged 56 years, residing at Door No. 04-147/8/2, Ajantha Park Colony, R.R Venkatapuram, Gopalapatnam, Visakhapatnam-530029.
...PETITIONERS

AND:
Pioneer Power Ltd.. Represented by its Director (Finance) having its registered office at 705, Lakshmi Nivas, Road No.3 Banjara Hills, Hyderabad-500034 and having its Works Unit at APIIC Industrial park, G Koduru, Makavarapupalem (M) Visakhapatnam District.
...RESPONDENT

GENERAL NOTICE

Please take notice the above matter was filed by petitioners, for grant of succession certificate in their favour concerning death benefits amounting to Rs.10,80,129/- belonging to Sri (late) Ganti Kameswara Rao held by the Respondent.

In this regard, whoever has objections should appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the matter on 11-08-2025 at 10:30 am and in default of any such appearance, the matter shall be heard and determined accordingly.

P.NARAYANA MURTHY
Advocate
Door No.50-48-15/6, Flat No.SF-1
P&T Colony, Seethammadhara
Visakhapatnam-13. 9246610988.
Visakhapatnam
Dt:17-07-2025

స్థలాల కబ్జాపై ఆందోళన

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు వుడానగర్ ఫేజ్-6 పార్కు స్థలం కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మురళీధర్‌రెడ్డి, మల్లికార్జునరావు, తదితరులు ఆరోపించారు. బుధవారం వారు పార్కు స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. "2002లో వుడా లేఅవుట్‌లో 300 మంది స్థలాలు కొనుగోలు చేయగా, సామాజిక అవసరాలు, పార్కు కోసం 2.10 ఎకరాలు కేటాయించారు. ఏళ్ల నుంచి ఖాళీగా ఉండడంతో కొంత స్థలం ఆక్రమించి భవనం నిర్మించారు. మిగిలిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు లేఅవుట్ వేసి విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్కు స్థలంలో రహదారి వేసేందుకు ప్రైవేటు వ్యక్తులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా.. జోనల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి" అని వారు కోరారు. కాలనీ సంఘం ప్రతినిధులు బి.బాలాజీ, కె.శ్రీనివాస్, ఏవీజే.గోపాల్, శ్రీధర్‌వర్మ, కుమార్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

వుడానగర్ ఫేజ్-6 పార్కులో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

వివరాలు వెల్లడిస్తున్న కైలాస్‌నగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

స్థలాల్లోకి వెళ్తుంటే అడ్డగిస్తున్నారు

గాజువాక, న్యూస్‌టుడే : తమ పేరిట ఉన్న స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూర్మన్నపాలెం సమీప కైలాస్‌నగర్ లేఅవుట్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బుధవారం అసోసియేషన్ సభ్యులు గాజువాక ఎస్టీబీ కాన్ఫరెన్స్‌హాల్లో విలేకరుల సమావేశం వివరాలు వెల్లడించారు. ఆ వివరాలు.. "1982లో సర్వే నెంబర్ 60-3లో 29 మంది దఫదఫాలుగా స్థలాలను కొనుగోలు చేశాం. నగరానికి చెందిన ఓ నాయకుడు స్థలాలను ఆక్రమించగా, కోర్టును ఆశ్రయించాం. కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినా.. స్థలాల్లోకి వెళ్తుంటే పోలీసులతో అడ్డగిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయాలి' ' అని వారు కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు కె.లక్ష్మి, కృష్ణ, మాధవి, జగదీశ్‌బాబు, సత్యనారాయణ, భవానీరెడ్డి పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి టీ మాస్టర్ మృతి

ఎ. శ్రీవర్ధన సింగ్ (పాతచిత్రం)

పెందుర్తి, న్యూస్‌టుడే: టీ మాస్టర్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు భవనం మొదటి అంతస్తు పైనుంచి కిందపడి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి సుజాతనగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ సనత్‌నగర్‌కు చెందిన ఎ.శ్రీవర్ధన సింగ్(58) నెల రోజుల క్రితం సుజాతనగర్‌లోని ఓ కేఫ్‌లో టీ మాస్టర్‌గా పనికి చేరాడు. కేఫ్‌లో పని చేసే సిబ్బందికి యజమాని సమకూర్చిన బహుళ అంతస్తుల భవనం మొదటి ఫ్లోర్‌లోని ఓ ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం శ్రీవర్ధన్ మేడ పైనుంచి పడిపోయినట్లు వాచ్‌మెన్ యజమానికి తెలియజేశాడు. 108కు సమాచారం అందించగా వైద్య సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేఫ్ యజమాని గొరపల్లి సన్యాసిరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్, ఎస్సై స్వామినాయుడు సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని కేజీహెచ్ శవాగారంలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడిపోయినట్లు ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలిపారు.

నిందితుడికి జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి మూడేళ్ల కారాగార శిక్షతో పాటు రూ.1.50 లక్షల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) ప్రత్యేక న్యాయమూర్తి పి.మంగాకుమారి తీర్పు ఇచ్చారు. నిందితుడు చెల్లించే జరిమానాలో రూ.1.25లక్షలను బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు. బుధవారం పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన కేసు వివరాలివి. 2021లో నిందితుడు ఈ.సూర్యప్రకాష్(19) ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ, స్థానిక కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదివేవాడు. అప్పట్లోనే స్థానికంగా ఉండే అయిదో తరగతి బాలిక(10)పై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక రౌడీషీటర్ బలవన్మరణం

కె.గుణశేఖర్ (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: ఆర్థికంగా ఇబ్బందులు రావడం, మద్యానికి బానిసవ్వడంతో మనస్తాపం చెంది రౌడీషీటర్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన కంచరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధి ఐ.టి.ఐ కూడలి తుమ్మడపాలెం వద్ద చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొలాటి గుణశేఖర్(26) రౌడీషీటర్. ఓ మహిళతో కలిసి మూడేళ్లగా ఓ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. గుణశేఖర్ కొన్ని రోజులు ఆటో నడిపి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై, పలువురు వద్ద అప్పులు చేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. మహిళకు, గుణశేఖర్‌కు మధ్య మంగళవారం రాత్రి వాగ్వాదం జరిగింది. అనంతరం వీరిద్దరూ వేర్వేరు గదుల్లో నిద్రించారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఆ మహిళ కిటికీలో నుంచి చూడగా గుణశేఖర్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఉన్నాడు. వెంటనే స్థానికుల సహాయంతో తలుపులు విరగ్గొట్టి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుణశేఖర్ మూడు రోజుల క్రితం మద్యం తాగి రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని ఆ సమయంలో బంధువులు చూసి వెంటనే ఇంటికి తీసుకొని వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సీఐ కె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన గుణశేఖర్, అతనితో ఉంటున్న మహిళ ఇద్దరిపైనా కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. వీరిద్దరూ గంజాయి, హత్య కేసులో ముద్దాయిలుగా ఉండటంతో కొన్ని రోజులు క్రితమే వీరిపై రౌడీషీట్ తెరిచారు.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు విశాఖపట్నం: హోటల్ దక్షాయణి, రైల్వే స్టేషన్ రోడ్డు, చావుల మదుం జంక్షన్ వద్ద, ప్రతినెల 5, 19 తేదీల్లో మందులు.

JOBS

Urgent Rq. Female Front Office Executive experience in computer application at Yendada, Vizag. ✆ 8977458444.

Well Established ISO Company Required: Deputy Managers, Managers. Retired / VRS in Govt / Pvt. Housewives, Rush Immediately. 9848889021, 9701014777.

Wanted Estd. Org. req. the following candidates for Vizag SFS Branch. (1) A.G.M's (M/F) - 10 Nos. Age: 30 yrs & above. Good Admn. skills. Priority given to the Retd. Gaz. Officer & above cader. State & Central Govt. in any public & pvt. sectors. Yrly Package: 12 Lacs. (2) Chief Managers: (M/F) - 10 Posts. Age: 30 Yrs & above. Full / Part Time. Any Degree with good public relations. Retd. / VRS / Army / LIC & also Housewives. Yrly Pack: 7 Lacs. Int on: 17th & 18th. Cont: Subbalakshmi Akella, M.A. ✆ 8885782299.

WANTED STAFF
SALES GIRLS AND BOYS
well experienced in silver counter sales
Age: 25 to 40 years
Salary: 15,000 to 25,000/-
ANNAPURNA SILVER PALACE
B.C. ROAD, NEW GAJUWAKA
Ph: 9391919251

EENADU e Classifieds

SIP (P) Ltd. లో నూతన ప్రాజెక్ట్‌ల నందు పనిచేయుటకు *Sr. మేనేజర్స్ (M/F)-5, *చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్ (M/F)-10, *డిజిటల్ మార్కెటింగ్ స్టాఫ్ (F)-2. అర్హత: 30 సం॥లుపైన. స్టేట్, సెంట్రల్ & ప్రైవేట్ (Retd./ VRS) బ్యాంక్, ఇన్సూరెన్స్, ఎడ్యుకేషన్ & IT సెక్టార్స్ నందు వర్క్ చేసినవారికి ప్రాధాన్యత. జీతభత్యాలు ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. సంప్రదించండి. 9293740408.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, ఈవెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 9985209038.

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, all (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal: 18-25k, Age:35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

* **లేడీ** ఆఫీసు ఇన్‌ఛార్జి- 1, Qlf: డిగ్రీ, వయస్సు: 30 సం॥లపైన శాలరీ- 15 వేలు. * లేడీ రిసెప్షనిస్ట్-2, Qlf: 10th, శాలరీ- 9 వేలు. నో టార్గెట్స్, నో ఫీల్డ్ వర్క్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. Ph: 9121351451.

FACULTY/ TEACHERS

Wanted 5th & 6th Maths (EM) Full Time Teacher. Contact Wonworld School, 4-47-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 8235123123.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అంతరిక్ష రంగంలో 'ఇస్రో' గణనీయ ప్రగతి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అంతరిక్ష రంగంలో ఇస్రో గణనీయ ప్రగతి సాధించిందని ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష విభాగం కార్యదర్శి డాక్టర్ వి.నారాయణన్ పేర్కొన్నారు. ముఖ్యంగా అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించి 9 అంశాల్లో ప్రపంచ రికార్డు నెలకొల్పామన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇస్రో ఇప్పటి వరకు 101 అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. 35 దేశాలకు సంబంధించి 434కు పైగా ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించిందన్నారు. జీ-20 దేశాలకు ప్రత్యేక ఉపగ్రహాన్ని 70 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిస్తున్నామన్నారు. భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షం నుంచి సురక్షితంగా తిరిగి రావడానికి తీసుకున్న జాగ్రత్తలను వివరించారు. ఇస్రో సహకారంతో వాతావరణం, ఆహారభద్రత, దేశరక్షణ, మత్స్య సంపద ఉనికి, అడవుల సంరక్షణ, టెలీ ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థ సమర్థంగా పని చేస్తున్నాయన్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు సైతం ఇస్రో సహకారం అందించిందన్నారు. ఇస్రో, నాసా సంయుక్తంగా పని చేయడంతో ఇతర దేశాలు అంతరిక్ష సాంకేతిక సహకారాన్ని ఆశిస్తున్నాయన్నారు. చంద్రయాన్-3 విజయవంతానికి అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. విద్యా సంస్థలతో కలిసి పని చేయడానికి ఇస్రో సిద్ధంగా ఉందని.. ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల ద్వారా ఆసక్తి గల పరిశోధకులను ప్రోత్సహిస్తామన్నారు. ★ ఇస్రో సాధిస్తున్న ప్రగతి దేశానికి గర్వకారణమని వర్సిటీ వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా అభివర్ణించారు. గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ్, ప్రో-వీసీ ఆచార్య వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.



ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్‌తో వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా, తదితరులు

కొరాపుట్ వరకే కిరండూల్ రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ నుంచి కిరండూల్ వెళ్లాల్సిన పలు రైళ్లను కొరాపుట్‌లో నిలిపేయడంతో పాటు, అక్కడ నుంచే తిరుగు ప్రయాణం సాగించేలా మార్పు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ★ ఈనెల 18 వరకు విశాఖ- కిరండూల్ (18515), 19 వరకు కిరండూల్- విశాఖ(18516), ఈనెల 17, 18 తేదీల్లో విశాఖ- కిరండూల్- విశాఖ (58501-58502), జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448), 17న హావ్‌డా- జగదల్‌పూర్ (18005), భువనేశ్వర్- జగదల్‌పూర్ (18447), 18, 19 తేదీల్లో జగదల్‌పూర్- హావ్‌డా (18006) రైళ్లు కొరాపుట్‌లో నిలిచిపోవడంతో పాటు, తిరిగి అక్కడి నుంచే బయలుదేరుతాయన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	83	73
లైవ్	105	93
డ్రెస్‌డ్	152	156
స్కిన్‌లెస్	173	166

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తి, న్యూస్‌టుడే
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **సూపర్ మ్యాన్ (2డీ తెలుగు)**
స్క్రీన్-2 - **ఓ భామ.. అయ్యో రామ**

పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్‌గా సింహాచలంనాయుడు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ(పీఏసీఎస్) ఛైర్మన్‌గా జనసేన సీనియర్ నాయకుడు అయితి సింహాచలం నాయుడుని ఎంపిక చేస్తూ వ్యవసాయ, సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లుగా సిరికి అవతారం, ఉగ్గిన అచ్చిబాబును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు సింహాచలంనాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

నగదు లెక్కిస్తున్న సిబ్బంది

వెంకన్న ఆదాయం రూ.6.25 లక్షలు

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి ఆలయంలో బుధవారం హుండీ ఆదాయాన్ని ఈవో నీలిమ, పర్యవేక్షణాధికారి పీఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో సిబ్బంది లెక్కించారు. భక్తులు కానుకల రూపంలో రూ.6,25,541 నగదు సమర్పించినట్లు ఈవో తెలిపారు. ఈ ఆదాయం 90 రోజులకు సంబంధించినదిగా తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణానగర్ శ్మశానవాటిక ఎదురుగా బీఆర్టీఎస్ రహదారిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన గోతులు ప్రమాదకరంగా మారాయి. - నాగరాజు, కృష్ణానగర్, ✓:సంబంధిత అధికారులకు విషయాన్ని తెలియజేసి సమస్యను పరిష్కరిస్తాం. - హేమవతి, జేడీ, జోన్-8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ ఉపకేంద్రం కూడలి వద్ద రహదారి రాళ్లతేలడంతో పాటు ధూళి ఎగిరి కళ్లల్లో పడుతోంది. తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాం. - రవి, పరవాడ, ✓: రహదారి మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపడతాం. - ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ

?: అనకాపల్లి- ఆనందపురం నుంచి దేవీపురం ఆలయానికి వెళ్లే రహదారి మరమ్మతులకు గురవ్వడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. - భక్తులు దేవీపురం, ✓: మండల సమావేశంలో చర్చించి రహదారిని బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - హరిణి, ఏఈ, పంచాయతీరాజ్, సబ్బవరం.

?: సబ్బవరం గంగిరెడ్ల కాలనీలో రోడ్డును ఆనుకుని వ్యర్థాలు పేరుకుపోవడంతో వర్షాల కారణంగా కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు, గంగిరెడ్ల కాలనీ, ✓: వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. - వై. రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం.

నూతన భవనాలు నిర్మించనున్న స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి

బీసీ సంక్షేమ అధికారిణి వసతిగృహాల సందర్శన

ఈనాడు కథనానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధి మెట్టపాలెం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి సందర్శించారు. వసతి గృహంలోని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 12న 'వసతి గృహంలో సమస్యల మోత' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి ఆమె స్పందించారు. వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. నూతన భవనాల నిర్మాణానికి ఎన్టీపీసీ యాజమాన్యం సీఎస్ఆర్ కింద రూ.50లక్షలు మంజూరు చేసిందని, పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతామన్నారు. నాలుగు నెలల్లో వసతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట వార్డెన్ రజని ఉన్నారు.

ఉద్యానం.. అధ్వానం..

ఆటవస్తువుల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండల కేంద్రం సంతబయలు కోనాంకు సమీపంలో నిర్మించిన ఉద్యానవనం అధ్వానంగా మారింది. నిర్వహణ లేకపోవడంతో పార్కు లోపల పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగి అడవిని తలపిస్తోంది. ఆట వస్తువులు, బెంచీలు తదితర సామగ్రి తుప్పుపట్టిపోయాయి. పరవాడ పార్మాసిటీలోని లుపిన్ ఫార్మా సంస్థ సీఎస్ఆర్ నిధులు వెచ్చించి రూ.25 లక్షలతో 2019లో పార్కును నిర్మించి వినియోగంలోకి తీసుకొచ్చింది. అనంతరం నిర్వహణను పంచాయతీకి అప్పగించారు.

ఇవీ సమస్యలు..

★ చుట్టుపక్కల కాలనీ వాసులు ఉదయం సాయంత్రం వేళల్లో ఇక్కడి పార్కులో వాకింగ్ చేస్తూ సేదతీరేవారు. ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో సాయంత్రం వేళల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొచ్చేవారు. గతకొన్నేళ్లుగా పంచాయతీ పాలకవర్గం పార్కు పట్ల నిర్లక్ష్యం వహించడంతో నిరుపయోగంగా మారింది.

అధ్వానంగా వాకింగ్ ట్రాక్

★ పార్కులోపల ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదు. బెంచీలు, ఆట వస్తువులు తుప్పుపట్టడంతో వినియోగించడానికి వీలులేకుండా పోయాయి. వాకింగ్ ట్రాక్‌లో పిచ్చి మొక్కలు పెరగడంతో స్థానికులు వాకింగ్ చేసేందుకు రావడం మానేశారు. సందర్శకుల తాకిడి లేకపోవడంతో పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పార్కును శుభ్రం చేయించి వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నాయక్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పార్కును త్వరలోనే శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

కూటమితోనే రాష్ట్రంలో అభివృద్ధి

ర్యాలీలో పాల్గొన్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితరులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని బోదువలస, అయ్యన్నపాలెం, గుల్లేపల్లి, అసకపల్లి, గొల్లలపాలెం గ్రామాల్లో బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. అనంతరం వంద శాతం కార్యక్రమాన్ని పూర్తి చేసిన బూత్ ఇన్‌ఛార్జులు ఎల్పీ నాయుడు, నక్క ఈశ్వరరావు, గవర హరికుమార్, వద్దాది గౌతమ్, కర్రి ప్రసన్నకుమార్‌లను సత్కరించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెదేపా ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి భర్నికాన సాయినాథరావు, మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, గండి వంశీదీప్, కరణం రామునాయుడు, దాసరి వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, బొండా రాజు, కల్యాణ్‌రాజ్, మహిళలు పాల్గొన్నారు.

★ నారపాడు, బల్లిపాలెంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి భర్నికాన సాయినాథరావు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వివరించి కరపత్రాలు అందజేశారు. తెదేపా కార్యకర్తలు కె.గోవింద్, జొన్నాడ రాజేష్, తాతారావు, రొంగలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని 77వవార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు అన్నారు. వార్డు పరిధి చేపలపాలెంలో బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రం పురోభివృద్ధి చెందుతోందన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల నగేశ్, కాకి నారాయణ, పోలవరపు అప్పారావు, వేణు, వీర్రాజు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..!

చినపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వ వార్డు పరిధి పిట్టవానిపాలెం నుంచి ఇస్లాంపేట వెళ్లే మార్గంలో పెదపాలెం వద్ద ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న కల్వర్టు రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. పరిసర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ప్రాంతం వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా గెడ్డలో పడిపోయే ప్రమాదముందని భయాందోళన చెందుతున్నారు. వర్షాల సమయంలో రహదారిపై నీరు పారుతుండటంతో కల్వర్టును గుర్తించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రక్షణ గోడలు లేని కల్వర్టు

బకాయిలు చెల్లించాలని నిరసన

పరవాడ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కూలీల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. తానాం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన చేపట్టారు. గత 6 వారాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రతి వారం వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏడాదికి 200 పనిదినాలు కల్పించి రోజుకి రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. నిరసనలో సీఐటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉపాధి కూలీలు

పరిశుభ్రతపై అవగాహన

పురుషోత్తపురం(పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని 95వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్ పేర్కొన్నారు. పురుషోత్తపురంలోని మహతి పాఠశాలలో ప్రిన్సిపల్ వంశీమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రత, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై బుధవారం అవగాహన కల్పించారు. వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. వార్డు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్, తదితరులు

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: నాయకత్వ లక్షణాలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులు విద్యాదశ నుంచి వాటిని అలవరుచుకోవాలని పెందుర్తి ఎస్సై భాస్కరరావు పేర్కొన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వరూప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు ఎంపికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న పెందుర్తి ఎస్సై భాస్కరరావు

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఏఆర్ చైతన్య అధ్యక్షతన విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమానికి సీఈవో జ్యోతి, డీన్ రమాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

చినముషిడివాడ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో..

ఏడాది పాలనలో రూ.229 కోట్లతో అభివృద్ధి

పినగాడి(పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో నియోజకవర్గంలో రూ.229 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తెలిపారు. పినగాడి పంచాయతీ కోట్నివానిపాలెంలో రూ.1.50 కోట్లతో చేపట్టిన రోడ్లు, కాలువలు, తాగునీటి పథకాలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏడాది పాలనలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకతాటిపై నడిపిస్తోందన్నారు. భవిష్యత్తులో పెందుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కూటమి నాయకుల్లో మనస్పర్థలు ఉన్నాయని కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తవమని ఎమ్మెల్యే రమేశ్‌బాబు స్పష్టం చేశారు. నాయకులంతా ఐక్యంగా ఉన్నామని, తెదేపా నాయకులు బైలపూడి హరగోపాల్ ఆధ్వర్యంలో పినగాడిలో రూ.కోటిన్నర నిధులతో అభివృద్ధి పనులు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుండు అప్పలరాజు, పంచాయతీ రాజ్ డీఈ పీవీ రమణమూర్తి, ఏఈ లక్ష్మణరావు, నియోజకవర్గం భాజపా కన్వీనర్ గొర్లె రామునాయుడు, తెదేపా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కరక దేముడు, కొరుపోలు రామునాయుడు, ఇందల రమణ, అయితి సింహాచలం నాయుడు, పిళ్లా జగన్‌మోహన్ పాత్రుడు, బి.రామగోవిందు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

ఆలోచనలు అంకురాలుగా మారాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆలోచనలను అంకురాలుగా మార్చి వ్యవస్థాపకులుగా మారేందుకు అధ్యాపకులు ప్రోత్సహించాలని అహబౌన మెకట్రానిక్స్ సంస్థ వ్యవస్థాపక సంచాలకుడు ఎన్.వేణుగోపాల్ పేర్కొన్నారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తుల రూపకల్పన చేసేలా అధ్యాపకులు ప్రయోగాత్మక బోధన చేయాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి వ్యవస్థాపకులుగా తయారుచేసేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు సూచనలిస్తున్న వేణుగోపాల్

రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయరహదారి లంకెలపాలెం కూడలిలో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీఐ మల్లికార్జునరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాహనాల వేగనియంత్రణకు కూడలికి 400మీటర్ల దూరంలో రెండువైపులా డ్రమ్ములు, స్టాపర్లు ఏర్పాటు చేసి వాటిపై రేడియం స్టిక్కర్లు, పరావర్తన సైన్ బోర్డులు పెట్టామన్నారు. వాహనాల వేగ నియంత్రణపై హైవే అథారిటీ అధికారులతో కలిసి మరిన్నిచర్యలు చేపట్టి లంకెలపాలెం కూడలిని ప్రమాదరహిత కూడలిగా తీర్చిదిద్దుతామన్నారు.

రహదారిపై ఉంచిన డ్రమ్ములు, స్టాపర్లు

మహిళలకు అండగా శక్తి యాప్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మహిళల భద్రతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మహాలక్ష్మి మాట్లాడారు. విద్యార్థినులు ఆపదలో ఉన్న సమయంలో 112నెంబరుకు కాల్ చేయాలని సూచించారు. మహిళల భద్రతకోసం శక్తి యాప్ అండగా నిలుస్తుందన్నారు. మత్తుపదార్థాలను విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. మహిళలు ఒంటిరిగా పయనించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అసభ్యకరంగా ఎవరు ప్రవర్తించినా తల్లిదండ్రులకు, అధ్యాపక సిబ్బందికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై మహాలక్ష్మి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: సమాజ హితాన్ని కోరే వారిలో విద్యార్థులు ముందుండాలని సబ్బవరం సీఐ ఆర్ చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. సబ్బవరం డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. రహదారి భద్రత, సైబర్ నేరాలు, చట్టాలు గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ సీతాలక్ష్మి సీఐను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ శంకర్, సత్యనారాయణ, రతన్‌ప్రకాష్, ఎంవీరామకృష్ణ, లెక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖరరావు, చిత్రంలో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తదితరులు

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కె.ఎన్.పాలెం (పరవాడ)న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి అన్నారు. కె.ఎన్.పాలెం సచివాలయంలో పట్టణ డ్వాక్రా గ్రూపుల ఆర్పీలకు బుధవారం ఆమె ట్యాబ్‌లు పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలకు పారదర్శకంగా సేవలను అందించడానికి ట్యాబ్‌లు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల అచ్చిలనాయుడు, కాకి బాబు, ఈర్ల సోము నాయుడు, పాల నగేశ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న కార్పొరేటర్ సూర్యకుమారి

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, MVP Colony Branch, Visakhapatnam**, I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. YEDLA VENKATA SURYAKUMARI** W/o Yedla Simhachalam, D/o Guvvala Sambasiva Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that piece and parcel of site measuring 19.5 Sq. yards or 16.30 sq. meters being an undivided and unspecified 1/16th share out of total extent of 357 Sq. yards along with a Flat bearing Flat No.203, d. No.2-10/21, assessment No.1086420093 with a total plinth area of 625 SFT (including common areas and balconies) in the first floor of SUNDAR NIVAS covered by S.No.153 of Chinamushidivada village situated at Sujatha Nagar within the limits of Greater Visakhapatnam Municipal Corporation, in the registration Sub-District of Pendurthi is measured and bounded by: **East:** House belongs to G Sanjeeva Rao and Road; **South:** Site belongs to Smt. Perrim Devi; **West:** Site belongs to Kanaru Subash, Kanuru Sridevi, Surapuneni Satish Kumar; **North:** Remaining site of vendor

Measurements:
East to West : 34 feet or 28.42 meters
North to South : 94.6 feet or 28.80 meters

Boundaries of Flat No.203 in the first floor:
East: Open space; **South:** Flat No.204; **West:** Open space; **North:** Flat No.202

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar,
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam
Dt.15.07.2025
Mobile No.98851 66648
Email: sreenivaskoduri@gmail.com

నిద్రకు పళ్లెమైనా.. పట్టుపరుపైనా ఒక్కటే..

ఈ చిత్రం చూస్తే ఆకలి రుచి ఎరుగదు.. నిద్ర సుఖమెరగదు.. అనే సామెత గుర్తొస్తుంటుంది. విశాఖ నగర పరిధి వేపగుంటలోని ఓ కాలనీలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వచ్చిన వంట మనిషి పని అంతా అయిపోయిన తర్వాత ఓ చెట్టు కింద కాసేపు ఇలా పెద్ద పళ్లెంలో హాయిగా నిద్రపోయింది. ఇది చూసిన వారంతా నిద్రకు పళ్లెమైనా.. పట్టుపరుపైనా ఒక్కటే అని అంటూ చిత్రాలు తీసుకున్నారు.- **న్యూస్‌టుడే, వేపగుంట**

అవీ ఇవీ

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెందుర్తి, న్యూస్‌టుడే: చినముషిడివాడ, శ్రమశక్తినగర్ ఫీడర్లలో మరమ్మతులు నిర్వహించనున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈఈ బి.సింహాచలం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఈఎస్ లేఅవుట్, పార్వతీ నగర్, బంగారమ్మ కాలనీ, ఘంటసాల కళామందిర్, చలమాజీ అపార్టుమెంట్లు, ఎఫ్‌సీఐ గోదాము ఏరియా, శ్రమశక్తినగర్ చివరి బస్టాప్ ప్రాంతం, ద్రోణంరాజునగర్, ఎస్సీ బీసీ కాలనీ, అశోక్‌నగర్, సత్యానగర్, సాయినగర్, చిన్నయ్య కాలనీ, చినముషిడివాడ పాత ఊరు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం పెదముషిడివాడ ఉపకేంద్రంలో పనులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పెదముషిడివాడ, మార్కండేయనగర్‌కాలనీ, కన్నూరు, మంత్రిపాలెం, లంకెలపాలెం, వినాయకనగర్, గంజిపేట, శ్రీరామ్‌నగర్‌కాలనీ, గండిరెడ్ల కాలనీ తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదని వెల్లడించారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

లంకెలపాలెం(పరవాడ)న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును బుధవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ప్రారంభించారు. మంచినీటి సమస్య పరిష్కారానికి పాటుపడినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామారావు, సన్యాసిరాజు, నాయుడు, గంగాధర్, అప్పారావు, దేముడు పాల్గొన్నారు.

శాకంబరిగా ముత్యమాంబ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ముత్యమాంబ అమ్మవారిని బుధవారం 51 రకాల కూరగాయలతో శాకంబరి దేవిగా అలంకరించారు. గురువారం రాత్రివరకు అమ్మవారు శాకంబరి దేవిగా దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ తెలిపింది. అలంకరణకు ఉపయోగించిన కూరగాయలను పూజలు అనంతరం శుక్రవారం భక్తులకు అమ్మవారి ప్రసాదంగా అందజేస్తామని అర్చకులు శేషాద్రిశర్మ తెలిపారు.

మరమ్మతులకు నోచుకోని మంచినీటి బోర్లు

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేస్తున్న మంచినీటిబోర్లు అనతికాలంలో మరమ్మతులకు గురై మూలకు చేరుతున్నాయి. వాటిని సకాలంలో బాగు చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బోర్లు కొన్నిచోట్ల వీధుల మధ్యలో ఉండటంతో రాకపోకలు సాగించే సమయంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బోర్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అనేకమార్లు మొరపెట్టుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రెండురోజుల క్రితం బీసీకాలనీలో తెదేపా నాయకులు 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యను తెలియజేశారు. ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, విరాట్‌నగర్, గొల్లనారాయణపురం, బంటాకాలనీ పరిసర ప్రాంతాల్లోని బోర్లకు మరమ్మతులు చేయడం, రోడ్డుకు అడ్డంగా ఉన్నవాటిని తొలగించడం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మరమ్మతులకు గురైన గవర జగ్గయ్యపాలెం మంచినీటి బోరు

పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు వినియోగించాలని టోక్యో మెట్రోపాలిటన్ వర్సిటీ, డామాస్కస్ కార్పొరేషన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామ అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక రచన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుగియామ అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు.

(c) eenadu

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ : ఓ భామ అయ్యో రామ
రాములమ్మ : వర్జిన్ బోయ్స్
తాత : కుబేర
సప్తగిరి: 3బీహెచ్‌కే

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కాం కోర్సులో కంప్యూటర్ అప్లికేషన్స్ పాఠ్యాంశాన్ని బోధించేందుకు అతిథి అధ్యాపకుని కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు పోస్టు గ్రాడ్యుయేషన్‌లో కంప్యూటర్ కోర్సును 55 శాతం పైబడి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ధ్రువపత్రాలతో ఈనెల 22న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరుకావాలని ప్రధానాచార్యులు డా.పి.సురేఖ వెల్లడించారు.

భీమిలి

నేటి నుంచి భీమిలి డైట్‌లో ధ్రువపత్రాల పరిశీలన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని డైట్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎల్ఈడీ) కోర్సు శిక్షణ కోసం డీసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను ఈనెల 17 నుంచి 22 వరకు పరిశీలన చేయనున్నారు. ఇందుకు ఆయా అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. కళాశాల ప్రాంగణంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధ్యాపక బృందం పరిశీలించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డి.సుధాకర్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక త్వరలో డీఎల్ఈడీ ప్రవేశాలు చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ఎన్జీఓస్ కాలనీ (మధురవాడ) అపార్ట్‌మెంట్ పరిసరాల్లో మురుగు రోడ్డుపైకి వస్తోంది. – కాలనీవాసులు ✓: త్వరలో కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: విజేత సూపర్‌మార్కెట్ (పీఎంపాలెం) ప్రధాన దారిపై తోపుడు బండ్లు పెట్టడంతో రాకపోకలకు అంతరాయంగా ఉంది. – పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: ఆర్టీవో లేఅవుట్ (సాగర్‌నగర్)లో డ్రైనేజీ వ్యవస్థ లేదు. – లక్ష్మి, సాగర్‌నగర్ ✓: త్వరలో కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: ఎంవీవీ అపార్ట్‌మెంట్ గేట్-2 ఉన్న 100 అడుగుల రహదారిలో విద్యుద్దీపాలు వెలగడం లేదు. – అపార్ట్‌మెంట్ వాసులు ✓: విద్యుద్దీపాలకు మరమ్మతులు చేపడతాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ

?: కార్‌షెడ్డు (పీఎంపాలెం) ఫుట్‌పాత్‌పై ఇనుప ఊచలు బయటికి రావడంతో ప్రమాదకరంగా ఉంది. – పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.– కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: శివాలయం (సాగర్‌నగర్) పరిసరాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – సాగర్‌నగర్ వాసులు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – కిశోర్, ఆరోగ్య అధికారి

బంగారు భవితకు బాటలు

జోన్-2లో పీ-4 అర్హుల గుర్తింపు పూర్తి

మధురవాడ, న్యూస్‌టుడే

పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం పీ-4 (పబ్లిక్-ప్రైవేటు-పీపుల్స్-పార్టనర్‌షిప్) విధానాన్ని తీసుకొచ్చింది. జీవీఎంసీ జోన్-2 పరిధిలో ఇప్పటికే ప్రత్యేక సర్వే ద్వారా గ్రామాలు, వార్డుల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించారు. దాతల భాగస్వామ్యంతో వారి సంక్షేమం, సమగ్రాభివృద్ధికి బాటలు వేసేందుకు 'బంగారు కుటుంబాలు - మార్గదర్శి'ని రూపొందించారు.

సమగ్ర నివేదికతో: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సచివాలయాల వారీగా బంగారు కుటుంబాలను అధికారులు ఎంపిక చేశారు. అర్హుల జాబితా, జీవన ప్రమాణాలు, చేయూతనిచ్చే అంశాలతో సమగ్ర నివేదిక రూపొందించారు. ఆసక్తి, అందుబాటులో ఉన్న మార్గదర్శకుల కోసం అన్వేషిస్తున్నారు. పరిశ్రమలు, వాణిజ్య సంస్థల నిర్వాహకులను చైతన్యపరుస్తున్నారు.

జడ్సీ కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో సర్వే చేపడుతున్న సిబ్బంది (పాతచిత్రం)

డబ్బే ప్రాతిపదిక కాదు: కుటుంబాలను దత్తత తీసుకోవడమంటే కేవలం డబ్బున్న వారికే పీ-4 కార్యక్రమం అనే భావన నెలకొంది. కేవలం ఆదుకోవటే కాకుండా విద్యార్థులకు నైపుణ్య కోర్సుల్లో శిక్షణ, ఉద్యోగార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి తగిన అవగాహన కల్పించడంతో పాటు మెరుగైన అవకాశాలు లభించేలా దిశానిర్దేశం చేయడం, స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాల కల్పన తదితరాలుంటాయి. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే జీవనోపాధికి మార్గాలు చూపించడం, వైద్య సేవలు వంటివి చేయొచ్చు. ఒక కుటుంబాన్ని తీసుకుని వారి పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించవచ్చు. గ్రామాలు, కాలనీలను సైతం దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం కూడా ఇందులో భాగమే. ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ★ జోన్-2 పరిధి 5 నుంచి 13 వార్డుల్లో 9,359 బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. ఆయా కుటుంబాల్లో మొత్తం 27 వేల మంది సభ్యులున్నట్లు అధికారులు ధ్రువీకరించారు.

సర్వే పూర్తి చేశాం: జోన్ పరిధిలో వార్డుల వారీగా పీ-4 సర్వే పూర్తి చేసి బంగారు కుటుంబాలు, సభ్యులను ఎంపిక చేశాం. ప్రభుత్వ సూచనల మేరకు వీరికి మార్గదర్శకులను అనుసంధానించడం జరుగుతుంది. జీవనోపాధిని మెరుగుపరచి పేదరికం నుంచి గట్టెక్కించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.
– కె.కనకమహాలక్ష్మి (జోన్–2, జెడ్సీ)

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పద్మనాభం, న్యూస్‌టుడే : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు మరింత చేరువ కావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రేవిడి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. బత్తిన కొండమ్మ అనే మహిళ తమకు వంట గ్యాస్ రాయితీ రావడం లేదని విన్నవించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో జరిగిన ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు కె.దామోదరరావు, కె.లీలావతి, కె.రమణ, పాండ్రంగి అప్పలనాయుడు, ఆవాల గంగరాజు, కర్రి రమణ, కెల్ల సురేష్ తదితరులున్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పేర్కొన్నారు. భీమిలి బోయివీధిలో బుధవారం తెదేపా ఆధ్వర్యంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొక్కిరి అప్పన్న, వాడమదుల సత్యారావు, నక్కిళ్ల పెద వెంకటేశ్వర రావు, కాసరపు నాగరాజు పాల్గొన్నారు.

ఎంఈవోకు యూటీఎఫ్ వినతి

జె.వీ.అగ్రహారం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ నాయకులు భీమిలి మండల విద్యాశాఖాధికారిణి ఎం.శివరాణిని బుధవారం కలిశారు. ఈ సందర్భంగా సంఘం భీమిలిశాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వీసు రిజిస్టార్లు అప్‌డేట్ చేయాలని, ఈఎల్, ప్రావిడెంట్ ఫండ్, ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), తదితర అంశాలను ఎంఈవో దృష్టికి తీసుకెళ్లామన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా

కొరాడలో పారిశుద్ధ్యంపై మహిళతో మాట్లాడుతున్న అధికారులు

పద్మనాభం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి ఎంపీవీ శ్రీనివాసరావు పద్మనాభం మండలంలో పర్యటించారు. కొరాడ, రెడ్డిపల్లి గ్రామాల్లో ఎస్ఏఎస్ఏ (స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర) పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్, సంపద సృష్టి కేంద్రాల పని తీరు తదితర అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో పి.మీనాకుమారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి నారు మడుల పరిశీలన

పద్మనాభం, న్యూస్‌టుడే: రసం పీల్చే పురుగులు నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వరి నారును కాపాడుకోవచ్చునని ఎలమంచిలి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కుమారి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం, రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి నారు మడులను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.వి.ఎస్.చలం తదితరులు పాల్గొన్నారు.

వరి నారు పొలాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త కుమారి

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీ అయిన ప్రధానోపాధ్యాయురాలు రోజామణి, వ్యాయామ ఉపాధ్యాయిని సత్యవతిలను బుధవారం సత్కరించారు. పాఠశాల ప్రగతికి వీరు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శివజ్యోతి, ఉపాధ్యాయులు పీవీ లక్ష్మి, బీమాబాయి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు కృషి

ఆనందపురం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. లొడగలవానిపేట పంచాయతీ పరిధిలో ఉన్న హెచ్‌పీ పెంట్రోల్ బంకులో అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బందికి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బంకులో ఉన్న అగ్నిమాపక యంత్రాల వినియోగం, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం ఎలా స్పందించాలి వంటి అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో బంకు నిర్వాహకులు పూడి రమేష్, అగ్నిమాపక సిబ్బంది చక్రవర్తి, రమేష్‌బాబు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

దుకాణాల తొలగింపు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఆరో వార్డు పరిధి తులసీనగర్ పార్కు ప్రహరీ పక్కన ఇటీవల ఏర్పాటు చేసిన మూడు దుకాణాలను (బడ్డీలను) బుధవారం జోన్-2 పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. అనధికారికంగా పెట్టిన బడ్డీలపై గత నెల 16న 'కొట్టు పెట్టు.. వసూళ్ల పట్టు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏసీపీ తిరుపతిరావు, టీపీఓ బాలరాజు ఆదేశాల మేరకు సచివాలయ కార్యదర్శి రోజా పర్యవేక్షణలో దుకాణాలను తొలగించారు.

స్పందనకు వందనం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు జోన్-3 డీఈ సింహచలంనాయుడు, ఏఈ జి.హరికుమార్ తెలిపారు. టి.నగరపాలెం, మజ్జివలస, సింగనబంద, నారాయణరాజుపేట, లక్ష్మీపురం పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలో తీగల కింద చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. శంభువానిపాలెం, బి-2 కాలనీ, బక్కన్నపాలెం, ఎన్టీఆర్ కాలనీ, లచ్చిరాజు లేఅవుట్, రైల్వే లేవుట్, పోలీసు బెటాలియన్(సీఆర్‌పీఎఫ్) తదితర చోట్ల సరఫరా నిలిపివేస్తామని జోన్-3 ఈఈ బి.సింహాచలంనాయుడు తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పద్మనాభం, న్యూస్‌టుడే: వెంకటాపురం గ్రామంలోని శ్రీరాముని ఆలయం మూడో వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం సీతారామ లక్ష్మణలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేవిడి, వెంకటాపురం, అన్నంపేట తదితర గ్రామస్థులు పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన చేపట్టారు. సర్పంచి కర్రి రమణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆవాల గంగరాజు నేతృత్వంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

పూజలందుకున్న స్వామి అమ్మవార్లు

గుర్తింపు కార్డుల పంపిణీ

తాటితూరు(తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం తాటితూరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు గుర్తింపు కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఇందుమతి మాట్లాడుతూ పాఠశాలలో పని చేస్తున్న నలుగురు ఉపాధ్యాయుల ఆర్థిక సాయంతో 65 మంది విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులను తయారు చేయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు కె.సన్యాసినాయుడు, ప్రతాప్‌కుమార్, పోతురాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐడీ కార్డులతో విద్యార్థులు

సింహాచలం దేవస్థానంలో వేలం పాటల నిర్వహణ

వేలం నిర్వహిస్తున్న అధికారులు, పాల్గొన్న పాటదారులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో వివిధ అంశాలకు సంబంధించి బుధవారం కొండ దిగువన కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం పాటలు జరిగాయి. ఏఈవోలు పి.జగ్గారావు, నరసింహరాజు, పర్యవేక్షకులు సత్య శ్రీనివాస్, పాలూరి నరసింగరావు, జూనియర్ సహాయకుడు కాశయ్య, దేవాదాయ శాఖ తరపున బండారు ప్రసాద్ పర్యవేక్షణలో వేలం పాట నిర్వహించారు. హెచ్చు పాటదారులు టెండర్లు, బహిరంగ వేలం ద్వారా దక్కించుకున్న పాటలు నిర్ణీత గడువు మేరకు వర్తిస్తాయని అధికారులు వెల్లడించారు. ★ సింహగిరిపైన, కొండ దిగువన బండ్లపై ఐస్‌క్రీమ్‌లు విక్రయించుకునే హక్కు - రూ.32,60,000 ★ సింహగిరిపై కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయం - రూ.72 లక్షలు ★ కొండ దిగువన గురువారం సంత ప్రాంగణంలో ఆశీలు వసూలు - రూ.1.13 లక్షలు ★ గోపాలపట్నం పెట్రోల్ బంకు దరి బుధవారం సంత ప్రదేశంలో ఆశీలు వసూలు, పార్కింగ్ ఫీజుల వసూలు - రూ.2.50 లక్షలు ★ కొండ దిగువన వరాహ పుష్కరిణి చెరువు వద్ద కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయానికి - రూ.5.50 లక్షలు ★ సింహాచలం ఉప దేవాలయాలు పైడితల్లమ్మ, బంగారమ్మ ఆలయాల వద్ద భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్లు, కొబ్బరి ముక్కలు పోగేసుకోవడానికి - రూ.5,06,566 ★ శ్రీనివాసనగర్‌లో దుకాణం నంబర్-1 నిర్వహణకు - రూ.6,609 ★ సింహగిరిపై రాజగోపురం ఎదురుగా భక్తులకు పోలరాయిడ్ ఫొటోలు తీయడానికి - రూ.32,90,000 ★ సింహగిరిపై భక్తుల చెప్పులు భద్రపరచుటకు - రూ.35,00,999 ★ సింహగిరిపై భక్తులు సమర్పించిన కొబ్బరి ముక్కలు తీసుకొనుటకు - రూ.91,90,999 ★ సింహగిరిపై భక్తులు సమర్పించే పాలు, నెయ్యి, బెల్లం వంటి సన్నిధి ఫలాలు తీసుకునేందుకు - రూ.5.59 లక్షలు ★ సింహగిరిపై కేశఖండనశాల వద్ద దుకాణాల నిర్వహణకు. దుకాణం నంబర్-4 రూ.33,116.. 5. రూ.28,126.. 6. రూ.21,500 ★ కొండ దిగువన పాత గోశాల వద్ద మామిడి, జీడి ఫలసాయం అనుభవానికి - రూ.66 వేలు

★ సింహగిరిపై పెళ్లి మండపాలు, పూల అలంకరణకు హక్కులు, కొండ దిగువన పురూరవ భవనంలో క్యాంటీన్-1, పెందుర్తి సర్వే సంఖ్య.269లోని వ్యవసాయ భూమి సాగు చేసుకునే హక్కులకు సంబంధించి వేలం పాటలు అధికారులు వాయిదా వేశారు. వేలం జరిగిన అంశాలకు సంబంధించి దేవస్థానం ఈవో అనుమతి మేరకు ఖరారు చేస్తామని వివరించారు.

కార్పెంటర్ మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ ప్రాంతంలో ఓ కార్పెంటర్ మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి వెలుగు చూసింది. సీఐ జి.బాలకృష్ణ తెలిపిన కథనం మేరకు.. మారికవలస రాజీవ్‌గృహకల్ప కాలనీ బ్లాక్ నెం-92, టీఎఫ్-8లో వరద గురుమూర్తి (40) ఒంటరిగా నివసిస్తున్నాడు. కార్పెంటర్ పనులు చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. ఎంత చెప్పినా వ్యసనాలకు దూరం కాకపోవడంతో నాలుగేళ్ల క్రితం భార్య విడిచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్నాడు. బుధవారం రాత్రి అతను నివసించే ఇంటి నుంచి దుర్వాసన రావడంతో పక్క ఫ్లాట్‌లో ఉన్నవారు తలుపు తెరచి చూడగా గురుమూర్తి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటం గమనించారు. సమాచారం అందుకున్న ఎస్సై డి.రాము ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు పూటుగా మద్యం తాగి నాలుగు రోజుల క్రితమే నిద్రలో చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తీర భద్రతపై మత్స్యకారులకు అవగాహన

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: రుషికొండ కోస్టల్ సెక్యూరిటీ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో తీర భద్రతపై బీచ్‌రోడ్డు పెద మంగమారిపేటలోని మత్స్యకారులకు స్థానిక ఫిష్‌ల్యాండింగ్ సెంటరు వద్ద బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీనివాస్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు, బోట్లు కనిపిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబరు 1093 లేదా 93929 14706, 9392 914716 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మెరైన్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు మురళి, గ్రామ కులపెద్ద వాసుపల్లి నూకరాజు, సొసైటీ ఛైర్మన్ జి.ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న మెరైన్ స్టేషన్ సీఐ, ఎస్ఐలు

విద్యుత్తు స్మార్ట్ మీటర్లతో ఆర్థిక భారం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్‌మీటర్లను బిగించడాన్ని నిరసిస్తూ సీపీఎం డివిజన్ కమిటీ చిట్టివలస కార్మికవాడలో బుధవారం ఆందోళన చేపట్టింది. కొత్తపేట నుంచి తగరపువలస కూడలి వరకూ ర్యాలీ చేశారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి గోడలపై స్టిక్కర్లను అంటించారు. డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అదానీ కంపెనీకి చెందిన ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లు బిగిస్తే పేదలపై తీవ్ర ఆర్థికభారం పడనుందన్నారు. నాయకులు ఎస్.అప్పలనాయుడు, బోనెల రాంబాయి, మంగశ్రీ, వెంకయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నరహరి సన్నిధిలో గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో ఆర్జిత సేవల్లో భాగంగా బుధవారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

సింహగిరిపై ఘనంగా కర్కాటక సంక్రమణ తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: కర్కాటక సంక్రమ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం సింహగిరిపై స్వామివారి తిరువీధి వేడుక ఘనంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని సుందరంగా అలంకరించి పల్లకీలో కొలువుదీర్చారు. పండితుల వేద మంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులను సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామిని కొలిచారు.

సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి వేడుక

పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు వినియోగించాలని టోక్యో మెట్రోపాలిటన్ వర్సిటీ, డామాస్కస్ కార్పొరేషన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామ అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక రచన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుగియామ అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. ఆచార్యులు ఎస్.లక్ష్మీనారాయణ, పీఎస్ఆర్.చౌదరి, సుబ్బారావు, కృష్ణనాగ్, శ్రీధర్, వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామను సత్కరిస్తున్న దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, అధ్యాపకులు

భీమిలి జమ్మి చెరువు శుభ్రతకు చర్యలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జమ్మిచెరువు (జేసీ) పార్కును బుధవారం భీమిలి జోన్ పబ్లిక్‌వర్క్స్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.వెంకటవాసు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి చెరువును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నీరు కలుషితమైన విషయాన్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే చెరువు నీటిని పరీక్ష చేయిస్తామన్నారు. పెరిగిన గడ్డిని తొలగించి పరిశుభ్రత చేపడతామన్నారు. చెరువును శోభాయమానంగా తీర్చిదిద్ది సందర్శకుల కోసం బోటు షికారు ఏర్పాటు విషయం పరిశీలిస్తామని వెల్లడించారు.

కోళ్ల రైతులకు న్యాయం చేయాలి

ఆనందపురం, న్యూస్‌టుడే: పొరుగు రాష్ట్రం ఒడిశాలో బ్రాయిలర్ కోళ్లకు వైరస్ వచ్చిన నేపథ్యంలో అక్కడి కోళ్లను మన రాష్ట్రానికి దిగుమతి కాకుండా చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర బ్రాయిలర్ రైతుల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు విశాఖలోని ఆయన నివాసంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు సమస్యను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఒడిశాలోని బ్రాయిలర్ కోళ్లకు వైరస్ సోకినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. అక్కడి నుంచి దిగుమతి అయితే ఇక్కడి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు టి.అప్పారావు, కె.సోమునాయుడు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రం అందజేస్తున్న ఉత్తరాంధ్ర బ్రాయిలర్ రైతుల అసోసియేషన్ ప్రతినిధులు

పెచ్చుమీరుతున్న ఆగతాయిల ఆగడాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం పరిధిలో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతోంది. ద్విచక్రవాహనాలతో హల్‌చల్ చేస్తున్నారు. రోజురోజుకీ వీరి చేష్టలు మితిమీరుతున్నాయి. పెద్ద పెద్ద శబ్దాలు చేసుకుంటూ ఇతర ప్రయాణికులతో పాటు స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. వింత హారన్‌లతో మోత మోగిస్తూ ఇతరులను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర వాహనదారులు అదుపు తప్పి గాయాలపాలవుతున్నారు. గత నెల రోజులుగా కొందరు యువకులు ఇంటర్, ఇంజినీరింగ్ కళాశాలల బస్సుల వెంట విన్యాసాలు చేస్తూ విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నారు. ఇతరులు గుర్తు పట్టకుండా బైక్‌లపై నంబర్ ప్లేట్లు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆనందపురం కూడలి, వేములవలస, ఆనందపురం-బోని రోడ్డు, శొంఠ్యాం, నీళ్లకుండీల కూడలి - విజయనగరం రహదారులపై తరచూ ఇదే దుస్థితి నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై ఆనందపురం పోలీసులు దృష్టి సారించి ఆకతాయిలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

పెద్ద శబ్దం వచ్చే సైలెన్సర్ ఉన్న ద్విచక్ర వాహనంపై యువకులు

చకచకా బీచ్‌లో అభివృద్ధి పనులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరం పరిసరాల్లో జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగాధికారులు సుమారు రూ.33 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇక్కడ సముద్రానికి ఎదురుగా ఉన్న పార్కులో శిథిలావస్థలో ఉన్న జారుడు బల్లలు, ఊయలలు వంటి చిన్నారుల ఆట పరికరాల స్థానే రూ.13 లక్షలతో ఆహ్లాదకరరీతిలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు బుధవారం పనులు ప్రారంభించారు. ఆర్కే బీచ్ తరహాలో కూర్చొని సాగర సోయగాలుల్ని ఆస్వాదించేలా రూ.20 లక్షలతో తీరం వెంబడి పొడవైన సిమెంట్ గోడ నిర్మిస్తున్నారు. బ్లూఫ్లాగ్ బీచ్‌లో భాగంగా సందర్శకుల సౌకర్యార్థం జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, ఏపీటీడీసీ సమన్వయంతో వివిధ సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ గతంలో ఆదేశించారు. ఈ మేరకు జీవీఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆయా పనులు ఈ నెలలోనే పూర్తవుతాయని అధికారులు పేర్కొన్నారు.

పార్కులో ఆట పరికరాల ఏర్పాటు

(c) eenadu

విశాఖ తూర్పు

యథావిధిగా విధులకు..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తమకు వివిధ నిబంధనలు పెట్టి అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని అధికారులు సూచిస్తే.. సంతకాలు చేయమని చెప్పామే తప్ప విధులకు మాత్రం యథావిధిగా వెళ్తున్నామని ఏయూ ఒప్పంద సహాయ ఆచార్యుల సంఘం అధ్యక్షుడు కె.అర్జునుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఏయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు ఎలాంటి అగ్రిమెంట్లు లేవన్నారు. ఉన్నత విద్యా మండలి అధికారులు చెప్పారని ఏయూ అధికారులు కొత్తగా అగ్రిమెంట్లు తీసుకొచ్చారన్నారు. ఒప్పంద సహాయ ఆచార్యులు ప్రతిరోజు తరగతులకు వెళ్లి బోధన చేస్తున్నారన్నారు.

వానల వేళ.. వ్యాధులతో అప్రమత్తం

ఆసుపత్రులకు రోగుల తాకిడి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వాతావరణంలో మార్పులు చేటుచేసుకోవడం, దోమల బెడద వంటి కారణాలతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నగరంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ జ్వరాలతో పాటు జలుబు, గొంతునొప్పి సమస్యలతో ఒక్కో ఆరోగ్య కేంద్రానికి రోజుకు సుమారు 40 నుంచి 50 మంది వస్తున్నారు. సాధారణంగా వర్షాకాలంలో గాలిలో తేమ వల్ల హానికర బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఉండటంతో మలేరియాతో పాటు జలుబు, జ్వరాలు తద్వారా ఒళ్లునొప్పులు, తలనొప్పి వంటివి వస్తాయి. వీటిలో చిన్నపాటి లక్షణాలు కనిపించినా తక్షణమే ఆసుపత్రులకు వెళ్లాలని, వైద్యుల సూచనలు లేకుండా సొంతగా మందులు వినియోగించవద్దని పలువురు వైద్యులు సూచిస్తున్నారు.

మహిళను పరీక్షిస్తున్న వైద్యుడు వి.కె.వి.ఎస్.ఎన్.కల్యాణ్

ఈ జాగ్రత్తలు తప్పనిసరి: పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత చాలా కీలకం. వీలైనంత వరకు బయట ఆహారం తీసుకోకూడదు. ఇంట్లో కూడా వేడి ఆహారాన్ని, తేలికగా జీర్ణమయ్యే కూరగాయలు, సూప్స్, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలి. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు వర్షాలకు ఎక్కువగా తడవకూడదు. గోరువెచ్చని నీటిని తాగాలి. ఇంకుడు గుంతల వద్ద పైన కప్పులు ఏర్పాటు చేయాలి. రోగనిరోధక శక్తి పెంపులో భాగంగా వ్యాయామం చేయాలి.

అందుబాటులో 63 రకాల వైద్య పరీక్షలు: వాతావరణంలో మార్పులు కారణంగా ఇటీవల వర్షాలు కురవడంతో జలుబు, దగ్గు, జ్వరాల బాధితులు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇసుకతోటలోని యూపీహెచ్‌సీలో 63 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నాం. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. రోగ నిరోధక శక్తి తగ్గకుండా చూసుకోవాలి.
– డాక్టర్ వి.కె.వి.ఎస్.ఎన్.కల్యాణ్, ఇసుకతోట యూపీహెచ్‌సీ

కోస్టల్ టూరిజంపై అతిథి ఉపన్యాసం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం కోస్టల్ టూరిజంపై అతిథి ఉపన్యాసం పీటర్ డక్కర్ స్మార్ట్ సెమినార్ హాల్లో నిర్వహించారు. ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ అసోసియేట్ ఆచార్యులు కెప్టెన్ యోగేష్ చంద్రలాల్ షా హాజరై రాష్ట్రంలో ఉన్న 13 పెద్ద నదులు, సముద్రం అనుసంధానం చేస్తూ రవాణా వ్యవస్థ, టూరిజం అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం విభాగాధిపతి ఆచార్య జాలాది రవి, ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య తదితరులు యోగేష్ చంద్రలాల్‌ను ఘనంగా సత్కరించారు.

కెప్టెన్ యోగేష్ చంద్రలాల్ షాను సత్కరిస్తున్న ఆచార్య జాలాది రవి తదితరులు

ఫార్మసీ విద్యార్థినులకు అధునాతన మరుగుదొడ్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ ఫార్మసీ కళాశాల విద్యార్థినులకు అధునాతన మరుగుదొడ్లు సమకూరాయి. ఏయూ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ హెచ్.దేవపురాణం తన సొంత నిధులు సుమారు రూ.15 లక్షల వెచ్చించి వీటిని ఆధునికీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజా శంకర్ మాట్లాడుతూ ఫార్మసీ కళాశాలలో విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడానికి పూర్వ విద్యార్థి ముందుకు రావడం అభినందనీయమన్నారు. వీటిని బుధవారం ప్రారంభించారు. అలుమ్నీ రిలేషన్స్ డీన్ ఆచార్య పి.శ్యామల, ఆచార్య వి.గిరిజా శాస్త్రి, ఆచార్య ఎ.కె.ఎం.పవార్, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్, ఆచార్య పి.శైలజ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
ఎంవీపీ కాలనీ: 8008574768
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 20 వార్డు శివాజీపాలెం, రామరాజునగర్ పార్కు సమీపంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటివల్ల తీవ్ర దుర్వాసన వస్తోంది. వాటిని తరలించే ఏర్పాటు చేయాలి. – సత్యనారాయణ, శివాజీపాలెం ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – ప్రకాశ్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు మునసబువారి వీధిలో చెత్త పేరుకుపోయింది. – రమా, స్థానికులు ✓: సిబ్బందిని పంపి తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

ఎట్టకేలకు మట్టి తరలింపు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియానికి వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా ఉంచిన మట్టిని ఎట్టకేలకు తరలించారు. ఇక్కడి సమస్యపై 'అడ్డుగా మట్టికుప్పలు.. తప్పని అవస్థలు' శీర్షికతో బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు జీవీఎంసీ అధికారులు స్పందించి గుత్తేదారు ద్వారా మట్టిని తరలించేలా ఏర్పాట్లు చేశారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీలో యూజీడీ మ్యాన్‌హోల్‌ నుంచి మురుగు పొంగి రహదారిపై ప్రవహించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై బుధవారం 'ఈనాడు మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికతో ప్రచురితమైన వార్తకు యూజీడీ ఏఈ విల్సన్ స్పందించారు. సిబ్బందితో మ్యాన్‌హోల్‌ వద్ద మరమ్మతులు చేపట్టారు.

చెత్త తొలగింపు: పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చినవాల్తేరు పీతలదిబ్బ దరి చేపల బజారు వద్ద పేరుకుపోయిన చెత్తను 21వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్, సిబ్బంది తొలగించారు. ఇటీవల 'ఈనాడు'లో చెత్త పేరుకుపోయిందని వచ్చిన కథనానికి స్పందించారు. ఈ మేరకు బుధవారం ఉదయం వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.

తాగునీరు వృథాకు అడ్డుకట్ట: ఆరిలోవ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి శివాలయం పక్క వీధిలో పైపులైను లీకై తాగునీరు వృథా అయ్యేది. నీరు సక్రమంగా సరఫరా కాక మహిళలు ఇబ్బందులు పడేవాళ్లు. ఇక్కడి సమస్యపై ఈనెల 15న 'ఈనాడు మేమున్నాం.. మీకుతోడుగా' శీర్షికతో ప్రచురితమైన వార్తకు వాటర్ వర్క్స్ అధికారులు స్పందించారు. పైపులైను బాగు చేశారు.

ప్రమాదకరంగా ఎర్త్ తీగలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్‌లోని రెవెన్యూ పార్కు గోడకు ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి భూమిలోకి వెళ్లే ఎర్త్ తీగలు బయటకు వచ్చి ప్రమాదకరంగా ఉన్నాయి. అటువైపుగా నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఆ దగ్గరలోనే నాలుగు పాఠశాలలు ఉన్నాయి. బయటకు కనిపిస్తున్న విద్యుత్తు తీగలను విద్యార్థులు తాకితే ప్రమాదమే జరిగే అవకాశం ఉందని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయమై ఈపీడీసీఎల్ ఏఈ చక్రవర్తి వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డుపక్కే కనిపిస్తున్న ఎర్త్ తీగలు

దర్పణం

సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, కైలాసనగర్‌లలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. తల్లికివందనం, ఉచిత గ్యాస్ రాయితీ ఇంతవరకు రాలేదని కొందరు మహిళలు ఎమ్మెల్యేకు ఏకరవు పెట్టారు. వివరాలు నమోదు చేసుకుని అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు, ఇన్‌ఛార్జి బుడుమూరి గోవింద్, బాదరు బాలరాజు, గెడ్డవలస వెంకటరావు, బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని 23వ వార్డు తెదేపా నాయకుడు అచ్చిరమేష్ రెడ్డి అన్నారు. బుధవారం 248, 250 బూత్‌లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి, చిరువ్యాపారులకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు గాలిబ్రహ్మానందరెడ్డి, గుడ్ల రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెలగపూడి

23వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

కళాభారతిలో హరికథ ఉత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: హరికథ పితామహుడు అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు జ్ఞాపకార్థం పిఠాపురంకాలనీలోని కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడురోజుల పాటు హరికథ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జీఆర్‌ప్రసాద్(రాంబాబు) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సుందరకాండ, శనివారం దానవీర శూరకర్ణ, ఆదివారం భక్తరామదాసు హరికథలు చెప్పనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రూ.2 లక్షల చోరీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో సుమారు రూ.2 లక్షల నగదు చోరీ జరిగినట్లు మూడో పట్టణ నేర విభాగ పోలీసులు బుధవారం తెలిపారు. ఆ వివరాలిలా ఉన్నాయి. సిరిపురంలో నివసముంటున్న ప్రభావతి ఉమేష్ గుప్తా ఇటీవల ఇంట్లో భద్రపరిచిన రూ.2 లక్షల నగదు చోరీకి గురైంది. ఆ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో పనిచేసే పని మనుషులు ఉన్నట్లు పేర్కొన్నారు. నేర విభాగ ఎస్.ఐ ఇమ్రాన్ షరీఫ్ దర్యాప్తు చేస్తున్నారు.

ఎట్టకేలకు ఆర్‌ఓ ప్లాంట్లు తరలింపు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి డివీస్ ల్యాబ్ వితరణ చేసిన ఆర్‌ఓ ప్లాంట్లను ఎట్టకేలకు వివిధ విభాగాలకు తరలించారు. 'ఈనాడు'లో బుధవారం 'విద్యా సంస్థల్లో దాహం కేకలు - మూలకు చేరిన ఆర్‌ఓ ప్లాంట్లు' శీర్షికన ప్రచురించిన కథనానికి ఏయూ అధికారులు స్పందించారు. డివీస్ సంస్థ సీఎస్‌ఆర్ నిధులు రూ.2.36 కోట్లు వ్యయంతో 71 ఆర్‌వో ప్లాంట్లను ఏయూకి అందించింది. ఇంత పెద్ద మొత్తంలో ఏ సంస్థకు విరాళం ఇవ్వలేదని సంస్థ ప్రతినిధి సురేష్ తెలిపారు. మూడు, నాలుగు రోజుల్లో వీటన్నింటినీ ప్రారంభించి వాడుకలోకి తీసుకురానున్నట్లు ఆచార్య బసవయ్య తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

ప్రభుత్వ భూమి చుట్టూ కంచె ఏర్పాటు

ఆరిలోవ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 12వ వార్డు గణబాబునగర్ ఎదురుగా ఉన్న పశుసంవర్ధక శాఖకు చెందిన ఖాళీ స్థలం చుట్టూ కంచె వేసేందుకు అధికారులు బుధవారం పరిశీలించారు. సుమారు 5 ఎకరాలు ఉన్న ఈ స్థలం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని రాత్రిళ్లు గంజాయి, మద్యం తాగేందుకు అల్లరి మూకలు ఇక్కడ తిష్ఠ వేస్తున్నారని స్థానికులు ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబులకు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాల మేరకు జీవీఎంసీ డీఈ వెంకటరావు పశుసంవర్ధక శాఖ జేడీ ఆర్.కరుణాకరరావు, డీడీ నీలయ్య, అశోక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, తెదేపా వార్డు అధ్యక్షుడు గాడి సత్యం పరిశీలించారు.

గణబాబునగర్ ఎదురుగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని నిరసన

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని పెదగదిలి కూడలిలో బుధవారం ఉదయం సీపీఐ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం సర్దుబాటు పేరుతో పెంచిన విద్యుత్తు ఛార్జీలను చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా తగ్గించలేదన్నారు. స్మార్ట్ మీటర్లు ప్రతిపాదన రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో జిల్లా సమితి సభ్యులు ఏ.దేముడమ్మ, కాసుబాబు, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, రవి, సందీప్, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ తీగలు దగ్ధం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు బాలయ్యనగర్ ప్రాంతంలో బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో విద్యుత్తు స్తంభానికి ఉన్న కేబుల్ తీగల నుంచి పెద్దఎత్తున మంటలు వచ్చాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం అందజేసి కేబుల్ తీగలను కత్తిరించారు. కేబుల్ తీగల మధ్యలో పిచ్చుక గూళ్లు ఉన్నందున షార్ట్ సర్క్యూట్ జరిగిందన్నారు. వార్డులో ప్రతి విద్యుత్తు స్తంభం వద్ద తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని స్థానికులు ఆరోపించారు.

విద్యుత్తు స్తంభం వద్ద చెలరేగిన మంటలు

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కూడలిలో ఇలా.. రాకపోకలెలా..?

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే ఎంవీపీకాలనీ తితిదే కల్యాణ మండపం కూడలిలో రహదారి ఇసుకను నిల్వ ఉంచారు. రైతుబజారుకు, పలు కళాశాలలకు, బస్టాండు, రైల్వే రిజర్వేషన్ కౌంటర్, ఆసుపత్రులకు వచ్చే ప్రయాణికులతో నిత్యం ఈ కూడలి రద్దీగా ఉంటుంది. ఇసుక కారణంగా పలువురు ద్విచక్రవాహన చోదకులు జారిపడుతున్నారు. భారీ ప్రమాదాలు జరుగక ముందే అధికారులు ఇసుకను తొలగించి సమస్య లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎంవీపీ కాలనీ తితిదే కల్యాణ మండపం వద్ద రహదారిపై ఉంచిన ఇసుక

'స్మార్ట్ మీటర్ల ఏర్పాటు సరికాదు'

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ప్రస్తుతం ఉన్న విద్యుత్తు మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ ఆరోపించారు. హెచ్‌బీకాలనీలోని ఎల్ఐసీ అపార్టుమెంట్ భవనంలో వార్వా, నివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు చాలా ఖరీదైనవన్నారు. వాటి ధరలను వినియోగదారులపై రుద్దడం సమంజసం కాదన్నారు. అనంతరం స్మార్ట్ మీటర్లు వద్దని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్వా, నివాస్ ప్రతినిధులు బి.బి.గణేష్, నారాయణమూర్తి, కె.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ, వార్వా, నివాస్ ప్రతినిధులు

నరహరి సన్నిధిలో గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో ఆర్జిత సేవల్లో భాగంగా బుధవారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

సింహగిరిపై ఘనంగా కర్కాటక సంక్రమణ తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: కర్కాటక సంక్రమ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం సింహగిరిపై స్వామివారి తిరువీధి వేడుక ఘనంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని సుందరంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులను సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామిని కొలిచారు.

సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి వేడుక

'విమల విద్యాలయం' వద్ద ధర్నా

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ విమల విద్యాలయం పునఃప్రారంభించాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు దాటినా... నేటికీ ఉక్కు యాజమాన్యం పాఠశాలను ప్రారంభించకుండా తీవ్ర జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఆందోళనలో పాల్గొన్న 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ... ఉక్కు యాజమాన్యం జిల్లా విద్యాశాఖాధికారులకు లేఖ ఇవ్వకుండానే, పాఠశాలను మూసేసే కుట్ర చేస్తుందన్నారు. సుమారు 1600 మంది పేద కార్మికుల పిల్లల చదువులు రోడ్డున పడ్డాయని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి.. పాఠశాలను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు, తల్లిదండ్రులు వై.టి.దాసు, యు.రామస్వామి, ఎన్.రామారావు, శ్రీనివాసరాజు, రమణ, వేణు, సుమ, విజయలక్ష్మి, ప్రభ, ఉష పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కార్మిక నాయకులు

పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు వినియోగించాలని టోక్యో మెట్రోపాలిటన్ వర్సిటీ, డామాస్కస్ కార్పొరేషన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామ అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక రచన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుగియామ అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. ఆచార్యులు ఎస్.లక్ష్మీనారాయణ, పీఎస్ఆర్.చౌదరి, సుబ్బారావు, కృష్ణనాగ్, శ్రీధర్, వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్, అధ్యాపకులు

'అర్ధనూట పదహార్లు' పుస్తకావిష్కరణ

సీతంపేట, న్యూస్‌టుడే: తాళాబుత్తు లక్ష్మీప్రసాద్ రచించిన 'అర్ధనూట పదహార్లు'(పద్య సంపుటి) పుస్తకావిష్కరణ విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ చేతుల మీదుగా జరిగింది. అంతరించిపోతున్న పద్య ప్రక్రియను తనవంతు కర్తవ్యంగా పద్య సంపుటిని రాసి ఆటవెలది వృత్తంతో మనకు అందించిన రచయితకు అభినందనలు తెలిపారు. రచయిత డీవీ సూర్యారావు మాట్లాడుతూ అర్ధనూట పదహార్లతోనే సంక్షిప్తీకరించకుండా నూటపదహార్లుగా రాయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కొచ్చెర్లకోట వెంకట సత్యనారాయణమూర్తి, మేడా మస్తాన్‌రెడ్డి, పీవీ పద్మిని, కోరుకొండ రంగారావు, వక్కలంక ధనలక్ష్మి, ఎం.పూర్ణ, బి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య వి.బాలమోహన్ దాస్ తదితరులు

నవ సమాజ నిర్మాణం రేపటి భారతానికి మేల్కొలుపు

సీతంపేట, న్యూస్‌టుడే: 'నవ సమాజ నిర్మాణం రేపటి భారతదేశానికి విప్లవాత్మక మేల్కొలుపు' అనే అంశంపై బుధవారం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీ శంఖబ్రత బాగ్చీ పాల్గొని జ్యోతి వెలిగించి మాట్లాడారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం 'నవ సమాజం నిర్మిద్దాం' పేరుతో ప్రచురించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కళాశాల కరస్పాండెంట్ జి.మధుకుమార్, ప్రిన్సిపల్ జి.ఎస్.కె.చక్రవర్తి, డి.దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ, బుల్లయ్య కళాశాల ప్రతినిధులు

18 నుంచి స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే : ఉక్కునగరంలోని స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలను ఈనెల 18 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షులు, ఉక్కు జీఎం (హెచ్‌ఆర్) ఇంఛార్జి ఎం.మధుసూదనరావు తెలిపారు. బుధవారం క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18న క్లబ్ సభ్యుల కుటుంబీకులకు మెగా బంపర్ హౌసీ, 19న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సినీ సంగీత విభావరి, నృత్య ప్రదర్శనలు, జబర్దస్త్ కళాకారులు స్కిట్స్ ఉంటాయన్నారు.

షాపింగ్‌మాల్‌లో చోరీ

గురుద్వారా, న్యూస్‌టుడే: శంకరమఠం రహదారిలోని ఓ షాపింగ్‌మాల్‌లో వస్తువులు చోరీ చేసిన ఘటనపై ద్వారకా క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైం ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో గుర్తు తెలియని యువకుడు దుకాణంలోకి వెళ్లి అక్కడున్న సెంటు సీసాలును దొంగలించాడు. దాన్ని గమనించిన మహిళా సిబ్బంది అతన్ని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆమెను నెట్టుకొని ఎదురుగా ఉన్న అద్దాల తలుపు పగలగొట్టి పారిపోయాడు. ఈ పెనుగులాటలో మహిళ మెడపై తీవ్రగాయాలయ్యాయి. సమాచారం వచ్చిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. దుకాణంలోని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి భీమిలి డైట్‌లో ధ్రువపత్రాల పరిశీలన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని డైట్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎల్‌ఈడీ) కోర్సు శిక్షణ కోసం డీసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను ఈనెల 17 నుంచి 22 వరకు పరిశీలన చేయనున్నారు. ఇందుకు ఆయా అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. కళాశాల ప్రాంగణంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధ్యాపక బృందం పరిశీలించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డి.సుధాకర్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక త్వరలో డీఎల్ఈడీ ప్రవేశాలు చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

CHANGE OF NAME
I, **CHENNA PRIYANKA** (New Name) W/o Mulaparthi Hemanth Kumar, previously called **MULAPARTHI PRIYANKA** (Old Name), resident of D.No. 8-39-3, Relli Veedhi, Chinna Waltair, Visakhapatnam -530017, AP, India. I have changed my name from **MULAPARTHI PRIYANKA** (Old Name) to **CHENNA PRIYANKA** (New Name) for all future purposes.

INTERNATIONAL LAW DAY GREETINGS TO ALL
గౌరవ న్యాయమూర్తులకు,
తోటి న్యాయవాదులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు అందరికీ ఇంటర్నేషనల్
'లా' డే శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీ...
BEVARA SATYANARAYANA
B.Com.B.L.
ADVOCATE
Ex. President: Bar Association,
Visakhapatnam

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి

నేడు కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు సీతన్నగార్డెన్‌లో వెలిసిన శ్రీ కనకమహాలక్ష్మి, గాయత్రి దేవి, కనకదుర్గ ఆలయంలో కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలియజేశారు. భక్తుల దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు.

18 నుంచి స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలు

మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షులు మధుసూదనరావు, చిత్రంలో సభ్యులు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కునగరంలోని స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలను ఈనెల 18 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షులు, ఉక్కు జీఎం (హెచ్ఆర్) ఇంఛార్జి ఎం.మధుసూదనరావు తెలిపారు. బుధవారం క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18న క్లబ్ సభ్యుల కుటుంబీకులకు మెగా బంపర్ హౌసీ, 19న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సినీ సంగీత విభావరి, నృత్య ప్రదర్శనలు, జబర్దస్త్ కళాకారుల స్కిట్స్ ఉంటాయన్నారు. 20న ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. క్లబ్ కార్యదర్శి వెంకట రామకృష్ణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మాధవధార ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రిళ్లు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – ఎస్.మురళీ, స్థానికుడు ✓: సిబ్బందిని పంపించి నూతన దీపాలను ఏర్పాటు చేస్తాం. – జీవన్, వీధి దీపాల నిర్వాహకులు

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

మురళీనగర్, న్యూస్‌టుడే: బిర్లా కూడలి 11 కెవి ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.కె.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకుకాలనీ, బిర్లాకూడలి, బృందావన్‌గార్డెన్స్, శ్రీదేవిహోమ్స్, జీవీఎంసీ ఉన్నత పాఠశాల రోడ్డు, పాస్‌పోర్టు కార్యాలయం వెనుక ప్రాంతాలకు ఈ కోత వర్తిస్తుందన్నారు.

వృత్తి నైపుణ్యాల పెంపుదలపై అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: జీవీఎంసీ 25వ వార్డు రాజేంద్రనగర్‌లోని ప్రిజమ్ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు వృత్తి నైపుణ్యాల అభివృద్ధి, స్వయంగా మెరుగు పరుచుకోవడం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్టిఫైడ్ ట్రైనర్, కోచ్ ఎన్.రవికాంత్‌రెడ్డి ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలు ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్ అలవాటు చేసుకోవాలని, విజయానికి గల సూత్రాలను వివరించారు. కళాశాల కరస్పాండెంట్ డి.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి డి.విజయ, పీజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్పీలకు ట్యాబ్‌ల అందజేత

సీతంపేట, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ పథకాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఉద్దేశించి వార్డులోని రిసోర్సుపర్సన్‌లకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ బుధవారం అందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సీట కనక, ఆర్పీలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'అక్రమ అరెస్టులు సరికాదు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ధర్నా నిర్వహించడానికి వచ్చిన కార్మికులను అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని జీవీఎంసీ ఏఐటీయూసీ అధ్యక్షుడు పడాల రమణ బుధవారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఉచిత కుట్టు శిక్షణ తరగతుల్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి విజ్ఞాన కేంద్రం పరిశోధన విభాగం బాధ్యులు కె.పద్మ అన్నారు. బుధవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించారు. నిర్వాహకులు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాము సూచించారు. బుధవారం డాబాగార్డెన్స్ రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, వివిధ అంశాలను వివరించారు. విద్యాసంస్థల ఛైర్మన్ ఎం.ఎస్.మణి, ఉపాధ్యాయులు వెంకటేష్, స్వర్ణ, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్‌మాల్‌లో చోరీ

గురుద్వారా, న్యూస్‌టుడే: శంకరమఠం రహదారిలోని ఓ షాపింగ్‌మాల్‌లో వస్తువులు చోరీ చేసిన ఘటనపై ద్వారకా క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైం ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో గుర్తు తెలియని యువకుడు దుకాణంలోకి వెళ్లి అక్కడున్న సెంటు సీసాలను దొంగలించాడు. దాన్ని గమనించిన మహిళా సిబ్బంది అతన్ని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆమెను నెట్టుకొని ఎదురుగా ఉన్న అద్దాల తలుపు పగలగొట్టి పారిపోయాడు. ఈ పెనుగులాటలో మహిళ మెడపై తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం వచ్చిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. దుకాణంలోని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

ధ్వంసమైన దుకాణం అద్దం

భీమిలి డైట్‌లో ధ్రువపత్రాల పరిశీలన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని డైట్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎల్ఈడీ) కోర్సు శిక్షణ కోసం డీసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను ఈనెల 17 నుంచి 22 వరకు పరిశీలన చేయనున్నారు. ఇందుకు ఆయా అభ్యర్థులు ధ్రువపత్రాలను తీసుకురావాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు అధ్యాపక బృందం పరిశీలించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డి.సుధాకర్ తెలిపారు.

అభివృద్ధిలో వేగం.. అర్హులకు పథకాలు..!

దక్షిణం ఎమ్మెల్యేతో 'ఈనాడు-ఫోన్‌ఇన్'కు విశేష స్పందన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో 'ఫోన్-ఇన్' కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫోన్ చేసి.. కాలనీల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 17వ తేదీ గురువారం సాయంత్రం సీతంపేటలోని తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, ఫిర్యాదుదారులు వచ్చి సమస్యలపై పూర్తి వివరాలతో వినతులు అందించాలని సూచించారు.

ప్రశ్న: టౌన్‌కొత్తరోడ్డు కూడలిలో ఫ్లైఓవర్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. నిత్యం రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. –వెంకటేష్, టౌన్‌కొత్తరోడ్డు

ఎమ్మెల్యే: అధికారులతో సమీక్షించి, త్వరితగతిన పనులు పూర్తి చేయిస్తాం.

?: జీవీఎంసీ 29వ వార్డు దండుబజార్ నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో మురుగు కాలువల నిర్మాణానికి గోతులు తవ్వేసి, వదిలేశారు. –కృష్ణప్రసాద్, రవి, దండుబజార్ ✓: ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి, ఆయా పనులను పూర్తి చేయిస్తాం.

?: నగరంలో మా పేరిట ఉన్న విలువైన భూముల్ని కొంతమంది ఆక్రమించుకున్నారు. మా భూముల్ని తిరిగి మాకు అప్పగించేలా చర్యలు తీసుకోండి. –నర్సింగరావు, అచ్చెంపేట ✓: ఆక్రమిత భూ వివరాలతో వినతి అందిస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తా.

?: 'తల్లికి వందనం' నిధులు జమ కాలేదు. – కోటేశ్వరరావు, కొబ్బరితోట, – శోభ, డాబాగార్డెన్స్ – శ్రావ్య, కొమ్మాది ✓: పూర్తి వివరాలతో దరఖాస్తులు చేస్తే, అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటా.

ఫోన్‌లో సమాధానాలు ఇస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

?: మాకు సొంతిల్లు లేదు. స్థలం గాని, ఇల్లు గాని మంజూరు చేయించండి. –విజయలక్ష్మి, జ్ఞానాపురం ✓: ఇంటి స్థలం కోసం సచివాలయంలో దరఖాస్తు చేయండి. అర్హతను బట్టి స్థలం మంజూరవుతుంది.

?: మాకు మంజూరైన టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదు. –సాయి బలరాం, వాడవీధి, 39వ వార్డు. ✓: వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి, ఇళ్లను అప్పగిస్తాం.

?: కాలువ సమస్యతో ఉక్కిరిబిక్కిరవుతున్నాం. నివారణ చర్యలు తీసుకోండి. – 39వ వార్డు మహిళ, వాడవీధి ✓: కాలువ నివారణ చర్యలపై దృష్టి సారిస్తాం. ఇదే అంశంపై ఇప్పటికే పోర్టు అధికారులను సంప్రదించాం.

?: మాకు రేషన్ కార్డు రాలేదు. పలుసార్లు దరఖాస్తు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. –కల్లూరి లక్ష్మి, ఏవీఎన్ కళాశాల ✓: మరోసారి దరఖాస్తు చేయండి. అధికారులతో మాట్లాడి కార్డు వచ్చేలా చూస్తాం.

?: 29వ వార్డు పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు అరకొరగా చేపడుతున్నారు. 44వ వార్డు జయరామ్‌కాలనీలో, డాబాగార్డెన్స్ సమీప లక్ష్మీవీధిలో కాలువల నిర్వహణ అధ్వానంగా ఉంటోంది. –అప్పలరాజు, చందకవీధి, శంకర్, జయరామ్‌కాలనీ, వేణు, లక్ష్మీవీధి ✓: శుభ్రత పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం.

?: జగదాంబ కూడలిలో రహదారులు ఆక్రమణలకు గురయ్యాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోంది. –జగదీష్, జగదాంబ కూడలి ✓: అధికారులతో పరిశీలన చేయించి, ఆక్రమణలు తొలగిస్తాం.

?: ఉడ్‌యార్డు ప్రాంతంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. –శంకరరావు, ఉడ్‌యార్డు వీధి ✓: పరిశీలించి.. మరమ్మతులు చేయిస్తాం.

?: మూడు నెలలుగా కుళాయి కనెక్షన్ కోసం తిరుగుతున్నా. నేటికీ మంజూరు కాలేదు. –వెంకటలక్ష్మి, ఘోషేనగర్ ✓: అధికారులతో మాట్లాడి, కుళాయి మంజూరు చేయిస్తాం.

?: రామదేవి పాఠశాలకు నీటి సరఫరా జరగడం లేదు. పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. –ప్రభాకర్, డాబాగార్డెన్స్ ✓: తక్షణమే నీటి ట్యాంకర్ పంపి, సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపడతాం.

?: అర్హత ఉన్నా.. పింఛను రావడం లేదు. –శివప్రసాద్, టౌన్‌కొత్తరోడ్డు ✓: అధికారులతో మాట్లాడి, పింఛను మంజూరు చేయిస్తాం.

?: చింతకాయల వీధిలో ఖాళీగా ఉన్న ఓ భవనం శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. యజమానులు ఎవరూ లేరు. వెంటనే తొలగించాలి. –యమున, చింతకాయలవీధి. ✓: పరిశీంచి, తొలగింపు చర్యలు చేపడతాం.

?: జ్ఞానాపురం సమీపంలో ఆకతాయిల బెడద ఎక్కువగా ఉంటోంది. –ఎలీషా, జ్ఞానాపురం ✓: పోలీసులతో మాట్లాడి, నిఘా ఏర్పాటు చేయిస్తాం.

?: చేపలరేవు పరిసర ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. –కృష్ణ, చేపలరేవు ✓: సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం.

నవ సమాజ నిర్మాణం రేపటి భారతానికి మేల్కొలుపు

సీతంపేట, న్యూస్‌టుడే: 'నవ సమాజ నిర్మాణం రేపటి భారతదేశానికి విప్లవాత్మక మేల్కొలుపు' అనే అంశంపై బుధవారం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీపీ శంఖబ్రత బాగ్చీ పాల్గొని జ్యోతి వెలిగించి మాట్లాడారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం 'నవ సమాజ నిర్మాణం' పేరుతో ప్రచురించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కళాశాల కరస్పాండెంట్ జి.మధుకుమార్, ప్రిన్సిపల్ జి.ఎస్.కె.చక్రవర్తి, డి.దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ, బుల్లయ్య కళాశాల ప్రతినిధులు

మాండలిక భాష సజీవం

సీతంపేట, న్యూస్‌టుడే: సహృదయ సాహితీ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్‌లోని ప్రిజమ్ కళాశాలలో ఉత్తరాంధ్ర మాండలిక సాహిత్యం అనే అంశం ప్రసంగం నిర్వహించారు. భాగవతుల సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యవక్త శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ సమాజంలో సాంఘిక జీవనం భాష వల్లే అభివృద్ధి సాధ్యమన్నారు. ఒకే భాష వివిధ రకాలుగా మాట్లాడితే ఆ భాషలో మాండలికాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్ చిన సూర్యనారాయణ, కుప్పిలి భీమేశ్వర రావు, చాగంటి జోగారావు, కె.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య సభలో మాట్లాడుతున్న శేఖరమంత్రి ప్రభాకర్

'అర్ధనూట పదహార్లు' పుస్తకావిష్కరణ

సీతంపేట, న్యూస్‌టుడే: తాళాబుత్తు లక్ష్మీప్రసాద్ రచించిన 'అర్ధనూట పదహార్లు'(పద్య సంపుటి) పుస్తకావిష్కరణ విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ చేతుల మీదుగా జరిగింది. అంతరించిపోతున్న పద్య ప్రక్రియను తనవంతు కర్తవ్యంగా పద్య సంపుటిని రాసి ఆటవెలది వృత్తంతో మనకు అందించిన రచయితకు అభినందనలు తెలిపారు. రచయిత డీవీ సూర్యారావు మాట్లాడుతూ అర్ధనూట పదహార్లుతోనే సంక్షిప్తీకరించకుండా నూటపదహార్లుగా రాయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కొచ్చెర్ల కోట వెంకట సత్యనారాయణ మూర్తి, మేడా మస్తాన్‌రెడ్డి, పీవీ పద్మిని, కోరుకొండ రంగారావు, వక్కలంక ధనలక్ష్మి, ఎం.పూర్ణ, బి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య వి.బాలమోహన్ దాస్ తదితరులు

వీధుల్లో శునకాల స్వైర విహారం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పదుల సంఖ్యలో శునకాలు పెద్దగా అరుస్తూ చుట్టుపక్కల నివాసితుల్ని భయపెట్టడమే కాకుండా తరచూ పాదచారులపై దాడులు చేస్తూ ఆసుపత్రి పాలు చేస్తున్నాయి. అక్కయ్యపాలెం సంగం ఆఫీసు వివేకానంద ఆసుపత్రి నాలుగు రోడ్ల కూడలిలో రాత్రి పగలు అనే తేడా లేకుండా కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారుల వెంట పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడి సమస్యపై జీవీఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని ఇప్పటికైనా శునకాల బారి నుంచి తమను కాపాడాలని కోరుతున్నారు.

మురుగు ప్రవాహానికి అడ్డుకట్ట

స్పందనకు వందనం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు తాటిచెట్లపాలెం నుంచి మహారాణిపార్లర్ కూడలికి వచ్చే దారిలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఎదురుగా గెడ్డ పక్కన మ్యాన్‌హోల్ లీకై అధిక మొత్తంలో మురుగు రోడ్డుపై ప్రవహించింది. ఇక్కడి ఇబ్బందులపై 'ఈనాడు'లో బుధవారం 'ముంచెత్తిన మురుగు' శీర్షికతో ప్రచురించిన వార్తకు సంబంధిత అధికారులు స్పందించారు. మ్యాన్‌హోల్ వద్ద మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు.

మురుగు తొలగిన తర్వాత కనిపిస్తున్న రహదారి

చేతులకు పెట్టుకున్న గోరింటాకు చూపుతున్న మహిళలు

వైభవంగా గోరింటాకు సంబరాలు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-13 భరద్వాజ క్షేత్రంలో బుధవారం శ్రీ లలితావైభవ్ కోలాటం, సంకీర్తనల బృందం అధ్యక్షులు బి.రూప సారథ్యంలో ఆషాఢం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. సుమారు 70 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గౌరీదేవి సంకీర్తనలు పాడుతూ, కోలాటంతో పాటు పలు వినోద కార్యక్రమాలు జరిపారు. ముఖ్య అతిథులుగా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ తమ్మినేని పద్మజ, జయ, కుమారి, రామలక్ష్మి హాజరయ్యారు. అనంతరం అధ్యక్షులు రూపకు గురువందనం సమర్పించారు.

వైకాపా కార్యకర్తలు జనసేనలో చేరిక

పార్టీ కండువా వేసి జనసేనలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

సీతంపేట, న్యూస్‌టుడే: జీవీఎంసీ 39వ వార్డులోని కన్వేయర్ బెల్ట్, చిలకపేట, కోటవీధి ప్రాంతాలకు చెందిన వైకాపా నాయకులు ఎం.రమణమ్మ, పి.సన్యాసమ్మ, నాగలక్ష్మి, అత్తిలి ఎను, వాడిశెల అప్పారావు, అప్పన్న తదితరులు బుధవారం జనసేనలో చేరారు. ఈ మేరకు సీతంపేటలోని జనసేన నగర పార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు వినియోగించాలని టోక్యో మెట్రోపాలిటన్ వర్సిటీ, డామాస్కస్ కార్పొరేషన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామ అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక రచన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుగియామ అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. ఆచార్యులు ఎస్.లక్ష్మీనారాయణ, పీఎస్ఆర్.చౌదరి, సుబ్బారావు, కృష్ణనాగ్, శ్రీధర్, వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామను సత్కరిస్తున్న దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, అధ్యాపకులు

అనాలోచిత నిర్ణయాలు.. రైతుబజార్‌లో అవస్థలు

కంచరపాలెం, న్యూస్‌టుడే: కొన్నిసార్లు అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే కంచరపాలెం రైతుబజారులో నడిచేందుకు కూడా వీలులేకుండా నడక దారిలో దుకాణాలు ఏర్పాటు చేయడంతో వినియోగదారులు నానా అవస్థలు పడుతున్నారు. సుమారు ఏడు వార్డుల ప్రజలకు ఈ రైతుబజారే దిక్కు. రోజూ వందలాది మంది వినియోగదారులు ఇక్కడకు వచ్చి కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. నడకదారుల్లో సిమెంట్ ప్లాట్‌ఫారాలు నిర్మించడంతో దుకాణాల వద్దకు వెళ్లాలంటే ఒకరినొకరు తోసుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి వస్తోందని పలువురు వాపోతున్నారు. బజారులో ఆశించిన స్థాయిలో స్థలం ఉన్నా స్టాల్స్ పెంపుదలను పక్కన పెట్టేసి ఉన్నదాంట్లోనే దుకాణాలు నిర్మించడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం, సెలవు దినాల్లో ఇసుకేస్తే రాలని జనం ఇక్కడికి వస్తుంటారు. ఇంత ఆదరణ ఉన్న బజారును అటు నాయకులు, ఇటు అధికారులు గాలికొదిలేయడంతో కొనుగోలుదారులకు అవస్థలు తప్పడం లేదు. మరో వైపు పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉండటంతో బజారు లోపల ద్విచక్రవాహనాలు చిందరవందరగా పెట్టేసి వెళ్లిపోతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి ఇక్కడి బజారును ఆధునికీకరించాలని కోరుతున్నారు.

బజారులో కిక్కిరిసిన వినియోగదారులు

నడిచేందుకు వీలులేకుండా ఖాళీ స్థలంలో దుకాణాలు

జనన మరణాల నమోదుపై అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: జనన, మరణాల నమోదు, నివేదిక విధానంపై ప్రభుత్వ ప్రాంతీయ వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ రాధారాణి, ఉప సంచాలకులు ఎన్ఎస్వీ రమణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జీవీఎంసీ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం, అనకాపల్లి, సాలూరు మున్సిపాలిటీ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న గణాంక, ఉపగణాంక, సహాయక గణాంకాధికారులు హాజరయ్యారు.

సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రాంతీయ వైద్య, ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రాధారాణి, ఎన్ఎస్వీ మూర్తి

'విమల విద్యాలయం' వద్ద ధర్నా

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ విమల విద్యాలయం పునఃప్రారంభించాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు దాటినా... నేటికీ ఉక్కు యాజమాన్యం పాఠశాలను ప్రారంభించకుండా తీవ్ర జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఆందోళనలో పాల్గొన్న 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం జిల్లా విద్యాశాఖాధికారులకు లేఖ ఇవ్వకుండానే, పాఠశాలను మూసేసే కుట్ర చేస్తుందన్నారు. సుమారు 1600 మంది పేద కార్మికుల పిల్లల చదువులు రోడ్డున పడ్డాయన్నారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

నరహరి సన్నిధిలో గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో ఆర్జిత సేవల్లో భాగంగా బుధవారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

సింహగిరిపై ఘనంగా కర్కాటక సంక్రమణ తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: కర్కాటక సంక్రమ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం సింహగిరిపై స్వామివారి తిరువీధి వేడుక ఘనంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని సుందరంగా అలంకరించి పల్లకీలో కొలువుదీర్చారు. పండితుల వేద మంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులను సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామిని కొలిచారు.

సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి వేడుక

మహారాజశ్రీ విశాఖపట్నం 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.10/2024 IN O.S No. 1872/2012
బిట్వీన్
కొణతాల సూరి జగ్గారావు .... D.Hr
మరియు
1. వంటాకుల చాయ .... J.Dr
2. వంటాకుల వీరభద్రప్రసాద్ (")
వేలం ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఆస్తిని వేలం వేయుటకు కోర్టువారు నిర్ణయించినారు. కావున వేలంపాటలో పాల్గొనదలచినవారు తే.4-8-2025దిన ఉ॥ గం.10.30ని॥లకు పై కోర్టులో హాజరై కోర్టువారు షరతుల ప్రకారం వేలంలో పాల్గొనవచ్చును.
A - షెడ్యూల్ ఆస్తి
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం డివిజన్ ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రీలో చేరిన S.No. 688/A ప్లాట్ నెం.31రులో చేరి, డోరు నెం.48-13-31రులో చేరిన 444.44 చ॥గ॥లు గల ఖాళీ స్థలము సమిష్టిలో 40.63 చ॥గ॥లు విస్తీర్ణం గల సమిష్టి (అవిభక్త) హక్కు గల స్థలమునకు హద్దులు. ఉత్తరం :- 40 అడుగులు వెడల్పు గల మున్సిపల్ రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.22రులో ఉన్న డోరు నెం.48-2-23 గల ఇల్లు; తూర్పు: ప్లాట్ నెం.32రులో ఉన్న డోరు నెం.48-13-30 గల ఇల్లు; పడమర: ప్లాట్ నెం. 30రులో ఉన్న డోరు నెం. 48-13-32 గల ఇల్లు
B - షెడ్యూలు
A-షెడ్యూలులో నిర్మించిన ఇందిరాభవన్ అనే పేరుతో నిర్మాణం కాబడిన అపార్టుమెంట్లో గ్రౌండ్ ఫ్లోరులో 1020చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ప్లాట్ నెం.G కలిగిన ఆర్.సి.సి. స్లాబు ప్లాట్‌నకు హద్దులు.
ఉత్తరం: గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న ప్లాట్ నెం.G-1; దక్షిణం: ప్లాట్ నెం.22రులో ఉన్న డోరు నెం.48-2-23 గల ఇల్లు; తూర్పు : డోరు నెం. 48-13-30 గల ఇల్లు
పడమర: ప్లాట్ నెం.30రులో ఉన్న డోరు నెం. 48-13-32 గల ఇల్లు
DHr Value: Rs.10,00,000/- Ameen Value: Rs.35,00,000/-
Market Value: Rs.1,10,000/- per Sq. yard J.Dr Value: Not given
ASV PRASAD Advocate
ANAKAPALLI
9440787552, 8465022366

INTERNATIONAL LAW DAY GREETINGS TO ALL
గౌరవ న్యాయమూర్తులకు, తోటి న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీ...
BEVARA SATYANARAYANA
B.Com.B.L.
ADVOCATE
Ex. President: Bar Association, Visakhapatnam

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

గాజువాక, న్యూస్‌టుడే : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గాజువాక కోర్టు కాంప్లెక్స్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు జిల్లా జడ్జి షణ్ముఖరావు మాట్లాడుతూ.. ఏళ్ల నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న వివిధ కేసుల్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. న్యాయమూర్తులు కవిత, పల్లవి, శ్రీలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేదమణి, చిరంజీవి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

గాజువాక ర్యాలీలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

విద్యాశాఖాధికారి పాఠశాల సందర్శన

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : బుచ్చిరాజుపాలెంలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఉచిత విద్య పథకంపై నిర్లక్ష్యం చేస్తుందని ఇటీవల 'జిల్లా ది పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ' ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి, కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు పాఠశాలను సందర్శించి, వివిధ అంశాలపై ఆరా తీశారు. తల్లిదండ్రులతోనూ మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రుల కమిటీ విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

సోమేశ్వరరావుకు సమస్య వివరిస్తున్న తల్లిదండ్రుల కమిటీ సభ్యులు

కాలువల్లో పూడిక తీసే.. శిథిలాలు తరలించే..

ఈనాడు కథనాలకు స్పందన

65వ వార్డు గంగవరంలో..

గంగవరం(గాజువాక), న్యూస్‌టుడే: జీవీఎంసీ 65వ వార్డు గంగవరం మత్స్యకార గ్రామాల్లోని గెడ్డలు, కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయిన సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. జేసీబీ సాయంతో పూడిక మేటలు తొలగించారు. మరో రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు పరిధి మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకెళ్లడం లేదన్న సమస్యపై ఇటీవల పలుమార్లు 'ఈనాడు' వార్తలు ప్రచురితమయ్యాయి. స్పందించిన వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు జీవీఎంసీ ప్రజారోగ్యం శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో జేసీబీతో పనులు చేయించారు. శాతవాహననగర్, అశోక్ నగర్‌లో చేపట్టిన పనుల్ని కార్పొరేటర్, జీవీఎంసీ అధికారులు పర్యవేక్షించారు.

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ కూలిపోయి నెలైనా ఇప్పటికీ శిథిలాలు తొలగించలేదన్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో 'కూలిన పాఠశాల ప్రహరీని పట్టించుకోరా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఎమ్మెల్యే గణబాబు స్పందించి తొలగింపునకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జీవీఎంసీ సిబ్బంది జేసీబీ సాయంతో ప్రహరీ శిథిలాలు తొలగించారు. త్వరలోనే ప్రహరీని పునఃనిర్మించేలా చర్యలు తీసుకుంటామని వార్డు తెదేపా అధ్యక్షులు మాలినాయుడు పేర్కొన్నారు.

86వ వార్డు పరిధిలో..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ పరిధిలోని ప్రజా మరుగుదొడ్ల అపరిశుభ్రంగా ఉన్నాయన్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ప్రజారోగ్య సిబ్బంది స్పందించారు. శుభ్రత పనులు చేపట్టారు.

అలా తొలగించి.. ఇలా వదిలేసి..!

దర్పణం

61వ వార్డు మరిడిమాంబ గెడ్డ వద్ద..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : స్టీల్‌ప్లాంట్ బీసీగేటు మార్గంలోని మురికిగెడ్డలో జీవీఎంసీ సిబ్బంది గత వారం రోజులుగా పెద్దఎత్తున పూడికతీత పనులు చేపడుతున్నారు. తీసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించకుండా.. రహదారి పక్కనే గుట్టలుగా వదిలేయడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే ఉక్కు కార్మికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రోజూ 4 జేసీబీలు, 3 టిప్పర్లతో పూడిక పనులు జరుగుతున్నాయి. వ్యర్థాలను రోడ్డుపై గుట్టలుగా పోయడంతో పందులు, పశువులు అక్కడకు చేరి.. వాటిని చెల్లాచెదురు చేయడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సింధియా, న్యూస్‌టుడే : జీవీఎంసీ 61వ వార్డు మరిడిమాంబ గెడ్డలో పూడిక వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు స్తంభిస్తుండేది. ఈ సమస్యపై స్థానికుల ఫిర్యాదులతో బుధవారం సిబ్బంది స్పందించి పనులు చేపట్టారు. అయితే గెడ్డలోంచి భారీ మొత్తంలో బయటకు తీసిన వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించకుండా రోడ్డు పక్కనే వదిలేశారు. దీంతో తీవ్ర దుర్వాసన వ్యాప్తి చెంది.. నివాసితులు, రహదారిపై రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి.. తక్షణమే వ్యర్థాలు తరలించాలని నివాసితులు కోరుతున్నారు.

పెదగంట్యాడ- ఉక్కుకర్మాగారం బీసీగేటు మార్గంలో...

బాబోయ్.. మృత్యు కుహరం

ఫోకస్

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక వుడాకాలనీ సమీప కొత్తకర్నవానిపాలెం నుంచి నడుపూరుకు వెళ్లే సేవా మార్గంలో ఇటీవల పైపులైన్ నిర్మాణం కోసం జీవీఎంసీ సిబ్బంది పెద్ద గొయ్యి తీసి వదిలేశారు. గొయ్యి వద్ద ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో అటువైపు రాకపోకలు సాగించే పాదచారులు, వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో అదుపు తప్పి ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, వెంటనే అధికారులు స్పందించి. . తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, న్యూస్‌టుడే: సమస్య : పెదగంట్యాడ నుంచి యారాడ వెళ్లే ఘాట్‌రోడ్డులో ఇరువైపులా చెట్ల కొమ్మలు భారీగా పెరిగిపోయి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. –సన్యాసిరావు, పెదగంట్యాడ, సమాధానం : సిబ్బందిని పంపి తొలగింపు చర్యలు చేపడతాం. –శేషాద్రి, జెడీ, ?: జీవీఎంసీ 76వ వార్డు కోరాడ, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో వీధి కాలువలు అధ్వానంగా ఉన్నాయి. –శాంతారావు, మంగరాజు, 76వ వార్డు, ✔: పరిశీలించి, అభివృద్ధి పనులకు ప్రతిపాదిస్తాం. –అప్పారావు, ఈఈ.

ఉచిత ఉపాధి శిక్షణ

గాజువాక, న్యూస్‌టుడే : నేక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు స్మార్ట్ ఎనర్జీ మీటర్ టెక్నీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నేక్ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై, 18 నుంచి 45 ఏళ్లలోపు వారికి 3 నెలల కోర్సు అందిస్తామన్నారు. ఇతర వివరాలకు 83090 03957 నంబరులో సంప్రదించాలన్నారు.

వినతిపత్రం అందజేత

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : అప్పన్న కాలనీలో నివాసాల పైనుంచి 33 కేవీ విద్యుత్తు లైన్లు వెళ్తున్నాయని, వాటితో తరుచూ ప్రమాదాలు, వెంటనే తొలగించాలని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైకాపా నాయకుడు లతీశ్ కోరారు. బుధవారం వారు ఏపీఈపీడీసీఎల్ విద్యుత్తు ఎస్ఈ శ్యాంబాబుని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : సృజనాత్మక ఆలోచనలు మానవ వికాసానికి మేలు చేస్తాయని సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-3 పీఓ వి.అంజలిదేవి అన్నారు. బుధవారం కళాశాలలో కొత్తగా చేరిన డిగ్రీ విద్యార్థినులతో ఆమె సమావేశమయ్యారు. విద్యతో పాటు, కొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

18న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సింధియా, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: శ్రీహరిపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో, బీహెచ్‌పీవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఈనెల 18న నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని జోన్-2 ఈఈ బి.కె.నాయుడు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గుల్లలపాలెం మార్కెట్ ఏరియా, కోరమాండల్ గేట్ ఏరియా, శ్రీహరిపురం మెయిన్‌రోడ్డు, పాత రామాలయం, జవహర్‌నగర్, బర్మాకాలనీ, వీటీ కాలేజీ రోడ్డులతో పాటు బీహెచ్‌పీవీ టౌన్‌షిప్, చిట్టినాయుడు కాలనీ, దశమికొండ, పంతులుగారి మేడ, పద్మజా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ వుడాఫీడర్ పరిధి టీఎన్ఆర్‌రోడ్డు, సిద్ధేశ్వరం, వెంపల్లినగర్, సమతానగర్ చుట్టుపక్క కాలనీల్లో ఆరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, గాజువాక పరిధి చినగంట్యాడ, గొంతెనవానిపాలెం, మున్సిపల్‌రోడ్డు, మెహర్‌నగర్, చైతన్యనగర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు.

మల్కాపురం, న్యూస్‌టుడే: మల్కాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెడ్డివీధి, శ్రీ మరిడిమాంబ ఆలయం పరిసరాలు, గొల్లవీధి, పల్లివీధి, రజకవీధి, గాంధీవీధి, జాలరివీధి, త్రినాధపురం, మార్కెట్ ఏరియా, హరిజనవీధి, శెట్టిబలిజవీధి, ప్రకాష్‌నగర్, మల్కాపురం ప్రధాన రహదారి, నగరాల వీధి, వెంకన్నపాలెం, బాపూజీ కాలనీ, ఏడుగుళ్ల ఏరియాలో సరఫరా ఉండదన్నారు.

బాధ్యతల స్వీకరణ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం, పెందుర్తి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.సురేశ్ బదిలీపై వచ్చారు. బుధవారం ఆయన గోపాలపట్నం స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు సిబ్బంది అభినందించారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు

పాత ఐటీఐ కూడలిలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

కరాస, న్యూస్‌టుడే : పశ్చిమంలోని వివిధ వార్డుల్లో అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని, రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజా వినతుల్ని త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే గణబాబు ఆదేశించారు. బుధవారం పాత ఐటీఐ కూడలిలో 52, 56, 57వ వార్డులకు సంబంధించిన అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. కార్పొరేటర్లు రాజశేఖర్, ముర్రు వాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ అజయ్‌బాబు, రెవెన్యూ, జీవీఎంసీ, పోలీసుశాఖ అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం ఏడు వార్డుల అభివృద్ధి పనులపై శ్రీహరిపురంలో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడారు. కొండవాలులో రక్షణ గోడలు నిర్మించాలని, మురుగు పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అయిదో జోన్ జెడ్సీ రాము, ఈఈ ప్రసన్న, ఏఎస్ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పరిశోధన పత్రాల తయారీకి సరళ పద్ధతులు వినియోగించాలని టోక్యో మెట్రోపాలిటన్ వర్సిటీ, డామాస్కస్ కార్పొరేషన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామ అన్నారు. బుధవారం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 'సాంకేతిక రచన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుగియామ అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. ఆచార్యులు ఎస్.లక్ష్మీనారాయణ, పీఎస్ఆర్.చౌదరి, సుబ్బారావు, కృష్ణనాగ్, శ్రీధర్, వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త అకిహికో కె.సుగియామను సత్కరిస్తున్న దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, అధ్యాపకులు

వృద్ధులకు చీరల పంపిణీ

పెదగట్యాడ: జీవీఎంసీ 75వ వార్డు తెదేపా అధ్యక్షుడు నమ్మి అప్పారావు జన్మదినం సందర్భంగా బుధవారం వృద్ధులకు చీరలు, నిత్యావసరాలు, రోగులకు రొట్టెలు, పంపిణీ చేశారు.

భూముల పరిరక్షణకు విన్నపం

గాజువాక, అక్కిరెడ్డిపాలెం: ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములు, ఇళ్లు అన్యాక్రాంతం కాకుండా చూడాలని విశాఖ డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ సభ్యులు యేసేపు, సుబ్బారాయుడు, అప్పలసూరి బుధవారం గాజువాక తహసీల్దార్ శ్రీనివాసరావును కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, స్థానికులు

గోపాలపట్నం (కొత్తపాలెం): జీవీఎంసీ 89వ వార్డులో దశలవారీగా అభివృద్ధి పనులకు చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ పేర్కొన్నారు. బుధవారం వార్డు పరిధిలో సుమారు రూ.38 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టే సంతోష్‌నగర్- వెంకటాపురం బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పూర్తయితే కొత్తపాలెం-వెంకటాపురం, అటు నరవ, సబ్బవరం వెళ్లే ప్రజలకు వెసులుబాటు కలుగుతుందన్నారు. కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బి.విజయ్ కుమార్, ప్రజా పనుల విభాగం ఏఈ వెంకటలక్ష్మి, క్లస్టర్ ఇంఛార్జి దాడి సురేశ్, భాస్కర్, ఎస్.రవి, కాశీ పాల్గొన్నారు.

18 నుంచి స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలు

మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షులు మధుసూదనరావు, చిత్రంలో సభ్యులు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కునగరంలోని స్టీల్‌క్లబ్ వార్షికోత్సవాలను ఈనెల 18 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షులు, ఉక్కు జీఎం (హెచ్ఆర్) ఇంఛార్జి ఎం.మధుసూదనరావు తెలిపారు. బుధవారం క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18న క్లబ్ సభ్యుల కుటుంబీకులకు మెగా బంపర్ హౌసీ, 19న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సినీ సంగీత విభావరి, నృత్య ప్రదర్శనలు, జబర్దస్త్ కళాకారులు స్కిట్స్ ఉంటాయన్నారు. 20న ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

రూ.1.23 లక్షల సీఎం సహాయనిధి అందజేత

చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ రామారావు, తదితరులు

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే : జీవీఎంసీ 71వ వార్డులో అనారోగ్యంతో బాధపడి, చికిత్స పొందుతూ మృతి చెందిన జి.పద్మ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం మంజూరైంది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు రూ.1,23,095ల చెక్కును పద్మ భర్త సన్యాసిరావుకు అందించారు. బాధితులకు సీఎం సహాయనిధితో భరోసా కల్పించేలా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. నాయకులు నాయుడు, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

WANTED
Nausenabagh, Sindia ఏరియా గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు Hindi (Compulsory) English Knowledge కలిగినవారు స్త్రీనికులు కావలెను. ఆకర్షణీయమైన జీతం
◆ RECEPTIONIST -1 (Male)
◆ RECEPTIONIST -2 (Female)
Married Preferable
Timings: 9 AM to 6PM
SVS GANESH GAS AGENCY
Malkapuram, Visakhapatnam
Ph: 9951137464

అరకొరగా... ఆక్రమణల తొలగింపు

అధికారుల తీరుపై స్థానికుల అసంతృప్తి

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం అండర్‌పాత్‌వే బ్రిడ్జి నుంచి నాగేంద్రకాలనీ కూడలి మీదుగా భగత్‌సింగ్‌నగర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోయాయి. దీంతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తూ... వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడి సమస్యపై స్థానికులు అందించిన ఫిర్యాదులతో బుధవారం జీవీఎంసీ 8వ జోన్ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు స్పందించారు. గోపాలపట్నం, పెందుర్తి పోలీసుల పర్యవేక్షణలో తమ సిబ్బందితో ఆక్రమణలు తొలగించేందుకు సిద్ధమయ్యారు. ముందుగా అండర్‌పాత్‌వే బ్రిడ్జి కూడలిలో ఆక్రమణలు తొలగింపు ప్రారంభించారు. ఇంతలో అధికారులకు ఫోన్లు వచ్చాయి. అంతే వెంటనే హడావుడి ఏమీ లేకుండా. . ఆక్రమిత దుకాణాల ఎదుట ఉన్న ప్రచారబోర్డులు మాత్రమే తొలగించి వెనుదిరిగారు. అధికారులు, సిబ్బంది కలిసి సుమారు 32 మంది క్షేత్రస్థాయికి వచ్చినా.. అరకొరగానే ఆక్రమణలు తొలగించారని, ఈ పరిస్థితిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పూర్తిస్థాయి తొలగింపులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ప్రచారబోర్డులు తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

'కూటమితో రాష్ట్రాభివృద్ధి పరుగులు'

62వ వార్డు క్రాంతినగర్‌లో పర్యటిస్తున్న మౌర్యసింహా, తదితరులు

మల్కాపురం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వ విప్ గణబాబు తనయుడు మౌర్యసింహ అన్నారు. బుధవారం జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో వార్డు కార్పొరేటర్ చిన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేసి, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. వైకాపా పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కూటమి నాయకులు తోట రత్నం, నర్సింగరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో ఆర్థిక భారం : సీపీఐ

మల్కాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట సీపీఐ నాయకుల ఆందోళన

మల్కాపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని సీపీఐ పశ్చిమం కార్యదర్శి కె.సత్యాంజనేయ ఆరోపించారు. బుధవారం 40వ వార్డు పరిధి విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట సీపీఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సత్యాంజనేయ మాట్లాడుతూ... ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం మల్కాపురం విద్యుత్తు ఏఈ శ్రీనివాసరావుకు వినతి అందించారు. సీపీఐ నాయకులు రాంబాబు, త్రినాథ్, కనకేశ్వరరావు, శ్రీనివాసరావు, జయ పాల్గొన్నారు.

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే : జీవీఎంసీ 58వ వార్డు కోడిపందేలదిబ్బలో సీపీఎం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. జిల్లా సీపీఎం కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు గుదిబండలా మారే స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.రమణ, శ్రీను, నూకరాజు, సూరిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంప్రదాయాలపై ప్రచారం

అక్కిరెడ్డిపాలెం(షీలానగర్), న్యూస్‌టుడే : హిందూ సంప్రదాయాలపై ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుమల అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు విజయ్‌శంకర్ స్వామి అన్నారు. బుధవారం ఆయన షీలానగర్ అయ్యప్పస్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామికి పూజలు చేశారు. స్థానిక ఆలయ కమిటీ, శ్రీ మణికంఠ జ్యోతిభక్త సేవా సంఘం సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ప్రతినిధులు ఎస్ఏ.నాయుడు, నాగార్జునరాజు, రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో విజయ్‌శంకర్ స్వామి, స్థానిక కమిటీ సభ్యులు

ఉల్లాసంగా... ఉత్సాహంగా..!

వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : ఎన్ఏడీకూడలిలోని నారాయణ పాఠశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నైతిక విలువలు బోధించి, మొక్కల నాటడం, పెంపకం, సంరక్షణ బాధ్యతలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ధనలక్ష్మి మాట్లాడుతూ... బాలలు ప్రాథమిక స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం రాజ్‌కుమార్, కో-ఆర్డినేటర్ రామ్‌నరేశ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విమల విద్యాలయం' వద్ద ధర్నా

నినాదాలు చేస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కార్మిక నాయకులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ విమల విద్యాలయం పునఃప్రారంభించాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు దాటినా... నేటికీ ఉక్కు యాజమాన్యం పాఠశాలను ప్రారంభించకుండా తీవ్ర జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఆందోళనలో పాల్గొన్న 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ.. ఉక్కు యాజమాన్యం జిల్లా విద్యాశాఖాధికారులకు లేఖ ఇవ్వకుండానే, పాఠశాలను మూసేసే కుట్ర చేస్తుందన్నారు. సుమారు 1600 మంది పేద కార్మికుల పిల్లల చదువులు రోడ్డున పడ్డాయని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి.. పాఠశాలను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు, తల్లిదండ్రులు వై.టి.దాసు, యు.రామస్వామి, ఎన్.రామారావు, శ్రీనివాసరాజు, రమణ, వేణు, సుమ, విజయలక్ష్మి, ప్రభ, ఉష పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదకోరాడ గ్రామానికి చెందిన ఎం.కనకరాజు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతుండగా... స్థానిక జాగరపు శ్రీను మిత్ర బృంద సభ్యులు బుధవార రూ.25,116 ఆర్థిక సాయం అందజేసి ఉదారత చాటుకున్నారు. వందేభారత్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి వినోద్‌బాలు, యూత్ సభ్యులు పవన్, ప్రసాద్, గిరి, సాయి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నగదు సాయం అందజేస్తున్న యూత్ సభ్యులు

శ్రీనగర్ (గాజువాక), న్యూస్‌టుడే : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫార్మా ఉద్యోగి ఎర్రిబాబు కుటుంబానికి పెదమడక పద్మమార్కండేయ సేవా సంఘం సభ్యులు బుధవారం నిత్యావసరాలు, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం సభ్యులు పప్పు రాజారావు, అప్పారావు, దేవుడు, హనుమంతరావు, సుశీలగజేంద్రరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక ఉద్యమాల్లో దళితులే కీలకం'

మాట్లాడుతున్న డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: కార్మిక ఉద్యమాల్లో దళితుల పాత్ర కీలకమని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ అన్నారు. బుధవారం పెదగంట్యాడలో మండల సీపీఐ ఆధ్వర్యంలో ఉక్కు ఉద్యోగి జి.ఆనంద్ పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ.. దళితుల సంక్షేమానికి ప్రభుత్వాలు మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. సీపీఐ, డీహెచ్‌పీఎస్ నాయకులు పి.దుర్గారావు, రాజు, రాంబాబు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
శ్రీమతి కన్నా సత్యవాణి
వైస్ ప్రెసిడెంట్
W/o. B. మురళీకృష్ణరాజు
గాజువాక బార్ అసోసియేషన్
Ph: 9348923889

INTERNATIONAL LAWDAY GREETINGS
KINTALI VIJAY SHANKAR
B.COM, LLM
SENIOR LAWYER: CIVIL & CRIMINAL
OPP. ANNAPURNA THEATRE, KURMANNAPALEM, VSP-46
9505544200
G. VEERA BABU B.Sc., MBA, LLB Associate Lawyer
ABDUL HALEEM Office Clerk
IMPERIAL CHAMBER OF LAW
Panel Advocate cum standing Council for JBDEPL.; Swathi Promoters; Abhijeet Group of Companies; Peregrine Guarding Co: Mahendra Auto Finance;
GSK, Horlicks, Sriram Heavy Vehicles Finance & Expert in DRT Cases

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, శ్రేయోభిలాషులకు అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు.
K. NAGADEVI B.A., B.L Advocate
CH. TIRUMALA RAHUL Advocate B.A., L.L.B
D.No: 31-5-7/2, G-2, Raghavendra Nilayam, Sathavahana Nagar, Kurmannapalem, VSP-46. Cell: 9246659656, 9951575156.

INTERNATIONAL LAW DAY GREETINGS TO ALL
తోటి న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ ఇంటర్నేషనల్ 'లా' డే శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీ...
Dr. PILLA RAJA PATRUDU LAW CHAMBER
PILLA JAI SHANKAR, B.Sc., B.L.
ADVOCATE AP HIGH COURT & NOTARY
(Appointed by Govt. of A.P)
61-3-7, "RAJA NIVAS", Malkapuram, Vizag
Cell: 9849577197, 9290436302
SAMPADA VAMSI, BA, LLB - Jr. Advocate

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేడు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా సీనియర్ న్యాయవాది శ్రీ యస్. రమణబాబు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
Sri S. RAMANA BABU
Sr. Advocate, Gajuwaka
Cell: 98484 30799
A.P. TECHNICAL TRAINING INSTITUTE OWNERS ASSOCIATION
AUTONAGAR, VISAKHAPATNAM
కరణం కనకారావు, ప్రెసిడెంట్
జనసేన పార్టీ నాయకులు
S. పరదేశి వర్కింగ్ ప్రెసిడెంట్ | CH. పాపారావు వైస్ ప్రెసిడెంట్ | CH. వెంకటరమణ ప్రధాన కార్యదర్శి | CH. ప్రసాద్ ట్రెజరర్
N. రమణ జాయింట్ సెక్రటరీ | B. అచ్చిబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ | M. శ్రీహరి అడ్వయిజర్ | మురళీ అడ్వయిజర్

(c) eenadu

మార్గదర్శకులు..అశోక్ గజపతిరాజు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: నీతి, నిజాయతీకి పూసపాటి అశోక్ గజపతిరాజు నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గోవా గవర్నర్‌గా నియమితులైన ఆయనను బుధవారం నగరంలోని బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి, వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించారు. 1983 నుంచి గజపతిరాజుతో కలిసి రాజకీయాల్లో ఉన్నానని.. మార్గదర్శకుడిగా, సలహాదారుగా తెదేపాను ముందుండి నడిపించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ ఆయనకు ఈ ప్రాంత ప్రజలు అండగా నిలిచారన్నారు. సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, విజయనగరం ఆర్డీవో దాట్ల కీర్తి తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యన్న పాత్రుడు



అశోక్‌కు వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందిస్తున్న అయ్యన్నపాత్రుడు, వెంకటరమణ తదితరులు

కాలానుగుణ వ్యాధులపై ముందస్తు చర్యలు

విజయనగరం అర్బన్: పీ4 పథకం కింద పేదలను దత్తత తీసుకునే మార్గదర్శులను గుర్తించి, వెంటనే రిజిస్టర్ చేయించాలని కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశించారు. బుధవారం ఆయన తన ఛాంబరు నుంచి జిల్లా, మండలాధికారులతో ఆన్‌లైన్‌లో సమీక్షించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కింద ఈనెల 19న 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం' నినాదంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడా పైపులైన్ల లీకేజీలు, నీటి నిల్వలు ఉండకూడదని, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని స్పష్టం చేశారు.

ఒంట్లో ఉప్పెన

న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

'మీ టూత్ పేస్ట్‌లో ఉప్పుందా'.. చాలామందికి తెలిసిన ఓ ప్రకటనలో వినిపించే మాటలివి. పేస్ట్ విషయం కాసేపు పక్కన పెడితే.. ఆహారంలో మాత్రం అధికంగానే ఉంటోంది. మోతాదుకు మించి వినియోగిస్తున్నారని ఐసీఎంఆర్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ(ఎన్ఐఈ) తాజాగా స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఓ వ్యక్తి రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు వాడాలి. కానీ మన దేశంలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లో కలిపి సరాసరి 7.4 గ్రా. తినేస్తున్నారు. దీంతో ముప్పు వెంటాడుతోంది.

2021 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో 53,718 రక్తపోటు కేసులు నమోదయ్యాయి. మధుమేహం బాధితులు 24,659 మంది నమోదయ్యారు. వీరిలో 5 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా అయోడిన్ లోపం, అధిక ఉప్పు కారణంగా ఆయా వ్యాధులకు గురయ్యారని వైద్యారోగ్యశాఖ చెబుతోంది.

నాణ్యత ఎంత..

కొంతమంది ఉప్పు తక్కువగా తీసుకున్నా వ్యాధుల ముప్పు ఎదుర్కొంటున్నారు. దీనికి కారణం నాణ్యత లేకపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మన అధిక మొత్తంలో రిఫైన్డ్ చేసిన లేదా సాధారణ ఉప్పును వినియోగిస్తాం. ఇందులో 97-99 శాతం సోడియం క్లోరైడ్ ఉంటుంది. కాబట్టి లైట్ సాల్ట్ లేదా సోడియం సాల్ట్‌ను తీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయోడైజ్డ్ ప్రక్రియ పూర్తయిన దానిని వినియోగిస్తే మరింత మేలని.. మెదడు అభివృద్ధికి ఇది దోహదపడుతుందని.. అయోడిన్ లోపాన్ని నివారిస్తుందని చెబుతున్నారు.

ఇబ్బందులివీ..

★ అధికంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు దరిచేరుతాయి. వ్యాధి నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుంది. ★ మూత్ర పిండాలు ఇబ్బందికి గురవుతాయి ★ కడుపులోని పలు అవయవాలను క్యాన్సర్ వెంటాడుతుంది.

జిల్లాలో పర్యవేక్షణేదీ..

జిల్లాలో నాణ్యత, అయోడిన్ పరీక్షలు చేపట్టేందుకు గతంలో ఏఎన్ఎంలు పనిచేసేవారు. ప్రస్తుతం ఎంఎల్‌హెచ్‌పీలకు ఆ బాధ్యతను అప్పగించారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో నెలకు కనీసం 25 నమూనాలను పరిశీలించాలి. లోపాలను గుర్తించి, ఉన్నతాధికారులకు తెలియజేయాలి. ఆయా నివేదికల ఆధారంగా వారు ప్రజలకు జాగ్రత్తలు సూచిస్తారు. ఈ ప్రక్రియ సాగడం లేదు.

సమపాళ్లలో ఉండాల్సిందే..

ఉప్పు తగిన మోతాదులో వాడాలి. ఎక్కువైనా, తక్కువైనా ఇబ్బందే. గతంలో అయోడిన్ లోపం వెంటాడేది. వంటల్లో ఎక్కువగా వినియోగిస్తే ముప్పు తప్పదు. అయోడిన్‌తో కూడిన ఉప్పును వాడితే మేలు. మా దగ్గరకు వచ్చే రోగుల్లో కొందరు ఈ లోపంతో బాధపడుతున్నారు.

- జి.మురళీకృష్ణ, ఎన్‌సీడీ సెల్ వైద్యాధికారి

అవగాహన కార్యక్రమాలు చేపడతాం

అయోడిన్ పరీక్షల కోసం ప్రత్యేకంగా ఒక విభాగం ఉంది. క్షేత్రస్థాయిలో కచ్చితమైన నమూనాలను తీసుకోవాలని ఆదేశిస్తాం. ఉప్పుతో పాటు ఆహారం, భూగర్భ జలాలను కూడా పరిశీలిస్తాం. ప్రభుత్వం నుంచి వచ్చే కిట్ల ద్వారా ఆయా పరీక్షలు జరుగుతాయి. ప్రక్రియను ముమ్మరం చేస్తాం. ఫలితాల ఆధారంగా అవగాహన కార్యక్రమాలు చేపడతాం.

- ఎస్.జీవనరాణి, డీఎంహెచ్‌వో

అలసిన బతుకులు దొరకని మెతుకులు

ప్రభుత్వ పథకాలకు దూరంగా వృద్ధులు

– ఈనాడు, విజయనగరం

ఈ కార్డులో కనిపిస్తున్నది కర్రి సూర్యనారాయణ. విజయనగరంలోని ప్రశాంత్‌నగర్ వాసి. నిరుపేద కుటుంబం. ఆధార్ కార్డులో పుట్టిన తేదీ 1968 జులై 27గా నమోదైంది. డబ్బై ఏళ్లు పైబడినా తప్పుగా నమోదు కావడంతో పింఛనుకు నోచుకోలేదు. దీంతో కొన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయారు. చివరకు అర్ధాకలితో అలమటిస్తూ రెండు నెలల క్రితం ఊపిరి వదిలేశారు. ఈ సమస్య సూర్యనారాయణదే కాదు.. జిల్లాలో ఇలాంటి వారు నాలుగు వేల మందికి పైగా ఉన్నట్లు లెక్క. అన్ని అర్హతలూ ఉన్నా పథకాలకు నోచుకోవడం లేదు. ఏ ఒక్కరూ ఆదుకోకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారు.

ఆధార్‌లో తప్పులు..

ఆధార్‌లో వయసు నమోదులో తప్పులతో చాలామంది వృద్ధులు తిప్పలు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం దక్కడం లేదు. దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ జాబితాలో వితంతువులు, దివ్యాంగులు సైతం ఉన్నారు. సాంకేతిక కారణాలు చూపి వారికి పింఛను మంజూరులో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. సంక్షేమ పింఛను పథకాల అమలును పర్యవేక్షిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ అధికారుల మధ్య సమన్వయం కొరవడటంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది.

4,169 మందిలో మీరొకరు..

కార్డుల్లో తప్పులున్నాయని, సరిచేయాలని చాలామంది ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక నాయకుల సహకారంతో స.హ.చట్టం ద్వారా సమాచారం కోరిన కర్రి సూర్యనారాయణకు గతేడాది జులై 8న డీఆర్డీఏ అధికారులు సమాచారం అందజేశారు. వయసు నిర్ధారణకు సంబంధించిన ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్ల నుంచి అందిన దరఖాస్తులను జిల్లా ఆసుపత్రికి పంపించామని అందులో పేర్కొన్నారు. 4,169తో కూడిన జాబితాలో మీరొకరని సూర్యనారాయణకు తెలిపారు. ఈక్రమంలో సామాజిక కార్యకర్త ఎస్.శ్రీనివాసరావుతో కలిసి ఈ వృద్ధుడు జీజీహెచ్ సూపరింటెండెంటుకు గతేడాది సెప్టెంబరు 19న విన్నవించినా స్పందన కరవైంది.

సరైన పత్రాలు తప్పనిసరి

దరఖాస్తుదారుల వయసుకు సంబంధించి ఏదైనా ఆధారం తప్పనిసరి అని డీఆర్డీఏ పీడీ సావిత్రి తెలిపారు. తమకు అందిన జాబితాను జీజీహెచ్ అధికారులకు పంపించామని చెప్పారు. ప్రస్తుతం మూడు వేల మందికి పైగా ఉన్నారని, వయసు నిర్ధారణకు సమయం పడుతుందన్నారు. అందరినీ ఒకేసారి పరీక్షించలేమని, నిధులు.. సిబ్బంది కొరత ఉందని జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఎస్.అప్పలనాయుడు తెలిపారు.

రామభద్రపురంలో బీటలు వారిన మడి

ఆకాశం మండి.. ఆశలన్నీ ఎండి..!

● వర్షాభావంతో అన్నదాత ఆందోళన

గజపతినగరం, దత్తిరాజేరు, రామభద్రపురం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత నెల అడపాదడపా కురిసిన వర్షాలకు అన్ని మండలాల్లో నాలుగు వేల హెక్టార్లలో వరినారు మడులు వేశారు. ఆ తర్వాత చినుకు జాడలేక మడులు బీటలు వారుతున్నాయి. నారు బతికించుకోవడానికి రైతులు పాట్లు పడుతున్నారు. మరో వారంలో నాట్లు వేయాల్సి ఉండగా చెరువులు, కాలువల్లో నీరు కానరావడం లేదు. సకాలంలో నాట్లు వేయకుంటే దిగుబడులు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండుతున్న వరిపైరు

దత్తిరాజేరు, రామభద్రపురం, గంట్యాడ తదితర మండలాల్లో మడులు ఎండిపోతున్నాయి. నారుమడులను రక్షించుకునేందుకు నీటిని దూరం నుంచి తెచ్చుకుని తడుపుతున్నారు. మరో వైపు పంటవేయడానికి అవకాశం లేదని ఆందోళన చెందుతున్నారు, నెల రోజులు దాటిన నారును నాట్లు వేస్తే పిలక శాతం తగ్గి దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

చెరువుల్లో కానరాని నీరు

జిల్లావ్యాప్తంగా చెరువుల్లో సాగు నీటి నిల్వలు లేవు. కొన్నాళ్లుగా చిరు జల్లులతో సరిపెడుతున్నందున నీరు చేరలేదు. మరోపక్క ఆంధ్ర, వెంగళరాయ, తోటపల్లి ప్రాజెక్టుల నీరు రైతుల పొలాలకు అందని దుస్థితి నెలకొంది. ఖరీఫ్‌లో జులై నెల సగం రోజులు పూర్తయినా నాట్లు వేసే పరిస్థితి లేదు. సాగునీటి వసతి కలిగిన ప్రాంతాల్లో మాత్రమే నాట్లు వేస్తున్నారు. మిగిలిన వారంతా ఆకాశం వైపు చూస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

ప్రస్తుతం వర్షాలు తగినంత లేవు. నెలరోజులు దాటిన తర్వాత నాట్లు లోతు పెంచి వేస్తే దిగుబడులకు ఇబ్బందులు రావు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మరో 15 రోజుల వరకు సమస్య రాదు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేస్తాం.

– అలజంగి నిర్మల జ్యోతి, ఏడీఏ, గజపతినగరం

ట్యాంకులతో తెప్పిస్తున్నాం

విత్తనం నుంచి చిగురించిన ఆకు ఎండ తీవ్రతకు మాడిపోతోంది. ఒకటి రెండు రోజుల్లో వర్షాలు కురవకపోతే నారుమళ్లపై ఆశలు వదులుకోవాల్సిందే. ట్రాక్టర్లతో నీళ్లు తెచ్చి తడుపుకున్నాం.

– టి.బూర్జవలస రైతులు, దత్తిరాజేరు

జిల్లాలో పరిస్థితి

వరి సాధారణ సాగు విస్తీర్ణం	నారుమడులు వేసింది	జలవనరుల పరిధిలో నాట్లు	వర్షాధార భూముల్లో	వెద పద్ధతిలో వేసిన వరి విస్తీర్ణం	అంకెలు హెక్టార్లలో
91,214	4,954.25	1,103	:1,304	4,774	

విద్యకు వనరులు

కేంద్రాలకు రూ.70 వేల చొప్పున కేటాయింపు

కొత్తవలస, న్యూస్‌టుడే: మండల విద్యా వనరుల కేంద్రాల(ఎమ్మార్సీలు)కు కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు విడుదల చేసింది. ఈమేరకు సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ఒక్కో కేంద్రానికి రూ.70 వేల చొప్పున మంజూరయ్యాయి. విజయనగరం జిల్లాలోని 27 కేంద్రాలకు రూ.18.9 లక్షలు మంజూరు చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వరుసగా రెండేళ్లు ఈ గ్రాంటు ఎగ్గొట్టారు. ఫలితంగా ఎమ్మార్సీల నిర్వహణకు ఎంఈవోలు సొంత నగదు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నిధులిచ్చింది. ఇప్పుడు రెండో ఏడాదీ మంజూరు చేసింది.

వినియోగం ఇలా...

మంజూరు చేసిన ఈ నిధుల్లో నిర్వహణ ఖర్చుల కింద రూ.20 వేలు, టీఎల్ఎం గ్రాంటుగా రూ.15 వేలు, సమావేశాలు, రవాణా ఛార్జీల కింద రూ.15 వేలు, కంటిన్‌జెన్సీ గ్రాంటుగా రూ.20 వేలు కేటాయించారు.

★ టీఎల్ఎం గ్రాంటు నుంచి రిఫరెన్స్, గ్రంథాలయ పుస్తకాలు, మ్యాగజైన్లు, పత్రికలకు వెచ్చించొచ్చు.

★ టీఎల్ఎం కొనుగోలుకు, మండలస్థాయి ఫెయిర్లు, క్విజ్ పోటీల నిర్వహణకు, ల్యాబ్ పరికరాల కొనుగోలుకు వినియోగించడానికి అవకాశం కల్పించారు.

★ నిర్వహణ ఖర్చుల నుంచి ఎమ్మార్సీ భవనం విద్యుత్తు ఛార్జీలు, మరుగుదొడ్ల నిర్వహణ, కంప్యూటర్లు, కార్యాలయ పరికరాల మరమ్మతులు-నిర్వహణకు ఇస్తారు.

★ రవాణా గ్రాంటు నుంచి సబ్జెక్టు మేటర్ ఎక్స్‌పర్ట్‌ల రవాణా భత్యం, పాఠశాలల సందర్శనకు ఛార్జీలు, ప్రధానోపాధ్యాయుల రివ్యూ సమావేశాలకు వాడుకోవచ్చు.

★ కంటిన్‌జెంట్ గ్రాంటు నుంచి అంతర్జాల ఛార్జీల చెల్లింపు, స్టేషనరీ కొనుగోలు, ఎమ్మార్సీ భవనం గచ్చులు-కిటికీల మరమ్మతులు, సమావేశాలకు వినియోగించొచ్చు.

సంక్రాంతికి టిడ్కో ఇళ్ల అప్పగింత

మాట్లాడుతున్న టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్

విజయనగరం పట్టణం: గత ప్రభుత్వం ఒక్క రూపాయికే 300 చ.అ. టిడ్కో ఇళ్లు ఇస్తామని చెప్పినా ఒక్కరికీ అందజేయలేదని, ఆ భారం కూటమి ప్రభుత్వంపై పడిందని టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్ అన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలో 70 వేల మందికి గృహాలను అందజేస్తామని చెప్పారు. నెల్లిమర్ల, సాలూరు పరిధిలో నిర్మాణంలో ఉన్న గృహ సముదాయాలను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం విజయనగరంలో విలేకరులతో మాట్లాడారు. 2016లో తెదేపా హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 4.52 లక్షల ఇళ్లను మంజూరు చేయగా.. వైకాపా వచ్చాక 2.62 లక్షలకు వాటిని కుదించిందన్నారు. వాటిలో 74 వేల ఇళ్లను మాత్రమే నిర్మించారని, అందులో 40 వేల కుటుంబాలు మాత్రమే దిగాయన్నారు. బిల్లులు చెల్లించక పనులు ఆగిపోయాయని చెప్పారు.

45 వేలమంది సొమ్ము పక్కదారి: లబ్ధిదారులు డౌన్‌పేమెంట్ కట్టి బ్యాంకుల్లో రుణాలు పొందాలని ప్రయత్నించగా.. ఆ సొమ్మును వైకాపా నాయకులే డ్రా చేసుకుని సొంతానికి వాడుకున్నారన్నారు. ఇలా 45 వేల మందికి చెందిన నగదును పక్కదారి పట్టించారన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని, త్వరలోనే అందరికీ గృహయోగం కల్పిస్తామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే లోకం మాధవి, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు పొందిన వారితో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

ఉచిత బస్సు సేవలకు విద్యుత్తు వాహనాలు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్టీసీ ఎండీ సీహెచ్.ద్వారకాతిరుమలరావు తెలిపారు. విజయనగరంలోని డిపోను బుధవారం సందర్శించిన ఆయన ప్రతిభ కనబరిచిన చోదకులు, సహాయకులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఉచిత ప్రయాణం కోసం విద్యుత్తు బస్సు సర్వీసులను తీసుకొస్తున్నామన్నారు. ప్రస్తుతం నడుస్తున్న సాధారణ వాహనాలను కూడా విద్యుత్తుతో నడిచేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆర్టీసీ డిస్పెన్సరీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. కాంప్లెక్స్‌కు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. జోనల్ ఈడీ కె.బ్రహ్మానందరెడ్డి, విశాఖపట్నం డీపీటీవో బి.అప్పలనాయుడు, ఈఈ అరుణ్‌కుమార్, డిప్యూటీ సీటీఎం జి.సత్యనారాయణ, డిప్యూటీ సీఎంఈ కె.శ్రీనివాసరావు, డీఎం జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాం పురపాలికకు ఎన్నికలు..?

'రాష్ట్రంలో 21 పురపాలక సంఘాలకు విలీన గ్రామాల సమస్యలు, కోర్టు కేసుల వల్ల ఎన్నికలు నిర్వహించలేదు. ఫలితంగా 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయి అభివృద్ధికి విఘాతం ఏర్పడింది. సీఎం చంద్రబాబు సూచనలతో సమస్యను పరిష్కరించి మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తాం'.

– పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో పురపాలకశాఖ మంత్రి నారాయణ

న్యూస్‌టుడే- రాజాం

రాజాం పురపాలికకు ఎన్నికలు నిర్వహించబోతున్నారా? మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ ఉంటుందా? అంటే మంత్రి ప్రకటన నేపథ్యంలో అవుననే అంటున్నాయి సంబంధిత వర్గాలు. 2005లో సారథి మేజర్ పంచాయతీతో పాటు పొనుగుటివలస, కొత్తవలస, కొండంపేట పంచాయతీలను విలీనం చేస్తూ రాజాం నగరపంచాయతీని ఏర్పాటు చేశారు. న్యాయస్థానంలో కేసుల కారణంగా దాదాపు రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ ఎన్నికలు సాధ్యపడలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రత్యేకాధికారి పాలనలోనే పురపాలిక కొనసాగుతోంది.

రెండు దశాబ్దాలుగా అధికారుల ఏలుబడిలోనే

2005లో పంచాయతీ పాలకవర్గాల గడువు ఉంటుండగానే తమ అంగీకార తీర్మానం లేకుండా నగర పంచాయతీలో విలీనం చేశారని పొనుగుటివలస, కొత్తవలస, కొండంపేట పంచాయతీలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సుదీర్ఘంగా ఎన్నికలు నిలిచిపోయాయి. నాలుగేళ్ల క్రితం దీనిపై హైకోర్టు స్పష్టత ఇచ్చింది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఈ మూడు పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించి తీర్మానాలు చేయించారు. నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా 2021లో స్థాయి పెరగడంతో వార్డుల సంఖ్య 24కు పెరిగింది. ఈ క్రమంలోనే ఎన్నికలు నిర్వహించేందుకు అప్పట్లో వైకాపా ప్రభుత్వం సిద్ధమైంది. ఉపాధి హామీ పథకానికి దూరమవుతున్నామని, పనులు కోల్పోతున్నామని, పన్నుల భారం మోయలేమని.. విలీనం చేయొద్దని కొత్తవలస, పొనుగుటివలస పంచాయతీలకు చెందిన పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో మళ్లీ ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారాయణ ప్రకటించడంతో ఆశలు చిగురిస్తున్నాయి. దీనిపై రాజాం పురపాలిక కమిషనర్ జాగరపు రామ అప్పలనాయుడు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. తమకు దీనిపై ఎలాంటి సమాచారం లేదన్నారు.

మంత్రి నారాయణ ప్రకటనతో చిగురిస్తున్న ఆశలు

రాజాం పట్టణం

విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించాలని, ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు విడుదల చేయాలని డిమాండు చేస్తూ చలో కలెక్టరేట్‌కు పిలుపునిచ్చారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడి గేటు వద్ద బైఠాయించారు. అధికారులు స్పందించడం లేదని గేటు దూకి కొంత మంది లోపలకు వెళ్లారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈలోపు ఇన్‌ఛార్జి డీఆర్వో మురళి చేరుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఆయనకు వినతిపత్రం అందించి, విద్యార్థులు వెనుదిరిగారు.

పోలీసును ప్రశ్నిస్తున్న విద్యార్థిని

యువకుడిని నిలువరిస్తున్న కానిస్టేబుల్

కలెక్టరేట్ గేట్లు ఎక్కుతున్న విద్యార్థులు

శృంగవరపుకోట

శృంగవరపుకోట: జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులతో జనం ఇబ్బంది పడుతుండగా.. శృంగవరపుకోటలో వరుసగా రెండోరోజు భారీ వర్షం పడింది. పట్టణం మొత్తం జలమయమైంది. మంగళవారం రాత్రి పట్టణంలో 9.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వర్షానికే పట్టణంలోని పెందుర్తి-బొడ్డవర 516బి జాతీయ రహదారిపై భారీగా నీరు చేరింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు రోడ్డు పక్కన భవనాలు ముంపులో చిక్కుకున్నాయి. బుధవారం మధ్యాహ్నం 2.40 గంటల నుంచి సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు మునిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

దుకాణాల వద్ద మోకాలి లోతున చేరిన నీరు

ప్రధాన రహదారి వర్షం నీటితో నిండిపోవడంతో డివైడర్‌పై వెళ్తున్న విద్యార్థులు

రాత్రి 2 గంటల వరకు కొనసాగిన అనిశా తనిఖీలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం రాత్రి 2 గంటల వరకు తనిఖీలు, విచారణ చేపట్టారు. పట్టుబడిన కమిషనరు ఎ.తారక్‌నాథ్‌తో పాటు ఇతర సిబ్బందిని విచారణ చేశారు. కమిషనర్‌ను బుధవారం తెల్లవారుజామున జిల్లా కేంద్ర ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఉంచి, ఉదయం 10 గంటల సమయంలో జిల్లా అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి తరలించి డీఎస్పీ రమ్య తుది విచారణ చేపట్టారు. సాయంత్రం 4 గంటల సమయంలో విశాఖ అనిశా కోర్టులో తారక్‌నాథ్‌ను హాజరుపరిచారు. అక్కడ నుంచి విశాఖ కేంద్ర కారాగారానికి రాత్రి 9.15 గంటలకు తరలించారు. ప్రస్తుతం నగర పంచాయతీకి కమిషనరు బాధ్యతలను సంబంధిత శాఖాధికారులు ఎవరికీ అప్పగించలేదు.

గురుకులాల్లో ప్రవేశాలకు 19న కౌన్సెలింగ్

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అయిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 19న నెల్లిమర్ల గురుకులంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ అంబేడ్కర్ తెలిపారు. 8 విద్యాలయాల్లో 983 సీట్లున్నాయని, బాలికలు ఉదయం 9 గంటలకు, బాలురు మధ్యాహ్నం ఒంటి గంటకు హాజరు కావాలన్నారు.

తరగతి	సీట్లు
5	238
6	57
7	46
8	23
9	16
10	61
ఇంటర్ ప్రథమ:	257
ద్వితీయ సంవత్సరం:	285

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జిఎస్‌టి 5% శాతం అదనం

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

9000866020, 8008597609

(c) eenadu

అన్నలా.. అండగా

క్యాంటీన్లతో నిరుద్యోగులకు మేలు

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం విద్యల నగరంగా ఎదిగింది. ఇక్కడ నిత్యం వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగులు కనిపిస్తారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. వీరిలో చాలామంది నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చిన వారే. గదులకు అద్దెలు చెల్లిస్తూ, వంటలు చేసుకుంటూ ఉండాల్సిన పరిస్థితి. ఈక్రమంలో వారికి అన్న క్యాంటీన్లు అండగా నిలుస్తున్నాయి. మూడు పూటలా అక్కడే తింటూ చదువులపై శ్రద్ధ పెడుతున్నారు.

రూ.15కే లభ్యం..: పూటకు రూ.5 చెల్లిస్తే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం అందిస్తున్నారు. విజయనగరంలోని మూడు ప్రాంతాలతో పాటు బొబ్బిలి, నెల్లిమర్ల, పార్వతీపురం, పాలకొండ, రాజాంలో కొనసాగుతున్నాయి. సాలూరులో త్వరలో అందుబాటులోకి రానుంది. ఆయా ప్రాంతాలన్నింట్లో నిత్యం 8,950 మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. వీరిలో అధిక శాతం మంది నిరుద్యోగులు ఉంటున్నారని **విశాఖ రీజియన్ ఆర్డీ రవీంద్ర** 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పరిశుభ్రత పాటించేలా, నాణ్యమైన పదార్థాలు అందేలా కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశామని, రోజూ తనిఖీ చేయాలని సూచించామన్నారు.

విజయనగరంలోని అన్న క్యాంటీన్‌లో భోజనం చేసేందుకు వచ్చిన యువత

ఆ ఖర్చు తగ్గింది..



విజయనగరంలో అద్దె గదిలో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. బీఎస్సీ పూర్తయ్యాక రెండేళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నా. గతంలో అద్దెతో పాటు అల్పాహారం, భోజనాల కోసం రూ.7 వేల వరకు ఖర్చయ్యేది. ప్రస్తుతం అన్నింటికీ కలిపి రూ.3 వేలు సరిపోతోంది. రోజూ ప్రకాశం పార్కు సమీపంలోని క్యాంటీన్‌కు వెళ్తున్నా. నెలకు రూ.450 సరిపోతోంది. వంట కష్టాలు కూడా దూరమయ్యాయి.

– కె.సంతోష్, కోటబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా

రుచికరంగా ఉంటున్నాయి..

నా స్నేహితులతో పాటు మూడేళ్లుగా ఇక్కడే ఉంటున్నా. గతంలో ఉద్యోగ ప్రకటనలు వచ్చిన సమయంలో వంట చేసుకునేందుకు సమయం ఉండేది కాదు. కోచింగ్ సెంటర్ల నుంచి వచ్చాక ఏదుంటే అదే తినేవాళ్లం. లేకుంటే బయటకు వెళ్లేవాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ క్యాంటీన్లు వచ్చాక వంట ధ్యాసే లేదు. ఏదో ఒక సమయంలో అక్కడికి వెళ్లి తినేసి వస్తున్నాం. రుచికరమైన ఆహార పదార్థాలు అందిస్తున్నారు.

– కె.గుప్తేష్, సాలూరు

విద్యార్థులకూ ఉపయోగం..

బీఎస్సీ పూర్తి చేశాను. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం గతంలో కాకినాడలో కోచింగ్ తీసుకున్నా. కొన్ని నెలలుగా నగరంలో ఉంటున్నా. నాలాంటి నిరుద్యోగులతో పాటు ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు కూడా క్యాంటీన్లకే వస్తున్నారు. నగదు, సమయం ఆదా అవుతున్నాయి.

– డి.రాంప్రసాద్, కిత్తన్నపేట, ఎల్.కోట మండలం

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోండి



కలెక్టర్‌తో చర్చిస్తున్న అశోక్ గజపతిరాజు

ఈనాడు, విజయనగరం: గోవా గవర్నర్‌గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు బుధవారం కలెక్టర్ అంబేడ్కర్‌ను ఆయన ఛాంబరులో కలిశారు. జిల్లాలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రధానంగా నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో తమ కుటుంబానికి చెందిన స్థలంలో ఆక్రమణలు తొలగించి, అప్పగించాలని కోరినట్లు తెలిసింది. ఎంఆర్ హెచ్ రైతు బజారును గతంలో పూసపాటి వంశస్థులకు చెందిన స్థలంలో పెట్టారు. దానిని యజమానులకు అప్పగించాలని సుప్రీం కోర్టు గతంలో ఉత్తర్వులిచ్చింది. సుమారు ఎకరన్నర స్థలం నిషేధిత భూముల జాబితాలో ఉండడంతో ఇప్పటికే అధికారులు అందులో నుంచి తొలగించారు. ఆ స్థలాన్ని వెంటనే అప్పగించాలని అశోక్ కోరినట్లు విశ్వసనీయ సమాచారం. ఈమేరకు మార్కెటింగ్ శాఖ ఏడీ రవికిరణ్‌ను కలెక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

మధ్యవర్తిత్వంతో సకాలంలో కేసుల పరిష్కారం

అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, ఇతర న్యాయమూర్తులు తదితరులు

విజయనగరం న్యాయవార్త విభాగం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు సకాలంలో కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత సూచించారు. విజయనగరంలోని జిల్లా కోర్టులో సంబంధిత అంశంపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, బీమా సంస్థ అధికారులకు బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజల్లో తీసుకెళ్లి సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు. మధ్యవర్తిత్వం ప్రక్రియ ఎంతో సులువైనదని, సమయం ఆదా అవుతుందని, ఎలాంటి ఖర్చులుండవని పేర్కొన్నారు. అంతకుముందు కోర్టు ఆవరణ నుంచి ఫూల్‌బాగ్ కాలనీ వరకు ర్యాలీ చేపట్టారు. పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

క్రీడా వికాసం.. వీడని గ్రహణం

– న్యూస్‌టుడే, గరివిడి

క్రీడారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. మౌలిక వసతులు కల్పించి ఆటగాళ్లలోని ప్రతిభను వెలికితీయడానికి జిల్లాకో క్రికెట్ స్టేడియం, నియోజకవర్గానికో క్రీడా మైదానం ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్రాలపై దృష్టిసారించాలని క్రీడాకారులు, యువత కోరుతున్నారు.

వైకాపా ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసింది. 2014-19 మధ్య తెదేపా అధికారంలో ఉండగా.. ప్రతి నియోజకవర్గంలో క్రీడా వికాస కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. మొదటి దశలో రెండు జిల్లాల పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో క్రీడా వికాస కేంద్రాలు, ఒక నియోజకవర్గంలో వాటర్ స్పోర్ట్స్ అకాడమీ పనులు ప్రారంభించారు. ఒక్కో కేంద్రానికి రూ.2 కోట్లు చొప్పున నిధులు మంజూరు చేశారు. వీటిలో ఇండోర్ స్టేడియం, పెవిలియన్, 200 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, లాంగ్- ట్రిపుల్ జంప్, క్రికెట్ ప్రాక్టీస్ పిచ్, కబడ్డీ-ఖోఖో ప్రాంగణం, వాలీబాల్ కోర్టు తదితరాలు నిర్మించాలని సంకల్పించింది. 2019లో వైకాపా అధికారంలోకి రావడంతో వీటిపై క్రీనీడలు అలుముకున్నాయి. ఆయా కేంద్రాల పనులన్నీ ఆగిపోయాయి.

చీపురుపల్లి-గరివిడి మధ్యలో గత ఏడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్ర భవనం

వీటిపై దృష్టి సారిస్తే మేలు

● చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని గరివిడి మండలం కోడూరు కొండను ఆనుకుని ఉన్న అయిదెకరాల విస్తీర్ణంలో వికాస కేంద్రం ఏర్పాటుకు 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.2 కోట్లతో పనులు చేపట్టింది. దాదాపు రూ.50 లక్షల వరకు నిధులు వెచ్చించి స్టేడియం భవనం పైకప్పు వరకు నిర్మించింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులను నిలిపివేసింది. ● విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురంలో మంజూరైన భవనాల పనులు పైకప్పు వరకు నిర్మాణాలు జరిగి అసంపూర్తిగా ఉన్నాయి. ● నెల్లిమర్ల మండలం జొంకాడ, రాజాం మండలం కంచరాంలో పునాదుల్లోనే నిలిచిపోయాయి. ● గజపతినగరంలో మంజూరైనా స్థలం సమకూర్చలేక పోయారు. ● గంట్యాడ మండలం తాటిపూడి జలాశయం దగ్గర తలపెట్టిన 'వాటర్ స్పోర్ట్స్ అకాడమీ' పనులు కూడా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. వీటిని పూర్తిచేస్తే క్రీడాకారులకు అందుబాటులోకి వస్తాయి.

ప్రతిపాదనలు పంపించాం.. జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్రాల పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వానికి ప్రతిపాదించాం. ఎక్కడెక్కడ ఏ మేర పనులు జరిగాయి, పూర్తి చేయాల్సిన వాటి వివరాలు నివేదించాం. తాటిపూడి వద్ద వాటర్ స్పోర్ట్స్ అకాడమీ పూర్తికి రూ.4.5 కోట్లు కేటాయించాలని కోరాం.

– వెంకటేశ్వరరావు, డీఎస్‌డీవో

వాయుసేనలో ఉద్యోగాలు

రింగురోడ్డు, న్యూస్‌టుడే: అగ్నిపథ్ పథకం ద్వారా భారత వాయుసేనలో చేరేందుకు అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సెట్విజ్ ఇన్‌ఛార్జి సీఈవో డి.వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 31లోగా https://airmenselection.cdac.in, https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్లలో వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారం కోసం 79898 62755 నంబరును సంప్రదించాలన్నారు.

కసితీరా నరికేశాడు..

హోటల్ కార్మికుల దారుణ హత్య

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: సరదాగా ముగ్గురూ ఒకేచోట కూర్చున్నారు. మద్యం తాగారు. చిన్నపాటి వివాదం తలెత్తింది. మద్యం మత్తులో, వారిలో ఒకరు కత్తి తీశాడు. మిగతా ఇద్దరినీ కసితీరా నరికేశాడు. వారి ప్రాణాలు తీసి, పారిపోయాడు. విజయవాడ నగరంలో బుధవారం జరిగిన జంట హత్యల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. విజయనగరానికి చెందిన గాడె వెంకట నారాయణ (40), విజయవాడకు చెందిన ఎం.రాజు(40)లు గవర్నర్‌పేటలో రాము అనే వ్యక్తి వద్ద క్యాటరింగ్ పనులు చేస్తుంటారు. ఇక్కడి డీడీ రావు వీధిలోని ఒక భవనంలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నారు. కొత్తపేట పీఎస్ పరిధిలో ఉండే జమ్ము కిషోర్ అనే రౌడీషీటర్ కూడా క్యాటరింగ్ పనులకు వెళుతుంటాడు. అప్పుడప్పుడు వీరి గదికి వస్తుంటాడు. బుధవారం మధ్యాహ్నం ముగ్గురూ కలిసి మద్యం తాగారు. కొద్ది సేపటికి వారి గదిలో నుంచి కేకలు వినిపించాయి. పక్క గదుల్లో ఉండే వారు చూసేందుకు వెళ్లారు. జమ్ము కిషోర్ కంగారుగా బయటకు వెళ్లిపోతుండగా గమనించిన స్థానికులు బాషా వెళ్లి చూడగా రాజు, వెంకట నారాయణ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ఆయన సమాచారంతో గవర్నర్‌పేట సీఐ నాగమురళి ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించింది. మద్యం మత్తులో ఘర్షణ జరగడంతో పదునైన ఆయుధంతో దాడిచేసినట్లు భావిస్తున్నామని పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీలు సేకరిస్తున్నారు. సౌత్ ఏసీపీ పావన్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డీసీపీ సరిత వచ్చి వివరాలు సేకరించారు.

ఎల్‌ఈ ప్రవేశాలకు విద్యార్థులు దూరం

రెండు జిల్లాల్లో భర్తీ కాని సీట్లు

డిప్లొమా విద్యార్థులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డిప్లొమా కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ(ఎల్‌ఈ) కింద నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు అభ్యర్థులు దూరమవుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ఈ కోటా సీట్లు అధిక సంఖ్యలో మిగిలిపోయాయి. స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఈనెల 19న అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో వృత్తివిద్య, ఐటీఐ చేసిన వారు అర్హులు. వృత్తివిద్య అభ్యర్థులకు మార్కుల ప్రాతిపదికన, ఐటీఐ వారికి బ్రిడ్జి కోర్సు ద్వారా అవకాశం కల్పించనున్నారు.

ప్రైవేటులోనూ అంతే..

ప్రస్తుతం ఇంటర్ వృత్తివిద్య అభ్యర్థులకు ప్రవేశాలు జరుగుతున్నాయి. ఇప్పటికే వారికి ఒక విడత కౌన్సెలింగ్ జరిగింది. ఇంకా సీట్లు మిగిలిపోవడంతో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో ఒక్కో బ్రాంచికి గరిష్ఠంగా 60 సీట్లు ఉంటాయి. వీటిలో పది శాతం అంటే ఆరు సీట్లను ఎల్‌ఈకి కేటాయిస్తారు. ఉమ్మడి జిల్లాలో 14 ప్రభుత్వ, 15 ప్రైవేటు పాలిటెక్నికల్ కళాశాలలున్నాయి. ప్రభుత్వ విద్యాలయాల్లో లేటరల్ ఎంట్రీ కింద 109 మంది చేరవచ్చు. ప్రైవేటులో ఉండే 500 సీట్లకు ఇవి అదనం. ప్రస్తుతం అవన్నీ ఖాళీగానే ఉన్నాయి.

రెండు జిల్లాల్లో..

★ విజయనగరంలోని మహారాజా ఆనంద గజపతిరాజు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ విభాగాలకు సంబంధించి 30 సీట్లలో ప్రవేశాలకు అవకాశం ఉన్నా.. ఆరుగురే చేరారు.

★ పార్వతీపురంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యాలయంలో ఎలక్ట్రికల్, ఈసీఈ విభాగాలకు సంబంధించి 12 సీట్లలో ఒక్కరే చేరారు.

ప్రధాన విభాగాల్లో..

బ్రాంచి	సీట్లు	భర్తీ
ఎలక్ట్రికల్	12	01
సివిల్	12	01
మెకానికల్	12	04
ఈసీఈ	06	01

విస్తృత ప్రచారం

'ఐటీఐ విద్యార్థులు ప్రవేశాలకు ముందుకు రావడం లేదు. అవగాహన లేకపోవడమేనని భావిస్తున్నాం. ఈ ఏడాది బ్రిడ్జి కోర్సుకు 16 మంది ఎంపికయ్యారు. వీరిలో ఎంతమంది చేరారన్న దానిపై మా వద్ద సమాచారం లేదు. విస్తృత ప్రచారం కల్పిస్తాం' అని **ఐటీఐ విద్య కన్వీనర్ టీవీ.గిరి** తెలిపారు. సీట్ల భర్తీకి గానూ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని **జిల్లా సమన్వయాధికారిణి ఆశారమణి** 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గ్రామాల పరిశుభ్రతతో ఆరోగ్యం

క్లాప్‌మిత్రలతో పంచాయతీ అధికారిణి శిరీష తదితరులు

డెంకాడ, న్యూస్‌టుడే: గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా పంచాయతీ అధికారి రౌతు శిరీష అన్నారు. డెంకాడ మండలంలోని పెదతాడివాడ పంచాయతీలో బుధవారం 'నమస్తే డే' (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పరిశీలనకు వచ్చిన శిరీష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాప్ మిత్రలను సత్కరించి వారికి బియ్యం బస్తాలు, పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.

మన్యంలో యూరియా కొరత లేదు

చలివేంద్రి గ్రామంలో యూరియా పంపిణీని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్

వీరఘట్టం, న్యూస్‌టుడే: రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతానికి 3,112 టన్నుల మేర అందుబాటులో ఉందని మన్యం జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్ తెలిపారు. వీరఘట్టం మండలంలోని చలివేంద్రి, వండువ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా జరుగుతున్న ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జులై నెలాఖరు నాటికి 11,327 టన్నులు అవసరం కాగా, ఇప్పటి వరకు 10,084 టన్నుల మేర సరఫరా చేశామన్నారు. అన్నదాతలు 6,972 టన్నులు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్‌ఎస్‌కేల ద్వారా సరఫరా చేస్తామన్నారు. గుర్తింపు కార్డులున్న కౌలు రైతులకూ అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం నారుమడుల్లో వేసుకోవడానికి ఇస్తున్నామన్నారు. వీరఘట్టం మండలంలోని ఆరు ఆర్‌ఎస్‌కేల ద్వారా 60 టన్నుల ఎరువును ఇప్పటికే సరఫరా చేశామన్నారు. తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమస్యలు చెబితే పరిష్కరిస్తామన్నారు. తూడి ఆర్‌ఎస్‌కే వద్ద ఏడీఏ రత్నకుమారి సరఫరాను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో జె.సౌజన్య, వీఏఏ సౌమ్య పాల్గొన్నారు.

మన్యం శాస్త్రవేత్తకు జాతీయ పురస్కారం

ప్రశంసాపత్రంతో పాపారావు

మక్కువ, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్‌లో మన్యం జిల్లాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డా.వైకుంఠపు పాపారావు రాష్ట్రీయ కృషి విజ్ఞాన జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. ఐసీఏఆర్ స్థాపన దినోత్సవం సందర్భంగా దిల్లీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతులమీదుగా తీసుకున్నారు. మక్కువ మండలం చప్పబుచ్చింపేటకు చెందిన పాపారావు వ్యవసాయ రంగంలో చేసిన పరిశోధనలు, కృషికి గానూ ఈ అవార్డు దక్కింది.

పోలీసు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విధుల్లో నిమగ్నమై పోలీసులు, హోంగార్డులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, వారిని అప్రమత్తం చేసేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. విజయనగరంలోని పోలీసు కార్యాలయంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తిరుమల- మెడికవర్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని, సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఓ వైద్యుడిని నియమించామన్నారు. ఏఎస్పీ సౌమ్యలత, ఏఆర్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగంలో ఉత్తమ విధానాలపై అధ్యయనం

అయోధ్యలోని డీసీసీబీ వద్ద ఇతర ఛైర్మన్లతో కిమిడి నాగార్జున

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆప్కాబ్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన డీసీసీబీల ఛైర్మన్ల బృందం బుధవారం అయోధ్యలోని డీసీసీబీని సందర్శించింది. ఈ బృందంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ కిమిడి నాగార్జున ఉన్నారు. సహకార రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలపై ప్రత్యక్షంగా అధ్యయనం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్థిక వనరుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన, ఆదాయ మార్గాలు విస్తరించడం, సంక్షేమ పథకాలను వినియోగదారులకు చేరవేయడం, పీఏసీఎస్‌ల పర్యవేక్షణ, నిధుల వినియోగం, బలోపేతంపై అవగాహన ఏర్పడిందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES | PROFESSIONAL SERVICES | REAL ESTATE

BUSINESS OFFER

Mega Business opportunity seminar no qualification needed Part / Full time opportunity work online / off line Dt: 19th July 2025 Registration & Details 9494294563.

ASTROLOGY

PLOT FOR SALE

గమనిక

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

JOBS

DRIVERS

4MT వ్యాన్ డ్రైవర్ కావలెను. Cont. Ph:6301413962.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోట మండలంలోని చందులూరులో జరిగిన ఓ ఘటనకు సంబంధించి ఎ.కార్తీక్(22) అనే యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ పడాల్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. చందులూరు శివారు రొంగలివానిపాలేనికి చెందిన ఈ యువకుడు డిగ్రీ మధ్యలో చదువు ఆపేశాడు. ఏడాదిగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని(17)తో ప్రేమ వ్యవహారం సాగిస్తున్నాడు. ఇటీవల సదరు బాలిక గర్భం దాల్చింది. ఈ క్రమంలో రక్తస్రావం ఎక్కువ కావడంతో విశాఖ కేజీహెచ్‌కు తీసుకువెళ్లారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు బుధవారం యువకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. డీఎస్పీ విచారణ చేపడతారన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	93	156	176

37.5 కిలోల గంజాయి స్వాధీనం

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం చింతలవలసలోని అయిదో పోలీసు బెటాలియన్ ప్రధాన ద్వారం సమీపంలో స్థానిక పోలీసులు, ఈగల్ బృందం చేపట్టిన వాహన తనిఖీల్లో 37.550 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశాలోని కొరాపుట్ జిల్లా కతబరకు చెందిన బసుదేవ్ సిసా అలియాస్ భాస్కర్ గొల్లారి, పొట్టంగి బ్లాక్ చందక గ్రామానికి చెందిన అజయ్, గణేష్ ఒడిశా నుంచి విశాఖపట్నం వైపు కారులో సరకు తరలిస్తుండగా మంగళవారం పట్టుబడ్డారన్నారు. గణేష్ పరారయ్యాడని, మిగిలిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసులో క్రియాశీలకంగా పనిచేసిన విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ, డెంకాడ ఎస్సై ఎ.సన్యాసినాయుడు తదితరులను ఎస్పీ అభినందించారు.

పట్టుబడిన గంజాయి, కారు, నిందితులతో పోలీసులు

బుల్లెట్ కనిపిస్తే వారికి భోగమే!

ద్విచక్ర వాహన చోరుల అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: బుల్లెట్ కనిపిస్తే చాలు ఒకరు చోరీచేస్తే, మరొకరు దాన్ని తనఖాపెట్టి నగదు తెస్తాడు. ఆ సొమ్ముతో దేశంలో నచ్చిన చోటుకెళ్లి జల్సాలు చేసి.. మళ్లీ మరో చోరీకి సిద్ధమవుతారు. ఇలా 13 వాహనాలను దొంగలించిన వారిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ ఒకటో పట్టణ స్టేషన్‌లో బుధవారం వెల్లడించారు. నగరంలోని తోటపాలెం వైఎస్ఆర్ కాలనీకి చెందిన యు.రాము ప్రస్తుతం వీటీఅగ్రహారం బీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. పాత నేరస్థుడు. ఇటీవల జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. అప్పటి నుంచి బుల్లెట్ వాహనాలను ఎత్తుకెళ్లడమే పనిగా పెట్టుకున్నాడు. వాటిని అమ్మి, ఆ సొమ్ముతో దేశమంతా తిరిగి జల్సాలు చేసేవాడు. బుధవారం బాలాజీ కూడలి సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఎస్సై సురేంద్ర నాయుడుకు కనిపించాడు. పత్రాలు చూపమని కోరగా.. పారిపోయేందుకు ప్రయత్నించాడు. అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని ఒప్పుకొన్నాడు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసకు చెందిన ఎం.నవీన్‌కు వాహనాలు ఇస్తే.. అతడు వేరేచోట తనఖా పెట్టి నగదు తెచ్చేవాడని చెప్పాడు. ఇద్దరి నుంచి 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

చరవాణి చోరుడికి జైలు శిక్ష

విజయనగరం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: రైలులో చరవాణి దొంగతనానికి పాల్పడి, పోలీసులకు పట్టుబడిన ఓ నిందితుడికి ఏడు నెలల జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నంలోని రైల్వే కోర్టు తీర్పు ఇచ్చినట్లు రైల్వే ఎస్సై బాలాజీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వీరఘట్టం మండలం విక్రాంపురం గ్రామానికి చెందిన కె.రవికుమార్ గతేడాది మార్చిలో ఓ రైలు ప్రయాణికుడి నుంచి చరవాణి దొంగిలించాడు. దీనిపై అప్పట్లో కేసు నమోదైంది. కోర్టులో నేరారోపణ రుజువు కావడంతో జైలు శిక్ష పడినట్లు ఎస్సై తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

మానసిక వేదనతో మహిళ ఆత్మహత్య

పాచిపెంట, న్యూస్‌టుడే: కుటుంబ సమస్యలతో తీవ్ర మానసిక వేదనకు గురైన ఓ గిరిజన మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన పాచిపెంట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకట సురేష్ వివరాల ప్రకారం.. పి.కోనవలస పంచాయతీ పనసలపాడు గ్రామానికి చెందిన కె.జయమ్మ(24) అదే గ్రామానికి చెందిన రవిని రెండేళ్ల కిందట వివాహం చేసుకుంది. ఏడాది కిందట వీరికి మగబిడ్డ పుట్టాడు. అనారోగ్యానికి గురై శిశువు మృతిచెందాడు. దీనికితోడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కూలి పనుల కోసం భర్త హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. ఈక్రమంలో ఒంటరైన ఆమె తీవ్ర మానసిక వేదనకు గురై ఈనెల 7న పురుగు మందు తాగడంతో అస్వస్థతకు గురైంది. స్థానికులు, ఇతర కుటుంబ సభ్యులు వెంటనే సాలూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి విజయనగరం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. ఆమె తల్లి సోమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బొబ్బిలిలో సమస్యలా.. ఫోన్ చేయండి

బొబ్బిలి మండలంలోని మీ గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదా, బోర్లు మరమ్మతులకు గురయ్యాయా, కాలువల్లో మురుగు తొలగించడం లేదా, దోమల బెడద ఎక్కువగా ఉందా, విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందా, శిథిల స్తంభాలు భయపెడుతున్నాయా?.. ఇప్పుడు మీ సమస్యల్ని నేరుగా బొబ్బిలి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా నిర్దేశించిన సమయంలో ఫోన్ చేయడమే.

తేదీ: 18.07.2025 (శుక్రవారం) | ఫోన్ చేయాల్సిన నంబరు: 94910 35813 | సమయం: ఉదయం 10:30 గంటల నుంచి 11:30 మధ్య

– న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

శాకంబరిగా దాడితల్లి

పట్టణంలోని దాడితల్లి మంగళవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? బెల్లానపేట ప్రాథమిక పాఠశాల భవనం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. **- స్థానికులు**
● పనులు పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశిస్తాం. **- భానుప్రకాష్, ఎంఈవో, గుర్ల**

? సిరిపురం మీదుగా పెదవేమలి వెళ్లే రహదారిలో ఏర్పడిన గొయ్యితో ప్రమాదం పొంచి ఉంది. **-ప్రయాణికులు** ●పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. **-విజయ్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? ఎస్.సీతారాంపురం గ్రామ ఎస్సీ కాలనీ కాలువల్లో మురుగు పేరుకుపోవడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి. **- స్థానికులు**
● తగిన చర్యలు తీసుకుంటాం. **- వెంకట రమణ, ఈవోపీఆర్డీ** – న్యూస్‌టుడే, రామభద్రపురం

తేడా వస్తే విక్రయాలు నిలుపుదల

నిల్వలు సరిచూస్తున్న అధికారులు

గంట్యాడ, న్యూస్‌టుడే: రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తోందని పలాస వ్యవసాయశాఖ ఏడీఏ ఎం.రామారావు, విశాఖ విజిలెన్సు ఇన్‌స్పెక్టర్ టి.అప్పలనాయుడు అన్నారు. బుధవారం కొటారుబిల్లి కూడలిలోని ఓ దుకాణంలో తనిఖీలు నిర్వహించి, విలేకర్లతో మాట్లాడారు. దుకాణాల్లో రికార్డులు, బిల్‌బుక్, ఈ-పాస్ మిషన్లు సరి చూస్తున్నామని చెప్పారు. ఈనెల 18వ తేదీ వరకు జిల్లాలో తనిఖీలు ఉంటాయని పేర్కొన్నారు. తేడా వస్తే 15 నుంచి 21 రోజుల వరకు ఆ దుకాణంలో విక్రయాలు లేకుండా నిలుపుదల చేస్తున్నామన్నారు. కొటారుబిల్లిలో అనుమతుల గడువు మీరినందున సుమారు రూ.7.5 లక్షల సరకును విక్రయించకుండా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. ఏవో బి.శ్యామ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచండి

సంతకవిటి, న్యూస్‌టుడే: మండలంలో రైతులు యూరియా కోసం గత కొన్నాళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలకు ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని మండల తెదేపా నాయకులు బుధవారం విజయనగరంలో వ్యవసాయ శాఖ జేడీ రామారావును కోరారు. ఎరువుల కొరత లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారని చెప్పారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడు, తెదేపా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వి.గణేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు సి.మహేష్‌బాబు తదితరులు ఉన్నారు.

జేడీతో మాట్లాడుతున్న నేతలు

నాణ్యత డొల్ల.. రోడ్డు గుల్ల

న్యూస్‌టుడే, గరివిడి,చీపురుపల్లి

చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారం నుంచి గరివిడి మండలం బాగువలస, వెదుళ్లవలస, మెరకముడిదాం మండలం బిళ్లలవలస మీదుగా గర్భాం ప్రధాన రహదారిని కలిపే బీటీ రోడ్డు నిర్మించిన కొన్ని నెలలకే ఛిద్రమవుతోంది. మూణ్నాళ్లకే ఇలా కావడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని విమర్శిస్తున్నారు.

అధ్వానంగా మారిన చీపురుపల్లి ప్రధాన రహదారి

ప్రయాణికులు సంతోషించే లోపే..

గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల పరిధిలో పలు గ్రామాలకు ఉపయోగపడే ఈ మార్గంలో కొత్త రోడ్డు వేశారనే ప్రజల సంతోషం కొన్నాళ్లకే మాయమైంది. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్డులో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు. జి.అగ్రహారం, ఆకులపేట, బాగువలస, వెదుళ్లవలస ఇలా ఎక్కడిక

ఆకులపేట వద్ద ఇలా..

ఐదు నెలలకే ఛిద్రం

క్కడే రోడ్డుపై తారు పొర బీటలు వారిపోయి ఊడిపోతూ గుంతలు దర్శనమిస్తున్నాయి. చీపురుపల్లి నియోజకవర్గ ప్రజల రాకపోకలకు ఇదే ప్రధాన మార్గం. ఇంతటి కీలకమైన రోడ్డు నిర్మించిన నెలల వ్యవధిలోనే దెబ్బతిందంటే నాణ్యత పరీక్షల్లో లోపం ఉందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

మళ్లీ పనులు చేయిస్తాం

నిర్మాణ పనులు చేసిన గుత్తేదారు అయిదేళ్ల వరకు రహదారి నిర్వాహణ చూడాలి. అవసరమైన చోట మళ్లీ పనులు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.
- హరికృష్ణ, ఏఈఈ, పంచాయతీరాజ్

పథకం: ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన **పని:** విజయనగరం-పాలకొండ ప్రధాన రహదారి నుంచి గర్భాం రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం. (సంవత్సరం రోజుల్లో గుత్తేదారు పనులు పూర్తి చేశారు)

రోడ్డు పొడవు	:	14.9 కి.మీ
వెచ్చించిన నిధులు	:	రూ.8.76 కోట్లు
పనులకు శంకుస్థాపన	:	19.02.2024
నిర్మాణం పూర్తి చేసింది	:	18.02.2025
రహదారి ప్రారంభం	:	03.04.2025

రేషన్ సరకుల పంపిణీ

సంతకవిటి: గుళ్లసీతారాంపురంలో రేషన్ సరకులు పంపిణీ సమయంలో తూనిక యంత్రం పనిచేయకపోవడంతో 25 మంది లబ్ధిదారులకు అందకపోవడంపై 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే సరకులు సరఫరా చేశారు.

పూర్తిస్థాయిలో పూడికతీత

స్పందనకు వందనం

సంతకవిటి: మద్దువలస ప్రధాన కాలువ, ఉపకాలువల్లో పూర్తిస్థాయిలో పూడికతీత పనులు చేపడతామని డీఈఈ పి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 12న 'ఈనాడు'లో 'పైపై పనులతో ప్రయోజనం కలిగేనా' శీర్షికన ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు.

పరిసరాలు శుభ్రం

గంట్యాడ గ్రామీణం: బోనంగి ఉన్నత పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన మురుగును శుభ్రం చేయించారు. పాఠశాల భవనాలకు ఆనుకుని మురుగు, వ్యర్థాలతో విద్యార్థుల ఇబ్బందులపై ఈనెల 4న 'ఈనాడు' 'మేమున్నాం... మీకుతోడుగా'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు.

చెయ్యి జారితే అంతే..!

ఆర్టీసీ బస్సులు రద్దీగా ఉండటంతో ప్రయాణికులు వేలాడుతూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఉదయం పూట కళాశాల, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఎక్కువగా ఉన్నందున బస్సులు కిటకిటలాడుతున్నాయి. తప్పక ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తోందని గుర్ల విద్యార్థులు వాపోతున్నారు. చీపురుపల్లి-విజయనగరం రూట్‌లో బస్సుల సంఖ్య పెంచాలని అధికారుల్ని కోరుతున్నారు. - న్యూస్‌టుడే,గుర్ల

ఇంటింటికీ వెళ్లి నమోదు చేయండి

మాట్లాడుతున్న ఆర్డీవో రామ్మోహనరావు

బొబ్బిలి గ్రామీణం, చీపురుపల్లి, న్యూస్‌టుడే: అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయడానికి ఇంటింటికీ వెళ్లి ఫారం-6 దరఖాస్తులు స్వీకరించాలని ఆర్డీవో రామ్మోహనరావు ఆదేశించారు. బొబ్బిలిలో బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. తహసీల్దార్ శ్రీను, హేమంతకుమార్ తదితరులు ఉన్నారు. ● చీపురుపల్లి నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో బి.ఆశయ్య సమావేశమయ్యారు. అర్హత ఉండి ఓటు హక్కు లేనివారితో దరఖాస్తు చేయించాలని సూచించారు. తహసీల్దార్ డి.ధర్మరాజు, నియోజకవర్గ ఎన్నికల ఉప తహసీల్దార్ ఎం.హర్షవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పించండి

మాట్లాడుతున్న డ్వామా పీడీ శారదాదేవి

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని రైతులకు పంట, నీటి కుంటలు, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని డ్వామా పీడీ శారదాదేవి అన్నారు. రాజాం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం ఉపాధిహామీ సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఏపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. ● వంగర: క్షేత్ర సహాయకులు వేతనదారులకు పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారని, వంగర మండలం ఉపాధిహామీ పనుల్లో వెనుకబడి ఉందని డ్వామా పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేస్తే పట్టించుకోరా?

బాడంగి, న్యూస్‌టుడే: కోడూరు గ్రామ బీసీ కాలనీలో ప్రభుత్వ భూమిని ఆనుకుని ఉన్న వాగు స్థలాన్ని ఓ స్థానికుడు ఆక్రమించి కంచె వేశాడని, అందులోనే తాగునీటి బోరు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తహసీల్దారు సుదర్శనరావుకు విన్నవించారు. దీనిపై ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని జోగి శ్రీను, దుద్ది సత్యనారాయణ, శనపతి శ్రీను, దుద్ది ఈశ్వరరావు, కోట సత్యనారాయణ, దుద్ది చిన్న తహసీల్దారును గట్టిగా ప్రశ్నించారు. అంతకుముందు ప్లకార్డులు చేత పట్టుకుని నిరసన తెలిపారు.

తహసీల్దారును ప్రశ్నిస్తున్న కోడూరు వాసులు

ఫిర్యాదుపై విచారణ

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: చెత్త సేకరణ విషయంలో వచ్చిన ఫిర్యాదు మేరకు బొబ్బిలి మండలంలోని కలవరాయి పంచాయతీలో డీఎల్‌పీవో కిరణ్‌కుమార్ బుధవారం రాత్రి విచారణ చేపట్టారు. చెత్త బండి ఇంటింటికీ వస్తోందా, లేదా? అని గ్రామస్థుల్ని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని కోరారు. ఎంపీడీవో రవికుమార్, ఈవోపీఆర్డీ భాస్కరరావు తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తగదు

రేగిడి, న్యూస్‌టుడే: పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీరు విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని డీఎల్‌డీవో కె.హేమసుందర్ అన్నారు. సమస్య ఉన్నచోట అధికారులు హాజరై తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. మండలస్థాయి అధికారులు తరచూ గ్రామాల్ని సందర్శించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. అనంతరం ఆమదాలవలస గ్రామంలో హరిత రాయబారులను సత్కరించారు.

పోలీసులకు వైద్య పరీక్షలు

రాజాం, న్యూస్‌టుడే: చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులకు రాజాం పట్టణంలోని జీఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రిలో ఆ శాఖ వైద్య పరీక్షలు చేపడుతోంది. 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ ఎస్.రాఘవులు తెలిపారు. సీఐ కె.అశోక్‌కుమార్ బుధవారం వైద్య పరీక్షల్ని పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

స్టాంపుల కొరతతో ఇబ్బందులు

గజపతినగరం, న్యూస్‌టుడే: రూ.10, రూ.20 విలువగల నాన్ జ్యుడిషియల్ స్టాంపుల కొరత ఏర్పడింది. రైతులు, విద్యార్థులు, ఇతరులంతా నోటరీలు, పురోణీలు, ఇతర అవసరాలకు స్టాంపులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ-స్టాంపులు తీసుకునేందుకు సుముఖత చూపడంలేదు. తక్షణమే స్టాంపులు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని సబ్‌రిజిస్ట్రార్ తవిటయ్య వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. ప్రస్తుతం స్టాంపుల కొరత ఉందని, పోస్టాఫీసులకు వెళ్లిన స్టాంపులు తమకు పంపించినప్పటికీ ఆన్‌లైన్ కానందున విక్రయాలు జరపలేకపోతున్నామ చెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో స్టాంపులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

'కుళాయిలు వేస్తాం.. ఇళ్లు మంజూరు చేస్తాం'

ఎస్.సీతారాంపురంలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

రామభద్రపురం, న్యూస్‌టుడే: ఎస్.సీతారాంపురం పంచాయతీలో కుళాయిలు వేస్తామని, పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బుధవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో అభివృద్ధిని వివరించారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. సర్పంచి పి.యమున, ఎం.తిరుపతిరావు, ఎ.భాస్కరరావు, కర్రోతు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ● **తెర్లాం:** కాగాం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు ఎం.తేజోవతి తెదేపా నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.

కూటమితోనే అభివృద్ధి

రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు, నాయకులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: జి.అగ్రహారంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం జరిగింది. కూటమి ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కళా వెంకటరావు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి వివరించారు. నిర్మాణం పూర్తయిన రహదారిని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. దీనిలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, తెదేపా నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులరాజు, రౌతు కామునాయుడు, రౌతు కాంతమ్మ, గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతతను పంచుతూ.. భక్తిని పెంచుతూ

801 వారాలుగా సాగుతున్న 'భజగోవిందం'

గజపతినగరం, న్యూస్‌టుడే: సాయంత్రం అయ్యే సరికీ పల్లెల్లో మందుబాబుల చిందులు, ఆ కారణంగా ఇళ్లలో గొడవలు.. గజపతినగరంలో ఈ పరిస్థితిని మార్చేందుకు కీ.శే.డా.వి.సూర్యనారాయణమూర్తి 'భజగోవిందం' పేరుతో భక్తి మండలిని ఏర్పాటు చేశారు. 2010 మార్చి 16న శనివారం తొలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి ఆకర్షితులైన చాలా మంది సభ్యులుగా చేరారు. చెడు అలవాట్లు, ప్రవర్తనకు దూరమవుతున్నారు. ఇప్పుడు పల్లె ప్రశాంతంగా, భక్తి భావంతో ఉంటోందని మహిళలు చెబుతున్నారు.

రుషికొండపై ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి గుడిలో మహిళల పారాయణం

అదే లక్ష్యంగా..

ప్రారంభంలో 15 మంది సభ్యులు ఉండేవారు. ఇప్పుడు 200 మందికి చేరారు. వీరంతా దాదాపు ప్రతి కార్యక్రమానికి హాజరవుతారు. ఆరేళ్ల కిందట తి.తి.దే. ప్రతి దేవాలయానికి పంపించిన పూజా సామగ్రిని ఈ మండలి సభ్యుల ద్వారా జిల్లాలోని ఆలయాలకు పంపిణీ చేసేవారు. గ్రామాల్లో భక్తి భావం పెంచడమే 'భజగోవిందం' లక్ష్యమని శ్రీనివాసరావు, శ్రీరాం తెలిపారు.

ఆలయాల్లో సందడి

గజపతినగరం నియోజకవర్గంతోపాటు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో ఇప్పటివరకు 801 వారాలు ప్రతి శనివారం 'భజ గోవిందం' కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల 800వ కార్యక్రమం విశాఖలోని సింహాచలం దేవాలయంలో ప్రత్యేకంగా జరిగింది. ప్రతి శనివారం ఒక ఆలయంలో రాత్రి 7 గంటల ప్రాంతంలో సుమారు గంటన్నరపాటు పూర్తిగా భక్తి పారవశ్యం ఉంటుంది. భజన, విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ అష్టోత్తరం, గోవిందనామాలు, అత్రి మహాముని శ్రీరామస్తుతి, ఒక సంకీర్తన ఉంటాయి. సమితిలో 75 శాతం మంది మహిళలే. వీరు నిత్యం గజపతినగరంలోని ఆలయాల్లో పారాయణాలు చేస్తుంటారు. డా.సూర్యనారాయణమూర్తి వీరిని తన సొంత ఖర్చులతో నాలుగు మండలాలు, ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లి కార్యక్రమాలను నిర్వహించేవారు. దీనివల్ల పూజా విధానం, పద్ధతులపై మహిళలకు అవగాహన పెరిగింది. ఆయన మరణానంతరం కుమారులు శ్రీనివాసరావు, శ్రీరాం విశాఖ నుంచి ప్రతి శనివారం వచ్చి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రారంభం నుంచి కార్యక్రమానికి తి.తి.దే వేదపండితులు భువన ప్రసాద్‌శర్మ, రమేష్‌రాజు, తాళ్లపూడి ఈశ్వరరావు సహకారాన్ని అందిస్తున్నారు.

దివ్యాంగ విద్యార్థిని ప్రతిభ

శ్రావణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల దివ్యాంగ విద్యార్థిని శ్రావణి పదో తరగతిలో 448 మార్కులు సాధించి దివ్యాంగుల కోటాలో నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైందని ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు తెలిపారు. బాలికను బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బంది అభినందించారు.

కండల వీరుడికి శుభాకాంక్షలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఇటీవల దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి దేహదారుఢ్య పోటీల్లో బొబ్బిలి పట్టణానికి చెందిన బొండపల్లి రమేష్ రెండు పతకాలు సాధించారు. వారం క్రితం జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా పుర అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు బుధవారం సత్కరించారు. వార్డు కౌన్సిలర్లు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలో కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జి.శ్యామ్‌ప్రసాద్ సమక్షంలో బుధవారం లెక్కించారు. రూ.2,47,455 ఆదాయం వచ్చినట్లు ఈవో బి.శ్రీనివాస్ తెలిపారు.

న్యాయం చేసి.. స్థలాన్ని అప్పగించాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని జి.అగ్రహారంలో గతంలో జగనన్న లేఅవుట్‌కు వెళ్లేందుకు తన స్థలంలో రహదారి సదుపాయం కల్పించి నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయం చేశారని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని పట్టణానికి చెందిన సాగి నారాయణరాజు కోరారు. ఆయన తన నివాసంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. దీనిపై కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సేవలకు సన్మానం

బొబ్బిలి గ్రామీణం: కింతలవానిపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు రామకృష్ణను బుధవారం సిబ్బంది సన్మానించారు. సర్పంచి నారాయణమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ● గంట్యాడ గ్రామీణం: లక్కిడాం పాఠశాల నుంచి పదోన్నతిపై వెళ్లిన వాకా చిన్నంనాయుడు, వేరే పాఠశాలకు బదిలీ అయిన కల్యాణ్‌కుమార్‌రావును సిబ్బంది సత్కరించారు. ● చీపురుపల్లి గ్రామీణం: నిమ్మలవలస సచివాలయంలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సర్పంచి ఉమాదేవి, ఎంపీటీసీ శ్రీనివాసరావు తదితరులు సత్కరించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలం ముగడ గ్రామ పరిధిలోని పాత విమానాశ్రయం వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని బుధవారం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ భవ్యారెడ్డి, సిబ్బంది చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. సుమారు 55 ఏళ్ల వయసు గల పురుషుడి మృతదేహంగా గుర్తించామని, యాచకుడని ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్ఐ తారకేశ్వరరావు చెప్పారు. నిర్మానుష్య ప్రదేశంలో మరణించడంతో ఎవరూ చూడక గుర్తు పట్టలేని స్థితికి చేరినట్లు తెలిపారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

పాముకాటుతో నాయకుడి మృతి

బొండపల్లి, న్యూస్‌టుడే: గొట్లాం గ్రామానికి చెందిన వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు మీసాల తులసి(50) బుధవారం పాముకాటుతో మృతిచెందారు. మంగళవారం సాయంత్రం ఇంటి వద్ద పాము కాటు వేయడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆపై విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య, నాయకులు చేరుకుని నివాళులర్పించారు.

14 మంది అరెస్టు

బొండపల్లి, న్యూస్‌టుడే: వెదురువాడ సమీపంలో మంగళవారం రాత్రి జూదం ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. వారి నుంచి రూ.1,00,174 నగదు, తొమ్మిది ద్విచక్ర వాహనాలు, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

దుకాణంపై కూలిన చెట్టు

తెర్లాం, న్యూస్‌టుడే: గొలుగువలసలో మంగళవారం రాత్రి వీచిన గాలికి భారీ వృక్షం పక్కనే ఉన్న వాసుదేవ పోలిరాజుకు చెందిన ఫర్నీచరు దుకాణంపై కూలిపోయింది. బుధవారం ఉదయం చూసే సరికీ చెట్టు కూలి, దుకాణంలోని సామగ్రి పాడైందని, సుమారు రూ.1.50 లక్షల నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

తప్పిన పెను ప్రమాదం

విరిగిన విద్యుత్తు స్తంభం

గజపతినగరం, న్యూస్‌టుడే: మెంటాడ రోడ్డులో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో కొబ్బరి చెట్ల లోడుతో వెళ్తున్న లారీ విద్యుత్తు తీగలకు తగిలి.. లాక్కొని వెళ్లడంతో తెగిపోయాయి. స్తంభం మధ్యలో విరిగి వాలిపోయింది. ఆ సమయంలో స్థానికులు, వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. పురిటిపెంట న్యూకాలనీలో రెండు, మూడు వీధులకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. బుధవారం తీగలు సరిచేసేందుకు అయిదు గంటలపాటు విద్యుత్తును నిలిపేశారు. ఆపై సరఫరా పునరుద్ధరించామని ఏఈ కృష్ణ తెలిపారు.

రైతుకు నష్టం.. వంగర: మంగళవారం రాత్రి గాలివానకి చౌదరివలస, కోనంగిపాడు గ్రామాల్లో అరటిపంటకు నష్టం జరిగింది. రాధాకృష్ణ, రాజినాయుడు, సత్యనారాయణ, లక్ష్మణ, హరికృష్ణ, శ్రీనివాసరావు, కోటేశ్వరరావుకు చెందిన అరటి నేలకొరిగింది. సంబంధిత అధికారులు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

మధ్యవర్తిత్వమే మేలు

రాజాం: ర్యాలీలో పాల్గొన్న కె.శారదాంబ తదితరులు

రాజాం, న్యూస్‌టుడే: కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాజాం పట్టణంలో సీనియర్ సివిల్‌జడ్జి కె.శారదాంబ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా కలిగే ప్రయోజనాలపై నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శించారు. జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎన్.మురళీధరరావు, కార్యదర్శి బి.తిరుపతినాయుడు, ప్రభుత్వ న్యాయవాది పి.శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు. ● గజపతినగరం: వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని న్యాయ శాఖ ప్రజలకు కల్పించిందని గజపతినగరం న్యాయమూర్తి బి.విజయ్‌రాజ్ కుమార్ అన్నారు. గజపతినగరంలో ర్యాలీ నిర్వహించారు.

గజపతినగరం: న్యాయమూర్తి, న్యాయవాదుల ర్యాలీ

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అంతర్జాతీయ న్యాయ దినోత్సవం శుభసందర్భంగా న్యాయవాదులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

జనపాల ప్రసాద్‌బాబు, BA, BL, MBA
రిటైర్డ్ సీనియర్ సూపరిండెంట్ పోస్టల్
శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, విశాఖపట్నం
న్యాయవాది, చీపురుపల్లి

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Advocate Advocate

ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయాధిపతులకు, న్యాయవాదులకు, క్లయింట్లకు, శ్రేయోభిలాషులకు "లా"డే శుభాకాంక్షలు

మత్స రమణి, అడ్వకేట్, బొబ్బిలి
మత్స ఆనందకుమార్, B.A., B.L., న్యాయవాది
అధ్యక్షులు: బొబ్బిలి బార్ అసోసియేషన్

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల • ఎస్.కోట

రైతుబజార్లో ధరలు (కిలో రూ.లో) కూరగాయల ధరలు ★ వంకాయలు: (తెల్లవి) 44, (నల్లవి) 35, (నల్లవి) 30 ★ టమాట: (దేశవాళీ) 30 ★ బెండ: 30 ★ కాకర: 30 ★ బీర: 35 ★ క్యాబేజీ: 28 ★ పొట్ల చిక్కుడు: 25 ★ బరబాటీ: 30 ★ క్యారెట్: 38 ★ దొండ: 38 ★ బీట్‌రూట్: 36 ★ ఉల్లి: 23 ★ బంగాళదుంపలు: 20 ★ గోరుచిక్కుడు: 45 ★ క్యాప్సికమ్: 98 ★ పొటల్స్: 45 ★ బీన్స్: 90 ★ ఆనకర: (హైబ్రిడ్) 90★ పందిరి చిక్కుడు: 60 – న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

తెరపై ఈనాడు
★ ఎస్వీసీ: 3 బీహెచ్‌కే ★ శ్రీకృష్ణ: ది 100 ★ లీలామహల్: కుబేర ★ రంజనీ స్క్రీన్-1 ఓ భామా.. అయ్యో రామ ★ శివరంజనీ స్క్రీన్-2: కుబేర, తమ్ముడు ★ హిమగిరి: సూపర్ మ్యాన్ (తెలుగు) ★ సప్తగిరి: ఓ భామా.. అయ్యో రామ
–న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం -80089 02900
విజయనగరం గ్రామీణం-80085 74317
ఎస్.కోట -8008574326
భోగాపురం -70959 54646

?: ఎస్పీక్వార్టర్ నాలుగు రోడ్ల కూడలి నుంచి దర్భపురి వైపు వెళ్లే దారిలో గుంతలున్నాయి.- సురేష్, పద్మావతినగర్ ★ పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - కె.సత్యనారాయణ, డీఈఈ
?: ఆరంపేటలో వీధి దీపాలు వెలగడం లేదు.- స్థానికులు ★ సిబ్బందితో బాగు చేయిస్తాం.- ప్రశాంతి, ఏఈ
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

తెదేపా జిల్లా మహిళా అధ్యక్షురాలి పుట్టినరోజు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి పుట్టిన రోజును బుధవారం ఆమె స్వగృహంలో నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో పూజలు చేశారు. విశాఖ తెదేపా ఉత్తర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, నాయకులు గేదెల రాజారావు, ఆనందకుమార్, ఆట్టాడ శ్రీధర్, లెంక అప్పలనాయుడు, బొంతు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇక దోమలు మాయం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో దోమలు విజృంభిస్తున్నాయి. ఈక్రమంలో నియంత్రణకు అధికారులు చర్యలు చేపడుతున్నా.. ఫలితం కానరావడం లేదు. ఈ నేపథ్యంలో పూడిక తీత పనులను ముమ్మరం చేశారు. ఇప్పటికే ఆయిల్ బాల్స్ తయారీని ప్రారంభించారు. స్ప్రేయింగ్‌ను ప్రారంభించామని, ఇటీవల 10 వరకు చిన్న ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

ఆయిల్ బాల్స్ తయారు చేస్తున్న కార్మికులు

1200 వరకు తయారీ

దోమల నివారణకు 1200 వరకు ఆయిల్ బాల్స్‌ను తయారు చేశారు. దోమల వృద్ధి కేంద్రాలైన చెరువులు, కుంటలు, కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో వేస్తున్నారు. కొత్త పద్ధతిలో వాటిని తయారు చేశామని, అయిదు రోజుల పాటు నిల్వ ఉండేలా గోనె సంచులతో సిద్ధం చేశామని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

ముమ్మరంగా సర్వే..

కాలానుగుణ వ్యాధులు పొంచిఉన్న నేపథ్యంలో నగర వ్యాప్తంగా జ్వరాల సర్వేను ప్రారంభించారు. ఆరోగ్య కార్యదర్శులు, ఏఎన్ఎంలు ఇందులో భాగస్వాములయ్యారు. ఇంటింటికీ వెళ్లి, ప్రతిఒక్కరినీ పరీక్షించి రోగులను గుర్తిస్తున్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వాసుపత్రులకు వెళ్లేలా సూచనలు చేస్తున్నారు.

సూచనలివీ..: ★ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి ★ టైర్లు, ఖాళీ కొబ్బరి బొండాలు, కుండీలను దూరంగా ఉంచాలి

కాలువల విస్తీర్ణం ఇలా..

మేజర్:	12.38 కి.మీ
మధ్యస్థ:	163 కి.మీ
మైనర్:	291 కి.మీ
వరద:	0.9 కి.మీ
కచ్చా:	20 కి.మీ

నగరపాలికలో ప్రత్యేక చర్యలు

★ ఇళ్లు, పరిసరాల శుభ్రత తప్పనిసరి ★ జ్వరం, దగ్గు తదితర లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి ★ పూడిక తీత, ఇతర పారిశుద్ధ్య పనులు జరగకపోతే నగరపాలిక అధికారులను సంప్రదించవచ్చు.

పూర్తిస్థాయిలో పర్యవేక్షణ..

దోమల నియంత్రణకు అన్ని రకాలు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఆయిల్ బాల్స్ వేస్తున్నాం. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజలకు సూచనలు చేస్తున్నాం. 12 ఫాగింగ్ యంత్రాలను వినియోగిస్తున్నాం. మరో వారం రోజుల్లో 50 వరకు కొత్త స్ప్రేయర్లు రానున్నాయి.
- నల్లనయ్య, కమిషనరు, నగరపాలక సంస్థ

మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి డా. విజయచందర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం - దేశం కోసం' అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోర్టు ప్రాంగణంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలసి కొత్తవలస కూడలి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గతంలో మధ్యవర్తిత్వం కోసం జిల్లా కోర్టులకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లోనూ పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మధ్యవర్తిత్వం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించి కేసులు రాజీ చేసుకోవాలని సూచించారు. [illegible] పోలీసులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల ర్యాలీలో జూనియర్ సివిల్ జడ్జి డా.విజయచందర్, న్యాయవాదులు

◄ వర్సిటీ కౌన్సిల్ సభ్యులతో డా.జేసీ నాయుడు

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు

వైద్య విభాగం: వైద్య కళాశాలల్లో పరిశోధన రంగంపై అధ్యయనం అవసరమని, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని పలువురు కోరారు. బుధవారం విజయవాడలోని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. జిల్లా నుంచి కౌన్సిల్ సభ్యుడు డా.జేసీ.నాయుడు హాజరై పలు అంశాలపై మాట్లాడారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కోర్టు సిబ్బందికి అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
కలిశెట్టి రవిబాబు, న్యాయవాది
ప్రెసిడెంట్: జిల్లా బార్ అసోసియేషన్, విజయనగరం సెల్: 9440343921

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాదమిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా..
ఉపాధ్యాయుల రవిశంకర్
న్యాయవాది
మహారాజపేట, విజయనగరం

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, శ్రేయోభిలాషులకు, న్యాయస్థాన సిబ్బందికి
అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
[illegible] సూర్యారావు, న్యాయవాది, గజపతినగరం
ఆర్.శ్రీనివాసన్, అడ్వకేట్, విజయనగరం

జిందాల్‌పై పోరాటం స్ఫూర్తిదాయకం

శృంగవరపుకోట, విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిందాల్ పోరాటానికి అవసరమైతే మరో మూర్తిని ఎమ్మెల్సీలు పూర్తి మద్దతు అందిస్తారని మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం బొడ్డవరలో ఆందోళన చేస్తున్న జిందాల్ నిర్వాసితులను ఆయన కలిశారు. ప్రభుత్వానికి జిందాల్ కావాలా, ప్రజలు కావాలా అనే విషయం ఆలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ రఘురాజుతో పాటు సీపీఎం నాయకుడు జగన్, మాజీ ఎంపీపీ అప్పారావు పాల్గొన్నారు. ★ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నగరంలోని ఏపీఎన్జీవో హోంలో బుధవారం సాయంత్రం 'విద్యారంగ పరిణామాలు- శాస్త్రీయ పరిశీలన' అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. దేశంలో ప్రభుత్వ బడులకు ప్రాధాన్యం పెరగాలన్నారు.

మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

స్థానిక ఎన్నికల్లో విజయం తప్పనిసరి

వేపాడలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే లలిత కుమారి తదితరులు

వేపాడ, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, ఎంపీటీసీ సభ్యులను అఖండ విజయంతో గెలిపించాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోరారు. బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి లక్ష్మి, గొంప వెంకటరావు, కొట్యాడ రమణమూర్తి పాల్గొన్నారు. ★ సంక్షేమమే కూటమి ప్రభుత్వం ముఖ్య ధ్యేయమని విశాఖ తెదేపా ఉత్తర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు పేర్కొన్నారు. సారిపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు.

ఐవీఆర్ఎస్‌తో పారిశుద్ధ్య పరిశీలన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితుల గురించి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుని చర్యలు చేపడుతోందని, గ్రామస్థులకు వీటిపై అవగాహన కల్పించాలని జడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి సత్యనారాయణ తెలిపారు. ఎల్.కోట మండలంలోని పోతంపేటను సంబంధిత ఐవీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుల మేరకు బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఎంపీడీవో ఎస్.అప్పారావు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్‌తో కలిసి గ్రామంలోకి వెళ్లారు. పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. చెత్త సేకరించే వాహనం వచ్చేది, పొన్ను రాలేదని చెప్పారు.

పోతంపేటలో మహిళలతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను మంజూరు చేస్తామని ఆ సంస్థ చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం నెల్లిమర్ల టిడ్కో గృహ సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు పూర్తి చేసి త్వరగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నెల్లిమర్ల ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే తన ప్రధాన బాధ్యత అని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో పారదర్శకంగా నిర్మాణాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్లను పరిశీలిస్తున్న చైర్మన్ అజయ్‌కుమార్

విద్యతో పాటు విలువలు అవసరం

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న అశోక్ గజపతిరాజు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పిల్లలకు విద్యతో పాటు విలువలు అవసరమని కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ పరిధిలోని జొన్నగుడ్డి, ఎరుకలపేట, కొణిసివీధి పాఠశాలల్లో బాలలకు పెన్నులు, పుస్తకాలు అందించారు. లక్ష్యాలతో ముందుకెళ్లాలని సూచించారు. నాయకులు ప్రసాదుల ప్రసాద్, బంగారుబాబు, కర్రోతు నరసింగరావు, ఐవీపీ.రాజు, అవనాపు విజయ్, కనకల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. ★ అంతకుముందు తన సతీమణి సునీలా గజపతిరాజు, కుమార్తె, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి ఆయన పైడితల్లిని దర్శించుకున్నారు. ★ గోవా గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా అశోక్‌ను రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ జాతీయ అధ్యక్షుడు జె.బుచ్చిబాబు తదితరులు సత్కరించారు.★ అశోక్ గజపతిరాజుకు వాణిజ్య మండలి అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి నిందితుల ఆర్థికమూలాలు వెలికితీయాలి

డెంకాడ ఠాణా సందర్శించిన ఎస్పీ జిందాల్

డెంకాడ, న్యూస్‌టుడే: గంజాయి కేసుల్లో నిందితుల ఆర్థిక మూలాలను వెలికితీసి గంజాయి వ్యాపారంతో సంపాదించిన వారి ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. డెంకాడ పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో దస్త్రాలు, సీడీ ఫైళ్లను తనిఖీ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గంజాయి కేసుల్లో మరింత లోతైన దర్యాప్తు చేపట్టాలని భోగాపురం గ్రామీణ సీఐ జి.రామకృష్ణ, డెంకాడ ఎస్సై ఎ.సన్యాసినాయుడును ఆదేశించారు.

సీఐ, ఎస్సైతో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

రహదారి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలకు కారణమైన వాహనాలను త్వరితగతిన గుర్తించి నిందితులను అరెస్టు చేయాలని, బాధితులకు పరిహారం అందే విధంగా చూడాలన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

కొత్తవలస, న్యూస్‌టుడే: కరాటే నేర్చుకుంటే ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం పొందొచ్చని వీరభద్రపురం పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. విశాఖ జిల్లా సబ్బవరంలో జరిగిన అంతర రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం ప్రార్థన సమయంలో అభినందించారు. పతకాలు సాధించిన టి.సాయి, ఎ.శ్యామ్‌ప్రకాష్, ఎస్.దేవి, ఎ.యశ్వంత్, సీహెచ్.పురుషోత్తం, కె.ముత్యాలనాయుడుతో పాటు శిక్షకుడు కాకర రాజబాబును అభినందించారు.

శిక్షకుడు, ఉపాధ్యాయులతో పతకాలు సాధించిన విద్యార్థులు

పుస్తకావిష్కరణ

విద్యావిభాగం: ఆంధ్ర వనవాసి కల్యాణ్ ఆశ్రమ్ ఆధ్వర్యంలో వచ్చిన 'గిరిజనులే తొలి స్వాతంత్ర్య సమరయోధులు' పుస్తకాన్ని బుధవారం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో(సీటీయూ) ఇన్‌ఛార్జి ఉపకులపతి తంత్రవాహి శ్రీనివాసన్, రిజిస్ట్రార్ జితేంద్ర మోహన్ మిశ్రా ఆవిష్కరించారు. ఆశ్రమ్ జిల్లా అధ్యక్షుడు గీతా రెడ్డి, కార్యదర్శి దాసరి నారాయణ, నగర అధ్యక్షుడు ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని క్షేత్ర సహాయకుల వినతి

భోగాపురం: మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. పరిపాలనాధికారి ఎ.వి.కామేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. క్షేత్ర సహాయకులు అచ్యుతరావు, రాజారావు, త్రినాథ్ పాల్గొన్నారు.

బాలలకు అండ

అయ్యన్నపేట: కేఎస్ తిలక్ జయంత్యుత్సవాల్లో భాగంగా 23 మంది విద్యార్థులకు రూ.2 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు బుధవారం అందించినట్లు తిలక్ ఫౌండేషన్ అధ్యక్షుడు రాజు, కార్యదర్శి సాయిబాబా తెలిపారు.

పంచాయతీల్లో కేంద్ర బృందం పర్యటన

విజయనగరం గ్రామీణం: కేంద్ర బృంద సభ్యులు సునీల్‌బంటా, నతూసింగ్ బుధవారం పినవేమలి, చిల్లపేట పంచాయతీల్లో పర్యటించి ఉపాధి హామీ పనులు, గృహనిర్మాణాలను పరిశీలించారు. నిధుల ఖర్చుపై ఆరా తీశారు. ఎంపీడీవో జి.వెంకటరావు పాల్గొన్నారు.

ఆకస్మిక బదిలీ సరికాదు: భీశెట్టి

నేరవార్తా విభాగం: విజయనగరం ఒకటో పట్టణ సీఐ ఎస్.శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు ఆగమేఘాల మీద రాత్రి వేళ బదిలీ చేయడం సరికాదని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. బుధవారం ఎస్పీ వకుల్ జిందాల్‌ను కలిసి మాట్లాడారు. ప్రాథమిక దర్యాప్తు లేకుండా వీఆర్‌కు ఎలా పంపిస్తారని ప్రశ్నించారు.

పారిశుద్ధ్య సిబ్బంది డ్రెస్‌కోడ్ పాటించాలి

కొత్తవలస: పారిశుద్ధ్య సిబ్బంది డ్రెస్‌కోడ్ పాటించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీదేవి చెప్పారు. కొత్తవలసలో బుధవారం 'నమస్తే డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. దుస్తులు, భద్రత సామగ్రిని వినియోగించాలన్నారు.

మెరుగైన వైద్యసేవలతోనే గుర్తింపు

భోగాపురం: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి సూచించారు. బుధవారం పోలిపల్లి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. తహసీల్దారు ఎం.రమణమ్మ, వైద్యాధికారి దివ్య, సర్పంచులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయపరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు హార్దిక శుభాకాంక్షలు
రాంభట్ల రమణారావు
న్యాయవాది
గుంటూరువారి వీధి, విజయనగరం
సెల్ : 94408 78893

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి
అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బొడ్డు కార్తీక్ ADVOCATE, విజయనగరం 9492019394
బొడ్డు సత్యన్నారాయణ ADVOCATE, విజయనగరం

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి, సమాజ శాంతికి తోడ్పడుచున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి, శ్రేయోభిలాషులకు, కోర్టు సిబ్బందికి ఇంటర్నేషనల్ లా డే శుభాకాంక్షలు.
బండారు సంజీవరావు
న్యాయవాది B.Sc.,B.L,
Ex. ప్రెసిడెంట్: విజయనగరం బార్ అసోసియేషన్, విజయనగరం, Cell: 94401 65520

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి
అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పి.శివప్రసాద్, న్యాయవాది
వైస్ ప్రెసిడెంట్: జిల్లా బార్ అసోసియేషన్, విజయనగరం
Cell : 9441852244

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం (గణేష్ కోవెల)
కంటోన్మెంట్, విజయనగరం. టెండర్ ప్రకటన
తే: 26-08-2025ది నుండి తే: 05-09-2025 వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భముగా లైటింగ్ వేయుటకు బహిరంగ టెండర్ ప్రకటన. తే: 17-07-2025 నుండి 14 రోజుల లోపల సీల్డ్ కవర్‌లో కొటేషన్ ఆలయం వద్దకు వచ్చి ఆలయ అర్చకులు, నిర్వాహకులైన పుల్లాభట్ల రామమూర్తి శర్మ గారికి అందజేయవలెను. తే. 31-07-2025 దీన అందరి సమక్షంలో సీల్డ్ కవర్ తీసి తక్కువ ధరకు కొటేషన్ వేసిన వారికి లైటింగ్ వేయుటకు అవకాశం ఇవ్వబడును.
సంప్రదించుటకు: పుల్లాభట్ల రామమూర్తి శర్మ,
ఆలయ అర్చకులు, నిర్వాహకులు, గణేష్ కోవెల, కంటోన్మెంట్, విజయనగరం.

ఎస్.కోటను ఆక్రమణలే ముంచుతున్నాయ్!

వర్షం నీటి కారణంగా నిలిచిపోయిన ట్రాఫిక్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో వరుసగా రెండోరోజు భారీ వర్షం పడటంతో పట్టణం జలమయమైంది. కుళ్లు కోనేరు నుంచి ఆకుల డిపో వరకు, రైల్వేస్టేషను నుంచి అగ్నిమాపక కేంద్రం వరకు నీరు రోడ్డుపై భారీగా నిలిచిపోయింది. పట్టణ పరిధిలో జాతీయ రహదారి మొత్తం ఆక్రమణలతో నిండిపోవడంతో వర్షపునీరు రోడ్డుపై నిలిచిపోతోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుంచి వచ్చే నీరు రోడ్డు మధ్య ఉన్న కల్వర్టు కింద నుంచి దిగువకు పోయేది. కిందివైపు జిరాయితీ భూమి కావడంతో కాలువను మూసేశారు. నీరు కిందకు పోయే మార్గం లేక రోడ్డుపై నిలిచిపోతోంది. గతంలో డీపీవో శ్రీధర్ రాజా ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి తొలగించాలని ఈవోను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడితో ఆక్రమణలు తొలగించే ప్రయత్నం చేయలేదు. రోడ్డు పక్కన కాలువ తవ్వి నీరు పోయేలా చేయాలని ఉపాధి హామీ పథకం కింద రూ.30 లక్షలు మంజూరు చేసినా వాటిని చేపట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. బుధవారం సాయంత్రం నీట మునిగిన జాతీయ రహదారిని తహసీల్దారు డి.శ్రీనివాసరావు, ఎంపీడీవో సతీష్, ఈవో అనురాధ పరిశీలించి నీరు వేగంగా కిందకు పోయేలా డివైడర్‌ను పగులగొట్టించారు. దీంతో నీరు దుకాణాల మధ్య నుంచి కిందకు పోతోంది.

జామిలో భారీ వర్షం

జామి, న్యూస్‌టుడే: జామిలో బుధవారం సాయంత్రం సుమారు రెండు గంటలపాటు భారీ వర్షం కురిసింది. మెయిన్ రోడ్డుపై నీరు చేరడంతో దుకాణాల ముందు నిల్వ ఉండిపోయి జలమయమైంది. అల్లువీధి పాఠశాల చెరువును తలపించింది. పశు వైద్యశాల పూర్తిగా కారిపోయింది. మండలమంతా విద్యుత్తు సరఫరా నిలిచిపోయినట్లు ఆ శాఖ ఏఈ జ్యోతీశ్వరరావు తెలిపారు. తాటిపూడి రిజర్వాయరు పరిధిలో వరినారు నీటమునిగిపోయింది.

జామి అల్లువీధి పాఠశాలలో చేరిన నీరు

ఎరువుల దుకాణాలపై దాడులు

నిల్వలు తనిఖీ చేస్తున్న అధికారులు

శృంగవరపుకోట, జామి, న్యూస్‌టుడే : పట్టణంతో పాటు జామిలోనూ పలు ఎరువుల దుకాణాలపై బుధవారం వ్యవసాయశాఖ, విజిలెన్సు అధికారులు దాడులు నిర్వహించారు. విశాఖ జిల్లా వ్యవసాయశాఖ డీడీ ఎం.రామారావు, విజిలెన్సు సీఐ టి.అప్పలనాయుడు, స్థానిక వ్యవసాయాధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఎరువుల విలువ, ఈపాస్ యంత్రంలోని అమ్మకాలను పరిశీలించారు. జామిలో ధరల పట్టిక వేలాడదీయాలని ఆదేశించారు.

రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోండి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : పట్టణ శివారు రేగపుణ్యగిరి గ్రామానికి రోడ్డు నిర్మాణానికి పుణ్యగిరి గిరిజనుడి నుంచి 10 సెంట్ల భూమి ఇప్పించి పనులు పూర్తయ్యేలా చూడాలని కోరుతూ గిరిజనులు బుధవారం తహసీల్దారు డి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. జనసేన నాయకుడు వబ్బిన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో గిరిజనులు తహసీల్దారుతో మాట్లాడుతూ పుణ్యగిరికి చెందిన సీదిరి గౌరీశంకర్‌కు ఇచ్చిన పోడు పట్టాలో 10 సెంట్లు ఇప్పిస్తే రోడ్డు నిర్మాణం పూర్తవుతుందన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు హామీ ఇచ్చారు.

తహసీల్దారు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

380 కిలోల ప్లాస్టిక్ స్వాధీనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య అన్నారు. ఆయన ఆదేశాలతో బుధవారం ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి తన సిబ్బందితో కలిసి పలు దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. మార్కెట్ ప్రాంతంలో 380 కిలోల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ● నగరంలో చెరువుల చుట్టూ ఉన్న ఆక్రమణలను గుర్తించి, తొలగించాలని కమిషనరు పి.నల్లనయ్య ఆదేశించారు.

కార్యాలయాల్లో తనిఖీలు

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: అబ్కారీశాఖ జిల్లా సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశాల మేరకు సర్కిల్-1, ఈఎస్‌టీఎఫ్ సిబ్బంది నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ పార్శిల్ కేంద్రాలు, రవాణా సంస్థల కార్యాలయాలను బుధవారం తనిఖీ చేశారు. కల్తీ మద్యం తయారీకి ఉపయోగించే రసాయనాలు వచ్చే అవకాశం ఉన్నందున అన్నింటినీ పరిశీలించినట్లు శ్రీనాథుడు తెలిపారు. అబ్కారీ ఇన్‌స్పెక్టర్ కె.మన్మథరావు, ఎస్సైలు ఆర్.రాజ్‌కుమార్, డి.గంగాధర్ పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న అబ్కారీశాఖ అధికారులు

75వ జయంతి
కీ॥శే॥ డా॥ పూసపాటి ఆనంద గజపతిరాజు గారి జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు.
శ్రీమతి పూసపాటి సుధా ఆనంద గజపతిరాజు గారు
కీ॥శే॥ డా॥ పూసపాటి ఆనంద గజపతిరాజు గారు
Ex. చైర్మన్, సింహాచలం దేవస్థానం,
Ex. చైర్మన్, మాన్సాస్ ట్రస్ట్, విజయనగరం.
కుమార్తె: కుమారి ఊర్మిళ గజపతిరాజు
బావమరుదులు
పి. బదరీ నారాయణరాజు | పి. రామానుజరాజు
పి. సన్యాసిరాజు | పి. వాసుదేవరాజు
పి.ఎన్.రాజు (సౌమిత్రి)

(c) eenadu

కొలువున్నా.. దూరమే..

ఉద్యోగ మేళాలో ఎంపికైనా చేరని యువత

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, న్యూస్‌టుడే: డిగ్రీలు ఎన్ని ఉన్నా ప్రభుత్వ ఉద్యోగం సాధించే అవకాశాలు నామమాత్రమే. అలాంటి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీ ఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఉపాధి కల్పన, సీడాప్ సంయుక్తంగా జాబ్‌మేళాలు నిర్వహిస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఎంపికైన అభ్యర్థుల్లో అత్యధికులు కొలువుల్లో చేరకపోవడం అధికారులను ఆలోచనలో పడేస్తోంది.

❑ తణుకులో ఇటీవల నిర్వహించిన ఉద్యోగమేళాకు 3500 మంది హాజరయ్యారు. 70 సంస్థలు ముఖాముఖి నిర్వహించి 900 మందిని ఎంపిక చేశారు. నియామక పత్రాలు అందుకున్నా కొందరు వెళ్లేందుకు సుముఖత చూపడం లేదు.

❑ 'గతంలో నరసాపురంలో నిర్వహించిన ఉద్యోగమేళాలో ముఖాముఖికి హాజరయ్యా. గుర్తింపు పొందిన సంస్థలో మార్కెటింగ్ విధుల్లో చేరాను. రెండేళ్ల వరకు రూ.15 వేలు జీతాన్ని నిర్ణయించారు. మధ్యలో ఉన్న ఊరి నుంచి వేరే చోటకు మారాలనడంతో మానేశానని మొగల్తూరుకు చెందిన సురేంద్ర తెలిపారు. జీతం తక్కువ, ఇతర ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉండటంతోనే చాలామంది ఉద్యోగంలో చేరడం లేదని స్నేహితులు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం వాపోయారు.

గత ఆర్థిక సంవత్సరం జిల్లాలో 18 జాబ్‌మేళాలు నిర్వహించగా 1,150 మంది ఎంపికయ్యారు. వీరిలో 60శాతం మాత్రమే కొలువుల్లో చేరుతున్నారు. అధికారుల సహకారంతో పరిశ్రమలు జాబ్‌మేళాల్లో ముఖాముఖిలు నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసుకుంటున్నాయి. వాటిలో అధిక శాతం మార్కెటింగ్, డెలివరీ బాయ్స్ తరహా ఉద్యోగాలే ఉంటున్నాయి. దీంతో ఎంపికైన వారిలో చాలామంది చేరడం లేదు. పలువురు చేరినా కొద్ది రోజులకే మానేస్తున్నారు. సరైన నైపుణ్యాలు లేకపోవడం, మార్కెటింగ్, బీమా, బ్యాంకింగ్ తదితర ఉద్యోగాల్లో ఒత్తిడి భయంతో ఆయా ఉద్యోగాలపై ఆసక్తి కనబరచడం లేదు.

తణుకులో ఉద్యోగమేళాకు హాజరైన యువత (పాతచిత్రం)

పదో తరగతి విద్యార్హత నుంచి పీజీ, ఐటీఐ, పాలిటెక్నిక్, బీటెక్, ఎంబీఏ లాంటి కోర్సులు చేసిన వారికి ఉపాధి చూపేలా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నారు. హాజరవుతున్న వారిలో కొందరు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కోరుకుంటున్నారు. దీంతో అందివచ్చిన అవకాశాలను చేజార్చుకుంటున్నారు.

● ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యం. ఉద్యోగమేళా అనగానే ఎంతోమంది వస్తున్నా ముఖాముఖిలో కొంతమందే ఎంపికవుతున్నారు. వారిలో కొందరు జీతం చాలదని, ఇంటికి దూరంగా వెళ్లాల్సి వస్తుందన్న చిన్నచిన్న కారణాలతో చేరకుండా ఉంటూ అందివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకుంటున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వారు జీవితంలో స్థిరపడుతున్నారు.

- లోక్‌మాన్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి

ఉద్యోగ మేళాలు - 18	ఎంపికైన వారు - 1150

గ్యాస్ బాధలు ఉండవిక!

అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు

మార్టేరు, అత్తిలి గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ గ్యాస్ కష్టాలను తీర్చే దిశగా అడుగులు వేస్తోంది. వారు వంటకు ఉపయోగించే గ్యాస్ ఆధారిత పొయ్యిల స్థానంలో విద్యుత్తు సాయంతో నడిచే ఇండక్షన్ స్టవ్‌లను అందజేస్తుంది. గ్యాస్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ ఉండటంతో సిబ్బంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. పైగా సకాలంలో గ్యాస్ సరఫరా కాకపోవడంతో, ఇతర ఇబ్బందులన్నింటిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ఇప్పటికే రెండు ప్రాజెక్టుల పరిధిలో కేంద్రాలకు ఇవి చేరగా మిగిలిన వాటికి త్వరలో అందజేయనున్నారు.

జిల్లాలోని 7 ప్రాజెక్టుల పరిధిలోని 1626 కేంద్రాల్లో 76,575 మంది లబ్ధిదారులు ఉన్నారు. సుమారు 1600 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు వంట ఖర్చు కింద కొంత సొమ్ము ఇచ్చేవారు. ఈ విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వం ఈ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీ వెచ్చిస్తుంది. ఈ క్రమంలో సిబ్బంది ఇబ్బందులకు విముక్తి కల్పిస్తూ తీసుకున్న ఈ నిర్ణయానికి వారి నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

తొలి దశలో ఆ ప్రాజెక్టులకు.. తొలి దశలో భీమవరం, మొగల్తూరు ప్రాజెక్టుల పరిధిలో 225 కేంద్రాలకు ఈ ఇండక్షన్ స్టవ్‌లు చేరాయి. మిగిలిన ప్రాజెక్టుల్లోని కేంద్రాలకు త్వరలో పంపిణీ చేయనున్నారు. వీటి వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. స్టవ్‌లతో పాటు వంట సామగ్రి సైతం పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశారు. ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్నా ఇండక్షన్ స్టవ్‌లు కేంద్రాలకు పంపిస్తున్నాం. వంట సామగ్రి వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని చెప్పారు.

అనిశా అధికారుల విచారణ

మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారులు బుధవారం విచారించారు. 2023 మేలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై దాడులు చేసి అనధికారిక నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీంట్లో భాగంగా ఎంపిక చేసిన దస్తావేజులకు సంబంధించి క్రయ, విక్రయదారులను కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టారు.

ప్రతి ఎకరాకు నీరు అందాలి : కలెక్టర్

వివరాలు అడిగి తెలుసుకుంటున్న నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో ఉంటూ సాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జల వనరుల శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాభావం వల్ల సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి ఎకరాకు నీరు అందేలా చూడాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదలు, అధిక వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహానికి అడ్డం లేకుండా కాలువల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. గుత్తేదారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు తూడు, గుర్రపుడెక్క తొలగించేలా చూడాలన్నారు. జిల్లాలోని కాలువల పరిస్థితిని మ్యాపులను పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సత్కారం.. ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి అవార్డును కేంద్రం నుంచి అందుకున్న కలెక్టర్ నాగరాణిని బుధవారం పలువురు ఆమె క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. నరసాపురం లేసు అల్లికలకు ఆమె ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని పేర్కొన్నారు.

ఆక్వా సాగులో సమస్యలా?

నేడు మత్స్య శాఖ జిల్లా అధికారితో ఫోన్‌ఇన్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆక్వా సాగులో సమస్యలు ఎదుర్కొంటున్నారా? కష్టపడి పండించిన రొయ్యలు, చేపలకు ధర లభించడం లేదా? వ్యాధుల విజృంభణతో నష్టం వాటిల్లుతుందా ఇలా ఆక్వా రంగంలో సమస్యలు ఏవైనా మీరు మత్స్య శాఖ జిల్లా అధికారి నాగలింగాచారి దృష్టికి తేవొచ్చు. ఈ అవకాశాన్ని ఈనాడు కల్పిస్తోంది.

తేదీ 17-7-25 (గురువారం)
సమయం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
ఫోన్ నెంబరు : 94408 14728

13 రోజుల్లో.. 6.01 టీఎంసీలు

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా 13 రోజులుగా ప్రాజెక్టు కుడికాలువలోకి నీరు విడుదల చేస్తున్నారు. బుధవారం నాటికి 6.01 టీఎంసీలు కుడికాలువలోకి తరలించినట్లు పర్యవేక్షణ డీఈ సురేష్ చెప్పారు. గత కొన్ని రోజులుగా 22 పంపులు ద్వారా 7,700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామన్నారు.

స్పిల్‌వే గేట్ల నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు గోదావరికి వరద పూర్తిగా తగ్గుముఖం పట్టింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద బుధవారం సాయంత్రానికి నీటిమట్టం 27.60 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 1.51 లక్షల క్యూసెక్కులు తిరిగి గోదావరిలోకి వెళ్తున్నట్లు జలవనరులశాఖాధికారులు పేర్కొన్నారు.

అడగలేం.. చదవలేం

వసతులకు దూరంగా పది ప్లస్ జూనియర్ కళాశాలలు

పాలకోడేరు, భీమవరం పట్టణం, పెనుగొండ గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: రెండేళ్ల కిందట వైకాపా ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 10 ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలు వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. సబ్జెక్టు అధ్యాపకుల నియామకం చేపట్టకుండానే తరగతులు ప్రారంభించడంతో ఇటు ప్రవేశాల లేక అటు ఉత్తీర్ణత శాతం తగ్గిపోవడంతో చాలా చోట్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. మరో పక్క తరగతి గదుల కొరత, సైన్సు గ్రూపులకు ల్యాబ్‌లు లేవు. ఈ కారణంగా ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం ఆశించిన మేర లేదు.

ఎక్కడ ఎలా..

● పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలో 40 మంది విద్యార్థినులు ఉన్నారు. గతేడాది నాడు-నేడులో అదనపు తరగతి గదులు మంజూరైనా నేటికీ పనులు పూర్తి కాలేదు. దీంతో ప్రస్తుతం వీసీఆర్ గదితో పాటు ఉపాధ్యాయులు విశ్రాంతి తీసుకునే మరో గదిలో తరగతులు నడుపుతున్నారు.

● శృంగవృక్షం ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10 ప్లస్ బాలికల జూనియర్ కళాశాల మంజూరైంది. తొలుత ఆరుగురు బాలికలు చేరగా, అధ్యాపకులు లేకపోవడంతో వీరిని వీరవాసరం కళాశాలకు పంపించేశారు.

● పెనుగొండ మండలం సిద్ధాంతం ఉన్నత పాఠశాలలోని పది ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలో 35 మంది విద్యనభ్యసిస్తున్నారు. ఇక్కడ కూడా తరగతి గదుల కొరతతో విద్యార్థినులు ఇరుకిరుకుగా కూర్చొంటున్నారు. నాడు-నేడులో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదించినా నిధులు లేవు.

పరిశీలన

● పాలకోడేరులో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 40 మంది వరకు ఉన్నారు. ఇటీవల నలుగురు సబ్జెక్టు ఉపాధ్యాయులు పదోన్నతిపై వెళ్లిపోవడంతో ప్రస్తుతం ఇంగ్లీషు, జువాలజీ, ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించే వారు లేరు.

● మొగల్తూరు మండలం ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు అధ్యాపకులను నియమించకపోవడంతో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు వెళ్లిపోయారు. ఈ ఏడాది మొదటి సంవత్సరంలో ఒక్కరూ చేరలేదు.

● సబ్జెక్టు ఉపాధ్యాయులు, తరగతి గదుల కొరత సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని డీఈవో ఇ.నారాయణ తెలిపారు.

మొత్తం కళాశాలలు	18
మొదటి సంవత్సరం విద్యార్థులు	258
ద్వితీయ ఏడాది	268
సబ్జెక్టు ఉపాధ్యాయ పోస్టులు	105
నియామకం	83
ఖాళీలు	22

చదరపు గజాల్లో పరిహారం ఇవ్వండి : జేసీ

రైతులతో మాట్లాడుతున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

కాళ్ల, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా కాళ్ల మండల పరిధిలో రైతుల అభ్యంతరాలపై జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి బుధవారం కాళ్ల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సమీక్షించారు. పెదఅమిరం, కోపల్లె, సీసలి, కోలనపల్లి, వేంపాడు తదితర గ్రామాల రైతులు భూసేకరణపై జూన్ 14న గడువు ముగిసే నాటికి ఇచ్చిన 54 అభ్యంతరాలపై జాతీయ రహదారుల అధికారుల సమక్షంలో ఆయన విచారించారు. రహదారి అలైన్‌మెంట్, భూములకు ఇచ్చే పరిహారంపై చర్చించారు. వ్యవసాయేతర భూములుగా మార్పు చెందినందున పరిహారం చదరపు గజాల్లో లెక్కించి ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ జి.సుందర్‌సింగ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సీహెచ్.రవికుమార్, డీటీ కల్యాణి, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న న్యాయమూర్తి లక్ష్మీనారాయణ

మధ్యవర్తిత్వంపై అవగాహన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పిస్తూ న్యాయసేవాధికార సంస్థ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా ద్విచక్ర వాహన ప్రదర్శనను భీమవరంలో బుధవారం జరిగింది. స్థానిక పాత కోర్టుల ప్రాంగణం నుంచి ద్విచక్ర వాహన ప్రదర్శనను భీమవరం పోక్సో కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డాక్టర్ బి.లక్ష్మీనారాయణ ప్రారంభించారు. న్యాయమూర్తులు ఎం.సుధారాణి, జి.సురేష్‌బాబు, పి.హనీష, ఎన్.జ్యోతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

కాలువలపై ఆక్రమణలు తొలగించండి : ఉపసభాపతి

స్థానికులతో మాట్లాడుతున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు

ఉండి, న్యూస్‌టుడే: మురుగు, పంట కాలువలపై ఆక్రమణలన్నీ తొలగించి నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని ఉప సభాపతి, ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు. ఉండిలో బుధవారం ఆయన పర్యటించారు. మంగళవారం సంత ప్రదేశాన్ని సందర్శించి రహదారులు, కాలువ గట్ల వెంబడి ఉన్న చేపలు, మాంసం దుకాణాలను సంత ప్రదేశానికి తరలించి డైలీ మార్కెట్‌గా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం బొండాడ మేజర్ డ్రెయిన్‌పై ఆక్రమణలు తొలగించాలన్నారు. డ్రెయిన్‌లో మేట వేసిన మట్టిని తొలగించి గట్టును బలపర్చాలని ఆదేశించారు. బొండాడ డ్రెయిన్ గట్టు నుంచి అరుంధతీపేట మీదుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కొత్తపేట రహదారిలో ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, నీటి సంఘం అధ్యక్షుడు మంతెన సాయి లచ్చిరాజు, సహకార సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుడు గురుగుబిల్లి సత్యనారాయణ, డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు కునుకు రమాదేవి శ్రీనివాస్, తహశీల్దార్ నాగార్జున, ఏఈ జయప్రకాష్ పాల్గొన్నారు.

డబ్బులెప్పుడు వచ్చేది

పంచాయతీలకు అందని ప్రోత్సాహక నిధులు

● వీరవాసరం మండలం పంజా వేమవరం, నేలపోగుల, చింతలకోటిగరువు గ్రామాలు 2021లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవమయ్యాయి. ఆయా గ్రామాల సర్పంచులు ఏకగ్రీవ పంచాయతీలకు వచ్చే ప్రోత్సాహక నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. మరో ఏడు నెలల్లో వారి పదవీకాలం కూడా ముగియనుంది.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే

సాధారణంగా ఎన్నికల నిర్వహణ ఖర్చుతో కూడిన పని. అధికార యంత్రాంగం ముమ్మర కసరత్తు చేయాలి. పోలీసులకు శాంతిభద్రతల పర్యవేక్షణ కత్తిమీద సాములాంటిది. దీంతో ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ఎన్నికల ఖర్చు తగ్గించుకోవడంతో పాటు గ్రామాల అభివద్ధికి తోడ్పడాలని ఆలోచించింది. ఆ మేరకు పంచాయతీ ఎన్నికలు జరిగిన ప్రతిసారి జనాభా ఆధారంగా ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు జమ చేస్తోంది.

ఉమ్మడి జిల్లా వ్యాపంగా 2021 సంవత్సరంలో మొత్తం 892 పంచాయతీ సర్పంచులు, 9,660 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. 99 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. జనాభా ఆధారంగా పంచాయతీలకు రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ప్రోత్సాహకం ఇవ్వాల్సి ఉండగా వైకాపా అధికారంలో ఉన్నంత కాలం నిధులు విడుదల చేయలేదు. ఉమ్మడి జిల్లాలో 99 పంచాయతీలకు రూ.6 కోట్లు నిధులు రావాల్సి ఉంది. మరో ఏడు నెలల్లో పంచాయతీ పాలకవర్గాలు రద్దు కానున్న నేపథ్యంలో సర్పంచులు నిధుల కోసం ఎదురు చూస్తున్నారు.

డీపీవో ఎన్.రామ్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఈ విషయాన్ని కొందరు సర్పంచులు తన దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు.

రక్తనిధి.. ప్రాణం నిలిపే పెన్నిధి

మెరుగైన సేవలందిస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ

భీమవరంలో రెడ్‌క్రాస్ భవనం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే

పునర్విభజనలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏర్పడిన తర్వాత 2022 నవంబరులో భీమవరంలోని రాయలంలో జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఏర్పాటు చేశారు. ఇక్కడ అందిస్తున్న సేవలకు వరుసగా మూడేళ్లు రాష్ట్ర ఉత్తమ అవార్డులు దక్కాయి. 2022-23, 2023-24లో అప్పటి కలెక్టర్ ప్రశాంతి, 2024-25లో ప్రస్తుత కలెక్టర్ నాగరాణి బంగారు పతకం రాష్ట్ర గవర్నర్ నుంచి అందుకున్నారు. ఈ నెల 9న విజయవాడలో జరిగిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవంలో జిల్లాకు ఉత్తమ ప్రదర్శన అవార్డును 2022-23 సంవత్సరానికి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ శివరామభద్రిరాజుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అందజేశారు.

ప్రస్తుత కలెక్టర్ నాగరాణి రెడ్‌క్రాస్ ద్వారా మరింత విస్తృత సేవలందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల ఉద్యోగులతో పాటు ఆయా రంగాల్లో ఉన్న వారందరూ విరివిగా రక్తదానం చేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి నెలా మొదటి, మూడో శుక్రవారాల్లో వారంతా ఇక్కడ రక్తదానం చేస్తున్నారు.

శుద్ధి చేయడం కూడా.. రూ.2 కోట్ల విలువైన సాంకేతిక యంత్రాలతో ఏర్పాటు చేసిన దీనిని కాంపోనెంట్ రక్తనిధి కేంద్రంగా పిలుస్తారు. రాష్ట్రంలో ఇలాంటివి 20 ఉండగా వాటిలో ఇదొకటి. రక్తాన్ని సేకరించాక క్రయోఫ్యూజ్ యంత్ర సహాయంతో రెడ్‌బ్లడ్ సెల్స్, ప్లేట్‌లెట్లు, ప్లాస్మా అనే మూడు రకాలుగా విభజించి భద్రపరుస్తారు. ఈ యంత్రం రక్తాన్ని 2700 సార్లు తిప్పి మూడు రకాలుగా విభజిస్తుంది. అంటే ఒకరి నుంచి సేకరించిన రక్తాన్ని ముగ్గురికి వినియోగిస్తారు. ప్రైవేటు కేంద్రాల్లో ఒక దాత రక్తం తీసుకుని దానికి బదులుగా ఇస్తారు. దానికి ప్రాసెసింగ్ ఇతర ఫీజులు వసూలు చేస్తారు. కానీ ఇక్కడ దానికి భిన్నంగా వైద్యుడి నుంచి లేఖ తీసుకొస్తే రక్తాన్ని ప్రాసెసింగ్ చేసేందుకు అయిన ఖర్చు మాత్రమే తీసుకుని ఇస్తారు.

క్రయోఫ్యూజ్ పరికరం

నిల్వ సామర్థ్యం	800 యూనిట్లు
ఇప్పటి వరకు సేకరణ	1000 యూనిట్లు
దానం చేసిన ఉద్యోగులు	650 మంది

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు

ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అవసరమైన రక్తాన్ని అందించే దిశగా కలెక్టర్ నాగరాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రతి ఉద్యోగి దానం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచిస్తున్నారు. గత ఎనిమిది నెలల్లో 20 రక్త సేకరణ శిబిరాలు నిర్వహించాం. అవసరమైన వారికి వెంటనే అందిస్తున్నాం.

- ఎం.శివరామభద్రిరాజు, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్

జిల్లాలో ఇలా	జనాభా	ఏడాదికి అవసరమైన రక్తం	ప్రభుత్వ, ప్రైవేటు కేంద్రాల ద్వారా లభిస్తుంది
	సుమారు 20 లక్షలు	25 వేల యూనిట్లు	18 వేల యూనిట్లు

ప్రసాద నాణ్యత పరిశీలిస్తున్న భ్రమరాంబ

చిన వేంకన్న ఆలయంలో తనిఖీలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ప్రసాదాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని దేవాదాయ శాఖ సంయుక్త కమిషనర్ డి.భ్రమరాంబ సూచించారు. ద్వారకాతిరుమల చినవేంకన్న ఆలయంలోని అన్ని విభాగాల్లో బుధవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆలయంలో క్యూలైన్లు, అన్నదాన విభాగం, పార్కింగ్, ప్రసాదాల తయారీ కేంద్రం, సెంట్రల్ స్టోర్, సీసీ కెమెరాలు పనితీరు తదితరాలను పరిశీలించారు. అన్న ప్రసాదం ఎలా ఉందని భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. దేవస్థానంలో ప్రసాదాల తయారీ ఎలా ఉందో ఆరా తీశారు. అనంతరం ఆమె ప్రసాదాల్లో కాస్త యాలకులను అదనంగా వేస్తే లడ్డూకు రుచి వస్తుందని సూచించారు.

నూరుశాతం ప్లేస్‌మెంట్లను సాధించడమే ధ్యేయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ పరిధిలో విద్యార్థులు నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధించేలా చూడటమే యూనివర్శిటీ ధ్యేయమని ట్రిపుల్ ఐటీ నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు. బుధవారం క్యాంపస్‌లోని ఆడిటోరియంలో పీయూసీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 90శాతం మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేరితే ఇందులో 70 శాతం.. బాలికలే ఉండటం విశేషమన్నారు. ప్రతి ఒక్కరికీ యూనిఫాంతో పాటు, పాఠ్య పుస్తకాలను అందిస్తామన్నారు. పరిపాలనాధికారి బి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఏదైనా సమస్య వస్తే కేర్‌టేకర్ల ద్వారా ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. ఆరు సంవత్సరాల విద్యా విధానాన్ని డీన్ అకడమిక్స్ చిరంజీవి విద్యార్థులకు వివరించారు. 17న రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

జన్‌మన్‌తో తారు రోడ్ల నిర్మాణం

మారుతున్న గ్రామాల రూపురేఖలు

రహదారికి ఇరుపక్కలా అంచులు సరిచేస్తున్న యంత్రాలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యంలోని మారుమూల గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. అధ్వానంగా ఉన్న దారులలో రాకపోకలకు గిరిజనులు పడుతున్న అవస్థలు తీరనున్నాయి. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చేపట్టిన పనులతో తారు రోడ్డు సదుపాయం కలుగనుంది. మొదటి విడతగా బుట్టాయగూడెం మండలం పందిరి మామిడిగూడెం నుంచి ఇనుమూరు, నిమ్మలగూడెం అడ్డరోడ్డు నుంచి దండిపూడి, దొరమామిడి నుంచి వేరుమద్దిగూడెం, గురుగుమిల్లి నుంచి చింతకొండ, గొట్టాలరేవు గ్రామాల మీదగా పూచికగొంది, లంకపాకల (డోలుగండి) నుంచి రేగులపాడు గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.13.55 కోట్ల అంచనాతో నిధులు కేటాయించారు. ఇందులో రూ.8.13 కోట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూ.5.42 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తాయి. మొత్తం 22 కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మించనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పనులు చేపట్టారు. ఇనుమూరు రహదారి అడుగడుగునా గోతులతో నిండి, రాళ్లు లేచి, పలుచోట్ల కోతకు గురై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండేది. రేగులపాడు రహదారి పనులకు టెండర్ల ప్రక్రియ జరుగుతుందని పంచాయతీరాజ్ శాఖ పీఐయూ విభాగ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

పసిగట్టి.. పనిబట్టి!

- డ్రోన్లతో ట్రాఫిక్ పర్యవేక్షణ
- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఎవరూ చూడటం లేదని రయ్‌మంటూ దూసుకుపోతున్నారా.. ఫోన్లో మాట్లాడుతూ బండి నడుపుతున్నారా.. అపసవ్య దిశలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారా.. ముగ్గురిని ఎక్కించుకున్నారా.. దుందుడుకుగా నడుపుతూ హడలెత్తిస్తున్నారా..! అయితే డ్రోన్ కెమెరాల్లో చిక్కుకున్నట్లే. పోలీసులు చూడలేదనుకుంటే పొరపడినట్లే. అప్పటికే మీ వాహనం నంబరు, వాహనాన్ని డ్రోన్ పసిగట్టేస్తుంది. ఏలూరు నగరంలో డ్రోన్ కెమెరాలతో రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు నిఘా పెడుతున్నారు. నిబంధనలు మీరిన వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్నారు.

ఫోన్ చూస్తూ ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు

గగనతలంలో విహరిస్తూ.. ఏలూరు ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌కు రెండు డ్రోన్ కెమెరాలు కేటాయించారు. వీటి ద్వారా జీవీ మాల్ కూడలి, ఆర్ఆర్‌పేట, కొత్త బస్టాండ్ కూడలి, తితిదే కల్యాణ మండపం, సత్రంపాడు, డీమార్టు కూడలి, పత్తేబాద నాలుగుగుళ్ల కూడలి, పవర్‌పేట, పాత బస్టాండ్ కూడలి తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు డ్రోన్లు ఎగురవేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను డ్రోన్ కెమెరాలు గుర్తించగా.. వాటి ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నాయి. ఇప్పటి వరకు 31 నమోదు చేసి.. రూ.16,300 అపరాధ రుసుము విధించారు.

బాలలపై దృష్టి.. బాలల డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు ప్రధానంగా దృష్టి పెట్టారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రోన్లతో నిఘా పెడుతున్నారు. బాలలు వాహనాలు నడిపితే వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. డ్రోన్ కెమెరాల్లో చిక్కిన కొందరు బాలలు, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. 'ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం. అపరాధ రుసుం విధిస్తున్నాం. డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ఏలూరు ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

గుట్టు విప్పొద్దు.. మోసపోవద్దు

- అవగాహనతో సైబర్ మోసాలకు అడ్డుకట్ట
- సదస్సులో డీఎస్పీ జయసూర్య

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల అవసరాలు.. వారి బలహీనతలు.. అమాయకత్వాన్ని సైబర్ నేరగాళ్లు ఆసరాగా మార్చుకుంటున్నారని భీమవరం డీఎస్పీ ఆర్.జి జయసూర్య అన్నారు. ఆత్యాశతోనే మోసాలు అధికమవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత నంబర్లు, లింకులు తెరవొద్దని, ఒకవేళ మోసపోతే టోల్‌ఫ్రీ నంబరు 1930కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. భీమవరంలోని డీఎన్నార్ డిగ్రీ కళాశాలలో సైబర్ మోసాలు - అప్రమత్తతపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మోసాలు తీరుతెన్నులపై అప్రమత్తం చేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. డిజిటల్ లావా దేవీలు చేసేటప్పుడు ప్రసంగించుకోవాలని, మీ తల్లిదండ్రులు, మీ ఇంటి చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. సీఐలు జి.కాళీచరణ్, ఎం.నాగరాజు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజుకో అవతారం ఎత్తుతున్నారని, ఇటీవల డిజిటల్ అరెస్టు పేరిట ఆన్‌లైన్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. భీమవరం పరిసరాల్లో రూ.లక్షలు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించిన కొందరి గురించి వివరించారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయాలంటే అప్రమత్తత అవసరమన్నారు. పాలకవర్గ ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు, పరిపాలన విభాగం అధికారి పి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ మోసపోయేవాళ్లలో విద్యావంతులు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రిన్సిపల్ జి.మోజెస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ జయసూర్య

వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు

విద్యార్థి: వాట్సాప్ కాల్ చేసి మేము ఈడీ అధికారులం, మీపై కేసులు నమోదయ్యాయి అంటున్నారు. ఈకేవైసీ, బ్యాంకు ఖాతా వివరాలు వంటివి చెప్పి తెలిసిన వ్యక్తుల్లా మోసం చేస్తున్నారు. వారి పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలి. - నిత్య

సీఐలు: తెలియని వ్యక్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దు. మీ వ్యక్తిగత వివరాలు బ్యాంకులు, వివిధ శాఖలు ఎప్పుడూ అడగవు.

ఎలా ఛేదిస్తారు

విద్యార్థి: ఆన్‌లైన్ మోసాలను ఎలా ఛేదిస్తారు. - దుర్గ, బీకాం కంప్యూటర్స్

డీఎస్పీ: మోసపోతే వెంటనే స్పందించి ఫిర్యాదు చేయాలి. ఫ్రీజ్ చేసిన సొమ్మును బాధితులకు అందించేందుకు సాంకేతికతను వినియోగిస్తాం.

బెదిరిపోవద్దు

విద్యార్థి: అపరిచిత యువతులను ఎరవేసి మోసాలు చేస్తున్నారు. వీడియో కాల్ చేసి మాట్లాడిస్తూ, వీడియోలను కొద్దిసేపటి తర్వాత పంపించి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. - కల్యాణ్

డీఎస్పీ: విద్యార్థులు, యువత మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలి. ఇతరులకు కూడా అవగాహన కల్పించాలి. ఒకవేళ మోసపోతే బెదిరిపోకుండా పోలీసులను ఆశ్రయించాలి.

ఉద్యోగ అవకాశాలున్న కోర్సులు ఉత్తమం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: కోర్సుల ఎంపికలో ఒకరిని అనుసరించకుండా ఉద్యోగ అవకాశాలు ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులకు సూచించారు. భీమవరంలోని అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఎస్ఆర్ ఫండ్స్ రూ.5.60 లక్షలతో ఏర్పాటు చేసిన 10 కంప్యూటర్ల ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించారు. డిగ్రీ కోర్సులు ఏమీ తక్కువ కాదని, కష్టపడి చదివితే ఏ కోర్సులో అయినా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. కళాశాలలో ప్రథమస్థానంలో మార్కులు సాధించిన బి.ఆర్.బి సుధీర్‌ను అభినందించారు. ప్రిన్సిపల్ వి.కె.జె ప్రసూన, డాక్టర్ యు.వి రమణరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

ఒక బిడ్డతో సరిపెట్టుకోవద్దు..

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒక బిడ్డతోనే సరిపెట్టుకోవడం వల్ల భవిష్యత్తులో యువత సంఖ్య తగ్గిపోతుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. శిశు జననాలు పెరిగేలా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన పెంచాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. అతిసార బారిన పడకుండా అందరూ ఆరోగ్య శుభ్రత పాటించాలని సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న నిర్వహించిన కార్యక్రమంలో ఐయూసీడీ ద్వారా ఎంపికైన పది మంది తల్లులకు నగదు పురస్కారాలు అందించారు. అనంతరం ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారిణి గీతాబాయి, డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై శ్రద్ధ అవసరం

పోడూరు, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృంద సభ్యులు ఎం.మధుమతి, జి.నాగరవి అన్నారు. బృంద సభ్యులు బుధవారం గుమ్ములూరులో పర్యటించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో పరిసరాల పరిశుభ్రతపై తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిసరాల శుభ్రతకు విద్యార్థులు తీసుకుంటున్న జాగ్రత్తలపై ఆరా తీశారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రెయినేజీలు పరిశీలించారు. గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏ మేరకు అందుతున్నాయో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కన్సల్టెంట్ సంతోష్‌కుమార్, సర్పంచి గొట్టుముక్కల సోనియా, డిప్యూటీ ఎంపీడీవో కేవీఎం వైభవతి, పంచాయతీ కార్యదర్శి సీహెచ్‌కె వెంకటరెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయండి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఆ బాధ్యత అందరిపైనా ఉందని ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వనజ సూచించారు. బుధవారం భీమవరం పురపాలక కార్యాలయంలో ఉద్యోగులతో సూర్యఘర్ అమలు తీరుపై సమీక్షించారు. ప్రతి అసిస్టెంట్ ఇంజినీర్ తన పరిధిలో పది రోజులకు ఒక యూనిట్ ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఆదేశించారు. ప్రజలకు రాయితీ గురించి వివరించి వారితో యూనిట్లు ఏర్పాటు చేయించాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ ఆలపాటి రఘునాథబాబు, ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు, ఏడీలు కొత్తపల్లి రాంబాబు, టి.వెంకటరావు, యు.శ్రీనివాసరావు, ఏఈలు, లైన్‌మెన్లు, సోలార్ యూనిట్ వెండర్లు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వనజ

పారిశుద్ధ్య నిర్వహణలో మూడో స్థానంలో తణుకు: ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేలో తణుకు పట్టణం రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 2, 4 వార్డులో ఇంటింటికీ పర్యటించి ఏడాది కాలంగా అందుతున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టణాల్లో చెత్తను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజమహేంద్రవరంలో త్వరలో వేస్ట్ ఎనర్జీ ప్లాంటు నిర్మించి స్థానికంగా ఉత్పత్తి అవుతున్న చెత్తను అక్కడికి తరలించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ

18న ధర్నాకు మద్దతు: ఏపీటీఎఫ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని కోరుతూ.. ఈ నెల 18న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు తాము మద్దతు ఇస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర తెలిపారు. ఏపీటీఎఫ్ నాయకులు, జిల్లా ఉప కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని వారు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వంతో కేసులు త్వరితంగా పరిష్కరించవచ్చని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. స్థానిక జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి బుధవారం ద్విచక్ర వాహనాల ప్రదర్శనను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. శ్రీదేవి మాట్లాడుతూ.. న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఆవశ్యకతపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఇందుకు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రతువులో విద్యావంతులు సైతం భాగస్వాములు కావాలని ఆమె కోరారు. న్యాయమూర్తులు శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, రత్నప్రసాద్, బులికృష్ణ, రఘునాథ్, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రదర్శన ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఎరువుల గోదాముల్లో తనిఖీలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం, మండలంలోని పలు ఎరువుల గోదాములు, స్టాక్ పాయింట్లు, హోల్ సేల్ డీలర్ల దుకాణాల్లో విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాక్ నిల్వలు, అమ్మకపు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లెక్కల్లో లేని రూ.22,43,950 విలువ చేసే ఎరువులను గుర్తించి తదుపరి అమ్మకాలను నిలిపివేశారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకుడు బుల్లిబాబు, విజిలెన్స్ ఎస్సై గోపాల కృష్ణ, ఏడీఏ ఆర్.గంగాధర్, మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం కస్పాపెంటపాడులోని పురుగుమందుల దుకాణాల్లో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకపోవడంతో రూ.1.7 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఐవోపీ గోపాలకృష్ణ మాట్లాడుతూ పురుగుమందుల, ఎరువుల దుకాణాల యజమానులు రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏలు బుల్లిబాబు, కె.గంగాధర్, ఏవో చీర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కస్పాపెంటపాడులో పురుగుమందుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

నీరు లేక.. ఊపిరాడక!

చెరువులకు నీళ్లివ్వకపోతే చేపల సాగు కష్టమే

కలిదిండి, న్యూస్‌టుడే : 50 ఎకరాల్లో చేపల సాగు చేస్తున్నా. ఎండల తీవ్రత పెరగడంతో నీటి మట్టం తగ్గిపోతుంది. మరో 10 రోజులు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో ఉండే నీరు అడుక్కి చేరిపోయే ప్రమాదం ఉంది. ఈలోపు నీరు పెట్టుకోకపోతే రూ.లక్షల్లో నష్ట మూటగట్టుకోవాల్సి వస్తుందని ఆందోళనగా ఉంది' అని కొండంగికి చెందిన ఓ చేపల రైతు వాపోతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి తలసరి ఆదాయంలో సింహభాగాన్ని అందిస్తోన్న ఆక్వా రంగం ఒడుదొడుకులు ఎదుర్కొంటోంది. ఓ వైపు రొయ్యల సాగు కత్తిమీద సాములా మారింది. ధరల పతనం.. వ్యాధుల దాడితో చెరువులు ఖాళీ అవుతున్నాయి. మరో వైపు చేపలకూ కష్టం వచ్చింది. చెరువుల్లోని నీరు అడుగంటి పోయి.. ఉక్కబోతకు కళ్లు తేలేస్తున్నాయి. చెరువుల్లో నీరు నింపకపోతే మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉంది.

కొండంగిలోని చేపల చెరువు

85 వేల ఎకరాల్లో సాగు.. కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి, మండవల్లి, కైకలూరు, ముదినేపల్లి మండలాల్లో సుమారు 85 వేల ఎకరాల్లో చేపలు, రొయ్యలు పండిస్తున్నారు. దీనిలో మూడొంతులు చేపల సాగు జరుగుతోంది. 30 వేలకు పైగా రైతులు ఈ సాగుపై ఆధారపడి ఉన్నారు.

వానాకాలంలో ఎండలు.. ఈ ఏడాది మే నెలంతా వర్షాలు పడటంతో వాతావరణం చల్లబడిపోయి చేపలు, రొయ్యలు మృత్యువాత పడ్డాయి. అవసరానికి మించి నీరు ఉండటంతో సరిపడా నీరు ఉంచి.. మిగిలిన నీటిని బయటకు వదిలేశారు. జూన్ నెలలో వానలు పడతాయన్న భావనతో ఉన్న సాగుదారులకు భానుడు షాకిచ్చాడు. భగ్గుమంటూ ఎండలు కాస్తుండటంతో చెరువులో నీటి మట్టం గణనీయంగా తగ్గుముఖం పడుతోంది.

చేపకు నీరివ్వాలని.. శివారు గ్రామాలు మినహా మూడొంతుల గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీరు పుష్కలంగా ఉంది. ఈ నేపథ్యంలో కాలువలకు నీటి సరఫరా ఆశాజనకంగా ఉండటంతో చేపల చెరువులకు నీరు పెట్టుకునే వెసులుబాటు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

తాగు, సాగునీటికి ప్రాధాన్యం.. ప్రస్తుతం తాగునీటి అవసరాల నిమిత్తం నీరు విడుదల చేశారు. శివారు గ్రామాల్లోని చెరువులు నిండాల్సి ఉంది. తరువాత వ్యవసాయ భూములకు సాగునీరు సరఫరా చేస్తాం. ఆ తరవాత చేపల చెరువులకు నీరిచ్చే అంశం పరిశీలిస్తామని జల వనరుల శాఖ ఏఈ ఫణికుమార్ వివరించారు.

సమర్థంగా విధుల నిర్వహణ: పద్మశ్రీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిబద్ధత, సేవా మార్గంలో పని చేసి ఉద్యోగోన్నతులు పొందడం ఆనందదాయకమని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జడ్పీ యాజమాన్యంలో దిగువ శ్రేణి సహాయకులుగా సేవలందిస్తున్న ఎనిమిది మందికి ఎగువ శ్రేణి సహాయకులుగా ఉద్యోగోన్నతి లభించింది. స్థానిక జడ్పీ కార్యాలయంలో బుధవారం ఛైర్‌పర్సన్ చేతులమీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి ఉత్తర్వు పొందిన సిబ్బందితో జడ్పీ ఛైర్‌పర్సన్

బెదిరించి నగదు లాక్కెళ్లిన దొంగల అరెస్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఒకరిని బెదిరించి నగదు లాక్కెళ్లిన దుండగులను జంగారెడ్డిగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ సుభాష్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణం సుబ్బంపేటకు చెందిన నార్ని వెంకట సుబ్బారావు మంగళవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. నాగులగూడెం పెట్రోల్ బంకు సమీపంలో కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేటకు చెందిన నేకూరి ప్రదీప్‌కుమార్, జువ్వ సురేశ్, పాలమోలు కల్యాణ్‌లు అడ్డగించారు. వారు వెంకట సుబ్బారావును బెదిరించి అతడి వద్ద ఉన్న చరవాణి, రూ.5 వేలు లాక్కుని అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై బాధితుడు జంగారెడ్డిగూడెం పోలీసులను ఆశ్రయించగా బుధవారం ముగ్గురు నిందితులను స్థానిక బైపాస్ రోడ్డులో ఎస్సై జబీర్ అదుపులోనికి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి చరవాణి, రూ. వెయ్యి నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

పోక్సో కేసులో ఇద్దరు నిందితులకు జీవితఖైదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు జీవితఖైదు విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పునిచ్చారు. డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరు మండలం కేపీపాలెంసౌత్‌కు చెందిన మైలాబత్తుల దిలీప్, మైలాబత్తుల కమల్‌కుమార్, బాలం శివ 2016 మే 5న ఒక గ్రామానికి చెందిన బాలికపై లైంగిక వేధింపులు, దాడి, నేరపూరితమైన బెదిరింపులు, మహిళ గౌరవానికి విఘాతం కల్పించారని బాధితురాలు అదే ఏడాది మే 9న మొగల్తూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రక్రియ పూర్తిచేసి న్యాయస్థానంలో నివేదించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి మైలాబత్తుల దిలీప్, బాలం శివపై నేరం రుజువు కావడంతో వారిద్దరికీ చెరో ఆరేళ్ల కఠిన కారాగార శిక్షతో జీవిత ఖైదు, ఒక్కొక్కరికీ రూ.25వేల చొప్పున అపరాధ రుసుము విధిస్తూ తీర్పునిచ్చారు. మైలాబత్తుల కమల్‌కుమార్‌పై అభియోగం వీగిపోవడంతో నిర్దోషిగా తేల్చి విడుదల చేశారని డీఎస్పీ వివరించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -97 రిటైల్ ధర 119 చికెన్ విత్ స్కిన్ - 173, చికెన్ స్కిన్‌లెస్ - 196.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 103, 111, 122 చికెన్ విత్ స్కిన్ - 196 చికెన్ స్కిన్‌లెస్ - 206.

మహిళను స్తంభానికి కట్టేసి దాడి

వివాహేతర సంబంధమే కారణం

పాలకోడేరు, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక మహిళను గుడి వద్ద స్తంభానికి కట్టేసి కొట్టిన అమానుష ఘటన బుధవారం పాలకోడేరు మండలంలో జరిగింది. పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ తెలిపిన వివరాల ప్రకారం.. మోగల్లు గ్రామానికి చెందిన సుబ్బారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతను కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తూ అదే గ్రామానికి చెందిన మరో ఒంటరి మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. సుమారు రెండు నెలల కిందట సమీప మండలమైన అత్తిలిలో ఇల్లు అద్దెకు తీసుకుని ఆమెతో సహజీవనం సాగిస్తున్నాడు. ఇతని కుమారుడు దుబాయ్ నుంచి పంపుతున్న సొమ్ముతో పాటు ఇతర ఆస్తి దస్త్రాలు కూడా ఆమెకు ఇవ్వడంతో భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు పలుమార్లు తీరు మార్చుకోవాలని మందలించినా సుబ్బారావులో ఎటువంటి మార్పు రాలేదు. విసిగిపోయిన అతని భార్య, కుటుంబ సభ్యులు బుధవారం వేకువజామున అత్తిలిలో ఉన్న సుబ్బారావు, ఒంటరి మహిళను గ్రామానికి తీసుకొచ్చి స్థానిక గుడి వద్ద ఉన్న షెడ్డులోని స్తంభానికి కట్టి కొట్టినట్లు సమాచారం. పోలీసులకు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకుని మహిళను విడిపించి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు పాల్పడిన సుబ్బారావు భార్యతో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో జూద శిబిరంపై దాడి

రూ.2,70,000 స్వాధీనం, కేసు నమోదు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం సాలిపేట రోడ్డులోని డీకేడీ సత్యనారాయణ ఇంట్లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై మంగళవారం రాత్రి పోలీసులు మెరుపు దాడి చేశారు. డీకేడీ సత్యనారాయణతో పాటు వీరమనేని వెంకట సత్య జగదీశ్‌కుమార్, చీకటి రామారావు, మొరారినేని చంద్రశేఖర్, బిక్కిన వెంకటేశ్వరరావు, కొల్లూరి రాంబాబు, దాసరి రామచంద్రరావు, నాయుడు వెంకటేశ్వరరావు, మట్టా అజయ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకుని.. వీరివద్ద నుంచి రూ.2,70,000 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా జంగారెడ్డిగూడెం, టి.నర్సాపురం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, సత్తుపల్లి మండలాలకు చెందిన వారిగా గుర్తించామని... వీరిపై ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీఐ సుభాష్ వెల్లడించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, విద్యార్థులు

విశ్వ మానవుడు గాంధీజీ

నిడమర్రు, న్యూస్‌టుడే: విశ్వ మానవుడు గాంధీజీ అని. . ఆయన అనుసరించిన సత్యం, అహింస, స్వదేశీ మార్గాలు మానవాళి వికాసానికి దోహదపడుతున్నాయని సర్వోదయ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. పెదనింద్రకొలను గాంధీ భవనంలో బుధవారం గాంధీ సత్యాగ్రహి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. హింసకు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికాలో మొదటిసారి సత్యాగ్రహంతో పోరాటానికి నాంది పలికారన్నారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో సత్యాగ్రహి ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు గాంధీజీ, మూర్తిరాజు సత్యవతీదేవి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. పత్సమట్ల లక్ష్మీపతిరాజు, పెన్మత్స సత్తిరాజు, ఎంపీహెచ్ అప్పారావు, సత్యనారాయణమూర్తి, వేగేశ్న వెంకట సుబ్బరాజు, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో మండలంలోని బత్తులవారిగూడేనికి చెందిన చాకిరి రాజేశ్ బాబు(20) మృతి చెందాడు. మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సత్య శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండలంలోని బత్తులవారిగూడెం నుంచి చాకిరి రాజేశ్‌బాబు, సిద్ధమూరి సిరిల్ బాబు ద్విచక్రవాహనంపై నూజివీడు వస్తున్నారు. ఫైర్ స్టేషన్ వద్దకు వచ్చే సరికి యానాది కాలనీలో నుంచి టీవీఎస్ మోపెడ్‌పై వస్తున్న సూరజ్ రహదారిపైకి ఎక్కేందుకు యత్నిస్తున్నాడు. పల్సర్ వాహనంపై అతి వేగంగా వచ్చిన వ్యక్తులు టీవీఎస్ మోపెడ్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో సూరజ్, రాజేశ్ బాబు, సిరిల్ బాబులకు తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురిని ఆస్పత్రికి తరలించగా రాజేశ్‌బాబు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. ఈ సంఘటన పైన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాజేశ్ బాబు (పాత చిత్రం)

వ్యాను ఢీకొని ట్రాక్టరు డ్రైవర్..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ట్రాక్టర్‌ను మినీ వ్యాను ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందిన ఘటన తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి జాతీయ రహదారి 216ఏపై బుధవారం చోటు చేసుకొంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ద్వారకాతిరుమల మండలం కోడిగూడెం గ్రామానికి చెందిన దిర్శిపాము శ్రీను(40) ట్రాక్టర్ డ్రైవర్. ఆయన కోడి పెంట లోడు కోసం ట్రాక్టర్‌పై తణుకు వెళ్తుండగా పెదతాడేపల్లి జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి మామిడి కాయల లోడుతో వస్తున్న మినీ వ్యాను ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ శ్రీను ఇంజిన్ చక్రం కింద పడి మృతి చెందారు. చిత్తూరు జిల్లా బంగారుపాలేనికి చెందిన పనిగంటి హరీశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై గ్రామీణ ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనా స్థలిలో వాహనాలు

శ్రీను (పాతచిత్రం)

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

JOBS

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

REAL ESTATE

LAND FOR SALE

మెగా ★ఆవకాడో★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 5 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2 లక్షల ఆదాయం పొందండి. ఫోన్ 9133574455.

తాడేపల్లిగూడెం మండలం, అప్పారావుపేట గ్రామంలో 1 ఎకరం పొలం, మూడు పంటలు పండుచున్నది, బోరు నీరు సదుపాయంతో పుల్లాయిగూడెం రోడ్డులో అమ్మకమునకు కలదు. ✆ 93124 79078

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.96 పైII తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

92.7 FM Rajamahendravaram

ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 6304901226

కుటుంబం చెంతకు తల్లీబిడ్డ

రెండేళ్ల క్రితం అదృశ్యం

ఆకివీడు, న్యూస్‌టుడే: రెండేళ్ల క్రితం అదృశ్యమైన తల్లీబిడ్డ కేసును ఆకివీడు పోలీసులు ఛేదించారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన మేకా వెంకటలక్ష్మి కుమార్తె బత్తిన కల్యాణి ఆమె కుమారుడు వీరసాయి షణ్ముఖ్‌తో కలిసి ఆకివీడు మండలం చెరుకుమిల్లిలో మేనత్త ఇంటికి 2023 మే 21న వచ్చారు. మరుసటి రోజు రాత్రి కల్యాణి కుమారుడ్ని తీసుకుని ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. దీనిపై అదే ఏడాది మే 31న వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు ఆకివీడు పోలీస్‌స్టేషన్‌లో అదృశ్యం కేసు నమోదు చేశారు. ప్రస్తుత ఎస్సై నాగరాజు పాత కేసులను దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనుమానితుల ఫోన్ నంబర్ల డేటా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆమె కుమారుడితో కలిసి కొల్లేరు ప్రాంతంలో చేపల చెరువుపై ఉపాధి నిమిత్తం ఉంటూ కుమారుడిని కైకలూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నట్లు గుర్తించారు. బుధవారం కల్యాణి, ఆమె కుమారుడిని కైకలూరులో వెంకటలక్ష్మికి అప్పగించినట్లు ఎస్సై చెప్పారు.

తల్లి, కుమారుడిని అప్పగించిన కానిస్టేబుల్ శివ

గురుకుల విద్యార్థులకు అంతర్జాతీయ ర్యాంకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గురుకులానికి చెందిన అయిదుగురు విద్యార్థులు ఎస్ఓఎఫ్ (సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్)లో అంతర్జాతీయ స్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు భీమడోలు రాజారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 72 దేశాల నుంచి 96,449 మంది విద్యార్థులు ఎస్ఓఎఫ్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. గురుకులం నుంచి 158 పాల్గొనగా సీహెచ్.సాహస్ 131, డి.వర్షవర్ధన్ 150, ఎ.పాల్సన్ 149, జి.హర్షవర్ధన్ 176, టి.మురళి 12,101 ర్యాంకులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతిభ కనబరిచిన వారితో ఉపాధ్యాయులు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి: డీపీవో

మార్టేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని ఆలమూరు, సత్యవరం గ్రామాల్లో బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్త సేకరణ ఏవిధంగా జరుగుతుందో ఆరా తీశారు. చెత్త రిక్షాలు పని చేస్తున్నాయా, సిబ్బంది ఎంతమంది ఉన్నారు, సంపద కేంద్రం పని చేస్తుందా అనే వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని గ్రామాలు చెత్త సేకరణలో వెనుకబాటులో ఉన్నాయన్నారు. ఆయా గ్రామాల్లో పది రోజుల్లోపు మార్పు రావాలని ఆదేశించారు. తక్షణం పారిశుద్ధ్యం మెరుగు పర్చాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

(c) eenadu

భీమవరం

• భీమవరం • ఉండి

మధ్యవర్తిత్వంపై అవగాహన

సూచనలు చేస్తున్న న్యాయమూర్తి జ్యోతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం చేసేటపుడు కేసు రాజీ పడినా, పడకపోయినా గోప్యత పాటించాలని భీమవరం రెండో అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి ఎన్.జ్యోతి అన్నారు. మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు, పారా లీగల్ న్యాయవాదులకు మెజిస్ట్రేట్ కోర్టులో అవగాహన బుధవారం కల్పించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చినకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: చినకాపవరం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని తీగలపై పడిన చెట్ల కొమ్మలను తొలగించే నిమిత్తం గురువారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెదకాపవరం, చినకాపవరం గ్రామాల పరిధిలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

పోలీసులకు వాహనం అందజేత

సీఐ జగదీశ్వరరావుకు తాళం అందిస్తున్న రఘురామకృష్ణరాజు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండి ఎమ్మెల్యే, ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి మహేంద్ర బొలేరో వాహనాన్ని సమకూర్చారు. బుధవారం కాళ్ల మండలం పెదఅమిరం క్యాంపు కార్యాలయం వద్ద సీఐ జగదీశ్వరరావుకు వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆర్.జి.జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని విజయాలు సాధించాలి

కాళ్ల, న్యూస్‌టుడే: హర్షిత్‌శ్రీవర్మ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి గుర్తింపు పొందాలని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. భీమవరానికి చెందిన ముదునూరి హర్షిత్‌శ్రీవర్మ ఇటీవల ఫెన్సింగ్ (కత్తి యుద్ధం) పోటీల్లో జాతీయ స్థాయిలో వెండి పతకం సాధించాడు. పెదఅమిరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలవగా అభినందించారు.

నైపుణ్యాలపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వరల్డ్ యూత్ స్కిల్స్ డే కార్యక్రమాల్లో భాగంగా భీమవరంలోని కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. యువతకు ఉపాధి, సాంకేతిక ఆవిష్కరణలో నైపుణ్యాల అవసరాలను డైరెక్టర్ కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డి.రామ, వైస్ ప్రిన్సిపల్ కె.నిర్మల వివరించారు.

అతిథి అధ్యాపక ఖాళీలకు ముఖాముఖి

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం వీఈకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రసాయన, వాణిజ్య శాస్త్రం బోధించేందుకు అతిథి అధ్యాపక ఖాళీల కోసం 17వ తేదీ ఉదయం నుంచి ముఖాముఖీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్.వీ.రామచంద్రరావు బుధవారం తెలిపారు. కళాశాలలో 16వ తేదీలోపు ధ్రువపత్రాలు అందజేసిన వారంతా హాజరు కావాలని, డెమో క్లాసుల్లో ప్రతిభ కనబరిచిన వారిని అధ్యాపకులుగా ఎంపిక చేస్తామన్నారు.

ఉండిలో 19న ప్రజావేదిక

ఉండి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక జరుగుతుందని ఎంపీడీవో ఎంఏఎస్ శ్రీనివాస్ తెలిపారు. 1.4.24 నుంచి 31.3.25 తేదీ వరకు మండలంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామసభల్లో వర్తించిన నివేదిక మండల ప్రజావేదిక దృష్టికి తీసుకొస్తారని చెప్పారు. సంబంధిత శాఖల అధికారులు, రైతులు, ఉపాధి శ్రామికులు హాజరుకావాలని ఆయన కోరారు.

లంపీస్కిన్ వ్యాధి నివారణకు టీకాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండల పరిధిలో గ్రామాల వారీగా పశువులకు, ప్రధానంగా ఆవులకు సోకే లంపీస్కిన్ వ్యాధి నివారణకు టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారిణి కె.భార్గవిసత్య తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం అయిభీమవరం, మందపాడు గ్రామాల పరిధిలోని 100 ఆవులకు టీకాలు వేశారు. గురువారం అజ్జమూరులో వేయనున్నట్లు తెలిపారు.

శుభ్రం చేయరు.. తొంగి చూడరు

నీరుగారుతున్న పథకాల నిర్వహణ

పరిశీలన

ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు, వీరవాసరం, న్యూస్‌టుడే: ప్రజలకు సురక్షిత జలాలు అందాలంటే ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు, సంపులు, ఫిల్టర్‌బెడ్లు, మోటార్లు సక్రమంగా ఉండాలి. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో వాటి నిర్వహణ సక్రమంగా లేదు. చాలా గ్రామాల్లో ట్యాంకులను శుభ్రం చేయడానికి పైకి ఎక్కడానికి మెట్లు కూడా లేవు. విద్యుత్తు సరఫరా లేనప్పుడు వినియోగించేందుకు జనరేటర్లు లేవు.

ఆకివీడులో నిరుపయోగంగా జనరేటర్

తాగునీటి ట్యాంకులు, సంపులను ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాలి. ఏ రోజు శుభ్రం చేశారు తదితర వివరాలు అక్కడ బోర్డులపై రాయాలి. రోజు క్లోరినేషన్, ప్రతి మూడు నెలలకు బ్యాక్టీరియా పరీక్షలు చేయాలి. ట్యాంకు, సంపు, ఫిల్టర్‌బెడ్లు ఉన్న ప్రాంతాలు శుభ్రంగా ఉండాలి. కానీ చాలాచోట్ల ఈ నిబంధనలు పాటించడం లేదు. కొన్ని గ్రామాల్లో అయితే వీటి నిర్వహణ చూస్తే నీరు తాగలేమన్నట్లు ఉంది.

కాళ్ల వేంపాడులో ట్యాంకు శిథిలావస్థకు చేరింది. 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ ట్యాంకును శుభ్రం చేయడానికి మెట్లు లేవు. దీంతో నీటిని ఇంటి అవసరాలకు మాత్రమే వినియోగిస్తున్నారు. తాగడానికి కొనుగోలు చేసుకుంటున్నారు.

ఏ మండలంలో ఎలా..

ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో అయిదు ఓహెచ్ఆర్ఎస్‌లు, 12 ఫిల్టర్‌బెడ్లు, 5 సంపులు ఉన్నాయి. శాంతినగర్‌లో ట్యాంకు లీకవుతోంది. ధర్మాపురం అగ్రహారంలో మోటార్ల గది బాగు చేయాలి. మండలంలోని 16 పంచాయతీల పరిధిలో తరటావ, అప్పారావు పేట, కాళింగగూడెం, మందపాడు తదితర గ్రామాల్లో పథకాల నిర్వహణ కంటి తుడుపుగా ఉంది. నిర్ణీత వేళకు ట్యాంకులు శుభ్రం చేసి వివరాలు నమోదు చేయడం లేదు. ట్యాంకులు, సంపులు మరమ్మతులు చేయించేందుకు ప్రతిపాదనలు పంపామని, రూ.14 లక్షలతో రెండు జనరేటర్లను త్వరలో కొంటామని ఏఈ సురేష్ తెలిపారు.

ఉండి నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ఉండిలో మంచినీటి సరఫరా దారుణంగా ఉంది. మార్కెట్ ప్రాంతంలోని ఫిల్టర్‌బెడ్లు సరిగా పనిచేయడం లేదు. చెరుకువాడ, కాపులపేటలో ఒక్కొక్క ఫిల్టర్‌బెడ్ మరమ్మతులకు గురైంది. దీంతో కుళాయిల ద్వారా వచ్చే నీరు పూర్తిస్థాయిలో శుద్ధి కావడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

వీరవాసరం 23 పంచాయతీల్లో 24 తాగునీటి పథకాలు ఉన్నాయి. ఐదు చోట్ల తాగునీటి పథకాల నిర్వహణ సరిగ్గా లేదు. మత్స్యపురిపాలెం, పంజావేమవరం, బొబ్బనపల్లి, రాయకుదురుల్లో ఏళ్ల తరబడి వదిలేశారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ట్యాంకులు శుభ్రం చేయడం లేదు. పలు ట్యాంకుల మెట్లు దెబ్బతిన్నాయి.

మత్స్యపురిపాలెంలో అధ్వానంగా ఫిల్టర్‌బెడ్లు

పాలకోడేరు 14 గ్రామాల్లో 23 పథకాలు ఉండగా పాలకోడేరు, శృంగవృక్షం, పెన్నాడలో ఇటీవల ఫిల్టర్‌బెడ్లను బాగు చేశారు. మైపాలో ట్యాంకు శిథిలావస్థకు చేరింది. గొల్లలకోడేరులోని రెండు పథకాల సామర్థ్యం సరిపోకపోవడంతో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కలవపూడి ఛైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న రఘురామ, పక్కన రామరాజు

కాళ్ల, న్యూస్‌టుడే: సొసైటీ పరిధిలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించాలని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు బుధవారం అన్నారు. కలవపూడి సొసైటీ త్రిసభ్య కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. ఛైర్మన్‌గా మంతెన చినరామసింహరాజు, సభ్యులుగా పెన్మెత్స జానకిరామరాజు, వాతాడి రామారావులు పర్సన్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. రఘురామ మాట్లాడుతూ ఇటీవల కలవపూడి సొసైటీ రైతులు, ఖాతాదారుల నుంచి రుణాల వసూళ్లు నూరుశాతం చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం అన్నారు. రామరాజు మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ రూ.7 కోట్ల టర్నోవర్‌తో నిర్వహిస్తున్నది, ఇది రూ.10 కోట్లకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కలవపూడి గ్రామానికి వచ్చే పంట కాలువ రక్షణ గోడలు నిర్మించాలని కోరారు. సొసైటీ సీఈవో కె.నరసింహరాజు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నంప్రసాద్, జనసేన మండలాధ్యక్షుడు వై.రామాంజనేయులు, సర్పంచి దొమ్మ సోమేశ్వరరావు, నీటి సంఘం ఛైర్మన్ తోట పణిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాలు అందిస్తున్న సీతారామలక్ష్మి, నాయకులు

విద్యా రంగానికి మంచి రోజులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వైకాపా పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఆ పార్టీ మాజీ పట్టణాధ్యక్షుడు యిందుకూరి సుబ్రహ్మణ్యంరాజు సహకారంతో ఎన్ఆర్ఐ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం కంచాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, క్షత్రియ ఇన్‌ఛార్జి పొత్తూరి బాపిరాజు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, తెదేపా పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు త్రినాథులు

ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.త్రినాథులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మావుళ్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం మావుళ్లమ్మ దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఆలయ ప్రాంగణంలో అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ బుధవారం తెలిపారు.

17న వాండ్రంలో ప్రారంభోత్సవాలు

వాండ్రం (ఉండి), న్యూస్‌టుడే: వాండ్రంలో నూతనంగా నిర్మించిన రహదారిని ఉపసభాపతి, ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు గురువారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. అదే గ్రామంలో నిర్మించిన మైక్రో ఫిల్టర్ బెడ్, వాండ్రం - పెదఅమిరం పుంతలో కల్వర్టు అనుసంధాన రహదారిని ఆయన ప్రారంభించనున్నారని పేర్కొన్నాయి.

రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు కృషి

కాళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని పెదఅమిరం తెదేపా గ్రామాధ్యక్షుడు కతారి వెంకటనరసింహరాజు అన్నారు. బుధవారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందించారు. నాయకులు గండి నందిరాజు, ఆముదాలపల్లి వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)

భీమవరం పట్టణం: 80085 74471 | వీరవాసరం: 80085 74475
భీమవరం మండలం: 80085 74533 | ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525 | పాలకోడేరు: 80085 74467
కాళ్ల : 80085 74474

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలో వాహనాలను నిలిపేందుకు గతంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను వినియోగంలోకి తీసుకురావాలి. - **ఎం.సురేష్, ప్రైవేటు ఉద్యోగి**

? పట్టణంలో పైపులైన్ల మరమ్మతుల వల్ల ఎక్కడ చూసినా నీరు వృథా అవుతోంది. రహదారులపైకి చేరుతుంది. - **ఎం.కిశోర్, భీమవరం**

✔ పార్కింగ్ స్థలాలను వినియోగంలోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. పైపులైన్లకు మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికడతాం. - **కె.రామచంద్రారెడ్డి, కమిషనర్**

? 39వ వార్డు దుర్గాపురంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **రమేష్, స్థానికుడు**

✔ వెలగని చోట్ల కొత్త బల్బులు అమర్చుతాం. లేకపోతే కొత్త వేయించి సమస్య లేకుండా చూస్తాం. - **వై.శ్రీను, డీఈ**

వీరవాసరం, న్యూస్‌టుడే: ? వీరవాసరం ఎల్లమ్మ చెరువులకు వెళ్లే సిమెంటు రహదారిలో స్థానికులు వ్యర్థాలు వేస్తుండటంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తుంది. దోమలు వృద్ధి చెందుతున్నాయి. - **నాగేశ్వరరావు**

✔ వ్యర్థాలు తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశిస్తాను. - **కె.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, వీరవాసరం**

వీరవాసరం, న్యూస్‌టుడే: ? వీరవాసరం జాతీయ రహదారిపై మైనర్ యువకులు లైసెన్సులు లేకుండా ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతున్నారు. కొందరు యువకులు సైలెన్సర్లు లేకుండా, పెద్ద పెద్ద శబ్దాలతో హారన్లు మోగిస్తుండటం ఇబ్బందిగా ఉంది. - **స్థానిక వ్యాపారి**

✔ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ద్విచక్ర వాహనాలు నడిపే మైనర్ బాలుర తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తాం. - **ఎం.రాజ్‌కుమార్, ఎస్సై, వీరవాసరం**

ఉండి, న్యూస్‌టుడే: ? ఉండిలోని మహంకాళమ్మ మంచినీటి చెరువు చుట్టూ చెత్తా చెదారం పేరుకుపోతోంది. ఈ ప్రదేశంలో వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నాం. - **శ్రీలక్ష్మి, ఉండి**

✔ చెత్త తొలగింపు పనులు చేపట్టేందుకు పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతాం. - **అనిల్‌కుమార్, గ్రామ కార్యదర్శి**

స్పందనకు సంతసం

ఉండి, న్యూస్‌టుడే: ● ఉండి మార్కెట్ యార్డు గోదాముల సమీపంలో అధ్వానంగా ఉన్న మొక్కలు, చెత్తా చెదారం, వ్యర్థాలపై ఈ నెల 14న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు ఏఎంసీ కార్యదర్శి మావుళ్లు స్పందించారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు పొక్లెయిన్, ట్రాక్టర్ సాయంతో చెత్త, వ్యర్థాలు, మొక్కలు తొలగించేశారు.

● ఈ నెల 12న తేదీన ఉండి పంట కాలువలో చెత్త పడేస్తున్న విషయమై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో రాగా పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ స్పందించారు. కాలువలో చెత్త వేసే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

● ఈ నెల 16న మేమున్నాం.. మీకు తోడుగాలో వచ్చిన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించి ఉండి కాపులపేట ప్రధాన రహదారిలో వెలగని వీధి దీపాల స్థానే కొత్త వాటిని బుధవారం ఏర్పాటు చేయించారు.

నేను కదలను.. నీటిని కదలనివ్వను

పాములపర్రు కాలువలో అవరోధంగా నిలిచిన నరికేసిన చెట్ల కొమ్మలు

విద్యుత్తు సరఫరాలో ఎదురవుతున్న అవాంతరాలు తొలగించేందుకు తీగలపై వాలిన చెట్లు, కొమ్మల నరికివేత ప్రక్రియ ఉండి, యండగండి, కోలమూరు ఉప కేంద్రాల పరిధిలో ఇటీవల జరిగింది. వాటి తొలగింపుపై శ్రద్ధ చూపుతున్న అధికారులు తర్వాత తీసివేయడంలో అంతగా పట్టించుకోవడం లేదు. చెట్ల కొమ్మలు పాములపర్రు పంట కాలువలో పడేయడంతో సాగునీటి పారుదలకు ఆటంకంగా మారాయి. పంట బోదెలు, కాలువ గట్లు, రహదారి అంచుల వెంబడి వదిలేసిన వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. - **న్యూస్‌టుడే, ఉండి**

తస్మాత్ జాగ్రత్త.. మలుపులున్నాయ్

బొబ్బనపల్లి వద్ద ప్రమాదకరంగా మలుపు

వీరవాసరం-మత్స్యపురి ఆర్అండ్‌బీ రహదారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో బొబ్బనపల్లి దాటాక ఉన్న నాలుగు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం, 50 నుంచి 100 మీటర్లకే వంపులు ఉండటంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ ఆదమరిచి వాహనాలు నడిపితే రెప్పపాటులో ప్రాణాలు పోవడం ఖాయం. రెండేళ్ల కిందట బస్సు ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడు మృతి చెందాడు. ఆర్అండ్‌బీ ఏఈ డీఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. - **న్యూస్‌టుడే, (మత్స్యపురి) వీరవాసరం**

చచ్చినా చావే

కాలువ పక్కన తుప్పల్లో దహన సంస్కారాలు

గొల్లలకోడేరులో హిందూ శ్మశాన వాటిక లేకపోవడంతో ఎవరు చనిపోయినా దహన సంస్కారాలకు చచ్చినంత పని అవుతోంది. యనమదుర్రు, గోస్తనీ కాలువల మధ్య ఉన్న స్థలాన్ని ప్రస్తుతం శ్మశాన వాటికగా వినియోగిస్తున్నారు. ఇక్కడ తుప్పలు విపరీతంగా పెరిగిపోవడంతో పాములతో భయంగా ఉంటుందని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో యనమదుర్రు, గోస్తనీ ఉద్ధృతికి మునిగిపోతుందని, ఆ సమయంలో అష్టకష్టాలు పడుతున్నామని చెబుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పంచాయతీ కార్యదర్శి కె.సుజాత తెలిపారు. - **న్యూస్‌టుడే, (గొల్లలకోడేరు) పాలకోడేరు**

రోడ్డెక్కినా.. రహదారి నిర్మించలేదు

మోగల్లులో రోడ్డు ఇలా..

మోగల్లు పేదల కాలనీలో నాలుగు గ్రామాలకు చెందిన 675 మందికి స్థలాలిచ్చి 559 మందికి ఇళ్లు మంజూరు చేయగా సగం మందికి పైగా లబ్ధిదారులు నిర్మించుకుని నివసిస్తున్నారు. ఇక్కడ అంతర్గత రహదారులు లేకపోవడం, సమీపంలోని మురుగు డ్రెయిన్ వల్ల వానాకాలంలో కాలనీ తరచూ ముంపు బారిన పడుతోంది. రెండేళ్ల కిందట ముంపు బారిన పడగా కాలనీవాసులు మోగల్లు-కోరుకొల్లు ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. అప్పట్లో ఉన్నతాధికారులు వచ్చి రహదారులు నిర్మిస్తామని, ముంపు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా నేటికీ అడుగు పడలేదు. కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, నిధులు రావాల్సి ఉందని గృహ నిర్మాణ శాఖ ఏఈ నరసింహరావు తెలిపారు. - **న్యూస్‌టుడే, (మోగల్లు) పాలకోడేరు**

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 14వ తేదీ నుంచి తన భార్య కనిపించడం లేదని బ్యాంకు కాలనీకి చెందిన భర్త ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. వేరొక వ్యక్తితో చనువుగా ఉండటంపై మందలించగా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొనగా హెడ్‌కానిస్టేబుల్ శేషావతారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయలక్ష్మి మృతికి సంతాపం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ది భీమవరం ప్యాడీ అండ్ రైస్ మర్చంట్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి అల్లం వెంకట నాగరమేష్ తల్లి విజయలక్ష్మి మృతి చెందారు. సంఘ భవనంలో అధ్యక్షుడు చవాకుల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కార్యదర్శి యిన్నమూరి నాగేశ్వరరావు, కోశాధికారి బాదరాల పుల్లేశ్వరరావు, సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

చర్యలు తీసుకోవాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జర్నలిస్ట్‌గా చెప్పుకొనే ఓ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లు, ఏపీ రెవెన్యూ అసోషియేషన్ ప్రతినిధులు కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మికి బుధవారం ఫిర్యాదు చేశారు. అతను పాలకొల్లు రూరల్ పంచాయతీలో నాన్ లేఅవుట్లకు సంబంధించి వీఆర్వోను బెదిరిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నాడంటూ తెలిపారు.

18న ఏలూరులో నిరసన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఏలూరులో నిరసన కార్యక్రమం ఈ నెల 18న చేస్తున్నట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు. కలెక్టరేట్ దగ్గర జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీహెచ్ సూర్యప్రకాష్, పి.శ్రీనివాస్, సీహెచ్ పెద్దిరాజు, బి.శ్రీనివాస్, రాజా రమేష్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు.

ఉప సర్పంచిగా శ్రీనివాస్ ఏకగ్రీవం

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల మండలం దొడ్డనపూడి ఉప సర్పంచిగా కుంకుట్ల శ్రీనివాస్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఉప సర్పంచి కొప్పర్తి ఏసురాజు ఇటీవల రాజీనామా చేయడంతో డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.భాస్కరరావు వార్డు సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. సర్పంచి కొల్లి సుబ్బారావు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నం ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మా.. దారేదమ్మా!

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా భీమవరం మావుళ్లమ్మ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఆలయ కళా వేదిక ఎదుట ఉన్న ప్రాంగణంలో వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపేస్తుండటంతో రాకపోకలకు ఇక్కట్లు తప్పడం లేదు. సమీప వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు అక్కడే వాహనాలు పెట్టి వెళ్లిపోవడంతో అవస్థలు తప్పడం లేదు. గత నెలలో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి పరిశీలించి ద్విచక్ర వాహనాలు తప్ప ఎటువంటి వాహనాలు లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ మాట్లాడుతూ ఇక్కడి పరిస్థితిపై పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ
చేపల చెరువునందు చేపల పెంపకము చేసుకొను లైసెన్స్ హక్కునకు
టెండరు - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థానము యొక్క దిగువ నుదహరించిన చేపల చెరువునందు చేపల పెంపకము చేసుకొను లైసెన్స్ హక్కును చెరువు స్వాధీనం చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు ఇచ్చుటకు ది. 1-8-2025 తేదీ శుక్రవారం ఉదయం గం. 10.00లకు ఆకివీడు మండలం, కోళ్ళపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున టెండరు - కమ్ - బహిరంగ వేలం పాట జరుపబడును. ఆసక్తి గల పాటదారులు వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయటమైనది.

వ.నెం.	దేవస్థానము పేరు	భూమి ఉన్న గ్రామం	ఆర్.ఎస్.నెం.	విస్తీర్ణము	ధరావతు
1	శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థానము, ఆకివీడు (V)&(M)	కోళ్ళపర్రు గ్రామం ఆకివీడు మండలం	303/1 303/2 మొత్తం:	0.19 1.72 1.91	రూ. 50,000/-

పై వేలం పాటలో పాల్గొను పాటదారులు తగిన సాల్వెన్సీ సర్టిఫికెట్లు సంబంధిత అధికారుల వద్ద నుండి తీసుకొని పాటలో పాల్గొనవలెను. హెచ్చుపాటదారు పాట పూర్తయిన వెంటనే మొదటి సంవత్సరము శిస్తు మొత్తం చెల్లించవలెను. మిగిలిన పాట షరతుల కొరకు ఆలయ కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.

ఆకివీడు, తేదీ: 16-7-2025 సం/- కార్యనిర్వహణాధికారి, సెల్: 95423 33056

పెదకాపవరం ఆసుపత్రికి అనారోగ్యం

ఆకివీడు, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ఆకివీడు మండలం పెదకాపవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి సుస్తీ చేసింది. ఈ ఆసుపత్రి భవనాన్ని రూ.78.15 లక్షలతో నిర్మించి 2016 ఏప్రిల్ 4న ప్రారంభించారు. కొన్నేళ్లుగా భవనం కుంగుతూ గోడలకు క్రమంగా బీటలు ఏర్పడ్డాయి. గుమ్మాలు ఊడిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. సిమెంట్ పెచ్చులూడి మీద పడతాయనే భయం రోగులను వెంటాడుతోంది.

సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ ఆసుపత్రి భవనం చుట్టూ ఆవరణ పల్లంగా ఉండటంతో భారీ వర్షం కురిస్తే ముంపు సమస్య ఎదురవుతోంది. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదు. ఏడాదికి పైగా

కానరాని వసతులు..

వాటర్ ఫిల్టర్ యూనిట్, సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఆసుపత్రి వెనుక కొంత భాగం ప్రహరీ లేకపోవడంతో పశువులు ఆవరణలోకి వచ్చేస్తున్నాయి. ప్రత్యేకంగా సమావేశ మందిరం లేకపోవడంతో ప్రతి నెలా మండలంలోని 16 గ్రామాల్లోని సుమారు 90 మంది ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు.

పనిచేయని సీసీ కెమెరా

సిబ్బంది కొరత.. ఆసుపత్రిలో ఫార్మాసిస్టు లేక ఉన్న ఆరోగ్య సిబ్బందే మందులు అందజేస్తున్నారు. ఇద్దరు వైద్యులకు ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్నారు. స్టాఫ్‌నర్సు పోస్టు ఖాళీగా ఉంది. స్టోర్‌రూమ్ చిన్నగా ఉండటంతో మందులు తదితర సామగ్రి నిల్వ చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంది. నిత్యం సుమారు 30 నుంచి 50 మంది రోగులు వస్తున్నారు. ఆరు పడకల ఆసుపత్రిని కొన్నాళ్ల కిందట 10 పడకలకు పెంచారు. అయితే మంచాలు వేయడానికి స్థలం లేకపోవడంతో పక్కన పెట్టారు. మహిళా వైద్యురాలు ఉంటే బాగుంటుందని మహిళా రోగులు కోరుతున్నారు. ప్రతి నెలా లక్ష్యం మేరకు ప్రసవాలు కూడా జరగడం లేదు. దీనిపై వైద్యాధికారి రమేష్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ఆసుపత్రి భవనం పరిస్థితి, సిబ్బంది కొరత, వసతుల లేమిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

నిరుపయోగంగా నీటి శుద్ధి యూనిట్

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	తమ్ముడు
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	ది 100
కిషోర్ స్క్రీన్ 1	తమ్ముడు
కిషోర్ స్క్రీన్ 2	మార్గన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	ఓ భామ అయ్యో రామ
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	సూపర్ మ్యాన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	జురాసిక్ వరల్డ్ 3డీ (తెలుగు)
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	3 బీహెచ్‌కే, ది 100
విజయలక్ష్మి స్క్రీన్	మార్గన్

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న పద్మావతి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణాపై మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పద్మావతి అన్నారు. మానవ అక్రమ రవాణా నియంత్రణపై బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రజ్వల సంస్థ సహాయ సమన్వయకర్త అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లీకులు గుర్తించి మరమ్మతులు చేయండి: కమిషనర్

నరసాపురం, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరా పైపులైన్లకు లీకులు గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని 7వ వార్డులో ఆయన బుధవారం పర్యటించారు. పారిశుద్ధ్య పనులు, డ్రెయిన్ల పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పనులు పరిశీలిస్తున్న అంజయ్య

బండి ముత్యాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ ఆలయ హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. రూ.12,09,684 సమకూరిందని ఈవో ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు. భీమవరం దేవస్థానాల ఇన్‌స్పెక్టర్ వర్ధినీడి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఆదాయాన్ని లెక్కించారు.

పరమేశ్వరుడికి విశేష పూజలు

యాగశాలలో హోమాలు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట రామేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద బుధవారం పుత్రకామేష్టి యాగం నిర్వహించారు. పరమేశ్వరుడికి మహారుద్ర యాగం, చండీయాగం, రుద్రాభిషేకం, చండీ పారాయణ కుంకుమార్చన చేశారు. శివ కల్యాణం జరిపారు. గురువారం పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ పాఠశాల భద్రతా, ఆరోగ్య దినోత్సవాన్ని పట్టణ పరిధిలోని జీవీఎస్ఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ప్రథమ చికిత్స, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన భద్రతా చర్యలను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి వినతి

నరసాపురం, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో దాసి రాజుకు బుధవారం పట్టణ వాసులు వినతిపత్రం అందించారు. పట్టణంలోని పీచుపాలెం, సింగోడియన్‌పేటలో కొన్నేళ్లుగా తాగునీరు సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పరిష్కారానికి పురపాలక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బర్రె హేమంత్, పలువురు యువకులు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు.

నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని లంకలకోడేరు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పెనుమత్స సత్యనారాయణరాజు, సభ్యులుగా యర్రంశెట్టి సత్యనారాయణ, ఎన్.వీరభద్రం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వారిని కూటమి నాయకులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

తెలియకుండా దోచేస్తారు.. తెలుసుకుని మసులుకోండి

➡ సైబర్ మోసాల నివారణపై అవగాహన సదస్సులో వక్తలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: సమాజంలో ఉన్న నేరాల ధోరణిని అనుసరించే ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతున్నాయని పాలకొల్లు గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్ అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరి మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామంటూ సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తున్నారన్నారు. ఈ సదస్సులో సీఐ ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

హాజరైన విద్యార్థులు, సదస్సులో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్, వేదికపై ప్రిన్సిపల్, అధ్యాపకులు

బాధితుల్లో విద్యావంతులే అధికం

2023 నుంచి ఇప్పటివరకు జరిగిన సైబర్ మోసాల్లో రూ.27 వేల కోట్లను సైబర్ నేరగాళ్లు దోచేశారు. బాధితుల్లో అత్యధికం విద్యావంతులే ఉండటం దురదృష్టం. చరవాణుల నుంచి డేటాను సేకరించే మోసగాళ్లు ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలంటూ ప్రభుత్వ అధికారుల్లా వ్యవహరించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు జాగ్రత్తగా ఉండండి.

డిజిటల్ అరెస్టు నమ్మొద్దు.. రెండో విధానంలో చరవాణులకు ఫోన్ చేసే సైబర్ నేరగాళ్లు.. మీరు డ్రగ్స్ వాడుతున్నారాని ప్రశ్నిస్తూ మీ పేరిట డ్రగ్స్ కొనుగోలుకు బుక్ చేశారని బుకాయిస్తూ బాధితుల ఆధార్ కార్డు, ఖాతా నంబర్లను నిర్ధారిస్తారు. ముచ్చెమటలు పట్టేలా డిజిటల్ అరెస్టు చేసి, బెదిరించి ఖాతా వివరాలు కనుక్కుని మొత్తం దోపిడీ చేస్తుంటారు వారిని అసలు నమ్మొద్దు.

వలపు వల విసురుతారు

మూడో విధానంలో 50 ఏళ్ల వయసున్న పురుషులను లక్ష్యంగా చేసుకుని హనీట్రాప్ చేస్తున్నారు. దీనిలో వీడియో కాల్స్ చేసి స్త్రీలు వలపు వల విసురుతారు. అనంతరం పోలీసులమంటూ కొందరు లైన్‌లోకి వచ్చి అంతకుముందు జరిగినదంతా చెప్పి బాధితుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తుంటారు. సంఘంలో ఉన్న పేరుప్రఖ్యాతలు పోతాయనే భయంతో వారు అడిగినంతా ఇచ్చేసి బాధితులు నిశ్శబ్దంగా ఉంటున్నారు.

ఎర వేస్తారు చూసుకోండి

బెట్టింగ్, లోన్ యాప్‌లు అంటూ అనవసర వాటిని డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు పలు అనుమతులు అడుగుతుంటాయి. వాటిలో మైక్రోఫోన్, కెమెరా, లోకేషన్లు అనుమతిస్తే మనం స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకునే విషయాలను విని సైబర్ నేరగాళ్లు రుణాలిస్తామని, డబ్బులు ఇప్పిస్తామని మన అవసరాలకు ఎర వేస్తారు. అనంతరం పదిరెట్లు అధికంగా వసూలు చేస్తుంటారు. అవసరమైతే మన ఫోటోలు మార్ఫింగ్ చేసి మన బంధువులు, స్నేహితులకు పంపుతామని బ్లాక్ మెయిల్ చేస్తారు. అలాంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సీఐ సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణ, తెలుగు అధ్యాపకుడు వెంకటస్వామి, ఐక్యూ విభాగం నుంచి కె.భద్రాచలం, సిహెచ్.ఉషారాణి, వి.విజయలక్ష్మి, ఎం.రామకృష్ణ, దశరథ్ తదితరులు కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

నరసాపురం:80085 74504
పాలకొల్లు :80085 74510
ఆచంట :91212 29087

పెనుగొండ, న్యూస్‌టుడే: ? స్థానిక ఎస్వీకేపీ ఆలయ వీధిలో పంచాయతీ కుళాయి నీరు వృధాగా పోతుంది. - సుబ్బారావు, పెనుగొండ
✔ చర్యలు తీసుకుంటాం. - టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? రాజీవ్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద కొన్ని రోజులుగా డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దుర్వాసన, దోమల బెడద అధికమైంది. - గణేష్, స్థానికుడు
✔ శుభ్రం చేయిస్తాం. - లక్ష్మణ్, పురపాలక ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:? చిత్రాయి చెరువు గట్టు ఆంజనేయ నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. - అయ్యప్ప
✔ చర్యలు తీసుకుంటాం. - సత్యనారాయణ, కార్యదర్శి

నరసాపురం, న్యూస్‌టుడే:? పట్టణంలోని జగలింకువారి వీధిలో డ్రెయిన్‌లో కొన్ని రోజులుగా పూడిక తీయడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - సత్యధనం బొలిశెట్టి, నరసాపురం
✔ చర్యలు తీసుకుంటాను. - ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? మంగెనవారినగర్‌లోని డ్రెయిన్లలో పూడిక తీయడం లేదు. అపరిశుభ్రతతో పాటు దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. - పి.సూర్యనారాయణ
✔ పరిశీలించి చర్యలు చేపడతా. - ఎం.అంజయ్య, కమిషనర్

స్పందనకు వందనం

పూడిక తొలగింపు.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ ఎస్వీకేపీ ఆలయ వీధిలోని డ్రెయిన్‌లో మురుగునీరు రహదారిపై ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వైనంపై ఈ నెల 11న 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన సమస్యకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో డ్రెయిన్‌లో పూడిక తొలగింపజేశారు.

గోతులు పూడ్చారు.. పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు-పెనుమదం రహదారికి పడిన గోతులను పూడ్చారు. ఈ నెల 13న 'గుంతలతో ముప్పు' శీర్షికతో ప్రచురితమైన వార్తకు ర.భ. శాఖ అధికారులు స్పందించారు. రహదారికి పడిన గుంతలను పూడ్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మల్లవరం: కరపత్రం ఇస్తున్న రామరాజు తదితరులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. మల్లవరం, మల్లవరం పెదలంక గ్రామాల్లో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, నాయకులు వాతాడి ఉమామహేశ్వరరావు, అందే రామకృష్ణ, సంది నరసింహారావు, తంగెళ్ల నాగేశ్వరరావు, నేతల ప్రసాద్, చిట్నిడి వెంకటేశ్వర్లు, కవురు ఏసురాజు, కవురు చంటి తదితరులు పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికపై హర్షం

యలమంచిలి, న్యూస్‌టుడే: తెదేపా యలమంచిలి మండలాధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా నియమితులైన మామిడిశెట్టి పెద్దిరాజును పలువురు బుధవారం అభినందించారు. మేడపాడు, కట్టుకాల్వ, బూరుగుపల్లి గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు వాకలగర్రులోని పెద్దిరాజు నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా పెద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

లోకేశ్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే బండారు

మాధవనాయుడుకి పుస్తకం అందజేస్తున్న లోకేశ్

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్‌ను నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని లోకేశ్ నివాసంలో ఆయన్ను కలిసి నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులు, అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం యువగళం పాదయాత్ర విశేషాలతో పొందుపరిచిన 'ది వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకాన్ని మంత్రి మాధవ నాయుడుకి అందజేశారు.

ఎన్నికల్లో బీఎల్వోల పాత్ర కీలకం

మాట్లాడుతున్న కనకరాజు

ఆచంట, న్యూస్‌టుడే: ఎన్నికల ప్రక్రియలో బీఎల్వోల పాత్ర చాలా కీలకమని ఆచంట తహసీల్దార్ జి.కనకరాజు అన్నారు. నియోజకవర్గంలోని ఆచంట, పెనుమంట్ర, పెనుగొండ, పోడూరు మండలాలకు సంబంధించిన బీఎల్వోలకు ఆచంటలో శిక్షణ ఇస్తున్నారు. గురువారం కూడా శిక్షణ కొనసాగుతుందని తహసీల్దార్ తెలిపారు. మాస్టర్ ట్రైనీ ఎస్ఎస్‌వో దుర్గాసాయి తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ సభ్యులు బాధ్యతల స్వీకరణ

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మృత్యుంజయ కోఆపరేటివ్ సొసైటీ నూతన త్రిసభ్య కమిటీ సభ్యులు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. కడలి భాస్కరరావు, తోరం ప్రసాదు, బలుసు శ్రీరామమూర్తిని సొసైటీ కార్యదర్శి వి.విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది సత్కరించారు.

నేడు ఉద్యోగ మేళా

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని సూర్య కళాశాల ఆవరణలో ఈ నెల 17న ఉద్యోగ మేళా నిర్వహించనున్నామని ఆ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ తెలిపారు. ఇందులో బీఎస్సీ కెమిస్ట్రీ, బీ ఫార్మసీ, కెమికల్, మెకానికల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ఎంఎస్సీ, ఎనలైటికల్ ఆర్గానిక్ ఎంఫార్మసీ అభ్యర్థులు సంబంధిత అర్హత ధ్రువపత్రాలు, కలర్ జిరాక్స్‌తో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.

మాజీ వైస్ ఎంపీపీ బలిచక్రవర్తికి నివాళులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు, తూర్పుతాళ్లు గ్రామానికి చెందిన గుత్తుల బలిచక్రవర్తి(73) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య సత్యవతి, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. తూర్పుతాళ్లు ఎంపీటీసీ సభ్యునిగా రెండు పర్యాయాలు ఆయన పని చేశారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షునిగా, పెదమైనవానిలంక సహకార సంఘ పాలకవర్గ సభ్యునిగా వ్యవహరించారు. ఆయన భౌతిక కాయానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆషాఢం.. అయినా ఎండలు ప్రచండం

నిర్మానుష్యంగా రహదారి

ఆషాఢంలో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు విరివిగా కురవాలి. వానలు లేకపోగా ఎండలు మాత్రం రోహిణి కార్తెను తలపిస్తున్నాయి. జిల్లాలో నాలుగు రోజులుగా భానుడు ఉగ్ర రూపంతో ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బుధవారం నరసాపురంలో మధ్యాహ్నం వేళ రహదారులన్నీ నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ప్రజలు అత్యవసర పనులకు తప్ప బయటకు రావడంలేదు. - న్యూస్‌టుడే, నరసాపురం పట్టణం

18న ఏలూరులో నిరసన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఏలూరులో నిరసన కార్యక్రమం ఈ నెల 18న చేస్తున్నట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు. కలెక్టరేట్ దగ్గర జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీహెచ్ సూర్యప్రకాష్, పి.శ్రీనివాస్, సీహెచ్ పెద్దిరాజు, బి.శ్రీనివాస్, రాజా రమేష్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు.

స్థలం కేటాయించడం అభినందనీయం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు ప్రభుత్వం స్థలం కేటాయించడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం పెద్దలు పేర్కొన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం 6.80 ఎకరాల స్థలాన్ని కేటాయించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్, డెవలప్మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్, కె.రాము, బి.రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద పట్టణం.. పట్టని పారిశుద్ధ్యం!

పర్యవేక్షణ లేక వీధుల్లో చెత్త మేటలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. పలు వీధుల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. మరోవైపు మురుగు కాలువల్లో తీసిన పూడిక రోడ్డు పక్కనే వదిలేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లోపం, పారిశుద్ధ్య సిబ్బంది, వాహనాల కొరతతో పూర్తి స్థాయిలో చెత్తను సేకరించడం లేదు. దీంతో క్షేత్రస్థాయిలో పరిస్థితి అధ్వానంగా ఉండటంతో దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని పట్టణవాసులు వాపోతున్నారు.

ఎన్టీఆర్ కాలనీలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

ఎక్కడపడితే అక్కడే.. పట్టణంలో వల్లలమ్మ గుడి వెనుక రోడ్డులో, టైలర్ పేట, వేములదీవి కాలువ గట్టు రోడ్డులో ఇళ్లలోని వారు చెత్తను ఖాళీ ప్రదేశాల్లో, రోడ్డుకు ఇరువైపులా పడేస్తున్నారు. చెత్త సేకరణ సక్రమంగా లేకపోవడంతో కూడళ్లలో ఏర్పాటు చేసిన చెత్త డబ్బాలు కూడా నిండి చెత్త కింద పడిపోతుంది. ఎన్టీఆర్ కాలనీ అంబేడ్కర్ విగ్రహం వెనుక రోడ్డులో, యర్రమిల్లి వీధి-వలంధర్ రేవు రోడ్డు, టవర్ వీధి, జవదాలపేటతో పాటు పలు చోట్ల చెత్త సేకరణ జరగడం లేదు. 'చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. దోమల నివారణకు చర్యలు చేపడతాం.' అని పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య తెలిపారు.

ఎప్పుడు వస్తాయో ఏమో.. 'ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించే వాహనాలు ఎప్పుడు వస్తాయో ఏమో అసలు అర్థం కావు. వాటి కోసం ఎదురు చూడలేక చుట్టుపక్కల వాళ్లు చెత్తను రోడ్ల పక్కన పడేస్తున్నారు. రోజూ వచ్చేలా చూడాలి.' అని పట్టణానికి చెందిన సి.నాగరాజు తెలిపారు.

దోమల బెడదతో ఇబ్బంది.. 'పారిశుద్ధ్యం లోపించి పట్టణంలో దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. దీనికి తోడు దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలూ చేపట్టడం లేదు.' అని పట్టణానికి చెందిన తిరుమాని ఈశ్వరి పేర్కొన్నారు.

ఉపకరణ ఎంపిక శిబిరం సద్వినియోగానికి పిలుపు

పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈ నెల 21న నిర్వహించనున్న దివ్యాంగులు, వృద్ధులకు ఉపకరణ అర్హత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు వీల్ ఛైర్స్, బ్యాటరీ వాహనాలు, కృత్రిమ అవయవాలు, కాళ్లు, వినికిడి, వృద్ధులకు కర్ర, తదితర సామగ్రి ఇచ్చేందుకు నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. శస్త్ర చికిత్సలకు రూ.3 లక్షలు ఇస్తారన్నారు. దృష్టి వైకల్యం కలిగినవారికి శస్త్ర చికిత్సలు నిర్వహించి కళ్లజోళ్లు అందిస్తారన్నారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలంలోని దివ్యాంగులు, వృద్ధులకు వివిధ రకాల పరికరాలు అందజేసేందుకు ఈ నెల 18న పేర్లు నమోదు చేసుకుంటామని ఎంపీడీవో జీవీఎస్ కృష్ణంరాజు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో శిబిరం నిర్వహిస్తామన్నారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రభుత్వం అందించే ఉపకరణాల గుర్తింపునకు ఈ నెల 18న నరసాపురం పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించనున్న వేదికకు హాజరు కావాల్సిందిగా పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య, మొగల్తూరు డిప్యూటీ ఎంపీడీవో మేడిద నవీన్‌కిరణ్ తెలిపారు.

పోడూరు, న్యూస్‌టుడే: ఈ నెల 19న పాలకొల్లులో, 21న ఆచంటలో దివ్యాంగులకు, వృద్ధులకు నిర్వహించే ఉపకరణ అర్హత శిబిరాలను మండలంలోని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బీఎస్ఎల్ మంగాకుమారి తెలిపారు.

కాలువలో గుర్తు తెలియని మృతదేహం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాలలోని రాపాక పంట కాలువలో బుధవారం గుర్తు తెలియని మృతదేహన్ని గుర్తించి స్థానికులు, వీఆర్వో గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి వయసు 45 నుంచి 50 ఏళ్లు ఉండొచ్చని, ఒంటిపై ఎటువంటి దుస్తులు కూడా లేవని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాలకొల్లు గ్రామీణ ఎస్సై బి.సురేంద్రకుమార్ తెలిపారు.

రహదారి ప్రమాదంపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ఓ మహిళ గాయపడిన ఘటనపై బుధవారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. దీనికి సంబంధించి ఎస్సై కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కొప్పర్తి వెంకటసత్యదుర్గా రమాదేవి ఈ నెల 14న వైఎన్నీ మార్గంలో నడిచి వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన ఓ ద్విచక్రవాహనం ఆమెను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో రమాదేవి గాయపడ్డారు. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

జూద స్థావరంపై దాడి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్త నవరసపురంలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై బుధవారం దాడి చేసినట్లు నరసాపురం గ్రామీణ ఎస్సై టీవీ సురేశ్ తెలిపారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.4,850, అయిదు చరవాణులు, ఆరు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

దాడి కేసులో ముగ్గురికి జరిమానా

యలమంచిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఇలపకుర్రులో 2019లో నమోదైన కేసుకు సంబంధించి ముగ్గురికి జరిమానా విధిస్తూ బుధవారం న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు ఎస్సై కె.గుర్రయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఐ.నరసింహస్వామిపై ఏ.సూర్యారావు, ఏ.నాగేశ్వరరావు, ఏ.ఏసుబాబు అనే ముగ్గురు దాడి చేయడంతో బాధితుడి ఫిర్యాదుపై అప్పటి ఎస్సై కె.గంగాధరరావు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నరసాపురం అడిషనల్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి ముగ్గురికి రూ.2,900 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

పశువులకు చర్మవ్యాధులు రాకుండా జాగ్రత్తలు తప్పనిసరి

టీకాలు వేస్తున్న సిబ్బంది

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పశువులకు చర్మ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పశు వైద్యాధికారి జి.సత్యనారాయణ అన్నారు. పాలకొల్లు ప్రాంతీయ పశు వైద్యశాల ఆధ్వర్యంలో పట్టణ, మండల ప్రాంతాల పరిధిలోని పశువులకు ముద్ద చర్మ వాపు వ్యాధులు సోకకుండా ఇంటి వద్దకు వెళ్లి టీకాలు వేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూక్ష్మంగా ఉండే ఈ వైరస్ గాలి ద్వారా కూడా వ్యాపిస్తుందన్నారు. వైద్యశాలలో 3,800 టీకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలన్నారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పెనుగొండ, వెంకట్రామపురం, సిద్ధాంతం, దొంగరావిపాలెం గ్రామాల్లో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం ఈనెల 18న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు నరసాపురం ఈఈ మధుకుమార్ తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక గాంధీ బొమ్మల కూడలి వద్ద బుధవారం ఓ వ్యక్తి మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విచారణ చేయగా.. పట్టణానికి చెందిన మూర్తిగా గుర్తించారు. మృతుడు మూడేళ్లుగా పట్టణంలోని హోటల్స్‌లో పని చేసేవాడు. కొంత కాలంగా పేగు వాపుతో ఇబ్బంది పడుతున్నాడు. మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని అమ్మ ఛారిటబుల్ వారిని పోలీసులు కోరారు. వారు స్పందించి స్థానిక శ్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణ ఎస్సై పృథ్వీ, సిబ్బంది, ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అంబటి సాయితేజ, సభ్యులు పాల్గొన్నారు.

పోలీసులకు వాహనం అందజేత

ఆకివీడు, న్యూస్‌టుడే: ఉండి ఎమ్మెల్యే, ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి మహేంద్ర బొలేరో వాహనాన్ని సమకూర్చారు. బుధవారం కాళ్ల మండలం పెదఅమిరం క్యాంపు కార్యాలయం వద్ద సీఐ జగదీశ్వరరావుకు వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆర్.జి.జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో పీఎల్‌కేఎల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్థానిక పానకాల రాయరామ మోహన్ క్లబ్ సేవా సంస్థ వారు 340 మంది నోట్ పుస్తకాలు, కావాల్సిన సామగ్రిని బుధవారం అందించారు. అధ్యక్షులు ఎన్వీఎస్ బాపిరాజు, గాదె సత్యనారాయణ, మామిడి వెంకటేశ్వరరావు, సిహెచ్ జ్ఞానశంకర్, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షెడ్డు లేక విద్యార్థుల ఇక్కట్లు

పెనుగొండ, న్యూస్‌టుడే: చెరుకువాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్డు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పెనుగొండ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 350 మంది పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో సగానికి పైగా సైకిళ్లపై వస్తుంటారు. షెడ్డు లేకపోవడంతో పాఠశాల ఆవరణలో పార్కు చేస్తున్నారు. దీంతో ఎండకు ఎండుతూ, వానకి తడుస్తుండటంతో సైకిళ్లు మరమ్మతులకు గురవుతున్నాయని, ఎండకు టైర్లలో గాలి తగ్గిపోవడం, పంక్చర్లు పడుతున్నాయంటూ విద్యార్థులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహంను వివరణ కోరగా సైకిల్ షెడ్డు సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

కాలువ ఇలా... నీరు సాగేదెలా!

వ్యర్థాలతో నిండి ఇలా..

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సాగు నీరు అందించవలసిన కాలువలు తూడు, గుర్రపు డెక్కతో పాటు వ్యర్థాలకు నిలయాలుగా మారాయి. వీటి వల్ల నీటి పారుదల సరిగా సాగక రైతులు ఆందోళన చెందుతున్నారు. చెత్త నిండిపోవడంతో మెట్ట ప్రాంత రైతులు బోర్లపై ఆధారపడాల్సి వస్తోంది. మండలంలోని పలు గ్రామాల్లో సాగునీరు అందక వరినాట్లు పూర్తి కాలేదు. జలవనరుల శాఖ అధికారులు, సాగు నీటి సంఘాల వారు వ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

తీయని పూడిక.. కదలని మురుగు!

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని లంకలకోడేరు పెద్దపేట బేలివర్స్ చర్చి వద్ద కొంత కాలంగా డ్రెయినేజీలో పూడిక తీయక అధ్వానంగా తయారైంది. మురుగు కదలక దుర్వాసన వస్తోందని, రాత్రి సమయంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయక జ్వరాల బారిన పడుతున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌ను వివరణ కోరగా పూడిక తీయించి బ్లీచింగ్ వేసి శుభ్రం చేయిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, పాలకొల్లు, ప.గో.జిల్లా
సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన - ఆర్.సి.నెం. 40/2025, తేది: 16-07-2025

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు పట్టణములో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో భక్తులు శ్రీ స్వామి వార్లకు మరియు శ్రీ అమ్మవార్లకు సమర్పించిన కొబ్బరికాయలో సగభాగం పోగుచేసుకొనుటకు రెండు సం.రం.ల కాలపరిమితికి లైసెన్సు హక్కు పొందు నిమిత్తం ది. 29-07-2025 తేది మంగళవారం ఉదయం గం. 11.00లకు సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సదరు దేవస్థానం వద్ద టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

వ.నెం	పాట వివరము	ప్రథమ ధరావతు	కాల పరిమితి
1	శ్రీ స్వామివార్లకు, శ్రీ అమ్మవార్లకు భక్తులు సమర్పించు కొబ్బరికాయలో సగభాగం పోగుచేసుకొనుటకు లైసెన్సు హక్కు	రూ. 50,000/-	ది. 01-10-2025 నుండి ది. 30-09-2027 అగు రెండు సంవత్సరములకు రెండోవ సంవత్సరం మొదటి సంవత్సరం పాటపై 10% పెంపుదల చేయు పద్ధతిని

టెండరు దాఖలు చేయువారు రూ. 100/- చెల్లించి టెండరు షెడ్యూల్ తీసుకొని ది. 29-07-2025 తేదీన ఉదయం గం. 10.00ల లోపు దాఖలు పరచవలెను. సదరు టెండర్ షెడ్యూల్ ది. 21-07-2025 తేది నుండి దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళల్లో జారీచేయబడును. ఈ వేలం పాటకు సంబంధించిన వివరములు కార్యాలయం వద్ద అడిగి తెలుసుకొనవలెను.

పాలకొల్లు,
తేది: 16-07-2025

సం/- ముచ్చర్ల శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి
ఫోన్: 08814-222822, 73821 28822

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

కేసుల రాజీకి ప్రయత్నించండి

ర్యాలీలో పాల్గొన్న జడ్జిలు, న్యాయవాదులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా అన్నారు. మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పిస్తూ పట్టణంలోని కేవీఎస్ రోడ్డులో జడ్జిలు, న్యాయవాదులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులను రాజీ చేసుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్జిలు కె. మాధవి, ఎస్. సూర్యకిరణ్‌శ్రీ, అన్నామణి, లలితాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి మంచి రోజులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వైకాపా పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఆ పార్టీ మాజీ పట్టణాధ్యక్షుడు యిందుకూరి సుబ్రహ్మణ్యం రాజు సహకారంతో ఏఆర్‌కేఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం కంచాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

స్థలం కేటాయించడం అభినందనీయం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు ప్రభుత్వం స్థలం కేటాయించడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం పెద్దలు పేర్కొన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం 6.80 ఎకరాల స్థలాన్ని కేటాయించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్, డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్, కె.రాము, బి.రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

రాష్ట్ర స్థాయిలో పతకాల సాధన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఒకప్పుడు యోగా అంటే ఆసక్తి చూపేవారు చాలా అరుదుగా ఉండేవారు. నేడు చాలామంది యోగా ప్రయోజనాలు గుర్తించి రోజులో గంట చొప్పున సమయం కేటాయిస్తూ ఆసనాలు సాధన చేస్తున్నారు. ఆరోగ్యం కోసం నేర్చుకున్న విద్యతో కొందరు పతకాలను సైతం సొంతం చేసుకుంటున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6న అమలాపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన చిన్నారులు, మహిళలు పతకాలు సాధించారు. ఉత్తమంగా రాణించిన యోగా సాధకులు ఆగస్టు 9, 10 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పతకాలు సాధించినవారు 'న్యూస్‌టుడే'తో తమ మనోభావాలను ఇలా పంచుకున్నారు.

క్లిష్టమైన ఆసనాలు.. నా పేరు పి.అభినందిని. మాది తాడేపల్లిగూడెం పట్టణం. ఐదో తరగతి చదువుతున్నా. క్లిష్టమైన ఆసనాలను ఎంతో సులభంగా వేయగలను. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా చదువులో ఏకాగ్రత పెరుగుతోంది. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. భవిష్యత్తులో ఐఏఎస్‌కు ఎంపికవ్వాలనేది నా ఆకాంక్ష.

సైన్యంలో చేరుతా.. నా పేరు పి.చిరంజీవి. మాది తాడేపల్లిగూడెం పట్టణం. 7వ తరగతి చదువుతున్నా. ఇటీవల అమలాపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచా. జాతీయ స్థాయి పోటీల్లో కూడా ఉత్తమంగా రాణించేందుకు సన్నద్ధమవుతున్నా. భవిష్యత్తులో సైన్యంలో చేరాలనేది నా కోరిక.

ప్రథమ స్థానంలో నిలిచా.. నా పేరు అడ్డగళ్ల ఉషశ్రీ. మాది తాడేపల్లిగూడెం పట్టణం. తరచూ అనారోగ్య సమస్యతో బాధపడుతుండేదానిని. యోగాతో కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుని గురువు బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్ని రకాల ఆసనాలు సాధన చేయడం నేర్చుకున్నా. అప్పటి నుంచి ఆరోగ్యంగా ఉంటున్నా. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మహిళల విభాగంలో ప్రథమ స్థానం సాధించా. త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం సంతోషంగా ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం : 79950 67078
పెంటపాడు : 79939 36123
తణుకు : 85558 50851
అత్తిలి : 91548 46774

పెంటపాడు, న్యూస్‌టుడే: ? అలంపురం ఎస్సీ కాలనీలోని పలువీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. **- నారాయణరావు, స్థానికుడు**
✔ డ్రైనేజీలో పూడిక తొలగించి దోమల మందు పిచికారీ చేయిస్తాం. **- తాతపూడి ప్రగతి, సర్పంచి**
? జట్లపాలెం వెలమపేటలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. ఇళ్లల్లో చెత్త పేరుకుపోతోంది. **- లక్ష్మీ, స్థానికురాలు**
✔ చెత్త సేకరణ జరిగేలా చర్యలు. **- ఖండవల్లి మణిరాజు, సర్పంచి**

నిరసన తెలుపుతున్న నాయకులు

25 నుంచి తణుకులో సీపీఎం జిల్లా సమావేశాలు

తణుకు, న్యూస్‌టుడే: అదాని స్మార్ట్‌మీటర్లు, విద్యుత్తు భారాలు ఆపకపోతే ప్రజా ఉద్యమం తప్పదని సీపీఎం రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్తు భారాలు ఉపసంహరించుకోవాలంటూ బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ మాట్లాడుతూ సీపీఎం జిల్లా సమావేశాలు ఈ నెల 25, 26, 27 తేదీల్లో తణుకులో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ప్రతాప్, కేతా గోపాలన్, కె నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, జార్జి, త్రిమూర్తులు, మునిస్వామి పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న బాబ్జీ, నాయకులు

కొట్టు మాటలు హాస్యాస్పదం: వలవల

పెంటపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ అన్నారు. బుధవారం ఆయన పెంటపాడు మండలం రాచర్ల, అలంపురం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. రాచర్లలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు బాబ్జీ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ.. కూటమి నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో గంధం సతీష్, కొండ్రెడ్డి సురేష్, బేతిన గిరిధర్, పెనుమర్తి జగదీష్, సుంకవల్లి రాజ్‌కుమార్, చింతకాయల సత్యనారాయణ, అడ్డాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి: ఎమ్మెల్యే

సమీక్షలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. బుధవారం స్థానిక కూటమి కార్యాలయంలో తణుకు నియోజకవర్గంలోని విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'మీ సమస్య మా పరిష్కారం' ద్వారా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. లోవోల్టేజీ సమస్యను పరిష్కరించడానికి పరివర్తకాలు అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు కోతలు నివారించడంతో పాటు కోతల సమయాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరకాలం గుర్తుండిపోతారు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంత ఆస్తులు సంపాదించినప్పటికీ సమాజ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తులు చిరకాలం నిలిచిపోతారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం అత్తిలి మండలం వరిఘేడులోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సుమారు రూ.6 లక్షలతో అదే గ్రామానికి చెందిన అడ్డాల కృష్ణారావు, అనంతలక్ష్మి దంపతుల కుమారులు కళావేదికను నిర్మించారు. ఈ వేదికను బుధవారం ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడినప్పటికీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్థానిక విద్యార్థులకు ఉపయోగపడేలా కళావేదిక నిర్మించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో తెదేపా అత్తిలి మండల అధ్యక్షుడు పోలిశెట్టి చందు, మండల విద్యాశాఖాధికారులు రమేశ్, ప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, గ్రామ సర్పంచి తదితరులు పాల్గొన్నారు.

అభినందిస్తున్న ఎంపీడీవో తదితరులు

కొమరవరం ఉపసర్పంచిగా మంగారత్నం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం కొమరవరం గ్రామ ఉపసర్పంచిగా రెల్లి మంగారత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిప్యూటీ ఎంపీడీవో పీవీవీఎస్ రామ్ ప్రసాద్ తెలిపారు. కొమరవరం పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉపసర్పంచి ఎన్నిక రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పటివరకు ఉపసర్పంచిగా చేసిన బోళ్ల ప్రసాద్(తెదేపా) ఇటీవల రాజీనామా చేయడంతో జనసేన పార్టీకి చెందిన మంగారత్నంను బోర్డు సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీటీసీ సభ్యుడు మద్దింశెట్టి సుబ్బారావు, కూటమి నాయకులు ముత్యాల నాగశేషు, మాదిరెడ్డి శ్రీరామచంద్రమూర్తి, పాలా నాగేశ్వరరావు, మాదిరెడ్డి సురేష్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎంఎస్‌కే చిష్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమను ఆదుకోవాలని వినతి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలో ప్రసిద్ధిగాంచిన తివాచీ పరిశ్రమకు ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని ఏలూరు కార్పెట్ సంస్థ ప్రతినిధి ఇంతియాజ్ అహమ్మద్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో మంత్రిని సంస్థ ప్రతినిధులు బుధవారం కలిసి తివాచీలు చూపించారు. తివాచీ పరిశ్రమకు పునర్వైభవం వచ్చేలా తోడ్పాటునివ్వాలని వారు కోరారు.

రైతులకు మెరుగైన సేవలు

నిడమర్రు. న్యూస్‌టుడే: సహకార సంఘాల త్రిసభ్య కమిటీ పాలకవర్గాలు రైతులకు మెరుగైన సేవలందించాలని ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. పెదనిండ్రకొలనులో బుధవారం నిర్వహించిన త్రిసభ్య కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

బడిలోనే విద్యార్థులు ఉండేలా..

ఎంపీయూపీలకు ఉన్నత పాఠశాలలుగా వర్గోన్నతి

రేలంగి, తణుకు, న్యూస్‌టుడే: బాలబాలికలకు ఉన్నత పాఠశాల విద్యను స్వల్ప దూరంలోనే అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన చోట్ల ఎంపీయూపీ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా వర్గోన్నతి కల్పించింది. తద్వారా బడి బయట విద్యకు దూరంగా బాలబాలికలు ఉండకూడదనే సంకల్పం నెరవేరనుంది. దీంతో 8వ తరగతి వరకు చదివిన బడిలోనే ఇక నుంచి 9, 10 తరగతులను చదువుకోనున్నారు. అందుకు తగిన ఉపాధ్యాయులను కూడా విద్యాశాఖ అదనంగా నియమించింది.

తగ్గనున్న దూరాభారం.. యూపీ పాఠశాలలు ఉన్న గ్రామాల్లో 8వ తరగతి వరకు విద్య అందిస్తున్నారు. 9, 10 చదవాలంటే కనీసం మూడు నుంచి నాలుగు కి.మీ. దూరంలో ఉన్నత పాఠశాలలకు తల్లిదండ్రులు పంపిస్తున్నారు. కానీ విద్యార్థుల భద్రత, రవాణా సౌకర్యం దృష్టిలో ఉంచుకుని చాలా మంది తమ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను బడి మాన్పిస్తున్నారు. దీంతో డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతోందని అధికారులు గుర్తించారు. సమస్య తీవ్రత ఉన్న చోట్ల ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయిని 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పెంచారు. దీని వల్ల దూరాభారం తగ్గడంతో పాటు బడి మానేసే బాలబాలికల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని అధికారులు చెబుతున్నారు.

గోటేరు పాఠశాలలో బాలబాలికలు

రవాణా ఛార్జీలతో ప్రోత్సాహం.. తణుకు పట్టణంలోని ఎంపీఎల్-1, 14, ఇరగవరం మండలం కావలిపురం, గోటేరు, పేకేరు, అత్తిలి మండలంలో లక్ష్మీనారాయణపురం ఎంపీపీ పాఠశాలలకు ఉన్నత పాఠశాలలుగా కూటమి ప్రభుత్వం వర్గోన్నతి కల్పించింది. వీటిలో సుమారు 100కు పైగా విద్యార్థులు తొమ్మిదో తరగతిలో చేరారు. ఇంటి నుంచి పాఠశాలకు 5 కి.మీ. దూరం ప్రయాణించే విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి రూ.6 వేల వరకు రవాణా ఛార్జీల కింద జమచేయనుంది.

మా ఊర్లోనే చదువు.. మాది గోటేరు గ్రామం. మేము ఎనిమిది నుంచి తొమ్మిదో తరగతిలో ప్రవేశించాం. గతంలో ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే సుమారు 3 కి.మీ దూరం ప్రయాణించాల్సి వచ్చేది. మా ఊరి నుంచి ఆటో సదుపాయం కూడా ఉండదు. ఇటీవల గ్రామంలోని యూపీ పాఠశాలను ఉన్నత పాఠశాలగా వర్గోన్నతి చేయడం చాలా సంతోషంగా ఉంది. **- సీహెచ్ భావన, కె శ్రీమహాలక్ష్మి**

వాహనాలకు తుప్పు.. ఎప్పటికో కనువిప్పు

మూలకు చేరిన స్వచ్ఛ సంకల్పం రిక్షా

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో తడి, పొడి చెత్త సేకరించి సంపద కేంద్రాలకు తరలించేందుకు కేటాయించిన వాహనాలు మూలకు చేరుతున్నాయి. వాహనం మరమ్మతులకు గురైతే బాగు చేయించకుండా వదిలేస్తుండటంతో అవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పు పట్టి పాడవుతున్నాయి. అత్తిలి మండలం మంచిలి మేజరు పంచాయతీలో స్వచ్ఛ సంకల్పంలో లక్షల రూపాయలతో రిక్షాలు కొనుగోలు చేశారు. అందులో కొన్ని మరమ్మతులకు రావడంతో వాటిని మూలకు చేర్చారు. అవి తుప్పుపట్టి పాడైపోయాయి. ఈ విషయమై మంచిలి పంచాయతీ కార్యదర్శిని చరవాణిలో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 29/2025

మధ్య
పట్నాల దుర్గారావు, S/o పాపారావు, తాడేపల్లిగూడెం ... పిటీషనర్
మరియు
1. అడ్డగర్ల శ్రీహరిబాబు, S/o. వెంకట్రావు, తాడేపల్లిగూడెం
2. అడ్డగర్ల అనసూయ, W/o. వెంకట్రావు, తాడేపల్లిగూడెం
3. అడ్డగర్ల నాగవెంకట సాంబశివరావు, S/o. వెంకట్రావు, తాడేపల్లిగూడెం
4. తనఖాల తులసి, W/o సత్యనారాయణ, తాడేపల్లిగూడెం
5. ది అఫిషియల్ రిసీవర్, ఏలూరు, ప.గో.జిల్లా ... రెస్పాండెంట్లు

పై నెంబరు ఐపీలో పిటీషనరు అయిన పట్నాల దుర్గారావు వారికి ఉన్న బాకీలు తీర్చే స్థోమత వారికి లేదని, వారిని ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయించమని కోరి పై నెంబరు దివాలా పిటీషను పై కోర్టులో దాఖలు చేసియున్నారు. కావున పైన పేర్కొన్న ప్రతివాదులతోపాటు పిటీషనరు ఇంకా ఎవరికైనా బాకీలు ఉన్న యెడల ది. 29-08-2025 తేదీన ఉదయం 10.30 ని.లకు పై కోర్టుకు వచ్చి తెలియజేయవలెను.

సం/- **వెదుళ్లపల్లి లీలాకృష్ణ**
Advocate for Petitioner
Tadepalligudem, Cell: 94949 55662
తాడేపల్లిగూడెం
తేది: 16-7-2025

కరపత్రాలు ప్రదర్శిస్తున్న ప్రదర్శిస్తున్న నాయకులు

జిల్లా మహాసభల విజయవంతానికి పిలుపు

తణుకు, న్యూస్‌టుడే: తణుకులో ఆగస్టు 19, 20 తేదీల్లో నిర్వహించనున్న సీపీఐ 27వ జిల్లా మహా సభలు విజయవంతానికి దాతలు విరాళాలిచ్చి సహకరించాలని జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. బుధవారం స్థానిక వంక సత్యనారాయణ సురాజ్య భవనం వద్ద జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా మహాసభల్లో భాగంగా ఆగస్టు 19న తణుకులో భారీ ప్రజాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముపాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి నాగరాజు, తణుకు ఏరియా కార్యదర్శి పుష్పకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

పెంటపాడు, న్యూస్‌టుడే : పెంటపాడు మండలం ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఆకుల శ్రీరాములు హోమియో వైద్య కళాశాల, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆనందకుమార్ మాట్లాడుతూ 150 మందికి వైద్య పరీక్షలు అందజేసి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కడలి శ్రీనివాస్, డి.సురేంద్రకుమార్, ధనాల సాయిరాం, కళాశాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

బల్లిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు, అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని తణుకు మండల వ్యవసాయాధికారి కె రాజేంద్ర ప్రసాద్ కోరారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ముద్దాపురం, మండపాక గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అధిక ఎరువులు వినియోగిస్తే భూసారం దెబ్బతినడమే కాకుండా పైరుపై వచ్చే పురుగులు, తెగుళ్లు అధికమవుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముళ్ళపూడి శ్రీనివాస్, ఆత్మకూరి రామకృష్ణ, పెండ్యాల ఎల్లపరాజు, వీఏఏలు పాల్గొన్నారు.

కొమ్మర, బల్లిపాడులో.. అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం కొమ్మర, బల్లిపాడు గ్రామాల్లో బుధవారం అత్తిలి వ్యవసాయాధికారి రాజేశ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొలం ఊడ్చేటప్పుడు నారు సుతను తెంచి ఊడ్చితే మొవ్వ పురుగును నివారించవచ్చని చెప్పారు. పంట బీమా ప్రీమియంను ఆగస్టు మొదటి వారంలోపు ఎకరాకు రూ.210 చెల్లించాలని చెప్పారు. ఇందుకు రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు.

మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

దోపిడీ పార్టీలకు దూరంగా ఉండాలి

పెంటపాడు, న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని దోచుకునే పార్టీలకు ప్రజలు దూరంగా ఉంచాలని బీసీవై(భారత చైతన్య యువజన) పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన పెంటపాడు మండలంలోని ఆలంపురంలో పర్యటించారు. గ్రామంలో సాయిబాబా ఆలయంలో బాబావారికి పూజలు నిర్వహించారు. సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో సొసైటీ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయాలు, గాంధీ ఆలోచనలు తెలుగు రాష్ట్రాల్లో మొక్కదశకు కూడా చేరలేదన్నారు. అనంతరం బోడె రామచంద్రయాద్‌ను బీసీ సంఘం నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో మచ్చా ధనబాబు, జొన్నాడ శ్రీనివాస్, మద్దాడ భవానీ, అడ్డాల నరసింహారావు, అంజూరి శ్రీనివాస్, వేల్పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వర పీఠంలో పుస్తకం ఆవిష్కరణ

పుస్తకం చూపుతున్న సిద్ధేశ్వరానంద భారతీ స్వామి తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత కానూరి బదరీనాథ్ రచించిన 'దైవిక సౌందర్యం- ఆధ్యాత్మిక పరిష్వంగం కుర్తాళం ప్రాంతం' అనే పుస్తకాన్ని కుర్తాళంలోని సిద్ధేశ్వరి పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ స్వామి ఆవిష్కరించినట్లు బదరీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు కుర్తాళంలోని సిద్ధేశ్వర స్వామి పీఠంలో మౌన స్వామి మఠంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఠం ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతీ స్వామి, రమ్యానంద భారతీ స్వామి, విశ్రాంత ఆంధ్రాబ్యాంకు మేనేజర్ కాకిలేటి రాజేంద్ర, తెలుగు రచయితల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రుద్రరాజు వెంకట సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

18న ఏలూరులో నిరసన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఏలూరులో నిరసన కార్యక్రమం ఈ నెల 18న నిర్వహిస్తున్నట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు. కలెక్టరేట్ దగ్గర జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీహెచ్ సూర్యప్రకాష్, పి.శ్రీనివాస్, సీహెచ్ పెద్దిరాజు, బి.శ్రీనివాస్, రాజా రమేష్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు.

కాలువలోకి దూసుకెళ్లిన లారీ

గణపవరం, న్యూస్‌టుడే: గొల్లలదిబ్బలో లారీ అదుపు తప్పి పంట కాలువలోకి దూసుకెళ్లింది. స్థానికుల కథనం మేరకు.. గణపవరం నుంచి పిప్పర వైపు లారీ వెళుతోంది. మార్గం మధ్యలో అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొని పంట కాలువలోకి దూసుకెళ్లింది. ఘటనలో ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. లారీ డ్రైవర్ పరారయ్యాడు. పెంటపాడుకు చెందిన క్లీనర్ పితాని మునలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

బయటకెళ్లాలంటే దడే

మంచిలిలో కుక్కల స్వైరవిహారం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలో కుక్కలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. రహదారులపై తిరిగేందుకు చిన్నారులు భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో వాహనచోదకుల వెంటపడటంతో ప్రయాణికులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. కుక్క కాటుతో ఆసుపత్రులకు వెళ్లే బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతోందని ఆసుపత్రుల్లో అత్తిలి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు నాగరాజు తెలిపారు. గత పది రోజుల కిందటే వీధి కుక్కలకు టీకాలు వేయించామని అత్తిలి పశు సంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IP NO: 24/2025

పిటీషనర్: ఆళ్ళ వెంకట రామ గంగాధర రాజా
S/o బ్రహ్మానందరావు, సజ్జాపురం, తణుకు. మరియు
రెస్పాండెంట్స్: 1) ఈడుపుగంటి శేషగిరి, S/o రామ బ్రహ్మం, మోర్త, ఉండ్రాజవరం మండలం 2) వావిలాల వీర వెంకట పవన్ కుమార్, S/o రమేష్, తణుకు 3) అఫీషియల్ రిసీవర్, ప॥గో॥ జిల్లా.

పిటీషనర్ వేయించిన ప్రకటన

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ అయిన ఆళ్ళ వెంకట రామ గంగాధర రాజాకు 1వ రెస్పాండెంట్ అయిన ఈడుపుగంటి శేషగిరి వ్రాయించి ఇచ్చిన Pro-note బాకీ గురించి 1వ రెస్పాండెంట్ ఆస్తిని, 2వ రెస్పాండెంట్ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది. 01-01-2025వ తేదిన తణుకు సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన లాలూచిగా వ్రాసుకున్న దస్తావేజు నెం: 5/2025రు దస్తావేజును రద్దు పరిపించవలసినదిగా పై కోర్టు వారి వద్ద పిటీషనర్, పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌పై మోర్త, ఉండ్రాజవరం తణుకు గ్రామ పట్టణ ప్రజలకు గాని ఏ విధమైన ప్రజానీకానికి గాని సదరు పిటీషన్‌పై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నను ది. 01/08/2025వ తేది ఉదయం 10:30 గం॥ ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు లిఖిత పూర్వకముగా తెలియపరుచుకోగలరు. లేనియెడల పిటీషనర్ తరుపున పరోక్షముగా తీర్మానించబడునని ప్రజానీకానికి తెలియ పరుచుచున్నాను.

షెడ్యూల్: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రార్ వారి పరిధిలోని తణుకు నుండి ఉండ్రాజవరం మండలం, మోర్త గ్రామ పంచాయతీ ఏరియాలోని మోర్త గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స.నెం 147/2రుకు యిప్పటి సబ్ డివిజన్ సర్వే నెం. 147/2ఏ రు దాఖాలా య. 0-18ట్లున్నూ, రి.స.నెం. 147/2బి రు దాఖలా య. 0-09ట్లున్నూ, వెరశి ఏకప్రతిగా వున్న య. 0-27ట్లులో ఉత్తరము వైపు య. 0-23ట్లు లేక చ.గ. 1113.2లు స్థలములో డోర్ నెం. 1-166రుకు కొత్త డోరు నెం. 10-115 రు, అసిస్మెంటు నెం.600రు గల R.C.C. డాబా వగైరా ఆస్తికి హద్దులు: **తూర్పు:** సుబ్బారాయుడు కాలవ గట్టు, **పడమర:** డి.యల్.కె. రోడ్డు (కానూరు టు లంకలకోడేరు రోడ్డు) **ఉత్తరం:** యీడుపుగంటి రాములు వగైరాలు తాలూకు భూమి, **దక్షిణం:** తాతిని జగ్గయ్య గారి భూమి. యీ హద్దుల మధ్య యిందలి యావత్తు గృహోపకరణములు, ఎలక్ట్రికల్ సర్వీసులు సర్వం సహా.

Sd/- **G.N.V.S.CH.Y.PRASAD** ADVOCATE
D.No. 21-9-2, Yarrapragada Street, TANUKU-534211, W.G.Dt
Cell: 77992 35999, 92480 11366

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
వీరభద్రాపురం బ్రాంచ్ (2311) పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534222

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు వస్తువుల హామీపై తీసుకొను అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండు నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది.01.08.2025, శుక్రవారం, మధ్యాహ్నం గం.12.00లకు** మా బ్యాంకు ఆవరణలో వేలం వేయబడను.

ఋణగ్రహీత పేరు	ఖాతా నెంబరు	లోన్ తేది	స్థూల బరువు	నికర బరువు
మామిడి శెట్టి సరోజిని (మరణించినారు)	231103214002599	16.08.2021	27.5 గ్రా॥	26.5 గ్రా॥
	231103214001546	24.12.2020	10.2 గ్రా॥	9.5 గ్రా॥
పల్లంట్ల సీతాపతిరావు (మరణించినారు)	231103214004888	10.02.2023	28.0 గ్రా॥	26.5 గ్రా॥

షరతులు, నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ.10,000/-లు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనవలెను. బాకీ మొత్తంతో పాటు ఇతర ఖర్చులు ప్లస్ వడ్డీ చేర్చబడతాయి. 2) ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంకు పంపిన నోటీసులు ఏ కారణం చేతనైనా అందని యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) ఏ విధమైన కారణం చూపకుండా వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఆభరణములు నాణ్యత బరువు, తదితర విషయాలలో వేలం తదుపరి వచ్చు ఏ విధమైన ఫిర్యాదు/క్లయిమ్‌లకు బ్యాంకు వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.

సంప్రదించవలసిన ఫోన్ నెం.89259 52311

తేది: 17-07-2025 సం/-బ్రాంచి మేనేజర్

చెర వీడిన రూ.30 కోట్ల భూములు

పారని వైకాపా నేతల పన్నాగం

ఈనాడు, కడప: వైకాపా నేతల భూబాగోతంపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేశారు. రూ.30 కోట్ల విలువైన 29.46 ఎకరాల ప్రభుత్వ భూముల్ని బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఇకపై భూముల్లోకి ప్రవేశిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలూ జారీ చేశారు. కడప నగరానికి సమీపంలో బుగ్గవంక ప్రాజెక్టు కింది భాగంలో చింతకొమ్మదిన్నె మండలం మామిళ్లపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములున్నాయి. వీటిపై కడప కార్పొరేషన్‌కు చెందిన ఇద్దరు వైకాపా కార్పొరేటర్ల కన్నుపడింది. ఊరూ పేరూ లేని వ్యక్తుల పేర్లతో ప్రభుత్వ భూములకు డీకేటీ పట్టాలిప్పించి తమ అనుభవంలో ఉంచుకున్నారు. అందులో మామిడి తోటల సాగు చేపట్టారు. అంతటితో ఆగకుండా సమీపంలోని మరికొంత భూమిని కలుపుకోవడానికి కుయుక్తులు పన్నారు. ఆరుగురి పేరుతో డీకేటీ పట్టాలిప్పించారు. అందులో చదును పనులు యంత్రాలతో సాగించారు. ఈ దందాపై 'ఈనాడు'లో 'ప్రభుత్వ భూముల కబ్జా.. దాచిపెట్టేందుకు కుట్ర...' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో రెవెన్యూ అధికారులు కదిలారు. ప్రభుత్వ భూములు చెరబట్టి జామ, దానిమ్మ, నిమ్మ సాగు చేపట్టినట్లు గుర్తించారు. భూముల్ని ఆక్రమించుకున్న జి.ఆదినారాయణరెడ్డికి నోటీసులు జారీ చేశారు. అటుగా స్పందన లేకపోవడంతో తాజాగా సదరు భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

కడప విద్య, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అర్హులైన వారి నుంచి ఆహ్వానిస్తున్న దరఖాస్తుల గడువును జులై 20 వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న అర్హత, ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా సమర్పించాలని, మరింత సమాచారం కోసం https://nationalawardstoteachers.education.gov.inలో సంప్రదించాలని తెలిపారు.

గండికోటపై అంత రహస్యమెందుకు!

◆ హంతకులెవరో తేల్చి చెప్పని పోలీసులు
◆ విద్యార్థిని హత్య కేసులో అనేక అనుమానాలు

మృతదేహం పడి ఉన్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డీఐజీ ప్రవీణ్, ఎస్పీ అశోక్ కుమార్, పోలీసు అధికారులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోటలో ఈ నెల 14న ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైంది. ఈ విషయం కలకలం రేపింది. ఈ ప్రాంతంలో ఆకతాయిల చేష్టలు, యువతులు, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలు చర్చనీయాంశమయ్యాయి. స్పందించిన ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ మరుసటి రోజైన బుధవారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పోలీసు అధికారులతో కలిసి పర్యటించారు. ఇంతవరకు బాగానే ఉంది. సదరు యువతి మృతికి సంబంధించిన మిస్టరీ మాత్రం వీడకుంది. గండికోటపై అసలు ఏం జరిగిందనే విషయం.. ఆమెను ఎవరు హతమార్చారనే విషయం ఇంకా రహస్యంగానే ఉంది.

● **సమావేశమన్నా.. ఆ ఊసేలేదు:** సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఐజీ అక్కడే విలేకరులతో మాట్లాడారు. హత్యకు సంబంధించి కీలకమైన ఆధారాలు లభించాయని.. బుధవారం రాత్రి ఎస్పీ అశోక్ కుమార్ జమ్మలమడుగులో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తారని తెలిపారు. దీంతో జమ్మలమడుగు పట్టణ పోలీసు స్టేషన్‌లో రాత్రి వరకు మీడియా మిత్రులు వేచి చూశారు. చివరికి సమావేశం వాయిదా పడిందంటూ పోలీసులు చెప్పడంతో వెనుదిరిగారు. ఈ తీరు మరిన్ని సందేహాలను రేకెత్తిస్తోంది.

● **ఆ గంట వ్యవధిలో ఏం జరిగిందో?:** ఈ నెల 14వ తేదీ ఉదయం 8.30 గంటలకు లోకేశ్ అనే యువకుడు, ఇంటర్ విద్యార్థినిని కలిసి తన ద్విచక్ర వాహనంపై గండికోట పర్యాటక ప్రాంతానికి తీసుకెళ్లాడని డీఐజీ తెలిపారు. ముఖద్వారం వద్ద ఫొటోలు దిగి ప్రైవేట్ ల్యాడ్జిలో రెండు గంటలపాటు గడిపారని చెప్పారు. తిరిగి 10.40 గంటలకు ఒక్కడే వెళ్లిపోయినట్లు సీసీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్నామన్నారు. అదే రోజు ఉదయం 11 గంటలకు రంగనాయకస్వామి ఆలయం వద్ద బ్యాగుతో విద్యార్థిని నడుచుకుంటూ వెళ్లడాన్ని గుర్తించారు. ఆ తర్వాత ఆలయం వెనుక ముళ్లపొదల్లో సదరు విద్యార్థిని విగతజీవిగా పడి ఉండటాన్ని ముందుగా కుటుంబ సభ్యులే గుర్తించారని వివరించారు. విద్యార్థిని మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట మధ్యలో హత్యకు గురై ఉంటుందన్నారు. యువకుడు వెళ్లిన తర్వాత ఆ ఒక్క గంటలో యువతిని ఎవరు హత్య చేసి ఉంటారు? అంత కక్ష ఎవరికి ఉంటుంది? అనే విషయాలు ఇంకా వెల్లడించలేదు.

దాడి చేసి చంపేశారా!: యువతి హత్యకు సంబంధించి.. గండికోటపై తిరుగుతున్న అల్లరిమూకలు, ప్రియుడి స్నేహితులు, యువతి తరఫు కొందరి పైనా పోలీసులు నిఘా ఉంచారు. కొందరు పర్యాటకుల సెల్‌ఫోన్లు, టవర్ లొకేషన్, అనుమానితుల కాల్‌డేటా పరిశీలిస్తున్నారు. మృతదేహాన్ని పడేసిన స్థలాన్ని పరిశీలిస్తే ఒకరు చేసి ఉండరని తెలుస్తోంది. ఆ ప్రాంతంపై అవగాహన ఉన్న వ్యక్తుల పనే అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. శవ పరీక్షలో సదరు విద్యార్థిని పొత్తికడుపుపై బలంగా దాడి చేయడంతో కాలేయం దెబ్బతిందని గుర్తించారు. దాడిలో ముగ్గురు ప్రమేయం ఉంటుందని పోలీసులు అంచనాకు వచ్చారు. తమకు ఒక ముఖ్యమైన ఆధారం లభించిందని.. త్వరలో వివరాలు చెబుతామని డీఐజీ ప్రెస్‌మీట్‌లో అన్నారు. హత్య చేసిన వ్యక్తులు ఎవరో వారికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. ఆపై వివరాలు వెల్లడించకుండా మిన్నకుండి పోవడం చర్చనీయాంశంగా మారింది.

ఎవరు ఆ ఇంటి దొంగలు!

కడప కేంద్ర కారాగారంలో డీఐజీ విచారణ

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప కేంద్ర కారాగారం చరవాణులకు నిలయంగా మారింది. వీటిపై ఆరా తీసేందుకు రాజమహేంద్రవరం జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ బుధవారం కడప కేంద్ర కారాగారానికి వచ్చారు. తొలుత ఆయన సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జైలులోకి చరవాణులను తీసుకెళ్లకుండా అడ్డుకట్ట వేయడంలో వైఫల్యంపై ప్రశ్నించారు. ఆ తర్వాత జైలులో శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీని పిలిపించి విచారించారు. తాను జైలు సిబ్బందికి డబ్బులిస్తున్నట్లు తెలిపినట్లు సమాచారం. గత నాలుగు నెలల నుంచి ఆ ఖైదీ వద్దనే 11 చరవాణులను గుర్తించడం గమనార్హం. ఈ మొత్తం వ్యవహారంలో అతనికి ఎవరు సహకరిస్తున్నారనే విషయంపై అధికారులు ఇప్పుడు ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో జైలులో పని చేస్తున్న కొందరిపై వేటు పడే అవకాశమున్నట్లు చర్చ సాగుతోంది.

టిప్పర్లకు నిండుగా ఇసుక నింపుకొని.. పైభాగంలో కొంచెం కంకరతో రైల్వేకోడూరు నుంచి తమిళనాడులోకి ఇసుకతో వెళ్తున్న ఏడు టిప్పర్లను రెండు రోజుల కిందట నగరి పోలీసులు పట్టుకున్నారు. ఏడుగురిని అరెస్టు చేశారు. విచారణలో కొన్ని నెలలుగా ఈ దందా సాగుతున్నట్లు గుర్తించారు.

పెనగలూరు మండలం కోమంతరాజపురం, నారాయణ నెల్లూరు రేవుల నుంచి అక్రమంగా యంత్రాలతో తవ్వుతున్నారు. ఈ మేరకు కోమంతరాజపురం రేవులో బుధవారం సాయంత్రం యంత్రం కనిపించింది. నిషేధం ఉన్నప్పటికీ యంత్రాలతో ఇష్టారాజ్యంగా తవ్వుతూ టిప్పర్లతో నింపుకొని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇందులో పలువురు కీలక నేతలు, అధికారులకు భాగస్వామ్యం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గుట్టుగా.. గుట్టలుగా!

◆ రైల్వేకోడూరు టు తమిళనాడు
◆ అక్రమంగా తరలిపోతున్న ఇసుక

ఈనాడు, కడప, న్యూస్‌టుడే– రాజంపేట గ్రామీణ

ఇసుకాసురులు రెచ్చిపోతూనే ఉన్నారు. సహజ వనరులను నంజుకుని తింటున్నారు. ప్రజలకు చెందాల్సిన వాటిని నిరంతరాయంగా నమిలి మింగేస్తున్నారు. నదులను కొల్లగొట్టి నల్లధనాన్ని పోగేసుకుంటున్నారు. తాజాగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని రేవుల నుంచి తమిళనాడుకు గుట్టుగా ఇసుక తరలిపోతున్న వ్యవహారం బట్టబయలైంది. ఈ దందాను నగరి పోలీసులు బట్టబయలు చేశారు. జిల్లాలో మాత్రం చోద్యం చూస్తున్నారు.

● **ఉచితం మాటున అనుచితం:** గత ప్రభుత్వంలో ఇసుక కొరతతో నిర్మాణాలు ఆగిపోయాయి. ఆకలితో అల్లాడుతూ కార్మికులు ఆత్మహత్యలకు ఒడిగట్టే దౌర్భాగ్య పరిస్థితులు రాజ్యమేలాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలు, నిర్మాణదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోంది. ఈ మంచి ఉద్దేశానికి అక్రమార్కులు నిలువునా తూట్లు పొడుస్తున్నారు. కొందరు నేతలు, అధికారులు ఇసుకను అక్రమ ఆదాయ వనరుగా మలుచుకున్నారు. గుట్టుగా పక్క రాష్ట్రానికి అక్రమంగా సరఫరా చేస్తున్నారు. ఇందుకు నదుల్లో యంత్రాలు, తాటి చెట్ల లోతున ఏర్పడిన గుంతలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. జిల్లా అధికారులు స్పందించి ఇసుక తోడేళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

అంచనాకు మించి నిధుల ఎత్తిపోత

ఇంజినీర్లపై పునర్ విచారణకు ఆదేశాలు

పెద్దముడియం మండలంలోని పాలూరు వద్ద భీమగుండం ఎత్తిపోతల పథకం

జమ్మలమడుగు, పెద్దముడియం, న్యూస్‌టుడే: పెద్దముడియం మండలం పాలూరు వద్ద భీమగుండం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. వీటి పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని, బాధ్యులైన ఇంజినీర్లపై విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. ప్రతిగా సదరు ఇంజినీర్లు సమర్పించిన సంజాయిషీలు సంతృప్తికరంగా లేకపోవడంతో మరోమారు విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 14న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ కమిటీ అధికారిగా కడప(రాయలసీమ రీజియన్) క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ కిరణ్ కుమార్‌ను నియమించింది.

● **మూడేళ్లుగా నిరుపయోగం:** పాలూరు వద్ద రూ.41.28 కోట్లతో భీమగుండం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. సమీపంలోని కుందూ నది ఎత్తిపోతల ద్వారా భీమగుండం, భూతమాపురం, ఎ.కంభాలదిన్నె పొలాలకు నీరందించేలా రూపకల్పన చేశారు. ఈ పథకం కింద మొత్తం 3,950 ఎకరాల ఆయకట్టును నిర్దేశించారు. అయితే గత మూడేళ్లుగా చుక్క నీరివ్వకుండా నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో పథకానికి అంచనాకు మించి నిధులు కేటాయించినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటితో పాటు పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అందుకు మొత్తం తొమ్మిది మంది ఇంజినీర్లను బాధ్యులుగా తేల్చారు. దీంతో ఈ ఎత్తిపోతల వ్యవహారం మరోమారు చర్చనీయాంశమైంది.

శ్రావణం.. స్వగృహ భాగ్యం

జిల్లాలో 10,821 ఇళ్ల ప్రారంభానికి కసరత్తు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: లబ్ధిదారుల సొంతింటి కలను నెరవేర్చడంలో గత వైకాపా సర్కారు నిర్లక్ష్యం వహించింది. నిర్దేశిత సమయానికి పూర్తవ్వక పేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణానికి దూరంగా, వంకలు, పొలాలు, శ్మశానాల పక్కన, గుట్టల్లో లే అవుట్లు ఏర్పాటు చేసింది. వీటిల్లో విద్యుత్తు, రహదారులు, తాగునీరు, కాలువలు వంటి కనీస వసతులు కల్పించక చాలా నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇల్లు కట్టుకోకుంటే పట్టాలు లాక్కుంటామని బెదిరించడంతో కొందరు ప్రారంభించి ఆపై ఆపేశారు. ఇలాంటి పరిస్థితిలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇళ్లను వేగంగా పూర్తి చేసేందుకు ఇసుక ఉచితం చేయగా, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 వేలు, రూ.75 వేలు కేటాయించింది.

◆ **త్వరితగతిన పనుల పూర్తికి చర్యలు:** ఈ నెల 25తో శ్రావణ మాసం ప్రారంభమవుతోంది. ఆగస్టు 22 వరకు ఉంటుంది. ఈ మధ్యలో ఎక్కువ మంది శుభకార్యాలు, కొత్తగా ఇళ్లల్లో చేరేందుకు ఆసక్తి చూపుతారు. ఈ నేపథ్యంలో సర్కారు గృహ ప్రవేశాలకు నిర్ణయించింది. శ్రావణంలో సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు చేపట్టింది. నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికి 60 శాతం గృహాలు పూర్తయ్యాయి. మరిన్ని పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళికా ప్రకారం కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా పైకప్పు పూర్తయిన, పైకప్పు దశకు చేరిన వాటిపై దృష్టి సారించారు. త్వరితగతిన పనులు చేపట్టడం ద్వారా 70 నుంచి 80 శాతం లక్ష్యానికి చేరువయ్యే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ విషయమై ఈ విషయమై గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి వేమా రాజరత్నం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఈ నెల 25 నుంచి మొదలయ్యే శ్రావణ మాసంలో పేదల ఇళ్లను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఇంకా తేదీలను ఖరారు చేయలేదని, అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రొద్దుటూరులో నిర్మాణం పూర్తి చేయాల్సిన ఇళ్లు

మంజూరైన గృహాలు	పూర్తయినవి	పైకప్పు స్థాయికి చేరినవి	ఇంకా ప్రారంభించనవి	పునాదుల స్థాయిలో ఉన్నవి	శ్రావణ మాసంలో ప్రారంభ లక్ష్యం
1,01,760	41,654	6,636	6,498	30,298	10,821

లాంగ్‌జంప్‌లో క్రీడాకారిణి... పరుగు పోటీల్లో తలపడుతున్న యువతులు

నువ్వా.. నేనా

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: క్రీడల్లో మహిళా భాగస్వామ్యం మరింత పెంచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా భారత క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అస్మిత లీగ్ పోటీలు నిర్వహిస్తోంది. కడప వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ఇవి బుధవారం సందడిగా సాగాయి. అథ్లెటిక్స్, ఆర్చరీ విభాగాల్లో మొత్తం 140 మంది క్రీడాకారిణులు గెలుపు కోసం పోటీపడ్డారు. విజయాన్ని అందుకునేందుకు నువ్వా నేనా అన్నట్లు తమ ప్రతిభతో ఆద్యంతం తలపడ్డారు.

ఫిర్యాదులొస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల అమలులో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం వీడి పనితీరు మెరుగుపరచుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ ఆదేశించారు. సర్వేయర్లు, వీఆర్వోలు, సచివాలయ అడ్మిన్, వెల్ఫేర్ సెక్రటరీలతో కడప కలెక్టరేట్‌లో ఆమె బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వివిధ సేవలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, సర్వే అధికారి మురళీకృష్ణ, కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

● రీసర్వే, రెవెన్యూ అంశాలపై అదనపు సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి క్షేత్రస్థాయి అధికారులతో దృశ్య మాధ్యమంలో సమీక్షించి దిశానిర్దేశించారు. ఆయనతో పాటు రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పేదలందరికీ ఇల్లు, రీ సర్వే, రెవెన్యూ సమస్యలపై మాట్లాడారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించి సూచనలిచ్చారు.

సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్.. చిత్రంలో జిల్లా అధికారులు

మధ్యవర్తిత్వం కక్షిదారులకు మహదావకాశం

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని, ఇతర న్యాయమూర్తులు

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఇరువర్గాల కక్షిదారులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వమనేది మహదావకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అన్నారు. మధ్యవర్తిత్వంపై తలపెట్టిన వన్ కే ర్యాలీని ఆమె జిల్లా కోర్టు భవనం వద్ద బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఈ విధానంలో ఇరువర్గాల కక్షిదారుల అంగీకారంతో సమస్యను పరిష్కరించి ఒప్పంద పత్రం రూపొందించనున్నట్లు తెలిపారు. ఇందుకు నిర్దిష్టమైన ఆదేశిక నియమాలు ఉండవనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. అనంతరం ర్యాలీ అంబేడ్కర్ కూడలి వరకు కొనసాగింది. కార్యక్రమంలో న్యాయమూర్తులు దీనబాబు, ఎన్.శాంతి, రమేష్‌బాబు, కె.ప్రత్యూష కుమారి, అసిఫా సుల్తానా, భార్గవి, ఈశ్వర్ వెంకటప్రసాద్, విజయలక్ష్మి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యదర్శి, చంద్రవదన, న్యాయవాదులు, లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదుల సంఘ భవనంలో మధ్యవర్తిత్వంపై సీనియర్ జడ్జి బాబా ఫకృద్దీన్ అవగాహన కల్పించారు. హిట్ అండ్ రన్ కేసుల పరిష్కారానికి సంబంధించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో సమీక్షించారు.

కడప మీదుగా ప్రత్యేక రైలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రాబాద్‌ల మధ్య కడప మీదుగా ప్రత్యేక రైలు(07009)ను జులై 31 నుంచి ఆగస్టు 29వ తేదీ వరకు నడపనున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ నెల 31, ఆగస్టు 7, 14, 21, 28(గురువారం రోజున) సికింద్రాబాద్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు ఉంటుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో గురువారం రాత్రి 10 గంటలకు బయలుదేరి ఎర్రగుంట్లకు శుక్రవారం ఉదయం 6.30, కడపకు 7.05, ఒంటిమిట్టకు 7.20, రాజంపేటకు 8 గంటలకు చేరుకుంటుందని వివరించారు. తిరిగి ఆగస్టు 1, 8, 15, 22, 29 తేదీల్లో సాయంత్రం 4.40 గంటలకు తిరుపతిలో రైలు(07010) బయలుదేరి రాజంపేటకు సాయంత్రం 6.05 గంటలకు, ఒంటిమిట్టకు 7.05, కడపకు 7.20, ఎర్రగుంట్లకు రాత్రి 7.50కి చేరుకుంటుందని తెలిపారు.

పద్దు లేక పొద్దు పోని పల్లెలు

◆ పంచాయతీల నిర్వహణకు లేవు పైసలు
◆ ఆర్థిక సంఘం నిధులకు ఎదురుచూపులు

● జిల్లాలో మండలాలు: 35
● పంచాయతీలు: 557
● మొత్తం గ్రామాలు: 1,922

నందనగర్‌లో తాగునీటి మోటారు, ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మురుగు కాలువల శుభ్రానికి సొమ్ముల్లేవు. తాగునీటి పైప్‌లైన్ల మరమ్మతులకు పైసల్లేవు. రహదారులపై ఏర్పడిన చిన్నపాటి గుంతలు పూడ్చడానికి దిక్కులు చూడాల్సిన దుస్థితి. వీధుల్లోని చెత్త తొలగించాలన్నా కాసులకు కటకటే. చివరికి వీధి దీపాలను వెలిగించడం నుంచి కార్మికులకు జీతాలివ్వడం వరకు ఖాళీ అయిన గ్రామ పంచాయతీల గల్లాపెట్టె వెక్కిరిస్తోంది. ఆదాయం పొందే మార్గాల్లేవు. వినియోగించుకునేందుకు ఆర్థిక వనరులు అంతంతే. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం అందించే 15వ ఆర్థిక సంఘం నిధుల పైనే పల్లె పాలకులు ఆశలు పెట్టుకున్నారు. రెండు విడతల్లో విడుదల చేయాల్సి ఉండగా.. గతేడాది ఒక దఫా ఇచ్చారు. రెండోసారి కోసం ఎదురు చూస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్, మే నెలల్లో ఇస్తారను కుంటే ఆ ఊసే లేకపోయింది.

● **భారమవుతున్న సేవలు:** జిల్లాలో గ్రామ సచివాలయాలు మొత్తం 423 ఉన్నాయి. ప్రజలకు వీటి ద్వారానే చాలా వరకు సేవలు అందుతున్నాయి. కొన్నిసార్లు ఆయా సచివాలయాల్లోని కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, స్కానర్లు చెడిపోతే బాగు చేయించేందుకు సొమ్ములుండటం లేదు. గ్రామసభలు, ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహణకూ అదే పరిస్థితి. ఇందు కోసం ఒక్కోచోట నెలకు రూ.6 వేల నుంచి రూ. 8 వేలకు పైగా అవసరం అవుతుంటుంది.

● **మరమ్మతులకు తప్పని వెతలు:** తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చేతి పంపులు 6,722, పీడబ్ల్యూఎస్, ఎంపీడబ్ల్యూ, నేరుగా సరఫరా చేస్తున్న పథకాలు 2,814 పనిచేస్తున్నాయి. మోటార్లు, స్టార్టర్లు తరచూ కాలిపోతున్నాయి. పంపులు దెబ్బతింటున్నాయి. పైపులకు లీకులు ఏర్పడి జీవధార కలుషితమవుతోంది. మరమ్మతులకు వెతలు తప్పడం లేదు.

● **దోమ చావడం లేదు:** వర్షాకాలం ప్రారంభమైంది. మురుగు కాలువల్లో పూడిక తొలగించాలి. దోమలు ఉత్పత్తి ప్రదేశాల్లో నివారణ చర్యలు చేపట్టాలి. బ్లీచింగ్, సున్నం, వేస్ట్ ఆయిల్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ చేయాలంటే ఆర్థిక వనరులు తప్పనిసరి. పల్లె ఖాతా ఖాళీ కావడంతో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కష్టంగా మారి దోమలు ఊళ్ల పైకి దండయాత్ర చేస్తున్నాయి.

● **కార్మికులకూ అందని జీతాలు:** జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గడప నుంచి తడి, పొడి చెత్తను సేకరించాలని లక్ష్యంతో ఘన వ్యర్థాల కేంద్రాలను 536 చోట్ల ఏర్పాటు చేశారు. అన్నిచోట్ల తాగునీరు, విద్యుత్తు, రహదారి వసతుల్లేవు. చాలా గ్రామాల్లో అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి. క్లాప్‌మిత్రలు 976 మంది, కాపలాదారులు(క్లాప్ షెడ్ మిత్రలు) 330 మంది పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.ఆరు వేల చొప్పున వేతనం చెల్లించాలి. సకాలంలో జీతాలు అందక చాలామంది విధులకు హాజరు కావడం లేదు.

(c) eenadu

నేటి నుంచి క్రికెట్ పోటీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-16 పురుషుల మల్టీడే క్రికెట్ పోటీల్లో భాగంగా ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు జరిగే రెండో రౌండ్‌లో కడప- కర్నూలు జట్లు కడప వైఎస్ఆర్ఆర్- ఏసీఏ స్టేడియంలో పోటీ పడనున్నాయి. అదే రోజున కేఎస్ఆర్ఎం మైదానంలో అనంతపురం - నెల్లూరు జట్లు పోటీ పడనున్నాయి.

20న జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపికలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : అండర్-19 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపికలు ఈ నెల 20న పులివెందులలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సింగం భాస్కర్‌రెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్-19 బాల బాలికలతో పాటు సీనియర్స్ విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో విడివిడిగా పోటీలను నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈ నెల 18వ తేదీ సాయంత్రం లోపు పూర్తి చేసుకోవాలని కోరారు.

పుర కార్మికుల సమ్మె ఉద్ధృతం

- అస్తవ్యస్తంగా మారిన తాగునీటి సరఫరా

నగరపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

కడప నగరపాలక, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, ఎలక్ట్రిసిటీ, హార్టీకల్చర్ విభాగాలకు చెందిన సీఐటీయూ అనుబంధ నగరపాలక కార్మిక సంఘం ప్రతినిధులు చేపట్టిన సమ్మె తీవ్ర రూపం దాలుస్తోంది. పారిశుద్ధ్య విభాగానికి చెందిన (సీఐటీయూ) కార్మికులు సమ్మెకు మద్దతు తెలుపుతూ బుధవారం ర్యాలీలో పాల్గొన్నారు. నగరపాలక కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ హాజరై మద్దతు తెలిపారు.

- శనివారం అర్ధరాత్రి నుంచి మొదలైన సమ్మె ప్రభావం తాగునీటి సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. గండివాటర్ వర్క్స్, లింగంపల్లి వాటర్ వర్క్స్, బండికనుమ వాటర్‌వర్క్స్ నుంచి నగరానికి తాగునీటి సరఫరా జరుగుతుంది. ఈ కేంద్రాల్లో పొరుగుసేవల సిబ్బందితోనే ఇప్పటి వరకు పనులు చేయిస్తూ వచ్చారు. వీరు సమ్మెలోకి వెళ్లడంతో సెక్రటరీలు, ఏఈఈలు, కొందరు తాత్కాలిక సిబ్బంది తాగునీటి సరఫరా కేంద్రాల వద్ద నీటిసరఫరాను పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో గండి వాటర్‌వర్క్స్ వద్ద కొందరు కార్మికులు సాంకేతిక సమస్యలను సృష్టించినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడి నుంచి సరఫరా కావాల్సిన నీటిలో భారీ కోత పడినట్లు సమాచారం. నీటి కేంద్రాల నుంచి నగరంలోని ఉపరితల ట్యాంకులకు నీటిని తరలించినా ఇక్కడి నుంచి ఇళ్లకు సరఫరా చేయడం సవాలుగా మారింది. సచివాలయాల వారీగా సెక్రటరీలు, అదనపు సిబ్బంది నీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. సమ్మె చేస్తున్న కార్మికులు క్షేత్రస్థాయిలో నీటిసరఫరాను వివిధ రూపాల్లో అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో నగరంలో నీటిసరఫరా అస్తవ్యస్తంగా మారింది. పరిస్థితిని చక్కదిద్దడానికి ఇంజినీరింగ్ అధికారులు నీటి ట్యాంకర్లను అద్దెకు తీసుకుంటున్నారు.

అధ్వానంగా వీధి దీపాల నిర్వహణ

వీధి దీపాల నిర్వహణ మరింత అధ్వానంగా మారింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులకు భిన్నంగా అన్ని చోట్ల వీధి దీపాలు వెలుగుతున్నాయని అధికారులు చెబుతుండటం గమనార్హం. కార్మికులు సమ్మె మొదలు పెట్టినప్పటి నుంచి కీలక ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. శనివారం అర్ధరాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు వివిధ ప్రాంతాల్లో దీపాలు వెలగలేదు. దీంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో చీకట్లు అలుముకున్నాయి. అత్యవసర సేవలకు అంతరాయం కలిగించరాదని, కార్మికుల సమస్యలను మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళతామని ఎమ్మెల్యే మాధవి కార్మిక సంఘాలతో చర్చలు జరిపారు.

నగరం.. చీకటిమయం ...!

నగరపాలక కార్మికుల సమ్మెతో బుధవారం రాత్రి కడప నగరంలో చీకట్లు అలుముకున్నాయి. బుగ్గవంక వంతెనతో పాటూ ట్రంకు రోడ్డు, మద్రాసురోడ్డు, కో-ఆపరేటివ్ కాలనీ రోడ్డు, దేవునికడప రోడ్డు, బళ్లారి రోడ్డుతో పాటూ ప్రధాన కూడళ్లలోని వీధి దీపాలు వెలగలేదు. ప్రధాన రహదారులతో పాటు సాయిబాబా అనాథ శరణాలయం వీధి, రత్నసభాపతి రోడ్డు, శంకరాపురం, అశోక్‌నగర్, అమ్మవారిశాల వీధి, హనుమప్ప వీధి, నకాశ్, ఖలీల్‌నగర్‌తో పాటు నగరంలోని పలు వీధులు అంధకారంలో చిక్కుకున్నాయి. నగరంలోని 24 వేల వీధి దీపాలను సాయంత్రం ఆన్ చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నా వాస్తవంగా చీకటిపడే సమయానికి ఎక్కడా దీపాలు వెలగడం లేదు. అధికారులు ఆన్ చేసిన దీపాలను సమ్మెలో ఉన్న కార్మికులు ఆఫ్ చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు.

అమ్మభవాని వంతెన వద్ద చీకట్లు

మీ సాయమే.. మా బిడ్డకు ఆయువు!

మంచానికే పరిమితమైన రవితేజ

రామసముద్రం, న్యూస్‌టుడే : పేదరిక కుటుంబం.. తండ్రి అందుడు.. తల్లికి బుద్ధిమాంద్యం.. ఈ క్రమంలో కుమారుడికి వచ్చిన వ్యాధిని నయం చేయించడానికి రూ.లక్షలు ఖర్చు పెట్టారు. అప్పులో కూరుకుపోయారు. శస్త్ర చికిత్స చేయించాల్సి ఉన్నా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆసుపత్రి నుంచి బిడ్డను ఇంటికి తీసుకొచ్చిన దీన స్థితి అన్నమయ్య జిల్లాకు చెందిన దంపతులిది.

- కుమారుడి శస్త్రచికిత్సకు డబ్బుల్లేక సతమతం
- దాతల చేయూతకు తల్లిదండ్రుల వేడుకోలు

★ రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన దొడ్డ ములబిడ్డి శ్రీనివాసులు పుట్టుకతో అందుడు. తల్లి మంగమ్మను తండ్రి వదిలేశాడు. దీంతో స్వగ్రామంలో ఉన్న మంగమ్మ తమ్ముడు వీరి కుటుంబానికి అండగా ఉన్నారు. బెంగళూరులో కూలీ పనులు చేస్తూ వీరికి సహాయసహకారాలు అందిస్తున్నారు. మంగమ్మ కూలీనాలీ చేస్తూ బిడ్డను పోషించారు. కొన్నేళ్ల కిందట రూపతో శ్రీనివాసులుకు వివాహమైంది. రూపకు బుద్ధిమాంద్యం ఏర్పడింది. వారికి లాస్య, రవితేజ సంతానం. వారిలో రవితేజ ఏడాది వయసు నుంచి తలలో ఫ్లూయిడ్ ప్రసరణ నిలిచిపోవడంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించారు. తల నుంచి ఫ్లూయిడ్ ప్రవాహానికి పైపులు అమర్చారు. చికిత్స కోసం రూ.12 లక్షల వరకు అప్పు చేశారు. అక్కడ వైద్యం చేయించే స్తోమత లేక ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో బిడ్డకు ఉన్నట్టుండి ప్రాణాపాయస్థితికి చేరుకోవడంతో తిరుపతిలోని స్విమ్స్‌కు తీసుకెళ్లారు. వారు వేలూరు సీఎంసీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ తక్షణం శస్త్రచికిత్సకు రూ.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని, మొదట రూ.2లక్షల నగదును డిపాజిట్ చేయాలని వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యం అందినా వ్యయప్రయాసలు తట్టుకోలేని తమకు సహాయం అందించే వారు లేరని సహాయం అందకపోతే దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు. డబ్బులు లేకపోవడంతో వారు ఇంటికి వచ్చేశారు. కళ్ల ముందు బిడ్డ పడుతున్న బాధను చూస్తూ.. కుమారుడి చికిత్స కోసం దాతల వైపు ఆశగా వారు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తన బిడ్డకు వైద్యసేవలందించాలని ఆ నిరుపేద తల్లిదండ్రులు కోరుతున్నారు.

చిన్నారి రవితేజతో తల్లిదండ్రులు శ్రీనివాసులు, రూప

దాతలు సంప్రదించాల్సిన నెంబరు : 91549 91003

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కడప

DRK No.31/ 2025

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Kadapa, Rep. by its Manager /Foreman. ...Disputant

Vs

J.Veera Prasad & others ...Opponents

Opponents No. 1, 2 & 3లకు నోటీసు

Opp.1: J. Veera Prasad, S/o J. Bala Veeraiah, 44 years, Business, residing at D.No. 7-296-2, Swamy Nivasa Street, B.Mattam Mandal, Kadapa Dist.,
Opp.2: K.Hari, S/o K.China Venkatesam, 49 yrs, w/as P.G.T. Telugu Teacher, Residing at Q.No.12, B.Mattam Mandal, Kadapa Dist.
Opp.3: A. Venkata Subba Reddy, S/o A.Venkata Ramaiah, aged 48 Yrs, TGT Teacher, Residing at Q.No. 1, B.Mattam Mandal, Kadapa Dist.

కమ్మఖుల్లీ పై మొత్తం రూ 2,92,760/-ల రాబట్టుకొనుటకు దావా వేసినందున మీరు Opponents 1, 2 & 3 అయిన మీరు తేదీ 23/7/2025న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Near Buddha Township నందు హాజరు కావలెను. లేని యెడల మీ గైర్హాజరీలో విచారించి తీర్పు వెలువరించబడును.

By Order of The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Kadapa.

G. Srinivasulu Naidu, A.V. Ramana Advocates for Disputant, Kadapa.

ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డానియల్ ప్రదీప్ పేర్కొన్నారు. కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో బుధవారం సీనియర్ పురుషుల విభాగంలో జిల్లాస్థాయి ఎంపికలు చేపట్టారు. జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. అందులో ప్రతిభ కనబర్చిన 22 మందిని జట్టుకు ఎంపిక చేశారు. డానియల్ ప్రదీప్ మాట్లాడుతూ... జిల్లాలో ఫుట్‌బాల్‌కు మరింత ఆదరణ పెరిగేలా చూస్తామన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడాల్సి ఉంటుందన్నారు. వచ్చే నెలలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంపికల్లో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సుధీర్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిల్‌కుమార్, క్రీడా పాఠశాల శిక్షకుడు హరి, సీనియర్ క్రీడాకారుడు గంగయ్య పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి

విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ, అధికారులు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యుత్తు సమస్యలపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ సూచించారు. బుధవారం పరిశ్రమలవాడ ప్రాంతంలోని సబ్‌స్టేషన్, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన తనిఖీ చేశారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ప్రమాదాలు నివారించేందుకు ఎప్పుడూ పరికరాలను దగ్గరే ఉంచుకోవాలన్నారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందిని సత్కరించి ధ్రువపత్రాలు అందజేశారు. సంస్థలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు కడప పరిధి ఈఈ హరిసేవ్యానాయక్, డీఈలు రామచంద్రారెడ్డి, సుబ్రమణ్యం, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : ఎరువులు, పురుగుమందులు, విత్తన దుకాణాలు, తయారీ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ మల్లికార్జునరావు హెచ్చరించారు. బుధవారం కడప మండలంలోని దుకాణాలు, తయారీ కేంద్రాలను వ్యవసాయశాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కడప జేడీ కార్యాలయ వ్యవసాయాధికారి గోవర్ధన్, కడప మండల వ్యవసాయాధికారి సురేష్‌కుమార్‌రెడ్డి, తదితరులతో కలిసి తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్ నిల్వ, విక్రయం, తదితర వివరాలు నమోదు చేయలేదని, తనిఖీల్లో వ్యత్యాసం గుర్తించి దుకాణాల్లో రూ.32 లక్షల విలువైన పలు రకాల ఉత్పత్తుల విక్రయాలను ఆపేస్తూ ఆదేశించారు.

మైదుకూరు: మైదుకూరు మండలంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయించే దుకాణాలపై బుధవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. జీవీసత్రంలోని శక్తి ట్రేడర్స్, మైదుకూరులోని శ్రీనివాస ట్రేడర్స్, తిరుమల ఆగ్రో ఏజెన్సీస్, వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీల్లో తనిఖీలు నిర్వహించారు. నిల్వలను, రికార్డులను పరిశీలించారు. తనిఖీ చేసిన అధికారులు వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ దినపతి మినహా మిగిలిన మూడు దుకాణాల్లో రూ.24,68,733 విలువ చేసే సరుకు విక్రయాలను నిలుపుదల చేసినట్లు ఏవో బాలగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఆ దుకాణ యజమానులు రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని, పత్రాలు చూపలేదని పేర్కొన్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ మల్లికార్జున, కర్నూలు నుంచి వచ్చిన విజిలెన్స్ ఏడీ సింగు వెంకటేశ్వర్లు, కడప జేడీఏ కార్యాలయ సాంకేతిక విభాగం ఏవో గోవర్ధన్, మైదుకూరు ఏడీఏ కృష్ణమూర్తి, ఏవో బాలగంగాధర్‌రెడ్డి తనిఖీల్లో పాల్గొన్నారు.

11 రోజులుగా కదలని వాహనాలు

జమ్మలమడుగు బైపాస్ రైల్వేస్టేషన్ దారిలో నిలిచిపోయిన భారీ వాహనాలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే : గాలిమరల ఏర్పాటుకు ఉపయోగించే సామగ్రిని ప్రత్యేకమైన భారీ లారీలలో నెల్లూరు నుంచి తాడిపత్రికి తరలిస్తున్నారు. జమ్మలమడుగు రైల్వేస్టేషన్ సమీపాన రహదారిపైనే ఆ లారీలు నిలిచిపోయాయి. వంతెనలు, మలుపుల వద్ద రోడ్డు పనులు జరుగుతుండటంతో సరైన రహదారి మార్గం లేక సుమారు 11 రోజులుగా అక్కడే తిష్ఠవేశాయి. 120 అడుగుల పొడువు ఉన్న ఈ యంత్రాలను ఐదు భారీ వాహనాల్లో తరలిస్తున్నారు. చూడటానికి గూడ్స్ రైలు ఇంజిన్ బోగీల్లాగా కనిపిస్తున్నా.. దగ్గరికి వెళ్లి చూస్తే భారీ వాహనాల్లో పైపులను చూసి వాహనదారులు ఆశ్చర్యంగా చూస్తున్నారు.

తండ్రి మరణం.. ఆగిన తనయుడి హృదయం

సుబ్బరాయుడు వెంకటసుబ్బయ్య (పాత చిత్రాలు)

బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా గోపవరం మండలం కాలువపల్లెలో బుధవారం తండ్రి అంత్యక్రియలు జరిపేందుకు వచ్చిన తనయుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఒకే ఇంట్లో తండ్రీ తనయుడి మృతదేహాల వద్ద కుటుంబీకుల రోదన చూపరులను కంట తడిపెట్టించింది. ఇద్దరు కుమారుల్లో పదేళ్ల కిందట ఒకరు అనారోగ్యంతో మరణిస్తే.. ఇంటికి ఆధారంగా ఉన్న మరో కుమారుడిని విధి గుండెపోటు రూపంలో కబళించింది. కాలువపల్లె గ్రామానికి చెందిన మున్నెల్లి సుబ్బరాయుడు (70) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని తల్లి లక్ష్మమ్మ నెల్లూరులో నివాసం ఉంటున్న కుమారుడు వెంకటసుబ్బయ్య (46)కు చరవాణి ద్వారా సమాచారాన్ని తెలిపింది. బుధవారం అంత్యక్రియలు జరిపేందుకు వెంకటసుబ్బయ్య, భార్య శారద, కుమారుడు సతీశ్‌తో కలిసి వచ్చారు. అతను తన తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక పోయారు. అంత్యక్రియలకు సంబంధించిన వస్తువులను తీసుకొచ్చేందుకు ద్విచక్ర వాహనంలో తమ బంధువుతో బద్వేలుకు వెళ్లారు. వస్తువులను ఆటోలో ఇంటికి పంపి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. బద్వేలు పెద్ద చెరువు కట్ట దగ్గరకు రాగానే వెంకటసుబ్బయ్యకు కళ్లు తిరగడంతో నీళ్లు ముఖంపై చల్లడంతో తేరుకున్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణం చేయడం కష్టమని భావించి వెంకటసుబ్బయ్య ఆటోలో ఇంటికి వచ్చారు. ఇంటి వద్దకు రాగానే ఆటో దిగే సమయంలో గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే తనువు చాలించారు. ఇద్దరి మరణాలు చోటు చేసుకోవడం కుటుంబీకులను కోలుకోలేకుండా చేసింది. ఇంటికి ఆధారంగా ఉన్న భర్త సుబ్బరాయుడు, కుమారుడు వెంకటసుబ్బయ్య మృతుడి లక్ష్మమ్మ జీర్ణించుకోలేక గుండెలవిసేలా విలపించింది. వెంకటసుబ్బయ్య పది రోజుల క్రితమే కువైట్ నుంచి వచ్చారు. అతనికి ఒకే కుమారుడు సతీశ్. బీటెక్ వరకు చదివారు. కుటుంబ బాధ్యతలు నెరవేరక మునుపే ఇద్దరి మరణం ఆ నిరుపేద కుటుంబాన్ని మరింత కష్టాల్లోకి నెట్టేసింది. ఒకే రోజు తండ్రి తనయుల అంత్యక్రియలు చేయడం కుటుంబీకులను, గ్రామస్థులను విషాదంలోకి నెట్టేసింది.

భార్య చేతిలో భర్త హతం

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : అనుమానంతో నిత్యం వేధిస్తున్న భర్తను భార్య హత్య చేసిన సంఘటన మంగళవారం రాత్రి ఎర్రముక్కపల్లెలో చోటు చేసుకుంది. ఒకటో పట్టణ సీఐ రామకృష్ణ వివరాల ప్రకారం.. కడప ఎర్రముక్కపల్లెకు చెందిన సుబ్బరాయుడు (32)కు పదేళ్ల కిందట తన అక్క కుమార్తె హరితతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. సుబ్బరాయుడు గ్రానైట్స్ వ్యాపారం చేసేవారు. భార్యపై అనుమానంతో ప్రతి రోజు మద్యం తాగొచ్చి ఆమెను హింసించేవారు. దీంతో తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరిగేవి. మంగళవారం రాత్రి సుబ్బరాయుడు అతిగా మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో వాగ్వాదానికి దిగారు. అదే సమయంలో హరిత తమ్ముడు హరికృష్ణ అక్కడికి వచ్చారు. ముగ్గురి మధ్య మాటామాటా పెరిగింది. హరిత తన భర్తను బయటకు నెట్టగా గోడకు తల బలంగా తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. హరిత, ఆమె తమ్ముడు హరికృష్ణపై హత్యకేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

పోలీసుల అదుపులో గొలుసు దొంగలు

కడప, నేరవార్తలు : ఉమ్మడి కడప జిల్లాలో ఇటీవల జరిగిన పలు గొలుసు చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంతో పాటు సీసీఎస్ పోలీసులు నిఘా ఉంచారు. నిఘాలో భాగంగా పోలీసులు ఇటీవల అయిదుగురు గొలుసు దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారిని రహస్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి కడప జిల్లాలో ఇటీవల సుమారు 10 నుంచి 15 వరకు గొలుసు చోరీలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా వీరు గొలుసు చోరీలకు పాల్పడినట్లు తెలుస్తోంది. వారి నుంచి బంగారు గొలుసులు రికవరీ చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. గొలుసు దొంగలను పోలీసులు వెంట పెట్టుకుని ఎక్కడెక్కడ చోరీలు చేశారనే వివరాలను రాబడుతున్నారు. చోరీ చేసిన గొలుసులను ఎక్కడెక్కడ విక్రయించారనే వివరాలను ఆరా తీస్తున్నారు. అయిదుగురిలో ఓ మహిళా దొంగ ఉండడం విశేషం. ఇటీవల కాలంలో రిమ్స్ పరిధిలో రెండు గొలుసు చోరీలు.. వల్లూరు మండల పరిధిలో రెండు చోరీలు జరిగాయి. ప్రత్యేక పోలీసు బృందం ఎట్టకేలకు గొలుసు దొంగలను పట్టుకున్నారు. వారి నుంచి ఎంత మేర రికవరీ చేస్తారో వేచి చూడాలి.

పెన్నానదిలో గొర్రెల కాపరి గల్లంతు

నరేష్ (పాత చిత్రం)

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని సోమశిల ముంపు గ్రామం కుడమలూరు మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలోని పెన్నానదిలోకి దిగిన దవంతరంపల్లికి చెందిన గొర్రెల కాపరి తోడేటి నరేష్ (29) బుధవారం గల్లంతయ్యారు. గొర్రెలకు మేత కోసం సోమశిల ముంపు గ్రామాలకు సోమవారం ఇంటి నుంచి వెళ్లారు. ఆయనతో పాటు గంగపేరూరుకు చెందిన మల్లి ఉన్నారు. పెన్నా నదిలో స్నానం చేసేందుకు వెళ్లిన నరేష్ ఎంతసేపటికీ తిరిగి రాలేదని మల్లి గుర్తించి ఒంటిమిట్ట సీఐ బాబుకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నరేష్ కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. చీకటి పడటంతో బంధువులు, పోలీసులు అక్కడి నుంచి వచ్చేశారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT KADAPA

DRK NO. 20 / 2025

M/s. Sri Sai Anjana Chit Funds Rayalaseema Pvt Ltd, Rajampeta Branch, Rep by its Legal Officer ... DISPUTANT

VERSUS

Mr. Boreddy Nagendra & Others ... OPPONENTS

To: NOTICE

Opp-1: Mr. Boreddy Nagendra, S/o. Lakshumaiah, aged about 34 Years, Resident at D.No. 37/1040-3, Nehru Nagar, Chinna Chowk, Cuddapah-516002, Andhra Pradesh.
Opp-3: Mr. Rajula Gangari Lakshmi Prasad Reddy, S/o. Ramireddy, aged about 44 Years, Resident at D.No. 58/384-22-3, SBI Colony, Akkapalli, Vidya Nagar, Cuddapah-516003, Andhra Pradesh.
Opp-4: Mr. Ponnapati Daniel Kennedy, S/o. Sundar Raju, aged about 50 Years, Resident at D.No. 3/1430, Rajareddy, Sion Puram, Cuddapah-516001, Andhra Pradesh.
Opp-5: Mr. Chittigari Mallikarjuna Rao, S/o. Sathyanarayana, aged about 38 years, Resident at D.No. 1-41, Dammanapalle, Cuddapah-516193, Andhra Pradesh.
Opp-6: Mr.Layam Venkata Prasad, S/o. Venkataiah, aged about 41 Years, Resident at D.No. 7-82, Thambavari Street, Porumamilla, Cuddapah-516193, Andhra Pradesh.
Opp-7: Mrs. Kanneleru Asha Jyothi, W/o. Pernapati Sankara Chari, aged about 44 years, Resident at D.No. 31/11-94-1-10-6, Vidyuth Nagar, Chinna Chowk, Cuddapah-516002, Andhra Pradesh.
Opp-8: Mr. Patchineella Kesavaiah, S/o. Chennaiah, aged about 54 Years, Resident at D.No. 3-102, Thottigari Palli, Chennampalle, Cuddapah-516502, Andhra Pradesh.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 9,16,740/- against you, you are hereby summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on 23-07-2025 at O/o. District Registrar Registration & Stamps Dept., Beside Gowtham Budda Town Ship, KADAPA At 11.00 A.M in the forenoon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS KADAPA

అశ్రునయనాల మధ్య విద్యార్థిని అంత్యక్రియలు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : గండికోటలో హత్య గురైన ఇంటర్మీడియట్ విద్యార్థిని అంత్యక్రియలను బుధవారం స్వగ్రామం హనుమనగుత్తిలో అశ్రునయలనాల మధ్య నిర్వహించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధిక సంఖ్యలో బంధువులు హాజరయ్యారు. కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటిపర్యంతమై విలపించారు. మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల నారాయణరెడ్డి గ్రామంలో పర్యటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అస్మిత లీగ్‌కు విశేష స్పందన

మాట్లాడుతున్న డీఈవో షంషుద్దీన్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : వైఎస్సార్ క్రీడా పాఠశాలలో బుధవారం నిర్వహించిన అస్మిత లీగ్ టోర్నమెంట్‌కు విశేష స్పందన లభించింది. అథ్లెటిక్స్, ఆర్చరీ విభాగాల్లో పాల్గొనేందుకు 140 మంది మహిళా క్రీడాకారిణులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో షంషుద్దీన్ మాట్లాడుతూ... మహిళలు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. అత్యున్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో క్రీడాకారిణుల భాగస్వామ్యం మెరుగవడం కోసం భారత క్రీడాప్రాధికార సంస్థ అస్మిత లీగ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి జగన్నాథరెడ్డి మాట్లాడుతూ... ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఎక్సలెన్స్ వారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో 72 మంది, ఆర్చరీ విభాగంలో 68 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారన్నారు. క్రీడల్లో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 17న వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో మహిళా క్రీడాకారిణులకు పోటీలు నిర్వహించనున్నామన్నారు. అనంతరం అథ్లెటిక్స్, ఆర్చరీ విభాగాల్లో పతకాలు సాధించిన వారికి అతిథులు పతకాలు, బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హై పెర్ఫార్మన్స్ మేనేజరు శ్రీనివాసరావు, క్రీడా పాఠశాల శిక్షకులు, ఖేలో ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు కంది విత్తనాల పంపిణీ

కంది విత్తనాలు అందిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

వేంపల్లె, వేముల, న్యూస్‌టుడే : అన్నదాతలు పంటల సాగులో వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటిస్తే అధిక దిగుబడి సాధించొచ్చని జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ సూచించారు. వేంపల్లెలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలపై అవగాహన కల్పించారు. అనంతరం వేములలోని దుగ్గన్నగారి పల్లెలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి, ఏవో ఓబులేసు, ఏఈవో సురేష్, సర్పంచి చెన్నారెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలతో కేసు నమోదు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే : కడప పెద్దదర్గా గురువు ఆరిఫుల్లాను అవమానపరిచేలా మాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తిరుపతి తూర్పు పోలీసులు బుధవారం తెలిపారు. అనంతపురం జిల్లా రామ్‌నగర్‌కు చెందిన షకీల్ షఫీ.. పెద్దదర్గా గురువును కొన్నిరోజుల కిందట అవమానపరిచేలా మాట్లాడారు. దీనిపై ఆయన శిష్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయకపోవడంతో తిరుపతికి చెందిన చాంద్‌బాషా స్థానిక కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ఉత్తర్వుల మేరకు తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వై.యస్.ఆర్. కడప జిల్లా

క్రమ సంఖ్య : Rc.No.02/C4/EGS/7 Registers/2025 తేదీ : 17.07.2025

పత్రికా ప్రకటన

MGNREGS నిధులతో డ్వామా నందు 4 రిజిస్టర్స్, మస్టర్లు, ఎం.బుక్కులు మరియు ఇతరముల ముద్రణ మరియు సరఫరాకు టెండర్లు కోరడమైనది. పూర్తి వివరములు టెండరు డాక్యుమెంట్ నందు పొందుపరచడమైనది. 31.07.2025వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను. అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు టెండర్లు ఖరారు చేయబడును. Project Director, DWMA, YSR Kadapa District వారి పేరు మీద రూ.5,000/-ల డి.డి.ని తీసుకొని 17.07.2025 నుండి 31.07.2025వ తేదీల మధ్య కార్యాలయపు పని రోజులలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల లోపు సమర్పించి టెండరు ఫారమును పొందగలరు. E.M.D. రూ.2,00,000/-లుగా నిర్ణయించడమైనది. ఇతర వివరాల కొరకు 9959442414 మరియు 7702071151 నెంబర్లకు సంప్రదించగలరు.

సం/- అదితి సింగ్,
సంయుక్త కలెక్టరు/చైర్మెన్-డిపిసి, వై.యస్.ఆర్. కడప జిల్లా.

శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం

గండిక్షేత్రము, మారెళ్ళమడక (గ్రా), చక్రాయపేట (మం), వై.యస్.ఆర్. కడప జిల్లా.
Ph : 9676661801, E-mail : aceosrigandiveeranjaneyaswamy@gmail.com

"నాల్గవ పర్యాయము" 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలము ప్రకటన

వై.యస్.ఆర్. కడప జిల్లా, చక్రాయపేట మండలం, గండి క్షేత్రము నందు వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన దేవస్థాన ఆవరణములో టోల్‌గేట్ వసూలు చేసుకొను హక్కు కాలపరిమితి 01.08.2025 నుండి 31.07.2026 వరకు లీజుకు ఇచ్చుటకు మరియు శ్రావణమాస ఉత్సవములు-2025కు సంబంధించి ప్రత్యేక పూల అలంకరణ చేయు హక్కుల ఇ-టెండరు, సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము "నాల్గవ పర్యాయము" 23.07.2025వ తేదీన బుధవారం ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించబడును. మరిన్ని వివరములు www.apeprocurement.gov.in (or) https://tender.apeprocurement.gov.in ద్వారా తెలుసుకొనవచ్చును.

చైర్మెన్ మరియు పాలకమండలి సభ్యులు

సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

చెరువులకు నీరందించాలని డిమాండ్

మాట్లాడుతున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

పులివెందుల: పొలాలు ఎండిపోతున్నాయని ఆయకట్టు చెరువులకు నీరు వదలాలని రైతులు నీటి పారుదల శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా నీరు వదలడం లేదని, తక్షణమే నీరు వదిలి రైతులను ఆదుకోవాలని ఎంపీ అవినాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పులివెందులలోని మినీ సచివాలయానికి వెళ్లిన ఆయన ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపారు. సీబీఆర్, గండికోట, పైడిపాళెం ప్రాజెక్టుల్లో నీరు పుష్కలంగా ఉన్నా లింగాల బ్రాంచి కాలువ, గండికోట ఎత్తిపోతల పథకం, పులివెందుల బ్రాంచి కెనాల్ పథకాల ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టు చెరువులకు నీరు వదలడం లేదన్నారు. దీంతో ఉద్యానపంటలపై ఆధారపడిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి చెరువులకు నీరు వదలాలని డిమాండ్ చేశారు.

చిత్తశుద్ధితో రైతులను ఆదుకుంటున్నాం

మాట్లాడుతున్న జోగిరెడ్డి, నాయకులు

పులివెందుల: వైకాపా పాలనలో పంప్‌హౌస్‌ల నిర్వహణకు కనీసం నిధులు కేటాయించలేదని తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ జోగిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఎంపీ అవినాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పంప్ హౌస్‌ల నిర్వహణకు రూ.కోటి మంజూరు చేసిందని, ఇంకా అవసరమైతే మంజూరు చేస్తారన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని పంప్ హౌస్‌లన్నీ పని చేస్తున్నాయన్నారు. ఇటీవల యర్రబల్లె, భూమయ్యగారిపల్లె పంప్ హౌస్‌ల ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురయ్యాయని వాటిని త్వరగా బాగు చేయించి నీటిని అందిస్తామన్నారు. గత వైకాపా హయాంలో పంప్‌హౌస్‌ల నిర్వహణకు బడ్జెట్‌లో కేవలం రూ.10వేలు మాత్రమే కేటాయించారన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆధునాతన సాంకేతికతతో తపాలా సేవలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : తపాలా శాఖ ఆధునికీకరణలో భాగంగా 451 తపాలా కార్యాలయాల్లో ఆధునాతన సాంకేతిక 2.0 విధానాన్ని ఈ నెల 22 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేశ్ తెలిపారు. కడప పోస్టల్ డివిజన్‌లోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన విధానంతో తపాలా సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయన్నారు. జులై 22 నుంచి అన్ని తపాలా కార్యాలయంలో ఆధునాతన సేవలు ప్రారంభమవుతాయన్నారు.

EENADU e Classifieds

JOBS

పల్లా హాస్పిటల్, 7రోడ్స్ సర్కిల్, కడప నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ & C-ARM టెక్నీషియన్స్ కావలెను. Cont: 9849040153.

CORE - NGO, HIV Prevention Program పీలేరులో పనిచేయుటకు ORW & M&E cum Accountantగా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Qua: Inter & B.Com. Salary: 12000 & 16000. Cont: ✆ 91103 97179.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

సంతకం చేస్తున్న హరినాథ్, పక్కన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

అగ్రహారం సొసైటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

ఖాజీపేట, న్యూస్‌టుడే : మండలంలో అగ్రహారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా హరినాథ్‌రెడ్డి బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు ఎమ్మెలే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాధ్యతలు చేపట్టిన హరినాథ్‌రెడ్డి, సొసైటీ సభ్యులు నాగేశ్వరుడు, ఓబులరెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఎంపీడీఓ దివిజ సంపతి, సొసైటీ అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకే జన సేవాదళ్

శిక్షణ శిబిరంలో పాల్గొన్న సీపీఐ నాయకులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : సుదీర్ఘకాలంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చండ్ర రాజేశ్వరరావు ప్రజా సేవ కోసం జనసేవా దళ్‌ను స్థాపించారని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బద్వేలులోని రాధాకృష్ణ కల్యాణ మండపంలో జన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బద్వేలులో సీపీఐ జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తుపాను, భూకంపాలు సంభవించినప్పుడు జనసేవాదళ్ ముందుండి సేవలందిస్తుందన్నారు.

మధ్యవర్తిత్వం.. శాంతియుత పరిష్కారం

మైదుకూరులో నిర్వహించిన వన్‌కే వాక్‌లో జడ్జి ఖాజామొయినుద్దీన్, న్యాయవాదులు

బద్వేలులో న్యాయమూర్తులు పద్మశ్రీ, సరిత, ముఖేష్‌కుమార్, న్యాయవాదులు

ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు, జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం అనేది న్యాయ వ్యవస్థలో ఒక శాంతియుత పరిష్కార మార్గమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించేందుకు బుధవారం ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసులతో కలిసి వన్‌కే వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.సత్యకుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రతిభ, మైదుకూరులో జూనియర్ సివిల్ జడ్జి ఖాజామొయినుద్దీన్, బద్వేలులో న్యాయమూర్తులు పద్మశ్రీ, సరిత, ముఖేష్‌కుమార్, జమ్మలమడుగులో జూనియర్ సివిల్ జడ్జి భార్గవి మాట్లాడారు. న్యాయపరమైన వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీమార్గం రాజమార్గం, లోక్‌అదాలత్‌ను సంప్రదించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం పొందాలని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మధ్యవర్తి తన నైపుణ్యంతో కక్షిదారుల సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పించే ప్రత్యేక ప్రక్రియ అన్నారు.

ప్రొద్దుటూరు నేరవార్తలు : వన్‌కే వాక్‌లో రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.సత్యకుమారి, న్యాయవాదులు

జమ్మలమడుగులో జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, న్యాయవాదులు, పోలీసులు తదితరులు

ఓటీపీ చెప్పొద్దు.. సైబర్ వలలో పడొద్దు

● అనవసర యాప్‌లతో తస్మాత్ జాగ్రత్త ● 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే : సైబర్ నేరాల వలలో పడి విద్యార్థులు నష్టపోవద్దని పట్టణ ఎస్‌ఐ సత్యనారాయణ సూచించారు. మంగళవారం బద్వేలు శ్రీరామపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో 'సైబర్ నేరాలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు'పై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అందరూ ఆండ్రాయిడ్ చరవాణుల వినియోగం పెరిగిందన్నారు. సైబర్ నేరాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఈ నేరాల బారినపడి పోలీసు స్టేషన్లకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో బద్వేలులో ఈ తరహా కేసులు నాలుగు వచ్చాయన్నారు. చదువుకున్న వారి కంటే చదువుకోని వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైబర్ నేరగాళ్ల వలలో పడి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎక్కువగా యువత, విద్యార్థులు చరవాణిలో వచ్చే లింక్‌లకు ఆకర్షితులై సంభాషించడం, వివరాలు వెల్లడించడం ద్వారా బ్యాంకు ఖాతా వివరాలు అవతలి వారికి వెళ్లి నగదు మాయం చేయడం జరిగిన ఉదంతాలు ఉన్నాయన్నారు. వివిధ రకాల యాప్‌లు వచ్చాయన్నారు. ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు, మంచి ఆకర్షణీయమైన జీతం, రుణాలు ఇస్తామని ఆకర్షించే సైబర్‌నేరగాళ్లు వల విసురుతున్నారు. మీరు ఏమాత్రం ఓటీపీ చెప్పారో ఖాతాలో నగదు ఎంత ఉంటే అంతా పోతుందన్నారు. షాపింగ్ వెళ్లినప్పుడు ఏటీఎం కార్డులను వినియోగించే సమయంలో అప్రమత్తతో ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరగక మునుపే పోలీసులు సూచనలు పాటించి జాగ్రత్తలను పాటించడం క్షేమమన్నారు. ఎవరైనా మిమ్మల్ని మోసగిస్తున్నట్లు అనుమానం ఉంటే సమీపంలోని పోలీసుస్టేషన్లకు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. ఫొటో మార్ఫింగ్ చేసి విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు కూడా తమ దృష్టికి వచ్చాయన్నారు. ఫేస్ బుక్‌లో మీరు వెళ్లిన ప్రదేశాలను పోస్టు చేయడం ద్వారా ఇంట్లో లేరన్న విషయం గుర్తించి, చోరులు వెళ్లి దొంగతనాలు చేసిన సందర్భాలూ ఉన్నాయన్నారు. కళాశాల ఏవో వెంకటసాయికృష్ణ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్‌సీసీ కోఆర్డినేటర్ బాల ఓబులేశు పాల్గొని ప్రసంగించారు.

మాట్లాడుతున్న పట్టణ ఎస్ఐ సత్యనారాయణ, పక్కన కళాశాల పరిపాలనాధికారి వెంకటసాయికృష్ణ , ఎన్సీసీ కోఆర్డినేటర్ బాలఓబులేశు

హాజరైన డిగ్రీ విద్యార్థులు

అందరికీ తెలియజేస్తా..

ఆండ్రాయిడ్ చరవాణి వినియోగిస్తున్న వారందరూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడే ప్రమాదం ఉంది. అందరూ జాగ్రత్తలు పాటించాలి. సదస్సులో తెలుసుకున్న విషయాలను స్నేహితులతోపాటు, ఇరుగు పొరుగు వారికి తెలియజేస్తాను. - **పెంచలనరసింహ, డిగ్రీ విద్యార్థి, బద్వేలు**

జాగ్రత్తలు పాటించాలి

ఆండ్రాయిడ్ చరవాణి వినియోగించే వారు అనవసరమైన యాప్‌ల జోలికి వెళ్లరాదు. రోజూ పత్రికల్లో, టీవీల్లో సైబర్ నేరగాళ్ల బారిన పడి నష్టపోయిన వారి పరిస్థితి చూస్తున్నాం. వీటిని దృష్టిలో ఉంచుకుని అందరూ జాగ్రత్తగా ఉండాలి. సదస్సులో చాలా విషయాలు తెలిశాయి. - **సుజాత, డిగ్రీ విద్యార్థిని, బద్వేలు**

బస్సుల నిలుపుదలతో ట్రాఫిక్ సమస్య

పాత బస్టాండు సమీపంలో ప్రధాన రోడ్డుపై నిలిపిన బస్సులతో బారులుతీరిన వాహనాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే : స్థానిక పాత బస్టాండు సమీపంలోని ప్రధాన రోడ్డుపై ఆర్టీసీ బస్సులు నిలుపుదలతో తరచూ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. ప్రొద్దుటూరు మీదుగా కడప, మైదుకూరు, వేంపల్లె, తాడిపత్రి, పులివెందుల, ఎర్రగుంట్ల తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బస్సు డ్రైవర్ల నిర్వాకంతో పాత బస్టాండులోకి వెళ్లడం లేదు. దీంతో ప్రధాన రోడ్డుపైనే ఒకేసారి నాలుగైదు బస్సులు నిలిపేయడంతో ప్రయాణికులు దిగేవరకు వేచిచూడటంతో వెనకవైపు పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు నిలిచిపోయి.. ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. మరోవైపు ఇష్టానురీతిలో డ్రైవర్లు తమ ఆటోలను అడ్డుపెట్టడంతో యువతులు, మహిళలు కిందకుదిగి నడిచి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులతోపాటు ఆటో డ్రైవర్ల పనితీరుకు ప్రజలు విసిగిపోతున్నారు. పాత బస్టాండులోకి వెళ్లి ప్రయాణికులు దిగిపోయేలా ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని సీనియరు సిటిజన్లు కోరుతున్నారు.

'పాఠశాలలో రాజకీయాలు చేస్తే సహించం'

మైదుకూరు, న్యూస్‌టుడే : పాఠశాలలో రాజకీయాలు చేస్తే సహించేదిలేదని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు మండలం వనిపెంట బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని హెచ్చరించారు. బుధవారం పాఠశాల చేరుకున్న ఎమ్మెల్యే ప్రిన్సిపల్ నిర్మలతో కలిసి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. కస్తూర్బా విద్యాలయాల్లో ఉపాధ్యాయులు ఎంతో చక్కగా పని చేస్తున్నారని, వనిపెంట బాలికల పాఠశాలలో సమస్యలు ఎందుకు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పాఠశాల కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీతో ఇప్పటికే చర్చించానని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం దొరకడమే కష్టమని, విధులు విస్మరించి రాజకీయాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఉద్యోగం ఉన్నంత వరకే సమాజంలో కుటుంబంలో గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ఏదేని సమస్య వస్తే తన దృష్టికి తేవాలని ఎవరో చెప్పిన మాటలు వింటే నష్టపోతారని తెలిపారు.

స్మృతివనానికి స్థలం కేటాయింపుపై హర్షం

బద్వేలులో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి 6.80 ఎకరాల స్థలం కేటాయించి, అందుకు సంబంధించిన పత్రాలను ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డి. రాజేష్‌కు అప్పగించడం సంతోషకరమని ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం బద్వేలులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులందరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పి.వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు కేవీ సుబ్బారావు, పీవీఎన్ ప్రసాద్, సురేశ్, నాగరాజ, వెంకటసుబ్బయ్య, పత్తిరాజా, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మైదుకూరు, న్యూస్‌టుడే : స్థానిక 220 కేవీ విద్యుత్తు ఉప కేంద్రంలో చేపట్టే మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 11 నుంచి 1 గంట వరకు మైదుకూరు, తెలుగుగంగకాలనీ విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామభద్రయ్య తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్తు వినియోగదారులు గుర్తించి తమకు సహకరించాలని కోరారు.

ఆగస్టు 6న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే : శ్రీమాతా గోవిందమాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వాముల వారి మాస కల్యాణ మహోత్సవాల గోడపత్రాలను బుధవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, మఠం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ విడుదల చేశారు. విష్ణు స్వరూపుడైన వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆగస్టు 6న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు దాతల చేయూత

కలసపాడు, న్యూస్‌టుడే : మండలంలోని తెల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం దాతలు దేవసాని మోహన్‌రెడ్డి, బొంతా రమణయ్యలు రూ.25 వేలతో విద్యార్థులకు మూడు సైకిళ్లు, ఆట వస్తువులు కొనుగోలు చేసి అందజేశారు. ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రసాదరెడ్డి దాతల సేవలను కొనియాడారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నూతన గదులను ప్రారంభిస్తున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

దువ్వూరు, న్యూస్‌టుడే : దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.37 లక్షలతో కొత్తగా నిర్మించిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ గదులను బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు ఆశీర్వాదం, శ్రీనివాసులు, ఎస్.నాగరాజు, పి.వెంకటసుబ్బయ్య, వెంకటరమణయ్య యాదవ్ పాల్గొన్నారు.

దువ్వూరు : క్రిష్ణంపల్లె ఎంపీటీసీ మాజీ సభ్యుడు, తెదేపా నాయకుడు శీలం వెంకటేశ్వర రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించి వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటరమణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వో ప్లాంట్, బస్సు షెల్టర్ ప్రారంభం

ఖాజీపేట : స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్‌వో ప్లాంట్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజీపేట : పుల్లూరులో ఏర్పాటు చేసిన నూతన బస్సు షెల్టర్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం తెదేపా నాయకుడు ప్రతాప్‌రెడ్డి తన సొంత నిధులతో నంద్యాల సుబ్బయ్య సహకారంతో బస్ షెల్టర్‌ను నిర్మించడంతో వారిని ఎమ్మెల్యే అభినందించారు.

60 టన్నుల యూరియా మంజూరు

దువ్వూరు, : దువ్వూరు రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మండలంలో యూరియా కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే జేడీఏకు ఫోన్ చేసి అదనంగా 60 టన్నుల యూరియాను బుధవారం మంజూరు చేసినట్లు ఏఓ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

కలసపాడు, న్యూస్‌టుడే : కలసపాడులోని యువకుడు ప్రసన్నకుమార్ (35) బుధవారం విషరసాయనం తాగి పోలీసుస్టేషన్ గేటు వద్ద అపస్మారక స్థితిలో పడిపోయాడు. పోలీసులు గుర్తించి వెంటనే 108 వాహనంలో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వేధింపుల కేసులో మూడేళ్ల జైలు

ఎర్రగుంట్ల : పట్టణంలోని వినాయకనగర్‌కు చెందిన బద్వేల్ ఓబుళరెడ్డికి ఎస్టీ, ఎస్సీ, అదనపు జిల్లా కోర్టు రూ.1000 జరిమానా, మూడేళ్ల సాధారణ జైలు శిక్ష విధించినట్లు బుధవారం ఎర్రగుంట్ల సీఐ నరేశ్‌బాబు తెలిపారు. జూన్ 5న పట్టణంలోని మైలవరం కెనాల్ కార్యాలయ సమీపంలో వినాయనగర్‌కు చెందిన అంకిరెడ్డిపల్లె రామదాసును క్రికెట్ బ్యాట్‌తో కొట్టి, బెదిరించి కులం పేరుతో అవమానం చేశారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదైంది. ఈ కేసులో కోర్టు అతనికి శిక్ష విధించినట్లు తెలిపారు.

అక్కాచెల్లెళ్ల అదృశ్యం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని ముస్లిం కోట వీధికి చెంది అక్కాచెల్లెలు అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. ముస్లింకోట వీధికి చెందిన లక్ష్మీవనజ (28)కు వివాహమైంది. ఆమె చెల్లెలు శ్రావణి (18) ఇద్దరూ ఈ నెల 14న అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయారని తల్లి ధనలక్ష్మి ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్ల వద్ద ఎంత వెతికినా వీరి ఆచూకీ కనిపించలేదని ఫిర్యాదు చేసిందని ఎస్ఐ చెప్పారు.

బియ్యం బస్తాలతో ఉడాయింపు

మైదుకూరు, న్యూస్‌టుడే : బియ్యం కొంటామని ఇంటి వద్దకు వచ్చి బియ్యం బస్తాలతో ఉడాయించిన ఘటన బుధవారం మైదుకూరులో చోటుచేసుకుంది. పాతూరులో నివాసం ఉంటున్న మహిళ ఇంటి వద్దకు వచ్చిన ఇద్దరు చౌకబియ్యం కొనుగోలు చేస్తామని చెప్పడంతో దాదాపు 70 కిలోలు ఇచ్చారు. బియ్యం నింపిన బస్తాలను ద్విచక్ర వాహనంపై పెట్టుకుని పక్కనే ఉన్న ఆటోలో వేసి వేస్తామని చెప్పి ఉడాయించారు.

బద్వేలు పురపాలక కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రొద్దుటూరు: సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం

ప్రొద్దుటూరు, బద్వేలులో బుధవారం మున్సిపల్ కార్మికులు సమ్మె చేపట్టారు. మున్సిపల్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు సంబంధించిన జీవోలను ఇంతవరకు జారీ చేయలేదని నాయకులు మండిపడ్డారు. కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

— న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు, బద్వేలు

చాపాడు మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక

చాపాడు : చాపాడు మండల పరిషత్ నూతన ఉపాధ్యక్షుడిగా శ్రీయపురెడ్డి బాలనరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలో తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. చియ్యపాడు-1 ఎంపీటీసీ సభ్యుడైన బాలనరసింహారెడ్డిని ఎంపీపీ లక్షుమయ్య ప్రతిపాదించగా, చియ్యపాడు-2 ఎంపీటీసీ సభ్యుడు సుబ్బరామిరెడ్డి బలపరిచారు. దీంతో ఆయన ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

✦ సీతారామపురం ఉపసర్పంచి గుర్రప్ప రాజీనామా చేయగా ఆ స్థానానికి భూమిరెడ్డి లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి, కక్షిదారులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
J.K.చారి, M.A., LL.M.,
అడ్వకేట్ & లీగల్ మీడియేటర్
Opp: RTC బస్టాండ్, కడప రోడ్డు, మైదుకూరు.
Cell : 9701967699, 9440955927

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి తోడ్పడుచున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు లా డే శుభాకాంక్షలు.
E.V.సుధాకర్‌రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి దోహదపడుతున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు లా డే శుభాకాంక్షలు.
బందేల ఓబులేసు, B.A., B.L.,
అడ్వకేట్
Additional Public Prosecutor,
Sessions Judge Court,
Proddatur.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి దోహదపడుతున్న న్యాయమూర్తులకు మరియు న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
ఎ.మస్తానయ్య, అడ్వకేట్,
ప్రొద్దుటూరు, సెల్ : 9866927119

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి తోడ్పడుచున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
A.V.రమణ, B.Sc., LL.B.,
అడ్వకేట్, మైదుకూరు.
Cell: 9000030103

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ధర్మాన్ని రక్షించి - అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి దోహదపడుతున్న తోటి న్యాయవాదులు అందరికీ అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
వై.సూర్యపెద్దిరాజు యాదవ్, B.A, LL.M.,
టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్
వద్దిరాల గ్రామం, మైలవరం (మం).
Cell : 9704522907

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
సత్యమేవ జయతే
ధర్మాన్ని రక్షించి అధర్మాన్ని శిక్షించి సమాజ శాంతికి తోడ్పడుచున్న న్యాయమూర్తులకు, మరియు న్యాయవాదులందరికీ అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
నంద్యాల శివచంద్రారెడ్డి, B.A., B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు, Cell : 9848224949.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదనే సూత్రము న్యాయవ్యవస్థకు పునాది. తోటి న్యాయవాదులందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
పల్లా బాలుగ్రం, B.Sc, LL.B.,
అడ్వకేట్
జమ్మలమడుగు, Cell : 7013489167

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి, కక్షిదారులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
కామనూరు శ్రీనివాసులు B.Sc., LL.B.,
అడ్వకేట్ & నోటరీ,
హిందూ ఐక్యవేదిక కన్వీనర్, మైదుకూరు.
T.బాబయ్య
అడ్వకేట్, మైదుకూరు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
స్నేహశీలి, ఆత్మీయులు, మా గురువు శ్రీ సి.గుర్రప్ప గారికి మరియు తోటి న్యాయవాదులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ సి.గుర్రప్ప, అడ్వకేట్
Ex. Asst. Govt. Pleader,
టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, ప్రొద్దుటూరు.
జి.భరత్‌సింహారెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.
జి.దివాకర్ రాయల్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
చట్టపరిధిని అతిక్రమించు అపరాధుల పట్ల సింహాలై, నిరపరాధుల పట్ల న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
దాసరి బాబు, B.Com., LL.B.,
అడ్వకేట్, మైదుకూరు.
దాసరి దినేష్‌బాబు
అడ్వకేట్, మైదుకూరు.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
సత్యమేవ జయతే
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి, కక్షిదారులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
సోమేసుల శివప్రసాద్
అడ్వకేట్, దువ్వూరు.
Cell : 9966466377.
సోమేసుల యశ్వంత్ రాయల్, అడ్వకేట్
S/o సోమేసుల శివప్రసాద్, దువ్వూరు.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి, కక్షిదారులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
G.బాలవెంకటయ్య, B.A., B.L.,
మైదుకూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్,
మైదుకూరు, Cell : 9989235235.

(c) eenadu

కడప

•కడప •పులివెందుల •కమలాపురం

వంతెనల నిర్మాణానికి స్థల పరిశీలన

అరవిందనగర్ (కడప) : కడప నగరంలోని బుగ్గవంకపై వంతెనలు నిర్మించేందుకు హైదరాబాద్‌కు చెందిన పలువురు ఇంజినీర్లు బుధవారం స్థల పరిశీలన చేశారు. వీరికి తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి స్థలాలు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంతెనల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని మాట్లాడినా వాటిని పట్టించుకోమన్నారు. త్వరలోనే పనులు మొదలు పెడతామని పేర్కొన్నారు. తహసీల్దారు నారాయణరెడ్డి, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల యువత తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉజ్వల భవిష్యత్తు

వేంపల్లె, న్యూస్‌టుడే : ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చని ట్రిపుల్‌ఐటీ పరిపాలనా అధికారి రవికుమార్ పేర్కొన్నారు. ట్రిపుల్‌ఐటీలో బుధవారం విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ట్రిపుల్ ఐటీకి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అకడమిక్ పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రెండో విడత ప్రవేశాల ప్రక్రియ గురువారం కేంద్ర గ్రంథాలయంలో ఉంటుందన్నారు. అకడమిక్ డీన్ రమేష్ కైలాస్, విద్యార్థుల సంక్షేమాధికారి వెంకటేష్, అసోసియేట్ డీన్స్ రాఘవరెడ్డి, రఫీ, పీఆర్వో డాక్టర్ తిరుపతిరెడ్డి, వ్యాయామ అధ్యాపకులు శంషాద్‌బేగం, బాల ఓబయ్య, గ్రంథాలయ అధికారి డాక్టర్ కోనప్ప పాల్గొన్నారు.

పోలీసులపై నిందలు వేయడం సరికాదు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : వైకాపా అయిదేళ్ల పాలనలో జరిగిన మద్యం కుంభకోణంపై సమగ్ర విచారణ చేస్తున్న పోలీసు అధికారులపై మాజీ సీఎం జగన్‌రెడ్డి నిందారోపణలు చేయడం తగదని కల్లుగీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపించారని పేర్కొన్నారు. హైకోర్టులో ఎంపీ మిథున్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకుండా నిరాకరించడంతో సహనం కోల్పోయిన జగన్ డీజీలపై నోరు పారేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : రైతుబజారులో కూరగాయలు కిలో ధరలు (నిన్నటివి) ఇలా... బంగాళదుంప- 35, క్యాబేజీ-25, క్యారెట్-60, బీన్స్- 80, బీట్‌రూట్-40, కీర-45, దోస-35, దొండకాయలు -40, ముల్లంగి - 35, అల్లం - 70, కాలీఫ్లవర్ -40, క్యాప్సికం - 70, టమాట -(25, మిరపకాయలు - 58, వంకాయలు - 25, బెండకాయలు - 25, బీర - 40, కాకర - 40, మట్టిక్కాయ - 40, చిక్కుడు- 60, అలసందకాయలు - 40, అనపకాయలు - 55, ఉల్లిపాయలు - 25, మునగకాయలు - 50

సమస్య పరిష్కారానికి వినతి

వేంపల్లె, న్యూస్‌టుడే : మండలంలోని ఓ గ్రామంలో బాలిక అదృశ్యం ఘటనలో పోలీసుస్టేషన్‌పై జరిగిన దాడి అంశంపై అమాయకులను ఇబ్బంది పెట్టొద్దని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ ఫరూక్‌ను రాష్ట్ర మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫరూక్ కోరారు. బుధవారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఫరూక్ అన్నారు.

ఉపాధి... నిరుపేదలకు పెన్నిధి

✧ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

కమలాపురం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతంలో పేదలకు జీవనోపాధి కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు ఆదాయ మార్గాలు చూపేందుకు వివిధ పథకాలను అమలు చేస్తోంది. కరవు పీడిత ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన భూమి అభివృద్ధి, పండ్ల తోటల పెంపకం, పర్యావరణ పరిరక్షణ పనులకు నిధులు విడుదల చేసింది. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయించుకునేందుకు కమలాపురం క్లస్టర్ పరిధి మండలాల్లోని తమ శాఖ కార్యాలయాల్లో సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని కమలాపురం ఉపాధి హామీ పథకం ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పశువుల షెడ్లు, చెరువులు, కోనేర్లు, పండ్ల తోటల పెంపకం వంటి పనులకు అవకాశం ఉందని వెల్లడించారు.

మండలం	జాబ్ కార్డులు	పనులకు వచ్చే కూలీలు
కమలాపురం	6,317	8,753
వల్లూరు	5,662	8,318
పెండ్లిమర్రి	7,369	11,374
సీకేదిన్నె	5,188	6,690
చెన్నూరు	5,001	6,791
వీఎన్‌పల్లె	8,489	12,788

పండ్ల తోటల అభివృద్ధి

మెట్టైన ఎరువులు, మొక్కలు, యాజమాన్య పద్ధతుల ద్వారా పండ్ల తోటల అభివృద్ధి చేయటం, దీని ద్వారా లబ్ధిదారుడికి మూడేళ్ల వరకు 100 రోజుల వేతన ఉపాధి కల్పిస్తారు. ఎకరా పొలంలో 70 మామిడి మొక్కల పెంపకానికి 176 పని దినాలతో మొత్తం రూ.89,081 నిధులను ప్రభుత్వం కేటాయిస్తుంది.

కార్మికులకు ఉపాధి..

వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు తవ్వడం ద్వారా వాననీటిని నిల్వ చేసుకుని బెట్ట కాలంలో రైతులు పంటలకు వాడుకునేందుకు వెసులుబాటు ఉంటుంది. తవ్విన మట్టిని పొలంలో ఎరువులా వాడుకోవచ్చు. దీని ద్వారా కూలీలకు ఉపాధి లభిస్తుంది. 3 సెంట్ల విస్తీర్ణంలో 2 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేయొచ్చు. సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు రూ.6 వేల విలువైన ఇంకుడు గుంతను ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇస్తుంది.

కోనేరులో పూడిక తీస్తున్న కూలీలు

పశువుల షెడ్లకు సహాయం..

ఉపాధి పథకం ద్వారా పాడి పశువుల పెంపకానికి షెడ్ల నిర్మించుకొనేందుకు సహాయం అందిస్తారు. షెడ్ల నిర్మాణ ఖర్చు, కూలీలతో నిర్మాణం చేయిస్తారు. ప్రతి మండలంలో 50 షెడ్లు మంజూరు చేస్తారు. అందులో 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తారు.

మధ్యవర్తిత్వంతో కేసులకు సత్వర పరిష్కారం

పులివెందులలో 1కే వాక్ ను నిర్వహిస్తున్న న్యాయవాదులు

ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు, పోలీసులు

కమలాపురం, న్యూస్‌టుడే : మధ్యవర్తిత్వంతో వాది, ప్రతివాదులు కేసులను రాజీ చేసుకుంటే సత్వర పరిష్కారం లభిస్తుందని న్యాయమూర్తి మధుసూదన్‌రావు అన్నారు. లీగల్ అవెర్‌నెస్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి రైల్వే గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

పులివెందుల, న్యూస్‌టుడే : న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తులసీరామ్ సూచించారు. బుధవారం పులివెందులలో 1కే వాక్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టుకు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పనివేళల్లో స్పష్టత ఇవ్వాలని వినతి

ఏఎస్పీడీకి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ, పీటీఐ నాయకులు

సిద్దవటం, న్యూస్‌టుడే : జడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష కింద పని చేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ, మరికొన్ని విభాగాల ఉపాధ్యాయుల పని వేళల్లో స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రటరి మల్లు రఘునాథరెడ్డి, పీటీఐ రాష్ట్ర నాయకులు రాష్ట్ర సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు డైరెక్టరు రవీంద్రనాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విజయవాడలోని విద్యానగర్‌లో బుధవారం ఏఎస్పీడీని కలిసి పీటీఐల సమస్యలను వివరించారు. నిబంధనల మేరకు పీటీఐలకు మధ్యాహ్నం వేళ నుంచి పాఠశాలలకు వెళ్లాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలు కాలేదన్నారు. దీంతో పీటీఐలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ ఆధారిత హాజరులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

వేలంలో గండి ఆలయానికి ఆదాయం

చక్రాయపేట, న్యూస్‌టుడే : గండి వీరాంజనేయస్వామి ఆలయంలో పూలమాలల విక్రయానికి బుధవారం నిర్వహించిన వేలంలో ఆలయానికి రూ.20.05 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. గండిలో బుధవారం పూలమాల విక్రయం, టోల్‌గేటు వసూలు, శ్రావణమాసాల్లో స్వామివారి పూల అలంకరణకు వేలాన్ని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివయ్య, గండి ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఛైర్మన్ క్రిష్ణతేజ సమక్షంలో నిర్వహించారు. వేంపల్లె మండలం కత్తులూరుకు చెందిన మల్లికార్జున రూ.20.05 లక్షలకు వేలం దక్కించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి, రాజారమేష్, గండి మాజీ ఆలయ ఛైర్మన్ వెంకటస్వామి, ఇడుపులపాయ పోలీసులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT KADAPA
DRK NO. 19/ 2025
M/s. Sri Sai Anjana Chit Funds Rayalaseema Pvt Ltd, Rajampeta Branch, Rep by its Legal Officer ... DISPUTANT
VERSUS
Mr. Seggireddy Venkata Krishna Reddy & Others ... OPPONENTS
To: **NOTICE**
Opp-1: Mr. Seggi Reddy Venkata Krishna Reddy, S/o. Venkata Reddy, aged about 34 Years Resident at D.No. Block 45-A, Police Line, Cuddapah – 516001, Andhra Pradesh.
Opp-3: Mr. Kunapuri Yesu Nagesh, S/o. Ganganna, aged about 47 Years Resident at D.No. 8/259, Estate, Near Vinayaka Swamy Temple, Yerramukkapalli, Cuddapah-516004, Andhra Pradesh.
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 1,41,430/- against you, you are hereby summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on **23-07-2025** at O/o. District Registrar Registration & Stamps Dept., Beside Gowtham Budda Town Ship, KADAPA At 11.00 A.M in the forenoon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.
DEPUTY REGISTRAR OF CHITS KADAPA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT KADAPA
DRK NO. 21 / 2025
M/s. Sri Sai Anjana Chit Funds Rayalaseema Pvt Ltd, Rajampeta Branch, Rep by its Legal Officer ... DISPUTANT
VERSUS
Mr. Gangarapu Gangi Reddy & Others ... OPPONENTS
To: **NOTICE**
Opp-2: Mr. Akula Janardhan, C/o. Ramulu, aged about 42 Years, Resident Of D.No. 1/10b, Kanmkinda Kottalu, Velpula, Cuddapah-516349, Andhra Pradesh.
Opp-6: Mr. Bosam Ravi Kumar, S/o. Obulu, aged about 44 Years, Resident Of D.No.2-74, Rachakuntapalli, Vemula Mandal, Meedipentla, Cuddapah-516349, Andhra Pradesh.
Opp-7: Mr. Putluru Nageswara Rao, S/o. Chinna Naganna, aged about 45 years, Resident Of D.No. 3-3-83, Guntha Bazar, Pulivendula, Cuddapah-516390, Andhra Pradesh.
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 7,23,190/- against you, you are hereby summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on **23-07-2025** at O/o. District Registrar Registration & Stamps Dept., Beside Gowtham Budda Town Ship, KADAPA At 11.00 A.M in the forenoon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.
DEPUTY REGISTRAR OF CHITS KADAPA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT KADAPA
DRK NO. 22 / 2025
M/s. Sri Sai Anjana Chit Funds Rayalaseema Pvt Ltd, Rajampeta Branch, Rep by its Legal Officer ... DISPUTANT
VERSUS
Mr. Bhupathi Brahmaiah & Others ... OPPONENTS
To: **NOTICE**
Opp-1: Mr. Bhupathi Bramhaiah S/o. Venkateswarlu, aged about 47 Years, Resident Of D.No. 1/431-a, Maruthi Nagar, Cuddapah-516001, Andhra pradesh.
Opp-:3: Mr. Bhupathi Veera Teja S/o. Venkata Subbaiah, aged about 34 Years, Resident at D.No: 20/574, Upstairs, Sankarapuram, Kadapa-516001, Andhra Pradesh.
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 3,36,889/- against you, you are hereby summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on **23-07-2025** at O/o. District Registrar Registration & Stamps Dept., Beside Gowtham Budda Town Ship, KADAPA At 11.00 A.M in the forenoon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.
DEPUTY REGISTRAR OF CHITS KADAPA

కోర్టు ఉద్యోగులపై దాడి... తల్లి, కుమారులకు జైలు శిక్ష

సిద్దవటం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసి గాయపరిచిన కేసులో సిద్దవటం మండలం లింగంపల్లెకు చెందిన తల్లి, కుమారుడికి న్యాయమూర్తి రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ బుధవారం తెలిపారు. సిద్దవటం మండలం లింగంపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు సోదరుల భూవివాదానికి సంబంధించిన కేసు 2018 డిసెంబరు 29న సిద్దవటం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. ఆ రోజు కేసు విచారణను వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం సిబ్బంది నిందితులకు తెలిపారు. దీనిపై ఆగ్రహించిన నిందితులు మల్లికార్జున, ఆయన తల్లి రత్నమ్మ న్యాయస్థానంలో కేకలు వేస్తూ న్యాయస్థానం సిబ్బంది రామకృష్ణారెడ్డిపై దుర్భాషలాడి దాడికి పాల్పడ్డారు. అడ్డువచ్చిన న్యాయస్థానం కానిస్టేబుల్ రంతుబాషాపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. న్యాయస్థానం సామగ్రికి నష్టం కలిగించారు. న్యాయస్థానం సిబ్బంది రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదైంది. ఈ కేసుపై బుధవారం న్యాయస్థానంలో తుది విచారణ జరగ్గా నిందితులపై నేరం రుజువు కావడంతో మల్లికార్జున, ఆయన తల్లి రత్నమ్మకు రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ బద్వేలు న్యాయమూర్తి పద్మశ్రీ తీర్పు వెల్లడించారని ఎస్సై తెలిపారు.

ఔషధ దుకాణం ప్రారంభం

దుకాణం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప నగరంలోని గోకుల్ లాడ్జి వద్ద నూతనంగా శ్రీహరి మెడికల్ స్టోర్స్‌ను తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధిక డిస్కౌంట్ ఇస్తూ నాణ్యమైన మందులను అందించాలని సూచించారు. శ్రీహరి మెడికల్ స్టోర్స్ అధినేతలు అబ్బూరి వంశీ, కొల్లు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మారోతు చంద్ర, పతకమూరి నాగభూషణం మాట్లాడుతూ.. ఇప్పటికే తిరుపతి నగరంలో రెండు, ప్రొద్దుటూరులో ఒక స్టోర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కడప శృతి ఆసుపత్రి అధినేత మురళీమాధవర్, ప్రత్యూష స్కిన్ కేర్ డాక్టర్ పి.ప్రత్యూష పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే నగరాభివృద్ధి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : సుపరిపాలన అందించి నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని మాసీమ కూడలి వద్ద నుంచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత వైకాపా పాలనలో కడప అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. నగరాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించి కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. అదనపు కమిషనర్ రాకేష్, తెదేపా నాయకులు జిలానీబాషా, శ్రవణ్‌రాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మారుతీనగర్, న్యూస్‌టుడే : నగరంలోని ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఓ సమావేశ మందిరంలో నిర్వహించిన ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో వారు పాల్గొన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆంజనేయులుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ శివరాం, ట్రెజరర్ సుబ్బారెడ్డి, సెక్రటరీ షేక్షా, జాయింట్ సెక్రటరీ శబరి ప్రశాంత్‌పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

కడప విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) వెంకటసుబ్బయ్య ఆకాంక్షించారు. స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో బుధవారం శ్రీ సాయి జూనియర్ కళాశాల స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐవో మాట్లాడుతూ బాలికలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, అదే ఒరవడిని కొనసాగించాలన్నారు. గత సంవత్సరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యంపై ఫిర్యాదు

కడప, నేరవార్తలు: కడప రెండో పట్టణ పరిధిలో వృద్ధుడు అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కడప గౌస్‌నగర్‌కు చెందిన షేక్ మహబూబ్‌బాషా (65) నాలుగు రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వంతెనలు నిర్మించాలని వినతి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : బుగ్గవంకపై వంతెనలు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి బుధవారం ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్‌కు వినతి పత్రం అందించారు. కార్యకర్తలతో కలిసి ఇన్‌ఛార్జి కలెక్టర్‌ను కలిసి కడప వాసులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రవీంద్రనగర్ నుంచి కడప నగరానికి నిత్యం 50 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారని, ఒకే రహదారి ఉన్నందున ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే వంతెనలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు గౌస్‌పీర్, ధ్రువకుమార్‌రెడ్డి, ఇర్ఫాన్, పుల్లయ్య, రోజ్‌హుసేన్, అమీద్, యూనస్, హరిప్రసాద్, పుల్లూరుబాషా, తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితం అంధకారం

కడప, నేరవార్తలు: మత్తు జోలికి వెళ్తే జీవితం అంధకారమవుతుందని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. ఈగల్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో మత్తుకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తుతో కలిగే అనర్థాలను ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. యువత మత్తుకు బానిసలవుతున్నారని పేర్కొన్నారు. మత్తుకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే 1972కు సమాచారమివ్వాలని సూచించారు.

శ్రావణమాస ఉత్సవాలు విజయవంతం చేయండి

చక్రాయపేట, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గండి అంజన్న ఆలయంలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 23 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాల విజయవంతానికి సమష్టి కృషి అవసరమని ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ కావలి కృష్ణతేజ పేర్కొన్నారు. గండి క్షేత్రంలో బుధవారం శ్రావణమాస ఉత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు. వారికి తాగునీటి వసతి, ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తామన్నారు. వీఐపీ పాసులు ఉన్నవారు శనివారాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి 8 గంటల వరకే స్వామి వారి దర్శనానికి అనుమతిస్తామన్నారు. ఆర్కే వ్యాలీ సీఐ ఉలసయ్య, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకటస్వామి, అర్చకులు కేసరి, రాజా, రెవెన్యూ, విద్యుత్, పోలీసు, వైద్య బృందాలు పాల్గొన్నారు.

బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న ఏసీ వెంకటసుబ్బయ్య, ఛైర్మన్ కృష్ణతేజ, తదితరులు

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, మా కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
వేదాల చంద్రవదన
M.Sc., M.A., M.Ed., H.P.T., LL.M., PG Dip. in Guidance & Counselling, జనరల్ సెక్రటరీ, కడప బార్ అసోసియేషన్, వై.యస్.ఆర్. కడప జిల్లా.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
నిరంతరం న్యాయ పరిరక్షణకు అంకితమైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.
M.OBUL DAS, B.Com., LL.B., Advocate
1/1806, Near P.F. Office, Sriram Nagar, Yerramukkapalli, Kadapa-516004, A.P.
Cell : 9440204224, 8309602002

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, నా తోటి న్యాయవాదులకు, కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
రాజగోపాల్ రెడ్డి వర్రా, అడ్వకేట్ / నోటరీ
మాజీ వైస్ ప్రెసిడెంట్ : న్యాయవాదుల సంఘం, కడప
Cell : 9441155365, 6302176699.
Office : 1/36-3, Beside Maremma Temple, Yerramukkapalli Circle, Kadapa City.

అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమించే న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
బి.ధరణికుమార్, B.Tech, LL.B., హైకోర్టు అడ్వకేట్, కడప.
Cell : 9490133360

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
AMANCHI N.V.RAYUDU B.Sc., LL.B., ADVOCATE
D.No.1/336-2, 1st Floor, Room No.2, Opp: District Court Complex, RTC Road, Kadapa City, YSR Kadapa Dt.,
Cell No.9704563064.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజలందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మీ ఎన్.యోగానంద్, M.A., B.L., లాయర్, తిరుపతి,
సెల్: 94400-76039



అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, మా కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

కర్నాటి భువన ఏకాదశిరెడ్డి

బి.నాగమల్లిక

బి.విశాలి
అడ్వకేట్స్, కడప. సెల్ : 9494248849, 7981884835.

అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు
గౌరవనీయులైన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి, కక్షిదారులకు అంతర్జాతీయ లా డే శుభాకాంక్షలు.



సోమేసుల శివప్రసాద్ అడ్వకేట్, దువ్వూరు. Cell : 9966466377.

సోమేసుల యశ్వంత్ రాయల్, అడ్వకేట్ S/o సోమేసుల శివప్రసాద్, దువ్వూరు.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, మా కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
DASARI ARUNA KUMARI M.B.A., LL.B., Advocate
Cell: 8897850899, 9581593206.
D.No. 43/95-4-11, Prakash Nagar Colony, Yerramukkapalli Post, Kadapa (Dt.).

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



బి.నారాయణరెడ్డి B.Com., B.L., అడ్వకేట్
Ex బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కమలాపురం, Cell : 98494 33057.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
కె.కృష్ణమూర్తి, B.A., B.L., అడ్వకేట్,
(O) ఎస్.ఎఫ్.ఎస్.వీధి, కడప.
జనతా ఏజెన్సీస్ ప్రక్క సందులో,
Cell : 8008229351.



అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా న్యాయమూర్తులకు, న్యాయవాద మిత్రులకు, మా కక్షిదారులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
జాలా పుల్లయ్య, B.A., B.L., సీనియర్ న్యాయవాది
D.No.43/605, ప్రకాష్‌నగర్, కడప.
సెల్ : 9866873292

(c) eenadu